UNIVERSAL
LIBRARY

OU_206060

UNIVERSAL
LIBRARY

VOL III.

శ్రీరస్తు.

ఆంధ్రశ్రీమద్రామాయణము.

యుద్ధ, ఉత్తర కాండములు.

కడప మ్యునిసిపల్ హైస్కూలునందుఁ బ్రధానాంధ్రపండితుఁడగు

అభినవాంధ్రవాల్మీకి

కావ్యతీర్థ జనమంచి శేషాద్రిశర్మకృతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచేఁ బ్రకటితము.

1924.

All Rights Reserved.

విషయసూచిక.

యుద్ధకాండము.

విషయము.		పుట.
రాముఁడు హనుమంతుని బ్రశంసించుట	...	305
సుగ్రీవుఁడు రామచంద్రు నాశ్వాసించుట	...	307
రాముఁడు లంకానగరదుర్గాదులరీతి నడుగ హనుమ వివరించుట	...	310
రామాదులు కపిసేనలతోఁ బయనమగుట	...	313
లక్ష్మణుఁడు శ్రీరాము నూఱడించుట	...	324
లంకయందు రావణుఁడు మంత్రులతో నాలోచించుట	...	327
మంత్రులు రావణుని బొగడుట	...	329
ప్రహస్తాదులు తమతమపరాక్రమముల రావణునితోఁ జెప్పుట	...	331
మంత్రు లాదట యుద్ధమును గోర విభీషణుఁడు వలదని నీతిచెప్పుట	...	333
విభీషణుఁ డన్నయింటికిం బోయి దుశ్శకునములఁ దెల్పి సీతను రామున కిమ్మనుట	...	337
మరల మంత్రాలోచనము చేయ రావణుఁడు కొలువున కేతెంచుట	...	340
రావణుఁడు మంతనము సల్పఁ గుంభకర్ణుఁడు తనశక్తిని దెల్పుట	...	343
రావణుఁడు మహాపార్శ్వునితోఁ దనకుఁ గలిగినశాపమును జెప్పుట	...	348
విభీషణుఁడు మరల రావణునకు హిత ముపదేశించుట	...	351
ఇంద్రజిత్తు తనమతమును దూషింప విభీషణుం డాతనికి బుద్ధిచెప్పుట	...	354
రావణుఁడు విభీషణు నవమానించుట, విభీషణుఁడు మంత్రులతో నరుగుచు రావణునకు మరల హితముచెప్పుట	...	356
విభీషణుఁడు రామునొద్దకుఁ బోవుట	...	360
శ్రీరాముఁడు శరణాగతరక్షణమే తనవ్రతమని దాని కుదాహరణములగు గాథలఁ జెప్పి విభీషణుం దోడ్కొనిరమ్మనుట	...	370
రాముఁడు విభీషణుని లంకారాజ్యమున నభిషిక్తునిఁ జేయుట	...	376
రామాదులు లంకపైకి వచ్చుట విని శుకుఁడనువానిని రావణుఁడు పంప వానరులు వానిం బట్టుకొనుట	...	380
రాముఁడు సముద్రునిఁ బ్రార్థించి విసికి బాణప్రయోగము సేయఁబూన లక్ష్మణుఁడు వలదనుట.		384
రాముఁడు బ్రహ్మాస్త్రమును వైవఁ బూన సముద్రుఁడు ప్రత్యక్షమగుట	...	388
రాముఁడు లక్ష్మణునకు మహాసమరసూచకనిమిత్తంబులం గాంచి చెప్పుట	...	397
రాముఁడు సేనను బన్నఁగా శుకుఁడు దానిం జూచి రావణునకు విన్నవించుట	...	399
శుకసారణులు కపిసైన్యమును జూచి యావార్త రావణునకుం జెప్పుట	...	404
రావణుఁడు వానరసేనను జూడ నున్నతప్రాసాదము నెక్కుట, సారణుఁడు సేనంజూపి చెప్పుట		408

విషయము. పుట.

సారణుఁడు రావణునకు సేనాధీశముఖ్యుల నిరూపించుట ... 413

రావణునకు శుకుండు మతికొందఱువానరుల వర్ణించి చెప్పుట ... 418

రావణుఁడు శార్దూలాదిచారులను బంపుట, వారు పట్టుపడి విడిపింపఁబడి మరల లంకకువచ్చుట. 422

శార్దూలుఁడు రావణునితో రామువివృత్తాంతమును జెప్పుట ... 426

విద్యుజ్జిహ్వుఁడు మాయాకల్పితరామశిరస్సును ఛేదించి సీతకుం జూపుట ... 429

సీత రాముని మాయాశిరస్సును జూచి విలపించుట ... 434

విభీషణుభార్య సరమ జానకి నూఱడించుట ... 438

సరమ సీతకు రావణునియభిప్రాయమును జక్కఁగా నెఱింగి చెప్పుట ... 443

మాల్యవంతుఁడు సీతనిమ్మని రావణునకు నీతిఁ దెల్పుట ... 446

రావణాసురుఁడు పురరక్షణము సేర్పఱచుట ... 450

రాముఁడు వానరసేనారక్షణమును గావించుట ... 452

రాముఁడు లంక దర్శించుటకై సువేలాద్రి నెక్కుట ... 456

శ్రీరాముఁడు లంకం గాంచుట ... 459

రావణ సుగ్రీవుల ద్వంద్వయుద్ధము ... 462

అంగద రాయబారము ... 465

యుద్ధారంభము ... 475

కపిరాక్షసులకు ద్వంద్వయుద్ధము ... 479

వానర దానవుల రాత్రియుద్ధము ... 483

నాగపాశబంధము ... 487

నాగపాశబద్ధులం జూచి సుగ్రీవాదులు శోకించుట ... 490

సీతకు రాక్షసస్త్రీలు నాగపాశబద్ధులౌ రామలక్ష్మణులఁ జూపుట ... 495

సీత దుఃఖించుట ... 497

రాముఁడు కొంత తెప్పఱిల్లి లక్ష్మణునిం గాంచి దుఃఖించుట ... 501

రాముఁడు సుగ్రీవుని కిష్కింధకుఁ బొమ్మనఁగా విభీషణుఁడు వానరుల నాపి రాము నొద్దకు వచ్చుట ... 503

విభీషణుని సుగ్రీవుఁ డాశ్వాసించుట, గరుడుండు రాఁగా నాగపాశములు వదలిపోవుట. 505

ధూమ్రాక్షుఁడు యుద్ధమునకు వచ్చుట ... 511

ధూమ్రాక్షుఁడు హనుమచేఁ దెగుట ... 515

వజ్రదంష్ట్రుఁడు యుద్ధమునకు వచ్చుట ... 518

అంగదుఁడు వజ్రదంష్ట్రుని బొలియించుట ... 521

అకంపనుఁడు హనుమతో యుద్ధ మొనర్చుట ... 524

హనుమంతుఁ డకంపనుని జంపుట ... 527

ప్రహస్తుని యుద్ధము ... 530

నీలుఁడు ప్రహస్తుని బొలియించుట ... 535

రావణుని ప్రథమయుద్ధము ... 541

విషయము.		పుట.
సుగ్రీవుఁడు రావణు మూర్కొని మూర్ఛిల్లుట	...	545
కుంభకర్ణుని మేలుకొలుపఁగా నాతండు రావణుని దూఱుట, దాన నాతఁడు కోపింపఁ గుంభకర్ణుఁడు యుద్ధమునకు వచ్చుట	...	557
రామునితో విభీషణుఁడు కుంభకర్ణుని వృత్తాంతమును జెప్పుట	...	567
రావణుఁడు కుంభకర్ణునితోఁ దనవృత్తాంతమును దెల్పి యుద్ధమునకుం బురికొల్పుట	...	571
కుంభకర్ణుఁ డన్నకు నీతి చెప్పి ఫలంబు గానక యుద్ధము సేయఁ దీర్మానించుకొనుట	...	573
మహోదరుఁడు కుంభకర్ణుని బదఱుట	...	581
కుంభకర్ణుని యుద్ధము	...	585
కుంభకర్ణుఁడు కపులతోఁ బోరుట	...	591
సుగ్రీవుఁడు కుంభకర్ణుని ముక్కు, చెవులు కొఱుకుట	...	594
రావణుఁడు కుంభకర్ణుమృతికై దుఃఖించుట	...	610
మహోదర, మహాపార్శ్వ, నరాంతక, దేవాంత, కాతికాయ, త్రిశిరులయుద్ధము	...	612
దేవాంతక మహోదర త్రిశిరో మహాపార్శ్వుల హనుమన్నీలాదులు వధించుట	...	621
అతికాయుఁడు యుద్ధమునకు వచ్చుట	...	627
రావణుఁ డతికాయునిమృతికై దుఃఖించి యంతఃపురమున కేగుట	...	637
ఇంద్రజిత్తు హోమలబ్ధబ్రహ్మాస్త్రమున రామాదుల మూర్ఛ నొందఁజేయుట	...	639
హనుమంతుఁ డోషధిపర్వతముఁ దెచ్చుట, రామాదులు మూర్ఛఁ దేఱుట	...	646
కోఁతులు లంకను గాల్చుట, తుములయుద్ధము	...	654
అంగదాదు లకంపనాదులఁ జంపుట	...	660
హనుమంతుఁడు నికుంభుని బొలియించుట	...	668
మకరాక్షుని యుద్ధము	...	670
శ్రీరాముఁడు మకరాక్షునిఁ జంపుట	...	672
ఇంద్రజిత్తు హోమప్రభావమున మరల రామప్రముఖుల నొప్పించుట, రాముం డతనిఁ జంపునుపాయ మాలోచించుట	...	675
ఇంద్రజిత్తు మాయాసీతను హనుమంతుఁడు చూచుచుండఁ జంపుట	...	680
హనుమదాదులు రామునిచెంత కేగ నింద్రజిత్తు నికుంభిలయందు హోమము చేయుట	...	683
సీతామృతిని విని రాముఁడు చింతింప లక్ష్మణుం డూరార్చుట	...	686
విభీషణుఁడు రాము నూరార్చి యింద్రజిత్తుపైకి లక్ష్మణుని బంపఁ బ్రార్థించుట	...	692
రాముఁడు లక్ష్మణుని హనుమదాదులతోఁ గూడ నికుంభిలకుం బంపుట	...	695
లక్ష్మణాదులు రాక్షసవీరులం జంప నింద్రజిత్తు హోమముపూర్తిచేయకయే యుద్ధమునకు వచ్చుట		698
ఇంద్రజిద్వధోపాయంబుల లక్ష్మణునకుం దెలిపిన విభీషణుని రావణి నిందింప నందుల కాతఁడు త్తరమిచ్చుట	...	701
ఇంద్రజిల్లక్ష్మణుల యుద్ధము	...	705
ఇంద్రజిల్లక్ష్మణులు మహాహవంబుచేయుట	...	709
లక్ష్మణుం డింద్రజిత్తుసారథిని గుఱ్ఱములను గూల్చుట	...	713
ఇంద్రజిత్తు హతుఁ డగుట	...	718
విభీషణాదులు రామునొద్దకుఁ బోయి యింద్రజిత్తువధమును దెలుపుట	...	726
ఇంద్రజిత్తుమృతికై రావణుఁడు విలపించుట	...	729
రాముఁడు మూలబలంబులఁ జంపుట	...	736
రాక్షసాంగనలు విలపించుట	...	740

విషయము. ... పుట.
మహోదరాదిమంత్రులతో రావణుఁడు యుద్ధమునకు బయలువెడలుట ... 744
విరూపాక్షుఁడు సుగ్రీవునిచే నీల్గుట ... 748
సుగ్రీవుఁడు మహోదరునిం బరిమార్చుట ... 751
అంగదుఁడు మహాపార్శ్వునిఁ జంపుట ... 754
రామరావణ మహాయుద్ధము ... 756
లక్ష్మణమూర్ఛ ... 760
లక్ష్మణుఁడు మూర్ఛనుండి తెప్పిటిల్లుట ... 760
రామరావణులు మహాహవ మొనరించుట ... 770
రాముఁడు రావణునియశ్వాదుల నొప్పించుట ... 773
రాముఁడు రావణుని నిందించి నొప్పించుట, రావణునిసారథి తేరుఁ దొలఁగించుట ... 776
రావణుఁడు సారథిం దిరస్కరించి మరల యుద్ధమునకు వచ్చి రాము మార్కొనుట ... 778
ఆదిత్యహృదయమును రామున కగస్త్యుఁ డుపదేశించుట ... 781
రావణునకు దుర్నిమిత్తములు తోఁచుట ... 786
రామ రావణులు మహాహవ మొనరించుట ... 789
రాముఁడు రావణుశిరంబుల నూటయొకపర్యాయములు ఖండించుట ... 792
శ్రీరాముఁడు బ్రహ్మాస్త్రముచే రావణువధించుట ... 795
రాముఁడు విభీషణు నాశ్వాసించుట ... 798
రావణుభార్యలు విలపించుట ... 801
మందోదరి విలపించుట, విభీషణుఁడు రావణున కగ్నిసంస్కారము సేయుట ... 804
విభీషణపట్టాభిషేకము, రాముఁడు హనుమంతుని సీతయొద్దకుఁ బంపుట ... 816
హనుమంతుఁడు రామునివిజయము సీత కెఱింగించి యామెచెప్పినవార్తల రామునకుఁ జెప్పుట. 818
రామాజ్ఞను విభీషణుఁడు సీత నలంకరించి రామునొద్దకుం గొనితెచ్చుట, ఆనందమున
సీత రామచంద్రునిం జూచుట ... 824
రామచంద్రుఁడు జానకిని బరుషోక్తులాడుట ... 828
సీత రామునకు విశ్వాసము గల్గుట కగ్నిప్రవేశము చేయుట ... 831
బ్రహ్మాదులు విమానారూఢులై రామునిఁజేరి స్తుతియించుట ... 835
అగ్నిపురుషుఁడు సీతను దెచ్చి రామునకు సమర్పింప సంతోషమున రాముఁడు పరిగ్రహించుట. 839
శివుఁడు దివ్యరూపధరుండగు దశరథుని రామునకుం జూపుట ... 841
దేవేంద్రుఁడు మృతులగు కపుల బ్రదికించి స్వర్గమునకుఁ బోవుట ... 845
రాముఁడు విభీషణుని ప్రార్థనకు బదులుచెప్పి పుష్పకమును దెమ్మని యాజ్ఞాపించుట ... 847
రాముఁడు సుగ్రీవాదులతో నయోధ్యకుఁ బ్రయాణమగుట ... 850
రాముఁడు సీత కందందలి విశేషములు చెప్పుచు సీతకోరివందున సుగ్రీవపత్నులఁ
బుష్పక మెక్కించుకొని భరద్వాజాశ్రమముఁ జేరుట ... 853
రాముఁడు భరద్వాజాశ్రమమున నొకదివసము వసించి వరముఁ బొందుట ... 858
హనుమంతుఁడు రామాజ్ఞచే గుహునకు భరతునకు శ్రీరామాగమనము దెల్పుట ... 860
భరతునకు హనుమంతుఁడు రామునిసకలవృత్తాంతమును దెల్పి సంతుష్టుఁ జేయుట ... 865
భరతుఁడు రామున కెదురేగి యందఱను దిలుచుకొని నందిగ్రామమును బ్రవేశించుట ... 870
రాముఁడు వ్రతముమాని మంగళస్నానమొనరించి సుగ్రీవాదులతో నయోధ్యను బ్రవేశించుట. 876
శ్రీరామచంద్రపట్టాభిషేకమహోత్సవము ... 881

విషయసూచిక.

ఉత్తరకాండము.

విషయము.		పుట.
మహామునులు రాముని జూడవచ్చుట	...	889
అగస్త్యుఁడు రామునకుఁ బులస్త్యవంశమును విస్తరించి చెప్పుట	...	893
విశ్రవసునకుఁ గుబేరుఁడు జన్మించుట	...	896
రాక్షసుల పూర్వవృత్తాంతమును రామున కగస్త్యుండు చెప్పుట	...	899
సుకేశునకు మాల్యవంతుఁడు, సుమాలి, మాలి యనుకొడుకులు పుట్టుట	...	903
దేవతలు శంకరునకడకేగి దానవబాధలఁ దెల్పుట	...	907
మాల్యవంతుఁడు తనతమ్ములతో దేవతలప్రయత్నము దెల్పుట	...	910
విష్ణుమూర్తి మాలిం బొలియించుట	...	914
మాల్యవంతుఁడు మొదలగురాక్షసులు పరాజయమొందుట	...	920
సుమాలి తనపుత్త్రికయగు కైకసిని విశ్రవసునియొద్దకుఁ బంపుట	...	923
బ్రహ్మ రావణ కుంభకర్ణ విభీషణులకు వరముల నిచ్చుట	...	928
రావణుఁడు లంకనుండి కుబేరుని వెడలఁగొట్ట నతఁడు పౌరులతోఁ గైలాసమున కేగుట.		933
రావణుఁడు మందోదరిని వివాహమాడుట	...	937
రావణుఁడు కుబేరుఁడు పంపినదూతను దునుముట	...	940
రావణుఁడు కుబేరునిపై దండెత్తిపోవుట	...	945
రావణుఁడు మాణిభద్రాదుల నోడించి కుబేరుని మూర్ఛితుం జేసి పుష్పకంబుంగొని మరలుట.		948
రావణుని నందికేశ్వరుఁడు శపింపఁ గోపంబునఁ గైలాసంబునెత్తి యవమానింపఁబడి శంకరు నుతియించుట	...	952
వేదవతిచరిత్రము	...	958
రావణుఁడు మరుత్తుయజ్ఞమును పాడుచేయుట	...	962
అనరణ్యరాజు రావణునితోఁ బోరి మడియుట	...	966
నారదుఁడు రావణుని యమునితోఁ బోరుటకుఁ బురికొల్పుట	...	969
రావణుఁడు నారకుల విడిపించి యమభటులఁ బాశుపతాస్త్రమునఁ జంపి యార్చుట	...	972
యమునితో రావణుఁడు సంగరముచేయుట	...	977
రావణాసురుఁడు రసాతలమునకుం బోవుట	...	982
రావణుండు బలిని జయింపఁ బోవుట	...	987
రావణుండు సూర్యునిపైకి యుద్ధమును జేయఁబోవుట	...	996
రావణుఁడు మాంధాతతోఁ బోరు సల్పుట	...	997
చంద్రునితోఁ బోరఁ బ్రయత్నించురావణుని బ్రహ్మ వారించుట	...	1003

విషయము.		పుట.
రావణుఁడు కపిలమహర్షిని గాంచి యుద్ధముచేయఁబూని యవమానమునొందుట	...	1007
రావణుఁడు బలవంతముగా స్త్రీలను గొనివచ్చుట	...	1014
రావణుఁడు మధుపురమ్ముపై దండెత్తుట	...	1018
రావణుఁడు రంభనుగాంచి మోహించుట	...	1023
రావణుఁ డమరావతిని ముట్టడించుట	...	1029
జయంతుఁడు మేఘనాదునితోఁబోరి మూర్ఛిల నింద్రుఁడు సంగరముచేయఁ బూన రావణుఁడు మార్కొనుట	...	1034
మేఘనాదుఁ డింద్రుని మాయాయుద్ధంబున నోడించి లంకకుం గొనిపోవుట	...	1038
బ్రహ్మ యింద్రుని విడిపించి యింద్రజిత్తునకు వరములొసంగి చనుట	...	1042
రావణుఁడు కార్తవీర్యుని జయింప మాహిష్మతీనగరంబున కరుగుట	...	1048
కార్తవీర్యుఁడు రావణుని జయించి పురంబునకుం గొనిపోవుట	...	1053
పులస్త్యబ్రహ్మ కార్తవీర్యునియొద్దకుంబోయి రావణాసురుని బంధవిముక్తునిజేయుట	...	1059
రావణుఁడు వాలిచే భంగపడుట	...	1061
హనుమంతుని జననము	...	1066
బ్రహ్మాదులు హనుమంతునకు వరములిచ్చి వాయుదేవు నలరించుట	...	1073
రాముఁడు భరతాదులతో సభ నలంకరించుట	...	1079
వాలిసుగ్రీవుల జననము	...	1081
రావణుఁడు సనత్కుమారునితో సంభాషించి విష్ణుమహిమ నెఱుంగుట	...	1086
సనత్కుమారుఁడు విష్ణువు రాముఁడై యవతరింపఁగలఁడని వచియించుట	...	1088
అగస్త్యుఁడు రామునకు రావణునినిశ్చయ మెఱింగించుట	...	1091
రావణుఁడు శ్వేతద్వీపమున కరుగుట	...	1092
రాముఁడు బంధుసామంతరాజులను బహూకరించి వారిపురమ్ముల కనుపుట	...	1101
సుగ్రీవవిభీషణాదులు సంతోషముతో నయోధ్యలో నొక్కసంవత్సరముండుట	...	1104
రాముఁడు సుగ్రీవవిభీషణాదుల గౌరవించి వారిపురములకుంబంపుట	...	1107
కుబేరుఁడు రామునిఁ బుష్పకంబు పరిగ్రహింపఁ బ్రార్థించుట	...	1109
రాముఁడు సీతతో నుద్యానవనమున విహరించుట	...	1111
చారుఁడు రామునితో లోకాపవాదముఁ దెల్పుట	...	1'14
రాముఁడు జనాపవాదముం దెలుపఁ దమ్ముల నేకాంతమునఁ బిలిపించుట	...	1116
రాముఁడు లోకాపవాదమునుదెల్పి లక్ష్మణునితో సీత నడవుల విడిచిరమ్మని చెప్పుట	...	1118
లక్ష్మణుఁడు సీత నరణ్యమునకుఁ బిలుచుకొనిపోవుట	...	1120
లక్ష్మణుఁడు దుఃఖించుచు సీతతో రామాజ్ఞను దెలుపుట	...	1123
లక్ష్మణుఁడు సీత నడవుల డించి దుఃఖించుచు మరల గంగానది దాఁటుట	...	1125
వాల్మీకిముని సీతను దనయాశ్రమమునకుం దోడ్కొని చని యూఱడించుట	...	1127
సీతకై వగచు లక్ష్మణుని సుమంత్రుఁ డూఱడించి పూర్వవృత్తాంతమును దెల్పుట	...	1130
సుమంత్రుఁడు లక్ష్మణుని భృగుశాపంబున రాముఁడు సీతను వదలెనని పల్కి యూఱడించుట.		1132

విషయము.	పుట.
లక్ష్మణుఁడు సీతను వాల్మీకిమునిపర్ణశాలయందు విడిచినవార్త రామునకుం జెప్పుట ...	1135
రాముఁడు లక్ష్మణునకు నృగమహారాజుచరిత్రమును దెల్పి హితమును జెప్పుట ...	1137
నృగమహారాజు బ్రాహ్మణశాపము ననుభవించుపద్ధతి లక్ష్మణునకు రాముండు తెల్పుట ...	1139
రాముఁడు లక్ష్మణునకు నిమివసిష్ఠసంవాదమును దెల్పి వారివిరోధమును దెలుపుట ...	1141
వసిష్ఠముని దేహప్రాప్తికై బ్రహ్మను బ్రార్థింప నతఁడు ప్రత్యక్షమగుట ...	1143
వసిష్ఠ మిథిలరాజులను జననము ...	1146
యయాతివృత్తాంతము ...	1147
యయాతి పూరువలన వయస్సుఁబొందుట ...	1150
శ్రీరామచంద్రుఁడు వసిష్ఠాదులతోఁ గొలువుకూటమును బ్రవేశించుట ...	1152
శునకము శ్రీరామునితోఁ దనవృత్తాంతమును జెప్పుకొనుట ...	1154
గృధ్రోలూకోపాఖ్యానము ...	1158
శ్రీరామునికడకు మహర్షులు చనుదెంచుట ...	1164
చ్యవనుఁడు రామునకు లవణాసురునివృత్తాంతమును దెల్పుట ...	1166
రాముఁడు శత్రుఘ్నుని లవణాసురుం జంపి యారాజ్యమును బాలింపు మని చెప్పుట ...	1168
లవణాసురుం జంపునుపాయము రాముఁడు శత్రుఘ్నునకుం దెల్పుట ...	1169
శత్రుఘ్నుఁడు రామాజ్ఞచే మునులంగూడి లవణాసురునిపట్టణమునకుఁ బోవుట ...	1172
శత్రుఘ్నుఁడు వాల్మీకిమునిం గాంచుట ...	1174
సీత కుశలవులను కుమారులం గనినవార్తవిని శత్రుఘ్నుఁ డానందించి పయనమగుట...	1176
లవణాసురుఁడు మాంధాతను జంపినకథను చ్యవనుఁడు శత్రుఘ్నునకుం దెలుపుట ...	1178
శత్రుఘ్నుఁడు లవణాసురుని నగరములోనికిఁ బోకుండ నిరోధించుట ...	1180
శత్రుఘ్నుఁడు లవణాసురునిం జంపుట ...	1182
శత్రుఘ్నుఁడు మధుపురమునఁ బండ్రెండేండ్లుండి రామునిఁ జూడ నయోధ్య కరుదెంచుట.	1185
శత్రుఘ్నుం డయోధ్యకు మరలివచ్చుట ...	1186
శత్రుఘ్నుఁడు శ్రీరామునిఁ జూచుట, అన్నయాజ్ఞనొంది మరల మధురాపురికిం బోవుట.	1188
మృతపుత్రునిందెచ్చి బ్రాహ్మణుఁడు రాజద్వారమున నాక్రోశించుట ...	1190
నారదుండు రామునకు బాలునిమృతికి హేతువుం దెలుపుట ...	1191
రాముఁడు దక్షిణదిక్కునఁ దపస్సుచేయు శూద్రునిం గాంచుట ...	1194
రాముఁడు శంబుకుని జంపి బ్రాహ్మణశిశువు బ్రదికించుట ...	1195
అగస్త్యుఁడు రామునకు శ్వేతరాజోపాఖ్యానముఁ జెప్పుట ...	1199
అగస్త్యుఁడు రామునకు నాభరణము దొరికినవిధముఁ దెలుపుట ...	1201
దండకునివృత్తాంతము రామునకు నగస్త్యమహాముని చెప్పుట ...	1203
దండుఁ డరజను బలాత్కరించుట ...	1205
శుక్రుఁడు దండునకు శాపమొసంగుట ...	1206
రాముఁడు మరల నయోధ్యకు వచ్చుట ...	1209
రాముఁడు రాజసూయముచేయఁ బూన భరతుఁడు వలదనిచెప్పఁగా నంగీకరించుట ...	1210

విషయము.	పుట.
లక్ష్మణుఁడు రామునకు వృత్రాసురుని చరిత్రంబును దెలుపుట ...	1212
ఇంద్రుఁడు వృత్రాసురుం జంపి బ్రహ్మహత్యను బొందుట ...	1214
ఇంద్రుఁ డశ్వమేధమున బ్రహ్మహత్యను బాయుట ...	1216
శ్రీరాముఁడు లక్ష్మణునకు నిలోపాఖ్యానము చెప్పుట ...	1218
ఇలుఁడు స్త్రీరూపము నొంది వనమున విహరింప బుధుఁడు కామించుట ...	1220
బుధునివలన స్త్రీత్వమొందిన యిలుఁడు పురూరవసుండను కొడుకును గనుట ...	1222
ఇలుఁ డశ్వమేధముచేసి యీశ్వరానుగ్రహమున శాపమోక్షము నొందుట ...	1224
అశ్వమునకు వలయుపరికరముల నిర్మింప లక్ష్మణునకు రాముఁ డాజ్ఞయిచ్చుట ...	1227
శ్రీరాముఁ డశ్వమేధము చేయఁబూనుట ...	1229
కుశలవులతో వాల్మీకి యశ్వమేధముఁ జూడఁబోయి వారిచే రామాయణమును బాడించుట.	1231
కుశలవులు గానముచేయు రామాయణమును శ్రీరాముఁ డాకర్ణించుట ...	1233
రాముఁడు రామాయణమునువిని కుశలవులఁ దనకొడుకులనుగా నెఱిఁగి సీత సభలో శపథముచేయునట్లు చేయు మని వాల్మీకిం బ్రార్థించుట ...	1236
వాల్మీకి సీతతోఁగూడి సభకువచ్చి కుశలవులు సీతసుతులగుటం దెలిపి శపథముచేయ ననుజ్ఞయిమ్మని ప్రార్థించుట ...	1237
శ్రీరాముఁడు లోకాపవాదమునకై శపథము సీతచేఁ జేయింపవలయునని వాల్మీకిని బ్రార్థించుట.	1240
సీత సభలో శపథము పలుకుట ...	1241
శ్రీరాముఁడు జానకికై శోకించి భూదేవిని భస్మముచేయఁబూని బ్రహ్మచే నివారింపఁబడుట.	1243
శ్రీరాముఁ డశ్వమేధమును బూర్తిచేసి కొడుకులతో నయోధ్యను బ్రవేశించుట ...	1246
రామాజ్ఞచే గంధర్వరాజుమీఁదికి భరతుండు సేనతో బయలుదేఱుట ...	1248
భరతుఁడు గంధర్వులజయించి కొడుకులకు రాజ్యము పంచియిచ్చి రామునికడకు వచ్చుట.	1251
లక్ష్మణతనయులను గారుపథదేశమున నిల్పి రాముఁడు భరతలక్ష్మణులను బ్రయాణమును జేయుట.	1253
మునిరూపమున నీశ్వరుఁడు వచ్చి శ్రీరామునితో రహస్యముగ భాషించుట ...	1254
కాలుఁడు విష్ణుమూర్తివని రామునకుం జెప్పి వైకుంఠమునకు రమ్మనుట ...	1255
రాముఁడు కాలునితో సంభాషించుతఱి దుర్వాసుండు వచ్చెనని లక్ష్మణుఁడు చెప్పుట...	1257
రాముఁడు లక్ష్మణుఁ ద్యజింప నతఁడు వైకుంఠమున కరుగుట ...	1259
రాముఁడు భరత ప్రార్థనమురీతిఁ గుశలవులకుఁ బట్టాభిషేకముచేయుట ...	1261
రాముఁడు శత్రుఘ్నసుగ్రీవులు తనతో రా ననుజ్ఞయొసఁగి హనుమద్విభీషణజాంబవదాదుల భూమి నిల్వ ననుజ్ఞ యొసఁగుట ...	1263
శ్రీరాముఁడు వైకుంఠమునకు సకలభల్లూకవానరులతోడను స్త్రీ బాల వృద్ధులతోడను బయన మగుట ...	1266
రాముఁడు సరయువులో మునిఁగి వైకుంఠమునకుఁ బరివారముతోఁ జనుట ...	1268
ఫలస్తుతి ...	1270

శ్రీ ర స్తు.

ఆంధ్ర శ్రీమద్రామాయణము

యుద్ధకాండము - ౧-వ సర్గము.

క. శ్రీకలితవిపులవక్షా !, పాకారిప్రహితకార్య♦బద్ధాదర ! నా
నాకర్బురవనదహనా !, శ్రీకంఠహితైకనామ ! ♦ శ్రీరఘురామా !.

తే. అవధరింపు కకుత్స్థభూ♦పాన్వయాబ్ధి,శీతకిరణా ! మహాత్మ ! సం♦శ్రితసమస్త
దేవతానీక ! యవ్వలి♦దివ్యకథను, భక్తి వినిపింతు వాల్మీకి♦సూక్తిరీతి.

రాముఁడు హనుమంతునిఁ బ్రశంసించుట.

క. [1]అని హను[2]మంతుఁడు తత్వం, బును దెల్పిన నాలకించి ♦ భూపతి ప్రీతిన్
గని దానికిఁ జెప్పఁగఁ దగు, ననువున నిట్లనియెఁ దపను♦నాత్మజుతోడన్. ౧ 1

చ. హనుమ యొనర్చినట్టి పని ♦ యారయ గొప్పది యంతకన్న మే
దిని గురుకార్యముండదు మ♦దిం దలపోయఁగ నేరికైనఁ జే
యను దగియుండ దూహకును♦నైన నశక్యము [3]పన్నగాశనుం
డనిలుఁడు గూడి యుద్ధతును ♦ నబ్ధిని దాఁటుదు రెంతొ పూన్కితోన్. ౨-౩ 2

క. మరుదాత్మజుఁ డొక్కఁడె సా,గరమున్ దాఁటు నటుగాన ♦ గరుడుఁ డనిలుఁ డీ
మరుదాత్మజుండు దక్కఁగ, నొరుఁడు మహార్ణవము దాఁట ♦ నోపఁడు ధరణిన్.

క. సురదానవగంధర్వుల, కురగులకున్ యక్షులకును ♦ నుగ్రతనులుగా
ధరఁ బరఁగినరాక్షసులకుఁ, బుర మయ్యది దుర్లభంబు♦పో యెదిరింపన్. ౪ 4

చ. దనుజవిభుండు రక్షణము ♦ తప్పక చేయఁగ నొప్పుచుండు నీ
హనుమయు [నేరిచేతఁ బుర♦మందు నడెట్టిదిగాని విఘ్నముం
గనక] బలంబు పెంపునఁ ద♦గన్ వెసఁజొచ్చి స్వకీయకార్యముం
బొనరిచివచ్చె నింకెవఁడు ♦ పోయి సజీవుఁడుగాఁగ వచ్చునే. ౪-౫ 5

సీ. ఎదిరింపరాకయు ♦ యెల్లప్పు డసురులచేత రక్షితయయి ♦ చెలఁగులంక
నెవ్వఁడు చొరఁగలఁ ♦ డీవాయుజున కిల బలవిక్రమంబులఁ ♦ బరఁగి యుపమ
గాంచువాఁ డెవ్వఁడు♦గలఁడు! విక్రమమునకును బలంబునకుఁ ద♦గినవిధమున
నీతఁడు లంకలో ♦ నెంతయు వనభంగముఖకార్యములఁ జేసి ♦ మోదమలర

---

1 యథావదభిభాషితమ్-అనిమూ. 2 ఇట "మ" అనునది గాయత్రియందుఁ బదునేనవ యక్షరమని తెలియునది. 3 అన్యత్ర గరుడాద్వాయోః-అనిమూ. గరుడవాయూ మిళిత్వాత రేతాం అయం త్వేక ఏవాతరదిత్యర్థః-అనివ్యాఖ్య.

తే. భృత్యకార్యంబొనర్చెను ♦ [1]విభునియాజ్ఞఁ
బొందకయె న్యాయమే యిది ♦ పోలినట్టి
పనిని గొప్పదిగాఁ జేసెఁ; ♦ దనవిభుఁ డతి
దుష్కరక్రియఁ జేయ భృ♦త్యునిని బనుప. ౭ 6

క. పని దానిఁ జక్కనొనరిచి, తనవిభునందున్నప్రీతిఁ ♦ దత్ప్రియకృత్యం
బును నింకఁ జేయు నెవ్వఁ డ,తని [2]నుత్తమభృత్యుఁడంచుఁ ♦ దజ్ఞు లనిరి నూ!.

తే. ఎవ్వఁ డుత్సాహశక్తుల ♦ నెసఁగి విభుని
యాజ్ఞ యైనట్టికార్యంబు ♦ నాచరించి
దాని కనుకూలమయి తన♦తేని కెంతొ
ప్రియమయిన వేఱుపనిఁ జేయ♦కయు మరలునొ. ౮ 8

క. అతనిఁ మధ్యమభృత్యుని, మతియందును నట్టిఁడుగ నె ♦ మాన్యులు మును స
న్నుతిఁ జేసి; రెట్టిభృత్యుఁడు, నితరములగు కృత్యవితతి ♦ నెన్నక మదిలోఁ.

ఆ. తా సమర్థుఁడయ్యు ♦ ధరణీశుకార్యం బ,తనిమహాజ్ఞ నొంది♦యును నొనరుప
కుండు నధమభృత్యుఁ ♦ డుర్వి నాతండని, యార్యులంద్రు;పవను♦నాత్మజుండు.

క. తనకానతి యిచ్చినయా, పనినంతయుఁ జేసి పతికిఁ ♦ బరమప్రియమా
వనభంగాదికకృత్యం, బును జేసెను సాధుసుగుణ♦ముల నలరుటచేఁ. ౧౦ 11

క. [3]అని నవజయమును గని బల,మునకుఁ లాఘవము గల్గు♦పోలిక కృత్యం
బును జేయక సుగ్రీవున, కనుపమసంతోష మొదవు♦నట్లుగఁ జేసెఁ. ౧౦౪

క. మరుదాత్మజుఁ డిటు లంకం, దగుణిం గని వచ్చుటను ని♦తాంతము నేనుఁ
[4]బరమబలుం డగునాసో,దరుఁడుఁ మద్వంశభవులు ♦ దారుణభంగిఁ. ౧౧

తే. [5]అవమతికి నోర్వఁజాలక ♦ యాత్మహత్య
చేసికొనకుండ ధర్మసం♦స్థితిని గాంచు
వారమైతిమి; ప్రియతమ♦వార్త లిట్లు
పలుకుచున్నట్టి యీగాలి♦పట్టి కిపుడు. ౧౨ 14

క. అనురూపమా ప్రియంబును, నొనరుపకున్నాఁడ నెడఁ ♦నురుతాపము నా
మనమును దీనత్వంబును, గనఁ జేయుచునున్న; దిట్లు♦గా నీతండుఁ. ౧౨౪ 15

క. మాయసువుల నిలిపెను; దమి, నీయార్యునకితని కిప్పు ♦ డేను బ్రతికృతిం
జేయందగు కాలం బిది,గో యరుదుగ వచ్చె నీఁద♦గును నేమైనఁ. ౧౩ 16

---

1 అనియుక్తప్రకృతకార్యానుకూలకార్యాంతరకరణేనాపి మహాత్కార్యమ్ సంపాదితమ్-అని వ్యాఖ్య. దీనిభావమే యిట సూచితము. 2 తమాహుః పురుషోత్తమమ్-అనిమూ. 3 న చాత్మా లఘుతాం నీతః-అనిమూ. రాక్షసైర పరాజితత్వాత్-అనివ్యాఖ్య. 4 లక్ష్మణశ్చ మహాబలః - అనిమూ, 5 ఇందువ్యాఖ్యాభిప్రాయ మున్నది.

ఆ. [1]ఏమి యొసఁగువాఁడ ♦ నెల్లయర్థంబుల, నిడినఁ దాపమాఱు♦నే యొసంగ
నరయుచున్నయట్టి♦యాలింగనం బిదె, యఖిల మొసఁగినట్టి ♦ దగును గాక.

క. అనిపలికి రాఘవుఁడు తమిఁ, దనయంగములెల్ల సమ్మ♦దంబున నిక్కన్
జనకజఁ గని పనిసాధిం,చినయమ్మహితాత్ము హనుమఁ ♦ జేర్చెఁ గవుఁగిటన్.

క. మనమున రవంతధ్యానం, బును జేసి రఘూత్తముండు ♦ పూనికఁ దగునా
వనచరపతి సుగ్రీవుఁడు, వినుచుండఁగ నిట్టులనియె ♦ వే పవనజుతోన్. ౧౫

క. వనరాశి దాఁటి లంకం, గని యందుం జొచ్చి సీతఁ ♦ గాంచితి విటు లి
ప్పని చక్కఁగ నెఱవేఱెను, వనరాశిం దలఁచుకొనిన ♦ వాయుతనూజా!. ౧౬

క. మన మెంతో విషాదంబును, గనుచున్నది మరలఁ; దగ న♦గాధజలములన్
దనరుచు దుష్పారంబై, వనరాశి చెలంగుదాని ♦ వనచరులెల్లన్. ౧౭ 21

తే. ఒక్కటిగఁ జేరి చక్కఁగ ♦ నుదధిదక్షి
ణతట మేలాగుపొందనో; ♦ నాకళత్ర
మునకు సంద్రముదాఁటి వ♦చ్చునటు లిచటి
వార్త తెల్పఁగఁబడియె, నీ♦వనచరులిఁక. ౧౮ 22

క. సరిదధిపతి నేలాగునఁ, దరియింతురు? దానికెట్టి♦తంత్రము గలుగున్
బరికింపఁ దోఁపదే; యని, యరిసూదనుఁ డతులబాహుఁ♦డగు రాఘవుఁడున్.

క. హనుమంతుఁ గాంచి పల్కుచు, వనటం గుందుచును జాల♦భ్రాంతుండగుచున్
మనమునఁ జింతించుచు నుం,డెను గృత్యం బే దటంచు ♦ నేర్పు చెలంగన్.

ఒకటవ సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

సుగ్రీవుఁడు రామచంద్రు నాశ్వాసించుట.

క. అంతట దశరథనరపతి,కాంతునితనయుండు మోద♦కలితుండగుచున్
గాంతావిషయశ్రవణా,త్యంతవిషాదమును బొంద ♦ నగచరవిభుఁడున్. ౫

క. లలితగుణాకరుఁ డౌటన్, బలికెన్ రాఘవునితోడఁ ♦ బటుశోకంబుం
దొలఁగింపఁ జేయువాక్యం,బులతో; వీరాధివీర! ♦ భూపలలామా!. ౧ 23

ఆ. ప్రాకృతుండువోలెఁ ♦ బరితాపమొందెద, వేమి! నీవు మానుమీ♦ యింక దీని
ధరఁ గృతఘ్నుఁడైన ♦ నరుఁడు సౌహృదమును, వదలునట్లు దీని♦వదలు మనఘ.

సీ. జనకజవృత్తాంత♦మును శత్రునిలయంబుఁ దెలిసినపిదప నీ♦తీరున వగ
నొందఁ గారణమ దే♦మో రాఘవా! నాకుఁ దోఁపకయున్నది; ♦ భూపతిలక!

---

1 ఏష సర్వస్వభూతస్తు పరిష్వంగో హనూమతః-అనిమూ. ఇట వాఖ్యాభిప్రాయము సంక్షి
ప్తమని తెలియఁదగు.

[1]యాగామిగోచరం♦బగుమతి యలరంగ నీతిశాస్త్రంబును ♦ నేర్చి ప్రాజ్ఞుఁ
డవయియుఁబండితుఁ♦డవయియుఁదగుదువుగనుకశోకముమాను♦మనఘ! యోగి

తే. పరమపురుషార్థదూషణ♦పరతఁ గాంచు
బుద్ధివిడనాడునట్లు నీ♦భూరిపౌరు
షమును దూలించుపాపాత్మ♦కమగునిట్టి
బుద్ధి విడనాడవయ్య యో♦పురుషవర్య!. ౮ 28

చ. వననిధి నెట్లుదాఁటనగు ♦ వాసవశత్రునికేతనంబు నే
యనువునఁ గాంచనౌననెడు♦నట్టితలంపును మానవయ్య! న
క్రనికరసంకులంబయిన♦కంధిని దాఁటుదు మేము పూన్కిమైఁ
జని యలలంకకోటలను ♦ జయ్యన నెక్కుదు మంత రావణున్. ౯ 29

క. అనిమొన వధియింతుము; కాఁపునఁ దాపము మానవలయు ♦ బోదలెడుశోకం
బున మది వ్యాకులమై దాఁనిన యుత్సాహంబు చెడును ♦ నృపశార్దూలా!.

తే. దాన దైన్యంబు గలుగు న♦ద్దానివలన
నర్థములు చెడు నన్నియు ♦ నంతెకాక
వ్యసనమును సంభవించు; స♦హాయ మేమి
యున్నదని చింతఁబూనకు ♦ మో! మహాత్మ!. ౬ 31

క. శూరులు సమర్థులగుహరి, వీరులు యోధాధిపతులు ♦ వేవురు గల రా
వీరులు త్వత్ప్రియమునకై, ఘోరాగ్నిం జొరఁగ నూలుకొ♦నుచుంద్రు, విభూ!.

క. ఇది యెటు తెలిసె ననన్ సమ్మద మొందుచు నున్నవీరి♦మాటలవలనన్
విదితంబే; దృఢతర్కం, బునయించెద నాఘనమున ♦ నోరఘురామా!. ౭౫

ఉ. పౌరుషమూని నేను దృఢ♦పాపమొనర్చినరావణాసురున్
నీరిపుఁ జంపి జానకిని ♦ నీకడకున్ గొనివచ్చునట్టు లో
భూరమణా! మనోదృఢము ♦ పూని ననుం బురికొల్పఁగాఁ దగున్
వారిధియందు సేతువును ♦ బాగుగఁ గట్టెదునట్టు లాదటన్. ౯ 34

మ. దనుజాధీశ్వరుపత్తనంబుఁ గనుచం♦దం బెట్లు సిద్ధించునో
యనఘా! యాగతి నుత్సహింపుము త్రికూ♦టాఖ్యాద్రిశృంగంబునన్
గననై చెల్వగులంకఁ గాంచఁగనె యా♦క్రవ్యాదపర్యుండు చ
చ్చినయట్లే మది నిశ్చయింపఁదగు నో♦శ్రీజానకీనాయకా!. ౧౦౫ 35

క. వరుణాలయమాచు భయం, కరమై తనరారునట్టి♦ఘనవారిధిలో
గురుతరసేతువు గట్టక, తరమే సేంద్రామరాళి ♦ తత్పురిఁ జూడన్. ౧౧౫ 36

ఆ. [2]దనుజపత్తనంబు♦దాఁక సేతువు గట్టి, నట్టితతని వనచ♦రాళి యిద్ది

1 మతిమాం చ్ఛాస్త్రవి త్ప్రాజ్ఞః పండిత శ్చాసి రాఘవ-అనియూ. మతిప్రాజ్ఞముఖ్యశబ్దము లకు వ్యాఖ్యకర్తలు వ్రాసినయర్థ మిట వివృతము. 2 జిత మిత్యుపధారయ-అనియూ.

జలధి దాఁటిపోయి ♦ జయము గాంచినదని తలఁపవలయు వేయి♦పలుకులేల.

క. వనచరులు వీరు స్వేచ్ఛం, గొనఁగల రేతనువునైనఁ ♦ గొంకరు యుద్ధం
బున శూరులౌట [లంకన్, దనుజులతోఁ బెఱికి తేఁగఁ♦దగుదురు శక్తిన్.]

క. మనుజేశ! దుఃఖనిరతిన్, గనుచున్ సర్వార్థనాశ♦కంబయి తగు బు
ద్ధిని దీని వదలుమా! జగ,మునఁ బురుషునివిక్రమంబు ♦ పోవు వగవఁగన్. ౧౪

తే. ఓమహాప్రాజ్ఞ! పౌరుష ♦ మూనియుండు
పురుషుఁ డిక్కాలమున దేనిఁ ♦ బూనియుండ
వలయునో యట్టిధైర్యంబుఁ ♦ బౌరుషంబు
నాశ్రయింపుము మనకార్య ♦ మగు ధ్రువంబు. ౧౫ 40

సీ. శూరులు త్వద్విధుల్ ♦ పూరుషులు మహాత్ము లగపడువిషయమం♦దైన నాశ
మొందినవిషయంబు♦నందైన దుఃఖంబు నొందఁగాఁ దగ దట్టు ♦ లొంద నద్ది
సర్వార్థములకు నా♦శకమగు; నీవన్న మతిమంతులందును ♦ మాన్యతముఁడ
వఖిలశాస్త్రార్థంబు♦లందుఁ బండితుఁడవు నాయట్టిసచివుల♦సాయ మూని

తే. పగతునిం జంపు మిప్పుడు ♦ పార్థివేంద్ర!
యనిని విలుదాల్చి నీవుండు♦నపుడు మ్రోల
నిలువఁ జాలినవాఁడును ♦ గలఁడె ముజ్జ
గముల దీపము చేఁబూని ♦ కలయ వెదుక. ౧౬ 41

క. వనచరులెల్లరు చేయం,గను దగునీపని రవంత♦గాని వినాశం
బును బొందలేదు; దుస్తర,వననిధిఁ దరియించి వేగ ♦ వారిజనేత్రన్. ౧౭ 42

క. కనఁగలవు రాఘవా! నీ,మనమున నీవఱకుఁ గలయ♦మంగళకరమా
పెనువగ నిఁక విడువుము క్రుధఁ, గొనఁదగు నిశ్చేష్టులైన♦క్షోణీశు లిలన్. ౧౮ 4

తే. విగతభాగ్యులె యగుదురు ♦ వినుము కోప
మూనువానిని గని భీతిఁ ♦ బూనుచుందు
రెల్లవారును మముఁ గూడి ♦ యెంతొ భీతి
కరుఁడు నదులకుఁ బతియు నౌ♦కడలిఁ దాఁట ౨౦ 44

తే. ఏయుపాయము తోఁచునో ♦ యింక దాని
సూక్ష్మబుద్ధి విచారింపు; ♦ చొరఁగరాని
కడలి నాసైన్య మెల్ల నొ♦క్కటిగఁ గూడి
దాఁటె జయ మొందెనని మదిఁ ♦ దలఁపవయ్య. ౨౧ 45

చ. విను మిఁకఁ గామరూపులయి ♦ విక్రమసంపద సంగరంబునం
గని తనరారునీకపు ల♦ఖండశిలాతరువృష్టిచేత నా
దనుజులఁ జంపువారు సుము!♦ దప్పక యెట్టిటులో యపారమౌ
వనధిని దాఁటువార మని ♦ వైరియుఁ జచ్చెనటంచు నెన్నుమా!. ౨౩ 46

క. పలుమాటలేల విజయము, గలుగును దప్పక యె శుభము ♦ గల్పింపంగాఁ
గలిగిననిమిత్తములు తోఁచె లలిఁ హర్షంబు మదిని ♦ జెందెదునాకున్. ౨౮౫

రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - వ సర్గము.

రాముఁడు లంకానగరదుర్గాదులరీతి నడుగ హనుమ వివరించుట.

క. కాకుత్థ్సుం డగురాఘవుఁ, డాకపినాయకుఁడు మిగుల ♦ ననువునఁ బలుకన్
బ్రాకటసారజ్ఞుండగు, టాకర్ణించుచు గ్రహించి ♦ హనుమకు ననియెన్. ౧

ఆ. తపముచేతఁగాని ♦ తగ సేతుబంధంబు,వలనఁగాని కడలి ♦ జలవిహీన
ముగ నొనర్చిగాని ♦ మొనసి సంద్రము దాఁటఁ, జాలువాఁడ నెట్టి♦సరణినైన.

క. హనుమంతా! దుర్గమముగఁ, గనఁబడులంకాపురికిని ♦ గలదుర్గాళుల్
వినిపింపు మెన్నియుండునొ, ఘనసేనాపరిమితియును ♦ గణుతింపఁ దగున్. ౩౫

తే. ద్వారరక్షణకృత్యమే♦భంగిఁ జేయఁ,బడుచునుండునొ పురమును ♦ భద్రరీతిఁ
గాఁగ నెన్నెన్నిరీతులు♦గా నదెట్టి, పరిఖలాదిగ సాధన♦పటలి తగునొ. ౪ 51

చ. దనుజులగేహముల్ తెలియఁ ♦ దప్పక చెప్పుము వింటి ముందె; నై
నను గనినట్లు దానిని వి♦నంగను గోరెద; లంకలోనఁ గ
ల్గినయవి యెల్లఁ గాంచితివి ♦ లీలఁగ నున్నవి యున్నయట్లె గా
వున నటు లే వచింపు [1]మిఁక ♦ బుద్ధివిలాసము నొంది యుండుటన్. ౫ 52

క. అనియడిగిన రాఘవుని వ,చనమును విని [2]వాక్యవిదులఁ ♦ జతురుండగు నా
యనిలకుమారుఁడు రామున, కనియెను; శ్రీరామ! లంక♦యందలిగుఱుతుల్.

సీ. ప్రాకారపరిఖాది♦పరికరనిర్మితి, దానిచే రక్షింపఁ♦దగు విధమును,
బలములు దానిఁ గా♦పాడురీతియు, రాక్షసులకు రావణునిపైఁ ♦ గలుగుభక్తి
యును, రావణాసురు♦ఘనతేజమున లంకకొదవినభాగ్యంబు; ♦ నుదధిఘోర
తరశక్తియును, బుర♦వర మగులంకలో బలసముదాయవి♦భాగ, మట్లె

తే. వాహనాదులసంఖ్యయు, ♦ వరుస విన్న
వింతునని కపికులముఖ్యుఁ ♦ డెంతొ యాదృ
తిని వచించెను నీరీతి; ♦ దనుజులందు
సంతసంబున నుందు రే♦చింత లేక. ౭ 54

క. మత్తిల్లినకరిఘటలా,పత్తనమున నిండియుండు ♦ బహువిస్తృతిచే
నుత్తమమై కన్పట్టు ను,హాత్తరముగ రథవరములు ♦ నలరుచునుండున్. ౧౦

చ. దనుజులు గుంపులై యలర ♦ దారుణరీతిగ నుండుగుఱ్ఱముల్
వినుతికి నెక్కునుండురిపు♦వీరుల కయ్యది దుర్గమంబుగాఁ

---

1 సర్వదా కుశలో హ్యసి-అనిమా. 2 వాక్యం వాక్యవిదాం శ్రేష్ఠః-అనిమా.

గనఁబడుద్వారముల్ దృఢతఁ ♦ గాంచుచు నాలుగు చూడఁగాఁబడుల్
ఘనములుగాఁ గవాటములు ♦ గ్రాలును నాయసకీల లొప్పఁగన్. ౧౧ 56

[1]తే. గడియమ్రాఁకులు వానికిఁ ♦ గడువిశాల
ములుగ నమరుపఁబడియుండుఁ ♦ జెలఁగునవ్వి
విపులములుగాఁగ నందును ♦ విశిఖశిలల
వైచుయంత్రము లొప్పు దు♦ర్వారములయి. ౧౨ 57

క. పరబలము లొక్కయెత్తున, నరుదెంచిన వాని వైచి ♦ యందుఁ జొరఁగనీ
కరుల మరల్చును నయ్యవి; సురవైరులు పెక్కుమంది ♦ శుంభచ్ఛ్రీన్. ౧౩

సీ. ద్వారంబులందొక్క♦సారి నూర్వురఁ జంపఁజాలి భయంకర♦సరణిఁ బొలిచి
నిశితాగ్రములు గ్రాల ♦ నిర్భరంబులునయి తగుపరిఘంబులు ♦ దారుణగతి
శతసంఖ్యలుగ శత్రు♦జాలంబు నడఁపంగనునిచియున్నారు; మ♦హోగ్రరీతి
నలరునాపురిచుట్టు ♦ హాటకప్రాకార మున్నతమై యొప్పు♦చుండు దుష్ప్ర

ఆ. ధర్షణముగ నం దు♦దారవైడూర్యవి,ద్రుమము లమలమౌక్తి♦కములు పద్మ
రాగములును బొదుగ ♦ రంజిల్లుభాగముల్,గలవు; దానిచుట్టు♦గడు బెడఁగయి.

క. సంతతశీతలసలిలా,క్రాంతములయి భీమములుగఁ ♦ గానంబడి యిం
తింతని చెప్పంగను రా,నంతటిలోఁతునఁ జెలంగు♦నట్టిపరిఖలున్. ౧౫ 60

క. మీనంబులు నక్రంబులు, గానంబడ వెలయుచుండు ♦ క్ష్మాపాలక! పెం
పూనినద్వారస్థలముల, దానిఁ జొరన్ మార్గములు ని♦తాంతము పృథుతన్.

సీ. పరిఖాళిమీఁదుగా ♦ సుసుచిరతరఫలకముల నిర్మింపఁగఁ ♦ గ్రాలునాల్గు;
వానిని నవ్వల♦వైచుటకును మఱి వలసినతఱి నమ♦ర్చను దగునటు
లున్నతయంత్రంబు ♦ లొగి నమరుపఁబడి యున్నవి రక్షించు♦నుగ్రదనుజు
లకు గృహంబులు విశా♦లములయి చాలుగావిరచింపఁబడినవి ♦ పరులబలము

ఆ. లెపుడు వచ్చునప్పు♦డెల్ల నాయంత్రంబు, లందుఁ గలుగుదారు♦బృందములను
జిమ్మివైచుఁగానఁ ♦ జేరలే రద్దాని,యంత్రము లవి కాచు ♦ నాపురమును. ౧౭

[2]క. విను మందుత్తరమార్గం,బున దారువినిర్మితమయి ♦ పొలుచునదియె చ
క్కనిరీతి దృఢ మకంప్యం,బునునయి కనుపట్టుదానిఁ ♦ బోల వితరముల్. ౧౮

క. కనకస్తంభంబులు పెక్కు నిలుపఁగాఁబడియె నవ్వి ♦ కుందఁగ నీకే
యనవరతము నామార్గం,బును గాచునగర్తలోనఁ ♦ బొలుచుచు మిగులన్.

క. దానిని గాపాడెడునా,దానవులకు నూతగాఁగఁ ♦ దగు వేదిక లె
న్నోనిర్మింపంబడియెన్;, భూనాథా! రావణుండు ♦ భూతభయదుఁడై. ౧౯

క. ద్యూతాదికములఁ గలఁగని, చేతం బలరారఁ దనదు♦సేనలఁ గనఁగా

1 తత్ర త్రే షూపలయంత్రాణి-అనిమూ. శరశిలాక్షేపకయంత్రాణి-అనివ్యాఖ్య. 2 ఏకస్త్వ
కంపో్య బలవాన్ సంక్రమ స్సుమహాదృఢః-అనిమూ.

నేతటి ప్రమాదమొందక, యే తా నని చేయఁగోరి♦యే యుద్యతుఁడో. ౧౯½

క. గిరిశృంగంబున నుంట న,గర మయ్యది యెక్కి పోవఁ♦గా సాధ్యం బె
త్తరుణమునఁ గాకయలరును, సురలకుఁ బో నలవిగాదు ♦ శూరప్రవరా. ౨౦

[1]చ. కనుఁగొన భీతిదం బగుచుఁ ♦ గానసపర్వతవారిదుర్గముల్
కనకవిశాలసాలపరి♦ఖామయమాంచును కృత్రిమంబుగాఁ
దనరెడుదుర్గ మిప్పగిది ♦ దానికి దుర్గచతుష్టయంబు పెం
పునఁ దగియుండు; దూరతట♦భూరిసముద్రపుయామ్యభూస్థలిన్. ౨౧ 68

క. పుర మయ్యది యున్నది సా,గరమును దాఁటుటకు నౌక♦గలమార్గంబే
యరయంగ లేదు వా ర్తలఁ, బరికింప నుపాయము కను♦పట్టదు రామా!. ౨౧½

క. జలమార్గము లంకకు ని,మ్ముల వెలసెడు; దేవనగర♦ముం బోలినని
స్తులపుర మది హయనాగం,బులచేతన్ నిబిడమగుచుఁ ♦ బోరఁ దగనిదై.

క. కనుపట్టు దుర్జయమునై, ఘనగిరిశృంగమున దుర్గ♦కలితంబయి వా
రినిబిడపరిఘావృతమై, కనఁ దగియుండును శతఘ్ని♦కలు యంత్రాళుల్. ౨౩ 71

ఆ. కుమతియైనదనుజ♦కుంజరుపురమును, గరము నలరఁ జేయు; ♦ క్ష్మాపతీంద్ర!
తూర్పుద్వారమందు ♦ దుష్టరాక్షసవీరు, లయుతసంఖ్యలుందు ♦ రమితబలులు.

[2]సీ. శూలహస్తులుగాఁగ ♦ శోభిల్లువారు, దురాధర్షులయి సంగ♦రాంగణమున
ఖడ్గంబులను బోరఁ♦గలవారు; దక్షిణద్వార మం, దిభ వాజి♦వరరథములఁ
గాల్బలంబులఁ గూడి ♦ కఱకురాక్షసు లొక్క, లక్షయున్నా రతు♦లప్రతాపు
లందలియోధు లో♦యవనీశ! పశ్చిమద్వారభాగంబున ♦ భటులసంఖ్య

తే. లక్షదశకంబు వార లె♦ల్లరును జర్మ
ఖడ్గధరులయి శస్త్రాస్త్ర♦గణము నెఱిఁగి
యుందు రయ్యుత్తరద్వార♦మందు న్యర్బు
దముగ లెక్కింపఁ దగినట్టి♦దనుజు లుంద్రు. ౨౭ 73

క. అందుం గొందఱు రథికులు, గొందఱు తురగాధిరోహ♦కులు నగుదు రిఁకం
గొందఱు నాగారూఢులు,గం దగి కులముఖ్యులగుచుఁ ♦ గడుఁ బూజితులై.

తే. అలరుచుంద్రు; దురాధర్షు♦లైనయసురు
లందు మధ్యమభాగంబు♦నందుఁ బెక్కు
వేలకొలఁదిగ నున్నారు ♦ వినుము వార
లెల్ల నొకకోటి యుందు ర♦హీనశౌర్య!. ౨౯½ 75

క. సంచారమార్గముల నే, మించినశౌర్యమున వేడ్క♦మిగులన్ రామా!
త్రుంచితిఁ బరిఘంబుల మా,యించితిఁ గాల్చితిని లంక♦నెల్లఁ దిరుగుచున్.

---

1 స్థితాపారే సముద్రస్య దూరపారస్య రాఘవ - అనిమూలము. 2 సర్వే ఖడ్గాగ్రయోధినః-
అనిమూలము.

సీ. *సాలంబులం బూన్కి ♦ గూలఁగాఁ ద్రోచితి నాల్గవపాలు దా♦నవభటులను
విక్రమాఢ్యుల యము♦వీటికిఁ బంపితి నేయుపాయంబున♦నేనిఁ గడలిఁ
దరియింత; మీావన♦చరులెల్ల నాలంక హతమొనర్చిరయని ♦ యవధరింపు
మంగదద్వివిదులు ♦ నాజాంబవంతుఁడు నల పనసులును సే♦నాపతియగు
తే. నీలుఁడును, మైందుఁడును గంధి ♦ లీల దాఁటి
పోయి పర్వతవనరాజి♦భూరిఖాత
వప్రతోరణయుతముగ ♦ భవనయుతము
గాఁగ లంకను నిటకుఁ దేఁ♦గలరు రామ!. ౩౩ 77

క. కావున మిగిలినకోఁతుల,తోనే పనిగలదు నీకుఁ ♦ దొందరగా నీ
సేనలలో ముఖ్యులకును, నానతి యిడి యరులఁ గెలువ♦నగు కాలంబున్.

క. పరికించి యంగదాదులఁ, బురికొల్పుచు లంక కరుగఁ♦బోలినరీతిన్
ద్వరపడి పయనము చేయుము, ధరణీశ! విచారమేల ♦ ధైర్యము గొనుమా!.

మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము.

రామాదులు కపిసేనలతోఁ బయన మగుట.

ఆ. సత్యవిక్రముం డ♦నవృశతేజుఁడునగు, రాముఁ డనిలతనయుఁ ♦ డేమి చెప్పె
దానినంతయు విని ♦ తగ నిట్టులనియెను;, భయదదనుజనగర♦వరముఁ గూర్చి.

క. తెలిసితివి గాదె దానిని, గలవిలపాటొందఁ జేసి ♦ కడురయమున నే
విలయంబు నొందఁజేసెదఁ, దలఁపుము సత్యమని దీని ♦ దర్పసమగ్రా!. ౨

క. అని సుగ్రీవునితో ని, ట్లనియెను నీలగ్నమందె ♦ యరుగం దగునం
చని తలఁచెద నాకాశం,బున నడుమన్ భాస్కరుండు ♦ పొలిచెం గంటే!. ౨½

క. ఈయభిజిల్లగ్నంబున, నే యరుగం దగును విజయ♦మే సిద్ధించున్
బాయక మధ్యాభ్రంబున, నీయుర్కుం డుండ జయము♦నే గల్గించున్. ౩½

ఆ. ఈముహూర్తమందె ♦ యేఁ జనుదునయేని
సీత నపహరించి ♦ చెలఁగుదనుజుఁ
డెచటి కేగఁజాలు ♦ నెత్తఁటి నైనను;
నొక్కయాతురుఁడు మ♦హోగ్రవిషము. ౪ 81

క. తానుగఁ గ్రోలి తదీయా,నూనజ్వాలలకుఁ జిక్కి ♦ నూఱువిధములన్
దా నలఁ జడిఁబడి యమృతము, గానంబడ దాఁకి ♦ గతసాధ్వసుఁడై. ౪½

క. జీవించునట్లు సీతయు, నావచ్చుట యాలకించి ♦ నన్ బ్రదుకంగాఁ

---

* బలైకదేశః క్షపితః-అనిమూలము. బలైకదేశః=సేనాచతుర్థాంశ ఇత్యర్థః- అనివ్యాఖ్య.

దా వేడ్కనొండు; నుత్తర, నా వఱలెడుతార యాది♦నంబునఁ జెలఁగెన్.
క. తారాబల మీదినమున, నారయ బాగున్న దెల్లి ♦ హస్త గదా! యీ
యారంభమునకు శుభదం, బౌ రయమున నేఁడె సేన ♦ లన్నియుఁ బూన్కిన్.
ఆ. బయలు వెడలునట్లు ♦ పాటింపుమీ యాజ్ఞ, శకునవితతి నాకు ♦ సాధురీతి
గానఁబడెడు దనుజ♦కాంతుని వధియించి, జనకుకన్యఁ దేఁగ♦లను నిజంబు. ౭
క. [1]నాదగు నేత్రంబదుగో, మీఁదుగఁ జలియింపఁ జొచ్చె ♦ మేలుగ దీనన్
నాదగు కోర్కి ఫలించును, గా దిఁక వ్యర్థమని తెల్పు♦కరణి హరివరా!. ౮
ఆ. కార్యకోవిదుండు ♦ కడుధర్మమతి రాముఁ, డాత్మవాక్యములను ♦ నావనచర
పతియు లక్ష్మణుండు ♦ బళిబళి యనుచుండ, మరల నినజుతోడ ♦ ముందలించె.
క. చనుఁగాక ముందు నీలుఁడు, వనచరు లోకలక్షసంఖ్య ♦ బలవంతులు వెం
టను రాఁగ మార్గదర్శన, మునకై; మనసీలుఁడు తన♦ముందటఁ దోఁపన్.
చ. ఫలములు మూలముల్ గలిగి ♦ పావనశీతలవారి కాననం
బులఁ దగి తేనెయుం దొరకు ♦ భూతలమార్గమునందు వేగ యి
బ్బలములతోడ నేగు; మిఁకఁ ♦ బాపమతుల్ [2]దనుజుల్ విషాదులం
గలిపి ఫలాళిమూలములఁ ♦ గ్రమ్మజలంబులఁ గ్రౌర్య మొప్పఁగన్. ౧౧ 92
ఆ. పాడుచేయుచుంద్రు ♦ ప్రాల్మాల కీవును, వార లట్లు చేసి ♦ బాధకలుగఁ
జేయకుండునట్లు ♦ చేసి కాపాడుమీ!;, దనుజ లోక్క వేళ ♦ దారుణగతి. ౧౨
క. వనదుర్గంబుల నిమ్నా,వనితలములఁ గాననముల ♦ బలముల మనలం
గని తలపడ నునుతురు గా,వున వానరు లంబరమునఁ ♦ బోయి నలుదెసల్.
క. పరికించి రిపులు కలరో, పరుగెత్తిరో యుండ లేదొ ♦ పరికింపఁ దగున్;
గరమున సారంబగు వా,నరబల మున్న యెడ నిల్వ ♦ న్యాయము సుమ్మీ
క. మనపూన్కి భయంకరమై, కనఁబడు నందఱును శౌర్య♦కలితులెయయి యి
ప్పుని సాగింపందగుఁ గద;, వనచరసింహులు లొగి వేలు ♦ వందలు గాఁగన్. ౧౪
తే. కలిసికొని భూరివారిధి♦కరణి నొప్ప
భయదసేనాగ్ర భాగంబు ♦ బలము మెఱయ
నట్లు నడిపించుకొని పోవ♦నగును జుమ్ము;
పర్వతాకృతి గజుఁడను♦భవ్యయశుఁడు. ౧౫ 97
క. బలమున నెంతయు నుర్విం, జెలఁగెడు గవయుండు శక్తి♦చేత గవాక్షుం
డలఘుతరదృప్తవృషభం, బులక్రియ సేనలకు ముందుఁ ♦ బోఁదగుఁ జుమ్మీ.
సీ. [3]ఎగిరెడువారియం ♦ దెల్లఁ దాఁ బెద్దయై తగుబుషభుండు స♦త్కాంతవిక్ర
మమునఁ జెల్వారుచు ♦ మనసైన్యదక్షిణభాగంబుఁ గాచుచు ♦ వచ్చుఁగాక;

1 ఊపరిష్టాద్ధి నయనం స్ఫురమాణ మిదం మమ-అనిమూ. 2 దూషయేయు ర్దురాత్మానః పథి మూలఫలోదకమ్-అనిమూ. దూషయేయుః, విషాది సేతిశేషః-అనివ్యాఖ్య. 3 యాతు వానరవాహి న్యా వానరః ప్లవతాంవరః-అనిమూ.

గంధగజంబట్లు♦గా దురాధర్షుఁడై జవమున నుతికెని ♦ జాలియున్న
గంధమాదనుఁడును ♦ గపిబలవాహుపార్శ్వంబును గాచుచు ♦ వచ్చుఁగాక;

తే. నేను నైరాపతము నెక్కి ♦ నిర్జరపతి
యేగునట్లుగ హనుమంతు ♦ నెక్కి బలము
లకు మహోత్సాహ మొట్టి క♦ల్గఁగను నడుమ
నరుగుదెంచెద మీకెల్ల ♦ నాత్మ లలర. ౧౯ 99

చ. *ధనపతి సార్వభౌమ మను♦దంతివరంబును నెక్కి పోవురీ
తిని యముఁ బోలులక్ష్మణుఁడు ♦ తీవ్రబలంబుల నొప్పునంగదున్
వినుతబలాభిరాముఁ బృథి♦వీస్థలి నున్నతశౌర్య నెక్కియే
చనియెడుఁ గాక; యీబలము ♦ శౌర్యమునం బరికింపుచుం దగన్. ౨౦ 100

సీ. భల్లూకపతి జాంబ♦వంతుఁడును సుషేణుఁడును, వేగదర్శియు ♦ ననెడు వీరు
ముప్పురును బలం♦బున నొప్పు ధూమ్రుండు బలముల వెనుకటి♦భాగమరసి
వచ్చుచుందురుగాక; ♦ వరశక్తి ననిపల్కు శ్రీరాముని వాక్యంబుఁ ♦ జిత్త మలర
వాహినీపతియయి ♦ వనచరపతియయి యలరెడు సుగ్రీవుఁ ♦ డాలకించి

తే. యాజ్ఞ నిడెఁ బయనంబు చే♦యంగ వారి;
కంత నని చేయునుత్సాహ ♦ మతిశయింప
వనచరుల్ కందరంబులఁ ♦ బర్వతశిఖ
రముల విడనాడి యేగిరి ♦ ప్రమద మలర. ౨౩ 101

క. వనచరపతియౌ సుగ్రీ, వునిచే లక్ష్మణునిచేతఁ ♦ బూజితుఁ డగుచున్
జనియెను దక్షిణదిక్కున, కనుపమధర్మమతియైన♦యారాఘవుఁడున్. ౨౪

క. వనచరులు శతము లక్షలు, గను గోటులు గాఁగ నొక్క♦గతి నయుతంబుల్
గను గూడి మత్తగజముల, యనువునఁ దన వెంట రాఁగ ♦ నరిగె నతండున్.

క. చనుచున్నరాము వెనుకొని, వనచరవాహినులు చనియె; ♦ వానరులు ముదం
బున ముదముఁ బట్టఁజాలక, యినతనయునిప్రాపుగల్గి ♦ యెగురుచు మిగులన్.

ఆ. గంతు లిట్టి వైచి ♦ గర్జిల్లుచున్ సింహ,నాదములను జేసి ♦ యావరమునఁ
బరుగు లిట్టి వాటి ♦ సురుచిరఫలములఁ, దినుచు మధువులాని♦తృప్తిఁ గనుచు.

చ. సురుచిరమంజరీనికర♦శోభితవృక్షము లిట్టి పెంపునన్
గరములఁ బట్టి యేగి రల♦కాలునిదిక్కున; కందుఁ గొందఱో
హరులు మదించి యన్యులను ♦ నార్భటిమీఱఁగఁ బైకినెత్తి రిం
కొరులను గొంద ఱుర్విఁబడ ♦ నుద్ధతిఁ ద్రోసిరి స్వేచ్ఛమీఱఁగన్. ౨౫

* అంగదే నైష సంయాతు లక్ష్మణ స్త్వంతకోపమః, సార్వభౌమేన భూతేశో ద్రవిణాధిపతి ర్యథా-అనిమా.

తే. త్రోయఁగాఁ బడి కొండలు ♦ త్రోసినట్టి
వారి నాక్షేపణము చేసి ♦ రీరసమున
శక్తిగలహారులుం దము ♦ తమఁ బడంగఁ
ద్రోసినకపుల మరలను ♦ ద్రోసి రట్టె. .౨౯ 107

క. వనచరులు రాఘవునిచెం,తను మన మారావణుని మ♦దంబున స్వేచ్ఛం
గనువానిఁ జంపి యందలి, దనుజులఁ జంపఁదగు నంచుఁ ♦ దమి గర్జిలుచున్.

క. చనుచుండి రంత వీరుఁడు, ఘనబలుఁడౌ ఋషభుఁడు, కపి♦కాంతుఁడు నీలుం
డును, గుముదుఁడు, పెక్కండ్రను, వనచరులంగూడిముందు♦వాహిని కెలమిన్.

క. అరుగుచు మార్గము నెల్లం, బరిశోధించుచుఁ జెలంగఁ ♦ బగవారికి భీ
కరులౌ రవిసుతలక్ష్మణు, లురుబలుఁడౌ రాఘవుండు ♦ నుగ్రకపివరుల్. ౩౧౪

క. పరివేష్టించుచు రాఁగా, హరిమధ్యమభాగమందు ♦ నరిగిరి; వీరుం
డురుబలుఁడునైన శతబలి, హరివరదశకోటియుక్తుఁ♦డై బలిమిమెయిన్. ౩.౨౪

క. *హరివాహినులను నొక్కఁడె, పరికించుచుఁ గాచుచుండె;♦బలముమెఱయు కే
సరిపనసగజులు నక్కుఁడు, హరిబలములు నూఱుకోటు ♦ లరుదేరంగన్.

తే. బలమునంతయు నొక్కపా♦ర్శ్వమునఁ గాచు
చుండి; రంతట నాసుషే♦ణుండు జాంబ
వంతుఁడును బెక్కుభల్లూక♦వరులు గొలువ
నినజు ముందిడుకొని వెన్క ♦ నేగుచుండి. ౩౮౪ 113

క. సేనాపశ్చిమభాగముఁ, బూనిక రక్షించుకొనుచుఁ ♦ బోయిరి; మఱి యా
వానరసేనాధీశుం, డై నిఖిలోత్పతనశాలు♦రం దాఘ్యుండై. ౩౫౪ 114

క. వీరుఁడునై తగునీలుం, డారయుచున్ నాల్గుదెసల ♦ హరిబలములఁ దాఁ
గారవమున రక్షించుచు, భూరిజవం బొప్పచుండఁ ♦ బోవుచు నుండెన్. ౩౬

సీ. ప్రజఘుదరీముఖుల్ ♦ రభసరంభులు ననువీరవానరవరుల్ ♦ వీరు నాల్గు
ప్రక్కలఁ దిరుగుచు ♦ నక్కడికపులను ద్వారపెట్టుచుం బోయి ♦ రురుగతులను
వానరవరు లట్లు ♦ బలములు వెలయంగఁ జనుచును దరులతా♦సముదయముల
నొప్పెడు సహ్యాద్రి ♦ నుర్వీధ్రవరమును వికసత్సుమంబుల ♦ వెలయునట్టి
తే. కొలఁకులఁ దటాకముల వనం♦బులను గనిరి
భీమశాసనుఁడౌ రఘు♦వీరునాజ్ఞ
కట్టె భయపడి భూరిసై♦న్య మది నగర
ముఖములను గొల్లఁగొట్టక ♦ మోదమలర. ౪౦ 116

క. ధ్వని మీఱఁగఁ బెనునాదం,బునఁ దగుగురుసాగరంబుఁ ♦ బోలి చనియె; తా

* అక్కర్చాతి బలః పార్శ్వమ్-అనిమూ.

మున కుల్లాసము గల్పిం, పను దత్పార్శ్వమున బాహు♦బలసంపన్నుల్. ౪౧

తే. వీరులై యొప్పు వనచరుల్ ♦ సారఘోట
కములు చోదితములయి వే♦గముగఁ బోవు
కరణిఁ బోయిరి; పురుషకుం♦జరులు రామ
లక్ష్మణానిలజాంగదుల్ ♦ లలితరీతి. ౪౨ 118

క. తమ్ముమ్రోయు గొప్పనక్షత్రములను గురుకవులఁ గూడు♦రవిచంద్రులు నా
నమలతనుప్రభలను నా, సముదయంబున వెలసి; రంత ♦ క్ష్మాపతివరుఁడై. ౪౩

క. నిరతంబు ధర్మమతియై, పరఁగెడురాముండు సహజ♦భానుసుతులుఁ త
న్నరుముదమునఁ బూజింపఁగ, నరిగెఁ దక్షిణముఁగూర్చి♦యాబలములతోఁ.

సీ. అంగదుపై నున్న♦యాలక్ష్మణుఁడు పరిపూర్ణకాంతుండయి♦పొలిచి స్మృతియుఁ
బ్రతిభయుఁ గలవాఁడు ♦ సతతధర్మాత్ముండుఁగావున హనుమపైఁ♦గ్రాలురాముఁ
గని పల్కె శుభవాక్య♦ములను నీవు వేగంబ రావణుఁ బొలియించి ♦ రావణాప
హృతయైన సీతను ♦ నేపునఁ గైకొని సఫలితార్థుఁడవయి ♦ సకలరత్న

ఆ. యుక్తయౌ నయోధ్యఁ ♦ గొప్పుమీఱఁగఁ బోవఁ
గలవు; భూతలాభ్ర♦తలములందుఁ
గలుగుశుభనిమిత్త♦ములు నీదుకార్యసి
ద్ధులను జూపుచున్న ♦ వొలసి రామ!. ౪౫ 121

క. అనిలుఁడు మృదువుగ హితముగ, ననుపమసుఖమునుశుభము♦నగపఱచుచు మె
ల్లన సేనవెంట వీచెడుఁ, గను మివిగో మృగపత్త్రి♦గణములు కూర్మిన్. ౪౬

తే. మధురనాదంబు లొప్ప ని♦ర్మలమనముల
నలరి శబ్దించుచున్న వీ ♦ యఖిలదిక్కు
లమలములుగాఁ జెలంగెడు ♦ నబ్జమిత్రుఁ
డమలకాంతుల వెలసెడు ♦ నార్య! యిపుడు. ౪౭ 123

క. శ్రుతినిలయుఁడైన శుక్రుం, డితరక్రూర*ఖగయోగ ♦ మిసుమంతయు లే
కతినిర్మలతేజంబున, హితఫలదుం డగుచు వెనుక ♦ నెసఁగెడు రామా. ౪౮

సీ. పరిశుద్ధులైన స♦ప్తమునులు కాంతుల నలరి దక్షిణదిశ ♦ కెలమిఁ బోయి
మరలుచు ధ్రువునకు ♦ సరిగఁ బ్రదక్షిణ మానట్లు తిరుగుచు ♦ నలరువార
లిక్ష్వాకువంశ్యుల ♦ కెల్ల కూటస్థుఁడై తనరి రాజర్షియై ♦ ఘనుఁడునౌ త్రి
శంకుండు మమత వి♦శ్వామిత్రనిర్మితసప్తర్షులం దున్న♦సాధుచిత్తుఁ

తే. డౌ వసిష్ఠునితోఁ గూడి ♦ యమలతేజ
మునఁ బ్రకాశించుచున్నాఁడు ♦ మనకుమేటి

* ఖగము=గ్రహము.

తారయైన విశాఖయుఁ ♦ గ్రూరఖచర
సంయుతయ గాక వఱలెడుఁ ♦ జారుకాంతి. ౫౧॥ 125

ఆ. నైరృతంబు దనుజ♦నక్షత్రమునగుమూ,లాఖ్యతారచెంత ♦ నలరుధూమ
కేతు వట్టి తాఁక ♦ నాతతతప్తమై, పీడనొందుచున్న ♦ దోడి రామ!. ౫౨॥

చ. దనుజవినాశనంబునకె ♦ తప్పక యీయది యిట్టులయ్యెఁ జా
పునకును సిద్ధమై తగిన♦భూతవితానపుఁదార యట్టివే
ళను నొకక్రూరఖేచరవి♦లాసమునం బరిపీడితం బెయీ
వనములు సత్ఫలావళుల ♦ భాసిలుచున్నవి చూడ విందుగన్. ౫౩॥ 127

క. జలములు రుచిదగ స్వచ్ఛం, బులునై యున్నయవి భూరి♦భూజవితానం
బులు కాలపుమర్యాదను, సులలితసుమగంధములను ♦ సొంపుగ నలరున్.

తే. [1]తారకామయసంగ్రామ♦ధరణియందు
నమరసేనలభంగి వ్యూ♦హములు గాఁగ
నున్న యీకపిసైన్యమ్ము ♦ లొప్పుచున్న
యవి మహీనాథ! శుభశకు♦నాళి యిట్లు. ౫౪॥ 129

క. కనఁబడుచున్నవి వీనిం, గని సంతస మొందియుండఁ♦గా నగు నని రా
మునితమ్ముఁ డన్న యూఱడఁ,గను బల్కెను; బిదప గొప్ప♦కపిబల మెల్లన్.

క. ఘననఖదంతాయుధములు, గనుఁగొనభీతిదములౌచుఁ ♦ గ్రాలంగా మే
దిని నావరించి పెలుచం, జనియెను; [2]వానరులహస్త♦చరణాగ్రములన్. ౫౭॥

క. జనియించినట్టిరజ మా, వనజాప్తునికాంతిఁ గప్పి ♦ భయదంబుగఁ గ్ర
మ్మెను లోకమునం దంతట;, వనచరసైన్య మది మిగుల ♦ భయదాకృతిగన్.

తే. జలదపటము లంబర♦తలముఁ గప్పు
నట్టు వనపర్వతాభ్రయు♦క్తాయతయగు
దిశను గలభూమినంతయు ♦ దివిరి యావ
రించుచుం బోయెఁ గనువారు ♦ సంచలింప. ౫౯॥ 133

చ. హరిపతిసేన లొక్కటిగ ♦ నందలియేఱుల దాఁటుచుండ ని
ర్భరగతి నీరు స్వేచ్ఛగను ♦ బాఱఁగఁ జాలక వ్యత్యయంబుగాఁ
దిరుగుచుఁ జాలయామడలు ♦ తీవ్రగతిం బ్రవహించె; నక్కపీ
శ్వరుభటు లందు స్వచ్ఛమగు♦వారిఁ జెలంగు సరోవరంబులన్. ౬౦॥ 131

క. [3]కని వానినడుమ దిగియే, చని రవ్వలి కఖిలభూమి♦జప్రతతుల నిం

---

1 దేవానా మివ సైన్యాని సంగ్రామే తారకామయే-అనియూ తారకామయే = తారకుఁడను
రాక్షసునియొక్క వధసమయమందు, బృహస్పతిపత్నియగుతారను జంద్రుఁడుకొనిపోయినప్పటియు
ద్ధమునందు అనియర్థము. 2 కరాగ్రై శ్చరణాగ్రైశ్చ వానరై రుద్ధితం రజః-అనియూ. 3 మధ్యేన చ
సుమంతాచ్చ తిర్యక్చా ధశ్చ సావిశత్-అనియూ.

డినకొండలు ప్రాప్తింపం,గ నష్టముగఁ జుట్టు దిరిగి ♦ కడచిరి వానిన్. ౧౧॥
క. సమతలములైన భూములు, తమకుం దోఁచినవు డెల్ల♦తావుల వ్యాపిం
చి మమత దాఁటిరి ఫలవం,తములగు వనములును దోఁపఁ ♦ దరువుల క్రిందన్.
క. ఫలములఁ దినంగఁ గోరుచు, మెలమెల్లనఁ బోయి రటన♦మీరజవమునం
జెలువారు నక్కపులు భూ,పలలాముని కార్యమునకుఁ ♦ బౌరుష మలరన్.
క. మనముల సంతస మొప్పం, గను నొకరికి నొకరు శౌర్య♦ఘనబలములరీ
తిని ముదముఁ జెప్పుకొనుచున్, జని రభియావనవిలాస♦జములగు చేష్టల్. ౧౪
తే. కానఁబఱచుచుఁ బోయిరి ♦ కాననచరు
లైన కపులొక్కకొందఱు ♦ పూని పఱచి
రొక్కకొందఱు పైకేగి ♦ రుక్కుమిగులఁ
గొంద ఱెంతయుఁ గిలకిలఁ ♦ గూసి రొకట. ౧౫॥ 189
ఉ. వానరు లొక్కకొంద ఱిల ♦ వాలములన్ వడిఁగొట్టి రంఘ్రిలం
బూనికఁ గొంద ఱుర్విపయిఁ ♦ బోరునఁ గొట్టిరి కొంద ఱందు భూ
జానిపిఱుందఁ బోవుచును ♦ క్ష్మారుహపర్వతరాజిఁ జేతులం
జానుగఁ జాఁచి నుగ్గుగను ♦ శౌర్యముమీఱఁ బగుల్చి రార్చుచున్. ౧౬॥
క. గిరిగోచరులగు వనచరు, లురుతరధరశృంగవితతి ♦ నుక్కు మెఱయఁగాఁ
బరికించి యెక్కి యార్చిరి, హరినాదము లొప్పఁ జేసి ♦ రందు మిగులఁగన్.
సీ. ఊరువేగంబుల ♦ నొక్కకొందఱు తీఁగజొంపంబులం గూల్చి♦రింపుమిగుల
మిఱికొంద ఱెగురుచు♦మలయుచు శిలలను దరువులఁ గైకొని ♦ సురుచిరముగ
నాడిరి భీతిదు♦లైనవానరభటు లందును శతసహ♦స్రాయుతములు
గాఁగఁ గోటులుగాఁగఁ ♦ గవిసి భూమిని సిరి యలరవ్యాపించిరు♦జ్జ్వలనికామ
తే. తేజ మలరంగ నాసేన♦దేవసేన, భంగి గొప్పదిగాఁ దగి ♦ ప్రభునిఁ గూడి
పట్టరానట్టిప్రీతిచే ♦ భాస్కరాత్మ, జాభిపాలితయయి యేగె ♦ ననవరతము.
చ. అనిపయిఁ గల్గునాసలను ♦ నందఱు వేగను పోయి రెప్డు సీ
తను జెఱనుండి ముక్తిఁగనఁ ♦ దా రొనరింతుమొ యన్న యాతురం
బున నొకయించుకైన మదిఁ ♦ బూనరు నిల్వఁగ; నిట్టు లేగుచున్
వనచరు లెల్ల వృక్షమృగ♦వారసమన్వితసహ్యభూధరం
బును మలయాద్రిఁ జేరి రొగి ♦ భూపలలాముఁడు రాముఁ డంతటన్. ౨౧॥
తే. మలయసహ్యాద్రులందును ♦ జెలఁగు నదుల
నిర్ఝరంబుల వనముల ♦ నెమ్మిఁ గనుచుఁ
గడచిపోయెను; గపులు మా♦ర్గమునఁ గల్గు
వకుళతిలకద్రుమములను ♦ భవ్యములను. ౨౩॥ 144
సీ. సింధువారాశోక♦చిత్రచూతంబులఁ గరవీరతిమిశవృ♦క్షములఁ బాడు
చేయుచుఁ బోయిరి ♦ వాయువేగంబుల నూడుగుచెట్లను ♦ నుగ్రరీతి

నలరు క్రానుగువృక్ష♦ముల జువ్విచెట్లను వటతిందుకంబుల ♦ వరుస మీఱి
జంబూకతరువుల ♦ సాగతరంబులౌ కడిముల నామల♦కములఁ ద్రుంచు
తే. చు వెసఁ బోయిరి; రమణీయ♦శుభ్రశిలల
యందు నల రారుబహువిధా♦యతివనతరు
వులు తదూరుజవంబునఁ ♦ జలన మొంది
వారిపైఁ బూలఁ గురిపించె ♦ గారవమున. ౨౬॥ 145

చ పరిమళముల్ చెలంగుతగు♦పాళిని మందసమీరుఁ డట్టె ని
ర్భరకుతుకంబు మీఱ భ్రమరంబులు పాడుచు వెంటరాఁగ సుం
దరసుఖ మిచ్చునట్లుగ ని♦తాంతముఁ దాఁకుచుఁ *జందనక్రియం
బరఁగుచు వీచె; ధాతుగణ♦భవ్యముగాఁ దగుసహ్య మయ్యెడన్. ౨౧ 146

తే. ధాతునిర్గత రేణుసం♦తానములను
వాయుజవఘట్టితంబయి♦వనచరగురు
వాహినిం గప్పె నెల్లెడ; ♦ భవ్యశిఖరి
యందుఁ దగుచున్న నె_త్తము♦లందు మిగుల ౨౯॥ 147

సీ. పుష్పించినమొగలి♦పొదలును దెల్లవావిలిచెట్లు మిక్కలి♦వేడ్కనించు
చు వసంతమునను బూ♦చుగురివెంకలుపూచిగంధపూర్ణములయి♦క్రాలుమొల్ల
పొదలును, జిరిబిల్వ♦సదమలతరువులు గంధపూర్ణాఖ్యవృ♦క్షములు కాన్గు
తసువు లిప్పలు మఱి♦వరమధూకంబులు స్ఫూర్జకప్రియకాఖ్య♦భూరుహములు
తిలకముల్ నాగముల్ ♦ దివ్యచూతంబులు ముచుళింద పాటల♦ములును గోవి
దారార్జున, కుటజ♦తరువులు శింశుపా తరువులు శాల్మల♦ధవమహీరు
హంబులు మఱియును ♦ నరుణకురవకముల్ హింతాళతిమిశంబు♦లెంతొవింత
గా నొప్పునసిరికల్ ♦ కడిమిచెట్లును నీలపుష్పగణాశోక♦భూరుహములు
తే. వరుణవృక్షంబు లంకోల♦తరువులు క్షితి
పద్మముల్ పూచియున్నయీ♦పరమతరువు
లెగురుచున్ దాఁటుచుం బోవు♦నెల్లకపుల
వలనఁ జీకాకుఁ గనియెను ♦ గలఁగి విఱిగి. ౧౪॥ 148

చ. సరసులు వాపికల్ మిగులఁ ♦ జల్లనినీరము నిండనుండ భూ
ధరమున నందు నొప్పి సత♦తంబును జక్కవపక్షు లెల్ల సుం
దరముగ నాడఁగా జలప♦తత్రిసమూహము క్రౌంచముల్ మనో
హరముగఁ గేళి సల్పఁగ మృ♦గావళు లెప్పుడుఁ గొల్చుచుండఁగన్.౧౬ 149

తే. భల్లుకంబులు సింగముల్ ♦ వ్యాఘ్రములును
సింహములు దుష్టగజములు ♦ చెలఁగుచుండ

* వాతి చందనశీతలః-అనిమూ.

భయదములుగా నెసంగుచుఁ ♦ బద్మకుముద
ములును సౌగంధికోత్పలం♦బులు వెలయఁగ. ౮౭½ 150

క. జలములఁ బుట్టెడుపుష్పం,బులు పెక్కులుమెఱయుచుండఁ♦బొలుచుచునుండెన్
గలఁచిరి కోఁతులు వానిని, బలుతావుల నందుఁ బెక్కు♦పక్షులు భీతిన్. ౮౮½

క. వనచరులం గని కూయిడె;, ననంతరము కీశవీరు ♦ లందఱు నాకొం
డను గలసరసుల స్నానం,బును సల్పి జలంబు లాని ♦ మోదము చెలఁగన్.

తే. కేళి సల్పి కొండొరులపై ♦ లీల నీళ్లు
చల్లుకొనుచును వానర♦వల్లభు లటఁ
బర్వతము నెక్కి మదమునఁ ♦ బ్రబలి యమృత
గంధములగు ఫలంబులఁ ♦ గందములను. ౮౯½ 158

క. మూలమ్ములఁ గుసుమమ్ముల, నోలిన్ వృక్షములనుండి ♦ యొక్కటఁ గొనుచుం
జాలం బ్రీతి భుజించిరి;, గ్రోలిరి తేనెలను మిగులఁ ♦ గుతుకం బలరన్. ౯౦

[1]క. సురుచిరమధుపింగళతను, ధరులగు నాకవులు మిగులఁ ♦ దత్పరులయి ని
ర్భరరీతి ద్రోణమాత్రము, పరమంబగు మధువుగల్లు♦పట్టుల నెల్లన్. ౯౦½

క. వ్రేలాడుచుండువానిన్, జాలఁగ బలములరఁ బట్టి ♦ సంతృప్తిగ భూ
పాలుండు కనం ద్రాగుచు, నాలంకకు నడచిపోయి ♦ రంతటఁ ద్రోవన్. ౯౧½

క. తరువుల విఱచుచుఁ దీఁగలఁ, గరముల లాగుచును గొప్ప♦క్ష్మాధరతతులన్
జరణములఁ బగులఁగొట్టుచు, నరిగిరి; కొందఱు మనోజ్ఞ♦మగు తేనియలన్.

తే. త్రావి మత్తిల్లి యఱచుచుఁ ♦ దగువిరహిత
ధరణిమీఁదను జనిరి కొం♦దఱు మహోగ్ర
తరువు లెక్కిరి కొందఱు ♦ తరువులపయి
నుండి దిగి; రిట్లు వానర♦యూధవరులు. ౯౩½ 158

క. అంతర మేమాత్రము లే, కంతటఁ జెలువారుచుండ ♦ నవని యదియు సం
క్రాంతపరిపక్వసస్యా,నంతవలెన్ వెలసెఁ నవ్వ♦నచరులతోడన్. ౯౪½ 159

క. సరసిజలోచనుఁడగు రఘు,వరుఁ డంత మహేంద్రశిఖరి♦వల్లభుఁ జేరెన్
దరువరభూషితమా న,గ్గిరిశృంగము నెక్కి విమల♦కీర్తి నృపుఁడు తాన్. 160

తే. దాశరథి యిట్లు లామహేం♦ద్రగిరిశృంగ
మెక్కి ఝషకూర్మనిబిడమై ♦ యుక్కు మిగిలి
యలరుసంబుధిఁ గాంచె; నా♦హారివరు లొగి
సహ్యమలయాద్రివరముల ♦ సరగ దాఁటి. ౯౬ 161

[2]క. క్రమమున నత్యంతభయం,బమరుల కైనను నొసంగు♦నట్టి ధ్వనుల మ్రో

---

1 ద్రోణమాత్రప్రమాణాని లంబమానాని వానరాః - అనిమూలము. 2 రామో రమయతాం శ్రేష్ఠః-అనిమూలము.

గుమహాబ్ధిచెంతఁ జేరిరి;, తమఁ బరరంజకులమేటి♦గాఁ దగునృపుఁడుల్. ౯౮

క. అనుజన్మని, సుగ్రీవుని, వనచరులం గూడి యద్రి♦వర్యము దిగి య
బ్ధిని జూచు వేడ్క నతులము,గను జెలఁగు తదీయతటముఁ ♦ గడువడిఁ జేరెన్.

క. అనిశము సమాసోత్థితభం,గనికరధాతోపలతల♦కలితం బగుచున్
బెనురూప మలరఁ దగు నా,వననిధితీరమును జేరి ♦ వనచరపతితోన్. ౯౯౪

క. పలికెను రాముం డిటు లో,జలజాక్షతనూజ! మనము ♦ సంద్రముదరికిన్
మెలమెల్లనఁ జేరితి మిదె, తలఁ పెయ్యది మున్ను తోఁచెఁ ♦ దగ నిట దానిన్.

తే. మరల నాలోచనము చేయు♦తరుణ మిదియె
నవలితీరంబు గానరా ♦ దరయ నింక
జలమయముగ నదీపతి ♦ సాగరంబె
కానఁబడియెడు, నుపమ లే♦క యిఁక దీని. ౧౦౧ 166

చ. అలవియె కాదు దాఁట బల♦మంతయును మనముల్ వసింపనో
జలనిధిచెంత నిందె, మన♦సైన్యము వారిధి దాఁటి యెట్లొ య
వ్వలిదరిఁ జేరుమంత్రమును ♦ వైళము చేయుట యుక్తమంచు నా
[1]యిలసుత దొంగిలింపఁబడి ♦ యేగుట విహ్వలచిత్తుఁడై తగన్. ౧౦౨౪ 167

సీ. ఆనందమే లేని ♦ యామహాబాహుండు రాముండు పలికె సం♦ద్రమును జేరి
యట సైన్యములు విడి♦యంగనో సచువార్తవిషయమై వనచర♦విభునిఁగాంచి
పలికె నిట్లని సైన్య♦ములు వేగ నీయబ్ధితటమున విడియంగఁ ♦ దగినరీతి
నాజ్ఞ చేయుము దీని♦యవ్వలిదరిఁ జూడనగు నెట్టు లట్టి యూ♦హల నొనర్చ

ఆ. నవసరంబు గల్గి♦నది యెవ్వఁడే గాని, తనబలంబు విడిచి ♦ చనఁగరా దె
చటికినైనఁ బౌరు♦షంబునఁ దగువన,చరులు తిరుగవలయు ♦ సరభసమున.

కవిరాజవిరాజితము:—

అరులు నిరంతర ♦ మంతరముం గన ♦ నయ్యయితావులఁ నుంద్రు కపీ
శ్వరులు జవంబున ♦ వారలరోయుచు ♦ వారలకృత్యము లెన్నఁదగున్;
నిరత మటంచును ♦ నీరజనేత్రుఁడు ♦ నెమ్మి వచించిన సూర్యజుఁడున్
వరతరుసంయుత♦వార్ధితటంబున ♦ వానరసేనల విడియించెన్. ౧౦౬౪ 169

[2] తే. జలధిచెంత వసించిన♦బల మది మధు
పాండుజలమయి సిరిగుల్కు♦రెండవజల
నిధివలెన్ భాసిలెన్; గపి♦నిచయ మబ్ధి
తటవనంబులఁ బొంది యు♦వ్యమ మలరఁగ. ౧౦౮ 170

---

1 సీతాహరణకర్శితః - అనిమూలము. 2 మధుపాండుజల శ్శ్రీమాన్ ద్వితీయ ఇవ సాగరః-
అనిమూలము.

క. వననిధియువ్వలితీరం,బును జేరం గోరుచు నట♦మోదమ్మున నుం
డెను; నావానరు లట దిగు,చునుండుయత్నములఁ బుట్టు♦శుంభద్ధ్వనియై.

చ. వననిధిభూరినిస్వనము♦ వారక మించి మహాత్తరంబుగా
వినఁబడె; భాస్కరాత్మజుఁడు♦ పేరుఁడు కావఁగఁ బొల్పుమీఱునా
వనచరసేనయుఁ ద్రివిధ♦భంగులుగా దిగి రాముకార్యమె
య్యన నెఱవేఱునట్టి ఘన♦యత్నము నేయఁగ నుండె నంతటన్. ౧౧౦

ఉ. వానరసైన్య మయ్యెడఁ, బ్ర♦భంజనధూతతరంగయుక్తమై
గానఁబడంగఁ గాంచుచు ని♦కామముదంబును బొందె; నంతటన్
దానవసేవితం బవలి♦త ట్టది యింతటిదూర ముండు నం
చేనరుఁ డైననుం దలఁప♦ నెప్పటి కర్హము గాక యొప్పుచున్. ౧౧౨ 173

క. వరుణావాసంబయి దు,స్తరమయి యక్షోభ్యమగుచుఁ♦ జండగ్రాహో
త్కరమయి సంధ్యల వృద్ధిం,బరఁగుట భీతికరమగుచు♦ వార్ధియుఁ జెలఁగెన్.

సీ. ఫేనౌఘముల నవ్వు♦విధమున నలరుచు నలలపొంగున నాడు♦నట్లు మెఱసి
చంద్రోదయమున వి♦శాలతలంబును నావరించుచు, ననే♦కాబ్జబింబ
ములు ప్రతిబింబితం♦బులు గాఁగఁ జెన్నారి [భంగాగ్రములచేత♦ భవ్యఫేన
చందనంబును దీయు♦చందంబునం బొల్చి శశి తనకరములఁ♦ జందనమును
తే. దిక్సీతంబినులకుఁ బూయు♦తీరునఁ దగఁ], జండపవమానవేగసం♦సక్తఘోర
నక్రతిమితిమింగిలసుగ♦ణంబు నగుచు, మణివిభాసురవిషధర♦గణయుతమయి.

చ. తనరుచు శింశుమారముఖ♦దారుణసత్వసమన్వితంబునై
కనఁబడుచుం జొరం దగక♦ క్ష్మాధరసంఘయుతంబునై పథం
బనునది లేక యాసురుల♦ కాకరమై చెలువారుచుండె; న
వ్వనచరు లాగభీరతర♦వార్ధిని జూచి విషాద మొందుచున్. ౧౧౬ 176

*క. తరియింప నెట్టులో యని, పరికింపుచు నుండి రంతఁ♦ బవనచలితదు
ర్భరభంగవితతి, నాగ,మ,కరయుతముగఁ బొంగి క్రిందు♦గాఁ బడుచుండెన్.

తే. రాత్రివేళను శీతక♦రప్రభాన్వి
తమయి భాస్వరజలమయి♦ దహనకణము
లెల్ల వ్యాపించియున్నట్లు♦ లెసఁగి కానఁ
బడుచు నుండును; మఱియు నం♦బరము నట్లె. ౧౧౭ 178

క. సురుచిరహిమజలయుతమై, పరఁగుచు నగ్నికణతుల్య♦భాసురతారో
త్కరకీర్ణంబై మెఱయును;, సరిద్విభునియందు నాగ♦సంతతు లొప్పన్. ౧౧౮

తే. ఆకసంబు మహాహిగ♦ణాయుతంబు
వనధిసురపథముల సుర♦వైరు లుండ్రు

* మకరైర్నాగభోగైశ్చ విగాఢా వాతలోళితాః-అనిమా.

భయదములు గాఁగ రెండును ♦ బరఁగుచుండు
నతిభయంకరములు రెండు ♦ నరసిచూడ ౧౧౯ 180

*క. కనుకఁ నంద్రము సురపథ,మును నన్యోన్యము సమత్వ♦మును బొందుచునుం
డను గాన వానిభేదము, కనఁబడకయె యుండు; నంతఁ ♦ గడలిజలంబుల్.

చ. కనఁబడె నాకసంబువలెఁ ♦ గంధివలెం గననయ్యె నాకసం
బును గడలిఁ సురత్నములు ♦ పోల్పుగ నుండును దారకాళియుం
గనఁబడునంబరంబునను ♦ గావున నయ్యవి రెండు భేదముం
గనకయె పొల్చె నవ్విధిని ♦ గాంచిన భేదము గానరాదు నూ!. ౧౨౦ 182

సీ. నీరదాళిక్రాంత♦నిర్మలాభ్రమునకు భంగమాలాక్రాంత♦వననిధికిని
భేదమే గనరాక ♦ వెలసెఁ; బరస్పరాహతములై యలలు భ♦యంకరముగ
భేరీనినాదంబు♦విధమున మ్రోగుచుండెను; రత్నములు జలం♦బును వేఁయఁగఁ
బటునావ మడరంగఁ ♦ బవనాభిహతమయి యేకమా నట్లును ♦ నాకసమున
కుద్గమించెడునట్టు ♦ లుగ్రకోపంబునుగొనియున్నయట్టులు ♦ కనుఁగొనఁబడి
తే. సలిలసత్వయుతంబయి ♦ శ్వసనజవస
ముత్థితతరంగముల దివి ♦ కొగిని బ్రాఁకు
నట్లు జల మెల్లఁ గలవిల♦మై చెలంగ
నతిశయోత్సాహమునఁ గని ♦ రబ్ధిఁ గపులు. ౧౨౧ 183

క. వనచరు లూర్మిధ్వనులఁ, ఘనముగఁ జేయుచుఁ జలించు♦గతి నున్నమహా
వనధిని దానిం జిత్రం,బునఁ గాంచిరి దాఁటువిషయ♦ములను దలఁచుచుఁ.

నాల్గవ సర్గము సంపూర్ణము.

---

౫ - వ సర్గము.

లక్ష్మణుఁడు శ్రీరాము నూఁఅడించుట.

క. సేనాపతి నీలుఁండను, బూనిక రక్షకులు వెలయ ♦ భూరిమహాబ్ధిఁ
గాననగు సౌమ్యతటమున, సేనల విడియించె నీతిఁ ♦ జెలువారంగఁ. ౧ 185

క. అంతట మైందద్వివిదులు, పంతంబున నాల్గుదెసలఁ ♦ బరికించుచుఁ గా
నంతయు భయమును సేనా,సంతతి పొందనటు తారు ♦ చరియించి తగఁ. ౨

క. కాపాడుచుండి; రంబుధి,దాపున నాసైన్య మెల్లఁ ♦ దమిఁ బొదలంగఁ
భూపతితిలకుఁడు రాముఁడు, దాపునఁ బార్శ్వమునఁ గొల్చు♦తమ్మున కనియెఁ.

క. జనులాడుచుండ్రు కాలము, చనఁగా శోకంబు గూడఁ ♦ జనునంచు; మహీ
తనయను గానని నాదగు, ఘనశోకం బట్లు గాక ♦ కడువృద్ధిఁ గనుఁ. ౪ 188

* సాగరం చాంబరం చేతి నిర్విశేష మదృశ్యత-అవిమా.

చ. జనకజఁ దెచ్చునట్టి ఘన♦శక్తిని గూడియు దుఃఖ మొంద నే
లనియెదవేమొ? దూరమున ♦ నాజనకాత్మజ యున్నదంచు నేఁ
గనుటయె లేదు శోకమును ♦ గాంతను రాక్షసుఁడే హరించె నం
చును వగ నొందలేదు విను! ♦ క్రూరత నాతనిఁ జంపఁ జాలుదుఁ. ౫ 189

*క. వనితను దేనేర్తును నో, యనుజా! యాసాధ్వి దా వ♦య స్సనుభవయో
గనియూఢి నొందకుండఁగఁ, జనుచున్నది వ్యర్థ మనుచుఁ♦జాలిఁ గనియెదఁ. ౬

చ. అని పవమానుఁ గాంచి జన♦కాత్మజ నా ప్రియురా లదెచ్చటం
గనునో నివాస మచ్చటికిఁ ♦ గ్రక్కునఁ బోయియె వీవు మంత నా
వనిత స్పృశించి నన్నను బ్ర♦భంజన! తాఁకుము దాన మేలు గ
ల్గును; సతి చంద్రుఁ జూడఁగను ♦ గోరిక నేనును జంద్రుఁ గాంచ దా
న నెలఁతఁ గాంచి నట్లగును; ♦ నాకొఱకై యటు సేయుమీ దయఁ. ౭

సీ. విపులభోగంబుల ♦ విడనాడి నా వెంట నడవికి వచ్చిన ♦ యట్టిసాధ్వి
తను రావణుండు బ♦ల్మిని గొనిపోవంగ వానిని గాల్ప ని♦ర్భరసుశక్తి
గలదియే యయ్యు న♦న్నలమిని గతిగాఁగ నమ్మి హా ప్రాణేశ! ♦ నన్నుఁ గావు
మని యేడ్చినట్టివా♦క్యము నామనంబునఁ, బలువుగ నాటి ని♦ర్భరవిషంబు
తే. ద్రావినట్లు మదంగసం♦తతిని గాల్చు
చున్నయది; మన్మథాగ్ని వి♦యోగదారు
వులుగఁ దచ్చింతయే జ్వాల♦వలెఁ జెలంగి
కాల్చుచున్నది రేయుఁబ♦గలు తనువును. ౮ 192

చ. నిను విడనాడి సంద్రమున ♦ నేను బరుండెద నట్లు చేయఁగా
ఘనముగ మండునీస్మరుఁడు ♦ కష్టముమీఁద దహించుఁగాని యిం
తని దహియింపలేఁడు; జన♦కాత్మజ నేనును నొక్కభూమినే
యనుజ! సమాశ్రయించినటు ♦ లౌఁగద, యిత్తఱి నిట్లొనర్చినఁ. ౯ 193

ఆ. వగలఁ బొగులుచున్న♦వాఁడను గాన నా
ప్రాణములను గావఁ ♦ బటుతరమగు
సాధనంబె యగును; ♦ శక్యమా బ్రదుకంగ
విరహ మొందు నాకు ♦ వేయునేల?. ౧౦ 194

క. జనకజ జీవించియె యా,దనుజపురంబందు నుంటఁ ♦ దమి వింటిని గా
వున నీళ్లులేనిభూమియుఁ, దనచెంతను సోదకముగ ♦ ధరణి చెలఁగినఁ. 195

తే. దాని సాయంబునఁ రవం♦తయు బ్రదుకును
గాంచినట్లుగ నేను జీ♦వించియున్న

* ఏత దే వానుశోచామి వయోఽస్యా హ్యతివర్తతే-అనియూ.

వాఁడ; సుశ్రోణి నుత్ఫుల్ల ♦ వారిజేక్ష
ణను మహీసుత నాప్రియ ♦ సిని దగంగ. ౧౧౪ 196

చ. అరుల జయించి యుజ్జ్వలము ♦ హేమహిమంబున నొప్పులక్ష్మి న
వ్వరుసను జూడ సంతసము ♦ వర్ధిలునో యటు లెవ్వు చూతునో
సురుచిరబింబతుల్యమగు ♦ శుభ్రతరోష్ఠము గల్గి పద్మమ
ట్లరుదుగ నొప్పుభూతనయ ♦ యాస్య మొకించుక పైకి నెత్తుచున్. ౧౨౪ 197

తే. ఆతురుండు రసాయన ♦ మానుభంగి
నేను నధరామృతం బెప్పు ♦ డానువాఁడ;
నాతలోదరి గౌఁగిట ♦ నదుమ నన్నుఁ
బటువులై తాళఫలరీతి ♦ బలసి కుఱియు. ౧౩౪ 198

క. ఒండొంటిఁ గలిసి ప్రీతిని, మెండుగఁ గల్పించు చనులుఁ ♦ మిక్కిలి వగచే
నుండెడు నాతనువును దమి, నిండంగా సోఁకునొక్కొ ♦ నే నెఱుఁగఁ జుమీ!.

క. నల్లనియుపాంగములచే, నుల్లసిలెడు భూమితనయ ♦ యుగ్రదనుజు లు
ద్వల్లీలఁ జుట్టుకొనఁగాఁ, దల్లడిలుచుఁ బతిగ నేను ♦ దనకుండంగన్. ౧౪౪

ఆ. నాథహీనమాడ్కి ♦ నవయుచున్నది గదా, కాచుదిక్కు లేక; ♦ కంజనేత్ర
జనకరాజపుత్రి ♦ సాధ్వి నాకును దశరథునికోడలునయి ♦ రక్కసు లోగి.

క. తనుఁ జుట్టుకొనఁగ వారలకును జిక్కి కృశించెదుఁ గద; ♦ కువలయహితు రే
ఖనియుతిని శరత్కాలంబున నీలాభ్రములఁ ద్రోసి ♦ పొంగెదు కాంతన్.

క. వెలువడుగతి నాసీతయుఁ, గలఁపఁగరానట్టి దనుజ ♦ గణముల నెల్లన్
బలువిడిని ద్రోసివుచ్చుచు, నిలుచునొ నాయెదుట నెపుడు ♦ నెమ్మి చెలంగన్.

*క. జనకజ స్వభావముననే, తను దేహయె దేశకాల ♦ తత్త్వమ్ములు మా
ఱినతఱి నుపవాసమునను, ఘనశోకమునను కృశించి ♦ కడుఁ బడలుఁ జుమీ!.

క దనుజేంద్రుఁడైన రావణు, ఘనవక్షంబున శిలీము ♦ ఖము నాటి మహీ
తనయ నదెప్పుడు నేఁ దో,డ్కొని రాఁగలనో యదెప్పు ♦ డు వగ లడఁగునో.

క. సురకన్యఁ బోలుసతి యా, ధరణిజ సోత్కంఠ యెవ్వు ♦ దగ నామెడ నా
దరమునఁ గౌఁగిటఁ జేర్చుచుఁ, బరమానందాశ్రువులను ♦ ద్వరగ విడుచునో.

క. తరుణీవిరహజమై భీ,కరమగు నీవగను నల్ల ♦ గా మాసినయం
బరమును విడుచువిధంబునఁ, ద్వరపడి విడువంగఁ దగిన ♦ తరుణ మది యెదో.

చ. అని సతిఁ గూర్చి సూక్ష్మమతి ♦ యయ్యినుఁ దా విలపించుచుండఁగా
వనజహితుం డహస్సు చన ♦ భానుర కాంతులు చల్లనొట నొ
య్యనఁ జనె నస్తశైలమున; ♦ కంతట లక్ష్మణుఁ డూఱడింప నా

---

* స్వభావతనుకా నూనం శోకే నా నశనేన చ, భూయ స్తనుతరా సీతా దేశకాలవిపర్యయాత్ -అనియు.

వనరుహపత్రనేత్ర బహు♦భంగుల నెంచుచు దుఃఖతప్తుఁ డ
య్యును దగ సంధ్యవార్చెను ర♦ఘూత్తముఁ డెంతయు భక్తిమీఱఁగన్. ౨౩

ఐదవ సర్గము సంపూర్ణము.

---

౬ - వ సర్గము.

లంకయందు రావణుఁడు మంత్రులతో నాలోచించుట.

చ. సురపతితుల్యవిక్రముఁడు ♦ శూరవరేణ్యుఁడునై మహాత్ముఁడౌ
మరుదధినాథనందనుఁ డ♦మానుషభీతిదకార్య మాత్మపూ
ర్వరమునఁ జేసిపోవఁ గని ♦ రావణుఁ డెంతయు సిగ్గు నొందుచున్
శిరమును సుంత వంచి యటఁ ♦ జేరినమంత్రులతోడ నిట్లనున్. ౧ 209

కం. వనచరమాత్రుండగు నా, హనుమంతుఁడు దుష్ప్రధర్ష♦మై తగు నాప
త్తనమును లక్ష్యము చేయక, తనధైర్యమువిూఱఁ జొచ్చి ♦ తాఁ గనె సీతన్.

సీ. చైత్యంబు నాఁబడు♦సమధికప్రాసాద మవనిపైఁ బడియెను; ♦ నాసురవరు
లెందఱో హతులైరి♦యీలంక యంతయుఁ గలఁపంగఁబడియె నొ♦క్కకపిచేత;
నిఁకమీఁదఁ జేయంగ♦నేది యుక్తంబగు? మనకెల్ల శుభ మేది? ♦ యొనరుపంగఁ
జక్కఁగా ఫలియించు♦సత్కార్య మెయ్యది? పలుకుఁడీ! చేసెద ♦ భద్రమెల్లఁ
తే. గలుగుఁ గావుత మీకును, ♦ బలయుతుండ
నైన నీకేల మంత్రమం♦చనెద రేమొ ?
*చిత్తబలమునఁ దగుయోగ♦సిద్ధు లంద్రు
విజయమూలము మంత్రమె ♦ వెలయు ననుచు. ౩ 211

కం. కనుకనె బలయుతులారా!, మనుజేంద్రునివిషయముననె ♦ మంత్రము చేయం
గను గోరుచున్నవాఁడను;, వినుఁడీ లోకమునఁ గనఁ ద్రి♦విధముగఁ బురుషుల్.
తే. ఉత్తములు మధ్య,మాధము ♦ లొప్పుచుంద్రు
వార లందఱుఁ గలిసియె ♦ వఱలుచుంటఁ
దెలియసాధ్యముగాదు వా♦రలగుణముల
దోషములఁ గాన నేఁ దెల్పు♦దును క్రమముగ. ౫ 213

సీ. మంత్రనిర్ణయమున ♦ మంత్రుల నిపుణులస్వహితకాంక్షులఁ గాని♦స్వసుఖదుఃఖ
సమభాగులై నట్టి♦సఖులను గాని హితమును గోరెడి స్వబాం♦ధవులఁ గాని
కూడి యాలోచించి ♦ కోరి చేయందగు కార్యము నడపుచుఁ ♦ గడఁగి దైవ
మునునమ్మియుండునో♦యనుదురుత్తముఁడని యాతని; నొకఁడె తా♦నగుచుఁ గార్య
తే. మును దలంచుచు నొక్కఁడె ♦ మనసుకొలఁది
దైవమును నాశ్రయించుచుఁ ♦ దగినకార్య

---

* మంత్రమూలం హి విజయం ప్రాహు రార్యా మనీషిణః-అనిమూ.

మును నొనర్చునొ యెవ్వఁ డా♦తనిని మధ్య
ముఁడని పలుకుదు రార్యులా ♦ మునులు తెలిసి. ౯౼ 214

చ. పురుషుఁ డెవండు దోషముల ♦ భూరిగుణంబుల నిశ్చయింప కా
పరముని నాశ్రయింపకయె ♦ పట్టినకార్యముఁ జేయువాఁడ నం
చరయక పల్కి కార్యమును ♦ నంతయుఁ దీర్ప నుపేక్ష చేయునో
ధర నధముం డటం డ్రతనిఁ ♦ దత్త్వ మెఱింగినపెద్ద లందఱున్. ౧౦౼ 215

క. పురుషు లిటు మూఁడువిధములఁ, బరిగణితులె యైనయట్లు ♦ పరిగణితములౌ
ధర మంత్రములు నటంచని, యరయందగుఁ జెప్పువాఁడ ♦ నవ్వానిగతుల్.

తే. మంత్రు లందఱుఁ గడు నైక♦మత్య మొంది
శాస్త్రమనుదృష్టిఁ గూడి యా♦సక్తితోడ
మంత్రమును దేని నెంతు రా♦మంత్ర ముత్త
మంబని తలంపఁబడు మహా♦మహులచేత. ౧౨౼ 217

తే. కార్యనిర్ణయవిషయమై ♦ కడఁగి మొదట
మంత్రు లన్యోన్యభేదముల్ ♦ మతములందుఁ
గలిగి తుద కైకమత్యంబు ♦ పొలయఁగూర్చు
రట్టిమంత్రము మధ్యమ ♦ మనఁగఁబడును. ౧౩౼ 218

తే. సచివు లందఱు తమభావ ♦ మచల మనుచు
దాని సాధింపఁ బూని వా♦దమును జేయు
చుందురో యైకమత్యంబు ♦ నొందుకోర్కి
యైన లేకుందునో యది ♦ యధమ మంత్ర. ౧౪౼ 219

క. మతిమంతులైన మీరు ని,యతిమీఱఁగఁ జక్క నెంచి ♦ యత్యుత్తమమై
హితమగుకార్య మిదంచని, గతసంశయులై యెఱింగి ♦ కడుఁ బూనికతోన్.

తే. నిశ్చయింపుఁడు తద్రీతి ♦ నేను జేయఁ
దగినవాఁడను; మనకు మం♦త్ర మిఁక నేల
మునిఁగిపోయిన దేమున్న ♦ దనెద రేమొ?
వేలకొలఁదిని వనచర♦వీరు లుండ. ౧౬ 221

క. మనపురముఁ జుట్టుముట్టఁగఁ, జనుదేరంగలఁడు రామ♦చంద్రుఁ డిటకు; ని
వ్వనధిని దాఁటి యదెట్టులు, చనుదేఁగలఁ డందు రేమొ? ♦ సహజయుతుండై.

*క. వనచరులును సుగ్రీవుఁడు, తనవెంటన్ రాఁగ సహజ♦ధైర్యము మెఱయన్
వనధిని నెండించియొ యిం,క నితరపథములనొ సుఖము♦గాఁ దరియించున్.

క. అని నాకుఁ దోఁచుచున్నది, పని యిది నేఁ జెప్పినట్లె ♦ ఫలియింపఁగఁ బ
త్తనమును వానరవీరులు, చనుదెంచియొ యుద్ధపెట్టు♦చందము గలుగన్. ౧౯౼

* సముద్ర ముచ్ఛోషయతి వీర్యేణాన్య త్కరోతివా-అనిమూ. అన్య త్సేతుబంధాదికం వా కరోతీతి-అనివ్యాఖ్య.

క. పురమును సైన్యంబుల నెక్కరణిని గీడొందకుండఁ ♦ గాపాడఁ దగున్
బరికింపుఁ డట్టియూహల, నరగున మీరెల్ల యుక్తి♦చతురులు గానన్. ౧౯

ఆఱవ సర్గము సంపూర్ణము.

---

౭ - వ సర్గము.

మంత్రులు రావణాసురునిఁ బొగడుట.

చ. దనుజవిభుండు రావణుఁ డు♦దగ్రబలుం డిటు పల్కఁగా బలం
బునఁ దగునాసురుల్ సుమతి♦పూర్ణులు గామిని నీతిబాహ్యులై
దనుజవరేణ్యుఁ గాంచి రిపు♦దర్ప మెఱుంగక యంజలుల్ తగం
బొనరిచి యాత్మపక్షమును ♦ బూని వచించిరి పొంగు నేడ్కలన్. ౧౪ 226

తే. రాజ! పట్టసశూలముల్ ♦ భ్రాజమాన,పరిఘయష్టులు శక్తులు ♦ పరఁగుచుండఁ
జాలసైన్యము మన కుండ ♦ నేల యీవి,షాద మొందఁగ నీ కిట ♦ శత్రుహరణ!.

ఉ. సేనలు నీకు నేల? యని ♦ సేయఁగ నొక్కఁడ వీవు చాలవే?
దానవనాథ! భోగవతి♦దాపున యుద్ధము సల్పి సర్పసం
తానము గెల్చి తీవు మును ♦ దర్పగవైరినివాసభూమియౌ
యాగవర్యశృంగమున ♦ యక్షసమూహము లెల్లఁ గొల్వఁగన్. ౩౪ 228

క. అలరారు కుబేరునితోఁ, గలహం బొనరించి దేవ♦కాండము మెచ్చన్
బలమున లోఁబడునటు లు,జ్జ్వలశౌర్యా! చేసికొంటి ♦ క్షణమాత్రమునన్.

చ. ధనపతి యాతఁడీశునకుఁ ♦ దద్దయు మిత్రుఁ డటంచు నెన్నికం
గనుచును లోకపాలుఁడయి ♦ గాఢబలుండయి యొప్పుచుండ నా
తనిఁ గడురోష మూని ప్రవి♦దారణమందు జయించి తీవు; య
క్షనికరముల్ వధించి కడ♦కం గొని కొందఱిఁ బట్టి యేఁచుచున్. ౫౪ 230

క. కారాబద్ధులఁ జేయుచు, నీరసమునఁ గలఁచి పుచ్చి ♦ యీపుష్పకమున్
గోరిక శివగిరినుండి వి,హారార్థము తెచ్చి తీ వ♦హార్యబలమునన్. ౬ 231

క. దనుజేంద్రుఁడైన మయుఁ డే,పునఁ బొల్చెడు నిన్నుఁ గాంచి ♦ భూరిభయంబుం
గని మైత్రిఁ గోరి భార్యగఁ, దనతనయ నొసంగె నీకు ♦ దానవనాథా!. ౭

సీ. వీర్యంబునన్ విఱ్ఱ♦వీఁగుచు నెవ్వరికైన జయింపంగ ♦ నలవిగాక
తనరారుమధువను♦దనుజుండు నీసహజాతయౌ కుంభీన♦సకు సుఖంబుఁ
గల్పించువాఁడు సం♦గరమున నీకును వశుఁడయ్యెఁ, బాతాళ♦వాసులైన
శంఖవాసుకులఁ ద♦క్షకునిని జటినిని గెలిచి వారల స్వవ♦శులను జేసి

తే. కొంటి; వో దీర్ఘబాహూ! య♦కుంఠశౌర్య!
యరినిషూదన! చూర్ణీకృ♦తాంగు లయ్యు

మరల లేవంగ బ్రహ్మచే ♦ మహితవరము
లంది యక్షయులయి బలా♦హార్యు లగుచు. ౯ 233

క. అతిశౌర్యంబున నిర్జర,వితతిని భయమునందఁ జేయు♦వీరులు నగు న
ద్ధతకాలకేయదనుజు ల,హితులయి తమబలము నెఱపి ♦ *యేకాబ్ద మొగిన్.

క. అని చేసి నీకు వశులై,రన నీ కేటి కిఁక భీతి; ♦ యసురేశ్వర! యెం
దును జూడరాని మాయలఁ, బనివడి నేర్చితివి పెక్కు♦భంగులు గాఁగన్.౧౧

క. [బలయుతుల లోకపాలురఁ, గలహంబునఁ గ్రోధ మొప్పఁ♦గా నోడింపం
గలిగితివి; శక్రుఁ గూడం, గలన జయించితివి పొల్పు♦గా స్వర్గమునన్]. 236

క. కరితురగరథపదాతులఁ, బరఁగెడుశూరులను భీమ♦బలసంయుతులన్
వరుణునితనయుల సంగర,ధరణిన్ గెల్చితివి నీ వు♦దారభుజాఢ్యా!. ౧౨ 237

సీ. కాలదండమె భయం♦కరమగు మొసలిగ శాల్మలిప్రముఖశ♦స్త్రములె వృక్ష
ములుగాఁగఁ గాలుని♦బలుపాశమే మహా♦తరతరంగాళిగాఁ ♦ దపనతనయు
భటులెనాగములుగఁ♦బరఁగు నాయమసైన్యసాగరమును జొచ్చి♦సంగరమున
యముఁ బాఱఁదోలి జ♦యంబును గొంటి; వాకదనంబునను లోక♦గణము లెల్ల

ఆ. వడఁకెఁ గాదె? యింద్రు♦వంటి విక్రమశాలు,రగుచు వీరులైన ♦ యవనిపతులు
ధరణి నెల్ల భూరి♦తరువుల మాడ్కి,ని, నిండియుండి రమల♦నీతివిదులు. ౧౫

తే. శౌర్యమున, సద్గుణమున, ను♦త్సాహమందు
ననిని రాముఁడు వారిలో♦న నెవరికిని
సముఁడు కాఁడు; మహీపాల! ♦ క్ష్మాపతులను
బరమదుర్జయులను నీవు ♦ బవరమందు. ౧౬ 239

క. ధరణికి బలియిచ్చితి విఁక, ధరణీశుం డీతఁ డెంత? ♦ తత్తఱపడ కో
సురవైరినాథ! యుండుము, పరిశ్రమము నీకు నేల? ♦ ప్లవగావళులన్. ౧౭

ఆ. అతులబాహుఁడైన ♦ యాయింద్రజిత్తొక్కఁ,డడరి చంపఁగల్డు; ♦ నాతఁ డీశు
గుఱిచి యజ్ఞ మొండు ♦ కోరిక నత్యుత్త,మము నొనర్చి దుర్ల♦భమగు వరము.

సీ. పరశివుకరుణచేఁ ♦ బడసెను గద? మఱిశక్తి,తోమర,మీన♦సంకులమయి
కీర్ణాంత్రశైవాల♦కీర్ణమై మదగజకచ్ఛపనిబిడమై ♦ కమ్రతురగ
మండూకసంతతి ♦ నిండి రుద్రాదిత్యభీకరగ్రాహని♦బిడము నగుచు
మఱియు మరుద్వసు♦మహితోరగంబయి హాస్త్యశ్వరథజలం♦బయి పదాతి

తే. పులినతలసంకులంబయి ♦ భూరిజలధి
వలె భయంకరమయి యున్న ♦ వాసవుబల
మునఁ బ్రవేశించి యింద్రుఁ గై♦కొని సురలను
గలవిలంపడఁ జేసి లం♦కకును దెచ్చె. ౨౧ 242

* త్రయా సంవత్సరం యుధ్వా-అనిమా.

క. పరమేష్ఠి యానతిఁ గొం,బరవృత్తులఁ జంపినట్టి♦వాసవు నీవుం
గరుణించి విడువ దేవో, త్కరవందితుఁ డగుచుఁ జొచ్చెఁ ♦ గాదె? దివంబున్.

చ తనయుని నట్టి శూరవరు ♦ దర్పసమగ్రునిఁ బోరి కంపుమా
వనచరసేనతోడ రఘు♦వర్యుని రూపడగించు క్షుద్రుఁడౌ
వనచరుఁ డొక్కరుం డిటకు ♦ వచ్చి తటాలున నిట్టియాపదం
బొనరఁగఁ జేసె దాన వగఁ ♦ బూనఁగ నేల సురారిపూజితా! ౨౪ 244

[1]తే. దాని నీమది నెంతమా♦త్రంబు నునుప
వలదు రాముని జంపంగఁ ♦ గలవు నీవు
శౌర్యమున బాహుబలమున ♦ సాటికాఁడు
నీకు రాముఁడు తలఁపుమా! ♦ నీమనమున. ౨౫ 245

ఏడవ సర్గము సంపూర్ణము.

---

౮ - వ సర్గము.

ప్రహస్తాదులు తమతమపరాక్రమముల రావణునితోఁ జెప్పుట.

క. అని రంత నీలజలదం, బనఁ బొప్పెడు రూపమలర ♦ నాహవశూరుం
డును సేనాధీశుఁడునయి, తనరు ప్రహస్తుండు పలికెఁ ♦ దగ నంజలితోన్. ౧

క. సురదానవగంధర్వులు, నురగపిశాచములు పక్షు ♦ లొక్కరు నిను సం
గరమున మార్కొనఁ జాలరు, హరులన నిఁక నెంత? దాన♦వాధిప! నీకున్.

క. మన మెల్లఁ బ్రమత్తులమై, మనకే మిఁక భయ మటంచు ♦ మది నమ్మిక నుం
డినతఱి హనుమంతుం డిటఁ, జనుదెంచి పరాక్రమంబు ♦ సలిపి కపటియై. ౨

తే. మనల వంచించి పోయె నో♦దనుజనాథ!
యట్లు లేకున్న నేను బ్రా♦ణాళిఁ దాల్చి
యుండ నావానరుం డిట ♦ నుండి బ్రదికి
యెట్లు పోనేర్చు? నాశక్తి ♦ యెఱుఁగుదు గద!. 3 249

క. [2]వననిధిపర్యంతంబుగఁ, గనుపట్టెడు భూమిఁ గల్గు♦క్ష్మాధరములయుం
దును వనములందుఁ గల యా, వనచరులం జంపువాఁడ ♦ భవదాజ్ఞ యయేన్.

చ. పురమును గాచుచుండెదను ♦ బూనిక నే నిఁకమీఁద, నీకు నా
తరుణిని దెచ్చినందులకు ♦ దాపరమైనమహాపరాధ మె
వ్వరుసను వానరోత్తముల♦వంక భయం బిడఁ జాలకుండెదుం
గరము ప్రమోదముం గనుచుఁ ♦ గాలము పుచ్చుము దానవేశ్వరా!. ౫ 251

---

1 హృది నైవ త్వయా కార్యా త్వం వధిష్యసి రాఘవమ్-అనిమూ. ఇటఁ దృతీయచతుర్థచరణముల నధికముగా రావణునన్నవము చేర్పఁబడుట ప్రకృతార్థపోషకమని యూహింపఁదగు 2 కరోమ్యవానరాం భూమి మాజ్ఞాపయతు మా భవాన్-అనిమూ.

చ. అన విని దుర్ముఖుం డనెను ♦ నట్టి సురారి మహాగ్రహంబునన్
వనచరుఁ డొక్కరుం డిటకు ♦ వచ్చి తిరస్కరణంబు నిట్లుగా
మనకును గల్గఁ జేసె నిది ♦ మాత్రము సైపఁగరాదు లంకనున్
దనుజవరేంద్రుసౌధమును ♦ దా నవమానము నొందఁ జేసెఁగా. ౬౪ 252

తే. అంతఁ బోవక శ్రీమంతుఁ ♦ డైన విభుని
నవమతింగనఁ బల్కె నీ ♦ యది క్షమింపఁ
దగదు సుంతయుఁ గాన ని ♦ త్తఱిని నేనొ
కఁడన చని వానరావళి ♦ గదుభయమున. ౭౪ 253

చ. వననిధిఁ జొచ్చినన్ నభము ♦ వారక దూఱిన నాగభూమికిం
జని యట దాఁగినన్ బ్రబల ♦ శౌర్యము పూని వధించి వత్తునం
చనియె; మహాబలుండగుచు ♦ నద్భుతశక్తిని వెల్గుచున్న యా
దనుజుఁడు వజ్రదంష్ట్రుఁడు ని ♦ తాంతము కోపరసంబు పొంగఁగన్. ౮౪ 254

తే. ఘోరమై మాంసశోణిత ♦ సారభూషి
తనుగుపరిఘంబుఁ గైకొని ♦ తా వచించె;
ననుజసుగ్రీవయుతుఁడయి ♦ యా దశరథ
తనయుఁ డుండంగ నానిశా ♦ తరుణమందు. ౯ 2:5

క. *మనపురికి భీతితో వచ్చినదీనుండైన హనుమ ♦ చేత నయినదే
మని యుగ్గడింపఁదగు నా, తనితో మన కేమిఫలము ♦ దయ కర్షుఁ డగున్.

చ. కనుకని నే నొకండనె ని ♦ కామజవంబునఁ బోయి లక్ష్మణున్
వనచరనాథుఁ గూడి తగు ♦ వానిని రాముని నీమహాయుధం
బున వధియించి వానరులఁ ♦ బొంకము మాపియె వచ్చెదం జుమీ!
దనుజవిభూ! మఱొక్కనుడి ♦ తప్పక చెప్పెద నాలకింపుమా!. ౧౧ 257

సీ. నాపల్కు నుచితమై ♦ నన్ గ్రహియింపు ముపాయకుశలుఁడె తాఁ ♦ బగఱ నెల్ల
నప్రమత్తుండయి ♦ యనియందు నుజయించుఁ గామరూపులు భయం ♦ కరతనులును
శూరులు భీమదృ ♦ ష్టులు నగు రాక్షసుల్ నిశ్చితస్వాంతులై ♦ నిర్భయముగ;
వేలకొలందిగా ♦ విమలమానవరూపములఁ దాల్చి యారామ ♦ మూర్తికడకు

ఆ. సంభ్రమంబు లేక ♦ సరగునఁ జని; రాముఁ
గని సహోదరుండు ♦ క్ష్మాపతియును
నైన భరతుఁ డనుపఁ ♦ గా నిటకే మెల్ల
వచ్చితిమి; మహాత్మ! ♦ సచ్చరిత్ర!. ౧౪ 258

క. [మరలి పురంబును జేరెదు, తరుణం బిది వచ్చె వేగ ♦ దయచేయఁ దగున్
బరమాదృతి] ననఁదగు; భూ, వరుఁ డంతట సేన విడిచి ♦ వైళమ పోవున్.

---

*కిం వో హనుమతా కార్యం కృపణేన తపస్వినా-అనిమా.

చ. మన మిటనుండి శూలముల ♦ మర్దనశక్తిని మించుశక్తులన్
ఘనగదలన్ శరావళిని ♦ గార్ముకఖడ్గములన్ ధరించి వే
చనుదము; వ్యోమమార్గమున ♦ సంఘముగా నిలుచుండి భీమశ
స్త్రనిచయవృష్టిఁ బ్రస్తరవి♦తానవుదృష్టి నిగుడ్చి శూరతన్. ౧౬ 260
క. వనచరుల వారి నందఱఁ, జనజేయుద మల్లధర్మ♦సదనంబునకున్;
మనపన్నినకృత్రిమమును, గనఁజాలక నమ్మినంత ♦ క్ష్మాపాలసుతుల్. ౧౭
ఆ. నీతిమాలి వార ♦ లాతలఁ దప్పక, ప్రాణములను విడువ♦రాక తప్ప;
దనియెఁ గుంభకర్ణు♦నాత్మజుండును వీరుఁ, డానికుంభుఁ డాగ్ర♦హమ్ము పొంగ.
క. తనవీర్యము గన్పడ ని, ట్లనియెను రావణుని గాంచి; ♦ యందఱు మీరిం
దు నిలిచి రావణుతో నే, పనిచేయక యుండ్రు గాక ♦ పనిపూని యుఁకన్.
క. చని నే నొక్కఁడనే రా,ముని లక్ష్మణు వనచరాళి♦ముఖ్యుని సుగ్రీ
వుని హనుమంతునిఁ దక్కన, వనచరుల వధించి వేగ ♦ వత్తుం జుండీ!. ౨౦
క. *అని పలికె; నంతఁ బర్వత,తనుఁడై తగు వజ్రహనుఁడు ♦ తా నాలుకచే
తను నోరు నాఁకికొనుచున్, దనుజేంద్రాదులను జూచి ♦ త్వర నిట్లనియెన్.
క. మీరెల్ల విగతసంభ్రము, లై రహి స్వేచ్ఛఁగొని పనుల ♦ నాత్మహితములం
గోరి యొనరించుచుండుం, డే రయమున నొకఁడ నేగి ♦ యెల్లరఁ గపులన్.
క. తినివైచెద నిశ్చింతలఁ, గనుమనముల మీర లెల్లఁ ♦ గని మధుపానం
బున నలరుమద్యమును నే,పునఁ ద్రావుచు స్వస్థులగుచుఁ ♦ బొంగెదు వేడ్కన్.
తే. ఆడుచుండురు గాక స♦హాయతఁ జని
వనచరాధిపు లక్ష్మణు ♦ హనుమ నంగ
దునిని రణదుర్జయుని రాఘ♦వునిని జంపి
వచ్చెదను జూడుఁడీ! యనె ♦ బరవసమున. ౨౪ 268

ఎనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౯ - వ సర్గము.

మంత్రు లందఱు యుద్ధమును గోర విభీషణుఁడు వలదని నీతి చెప్పుట

సీ. అంత నికుంభుఁ డ♦త్యంతబలుండగు సూర్యశత్రుఁడు రభ♦సుండు యజ్ఞ
హుండును,సుప్తఘ్న♦కుంభుమహాపార్శ్వుఁడునుమహోదరుఁడను♦దనుజవరుఁడు
దుర్ధర్షుఁ డగ్నికే♦తుండును రశ్మికేతుఁడు మహాబలశాలి ♦ కడిఁది తేజ
మునఁగ్రాలురావణు♦తనయుఁడయ్యింద్రజిత్తునుబ్రహస్తుండును♦ఘనబలుఁడగు
వజ్రదంష్ట్రుఁడు నట్టి♦వాఁడువిరూపాక్షుఁ డట్టి ధూమ్రాక్షుండు♦నతిబలులగు
తే. నట్టి యతికాయదుర్ముఖు ♦ లనెడివీర
దనుజు లందఱు పరిఘంబు♦లను మహోగ్ర

* క్రుద్ధః పరిలిహ న్వక్త్రం జిహ్వయా వాక్య మబ్రవీత్ -అనిమా.

పట్టసంబుల శక్తులఁ ♦ బ్రాసశూల
ములఁ బరశ్వథములఁ బూని ♦ బలము మెఱయ. ౩౹ 269

చ. శరములఁ జాపవర్యముల ♦ శాతమహోత్తరఖడ్గసంతతిం
గరములఁ దాల్చి తేజములు ♦ గ్రాలఁగ రావణుఁ గాంచి కోపసం
భరితమనంబు లొప్ప నిటు ♦ పల్కిరి రాముని లక్ష్మణుల్ గపీ
శ్వరుఁ బురి నేఁచినట్టి వన♦చారిని నీచుని వాయునందనుల్. ౬ 270

క. చని యిపుడె చంపవత్తము;, అని పలుకుచు నాయుధాళి ♦ నందుకొనుచు నుం
డిన యలదనుజుల నిల్పుచు, వినయమునం గూరుచుండఁ ♦ బెట్టి నయమునన్.

చ. కరములు దోయిలించి దశ♦కంఠునిఁ గాంచి వచించె; [1]నాయనా!
నిరుపమసామదానములు ♦ నేర్పగుభేదమునాఁ జెలంగు ము
వ్వురుసల నీయుపాయముల♦భంగి లభింప నశక్యమాపనిన్
బరుమతేఁ బూని చేయుటకుఁ ♦ బాత్రములౌసనుయంబులన్ మహా
పురుషులు చెప్పినార లవి ♦ పోలునటంచు వచించి రార్యులున్. ౭ 272

సీసమాలిక:—

[2]మన మింక సామాదు♦లను బ్రయోగింపమి దండనంబున కిది♦తఱియె గాదు
పగవాఁడు దండ్యుఁ డె♦ప్పుగిదిని గాఁడు రాక్షసనాథ! విషయనం♦సక్తులగుచు
బ్రజ్ఞయే లేకున్న♦వారియందును విరక్తులయందు సామంత♦బలసమాప
హృతులయందును లక్ష్మి ♦ యెల్ల దైవప్రాతికూల్యమునం బోవఁ ♦ గొంకుచున్న
వారియందును మఱి ♦ బాలునియందు వృద్ధునియందు దీర్ఘరో♦గునిపయిఁ దన
దాయచే బలిమిమైఁ ♦ దఱుమంగఁ బడినట్టివానియందును భీరుఁ♦డైనవాని
యందును భీరుకుఁ♦డౌజనునందును లుబ్ధకునందును ♦ లుబ్ధజనని
యందు విరక్తుని♦యందుఁ బ్రాకృతునందు విషయాభిలాషల ♦ వెలయువాని
యందు దేవబ్రాహ్మ♦ణాళినిందకునందు బహుచిత్తమంత్రుఁడై ♦ పరఁగువాని
యందును దైవోప♦హతకునియందును దైవచింతకుఁడయి ♦ తనరువాని
యందు దుర్భిక్షముల్ ♦ వ్యసనముల్ బాధింప నడలెడునబలుని♦యందునొకని
యూదేశముననున్న♦యాతుద్రునందును బహుశత్రుయుతుఁడగు♦వానియందు

1 అప్యుపాయై స్త్రిభి స్తాత-అనియూ. 2 ప్రమత్తే ష్వభియు క్తేషు దైవేన ప్రహృతేషుచ, విక్రమా స్తాత సిధ్యంతి పరీక్ష్య విధినా కృతా-అనియూ. ఈశ్లోకమునఁ బ్రతిపదమున కర్థము తెనుఁగునఁ జేర్పకున్నఁ దేటగ బోధపడదను నూహచే వ్యాఖ్యాతలు వ్రాసినయర్థ మెల్ల నీసీసమాలికయందు ననువదింపఁబడినది. ఎట్లన: ప్రమత్తేషు అనవధా నేషువిషయాస క్తేష్విత్యర్థః-అనివ్యాఖ్య. ఈయర్థమును దెలిఁగింపక ప్రమత్తునియందన్న నేమిబోధపడును. కాఁబట్టి యీయర్థమంతయుఁ దెనుఁగున నిమిడియున్నదని యెఱుంగవలయు.

సత్యధర్మంబుల♦సంగతి విడచిన యాదుష్టునందు న♦య్యైవిధముల
నీతిశాస్త్రక్రమం ♦ బెతఱింగి నను దప్పకుండఁగ నత్ప♦థమున వెలయు
నట్టిమంత్రులతోడ ♦ నాలోచనము సేసి తనవిక్రమము చూపఁ♦దగుననదియె
ఫలియించుఁ బూర్వోక్త♦పద్ధతుల్ గలవారితోడ సంధియె చేయఁ♦గూడదితర

ఆ. రిపులతోడ దండ♦రీతులు నుపయోగ,పఱుపఁ గూడ దవ్వి ♦ ఫలము నొందఁ
జాలవనుచుఁ బల్కె ♦ సచివులఁ గాంచి యి,ట్లనియె నీతిశాస్త్ర♦మును దలఁచుచు.

క. వినుఁ డప్రమత్తు విజిగీ,షుని, సుస్థిరబలుని, విజిత♦శూరుని జితరో
షుని నప్రధర్షు రాముని, నని మార్కొనఁ గోరెదరొకొ ♦ యాత్మల మీరల్.

క. [1]హనుమయును నదనదీనా,థుని ఘోరాకృతిని భూరి♦తోయధి నవలీ
లను దాఁటె దుష్కరంబగు,పనినొనరిచెఁ దలఁచునట్టి♦పనియే యిదియల్.

చ. దనుజవరేణ్యులార! బల♦దర్పము లత్యధికంబులై తగం
గనఁబడువైరులందు, నని ♦ గన్గొన కయ్యవి యల్పముల్ గదా
యనుచుఁ దటాలునం బలుక ♦ నర్హమె మీకు యశస్వియైన రా
మునిసతి రావణుండు ముసు♦ముందుగ బల్మిని దెచ్చినాఁడుగా. ౧౭ 276

తే. ఆజనస్థానముననుండి ♦ యపహరించి, యతని కపకృతిఁ జేసె నీ♦యసురపతియె
కాని రాముఁ డొనర్చిన♦కార్యమెద్ది, [2]ఖరముఖులఁ జంప లేదనె♦దరొకొ మీరు.

మ. ఖరుఁడే ముందుగ…మార్గమును దాఁ ♦ గానంగ లే కాతనిన్
మరణం బొందఁగఁ జేయఁ గోవ ననిలో ♦ మార్కొన్న వైరిన్ వధిం
చె తయం బొప్ప రఘూద్వహుండు కలదే ♦ చింతింప దోషం బిదె
వ్వరుసన్ బ్రాణులు ప్రాణరక్షణ మొన♦ర్పం బాడియౌనే కదా!. ౧౮ 278

క. అపకారం బొనరించిన,నృపతికళత్రాపహార♦మే యనుచిత మ
ట్లు పరస్త్రీసంస్పర్శన, మపకీర్తిం గల్గఁజేయు ♦ నాయువు నణఁచున్. ౧౯ 279

క. ధనమును క్షయింపఁజేయును, ఘనపాపపరావ తార♦కల్ప మ్మగు దీ
నిని బట్టి చూడ మనకున్, జనకజవలనన్ భయ♦ంబు ♦ సమకురు మిగులన్.

క. తరుణిం బల్మిన్ దెచ్చుట, పరికింపఁగ ముగిసె నిఁకఁ ♦ దద్వరపడి యామెన్
మరలన్ విడువన్ వలయును, బరమపదార్థంబు విడువఁ ♦ బాడియె? యన్నన్.

1 కృతం హనుమతా కర్మ దుష్కరం తర్క్యతేత వా - అనిమహా 2 ఖరవధ ఏవ ప్రథమాపరాధ ఇత్యాశం క్యాహ - అనివ్యాఖ్య. దీనినిటఁ దెనుఁగునఁ జేర్పకపోయినచో సంబంధము చెడును. ఖరుని జంపుట రామునపకారము కాదాయను ప్రశ్నమే లేనపుడు "ఖరో యద్యతివృత్తస్తు రామేణనిహతో రణే" అనునది యసందర్భముగాఁ దోఁచును. కాన వ్యాఖ్యాతలు సంబంధమును గల్పించుట వాల్మీకిభావవిరుద్ధముకాదు. వాల్మీకిహృదయము వారికిఁ దెలిసిన ట్లితరులకుఁ దెలియదు. మూలము పైన నీయర్థముచేసికొని తోఁచినట్లు తెనిఁగించినచో నది వాల్మీకిభావము కాదని యెవ్వరైన నాక్షేపించినపు డాకాశమును జూడవలసివచ్చును.

క. కలహము గల్పించెదు నే, బలవద్యత్నమును జేసి ♦ ఫలము గనఁగ నె
ట్టులగుర; విక్రమధర్మం,బులఁ దగు శ్రీరాముఁ డట్టి♦భూపాలకుతోన్. ౧౬॥
తే. నిష్ఫలంబగువైరంబు ♦ నిర్నిమిత్త
మిట్లు కల్పించుకొనుటయె ♦ యెన్న యుక్త
మెంతమాత్రము గాదు వే ♦ యింతి నతని
*కిచ్చివేయుము నీతికి ♦ హిత మిది యగు. ౧౭ 283
క. కరిహయబహురత్నంబుల, నెరసిన లంకాపుర మిది ♦ నృపతియు బాణో
త్కరముల విదళింపక యుం,డ రమణి నాతని కొసంగు ♦ న్యాయము మీఱన్.
ఆ. అప్రధర్షమైన ♦ యాకపివాహిని, ఘోరభంగిమీఱఁ ♦ గూడి వచ్చి
మనపురంబుఁ జుట్టు♦కొనక పూర్వమె సీత, రామునకు నొసంగు ♦ రాక్షసేశ!.
క. రామునిప్రియపత్నిని నా, భూమిజఁ గొనిపోయి మనమె ♦ పోల నొసఁగమే
నీమనలంక నశించును, రామునిచేఁ బడుదు రుగ్ర♦రాక్షసు లెల్లన్. ౨౦ 286
[1]తే. తోడఁబుట్టినవాఁడవు ♦ గూడ దిట్టి
పని యటంచుఁ బ్రసన్నత ♦ గనుట కేను
బ్రార్థనము చేయువాఁడ నా♦పలుకొనర్పు
హితము పథ్యమునగుమాట ♦ నేఁ బలికెద. ౨౧ 287
[2]సీ. వనిత నాతని కిమ్ము; ♦ బాహుజతనయుండు శరదుగ్రభానుని♦కిరణనిభము
లై దృఢంబులునున♦వాగ్రపుంఖంబులు నయి యశోఘనములగు♦నాశుగముల
నీమీఁద వైచుచు ♦ నిన్నుఁ జంపఁబూనున గాన రామున కిమ్ము ♦ కాంత నీవు
ధర్మసుఖంబులఁ ♦ దా నాశనముచేయు నాగ్రహంబును వీడి ♦ యతులసుఖము
ఆ. యశము వృద్ధిఁ జేయు ♦ నట్టిధర్మమ్ముఁ గొను
సుప్రసన్నుఁడవయి ♦ సొరిది నేన
బల్కినట్లు సేయ ♦ బంధుపుత్త్రాన్వితు
లమయి బ్రదికియుందు♦ము సుహి మనము. ౨౩ 288
క. కనుకన్ జానకి నిమ్మా!, యనుచు విభీషణుఁడు పల్క ♦ నాదనుజేశుం
డనుజోక్తిని విని యందఱ, ననిపి నిజావాసమునకు ♦ నరిగెం దానున్. ౨౪
తొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

* దీయతా మస్య మైథిలీ-అనియు. లోపల రాక్షసులం గూర్చి చెప్పునట్లున్నది. ఇట రావణునిం గూర్చి చెప్పిన ట్లర్థమగును. అనఁగా వారిని సంబోధించి చెప్పుచు రావణునిం గూర్చియుఁ జెప్పఁబడెనని తెలియునది. 1 ప్రసాదయే త్వాం బంధుత్వాత్-అనిమూలమే పైయర్థమును దృఢపఱుచుచున్నది 2 పురా శరత్సూర్యమరీచి సన్నిభాన్-అనియు ఇట శరత్కాలసూర్యునిం జేర్కొనుట కు హేతు వేమనఁగా? శరత్కాలమున సూర్యుఁడు భూమికి సమీపముగనుండును. తులారాశి నీచరాశి యనుట కిదియే హేతువు. కాని నాకాలమున సూర్యకిరణములు తీక్ష్ణములయి సోఁకును అని యెఱుంగునది.

౧౦ - వ సర్గము.

విభీషణుఁ డన్నయింటికిం బోయి దుశ్శకునములఁ దెల్పి సీతను రామున కిమ్మనుట

చ. తెలతెలవాఱినంత సుమ♦తిం జెలువారు విభీషణుండు ని
స్తులతరధర్మమార్గములఁ ♦ దోఁచెడునర్థము నిశ్చయించి కొం
చలఁ బుతరంబుగాఁ దగిన♦యట్టి హితంబును స్వాగ్రజన్ముఁడౌ
ఖలునకుఁ జెప్పఁబూనుభయ♦కార్యము చేయఁగఁ బూని యంతటన్. ౧

క. దనుజేంద్రుగృహంబునకుం, జనియెను; నాగృహావరంబు ♦ శైలశిఖరరీ
తిని నున్నతమై, పర్వత, ఘనశిఖరము లట్టిపెనుశి♦ఖరములు వెలయన్. ౧½

క. సువిభక్తమహాకక్ష్యము, ప్రవిమల,మతివిభవసూరి♦రాజనివాసా
ర్హావరమహావేదికమును, బ్రవరులు ననురక్తు లెల్ల ♦ పనులను నిపుణుల్. ౨½

క. మతిమంతులునగు సచివులు, సతతముఁ గాపాడుచుండఁ ♦ జంచద్రీతిన్
స్తుతిపాత్రంబై మరకరి,వితతోచ్ఛ్వాసాళిమలిన♦విపులానిలమై. ౩½ 293

తే. శంఖఘోషమహానాద♦సహిత మగుచు
దివ్యవాద్యస్వనానునా♦దితదిగోఘ
మగుచుఁ బ్రమదాళిసంకులం♦బై, ప్రజల్పి
తజనసంకీర్ణఘంటాపథంబు నగుచు. ౪½ 294

సీ. నిర్మలహాటక♦నిర్వ్యూహనిబద్ధమై భూషణోత్తమగణ♦భూషితమయి
గానరత్నములఁ ♦ దా నలరారుట గంధర్వవాసంబు♦కరణి, విభవ
సంయుక్తమగుట ని♦ర్జరులస్థానమురీతి రత్నసమూహవి♦రాజమాన
మగుట భోగవతియ♦ట్లలరుచు నుండెను నట్టిరావణుసౌధ ♦ మావిభీష

తే. ణుండు వీక్షించు కాంతిను♦తుండు స్వీయ
మైన తేజస్సు కిరణము♦లట్లు గాఁగ
భాస్కరుండు మహామేఘ♦పథముఁ జొచ్చు
కరణిఁ దాఁ జొచ్చె నుత్సాహ♦కలితుఁ డగుచు. ౭ 295

క. నిరుపమతేజుం డాతఁ డ,సురారిపతి కెంతొవిజయ♦శుభ మలరుటకై
సురరిపులు వేదవేత్తలు, వరుసం బఠియించుమంత్ర♦వరముల వినియెన్. ౮

*ఆ. మంత్రవేదవిదులు ♦ బ్రాహ్మణులు దధిపాత్ర
ములను మఱి ఘృతాక్ష♦తలను బూజి
తులయి యుండఁ గాంచె ♦ బలశాలి యవ్విభీ
షణుఁడు దనుజనాథు♦సద్మమందు. ౯ 297

తే. ఆమహాబాహుఁ డసురసం♦ఘాభిపూజ్యుఁ
డగుచు నిజతేజమున నొప్పి ♦ యంతరమున

---

* పూజితాన్ దధిపాత్రైశ్చ సర్పిర్భి స్సుమనోక్షతైః-అనిమూ.

కరిగి సింహాసనస్థుఁడై ♦ [1]యర్థనాథ
సహాయుఁడగు రావణునకుఁ దా ♦ నల్పె నతులు. ౧౦ 298

తే. సాంప్రదాయకములగు నా♦చారములను
జక్క నెఱిఁగినవాఁడౌట ♦ జయజయాభి
పూర్వకంబగు నాచార♦పూజ్యమైన
కృత్యమును నల్పె నన్నకు ♦ హితము మెఱయ. ౧౦½ 299

క. దనుజేంద్రదృష్టిసూచిత,మును గాంచనమణివిలి ప్త♦మును నగుపీఠం
బునఁ గూరుచుండె; నంత వి,జనమయి సచివైకయు క్త♦సంస్థానంబై. ౧౧½

క. అలరారుచున్న యా పెను,కొలువున సుహితాత్ముఁ డగుచుఁ ♦ గొలువుండినయా
బలశాలి రావణుం గని, యులఘుసుహేతువుల నిశ్చి♦తార్థంబగుచున్. ౧౨ 301

క. అతిశయహితమై తగువా,గ్విశతిం బలుకంగఁ బూనె; ♦ విధిమీఱఁగ భూ
పతియెదుటఁ బల్కఁదగుపద్ధతి నెఱిఁగినవాఁడు కాల♦ధర్మముఁ దెలియున్.

ఆ. [2]దేశ మెఱిఁగి యెట్టి ♦ తీరునఁ గార్యంబు, ననుసరింపఁ దగునొ ♦ యవ్విధంబు
నెఱుఁగు లోకమందు♦నిదిసుంచిదిదిచెడు, గనుచు నెఱుఁగువాఁడు♦గాననతఁడు.

క. తనసోదరు స్తుతివచనము,లను జక్కఁ బ్రసన్నుఁ జేసి ♦ లలిఁగోశల నా
తని కిట్లనియెన్; సీతయు, మనపురి నెత్తఱిని జేరె ♦ మానితశీలా! ౧౩½ 304

క. అదిమొదలిప్పురి నశుభ,ప్రదములుగాఁ దగునిమిత్త♦రాజి కలిగెడున్
గద! యగ్నిహోత్రమున సమ్మదమొప్ప హవిస్సు మేలి♦మంత్రయుతముగన్.

క. హోమము చేయఁగ నగ్నిక,ణాయుఁడితమగుచు ధూమ ♦ మంతటఁ గప్పం
గా మఱిమఱి చల్లారుచు,నే మండును గాని మంట ♦ దెప్పటిరీతిన్. ౧౫ 306

ఆ. వంటప్రొయ్యిలందు ♦ వైశ్వానరగృహంబు,లందు వేదపఠన ♦ మలవరించు
నట్టితావులందు ♦ [3]నాశీవిషంబులు, గనఁబడియెడు భీతి♦కరము లగుచు. ౧౬

క. హోమద్రవ్యంబులకుం, జీమలు పట్టెడిని; పాలు ♦ సేకురవు గదా!
భూమీశ! ధేనువుల న,స్వామగజంబులు గన విమ♦నములై కననొ. ౧౬½ 308

తే. స్వనము దీనము గాఁగ న♦శ్వమ్ము లార్చు
చును గడుం దృప్తి నాహార♦మును గ్రహింప
కున్న వివె యశ్వతరములు ♦ నుష్ట్రములును
ఖరములును రోమతత్తు లూడఁ♦గా వెతలను. ౧౭ 309

క. అనయము నశ్రుజలంబుల, గనఁబడుచుఁ జికిత్స లెన్ని ♦ గావించిన నై
నను ముందటివలె నునకుం, గనఁబడకున్నయవి చూడఁ♦గాఁ గాకములున్.

---

1 వవందే ధనదానుజమ్-అనియూ. 2 దృష్టలోకపరావరః-అనియూ. 3 సరీసృపాణి దృశ్యంతే-అనియూ. నపుంసకత్వ మార్షమని వ్యాఖ్యాతలే వ్రాసిరి.

సీ. ఎచ్చటఁ గాంచిన ♦ నన్నిదోరీతుల గుంపులుగాఁ గూడి ♦ క్రూరములయి[గఁ
చెవులుచిల్లులుపోవఁ ♦ జెలఁగికూయుచు విమానాగ్రంబులందునో ♦యియ్యనొకటి
గనుపట్టుచున్నవి; ♦ గ్రద్దలు పురమునఁ బ్రతిసద్మమునయుందుఁ ♦ బైనఁ బిందు
గట్టియున్నవి; వంచ♦కంబులు సంధ్యాద్వయంబునఁ బురిచెంత ♦ కరుగుదెంచి
తే. యశుభరవములఁ గూసెడు ♦ నట్లిమాంస
ము దిను క్రూరమృగంబులు♦ను దినదినము
పట్టణద్వారములఁ గుం♦పములుగఁ జేరి
పిడుగువలెఁ గూయుచున్నవి ♦ పెనురవముల. ౨౧ 311
క. దనుజేంద్ర! వీనిఁ బట్టియు, ననయంబివి తెల్పు నపజ♦యము పురదహనం
బున మనకు స్పష్టమైనది, కనుకనె యీయశుభములకుఁ♦గాఁ బ్రాచితముల్.
క. పరికింప నిష్టపడి రఘు,వరుతరుణిని మరల నీయ ♦ వాంఛించుటయే;
సురవైరినాథ! కార్యపు,వరుసల నెఱుఁగకయె, బ్రదుకు♦వాంఛనొ నేనుల్.
క. పలికినను గాని తప్పుగఁ, బలికితి నని యెన్నఁదగదు ♦ బహుశుభంగుల ని
మ్ముల నిరతము దుశ్శకునం,బులు గానంబడియె వీనఁ ♦ బొందెడుఫలముల్.
చ. *ఒకరికె కాదు రాక్షసుల♦యోషలకుల్ దనుజాళి కెల్ల లం
కకుఁ గడుభీషణాకృతిగఁ ♦ గ్రాలెడు వారికి దివ్యసౌధవా
సకలితరాక్షసాంగనల♦సంతతికిం విదితంబె మంత్రమం
దకలుషబుద్ధిశాలురు ప్ర♦హస్తముఖుల్ గలుగంగ నీ విటల్. ౨౪ 315
ఆ. పలుకనేల యన్నఁ? ♦ బరమమంత్రులు నీదు
మనసు నరసి దానిఁ ♦ గనుచు నడచు
కొనెడువారు తెలుపఁ♦గను జాలకుందురు
నీకు మాత్ర మేల ♦ యీకృతియన ౨౫ 316
క. అనుజుఁడను గాన విన్నది, కనినదియుం దప్పకుండఁ♦గాఁ జెప్పఁదగుల్
దనుజేంద్ర! నీవు న్యాయం,బును బూని మనస్సునందె ♦ పోలఁ దలఁచుచుల్.
ఆ. నిశ్చయించి దాని ♦ నెఱవేర్పఁదగు; నని,యువిభీషణుఁ డట ♦ నగ్రజునకు
*మంత్రితతులనడుమ♦మహితముహితమునొ,వచనమిట్లుపలికె♦వాంఛమీఱ.
సీ. దనుజేశ్వరుం డిట్లు ♦ తద్దయు హితమయి మహితార్థమై వర్త♦మానభూత
భావికాలంబులఁ ♦ బరమశుభప్రదమయి సాంత్వపూర్వమై ♦ యరయ యుక్తి
యుక్తమై తగినస♦హోదరాలాపాళి విని మహోగ్రాగ్రహ♦మునను మండి
పడుచును దనదగు♦పట్టును వదలక యాతని కిట్లను ♦ ననుజ! నాకు
ఆ. నెవనివలనఁ గాని ♦ యేభీతి గనరాదు, సీత రామునకును ♦ జిక్కఁబోదు
మరల నెట్టులైన; ♦ మఘవుని దేవాళిఁ, గలిసి రాముఁ డిటకుఁ ♦ గడుజవమున.
క. చనుదెంచిన నామ్రోలను, నని నిల్వఁగఁ జాలఁ డింక ♦ నని యెటు సేయుల్

---

* ఇతి స్వమంత్రిణాం మధ్యే-అనిమూ.

జనకజ నవ్విధిఁ గైకొను,ననియెను [1]సురసైన్యనాశ♦కాతిబలంబుల్. ౨౮ 320
ఆ. చండవిక్రమంబు ♦ మెండుగాఁ గల్గిన, రావణుండు నిట్లు♦రవడిఁ బలికి
యాప్తవాదియైన ♦ యనుజు విభీషణు, నింటి కనిపె బథ్య ♦ మెఱుఁగలేక. ౨

పదియవ సర్గము సంపూర్ణము.

---

౧౧ - వ సర్గము.

మరల మంత్రాలోచనము చేయ రావణుండు కొలువున కేతెంచుట.

చ. దనుజవరుండు రావణుఁడు ♦ తా సహజంబుగఁ బాపచిత్తుఁడౌ
జనకజయందుఁ బ్రేమము ని♦సంగెపు మోహము దన్నుఁ దద్వశం
బున నునుపంగ మిత్రు లొగిఁ ♦ బొందుగఁ జెప్పిన నీతివాక్యముల్
వినమిని వా రనాదరము ♦ వేయివిధంబులఁ జూప నీశిఁ దె
చ్చిన యఘకార్యయోగమునఁ ♦ జింతను బొంది తపించె నయ్యెడన్. ౧ 322
ఆ. మంత్రయోగ్యమా స♦మయము దాఁటినమీఁద
ననికిఁ దగినకాల ♦ మంత రాఁగ
సచివమిత్రవర్గ♦సహితుఁడై యోజింప
నదియె యుక్తకాల ♦ మని తలంచె. ౨ 323
క. దనుజేంద్రుఁ డమ్మహారథుఁ, డనూనవరహేమజాల♦మై విద్రుమపం
క్తిని మణిగణమున భూషిత,మును శిక్షితవాజియుక్త♦మును నగురథమున్. ౩
క. వలగొని యారోహించెను, వెలసెను ఘనమేఘరవము♦విధమున బహుళధం
గుల మ్రోయురథము నెక్కుచుఁ, బలాధిపతి వేగ చనె స♦భకు యోజింపన్.
క. వాలును బలుకయుఁ గొందఱు, దాలిచి సర్వాయుధములఁ♦దగఁ గొందఱొగిన్
దాలిచి రావణుముందటఁ, జాలుఁగఁ గ్రవ్యాదవీర♦సత్తములు చనన్. ౫
చ. దనుజులు కొంద ఱంత వివి♦ధంబులుగాఁ గనుపట్టుసొమ్ములం
దనువుల నిండఁ దాల్చి వికృ♦తంబులుగా బహువేషముల్ తగన్
దనుజమహేంద్రుపృష్ఠమును ♦ దారుణరీతిని బార్శ్వసీమలన్
జనిరి; మదేభజాలముల ♦ శౌర్యములం దగ నెక్కి దానవుల్. ౬ 327
క. అరదంబులు నతిరథులును, దురగంబులఁ గొంద ఱెక్కి ♦ తోఁచినరీతిన్
సురుచిరరీతులఁ దేలుచు, నరిగిరి రావణునివెంట ♦ నానభ కెలమిన్. ౭ 328
క. పరిఘంబులు గదలును దో,మర,శక్తి,పరశ్వధములు ♦ మఱియును బెక్కు
పరికరములఁ దాల్చి మహా,సుర లెందఱొ చనిరి దనుజ♦శూరునివెంటన్. ౮
క. రావణుఁ డానభఁ గరుగం, గా వేగమ వేలకొలఁది♦గా శంఖమహా
రావము లాదిగ వాద్యపు,రావము లొక్కటఁ జెలంగె ♦ రమ్యతమములై. ౯

---

1 ఇతీవ ముక్త్వా సురసైన్యనాశనః-అనిమూ.

ఆ. అమ్మహారథంబు ♦ హారినేమిధ్వాన
మఖిలదిక్కులందు ♦ నావరింప
సిరులు గులుకుచున్న ♦ వరరాజమార్గంబుఁ
బొందె, నపుడు దనుజ♦పుంగవుపయి. ౧౦ 331

క. అలరువిమలాతపత్త్రము, వెలయుచు నుండె నటఁ బూర్ణ♦విధుచందమునన్
గలితహిరణ్మయమంజరు, లలరెడుగర్భములు గల్గి ♦ యందము లగుచున్.

ఆ. మంచిస్ఫటికమట్టు ♦ లంచితాకృతు లొప్ప
వెలయుచామరములు ♦ లలి వెలుంగు
చుండెఁ బార్శ్వములను ♦ నుగ్రరాక్షసు లెల్ల
ధరణినుండి భక్తి♦తనరుచుండ. ౧౨½ 333

చ. కరములు మోడ్చి యాదనుజ♦కాంతు రథస్థుని రావణుం దగన్
శిరములు వాల్చి మ్రొక్కి రటఁ ♦ జేరి పరాక్రమవంతుఁడై రిపూ
త్కరములఁ జెండురావణుఁడు ♦ కర్బురు లెల్ల జయస్వనంబులం
బరఁగెడు దీవనల్ వెలయు♦భంగి నుతింపుచు నుండ వేడుకన్. ౧౩½ 334

క. సురుచిరవిధినిర్మితమై, యరుదగునాసభను జేరె; ♦ నయ్యదియు హిర
ణ్యరజతవిపులస్థూణో,త్కరమున నలరారుచుండెఁ ♦ దన్మధ్యధరన్. ౧౪½

సీ. పరిశుద్ధతరములౌ ♦ స్ఫటికముల్ పఱచిన తావులు కనువిందు♦గా వఱలుచుఁ
గనుపట్టుచుండె; బం♦గరురంగుపూసిన పట్టువస్త్రము క్రిందఁ♦బఱువఁబడఁగ
నలరారుచుండెను; ♦ *నాఱునూర్ల పిశాచములు దానిరక్షణ♦మున నెసంగు
చుండె; నాగురు తేజుఁ ♦ డొయ్యన విశ్వకర్మరచితతత్సభా♦మందిరమును

తే. జొచ్చె; వైడూర్యమయమయి ♦ సురుచిరమయి
తనరుసింహాసనం బొండు ♦ దానిమీఁదఁ
బ్రియకమృగచర్మ మొక్కండు ♦ వెలయ దిండొ
కటియుఁ బొలుపార నాసభ ♦ కడు వెలయఁగ. ౧౫ 336

క. దనుజేంద్రుఁడు తద్భవనం,బును జొచ్చి మహాసనమునఁ ♦ బొందుగఁ గూర్చుం
డెను; నంత నతఁడు శీఘ్రము,గను బోవం గలుగుభటులఁ ♦ గని మీ రిపుడే.

చ. చని పురమందుఁ గల్గు దను♦జప్రకరంబును దోడితెండు శ
త్రునికరమారణంబు నిఁకఁ ♦ దోడనె చేయఁగ నర్హమైన య
ప్పని యిపుడుద్భవించినది ♦ బాగుగ నిశ్చయ మొప్పఁ జేయఁగా
మనదనుజుల్ సమర్థు లను♦మానము లేదిఁకఁ బొందు మీరనన్. ౧౬½ 338

తే. రాజధర్మార్థమగుభంగి ♦ రావణుండు
తమకు నాజ్ఞ యొసంగ నా♦దనుజు లెల్ల

---

* తాం పిశాచశతై షడ్భి రభిగుప్తాం సదాశుభాం-అనిమూ.

చని విహారస్థలంబుల ♦ శయనగృహము
లందు నుద్యానములయందు ♦ నలరువారి. ౧౯౪ 339

చ. దనుజుల నిర్భయంబుగను ♦ దా రొగిఁ దోడ్కొని రాఁగ లంకలోఁ
గనఁబడు గేహ రాజికిని ♦ గ్రన్ననఁ బోయిరి; వారిచేత నా
దనుజమహేంద్రు నాజ్ఞ విని ♦ దానవవర్యులు గొంద ఱప్డు స్యం
దనవరరాజిఁ గొందఱు ని♦తాంతము క్రొవ్విన ఘోటకంబులన్
ఘనగజరాజిఁ గొందఱును ♦ గ్రాలుచుఁ బోయిరి తత్సభం గనన్. ౨౧ 340

తే. కాలినడకను గొందఱు ♦ కడురయమునఁ, జనిరి; రథవాజికుంజర♦సరసగతుల
నప్పురం బప్డు కూడి వి♦హంగసంఘ,యుక్తపుష్కర మట్టుల ♦ నొప్పియుండె.

క. దనుజేంద్రు లంతఁ దమ నా,హనములఁ బలుయానములను ♦ నంద నిలిపి కా
లినడకల సభను జొచ్చిరి, ఘనగిరిగుహఁ జొచ్చుసింహ♦కాండము వోలెన్.

ఉ. దానవనాథుపాదములఁ ♦ దా రొగిఁ దాఁకుచు మ్రొక్కి వారలన్
మానితరీతి సత్కృతుల ♦ మన్ననఁ దన్ప్పి పురోహితాదులన్
జానగుస్వర్ణపీఠముల ♦ సంతతవేదపురాణచింతన
శ్రీనిధులన్ గుశాజినవి♦చిత్రతరాసనరాజి భక్తితోన్. ౨౮ 343

తే. అన్యులను రత్నకంబళి♦మాన్యధరణిఁ
గూరుచుండ నియోగించె; ♦ క్షోణినాథు
శాసనంబున నాతని♦సరసఁ గూరు
చుండి; రంతట నాసభా♦మండపమున. ౨౯ 344

సీ. కార్యనిశ్చయమునఁ♦గడుఁబండితులుముఖ్యులగుమంత్రులును,సద్గు♦ణాళిమిగుల
నలరారి సర్వజ్ఞు♦లై బుద్ధిచక్షుస్సులైన యమాత్యులు ♦ నందఱు శత
సంఖ్యలు గూడిరి; ♦ శౌర్యధనాఢ్యులు పదుగురు కార్యంపుఁ♦బద్ధతులను
దెలిసి వానికి క్షేమ♦ములఁ గూర్ప హాటకమయమైన తత్సభా♦మందిరమునఁ

తే. జేరి [యారాక్షసశ్రేష్ఠుఁ ♦ జిత్తమలరఁ
గొలుచుచుండిరి] చక్కని♦ఘోటకములఁ
బూన్పఁ జెలఁగుచు నవయువం♦బులు సువర్ణ
చిత్రితములుగఁ దగురథ♦శ్రేష్ఠ మెక్కి. ౨౭ 345

చ. నిరుపమకీర్తి నొప్పి యతి♦నిర్మలచిత్తము సాధువర్తనా
దరమును బూనియుండ నల♦దానవనాథునిసోదరుండు సా
ధురతి విభీషణుండు తన♦తో దనుజేంద్రులు రాఁగఁ బోయె మం
దిరమున, కంత నాతఁడు మ♦దిన్ భయభక్తులు గూడి యొప్పఁగన్. ౨౯

క. తనపేరు చెప్పి తమి నం,దన మొనరిచె నన్న కప్డు ♦ తారు ప్రహస్తుం
డును శుకుఁడు వందనము లిడి;, రనుజాదుల శాసనముల ♦ నర్హములఁ దగన్.

క. దనుజేంద్రుఁ డొసఁగె; నక్కాలువున నానావిధసురత్న♦భూషణములఁ జ
క్కనియంబరములఁ దాలిచి, దనుజు లగరుముఖ్యవస్తు♦తతగంధంబుల్. ౩౦

*చ. తనువులనిండఁ బూసికొని ♦ దానుములం గడుఁ దాల్చియుండఁ జ
క్కనిదగు తత్సువాసనల ♦ గాఢముగా సభ నిండియుండె; నం
త నచట నెవ్వఁడైన నన్ఋ♦తంబును బల్కఁగ లేదు సద్దుసే
యను బరికింపలేదు తమ♦యాశయముల్ తెలియంగ నన్నవా
ధ్వనులఁ బరస్పరం బొకటఁ ♦ బల్కఁగ నాల్కనలేదు సుంతయున్. ౩౧

తే. ఎల్లవారును సిద్ధార్థు♦లే యయి తమ
వీర్య మలరఁగ నుండిరి ♦ విభునివంక
దృష్టిఁ బఱపిరి, పిదప బు♦ద్ధిబల మొప్పఁ
బౌరుషము మీఱ నలరురా♦వణుఁడు పూన్కి. ౩౨ 350

తే. శస్త్రములఁ దాల్చి ధీరత ♦ స్వాంతములు ద
గంగ బలవంతులయి యున్న ♦ గర్బురేంద్రు
లలరునభ వారినడుమ దే♦వాధిపతివి
ధమునఁ దనకాంతిచేఁ బొల్చె ♦ నమలరీతి. ౩౩ 351

పదునొకండవ సర్గము సంపూర్ణము.

---

౧౨ - వ సర్గము.

రావణుఁడు మంతనము సల్పఁ గుంభకర్ణుఁడు తన శక్తిని దెల్పుట.

చ. అని జయమొందు రావణుఁ డ♦హార్యబలుం డొగి నామహాసభం
గని యట నున్నసైన్యపతిఁ ♦ గాంచి భటాధిప! చాపవిద్యయం
దనుపమశక్తిగల్గిన భ♦టావళి నాశ్వికహస్తిపవ్రజం
బును రథికాళిఁ బట్టణముఁ ♦ బూనికఁ గావఁగ నాజ్ఞ సేయుమీ. ౨ 352

క. అని యానతి యియ్యఁగ నా,తని ప్రీతికిఁ బాత్రుఁడైన ♦ తద్భటనాథుం
డును బుద్ధినిశ్చయంబునఁ, దనవిభునానతి యొనర్పఁ ♦ దాఁ గోరి తగన్. ౩

క. దనుజేంద్రునిసౌధమునకు, మునుకొని లోపలను బాహ్య♦మునఁ గాపుంచెన్
ఘనయోధుల; నంతఃపురమును గావఁగ సేనఁ గొంత ♦ ముందుగ నిలిపెన్.

చ. బలముల నిట్లు నిల్పి భట♦వారవిభుండగు నాప్రహస్తుఁడు
జ్జ్వలబలశాలి యాదనుజ♦వర్యునిసన్నిధి కేగుదెంచి యి
మ్ముల నిటు పల్కె; సేనలను ♦ ముందుగ సౌధము గావ లోపలన్
వెలుపలఁ గాపువెట్టితిని ♦ విక్రమ మొప్ప స్థిరత్వబుద్ధితోన్. ౪ 355

---

* న చుక్రుశు ర్నానృత మాహ కశ్చిత్ -అనిమూ.

చ. ఒనరుప యోగ్యమైన పని ♦ నొయ్యనఁ జేయుము; కార్యసిద్ధి నీ
కొనరెడుఁ గాత; మంచనెడు ♦ యోధవిభూత్తముపల్కు రావణుం
డనయము రాజ్యసమ్మదము ♦ నారయుచుండెడువాఁడు గావునన్
విని సుఖలాభకాంక్షుఁ డనె ♦ వేడుకఁ గోరి సుహృద్ద్విజంబుతోన్. ౨ 356

సీ. [1]ఈరీతి వచియించె; ♦ నెప్పుడు ధర్మార్థకామంబులం దెద్ది ♦ కాంక్షనీయ
మనుసంశయము మనం♦బునఁ గల్గునప్పుడు వానిసేవించుట♦వలనఁ గలుగు
నట్టిప్రియం బప్రి♦యంబును సుఖదుఃఖములను లాభాలాభ♦ముల హితాహి
తముల నెఱుంగ న♦త్యంతసమర్థులు గావున మీరిట్టి♦కష్టవిషయ
ఆ. సంశయములఁ దీర్పఁ♦జాలుదు; రెల్లవి,ధములఁ జక్క నెంచి ♦ తగినరీతి
మొదలుపెట్టినట్టు ♦ ముఖ్యకార్యంబులు, విఫలమగుట లేదు ♦ వినుఁ డెపుడును.

క. సురపతి రవిచంద్రాదిఖ,చరతారలతోడ దేవ♦సంతతితోడన్
గర మరుదుగఁ గూడి జయేం,దిరఁ గనుగతి విష్ణుఁ గూడి ♦ నేఁగనుదు సిరిన్.

క. మునుపే యీవిషయము మీ,కును జెప్పఁ గడంగినాఁడ ♦ [2]గుంభశ్రవుఁ డీ
ఘనబలుఁ డప్పుడు నిద్రం,గనుచుండుటఁ జెప్పలేదు ♦ గతవృత్తములన్.

చ. ఘనబలశాలి శస్త్రధర♦కాండపురోగతుఁ డీతఁ డౌను నా
యనుజుఁ డితండు నిద్రగనె ♦ నాఱ్నెల లిప్పుడె లేచినాఁడు; కా
వునఁ దెలుపంగ నత్తఱిని ♦ బూనిన శక్యము గాకపోయె; నం
చని యలకుంభకర్ణుఁ గని ♦ యాజనకాత్మజ రాముపత్నినిన్. ౧౧౪ 360

సీ. [3]ఈసీత మనవార ♦ లెల్లరుఁ జరియించు దండకాటవినుండి ♦ తరుణమునకు
వేచి తెచ్చినవాఁడ ♦ వినవయ్య యమ్మందగామిని నేనెంత ♦ కరుణ వేఁడి
నను నన్నుఁ దేల్ప శ♦య్యను జేరకున్నది యంగీకరింపదే ♦ నామె విడువ
నగుఁ గదా యనెదవో? ♦ యామెకుముల్లోకములయందుసాటియౌ♦వెలఁది లేదు
తే. నాదునాశయు మిదియె యా♦నారి సూక్ష్మ
మధ్య, సుశ్రోణి, శారద♦మహితచంద్ర
బింబవక్త్రయు, హాటక♦బింబతుల్య
యునయి శుభలక్షణాళిచే ♦ నొప్పుచుండు. ౧౩౪ 361

క. తనశక్తిఁ జూపఁగా మయ, దనుజుఁడు చిత్రముగఁ జేయఁ♦దగు మాయవలెన్
గనుపట్టుచుండు నెట్టిఁగఁ, దనయడుగులు వెలయ నామె ♦ తనరెడుఁ జుమ్మీ.

క. మెత్తనిసమతలపదముల, నత్తరుణి వెలుంగ నామె ♦ నరుణాంఘ్రిల నేఁ
జిత్తం బలరఁగఁ గాంచిన, నుత్తలపాటొందు ప్రేమ ♦ మొక్కవిధమునన్.

---

2 ధర్మకామార్థకృచ్ఛ్రేషు యూయ మర్హాతి వేదితుమ్-అనిమూ. 2 కుంభశ్రవుఁడు=కుంభకర్ణుఁడు. 3 సా మే న శయ్యా మారోఢు మిచ్ఛత్యలసగామినీ-అనిమూ. ఇట మహేశ్వరతీర్థుల విశేషార్థము సంక్షిప్తము.

చ. అనలునియందు వేల్వఁ గడు ♦ నద్భుతరీతి జనించుజ్వాలరీ
తిని, శతపత్రమిత్రుగురు♦దీప్తివలెన్ గనుపట్టుచున్న యా
జనకజఁ గాంచి నే మనసి♦జప్రియసేవకు లొంగినాఁడ; ని
క్కనఁ జెలువారునాసికయుఁ ♦ గోమలదీర్ఘమనోజనేత్రముల్
గనదురువక్త్రమున్ వెలయుఁ♦గాఁ దగు సీతను జూచి నేఁ దమిన్. ౧౬ 364

[1]క. స్మరువశము నొందినాఁడనె, నిరతం బవశుండ నగుచు; ♦ నిక్కము మదనుం
డరయఁగ నెవ్వని నైనను, ధరఁ [2]గ్రోధానందసమితిఁ ♦ దా బాధించున్.

సీ. అంతరాత్మను గల్గి♦నట్టి తాపంబున బడలినవానిని ♦ బట్టి శోక
సంతాపములు లేని♦స్వాంతముగలవాఁడు గాన నేఁ డచునుండు ♦ నేను నతని
బాధలఁ జిక్కితి; ♦ భామినిపైఁ బ్రేమ యనివార్యమేని నె♦ట్లైన దానిఁ
బట్టి సుఖింపుమా ♦ పలుపల్కు లేలయం చనియెదవేమొ యా♦యసితనయన
తే. [3]భర్తరాకను గోరి సం♦వత్సరంబు
గడువు నను వేఁడె నవల నా♦కాంక్షఁ దీర్పఁ
గలదటంచును నమ్మితిఁ ♦ గాన నేను
నాసరోరుహనేత్రయం ♦ దాదరమున. ౧౮ 366

క. పరవశుఁడనె కావున నా, తరుణీమణిశుభవచశర♦వంబము విని య
క్కరణినె కాని మ్మంటిని, బరికింపఁగ దూర మరిగి ♦ బడలుహాయమువాన్.

క. మారునివ్రేటులబడలితి; నా రాముఁడు లక్ష్మణుండు ♦ నాత్మబలయుతిన్
వే రానుండఁగ నీకెటు, లీరమణియుఁ దక్కు ననెద♦వేమో వినుమా !.

క. జలనిధియక్షోభ్యమె యౌఁ, గలనందుఁ దిమింగిలాది♦కంబులు సత్త్వం
బులు పెక్కు దాని నీకోఁ,తులు రాఘవు లెట్లు దాఁటు♦దురో తెలియఁజుమీ.

చ. వనచరుఁ డొక్కఁడే యిటకు ♦ వచ్చి మహాద్భుతయుద్ధకృత్యమున్
దనుజులతో నొనర్చెను గ♦దా మఱికార్యము లెట్లు సాగునో
యనుట యెఱుంగరానిదగు ♦ నంకటునుం గుమిఁగూడి చెప్పుఁడీ
మనములఁ దోఁచినట్టు లను♦మానము నొందక నాకు నిత్తఱిన్. ౨౧ 370

చ. దనుజవరేణ్యులార! మిముఁ ♦ దత్సమయంబున సాయమే నొగిం
గొని సురదైత్యయుద్ధమున♦కుం జని గెల్పునె పొందినాఁడ నా
కు నిపుడు మీరు నట్టులె య♦కుంఠితశౌర్యముతో సహాయులే

---

1 కామస్య వశ మాయివాన్-అనిమూ. కామవశంగతుఁడ నైతినా యని కాకువు. ఈయర్థ మిట గుప్తము. 2 క్రోధహర్షసమానేన-అనిమూ 3 సాతు సంవత్సరం కాలం మా మయాచత భామినీ-అనిమూ. ఇదం చారోష్యోక్తం వస్తుతో రావణేనైవ తథాప్రతిజ్ఞానాత్-అనివ్యాఖ్య. ఇచటఁ గుంభకర్ణుఁడు తనమాట కేమి యుత్తరము చెప్పునో యని సంశయించి సీత యొకసంవత్సరకాలము గడువడిగినదని యసత్యము చెప్పుచు రావణుఁడు తనపాపబుద్ధిని వ్యక్తీకరించుట యిట గ్రాహ్యము.

గనుక సురేశుపొంగడిచి ♦ క్రాలెడునాకు మనుష్యభీతి లే
దనుటయె నిశ్చయం బయిన ♦ నందఱు నెంచి విమర్శచేయుఁడీ!. ౨౨౪ 371

క. వననిధియవ్వలితీరం,బున రాఘవులు కపిసైన్య♦ముల సుగ్రీవా
దినిఖిలకపివర్యులఁ దో,డ్కొని సీతవసించునచ్చో♦టును దెలియుటచేఁ. ౨౩

ఆ. విడిసియున్నవారు; ♦ విడియుటచేతనే, మనకు భీతియేల? ♦ దనుజులార!
మిమ్ముఁ జెప్పుఁ డన్న ♦ మేలివార్త వినుండు, సీత నొసఁగకుండ ♦ నీతటి నని.

[1]క. మనుజేంద్రుల నాయిర్వుర, ఘనశౌర్యము మీఱఁ జంపఁ♦గా నెబ్బంగిఁ
గనఁబడునుపాయ మది మీ, మనములలో నెంచి చెప్పుఁడ ♦ మంచిది నాకుఁ.

చ. వననిధి దాఁటుశక్తి రఘు♦వర్యుల కిచ్చటిశూరులఁ జయిం
పను భుజశక్తి లేదనినఁ ♦ బార్థివమిత్రున కేనికైన నుం
డిన నటులుండవచ్చును న♦నిఁ గడు నంచు వచింతురేమొ యా
వనచరసంతతిం గలిసి ♦ వార్ధిఁ దరించుచు లంకచేరఁగఁ. ౨౫౪ 375

[2]తే. రామునకె కాదు మఱి జగ♦త్త్రయమునందు
నెవ్వనికి సాధ్యమే కాదు ♦ హితమనీషు
లార! కావున విజయంబ ♦ సారభుజుఁడ
నైన నాకుఁ జెలంగు నం♦చనియె నంత. ౨౬ 376

[3]క. స్వరవికృతిపరీతాత్ముం,డు రహితబుద్ధియగు నతఁ డి♦టుల్ పల్కిన నా
పరిదేవనంబు విని ని,ర్భరకోపము నొంది మిగులఁ ♦ బంతము మీఱఁ. ౨౭

తే. కుంభకర్ణుండు పలికె; నీ♦కోర్కిరీతి
నీవె లోలోన నెంచి యా♦నృపతనయుల
సాయముగనున్న సీతను ♦ సరభసమున
బల్మిఁ గొని తెచ్చితివి గాదె ♦ పౌరుషమున. ౨౮౪ 378

సీ. అప్డు మాతోడ ని♦ట్లని చెప్పియుండిన యమున యామునమను♦సద్రి నొందు
నట్లు నిశ్చింతగ ♦ నాత్మ యుండును గదా యపుడె యోజించిన ♦ నగు ఫలంబ
దేమని యందువా ♦ యోమహారాజేంద్ర! యీమంతనం బెల్ల ♦ నింతిఁ బట్టి
తెచ్చుటకును ముందె ♦ యిచ్చటమాతోడఁ జేసియే యుండినఁ ♦ జిక్కు లేక
తే. చక్క నెఱవేఱియుండు; ద♦శవదనా! యె
వండు మునుముందె యోజించి ♦ పరఁగ న్యాయ

---

1 అదేయా చ యథా సీతా వధ్యౌ దశరథాత్మజౌ-అనిమూ. వాస్తవార్థే అవధ్యా వితి ఛేదః=-అని తీర్థులు. ఈయర్థము పద్యమున "చంపఁగా నెబ్బంగిఁ గనఁబడునుపాయము? అని కాకుస్వరముగా నన్వయించుకొనవలయు. అపు డాయర్థము స్ఫురించును. అనఁగా రామలక్ష్మణులఁ జంపఁదగునుపాయము కనఁబడదే, అని రావణునిభావము. 2 నిశ్చయేన జయో మమ-అనిమూ. న జయో మమ-అని మహేశ్వరతీర్థులయర్థము. అది యిట విగతజయ మనియు, అసారభుజుఁడనైన అనియు నర్థము గ్రహించినఁ దోఁచునని గ్రహింపవలయును. 3 నిశమ్య పరిదేవితమ్-అనిమూ.

మును గనుంగొని యారీతి♦గను నరపతి
కార్యములఁ జేయునో యట్టి♦ త్మావిభుండు. ౨౯½ 379

క. తనమనసు కార్యనిశ్చయ,మును బొందుటఁ జింత లేక ♦ మోదము వెలయం
గను దాప మొందకుండును;, విను మనుపాయమునఁ గార్య♦విధుల నొనరుపఁ.

క. విపరీతముగ నొనర్చిన, నపవిత్రుల కిడఁగఁబడెడు♦హావిసువిధముగా
నపగతఫలములె యగు మఱి, నపాపఫలదంబులగును ♦ సత్యము సుమ్మీ. ౩౧

*క. మును జేయఁదగినమంత్రం,బును గాార్యాంతమున, మంత్ర♦మునకుం దరువా
తను, జేయఁదగినకృత్యం, బును ముందుగఁ జేయఁ గోరు♦పురుషుఁడు జగతిఁ.

తే. న్యాయ మన్యాయ మిదియని ♦ యాత్మ నెఱుఁగు
వాఁడు గాఁడు సుమీ; బల♦వంతుఁడైన
యరిని మార్కొని గెలవరా ♦ దని యెఱింగి
యతఁడు చపలుండె యైనచో ♦ నతనిరిపులు. ౩౨½ 383

ఆ. అవసరంబుఁ గాంచి ♦ యాతనిపైఁ బడి, క్రిందుపఱతు రట్టి ♦ క్షితిధరేంద్ర
మయి యలంఘ్యమైన ♦ యాక్రౌంచగిరి రంధ్ర,మయినవెనుక హంస♦లరిగినట్లు.

[1]చ జనకజఁ దెచ్చినట్టిపని ♦ చాల నపాయకరంబె దానినిఁ
మును మది నెన్నకే త్వరను ♦ బూని యొనర్చితి విట్టిరంధ్రముం
డిన నినుఁ దా నెఱింగియును ♦ నీదగు భాగ్యముచేతఁ జంప కా
మనుజవరుండు పోవిడిచె ♦ మాంసమునుఁ విమయుక్తముఁ వలెఁ. ౩౪ 385

చ. జరిగినకార్యముం గుఱిచి ♦ చాలఁగఁ జింత యొనర్ప నేమి యు
త్తరుణమునందుఁ జేయఁదగు♦దానిని నెంచు మటందు వేమొ యి
క్కరణి నసర్వకార్యమును ♦ గాదనకే యొనరించినావుగా
యరయఁగ నాకుఁ దక్కనొరు ♦ లర్హులె దానిని జక్కఁ జేయఁగఁ. ౩౪½

చ. అనఘ! భవద్రిపువ్రజము ♦ నాగసి చంపి విచార మీవు పొం
దనియటు చేయువాఁడ; విను ♦ త్వద్రిపులం బరిమార్చి నీమనం
బునఁ గల చింతమాన్పదను ♦ భూతభయంకరులైనవారి నీ
వనిమొనఁ గెల్వఁజాలుదువె ♦ యందువొ యేమొ మహీశపుంగవా!. ౩౫½

చ. పరులగువారు దేవపతి,♦భాను,ధనంజయ,యక్షరా,ణ్మరు,
ద్వరుణుల నెవ్వరైన నని ♦ వారలతో నొనరింతు నేను, భూ
ధరసమకాయ మొప్పఁగ ను♦దాత్తమహాపరిఘంబుఁ బూని, భీ
కరతరదంష్ట్రలం బెలుచ ♦ గర్జిలుచుఁ బవరంబు సేయ నఁ
సురపతిగూడఁ గాంచి తన♦శూరతఁ దక్కి భయంబు నొందుఁగా. ౩౬½ 388

---

* యః పశ్చాత్పూర్వకార్యాణి కర్మాణ్యభిచికీర్షతి, పూర్వం చాపరకార్యాణి న స వేద నయానయౌ-అనిమూ. 1 దిష్ట్యాత్వాం నావధీద్రామో విషమిశ్ర మివామిషం-అనిమూ.

చ. మనుజవిభుండు రాముఁ డొక♦మార్గణముం బరఁగించి యింక నొ
క్కనిశితబాణ మేయఁగను ♦ గాక్కక మొయ్యనఁ దీడునంతలో
వినుము తదీయుఁడౌ ప్లవగ♦వీరుల వారలఁ బట్టి రక్త మొ
య్యనఁ దమిఁ ద్రాగువాఁడ నిఁక♦నైన మనంబున నూఱడిల్లుమా! ౩౮౯ 389

సీ. [1]అరివధంబున నన్ను♦యాసంబుగా నీకు జయముఁ గూర్పఁగ నేను♦జాలువాఁడ
నే, రాము మార్కొని ♦ యెలమి లక్ష్మణునిఁ వనచరవర్యులఁ ♦ బట్టి తినఁగ
వాంఛింతు, నట్టి లీ♦వరుసఁ గార్యంబును జేయఁజాలుదు నిఁకఁ ♦ జింత యేల?
నాచేత నెట్టు లా♦నరపతి చచ్చును నీకజయంబు న♦ట్లే కలుగును

ఆ. నవల సీత యుతని ♦ కవశయై నీవింక, మంచిసురను ద్రాగి ♦ మించువేడ్కఁ
గేళి సల్పు మెలమిఁ ♦ గృత్యంబు లెన్నేని, చేసికొనుము చాల♦శీఘ్రముగను.

పంద్రెండవ సర్గము సంపూర్ణము.

---

౧౩ - వ సర్గము.

రావణుఁడు మహాపార్శ్వునితోఁ దనకుఁ గలిగిన శాపమును జెప్పుట.

క. అనినం గ్రుద్ధుండగు నా,దనుజేంద్రుని శాంతచిత్తుఁ ♦ దాఁ జేయంగా
ఘనబలుఁడు మహాపార్శ్వుం, డనూనముగ లోఁ దలంచి ♦ యను నంజలితోన్.

ఉ. తేనియఁ ద్రాగఁ గోరి యతి♦దృప్తమృగాహిసమాకులోగ్రమా
కాననసీమ కేగి యుటఁ ♦ గష్టముపొందక లభించుఁ దేనెఁ దా
నానకయుండు నెవ్వఁ డతఁ♦డొఁ గడు మూర్ఖుఁడు సీత నట్లె నీ
వూనిన ప్రీతిఁ బట్టి సుఖ♦మొందక యుండుటనర్హమౌఁ జుమీ. ౩౯౨ 392

ఆ. అరులు గలిగియుండ ♦ నవ్వారి గెలువక, యాముకృత్య మెట్టు ♦ లగును జేయ
ననుదువేమొ రిపుల ♦ నణఁచువాఁడవు నీకు, నీశ్వరునకు నీశుఁ ♦ డెవఁడు గలఁడు?.

చ. [2]కనుక నెనీవు వైరితలఁ ♦ గాలిడి సీతను గూడి ప్రీతినిం
గనఁదగు, 'సీత నాపయిని ♦ గాంక్షను బూన దటంచుఁ బల్కుడో'

---

1 వధేన నై దాశరథే స్సుఖావహం జయం త వాహర్తు మహం యతిష్యే, హత్వా చ రామం సహ లక్ష్మణేన ఖాదామి సర్వాన్ హరియూథముఖ్యాన్ -అనిమూ. దీనికి మహేశ్వరతీర్థులు వ్రాసినవిశేషార్థ మీపద్యమునఁ దోఁచునని యెఱుంగునది ఎట్లన. చాలువాఁడనే=చేయఁగలనా? (చేయలేను) ఎట్టు లానరపతి చచ్చును? (చావఁడనుట) నిఁకన్ అజయము=అపజయము. ఇంక నీవు సకలసుఖంబు లనుభవింపుము. త్వరలోఁ జావఁగలవు అనిభావము. 2 బలాత్ కుక్కుటవృత్తేన వర్తస్వ సుమహాబల, ఆక్రమ్యాక్రమ్య సీతాం వై తథాభుంక్ష్వ రమస్వ చ-అనిమూ. మునిహృదయం తు కుక్కుటవృత్తే నాన్యత్ర వర్తస్వ. సీతాం బలాత్ భుంక్ష్వ రక్షస్వ - అని గోవిందరాజులు. ఇచట గోవిందరాజులు కూడ సీతను గాపాడుమా యని రావణునకు హితము మహాపార్శ్వుఁడు చెప్పిన ట్లర్థము వ్రాసిరని గ్రహింపవలయు.

ఘనబలశాలి వీవు జన♦కప్రియపుత్రిక యొల్లకున్న నా
మెను గడుఁ గుక్కుటంబెటుల ♦ మించినవేడుకఁ బెంటి నాక్రమిం
చునో యటు పెక్కువారములు ♦ శూరతఁ బైకొని కాంక్ష నొందుమీ!. ౪

క. మనసునఁ జింతింపఁ బాపము, నని తంగొనఁ బిడప భయము ♦ వాటిల్లిన నె
ట్లని యొకవేమో కానుంబును బొందినపిదప నుభయ♦ము పరఁగునె కలఁగన్. ౪౹

ఆ. బాధ యేమి?, నిగ్రహ ♦ వచ్చిన రానిమ్ము, నీకు సరకుగాదు ♦ నిలుపవచ్చుఁ
గాదె దానిఁ గుంభ♦కర్ణుండు బలశాలి, యైన యింద్రజిత్తు♦ హార్యగతిని. ౫౹

క. మముఁ గూడి వజ్రధరుఁడై, యనుకేశ్వరుఁ డగుగుదేర ♦ నని యోర్తుగ యు
ద్ధము సేయు లేకయే సామము దానము భేదము నను♦మార్గములఁ దగన్. ౬౹

క. పురుషులు జడతను నేర్పుఱచిరి తమ్ముఁడు నీకు మున్ను ♦ చెప్పినవిధిన్
బరిపాటింపక దంభమె, పరమోపాయం బటంచుఁ ♦ బరికించి తగన్. ౭ 398

క. పనులను సాధింపుము దీ,నిని మదిలోఁ గృప్తిగాఁగ ♦ నిల్పు; నికుంభుం
డనినట్లు లచటికేగుట, యనర్హమగు రావణా! మ♦హాబలసారా'. ౭౹ 399

చ. అరిజనులమహాపురము ♦ నంతికసీమకుఁ జేరఁగాఁగ ని
ర్భరతరపౌరుషంబుఁ గొని ♦ వారల నెల్లర నస్త్రశస్త్రవి
స్ఫురదురువీర్యయోగమునఁ ♦ బోం గడగింగను జేసి నీవశం
బరుదుగ నొందఁజేయఁ గల ♦ మాసురరాజ' యసంశయంబుగన్. ౮ 400

క. అని యిట్లు సుమహాపార్శ్వం, డన రాక్షసరాజు వాని♦యభిహితవాక్యం
బును విని [1]పొగడుచు వానిం, గని యిట్లని పల్కె మది వి♦కాసము పొదలన్.

తే. ఓమహాపార్శ్వ! నీమాట ♦ కుల్లసిల్లెఁ
గలదొక్క రహస్యంబు ♦ తెలియు మీవు
[2]చాలకాలంబ యయ్యె నా♦చంద సురయ
నాపురావృత్తమును దెల్ప ♦ నాత్మ నెంతు. ౧౦ 402

సీ. పూర్వ వత్సరమునఁ ♦ బుంజికస్థలయను నచ్చర యోర్తు భ♦యంబు గదురఁ
గనఁబడకుండ నో♦య్యన దాఁగి హుతవహజ్వాలవలెం దగి ♦ బ్రహ్మసదన
మున కేగుచుండంగఁ ♦ గని నాఁడ నేనంత నాయంగనను [3]బలిమి ♦ నచట నిలిపి
వివసనఁ గావించి ♦ యుపలీల భోగించితిని నంత నద్ది వా♦డినసరోజ

ఆ. కమ్రనాళ మట్లు ♦ కలఁగి పద్మాసను
పరిసరమున కేగె; ♦ బ్రహ్మ కావి
షయము దెలిసె నను గ ♦ ర్వాంతమునం దంతు
నతఁడు సుహితచిత్తుఁ ♦ డాటనలన. ౧౧౹ 403

---

1 తస్య సంపూజయన్ వాక్యమ్-అనిమూ. 2 చిరవృత్తం తదాఖ్యాస్యే-అనిమూ. 3 కృతా వివసనా తతః-అనిమూ.

*చ. వనరుహనూతి కోపమునఁ ♦ బల్కెను నన్నును గూర్చి యిట్లు లో
దనుజవరా! యిదే మొదలు ♦ దానుగ నొప్పని యన్యకాంత బ
ల్మిని గొనుదేని నీశిరము ♦ మించిననాదువచస్సుచేత నొ
య్యన శతధా విభిన్నమయి ♦ యప్పుడె కూలెడు శంక లేకయే. ౧౮ 404

క. అని యిటు బలవంతంబుగ, ననుఁ గూరిచి శాప మొసఁగి♦నన్ భీతిలి రా
మునిభార్య సీత బల్మి, శ,యనమును జేర్పంగఁ బూన ♦ నైతిని సుమతీ!. ౧౯

క. వనరాశి కున్నవేగం,బును మారుతగతియు నాకుఁ ♦ బొదలెడు నీవా
ర్తను రాముఁడెఱుఁగఁడోటను,ఘనబలములఁగూడి రాఁగఁ♦గాంక్షించెఁజుమీ!.

క. గిరిగుహ నిద్రించెడు భీ,కరసింహము నిద్ర లేపు♦కరణిని నిద్రా
దరమునఁ బరుండుమృత్యువు, ద్వరపడి లేపునటు నన్ను ♦ దర్పసముగ్రున్.

తే. ఊర కూరక రేఁచుచు ♦ నున్నవాఁడె;
తెలివిమాలినవాఁడొట ♦ దివ్యపౌరు
షంబు నాదని యెఱుఁగంగఁ ♦ జాలకున్న
వాఁడు కావున రానున్న♦వాఁ డిచటికి. ౧౭౪ 408

క. అని మున్ను రెండునాల్కల, గనుపట్టెడు క్రూరభుజగ♦కల్పనిశితబా
ణనికరము నస్మదీయం,బనినైన నెఱుంగఁ డాతఁ ♦ డతిమందుండా. ౧౭ 409

సీ. ఇంక వేగంబుగ ♦ నేనుంగు నుల్కలచేతను భీతిల్లఁ ♦ జేయునట్లు
శతసంఖ్యలుగ నాని♦శాతకార్ముకవిముక్తాంబకమ్ముల వజ్ర♦మట్టివాని
నిగిడించి భయపెట్టి ♦ నిలువక పరుగెత్తు నట్లు చేసెద రాము ♦ నతనిబలము
నుద్యదర్కుఁడు తార♦కోరుకాంతులఁ జెండుగతి గొప్పసేనతోఁ♦గదలి నేను

తే. నణఁచివైచెద; ననిని స♦హస్రనయనుఁ
డగుశతక్రతువున కైన ♦ నవ్వరుణున
కైన నను గెల్వఁ దరముగా ♦ దయ్యె బాహు
బలమునన్ విత్తనాథుని ♦ గెలిచి నేను. ౨౦౪ 410

తే. అతఁడు పాలించునీలంక ♦ నధికశక్తిఁ
గైకొనినవాఁడ నిట్టి య♦ఖండబాహు

---

* శతధా మూర్ధా భవిష్యతి న సంశయః-అనిమూ. అనేన రావణవిషయే రంభానిబంధనవశ కూబరశాపే విద్యమానేపి తస్య ప్రాకృతదేవత్వా చ్చ తచ్ఛాప మనాదృత్య పుంజికస్థలాయా మపి ప్రవృత్తం రావణం పశ్చాత్పితామహ శ్శప్తవాన్ అతఏవ రావణో ప్యనుల్లంఘనీయం పితామహ వాక్య మేవో క్త్వా నిత్యవగమ్యతే-అని గోవిందరాజులు ఇది తెనిఁగింపఁబడలేదని శంకింప నవస రము. ఇది యుపగాథను దెలుపునూహ. కానఁ దెనిఁగింపలేదు.

బలసమగ్రుఁడనో నాకు ♦ నిల నరులన
నెంతమాత్రము [1]రాముఁ డే♦మెఱుఁగు నన్ను. ౨౧ 411

పదుమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౪ - వ సర్గము.

—విభీషణుఁడు మరల రావణునకు హిత ముపదేశించుట.—

చ. అనిన విభీషణుండు దను♦జాధిపుఁ డాడినవాక్యజాలముల్
ఘనతరకుంభకర్ణకృత♦గర్జనముల్ విని మేలుఁ గూర్పనై
యనుపమ మర్థయుక్తమును ♦ నైన సుభాషను రాక్షసేంద్రునిన్
గని యిటు పల్కె సీత యనఁ ♦ గాలభుజంగము మాను రావణా!. ౧ 412

తే. వక్షమే భోగ మగు నతి♦భయదచింత
యే విషం బగు సుస్మిత♦మే సుతీక్ష్ణ
దంష్ట్రలగుఁ జింతఁ దలవాల్పఁ ♦ దగుకరాంగు
ళు లయిదును నైదుశిరములై ♦ వెలయు మఱియు. ౧½ 413

క. తను వతిదీర్ఘం బిట్టిది, జనకసుతాసర్ప మిట్టి♦సర్పము నీవే
మని గోరితివో నేనెఱుఁగను; నీ కొక్కనికె కీడు ♦ గాదిది వినుమా!. ౨ 414

చ. ధరణిధరేంద్రకూటసమ♦తం గను దేహము లొప్పఁగా నఖో
త్కరములు దంష్ట్రలాయుధని♦కాయముగాఁ దగుకోఁతు లెల్ల ని
ష్ఠురమును గూల్ప రాకమును ♦ భూసుత రాముని కప్పగింపు; దా
శరథియు వజ్రతుల్యములు ♦ స్పర్శనసన్నిభవేగముల్ మహా
త్తరములునైన బాణముల ♦ దాగుణభంగిని వైచి దైత్యులన్. ౩ 415

క. దురమున మార్కొని వారల, శిరములఁ జెండుటకు మునుపె ♦ సీతను నాభూ
వరునకు నర్పింపుము; కా,వరమున నీపల్కు లేల ♦ పల్కు దుడుగుమా!. ౪

చ. అనుచుఁ బ్రహస్తుఁ గన్గొని భ♦టాధిప! ప్రాణము తీయఁజాలి వ
జ్రనిశితవేగముల్ పొదల ♦ వ్రాలెడు రామునితీక్ష్ణబాణముల్
చెనటి! భవచ్ఛరీరమును ♦ జీల్చుచుఁ బైకొని పోవకున్న విం
శను గనుకన్ వికత్థనము♦గా వచియించెదు దుర్నయంబునన్. ౫ 417

తే. కుంభకర్ణేంద్రజిత్తులు ♦ జంభభేది
వైరియగురావణుఁడు మహా♦పార్శ్వుఁ డామ
హోదరుం డతికాయుఁడు ♦ నుగ్రదర్పు
లైన కుంభనికుంభులు ♦ పూని యనిని. ౬ 418

1 రాముఁ డేమెఱుఁగు నన్ను-అనునది యధికముగాఁ జేర్చుట యర్థపోషణ మొనరించు ననియే యని తెలియునది.

క. శ్రీరాము నెదుట నిల్వఁగ;, సారసమిత్త్రుండు దేవ♦సత్తములు నినున్
గౌరవమున రక్షింపం, దా రరుదెంచినను దేవ♦శైలజుతోడన్ పై. ౭ 419

ఆ. నీవు కూరుచున్న ♦ నెమ్మి స్మృత్యువు నంక, భాగమందు నున్న♦భోగిలోక
సాంబరంబు సంశ్ర♦యముగాఁగ నొప్పినఁ, జంపితీవు రామ♦చంద్రుఁడు నిను.

సీ. అనినఁ బ్రహస్తుఁ డి♦ట్లనియె విభీషణ! సురదానవాళిచే ♦ నరయ నితరు
లైనవారలచేత; ♦ యక్షగంధర్వమహోరగేంద్రులచేత ♦ నుగ్రగరుడ
తతిచేత నించుక♦యతిదారుణరణంబునందు భీతియె మాకుఁ ♦ బొందరాదు
మనుజుఁడౌ రామచం♦ద్రునివలననుండి యుద్ధమున భీతియదెట్లు♦తగఁగలుగునొ

ఆ. యనియె; రాజహితము ♦ నారయుమహితాత్ముఁ
డౌ విభీషణుఁడు ధ♦రాధినాథు
ధర్మకామములను ♦ దగునర్థమును వీనిఁ
జక్క నెంచువాఁడు ♦ సాధుమతియు. ౯ 421

క. కనుకఁ బ్రహస్తుం డహితం,బును విభునకుఁ గల్గఁజేయుఁ ♦ బూని పలికినన్
విని మాఱు పలికె నిట్లని;, వినవయ్య! ప్రహస్త! దైత్య♦విభుఁడును నీవున్.

తే. కుంభకర్ణమహోదరుల్ ♦ కువలయేశు
విషయమై చెప్పినట్టి యీ♦విపులభాష
ణములు నిష్ఫలములు సత్♦క్యము లధర్మ
మతికి స్వర్లోకగమనంబు♦మాడ్కి నిజము ౧౧ 423

చ. అనుపమకార్యదక్షుఁడగు♦నారఘురాము వధింప నాకు నీ
కు నఖిలదైత్యవల్లభుల♦కున్ వనరాశిని దెప్పసాయముం
గననియతండు దాఁటుటకుఁ ♦ గానివిధంబున శక్య మెట్లగున్;
మనుజులు వారు వధ్యు లను♦మాటను మానుము చాలు నింతటన్. ౧౨

సీ. ధర్మప్రధానకృ♦త్యంబు లొనర్చుచుఁ దా మహారథుఁడయి ♦ ధరణినాథుఁ
డగుచు నిక్ష్వాకువ♦రన్వయజనితుఁడై విఖ్యాతకర్ముఁడై ♦ వెలసి కార్య
దక్షుఁడై తగునట్టి ♦ దర్పసమగ్రుని సంగరకృత్యముల్ ♦ చక్క నెఱుఁగ
నమరులైనను జాల ♦ రన నిఁక నీవెంత; వాడులై సతసుప♦ర్వములు నగుచుఁ

తే. గంకపత్త్రాంకములునయి ♦ కడుదురాస
దములునయి పొల్చి రాముండు ♦ తగ విడువఁగ
జటులగతి వచ్చునతితీక్ష్ణ♦శరము లెల్ల
గాఁడి నీతనువును జంపఁ♦గలవు సుమ్ము ౧౩ 425

క. కనుకనె నీవే యీగతి, వినుతిని జేసికొనె దిప్డు ♦ విక్రమయుతుఁడౌ
దనుజేంద్రుఁ డింద్రజిత్తును, ఘనబలుఁడు త్రిశీర్షుఁడైనఁ ♦ గాని రణమునన్.

ఆ. కుంభకర్ణుఁ డతని♦కొడుకొ నికుంభుఁడు, నీవు గాని రాము ♦ నిర్జరేంద్ర
సముని దాఁకి నిల్వఁ♦జాలరు; దేవాంత,కుండు మఱి నరాంత♦కుండు ఘనుఁడు.

క. [1]అతిరథుఁడు బుద్ధిఘనుఁ డా,యతికాయుఁడు, పర్వతాభుఁ♦డయి దితితనయ
వ్రతతిని మేటి యగుచు తగు, హితకృత్యుఁ డకంపనుండు ♦ నిఁక నెవ్వరైనన్.

క. అని నిల్వఁజాల రారా,మునిముందట; నితఁడు దైత్య♦ముఖ్యుఁడు కార్యం
బును బరికింపక చేయును, మనమున వ్యసనములు తోఁప ♦ మందత నొందెన్.

చ. అని తలపోసి మేలుగను♦నట్టిపథంబును జూపి చెప్ప కీ
తనికిని శత్రుభూతలయి ♦ తన్మతి తీక్ష్ణము గాన దానినే
మనమున నెంచి మిత్రతను ♦ మాటలఁ జూపుచు నాతఁ డేగుత్రో
వనె యిటు మీర లేగెదరు ♦ వారక దైత్యవినాశనార్థమై. ౧౬ 430

చ. దనుజవరేణ్య రావణు ను♦దాత్తతరంబగు దేహమొప్ప భీ
తిని గలిగింపఁ జాలుచు న♦తిస్థిరసత్వము వేయి శీర్షముల్
తనరఁగ నున్న రామవిభు♦తల్లజవైరమహాహి యావరిం
చినయది దానిఁ దోలి యతి♦శీఘ్రము మీరు విముక్తుఁ జేయుఁడీ!. ౧౭ 431

ఆ. ఏమి చేయవచ్చు ♦ నిపుడు కాలము మించి
పోయె ననెద రేమొ ♦ పుడమివిభుఁడు
చేయరానిపనులఁ ♦ జేయుంగఁ బూనిన
నతని వలన మేలు ♦ నందు సఖులు. ౧౮ 432

చ. మనములఁ బ్రేమఁ బూని యొక♦మాటకు వచ్చి బలాత్కరించియై
నను దలవెంట్రుకల్ దిగిచి ♦ నాథుఁ డటంచుఁ దలంపఁ బూన కా
తనిరిపు లెల్ల వెంట్రుకలఁ ♦ దాఁకి జవంబున నీడ్వకుండఁగా
మునుపె బిరాన లాగి పెను♦భూతము లూనినవానిఁ బోలెఁ గా
వను దగు మంచిత్రోవకును ♦ వారక తేఁగగు న్యాయ మిద్దియా. ౧౯ 433

[2]సీ. దనుజేంద్రుఁ డీతఁ డీ♦ త్తఱి నశియింపఁగఁ గాలమృత్యువుఁబోలి ♦ క్రాలులక్ష్మ
ణుండను మృత్యుక♦రుండగు కడలిచేఁ బ్రచ్ఛాద్యమానుఁడై ♦ రాముఁ డనెడు
బడబాగ్నిముఖమునఁ ♦ బడసిద్ధముగ నున్నవాఁడు కావున మీరు♦వైళమొకటి
గాఁ గూడి కాపాడఁ♦గాఁ దగు; నీరాజు సీతను రాముని ♦ జేరఁ బనుప
కుండిన నుండ నీ♦యుఁడు, నాదుపలుకిది యీపురికిని మఱి ♦ యీనృపునకు

1 తథాఽతికాయో ఽతిరథో మహాత్మా-అనిమూ. 2 సంహారిణా రాఘవసాగరేణ ప్రచ్ఛాద్యమాన స్తరసా భవద్భిః యుక్త స్త్వయం తారయితుం సమేత్య కాకుత్స్థపాతాళముఖే పతన్ సః-అనిమూలము. రాఘవసాగరేణ లక్ష్మణసముద్రేణ, కాకుత్స్థపాతాళముఖే రామబడబాగ్నిముఖే-అనివ్యాఖ్య.

ఆ. నితనిమిత్రులకును ♦ నెల్ల రాక్షసులకు
హితము గాన నాదు♦మతము వినుఁడు
మనమె సీతఁ గొనుచు ♦ మహీపుని కడ కేగి
యప్పగింత మంత ♦ నతఁడు కాచు. ౨౧ 434

క. అరిఁ జంపవలయునని మే, మరసియె వసియింతు మనిన ♦ న్యాయము వినుఁడీ
త్వరపడక మంత్రియగు నా, పురుషుఁడు రిపుబలము స్వీయ♦భూపుని బలముఁ.

తే. చక్కఁ బరిశీలన మొనర్చి ♦ శత్రుసిరిని
సామ్యవృద్ధిక్షయంబుల ♦ స్వనృపుసిరిని
నల్లె నూత్కంపుదృష్టిని ♦ నాత్మ నెంచి
యుక్తము హితంబునగు కార్య ♦ మొనరుపఁ దగు. ౨౨ 436

పదునాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౫ - వ సర్గము.

ఇంద్రజిత్తు తనమతమును దూషింప విభీషణుం డాతనికి బుద్ధి సెప్పుట.

క. అన నచటి దనుజయోధుల,కును ముఖ్యుఁడు బలయుతుండు♦క్రూరుఁడునగు నా
దనుజేంద్రసుతుఁడు శక్రుని, నని నోంచిన యింద్రజిత్తు ♦ హర్షము వొంగఁ.

క. సురదేశికువలె బుద్ధి,స్ఫురణంబునఁ దగినదనుజ♦శూరుఁడు న్యాయై
కరతుండు విభీషణుఁ డ,త్తఱుణమున వచించినట్టి ♦ తథ్యోక్తులనుఁ. ౧ 438

క. విని యతనితోడఁ దా ని, ట్లనియెను; బినతండ్రి! తుదిని ♦ నాడినవాక్యం
బును నెవ్వ రాదరింపరు, గనుక నిరర్థకము భీతిఁ ♦ గని పల్కినదా. ౧॥ 439

తే. కటకటా! యేమి పలుకి ది♦క్కరణి నీవు
లస్త్యకులమునం బుట్ట కి♦లఁ మఱియొక
కులమునం బుట్టినాతఁడు ♦ కూడ నిట్టి
[1]పలుకు వచియింపఁడే యిట్టి♦పనికిఁ జొరఁడె. ౨ 440

క. అని తనతండ్రిం గని యి, ట్లనియెను నీకులమునందు ♦ నరయ నొకఁడె నా
పినతండ్రి యీవిభీషణుఁ, డనుపమవీర్యంబు బలము ♦ నతిధైర్యంబుఁ ౨॥

[2] తే. శౌర్యము పరాక్రమంబుఁ దే♦జంబుఁ దూలి
యున్నవాఁ డంచు, మరల నా♦పిన్నతండ్రి
కనియె; రాక్షస! భీతాత్మ! ♦ యీనృపసుతు
లబలు లవ్వార లెంత ల♦క్ష్యంబె మాకు ౩॥ 442

క. దనుజుం డెవఁడైనను నిటుఁ, గనఁబడువారల నొకండు ♦ కడువడి వారిఁ

---

1 సోఽపీదృశం నైవ వదేన్న కుర్యాత్-అనిమూలము. 2 సత్త్వేన వీర్యేణ పరాక్రమేణ శౌర్యేణ ధైర్యేణ చ తేజసా చ-అనిమూలము,

గొనఁజాలు బలిగ, మము భీ,తిని గాంచఁగఁ జేయనేల! ♦ తెలియనినుదులన్.

చ. వినుము జగత్త్రయాధిపతి♦వీరుని నిర్జరరాజు శత్రు నే
ననిమొన భూమిపైఁ బడెడు♦నట్లుగఁ ద్రోసితి దేవవర్యులన్
గని నను భీతినొంది గుమి♦గాఁ బరువెత్తిరి దిక్కు లెన్నిక్రొం
చును మఱి నాల్గుదంతముల ♦ శోభిలునభ్రము వేను ద్రోయఁగన్. ౫ 441

క. వికృతస్వరమునఁ దా నే,లకు నొరఁగెను దద్దశనము♦లన్ రెంటిని నే
న కడఁకఁ బెఱికితి దానన్, జకితమునంబులును దేవ ♦ సత్తము లార్తిన్. ౬ 445

క. నలుదెసలకుఁ బరుగెత్తిరి;, బలమూరఁగ సురలదర్ప ♦ బలములఁ గూడన్
వెలితి గనంజేసితి దైత్యులు నన్నుం దాఁకి వగల ♦ నొంది రనిమొనన్. ౬౹

చ. అనుపమవీర్యముం గలిగి♦నట్టి భటాగ్రణి నేను గేవలం
బును నరులైన ప్రాకృతుల ♦ భూపకుమారుల నెట్లు గెల్వలే
నని వచియించె దీ వనియె; ♦ నంత విభీషణుఁ [1]డాయుధాళిఁ దా
ల్చినభటులందుఁ దానె కడు♦ శ్రేష్ఠుఁడుగాఁ దగువాఁడు కావునన్. ౭౹ 447

కవిరాజవిరాజితము:—

సురపతితుల్యుఁడు ♦ గౌరవతంనుఁడు ♦ శుభ్రసుతేజుఁడు దుర్జయుఁడున్
బరబలకాలుఁడ♦ధంగభుజాబల♦భాసురుఁడై తగురావణి యా
కరణి వచింపఁ ద♦గన్ విని యర్థము ♦ గాఢముగాఁ గలవాక్యము లీ
వసుస వచించెను; ♦ బాలుఁడ వౌటను ♦ బాగుగ మంత్ర మెఱుంగవు నూ!.౮

క. ఇదిసాధువగు నసాధువె, యిది యగునని నీవు నిశ్చ♦యింపఁగఁ దగుశ
క్తిఁ దగినవాఁడవు గా వీ,యనునకు [2]నపక్వబుద్ధి♦ వైతివి తనయా!.౮౹ 449

క. కనుకనె యాత్మవినాశన,మును గూర్చుచు నర్థహీన♦ములు నగు పలుకుల్
వినిపించితి వారయకయె, దనుజేశున కితని కల్ల ♦ ధరణిపునలనన్. ౯ 450

[3]చ. తనయ! సఖాదియు క్తముగఁ ♦ దప్పక నాశన మింకఁ గల్గునం
చని యిపు డేను బల్క విని ♦ యజ్ఞత దానికి సమ్మతించె దే
కనుకనె పుత్త్రనామమునఁ ♦ గన్పడుమిత్త్రుఁడవయ్యు వాస్తవం
బునకును వైరివే; జనకు♦పోకడ కొప్పినదుష్టబుద్ధివం
చని నిను శిక్షచేయుటకు ♦ నర్హ మదెట్లగు బుద్ధి నెంచినన్. ౧౦౹ 451

సీ. బాలుని దృఢబల♦వంతుని సాహసికుని గాఁగ నెమ్మన♦మునఁ దెలిసియు
నీసభ కాలోచ♦నేచ్ఛ నే తెంచినవారిచెంతకు నిన్ను ♦ వచ్చునట్లు
చేసినవానికే ♦ చేయంగ దగు శిక్ష; యింద్రజిత్తూ! విను ♦ మీవు మూఢుఁ
డవు బ్రగల్భంబులు ♦ వివరించు వాఁడవు వినయశూన్యుండవు ♦ విపులబుద్ధి

1 విభీషణ శ్శస్త్రభృతాం వరిష్ఠః-అనిమూ. 2 అద్యాప్యవిపక్వబుద్ధిః - అనిమూ. 3 యస్యేదృశం రాఘవతో వినాశం నిశమ్య మోహా దనుమన్యసే త్వమ్-అనిమూ.

ఆ. విరహితుఁడవు ప్రకృతి ♦ యరయఁ గ్రూరంబుగ
నుండు నీకు, దుర్జ♦నుండ వీవు,
కార్య మేదియైనఁ ♦ గడు నెంచి చేయవు
మిగుల దుర్మతి వనఁ ♦ దగుదు వెపుడు. ౧౩ 452

క. బాలుండ వౌటఁ దెలియక, ప్రేలుచు నున్నావు మిగులఁ ♦ బెద్దని యగుచుణ్
జ్వాలలను బ్రహ్మదండము, వోలె వెలుంగుచును గాలుఁ ♦ బోలి బెడగులై.

సీ. యమదండతుల్యంబు♦లై యున్న బాణమ్ములను రాఘవుండు వై♦వ నెవఁ డనిని
నిలిచి సహింపఁగా ♦ నేర్చు?; నంచని పల్కి యన్నను గన్గొని ♦ యసురనాథ!
ధనరత్నభూషణ♦తతుల వస్త్రంబుల బహువిధమణులను ♦ బరమభక్తిఁ
గొని సీతతోఁగూడఁ♦జని రాముని కొసంగి యపరాధమును సైప♦నగునటంచుఁ

తే. బ్రార్థనము చేసి దుఃఖంబు ♦ వదలి యిచట
సుఖముగా నుండ మింద లి♦ శూరు లెల్లఁ
బలుకుమాటల వినకుము ♦ నిలువ విప్పి
యసిని రామునిముందు నా ♦ మనవి వినుము. ౧౪ 454

పదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౯ - వ సర్గము.

{ రావణుఁడు విభీషణు నవమానించుట.
విభీషణుఁడు మంత్రులతో నరుగుచు రావణునకు మరల హితము చెప్పుట. }

చ. [1]అనుచు విభీషణుండు హిత♦మై మది కెంతయు నెక్కునట్లు చ
క్కనిగతిఁ బల్కువాక్యమును ♦ గాదన కాకృతి సంగ్రహించి యూ
పని నొనరింపఁగాఁ దగియుఁ ♦ బాపఁపుఁగల్మిని గాలచోదితుం
డు నగుట రావణుండును గ♦డుం బరుషోక్తుల వాని కిట్లనుణ్. ౧ 455

క. వెలుపటిశత్రువుతోడ మి,గులఁ గోపమునొందియున్న ♦ క్రూరభుజగితో
గలఁగక సహవాసం బి,మ్ములఁ జేయఁగ వచ్చుఁ గుతలమున నెవఁడైనణ్. ౧౫

ఉ. అంతియె కాని మిత్రువలె ♦ నారయఁ దోఁచుచు శత్రుపక్షము
త్యంతము పూనియున్నకుటి♦లాత్మునితోఁ సహజన్మతోడ నొ
క్కింతయుఁ గూడి యుండఁ జన ♦ దియ్యది సత్యము; రాక్షసాధమా!
సంతత మే నెఱుంగుదును ♦ జ్ఞాతులశీలము నెల్లవారలోణ్. ౩౫ 457

సీ. వీరలు జ్ఞాతులౌ ♦ వారలకుం గల్గువ్యసనంబులం దమి ♦ నందుచుంద్రు,
తనుకులశ్రేష్ఠుని ♦ ధర్మశీలుని గార్యసాధకు విద్వాంసు ♦ శౌర్యయుతుని

---

1 సునివిష్టం హితం వాక్య ముక్తవంతం విభీషణమ్, అబ్రవీ త్పరుషం వాక్యం రావణః కాలచోదితః - అనిమూ. దీనికి విశేషార్థము తనిశ్లోకియందు వ్రాయఁబడినది. కాని యది యాకాశపంచాంగమునంటిది. కానఁ దెనుఁగునఁ జేర్పఁబడలేదు. అది కేవలము మతిప్రధానమైనదనియు గ్రహించి మన్నింపవలయు.

జ్ఞాతులు గొప్పగా ♦ నేతటి నెన్నరు పరిభవింతురు, జ్ఞాతు ♦ లు గురుతరముగ
వ్యసనంబు నొందిన ♦ వారు సంతోషంబు నందుచుఁ దమవార ♦ లధికవృద్ధి
నందిననోర్వక ♦ యుందురు మఱియును దమభావములను బా ♦ హ్యమునఁ దెలియ
తే. కుండఁగాఁ జేసి యన్యోన్య ♦ మొక్కరీతి
మైత్రిఁ జూపుచుఁ గ్రూరులై ♦ మంచియదను
గలిగినప్పుడు తా రెల్లఁ ♦ గడఁగి కీఁడు
చేయుచుందురు భయదు లే ♦ యే యెడలను. ౫ 458

క. మును పద్మవనంబున ద్విరదనికరములు తమ్ముఁ బట్టఁ ♦ దగుపాశములన్
గొనివచ్చిన తమజ్ఞాతుల,కును రక్షకులైన నరులఁ ♦ గొంకఱఁ గనుచున్. 459

తే. కొన్నిశ్లోకమ్ములం జెప్పె ♦ నన్నమాట
వినినవాఁడను వానిని ♦ వినుము; నాకు
నగ్నివలనను నితరాయు ♦ ధాళివలనఁ
బాశనికరంబువలనను ♦ భయము లేదు. ౬ 460

చ. కరుణయె లేక స్వీయమగు ♦ కార్యముఁనే గనుఁగొంచు నెప్పుడో
తరుణము చూచి వే మనల ♦ దారుణరీతిని బట్ట నెంచుని
ప్పురుషులయొద్దనున్న కరి ♦ పుంగవు లీనుని జ్ఞాతులే భయం
కరములు; చూడ నివ్వియె ని ♦ కాను ముపాయముఁ జెప్పు వారికిన్. ౭ 461

క. దానిఁ గొని మనలఁ బట్టఁగ, నానరులు ప్రయత్నపడుదు ♦ రారయ శంకన్
గానము సకలభయంబుల, మానంగాఁ జేయు జ్ఞాతి ♦ మండలభయముల్. ౮

తే. [1]వీని భరియించుటే కష్ట ♦ మా ననయముఁ
దీక్ష మియ్యది మనకును ♦ దెలిసి యున్న;
దరయ గోవులయందును ♦ సిరియు విప్రు
లందు నింద్రియనిగ్రహ ♦ మలరుచుండు. ౯ 463

చ. వనితలయందుఁ జాపలము ♦ వర్ధిలుచుండును జ్ఞాతులందుఁ ద
ప్పని భయ మున్నదంచు నిటు ♦ పద్యములం బఠియించె నంట; నో
యనుజ! తలంప సౌమ్యుఁడవె ♦ యాదువుగా మఱి జ్ఞాతి వౌదు కా
వున నిటు లోకసత్కృతులఁ ♦ బొందుచు సంపద విఱ్ఱవీగి జ్ఞా
తినికరమందు మిన్ననయి ♦ తేజముఁగం దగు నన్ను నీశ్వరున్. ౧౦ 464

క. కని యోర్వఁజాల వీగతి, ననుపమభోగములఁ బొంది ♦ యలరుట నీకున్
మనమున నిష్టము గాదో, దనుజేశ్వర! యిట్టు లనుటఁ ♦ దగునా యనెదో?.

చ. సరసిజపత్రమందుఁ దగు ♦ [2]శంబరబిందువు లొక్కరీతి న
క్కరణిని జేరకుండు నటు ♦ కాపురుషుల్ చిరకాలసంగతిం

1 విద్యతే గోషు సంపన్నం విద్యతే బ్రాహ్మణే దమః-అనిమా. 2 శంబరబిందువులు=నీటి బొట్టులు.

బరఁగిన మైత్త్రి నిల్పు; రిటు♦వంటి మహాత్ముని నిన్నుఁ గొల్చి నే
[1]చిరసమలుండ నాకెటుల ♦ స్నేహము నిల్వనటంచుఁ బల్కుదో. ౧౧ 466

తే. సుమగతంబగు మకరంద ♦ మమరఁ ద్రావి
భ్రమర మాపుష్పమునను ని♦ల్వకయె పోవు
నట్లు నీవును సుఖముల ♦ ననుభవించి
నాదు క్షేమంబుఁ గోర కు♦న్నావు నిజము. ౧౨ 467

చ. జను లతిదుష్టులైనఁ దము ♦ సంతత మోమెడువారలందు స
న్మనను చెలంగ; దిట్లయిన ♦ మైత్త్రిని జేసియు దాని మాను టె
ట్లనియెదవేమొ హస్తి జల♦మందును స్నానము ముందుఁ జేసి యం
త నిజకరంబుచే రజము ♦ దానయి మేనునఁ జల్లుకొంచొగిన్. ౧౨ 468

క. తనతనువుఁ జెఱుపుకొనునటు, లనార్యుఁడగువాఁడు మొదట ♦ నతిమైత్త్రిని జే
సిననుం బిమ్మటఁ దానే, తనమైత్త్రిని బాడుసేయుఁ ♦ దలఁచును సహజా!. ౧౩

క. వినుము శరత్కాలంబున, ఘనములు జలశీకరముల ♦ గర్జిల్లుచు భూ
మిని గురిసిన వానిన మే,దిని చక్కఁగఁ దడియకుండు♦తీరునఁ గుజనుల్.

తే. మైత్త్రి యొనరించినను వారి♦మాట నమ్మి
యుండఁగా రాదు మేలును ♦ నొందరాదు;
దానవా! మఱియొక్కఁ డి♦త్తఱిని నిట్లు
పలికియుండిన క్షణమునఁ ♦ బాయుఁ దనువు. ౧౪ 471

క. [2]కులపాంసనుఁడవు ఛీఛీ, తలఁగుము నాయెదుట నుండఁ ♦ దగ విఁకఁ బో పో
పలుమాట లేల యనియెను;, గులపాంసనుఁ డనెడునుడుల♦కున్ రోసి మదిన్.

క. న్యాయమును దాను జెప్పిన, నాయసురుఁడు దానిఁ గొనక ♦ యతిపరుషోక్తుల్
వేయివిధంబుల నాడిన, నాయాస్థానమున నిల్వ ♦ నాత్మ యలరమిన్. ౧౫

క. ఘనగదఁ జేతం దాలిచి, దనుజుల నల్వురను గూడి ♦ తా నాకాశం
బున కెగిరె; నంతఁ గోపం,బున నచ్చట నిల్చి యతఁడు ♦ బుద్ధివిభవతన్.

చ. [3]సిరి యలరార నన్నుఁ గని ♦ చిత్తమునం దిపుడైన మంచి సె
బ్బర లొగిఁ దోఁపవో యనుచుఁ ♦ బల్కెను రాక్షసరాజ! భ్రాతవై
పరఁగుదు కాన న న్గుఱిచి ♦ పల్కఁగ నెంచిన వెల్లఁ బల్కుమీ
తరుణమునందె; యున్నవు గ♦దా! పిత యట్లుగ నిన్ దలంపనో. ౧౬ 475

సీ. మానసీయుఁడవు సు♦మా! యైన ధర్మమార్గంబున నిల్వక ♦ కదలి తీవు
హితము పల్కిన నాప♦యిని దోషముం బెట్టి పరుషవాక్యంబులు ♦ వల్కితీవు
దీనిని మాత్రమే ♦ యేను సైపఁగఁ జాల నోదశానన! నీకు ♦ నేది మేలొ
దానినిఁ జక్కఁగాఁ♦దలపోసి హితవాక్యమును జెప్పితిని; గత♦బుద్ధు లెల్లఁ

---

1 చిరసమలు=అనేకసంవత్సరములు. 2 అస్మిన్ ముహూర్తేన భవే త్త్వాం తు ధిక్కులపాంసనం-అనిమూ. 3 గత శ్రీర్మాన్-అనిమూ.

తే. కాలవశమునఁ జిక్కిన♦కారణమున
[1]హితము గైకొన; రెప్పుడు ♦ హితము పల్కు
చుండువారును దమి విను♦చుండువారు
సులభముగఁ జిక్కుచుందురు ♦ క్షోణియందు. ౨౦ 476

క. ఎది యప్రియమై యుండునొ, యది హితమే యగునయేని ♦ యమ్మాటను జె
ప్పఁ దలంచినవాఁడును న,య్యది హితమని వినెడువాఁడు ♦ నరిది జగమునన్.

తే. సకలభూతసంహారక ♦ మకరుణమ్ము
నయిన యాకాలపాశంబు♦నందుఁ గట్టు
పడి వినాశముఁ గను నిన్నుఁ ♦ గడు దహింపఁ
బడెడుగృహమును బలెఁ జూచి ♦ తడయ కేను. ౨౧ 478

క. మన కేల యనుచు నుండక, నినుఁ గావఁ దలంచి హితము ♦ నెఱిఁ దెల్పితి; మం
డినయగ్నివోలె మెఱయుచు, సునిశితములు స్వర్ణరత్న♦శోభితములునై. ౨౨

క. వెలుఁగొందుతీవ్రబాణం,బుల రాముఁడు నిన్ను నొంపఁ ♦ బూనెడుతఱిఁ గ
న్నులఁ జూడ నెంచకే నిటు, పలికితి, యుద్ధాంగణమునఁ ♦ బ్రకటబలాఢ్యుల్.

క. శూరులు నస్త్రవిదుత్తము, లారయఁ గాలాభిపన్ను♦లై చెడుదురు సూ
క్ష్మోగ్రిక సికతానిర్మిత,భూరిలసచ్చేతువులను ♦ బోలి దశాస్యా!. ౨౪ 481

[2]క. గురుబుద్ధి నీకు హితమును, బరికించి యదేమి పల్కఁ ♦ బాల్పడితినొ యా
సురవర! దాని సహింపుము, నిరతము రక్షించుకొనుము ♦ నినుఁ బలువిధులన్.

చ. దనుజశరణ్యమై యలరి ♦ దానవరాజ్యవతంసమైన ప
త్తనమును దీనిఁ గాచుకొను; ♦ తద్దయు నీకు శుభంబు గల్గెడున్
నిను విడనాడి పోయెదను ♦ నేఁ జనినంత సుఖంబుఁ గాంచుమా
[దనుజవరేణ్య! యిందఱిట ♦ దానవు లుండియు వీరిలోపలన్. ౨౫ 483

ఆ. హితముఁ దెల్పి మంచి♦దే యగు మంత్రంబుఁ, జెప్పి పాపమందుఁ ♦ జేరకుండ
దానె పూని నిన్నుఁ♦దమి నుద్ధరించును,హార్దుఁడు సఖుఁడునీకు♦నెవఁడు లేఁడు.]

చ. అనయము మేలుఁ గోరి నల ♦ దంచు వచించుచునున్న నాదుప
ల్కును గొనకున్నదే మనసు ♦ గొంచెమె యైనను, మృత్యువల్లనన్
గనఁదగువారు చచ్చి రని ♦ గాదె తలంపఁగ నౌను మిత్రవా
క్యనిచయ మట్టివారు విన ♦ రారయ నద్ది హితంబు గావునన్. ౨౬ 485

పదునాఱవ సర్గము సంపూర్ణము

---

1 సులభాః పురుషా రాజన్ సతతం ప్రియవాదినః, అప్రియస్య తు పథ్యస్య వక్తా శ్రోతా చ దుర్లభః-అని మూ. 2 తన్మర్షయతు యచ్చోక్తం గురుత్వాద్ధిత మిచ్ఛతా-అని మూ.

౧౭ - వ సర్గము.

విభీషణుఁడు రాముని యొద్దకుఁ బోవుట

క. [1]అని యిట్లు రావణానుజుఁ, డనఘుండగు నావిభీష♦ణాఖ్యుఁడు తనయ
న్నను రావణుఁ గని హితము ను,వినిపించుచు నతఁడు దాని ♦ వినమి వగపునన్.
చ. పరుషము లాడియైనఁ దన♦భ్రాతను సత్పథమందుఁ ద్రిప్పఁగాఁ
బరమహితంబు గాదె యని ♦ వైరిబలాదులఁ దెల్పి భీతిలన్
బరుషము లాడి సుంతయును ♦ వానిని గైకొనకుంట నింక నీ
పురుషుఁడు కీడు నొందు నని ♦ బుద్ధిఁ దలంచి తదీయసంగతిన్. ౘ 487
ఆ. విడిచి యపుడె రాఘ♦వుఁడు లక్ష్మణుం డున్న,ధరణి కరిగె; నంత ♦ వహానునుండి
తొలఁగి చల్లనైన♦కొలఁకు లోఁ బడఁబోవు,నట్లు సత్వరముగ ♦ నరుగుదెంచి.
సీ. [2]వరరత్నకాంచనా♦భరణధారణమున నున్నతిఁ బొడవున ♦ నొప్పి యుంట
స్వర్ణాద్రిశిఖరంబు♦భంగిని దగువాని నసులకాంతిని గూడి ♦ యంబరమున
వనచరు లారామ♦భద్రునిచెంతకు నరుగనిత్తురో? లేదో? ♦ యనుభయమున
సంచరించుచు నటుఁ ♦ జంచలాకృతి నున్నవాని విభీషణు ♦ వానరు లొగి
ఆ. ధరణినున్నవారు ♦ తప్పక చూచిరి;, [మేఘపర్వతముల ♦ మించి యతఁడు
కాన నగుచు దివిజ♦కాంతువిక్రమమునఁ, బరఁగి యాయుధాళిఁ♦బట్టి మిగుల.
చ. సురుచిరభూషణావళుల ♦ శోభిలుచున్ ఘనశౌర్య మొప్పఁగాఁ
బరఁగుచునుండె, భీతికర♦పౌరుషముల్ దగ వానిమంత్రులున్
నిరుపమశస్త్రజాలముల ♦ నెమ్మి ధరించి మహావిభూషణో
త్కరమున నొప్పి నల్వురును ♦ గ్రాలుచునుండిరి పుష్కరంబునన్.] 490
క. అరిజనదుర్ధర్షుండగు, హరిపతి సుగ్రీవుఁ డట్టు ♦ లభ్రంబున న
ల్వురుమంత్రులుతా నొకఁడును,నరుదెంచుటఁ గాంచి సురుచి♦రాత్మకుఁడొటన్.
సీ. [3]అనలుండు శరభుండు ♦ నట్లు సంపాతియుఁ బ్రఘసుండు నాఁబడు♦వారితోడ
వచ్చుచున్నట్టి య♦భ్రగుఁడైన యాతనిరాక యేలొకో యని ♦ ప్రాకటమతి

1 ఈయధ్యాయమున నభయప్రదానపద్ధతి వర్ణింపఁబడుచున్నది ఈఘట్టమున గోవిందరాజ ప్రభృతులు ప్రపత్తిమార్గ మాశ్రయించి యీయధ్యాయమునఁ గొన్నిశ్లోకములకు విశేషార్థములు వ్రాసిరి. అవి యన్నియుఁ దెనుఁగునఁ జేర్చినచో నది పీఠపురాణము చెప్పినట్లగు ఇంతియకాక యా యర్థములు కేవల మూహలచే నిర్మింపఁబడినవి. ఒక్కదృష్టాంతము చూపి విరమించెద శ్లో ఇత్యుక్త్వా పరుషం వాక్యం రావణం రావణానుజః-అనియూ ఆనేన శ్లోకేన భగవద్విముఖానాం దేశస్య త్యాజ్యత్వం తత్సంబంధిదేశస్య పరమప్రాప్యత్వం చోక్తమ్-అనివ్యాఖ్య. ఇట్టి యర్థములు కల్పితములు. కానఁ దత్సార మిట గ్రహింపఁబడి కథాసంవిధానభంగకరము గాకుండునట్లు తెనిఁగింపఁబడిన దని గ్రహించుటయే సరసము. 2 తం మేరుశిఖరాకారం దీప్తా మివ శతహ్రదాం, గగనస్థం మహీస్థా స్తే దదృశు ర్వానరాధిపాః - అనియూ. 3 త మాత్మపంచమం దృష్ట్వా-అనియూ. నల్వురు మంత్రులపేరులు వ్యాఖ్యనుండియే గ్రహింపఁబడినవి

విభవులై తగు కపి♦వీరులతోఁ గూడి మంతనం బొనరించె; ♦ నంత నొకము
హూర్తమాలోచించి♦యుగ్రబలాఢ్యులా హనుమదాదులఁ జూచి♦న్యాయరీతి
తే. నుత్తమంబయి హితమయి ♦ యొప్పుచున్న
వాక్యమును బల్కె; నాయుధ♦వారధారి
యగుచు నల్వురు రాక్షసు ♦ లనుచరులయి
రాఁగ నెదురుగ వచ్చెడు♦రాక్షసుండు. ౪ 492

క. కనుఁగొనుఁ డాతండే యిట, మనలం బరిమార్పఁ బూని ♦ మహితజవమునఁ
జనుదెంచుచున్నవాఁ డిదె, వినుఁ డింతయు శంక లేదు ♦ వీఁ డట్టిండౌ. ౫ 493

చ. అని వచియింప నవ్వనచ♦రాధిపుమాటల నాలకించి యా
వనచరవర్యు లందఱును ♦ వైశమ వృక్షములన్ గిరివ్రజం
బును గ్రహియించి పల్కిరి; వి♦భూ! యతివేగమ యాజ్ఞ యిమ్ము నీ
యనుమతి లేక చేయఁదగ ♦ దారయ నేపనినైనఁ గావునన్. ౬ 494

తే. ఈదురాత్ముల వధియింప♦నే యనుజ్ఞ
యిమ్ము సంశయ మేల వీ ♦ రెన్న నల్ప
తేజులౌటను హతులయి ♦ త్రెళ్లువారు
ధరణిపై; నని వారి ట్లు♦దాత్తభంగి. ౭ 495

చ. పలుకుచునుండ నెవ్వ రెటు ♦ పల్కిన సర్వవిదుండు రాముఁ డి
మ్ముల ననుఁ గాచునన్నహిత♦ముం గడు నమ్మి విభీషణుండు న
ప్పలుకుల నెన్న కత్తఱిని ♦ వారిధియుత్తరతీరమొంది యే
చలనములేని చిత్తమునఁ ♦ జక్కఁగ నిల్చెను నభ్రమందునే. ౮ 496

చ. అనుపమబుద్ధివైభవము ♦ నందినయట్టి విభీషణుండు చ
క్కని సదుపాయముం దెలియుఁ ♦ గావున నంబరసీమనుండియే
వనచరపుంగవుల్ ప్లవగ♦వారవిభుండును నాలకింప ని
ట్లనియె మహాధ్వనుల్ తనరు♦నట్లుగ స్వార్తియుఁ దెల్లమౌగతిన్. ౯ 497

సీసమాలిక:—

*ఆహారనిద్రాభ♦యగ్రామ్యధర్మంబులందు నేనియతిలే ♦ కరయదుష్ట
మైన మార్గంబున ♦ నాదృతిఁ జరియించి సార్థకాహ్వయుఁడయి♦యఖిలరాక్ష
సాధీశుఁడై తగు ♦ నసురుఁ డొక్కఁడు గలఁ డతనికి సహజుఁడ ♦ నతనిభ్రాత
నగు నన్నును విభీష♦ణాహ్వయంబునఁ బిల్తు రలదురాత్ముఁడు రాక్ష♦సాధిపుండు
గర్భవాసాదిదుః♦ఖంబుల నెఱుఁగక పరమపవిత్రయౌ ♦ పడఁతి సీతఁ
బుష్పాపచయముఖ♦భోగంబులకు నెల్ల నేకాంతభాగమై ♦ యొనఁగి యాయ

1 రావణో నామ దుర్వృత్తో రాక్షసో రాక్షసేశ్వరః-అనిమూ. ఈమొదలగు శ్లోకములకు నుచితరీతిని వ్యాఖ్యానాభిప్రాయము గ్రహింపఁబడిన దని తెలియందగు.

రయోధ్యకంటెను జూడ ♦ నుత్కృష్టమై మునిసమ్మతంబగు జన♦స్థాన మనెడు
తావున నుండి య♦త్యంతభక్తుం డగు నట్టి జటాయువుఁ ♦ బట్టి చంపి
బలిమిని గైకొని ♦ వచ్చి కారాగారమం దుంచినాఁడు; సీ♦తాంగనయును
వివశయై దీనయై ♦ వికృతవేషంబులఁ దగు రాక్షసాంగనల్ ♦ తన్నుఁ గావ
వారియధీనమం ♦ దీరీతి నున్నది; లోకాభిపూజ్యయై ♦ లోకజనని
యనఁదగు సీతకు ♦ నపకృతిఁ జేసిన యట్టిపాపాత్ము మా♦యన్నఁ గూర్చి
సామభేదాదులౌ ♦ సరణులఁ జూపెడు వివిధవాక్యంబుల ♦ విపులభావ
ములు గల్గు పల్కుల ♦ మును రాముఁ డొనరించి నట్టి ఖరాదివ♦ధాదిచిహ్న
ములచేత సీత రా♦మునకుఁ జక్కని భక్తి మరల నొప్పింపు మీ♦మాటవినుమ
యని యొత్తి చెప్పితి; ♦ వినఁడయ్యె నాపల్కుఁ గాలసంప్రేరితుఁ♦డై లయంబు
గాంచఁ దలంచెను ♦ గావున దుష్టాత్ముఁ డైన రావణుఁడు నే ♦ నరసి హితముఁ
బలుకుచునుండఁ జా♦వను గోరువాఁడు వైద్యోక్తి నాలించి య♦త్యుత్తమమగు
నౌషధంబును గొన♦నట్లు నాపల్కును నవలీలఁ దృణముగా ♦ నాత్మ నెంచెఁ;
గాని గ్రహింపఁ డాఁ♦బూనఁడయ్యెను; హితమును జెప్పుచున్న నే♦నునుగఠోర
భాషలఁ గ్రూరరా♦వణుచేత ధిక్కృతిఁ జేయఁగాఁబడి నీచ♦సేవకుగతి
నవమానితుఁడనయి ♦ [1]యంతట నుత్తమపురుషార్థరూపస♦త్పుణ్యలభ్య
రామసంప్రాప్తికై ♦ రయమున నపవర్గబాధకరూపాత్మ♦భవకళత్ర
ముల విసర్జించి రా♦మునిఁ గరుణాబ్ధిని శరణుఁ జొచ్చితి; వన♦చరగణేంద్ర!
[2]యధికారభేదమే ♦ యాత్మఁ దలంపక సురనరకానన♦చరముఖవివి
ధప్రాణులకు నితాం♦తము సమాశ్రయణీయుఁడయి రఘుకులమున ♦ నవతరించి
పరమాత్ముఁడయి నిరం♦తరసమాశ్రయణీయుఁడగు రామునకు వేగ♦ముగ సమస్త
విధములఁ దన్నె సే♦వింప నెంచిన నన్నుఁ దెలుపుమా చెంతకే♦తెంచియున్న
నను విభీషణనామ♦కుని బ్రియదాసుని శరణాగతుని నీవు ♦ జవమునఁ జని
తెలుపుమా! యని రాక్ష♦సులలోన సన్మతి యైన విభీషణుఁ ♦ డేను శరణుఁ
జొచ్చితినని పల్కు ♦ శుభవాక్యముల విని సుగ్రీవుఁ డెంతయుఁ ♦ జోద్య మంది
జవమునఁ బోయి [3]ల♦క్ష్మణుమ్రోల శ్రీరాముఁ గాంచి ప్రియమునన♦క్షరము లెల్లఁ

తే. దాత్రిలంపడ రావణు♦తోడఁబుట్టు
వగు విభీషణుఁ డనెడు వాఁ♦డాత్మసచివు
లైన నల్వురు రాక్షసు ♦ లరుగు దేర
శరణుఁ జొచ్చినవాఁ డిట ♦ కరుగుదెంచె. ౧౭ 493

1 త్యక్త్వా పుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శరణం గతః-అనిమూ. 2 సర్వలోకశరణ్యాయ రాఘవాయ మహాత్మనే, నివేదయత మాం క్షిప్రం విభీషణ ముపస్థితమ్-అనిమూ. 3 లక్ష్మణ స్యాగ్రతో రామం సంరబ్ధమిద మబ్రవీత్-అనిమూ. సంరబ్ధం ప్రేమభరా త్త్వరితోదితాక్షరమ్-అనివ్యాఖ్య.

చ. పరజనకాల! చేయఁదగు♦పద్ధతి యిద్ది యకార్య మిద్ది యం
చరయఁగనైన మంత్రమున♦యందును సేనలఁ దీర్చువ్యూహమం
దురుతరబుద్ధినిశ్చయము ♦ నొంది యొనర్పఁగనౌ నయంబునన్
బరులరహస్యము ల్దెలియఁ ♦ బంపెడుచారమునందుఁ బూని యొ
చ్చరికమెలంగనౌఁ గపుల♦సంతతియందును శత్రులందునన్. ౧౮ 499

తే. ఇట్టు లున్న శుభంబు నీ♦కెపుడు గల్గు;
దానవులు వీరు కోర్కిఁ జం♦దమున రూప
ములు గొనంగలవారట ♦ మోసని యొరుల
కగపడకయే చరింతు ర♦ట్లాటవలన. ౧౯ 500

క. [1]కనఁబడకయే యనేకులు, దనుజులు మనచెంత కిపుడు ♦ తా రరుదేరన్
గనిపెట్ట రనుచుఁ దలఁచుచుఁ, జనుదెంచియె యుందు; రెపుడు♦శత్రువు లగుచున్.

తే. కైతవోపాయముల నేర్చి ♦ నడుఁ బరాక్ర
మమున నలరుచు నుందురు ♦ మనము వారి
యందు విశ్వాస మునుపరా; ♦ దనుదుఁ డెట్టి
వాఁడు కృత్యము దేనిని ♦ వీఁ డొనరుచు. ౧౯ 502

క. అనియెద వేమో? యీతఁడు, దనుజేంద్రునిచారుఁడౌను ♦ దాఁ గావున నే
మన కితఁ డనుకూలుండుగఁ, గనఁబడి యిటఁ జొచ్చితఁ డని♦గాంచియుపమచేన్.

క. మన కెల్ల భేదముం గ,ల్గను జేయు నసంశయంబు ♦ కడఁగి యితని క
ప్పని చేయ సాధ్య మగునా, యనియెదవో యట్లు చేయ ♦ ననువుపడనిచోన్.

[2]క. మన మితనియందు నమ్మక,మును జూపెడు దనుక నుండి ♦ బుద్ధిబలమునం
దనరును గావున ఛిద్రం,బును దగఁ గనిపెట్టి తానె ♦ పూనిక మెఱయన్. ౨౦

తే. కొట్టినను గొట్టవచ్చును ♦ నిట్టియెడల, నరులఁ గూల్పంగ వచ్చితి ♦ మతనివంక
నుండి వచ్చిన యాతని ♦ నుజ్జగింప, ధర్మమా! దానబలవృద్ధి ♦ తనరుఁ గాదె?.

[3]చ. అనుదువొ యేమొ? మిత్రులకు ♦ నైన బలంబును, గాప నుండు నా
జనులబలంబు వేతనముఁ ♦ జాలగ్రహించెడు భృత్యసద్బలం
బును దగియున్నమూలబల♦మున్ గ్రహియింపఁగ వచ్చుఁ గాని శ
త్రుని కనుబంధమౌ బలముఁ ♦ దోఁచినరీతిఁ గొనంగరాదు నూ!. ౨౨ 507

చ. అరిజనులందు నీతఁ డొకఁ ♦ డౌటను వీడఁగ నొప్పఁడే యగున్
బరజనసంగతిం గొనక ♦ వచ్చినవాని గ్రహింపఁ గూడదా!
యరయఁగ ధర్మ మిట్టిదగు ♦ నంచు వచింతువొ యేమొ? యోవిభూ!
పరుఁడును జాతిరాక్షసుఁడు ♦ భ్రాత భవద్రిపుఁడైన వానికిన్. ౨౪ 508

---

1 అంతర్ధానగతా హ్యేతే-అనిమూ. 2 ఛిద్ర మాసాద్య బుద్ధిమాన్-అనిమూ. 3 మిత్రాటవీబలం చైవ మౌలం భృత్యబలం తథా, సర్వ మేత ద్బలం గ్రాహ్యం వర్జయిత్వా ద్విషద్బలమ్-అనిమూ.

క. విను మీవు సోదరునిఁ జయ్యన విడిచియె నాదుచెంత ♦ కరుదెంచితివే
యనియెదవేమో?; వీఁడన, మనరిపుపక్షమునుండి ♦ మంత్రులతోడన్. ౫౦౯

తే. వచ్చియున్నాఁడు గావున ♦ నిచ్చమీఁటి
నితనిమీఁదను విశ్వాస ♦ మెట్లు లునుప
వచ్చు?; 'శరణాగతుని వీడ ♦ వచ్చునె యని
యందువో?' రావణాసురుం ♦ డనుప వీఁడు. ౫౧౦ 510

క. చారునికృత్యము చేయఁగ, నోరామా! యిటకు వచ్చి ♦ యుండం జను నీ
వారయ న్యాయవిదగ్రుఁడ, వే రహి నీవెఱుఁగనట్టి ♦ వే ముందు నిలన్.

క. ఈలాటిమాయకానిని, నేలాగు గ్రహింపఁ దగునో ♦ యెన్నఁగ వీనిన్
బాలిశువలె నిగ్రహము న, దేలీలగనైనఁ జేయ ♦ నిట యుక్త మగున్. ౫౧౨

క. అని నాకుఁ దోఁచుచున్నది;, విను! చారునిఁ జంపు టరయ♦విహితమెయనుదో
జనవర! చారునికృత్యం,బును జేయఁగ నితఁడు రాఁడు ♦ పో తలపోయన్. 513

ఆ. కుటిలబుద్ధిచేతఁ ♦ క్రూరరావణుఁ డంప, నిట్టి వేష మూని ♦ యితఁడు వచ్చి
మాయఁ బూనె; నీవు ♦ మనలక్ష్మణుండును, నమ్మకంబుఁ జూపి♦నం దఱిఁ గని.

క. మనలఁ బ్రహారింపఁ జెంతకుఁ, జనుదెంచినవాఁడు; మనకు ♦ ధర్మ మితనియం
దును గనఁబడఁ జంపుద మీ,తని నందువో యేమొ,రిపు వ♦ర్తర్కితుఁడగుచున్.

సీ. ప్రాజ్ఞుఁ డౌటను దన♦పరులసైన్యముఁజొచ్చియంతరమును గాంచి♦యడరిచంపు
వారి నెల్లర, వీఁడు♦బహుసంఖ్య నేలాగు వధియింపఁగలఁడంచు♦బలుకుదేమొ,
యొకగుడ్లగూబ తా♦నొక్కట నవకాశమును గాంచి వాయస♦ములను జంపు
నట్లు చంపును గాన ♦ నాతని కపటంబు గనఁబడకయె యుండుఁ♦గనుక నిప్పు
[1] తే. డేమి చేయంగనో నందు♦వేమొ, వీనిఁ
బట్టి వధియింపనే తగు ♦ వదలిపెట్ట
నితఁడు మారీచువలె హాని♦నే యొనరుచుఁ
గనుకఁ దీవ్రపుదండనం♦బున నితనిని. ౫౧౫ 516

క. వీని చతుర్మంత్రుల నిటుఁ, బూనిక వధియింపవలయుఁ ♦ బో యేలన? నా
దానవభర్త నృశంసుం,డై నెగడెడు రావణునకు ♦ ననుజుండు గదా. ౫౧౭

[2] చ. అనియిటు రామభక్తులగు ♦ నాకపివీరుల కెల్ల నాథుఁడౌ
వనచరరాజు వాక్యములఁ ♦ బల్కి నెఱింగినప్రౌఢ యుక్తముం
గని వచియించు నేర్పెఱియుఁ ♦ గావున దానయి యొత్తి చెప్పి రా
మునివగు పల్కులన్ వినఁగఁ♦బూనెను మానము దక్కుఁ డౌటచేన్. ౫౧౮

---

1 వధ్యతా మేష దండేన తీవ్రేణ సచివైః సహ-అనియూ. కేవలనిరసనే కృతే మారీచవ దన ర్థకారీ స్యాత్-అనివ్యక్త్య. 2 వాక్యజ్ఞో వాక్యకుశలం తతో మౌన ముపాగమత్-అనియూ.

చ. హరిపతివాక్యముల్ విని మ♦హాయశుఁ డొటను దాను జెప్పు ను
త్తరమును బ్రేమ గల్గుటను ♦ దా వినఁ డీతఁ డటంచు నెంచి య
త్తరుణమునందుఁ జెంతఁ గల♦తత్త్వవిదుత్తము లౌ కపీంద్రులన్
వరమతులన్ దగం గనుచు ♦ వాయుజముఖ్యుల నిట్లనెం దమిన్. ౨౯ 519

చ. వనచరరా జితం డసుర♦వర్యునిసోదరుఁ డౌ విభీషణుం
డనుదనుజున్ గుఱించి బహు♦శార్థము హేతుసమన్వితంబుగాఁ
గనఁబడఁ బల్కు వాక్యము ద♦గన్ వినినారు గదా యసంశయం
బున నిట మీరుఁ దోఁచినది ♦ పొల్పుగఁ జెప్పనగున్ ముదంబునన్. ౩౦ 520

సీ. నన్మతి యొకఁడొక♦సందర్భమునఁ జెప్పఁదలఁచును విని తాను ♦ బదులు చెప్ప
కూరకుండం దగ ♦ దురుతరసంశయములఁ దీర్చి యుక్తంబు ♦ నిలుపఁ జాలు
బుద్ధిసంపత్తిచేఁ ♦ బోలిచి సమర్థుఁడై శాశ్వతశ్రేయంబు ♦ స్వాంతమందు
వాంఛించుసుహృదుండు♦బహుశార్థసంశయమొనఁగూడుతఱిసిన♦న్యుండెయైన
నుపదేశమును చేయు ♦ టుచితమే కాన మీరునుజెప్పుఁడీమన♦మునకుఁ దోఁచి

తే. నంత మాత్రమె యని వారి ♦ ననునయించు
నట్లుగాఁ బ్రశ్న మొనరింప ♦ హరు లతంద్రి
తులు తదీయహితంబు మ♦దులను గోరు
వారు గావునఁ బొగడుచు ♦ శ్రీరఘుపతి!. ౩౧ 521

క. తమతమభావంబుల రా,మమూర్తితోఁ జెప్పఁదలఁచి ♦ మానితచిత్తా!
గమనింపఁ ద్రిజగముల నీ,దుమదికిఁ దెలియనిది గలుగ♦దు తలఁప నెదియున్.

క. తెలిసియును వానరుల కు, జ్జ్వలబుద్ధియుఁ గలదటంచు ♦ వసుధాస్థలిలోఁ
దెలియఁగ నడిగితి విట్లని, కలుషహరా! దీను నరసి ♦ కాచువ్రతంబున్. 33

క. నిరతంబుఁ బూనినాఁడవు, పరమదృఢంబౌను నీదు♦పట్టుదలయు నీ
వరయఁగ శూరవతంసుఁడ, వురుధర్మాత్ముఁడవు చూచి ♦ యొనరుతు వెపుడున్.

క. తనభక్తులదగు నాదర,మును స్మరియించెదవు సాధు♦బుద్ధులయం దుం
చినయంతఃకరణంబునఁ, దనరుదు విఖ్యాతసుగుణ♦తతు లలరారున్. ౩౫

సీ. ఆశ్రితవాత్సల్య ♦ మలరంగ నీ వుంట నీదుమంత్రులు కార్య♦నిర్ణయమున
మతివిభవంబు సా♦మర్థ్యంబు గలవారు గావుననే యొకొ♦క్కఁడుగఁ దోఁచి
నది సకారణముగ ♦ ననువదింతురు గాక యాదృతి మెఱయంగ♦ననిరిమంత్రు
లలరి పల్కఁగ వాన♦రాళికి యువరాజు గనుక నంగదుఁడు ని♦కామబుద్ధి

తే. విభవుఁ డొటను నపుడు వి♦భీషణువిష
యమున సుగ్రీవరాముల♦యాశయముల

* విభీషణపరీక్షార్థ మువాచ వచనం హరిః-అనియూ.

నెఱిఁగి తాను బరీక్షార్థ ♦ మిట్టు లనియె;
నితఁడు శరణాగతుండై యా ♦ నెన్న నైన. ౩౬ 526

క. అరిచెంతనుండి వచ్చిన, పురుషుని నేరీతి నైనఁ ♦ బూనికతోడన్
బరికింపఁ దగును సంశయ,పరతను గావునను వీనిఁ ♦ బటుమతిరీతిన్. ౩౬½

క. మనము పరీక్షింపకయే, చనుదెంచెను గావు మనుచు ♦ సంరక్షింపం
జనునని త్వరపడి నమ్మక,మున కర్హునిఁ జేయఁ గీడు ♦ మూడును దానన్. ౩౭

క. దురితాత్ములు తమభావ మి,తరులకుఁ దెలియనివిధమున ♦ దాఁచుచుఁ దగునం
తరమును గాంచఁగ నెల్లెడఁ, జరియించుచు నుందురు వారు♦సమయ మొదవినన్.

తే. నీతిమాలియె కొట్టుదు ♦ రాతతాయు
లగుటఁ గావున దానమ♦హాపద లగు;
నర్థము లనర్థము లివి యం ♦ చాదిభాగ
మందె తగ నిశ్చయించి యం♦త్యమున వాని. ౩౮ 530

క. కైకొనుటో ద్రోసివేయుటో, యేకరణిని జేయ హితమొ♦యెఱుఁగనగును నో
లోకేశ! యరయకయె పరు, వే కరుణ గ్రహింపరాదు ♦ విపరీత మగున్. ౩౮½

క. పరునందైనను గుణములు, పరికింపఁగ నైనఁ గొనఁగ♦వచ్చును నట్లే
పరునందు దోషముండినఁ, బరిత్యజింపనగుఁ దఱిని ♦ బట్టి హితముగన్. ౩౯

చ. తలఁపఁగఁ జాలదోషము లు♦దారగుణమ్ములు పెక్కులున్నవా
రిలఁ గనరారుగాఁ దఱుచు ♦ నెట్లు గొనందగుఁ ద్రోసివేయనోఁ
దెలుపు మటందువేమొ? విను ♦ దేవర! యీతనియందు దోషముల్
కలిగిన శంకలేక విడఁ♦గాఁ దగు సద్గుణముల్ చెలంగినన్. ౩౯½ 533

క. మనమునఁ దగ నెంచి గ్రహిం,పను దగు నని యంగదుండు ♦ పలికిన నమ్మా
టను గొని కార్యము చేయఁగ, ననువుపడనియట్టి సంశ♦యము లుండుటచేన్.

చ. శరభుఁడు చేయఁగా నపుడు ♦ శక్యముగాఁ దగునట్టు లెంచి దా
శరథిని గాంచి యిట్లనియె ♦ క్ష్మాపతిసింహ! విభీషణాఖ్యు ని
త్తరుణమునందె గైకొనక ♦ తత్త్వమెఱుంగుటకై జవంబునన్
గరము చమత్కృతిం గనిన ♦ కాననచారుని దూత నంపనౌ. ౪౦ 535

ఆ. పనివి సూక్ష్మబుద్ధిఁ ♦ గను వానిచే నీతి, శాస్త్రహితముగాఁగ ♦ సాధ్వసాధు
వృత్తులను నెఱింగి ♦ చిత్తమునకుఁ దోఁచు, న్యాయరీతి నవల♦నౌ నొనరుప.

సీ. జాంబవంతుఁ డంత ♦ శాస్త్రబుద్ధిని విమర్శించి గుణంబునఁ ♦ జెలఁగి దోష
రహితమై తగినట్లు ♦ రమణీయవాక్యంబు విన్నవింపఁ దలంచి ♦ యన్నరేంద్రుఁ
గాంచి యిట్లనియె; నే♦కడల విరోధంబు మనపయిం గలిగి వం♦చనయె సహజ
వృత్తిగాఁ దగు పాప♦చిత్తుఁడు రావణుఁ డఖిలరాక్షసపతి ♦ యగును గాదె?

ఆ. యతనియొద్దనుండి ♦ యరుదెంచె నీతఁడు
వానిఁ బోలి యీతఁ ♦ డౌను దుష్టుఁ

డనిన? నితఁడు వచ్చి♦నట్టిదేశము కాల
మును దలంప యుక్త♦ములుగ లేవు. ౪౩ 537

క. కనుకనె సర్వవిధంబుల, దనుజుని శంకింప నిపుడు ♦ తగు ననియెను; నం
త నచట మైందుఁడు చెంతకుఁ, జనుదెంచి నవాని విడువఁ ♦ జన దెటులైనన్.

ఆ. ఉపమచేతఁ బరుని ♦ నొగిఁ బరీక్షింపంగ
వచ్చు ననుమతంబు ♦ వఱలుచుండ
సనయమును నయము ద♦నంత నిశ్చయమును
జేయఁ జాలుశక్తిఁ ♦ జెలఁగుటఁ గదు. ౪౪ 539

క. పలికినదానిని జక్కఁగ, నిలుపుకొనం దగినశక్తి ♦ నేర్పునఁ గనుటన్
బలికె సహేతుకముగ నిస్తుల నంపాతికంబె యుక్త♦ముగ రామునితోన్. ౪౫

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ తా మనమాటల నేమి చెప్పెనో
యని యిపుడే గపిం బనిపి ♦ యాతఁ డెఱుంగని యీవిభీషణున్
మనమున శంకపుట్టనటు ♦ మాటల నేర్పునఁ బ్రశ్న చేయనొఁ
జని మధురంబు గూఢములు ♦ సారముఁ గల్గినయట్లు మెల్లఁగాన్. ౪౬ 541

చ. పురుషవరేణ్య! యీదనుజ♦పుంగవుఁ డెన్నఁగ దుష్టచిత్తుఁడో
పరమహితుండొ యం చరసి ♦ భావమునం దొగి నిశ్చయించి యొ
క్కరణి భవన్మనంబునకుఁ ♦ గన్పడనో యట చేయు మంచనన్;
గరము శ్రుతిస్మృతుల్ చదివి ♦ కాంచిసజ్ఞానము చెన్నుమీఱఁగన్. ౪౭ 542

ఆ. మంత్రివర్యుఁడగుచు ♦ మరుదాత్మజుఁడునగు, హనుమ యర్థవంత♦మై మనోజ్ఞ
మై వినీతమైన ♦ యట్టి హితోక్తిని, బలికె రాముతోడఁ ♦ బంతమూని. ౪౮

మ. మతిమద్వర్యుని నెల్లకార్యముల సా♦మర్థ్యంబు మీఱంగ వా
క్పతి భాషించెడు నేర్పుపొంగఁ దగు నిన్ ♦ దా దేవతాదేశికుం
డతిశక్త్యుద్ధతి మాటలాడినను నే♦మైనన్ దగన్ మీఱు నే
యితరుల్ శక్తులె; తర్కకౌశలముచే♦నే స్పర్థచే బుద్ధిశ
క్తి తగుంగా యను నూహ స్వేచ్ఛఁగనురీ♦తిం గాక సత్యంబుగన్. ౪౯

తే. పలుకుమా నీమతం బని ♦ పరమకరుణ
మీరు నాయందుఁ జూపిన ♦ గౌరవమును
బట్టియే యిప్డు పలికెద; ♦ పార్థివేంద్ర!
యర్థము ననర్థమును హిత ♦ మ ట్లహితము. ౫౦ 545

క. కనుఁగొని నీసచివుఁడు గీ,శనిచయవరుఁ డంగదుండు ♦ చక్కఁ బలికె వా
క్కును దానియందు దోషము, కనఁబడుచున్నయది నాకు ♦ క్ష్మాపతితిలకా!.

క. మును ముందు పరీక్షించియె, యొనరుపఁగాఁ దగినకార్య ♦ మొక్కండును మే
దిని బొనఁగియుండ దెట్లన?, మనుజేంద్రుని కార్యములకు ♦ మనుజుని నొకనిన్.

క. మును నిశ్చయింపకున్నను, గనఁబడ దాపురుషువలనఁ ♦ గార్యఫలం బా
తనిగుణము, వానిఁ దెలియక, మును వినియోగించుటయును ♦ బోలదు గాదే.

*క. వినియోగించి గుణంబుల, గనుఁగొనుట పరీక్ష చేసి ♦ క్రమ్మఱఁ గార్యం
బున వినియోగించుటయును, గను నన్యోన్యాశ్రయాఖ్యఁ ♦ గానఁ దగనిదా.

చ. తెలియక యుండ నొక్కప్రణి♦ధిఁ బున మిచ్చట నుండి పంపి యి
మ్ముల నటఁ గల్గువార్తలను ♦ బోడిమిగా నెఱుఁగంగ నౌ నటం
చలరుచు నీదుమంత్రి శర♦భాఖ్యుఁడు వల్కెను గాదె, యద్ది ని
ష్ఫలము సుమీ! సుదూరగత♦శత్రువునొద్దకు గూఢరీతిగన్. ౫౨౪ 550

ఆ. చారుఁ డేగి పొంచి ♦ శత్రువర్తనముల, నెఱుఁగవచ్చు మనకు ♦ నెదుట బట్ట
బయల నున్నవాని ♦ పసిసరమున కేల, పనుపవలయు దాన ♦ ఫలము లేదు.

చ. దనుజుఁ డితం డయుక్తమనఁ ♦ దప్పని దేశమునం దకాలమం
దునఁ జనుదెంచె నం చిటకుఁ ♦ దోఁచినరీతి వచించిరే కదా
మనమున నాకు సత్యముగ ♦ మంచి దిదేతటి యర్హదేశమే
కన నిదియం చుఁ దోఁచె నటు ♦ గావునఁ దోఁచినయంత తెల్పువాం
ఛను గనినాఁడ దాని విన ♦ స్వాంతమునం దలపోయుఁడీ తగన్. ౫౮౪ 552

[1]సీ. ఈవిభీషణుఁడు నెం♦తే దురాత్ముం డధముఁడు నగు రావణుఁ,♦గడు సుగుణము
లలర నుత్తముఁడవై ♦ తలఁప మహాత్ముఁడవైన నిన్నును, మన♦మందు నెన్ని
మీయిరువ్వురందును ♦ మిక్కిలి గల్గిన దోషగుణంబులఁ ♦ దోఁచినంత
వట్టు విచారించి ♦ వానియం దున్నట్టి సీతాపహరణాది♦కాతతాప

ఆ. రాధములను మీర ర♦రణ్యమునం దప్పు, ఖరముఖులను జంపి ♦ ధరణి వెలయఁ
జేసినట్టి శౌర్య♦సిద్ధిని గనుఁగొని, వాని వదలి యిటకు ♦ వచ్చె నరయ. ౫౫౪

క. అతనికిఁ దగియే యున్నది, మఱి నతనికి నెవరిఁజూప♦మానితవృత్తుల్
గతులును దెలియక యుండునొ, హితులగు నాకపులఁ బంపి♦యే యాతనినిన్.

ఆ అనుగవలయు ననుచు♦ననువదించిరిగదా, యావిషయముననుమ♦దభిమతంబు
నీతిరహిత మనుచు ♦ నే నిరూపింపఁగఁ, దలఁప యుక్తి దోఁచె ♦ లలితరీతి. ౫౮

క. మన మతని స్వీకరింపక,మునుపే రావణునివిషయ♦ముల సందేహం
బును బొందక యడిగినచో, మనస్వియగు నతఁడు నిట్టి♦మాట లడుగుటన్.

క. శరణము చొరవచ్చిన ననుఁ, బగునిగఁ దలఁచిరొకో వీరు ♦ పాడియె యని యా
తురమున సందియ మొందిన, వరమతిఁ బోఁగొట్టుకొనఁగ ♦ వలసియె వచ్చున్.

---

* ఋతే నియోగాత్సామర్థ్య మవబోద్ధుం న శక్యతే, సహసా వినియోగో హి దోషవా న్ప్రతిభాతి మా-అనిమూ నియోగే సతి గుణదోషపరీక్షణ మిత్యన్యోన్యాశ్రయః-అనివ్యాఖ్య.
1 పురుషా త్పురుషం ప్రాప్య తథా దోషగుణా వపి, దౌరాత్మ్యం రావణే దృష్ట్వావిక్రమం చ తథా త్వయి-అనిమూ. దీనివ్యాఖ్యలోనిభావమే యిట సంక్షిప్తము.

చ. ధరణిప! దుస్స్వభావుఁడగు ♦ దస్యువు స్వాభిమతంబుఁ దాఁచు న
క్కరణిని నైన నైపుణము♦గాఁ గనుకం దదభీప్సితంబు వే
యరయుట శక్యమే పరిచ♦యంబు చిరంబుగఁ జేసి చక్కఁగాఁ
బరమహితోక్తులం దెలియ♦వచ్చును వేఱొకభంగి గాదు నూ!. ౫౯ 558
చ. పరిపరి మాటలాడినను ♦ భావమునం దగు దౌష్ట్యముల్ దురా
చరణపువృత్తినిం దెలుపు♦జాడలు సుంతయు లేవు చూడఁగా
వరమతియే యితం డనఁగ ♦ భాసురవక్త్రమొ సుప్రసన్నమై
పరఁగెడుఁ గాన సందియము ♦ పర్వదు నాకును వీనియందునన్. ౬౦ 559
చ. మనమున శంక లేక తన♦మాటలు దుష్టత నొందకుండఁ జ
క్కనిగతి వచ్చినాఁడు కను♦కన్ శఠుఁ డంచుఁ దలంపరాదు దు
ర్మనమున నొప్పువాఁ డిటులు ♦ రాఁడు విశంకితుఁడై నృపేంద్ర! యీ
దనుజుఁడు వంచకుం డగుచుఁ ♦ దాఁ జనుదెంచిన నెట్టు లందువో?. ౬౧ 560
తే. ముఖవికారము నెవ్విధ♦మునను దాఁచి
నను బయల్పడు దాఁగి యుం♦డ నది చాల
దట్లుఁ గాన మనోభావ ♦ మావికార
మును బలాత్కారమున బయ♦లునకుఁ దీయు. ౬౨ 561
క. విను నిశ్చయ మిది రామా!, ఘనుఁడవు కార్యజ్ఞులందుఁ ♦ గర్తవ్యము నీ
కును దెలియరాని దుండునె?, పని యెది కర్తవ్య మగునొ ♦ బాగుగ దానిన్.
ఆ. తగిన దేశమునను ♦ దగిన కాలంబునఁ, దగినపురుషులం దు♦దాత్తరీతి
నుచితముగఁ బ్రయోగ ♦ మొయ్యనఁ జేసినఁ, దగినఫలము నిచ్చుఁ♦దత్క్షణంబ.
సీ. లంకకుఁ బోవ ని♦శ్శంక వచ్చిన నీమహోద్యమంబును దుష్ట♦సోదరుఁడగు
నట్టి రావణుని దు♦ర్వ్యాపారమును జూచి ప్రబలుఁడౌ వాలిని ♦ బాణమొకటఁ
జంపినవార్తను ♦ జక్కఁ దా విని వానిపదమున సుగ్రీవుఁ ♦ బట్టభద్రు
నిగఁ జేయుటయు విని ♦ నెమ్మి సుగ్రీవునిచందమ్ము గాఁగ రా♦జ్యంబునందుఁ
దన్నభిషేకింతు ♦ దనుజేంద్రుఁ జంపుదు నను తలంపూనియొ ♦ యాత్మబుద్ధి
తే. పూర్వకంబుగ నిట వచ్చె; ♦ బుద్ధిఁ దమకు
శంక గల్గిన రాజ్యకాం♦క్ష నిట వచ్చె
నన్న యీవార్త నైనను ♦ మున్నిడుకొని
యితని గ్రహియింపవచ్చు నో♦యినకులేంద్ర!. ౬౪ 564
క. దనుజుని మంచితనంబును, మనమున నాకెంత దోఁచె ♦ మనుజేంద్రా! దా
నిని జెప్పినాఁడ శేషిం,చినపని నీయందె కలదు ♦ చేయఁగ నింకన్. ౬౫
క. విను మితఁడు గ్రాహ్యుఁ డగునో, దనుజుం డనివిడువ నగునొ ♦ తలపోయుమునీ
వన బుద్ధిమద్వరుండవు, గనుకఁ బ్రమాణంబు నీవె ♦ కార్యగతులకున్. ౬౬

పదునేడవ సర్గము సంపూర్ణము.

---

౧౮ - వ సర్గము.

{ శ్రీరాముఁడు శరణాగతరక్షణమే తన వ్రత మని దాని కుదాహరణములగు గాథలఁ జెప్పి విభీషణుం దోడ్కొని రమ్మనుట. }

చ. [1]అని యిటు వాయుజుండు హృదయంబునఁ దోఁచినయంత పల్కఁగా
విని రఘురాముఁ డంతఁ గపివీరుఁడు భానుసుతుండు పల్కు వా
క్కునకుఁ గలంత నొందుమది ♦ కొంకక యప్డు ప్రసన్న మాట మా
నినిచయసంగతిన్ దగి య♦నేకకథల్ వినినాఁడు గావునన్. ౪ 567

చ. ఒరు లొనరించుప్రశ్నముల ♦ కొయ్యనఁ జిత్తము మాఱకుండఁగా
నిరతము నిల్వఁగాఁ దగిన♦నీతిఁ జెలంగెడువాఁడు గాన నా
హరివరసాధువాక్కులను ♦ నారసి స్వాశయ మెల్లఁ జెప్పినా
దరమున నిట్లు పల్కె; నిఁక ♦ దానవు నీతనిఁ గూర్చి సుంతగన్. ౧౪ 568

తే. [2]చెప్పఁ గోరిక యున్నది ♦ చెప్పుదాని
నంతయున్ నాదుశ్రేయంబు ♦ నభిలషించు
వారు గావున వినఁదగు ♦ మీర లనుచుఁ
గోరుచున్నాఁడ; శరణును ♦ గోరి యొకఁడు. ౨ 569

క. చనుదెంచు నాదుచెంత కృతనియం బెంతేని దోష♦తతియుండిన నై
నను విడువ నిట్టిపని సజ్జనభూష్యమె యౌను నెన్ని♦నరణులఁ గనినన్. 3 570

చ. అనఁ గపినాయకుండు మను♦జాధిపువాక్యము దాని నెమ్మనం
బునఁ బరియించి సాధుగతిఁ ♦ బూని విమర్శము చేసి యంత న
త్యనుపమనీతిమూలమయి ♦ యాదృతి రామునియందు నుంటఁ జ
క్కనిగతిగాఁ బ్రయుక్తమయి ♦ క్రాలుశుభోక్తిని జేని కిట్లనున్. ౮ 571

తే. మిగుల దుష్టుఁడుగాని దో♦షగణరహితుఁ,డేయయినఁ గాని వీనితో♦నేలమునకు
దుస్తరంబగు నాపద ♦ దోఁప వెతలఁ,బడెదు నన్నన దెవ్వండు ♦ వదలి చనునొ.

క. అతఁ డెవ్వనిని ద్యజింపక, హితముం గనునట్టివాని ♦ కెవఁ డత్యాజ్యుం
డతఁ డౌను కృతఘ్నుం డీక్షితి ననఁ గపినాథుపలుకు ♦ చెవులం బడఁగన్. ౫౪

ఉ. సూనృతవిక్రముం డగుచు ♦ శోభిలునట్టి కకుత్స్థవంశరా
ట్సూనుఁడు రాముఁ డందఱిని ♦ జూచి మదీయదృఢవ్రతంబు నీ
భానుసుతుం డెఱుంగకయ ♦ పల్కఁగఁ బూనెనె యంచు సుస్మితం
బాననసీమఁ దోఁపఁగ నృ♦పార్హముగాఁ బలుకంగ నెంచుచున్. ౭ 574

చ. అనుజుని బుణ్యలక్షణుని ♦ నాదృతిఁ గాంచి వచించె నిట్టు లీ
వనచరరాజు పల్కిన సు♦వాక్యము శాస్త్రములం బఠింప కు

---

1 ప్రత్యభాషత దుర్ధర్ష శ్శ్రుతవా నాత్మని స్థితమ్-అనియూ దీనికి వాస్తవముగాఁ జెప్పఁదగిన యర్థమే పద్యమునఁ గనఁబడు. 2 ఈపద్యమునకు మూలమైన 'మిత్రభావేన' యను శ్లోకమునకు గోవిందరాజాదివ్యాఖ్యానాభిప్రాయము కేవలకథాసంబంధము కలదికాదు. మతధర్మములు శిష్యున కుపదేశించుగురువు చెప్పునట్టివి. కాన నిట వదలవలసివచ్చిన దని యెఱింగి క్షమింపవలయు.

న్నను గురుసేవసేయని మ♦నంబున నున్నను జెప్పరాదు సూ;
తనదుసహోదరుఁ విడిచి ♦ తా నిట వచ్చుట లోఁ దలంచినన్. ౮ 575

ఆ. మిగుల సూక్ష్మ మగుచు ♦ మించెదురాద్ధర్మ
మొకటి యున్న దద్ది♦యును జనులకు
వరుసఁ గానఁబడుచుఁ ♦ బ్రత్యక్షముగ మఱి
లౌకికముగ సుజన♦లాలిత మగు. ౯ 576

క. ధరణీశులయందఱియుం,దరసిన నది గల్గినదియె ♦ యది తోఁచెడు నీ
తరుణమున నామనంబునఁ;, బరికించుచు నికటదేశ♦పార్థివు లెల్లన్. ౯౹ 577

[1] తే. జ్ఞాతులును గష్టదశ లొగి ♦ సంభవించు
నపుడు ప్రహరింతు రట్లాట ♦ నరులు గాన
పరిగణింపఁగఁబడుదు, ర♦సురుఁడు వీఁడు
సోదరుని గొట్టు జ్ఞాతియై ♦ యుంట నిపుడు. ౯౹ 578

తే. వెతలఁ జిక్కినరావణు ♦ వెదకి కొట్ట
నిచటి కేతెంచినాఁడు లే ♦ కిట్టివ్యసన
కాలమున వాఁడు తనుఁ గొట్టఁ♦గలఁడ టన్న
భయమునను వచ్చియుండును ♦ బలుకు లేల?. ౧౦ 579

క. అనఘులు జ్ఞాతికులంబున, జనియించినవారునైన ♦ క్ష్మాపతులు హితం
బొనరించు జ్ఞాతులను దా,మును మన్ననచేయుచుంద్రు ♦ ముదము దలిర్పన్.

[2]క. అనఘులగునట్టి రాజుల,కును గూడన్ జగము పాప♦గుంభిత మగుటన్
ఘనగుణులగు జ్ఞాతులనున్, మనమున శంకింపఁదగు స♦మయ మొనఁగూడున్.

చ. దనుజుని వీఁడు పాయుట కు♦దంతము నట్లనె యుండనిమ్ము వీ
నిని నిట నేను వీడుటకు ♦ నేరనిదానికిఁ గారణంబునున్
వినుము! వచింతు వీనిని వి♦భీషణు శత్రుబలంబు గానఁ జే
కొనఁ దగదంచు దోషమును ♦ గొప్పగఁ జెప్పితి నే నయోక్తులన్. ౧౧౹ 582

ఆ. దానియందె నీతి♦ధర్మంబుచొప్పున
వాని నే గ్రహింప ♦ నైన హేతు
వొకటి గలదు దాని ♦ నుద్యమమున నీకుఁ
దెలియఁ బలుకువాఁడ ♦ లలితభణితి. ౧౨ 583

[3]సీ. మనము వీనికులంబు♦నను జనియింపము గనుక సీతని రాజ్య♦మునకు నర్హు
లము గాము దానిచే♦త మనకు రావణునందు వలెన్ వీని♦యందు వైర

1 వ్యసనేషు ప్రహర్తార స్తస్మా దయ మిహాగతః - అనియు. 2 ఏష ప్రాయో నరేంద్రాణాం శంకనీయ స్తు శోభనః-అనియూలము లోకే పాపభూయిష్ఠతయా శోభనోపి ప్రాయేణ శంకనీయః - అని వ్యాఖ్య. 3 న వయం తత్కులీనా శ్చ రాజ్యకాంక్షీ చ రాక్షసః, పండితా హి భవిష్యంతి తస్మాద్గ్రాహ్యో విభీషణః-అనియు. యిట సమగ్రముగాఁ జెప్పఁబడినది.

భావములే చాట ♦ వదలఁడు వీఁడును మనల వీనికి నిరు♦గునను బోరుగు
నను గలదేశాధి♦నాథులమును గాము గాన వీఁడును దఱిఁ ♦ గాంచి మనలఁ
బ్రహరింపఁ డితఁడును♦ రాక్షసుఁ డయ్యును మనచేతఁ దనయగ్ర♦జుని వధింపఁ

తే. జేయ నున్నాఁడు కీడును ♦ జేయఁ దట్టి
పనికి బాధక మాట; దు♦ష్టున కితనికి
నింత యూహ యదెక్కడి ♦ దెట్లు వచ్చు
నందువా? పండితుల్ గల ♦ రసురులందు. ౧౩ 584

క. కనుక విభీషణునిం గై, కొనఁగాఁ దగు; నట్టిజ్ఞాతి♦కూటము సతతం
బును నన్యోన్యము వ్యగ్రతఁ, గన కతిహర్షమున నుంద్రు ♦ గాని యొకటిగా.

ఆ. కలిసి మాత్రముండఁ♦గాఁ దలపోయరు, సమయమునఁ బరస్ప♦రము విభిన్ను
లగుదు రితనికంత♦మందలి ధ్వని బెడిదముగ వినఁగఁబడెడు ♦ దానివలన. ౧౪

క. దనుజేంద్రువలన నీతని, కనూనభయ ముప్పతిల్లె ♦ నని యెఱుఁగ నగుఁ
గనుక నితండు స్వరక్షణ,మును గోరియె వచ్చెఁ గొనుట ♦ ముఖ్యము వీనిఁ.

*తే. దుష్టుఁడైనను నగ్రజుఁ ♦ దొలఁగకుంట
ధర్మమగుఁ గద యందువా? ♦ ధరణియందు
సహజు లందఱు భరతుని♦సాటి గారు
నాయనా! తండ్రికిం బుత్రు ♦ లేయెడలను. ౧౫ 588

క. ననుఁ బోలియుండఁ జాలరు, నినుఁ బోలినసుహృదు లెచట♦నెఱి వెదకినను
గనఁబడరు ధర్మమతు లిట్టి నరోత్తము లుంటయే గ♦డిఁది జగమందుఁ. ౧౬

చ. అని యిటు రాముఁ డాడిన మ♦హామతి ప్రాజ్ఞుఁడు నైన సూర్యనం
దనుఁడు సలక్ష్మణుం డగుచుఁ ♦ దా నటు లేచి నమస్కరించి స
ద్వినయముతోడ నిట్లను వి♦భీషణు నాతని రావణప్రయు
క్తునిగ నెఱుంగుమా! దనుజ♦కూటము క్రూరము సుమ్ము! రాఘవా!. ౧౭

క. ఉచితజ్ఞులలో మేటివి, విచపలచిత్తుఁడవు నీకు ♦ విదితమె సర్వం
బిచటికి వచ్చిన యీతని, నెచటికిఁ జనకుండ నిగ్ర♦హించుటయె తగుఁ.

క. అని నాకుఁ దోఁచుచున్నది;, యనఘాత్మా! కుటిలబుద్ధి ♦ నా రావణుఁ డీ
తనిఁ బంపంగ స్వవృత్తం,బును దాఁ దాఁచుకొని ప్రీతి ♦ పుట్టించి తగఁ. ౧౮

---

* న సర్వే భ్రాతర స్తాత! భవంతి భరతోపమాః, మద్విధా వా పితుః పుత్రా స్సుహృదో వా భవద్విధాః-అనియు. దీనివలన భరతునివంటి సోదరుఁడు, నావంటి పుత్రుఁడు, నీవంటి మిత్రుఁడు లోకమునఁ గలుగు టరిది యని యర్థము తేలును. కాఁబట్టి రాముఁడు స్వోత్కృష్టతను బొగడు కొనియె నని కొంద ఱూహింతురు. అట్టి భావము గలుగరాదు. సుగ్రీవునకుఁ గలిగిన శంకను బోఁ గొట్టఁ దలంచి రాముఁ డీవాక్యమును చెప్పెను. యథార్థోక్తియందు స్వప్రశంసారూపదోషమును లేదనుట స్మృతిసమ్మత మని గ్రహించి యీలాటిశంకల విడువఁదగు.

తే. మనల నమ్మించి దాన నే♦మఱిన నన్నొ
నన్నొ లక్ష్మణునో కొట్ట ♦ నున్నవాఁడు
కాన మంత్రులతో మృతిఁ ♦ గాంచవలసి
వచ్చు మనకును; క్రూరరా♦వణున కితఁడు. ౧౯ 593

[1]క. అనుజుండె కదా?; నమ్మక,మును నెట్లునుపంగవచ్చు; ♦ భూపాలక! యం
చని మాటలపొందెఱిఁగిన, వనచరపతి రాఘవునకు ♦ వాక్యవిదునకున్. ౨౦

క. తెలియంగఁ బలికి యూరక, నిలువంబడె; రాఘవుండు ♦ నెమ్మి తనరఁగాఁ
బలికిన యాసుగ్రీవుని,పలుకుల నాత్మను దలంచి ♦ పరిహారంబున్. ౨౧ 595

తే. మది విమర్శించి యత్యంత♦మంగళకర
వాక్యమును బల్కె నినజుతో; ♦ వనచరేంద్ర!
విను మితం డెంతదుష్టుఁ డై♦నను నదుష్టుఁ
డైన నితఁ డేమి కీడు చే♦యంగఁ గలుగు. ౨౨ 596

క. నాకును నాయాశ్రితులకు, నేకీడు నితండు చేయ ♦ నెట్లైనఁ దగం
డో కీశనాథ! క్రూరతఁ, గైకొని యెదు దనుజయక్ష♦గణమును మఱియున్.

క. [2]ధరణిం గల రాక్షసులను, బరికరములఁ గొనక నాకు ♦ స్వాంతంబున భీ
కరులం జంపు నభీష్టము, పరఁగిన నొకవ్రేలికొనను ♦ బడలుపఱుపనే. ౨౩½

సీ. ధర్మాధికారము ♦ తన కెన్న లేనట్టి పావురం బొక్కటి ♦ పగతుఁడైన
వ్యాధుఁ డొక్కండు స్వ♦వాసంబు చేరరా శీతాపనోదనా♦ద్యాతతోప
చారములను శాస్త్ర♦సరణిగా నొనరించి యాఁకలినిం దీర్ప ♦ నాత్మదేహ
మాంసంబుల నొసంగి♦మమత భుజింపుమీ యని నియోగించెని♦దండఱుకును

తే. వినఁగఁబడినదియే గదా! ♦ వీరవర్య!
యాకపోతమువంటి తి♦ర్యక్కు గూడ
దనకళత్రము హరియించి ♦ తనవసతికి
వచ్చినట్టి వ్యాధునిఁ గొనెఁ ♦ బరమకరుణ. ౨౪ 599

క. ననుఁబోటివాఁ డిఁ కేమిగ, నొనరింపఁగవలెనొ మదిని ♦ నూహింపుము నే
ననవలెనే యిట్లని; యిం,కను వినుమా! కణ్వమునికి ♦ గాదిలిసుతుఁడై. ౨౪½

చ. మునిపతియైన కండుఁడును ♦ మున్ను మహోత్తరధర్మరూపమై
తనరుచు సత్యముం దెలుపు♦దాని నొకానొకగాథఁ జెప్పె దా
నిని వచియించెదన్ వినుము ♦ నీవు! హరీశ్వర! శత్రుసూదనా!
తనకరయుగ్మమున్ ముడిచి ♦ తన్నును గావు మటంచు వేఁడుచున్. ౨౬½ 601

క. శరణము చొచ్చిన వానిని, బరమక్రూరుఁ డని తనకుఁ ♦ బాటిల్లెడు దు

1 వాక్యజ్ఞో వాక్యకుశలం తతో మౌన ముపాగమత్-అనియూ. 2 అంగుళ్యగ్రేణ తాన్
హన్యా మిచ్ఛన్ హరిగణేశ్వర-అనియూ.

స్తరమగు నపవాదంబును, హరింప శత్రువునునైన ♦ నగు గ్రహియింపఁగన్.

తే. అంతియే గాని నొంపరా ♦ దతని నెపుడు;
భయముపడిగాని భీతిచేఁ ♦ బడలినట్టు
లభినయించుచుఁ గాని యా♦యహితవితతి
నుండి యొక్కండు వైరియే ♦ యుండ లేక. ౨౮ 603

చ. తనమది నెంతయుం బగను ♦ దార్కొనుదానిని లోనడంచుకొం
చును శరణాగతుండయిన♦చో గురుశిక్షితుఁ డౌచు నీతి యం
దును గడు నమ్మకంబుగల♦దోషవిదుండు స్వకీయజీవితం
బును విడనాడియైనఁ బని♦పూని రిపుం దమిఁ గావఁగాఁ దగున్. ౨౮½ 604

చ. శరణము చొచ్చువానిఁ దన♦శత్రువుఁ గాచిన నెట్టిభీతి యొ
క్కరణిని వచ్చునో యను ని♦కామభయంబునఁ గాని, శాస్త్రవి
స్ఫురదురుభావముం దెలివిఁ ♦ బొందనిహేతువుచేతఁ గాని, యా
యరివలనన్ స్వలాభమును ♦ నాత్మను గోరియొ కాని, స్వేచ్ఛచేఁ
గరఁగుమనంబుచే నయినఁ ♦ గాని, స్వశక్తికి నర్హమాగతిన్. ౨౯ 605

తే. న్యాయరీతిని వానిని ♦ నరసి కావ
కుండుటయె పాపహేతువౌ ♦ నుర్వి నెల్ల
వారు నిందింతు; రొక్కఁడు ♦ వైరి యొకని
పరిసరముఁ జేరి వానిని ♦ శరణు చొరఁగ. ౨౯½ 606

తే. [1]వాఁడు రక్షింపఁదగుశక్తి ♦ వఱలి కావ
కూరకుండిన శరణార్థి ♦ యుగ్రశత్రు
హతుఁడై యైన నరక్షకుఁ ♦ డాదినుండి
చేసి యున్నట్టి సుకృతంబుఁ ♦ దీసికొనుచు. ౩౦ 607

క. దానికి ఫలముగ నాతఁడు, పోనర్హమునైనపదముఁ ♦ బొందును దానే;
గానన్ శరణాగతుఁడగు,వానిన్ రక్షింపకున్న ♦ వచ్చు నఘము నూ!. ౩౧

ఆ. [2]అట్లు కావకుంట ♦ నమరపదంబునఁ, బొందఁజేయ దఘము♦నొందఁ జేసి
నరకమునకుఁ ద్రోయు ♦ నైజయశస్సును, బాడుసేయు వీర్య♦బలము లడఁచు.

క. అని కండుమునీంద్రుఁడు చెప్పినయుత్తమసూనృతోక్తిఁ ♦ బ్రియమున నేనుం
బనిపూని యొనర్చెద; న, మ్మునివాక్యము పాపహరణ♦మును ధర్మంబున్. ౩౨

క. అనుపమయశము నొసంగం,గను దగునది ఫలము నిచ్చు♦కాలంబున దే
వనికాయసేవితంబగు, ఘనపదము నొసంగునదియుఁ ♦ గావునఁ గొనుదున్.

---

1 ఆదాయ సుకృతం తస్య సర్వం గచ్ఛే దరక్షితః-అనిమూ. 2 అస్వర్గ్యం చాయశస్యం చ బలవీర్యవినాశనమ్-అనిమూ.

ఆ. [1]ఒక్కమాఱు కావు ♦ మో యయ్య నీవాఁడ
నార్తి బాధితుండ ♦ ననుచు నన్ను
గోరునేని భూత♦వారంబువలన నే
భయము గల్గకుండ♦పద్ధతిగను. ౩౩ 612

క. వానికి నభయమొసంగుదు, నానిశ్చయ మిద్ది వ్రత మ♦నంగా నిదియే;
వానరనాథా! నిన్నే, జానుగ వరియించినట్టి ♦ శరణాగతునిన్. ౩౩½ 613

తే. ఈవిభీషణుఁ డోడొక్కని ♦ యిటకు రమ్ము
శరణుచొచ్చితి నన్నపై ♦ సంతసమున
నభయ మొసఁగితి, నప్పసి♦యైన దితఁడు
శరణు సొచ్చిన యవ్విభీ♦షణుఁడు కాని. ౩౪ 614

క. అనుజునివేషంబును గైకొని వచ్చిన దుష్టమతియుఁ ♦ గ్రూరుఁడు నగు నా
దనుజేంద్రుఁడు గానీ వే, చని తోడ్కొని రమ్ము యెట్టి♦శత్రుని నైనన్. ౩౪½

చ. అని యిటు రాముఁ డాడఁ బ్లవ♦గాధిపుఁ డల్లన నాలకించి య
ద్దనుజవరేణ్యుఁడైనఁ దమిఁ ♦ దాలిచి తోడ్కొని రమ్ము నీవె యం
చని తనసమ్మతిం గొనఁగ ♦ నాత్మఁ దలంచుచుఁ జూపినట్టి మై
త్రి నెఱిఁగి లోనఁ బొంగి కుల♦దీపకు రాముని గాంచి యిట్లనున్. ౩౫½

సీ. ధర్మజ్ఞుఁడవు లోక♦శతినాయకుండవు పరులకు సుఖముఁ గూ♦ర్పంగ నున్న
వాఁడవు సన్మార్గ♦వర్తివి, సర్వశక్త్యన్వితుండవు నీవు ♦ హర్షదముగఁ
బలుకుట చిత్రమే♦భంగిఁ గానగు నీకు సహజమే యిది; నన్ను♦ స్తవమొనర్చి
ఫలమేమి నీకు ని♦మ్ములఁ గృపగల్గిన నే కదా ఫల మని ♦ యెంతువేమొ?
తే. [2]నీమనంబునకే కాక ♦ నీచు నితనిఁ
జంపు మన్న నాయాత్మకు ♦ నైత మితఁడు
శుద్ధుఁడే యని తోఁచెడుఁ ♦ జుమ్ము నీవు
హనుమయును జెప్పినట్టివా♦క్యములఁ బట్టి. ౩౬ 617

తే. ముఖవికాసాదిలక్షణ♦ములను బట్టి
చక్కఁగా ననుమానించి ♦ రక్కసుగళ
నిసదమునఁ దోఁచుసద్భావ♦మును గ్రహించి
మఱియు నెన్నో విధంబుల ♦ గుఱుతు లెఱిఁగి. ౩౬½ 618

క. చక్కఁగఁ బరీక్ష చేసితి, నిక్కమ మిది రామచంద్ర! ♦ నెఱిఁ బ్రాజ్ఞుండై
యిక్కడకు వచ్చి శర ణని, మిక్కిలి నిను వేఁడుచున్న ♦ మేటిదనుజునిన్. ౩౭

క. మాతోఁ సమునిగఁ దలఁతుము, చేతంబున నింక మైత్రి ♦ సిద్ధించెను గా

1 సకృ దేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే, అభయం సర్వభూతేభ్యో దదా మ్యేత ద్వ్రతం మమ-అనిమూ. 2 మమ చాప్యంతరాత్మాయం శుద్ధం వేత్తి విభీషణం-అనిమూ.

సీతనితో మాకును, నా౯, బ్రీతుండై వానరేంద్రు♦విమలోక్తులకు౯. ౩౮

క. శ్రీరాముఁడు వనచరపతి, యారాక్షసుఁ దోడి తేర ♦ నాగరుడునితో
సావిరాట్టువు వలెఁ దానే, యారక్కసుఁ గలసికొనియె ♦ నాదృతి చెలఁగ౯.

పదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౯ - వ సర్గము.

రాముఁడు విభీషణుని లంకారాజ్యమున కభిషిక్తునిఁ జేయుట.

క. రావణునసుజుఁడు ప్రాజ్ఞుం,డై వఱలు విభీషణుఁ డభ♦యమ్మును రాముం
డీవిధి నొసఁగఁగ హృష్టుం,డై విభుచెంతకును రాఁగ ♦ నాతుర మొప్ప౯.

క. తనయందు భక్తులగు నా,యనుచరులను గూడి భూమి ♦ నటుచూచుచుఁ బ్రా
క్తనువును వినయంబున వం,చి నృపాలునిమ్రోల వ్రాలె ♦ శీఘ్రగతి తగ౯.

తే. ధర్మమతియైన యాసుర♦తల్లజుండు
శరణుఁ గోరుచు నల్వురు ♦ సురరిపులును
దాను దివముననుండి భూ♦జానిచరణ
పంకజంబులపై భక్తిఁ ♦ బడియె నంత. ౨ 624

చ. సురరిపుతల్లజుండు కపి♦శూరులు కూడి యొకేమనంబుతో
నిరుపమరీతి నుండు సభ ♦ నింగిని నుండియె వచ్చి రాఘవుం
బరునిఁ బురాణపూరుషుని ♦ భవ్యమతిం గని ధర్మయుక్తమై
హరిగణహర్షదంబుఁ దగు♦నట్టిదియా పలుకొప్ప నిట్లను౯. ౩ 625

క నేరావణునకుఁ దమ్ముఁడ, నా రావణుఁ డచట నన్ను ♦ నవమానింపం
గోరి సమస్తప్రాణుల, కారయ రక్షకుఁడవౌచు ♦ నలరెడు నిన్ను౯. ౪ 626

చ. శర ణని వచ్చినాఁడ; ఘన♦సంపదల౯ సఖుల౯ బురంబును౯
వరుసఁ బరిత్యజించి తగు♦భంగిని నీవె శరణ్య మంచు నా
తురమున వచ్చినాఁడఁ గృప♦తో ననుఁ గావు, మదీయరాజ్యము౯
నిరుపమజీవితంబు మఱి ♦ నిశ్చలమౌ సుఖము౯ దలంపఁగ౯. ౫ 627

తే. నీయధీనంబు; లిఁక నాకు ♦ నీదుసేవ
పరమగతి యంచుఁ బలికిన ♦ పలుకులు విని
పరమవాక్కుల నూఱటఁ ♦ బడఁగఁ బలికి
యాదరంబున *దృష్టిచే ♦ నతనిఁ గాంచి. ౬ 628

చ. కరుణ వచించె నిట్లు నినుఁ ♦ గాచితి భీతి యిఁకేల? రాక్షసో
త్కరము బలాబలంబులను ♦ దథ్యముగా వచియింపు నాకు నం
చు రహితకష్టకర్ముఁడగు♦క్షోణివిభుం డిటు తన్నుఁ గూర్చి యా
దరమునఁ బ్రశ్నసేయ విని ♦ దానవనాథుబలంబుఁ జెప్పఁగ౯. ౭ 629

---

* లోచనాభ్యాం పిబన్నివ-అనిమా.

[1]క. దనుజేంద్రుఁడు మొదలిడి యిట్లనియెన్; రాజేంద్రతనయ! యీరావణుఁ డా
వనజజుఁ డిచ్చిన వరమున, దనుజాసురతతికి భూతతతికిన్ మఱియున్. ౧౦

క. అనిమొన గంధర్వులకును, దనుమాడఁ దరంబుగాఁడు; [2]ధూర్తుండగు నా
తనితమ్ముఁడు నాకన్నయు, ఘనవీర్యుఁడునైన కుంభకర్ణుం డలరున్. ౧౧ 631

చ. అనుపమతేజుఁ డాతఁడు రణావని నింద్రసమానమా బలం
బునఁ బోలుచున్; బ్రహస్తుఁడు; విభుప్రవరా! భటనాయకుండు శం
భునిగిరియందు యుద్ధమున మున్ను బలంబున మాణిభద్రు నో
య్యనఁ బరుగెత్తఁ జేసెఁ; బవనాత్మజుఁ డీతనిఁ జెప్పియుండుఁ జూ!. ౧౨ 632

సీ. రావణుసూనుఁ డరాతిభయంకరుఁ డింద్రజిత్తనువీరుఁ డెల్లవేళ
లను శరసంధానమును జేయువాఁడొట నంగుళులకు దెబ్బ లంటకుండ
నల్లెము దొడిగి వీర్యమునఁ బొల్చి యభేద్యకవచంబు ధరియించి కార్ముకంబు
దాల్చియుద్ధంబునఁ దానిల్చియునదృశ్యుఁడై; యుండు;నదియెట్టులందు వేమొ

ఆ. యాతఁ డగ్నిహోత్రు నతిహోమములఁ దృప్తి
నందఁజేసి యుద్ధమందు నలరు
వ్యూహములకు నగ్నిహోత్రునిమహిమచేఁ
గానరాక వైరిగణముఁ జంపు;. ౧౩ 633

క. ఆతనికి మహాపార్శ్వం, డాతతబలుఁడౌ మహోదరాఖ్యుఁడు క్రూరుం
డై తగు నకంపనుఁడు వీ, రే తఱి సుసహాయులును భటేశ్వరులు సుమీ! ౧౪

తే. కామరూపులు దిక్పాలకప్రతిములు
మాంసశోణితభక్షకుల్ మఱి యుదగ్రు
లగుచుఁ బదికోట్లు లంకాపురాంతరమునఁ
గాపురంబున్నవారు రాక్షసులు రామ!. ౧౫ 635

క. వీరలతోఁ గూడియె సుర,వైరివిభుం డతఁడు లోకవర్యులతోడన్
బోరెను ధీరుండయి సుర,వీరులతో దిక్పతులను వెస భజించెన్;. ౧౬

చ. అనిన విభీషణోక్తి విని యాదృఢవిక్రముఁడైన రాముఁ డా
త్మను సకలంబు నెంచి బహుమానము మీఱ వచించె నిట్టు లో
యనఘ! విభీషణా! యిట మహోగ్రరశౌర్యముచేత రావణుం
డొనరిచినట్టి కార్యముల నొక్కటి నేఁ దలపోయ లెక్కఁగన్. ౧౭ 637

క. దనుజేంద్రు దశాస్యుఁ బ్రహ,స్తుని రావణుబంధుజనుల దురమున వధియిం
చి నినుం బతిగాఁ జేయుదు, విను మిది సత్యంబు సుంత వృథగా దెపుడున్.

క. దనుజుఁడు ధరణికిఁ జెంతను, గనుపట్టు రసాతలంబు గానీ బలియుం

---

1 గంధర్వాసురరక్షసామ్ - అనియూ. 2 రావణానంతరో భ్రాతా మమ జ్యేష్ఠశ్చ వీర్య
వాన్-అనియూ.

డిన పాతాళము గానీ, తనగురువగు బ్రహ్మయుండును ♦ తల్లోకంబుల్. ౧౯

క. శరణం బని చొచ్చిన నా, శరములఁ దప్పించుకొనఁగఁ ♦ జాలఁడు ప్రాణో
త్కరయుక్తుఁడైనఁ బెనుసం, గరమున రావణునిబంధు♦గణపుత్రులతోన్.

క. పౌరిపుచ్చ కయోధ్యను నేఁ, జొర నిట్లని నాకు మిగుల ♦ శూరులుగా నీ
ధరఁ దగుభ్రాతృత్రితయము, బరికించుచు నొట్టిడుదును ♦ వారలపైనన్. ౨౦

చ. అనుటయు నట్టికార్యమును ♦ నైనను లీలఁగఁ జేయఁ జాలురా
మునిమృదువాక్యముల్ దనుజ♦ముఖ్యుఁడు ధర్మహితాత్ముఁ డాదృతిన్
విని తలవాంచి మ్రొక్కి యిటు ♦ విన్నపముం దమిఁ జేయఁబూనె నీ
వని దనుజాళిఁ జంపుసమ♦యంబున సాయమొనర్తు నేనుఁ జూ!. ౨౨ 642

క. లంకాపురి నెదిరించెద, జంకక నాశక్తిరీతి ♦ శత్రుబలము నా
బింకముకొలఁదినిఁ జంపెద, నింకను నేమాన తన్న ♦ నెంతయుఁ బ్రేమన్. ౨౩

క. ఈరీతి మాటలాడెడు, వీరుని నాతనిని రాజ♦వీరుఁడు కరుణా
పూరిత దృష్టిం గని తమిఁ, జేరం దీసికొని కరముఁ ♦ జేర్చెఁ గవుఁగిటన్.

క. తనపిన్నతమ్ము నంతటఁ, గని తుష్టుం డౌచు వేగ ♦ కడలిజలంబుల్
గొనిరమ్ము మహాప్రాజ్ఞ ని, తని నాజలమునను దనుజ♦తతినాథునిగన్. ౨౪ 645

ఆ. ఇతఁడు కోరకున్న ♦ నిట్లు చేయఁగ నేనుఁ, దలచినాఁడఁ గానఁ ♦ దత్క్షణంబ
యసురవిభునిఁ బ్రీతి ♦ నభిషేక మొనరింపు, మిట్టి పనికిఁ దగుదు♦వీవె సుమ్ము.

క. అని రాఘవుండు పల్కం, గనె లక్ష్మణుఁడు పతియాజ్ఞఁ ♦ గపిగణముఖ్యుల్
గనుచుండ వారినడుమను, ననువుగ దనుజేంద్రుగాఁగ ♦ నభిషేకించెన్. ౨౬

ఆ. వేగ రాముఁ డవ్వి♦భీషణుపై నిట్లు, చూపినట్టి కృపను ♦ జూచి కపులు
హర్ష మలర నఱచి♦యామహాత్ముని రాము, బాగు బాగటంచుఁ♦బలికి రంత.

క. మంతనమున నొకతఱి హను, మంతుఁడు సుగ్రీవుఁడు గుణ♦మహితుని గీర్త్యా
క్రాంతదిగంతు విభీషణు, సంతసమునఁ బలికి రిట్లు; ♦ సాగిం మెపుడున్. ౨౭

తే. దుస్తరంబగుఁ దలపోయఁ ♦ దోఁప దవధి
వరుణునకు నాటపట్టు, తీ♦వ్రప్రతాపు
లైన యీకపివర్యుల♦తోను మనము
దాఁటఁ గలమెట్టు లీసము♦ద్రమును జెపుము. ౨౮ 650

క. మన మీబలములతోడ న, దనదీపతియైన వరుణ♦ధామమును జవం
బున నెట్లు దాఁటఁగలమో, యనెడునుపాయంబు తోఁప ♦ దరసిన మాకున్.

చ. అన విని ధర్మవేత్తయగు♦నాదనుజేంద్రుఁడు వారితోడ ని
ట్లనియెను; రాఘవుండు వరు♦ణాలయమున్ శరణంబు పొందనా
వననిధి యిద్ది రాఘవుని♦వంశమునన్ గురుకీర్తిఁ గాంచి యు
ర్విని జెలువారు నానగర♦విశ్వవిభూత్తము నాత్మజాళిచేన్. ౩౦ 652

క. మును త్రవ్వంబడి యుంతెం,తని చెప్పఁగ రాని కొలఁది ♦ నలరెడు మతిమ
ఘనుఁడైన సముద్రుండును, ఘనమున నాయుపకృతిని స♦మ స్తమెఱుఁగుఁజూ!.

చ. శరణముఁ జొచ్చినంత నృప♦స త్తము కార్యమురీతి నెంచి యా
దరమున మేలు చేయుఁ దతఁ ♦ డప్పక యంచు విభీషణుండు సా
గరునియుదంతముం దెలిపుఁ ♦ గల్గినపండితుఁ డొటఁ దోఁచిన
ట్లురసి వచింపఁగా వినుచు ♦ నాహనుమంతుఁడు వానరేంద్రుఁడున్. ౩౨½ 654

* తే. రామలక్ష్మణు లున్న యా♦భూమిఁ జేరి;
రంత విపులతరంబగు ♦ పట్టి గళము
తనరు సుగ్రీవుఁ డాదృతి ♦ దనుజనాయ
కునికి శుభోక్తినిఁ జెప్పఁ బూ♦నె నిటు లెంచి. ౩౩½ 655

క. తనయంత ధర్మశీలుఁడు, గనుకన్ శ్రీరాముఁ డట్లు ♦ కపిపతి యొసఁగిం
చిన యూహ పొసఁగమునకు,ననుమోదముఁ జూపె; రాముఁ♦డంతము నమునన్.

చ. తనగురు తేజ మొల్లఁ దగ ♦ దక్షుఁడు తా నగుఁ గార్యముల్ పొన
ర్పను నటులయ్యు న్యాయమును ♦ బట్టి హరీశ్వరుపల్కు గౌరవిం
చునటులఁ బ్రీతిమై స్వసహా♦యుం గని సుస్మితపూర్వకంబుగా
ననియె విభీషణోక్తి పుది ♦ నారయు నాకును సమ్మతంబు సూ!. ౩౪½ 657

క. నీకును సుగ్రీవునకును, నాకరయని సమ్మతంబె ♦ యైనఁ బలుకుమా!
యాకపిపతి పండితుఁడగు, నీకున్ దగుమంత్ర మందు ♦ నేర్పు మిగులఁగన్.

తే. ఏది మీ కిద్దఱకు మది ♦ కిష్ట మగునొ
దానిఁ దగ నిశ్చయించి నా♦తోను జెపుఁడ;
యనిన వీరులు వారిద్ద♦ రంజలులను
బట్టి రాముని కిట్లని ♦ పల్కి రపుడు. ౩౬ 659

తే. ఏయుపాయంబు తోఁపని ♦ యిత్తఱి సుఖ
ముగను గార్యంబు సాధింపఁ ♦ దగినరీతి
నివ్విభీషణుఁ డాడిన♦యాపలుకులు
మాకు నిష్టము తేల కా♦వో కృపాత్మ!. ౩౭ 660

క. ఘోరంబయి గురుతరమా, వారిధి నిద్దాని సేతు♦బంధనమున దు
ర్వార ప్రతాపమున నీక, వారింపక లంక కరుగ♦వచ్చునె? తలఁపన్. ౩౭½

క. సుర లసురులు దివిజగణే,శ్వరుఁడును నీత్రోవ విడిచి ♦ సాధింపఁగ లే

* తత శ్చాఖ్యాతు మారేభే విభీషణవచ స్తథమ్, సుగ్రీవో విపులగ్రీవ స్సాగర స్యోపవే
శనమ్-అనిమూల ఇచటఁ జెప్ప నారంభించె నని తోఁచును. అవల రాముఁ డందులకు సమ్మతించె నని
యున్నది చెప్పినవిధము లేదని శంకింపరాదు. ప్రాయికముగాఁ గవులశైలి యిట్టిది. చెప్పినట్లే
గ్రహింపవలయు.

రురుబలమున లంకను; నో,ధరణీశా! మంత్రశక్తిఁ ♦ దగు నీతఁడు నూ!. ౮౦౪

క. కనుక విభీషణుఁ డాడువ,చనము యథార్థంబె కాన ♦ సరగున నల్లే
యొనరింపుఁ డింకఁ గాలం,బును నూరక పుచ్చవలదు ♦ భూపలలామా!. ౮౧

తే. చాలు నాలస్య మిత్తఱి ♦ సైన్యములను
గలిసి రావణుఁ డేలులం♦కకును బోయి
చేరునట్లు ప్రార్థింపుఁ డీ♦సింధువు నని
పల్కె శ్రీరాముఁ డంతట ♦ భద్రమతిని. ౮౧ 664

*తే. వనదీపతియా వార్ధి♦నాథుతీర
మందు దర్భలు పఱచి తా ♦ నందు వేది
యందు హుతవహుఁడుం బోలె ♦ నలరుమదిని
బవ్వళించెను గార్యంబు♦భంగి నెఱిఁగి. ౮౨౪ 665

పందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౨౦ - వ సర్గము.

{ రామాదులు లంకపైకి వచ్చుట విని శుకుఁడనువానిని రావణుఁడు పంప వానరులు వానిం బట్టుకొనుట. }

క. తరువాత లంకనుండియొ, యరుదెంచి పరాక్రమాఢ్యుఁ♦డౌ శార్దూలుం
డురువార్ధితీరమునఁ గపి,వరపాలితకీశబలము ♦ వచ్చి విడిసినన్. ౧ 666

క. కనుఁగొనియె నేర్పునన్; దు,ర్మనమునఁ దగి రాక్షసులకు ♦ రాజయి బలియై
తనరెడు రావణునకు నా,దనుజుఁడు చారుండు వాఁడు ♦ తగినయుపమతోన్.

చ. వనచరసేన నెల్లఁ గని ♦ వైళమ లంకకుఁ బోయి రావణుం
గని యిటు వల్కె; నల్లదె య♦గాధముగాఁ దగి యప్రమేయమై
వనధిద్వితీయ మిద్ది యని ♦ పల్కఁగనై కపిభల్లుకాళి లం
కను గబళింప వచ్చెడిని; ♦ గార్ముకముల్ శరవర్యముల్ ధరన్. ౩౪ 668

సీ. దశరథభూపేంద్ర♦తనయు లిద్దఱు రామలక్ష్మణుల్ సోదరుల్ ♦ లలనయున్న
స్థలమునకున్ రాఁగఁ♦దలఁచియున్నా రఁటనతులకాంతులఁ గ్రాలు♦నాయిరువురు
సంద్రముం జేరి య♦చ్చట నిల్చియున్నారు;కపిసైన్య మది నలుఁ♦గడల నెట్లు
గాంచిన దశయోజ♦నాంచితస్థలమును నావరించి చెలంగె ♦ నతిజవమున

తే. దాని తత్వ మెఱుంగఁగాఁ ♦ దగు నృపేంద్ర!
నీదుపంపున దూతలు ♦ నేర్పు మెఱయ
నిప్పుడే చని వారల ♦ నెఱిఁగి రాఁగ
వలయు; దానము సామము ♦ వలసినట్లు ౬౪ 669

---

* సంవివేశ తదా రామో వేద్యా మివ హుతాశనః-అనిమూ.

క. ఈవిషయంబున భేదం, బేవిధమున నెద్ది తగునొ ♦ యొఱిఁగి యొనరుపం
గా వలయు దండమున కట, నేవడువున వీలు లే ద♦హీనబలము నూ!. ౮

మ. దనుజేంద్రుండగు రావణుండు తదుదంతం బెల్ల నాలించి చ
య్యన సవ్యగ్రమతిఁ గృత్యకృత్యమును జే♦యుం జాలఁగా నెంచి; యే
పనినేఁ జేయఁగఁ జాలువారలను దాఁ ♦ బ్రాధుంపుగా నొప్పు నా
దనుజుఁ బేరు శుకాఖ్యుఁ గాంచి పలికెన్ ♦ దాత్పర్య మేపారఁగన్. ౯ 671

క. చని నీవు వానరేంద్రుని, ఘను నాసుగ్రీవుఁ గాంచి ♦ కఠినంబే గా
క నితాంతము మృదువయు యిం, పునుగులుగు వాక్కు-లలరఁ♦బూనికమీఱన్.

క. నామాటలుగా నించుకయే, మీఱక యిట్టులను; హ♦రీశ్వర! వినుమా!
భూమిం బేరొందిన కులు, మా మర్కటములను నీది ♦ యుశమునఁ బొలుచున్.

చ. కనుక నకారణంబుగఁ బ♦గం గొనకుండు, మహాబలుండవౌ
టను నిల నల్పమానవుల ♦ డాంభికులన్ గొలువంగ రాదు; పా
వనమగుబ్రహ్మవంశజని ♦ భాసిలు ఋక్షరజుండు వానికిం
దనయుఁడ వీవు కావుననె ♦ తప్పక బంధుఁడ వౌదు నాకు నూ!. ౧౦ 674

ఆ. రాము నాశ్రయించు ♦ టేమి లాభము నీకు, నాశ్రయింపకున్న ♦ హానియేమి
కనుక నిష్ఫలంబు♦గాఁ దగువైరంబు, తగదు నాకు వాలి♦తగు సఖుండు. 675

క. దానిం బట్టి సహోదరుఁ, డౌ ననఁదగు నిన్ను వాన♦రాధిప! నాతోఁ
బూనుము సఖ్యము సేయఁగ, జానకిఁ గొని తెచ్చి తప్పు ♦ సల్పితి వనెదో?.

క. మతిమంతుఁడైన నృపసుతు,సతి దొంగిలి తెచ్చినను బొ♦సంగదు దానన్
మతిమంతా! కపినాయక!, క్షితి నేమియు హాని నీకుఁ ♦ జేరుము పురినిన్.

శా. ఆరంభించినకార్య మెట్లుడుగనౌ ♦ నం చాడెదో? లంకనాఁ
బారావారసమావృతం బగుటచే ♦ వారాశినిం దాఁటి రా
నేరీతిన్ నరకీశసంతతికిఁ గా ♦ దెన్నంగ గంధర్వదై
త్యాదుల్ చేరఁగరాదు వానరులు మ♦ర్త్యాళుల్ తగన్ జాలునే. ౧౨ 678

చ. అని నచియించినాఁడ నని ♦ యాతని కెంతయుఁ జెప్పుమన్న నా
దనుజవరేణ్యునాజ్ఞఁ గొని ♦ తత్క్షణ మాశుకుఁ డొక్క-పక్షియై
చనఁదగు నంచుఁ దత్తనువు ♦ జానుగఁ గ్రాలఁగ నభ్రవీథి కొ
య్యనఁ జని వానరాళిగల♦యచ్చటికిన్ నడిఁ బోయెఁ బూన్కి-తోన్. ౧౩

క. వననిధిమీఁదను వినువీ,థిని బహుదూరమ్ము పోయి ♦ తీరంబున ను
న్ననిఖిలసైన్యము గని యూ,వినువీథిన యుండి యతఁడు ♦ వేడుక మీఱన్.

*క. తనతోఁ దురాత్ముండగు, దనుజేంద్రుఁడు పల్కి-నట్లు ♦ తప్పక వినిపిం
చెను సుగ్రీవుని గని; యూ,వనచరు లమ్మాటలు విని ♦ వానిన్ బలిమిన్. ౧౪

* సర్వ ముక్తం యథావిష్టం రావణేన దురాత్మనా-అనియూ.

తే. పట్టుకొని పిడికిళ్లను ♦ గొట్టి పక్ష
ములను విఱుగంగఁ జేయఁగ ♦ నెలమి మింటి
కెగసి ముట్టడి సల్పి ర ♦ ట్లెపుడిమీఱ
బలిమి నాతనిఁ గైకొని ♦ వార లంత. ౧౯ 682

క. పడఁద్రోయఁగ నటనుండియె, పుడమిని వేగముగఁ బడియె ♦ భూరికపీంద్రుల్
కడువడిఁ బీడింపంగ శుకుఁడు రామునిఁ బేరుకొనుచుఁ ♦ గొంకక పలికెన్.

క. దూతల వధింప రెవ్వరు, చేతస్సులఁ గరుణ లేక ♦ చేరి వధింపన్
బ్రీతులయిరి వానరు లిట, నీతటి వల దనుచు నిలుపు ♦ మిఁకఁ జక్కంగన్.

సీ. ప్రభువు వచించిన ♦ పల్కును జెప్పక యెవ్వఁడు స్వమతంబు ♦ నితరులకును
బలుకునో తనకుఁ జె♦ప్పనిమాట చెప్పిన యాదూత వధకర్హుఁ ♦ డగు మనుజుమ్ము;
శుకుఁ డిట్లు చాల నే♦డ్చుచుఁ బల్కినట్టి యావచనంబు విని రఘు♦వర్యుఁ డతనిఁ
గరుణించి తాడన♦కర్మము నొనరింపుమ వనచరేంద్రులఁ గని ♦ యనియె వీనిఁ

[1]ఆ. జంపఁ బూనకుఁ డిఁకఁ ♦ జాలు నంచని పల్క
నతఁడు విడువఁబడుచు ♦ నాకపికృత
పీడనమున దృఢత ♦ వీడి తేలిక గని
నట్టిపక్షములను ♦ నభ్రమునకు. ౨౧ 685

క. చనఁ జాలి వనచరేంద్రున, కనియెన్ మరలను; హరీశ ! ♦ యతిశయబలమున్
గని శక్తియలర విక్రమ,మునఁ బొల్చినవాఁడవు కపి♦ముఖ్యుఁడవు సుమా!.

క. దనుజుండు లోకరావణుఁ, డనఁబడు వాఁడొను గాదె ♦ యట్లగుటను నే
నును నీవలనం బ్రతిభా,షను గొనకయె పోయినంతఁ ♦ జంపును నన్నున్. ౨౨

ఉ. కావున నేమి చెప్పఁదగుఁ ♦ గార్యము దాని వచింపు మన్న; నా
రావణుదూతవాక్కుఁ గపి♦రాజు మహాబలశాలి వించు నా
రావణుదూతతో ననియె ♦ రామునిమైత్రి [2]నదీనసత్త్వుఁడై
నీవిభుచెంత కేగి యవి♦నీతుని నాతనిఁ గాంచి యీగతిన్. ౨౩ 688

క. నామాటలుగాఁ జెప్పుము, నామిత్రుఁడ వీవు గావు ♦ నాకుఁ గరుణ నీ
పై మరలింపన్ హేతువ,దేమాడ్కిం గనినఁ దోఁప ♦ దించుకయైనన్. ౨౪

సీ. [3]ఉపకారమును నాకు ♦ నొక్కపు డేనియుఁ జేయలే దటుగాన ♦ నేయెడలను
బ్రియుఁడవు గావు నా♦ప్రియమిత్రుఁడవొ రాఘవున కీవు నీబంధు♦జనులు వైరు
లగుటచే నాకును ♦ బగవాఁడవే యగుదు: వుపకార ముం డని♦మ్ము సుబలుఁడను
వాలిమిత్రుఁడ నౌట♦ భ్రాతృతుల్యుండవు గద! యుంచుఁ బల్కు దో♦కటుఁవిరోధి

ఆ. యైన వాలివోలె ♦ నంతంబు నొందింప, నర్హుఁడ వగు దీవు ♦ హరియునైన

1 స చ పత్రైఃఖ శుభ్యాత్వా-అనిమూ. 2 తూష్ణ ముదీనసత్త్వః-అనిమూ. 3 న చోపకర్తా
౽సి న మే ప్రియోఽసి, అరి శ్చ రామస్య సహానుబంధః-అనిమూ.

నాపురంబుఁ జొరఁగ ♦ నోపునే యంటివే, నిన్ను నీదుసుతుల ♦ నీబలముల.

క. నీదాయాదుల బంధుల, నే దయయే లేక పూన్కి ♦ నీఱొనరింతున్;
నాదగు భూరిబలంబును, గాదనక ఘనత్పురంబుఁ ♦ గని భస్మముగన్. ౨౫

తే. చేయఁ జాలును; మఱియొక ♦ మాయఁ బూని
వేఱు స్థలమునకుం బోవు ♦ విషయమందు
నేమి యొనరింతు వంటివా! ♦ యింక మూఢ!
సురలు సురపతియును వచ్చి ♦ యరసి నిన్ను. ౨౫। 692

తే. కాచినను, నీవు నెక్కడఁ ♦ గానఁబడక
పోయినను సూర్యద్వారంబు ♦ పొంతనున్న
నల్లి పాతాళమున కేగి ♦ యందు నున్న
రాముచేఁ జావకుండంగ ♦ రాదు సుమ్ము. ౨౬ 693

చ. జనపతి వైచు బాణములు ♦ సత్వరమే నినుఁ జుట్టుముట్టి లో
కనిచయమందు రాక్షసులు ♦ గాని పిశాచములైనఁ గాని గా
వను దగునట్టి యాతుసుర ♦ వర్యులు గాయకులైనఁ గాని నా
మనమునఁ జూడ లేరు కృప ♦ మైకొనఁ గావవలంతు రెవ్వరున్. ౨౭ 694

తే వృద్ధుఁడై యసమర్థుఁడై ♦ వెలయు నాజ
టాయువును జంపినందున ♦ నే యశంబు
వీర్యవిషయంబునన్ నీకు ♦ వెలయఁ గలదో;
యతివఁ దెచ్చెదుతఱిఁ జేయు ♦ ననువు గాక. ౨౭। 695

క. ఊరకయుండెను గద మా, శ్రీరాముం డిప్డు నేమి ♦ చేయు ననెదవో
యారమణి విశాలాక్షిని, భూరగుణుఁడు రాముఁ డున్న ♦ పుడు కాకున్నన్.

క. ఆతనితమ్ముఁడు లక్ష్మణుఁ, డాతరుణికిఁ జెంతనున్న ♦ యపుడే నీవి
ఖ్యాతబలంబు గనంబడె, నాతఱిఁ దెచ్చితివె? వార ♦ లట లేనియెడన్. ౨౮।

క. కొనివచ్చినావు దానన్, గనఁబోవునసర్థ మెన్నఁ ♦ గా లే విసిరో;
ఘనబలుని మహాత్ముని దే, వనికరదుర్ధర్షు రాము ♦ నతివిక్రమునిన్. ౨౯ 698

ఆ. నీకు నంతకుం డని ♦ యిపుడును నెఱుంగ
వనుచుఁ జెప్పు మనియె; ♦ నంత వాలి
తనయుఁ డఖిలకీశ ♦ తల్లజుఁ డంగదుఁ
డర్కతనయుఁ గాంచి ♦ యనియె నిట్లు ౩౦ 699

చ. హరివర! వీఁడు దూతయగు ♦ నయ్య! దురాత్మునిచారుఁడంచు నా
కరయఁగఁ దోఁచుచున్న దితఁ ♦ డందఱిముందటనుండి యాత్మలో
వరుసఁగ నస్మదీయభట ♦ వారము రీతి నెఱింగినాఁడు క
ర్బురునిఁ దగంగఁ గట్టఁదగుఁ ♦ బోవఁగనీయఁగ రాదు లంకకున్. ౩౧। 700

తే. ఇద్దియే నాకు నిష్టమై ♦ యిప్పు డున్న
యది యనఁగ నంత సుగ్రీవు♦నాజ్ఞ నొంది
హరులు వినువీధి కెగసి యే♦యుండ లేని
పగిది నేడ్చెడు శుకునిని ♦ బట్టి కట్టి. ౩౨ 701

క. చనకుండఁ జేసి రాగ్రహ,మున మిక్కిలి చెలఁగుకీశ♦ముఖ్యులు తన్నున్
గనికరము లేక పీడిం,చిన శుకుఁడు మహాత్ముఁడైన ♦ శ్రీరాఘవునిన్. ౩౩

తే. పేరుకొని యార్చుచుం బల్కెఁ ♦ బృథ్వినాథ!
నాదు రెక్కలు విఱుచుచు♦న్నారు బలిమిఁ
గరుణ యిసుమంతయును లేక ♦ కపులు నాదు
నయనముల లాగుచున్నారు ♦ నన్నుఁ గావు ౩౪ 703

తే. [1]నిరపరాధిని నే నొట ♦ మరణ మొందు
వాఁడ నే నిందు జననాది♦పరమపదము
నొందుదాఁక నే నెట్టి యు♦త్యుగ్రపాప
ములను జేసితినో యివ్వి ♦ తొలఁగి నన్ను. ౩౫ 704

క. నినుఁ బొందుఁ జుమ్మి యనియే,డ్చెనుః రాముం డపుడు శుకుని♦చింతను విని వా
నిని జంపనీక దూత ని,తని వదలుం డంచుఁ గీశ♦తతి కాజ్ఞ యిడెన్. ౩౬ 705

ఇరువదియవ సర్గము సంపూర్ణము.

౨౧ - వ సర్గము.

{ రాముఁడు సముద్రునిఁ బ్రార్థించి విసికి బాణప్రయోగము సేయఁ బూన లక్ష్మణుఁడు వలదనుట. }

చ. [2]వననిధివేలయందు రఘు♦వర్యుఁడు శత్రునిషూదనుండు ప్రా
ర్థనము జేయఁగాఁ గఠిన♦దర్భలు వైచి మహాసముద్రునిం
గని కరయుగ్మముల్ మొగిచి ♦ కమ్రతరంబయి భోగిదేహ మ
ట్లనుపమమార్దవంబు గల ♦ యాత్మభుజంబును దిండుగాఁగఁ గై
కొని తమిఁ బ్రాఙ్ముఖుం డగుచుఁ ♦ గోరిక మీఱఁ బరుండెఁ బూన్కితోన్.

సీ. [3]శ్రీరామచంద్రుద♦క్షిణబాహువు మునుపు కనకరత్నాభర♦ణానికరాంచి
తమయి యొప్పారెడుఁ♦దరుణులు సైరంధ్రు లతిగభీరాశయ ♦ లాదరమునఁ

1 ఏతస్మి న్నంతరే కాలే య న్మయా హ్యశుభం కృతం, సర్వం తదుపపద్యేథా జహ్యాం చేద్యది జీవితమ్-అనిమూ. 2 దర్భా నాస్తీర్య రాఘవః-అనిమూ. దర్భాన్ శితాగ్రకుశాన్-అని వ్యాఖ్య. 3 భుజైః పరమనారీణా మభిమృష్ట మనేకధా-అనిమూ. భుజైః పరమనారీణా మభిమృష్ట మితి. రామ స్యైకదారత్వా త్పరమనారీశబ్దేన శ్రేష్ఠపరిచారికా వివక్షితాః-అనివ్యాఖ్య. దీనిచేఁ బెక్కుమంది భార్యలు కలరను దుర్వాదము పటాపంచలు కాక మానదు.

కనకకేయూరముల్ ♦ గ్రాల ముక్తారత్నభూషణంబులతోడఁ ♦ బొలుచు హస్త
ములతోడ బహువార♦ములుచందనాగురుముఖవస్తుసముదయ♦ములనునలుగు

తే. విడియుఁ బూతలు పూసియు ♦ నింక నెన్నొ
విధములం గయిచేయఁగ ♦ వెలయుచుండు
నద్ది పరిమళయుక్తమై ♦ యలరుచుండు
నరుణచందనచర్చల ♦ నందియుంట. ౫ 707

క. బాలారుణరుచు లట్లుగ, వాలాయము చెన్నుమీఱి ♦ వఱలును; మఱియున్
మేలైన హంసతూలము,చే లలితంబైనపాన్పుఁ ♦ జేరినవేళన్. ౬ 708

క. గంగాజలగతతుషకు,సంగమువలె లలితమగుచు ♦ నవనితనయదా
మంగళమగుశిరముపయిఁ జెలంగుచుఁ జెలువారుచుండె ♦ లలితతమంబై. ౭

చ. అని యుగతుల్యమై రిపుల ♦ కార్తిని గూర్చుచు, సజ్జనాళికిన్
ఘనతమమోదముం గలుగఁ♦గా నొనరించుచు దీర్ఘమౌచు, నా
వననిధి దాఁకఁ బెంపలర ♦ నర్ఘిలు భూమికి నాశ్రయంబుగాఁ
దనరుచుఁ జూడఁజూడ విత♦తంబయి సొంపుల కాశ్రయంబునై. ౮ 710

సీ. అప్రదక్షిణముగా ♦ నంబుల విడిచెడుతఱిని జ్యాఘాతముల్ ♦ దాల్చియుండు
నదియయి, పరిఘను ♦ ట్లతిదీర్ఘమయి గోసహస్రములన్ బ్రాహ్మ♦ణాళి కొసఁగి
నదియుంచు, విఖ్యాతి ♦ నందినదై యున్న యాదక్షిణభుజము ♦ నతిసమర్థుఁ
డైన రాముఁడు దిండు ♦ నట్లొనరుచుకొని; మదిలోన నాకిప్పు ♦ మరణ మేని

ఆ. వనధితరణ మేని ♦ యొనరుఁగా కని పూన్కి
యొప్పఁ జేసికొనుచు ♦ నొగి నియతుఁడం
గాయశుద్ధిఁ దాను ♦ గావించుకొని ప్రయ
తుఁడయి మౌన మూని ♦ తోయనిధికి. ౯ 711

తే. ఎదురుగాఁ శయనించె, ని ♦ ట్లొసఁగునియమ
మునను దర్భాసనముగల ♦ మొఱకునేల
రమణ శయనించియుండఁ ద్రి♦రాత్రము లెటొ
గడచె; నయవిదుఁడై ధర్మ♦కలితుఁ డగుచు. ౧౦ 712

క. తనరారురాముఁ డీగతి, దినత్రయము నొక్క రీతిఁ ♦ దెంపున శయనం
బును గని సరిద్విభుండగు, వనరాశి నుపాసనంబు ♦ భక్తిని సల్పెన్. ౧౧ 713

*క. అతిమందమతి సముద్రుఁడు, క్షితిపతి రాముండు నియతి ♦ చెలఁగ విధిని ద
న్నతిభక్తిఁ బూజసేసిన, నతనికిఁ గన్పడక యుండె ♦ నజ్ఞతవలనన్. ౧౨ 714

క. వననిధిపయి రాముం డం,త నించు కాగ్రహముఁ బూని ♦ తనకనుఁగొనలం
దును రక్తిమమ్ము తోఁపఁగఁ, దనచెంగట నున్న చిన్న♦తమ్ముని ఘనునిన్. ౧౩

* యథార్హ మభిపూజితః-అని మూ.

క. అనుపమలక్షణుఁ గని యిట్లనియెను; సాగరుఁడు నాకు ♦ నగపడకున్నాఁ
డనుజా! యీతనిగర్వముఁ, గనఁబడెఁ గద! లోకమందు ♦ క్షమ శాంతంబుల్.
తే. తప్పు సైచుట ప్రియవాది♦తనము మెలఁగుట
మొదలుగా సాధుసద్గుణం♦బులు దురాత్ము
లందుఁ జూపిన నసమర్థుఁ ♦ డందు రతని;
నట్టివారికిని సమర్థుఁ ♦ డెట్టిఁ డనెదొ?. ౧౪½ 717
చ. వినుతులఁ దన్నుఁ దానె కడు ♦ నింతగ సంస్తుతిఁ జేసికొంచు నె
మ్మనమున నిర్దయం జొనిపి ♦ మాటికి మాటికి వంచకుండనై
జనులను బాఱఁదోలుచును ♦ సజ్జనదుర్జనభేదహీనుఁడై
యనయము దండనంబు తగు ♦ నంచు నొనర్చుచు నున్న దుర్జనుల్. ౧౫½
క. తెలివి యన లేని జనములు, తలఁతురు శక్తునిగ; ననుజ! ♦ ధరణిని నిందున్
దలపోయ *సామమున నే, బలవంతుండనెడుకీర్తిఁ ♦ బడయం డెవఁడున్. ౧౬
సీ. సామముచేతనే ♦ శౌర్యవంతుండను యశమును బడయఁ డే♦యుర్వ్యుఁడయిన
ననిమొన సామంబు♦నను విజయంబును బొంద శక్యము గాదు ♦ పూని దండ
నమె వీనికిన్ సాధ♦నము సుమ్ము లక్ష్మణా! మకరాలయం బిద♦స్మచ్ఛరాళి
నిర్భిన్నమకరమై ♦ నిరతనిరుద్ధతో♦యంబయి యుండనౌ ♦ నరయ మకర
తే. శవము లెల్లను దేలాడ ♦ సత్త్వహీన
మగుచు నుండును జూడు; మ♦హాశరీర
ములఁ జెలంగెడు పాముల ♦ బలుతనువుల
[1]హాస్తిమత్స్యకరంబుల ♦ నడరి నేను. ౧౭½ 720
చ. శరములఁ ద్రుంచివైచెదను ♦ సత్వరమే కనుచుండు లక్ష్మణా!
గురుశరపంక్తి వైచి యిట ♦ గొప్పరణం బొనరించి శంఖముల్
పరఁగెడు శుక్తికావితతి ♦ పర్వెడు చేఁపలు గ్రాహముల్ నిరం
తరము భయంబునం బొదలఁ ♦ దాను బయోధియు నార్తి నొందఁగన్. ౧౮½
క. ఒనరింతు; నోర్పుబలముగఁ, దనరారెడు మీకు నిద్ది ♦ తగునే యనెదో
కనుమా! లక్ష్మణ! క్షమనే, యనిశము గల దక్షు నన్ను ♦ నసమర్థునిగన్. ౨౦
క. వనరాశి వీఁడు తలఁచెను, దనమనమున నీ! క్షమయును ♦ దగునా యిఁక నీ
తనియందు; నాకు నింకను, దనరూపముఁ జూపలేదు ♦ తగు సామమునన్. ౨౧
క. అనుజా! చాపము దెమ్మా! యనిలాశనతుల్యములయి ♦ యతిభీతిని గొ
ల్పను దగు శరములఁ దెమ్మా!, వనధిని శోషిల్లఁ జేయ ♦ వాఁడను నిపుడే. ౨౧½
చ. శరముల నీజడాత్మకుల ♦ సాధుహితంబును జేయనెంచ కీ
కరణి గభీరతం దనరు♦గంధిని శోషిల నేను జేయఁగా

---

* న సామ్నా శక్యతే కీర్తిః-అనియు. 1 మహాభోగాని మత్స్యానాం కరిణాం చ కరా నిహ-అనియు, కరిణాం మత్స్యానాం-గజాకారమత్స్యానామ్-అని వ్యాఖ్య.

హరిగణ మెల్లఁ గాల్నడల ♦ నంబునిధిం దరియించుఁ గాక; సా
గర మిది క్షోభ మొందక ని♦కామము భీకరమై చెలంగియుఁన్. ౨౨ 725

క. అతికోపంబునఁ దగు నా,వితతాంబకశక్తిచేత ♦ వెతలం గను; ను
ద్ధతిమీఱఁ గలఁచిపుచ్చెద, హితముగఁ గనుఁగొనుము; నేను♦నింకక్షణమునన్.

సీ. సతతభీకరభంగ♦సంతతిఁ జెలఁగియు నన్నిప్రక్కలనున్న ♦ యట్టివేల
లను మీఱకుండు నీ♦వనరాశి బాణముల్ వైచి వేలల మీఱి ♦ వసుధపైని
బ్రవహింపఁ జేసెద; ♦ వనధిరక్షితులైన దనుజులు కావరా! ♦ యనెడవేమొ
యిపుడె. మహార్ణవం ♦ బెల్లరాక్షసులతో క్షోభిల్లఁ జేసెదఁ ♦ జూడు మీవె

తే. యనుచుఁ బల్కుచుఁ జాపంబు ♦ నవధరించి
కోపవిస్ఫారితేక్షణుం♦డై పరఁగుచుఁ
బ్రళయకాలాగ్నివలె మండి♦పడుచు రాముఁ
డతిదురాధర్షుఁడై యుండె; ♦ పంత మఱియు. ౨౪ 727

చ. అరిభయదంబుగాఁ దనదు♦నాధనువున్ గ్రహియించి లాగి భీ
కరశరపంక్తికిన్ జగము ♦ కంపము నొంద శతక్రతుండు దు
స్తరకులిశంబులన్ విడుచు♦చందమునన్ భయదాంబకౌఘముల్
బరఁగఁగఁ జేసెఁ దేజమున ♦ భాసిలి వేగమునం జెలంగుచున్. ౨౫ 728

తే. ఆశరంబులు సర్పంబు ♦ లార్తినొందు
నట్లు వనరాశిజలముల♦యందుఁ జొచ్చె;
నపుడు విస్తృతభంగాళి ♦ యనిలఘట్ట
నమునఁ బుట్టిన భూరిర♦వముఁ గూడి. ౨౬ 729

తే. నక్రమకరసమూహమై ♦ నైజముగనె
భయదమగుఁ గావున మఱింత ♦ భయము దోఁపఁ
జేయుచుండెను; దీరంబుఁ ♦ జేరి పెద్ద
యలలు కొట్టుచునుండె వే♦లలను వరుస. ౨౭ 730

క. అలలు కలంగిన శంఖం, బులు ముత్తెపుఁజిప్ప లొకటఁ ♦ బొంగి పయికి రాఁ
బెలుచన్ బాణజ్వాలలు, గలియుటఁ బొగ లెగయ నూర్మి♦గణములతోడన్.

క. సుడివడుచుండెను బాణము, లడరుచు లోఁ జొరఁగ నందు ♦ నలరుఫణులు చ
ప్పుడు చేయుచు వక్త్రంబులు, కడు వెలుఁగన్ గన్నులందుఁ♦గాంతులుపొంగన్.

క. కలవిలపాటొందెను, నుజ్జ్వలబలముల వీర్యములను ♦ భాసిలుదనుజుల్
పలుపీడల నొందిరి లో,పలనుండియుఁ దీవ్రబాణ♦పాతమువలనన్. ౩౦ 733

తే. మకరనక్రాన్వితములయి ♦ సకలజంతు
భయదములుగాఁ జెలంగు నా♦వనధిభూరి
వీచులత్యున్నతములయి ♦ వింధ్యశైల
మందరములట్లు వేలకొ♦లంది పరఁగె. ౩౧ 734

క. తిరుగుడువడెడుతరంగో,త్కరములు సంభ్రాంతసర్ప♦కర్బురతతులా
తురమునఁ దలక్రిందుగఁ బడు,గురునక్రములొప్పుజలధి ♦ కొందలపడియెన్.

చ. అనుపమభీమవేగమున ♦ నప్రతిమానధనుస్సు లాగుచున్
ఘనశరపంక్తినిం దొడిగి ♦ కంధినిఁ గూల్పఁ దలంచుచున్ క్రుధం
గనఁబడు నూర్పుపిండు వడిఁ♦గాఁ బ్రసరింపఁగఁ జేయుచున్ భయం
బునొసఁగఁ జాలియున్న రఘు♦భూపలలాముని గాంచి యాత్మలోన్. ౩౨

తే. ఇంక నాలస్యమును జేయ ♦ నెల్లజగము
లంతమును బొందు నని సుమి♦త్రాత్మజుండు
బాణమోచన మిఁకఁ జాలు ♦ వలదు వలదు
నిలుపుమా యంచు బట్టుకొ♦నియె ధనువును. ౩౩ 737

ఇరువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౨౨ - వ సర్గము.

రాముఁడు బ్రహ్మాస్త్రమును వైవఁ బూన సముద్రుఁడు ప్రత్యక్షమగుట.

క. అంతట రఘుభూకాంతుం, డెంతయు నాగ్రహము దోఁప ♦ నీవననిధి రాఁ
డింతటికి ననుచు వనధిని, బంతంబునఁ గాంచి పల్కె ♦ భయదోక్తులతోన్.

క. వనధీ! కనుమా! యిప్పుడె, నినుఁ బాతాళంబువఱకు ♦ నే శోషిల్లం
గను జేయువాఁడ; మద్విశి,ఖనికరనిర్దగ్ధసలిల♦కాండం బొప్పన్. ౧ 739

క. పరిశుష్కాకృతితో సా,గర! శోషితసలిలసత్త్వ♦గణము తగఁగ ని
ష్కరణిని దగు నినుఁ జేసెద, నిరతము గురుపాంసుయుక్త♦నిగఁ గను మింకన్.

చ. సలిలము లింకఁజేయ బలి♦సద్మము దాఁకను శుష్కమౌనుగా
యలఘుబలంబు లడ్డు చన♦నౌను మహోశ్రను మొప్ప నింగినిన్
బలువిడిఁ బోవనౌఁ గద? న♦భంబున నిప్పుడె పొమ్మటందువో
జలనిధి! చాపవిచ్యుతని♦శాతశరామితవృష్టి పర్వఁగన్. ౨ 741

తే. అద్దియే సేతు వగుఁ గాన ♦ నఖిలకపులు
పాదగతులను నిను దాఁటి ♦ పరతటంబుఁ
బొందఁ గలవారు; దనుజస♦మూహములకు
నాకరంబును నీ వౌట ♦ నాత్మలోన. ౩ 742

క. నాపౌరుషమును బలమును, నేపగిదిగ నుండఁ జాలు ♦ నెన్నఁగ గనుచున్
వే పరికింపక యున్నా, వీపట్టున; నాభయంబు ♦ నెఱుఁగవు సుమ్మీ. ౪ 743

క. అనుచు మహాబలుఁ డాతఁడు, వనజాసనదండసమత ♦ వర్ధిలి భీమం
బును నగు శరమును జేకొని, ఘనకార్ముకమందుఁ గూర్చి ♦ కడు నిష్ఠమెయిన్.

తే. మంత్రసంయోగమున దాని ♦ మఱియుఁ దీవ్ర
తరముగ నొనర్చి లాగె నెం ♦ తయును బూన్కిఁ;
నట్లు జ్యావల్లికను లాగ ♦ నవని దివము
బ్రద్దలైనట్టు లుండె భూ ♦ ధ్రములు వడఁకె. ౬ 745

క. తమములు గ్రమ్మెను గడు లో,కమునం దెల్లెడల దెసలు ♦ కాంతిం బాసెన్
సమముగ నెల్లెడల నదీ, సముదయములు కొలఁకు లట్టె ♦ చంచలతఁ గనెన్.

క. వనజారిభాస్కరులు భీ,తిని దారలతోఁ గుటిలగ ♦ తిన్ వ్యోమమునం
దునఁ దిరిగి, రప్పు డాకస,మునఁ దమములు గ్రమ్ముకొనఁగ ♦ మునుకొని దానన్.

చ. ఖరకరుకాంతి మందముగఁ ♦ గన్పడ నంబర మప్పు డొప్పె భీ
కరముగఁ బెక్కు లుల్కలు ని ♦ కామము వెల్గుచునుండఁ గాంతిచేఁ
బరఁగినయట్లు; భీకరర ♦ వంబుల నభ్రమునుండి భూమిపైఁ
బరిపరి రాలెఁ బిడ్గు లొగి; ♦ వాయువు లున్నతరీతి నొప్పుచున్. ౯ 748

ఆ. [1]పొగడఁ దగినయట్లు ♦ పొరిపొరి వ్యాపించె
దాన మేఘములును ♦ దనరె నందు;
వాయువులును భూజ ♦ వారంబు విఱుచుచు
శిఖరములను బీడఁ ♦ జెందఁ జేసె. ౧౦ 749

క. మఱియును వాయువు చెలఁగుచుఁ, జఱుపర్వతములఁ గదల్చెఁ ♦ జిత్రము దోఁపన్
నెఱి ఘనజలదము లట న, త్తఱిసిం గూడుకొని భీతి ♦ దధ్వను లలరన్. ౧౧

తే. వైద్యుతాగ్నులఁ గ్రక్కె న ♦ వ్వేడువున నవి
యే యశనులయి ధరఁ బడి ♦ యెను మఱియును
దృశ్యభూతగణంబు ల ♦ దృశ్యములగు
నాపిశాచాదిభూతంబు ♦ లతిభయమున. ౧౨ 751

సీ. కంపంబు గదుర ని ♦ కామభీకరముగ నశనులవలెఁ గడు ♦ నార్చుచు నిలఁ
బడి నిద్ర చెందిన ♦ పగిదిగ నుండియుఁ జంతాకులంబులై ♦ యింతయైనఁ
గదలలేకుండెను; ♦ గడఁగి రాఘవుఁడు బ్రహ్మాస్త్రమ్ము సంధించి ♦ నంత వనధి
భూత,రాక్షస,సర్ప ♦ పూగంబులతో మహోర్మ్ములతోడ మిక్కిలి ♦ చెలఁగు వడిని

తే. [2]సలిలపూరంబు నెంతయుఁ ♦ గలఁగ నుండె;
నంత వనధిప్రవాహంబు ♦ వింతవేగ
మలరఁ జెలియలికట్ట నొ ♦ య్యన గడచుచు
నొక్క యామడ వోయె న ♦ త్యుగ్రభంగి. ౧౩ 752

చ. అరిజనకాలుఁడౌ రఘుకు ♦ లాగ్రణి రాముఁడు వేల దాఁటి స
త్వరముగఁ బాఱుచున్న యల ♦ వార్ధిపయిం గ్రుధఁ బూని బ్రాహ్మమా

---

1 ప్రస్ఫురశ్చ ఘనా దివ్యా దివి మారుతపఙ్క్తయః-అనిమూ. 2 యోజనం వ్యతిచ
క్రామ వేలా మన్యత్ర సంప్లవాత్-అనిమూ. వేలా మన్యత్ర=వేలాం వినేత్యర్థః-అనివ్యాఖ్య.

శరమును వైవఁడయ్యె; నిటు ♦ చాలఁగ లేచిన యాపయస్సువం
తరమునునుండి లేచి సుర♦ధామముగాఁ దగు స్వర్ణభూధ్రమం
దరుణుఁడు తోఁచునట్లు చెలు♦వారె సముద్రుఁడు తేజ మొప్పఁగన్. ౧౭

క. వననిధి దీప్తాస్యములగు, ఘనభుజగవ్రజముతోడఁ ♦ గట్టెదుటను దోఁ
చెను వైదూర్యమణీనిర, మన నొప్పెడు కాంతిగలిగి ♦ యందము మిగులన్.

చ. కనకవిభూషణంబులను ♦ గ్రాలుచు రత్నమయస్రజంబులున్
గనఁబడ రక్తమాల్యములు ♦ కమ్రతరారుణవస్త్రముల్ తగన్
వనరుహపత్రనేత్రములు ♦ భాసిల సర్వసుమాభిరామమై
తనరెడు దివ్యహారమును ♦ దాల్చి శిరంబున నొప్పుచుండెఁ దాన్. ౧౮ 755

సీ. [1]ఖనిజంబుగాఁ దగు ♦ కనకంబుచేఁ జేయఁబడినసొమ్ములను, ద♦ప్తగురుహాట
కాభరణంబుల ♦ నలరుచుఁ దనయందుఁ గల్గినవరరత్న♦కల్పితాభ
రణములు చెలువార♦రంజిల్లుబహుధాతువులఁ జెలంగుచుహిమ♦భూధ్రమువలెఁ
దగియుండె విపులమై♦తగు వక్షమునఁ దాల్చి యున్నముక్తాహార♦మురుకళలను
దాల్చి యుండఁగ దదం♦తరమున దివ్యమై నాయకరత్న మం♦ద నది కౌస్తు

తే. భమునకుం దోడఁబుట్టువై ♦ పాటలమయి
వెలయుచుండెను; వనరాశి ♦ విపులభంగ
సంతతులు ఘూర్ణిలం దన♦సహచరంబు
లైన ఘనములు వాయువుల్ ♦ గానఁబడఁగ. ౨౦ 756

క. తనయందలిగ్రాహంబులు, మనములఁ దగు భీతిఁ దిరుగ ♦ మఱియును దనుజుల్
వనరాశితోడఁ గలఁగఁగ, [వినుతంబగు రూప మలర ♦ వెలయుజలములన్.

ఆ. చెలఁగుచున్న గంగ ♦ సింధువు మొదలగు, హ్రాదినీదివిజులు ♦ నగుగుదేర]
నెదుటఁ దోఁచె నమ్మ♦హీశున కయ్యబ్ధి; వీర్య మలర రామ♦విభునిఁ గాంచి.

క. [2]మునుముందె తాను శ్రీరా,మునిఁ బిల్చుచు దోసిలొగ్గి ♦ ముగ్ధోక్తుల ని
ట్లనియెను శరపాణిని రా,ముని గాంచుచు, సౌమ్య! రామ♦మూర్తీ! నన్నున్.

తే. లోఁతు గాకుండు మనెదవా! ♦ వాత,భూ,జ
లాం,బరానిలము లను,భూ♦తాళి యిద్ది
పంచకము శాశ్వతంబయి ♦ పరఁగు మార్గ
మూని స్వీయస్వభావంబు ♦ మానకుండు. ౨౪ 760

చ. [3]కనుకనె నేను లోఁతుగ ని♦శామము దాఁట నశక్యమైన రీ
తిని దగియుంట నైజమగు ♦ దీనికి వేఱుగ లోఁతు లేక లం

---

1 జాతరూపమయై శ్చైవ తపనీయవిభూషితైః-అనిమూ. జాతరూపమయైః=ఆకరజసువర్ణప్రచురైః-అనివ్యాఖ్య. 2 పూర్వ మామంత్ర్య వీర్యవాన్-అనిమూ. 3 తత్స్వభావో మమాప్యేష యదగాధో హమప్లవః, వికార స్తు భవే ద్గాధ ఏత త్తే ప్రవదా మ్యహమ్-అనిమూ.

ఘనమున కర్హమైనగతి♦గాఁ దగియుండుటయే వికారమూ
మనవి యొనర్చినాఁడఁ గల♦మాటను నున్నది యున్నరీతిగన్. ౨౪½ 761

క. [1]దీనిం బట్టియె నీకడ, కేనున్ రానైతి నట్టు♦లే యుండుము నీ
వీనీరును స్తంభింపం,గా నొనరిచి మార్గ మిమ్మఁ♦గడఁగు మనెదవో. ౨౪½

చ. ధరణివరాత్మజన్ముఁడ, వు♦దారమనీషివి ధర్మమార్గ మె
క్కరణిని గాచువాఁడవయి♦ క్రాలుదు, వేను ధనాశగాని, వ
స్తురతిని గాని, దండనము♦ తోఁడనె కల్గెడు నేమొ యన్న భీ
కరభయయుక్తిఁ గాని, పలు♦గ్రాహము లాదిగఁ గల్గుజంతువుల్
పరఁగెడు నాజలంబులను♦ బాగుగ నిశ్చలరీతి నిల్పినన్. ౨౬ 763

క. వానికి బాధయె కల్గును, గానన్ స్తంభింపఁ జేయఁ♦గాఁ జాలను; నో
భూనాయక! విను నాచే,నైన సహాయంబు చేయు♦ నాదృతిఁ గనుదున్. ౨౬½

చ. బలములు నన్ను దాఁటుతఱి♦ వారిని బోయెడివారి నెల్ల నా
జలములనున్న గ్రాహముఖ♦సర్వభయంకరజంతుజాలముల్
కలుగఁగఁ జేయుబాధలను♦ గల్గఁగఁ జేయక యుండఁ జేయుదున్
బలువిడి వానరుల్ చనెడు♦పట్టున సేతువు గట్టఁ బూనినన్. ౨౭½ 765

తే. మార్గ మొనఁగూడునట్లు సా♦మగ్రులెల్లఁ
జెదరిపోకుండులాగునఁ♦ జేయువాఁడ;
ననిన రాముఁడు వనరాశి♦ నట్టె చూచి
పలికె నట్లగునేని నా♦బాణ మిద్ది. ౨౮½ 766

క. వినవయ్య! యమోఘం బగు, ధనుస్సుపం గూర్చినాఁడఁ♦ దప్పక విడువం
జను నెందు విడుతుఁ జెప్పుమ, యనుటయు వనరాశి రాముఁ♦డాడినపలుకుల్.

[2]చ. విని యలతీవ్రబాణమును♦ వింతగఁ జూచి స్వకీయవాంఛితం
బొనరుతు నన్నవాక్కులకుఁ♦ బొంగుటఁ దేజము పొంగుచుండ రా
ముని కిటు వల్కెఁ; జారుతమ♦మున్ ద్రుమకుల్య మనంగ నీవలెన్
ఘనయశమున్ జగంబులను♦ గాంచిన యొక్క ప్రదేశ మోవిభూ!. ౩౦½ 768

క. నాయందు నలరు నయ్యది, యీయెడకు నుదీచ్య మగును♦ నింమకదూరం
బై యున్న దందుఁ బాపులు, నేయెడలన్ దుష్టకర్మ♦మే కృత్యముగన్. ౩౧

చ. ఒనరుచువారు చూచుటకు♦ నుగ్రముగాఁ గనుపట్టువారు నే
ర్పునను మదీయదివ్యజల♦పూరము త్రావుచు నుండువార లో
మనుజవిభూ! యరాతులయి♦ మా రిల లేక చెలంగుచుంద్రు వా
రొనరుచు ఘోరకృత్యముల♦ నొక్కవిధంబునఁ బొందుచుండుదున్.౩౨ 770

1 ఇది పూర్వశ్లోకార్థమే యగుట శ్లోకసంఖ్య అదియే వేయఁబడినది. 2 ద్రుమకుల్య ఇతి ఖ్యాతో యథా భవాన్-అనిమా.

తే. అట్టి యాభీరముఖ్యుల ♦ యామహోఘ
కరములౌ కృత్యముల సైఁపఁ ♦ గాఁ దగఁ దిఁక
వారిసంస్పర్శనముగూడ ♦ వలదు నాకు
నీయమోఘాంబకము వారి ♦ నెల్లఁ జంపి. ౩౨ 771

క. తనపేరు సార్థకంబుగఁ, గనఁ జాలెడునట్లు చేయఁ ♦ గాఁ దగు నీకున్
మనుజోత్తము! యని వననిధి, తనతోఁ బల్కఁ విని వీర ♦ తల్లజుఁ డంతన్. ౩౩

క. వననిధి చూపినమార్గం,బును బట్టి వెలుంగుచున్న ♦ భూరిశరము వై
చెను దానిపైన; నశనిస,మునిశాతశరంబు భూప ♦ మండనుఁడు తగన్. ౩౪

సీ. వైచినస్థల మది ♦ వసుధయందును మరుకాంతారమను ఖ్యాతిఁ ♦ గాంచె నపుడు
బాణాగ్ర మాభూమిఁ ♦ బడి చీల్చుకొని పోవఁ దన్మూలమున రసా ♦ తలమునుండి
వారి పైకెగసె నా ♦ వారిచేతనె మహాధ్వనియందుఁ గల్గె నా ♦ బాణపాత
మునవైనయాకూప ♦ము ధరిత్రి వ్రణకూప మని ప్రసిద్ధిని గాంచె ♦ నందుఁ బైకి
ఆ. నెగసినట్టి సలిల ♦ మెప్పుడువచ్చుచు
వనధిజలముపోల్కిఁ ♦ గనఁబడుచును
వెలయుచుండు, బాణ ♦ మిలఁ బగిల్చెడుతఱి
భయదరవ మొకండు ♦ పర్వె మిగుల. ౩౭ 774

క. ఘోరాంబకపాతముచే, నారాముం డచటఁ బూర్వ ♦ మాభీరముఖుల్
దారుణరూపులు తాఁకిన,నీరమ్ముల నింకఁజేసె ♦ నేర్పు మెఱయఁగన్. ౩౮

క. నీరము లింకుట మరుకాం,తారం బని ముజ్జగములఁ ♦ దద్భాగము తాఁ
బేరొందును; విద్వాంసుం,డౌ రాముఁడు త్రిదశనిభమ ♦ హావిక్రముఁడై. ౩౯

చ. వననిధిమధ్యభాగమును ♦ బాణశుచిన్ దహియించి యాస్థలం
బునకు వరం బొసంగె; రఘు ♦ భూపలలామునిదౌ వరంబునన్
ఘనతను గాంచుచున్ బశుని ♦ కాయహితాఖిలవస్తువృద్ధినిం
గని యలతావు రోగములఁ ♦ గానక మూలఫలాన్వితంబునై. ౪౦ 777

సీ. మధుయుతంబయి తగి ♦ మంచి యాజ్యము పాలు
కలిగి వాసనల మి ♦ క్కిలియు నెసఁగు
వివిధమూలికలచే ♦ వెలయుచు నీలాటి
భోగ్యపదార్థముల్ ♦ పొదల సతము
శుభకరస్థలమయి ♦ శోభిల్లె; నాగర
మధ్యభాగం బిట్లు ♦ మహితరామ
బాణదగ్ధంబైన ♦ వారిధి *సర్వశా
స్త్రజ్ఞుఁడౌ శ్రీరామ ♦ చంద్రుఁ గాంచి

* రాఘవం సర్వశాస్త్రజ్ఞమ్-అనిమూ.

ఆ. యిట్లు పలికెఁ సౌమ్య! ♦ యీనలుం డనువాఁడు
విశ్వకర్మసుతుఁడు ♦ వీనితండ్రి
మత్సమానుఁడౌ కు♦మారుఁడు పుట్టు నీ
కని వరంబు పత్ని♦కిని నొసంగు ౮౩ 778

క. జనియించె నీతఁ డామెకు; వనచరుఁ డీతండు సిరుల ♦ భాసిలుచుఁ దం
డ్రిని బోలి శిల్పవిద్యల, ఘనుఁడై తగు; సేతు విరచనము ♦ కడుఁ బూన్కిమెయిన్.

క. నాయందుఁ గట్టఁగా శక్తి, చేయుటలం గట్టు నద్ది ♦ యించుక యైనన్
నాయందు మునుఁగ కుండఁగఁ, జేయుచు ధరియించువాఁడ ♦ సిద్ధము రామా!.

క. తనతండ్రియంతవాఁడయి, కనఁబడు నీతఁ డని చెప్పి ♦ కడలి యపుడె వే
చనియెను గనఁబడకుండఁగ;, వనచరుఁడు మహాబలుండు ♦ వార్ధి పలుకులన్.

చ విని తగుభక్తి లేచి రఘు♦వీరునిఁ గాంచి వచించె, నేను నా
జనకవరాగతంబయిన ♦ శక్తిని బూని విశాలసాగరం
బున రచియింతు సేతువును ♦ బోలగఁ దత్త్వమె చెప్పెఁ గంధి యుం;
చని కపికోటిఁ గాంచి జగ♦మందుఁ దలంపఁగ దండ మొక్కటే. ౮౭ 782

చ పురుషునియందుఁ జేయఁగఁ ♦ బో యదియే సదుపాయ మంచు నే
నరసెద నాదు భావ మిది ♦ యాను కృతఘ్నులయందు నోర్పు, న
క్కరణిన సామదానములు ♦ గావు కనంబఱుపంగ నిప్పిరో!
సరిదధినాయకుం డితఁడు ♦ చాల భయంకరరూపుఁడౌఁ గదా. ౮౮ 783

సీ. సగరతనూజాత♦సంవర్ధితాంగుఁడౌ నైన నా యుపకృతి ♦ నాదరింప
కీరాఘవుఁడు చంపు ♦ నిఁక నూరకుండిన నను భయంబున సేతు♦వును నొనర్పఁ
గాఁ జూచు వాంఛతోఁ ♦ గట్ట స్థలం బిచ్చె; మందరపర్వత♦మందు నాదు
తల్లికి వరమిచ్చెఁ ♦ దమిఁ విశ్వకర్మయుఁ దద్వరంబున నేను ♦ దండ్రితోడ
తే. సమముగా నున్నశక్తితో ♦ సంభవించి
నాఁడ; నీశక్తిఁ జెప్ప కిం♦తవఱ కేల?
యూరకుంటి నటందురో;♦యుదధి నాకు
స్మృతివిషయముగఁ జేసె నా♦చేవ నిజము. ౯౦ 784

క ఒరులు వచింపక నేనే, పరమాకృతి నాదుశక్తిఁ ♦ బలుకఁ బలికినన్
బరులకు విశ్వాసం బిక్కరణి గొనర్పంగఁ దగిన♦కార్యములందున్. ౯౧

క. మనముల నిల్పుదు; తథ్యము, వినుఁడీ! శక్తుండ సేతు♦విరచనయం దీ
వనచరులు కోర్కియుండినఁ, జని తెత్తురుగాక వలయు♦సాధనరాశిన్. ౯౨

చ. అన విని యంత రాఘవుని♦యానతి నాహరియూథపుల్ ముదం
బున నొకచో శతంబులుగఁ ♦ బొంగుచు వేలకొలందిగాఁగఁ జెం

---

* న చా ప్యహ మనుక్తో వై ప్రబ్రూయా మాత్మనో గుణాన్-అనియూ. అనుక్తః-అన్యై
నానుక్తః-అనివ్యాఖ్య.

తను గల కాననంబులకుఁ ♦ దా రొగిఁ బోయిరి; పర్వతాభులౌ
వనచరవీరు లంతఁ దరు♦వారములన్ బెకలించి పూన్కి మై. ౫౩ 787

ఆ. ఈడ్చుకొనుచు వచ్చి ♦ యేపున నలుఁడున్న, యాసముద్రభాగ♦మందుఁ జేర్చి;
రట్లు వారు మద్ది♦చెట్లను నినుమద్ది, చెట్ల నేఱుమద్ది♦చెట్ల మఱియు ౫౪ 788

సీ. చంద్రవృక్షముల వం♦శములను గిరిమల్లి కాద్రుమంబులఁ దాల♦గణము దిలక
తిమిశ,బిల్వంబుల ♦ *దివ్యసుమాన్వితకర్ణికారాఖ్యవృ♦క్షముల సప్త
పర్ణద్రుమంబుల ♦ బహువిధామ్రంబుల నట్లె యశోకాహ్వ♦యములఁ దీసి
కొని వచ్చి యావారి♦ధిని నిండఁ జేసిరి వ్రేళ్లతోఁ గొన్నింటి ♦ వ్రేళ్లు విడిచి

తే. కొన్నిఁటిని నింద్రకేతువుఁ ♦ గొమరుమిగులఁ
బయికి నెత్తెడుతీరునఁ ♦ బైకి నెత్తి
తెచ్చి వైచి రట్లవ్వన♦ధిని దరువుల;
వార లింకను బూన్కిచేఁ ♦ బరుగులిడుచు. ౫౬ 789

[1] తే దాడిమములు, విభీతక♦తరుగణములఁ
దాలములు నారికేళాఖ్య♦ధరణిజముల
వకుళఖదిరంబులను నింబ♦ననుగుతీరు
హాములఁ దెచ్చి మహాంబుధి♦యందు వైచి. ౫౮ 790

[2] క. తరువులు ముగియఁగ నవ్వన,చరులు మహాకాయు, లతుల♦సత్త్వులు చని భూ
ధరములఁ బాషాణంబులఁ, గరినిభములఁ బెఱికి యంత్ర♦గతులం గొనుచున్.

చ. చని వనరాశి వైచి; రిటు ♦ శైలములం బడవైవ దానలే
చెను బయికిన్ జలంబు; లిటు ♦ చివ్వున లేచిన యాజలంబు చ
య్యన నభమందునం దగిలె ♦ నచ్చట నచ్చట; వారిరాశి నా
వనచరు లెల్లెడం గలఁతఁ♦బాఱఁగఁ జేసిరి కొంక అంతటన్. ౬౦ 792

[3] తే. సరిగ నుండంగ నూఱుయో♦జనముల పరి
మితికి సూత్రంబుఁ బట్టి రీ♦గతి నలుండు
వారు తెచ్చినవానితో ♦ వరుసఁ గట్టె
వనధియందును సేతు వ♦వార్యనియతి. ౬౧ 793

---

* కర్ణికారైశ్చ పుష్పితైః-అనిమూ. 1 తాలాన్ దాడిమగుల్మాంశ్చ-అనిమూ. లోపలఁ గూడఁ దాలవృక్షములు చెప్పఁబడినవి. మూలమున రెండువోట్ల "పుటజైర్ధవకైస్తాలైః" అనియు, తాలాన్ దాడిమగుల్మాంశ్చ-అనియుఁ జెప్పఁబడినది కాన నీరెండుశబ్దములకు చిఱుతాటిచెట్లు, తాటిచెట్లు అని యర్థము చేసికొనవలెను. తాలాన్=క్షుద్రతాలాన్-అనివ్యాఖ్యాకర్తలు వ్రాసియున్నారు. 2 పర్వతాంశ్చ సముత్పాట్య యంత్రైః పరివహంతి చ-అనిమూ యంత్రైః శకటాదిభిః-అనివ్యాఖ్య. 3 సూత్రాణ్యన్యే ప్రగృహ్ణంతి వ్యాయతం శతయోజనమ్-అనిమూ.

చ. అనయము ఘోరకర్ములగు♦ నాకపివర్యులు విశ్వకర్మనం
దనునకుఁ దోడు సేతువును ♦ దారును గట్టుచునుండి రంత న
వ్వనచరులందుఁ గొంద ఱల♦ వారిధిఁ గట్టఁగఁబట్టియున్నసూ
త్రనికరయుక్తదండములఁ ♦ దారును బూనిరి వేడ్కమీఱఁగన్. ౬౨ 794

సీ. కొండలు శిలలపైఁ ♦ గూర్చుండి యుండిరి కొండలు నీడలఁ ♦ గూరుచుండి
యుండిరి, రాముని♦యుత్తరవును బూని నలునకు సాయంబు ♦ కలిగినంత
దనుకఁ జేయంగ వం♦కలకొలందిని మేఘసమపర్వతాగ్రసం♦చయము చేతఁ
దృణకాష్ఠములచేతఁ ♦ దిట్టంబుగా సేతువును గట్టి; రంత న♦వ్వనచరులటఁ
తే. బైన మెత్తగనుండఁ బు♦ష్పములు కొనల
వెలయువృక్షంబులం దెచ్చి♦ వేసి కట్టి;
రేనుఁగుల బోలువానరు ♦ లేచి గిరుల
వంటి పాషాణముల లీలఁ ♦ బట్టుకొనుచు. ౬౪ 795

క. పరుగెత్తుచుండఁ గొండలు, గిరిశిఖరంబులను వేగ♦ కేలం గొనుచుం
బరుగిడుచుండిరి మూఁకగ, నరుదుగ; నప్పుడు మహాబ్ధి♦నం దుపలములన్.
ఆ. విసరివేయుచుండఁ ♦ బెనుపర్వతంబులఁ
బడఁగఁ ద్రోయుచుండఁ ♦ బటురవంబు
గలిగె, నేర్పుఁబట్టి ♦ కపులు హస్తంబునఁ
ద్వరను బూని త్రోలిది♦వసమునందు. ౬౬ 797

క. జలధిఁ బదునాల్గు యోజనములు సేతువుఁ గట్టి రంత ♦ మునుకొని భీతిం
గలిగించుతనుబలంబుల, వెలయుకపీశ్వరులు రాము♦విభునానతిచేన్. ౬౭

క. ఇరువదియోజనములు సత్వరగతి రెండవదినంబు ♦ దాఁటక యుండన్
గరము రచించిరి సేతువు; గురుకాయులు వార లంతఁ ♦ గోరిక మీఱన్.

చ. ఇరువదియొక్కయోజనము ♦ లేపున మూఁడవనాఁడు గట్టి ర
వ్వరుస మహాజవంబుగల♦వారగుటం ద్వరఁ బూని చక్కఁగా
నిరువదిరెండుయోజనము ♦ లేచి చతుర్థదినంబునన్ రచిం
చిరి; యిటు పంచమాహ్నమున ♦ శీఘ్రముగాఁ బనిచేసి యబ్ధిలోన్. ౬౯

తే. ఆను వేలాద్రిపర్యంత ♦ మనురఁ గట్టి, రట్లు యిరువదిమూఁడగు♦నానుడలను
విశ్వకర్మకుమారుఁడు ♦ విపులతేజుఁ, డధికబలుఁడు నలుండు కీ♦శాళిఘనుఁడు.

చ. జనకుని బోలి సర్వవిధ♦శక్తులతోఁ జెలువారుఁ గాన స
ప్వనధిని గట్టి సేతువును ♦ వైశిష పూర్ణముగాఁగ; సంశినా
ఘనమకరాలయంబునను ♦ గట్టిన సేతువు సుందరంబుగాఁ
దనరుచు శ్రీయుతంబగుచుఁ ♦ దా వినువీథిని జూడఁ జోద్యమై. ౭౨ 802

క. ఛాయాపథంబుపోలిక, నాయెడఁ జూపట్టె; నప్పు ♦ డలగంధర్వుల్

పాయక సురసిద్ధులసము,దాయము వానరేంద్రగణము ♦ తచ్చిత్రంబున్. ౮౦౩

క. కన వచ్చియుండె రంబర,మున; శతయోజనవిశాల♦మును వెడలుపు నూ
డను దశయోజనమితముగ, గనంబడుసేతువును సురలు ♦ గంధర్వు లొగిన్.

క. నలనిర్మితమై యొగులకు, నలవియె గాకుండఁ జేయ♦నై యొప్పెడు దా
ని లలిన్ గాంచిరి; వనచరు, లలరుచు నిటు గట్టి దాని♦యందముఁ గనుచున్.

క. ఒండొరుల కభిముఖంబుగ, నిండిన వేడుకలఁ గూడి ♦ నింగి దనుకఁ దా
రొండొరులతోడ నెగురుచు, జండధ్వను లలర సంత♦సంబునఁ బొదలన్.

[1]ఆ. చెలఁగుచుండి రొరులు ♦ చేయ నశక్యమై, యచ్చెరువును గల్గు ♦ నట్లు చేసి
గగురుపాటు గల్గఁ♦గాఁ జేయు నాసేతు,బంధనమును భూత♦వార మపుడు. 807

క. కనుఁగొనె; వానరకోటులు, ఘనకాయము లొప్పఁ గాంతి ♦ గ్రాలఁగ వారిన్
గనుపట్టు సేతుమార్గం,బున దక్షిణతీరభూమిఁ ♦ బొందిరి పెలుచన్ ౮౦౮ 808

[2]తే. కడువిశాలము దృఢతర♦కల్పితంబు
సమతలం బకుటిలమును ♦ సాధుతమము
నా మహాసేతు వది సంద్ర♦మందు సరిగఁ
బాపటవలెఁ బ్రకాశించె ♦ భద్రనముగ ౮౦౯ 809

క. కరమున భీకరమా గద, ధరియించి విభీషణుండు ♦ తనమంత్రులతోఁ
బరులవలన నేభయములు, పరఁగకయుండంగ శక్తి♦ భాసిలుచుండన్ ౮౧౦

క. వననిధిదక్షిణతీరం,బున వానరసేనఁ గావఁ ♦ బూని నిలిచె; నా
వనచరపతి యంతట నిట్లని పల్కెను సత్యశౌర్యుఁ♦డా రామునితోన్. ౮౧౧

క. హనుమంతు నెక్కుమా నీ,యనుజుఁడు లక్ష్మణుఁడు ప్రీతి ♦ నంగదు నెక్కన్
వననిధి యిది మకరాలయ, మనూనమగుఁ జుమ్ము దాఁట ♦ నతికష్టదమా.

క. కనుకన్ వీరల నెక్కిన, వనచరు లియిద్దఱు మిము ♦ వైళను వ్యోమం
బున దాఁటింపం గల రన, విని ధర్మాత్ముండు రామ♦విభుఁ డానుజులన్. ౮౧౩

చ. ఘనతర తేజ మొప్పఁగను ♦ గార్ముకమున్ ధరియించి లక్ష్మణున్
వనచరనాథుఁ గూడి సుర♦వర్త్మమునం గపిసేనకన్న ముం
దనుపమరీతిఁ బోయెఁ బ్లవ♦గాళిని గొందఱు సేతుమధ్యభూ
మిని జని రింకఁ గొంద ఱట ♦ మించిన వేడుకఁ బార్శ్వసీమలన్. ౮౧౩ 814

[3]తే. చనిరి కొందఱు స్థలము చా♦లనికతమున
జలములం బడి లేచిరి ♦ స్థలము లేక

---

1 త దచింత్య మసహ్యం చ అద్భుతం రోమహర్షణమ్ - అనిమూ అసహ్యం = కస్యాపి యత్నావిషయం-అనివ్యాఖ్య. 2 అశోభత మహాసేతు స్సీమంత ఇవ సాగరే - అనిమూ. 3 సలిలే ప్రపతం త్యన్యే మార్గ మన్యే న లేభిరే-అనిమూ.

కొండ లయ్యెడ నిల్చిరి ♦ కోఁతు, లవల
జనిరి కొండలు గరుడుల♦చంద మొప్ప. ౮౪ 815

క. వినువీథిం జని సాగర,మును దాఁటిరి; భయదరూప♦ములఁ గ్రాలెడునా
వనచరసేనలు సేతువు, ఘనగతిఁ దరియించుచుండఁ♦గా బెట్టిదమై. ౮౫ 816

క. నినదం బొండు సరిత్పతి,జనితమహారవము మీఁటి ♦ చాల నెసఁగె; నం
త నిఖిలవానరవీరులు, వనజాప్తసుతుండు నొకట ♦ వారిధియందుఁ. ౮౬

తే. నలుఁడు కట్టిన సేతువు ♦ నెలమి దాఁటి
యవలితటమున మూలఫ♦లాంబునిబిడ
మైన తావున విడిసిరి; ♦ మౌనివరులు
సిద్ధచారణ, నిర్జరుల్ ♦ చిత్రమగుచు ౮౭ 818

క. ఇతరులకు దుష్కరంబై, క్షితిఁ దగు శ్రీరామచంద్రు♦కృత్యముఁ గని భూ
పతిచెంతఁ జేరి యట శుభ,తరాంబువులఁ ముదంబు ♦ భాసిలు చుండఁ. ౮౮

తే. [1]వేఱువేఱుగ నభిషేక♦విధిని బూని
యొనరిచిరి; భూమిపాల! శ♦త్రునికరముల
గెలువు మంబుధిపర్యంత ♦ మిలను జాల
వర్షములు చక్క నేలుమా! ♦ వైభవమున. ౮౯ 820

క. అని యిట్లు నరసురార్చితుఁ, డనఘుఁడునగు రామచంద్రు ♦ నాతని శుభవా
క్యనికరములఁ బూజించిరి;, నురువంశ విభూషణుండు ♦ క్ష్మాపతి యంతన్.

ఇరువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౨౩ - వ సర్గము.

రాముఁడు లక్ష్మణునకు మహాసమరసూచకనిమిత్తంబులం గాంచి చెప్పుట.

తే. [2]తా నిమిత్తజ్ఞుఁడౌఁ గానఁ ♦ దదవసరము
నందుఁ గొన్ని నిమిత్తంబు♦లం దగఁ గని
వాంఛ నెఱవేఱుటను ప్రీతిఁ ♦ బట్టలేక
యనుజునిం గౌఁగిటం జేర్చి ♦ యనియె నిట్లు. ౧ 822

సీ. విమలశీతలజల♦విస్తృతమై ఫలముల నలరువనంబుల ♦ వెలయుచోట
మనకు వాసస్థాన ♦ మని యేర్పఱచుకొని బలములఁ బ్లవగంబు♦లెలుఁగుబంట్లు
కొండముచ్చులు నని ♦ కోర్కి విభాగించి తగ గరుడవ్యూహ♦ముగను నిల్పి
నిలుతము; క్షుద్రజ♦నుల క్షయింపఁగఁ జేసి వనచరభల్లూక♦వరుల కసుర

1 జయస్వ శత్రూన్ నరదేవ! మేదినీం ససాగరాం పాలయ శాశ్వతీ స్సమాః-అనిమూ.
2 నిమిత్తాని నిమిత్తజ్ఞో దృష్ట్వా లక్ష్మణపూర్వజః, సౌమిత్రిం సంపరిష్వజ్య ఇదంవచన మబ్రవీత్-అనిమూ. చిరప్రార్థితసమర స్యాసన్నత్వాత్-అనివ్యాఖ్య.

ఆ. వీరులకును భయద♦విషయమై యున్న యు
ద్ధంబు శీఘ్రముగనె ♦ సిద్ధమౌను
ననుచుఁ దోఁచుచున్న ♦ దనుజా! [1]కలుషములు
గాఁగ వీవఁ జొచ్చె ♦ గాలు లిపుడు. ౩ 823

క. ధరణి వడంకెడుఁ జుమ్ము భూ,ధరములయగ్రములు నావి♦ధమునఁ గదలెడున్
దరువులు భూమిని బడియెడు;, నరయఁగఁ దోడేలు వన్నె♦యాకృతులందగన్.

క. పరుషములై పరుషధ్వను, లురుభయదాకృతులు మిగుల ♦ నొప్పు జలదముల్
పరువడిని రక్తబిందూ,త్కరయుక్తిజలంబు గురియఁ♦గాఁ జొచ్చెఁ జుమీ!. ౫

చ. [2]కను మదె రక్తచందనము♦గాఁ గనుపట్టుచు సంధ్య మేఘపం
క్తిని గదుఁ గూడి బెట్టిదపుఁ♦దీరునఁ గన్పడుచున్న నబ్జమి
త్రుని ఘనమండలంబు గన ♦ సూక్ష్మముగా వెలుఁగొందుచుండఁగా
ననలునిజ్వాల లెల్ల నిల♦యందుఁ బడెన్ ఖరరశ్మినుండియే. ౬. 826

క. దీనాకృతు లొప్పం గను, దీనరవంబులును జెలఁగఁ ♦ దిక్కుల నెల్లన్
భానునిఁ గని మృగపక్షులు, మానసభయదంబులగుచు ♦ మఱి క్రూరములై.

క. వాపోవుచున్న; విందుఁడు, తాపంబును గూర్చెడున్ ని♦తాంతము కాంతిన్
మాపులఁ దూలుచుఁ గంటివె?;, యీపగిదిని సూర్యమండ♦లాంతిక మందున్.

సీ. కృష్ణరక్తాంతమై ♦ యెసఁగి లోపల నతిర క్తవర్ణంబయి ♦ హ్రస్వ మగుచు
నతిభయదంబయి ♦ యప్రశస్తంబయి ప్రళయకాలోద్భవ♦పరిధి భంగిఁ
పరివేష మొప్పెడు; ♦ భానుమండల మతినిర్మలమౌ నందు ♦ నీలచిహ్న
మొక్కండు గనఁబడు♦చున్నది; లక్ష్మణా! పెనురజమ్మునఁ దోఁగి ♦ యనుపమాన
తే. కాంతు లెల్లఁ దొలంగ న♦క్షత్రరాజి
మలినమయి లోకవిలయంబు ♦ గలుగు ననెడు
నూహ సూచించుచున్న; దో ♦ యురుగుణాఢ్య
కాంచుమా! చక్క యోజింపఁ♦గలవు గాన. ౧౦ 829

తే. కాకులును డేగలును మఱి ♦ గ్రద్దలాది
యైన పక్షుల నీచఖ♦గాళి క్రిందు
పఱచ నున్నవి; నక్కలు ♦ భయదములయి
యశుభములునగు రవముల ♦ దిశల నించె. ౧౧ 830

క. హరివర,రాక్షసవీరులు, పరస్పరము వైచుకొనెడు ♦ పర్వతశాలో
త్కరఖడ్గపిహితమయి యీ,ధరణి యసృఙ్మాంసపంక♦శత మగుఁ జుమ్మీ!. ౧౨

క. ఆలస్య మింకఁ జేయఁగ, నేల? జవం బమర వనచ♦రేశులు మనకుం

---

1 వాతాశ్చకలుషావాంతి-అనిమూ. 2 జ్వలతః ప్రపతత్యేత దాదిత్యా దగ్నిమండలమ్-అనిమూ.

జాలసహాయులునై రాఁ,గా లంకను జేరరాక ♦ క్రాలెడుదానిన్. ౧౩ 832

తే. ముట్టడింపఁగఁ బోవుద ♦ము మన మనియె;
ధర్మమతి భూరిసంగ్రామ ♦ తత్పరమున
జానకీజాని విలు దాల్చి ♦ దానవేంద్రు
పురికి నభిముఖుఁడై ముందు ♦ పోయె నెలమి ౧౪ 833

క. వనచరపతియు విభీషణుఁ, డనూనబలులైన కీశ ♦ హార్యక్షులు శ
త్రునికరముఁ జంపునిశ్చయ,మున గర్జిల్లుచును వెంటఁ ♦ బోయిరి గడఁకన్. ౧౫

*చ. అనుపమధైర్యవీర్యముల ♦ నుందు యశంబును గన్నయట్టి య
వ్వనచరవీరు లాధరణి ♦ వల్లభు మోదము నందఁ జేయఁగా
మనముల నెంచి వాలముల ♦ మానక త్రిప్పుటలోనుగా రణం
బునఁ దమిఁ దెల్పుచేష్టలను ♦ బూనఁగ రాముఁడు సంతసిల్లెఁ దాన్. ౧౬

ఇరువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౨౪ - వ సర్గము.

రాముఁడు సేనను బన్నఁగా శుకుఁడు దానిం జూచి రావణునకు విన్నవించుట.

క. హరివీరసంఘ మది భూ,వరుచే వ్యూహంబుగాఁగ ♦ వార్ధితటమునన్
వరుస నమర్పంబడి య,ర్థగణమున వెలింగెఁ గాంతి ♦ దళుకొత్తంగన్. ౧

సీ. శుభ తారకలతోడ ♦ శోభిల్లు నట్టి యాకసమైన రిచే నిర్మితం ♦ బై రహిఁ దగు
శారదపూర్ణిమా ♦ కారంబుగాఁ గపిసంఘ మొప్పెను; భూరి ♦ సాగరంబు
వలె ననంతంబయి ♦ వెలయు నా కపిగణపీడితంబయి యిల ♦ బెడఁదఁ గాంచి
చలియించె; నవ్వేళ ♦ బలము లయ్యావి లంకయం దున్నసేనల ♦ యార్భటులును

తే. యుద్ధవాద్యమృదంగాదు ♦ లొక్కరీతి
మ్రోగ నారవ మత్యంత ♦ మును జెలంగి
గగురుపాటు నొందించుచుఁ ♦ గ్రమ్మ వినియె;
నంత హరియూథనాథు లా ♦ యతులరవము. ౩ 837

చ. విని ముద మొంది రాధ్వనికి ♦ వేడుక నొందుచు దాని మించు న
ట్లొనరిచి రెంతొ పట్టుదల ♦ లొప్పుచు నుండఁగ సింహనాదముల్;
దనుజులు గూడ వానరులు ♦ దారుణరీతిని నార్చి యాకసం
బున ఘనముల్ ధ్వనించునటు ♦ పొంగుచు నుండుట నాలకించుచున్. ౫ 838

క. హరిసేన వచ్చె నని యెం,చిరి; రాముం డంత నచటఁ ♦ జిత్రధ్వజభీ
కరమాచుఁ బతాకౌఘము, లరుదుగఁ గప్పడఁగ నొప్పు ♦ నాలంకఁ గనెన్.

---

* హరీణాం కర్మచేష్టాభి స్తుతోష రఘునందనః-అనిమూ. కర్మచేష్టాభి ర్యుద్ధకర్మాదివిషయచేష్టాభి ర్లాంగూలోత్థాపనాదిభిః-అనివ్యాఖ్య.

క. కని మనసు విన్నదనముం, గన సీతం గూర్చి యిట్లు గాఁ దలపోసెన్
వనితామణి సాకేతంబున భోగము లొంది ముదముఁ బొందుచు నుండెన్.

[1] తే. అట్టి యాసీత హరిణశాబాక్షి యిందుఁ
జేరి యంగారకుఁడు తనచెంతఁ జేరి
బాధ గల్గింప రోహిణివలెను రాన
నుఁడు చెఱం బెట్టఁ జింతఁ బొందెడును గాదె. ౭ 841

[2] చ. అని స్మరియించి వీరవరుఁ డాతఁడు జింతిలుటే యనర్హమం
చును మదిఁ దోఁప నూర్పులను సొక్కుచుఁ జేయుచుఁ జాలి వేఁడిగాఁ
దనరెడు వానిఁ బుచ్చుచును దమ్ముని లక్ష్మణుఁ జూచి యుత్తరన్
బొనరుపఁగా హితంబయిన పోలిక నిట్లని పల్కె ధీరుఁడై. ౮ 842

మ. కనుమా! లక్ష్మణ! విశ్వకర్మయు నగాగ్రంబందు నభ్రంబు నొ
య్యన సంస్పర్శము చేయు నట్లురుతరంబై యొప్పఁ జిత్తంబుచే
తను బోలెన్ రచియింప లంక యిదియున్ దాఁ గ్రాలెడున్; దీనిలో
ఘనసౌధంబులు వేనవేలు వెలయంగాఁ జూడఁగాఁ జిత్రమే. ౯౫ 843

క. తెల్లనిమేఘంబులు కడు, నుల్లసిలం గప్పుకొనఁగ నొప్పు ఖతల ము
ట్లల్లదె చెలువారెడుఁ; బుర, తల్లజ మది చైత్రరథము తగుచందమునన్. ౧౦

క. అనవరతము పుష్పంబులఁ, గనుపట్టువనాళిచేతఁ గలకలమనుచున్
ధ్వని సేయు పక్షితతిచే, తను ఫలముల మెక్కు పరభృతంబులచేతన్. ౧౦౫

తే. ఫలములందలి పూఁదేనె నేలమిఁ ద్రావి
యున్న భ్రమరాళిచేతను నొప్పుచున్న
యది; మదించిన కోయిలల్ గొదమతుమ్మె
దలును వెలయంగ నున్నవనులను వీని. ౧౧ 846

క. చలియింపఁ జేయుచున్నాఁ, డలరుచు శుభవాయుమూర్తి యని తమ్మునితోఁ
బలికి రఘువీరుఁ డంతట, నలఘుతరజ్ఞానమున మహామహుఁ డగుటన్. ౧౨౫

క. సేనాసన్నాహంబునఁ, దా నెంతయు నేర్పుగలిగి తగియుండుటచే

---

1 అత్ర సా మృగశాబాక్షీ-అనిమూ. 2 ఆలిఖంతీ మివాకాశ ముత్థితాం పశ్య లక్ష్మణ, మన సేవ కృతాం లంకాం నగాగ్రే విశ్వకర్మణా-అనిమూ. రాముఁ డింతకు మునుపే సీతం దలంచుకొని వగచెను. మరల ధైర్య మూని యిది శోకమునకుఁ దరుణము కాదని యుద్ధోన్ముఖుం డయ్యెను. ఇట్లుండ శత్రుపురమును, దానిచుట్టునున్న పూఁదోఁటలు మొదలగువానిని వర్ణించెనా? ఇది ప్రకృతోపయుక్తముగ నున్నదియా? యని కొందఱూహింతురు కాని యాయూహ సరిగాదు ధీరోదాత్తులగుపురుషులు చక్కనిపదార్థములను జూచినపుడు దానిని గనులారఁ గాంతురు. దానివైచిత్ర్యమును గొనియాడుదురు ఇది వారినైజము. శ్రీరాముఁడో శ్రీమహావిష్ణువు మానుషాచారమును బాటించునేగాని స్వానుభూతిని మఱువఁడు. కాన నిది యసంగతము కానేకాదని యెఱుఁగందగు.

సేనల నొడ్డుగఁ దీర్పం,గా నెంచి విధించె నిట్లు ♦ కపిసేనలకున్. ౧౪ 848

క. అరిదుర్జయుండు వీరుఁడు, హరిగణతల్లజుఁడునైన ♦ యంగదుఁ డిపుడే
హరివరుఁడగు నీలునితో, నరిగి బలాన్వితముగాఁగ ♦ ననువుపడంగన్. ౧౫

క. సేనావక్షస్థ్సలమునఁ, దా నిల్వఁగవలయుఁ; గిశ♦తల్లజుఁ డగుచున్
జానుగఁ బొల్చెడు ఋషభుఁడు, వానరసైన్యమును గూడి ♦ బలములకెల్లన్.

ఆ. యామ్యపార్శ్వమందు ♦ నరిభీతి లేకుండఁ
గాచుఁ గాక; గంధ♦గజమురీతి
దుష్ప్రధర్షుఁ డగుచుఁ ♦ దోరంపుబల మొప్ప
నుండు గంధమాద♦నుండు కడిమి. ౧౭ 851

చ. తనబలముల్ చెలంగఁ బటు♦తన్ మనసేనకు నవ్యభాగమం
దు నిలిచియుండుఁ గాక; యిఁక ♦ దుష్టరిపూత్కరబాధ మాన్ప నా
యనుజునిఁ గూడి మూర్ధమున♦యందు వసించెద నేను; వేగద
ర్శిని ఘను నాసుషేణుఁ గొని ♦ శీఘ్రమ కుక్షితలంబుఁ గాచుచున్. ౧౮

తే. *జాంబవంతుఁడు నిల్వంగఁ♦జనును; వీరు
బుద్ధిమద్వర్యులై తగి ♦ యుద్ధచరితు
లైనవారు మహావీరు ♦ లైనవారు
భల్లుకప్లవగేశులై ♦ పరఁగువారు. ౧౯ 853

క. గురుతేజంబున మించెడు, వరుణుఁడు పశ్చిమముఁ గాచు♦భంగిని బ్లవగే
శ్వరుఁడగు సుగ్రీవుం డీ, హరిసేనాపుచ్ఛభాగ ♦ మరయఁ దగు ననెన్. ౨౦

క. గరుడవ్యూహముగాఁగ నొ,నరుపంబడి వీరలొ వ♦నచరవరుల చేఁ
బరిరక్షితమై మేఘా,త్కరసంచారమునఁ దగు గ♦గనము పగిదిగాన్. ౨౧

క. హరిసైన్య మద్ది రాజిలె; ధరణీధరశృంగముల ను♦దారతరువులం
గరములఁ దాలిచి వానర, వరు లారక్షసులఁ జంపు♦వాంఛలు పొంగన్.

క. పురవరమగు లంకకుఁ జనఁ, బరమాహ్లాదమును గనిరి; ♦ వానరవరు లా
ధరశిఖరంబుల వైచియొ, యురుముష్టిప్రహతులనో, మ♦హోద్యమ మొప్పన్.

ఆ. లంకఁ బాడుచేయ ♦ నింకఁ జెల్లునటంచు
మనములందు నెంచి; ♦ రనుపమ మగు
తేజ మలర వెలసి ♦ రాజేంద్రుఁ డగురాముఁ
డర్కసూనుఁ గాంచి ♦ యనియె నంత. ౨౨ 858

క. బలముల నెల్లను నొడ్డుగ, నిలిపెడుపనియైన దింక ♦ నీ వీశుకునిన్
గలఁతంబడువానిని నిమ్ముల విడువుము యనిన రామ♦మూర్తి నుడువులన్.

---

* ఋక్షముఖ్యా మహాత్మానః కుక్షిం రక్షంతు తే త్రయః--అనిమూ ఋక్షముఖ్యపదం వాన రాణా మప్యుపలక్షణమ్-అనివ్యాఖ్య.

క. [1]విని సుగ్రీవుం డాతని, యనుమతిఁ గొని శుకుని దాన♦వాధిపుదూతన్
జనుమని విడిచె; మహాబలుఁ, డనుపమతేజుఁడగు సూర్య♦నాత్మజుఁ డుదయన్.

క. చనుమన్నఁ గీశతతిచే,తను నిడుమలఁబడిన భయము♦దగుల శుకుఁడు రా
మునియాజ్ఞ విమోచనమును, గని యప్పుడ రాక్షసేంద్రు♦కడకుం జనియెన్.

క. దనుజేంద్రుఁడు నవ్వుచునే, తనచారుని శుకునిఁ జూచి ♦ దానవ! నీవా
ఘనపక్షంబులు ఛేదిం, పనుబడి నట్లిపుడు తోఁచెఁ ♦ బరులెవరైనన్. ౨౫

సీ. బంధించిరా యేమి?♦వనచరుల్ చపలాత్ములగుటఁ జిక్కిన వారి♦నరయకుండఁ
గట్టుచు విడుచుచు ♦ నిట్టులుందురుగాన వారిచేతం జిక్కి♦వడఁగ లేదు
గద? యని యడిగి య♦క్కపిరాజు నావార్త కేమియుత్తరము నీ♦కిచ్చె ననిన
శుకుఁడు భయంబున ♦ సొక్కుచు రాక్షసవిభుఁ గనియిట్టుపల్కె♦విన్ననగుచు;

ఆ. నిచటనుండి కదలి ♦ యేను సాగరమున
నవలిగట్టుచేరి ♦ యర్కతనయుఁ
గాంచి మధురవాక్య♦గణముల ననునయిం
చుచును నీవు చెప్పు♦వచనములను. ౨౮ 863

క. ఒకదాని వదలకుండఁగ, సకలంబును జెప్పినాఁడ; ♦ సరగున నన్నుఁ గాం
చి కపులు మిగులం గ్రుధఁ బూని కడఁగి పైకెగసి వేగ ♦ నింగిని నన్నున్.

ఆ. పట్టుకొనుటె కాక ♦ బాగుగా ముష్టిఘాతముల నొవ్వఁ జేసి ♦ యమునివీటి
కనుపఁబూని, రథిప! ♦ [2]యావానరులతోడఁ, బలుకనైన వీలు♦కలుగదయ్యె.

ఆ. ఉత్తరంబు వారి♦నుండి కైకొనుట యెక్కరణి నగును? వార ♦ లురుతరమగు
కోపయుక్తులు కడు♦క్రూరులు ప్రకృతిచే, నచట సూర్యపుత్రు♦నాదరమున.

క. [3]నిరతంబు గూడి ఖరునిన్, విరాధు నుగ్రుం గబంధు ♦ వెసఁ జంపినభీ
కరశౌర్యుఁడు శ్రీరాముఁడు, పరఁగెడు భార్యను గొనంగ ♦ బరవస మలరన్.

క. ఇక్కడకు వచ్చియున్నాఁ, డక్కడిఁ దిధనుర్ధరుం డ♦హార్యబలుఁడు దా
నొక్కట సేతువు గట్టియె, యక్కపిబలములను గూడి ♦ యబ్ధిం గడఁకన్. 868

క. తరియించి తృణమురీతిగ, సురవైరుల ధిక్కరించి ♦ శోభిలుచున్నాఁ
డు రహిన్ మనచెంతనె; వా,నరభల్లూకములు గిరిఘ♦నసమాకృతులన్. 869

తే. కనఁబడుచు వేనవేలుగఁ ♦ దనను గొలువ
నలరుచున్నాఁడు వానరు ♦ లఖిలధరణి
నావరించియె యున్నవా; ♦ రసురసైన్య
ములకు నావానరులబలం♦బులకు నెపుడు. 33౪ 870

1 వానరేంద్రో మహాబలః-అనిమూ. 2 నైవసంభాషితుం శక్యాః-అనిమూ. 3 సుగ్రీవసహితో రామ స్సీతాయాః పద మాగతః-అనిమూ.

క. సురదానవులకుఁ బోలెన్, బరికింపఁగ సంధియనెడు♦పలుకు పొసఁగ; దో
సురవైరినాథ! లంకా,పురసాలము దాఁటి వారు ♦ పొంగెడు కాంక్షన్. ౩౪

తే. వచ్చుటకుఁ బూనియున్నవా ♦ రిచ్చతనర
సీతనైన నొసంగుమా! ♦ శీఘ్రముగను
రామునకు లేకయున్న సం♦గ్రామమైన
నిమ్మ యీరెంటిలో నేది♦యేని నీవు. ౩౫ 872

చ. అను శుకువాక్యముల్ విని సు♦రారివిభుండగు రావణుండు చ
య్యనఁ గ్రుధ లోచనంబు లట ♦ నగ్నికణంబులఁ గ్రుమ్మరింపఁ గా
ల్చునటులు చూచుచున్ బలికె ♦ ఘోరతమీఱఁగ; నిర్జరోత్తముల్
దనుజులు దేవగాయకులు ♦ దారొగి నందఱు గూడి నాపయిన్. ౩౬ 873

[1]క. అనిస్సేయంగను జనుదెం,చినలోకంబులను నాకుఁ ♦ జేటొదవు భయం
బును గల్గించిననే సీ,తను మాత్ర మొసంగ సూనృ♦తంబిది వినుమా!. ౩౭

తే. చక్కఁగాఁ బూచియున్నవృ♦క్షంబు కడకు
మత్తషట్పదములు వోవు♦మాడ్కి నాదు
శితశరంబు లదెప్పుడు ♦ చేరఁగలవొ
రాముచెంతకు నతని శీ♦ఘ్రంబె చంప. ౩౮ 875

క. అనిలేమి నూఱకుండిన, ఘనతీక్ష్ణశరంబులెల్లఁ ♦ గార్ముకమం దొ
య్యనఁ గూర్చి కొఱవులన్ గజ,మునువలె బాధింతునెపుడు♦భూమీశ్వరునిన్.

చ ధరణిపుఁ డావిరాధముఖ♦దానవులన్ వధియించె నంచు భీ
కరముగఁ దద్బలంబు సరి♦గా వచియించితివే మహోభటో
త్కరమును గూడి తద్బలము ♦ గండడగించెద నుద్యదర్కుఁ డే
క్కరణిని జంద్రతారకల♦కాంతి నడంచునొ పెంపుమీఱఁగన్. ౪౦ 877

క వననిధికిం గలవేగం, బనిలునిగమనంబు నాకు ♦ నలవడియె నటం
చును రాముఁ డెఱుఁగఁ డేమియుఁ,గనుక నె నాతోడఁ బోరఁ♦గా నూల్కొనియెన్.

[2]క. గరళయుతాహులన భయం,కరతూణీశయము లగుచుఁ ♦ గ్రాలెడు నస్మ
చ్ఛరములఁ గని యెఱుఁగఁడు ర,ఘువరుఁ డల్లాటనె తలంచె♦బవరము చేయన్.

క. అతఁడింతకును నాయ,ద్భుతవీర్యము భీమయుద్ధ♦మున నెఱుఁగఁడు నా;
సతతము మచ్చాపమె యా,తతవీణియ బాణకోణ♦తతి వాయింతున్. ౪౩ 880

సీ. జ్యాశబ్దతుములమ్ము ♦ లార్తభీషమహారవంబులు, నతితీవ్ర♦బాణ,తల,మ
హానినాదము లీత్ర♦యంబును మంద్రమధ్యమతార లనఁబడు♦నట్టిస్వరము

---

1 నైవ సీతాం ప్రయచ్ఛామి సర్వలోకభయా దపి - అనిమూలము 2 నమే తూణీశయాన్ బాణాన్ సవిషా నివ పన్నగాన్-అనిమూలము.

లరిసైన్యమే మహా♦యుతస్యుత్తరంగ మాసైన్యరంగము జొచ్చి ♦ చారువీణ
నరిజనంబులు విను♦నట్లు వాయించెద;, వేయికన్నులు గల♦విబుధపతియుఁ
తే. గాని వరుణుండు తానుగఁ ♦ గాని యముఁడు
గాని ధనపతిగాని సం♦గరమునందు
బాణవహ్నిఁ బ్రయోగించి ♦ పరమవీరు
నన్నుఁ జెనకంగఁ జాల ర♦దెన్నిగతుల. ౮౮౧ 881

ఇరువదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౨౫ - వ సర్గము.

శుకసారణులు కపిసైన్యమును జూచి యావార్త రావణునకుం జెప్పుట

క. దనుజవరేణ్యుఁడు దశరథతనయులు కపిబలముతో, ను♦దధి దాఁటుటయుఁ
విని సిరులలరఁ మంత్రులఁ, గని శుకసారణు లనంగఁ ♦ గ్రాలెడువారిఁ. ౧

తే. పలికె నిట్లని; వానర♦బలము దుస్త
రాంబునిధి దాఁటివచ్చెఁ బూ♦ర్వమ్ము వినియుఁ
గనియు నెఱుఁగనిసేతువుఁ ♦ గంధి రాముఁ
డిపుడు బంధించినాఁడు; నా ♦ కిపుడు తెలిసె. ౨ 883

చ. వనధిని సేతుబంధనము ♦ వర్ణ్యమె గట్టినమాట నింక నా
మనము గ్రహింపలేదు పలు♦మాఱుతలంచినసైన నిశ్చయం
బని, కపిసేన యుండువిధ ♦ మంతయు నే నెఱుఁగం దగుఁ జవం
బునఁ జని యెవ్వరుం గనఁగఁ♦బోలనియట్లు రహస్యరీతిగఁ. ౩ 884

చ. వనచరసేనఁ జొచ్చి కపి♦వర్యులసంఖ్యయు వారివీర్యముం
గనుఁగొని యందు ముఖ్యులయి ♦ క్రాలెడు వా రెవరో యటంచుఁ జ
క్కనివిధిచే నెఱింగి నృప♦కాంతునిమంత్రుల సూర్యపుత్రమం
త్రినికరముం దగం దెలిసి ♦ తీవ్రరణంబున ముందునిల్చువా
రిని బరికించి వారిదగు♦రీతిఁ గనుంగొని మీరు రాఁదగుఁ. ౪ 885

చ. నిరతము భీకరంబయిన ♦ నీరధినిం దగుభంగి సేతు వె
క్కరణిని గట్టిరో ప్లవగ♦కాంతులవాసగృహంబు లెట్టివై
పరఁగెడునో రఘుప్రవరు♦పౌరుషయత్నము లాయుధంబు లె
వ్వరుసఁ జెలంగునో యనుజని♦భ్రాతపరాక్రము మెట్టులుండునో. ౫ 886

---

* అమాత్యౌ రాఘవ శ్శ్రీమా న్బ్రవీచ్ఛుకసారణౌ - అనియా. అత్ర శుకోప్యన్య ఇత్యవగమ్యతే- ఇట శుకసారణు లనువారు మంత్రులు ఇంతకుం బూర్వము పోయివచ్చినశుకుఁడు వాఁడుఁ గాఁడని తెలియఁదగు.

ఉ. ఉన్నది యున్నయట్లుగ మ♦హోద్యమ మొప్ప నెఱింగి రండు; మీ
రున్నత తేజులౌ కపుల♦వ్యూహమునందున ధీరుఁడెవ్వఁడో
యెన్నికమీఱఁగా సకల ♦ మేర్పడ నాకెఱిఁగింప రాఁదగున్
గ్రన్నన నంచు నాజ్ఞనిడఁ♦గా శుకసారణు లట్టి పొంగుచున్. ౮ 887

తే. వీరలును గిరిరూపులు♦నై రయమున
వానరబలంబులం జొరఁ♦బడిరి; పిదప
గగురుఁబుట్టించుచు నచింత్య♦ముగఁ జెలంగు
వనచరబలంబు గాంచుచు ♦ వారు మిగుల. ౯౪ 888

సీ. అచ్చెరువొంది సై♦న్యంబును దానిని గణియింపఁ దెలియక ♦ కలఁగి రంతఁ;
బర్వతాగ్రములందుఁ; ♦ బర్వతభాగంబులందును గుహాలయం; ♦ దబ్ధితీర [టు
ములయందు నుపవన♦ములయందు వనులందుఁ జెలఁగుచుఁగొందఱు♦జలధిదాఁ
చునుగొం దఱంబురా♦శిని దాఁటి నుఱికొందఱబ్ధిదాఁటఁదలంచి♦యుందుఁ గొంద

తే. అవల విడిసియు, విడియుచు ♦ నతులభీమ
రవముల నొనర్చుచుండుట ♦ రాక్షసులకు
సైన్య మద్ది యక్షోభ్యమై ♦ సాగరంబు
కరణిఁ జూపట్టె నచట భీ♦కరముగాఁగ. ౧౨౪ 889

క. ఈరీతిం బ్రచ్ఛన్నా,కారంబుల వెలయ నున్న♦క్రవ్యాదుల నా
సారణు, శుకు, గుకు తేజుం. డౌ రాక్షస రాజు తమ్ముఁ ♦ డటఁ గనుఁగొనియెన్.

తే. ఇరువురను వారిఁ బట్టి భూ♦వరున కవ్వి
భీషణుఁడు చూపి యిట్లను; ♦ వీరిఁ జూడు
మరిపురంజయ! శ్రీరామ! ♦ యసురనాథు
సచివు లిద్దఱు శుకుఁడన ♦ సారణుఁడన. ౧౮ 891

క. ధరణిం దగుదుకు లంకా,పురినుండి తదాజ్ఞఁ దలలఁ ♦ బూని యిటకు వ
చ్చిరి మనకొలఁదులఁ దెలియఁగఁ, బరికింపుము చారుల నని ♦ పలుకఁగ నంతన్.

చ. ఇరువురు వారు దుఃఖమున ♦ నింక మృతిం గననైతి మంచు భూ
వరుఁ గని దోసిలొగ్గి తగు♦భంగి వచించిరి భీతిఁ దూలుచున్;
సురరిపునాథునాజ్ఞ రణ♦శూర! మహాత్మ! సుశాంతచిత్త! మే
మిరువుర మిందునున్న ప్లవ♦గేంద్రుల నెల్లరఁ గాంచి యెల్లెడన్. ౧౬ 893

క. బలములకొలఁది యెఱుంగఁగ, నెలమిని వచ్చితిమి; నాఁగ ♦ నెప్పుడు భూతం
బులకు హితం బొనరించుచు, నిలేశుఁడయి శత్రువునకు♦నే హితుఁడగుటన్.

*క. శ్రీరాముం డంతట శుక,సారణులను వాక్యములను ♦ సంతసమొప్పన్

* అబ్రవీత్ప్రహసన్ వాక్యం సర్వభూతహితే రతః-అనిమూ. ప్రహసన్-రావణబుద్ధిమాంద్యస్మరణాత్ ప్రహాసః-అని వ్యాఖ్య.

గారవముగ విని రావణు, సారవిహీనమగుబుద్ధి♦సత్త్వంబులకున్. ౧౬ 895

తే. పరిహాసించుచు వారితోఁ ♦ బలికె నిట్లు;
బలమునంతయుఁ జూచి మ♦ర్మ్ములను జక్కఁ
గాఁ బరీక్షించి పతియాజ్ఞఁ ♦ గార్య మెల్ల
జేయుటయె ధర్మమైనచోఁ గోర్కె ♦ సిద్ధిఁ గనుట. ౧౭ 896

క. చనుఁడు యథేచ్ఛముగాఁ బురమున కింక జూడ మదికిఁ ♦ బోలినయదియుం
డిన దానిఁ గాంచవచ్చును, వనచరులను జూడ మరల♦వాంఛ గలిగినన్. ౧౯

తే. ఈవిభీషణుఁడే మీకు ♦ నెల్లఁ జూపఁ
గలఁడు చిక్కితిమే యిట్లు ♦ కలదె? యింక
బ్రదుకు మాకని సుంతయు ♦ భయము నొంద
వలదు; దూతల న్యస్తశ♦స్త్రులగువారి. ౨౦ 898

క. మనుజేంద్రులు చంపరు మీ,రనఁగ నిరాయుధులు గాన ♦ నంతమునొందిం
పను దగరు గాదె?; యని యా,దనుజేంద్రవిభీషణుఁ గని ♦ దయ నిట్లనియెన్.

సీ. చారులు వీరలు ♦ శత్రుపక్షమువారిసామర్థ్యపాయైక♦సరణిఁ దమకు
ననుకూలమగునట్టు ♦ లనయము చేయుదు రైనను నభయమ్ము ♦ నడుగుచున్న
వారు స్వపక్షంబుఁ ♦ బాలింప వైరుల బాధించువారలే ♦ పలుమఱు నను
నభయంబుఁ గోరి ర♦క్షాటను వీరిని విడువుమా!; యని చెప్పి ♦ వింతవేష

తే. ములను దాల్చినవారల ♦ నెలమిఁ గాంచి
పురికి మీ రేగి దానవ♦పుంగవుఁడయి
ధనదునకుఁ దమ్ముఁడౌ రావ♦ణునిని గాంచి
పలుకఁదగు నేను జెప్పిన♦భంగినెల్ల. ౨౨ 900

క. ఓరావణ! యేబలమును, గోరిక నీమదిని నమ్ము♦కొని నాసీతన్
బేరడవి నపహరించితొ, యీరణమున బంధుజనులు ♦ నెల్లబలములున్. ౨౩

క. నీవును స్వేచ్ఛఁగఁ జూపం,గావచ్చును; రేపునే స♦కాలంబున లం
కావరనగరంబును బెం,పావహిలన్ సారతోర♦ణాన్వితముగనే. ౨౪ 902

క. శరవహ్నిం గాల్చెద భీ,కరరాక్షసబలము జముని♦కడ కనిపెద నీ
వరయుము; రేపుదయంబున, హరిహాయుఁ డసురాళిపయిని ♦ నావజ్రంబున్.

క. గురుకోపంబున వైచెడు,కరణి న్నీపైని సుభట♦కాండముపయి భీ
కరమగు నాక్రోధంబును, బరఁగం జేసెద నటంచుఁ ♦ బలుకుఁడు మీరల్. ౨౬

చ. అని పచియింపఁగా దనుజ ♦ లాశుకసారణు లెంతయేని ధ
ర్మనియతిఁ బెంపుమీఱ రఘు♦రాముని నే జయశబ్దపూర్వకం
బున నుతియించి లంకకును ♦ బోయి సురారివిభూత్తముం గనుం
గొని వచియించి రిట్లు కపి♦కుంజరులం బరికించుచుండఁగన్. ౨౭ 905

క. దనుజేంద్ర! విభీషణుఁ, డల్లన మముఁ బట్టుకొని వధకు ♦ లక్ష్యముగా రా
మునియొద్దకుఁ జేరిచె నా,యన ధర్మాత్ముండు విక్ర♦మాఢ్యుఁడు గానన్. ౨౬½

క. దూతలఁ జంపఁగ నిచ్చం, జేతస్సునఁ బొందఁడయ్యెఁ ♦ జేరి రిపుగణం
బేతీరున నపకృతిఁ దను, కాతతిఁ గల్గించు నను భ♦యంబు గనఁడు నృపా!. ౨౮

ఆ. మమ్ము విడిచిపుచ్చె ♦ నమ్మహీనాథుండు, రమకు నాటపట్టు ♦ రాముఁ డతని
యనుజుఁడైన లక్ష్మ♦ణాఖ్యుఁడు నీతమ్ముఁ, డినసుతుండు తేజ ♦ మొసఁగువాఁడు.

క. సురపతిసముండు నగు వా,సరపతి యను వీరు లోక♦నాథులతో న
ల్పురుతుల్యులు శస్త్రాస్త్రము, లరయం దనరారు వార ♦ లతిలోకులు నృపా!.

క. [1]శూరులు దృఢవిక్రములును, బూరుషసింహులును నొక్క♦పోలిక లంకం
జేరి వినాశముసేయఁగఁ, దారొక్కమహీతలమునఁ ♦ దత్పరులగుచున్. ౩౦

ఆ. కూరుచున్నవారు ♦ కోఁతులమాటయే, యవలనుండనిమ్ము ♦ హరిహయునము
లైనవీరు నల్వు ♦ రీనిశాచరపురి, సాలతోరణాది♦సహిత మిపుడె. ౩౦½ 911

క. పెకలించి మహోత్కటావున,నెక్కడిందిమగంటిమిఁ గొని ♦ యేర్పడఁ బెట్టన్
సకలవిధంబులశక్తులు, ప్రకటితమా రామునూపు♦బలుసాధనముల్. ౩౧½

క. [2]పరికించి చూడ నాము, గ్గురిమాట యటుండ నొకఁడె ♦ కొంకక లంకా
పురము నశింపం జేయును, బరాక్రమోపేతుఁ డగుట ♦ బలయుతుఁ డగుటన్.

క. [3]అని మాకుఁ దోఁచె; రాముం, డనూనబలశాలియైన♦నాతనిసైన్యం
బును జంప నిరుత్సాహం, బును గనునటుసేయు మీరు ♦ పూనుఁ డనెదవో?.

సీ. అంగదసూర్యపు♦త్రాదియుక్తంబగు కపిబలంబును రఘు♦కాంతుదక్షి
ణంపుబాహువితండ♦నందగియున్నయా లక్ష్మణగుప్తంబు ♦ లలితరీతిఁ
దీరుపఁగాఁబడి ♦ భూరితరంబయి తగుదాని నిర్జర♦దానవులకుఁ
గాని యింద్రాదుల♦కేని జయింప నశక్యమే యినుమంత♦సంశయంబు
[కానఁగాఁబడ; దిట్లు♦గా దశయోజనముల విస్తృతంబుగ ♦ నలరి నూఱు

తే. యోజనంబుల పొడవుగ ♦ నుదధిసేతు
వలవరించుట వ్యక్తమే ♦ బలము లవ్వి
కడలి దాఁటెను; శ్రీరాఘ♦వుఁడును గంధి
దక్షిణతటంబునం బ్రీతి ♦ తనర విడిసె. ౩౩ 915

క. వనచరులు కొందఱెంకను, వనధిం దరియించుచున్న♦వారలు దాఁటం
గను బూనినారు కొందఱు, కన వారికిఁ దుదియొ మదికిఁ♦గనఁబడదు విభూ!.

---

1 ఏకస్థానగతా యత్ర-అనిమూ. ఏకప్రదేశం నా గతాః-అనివ్యాఖ్య. 2 సధిష్యతి పురీం లంకా మేక స్తిష్ఠంతు తే త్రయః-అనిమూ 3 నన్వసహాయశూరోపి రామసేనాహననా దనుత్సాహశ్చ త్తత్క్రియతా మిత్యాహ-అనునవతారిక కీపద్యము వ్రాయఁబడియునని యెఱుంగఁదగు, ఈభావము వదలినచోఁ బైపద్య మసందర్భముగఁ దోఁచును.

చ. [1]అనియొనరించుపూన్కి దృఢ♦మై తగ నున్నది సైన్యమెల్ల, నా
వనచరవీరులందఱును ♦ వారని మోదమునం జెలంగువా
రని యిటఁ జాలునయ్య! పగ♦నాత్మను బూనకు మోవిభూత్తమా!
జనకజ నింకనైన నృప♦చంద్రునకుం బ్రథమాని యీఁదగున్. ౧ 917

ఇరువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౨౬ - వ సర్గము.

{ రావణుఁడు వానరసేనను జూడ నున్నతప్రాసాదము నెక్కుట.
సారణుఁడు సేనం జూపి చెప్పుట. }

చ. అని యిటు సారణుండు హిత♦మై కుశలంబును గూర్పనైన ప
ల్కును భయ మింత లేకనినఁ ♦ గ్రూరనిశాచరరాజు దానిని
విని బదు లిట్లు పల్కెఁ; గడు♦వింతగ దూరుచు వానితోడ; దే
వనికరమేని దానవుల♦వారము గాని చెలంగి యొక్కటై. ౧౪ 918

క. చనుదెంచిన గంధర్వులు, నని సేయఁగ వచ్చినను భ♦యంబును జగముల్
గన ననుఁ జేసిన నీయను, జనకజ నామాట లేల? ♦ సారణ! నీకున్. ౨ 919

తే. సౌమ్యుఁడవు నీవు కానఁ గీ♦శతతిచేతఁ
గొట్టఁగాఁబడి భీతిని ♦ గుందినాఁడ
వందుచే నిప్పుడే సీత♦నాతని కొసఁ
గంగఁ దలఁచుచునున్నా వ♦సంగతముగ. 3 920

క. దురమున నను గెల్వంగల, యరి యెవ్వఁడు గలఁడు; భూమి♦నని రావణుఁ డా
శరపతి యీచందముగాఁ, బరుషోక్తులు పల్కి [2]సిరులు ♦ భాసిలు చుండన్.

చ. [3]వనచరసేనఁ జూచుటకు ♦ వాంఛను బూని హిమంబురీతిఁ దె
ల్లనిదయి భూరితాళముల♦లాగున నెత్తయి యున్న సౌధ మొ
య్యనఁ దమి నెక్కెఁ; జారులగు♦నాశుకసారణు లప్పు వెంటరా
ఘనతరకోప మూని మదిఁ ♦ గాంతసుసౌధమునుండి యంబుధిన్. ౫౪ 922

క. గిరులను వనములఁ గాంచెను, నరుదైన త్రికూటపర్వ♦తాంతికభూమిన్
దరుచరు లెల్లను నిండుటఁ, గర మాశ్చర్యమునఁ జూచెఁ ♦ గళవళపడుచున్.

చ. దనుజవిభుం డపారమగు ♦ తద్బలమున్ గణియింపరామి నిం
తని యెఱుఁగంగఁ జాలక య♦హో యిది యేమి చమూసమూహ మో
యని యల సారణుం గనుచు ♦ నల్లన నిట్లని ప్రశ్నచేసె; నీ
వనచరముఖ్యులందు బల♦వంతు లనం దగు వార లెవ్వరో. ౭ 924

---

1 అలం విరోధేన శమోవిధీయతాం ప్రదీయతాం దాశరథాయ మైథిలీ-అనియూ. 2 అరు
ణోహ తత శ్శ్రీమాన్-అనియూ. 3 బహుతాళసముత్సేధం రావణోఽథ దిదృక్షయా-అనియూ.

తే. శూరు లెవ్వరో? యుత్సాహ♦శోభితులయి
యెల్లతావుల నని ముందు ♦ నెవరు నిల్చు
వారలో? వీరిలోన నె♦వ్వరిపలుకుల
వినునొ? సుగ్రీవుఁ డట యూథ♦విభువరులయి. ౯ 925

క. తనరాకువార లెవరో, వనచరబలనాథు లనఁగఁ♦బడువా రెవరో
వినుపింపు సారణా! చక్కనివిధమున నున్నయట్లు♦గా వినవలతున్. ౯౫ 926

చ. అని యిటు రావణుం డడుగ ♦ నప్పలుకుల్ విని సారణుండు కీ
శనిచయమునందు ముఖ్యులను ♦ స్వాంతమునందు నెఱింగి యుంట నా
వనచరవర్యులం దెలుపు♦వాఁడయి యిట్లనియెన్; మహాప్రభూ!
విను మిఁకఁ దెల్పువాఁడఁ గడు ♦ వీరుల నల్లదిగో చెలంగుచున్. ౧౦౫ 927

*సీ. ఈవానరుఁడు లంక ♦ నేవేళఁ గాంచుచు సింహనాదంబును ♦ జేయుచు వన
చరయూథపాలకుల్ ♦ శతసహస్రంబులు తనుఁ బరివేష్టింపఁ♦గను బరాక్ర
మమున నున్నాఁడు చూ♦డుము; వీనిధ్వనికి నగర మెల్ల భూధర♦కాననముల
తోడ వనంబుల♦తోడఁ బ్రాకారతోరణములతోడను ♦ వణఁకుచున్న
తే. యది; సమస్తకపీశ్వరుం♦డై మహాత్ముఁ
డైన సుగ్రీవుసేనకు ♦ నగ్రభాగ
మందు నున్న వీరుండగు ♦ నతఁడు నీలుఁ
డనెడు యూథవిభుండు సు♦మ్మసురనాథ!. ౧౩౫ 928

క. వనచరుఁ డల్లదె కనుమా;, తనబాహువు లట్టి యెత్తి ♦ ధరణి నిలుచుచుం
డినవాఁడు వీర్యవంతుఁడు, మనపురికభిముఖుఁడునగుచు♦మసలుచుఁ గ్రుధచేన్.

క. కరము విజృంభించెడుభూ,ధరశృంగసమాంగుఁడగుచుఁ ♦ దనరెడు గంటే
సరసిజకింజల్కచ్ఛవి, పరఁగం ద్వరపడుచుఁ దోఁకఁ ♦ బలుమా ఱిలపై. ౧౫

క. తాడించుచుఁ దచ్ఛబ్దము, పోడిమిగా దెసల నెల్ల ♦ బోరుకొలుపఁగా
వాఁడె చెలంగెడు రాజా!, వీఁడే యువరా జనంగ ♦ వెలయున్ మిగులన్.

ఆ. అంగదుండు వీఁడె ♦ యనికి నిన్ బిలుచుచు
నున్నవాఁడు వాలి♦కన్నకొడుకు
తండ్రి కరయ సముఁడు ♦ తనపినతండ్రికి
నిరతహితుఁడు శూర♦వరుఁడు సుమ్ము ౧౭౫ 932

[1]క. వరుణుం డింద్రునికొఱకై, క్కరణిఁ బరాక్రమముఁ జూపు ♦ క్ష్మాపతికొఱకై
పరవిక్రమంబుఁ జూపఁగ, నిరతము దలపోయుచుండు ♦ నిశ్చలుఁ డగుచున్.

చ. విను మనుజేంద్ర! యంగదుఁడు ♦ వీర్యము పెంపెసలార నామరు
త్తనయున కెల్లరీతులను ♦ దానుగ నేర్పెను వీనిబుద్ధినిం

* లంకా ప్రవేపతే సర్వా సశైలవనకాననా-అనిమూ. 1 రాఘవార్థే పరాక్రాంత శ్శక్రార్థే వరుణో యథా-అనిమూ పరాక్రాంతః పరాక్రమితు ముద్యతః-అనివ్యాఖ్య.

గొనియెం గదా జవం బలరఁ ♦ గొంకక లంకకు వచ్చి జానకిం
గని చనియెన్; నృపోత్తముని ♦ కార్యపరత్వముఁ జూని యత్తఱిన్. ౧౯ 934

క. ఘనవీర్య మలర నీతఁడు, వనచరవరయూథపతులఁ ♦ బలువురఁ గొని యే
రును దన్ను జయింపంజాలని యింతటి భీతికరబ ♦ లమున నలరుచున్. ౧౯౫

క. నినుఁ గూర్చి వచ్చుచున్నాఁడు, ఘనుఁడు నవ్వాలిసుతుని ♦ యంతికమున నా
తనివెనుక మహాబలములు, తనవెంటన్ రాఁగ నళుఁడు ♦ తగ్గయు నొప్పున్.

చ. అనిమొనరింపఁగా నతఁడు ♦ హర్షము గాంచుచు నున్నవాఁడు నీ
రనిధి నితండె సేతువును ♦ రామునకై రచియించినాఁడు; స్వాం
గనిచయ మట్టి నిక్కునటు ♦ గా నొనరించుచు సింహనాదముల్
పొనరుచు వేచెలంగుచును ♦ భూరిరవంబులు చేయుచుం దమిన్. ౨౦౫ 937

సీ. ఉన్నతావులనుండి ♦ యుద్ధతిమై లేచి యధికతరామర్ష ♦ మనుదినంబు
తమ్మును బురికొల్పఁ ♦ దగ విజృంభించుచు నున్నవా రల్లదె ♦ యురుకపులట;
వీ రనిమొనయందు ♦ నేరి కసాధ్యులు భయకృద్దాకారులు ♦ పౌరుషమున
నుద్ధతుల్ వీరలు ♦ నొక్కెడ లెక్కింపఁ బదినూఱుకోటు లౌ ♦ నైవెనిమిది

తే. లక్ష లున్నారు, మఱియు నీ ♦ లావతంస
మనఁగఁ దగు చందనవనంబు ♦ నందు నున్న
వీరవానరు లెల్లరు ♦ వెంబడించి
నలుని యానతి నుందురు ♦ లలితగతులు. ౨౩౫ 938

క. నలుఁ డొకఁడె లంక నెల్లను, బలములతోఁ గూడి చెఱుప ♦ స్వాంతమ్మున ని
మ్ములఁ గోరుచున్నవాఁ డికఁ, బలాశనేంద్రా! ప్రచండ ♦ పౌరుష మొప్పన్.

*తే. రజతసంకాశదేహంబు ♦ రాజిలంగ
యుద్ధచపలత మిఱిమీఱు ♦ చుండ శ్వేతుఁ
డనెడు వానరుఁ డల్లదె ♦ యశమున జగ
ములను మూఁడింట విశ్రుతుఁ ♦ డలఘుబలుఁడు. ౨౫ 940

క. మతిమంతుఁడు వీరుఁడునౌ, నతఁడు రణంబందుఁ గలుగు ♦ నాతురమున భా
నుతనూజునొద్ద కత్యు, ద్ధతి లంకను బాడుసేయుఁ ♦ దగు నిపుడనుచున్. ౨౫

క. అరుదెంచి యాతఁ డియ్యది, తరుణము గాదనుచుఁ బలుకఁ ♦ దనబలమున ని
ర్భరపౌరుషంబుఁ జూనఁగఁ, దరుణ మిదే యనుచు మిగుల ♦ ధైర్యము గలుగన్.

తే. పలుకుచుం బోవుచున్నాఁడు ♦ బాహుబలము
వెలయఁ దనచోటి; కల్లదె ♦ వీరుఁడైన
కుముదుఁ డున్నాఁడు వితతసై ♦ న్యముల కతఁడు
పాలకుం డీతఁడే పూర్వ ♦ కాలమందు ౨౬౫ 943

* బుద్ధిమాన్ వానరో వీర స్త్రిషు లోకేషు విశ్రుతః-అనియు.

సీ. బహువృక్షనిబిడమై ♦ పరఁగి రమ్యంబయి గోమతీతీరస్థ♦భూమిఁ దనరి
యలరారు సంకోచ♦నాఖ్యపర్వతమున నంతటఁ దిరుగుచు ♦ నచట రాజ్య
మును నేలుచుండెను; ♦ వనచరవీరుఁ డీతఁడు వేయిలక్షలఁ ♦ గడిఁదిబలుల
వనచరులం గూడి ♦ వచ్చియున్నాఁ డిట విని వాలంబునఁ ♦ గానఁబడెడు
రోమముల్ పొడవులై ♦ రూఢి కెక్కుచుఁ బెక్కుబారలకొలఁదిని ♦ బరిఘవిల్లు
ననఁ దగి యెఱ్ఱన♦య్యును గొన్ని పీతంబులయ్యును గొన్ని శ్వే♦తాభములయి
కొన్నియు, మఱియును♦గొన్ని యత్యంత సితంబులై చక్కఁగఁ ♦ దనరుఁజూమ్ము
భయదకార్యచణుండు ♦ వనచరుఁ డీతండు దీనత నొందక ♦ దేసి నైనఁ

ఆ. జేయఁ బూనువాఁడు ♦ సిద్ధము సంగ్రామ
మెపుడు గోరుచుండు ♦ నిప్పురమును
దనబలంబుఁ గూడి ♦ తానె మర్దింపఁగఁ
దలఁచుచుండువాఁడు ♦ దనుజనాథ. ౩౦ 944

[1]చ. కను గడె సింహతుల్యుఁడయి ♦ కన్పడుచుక్ గపిలచ్ఛవిక్ దగం
దనువు వెలుంగ నేత్రములు ♦ తద్దయు దీర్ఘములై చెలంగ లం
కను దహియించునట్లుగను ♦ గన్నులు ఱెప్పలు మూయకుండఁ జూ
డ్కని నిగుడించుచుం దనరు ♦ కేశవిభుండగు రంభుఁ డోవిభూ!. ౩౧ 945

క. వనచరపతి యాతం డో, దనుజవిభూ! వింధ్య మనెడు ♦ ధరణీధరముం
దును గృష్ణగిరిని సహ్యం,బును సుదర్శనమహీధ్ర♦మున నెపు డుండుక్. ౩౨

[2]ఆ. చండవిక్రములును ♦ జండులు శూరులు, నైన వనచరేంద్రు ♦ లనయు మితని
ముదము మీఱ నూట♦ముప్పదిలక్షలు, దివ్యతేజములను ♦ దేజరిలుచు. ౩౩

క. పురమును దీనిని గూల్పక్, నిరతము మదులందుఁ గోరి ♦ నెమ్మి తనర వ
చ్చిరి వెంబడించి; దానవవర' యెవ్వఁడు చెవులు నిక్క♦బలము మెఱయఁగక్.

[3]తే. ఆవలించుచునున్నవాఁ ♦ డతఁడు శరభుఁ
డనఁగఁబడువాఁడు సేనల ♦ కధిపుఁ డగును
భీతిలఁడు మృత్యువున కేని ♦ పృథులకలహ
మందుఁ బాఱఁడు ధీరుఁడై ♦ యలరుచుండు. ౩౪ 949

క. తనువు మహారోమంబున, ఘనముగఁ గంపింపుచుండఁ♦గా నష్టముగాఁ
గనుఁగొనుచు [4]స్వీయబాలం,బును జూచుచు సింహనాద♦మును జేసెడుఁజూ.

[5]క. బల మలరఁగ వేగము నుజ్జ్వలముగ వెలయంగ సాధ్వ♦సం బనునదియే
గలుగని మది సాల్వేయూ,ఖ్య లలిం జెలువారు శైల ♦ మందెపు డుండుక్.

---

1 నిభృతః ప్రేక్షతే లంకాం దిధక్షన్నివ చక్షుషా - అనియూ. 2 చండాశ్చండపరాక్రమాః-అనియూ. 3 న చ సంవిజతే మృత్యో ర్న చ యుద్ధా ద్విధావతి-అనియూ. 4 పశ్యక్ లాంగూల మపి చ-అనియూ. 5 రమ్యం సాల్వేయపర్వతమ్-అనియూ.

[1]ఆ. బలము మిగుల వెలయు♦నలువదిలక్షల, వనచరేంద్రు లితని♦వశమునందు
నలరుచుండుదురు వి♦హారులన్ వారలు, వారిశౌర్య మెన్న ♦ వశము గాదు.

సీ. ఘనమేఘములు పోలెఁ ♦ గడిఁది శౌర్యంబున నాకాశతల మెల్ల ♦ నావరించి
హరినిచయాంతర♦మందు నిర్జరులలో నింద్రునివిధమున ♦ నెసఁగుచున్న
యీతండు పనసవి♦ఖ్యాతయూథేశుండు; సంగరంబును గోరు♦సకలకీశ
ములయంతరంబునఁ ♦ గలుగునీతనిమహాధ్వని పెక్కుభేరుల♦ధ్వనియుఁ బోలె

తే. వినఁబడుచునున్నయది యదె; ♦ ఘనుని నితని
సంగరంబున మార్కొనఁ ♦ జాల రెవ్వ
రుత్తమంబగు పారియా♦త్రోరుగిరిని
నాశ్రయించిరొ యుండు నీ♦యనఘుఁ డెపుడు. ౮౦౫ 953

క. విను మేఁబదిలక్షల కీ,శనృపతు లీయూథనాథ♦సత్తము నిరతం
బును గొల్చుచుంద్రు వారిని, వనచరు లొగి వేయు వేయు♦బలసి కొలుతుఁ జూ.

క. వననిధితటమున రెండవ,వననిధియుం బోలె వెలసి ♦ భయదం బగుచున్
గనఁబడుచు నుత్సవంబులఁ, దనరెడు బలములను నలరఁ♦దాఁ గనుఁగొనుచున్

[2]చ. కనఁబడువాని యూథపతిఁ♦గా వినతాఖ్యునిగా నెఱుంగు మో
దనుజవిభూత్తమా! యితఁడు ♦ దర్దరపర్వతతుల్యగాత్రుఁడై
వనచరషష్టిలక్షలను ♦ బాహుబలాఢ్యులఁ గూడి సంతతం
బును గలహంబుఁ గోరుచును ♦ బొంగెడు వేడ్క నెసంగుఁ జూడుమా! ౮౩౫

[3]తే. నదులలో నుత్తమంబు ప♦ర్ణాస, దాని
జలము లతిమధురంబు లా♦జలములఁ దమిఁ
ద్రావి తత్తీరసంస్థుఁడు♦దారబలుఁడు
తరమె యీతనివర్ణింప ♦ దైత్యనాథ!. ౮౮ 957

చ. అనికిని నిన్నుఁ బిల్చుచును ♦ నల్లదె క్రోధనుఁ డున్నవాఁడు కీ
శనిచయనాయకుం డతుల♦సత్త్వపరాక్రమ మొప్పువానరుల్
తను వరుసన్ భజింపఁగ ని♦తాంతముదంబున నున్నవాఁడు నూ
వనచరయూథముల్ తగ వి♦భక్తములై తగు వీనిచెంగటన్. ౮౯ 958

క. గైరికవర్ణంబగు తను, వారూఢిగ వెలయ సంగ♦రామోదమునన్
భూరిబలదర్పవనచర,వీరులను దృణీకరించి ♦ వెలసెడు నదిగో. ౮౬ 959

క. అతఁడే గవయుఁడు వనచర,వతంసుఁ డురుతేజ మొప్ప ♦ భాసిలి నీపై
కతిశయకోపంబున రా, సతతము దలపోయుచుండు ♦ సత్త్వము పొంగన్. ౮౬౫

1 ఏతస్య బలిన స్సర్వే విహారా నామ యూథపాః-అనిమూ. 2 ఏష దర్దరసంకాశో వినతో నామ యూథపః-అనిమూ. దర్దరో నామ గంగాసమీపస్థః పర్వతః-అనివ్యాఖ్య. 3 పిబం శ్చరతి పర్ణాసాం నదీనా ముత్తమాం నదీమ్-అనిమూ.

తే. ఇతని దెబ్బదిలక్షల ♦ నెన్నఁదగిన
వనచరులు గొల్చుచున్నారు ♦ తనబలములఁ
గలిసి తా నొక్కఁడే లంక ♦ విఱుచు మొంగ
నట్లుచేయఁగ నున్నవాఁ ♦ డసురనాథ!. ౮౬ 961

ఆ. యూథపతుల వీరి♦యూథపశ్రేష్ఠులు, మారుతాసఁగ నిల్చు ♦ నేరికైన
నలవిగాదు భీతి♦దులు గావహూపులు, వీరిక్రింద భటులు ♦ వేలు గలరు. ౮౭

ఇరువదియాఱవ సర్గము సంపూర్ణము

---

౨౭ - వ సర్గము.

సారణుఁడు రావణునకు సేనాధీశముఖ్యుల నిరూపించుట

క. వనచరు లెవ్వరు శ్రీరాముని కొఱకై విక్రమములఁ ♦ బొంగుచుఁ బ్రాణా
ళిని దాఁపకుందురో నే, వినిపించెదఁ జూచుచుండు♦వీరుల వారిన్. ౧ 963

సీ. ఎవనివాలాగ్రమం ♦ దెప్పుడు పెక్కు బారలపొడవులుగఁ దా♦మ్రంబు లగుచు
సితపీతములు నతి♦శ్వేతంబులునునయి వెంట్రుకల్ మిక్కిలి ♦ వెలసి నిక్క
జలదంబులందును ♦ శక్రచాపాకృతి బహువిధవర్ణముల్ ♦ పరఁగ సూర్య
కాంతులు విలసిల్లు♦గతిఁ బ్రకాశించుచు నుండునో భయద♦కర్ముండు హరుఁడు
తే. వాఁడె యూథపముఖ్యుండు ♦ వీఁడు వోవు
చుండఁగాఁ దోఁక జీరాడు♦చుండు నేల;
వనచరులు నూర్లు వేలుగ ♦ ఘనతరుల
నెత్తికొని లంక నెక్కఁగ ♦ నెసఁగు వేడ్క. ౩ 964

క. హరువెంట వచ్చుచుందురు;, [గురుతేజుం డితఁడు వేయి♦కోట్లకపులతోఁ
బరనగరజయుని నిను సంగరమున గెలువంగ మదిని ♦ గాంక్షించు విభూ!.] ౪

క. వనచరపతియా సుగ్రీవునకున్ హరుసేన లెల్లఁ ♦ బోడిమిగాఁ జ
క్కని సేవకులౌటను నాతనిపంపును దలల భక్తిఁ ♦ దాల్తురు రాజా!. ౫

చ. దనుజవరేణ్య! నీలజల♦దంబుల పోలిక, నల్లనైన యం
జనమువిధంబునన్ నిలిచి ♦ చాలుగ నొప్పెడు భల్లుకంబులన్
గనియెదు గాదె యవ్వి తమ♦కంబున లెక్కిడఁ బూనినన్ దలం
చినను నశక్యమే యనుచుఁ ♦ జిత్తమునందునఁ దోఁపఁ జేసెదున్. ౬ 967

ఆ. సత్యశౌర్య మలర ♦ సాగరాపరతీర
మట్టు గానఁబడెడు ♦ నవ్వి పర్వ
తములయందుఁ దమి వి♦షమ దేశములయందు
నదులయందునుండు ♦ ముదము మీఱ. ౭ 968

క. దనుజేంద్రా! భయదముగాఁ, గనఁబడుభల్లూకము లివి ♦ కడఁగుచు నీపై

కిని వచ్చుచున్నయువి; భీతిని గొలిపెడు నేత్రములను ♦ దీపించి తగన్. ౮

సీ. భయదమై తగినహా♦పంబున నొప్పుచు; నదె వీనియంతర♦మందు మేఘ
జాలముల్ పర్జన్యుఁ ♦ బోలె నయ్యవి తన్ను నెల్లెడఁ గొల్చుచు ♦ నేగుదేర
నలరారునితఁడుధూ♦మ్రాక్షుఁడన్ యూధేశుఁ;డఖిలభల్లూకనా♦యకుఁడునర్మ
దానదీజలములఁ ♦ దమిఁ దీఱఁ ద్రాగుచు ఋక్షవంతంబన ♦ నెసఁగునద్రి

ఆ. వరమునందు నుండు; ♦ గిరినిభాకారుని
నితనిఁ జూడు మదిగొ ♦ యితఁడు ధూమ్ర
నయనుసహజుఁ డగు వి♦నయసమన్వితుఁ డన్న
వంటి రూప మలరు♦వాఁడు సుమ్ము. ౧౦ 970

క. బలమున విక్రమమున నీ,యలఘుఁడు తనయన్న మించు ♦ నసురేశ్వర! యీ
బలశాలి జాంబవంతుఁడు, బలనాయకులందు మేటి♦బలనాథుండౌ. ౧౧ 971

క. గురుశుశ్రూషానిరతుఁడు, పరాక్రమోపేతుఁ డనిని ♦ బాహుబలము ని
ర్భరగతిఁ జూపకయుండఁడు;, వరమతి యీతండు మున్ను ♦ వజ్రికి మిగులన్.

క. సురదానవయుద్ధంబునఁ, బరమసహాయంబు చేసె; ♦ వజ్రియు దానన్
గరుణించి యొసఁగె బహువిధ,వరముల నీతనికి; నితని♦భటు లవి జేయుల్. ౧౨

ఆ. లెక్కపెట్టరాక ♦ మిక్కిలి పెద్దయా,కారములును రోమ♦గణము వెలయ
నగ్నితేజమునను ♦ నలరుచు దనుజపి,శాచసదృశులగుచు ♦ సంతసంబు ౧౩

క. ధరణీధరముల పెద్దశి,ఖరములపై కెక్కి భూరి♦ఘనములవలెనే
పరఁగెడు పృథుశిలలను వే, ధరణిం బడఁద్రోయు భీతిఁ ♦ దాల్పవు మృతికిన్.

క. అనిశం బెగురుచు నున్నటు, గనఁబడుచుం దర్పరను బూని ♦ క్రాలునితఁడు కీ
శనిచయపతి దంభుం డనఁ,గ నొప్పు భటనాథులందుఁ ♦ గడు బల్లిదుఁడౌ. ౧౫

చ. వనచరు లెల్ల నీతనిని ♦ వారక చూచుచు నున్నవార లో
దనుజవిభూ! యితండు బల♦దర్పసమగ్రుఁడు గాన శౌర్యముం
గనఁబడఁ జేసి వాసవు ని♦కాముముదంబును బొంచఁ జేయుచున్
దనరుచు నున్నవాఁడు; విను ♦ దానవనాయక! యొల్లతావులన్. ౧౬ 977

సీ. కపిపితామహుఁడయి♦క్రాలు సన్నాదనుండనుయూథపతి కలఁ♦డతఁడునడుచు
నపు డొకయడుగిడు ♦ నంతలో యోజన దూరమం దున్నట్టి ♦ ధారణీధ్ర
పార్శ్వముం జేరి య♦ప్పట్టున నిల్చునుగాన నంతటివెడ♦లైన తనువు
గలవాఁడు నిలుచున్నఁ ♦ గాయంబు యోజనమంత యెత్తున కేగు♦నట్టు లౌట

ఆ. నిలను నాల్గుపాద♦ములుగల జంతువు,లందు నింతపెద్ద ♦ దరయ నెద్ది
తలఁప, లేదు; వజ్రి ♦ దనుజులతోఁ జేయు,సంగరమున బుద్ధి♦శాలి యితఁడు

చ. దనుజులతోడ మార్కొనుచుఁ ♦ దా నని సేసెఁ బరాజయంబు నీ
ఘనునకుఁ గల్గలేదు; సుర♦కాంతుని బోలును విక్రమించువే

ళను సురగాయకాంగన కే♦ళిన్ దనయుండయి యగ్నిదేవునం
కను జనియించె, నత్తతిని ♦ గల్గిన ఘోరరణాంగణంబునన్. ౨౦ 979

క. సురలకు సాయ మొనర్పఁగఁ, బరమకృపాళుండు వహ్ని ♦ పరికించి మహా
సురహంత నితని బడసెను, వరగంధర్వాంగన మది ♦ వాంఛించి తమిన్.

చ. దనుజవిభూ! యితండు కపి♦శల్లజుఁడై క్రథనుండునాఁగ నొ
ప్పును, ధనదాభిపాలితము ♦ భూధరవర్యము కిన్నరేంద్రసం
ఘనిబిడ మాకుబేరునకుఁ ♦ గమ్రవిహారసుఖప్రదంబునై
తనరుచు జంబువన్ తరువు ♦ తద్దయు నొప్పఁగ నున్న యాహిమా
ద్రిని వసియించుచుండుఁ జము♦తేజము శ్రీయును బొంగుచుండఁగన్. ౨౨

క. అనిమొన నీతఁడు తనుఁ దా, వినుతిం జేసికొనఁ డెప్డు ♦ వింతవనచరుల్
తను వేయికోట్లు కొల్వం,గను వచ్చినవాఁడు తా నొ♦కండే లంకన్. ౨౩

క. పరిమార్పఁ గోరుచున్నాఁ, డుగుకపిబలములను గూడి ♦ యుద్ధతి; నదిగో
పరికింపు మచట యూథే,శ్వరుఁ డొక్కఁడున్నవాఁడు ♦ సత్త్వము పొంగన్.

[1]సీ. శంబసాదనుఁడు రా♦క్షసుఁ డేన్గురూపంబుఁ గైకొని బాధలఁ ♦ గల్గఁజేయ
మునులు కేసరియను ♦ వనచరుఁ గని వానివధియింపఁ బురికొల్పు♦వానినతఁడు
వధియించె దానికిఁ ♦ బరమమునుల్ మెచ్చి శౌర్యశాలిసుతుండు♦జనన మొందు
నట్లు వరం బిచ్చి ♦ రది మొదలుగఁ గోఁతులకు నేనుఁగులకుఁ గ♦లహము వైర
మేర్పడెఁ గావున ♦ నీప్రమాథి యనంగఁ దనరుయూథేశుండు ♦ దానిఁ దలఁచు
[2]కొనుచు గంగాతీర♦మున నుండుగజయూథముల బెదరించుచుఁ♦గలయఁదిరుగు
చుండును శ్రమమొంద ♦ కూరక లీలఁగాఁ బోవుచు వైరులఁ ♦ బొంగడంచు
గిరిగుహాలం దుండి ♦ కరులను జేఁబట్టి గిరులను గిరులచేఁ ♦ గరుల మఱియు

తే. దరువులం గొని గజములఁ ♦ గరులచేత
దరువులను గొట్టుచుండు; యూ♦థపతి యితఁడు
గంగచెంతను; సుందర♦త్న్యాధరోప
మ మగునట్టి యుశీరబీ♦జ మను గిరిని. ౨౭ 984

క. సురలోకంబున శక్రుని, కరణిన్ విహరించుచుండుఁ ♦ గపివీరులు వా
నరవరు నీతనిఁ బదికో,ట్లు రహిన్ సేవించువార♦లు దనుజనాథా!. ౨౮ 985

చ ఉరుతరవిక్రమాఢ్యులయి ♦ యొప్పుచుఁ బూన్కి తగంగఁ దృప్తులై
నిరతము సింహనాదముల ♦ నింగిని నింపుచు సద్బలాఢ్యులై
వరమతులై చెలంగు గుహ♦వానరవీరుల కెల్ల మేటియై
పరఁగు నితండు సంతతము ♦ బాహుబలాఢ్యుఁడు సుమ్ము రావణా!. ౨౯ 986

---

1 ఇందలికథ వ్యాఖ్యయం దున్నది మూలమున సంగ్రహముగ నున్నయిందలి యుపాఖ్యానము వ్యాఖ్య ననుసరించి వ్రాయఁబడిన దని యెఱుంగఁదగు. 2 గజాన్ యోధయతే వ్యాళాన్ గిరిం శైలాన్ మహీరుహాన్-గజైః వ్యాళాన్ వృక్షైర్గజాంశ్చ హంతీ త్యర్థః-అనివ్యాఖ్య.

[1]క. అనిమొన నీతని గెల్వం, గను సాధ్యముగాదు ♦ వాత♦కంపితమేఘం
బును బోలి చెలఁగునీతనిఁ, గనుఁగొనుచున్నావు గాదె ♦ కర్బురనాథా!. ౩౦

చ. వనచరవీరవాహిసిని ♦ వాతసముద్ధతరేణుజాల మొ
య్యన నరుణాభమై పరఁగి ♦ యంతట నొక్కట నావరించి మిం
చినయది వేగ మొప్ప నిటఁ ♦ జేరఁగవచ్చుటఁ జేసి యీయని
కిని గన భీతిదం బగును ♦ గేవలశక్తియుతంబునై తగున్. ౩౧½ 988

సీ. అసితముఖంబుల ♦ నతిభయదంబులై ఘనబలంబులఁ గూడి ♦ క్రాలుచున్న
లలితగోలాంగూల♦ములు సేతుబంధనమును గాంచి సంతోష♦మునను గోటి
సంఖ్యలుగాఁ గూడి ♦ సత్వరంబుగ నేగఁజాలి గోలాంగూల♦సత్తముఁడగు
నట్టి గవాక్షు యూధ♦ధాధిపునిం జుట్టుకొని విక్రమమున లం♦కను హరింప
తే. వచ్చుచున్నవి చూడుమా ♦ వసుమతీధ
రమున నెద్దానియందుఁ గా♦మముల నొసఁగఁ
జాలి, పుష్పోత్తమట్పగ♦సమితిఁ గూడి
యున్న ఫలవృక్షములు మించు♦చున్నయవియొ. ౩౩½ 989

చ. సరసిజబంధు వేశిఖరి♦సన్నిధిఁ దత్సుహేమవర్ణుఁడై
దిరుగుచు నుండునో, మఱియు ♦ దివ్యమృగాళి శకుంతరాజి యే
ధరణిధరాంతికంబునను ♦ దాని రుచిం గని యట్టికాంతిచేఁ
దిరుగుచునుండునో తమిని; ♦ దివ్యమునీంద్రులు యోగసక్తులై. ౩౫ 990

ఆ. దేనిసానువులను ♦ దేజరిల్లుచు నుండి
దాని విడువ మదినిఁ ♦ దలఁపకుండు
వారో, ఫలయుతంబు♦లై రహిఁ గామాళి
నీయఁ జాలు ఫలము ♦ లెపుడు తనర. ౩౬ 991

క. తరువులు తేనియ లొప్పఁగ, ధరాధరమునందు నెందుఁ ♦ దద్దయుఁ గలవో
సురలకు నావాసంబై, పరఁగెడు నామేరు వనెడు ♦ పర్వతమందున్. ౩౬½ 992

[2]క. హరిపతిముఖ్యుండగు కేసరి యాతఁడు తిరుగుచుండు ♦ సంతతమును నం
దరసిన నఱువదివేలు శిఖరు లున్నవి రమ్యములును ♦ గనకమయములున్.

[3]క. అనఘా! రాక్షసులం దీ, వనుపముఁడవుగాఁ జెలంగు♦నప్పగిదిని వా
నినడుమ ముఖ్యతమంబౌ, ఘనగిరి మేరువు చెలంగుఁ ♦ గాంచనమయమై.

సీ. అందుఁ బింగళవర్ణు♦లగువారు శ్వేతాంగములఁ దగువారును ♦ లలితతామ్ర
వర్ణాస్యముల్ గల♦వారును, మధుపింగళచ్ఛాయలఁ దగి చె♦లంగువారు

1 వాతేనే వోద్ధతం మేఘం యమేన మనుపశ్యసి-అనిమూలము. 2 షష్టిర్గిరిసహస్రాణాం రమ్యాః కాంచనపర్వతాః-అనిమూ. 3 తేషాం మధ్యేగిరివర స్త్వమి వానఘ రక్షసామ్-అనిమూ.

వాఁడికోఱలుగల♦వారును, నఖరాయుధులునైన యీకపు ♦ లెలమిమిగుల
నాపర్వతవరంబు♦నందు వసింతురు దంష్ట్రిచతుష్కముల్ ♦ తగఁ జెలంగు

తే. సింహముల రీతి, దగ్గఱఁ ♦ జేరరాని
వ్యాఘ్రములభంగి, వీరలు ♦ వఱలుచుంద్రు
వహ్నివలెఁ జాల నుగ్రులై ♦ భయదగరళ
యుక్తఫణులట్లు క్రోధంబు ♦ లొప్పుచుండ. ౪౦॥ 995

క. ఘనదీర్ఘవాలములు తగ, ననుపమమదదంతినికర ♦ మట్టు లలరుచున్
ఘనపర్వతాంగు లగుచున్, బెనుజలదములట్లు ధ్వనులు ♦ వెలయుచు నుండన్.

తే. వృత్తపింగళరక్తాక్ష♦భీషణులయి, భీతికర దేహులయి యతి♦భీషణగతు
లొప్పఁ గంఠరవంబు న♦త్యుగ్ర మగుచు, వినఁబడంగఁ జెలంగెదు♦వీర లిపుడు.

క. *మనలంకాపురి మర్దింప నున్నయట్లున్నవారు; ♦ పరమభుజబలం
బున వీరినడుమ నదిగో, వనచరపతి శతవలి యను♦వాఁడు చెలంగున్. ౪౩

క. బలశాలి వీర్యశాలియు!, నిలాతలమునందుఁ గీర్తి♦యొనఁగు నితనిపే
[illegible]నుతి యితఁడు విజయము, గలుగం దలపోయుచుండుఁ♦గలకాలంబున్.

క. అనిశము రవి నర్చించును;, వనసేవలతోడ నొకఁడె ♦ తా నీలంకన్
వనధిం గలుపన్ జూచును, దనుజేంద్రా! యితఁడు శూర♦తల్లజుఁడు సుమీ.

తే. పౌరుషంబును మాత్రమే♦పట్టున విడు
వనియె తగువాఁడు బలశాలి ♦ ప్రకటవిక్ర
మాఢ్యుఁ డగు, రామునకు హిత ♦ మాచరించు
పట్టునం బ్రాణముల లెక్క♦పెట్టఁ డితఁడు. ౪౫॥ 1001

తే. నలుఁడు నీలుండు గజగవా♦క్షులు గవయుఁడు
దనుజనాయక! యూథేశు ♦ లనఁగ నొప్పు
వార లొక్కొక్కనికి నిందు ♦ ధీరులైన
భటులు పదికోట్లు చుట్టును ♦ బలసియుంద్రు. ౪౬॥ 1002

క. దనుజేశ! వింధ్యపర్వతమున నుండిన తీవ్రవేగ♦ముల నొప్పిన యీ
వనచరు లనేకు లగుటన్, వినుతించుచు లెక్కపెట్ట ♦ వీలుపడదు సూ!. ౪౭

చ. దనుజవరేంద్ర! వానరులు ♦ ధాత్రి క్షణంబునఁ బర్వతాళితోఁ
గనుఁగొనుచుండఁ బూర్ణముగఁ ♦ గాల్ప సమర్థులు సుప్రభావులై
ఘనగిరితుల్యదేహులయి ♦ క్రాలుచు నుందురు పర్వతంబులం
గొని యవలీల నవ్వలికిఁ ♦ గొంకక వైవ వలంతులే సుమీ!. ౪౮॥ 1004

ఇరువదియేడవ సర్గము సంపూర్ణము.

---

* నామ్నాం పృథివ్యాం విఖ్యాతో నామ్నా శతవలీతి యః-అనిమా.

౨౮ - వ సర్గము.

రావణునకు శుకుండు మఱికొందఱు వానరుల వర్ణించి చెప్పుట.

క. సారణుఁ డీరీతినిగా, నా రావణునకు వచింప ♦ నంతయు విని యా
వీరకపీశ్వరచరితం, బాహ్లాధిక నెల్లఁ జెప్ప ♦ నాత్మఁ దలఁచుచుఁ. ౧ 1005

క. దనుజేంద్రునితో శుకుఁ డి, ట్లనియెను బలములను జూపి; ♦ యుల్లవిగో భీ
తిని గొల్పు కపిబలంబులు, ఘనను త్తద్వీపములట్లు♦గాఁ జూడఁగనై. ౧౹

ఆ. [1]గాంగతటమునందుఁ ♦ గలమఱ్ఱివృక్షంబు, లట్లు, తుహినశిఖరి♦యందు మద్ది
తరువు లున్నయట్లు ♦ గురుతరకాయంబు, లమరఁ జెలఁగుచున్న♦వరసితి గద!.

క. వనచరులఁ వీరిని మార్కొని నిల్వఁ దరంబుగాదు ♦ కోరినచందం
బున రూపములం దాల్తురు, వినుతింపం దగినబలము ♦ వీరికి నుండుఁ. ౨౹

క. [2]దనుజేంద్ర దైత్యతుల్యులు, ననిమొన నిర్జరులఁ బోలి ♦ యద్భుతశౌర్యం
బునఁ బొల్తురు; కడువేగం, బును గాంచినవారు దనుజ♦పుంగవ! కంటే. 3

సీ. విను! వీరు తొమ్మిది♦వేలకోట్లుగ నైదు వేలకోట్లుగ; నేడు♦వేలకోట్లు
గను, శంకు వేలశం♦ఖములుగ బృందశతములుగ నున్నారు; ♦ దనుజనాథ!
సుగ్రీవునకు మేలు ♦ సొంపుగఁ జేయంగఁ దలఁచుచుఁ గిష్కింధ♦నెలమినతని
తోఁగూడి సతత ముం♦దురు; దేవగంధర్వజనితులు మఱియును♦జన్మమున నె

తే. కామరూపులు నగుదురు; ♦ కమ్రరూప
వయసులం దసమానులౌ ♦ వారి నిరువు
రను దమిం జూచుచున్నావె! ♦ రాక్షసేంద్ర!
వారు మైందుఁడు ద్వివిదుఁడుఁ ♦ వారు సుమ్ము. ౩౹ 1010

క. [3]అని వీరిసాటిసేయం, గను దగువాఁ డెవఁడు లేఁడు; ♦ కవు లిద్దఱు వీ
రనఘులు వనరుహజనిపం,పున నమృతముఁ ద్రావినారు♦పొంగెడు కాంక్షఁ.

క. పెనుతేజంబున నీలం, కను దారే పాడు సేయుఁ♦గాఁ గోరుచు నో
దనుజేంద్ర! యున్నవా రీ, వనచరవీరులకుఁ బార్శ్వ♦భాగమునందుఁ. ౭౹

ఆ. అద్రితుల్యదేహు♦లగు పదికోట్లసద్భటులు బలిసియున్న♦వారు వీరు
పర్వతములభంగిఁ ♦ బటుదేహములు తగఁ, గనుచునున్నవారు♦మనపురమును.

ఆ. [4]సుముఖదుర్ముఖు లను ♦ జొక్కపువీరులు
మృత్యుసుతులు తండ్రి ♦ మించువారు;
మదగజంబుభాతిఁ ♦ బొదలుచు నిలుచున్న
వనచరేంద్రు నతని ♦ గనుదు గాదె?. ౮౹ 1014

---

1 న్యగ్రోధా నివ గాంగేయాన్ సాలాన్ హైమవతా నివ-అనిమూ. ఇచట సాలశబ్దము నకు మద్దిచెట్టని యర్థము చెప్పవలెను. ''సాలే తు సర్జకార్శ్యాశ్వ కర్ణకా స్సస్యసంవరః'' అని యమ రము 2 దైత్యదానవసంకాశాః - అనిమూ. 3 బ్రాహ్మణా సమనుజ్ఞాతా వమృత ప్రాశినావుభౌ-అని మూ. 4 మృత్యుపుత్రౌ పితు స్సమౌ-అనిమూ.

క. వనచరుఁ డీతఁడు కోపిం, చిన సంద్రమునైనఁ గలఁగఁ ♦ జేయు నితండే
మనపురికి వచ్చి సీతను, గని నీతో మాటలాడి ♦ గదలి చనియె నృపా!. ౯౫
క. [1]మును చూచినావు మరలం, జనుదెంచిన యితనిఁ గనుము ♦ సారభుజుండై
తనరెడు కేసరి యనఁ జను, వనచరునకు క్షేత్రజుఁ డనఁ ♦ బరఁగు సుతుండా.
క. తొలికొడు కితఁడు వాయువు, వలనన్ జనియించె నన్న ♦ వార్తగలదు నృపా!
యిలలో హనుమంతుం డని, పిలుతురు సజ్జనులు వీనిఁ ♦ బృథుబలమహితున్.
క. [2]వననిధి దాఁటిన దితఁడే, తనయిచ్ఛకుఁ దగినయట్టి ♦ తనువు ధరించున్
వనచరవరుఁడై బలమున మిక్కిలి వెలసి రూప♦మున సన్నుతుఁడై. ౧౧౫
ఆ. ఎల్లతావులందు ♦ నేగంగఁ జాలిన, జనకుఁడైన యనిలు♦చందమునను
నడ్డగింపరాని♦దా గతి గల్గియు, సకలకార్యములను ♦ జక్కఁ జేయు. ౧౨౫
క. మును బాల్యంబున నీతఁడు, చనుబాలకు నానఁగొనుచు ♦ సమధికమా క్షు
త్తున బాధితుఁడై యుదయిం,చునర్కునిం జూచి సు*హిత♦శౌరత్వమునన్.
క. ఆఁకలి యుడుగక యున్నది, నా కిత్తఱిఁ గాన ఖచర♦నాయకు భానున్
జేకొని భక్షించెద నిఁక, నాఁకలి దీరంగ ననుచు♦నాత్మఁ దలఁచుచున్. ౧౮
క. [3]త్రిసహస్రయోజనంబులు, వెస మేరువునుండి డిగ్గి ♦ విబుధర్షుల క
ట్లసురులకు ననాధృష్యం, డసమాకారుండునైన ♦ యర్కునికడకున్. ౧౮౫
ఆ. చనుచు నతని తేజ♦మున కోర్చ్చి చెంతకు
నరుగఁజాల కుదయ♦గిరిపయిఁ బడె
దృఢహనువులు వెలయఁ ♦ దేజరిల్లెడు నీతఁ
డచటి యశ్మతలము♦నందుఁ బడఁగ. ౧౯ 1023
క. హను వొకటి సుంత చెదరెను, హనుమంతుం డనెడు నామ♦మలరె నితని కం
దున; నాప్తవాక్యమున నీ,తనివార్త నెఱింగినాఁడఁ ♦ దథ్యం బిదినృపా!. ౧౬౫
క. బలరూపసుప్రభావం, బులు వీనికి నిట్టి వనుచుఁ ♦ బొగడంగా నా
కలవియె గా దొకఁడే యితఁ, డరయక తేజమున లంక ♦ యంతయు నిపుడే.
క. పరిమార్పఁ గోరుచున్నాఁ, డరయుము దనుజేంద్ర! హనుమ♦యంతికమున భీ
కరమూర్తి శౌరవర్యుఁడు, పరఁగుఁ గదా యతనిఁ జూడు ♦ పద్మనిభాక్షున్.
సీ. ఇక్ష్వాకువంశ్యుల ♦ కెల్లరకును మేటి యతిరథవర్యుఁడై ♦ యలరుఁ జుమ్ము
విఖ్యాతమే గద! ♦ విక్రమ మితనిది ఖరవధాదుల చేత ♦ క్ష్మాతలమున

---

1 జ్యేష్ఠః కేసరిణః పుత్రో వాతాత్మజ ఇతి శ్రుతః-అనిమూ. కేసరిణః పుత్రః తస్య క్షేత్రజః పుత్రః-అనివ్యాఖ్య. 2 బలరూపసమన్వితః-అనిమూ. * "హి" యనునది గాయత్రిపదునాఱవయక్షరము. 3 త్రియోజనసహస్రం తు-అనిమూ. త్రియోజనసహస్రమిత్యనేకయోజనసహస్రోపలక్షణం-అనివ్యాఖ్య. భూమికిఁ బైని లక్షయోజనదూరము దుండఁగా మూఁడు వేలయోజనములని చెప్పుట యసంగతము కాదా యనునాక్షేపమున కిదిసమాధానము కావుట్టి తెనుఁగున నిది చేర్పఁబడలేదని యెఱుంగునది.

ధర్మ మీతనియందు ♦ నిర్మలస్థితిఁ గాంచుఁ గాని చలింప దెక్కరణిన్నైన
నెవ రెంతచెప్పిన ♦ నితఁడు ధర్మంబును దాఁటి వర్తింపఁడు ♦ దానవేంద్ర!
తే. వేదములను బ్రహ్మాస్త్రంబు ♦ వీరుఁ డితఁ
డెఱుఁగు వేదజ్ఞులం దితఁ♦డే యధికుఁడు
బాణములచేత సంబర♦వస్తువులను
గూల్పఁగలఁ డద్రులను గూడఁ ♦ జీల్పఁగలఁడు. ౨౦ 1027
క. వినవయ్యా! పెనుక్రోధము, గనుపట్టునొ మృత్యువువన ని♦కామ మితనియం
దును జూడఁబడెడునట్టులె, ఘనపౌరుష మింద్రురీతిఁ ♦ గనఁబడు మిగులన్.
క. భూనాయకవర్యుండనఁ, గా నెగడిన యితనిసాధ్వి ♦ క్ష్మాపుత్రి జన
స్థానమునుండి తెచ్చితి, వానృపుఁడే యితఁడు రాముఁ ♦ డసురాధీశా!. ౨౨
క. [1]అని సేయఁగ నీమీఁదికిఁ, జనుదెంచుచు నున్నవాఁడు; ♦ [2]జాంబూనద ను
గ్నని గాల్ప నున్న తెఱఁగునఁ, దనుకాంతి చెలంగ రాము♦దక్షిణదిశలోన్.
ఆ. [3]అతివిశాలవక్ష♦మమరఁ దామ్రాక్షుఁడై, యుంగరములుగాఁగ♦నొప్పి నల్ల
నైన కురులు తనర♦నలరువానిం జూడు, మితఁడె లక్ష్మణుం డ♦హీనబలుఁడు.
క. శ్రీరామునకుం దమ్ముం, డారయఁగాఁ బ్రాణమట్టు♦లన్నకుఁ బ్రియుఁడై
కోరిచరించును నాతని, చేరువ నయయుద్ధములను ♦ జెందునిపుణతన్. ౨౪
ఆ. సకలశాస్త్రములను ♦ జక్క నెఱుంగును
బగఱఁగాంచి యోర్వఁ♦బట్టఁ జాలఁ
డనిని దుర్జయుఁడు జ♦యమును గాంచును బరా
క్రమము వెలయఁ బొలుచు ♦ సుమతి గలిగి. ౨౫ 1033
క. రామునకుం గుడిభుజ ము, ద్దామబలాఢ్యుండు బయటఁ♦దగు ప్రాణము నా
రామునకుఁ దగును నసువుల, నేమాడ్కిన్ దాఁపఁడనిని ♦ సీతఁ డతనికై.
క. దనుజుల నందఱ నొక్కఁడె, యనిమొన వధియింపనలయు♦నని యున్నాఁడో
దనుజేంద్ర! యితఁడు శ్రీరా,ముని సవ్యక్షితిని దనుజ♦ముఖ్యులు గొలువన్.
క. [4]నిలుచున్నవాఁడె తేజము, వెలయంగ విభీషణుండు ♦ వితతభవద్రా
జ్యలలితలక్ష్మికి నాథుఁడు, తలఁపన్ శ్రీమంతుఁ డగుచు ♦ ధరణి నసముఁడై.
ఆ. సార్వభౌముఁ డగుచు ♦ జననుతిఁ గాంచిన
రాముఁడే త్వదీయ♦రాజ్యమునకు
మనవిభీషణునిని ♦ మమత రాజును జేసెఁ
గాన నతఁడు శౌర్య ♦ మూని కడఁక. ౨౭ 1037

1 స ఏష రామ స్త్వాం యోద్ధుం రాజన్ సమభివర్తతే-అనిమూలము. ఇటమూలమున వర్త
మానకాల ముపయోగింపఁబడినది గానఁ దెనుఁగున నట్లే యుపయోగింపఁబడినదని తెలియందగు.
2 శుద్ధజాంబూనదప్రభః-అనిమూ. 3 నీలకుంచితమూర్ధజః-అనిమూ. 4 రక్షోగణపరిక్షిప్తో రాజా
హ్యేషవిభీషణః-అనిమూ.

క. అని సేయు నిన్ను మార్కొ, నఁ, జనుదెంచుచు నున్నవాఁడు; ♦ క్ష్మాపతికిని నీ
యనుజునకు నడుమఁ బర్వత, మన నిశ్చలుఁడగుచు నున్న ♦ యతనిం గంటే!.

క. వనచరముఖ్యాధ్యక్షుం, డనఁబడు సుగ్రీవుఁ డీతఁ ♦ డని నపజయమున్
గనఁ డెప్పుడు తుహినాచల,ము నిఖిలగిరులందుఁ దాన ♦ ముఖ్య మగుగతిన్.

తే. యశమునను దేశమునను జ్ఞా♦నాభిజాత్య
ములను బుద్ధిని నెల్లకోఁ♦తులను మించి
వెలుఁగుచున్నాఁడు; ప్రాకార♦వితతిదుర్గ
మద్రిదుర్గమునై యల♦రారి మఱియు. ౩౦ 1040

క. వనవృక్షపరివృతంబై, ఘనశైలగుహాకృతిగను ♦ గన్పడు కిష్కిం
ధను మంత్రియూథపులతో,ననిశము పాలించు చుండు ♦ నందు వసించున్.౩౧

క ఇతనిగళంబునఁ గనుమా, శతపత్రశతాస్పదమగు ♦ చారుకనకమా
లతగున్ సురనరులకు న,ద్భుతముగఁ గనవచ్చు నదియుఁ♦బోలుచున్ మిగులన్.

ఆ. విజయలక్ష్మి యందు ♦ విలసిల్లు గావున-
దీని దాల్చునట్టి ♦ వాని కెందు
నపజయంబు గలుగ ♦ దనిని రాముఁడు వాలిఁ
జంపి కనకమాలఁ ♦ జారుతరము. ౩౨ 1043

క. కనకాంగిఁ దార, శాశ్వత, వనచరరాజ్యంబు నొసఁగె ♦ భానుసుతున కీ
యనఘునకు; దానవేంద్రా', విను శతలక్ష లగుఁగోటి ♦ విద్వన్నుతమై ౩౩౪

క. శతకోటిసహస్రంబులు, క్షితి శంఖ మనంగ రూఢిఁ ♦ జెల్లు నవియున్
మఱియుతులు శతసహస్రము,లు తగు మహాశంఖ మని ప♦లుకుదురు రాజా!.

సీసమాలిక:—

అవి నూఱువేలైన ♦ నగు బృందసంజ్ఞకం బవి నూఱువేలైన ♦ నగును జుమ్ము
పృథివియందును మహా♦బృందమునా నవ్వి శతసహస్రములైన♦సంజ్ఞఁ బద్మ
బద్మము,నా నవ్వి ♦ పరిగణింప సహస్రశతములైనచో ♦ సాధువినుతిఁ
గాంచు మహాపద్మ♦కంబను సంజ్ఞను, నవి నూఱువేలైన ♦ నగును ఖర్వ
మవి నూఱువేలైన ♦ నగును మహాఖర్వ మవి నూఱువేలైన ♦ నగు సముద్ర
మవియునన్నియైన♦నగునోఘమనుసంజ్ఞ యవి నూఱువేలైన♦నగు మహౌఘ
మీరీతి దనుజేంద్ర! ♦ యెల్లసైన్యములకడ వేలువేలుగాఁ ♦ గడిఁదిబలము
లలరును నూఱుకో♦టులు నూఱుశంఖముల్ శతదశమితమహా♦శంఖములును

తే.బృందశతములు మఱిమహా♦బృందదశశ
తములు, శతపద్మములు, సహ♦స్రముగ నలరు
నమ్మహాపద్మములు విను ♦ మల్లై నూఱు
ఖర్వములును సముద్రముల్ ♦ గలవు నూఱు. ౪౧ 1046

తే. అట్టి నూఱు మహౌఘంబు ♦ లవ్విధముగ
నొక్కకోటిమహౌఘంబు ♦ లురునముద్ర
మట్లుగ నపారమై చూడ ♦ నలవిగాక
వెలయు సేనలఁ గూడి వి♦భీషణుండు. ౮౨ 1047

క. తనసచివులతో సేనల, వినుతింఁ గను రీతి నడప ♦ భీషణబలముల్
తనుఁ గొలువ విక్రమంబున, ననుపముఁడై వనచరేశుఁ ♦ డదె నినుఁ దాఁకన్.

క. చనుదెంచుచున్నవాఁ; డో, దనుజేంద్రా! మండుచున్న ♦ దారుణఖచరం
బన, వచ్చుచున్న యీబల, మును గాంచుచు మనకు విజయ♦ము గలుగురీతిన్.

క. అరిజనులచేత నపజయ, మురుసంగ్రామమునఁ గలుగ♦కుండునటులు గాఁ
బరమప్రయత్నమును ని, త్తరుణంబునఁ జేయఁబంపుఁ ♦ దగువారి విభూ!. 1050

ఇరువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౨౯ వ సర్గము.

{ రావణుఁడు శార్దూలాదిచారులను బంపుట. వారు పట్టుపడి విడిపింపఁబడి మరల లంకకు వచ్చుట. }

క. హరియూథపతుల నంచలఁ, బరికించుచు రామభద్రు♦పార్శ్వంబున సో
దరుఁడైన విభీషణుఁ డా, దరమునఁ జెలువారుచుండ ♦ దనుజేంద్రుఁ డోగిన్.

క. కని రామునికుడిబుజమై, యనివారితవీర్యశాలి ♦ యగు లక్ష్మణు, భీ
తిని గల్గఁ జేయువిక్రమ,మున నొప్పుచు సర్వకపివి♦భుండగు నినజున్.౨ 1052

[ఆ. గజుని, మైందు, ద్వివిదు, ♦ గవయు, గవాక్షుని
వాలిసుతుని, వీర ♦ వంతు, హనుమ,
దుర్జయుఁడుగ నినిని ♦ దోఁచెడు జాంబవం
తుని, సుషేణుఁ, గుముదు♦ని, నలు నీలు.] 1053

. కనుఁగొని సుంత భీతి మదిఁ ♦ గాంచియు వైరుల మించి యున్ననా
దనుజుల సారణున్ శుకుని ♦ దద్దయుఁ గోపము నొంది వార్తచె
ప్పిన తరువాత వీరు లని ♦ ప్రీతిని బొందక క్రూరవాక్కులన్
గనుఁగొనుచున్ వచించి వ్యథఁ ♦ గాంచఁగఁ జేసెను వారి నెంతయున్. 3

ఆ. *తనకు మ్రొక్కి భక్తిఁ ♦ దల వాంచి యున్నయా
శుకుని సారణునిని ♦ జూచి క్రుద్ధను
బలుకుఁ దొట్రిలంగఁ ♦ బడఁ గ్రూరవాక్కుల
నిట్లు పలికె దాన♦వేశ్వరుండు. ౮ 1055

* ఈపద్యార్థము పైపద్యార్థమునే పోషించును. మూలమం దిట్లే యున్నది కాన ప్రాఁబడియె నని యెఱుంగఁదగు.

తే. నిగ్రహానుగ్రహములను ♦ నేర్పు మెఱయఁ
జేయఁగ సమర్థుఁడై యున్న ♦ క్షితిపునకును
నతని చెంతను జీవించు ♦ నట్టి సచివు
లిట్టు లప్రియములఁ జెప్ప ♦ నెపుడు దగదు. ౫ 1056

*క. మనకుం బ్రతికూలురెయ్యె, యని సేయఁగ నెత్తివచ్చు ♦ నరులను మీరి
ట్లనవసరముగా సంగరమున గాదిని వినుతి సేయఁ ♦ బోలునె ? తగునే ?. ౬

తే. రాజనీతిని దెల్పుశా♦స్త్రంబునందు
సారభూతంబుగా నుండఁ ♦ జాలు భృత్య
కృత్యముల మీర లించుకే ♦ నెఱుఁగ లేక
యున్నవార లిట్లుండుట ♦ యెన్నిచూడ. ౭ 1058

తే. పెద్దలయి శాస్త్రనీతులఁ ♦ దద్దయుఁ దమఁ
దెలుపు గురువుల మీరలు ♦ గొలుచునదియు
వ్యర్థమే, చాలకాలంబు ♦ నమలగురువుఁ
గొలిచియున్న నజ్ఞాన మె♦ట్టు లగు ననిన. ౮ 1059

చ. నిరుపమనీతిశాస్త్రముల ♦ నేర్చిన నందలియర్థభంగులం
గరమెఱుఁగంగ లేదు; కల♦కాలము జ్ఞానమహాభరంబునుఁ
శిరమున మోయువారలకుఁ ♦ జేకురు దానిప్రయోజనంబు క
ర్బురవర ! యట్టివారలకు ♦ బుద్ధిఁ గనంబడకుండు నద్దియుఁ. ౯ 1060

ఆ. ఇట్టి మూర్ఖసచివు ♦ లే వేళఁ గొల్చుచు,నుండ నున్న నేను ♦ నుగ్రరిపుల
చేత నెపుడొ మృతిని ♦ జెందఁగఁ దగువాఁడ,నైన బ్రదికినాఁడ ♦ నావిధికృప.

క. అనుశాసించితి నని జిహ్వను వాక్యము దాఁటినఁ శు♦భంబు, సుభముఁ
నెనువెంటఁ గలుగుఁ గద మీ,రనూనపరుషోక్తు లాడి♦నందుల కి(?)డే. ౧౧

తే. చావు దప్పదు మన కను ♦ సాధ్వసంబు
గలుగలే దేలొకో మీకుఁ ♦ గాననమున
దావవహ్నిని జిక్కిన ♦ తరువులైన
నిలువఁగా వచ్చు నృపదోష♦ముల నొనర్చి. ౧౨ 1063

క. ఈతఁడు శిక్షార్హుం డని, యేతఱి నిర్ణయము తగునో ♦ యేర్పడ నపుడే
యాతఁ డపరాధిమృత్యువు,వాఁతం బడుఁ గాని క్షితిని ♦ బ్రదుకఁడు సుండీ!.

చ. అరిజనపక్షముం బొగడు♦నట్టి దురాత్ముల వీరిఁ జంపుదుఁ
ద్వరపడియైనఁ బూర్వము హి♦తం బొనరించిరి వీరు నాకు ని
త్తరుణమునందు నయ్యది క్రు♦ధఁ మృదుతం గనఁ జేసె నమ్మదిఁ
బరఁగుటఁ గానఁ గాచితిని ♦ బ్రాణము లిచ్చితి వీరికిం గృపఁ. ౧౧ 1065

* ఉభాభ్యాం సదృశం నామ నక్తుమప్రస్తవే స్తవమ్=అనిమా. అప్రస్తవే=అనవసరే, అనివ్యాఖ్య.

క. స్థానభ్రష్టులు గం డో,దానవులారా! చనుండు ♦ తటుకున నిచటన్
గానఁబడఁ గూడ దిఁక మీ,రానాఁ డొనరించినట్టి ♦ యాయుపకృతికిన్.

క. మనసు దయం గనుటన్ మిము, సునిశితఖడ్గాభిహతిని ♦ స్రుక్కింపక పో
మ్మనితిని; గృతఘ్నులగు మీ, రనిశము నాయెడల మైత్రి ♦ నందనికతనన్.

[1] తే. విడిచిపెట్టుటయే మీకు ♦ బెడిదపుమృతి
వంటిదే యగు, నన విని ♦ వారు లజ్జ
నొంది జయ జయ శబ్దంబు ♦ లొప్ప నతనిఁ
బొగడి యటనుండ కేగిరి ♦ తగుజవమున. ౧౩౪ 1068

క. అంతట నాదనుజేంద్రుఁడు, చెంత మహోదరుని గాంచి ♦ శీఘ్రమె యిట క
త్యంతనృపనీతివేత్తల, నెంతయు మతిమంతులగుచు ♦ నెసఁగెడువారిన్. ౧౩౫

క. చారుల రప్పింపుము నాఁ,గా రావణునాజ్ఞను గొని ♦ కడువడి నతఁడా
చారులఁ బిల్వఁగఁ బంపెను, వారును రాజాజ్ఞఁ బూని ♦ వచ్చిరి వడిగన్. ౧౩౬

చ. కరముల దోసిలించి రిపు♦కాలుని వాని జయాశిషంబులన్
బరినుతి సేసి కొల్వునకు ♦ వచ్చితి మే మని విన్నవించి; రా
సురరిపు వం భక్తులును ♦ శూరులు మైత్రికిఁ బాత్రులున్ రిపూ
త్కరమునకు భయంపడని♦ధైర్యసమగ్రులునైన చారులన్. ౧౩౭ 1071

చ. కనుఁగొని పల్కె; మీరిపుడె ♦ క్ష్మాపతియొద్దకుఁ బోయి యందు నా
తనివ్యవసాయ మెట్టిదొ ని♦తాంతము తెల్పఁ బరీక్ష సేయుఁ డా
తనితగు నిశ్చయంబు గనఁ ♦ దద్దయు నల్పమెయైన భీతి నొం
దునటులు సేయఁగాఁదగును ♦ దోడనె, యాతనిసమ్ముఖంబునన్. ౧౩౮ 1072

[2] సీ. సచివులెవ్వరొ యుందు♦సతతంబు నంతరంగులుగాఁగఁ బ్రీతితోఁ♦గలిసితిరుగు
వారుగా నున్నట్టి ♦ వారలెవ్వరొ చక్కఁ బరికింపుఁడీ! యట్టి ♦ వారలందు
భేదంబు గన్పడ ♦ భేదింత మెల్లన; రాముఁ డేరీతి ని♦ద్రను దగంగ
ననుభవించునొ యొంటి ♦ నతఁడు నిద్రించునా జాగరూకుండయి ♦ సకలపరిజ
తే. నావృతుండయి యుండునా; ♦ యాతఁ డొంటి
నిదురఁ గనునేని యనిని చే♦యఁ దగుఁ జింత
గనుచు మేల్కొని యుండినఁ ♦ గడువడిఁ బయిఁ
బడి వధింపఁగ వచ్చును ♦ బ్రతిభ మెఱయ. ౧౩౯ 1073

1 రావణం జయశబ్దేన ప్రతినంద్యాభినిస్సృతా-అనిమూ. 2 మంత్రిష్వభ్యంతరా యేఽస్య ప్రీత్యా తేన సమాగతాః, కథం స్వపితి జాగర్తి కి మన్య చ్చ కరిష్యతి-అనిమూ. దీనికి వ్యాఖ్యానమున నున్నయర్థ మంతయు నిట వ్రాయఁబడినదిగాని సొంతకల్పన మిసుమంతయుఁ జేయఁబడలేదని యెఱుంగనగు.

ఆ. ఇంక నేమి చేయ ♦ నెంచుచు నున్నాఁడొ
పట్టణమును నిపుడె ♦ ముట్టడించు
నొక్కొ? జాగుసేయ ♦ నూహించుచున్నాఁడొ
మాఱువేషమును ♦ మహితగతుల. ౧౯ 1074

క. చని మీరు నేను జెప్పిన,పను లన్నియు నేర్పుమీఱ ♦ బాగుగ నొనరిం
చి నిజము గనుఁగొని రావల,యును; బండితులైన రాజ ♦ లోకవిధమునన్.

క. చారులమూలంబునఁ దమ,వైరులవిధముల నెఱింగి ♦ బవరంబున సర్వ
ల్వారంభములను జేసియు, వారల నోడింతు రనుచుఁ ♦ బలికిన నంతన్. ౨౦

సీ. అట్లు చేసెద మని ♦ యావిభుతోఁ బల్కి చారులు హృష్టులై ♦ సాంతములను
శార్దూలుతోఁ గూడి ♦ సప్రదక్షిణముగ దనుజేంద్రునకు మ్రొక్కి ♦ ఘనజవమున
రామలక్ష్మణులున్న ♦ యామహికిం బోయి; రంత, వారలు నురూ ♦ పాంతరములఁ
గైకొనుచు సువేల ♦ కమ్రగిరీంద్రముచెంత సుగ్రీవుఁడు ♦ వింతగా వి
తే. భీషణుండును గొల్వంగ ♦ వెలయు రాము
నతనితమ్ముని జూచిరి ♦ వితతబలము
రామముఖులను జూడంగ ♦ నే మనముల
భయము నొందిరి వారి గెల్వ నెటులనుచు. ౨౧½ 1077

క. బలముల వా రిటు లెల్లెడఁ, గలయం దిరుగంగ దనుజ ♦ కాంతుఁడు ధర్మం
బుల నెఱుఁగు నవ్విభీషణుఁ, డలవారలు దానవులని ♦ యాత్మ నెఱింగెన్.

క. సురరిపులు వారు బలములఁ, జరియింప యదృచ్ఛచేత ♦ సమధికధర్మా
దరుఁడగు విభీషణుఁడు గని, పరిపరిఁ దర్జించె నందుఁ ♦ బాపమనీషున్. ౨౨½

క. దనుజుని శార్దూలుని న,వ్వనచరులకుఁ బట్టి యిచ్చె ♦ వారలు వానిన్
గొనిపోయి చావఁగొట్టన్, గని రాముఁడు విడిచిపుచ్చెఁ ♦ గరుణ దలిర్పన్.

*క. కరుణాంతరంగుఁడై రఘు,వరుఁ డితరుల రాక్షసులను ♦ వానరు లతిభీ
కరరీతిఁ గొట్టుచుండఁగ, సరిగాదని విడిచిపుచ్చెఁ ♦ జనుఁ డిఁక ననుచున్. ౨౩

చ. వనచరు లిట్లు వేగమును ♦ బౌరుష ముట్టిపడంగఁ గొట్టఁగా
దనుజులు వార లూర్పులను ♦ దారుణరీతిని బుచ్చుచున్ మనం
బునఁ గల ధీరతన్ వదలి ♦ పోయిరి లంకకు, నెల్ల దేశముల్
గనఁ జరియించి వార్తలను ♦ గైకొని వచ్చుమహానిశాచరుల్. ౨౩ 1082

క. బలవంతులు చారులునై, చెలఁగియు ధైర్యమును బాసి ♦ చేరి విభుని ని
ట్టులు పల్కిరి భీకరమగు, బలతతితో రాఘవుండు ♦ వచ్చి కడఁకతోన్. ౨౪½

తే. మనసు నేలాచలంబుచెం ♦ తను వసించి
యున్నవాఁడు బలంబు ల ♦ త్యున్నతములు

---

* మోచితా రాక్షసాః పరే-అనియూ.

వానిఁ బరికించి వచ్చితి♦మో నిశాచ
రేంద్ర! యని పల్కి రాచారు ♦ లింపు గులుక. ౨౮ 1084

ఇరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౩౦ - వ సర్గము.

శార్దూలుఁడు రావణునితో రామువృత్తాంతమును జెప్పుట

క. దనుజేంద్ర! సువేలాచల,మునకు సమీపమున సైన్య♦మును సక్షోభ్యం
బును గూడి రాముఁ డుండుట, వినిపింపఁగ వారివలన ♦ విపుతులరాకఁగ. ౧

క. విని యతఁడు సుంతభయముం, గని శార్దూలాఖ్యుఁ జూచి♦కడువడిఁ బలికెఁగ
దనుజా! నీముఖతేజం, బనుదిన మున్నట్టు లుండ ♦ దది యేలయొకో?. ౨

క. దీనుఁడవై యున్నాఁడవు, దానికిఁ గలహేతు వేమొ ♦ దారుణకోపం
బూనిన శత్రువులకు నో,దానవవర! చిక్కవు గద ♦ దగనివిధమునఁగ. ౩ 1087

క. అరులకుఁ జిక్కినకతమునఁ, బరసేనాతత్త్వ మెఱుఁగఁ♦బడకుండినదా?
త్వరగాఁ జెప్పుమ యని క్రుద్ధ్వరశార్దూలుండు పలుకఁ ♦ బొంగెడుభీతిఁగ. ౪

చ. మనసు చలింప భీతిమెయి ♦ మాటలు తొట్రిల నానుశారి యి
ట్లనియెను మెల్లఁగా; వనచ♦రావళిగుట్టుల నెల్ల జక్కఁగాఁ
గనుఁగొన వేగువారలకుఁ ♦ గాదు తరంబు; బరాక్రమంబునఁగ
వనచరు లెల్లఁ గ్రాలుదురు ♦ వారిబలం బసమానమై తగుఁగ. ౫ 1089

ఉ. అంతియ గాదు వారలను ♦ నారసి రాముఁడు కాచుచుండుఁ దా
నెంతయు జాగరూకుఁడయి ♦ యిట్టివిధంబున నున్నవారితో
నింతయు మాటలాడుటక ♦ దెవ్వరికేని దరంబుగాదు నాఁ
బంతమునం బరీక్షకయి ♦ పాటుపడం జనునయ్య! దేవరా!. ౬ 1090

ఉ. వానరు లెల్లతావులను ♦ బర్వతసన్నిభగాత్రు లున్నవా
రూనినశక్తి మార్గముల ♦ నొక్కవిధంబునఁ గాచుచున్నవా
రే నలసేనఁ జొచ్చితి ని♦దింతియె యప్పుడె నన్నుఁ జూచి రా
వానరసేనలోఁ దిరిగి ♦ వారితరం బెఱుఁగంగ రాదు నూ!. ౭ 1091

సీ. మనవిభీషణమంత్రు ♦ లనునయమును వీడి బలవంతముగ నన్నుఁ ♦ బట్టుకొనిరి
బహువిధంబుల భూమి♦పైఁ బొరలించిరి మీఁదుమిక్కిలి శక్తి♦మించు కపుల
కప్పగించిరి వార♦లతిబలవంతులై యుండుట ననుఁ గాంచి ♦ యోర్వలేక
పిడికిళ్ల గ్రుద్దియు ♦ బెడిదమ్ముగా జానువులను నొప్పించియుఁ ♦ బొలుచుదంత
ములచేతఁ గొఱికియుఁ ♦ దలములఁ జఱచియు నివ్విధం బీడించి ♦ యెల్లసేన

తే. చుట్టు నను ద్రిప్పి యంగముల్ ♦ సొలసి రక్త
మునను దోఁగఁగ మూర్ఛను ♦ మునిఁగియున్న

నను విచలితేంద్రియుని బట్టి ♦ కొని యితండు
చారుఁ డీతఁడు వైరుల ♦ చారుఁ డనుచు ౯ 1092

క. పలుకుచుఁ గొట్టుచు వేగమె, బలములయం దెల్లఁ ద్రిప్పి ♦ పార్థివమణి యే
స్థలమునఁ జెలఁగునొ యచ్చటి, కలరుచుఁ గొనిపోయి, రేను ♦ హస్తయుగంబున్.

తే. భక్తి జోడించి రక్షింప ♦ వలయు ననుచు
నచటఁ జేరితి; శ్రీరాముఁ ♦ డాదరించి
కాంచె నంత నదృష్టము ♦ గలిగియుంట
బ్రదికి వచ్చితి దానవ ♦ రాజ! నిజము. ౧౦ 1094

క. కను మిదిగో రాముఁడు ఘా, లను గొండలచేత గురుజ ♦ లనిధిని బంధిం
చినవాఁడు సాయుధుండై, చను దెంచినవాఁడు మిగుల ♦ సాహస మలరన్.

క. ఇఁక వే లంకాద్వారము, నకు రాఁగలఁ డామహీశ ♦ నందనుఁ డచటన్
సకలబలంబుల నేర్పున, బ్రకటించుచు వ్యూహమును సు ♦ పర్ణనికరణిన్.

తే. పన్నియున్నాఁడు చూడ సు ♦ పర్ణతనువు
వలె నెసంగెడు నయ్యది ♦ బలము లెల్లఁ
దన్నుఁ గొలువంగ దయమెయి ♦ నన్నుఁ బుచ్చి
లంక కరుదెంచుచున్నాఁడు ♦ బింక మలర. ౧౨ 1097

క. మును ప్రాకారము వేగమ, తనవశముం జేసికొనుచు ♦ దరుణీమణి సీ
తను రాముని కొసఁగుము లే, క నిలిచి యుద్ధం బొనర్పు ♦ కడఁక మిగులుచున్.

క. ఒనరింపు మీద్వయంబున, మనమునకుం దోఁచినగతి ♦ మసలవలదు; నా
దనుజోక్తుల విని తనమన, మున నెంచుచు దనుజవరవి ♦ భుండును నియతిన్.

క. దనుజున కిట్లను బృథువా, క్కున; సీత నొసంగు మనెదొ? ♦ కోరిక గంధ
ర్వనికరము సురలు దానవు, లని నాతోఁ జేసినట్టు ♦ లైనఁ గడంకన్. ౧౫

ఆ. లోకవితతివలన ♦ నాకు భయంబులు, గలిగినను నొసంగ ♦ వెలఁది రాఘ
వునకు; నంచు బలికి ♦ భూరితేజశ్శాలి, దనుజవరుఁడు మరల ♦ ననియె నిట్లు.

చ. దనుజవరేణ్య! సౌమ్య! కపి ♦ తల్లజసైన్యము నెల్లఁ గంటివే?
వనచరులందు శూరులగు ♦ వానరు లెవ్వరు? తత్ప్రభావముల్
కనుఁగొన నెట్టి వేరు చెన ♦ కం దగ కుందురు? వారియాకృతుల్
తనరు నవెట్టు లెవ్వరికిఁ ♦ దత్కపు లాత్మజు లేరిపౌత్రకుల్. ౧౮ 1102

క. ఉన్నది యున్నట్లుగ నీ, వన్నియుఁ దలపోసి పలుకు ♦ మవ్వల నేనా
యున్నతులబలాబలముల, సన్నుతి విని చేయఁదగిన ♦ చంద మెఱిఁగెదన్. ౧౯

క. అని సేయఁ గోరువారల, కును వైరిబలాదికముల ♦ కొలఁది తెలియఁగాఁ
జనుఁగాదె; యనిన నంతయు, విని *యుత్తమచారుఁడతఁడు ♦ విభుసన్నిధిలోన్.

* రావణే నోత్తమ శ్చరః-అనిమూ.

క. వినిపింపఁ బూని యీవిధ, మున; సుగ్రీవుండు బవర♦మున దుర్జయుఁడై
తనరును ఋక్షరజుండను, వనచరునకుఁ బుత్త్రుఁ డతఁడు ♦ బలవంతుఁడు సూ!.

ఆ. [1]గద్గదునకు సుతుఁడు ♦ కడుశూరుఁ డాజాంబ
వంతుఁ డితనితండ్రి ♦ నెంతో బలవి
భవము లొప్ప నలరు♦వాఁడు ధూమ్రుండను
తనయుఁ డొక్కఁడు గలఁ ♦ డనుపముండు. ౨౦½ 1106

చ. అనిమొన నక్షముఖ్యదను♦జావళి నొక్కఁడె చంపినట్టి యా
హనుమయు నేమహాత్మునకు ♦ నాత్మజుఁడో యలవానరుండు నిం
ద్రునిగురువౌ బృహస్పతిసు♦తుం డగు కేసరి యందు రాతనిన్;
ఘనబలుఁడౌ సుషేణుఁ డధి♦కంబగు దర్పముగల్గువాఁడు సూ!. ౨౧ 1107

ఆ. ధర్మమతియు నౌను ♦ ధర్మదేవతసుతుఁ
డౌ నతండు; సౌమ్యుఁ♦డైన యట్టి
దధిముఖుండు చంద్రు♦తనయుండు; సుముఖదు
ర్ముఖులు వేగదర్శి♦మూతిబలులు. ౨౨½ 1108

క. వనచరరూపంబున న, న్వనజజుచే సృష్టిచేయఁ♦బడి మృత్యువె నాఁ
గనుపట్టుచుందురు; నిజ, మనఘా! భటవారనాథుఁ♦డగు నీలుండున్. ౨౩½

చ. అనలున కాత్మజుం డగును ♦ నాహనుమంతుఁడు వాయునందనుం
డనఁబడుఁ జుమ్ము కేసరికి ♦ నాత్మజుఁ డాతఁడె; యింద్రపౌత్త్రుఁడౌ
ననిఁ జెనకంగరాని బల ♦ మంది కుమారత నొప్పు నంగదుం
డనితరసాధ్యపౌరుషము ♦ నందినవాఁడు సుమీ! మహాప్రభూ!. ౨౪½ 1110

సీ. అశ్వితనూజాతు ♦ లతిబలవంతులు మైందద్వివిదులు స♦మ్మాన్యు లిర్వు
రాబలంబులను గ♦వాక్షుండు గజగవయులు గంధమాదనా♦హ్వయుండు శరభుఁ
డను నైదుమంది కా♦లాంతకతుల్యులు యమునకుఁ దనుజాతు ♦ లౌదు; రిట్లు
శ్రీమంతులై దేవ♦తామండలభవులై యుద్ధకాంక్షల నెప్పు ♦ డొప్పుశూరు
తే. లైన కీశులు పదికోటు ♦ లలరుచున్న
వారు; వీరలపుట్టుక♦పౌరుషాదు
లెల్ల వచియింప నలవిగా ♦ దెన్న నాకు;
ఖరుని దూషణుఁ ద్రిశిరుని ♦ కలనఁ జంపి. ౨౫ 1111

క. తనరెడు రాముఁడు దశరథు, తనయుఁడు రమ్యావయవుఁడు♦తద్దయుఁ బ్రాయం

1 గద్గదస్యాథ పుత్రోఽత్ర జాంబవా నితి విశ్రుతః-అనియూ పాంచాలీన్యాయేన గద్గదేనపోషితత్వా త్తత్పుత్రో జాంబవాన్ తస్య బ్రహ్మణో జృంభారంభసంభూతత్వాత్-అనివ్యాఖ్య. జాంబవంతుఁడు బ్రహ్మయావులింపఁగాఁ బుట్టినవాఁడు, గద్గదుఁడు పోషించినందునఁ దత్పుత్త్రుఁ డని చెప్పఁబడినదని తెలియువది.

బున మించువాఁడు లోకం, బున నతనికి సాటి శౌర్య♦మున లేఁ డిలలోన్.

చ. అనిమొన నవ్విరాధుని మ♦హాంతకతుల్యుని నాకబంధునిన్
దునిమినవాని కిజ్జగతిఁ ♦ దోఁచునె సాటి యొకండు చెప్పుమా!
విను మిఁక దండకాటవిని ♦ వెల్గు మహాసురపంక్తి నొక్కఁడే
యనిపెను కాలువీటికి మ♦హాద్భుతశౌర్యము విస్తరిల్లఁగన్. ౨౯ 1113

తే. అట్టి శ్రీరాముగుణముల ♦ నభినుతింప
నెవ్వనికినైనఁ దరముగా; ♦ దితనిసహజుఁ
డైన సౌమిత్రి ధర్మాత్ముఁ ♦ డనుపముండు
మత్తకరివరమును బోలు ♦ మాన్యుఁ డతఁడు. ౩౦ 1114

క. సురనాయకుఁడైనను భీ,కరలక్ష్మణబాణమార్గ♦కలితుండైనన్
మరణించుఁ గాని బ్రదుకం, దరమే యిఁక నొరులమాటఁ ♦ దలఁపఁగవలెనే?.

క. శ్వేతుఁడు జ్యోతిర్ముఖుఁడును, నీశరుణాకారు లిద్ద ♦ ఱనునికుమారుల్
చేతశ్శక్తిఁ జెలంగుదు, రాతతయుద్ధముల మింతు ♦ రసురులను విభూ!. ౩౧

క. వరుణున కింకొకతనయుం, డరయంగా హేమకూటుఁ ♦ డనువాఁడు తగున్
హరిసత్తముఁడో నళుఁ డా, సురవర! యావిశ్వకర్మ♦సుతుఁడు బలియు నో.

క. వసుపుత్రుండు సుదుర్ధరుఁ, డసమానపరాక్రమాఢ్యుఁ ♦ డతిబలవంతుం
డెనఁగెడు నదిగో చూడుము, వెస లంకారాజ్యము రఘు♦వీరునివలనన్. ౩౩

క. హితముగ గ్రహించి యతనికి, హిత మొనరింపంగఁ బూని ♦ యెల్లదనుజులం
దితఁడే మేటియనం దగు, నతఁడె విభీషణుఁడు నీస♦హజుఁడు మహాత్మా!. ౩౪

తే. *అను వేలాద్రిచెంతను♦న్నట్టి వనచ,రులబలంబెల్ల నీకు నేఁ ♦ దెలిపినాఁడ
నింకఁ జేయఁగఁ దగువాని♦కెల్లఁ దారె, కర్తలని తెల్పె దానవ♦భర్త కతఁడు

ముప్పదియవ సర్గము సంపూర్ణము.

---

౩౧ - వ సర్గము

విద్యుజ్జిహ్వుఁడు మాయాకల్పితరామశిరస్సును ఛేదించి సీతకుం జూపుట.

క. అని యిటు చారులు నొంపం, జనరాని మహాబలంబు♦సాయము రాఁగా
జనపతి సువేలతీరం, బున విడిసినవాఁ డటంచుఁ ♦ బొందుగ జెప్పన్. ౧ 1121

చ. ఘనబలశాలి రాఘవుఁడు ♦ కంధిని దాఁటియె వచ్చియుంటఁ జా
రనికరవాక్కులన్ వినుచు ♦ రావణుఁ డించుక భీతినొందె చెం
తను దగుమంత్రులం గనుచుఁ ♦ దా నిటు పల్కెను; మంత్రులార! మం
తన మొనరింపఁగాఁ దగిన♦తత్సమయం బరుదెంచెఁ గావునన్. ౨ 1122

---

* శేషకార్యభవాన్ గతిః-అనిమూ.

తే. మంత్రులగు మీరు నీతుల♦మార్గ మెఱుఁగు
దానవులు వేగ రాఁదగుఁ♦ దడయ కనుచు
నాజ్ఞ సేయంగ వేగమే♦యరుగుదెంచి
రంత నాలోచనము చేయ♦ నతఁడు పూనె. ౮ 1123

తే. అంత దుర్ధర్షుఁడైన యా♦యసురనేత
యరిసమీపించి వచ్చిన♦యవలికృత్య
మేదియో యని తగనెంచి♦ హితులఁ బంపి
తనగృహమునకుఁ బోయె నం♦తయుఁ గలంగి. ౯ 1124

సీ. అమ్మహామాయుఁడా♦నమరవిరోధి మాయల నాఱితేఱి మ♦హాబలుఁడగు
నట్టి విద్యుజ్జిహ్వు♦నప్పుడె రప్పించి యతనితోఁ బోయె న♦య్యన్నుమిన్న
సీత యున్నట్టి భూ♦జాతంబుకడ కట దనుజేశ్వరుఁడు మాయ♦లను నెఱుంగు
నాతనిఁ జూచి యి♦ట్లనియె మాయలచేతఁ దరుణిని మోసపు♦త్తము జవమున
తే. మాయచేత శ్రీరాముని♦మస్తకంబు
జేసి దానిని, భూరివి♦చిత్రధనువు
సాయకముతోడఁ గూడిన♦సరణిఁ దీసి
కొనుచు నాచెంత కరుదెమ్ము♦ చనదు మసల. ౧౦ 1125

క. అన విని విద్యుజ్జిహ్వుం, డొనరించె నట్లె యనిన♦ నురుమోదంబుం
గని రావణుఁ డొకభూషణ, మును వాని కొసంగి దనుజ♦ముఖ్యుం డచటన్.

క. బలమలర నశోకవనం, బెలమినిఁ దాఁ జొచ్చె రాము♦నింతిం గనువే
డ్కల నొప్పి, ధనదసోదరుఁ, డలవనమున దీనయగుచు♦నార్తిఁ బొగులుచున్.

తే. పగల కేమాత్రమైనను♦ దగక ముఖము
వాంచి శోకముచేఁ గుంది♦ వసుధమీఁదఁ
గూరుచుండి మనోనాయ♦కునినె తలఁచు
చును భయంకరదానవ♦వనిత లెపుడు. ౧౧ 1128

క. నలుఁగడలఁ గాచుచుండఁగఁ, బలువెతలం గుడుచుచున్న♦పావనశీలన్
వెలఁదుల మిన్నను జానకి, నలరాగు నశోకమందు♦ నాతఁడు గనియెన్. ౧౨

సీ. * పూర్ణచంద్రాస్యయై♦భూతభయంకరలగు రాక్షసాంగన♦లన్వహంబు
తనుఁ జుట్టుకొని యుండఁ♦గను లయకాలమేఘసమావృతాబ్జరే♦ఖయును బోలి
గనుపట్టుచును సుమం♦గళము నిమిత్తమై దాల్చిన కొన్నియు♦త్తమవిభూష
ణము లలంకృతిఁ జూప♦ సుమనోలతయు మారుతోద్ధూతయై తగ♦కున్నరీతిఁ
దిరుగుచు శ్రీరాము♦పరిసరంబును బొందినట్టు లూహించి హా♦ర్దాబ్ధి మునిఁగి

* భూషణైరుత్తమైః కైశ్చిన్మంగళార్థమలంకృతామ్-అనిమూ.

తే. యతనిఁ బాసితినని యెంచి ♦ యార్తిఁ గనుచు
[1]వగకు వేఱుతెఱంగయి ♦ తగి గభీర
మాట నిశ్చలమై యున్న ♦ యట్టి గంగ
వలెన యేమియుఁ దోఁపమి ♦ వెలఁది యుండె | 1130

క. దనుజవరుం డంతట సీ,తను జెంతను గానఁబోయి ♦ తా హార్షోక్తిన్
వినిపించునట్లు గనఁబడి, జనకజఁ గని ధృష్టమావ♦చనము వచింపన్. ౧౩ 1131

[2]ఆ. పూని యిట్టులనియెఁ ♦ బూఁబోఁడి! కళ్యాణి !
సాధువచనములను ♦ జాల నేను
నెంత వేఁడుకొనిన ♦ నవనిప్రాపును నమ్మి
పరుషవాక్యములను ♦ బల్కినావో. ౧౩౺ 1132

క. ఖరుని వధించిన యారఘు,వరుఁ డింతీ! నీదుభర్త ♦ బవరంబున ని
త్తరుణమున హతుండయ్యెను, దరుణీ యిఁకనైన నాదు♦తత్త్వమెఱుఁగుమా!.

క. నీకుండిన యాధారము, పోకార్చితి మొదలుముట్టఁ ♦ బోలఁతి! యిపుడే
నీకావరము నడంచితి, నీకుం గల వ్యసనమునను ♦ నేవేఁడకయే ౧౪౺ 1134

తే. నాకు భార్యవు కాఁగల ♦ వేకరణిని
నైన నీయంత నీవె; మూ♦ఢాత్మురాల !
యిట్టి శ్రీరామువిషయమై ♦ యిపుడు నీకుఁ
గలుగుబుద్ధిని వదలుమా ♦ ఫలము లేమి ౧౫౺ 1135

క. మృతినొందిన యారఘుకుల,పతితో నిఁక నీకు నేమి ♦ పనియున్నది నా
సతులకు నాకును గల్యా,ణి! తమిని నీశ్వరివి గమ్ము ♦ నీ విఁకనైనన్. ౧౬ 1136

సీ. అల్పపుణ్యముగల ♦ యట్టిదానవు గాన నింతపర్యంతమి ♦ ట్లీవు పొంద
నగు పురుషార్థము ♦ నందక యున్నావు పండితమానినీ! ♦ పడఁతిమిన్న
మున్ను వృత్రాసురుం ♦ డన్నగభేదిచేఁ బొలిసినట్లుగ ఘోర♦ముగ భవత్ప
తియుఁ జచ్చె నాపద్ధ♦తియుఁ దెల్పఁగాఁ దగు వినుమింక రాముండు♦నను వధింప
తే. వానరేంద్రుఁడు తెచ్చిన ♦ వరబలములఁ
గలిసి వననిధిదరికిని ♦ బలము మెఱయ
వచ్చినాఁడఁట; యంత నీ♦భర్త కడలి
యుత్తరతటంబునను జేరి ♦ యురుతరగతి. ౧౭౺ 1137

క. పెనుసైన్యంబులు తనతోఁ, జనుదేరం దత్తటమును ♦ సరఁగున బాధిం
పను బూని సూర్యుఁ డస్తా,ద్రిని బొందెడుతఱిని విడిసె♦దివిజులు పొగడన్. ౧౮

---

1 విషాదస్య విలక్షణామ్-అనియూ. 2 ఇటనుండి సర్గాంతమువఱకు నందందు మహేశ్వరతీర్థులవారి విశేషార్థమిం దిమిడింపఁబడినది. ఈవిశేషార్థము సుందరకాండమునఁ జెప్పఁబడినట్టిదియే. అనఁగా భార్యాదిశబ్దములకుఁ బూర్వోక్తార్థమే గ్రహింపవలయుననుటయే యిచ్చటంగల సారము.

చ. బలములు మార్గఖేదమున ♦ బల్విడిఁ దోఁచినచోటఁ జేరి యి
మ్ముల సుఖనిద్రఁ జెందుటయుఁ ♦ బొంగుచు నానడిరేయి మేము చా
రుల నటఁ బంపి వార్తలను ♦ గూఢి నెఱింగితి; మంత రాఘవుల్
విలసిలుచున్న యాబిలము ♦ వేగ ప్రహస్తుఁడు భూరిసేనతోఁ. ౨౦ 1139

క. చని నిశిని జంపి వైచెను, దనుజులు పరిఘములఁ జక్ర ♦ తతిఁ బట్టి నఖ
డ్గనికరము నయోదండములను శరములఁ, శూలవితతు ♦ లఁ బెనుగదలఁ. ౨౧

సీ. యష్టులఁ బృథుతోమ ♦ రాళిని, శక్తులఁ, బెనుచక్రముసలంబు ♦ లను గ్రహించి
వనచరులపయిని ♦ వైచిరి పలుభంగులను బూని యుద్ధంబు ♦ లఁ విరోధు
లను జెండఁ జాలుచు ♦ ఘనుఁడయికృతహస్తుఁ డయి తగునట్టి ప్ర ♦ హస్తుఁ డపుడె
పెనుఖడ్గమును గరం ♦ బునఁ బూని నిదురించురామునిశీర్ష ము ♦ ద్దామరీతిఁ

తే. ద్రుంచివైచె; విభీషణుఁ ♦ డెంచి యింకఁ
నిలువఁ జనదని భీతిని ♦ నింగి కెగరి
పోవఁ బూనఁగ రాక్షసుల్ ♦ పోయి దైవి
కముగ బంధించి రతని, ల ♦ క్ష్మణుఁడు కపులు ౨ర౪ 1141

క. నలుదెసలకుఁ బాఱిరి యిఁక, నలసుగ్రీవుండు వనచ ♦ రాధిపుఁ డిపుడా
యిలఁ గంఠహీనుఁడై యి,మ్ములఁ బడియే యున్నవాఁడు ♦ ముగ్ధా! వింటే?.

క. హనుమానుఁడు, హతహనుఁడై, దనుజులచేఁ జంపఁబడియె; ♦ ధరణీతనయా!
యనిచేయఁ జాంబవంతుఁడు,మునుకొన మాదనుజు లతని ♦ మోకాళ్లు తెగఁ.

తే. విఱుగఁ గొట్టిరి, భీతికృ ♦ ద్ద్వివిధపట్ట
సములఁ దెగవేయ హతమహీ ♦ ధ్రము విధమున
ధరణిఁ బడియున్నవాఁడు, మైం ♦ దద్ద్వివిదులు
పృథులకాయులు పరజన ♦ భీతికరులు. ౨౬౪ 1144

చ. వనచరవీరు లిద్దఱును ♦ బ్రల్లదముఁ బలుకంగ వీరులా
దనుజులు తత్కటిద్వయము ♦ దారుణఖడ్గముచేతఁ ద్రుంపఁ జ
య్యన రుధిరప్లుతాంగులయి ♦ యంతట నూర్పులు పుచ్చుచుఁ మృతిం
గని; రతివా! మహత్తరము ♦ గా విలపించుచు నేమి చెప్పుదుఁ. ౨౭౪ 1145

క. పనసుండు పనసఫలమటు, లని ఛేదింపంగఁబడియె ♦ నని బహుబాణా
శినికృత్తుఁడై దరీముఖుఁ, డను వనచరుఁ డద్రిగుహను ♦ నార్చుచుఁ జచ్చెఁ.

క. గురుతేజుండగు కుముదుఁడు, శరవిచ్ఛిన్నాంగుఁ డగుచు ♦ శబ్దము లేకే
ధరఁ బడియె; రాక్షసుల్ భీ,కరగతిగా మారుకొనుచుఁ ♦ గడిఁదిశరములఁ.

క. తను ఛేదింపఁగ రుధిరం,బును గ్రక్కుచు నంగదములు ♦ పోవఁగ నేలం
గన దిక్కులేక యంగదుఁ,డనఘుఁడు పడియున్నవాఁడు ♦ హతభాగ్యుఁడనూ!.

సీ. నిదురించువనచరుల్ ♦ మదగజంబులచేతఁ ద్రొక్కింపఁబడి కొంద ♦ ఱుక్కడంగి;
రథదంబులును మీఁద ♦ నరుగంగఁ గొందఱు వాయుసమాహతా ♦ బ్దములరీతి;

ఘోటకంబులు ద్రొక్క ♦ గొందఱు నలఁగి యుహతులైరి; మఱికొంద ♦ ఱసుర లెల్ల
దముఁ జేరి కొట్టంగఁ ♦ దాళఁజాలక భయంబున నాల్గుదెసలకుఁ ♦ బోవ దనుజ

ఆ. లేనుఁగులను దఱుము ♦ సిద్ధసింహములట్లు
వారివెనుకఁ దగిలి ♦ ఘోరసమునఁ
గొట్ట వార లెల్లఁ ♦ గూలిరి, కొందఱు
వనధిఁ బడిరి, నింగిఁ ♦ జనిరి, కపులు ౩౩ 1149

క. వనితా! భల్లూకంబులు, వనచరనైజమగుసృత్తి ♦ భావించి ద్రుమా
ళిని జక్క నాశ్రయించిన,వనిమొనఁ జెక్కండ్రు దనుజ ♦ లభ్రికటములన్. ౩౪

క. వనముల గిరులను వెదకుచు, వనచరులను బట్టి మృత్యువదనంబున నొ
య్యనఁ ద్రోసిరి పెక్కంత్రను;,వనితా వినుమిట్లు నాసు♦భటు లుద్ధతిచేన్. ౩౫

తే. నీదుభర్తను దత్తైన్య ♦ నిచయములను
జంపి, రిదె నెత్తుటం దోఁగి ♦ సాంద్రరజము
నందు మునిఁగిన నీభర్త ♦ సుందరశిర
మును దగం దెచ్చినారు మా♦దనుజు లనుచు. ౩౬ 1152

క. వినిపించుచు దుర్ధర్షుఁడు, దనుజేంద్రుం డతఁడు దనుజ♦తరుణిం గని యి
ట్లని సీత వినుచునుండం,గను; రణరంగమునునుండి ♦ కడుఁ బ్రీతిమెయిన్. 1153

ఆ. రాముశిరముఁ దానె ♦ రయమునఁ గొనివచ్చి
భయదకృత్య మొసరు♦పంగఁ బూని
వినుతు లడరఁ జేసి ♦ వెయు విద్యుజ్జిహ్వు
నిటకుఁ దోడితెమ్ము ♦ యింతి యనిన ౩౭

క. దనుజాంగన చని చెప్పిన, విని విద్యుజ్జిహ్వుఁడు రఘు♦వీరుశిరమ్మున్
ధనువును గొనివచ్చి శిరం,బును వంచి నమస్కరించి ♦ భూపతి యెదుటన్. ౩౮

క. నిలుచుండె; నొప్పునాలుక, గలిగి సమీపమున నున్న ♦ క్రవ్యాదుని ను
జ్జ్వలమూర్తిఁ గాంచి రావణుఁ, డలరుచు నిట్లనియె; సీత ♦ యంతికసీమన్. ౪౦

తే. రాముశీర్షము నునుపుమీ ♦ రమణి నిహత
భాగ్య తనభర్త యంతిమా♦వస్థఁ జక్కఁ
గాంచుఁ గాకని చెప్ప ర♦క్కసుఁడు వాఁడు
గనఁగ నింపైన తన్మస్త♦కమ్ము నపుడు. ౪౧ 1157

క. జనకజముందఱఁ బెట్టెను, దనుజుఁ డదృశ్యుఁడయి చనియె♦దనుజేంద్రుఁడు తాఁ
గొని త్రిజగద్విఖ్యాతిని, గని తేజం బలరఁ గ్రాలు ♦ కార్ముకవరమున్. ౪౨

ఆ. సీతఁ జూచి పలికె ♦ నీతఱి నారితోఁ
గూడియున్న ధనువుఁ ♦ జూడు మిద్ది
నీదుపతిది యిదిగో ♦ నెలఁతరో! మద్భృత్యుఁడో
రామునిన్ వధించి ♦ రాత్రియందు. ౪౩ 1159

తే. మాప్రహస్తుఁడు తెచ్చె నీ ♦ మస్తకంబు
ధనువు ననుచు విద్యుజ్జిహ్వుఁ♦డును నితాంత
మోదమునఁ దాను వాని న♦మ్మేదిని నిడి
జనకరాజతనూభవ ♦ సాధ్విమణిని. ౮౪ 1160

క. కనుఁగొని యాశీర్షంబును, ధనువును గని యామె బుద్ధి ♦ తథ్యంబని న
మ్ము ననుచు నిఁక నావశమును, వనితా! కమ్మా! యటంచుఁ ♦ బలికెఁ గుబుద్ధిన్.

ముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౩౨ - వ సర్గము.

-- సీత రాముని మాయాశిరస్సును జూచి విలపించుట. --

క. తరువాత సీత శ్రీరఘువరుశీర్షంబుత్తమమయి ♦ భాసిలు ధనువున్
బరికించి పవనతనయో, క్తరమణసుగ్రీవమిత్ర ♦ ధర్మంబు తగన్. ౧ 1162

క. తనవిభుఁడగు శ్రీరఘుభూ, పునినేత్రము లతనికిఁ దగి ♦ పొలిచెడు నాస్యం
బును ముఖవర్ణముఁ గురులను, వినుతశిరోజాంత మట్టి ♦ వెసఁగని యంతన్.

క. సురుచిరచూడారత్నముఁ, బరమార్తింగనుచుఁ గాంచి; ♦ పడఁతియు నిట్లీ
పరమాద్భుతచిహ్నంబులఁ, బరికించిన నదియె తనదు ♦ పతితలయె యగున్. ౨౪

క. అని యెఱిఁగి మిగులదుఃఖం, బును బొందుచుఁ గురరిచంద♦మున నేడ్చుచు రా
మునిఁ గూర్చి కైకనిందిం, పను దొడఁగెన్ దీనవచన♦పంక్తుల మిగులన్. 3

క. ఓకైకేయీ! కోరిక, నీ కీడేరినదిగాదె? ♦ నెమ్మిం గనుమా!
యీకాకుత్థ్సకులోద్భవ, భూకాంతుల కెల్ల మోద♦మును గూర్పఁగనై. 3౪

క. వినుతిం గాంచిన రాముం, దనఘాత్ముం డిదిగో యంత♦మందెం; గలహం
బె నిజస్వభావముగ నీ, కును దగుట ఫలించెఁ గులము ♦ కూలుట గాఁగన్. ౮

సీ. వినుము కైకా! నాదు♦విభు నారచీరలు కట్టించి నాతోడఁ ♦ గలిసి యడవి
కంపితివి గద! నీ♦కార్యందు శ్రీరాముఁ డంత విప్రియ మేమి ♦ యలవరించె;
నని పల్కి దీనయై ♦ యాసీత వడఁకుచు ఛిన్నరంభావర♦క్షితిరుహంబు
వలె నేలఁ బడియె; నా♦వెలఁదియవ్వలముహూర్తమునకుఁ దెప్పిరి♦ప్రాణనొంది

తే. రాముశీర్షము మూర్కొని ♦ రమ్యనయన
ములను పశ్రువులను గ్రమ్మి ♦ వెలికిఁ బాఱ
నిట్లు పలవించె; నక్కటా! ♦ మృత్యువక్త్ర
బిలముఁ జొచ్చితి నోరఘు♦వీర! నీవు. ౨ 1168

క. అరి వధియింపక పురికిన్, మరలను నేననుచుఁ బల్కు♦మాట యిచట ని
క్కరణి ఫలించెనె రామా!, పరమాత్మా! విపులబాహు♦భాసురమూర్తీ!. ౨౪

క. మరణావస్థను బొందఁగఁ, బరికించితిగాదె నేనుఁ ♦ బాపాత్మను భూ
వరచంద్ర! విధవనైతిని;, దరుణికి ముందుగనె భర్త ♦ తా మృతుఁడైనన్. ౮

క. సతియందు గుణము లేమియొ, మృతికిం గారణమటంచు ♦ నెన్నుదు రార్యుల్
హితగుణ! రామా! నేనున్, మృతి నంకయుండ నీవు ♦ మృతినొందితి గా.

ఆ. దీనికైన హేతు ♦ వో నరపాలకా!, నేను సుగుణలేశ ♦ హీననౌట
యె యగుఁ గాని సాధు ♦ వృత్తినిగనునీదు,దోష మేమి గాదు ♦ ధూర్తహరణ!

తే. ఒక్కదుఃఖమునుండి వే ♦ ఱొక్కదుఃఖ
మును సదా పొందుచుంటి నై ♦ న నిపు డిట్లు
శోకకంధి మునింగితిఁ ♦ బ్రాకటకృప
నెవఁడు ననుఁగాచు? నట్టినీ ♦ విట్టులైతె. ౧౦ 1173

సీ. నాయత్తకౌసల్య ♦ యీయెడ నిర్భాగ్యయేయయి దూడయం ♦ దెలమిఁగాంచు
నావు వివత్సయై ♦ యార్తి నొందెడురీతిఁ బ్రియతనూజుని నిన్ను ♦ విధివశమునఁ
బోఁగొట్టుకొనియుంకఁ ♦ బూర్ణదుఃఖమునొందఁగల; సచింత్యోగ్రరూవి ♦ క్రమ! మహో
భవదాయు వభివృద్ధిఁ ♦ బడయును దీర్ఘమైయన్న దైవజ్ఞోక్తు ♦ లన్నియుప్పుత్మ!

తే. డనృతములె యాయె నల్పాయు ♦ వైతి వీవు;
వార నననేల యనృతంబుఁ ♦ బలికి రను చు
భూతతతి కాదికారణ ♦ భూతమైన
కాలమే తావకీనదు ♦ ష్కర్మములకు. ౧౨ 1174

క. పరిపక్వ మొనరుపఁగ నెక్కరణిని దగుదాని కనువు ♦ గా భావిఫలో
త్కరముల నెఱుంగు ప్రాజ్ఞుని, వరమతి నీవిషయమున న ♦ భవ్యంబగుఁ జూ!.

క. వెతలం దొలఁగించు నుపా,యతతుల నీవెఱుఁగుదువు; న ♦ యాగమమునఁ బం
డితుఁడవు కన్గొనరాకయొ, సతతము దగు మృతిని గనితె ♦ స్వాంతభ్రమతన్.

తే. కమలలోచన! నినుఁ దమిఁ ♦ గాంచి క్రూర
మతిభయంకరమునునయి ♦ యలరు కాళ
రాత్రి కౌఁగిటఁ జేర్చి ని ♦ ర్భాగ్యురాల
నైన నన్నుండి యెడఁబాపె ♦ నక్కటకట!. ౧౫ 1177

[1]క. పురుషవరేణ్య! యతిపృథు,తరబాహూ! దిక్కులేక ♦ తపియించెడు నీ
తరుణిని నను విడిచి యటన్, ధరఁ గౌఁగిటఁ జేర్చుకొంటెఁ ♦ దమిఁ బ్రియునుబలెన్.

క. కనకాంచితమై నీవొగి, [2]ననుఁ గూడి సుగంధమాల ♦ నానాభూషా
ళిని బూజింపఁగఁ దగునీ,ధను వస్మత్ప్రియకర మిటు ♦ ధరఁ బడియెఁ గటా!.

ఆ. నాకు మామగారు ♦ నీకుఁ దండ్రియు నగు, దశరథక్షితీశ ♦ తల్లజుండు
స్వర్గమందుఁ బితృవి ♦ సరములతో నుండ, నతనిఁ జేరితి విది ♦ యనఘ! నిజము.

---

1 ప్రియామివ సమాశ్లిష్య పృథివీం-అనియు. 2 గంధమాల్యైశ్చ యాతవ-అనియు.

సీ. గురుతరకర్మముల్ ♦ కోరిక నొనరించువారికిఁ బ్రియమయి ♦ వఱలు పదము
నందుండి సుకృతులై ♦ యలరు నీవంశమువారి రాజర్షులఁ ♦ బరమపూజ్యు
లను విమానంబునఁ ♦ దనరుచుఁ గనుచుందు; వనఘాత్మ! [1]బాలనై ♦ నట్టినన్నుఁ
జెలుత ప్రాయమున నీ ♦ జేరిన దాని నీవేభరింపం దగు ♦ నిట్టి యబల
తే. సహచరిని జూడ వేలొకో? ♦ సరసవచన
ములను బలుకవ దేలొకో? ♦ యలవివాహ
సమయమున మత్కరంబును ♦ సంగ్రహించు
తఱిని నాతోఁ జరింప వ్ర♦తంబుఁ గొనవె?. ౨౦౹ 1181

క. స్మరియింపు మింక నీతోఁ, బరమూర్తిని బొందియున్న ♦ భార్యను నను ని
త్తరుణమునఁ దోడుకొనియే, యరుగుము; గతిమద్వరిష్ఠ ♦ యర్థిసురతరూ!.

చ. నిను నిడనాడి దుఃఖముల ♦ నిత్యము పొందెడునన్నుఁ బాసి నీ
వనుపమరాజ్యభోగముల ♦ నన్నిటఁ బాయుచు నీజగంబుఁ జ
య్యన విడి యూర్ధ్వలోకమున ♦ కర్మిలిఁ బోయితివేల? మున్ను చం
దనముఖమంగళప్రదప♦దార్థములన్ గయిసేయ నొప్పుచున్. ౨౨౹ 1183

క. నేనొక్కతినే గాఁగిట, మానితగతిఁ జేర్ప నలరు ♦ మంచిశరీరం
బో నాథ! యిద్ది గ్రద్దల,చే నీడ్వంబడెడుగాదె ♦ సీ! విధియింకన్. ౨౩ 1184

ఆ. పూర్ణదక్షిణలను ♦ బొల్చు యాగములను, దేవపూజ సల్పి ♦ దివ్యమైన
యాగవహ్నిచేత ♦ నార్య! సంస్కారమ్ము, నేల పొందవైతి ♦ వింక రామ!. ౨౪

క. వనమున కరిగిన మనలో, ఘనుఁడగు లక్ష్మణుఁ డొకండె ♦ కడునార్తిఁ బురం
బున కరుగం గౌసల్యయు, వనటంగని పుత్త్రుఁ డతని ♦ భార్య యొచటనో. ౨౫

క. అని యడుగఁ గలదు; లక్ష్మణుఁ,డు నిశాకాలమున రాముఁ ♦ డున్ సైన్యములున్
వననిధితటమున నుండఁగ, దనుజులు వధియించి చనిరి ♦ తల్లీ! యనుచున్. ౨౬

ఆ. చెప్పఁగలఁడు; పిదప ♦ నప్పడఁతియు సుపు
నిన్నుఁ జంపుటయును ♦ నన్నుఁ బట్టి
తోడుకొనుచుఁ బోయి ♦ ధూర్తరావణునింట
నునుచుటయును నీదు ♦ జనని విన్న. ౨౬౹ 1188

క. హృదయము పగులఁగ నట న,య్యదనుననే విడుచు నిశ్చ♦యముగ నసువులన్
మదవదరిసూదనుండయి, నిదురను జావఁ దగనట్టి ♦ నెఱమగఁటిమిచేన్. ౨౭

[2]క. తనరారు రాజతనయుం, డనూనబలుఁడైన రాముఁ ♦ డబ్ధిని నవలీ
లను దాఁటి ఖరముఖులయిన, దనుజుల వధియించి తుదకు ♦ దైవవశమునన్.

ఆ. దుష్టశీలయైన ♦ తొయ్యలి హేతువు,నను వధింపఁబడియె ♦ దనుజులందు

---

1 బాలాం బాల్యేన సంప్రాప్తాం భార్యాం మాం సహచారిణీమ్-అనిమూ. 2 రామస్సాగర
ముత్తీర్య సత్త్వవాన్ గోష్పదేహతః-అనిమూ.

హీనుఁడో ప్రహస్తు♦చే నేమి చెప్పుదు, గోష్పదంబువంటి ♦ కుమతి చంపె. ౨౮

క. తనకులమును జెఱుపంగా, జనియించిన నన్నుఁ గుమతి ♦ సంతసమునఁ జే
కొని విధిని మోహమునఁగా,వున నార్యవ్రతంనుఁడగుచుఁ♦బొలుచున్నపునకున్.

క. దారయె మృత్యువుగాఁ దగె;, నారయ నేఁ బూర్వజన్మ ♦ ము నెవ్వరికో
కోరికఁ గన్యాదానము, నాఁడాఁడిగఁ జేయుచుండు ♦ నప్పు సమర్షన్. ౨౯

సీ. అంతరాయము చేసి ♦ యార్తిఁ గల్పించియెయుండును గాన నీ ♦ యుర్వి సర్వ
సంరక్షకుండయి ♦ సర్వాతిథులకుఁ బూజకుఁడైన శ్రీరామ♦చంద్రునకును
దారనై యీజని ♦ భూరిభోగంబుల ననుభవించెడు కాల♦మందు దుఃఖ
మందుచున్నాను సు♦రారిపాలక! రావణాసుర! నను వేగ ♦ యారఘూత్త

తే. ముఁడగు రాముని పైననే ♦ పడఁగ వైవు
మిద్ది మంచిది, భర్తను ♦ నింతితోడఁ
గూర్పుమా! యుత్తమశుభంబు ♦ క్షోణి నిద్ది
గాన నీపని సేయుమా ♦ మాన కింక. ౩౦ 1194

క. దనుజా! భర్తృశిరస్సును, దనువును నాశిరముతోడఁ ♦ దనులతోడన్
గొనకొని చేర్పుము పెనిమిటి, ఘనమతినే ననుసరించి ♦ కడఁగి చనియెదన్.

ఆ. [ఒకముహూర్తమైన ♦ నుండనోప ననాథ
నగుచుఁ గుత్సితముగ ♦ నవని నింకఁ
దండ్రియింట నుండు ♦ తఱి వేద విదులైన
బ్రాహ్మణోత్తము లిటు ♦ పల్కి రొకట. 1196

క. వనితామణు లెవ్వరు భర్తను బ్రీతిని గాంచువారో ♦ తగ వారికిఁ జ
క్కనికీర్తి నొసఁగు లోకము, లనూనగతి గల్గు ననుచు ♦ నాఁడఁగ వింటిన్.

ఆ. క్షమయు, దమము, దాన,♦సత్య, ధర్మ, కృతజ్ఞ
తలును, భూతహింస ♦ తలఁప కునికి
యెవనియందుఁ గలవొ ♦ హితమతి నట్టిప్రా
ణేశుఁ బాయ గతి యిఁ♦కేమి గలదు?.] 1198

చ. అనియిటు లాయతాక్షి జన♦కాత్మజ దుఃఖనిమగ్నయౌచు నే
డ్చును బతిశీర్షచాపములు ♦ చేరువఁ బల్మఱుఁ గాంచుచున్; గడున్
వనటను నిట్లు పొందఁగను ♦ ద్వారముఁగాచు భటుండొకండు వ
చ్చి నిలిచి హస్తముల్ మొగిచి ♦ చెచ్చెఱ రావణుఁ గాంచి భక్తితోన్. ౩౮

సీ. తాఁ బ్రసన్నునిఁ జేయ♦దానవేశ్వర! యార్యపుత్ర! జయింపుమా!♦పూనిరిపుల
నని పల్కి వందన ♦ మొనరించి వాహినీపతి ప్రహస్తుఁడు వచ్చెఁ ♦ బరమమోద
మున నని వచియించి ♦ దనుజోత్తమా! మంత్రియుతుఁడయి సేనాధి♦పతి భవత్సు
దర్శనార్థము వచ్చి ♦ ద్వారసీమను నిల్చి విన్నపింపఁగఁ బంపి ♦ యున్నవాఁడు

ఆ. నన్ను; ననమయమున ♦ విన్నవింపఁగ నెట్లు
వచ్చినాఁడ వనెదొ? ♦ సచ్చరిత్ర!
గొప్పకార్య మొకటి ♦ యిప్పు డున్నది చేయ
భర్తృనాజ్ఞఁ గొనఁగ ♦ వలయుఁ గాదె?. ౩౬॥ 1200

క. పని యిది ప్రయాససాధ్యం, బని చెప్పందగును గాన ♦ నాదరమున ద
ర్శన మిమ్ము వారి కనఁగా;, దనుజునివలు కాలకించి ♦ దానవపతియుఁ. ౩౭॥

క. వనము, నశోకాహ్వయమును, బనివడి విడనాడి మంత్రి♦వరులం గనఁగాఁ
జని యంత రాము విక్రమ,మును జక్కనెటింగి సభను ♦ మోదం బలరన్.

తే. తాఁ బ్రవేశించి చేయంగఁ ♦ దగినకార్య
మంత మంత్రులతోఁ గూడి ♦ యనువదించు
కొనుచు నిశ్చయమును జేసి♦కొని యొనరుపఁ
దగినవట్టును జేసె న♦ త్తరుణమునను. ౩౯ 1203

క. దనుజేంద్రుఁడు చనినంతనె, ధనువును శీర్షంబు దృక్ప♦థమునం బడకే
చనియె; నట రావణుఁడు చ,క్కనిగతి గురువిక్రములయి ♦ క్రాలు సచివులన్.

క. కలిసికొని యప్డు చేయఁగ, వలసినకార్యంబులెల్ల ♦ బహుభంగులు గాఁ
దలపోసి నిశ్చయించెను;, విలయాంతకతుల్యుఁడొచు ♦ వెలయు నతండున్. ౪౧

చ. తనకుశలంబె కోరుచు ని♦తాంతబలంబులఁ బొల్చి చెంతనే
కనఁబడువాహినీపతులఁ ♦ గాంచి వచించెను; భూరిభేరులన్
ఘనరవ మీయఁ జాలునటు ♦ గట్టిగఁ [1]గోణము లూని కొట్టి సై
న్యనికరముం ద్వరం బిలుపుఁ ♦ [2]దండులహేతువుఁ దెల్పకుండఁడీ. ౪౩ 1206

చ. బలవిభు లెల్ల నట్లెయని ♦ పల్కి సురారి మహీశునాజ్ఞచే
బలముల నాత్మవశ్యులను ♦ వైళమ యచ్చటఁ జేర్చి వచ్చె నం
చలరుచు యుద్ధకాంక్షియగు ♦ నాతని కెంతయు వేడ్క పుట్టఁగాఁ
దెలిపిరి రావణాసురుఁడు ♦ తేజము పొంగఁగఁ గాంచె వారలన్. ౪౪ 1209

ముప్పదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౩౩ - వ సర్గము.

విభీషణుభార్య సరమ జానకి నూఱడించుట.

తే. అట విభీషణుభార్య గు♦ణాఢ్య సరమ, జానకిని మోహపరవశఁ ♦ జాలఁ జింత
సేయుదానిని [3]బ్రియసఖిఁ♦జేరఁ బోయె, నామె విపరీతబుద్ధియై ♦ యప్పుడుంట.

---

1 స్ఫుటకోణా హతేనమే-అనియూ. కోణమనఁగా వాద్యదండము. 2 వక్తవ్యం చ నకార
ణమ్-అనియూ. 3 ఆససా దాథ వైదేహీం ప్రియాం ప్రణయినీర సఖీం-అనియూ.

చ. దనుజవిభుండు మోసమునఁ ♦ దన్నటు వంచనసేయఁ జాలఁగా
వనటఁ గృశించుచున్న రఘు♦వర్యునిభార్యను సీతఁ గాంచి చ
క్కని మృదువాక్కులన్ సరమ ♦ గాదిలిప్రేమను నూఱడింపఁగాఁ
దనమది నెంచె; నాసరమ ♦ దానవనాయకునాజ్ఞ నచ్చటన్. ౩ 1209

క. జనకునిపుత్రిక రక్షిం,చునిమిత్తం బుండె నందుఁ ♦ జొచ్చిన దనుజాం
గనలందుఁ గరుణ గలదియె, గనుకన్ జానకియు నామెఁ ♦ గైకొనె సఖిగన్.

చ. [1]సరమయు గట్టిపట్టుదల ♦ శాంతము గల్గిన యింతిమిన్నయై
పరఁగుట రామునిం గుఱిచి ♦ పల్కుచు వేఁడుగఁ దా భ్రమించుచున్
గురుతరదుఃఖ మొందు సతి♦కోమలగాత్రిని జూచె భూమిలోఁ
బొరలుచు ధూళి గ్రమ్ముకొనఁ ♦ బోలనిరీతిని లేచియున్న యా
తురగవధూవిధంబునను ♦ ధూళి శరీరము నిండి యుండఁగన్. ౪ 1211

తే. దీనయై యుండె సీతయు ♦ మానసీయ
చరితయా సరమయు నామెఁ ♦ గరతలములఁ
దాఁకి యూఱడిలం జేసి ♦ తాఁ జెలిమిని
దనుజవృత్తాంతమును జెప్పఁ ♦ దలఁచి యంత. ౪౹ 1212

సీ. ఇఁక నూఱడిల్లుమా!♦యింతీ!మనోవ్యథవదలుముభయమునొం♦దఁదగుమనసు
గలదానవౌట ని♦క్కరణి భీతిల్లెదు దనుజేంద్రుఁ డిచట నా♦డిన పలుకుల
నీదుపల్కుల నెల్ల ♦ నే సఖిస్నేహంబునను వింటినమ్మ; [2]నీ♦వు నట నాదు
చెంతనుండవు గదా ♦ యింత యెట్టులు వింటివనెదవో యాకస♦మందునొక్క
తే. తరువు వివరంబునందు నే ♦ దాఁగి వింటి;
నతఁడు దుష్టాత్ముఁడే యెట్టు ♦ లాలకించి
తి వని సందియపడెదొ ప్రీ♦తిని నసువుల
పైని నుంపను నీకొఱ ♦ కోనెలంత. ౭ 1213

క. కనుకన్ రావణువిషయం,బున భయమును మాని వింటిఁ ♦ బూఁబోఁడీ! యా
దనుజేంద్రుఁ డెందుకొఱకై, చనియెనొ త్వరపడుచు నతని♦శంకకుఁ గతమున్.

ఆ. ఇచటనుండి పోయి ♦ యేనెఱింగితిఁ జామి;
మాకుఁ దెలియకున్న ♦ మానెఁ గాని
యురుబలాఢ్యుఁ జంప ♦ నుపపత్తియును లేదు
సువిదితాత్ముఁ డగును ♦ క్షోణివిభుఁడు. ౮ 1215

చ. విను మతఁ డంతకోపముఁడు ♦ వెఱ్ఱివిధంబునఁ దాఁ బ్రమత్తుఁడై
వననిధిచెంత సుప్తిఁ గను♦వాఁడె తటాలునఁ జంప శక్యమే?

---

1 బడబా మివ పాంసులాం-అసిమూ బడబాం అశ్వస్త్రియమ్-అనివ్యాఖ్య. 2 ఇందవతారికఁ దెనుఁగునఁ జెప్పకున్న నసంగతముగానుండును గానఁ దెనిఁగింపఁబడియె నని తెలియునది.

మనుజమృగేంద్రుఁడైన కుల♦మండను నాతని నెట్టులున్నఁ జం
పను దరమౌనె? వానరుల ♦ బాహుబలాఢ్యులఁ జంపరాదునూ!. ౯ 1216

చ. తరువుల సంగ్రహించుకొని ♦ దారుణరీతిని బోరువారలౌ
హరులన నింద్రుచేతను సు♦గావళి యట్టులు రామమూర్తిచేఁ
బరబలబాధ లేని గతి ♦ భద్రముగాఁ బరిరక్షితుల్ గదా
యరసినవారిఁ జంపుటయు ♦ నద్భుతమే యిది వట్టిమాటనూ!. ౧౦ 1217

సీ. వెలఁదిరో! నిడుదలై ♦ వృత్తములుగ నొప్పు భుజములు వెలయంగ♦భూరి తేజ
ములరంగ నాయతం ♦ బగువక్ష మొప్పంగ విక్రమంబున ధర ♦ వెలసి ధన్వి
యై సుందరాంగుఁడై ♦ యతులధర్మాత్ముఁడై విఖ్యాతిసిం గాంచి♦విబుధనుతులఁ
జెలఁగుచుఁ దనను బ♦ంధులను రక్షింపఁగఁ జాలి తమ్ముని గూడి ♦ సంతతంబు

తే. కుశలియై నీతివిద్యలఁ ♦ గోవిదుఁడయి
పరబలౌఘాంతకుండయి ♦ గురుతరబల
పౌరుషంబుల నెసఁగుచుఁ ♦ బరమవిజయ
రమను వెలసినవాఁడు శ్రీ♦రాఘవుండు. ౧౧ 1218

క. అరిబలకాలాంతకుఁ డా, పురుషవరేణ్యుండు దనుజ♦పుంగవసేనో
త్కరనిహతుఁడు కాలేదో, తరుణీ! యిదినిజముగాదు ♦ తలఁపుముమదిలోన్.

క. శిరసును జాప మదెవ్విధి, దొరకెనో యని యందువేమొ ♦ దుష్టమతిసుమా
సురరిపు వనర్హకృత్యుం, డరయఁగ భూతౌఘవైరి ♦ యై జీవించున్. ౧౩ 1220

తే. సకలమాయల నెఱిఁగిన ♦ జాణ రౌద్ర
కర్ముఁ డట్లాట నిను మోహ♦కలితఁ జేయఁ
దలఁచి యీమాయఁ గావించెఁ; ♦ దొలఁగె నీదు
వంత, పొందఁగనుండు శు♦భములు నిన్ను. ౧౪ 1221

క. నిను లక్ష్మి పొందఁ గలదో, వనితారత్నంబ! యిది ధ్రు♦వంబగు మోదం
బును గలుగఁ జేయు ప్రియవా, ర్తను జెప్పెద నాలకింపు ♦ రామువిషయమై.

చ. వనచరసేనతోడ రఘు♦వర్యుఁడు సంద్రము దాఁటి దక్షిణం
బునఁ దగు భూమిపై విడిసెఁ ♦ బూర్ణమనోరథుఁడైన *రాఘవుం
డనుజునిఁ గూడి యుండఁ గను♦లారను గాంచితి నబ్ధిచెంత నా
వనచరరక్షితుం డగుచు ♦ భాసిలువాఁడు సుమీ తలోదరీ!. ౧౬ 1223

చ. కరము జవంబునం జనఁగఁ ♦ గల్గినచారులఁ బంపి రాక్షసే
శ్వరుఁ డటఁ గల్గు వార్తలను ♦ జక్కఁ గ్రహించియె రండటంచుఁ బం
ప రయమువీఱ రాఘవుఁడు ♦ పంచిన శక్తిని నబ్ధి దాఁటె నా
హరిచయయుక్తుఁడై యనుచు ♦ నచ్చటివార్తను జెప్పి రాభటుల్. ౧౭ 1224

* దృష్టో మే పరిపూర్ణార్థః కాకుత్స్థః ససహాలక్ష్మణః-అని మూ.

క. ఆవార్త వినియె భామిని;, రావణుఁ డిపుడాత్మమంత్రి ♦ రమణులతోడన్
దా వివిధగతుల మంత్రం, బావిలమతిఁ జేయువాఁ డ♦టంచుఁ బలుకఁగన్.

క. బలములు సర్వోద్యోగం, బులవలనం గలిగి భీమ♦ముగ నొప్పు రవం
బలరఁగఁ దాను సీతయుఁ, గలయన్ విని; రంత సరమ ♦ కడు నార్తిన్.

ఆ. దండఘాతమున ని♦తాంతము మ్రోగు నా,భయదభేరిగురుర♦వంబు వినుచు
మధురభాషణముల ♦ మానిని సీతను, గాంచి యిట్టులనియెఁ ♦ గడు నలరుచు.

సీ. భయశీలవు గద యో♦పడఁతి మిన్నా! సైన్య సన్నాహమునకు నీ♦సరణి భేరి
భయదమారీతిగా ♦ వాయింపఁబడుచున్నయది సుమా మేఘస♦మారవంబు
విధముగాఁ దనరి గ♦భీరమ్మై యున్నయా భేరీనినాదంబు ♦ వినుము; మత్త
కరులఁ గైసేయుచు ♦ నరదంబులకు గుఱ్ఱములఁ గట్టుచున్నారు♦పలువిధములఁ

తే. బ్రాసములఁ దాల్చి రౌతులు ♦ పరమకౌతు
కమున వేలకువేలుగఁ ♦ గ్రాలుచున్న
వారు మోఁడంబు గనుచుఁ గా♦ల్బలము లచట
నచట సన్నద్ధమగుచున్న ♦ దవిగో సీత !. ౨౩౪ 1228

క. *చతురంగబలంబులు చిత్రతరంబులుగాఁగఁ జెలఁగి ♦ త్వరఁ బాఱుచు ను
న్నతముగ నార్చుచు ధ్వనిసంగత జలపూర్ణాబ్ధిఁబోలి ♦ కడు సందడిగన్.

క. నరపతిమార్గంబుల నిండి రహిం జెలువారె; మిగుల ♦ నిర్మలశస్త్రో
త్కరములయుఁ జర్మములయున్, వరవర్మములయు ద్విరద♦వాజితతులయున్.

ఆ. అరదములయు భూషి♦తాంగులౌ దనుజుల
వితతులయును గాంతు ♦ లతిశయముగఁ
బెక్కువర్ణములుగ ♦ వెలసి గ్రీష్మర్తువు
నందు నడవిఁ గాల్చు ♦ నగ్నియట్లు. ౨౬ 1231

క. నలుదెసలన్ వ్యాపించెను, విలాసముగ మత్తహస్తి♦వితతికిఁ గట్టన్
వెలసినఘంటల మ్రోఁతయుఁ, బలురథముల నిస్వనములు♦భయదములగుచున్.

ఆ. వాద్యనిస్వనముల ♦ భంగి నుండెడు తురం
గాళిహేష లట్టె ♦ యావరించె
వినుము; రాక్షసేంద్రు ♦ ననుసరించు భటాళి
యాయుధములఁ గేల ♦ నందుకొనుచు. ౨౮ 1233

క. కనుఁగొనువారికి గగ్గురు, జనియించెడు నట్లుగాఁగ ♦ సాంద్రంబగు న
ట్లనువుగ సన్నాహంబుల, నొనరించెడువారు విను మ♦హోగ్రముగాఁగన్.

తే. వంతలెల్లను దొలఁగు న♦నంతవిజయ
లక్ష్మి నీపాలవెలయు ని♦లాతలమున

---

* తోయౌఘైరివ సాగరః-అనిమూ

దనుజులకు భీతిగల్గెడు ♦ తఱియు నిదియె
వచ్చె; రాముఁడు జగదభి♦వంద్యుఁ డగుచు ౨౯ 1235

చ. సరసిజపత్రనేత్రుఁడయి ♦ క్ష్మాస్థలి వెల్గుట రాజ్యలక్ష్మి యా
దరమునఁ బొందుఁ జుమ్ము; సుర♦తల్లజులందు శతక్రతుండు నాఁ
బరఁగి యచింత్యవిక్రమము ♦ భాసిలఁగా మరుకాననస్థిత
స్ఖరహననం బొనర్చి కీర్తిఁ ♦ గ్రాలెడువాఁడు సరోజలోచనా!. ౩౦ 1236

తే. *ఏల జాగొనరించెనో ♦ యిట్టులన్న
రావణుఁడు కానఁబడమిఁ గ్రో♦ధావిలమతి
యగుచునున్నాఁడు రణమందు ♦ నరివధించి
నిర్జితక్రోధుఁడై పొందు ♦ నిన్ను నిజము. ౩౧ 1237

చ అరుల వధించువజ్రి సహ♦జాన్వితుఁడై తనవిక్రమంబు సం
గరమున శత్రుసంతతికిఁ ♦ గన్పఁ జేసెడురీతి లక్ష్మణుం
డురుబలశాలి సన్నిధిని ♦ నుండఁగ రాముఁడు రాక్షసాళిపై
నిరుపమపౌరుషంబు గడు ♦ నేర్పునఁ జూపును నమ్ము మింతిరో!. ౩౨ 1238

చ. పలికెద విట్టులైన ఫల♦భంగి యదెట్టులొ నీకు నన్నచో
వెలఁదిరో! వైరికూలఁగనె ♦ వేగమె నీపతి నిన్నుఁ జూడ ని
మ్ముల నిటరాఁ గృతార్థవయి ♦ మోదమునం బతియంకపీఠమం
దలరెడునిన్నుఁ జూడఁగల ♦ నాదరమొప్పఁగ వేగమే సతీ!. ౩౩ 1239

సీ. కళ్యాణి! భర్త నీ ♦ కడ కరుదెంచి నిన్ గౌఁగిలింపఁగ మనః♦కాంతు నాయ
తోరస్కుఁ గనుచు వి♦భూరస్థలంబున నానందబాష్పంబు ♦ లట్టెవిడువఁ
గలవు; నీపతిఁ బాసి ♦ కడునిడుమలఁ బడి పెక్కుమాసములుగ ♦ నొక్కరీతి
విప్పకయుండుట ♦ వేణి యేకంబుగాఁ బెనఁగొని జఘనంబు♦నను దగంగ
వ్రేలాడు నీజడ ♦ వినుతబలుండగు క్ష్మాపతి విడువంగఁ ♦ గలఁడు వేగ;
ఆ. యుదితపూర్ణచంద్రు ♦ నొప్పున మెఱయు రా
మునిమొగంబు చూడఁ ♦ గనె భుజగియుఁ
గుబుసమును వదలెడు ♦ సొబగున శోకజ
సలిలము దిగవిడువఁ ♦ గలవు నీవు. ౩౪ 1240

క. సీతా! సుఖార్హుఁడగు నా, భూతలపతి రామమూర్తి ♦ పొంగుచు ననిలో
దైతేయపతిని రావణు, శాతశరంబులను ద్రుంచి ♦ సఫలార్థుండై ౩౫

* తర్హి తాదృశః కిమిదానీం విలంబ ఇత్యత్రాహ-అనుదాని కీపద్యపాదము తెనుఁగు. ఈ యవతారికార్థము తెనుఁగునఁ జేర్పకున్నచోఁ బూర్వోత్తరసందర్భమే చెడు ఇది తెలియక వ్యాఖ్యానాభిప్రాయము తెనుఁగునఁ జేర్పరాదన్న దేవానాంప్రియులభాషణము సత్కవిసమాదృతము కాదని గ్రహించునది.

క. నిను బ్రాణప్రియ వేగం,బునఁ బ్రీతిం గూడి సుఖము ♦ పొందఁ గలఁడు; మే
దినిసస్యయుక్తసస్యవృ, ష్టిని వెలసిలురీతి మహిత ♦ చిత్తుని రాముఁ డ్. ౩౭ 1242

ఆ సంతతంబుఁ గూడి ♦ చక్రవిపతివిక్ర
మమునఁ బొంగఁగలవు; ♦ స్వర్ణధరపర
మైన మేరువునకు ♦ నంతటఁ దిరుగుచు
మండలగతిహాయము ♦ మాడ్కి వేగ. ౩౮ 1243

[1]క. ఒనరించుచు భాస్కరుఁడై, తనరెడు సూర్యునికృపాని ♦ ధాను శరణముం
గను మతఁడు ప్రజాతతికిన్, ఘనకారణభూతుఁ డగుటఁ ♦ గలుములనొసఁగున్.

ముప్పదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౩౪ - వ సర్గము.

సరమ సీతకు రావణుని యభిప్రాయమును జక్కఁగా నెఱింగి చెప్పుట.

చ దనుజవరోక్తి సత్యమని ♦ తాఁ గడుమోహిత యౌచు సీత రా
మునికయి తాపమందుచును ♦ మోము వికాసముఁ బాసియుండఁ ద
న్మనసు కలంకఁ దేర్చి యను ♦ మానము వాపె [2]దినంబు నీటిచే
తను ధరఁ జల్లఁజేసెడువి ♦ ధంబున నాసురవైరికాంతయున్. ౧ 1245

సీ. ఏకాలమందు నే ♦ యేపని చేయంగఁదగునో దానినెఱుంగఁ ♦ దగినదాట
సరమయుఁ దనప్రియ ♦ సఖియై సీతకు హిత మొనర్పఁగఁగోరి ♦ యొలమి స్మితము
తోఁగూడుపలుకుల ♦ తో నిట్లనును వసితేక్షణా! విను మెవ్వ ♦ రెఱుఁగకుండ
నట్లుగా రాముని ♦ యంతికంబున కేగి త్వద్వాక్యమును జక్కఁ ♦ బలికి మరల
తే. వేగ రాఁగోరెదను దూర ♦ భాగ మెల్ల
చనఁగ గలవని యందువా ♦ చాన' నేను
వడి [3]నిరాధారమైన య ♦ భ్రమునఁ బోవఁ
బవనగరుడులు నావెంటఁ ♦ బాఱలేరు. ౪ 1246

చ. అనిపలుకంగ సీతయు మ ♦ హార్తిని బొందుచుఁ బల్కుచుండి చ
క్కనిసరసోక్తి కెంతయును ♦ గ్రమ్మఱ సంతసమంది తీయనై
తనరెడు పల్కులం బలికెఁ; ♦ దప్పక వ్యోమరసాతలంబులన్
జనగల వీవు నాకొఱకు ♦ స్వస్థలి నెవ్వరికే నశక్యమౌ
పని నొనరింపఁగాఁ గలవు ♦ బాగుగ నంచని యే నెఱుంగుదున్. ౬ 1247

క. వనితా! నాకుఁ బ్రియంబును, నొనరింపఁగ నీకుఁ గోర్కి ♦ యుండునయే నీ

---

1 తమిమం శరణ మభ్యుపైహి దేవం దివసకరం ప్రభవో హ్యయం ప్రజానామ్ - అనిమూ.
2 పృథివీం ద్యౌ రివాంభసా-అనిమూ 3 నిరాలంబే విహాయసి, సమర్థో గతి మన్వేతుం పవనో గరుడో పి వా - అనిమూ.

మనను స్థిరంబయితగునే, జని రావణుచెంత కీవు ♦ సరగున నచటన్. ౬½ 1248
ఆ. ఏమి చేయువాఁడొ ♦ యెఱిఁగిరమ్మా; దాన
ఫల మదేమి యన్న ♦ ఖలుఁ డతండు
వైరిరావణుండు ♦ క్రూరుండు దుష్టాత్ముఁ
డాటఁ దెలివిలేక ♦ యనుదినంబు. ౭½ 1249
క. సుర యపుడు త్రావినట్టులు, పరిపరి నను మోసపుచ్చు; ♦ భయదాకృతులన్
నిరతము గావలిఁ గాచెదు, తనుణులఁ గొని యనుదినంబు ♦ దయ యెఱుఁగకయే.
[1]క. నను దర్జింపం జేయును, వనితా! బెదరింపఁ జేయు; ♦ భయంపడి నేనో
యనుమాన మొంది యున్నా, ననూనమగు నాదుచిత్త ♦ మస్వస్థము సూ!.
ఆ. వానిభయమువలన ♦ స్వాంతంబు చెదఱి దుః
ఖమున నీయశోక ♦ కాననమున
నంశయంబు గదుర ♦ సంతాపమునఁ గుందు
చున్నదాన; దనుజుఁ ♦ డుద్యమమున. ౧౦ 1252
క. పనియే మొనరింపఁగ నే, మనిమోసము నన్నుఁ జేయ ♦ నాత్మఁదలఁచెనో
వనితా యతనిప్రవర్తన, మన నేమో? యెఱిఁగి చెప్పు ♦ మది యుపకృతియా.
చ. అని యిటుపల్కు సీతఁగని ♦ యామృదుభాషిణి బాష్పవారిచే
తనె వెతఁ గుందు తన్ముఖముఁ ♦ దద్దయుఁ బ్రీతి [2]స్పృశించుచున్ వచిం
చె నిటులు; నీకు నివ్విధిని ♦ జిత్తమునందునఁ దోఁచు నేని నేఁ
జనియెద నిప్పుడే యచట ♦ శత్రువువార్త నెఱింగి వచ్చెదన్. ౧౩ 1254
క. కనుమా! సీతా! యని యా, దనుజాంగన సరమ యిట్లు ♦ దమిఁ జెప్పి జవం
బున రావణుచెంతకుఁ జని, తనమంత్రులఁ గూడి దనుజ ♦ తల్లజుఁ డొకటన్ ౧౩½
తే. పలుకుకొనుమాట లెల్ల నా ♦ పడఁతి వినియె;
నింగితజ్ఞయె యామాటచే ♦ నెంతొ దుష్ట
బుద్ధియగు రావణుఁడు చేయుఁ ♦ బూని నిశ్చ
యించుకొన్నట్టి విషయాళి ♦ నెఱిఁగి యంత. ౧౪½ 1256
క. చనుదెంచె నశోకవనం, బున; కీగతి మరలివచ్చి ♦ పోయినపని యే
మని తనరాకను గోరెడు, జనకజ [3]గతపద్మపీఠ ♦ సాగరజవలెన్. ౧౫½ 1257
క. కనుపట్టు రామపత్నిని, గనియెన్; మృదుభాషిణియగు ♦ కాంతామణి నా
దనుజాంగన సరమను నా, జనకజ గని కౌఁగిలించి ♦ సంతస మొదవన్. ౧౬½
చ. అలరెడుపేర్మిఁ దానె తగు ♦ నాసన మామె కొసంగి సాధుభా
వల నిటుపల్కె; నిచ్చటను ♦ జానరొ! నీ వుపవిష్ట వౌచు నా

1 తర్జాపయతి చాజస్రం భర్త్సయతి చాసకృత్-అనిమూ. 2 స్పృశంతీ బాష్పవిక్లబమ్-అనిమూ. 3 భ్రష్టపద్మా మివ శ్రియమ్-అనిమూ. భ్రష్టపద్మామ్ = పద్మాసనహీనా మిత్యర్థః. అని వ్యాఖ్య కమలాసనము లేని లక్ష్మియని యర్థము.

ఖలమతి యాచుఁ గ్రూరుఁడగు ♦ కర్బురనాథుఁడు తా మనంబునం
దలఁచినకార్యనిశ్చయము ♦ తత్త్వముగా నెఱిఁగింపు నాకికన్. ౧౮

చ. అని తన కేమిచెప్పునొకొ ♦ యాతరుణీమణి యంచు భీతిచే
తను దనువెంతయున్ వణఁకఁ ♦ దగ్గని ప్రశ్నముచేయు జానకిం
గని సచివాన్వితుండయిన ♦ కర్బురనాథునుదంత మెల్లఁ జె
ప్పను మది నెంచి యిట్లనియెఁ ♦ భామిని! యచ్చటివార్త లేమనన్. ౧౯

తే. జననియైన కైకేసియు ♦ సచివవృద్ధుఁ
డగు నవిద్ధుండు నిను రాము♦నంతికమున
కనుపఁ జక్కఁగఁ దెల్పి రి♦ట్లనుచు; నోయి
దనుజనాయక! నీవు రా♦మునకు సీత. ౨౦ 1261

క. కొనిపోయి సత్కృతిం దగఁ, గొనుమని యి; మ్మట్లు సేయఁ ♦ గోరవయేనిన్
మనుజేంద్రుచిత్తవిక్రమ,మునకు జనస్థానకృత్య♦ము నిదర్శనమా ౨౧ 1262

చ. జనపతిమాట యేటి కిఁక ♦ సాగర ముద్ధతి దాఁటి జానకిం
గని దనుజావళిం దునిమి ♦ కార్యము లీగతి రాముభృత్యుఁడౌ
హనుమ యొకండు చేసెఁ గద? ♦ నారయ మానవుఁ డెవ్వఁడైన ని
ప్పనుల నొనర్చునే ధరణి ♦ బాగుగ నెన్నుమటంచుఁ దెల్పి; రో
వనితరో! రావణాసురుఁడు ♦ వారలపల్కుల నెన్నఁ డింతయున్. ౨౨

క. ధనకాముఁ డర్థమును బా,యను దలఁపనియట్లు నిన్ను ♦ న్యాయంబున నీ
యను బూనఁడయ్యె; మంత్రులు, దనుజేంద్రుం డిట్లు మదిని♦దలఁచిరి కానన్.

క. అనిమొనఁ జావక నిన్నున్, మనుజేశున కప్పగింప ♦ మైకొనఁ; డిటు బు
ద్ధిని నిశ్చయించుకొను టా,తనిమృతికే హేతు వగును ♦ దథ్యము సుమ్మీ. ౨౪

క. సురవైరులతోఁ దా సం,గరమున మృతినొందినంతఁ ♦ గాని భయమునన్
దరుణి నిను వీడఁ జాలఁడు;, వరసితసాయకము లెల్ల ♦ వైచి రణమునన్.

క. ఇందీవరనయనా! విను, సందియమున్ బూనవలదు ♦ శత్రువు రాముం
డొందినక్రుధఁ బరిమార్చియె, సుందరగతి నిన్నుఁ గూడి ♦ శోభిలుపురికిన్.

క. చనఁగలఁ డనియెను; నిటులా, జనకజతోఁ బల్కుచుండు♦సమయంబుననే
వినఁబడియె శంఖభేరీ,నినదయుతంబగుచుఁ గీశ♦నికరారవముల్. ౨౮ 1268

క. ధరణి వడఁకించునట్టులు, కరమరుదుగ వీనులఁ బడఁ♦గా లంకం గా
పురమున్న రాజభృత్యులు, హరిసైన్యారావముల న♦హార్యములఁ గడున్.

క. విని మనపతిదగు దోషం,బున మనకున్ మేలు లేదు ♦ పో యని దైన్యం
బున నష్టౌజసులయి భీ,తిని గాంచిరి తప్ప దిఁక మృ♦తి యనుచు మిగులన్.

ముప్పదినాలుగవ సర్గము సంపూర్ణము.

౩౫ - వ సర్గము.

—మాల్యవంతుఁడు సీత నిమ్మని రావణునకు నీతిఁ జెప్పుట.—

క. అరినగరవిజయుఁడగు భూ,వరుఁ డా రాఘవుఁడు దీర్ఘ♦బాహుం డట భీ
కరభేరీశంఖారవ, పరికరములతోడ లంక♦పై గురుదెంచెన్. ౧ 1271

క. దనుజేశ్వరుఁ డంతట నా,ధ్వని విని క్షణమాత్ర మెంచి ♦ తనలో సచివా
ళిని జూడఁ జూడ్కిఁ బరపెను, ఘనబలమున జగము నేఁచఁ♦గల రావణుఁడున్.

తే. క్రూరుఁ డౌట మంత్రులనెల్లఁ ♦ గూర్చి యోల
గంబు ప్రతినాద మీయఁగ ♦ గర్వమూని
కరము దుర్బుద్ధినే వూని ♦ గర్వ్యభాష
ణముల వారల కిట్లను; ♦ నాకు మీరు. ౩ 1273

చ. వననిధి దాఁటి రాముఁ డిట ♦ వచ్చుట తద్బలవిక్రమంబులున్
ఘనము లటంచుఁ బల్కితిరి; ♦ కర్ణము లూరఁగ వింటి సంగరం
బునఁ జెడనట్టి విక్రమము ♦ పొంగుచు నుండఁగ నున్న మీర లా
తని దగు విక్రమంబు విని ♦ ధైర్యము మాని పరస్పరంబు దృ
ష్టిని నిగుడింపఁ జేయుచును ♦ జేయఁగ నేరక మీర లుంటయున్. ౪ 1274

తే. నే నెఱుంగుదు సనియె; నా♦దానవేంద్రు
తల్లికిం బినతండ్రియు ♦ ధరణిఁ బ్రాజ్ఞ
వర్యుఁడును నయి తగు మాల్య♦వంతుఁ డతని
పలుకులన్ విని యిట్లని ♦ పలికె నీతి. ౫ 1275

సీ. ఆన్వీక్షికిని, త్రయి, ♦ నల్లె వార్తాదండనీతుల శిక్షితుం♦డై తనర్చి
నీత్యనుసారియై ♦ నిత్యము భూపతి యెవ్వఁ డుండునో యాతఁ♦డే ధరణిని
జాలకాలము తాను ♦ బాలించు, నాతఁడే వైరుల నోడించు, ♦ స్వబల మెట్లొ
క్షీణించినన్ సంధి ♦ చేసికొనును, వైరివితతితో స్వబలము ♦ వృద్ధియైన

తే. నరులతోడను ద్వేషించు♦నట్టు కాల
గతులకోలఁది స్వపక్షంబు ♦ గ్రాలునట్లు
చేసికొనుచుండుఁ, గావున ♦ స్థిరతరముగు
భాగ్యమును బొందు దానవ♦వరమహేంద్ర!. ౬ 1276

క. తనకంటె నధికబలముం, గనుపట్టిన వైరితోడఁ ♦ గావించుకొనం
గనువలయు సంధి సముఁడై, నను బగతుఁడు సంధియే యొ♦నర్చుకొనఁదగున్.

క. బలమున నధికుఁడు తానుగఁ, జెలఁగిన శత్రువు నుపేక్ష♦సేయ కతనితోఁ
గలహంబు సేయఁదగు ని,ప్పలు కిపుడన నేల? యన్నఁ ♦ బలికెద వినుమా!.

చ. దనుజవరేణ్య! శాస్త్రముల ♦ తత్వ మిటుల్ తగుఁ గావునన్ బలం
బున నభివృద్ధినొంది నృప♦పుంగవుతోడను నీవు సంధియే

యొనరుచుకొంట నామదికి ♦ యుక్తముగాఁ గనుపట్టు; దాన మి
య్యని గతి సంధిగాదు గద ♦ యారయఁగా బలవద్విరోధితోన్. ౧౦ 1279

ఆ. ఎవతెకొఱకు నమ్మహీశునకును నీకుఁ, బగయొసంగె నట్టి ♦ పడఁతి సీత
నతని కిమ్ము; రాముఁ ♦ డధికుఁ డెట్లగునని, యున్న దేవతలు మ♦హర్షు లెలమి.

క. అనిశము గంధర్వులు రాముసకును విజయంబు యుద్ధ♦మునఁ గల్గఁగ నె
మ్మనములఁ గోరుచు నున్నా, రనూనబలశాలి యాతఁ ♦ డగు నటుగానన్. ౧౧

ఉ. ఆతనితో విరోధమును ♦ నాసురరాజ! పరిగ్రహింప క
త్యాతతవైరిశక్తి మన♦మందుఁ దలంచుచు సంధిచేసికొ
న్మాతటి నైన; దేవతతు ♦ లీగతి రాముజయంబు గోరఁగా
హేతు వదేమొ యన్న సక♦లేశుఁడు బ్రహ్మ సురాసురాళికిన్. ౧౨ 1282

సీ. అవలంబములుగ ధ♦ర్మాధర్మముల రెంటి సృజియించినాఁడు న♦ట్లే యవియును
నవలంబభూతంబు ♦ లయ్యెను; సత్స్వభావులగు నిర్జరులకు ♦ వెలయు ధర్మ
మాశ్రయభూతంబె ♦ యయ్యె నటంచును వినఁబడుగద; నీచ♦విషయనిరతు
లసురులు రాక్షసు ♦ లనుదినమాశ్రయించునది యధర్మమాఁ ♦ గనుక దేవ

ఆ. తలది ధర్మపక్ష♦మల రామునిది యది
యగును గానఁ బ్రబలుఁ♦డౌను జుమ్ము
ధర్మ మెట్టిదటి న♦ధర్మము నడఁగించు
నపుడు కృతయుగంబె ♦ యగు జగతి. ౧౩ 1283

క. తరుణమున నెం దధర్మం, బుగువయి ధర్మమును ద్రొక్కు♦నో కలియుగ మా
తరుణమునఁ బ్రవర్తిల్లును, బరికింపఁగ దాన నేమి ♦ ఫలమని యన్నన్. ౧౪

చ. దనుజమహేంద్ర! ద్విజయు♦తత్వరచిత్తముతోడ లోకముల్
గనుచుఁ జరించునప్డు పర♦కాంతలఁ గైకొనురీతి ధర్మమొ
య్యన నడఁగించి యెంతయును ♦ నాదృతిఁ గొంటి వధర్మ మట్లుగా
వున మనకంటె శత్రువులు ♦ భూరిబలాఢ్యులె ధర్మ ముండుటన్. ౧౫

తే. ధర్మనాశన మేను న♦ధర్మ మూని
చేసినాఁడను గాన న♦శించియున్న
ధర్మ మూనినసురుల కు♦దాత్తబలము
గల్గు టెట్టులో యందువా ♦ కర్బురేంద్ర!. ౧౫ 1286

క. *వెనుకన్ ముందును జూడక, యనుదినము నధర్మమూని ♦ యద్దానిని వృ
ద్ధిని బొందఁజేసితి నదియు, నువలం దిగమ్రింగెడున్ స♦ను స్తవిధములన్.

క. అనుకూలమై సురౌఘం, బునకుం దత్పక్షవృద్ధిఁ ♦ బొనరించుచుఁ జ
క్కనిదిగ నున్నది దానన్, మనకే హానియగుఁ గా ద♦మరులకు వినుమా!.

* సప్రమాదా ద్వివృద్ధ స్తే ధర్మోఽభిగ్రసతే హి నః-అనిమూ.

క. నేనొనరించు నధర్మం, బానిర్జరులకు నదెట్టు ♦ లభివృద్ధిని బెం
పూని యొనరించు నన్నన్, దానవవర! విషయలోల♦తన్ స్వేచ్ఛనొయిన్.

క. సురకన్యల మునిపత్నులఁ, బరమాదృతిఁ బట్టుకొనుచుఁ ♦ బలుభంగుల నె
క్కురణిని దోఁచిన నట్టులె, చరియించితి వందువలన ♦ జ్వలనప్రతిముల్. ౧౯

క. మునులు మనస్తాపంబును, గని గెంతయు వారిమహిమ ♦ కడుఁ బ్రబలంబౌ
విను పూతాత్ములు ధర్మం, బును వృద్ధిని జేయ మిగుఁ ♦ బూనినమానుల్.

క. జ్వలనునివలెఁ దస్మహిమం, బులు దుర్ధర్షంబులగుటఁ ♦ బూన్కి దపంబుల్
పొలుపుగఁ జేయుచు శ్రేష్ఠం, బులుగాఁ దగు సత్తతంతు♦వుల నియమమునన్.

చ. ఒనరిచి యగ్నులందుఁ దమి ♦ హోమము సేయుచు వేదపాఠముల్
మనములనున్న కోర్కికి స♦మానముగాఁ బఠియించుచుందు రీ
దనుజుల లెక్కసేయక రయొ ♦ దస్మహిమంబులు పోవునట్లు చ
క్కనిగతి వేదనాదములు ♦ క్రందుగఁ జేయుచు నుందు రెప్పుడున్. ౨౦

చ. మును లిటుచేయ రాక్షస♦మూహము లెల్లను గ్రీష్మమందునన్
ఘనములు పోలె దిక్కులకుఁ ♦ గ్రందుగ నెప్పుడు పాఱిపోయెదున్
మును లన నగ్నికల్పులు స♦ముద్రగభీరులు వారు వేల్చునా
యనలునినుండి లేచిన మ♦హత్తరధూమము నాల్గుదిక్కులన్. ౨౧½ 1294

క. చెలరేఁగి రాక్షసుల యు,జ్జ్వలతేజము క్రింగెదున్; వి♦శాలము లయి ని
స్తులపుణ్యగాసులగు సు,స్థలముల దృఢనియమముల నె♦సంగెదు మానుల్.

క. ఒనరించు తీవ్రతపమున, దనుజులు దపియించువారు ♦ దానవవర! ని
న్నును సురదానవయక్షా,దినిఖిలగురుమూర్తు లని వ♦ధింపకయుందన్. ౨౩

క. వరమును గొంటివి విధిచే, గురుబలవిక్రమము లొప్పఁ ♦ గొంకువడని భీ
కరశౌర్య మలరు నరవా,నరభల్లూకములు పటుని♦నాదములు తగన్. ౨౩½

తే. కొండముచ్చులు సేనలఁ ♦ గూడి యిచటి
కరుగుదెంచి చెలంగెడు ♦ నకట! వీరి
వలనఁ జావకయుండంగ ♦ వరము లేదు;
వైరు లిచటికి వచ్చిన♦భంగిఁ గాక. ౨౪ 1298

క. *దివ్యాంతరిక్షభౌమము, లై వ్యాధులఁ గల్గఁజేయు ♦ నవియై మిటిఘో
రవ్యాప్తములై పెక్కులు, క్రవ్యాదవినాశసూచ♦కంబులు నగుచున్. ౨౪½

తే. వివిధరీతుల నుత్పాత♦వితతు లట్టి
కానఁబడియెడు వానిని ♦ గాంచి దనుజ

---

* ఉత్పాతాన్ వివిధాన్ దృష్ట్వా ఘోరాన్ బహువిధాం స్తథా-అనిమూ. వివిధాన్ దివ్యాంతరిక్షభౌమభేదభిన్నాన్-అనివ్యాఖ్య.

తతికి నాశనమగు నని ♦ తలఁచువాఁడ;
వినుము మఱియు విరూపముల్ ♦ విస్తృతములు. ౨౫ 1300

క. ఉరుభయదములును నగుజల,ధరములు పరుషస్వనములు ♦ తగ వినఁబడఁగాఁ
బురి నంతట వేఁడిగ నె,త్తురులం గురిసెడిని బూన్కి ♦ తో నేమిరయొకో?. ౨౬

క. తురగాదివాహనంబులు, నిరతం బేడ్చుచును గనుల ♦ నీరువిడిచెడుఁ
బరమధ్వజములు రజమునఁ, బరఁగుచుఁ దమవన్నెఁ బాసి ♦ భాసిల వేమో.

సీ. దారుణంబులు శుభే ♦ తరనాదములునగు నక్కలు గ్రద్దలు ♦ నగరమందు
ననిశముఁ జొచ్చుచు ♦ నతిభయంకరముగ నఱచుచుఁగుమిఁగూడె ♦ నసురరాజ!
పూతనాప్రముఖముల్ ♦ భూతముల్ శ్వేతదంష్ట్రిలు పర్వఁ జేయుచు ♦ సతతము ప్రతి
కూలవాక్కులు పలు ♦ కుచు నింట్లఁ గలవస్తువులదొంగిలించుచు ♦ నెలమిమిగులఁ
తే. బ్రహాసనంబులు సేయుచు ♦ స్వప్నములను
గానఁబడియెడు నెదుటను; ♦ మానితగృహ
ముల నొనర్చెడు బలికర్మ ♦ ములకుఁ జేయు
హవిసులను బట్టి తినెడు శ్వా ♦ నాళులకట. ౨౯ 1303

క. [1]గోవులయందు ఖరంబులు, వావిరి పుట్టెడిని; నకుల ♦ వారముతోడఁ
వేవేగ మూషికంబు ల, దేవేళం దిరుగుచుండు ♦ నేమి గతంబో!. ౩౦

క. పిల్లులు పులులం జేరెడు, నెల్లెడ [2]శ్వానములఁ గూడి ♦ యే గ్రామ్యములై
యుల్లసిలెడు సూకరములు, తెల్లడ మందెడిని వీని ♦ తత్త్వము తలఁపఁ. ౩౧

క. దనుజులతో నుత్పాతం, బునఁ గలిగిన నరులతోడఁ ♦ బొందుగఁ గూడఁ
జనుదెంతురు కిన్నరులో, దనుజాధిప! హేతు వేమొ ♦ తలఁపుము మదిలోఁ.

క. సితరక్తపాదముల నుద్ధతి మించెడు పావురముల ♦ తతి దైవప్రే
రితమయి దనుజాంతకమా,గతిఁ దెలుపుచుఁదిరుగుచుండుఁ ♦ గాగృహములలోఁ.

క. సరసోక్తులు పల్కఁగ నుం,దిరములఁ బెంపంగఁ బడిన ♦ దృప్తములు మనో
హరములునగు శారికలును, సరసాలాపములు మాని ♦ సంతత మధిపా!.

ఆ. [3]వీచి కూచి యనెడు ♦ విషమవాక్కులు పల్కు
చుండుఁ బక్షిమృగము ♦ లోక్కరీతిఁ
బోరి యోడిపోయి ♦ యూరసమునఁ గల
హమును మరలఁ గోరి ♦ సముదయముగ. ౩౩ 1309

క. పరుగెత్తుచున్న నెంతయు, నరులపయిఁ; సూర్యుఁ గనుచు ♦ నధికంబుగ భీ

---

1 ఖరా గోషు ప్రసూయంతే-అనిమూ. 2 సూకరా శ్వనకై స్సహ-అనిమూ. కుక్కలతోఁ గూడి పందులు తిరుగుచున్న వనుటచే నూరఁబందులే యనియర్థము చెప్పవలయుఁ గాన "గ్రామ్యములై" అని ప్రయోగింపఁబడినదని యెఱుంగవలయు. 3 వీచీ కూచీతి వాశ్యంత్య శ్శారికా వేశ్మసుస్థితాః-అనిమూ. వీచీకూచీతి క్రూరం వాశ్యం తీత్యర్థః-అనివ్యాఖ్య.

కరముగ నేడ్చుచునున్నవి; [1]పరుషుండై ముండుఁడునయి ♦ ప్రగతాంగుండై.
సీ. కృష్ణపింగళుఁడునై ♦ కెరలు మృత్యువు రాక్షసుల గేహములఁ ♦ గాలములనుదప్ప
కుండఁ జూచెడుగతి ♦ నొగిఁ గనంబడుచున్నవాఁడు; దానవనాథ! ♦ వరుసనివియె
గాక యీలాటివి ♦ కడుదుర్నిమిత్తముల్ పలుభంగులం గానఁ ♦ బడెడు సుమ్ము
విష్ణువే మానవ ♦ వేషంబు దాల్చెను రామనామంబున ♦ నీమహీత
ఆ. లమున ననితలంతు ♦ సుమితవిక్రమమున, వనధిఁ గట్టెఁ జిత్ర ♦ భంగిఁ గాన
మనుజమాత్రుఁ డనుచు ♦ మన మెన్నరాదు రా,మునిని గాన నీవ ♦ తనినిగాంచి.
క. ఒనరించుకొనుము సంధిని, గనుకఁ బ్రధానంబుగాఁగఁ ♦ గనఁబడుకార్యం
బును గాంచి యింకఁ జేయం, గను దగుకార్యముల నెంచి ♦ కర్తవ్యంబుల్.
క. మనమునఁ దలంచుకొమ్మా, యొనరుపుమా! యట్లె; యనుచు ♦ నుత్తములందున్
ఘనుఁడయి పౌరుషమునఁదగు, ననుపముఁ డమ్మాల్యవంతుఁ ♦ డప్పలుకులకున్.
క. దనుజేంద్రునిచిత్తము మృదు, తను బొందకయుంట యింగి ♦ తంబులఁ దానే
కనుఁగొని యంద తెఱుంగఁగ, వినిపించియె యూరకుండె ♦ విధిగతియనుచున్.

ముప్పదియైదవ సర్గము సంపూర్ణము.

---

3౬ - వ సర్గము.

రావణాసురుఁడు పురరక్షణము నేర్పఱచుట.

క. దనుజేశ్వరుండు దుర్మతి, యును మృత్యువశంగతుండు ♦ నుద్ధతుఁడును నౌ
టను మాల్యవంతుఁ డాడిన, యనునయవచనములకోర్వఁ ♦ డయ్యెన్ సభలోన్.
తే. క్రోధవశగతుఁడై యతి ♦ రూక్షభంగి
బొమలు ముడిచి ముఖంబున ♦ నములవాక్య
ములను సైరింపఁ జాలక ♦ మొనసి వృత్త
నయనుఁడై మాల్యవంతు వి ♦ నయయుతుఁ గని. ౨ 1316
క. పరపక్ష మాశ్రయించియొ, పరుషంబుగఁ దదనుకూల ♦ భంగిగ హితమ
ట్లరయక యహితము పల్కితి, చొరదయ్యది శ్రోత్రములను ♦ శుభగతి మీఱన్.
క. మనుజుఁడు గావున జాతిం, గనినన్ దుర్బలుఁడు మఱియు ♦ గతబలుఁ డొకఁడై
వనచరుల నాశ్రయించిన, మనుజేశుని రాము మది స ♦ మర్థుఁ డటంచున్. 3
క. తలఁచెదవే; తండ్రియె యా, యలసుని వెడలంగఁ గొట్ట ♦ నడవులనుండున్
బలములు రాజ్యము లేవి,మ్ముల నాతని శ్రేష్ఠుఁ డనఁగఁ ♦ బోలునె చెపుమా.
ఉ. [2]కారణ మేమొ యీతలఁపు ♦ గల్గఁగ నే నన రాక్షసేంద్రుఁడన్
భూరిభయంకరుండ సుర ♦ పుంగవసంతతి కప్రమేయుగం

---

1 కరాళో వికటో ముండః పరుషః కృష్ణపింగళః-అనిమూ. ప్రగతాంగుండు=వికలాంగుఁడని యర్థము. 2 హీనం మాం మన్యసే కేన హ్యహీనం సర్వవిక్రమైః-అనిమూ.

భీరపరాక్రముండఁ గద ♦ వీరుని నీననుహీనుఁగాఁగ నే
కారణ మెంచి చెప్పితివో ♦ గాని యెఱుంగను దానిహేతువున్. ౬ 1320
సీ. త్వత్సజాతులలోనఁ♦దలఁపవీరుండొక్కఁడున్నాఁడె యను ద్వేష♦మూనియొక్క
పరులయం దలరారు ♦ పక్షపాతముననో, శత్రువు లట్టి ప్రో♦త్సాహపఱుప
దానికిఁ జిక్కియో ♦ తగనిరీతిని బరుషోక్తులాడితి వని ♦ యొక్కశంక
గలుగుచున్నది నాకు; ♦ నిలఁ బరప్రోత్సాహమే లేకయుండిన ♦ నిట్లు శాస్త్ర
తత్త్వ మెఱింగి వి♦ద్వాంసుఁడు ప్రాజ్ఞుండు నయి తగువాఁ డెవ్వఁ♦డైనసాధు
తే. మతిఁ బ్రభావసమన్వితు ♦ మాన్యతమునిఁ
బరుషములు పల్కు? నీవన్న ♦ పలుకు సత్య
మే యగుంగాక సరసిజ♦హీన లక్ష్మి
వలెఁ జెలంగెడు సీత న♦వ్వనమునుండి. ౭ 1321
క. కొనివచ్చి మరల నారా,మునకున్ భయమంది యీయఁ ♦ బూనుదు నే? చి
క్కనివస్తువు లభియించినఁ, గొనక యొసంగుదురె మరలఁ♦గుమతులైనన్.
చ వనచరకోటిసంవృతుని ♦ వానరనాయక లక్ష్మణాన్వితున్
గనఁగల వింక లంకఁ గొనఁ♦గాఁ జనుదెంచినవాని రామునిన్
దనుజవరేణ్య! మన్నిహతుఁ ♦ దద్దయుఁ బ్రీతిని గొన్నినాళ్లలో
ననిమొన నెవ్వనిం దొడరి ♦ యాత్రిదశావలి గూడ నిల్వదో?. ౯ 1323
తే. అట్టిశూరుఁడు ద్వంద్వయు♦ద్ధాభిరతుఁడు
రావణుఁడు రామభూపతి ♦ రణమునందు
నేల భయమందు?; నని యంత ♦ హితపరుఁ గని
యేల పరుషములాడితి ♦ నిట్టు లనుచు. ౧౦ 1324
*క. అనుతాపంబున మఱియి,ట్లనియెన్ శ్రీరాఘవుఁడు భ♦యంబును బొందం
గను జేసిన రెండుగఁ దుని,మిన నే నెవ్వరికి లొంగి ♦ మెలఁగఁ దలఁపఁ జూ.
క. వినుమిద్ది నాస్వభావం,బునఁ బుట్టినదోష మిద్ది ♦ పో విడువంజా
లనియది దురతిక్రమ మని, యనఘా! తెలియంగవలయు♦నాత్మ దృఢముగన్.
చ. వననిధిసేతుబంధన మ♦వార్యపరాక్రమ మొప్ప రాముఁడే
యొనరిచినాఁడటంచు భయ ♦ మొప్పెఁ గదా! మదినీకు నల్పమీ
వననిధి దీనిఁ గట్టుటయుఁ ♦ బౌరుషచిహ్నము గాద దెట్టులో
యొనరిచె దీన భీతిఁ గను ♦ టొప్పదు సుంతయు నిశ్చయంబుగన్. ౧౨ 1327
చ. వనచరసేనతోడ రఘు♦వర్యుఁడు సంద్రముదాఁటి వచ్చి వ
చ్చినయటు ప్రాణయుక్తుఁడయి ♦ చేరునె స్వస్థల మింకమీఁద సం
చును శపథంబు చేసెదను ♦ సూనృతవాక్య మిదౌను రాముఁ డే
పునఁ జనువాఁడె యంచుఁ బలు♦పోకలఁ బల్కెడు గర్వితాత్మునిన్. ౧౩ 1328

* ద్విధా భజ్యేయ మప్యేవం ననమేయంతు కస్యచిత్ -అనిమూ.

[1]క. దనుజేంద్రుని కుపితునిగా, మనమునఁ దగ నెఱిఁగి తనదు ♦ మంచినుడులు వే
చనియెను నిష్ఫలములుగా, నని లజ్జను బొంది యేమి ♦ యనఁ డోఁపమిచేన్.
తే. మాల్యవంతుఁడు సంశయ♦మానసమున
నుండి జయ మబ్బునంచు య♦థోచితముగ
నాశిషము లిడి సెలవంది ♦ యాత్మవసతి
కరిగె; రావణుఁ డంత జ♦యంబుఁ గోరి. ౧౫ 1330
క. తనమంత్రులతోఁ గృత్యం,బును జక్కఁ దలంచి చేయఁ ♦ బూనినపని యీ
దనుజు లిటు చేయనోఁ గద, యని నిశ్చయమొప్పఁ జేసి ♦ యప్పురమునకున్.
క. అనుపమమగు సంరక్షణ,మును జేసి యతండు ద్వార♦మునఁ దూర్పునఁ జ
క్కనిరీతి నాప్రహస్తుని, గనుచుండఁగ నాజ్ఞ చేసెఁ ♦ గడునేర్పుమెయిన్. ౧౬-౭
సీ. దక్షిణంబున నున్న♦ద్వారంబునన్ మహావిక్రమాఢ్యులుగాఁగ ♦ వెలయుచున్న
యమ్మహోదరుని మ♦హాపార్శ్వునిం గావ నాజ్ఞ చేసెను వరు♦ణాశఁ గల్గు
ద్వారంబునం గావఁ ♦ దనయుని నింద్రజిత్తును రాక్షసౌఘయు♦క్తుని ఘనబలు
నామహామాయుని ♦ నంతట నియమించె; నుత్తరద్వారమం ♦ దుత్తమబలు
తే. లైన శుకసారణులఁ గావ ♦ నాజ్ఞ సేసి
తాను నట నుండ నెంచి యా♦తలఁపు మంత్రి
గణమునకుఁ దెల్పె మఱియు న♦గరమునందు
[2]మధ్యమస్థానమును గావ ♦ మహితబలుని. ౧౮-౭ 1333
క. నిరుపమమగు పౌరుషమునఁ, బరఁగు విరూపాక్షు దనుజ♦బలయుక్తుని నా
గరణి నియమించెఁ గావఁగ;, నరసి నిశాచరవరేణ్యుఁ ♦ డంతఁ బురి కొంగిన్.
[3]క. ఈవిధమున రక్షణమును, గావించి తనుం గృతార్థుఁ♦గాఁ దలపోసెన్
వావిరి మృత్యుప్రేరితుఁ,డై వాఁ డంతటను బురిని ♦ ననువగురీతిన్. ౨౧ 1335
తే. కావ నియమించి మంత్రులఁ ♦ గాంచి పోవ
నాజ్ఞ చేయంగ వారు జ♦యాశిషముల
నలరఁ జేయుచు గృహముల ♦ కరుగ నతఁడు
సిరులఁ బెంపొందు సౌధంబుఁ ♦ జేరె నెలమి. ౨౨ 1336

ముప్పదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౩౭ - వ సర్గము.

రాముఁడు వానరసేనారక్షణమును గావించుట.

క. మనుజేంద్రులు రాఘవు లట, వనచరనాయకుఁడు మఱియు ♦ వాయుతనయుఁ డో
హనుమయు భల్లూకేంద్రుం, డనుపముఁడగు జాంబవంతుఁ ♦ డంగదశరభుల్.

1 ప్రీడితో మాల్యవాన్ వాక్యమ్-అనిమూ. 2 మధ్యమే స్థాపయే ద్గుల్మే-అనిమూ. 3 కృత కృత్య మి వాత్మానం మన్యతే కాలచోదితః-అనిమూ.

చ. ఘనమతి యావిభీషణుఁ; డ♦ఖండబలుండు సుషేణుఁ డట్లె యా
తనిపరివారముల్, మఱియు ♦ దారుణవిక్రముఁడైన మైందుఁ డ
ట్లనుపములౌ గజద్వివిదు ♦ లాకుముదుండు, గవాక్షుఁ డానలుం
డనితరసాధ్యశక్తియుతుఁ ♦ డా పనసుండును దక్కువానరుల్. ౩౹ 1338

చ. అరిపరిపాలితంబయిన ♦ యాపృథివీస్థలిఁ జేరి యుందఱుఁ
వరుసగఁ గూడి లంక యిదె ♦ వాయుజుఁ డప్పుడు చెప్పినట్టి దీ
కరణిని గాన నద్యోఁడిని ♦ గహ్వర,నిర్ఝర,పన్నగాళికిఁ
దరమె జయింప దీనిఁ గనఁ ♦ దద్దయు భీతియె గల్గఁ జేసెడుఁ. ౪ 1339

తే. మఱియు గంధర్వనాయకుల్ ♦ నెఱి జయింపఁ
గల్గఁ జాలరు రాక్షస♦కాంతుఁ డెపుడు
పురమునం దిందు నసముఁడై ♦ పొలిచియుండుఁ
గాన మనకింక జయసిద్ధి ♦ గల్గునట్లు. ౪౹ 1340

క. చక్కఁగ నాలోచింపుం, డిక్కడ గుమిఁగూడి యున్న ♦ యెల్లరు నని వా
రొక్కట నాడుకొనఁ విని, యక్కజముగ నవ్విభీష♦ణాఖ్యుం డంతఁ. ౫౹

[1]ఉ. వారలఁ గాంచి స్పష్టముగ ♦ భావము వారికిఁ దోఁచునట్లుగాఁ
జారుతరంబుగాఁ దనరి ♦ సంస్కృతభాషను గ్రామ్యభాషయే
చేరని సత్పదంబులను ♦ జెల్వమరఁ వచియించె నిట్లు; లో
సారమనీషులార! వినఁ ♦ జాలుదురే మదుదీరితం బికఁ. ౬ 1342

క. అనలుఁడు, శరభుఁడు, సంపాతినామకుఁడు, ప్రఘసుఁడన క్షి♦తిం బేర్వాసిం
గను నామంత్రులు నల్వురు, చని లంకకు వచ్చినారు ♦ సరగున మరలఁ. ౭

క. పతగాకృతులం దాల్చి య,హితసైన్యముఁ జొచ్చి నగర♦మేలాగు సుర
క్షితమగునో దానికి నా, దితిజులు చేసిన మహావి♦ధివ్రజ మెల్లఁ. ౮ 1344

[2]చ. కనుఁగొని వచ్చినారు నృప♦కాంత! దురాత్ముఁడు రావణుండు ప
త్తనమును గావఁ జేసిన వి♦ధానము లన్నియుఁ దెల్పినారు మీ

---

1 వాక్య మగ్రామ్యపదవ త్సుష్కలార్థం విభీషణః - అనియూ. అగ్రామ్యపదవత్ సంస్కృతపదవత్ సర్వేషాం స్ఫుటప్రతిపత్తియే స్వదేశభాషాపదరహిత ముక్తవా నిత్యర్థః - అనివ్యాఖ్య. దీనిచే సంస్కృతభాష దేశభాషగనుండి ఆయాదేశములలోఁ బ్రాకృతాదిగ్రామ్యపదములు కలిసియుం డెనని స్పష్టమగుచున్నది. గ్రామ్యభాష నుపయోగించినచో వానరులునుం దెలియకపోవచ్చునేమో యని విభీషణుఁడు కేవలసంస్కృతభాషనే యుపయోగించె ననుట నిర్వివాదాంశము. సంస్కృతమే కాలమునను దేశభాషగాదను గుర్వాదము దీనఁ దొలఁగవచ్చును. సంస్కృతము దేశభాషగా నుండఁబట్టియే మనవారు సకలదేశములయందుండు వారలకు స్పష్టముగాఁ దెలియుటకై సంస్కృతభాషనే గ్రంథములవ్రాసి రనికూడఁ దేలక మానదని గ్రహింపవలయు. 2 లోఁగా వానరులందఱుంగాంచి విభీషణుఁడు చెప్పినట్లు చెప్పఁబడినది. ఇందు నృపకాంత-అనిరాముని సంబోధించి చెప్పఁబడినట్లు

యనుమతియైనఁ దద్విధుల ♦ నన్నిటి నున్నటు లేను జెప్పెదన్
వినఁదగు; నాప్రహస్తుఁ డతి♦వి స్తృతసైన్యముతోడఁ బొంగుచున్. ౧౧॥ 1345

సీ. ప్రాగ్ద్వారమున; వీర్య♦బలముల నసములై తనరారు నమ్మహో♦దరుఁడు మఱియు
నమ్మహాపార్శ్వుండు ♦ యామ్యదిగ్ద్వారంబునందును, రావణు ♦ నాత్మజుఁడగు
నింద్రజిత్తును దైత్యుఁ ♦ డేపునఁ బట్టసఖడ్గముద్గరశూల♦కార్ముకాంచి
తకరులు శూరులౌ ♦ దైత్యప్రధానులు పెక్కండ్రు తనుఁగొల్వ ♦ నుక్కు మిగిలి
తే. పశ్చిమద్వారమందును ♦ బరమనియత
బుద్ధియై యాయుధంబులఁ ♦ బూని దనుజ
సద్భటవ్రజములు తన్ను ♦ సరగఁ గొలువ
రావణుఁడు తానె లంకాపు♦రమునఁ జెలఁగి. ౧౨॥ 1346

తే. ఉత్తరద్వారమందును ♦ నున్నవారు
పరులబాధలు పురికి నె♦క్కరణి నైనఁ
గలుగకుండఁగఁ జేయంగఁ ♦ గర్బురగణ
తల్లజుండు విరూపాక్షుఁ ♦ డుల్ల మలర. ౧౩॥ 1347

చ. ధనువులు శూలఖడ్గములు ♦ దాల్చిన రాక్షససేనతోడ, నిం
కను బలశాలురౌ దనుజ♦కాంతులతోడను, గుల్మమందుఁ గా
వను నిలుచున్నవాఁడు; పుర♦వర్యమునం దిటు సంవిధాన మొం
దిన సురవైరిసేనలను ♦ దెల్లముగాఁ గని మంత్రు లిప్పుడే. ౧౪॥ 1348

క. చనుదెంచినార లిచ్చటి, కనఘాత్మా! రామచంద్ర! ♦ హస్తిసికర మొ
య్యన నెక్కె వేయిమందియు, ఘనరథికులు నయుతసంఖ్య♦గాఁ దగువారల్.

క. ఇరువదిసహస్రములుగాఁ, బరఁగెడు నాశ్వికులు మఱియు ♦ భటముఖ్యులు భీ
కరమూర్తు లొక్కకోటియు, నిరతము రావణునిఁ గొల్వ ♦ నేర్పఱులగుచున్. ౧౬

క. బలమునఁ బరాక్రమంబున, నిలఁ బేరుం గాంచి క్రూరు♦లే యయి యుద్ధం
బుల నేర్పుగలుగు రాక్షసు, లలరుచు రావణుని గొల్తు ♦ రనుచరు లగుచున్.

క. అనిసేయఁగఁ బదిలక్షలు, దనుజులు పూర్వోక్తవీర♦తతులం దొక్కొ
క్కనికిన్, సాయమ్ముగ వే, చనుదెంతురు మనములందు ♦ సమ్మద మలరన్. ౧౭

క. అనుచు మహాబాహుండగు, ఘనబుద్ధి విభీషణుండు ♦ గాదిలిమంత్రుల్
తనకుం జెప్పినవార్తల, వినిపించుచు మంత్రుల నట ♦ విభునకుఁ జూపెన్. ౧౮

క. వారును బురివార్తల నా, శ్రీరాముని కెల్లఁ దెలియఁ ♦ జేసిరి, పిదపన్

న్నది. విరుద్ధము కాదా యని ప్రశ్నింపరాదు. తథా తేషు బ్రువాణేషు రావణావరజో ఽబ్రవీత్ - అనియు లంకాయాం సచివైస్సర్వాం రామాయ ప్రత్యవేదయత్ - అనియుఁ జెప్పఁబడినది. కాఁబట్టి శ్రీరామమూర్తి వినుచుండ వారలంగూర్చి కొంతచెప్పి రామునిం గూర్చియుం బల్కెనని యర్థము చేసికొనవలయును.

సారసపత్త్రాక్షుండగు, భూరమణునకున్ హితంబు ♦ బుద్ధిఁ దలఁచుచున్. ౨౦

క. సిరివెలయు రావణానుజుఁ, డురుముదమున రాముఁ గాంచి ♦ యోరఘురామా!
సురవైరి రావణుఁడు సం,గరమున యక్షేశు నొంపఁ ♦ గాఁ దగుకోర్కిన్.

క. మును వెడలిన సమయంబున, ననుపమవీర్యమున శక్తి ♦ ననిఁ గుందక యొ
ప్పిన విక్రమమున ధైర్యం, బున బలమున నాదుజ్యేష్ఠుఁ ♦ బోలిన సుభటుల్.

క. [1]చని రఱువది లక్షలమం,ది నియతి యొప్పారుచుండ ♦ దితిజేంద్రుని వెం
టను; నిట్లు వైరిబలములఁ, గొనియాడితి నంచు మీరు ♦ క్రుధనొందకుఁడీ!.

క. పరులను నిరసించుటకై, యురురోషముఁ బుట్టఁజేయు ♦ చున్నాఁడను గా
ని రిపుల వర్ణించుచు మీ, కురుభయమును గల్గఁ జేయ ♦ నోరఘురామా!.

క. ఫల మేమి రోషమును ని,మ్ములఁ బుట్టింపంగ ననెదో ♦ మునుకొని యాది
త్యుల నీవు నిగ్రహింపం, గలవాఁడవు వీర్యమున ని ♦ కామము రామా!.

క. చతురంగబలంబులతో, వృతుఁడవు రావణునియట్లు ♦ వీరులుగా ను
న్నతబలములఁ దగు కపులను, జతురంగములుగ విభాగ ♦ సరణి మెఱయఁగన్.

ఆ. [2]ఏర్పఱించి దాన ♦ వేంద్రుని మథియింపు
మనుచు; రావణుని స ♦ హజుఁడు పలుకఁ
బరులవిక్రమంబు ♦ భంగింప రాఘవుం
డతనితోడ నిట్టు ♦ లనియె నపుడు. ౨౫ 1361

చ. నిరతిశయప్రతాపుఁడగు ♦ నీలుఁడు వానరపుంగవుండు కీ
శరమణసంవృతుండగుచుఁ ♦ జయ్యనఁ దూరుపుద్వారమందు భీ
కరగతి నిల్చి దైత్యబల ♦ కాంతుఁడుగాఁ దగు నాప్రహస్తుతో
దుర మొనరించు; వాలికి సు ♦ తుండగు నంగదుఁ డాత్మసేనతోన్. ౨౬

తే. దక్షిణద్వారమున నిల్చి ♦ దర్ప మలర
నమ్మహాపార్శ్వబలయుతు ♦ నమ్మహోద
రుని రణంబున నోర్చుఁ గా ♦ కనిలతనయుఁ
[3]డప్రమేయబలోన్నతుఁ ♦ డగుటవలన. ౨౭ 1363

క. దనుజేంద్రు నింద్రజిత్తును, నని నోర్వంగలఁడు గాన ♦ నగచరవరులన్
గొని పడమటిద్వారంబున, ననిహతపౌరుషముఁ జూప ♦ నరుగన్ వలయున్.

చ. దనుజుల దానవాళుల ను ♦ దారమునీశుల బ్రహ్మమానులన్
గని యపకార మెప్పుడును ♦ గాదనకే యొనరించి దానఁ బ్రీ
తిని గని క్షుద్రబుద్ధియయి ♦ దివ్యవరంబుల బ్రహ్మనుండి కై
కొని పెనుగర్వమూని ప్రజ ♦ కున్ బెనుతాపముఁ గల్గఁ జేయుచున్

1 అత్ర మన్యుర్న కర్తవ్యో రోషయే త్వాం నభీషయే-అనిమూ. 2 నిర్మథిష్యసి రావణమ్-అనిమూ. 3 ప్రవిశ త్వప్రమేయాత్మా-అనిమూ.

దనమదిఁ దోఁచినట్లు సత♦తంబు జగంబుల సంచరించు నా
దనుజవరేణ్యు రావణుని ♦ దర్పము పొంగ వధింప నెంచితిన్
గనుక ససైన్యుఁడౌ దనుజ♦కాంతుఁడు కావలిఁగాంచు నుత్తరం
బునఁ దగు ద్వారముం జొరఁగఁ ♦ బూనెద లక్ష్మణుతోడ నేనిఁకన్. ౩౧
క. అని చెప్పెడ నాతనితోఁ, వనచరనాయకుఁడు జాంబ♦వంతుఁడు దనుజే
శునితమ్ముఁ డావిభీషణుఁ, డను ముప్వురు వీరు శౌర్య ♦ మలరుచు నుండన్.
తే. *పశ్చిమోత్తరమధ్యమ♦భాగమందు
నిలిచియుందురు గాక; కోఁ♦తు లిపు డుండు
నట్లు మానుషరూపంబు ♦ నాశ్రయించి
యుండరా దిఁకమీఁదట ♦ యుద్ధమందు. ౩౩ 1367
క. మనవానరసేనల నిం, కను నాచెసెడు సుచిహ్న♦కంబులు గ్రహియిం
పనుదగునే వవి యనఁగా, వనచరు లివ్వార లనుచు ♦ బవరములందున్. ౩౪
క. మనకుం దెలియుటకై వా, రనయము వానరులుగానె ♦ యలరారుటయే
ఘనచిహ్నము; లిదిగో వినుఁ, డనూనతేజుండు నాస♦హజుఁడును నేనున్.
ఆ. ఈవిభీషణుండు ♦ నీతనిమంత్రులు, నలువు రిట్లు దురము♦నం దలంప
సప్తసంఖ్య నలరు ♦ జనులము మేమె న,రాకృతులను బరుల ♦ నని వధింప.
క. తలఁపఁడు వారము సుఁడీ యని, పలికెన్; మతిమంతుఁడైన♦భాస్కరకులుఁ డి
మ్ములఁ గార్యసిద్ధికై యిటు, పలికె విభీషణునితోడ ♦ బరవన మలరన్. ౩౬
ఆ. ఇట్లు పలికి రాముఁ ♦ డెంతయు నింపుగాఁ, దగు సువేలధరణి♦ధరతటంబుఁ
గాంచి దాని నెక్కఁ♦గాఁ దలపోసె నె, మ్మదిని వేఱుతలఁపు ♦ మానియుండె.
చ. ఘనమతియుం బరాక్రమము ♦ గల్గినవారలలోనఁ బెద్దయై
తనరు రఘూత్తముండు ప్రమ♦దంబునఁ బెద్దదిగాఁ జెలంగు నా
వనచరసేన యాత్మతిని ♦ బర్వుచు వెంబడిరాఁగ వైరులన్
దునుము తలంపునన్ జనియెఁ ♦ దోడనె లంకకుఁ జెంతనున్న యా
ఘనగిరిపైకిఁ బత్తనముఁ ♦ గాంచెడువేడుక తత్తఱింపఁగన్. ౩౮ 1373

ముప్పదియేడవ సర్గము సంపూర్ణము.

---

౩౮ - వ సర్గము.

రాముఁడు లంక దరించుటకై సువేలాద్రి నెక్కుట.

చ. మనమున నాసువేలమహి♦ముంబును గాంచుచు దాని నెక్కవే
డ్కను సహజుండు తోడుతఁ ♦ గా ననురక్తుల ధర్మవేత్తలన్

* న చైవ మానుషం రూపం కార్యం హరిభి రాహవే-అనియూ అనఁగా నింతకుముందు వానరులు మనుష్యరూపములఁ దాల్చియుండిరనియు నిఁకమీఁదట నిట్లుండరాదని శ్రీరాముఁ డాజ్ఞ సేయ యథారూపముగ నుండిరనియుఁ దేటపడును.

వనచరరాక్షసాధిపుల ♦ భాస్కరసూను విభీషణాఖ్యులన్
ఘనతరమంత్రవేత్తలను ♦ గార్యగతిజ్ఞులఁ గాంచి ప్రీతితోన్. ౧½ 1374

తే. మధురములును నుత్తమములునౌ ♦ మాట లొప్పఁ
బల్కె నిట్లని; మనమెల్లఁ ♦ బలువిధంబు
లైన ధాతుగణంబుల ♦ నలరు నీసు
మేరుపర్వతముపై నెక్కి ♦ యీనిశ నొగి. ౨½ 1375

క. మన మలరఁ గడపుదము; దుర్గ్నముసఁ దనచావుకొఱకు ♦ మాయకసాధ్విన్
జనకజ హరించి ధర్మంబును దెలియక స్వకులవృత్త♦ముల నెంచకయే ౩½

క. కులగౌరవంబు సుంతయుఁ, దెలియకయుండెడు మదాంధ♦దితిజేంద్రుపురం
గలయం జూతము; రావణుఁ, కలరాక్షసనీచబుద్ధి ♦ నవలంబించెన్. ౪ 1377

చ. కనుకనె గర్హితంబయిన ♦ కార్యమొనర్చెను; రాక్షసాధముల్
వినుతి యొనర్చినన్ మదిని ♦ వేగమ రోషము ప్రజ్వరిల్లెడున్
దనుజుని జంపఁ బూనకొనఁ ♦ *దత్కృతమంతువుచేత నెల్లరన్
దనుజులఁ జంపఁగానలయుఁ ♦ దప్పదు నీచుని నేమనందగున్. ౬ 1378

తే. ఒక్కఁ డపరాధ మొనరింప ♦ నొరునిజంప
నేలయన్నను వినుఁ డింక ♦ మృత్యుపాశ
వశగతుండయి యొక్కఁడు ♦ బహువిధపాప
కార్యములఁ జేయు నానీచు ♦ కారణమున. ౬½ 1379

క. కుల మెల్లను నశియింపఁ, గలదని; రావణునిపైని ♦ గల కోపమునం
బలుకుచు నీగతిఁ జిత్రంబుగఁదగు సానువుల నొప్పు ♦ భూమిధరంబున్. ౭½

క. ఆ రేయిన్ వసియింపం, గా రయమున నెక్కఁ; దోడఁ ♦ గార్ముకశరముల్
పౌరుషము నెఱపఁ దాలిచి, శ్రీరాముని వెంటఁ జిత్ర♦శిఖరిని వేడ్కన్. ౮½

తే. లక్ష్మణుండును నియతుండై ♦ లలితగతుల
నెక్కె; సుగ్రీవుఁడును మంత్రు ♦ లెల్ల రాఁగ
నతని వెంబడి నెక్కె నా♦యసురవర్యుఁ
డా విభీషణుఁడును నెక్కె ♦ నతనితోడ. ౯½ 1382

సీ. అనిలతనూభవుం ♦ డంగద, నీల, మైం
ద, ద్వివిదాహ్వయుల్ ♦ తగ గజుఁడును,
గవయు, గవాక్షులు, ♦ గంధమాదనుఁడును,
శరభుండు, పనసుండు, ♦ హర, కుముదులు,
యూధపుండగు రంభుఁ ♦ డురుబలుండగు జాంబ
వంతుండును, సుషేణుఁ, ♦ డెంతొ బుద్ధి,

* యస్యాపరాధా న్నీచస్య-అనిమా. మంతువు=అపరాధము.

బలమున నసముఁడై ♦ పరఁగెడు ఋషభుండు,
గురుతేజుఁడౌ దుర్ము♦ఖుండు, మఱియు
తే. శతవలియు, లోనుగాఁ గల్గు♦శౌర్యఘనులు
శీఘ్రగతులగు నితరులు ♦ శిఖరిగాము
లైన కోఁతులు శతసంఖ్య ♦ లారఘుపతి
యుండు గిరినెక్కి రంతయు ♦ నుబ్బుమీఱ. ౧౩౪ 1383

*చ. వనచరవీర మిట్లు రఘు♦వర్యుని వెంటను గొండ నెక్కి నా
యినగురువంశరత్నము మ♦హీధరశృంగమునందుఁ జాలఁ జ
క్కనిసమభూమియందుఁ దిర♦గం దొడఁగెన్ మది వేడ్క దోఁప నా
వనచరు లెల్లఁ గొండపయిం ♦ వర్ధిలి యోజనయుగ్మ మొయ్యనన్. 1384

క. చెలరేఁగి దక్షిణాశను, గలయం గనుఁగొనుచు నెగురఁ♦గా సాగిరి కోఁ
తులఁ గూడి వేగ రాముం, డిలాధరము నెక్కి తిరిగ ♦ నెల్లయెడలఁ దాన్.

సీ. అంతఁ ద్రికూటాచ♦లాయతశిఖరంబునందు నాకాశంబు♦నందు వ్రేలు
చున్నట్లు గనుపట్టు♦చున్న లంకాపురంబును గాంచి రెల్లరు; ♦ ఘనపురమది
యత్యంతరమణీయ ♦ మై మనోజ్ఞద్వారమై మహాసాలమై ♦ యసురనిబిడ
మై యుండె; నల్లని♦యసురులు ప్రాకారచయముల యందుండి ♦ సాంద్రసాల
తే. మొక్కఁ డభినవముగఁ గట్టి ♦ రొక్కొ యనఁగ
నగపడఁగఁ గాంచి రాప్లవ♦గాధిపతులు
మఱియు వానరు లాసుర♦మండలిఁ గని
యసియొనర్చితమిన్ రాముఁ ♦ డాప్తుతిఁ గన. ౧౭ 1386

క. పెనునాదంబు లొనర్చిరి;, వనజాప్తుఁడు సాంధ్యరాగ♦భాసురుఁ డగుచున్
జనియె నపరాశ కంతటఁ, గగనమ్మున్ రాత్రి చంద్ర♦కళ లొగి నిండన్.

చ. వనచరవాహినీశుఁడగు ♦ భానుకులాభరణంబు దానవేం
ద్రునిసహజుండు సన్నుతులఁ ♦ దోరపువేడ్కను బూజసేయఁగాఁ
దనయనుజన్మునిం గలిసి ♦ తద్దయు వానరయూధనాయకుల్
తనుఁ గొలువంగ నాగిరివ♦తంసముపైని వసించె హాయిగన్. ౧౯౪ 1388

ముప్పదియొనిమిదవ సర్గము సంపూర్ణము

---

* తే త్వదీర్ఘేణ కాలేన గిరి మారుహ్య సర్వతః-అనిమూ. పద్యమున యోజనయుగ్మమని చెప్పఁబడినది మూలమునలేదు అని శంకింపఁ బనిలేదు ౪౦ సర్గమునఁ బ్రథమశ్లోకమున "తతో రామ స్సువేలాగ్రం యోజనద్వయమండలమ్" అని యున్నదిగాన నావిషయమే యిటఁ జెప్పఁబడిన దని తెలియఁదగు.

౩౯ - వ సర్గము.

-:- శ్రీరాముఁడు లంకం గాంచుట. -:-

[1]క. హరివీరులు తన్నిశ నా, ధరణీధరమందునుండి ♦ తమిఁ గాంచుచు రా
తిరి పోవ లంకయందలి, పరమవనారామములను ♦ బరికించి రొగిన్. ౧ 1389

తే. సహములై సుందరములు వి♦శాలములును
నాయతంబులు రమ్యంబు ♦ [2]లక్షిసుంద
రములునై యొప్పుచున్న యా♦రామములను
గాంచి యానంద మొందిరి ర♦క్కపులు మిగుల. ౨ 1390

సీ. చంపకాశోకముల్ ♦ సాలతాలంబులు పున్నాగములు చాలఁ ♦ బొలిచియుండఁ
గాఁ దమాలవనముల్ ♦ కడు నిండియుండంగ నాగకేసరపంక్తి ♦ బాగుమీఱ
నొప్ప హింతాలార్జు♦నోర్వీరుహంబులు నీపముల్ సుమభర♦నిబిడసప్త
పర్ణద్రుమంబులు ♦ కర్ణికారంబులు తిలకముల్ రమ్యపా♦టలము లొలయఁ
బుష్పితాగ్రంబులై ♦ పొలుచుఁదీఁగలుకొమ్మఁ గౌఁగిలింపఁగఁ జిత్ర♦కుసుమపుష్ప
తే. యుతములై రక్తపల్లవ♦యుక్తములయి
తనరు మందారముఖదివ్య♦తరుయుతమయి
యలరు నమరావతిం బోలి ♦ యాపురంబు
వెలయుచుండెను వర్ణ్యమై ♦ విమలరీతి. ౩ 1391

చ. పురమది నీలశాద్వలవి♦భూతి నెసంగుచుఁ జిత్రరీతిగాఁ
బరఁగు వనంబులన్ వెలసి ♦ వర్ణనయోగ్యమునై చెలంగె; న
త్తరువులు భూషణాదుల ని♦తాంతము మానవులొప్పునట్లుగా
సురుచిరగంధముల్ వెలయ ♦ సుందరపుష్పఫలంబులన్ మనో
హరముగఁ దాల్చి చూచుటకు ♦ నందముగాఁ దగియుండె నెల్లెడన్. ౪ 1392

తే. ఎల్ల ఋతుధర్మములతోడ ♦ నెంతొ రమ్య
మగుచుఁ దుమ్మెద లింపుగా ♦ నార్వ నచటి
వనము చైత్రరథంబు నం♦దనము నాఁగ
నలరెఁ గన్నులకింపుగాఁ ♦ జెలఁగి మిగుల. ౫ 1393

క. వనములఁ దగు నిర్ఝరములఁ, గనుపట్టెడు నీరుకోళ్ల♦గములును గోయ
ష్టినికరములును నర్తన, మును సల్పుమయూరములును♦మోదము నొసఁగెన్.

క. ధ్వనిచేయుపరభృతంబుల, నినాదముల వినిరి కీశ♦నివహాధ్యక్షుల్;
వనముల నుపవనముల యం, దనిశము పతగములు క్రొవ్వి ♦ యార్చుచునుండున్.

క. నిరతము షట్పదపంక్తులు, తిరుగుచునుండును, బికాళి ♦ దివ్యతరువరో
త్కరములను నిండియుండును, నిరంతరము పతగవిసర♦నినదమ్ము లొగిన్. ౧౦

---

1 వనా న్యుపవనానిచ-అనియూ. 2 దృష్టిరమ్యాణి తే దృష్ట్వా-అనియూ.

తే. షట్పదంబులఝంకృతి ♦ సముదయములు
వినఁబడుచునుండు నల్గడ♦లను; మనోజ్ఞ
షట్పదంబులు సేవింపఁ ♦ జాలియుండు
బెగ్గురులు మందపిచ్ఛకల్ ♦ బిగ్గ నార్వ. ౧౦౪ 1397

క. వనములు తనరారంగా, వనచరు లారామణీయ♦వైభవములకున్
దనువు లొగిఁ బులకరింపం, గనుమిక్కిలి హృష్టులగుచుఁ♦గడఁగి చెలఁగుచున్.

తే. వీరులును గామరూపులై ♦ వెలయుచుంటఁ
దగినరూపంబులం గొని ♦ తద్వనములఁ
జొచ్చి రిట్లుగ ననమతే♦జులగు వార
లందుఁ జొరఁబడుచుండు న♦య్యెదనునందు. ౧౨౪ 1399

క. అనిలుఁడు సుమనఃపరిమళ,మున ముంచుచు ఘ్రాణరంధ్ర♦ములకు సుఖంబుం
గనఁ జేయుచు వీచెను; నొ,య్యనఁ గొందఱు యూథనాథు ♦ లగుహరివీరుల్.

చ. వనచరనాథునాజ్ఞఁ గొని ♦ వైళము భీకరనాదమొప్పఁగా
వనగతపక్షివారముల ♦ వారక భీతిలఁ జేయుచున్ మదం
బునఁ దగు నేన్గులన్ మృగస♦మూహము భీతిలి పాఱఁజేయుచున్
దనుజపురంబు కంపము ని♦తాంతము నొందఁగఁ జేయుచున్ జవం
బునఁ జనునప్డు పాదముల ♦ భూమిని దత్తఱిలంగఁ జేయుచున్
జని తల లంకకున్ గడుధ్వ♦జంబులఁ జెన్నగుచోటికిన్ దమిన్
వనచరపాదసంహతులఁ ♦ బర్వినధూళి జనంబునన్ దివం
బును గడు నావరించె, బహు♦భూతభయంకరరీతి నయ్యెడన్. ౧౬ 1401

చ. వనములయందునున్న ఘన♦భల్లమృగేంద్రవరాహముల్ మదం
బునఁదగు నేనుఁగుల్ మహిష♦ముల్ మృగముల్ కపివీరు లట్టిచే
సిన భయదారవంబులకుఁ ♦ జెచ్చెఱ భీతిలి పాఱె నార్తమౌ
నినదముచేత దిక్కులను ♦ నిండఁగఁ జేయుచు నొక్కపెట్టునన్. ౧౭ 1402

సీ. అత్రికూటాద్రిమ♦ధ్యమశృంగ మత్యున్నతంబయి సుప్రసి♦ద్ధంబు నగుచు
నంబరంబును దాఁకు♦నట్లు గానంబడి యద్వితీయంబయి ♦ యఖిలభాగ
ములఁ బుష్పనికురుంబ♦ముల సమాచ్ఛాదితంబయి స్వర్ణవర్ణమై♦యలరినూఱు
యోజనంబుల పొడ ♦ వొప్పఁగా విమలమై చారుదర్శనమయి ♦ శ్లక్ష్ణమగుచు

తే. సిరులఁ దనరుచుఁ బెద్దదై ♦ పరఁగి *పతగ
ములకునుం జేరరానిదై ♦చెలఁగి మనసు
చేతనైన నెక్కఁగరాక ♦ చిత్రరీతి
నుండ నన మర్త్యు లెక్కంగ ♦ నోపువారె ౧౯ 1403

క. ఆపర్వతశిఖరంబునఁ, జూపట్టును లంక దనుజ♦శూరాగ్రణి యం

* దుష్ప్రాపం శకునైరపి-అనిమా.

దేవారి పాలకుండుగా, శ్రీపాలితుఁ డగుచుఁ జాలఁ ♦ జెలఁగుచు నుండున్. ౨౦

క. పుర మయ్యది శతయోజన,పరిమితమగు పొడవుగల్గి ♦ భాసిలి మిగులన్
సిరులన్ ద్రింశద్యోజన,పరిమితమగు వెడలుపు దగఁ ♦ బరినుత మగుచున్. ౨౦½

క. తెల్లనిమేఘంబులవలె, నుల్లసిల్లెడు గోపురములు ♦ నొప్పుచుఁ గడు భా
సిల్లెడు సువర్ణవరణము, లెల్లెడలన్ రాజతంబు ♦ లెసఁగం బరఁగున్. ౨౧½

తే. వానకాలంబురాఁగ నా ♦ కాశమును ఘన
మధ్యమపదంబునాఁ దగు ♦ మహితపుష్క
రంబు మేఘగణంబుల ♦ రాజులనటు
లదియుఁ బ్రాసాదతతివిమా ♦ నాళి వెలయు. ౨౨½ 1407

సీ. అందుమధ్యమభాగ ♦ మందుఁ బ్రాసాదమొక్కండు కాంతులమీఱి ♦ క్రాలుచుండు
వేయి స్తంభంబులు ♦ వెలయును దానికి గైలాసశిఖరంబు ♦ కరణి నాక
సంబున వ్యాపించి ♦ చైత్యంబునకు నది భూషణప్రాయమై ♦ పొల్చుచుండు
దానవబలములు ♦ దానిఁ గాచుచునుండు ననిశము, రమ్యమై ♦ యమలకాన

తే. నములచే భూధ్రములచేత ♦ నమలవివిధ
ధాతువులచేత నతిశోభి ♦ తంబు నగుచు
నుపవనంబులు వెలయుంగ ♦ నురుపతత్రి
గణము కలనాదములు చేయుఁ ♦ గాఁ బరఁగుచు. ౨౫ 1408

క. పలువిధములైన మృగగణ,ములు తిరుగుచు నుండఁగ వన ♦ ములు పెక్కులు భా
సిల రాక్షసగణములు ను,జ్జ్వలభూషణయుక్తిఁ గావ ♦ భాసిలుచుండున్. ౨౬½

చ. అనిశము సంపదల్ పొదల ♦ నత్యధికోన్నతి నొప్పియుండు ప
త్తనమును దాని రావణుని ♦ ధామముగాఁ దగుదాని లక్ష్మిఁగాం
డనుజుఁడు గాఁ జెలంగు మహి ♦ మాఢ్యుఁడు రాముఁడు వేడ్కఁ గాంచె నా
వనచరయుక్తుఁడై మదిని ♦ వర్ణనముల్ దమి సేయుచున్ గడున్. ౨౭½ 1410

క. సురనిభుఁడు వీర్యవంతుఁడు, ధరణీపతిచంద్రుఁడగుచుఁ ♦ దగురాముఁడు సుం
దరసౌధనిబిడమా పుర,వరమును గని యద్భుతార్ణ ♦ వంబున మునిఁగెన్. ౨౮½

చ. సురుచిరవస్తుసంతతుల ♦ శోభిలి రత్నకయత్నపూర్ణమై
నిరుపమసౌధవారముల ♦ నిండి కవాటవరంబులున్ మహా
త్తరవరయంత్రముల్ వెలయుఁ ♦ దద్దయుఁ బొల్చెడు నట్టి లంక నా
హరిగణయుక్తుఁడై కనియె ♦ నారఘురాముఁడు వేడ్క మీఱఁగన్. 1412

ముప్పదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౮౦ - వ సర్గము.

రావణ సుగ్రీవుల ద్వంద్వయుద్ధము.

క. జనకసుతాపతి యంతట, వనచరయూథపులు తన్నుఁ ♦ బరివేష్టింపం
గను సుగ్రీవునితో సో,జనయుగ్మవిశాలమైన ♦ స్థలయుక్తంబై. ౧ 1413

క. తనరారు శైలశిఖరం,బును నెక్కెను; రాముఁ డద్రి ♦ముఖ్యశిఖరమం
దున నొక్కముహూర్తము ని,ల్చి నిఖిలదిక్కులను గాంచి♦చేరువ నొకచోన్.

ఆ. అతివిచిత్రమగుచు ♦ నాత్రికూటాద్రిశృం
గమునయందు విశ్వ♦కర్మచేత
నిర్మితమయి మిగుల ♦ నిర్మలమగువన
ములను వెలయు లంకఁ ♦ గలయఁ జూచె. ౩ 1415

క. పురగోపురశిఖరంబున, దురాసదుండగుచు మిగుల ♦ ధూర్తుండగు క
ర్బురనాథుఁ డుండ శ్రీరఘు,వరుఁ డప్పుడు గాంచెఁ బ్లవగ♦వర్యులతోడన్. ౪

*క. ఇరుభాగంబుల సితచా,మరములు, విజయంబు దెలుపు ♦ మాసితశుభ్రాం
బరలసితమైన ఛత్రము, పరమప్రమదంబు నింప ♦ భాసిలు వానిన్. ౫ 1417

తే. అరుణచందనలిప్తాంగు ♦ నమలరత్న
భూషణాలంకృతుని హేమ♦భూషితాంబ
రుని వినీలాంబుదశ్యామ♦తనుని, దేవ
పతిని మార్కొనఁ జాలిన ♦ పౌరుషాఢ్యు. ౬ 1418

క. మును నైరావత ముక్కుట, నసిమొన దంతములఁ బొడువ ♦ నాదెబ్బలచే
తను గల్గినకాయలు ఱొ,మ్మునఁ జూపట్టంగ వెలయు ♦ భూతభయదునిన్. ౭

తే. మఱియుఁ గుందేటినెత్తురు ♦ మాడ్కి వెలయు
నుత్తరీయంబు చెలువార ♦ వ్యోమమందు
సాంధ్యరాగంబు వ్యాపించి ♦ జలదరాశి
పగిదిఁ జూపట్టు దానవ♦పతిని భయదు. ౮ 1420

చ. వనచరులున్ రఘూత్తముఁడు ♦ వానిని గన్గొనుచుండఁగానె యా
దనుజవరేణ్యుఁ గాంచి యిటు ♦ ధారణినాథుఁడు రామమూర్తి ని
ల్చినతఱి రాజచిహ్నముల♦చే వెలుఁగొందుచు నీచుఁ డీతఁ డుం
డ నగునె యున్నకోపము క♦డంగఁగఁ జేయఁగ సూర్యసూనుఁ డో
య్యనఁ దను చిత్తసత్వముల ♦ నగ్గిరిశృంగమునుండి చివ్వనన్. ౯ 1421

క. దనుజేంద్రుఁడున్నగోపుర,మునకున్ వడి నెగిరెఁ; జిత్త♦మున నించుకయై
నను భీతిలేక యాతనిఁ, గనుచున్ సుగ్రీవుఁ డొక్క♦క్షణముండి తగన్. ౧౦

* విజయచ్ఛత్రశోభితమ్-అనిమూ.

[1]ఉ. దానవనాయకుం గొనక ♦ తద్దయుఁ గ్రూరతరోక్తులన్ గ్రుధం
బూని వచించె; నోరి రఘు♦భూపతి కేను సఖుండ దుర్మతీ!
యానిఖిలప్రపంచవిభు ♦ నంఘ్రిసరోరుహదాసుఁడన్ మహా
మానవనాథుసత్త్వబల♦మంజులశక్తిసహాయసంపదన్
నే నిను వీడఁ జాల నిఁక ♦ నిర్భరపౌరుషమూని తన్నెదన్. ౧౦ 1423

చ. అని వచియించి వేగముగ ♦ నాతనిమీఁదికి దాఁటి చిత్రమా
దనుజవరేణ్యుమస్తకని♦కాంతవిభాసురసత్కిరీటపం
క్తిని గడులాగి యుద్ధతిని ♦ గ్రిందఁ బడంగను ద్రోసి తాను నా
య్యన ధరవ్రాలె; నిట్లు తన♦యంతికముం గడుఁ జేరు నాకపిన్. ౧౧ 1424

[2]క. కని రావణుండు తాని, ట్లనియెఁ బరోక్షమునయందు ♦ నైతివి నీవో
వనచరసుగ్రీవుండవు, చనుదెంచితి విపుడు నాదు♦సమ్ముఖమునకున్. ౧౨ 1425

క. కనుకన్ హీనగళుండవు,గను గాఁగల వింక మీఁదఁ; ♦ గడువడి నని యా
దనుజేంద్రుఁ డాడి శీఘ్రం,బున లేచి సరోజమిత్ర♦పుత్రునిఁ బెలుచన్. ౧౩ 1426

క. కరములను బట్టి యప్పుడె, ధరణిం బడఁద్రోసె హరివ♦రంసుఁడు కూరుం
డరుదుగఁ జెందువిధంబున, నురుగతిఁ దాలేచి బాహు♦యుగళిని నతనిన్.

సీ. ధరణిని బడఁద్రోసె ♦ నిరువురు వారిట్లు లొకరి నొక్కరు బిగు♦వొప్పఁ గౌఁగి
లించుకొనుటచేత ♦ మించి దేహంబునఁ జెమటలు గాఱ న♦ఖముల జీఱు
కొనుటచే నంగము♦లను రక్తమును గాఱఁ గరలసీయక పట్టు♦వదలకుండఁ
బెనచుకొనుటఁ జేష్ట♦లను మాని పట్టును విడువఁగాఁ బుష్పిత♦విమలకింశు

తే. కాఖ్యభూరుహశాల్మలి♦కావనీజ
ముల విధమ్మున నుండిరి ♦ పెలుచ వారు
కరతలారత్నిముష్టిసం♦ఘాతములను
ఖురనఖరములఁ జీఱుటఁ ♦ గడఁగి చేసి. ౧౫ 1428

క. భరియింపరానివిధమున, నురుబాహులగువారు మిగిలి ♦ యుద్ధంబును జే
సిరి; వారు భీమజవమునఁ, బురగోపురమునకు నడుమఁ ♦ బొంగెడుకాంక్షన్.

తే. మల్లయుద్ధంబు గావించి ♦ యొల్లరుఁ గనఁ
బైకిఁ జిమ్ముచు మరలను ♦ బట్టి లాగు
చును బరస్పరమున్ వంచు♦కొనుచు నడుగు
లిడుచు నడుమకుఁ బోవుచు ♦ దుడుకుమీఱ. ౧౭ 1430

తే. ఒకరిపై నొక్కరుగ్రత ♦ నూని హస్త
ములను వైచి తగం బట్టి ♦ మూర్ధ్నుల దృఢ

1 లోకనాథస్య రామస్య సఖా దాసోఽస్మి రాక్షస - అనియు. 2 సుగ్రీవ స్త్వం పరోక్షం మే హీనగ్రీవో భవిష్యసి - అనియు. అనఁగా నాకంటఁబడనప్పుడు సుగ్రీవుండవు. (మంచికంఠముగల వాఁడవు) ఇంకఁ గంఠహీనుఁడ వగుదువని భావము.

ముగను గాఁగిటఁ జేర్చియు ♦ దిగిరి సాల
పరిఖముల యంతరమునకు ♦ సరిగ నిలకు. ౧౬౪ 1431

చ. సులువుగ లాఘవంబునను ♦ క్షోణిని ముట్టక పైకి దాఁటి యా
యలఘుబలాఢ్యు లొక్క క్షణ ♦ మందునె నిల్చి పరిశ్రమంబునన్
గలిగిన యూర్పులన్ విడిచి ♦ క్రమ్మఱఁ గాఁగిటఁ జేర్చుకొంచు ని
మ్ములఁ బయికేగి భూరికర♦ముల్ ఘనపాశములై చెలంగఁగాన్. 1432

క. తనువుల బంధించిరి యుద్ధనిపుణతన్; బట్టుదలను ♦ దారుణవిక్రాం
తిని నభ్యాసబలంబులఁ, బెనుగర్వముచేత విఱ్ఱ♦వీఁగుచు వారల్. ౧౮ 1433

క. పులులవిధంబునఁ గలభం,బులరీతిని నొకరినొకరుఁ ♦ బూనిక బంధిం
ప లలితగతులొప్పఁగఁ ద్రో,వలఁ దిరుగుచుఁ బెనఁగి రెంతొ♦వాంఛలు మీఱన్.

సీ. ఇతరేతరము వార ♦ లేపునఁ గదిసి వక్షంబుల మోఁదుచు ♦ గాఢతరము
గాఁ గాఁగిటం జేర్చు ♦ కరణిగా నదుముకొనుచుఁ దటాలునఁ బడి ♦ రచటినేల
నంతలోపల నె వా ♦ రట్టిలేచి పరస్పరముఁ బట్టి పైకెత్తి ♦ క్షమఁ బడంగఁ
ద్రోయుచు బహుళరీ♦తులగు సంగరమార్గములఁ బెనంగిరిమహాం♦బులఁ జెలంగు
కరులఁ బోలెడు వీర♦వరులు వారిద్దఱు వ్యాయామశిక్షలు ♦ బలముకలిమి

తే. గల్లువారలు గావునఁ ♦ గట్టుగంబ
ములకు సరియగు తమ బాహా♦వుల నడంచు
కొనుచునుండియు నలజడి ♦ గనక యుండి
రాహవంబునఁ బొంగునూ♦హలు చెలంగ. ౨౦౪ 1435

క. ఈరీతి చాలకాలము, వారాహవ మొప్పఁ జేసి ♦ వడి మీఱంగా
బోరన మండలగతులన్, జేరి పరాక్రమము చూపఁ ♦ జెలఁగిరి కినుకన్. ౨౧

[1]క. వా రొకరి నొకరు చేరుచు, నేరీతినైనఁ జంప ♦ నెంచుచుఁ గడు నా
హారమునకుఁ బొంచిన మా,ర్జారంబులభంగి నొంప ♦ సంతసపడుచున్. ౨౨

క. చలియింప కించుకంతయు, నిలువంబడి మండలాది ♦ నియతపథములన్
గలన మొనరింప సాగిరి, బలశాలురు యుద్ధమార్గ♦పటుతరశక్తుల్. ౨౨౪ 1438

[2]సీసమాలిక:—

వనచరనాయక ♦ దనుజేంద్రు లొయ్యన సవ్యాపసవ్యాది ♦ సకలమార్గ
ములను, వ్యాఘ్రమృగేంద్ర♦ములవలె నిలువంగవై శాఖ,సమపాద♦వైష్ణవమ్ము
లాలీఢ మట్లె ప్ర♦త్యాలీఢమండలము లనఁగఁ దగుస్థాన♦ములను మఱియు
గోమూత్రగతివంటి ♦ కుటిలమార్గంబుల నట్టులె యుపసర్ప♦ణాపసర్ప
ణములఁ, దివ్యగ్గమ♦నముల సవ్యాపసవ్యక్రమంబులఁ; దన్ను ♦ నరి చెలంగి
నొప్పింపఁ బూనఁ దా♦నును దానివ్యర్థంబుగను జేయ పరిమోక్ష♦మును,జెలంగి

1 మార్జారా వివ భక్షార్థే-అనిమూ. 2 వ్యాఖ్యానాభిప్రాయ మిందుఁ జేర్పంబడినది.

బదులు నొప్పించుచు ♦ వైరితాడనములఁ బరిహరించెడు నట్టి ♦ వర్జనమును
బగవాఁడు నిలుపంగఁ♦బడ వానిచుట్టునుదగఁ జరించెడు పరి♦ధావనమును
నెదిరించి శత్రువు♦ను దలపడు నభిద్రవణమును, దేహంబు ♦ వంచి యొక్క
యంగంబు నిక్కించి♦యుడఁగి మండూకంబుభంగిఁ బైఁ బోవు నా♦ప్లావమును, ద
గంగ ధైర్యంబున ♦ గాఢంబుగాఁ దాఁకి కేవలాసనమును ♦ జేవఁగొనుచు
నిర్భయంబుగ నందు ♦ నిల్చియుండుటయనునా స్థానమును, ముఖ ♦ మ్మట్టి త్రిప్పి
వెనఁజను టను పరా♦వృత్తంబు, నిలుచున్నయట్లె వెన్కకుఁ బోవు♦నట్టిదగు న
పావృత్తమును, వైరిఁ♦బట్టుకొనంగోరి తనువెల్ల వంచి యా♦తనిపయికిని
జవము మీఱెడునట్లు♦చనుటనాఁదగు నవద్రుతమును, దనదుశ♦త్రువునుగాలఁ
దన్న నాస్యమువంచి ♦ త్వర నెగురుట యనఁజను నవప్లుతమును ♦ శత్రుబంధ
నార్థమై తనకర ♦ మట్టి చాఁచుటయనునట్టి యుపన్యస్త ♦ మరియుఁ దనను
బట్ట యత్నింపఁగఁ ♦ బట్టుతప్పించుకొనఁగఁ గేలు చిమ్ముట♦నంగఁ బరఁగు
నట్టి యపన్యస్త ♦ మాదియాపథముల మెలఁగుచుండిరి; పోరు ♦ సలుపుచుండ
దనుజనాథుఁడు పోలి ♦ వనచరేంద్రునకు మాయాబలంబునఁ దన♦యట్టివారు

ఆ. పెక్కుమంది తోఁచు♦విధమున మాయను, జూప మొదలుపెట్టె ♦ నాపగిదిని
దానెఱింగి జయము ♦ తగఁగాంచుశీలంబు, వెలయ భానుపుత్రుఁ♦డలయకవడి.

క. ఆకస్మికముగ నెగిరెను, నాకాశంబునకు దాన♦వాధీశుఁడు తా
నాకపి మరలఁ గచ్చుని, దేకరణిని ననుచు నచట♦నే నిలుచుండెన్. ౨౭

క. ఈరీతి నంచితుండై, యారావణుఁడుండ వాన♦రాధీశుఁడు తా
నే రావణుతో సంగర, మారీతి నొనర్చె ననెడు ♦ యశముం గనుచున్. ౨౮

చ. దనుజపతిన్ జయించి రణ♦ధర్మము తప్పక వానిఁ గష్టముల్
గన నొనరించి యున్నతము♦గాఁ దగు నభ్రపథంబు జొచ్చి రా
మునిఁ గని యంతఁ బార్శ్వమున ♦ మోదము భక్తియు మీఱుచుండ న
వ్వనచరమధ్యసంస్థుఁడయి ♦ భాసిలుచుండె జయోత్సవంబునన్. ౨౯ 1442

చ. తరణిసుతుండు వీరుఁడయి ♦ తత్కృతి నవ్విధిగా నొనర్చి హ
ర్షరతిని గాంచి యారఘువ♦రప్రియసూతికి యుద్ధహర్షముల్
బరఁగ నొనర్చి వానరుల♦వారము తన్నును బూజసేయ నా
హరిగణమందుఁ జొచ్చెను మ♦హాబలవేగము మీఱఁ జక్కఁగన్. ౩౦ 1443

నలువదియవ సర్గము సంపూర్ణము.

---

౪౨ - వ సర్గము.

అంగద రాయబారము.

చ. వనచరనాథునం దవుడు ♦ భాస్కరవంశసుమూర్తికంబు చ
క్కనిరణచిహ్నజాలములఁ ♦ గాంచుచుఁ గౌఁగిటఁ జేర్చి ప్రీతిని

ట్లనియెను; నాదుసమ్మతిని ♦ సంధన యీగతి సాహసంబుచే
యను జనునే మహీశులిటు ♦ లద్భుతసాహసకృత్యముల్ తమం
తన యొనరింపఁ బూనరు ని♦తాంతము ధైర్యమునూని వేగమే. ౨ 1444

తే. సాహసప్రియుఁడవు నీవు ♦ శౌర్యఘనుఁడ
వందునసె నవ్విభీషణు ♦ నఖిలవనచ
రేంద్రబలమును నంశయ ♦ మిట్టులొందఁ
జేసి యీగొప్ప తెగువను ♦ జేసితి విటు. ౩ 1445

*క. నీవిట్లు సాహసంబును, జేవం జేయంగఁ బూన ♦ క్షితి మాబోంట్లే
జీవించుట దుర్లభమగు;, నోవీరా! యింకనైన ♦ నుద్ధతి మీఱకన్. ౪ 1446

తే. ముందువెనుకలు తలఁప కీ♦చందమునను
సాహసంబుఁబనుల్ సేయఁ ♦ జనదు సుమ్ము
బాహుబలమున దుర్భర♦వైరిగణము
నడఁచు నీకును నేదైన ♦ హాని గలుగ. ౫ 1447

క. జనకజతో భరతునితోఁ, బినతమ్ములతోడఁ దుదకు ♦ విమలంబగు నీ
తనువర్యముతో నాకే,పనియుండును? జక్కఁ జెపుమ ♦ భాస్కరతనయా!. ౬

క. సురపతివరుణసమానుఁడ, వురుబాహుబలంబ విట్టు ♦ లుగ్రరణముచే
యురతిని జని రాకుండెదు, తరుణంబున నీదుశౌర్య♦ధర్మ మెఱిఁగియున్. ౭

సీ. ఏదేని నీకప♦కృతియె గల్గునొ యని సందియమంది నా♦శపథ మెట్టు
లైనఁ దీర్పకయుండ ♦ నౌనె యందున నేనునాత్మజబంధువా♦హనయుతముగ
రావణు ననిఁ జంపి ♦ రాజ్యంబునకు విభీషణుని బట్టముగట్టి ♦ సత్వరముగ
నాయయోధ్యకుఁ బోయి♦యఖిలరాజ్యమ్మును భరతునకొసఁగి త♦ద్రాత్రిఁ జక్క

తే. దనువు వదలంగ నిశ్చయ♦మును నొనర్చు
కొంటిననిపల్క; శ్రీరఘు♦కుంజరుఁ డిటు
పలుక సుగ్రీవుఁ డతనితోఁ ♦ బలికె నిట్లు
రఘుకులాభరణంబ శ్రీ♦రామ నేను. ౮ 1450

క. నీపౌరుషముల నెఱిఁగియు, నీపత్ని హరించినట్టి ♦ నీచుదురాత్మున్
బాపిని గని యెటుసైతును, భూపవరేణ్యా! యటంచుఁ♦బొంగుచుఁ బలుకన్.

క. వీరుండగు సుగ్రీవుని, చారుతరోక్తులను విని యె♦సంగెడు కాంతి
స్ఫారుని లక్ష్మణుఁగని యా,శ్రీరాముం డిట్లు పలికెఁ ♦ జిత్తమలరఁగన్. ౧౦

క. మన మీసేనల శీతల,వనముల ఫలరాజిఁ దగిన ♦ వనములకుం గై
కొనిచని యూథపులకు నొ,య్యన వేఱుగఁ బంచియిచ్చి♦యరిభయదముగన్.

* త్వత్సాహసేఽస్మదాదీనాం జీవనం దుర్లభమితి - అనువ్యాఖ్యాభిప్రాయ మిటఁ జేర్పఁబడినదని తెలియందగు.

క. గరుడాదిరూపములుగాఁ, బరఁగంగాఁ జేసి సిద్ధ♦పడియుండము భీ
కరమై లోకక్షయకర, ముగుతరమును నౌ భయంబు ♦ నూహింపంగన్. ౧౨

క. కలుగం గలదని తోఁచెడుఁ, దలఁపఁగ నది భల్లుక,హరి♦దానవవీరా
వళికి వినాశనమును ని,మ్ములఁ దెలిపెడు వీచెఁ బరుష♦ముగఁ బవనుండుర్. ౧౩

చ. ధరణి వడంకుచున్నయది ♦ ధాత్రిధరాగ్రము లల్లలాడెడుర్
దరువులు భూమిపైఁ బడెడుఁ ♦ దద్దయు భీకరనాద మొప్పఁగాఁ
బరుషతరాకృతుల్ గలిగి ♦ వారిధరంబులు శ్యేనముఖ్యభీ
కరతనువుల్ ధరించుచు జ♦గత్ప్రళయంబును దెల్పఁజాలి నె
త్తురుచినుకుల్ గలట్టి. గురు♦తోయములర్ గురియుర్ నితాంతముర్. ౧౪

ఆ. సంధ్య యద్దె రక్త♦చందన మట్లుగాఁ
గాన నగుచు భీతి♦కరముగాఁగఁ
జూడఁబడెడు నదిగో ♦ సూర్యమండలినుండి
పడెడు మండుశుచిక♦బలము లట్టి. ౧౫ 1457

క. హీనములగు మృగపక్షులు, దీనాకృతు లొప్ప మిగుల ♦ దీనరవములర్
వీనుల కతిభయదమ్ములు, గా నొనరుచు మర్ సరోజ♦కాంతుని కెదురై. ౧౬

తే. అఱచుచున్నవి; లయకాల ♦ మందువలెనె
చంద్రుఁడు నిశను దనప్రకా♦శంబు మాని
నడుమ నలుపును రక్తవ♦ర్ణంబు చివర
లందుఁ దగఁ గల్గఁ జేయుఁ దా♦పాతిశయము. ౧౭ 1459

క. పరివేషము హ్రస్వంబై, పరుషం బశుభప్రదంబు ♦ పరికింపంగా
నరుణతరాంతరమునునై, కరముం జూపట్టుఁ బ్రళయ♦కాలవిధమునర్. ౧౮

క. కను సూర్యమండలంబున, ననుజా! నీలాంక మొక్కఁ ♦ డగపడియెడుఁ జ
క్కని తారలు మలినములై, మునుపటివలెఁ గాక నూత్న♦ముగఁ గనఁబడెదుర్.

క. ఈదుర్నిమిత్తములు గన, నేదో ప్రళయంబు జగతి ♦ కేతెంచెడు నాఁ
గాఁ దగియున్నవి చూడుము;, వేదికలను శ్యేనకాక♦వితతులు గ్రద్దల్. ౧౯*

తే క్రిందుగాఁ జేరుచున్న వీ♦రీతి నక్క
లశుభనాదంబులను సాధ్వ♦సావహంబు
లైన యొలుఁగులఁ జేసెడు ♦ ననుజ! యింక
వనచరుల్ పరివేష్టించి ♦ వచ్చుచుండ. ౨౦ 1463

చ. మన మిదె రావణుండును న♦మానుషశక్తిని నేలుటర్ జగం
బున నెదిరింపరాకయె య♦పూర్వమునై తనరారు లంకకుం

* కృష్ణరక్తాంశుపర్యంతో యథాలోకస్య సంక్షయే-అనిషూ.

జనుదము వేగ; యంచు గురు♦సత్త్వుఁడు వీరుఁడునై నరాముఁ డా
యనుజునితోడఁ బల్కుచు సు♦హాచలశృంగమునుండి యిప్పుడే. ౨౧½ 1464

క. ధరణికి దిగి ధర్మాత్ముఁడు, ధరణీశలలాముఁ డంతఁ ♦ దనసేనను నె
వ్వరికి నెదిరింపరాకయె, యసదుగఁ దగుదానిఁ జూచె ♦ నాగిరిక్రిందన్. ౨౩

క. కాలోచితకృత్యంబులఁ, జాల నెఱింగిన ఘనుండు ♦ క్ష్మాపతి తానున్
బోలఁగ సుగ్రీవుండును, నోలి మహాప్లవగసేన ♦ నుత్సాహమునన్. ౨౩½ 1466

క. తనరారఁ జేసి యుద్ధం,బునకున్ సమయంబువచ్చె ♦ భూరిబలమునన్
జనవలయునంచుఁ దానా,జ్ఞను జేసెను; దెల్లవాఱు♦జాము చనంగన్. ౨౪

క. ఘనబాహుండగు రాముఁడు, ధనువును ధరియించి ప్లవగ♦తల్లజు లెల్లం
దనచుట్టు బలసిరాఁగాఁ, జనె లంకాపురముఁ గూర్చి ♦ సరభసగతితోన్. ౨౫

క. దనుజేంద్రుఁడు సుగ్రీవుఁడు, హనుమంతుఁడు జాంబవంతుఁ ♦ డౌనీలుఁడు రా
మునివెంబడించి పోయిరి, వనచరవీరుండు నలుఁడు ♦ భల్లుకవిభుఁడున్. ౨౫½

తే. లక్ష్మణుండును బ్లవగబ♦లంబుతోడ
నరుగు దేరంగఁ జనియె; నా♦తరుణమందు
భల్లుకప్లవగంబుల ♦ బలము మిగుల
గొప్పదిగ మీఱి పెద్దదా ♦ క్షోణి నెల్ల. ౨౬½ 1470

తే. ఆవరించియె రాముని ♦ ననుసరించి
చనియెఁ; గుంజరదేహులై ♦ శత్రువార
ణమున నేర్పఱులైనవా♦నరవరు లాగి
శైలశృంగంబులను దరు♦జాలములను. ౨౭½ 1471

చ. కరములఁ దాల్చి రామనృప♦కాంతునివెంబడిపోయి;ర ట్లుసో
దరులగు రామలక్ష్మణులు ♦ తద్బలముంగొని చాలసేపు త
ద్ధరమును డిగ్గి పోవుచును ♦ దానవనాథుపురంబుఁ జేరి రా
యరిబలసూదనుల్; నగర ♦ మయ్యదియున్ ధ్వజపంక్తి గ్రాలఁగాన్. ౨౮

*క. కరము మనోహరమై సుం,దరముగఁ గనుపట్టు నుపవ♦నంబులతోడన్
బరఁగుచు నద్భుతతరమగు, వరణము ప్రాకారవరము ♦ భాసురరీతిన్. ౨౮½

సీ. పరఁగుచుండఁగ బహి♦ర్ద్వారంబు లొప్పంగనర్యభేద్యంబయి ♦ యమరులకును
దుర్ధర్షమై యుండెఁ ♦ దొలఁగక వానరుల్ రామునాజ్ఞనుబూని ♦ భీమరూపు
లయి తమచోటుల ♦ నరయుచు ముట్టడి సల్పిరి; గురుతర♦శైలకూట
ముట్టు లున్నతమగు ♦ నాయుత్తరద్వారమును రాఘవుఁడు సోద♦రునినిగూడి

తే. ధనువుఁ దాలిచి సైన్యంబు♦లను దగంగఁ
గాచుచున్ ముట్టడించె; ని♦క్కారణి వీరుఁ

* చిత్రవప్రాం సుదుష్ప్రాపా ముచ్చైః ప్రాకారతోరణామ్-అనిమా.

డైన రాముఁడు లక్ష్మణుఁ ♦ డనుచరుఁడయి
యుండ రావణుఁడున్నట్టి♦యుత్తరదిశ. ౩౩ 1474

క. కనుఁగొని లంకాపురమహి,మను జూచుచు ముట్టడించె; ♦ మఱి యానురవీ
రుని కాపుదలను మించిన, ఘనమగునాద్వారముచటఁ ♦ గడు భయదంబై.

క. వరుణాధిష్ఠితమగు సా,గరమునవలెఁ జెలసి శస్త్ర♦కలితులును భయం
కరరూపులునగు రాక్షస, వరులెల్లం జుట్టుముట్టి ♦ పరిరక్షింపఁగ. ౩౪ 1476

క. ఘనమై యుండుట నితరుల,కు నెవ్వరికి ముట్టడింపఁ ♦ గూడక భీతిం
గనఁజేయు చల్పబలులకు, దనుజాన్వితభుజగలోక♦తల్లజము వలెఁ. ౩౫

క. కనమయ్యె రాఘవున కొ,క్కనికిం దక్కంగ ధరణిఁ ♦ గన నితరులకుఁ
దనుజేంద్రపురిని దోర్బల, మున నిల్వఁ దరంబుగాదు ♦ ముందు నిలువఁగన్.

తే. రాముఁ డాద్వారసీమల ♦ రాక్షసభటు
లునిచి యున్నట్టి బహువిధా♦యుధసమూహ
ములను బహువిధకవచావ♦ళులను గాంచె;
నంత వీరుఁడు నీలుఁడు ♦ హరివిభుండు. ౩౭ 1479

క. తూరుపుద్వారంబునఁ దా, శ్రీరాముని నాజ్ఞను నిలి♦చియె యుండెను దు
ర్వారులు మైందద్వివిదులు, చేరి తనుం గొల్వఁ బ్లవగ♦సేనలతోడన్. ౩౮

క. ఘనబలుఁ డంగదుఁ డంతట, వనచరవీరులగు గజగ♦వయులు గవాక్షుం
డును ఋషభుఁడు తనుఁ జేరం, గను యామ్యద్వారమందుఁ♦గావలియుండెన్.

క. బలవంతుఁడైనహనుమయు, నలుఁడుం బ్రమాథి,ప్రఘసుఁ; డట్టిమహావీ
రులు పెక్కుమందిప్లవగే,శులు తనుఁ గొల్వంగ మింటఁ ♦ జూపరు లలరన్. ౩౯

తే. *పశ్చిమద్వారసీమను ♦ బలసియుండె;
నంతసుగ్రీవుఁ డాగరు♦డానిలసము
లైనహరివీరులం గూడి ♦ యతులరీతి
నడిమిగుల్మంబునం దుండెఁ ♦ గడఁగి యంత. ౪౦ 1483

క. హరియూథపతులవశమున, గురుబలులగు ముప్పదాఱు♦కోట్ల వనచరుల్
పురి ముట్టడించి వనచర, వరుఁ డున్నయెడన్ వసించి ♦ వఱలిరి ప్రాన్కిన్.

క. రాముని యానతిఁ గైకొని, సౌమిత్రివిభీషణులు వే♦సన్ ద్వారములన్
దా మునిచిరి కోటినిగా, భీమకపీంద్రులను వేఱు♦వేఱుగఁ గడిమిన్. ౪౨

క. ఉనిచిరి ముట్టడికై; రా,మునకుం బడమట సమీప♦మున సుగ్రీవుం
డును జాంబవంతుఁ బెక్కుర, వనచరసైనికులఁ గూడి ♦ బల మలరారన్.

తే. నడిమి గుల్మమునం దుండెఁ; ♦ గడుబలాఢ్యు
లైన యువాన్వనరోత్తము ♦ లపుడు వంప్తి

---

* మధ్యమేచ స్వయంగుల్మే సుగ్రీవ స్సమతిష్ఠత-అనిమూ.

లోలయు వెలసెడు పెద్దపు♦లులను బోలి
తరుగిరీంద్రాగ్రములఁ గాని ♦ తలపడంగ. ౪౪ 1487
క. కనిపెట్టియుండి; రంతట, వనచరు లెల్లరును స్వీయ♦వాలంబులఁ బై
కిని జూపి నఖరదంష్ట్రలు, ఘనదివ్యాయుధము లట్లు ♦ గ్రాలుచునుండన్.
తే. ఆననంబులు వికృతంబు ♦ లై చెలంగఁ
గన్ను లతికోపమున నెఱ్ఱఁ♦గా వెలుంగ
నవయవంబులు బహుళవ♦ర్ణాంచితంబు
లై కనంబడ నుండి రా♦హవముఁ గోరి. ౪౫ 1489
క. కరినశకబలులు కొందఱు, కరిశతబలయుతులు, వేయి♦గజములబలముల్
పరఁగం గొందఱు వనచర, వరులుండిరి; మఱియుఁ బ్లవగ♦బలమునయందున్.
సీ. ఓఘసంఖ్యకుఁ దగు ♦ నుగ్రద్వీపంబుల బలములు గల్గుకోఁ♦తులును, నోఘ
శతసంఖ్య కుపమయౌ ♦ శౌర్యంబుగల వనచరులు నింతింతని ♦ పరిగణింపఁ
దగ నంతబలముచేఁ ♦ దగువారు కొందఱునై యుండి; రాలంక♦యందువారు
వరుస గుంపులుగూడ♦శరభముల్ శలభముల్ గుంపుగానొక్కటఁ♦గూడునట్లు
గా భయంకరముగాఁ ♦ గను జిత్రముగనుండె వనచరభల్లూక♦వరులు చేరి
తే. యుండుటను; లంకచుట్టును ♦ నొప్పియున్న
వారిచే నిల కప్పంగఁ ♦ బడినయట్లు
పైఁబయింబడు వనచర♦పంక్తిచేత
నంబరము నిండినట్లుగ ♦ నగపడె నట. ౪౭ 1491
క. వనచరభల్లుకవరులట, మును పుంచినవారు గాక ♦ మునుకొని కినుకన్
జనుదెంచి కోటిసంఖ్యగ, ననికై ద్వారముల నెల్ల ♦ నలరిరి మఱియున్.
క. హరివరులు వేలుగాఁ బెక్కురు వారికిఁ దోడ్పడంగ ♦ నోరి యచటికిన్
బరుసుముదంబున వచ్చిరి, ధరణీధరం బద్ది ప్లవగ♦తతినిబిడంబై. ౫౦ 1493
చ. కనఁబడుచుండె; ద్వారములఁ ♦ గాంచి చెలంగినమీఁద ఖ్యాతిఁ గాం
చిన యొకకోటి వానరులు ♦ చేరి పురంబును నావరించి; రా
వనచరవీరు లిట్లు తరు♦వారము హస్తములందుఁ దాల్చి లం
కను దగ నావరింపఁ బురి ♦ గాలికినైనఁ జొరంగరానిదై. ౫౧ 1494
చ. తనరుచునుండె; భూరిజల♦దప్రతిమానతనూవిలాసులై
కనఁబడి శక్రవిక్రమము ♦ గ్రాలఁగ నొప్పుహరీశ్వరుల్ పురం
బును వడి నావరింపఁ గని ♦ పూర్వసురుల్ వెఱగంది; రప్పుడా
వనచరసేన రాఁగ గురు♦వార్ధిని దాఁటి జలంబురాఁగ నొ
ప్పునినద మట్లు గొప్పధ్వని ♦ పుట్టెను భూతభయంకరంబుగన్. ౫౨ 1495
తే. వరుణతోరణసంయుత♦పురవర మది, ధరణిధరకాననములతోఁ ♦ దత్తఱిల్లె
నామహాధ్వని; కంతఁ గీ♦శాధినాథ, రామలక్ష్మణపాలిత ♦ భీమబలము. ౫౩

క. సురలకు నసురులకైన నె,దిరింపఁగా రాకయుండె; ♦ ధీమంతుండా
ధరణీశ్వరుండు శ్రీరఘు,వరుఁ డిటు విడియించి ప్లవగ♦బలములఁ నెల్లన్. ౫౬
చ. దనుజులఁ జంపఁ బూని యిఁకఁ♦దా నొనరింపఁగ నర్హమైన యు
ప్పని విషయంబు చక్కఁగను ♦ బండితమంత్రులతోడ దూఁతనుం
బనుపఁగ నర్హమం చరసి ♦ వాలికుమారుని దూతగాఁగఁ బం
పను దగ నిశ్చయించి బహు♦వారము లాత్మఁ దలంచి యంతటన్. ౫౭
క. జనకసుతాపతి సామా,దినిఖిలతత్త్వజ్ఞుఁ డౌట ♦ దివ్యనృపతిధ
ర్మనిచయమును స్మరియించుచుఁ,దనకుదిఁగృపపొడమ వాలి♦తనయునిఁబంపన్.
క. తనయట్టు లవ్విభీషణుఁ, డనుమోదము నొందఁ బిలిచి ♦ యంగదుతో ని
ట్లనియెన్; సౌమ్యా! యంగద!, వనచరుఁడవ్వగాన నగర♦వరమున్ దీనిన్.
తే. శ్రమము లేకయె లంఘించి ♦ చనఁగఁగఁ వు
గాన భయ మించుకంత లే♦క దశవదను
పాలికిం బోయి నేను జె♦ప్పంగఁ బూను
నట్లు నాపల్కులుగఁ బల్కు ♦ మతనితోడ ౬౦ 1501
[1]శా. ఓరీ! రాక్షస! నీదుసంపదయు నీ♦యైశ్వర్యభావంబు నీ
ధీరత్వంబును నంతమొందె నిపు డే♦తెంచెన్ వినాశంబు నీ
భూరిసాత్వంతబలంబు గూడఁ జెడియెన్ ♦ బో నీవు గర్వించి దై
త్యారిత్వాసురమానివర్యులను య♦క్షాహీంద్రసంఘంబులన్. ౬౧ 1502
తే. అచ్చరల భూమిపతుల నె♦య్యెవిధముల
బాధలం బొందఁ జేసితో ♦ వాని కంత
కును ఫలంబుగ బ్రహ్మయి♦చ్చిన వరంబు
వలనఁ గల్గిన దర్పంబు ♦ విలయ మొందె. ౬౨ 1503
క. బుత మిది విను మిఁక భార్యా,హ్యాతికై నేఁ గోపమొంది ♦ యిప్పుడు నిన్నున్
జతనంబున దండింపన్, మతినియతిం బూని శౌర్య♦మహిమను బలరన్. ౬౩
తే. ఈపురద్వారమున నిల్చి ♦ యిట్టులున్న
వాఁడనే; [2]నన్ను దండింప ♦ వచ్చు ఫలము
నీకు నేమని యన్నచో ♦ నిన్ను నేనుఁ
జంపఁగా దాన నీపాప♦సమితి యడఁగు. ౬౪ 1505
క. సురమానివర్యధరణీ,శ్వరమును లేపదముఁ బొందఁ ♦ జాలుదు రీ వా
వరపదము నొందఁ గల విఁకఁ, త్వరితంబుగ రమ్ము పాప♦తతిఁ దొలఁగింతున్.
క. దనుజాధమ! యామారీ,చుని మాయను నన్ను మఱొక ♦ చోటికిఁ దొలఁగం
గను జేసియే మహాబల,మును నమ్మి మహీతనూజ♦మును దొంగిలితో. ౬౫

1 భ్రష్టశ్రీకగతైశ్వర్యముమూర్ఖో నష్టచేతన-అనిమూ. 2 ఏవంవిధస్య మమ నియమనేన తవ
కిం భవిష్యతీ త్యత్రాహ-అనివ్యాఖ్య.

క. కనఁబఱుపుము మాయాబలమును దానిన్ నేఁడు నాదు♦ముందఱ; నీవా
జనకజ నర్పించి నను౦, గని శరణముఁ జొరవయేని ♦ ఘనవిశిఖములన్. ౬౬
క. దనుజుం డీలోకంబునఁ, గన నొక్కఁడు లేకయుండఁ♦గాఁ గావింతున్
విను ధర్మబుద్ధి యాతఁడు, దనుజేశవిభీషణుండు ♦ తగున్యాయమునన్. ౬౭
చ. శరణముఁ జొచ్చినాఁడు గద ♦ శాశ్వతమౌచు నకంటకంబునై
పరఁగు సురారిరాజ్యమును ♦ భాస్వదనూనమదీయసంగతిన్
ద్వరితముగానె పొందు నిది ♦ తథ్యము మూర్ఖుఁడవై దురాత్ములౌ
సురరిపులే సహాయులయి ♦ శూరత నిన్నొలువంగఁ బాపిరై. ౬౮ 1510
చ. మనము వశంబుగాక యను♦మానసమున్వితమ్మై తగంగ నొ
ప్పిన దనుజుండ వీ విఁకను ♦ బ్రీతిని నొక్కముహూర్తమైన నీ
ఘనతరరాజ్యసంపదలఁ ♦ గాదు దురాత్మక! పొంద శక్యమో
దనుజ! మదీయవాక్యమును ♦ దప్పకచేసిన నిన్నుఁ గాచెదన్. ౬౯ 1511
క. హిత మిద్ది కాకయున్నన్, ధృతిమీఱఁగ శౌర్యమూని ♦ తెగి సంగరము
న్నతిఁ జేయుము నాశరముల, మృతిఁ గని పరిశుద్ధమతివి♦యే యగుదుఁసుమీ!.
క. దురితంబు లెల్లఁ దొలఁగును;, దురాత్మకా! యట్లుగాక ♦ తోఁచినరీతిన్
జరియింపఁ బక్షివై నీ, వరయ మనోవేగమూని ♦ యఖిలజగములన్. ౭౦
తే. సంచరించిన నాదువీ♦క్షణపథమునఁ
బడి యనంతర మసువుల ♦ వదలకుండ
నుండఁ జాలవు; హితమగు ♦ నొక్కమాట
నీకుఁ జెప్పెద విను రజ♦నీచర! యిఁక. ౭౦ 1514
చ. ధరణిని నొక్కరాక్షసుఁడు ♦ దక్కఁడు గావున నీకు నీవె యి
త్తఱుణమునందె చేయఁదగు ♦ ధర్మముల ట్లపరక్రియావళుల్
జరపుకొనందగున్ మఱియు ♦ త్త్వాస్థలిఁ జూడఁగఁ బోవుసద్ది యె
క్కరణిని లేదుగాన సరి♦గాఁ బురమంతయుఁ జూచుకొమ్మికన్. ౭౧ 1515
తే. నాకరంబున నున్నవి ♦ నీకుఁ బ్రియము
లైన ప్రాణము లిఁకనంచు ♦ నాడుమ వట
యనుచు నక్లిష్టకర్ముఁ డ♦యోధ్యవనినాథుఁ
డనినఁ దారాతనూభవుఁ ♦ డంగదుండు. ౭౨ 1516
క. తనువు ధరించిన హుతవహుఁ, డన నాకాశమున కెగసె ♦ నా శ్రీమంతుం,
డనఘుఁడు తేజం బలరఁగఁ, జని క్షణమున దనుజనాథు♦సద్మము నొందెన్.
చ. దనుజవరేణ్యు మంత్రియుతుఁ ♦ దద్భవనంబునఁ గాంచె నంతఁ జ
క్కనిగతిఁ; గాంచనాంగదుఁడు ♦ కర్బురనాయకుముందు వ్రాలి యొ
య్యన జ్వలితాగ్నిరీతిఁ గన ♦ నై నిలుచుండెను స్వీయనామ మా
తని కెఱిఁగించి తానె యల♦దైత్యకులేశుఁడు వానిమంత్రులున్. ౭౪ 1518

క. వినుచుండఁగ శ్రీరాముని, యనువాదము నెల్లఁ జెప్పి♦నట్టులె వినిపిం
పను బూని యిట్టులనియెఁ;, దనుజేంద్రా! కోపలేశ♦తల్లజుఁ డగుచున్. ౨౫
సీ. అక్లిష్టకర్ముఁడై ♦ యలరు రామునిదూత నావాలిపుత్త్రుండ ♦ నంగదాఖ్యుఁ
డను నన్ను వినితివా; ♦ ఘనరఘుకులభూషణమ్ము కౌసల్యయా♦నందవర్ధ
నుఁడు నగు శ్రీరాఘ♦వుఁడు నీకుఁ జెప్పంగ దగుపల్కులం జెప్పఁ♦దలఁచె వాని
వినవయ్య! క్రూర! ప♦త్తనమును వెడలి నాయెదుటికి నచ్చి నీ♦వింక ననిని
తే. జేయుమీ? శూరుఁడవు కమ్ము ♦ న్యాయరీతి
నిన్నుఁ గొడుకుల జ్ఞాతుల ♦ నీదుబంధు
వులను మంత్రుల నేఁ జంపఁ ♦ దలఁచినాఁడ
మీకు నేనంతకుండఁ జూ♦మ్మీ! దురాత్మ!. ౨౬ 1520
క. అనిమొన నీ విలఁ బడఁగా, విను ముల్లోకములు ప్రీతి ♦ వెలయ సుఖం బుం
దును; యక్షులు గంధర్వులు, దనుజులు త్రిదశులును మౌని♦తల్లజు లెపుడున్.
క. ఉరగులు సుఖముందుదు రె, త్తరుణంబుననైన వారి♦దారుణరీతిం
బరికించి యేఁచు నిను ని, త్తరుణంబునఁ జంపువాఁడఁ ♦ దథ్యము సుమ్మీ!.
క. నను సత్కరించి నాభా,ర్యను సీతను నప్పగించి ♦ యడుగులఁ బడవే
ని నినున్ జంపి విభీషణు, దనుజమహారాజ్యవిభవ♦ధాము నొనరుతున్.
చ. అని వచియింపువాఁ! డనుచు ♦ నారఘురాముఁడు నన్నుఁ బంచె నం
చని యలయంగదుండు ప్లవ♦గాధిపుఁ డాడిన రాక్షసేశుఁ డా
య్యన ఘనకోప మందె నసు♦రాధిపుఁ డుగ్రరుడావిలాక్షుఁడై
దనుజుల మంత్రివర్యులను ♦ దాఁ గని వీని దురాత్ము దూతనున్. ౩౧ 1524
ఆ. పట్టుకొనుఁడు వీనిఁ ♦ గొట్టుఁడు చంపుఁడు, విమవ వల దటంచు ♦ విపులకోప
మడరఁ బెక్కుసారు ♦ లానతియిచ్చెను;, దాని నాలకించి ♦ తడయ కపుడు.
క. జ్వలితాగ్ని తేజసులు దై,త్యులు భీకరతనులు నలువ ♦ రొక్కట నాకోఁ
తులరాయనితనయుని ని, మ్ములఁ బట్టుకొనంగఁ; గూట♦మున నచ్చోటన్.
క. *వీరుండగు నంగదుఁ డతి, ధీరుఁడు గావునను యరిత♦తికిఁ దనబలమున్
నేరుపును జూపుటకుఁ దా, వారలు తనుఁ బట్టుకొనెడు ♦ భంగి నొనరిచెన్.
చ. దనుజుల హస్తయుగ్మమునఁ ♦ దాఁ బతగంబులరీతి నుంచుకొం
చు నపుడు పర్వతాకృతిని ♦ శోభిలు తద్భవనంబుమీఁదికిన్
దనవడి గ్రాలఁగాఁ నెగసె; ♦ దానవవీరులు వారు తజ్జవం
బున విదళింపఁగాఁ బడుచు ♦ భోరన నభ్రమునుండి యార్చుచున్. ౩౫
తే. [1] రావణుఁడు చూచుచుండఁగ♦నే వడిఁబడి;
రంత విక్రమశాలి యా♦యంగదుండు

* గ్రాహయామాస తౌరయ స్వయమాత్మాన మాత్మవాన్-అనిమూ. 1 తతః ప్రాసాదశిఖరం శైలశృంగ మివోన్నతమ్-అనిమూ.

గిరిశిఖరమున వెలసి మి♦క్కిలిపొడవుగఁ
గ్రాలు ప్రాసాదశిఖరంబుఁ ♦ గాంచె మించి. ౮౨౪ 1529

చ. వనచరుపాదఘాతమున ♦ వారక రావణుఁ డట్టె చూడఁగా
నని మును వజ్రిభేదితమ♦హాతుహినాచలశృంగమట్లు లో
య్యన నది బ్రద్దలయ్యె నిటు ♦ లాతఁడు దానిఁ బగుల్చి చక్కఁగాఁ
దనదగునామ మెల్లరకుఁ ♦ దా వినిపించి ధ్వనుల్ చెలంగఁగాఁ. ౮౯ 1530

క. ఉరవడి నింగికి నెగసెన్;, సురవైరుల కార్తిఁ బ్లవగ♦శూరులకు ముదం
బు రహిం గూర్చుచు శ్రీరఘు, వరపార్శ్వమునందు వ్రాలెఁ♦బ్లవగులనడుమన్.

క. దనుజేంద్రుఁడు ప్రాసాదం,బును భగ్నంబగుటఁ గాంచి ♦ భూరిక్రోధం
బును బొంది వీఁడొకం డ,య్యును నాబలమెల్ల శక్తి ♦ నోడించి వడిన్. ౯౦

చ. అరుగుచునున్నవాఁడు గద! ♦ యారయ నిట్టి బలాధికుల్ హరీ
శ్వరు లొకకొంద ఱట్లు తమ♦శౌర్యముఁ జూపఁగఁ బ్రాణయుక్తినేఁ
బరఁగుట యెట్లొ యంచుఁ దన♦భావిఫలంబును గూర్చి యూరుపుల్
వరుసగఁ బుచ్చె, నంత నిట ♦ వాలితనూజుఁడు రాఁగ రాముఁడున్. ౯౦౪

ఆ. మోద మొంది సింహ♦నాదముల్ చేయువా
నరులు పెక్కుమంది ♦ వరుసఁ గొలువ
నరులఁ జంపఁ గోరి ♦ యనిఁ జేయఁగా నుండె
నచట నాసుషేణుఁ ♦ డధికబలుఁడు. ౯౩౪ 1534

క. గిరిశిఖరాకారుండై, హరివీరులు కామరూపు ♦ లాదృతిఁ దన్నుం
బరివేష్టింపఁగ నుండెను;, బరజనదుర్ధర్షుఁ డతఁడు ♦ పతియానతిచేన్. ౯౩౪

తే. తారకారాజిలో శశి♦ధరుఁడు తిరుగు
చుండునట్లుగఁ దిరుగుచు ♦ నుండె నాల్గు
ద్వారములఁ గాచుచున్; సము♦ద్రంబు చెంతఁ
బురమునుం జుట్టుకొని కపి♦వరులు పూన్కి. ౯౫ 1536

క. సరిగా నక్షౌహిణిశత, మరయఁగ నుండంగఁ జూచి ♦ యతిశయబలులై
పరఁగెడు దనుజేశ్వరు ల,చ్చెరువును గొందఱు భయంబుఁ♦జెంది రథీరుల్.

క. శూరులు కొందఱు సమరం, బేరీతిని నైనఁ జూడ♦నేయగు నంచున్
భూరిముద మంది రటఁ బ్రా,కారమునకుఁ బరిఖకుఁ గల ♦ త్నొస్థల మెల్లన్.

తే. వనచరావృత మై యుండ ♦ వానరమయ
మైన మఱియొకసాలము ♦ ట్లసురులకును
గానఁబడె; దీనులై యుంటఁ ♦ గర్బురు లపు
డతిభయంబున విస్మృతు ♦ లై తడఁబడి. ౯౭ 1539

క. పెలుచన హాహాకారం,బులు గావింపంగ భయముఁ ♦ బుట్టించురవం
బులు చెలఁగుచుండ లంకన్, గల ఘోరవరేణ్యులైన ♦ కర్బురు లంతన్. ౯౮
క. అనిసేయఁగఁ దగు పెనుసా,ధనములు ధరియించి ప్రళయ♦తరుణంబున నా
యనిలువిధంబునఁ దిరిగిరి; వనచరులకు భీతినొంది ♦ పౌరుష మలరన్. ౯౯

నలువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౪౨ - వ సర్గము.

యుద్ధారంభము.

చ. దనుజులు రావణాసురుని ♦ ధామము చేరఁగఁ బోయి; రంత నా
వనచరయుక్తుఁ డౌచు రఘు♦వర్యుఁడు లంకను ముట్టడించె నం
చును దెలుపంగ; నాదితిజ♦ఘోరుఁడు లంకను ముట్టడించినా
రన విని క్రుద్ధుఁడై పురము ♦ నారయుకృత్యము లెల్ల నూటిగన్. ౧ 1542
తే. ద్విగుణముగఁ జేయఁగాఁ బంచి ♦ విమతబలము
నరయఁ బ్రాసాద మెక్కె; యు♦ద్ధాభిలాషు
లగుచు లెక్కింప రాక యా♦హరివరు లొగఁ
బురము నెల్లను గానన♦గిరివనముల. ౨ 1543

చ. అరుదుగ నిండియుంట నతఁ ♦ డంతటఁ గాంచె; మహీతలంబు నా
హరివరు లెల్ల మ్రింగునటు ♦ లత్తరుణంబున నుంటఁ గాంచి యొ
క్కరణిని పిరిమృత్యువును ♦ గాంచఁగఁ జేయఁగ నౌనటంచు నా
తురుఁ డయి యెంచె; నిక్కరణి ♦ ధూర్తనిశాచరుఁ డాత్మలోపలన్. ౪ 1544

[1]క. చిరకాలము చింతించుచుఁ, బరుమత్వం బూని బుద్ధి♦పాటవమునఁ దా
నరుదుగ నతుల విప్పుచు, హరియూధములన్ నరేంద్రు ♦ నచ్చటఁ గనియెన్.

చ. వనచర సేనలన్ గనుచుఁ ♦ బార్థివవర్యుఁడు తాను బూర్వము
న్న నెలవువీడి యాదితిజ♦నాయకుపత్తనసాలసన్నిధిం
గనఁ జని సాధుగుప్తమయి ♦ కర్బురసంవృతమై చెలంగు లం
కను గనియెన్; విచిత్రతర ♦ కమ్రపతాకమహాధ్వజాళిచే
తను సమలంకృతంబయిన ♦ తత్పురముం గని [2]యార్తచిత్తుఁడై. ౬ 1546
చ. జనకజ నాత్మలోఁ దలఁచి ♦ సత్వరమే యిటులెంచె నక్కటా
జనకతనూజ యాహరిణ♦శాబవిలోచన నానిమిత్తమె
దనుజులు తన్ను నొంపఁగ వె♦తం గడుఁగుందుచుఁ బన్నులుండి చి
క్కి నిరతమున్ బరుండి ధరఁ ♦ గేవల మార్తిని బొందు చున్నదే. ౭ 1547

---

1 స చింతయిత్వా సుచిరం-అనిమూ. 2 దూయమానేన చేతసా - అనిమూ.

చ. అని యిటు ధర్మచిత్తుఁడగు ♦ నా రఘురాముఁడు పీడ్యమానయా
జనకజ నాత్మలోఁ దలఁచి ♦ చయ్యనఁ గ్రోధమహాగ్నినుండ నా
వనచరులన్ గనుంగొని జ♦వంబున శత్రువులన్ వధింపుఁడీ
యని యపు డాజ్ఞసేసె; నిటు ♦ లా రఘురాముఁడు భీకరాత్ముఁడై. ౯ 1548

తే. ఆశ్రమంబున నేపని ♦ నైనఁ జేయఁ
జాలువాఁడౌటఁ దమకు నా♦జ్ఞనిడ వార
లొక్కరొక్కరి మీఱుచు ♦ నుగ్రరవము
లడర ననిసేయఁ బూని ర♦త్యంతనియతి. ౧౦ 1549

సీ. హరియూథపతులు శై♦లాగ్రంబులను వైచి కాని ముష్టుల గ్రుద్ది ♦ కాని రావ
ణాసురుఁ డేలు నీ♦భాసురపురమును బాడుసేయుదమని ♦ స్వాంతములను
దలపోసి రంత; వా♦రలు గొప్పశైలాగ్రముల శిఖరంబులఁ ♦ బెలుచ నెత్తి
కొనుచును బహుతరు♦కూటముల్ పెకలించిధరియించియును బ్రవి♦దారణంబు

తే. నొనరుపన్ సిద్ధపడి; రంత ♦ దనుజనాథుఁ
డట్టి చూచుచునుండ నా♦హరిబలములు
భాగములు పెక్కుగాఁ జీలి ♦ పార్థివునకుఁ
బ్రియముఁ గూర్ప సాలంబును ♦ వేగ యెక్కె. ౧౧ 1550

క. కనకచ్ఛాయల వక్రము, లనూనచిత్రంబుఁ గూర్ప ♦ నరుణచ్ఛాయల్
గనఁబడ వారలు శ్రీరా,మునికై ప్రాణముల వీడఁ ♦ బూని కరములన్. ౧౨

క. శిలలను సాలమహీజం, బులఁ దాళంబులను శస్త్ర♦ములుగాఁ గొని యు
జ్జ్వలశక్తి లంకపయికిం, బెలుచన చని, రాప్లవంగ ♦ వీరులు పూనిక్కన్. ౧౩

చ. తరువులఁ బర్వతాగ్రముల ♦ దారుణముష్టుల నొంచుచున్ గడుఁ
బురవరసాలకూటముల ♦ భూరివనంబులఁ దోరణంబులన్
బరిపరి నుగ్గుచేసి; రల ♦ భల్లుకవానరు లంత మృత్తుచేఁ
బరిఖల నట్టి రమ్యతర♦వారిమయంబులఁ బూన్పఁ బూనుచున్. ౧౪ 1553

తే. దారుతృణములనున్ వైచి ♦ దారుణగతు
లొప్పఁగా వానిఁ బూడ్చి; ర♦త్యుగ్రశౌర్యు
లైన కొందఱు వానరుల్ ♦ పూని వేయి
మందితోఁ గోటితోఁ గొంత♦మంది కపులు. ౧౫ 1554

క. హరు లొకకొందఱు గడుభీ,కరశతకోటిప్లవంగ♦కాంతులతో నా
వరణము నారోహించిరి, కరివరసమకాయులైన ♦ కపివరు లవలన్. ౧౬ 1555

క. కనకమయతోరణంబుల, ఘనతరకైలాసశిఖర♦కల్పములయి చె
న్నునఁ దగుగోపురముల నొ,య్యనఁ జెందుచు సంతసమున♦నాడుచుమిగులన్.

తే. ఎగిరి గంతులు వైచుచు ♦ నిటునటు చరి
యించుచున్ బొబ్బలిడుచు నొ♦క్కించుకైన

భయములేకయె యాలంక ♦ పైకిఁ బోయి
రాకపులు కామరూపంబు ♦ లలరు చుండ. ౧౯ 1557

*క. వినుఁడీ సర్వోత్కృష్టులు, గను రాఘవులున్నవారు ♦ కపినాథుఁడు రా
మునికడ నుత్కృష్టుండై, తనరుచునున్నాఁడు భూమి♦ధవపాలితుఁడై. ౨౦

క. అని యిట్లు రవము లొప్పం, గను లంకావరణమునకుఁ ♦ గడువడిఁ జని; రం
దును వీరబాహుసలులను, వనచరయూథాధిపులు సు♦బాహువు కడఁకన్.

క. లంకాప్రాకారంబును, బింకం బలరంగఁ గూల్చ ♦ వెడలి సురారుల్
సంకటపడఁగా నిల్చిరి, యంకుశముగ రావణాహ్వ♦యద్విపమునకున్. ౨౨

తే. అంతియే గాక సేనల ♦ కర్హములగు
వసతు లేర్పాటు గావించి ♦ వారి వ్యూహ
ములుగ నిల్పిరి; కుముదుఁడు ♦ బలముపొంగ
విజయశీలురుగాఁ దగు ♦ వీరకపులు. ౨౪ 1561

సీ. పదికోట్లు గొలువంగ ♦ భవుదిక్కునుండి ప్రాగ్ద్వారంబు గాపాడు♦తలఁపుఁబూని
నిలిచెను; బ్రఘసుండు ♦ నిర్భరశౌర్యుఁ డొపనసుండు వానర♦బలముతోడ
నాకుముదునకు స♦హాయంబు చేయంగ నందె యుండిరి; వీరుఁ ♦ డతిబలుండు
నగు శతవలి యప్పు ♦ డాగ్నేయముననుండి దక్షిణద్వారమ్ముఁ ♦ దాను గావ
నిరువదికోట్ల క♦పీంద్రులతోఁ గూడి యావరించి చెలంగె; ♦ నాసుషేణుఁ

ఆ. డధికబలుఁడు పితయు ♦ నాతార కాంతుఁడు, షష్టికోటికీశ♦సత్తములను
గొనుచు నసురకోణ♦మునుండి పశ్చిమ,ద్వార మావరించి ♦ తాను నిలిచె.

క. బలవంతుఁడైన రాఘవుఁ, డంఘుబలోపేతుఁడైన ♦ యాసౌమిత్రిం
గలిసి యుదీచీద్వారము, బలిమిని దా నావరించి ♦ వఱలెన్ మిగులన్. ౨౬

క. వనచరపతి సుగ్రీవుం, డనిలునికోణంబునుండి ♦ యారాఘవుతో
డను నిల్చె; భీమదర్శనుఁ, డనూనకాయుండునౌ గ♦వాక్షుం డంతన్. ౨౮

తే. ఒక్కకోటి గోలాంగూలు ♦ లొప్పుచుండ
వీర్య మొప్పంగ నారఘు♦వీరుపార్శ్వ
భాగమున నిల్చె; శత్రుని♦బర్హణుండు
బలయుతుఁడు ధూమ్రుఁ డొకకోటి♦భల్లుకములు ౨౯ 1565

క. తనుఁ గొల్వ రాముపార్శ్వం,బున నుండెను; వీర్యము బల♦మును బొంగఁగఁ జ
క్కని కవచంబును దాలిచి, ఘనుఁడైన విభీషణుండు ♦ గద కైఁ గ్రాలన్. ౩౦

తే. అనికి నాయత్తుఁడై సచి♦వాళిఁ గూడి
రామచంద్రునికడనుండె; ♦ భీమబలులు

---

* జయ త్వతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః, రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః - అనియూ. ఈశ్లోకము సుందరకాండమునఁ గొన్నిపర్యాయములు ప్రయోగింపఁబడినది ఇందును జెప్పఁబడియె. కావున నిది వాల్మీకిమహర్షికవిచంద్రునకుఁ బ్రీతిపాత్రమని తోఁచును. ఇంతకన్న రామవిషయకకీర్తన మేమిగలదు ?

గజగవాక్షులు గవయుండు ♦ గంధమాద
నుండు శరభుండు కపిసేన ♦ యుండుచోట్ల. ౩౧౫ 1567

క. నిరతము తిరుగుచు వారలఁ, బరికించుచుఁ గాచుచుండ; ♦ వానరవీరో
త్కరములు విడియుటఁ జూచి య,సురరాజగు రావణుండు♦ఘోరత మెఱయన్.

క. దారుణకోపంబున భట,వారములం గాంచి వేగ ♦ బవరము సేయన్
మీరలు వెడలం దగునని, వారికి నాజ్ఞ నిడె; విభుని♦వాక్యము వినుచున్. ౩౨౫

ఆ. అనిమేషమునను ♦ యతిభయంకరసింహ,నాదముల నొనర్చి ♦ నైజకోప
ములను జూపి రంత ♦ లలితశశాంకబిం,బంబుపగిది శుభ్ర♦వక్త్ర మలర. ౩౩౫

సీ. భయదనాదమ్ములఁ ♦ బర్వఁగాఁ జేయుచు వెలయు భేరుల నల్గ♦కల దనుజులు
మునుముందు గొంపోయి♦కనకకోణంబులవాయింప మ్రోగెను;♦భయదరూపు
లగుదానవులులక్ష♦లుగఁ గూడి ముఖవాయువులను బూరింప ను♦జ్జ్వలరవముల
శంఖముల్ మ్రోసె; రా♦క్షసులెల్ల నాభరణాళికాంతులు గల♦యంగఁ బర్వ

తే. నసితతనువులతో శంఖ♦విసరములను
దాల్చి యుండుట విద్యుద్వి♦తతులతోడఁ
*గొంగపిండులతోడను ♦ గూడియున్న
జలదములరీతిఁ గ్రాలిరి ♦ సైన్యమందు. ౩౬౫ 1571

చ. దనుజవిభూత్తముండు భట♦శల్లజవారము సంగరంబు సే
యను బురికొల్ప సంతసము ♦ నందుచు నాలయకాలమందుఁ బెం
పునఁ జెలరేగు నాథయద♦భూరిసముద్రపయఃప్రవాహ మ
ట్లనుపమశక్తిధుర్యములు ♦ నప్పుడె పోయె మహోత్కటుల్ తగన్. ౩౭౫ 1572

చ. వనచరు లంత నామలయ♦ధన్యతటంబులు సానువుల్ గుహల్
స్వనముల నిండునట్లు పలు♦సాకులు భీకరనాదముల్ కడున్
దనర నిగుడ్చి; రావిదప♦ దానవవీరులశంఖసింహని
స్వనముల దుందుభిధ్వనులఁ ♦ బ్రద్దలువాఱె ధరాంతరిక్షముల్. ౩౮ 1573

క. కరిఘీంకారంబులతోఁ, దురగమహాహేషితముల♦తోడ శతాంగో
త్కరనేమిఘోషములతో, నురరిపునాదములతోడ ♦ క్షోణియు దివియున్.

క. వననిధులును ఘోషిల్లఁగఁ, దనరెఁ బ్రపంచంబు మిగుల♦ధ్వనిమయముగుచున్
దనుజామరులకుఁ బోరెన్, వనచరదానవుల కంతఁ ♦ బవరం బయ్యెన్. ౪౦౫

చ. దనుజులు భీకరాంగములఁ ♦ బద్దయుఁ బొల్చుచు శౌర్యసారమున్
వనచరపంక్తికిం దెలియఁ ♦ బ్రల్లదముల్ కడు నాడుచున్ ద్యుతుల్
గనఁబడ నొప్పు పెన్గదల ♦ వానరులం బ్రహరించి రుగ్రశ
క్తి నికరశూలజాలములఁ ♦ దీవ్రపరశ్వథసంహతిం దగన్. ౪౨౫ 1576

* సబలాకా ఇవాంబుదాః - అనిమూ.

క. [హరివీరు లుగ్రశౌర్యము, పరులకుఁ గనఁబడఁగ నంత ♦ బవరంబునఁ గ
ర్బురులం గొట్టుచు శ్రీరఘు, వరుఁ డతిబలశాలి దుష్ట♦వైరులయెడఁడుఁ౯.

క. బలవంతుఁడైన లక్ష్మణుఁ, డిల సర్వోత్కృష్టు లగుచు ♦ నెనఁగుచునున్నా]
రల కపిపతిసుగ్రీవుం, డలఘుబలుం డున్నవాఁ ♦ డహార్యవిభవుఁడై. ౪౩

క. అని గట్టిగ నార్చుచు నా, దనుజులపైఁ బడిరి; ఘోర♦తనులౌ కపు లో
ఘనకీర్తిరాజా! యు,ర్విని జయజయ యనుచు రాము♦వినుతించు చనిరి౯.

క. తమనామవిక్రమాదుల, నమరారులయెదుటఁ బొగడి ♦ యతివేగముగా
ద్రుమముల గిరిశృంగంబుల, సమధికబల మలరఁ గొట్టి ♦ శాతనఖముల౯.

ఆ. దంతములను వారిఁ ♦ దక్షిణ మలయించి, రంత భయదరూపు♦లౌ దనుజులు
ప్రబల గర్వమలరఁ ♦ బ్రాకారగతులయి, శూలఖడ్గభిండి♦వాలములను. ౪౫

క. ధరణి గతులైన యన్యన, చరులం బరిమార్చి; రంత ♦ సాక్షాన్నిలిఁ దగునా
హరివరులు గోపముం గొని, త్వరపడి వరణాగ్రములకుఁ ♦ దా మెగిరి తగ౯.

చ. దనుజులు నందు నిల్చి శమము ♦ దారుణరీతిని గొట్టువారి మే
దినిఁ బడఁద్రోసి; రత్తతిని ♦ దృప్తమహాసురకీశవీరజా
లనియతసంగరంబు తుము♦లంబయి శోణితమాంసపంకమై
కనుఁగొన నద్భుతంబగుచుఁ ♦ గ్రాలెను సాటియె లేక యుగ్రమై. ౪౬ 1583

నలువదిరెండవ సర్గము సంపూర్ణము.

౪౩ - వ సర్గము.

కపిరాక్షసులకు ద్వంద్వయుద్ధము.

చ. అనుపమధైర్యసారులగు ♦ నాహరివీరులు ఘోరసంగరం
బును నొనరించుచుండఁ గని ♦ పూర్వసుపర్వులు దారుణాగ్రహం
బును గని; రంత సాధ్వసముఁ ♦ బుట్టెడు కార్యము లెల్లఁ జేయునా
దనుజులు రాక్షసోత్తము లు♦దారజయంబును గోరి చేనికి౯. ౧ 1584

సీ. కనకశేఖరములఁ ♦ గ్రాలునశ్వంబులు వహ్నిశిఖోపమ♦ధ్వజవితతులు
దపనసంకాశర♦థవ్రజంబును జారు కవచాళి భాసిల్లఁ♦గా దెసలను
ధ్వనులచే నింపుచు ♦ ననిఁ జేయ వెడలిరి భూరివానరసేన ♦ భూమిపతికి
విజయమ్ముఁ గోరుచు ♦ వేగమ కామరూపులగు నా రాక్షస♦బలములఁ గని

తే. తలపడియెఁ రెండుబలములు ♦ కలహకాంక్ష
నొండొరులమీఁదికిం జను♦చుండ నడుమ
ద్వంద్వయుద్ధంబు చెల్లెఁ; ద♦ద్దయును దేజ
మలరు నాయింద్రజిత్తు దో♦ర్బలము మెఱయ. ౨ 1585

క. వాలితనూజుని నంగదు, శూలిన్ మార్కొనినయముని♦చొప్పున శక్తిం
గ్రాలుచు మార్కొని సంగర, మోలిం గావించె నద్భు♦తోత్సాహమునన్.

క. అని నెవ్వరికిని నోర్వం, గనుజాలని విక్రమంబు ♦ గల్గి మెఱయుచున్
దనుజేంద్రుఁడౌ విభీషణు,మనమునకుం బ్రియము సేయు♦మాన్యుఁడు ఘనుఁడున్.

తే. ఐన సంపాతి యాప్రజం♦ఘాఖ్యుఁ డనెడు
దనుజు మార్కొనె; మారుత♦తనయుఁ డప్డు
జంబుమాలిని బొలియింప ♦ సాగి మారు
కొనియె; నంత విభీషణుం♦డును జవమున. ౯ 1588

క. అతిశయమగు కోపంబున, నతిదారుణ వేగుఁడైన ♦ యామిత్రఘ్నున్
జతనంబున మార్కొనియెన్, బ్రతిలేనిబలంబు మిగుల ♦ భాసిలు గజుఁడున్.

క. అనిచేసెఁ దపనుఁడను నొక, దనుజునితోఁ; భూరిశక్తి♦ధాముఁడు నీలుం
డను ప్లవగుండు నికుంభునిఁ, గని తలపడియెన్ బ్లవంగ♦కాంతుం డంతన్. ౧౧

సీ. ప్రఘసుఁడన్ దనుజేంద్రు ♦ పైకి లంఘించెను; సిరిగల్గులక్ష్మణుఁ ♦ డరినిషూద
నుండు విరూపాక్షు ♦ ఖండింపఁగాఁ బోరె; దుర్ధర్షుఁ డగ్నికే♦తుండు రశ్మి
కేతుఁడు సుప్తఘ్నుఁ ♦ డాతతబలశాలి యగు యజ్ఞకోపుండు ♦ నను నలువురు
దనుజులు కలియ నా♦జనకజానాథుండు వారిమార్కొని నిల్చె; ♦ వజ్రముష్టి

తే. యనెడు దానవుఁ డలమైందు ♦ నాద్వివిదుని
నంత నశనిప్రభుండును ♦ నసురవరుఁడు
మారుకొని రాకపీంద్రులు ♦ వారిఁ జంపఁ
బూని తలఁపడి రాహవ♦మునఁ జెలంగి. ౧౨ 1591

క. వీరుఁడు రణదుర్ధరుఁడును, ఘోరాకారుండునైన ♦ కుమతిప్రతపనుం
డారసి దారుణవేగుం, డై రంజిలు నీలుతోడ ♦ ననిఁ గావించెన్. ౧౩ 1592

క. ఘనబలుఁడు ధర్మపుత్రుఁడు, ననఘుండును నౌ సుషేణుఁ ♦ డావిద్యున్మా
లిని గదిసి సంగరంబును, నొనరిచెఁ భయదాంగులగుచు ♦ నొప్పువనచరుల్.

క. తక్కిన దనుపుత్రులతోఁ, బెక్కు తెఱంగులను బాహు♦విక్రమ మలరన్
జక్కఁగ రణ మొనరించిరి, మిక్కిలి జయకాంక్ష లెదల♦మిగులఁబయిపయిన్.

తే. అప్పు డచ్చట వీరులౌ ♦ హరిదనుజుల
కరయఁగా రోమహర్షణ ♦ మైన తుముల
సంగరంబయ్యె; నాఘోర♦సంగరమున
దనుజనివహాంగములనుండి ♦ దారుణగతి. ౧౬ 1595

తే. *కచములే పచ్చికలుగాఁగ ♦ గాత్రసమితి
కాష్ఠసంచయములుగాఁగఁ ♦ గడఁగి రక్త

* హరిరాక్షసదేహేభ్యః ప్రభూతాః కేశశాద్వలాః-అనిమూ.

నదులు విస్తారముగఁ బాఱెఁ ♦ బొదలుకోప
మున మనం బుగ్రమై తగ ♦ ననిని వేడ్క. ౧౮ 1596

క. సురపతి వజ్రంబును గొను,కరణి గదంబూని శత్రు♦కాండమ్ముల ని
ర్భరశక్తిఁ జెండు నంగదు, హరివరుఁ గని యింద్రజిత్తు ♦ హర్షోప్పంగన్.

క. అని సేయుదు వే యిఁక నిట, ననుచుం బ్రహరించె; వేగ ♦ మరల సిరిదగన్
దనుజేంద్రనందనుని నిం,ద్రనిషునుసుఁడు కాంచి చాల♦ధూర్తుండగుచున్.

ఆ. కనకచిత్రితాంగ♦కలితమౌ రథమును
హరులతోడ గడపు ♦ నతనితోడఁ
జూర్ణముగ నొనర్చె; ♦ శోభిల్లు నాప్రజం
ఘుఁడు శరత్రయంబుఁ ♦ గూర్చి మించి. ౧౯ 1599

క. వనచరపతి సంపాతినిఁ, గని నొప్పింపంగ నతఁడు ♦ కవిసి యతనిపై
నినుమద్దివృక్షపాతం,బునఁ గూల్చెను ఖేచరాళి ♦ పొగడుచు నుండన్. ౨౦

సీ. అధికబలోపేతుఁ ♦ డాజంబుమాలియు నరదంబుపైనుండి ♦ యాగ్రహంబుఁ
గొని రథగతశక్తిఁ ♦ గొని హనుమంతుని వక్షంబు భేదించె; ♦ వాయుతనయుఁ
డాజంబుమాలిపై ♦ నాగ్రహంబున వేగ యరదంబు మీఁదికి ♦ నట్టె దాఁటి
యఱచేత నవ్వాని♦యరదంబునుం గొట్టె; భయదమౌపుండగు♦ప్రతపనుండు

ఆ. భయదగర్జనములఁ ♦ బాఱెను నలుమీఁది
కట్లు పోయి యతఁడు ♦ హస్తలాఘ
వమున మించి తీక్ష్ణ♦బాణత్రయంబున
గాత్రములను జెండఁ ♦ గాఁ జెలంగి. ౨౩ 1601

క. దనుజుని నేత్రంబుల నొ,య్యన నలుఁడుం బెఱికివైచె; ♦ నాసుగ్రీవుం
డును సేన నెల్ల మ్రింగ వ,దనముల్ విస్తృతి నొనర్చి ♦ తనరెడు వానిన్.

తే. ప్రఘసుఁడనువాని నస్తప♦ర్ణద్రుమమునఁ
గొట్టి పరిమార్చె; నితరుల♦కున్ వధింప
రాని యాయగ్నికేతువు ♦ రశ్మికేతు
వలరు సుప్తఘ్న యజ్ఞకో♦పులు గడంగి. ౨౫ 1603

క. మనుజేంద్రు రామచంద్రునిఁ, గని శరములనొంచి; రతఁడు ♦ కనలి నలువురన్
దనుజుల నగ్నిశిఖోపను,సునిశితశరములను బూని ♦ సొంపుదలిర్పన్. ౨౬

ఆ. ఒక్కసాయకమున ♦ నొక్కనిశీర్షంబుఁ
గొనియె నిట్లు దనుజ♦కూట మడఁచి
చెలఁగె; మైందుఁ డట్టె ♦ కలన నావజ్రము
ష్టిని స్వముష్టిఁ బొడువ ♦ దనుజుఁ డతఁడు. ౨౮ 1605

క. అరదముతో వాజులతోఁ, బురమున నలరారు కోట♦బురుజుపగిది నా

ధరణిం గూలెను; సూర్యుఁడు, కిరణంబుల మేఘపంక్తి ♦ గెలఁకువిధమునన్.

క. అనిని నికుంభుఁడు నీలాంజనచయసంకాశుఁ బ్లవగ ♦ సత్తము నీలున్
సునిశితమార్గణముల నొంచెను; గరలాఘవము చాలఁ ♦ జెలఁగన్ నుతియున్.

క. శరశతము నీలుపైనన్, బరఁగించుచుఁ జూచి నవ్వి, ♦ బవరంబున నా
హరివరుఁడు విష్ణుమూర్తికి, సరియగువాఁడౌట దనుజ ♦ శౌర్యముఁ గనుచున్.

తే. ఆనికుంభునిరథచక్ర ♦ మట్టికొనుచు, నతనిసారథితలఁ ద్రుంచె; ♦ నంతనశని
వజ్రసన్నిభ దేహసం ♦ స్పర్శముగల, ద్వివిదుఁడను వానరేంద్రుండు ♦ తీవ్రశక్తి.

చ. దనుజులు చూచుచుండఁగనె ♦ దాఁ గ్రుధ నాయశనిప్రభున్ గనుం
గొని గిరిశృంగ మూని యనిఁ ♦ గొట్టెను; వాఁడును బర్వతంబులన్
జెనఁగెడు నాకపీంద్రుఁ గని ♦ వింతగ వజ్రసమానబాణముల్
ధనువునఁ బూని వైచి తదు ♦ దాత్తశరీరముఁ జించె నేర్పునన్. ౩౨ 1610

చ. శరములు మేను నొంప హరి ♦ సత్తముఁ డెంతయు నొచ్చి యాగ్రహ
స్ఫురణమునన్ దపించి యొక ♦ క్షోణిరుహంబును సాలనామమున్
గరమునఁ బూని యశ్వరథ ♦ సంయుతుగా వడిఁ జంపె నాతనిన్;
వరరథసంస్థుఁడై దనుజ ♦ వర్గము తన్నని సంతసింపఁగన్. ౩౩ 1611

క. కనకాంచితమార్గణములఁ, గొని విద్యున్మాలి ప్లవగ ♦ కులేంద్రు సుషే
ణుని నొంచి మాటిమాటికి, ఘనసింహనినాద మట్టి ♦ కావించె ననిన్. ౩౪

సీ. అంత వానరనాథుఁ ♦ డానుషేణుఁడు రథమందునుండిన యల ♦ యసురుఁ గాంచి
తాఁ గ్రిందనుండుటఁ ♦ దలపోసి పెనుగొండ శిఖరంబు వైచి వి ♦ చిత్రమైన
తద్రథంబును జెండె; ♦ దనుజుఁ డాతఁడు లాఘవముగలవాఁడౌట ♦ వైశమఁ గద
గరమున ధరియించి ♦ యరదంబుపైనుండి ధరణికి లంఘించి ♦ తాను నిలిచెఁ;

తే. గపివరుండా సుషేణుండు ♦ కనలి మదిని
బెనుశిలంగొని వెసవెస ♦ దనుజుపైకిఁ
జనియె; నిటువచ్చు వనచర ♦ సత్తముఁ గని
యతనివక్షము నొంచె గ ♦ దాభిహతిని. ౩౫ 1613

చ. దనుజగదాప్రహారమును ♦ దా మది నెన్నక యాసుషేణుఁ డా
యనిమొన వానివక్షమున ♦ నాశిల వైచె; మహోపలంబు తాఁ
కునఁ గడు నుగ్గునూచమయి ♦ కుండఁగ వక్షము ప్రాణపంచకం
బును విడనాడి నేలఁబడెఁ; ♦ బోరున శూరకపీశ్వరాళిచేన్. ౪౦ 1614

క. దనుజులు విక్రమములఁ బొల్చినవారయి ద్వంద్వయుద్ధ ♦ జృంభణమున నా
యనిమిషులచేత దైత్యులు, యనువునఁ జంపంగఁ బడి ర ♦ హార్యబలమునన్.

సీ. ఖడ్గముల్ తోమర ♦ గదలును శక్తులు పట్టసములు గడు ♦ భగ్నములయి
యరదముల్ విఱిగి యు ♦ ద్ధార్హఘోటకములు హతములై మదకరు ♦ లంత మొంది

వనచరాక్షసుల్ ♦ పడిపడి నిలఁ గూలి చక్రాక్షయుగదండ♦సమితి నేలఁ
బడి, నక్క లెల్లెడం ♦ గడఁగి నిండియుఁ యుండ నాయోధనంబది ♦ యతిభయావ
తే. హంబుగానుండె; దేవాసు♦రాహవోప,మానమగు నారణంబున ♦ దానవకపి
తతుల మొండెములుం దెల్లి♦తావులందు, నెగిరిపడుచుండెనదిఘోర♦ముగఁ గనఁబడె.
చ. వనచరు లందు దమ్ము నిటు ♦ వారక చంపుచునుండ దానవుల్
తనువుల రక్తపూరములు ♦ దారుణరీతిని బాఱుచుండఁ జ
క్కనిబలిమిచ్చు సంధ్యకయి ♦ గాఢరయంబున నిక్కచూచుచుఁ
బెనుబవరంబు నొక్కగతి ♦ విక్రమమేది యొనర్చు చుండఁగాఁ. ౪౭ 1617
నలువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪౪ - వ సర్గము.

వానరదానవులరాత్రియుద్ధము.

క. ఖరకరుఁ డస్తాచలమున, కరిగెను సంతటను వనచ♦రావళిప్రాణో
త్కరములఁ దీయఁగఁ దగురా,త్రి వచ్చెను; వనచరేంద్ర♦దితిజులు పెలుచఁ.
ఆ. ఒకరి నొకరి నొంచు ♦ నుత్సాహముల బద్ధ
వైరు లగుచు మిగుల ♦ ఘోరమూపు
లగుచు జయముఁ గోరి ♦ యుప్పుడు పోరాడు
చుండ నద్ది రాత్రి ♦ యుద్ధ మయ్యె. ౨ 1619
క. వనచరులు రాక్షసుండని, వనచరునిఁ, రాక్షసులును ♦ వనచరుఁడని యా
దనుజుని నాఘోరతమ,స్సునఁ దెలియక కొట్టుకొనిరి ♦ ఘోరత్వమునఁ. 3 1620
తే. చంపు మాతనిఁ జీల్చు మి♦చ్చటికి రమ్ము
పాఱఁగా నేల యని యుట్లు ♦ భయదరీతిఁ
గ్రాలు నాచీఁకటిని నొక్క♦గతిని దుముల
మైన పెనురవమే విన ♦ నయ్యె మిగుల. ౪ 1621
క. తనువులు నల్లనివై తగఁ, గనకాంచితకవచములను ♦ గ్రాలు దనుజు లె
ల్ల నిశఁ ముండెడుగతి నొ,ప్పిన *నోషధివనయుతాద్రి♦బృందములవలెఁ. ౫
క. కనుపట్టి; రంత దానవు, లనంతమగు నాతమస్సు ♦ నందుఁ బెనుక్రుధం
గొని మనములు పరవశములు,గ నొప్పఁగా సత్వరముగఁ ♦ గపిజాలములఁ.
ఆ. తనివి దీఱఁ దినుచుఁ ♦ దత్సురాంగణం
బునఁ జెలంగుచుండ; ♦ భూరికోప
మొంది కోఁతు లంత ♦ నురవడి నెగయుచుఁ
దీక్ష్ణదశనములను ♦ దీటుకొలిపి. ౭ 1624

---

* శైలేంద్రా దీప్తౌషధివనా ఇవ-అనిమూ.

క. కనకశిరోభూషణములఁ, గనుపట్టు మహాతురంగ♦కాండంబుల నా
యనలజ్వాలలగతి నొప్పిన కేతనములను జీల్చి ♦ పృథివిన్ వైవన్. ౭ 1625

క. కనఁబడియెన్ ఘోరంబుగఁ, వనచరు లతిబలులు క్రుధను ♦ బరవశు లగుచున్
ఘనకుంజరముల వానిపయిని నెక్కినవారిఁ గొఱికి ♦ యీడ్చి ధరఁబడన్. ౮

తే. ధ్వజపతాకాంచితరథవి♦తతిని గూల్చి
సంగరంబున రాక్షస♦సైన్యములను
గలఁచి పుచ్చిరి; రామభూ♦కాంత లక్ష్మ
ణులును దద్యుద్ధమున బలం♦బులు మెఱయఁగ. ౯ 1627

తే. చీఁకటిని జక్కఁగాఁ గాన♦రాక యున్న
దనుజవర్యులఁ బెక్కండ్ర ♦ దారుణాహి
సమశరంబులు వైచుచుఁ ♦ జంపి; రంత
హయఖురవ్యూహవిధ్వస్త ♦ మగురజంబు. ౧౦ 1628

క. గురురథనేమివిఘట్టన,జరజంబు కపీంద్రదనుజ♦సమితిశ్రవణాం
తరనయనంబుల నిండెను;, బరికించెడువారి కిట్లు ♦ భయదం బగుచున్. ౧౧

తే. గగురుపాటు పుట్టించుచుఁ ♦ గలన సాగు
చుండఁ గడుభయదంబులై ♦ యొప్పరక్త
నదులు ప్రవహించె నచ్చోటఁ ♦ బిఱప భేరి
కామృదంగాళిపణవభీ♦కరరవములు. ౧౨ 1630

క. ఘనశంఖవేణుముఖని,స్వనములు తోడ్తోనఁ గలిసి ♦ సాంద్రంబుగ నొ
ప్పెను వింతగాఁగ; నంతట,వనచరహతులౌచు దనుజ♦భటు లార్వంగన్. ౧౩

క. దానవహింసితులై యా,వానరు లార్వంగ వారి♦ధ్వనులు చెలంగెన్
మానసభయదములగుచున్, దానవభటశక్తిశూల♦తతులన్ బెలుచన్. ౧౪

ఆ. మఱి పరశ్వధముల ♦ నఱిముఱి హతులయి
యిలను గూలు వనచ♦రులును, వనచ
రేంద్రు లట్టె వైచు ♦ నిద్ధభూభృచ్ఛృంగ
సంహతాంగులగుచు ♦ సమరభూమి. ౧౫ 1633

తే. పొదలుచున్నట్టి కామరూ♦పులగు దనుజు
లుండఁగా బహువిధముల ♦ నొప్పు నాయు
ధములు పూవులు చల్లిన ♦ ట్లమర నద్ది
తెలియఁగా రాక భయదమై ♦ వెలసె నపుడు. ౧౬ 1634

క. అరుదుగ నెత్తుటఁ దోఁగుచు, బురదగనుండుటను జొరఁగఁ♦బోలకయుండెన్
బరితో ఘోరంబయి యా,హరిదానవహారిణియగు ♦ నారాత్రి కడున్. ౧౭

క. అలకాళరాత్రివడువున, బలువిధముల సకలజీవ♦వారంబులకున్

విలయకరంబై యొట్లిది, మెలమెల్లన గడుచునో యను ♦ మిక్కిలిభీతిన్. ౧౬౪

క. కలిగించె; దారుణంబుగ, వెలసిన యాతమసునందు ♦ విషువక బాణం
బుల వర్షము కురియించుచు, బలువిడి యారాముచంద్రుపైఁ ♦ బడి రసురుల్.

చ. దనుజులు క్రోధవేగమునఁ ♦ దద్దయు నార్చుచు రామమూర్తిపైఁ
బనునవు డాస్త్రసంబు లయ ♦ సంగతిఁ బొంగెడు సప్తవార్ధిని
స్వనమువలెన్ వినంబడియె ♦ సాధ్వసదంబయి; రామచంద్రుఁ డా
దనుజులలోన నార్వరను ♦ దారుణవహ్నిశిఖోపమంబులౌ
ఘనశరముల్ నిగుడ్చి వెఱఁ ♦ గందఁగఁ జేసె క్షణంబులోపలన్. ౧౯౪ 1638

సీ. అని దురాధర్షుఁడో ♦ యమశత్రు, వాసుహాపార్శ్వమహోదరుల్ ♦ ప్రబలుఁడైన
వజ్రదంష్ట్రుండను ♦ వాఁడు మహాకాయుఁ డాశుకసారణు ♦ లట్లె మున్ను
పలికిన యారుర్వరు ♦ పార్థివసత్తముఁ డలఘుబాణముల మ ♦ ర్మాళి మిగుల
నొప్పింపఁగా వార ♦ లప్పు డారణభూమి నిలువంగ నోపక ♦ తొలఁగి ప్రాణ
తే. ములను దక్కించుకొని; రంత ♦ నలఘుబలుఁడు
రాముఁ డాచీఁకటిని విచి ♦ త్రముగఁ గనక
ఖచితములు నగ్నిశిఖలనఁ ♦ గ్రాలుబాణ
ములను వెలిగించె దిగ్విది ♦ క్కులను మిగుల. ౨౦౪ 1639

క. [అనియందు రామనామం, బునఁ జిహ్వితములగు బాణ ♦ ములు నిండెను] భీ
తిని గల్గఁజేయఁ జాలిన, దనుజులు మాటి యెవ్వరెవరు ♦ ధరణిపుమ్రోలన్.
తే. నిలిచిరో వారలందఱు ♦ జ్వలనునందుఁ
బడెడు మిడుతలవిధమునఁ ♦ దడయ కంత
కుని గనంబోయి; రానృప ♦ కుంజరుండు
కనకపుంఖసహస్రమా ♦ ర్గణవరముల. ౨౪ 1641

క. పరఁగించుచుండ నానిశ, యరుదుగ ఖద్యోతయుక్త ♦ మై భాసిలు నా
వరశారదనిశవలె నా, తఱుణంబునఁ జూడనయ్యె ♦ దానవులంతన్. ౨౪౪ 1642

క. ధ్వనిసేయఁగఁ గోఁతులు ని, స్వనము లొనర్పంగ మఱియు ♦ సాధ్వన మెసఁగం
గను జాలియుండె గురుని, స్వనమది వర్ధిల్లి దిశల ♦ వరుసగ నిండన్. ౨౫౪ 1643

క. పెనుకందరములఁ గూడిన, ఘనమైన త్రికూటభూధ్ర ♦ కాంతుఁడు ప్రతిని
స్వన మిచ్చు నట్టులుండెను;, బెను కాయము లొప్పుమిగిలి ♦ వెలయుచునుండన్.

ఆ. అంధకార మట్టు ♦ లంగకాంతులుగల, కొండముచ్చు లెల్లఁ ♦ గ్రూరదనుజ
వితతి నట్టె పట్టి ♦ వెనరెండుకరములఁ, దినఁగ సాగి; రింద్ర ♦ మనుమఁ డంత.

చ. తనరిపు వైన రావణిని ♦ దర్పముపొంగ వధింపఁ బూని యా
తని వడిఁగొట్టి సారథిని ♦ దద్రథఘోటకపంక్తిఁ ద్రుంచె; న
య్యనువున ఘోరథంగిని భ ♦ యంకరరీతిని సాగుచుండు నా
యనిమొన నశ్వసారథియు ♦ తాత్మ్యరథంబు వినాశ మొందుటన్. ౨౯౪ 1646

క. కని యింద్రజిత్తు వేగం,బున రథమున్ విడిచి వాలి♦పుత్త్రుని మ్రోలన్
గనియె నదృశ్యత నంగదుఁ, డొనరిచిన స్వార్థమైన♦యురుకార్యంబున్.

క. దానిం గని దేవతలును, మానులు రాఘవులు దిశలు♦మార్వలుకఁగ న
వ్వానరవర్యునిఁ బొగడిరి;, దానవవర్యుని ప్రభావ♦దర్పబలములన్. ౩౧ 1648

క. భూతవ్రాత మెఱుంగును;, [నాతఁడె నాయింద్రజిత్తు♦నని నెవ్వరికే
నేతీఱున దుర్జయుఁడై, భూతాదృశ్యుండు నగుచుఁ♦బొంగుచునుండెన్.]

క. కనుకని యాశూరుని నొంచిన యంగదుఁ గాంచి తుష్టిఁ♦జెందిరి; పిదపన్
వనచరపతి సుగ్రీవుఁడు, వనచరులు విభీషణుండు♦వాలితనూజున్. ౩౨

క. పరు నింద్రజిత్తు నొంచుట, కరుదంది నుతించి; రిట్టి♦లౌ కృత్యము ని
ర్జరనుత్యము మేత్త్రేలని, కరము నినాదము లొనర్చి♦కాంచిరి ముదమున్. ౩౩

ఆ. భీమకర్ముఁడైన♦యామాన్యుచే నిట్లు, లింద్రజిత్తు దనుజు♦లెల్లఁ జూడఁ
బరిభవంబునొంది♦భయదకోపము నొందె;, నట్టి సమయమందు♦నినకులుండు.

కవిరాజవిరాజితము:—

వనచరులం గని♦వల్కెను నిట్లని♦వానరరాజును♦భవ్యగతుల్
దనరఁగఁ గూడుఁడు♦తత్పరచిత్తతఁ♦దప్పక యుండుఁడు♦దానవరా
ట్తనయుఁడు బ్రహ్మను♦దారతపంబునఁ♦దాముదితాత్ముని♦దైవవిధిన్
బొనరిచి కాంక్షలఁ♦బొందెను గావున♦ముజ్జగముల్ వగఁ♦బొందుగతిన్.

తే. చేయుచుండును మీకార్య♦సిద్ధికొఱకుఁ
దగినకాలమునన్ వచ్చెఁ♦దాన్నుతిఁగన
గాన నాకయి యోర్చి యి♦క్కాలమందు
నుండఁదగు మీర లందఱు♦నుద్యమమున. ౩౬ 1654

క. మనముల విగతజ్వరులై, యని మొన నుండుఁడని పల్కె;♦నంతర్ధానం
బును గనినపాపమతి యా,దనుజేంద్రుం డింద్రజిత్తు♦తచ్ఛక్తిమెయిన్. ౩౭

క. సునిశితశరముల విడిచె న,శనితుల్యములన్; మనంబు♦సమధికరోషం
బును బొంద నింద్రజిత్తా,యనిమొన శ్రీరామచంద్రు♦నాతనియనుజున్. ౩౮

క. కాకోదరరూపములౌ, భీకరశరములు నిగుడ్చి♦వెస నంగములన్
జీకాకుపఱచె; మఱియును, నాకర్బురవరుఁడు మిగుల♦వ్యాజరణంబున్.

చ. ఒనరుపఁబూని మాయఁగొని♦యొప్పెడు భూతములెల్లఁ జూడ నొ
ప్పనిగతి యుద్ధమందు నర♦పాలకుమారులు మోహయుక్తులై
యనిని విశాకునొందునటు♦లద్భుతరీతిగఁ జేయుచున్ మహా
*సునిశితసర్పబంధముల♦సోలఁగఁ జేయుచుఁ గట్టివైచెఁ దాన్. ౪౦ 1658

* బబంధ శరబంధేన భ్రాతరౌ రామలక్ష్మణౌ-అని మూలము. శరబంధేన వేష్టనదంశనాదినా నాగమయత్వమ్-అని వ్యాఖ్య.

క. దనుజుఁడు క్రుద్ధుండై వైచిన ఫణిబాణములు పురుష♦సింహుల బంధిం
చినఁ బరవశులై సోలిన, మనుజేంద్రులఁ గనిరి కీశ♦మాన్యు లపు డనిన్.
*చ. దనుజవిభూత్తమాత్మజుఁడు ♦ తా రఘువర్యులయగ్రముల నిల్చి బా
ధను గనఁ జేయలేక మహి♦తంబగు స్వాంతము గల్గువాఁడు గా
వున నట మాయఁబూని యుల♦భూపకుమారులఁ గట్టివైచె నా
సునిశితసర్పబాణముల ♦ క్షోణిపయింబడి యుండునట్లుగన్. ౪౨ 1660

నలువదినాల్గవ సర్గము సంపూర్ణము.

౪౫ - వ సర్గము.

నాగపాశబంధము.

చ. బలము ప్రతాపముం గలుగు ♦ పార్థివపుత్రుఁడు వైరితావుఁ దాఁ
దెలియఁగఁ గోరి వానరుల ♦ ధీరుల యూథపతీంద్రులన్ బలో
జ్జ్వలులను గాంచి స్వాశయముఁ ♦ జక్కఁగఁ దెల్పె సుషేణుపుత్రులై
బలముల నొప్ప నిద్దఱిని ♦ వానరవర్యుని నీలు నంగదున్. ౧౫ 1661
క. ఘనబలు సానుప్రస్థుని, వినతుని నాజాంబవంతు ♦ విక్రమమున నొ
ప్పిన ఋషభుని ఋషభస్కంధుని శరభుని నీపదుగురిఁ ♦ దోడనెయరయన్.
క. అరిజనకాలాంతకుఁ డా, ధరణీపతి యాజ్ఞ సేయఁ; ♦ దద్దయు మోదం
బురహిం గాంచుచు భీకర, తరువులఁ గొని యింద్రజిత్తు♦తావుఁగనుఁగొనన్.
తే. దెసల నంతట వెదుకంగ ♦ వెస నభమున
కుద్గమించిరి; జవముల ♦ నొప్పు వార
లైన వానరులన్ వారి ♦ నరసి దనుజ
వరతనయుఁ డస్త్రవేత్తయై ♦ పరఁగుఁ గాన. ౪౫ 1664
క. పరమజవంబును గల నిర్భరశస్త్రము లేచి వైచి ♦ వారిజనములన్
బరిపరి వారించెను; భీకరవేగము లొప్ప వెలయు ♦ కపు లాయదనన్. ౫౫
చ. దనుజ మహాస్త్రజాలముచేఁ ♦ దద్దయు భిన్నశరీరులౌచు నా
ఘనముల యంతరంబునను ♦ గ్రాలు దివాకరుభంగి నాతమ
స్సునఁ దగు నింద్రజిత్తుఁ గను ♦ చొప్పు నెఱుంగఁగఁ జాలరైరి; చ
య్యన సమితింజయుం డయిన ♦ యాదనుజోత్తముఁ డంత నీసునన్. ౬౫
సీ. సకలాంగకంబులఁ ♦ జక్కఁ డఁ జాలిన శరముల రామల♦క్ష్మణుల మిగుల
నొప్పించె; నిట్లు ద♦నుజుఁడు క్రుద్ధుండయి విక్రమవంతులై ♦ వెలయువారి

* బబంధ తౌ రాజసుతౌ మహాత్మా-అనిమూ. మూలమున నిట నింద్రజిత్తు విషయమున మహాత్మా యను విశేషణముకలదు కావుననే తెలుఁగున "మహితంబగు స్వాంతముగల్గువాఁడు" అని ప్రయోగింపఁబడియె నని యెఱుంగునది.

బాణరూపములగు ♦ ఫణులఁ బ్రయోగింప వారిదేహములు దు♦ర్భరముగాఁగ
నంతరమే లేని ♦ యట్లుండె వారల క్షతజమార్గంబుల ♦ సాంద్రరుధిర

ఆ. మొక్కరీతిఁ గాఱె; ♦ నుర్వీశతనయులు, వ్రణితదేహులగుచు ♦ వఱలి రక్త
కుసుమయుతపలాశ♦[1]కురుహంబు చాడ్పున, నంత నింద్రజిత్తు ♦ హర్ష మలర.

క. విరిసిన కాటుకప్రోవనఁ, బరఁగెడు తనుకాంతి వెలయ ♦ భ్రాతల నాయి
ర్వుర కిట్లనియెన్ గనుఁగొనఁ, దరముం గానట్టి స్వీయ♦తనువున మిగులన్.

క. వినుఁ డేను నదృశ్యుఁడనై, యనిచేయుచునుండ నిర్జ♦రాలయపతియై
తనరెడు సురనాయకుఁడున్, ననుఁ జూడఁగఁ జేరలేఁ డ♦నన్ మీరనఁగన్.

తే. ఎంతవారలు ? కోపాగ్ని ♦ నెసఁగు నేను
గంకపత్త్రాంచితంబులౌ ♦ కఱకుటమ్ము
లను బ్రయోగించి యిప్పుడే ♦ పనుపువాఁడ
యమునిసదనంబునకు మిమ్ము ♦ హర్షమలర. ౧౨ 1670

క. అని ధర్మవేత్తలగు నా, జనపతిపుత్త్రులకుఁ జెప్పి ♦ చయ్యనఁ దీక్ష్ణా
శనితుల్యశరవరంబులు, తనువులఁ జొప్పించి యతిము♦దంబున నార్చెన్. ౧౩

క. విరిసినకాటుకరాశిని, బురుడించి వినీలవర్ణ♦మున నొప్పిన యా
శరగణవిభుఁ డాసంగర, ధరణిం గోదండ మెంతొ♦దర్పము వెలయన్. ౧౪

క. పలుమఱు సారించుచు ను, జ్జ్వలభీమమహాంబకములఁ ♦ బరఁగించెను వా
రలపైన; మఱియు మర్మం,బుల నెఱిఁగిన యింద్రజిత్తు ♦ పూనిక మెఱయన్.

క. ధరణీంద్రకుమారుల దు,ర్భరమర్మస్థలములందు ♦ వాడిశరములన్
గరము క్రుధన్ నాటుచు సిం,హరవం బొనరించె మరల; ♦ నానృపతనయుల్.

క. శరబంధబద్ధులై సం,గరమూర్ధమునందు నొక్క♦క్షణమాత్రమునన్
బరికింపఁ జాలరై; రా, తరుణంబున భూరిచాప♦ధరులును వీరుల్. ౧౬ 1675

క. మనుజేంద్రునితనయులు నా, ఘను లారాఘవులు బాణ♦కాండాగ్రములో
య్యన నాటె యంగజాల, మ్మును నొవ్వఁగఁ జేయ మర్మ♦ములు శరపంక్తిన్.

క. విరియఁగ సోలి చలించుచు, నరుదుగ రజ్జువులు నూడ్చ ♦ నవనింబడు ని
ర్జరనాథకేతనంబుల, కరణిన్ ధరఁబడిరి కీశ♦గణ మార్తిఁ గనన్. ౧౭ 1677

ఉ. వీరలు రామలక్ష్మణులు ♦ వింతగ బాణమయాహిపంక్తిచే
ఘోరన బద్ధగాత్త్రులయి ♦ పొక్కుచు నెత్తురుకాఱుచుండఁగా
వీరులు పవ్వళించు స్థలి ♦ వేగమ చక్కఁగఁ బవ్వళించి గం
భీర మనంబులం బొగిలి ♦ పీడితులై పడియుండి రెంతయున్. ౧౮ 1678

1 కురుహంబు=వృక్షము.

క. ధరణీశుల గాత్రంబులఁ, గరతలములఁ గొనలవఱకుఁ ♦ గాండంబులచేఁ
బరిపరి నవిద్ధమైనది, పరికంపము గాంచ నదియుఁ ♦ బరికింపంగన్. ౧౯
తే. మఱియు భిన్నముగానిది ♦ నెఱి నొకటఁగు
నంగుళంబైన లేదయ్యె; ♦ నంతఁ గామ
రూపియును గ్రూరుఁడును మఱి ♦ పాపియునగు
దానవుఁడు బాణములు వైవ ♦ ధరణిపతులు. ౨౦ 1680
క. పరితప్తులైరి వారల,వరతనువులనుండి ప్రస్ర♦వణమువలననుం
డి రయమున జలము గాఱెడు,కరణిని రక్తంబు మిగులఁ ♦ గాఱె భయదమై.
క. [1]మును పింద్రునిని జయించిన, దనుజుం డాయింద్రజిత్తు ♦ దారుణకోపం
బున వైచిన మార్గణములు, తనువున నాటంగఁ దొలుతఁ♦దా రాఘవుఁడున్.
క. అనిఁబడియె; మర్మములు నొ,చ్చిన; నంతట దనుజవరుఁడు ♦ చెలఁగి ఫణిశరా
ళిని వైచి పిదపఁ జక్కని,మొనలు దగన్ రుక్మపుంఖ♦ములు నగు తూపుల్.
సీ. మఱి వేగముగఁ బోవు♦మార్గణంబులు నర్ధశరములు నొడ్డలి♦కరణి మొనలు
గల భల్లబాణముల్ ♦ వెలయు నంజలివంటిమొనలు గల్గినబాణ♦ములునువత్స
దంతతుల్యాంబక♦తతులు సింహాస్యముల్ గలబాణములుక్షురం♦బులునుదనుజ
చాపముక్తములయి ♦ క్ష్మాపాలమౌళిగాత్రమును నొప్పించె నం♦తట నతండు
తే. శిథిలముష్టిబంధంబును ♦ జిత్రరత్న
భూషితముఁ బార్శ్వమధ్యమ♦ముల నతంబు
నైన కార్ముకమును మాని ♦ యూరణాంగ
ణమున శయనించెఁ జేయ నై♦నదియె లేమి. ౨౪ 1684
క. [2]శరతల్పమునఁ బరుండిన, పురుషర్షభు రామచంద్రుఁ ♦ బొడఁగని జాలిన్
దురపిల్లి లక్ష్మణుం డిఁక, ధరణిం జీవింప ననెడు ♦ తలఁపును గాంచెన్. ౨౫
చ. సరసిజపత్రనేత్రు రఘు♦చంద్రుని నన్నను నాగబద్ధునిన్
ధరణిఁ బరుండఁ గాంచి పయి ♦ దారుణబాణము లేఁచుచుండ దు
స్తరతరశోకముం గనియె; ♦ ధాత్రిఁ బరుండిన రాముఁ గాంచి యా
హరివరు లెల్లఁ జిత్తముల ♦ నందిరి తాపము నిర్భరంబుగాన్. ౨౬ 1686
చ. అనిలసుతాదికీశవరు ♦ లందఱు నొక్కటఁ గూడి నాగబం
ధనమునఁ జిక్కియున్న వర♦దర్పుల రాఘవులన్ మహోగ్రులన్
గనుఁగొని చుట్టుఁ జేరి వెతఁ ♦ గాంచుచు నిల్చిరి చేయఁ దోఁపమిన్
మనములు దుఃఖవార్ధిపరి♦మగ్నములై తగ నుండి రెంతయున్. ౨౭ 1687

నలువదియైదవ సర్గము సంపూర్ణము.

---

1 క్రోధా దింద్రజితా యేన పురా శక్రో వినిర్జితః-అనియు. 2 స తత్ర లక్ష్మణో దృష్ట్వా నిరాశో జీవితే భవత్-అనియు.

౪౬ - వ సర్గము.

నాగపాశబద్ధులం జూచి సుగ్రీవాదులు శోకించుట.

చ. వనచరు లంతరిక్షమును ♦ వారకభూమిని గాంచుచున్ గలం
బనిచయవిద్ధగాత్రులయి ♦ పర్వినబాధఁ బరుండియున్న యా
మనుజవరేణ్యులన్ సుగుణ♦మండనులన్ సహజన్ములన్ గనుం
గొని రట రామలక్ష్మణులఁ ♦ గూర్మికి నాకరమైన వారలన్. ౧ 1689

ఆ. వృష్టి గురిసి నిలిచి ♦ వెలయు మేఘమురీతి, నిశితబాణవృష్టి ♦ నిగుడఁ జేసి
యింద్రజిత్తు దివిని ♦ నెక్కడనో యూరకుండ నచటి కెంతో♦యుద్యమమున.

క. చనుదెంచె విభీషణుఁ డా,వనచరనాయకునితోడ; ♦ వారల కెంతో
మునుపే మైందద్వివిదులు, హనుమత్కుముదులు సుషేణుఁ ♦ డానీలుండున్.

తే. అంగదుండును జేరి యా♦ర్యావతంసు
లైన రాఘవులం గాంచి ♦ యార్తిఁ గుందు
చుండి; రాగాఘవులు చేష్ట ♦ లుడిగి మంద
ములగు నూర్పులు పుచ్చుచు ♦ నిలఁ బరుండి. ౩౹ 1691

క. తనువులు శోణితపూరం,బున బ్రుంగఁగ బాణసర్ప♦ములు పర్వంగా
వనటం గుందుచు నొకపరి,ఘనఫణు లట్లూర్పుగములఁ ♦ గడఁగి విడుచుచున్.

సీ. మందవిక్రములయి ♦ మఱియొక్కపరి చేష్ట లుడిగి యంగములెల్ల ♦ నొక్కరీతి
రక్తంబునన్ మున్గ ♦ రంగారు కనకధ్వజంబులవలె నొప్పి ♦ శరమయములు
గా నొప్పుశయ్యల♦పైనఁ బరుండి రావీరు లొక్కొక్కయప్డు ♦ భార మూని
నట్లు కరాంఘ్రుల ♦ నల్లనఁ గదలించుచును శరజాలముల్ ♦ తనువులందు

తే. గాడి యుండంగ యూథప♦గణము తమ్ముఁ
జేరి కన్నీళ్లు వఱదలై ♦ క్షితిని బాఱఁ
జుట్టునన్ నిల్చియుండ నా♦క్షోణిమీఁదఁ
బవ్వళించియె యుంట నా♦ప్లవగవరులు. ౬౹ 1693

క. కనిరి విభీషణముఖ్యులు, మనముల వెతఁ గుంది; రాస♦మరభూమిని నుం
డి నభంబు దిక్కులను నా,వనచరు లారసియు నెన్ని♦భంగుల నైనన్. ౭౹

క. దనుజేంద్రు రావణిని మా,యను దాల్చి కనంగరాక ♦ యలరు నతనిఁ గ
న్గొనఁ జాలకుండి;రట మా,యను దాల్చిన యన్నకొడుకు ♦ నారావణినిన్. ౮౹

క. *ఘనబుద్ధి విభీషణుఁ డా,తని నల్లడలం గనంగఁ ♦ దాఁ బూనుచు మా
యను దాల్చి యదృశ్యుండై, తనరఁగ నమ్మాయఁగొని యు♦తని నొకచోటన్.

క. నిలుచున్నవానిఁ గనియెన్;, బలమున వీర్యమునఁ గార్య♦భంగి నసముఁడై
కలన నొరుఁ డీడులేకయొ, చెలఁగుచు వరదానమహిమ♦చే నితరులకున్. ౯౹

---

* తం తు మాయాప్రతిచ్ఛన్నం మాయయైవ విభీషణః-అనిఘా.

చ కనఁబడకుండ నభ్రమునఁ ♦ గ్రాలుచుఁ దేజమునన్ యశంబునన్
ఘనతరవిక్రమంబున ని ♦ కాముము నొప్పుచు నున్న యింద్రజి
త్తును గనె నవ్విభీషణుఁడు; ♦ ఘోరపుశౌర్యము మీఱఁగా దశా
స్యుని తనయుండు రాఘవులు ♦ క్షోణిఁ బడుంటయు నాగపాశముల్
తనదగుశక్తి వారలను ♦ నద్దయుఁ గట్టియె వైచుటల్ గనెన్. ౧౧ 1698

చ. కని మది నెంతయున్ ముదముఁ ♦ గాంచి సురారులఁ బొంగఁజేసి యి
ట్లని వచియించె; దూషణు ఖ ♦ రాసురుఁ జంపిన యిమ్మహాబలుల్
మనుజవిభుల్ సహోదరులు ♦ మాయకబాణము లంట సోలినా
రనువుగఁ జూడుఁడీ; యిచటి ♦ కాత్రిదశుల్ దనుజుల్ మహర్షులున్. ౧౨

తే.ఒకటిగాఁ జేరి వచ్చిన ♦ నురుఫణిమయ
బంధముల వీని వదలింప ♦ వశముగాదు;
వినుఁ డదెవ్వరిపౌరుష ♦ మునకు నులికి
పాటు గని నాదుజనకుండు ♦ పగలఁ గుంది. ౧౩ 1700

సీ. రాత్రియామంబుల ♦ త్రయమునం దొకయామమైనను నిదురను ♦ గానమి శయ
నముస్పృశింపకయెకా ♦ లము పుచ్చుచుండునో యెవనినిమిత్తమై ♦ యీపురమున
గలవార లెల్ల ని ♦ మ్ముల వృష్టికాలంబులందు జలంబు ల ♦ త్యాకులంబు
లైన చందమున దుః ♦ ఖార్తులై యుండిరో యట్టి రాముని దను ♦ జాళి నెల్లఁ

తే.జంపివైవ నుద్దేశించి ♦ తెంపుమీఱ
నున్న వానిని నేనిదె ♦ యుద్ధమందుఁ
జంపినాఁడను; రామల ♦ క్ష్మణులు కపులు
సేతుబంధాదు లొనరించి ♦ క్షితితలమున. ౧౪ 1701

క. కనఁబఱచిన విక్రమములు, చనియెను నిష్ఫలములగుచుఁ ♦ జంద్రిలిన్
గనఁబడు ఘనములు శరదృతు,వున నిష్ఫలములగుభంగిఁ ♦ బొంగణఁగుటచేన్.

చ. అని వచియించి పార్శ్వముల ♦ హర్షమునం దగు రాక్షసాళిఁ జ
క్కనిగతి మోదమున్ మిగులఁ ♦ గాంచఁగఁ జేసి కపీంద్రులన్ గడున్
వనచరసైన్యనాయకుల ♦ భాస్కరసూను విభీషణాదులన్
సునిశితబాణజాలముల ♦ సోలఁగఁ జేసె నతండు శక్తిచేన్ ౧౬ 1703

సీ. అరిజనకాలుఁడై ♦ యలరు నా రావణి నవశరంబుల నీలు ♦ జవముమీఱ
నొప్పించి యవల మైం ♦ దుని నల్లి ద్వివిదుని మూఁడేసి శరవర ♦ మ్ములను నొంచి
యామేటి విలుకాఁడు ♦ భీమరూపుండగు జాంబవంతుని యుర ♦ స్స్థలమునందు
శర మొండునాటి ని ♦ ర్భరవేగమున నొప్పహనుమపై జ్యారవ ♦ మలరఁ దీవ్ర

తే.దశశరంబులు వైచె; యు ♦ ద్ధమున నతిజ
వంబుగల రావణియును దే ♦ జంబు మిగుల

వెలయుచున్న శరభగవా♦క్షులను నొవ్వఁ
జేసి రెండేసి శరముల ♦ నేసి కడఁక. 1704

క. త్వరపడి గోలాంగూలేశ్వరుఁడైన గవాక్షు, మఱియు ♦ వాలితనూజున్
శరములఁ బెక్కింటిని నా,శరవరుఁ డార్చుచును వైచె ♦ శౌర్యము పొంగన్.

క. బలధైర్యముల నెసంగెడు, నలరావణి యుద్ధరంగ ♦ మందందుఁ గపీం
ద్రుల నగ్నిశిఖాభములగు, బలుశరముల నొంచి యార్చెఁ ♦ బటురవ మలరన్.

క. గురుబాహుం డారావణి, హరులన్ శరసంచయముల ♦ నార్తిం బొందిం
చి రయంబున భయపడఁగా, గరువంబునఁ జేసి నవ్వె ♦ కడుమోద మలరన్.

చ. దనుజులఁ గాంచి యిట్లనియెఁ ♦ దానవులార! చమూముఖంబునన్
ఘనభయదాహిబంధములఁ ♦ గట్టగ వానికిఁ జిక్కి యిద్ద ఱొ
య్యన నదె రామలక్ష్మణు ల♦హార్యమహాపదఁ బొందినారు మే
దిని బడియున్నచందమును ♦ దృప్తిగఁ గాంచుఁ డటంచుఁ బల్కఁగన్.

తే. కపటయుద్ధంబు సేయు రా♦క్షసులు రావ
ణాత్మజుం డొనరించిన ♦ యప్పనికిని
జాల ముద మంది యాశ్చర్య ♦ మొంది గనిరి;
జలదములఁ బోలుచున్న రా♦క్షసులు పిదప. 1709

క. మనుజేశ్వరుండు మృత్యువుఁ, గనె నంచుఁ దలంచి గొప్ప♦గా నార్చి దశా
ననతనయుని వినుతించిరి;, దనుజేంద్రుం డతఁడు మిగుల ♦ దర్పము పొంగన్.

*క. ధర నిట్టటు గదలకయే, పరుండి యూర్పులను నైన ♦ బయలుపఱుప కా
తరుణమున నున్న యారఘు,వరులం గని చచ్చి రనెడు♦స్వాంతము గనియెన్.

క. అని జయశీలుండగు నా,దనుజోత్తముఁ డంతటన్ ము♦దంబున దనుజా
ళిని నలరం జేయుచుఁ దాఁ, జనియెను లంకకును వనదు♦జయముం దెలుపన్.

క. ధరణీశులతనువులు ని,ర్భర బాణమయంబులైన ♦ బాహ్వాదికముల్
పరికింపరాక యంగుళు,లరయంగా రక్తమయము ♦ లౌట రణధరన్. 1713

క. కని సుగ్రీవుఁడు భీతిలె;, వనటం గుందుచును దుఃఖ♦భారంబుననే
కనులను నశ్రువు లురల వ,దనమున దైన్యంబు దోఁపఁ♦దనయ ట్లుచటన్.

క. వనచరపతి యుండుటఁ దాఁ, గనుచు విభీషణుఁడు పలికెఁ; ♦ గపివర! భయముం
గనుట యిఁకం జాలును నా,ర్తిని బాష్పము లిట్లు విడుచు♦రీతి వదలుమా!.

క. కలహము లన్నియుఁ దఱచుగ, నిల నిట్టివియే జయంబె ♦ యొప్పుడు గలుగన్
వలయునవం దగు నియతులు, కలుగవు; వీరాధివీర! ♦ కపికులతిలకా.

క. మనకు నదృష్టము కలదే, ననుపమబలులై మహాత్ము♦లౌ వీరలు మూ
ర్ఛను మాని లేవఁగల; రీ,వును ధైర్యము మానియుండఁ ♦ బోలునె చెపుమా!.

* హతా విత్యన్వమన్యత-అనిమూ.

క. నను వేఱు దిక్కు లేకయు, చనుదెంచినవాని ధైర్యసహితునిగ నొన
ర్పను జను సత్యము ధర్మం,బును నమ్మిచరించునట్టి పురుషుల కెల్లన్. ౩౩

*క. కలుగ దపమృత్యుభయమునని;, పలికి విభీషణుఁడు వేగ పాణితలమునన్
జలములు గైకొని యాతని,సులలితశుభ నేత్రములను సొంపుగఁ దుడిచెన్.

తే. ధర్మమతి యావిభీషణుం డర్మిలి నరి
మాయఁ గన్గొనఁ జేసి సన్నుతగతుల
ధైర్యమును గల్గఁజేయ నుదకములఁ గొని
దనుజమాయాతిమోహాని స్తరణమునకు. ౩౪ 1720

క. అనువగు విద్య జపించుచు, వనచరపతి కనులఁ దుడిచె భవ్యజలములన్
దనుతేజ్యఁ డావిభీషణుఁ, డనుకంపన్ బుద్ధిమంతుఁ డౌసుగ్రీవున్. ౩౫ 1721

తే. అలరఁజేయఁగఁ దన్ముఖ మట్టి తుడిచి
యప్పటికిఁ దగినట్టిదౌ చొప్పు మెఱసి
పలికె సుగ్రీవుతోడఁ దాత్రిలక యిట్లు;
వనచరేశ్వర! తఱిగాదు భయపడ నిది. ౩౬ 1722

తే. విను మతిస్నేహదోషంబునను నిటు పురి
కొలుపఁగా నేమిసేయుదుఁ బలుకు మనదొ
దాని కిది తఱిగా దిట్టి తరుణమందు
నదియు మరణంబునకు హేతు వగును జుమ్ము. ౩౭ 1723

చ. కనుక నధైర్య మి ద్దఖల కార్యవినాశనహేతువౌట దీ
నిని విడనాడి రామవిభునిన్ శరణంబుగ నమ్మియున్న యీ
వనచరసంచయంబునకు భవ్యహితంబును గూర్ప నెంచుమీ;
యొనరుపఁ జాలవే నటు నరోత్తముఁ డెత్తఱి మూర్ఛఁ దేఱునో. ౩౮

ఆ. అంతవఱకు రాము నరసి రక్షింపుమా
మూర్ఛఁ దేఱినంత మోహ మంది
యున్న మనల నెల్ల నన్నదమ్ములు వీరు
గావఁగలరు భీతిఁ బోవునట్లు. ౩౯ 1725

క. ధర నిటు శయనించిన రఘు,వరులకు నెప్పుగిదిఁ దెల్వి వచ్చు మరల నం
చురుసంశయ మొందెదవో,హరివర యీనాగబంధ మారయ రాముల్. ౪౦

క. ఏమియుఁ జేయం జాలదు, వ్యామండనుఁ డంతమొందెఁ గా యనుశంకన్
నీమానసమునఁ బూనకు, రామునిఁ దేజస్సు విడువ దాయిఁ జెలంగెన్. ౪౧

క. గతజీవితులకు నీగతి, నతిశయ తేజస్సు గలుగు టరుదుగదా; నే
మతి నెన్ని చేయఁదగు కృ,త్యతతులఁ జక్కఁగ నొనర్చు దనుక హరిపతీ!. ౪౨

* జలక్లిన్నేన పాణినా, సుగ్రీవస్య శుభే నేత్రే ప్రమమార్జ విభీషణః-అనిమూ.

చ. మనమున ధైర్యమూని వగ ♦ మానుము నీబల మెల్లఁ బూన్కిసిం
గనునటు లూఱడింపు మిఁకఁ ♦ గల్గును కార్యఫలం బటందువో
వనచరనాథ! యీప్లవగ♦వర్యులు న న్గను లెల్ల విప్పి క
న్గొని యలయింద్రజి త్తనుచుఁ ♦ గొంకుచు *నాగతభీతులై కదన్. ౪౭ 1729

సీ. భయచిహ్నములు చాలఁ♦ బ్రబలుట నొక్కరిచెవిలోన నొక్కరు♦చెప్పుకొనుచుఁ
బరగెత్తఁగాఁ దగు♦భంగి రహస్యోక్తులను నాడుకొనుచుంటఁ♦గనఁగఁ బడెడు
నిట్టి సేనలకున్న ♦ యట్టిభయంబును బాపఁగాఁ జనుచున్న♦వాఁడ నేను;
వనచరు లందఱు ♦ మునుదాల్చి యవ్వలఁ బూలహారంబును ♦ లీల మెఱయఁ

ఆ. బాఱవైచునట్లు ♦ భయముఁ ద్యజింతురు
గాక యనుచు దనుజ♦కాంతుఁ డతఁడు
భానుతనయుతోడఁ ♦ బల్కి యాశ్వాసించి
పరుగువాఱఁ జూచు ♦ వనచరాళి. ౪౮ 1730

క. కని నేను రావణాసుర,తనయుఁడఁ గా ననుచుఁ బల్కి ♦ తగ నూఱడిలం
గను జేసె; మహామాయుం, డనఁదగు నాయింద్రజిత్తు ♦ హర్షము పొదలన్.

క. సేనావ్రజపరివృతుఁడై, తా నవు డాలంకఁ జొచ్చి ♦ తండ్రికడకుఁ బెం
పూని చని యోలగంబున, దానవనివహాంతరమునఁ ♦ దగు జనకునకున్. ౫౦

క. వలగొని మ్రొక్కుచు కృతాం,జలియై లక్ష్మణుని రామ♦చంద్రునిఁ బూన్కిన్
గలన వధించితి నని ప్రియ,ము రంగాఁ బలికె రావ♦ణాసురుఁ డంతన్. ౫౧

చ. దనుజులమధ్యభాగమునఁ ♦ దా విని వైరులు రామలక్ష్మణుల్
గనిరి వినాశనం బనుచుఁ ♦ గ్రన్నన హర్షము పొంగుచుండ ది
గ్గన నటనుండి లేచి తన♦గాదిలిపుత్త్రునిఁ గౌఁగిలించి యా
తనితల మూరుకొంచుఁ బ్రము♦దంబున నావిధ మెల్లఁ జెప్పుమా!. ౫౨ 1734

క. అని ప్రశ్నసేయుజనకునిఁ, గని రావణి నాగపాశ♦గణమునఁ దా నా
మనుజేంద్రకుమారుల నొ,య్యన బంధించుటయుఁ జేష్ట♦లాపినవిధమున్.

క. తనుకాంతులు మాయం జే,సినరీతిని జరగినట్లు ♦ చెప్పెను; దరువా
త నతండు మహారథుఁడౌ, తనతనయునిమాటలు విని ♦ శ్రద్ధయు ముదమున్.

క. కని ముదము పొంద శ్రీరా,మునివలనన్ గలుగనున్న ♦ భూరిభయంబున్
మనమున దిగనాడి తనూ,జునిఁ బొగడెం గౌతుకమున ♦ శుభవాక్కులచేన్.

నలువదియాఱవ సర్గము సంపూర్ణము

---

* త్రాసా దాగతసాధ్వసాః-అనిమూ.

౪౭ - వ సర్గము.

సీతకు రాక్షసస్త్రీలు నాగపాశబద్ధులౌ రామలక్ష్మణులఁ జూపుట.

చ. దనుజవరేణ్యునాత్మజుఁడు ♦ తాఁ జరితార్థుఁడు నౌచు లంకకుం
జనిన యనంతరంబ రఘు♦సత్తము, నీల,సుషేణు లార్తులై
హనుమయు నంగదుండు కుము♦దాహ్వయుఁడుం నలుఁడుం గవాక్షుఁడుం
వనచరవర్యుఁడౌ గజుఁ డ♦వార్యుఁడు నగ్గవయుండు గంధమా
దనశరభాఖ్యు లద్భుతని♦తాంతబలుండగు జాంబవంతుఁడుం. ౧ 1738

క. ఘనుఁడౌ ఋషభస్కంధుఁడు, వనచరపూజ్యుండు సత్వ♦వంతుఁడు నయి త్రా
లినశతవలియును రంభుం,డనువాఁడును బృథువు పూన్కి♦నరయుచు నుండన్.

క. తక్కిన వనచరులందఱు, నొక్కట వ్యూహములరీతి ♦ నొప్పి ప్రబలులై
దిక్కుల నెల్లను గాంచుచు, మిక్కిలి యత్నములు చెలఁగ ♦ మించెడు వగలన్.

క. తరువులు కరములఁ దాలిచి, పరిపరి నడ్డమును నూర్ధ్వ♦భాగంబును నా
తురతం జూచుచు నొక్కెడ, ధరఁ దృణములు కదల దైత్య♦తతి వచ్చునటుల్.

క. తలపోయుచు మెలఁకువతో, మెలఁగుచు నుండంగ, నచట ♦ మిక్కిలిప్రమదం
బొలయన్ రావణుఁ డాత్మజు, నెలవునకున్ పిడుకొలిపి ♦ నెమ్మది దోఁపన్. ౪½

క. జనకజఁ గాపాడెడు నా,దనుజాంగనలన్ స్వసన్ని♦ధానమునకు రాఁ
గను బిలిపించెను; దనుజాం,గనలుం ద్రిజటయుఁ బదాజ్ఞఁ ♦ గదలి రచటికిన్.

క. చనుదెంచినవారలనుం, గని రాక్షసరాజు హర్ష♦కలితాత్ముండై
యనియెన్ వారలతో నా,తనయుం డా రాము నతని♦తమ్మునిఁ ద్రుంచెన్. ౬½

క. అను నీవార్తను సీతకు, వినుపింపుం డామె మీరు ♦ వేగమ నాడా
ఘనపుష్పకమునఁ జేరిచి, చని హతులై యున్న మనుజ♦సత్తమయుగమున్. ౭

ఆ. చూపుఁ; డెవనిదైన ♦ ప్రాపున గర్వించి
నాకు వశ్యురాలు ♦ గాక వనిత
యుండెనో యతండు ♦ ఖండింపఁ బడె నని
దీనిమగఁడు సహాజు♦తో నిపుణత. ౯ 1746

క. కనుక నిఁక సీత సంశయ,మును మాని వెతం దొలంగి ♦ మునుపటివలె రా
మునియాశ మాని తనమ్రుదు,తనువును సర్వాభరణవి♦తానంబులచేన్. ౧౦

తే.తగ నలంకృతయగునట్లు ♦ తా నొనర్చి
కొనుచు నను౯ బొందఁగలదు; వా♦ల్గనులు గలుగు
జనకసుత యుద్ధమున మృతిఁ ♦ గనిన రామ
లక్ష్మణులఁ గాంచి తనయాశ♦లను వదలుచు. ౧౦½ 1748

సీ. నాకంటె గతివేఱు ♦ లేకుండుటను మది వెనుకకు మరలించు♦కొనుచుఁ దాన
నను౯ బొందఁగల దింక;♦ననిన దురాత్ముఁడౌ దనుజేంద్రువచనముల్♦వినుచునట్లు

చేయుదు మేమని ♦ చెప్పి పుష్పకవిమానము కడకేగి రం♦తటను దనుజ
కాంతలు రావణా♦జ్ఞను బుష్పకముఁ గొని యాయశోకవనంబు♦నందు నున్న

ఆ. సీతకడకుఁ బోయి ♦ రాతఱి భర్తృదుః
ఖార్తయగుచు స్రుక్కి ♦ యవనిమీఁదఁ
బొరలుచున్నసీతఁ ♦ బుష్పక మెక్కించి
రవల దనుజలలన ♦ లామెతోడ. ౧౩౪ 1749

క. అల త్రిజటను నెక్కించి ర,వల రాముని నతనిసహజు ♦ బవరంబునయం
దిలఁ జచ్చిపడుండఁగ నా,వెలఁదికిఁ జూపుటకుఁ జనిరి ♦ వే తోడ్కొనుచున్.

తే. రావణాసురుఁ డంత హ♦ర్షమున లంక
యందు నెల్లెడ ధ్వజపతా♦కాళిఁ గట్టఁ
గా ననుజ్ఞను జేసి ని♦కామవిభవ
మలరుచుండఁగఁ గ్రొ న్నేయు ♦ నట్లు చేసె. ౧౫ 1751

క. పురమున నెల్లెడలను రఘు,వరుఁ డాలక్ష్మణుఁడు కడఁగి ♦ బవరంబున నా
వరతనయుతోడఁ బోరుచు, గురుతరబాణములచేతఁ ♦ గూలిరి సుండీ!. ౧౬

క. అని చాటించెను; ద్రిజటయు,జనకజయును బుష్పకమునఁ♦జని యిలఁబడి యు
న్ననిఖిలవనచరబలములఁ, గనిరో మఱి యందు దనుజ♦కాంతు లలరుచున్.

చ. మనముల సంతసంబు దగ ♦ మానితరీతుల నుంటయున్ వగల్
గని హరివీరు లెల్ల రఘు♦కాంతులపార్శ్వములం గలంగుచున్
గనులను బాష్పపూరములు ♦ గాఱఁగ నుండుటయుం గనుంగొనెన్;
జనకజ యంత భూమిపయి ♦ శాత్రవభీకరులౌ రఘూత్తముల్. ౧౮ 1754

మ. శరపీడం గని కత్తళంబులు చనన్ ♦ జాపంబులున్ జాఱి యా
ధరణిం దూలఁగ సాయకావళుల గా♦త్రంబుల్ మహార్తింగనన్
శరజాలాంతరమందు బాణమయమా ♦ శయ్యం దగం బవ్వళిం
చి రహిం బొల్పకయుండఁ జూచె వగలం ♦ జిత్తంబు భీతిం గనన్. ౨౦ 1755

చ. జనకజ యందు వీరులయి ♦ సారసపత్త్రవిశాలనేత్రులై
మనుజమహేంద్రులై తనరు ♦ మాన్యుల భార్గితల నగ్నిపుత్రులై
తనరు విశాఖుస్కంధు నరి♦తప్పక పోలుచు బాణతల్పమం
దును శయనించి పల్లటిలి ♦ ధూళిని బ్రుంగిన వారిఁ గాంచెదాన్. ౨౧౪ 1756

క. కని యానరవర్యుల నా,ర్తిని బొందుచు దుఃఖపడుచుఁ ♦ దీవ్రనినాదం
బున నేడ్చెఁ జాలసే పా,జనకజ; యనవద్యదేహ ♦ సతి యావేళన్. ౨౨౪

ఆ. అసితనేత్రములను ♦ నారఘురాముని
నానుమిత్రతనయు ♦ నవనిఁ బొఱలు
చున్న వారిఁ గాంచి ♦ క్రన్నన విలంపించె;
నంత శోకబాష్ప♦హతయు నగుచు. ౨౩ 1758

చ. సురలవలెం బ్రభావమున ♦ శోభిలు నారఘువర్యులన్ సహో
దరులను గాంచి చచ్చిరని ♦ తా మదినెంచుచు దుఃఖవార్ధిలో
నిరతము మున్గుచున్ వికచ♦నీరజనేత్రము లాకులంబులై
పరఁగఁగ నిట్లు పల్కెఁ దన♦భాగ్యవిహీనత కాత్మఁ గుందుచున్. ౨౪ 1759

నలువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౪౮ - వ సర్గము.

-❀❀ సీత దుఃఖించుట. ❀❀-

చ. తనపతి రామచంద్రుఁడు ని♦తాంతబలుండగు లక్ష్మణుండు నా
యని మృతి నొందుటం గనుచు ♦ నా జనకాత్మజ! శోకయుక్తమై
మనము తపింప జాలిగను♦మాటల నిట్లని యేడ్చె; నక్కటా
మును నను఼ గాంచియే సుగుణ♦ముఖ్యులు భావివిదుల్ మహాత్మకుల్. ౧

క. *సాముద్రికలక్షణముల, నేమంబున నెఱిఁగినట్టి ♦ నిశ్చితమతు లీ
భామిని బుత్రిణి, పతియుత, యౌ,మానిని యీమెయనుచు♦నాడిరొ పూన్కిన్.

తే. అట్టి జ్ఞానులు నీరాముఁ ♦ డంతమొందు
టను నసత్యము చెప్పిరి; ♦ మునుప దేవ
రీమహాత్ముని నాథ ర్త ♦ నింపుమీఱఁ
గనుచు హయమేధముఖ్యయా♦గముల నిరేఁడు. ౨౫ 1762

క. ఒనరించుననియు సత్రము,లను గావించునని తగువి♦లాసంబునఁ జ
క్కని పల్కులు వల్కిరొ యా, యనఘులు సుజ్ఞాను లితఁ ♦ డంతంబొందన్.

క. అనృతము చెప్పినవారే, యనఁదగుదురు; దైవవేత్త♦లౌ బ్రాహ్మణు లౌ
య్యన నేను వినుచునుండం, గను నాసమ్ముఖమునందుఁ ♦ గలకాలంబున్. ౩౫

తే. నిత్యమంగళవతియగు ♦ నెలఁత యీమె
యనుచుఁ బల్కిరొ యాజ్ఞాను ♦ లనృతవాదు
లైరి రాముఁడు హతుఁడౌట; ♦ నేను నన్నుఁ
గాంచుచున్ వీరభూపతి♦కాంత వగుదు ౪ 1765

తే. ధన్యరాలవు నీవని ♦ తగఁబలికిరొ
జ్ఞాను లవ్వార లీరఘు♦సత్తముండు
హతుఁ డిచటనౌట నసృతంబు ♦ ననువదించి
నట్టివారైరి గా; యస్మ♦దంఘ్రులందు ౬ 1766

క. సరసిజరేఖ లివే యి,క్కరణిన్ గన్పట్టెడున్ ని♦కామం బిలనీ
సురుచిర రేఖలు గలసుం,దరులు మహారాజునకును ♦ దారలె యగుచున్. ౬౫

---

* ఊచు ర్లక్షణినో యే మాం పుత్రి ణ్యవిధవేతిచ-అనిమా.

సీ. వారితోఁగూడి య♦పారలక్ష్మిం గూర్చు సామ్రాజ్యమునయందుఁ ♦ జారురీతి
నభిషిక్తులే యౌదు రట♦యవ్వినాయందు నేలనిష్ఫలముల♦య్యెనో యెఱుంగ;
దౌర్భాగ్యవతులగు ♦ తరుణు లేలక్షణములఁ గూడి వైధవ్య♦ఫలము నొందు
దురో యట్టి విధములౌ ♦ దుర్లక్షణము లెంత పరికించినను గనఁ♦బడక యున్న

తే. ఏకట! నాయందుఁ గల్గిన ♦ యఖిలభద్ర
లక్షణమ్ములు గన నిష్ఫ♦లంబు లయ్యె;
ధ్వజముఖేతరబహుచిహ్న♦వారయుక్త
ములగు నీపద్మరేఖలు ♦ తలఁచి చూడ. ౭౫ 1768

తే. పద్మగలవను నీయర్థ♦వరము సార్థ
ముగనె చెల్లించునని శాస్త్ర♦ములఁ గనఁబడు
నిచట రాముఁడు హతుఁ డౌట ♦ నివ్వి నాకు
మాత్రమే నిష్ఫలము లయ్యె ♦ మాట లేల. ౮ 1769

సీ. కురులు సూక్ష్మంబులు♦సురుచిరములు సమంబులునయి నల్లఁగాఁ♦బొల్పు మీఱు
చున్నవి, కనుబొమల్♦గొండొంటితోఁగూడకున్నవి నా జంఘ♦లొప్పు మిగుల
వృత్తంబులై తగి ♦ వెండ్రుకలే లేక యలరెడు నిదె పలు♦వరుస మిగుల
దట్టముగాఁ గూడి ♦ తనరారుచున్నది [1]శంఖములనఁగను ♦ జను నయనయు
గప్రాంత[2]భాలభా♦గంబులు నయనముల్ పదకరోరువులు గు♦ల్ఫములు నుపచి
తంబులై యున్నవి; ♦ తగినట్లు గుండ్రనై పరఁగునఖంబులు ♦ పరమరుచిర
ములునయి నాచేతి♦వ్రేలఁదికిఁ దగినట్లు సమములై యున్న వీ♦ స్తనములు నవి
రళములై ప్రభువులై ♦ లలితనిమగ్నచూచుకములై యున్నవి ♦ సొంపుగల్గు
నాభిచుట్టును సము♦న్నతిఁ గాంచి యంతరమందు నిమ్నంబయి♦యలరుచున్న
దురము పార్శ్వంబులు ♦ పరఁగుచున్నవి కంఠబలువున నామేని♦వర్ణ మమల
మణివలె స్వచ్ఛమై ♦ గణనకు నెక్కుచుఁ గనఁబడుచున్న దీ♦తనురుహములు
మెత్తగానున్నవి ♦ మించుశాస్త్రజ్ఞులీపాదాంగుళంబులు ♦ పదియుఁ బాద

తే. తలములును జక్కఁగా నేలఁ ♦ దాఁకి యుంట
నన్ను శుభలక్షణాఢ్యగా ♦ సన్నుతించి;
రట్టి పృథులయవాఖ్యరే♦ఖాన్వితములు
కరపదంబులు నడుమ యం♦తరము లేక. ౧౨౫ 1770

క. తనరుచు సమధికకాంతిం, గనియున్నవి; విప్రవరులు ♦ కన్యాచిహ్న

---

1 శంఖే నేత్రే కరౌ పాదౌ-అనియూ. శంఖే=నేత్రప్రాంత్యభూతలలాటపార్శ్వే, అని వ్యాఖ్య. 2 భాలశబ్దమునకు ఫాలమని దాక్షిణాత్యపాఠము. ఈశబ్దము మేదినీకోశమున భాదివర్గమున నున్నది ఫాదివర్గమున నెందును జేర్పఁబడలేదు. భాం లాతీతి అనివ్యుత్పత్తిచే నిది భాలమేకాని ఫాలముకాదని తోఁచెడు. ఫాలమనుట దాక్షిణాత్యపాఠ మెట్లుసాధువో వెదకవలయు.

లిని దెలిసినవారలు నను, గని మందస్మితనుగాఁగ ♦ గణుతించి రొగిన్.

క. పెనిమిటితో సంతోషం బెలఁగుచు, ననుపనురాజ్యపదమందు ♦ నభిషేకం బీ
వనిత గనుననుచు దైవ, జ్ఞనికర మవు ననియె నది య♦సత్యం బయ్యెన్. ౧౪

తే. సహజుతో వీర లాజన♦స్థానమందు
నంతటను నన్ను వెదకుచు ♦ నవల నాదు
స్థానము నెఱింగి నాకయి ♦ దాఁటరాని
జలనిధిని దాఁటి తుదకు నీ♦స్థలమునందు. ౧౪½ 1773

క. తలపోయ గోష్పదాకృతి, వెలసిన యాదనుజమాయ ♦ విధి ప్రతిహతియుం
గలిగినకతమునఁ బడి రీ, యిరువురు రాఘవులు వారు♦నాస్త్రవరంబున్. ౧౫

క. అనలాస్త్రము నైంద్రాస్త్రము, ననిలాస్త్రము బ్రహ్మశీర్ష♦మనునస్త్రముఁ బొం
దినవారుగాదె; యయ్యవి, చనియె నదెచ్చటికి విగత♦సారము లగుచున్. ౧౬

క. మాయఁగొని యింద్రజిత్తని, నేయెడలం గానరాక ♦ యింద్రోపములై
నాయాధారములై తగు, నీయనఘులఁ జంపె నాకు ♦ నెది దిక్కనికన్. ౧౭

క. అని శ్రీరాఘవు నృకృపథ,మునఁబడిన విరోధి యెంత ♦ మొనగాఁడైనన్
గనువాఁడైన మనోజవ,మును బ్రాణములుంత మరలి ♦ ముందటిస్థలికిన్. ౧౮

చ. అరుగఁగఁ జాలునే మతియు ♦ నద్భుతబాహుబలాఢ్యుఁడైన భూ
వరుఁ డనుజాన్వితుండయి య♦భవ్యగతిన్ హతుఁడై దురంబునన్
ధరణిఁ బరుండినాఁడు గద ♦ దానని కాల మొనర్పరానిదై
బరువగుకార్య మేదియును ♦ బాగుగ నెంచినఁ గానరాదిలన్. ౧౯ 1778

తే. దైవమును గెల్వ నెంతయుఁ ♦ దరము గాదు;
జాలిఁ బుట్టించు స్థితిఁ జూడఁ ♦ జాలియున్న
యత్తగారిని గౌసల్య ♦ నాత్మలోనఁ
దలఁచుకొనునప్డు నా మహో♦దారు రాము. ౧౯½ 1779

క. ఘనబలశాలిని లక్ష్మణు,నను నాజనయిత్రి నాను♦నంబునఁ దలపో
సి నమన్ దుఃఖం బంతగఁ, గనఁబడ; దాసాధుశీల ♦ కౌసల్య మదిన్. ౨౦

క. వనవాసవ్రతమును జక్కనిగతిఁ బదునాలుగేండ్లు ♦ గావించి ధరా
తనయయు లక్ష్మణరాములు, చనుదే నే నెపుడు చూడఁ ♦ జాలదునో కదా.

క. అని నిరతము చింతించుచుఁ, గనుచుండును మార్గమనుచుఁ ♦ గామిని యేడ్చెన్
జనకజ యిటు వలవింపం, గని త్రిజట యనంగ నొప్పు ♦ కర్బురసతి తాన్.

తే. పలికె నిట్లని; దుఃఖింప♦వలదు దేవి, నేఁడు నీపతి బ్రదికి యు♦న్నాఁడు సుమ్ము
తల్లి! యాయన్నదమ్ము లీ♦ధారుణీశు,లైన శ్రీరామలక్ష్మణు ♦ లరసిచూడ. ౨౧½

క. జీవించి యున్నవారని, భావంబున నమ్మఁ జేయ ♦ స్పష్టములగుచున్

---

* నకాల స్యాతిభారో స్తి-అనిమూ.

వేవిధముల ననుభూతము,లై వఱలెడు కారణములు ♦ నగపడు నాకున్. ౨౩

క. వానిం జెప్పెద వినుమా!, నీనాథుఁడు నిహతుఁడగుట ♦ నిక్కమె యైనన్
మానిని! యోధులముఖములు, గానంబడ విట్లు క్రోధ♦కలితము లగుచున్.

తే. హర్షపర్యుత్సుకములుగా ♦ నగపడ విటు;
జానకీ! యీరఘూత్తముల్ ♦ వచ్చియున్నఁ
బుష్పకం బనుపేర నొ♦ప్పుచును దివ్య
మైన యీవ్యోమయాన మ♦నూనరీతి. ౨౪ 1786

క. నిను నిట్లు దాల్చియుండదు;, వినుము ప్రధానుఁ డగునట్టి ♦ వీరుఁడు హతుఁడ
య్యెన యేని యట్టిసేనలు,మనముల నుత్సాహ మెడల♦ మ్రాన్పడుచుఁ గడున్.

తే. యత్నముల వీడి జలముల♦యందు నోడ
నడపు మానిసి లేనట్టి ♦ నౌకరీతి
యుద్ధములలోనఁ దబ్బిబ్బు ♦ లొందుచుండుఁ
దమకు నాధారభూతుండు ♦ ధరణిఁ బడుట. ౨౬ 1788

చ. వనచరసైన్య మిద్ది బల♦వంతముగాఁ దగి తొట్రుపాటునుం
గనక భయంబు నొందక ని♦కామముదంబున రామలక్ష్మణుల్
గనరు వినాశనంబని తె♦గన్ వచియించితిగాదె నీకు నా
ఘనులను గాచుచున్నది; సు♦ఖంబుగ జ్ఞేయములైన గుర్తులన్
వనరుహమిత్రవంశజులు ♦ వర్ణితకీర్తులు ప్రాణయుక్తులే
యని మదినమ్మకంబు గన♦వమ్మ! రఘుప్రవరుల్ సజీవులే
కనుఁగొనవమ్మ! మైత్రిమెయిఁ ♦ గాంతరో! యింతగ నొక్కిచెప్పుదా
న; *ననృత మింతదాఁకను మ♦నంబుననైన వచింపలేదు సూ!. ౨౭ 1789

క. నే నిఁకముం దెప్పటికిం,గాని యబద్ధమును జెప్పఁ♦గాఁ బూనను నో
జానకి! పాతివ్రత్యము,చే నుల్లాసమును గూర్చు ♦ శీలవతి వినూ!. ౨౮ 1790

క. కనుకన నీయం దెంతయు, మన మలరెడు నాకుఁ ద్రిదశ♦మాన్యుని తోడ్పా
టును గని దేవాసురులే,పున వచ్చిన వీరి గెలువఁ ♦ బోల దని మొనన్. ౨౯

తే. బ్రదికియుంటకు గుర్తులౌ ♦ బలముఖప్ర
సాదముఖలక్షణములను ♦ జక్కఁగాంచి
యట్టికల నప్డు నేఁగాంచి ♦ యరసి నీకుఁ
జెప్పితిని మైథిలీ! నే వ♦చించినట్లు. ౩౦ 1792

క. అనుపమసుమహచ్చిహ్నము,లను వీనిని మెల్లఁగా సి♦లాతనయా! నీ
వును జూడు మూర్ఛమున్గిన, ఘనమతులన్ వీరిపదన♦కాంతి విడదుసూ!. ౩౧

---

* అనృతం నోక్తపూర్వం మే నచవక్ష్యే కదాచన-అనియు.

క. ఆయుస్సు చెల్లి యసుసము,దాయములను బాసియున్న ♦ తనుధారులకే
యేయెడలం బ్రాయికంబుగఁ, బాయును ముఖకాంతివిక్కృతిఁ♦బరఁగుం జుమ్మీ.
సీ. జానకీ! రామల♦క్ష్మణవిషయంబున నిట్లు శోకంబున ♦ నిందు ముఖివి
కారంబునొందకు♦వారు చచ్చిరటంచు భ్రమను బూనకు మింక♦స్వాంతమందుఁ
గుందుఁ బొందకుము యీ♦క్షోణీశపుత్రులుజీవించియుంటకుఁ ♦ జెల్లుఁగాని
యది యశక్యమ్ము గా♦దనియు; నింతట సురకన్యకవంటి యా♦క్షమతనూజ
తే. త్రిజట చెప్పినమాటలు♦తీఱు వినుచు, నంజలింబట్టి నీవన్న♦యట్లె వీరు
బ్రదికియుందురు గాకని ♦ పలికె; నంత,టను మనోజవపుష్పకం♦బును మరల్చి.
క. దీనాననయై తగునా, జానకినిం ద్రిజటతోడ ♦ సరగునఁ బురికిన్
దానవకాంతలు గొనిచని, యానెలఁతను ద్రిజటతోడ ♦ నందుండి తగన్.
క. అవరోహింపం జేయుచు, జవమున నావనముఁ జేర్చి ♦ సమధికమగు పూ
న్కి వఱల రక్షించిరి; ది,వ్యవనం బది వివిధవృక్ష♦బహుళం బగుచున్. ౩౬
చ. దనుజమహేంద్రు కేళికి ని♦తాంతము యోగ్యము నౌచు నొప్పె నా
వనము నశోకనామకము ♦ వారిజనేత్రయుఁ జేరి సంగరం
బున నల రామలక్ష్మణులఁ ♦ బోలఁగఁ జూచినరీతినిన్ మనం
బునఁ బరిచింతసేయుచును ♦ *భూరివిషాదము నొందె నచ్చటన్. ౩౭ 1798

నలుబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౪౯ - వ సర్గము.

రాముఁడు కొంత తెప్పతిల్లి లక్ష్మణునిం గాంచి దుఃఖించుట.

క. వనచరతిలకులు సుగ్రీ,వునితోడం గూడి బలము ♦ పొంగఁగఁ దగియుం
డినవారయ్యును సంగర,మున ఘోరభుజంగబంధ♦ముల బద్ధులైరి. ౧
క. ఉరగంబులవలె నూర్పులు, పరపరి వెలిఁబుచ్చుచున్ వి♦భంగముగా నె
త్తురుగాఱ రామలక్ష్మణు, లురుచిత్తులు భూమిఁబండి ♦ యుండఁగ వారిన్.
క. పరివేష్టించుట వగలం, బరిపూర్ణులు నగుచునుండ; ♦ వరవిక్రముఁడై
పరఁగెడు రాముండు తదవ,సరమున నహిపాశరూప♦శరబద్ధుండై. ౨౫ 1801
క. బలవంతుఁడు ధీరుఁడునై, చెలఁగుటచే మూర్ఛఁ దేఱె; ♦ క్షితిఁబడి బాణం
బులు మిగులఁ గ్రుచ్చుకొన నిమ్ముల రక్తముగాఱ దుఃఖ♦మును బైకొనఁగన్.
తే. దీనవదనంబునం దగి ♦ మానసీయుఁ
డైన తమ్ముని లక్ష్మణు ♦ నపుడు గాంచి
యాతురుండయి పిలపించె; ♦ నార్తి నాదు
తమ్ముఁ డని నిర్జితుండయి ♦ ధరఁ బరుండె. ౪౫ 1803

* పరం విషాదం సముపాజగామ-అనిమూ.

క. కనుఁగొనుచున్నాఁడనె యిఁక, జనకజతో నేమిపని? యెు♦నం గెడు ప్రాణం
బునుగూడ నింక నేటికి, నని వెనకిన యెడల సీత♦నంటి పడఁతుకర్. ౫

క. సంపాదింపఁగవచ్చును, దెంపున సచివుండు యుద్ధ♦ధీరుఁడునగు నీ
తెంపటి లక్ష్మణువంటి ని,లింపసముర్ భ్రాతఁ బొంద♦లే నెట్లైనర్. ౬

తే. అలసుమిత్రను నానంద♦కలితఁ జేయు
నీతఁడే మృత్యువును బొందె♦నేని నేను
వానరులు వీరు చూడంగఁ ♦ బ్రాణములను
వదలువాఁడ; నయోధ్యకుఁ ♦ దర్వరగఁ బోయి. ౭ 1806

క. జననికిఁ గౌసల్యకు నే, మనిచెప్పుదుఁ? గైకఁ గాంచి ♦ యనుజుగురించి యే
మనిపల్కుదు? నేనొకఁడనె, చనుదునయేఁ గన్నసుతుని ♦ జూడఁ దెలియుఁగర్.

చ. *మనమున సంతసంపడుచు ♦ మానితచిత్త సుమిత్ర యాత్మజుం
గనుఁగొనలేక తద్విధముఁ ♦ గ్రన్నన నే వచియింపఁగా వగర్
విని గతవత్సయై వణఁకి ♦ వే తపియించెడు నావుపోల్కఁగాఁ
గను, గురరీవిధంబునఁ ద♦గర్ రోదసేయుచు నుండ నయ్యెడర్. ౯ 1808

క. ఏమనుచు నూఱడింతును, నేనని శత్రుఘ్నుఁ గీర్తి ♦ నెసఁగుభరతు నే
నేమాటలఁ బలుకుదు; న, న్నేమఱకయె కాననమున ♦ కేతెంచి తమిర్.

క. పరిచర్యసేయు నాసో,దరు లక్ష్మణు విడిచి యొంటిఁ ♦ దరలి పురికి నే
నరిగిన సుమిత్ర నీసో,దరుఁ డెక్కడ వచ్చెఁ గాదె ♦ తా మును నీతోర్. ౧౦

క. అనుచు నిటు లుపాలంభిం,చిన నెట్లు సహించి యుందుఁ ♦ జిత్తమున నయో;
మనియుండ నిష్టపడ నిఁకఁ, దను విచ్చుటనే త్యజింతుఁ ♦ దర్వరపడి కడఁకర్.

క. వనమునకుర్ లక్ష్మణుఁ దో,డ్కొనివచ్చుట దుష్కృతంబుఁ ♦ గూర్పంగల యీ
పని నొనరించితినే చీ, యనార్యుఁడను బెక్కుమాట ♦ లననేల యిఁకర్.

క. నాకొఱకుఁ గాదె లక్ష్మణుఁ, డీకరణిర్ ధరఁ బరుండి ♦ యిప్డు గతాయు
శ్రీకుండై యున్నాఁడని, భూకాంతుం డేడ్చి తమ్ముఁ ♦ బొడఁగని యనియెర్.

తే. నేను దుఃఖించుచుండఁగ ♦ నీవనిశము
చక్కఁగా నూఱడింతువు ♦ శమనుపురికి
నీవు చన నింక వగపాలు ♦ నేను గాఁగఁ
బలుకఁ జాలవుగద గుణ♦వారిరాశి. ౧౩ 1814

క. దురమున నెవఁ డిత్తఱిఁ గ,ర్బురులను వధియించి వారి ♦ భూమిని బడని
ర్భరశక్తిఁ జేసెనో యా, వరవీరుం డీధరిత్రి ♦ వైర హతుండై. ౧౪ 1815

క. పడియున్నవాఁ డయో; యా,తఁ డిప్పు డిటు రక్తసిక్త♦తనుఁడై శరముల్
గడునాటియుండ నిచ్చటఁ, బడి యాశరతల్పమందు ♦ వైరులు నవ్వర్. ౧౫

---

* వివత్సాం వేపమానాం చ క్రోశంతీం కురరీ మివ-అనిమా.

తే. అస్తమయ మొందు భాస్కరు♦నట్లు వెలయు
చున్నవాఁడు; శరవ్రజ ♦ మొగిని మర్మ
ములను నెల్లెడ నాటుటఁ ♦ బలుకనేర
కున్నవాఁ డక్కటా! చెప్ప♦కున్న నేమి. ౧౬ 1817

*క. ఈతనిదృగ్రాగంబున, నేతనువున నితనికున్న ♦ యీబాధలు నా
చేతస్సునకుం దెల్పెడు, నీతఁడె, గురుకాంతిగల్గు ♦ నీతం డెలమిన్. ౧౭ 1818

చ. వనమున కేను వచ్చుతఱి ♦ వారక నన్నిటు వెంబడించి వ
చ్చెనో యటు లేను నంతకుని ♦ జేరఁగ నీతఁడు పోవునప్పు డీ
తనివెనువెంటఁ బోయెదను; ♦ దత్పురిఁ డీతఁడు బంధుజాలముం
దనిశము నేను మూని నను ♦ నాదృతిమీఱఁగ వెంబడించుఁ జూ!. ౧౮

సీ. ఈలాటిమహనీయుఁ ♦ డిపు డనార్యుఁడనగు నాదుర్ణయములచే ♦ మేదిని నిట
దురవస్థ నిట్లు పొం♦దుచునున్నవాఁడయో; విక్రమాఢ్యులలోన♦ వీరుఁడితఁడు
తా నెంతదోషంబు ♦ మానసంబున నొందెనేని నాతోఁ బ్రీతి♦లేని యట్టి
పలుకులనుంగాని ♦ పరుషోక్తులంగాని పలుక నే విన లేదు ♦ పంతమూని
తే. యొక్కతఱినైన; నీవీరుఁ ♦ డుక్కు మిగిలి
కరయుగంబున నొప్పియుం ♦ గరసహస్ర
మునఁ జెలంగెడు కార్తవీ♦ర్యునిని మించుఁ
బంచశతబాణములు గూర్చి ♦ వైచు నపుడు. ౧౯ 1820

క. ధనువునఁ బంచశతేషువు,లనుగూర్చి యతండు కరవి♦లాసము మీఱం
గను వైచు నంతలో నీ,యనూనవిక్రముఁడు శరము ♦ లన్నిఁ విడుచుఁజూ!. ౨౦

క. కనుకనె బాణాస్త్రములం, దనూనముగశక్తి నధికుఁ ♦ డాతనికంటెన్;
ఘనమతియా శతమఖు విశి,ఖనికరములఁ గూడఁ గొట్టఁ♦గలవాఁ డెవఁడో.

తే. అట్టి లక్ష్మణుఁ డతిమృదు ♦ వైనశయ్య
పయిని శయనింపఁ దగినవాఁ♦డయియు నిపుడు
వైరిహతుఁడయి ధరణిపైఁ ♦ బండియున్న
వాఁడు; నే నవ్విభీషణు♦తోడ నపుడు. ౨౧ 1823

క. నినుఁ బతిసేసెద దనుజుల, కని పల్కితి నట్లుచేయ ♦ నైతిఁ గనుకఁ జె
ప్పిన బొంకుమాట తప్పక, ననుఁ గాల్పం గలవటంచు ♦ నానాగతులన్. ౨౨

{ రాముఁడు సుగ్రీవుని కిష్కింధకుఁ బొమ్మనఁగా విభీషణుఁడు వానరుల నాపి రామునొద్దకు వచ్చుట. }

ఆ. పలికి పలికి; ప్లవగ♦పతిని సుగ్రీవునిఁ, గని వచించె నిట్లు ♦ వనచరేశ
యీక్షణంబ తరలి ♦ యిటనుండి కిష్కింధ, కనుగఁ దగును నట్టు ♦ లరుగ వేని.

---

* దృష్టిరాగేణ సూచ్యతే-అనిమూ.

క. నే నిట లేకుండుటయుం, దా నెఱిఁగి దశాననుండు ♦ దర్పబలయుతుం
డై నన్నుఁ దరిమి కొట్టును;, సూనుని నంగదుని సఖుల ♦ శూరవితతులన్.

తే. నలుఁడు నీలుఁడు లోనగు ♦ ఖలజనాంత
కరులుగాఁ దగు కపులతో ♦ సరిదధీశు
దాఁటుమా; హనుమయును యు♦ద్ధమున నొరులు
చేయలేనట్టి కార్యముల్ ♦ చేసినాఁడు. ౨౮౪ 1827

సీ. జాంబవంతుండు ఋ♦క్షస్వామి, యాగవాక్షుండు గోలాంగూల♦కూటవిభుఁడు
సమరంబొనర్చిరి ♦ సంతసించితి నేను; నంగదుండును మైందుఁ♦డాద్వివిదుఁడు
నని యొనర్చిరి, యుద్ధ♦మును ఘోరరీతిఁ గేసరియు సంపాతియు ♦ సల్పినారు;
గవయు, గవాక్షులు ♦ గజశరభులు మఱియితరవానరవీరు ♦ లెల్ల నాడు

తే. విషయమై ప్రాణములనైన ♦ విడువఁబూని, సంగరం బొనరించిరి ♦ సకలకీశ
పాలకా! యేమొనర్చిన♦నేల? కడకు,*దైవమును మీఱమర్త్యుల♦తరముగాదు.

చ. అరిజనసూదనా! వనచ♦రాధిప! నెచ్చెలి యెంతమాత్ర మె
క్కరణి నొనర్పఁగాఁ దగునొ ♦ కాదన కంతటికార్య మీవు ధ
ర్మరతిని గాంచు శీలమున ♦ రాజిలువాఁడవు గాన ధర్మమే
వరుస నశించెనో యనుచు ♦ స్వాంతమునన్ భయమంది చేసి తీ
వరసియె ధర్మమూలముల ♦ నంచు వచించి కపీశ్వరాళితోన్. ౨౯౪ 1829

చ. వనచరవీరులార! యెటు♦వంటి యవస్థలకైన నోర్చి మి
త్రునిపనిఁ జేసినార లిఁకేఁ ♦ దోఁచినయట్లు చనుండు నేను మీ
కనుమతి నిచ్చినాఁడ; నన ♦ నాప్లవగేంద్రులు రాముఁ డేడ్వఁగా
విని వగ నక్షు లెఱ్ఱవడ ♦ వీడిరి నేత్రజలంబు లార్తులై. ౩౦౪ 1830

క. కరమున గదఁ దాలిచి యాం,తరుణమున విభీషణుండు ♦ తద్బలముల ని
ర్భరశక్తి నిలువరించుచుఁ, ద్వరపడి శ్రీరాముఁ డున్న♦స్థలముం జేరెన్. ౩౧౪

క. నీలాంజనచయమట్టులు, గ్రాలెడుతనువునను వచ్చి ♦ క్రవ్యాదవరున్
శీలయుతు నవ్విభీషణు, నోలిం గని ప్లవగవర్య ♦ లురుబలులయ్యున్. ౩౨

తే. పరుగులెత్తిరి రావణి ♦ మరలవచ్చె
నేమొ యనుభీతి; [చేష్టల ♦ నెల్లమాని
యుపగతజ్ఞానులై సమ♦రాంగణరజ
ములను బొరలుచు శరతల్ప♦ములఁ బరుండి. ౩౩౪ 1833

క. కనుఁగొనరానట్టి యవస్థను బొందిన రాఘవులను ♦ దాఁ గన వచ్చెన్
దనుజేంద్రుఁ, డంత రాఘవు, లని నిలఁబడి యుండుటయును ♦ నాతనిరాకన్.

---

* న చాతిక్రమితుం శక్యం దైవమ్-అనిమా.

ఆ. కాంచి యింద్రజిత్తు ♦ కడఁగి వచ్చెనో యేమొ
యనెడు శంక నొంది ♦ యనిలహతము
లైన ఘనములట్టు ♦ లతిశయవ్యథ నొంది
రట్టి యవసరమున ♦ నార్తులగుచు.] 1835

నలువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౫౦ - వ సర్గము.

విభీషణుని సుగ్రీవుఁ డాశ్వాసించుట.
గరుడుండు రాఁగా నాగపాశములు వదలిపోవుట.

క. అంత మహాతేజుఁడు బలవంతుఁడు కపిరాజు ప్లవగ♦వాహినులు భయ
స్వాంతముల నవుడు పాఱుట, కెంతయుఁ దగు కారణంబు♦ నెఱుఁగ త్వరతోన్.

క. వనచరులం గని తా నిట్లనియెన్ మనసేన యిద్ది ♦ యంబువులం దో
య్యనఁ బ్రతికూలమహానిలమున హతమగు నౌకరీతి ♦ మోములయందున్. ౧

తే. దైన్యముం దోఁప వ్యాకుల♦త్వమును గనియె
నేలొకో యని ప్రశ్నింప ♦ నెదుటనున్న
వాలితనుజాతుఁ డంగదుఁ ♦ డాలకించి
పలికె నిట్లని సుగ్రీవు♦కలఁత దీర్ప. ౧½ 1838

సీ. దశరథభూపునా♦త్మజులు మహాత్ములునగు రాఘవుండు మ♦హాబలుఁడగు
నాలక్ష్మణుండు దే♦హముల బాణంబులు కడు నాట రక్తసి♦క్తతనులగుచు
శరతల్పములయందు ♦ శయనించి యుండుట గనలేదె నీవిప్డు ♦ కారణ మిది
తప్ప వేఱొకటి యి♦త్తఱి లేదు నాన్ వనచరపతి పుత్రువ♦చనములు విని

తే. రఘుకుమారకు లిట్లు ధ♦రంబరుండు
టందులకుఁ గాదు హేతువం ♦ చరయ లేదు
భయనిమిత్తము వేఱొండు ♦ పరఁగియుండ
వలయు దీనికి నేలన ♦ వరుసవినుము. ౪ 1839

క. వనచరులు వీరు వదనము, లనూనదుఃఖమును జూప ♦ నతిభయము తగం
గను లట్టె విప్పి చూచుచు, ననికిం దగుతరుశిలాది♦కాయుధతతులన్. ౪½ 1840

ఆ. పాఱవైచి యొటకొ ♦ పరువెత్తుచున్నారు
కనుము వీర లొకనిఁ ♦ గాంచియైన
సిగ్గుపడక వెనుక ♦ స్థితిని జూడక వేగ
చనుట కుద్యమించి ♦ సాధ్వసమున. ౫½ 1841

క. ధరఁ బడియుండిన వనచరవరులను దాఁటుచును బోవు♦వార లదిగొ యొం

డారులను నీడుచుకొనుచున్, గరమరు దిది యనుచు నుండఁ♦గా నంతటిలోన్.

క. కరమున భీకరమా గద, ధరియించి విభీషణుండు ♦ తపనజు నాశీః
పరివర్ధితుఁ జేయుచు రఘు,వరుఁ గాంచెన్ గపివరుండు ♦ బరవస మలరన్. ౭

తే. అవ్విభీషణుఁ గాంచి యా♦హరిబలములు
భయము నొందుట నెఱఁగి యీ♦పగిదిఁ బలికెఁ
జెంత నిలుచున్న యాజాంబ♦వంతుఁ జూచి
యలవిభీషణుఁ డిదె యిట ♦ కరుగుదెంచె; ౮ 1844

క. హరివరు లీతనిఁ గనియే, పరుగెత్తుచునున్నవారు ♦ భయమున దశకం
ధరపుత్త్రుఁ డింద్రజిత్తను,పరిశంకను మిగులభీతి ♦ బడలెడు వీరల్. ౯ 1845

క. నానాదిక్కులఁ బాఱుచు, దీనులునై యున్నవారు ♦ తేకువ నీవీ
వానరుల నివ్వరించుచు, దానవుఁడు విభీషణుండు ♦ ధైర్యము మెఱయన్.

తే. అరుగుదెంచినవాఁ డిదె ♦ యంతె కాని
యింద్రజిత్తని మీరెన్న ♦ నేలయనుచుఁ
బలుకుమా; యని సుగ్రీవుఁ ♦ డెలమిఁ జెప్ప
భల్లుకేశ్వరుఁ డాజాంబ♦వంతుఁ డపుడు. ౧౦ 1847

క. పరుగెత్తుచున్న యావన, చరులకు నడ్డమయి నిల్చి ♦ సరసోక్తుల నె
ల్లర నూఱడించె; భల్లూ,కరమణు సూక్తులను వినుచుఁ ♦ గపివరు లెల్లన్. ౧౧

క. చనుదెంచిన యాతనిఁ గ,న్గొనుచు విభీషణునిఁ గాఁగ ♦ గుఱుతించి భయం
బును మాని యంత సంభ్రమ, మును విడి చనుదెంచి రటకు ♦ మునుపటిరీతిన్.

ఆ. ధర్మచిత్తుఁడైన ♦ దానవపతి యల్ల
దాశరథులదివ్య♦తనువులందు
శరము లంటియుండు ♦ చందముఁ గని వ్యాకు
లేంద్రియుఁడయి మదిని ♦ నెట్లొ కలఁగె. ౧౩ 1850

క. కరమున జలములు గొని రఘు,వరులకనుల్ దుడిచి మిగుల ♦ వగ మనసెల్లన్
దురటిల్ల నేడ్చి గట్టిగఁ,బరమార్తుండగుచు నిట్లు ♦ పలికెఁ గలంతన్. ౧౪ 1851

చ. ఇరువురు వీరు సత్వయుతు ♦ లెంతయు విక్రమధుర్యులున్నతుల్
దుర మొనరింప సంతసము♦తోఁ దగియుండినవార లౌదురీ
వరుసఁ జెలంగియుండు దుర♦వస్థను నీగతిఁ బొందినారు క
ర్బురు లిటుఁ గూటయుద్ధమును ♦ బూని యొనర్చినకారణంబునన్. ౧౫ 1852

క. వీర, లకృత్త్రిమసంగర,శూరులు గావునను వీరి♦చొప్పెఱిఁగి మహా
క్రూరుఁడు నాభ్రాతృసుతుం, డీరసమునఁ గపటయుద్ధ♦మే యొనరించెన్. ౧౬

క. జనకునికడుపుం జెఱుపఁగ, జనియించిన దుష్టబుద్ధి ♦ శక్రుని నోడిం
చినరావణి కృత్రిమబుద్ధిని వంచించెను మహామ♦తిస్థిరులఁ గటా. ౧౭ 1854

చ. [1]శరములు దేహవర్యముల ♦ సాంద్రముగా వడిఁ జొచ్చియుండ నె
త్తురు లోఁగిఁ గాఱుచుండ నిలఁ ♦ దొర్లుచునుండుట ముండ్లపందుల
ట్లరుదుగనున్నవారు గన; ♦ నక్కట! యెవ్వరివిక్రమంబు నే
శరణమునొంది సంస్థితిని ♦ జక్కఁగఁ గాంచఁగఁ గోరి యుంటినో. ౧౭ 1855

క. పురుషవరేణ్యులు వారిరు,వురు దేహమువీడ నిద్రఁ ♦ బోయినవా రి
త్తరుణమున నామనోరథ, మురురాజ్యప్రాప్తిఁ గోరు♦చున్నది చెడియెన్. ౧౮

తే. ఇంక జీవించియున్న నా♦కేవిపత్తు
గలుగు నావైరి రావణుఁ ♦ డెలమిఁ దనప్ర
తిజ్ఞనుం దీర్చికొనియెను ♦ దీఱెనతని
కాంక్షితంబెల్ల నిప్పటి ♦ కారణమున. ౧౯ 1857

చ. అని విలపించుచుండఁ బ్లవ♦గాధిపుఁడై ఘనసత్త్వయుక్తుఁడౌ
వనచరపాలకుం డతని ♦ బాగుగఁ గౌఁగిటఁ జేర్చి యిట్లనెన్
విను మనురేంద్ర! ధర్మముల ♦ వృత్తమెఱుంగుదు వీవు రాజ్యమొ
య్యనఁ దమిఁ బొందఁగాఁ గల మ♦హార్యవిభూతి ససంశయంబుగన్. ౨౦

క. దనుజేంద్రునకున్ దత్తను,జునకున్ వాంఛితము తీరు♦చొప్పు గలుగ; దీ
ఘనరుజచే రాఘవులకు, నినకులులకు వీరి కంత ♦ మెట్టులు గలుగున్. 1859

క. తెలియందగు నిది మూర్ఛగఁ, బలుపలుకులిఁ కేల మూర్ఛఁ♦బాసి యనిని వీ
రలు రాక్షసగణములతో, ఖలు రావణునిన్ వధింపఁ ♦ గలరు నిజముగన్.

క. అని శీతలవచనంబుల, దనుజేంద్రుని నూఱడించి ♦ తనప్రక్కఁ జెలం
గినవాని సుషేణుని మా,మను గని యిట్లనియె; నీవు ♦ మనబలములలోన్.

సీ. [2]శూరులౌ వానరుల్ ♦ వైరినిషూదనులగు రామలక్ష్మణు ♦ లన్నదమ్ము
లును మూర్ఛఁ దేఱిన♦వెనుకఁ గొందఱఁ గపివరులఁ జేకొనిరఘు♦వరులఁగొనుచుఁ
గిష్కింధకరుగుము; ♦ కృత్రిమసంగరమును జేయు రావణుఁ ♦ దనయబంధు
సంయుతునిన్ నేను ♦ సమయించి నశియించినట్టి స్వరాజ్యర♦మావతంస

తే. మును మహేంద్రుఁడు తెచ్చిన ♦ యనువు తోఁప
జనకజను దీసికొని వచ్చె♦దను; నటన్న
వనచరేంద్రునిమాటలు ♦ విని సుషేణుఁ
డిట్టులనియెను; బ్లవగసం♦ఘేంద్ర! వినుము. ౨౫ 1862

క. సురలకు నసురులకును మును, జరగిన ఘోరతరమైన ♦ సంగరమును నే
నరసితిని; నందు బాణో,త్కరమోక్షణచతురు లగుచు ♦ దారుణబలులై.

---

1 దృశ్యేతే శల్యకా ఇవ-అనిమూ. 2 గచ్ఛ త్వం భ్రాతరౌ గృహ్య కిష్కింధాం రామలక్ష్మణౌ-అనిమూ. హరిగణైః సహ లబ్ధసంజ్ఞౌ భ్రాతరౌ గృహ్య గచ్ఛేతి సంబంధః-అని మహేశ్వరతీర్థులు.

క. శరవిద్యాపండితులగు, సురవైరులు దేవతలను ♦ శుంభన్మాయా
పరిగతులై పలుమాఱు ప్రహరించి; రంతటను గొంద ♦ అసురుల బలులై.

తే. ఆర్తులై రంతఁ గొంద ఱ♦హార్యబాణ
తతుల మూర్ఛల మున్గి రం♦తటను గొంద
ఱంతమొందిరి పిదప బృ♦హస్పతి గని
వారి బ్రదికింపఁదగు బుద్ధి♦వైభవమున. ౨౮ 1865

సీ. *మంత్రప్రధానముల్ ♦ మహితంబులునునగు నట్టివిద్యలచేత ♦ నమలమూలి
కలచేత వారల ♦ కెలమిఁ జికిత్సల నొనరించె; నామందు♦లను జవమునఁ
దెచ్చుటకై వీరు ♦ లిచ్చటనుండి సంపాతియుఁ బనసుండు ♦ ప్రభృతులైన
వనచరు లాక్షీర♦వారిరాశికిఁ బోవుదురుగాక వనచర♦వరుల కట్టి

తే. పర్వతస్థౌషధంబులు ♦ బహుళకష్ట
సాధ్యములు దెలియంగనౌ ♦ జనులకితరు
లకును దెలియంగరాకుండు ♦ సకలదేవ
కల్పితములగు సంజీవ♦కరణి మఱియు. ౨౯ 1866

క. అరుదగు విశల్యకరణియుఁ, బరమములగు వీనిదేర ♦ వానరులే పో
దురుగాక; క్షీరవారిధి, సరిదధిపోత్తముముగాఁగఁ ♦ జను విఖ్యాతిన్. ౩౦

క. మును నందుం బీయూషం, బును జిల్కినవారు దేవ♦ముఖ్యు, లచట నొ
ప్పును జంద్రద్రోణము లనఁ, జను గిరు లట నోషధులవి ♦ సతతం బుండున్.

క. సుర లాయౌషధముల నా, ధరణీధ్రయుగంబునందుఁ ♦ దారుంచిరి; కీ
శరమణ! వాయుకుమారుం, డరుగుంగా కచటి కిపుడె ♦ యను నంతటిలోన్.

సీ. పక్షమహానిల♦స్పర్శంబునన్ మెఱపులతోడఁ గూడంగ ♦ జలదములను
నెగురంగఁ గొట్టుచు ♦ సిద్ధమహార్ణవజలమును జల్లుచు ♦ నిలను గంప
మొందంగఁ జేసెడు♦నొప్పునఁ జనుదెంచె గరుడుఁ డాతనిఱెక్క♦లరుదుగాఁగఁ
జలియింపఁ బుట్టిన ♦ శ్వసనుతాఁకున నట లంకామహాద్వీప♦లలితభూరి

తే. తరువు లన్నియు మూలసం♦తతులతోడ
సకలశాఖలతోడను ♦ సంభ్రమందు
విఱిగి పడియెను; నంతట ♦ విపులకాయ
ములను బొల్చుచు నాలంకఁ ♦ గల ఫణితతి. ౩౩ 1870

క. పెనుభయముం బొందెను నా, వననిధిలోఁ జొచ్చె నపుడు ♦ వారిఁ గలుగుజం
తునికరములు వేగంబుగ, వనచరు లాపిదప భూరి♦బలసంయుతులన్. ౩౪

క. జ్వలియించు హవ్యవాహను, వలె వెలయుచు నొప్పుచున్న♦వాని గరుడుని
మ్మలఁ గాంచిరి; పిదప మహా, బలులయి పురుషోత్తములగు♦భాస్కరకులులన్.

* సంపాతిపనసాదయః, హరయస్తు విజానంతి పార్వతీ స్తా మహౌషధీః-అనిమా

క. ఆరామలక్ష్మణులనుఁ, భూరిమహాబాణరూప♦మునఁ బొల్చెడు గం
భీరఫణుల్ బంధించుట, వారక విడనాడి యతఁడు ♦ వచ్చుటెఱుఁగుచున్.

క. పరుగిడె భయమున; నంతట, గరుడుఁడు కాకుత్స్థులను ద♦గంగని వారి
ర్వురు పూజింపఁగఁ దనయిరు,కరముల శశిబింబసమము♦ఖముల వెలయుచున్.

క. కనఁదగియుండినవారల, నును మోములఁ జక్కఁ దడవె♦ను; గరుడుఁ డెలమిన్
దనకరములఁ దడవఁగఁ ద,త్తనువుల వ్రణము లొగి మాసెఁ ♦ దత్క్షణముననే.

క. వారల తనువర్ణములు య,థారీతిగ స్నిగ్ధకాంతి♦ధామములయి చె
ల్వారుచునుండెను; నంతట, వారిరువురకున్ బరాభి♦భవకృచ్ఛక్తుల్. ౩౮

క. బలవీర్యకాంతు లుత్సా,హాలితనుగుణములు సూక్ష్మ♦మగు నర్థంబుం
దెలిసికొనునట్టి జ్ఞానం, బలఘుతరంబైన బు[1]ద్ధి ♦ యట్లే స్మృతియున్. ౩౮౹

క. మునుపటికంటెన్ ద్విగుణము, లనువుగ నయ్యెను; సుపర్ణుఁ ♦ డంతట వారిన్
ఘనవీర్యుల నింద్రోపము,లను లేవఁగ నెత్తి యిమ్ము♦లన్ హృష్టులునై. ౪౦౹

క. పరిపూర్ణమనోరథులై, వరబలులై యున్న భూప♦వర్యుల నాయి
ర్వురఁ గౌఁగిలించుకొనియెన్,, గర మనురాగమున నంత♦గరుడునిఁగనుచున్.

తే. పలికె నిట్లని శ్రీరామ♦భద్రుఁ డెలమి;
మీప్రసాదంబునన్ నేఁడు ♦ మే మిరువుర
మింద్రజిత్సంభవంబగు ♦ నీమహార్తిఁ
దొలఁగితిమి ముందువలెనె మా♦బలము లలరె. ౪౨ 1880

[2]క. నినుఁ గనఁ దశరథుఁడను నా,జనకునిఁ దాత నజభూప♦సత్తముఁ గనురీ
తిని నాచిత్తము సంతస,మునఁ దేలెడు; నిట్టిరూప♦మునఁ గనఁబడుచున్. ౪౩

క. సురుచిరసుమమాలావళి, ధరించి యనులేపనంబు ♦ దాల్చి దివ్యాం
బరభూషణసమలంకృత,శరీరమున నున్న నీదు♦చందముఁ గనినన్. ౪౩౹ 1882

తే. సంతసంబయ్యె సుగుణభూ♦షణ యెవఁడవొ
తెలుపుమా యంచుఁ బ్రశ్నించె ♦ దివ్యతేజుఁ
డై మహాబలశాలియు ♦ నై నయతఁడు
మనమునన్ సంతసం బంది ♦ మహితరీతి. ౪౪ 1883

సీ. హర్షంబునం గను♦లందు బాష్పంబులు ప్రవహింప నిట్లని ♦ పలికె; నోమ
హాత్మ! కాకుత్స్థ! నే ♦ నన నీకు సఖుఁడను మిక్కిలి ప్రియుఁడను ♦ నిక్కముగను
వెలుపలి ప్రాణము ♦ విధమున నొప్పెడువాఁడను గరుడాఖ్యుఁ ♦ బరఁగువాఁడ
నే మీకు సాయంబు♦ నెఱఁ జేయఁగా వచ్చితిని; క్రూరకర్ముఁడౌ♦దనుజవరుఁడు

తే. తనదుమాయాబలంబున ♦ ఘనభయమును
గలుగఁజేయ నిర్మించు నీ♦ఖరశరవర

---

1 ద్ధియనునక్షరము గాయత్రీసప్తదశాక్షరము. 2 యథా తాతం దశరథం యథాఽజం చ పితామహమ్-అనిమూ.

పాశబంధము విడిపింప ♦ బలసముగ్రు
లైన యసురులు, శూరులా ♦ దానవులును ౮౭ 1884

క. సురపతితోఁ గూడిన నిర్జరులును గంధర్వు లెన్న ♦ శక్తులుగా రీ
శరరూపనాగములు భీకరదంష్ట్రలు గలిగి విషముఁ ♦ గ్రక్కుచు మిగులన్.

తే. కాద్రవేయములయి పొల్చుఁ ♦ గర్బురేంద్ర
తనయుమాయాప్రభావంబు ♦ ననుశరాకృ
తిని జెలంగుచు నిన్నుఁ బొం♦దెను రఘువర!
ధర్మవేత్తవు నిత్యస♦త్యవ్రతుఁడవు. ౮౯ 1886

చ. నిరతము సత్యశౌర్యుఁడవు ♦ నీవు రణంబున శత్రుసూదనుం
డురుభుజవిక్రముండునయి ♦ యెప్పుడు లక్ష్మణుఁ డిట్టులౌట మీ
యిరువు రదృష్టవంతుల రిఁ♦కేమియు మీకు భయంబులేదు; భీ
కరఫణిపాశబద్ధులయి ♦ క్ష్మాస్థలి మీరు పరుండియుండుటల్. ౯౦ 1887

క. వినినంత మిత్రధర్మంబును బాలించుచును నెయ్య♦మున నిచ్చటికిం
జనుదెంచితి శీఘ్రంబున;, వినుఁడీ మిముఁ దీక్ష్ణబాణ♦విషధరము లిటుల్. ౯౧

ఆ. పాశములుగ నగుచు ♦ బంధింప విడిపించి,తిని; సతంబు మీరు ♦ మనసులందు
నేప్రమాదమొంద ♦ కేయస్త్రములకుఁ బ్రత్యస్త్రములను వైవ ♦ నర్హరీతి.

క. ఆలోచింపుచునుండుం, డాలంబునఁ గృత్రిమముగ ♦ నసురులు పోరం
జాలుదు రది నైజం బా,బాలిశులకు మీ రనంగ ♦ భవ్యహృదయులై. ౯౨

క. ఘనశౌర్యంబున మించుచు, మనములఁ గపటంబె లేక ♦ మహిఁ బొల్తురు మీ
కనుపమబల మియ్యదియాఁ;, గనుక నె నమ్మంగరాదు ♦ కర్బురుల ననిన్. ౯౩

క. ఈదృష్టాంతముచేత నె, యీదనుజులు కుటిలులౌట ♦ నేమియు నమ్మం
గాఁ దగదని తెలియఁగ నగు;, మేదినిపతులార! యనుచు ♦ మిక్కిలిప్రీతిన్.

[1]క. బలవంతుఁడు గరుడుండిటు, పలికి మహాస్నేహమూని ♦ బాగుగ నారా
ము లలితముగ నాలింగనములఁ దన్నుచు సెలవుఁగొనఁగఁ♦బూనియిటుల నెన్.

క. చెలికాఁడా! శ్రీరామా!, పలుధర్మములు నెఱింగి ♦ పగతురదోషం
బులఁగూడం బాటింపక, యెలమిం జూతు గద వారి ♦ నినకులతిలకా!. ౯౬

తే. సెలవొసంగఁగ నిన్ను వాం♦ఛించువాఁడ
వచ్చినట్లుగ నేను బో♦వలయు; వీర!
నాకు నీకును మైత్రి యు♦న్నవిధ మరయ
[2]నివుడు కుతుకంబు నొందఁగా ♦ నేల? వలదు. ౯౬ 1895

1 ఏవ ముక్త్వా తతో రామం సువర్ణ స్సుమహాబలః-అనిమూ. 2 నచ కౌతూహలం కార్యం సఖిత్వంప్రతి రాఘవ-అనిమూ.

క. అనిఁ గృతకృత్యుఁడవై నీ, వనుపమమైత్రి యొనఁగూడి ♦ నట్టివిధ మెఱుం
గను గలవు లంకపై నీవు నిశితబాణోర్మిఁ బఱపఁ ♦ బూనుము దానన్. ౫౮

తే. బాలవృద్ధులు తప్ప న♦ప్పట్టణమునఁ
గలుగుదనుజుల రావణుఁ ♦ గర్బురేంద్రుఁ
బగతునిం జంపి సీతను ♦ బడయఁగలవు;
రాఘవా! యని భూరిపీ♦వ్యయుతుఁ డగుచు ౫౯ 1897

సీ. శీఘ్రవిక్రముఁడునై ♦ చెలఁగు గరుత్మంతుఁడిట్లు వచించి భూ♦మీశసుతుల
కష్టములం బాపి ♦ కపులెల్లఁ జూడంగ వారి కీద్దఱకును ♦ వలగొని తమిఁ
గౌఁగిలించుకొని యా♦గంధవాహునిఁ బోలి యాకాశపథమున ♦ నరిగెనంత
వనచరయూథపుల్ ♦ ఘనులగు రామలక్ష్మణులు విచ్యుతబంధ♦కలితులగుచు

తే. నుండుటం గాంచి సంతోష♦ముప్పతిల్ల, సింహనాదంబులను బూని♦చేసి వాల
ములను ద్రిప్పిరి; ముందటి♦వలె నెహర్ష, ములను భేరులు వాయించి♦రలఘుగతుల.

క. సురుచిరమృదంగములఁ న,త్వరముగ వాయించి రల్లి ♦ వనచరు లతిభీ
కరముగ శంఖము లొత్తిరి, పరభయకృచ్ఛింహనాద♦పటలము పర్వన్. ౬౧

*క. ఒనరిచి; రానగయోధులు, వనచరులు పరాక్రమంబు ♦ వైరుల కెల్లన్
గనఁబడగ భుజాస్ఫాలన, మనేకవారము లొనర్చి ♦ యంతఁ దరువులన్. ౬౨

తే. వరుసఁ బెకలించివానిని♦కరములఁ గొని, శతసహస్రంబులుగఁ జేరి♦సమరమునకు
నాయితులగుచునిల్చిర♦య్యవసరమున, వనచరులు గొప్పనినదంబు♦వఱలునట్లు.

క. అనిశం బార్చుచు దనుజుల, కును భీతిం గల్గఁజేయు ♦ కుతుకము యుద్ధం
బొనరించువాంఛితంబులు, గనఁబడ ద్వారములను నరి♦కట్టిరి పెలుచన్. ౬౪

చ. వనచరు లర్ధరాత్రమున ♦ వారక సింహరవంబు లొప్ప నా
ర్చినఁ దుములస్వనం బదియుఁ ♦ జెచ్చెఱ మీఱుచు వృష్టికాలమం
దనుపమమేఘగర్జనము ♦ లట్టులు చాలభయంకరంబుగా
దనుజపురంబునందుఁ దగెఁ ♦ దద్దయు వారిలయంబుఁ దెల్పుచున్. ౬౫ 1903

ఏఁబదియవ సర్గము సంపూర్ణము.

---

౫౧ - వ సర్గము.

ధూమ్రాక్షుఁడు యుద్ధమునకు వచ్చుట.

క. వనచరు లతిబలవంతులు, ఘనసింహరవంబు లట్లు ♦ కావింపఁగ నా
ధ్వని మిక్కిలి తుములంబుగఁ, దనరన్ రాక్షసులు దనుజ♦తల్లజుఁ డోకటన్.

క. విని రంత రావణుఁడు చక్కనిదియు గంభీరమునగు ♦ కపినాదంబున్

* వానరా నగయోధినః-అనిమూ.

విని యామంత్రులయంతర,మున నిట్లని పల్కె సచివ♦ముఖ్యులఁ గనుచున్. ౨
చ. వనచరవార మొక్కటను ♦ వారిదముల్ తఱి గర్జనంబు సే
యునటులు హర్షపూర్ణమయి ♦ యుద్ధతి మీఱఁగ నార్చుచున్న దం
దునఁ బెనుహర్ష ముప్పతిలెఁ ♦ దోడనె యంచును దోఁచె స్పష్టమే
యనఁదగు లేదు సంశయ మ;♦నట్టిదియే కద యెన్నిచూచినన్. ౩౫ 1906
క. అనినదంబులచేతను, ఘనతర్కై వలినిపతియు ♦ నెంతయుఁ గలఁతం
దానొందె, నన్నదమ్ములు ,మానవపతిసుతులు తీక్ష్ణ♦మార్గణములచేన్. ౪౫
తే. బద్ధులై యున్నవా రిట్టి♦పట్టున నిటు
గొప్పనినదంబు మనకిది♦గో వినంగ
నయ్యె నిక్లాటఁ గ్రూరశ♦రాభిబంధ
నము వదలెనేమొ యనుశంక ♦ నా కొదవెడు. ౫ 1908
చ. అని దనుజేంద్రుఁ డాత్మసచి♦వాళికిఁ దెల్పి సమీపవర్తులౌ
దనుజులఁ గాంచి యిట్లనియెఁ ♦ దప్పక యిప్పుడు వానరాళికిన్
వనటఁ గృశించుకాల మిటు ♦ వచ్చి చెలంగఁగ వారు సంతసం
బునఁ దగియుండ హేతు వెది♦పోలునొ దాని నెఱింగి రండొగిన్. ౭ 1909
క. అని యాజ్ఞాపించిన నా,తనియానతిఁ గొనుచు యాతు♦ధానులు సంభ్రాం
తిని గని ప్రాకారంబుల,కును నెగఁబ్రాకుచును బ్లవగ♦కుంజరుల నటన్.౭౫ 1910
క. కనిరి మహాత్ముండగు నా, వనచరపతి కాచుచుండ ♦ వర్ధిలువారిన్;
దనుజులు మఱియున్ భీతిక,రనాగపాశములు వీడ ♦ రాఘవు లెలమిన్. ౮౫
క. వడి లేచి భాగ్య మలరఁగఁ, బుడమిపయి న్నిల్చి సుఖము ♦ పొంగఁగ నుండం
గడఁగి కని ఖేదమొందం, గడఁగిరి; వారంత గుండె♦కాయ లదరఁగన్. ౯
తే. వడిగఁ బ్రాకారమును దిగి ♦ భయమున ముఖ
ములును వెలవెలఁ బోవఁగ ♦ నలఘుగతుల
రావణుని జేరి; రంత నా♦రాక్షసవరు
లెల్ల వాక్యవిశారదు♦లే యగుటను. ౧౦ 1913
క. దీనముఖులౌచు రాఘవు, లానిశితశరాళి వీడ ♦ హాయిగనున్నా
రానిన ప్రియమున నని తగఁ,గా నెఱిఁగింపంగ వారు సెఁ ♦ గా యప్రియమున్.
చ. అని తలపోసి యీవిధము ♦ నంతయు నున్నది యున్నయట్లు తె
ల్పను సమకట్టి; నీసుతుఁడు ♦ పాకనిషూదన జేత సంగరం
బున ఫణిబాణపాశములఁ ♦ బోలఁగఁ గట్టి కరంబు లించుకై
నను గదలింపరానిగతి ♦ నైజమహాద్భుతశక్తిఁ జేయఁగన్. ౧౧౫ 1955
ఆ. అట్లు బాధపడెడు ♦ నాయన్నదమ్ములు, హస్తిపతిసమాన ♦ మహాపరాక్ర
మమున నాగబంధ♦నములు పోవఁగఁ బాశ,ములను ద్రెంచుకొన్న♦యలకరివలె.

క. కనుపట్టుచున్నవా; రో, దనుజాధిప! యన నితాంత♦దర్పసమగ్రుం
డనుపముఁడు నైన రావణుఁ, డని మొన నున్నట్టివిధము ♦ ననురులు పలుకన్.

క. విని చింతాశోకంబులు, మనమునఁ బెనఁగొనఁగ మోము ♦ మాడినరీతిం
గనఁబడ నిట్లనియెన్; నా, తనయుం డగు నింద్రజిత్తు ♦ తా వరములచేన్.

సీ. కడఁగి సంపాదింపఁ♦గడు భయదము లుగ్రములునగు క్రూరఫ♦ణులనఁ బొల్చు
నట్టి యమోఘంబు ♦ లర్కసమానంబులగు బాణములఁ గొని♦యాజి బలిమి
బంధించె వారి; నా♦పగవార లిద్దఱు బద్ధులయ్యుండియు ♦ బంధముక్తు
లైనపక్షమున నీ ♦ దానవసేనకు నాశనమే యంచు ♦ నాకుఁ దోఁచు

తే. చున్న దెన్నియొ మాఱులు ♦ యుద్ధమందు
నాదుపగవారి ప్రాణమా♦నములఁ గొనిన
వాసుకిసమాన తేజంబు ♦ భాసిలంగ
నలరు బాణము లయ్యె ని♦ష్ఫలము లకట. ౧౭ 1919

క. అని పల్కి భూరికోపం, బున నహివలె నూర్పుగములఁ ♦ బుచ్చుచు నవ్వా
రినడుమ ధూమ్రాక్షుండను, దనుజవరుం గాంచి పల్కె ♦ దర్పసమగ్రా!.

క. ఘనరాక్షససైన్యంబును, గొని నీవారాఘవులను ♦ గోఁతులఁ జంపం
గను వెడలుము త్వరగ నటం,చు నాజ్ఞ నిడి బుద్ధిబలము ♦ శోభిలుచుండన్.

క. పురికొలుపఁగ ధూమ్రాక్షుం, డురుసంతోషమున నతని ♦ కొదవినభక్తిన్
ధరణిఁబడి మ్రొక్కి వెడలెను, ధరణిపుసౌధంబునుండి ♦ దర్పము పొంగన్.

తే. ఆగృహద్వారమునుండి ♦ యతఁడు వెడలి
యచ్చటి బలాధిపుం గాంచి ♦ యనినొనర్పఁ
దలఁపుఁ గొన్నాఁడ నేను నా♦బలము నెల్ల
నాయితము సేయుమా తడ♦యుంగ నేల?. ౨౧ 1923

క. అని రావణుననుమతి నా, దనుజేంద్రుఁడు పలుక విసుచు ♦ దానవబలమున్
వెనుకొని కాచుబలేశుఁడు, తనబలముం సిద్ధపఱచెఁ ♦ దదనుజ్ఞ మెయిన్. ౨౨

చ. దనుజులు భీకరాకృతులు ♦ దారుణదర్పులు నొచు విక్రమం
బునకును గుఱ్ఱుగాఁ గటులఁ ♦ బొందుగఁ దాల్చినఘంట లొప్పఁ జ
క్కని వివిధాయుధంబులును ♦ గ్రాలు మహాపరిఘాళిముద్గరా
ఘనబిడహస్తులై తమని ♦ గర్జిలుచున్ త్వర ధూమ్రనేత్రునిన్. ౨౩౪ 1925

సీ. పరిఘముల్ గదలును ♦ బట్టసముసలమ్ము లినుపదండములు నై ♦ కొనుచు శౌర్య
మలరుచునుండంగ ♦ ననుసరించిరి; మఱియును భూరిభిండివా♦లోగ్రభల్ల
ములును బరశ్వథం♦బులు ప్రాసములుఁ గరంబులఁ గ్రాలు వారిదం♦బుల తెఱఁగున
గర్జించుచున్ గపి♦గణముల నొంపంగ నాల్గుదిక్కు లనుండి ♦ నామములను

తే. జెప్పుకొనుచును వెడలిరి; ♦ చిత్రకవచ
ములను దాలిచి ధ్వజముల ♦ నెలసి బహువి

ఘానసంబుల నొప్పు ఖ♦రాళిఁ బూన్చి
కనకజాలములఁ దగుస్యం♦దనము లెక్కి. ౨౬ 1926

క. దనుజులు కొందఱు వెడలిరి;, దనుజులు మఱికొంద ఱల్లి ♦ దర్పంబున వ్యా
ఘ్రనికరమువలె దురాసదు, లనూనవేగమునఁ బోవు ♦ నశ్వములపయిన్.

క. ఆరోహించియు వెడలిరి;, ఘోరమదాకులములైన ♦ కుంజరములపైఁ
జేరి మఱికొంద ఱేగిరి;, గౌరవ మేపారుచుండఁ ♦ గా నయ్యెదనన్. ౨౮

క. పరుషరవం బొప్పెడు భీ,కరరూపుఁడు దేవనాథ♦కల్పుఁడునగు ని
ర్జరరిపుఁ డాధూమ్రాక్షుం, డరదము హేమాభరణము ♦ లలరుచునుండన్.

క. హరివృకముఖముల నొప్పెడు, ఖరములచే నీడ్వఁబడుచుఁ ♦ గమ్రతరంబై
పరఁగన్ దా నెక్కెను; గురు,తరవీర్యుఁ డతండు బెట్టి♦దముగ నఱచుచున్.

క. ఖరవాహనంబుఁ గడుభీ,కరశబ్దము నగుచు దివ్య♦కాంతులఁ దగు నా
యరదముపై నెక్కి మహా, సురులెల్లను బలసి రాఁగ ♦ సొంపు గులుకుచున్.

సీ. పకపక నవ్వుచుఁ ♦ బావని యూథాధిపతియయి యేదిశఁ ♦ బరఁగునట్టి
పడమటిద్వారంబు ♦ వడిఁ జేరె, భీతికృద్విక్రముం డతిఘోర♦వికృతరూపుఁ
డైన యాధూమ్రాక్షుఁ ♦ డట్లుగా నసుగంగనాకాశమునయందు♦నతిభయంక
రములైన యట్టి కా♦రణములఁ దెల్పెడు పక్షు లడ్డం బయ్యె; ♦ భవ్యరథము
తే. శీర్షమునఁ బెనుభీతినిఁ ♦ జెందఁజేయఁ
జాలు గృద్ధ్రయొకండు తా♦వ్రాలె శవము
లను దినంజాలు పక్షులె♦ల్లను ధ్వజంబు
మొనపయిని వ్రాలె గుంపులు♦గను జెలంగి. ౩౨ 1932

క. తనువెల్ల రక్తపూరం, బునఁ దడియఁగఁ దెల్లనగుచు ♦ భూరితరముగా
గనఁబడుమొండెము వికృత, ధ్వని నేడ్చుచు నతనిచెంత ♦ ధరణిం బడియెన్.

క. జలదము రక్తము గురిసెను, నిల గంపము నొందెఁ బిడుగు♦లిలఁబడురీతిన్
బలురవమునఁ బ్రతికూలా, నిలుఁ డప్పుడు వీచె; నంత ♦ నిఖిలదిశలనున్. ౩౩

తే. అంధకారంబు గ్రమ్ముట ♦ నపుడు దెసలు
విగతకాంతులు గానుండె ♦ విహగములును
దనుజభయదంబు లెంతయు ♦ దారుణములు
నైన యుత్పాతములు పుట్ట ♦ నసుఁడు చూచి. ౩౫ 1935

క. మనమునఁ జింతించెను; నా, దనుజేశునిముందుఁ జనెడు ♦ దానవు లార్తిన్
గని యేమియుఁ దోఁపమిచేఁ, గనుచుండిరి వాని; నంతఁ ♦ గర్బురవిభుఁడున్.

ఆ. అతిభయంకరుండు ♦ నతిబలశాలియు, నై చెలంగుచుంట ♦ నానిమిత్త
ములను లెక్కఁగొనక♦బలయుతుల్ దనుజులు, తన్ను బలసికొలువ♦దర్పమలర.

క. అని సేయుకోర్కి వెలువడి, పనివడి శ్రీరాముబాహు♦పాలిత మగుచున్
వనచరనికరమయంబై, వననిధివలె నున్న ప్లవగ♦వాహినిఁ గనియెన్. ౩౬

ఏఁబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

ధూమ్రాక్షుఁడు హనుమచేఁ దెగుట.

క. వనచరు లెల్లను యుద్ధం,బును జేయఁగఁ గోరుచుంటి ♦ భూరిభయదశౌ
ర్యుని ధూమ్రాక్షుని, నాలం,కనుండి యట వచ్చువానిఁ♦గాంచి ముదమునన్.

క. హరినాదంబు లొనర్చిరి, తరువులఁ గొని ప్లవగవరులు ♦ దానవపతు లా
తురులయి శూలంబులు ము,ద్గరములు గొని యొకరినొకరు ♦ దారుణభంగిన్.

తే. అట్లు ప్రహరించుకొనుచుండ ♦ నాయిరుదెగ
లకును సంకులసమరంబు ♦ సకలభూత
భయదముగఁ జెల్లె రాక్షస♦వర్గ్య లొకటి
గాఁగఁ గూడి చిత్రములు భీ♦కరములునయి. ౨ 1941

క. పలువిధములైన పరిఘం,బులును త్రిశూలములు గొనుచుఁ♦బొంగుచు నాకోఁ
తుల నెల్లయెడలఁ జెండిరి;, యిల శకలములై పడంగ ♦ నెల్లతనువులున్. ౩

చ. వనచరవీరు లంతఁ దరు♦వారముఁ గైకొని త్స్వానమునంబుగా
దనుజులఁ గూలనేసి; రల ♦ దానవు లందుల కాగ్రహించుచున్
సునిశితఘోరబాణముల ♦ స్రుక్కఁగ నేయుచుఁ గాలహవ్యవా
హనసమకంకపత్త్రనిక♦రాభియుతాకుటిలాంబకంబులన్. ౪ 1943

క. వనచరులన్ నొప్పించిరి;, దనుజులు మాఱి భీమగదలు ♦ దగుపట్టసముల్
ఘనకూటముద్గరంబులు, గొని కీశులఁ దెంపుమీఱఁ ♦ గొట్టుచునుండన్. ౫

క. గురుబలయుతు లాటను వన,చరు లుత్సాహంబు రోష♦సంగతిఁ బొంగన్
దుర మొనరించి రభీతుల,కరణిన్; దరువాతఁ బ్లవగ♦కాంతు లనిమొనన్. ౬

చ. దనుజుల శూలసాయకవి♦దారితగాత్రులునయ్యు జంక కొ
య్యన శిలలం దరువ్రజము ♦ నందిరి; వానరవీరు లంత న
ద్దనుజులపైకి వేగముగఁ ♦ దారు చెలంగుచుఁ బోవుచున్ భయం
బును గలిగింప సింహముల ♦ పోలిక నార్చుచుఁ బెల్లఁ దెల్పుచున్
గన భయదాకృతుల్ వెలయు ♦ కర్బురులన్ బ్రహరించి రెంతయున్. ౭

క. తరుశిలలఁ గొనుచు నవ్వన,చరులును వివిధాయుధవ్ర♦జంబును గొని క
ర్బురులును దలఁపడఁగా సం,గర మాశ్చర్యమును భీతి♦కరమును నయ్యెన్. ౮

ఆ. విజయశాలురైన ♦ వీరవానరులచేఁ, గొట్టఁబడిన దనుజ♦కుంజరు లొక
కొంతమంది చచ్చి ♦ రంతటఁ గొందఱు, క్రక్కుకొనిరి నల్లఁ ♦ గళవళించి.

సీ. వనచరుల్ కొందఱు ♦ దనుజుల గ్రహియించి ప్రక్కలఁ జీల్చిరి ♦ పాదపముల
నలియఁగాఁ గొట్టి కొం♦దఱఁ గుప్పఁ జేసిరి, కొందఱు శిలలచేఁ ♦ గొట్టి పిండి
పిండిగాఁ జేసిరి ♦ పెనుదంతములను గొందఱను జించిరి; తద♦నంతరంబ
వనచరుల్ వైచిన ♦ ఘనగిరిశిఖరాళి విఱిగినధ్వజములు ♦ విపులఁ గూలి
తే. నట్టిఖరములు చూర్ణంబు ♦ లైన యరద
ములు ధరంబడియున్న క♦ర్బురులగాత్ర
ములును గిరితుల్యతనువులై ♦ వెలయు కరులు
హయములును వాని రౌతులు ♦ నంత మొంది. ౧౩ 1949

క. ధరఁబడియుండంగ భయం,కరముగఁ జూపట్టె; శౌర్య♦కలితులు ప్లవగే
శ్వరు లతివేగంబున భీ,కరముగఁ బైకెగసి యొగసి ♦ ఖరనఖరములన్. ౧౪
క. దనుజులముఖములఁ జీల్పం,గను మోములు గాంతిఁ దప్పఁ♦గా వెండ్రుకలో
య్యన విరిసి క్రింద జారం,గను శోణితగంధములఁ ద♦గన్ మూర్ఛితులై.
క. ధరణీతలమునఁ బడియుం,డిరి; కొందఱు రాక్షసు లొగి ♦ నిర్భరకోప
స్ఫురణమున భీమరవములు, పరఁగంగా నట్టె యడరి ♦ ప్లవగేంద్రులపై. ౧౫
తే. వజ్రములరీతిఁ గఠినసం♦స్పర్శము లగు
కరతలంబులె సాధన♦కాండములుగఁ
దలఁపఁ దగఁ బోయి; రట్టు లా♦దనుజు లధిక
జవమునం బయిఁబడ రాఁగ ♦ వివిధగతుల. ౧౬ 1953

క. వనచరులు వారికంటెను, ఘనజవమునఁ జనెడువారు ♦ గావున వారిం
గని పిడికిళ్లం బొడిచి ద,శనములచేఁ గొఱికి తన్ని ♦ చరణాగ్రములన్. ౧౭
క. తరువుల మోఁదియు బాధిం,చిరి; వానరు లట్లు తన్ని ♦ చెలఁగంగా నా
సురు లోర్వం జాలకయే, పరుగెత్తిరి; పిదప దనుజ♦పాలకుఁ డనిలోన్. ౧౮
క. తనబలము లెల్లఁ బాఱం, గని కుపితుం డగుచు మిగిలి ♦ కదనము సేయం
గను గోరియున్న వానరు,లను హింసింపంగ మదిఁ ద♦లంచి కడఁకమై. ౧౯
క. అని సేయంగను బూనఁగ, దనుజులు చెలరేఁగి ప్రాస♦తతిఁ గొట్టంగా
వనచరులు కొంద ఱార్తిని, గని నెత్తురు గాఱఁ బడిరి ♦ క్ష్మాస్థలియందున్. ౨౦
సీ. కొందఱువానరుల్ ♦ క్రూరముద్గరతాడితులయి ధరంబడి ♦ రలసి కొంద
ఱురుపరిఘంబుల ♦ నుద్ధతి మోఁదంగఁ గాసి నొందిరి; మఱి ♦ కపులు కొంద
ఱొగి భిండివాలంబు ♦ లూని వైరులు కొట్ట నంగముల్ చీలంగ ♦ నవనిఁ బడిరి;
పట్టసంబులఁ గొని ♦ కొట్టంగఁ గొందఱు పరవశులై వ్రాలి ♦ ప్రాణరహితు
తే. లైరి, కొందఱు శూలసం♦హతుల రక్త
సిక్తులై యుండి; రెంతయుఁ ♦ జిత్రగతుల
నరులు కొట్టంగ బలయుక్తు ♦ లైనవారి
నోర్వఁ జాలక పాఱి రో♦హో యనంగ. ౨౧ 1958

క. దనుజులు పార్శ్వంబులఁ జిం,చిన గుండెలు వగులఁ గపుల ♦ క్షితిని బడిరి; శూ
లనికరహతులై ప్రేఁగులు, దనువుల వెలుపలికి రాఁగ ♦ ధరణిం బడుచున్. ౨౨

క. మరణించిరి కొందఱు న,ట్లిరువురు మార్కొనుచు శిలల ♦ వృక్షంబుల, భీ
కరశరముల వైచుచు సం,గరమును జేయంగ నద్ది ♦ గాఢరవములన్. ౨౩

క. ఘనభయదముగాఁ జెలఁగెను, ధనువులకుం దగిన యల్లె♦త్రాళ్లధ్వనులు చ
క్కనివీణాస్వనములుగాఁ, దనరఁగ *నెక్కిళ్లు మిగులఁ ♦ దాళంబులుగన్. ౨౪

తే. అలసియుండుటచే మంద♦గిలిన పలుకు
లతులగానంబుగా నొప్ప ♦ నాజిగాన
మెంతయుం జక్కఁగా నొప్ప; ♦ నేచియంత
ననిని ధూమ్రాక్షుఁ డురుచాప♦మును గ్రహించి. ౨౫ 1962

క. తనశౌర్య మూని నవ్వుచు, సునిశితనారాచములను ♦ సోన గురియుచున్
వనచరులఁ దఱిమె దెసలకుఁ;, దనుజేశ్వరబాధితమయి ♦ తద్బల మెల్లన్. ౨౬

క. కలగుండువడుట మారుతి, పలువిధములఁ జూచి కోప♦భరమునఁ బెలుచన్
జెలరేఁగి గొప్పశిల ని,మ్ములఁ గరమునఁ బట్టి దనుజ♦ముఖ్యునిపైకిన్. ౨౭

క. అరిగెన్ యుద్ధమొనర్పఁగ;, మరుదాత్మజుఁ డంతఁ బిత్రు‌న♦మంబగు శౌర్యం
బు రహిం గన్పడఁ గ్రుధచే, నరుణిమ కనులందు ద్విగుణ♦మై తోఁపంగన్.

ఆ. ఊఁచి యూచి దాని ♦ నుగ్రుఁడై ధూమ్రాక్షు
నరదమందుఁ బడెడు♦నట్లు వైచె,
నంత ధూమ్రనయనుఁ ♦ డాశిల తనపైకి
వచ్చుచున్నయట్టి ♦ వరుసఁ జూచి. ౨౮ 1966

క. కరమున గద దాలిచి య,య్యరదము విడనాడి వేగ ♦ యవనికి దిగి యా
ధరణి నిలుచుండె; నాతని,యరదముఁ దచ్చక్రకూబ♦రాశ్వయుతముగన్. ౨౯

క. సధ్వజశరాసనంబుగ, విధ్వంసముగా నొనర్చెఁ ♦ బృథుశిల యది; యా
ప్రధ్వాంతమిహిరసమ మిటు, ప్రధ్వంసము చేసి ధరణిఁ ♦ బడియె విరుచిగన్.

చ. అనిలకుమారుఁ డాహనుమ ♦ యట్లసురేంద్రురథంబు నుగ్గుగా
నొనరిచి స్కంధశాఖలను ♦ నొప్పు మహీరుహముల్ కరంబునన్
దనరఁగ నిర్జరారులను ♦ దార్కొని యుద్ధముచేసె; నంత న
ద్దనుజులలోనఁ గొంద ఱటు ♦ ధాత్రిరుహంబుల మోఁదు నొందుచున్. ౩౦

క. శిరములు పగులఁగ నెత్తురు, నిరతమ్ము స్రవింప మేది♦నిం బడి; రిట్లా
మరుదాత్మజుండు దనుజో,త్కరమును బాఱంగఁ దోలి ♦ కడు రభసమునన్. ౩౨

క. గిరిశృంగ మొకండు గొని యా,శరవరుపై కడరె; వీర్య♦శాలియయిన ని
ర్జరవైరి యతఁడు తనపై, కరుదెంచెడు హనుమఁ గాంచి ♦ యతివేగమునన్ 33

*హిక్కాశోకసమన్వితహ - అనియు.

క. కరమున గదఁ దాలిచి భీ,కరసింహధ్వని చెలంగ ♦ గాలికొడుకుపై
కరిగెఁ; ధూమ్రాక్షుఁడు క్రో,ధరతిఁ బహుకంటకాన్వి♦తంబగు దానిన్. ౩౪

క. తడయక హనుమశిరంబునఁ, బడవైచెఁ; భయదరూప♦భాస్వద్గద పైఁ
బడ హనుమంతుఁడు ఘాతముఁ,బడసెఁ;మారుతసమాన♦బలుఁ డతఁ డంతన్.

క. దానిన్ లెక్కగఁ గొన కా,దానవు మస్తాంతరమునఁ ♦ దద్గిరిశృంగం
బూని పడవైచె; నతఁడ,ద్దానిసమాహతిని నంగ♦తతి క్షోభింపన్. ౩౬ 1974

క. ధరఁబడియె వికీర్ణంబౌ, ధరణీధర మట్లు వే య♦తం డిటు పడఁ గ
ర్బులులంతట హతశేషులు, సురరిపుపతిమృతిని గనుటఁ ♦ జూచి వగవునన్. ౩౭

క. వనచరులు వెంటఁబడి చం,ప నితాంతత్వరను నధిక♦భయమున నాలం
కను జొరఁగఁ బాఱి; రటఁ బా,వనియు మహాత్ముండు తనదు♦వైరి బలమునన్.

చ. అని వధియించి రక్తనదు ♦ లయ్యెడఁ బాఱఁగఁ జేసి వైరిఁ జం
పిన శ్రమ మొందియున్ దనుఁ గ♦పిప్రవరుల్ కొనియాడి పూజలన్
మనములఁ బొంగుమోదమున ♦ మాటికి మాటికిఁ జేయ నెమ్మనం
బునఁ దమిఁ గాంచె రక్కసుఁడు ♦ పోవుట లెల్లఁ దలంచుచుం గడున్. ౩౯

ఏఁబది రెండవ సర్గము సంపూర్ణము.

---

౫౩ - వ సర్గము.

వజ్రదంష్ట్రుఁడు యుద్ధమునకు వచ్చుట.

క. దనుజేంద్రుఁడు రావణుఁ డా,యని మొన ధూమ్రాక్షుఁడట్టు♦లంతముఁగనుటన్
విని నిట్టూర్పులు ఫణివలెఁ, దనముఖముల వెడలఁ బెనుక్రు♦ధం బొందె మదిన్.

సీ. అతఁడు కోపంబున ♦ నాత్మకలంగఁగ వేఁడినిట్టూర్పులు ♦ విడుచుచుఁ గడు
బలశాలి శూరుఁడౌ ♦ వజ్రదంష్ట్రునిఁ గాంచి పలికె; వీరా! పొమ్ము ♦ పట్టణంబు
వెలువడి దానవ♦బలపరివృతుఁడవై చని దాశరథిరాము ♦ సకలకపుల
నట్లు సుగ్రీవుని ♦ ననిఁ జంపి రమ్మనిపనిచిన మాయావి♦దనుజవరుఁడు

తే. వజ్రదంష్ట్రుండు రాక్షసే♦శ్వరునిఁ గాంచి
యట్లె సేసెదనని పల్కి ♦ యఖిలబలము
లను దగంగూడి బలనాథు♦లును దనుఁగొలు
చుచును రాఁబోయె దివినున్న ♦ సురలు కలఁగ. ౪ 1979

చ. కరులును ఘోటకంబులును ♦ గాడిదె లొంటెలు కేతనధ్వజో
త్కరవిలసన్మహారథని♦కాయము వెంటను రాఁగ దేహమున్
సురుచిరగంధపుష్పములు ♦ శోభిలఁజేయఁగ నంగదంబులున్
వరమకుటంబులున్ గరము ♦ భాసిలుచుండ విచిత్రరీతిగాఁ
బరఁగుచుఁ గత్తళంబలరఁ ♦ గార్ముక మంది సమాహితాత్ముఁడై. ౫ 1980

క. వెలువడి పురమును వేగమ, కల నొనరుపఁ బోయె; సైన్య♦కాంతుఁ డతం డు
జ్జ్వలకేతనసమలంకృత,ము లలితహేమాభిరామ♦ము నగునరదమున్. ౭½
తే. వలగొనుచు నెక్కె; నాతని♦భటులు బహువి
ధాయుధంబులఁ దాలిచి ♦ యష్టితోమ
రములు శూలంబులును, ముస♦లములు భిండి
వాలములు పాశశక్తులు ♦ పట్టిసములు. ౮ 1982
తే. ఖడ్గ, చక్ర, పరశ్వధ♦గదలు మొదలు
గాఁ గలుగు తీక్ష్ణసాధన♦గణము కరము
లందు వెలుఁగంగ వెడలి రా♦హవమొనర్పఁ
జిత్రవస్త్రాభిరాములై ♦ చెలఁగి కడఁక. ౮½ 1983
క. అనిసేయ సమర్థులుగాఁ, దనరెడు నాదనుజవరులు ♦ తమిఁ దోమరరా
జిని నంకుశంబులం గొని, ఘనమదవిక్రమము లొప్పఁ♦గాఁ దగుకరులన్. ౧౦
క. చలియించుపర్వతమ్ములఁ,బలె నొప్పెడువాని నెక్కి ♦ బయలువెడలి; రం
త లలితలక్షణయుక్తం,బులు గురుబలయుతము లగుచుఁ♦బొలుచు జవములన్.
క. దనుజులు కొందఱ ధిష్ఠిం,చి నితాంతము శౌర్యములరఁ ♦ జెచ్చెఱఁ జని; రా
దనుజబలంబులు సింహ,ధ్వను లలర వినీలదేహ♦వరభూషణముల్. ౧౧½
క. కనఁబడెఁగ ఘోరతరముగఁ, జన వర్షాకాలమందు ♦ సమధికవిద్యు
ద్ఘనములు నల్లఁగ నార్చుచుఁ,గనఁబడున ట్లొప్పుచుండెఁ♦గమభయదముగన్.
క. సురవైరు లంత యూధే,శ్వరుఁ డంగదుఁ డున్ననగర♦వరయామ్యమునం
బరఁగెడు ద్వారమునన్ వెడ,లిరి వారలు వెడలఁగాఁ గ♦లిగె నశుభముల్.
చ. ఘనములు లేని యభ్రమున ♦ గాఢతరోల్కలు తోఁచి వారికిం
గనఁబడెఁ గ్రిందుగాఁ బడియెఁ ♦ గ్రన్నన నక్కలు నిప్పుమంట లొ
య్యన వడిఁ గ్రక్కుచున్ భయద♦మాగతి నార్చెను; క్రూరసత్త్వముల్
దనుజున కెల్ల మృత్యువును ♦ దా రటఁ దెల్పెను స్పష్టమాగతిన్. ౧౪ 1989
క. సురవైరియోధు లాసం,గరమునకుం బోవునపుడు ♦ కడు భయమున నా
తురులయి తొట్రిలఁబడ సా,గిరి; గురుతేజుఁడయి సుభట♦కీర్తితుఁ డగుచున్.
సీ. బలశాలియుననగు ♦ వజ్రసంష్ట్రుం డట్టియుత్పాతములఁ జూచి♦యురుతరమగు
ధైర్య మూతఁగఁగొని♦తారణోత్సాహముగల్గి ముందున కేగెఁ;♦గర్బరేంద్రు
లట్టు వచ్చుటఁ గాంచి ♦ యావానరేంద్రులు జయశీలురౌట ద♦శదిశలందు
నిండినట్లుగ భూరి♦నిస్వనం బలర సింహధ్వనుల్ చేసి; ర♦య్యవసరమున
ఆ. భయదరూపయుతులు ♦ భయహేతువులునైన, వానరులకు నట్టి♦దానవులకు
నొకరి నొకరు చంప ♦ నుద్యమించెడువారి, కయ్యెఁ దుములయుద్ధ♦ మట్టితఱిని.
క. ఇరుతెగలవార లీర్ష్యల, గురుసాహసములను మిగులఁ ♦ గోర్కెలతో సం

గర మొనరిచి ఛిన్నవపు,శ్శిరముల నతితీవ్రరుధిర♦సిక్తాంగములన్. ౧౮ 1992

క. ధరణిం బడి; రొకకొంద ఱ,సురు లతిశూరులయి యుంటఁ♦జొక్కపుఁబరిఘో
త్కరములఁ గరములఁ గొని వా,నరులపయిన్ దుముకనవ్వ♦నచరులు గవియన్.

క. నానావిధాయుధంబుల, మేనుల నొప్పించుచుండ ♦ మిగిలెడు పూన్కిన్
వానరులు తరుశిలాదుల, దానవు లాయుధగణంబుఁ ♦ దమరిపులపయిన్.

తే. వైచుచుండంగఁ బుట్టిన♦ధ్వనియుఁ బెద్ద
దతిభయంకరమును నయి ♦ యంతరంగ
ములను భేదించునట్లు మి♦క్కిలియు వినఁగఁ
బడియె; నప్పుడు రథ నేమి♦పటురవంబు. ౨౧ 1995

క. ధనువుల నిస్వనము మృదం,గనినాదము శంఖభేరి♦గాఢరవము నా
య్యనఁ గూడి తుముల మయ్యెన్;,దనుజులలోఁగొందఱా యు♦ధంబుల నెల్లన్.

తే. కపులపై వైచి యన్యమా♦ర్గణము లెవ్వి
యును దమకు లేమిఁ గరముల ♦ యుద్ధమంత
జేయఁదొడఁగిరి; వానరు ♦ లాయసురులఁ
గరతలంబులఁ జఱచియుఁ ♦ గాళ్లఁదన్ని. ౨౩ 1997

సీ. ముష్టిఘాతంబుల ♦ మోకాళ్ల దెబ్బలఁ దరుఘాతముల నొంప ♦ దనుజు లంత
భిన్నాంగులగుచును ♦ బృథ్విపైఁ ద్రెళ్లిరి; యుద్ధదుర్మదులయి ♦ యొప్పుకపులు
దనుజులఁ గొందఱఁ ♦ బెనుశిలావృష్టిని జూర్ణ మొనర్చిరి; ♦ సురవిరోధి
పతి వజ్రదంష్ట్రుండు ♦ బవరంబునన్ వానరులబాణనికురంబ♦ములను నొంచి

తే. భయపడఁగఁ జేయుచున్ దాను ♦ బ్రళయమందుఁ
బాశహస్తుండు యముఁడు ని♦ర్భరగతులను
దిరుగునట్లుగ భయదాకృ♦తిని జరించు
చుండె; బలశాలురై శస్త్ర♦పండితులయి. ౨౪ 1998

క. అ రెదు రాక్షసు లెల్లరు, నలఘుతరంబైన క్రోధ♦మంది శరీరం
బులు తెలియక నానాయుధ,ములఁ గపిసేనన్ వధింప ♦ మొదలిడి రంతన్.

క. హరులవధించెడు దనుజో,త్కరములఁ గని యాసురేంద్ర♦తనయతనయుఁడై
పరఁగెడునంగదుఁ డాగ్రహ, మురుతరముగ ద్విగుణముగుచు♦నొప్పఁగదానన్.

క. కను లెఱ్ఱవాఱఁ బ్రళయం,బున నగ్నియుఁబోలె వీర్య♦మునఁ బొల్చెడుఁ గా
వునఁ దరువొక్కఁడు గొని యా,దనుజులనున్ క్షుద్రమృగవి♦తతిని హరివలెన్.

క. నొప్పించె మఱియు నంగదుఁ, డప్పుడు సురనాథుపోల్కి ♦ ననుపమశౌర్యం
బొప్పఁగ దారుణసంగర, మిప్పగిదిగ నుండు ననఁగ ♦ నెంతయుఁ జేసెన్. ౨౮

తే. అంగదునకును నెదురైన ♦ యసురు లెల్ల
భీమవిక్రములయ్యు నా♦వృక్షఘాత

ములకుఁ దలలొగ్గిఁ బగులంగ ♦ నిలనుబడిరి
మూలములువోవఁ దరువులు ♦ గూలునట్లు. ౨౯ 2003

*క. శకలములైన రథంబుల, వికలాంగములైన యశ్వ♦వివిధపతాకా
ప్రకరంబుల హరిదనుజాం,గకముల నల్ల నిల భీతి♦కరముగ నయ్యెన్. ౩౦

తే. హారకేయూరముఖభూష♦ణాళివస్త్ర,శస్త్రభూషితమై ధరా♦స్థల మది యట
నబ్జతారాభియుక్తచే ♦ నలరుచున్న, యాశరద్రాత్రివలెఁ గన♦నయ్యె విరుచి.

క. వెనురాక్షసబల మది యా,తనిజవమున నిల్వలేక ♦ తాఁ జలియించెన్
ఘనవాయువేగమునకున్, ఘనములు చలియించుచున్న ♦ కరణిగ నంతన్.

ఏఁబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౫౪ - వ సర్గము.

—అంగదుఁడు వజ్రదంష్ట్రునిఁ బొలియించుట.—

చ. అనుపమవిక్రమాఢ్యుఁడు బ♦లాధికుఁడై తగువజ్రదంష్ట్రుఁడ
వ్వనచరుఁ డాత్మసైన్యమును ♦ వానిరిఁ గొట్టఁగఁ జూచుచుంటయున్
వనచరుఁ డట్లుగా విజయ♦వర్ధితుఁడై విలసిల్లుచుండుటల్
కని కమఁకోపమంది గురు♦కార్ముకముం బటుఘోరరూపమున్. ౧ 2007

చ. కరమునఁ బట్టి వజ్రసమ♦గాఢనినాదముగల్గ లాగి వా
నరులబలంబుపైఁ గడు వి♦నాశనముం దెలుపంగఁ జాలు నా
శరముల వృష్టిఁ గాఁ బరపె ♦ శౌర్యముపొంగఁగఁ గర్బురేంద్రు ల
ట్లరదము లెక్కుచున్ బహువి♦ధాయుధముల్ గొని పోరి రయ్యెడన్. ౨

చ. వనచరులందు శూరులగు ♦ వారగు కరంబులఁ బ్రస్తరంబులన్
గొని నలువైపులం జెలఁగి ♦ క్రోధ రణంబొనరించి; రంత నా
యనిమొన రాక్షసుల్ హరివ♦రాళిపయిం జెలరేఁగి వేలసం
ఖ్యనిశితమార్గణాళి నవు♦డార్చురు వైచిరి దర్పమొప్పఁగన్. ౩ 2009

చ. వనచరవీరు లంత మద♦వారణతుల్యులుగానఁ గొండలన్
ఘనశిలలం దరువ్రజముఁ ♦ గర్బురసంతతిపైని వైచి; రి
ట్లని వెనుదీయ కెంతయు న♦హార్యపరాక్రమయుక్తులై రణం
బొనరుచుచున్న కోఁతులకు ♦ నుద్ధతరాక్షసకోటి కత్తతిన్. ౪ 2010

క. సమర మ్మధిక మ్మగుచుం, దుములంబుగ సాగె; హరిత♦తులఁ గొండలఁ గ
ట్లనురాగులఁ గొండలకున్, నమరంబున శీర్షహస్త♦చరణము లెల్లన్. ౫

ఆ. పగిలి విఱిగిరుంశ ♦ బాణము లంగాళిఁ
గ్రుచ్చుకొనఁగ దీవ్ర♦రుధిర మంగ

---

* రుధిరేణచసంఛన్నా-అనిమూ.

ములను దమపఁ గంక♦ములు గ్రద్దలుం గాకు
లట్టి మూఁగఁ గొంద♦ ఱాత్రిఁ గుంది. ౪ 2012

క. గోమాయువు లెల్లెడలను, నామాడ్కిం బెరసియుండ ♦ నతిభయదముగా
భూమిపయింబడియుండిరి;, భీమాహవమునఁ గబంధ♦వితతులు పెలుచన్. ౯

క. భీరుజనంబుల కతిభయ, మారీతిగఁ బుట్టఁజేయు ♦ నవియై దివికిన్
బోరన నెగసెన్; సంగర, ధారణి నత్తఱిని గీశ♦దనుజులు కడఁకన్. ౯ 2014

క. శరములు భూరిభుజంబులు, శిరములు తెగి యర్ధములుగ ♦ ఛిన్నములు కళే
బరములయి యుండ నుండిరి, ధరణి గతప్రాణులగుచుఁ ♦ దగ భయదముగన్.

క. వనచరు లెల్లను మార్కొని, దనుజుల వధియించుచుండఁ ♦ దద్బలమువిధం
బును జక్క వజ్రదంష్ట్రుఁడు, గనుచుండఁగ భంగపాటుఁ♦గాంచెన్ మిగులన్.

సీ. గురువిక్రమంబునఁ ♦ బరఁగునావజ్రదంష్ట్రుఁడు ప్లవంగములు క♦ర్బురులఁజంపు
చుండఁగా వార ల♦త్యుగ్రభయంబునుగాంచి యుంటను జూచి ♦ మించురోష
మునఁ దామ్రనేత్రుఁడై ♦ ధనువును గరమునఁ దాలిచి వానర♦తతుల భీతిఁ
గనఁగఁ జేయుచు రణం♦బునఁ బ్రవేశించియుంతటఁగంకపత్రయు♦తంబులగుచు

తే. నకుటిలములగు శరముల ♦ నట్టివైచి, వారి భేదించె; విక్రమ♦వంతుఁ డతఁడు
వనచరుల నొక్కయేటునఁ♦బంచసప్త,వసువిధాతృసంఖ్యల నొంచె♦వెసనమర్ష.

*చ. దనుజవిభుండు వానరుల ♦ దారుణబాణములన్ వికంపులన్
గనలుచుఁ జేయఁ దక్కుకపి♦కాండము భీతిలి యాప్రజావిభున్
మనుజులు చేరఁబోవునటు ♦ మానుగ నంగదు నాశ్రయించె; నం
త నపుడు వాలిపుత్త్రుఁడు ని♦తాంతభయంబును సేన లొందుటన్. ౧౬ 2018

క. పరికించి కోపవశమున, సురవైరియుఁ దనను జక్కఁ ♦ జూడఁగ వానిన్
బరిపరిఁ జూచుచు మార్కొనె, హరివరసురవైరినాథు ♦ లంతటఁ గడఁకన్.

క. హరిమత్తగజంబులు భీ,కరముగఁ బోరాడుభంగిఁ ♦ గా ననిలోన
య్యిరువురు విహరించిరి; యా,తరుణంబున గురుబలుండు ♦ దానవపతియున్.

క. కరిఁ దోమరముల నొంచెడు, కరణిగ నవ్వాలితనయుఁ ♦ గని మర్మములన్
శరముల వేయింటను ని,ర్భరగతిచే నొంచె దర్ప♦భాసురుఁ డగుచున్. ౧౪

చ. ఘనబలుఁ డుగ్రవీర్యుఁడు ని♦కామజవుండును నైన యంగదుం
డు నిశితశస్త్రజాలముల ♦ నొచ్చి శరీరము రక్తసిక్తమై
కనఁబడ వజ్రదంష్ట్రుపయి ♦ క్ష్మారుహ మొక్కఁడు వీచివైచె; నా
దనుజుఁడు వచ్చుచున్న యల♦ధాత్రిరుహంబును గాంచి యాత్మలోన్. ౨౦

ఆ. ఆతుగుండు గాక ♦ యద్దాని శరములఁ, బెక్కుతునియలుగను ♦ నక్కజముగఁ
ద్రుంచె; నాద్రుమంబు♦తునియలై యిలఁబడె;,నంతనసురశౌర్య♦మాత్మ నెంచి.

---

* అంగదం సంప్రధావంతి ప్రజాపతి మివ ప్రజాః-అనియూ,

క. వనచరవర్యుఁడు పెనుగొం, డను గొని యద్దానఁ దద్వి♦నాశనమగు నం
చనుకొని వైచి మహారవ, మును జేసెను; భయదశౌర్య♦మునఁగల యతఁడున్.

క. పెనుగిరి తనపై కరుదేఁ, గని సంభ్రాంతుండు గాక ♦ గదఁ జేఁగొని స్యం
దనమునుండి ధరిత్రికి, ఘనజవమున దుమికి నిలిచెఁ ♦ గపివరుఁ డంతన్.

క. తనరిపుని వజ్రదంష్ట్రుని, ననిమొనఁ దాఁ జేరఁబోయి ♦ యాతనిగదఁ జేఁ
గొనియెను బలవంతంబుగఁ, మును పంగదుఁ డతనిమూర్ధ♦మున నెదివైచెన్.

క. గిరి యద్ది వజ్రదంష్ట్రుని, యురదంబు సచక్రకూబ♦రాశ్వంబుగ ను
ర్వరఁ గూల్చె నుగ్గుగా; స,త్వరముగ నాయంగదుండు ♦ బల మలరారన్. ౩౪

క. తరుయుక్తము విపులమునగు, ధరణీధ్రము నెత్తి వజ్ర♦దంష్ట్రునితలపై
నురుగతి వైచెను దానన్, సురవైరియు నల్లఁ గ్రక్కు♦చున్ మూర్ఛితుఁడై.

*క. ఉరగమువలె నిట్టూర్పులు, పరిపరిఁ బుచ్చుచు మఱొక్క♦భయదగదను నా
తురుఁడయి కైఁగొని సంజ్ఞా,విరహితుఁడై క్షణముసేపు ♦ వెల్లగఁ బుచ్చెన్.

చ. దనుజుఁడు మూర్ఛఁబాసి తన♦దాపున నున్నకపీంద్రుఁ గాంచి యిం
తని యనరానికోపమున ♦ నాతనివక్షము నొవ్వఁజేసె నా
పెనుగదవ్రేటునన్; మఱియు ♦ బీరముపొంగ గదం ద్యజించి వాఁ
డనినొనరించె ముష్టిహతి ♦ నంగదు నొంచుచు నంత నయ్యెడన్. ౩౮ 2030

క. వనచరరాక్షసు లేచి యొ,కని నొక్కఁడు తన్నుకొనిరి ♦ గాఢంబుగ నా
పెనువ్రేటుల నెత్తుటిలో, మునుఁగుచు నలజడిని మిగులఁ♦బొందుచు మఱియున్.

ఆ. అతులవిక్రమమున ♦ నంగారకబుధుల, వలెను బొల్పుచుండి; ♦ రలఘుతేజుఁ
డగుచుఁ గీశతిలకుఁ♦డగు నంగదుం డంత,సుమఫలాళియుతకు♦జము నొకండు.

క. బలమొప్పఁ బెఱికి యనిమొన, నిలిచెను సురవైరి యట్లె ♦ నిలిచెను మఱియా
యలఘుబలశాలి యంగదుఁ, డలరుచు వృషచర్మపిహిత ♦ మగు ఫలకంబున్.

సీ. విపులమై, కింకిణీ♦వితతిఁ జెన్నగుచుఁ జర్మముక్కటి సమా♦చ్ఛాదనముగఁ
గలిగియున్నట్టి ఖ♦డ్గంబును బూనంగ నసురయు నట్లె చే♦నందె వాని;
నిరువురు వారు జ♦యించెడు నిచ్ఛలఁ గుపితులై మించెడు ♦ కోరికలను
బహుచిత్రమార్గముల్♦పరఁగ యుద్ధము సేయుచును బరస్పరము భీ♦తినిజనింపఁ

తే. జేయునట్లుగ బవరంబుఁ♦జేసి రట్లు, కడఁకమైఁ గొట్టుకొనుచుండఁ♦గా స్రవించె
రక్త మిద్దఱివా శరీ♦రములనుండి, పుష్పితపలాశతరువుల♦పోల్కి వారు. ౪౨

క. పొలిచిరి మఱియును సంగర,మలఘుబలంబులను జేసి ♦ యలయును ధాత్రీ
స్థలి జానువులపయి జయే,చ్ఛలఁ గూర్చుండిరి; క్షణంగ♦స త్తముఁ డంతన్.

తే. ఒకనిమేషములోపల ♦ నుగ్రనయనుఁ, డగుచు దండాహతభుజంగ♦మట్లు లేచి

---

* ముహూర్తమభవ న్మూఢో గదా మాలింగ్య నిశ్వసన్ - అనిమూ. గదాంఅన్యాం - అని వ్యాఖ్య.

యుకుతరంబగుబలమున ♦ నొప్పి స్వచ్ఛ, మగుచుసానలదీటిచ ♦ క్కఁగ మెఱయుచు.
[1]క. తనరారుఖడ్గమున నా, దనుజోత్తముసుందరమగు ♦ తలను నఱికె; నా
యస్యన రక్తసిక్తగాత్రం, బునఁ దగునావజ్రదంష్ట్రి ♦ భూశిర నుటన్. ౩౪
తే. కోపపరివృత్తనయనమై ♦ గొట్టువడుచు
రెండుగాఁ దున్గి నేలను ♦ బండియుండె;
నట్టు లావజ్రదంష్ట్రుఁడు ♦ హతుఁడగుటను
గాంచి భయమోహితులయి రా ♦ క్షసులు వనట ౩౫ 2038
క. వనచరులు తమ్ము వెనుకొని, ఘనతరుశిలలన్ గ్రహించి ♦ కావరమునఁ జం
ప నితాంతము దీనాస్యము,లను దుఃఖించుచును మిగుల ♦ లజ్జను దలలన్.
ఆ. నంత వాంచి లంకఁ ♦ జొచ్చిరి; వజ్రము,హత్వబలము లలరు ♦ నంగదుండు
వైరిఁ జంప దేవ ♦ వారాంతరస్థేంద్రు,వలెను గపులనడుమ ♦ వఱలెఁ దమిని. ౩౬
ఏఁబదినాలుగవ సర్గము సంపూర్ణము.

౫౫ - వ సర్గము.

అకంపనుఁడు హనుమతో యుద్ధ మొనర్చుట

ఉ. అంతట రాక్షసేంద్రుఁ డని ♦ నంగదు చేతను వజ్రదంష్ట్రి ద
ట్లంతము నొందుటల్ విని కృ ♦ తాంజలియై తనమ్రోల నిల్చి కా
లాంతకురీతిగాఁ దగుబ్ర ♦ హస్తు బలాధిపుఁ గాంచి వేగదు
ర్దాంతపరాక్రముల్ ఘనత ♦ రంబగు లావున గల్గునారలున్. ౧ 2041
క. అని దుర్ధర్షులునై తగు, దనుజులు సకలాస్త్రశస్త్ర ♦ ధర్మ మెఱుఁగు శూ
రు నకంపను మున్నిడుకొని, చనుదురుగా కతిజవమున ♦ శత్రులఁ జంపన్. ౨
[2]చ. ఇతఁడు పరంతపుండు బల ♦ మెల్లను గాచెడివాఁడు సేనకుం
బతి; సమరప్రసిద్ధుఁడగు ♦ వారక యెప్పుడు కోరుచుండు నా
హితమును, సంగరప్రియు ను ♦ దెప్పుడు నీతనిఁ బొందియుండు సం
తతమును శత్రుకాననసు ♦ దారుణహవ్యవహుండునై తగున్. ౩ 2048
క. దనుజుం డీతఁడు రాఘవు,లను, భూరిబలాఢ్యుఁ గపిబ ♦ లప్రభు సుగ్రీ
వునిని జయించి భయంకర,వనచరులను దక్కువారి ♦ వధియించు ననిన్. ౪
క. ఘనబలుఁడు శీఘ్రశౌర్యం,డునగు ప్రహస్తుండు రావ ♦ ణుని యానతిగై
కొని సన్నాహము గావిం,చెను సేనను సత్వరముగ ♦ జృంభచ్ఛక్తిన్. ౫
చ. దనుజవరేణ్యు లంతఁ గముఁ ♦ దద్బలనాథుఁడు దొందఱింప సా
ధననికురుంబముల్ బహువి ♦ ధంబులుగాఁ జెలువార వానిఁ గై

---

1 తృతీయాతిథిరుంగు వజ్రదంష్ట్రుఁడు చచ్చెనని తీర్థులయుభప్రాయము 2 ఏష శాస్తాచ గోప్తాచ నేతాచ యుధిసమ్మతః, భూతికామశ్చ మే నిత్యం నిత్యంచ సమరప్రియః-అనిమూ దీని యర్థమే యిటఁ దోఁచును. పద్యమందలి విశేషణములు కల్పితములు కావని యెఱుంగునది.

కొని భయదాత్తము ల్వ్రాయఁ ♦ గ్రూరతరంబుగఁ జూడనొప్పి యా
యనికిఁ బ్రయాణ మైరి; తగ ♦ నంత నకంపనుఁ డెంతొ వేడుకన్. ౭ 2046

చ పెనురథ మెక్కి నీరదము ♦ పెంపునఁ గాయము పెద్దదాచు నొ
ప్పు నినద మబ్బమట్లు తగ ♦ భాసురహాటకకుండలంబులన్
దనర ఘనద్యుతిన్ వపుప ♦ తద్దయు నీటును గుల్కుచుండ భీ
తిని గలిగించు రాక్షసులు ♦ తెంపునఁ జుట్టును గొల్చి రాఁగ వే
చనియెఁ; గదల్పలేరు సుర♦స త్తములే నతనిన్ రణంబునన్. ౮ 2047

క. *కనుకని యకంపనుండని, దనుజేంద్రున కతని కాఖ్య ♦ ధరవర్ధిల్లెన్
వనజాప్తుని భంగిఁగ నా, దనుజుఁడాయంతరమునందుఁ ♦ దా భాసిల్లెన్. ౯

చ. అతఁ డనిసేయఁగోరి జన ♦ మారఁగ నందఱఁ గూడిపోవఁగా
నతనిరథంబు లాగెడు నా♦హాశ్వము లప్పు డటాలునన్ గనెన్
వితతముగాఁగ దైన్యమును ♦ విక్రమసంపద సంగరంబునన్
స్తుతిఁ గను నాయకంపనుని ♦ సుందరవామమహాక్షి యత్తఱిన్. ౧౦ 2049

తే. అదరసాగె; వివర్ణమై ♦ యాననంబు
కనఁబడియెఁ; గంఠరవము గ♦ద్గదముగాఁగ
నయ్యె; నంతకుమున్ను స్వ♦చ్ఛాకృతిఁ దగు
పగ లపుడు రూక్షవాతసం♦భరిత మయ్యె. ౧౧ 2050

క. మృగములు పక్షులు క్రూరగం, బుగను భయంకరముగాఁగ ♦ ఘోరనఁ గూసెన్
మృగరాజునకుం బలె గొ,ప్పగఁ దగు మూఁపులును వ్యాఘ్ర♦పౌరుషములరన్.

చ. విలసిలు నాయకంపనుఁడు ♦ భీషణమై తగు నానిమిత్తముల్
పొలయుట కాత్మ భీతిలక ♦ పోయె రణస్థలి; కట్లు రాక్షసా
వలి గొలువంగ యుద్ధమున ♦ వాంఛను బూని చెలంగి పోవ వా
రల పెనునాద మట్టె వన♦రాశిఁ గలంచున టొప్పె నంతయున్. ౧౩ 2052

క. వనచరుల పెనుబలం బా, ధ్వనికిన్ మిక్కిలియు భీతి ♦ వడి వృక్షములన్
ఘనగిరుల నాయుధములుగఁ, గొని నిల్చెను ననినొనర్చు ♦ కోరిక నంతన్.

సీ. రామునిమిత్తము ♦ రావణుకొఱకును దమప్రాణముల వీడఁ ♦ దలఁచియున్న
వనచరదనుజుల♦కును మహారౌద్రమౌ సంగరం బప్పుడు ♦ జరగె; నంత
వారలెల్లను భూరి♦బలవంతులును శూరు లద్రిసంకాశులు ♦ నై చెలంగు
చునుగాన వారలొం♦డొరులఁ జంపఁదలంచి; రతిబలవంతులై ♦ యలరునట్టి

తే. యిరుదగలవారు రణమందు ♦ నేపుమీఱఁ, జేయుసింహాస్వనావళి♦చేతఁ గోప
మునఁ బరస్పరదర్శన♦మున నొనర్చు, గర్జనంబులఁ గల్గిన ♦ గాఢరవము. ౧౫

క. వినఁబడియెన్ భయదంబుగఁ, గన నెట్టిఁగ నున్నయట్టి ♦ త్సారజము సురా

* అకంపన స్తత స్తేపా మాదిత్య ఇవ తేజసా-అనిమూ.

రినికరకీశపదాహతి, జనితంబయి పర్వ దిగ్వి♦జమునందుఁ గడున్. ౧౮౪

తే. భీకరముగ నిండెఁ; గొండొక ♦ భూమి ధూళి
తమగు కౌశేయమట్లు సి♦తప్రభఁదగు
రజము వ్యాపించి యుండుటఁ ♦ బ్రధనమందు
వార లొండొరుఁ గనఁజాల ♦ రైరి మఱియు. ౧౯౪ 2056

క. అని దుమ్ముఁ గ్రమ్మఁగా వర్మనికరము పతాకలు ధ్వజ♦ రాజితురగముల్
గనఁబడకుండెను శస్త్రము, లనూనరీతిం బెనంగు ♦ నాభటతతికిన్. ౨౦౪

క. ఆసంకులసమరంబున, నీసున నార్చుచును నొరుల ♦ నేపునఁ జంపం
గా సత్వర మభిముఖముగఁ, బో సమకట్టుచును వేగ ♦ పోవుచు మఱియున్.

ఆ. మారుకొనుచునుండు ♦ మానవపతిబల
దనుజవరునిబలవి♦తానమందు
భటుల నిస్వనంబె ♦ చటులంబుగా వినఁ
బడియెఁ దోఁప దందు ♦ వస్తు వెదియు. ౨౧౪ 2059

చ. కనఁబడకుండఁ జీఁకటులు ♦ గ్రమ్మటచేఁ దనువారొ యన్యులో
యని తెలియంగ నేరకయె ♦ యాకపిరాక్షసు లట్టి క్రుద్ధులై
వనచరరాక్షసావళిని ♦ బాహుబలంబులఁ గొట్టసాగి; రా
దనుజులు వానరుల్ మఱియుఁ ♦ దార్కొని చీఁకటియందుఁ బెల్లుగన్. ౨౨౪

క. పరులను దమవారలనుం, బరిమార్చుచు నాధరిత్రిఁ ♦ బలుసారులు నె
త్తురుకాలువలం దడుపుచుఁ, జరణక్షోభములచే ర♦జంబుగఁ జేయన్. ౨౩౪

క. కనఁబడియె భయంకరముగ;, ఘనగతి రక్తంబు పాఱఁ♦గా రజమెల్లన్
గనియె నదృశ్యత్వ; నంతట, నని జరగెడి ధాత్రి శవస♦మాకుల యయ్యెన్.

సీ. హరులును దానవుల్ ♦ తరువుల శక్తుల శిలలఁ బ్రాసముల గ♦దలను బరిఘ
ములఁ దోమరంబులఁ ♦ జెలఁగువిక్రమముల నన్యోన్యమును గెల్చు♦నాసలూని
ప్రహరించుకొనుచు బ♦వరము నొనర్చిరి పర్వతాకారులు ♦ భయదకర్ము
లగువానరులు పరి♦ఘాకారములగు బాహువులతోఁ బెనఁగుచు♦నొగిదనుజుల

తే. యమునిప్రోలికిఁ బంపి; రా♦యసురు లట్టి
క్రుద్ధులై ప్రాసతోమర♦కూటపాణు
లగుచు దారుణశస్త్రప్ర♦హారములను
గపులఁ జంపిరి కడఁక న♦క్కదనమందు. ౨౬౪ 2063

చ. దనుజచమూవిభుండగుచు ♦ దారుణవిక్రమ మొప్ప నాయకం
పనుఁడు మహోగ్రహంబున సు♦పర్వభయంకరవిక్రమంబులన్
దనుజులు వానరావళిని ♦ దార్కొని చంపఁగఁ జూచి గారవిం
చెను; నవుడాకపీశ్వరులు ♦ చెచ్చెఱవైరులఁడాసి పూన్కితోన్. ౨౮ 2064

చ. దనుజులచేతియాయుధవి♦తానము వీర్యము పొంగ లాగికొం
చును ఘనవృక్షముల్ వయిచి ♦ చూర్ణము సేయుచు తాలరువృచుఁ
దనువులు ముద్దసేయుచును ♦ దారుణయుద్ధ మొనర్చి; రింతలో
వనచరవీరులై ప్రకట♦బాహుబలంబుల నొప్పువారలై. ౩౦ 2065

ఆ. అలరుచున్న కుముద♦నలులు మైందద్వివి,దులును గోప మడర ♦ ధూర్తదనుజ
వితతిపైకిఁ బొంగు♦వేడ్కలఁ బోయిరి;, జవము లొప్పు ప్లవగ♦సైన్యపు లిటు.

క. సురరిపుసేనాముఖమున, కరిగి విలాసములతో మ♦హావృక్షములన్
దుర మొనరించుచు నానా,లువ్వరు దనుజుల గుంపులుగను ♦ బొరిపుచ్చి రటన్.

ఏఁబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

హనుమంతుఁ డకంపనుని జంపుట

తే. ఆయకంపనుఁ డావాన♦రాధినాథు, లట్లుచేసిన గొప్పకా♦ర్యమును గాంచి
యుద్ధమునఁదీవ్రకోపంబు♦నొందెనతఁడు, వైరికృతకార్యజనితతీ♦వ్రతరరుషను.

క. తనమేను దెలియకపుడే, ధనుస్సుఁ బలుమారు మీటి ♦ తనసారథికి
ట్లనియెను; బెక్కుకపీంద్రులు, మనదనుజులఁ బెక్కుమంది♦మార్కొనియనిలోన్.

క. పరలోకంబున కిప్పుడె, యరుగంగాఁ జేయుచుండ ♦ నగపడెదుఁగదా
త్వరగా నాస్థలి కేమన, యరదము పోనిమ్ము త్వరగ ♦ నల్లదె కంటే. ౩ 2070

క. నాయెదుట సారథీ! గుమ, కాయులు బలయుతులు కపులు ♦ త్వారుహాగిరులే
యాయుధములుగాఁ గైకొని, యే యలరుచునున్నవారి ♦ లెంతయుఁగడఁకన్.

క. అని వినుతిం గాంచిన యా, వనచరుల వధింపఁగోరు♦వాఁడను వారే
దనుజబలంబుల నంతం,బును బొందం జేయువారు ♦ పో తలపోయన్. ౫

చ. అని రథికోత్తముం డయిన♦యట్టి యకంపనుఁ డప్డు వేగమొ
ప్ప నరుగుఘోటకంబులను ♦ బాగుగఁ బూన్చిన యారథంబు న
వ్వనచరు లున్నతావునకు ♦ వైళమ తోలఁగఁ బంచి క్రుద్ధుఁడై
సునిశితబాణజాలములఁ ♦ స్రుక్కఁగఁజేసె బలంబు పొంగఁగన్. ౬ 2073

క. *దనుజోత్తము కట్టెదుటన్, వనచరులు రణంబున నిలు♦వఁగఁ జాలరనం
గ నిఁకన్ మార్కొనరని చె,ప్పనేల? తద్బాణవితతి ♦ భగ్నబలులునై. ౭

క. పరుగెత్తి రంద అంతట;, మరుదాత్మజుఁ డురుబలుండు ♦ మానుగ వారిన్
బరునికిఁ జిక్కి మృతింగను, తరుణంబున నున్నవారిఁ ♦ దనబంధువులన్. ౮

క. కని వానిచెంత కేగెను;, వనచరయూథపులు వీర్య♦వంతులు ననికిన్

---

* కం పునరోద్ధు మహావే-అనియు.

జనువెంచిన యాకపివరుఁ, గని హర్షము మనములందుఁ ♦ గని యావేళన్.

క. పరివేష్టించిరి మారుతి;, హరియూథపు లతులవిక్ర♦మాఢ్యులు నపుడా
మరుదాత్మజుఁ డేతేరం, బరమముదంబలర నతని♦ప్రాపునఁ దామున్. ౯॥

తే. నిలిచి; రంత నకంపనుఁ ♦ డొలసిఁ బర్వ,తాకృతిం బొల్చి నిల్చిన♦హనుమపైని
వజ్రతుల్యాధరముపయిని ♦ వర్షధార, లట్టి గురియువిధంబున ♦ నంత వెల్లి.

క. కురియించె; నంత బలవి,స్ఫురణంబునఁ బొలుచు పవన♦పుత్రుం డట భీ
కరవైరినిశితబాణో,త్కర మాత్మశరీరముపయిఁ ♦ గడునడిఁ బడఁగన్. ౧౨

క. మనమున లక్ష్యముసేయక, దనుజునివధియింప మదిని ♦ దలఁచెను; దేజం
బున మిగులఁ బొలుచు నాప,వనిబలిమిని భూమి నెల్ల ♦ నడఁకించుగతిన్.

క. చరణము లిడుచున్ దానవ, పరునిం దలపడియె; నిట్లు ♦ వర తేజమునన్
నిరుపముఁడై సింహధ్వని, పరఁగంజేయుచును వెలయు ♦ పావని యంతన్.

క. రూపంబున దుర్ధర్షుం, డై పగటిదివాకరాభుఁ♦డై వెలుగొందెన్;
గోపమున నంత హరికుల, దీపకుఁ డాహనుమ చెంత ♦ దీపించురిపున్. ౧౮౪

క. కనుఁగొని యాయుధ మేదియుఁ, దనకరమున లేకయుంటఁ ♦ దలపోసి జవం
బునఁ గొండ నొకఁడు పెకలిం,చెను; వీర్యముపొంగ నొక్క ♦చేతన్ బలిమిన్.

క. గురుశైలం బద్దానిన్, ధరియించి మహారవంబు ♦ దగునట్లుగ నా
ర్చి రయమునఁ ద్రిప్పె; మునుసం,గరమునననముచిన్ వధింపఁ♦గాఁ గ్రోధమునన్.

చ. కరమున వజ్రముం గొని యఖండపరాక్రమమొప్ప నిర్జరే
శ్వరుఁడు రయంబునం జనెడు♦చాడ్పునఁ జేత గిరిన్ ధరించి యా
తురమున నయ్యకంపనుని♦తో రణముం దగఁ జేయఁబోయె భూ
ధరశిఖరంబు నెత్తుకొని ♦ తన్నువధింపఁగ వచ్చుపావనిన్. ౧౯ 2085

చ. కనుఁగొని యాయకంపనుఁడు ♦ కార్ముకనాదము భీతిదంబుగాఁ
దనరఁగ దూరమందె గురు♦ధాత్రిధరాగ్రము నర్ధచంద్రబా
ణనికరముం గదున్ వయిచి ♦ నాశన మొందఁగఁ జేసె; నంబరం
బునను మహీధరాగ్రము రి♦పుప్రహితాంబకచూర్ణితాంగమై. ౧౯౪ 2086

క. ధరఁ బడుటం గని పావని, గురుకోపావేశమొందెఁ; ♦ గ్రోధము దర్పం
బురుగతిఁ బెనఁగొన గురుగిరి, కరణిం బొడవైన *యశ్వ♦కర్ణద్రుమమున్.

క. అనిలాత్మజుండు పెకలిం,చెను; నిట్లాతండు మద్ది♦చెట్టును గొనుచున్
బెనుస్కంధమ్ములు గల దా,నినిబట్టిన సంతసమున ♦ నిక్కి ముదమునన్.

తే. పక్కనన్ నవ్వుచున్ ద్రిప్పె ♦ బవరమందు;
హనుమ యంతటఁ గ్రుద్ధుఁడై ♦ యరుగుచుఁ దన

* అశ్వకర్ణద్రుమము—మద్దిచెట్టు.

యూరువుల వేగమున కట ♦ నున్న ద్రుమము
లవనిఁ బడఁ గాళ్లఁద్రొక్కుల్లి ♦ నవనిఁ బగుల. ౨౨ 2089

చ. అరులను జేరి ధీవిభవ ♦ మల్లి బలంబును గల్గునాతఁ డా
తరువున హస్తిసంతతిని ♦ దానిపయిందగువారి, స్యందనో
త్కరమును నందుఁ గ్రాలు రథి♦కవ్రజముల్ మఱియుల్ బదాతులన్
బోరిఁగొనెఁ; గ్రుద్ధసంయమని ♦ పోలిక నాతఁడు రాక్షసావళిన్. ౨౩౪ 2090

క. అనిమొనఁ జంపుచునుండం, గని యాతనిఁ జూచి యసుర♦కాండము పెనుభీ
తిని బాఱె; వీరుఁడగునా,దనుజుఁ డకంపనుఁడు పవన♦తనయున్ శూరున్.

క. దనుజభయావహుఁ గ్రోధం,బునఁ బైఁబడవచ్చువానిఁ ♦ బోలంగని సిం
హనినాదముఁ గావించెను, బెనుకోపం బడర; నంత ♦ వీర్యము పొంగన్. ౨౫

క. సునిశితతనుభేదనచణ, ఘనబాణచతుర్దశకముఁ ♦ గైకొనుచు నకం
పనుఁ డాగురువీర్యునిఁ బా,వని నొప్పించెను ధనుర్వి♦భవ మలరారన్. ౨౬

సీ. వీరుఁడా పావని ♦ వివిధబాణంబులు వర్షంబు తెఱఁగున ♦ వపువునందు
నాటఁగా వృక్షసం♦తతు లట్టి మొలిచినఁ గనఁబడు శిఖరీంద్ర♦కరణిఁ గానఁ
బడియెను; దీర్ఘకా♦యుఁడు మహావీర్యుండు ధైర్యశాలియునగు ♦ తపననూను
సచివుండు హనుమ యా♦శరముల తాఁకునఁ బూచినట్టి యశోక♦భూజ మట్టు

తే. లరుణవర్ణుండు పొగలేని ♦ యగ్నికరణి, విమలతేజుండునై యప్లు ♦ వెల్గి; వేగ
మశోకవృక్షంబుఁ బెకలించి ♦ నెఱిదనుజుని,శిరముపగులంగ మోఁదెను♦జిత్రరీతి.

చ. దనుజవరుం డకంపనుఁడు ♦ దారుణకోపము నొంది యామరు
త్తనయుఁడు దివ్యచిత్తుఁ డిటు ♦ ధాత్రిరుహంబునఁ దన్నుఁ గొట్ట ను
ర్విని బడి యప్పుడే యముని ♦ వీటికిఁ బోయెను; నిట్టు లాతఁ డా
యనిఁబడఁ గాంచి దానవులు ♦ నార్తిని దానవనాథు నెంచుచున్. ౩౦౪

క. క్షితి కంపంబున ద్రుమసం,తతులెల్లం గదలునటు వ్య♦థం బొందిరి; దు
ర్మతు లారాక్షసులు పరా,జితులై వనచరులు తఱుమఁ ♦ జెందినభీతిన్. ౩౧౪

ఆ. ఆయుధముల నెల్ల ♦ నందందె పడవైచి, పరుగువాఱి రాత్మ♦పత్తనమున;
కట్లుదనుజులపజ♦యమునొందితలవెండ్రు,కలొగి విరియఁబాఱఁ♦గఁదడఁబడుచు.

క. తనువులు స్వేదమయమ్ములు, గను జూపట్టంగ స్వీయ♦గౌరవ మెటకో
చన నూర్పులు విడుచుచుజవ,మునఁ బాఱిరి;మఱియువిజయ♦మునుబొందమికిన్.

తే. వగలఁ బొగులుచు మూఢులై ♦ తగఁ బరస్ప
రంబు బ్రహరించుకొనుచు భ♦యంబునఁ బలు
మాఱు వెనుకటిదిక్కును ♦ దేఱిచూచు
చును బురంబును జొచ్చిరి; ♦ దనుజు లట్లు. ౩౪ 2099

క. పురమున కరిగిన పిమ్మట, హరివీరులు ప్రబలులెల్ల ♦ నందొకచోటన్

సరిగాఁ జేరి మరుత్సుతుఁ, బరమవిధిన్ బూజసల్పి ♦ వఱలిరి పిదపన్. ౩౫
క. బలశాలి హనుమ చిత్తం, బలరఁగ మీసాయమున జ♦యం బది నాకుం
గలిగె నది వేఱుగా దను, పలుకులఁ దగినట్లు బదులు ♦ పలుకుచు వారిన్.
ఆ. గారవించె విజయ♦కలితు లావానరుల్, తమబలంబుకొలది ♦ నసురవైరి
చావు కేటపడఁగ ♦ సమధికనాదముల్, చేసి రాధ్వనులకు ♦ గాసిఁ జెందె. ౩౬
క. బలవంతులైన యాదనుజులు గూడఁ దపించి, రనిల♦సూనుఁ డసురులం
దలపడి చంపి భయంకరు, నలఘుపరాక్రముని రిపుగ♦ణాంతకు దనుజున్. ౩౭
క. అనిఁ జంపిన శ్రీవిష్ణువు, ననువున సేనాముఖంబు♦నందు సమదవై
రిని జంపి వీరశోభం, గని యెంతయు వెలయుచుండెఁ ♦ గడుఁ దేజమునన్. ౩౮
చ. అనిలతనూజు నంబరము♦నందు వసించిన దేవతల్ ముదం
బునఁ గొనియాడి; రంత రఘు♦పుంగవుఁ డాబలశాలి లక్ష్మణుం
డనఘుఁడు నావిభీషణుఁడు ♦ నర్కసుతుండును లోనుగాఁగ న
వ్వనచరు లందఱుం బొగడి ♦ వర్ధిలఁ జేసిరి గౌరవంబునన్. ౩౯ 2105

ఏఁబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౫౭ - వ సర్గము.

ప్రహస్తునియుద్ధము.

చ. అమరవిరోధినాథుఁడగు ♦ నాదశకంఠుఁ డకంపనుండు యు
ద్ధమున వధింపఁగాఁ బడుటఁ ♦ దా విని క్రోధము నొంది మోముదై
న్యము నిసుమంతఁ గాంచఁ దన♦యందలి ప్రీతి చెలంగ నున్న బు
ద్ధిమహితులైన మంత్రులను ♦ దెప్పునఁ జూచెను జింతనొందుచున్. ౧ 2106
క. దనుజేంద్రుఁ డంత నెమ్మన,మున క్షణకాలము విచార♦మున మగ్నముగాఁ
గను సచివులతో నాలో,చన సేసిన పిదప మంత్రి♦సంయుతుఁ డగుచున్. ౨
తే. పగటిపూర్వార్ధమున లేచి ♦ బలముల నెటు
వ్యూహములుగా నమర్చిరో ♦ యొప్పమీఱ
నావిధముఁ జూచుటకుఁ బురి♦యందుఁ గలయఁ
దిరిగె, నాతఁడు రక్షోవి♦సరము లెల్ల. ౩ 2108
క. తనురక్షింపఁగ నొప్పుచు, ఘనసేనావ్యూహనివహ♦కలితం బగుచున్
గనదురుపతాకలును ధ్వజ, వినిచయముల మిగులఁ గాంతి♦వెలయు నగరమున్.
మ. కని రక్షోవిభుఁ డంత వానరులు లం♦కాపత్తనం బెల్లఁ జ
క్కనిరీతుల్ దగ నావరించుటను బిం♦కం బొప్పఁగాఁ జూచి య
ప్పని కావంతయు నోర్వ కియ్య దిటులొ♦ప్పం జేయఁగా నౌనటం
చును సిద్ధాంతము సేయు వేళను బ్రహ♦స్తున్ యుద్ధవిద్యావిదున్. ౪ 2110

క. కని యిట్లను సంగరవిధ,మునఁ బండితుఁ డనఁగ నీవె ♦ ముఖ్యుఁడు లగుచున్
మనపగఱసేన లీపుర,మును నాకస్మికముగాఁగ ♦ ముట్టడినలుపన్. ౫ 2111
క. దానిన్ విడిపింపఁగ రిపు,సేనలు పీడింపుచుండఁ ♦ జెచ్చెఱ దానిన్
మానునటుసేయ యుద్ధము, మానిన నన్యగతి నాదు ♦ మదిఁ దోఁపదుసూ!.
క. నిను విడిచిన వేఱొకఁడి,పని దీర్చునటంచుఁ జెప్ప ♦ బాగానే; యీ
యనుపమకార్యభరంబున,కు నేను నాతమ్ముఁడైన ♦ కుంభశ్రవుఁడున్. ౭
తే. నాదు సేనాధిపతి వీవు ♦ నాతనూజుఁ
డైన యాయింద్రజిత్తు, మ♦హాబలుఁడగు
నానికుంభుఁడు తగుదుము ♦ గాని యొరులు
మోయఁగాఁ జాల రీభార♦మును దలంప. ౮ 2114
చ. కనుకని నీవు సైన్యములఁ ♦ గ్రన్ననఁ జేకొని నీదునాసతిం
గొని తిరుగంగ నాజ్ఞ యిడి ♦ కోఁతులు పెంపుననుండుచోటికిం
జని గెలుపొంది రాఁదగును; ♦ సంగర మీవటుఁ జేయనేల? చ
య్యన నని సేయుఁగా వెడలి♦నంతన చాలును గార్యసిద్ధియా. ౯ 2115
క. వనచరు లెంతయుఁ జపలులు, దనుజుల సింహధ్వనులనుఁ ♦ దారు వినినయం
తనె భీతిఁ బాఱి పోఁగల, రని సేయుఁగ శిక్షనొంద ♦ నట్టివనచరుల్. ౧౦ 2116
క. అనయంబుఁ జంచలాత్ములు, కనుకన్ హరినాదము విని ♦ కరులు నిలువఁజా
లనియట్లు నీదు సింహ,ధ్వనివిని సైరింప వారు ♦ తగ రించుకయున్. ౧౧ 2117
క. దనుజోత్తమా! ప్రహస్తా, వనచరబలు లిట్లు భీతిఁ ♦ బరుగిడ రాముం
డును లక్ష్మణుతోడం బ్రభు, తను మానుచుఁ ద్వద్వశంబు♦తాఁనొందుఁజుమీ.
[1]క. అనిమొన మనకుం గూడం, గనఁ గూడును హాని యట్లు♦గావున నద్దా
నిని జేయకుంటుకే మే,లని పల్కెద వేమొ బవర ♦ మాపితి మేనిన్. ౧౦౪
[2]. సీ. మనశత్రువులు యుద్ధ♦మును మానరటుగాన మనకు నవార్యవ♦లన మరణము
కలుగుట నిజము, సం♦గర మొనరించినఁ బంచత గల్గునో ♦ మించువిజయ
మే కల్గునో నిశ్చ♦యింప సాధ్యముగాదు కావున మరణంబు ♦ కల్గుట యన
సందేహమే, యిట్లు ♦ జన్య మొనర్పక మానినరిపులచే ♦ మనకు విగత
తే. సంశయంబుగఁ గల్గెడు ♦ చావుకంటె
నని నొనర్చినచో సంశ♦యముగఁ గల్గు
మృతియె శ్రేయము కాన న♦ట్లేని మాని
యుంటకన్న శ్రేయంబగు ♦ యుద్ధ మిపుడు. ౧౧ 2120

1 నను యుద్ధే ఇత్యాది వ్యాఖ్య కిదిపద్యమని తెలియఁదగు 2 అపస్సంశయిత్వా శ్రేయా నతు నిస్సంశయీకృతా-అనిమూ. ఈశ్లోకార్థభాగమునను వ్యాఖ్యాతలు వ్రాసినయర్థ మిట్లు నీసీసపద్యమునఁ జేర్పఁబడినదని గ్రహింపఁదగు.

క. ఈ నాయాశయమునకున్, దానవ! యనుకూలముగనొ ♦ తగఁ బ్రతికూలం
బై నెగడురీతిగనొ యొ,ద్దానిన్ మాకు హితమనుచుఁ ♦ దలఁచెదొ దానిన్.
ఆ. చెప్పు మదియె మాకు ♦ నెప్పుడు హితమగు,ననుచు రాక్షసేంద్రుఁ ♦ డలరిపలుకు
నాలకించి సుభట ♦ పాలకుఁ డా ప్రహ,స్తుండు చాల వేడ్క ♦ తోడ నవుడు. ౧౨
క. మును శుక్రుఁ డసురపతితోఁ, జనువొప్పం బల్కినట్టి ♦ సరణి దనుజవ
ర్యునిఁ గాంచి పలికె నిట్లని;, విను మో రాజేంద్ర మును వి ♦ భీషణముఖ్యుల్.
ఆ. న్యాయశాస్త్రనిపుణు ♦ లై యుంటవారితో మనముకొల్వుకూట ♦ మున నెయ్యావి
షయముఁ గూర్చి మిగులఁ ♦ జతురిమ నెంచినవారమాటనిది న ♦ వంబు గాదు.
తే. అంద లోకభంగిఁ గాక య ♦ న్యోన్యమతిని
రుద్ధముగఁ బల్కుచుండ స ♦ రుంతుదమగు
భావమును జూపి నీతమ్ముఁ ♦ డా విభీష
ణుఁడు వెడలి పోవునంత జ ♦ గడము గలిగె. ౧౩ 2125

చ. జనకజ నిచ్చుటే శుభము ♦ చాన నొసంగక యున్న సంగరం
బును గలుగంగఁ బోవునని ♦ మున్నె మనంబున నిశ్చయించితిన్
దనుజవిభూ! యదెట్లు మదిఁ ♦ దప్పదటంచును నెంచియుంటినో
మన మిట దానిఁ జూచితిమి; ♦ మస్కత మిప్పు డటుండ నీ ప్రభూ!. ౧౪ 2126
చ. సతతము భూషణాదుల నొ ♦ సంగుచు నిర్భరగౌరవైకసం
యుతమగు ప్రీతి సాంత్వనయు ♦ తోక్తిని బల్కుచు గారవింతు వీ
వతులితభంగి నన్ను; నిటు ♦ లాదృతిఁ గాంచిన నేను నీ ప్రియం
బు తటిని దేనినేఁ దమిని ♦ బొందుగఁ జేయక యుందువాఁడనే. ౧౫ 2127
చ. ధనమును నాదుజీవితము ♦ దారసుతాదులఁ బ్రీతిఁ గాచు న
ప్పనియును నాకు లేదది య ♦ భవ్యము దానవనాథ! చూడు మా
యనియును నగ్నికుండమున ♦ నస్మదసువ్రజమున్ హవిస్సు నీ
కును నయి వేల్చువాఁడ నిది ♦ గో ముదమొప్పఁగఁ బూన్కి మీఱఁగన్. ౧౬
చ. అని దనుజేంద్రుతోఁ బలికి ♦ యాభటనాయకుఁ డంత మ్రోలను
న్న నిఖలసైన్యనాయకుల ♦ నాదృతిఁ గాంచి వచించె; నిట్టు;లో
దనుజవరేణ్యులార! గురు ♦ దానవసైన్యముఁ బిల్వ నంపుఁడీ
యని మొన నిప్పు వజ్రసదృ ♦ శాస్మదనూనశిలీముఖంబులన్. ౧౭ 2129
*చ. వనచరులెల్లఁ జావఁ గపి ♦ వర్యుల మాంసమునెల్ల మాంసమే
తినుపతగంబు లాదృతిని ♦ దృప్తిగ మ్రింగి ముదంబుఁ బొందుగా;
కనెడు ప్రహస్తుపల్కులను ♦ నాభటనాయకు లాలకించి యిం
తని [illegible]చియింపరాని త్వర ♦ నాపురమున్ వెలరారువారలన్. ౧౮ 2130

* అద్యతృప్యంతు మాంసాదాః పక్షిణః కాననౌకసామ్-అనియూ. మాంసమే తినుపతగంబు లనునది మాంసాదాః పక్షిణః అనుదానికిఁ దెనుఁగని గ్రహింపఁదగు.

క. దనుజులలో* మేటులఁ జ,క్కనివిధమునఁ గూర్చి యుద్ధ♦కర్మంబున కో
యన్యన సంసిద్ధ మొనర్చిరి;, గన నవు డానగరమెల్లఁ ♦ గజయుతమువలెన్.

క. ఖరతరనానాయుధముల, ధరియించిన దనుజవీర♦తతిచే నిండెన్
దరుణమునం దప్పుడు క,ర్బురు లెల్లను వహ్నియందుఁ ♦ బూనిక మెఱయన్.

సీ. శాంతిహోమంబులఁ ♦ జక్కఁగాఁ జేయుటవలనను బ్రాహ్మణ♦వరుల గంధ
పుష్పాళిచే భక్తిఁ ♦ బూజించుటవలన నచ్చటిపవమానుఁ ♦ డాజ్యగంధ
సంయుక్తుఁడై పుష్ప♦సౌరభయుతుఁడయి వీచె నప్పుడు చాల♦విజయమంత్ర
వరముల మంత్రింపఁ♦బడిన నానావిధపుష్పహారముల ను♦బ్బున రణంబు

తే. సేయ నుద్ధతులయియున్న ♦ జృంభదసుర
వరులు కైకొని దాల్చిరి ♦ సురవిరోధు
లంతఁ గత్తళములఁ దాల్చి ♦ యతులచాప
ములను గరములఁబట్టి యు♦జ్జ్వలగతులను ౨౩ 2133

చ. జవమున వచ్చి రావణుని ♦ సన్నిధిఁ జేరి నమస్కరించి సై
న్యవిభుని నాప్రహస్తుని మ♦నంబుల నొప్పెడు భక్తిఁగొల్చి; రం
త విభునియాజ్ఞఁ గొంచు భట♦నాయకుఁ డప్పుడె భీమభేరికా
రవము నిగుడ్పఁజేసి రుచి♦రాజితశస్త్రము లొప్పుచుండఁగన్. ౨౪ 2134

తే. అతిమనోహరమై యొప్పు ♦ నరదమెక్కె
స్యందనం బది జవనాశ్వ♦సహితమగుచు
శక్తియుతుఁడైన సారథి ♦ చక్కఁదోల
జలదగర్జనతుల్యని♦స్వనము పొలయు. ౨౫ 2135

చ. సరసిజవైరిమూడ్కిఁ గడు♦సంతస మిచ్చుచు సూర్యరీతిఁ దే
జరిలుచు, నేమియుం జెనక♦సాధ్యముకాని ఫణిధ్వజంబుచేఁ
బరఁగుచు మంచికప్పునను ♦ భాసిలుచున్ వరచక్రముల్ తగన్
నిరుపమభర్మజాలక వి♦నిర్మితిఁ గమ్రమునై స్వకాంతులన్
ధరఁగలనన్యవస్తువులఁ ♦ దాఁ బరిహాసము సేయునట్టులై. ౨౬ 2136

క. తనరఁగ నారథవర్యం,బును నెక్కుచుఁ దమిని దనుజ♦భూపతి యాజ్ఞం
గొని పెనుసేనలు వెంటం, జనుదేరఁ బురంబునుండి ♦ నరగ వెడలెఁ దాన్.

క. భటనాథుఁ డిట్లు వెడలఁగఁ, బటుభేరీధ్వనులు వివిధ♦వాద్యధ్వనులుం
జటులతరశంఖరవములు, తటుకున ఘనగర్జనము వి♦ధంబునఁ బెలుచన్. ౨౭

+క. వననిధిఁ బొంగంజేసెడు, ననువున వినఁబడియె; భీక♦రాకారులు భీ
తిని నిచ్చరూపములు తగు,దనుజులు భయదారవముల ♦ దర్పముపొంగన్.

---

* పూరయ న్నివసాగరమ్-అనియూ.

తే. ఆప్రహస్తుఁడు ముందేగ ♦ నతనిఁగూడి
యరిగి; రాకుంభహనుఁడు న♦రాంతకుండు
నవ్విధమున మహానాదుఁ ♦ డానమున్న
తుఁడు నను ప్రహస్తముఖ్యమం♦త్రులు నలువురు. ౩౧౪ 2140

క. అతనిం బరివేష్టించుచు, జతనంబున నరిగి; రంత ♦ సద్భటనాథుం
డతిజవమున వ్యూహంబుగఁ, గృతిసేయంబడిన బల ము♦కించిన్నతమై. ౩౨

క. కరియూథనికాశంబై, యరిభయదం బగుచు నుండ ♦ నాసైన్యముతోఁ
బరమముదంబునఁ దూరువు,నరణికిఁ వెడలెను; భటౌఘ♦సత్తముఁ డంతన్.

చ. జలనిధిపూర మట్టుగ నె♦సంగెడు తద్బలమెల్ల వెంటరాఁ
బ్రళయమునందుఁ దీవ్రగతి ♦ భాసిలు నాయమురీతిఁ జయ్యనన్
వెలలెను; నాప్రహస్తుఁడును ♦ వీరనిశాచరు లేగుచుండి యి
మ్ముల నొనరించునాధ్వనికి ♦ భూతము లప్పురినున్న వన్నియున్. ౩౩౪ 2143

తే. వికృతరవమున నఱచెను; ♦ వితతరక్త, పలలభోజనములయిన ♦ పక్షులెల్ల
నపగతాభ్రనభోమార్గ ♦ మందుఁ జేరి, స్యందనమునకు నపసవ్య♦సరణిఁదిరిగె.

క. అనలజ్వాలల నుమియుచు, వినఁగ భయంకరముగాఁగ ♦ వితతంబుగఁ గూ
సెను నక్కలు మఱివ్యోమం,బునుండియుల్కాసమూహ♦ములువడిఁబడియెన్.

క. పరుషముగ వీచె వాయువు, పరస్పరము ఖేటము లొగి ♦ బవరముచేయం
దవ్వరపడుచు వెలుఁగకుండెను, ఖరగర్జనములను మేఘ♦గణములు మిగులన్.

క. ఒనరుచుచు నతనిదౌ స్యం,దనముపయిన్ నల్ల గురిసి ♦ తత్సైన్యముముం
దు నరుగువారిం దడిపెను, గనుచుండఁగ గ్రద్దయొకఁడు ♦ కడుఁ బూనికమై.

తే. అతనిధ్వజమూర్ధమున దక్షి♦ణాభిముఖము
గాఁగ వ్రాలుచు, రెండుప♦క్షముల వదన
మునఁ దగం గీఱుకొనుచు ని♦ల్చెను బ్రహస్త
వదనకాంతులు మాసెను ♦ బక్షిఁ గనుట. ౩౮ 2148

క. తురగములం దోలుటలోఁ, గరము చమత్కృతిని ధరణిఁ ♦ గనుసారథి యా
యురదముఁ దోలుచు సంగర,ధరిత్రిఁ బలుసార్లు చొచ్చి ♦ తగినవిధమునన్.

ఆ. రథము గడుపునేర్పు ♦ రంజిల్లువాఁడయ్యు, నపుడు పోవుచుండ ♦ నతనిహస్త
తలమునుండి పడియెఁ♦దటుకున మునికోలః, బయలువెడలుతఱిని♦భటవిభునకు.

సీ. వసువులకును దుర్ల♦భమయి భాసురమగుముఖకాంతి యొకక్షణం♦బున నశింప
నాప్రహస్తుఁడు వివ♦ర్ణాంగుఁడై సర్గతోత్సాహుఁడయ్యెను, సమ♦స్థలమునందె
యతనిఘోటకములు ♦ గతితప్పి తొట్రిలఁబడియె విస్తృతబల♦పౌరుషములఁ
బఖ్యాతిఁగాంచిన♦భటనాయకుఁడు ప్రహస్తుఁడుయుద్ధమొనరింప♦వెడలిరాఁగఁ

తే. గాంచి నానాయుధముల ధ♦రించి ప్లవగ
బలము లనిసేయుసిద్ధమై ♦ నిలిచె; నంత
వనచరులు సాల్వయుధములకై ♦ ఘనతరువులఁ
బెనుశిలలఁబట్టి లాగుట ♦ వితతరీతి. ౪౩ 2151

క. గురుతరమై తుములధ్వని, పరఁగెఁ; రాక్షసులు మిగుల ♦ భయదంబుగ సం
గరరంగమునం దార్వఁగ, హరివీరులు బొబ్బలిడఁగ ♦ నాయుధు దెగలుఁ. ౪౪

క. ప్రమదమ్ముగ నుండెను; వే,గము గల్గి సముద్ధులగుచుఁ ♦ గలహమునఁ బరుఁ
సమయము దొరకినఁ జంపం,గ నుదిఁబరస్పరముమిగులఁ♦గాంక్షఁ జెలఁగుచుఁ.

క. ఒండొరులను బిలచుచు ను,ద్దండభుజావిక్రమముల ♦ దైవాతెడు నా
చండాసురవానరుల యు,ఖండధ్వని మిగుల రేఁగి ♦ కడువ్యాపించెఁ. ౪౬

చ. కుమతి ప్రహస్తుఁడంతఁ దన♦కోర్కి జయింపఁగ నుండ వానరేం
ద్రమహితసేనఁ గూర్చి చని ♦ తాన్మృతి నొందఁగఁ గోరి యుగ్రహో
త్రము శలభంబు చొచ్చెడువి♦ధంబునఁ బైఁబడి వేగ మొప్ప యు
ద్ధమునకు వచ్చునాభటవి♦తానముఁ జొచ్చె నదృష్టహీనతఁ. ౪౭ 2155

ఏఁబదియేడవ సర్గము సంపూర్ణము

---

౫౮ - వ సర్గము.

నీలుఁడు ప్రహస్తునిఁ బొలియించుట

క. [1]తరువాత నరిందముఁడగు, సరసిజబాంధవకులుఁడు ♦ జన్యములకు భీ
కరవిక్రముఁడు ప్రహస్తుం, డరుదెంచుట హితులవలన ♦ నాత్మఁ దెలియుటఁ.

మ. బలవంతుండగు వైరిసం గనుటచేఁ ♦ బల్మాఱు వక్త్రంబునం
దెల నవ్వొప్ప విభీషణుం గనుచు ని♦ట్లీరీతి దీర్ఘాకృతిఁ
బలవీర్యంబులఁ బొల్చువాఁడనుచుఁ దోఁ♦పఁ జేయు వీఁడెవ్వఁడో
తెలియం జెప్పు మహాబలాన్వితుని నో♦ధీమద్వరా! [2]దోర్వరా!. ౨ 2157

చ. అనఁగ విభీషణుండు మను♦జాధిపువాక్కులు నాలకించి యి
ట్లనియెను; రాక్షసుం డితఁ డ♦హార్యబలుండగు రాక్షసేంద్రుసై
న్యనిచయనాయకుండగు ప్ర♦హస్తుఁడు లంకఁ జెలంగుసేనయం

---

1 తతః ప్రహస్తం నిర్యాంతం దృష్ట్వా భీమపరాక్రమమ్. ఉవాచ సస్మితం రామో విభీషణ మరిందమః-అనియూ. ప్రహస్తః పూర్వద్వారా న్నిర్గతః, రామస్తూత్తరద్వారి తిష్ఠతిస్మ, కథమస్యానేకయోజనస్థస్య సాక్షాత్కారః ఉచ్యతే,అస్తుచనేన ప్రత్యక్షతుల్యేన-అనివ్యాఖ్య.దీనినను సరించియే హితులవలన నాత్మఁ దెలియుటఁ-అని చెప్పఁబడినదని యొఱింగి మన్నింపవలయు. 2 దోర్వరా=మహాభుజుఁడా యని యర్థము.

దు నితనిచెంతనుండుఁ జుము ♦ తోరపు వేడ్కఁ ద్వితీయభాగ మీ
దనుజుఁడు దోర్బలాఢ్యుఁడు ని♦తాంతము నస్త్రవిదుండు శూరుఁడుఁ. ౩౫

సీ. విక్రమంబునఁ జాల♦విఖ్యాతిఁ గనినవాఁ డనియెను; మిగుల బ♦లాఢ్యమగుచు
నధికరోషము మదు♦లందు మిక్కిలిగాఁగ నా ప్రహస్తునిఁ గాంచి♦యార్చుచున్న
యా వానరబలంబు ♦ లతిభయంకరరూపుఁ డతిభీమవిక్రముఁ ♦ డతితరాంగుఁ
డునగు నా భటనాథుఁ♦డు పెనుసైన్యముఁగూడియార్చుచు రాఁగ నె;♦నంతజయ
గాంక్షించి వానర♦గణములపైఁబడుచున్న రాక్షసు లప్పు ♦ డొప్పుమీఱ [ముఁ

తే. *దాల్చియున్న ఖడ్గంబు లు♦దారశక్తు
లష్టిబాణశూలంబులు ♦ నష్టి ముసల
గదలుఁ బరిఘంబులుం బ్రాస♦గణము బహువి
ధంబులైన పరశ్వధ♦ధనువులెల్ల. ౭౫ 2159

క. తనరారుచుండె నెంతయు;, వనచరవర్యులును యుద్ధ♦వాంఛలఁ బుష్పిం
చినతరువుల దీర్ఘములగు, పెనుశిలలను జుట్టుకొనుచుఁ ♦ బ్రీతిచెలంగన్. ౮౫

క. అని నిల్చిరట్లు వానర, దనుజులు పెక్కండ్రు పృథుల♦దర్పంబున మై
కొనువాంఛఁ బరస్పరమును, ఘనశరపాషాణవృష్టిఁ ♦ గల్పించు చొగిన్. ౯౫

క. పెనఁగుచునుండంగా న, య్యని ఘోరతరంబుగాఁగ ♦ నటఁ జూపట్టెన్;
దనుజులు పెక్కుగు యుద్ధం, బున వానరయూథపతులఁ ♦ బొలియించిరొగిన్.

క. వనచరులను బౌరుషమున, దనుజులఁ బెక్కండ్ర యముని♦దర్శనమునకున్
బనిచిరి; రాక్షసులంతట, వనచరులం దాఁకి బలము ♦ వర్ధిలుచుండన్. ౧౧

సీ. శూలంబులం గ్రుమ్మి ♦ సొరిదిఁ గొందఱఁ జంపి రింకను గొందఱ♦నేచి చక్ర
ముల వధించిరి కీశ♦ముఖ్యులఁ గొందఱఁ బరిఘంబులం బూని♦మరణమొందఁ
జేసిరి కొందఱ ♦ ఛేదించిరి పరశ్వథంబులఁ గొంద ఱు♦ద్దామశూల
ముఖసాధనంబుల ♦ మోములు పగులంగ నసువులఁ బాసిరి ♦ వెస ధరణిని
గొందఱు వనచరుల్ ♦ గూలిరి; కొందఱు శరముల రశ్ముల♦చంద మొప్పఁ

ఆ. దనువులందుఁ బెనఁగ ♦ దారుణరీతిగ, ఛిన్నహృదయులగుచుఁ ♦ జెన్నుమాని
చచ్చి రింకఁగొంద ♦ ఱుచ్చఖడ్గముల ద్వి,ధాకృతాంగులగుచు♦ధరణిఁ బడిరి.

క. వనచరు లింకంగొందఱు, దనుజులు పార్శ్వముల రెంట ♦ దారుణశూలా
ళిని జీల్వ మరణమొందిరి;, వనచరు లతికోపులగుచు ♦ బాహుబలములన్.

క. నలుఁగడలం దిరుగుచు దను,జులఁ బ్రోగుగఁజేసి యార్చి ♦ క్షోణీజతతిన్
బలుకొండశిఖరములచే, నిలఁ గూల్చిరి మోఁదిమోఁది ♦ యేచినపూన్కిన్.

తే. వజ్రములరీతిఁ దాఁకు ని♦ర్భరకరములఁ
గరతలంబులఁ బిడికిళ్లఁ ♦ గడఁగి పొడువఁ

* ఖడ్గశక్త్యష్టిబాణాశ్చ-అనియూ. అష్టియనునది యొకానొక యాయుధము.

బలితదశనేత్రులయి యు♦ద్ధతదనుజులు
నోట నల్లను గ్రక్కుచు ♦ నొచ్చినొచ్చి. ౧౬ 2167

క. ధరణిఁ బడి; రంత నాసం,గరమునఁ గపిదనుజులెల్లఁ ♦ గడునొచ్చిన యా
తరుణమున నార్తరవములఁ, గరము జయంబార సింహ♦గర్జనములనున్. ౧౭

క. ఒనరించుచుండి రయ్యా, ధ్వనులెల్లం దుములములుగ♦ధరణిఁ బరఁగె; నా
దనుజులు కపులును గోపం,బున నిక్కుచు ఘోరసమర♦మున నేర్పుతగన్.

క. కనులం ద్రిప్పుచు భయమును, గన కతికోపులయి యుద్ధ♦కార్యంబులఁ దా
రొనరిచి; రంత నరాంతక, దనుజుండును గుంభహనుఁడు ♦ దర్పము పొంగన్.

తే. నైజదర్పముగల మహా♦నాదుఁ డాన
మున్నతుండు ననందగు ♦ చున్నవీరు
లాప్రహస్తునిమంత్రు, లా ♦ హరిబలములఁ
జంపి రెంతయుఁ బూన్కి ని♦ష్కరుణులగుచు. ౧౯ 2171

చ. నలువురు వారు వేగము ఘ♦నంబగు దర్పముపొంగఁ దాఁకుచున్
విలయము వానరావళికి ♦ వే సమకూర్చుచు నొప్పియుంట ని
మ్ముల ద్వివిదుండు గాంచి బల♦మున్ గరువంబును భీషణంబుగా
వెలయ నరాంతకాఖ్యుఁ డగు ♦ వీరుని నొక్కని దాఁకి యుద్ధతిన్. ౨౦ 2172

క. ధరశిఖరంబున మోఁదుచు, మరణము బొందించె; రిపువి♦మర్దనచణుఁడై
కరలాఘవమున మెఱసెడు, హరిపతి దుర్ముఖుఁడు గొప్ప ♦ యవనీరుహమున్.

క. కరములఁ బెకల్చి మార్కొని, సురవైరిసమున్నతుఁడును ♦ శూరుని జముమం
దిరమున కనిపెను; దేజ,స్స్ఫురితుఁడు వేగమునసలరు ♦ శూరుఁడుఘనుఁడున్.

క. వనచరతల్లజుఁడును నా, వనధిగభీరుండు జాంబ♦వంతుఁడు కోపం
బున రేఁగి మహానాదుని, ఘనవక్షముఁ బెద్దశిలను ♦ గరము పగుల్చెన్. ౨౩

క. తారుం డంతట గురుధర,ణీరుహమునఁ గుంభహనుల ♦ నిర్భరబలు దు
ర్వారబలున్ మార్కొని శిర, మారసి మోఁదంగ నని గ♦తాసుం డయ్యెన్.

చ. అరదముమీఁదనుండిన ప్ర♦హస్తుఁడు తద్విధమెల్లఁ గాంచి స
త్వరముగఁ జాపవర్యమును ♦ దాల్చి యనూయను వానరాళితోఁ
గరము దురం బొనర్చె నతి♦గాఢముగా; బలయుగ్మమందు నొ
క్కరిపయి నొక్కరుండు వడి♦గాఁబడి మార్కొని పోరుచుండఁగన్. ౨౪ 2177

క. ఆవర్తమువలెఁ గన్పడు, నావరయుద్ధంబునందు ♦ నారయ నిది యిం
తౌ వర్ణింపఁగ ననఁగా, నేవిధమునఁ దగని కడలి ♦ యేపుమెఱయఁగన్. ౨౫

క. ఉప్పొంగునపుడు కల్గెడు, చప్పుడువలె నిస్వనంబు ♦ సైన్యయుగమునం
దప్పుడు గల్గెఁ బ్రహస్తుం, డుప్పతిలెడు కౌతుకమున ♦ నొప్పుచు నంతన్. ౨౬

చ. అనిమొనఁ బంక్తితుండగుట ♦ నాకదనంబునఁ గ్రోధమూర్తియై
వనచరులం గఠోరశర♦వర్షమునన్ వడిముంచి నొంచె; నా
దనుజకపీంద్ర దేహములు ♦ దారుణరీతిని సంగరాంగణం
బునఁ బడియుండఁ గొండలస♦మూహము గూలినయట్లు లొప్పె మే
దిని యది భీతి నియ్యెఁదగి ♦ తీవ్రగతిన్ రుధిరంబు గ్రమ్మఁగాన్. ౨౮ 2180

తే. కన వసంతమునందుఁ బూ♦చినపలాశ
తరుసమాక్రాంతధరణినాఁ ♦ దనరె నద్ది;
మఱియు నాయుద్ధభూమియు ♦ మహితనదివి
ధమునఁ గానంగనయ్యె న♦త్తరుణమందు. ౨౯ 2181

సీ. హతవీరవరశరీ♦రాళులు తీరముల్ భగ్నాయుధములు తీ♦వ్రగతి విఱిగి
పడినవృక్షంబులు; ♦ పాఱెడురక్తంబుకలుషతోయము యక్కృ♦త్తులును బ్లీహ
ములు మహాపంకముల్ ♦పలువిధంబులుగ నందందునుబడియున్న♦యట్టిప్రేఁగు
లరయ శైవలములు ♦ హతములై పైకినిఁ దేలెడునంగమ్ము ♦ లిటునటు చలి
తే. యించుశిరములు మత్స్యమ్ము ♦ లెల్లవ్రేళ్లు
శాద్వలంబులు, గ్రద్ద లం♦చగమి, కంక
పక్షులే సారసవిహంగ♦పటలి, మేద
సు ఘనఫేనంబు గననది ♦ చోద్యమయ్యె. ౩౦ 2182

క. అనిమొనఁ దాడితులై నిస్వనముల నొనరించువారి ♦ చప్పుడులే భీ
తిని బుట్టఁజేయు ధ్వనులా, పెనునది యనుజలధి కేగుఁ ♦ బెంపెసలారన్. ౩౧

క. కాపురుషదుస్తరంబుగఁ, జూపట్టెడు నదిని సుభట♦శూరులవు డటన్
వ్యాపింపఁజేసి; రసురులు, నేపునఁదగు కపులు వృష్టి ♦ యేసినపిగపన్. ౩౨

తే. హంససారససేవిత ♦ మైన యేటి, నతిజవంబున దాఁటెడు ♦ నట్లు దుస్త
రమగు యుద్ధమహానది ♦ సుమతదాఁటి;, రంత నాభటవీరు ♦లత్యగ్రహమున.

క. సరసీరుహరజములచే, నరుణంబగు కొలను దాఁటి ♦ యరుణతనువులం
గరులు గనసైన చాడ్పున, హరిదనుజులు యుద్ధభూమి ♦ యనుశైవలినిన్ ౩౩

క. తరియించి యరుణదేహోత్కరముల రాజిల్లి; రంతఁ ♦ గనలి ప్రహస్తుం
డరదమునుండి బాణోత్కరమును విడుచుచును వేగ ♦ కపులను బూన్కిన్.

తే. కసి మసంగుచునుండంగఁ ♦ గాంచె నీలుఁ;
డాభ టేశ్వరుఁడైన ప్ర♦హస్తుఁ డంతఁ
జెలఁగుచున్నట్టి వాయు వి♦ మ్ముల ఘనాభ్ర
పటలిపైఁ బల్మిమీఱఁగఁ ♦ బడువిధమున. ౩౪ 2183

క. తనపైకివచ్చు నీలుం, గని; సూర్యప్రభలవెల్గు ♦ కమ్రరథముతోఁ
జనియెను నాతనిమార్కొని, యనిసేయఁగ నతిజవమున ♦ నతిశౌర్యమునన్.

క. విలుకాండ్ర మేటియై తగు, బలాధిపతి యంతఁ గడఁది♦బవరంబున నా
బలువింటి లాగు పటుశర,ముల ముంచెను నీలు; బాణ♦ము లవి బుజువులై.

క. చాలఁగఁ గోపించిన పెను, వ్యాళంబులఁ బోలి పటుజ♦వంబున నరిగా
నీలుని దాఁకి మహోద్ధతి, నేలం దగఁ జొచ్చె మేన♦ నిల్వక యంతన్. ౩౮

చ. ఘనతరవీర్యశాలి కపి♦కాంతుఁడు నీలుఁడు వీతిహోత్రుఁడో
యనునటు మండుచున్నవిశి♦ఖావళి తాఁకిన నాగ్రహించి చ
య్యన నొకవృక్షముం బెఱికి♦ యట్టి తనున్ వధియింపవచ్చు నా
దనుజుని దుష్ప్రధర్షుని ని♦తాంతబలంబునఁ గొట్టె నుద్ధతిన్. ౩౯ 2192

క. దనుజేంద్రుఁ డాప్రహస్తుఁడు, వనచరపతిసంప్రయుక్త♦వరతరుహతుఁడై
మనమునఁ గోపంబందుచు, నినదం బెసఁగంగఁ బ్లవగ♦నికరేశ్వరుపై. ౪౦ 2193

క. శరవర్షము గురియించెను;, నరుచరవీరుండు ప్రబల♦దర్పుఁడు నీలుం
డరివైచు ఘోరబాణో,త్కరమును వారింప శక్తి♦గల్గమి నంతన్. ౪౧ 2194

క. కనుయుగము మూసికొని యో,ర్వనుండెను; వృషభరాజు♦పూనిక వేగం
బున వచ్చి గగ్గు శరకృతు,వున నొప్పెడు వృష్టినోర్చు♦ పోలికమెఱయన్.

క. దనుజప్రహితదురాసద, ఘనశరభయకృత్సువృష్టిఁ♦ గనులఁ దెఱవ కొ
య్యన నోర్చియుండె; నీలుం, డనుపమబలుఁ డొట నోర్వ♦ కాశరహతికిన్.

చ. మనమునఁ గోపమూని యొక♦త్సారుహావర్యముచే మనోజవం
బునఁ బరుగెత్తి నా దనుజ♦పుంగవుగుఱ్ఱములన్ వధించె; నం
త నతఁడు భూరిబాహుబల♦దర్పసమగ్రుఁడు గాన వేగమా
దనుజునిచాప ముద్ధతిని♦ దాఁగొని రెండుగఁ ద్రుంచివైచుచున్. ౪౪ 2197

తే. సింహనాదంబుఁ బల్కుఱు♦ సేసె; నంత
దనుజసేనాధిపతి తన♦ధనువు విఱుగ
దారుణంబగు ముసలాయు♦ధమును దాల్చి
యరదముననుండి దుమికె న♦త్యాగ్రహమున. ౪౫ 2198

*సీ. వేగంబునం దగి♦ విపులబలంబున సింహశార్దూలముల్♦ చెలఁగునట్లు
సింహశార్దూలవి♦చేష్టితంబుల నొప్పి విక్రాంతసంతత♦విజయులగుచు
నని వెనుదీయక♦ యమరేంద్రవృత్రాసురాభులై వీరులై♦ యలరుచున్న
బలపతు లిర్వురుఁ♦ బలువిధంబుల జాతవైరులై రక్తము♦ వాఱిగాఁగ

తే. నవయవంబులఁ దడుపంగ♦ నట్టియుత్త
కరుల పోలిక మార్కొని♦ కఠినదంష్ట్ర
లను గడుం గాయములుపడఁ♦గను బలుమఱు
నొరయుచుం గీర్తిఁ బొందెదు♦ నూహలొప్ప. ౪౬ 2199

* సింహశార్దూలసదృశౌ సింహశార్దూలచేష్టితౌ - అనిమూ.

క. తలపడి పోరుచునుండిరి;, బలమున నుద్యుక్తుఁ డగుచు ♦ బవరమ్మున ని
మ్ముల నాదనుజోత్తముఁడు ఘు,సలమును గొని కపిలలాట♦సరణి నడంచెన్.

క. దానన్ స్రవించె రక్తము, వానరవరుఁ డంత రక్త♦పర్షప్లుతమై
మేను తగంగాఁ గోపముఁ, బూని మహాతరువుఁ గైని♦బూని బలమునన్. ౯౦

క. అరివక్షంబున వైచెను;, సురవైరియు నరకుగొనక ♦ శూరత నాభీ
కరముసలంబునుగొని యా, హరివీరునిపైకిఁ బాఱె ♦ నధికబలమునన్. ౯౧౪

*క. తరువాత మహావేగుఁడు, హరివీరుఁడు నీలుఁ డుగ్ర♦మగు వేగమునన్
బరుగెత్తివచ్చి వధియిం,చురతిం దగు నాప్రహస్తు ♦ శూరునిఁ గనుచున్. ౯౨

క. పెనుశిల నొకదానిం గొని,యెను;మఱియును యుద్ధకాంక్ష♦యెంతయుఁ దగ నే
పున ముసలంబును గైకొని, యనిచేయుచుఁ దన్నుఁ జంప ♦ నరుదెంచు నరిన్.

క. కని వేగమ యాపెనుశిల, దనుజుని తలపైనవైచె; ♦ దర్పసముగ్రుం
డును భటపతియా నీలుం, డనూనగతి వైవఁ బడుచు ♦ మా శిలయదియున్.

క. తలపైనఁ బడఁగ దానం, దల యప్పుడు శకలములుగ ♦ దారుణరీతిన్
గలిగించుచుఁ బగిలెను; నా,బలనాయకుఁ డంతఁ గాంచె♦బలములు చెలఁగన్.

తే. ఇంద్రియంబులు నశియింప ♦ నిల గతాసు
వగుచు విచ్ఛిన్నమూలము♦హాద్రుమంబు
పగిది వేగము గూలెను; ♦ భగ్నమయిన
యాప్రహస్తునితలనుండి ♦ యుత్తటిఁ గడు. ౯౩౪ 2207

క. తనువుననుండియుఁ బర్వత,మునుండి నిర్ఝరము తీవ్ర♦ముగఁ బాఱెడుభం
గిని రక్తము పాఱెను; నా,వనచరపతి యాప్రహస్తు ♦ నధియింపంగన్. ౯౬౪

క. వనచరులు చూచుచుండిరి, దనుజవిభూత్తమునిసేన ♦ తత్పూర్వము చూ
డనురాక యప్రకంప్యం, బునునయి యుండియును మోద♦మును వీడి కదున్.

[1]క. పురమునకుం జనఁ దిరిగెను;, సురరిపువీరోత్తముఁడు ♦ క్షోణింబడఁగాఁ
ద్వారగా నీ రనకట్టకు, నరిగి తగం దాఁకి నిల్వ ♦ కవుడె కలఁగుచున్. ౯౮

క. వెనుకకు మరలువిధంబున, దనుజులు వారెల్ల నిల్వఁ♦దగు శక్తియె లే
మిని బాఱి;రిట్టు లావా,హినిపతి హతుఁ డౌట సుభటు ♦ లెంతయు నార్తిన్.

తే. ఉద్యమంబులఁ బాసి మ♦హోగ్రశక్తి
సలరుదానవపతిచెంత ♦ కరిగి పలుకఁ
జాల కప్పుడు మూఁగల♦చంద మొప్ప
నుండి [2]తీవ్రశుగబ్ధిని ♦ నోగి మునింగి. ౯౯౪ 2212

* తముగ్రవేగం సంరబ్ధ మాపతంతం మహాకపిః, తత స్సంప్రేక్ష్య జగ్రాహ మహావేగో మహాశిలామ్-అనిమూ. 1 సేతుబంధం సమాసాద్య విశీర్ణం సలిలం యథా-అనిమూ. 2 తీవ్రశుగబ్ధిని= శుక్+అబ్ధి-శోకసాగర మనియర్థము.

క. విరహితసంజ్ఞులవలె నుం,డిరి; యంతట కపివిభుండు ♦ నీలుఁడు జయముం
గరముం గొన్నమహాబలుఁ, డరాతివిధ్వంసనంబు ♦ నవ్విధిఁ జేయున్. ౬౦½

క. వనచరవర్యులు తమి న,ప్పనికయి వినుతింప మిగులఁ ♦ బ్రమదంబున నా
మనుజవిభూత్తములం గనఁ, జని వారలచెంతనుండె ♦ సఫలాత్ముండై.

ఏఁబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౫౯ - వ సర్గము.

రావణుని ప్రథమయుద్ధము.

చ. [1]వనచరసైన్యనాయకుఁడు ♦ బాహుబలంబుమెయిం బ్రహస్తునిన్
దనుజభటాధిపుం గలనఁ ♦ దాఁ బొలియించి చెలంగ భీమసా
ధనములఁ దాల్చి యంబుధివి♦ధంబున వేగమునం జెలంగు నా
దనుజమహేంద్రుసైన్యము వి♦తాకున లంకకుఁ బాఱె నార్తిమై. ౧ 2215

సీ. దనుజవీరులు చని ♦ తమపతికిం బ్రహస్తుఁడు వాహినీపతి♦క్షోణిఁ బడుట
నీలునిచే నని ♦ సోలుగుఁ జెప్పంగ వారలపల్కులు ♦ వరుసవినుచు
[2]బలవంతులౌ శత్రు♦వుల నాశ్రయించుట విధియయ్యెఁ గాలుని♦వీటికరుగఁ
దగుతఱి గావున ♦ దారుణకోపంబుఁ బూనె; నారావణుఁ ♦ డానిలింప

తే. పతిసమానుఁడు సేనాధి♦పతి హతుఁడగు
టను గదున్ విని శోకంబు♦నను మునింగి
యంతఁ గోపాన్వితస్వాంత ♦ మమరఁ జెంత
నలరు రాక్షసభటనాయ♦కులను గాంచి. ౨½ 2216

క. సురపతి సురభటవీరులఁ, బరికించి వచించుమాడ్కిఁ ♦ బలికెన్; మనకుం
బరుఁడగు రామునిపట్లను, దర్పకయుపేక్షఁ బూన♦వచ్చునె చెపుఁడీ. ౩½

క. శతమఖుబలముం గూడిన, జతనంబునఁ జెండఁజాలు ♦ శౌర్యమహితు నా
దితిజచమూపుఁ బ్రహస్తుని, మతంగజభటాన్వితముగ ♦ మ్రందించి రనిన్.

క. కనుకన్ వనచరులని త,క్కినవారి నుపేక్షచేతఁ ♦ గ్రిందుపఱుపకుం
డనుగూడ, దింక నేనో, మనమున నోర్వంగఁజాల ♦ మాత్సురకడిమిన్. ౪

క. వెనుక స్మందుం జూడక, చని వైరులఁ జంపుచున్ వి♦జయముం గొనఁగా
ననికిం బోయెద నల్పులు, ఘనబలులం జంపుచుంద్రు ♦ గానఁ దలంపన్. ౫

---

1 గతసర్గాంతమునఁ జెప్పఁబడిన విషయమే మరల నిటఁ జెప్పఁబడినది. ఇదిప్రాచీనులగు మహాకవుల యాచార మని యెఱుంగవలయు ఇట్లు చెప్పుట నిరర్థకము మాత్రము గాదు. ప్రకృత కథాబీజభూతము గాన నిది పునరుక్తి గాదని గ్రహించుట సహజము 2 ఇది వ్యాఖ్యాభిప్రాయమునకుఁ దెనుఁగు

తే. సంగరక్షోణి యెంతొ యాశ్చర్యకరము
గాఁ గనంబడుచున్న; దీ కాలమందె
దావదహనుండు జ్వాలల తతి వనంబుఁ
గాల్చురీతిని నా బాణగణముచేత. ౫ 2221

క. రాముని లక్ష్మణుఁ గిశ, స్తోమంబును గాల్చువాఁడ [క్షోణికి నిపుడే
భీమంబగుకపిరక్తము, చే మానుగఁ దృప్తిఁ గూర్తుఁ జిత్త మలరఁగన్.]

క. అని పలికి యింద్రరిపు వా, దనుజేశుఁడు దహనుమాడ్కి నద్దయుఁ గాంతిన్
గననై హయరాజాన్విత, మునునయి భూషణవితానములను మెఱయుచున్.

క. తనయంతనె గ్రాలెడుస్యం, దన మారోహించి యిట్లు దానవనాథుం
డనుచరయుతుఁడై చనుచుం, డినతతి ఘనశంఖభేరినినదమ్ము లొగిన్. ౭

ఆ. పణవముఖములైన పటువాద్యరవములు
భుజము లప్పళింపఁ బుట్టుధ్వనులు
సింహనాదములును జెలఁగుపుణ్యస్తుతు
లలరఁ జేయఁ జనియె ననికి నపుడు. ౮ 2225

చ. దనుజవిభూత్తముండు గిరితల్లజముల్ వలె గట్టివాచు మే
ఘనిచయమట్లు నీలములుగాఁ దగురూపములొప్ప, నిప్పులో
యనఁదగు నేత్రము ల్వెలయ నార్చుచు నొప్పెడు రాక్షసోత్తముల్
తనుగొలువంగ భూతపవితానయు తేశ్వరురీతి రాజిలెన్. ౯ 2226

మ. గురుతేజుండగు రావణాసురుఁడు కోపోత్కల్మిఁ ఱ శీఘ్రంబుగాఁ
బురము న్వెల్వడి యుగ్రసింధుజలదవ్యూహంబునుం బోలె సు
ద్ధురనిస్స్వనము గల్గి *వృక్షగిరులం దోరంబుగాఁ జేతులం
బరమాహ్లాదము మీఱఁ దాల్చి యనికిం బైకొన్న వి త్తంబులం
గరముం బొల్చెడు నాకపీంద్రబలముం గాంచెన్ మహోగ్రంబుగన్. ౧౦

చ. అని నొనరించునుత్సుకము నంది ఫణీంద్రసమానబాహువై
తనరురఘూత్తముండు సిరి తద్దయునొప్పఁగ సంగరక్షపై
న్యనికరవేష్టితుండగుచు నారయఁగా నతిరూక్షమాచు వ
చ్చునిఖిలదేవతారిపులస్తోమముఁ గాంచి యొసంగువేడుకన్. ౧౧ 2228

తే. శస్త్రధారులమేటియై సకలవీర, తారతమ్యవిదుండయి తనరుసహ్వ
భీషణుని గాంచి యిట్లనె; వివిధచిత్ర, తరపతాకాధ్వజాయుధతతులతోడ.

సీ. ప్రాసతోమరాసిశస్త్రవ్రాతములతోడ నై రావతసమానహస్తిగణము
లొప్ప నక్షోభ్యమై యురుశూరజుష్టమై యలరునీసైన్య మి దరయ నెవరి

* సముద్ధృతం పాదపశైలహస్తమ్-అనిమూ.

దగునొ నా రాముని♦ త్తరవాక్యమును [1]శక్రసన్నిభవిక్రముండై వ♦నరసమితి వి
భీషణుం డాదృతి ♦ విని మహాత్ములను రక్షఃపుంగవులునయి ♦ క్రాలువారి

తే. బలములకొలంది చెప్పంగఁ ♦ దలఁచి యనియె;
నల్లదిగో భూపవర్య! బా♦లార్కుఁ బోలి
యరుణవక్త్రంబుచే నొప్పి ♦ హస్తిమూఁపు
నందుఁ గూర్చుండి తచ్చిరం ♦ బదరునట్లు ౧౩౪ 2230

క. తనుభారంబున నొప్పెడు, దనుజు నకంపను నెఱుఁగఁ ♦ దలఁపు; మదిగో స్యం
దనమెక్కి మృగపతిధ్వజ,మును శక్రధనుస్సమాన♦మునగు ధనువునన్. ౧౩౫

క. అలరఁగ గుణమును లాగుచు, వెలసెడు నుగ్రంపువంత♦వితతిఁ గరివలెన్
వెలుఁగుచునున్న యతం డి,మ్ముల విధివరములనుగన్న ♦ ముఖ్యుఁడు సుమ్మీ!. ౧౩౬

ఆ. ఇంద్రజిత్తనంగ ♦ నిలఁ బ్రసిద్ధుండగు;, వింధ్యశిఖరివోలె ♦ విస్తృతదేహుఁ
డస్తగిరివిధమున ♦ నన్యులతేజంబుఁ, దగ్గునట్లు సేయు ♦ ధైర్యమలర. ౧౩౭

క. అలరు మహేంద్రగిరీంద్రము,వలె నిశ్చలుఁ డతిరథుండుఁ ♦ బలశాలి యొకం
డలఘురథ మెక్కి చాపం, బలరుచుఁ గైఁదాల్చి విస్తృ♦తాకృతి దానిన్. ౧౩౮

క. సారించుచు నున్నాఁడే, శ్రీరామా! విపులతనువుఁ ♦ జెందిన యతఁడే
భూరిబలుం డతికాయుఁడు, చేరువ నల్లదిగో ప్రబల♦సేనాన్వితుఁడై. ౧౩౯ 2235

క తరుణార్కునిచందంబున, నరుణాక్షుండగుచు గంట ♦ లధికంబుగ ని
స్స్వరనాదము సేయఁగ నా, కరి నెక్కి ఖరధ్వనుల్ త♦గంగ నఱచుచున్. ౧౪౦

క. అరుదెంచుచున్నవాఁడే, ధరణీశ! మహాత్ముఁ డతుల♦దర్పుండు మహో
దరుఁ డీతఁడు సుమ్మీ! బం,గరుసొమ్ములు చిత్రములుగఁ ♦ గ్రాలుచునుండన్.

తే. సంధ్యయం గలి యంబుద♦సహితశిఖరి
వలెఁ బ్రకాశించు ఘోటక♦వరము నెక్కి
కాంతులొప్పెడు ప్రాసంబు ♦ కరమునందు
నలరు వీఁడు [2]పిశాచాఖ్యుఁ ♦ డశనిజవుడు. ౧౪౨ 2238

సీ. విద్యుత్ప్రభంబయి ♦ వెలయుచుఁ [3]గింకరవజ్రవేగంబున ♦ వఱలువాఁడి
శూలంబు గరమునఁ ♦ దాల్చి గిరితుల్యవృషభంబుపై నెక్కి ♦ వేగవచ్చు
నీతండు కీర్తిచే ♦ నెసఁగెడు త్రిశిరుండు, జలదతుల్యాంగుఁడై ♦ బలువుగలిగి
యతివిశాలంబయి ♦ యందమై వక్షంబు వెలయఁగా ఫణిరాజ♦లలితకేత

తే నము చెలంగ సన్నద్ధుఁడై ♦ నారినట్టి, కర్ణములదాఁక లాగి, ని♦శాతలీల
మరల నద్దాని విడుచుచు♦మనలఁగనెడు,వీఁడుకుంభుఁడు భూపాల♦విబుధరాజ!.

1 విభీషణ శ్శక్రసమానవీర్యః-అనిమూ. 2 పిశాచోఽశనితుల్యవేగః-అనిమూ. 3 విద్యుత్ప్రభం కింకరవజ్రవేగం-అనిమూ. కింకరవజ్రవేగమ్-వజ్రవేగా దప్యధిక మిత్యర్థః-అనివ్యాఖ్య.

చ. కనకము వజ్రముల్ పొదుగఁ♦గా విలసిల్లుచు ధూమయుక్తమో
యనునటు లొప్పు సత్పరిఘ ♦ మట్టి కరంబునఁ బూని ఘోరర
క్తనిచయ మద్భుతంబుగ స♦మానుషశౌర్యముచే నొనర్చు నీ
దనుజబలప్రధానుఁడగు ♦ దానవుఁ డౌను నికుంభుఁ డో విభూ!. ౨౦ 2240

చ. ధనువు శరాళి ఖడ్గములు ♦ దారుణరీతి వెలుంగ డెక్కె మొ
య్యన వెలయంగ నొప్పు రథ♦మందు ముదంబునఁ గూరుచుండి స్వం
దన మది యగ్నిరీతిఁ దగ ♦ దారుణరూపమునం జెలంగునీ
ఘనుఁడు నరాంతకుండగును ♦ క్ష్మాపతివర్య! మహేంద్రవిక్రమా!. ౨౧ 2241

తే. అరులు కనఁబడమిని భూధ♦రాగ్రములను
శత్రువులుగాఁ దలంచి భు♦జప్రతాప
మలరఁ బోరాడుచుండు న♦రాంతకుండు;
చూడు మల్లదిగో కను♦చూపునందు. ౨౨ 2242

సీ. పలువిధములు ఘోర♦ములునైన రూపముల్ గల్గు శార్దూలోష్ట్ర♦కరిహయమృగ
ముఖములుతగ నేత్ర♦ములువివృత్తంబులై వెలయుభూతములుత♦న్నలమిఁగొలువ
నలరునీతఁడె దేవ♦తలదర్పహంతయౌ రావణుండు హిమక♦రప్రతిమము
నూత్మశలాకము ♦ శుభకరంబుననగు తెలిగొడు గీతని♦దివ్యరథము

తే. నందు వెలయుచునున్నదీ♦యమరవైరి, గురుతరస్వాంతుఁ డెల్లర♦క్షోవరు లొగిఁ
గొలువ భూతాళితోడను ♦ గూడియున్న, యట్టిరుద్రునిపగిదిగ ♦ నలరువాఁడు.

చ. ఘనమకుటంబుఁ దాల్చి రుచిఁ ♦ గ్రాలెడుకుండలముల్ శ్రవస్సులం
దు నటన మట్టిచేయ రుచి♦తో ముఖమెంతయు నొప్పుమీఱఁ జ
క్కనితుహినాద్రి వింధ్యగిరి♦కాంతులఁ బోలిక భీమరూపమున్
దనరఁ జెలంగువాఁ డితఁడు; ♦ దానవవీరుఁడు సుమ్ము భూవరా!. ౨౪ 2244

క. శతమఖసమవర్తులయు,ద్ధతినొంచినవాఁడు తీక్ష్ణ♦ధాముని పగిదిన్
క్షితిఁగ్రాలువాఁడు కనుమా, క్షితిపాలమహేంద్ర యనిన ♦ శ్రీరాఘవుఁడున్.

క. అరిహంత నవ్విభీషణుఁ, బరికించి వచించె నిట్లు ♦ బళిరే! దనుజే
శ్వరుఁ డీతం డురుతేజ,స్స్ఫురితుండు ప్రతాపశాలి ♦ శోభిలుఁ గాంతిన్. ౨౬

చ. ఖరకరునట్లు కాంతుల ని♦కాయము వెల్గుచుఁ దేఱిచూడరా
కరుదుగ నొప్పుఁ దేజమున ♦ నావృతమై తగు వీనిరూప మీ
తరుణమునందుఁ గన్పడు ని♦తాంతము స్పష్టముగాఁగ; రాక్షసే
శ్వరుఁడగు వీనిదేహము వి♦భాసిలునట్లుగ దేవదానవో
త్కరమున నేరిదేహమును ♦ గ్రాలదు కాంతిసమగ్రమై తగన్. ౨౭ 2247

క. ఈతనిభటవరులెల్ల మ,హాతేజులు పర్వతముల ♦ యాకృతిగలవా
రాతతగిరులంగొనియే, యీతఱి యుద్ధంబుసేయ ♦ నెంచినమేటుల్. ౨౮

ఆ. దీప్తములగు బాణ♦దీధితు ల్వెలయంగ, వానిఁ దాల్చియున్న♦వారు; భీమ
తేజుఁడైన యితఁడు ♦ దీప్యమానభయంక,రప్రతాపదనుజ♦రాజి గొలువ.

క. అతితీక్ష్ణదేహభూత, ప్రతతియుతుండైన యముని♦భంగి విలసిలెన్
శతధృతివశమున నీదు,ర్మతి నాదృక్పథమునందు ♦ మానుగఁ బడియెన్.

క. కనుఁగొను మిదిగో భూజా,తను దొంగిలి నాకుఁ గల్గఁ ♦ దాఁజేసిన యి
ప్పెనుక్రోధమ్మును నేసీ, తనిపై వెడలించువాఁడ ♦ దారుణభంగిన్. 3౧

చ. అనియిటు వీర్యవంతుఁడగు ♦ నారఘురాముఁడు పల్కి లక్ష్మణుం
డనుచరుఁడై చెలంగఁగ మ♦హావిశిఖంబును లాగి యెత్తి ని
ల్చెను సమరాంగణంబునను ♦ జెందిన వేడుక; నంతరావణుం
డనుపమవిక్రమాఢ్యులగు ♦ నాసురవర్యులఁ గాంచి యిట్లనున్. 3౨ 2252

సీ. జంకునొందక మీరు ♦ చక్కఁగా నగరంపు ద్వారంబులందు, నం♦తర్గతమ్ము
లగుపురద్వారమ్ము♦లందుఁ దత్పార్శ్వంబులందు సుభటులుండు ♦ నట్లు గట్టి
నట్టి చర్యాభవ♦నాళియందును నిల్చి చక్కఁగాఁ గాపాడఁ ♦ జాలియుండుఁ;
డిప్పుడు ననుఁగూడి ♦ యీరీతి మీరెల్ల వచ్చియుంటను జూచి ♦ వనచరేంద్రు
లిప్పట్టణంబున ♦ నెవ్వరు లేకున్న చిత్ర మిద్దానిని ♦ జిత్తములను

ఆ. నెఱిఁగి దుష్ప్రసహము♦యే యయ్యు జనశూన్య
మైన లంకఁ జొచ్చి ♦ యతిజవమునఁ
బాడు సేసి పాఱ♦వైతురు కంధిలో
ననుచుఁ బరిజనులకు ♦ నాజ్ఞయొసఁగి. 3౩ 2253

చ. తను నిటుగూడి వచ్చిన సు♦పర్వుల వారల వీడుకొల్ప నా
దనుజులు స్వాజ్ఞ నొందలఁ ♦ దాల్చి చనన్ మఱి రావణుండు చ
య్యనఁ బెనుచేప పూర్ణమగు ♦ నబ్ధిజలంబు గలంచుభంగి న
వ్వనచరసాగరౌఘము, న♦వారితరీతి నలంపఁజొచ్చెఁ దాన్. 3౪ 2254

సుగ్రీవుఁడు రావణుమార్గాని మూర్ఛిల్లుట.

మ. దనుజేంద్రుం డిటు తీక్ష్ణబాణధను వు♦ద్యచ్ఛక్తిమైఁ దాల్చి చ
య్యన యుద్ధంబును జేయఁ బైఁబడుచు రా ♦ నత్యంతకోపంబునం
గని సుగ్రీవుఁడు భూరిభూమిధరశృం♦గం బొందుఁ జేలాగి యా
తనిపై కిం జని మార్గాన్; మఱియునున్ ♦ దర్పంబుమై నాతఁడున్. 3౫

క. తరువితతియుక్తసానూ, త్కరములఁ దగునాశిఖరముఁ ♦ గ్రవ్యాదునిపై
బరవసము మీఱవైచె వి,సరి జవమున; రావణుండు ♦ చక్కఁగదానిన్.

క. తనపై కడరఁ దటాలునఁ, గని హాటకపుంఖశరని♦కరమున్ భేదిం
చెను దాని; నిట్లు తరువిత,తినిగూడిన సానువులను ♦ దీప్తమ్మగుచున్. 3౬

క. అలరారుశైలశిఖరం, బిలఁ దుత్తుమురై పడంగ ♦ యేచి యమునితోఁ
దురితంబయి పెనుసర్పము, వలెఁ దగునాకశరము వింట ♦ వజ్రిరిపుండున్.

క. ఒనఁగూర్చి కోపచిత్తం,బున వాయుసమానవేగ ♦ మునఁ దగి విద్యు
త్తును బోల మండుచున్ జిష్ణునివజ్రముఁబోలి మెఱయు ♦ సునిశితశరమున్.

క. కొని సుగ్రీవువధార్థం, బనూనమగుశక్తి వైచె; ♦ నమరేంద్ర మహా
శనివంటి యాకృతిం దగి, సునిశితమగు నగ్రమునను ♦ శోభిలునదియున్.

క. దనుజేంద్రబాహుముక్తిం, గని జవమున షణ్ముఖుండు ♦ కడఁగి ప్రయోగిం
చినశక్తి క్రౌంచభూధర,మును జెందినరీతిఁ బ్లవగ♦భూపతిఁ దాఁకెన్. ౪౦

క. దారుణశక్తి యదిట్టులు, గా రయమునఁ దాఁకి చించెఁ ♦ గపివక్షము; నా
వీరుఁడు తచ్ఛరపీడితుఁ, డై రావంబడరఁ జిత్త ♦ ముట్టె కలఁగఁగన్. ౪౧

క. ధరఁబడియెః మూర్ఛితుండై, హరివీరుం డిట్లు పడఁగ ♦ దనుజులు గని యు
ద్ధురరావమడరఁగా నార్చిరి; జ్యోతిర్ముఖుఁడు నభుఁడు ♦ వెలఁగు ఋషభుఁడున్.

క. [1]పెనుదంష్ట్రిలఁ దగుగవయుఁడు,ఘనుఁడుగవాక్షుండుశక్తిఁ ♦ గాయములుకడుం
బెనుపొంద భూధరంబులఁ, గొని నడచిరి సకలదనుజ ♦ కుంజరుపైకిన్. ౪౨

చ. అమరవిరోధి యట్టి ప్లవ♦గాధిపులేసిన పర్వతంబులన్
సమముగ దృష్టినిల్పి కని ♦ శాతశరాగ్రశిరాళిఁ ద్రుంచి వ్య
ర్థములుగఁ జేసి వారలను ♦ దద్దయు హేమవిచిత్రపుంఖబా
ణములను నొంచె; నాప్లవగ♦నాథులు భీమశరీరు లత్తఱిన్. ౪౩ 2265

క. దనుజారిబాణభేదిత, తనులై ధరఁబడిరి; పిదప ♦ దనుజమహేంద్రుం
డనుపమభయకృత్కపిబల,మును బాణావళులచేత ♦ ముంచెం గడఁకన్. ౪౪

సీ. [2]వీరోత్తములుగాఁగ ♦ వెలయునా వానరుల్ హింసితులయియుట్టె ♦ యిలను ద్రెళ్లి
భయమువాపుచుఁగాచు ♦ వారు లేనందునఁ బటువుగాఁగూయుచు ♦ భయముశల్య
మట్టు మదిన్ నాటి ♦ బిట్టుబాధింపఁగ దనుజనాథాంబక♦తతికి డస్సి
యార్తశరణ్యుఁడై ♦ యలరు శ్రీరాముని శరణుసొచ్చిరి; ధను♦ష్మంతుఁ డతుల

ఆ. చిత్తుఁడైనయట్టి ♦ శ్రీరాముఁ డంతటఁ, జాపముఁ గొని కీశ♦సమితిఁ గావఁ
జనియె వేగ యపుడు ♦ సౌమిత్రి రాముని, పరిసరమున కేగి ♦ పరమభక్తి.

క. కరములు మోడిచి యెంతయుఁ, బరమార్థయుతంబుగాఁగఁ ♦ బరఁగుపలుకులన్
బఠికించి పలికెఁ; బ్రభువర, పరదారహరించినట్టి ♦ పాపిని నితనిన్. ౪౬ 2268

క. అనిఁ జంపఁ బూజ్యులగుమీ, రనూనమగుశక్తిచేత ♦ నలగుచునున్నా;

---

1 గవయస్సుదంష్ట్రిః-అనిమూ. 2 తతో మహాత్మా సధను ర్ధనుష్మా నాదాయ రామ స్సహసా జగామ-అనిమూలము. శరణాగతకృత్య ముక్త్వా శరణ్యకృత్య మాహ-అని గోవిందరాజులు కొంత వ్యాఖ్యవ్రాసిరి. అది కథకు ననుకూలించినది కాదు. ఐనను ఆపదములే యిందుపయోగింపఁబడుటచే నాసార మిందుఁ గనఁబడునని తోఁచుచున్నది.

రనయుని నీచుని నీదను,జుని నేనే చంపువాఁడఁ ♦ జుము శ్రీరామా!. ౪౭

క. అనుమతి నిమ్మా! నీదగు, ననుజ్ఞ లేకుండఁ బోవ ♦ నర్హముగాదం
చని వినయంబునఁ బల్కెన, యనుజుని వాక్యములవిని మ♦హామతిగానన్.

*క. గురుకాంతి సత్యశౌర్యము, పరఁగంగా నొప్పురామ♦భద్రుండను సో
దర! పొమ్ము నీచుఁడని నీ, యరి నెంచక యత్నపరుఁడ♦వై పోవఁదగున్. ౪౮

క. శరమొండు గూర్చునట్లుగ, నరికిం గన్పడుచు మఱొక♦యస్త్రముఁ గూర్చన్
గురువీర్యుం డగుటన్ సం,గరమునఁ జిత్రప్రతాప♦కలితుండగుఁ జూ!. ౪౮।

[1]ఆ. ఈతఁ డలిగెనేని ♦ యెల్లలోకంబు లొ,క్కటిగఁ జేరి యితని ♦ కడిమికోర్వఁ
జాల వించుకయును ♦ సందియం బేలేదు, గానఁ బొరపడకయె ♦ దానవపతి.

క. దనుజునియందలి లోపము,లను మఱి నీలోపగణము♦లను నరయుము; నీ
కును గల్గువానిఁ బరునకుఁ, గనఁబఱుపక హెచ్చరికను ♦ గల్గి సతతమున్. ౪౯

క. ధనువున నిస్సున్ జాగ్ర,త్తను గాచికొనుమ; యటంచు ♦ దాశరథి వచిం
చిన [2]లక్ష్మణుఁ డారాముని, గని కౌఁగిటఁ జేర్చుకొని త♦గన్ వలగొనియెన్.

క. తనివార మ్రొక్కి యుద్ధం,బునకుం జనె; నేన్గుతుండ♦ములకు సముములౌ
ఘనబాహువులందగు రా,ముని తమ్ముఁడు దీప్తచాప♦ముల భీమముగన్. ౫౧

క. కరముల ధరించి బాణో,త్కరముల వర్షంబుగాఁగ ♦ త్స్థలముపయిం
గరముడలి భిన్నులైపడు, హరివీరులపైని గురిసి ♦ యూర్ధ్వదశముఖున్. ౫౨

క. కనుఁగొనియె; మహాతేజం,బునఁ దగుహనుమంతుఁ డనిల♦పుత్త్రుం డట్ల
య్యనికిన్ లక్ష్మణురాకను, గని నేనుండంగ నేల ♦ కష్ట మితనికిన్. ౫౨। 2278

క. అనియెంచి రావణునిబా,ణనికరమును నిలిపి, దనుజ♦నాథునిపైకిం
జనియెన్ త్వరగా; సన్మతి, యనిలాత్మజుఁ డతనిరథము ♦ నటఁ జేరి తగన్.

చ. తనయుపసవ్యబాహువు ని♦తాంతము పైకినిగుచ్చి దానవేం
ద్రుని వదలించుచుం బలికె ♦ రూక్షముగా; సురదైత్యసంతతిన్
ఘనతరయక్షరాక్షసని♦కాయముచే సురగాయకాళిచే
తను నని జావకుండను వి♦ధాతృవరంబును గాంచినావుగా. ౫౪। 2280

[3]క. వనచరులవలన సాధ్వస,ము నీకు నిటఁగల్గు; హస్త♦మును నిదిగో వ్రే
ళ్లను నైదిటఁదగుదానిన్, నినుఁ జంపఁగ నెత్తినాఁడ ♦ నేనిపు డదియున్.

క. నినుఁ జంపి నీశరీరం,బునఁ జిరకాలముగ వాస♦మును జేసెడు జీ

* తమబ్రవీన్మహాతేజా రామ స్సత్యపరాక్రమః-అనిమూ. 1 త్రైలోక్యేనాపి సంక్రుద్ధో దుష్ప్రసహ్యో న సంశయః-అనిమూ. ఇచట రామునినోట రావణునిం బొగడించి మహాకవి వాల్మీకి తనచాతుర్యమును వెల్లడించెను మహాపురుషులు శత్రువునుగూడ గుణమున్నఁ బొగడుదురనుట యిట గ్రహింపఁ దగినది. 2 రాఘవస్య వచ శ్శ్రుత్వా పరిష్వజ్యాభిపూజ్య చ-అనిమూ. 3 ఏష మే దక్షిణో బాహుః పంచశాఖ స్సముత్థితః-అనిమూ.

పునఁ బైకిఁ బంపఁగల దన, దనుజేంద్రుం డంత భీమ♦దర్పుఁడు పూన్కిన్.

చ. అనిలజువాక్యములన్ వినుచు ♦ నాగ్రహయుక్తి సురక్తనేత్రుఁడై
యనియె మరుత్తనూజుఁగని ♦ యౌర! కపీ! యిఁక శంకలేక వే
గ నను గరప్రహారమున ♦ గాసిలఁ జేయుము శాశ్వతంపుఁగీ
ర్తిని గపికొట్టె రావణు న♦తిస్థిరశౌర్యముఁ బూని యంచు మే
దిని గడియింపు మంతట మ♦దిం దలపోయుచు నీదుదర్పమున్. ౫౭౺ 2283

క. నిను నశియింపం జేసెద;, నన వాయుకుమారుఁడైన ♦ హనుమయు దనుజే
శునిపల్కుల విని రావణ, విను మును నేఁ గొట్టినాఁడ ♦ విక్రమములరన్. ౫౮

క. నాపౌరుషంబు నెఱుఁగఁగ, నీపట్టిని నక్షుఁ దలఁపు ♦ మిపుడని మదికిం
జూపట్టునట్లు పలికిన, నాపావనిపలుకులకు మ♦హాతేజుండౌ. ౫౯ 2285

క. దనుజేశ్వరుండు కోపం,బును దాల్చి పరాక్రమంబు ♦ పొంగఁ గరతలం
బునఁ జఱచె; దానఁబలుమఱు,మనమునఁజలనంబునొంది♦మరుదాత్మజుఁడున్.

క. మతివిభవంబును నెంతయు, నతులితతేజంబువెలయు♦నట్టిఁడు గానన్
స్థితి నట్లొక్కముహూర్తం,బు తగంగని స్థైర్యమూని ♦ పొంగెడుక్రుధచేన్.

చ. కరతలసంప్రహారమునఁ ♦ గర్బురనాథుని నొంచె; నంత నా
సురరిపుపాలకుండు కడు♦శూరుఁడు భూరిబలుండునైన య
మ్మరుదధిపాత్మజుండును న♦మానుషశక్తిని దన్నుఁ గొట్టఁగా
ధరణి చలింపఁగా గిరివి♦ధంబునఁ దద్దయుఁ జంచలించెఁ దాన్. ౬౩౺ 2288

చ. అనిమొన నిట్టులా దనుజుఁ ♦ డా హనుమంతునిహస్తతాడనం
బునఁ జలియించుటం గని క♦పుల్ మునిసిద్ధసురాసురుల్ ముదం
బున రొదసేసి; రాపిదప ♦ భూరితరంబగు తేజమొప్పునా
దనుజవరుండు తెప్పిఱిలి ♦ తత్పవనాత్మజుఁ గాంచి యిట్లనున్. ౬౪ 2289

*క. వనచరవర! నీవీర్యం,బును మెచ్చఁగవచ్చు శత్రు♦వుగనుండితివై
నను మెచ్చువాఁడ బళిరే, యన; హనుమయు నిట్లుపలికె ♦ నాతనితోడన్.

తే. ఇస్సిరో! నాదువీర్యమిం ♦ కేమి పలుక
నిద్ది యుండిన లేకున్న ♦ నేమి యిఁకను
బ్రదికియున్నాఁడవే యేల ♦ పలుకు మిప్పు;
డొక్కమాఱు దురాత్మ! నీ♦వుద్యమమున. ౬౫౺ 2291

క. ననుఁ బ్రహరింపుము నీవే, నిను వినుతించుకొనెదేల ♦ నే నంతట ము
ష్టిని నిన్నుఁ బొడిచి యమపుర,మున కనిపెద; ననిన దనుజ♦ముఖ్యుం డంతన్.

చ. హనుమవచించుమాటలకు ♦ నాగ్రహమూనుచునుండెఁ బౌరుషం
బునఁ దగు రావణుండు క్రుధఁ ♦ బొంగుచు నేత్రము లెఱ్ఱవాఱఁగాఁ

---

* సాధు వానరవీర్యేణ శ్లాఘనీయోఽసి మే రిపుః-అనిమూ.

దనకుడిచేతిముష్టిని ని♦తాంతజవంబున వైరిఱొమ్ము నొ
య్యనఁ బొడిచెన్; బృథూరమున ♦ నాతని వ్రేటుపడం గపీంద్రుఁడున్. ౬౭

క. పలుమఱుఁ జలియించె; మహా,బలుఁ డాపవనాత్మజుండు ♦ బడలికచే మూ
ర్ఛిలుటంగని యతిరథుఁడో,పలాశనేశుండు పవను♦పట్టిని ననిలోన్. ౬౮ 2294

తే. చంపరామి నెఱింగి యా♦శత్రువింక
మూర్ఛఁ దేఱిన బహుకష్ట♦ములు గలుగును
గాన వేగంబ చనుటమే♦లౌనటంచు
నరద మెక్కి నీలునిపైకి ♦ నరిగెనంత. ౬౯ 2295

మహాస్రగ్ధర:—

దనుజేంద్రుం డుగ్రరూపా♦తతబలయుతుఁడై ♦ దర్పముప్పొంగుచుండం
గను భీమవ్యాళరీతిం ♦ గనఁబడి రుచులం ♦ గ్రాలుచున్ వైరిమర్త్యా
ఘునికృంతిస్ఫారశక్తిం ♦ గననగుశరముల్ ♦ గాడఁగానేసి నీలున్
ఘనదర్పున్ వాహినీశున్ ♦ గనలనొనరిచెన్ ♦ గాఢదీప్తుల్ చెలంగన్. ౭౦

సీ. హరిచమూపతి నీలుఁ ♦ డట్లు బాణాళిచే శ్రమమొంది యొకచేత ♦ శత్రుబాణ
ములను హరించుచుఁ♦జెలఁగి వేఱొకచేతఁ బర్వతాగ్రముఁ గొని♦బరవసమున
దానవుపై వైచె; ♦ మానితతేజుఁడై మతిమదగ్ర్యుండగు ♦ మరుదధిపతి
తనయుండు సంజ్ఞను ♦ దాఁగని యనిచేయుకాంక్షతో నంతటఁ♦గాంచియొకట

తే. నీలుతోడఁ బోరాడెడు ♦ నిఖిలదనుజ
పతినిగని తప్పిపోయెనే ♦ యితఁ డనుక్రుధ
వెలయ నాతనితోడ నొ♦రులపయిఁ జని
నట్టివానిపై కడరుట ♦ యహితమనుచు. ౭౧ 2297

క. నిను మార్కొనమానితి నని,యనియెన్; గురుతేజుఁడైన♦యసురేంద్రుఁడు నీ
లునిచే వైవంబడు నా,ఘనశృంగముఁ దీక్ష్ణశస్త్ర♦కాండమ్ములచేన్. ౭౨ 2298

క. తునియలుగాఁ జేసెను మే,దిని బడియెను నదియు; భటప♦తియుఁ బరవీరా
ళిని జంపువాఁడునుం గా,వున నీలుఁడు తచ్ఛిఖరము ♦ భూరిశరములన్. ౭౩

క. ధరపై శకలములై పడ, నురుతరకోపమునఁ గాంచి ♦ యుగ్రులయమునం
బరఁగు ధనంజయువలె నా,తరుణంబునఁ జూడనగుచుఁ ♦ దద్దయుఁ గడఁకన్.

క. ఇనుమద్దులఁ జంద్రులఁ బూ,చినమామిడిచెట్ల వివిధ♦చిత్రతరమహీ
జనికరముల రావణుపైఁ, దనశక్తియు వెలయ వైచెఁ ♦ దదుద్ధమునన్. ౭౪

చ. తరువుల వానినెల్లఁ దన♦దర్పము పొంగఁగ రావణుండు భీ
కరశరవృష్టిచే బదులు♦గా నడఁ ద్రుంచి హుతాశనాత్మజున్
గరము భయంకరమ్ములగు ♦ కాండములం బరఁగించి నొంచె; న

క్కురణిని నీరదంబు లాగి ♦ త్క్ష్మాధరవర్యముపైని వృష్టినిన్
బరఁగఁగఁ జేయునట్లు తను ♦ బాణములన్ సురవైరి గప్పఁగన్. ౭౮౪ 2302

క. అనలాత్మజుండు తనదగు, తనువును సూక్ష్మముగఁ జేసి ♦ దానవవరుకే
తనమున వ్రాలె; ధ్వజాగ్రం,బున వ్రాలిన నీలు ననల ♦ పుత్త్రుని నంతన్.

చ. కనుఁగొని రావణాసురుఁ డ ♦ ఖండమహాగ్రహమూని మండె; నా
వనచరసైన్యనాథుఁ డట ♦ వర్ధిలి సింహరవంబు చేసె; నా
దనుజుని బాణలక్ష్యమును ♦ దాఁగనకుండ ధ్వజాగ్రమందునున్
ధనువు మొనం గిరీటమున ♦ దర్పమునం జరియించునీలునిన్. ౮౦౪ 2304

క. కని లక్ష్మణుండు రాముఁడు, హనుమయు నాశ్చర్యమొంది; ♦ రంతటఁ దేజం
బునఁ బరఁగు రావణుం డా,వనచరులాఘవము గాంచి ♦ బాపురె యనుచున్.

క. మనమున నాశ్చర్యంబును, గని యద్భుతమైన యగ్ని ♦ కాండంబును గై
కొనియెం; గోఁతులు రావణుఁ, డనిఁ గపిలాఘవనువిస్మి ♦ తాత్ముఁ డగుటకున్.

ఆ. మనములందు హర్ష ♦ మును గని యార్చిరి, కపులనాదములకుఁ ♦ గళవళించి
యేమిచేయు మదిని ♦ నించుక తోఁపమి, నూరకుండె నీలు ♦ నుద్ధతికిని. ౮౮ 2307

సీ. దనుజేంద్రుఁ డంతట ♦ దహనుశరంబును జ్వలనుమంత్రంబున ♦ సంస్కరించి
కేతనాగ్రంబె ని ♦ కేతనముగనున్నయానీలునిం గాంచె; ♦ నట్లుచూచి
యామహాతేజుఁ డ ♦ య్యసురేశ్వరుఁడు పల్కె నతనితో; నోకపీ! ♦ యడవినుండు
జంతువా పెనుమాయ ♦ సరగున నిద్దాని గని సాధులాఘవం ♦ బును గనితిని

తే. శక్తిగలవాఁడవేని ర ♦ క్షణముచేసి,కొనుమ నీప్రాణములను బె ♦ క్కువిధములగు
నీదురూపంబులం గడు ♦ నేర్పునసృజి,యించుచున్నాఁడవైన నే ♦ నిపుడు కడఁగి.

క. శరమిది మంత్రయుతం బీ, తరుణంబున నిన్నుఁ జంప ♦ దగు నిది నీవి
క్కురణి నసురక్షణంబును, బరమాద్భుతిఁ జేసికొనినఁ ♦ బటుతరశక్తిన్. ౮౭౪

క. నినుఁ జంపఁగలద టంచున్, దనుజేంద్రుఁడు పల్కి దీర్ఘ ♦ తరబాహువులన్
గనఁబడ మంత్రసమన్విత,మును దీక్ష్ణమునైన బాణ ♦ మును సంధించెన్. ౮౮౪

చ. ధనువున నిట్లుగూర్చి కపి ♦ తల్లజుపైఁ బరఁగించె నగ్నిమం
త్రనియతమైన యస్త్రమది ♦ దారుణరీతి నురంబు గాఁడఁగా
వనచరసైన్యనాయకుఁడు ♦ వహ్నిశరార్చులఁ దగ్ధుఁడౌచుఁ గే
తనముననుండి నేలఁబడెఁ; ♦ దండ్రిహుతాశనుఁ డౌటఁ దత్కృపన్. ౯౦ 2311

క. తనతేజోవైభవమున, వనచరభటనాయకుండు ♦ బలము వదలి యు
ర్విని జానువు లూదుకొనుచుఁ, దనశక్తియడంగఁ బడియెఁ; ♦ దాళఁగలేమిన్.

ఆ. ప్రాణపంచకంబు ♦ పాయ దాతనినుండి
పశగళుండు పిదపఁ ♦ దత్కపి యట

మూర్ఛమునిఁగిఁ ంటఁ ♦ బోలఁ గన్గొని సమ
రోత్సుకంబు పొం ♦చుండ మెఱసి ౯౧౪ 2318

క. ఘనమట్లుగ మ్రోఁ ను స్యంద,నమున లక్ష్మణుని పైకిఁ ♦ దాఁ జనియె జవం
బున; నిట్లు లక్ష్మణుని ంత,తను జేరుచు నడుచుచున్న ♦ తపనజముఖులన్. ౯౨

క. వారించి యనికి నడుచు , దా రాజిల్లుచును మిగుల ♦ ధరణి పడంకన్
నారిని లాగుచు ధనువును ఘోరముగా మొఱయఁ జేసెఁ ♦ గ్రోధం బలరన్. ౯౩

చ. ధనువు మహాప్రమాణము ♦ దద్దయు మ్రోఁగఁగఁ జేయురావణుం
గని గురుసత్వుఁడై న రఘు♦ ంతుని తమ్ముఁడు లక్ష్మణుండు ప
ల్కె నిటులు [1]రాక్షసేంద్ర! ను ♦ కీశగణంబులతోడ యుద్ధముం
బొనరుప నీ వనర్హుఁడవు ♦ పొ ంగ నాపయి కేగుదె మ్మికన్. ౯౪ 23.6

క. అన దనుజేంద్రుఁడు భీకర, మన మును నౌరసంబు♦నగు లక్ష్మణుప
ల్కును ఘోరగుణధ్వనియును, యుద్ధము సేయునున్న ♦ వీరునినతనిన్.

తే. తారసించి కోపంబున ♦ దారుణాఁ బుతో నిట్లుపల్కె; నో♦బాలక! మృతి
నందఁగోరెదు విపరీత♦మైన బుద్ధి, వాఁడవు నీవిప్పు ♦ గాన నిచట. ౯౫

తే. భాగ్యవశమున నాదృష్టి♦పథమునంది
బడితి విఁక నాశరాళిసం♦పర్కమునను
గనలుచుం బోవఁగలవు య♦మునినగరిఁ
నీక్షణంబుననే యని ♦ యేపుమీఱ. ౯౬ 2319

క. పలుకుచు నున్నతసితదంష్ట్రలనొప్పుచు నా న్న ♦ సమదనురారిం
బలుకుల నదలించుచు నిటు,పలికెన్ సౌమిత్రి జ♦పాలక! వినుమా!. ౯౭

చ. గురుతరసత్వభావులగు ♦ కోవిదు లివ్విధి నిన్న ,చే
యురు సుము; నీవు పాపమతు♦లందు నరిష్ఠుఁడవై ప్పుడీ
క్కరణి నుతించుకొంటి; విటఁ ♦ గర్బురనాయక! ాటవిం
బరసతి భిక్షువేషమునఁ ♦ బాపమతిం గొనితెచ్చిన ౯౮ 2321

ఆ. అట్టి నీబలంబు ♦ పరిభయన్రత్వతా,పమును బౌరుష భాగుగాఁగ
నాత్మ నెఱుఁగు దిప్పు ♦ ంబకములఁ జాప,మును ధ చ్చి♦తిని గడంక.

క. అనిసేయుంగను రమ్మా, నిను వినుతించుకొననేల ♦ నీవే
మునితమ్ముఁ డాఁడఁ గోపం,బున రావణుఁ డతనిపై [8]ను

---

1 అభ్యేహి మామేన నిశాచరేంద్ర నవానరాం స్త్వం ప్రతియోద్ధు
మిజనే యతివేషేణ సీతా మపహృతవాః ప్రతాపమ్-అనివ్యాఖ్య. జానామి
కిట్లువ్యాఖ్యచేయఁబడినది ఇట్టియర్థము చెప్పుచున్న జానామి-అనుపదము వ్యర్థ
ఖ్యాతల యభిప్రాయము వ్యర్థమనువారిపు డిట నేమియర్థము చెప్పుదురో.
భూష-అనిమా.

తే. వైచె నేడింటి నంత న♦వ్వాడిమగఁడు
కనకచిత్రపుంఖమ్ములై ♦ కడునిశాత
ములగు మొనలొప్పు సాయకం♦బులను వాని
వడిగ ఖండించె లక్ష్యమై ♦భవము మెఱసి. ౯౯ 2321

క. శరముల విభిన్నతనువులఁ, బరఁగెడు గురుఘనుల | *లి ♦ వైశమ ధరప్పైఁ
దొరుగగంగఁ గాంచి లంకేశ్వరుఁ డాగ్రహమొ | దిమఱియు♦వాఁడిశరములన్.

క. పరఁగించె; లక్ష్మణుండును, శరతతులను వింట | వొడిగి ♦ సరభసముగ భీ
కరబాణవృష్టిఁ గురిసెను;, సురారి యపుడన్ | మియు♦సునిశితశరముల్. ౧౦౦౹

సీ. అర్ధచంద్రాకృతి ♦ నలరుచు క్షురపట్లు క్రూ | మనుత్తమ♦కర్ణికార
మట్లు ధారలనొప్పు ♦ నట్టిబాణంబులఖ | ంచుచుండెను♦గాని యించు
కంతైనఁ గలఁగక ♦ యాలక్ష్మణుండుం | దనుజేశుఁ డంతటఁ ♦ దానువైచి
నట్టిబాణాళుల ♦ నన్నిటి నాతండు ఖ | ంచి వైచుటఁ ♦ గాంచి యతని
శరలాఘవమున కా♦శ్చర్యమొందు | మఱియును దీక్ష్ణబాణంబు♦లను సుమిత్ర

తే తనయుపై వైచె; లక్ష్మణుం♦డును ? | చప, తినివధించుటకై వాఁడి♦మొనలుగలిగి
*వజ్రకులిశంబులను బోలె♦నఱి | గ్ని,వలె వెలుంగుచునున్నట్టి♦ బాణతతుల.

క. ధనువునఁ గూర్చి ప్రయోగిం,- | రాక్షసరాజు దద్వి♦శిఖముల ఖండిం
చెను నట్లు వానిఁ ద్రుంచుచ | చకుం బరమేష్ఠి మున్ను♦దయ నొసఁగంగన్.

క. వెలయుచుఁ దనచెంగట న | కాలానలసమాన♦భావళి తగఁగాఁ
జెలఁగెడు నొకబాణవరఁ | లక్ష్మణుని ఫాలభాగ♦మున నాటంగన్. ౧౦౩

తే. వైచె, నాలక్ష్మణుండు ? | ణపీడి
తుఁడయి హస్తంబున | గా♦జెడుశరాస
నమును నొకభంగి ? | ంచి ♦ విపులశక్తి
తగ్గఁ జలియించి ? | లి ♦ ధైర్యమూని. ౧౦౪౹ 2330

తే. మరల నేరీతినో | యరిధనున్నుఁ
ద్రుంచె; నీరీతిఁ | ంబు ♦ త్రుంగనున్న
వైరి రావణు | గ్ర♦బాణములను
నొప్పించె ♦ నోఁటు మెఱయ. ౧౦౫౹ 2331

ఁ డాశరవి♦తానముచేతను నొచ్చి చంచలిం
మూర్ఛిలి వి♦చిత్రముగా నెటులో స్మృతిం దగం
శక్తియయి ♦ క్రాలుచు దేవవిరోధియైన యా
స్నచాపుఁడయి ♦ దారుణబాణనికృత్తగాత్రుఁడై. ౧౦౬౹ 2332
మేదస్సునఁ, దడియన్ రుధిరావసిక్త♦తనుఁడై యనిలోఁ

*ఇంద్రవజ్రాశనితుల్యవేగాన్-అనిమూ.

గడఁకన్ మెఱయుచు విధి మును, కడుఁగూరిమిఁదనకునీయఁ ♦ గాఁదనచెంతన్.

క. తనరారుశక్తిఁ గైకొని, యెను; రాక్షసలోకపతి య♦హీనగతుల నొ
ప్పినదాని విగతధూమం, బునఁ దగు హుతవహునిరీతిఁ ♦ బొలిచెడుదానిన్.

చ. వనచరవాహినీతతికి ♦ వారకభీతిని గొల్పుదాని నా
ఘనతరశక్తి శీఘ్రముగఁ ♦ గైకొని లక్ష్మణుపైనవైచె; నా
యనుపమశక్తియుం దనను ♦ నంతము నొందఁగఁ జేయవచ్చుటం
గని హుతవీతిహోత్రసను♦కాంతిని గ్రాలుచు భీతిదంబులై
కనఁబడు బాణముల్ వయిచి ♦ గాఢబలంబునఁ గొట్టెఁ గొట్టినన్. ౧౦౯

సీ. వదలక యాశక్తి ♦ వచ్చి లక్ష్మణువిశాలంబైన వక్షస్స్థ♦లంబుఁ జొచ్చె
నంత మహాశక్తి♦యుతుఁడై రఘువీరుఁ డగు లక్ష్మణుండు మ♦హాత్తరమగు
నాసాధనంబుచే ♦ హతినొంది మఱిమఱి ప్రజ్వలించెను; నంత♦రాక్షసేంద్రుఁ
డట్లు విహ్వలుఁడైన ♦ యాలక్ష్మణుంగని జవమున వచ్చి హ♦స్తముల బల్మి

ఆ. నతనిఁ బట్టుకొనియె; ♦ నారావణుఁడు ధైర్య
మున మహాత్తరుఁడయి ♦ తనగుతుహిన
శిఖరినైన నెత్తఁ ♦ జెల్లిన బలశాలి
యైన నగును మును ప♦మానుషగతి. ౧౧౦ 2336

సీ. *అందేకదేశమై ♦ యలరుకైలాసంబుఁ గదలించియున్నాఁడు ♦ గాననట్టి
సాగరావతం♦సంబయి గంభీరమైన పాల్కడలిని ♦ నాత్మశక్తిఁ
గలఁచిన మందర♦క్ష్మాధరంబును దాను మును జయించిన దేవ♦ముఖ్యులెల్ల
బట్టితెచ్చిరి గాన ♦ బాహువులను బూని యెత్తంగఁ జాలును ♦ నెల్లకులశి
ఖరులలో మేటియై ♦ క్రాలు మేరువునైన నెత్తంగఁ జాలు న♦దెట్టు లనిన
వాయువే యాగిరి♦వరశిఖరమ్మును గదలిదా కుక్షి లం♦కనుగ వైచెఁ
గనుక నాతనిజయిం♦చినవాఁడు గావున నవలీల నెత్తనౌ ♦ ననుపమాన
పరిమాణమై మహా♦త్తరమయి పొల్చెడు నాజగత్త్రయమును ♦ నైన నెత్తఁ
జాలు హిరణ్యాక్షుఁ♦డొలిఁ దద్భాగమా పుడమిని జంకలో ♦ నిడుకొనియెను
గనుక సీతం డెత్తఁ♦గను జాలునురలతోఁ గలిసియే యున్నను ♦ గాని రాము
తమ్ముఁడౌ లక్ష్మణుఁ ♦ దగు రామునందు నాల్గవభాగమై పొల్చు♦ఘనుని నెత్తఁ
జాలఁడు భుజముల♦సమరాంగణమునందు నపుడు లక్ష్మణుఁడు బ్ర♦హ్మదయవలన

ఆ దనుజు నొందినట్టి ♦ తచ్ఛక్తి యొమ్మున, గాఁడఁగాఁ దలంపఁ♦గను దరంబు

* హిమవాన్మందరో మేరు స్త్రైలోక్యం వా సహామరైః, శక్యం భుజాభ్యా ముద్ధర్తుం నసంఖ్యే భరతానుజం. శక్త్యా బ్రాహ్మ్యాపి సౌమిత్రి స్తాడితస్తు స్తనాంతరే, విష్ణో రచింత్యం స్వం భాగ మాత్మానం ప్రత్యనుస్మరత్ -అనియూ. ఈశ్లోకద్వయమునకు వ్యాఖ్యాతలు నిర్వచించిన యర్థ మిటనీసమాలికయందుఁ జెప్పఁబడినదని గ్రహింపవలయు.

గాని విష్ణునంశ ♦ మైనట్టి స్వస్వరూ,పము స్మరించుకొనియె ♦ నమలబుద్ధి.

క. సురకంటకుఁ డా రావణుఁ, డురుతరమై మర్త్యతనుత ♦ నొప్పుమెఱయఁగా
ధరియించి దనుజదర్పము,ల రూపుమాపుచును గడుఁ జె♦లంగి యసమమై.

ఆ. వైష్ణవాంశ మగుచు ♦ వఱలు లక్ష్మణుశరీ,రంబు స్వీయదోర్యు♦గంబు నూని
పట్టి లేవనెత్త ♦ బలహీనుఁ డయ్యె; నం,తటఁ బవనజుఁ డుగ్ర♦తరమగుక్రుధ.

క. దనుజేశునిపై కడరుచుఁ, దనవజ్రసమానముష్టి♦దారుణఘాతం
బున ఱొమ్మున నడఁచెను; దా,న నతఁడు మోకాళ్ల మోపు♦నఁ ధరఁబడియెన్.

ఆ. [1]చంచలించి మఱియుఁ ♦ జాపుగాఁ బడియెను;
నతని కర్ణదృఙ్ము♦ఖాళినుండి
నల్ల మిగులఁ గాఱెఁ ♦ దల్లడమందుచుఁ
బొరలుచున్ విసంజ్ఞఁ ♦ బూని యపుడు. ౧౧౬ 2311

క. అరదమునడుమునఁబడి క,ర్బురపతి మూర్ఛిల్లి స్వాస్థ్య♦ముం బూనక యా
కరణిని దపించుచుండె; స,మరమున భయకృత్పరాక్ర♦మము గలయతఁడున్.

ఆ. విగతసంజ్ఞుఁ డగుచు ♦ విశ్వంభరంబడఁ, గాంచి యమరనాథ♦కలితులయిన
సురలు మునులు విపిన♦చరులు సంతుష్టులై, యార్చిరట్టె యసురు♦లదరిపడఁగ.

క. గురుతేజుండగుపావని, సురవైరిశరార్దితుఁడయి ♦ క్షోణిఁబడిన యా
నిరుపమబలు లక్ష్మణునిం, గరముల నెత్తుకొని రాము♦కడకుం దెచ్చెన్. ౧౧౯

[2]సీ. రావణాదికశత్రు♦రాజికిఁ గదలింప నలవిగానట్టివాఁ♦డైన నొక్క
కపిమాత్రుఁడైన జ♦గత్ప్రాణనందనుఁ డనుకూలహృదయుఁడై ♦యధికభక్తుఁ
డగుటను నాతని♦కతిలఘుత్వము నొందె నాలక్ష్మణుం; డంత ♦ ననిని దుర్జ
యుఁడగు నాలక్ష్మణు ♦ నొయ్యన నాశక్తి వదలి రావణురథ♦వరమునందు

తే. బూర్వమట్టులు జవమునఁ ♦ బోయిచేరె;
నరినిషూదనుఁ డా రాము ♦ ననుజుఁ డంతఁ
బరులకుం బ్రత్యనీకస్వ♦భావుఁడైన
విష్ణుభాగం బచింత్యంబు ♦ విమలతరము. ౧౨౦ 2345

క. అనుపమమును నయి వెలసెడు, తనదుస్వరూపంబు మదిని ♦ దలఁచుటచే మూ
ర్ఛను దేఱి విశల్యుండై, కనఁబడె; గురుతేజుఁడైన ♦ కర్బురపతియున్. ౧౨౧

ఆ. ప్రాప్తసంజ్ఞుఁ డగుచుఁ ♦ బటుతరనిశితాగ్ర,ములగు విశిఖవర్య♦ములను భూరి

---

1 జానుభ్యా మపతద్భూమౌ చచాల చ పపాత చ-అని మూ. 2 వాయుసూనోః సుహృత్త్వేన భక్త్యా పరమయా చ సః, శత్రూణా మప్రకంప్యోఽపి లఘుత్వ మగమ త్కపేః తం సముత్సృజ్య సా శక్తిః సౌమిత్రిం యుధి దుర్జయమ్, రావణస్య రథే తస్మిన్ స్థానం పునరుపాగతా- అని మూ. ఈశ్లోకద్వయమునకు వాస్తవార్థ మిదియని వ్యాఖ్యాతలు వ్రాసిరో దాని నీపద్యమునఁ జేర్చితిఁ గాని సొంత మిందేదియు లేదని గ్రహింపఁదగు.

ధనువు సంగ్రహించెఁ ♦ దాశరథియు నంతఁ, బలితవీరవర్య♦పటల మగుట.

క. మనముల భీతిలి యుద్ధం,బున నిల్వక కపులు పాఱి♦పోవుచునుండం
గని తాను రావణునిపై,కిని నడరెను; నంత హనుమ♦కృతకృత్యుండై. ౧౨౪

క. శ్రీరామునిపరిసరమును, జేరి వచించెన్ దురంబు ♦ సేయఁగ నావీఁ
పారోహించి విరోధిని, మారుకొనం దగునటన్న ♦ క్ష్మాపతి యంతన్. ౧౨౫

చ. హనుగు వచించినట్టి పలు ♦ కాదృతిమై వినుచున్ బలాఢ్యుఁడై
తనరెడువైనతేయుని ము♦దంబున మాధవుఁ డెక్కినట్లు చ
క్కనిగతి భూరివిక్రమము ♦ గ్రాలఁగఁ బొల్చెడు రాఘవుండు త
ద్వనచరవర్యునెక్కి రథ♦వర్యమునందగు వైరిఁ గాంచెఁ దాన్. ౧౨౬ 2350

చ. నిరుపమతేజుఁడైన ధర♦ణీపతి రావణుఁ గాంచి క్రుద్ధుఁడై
శరతతిఁ గార్ముకంబుఁ గొని ♦ చయ్యన విష్ణువు పూన్కిమై బలిన్
దురమున మార్కొనం దలఁచి ♦ తోరపువేడుకఁ బోవునట్లు భీ
కరతరవజ్రనాదసమ♦గాఢగుణధ్వని పెల్లు మీఱఁగన్. ౧౨౭ 2351

క. దనుజుని మార్కొన నడరెను;, మనుజేంద్రుండంత దనుజ♦మండను గని యి
ట్లనియెన్ గభీరవాక్యం,బున; నిలునిలు మోనిశాట♦పుంగవ; యింకన్. ౧౨౮

క. విను మింతటి యప్రియము మీఁదు నాకు నొనరించి యెటకుఁ ♦ బోయి విముక్తిం
గనఁగలవు? శక్ర, యమ, రవి, వనజాసనవహ్నిశక్తి♦వాసులకడకున్. ౧౨౯

క. చనినన్ దశదిశలకుఁ బో,యిన నైనను నిపుడు నాదు♦దృష్టింబడితి కా
వున నింక నెచటికైనం, జనఁ జాలవు మృతియెదక్క ♦ శరణము గలదే ౧౩౦

చ. దనుజగణేశ! యేనిసిట ♦ దారుణశక్తిని గొట్టినాఁడవా
యనుపమశౌర్యుఁ డిట్టినసు♦యంబున నీతఁడె నీకుఁ జాలఁ జిం
తను గలిగింపఁ గోరి కడు♦దర్పము పొంగఁగ నీకు నీసుతాం
గనలకు మృత్యువై యిదె త♦గం జనుదేఁగఁ దాజిసేయఁగన్. ౧౩౧ 2355

క. నేనన నతఁడే సుమ్మీ, [దానవ! లక్ష్మణుని మిగుల ♦ దర్పంబున నేఁ
బూని ప్రహరించితి ననుచుఁ,బూనకుమీ గర్వ, మతని ♦ పొంగడచితిజూ.

క. అని నీచేఁ బ్రహరింపం, గనుబడుదునొ? యనెదవేమొ] ♦ కర్బుర నీచెం
తను గన్పడు నేనే సు,మ్మని నద్భుతదర్శనులయి ♦ యతులబలులునై. ౧౩౨

తే. మఱి జనస్థానవాసులై ♦ మహిమవెలసి
యుత్తమాయుధములఁ దాల్చి ♦ యొప్పునాచ
తుర్దశసహస్రకర్బుర♦ధూర్తుల నొగి
బాణముల రూపుమాపిన ♦ వాఁడఁ జేర్కి. ౧౩౩ 2358

చ. అనియెడు రామువాక్యముల సు♦రారివిభుం డవుడాలకించి ము
న్ననిఁ దనుఁ గొట్టి వేమరల ♦ నాతని మ్రోయుచునున్నభూరివీ

ర్యుని బవనాత్మజన్ముఁ గని ♦ యోర్వక క్రోధము మీఱఁగా లయుం
బునఁ దగువహ్నిఁబోలు శర♦ముల్ కడుఁదీక్ష్ణము లేసి నొంచెఁ దాన్. ౧౩౪

క. దనుజాంబకతాడితుఁ డ,య్యనుఁ బావనినైజతేజ ♦ మొక్కతెఱఁగునం
గనువాఁడుగాన నింకను, ననూన తేజమున వెలిఁగె ♦ నద్భుతరీతిన్. ౧౩౫

చ. గురుతర తేజుఁడైన నృప♦కుంజరుఁ డారఘురాముఁ డప్పు డా
సురశరతాడితాంగుఁడయి ♦ సృక్కకయుండిన నాంజనేయు నా
దరమునఁ గాంచి రావణుని♦దర్పము నోర్వక యాగ్రహించె; భూ
వరుఁ డరివీరుస్యందనము ♦ బాగుగ డగ్గఱి ఘోటకంబులన్. ౧౩౬ 2361

ఆ. చక్రములను ధ్వజము ♦ ఛత్రంబు గురుపతా
కలను సారథిని ద♦గంగ మెఱయు
వజ్రశూలఖడ్గ♦బాణముఖ్యాయుధ
ములను జక్కఁగాంచి ♦ వెలయుశక్తి. ౧౩౭ 2362

క. శితపుంఖసాయకంబుల, గతివైఖరి యలరునట్లు♦గా వైచి మహో
న్నతిశక్తిఁ ద్రుంచె వానిని;, శతముఖుఁ డతివీర్య మలర ♦ [1]శతకోటిఁ దగన్.

క. మేరునగోత్తమపక్షము, లాగూఢిగఁ ద్రుంచునట్టు; ♦ లారాముఁడు దు
ర్వారమహావజ్రాశని, సారలసచ్ఛరముచే వి♦శాలంబగుచున్. ౧౩౮ 2364

ఆ. బలముగలిగి చక్క ♦ నలరు రావణుభుజాం
తరమునొంచె బలము ♦ నరుదుచూప;
నెవఁడు తనతలపయిఁ ♦ బవిఁగాని యశనియోఁ
గాని పడినభయము ♦ గనఁడొ సుంత. ౧౩౯ 2365

[2]సీ. చలియింపఁడో యట్టి♦సాంద్రమహీపతిభావంబు గల్గురా♦వణుఁడు రాము
బాణతాడితుఁడయి ♦ బాధలకోర్వకయార్తుఁడై చలియించె; ♦ సతులవీర్య
మున నొప్పియుండియు♦ధనువుకరంబుననుండి వేవిడిచె,న♦త్యుత్తమనుతి[ముగఁ
యగురామచంద్రుఁడ♦ట్లారావణుఁడుమూర్ఛనందుచుండుటఁగాంచి ♦ యద్భుత

ఆ. ప్రబలునర్ధచంద్ర♦బాణముఁ గొని దాన, నర్కవర్ణమైన ♦ యసురసంఘ
పతికిరీట మట్టి ♦ పలుశకలములుగాఁ, బడఁగ నేసి గౌర♦వము నడంచె. ౧౪౦

చ. ధనువును జాఱఁగా విడిచి ♦ ధాముయుతంబగు సత్కిరీటముల్
గనుఁగొనుచుండ భూమిఁబడఁ♦గా విషహీనమహాహిపోల్కి శాం
తనిఖిలహేతియా శుచివి♦ధంబున నప్రభుఁడైన సూర్యరీ
తిని దనకాంతివీడి గత♦ధీవిభవుండగు రావణాసురున్. ౧౪౧ 2367

చ. కనుఁగొని దిక్కులేని యల♦కర్బురనాథునిఁ దానె గావ నొ
ప్పును గద యన్నబుద్ధిఁ గొని ♦ పోలవచించెను; రావణా! భయం

---

1 శతకోటి=అనఁగా వజ్రము. 2 నాపి చచాల రాజా-అనిమూ. రాజా అన్యూనరాజభావశ్చ స్థితః-అనివ్యాఖ్య.

బును గలిగించు కార్యములఁ ♦ బూని కొనర్చితి వంతె కాక నా
కు నధికమిత్రభూతులయి ♦ కూర్మి నొనంగెడు మేటివీరులన్. ౧౮౨ 2368

క. పలువురఁ జంపితి, దానన్, బలుశ్రమమును బడితి వనుచు ♦ భావించి శరం
బుల నిను మృత్యువశమ్మున, కలఘుబలం బలరనుండి ♦ యైన ననుపఁ జూ!.

సీ. విడిచితిఁ గర్బురవితతవిభూ! నీవు సంగరమొనరించి ♦ చాలబడలి
యున్నాఁడ వేను ని♦న్నొప్పితిఁ బోనంగఁ బొమ్మింక లంకకుఁ ♦ బోయి సుంత
విశ్రాంతినిం బొంది ♦ విగతశ్రముండవై సరథుండవై బలు♦చాప మూని
రమ్ము నీ వానంగ♦రంబున నేఁ జూపుబలము చూచెదుగాక ♦ యలఘుదృష్టి

ఆ. ననుచుఁ బలికె; నిట్లు♦హతచాపహయసూతుఁడై శరార్దితుఁడయి ♦ హతకిరీట
దర్పహర్షుఁడగుచు ♦ ధరణీశువాక్కుల, వినుచు లజ్జ వేగ ♦ చనియెఁ బురికి.

చ. చని యిటు లంకఁజొచ్చి బల♦శాలి *సురాసురవైరి రావణుం
డనఘుఁడు రాముఁ డంత నిట♦నయ్యనుజన్ముని జేరి సంగరం
బునఁ బడియున్న యాప్లవగ♦పూగశరీరములంటియున్న సా
ధనములఁ దీసివైచునటు ♦ తానొనరించెఁ బ్రయత్నమేర్పడన్. ౧౮౫

చ. సురరిపువైన రావణుఁడు ♦ శూరత దక్కి పరాజితుండునై
యరుగుట కాసురాసురసు♦హర్షులు దిక్కులు సర్వపర్వముల్
సరిదధిపస్థభూతతతి♦స్త్యాజలవాసి సమస్తజీవులున్
బరమముదంబునుం గనుచు ♦ భాసిలె రాన్నృపశక్తి కెంతయున్. ౧౮౬

ఏఁబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము

---

౬౦ - వ సర్గము.

{ కుంభకర్ణుని మేలుకొలుపఁగా నాతండు రావణుని చూచుట దాన నాతఁడు కోపింపఁ గుంభకర్ణుండు యుద్ధమునకు నచ్చుట }

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ దాశరథిప్రహితాంబకార్దితాం
గనిచయుఁడై పురంబునకు ♦ గాసిలిపోయి విభగ్నదర్పుఁడై
మనమునఁ జంచలించె; నతి♦మానుషవిక్రముఁడైన రాముచే
తను బరిభావమందుటకుఁ ♦ దద్దయుఁ గుందె మహార్తిపైకొనన్. ౧ 2373

క. కరి సింహముచేతం బలె, గరుడునిచే సర్పమట్లు♦గాఁ బీడితుఁడై
సురవైరి యుడలె; మఱియును, సరసిజభవదండములకు ♦ సాటియనగుచున్.

తే. చంచలలరీతి మెఱయుచు ♦ మించురాము
శరములఁ దలంచి వెతఁగుందె; ♦ శాతకుంభ

---

* మహాబలే దానవదేవశత్రౌ-అనియు.

మయలనత్వరమానస♦ముండితాంగుఁ
డగుచు నాతఁడు దనుజుల ♦ నంతఁగాంచి. ౪ 2375

క. సురపతితుల్యుఁడనగు నే, పరమాత్మునిచేత ననిని ♦ నైజబలంబుల్
నిరుపమశౌర్యముపోవం, బరినిర్జింపంగఁబడితిఁ ♦ బల్కు లిఁకేలా. ౫ 2376

క. పరమేష్ఠిగుఱిచి చేసిన, నిరుపమన తప మదెల్ల ♦ నేఁటికిఁ జూడన్
ధరణిని వ్యర్థంబే కద;, సరసిజసంభవుఁడు నాకు ♦ సాధ్వసము తగన్. ౬

క. మనుజులవలన న్నీవును, గనువాఁడవు భీతి నని ని♦కామ మెఱుఁగుమా
యని పల్కిన యాఘోరవ,చన మిపుడు ఫలించె నాకుఁ ♦ జక్కఁగ నకటా!.

ఆ. ఏటి కద్ది తప్పు ♦ నూటిగ ఫలియించుఁ, గాక; సురలవలనఁ ♦ గాని దనుజ
గణమువలనఁగాని ♦ గంధర్వయక్షరా,క్షసులవలనఁగాని ♦ సంతతంబు. ౭

క. ఉరగాళివలనఁగానీ, మరణము లేకుండ మును గ♦మలభవు భక్తిన్
వర మడిగి పొందితిని స్మృతి, నరులవలనఁ గల్గకుండ ♦ నాఁడడుగఁ గదా. ౮

సీ. ఇక్ష్వాకుకులమున ♦ కెల్ల నాథుండగు ననరణ్యుఁ డోకపరి ♦ నని వధింపఁ
బడియె నాచే నప్పు♦పరికించి నను నాతఁ డోరాక్షసాధమా! ♦యోకులాంత
కా! దుర్మతీ! సమీ♦కంబున నినుఁ బుత్రసచివసారథిహయ♦సహితముగను
హతముచేసెడు నామ♦హాపురుషుండొక్కఁ డస్మత్కులంబున ♦ నవతరింపఁ

ఆ గలఁడు నిశ్చయ మిద్ది♦గా నమ్ముమని పల్కెఁ
గనుక నతనివంశ♦మునను దశర
థునకు రాముఁడితఁడు ♦ తనయుఁడై జన్మించె
మనుజుఁ డగుచు ననుచు ♦ మదిఁదలంతు. ౯ 2381

క. మును వేదవతియు నాచే,తను బరిభవమంది నట్టి♦తరుణంబున నా
తనుమధ్య నను శపించెను, గనుక మహాభాగురాలు♦గా నియతయుగాన్. ౧౦

క. అలరెడు నామెయె శాపము, ఫలింపఁగాఁ జేయ జనక♦పార్థివునకు ని
మ్ములఁ గూఁతురుగాఁ బుట్టెను;, ఫలియింపక యేల తప్పు♦పలుకు లవి యిలన్.

క. గిరిజయు రంభయు నందీ,శ్వరుఁ డావరుణాత్మజయయు ♦ భాసిలుకీర్తిన్
ధర నలరుపుంజికస్థల,యు రహిఁ దపోవిభవమెల్ల ♦ నొప్పుచునుండన్. ౧౧

క. మును చెప్పినచందముగా, ననూనగతినయ్యెఁ గడుమ♦హాత్ములు ఋషు ల
య్యనఘులు పల్కినచందము, గనె సాగుంగాని మిథ్య ♦ గానేరదు సూ!. ౧౨

క. సురవైరులార! శాప, స్వరూపమును జక్క నెఱిఁగి ♦ వైరులగెలువం
దరమగువిషయంబున నె,చ్చరికను దగియుండవలయు ♦ సతతము మీరల్.

ఆ. భటులు తిరుగునట్టి ♦ భాగంబులందు గో,పురశిఖరములందుఁ ♦ బొలుచు గోపు
రములపార్శ్వముల న♦రాతుల బాధలు, గలుగకుండ నుండ్రు♦గాక సతము.

క. అనదృశగాంభీర్యుండై, యసురత్రిదశాళిదర్ప ♦ మడఁచును ధరనెం

దనముఁడగు కుంభకర్ణుం,డు సరసిజాత్మజుఁడు మును ద♦నుక్ శపియింపక్.

క. తనశౌర్యము దూలఁగ ని,ద్రను బొందియె యున్నవాఁ డ♦తని మేల్కొలుపుం
డని నిట్లు మహాబలుఁ డా,దనుజుండు ప్రహస్తుఁడనినిఁ♦దా న్మృతిఁ గనుటక్.

తే. తాఁ బరాజితుఁడగుటయుఁ ♦ దలఁచి కుంభ
కర్ణుఁ డతిభీమబలుఁడయి ♦ క్రాలుచుంట
నెంచి యిట్లనిపల్కె మీ♦రేగి లోని
ద్వారములయందు యత్నంబుఁ ♦ దగునొనర్ప. ౧౪ 2390

క. వనచరు లెక్కకయుండం, గను బ్రాకారంబు లెక్కి ♦ కా పుండంగాఁ
జను; నిద్రాపరవశుఁడౌ, దనుజవరుం గుంభకర్ణుఁ ♦ దగు బోధింపక్. ౧౫

చ. వనటల నేనుఁ గుంది పలు♦భంగుల బాధల నొందుచుండ నా
యనుజుఁడు కాలసంహతను♦హామతియై యెటువంటి చింతయై
నను గన కట్టె హాయిగ ది♦నంబులు నిద్రను బొందుచున్నవాఁ
డని మఱియుక్ వచించె నితఁ ♦ డన్వహ మిట్టులె చేయు నక్కటా.౧౬ 2392

తే. *ఒక్కపుడు నవమాసము ♦ లొక్కతఱిని
నాఱు నెల లొక్కసమయంబు♦నందు నేడు
నెల లదొక్కపు డెనిమిది♦ నెలలు గాఁగ
నియతిలే కెప్డు గనుచుండు ♦ నిద్రనిపుడు. ౧౭ 2393

సీ. ఆతఁ డీసంగర ♦ మారంభమగుటకు మును నవమదినంబు♦నను దగంగఁ
దత్పూర్వదినమందుఁ ♦ దా సభామండపమున నె యాలోచన♦మును నొనర్చి
నిదురపోయినవాఁడు ♦ గద కాన నీతని సులువుగా మీరు మే♦ల్కొలుపవచ్చు
గురుబలశాలియా♦కుంభకర్ణునిశీఘ్రముగ మేలుకొనఁ జేయుఁ♦డు గురుభుజుఁడు

తే. దనుజముఖ్యుండునగు నాదు♦ననుజుఁ డతఁడు
సంగరంబున వే వన♦చరుల రామ
లక్ష్మణుల సంహరింపఁగ♦లఁడు నిజంబు
ధ్వజవరంబట్లు రాక్షస♦వర్యుఁ డయియు. ౧౮ 2394

ఆ. గ్రామ్యసుఖరతుండు♦గా నిద్రఁబోవుచు, నున్నవాఁడు; చూడ ♦ నుగ్రతరము
గాఁగనున్నయట్టి ♦ కలనునందును రాము, వలన నపజయంబు ♦ గలిగె నాకు.

క. కనుక నె యాతని బోధిం,చిన నించుకయైన మదికిఁ ♦ జింతగలుగ; దో
దనుజవరులార! యీతఱి, ననుజుని లేపంగఁ దగునొ ♦ యని యడుగుదు రేక్.

క. కలిగెను వ్యసనం బిట్టులు, గలనున సాయంబుసేయఁ♦గాఁ జాలండే

* నవషట్సప్తచాష్టౌచ మాసాక్ స్వపితి రాక్షసః-అనియూ. ఇటు గోవిందరాజులు పూర్వా
పరకాండో క్తభంగిని విరుద్ధము గాకుండ సమాధానమును జెప్పుచు నొకపెద్దవ్యాఖ్య వ్రాసిరి.అది తెనుఁ
గునఁజేర్ప ననువుగానిది కానఁ జేర్పలేదని యెఱుంగవలయు.

నిల నింద్రసమానుండై, యలరెడు నాయనుజుతోడ ♦ నగుపనియేమో.

చ. అని దనుజేంద్రుఁ డాడ విని ♦ యాపలలాశను లట్లు మేలుకొ
ల్పను దగునీయకాలమున ♦ బాహుబలాఢ్యు నటంచు వ్యాకులం
బును గని కుంభకర్ణగృహ♦ముం గనఁబోయిరి; రాక్షసేంద్రునా
జ్ఞను గొని వారు మాంసమును ♦ జాలఁగ మెక్కుచు నల్లఁ గ్రాగుచున్. ౨౨½

సీ. కుంభకర్ణుఁడు మేలు♦కొన్నయప్పుడు వాని క్షుద్బాధ నాపంగఁ ♦ గోరి విపుల
గంధమాల్యములు భ♦క్ష్యంబులు గైకొని సత్వరంబుగఁ బూన్కి♦జనిరి; గొప్ప
బలములఁ దగు రాక్ష♦సులు వారు గురుతరద్వారంబు గల్గి, యం♦తటను యోజ
నాయతంబయి, రమ్య♦మై కుంభకర్ణుని మేని కలందిన ♦ మేటిచంద

తే. నాదిపరిమళములు తగు♦నట్లు పొలయు
గుహావలెం బొల్చియున్న యా♦క్రూరదనుజ
సద్మమున కేగి యతని ని♦శ్వాసములును
వినుకకున్ నెట్టఁబడుచు నె♦వ్విధినొ వెతలఁ ౨౪½ 2399

క. చని యాగేహముఁ జొచ్చిరి;, దనుజులు వారట్లు బహువి♦ధంబుల శుభవ
స్తునికరభాసురమై కాంచనకుట్టిమములఁ జెలంగి ♦ చారుతరంబై. ౨౬

చ. కనఁబడుదానిఁ జొచ్చి యట ♦ గాఢసుషుప్తిని బొంది భీతికృ
త్తనుఁడగుచున్ బరుండి తగు♦దానవసింహునిఁ గాంచి; *రంత ని
ద్రను గనునట్టి వేళల ని♦తాంతమునుండఁగ నోవికారముల్
గనఁబడ నిద్రఁబొందుచును ♦ క్ష్మాస్థలిఁగూలిన శైలమట్లుగన్. ౨౭ 2401

ఆ. నిద్రనుండి లేవ ♦ నేరనిరీతిఁగా, నున్న యతనిఁ జేరి ♦ యొక్కరీతి
నందఱొకటఁ గూడి♦యట్టె మేల్కొలుపఁగా,సాగి;రంతనసుర♦సమితియందు.

క. తనువెల్ల నూర్ధ్వరోమా,ళిని దగఁగా నూర్పులను ల♦ళిన్ విడిచెడు పా
మును బోలి మహాశ్వాసము, లను భీతిని గొలుపుచున్న ♦ లయపతితుల్యున్.

తే. పండుకొనియు భయంబుఁ బొ♦ల్పడఁగఁ జేయు
నాకృతిం దగ భయదనా♦సాంతరములు
తనరఁ బాతాళవిపులాస్య♦మునఁ జెలంగి
శయ్యఁ దాఁకంగ నవయువ♦సమితి మిగుల. ౨౮ 2404

సీ. శయనించి మున్ను దాఁ♦గి యవల నుంచిన మేదోరుధిరముల ♦ మేటివాస
నలు గుబాళింపఁ గ♦నకపుయాంగదములఁ దాలిచి మకుటంబు ♦ తల ధరించి
పగతురఁ జెండు న♦క్షత్రలుని రాక్షససింహుఁ గుంభకర్ణునిగనుఁ♦గొనుచునుండి;
రంత భీకరసత్త్వ♦లగు రాక్షసులు వాని ముందట సంతృప్తి ♦ నొందఁజేయఁ

---

* తే తు తం వికృతం సుప్తం-అనిమూ. వికృతమ్ నిద్రాకాలికవికారయుక్తమ్-అని వ్యాఖ్య.

తే. జాలుమాంసములను మేరు♦శైలమంత
యెత్తుగాఁ బోసి రాతని♦యెదుట మఱియు
మృగమహిషసూకరమ్ముల ♦ వగుపలలము
లను మనోజ్ఞాన్నముల రాసు♦లనుగ నునిచి. ౩౨ 2405

క. సురరిపు లాతనిముందట, సురలను బహువిధమనోజ్ఞ♦మద్యము రక్తం
బరుదుగ నించినకడవల, సురారివరు ముందు నునిచి♦చొక్కఁపుఁబూన్కిన్. ౩౩

తే. ఆపరంతపుతనువున ♦ నములరుచిర, చందన ములంది పరిమళ♦చారుపుష్ప
హారములు వైచి బహువిధ♦హారిగంధ, ములను నాతనిఁ గ్రైసేసి♦రెలమిమీఱ.

చ. దనుజులు శత్రుహంతయయి ♦ తద్దయు నొప్పెడువానికిన్ సుగం
ధనిచయధూపముల్ వయిచి ♦ దారతనిన్ నుతియించి, పల్మఱున్
ఘనములరీతిగా నఱచి ♦ క్రమ్రశశాంకుని బింబమట్టు లొ
ప్పిన గురుశంఖవారములు ♦ ప్రీతిగ నొత్తిరి పెక్కురీతులన్. ౩౬ 2408

ఆ. అంద ఱొక్కపెట్ట ♦ నార్చి రాతఁడు మేలు, కొనమి కాగ్రహించి ♦ ఘననినాద
ముల నొనర్చి రెగిరి ♦ రలఘుభుజాస్ఫాల, నములఁ జేసి; రసుర♦నాథు నతని.

క. కరములఁ బట్టి కదల్చిరి, సురారిమేల్కొలుపు వేడ్క ♦ శుంభద్ధ్వనులం
బరిపరిఁ గావించిరి; త, త్తరుణంబునఁ బఱువులెల్ల ♦ దారుణరీతిన్. ౩౭ 2410

క. ధర భేరీపణవమహా, త్తరనిస్వనములను గర్జి♦తధ్వనుల భుజో
త్కర మప్పళించురవముల, నురుతరసింహధ్వనులను ♦ నొక్కటి వినుచున్. ౩౮

తే. దెసలకుం బ్రీతిఁ బాఱి సా♦ధ్వసము వదల
కుండుటన్ వ్యోమమున కేగి♦యును భయంబు
వాయమిన్ వేగ నేలపైఁ ♦ బడియె; మిగుల
శ్రమమునొంది కావించిన ♦ శబ్దములకు. ౩౯ 2412

క. అతిశయనిద్రం బొందిన, దితిజవరుం డించుకేని ♦ తెప్పిఱిలమిఁ గాం
చి తగ మహాత్తరకాయుని, నతనిం గని యసురవర్యు ♦ లంద ఱొకటిగాన్.

తే. ఇనుపగుదియల రోఁకళ్ల ♦ నెల్లగదలఁ, గరములం బట్టుకొని; రుద♦గ్రతరరూపు
లైనవారద్రిశృంగాళి♦నట్టె ముసల, ములను గదలను భూరుహ♦ములను బూని.

సీ. ప్రహరింపసాగిరి ♦ పటుహస్తతలములముద్గరసంతతి ♦ ముష్టులను ద
గంగ భూస్థలిమీఁద ♦ గాఢసుప్తిం జెందునాతని గొట్టి రా♦యసురు లెంతొ
బలవంతులయ్యుఁ గుం♦భశ్రవుని శ్వాసవాతముచే నిల్వ ♦ వశముగామి
నతని మోములకుఁ దప్పి; ♦ రంత భయంకరవిక్రములగు వార ♦ లిక్రమమున

తే. నెంతయత్న మొనర్చిన ♦ నంతయైన
నతఁడు మేల్కొనునూచన ♦ లగపడమిని

వగచి యుందులకై మఱి ♦ తగినయత్న
ములనొనర్పఁగఁ బూని; యు♦జ్జ్వలగతులను. ౪౧ 2415

క. దనుజులు పదివేవురు చుట్టును దమకు సహాయులయి క♦డున్ వర్తిల నా
తనిచుట్టు మృదంగంబుల, ఘనభేరీపణవశంఖ♦గణముల మఱియున్ ౪౨

ఆ. ఏకకాలమందె ♦ యెల్లకుంభంబుల, మ్రోఁగఁ జేసి; రంత ♦ మాక్షనయను
లగుచుఁ గాటుకవలె ♦ నాకృతినల్లనై, యున్న యాసురారు ♦ లొక్కరీతి. ౪౩

చ. దనుజవరేణ్యుఁ గొట్టుచు ని♦తాంతము నార్చుచు మేలుకొల్పినన్
గనుఁగన విప్పఁడయ్యె; నిటు ♦ గట్టిప్రయత్నముచేసి కుంభక
ర్ణుని నిసుమంతలేపుటకు ♦ నోఁచక యింకను దానినట్టి మిం
చినయతిఘోరయత్నములఁ ♦ జెచ్చెరఁ జేయఁగఁ బూని రొక్కటన్. ౪౪

క. కరిఘోటకోష్ట్రసంతతి, ఖరముల నెక్కించి త్రొక్కఁ♦గాఁ జేసిరి భీ
కరదండకశాంకుశముల,నురుగతులను వానిఁగొట్టి ♦ యొక్కతెఱఁగునన్. ౪౫

క. భేరీశంఖమృదంగము, లీరసమున మ్రోఁగఁజేసి ♦ రెంతో బలములన్;
వారష్టభుజ స్తంభము, లారీతి మహేంధనమ్ము ♦ లట్టిముసలముల్. ౪౬ 2420

క. పెనుముద్గరములు గైకొని, యనూనబలము లొప్పంగ ♦ నతని నడచి; రా
ధ్వని గురుతరమై లంకా,వనపర్వతముఖ్యవివిధ♦భాగములందున్. ౪౭ 2421

క. చెలరేఁగె నిండి నగరము, పలువిధముల మాఱుమ్రోసెఁ ♦ బరమసుష్ప్తిన్
వెలసెడునాదనుజుఁడు క,న్నులవిప్పక నిద్రఁబోయె ♦ నూతనభంగిన్. ౪౮

తే. వేయిభేరులఁ గాంచన♦విపులదండ,ములను గొట్టిరి వారెల్ల♦మొక్కలముగ
నొక్కటిగఁజేరి చుట్టును ♦ బిక్కటిల్లి, యేకకాలంబునందు న♦హీనశక్తి. ౪౯

క. ఏకార్యము లొనరించిన, నాకర్బురవరుఁడు బ్రహ్మ♦దగుశాపముచె
నాకటికనిద్రఁ జెందుచు, నాకరణిఁ బరుండె సుంత♦యైనఁ గదలకే. ౫౦ 2424

చ. కనుఁగొని వాని రాక్షసులు ♦ గాఢపరాక్రములెల్లఁ బూర్వమే
మనమునఁ గల్గుకోపమును ♦ మండుచునుండిన వారలత్తఱిన్
బెనుక్రుధఁ బూని యాతనిని ♦ భీమగతుల్ దగ లేప ముష్టులం
గొని ప్రహరించి విక్రమ మ♦కుంఠితసాహస మప్డు చూపుచున్. ౫౧ 2425

క. చెలఁగిరి కొందఱు నిస్వన,ములఁ జేసిరి మిగులశౌర్య♦మున భేరుల ని
మ్ముల వాయించిరి కేశం,బులఁ బెఱికిరి కొంద ఱసుర♦పుంగవుచెవులన్. ౫౨

తే. పంక్తిబలిమిని గొఱికిరి ♦ పరఁగఁ బోసి
రతనిచెవులందునుం గుంభ♦శతజలముల
నప్పటికినైన భూరిని♦ద్రాభియుక్త
చిత్తుఁడై యుంటఁ గదలికఁ ♦ జెందఁడయ్యె. ౫౩ 2427

క. బలవంతులు దనుజులు గుది,యుల సమ్మెటలన్ గ్రహించి ♦ యాతనివక్షు

ష్ఠస్థలమున నితరాంగమ్ములఁ, దలయందును మోది రతుల♦దర్పస్ఫూర్తిన్. ౫౪

సీ. త్రాళ్లచేఁ జర్మబం♦ధనములచేతను గడుదృఢంబుగఁ గట్టఁ♦బడినయట్టి
బలుశతఘ్నులచేత ♦ నలఘుకాయుండెంతఁ గొట్టఁగాఁబడినను ♦ గొంచెమేని
మేలుకొనఁడయ్యె; ♦ మేటిగజంబుల వేయింటి నతనిపై ♦ నాయసురులు
తోలిత్రొక్కంజేసి♦రోలినిట్టులుత్రొక్కనతఁడు మేల్కాంచియెన♦య్యవియుఁ జిన్న

తే. పురుగు లంగంబుపయిఁ బ్రాఁకి ♦ పోవునట్టు
లాత్మలోపలఁ దలఁచె న♦య్యసురులు తను
మేలుకొనఁజేయవై చెడు ♦ మేటిపర్వ
తముల శృంగంబులను వృక్ష♦తతుల నెల్ల. ౫౬ 2429

క. కరముల గ్రహించి కొట్టిన, సరకుగొనక నిద్రయుడిగి ♦ సమధికముగుతను
త్పరిపీడితుఁడై సావంగోత్కరము విఱుచుకొనుచు లేచెఁ ♦ దటుకునఁ గళన్.

తే భుజగములయట్లు నిడుదలై ♦ భూధ్రశిఖర
ములవిధంబునఁ బలువున ♦ వెలసి శిఖరి
శృంగసారంబులై వెల♦సెడు స్వబాహు
వులను గడుఁజాఁచి బడబను ♦ బోలుముఖము. ౫౭ 2431

తే. వివృతిఁ గనఁజేసి భయదమా♦విధము తోఁప
నావులించెను; దత్కాల♦మందు నాగ
భువనసమవక్త్ర మది తల♦పోసి చూడ
నలరు సావర్ణి మేరుశృం♦గాగ్రసీమ. ౫౮ 2432

క. సరసిజబాంధవుబింబం, బరుదుగఁ జూపట్టురీతి ♦ నలరారె; మహా
త్తరబలుఁ డాతఁడు వక్త్రము, సరిగా వివృతం బొనర్చి ♦ సరభసవృత్తిన్. ౫౯

తే. ఆవులించుచు లేచె న♦య్యెడనున గిరినుండి వాయువుపీడిన ♦ ట్లొప్పె నతని
దీర్ఘనిశ్వాసపవనుండు ♦ తీవ్రవేగముసను విసరెను, నిదుర లే♦చునపు డతఁడు.

క. నిరుపమకలాపభూషిత, శరీరుఁడై యుండెఁ గానఁ ♦ జంచత్తను వ
త్తరుణమున వృష్టి గురియుచుఁ, గరము బలాకావృతంబు♦గా జలదంబుల్.

క. వెలసెడుతీరునఁ జక్కఁగ, నలరారెను; మండుచున్న ♦ హవ్యవహుని య
ట్టులు క్రూరములై మెఱుపులవలెఁ జలియించుచును దనుజ♦వరునేత్రంబుల్.

క. శనిభూసుతు లనుపేరులఁ, దనరుమహాగ్రహములట్లు ♦ దారుణబాధల్
గనఁజేయుచు నొరులకు భీతిని గొల్పుచు వెలసె; నంత ♦ దితిజులు ప్రాన్కిన్.

సీ. బహువిధములయిన ♦ భక్ష్యములను వరాహంబుల మహిషాళి ♦ నతని కర్ప
ణముసేయ దనుజాధి♦నాథుఁ డాగుఱుబలుఁ డవ్వాని భక్షించె; ♦ నమరనాథు
పగవాఁడుగాఁదగి ♦ పలలాశనవరుండు నగుకుంభకర్ణుఁ డ♦య్యెడనునందుఁ
బలలంబు మెక్కి యాఁ♦కలి నెడఁబాపుచు దప్పిచే నెత్తురుఁ ♦ ద్రాగుచు మఱి

తే. బానలకొలంది మెదడును ♦ వారుణిం దమిం
ద్రాగి; భయమున నొకచోట ♦ దాఁగియున్న
దనుజు లప్పు డాతండును ♦ దనివినొంది
నట్టులెఱుఁగుచుఁ జెంతకు ♦ నరుగుదెంచి. ౧౮ 2438

క. శిరములను వాంచి మ్రొక్కుచుఁ, బరివేష్టించి రవు డతనిఁ; ♦ బలలాశనుఁడై
సురవైరియైన యతఁడు ని,దురమబ్బునఁ గొంతవిప్పి ♦ తోడన వానిన్. ౧౯

తే. మూయుచుండుటఁ గలఁతను ♦ బూనియున్న
నయనములఁ జూపు నిగుడించి ♦ నాల్గుదెసల
దనుజులను నెల్లవారిఁ దాఁ ♦ గనియె; దనుజ
వర్యుఁ డాకుంభకర్ణుఁ డ♦వ్వారి నెల్ల. ౧౧ 2440

క. మనమలర నూఱడించుచుఁ, దనుమేల్కొల్పంగ వారు ♦ దార్కొనుటకు నే
పనియో యను నాశ్చర్యం,బును గని యిట్లనియె వారి♦బొలుపుగఁగనుచున్.

క. నను లేపందగుకారణ, మన నేదొకొ యిట్టిదా ప్ర♦యత్నంబున, రా
జునకున్ గుశలంబే కద, దనుజేశున కేభయంబు ♦ దగులదుగాదే. ౧౨ 2442

ఆ. అట్లుగాకయున్న ♦ నన్యులనుండి భ,యంబు గలిగియుండ♦నగు నిజంబు
దాని నణఁచుకొఱకె ♦ నేనింతవేగమ, నిదురలేపఁబడితి♦ని నిటఁ బూన్కి. ౧౯

చ. దనుజవరేణ్యు సాధ్వస ము♦దారబలంబునఁ ద్రోసిపుత్తు నిం
ద్రునినయినం గరం బలిగి ♦ త్రుంచెద నగ్ని నశింపఁ జేయుదున్;
నను గురువైన యీదనుజ♦నాయకుఁ డిట్టులు స్వల్పకారణం
బున నిదురించుసోదరుని ♦ బూనిక మేల్కొలుపంగఁ బూనునే. ౨౦ 2444

క. కనుకన్ నన్నున్ మేల్కొ,ల్పినకారణ మున్న దున్న♦విధమునఁ జెప్పం
జను; నంచు మహాబలుఁ డా,దనుజవరుం డనిన వినుచుఁ ♦ దగువినయమునన్.

తే. అసురనాథునిమంత్రి యూ♦పాక్షుఁ డనియెఁ
గరయుగంబును జోడించి; ♦ కర్బురేంద్ర!
యమరతతినుండి మాకు నే♦యదనునందు
నుంతయే భయ మబ్బదు ♦ సుమ్ము నిజము. ౨౨ 2446

క. మనుజులవలనన మాకిపు, డనూనభయ మంకురించి ♦ యయ్యది బాధిం
పను బూనియున్న; దోదను,జనికరపుంగవ! వచింతు ♦ సత్యము వినుమీ!. ౨౩

చ. మనుజులనుండి మాకిపు డ♦మానుషవిక్రమ! సంభవించి లం
కనుగల సర్వదానవులఁ ♦ గాఱియపెట్టుచునున్న భీతి యే
దనుజులనుండిగాని గురు♦దానవదేవగణంబునుండి గా
ని నిజ మదెప్పు డిప్పగిది ♦ నిర్భరరీతిని గల్గలేదునూ!. ౨౮ 2448

క. గిరితుల్యాకారులు వన,చరులెల్లను లంకచుట్టు ♦ శౌర్యమ్ములఁ బొ

ల్చిరి నిల్చి రక్షముగ రఘు,వరుఁడును సీతాపహారణ♦పరితప్తుండై. ౭౪ 2449

తే. తుములభయమును మాకిట్టు ♦ లమరవైరి
పుంగవా! కల్గఁజేసె; ము ♦ న్నంగనార్థ
మరుగుదెంచిన యొకవన♦చరునిచేతఁ
బురవరంబిద్ది దగ్ధమై ♦ పోడ వడంగె. ౭౫ 2450

క. అనుచరబలములతో నా,తనిచే నక్షుండు తెగియె; ♦ దనుజాళికి నె
ల్లను రాజు దేవకంటకుఁ, డనిహతవిక్రముఁడు నీదు♦నన్నయు ననిలోన్. ౭౬

క. సరసిజబాంధవతేజ, స్ఫురణంబునఁ బొల్చురామ♦భూమీశునిచే
నరయ మృతప్రాయుఁడుగా, దురమున విడువంగఁబడియెఁ ♦ దోఁపదు పలుకన్.

చ. దనుజగణాధినేతకును ♦ దానవదైత్యులు దేవతల్ దురం
బునఁ గడుశక్తి నే పనని♦బూని యొనర్పఁగఁ జాలకుండి రా
పని నిపు డారఘూత్తముఁడు ♦ బాగుగఁ జేసెను బ్రాణసంశయం
బున దశకంఠునిన్ వదలెఁ ♦ బో యనిచెప్పినఁ గుంభకర్ణుఁడున్. ౭౮ 2453

క. తనయన్న రావణాసురుఁ, డనిని బరాజయము నొందె ♦ ననియొడుయాపా
తునిమాటల విని కోపం,బునఁ గన్నులు ద్రిప్పి పలుకఁ ♦ బూనె నియతిమై.

క. ఓయూపాక్షా! యిపుడే, యాయటవిచరాళి నెల్ల ♦ నాలక్ష్మణునిం
బాయనిశక్తిని రఘుభూ,నాయకు ననిఁ ద్రుంచి యవల ♦ నాయగ్రజునిన్.

క. కనియెదఁ; గపిశోణితమాం,సనికరమునఁ దృప్తిచేయఁ ♦ జాలుదు దనుజా
ళిని, రామలక్ష్మణుల నల్లను నేనే ద్రాగువాఁడ ♦ లలితప్రీతిన్. ౮౧ 2456

క. *అని యిట్లు గర్వరోషము,లను దోషము వృద్ధిగాఁగ ♦ లలిఁబల్కెడు నా
తనిపల్కులవిని కరయుగ, మును మోడ్చి మహోదరుండు♦మునుకొనుప్రీతిన్.

క. దనుజతతిముఖ్యుఁడయి తా, ఘనశక్తిం దనరువాఁడు ♦ గావునఁ బలికెన్;
దనుజేంద్ర! మహాబాహూ!, చని రావణుఁ గాంచి తద్వ♦చనమును వినుచున్.

తే. గుణములను దోషముల మదిఁ ♦ గోర్కి వివిధ
విధములను జక్కఁ దర్కించి ♦ విమతులనట
మీఁదను జయింపవచ్చు స♦మీకమందు;
నను మహోదరుపల్కుల ♦ నపుడు వినుచు. ౮౩ 2459

క. గురుబలమున వరతేజ, స్ఫురణంబునఁ బరఁగుదనుజ♦పుంగవుఁ డంతన్
సురరిపులు తన్నుఁ గొలువఁగ, నరుగం దలపోసె నన్న♦యంతికమునకున్.

క. దనుజులు భయంకరములగు, కనులును పౌరుషము మిగులఁ♦గలుగుదనుజనా
థునిఁ గుంభకర్ణు మేల్కొ,ల్పి నితాంతజవంబు మీఱఁ♦బృథుమోదమునన్.

---

* సగర్వితం రోషవివృద్ధదోషమ్-అనిహా.

తే. ఆదశగ్రీవునింటికి ♦ నరిగి; రంత
వారలెల్లను బోయి యా♦భర్మపీఠ
మందుఁ గూర్చుండినట్టి దే♦వారిపతినిఁ
గాంచి యంజలిపుటము బం♦ధించి భక్తి. ౮౬ 2462

చ. పలికిరి; రాక్షసప్రవర! ♦ బాహుపరాక్రమశాలి తమ్ముఁడి
మ్ములను సుషుప్తిఁ బాసి యతి♦మోదముతో నటనున్నవాఁడు మీ
రలు నటకేగువారలొ ప♦రప్రతిభంజనుఁడైన యాతనిన్
బిలువఁగఁబంచి చూచుటకు ♦ వేడుకఁ బూనెదరో వచింపుఁడీ. ౮౭ 2463

చ. అన ననుజుండు మేలుకొని ♦ నందుల కాత్మఁ బ్రమోదమంది వ
చ్చిన యలదానవావళులఁ ♦ జెచ్చెఱఁ గాంచి వచించె నిందు నా
తనిఁ గనఁగోరువాఁడ విధిఁ ♦ దప్పక పూజలఁ దన్పి తోడుకొం
చు నిటకు రండు నాఁగ దను♦జుల్ సరి యట్టులె యంచుఁ బల్కుచున్. ౮౮

తే. మరలి చనుదెంచి తమవిభు♦మాటరీతిఁ
గుంభకర్ణునితోడ; ర♦క్షోవిభుండు
నిన్నుఁ జూడంగఁ గోరుచు ♦ నున్నవాఁడు
కానఁ జన నిచ్చగింపు వే♦గముగ నటకు. ౯౦ 2465

క. భ్రాతకు సమ్మోదంబును, నీతఱిఁ గల్పింపు మనుచు ♦ నెల్లరు పలుకన్
భీతికరమహాబాహు వ,రాతులకు జయింపరాని ♦ రాక్షసవరుఁడున్. ౯౧ 2466

క. బలశాలియు నగునాతం, డలరావణునాజ్ఞ వినుచు ♦ నట్లే యనుచుం
బలికి శయనంబునుండియె, యలఘుగతిన్ లేచి హృష్టుఁ♦డై నియతిమెయిన్.

ఆ. ముఖము గడిగికొని ప్ర♦మోదము పొల్పాఱ
స్నానకృత్యమెల్ల ♦ జరపి పరమ
భూషణములు మిగుల ♦ భూషితుఁడై పిపా
సువయియుంట నపుడు ♦ శుభతరమయి. ౯౩ 2468

క. బలవృద్ధిని మిక్కిలిగాఁ, గలిగించెడు మద్యము వడిఁ♦గాఁ దెండని వా
రల వేగిరించె; రక్కసు, లలఘుగతిం బోయి రావ♦ణాజ్ఞారీతిన్. ౯౪ 2469

ఆ. వివిధమద్యభాండ♦వితతులఁ గొనివచ్చి, యతనిచెంత నునిచి ♦ రతఁడు రెండు
వేలకుంభములను ♦ లీలమైఁ ద్రావి రా,వణుసమీపమునకుఁ ♦ బాఱఁదొడఁగె.

సీ. మత్తుఁడై యుండుట ♦ మద్యపానంబున నిఁకఁ గొంత మత్తెక్క ♦ నిద్ధతేజ
మతిబలంబును మీఱ ♦ హర్షంబు చెల్వారనాతండు లయకాల♦యమునిఁబోలి
యలరారు; దేవారు ♦ లందఱుఁ దనవెంట నరుదేరఁగా నతఁ ♦ డన్నగేహ
మునకుఁ బోవుచుఁ బాద♦ములు పెట్టునప్పుడు ధరణిని వడఁకంగఁ♦దాను జేయు

తే. చును వడింబోయె; భానుఁడ♦వనిని గిరణ
ములఁ బ్రకాశింపఁ జేయున♦ట్టులు తనురుచి

రాజమార్గంబు మిగులంగ ♦ రంజిలునటు
సేయుచుఁ బౌరు లంజలుల్ ♦ చేసి కొలువ. ౮౬ 2471

క. పురుహూతుఁడు శతధృతిసుం,దిరమునకుం బోవునట్లు ♦ దితిజేంద్రుని మం
దిరమునకుఁ గుంభకర్ణుం, డరిగెన్; బురబాహ్యసీమ ♦ నలరువనచరుల్. ౮౭

క. గిరిశృంగకల్పుఁ జింతిం,పరానియాకారమునను ♦ భాసిలువానిన్
బరహింతఁ గుంభకర్ణుని, ధరణీపమార్గమునఁ బోవు♦దారుణనయనున్. ౮౨

క. ఆకస్మికముగఁ జూచుట, నాకపులందఱు బలేశు ♦ లయ్యును భీతిన్
జేకొనిరి; కొందఱందున్, భూకాంతు శరణ్య రామ♦మూర్తిం గనఁగన్.

క. చని యతని శరణుచొచ్చిరి, వనచరు లొకకొంతమంది ♦ వ్యథితులగుచు నే
లను బడి, రొకకొందఱు భీ,తిని బఱచిరి జవముమీఱ ♦ దిక్కుల కంతన్. ౮౪

క. కొందఱు నేలఁ బరుండిరి;, సుందరమకుటంబుఁ దాల్చి ♦ క్షోణీధరసుం
దరముగ వెలయుశిఖరము, చందంబునఁ దనువువెలయ ♦ సప్తాశ్వక్రియన్.

క. తనురుచి యలరుచునుండం,గను వృద్ధిం బొందియున్న♦కాయముతోడం
గనుపట్టు కుంభకర్ణుం, గని భీతిలి వనటఁ జనిరి ♦ కపులు దెసలకున్. ౮౯

అఱువదియవ సర్గము సంపూర్ణము.

---

౬౧ - వ సర్గము.

రామునితో విభీషణుఁడు కుంభకర్ణుని వృత్తాంతమును జెప్పుట.

క. ఘనతేజంబున వీర్యం,బున వెలసెడు శ్రీరఘూత్త♦ముండు కిరీటం
బును దాల్చి మహాకాయం,బునఁ దగునాకుంభకర్ణుఁ ♦ బొడఁగనియె నటన్.

చ. ధరణిధరంబురీతిని ని♦తాంతము స్థూలశరీర మొప్ప నం
బరమును నొక్కపాదమున ♦ వారక యాక్రమణంబుచేయు నా
పురుషవరేణ్యు మాధవునిఁ ♦ బోలి కనంబడుచున్ జలంబుతోఁ
బరఁగెడుమేఘము ట్లసిత♦వర్ణమునం దగి భీతిఁ గొల్పుచున్. ౨ 2479

క. కనకాంగదభూషితుఁడై, దనుజలలాముండునగుచుఁ ♦ దగునాతనిఁ గాం
చెను జాపధరుండై చ,క్కనిదృష్టిని మరల నతనిఁ ♦ గని కపిబలముల్. ౩

క. పరుగెత్తసాగె; నవ్వన,చరులటు పరుగెత్తుటయును ♦ జండబలుండా
సురవైరి వృద్ధిఁ గనుటయుఁ, బరికించి సువిస్మయంబు ♦ స్వాంతముఁ గ్రమ్మన్. ౪

తే. కని విభీషణు నీరీతి ♦ ననియె నార్య
యో ప్రతాపాఢ్య! గిరియట్టు ♦ లొప్పుచు ఘన
తరకిరీటంబుఁ దలపైనఁ ♦ దాల్చి [1]హరిన
యనములొప్పారుచున్న యూ♦యసురుఁ డొకఁడు. ౫ 2482

---

1 కిరీటి హరిలోచనః-అనిమూ హరిలోచనః కపిలేక్షణః-అనివ్యాఖ్య.

క. పురమున విద్యుద్ద్యుతజల, ధరమువలెం గానఁబడు ని♦తం డెవ్వఁడో?; యు
ర్వరకెల్ల ధ్వజమువలె నొ,క్కరుఁ డీతఁడు గొప్పగాఁగఁ♦గనఁబడియెడుఁ జూ!.

చ. వనచరు లీతనిం గనుచుఁ ♦ బాఱఁదొడంగిరి చెప్పుమీ మహా
తనుధరుఁ డెవ్వఁడో యసుర♦తల్లజుఁడో దితిజుండొ యిట్టిరీ
తిని జెలువారుభూతము తి♦తిన్ దగఁ గానను మున్ను నేను దా
ని నరసి నాకుఁ జెప్పుమని ♦ నేర్పున రాముఁడు ప్రశ్న చేసినన్. ౭ 2484

తే. ఇట్లు లక్ష్టకర్ణుఁడై ♦ యెసఁగు రాముఁ
డడుగఁగాఁ బ్రాజ్ఞవరుఁడైన ♦ యావిభీష
ణుఁ డనుఁ గాకుత్స్థుతోడ నీ♦తఁడు మహాత్మ!
విశ్రవసునకుఁ బుత్రుఁడై ♦ వెలయుఁ జుమ్మ. ౮ 2485

చ. అనిమొన ధర్మరాజు నమ♦రాధిపు గెల్చినవాఁడు విక్రమం
బున నసమానుఁడై వెలయుఁ♦బో రఘునాయక! కుంభకర్ణుఁడం
చని పిలువంగ నొప్పు నితఁ ♦ డారయ నీతని యంతవాని నే
దనుజుని గాన మీధరణి ♦ దారుణరూపుఁడు సుమ్ము వీనిచేన్. ౯ 2486

క. దురమున సురాసురోరగ, వరయక్షులు రాక్షసులును ♦ వ్రాలిన యలకి
న్నరగంధర్వులు విద్యా, ధరులును గుమిఁగూడి వచ్చి ♦ ధరణీశవరా!. ౧౦

*ఆ. భంగమొంది చనిరి; ♦ బలశాలి యీకుంభ
కర్ణుఁ డేచి భూరి♦కరమునందు
శూలమును ధరించి ♦ పోలి విరూపాక్షుఁ
డగుచు నిలువఁ ద్రిదశు ♦ లార్తిఁ గనుచు. ౧౧ 2488

క. వీనిన్ మార్కొని కొట్టం,గా నోపక కాలుఁ డితఁడె ♦ కాఁదగు ననుచున్
మానసముల భ్రమియించిరి;, దానవుఁ డీతఁడు స్వభావ♦దర్పుఁడు రామా!.

క. వరదానమ్మున బలమిది, యరుదుగ నీతనికిఁ గల్గె ♦ నని తలఁపకు; మో
ధరణీశ! రావణాదిక, సురరిపువర్యులకు బలము ♦ చొప్పడె నజుచేన్. ౧౩

చ. దనుజుఁ డితండు పుట్టఁగనె ♦ దారుణమౌ బలమొప్ప క్షుత్తుచే
తను బరిపీడనొంది బల♦దర్పము లుట్టి కనంబడంగ స
త్వనికర మెన్నివేలనొ జ♦వంబునఁ గైకొని మ్రింగినాఁడు; భూ
తనిచయ మిట్లు మ్రింగఁగ ని♦తాంతభయంబున నెల్లవారలున్. ౧౪ 2491

క. బలవైరిని శరణుగఁ గని, పలికిరి తద్విషయ మంతఁ ♦ బాకరిపుం డు
జ్జ్వలకోపచిత్తుఁడై యీ, పలాశనుని దీక్షవజ్ర♦బాధితుఁ జేసెన్. ౧౫ 2492

ఆ. దానఁ జంచలించి ♦ దారుణబల మొప్ప
నీతఁ డాగ్రహమున ♦ నేచి మిగుల

---

* శూలపాణిం విరూపాక్షః కుంభకర్ణం మహాబలమ్-అనిమూ,

నార్చి; ధీయుతుండగు ♦ ననురుం డతం డార్వ
మునుపె భీతిఁగొన్న ♦ జనులు మఱియు. ౧౫ 2493

క. ఈనాదము విని భీతిలి, రీనిష్ఠురదనుజుఁ డంత ♦ నెంతయుఁ గోపం
బూని మహాబలమొప్పం,గా నైరావతము నట్టె ♦ గని దంతంబుల్. ౧౬ 2494

ఆ. ఊడఁ బెఱికి దాన ♦ నొక్కట మర్దించె, నమరనాథువక్ష ♦ మంత నింద్రుఁ
డితనిదెబ్బ కోర్వ ♦ కతికోపమున మండి,పడియె; నంత సురలు ♦ బ్రహ్మమునులు.

*క. దనుజులు నష్టె విషాదం,బును బొందిరి; ప్రజలతోడఁ ♦ బోయె సురవిభుం
డును బ్రహ్మకడకు నంతట, వనజాసనుతోడ వజ్రి ♦ వారనికినుకన్. ౧౮ 2496

ఆ. ప్రజలతోడఁగూడి ♦ పలికె నీతనిదుష్ట,కార్యరీతి మఱియుఁ ♦ గడఁగి ప్రజలఁ
దినుటదివిజులఁదగ ♦ ధిక్కరించుటయును,మునులయాశ్రమములఁ ♦ గనిచలమున.

ఆ. పాడుచేయుటయును ♦ బరకాంతలం దమి, నపహరించుటయును ♦ నాదిగాఁగఁ
గలుగుక్రూరకృత్య ♦ ములఁ బల్కి మఱియుని,ట్లనిరి; నిత్య మిట్టు ♦ లసురప్రజల.

సీ. భక్షించునేని స్వ ♦ ల్పంబగు కాలంబులోనె శూన్యంబగు ♦ లోకమెల్ల
నని దేవతలఁగూడి ♦ యమరేంద్రుఁడు వచింప విని చతురాస్యుండు ♦ దనుజవితతి
నంతయు రావించి ♦ యందులోఁ గుంభకర్ణుని గాంచె; నిట్టు లా ♦ దనుజుఁ గాంచి
వనజాసనుఁడుగూడ ♦ భయమందె నంత నా రాక్షసుఁ బిల్చి సు ♦ రవ్రజమున

తే. జ్యేష్ఠుఁడై యున్న బ్రహ్మాయుఁ ♦ జెంతఁ గూరు
చుండఁగాఁ జేసి మఱిమఱి ♦ యూఱడించి
పలికె; విశ్రవసుఁడు లోక ♦ ములు వినాశ
మునకుగా నిన్నుఁ బుట్టించెఁ ♦ బో నిజమ్ము. ౨౧ 2499

క. కనుకన్ నీ విదిమొదలుగ, ననయము మృతకల్పుఁడవయి ♦ యవనిని శయనిం
పనుగలవని శపియించెను;, వనజజు శాపమున నైజ ♦ బలము చెడంగన్. ౨౨

క. సరభసముగఁ బ్రభువయి చెలఁ,గు రావణుని యగ్రమందు ♦ క్షోణిఁబడియె; నా
సురవైరి తత్తఱిలి యా,సరసిజభవుఁ గాంచి పలికె ♦ సదయాత్మ! విభూ!. ౨౩

తే. చక్కఁగా వృద్ధినొంది కాం ♦ చనము రీతిఁ
గనఁగ నింపగు నొక్కవృ ♦ క్షమును జూచి
యది ఫలించెడుకాలంబు ♦ నందుఁ ద్రుంచు
మాడ్కి నయ్యెను నీముని ♦ మనుమఁ డగుచు. ౨౪ 2502

క. దినదినము వృద్ధినొందెడు, ఘను నీతనినిన్ శపింపఁ ♦ గా న్యాయంబే!
వనజభవా! నీవాక్యం, బనృతముగాఁ జాల దట్టు ♦ లౌట నితండున్. ౨౫

తే. నిద్రఁ బూనుచునే యుండు ♦ నియతి మిద్ది
యైనఁ బవళింప మేల్కొన ♦ నరసి కాల

---

* ప్రజాభి స్సహ శక్రశ్చ యయౌ స్థానం స్వయంభువః-అనియూ.

నియమ మేర్పఱుపందగు ♦ నీకు; ననిన
రావణునిపల్కులన్ విని ♦ బ్రహ్మ పలికె. ౨౮ 2504

సీ. అసురేంద్ర! నీతమ్ముఁ ♦ డాఱుమాసములకు నల్పంబు గాకుండ ♦ నట్టి నిద్రఁ
బొందుచునొకదినం ♦ బున మేలుకొనుచుండునొకనాఁడు మేల్కని ♦ యురుతరమగు
నాఁకలిఁగొని విప్ర ♦ తాస్యుఁడై ధరణిని జరియించుచున్ గోప ♦ పరవశుఁడగు
నగ్నిహోత్రుఁడు వోలె ♦ నఖిలలోకంబుల భక్షింపఁగలఁడని ♦ పలికె; నసుర

ఆ. తల్లజుండు నీప్ర ♦ తాపాగ్నికిన్ భీతిఁ, గాంచి వ్యసనమొంది ♦ కడఁగి నిద్రఁ
గాంచియున్న కుంభ ♦ కర్ణుని మేల్కొల్పె, నిపుడు భీమశౌర్యుఁ ♦ డితఁడు రామ!.

క. తనగృహము వెడలి వీఁడుం, డనూనమగు కోపమూని ♦ యఖిలకపుల న్మ్రిం
గను వచ్చె వేగ; వీనిం, గని పరుగిడుచున్నవారు ♦ గాఁ గపు లిపుడున్. ౩౨

క. అని మొనఁ గ్రుద్ధుండై యీ, దనుజుఁడు మార్కొన్నయెడలఁ ♦ దాఁకపులు వీ
నిని నెటువారింపంగల, రనఘా! యిది యొక్కయంత్ర ♦ మాఁజుఁడి యిదియున్.

ఆ. పయికి నెత్తఁబడియె ♦ భయపడవల దని
కపుల కెల్లఁ జెప్పఁ ♦ గాఁ జనుఁ గపి
వరులు తెలిసి దీని ♦ భయ మొందకుండు రీ
విషయమున నటంచు ♦ విమలరీతి. ౩౩ 2508

క. పలికిన యాదనుజోత్తము, పలుకులను సహేతుకముల ♦ భవ్యమ్ముల ని
మ్ముల విని శ్రీరాముఁడు కపి,బలపతియా నీలుఁ గాంచి ♦ పలికెం బ్రీతిన్. ౩౪

చ. అనలకుమార! నీవును బ ♦ లావళి వ్యూహముగా నమర్చి లం
కనుగల ద్వారసంతతి న ♦ ఖండములై తగు నిల్చుతావులన్
గనుఁగొనుచుండుమా జలముఁ ♦ గట్టినతావుల నాక్రమించి; యు
ద్ధనిఖిలసాధనంబులగు ♦ దారుశిలాగిరిశృంగవారముల్. ౩౬ 2510

ఆ. చక్కఁ జేకరించి ♦ యొక్కటఁ గూర్పుమా!, యెల్లకపులు శౌర్య ♦ ముల్లసిల్లఁ
బర్వతములఁ జేతఁ ♦ బట్టి ఖడ్గాదులఁ, దాల్చి యుండ్రుగాక ♦ దగినరీతి. ౩౬

క. హరిసేనాపతికపికుం,జరుఁడుననగు నీలుఁడు రఘు ♦ సత్తమునాజ్ఞం
గరమనురాగమ్మునఁ గొని, హరులకు నల్లే యొసంగె ♦ నాజ్ఞను బిదపన్. ౩౭

తే. పర్వతాకారులగు శర ♦ భహనుమంతు,లంగదగవాక్షు లద్రి ♦ శృంగాళిఁగొనుచు
లంకద్వారములకుఁ జని ♦ బింక మొప్ప,ముట్టడించిరి శ్రీరామ ♦ మూర్తియాజ్ఞ.

సీ. రామువాక్యము విని ♦ భీమకాయులు జయశీలురు వీరులై ♦ చెలఁగుకపులు
భూరుహంబులఁ గొని ♦ పురబాహ్యసీమలఁ దిరుగుచుఁ బురమును ♦ దెంపుమీఱఁ
గాపాడుచుండు రా ♦ క్షసుల మర్దించిరి; బహువిధభూధర ♦ పటలమూని
యులరుచేతులు నొప్పి ♦ యాపురిసన్నిధి నున్నయాకపిబల ♦ ముగ్రరీతి

ఆ. ధరణిధరముచెంత ♦ దారుణరీతిగా, నావరించియున్న ♦ యట్టి భూరి
జలదపటల మట్లు ♦ సాంద్రంబుగా వెలిం,గెను మహోద్యమమ్ము ♦ గనఁబడంగ.

అఱువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౬౨ - వ సర్గము.

{ రావణుఁడు కుంభకర్ణునితోఁ దనవృత్తాంతమును దెల్పి యుద్ధమునకుం బురికొల్పుట. }

చ. అనితరసాధ్యవిక్రముఁ డ♦హార్యబలుండు నరాతిదుర్జయుం
డునునగు కుంభకర్ణుఁడు న♦నూనసుషుప్తిని బొందియుండి యొ
ప్పునితతి లేచుటన్ గిదురఁ ♦ బాయకసోలుచు మద్యపానసం
జనితమదంబు పైకొన న♦సంఖ్యసుతారులఁ గూడి యంతటన్. ౧ 2515

క. సిరులన్ వెలసెడు నాభూ,వరమార్గము చేరి నగర♦వాసులు పుష్పో
త్కరముల సౌధంబులనుం,డి రమణ గురియంగఁ బోయె ♦ నెమ్మి తనరఁగన్.

క. కనకగవాక్షంబులతోఁ, గనఁబడుచుం గాంతు లలరఁ♦గా సూర్యునిరీ
తిని మెఱయుచును విశాలం,బును రమ్యమునైన దనుజ♦పుంగవుగృహమున్.

చ. కనుఁగొని సూర్యుఁ డంబుదని♦కాయముఁ జొచ్చిన రీతిగాఁగ నా
దనుజవరుండు చొచ్చి యట ♦ దవ్వున వేఱొక కక్ష్యలోన నా
సనమునఁ గూరుచున్న ప్రభు♦సత్తము రావణు నాసనస్థుఁడౌ
వనజజు వాసవుండు గను♦భంగిని గాంచెఁ బ్రమోద మొప్పఁగన్. ౪

క. సురవైరిగణాన్వితమయి, పరఁగెడు తనయన్నసౌధ♦వరముఁ జొరఁగఁ ద
చ్చరణమ్ములతాఁకున నా, ధరణియుఁ గంపించె; నంత ♦ దనుజాగ్రణియున్.

క. తనయగ్రజన్మసౌధం,బును జొచ్చి కవాటవర్య♦మును దాఁటి రుచిం
గను పుష్పవిమానంబున, ఘనముగఁ గూర్చున్న దుఃఖ♦కలితుని నన్నన్.

చ. కనుఁగొన రావణుం డపుడు ♦ గాదిలితమ్ముఁడు కుంభకర్ణుఁ డా
య్యనఁ జనుదేరఁ గాంచి కడు♦హర్షము నొందుచు వేగ లేచి దా
పునకును దోడుకొంచుఁ జనెఁ ♦ బొంగుచు నాసనమందుఁ గూరుచుం
డిన యలరావణాసురుని ♦ నిర్భరవిక్రముఁ జేరి భక్తితోన్. ౭ 2521

తే. కుంభకర్ణుఁడు పదముల♦కుం బ్రణామ
మాచరించి యిఁకం జేయ♦నైన పని య
దేమి యని ప్రశ్నసేసె న♦హీనహర్ష
మొంది యారావణుఁడు లేచి ♦ యుద్యమమున. ౮ 2522

క. తనసహజుం గౌఁగిటఁ జే,ర్చి నితాంతము మోదకలితుఁ ♦ జేయ మనోజ్ఞం

బును సుందరంబునగు నా, సనవరమును జేరె నతఁడు ♦ సంహృష్టుండై. ౯౫

చ. బలమునఁ జాలమించి సుర♦వైరివరుండగు కుంభకర్ణుఁ డ
ట్లలఘుతరాసనంబున మ♦హావిభవంబునఁ గూరుచుండి క
న్నులు గడునెఱ్ఱనై తగ వి♦నూతనకోపము మించ నన్నతోఁ
బలికెను; నిద్రపోవు నను ♦ వారనియక్కఱతోడ నీగతిన్. ౧౦౫ 2524

క. దనుజేంద్ర! లేపఁ బనిచితి, వనూనభయ మేనివలన ♦ నయ్యె నిపుడు నీ
కు, నెవండు మృత్యువక్త్రం, బును జొరనున్నాఁడు తెల్పు♦ము వివర మింకన్.

క. అనుచుం బ్రశ్నించి క్రుధం, గను లెఱ్ఱగ నొప్పుచుండఁ♦గా నాసనముం
దును గూరుచున్నయనుజ,న్మునిఁ గని యావంతకోప♦మున నయనంబుల్. ౧౨

క. పరివృత్తము లగుచుండఁగ, నరుదుగ వచియించె నిటు మ♦హాబల! నీవీ
వరునను నవదినములు ని,ద్దుర వోతివి కాలమిద్ది ♦ తోఁచె ఘనముగన్. ౧౮

క. కనుకనె నా కాశ్రీరా, మునివలనం గల్గిన భయ♦ము నెఱుంగ; విదే
ఘనబలుఁడు దశరథాత్మజుఁ, డనూనకపిసేనలు తను ♦ నాదృతిఁ గొలువన్.

క. అలసుగ్రీవునితోడం, గలిసి సముద్రంబు దాఁటి ♦ కడుశౌర్యమునం
బలము గనంబడుచుండ మ,నలను సమూలముగ మించి ♦ నాశ మొనరుపన్.

తే. తలఁచి యట్టులె చేయుచు ♦ దాఁ జెలంగు
చున్నవాఁడు సుమా! కంధి ♦ నొక్కరీతిఁ
దాను గట్టించి నట్టిప♦థంబు నందె
సుఖముగా వచ్చి యక్కటా! ♦ శూరతదగ. ౧౫ 2530

క. మనపురమునఁ గల యీయుప, వనములఁ దోఁటలను నొక్క ♦ వానరమయకం
ధినిగా నొనరిచినాఁ డదె, కనుమా! ముఖ్యతములైన ♦ క్రవ్యాదు లనిన్.

క. వనచరులచేతఁ జచ్చిరి, వనచరులం దొక్కఁడైన ♦ బవరమున మృతిం
గని తద్బలము క్షయింపం,గ నొకపుడేఁ జూడలేదు ♦ గాదిలియనుజా!. ౧౬౫

క. హరివీరుల నొక్కండే, దురమున నోడింపఁబడుట ♦ తోఁపదు నాకున్
గరము బలాఢ్యుఁడ వీవి, త్తరుణంబునఁ గల్గినట్టి ♦ దారుణభయమున్. ౧౭౫

క. కనుమా! నీవిత్తటి నా, వనచరులం జంపి నగర♦వరమును దీనిం
బనిఁ బూని త్వరగఁ గావుము, విను నిను వేల్కొల్పుటకిదె♦విషయము సుమ్మీ.

క. నాయైశ్వర్యంబంతయు, నీయెడ నశియించెఁ బురిని ♦ నెనఁగుదనుజు లి
ట్లీయెడరున నశియించుటఁ, జేయంగలవార లెల్లఁ ♦ జెడినట్లయ్యెన్. ౧౮౫

క. బాలురు వృద్ధులు మాత్రమె, యీలంకం గానఁబడుదు ♦ రిపుడు తలఁచుగా
నీలీల లంక నేనును, జాలవగం గుందు టెఱిఁగి ♦ సమధికశక్తిన్. ౧౯ 2536

క. పరిరక్షింపుము కార్య మి,తరులకు నిది చేయరాక ♦ దారుణమగు నీ

కరణి, మహాబాహూ! యీ,తరుణమునన్ భ్రాతకొఱకుఁ ♦ దగుఁ జేయంగన్.

క. అరిసూదన మున్నెపుడి,క్కరణిని నీతోడఁ జెప్పఁ ♦ గాఁ బూనను గా
నిరతము నీయెడ నాకా,దరమును గౌరవము వెలయు ♦ దనుజవతంసా. ౨౦౫

క. దేవాసురయుద్ధంబుల, నీవే పలుసార్లు దివిజ ♦ నిచయమ్మును జెం
పావహిలఁ దాఁకి జయుల,శ్రీవిభవముఁ గంటి గాదె ♦ చెలఁగుసురులన్. ౨౧

క. దురమున జయించితివి గా, పరాక్రమము నీది భయద ♦ భంగి వెలయు నీ
తరుణమున దానిఁ గైకొను, మఱయన్ భూతాళులందు ♦ నవనీస్థలిలోన్. ౨౨

క. బలమున నీకు సమానము, గలదే సంగర మునంగఁ ♦ గడుహితమగు బం
ధులయందు నీకుఁ బ్రీతియు,వెలయున్ మిగులంగఁ గాన ♦ విను మీమాటన్.

ఆ. హితము ప్రియమునైన ♦ యీయుత్తమంపుఁ గృ
త్యమును నన్నుఁగుఱిచి ♦ తగునొనర్ప
రయనమీరుఁ డాళి ♦ రఘ్నవములరీతి
నరిబలములఁ జెండు ♦ మధికశక్తి. ౨౩ 2542

అఱువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౬౩ - వ సర్గము.

{ కుంభకర్ణుఁ డన్నకునీతి చెప్పి ఫలంబు గానక యుద్ధముసేయఁ దీర్మానించుకొనుట. }

క. దనుజేంద్రుఁడు పరిదేవన,మును జేయుచుఁ బల్కఁగ విని ♦ మోమున నవ్వుం
గనఁబఱచి పల్కె నిట్లని, మును పాలోచనమును మన ♦ ము సచివసమితిన్. ౧

తే. కలసి చేసినయప్పు డీ ♦ క్కరణి మనము
దోషములు కల్గుననుచు ముం ♦ దుగనె నిర్ణ
యించితిమె యవ్వి నీకిప్డు ♦ హితులవచన
ములు వినకపోవుటవలనఁ ♦ గలిగెఁ జుమ్ము. ౨ 2544

సీ. గురుపాతకులకును ♦ నరకమందే పాత మరయఁ దప్పక గల్గు ♦ నట్లు సీత
నపహరించుటచేత ♦ నతనికి నీవు గావించిన పాపైక ♦ విహితకార్య
ఫలము నిన్నుం బొందె ♦ నలఘుగతిం జుమ్ము సార్వభౌమా! నీవు ♦ సాంద్రవీర్య
దర్పంబుననె రాము ♦ తరుణిని దొంగిలినట్టి యీపని మున్నె ♦ యట్టిదోయని

తే. యెంచవైతివి దానిన ♦ మించుదోష
ముల విచారింపవైతివి ♦ భూమి నేలు
నతఁడు మునుచేయఁదగిన కృ ♦ త్యముల వెనుక
వెనుకఁ జేయఁగఁ దగినట్టి ♦ పనుల ముందు. ౪౫ 2545

క. ఒనరించునో యాతఁడు నీ,తి ననీతిని నించుకేని ♦ దెలియనివాఁడో;

విను తగనియట్టి సమయం,బున దేశంబునను బనులఁ ♦ బూని యొనరుపన్. ౫

తే. అవ్వి వానివైకల్యము ♦ నివ్వటిల్లు
టను నపాత్రులు వేల్చిన ♦ ఘనహవిస్సు
లట్లు విఫలంబులగు; నెవ్వఁ ♦ డాత్మసచివ
వరులతోఁగూడి యోజించి ♦ పలువిధముల. ౬ 2547

*సీ. సిద్ధాంతమును జక్కఁ ♦ జేసికొనుచు మఱి యరిదుర్బలుండగు ♦ నట్టితఱిని
నొనరించు సంగర ♦ ముత్తమమగు, దానువైరియును సమాన ♦ బలు లగునపు
డొనరించునాయుద్ధ ♦ మనఁబడు మధ్యమ,మరిబలాఢ్యుండయి ♦ యలరఁ దాను
బలహీనుఁడయియున్న ♦ పట్టున నొనరించునని యధమంబగు ♦ నట్టి త్రివిధ
కర్మములను వానిఁ ♦ గావించుటకుఁ దగునట్టియుపాయంబు ♦ నట్టిపనుల
కగుద్రవ్యసంపత్తి, ♦ నవ్వానిఁ జేయంగఁదగు దేశకాలభే ♦ దముల, వాని
కిని గల్గునంతరా ♦ యనిచయమున కగుప్రతికార మట్టికా ♦ ర్యములసిద్ధి
యను వీనినైదింటి ♦ యందును జాగరూకత గల్గియుండు నా ♦ త్మవిభుండె

తే. నయపథంబున వర్తించు ♦ నరపతియగు
నతఁడె నీతిఫలంబుల ♦ నందు, నెవఁడు
బుద్ధిబలమున మంత్రులఁ ♦ బూన్కిఁగూడి
యెంచి సుహృదులతో విచా ♦ రించి మఱియు. ౭ 2548

తే. నీతిశాస్త్రంబుమీఱక ♦ ఖ్యాతివెలయఁ,గార్యనిర్ణయమొనరింపఁ ♦ గాఁదలఁచునొ
యతఁడె నీతిపథంబును ♦ ననుసరించు,వాఁడు సుమ్ము; రాక్షసేశ్వర ♦ భవ్యకీర్తి.

క. దినపూర్వభాగమునఁ జ,క్కనిధర్మము దివిని నడుమ ♦ ఖరకరుఁ డుండం
గను నర్థము సాయంతన,మునఁ గామము సేవచేయఁ ♦ బూనఁగవలయున్. ౮

తే. అట్లు లేకున్న నొకసమ ♦ యంబునందె, పూని రెండేసి జంటగాఁ ♦ బూజ్యభంగిఁ
దగును సేవింపఁగా;దినాం ♦ తమునమూఁడి,టినిని సేవించునదకాల ♦ మునను దీని.

క. తెలియక సేవింపఁగ రా,దిలఁ గేవలకామమునె య ♦ హీనమనుచు ని
మ్ముల సేవించిన యాతఁడు, పిలువఁబడు నరాధముఁడను ♦ పేరున నెపుదున్. ౯

తే. వీనిలో శ్రేష్ఠమైనట్టి ♦ విపులధర్మ
మును వినుచు నేమహీశుఁడై ♦ నను మహీశు
నంతవాఁడైనఁ దాఁ జేయ ♦ నో నటంచు
నాత్మ నెఱుఁగఁడొ తచ్ఛ్రవ ♦ ణాదికంబు. ౧౦ 2553

* త్రయాణాం పంచధా యోగం కర్మణాం యః ప్రపశ్యతి, సచివైస్సమయం కృత్వా స సభ్యే వర్తతే పథి-అనిమూ. ఈశ్లోకమునకు వ్యాఖ్యానకర్తలు వ్రాసిన యర్థముసమగ్రముగాఁ దెనిఁగించుటచేత సీసమాలికయైనదని గ్రహించి మన్నింపవలయు.

క. ఫలవంతము గానేరదు;; పలలాశనవర్య! యేనృ♦పతి తనచిత్తం
బు లలితగతి స్వవశంబయి, వెలయంగాఁ జేసి యుచిత♦విధుల నెఱుఁగుచున్.

సీసమాలిక:—

*శత్రువునొద్దకుఁ ♦ జని ధనమిచ్చుట యనెడు దానంబు, చ♦క్కనిపలుకులు
చెప్పుకొనుటయనఁ ♦ జెల్లు సామంబును, వారికిఁ దన్మిత్ర♦వర్గమునకు
భేదముచేయుటన్ ♦ భేదంబు, విక్రమ మలర యుద్ధముచేయు♦ టనెడు దండ
న,మను నీవిధములౌ ♦ నాల్గింటిలోపల నొక్కొక్కటిని గాని ♦ యొక్కరీతి
నన్నిఁటింగాని పూ♦ర్వాభిహితములైన యా నయానయముల ♦ నన్ని యరసి
ధర్మార్థకామాళిఁ ♦ దజ్ఞులౌ మంత్రులఁ గలిసి యాలోచించి ♦ కాలమునకు
నవ్వానిఁ జతఁగూర్చి ♦ యాదృతి నెవ్వఁడు సేవించునో యట్టి♦క్షితివిభుండు
వ్యసనంబు నొందక ♦ వర్ధిల్లునే; భూపుఁ డర్థతత్త్వంబుల ♦ నమలరీతి
దెలిసినయట్టి మం♦త్రులఁగూడియుఁకముందు హితము తనకుఁగల్గు♦కృత్యమేదొ
చేయరాని దదేదొ ♦ చిత్తమునం దెంచి నిశ్చయపరుఁడయి ♦ నెమ్మి దనరఁ
గర్తవ్యమును బూని♦కను జేయునో యాతఁడిందుసుఖముగని♦యేమనుఁజుమి;
యుర్వీశువిషయ మి♦ట్లుండ మంత్రులవిషయంబన్న నీతిశా♦స్త్రార్థములను
గురుముఖంబుననుండి ♦ పరికించి విని తెలియక వేషమునఁ బురు♦షాకృతులుగ
నుండియుఁ బశువుల♦యొప్పున నాహారనిద్రాదుల నెఱుంగ ♦ నేర్చినట్టి
వారు, తమ్మును మహీ♦వరుఁడు భ్రాంతుండయి యాలోచనముచెప్పు♦నట్లు కోర
నూహాలు లేక యే♦మో ధార్ష్ట్యమున జెప్పఁ దలఁతురుగాని స♦త్యము నెఱింగి
వచియింపఁ బూన; రీ♦వరుసఁగా నర్థశాస్త్రానభిజ్ఞులై యగు♦నట్టిమంత్రు
లనువదించెడునట్టి♦యహితవాక్కుల నర్థశాస్త్రాభినజ్ఞులు ♦ త్మాధిపతులు
చక్కని సిరిగోరఁ ♦ జాలినవారైన గ్రహియింపరాదు శా♦స్త్రమున నెవరు
జ్ఞానవిహీనులై ♦ కడుధార్ష్ట్యమున నిజమున కహితంబె య♦య్యును బయికిని

తే. హితమువలెఁ దోఁచునర్థంబుఁ ♦ గృతకబుద్ధు
లగుచుఁ జెప్పుదురో వార ♦ లరయఁ గార్య
హంతకులు గావునఁ బరీక్ష♦లందు వారి
నెఱిఁగి వినకుండుటయె గాక ♦ యెప్పుడైన. ౧౫౪ 2555

క. వారల మంత్రస్థానముఁ, జేరంగా నీయకుంట ♦ చేయందగుఁ; జు
మ్మో రావణా! [కుమంత్రులు, చేరి హితేతరము పలికిఁ ♦ జెప్పుచు మఱియున్.

క. తగినట్టి యుపమ నెఱిఁగిన, పగఱు తముం బ్రోత్సహింపఁ♦ బ్రభువుఁ జెఱుపఁగాఁ

* ఉపప్రదానం సాంత్వం వా-అను మొదలగుశ్లోకముల కుండిన యర్థమంతయు నీసీసమాలిక యందుఁ జేర్పఁబడినదని తెలియందగు.

దగునని పూనుచు వ్యత్యయ, ముగ ఫలముల నిచ్చు కార్య ♦ ములఁ జేయంగన్.

క. పురికొల్పి యట్లు చేయిం, తురు పతిచే; నట్టి రిపుత ♦ తులకున్ వశులై
పరికింప మిత్రులవలెం, జరియించుచుఁ గార్యములను ♦ శత్రువు లగుచున్.

క. తనపనులయందుఁ దిరిగెడు, మనుజాధములైనయట్టి ♦ మంత్రుల మంత్రం
బును నిర్ణయించునప్పుడు, గనవలయున్ బలువిధములు ♦ గా నూహలచేన్.

తే. [అట్టి యసమర్థులగు మంత్రు ♦ లహితులయ్యు
నేమి చేయుదు వనెదవో ♦ భూమి శత్రు
వశమునందున్న మంత్రుల ♦ వలనఁ బ్రోత్స
హింపఁగాఁబడి చపలుఁడై ♦ తెంపు చేసి. ౧౮½ 2560

క. పనులను నరపతి చేసిన, మును క్రౌంచమహీధరవర ♦ మున షణ్ముఖుఁ డే
పునఁ గావించిన రంధ్రం, బును బక్షులు పొందురీతిఁ ♦ బొందుగ రిపులున్.

సీ. అవకాశమును గాంచి ♦ యందుఁ బ్రవేశించి యాతని రాజ్యంబు ♦ నాక్రమింతు;
రేరాజు శత్రువు ♦ నెఱుఁగక దుర్మంత్రులను దొలఁగించి త ♦ న్నును సమాహి
తాత్ముఁడై కాపాడు ♦ నట్టిపద్ధతి మాని యుండునో యానృపుఁ ♦ డురుతరంబు
లగుకష్టములఁ బొందు ♦ టంతమాత్రమె కాక స్వస్థానవిచ్యుతి ♦ నరగనొందు;
తే. నసురనాయక! యీవిష ♦ యమున మనకు
ననుజుఁడైన విభీషణుఁ ♦ డరసి యేమి
చెప్పెనో దానిఁ గావింపు ♦ చేకురు సిరి
యద్ది హితమాట న్యాయంబు ♦ నౌటఁ బూన్కి. ౨౦½ 2562

క. *నీమనమున నింకేమే, నేమాడ్కిం జేయుకాంక్ష ♦ యే మున్నయెడన్
నేమమునఁ జేయు మన విని, దామఁ గ్రుద్ధుఁడయి దితిజ ♦ శల్లజుఁ డంతన్.

క. కనుబొమలు ముడివడంగా, ననియెను నో కుంభకర్ణ! ♦ యనుజన్ముఁడ వ
య్యును జక్కనియాచారం, బును నడపెదు పూజనీయు ♦ పోలిక నీవున్. ౨౨

క. గురువును మాన్యుండనునై, ధరణీశుఁడ నైన నన్నుఁ ♦ దగ శాసింపం
బరికించె దేల నీతికిఁ, దరుణము కడచనియెఁ గానఁ ♦ దగునుడువులకున్.

ఆ. వ్యర్థమైన శ్రమమొ ♦ యుపగతఫలమొ యా, నరసి చేయఁ దగిన ♦ యట్టి పనికిఁ
దగినపౌరుషంబు ♦ దప్పక చూపుమా, యవినయంబు నీతి ♦ యని భ్రమించి.

క. తెలియకయో చిత్తంబునఁ, దెలివియె కల్గమినొ బలము ♦ తెంపును వీర్యం
బలవడె ననుపొగరుననో, తలఁపఁగ నెట్లయిన నేమి ♦ తగుకార్యంబున్. ౨౩½

క. చేయక మానితి నింకం, జేయం గాలంబు లేదు ♦ చేఁ దప్పిన య
ప్డీయనువునఁ బలికినచో, నేయర్థము గల్గు వ్యర్థ ♦ మే గద యనుజా!. ౨౪

క. ఇప్పటి కెయ్యది హితమో, తప్పక యద్దానిఁ జేయఁ ♦ దలఁపుము మఱి చేఁ

* యదిచ్ఛసి చ తత్కురు-అనిమూ.

దప్పినపనికై వగవ ర,దెప్పటికిని బుద్ధిమంతు ♦ లెల్లజగములన్. ౨౫ 2569

తే. చనినకార్యంబు చనినదే; ♦ మనమునందు
నీకు నాయందు నెయ్యంబు ♦ నెగడునేని
విక్రమము నీది నీకును ♦ విదితమేని
యని యిపుడు చేయఁదగు నను ♦ నాశయంబు. ౨౫½ 2570

*క. నాకుం బోలెను సహజా!, నీకుం దోఁచునదియేని ♦ నీశౌర్యముచే
లోకమున నాయనీతిం, జేకూరిన యీయఘంబుఁ ♦ జేయుము సరిగన్. ౨౬½

క. అనిపలికి యిట్టితరుణం,బున సాయము చేయకున్నఁ ♦ బోవును నెయ్యం
బని చెప్పఁ దలఁచి యిట్లని,యెను దాఁ బూనుపని యెట్టి ♦ దేయై యున్నన్.

క. దాని కపాయము గల్గుట, మానసమునఁ దోఁప దీను♦మాడ్కి వగచునా
దీనుని దగ్గఱఁ జేరుచు, దా నెవఁ డిల సాయపడునో ♦ తగు మిత్రుఁ డనన్.

క. నీతిం బాసి తడంబడు, నాతఁడె, నాతని కెవఁడు స♦హాయము చేయుం
బ్రీతిగలయతఁడె బంధువు, భూతలమున ననియె నిట్లు ♦ పొలిచిన కినుకన్.

[1]క. ధీరంబును నత్యంతము, దారుణమును నైనయట్లు ♦ తనుఁబలికెడు దే
వారిప్రభుఁ గని క్రోధా, పూరితుఁ డితఁ డయ్యె ననుచు ♦ బుద్ధి నెఱుఁగుచున్.

ఆ. కుంభకర్ణుఁ డనియెఁ ♦ గోమలవచనము
లలర; నన్న క్షుభిత♦ములగు నింద్రి
యంబు లొప్పఁ గుపితుఁ♦డై యుంటఁ దాఁ గాంచి
యూఱడించుచు నిటు ♦ లొప్పమీఱ. ౨౯½ 2576

క. దనుజేంద్రా! సంతాపం,బును నిటు పొందు టికఁ జాలుఁ ♦ బొలుపగు క్రోధం
బును బాసి స్వస్థుఁడవుగాఁ, దనరుము; రాక్షససమూహ♦ధాత్రీనాథా!. ౩౦½

[2]తే. ఏను జీవించియుండ నీ ♦ వీవిచార
మును మనంబునఁ బూనకు ♦ మనఘ! నాకు
నితఁడు సాయ మొనర్పఁడే ♦ యేలయనుచుఁ
బరితపించుచున్నావొ యె♦వ్వరిని గూర్చి. ౩౧ 2578

[3]క. ఆతఁడు నశించునని నీ, వీతఱిని దలంపు; మట్టు♦లేదైన నిటన్
భీతిల కిటు పల్కితివే,లా? తెల్పు మటందువో య♦లాతలనాథా!. ౩౧½

ఆ. బంధుభావమునను ♦ భ్రాతృవాత్సల్యము, వలన రోమహర్ష♦ములను దేని

---

* మమాపనయజం దోషం విక్రమేణ సమీకురు-అనిమూ. 1 త మర్థైనం బ్రువాణం తు వచనం ధీరదారుణమ్-అనిమూ. 2 త మహం నాశయిష్యామి యత్కృతే పరితప్యసే-అనిమూ. 3 అతఁ డనఁగా రాముఁడని సామాన్యార్థము. ఎవరికొఱకు ననఁగా ఏనాకొఱకుఁ దపించుచున్నావో సాయముచేయుతేదని యట్టినేను నశింతునని విశేషార్థము. ఇం దిలాతలనాథా యనుట అసమంజసమని తలంపరాదు. మూలమున "పార్థివ" అనియున్నది.

నాశ్రయించియున్న ♦ నరసి నీకేను హితంబుఁ జెప్పనలయుఁ ♦ దగినరీతి.

[1]సీ. కరము స్నేహంబునఁ ♦ గ్రాలుబంధువునకు నిట్టికాలంబున ♦ నేది చేయఁ

దగునొ యాశత్రుక ♦ దనము నే నీవింకఁ గనవయ్య! యోధాగ్ర ♦ కరవిలాస!

[2]సమరాగ్రమునను ల ♦ క్ష్మణసహితంబుగా రాముని఼ జంప న ♦ రణ్యచరుల

బలములన్నియు వేగ ♦ పరుగెత్తనుఁగూడిగను; [3]మహాబాహూ! నృ ♦ కాంతునకును

తే. నాకు సంగర మగునప్డు ♦ వీకమెఱయఁ

గా మదానీతశిరమును ♦ గాంచి నీవు

సుఖము నొందుము భూదేవి ♦ సుతయు మదిని

దుఃఖితయగును గాక యా ♦ ర్తుల మునుఁగుచు. 3౫౪ 2581

[4]క. అని హతబాంధవులగు నీ, దనుజులు మనములకు సమ్మ ♦ దముఁ గూర్చెదు నా

మనుజేంద్రనిధనమును జక్క నిరీతిం జూత్రుగాక ♦ క్రవ్యాదవరా!. 3౬౪ 2582

[5]క. అనిమొన శత్రువినాశన, మున బంధులు తెగినమూల ♦ మున దుఃఖితులౌ

దనుజుల నేత్రాంబువులను, దనుజేశా! తుడిచి సుఖము ♦ తనర నొనరుతుఁ.

---

1 సదృశం యత్తు కాలేఽస్మిన్ కర్తుం స్నిగ్ధేన బంధునా, శత్రూణాం కదనం పశ్య క్రియమాణం మయారణే-అనిమూ. ప్రాతీతికార్థము స్పష్టము. శత్రుకర్తృకం కదన మిత్యర్థాంతరమ్-అని వ్యాఖ్య. శత్రువగు రాముఁడు చేయుయుద్ధమును జూడుమని విశేషార్థము. 2 అద్య పశ్య మహాబాహో! మయా సమరమూర్ధని, హతే రామే సహ భ్రాత్రా ద్రవంతీం హతవాహినీమ్-అనిమూ. తమ్మునితో రాముని఼ జంపఁబోఁగా నాపైకి రామునికి సాయముచేయఁ బరుగెత్తుకపులఁ జూడుము. అనఁగా రాముఁడు చావఁడు. లక్ష్మణుఁడును జావఁడు. నేనుయుద్ధమునకుఁ బోఁగాఁ గపిబలంబులు నాపై కడరునని యర్థాంతరము. 3 అద్య రామస్య తద్దృష్ట్వా మయా నీతం రణాచ్ఛిరః, సుఖీభవ మహాబాహో! సీతా భవతు దుఃఖితా-అనిమూ రావణా! నాడను శ్రీరామునకు యుద్ధముసాగుచుండఁగా మదానీతశిరమును నాచిమ్మఁబడిన శిరస్సును జూడుము సుఖమునొందుము నాశిరసుఁజూచి సుఖమునొందుము అనఁగా నేను యుద్ధమునకుఁ బోలేదే యని నాపై నీకు నిపుడుగల్గినకోప మపుడు చల్లారునని భావము. సీతాభవతు దుఃఖితా, సర్వలోకమాతృత్వా దితిభావః-అనివ్యాఖ్య. భూదేవి సుతయగు నాసీతామహాదేవి సర్వలోకజననిగాన నేనును బుత్త్రుఁడనేగాన నాచావునకుఁజాలదుఃఖించు నని దీనివిశేషార్థము 4 అద్య రామస్య పశ్యంతు నిధనం సుమహత్ప్రియం, లంకాయాం రాక్షసా స్సర్వే యేతే నిహతబాంధవాః-అనిమూ. ఆమనుజేంద్రనిధనమును, ఆరామకర్తృకమగు నామరణమునని యర్థము. తమబంధువులు మనకొఱకై చచ్చిరే యనిదుఃఖించు రాక్షసులు నేను రామునిచే మృతి నొందింపఁబడఁగా ఆదుఃఖమునువీడి అందఱు చచ్చుచున్నారుగదా ఇఁకేటి దుఃఖమని సంతసింతురుగాక యని విశేషార్థము. 5 అద్య శోకపరీతానాం స్వబంధువధకారణాత్, శత్రోర్యుధి వినాశేన కరో మ్యస్రప్రమార్జనమ్-అనిమూ. ఇందుఁగూడఁ బైయట్లే. శత్రుకృతమగు నాచావుచేత బంధువులు నశించినందునఁ గల్గిన రాక్షసుల దుఃఖాంబువులను దుడిచెదనని గ్రహింపవలయు.

క. కనుమిప్డై; పర్వతాయత, తనువునఁ దగు వనచరేశుఁ ♦ దపనాత్మజు ర
క్తసిషిక్తగాత్రు రవికాంతిని గూడిన యంబుదంబు ♦ తెఱఁగున ననిలోన్.

క. పడియుండఁ జూడఁగలవో, *కడిఁది బలాఢ్యా! వధింపఁ ♦ గా వేడుక ని
ప్పుడు గోరుచుండు దనుజులు, తడయక నేనున్ మహోద్భు ♦ తంబగు కడిమిన్.

తే. కాచుచుండఁగ నారఘు ♦ కాంతుఁ డెట్లు
నిను వధింపఁగలండు; నా ♦ మనమునందు
నాత్మహానికి సంతాప ♦ మంద నేను
మృతిని బొందినపిమ్మట ♦ క్షితివరుండు. ౮౦ 2586

క. నినుఁ జంపఁగలఁడు, ముందుగ, నని సేయంగలఁడె? రాక్ష ♦ సాధిప! నీవో
యనుపమవిక్రముఁడవు సు,మ్ము నితాంతము పరులఁజంపు ♦ భుజబలుఁడవునూ!.

చ. దురమొనరింపఁగా నిపుడె ♦ తోరపు వేడుకమై ననుజ్ఞ నా
కరసి యొసంగు నన్విడిచి ♦ యన్యునిఁ బంపఁగనేల? యుండునే
పరుఁడొకఁ డర్హుఁడిందు; బల ♦ వద్వర! నీపగవారినెల్ల సం
గరమునఁ జంపివైచెదను; ♦ గాలశచీపతిహవ్యవాహనుల్. ౮౨ 2588

క. మరు,దర్థప,వరుణులునుం, గరము విరోధంబు బూని ♦ కడఁగి యొకటిగా
దురమొనరింపన్ వచ్చిన, సురవైరీ! యని నొనర్తు ♦ శూరత మీఱన్. ౮౩

చ. ధరణిధరాంగ మొప్పఁగను ♦ దారుణదంష్ట్రలఁగూడి తీక్ష్ణమై
పరఁగెడు శూల మూని యని ♦ బాహుబలంబున నేను సింహభీ
కరరవ మొప్ప మార్కొనఁగఁ ♦ గాంచి పురందరుఁడైన భీతిలున్;
దురమున శస్త్రముల్ వదలి ♦ తోరపు బాహుబలంబు పొంగఁగన్. ౮౪

క. అరులం బ్రహరింపఁగ నీ,ధరఁ బ్రదుకం గోరువాఁడు ♦ తానెవ్వం డా
తురపడక నిల్వఁగలఁడే?, సురవైరీ! నాదుమ్రోల ♦ శుంభచ్ఛౌర్యా!. ౮౫

ఆ. శక్తి, గదలు, తీవ్ర ♦ శరములు ఖడ్గంబు
నేది లేకయున్న ♦ నేచి వజ్రి
నైన హస్తములనె ♦ యడరిపట్టి వధింతు
నేఁడు సంగరమున ♦ నీడఁ బోక. ౮౬ 2592

క. నరవరుఁడు నాదుముష్టిం, బరఁగెడునుద్ధతికి నోర్చి ♦ బవరంబున భీ
కరశౌర్య మూని నిల్చినఁ, దరువాతఁ దదీయబాణ ♦ తతు లురవడిచేన్ ౮౭

క. మేనియసృక్పూరమ్మును, బూనికఁ ద్రావంగఁగలవు ♦ హో నే నుండం
గా నేల? నీవుచింతం, బూనంగా నిట్లు దితిజ ♦ పుంగవ! చెపుమా?. ౮౮ 2594

---

* ఈపద్యము దీనితరువాతిపద్యముల కిట్లే విశేషార్థము గ్రహింపఁదగు. నేను గాపాడుచుండు రాక్షసులు బ్రదికియుండుదాఁక నిన్ను రాముఁడు చంపలేఁడు. మేము చావఁగానే నిన్నుఁ జంపునని భావము.

[1]సీ. ఇదె నేను ద్వదరిస♦ముదయముఁ జంపంగఁ బోవనున్నాఁడ! నో♦భూపతిలక !
వదలుము శ్రీరాము♦భయమును లక్ష్మణసహితుఁడౌ రాముని ♦ సాంద్రబలుని
సుగ్రీవు, లంకను ♦ శూరతఁ గాల్చిన దనుజనిహంత నా♦హనుమ నితర
కపులను భూరిసం♦గరమున నిల్చినవారి వధింతు నే ♦ బాహుబలము

[2]తే. కలిమి నను మాట మదినమ్ముఁ ♦ గలవె నీకు
ధర నసాధారణము మహా♦ త్తరమునైన
యశము వర్ధిలఁ జేసెద ♦ నట్టివాంఛ
గలదు ఫలియింపకుండు నే ♦ తలఁపనద్ది. ౨౦౫ 2595

క. శతముఖువలనన్ భయమే,గతిఁ గల్గిన బ్రహ్మవలనఁ ♦ గాని గలిగినన్
మతివిభవంబునఁ జెండెద;, జతనంబున నేను క్రోధ♦సహితుఁడ నైనన్. ౨౧

క. సురవరులును సాధ్వసమున, ధరణిం బడిపోవుదురు ని♦తాంతభయదుఁడై
పరఁగుయముఁ జంపి వైశ్వా,నరుమ్రింగెదఁ ద్రుంచివైతు ♦ నక్షత్రములన్.

క. ధరఁ బడవైచెద సూర్యుని, బురుహూతుని జంపువాఁడఁ ♦ బొలుచునరిదధీ
శ్వరుఁ ద్రాగువాఁడఁ గొండల,నురుబలమునఁబిండిగాఁగ♦నొగినొనరుతుఁ జూ!.

క. ఇలఁబ్రద్దలు గావించెద, నలుఁగడలన్ మ్రింగఁబడుచు ♦ నానాభూతం
బులు దీర్ఘకాలసుప్తిన్, విలసిల్లెడు కుంభకర్ణు ♦ విక్రమ మిపుడే. ౨౮ 2599

ఆ. కనుముగాక, ముజ్జ♦గంబులు నాకు నా
హారమునకుఁ జాల ♦ వన నని యిఁక
నెట్లుచేయు? [3]నేను ♦ నిదెపోయి త్వద్ధేతు
కవధమునను ముదము♦గలుగఁ గూర్తు. ౨౨ 2600

క. అనవరతసుఖము నీకా, జనపతివలనన్ జెలంగఁ ♦ జక్కఁగఁ జనువాఁ
డను; రామచంద్రలక్ష్మణు,లను జంపి యరణ్యవాసు♦లను నొక్కటిగన్. ౨౨౫

తే. పట్టి భక్షించువాఁడ; నీ♦వెట్టులైన
నిచ్చలోలఁదిని క్రీడింపు ♦ హితము శ్రేష్ఠ

---

1 మంచ రామా ద్భయం రాజన్ హనిష్యే మిహా సంయుగే, రాఘవం లక్ష్మణం చైవ సుగ్రీవంచ మహాబలమ్-అనియూ. పోవనున్నాఁడనో భూపతిలక! వదలుము=అనఁగా నేను నీశత్రువులను జంపఁ బోవనున్నాఁడను. కాన నామాట వదలుకొమ్ము నేను జీవింపనుట. శ్రీరామునుండి రానున్న భయమును వదలుము. అనఁగాఁ జావక తప్పదుగాన భయంపడి లాభములేదనుట. రామలక్ష్మణసుగ్రీవాదులు యుద్ధమున నిల్చిన వారినధింతునే? చంపుదునా? చంపలేననుట. 2 అసాధారణ మిచ్ఛామి తే వదాతుం మహద్యశః-అనిమూలము. యశము వర్ధిల్లఁజేసెద-అని తెలుఁగు వర్ధిల్లఁజేసెద ననఁగా నీకీర్తిని నశింపఁజేసెదనని యంతరార్థము ఖర్ధన మనఁగా ఛేదించుట యను నర్థముగలదు. 3 వధేన తే దాశరథే స్సుఖార్థం సుఖం సమాహర్తు మహం వ్రజామి-అనియూ విశేషార్థము. త్వద్ధేతుకవధమును=నీవే హేతువుగాఁ గలచావు అనఁగా నీచావుచేత రాముని కానందమును గూర్తునని భావము గ్రహింపఁదగు.

మునుగు మద్యముఁ ద్రాగుము ♦ మనమునందుఁ
దాపమును బూనకుండు మో ♦ దనుజవర్య!. ౫౬ 2602

*క. చిరకాలవశంగతుఁడై, పరఁగుమహీజాతఁగూడి ♦ భాసిలు రాముల్
ద్వరపడి యమునినికేతన,పరునిం గావింప సీత ♦ పరముసుఖదయౌ. ౫౭ 2603

అఱువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౬౪ - వ సర్గము.

మహోదరుఁడు కుంభకర్ణుని బదఱుట.

క. పెనుకాయము భూరిబలం,బును దీర్ఘభుజంబులును ♦
య నెఱి విభాసిలు రావణు,ననుజుం డిటు

క. మనమున మోదం బందక, దనుజుండు మ.
విను కుంభకర్ణ! సత్కుల,మునఁ బుట్టిన నీకు

తే. దిట్టతనమున వెలసియు ♦ న్నట్టి నీవు
శాస్త్రవేత్తవు గావు ని ♦ సర్గగర్వ
యుక్తుఁడవు కానఁ జేయంగ ♦ నొప్పుకార్య
ముల నెఱుంగవు సుంతయు ♦ నల్పబుద్ధి. ౨ 2606

సీ. దనుజేశ్వరుఁడు నయం ♦ బును ననయంబును శౌర్యగర్వంబున ♦ స్వాంతమందు
ముందుఁ గల్గెడు దోష ♦ మును బరికింపకేయున్నవాఁ డంటి వో ♦ యన్న! రావ
ణుఁడ కవ్వి తెలియు నీ ♦ వనఁ బిల్లఁదనమునఁ గర్వించి యిటు పల్కఁ ♦ గాఁదలఁ చెదు
గాని నయజ్ఞత ♦ గాదు; రాక్షసపతి తా వివిక్తాదిమం ♦ త్రములకెల్లఁ

తే. దగిన దేశంబు కాలంబు ♦ దగని దేశ
కాలముల వేఱువేఱఁ జ ♦ క్కఁగ నెఱుంగు
వాఁడు తనకును రిపులకు ♦ వరుసవృద్ధి
క్షయము సమతను దెలియు ని ♦ క్కముగఁ జుమ్ము. ౪ 2607

ఆ. కనుక రాజు దేశ ♦ కాలవిభాగాదు,లను నెఱుంగఁ డనుట ♦ యనువుగాద;
దాక్క విక్రమమునె ♦ నిక్కవంబుగఁ బూని,యల్పబుద్ధి మిగుల ♦ నాశ్రయించి.

---

* మయాద్య రామే గమితే యమక్షయం చిరాయ సీతా వశగా భవిష్యతి-అనిమూ. రాముని సీతయొడఁబాయునది కాదు. అట్టి రాముని నేను యమునిగృహమునకు విరోధిని గావింపఁగా సీత నీకు ముక్తిదాయిని యౌఁగాక అని విశేషార్థము పద్యతృతీయపాదమున 'త్వరపడి యమునినికేతన పరునింగావింపక్-త్వరపడి-త్వరపడియే, మునినికేతనపరునింగానింపక్=మహర్షులయందే యాసక్తునిగా శత్రువధ మొనరించి మహర్షులతో నిష్ఠాగోష్ఠిప్రసంగములు నాసక్తునిగాఁ జేయఁగా నని చమత్కృతిని గ్రహింపవలయు. ఇట్లైనను పైవిశేషార్థమునకు బాధలేదు.

క. తనకంటెఁ బూజ్యులగు సజ్జనులను సేవింపనట్టి ♦ జాల్మునకు నొన
ర్పనురానికృత్యమును జక్కనిదని పండితుఁ డెవండు ♦ గావించునిలన్. ౪

సీ. మఱియు ధర్మార్థకా♦మములకు నొక్కొక్క దానికి వేర్వేఱఁ ♦ దగుఫలంబు
లు నియతములు గల♦వనియు ధర్మాధర్మములకు సత్ఫలదుష్ట♦ఫలములు నియ
తములౌటచేత సీ♦తను జెఱఁగొన్న యధర్మమునకు నిట్టి ♦ దారుణఫల
మబ్బెనంచు వచించి ♦ తట్టి ధర్మార్థకామములకు వేర్వేఱ ♦ నమరుఫలము
తే. లను నెఱుంగఁ బ్రమాణమెం♦దునను గలదె?
అమరపదనారకస్వరూ♦పములయి తగు
...కును గర్మ♦నికరమె ధర
...♦సమ్మతంబు. ౫ 2610

...దును మంచిఫలము ♦ గావున సత్క
నసత్కర్మముల కశుభ ♦ మొగి ఫలమనుచున్.
...ం బిద్ది; ధర్మార్థములు నధర్మ ♦ మ ట్లనర్థ
... శ్రేయసు నొకలిగించు నైన నిందు ♦ నెంచిచూడ.

క. ... ఫలము లధర్మానర్థములకుఁ ♦ బుడమి నొకప్పుడి
ష్టము ... సత్ఫలదుష్ఫలములును గలవు ♦ పరికింపంగన్. ౮ 2613

సీ. అంతియ ...ని యా♦వంతయు సత్ఫలమే కల్గ దనుమాట ♦ యిది యసంగ
త; మది యట్లుండనీ ♦ తలపోయ నిహపరంబుల కుపయోగించు ♦ లలితవిహిత
కర్మములను జేసి ♦ కర్మాభిగతఫలంబులఁ బొందుచున్నారు ♦ పురుషు లిలను
విహితకర్మంబుల ♦ విధియుక్తముగఁ జేయ కిచ్ఛమైఁ గర్మము ♦ లెలమిఁ జేయు
తే. వారుగూడ శుభంబులై ♦ వఱలు కర్మ
ఫలములను బొందుచున్నారు ♦ తలఁప దీన
హితనిషిద్ధకర్మంబు లీ♦వితమను నియ
మము గనంబడ దెందుఁ గా♦మమున కల్లె. ౯ 2614

క. ఈమతమును బట్టియె యన, భూమీశుఁడు కామభజన♦మును జేయుచు ను
ద్దామసుఖ మొందఁ దగునని, భూమిసుతన్ బల్మిఁ దెచ్చె ♦ బుద్ధిఁ దలఁచియె.

చ. కనుకని మేముచేయఁదగు ♦ కార్య మిదం చొగి నొప్పుకొంటి, మీ
దనుజనికాయనాయకుఁడు ♦ దస్యులయందు మదిం దలంపకే
పని నొనరించె సాహసముఁ ♦ బట్టియె దానివచింపు; మున్న చే
సినపని యొగ్గుఁగాదె యని ♦ చెప్పుటలెల్ల నటుంచ నిమ్మికన్. ౧౦ 2616

క. అని ససహాయుఁడనై నేఁ, జనియెద నాకున్న భూరి♦సాహసమును గ
న్గొనుమంచుఁ జెప్పితివె, యందునుగూడ నసంగతంబు ♦ తోఁచె వచింతున్.

క. మును పెవఁడు జనస్థానంబున నతిబలులైన దనుజ♦ముఖ్యులఁ జెక్కం

త్రను జంపె నట్టి యారా,ముని నెట్లు జయింపఁగలవు? ♦ పూన్కి నొకఁడవే.

క. కనుక నయుక్తము నీనుడి;, మును పౌరాఘవుని చేత ♦ భుజబల తేజో
ఘనులందు జనస్థానం, బున నేయే దనుజవరులు ♦ పూన్కి మెఱయఁగన్.

క. పొలియింపఁ బడిరో వారల, కులజనితులు రాముఁ డన్నఁ ♦ గొంకుచు భీతిం
గలఁగుందువడుటఁ గన్గొన, గల విప్పరి నిప్పటికిని ♦ క్రవ్యాదవరా!. ౧౩

తే. కాన నీమాట యహితంబ ♦ కాదె; దశర
థాత్మజని క్రోధమూను పం♦చాస్య మనుచు
నరయకే నిద్రపోవు మ♦హాహి లేవు
కరణిఁ బురికొల్పఁగోరెదు ♦ కదనమునకు. ౧౪

క. అనిశము తేజంబునఁ దగి, మనమునఁ గ్రుధఁ బూను తఁ
ర్వను రాక మృత్యు వట్టులు, చెనకం గారాని రాముఁ

చ. అరియగు రాము కట్టెదుట ♦ నాహవభూమిని నిల్వ నిప
సురరిపు లన్యదీయులు వి♦శుద్ధమనస్కులె యయ్యు సం
తురులగుచున్నవారు గనఁ ♦ దోఁపదు దానికి మాఱు నీ
తరుణమునందు నొక్కఁడవె ♦ దాశరథిన్ వడిమీఱి మ

క. చనుటకు నేమాత్రము నా, మన మెప్పుదు హీన... ...
ఘనమగుబలమునఁ దగునరి, నని మార్కొని చత్తునను ♦ నాశం

తే. కలిగి యుండియుఁ బగవాని ♦ నలఁతిగాఁగఁ
దలఁచి యెవ్వఁడు తలపడి ♦ గెలువఁగోరుఁ?
గనుకఁ జావంగఁ గోరినఁ ♦ జనుము; దనుజ
వర్య! మనుజులలోన నె♦వ్వండుగాని. ౧౭ 2625

క. తనకీడుగఁ గానక యా, వనజనఖశచీశనమత♦వర్ధిల్లిన రా
మునితో యుద్ధమొనర్చెద, నని పల్కెదు? నేయు టెట్లు ♦ లప్పని నింకన్.

చ. అని యిటు కుంభకర్ణునకు ♦ నాదృతిఁ జెప్పి మహోదరుండు వే
దనుజవరాంతరంబున ని♦తాంతము లోకభయంకరాకృతిం
గనఁబడు రావణాసురునిఁ ♦ గాంచి వచించెను; సీతఁ బొందియున్
మనమున నూహలొప్పఁ బలు♦మాఱు వచించెదవేల? యిట్లుగన్. ౧౯

క. ఏతరుణంబునఁ గోరుదు, వాతెఱి వశ్యయగు సీత; ♦ యసురేశ్వర! యా
సీతయె నీయొద్దకుఁ దా, నేతెంచుట కొకయుపాయ ♦ మేఁ గనుఁగొంటిన్.

క. *అది నీకుం బ్రియమే నీ, మదితో వినవయ్య దాని ♦ మఱియొక్కరి నె
ప్పుది నాశ్రయింపకుము; నీ, వది యేమని యడుగు దేని; ♦ యద్దివచింతున్.

* రుచిరశ్చే త్సవ్రయా బుద్ధ్యా-అనియూ.

తే. నే, ద్విజిహ్వుండు, సంహ్రాది ♦ నీదుతమ్ముఁ
డైన యాకుంభకర్ణుండు ♦ నల్లి యావి
తర్గనుఁడు నేవురము మేము ♦ దాశరథిని
జంపఁ బోఁదగునని పురిఁ ♦ జాటఁ బంపు. ౨౨ 2630

క. చని యందు శ్రమంపడి రా,మునితోఁ బోరెదము వైరి♦ముఖ్యుఁడు నీకా
జనపతి; యాతనితమ్ముఁడు, గనుకనె మే మానృపతియు♦గంబును ననిలోన్.

తే. ఓడఁ గొట్టుదుమేని వే♦ఱొండు మన కు
పాయ మక్కరలేదు ని♦బ్బరము మీఱ
గిన మనశత్రు♦వపగతాప
ప్పు తలఁచిన ♦ చందమెల్ల. ౨౩ 2632

మా రా,మునిఁ జంపకయున్న నతఁడు ♦ మొనసి స్వబాణా
ప్రయ్యం, గను నెత్తుటఁ దోఁగి జనకు♦కన్నియ నమ్మన్.

ంబులో ♦ భీమసాయ
నిటకు వ♦త్తుము; రణంబు
చి యా♦యుర్వినాథ
లక్ష్ లను దగంగ. ౨౫ 2634

ంచితి మనుచున్, దనుజేంద్రా! తావకాంఘ్రి♦తామరసయుగం
నకున్ మ్రొక్కెదు మప్పుడు, పనివడి మాకోర్కెఁ దీర్పు♦పరమముదమునన్.

చ. దనుజవరేణ్య నొక్కనిమి♦దంబునఁ గ్రాలెదు నేన్గుమీఁదఁ జ
య్యనఁ దమి నెక్కఁ జేసి హతుఁ ♦ డయ్యె బలావలితోడఁ దమ్ముతో
జనపతి రాఘవుండనుచుఁ ♦ జాటఁగఁ బంపుము పట్టణంబునం
దు; నరినిషూదనా! యటులఁ ♦ దోరపు మోదము నీవు పూనుచున్. ౨౮

సీ. దానికి నిప్పుడు ♦ తారార్కణముగ భృత్యజనులకు భోగ్యవ♦స్తునికరంబు
దానదాసీజన♦తతుల నింకనుగల కామితంబుల నెల్లఁ ♦ గనకచయము
నిప్పింపు: మల్లె నీ ♦ వీవీరభటులకు మంచివస్త్రమ్ముల ♦ మాల్యములను
ననులేపనంబుల ♦ నమలపేయపదార్థములను నిప్పింపు; నీ♦వెలమి మిగులఁ

తే. ద్రాగుమా! మద్యమును; మన♦దనుజులెల్ల
రాము నాతనిసుహృదుల ♦ రణమునందుఁ
దినిరి నాఁదగు కింవదం♦తి యిది యట్టె
పురమునన్ నిండి ప్రఖ్యాతిఁ ♦ బొందినతఱి. ౩౦ 2637

చ. జనకజయున్నతావునకుఁ ♦ జయ్యన నీవును బోయి రాఘవుం
డనిఁ దెగె నంచు దుఃఖపడు ♦ నామెమనోవ్యథఁ దీర్చి నన్ను భ

ర్తనుగను నేలుకొమ్మనుచుఁ ♦ దద్దయు నింపుగ నొంటిపాటునన్
మనమున కింపుగల్గునటు ♦ మాటలు పల్కి *ధనంబు ధాన్యమున్. ౩౦౪ 2638

తే. ఆమె కోరిన రత్నాది♦కాఖిలఘన
వస్తువులనిచ్చి లోభంబుఁ ♦ బడయునట్లు
సేయుమా దానవేంద్ర! యా♦సీత కిట్టి
మోసమున దుఃఖసాధ్వస♦ములు గలుగుట. ౩౧౪ 2639

చ. మును నినుఁగోరకుండియుఁ బ్ర♦మోదము గూర్చెడు భర్తలేమి నీ
కును వశురాలగున్; మదికిఁ ♦ గూర్చెడుభర్త మృతింగనంగ వా
ర్తను విని దానియాశల ని♦తాంతము మాని స్వభావసిద్ధమా
వనితలచాపలంబున న♦వశ్యము నీవశమౌను రావణా!. ౩౩ 2640

[1]సీ. సుఖములకే తగి ♦ సుఖముగాఁ బెరిగిన దామెయాటను వగ♦నంది క్రుంది
యిఁకఁ దానుసుఖముందు♦ టెల్లనీవలన నేయని యెఱుంగుచుని న్నె♦యాశ్రయించు
నెల్లరీతుల నేను నీయుపాయము బుద్ధిబలముననే యెంచి ♦ భవ్యమనుచు
నిర్ణయించితి నిఁక ♦ నీవు రాముని దృష్టిపథమునఁ బడిన దు♦ష్ఫలమె కలుగు
నీయుపాయంబున ♦ నిందె నీకోర్కెయు సమకూరఁగలదు యు♦ద్ధము నొనర్చు

తే. వాంఛపడలుము నీవుబ♦వరము మానఁ,గలుగుసుఖమే విశాలమై♦కానఁబడదు
భూపవర! యెవ్వఁడైనను ♦ భూవిభుండు,మామకోక్తి నొనర్పక♦భూమియందు.

క. బలము నశింపక సంశయ,ములఁ బొందక సంగరంబుఁ ♦ బూనికఁ జేయుం
డలఁపక యె శత్రువులనున్, గెలుచునయే శాశ్వతమగు ♦ కీర్తిసుకృతముల్ .—

క. తను మఱిఁ గోరినవనితన్, గనుటవలని సంపదల ని♦కామమనోవాం
ఛను సంతోషంబును గను,ననుచు సహోదరుఁడు చెప్పె ♦ ననునయమెసఁగన్.

అఱువదినాలుగవ సర్గము సంపూర్ణము.

---

౬౫ - వ సర్గము.

కుంభకర్ణునియుద్ధము.

క. విని వానిఁ గుంభకర్ణుఁడు, దనుజా! యిఁకమీఁద నీవి♦ధంబునఁ బలుకన్
జనదంను భీతి గలుగఁగ, ఘనభణితిం బలికి దనుజ♦కాంతుని నన్నన్.౧ 2644

చ. కనుఁగొని యిట్లుపల్కె మును♦కాంచినదే గద నాదువిక్రమం;
బనితరసాధ్య మింక దురి♦తాత్ముఁడై తగు రాము నిప్పుడే
చని వధియించి నీకుఁగల ♦ [2]సాధ్వసమున్ భయదంబుఁ జెండెదన్
దనుజలలామ! నీవును వి♦దన్యుఁడవై సుఖముండుమా పురిన్. ౨ 2615

---

* ధనధాన్యైశ్చ కామైశ్చ రత్నైః-అనిమూ. 1 సా పురా సుఖసంవృద్ధా సుఖార్హా దుఃఖకర్శితా-అనిమూ. 2 సోఽహం తవ భయం ఘోరమ్-అనిమూ

చ. జలరహితాభ్రసంచయము ♦ చందమునన్ మహిఁ బోరులెల్ల దు
ర్బలులవిధంబునన్ దగని ♦ భంగిని బల్కరు కార్యభారముల్
గలుగకయున్న యుద్ధమునఁ ♦ గార్య మొనర్చి మదీయగర్జనం
బుల ఫలియింపఁ జేసెదను ♦ బోలఁ గనుంగొనవయ్య! రావణా!. ౩ 2646

చ. పరు లొగిఁ దమ్ముఁగూర్చి పలు ♦ భంగులఁ బల్కుడు హీనవాక్కులన్
వరమతులైన శూరు లెద ♦ వానిసహింపరు తమ్ముఁ దామె యు
క్కరణినినే నటించుకొనఁ ♦ గాఁ దలపోయరు పౌరుషంబునిం
కొరులకు మాటలం దెలుప ♦ నూహాలు చేయరు దుష్కరంబుగాఁ
బరఁగెడు కార్యజాలముల ♦ బాగుగఁ జేయుదు రెంతొ లీలఁగన్. ४ 2647

సీ. విన్నుము మహోదరా! ♦ విక్లబులును బుద్ధిహీనులు మేమె యీ ♦ యిలను బండి
తుల మనుకొనుచు నీ ♦ వలె నున్నవారలపలుకులు విని నర ♦ పాలవర్యుఁ
డిట్టి పూవద నొందె ♦ నెప్పుడు రణమన్న భయపడుచున్ బ్రియ ♦ వాదు లగుచు
రాజు వెన్క ెడు కుమా ♦ ర్గమునసే పోవుచునున్న మీరింతటి ♦ యుద్ధకార్య

తే. మును బొసం ... గఁగ జేసితి ♦ రనయమితని
మిత్త్రుఁడని చెప్ప ... కొనుచు న ♦ మిత్త్రునిగనె
చూచుచుండుట ... నిట్టి రా ♦ జునొగిఁ గొల్చి
యతఁడె మిగు ... ంగ బురి నొన ♦ ర్చితిరి సుండి!. ౭ 2648

ధనబ... ములు నశియించెన్, గనుకనె మీవంటివారు ♦ గావించిన యిం
అనరాని దుర్ణయము నిదె, యనిమొన సరిచేయఁ బరుల ♦ నందఱఁ గూల్పన్.

క. మదిఁ దలఁచి యుద్ధభూమికి,నిదె పోవుచునున్నవాఁడ ♦ నేననుచు బలో
న్మదుఁడును మతిమంతుఁడునై, పోదలెడు కుంభశ్రవుండు ♦ పొంగుచుఁబలుకన్.

క. విని రావణుండు నవ్వుచు, ననుజన్మున కిట్టులనియె ♦ ననిలో నేర్పుం
గనినాఁడ వీవు నాయన!, మనమంత్రి మహోదరుండు ♦ త్రాపతివలనన్. ౯

తే. భయము నొందినవాఁడని ♦ పలుక నింత
యైన సంశయమే లేదు ♦ గాన ననుజ!
నాకు నీవంటి సుహృదుండు ♦ ప్రాకటబలుఁ
డెవ్వఁడును లేఁడు వధియింప ♦ నేగు మరుల. ౧౦౪ 2652

క. అరివిజయంబును గొనుమా, యురుతరబలశాలి వగుట ♦ నూహించియె నా
కరివలనఁ గల్గు భయమును, బరిమార్పుమటంచు లేపఁ ♦ బంచితి నిన్నున్. ౧౦౪

క. నను బాగుచేయఁజాలిన, దనుజులకున్ సుహృదులకు ని ♦ తాంతసహాయం
బును జేయుకాలమిదె సూ, కనుకనె నీవిపుడు శూల ♦ కలితకరుఁడవై. ౧౨ 2654

క. పాశము కరమునఁ దాల్చిన, యాశమనుని బోలి రిపుల ♦ కనిఁ గనఁబడి వే
యాశత్రువులను గపులను, దాశరథులఁ దినుము తీక్ష్ణ ♦ ధామనమరుచిన్. ౧౩

శా. నీరూపంబును జూచినంతఁ బ్లవగా♦నీకంబు భీతిన్ వెసన్
ప్రారంభంబును మాని పాఱు ననిలో ♦ రాముండు తత్సోదరుం
డీరూపం బిటులొప్పునే యనుచు నెం♦తే భీతి భిన్నాత్ములై
చేరంజాలక యుండువారు చనుమా! ♦ శీఘ్రంబె నీవాజికిన్. ౧౪ 2656

*క. అని యిట్లు మహారాజగు, దనుజోత్తముఁ డాదృతిఁ దగ ♦ దారుణబలుఁడై
పెనుకాయ మొప్పు తమ్ముని, కనూనవిధ మూని చెప్పి ♦ యాతఁడు రిపులన్.

క. తప్పక జయించునని తా, నప్పుడ మరలన్ జనించి ♦ నట్లు తలఁచె; ని
ట్లొప్పినతమ్మునిశౌర్యం, బుప్పొంగుబలంబు నెఱిఁగి ♦ యుండుటవలనన్. ౧౫

క. మనమున సంతుష్టుండ, య్యెను నిర్మలచంద్రురీతి ♦ నెసఁగెను; దనతో
దనుజేంద్రుఁడిట్లు పల్కిన, ఘనతరబలుఁడైన కుంభ♦కర్ణుం డంతన్. ౧౬ 2659

క. అతిహర్షంబున ననిచే, యుతలం పొప్పంగఁ బోవ ♦ నుద్యుక్తుండై
మతిశాలిరావణుఁడు త, న్నతిముదమున సాగనంపు ♦ టరసి పయనమై. ౧౭

తే. పరనిబర్హణచణమయి ♦ భయదమునగు
శూలమును వేగఁదాల్చె; నా♦శూలవర్య
మినుముతోఁ జేయఁబడుచు న♦హీనదీప్తు
లలరఁగాఁ దప్తకనకాంచి♦తాంగమగుచు. ౧౮ 2661

మ. పురుహూతాశనితుల్యమై భయదమై ♦ పొల్పొప్పఁగా వజ్రమే
కరణిన్ మించునొ యట్టిగౌరవముఁ జ♦క్కం గాంచి యత్యాసురా
మరగంధర్వమహాహికిన్నరతతిన్ ♦ మ్రందించి యత్యంత భీ
కరతేజంబున వెల్గి మాల్యములు ర♦క్తచ్ఛాయచే మించఁగన్. ౧౯ 2662

క. నిరతంబు నగ్నికణములఁ, గురిపించుచుఁ దాని రుచి మి♦గులఁ దఁ యుండెన్;
గురుతేజుఁ డసురతల్లజుఁ, డరిరక్తపిరాజితాంగ ♦ మయి తీక్ష్ణంబై. ౨౦ 2663

క. పరమమునగు శూలమ్మును, గరమున ధరియించి దనుజ♦కాంతునిఁ గని యే
నరిగెద నొక్కఁడనే యి, ప్పురి నాబలముండుఁ గాక ♦ పోరికిఁ జనినన్. ౨౧

క. ననుఁ గని క్షోభంబందెను, వనచరులం గోపమడర ♦ భక్షించెద; నా
ననుజోక్తుల విని రావణుఁ, డను; ముద్గరశూలపాణు♦లగు సేనలతోన్. ౨౨

చ. అరుగుము సంగరంబునకు ♦ నవ్వనవానులు బుద్ధివైభవ
స్ఫురణమునం జెలంగుదురు ♦ పొల్పగు వేగము సాంద్రనిశ్చయం
బరుదుగ వారికిం గలుగు; ♦ నందున నొంటిగనున్న నెట్టులె
త్తరుణమునం బ్రమాదమున ♦ దస్యుఁడు నిల్చిన వార లేపునన్. ౨౩ 2666

తే. దంతములఁ జీల్చి చంపుదు; ♦ రెంతొ పూన్కి
గాన వైరి దుర్ధర్షులౌ ♦ కర్బురభటు

* ఏవ ముక్త్వా మహారాజః...రాక్షస పుంగవః-అనిమూ.

లను దగం గూడిపొమ్ము నీ♦వును దనుజుల
శత్రుపక్షములం దున్న ♦ సకల కపుల. ౨౮ 2667

క. మనుజేంద్రతనయులను నే,పునఁ జంపుము; వే యటంచుఁ ♦ బొల్చెడు తేజం
బున నొప్పినరావణుఁ డా,సనంబునందుండి లేచి ♦ సంప్రీతిమెయిన్. ౨౯ 2668

తే. మణికృతాంతరమయియున్న ♦ మహితకనక
మాలికను గుంభకర్ణుని ♦ మై నలంక
రించె; మఱియు మహాత్ముఁడై ♦ మించుకుంభ
కర్ణునకు నంగుళీయక♦గణము వరము. ౨౯ 2669

సీ. అంగదంబుల నుత్త♦మాభరణంబుల నబ్జవిరోధి య♦ట్లలరుచున్న
రమ్యమౌక్తికపుహా♦రంబును వైచెను; జారుతరామోద♦సాంద్రములగు
వరపుష్పహారాళి ♦ పరుస నొసంగెను కాంతి వెల్గెడు రత్న♦కమ్రకుండ
లముల నాతనిచెవు♦లకుఁ బెట్టి, నంతటఁ బెనుచెవుల నొసంగు ♦ దనుజనాథు

తే. డనుజుఁ డాకుంభకర్ణుండు ♦ కనకనిర్మి
తాంగదములఁ గేయూరాళి ♦ నమలపతక
యుక్తమగు నాభరణతతి ♦ నొప్పి సుహుత
దహనుకరణి వెలింగె ని♦తాంతకాంతి. ౩౦ 2670

క. దనుజుఁడు శ్రోణీసూత్రం, బున నీలమణుల్ చెలంగ ♦ మును పన్నగముఁ గై
కొన వాసుకిఁ జుట్టిన యా, ఘనమందరపర్వతంబు ♦ కరణి వెలింగెన్. ౩౧

చ. అ   శిఖప్రహారముల ♦ నందియు వానికి నోర్చి భారమై
క   సంబునై చెడక ♦ గాఢతటిత్ప్రభ లొప్పునట్లుగాఁ
గనన్   యున్న మైమఱువుఁ ♦ గప్పుకొనంగ నతండు సాంధ్యమే
ఘనిచయసంవృతాద్రిగణ♦కాంతుని రీతిని బొల్చె నంతయున్. ౩౨ 2672

తే. ఎల్లతావుల సొమ్ముల ♦ నెల్లఁ దాల్చి
కరవిధృతశూలుఁడగు కుంభ♦కర్ణుఁ డాత్రి
విక్రమములకుఁ బూనిన ♦ విష్ణుమూర్తి
వలెఁ బ్రకాశించె నిరుపమ♦భాగణముల. ౩౩ 2673

క. బలశాలి కుంభకర్ణుం, డలరుచు నన్నయగు రావ♦ణాసురుఁ బ్రీతిం
జెలఁగుచుఁ గౌఁగిట నిడుకొని, వలగొని తల ధరణిసోఁక♦భక్తిన్ మ్రొక్కెన్.

ఆ. పయనమయ్యె నంత ♦ బలశాలియును మహా, కాయుఁ డలఘునినద♦కలితుఁడై స
కుంభకర్ణుఁ డనిని ♦ గోరి ప్రయాణమౌ, తరుణమందు దనుజ♦తల్లజుండు.

క. అలరుచు నాశీర్వాదం, బులతో నాతనిని బంపె; ♦ భూరిభయదరూ
పులు రథికులు పెక్కురు ని,స్తులభేరీశంఖముఖ్య♦తూర్యరవంబుల్. ౩౮ 2675

చ. ఉరుతరరీతిఁ బర్వ వివి♦ధోత్తమతీక్ష్ణమహాయుధాళితోఁ
బరఁగుచు సైన్యయుక్తులయి ♦ భద్రగజాశ్వగణంబుతోఁ బదా

ధరరవతుల్యనిస్వనయు♦తంబగు స్యందనపంక్తితోడఁ బో
యిరి రథికోత్తముం డగుచు ♦ నేపునఁ బొల్చెడు కుంభకర్ణుతోన్. ౩౫ 2677

[1]సీ. కొందఱు రక్కసుల్ ♦ క్రూరసర్పంబుల ఖరవాజిమృగనాథ♦గజమృగముల
నొంటెలఁ బక్షుల ♦ నొక్కరీతిగ నెక్కి గురుబలక్రూరుఁడై ♦ కుంభకర్ణు
వెంటఁబోయి; [2]రసుర♦విబుధవిరోధియౌ కుంభకర్ణుఁడు పూల♦గురియఁ జేయు
చును బౌరులొప్పంగ ♦ ఘనమగుఛత్త్రంబుఁ దాలిచి తీక్ష్ణమౌ ♦ శూలము కర

తే. మందు ధరియించి మదమున ♦ నధికుఁడయ్యె
నల్లఁ ద్రావుటఁ దదాసవ♦నలను మఱియు
మత్తుఁడై పయనంబయ్యె; ♦ మత్తులగుచు
నధికబలులయి భయహావు ♦ లగుచుఁ గడఁకె ౩౬ 2678

క. కరముల శస్త్రము లొప్పఁగ, నురుభీతిని బుట్టఁజేయ ♦ నోపునయనముల్
కర మరుణచ్ఛాయం దగ, గురుకాయము లొప్ప మిగుల ♦ గుంపులుగాఁగన్.

క. నీలాంజనచయమువలెం, గ్రాలెడు కాల్బంట్లు తీక్ష్ణ♦ఖడ్గంబులనున్
శూలపరశ్వధముల ముసి,శాలమహాపరిఘములను ♦ జంచద్గదలన్. ౩౮ 2680

ఆ. చెంతఁ జేరనీక ♦ క్షేపణీయములయి
యలరుతాటిబోది♦యలను ముసల
ములను బూని యాప్పు♦లోలయ నాతని వెంటఁ
జనిరి; బాహుబలము ♦ ఘనముగఁ దగ. ౪౦ 2681

చ. తనరగుభూరితేజము వి♦తాకు జనింపఁగఁ జేయునట్లు పెం
పునఁ దగ రోమహర్షణముఁ ♦ బుట్టఁగఁజేయు మఱొక్క రూపముం
గొని యతఁడేగె యుద్ధమున♦కున్; మఱి మట్ఛుతకార్ముకంబుగాఁ
గనఁబడు విస్తృతిం బరఁగి ♦ కాయము భీకరమై చెలంగఁగన్. ౪౧ 2682

తే. నూఱువింన్లంత వెడలుపు♦నుం జెలంగ, శకటచక్రాక్షుఁడై మహా♦త్మాధరంబు
వలెఁ గనంబడి దగ్ధప♦ర్వతమురీతి, నీలమై పెనుదేహము ♦ గ్రాలుచుండ. ౪౨

క. తనవెంటవచ్చు దితిజులఁ, గని చేరంబోయి వక్త్ర♦గహ్వరమును జ
య్యన విప్పి నవ్వి యిట్లని,యెను; మిడుతల నగ్ని తా ద♦హించెడురీతిన్.

క. హరివరులయూథములఁ గ్రో,ధరతిన్ నేనిపుడె చంపఁ ♦ దలఁచితి నాకా
హరివీరులడవులం దే, చరించు వారొటఁ గీడు ♦ సల్పరు నాకున్. ౪౪

సీ. మఱియు నాకోఁతులు ♦ మావంటి క్రీడాపరులకుఁబురోద్యాన♦ములను దిరుగు
చుండుట సొగసుగా ♦ నొప్పుచుండును; గాన వారిఁ జంపఁగనేల? ♦[3]యేకక్షైనఁ

1 సర్పైరుష్ట్రైః ఖరైరశ్వైః-అనిమూ. 2 వినిర్యయౌ దానవదేవశత్రుః - అనిమూ.
3 పురరోధస్య మూలంతు రాఘవస్సహలక్ష్మణః, హతే తస్మిన్ హతం సర్వం తం వధిష్యామి సంయుగే

గనరాని మనపుర ♦ మును ముట్టడించెడు పనికి మూలము రాముఁ ♦ డును సుమిత్ర
తనయుండును గద యె ♦ వ్వనిచేత సర్వము హతమయ్యెనో వాని ♦ ననివధింతు

తే. నతఁడు సమసిన మీఁదట ♦ నతని దైన
సర్వమును హతమగు; నని ♦ సరఁగఁ గుంభ
కర్ణుఁ డివ్విధిఁ బల్కి రా ♦ క్షసులు కడలి
వడఁకఁ జేయువిధంబునఁ ♦ గడఁగి తమిని. ౮౭ 2686

క. ధ్వనిఁ జేసిరి బెడిదముగా;, దనుజవరుం డతఁడు సుమతి ♦ దర్పమ్మును గై
కొని యునికి నేగుచుండం, గను భయదాకృతుల శకున ♦ గణములు తోఁచెన్.

క జలదములు బిడుగులను నుల్కలనుం గడుఁగూడి యట్టి ♦ గార్దభమువలెన్
వెలసెడు [1]నరుణచ్ఛాయన్, గలిగి తగెన్ సాగరవన ♦ కలితవసుధయున్. ౮౯

తే. వడఁకె; నక్కలు చూడఁగ ♦ భయదరూప
ములను నోటను గడఁగి మం ♦ టల నుమియుచు
నార్చె; నపసవ్యగతిమండ ♦ లాకృతులను
దిరిగి కట్టెను బత్తుల ♦ ట్లరుగుచుండ ౯౦ 2689

క. మాలిక లటు గ్రద్దలు పై, వ్రాలెను; దత్సవ్యనయస ♦ బాహువు లదరెన్
గ్రాలెడు నుల్క జ్వలించుచుఁ, జాలధ్వనుల్ వరఁగ నాక ♦ సమునుండి పడెన్.

క. ఖరకరుఁడు కాంతిహీనత, నరుదుగఁ జూపట్టె, వాయు ♦ వప్డు సుఖముగాఁ
జరియింప దయ్యెఁ గర్బుర, వరుఁడంతటఁ గాలబలవి ♦ వర్ధితుఁ డగుటన్. ౯౧

తే. గగురు పుట్టించుచుం దోఁచి ♦ కఠినతరము
లైన యుత్పాతములఁ గాంచి ♦ యాత్మ లెక్క
సేయ కని కేగె; నంతట ♦ శిఖరిసన్ని
భాంగుఁ డాటఁ బ్రాకారంబు ♦ నంఘ్రిలఁ దగ. ౯౩ 2692

క. గురుజవమున లంఘించుచు, నరుదుగఁ బెనుమేఘవితతి ♦ యట్లు గనఁగ నా
హరిసైన్యముఁ గనియెన్; వనచరు లప్పుడు పర్వతాభుఁ ♦ జంచలనయనున్.

చ. దనుజుని నాతనింగని వి ♦ తాకున వాయువిచాలితాభ్రమ
ట్లనుగతభీతులై పఱచి ♦ రంత దిశాతతి; కభ్రతుల్యుఁడౌ
దనుజుఁడు కుంభకర్ణుఁడు ని ♦ తాంతభయంకరకీశసైన్యమొ
య్యన జలదంబు భిన్నమగు ♦ నట్లుగ దిక్కుల కేగుచుండఁగన్. ౯౫ 2694

చ. కనుఁగొని సంతసంబునఁ ద ♦ గన్ ఘనముట్టులు మాటిమాటికిన్
దనగళ మట్టె యొత్తి నిన ♦ దంబొనరించెను; మేఘగర్జితం

గే-అనిమా. ఎవ్వనిచేత సర్వము హతమయ్యెనో, ఎవనిచేత నాసమస్తము హతమయ్యెనో వానిం జంపెద. ఏలనఁగా నతఁడు హతుఁడుకాఁగా నతనిసర్వస్వము హతమగుచున్నదని యిందలిభావము. ఇదియే మహేశ్వరతీర్థులవారి భావము. 1 అరుణచ్ఛాయన్=అనఁగా స్పష్టముగాఁ గనఁబడని యొ యుప్పుఁదనముచేత ననియర్థము.

బనఁదగి భీతినిం గొలుపు ♦ నాతనియారవ మాలకించుచున్
వనచరు లొక్కకొందఱు సి♦వారితులయ్యు నికృత్తమూలమై
ఘనరవ మొప్ప సాలతరు♦కాండమునాఁ బడి రుర్వరాస్థలిన్. ౫౭ 2695

క. ఘనబలుఁడు కుంభకర్ణుం, డనుపమమగు గొప్పపరిఘ ♦ మాత్మకరమునన్
గొని తీవ్రసాధ్వసంబును, వనచరులకుఁ గల్గఁజేసి ♦ భటులుం గొలువన్. ౫౮

ఆ. ప్రళయమందు నేమి♦పని చేయఁదగుఁ జెప్పు, మనుచు దండనాము♦కాయుధంబు
తనరనున్న యమువి♦ధంబునభయదాంగుఁ, డగుచు రిపులఁ జంప♦నరిగె నంత.

అఱువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౬౬ - వ సర్గము.

కుంభకర్ణుఁడు కపులతోఁ బోరుట.

చ. అనుపమకాయుఁ డత్యధిక♦మైన బలంబున విఱ్ఱవీగు నా
దనుజుఁడు పర్వతాభుఁడయి ♦ దారుణరీతిని సాలఘనం
బును నొనరించి లంక జవ♦మున్ బొలుపారఁగ నిర్గమించి పో
యెను సమరంబు సేయ; నతఁ ♦ డెల్లసముద్రము లట్టె మ్రోఁగఁగన్. ౧ 2698

తే. అతను లట్టె పడంగ మ♦హామహీధ్ర
ములును బగులంగఁ బృథునాద♦ములు చెలంగ
సింహనాదము గావించెఁ ♦ జెలఁగి యాతఁ
డింద్రయమవరుణులకు జ♦యింపఁ జంప. ౨ 2699

చ. అలవియొగాక భీకరమ♦హోక్తులతో నటరాఁగఁ గాంచి కోఁ
తులు భయమొంది పాఱె; రిటు ♦ తొందఱ దిక్కుల కేగుకోఁతులన్
బలమున నొప్పుమీఱె కపి♦వర్యుఁడునై తగువాలిపుత్త్రుఁ డి
మ్ములఁ గని యాగవాక్షు నలు ♦ భూరిబలున్ గుముదాఖ్యు నీలునిన్. ౩

తే. పిలిచి యిట్లని పలికె; ని♦స్తులపరాక్ర
మముఁ బ్రశస్తకులంబును ♦ మిము నెఱుఁగక
క్షుద్రకపులనుబోలి మీ♦సొంపు దక్కి
యెందుఁ బోయెదరు భయంబు ♦ నిట్లుదాల్చి. ౪ 2701

సీ. ఓ సౌమ్యులార! మీ♦రుద్ధతి మాని యిట్లరుగుట బాగుగా ♦ దనికి మరలుఁ
డిట్లు ప్రాణమ్ముల ♦ నెల్లఁ గాపాడుకొనెద రేల? సంగర♦నియతి కీతఁ
డైనవాఁడే కాఁడు ♦ వానరులకు భీతిఁ గల్గింపఁ బురుషు నా♦కారముగను
గనఁబడుబొమ్మ యో♦కపులార మనకు నాదనుజులు భీతిఁగూ♦ర్పను బ్రయత్ని

తే. మాని యెత్తిన నెఱబొమ్మ ♦ యౌను దీని
విక్రమంబునఁ బాడగు♦విధము సేయుఁ

దగుమునకుఁ గాన మరలుఁ డీ♦ త్తఱి ననంగ;
వారలతికష్టమున సమా♦శ్వాసితులయి. ౮ 2702

క. ఒకచోటఁ జేరి యందఱు, ప్రకటద్రుమశైలములఁ గ♦రంబులఁ గొనివే
గ కదలి రనికిన్; గ్రోధం,బు కడున్ మెఱయంగఁ గపులు ♦ పూనికతోడన్.

చ. అని యొనరించుచుండ మఱి ♦ యత్యధికంబగు రోషమూని యో
త్తినమద మొప్ప నాకరుల ♦ తీఱున నాతనిఁ గొట్టిరట్లు; యా
ఘనబలశాలి యగ్రములఁ ♦ గ్రాలెడుపూవులఁ జెలంగు చెట్లచే
తను బెనుతాలనత్తయిన ♦ ధాత్రిధరంబుల వారు గొట్టఁగన్. ౧౦ 2704

తే. ఇంచుకయు వాఁడునుం జలి♦యింప కుండె;
నతని తనువు పయింబడి ♦ నట్టిశిలలఁ
పుష్పితాగ్రవృక్షంబులు ♦ భూమిఁబడియె
శకలములుగాఁగఁ బగిలి యా♦శ్చర్యరీతి. ౧౧ 2705

చ. వనములఁగాల్చు హవ్యవహు♦భంగి మదంబున మించి దానవుం
డని మొనఁ గ్రోధయుక్తుఁడయి ♦ యద్భుతతేజమునం జెలంగు నా
వనచరవాహినిం గడఁకఁ ♦ వర్ధిలఁ జూర్ణము చేయఁ బూనె; న
వ్వనచరవర్యులందుఁ గడు♦బాహుబలాఢ్యులు కొంద ఱత్తఱిన్. ౧౨ 2706

తే. అతనిచేఁ జిమ్ముఁబడుచు దే♦హములనిండ
నల్లఁ గాఱంగ ధరఁబడి ♦ యెల్లయెడల
నరుణపుష్పద్రుమంబుల ♦ యట్లుపొల్చి;
రంతఁ గొందఱు కపులు భీ♦తాత్ములగుచు. ౧౩ 2707

క. వెనుకకు జూడకయే యొక, వనచరుపై నొకఁడు దాఁట్లు ♦ వైచుచు నిట్లా
యున్నఁ బాఱిరి; బలవంతుఁడు, దనుజుం డాతండు తమ్ముఁ ♦ దార్కొని చంపన్.

సీ. వనచరుల్ కొందఱు ♦ వార్ధిలో దుమికిరి గగనంబునకుఁ గొంద♦ఱెగసి రందుఁ
గొందఱు భీతిచేఁ ♦ గుందిసముద్రంబు మును తాము దాఁటి వ♦చ్చినపథంబుఁ
బట్టిపాఱిరి; మోము ♦ లట్టె దీనత నొంద మిట్టపల్లములను ♦ బట్టిపోయి
రొకకొంద ఱంతట♦నురుభీతి భల్లూకములు గొన్ని భూరుహం♦బులకుఁ బ్రాఁకెఁ

తే. గొండలను జేర్చి పరుగెత్తెఁ ♦ గొన్ని కడలి
మునిఁగె నొకకొన్ని గుహలఁ దాఁ♦గె నొకకొన్ని;
కపులు కొందఱు భీతిచే ♦ క్షమఁబడినటు
లుండఁ గొందఱు పాఱి రం♦దుండ లేక. ౧౫ 2709

క. [హరులొకకొందఱు నేలఁబడిరి కొందఱు స్వాంతములఁ గ♦డింది భయమ్మున్
బరఁగన్ మూర్ఛలఁగనుచున్, మరణము నొందినటులొక్క♦మాడ్కిఁ గనుండన్.]

క. కనుఁగొని భంగము నొందిన,వనచరులకుఁ బలికె నిట్లు ♦ వలదు పరుగిడన్
వనచరులారా! నిలువుం, డని చేయుద మింక మరలుఁ♦డని యంగదుఁడున్,

ఆ. భంగమొంది యిట్లు ♦ పాఱి మహీస్థలిఁ, దిరిగి చూచినను మ♦దిం దలంప
మీకు నిలువనీడ ♦ నేకరణిని జిక్క, దనియె నాకుఁ దోఁచె♦డిని నిజంబు.

క. కనుక నిఁకఁ జాలు మరలుం, డనువునఁ బ్రాణముల నెట్టు♦లైనను గావం
గను దలఁతురు కాఁబోలును;, వనచరులారా! వినుండు ♦ బాగుగ నిఁకన్.

చ అనుపమవిక్రమంబుగల ♦ యంపఱు మీరలె యాయుధంబులం
గొనక త్యజించి పాఱఁగని ♦ కోయని భార్యలె నవ్వువారు చ
క్కనిమురియాదతో బ్రదుకఁ♦గాఁ దగువారల కద్ది చావె యౌ;
మన ఘనమానవంశముల ♦ మానవిభూషితవర్తనంబులన్. ౨౦ 2714

క. జనియించినవారము మఱి, మనజ్ఞాతిపరంపర లోగి ♦ మహివిస్తృతిఁ గాం
చినయవి కావున క్షుద్రులు, చనువిధమున భీతిఁ బాఱఁ ♦ జనునే చెపుఁడా.

తే. భీతి విక్రమమును బాసి ♦ యీ తెఱఁగునఁ
బాఱుచున్నారు గాన మీ ♦ పౌరుషంబుఁ
గల్పనే మీ రనార్యులే ♦ గాదె?; మున్ను
సభలలో దంభముల్ పల్కి ♦ జనులు మెచ్చ ౨౧౹ 2716

క. మిము మీరె పొగడుకొంటిరి, సముచితము లుగ్రపౌరు♦షము దెల్పఁగఁ జా
లి మనోహరములునౌ నవి, గమనింపుఁ డిచటికి నేగెఁ ♦ గపివరులారా!. ౨౨౹

చ. అనిమొన నెవ్వఁ డోడి తన♦యంతన ప్రాణములన్ భరించియుం
డునొ యతనిన్ మహాత్ములు గ♦డున్ వచియింతురు భీరువంచు స
జ్జనపరిసేవితంబయిన ♦ చారుపథంబును బూనుఁ డార్తిఁగాం
చినఫలమేమి? నాకు నిఁకఁ ♦ జెప్పుఁడు వానరులార! యుత్తరిన్. ౨౩౹ 2718

చ. మన మనినుండి పాఱిచని ♦ త్ర్యక్స్థలి నెందొ వసించి యుండినన్
గనము చిరాయు వల్పమగు ♦ కాలమె యుందుము, కానఁ బౌరుషం
బున నని చేసి చంపఁబడి ♦ భూస్థలిపైఁ బడిపోద; మట్టులే
ననితరగమ్యమై తనరు ♦ నట్టి పితామహలోక మందుచున్. ౨౪౹ 2719

క. జని మరలఁ గాంచకుందుము;, మన మరిఁ జంపుదుమయేని ♦ మానితకీర్తిం
గనుదుము బ్రహ్మస్థానం, బునకున్ మూల్యముగఁ బ్రాణ♦ముల విడుత మిటన్.

ఆ. మండుచున్న యగ్ని ♦ గండుమీఱిన శల
భములు గాంచి మరలఁ ♦ బ్రాణములను
బోవఁజాలనట్లు ♦ భూవిభు శ్రీరాముఁ
గనుచుఁ గుంభకర్ణుఁ♦డును నశియుతి. ౨౬౹ 2721

క. మరలి చనంజాలఁడు; సం,గరమున మన మిందఱమును ♦ గ్రవ్యాదున కొ
క్కరునకు వెఱచి పలాయన, పరులమైయె భంగమొంది ♦ పాఱినయెడలన్.

క. మనప్రాణాళిం గాచుకొ,నినయెడలన్ బూన్కిమెఱయ ♦ నియతిని నార్జిం

చిన కీర్తి యెల్ల నశియించును జుండీ!; యనుచు వాలి♦సూనుఁడు పలికెన్.

క. కనకాంగదుండు శూరుఁడు, ఘనుఁడగు నతఁ డిట్లుపలుకఁ♦గాఁ బాఱెడు న
వ్వనచరులు శూరనింద్యవ,చనములు నిట్లనిరి; దనుజ♦సత్తముఁ డితఁడున్. ౨౮

తే. మమ్ము మార్కొని భయదమా♦మాడ్కిఁ గొట్టె
నిలువఁగా దిది సమయంబు♦పలుకులేల
పాఱిపోదుము మాకెన్నఁ♦బ్రాణము లన
మధురములుగావె యని యిట్లు♦మాటలాడి. ౨౯ 2725

సీ. వనచరుల్ భయదరూ♦పుని భీమనేత్రునిఁ దముఁ జంపనరుదెంచు♦దానవేంద్రుఁ
గుంభకర్ణునిఁ గాంచి♦క్రోధంబునం జంపునను భయంబును బొంది♦చనిరిదిక్కు
లకు; నంత నంగదుఁ♦డకలుషచిత్తుండు భయమునఁ బాఱు న♦వ్వనచరులను
జక్కనిపల్కుల♦సాలపర్వతభేదనాదిక రామకృ♦త్యములఁ దెలుపు

తే. వాక్కులను వారి మరలించె; ♦ వాలితనయుఁ
డాత్మబుద్ధిబలంబున♦హర్ష మొందు
నట్లు పల్కఁగ యూథపు♦లందఱర్క
తనయముఖ్యులయాజ్ఞల♦వినఁగ నెంచి. ౩౦ 2726

క. నిలువం బడి రనిసేయఁగఁ, దలఁచుచు; ఋషభుండు శరభ♦తార, కుముద, నీ
లులు, మైందుఁడు, ధూమ్రాఖ్యుఁడు, బలశాలిసుషేణుఁడంత♦బరవన మలరన్.

తే. ద్వివిద, రంభ, గవాక్షులు, ♦ వీరుఁడైన
బనసుఁడును, దక్కఁగలవార♦లనినొనరుపఁ
జనిరి వారలతోఁ గూడి♦*హనుమ చనియెఁ
గుంభకర్ణుని మార్కొను♦కుతుకమొప్ప. ౩౧ 2728

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౬౭ - వ సర్గము.

సుగ్రీవుఁడు కుంభకర్ణుని ముక్కు, చెవులు కొఱుకుట.

క. పెనుకాయంబునఁదగు నా, వనచరు లంగదుని నుడులఁ♦బాటించి ధృతిం
గను నంత సాహసము నె, మ్మనములఁ గని యుద్ధకాంక్ష♦మరలి రనికినై. ౧

చ. హరివరు లంగదోక్తుల స♦మాగతమానసశక్తులై తగం
బరిగతవిక్రమప్రకట♦బాహుబలాఢ్యులునై మనంబులన్

---

* హనుమంతుఁడు పరుగెత్తి మరలి రాలేదు. వారితోఁ జనియె నని వ్యాఖ్యలోనున్నది. వాయుపుత్రస్తు వపలాయ్య నివృత్తః. కింతు ఋషభాదిభి ర్మిళిత్వా కుంభకర్ణేన సహ యుద్ధార్థం నివృత్త ఇతి జ్ఞేయమ్-అనివ్యాఖ్య. ఇది తెనిఁగింపఁదగినవిషయము కాదని విడువఁబడినదని గ్రహించి మన్నింపవలయు.

మరణము నొందు నిశ్చయము ♦ మైకొని హర్షముపొంగుచుండ సం
గరమునఁ జచ్చునూహలను ♦ గాథరణం బొనరించి రెంతయుః. ౩ 2730

చ. పెనుతనువుల్ చెలంగఁగఁ గ♦పిప్రవరుల్ పృథుసానువుల్ మహీ
జనికరముల్ కరంబులను ♦ సాధ్వసముం గలిగించుచుండ వే
దనుజలలాముమీఁదఁ బడఁ ♦ దారు ప్రయత్నముమీఱఁ బోయి; రం
త నతఁడు దీర్ఘమాతనువు ♦ దర్పము నొప్పుచు నుండఁ గ్రుద్ధుఁడై. ౮॥ 2731

క. కరమున గదఁ గైకొని సం,గరరంగమునందు నాల్గు♦గడలం గపులన్
ధరఁ బడఁగూల్చెను బిండిగ;, హరు లాతని దెబ్బకొకటి ♦ ననిమొననార్తిన్.

తే. ఏడునెనిమిదినూర్లుగా ♦ నిలను వేలు
గాఁగఁ గూలిరి పొడిపొడి♦గాఁ దనువులు
వ్రయ్య; నాకుంభకర్ణుఁ డ♦వార్యకోప
మడర గరుడుండు చెలరేఁగి ♦ యహివితతుల. ౯ 2733

సీ. తినునట్లు వనచరు♦లను నెనమండ్రను బదుగురఁ బదునాఱ్గు♦రఁ దగునట్లు
లిరువదిమందిని ♦ నేచి ముప్పదిమందిఁ గరములఁ గైకొని ♦ కరము పిండి
గాఁజేసి భక్షించి ♦ కదనంబునన్ స్వేచ్ఛఁ దిరుగుచుండెను; హరి♦వరు లదెట్లొ
యతికష్టమునను ధై♦ర్యంబూని యొకటిగా నందఱుఁజేరి వృ♦క్షాద్రిహస్తు

తే. లగుచు యుద్ధాగ్రమున నిల్చి ♦ రంతఁ గీశ
తల్లజుండగు ద్వివిదుండు ♦ ధరణిధరముఁ
గరములం బెకలించి త్ర్యా♦ధగశిఖరము
వలెఁ దగిన కుంభకర్ణుపైఁ ♦ బౌరుషమున. ౯ 2734

క. గిరివ్రాలినమేఘమువలె, బరవశమున నడరె; నంతఁ ♦ బైఁబడఁ జని యా
సురవైరిమీఁద వైచెను, ధరణీధర మట్టిపిచి ♦ తరుచరు లార్వన్;. ౧౦ 2735

చ. ధరమది వానిపైఁ బడక ♦ తద్భటసంఘముమీఁద వ్రాలె; న
క్కరణి నగేంద్ర మద్ది పడి ♦ కర్బురసేనఁ గలట్టి వాజులం
గరుల రథాళిఁ బేరుగల ♦ కర్బురనాథులఁ బిండిచేసె; నా
హరివరుఁ డంత వేఱొకమ♦హాధరణీధరకూట ముద్ధతిన్. ౧౧॥ 2736

చ. దనుజునిపైన వైవ నది ♦ దానవసైన్యమునందె వ్రాలెఁ ద
ద్ఘనశిఖరాహతిన్ మృతిని ♦ గాంచెను సారథిపంక్తివాజులున్
గనుఁగొన నాస్థలిన్ రుధిర♦కర్దమమే కనుపట్టె; నంత నా
దనుజులు స్యందనాళిపయి ♦ దారుణసింహరవంబు లొప్పఁగన్. ౧౨॥ 2737

తే. ప్రళయకాలాంతకునిఁ బోలు ♦ బాణములను
బరఁగఁజేయుచు నడరి ని♦స్వనము లొప్ప
నడరు వానరవీరశే♦ర్షాళిఁ గూల్చి
రతి జవంబున మేటిసా♦హసము పొంగ. ౧౩॥ 2738

చ. గురుబలశాలురౌ కపులు ♦ క్రూరతరంబగుచూడ్కితో మహా
తరువులఁ బట్టి లాగి పెను♦దంతిగణంబును వాజులన్ రథో
త్కరమును సుప్తసంతతిని ♦ దానవులన్ దునుమాడి; రంత నం
బరగతుఁడై మరుత్సుతుఁడు ♦ పర్వతకూటములన్ జవంబునన్. ౧౪ 2739

క. నానావిధవృక్షములన్, దానవవరుపైనఁ గురిసె; ♦ దర్పబలుండౌ
దానవవీరుఁడు వానిన్, మానుగ శూలమునఁ జెండి ♦ మహిఁబడఁ జేసెన్.

చ. దనుజవరేణ్యుఁ డంతఁ గ్రుధ ♦ దారుణశూలముఁ గొంచు నుగ్రమా
వనచరసైన్యముం దఱుమ ♦ వాయుతనూజుఁడు పర్వతాగ్ర మొ
య్యనఁ బెకలించి పట్టుకొని ♦ యాతనిముంగట నిల్చె; నంతటన్
ఘనగిరి పోల్కి భీతికర♦కాయమునం దగు కుంభకర్ణునిన్. ౧౬ 2741

క. హనుమయుఁ గని కుపితుండై, తనబల మలరంగ దాన ♦ దానవుఁ గొట్టెన్
దనుజేంద్రుఁడు తద్ఘాతం,బున మేదోరక్తసేక♦మునఁ దనువొప్పన్. ౧౭ 2742

తే. నంత చలియించె; మెఱపునా ♦ వింతరీతిఁ
బ్రజ్వలించుచు నురుశిఖ♦రమున నొప్పు
నద్రివలెఁ దగుశూలంబు ♦ నంతఁ ద్రిప్పి
మును కుమారుండు తీవ్రశ♦క్తిని గ్రహించి. ౧౮ 2743

క. ధరణీధ్రముఁ గ్రౌంచంబును, నరుదుగ భేదించినట్టు ♦ లాహనుమభుజాం
తరమునఁ గొట్టెను; మాఱుతి, సురరిపుశూలాభిభిన్న♦శుభవక్షుండై. ౧౯

తే. నోట నెత్తురుఁ గ్రక్కుచుఁ ♦ బాటవంబు
దూల మూర్ఛిల్లుచున్ లయ♦కాలమేఘ
గర్జితోపమమై భయం♦కరమునైన
నారవ మొనర్చె; నంత న♦య్యసురసరులు. ౨౦ 2745

చ. హనుమయు బాధితుండగుట ♦ నారసి యట్టు మహాముదంబునన్
ఘనముగ నార్చె; రంతఁ గపి♦కాండము చాలమనోవ్యథన్ మహా
దనుజునిభీతిచేతఁ బ్రవి♦దారణముగ్ విడనాడి పాఱె; రం
త నిఖిలకీశనాయకులఁ ♦ దద్బలనాథుఁడు నీలుఁ డార్భటిన్. ౨౧ 2476

ఆ. నిలువరించి బుద్ధి♦బలమునఁ దగుకుంభ, కర్ణుమీఁద గిరిశి♦ఖరము వైచె
దాని వచ్చుదాని ♦ దారుణముష్టిని, నిల్పెఁ గుంభకర్ణుఁ ♦ డల్పమనుచు. ౨౨

క. పిడికిటిపోటున నయ్యది, మిడుగుఱు లడరంగఁ బడియె ♦ మించెడుజ్వాలల్
గడువడిఁ గ్రమ్ముచు నుండం, బొడిపొడియై యద్భుతముగ ♦ భూమీస్థలిపై.

తే. అంత ఋషభుండు, శరభ,గ♦వాక్ష,నీల, గంధమాదను లనువీరు ♦ కపివతంసు
లైదుగురు కుంభకర్ణుపై♦కడరి;భూరి,బలములొప్పమహాకాయు♦నలఘుశౌర్యు!.

క. దనుజునిఁ బర్వతములఁ జె,ట్లను నఱచేతులను బదము♦లను బిడికిళ్లం
గొని చుట్టుముట్టి; రంతట,వనచరుల ప్రహారములను ♦ వాని నతండున్. ౨౬

క. తనువునకు హాయిగా నుం,డినవానిగ నెఱిఁగెఁ గాని ♦ నిర్భరబాధం
గనఁజేయునవిగఁ దలఁపక, యనిసేయం దొడఁగె ఋషభు♦నాత్మకరములన్.

ఆ. కౌఁగిలించుకొనియెఁ; ♦ గపికాంతుఁ డతఁడు త
త్కరనిపీడితుఁడయి ♦ కడుభయంక
రుఁడయి యొప్పి నెత్తు♦రును గ్రక్కుచున్ ధరఁ
బడియె; నింద్రవైరి ♦ కడిఁది బలుఁడు. ౨౮ 2752

క. వనచరహంతియు నగునా,దనుజేంద్రుఁడు ముష్టినిహతి ♦ దర్పంబున నొ
ప్పినశరభు, నీలుజానుహ,తిని,నఱచేతన్ గవాక్షుఁ ♦ దెంపునఁ గొట్టెన్. ౨౯

తే. మఱియుఁ గ్రుధఁబూని యాగంధ♦మాదనుఁ దన
కాలఁ దన్నను వారు త♦ద్ఘాతములకు
నతిశయవ్యథనొంది ర♦క్తాభిషిక్తు
లగుచు మూర్ఛల మున్గుచు ♦ నార్తులగుచు. ౩౦ 2754

క. ధరఁబడిరి ఛిన్నకింశుక,తరువులక్రియ; నాప్లవంగ♦తల్లజులు మహా
త్తరమతులు పడుటఁ గని వే,హరివీరసహస్ర మసురు ♦ నని నొంచుటకై. ౩౧

క. పరుగెత్తి రద్రితుల్యులు, నిరుపమబలులైన ప్లవగ♦నృపు లందఱు నా
సురవైరిపైకి నెగురుచు, నురవడి దంతములఁ గొఱికి ♦ రుద్ధతిమీఱన్. ౩౨

చ. వనచరు లామహాంగు సుర♦వైరిని గోళ్లను గీఱి పండ్లచే
తను వడిమీఱఁగాఁ గొఱికి ♦ దారుణముష్టుల నొంచి జానుపీ
డనములఁ గందఁజేసిరి; గ♦తంగి ధరాధరతుల్యదేహుఁ డా
దనుజుఁడు కుంభకర్ణుఁడు ప్ర♦తాపము మీఱఁగ వేనవేలుగన్. ౩౩ 2757

ఆ. కపులు తన్నుఁ గ్రమ్మి ♦ కాఱియ పెట్టంగఁ, దరువు లట్టె పెరుగఁ ♦ దనరు గిరిని
బోలివెలిఁగె; నంత ♦ భూరిబలుండాతఁ, డందఱను గరద్వ♦యమునఁ బట్టి.

క. తినసాగె గరుడుఁ డహిగణ,మును దినుచందమున; దనుజ♦ముఖ్యుఁడు ప్రీతిన్
వనచరుల నాగలోకం,బున కీడగు వక్త్రవివర♦మున వేసికొనన్. ౩౫ 2759

ఆ. ముక్కుచెవుల రంధ్ర♦ములనుండి వారెల్ల, వచ్చుచుండి రంత; ♦ వారిరాక
నాత్మ నెఱిఁగి మిగుల ♦ నాగ్రహంబున గిరి,సన్నిభాంగుఁ డతఁడు♦సాహసించి.

క. వనచరులఁ జీల్చి భక్షిం,చనుసాగెం; బ్రళయవహ్ని ♦ పగిది భయదమౌ
తనువలర నొడలు తెలియక, వనచరమృదుమాంసరక్త♦వాహినిచేతన్. ౩౭

క. ధరణిన్ దడుపుచుఁ బ్లవగో,త్కరములలోఁ గేళిసల్పఁ♦గాఁ దొడఁగె; మహా
త్తరబలుఁడు కుంభకర్ణుం, డురువజ్రముఁ గొనిన నిర్జ♦రోత్తమురీతిన్. ౩౮

ఆ. పాశహస్తుఁడగుచు ♦ భాసిల్లుయముభంగి, శూలపాణియగుచు ♦ శోభిలెనని;

నగ్ని గ్రీష్మకాల ♦ మందు శుష్కారణ్యముల దహించురీతి ♦ బలము మెఱయ.

చ. వనచరువాహినిం బెలుచఁ ♦ బట్టి దహించెను గ్రోధవహ్నిచే;
దనుజవిదారితాంగులయి ♦ తారు భయంబున వేఱువేఱుగాఁ
జనుచును వాహినీపతి పొ♦సంగమిఁ జాల వికారనాదముల్
వనచరు లట్టిచేసి; రనిఁ ♦ బట్టివధించెను బెక్కురీతులన్
దనుజవరుండు వారలను ♦ దర్పము గన్పడ శూలహస్తుఁడై. ౮౧౫ 2764

సీ. తమ్మిట్లు బాధింపఁ ♦ దాళఁజాలక ఖిన్నచిత్తులై శరణుఁ జొ♦చ్చిరి రఘుప్ర
వరు; నంతవారల ♦ వాసవపౌత్రుండు గని పరాజితులయి ♦ గదలుటమదిఁ
దలపోసి యొకభూరి♦ధరణీధ్రశృంగంబుఁ గరమునఁ బూని ర♦క్కసులు కుంభ
కర్ణునిపరిచరుల్ ♦ గడుభీతిఁ గలఁగంగఁ బలుమాఱు సింహర♦వంబు నిగుడఁ

ఆ. గుంభకర్ణుపైకిఁ ♦ గొంకక యుదరి సం,గరమునందు వేగ ♦ గదిసి యతని
శిరముపైన వైచె ♦ శిఖరంబు నద్దానిఁ; దచ్ఛిఖరనిహతిని ♦ దనుజుఁ డొంది.

క. పెనుకోపంబున మండెను, దనుజోత్తముఁ డిట్లు మదిని ♦ దారుణకోపం
బును గని కోఁతులు భీతిల, నిసదమ్మడరంగ నాత♦నిపయికి నడరెన్. ౮౨ 2766

ఆ. పరుగువారి యిట్టు ♦ లురుజవంబున వాలి
తనయుపైన శూల♦మును దగంగ
వైచె బలముమీఱఁ ♦ బటుకోపమున; నంత
బలముగలిగి యుద్ధ♦పథముఁ దెలిసి. ౮౨౫ 2767

చ. పరునివిధంబు లన్నియును ♦ బాగుగ నెన్నఁగఁ జాలుఁగాన నా
హరిహయపౌత్రుఁ డట్లు నిశి♦తాయుధ మట్టు తనున్ వధింపఁగా
బరువడిరాఁగ లాఘవముఁ ♦ బన్ని తటాలున దాఁటి వ్యర్థమై
ధరఁబడఁజేసి దాని కడు♦దాపున వేగము వ్రాలి తెంపునన్. ౮౩౫ 2768

తే. కరతలమ్మున నడఁచెను ♦ బరునివక్ష;
మంతఁ బర్వతమంతటి ♦ యాకృతిగల
దనుజుఁ డాతనిదెబ్బకుఁ ♦ దత్తఱిల్లి
కోపమడరంగ మూర్ఛ ము♦న్గుచు నిలఁబడె. ౮౪౫ 2769

క. బలశాలి కొంతవడికిం, దెలివిం గని ముష్టినట్టు ♦ త్రిప్పుచు వెడచే
బలిమిని సంగదుఁ బొడిచిన, నిలవ్రాలె నతండు సోలి ♦ యొప్పుం జెడఁగన్. ౯౦౫

చ. హరిహయపౌత్రుఁ డిక్కరణి ♦ నచ్చుటవ్రాలిన శూల మద్దియే
కరమున వెల్గ నేగె, లయ♦కాలునిరీతిని గీశనాథుపై
కురువడి వీరుఁడైన ప్లవ♦గోత్తముఁ డాబలశాలి దానవే
శ్వరుననుజుండు తన్గదియ ♦ వచ్చుటఁగాంచి మనోముదంబునన్. ౯౧ 2771

తే. అట్టి దుమికె; మహాబలుం ♦ డర్కపీంద్రుఁ
డద్రికూటంబుఁ గరమున ♦ నవధరించి
గిరిగిరం ద్రిప్పుచుఁ బడి ♦ నరిగెఁ బ్రబలుఁ
డైన యాకుంభకర్ణుపై ♦ కతఁడు మించి. ౫౩½ 2772

క. తనపైఁ గడరెడు సుగ్రీవునిఁ గని విక్రాంతుఁడగుచుఁ ♦ బొంగెడువాంఛన్
వనచరున కభిముఖుండయి, దనుజేంద్రుఁడు నిలిచెఁ బ్లవగ♦తల్లజుఁడంతన్.

క. వనచరశోణితదిగ్ధాంగుని గపిభటకుని రణముఁ ♦ గోరుచు నిలుచు
న్ననిశాచరుఁ గని యిట్లని,యెను; నీవని వీరవరుల ♦ నెల్లబలమునన్. ౫౪½

చ. ధరఁ బడఁగూల్చి దుష్కరము ♦ దారుణముల్ గలభూషణంబులై
పరఁగెడుపోరు సల్పితివి ♦ భవ్యయశంబును బొందినాఁడ వా
హరులను మ్రింగినావు ప్లవ♦గావళి మానుము ప్రాకృతుల్ గపుల్
సరియగువారె నీకు దను♦జప్రవరా! యిదె చూడు నాదెసన్. ౫౫ 2775

క. ధరణీధరం బిదె వైచెద, బరమంబగు నొక్కదీని ♦ పాటు సయిపుమా
దురమున ననునావనచర, వరువాక్యము సత్త్వధైర్య♦పరియుతము తగన్.

క. విని రాక్షససింహుండా,తనితో నిట్లనియె నీవు♦ధాతకు మనుమం
డనఁబడువాఁడవు ఋక్షర,జునిపుత్త్రుఁడ వతులపౌరు♦షుండవు సుగ్రీవా!. ౫౮

క. ఇన్నియు నీకుం గలవని, మున్నే తెలిసినవి మాకు ♦ ముందుగ నామ్రో
ల న్నీవు పాటపాడెద, వన్నా! యిఁకఁ జాలు ననియె; ♦ నంత రవిజుఁడున్.

క. తను గుఱిచి కుంభకర్ణుం, డనూనపరిహాస మొప్ప ♦ నాడినపలుకుల్
విని వజ్రాశనిసన్నిభ, మనవొప్పెడి పర్వతంబు ♦ నతిభయదంబున్. ౬౦ 2779

క. చలియింపఁజేసి వక్షస్స్థలము మారసి యుద్ధపటుల ♦ నరగున వైచెన్
బలమలర వైవఁ బొడవగు, నిలాధరాగ్రంబు దాన♦వేజ్య నురమునన్.

ఆ. తగిలి చూర్ణమయ్యె ♦ దానిని గని కోఁతు, లతివిషాద మంది ♦ రసురు లెల్ల
ముదమువిూఱ శబ్ద♦ముల దిక్కు లదరంగఁ, జేసి; రంత దనుజ♦సింహుఁ డిట్లు.

చ. ధరణిధరాగ్రఘాతమునఁ ♦ దారుణకోపము నొంది దానవీ
కరమగునాస్యముం దెఱచి ♦ గాఢరవంబు నిగుడ్చుచున్ మహా
త్తరచపలాభశూలము ను♦దాత్తగతిం జలియింపఁజేసి యా
హరిపతిఁ జంపవైచె వెస ♦ నాతనిపైఁ దనశక్తి యేర్పడన్. ౬౨½ 2782

చ. అనిలకుమారుఁ డాక్షణమె ♦ యచ్చటికేగి సురారి దోర్బలం
బున నటు వైవ సూర్యసుతు ♦ పొంగడఁగింపఁగ వచ్చు శూలమున్
గనకసుహారజుష్టమును ♦ గాంచి కరంబుల దానిఁబట్టి పెం
పునఁ దునియంగఁ జేసెఁ దన♦పూర్ణబలంబు గనంబడంగడున్. ౬౩½ 2783

క. హరితల్లజుఁ డతిముదమున, నరుదుగఁ గాలాయసమయ♦మయి భారవులం
బరికింప సహస్రమునకు, సరియగు భారమున మించఁ♦ జాలినదానిన్. ౬౬
తే. శూలమును జానువుననుంచి ♦ చూర్ణమొనరఁ
జేసెఁ; బవమానతనయుని♦చేత నిట్లు
భగ్నమా శూలమును గాంచి ♦ ప్లవగవితతి
యార్చి *నలుదెసలకు బాఱె ♦ నతిముదమున. ౬౭ 2785

చ. వనచరు లెంతొ మోదమున ♦ భగ్నమహాసురశూలవర్యముం
గొని ప్రమదంబునన్ మిగిలి ♦ గాఢమృగేంద్రరవంబు లొప్ప నా
యనిలజుఁ బూజచేసిరి; మ♦హాబలుఁ డాసురపుంగవుండు మిం
చినవరశూల మవ్విధిని ♦ జేవఁ దొలంగి విభగ్నమౌటకున్. ౬౮ 2786

సీ. మనమునఁ గోపించి ♦ మండుచు లంకామలయపర్వతమునుండి ♦ నియతిశృంగ
మును బెకలించి యా♦వనచరపతిఁ జేరి దాని వైచె; ధరాగ్ర♦దారుణహతి
మూర్ఛిల్లి సంగర♦భూమి నాతఁడు పడె; సుగ్రీవుఁ డిట్లని♦క్షోణి మూర్ఛ
మునుఁగుచుఁబడిన నా♦దనుజులందఱు ప్రహర్షమున నార్చిరి; దను♦జప్రవరుఁడు
తే. సంగరంబున ఘోర మా♦శ్చర్యమునగు
విక్రమముగలవనచర♦విభునికడకు
నరిగి యతిభీతికరమగు ♦ ననిలుఁ డబ్బ
మును వలెం బట్టుకొనిపోయె ♦ ఘనబలమున. ౬౯ 2787

చ. కనకమహీధరప్రతిమ♦కాయుఁడు దానవవీరుఁ డంత నా
వనచరు భీమమేఘనిభు ♦ బాహుబలంబున నెత్తికొంచుఁ బెం
పునఁ దగి యున్నతంబునయి ♦ పొల్చెడుశృంగముగల్గు మేరువో
యనునటు భాసిలెన్; మఱియు ♦ నాదనుజప్రవరుండు వీరుఁడై. ౭౦ 2788

తే. సూర్యసుతు నెత్తుకొని రాక్ష♦సులు నుతింప
వనచరేంద్రుఁడు పట్టువ♦డెనె యటంచు
నచ్చెరువునొంది నిర్జరు ♦ లవుడుచేయు
ధ్వనుల వినుచును బోయె యు♦ద్ధమును వదలి. ౭౧ 2789

చ. హరిహయతుల్యవిక్రముఁ డ♦హార్యబలుండు శచీశవైరి యా
సురరిపుసోదరుం డపుడు ♦ సూర్యసుతున్ గ్రహియించి యాత్మలో
హరిపతి వీనిఁ గైకొనిన ♦ నారఘువర్యులతోఁ దెలంగు వా
నరబలమెల్లఁ జిక్కినటె ♦ నాకనుచుం దలపోసె నెంతయున్. ౭౨ 2790

చ. వనచరసేన తల్లడిలి ♦ పాఱుటయున్ రవిసూతి కుంభక
ర్ణునికరమందుఁ జిక్కుటయు ♦ నొచ్చి వెతంగనుచుంటయుం గనుం

* హృష్టా ననాద బహుశ స్సర్వత శ్చాపి దుద్రువే-అనిమా.

గొని మతిమంతుఁ డాపవను♦కూరిమిపుత్రుఁడు స్వాంతమందు ని
ట్లని తలపోసె; నీవనచ♦రాధిపుఁడే యిటు చిక్కెనే కటా. ౮౫ 2791

క. ననుఁబోటి కేమి యిఁకఁ జే,యనగును నాకెదురొనర్ప ♦ న్యాయమొ నేదా
ని నజస్రము జేయుదుఁ జ,క్కనిరీతిఁగ నొందుసేయఁ♦గాఁ దగ దెవుడుఁ. ౮౬

క. గిరియంతవాఁడనై యీ,సురవైరిం జంపువాఁడ ♦ శూరత్వమునన్
దురమున నీతనిఁ బిడికిటఁ, బరువంబుగఁ బొడిచి యవయ♦వంబులు పొడిగన్.

క. అని వధియించి కపీశ్వరుఁ, డనుమోదము నొంద వీని♦దగుబంధంబుల్
గనకుండఁగ విడిపించిన, ననిఁ గపులందఱు ప్రహృష్టు ♦ లౌదురు గాతన్. ౮౮

క. ఈరాజే సురదనుజమ,హోరగు లొక్కటిగఁ జేరి ♦ యుద్ధంబునఁ ద
న్నారూఢిగ గ్రహియించిన, నేరిమి విడిపించుకొనఁగ ♦ నేర్చును దానే. ౮౯

సీ. కపిపతి యితఁడు సం♦గరమున నాకుంభకర్ణుఁడు వైచిన ♦ త్మాధరప్ర
హారమునం జొక్కి ♦ యందుచేఁ దనుఁదాన తెలియకున్నాఁడని♦తలఁచువాఁడ
నీముహూర్తమునందె♦యితఁడు మూర్ఛను దేరి యీమహాజన్యమం♦దెల్లకపుల
కును దనకును హిత♦మని దేనిఁ దలఁచునో దానిఁ జేయుంగాక; ♦ ధరణివిభుఁడు

తే. కష్టములఁ జిక్క భృత్యుండు ♦ కడఁగి వాని
నెట్లొ విడిపింపవచ్చు నే ♦ నట్లుపతిని
నిపుడు విడుపింతునేని య♦హీనవిక్ర
మాఢ్యుఁడగు వీనియప్రీతి ♦ కంత మున్నె?. ౯౦ 2796

క. కీరితియు శాశ్వతముగా, ధారణి నశియించుఁ గానఁ; ♦ దాన్నై శౌర్యం
బీరాజు చూపునని నే, నూరకయుండెదను వేచి ♦ యుద్ధస్థలిలోన్. ౯౧ 2797

క. పతివచ్చుదనుక నీకపి,తతిఁ బాఱెడుదాని సత్వ♦థంబును గన స
మ్మతి మాటలాడుచుండెద, నితరమ్మును మాని యనుచు ♦ నెంచిహనుమయున్.

క. వనచరసైన్యం బద్దా,నిని దిక్కుల కేగనీక ♦ నిలిపెను ధైర్యం
బున; నంతఁ గుంభకర్ణుఁడు, వనచరనాయకుని గదలు♦వాని బలమునన్. ౯౩

చ. కరములఁ జిక్కఁబట్టుకొని ♦ గాఢరయంబున మేడలందు గో
పురములఁ జర్యలందుఁ దమిఁ ♦ బొంగుచు రాక్షసులెల్ల నిల్చి సుం
దరసుమవృష్టులం గురియఁ ♦ దాను బురంబును జొచ్చె; నంత ని
ర్భరబలుఁ డర్కసూనుఁడును ♦ భవ్యసుగంధజలంబు లాజలున్. ౯౪ 2800

క. దనుజునిపైఁ గురియఁగఁ ద,జ్జనితలనచ్ఛీతలతను ♦ జక్కఁగ మేన
ల్లను దడియుట నృపమార్గం,బును జల్లఁగనుంట సంజ్ఞ ♦ పొలయఁగ నంతన్.

తే. మెల్లమెల్లనఁ గాంచెను ♦ మెలఁకువ; నపు
డమ్మహాత్ముఁడు శ్రమమొంది ♦ యధికకష్ట
మున నదెట్టులొ తెలివొంది ♦ ఘనబలయుతుఁ
డైన యాకుంభకర్ణభు♦జాంతరమున. ౯౬ 2802

క. తానుండియె లంకాపుర, మానవవిభుమార్గమును గ్ర♦సుంబునఁ గనుచున్
దానిట్లు తలఁచెఁ దనలో, నేనిపు డిటు పట్టువడితి ♦ నీచునిచేతన్. ౭౫౹ 2803

క. ప్రతికారమేమి చేయన్, హితమగు నిత్తఱిని గపుల ♦ కెల్లను నేనే
జతనము సేసిన నిష్టము, హితమునగున్ దాని నట్టు♦లే చేయఁదగున్. ౭౬

క. ఒనరింతు నిప్పుడే నే, ననియెంచి కవీంద్రుఁడైన ♦ యర్కభవుఁడు చ
క్కనివాడిగోళ్ల నమరే,శునివైరిశ్రుతిద్వయంబు ♦ శోభిలుదానిన్. ౭౬౹

*ఆ. అట్టి గిల్లి పండ్ల ♦ నాతనిముక్కును, గొఱికికొనుచుఁ గాళ్లఁ♦గుంభకర్ణు
నంసగండదోర్యు♦గాంతరములఁ దన్నెఁ,దనకుఁగల్గు బలము♦నను శ్రమపడి.

చ. దనుజవరేణ్యుఁ డంతఁ గపి♦తల్లడు జూచెఁ దనముక్కు గర్ణముల్
పనివడిఁ ద్రుంపఁగాఁ బడిన♦భంగికి దానికిఁ దోడు ప్రక్కలా
తనిచరణాహతిం గనుటఁ ♦ దద్దయుఁ బీడితుఁడౌటకు న్మనం
బునఁ గడునాగ్రహించె మెయి ♦ బోరన రక్తము గాఱుచుండఁగన్. ౭౭

తే. వనచరునిఁ ద్రిప్పి ధరణిపై ♦ వైచి నలిపె;
భీమబలుఁడైన దనుజుండు ♦ పిండిసేయ
దనుజులందఱు బహుభంగు♦లను గఠోర
తాడనంబుల నొప్పింపఁ ♦ దాజడియక. ౭౮ 2808

క. హరిపతి యాసుగ్రీవుఁడు, త్వరగా నభ్రమున కెగసి ♦ వనచరు లార్వన్
ధరణీశుఁ జేరె మరలన్;, సురవైరిలలాముఁడు బల♦శోభితుఁడయ్యెన్. ౭౮౹

క. తనముక్కుసెవులు తునియం,గను నెత్తురుగాఱ ఝురని♦కాయయుతంబౌ
ఘనగిరిపోలికఁ గన న,య్యెను; శోణితసిక్తతనుఁ డ♦హీనబలుండున్. ౮౦౹

ఆ. భీమవిక్రముండు ♦ పృథుకాయుఁడు నగునా,కుంభకర్ణుఁ డంత ♦ ఘోరయుద్ధ
భూమివంకఁ దిరిగి ♦ పూన్కిని మరల యు,ద్ధంబుఁ జేయనెంచెఁ♦దనమనమున.

క. నీలాంజనచయమువలెం, గ్రాలుచుఁ గోపంబు మించఁ♦గా రక్తం బం
గాళిని నిండఁగ సంధ్యా,కాలాంబుదమ ట్లతండు ♦ కడు వెలిఁగె నటన్. ౮౧౹

సీ. తనచేతినుండి యా♦వనచరనాథుండు తప్పించుకొనిపోవ ♦ దనుజనాథు
తమ్ముండు క్రుద్ధుఁడై ♦దారుణాకృతి మీఱ మరల యుద్ధముసేయఁ♦బరుగులెత్తు
చును సాధనమ్ము లే♦మిని నెంచి భయదమౌ ముద్గరమునుగొనె; ♦ భూరితేజుఁ
డాకుంభకర్ణుఁ డ♦త్యంతశీఘ్రంబునఁ బురిని వెల్వడి యుగ్ర♦తరముగాఁగఁ

తే. గనఁబడుచునున్న యక్కపి♦గణము సొచ్చి
ప్రజ్వలించెడు ప్రళయాగ్ని ♦ ప్రజలఁ బోలె
యుద్ధమున క్రింగఁ జొచ్చె ని♦ల్లురవడిఁ గపి
బలము లోపలఁ జొచ్చి యాఁ♦కలి వెఱవున. ౮౨౹ 2813

* దదంశ పార్శ్వేషుచ కుంభకర్ణమ్-అనిమూ. పాదాభ్యాం విదదా రేతి శేషః-అనివ్యాఖ్య.

క. ¹వనచరమాంసము రక్తము, ననువుగఁ గ్రోలంగఁదగు మ♦హాశన్ మోహం
బునఁ దెలియక రాక్షసులను, వనచరులఁ బిశాచగణము ♦ భల్లుకగణముల్.

క. తినుచుండె; విలయకాలం, బున మృత్యువు ప్రజలఁ ద్రుంచు♦పోలికఁ గపివీ
రనికరముల భక్షించెను;, దనుజుం డతికోప మడరఁ ♦ దనవ్రాన్కగతిన్.

తే. వానరుల రాక్షసులఁ బట్టి ♦ వరుస నొకరి
నిద్దఱిని ముప్వురను మఱి ♦ యేఁచి పెక్కు
మంది నొకచేత గ్రహియించి ♦ డెంద మలర
వదనగహ్వరమున యందు ♦ వైచుకొనుచు. ౯౨ 2816

క. తాను మహాబలవంతుఁడు, గానన్ వానరులు గొప్ప♦త్స్వాధరములచే
మేనున మోఁదుచునున్నన్, వానిన్ లెక్కింప కొక్క ♦ భంగిం దినుచున్.

తే. కపులమేదస్సు నెత్తురు ♦ కడుఁ బ్రవాహ
ములుగ దాడలనుండి యే♦ఱులుగఁ గాఱఁ
దిరుగుచుండెను; క్రూరుఁడౌ ♦ సురవిరోధి
తమ్ము భక్షింప నోర్వలే ♦ కుమ్మలించి. ౯౪ 2818

క. శరణము శ్రీరాముం డని, పరికించిరి; దనుజుఁ డంత ♦ బహుళక్రుధ వా
నరులం దినుచున్ వేగమ, పరుగెత్తెను వారివెంటఁ ♦ బడి మోహమునన్.

తే. ఏడునెనిమిదివందల ♦ నిరువదిశత
ములను ముప్పదివందలఁ ♦ గలిసి హస్త
ములను బిగియంగఁబట్టి యి♦మ్ముల నదుముచుఁ
దినుచుఁ బరుగెత్తుచుండె వా♦రిని దఱుముచు. ౧౦౦ 2820

క. ²అత్తఱి శత్రుపురంబుల, మొత్తముగాఁ గూల్చి విజయ♦మును గాంచుగుణా
యుత్తమతి సుమిత్రాత్మజుఁ, డుత్తలపడి వారిఁ జూచి ♦ యుగ్రక్రుధచేన్.

క. అనిఁ గావించెను; వీర్యం, బునఁ బొల్చెడు లక్ష్మణుండు ♦ పూర్వామరుమే
నున నాఁటె సప్తశరముల, ఘనశరముల నట్టె తొడిగి ♦ క్రమ్మఱ నేసెన్.

క. అతిబలుఁడు కుంభకర్ణుఁడు, వితతాంబకవృష్టి దాని ♦ విరియించుచు ను
ద్ధతిలక్ష్మణు మీఱి పరా, హతిధరణియుఁ బగుల³ రాము♦ననిమార్కొనఁగన్.

క. చనియెను; దశరథతనయుఁ డ, తని గని రౌద్రాస్త్ర మొకటి♦ధనువున సంధిం
చి నిశితబాణంబుల నా, తనివక్షము గాఢ నేసెఁ ♦ దద్బాణహతిన్. ౧౦౪

తే. క్రుద్ధుఁడై సత్వరంబుగఁ ♦ గుంభకర్ణుఁ
డారఘూత్తము పైఁ బడ ♦ నరుగువేళ

---

1 చఖాద రక్షాంసి హరీన్ పిశాచాన్-అనిమూ. 2 పరపురంజయః-అనిమూ. 3 రామ మేవాభిదుద్రావ-అనిమూ.

నతనివదనంబునుండి హు♦తాగ్నివంటి
జ్వాల లొక్కట వెలువడె ♦ భయదరీతి. ౧౦౫ 2825

చ. దనుజలలాముఁ డత్తఱిని ♦ దత్కరముక్తశితాస్త్రవిద్ధుఁ డ
య్యును బరమక్రుధం గొనుచు ♦ యుద్ధమునం గపులం దఱున్ భయం
బునఁ బరుగెత్త ఘోరరవ♦మున్ జనియింపఁగ నార్చుచున్ జవం
బునఁ బరువెత్తె రాఘవునిఁ ♦ బోరున నొంచెడు వాంఛ మించఁగన్. ౧౦౬

తే. నెమలియీఁకలుగట్టిన ♦ నిశితబాణ
ములను రాముఁడు తద్వక్ష♦మును గడంగి
యుచ్చిపోవంగనేయ నా♦యురుబలుండు
సోలెఁ జేనున్నగదయును ♦ నేలఁబడియె. ౧౦౭ 2827

క. కరగతఖడ్గాద్యాయుధ, పరికరములు భూతలమునఁ ♦ బడి చెదరె; మహా
త్తరబలుఁడైన యతం డట, నిరాయుధుం డౌట నెఱిఁగి ♦ నియతి దలిర్పన్.

క. చరణంబులఁ బిడికిళ్లను, దురమొనరించెను; శరాలి ♦ తోరంబుగ ని
ర్ఝరరీతి మేనఁ గ్రమ్మిన, నిరంతరాసృక్ప్రవాహ♦నిచయయుతుండై. ౧౦౯

క. సెలయేళ్లతోడఁ గూడిన, పొలుపగుభూమీధరంబు ♦ పోలిక నొప్పెన్;
గలయం దనువున నెత్తురు, పొలయంగాఁ దీవ్రకోప♦భూయిష్ఠుండై. ౧౧౦

చ. వనచరభల్లుకాసురులఁ ♦ బట్టి వడిన్ వడి మ్రింగుచున్ దురం
బునఁ జరియించుచుండె; భయ♦ముం గలిగించెడు విక్రమంబు నొ
ప్పిన దనుజోత్తముం డగుచు ♦ భీమయమోపముఁ డౌచు దోర్బలం
బునఁ దగి కుంభకర్ణుఁ డొక♦భూరిభయంకరశైలకూటమున్. ౧౧౧ 2831

చ. కరమునఁ ద్రిప్పి రామనృప♦కాంతునిపైఁ బడవైచె; నద్ది పై
కురవడి రాకమున్న పురు♦షోత్తముఁ డారఘురాముఁ డేచి యం
తరమున భర్మచిత్రితని♦తాంతభయంకర, లక్ష్యభేదనా
తురశరసప్తకంబునను ♦ దోడన త్రుంచెఁ గపీంద్రు లార్వఁగన్. ౧౧౨-౩

క. కనకాచలకూటము నాఁ, దనరుచుఁ గాంతులఁ జెలంగి ♦ దర్పమ్మున నా
*వనచరశతద్వయముపైఁ, గిని బొంగుచు నడరఁ గాంచి ♦ కినుకవెలయఁగన్.

సీ. రాఘవుం డుగ్రశ♦రంబుల నాతని ధరఁ ద్రెళ్లఁగాఁ జేసెఁ ♦ దత్సమయము
నందు ధర్మాత్ముఁడై ♦ నట్టి లక్ష్మణుఁ డరి వధియింప నెంచి ని♦బ్బరముతోడఁ
దదుపాయముల నెల్లఁ ♦ దగుభంగిఁ దలఁచుచు నిట్లని పల్కెను; ♦నీదనుజుఁడు
శోణితవాసనఁ ♦ జొక్కి మత్తుండయి యుండుటఁ గపులని♦యును దనుజుల

తే. నియును దెలియఁడు తనవారి♦నిం బరులను
బట్టి భక్షించుచున్నాఁడు ♦ వనచరవిభు

---

* ద్వే శతే వానరేంద్రాణాం పతమాన ముపాతిష్ఠత్ - అనిమూ.

లందఱును వీని పై నెక్కి ♦ యట్టె నిల్చి
యుంద్రు గాక భటేశ్వరు ♦ లొప్పురీతి. ౧౧౬ 2834

క. బల మలర యథార్థముగా, నలు ప్రక్కల నిల్చి ప్రచల♦నము నందక యే
నిలిచెదు నటు నిల్తురుగా,క;లలి నిటు లొనర్చ దుష్ట♦కర్బురుఁ డితఁడుల్. ౧౧౭

క. గురుభారపీడితుండై, ధరఁబడు నిక్కాలమందు ♦ దాన నిచటి వా
నరులం జంపక యుండును, ధరణీశ్వర! యనిన నృపతి♦తమ్మునినుడులన్. ౧౧౮

క. విని మతిమంతుండగు నా,తనిపలుకులరీతిఁగా ము♦దంబునఁ గపులె
ల్లను గుంభకర్ణుపైఁ జ,య్యన నెక్కిరి; దనుజవర్యు ♦ డప్పునికి మదిన్.౧౧౯

ఆ. కోప మడర దుష్ట♦కుంజర మటు రేఁగి, హస్తిపకులఁ జెందు ♦ నట్లు వేగ
కపులు ధరణినిఁ బడఁ♦గా విదళించెను;,విగళితమగు కీశ♦వితతిఁ గాంచి.౧౨౦

క. తనమనమున రాముండీ, దనుజుఁడు దుష్టాత్ముఁ డనుచు ♦ దలపోసి మహా
ధనువుం గొని జవమున నా,తనిపైకిం జనియెఁ గ్రోధ♦తామ్రాక్షుండై.

క. వీరుం డా రఘురాముఁడు, క్రూరేక్షణముల జగంబుఁ ♦ గాల్చునటుల నా
ఘోరాకారుని జూచుచు,వీరకపుల్ కుంభకర్ణు ♦ భీతి వడఁకుచున్. ౧౨౧

తే. వెఱఁగుపడియున్న వారౌట ♦ విపులమోద
మంది తనుఁజూడఁగా రోష ♦ మడర నతనిఁ
జంపఁ బైఁబడఁబోయె; నా♦త్మావిభుండు
భుజగతుల్యంబుగాఁ గడుఁ ♦ బోలి వెలసి. ౧౨౨ 2841

క. ఘనతరగుణయుతమగుచుం, గనకవిచిత్రంబునగుచుఁ ♦ గ్రాలెడుచాపం
బును గొని యుత్తమకరవిత,తిని గలతూణీరముల న♦తిస్థిరభంగిన్. ౧౨౩

క. ధరియించి వనచరుల ని,ర్భరమోదం బలరుచుండ ♦ భయ మడఁగంగా
గర మాశ్వాసించుచుఁ దా,నరిగెన్ దనుజున్ వధించు ♦ నాశయమొప్పన్.

క. బలశాలి పరమదుర్జయుఁ, డలఘుపరాక్రముఁడునైన ♦ యారాముం డి
మ్ముల వానరసంయుతుఁడై, సలక్ష్మణుండగుచు వెడలె ♦ సంగరకాంక్షన్. ౧౨౫

*క. గురుతనుని మకుటధారిని, నరిందముని రక్తసంప్లు♦తావయవుని దు
ర్భరబలునిఁ గుంభకర్ణుని, హరిభీకరుఁ గాంచె; నంత ♦ నయ్యసురుండున్.

సీ. కుపితదిగ్గజమట్లు ♦ కోఁతుల వెదకుచుఁ దఱిమికొట్టుచు ఘోర♦దనుజపరివృ
తుండయి కనకాంగ♦దుండయి వింధ్యమందరపర్వతాభుఁడై ♦ ధరణిమీఁద
ఘనములు దూరమా♦ర్గమునుండి వృష్టినిగురియించునట్లు నె♦త్తురు వదనము
నుండి క్రక్కుచు,నాల్క♦నొగిరక్తమునునాకికొనుచునుశోణితా♦క్షుఁడయికపుల

* స దదర్శ మహాత్మానం కిరీటిన మరిందమం, శోణితాప్లుతసర్వాంగం కుంభకర్ణం మహాబ
లమ్-అనియు.

తే. నట్టి మర్దించుచుం బ్రళ♦యమున నున్న
యముని పోలికఁ గనఁబడి ♦ యగ్నిరీతి
వెలుఁగు నారాక్షసోత్తము ♦ వింతగఁ గని
చాపగుణమును సారించె ♦ భూపవరుఁడు. ౧౨౯ 2846

ఉ. దానవసత్తముం డపు డు♦దాత్తరఘూత్తము చాపఘోషముల్
దాను గఠోరరీతి విని ♦ దానికి నోర్వక యాగ్రహమ్ము వే
మానసమందుఁ బూని రఘు♦మండను మీఁదికి నేగె మార్గ్గనం
గా, నని వాతధూతఘన♦కల్పుని, [1]వాసుకిభోగబాహునిన్. ౧౩౦॥ 2847

[2]చ. ధరణిధరాభు నాదనుజ♦తల్లజుఁ డన్నని మార్గ్గనంగ స
త్వరముగ వచ్చువానిఁ గని ♦ పల్కె రఘూత్తముఁ డిట్లు; రమ్ము క
ర్బురగణపా! విషాదమును ♦ బూనకు నన్గనుమా నినుం గొనం
గరమున విల్లుఁదాల్చి శర♦కాండము లూనియె నిల్చినాఁడఁ జూ. ౧౩౧॥ 2848

చ. అమరగణేశవైరి నని ♦ నాత్మను నిన్నును నీవె యెన్నఁబో
కుము, రఘురాముగాఁ గుజన♦కోటిలయాంతకుఁగా నెఱుంగుమా
క్షమ నీకఁ గొంతసేపటికె ♦ కాయముఁ బాయును నీదుప్రాణముల్;
అమరపదంబు చేరుదువు ♦ హర్షము నొందెద వింకఁ జూడుమా. ౧౩౨

చ. అనవిని కుంభకర్ణుఁ డపు ♦ డాతని రామునిగా నెఱింగి ప
క్కున వికృతస్వరంబుగను ♦ గోరిక నవ్వుచు భూరికోపముం
గని కపులెల్లఁ బాఱఁ గపి♦కాంతుల గుండియ లట్టె ప్రీలఁగాఁ
జని రఘువర్యమార్గ్గనియోఁ; ♦ జక్కని తేజము గల్గునాతఁడున్. ౧౩౩॥

ఆ. వికృతముగను మఱియు ♦ భీమంబుగా మేఘ
గర్జనంబు పోల్కి♦గాఁ బ్రహాస
మొప్ప రాముఁ గాంచి ♦ యప్పు డిట్లని పల్కె;
వినుము రామ! భూప ♦ వినుతనామ!. ౧౩౪॥ 2851

క. వనిఁ గన్పడిన విరాధుం,డనుగాను గబంధనాముఁ♦డనుగాను ఖరుం
డను గా నలమారీచుం,డనుగా నయ్యింద్రసూనుఁ♦డనుగాను జుమీ!. ౧౩౫

ఉ. నేననఁ గుంభకర్ణుఁడను ♦ నిన్నని మార్గ్గన నచ్చినాఁడఁ బెం
పూనినవాఁడఁ జూ! యిదిగొ ♦ యుగ్రము నాయసనిర్మితంబునై
గానఁగ భూరివిస్తృతిని ♦ గ్రాలెడు నీఘనముద్గరంబు, నే
దీనను మున్ను దానవుల ♦ దేవతలం గడునోర్చి గెల్చితిన్. ౧౩౬॥ 2853

క. వినుమా! వికర్ణనాసుఁడ, నని చుల్కఁగఁ జూడఁబోకు ♦ మవ్వి తెగుటచే

---

1 భుజంగరాజోత్తమభోగబాహుమ్-అనిమూ. ఇట భుజంగరాజు-అనఁగా వాసుకి యని గ్రహింపఁదగు. పెక్కుతావుల నిట్లె చెప్పఁబడియున్నది 2 ఆగచ్ఛరక్షోధిపమావిషాద మవస్థితోఽహం ప్రగృహీతచాపః-అనిమూ. నిన్నుద్ధరింప నిలిచి యున్నాఁడ రమ్ము. అనిభావము.

తను నాకు స్వల్పపీడయుఁ, గనఁబడకున్నయది యింక ♦ క్ష్మాపతివర్యా!. ౧౩౭

సీ. ఇక్ష్వాకువంశమ♦హీపతితిలకమా! మద్దేహమున విక్ర♦మమ్ము నెల్లఁ
జులకఁగాఁ జూపుమా!♦చూచి యంతటఁ బౌరుషమునీదు విక్రమ♦మమరనాథు
నింతమాత్రంబని ♦ యెఱిఁగి భక్షించెద నిను; ననుకుంభక♦ర్ణునివచనము
లను విని రాఘవుం♦డును సుపుంఖములయి తనరుబాణాళు ల♦తనిపయిఁ గడుఁ

తే. బూన్చి మెఱయంగ వైచె; వి♦బుధవిరోధి
వజ్రసమవేగములగు నా♦బాణనిహతుఁ
డై రవంతయుఁ గలఁగక ♦ యార్తినొంద
కల్లె నిలిచెను రాముఁడ♦త్యద్భుతపడ. ౧౩౯ 2855

క. శరముల వేసిన పూర్వము, వరసాలద్రుమము లేదు ♦ వానరపతియై
పరఁగెడు వాలియుఁ ద్రెంపఁబడిరో యాబాణములు మఱి క♦డిందితనువులన్.

తే. వజ్రసమవేగమునను బ్ర♦భావిశేష
మునను జెలఁగియుఁ గుంభక♦ర్ణునితనువును
గాసిలం జేయఁగాఁ జాల♦కయె యడంగె;
నమరపతివైరి యంతట ♦ నాశరములు. ౧౪౦ 2857

చ. తనువునఁ జొచ్చి కన్పడమిఁ ♦ దాను శరీరముచేత వానినో
య్యన జలధారలం గొనెడు ♦ నట్టులుగాఁ ననుపట్టుచున్ జవం
బునఁ దనయుగ్ర వేగమగు ♦ ముద్గరముం గడుఁద్రిప్పి బాణముల్
తనను బగుల్పకుండఁగను ♦ దప్పెడునట్లు చరించుచుండఁగన్. ౧౪౧ 2858

ఆ. క్షతజలిప్తమగుచుఁ ♦ గ్రతుభోజనులబల
మునకునున్ భయంబుఁ ♦ గనఁగఁ జేయు
నుగ్రజవము గల్గు ♦ నునుముద్గరము దాని
ద్రిప్పి కపిబలములఁ ♦ దెరలఁ జేసె. ౧౪౨ 2859

క. ధనువున రాముం డంతట, సునిశితవాయవ్యనామ♦శోభితమగుచున్
దనరారునస్త్రమును భీతిని గొలిపెడుదానిఁగూర్చి ♦ తిగిచి బలమునన్. ౧౪౩

చ. దనుజునిపైన వైవ నది ♦ దారుణభంగి సముద్గరంబుగా
దునిమెను వానిహస్తమును; ♦ దోడనె వాఁడు మహత్తరంబుగా
స్వనముచెలంగ నార్చెఁ గడుఁ ♦ బర్వతకూటమురీతి నొప్పునా
తనిదగుబాహు వాయుధయు♦తంబుగ రామశరాభికృత్తమై. ౧౪౪ 2861

క. హరిరాజసేనలోఁ బడి, హరిభటులను మ్రుందఁ జేసె; ♦ హతశేషులు వా
నరభటులు భంగమొందియుఁ, గరము విషణ్ణులయి మిగులఁ♦గష్టముదోఁపన్.

తే. చెంతకున్ జేరి యంగముల్ ♦ వింతరీతి
వడఁకఁగా రామదనుజుల♦బవర మతిభ

యుదమునుం జూచి రఘువ్యాసు♦రాధిపుండు
నస్త్రవిచ్ఛేదితకరుండై ♦ యార్తుఁ డగుచు. ౧౮౬ 2863

తే. అపుడు వినికృత్తశిఖరమై♦నట్టి కొండ
వలెన చూడంగఁబడి రెండ♦వకరమునను
దరువు నొకదానిఁ బెఱికి సం♦గరమొనర్ప
నడరె రామునిపైకి న♦త్యద్భుతముగ. ౧౮౭ 2864

క. కనకవిచిత్రితబాణం,బును నైంద్రాస్త్రవరమంత్ర♦మును గూర్చిన దా
నిని గూర్చి సర్పదేహం,బన నొప్పుచు వృక్షసహిత♦మై యుద్యతమై. ౧౮౮

క. పెనురీతిగఁ దగుహస్తం,బును రెండవదానిఁ ద్రుంచె; ♦ భూధరమట్టుల్
గనఁదగునాతనిబాహువు, వినికృత్తం బగుచుఁ బడియె ♦ విశ్వంభరపై. ౧౮౯

క. తిరుగుచు నద్ది ధరంబడి, తరుగిరిపాషాణములను ♦ దనుజుల మఱి వా
నరులను జూర్ణమొనర్చెను; కరయుగ్మము దెగినఁ గుంభ♦కర్ణుం డంతన్.

క. ధ్వనిచేయుచుఁ దనపయికిం, జనుదేరం గాంచి యర్ధ♦చంద్రాకృతులై
సునిశితములైన బాణము,లను రెంటిని దీసికొని వి♦లాసము మెఱయన్.

క. సురవైరి పాదయుగ్మము, ధరఁబడఁగాఁ ద్రుంచెఁ దత్ప్ర♦దంబులు పడున
త్తరుణమున దిగ్విదిక్కులు, ధరములు కంధరము లబ్ధి♦దనుజపురంబుల్.

క. వనచరరాక్షసబలములు, ననూనవిధి మాఱుమ్రోయు♦నట్లు బెడిదమై
ధ్వనిపుట్టె నొకట; వినికృ,త్తనిజాంఘ్రికరుండు దనుజ♦తల్లజుఁ డంతన్. ౧౯౦

క. తనవక్త్రము బడబాముఖ,మును బోలినదాని వికృత♦ముగ విప్పి మహా
ధ్వనిచేయుచు ద్యుగతునిఁ జం,ద్రుని రాహువువోలె రాము♦ధూర్తుండగుచున్.

తే. తునిఁగిపోవఁగ మిగిలిన ♦ తొడలతోడఁ
దలపడియె;నంత వాఁడిమొ♦నలు చెలంగఁ
గనకమయపుంఖములతోడఁ ♦ గ్రాలుబాణ
ములను నాకుంభకర్ణుని ♦ ముఖము నిండ. ౧౯౨ 2872

క. నినిచెను బాణాపూర్ణవ, దనుఁడగుటన్ మాటలాడఁ ♦ దాఁ జాలక కో
యని యార్చి యెంతో కష్టం,బున మూర్ఛిలె; నంతరాఘు♦వుఁడు క్రుద్ధుండై.

సీ. భాస్కరకిరణక♦ల్పంబుగా వెలయుచు బ్రహ్మదండమునకుఁ ♦ బ్రళయకాల
యమునకు నీడయి ♦ యరివినాశనచణంబయి చారుపుంఖమై ♦ యనిలవేగ
మయి నిశితంబయి ♦ యలరు నైంద్రశరంబుఁ గైనందె; వజ్రంబు♦కరణి బెడిద
మయి, స్వర్ణమయమయి ♦ యతిసుందరంబగుపుంఖమ్ముగల్గి దీ♦ప్తుల నెలుంగు

తే. భానుహుతవహులట్లుగాఁ ♦ బ్రజ్వరిలుచు
శక్రవజ్రాశనిసమమౌ ♦ జవముగలిగి

యున్న యాబాణమును రాముఁ ♦ డుగ్రరిపుని
పైఁ బ్రయోగించెఁ దనబాహు♦బలముకొలఁది. ౧౫౪½ 2874

చ. శరమది తత్కరచ్యుతిని ♦ జానుగ నొంది సధూమదీప్తిభా
సురదహనాభమై దిశల ♦ శోభిలఁ జేయుచు వజ్రివజ్రమ
ట్లురుదుగ వీర్యవిక్రమము ♦ లాయతరీతిఁ జెలంగుచుండ ని
ర్జరరిపుమీఁది కేగె; నట ♦ శాతశరంబది పోయి యుద్ధతిన్. ౧౫౫ 2875

క. మును దేవేంద్రుఁడు వృత్రుని, ఘనశిరసును ద్రుంచినట్లు ♦ క్ష్మాధరశృంగం
బనఁ దగి వివృత్తదంష్ట్రిలఁ, గననయి కనుఁగొనఁగఁ దగని♦కరణి వికృతమై.

క. చలచారుకుండలంబయి, విలసిలుతచ్ఛీర్షము నట ♦ వేగమ త్రుంచెన్;
ఖలదానవశీర్షము కుం,డలయుగళాన్వితము త్రిదశ♦నాథశరముచేన్. ౧౫౬½

*తే. కడఁగి ఛేదింపఁగాఁబడి ♦ కడుజవమున
నభ్రగతమయి రాతిరి♦యందుఁ దోఁచి
యాపునర్వసుతారల♦యంతరమున
నున్నచంద్రునిభంగిగ ♦ నొప్పెఁ గాంతి. ౧౫౭½ 2878

సీ. రామప్రయుక్తశ♦రప్రఖండితమయి పర్వతాభంబయి ♦ పరఁగుకుంభ
కర్ణునిశీర్షము ♦ క్ష్మాస్థలిపైఁబడఁ దత్పాతమునఁ బుర♦ద్వారములును
జర్యాగృహంబు లు♦చ్చతరంబుగాఁ దగుప్రాకారమునుధరఁ♦బడియె;మఱియు
నాకుంభకర్ణదే♦హం బిలఁ బడుచుండ దానిచుట్టును నిల్చి ♦ మానసముల

ఆ. భయము తోఁపఁ బరుగు♦వాఱుచు నున్నట్టి,పెక్కుకోట్లకపులు♦నుక్కడంగి;
రంతఁ దుహినశిఖరి ♦ యట్లు గన్పడుదను,జునిశరీర మంబు♦ధిని వడిఁ బడి.

క. పెనుచేఁపల మింనుమొ,సళ్లను భూరిభుజంగవితతు♦లను జూర్ణముగా
నొనరించుచు నిలఁ జొచ్చెను;, ఘనబలుఁడై విప్రదేవ♦గణశత్రువునై. ౧౬౧½

తే. దుర్జయుండయి తగినయా♦ధూర్తదనుజుఁ
డని హతుండయి కూలిన ♦ నవనిగిరులు
చంచలించెను దేవతల్ ♦ సంతసముల
నార్చి, రంతట దేవమ♦హర్షిగణము. ౧౬౨ 2881

క. ఉరగులు సురభూతంబులు, గరుడులు గుహ్యకులు యక్ష♦గంధర్వులు నం
బరముననిల్చి రఘుక్షితి,వరముఖ్యుని విక్రమమును ♦ బహుభంగులుగాన్.

క. వినుతించిరి ముదమందిరి, దనుజేశ్వరుబంధువులగు ♦ దానవులు తలం
పను ధీరులయ్యు నాతం, డనిఁ బడుటకు మిగుల వగల ♦ నంది మనములన్.

క. సురపీడితులగునసురులు, మురవైరిం గాంచి యార్తిఁ ♦ బూనినకరణిన్

* కుంభకర్ణశిరో భాతి కుండలాలంకృతం మహత్, ఆదిత్యేఽభ్యుదితే రాత్రౌ మధ్యస్థ ఇవ చంద్రమాః-అనియూ.

నరవరుఁగని వ్యథితులునై, గరమార్చిరి దిక్కులేని ♦ కరణి నని మొనన్. ౧౬౩౪

[1]ఆ. రాహుముఖమునుండి ♦ రవి విముక్తుండయి
దేవలోకతమముఁ ♦ ద్రెంచి వెలుఁగు
నట్లు రాముఁ డవని ♦ నాకపిగణముల
యంతరమున దనుజు ♦ నని వధించి. ౧౬౮౪ 2885

క. ఘనతరమగు తేజము మించెను; భీమపరాక్రముఁడయి ♦ చేర నెవరికై
నను దరముగాని శత్రువు, వినిహతుఁ డగుటయును బ్లవగ♦వీరులు మిగులన్.

తే. ఆననాబ్జములు వికాస♦మందఁగాఁ బ్ర
హర్షమును బొంది జయరూప♦మైన యిష్ట
సిద్ధి నంది ప్రకాశించు ♦ శ్రీరఘుపతి
నర్చనలఁ దన్పి రాభర♦తాగ్రజుండు. ౧౬౯౪ 2887

చ. సురనికరంబు యుద్ధమున ♦ స్రుక్కఁగఁ జేసి మహాహవంబులన్
గరముఁ బరాజితశ్రముఁడు ♦ గాఁదగు నాతనిఁ గుంభకర్ణు సం
గరమునఁ జంపి వృత్రుఁడను ♦ కర్బురవర్యుని జంపినట్టి ని
ర్జరపతిపోలె నెంతయును ♦ సంతసముంగనె నెమ్మనంబునన్. ౧౬౬౪ 2888

అఱువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౬౮ - వ సర్గము.

రావణుఁడు కుంభకర్ణమృతికై దుఃఖించుట.

క. దనుజులు మహాత్ముఁడౌ రాముని చేఁ గుంభశ్రవుండు ♦ భూరిరణమునం
దున హతుఁడగుటం గని చని, దనుజవితతినా[2]యకుఁడయి ♦ తగు రావణునిన్.

క. కని పల్కిరిట్లు; రాజా!, వినుమా! కాలోపముఁడయి ♦ వెలయుచుఁ గపివా
హిని దఱిమి వారిఁ దినియును, ఘనవీర్యముఁ దెలిపి కుంభ♦కర్ణుం డనిలోన్.

ఆ. కాలధర్మమొందె; ♦ త్ర్యాధరాకారుఁడౌ, కుంభకర్ణుఁ డనిని ♦ గొంతసేపు
విక్రమంబునూపి ♦ వినికృత్తకంఠోరు, బాహువగుచు నల్ల♦వఱద మునిఁగి.

చ. ధరణివిభూత్తమాంబకవి♦తానముచేఁ గడుఁ బీడితాంగుఁడై
గురుదహనార్చిఁ గాలి పడు ♦ క్షోణిరుహాంబటు లొక్కముద్దయై

---

1 స దేవలోకస్య తమో నిహత్య సూర్యో యథా రాహుముఖా ద్విముక్తః-అనిమూలము.

2 'య' యనునక్షరము గాయత్ర్యష్టాదశాక్షరము. ఇచట "కుంభకర్ణం హతం దృష్ట్వా రాఘవేణ మహాత్మనా, రాక్షసా రాక్షసేంద్రాయ రావణాయ న్యవేదయన్" అనుమూలమున "రాక్షసేంద్రాయ" యనుచోట నవఁగా నిరువదినాల్గవయక్షరమగు యకారము గాయత్రియని గోవిందరాజులు భిన్నాభిప్రాయమును వ్రాసిరి.

గరము వికారదర్శనము♦గా దగునర్ధశరీర మాభయం
కరజలరాశిలోనఁ బడఁ♦గాఁ బయిభాగము లంకద్వారముల్. ౫ 2892

ఆ. అడ్డగింప నిట్లు ♦ లారాము తేజంబు, చే నడంగిపోయెఁ ♦ జిత్రరీతి;
ననిన భీమబలము♦నను బొంగుకుంభకర్ణుండు తెగినవార్త ♦ శ్రుతులఁబడఁగ.

క. ఉరుశోకంబునఁ గుందుచు, ధరణింబడె మూర్ఛ మునిఁగి ♦ తండ్రి సహాజుఁడీ
కరణిం బడుటను ద్రిశిరుఁడు, నరదేవాంతకులు దితిజ♦నాథులు మఱియున్.

క. అతికాయుండును శోకార్దితులై యేడ్చిరి; మహీప♦తి ప్రభుఁ డగుచున్
హితమే యొరులకుఁ జేసెడు, కృతపుణ్యుఁడు రాఘవుండు ♦ కేవలకీర్తిన్.

క. సోదరునిఁ జంపు టెఱిఁగి మ,హోదరుఁ డాతనికిఁ బ్రియస♦హోదరుఁ డరిరా
ట్సూదనుఁడు మహాపార్శ్వుఁడు, మేదినిఁ బడి యేడ్చిరిమది♦మించెడువగలన్.

చ. దనుజవరేణ్యుఁ డంతట వ్య♦థన్ స్మృతి లేకయె యుండి యెట్టులో
గని స్మృతిఁ గుంభకర్ణుమృతి ♦ కాఱియపెట్టఁగ దీనుఁడౌచు నే
డ్చెను; రిపుగర్వసంహరణ♦జృంభితవిక్రమ! హాసహోదరా!
ఘనబల! దైవయత్నమున ♦ గాదిలియన్నను నన్ను నీక్షితిన్. ౯॥ 2897

తే. విడిచి యమలోకమునకు ని♦ర్వృతిని గోరి
పోయితివె?; భూరిబలుఁడవై ♦ పొందునీవు
నాకు నాబంధువులకు మ♦నంబులందు
శల్యమట్టులు పీడింపఁ ♦ జాలు వగను. ౧౦॥ 2898

క. వెలికిం ద్రోయక యే రిపు, బలములఁ దపియింపఁ జేసి ♦ వదలి యిట నన్
బలశాలీ! పోయెదవే?, యిల నే దేనిని సమాశ్ర♦యించి యనిమోనన్.

క. సురలకు నసురులకును నె, త్తరుణమునందైన నాహ్వ♦దయమున భీతిం
జొరనీకుందునొ కుడిభుజ, మురుతర మది క్రిందఁబడియె ♦ నొక్క విధిగతిన్.

తే. ఇంక నేలేనివాఁడ న♦యితి బ్రదికియు;
దేవదానవగర్వంబుఁ ♦ బోవఁ జేసి
మఱియుఁ గాలాగ్నిరుద్రుని ♦ మాడ్కి నున్న
యమ్మహావీరుఁ డీసంగ♦రాంగణమున. ౧౨॥ 2901

క. *మనుజేశుఁడైన యారా,ముని చే నెటు నిహతుఁ డయ్యె? ♦ మును పే ఘనబా
హులనన్ బవినిష్పేషం,బు నొకప్పుడు శ్రమను నుంత♦పుట్టింపంగన్. ౧౩॥

తే. శక్తిచాలక యుండెనో ♦ సాధువర్య!
యట్టి నీవెట్లు రామసా♦యకము లార్తిఁ
గనఁగఁ జేయఁగ క్షితిఁబడి ♦ గాఢనిద్ర
నందుచున్నావు? చెప్పుమా ♦ యనుజ నాకు. ౧౪ 2903

* యస్య తే వజ్రనిష్పేషో నకుర్యా ద్వ్యసనం సదా-అనిమూ.

క. సురగణము లివిగో మానివి,సరములతోఁ గూడి దివిని ♦ సంగరమృతునిన్
సురవైరి నిన్నుఁ గని హ,ర్షరతిన్ ధ్వనిసేయువారు ♦ రాముఁ బొగడుచున్.
క. వనచరులు ప్రహర్షింబులఁ, గని యవసర మిట్టు లిపుడె ♦ కడఁగి చొరఁగరా
ని నగరవిలసద్ద్వారము, లను నెల్లెడ నెక్కుదురు వి♦లాసము మీఱన్. ౧౬
సీ. ఇది నిశ్చయమ్ము సు; ♦ గ్రీవుఁ రాజ్యమేల నా కీసీతతోడ నే♦నేమి చేయఁ
గలను? దమ్ముఁడు కుంభ♦కర్ణుండు లేకున్న బ్రదుకుపై నాసక్తి♦యొదవదెపుడు
నాతమ్ము ననిఁజంపి♦న రఘుకాంతుని రాము వధియింపనేని నా♦బ్రదుకిది యిట
శ్రేయమే గాదు నే♦జీవించి యుండుటకంటె మృతిం దగఁ ♦ గనుటె మేలు
తే. తమ్ముఁ డెచటికిఁ బోయెనో ♦ తప్ప కిపుడె
యచటికేఁ బోయెదను మత్స♦హజుని విడిచి
క్షణమైనను జీవించి ♦ క్షమ నిలువఁగ
నుత్సహింపను; దేవత ♦ లొక్క రీతి. ౧౯ 2906
క. మును తమకపకారము చే,సిన నన్నుం జూచి యిపుడు ♦ సేయుదు రెలమిం
గని యుపహాసము; సహజా!, యనిఁ దెగితివె యింక నేను ♦ నమరేశ్వరునిన్.
క. కలనున నెట్లు జయింపం, గలను? మహాత్ముండు మాని♦కల్పం దగుచుం
బొలుపొందువిభీషణుఁ, డిమ్ముల నాకున్ మేలుగోరి ♦ మును పాద్భృతితోన్.
ఆ. చెప్పినట్టిపల్కు ♦ చెందె సత్యమ్ముగా, నన్ను నిపుడు; దాని ♦మున్ను నేను
సంగ్రహింపనైతి ♦ సాంద్రమై యజ్ఞాన, మావరించియుంట ♦ నరయక మది.
క. అనిఁ గుంభకర్ణునకు మఱి,యును నల్లె ప్రహస్తునకు మ♦హాత్పాతముగాఁ
గను గల్గె మృతి తదాదిగ, ననుజోక్తి గలంగుచున్న ♦ యది నామనసున్.
క. సిరివెలయ ధార్మికుండై, పరఁగువిభీషణుని నేను ♦ బట్టినపూన్కిన్
బురివెడలించితి నయ్యది, పరిపక్వంబగుచు నాకుఁ ♦ బాపఫలముగన్. ౨౫
ఆ. సంభవించినదియె ♦ సాంద్రశోకప్రద, మగుచు ననుచు నేడ్చె; ♦ నమరనాథు
వైరి కుంభకర్ణుఁ ♦ డారఘూత్తముచేత, ననినిఁ దెగుట యెఱిఁగి♦యార్త్యఁ గుంది.
క. పలుభంగుల నాతనికై, పలవించుచు వగల నోర్వ ♦ భారమగుట, మి
క్కిలి యార్తి పోలి యొయ్యన,నిలఁబడియెన్ గుంభకర్ణుఁ♦డిటు చనె ననుచున్.

అఱువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౬౯ - వ సర్గము.

—మహోదర, మహాపార్శ్వ, నరాంతక, దేవాంతక, కాతికాయ, త్రిశిరుల యుద్ధము—

క. దురితాత్ముఁడు రావణుఁ, డీ, కరణిన్ శోకమునఁ గుంది ♦ కడునేడ్వంగాఁ
గరుణం త్రిశిరుం డిట్లనె,యొ; రావణా! లోకపాల! ♦ యీబవరమునన్. ౧
క. *మాతాతమధ్యముఁడు వి,ఖ్యాతపరాక్రముఁడు పొగడఁ♦గా నర్హుఁడె నూ

---

* నస్తాత మధ్యముః-అనిమూ.

యాతరుణమున ననిం బడె, ధాత్రిగతిన్ సుజను లెట్టి ♦ తరుణమునందున్.

క. విలపింపరు మీవలె; నో,యిలాధిపా! ముజ్జగముల ♦ కీవొక్కఁడ వి
మ్ములఁ జాలుదు విదినిజమాఁ, దలపోయక యట్టి నీవు ♦ తగనివిధమునన్. ౩౪

తే. ప్రాకృతునిరీతి శోకంబు ♦ పాలఁబడితి,వేల?నినుఁగూర్చి యాయజుఁ♦డిచ్చినట్టి
శక్తియును,గవచంబును♦చాపబాణ,ములునసహస్ర ఖరంబులఁ ♦ జెలఁగురథము.

క. కలవా;స్యందనవర్యము, జలద స్తనితంబురీతి ♦ శబ్దించుఁగదా
గలవిన్నియు నివి లేక యొ, కలనున నొక్కపుడు త్రిదశ♦కర్బురగణమున్. ౪౪

క. అనితరసాధ్యపరాక్రమ,మున నాయుధమైన లేక ♦ మునుకొని విదళిం
చినవాఁడవు గద నీవివు, డనూనదివ్యాస్త్రయుతుఁడ♦వై రాఘవునిన్. ౫

క. అనిఁ జెండివైవ నేర్తువు;, దనుజేంద్రా! సార్వభౌమ! ♦ తమినుండుమ నీ
వు నగరముననే యుద్ధం,బున కేగెదఁ దార్క్ష్యుఁ డహిన♦మూహముఁ బోలెన్.

క. నీవైరులఁ బోకార్చెద;, దేవేంద్రుఁడు శంబరుఁడను ♦ దితిపునిఁ బోలెన్
గోవిందుఁడు సింహికసుతుఁ,డై నఱకెడునరకుఁబోలె ♦ నాహవభూమిన్. ౭

క. రామునిఁ బడవైచెద ను,ద్దామబలం బొప్ప; ననిన ♦ దనుజేంద్రుఁ డా
భీమబలుండగు త్రిశిరుం, డామూడ్కిం బల్క విని మ♦హాహర్షమునన్. ౭౪

తే. కాలచోదితుఁ డగుట రా♦ఘవుని గెల్వఁ
దరముగాదని తెలియక ♦ తన్నుమరల
జనన మందినవానిగాఁ♦గను దలఁచుకొ
నియెను; త్రిశిరుండు పల్కవి♦ని కడుఁబూన్కి. ౮ 2923

క. దనుజేంద్రకుమారులు వ,జ్రనిబోలినవిక్రమములఁ ♦ జెలఁగుచు ధైర్యం
బుననొప్పు దనుజవర్యులు, మనమున నుత్సాహ మలర ♦ మహితవిభూతిన్. ౮౪

తే. అనికిఁ బోవంగ నేను నే♦ననుచు నార్చు
చును నరాంతకుఁ డతికాయుఁ ♦ డనుపమాన
కాంతియుక్తుఁడు మఱియు దే♦వాంతకుండు
తంత్రి కుత్సవ మలరంగఁ ♦ దరలిరంత. ౧౦ 2925

క. వారంతరిక్షమునఁ జను,వారలు మాయలను మించు♦వారు త్రిదశులం
బోరున గర్వమడంగం,గా రయమునఁ జేయువారు ♦ కడుదుర్జయులున్. ౧౧

క. బలసంపన్నులు విస్తృత,లలితయశఃకీర్తియుతు లి♦లాస్థలిని సురా
వళిగంధర్వులు సర్పం,బులు కిన్నరు లెత్తివచ్చి ♦ పోరినయెడలన్. ౧౨ 2927

తే. అపజయము వీర లొందిన♦యట్లు విన్న
యదియె లేదందఱును మహా♦హవవిశార
దులును విద్యాధికులు శాస్త్ర♦ముల నెఱింగి
నట్టి ప్రోడలు వరముల ♦ నలరువారు. ౧౩౪ 2928

చ. సురరిపునాథుఁ డ త్తఱిని ♦ సూర్యసమప్రభలొప్పఁగా రిపూ
త్కరబలమర్దనంబున ని♦కాముము శక్తిఁజెలంగు పుత్రకుల్
నిరతిని జుట్టుగొల్వఁగను ♦ నిర్భరశక్తిఁ బలాశగర్వముల్
నిరతముఁ జెందు దేవతలు ♦ నెమ్మినిగూడఁగ నున్న దేవతా
వరువలె భాసిలెన్; మఱియు ♦ వారల నాతఁడు కౌఁగిలించుచున్. ౧౭

తే. భూషణంబులఁ గై సేసి♦పొలుపుమీఱ, నాశిషంబుల నలరించి♦యనికిఁ బంపె;
రావణుండంతఁ దనయుల ♦ రక్షణార్థ, మనుజులై యుద్ధదుర్మదు♦లై చెలంగి.

తే. తనకు నీడయి తగుమహో♦దరుని నల్లి
యమ్మహాపార్శ్వునిం బంపె; ♦ నతులకాయు
లయిన యారాక్షసులును మ♦హామతియగు
నన్నయయి రిపురావణుం♦డయి తనర్చి. ౧౮ 2931

క. ఘనుఁడగు రావణునకు వందన మిడి వలగొనుచుఁ జనిరి ♦ దారనిసేయం
గను, గురుబలులౌ దైత్యశునిసుతు లాఱుగురు కాంతి♦శోభితులగుచున్.

సీ. ఆయుధంబుల సంప్ర♦హారంబులను మాన్పనాహరిద్రాద్వయ, ♦ మమలచంద
నము,జటామాంసి,కో♦ష్ఠము నశ్వగంధియు,సంపెఁగ రాతిపు♦ష్పము లవంగ
పత్రము,ముస్త, యీ♦పదియోషధులను జక్కనిచందనమ్మును ♦ గమ్రరీతిఁ
గాఁ బూసికొని యుద్ధ♦కాంక్షచే వెడలిరి త్రిశిరోనరాంతకుల్ ♦ తెంపుగల్గు

తే. నట్టి యతికాయుఁ డట్టి దే♦వాంతకుఁడు మ
హోదరుండు మహాపార్శ్వుఁ ♦ డుగ్రశౌర్య
మడర; నంతమహోదరుఁ ♦ డసితమేఘ
సదృశ మైరావతకులసం♦జనితము నయి ౨౦ 1933

క. తనరుసుదర్శననాగంబును నారోహించె; నతఁడు ♦ భూరిలసత్సా
ధనములు నమ్ములపొదలును,ఘన తేజము నలర వెలయ ♦ గజవర్యముపై. ౨౧

*క. ఆరోహించి వెలింగెను, సారససఖుఁ డస్తశైల♦సమధిగతుండై
తీరునఁ; ద్రిశిరుఁడు రావణు,కూరిమిపుత్త్రుండు మిగులఁ ♦ గోరికమీఱన్. ౨౨

తే. ఉత్తమాశ్వసమన్విత ♦ ముగుతరాయు
ధాన్వితమునగు చక్కని♦యరద మెక్కె
నాయుధంబుల కాంతులు ♦ హారితరము
గాఁ బ్రకాశింప నిస్వన♦కలితరథము. ౨౩ 2936

తే. ఎక్కి చాపంబుఁ దాల్చిన ♦ యుక్కఘోర
దనుజుఁ డప్పుడు విద్యుద్వి♦తతులు నుల్క

* నవితే వాస్తమూర్ధని-అనిమూ.

గములు నింద్రచాపంబులు ♦ గలిగి కొండ
శిఖరగతమేఘమును బోలి ♦ చెన్నుమీఱె. ౨౩౪ 2937

క. వరరథమందున నాతఁడు, శిరముల మూఁడింటియందుఁ ♦ జెలఁగు మకుటముల్
గరమరుదుగ మూఁడొప్పశి,ఖరములు కనకాంచితములు ♦ గా మూఁడలరన్.

తే. అద్రిరాజం బనందగు ♦ నట్టి తుహిన
శైలమట్లు ప్రకాశించె; ♦ సాంద్ర తేజ
మున వెలుంగుచు విలుకాండ్ర ♦ మూఁకలోన
మేటియగు నతికాయుండు ♦ మించు వేడ్క. ౨౫ 2939

క. తనతండ్రి రావణుఁడు నె,మ్మనమునఁ బొంగంగ మిగుల ♦ మంచియరద మె
క్కెను నది చక్రాక్షంబులఁ,గనమిన్నఁగనొప్పినొగయుఁ ♦ గడు దృఢమగుచున్.

తే. దార్వధస్థంబు చక్కఁగాఁ ♦ దనరఁ దూణ
ములును బాణాసనంబులు ♦ వెలయఁ బ్రాస
పరిఘములు కత్తులును నిండ ♦ భాసిలంగ
నంత నతికాయుఁ డాత్మలో ♦ నలరు వేడ్క. ౨౬ 2941

క. కనకాంచితమై చిత్రం, బును నగు మకుటంబు మించు ♦ భూషణములు చ
క్కని కాంతి వెలయఁ గాంతుల, దనరెడు మేరువన వెలిఁగె; ♦ దారుణబలుఁడై.

చ. దనుజలలామపుత్రకుఁడు ♦ దస్యుకులాంతకుఁడై సురాళితో
డను దగునింద్రుఁబోలుచుఁ గ ♦ డంగిన రాక్షసులెల్లఁ గొల్వమిం
చెను; నపుడా నరాంతకుఁడు ♦ జిష్ణుహయంబును బోలి స్వర్ణకాం
తనిఖిలభూషణాళిఁ దగి ♦ తద్దయు దీర్ఘశరీర మొప్పఁగన్. ౨౭ 2943

సీ. శ్వేతవర్ణంబునఁ ♦ జెలఁగి మనోవేగమునఁ బొల్చుహయము నె ♦ క్కె నతఁడుల్క
వంటి ప్రాసముఁగొని ♦ భాసురశక్తిఁ జేఁగొని తేజమున వెలిం ♦ గిన కుమారుఁ
డా మయూరము నెక్కి ♦ నట్టివిధంబునఁ జెలఁగె; దేవాంతకుఁ ♦ డలఘువజ్ర
భూషితపరిఘంబుఁ ♦ బూని మందరగిరిఁ దాల్చిన యా విష్ణు ♦ తనువుఁ బోలి

తే. వెలసె; నంత మహాపార్శ్వుఁ ♦ డలఘుతరము
గాఁ గనంబడు గదఁ దాల్చి ♦ కదనమందుఁ
గరమునన్ గదఁ దాల్చు య ♦ క్షవిభురీతిఁ
దాఁ బ్రకాశించె నతులమౌ ♦ దర్పమొప్ప. ౩౨౪ 2944

క. సురలప్రతిమభటాళిం, బరివృతులై దివమునుండి ♦ బయలు వెడల న
ట్లురుబలయుతదనుజులు దు,ర్ధరబలభటయుక్తులగుచు ♦ రయము మెఱయఁగన్.

ఆ. పురమునుండి వెడలి ♦ పోయిరి కదనమ్ము, చేయువేడ్క బలవి ♦ జృంభితులగు
దనుజులొక్కకొంద ♦ఱనుమోదమున నస్త్ర,శస్త్రాయుధములఁ దాల్చి ♦ హస్తిగణము.

తే. హయములను మేఘనిస్వన ♦ మట్లు మొరయ
నరదముల నెక్కి వారల ♦ ననుసరించి
చనిరి; బలశాలులై సూర్య♦సమరుచులయి
సత్కిరీటములఁ దగురా♦క్షసతనయులు. ౩౫ 2947

క. నిరుపమకాంతిం దగి యంబరమునఁ దేజరిలు ఖేట♦వారమువలెఁ బొ
ల్చిరి; వారియాయుధంబుల, వరుసలు శారదఘనాళి♦వలె సితరుచులన్. ౩౬

ఆ. అంచపిండునాఁగ ♦ నలరారె; వీరులా, దనుజవరులు శత్రు♦తతిని గెలువ
వలయు లేక మనము♦ వారిచేమృతినైనఁ, గాంచవలయు ననెడు♦ కాంక్షలొప్ప.

క. చని రని నిట్టులు చేయం, గను బూనుచు నంత వీర ♦ కర్బురులు మదం
బున మించి యని నొనర్పం,గనెంచి యుండుటను దారు♦గదలుచుఁ బేర్మిన్.

తే. సింహనాదములను మించి♦చేసి యార్చి
శరములను వైచి యా శర♦సమితి మరలఁ
బట్టుకొని రప్పు డవ్వారి ♦ పటురవముల
నప్పులింతలఁ జలియించె ♦ నవనియెల్ల. ౩౯ 2951

క. వారల సింహస్వనములఁ, దారాపథ మట్టె పగిలి ♦ ధరఁబడునట్లో
ప్రారంభంబునఁ గన్పడె;, నారాక్షసు లతిబలాఢ్యు ♦ లంత ముదమునన్. ౪౦

చ. చని యటఁ బ్రస్తరంబుల వి♦శాలతరువ్రజమున్ ధరించి చ
య్యన నని సేయ నిల్చిన మ♦హాకపులం గని; రంత వానరుల్
ఘనబలులై గజాశ్వవర♦కాండముతోఁ గుమిగూడి స్యందనా
ఘనిబిడకింకిణీతతి♦కామవరంబుల మ్రోగుచుం గదున్. ౪౧ 2953

చ. శరముల గొప్పయాయుధని♦కాయముఁ దాలిచి మందునగ్నినాఁ
బఱఁగుచు దీప్తసూర్యువలె ♦ భాసిలురాక్షసు లెల్ల నొప్పఁగాఁ
గరము వినీలమౌ జలద♦కాండమురీతిగఁ గూడివచ్చినా
సురులను వారిసైన్యమును ♦ జూచిరి; భూరిబలాఢ్యులౌ కపుల్. ౪౨ 2954

క. చనుదెంచుచున్న యాబల,మును గని తమభూరివీర్య♦మును జూపఁగఁ జ
క్కనితఱి చిక్కె నటంచును, బెనుగొండలఁ దాల్చి యార్చి♦పృథురావములన్.

క. దనుజులఁ గని తారోర్వం,గను జాలక యార్చుచుండఁ♦గాఁ; బృథుబలులై
కన భీమరూపులగు నా, దనుజులవ్యూహంబు కపిన♦తంసార్భటులన్. 2956

క. విని వారిహర్షమును నో,ర్వను జాలక యతిభయంక♦రమ్ముగ నార్వన్
వనచరయూథపులును భీ,తిని గొల్పెడు దనుజబలముఁ ♦ దెంపుమెఱయఁగన్.

ఆ. చొచ్చి చేతులందు ♦ క్షోణీధరంబులు, గ్రాల శిఖరములను ♦ లీలఁ గూడి
యున్నకొండ లట్లు ♦ లూగి సంచరించిరి;, మఱియు వానరులట♦మహితశక్తి.

క. తరుశిల లాయుధములుగాఁ, గరముల గ్రహియించి దురము♦గావించెదుని

ర్భరశక్తియుతులు గావునఁ, దనువులఁ బెనుబోదెలెల్లఁ ♦ దనరెడువానిన్.

క. కొని పరమక్రోధంబున, దనుజుల మార్కొనుచు నభ్ర ♦ తలమున భూమిన్
గనుపట్టుచు విహరించిరి;, దనుజులు వానరులు గలిసి ♦ దారుణభంగిన్. ౪౮

తే సంగరం బొనరించిరి ♦ సాధ్వసావ
హంబయిన విక్రమంబున ♦ నలరుకవులు
దనుజసైన్యప్రయుక్తబా ♦ ణనికరమున
దారు వారింపఁ బడియు నం ♦ తట నిలువక. ౪౯ 2961

క. తరువుల శిలలం గొండలఁ, గురియించి రసమముగాఁగఁ ♦ గోఁతులు దనుజో
త్కరములు సింహధ్వను లం,బరమున నిండంగఁ జేసి ♦ బవరముచేయన్.

క. ఘోరంబయ్యెను రాక్షసు, లారభటిం బైకొనంగ ♦ నపుడు శిలలచే
వారలఁ జూర్ణము చేసిరి, వీరులు వానరులు మఱియు ♦ వీరదనుజులన్. ౫౦

సీ. కవచముల్ దొడిగి ర ♦ త్నవరాభరణములఁ దాలిచి రథములఁ ♦ దమిచెలంగ
నెక్కినవారిని ♦ నేనుంగులన్ మఱి గుఱ్ఱంబులను నెక్కి ♦ కోర్కి యుద్ధ
మొనరింపఁబూనిన ♦ యుగ్రులఁ గనుఁగొని కపులట్టె యెగిరి భీ ♦ కరముగాఁగఁ
జంపిరి; మేటిరా ♦ క్షసులు పర్వతశృంగములు తమమేనుల ♦ వెలసియుండ

తే. ముష్టితాడనముల నేత్ర ♦ ములు వెలువలి
కుబ్బియుండంగఁ దిరుగుచు ♦ నుర్వినిఁ బడి
యఱచి; రంతట రాక్షసు ♦ లతినిశాత
బాణములువైచి చంపి రా ♦ ప్లవగవరుల. ౫౩ 2964

క. దనుజులు కొందఱు శూలము,లను ముద్గరములను గత్తు ♦ లను శక్తిప్రా
సనిచయముల వధియించిరి;, వనచరులును దానవులను ♦ బవరమునందున్.

తే. ఒకరి నొక్కరునొంచెదు ♦ నూహలొప్ప
వైరిశోణితదిగ్ధాంగు ♦ లై రయమున
నవనిఁ బడఁ గూల్చి రొకముహూ ♦ ర్తాంతమున నె
యారణక్షితి యెల్ల ఘో ♦ రాకృతిఁ దగి. ౫౪ 2966

క. హరిదనుజు లొకరిపై నొ, క్కరువైచిన పర్వతముల ♦ ఖడ్గవితతులన్
బరివృతమై రక్తనదీ, పరికీర్ణయయయ్యె; నంతఁ ♦ బ్లవగభటు లొగిన్. ౫౫

చ. అని నపుడంతటన్ గిరిస ♦ మాకృతులై పగహారిఁ జెందుచున్
ఘనసమరాభిమానమునఁ ♦ గ్రాలుచునుండిన దానవాళివా
తనువులు నిండియుండెఁ; గపి ♦ తల్లజు లప్పుడు బాహుసంగరం
బున దనుజాళినెత్తుకొని ♦ భూమిఁ బడంగను వీచి వైచుచున్. ౫౮ 2968

క. వారల శూలాయుధముల, ఘోరంబుగఁ ద్రుంచియు నిలఁ ♦ గూలం దన్నం

గా రాక్షసులును మరలుచుఁ, బోరం బూని రొగి హస్త◆ములఁ బాదములన్.

క. కనువారికి నచ్చెరువుగ, దనుజులు నీరీతిఁ బోరి ◆ తద్వానరులన్
వనచరులతోన కొట్టఁగ, వనచరులను రాక్షసులను ◆ బట్టి బలిమిమై. ౫౯

క. దనుజులచేతనె చంపం, గను దొడఁగిరి; రాక్షసులును ◆ గపు లేపునవై
చిన శిలలఁ బట్టుకొని య, వ్వనచరులం గూల్చి రంత ◆ వానరులు వడిన్.

చ. దనుజులచేతియాయుధవి◆తానము బల్మిని లాగికొంచు వా
రిని పడఁగొట్టి; రిట్లలఘు◆రీతుల దానవవానరుల్ రణం
బున నితరేతరంబు గురు◆భూధరశూలశరాళి వైచుచున్
దనుజులఁ జించుచుం దమి ని◆తాంతహరిధ్వను లొప్పఁ జేయుచున్. ౬౦౪

క. చెలరేఁగుచుండి; రంతటఁ, గలనున రాక్షసులు కపుల ◆ కరతలఘాతం
బుల భిన్నకవచులై తరు,వులనుండి పయస్సువోలె ◆ భూరితరముగన్. ౬౧

క. తనువులనుండి యసృగ్వా,హిని వెడలఁగ నొప్పి; రంత ◆ నేనుఁగుచే హా
స్తిని గుఱ్ఱముచే గుఱ్ఱం, బును రథమును రథముచేతఁ ◆ బూన్కిఁ గపివరుల్.

క. అనిఁ గొట్టిరి; మఱియు మహా, వనచరు లందఱును హర్ష◆వర్ధితు లగుచున్
గినుక మనశ్శిలలం గొని,యును బహుశాఖాత్తములగు ◆ నుర్వీజములన్.

క. కరములఁ బట్టియు దనుజో,త్కరముల వధియించి; రపుడు ◆ క్రవ్యాదకపీ
శ్వరులకును జెల్లె నతిభీ,కరసంగర; మంతఁ గ్రుధను ◆ గర్బురవరులున్. ౬౨

సీ. అర్ధచంద్రాకృతి ◆ నలరు బాణంబుల బల్లెమ్ములను, క్షుర◆ప్రముల, నిశిత
శరములఁ గపులపైఁ ◆ బరఁగించుచును వారు వైచిన శిలలను ◆ బాదపముల
ఖండించి; రట్టి సం◆గరమున నాల్గుప్రక్కలఁ బడియుండిన ◆ క్ష్మాధరాగ్ర
ములు ఛిన్నభూరుహం◆బులు చచ్చిపడియున్న కపిదనుజులునుంట◆గమనమునకు

ఆ. ననువుగాక యుండె ◆ నాభూమి; తఱిగని, బలముగలుగునట్టి ◆ వనచరులొగి
గర్వహర్షములను ◆ గ్రాలుచుఁ దోఁచిన, చేష్టలెల్ల నట్టె ◆ చేయుచుఁ గడు.

క. ప్రవిదారణ మొంది భయం,బు విడిచి రాక్షసులశస్త్ర◆ములఁ గైకొని వే
డ్క విమతులతోడ యుద్ధం,బు వరునఁ గావించి; రెంతొ◆పొంగెడుకాంక్షన్

తే. అట్లు సంకులసంగర ◆ మగుచునుండఁ
గపులు హర్షంబునన్ రేఁగఁ ◆ గర్బురు లొగిఁ
గూలుచుండుటయుం జూచి ◆ కుతుక మలర
*మునివరులు దేవతలు నార్చి ◆ రనుపమముగ. ౬౩ 2979

ఉ. అంత నరాంతకుండు పవ◆నాయతవేగముగల్గు ఘోటకం
బెంతయుఁ బ్రీతి నెక్కి నిశి◆తేష్టదశక్తిని గై ధరించి యా

* మహర్షయో దేవగణాశ్చ నేదుః-అనిమా.

వంతయు భీతిలేక విపు♦లార్ణవ మొందుఝషంబురీతిగాఁ
బంతము మీఱఁ జొచ్చెఁ గపి♦వర్యమహాబల మార్ఘటించుచున్. ౧౯ 2980

క. కనదుగ్రప్రాసంబున, వనచరుల నరాంతకుండు ♦ బలము మెఱయఁ జం
పెను నేఁడునూర్లమందిని, దననేర్పున మించి చీల్చి ♦ దనుజులు పొగడన్.

క. బలశాలి యింద్రశత్రుం, డలఘుజవం బొప్ప నొకఁడె ♦ హరిపుంగవసే
నల నొక క్షణమాత్రంబునఁ, గలగుండుపడంగఁ జేసెఁ ♦ గదనంబందున్. ౨౦

*క. మునివరవిద్యాధరు లా, యనిమొన గుఱ్ఱంబునెక్కి ♦ హరిబలమున స్వే
చ్ఛను విహరించుమహాబలు,ని నరాంతకుఁ గాంచి; రంత ♦ నిర్భరశక్తిన్. ౨౧

ఆ. అతఁడు పర్వతముల ♦ యట్టికపులఁ గూల్చు,చును జెలంగి పోవ ♦ ననిదనుజుని
మార్గమందుఁ గపుల ♦ మాంసశోణితకర్ద,మమ్మునిండియుండె♦మఱియునతఁడు.

క. వనచరులు పరాక్రమమును, గనఁబఱుపఁ దలంచుచుండఁ♦గా వారలమా
ర్గాని యాక్రమించి భేదిం,చెను; మఱియు నరాంతకుండు♦చెందినవేడ్కన్.

ఆ. ప్రజ్వలించుచున్న ♦ ప్రాసంబుఁ దాలిచి
కాననముల వహ్ని ♦ కాల్చురీతిఁ
గపిబలంబు నపుడు ♦ కాల్చె; వానరులు వృ
క్షముల గిరులఁ బెఱుకఁ♦గాఁ దలంప. ౨౪ 2986

క. వారల సంతతిలోనే, ఘోరప్రాసమునఁ గొట్టి ♦ కూల్పఁ బవిలస
ద్ధారాహతిఁ గూలెడు నా,భూరిమహీధ్రముల పోల్కిఁ ♦ బొందిరి ధాత్రిన్.

చ. బలయుతుఁ డానరాంతకుఁడు ♦ వానరసేనలఁ బిండిసేయుచున్
గలనున వానకాలమున ♦ గాలివలెన్ విహరించి స్వేచ్ఛమై
నలరుచు నెల్లతావులను; ♦ నాఘనవీరుఁడు పోవుచుండినన్
నిలిచియెయున్నఁ బైకెగుచు ♦ నేర్పున నుండిన నెల్లకీశులన్. ౨౬ 2988

తే. పట్టి వధియించుచుండుటఁ ♦ బరుగిడుటకుఁ
గాని నిలుచుండుటకునైనఁ♦గాని కదలఁ
గాని శక్తులుగారైరి; ♦ కమలసఖుని
కరణి వెలుఁగుచు మృత్యువు♦కరణినిఁ దగి. ౨౭ 2989

క. పరుషమునగు ప్రాసంబున, హరిసేనలు భిన్నములయి ♦ యవనిం బడియెన్;
హరు లంతఁ బవిహతికి ని,న్నవమనను సాటియగు ప్రాస♦ఘాతాహతికిన్. ౨౮

క. తాళఁగఁ జాలక యే యా,భీలస్వన మడరుచుండ ♦ భీతి నఱచి; ర
య్యాలమునఁ బ్రాసహతిచేఁ, గూలెడు కపిరూపము లొగిఁ♦గుంభినియందున్.

తే. కులిశహతి శృంగములు ప్రీలఁ ♦ గూలుకొండ
లట్లు కనుపట్టెఁ; గుంభక♦ర్ణాహతులను

* విద్యాధరమహర్షయః - అనిమూ.

మున్ను మూర్ఛిల్లియుండిన ♦ సన్నుతబలు
లైన వనచరవీరు లా♦లోనఁ దెలిసి. ౮౦ 2992

క. వనచరనాథుని సుగ్రీవునిఁ గొల్చుచునుండి; రంతఁ ♦ బూషునిసుతుఁ డ
య్యని నాల్గుతట్లు చూచుచుఁ, గనియె నరాంతకుని భీతిఁ ♦ గని వెతదోఁపన్.

క. పరుగెత్తుచున్న వానర, వరులను సుదవృత్తి; నట్లు♦వా తెడుబలముం
బరికించి హయముమీఁదం, గర మారోహించి ప్రాస♦కలితకరుండై. ౮౨

క. అరుదెంచునరాంతకుఁ గని, యురుతేజుండగుచు నొప్పు ♦ సుగ్రకరసుతుం
డరసి శచీనాథునివలె, బరాక్రమమునం జెలంగు ♦ వాలితనూజున్. ౮౩

క. కని యిట్లు పలికె; నీవును, జని యల్లదె గుఱ్ఱమెక్కి ♦ సకలహరిబలం
బును క్షోభమందఁ జేసెడు, దనుజుని నవ్వీరుఁ జంపు ♦ తత్క్షణమ యనన్.

చ. తనవిభుఁ డిట్లుపల్కి విని ♦ తా ఘనసంతతినుండి భానుఁ డా
య్యన వెలికేగుదెంచునటు ♦ లంగదుఁ డంబుదవారమట్లు చి
క్కనిదగుసేననుండి దుము♦కన్ గనుపట్టెను జిత్రరీతిఁగా;
వనచరవీరుఁ డంగదుఁడు ♦ వర్ధిలు దట్టపుఁగొండచాటునన్. ౮౬ 2997

క. కనకాంగదభూషితుఁడై, తనరారుట గైరికాది♦ధాతుయుతమహా
ద్రినిఁ బోలి వెలిఁగె;నింద్రుని, మనుమండగు నంగదుండు ♦ మహితరుచులచేన్.

క. వెలయుచు గురుతేజంబునఁ, బొలిచి నిరాయుధుఁడు నగుచుఁ♦బూనిక నఖదం
ష్ట్రిలె యాయుధములుగాఁ గొని, పలికె నరాంతకుని కెదురు♦పడి నిర్భీతిన్.

చ. నిలునిలు వీర లల్పు లిటు ♦ నీవొనరించెదవేమి? వీరితోఁ
గులిశము రీతిఁ దాఁకి రుచి♦గుంభితమై తగు నీదుప్రాస మి
మ్ముల నిదె నాదువక్షమున ♦ ముందుగ వైవుము నాఁగ నంగదో
క్తులవిని యానరాంతకుఁడు ♦ తోడనె క్రోధరసంబు పొంగఁగన్. ౮౯ 3000

తే. పండ్లఁ బెదవిని గొఱుకుచు ♦ ఫణివిధమునఁ
జాలనిట్టూర్పులను బుచ్చె; ♦ సాంద్రకోప
మున నరాంతకుఁ డావాలి♦తనయుమీఁది
కిట్టు లడరి జ్వలించుచు ♦ నెసఁగుదాని. ౯౦ 3001

సీ. ప్రాసంబుఁ ద్రిప్పుచుఁ ♦ బటువేగమున వైచె; వజ్రసమానమై ♦ వఱలుచున్న
యంగదువక్షస్సు ♦ నయ్యది స్పృశియించి భగ్నమై నేలపైఁ ♦ బడియె; నంత
వాలికుమారుఁ డ♦వ్వరుసను గరుడని కృత్తాహితనువట్టు ♦ లిలనుబడిన
యాప్రాసమునుగాంచి♦యఱచేతిని త్తి యాతనియశ్వమస్తక♦తలముమీఁద

తే. జఱచె; నాచేతిదెబ్బకు ♦ శైలసదృశ,మా నరాంతకు ఘోటక ♦ మంతభిన్న
శీర్షమై గ్రుడ్లు పెటలంగ♦జిహ్వ వెలికి, జాఱఁగా *మగ్నతాలువై ♦ క్షమనుగూలె.

---

* నిమగ్నతాలుస్ఫుటితాక్షితారః-అనిమూ.

చ. తనహాయ మిట్లు చచ్చి యిలఁ ♦ దక్షిణమే పడఁ గాంచి క్రోధియై
దనుజవరుండు ముష్టిఁగొని ♦ దారుణరీతిని వాలిసూను న
త్తినఁ బొడువంగ; నంగదుఁడు ♦ తీవ్రతరంబగు ముష్టిఘాతమొ
య్యనఁ దలప్రక్కలింపఁగ మ♦హాత్తరమై రుధిరంబు వేఁడిగాఁ
దనతలనుండి కాఱఁగఁ గ్రు♦ధం బలుమాఱును మండి యంతలోన్. ౯౫
తే. వశము గామి విసంజ్ఞుఁడై ♦ బలముగల్గు
వాఁడు గావునఁ దెలివొంది ♦ వానిబలముఁ
దలఁచి యాశ్చర్య మొందె; ని♦తాంతబలుఁడు
వాలిప్రియపుత్త్రుఁ డంగదుం ♦ డాలమందు. ౯౬ 3004
చ. కులిశసమాన వేగమును ♦ క్షోణిధరప్రతిమానశక్తియుం
గలిగిన ముష్టినిం గొనుచుఁ ♦ గ్రమ్మఱ నాతనివక్షమందు ని
మ్ములఁ బొడువంగఁ; దా నసుర♦ముఖ్యుఁడు వక్షము పిండియాట ను
జ్జ్వలమగు జ్వాలరీతిఁ బయిఁ ♦ బర్విడు నెత్తురుధారలం గడున్. ౯౭ 3005
తే. తనువు తడియంగ వజ్రాయు♦ధప్రహార
మున నిలంబడు పర్వత♦మువలెఁ గూలె
నిట్లు వీరోత్తముఁడు దను♦జేశుఁ డనిని
వాలితనయునిచేఁ జచ్చి ♦ వసుధఁ బడఁగ. ౯౮ 3006
క. సురపథమున దేవోత్తము, లురుముదమున వానరులు మ♦హోద్యమమున ని
ర్భరశబ్దము గావించిరి, పరులొనరింపంగరాని ♦ ప్రధనమసురతోన్. ౯౯
చ. ఒనరిచి రాముచిత్తమున ♦ కుత్తమమోదము గూర్పఁజాలు చ
క్కనిదగు విక్రమంబును ద♦గం బవరంబునఁ జూప రాముఁడున్
ఘనతరవీర్యవిక్రమని♦కామవిభాసుఁడయ్యు నప్పనిం
గనుఁగొని విస్మయంబుగనెఁ ♦ గావున నంగదుఁ డాలొక్కనేన్ దమిన్. ౧౦౦

అఱువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౭౦ - వ సర్గము.

దేవాంతక మహోదర త్రిశిరోమహాపార్శ్వుల హనుమన్నీలాదులు వధించుట.

క. అనిని నరాంతకుఁ డిటుచ,చ్చినఁ గని పౌలస్త్యులగుచుఁ ♦ జెలఁగుదనుజవీ
రనిచయనాథులు త్రిశిరుం, డును దేవాంతకసమాఖ్యుఁ♦డును వగఁ గుందన్. ౧
తే. అమ్మహోదరుఁ డట్టులె ♦ నెమ్మనమునఁ
గుంది యేడ్చె; మహోదరుఁ ♦ డెందు నెదురు
లేని వీర్యమునం బొల్చుఁ♦గాన మేఘ
సన్నిభంబగు మేటి గ♦జంబు నెక్కె. ౨ 3010

క. వాలిసుతుండయి వీర్యము, చాలంగాఁ గల్గు కీశ♦సత్తముపైకిం
దోలెన్ గజమును దోర్బల,శాలియు దేవాంతకుండు ♦ సహజామృతికిన్. ౨

క. మనమున శోకము గ్రమ్మం, గను బొక్కుచు భానురపరి♦ఘంబును గైఁ గై
కొని యంగదుమీఁదికిఁ బో,యెను; వీరుఁడు త్రిశిరుఁ డట్టు♦లే రథమునన్.

చ. ఖరకరురీతి భాసిలుచుఁ ♦ గమ్రతనూరుచిఁ బొల్చు ఘోటకో
త్కరమున నొప్పుచున్ వఱలు ♦ కాంచనమౌ రథమెక్కి యంగదుం
దురమునఁ జంపఁబోయె; వడి♦తోఁ జనుదెంచుచు రాక్షసేంద్రులై
సురవరదర్పహంతలయి ♦ శోభిలువారలు తన్ను మాఱ్కొనన్. ౪ 3013

క. గురువిటపసంయుతంబగు, తరువొక్కటి వేఁ పెకల్చెఁ; ♦ దగ వీరుండా
హరివరుఁడు దీప్తకులిశము, హరిహయుఁ డనివైచునట్టు ♦ లార్భటిమెఱయన్.

క. అతిశయశాఖాయుతమగు, క్షితిరుహమును విసరివైచెఁ; ♦ జెచ్చెఱ బలిమిన్
దితిజేంద్రునిపైఁ; ద్రిశిరుం, డతులితమయి సర్వమట్టి ♦ యంబకవితతిన్. ౬

క. దేవాంతకుపై వైచిన, యావృక్షము నుగ్గునూచ ♦ మట్లొనరింపం
గా వాలితనూజుఁడు గని, తా వాయుపథమ్మునకు ని♦తాంతజవమునన్. ౭

ఆ. ఎగసె నాకపీంద్రుఁ ♦ డేచినవ్రాల్కిమైఁ
దరుల గిరుల నట్టి ♦ కురిసె వానిఁ
ద్రిశిరుఁ డాగ్రహమునఁ ♦ దీవ్రశరంబులఁ
నడుమఁ ద్రుంచివైచెఁ ♦ గడురయమున. ౮ 3017

క. పరిఘాగ్రంబున వృక్షో,త్కరమున దేవాంతకుండు ♦ తట్టుచునుండన్
శిరముల మూఁడింటిందగు, సురరిపుఁ డంగదునిపైన ♦ సునిశితశరముల్. ౯

సీ. వైచె మహోదరుం ♦ డేచి క్రుద్ధుండయి గజమును వేగ యం♦గదునిపైకి
నడిపించి వజ్రంబు♦నాఁ దనరారెడు నట్టి తోమరముల ♦ నంగదుపృథు
వక్షంబుఁ గని మోఁదెఁ; ♦ ద్వరగల్గునట్టియా దేవాంతకుండు నం♦దీప్తకోపుఁ
డయి యంగదునిమీఁది ♦ కడరి శీఘ్రము పరిఘంబునఁ గొట్టి పె♦న్నకునుమరలె
తే. సుప్రతాపుండు తీవ్రతే♦జుండునైన, వాలితనయుండు దానవ♦వరులు ముగ్వు
రొక్కపెట్టునఁ దనపయి ♦ కురవడించి,నను రవంతయు భీతినొం♦దక చెలంగె.

క. హరివరుఁడు పరమదుర్జయుఁ, డురుతరవేగుండు నగుచు ♦ నొప్పునతఁడు స
త్వరముగఁ బైకెగసి లస, త్కరతలమున నసురమత్త♦గజము నడంచెన్.

చ. అనిమొన నాప్రహారమున ♦ నప్డు మహోదరు మత్తహస్తివౌ
కను లిల వీడి రాలె నది ♦ గాఢరవంబున నార్చె; నంగదుం
డనుపమవిక్రముం బలర ♦ నాగజదంతము నట్టిలాగి దా
నిని గొని వానిపై కుటికి ♦ నిశ్చలబుద్ధిని గొట్టె దానిచేన్. ౧౨ 3021

చ. హరిజరుప్రేటుచేతనె సు♦రారియు వాతవిధూతభూరిభూ
మిరుహముగీతి నంగములు ♦ మించెడువేదన విహ్వలింపఁగా
ధరఁబడి నోటనుండి యతి♦దారుణరీతిని లత్తుకట్టె నె
త్తురు వడిఁ గ్రక్కె; నంతఁ గడు♦ధూర్తుఁడు బాహుబలుండు శూరుఁడుౘ.

ఆ. దనుజవరుఁడు నగుచుఁ ♦ దనరు దేవాంతకుం, డట్లొ తెప్పిఱిల్లి ♦ యేచి ఘోర
పరిఘమట్టె త్రిప్పి ♦ ప్లవగేంద్రునిం గొట్టె, దాన వానరేంద్ర♦సూనుఁ డిలను.

క. బోరగిలంబడి తోడనె, ధీరతఁ దెప్పిఱిలి లేచెఁ ♦ ద్రిశిరుం డతనిం
దారయమునఁ గని వైచెను, ఘోరశరత్రయము నొసట♦గ్రుచ్చుకొనంగన్.

చ. వనచరనాథనందనుఁడు ♦ వారక ముగ్వురు మేటిరాక్షసుల్
తను వధియింపఁబూనుటకుఁ ♦ దద్దయు నాగ్రహ మొందెనంత నా
హనుమయు నీలుతోఁ గలిసి ♦ యాతనిఁ గావఁగఁ బూని పోయె; నం
త ననిని నీలుఁ డా త్రిశిరు ♦ దారుణమూర్తిని గాంచి యుగ్రుఁడై. ౨౦ 3025

క. గిరిశృంగ మొండు వైవఁగ, పరమతి యాదనుజసుతుఁడు ♦ వాఁడిశరములన్
గిరికూటంబును ద్రుంచె శి,ఖరనుది తద్భిన్నమగుచు ♦ గండోపలముల్. ౨౧

ఆ. పగిలి విస్ఫులింగ♦పటలితో జ్వాలల,తోడ నేలఁ బడియెఁ; ♦ గూడనున్న
తీవ్రబాహుబలుఁడు ♦ దేవాంతకుం డది,గాంచి పరిఘముఁగొని ♦ గాలితనయు.

క. అనిచేయఁగఁ దలఁపడియెన్:, హనుమయుఁ బవనాత్మజన్ముఁ♦డతఁడిటు రాఁగా
గని వాని మీఁది కెగురుచుఁ, దనముష్టిని గులిశమట్లు ♦ తగు దానివెనన్. ౨౩౹

క. అమరించుకొనుచుఁ దచ్ఛి,ర్షమునం దగఁ బొడిచె; నిట్లు ♦ సమధికబలమొ
ప్ప మహితవీర్యమః కన్పడ,సమీరతనయుండు గొట్టె ♦ సకలదనుజులున్. ౨౪౹

తే. వడఁకులాగున సింహని♦స్వన మొనర్చె;
నసురవరుఁడైన రావణు ♦ నాత్మజుండు
ముష్టిఘాతవికీర్ణాత్మ♦మూర్ధుఁ డగుచుఁ
బండ్లుఁ గన్నులు వెలువడఁ ♦ బడెఁగ నపుడు. ౨౫౹ 3030

క. నాలుక వ్రేలాడఁగఁ బ్రా,ణాళి నెడంబాసి యవని♦యందుం బడియెం;
జాలబలాఢ్యుఁడు రాక్షస,జాలకముఖ్యుండు దేవ♦శత్రువునగు చున్. ౨౬౹

క. ఘనుఁడగు దేవాంతకుఁ డా,యని నిహతుం డగుటఁ గాంచి ♦ యాత్రిశిరుం డ
త్యనుపమకోపం బడరఁగఁ, దనచెంత మెలంగునీలుఁ ♦ దాఁ గని యంతన్. ౨౭

ఆ. వక్షముపయి ఘోర♦భంగిని నిశితాగ్ర,ములగు శరసమూహ♦ములను గురిసె;
నమ్మహోదరుండు ♦ నతికోపమున మంద,రాద్రి నూర్యుఁ డెక్కు♦నట్లు మరల.

క. గిరితుల్యమైన నుఱియొక, కరినెక్కి రణంబుసేయఁ♦గా వచ్చెఁ; దటి
ద్ధరిహయచాపయుతాబ్దము, గిరిపై వర్షంబుఁ గురియు♦క్రియ భూషితుఁడై.

క. విలుదాల్చి యమ్మహోదరుఁ, డలనీలుని వక్షమందు ♦ నతితీవ్రశరం

బుల వర్షముఁ గురియించెను;, బలశాలి యతండు బాణ♦వర్షము తనపై. ౨౯

క. కురియించుచుండఁగా వన, చరబలపతి భిన్నగాత్ర♦జాలుం డగుచున్
దురమున నిట్టటు గదలం, దరంబుగామిం దగం గ♦దలకయుండెన్. ౩౦

క. తెలివొంది యంత నీలుం, డలఘుమహీజాళియుక్త♦మై తగు గిరి ని
మ్ములఁ బెకలించి మహాజవ, ములరంగా నెగసివచ్చి ♦ యగ్గిరితోడన్. ౩౧ 3037

తే. అమ్మహోదరుతలమీఁద ♦ నట్టిమోఁదె;
నంత నాతఁ డావ్రేటున ♦ నాత్మగజము
తోడఁ దానును భగ్నుఁడై ♦ ఘోరపువ్యథ
నంది వజ్రాభిహతి గిరి♦యట్లు ధరణి. ౩౨ 3038

క. విగతాసుండై కూలెన్;, బొగడొందు పితృవ్యుఁ డిట్లు ♦ పొలిసినఁ ద్రిశిరుం
డుగడుం గ్రుద్ధుండై ధను,వుఁగరంబునఁబూని హనుమఁ ♦ బొడఁగనిత్వరతోన్.

చ. శితశరముల్ నిగుడ్చెఁ; గ్రుద్ధుఁ ♦ డెంది సమీరకుమారుఁ డుగ్రప
ర్వతశిఖరంబు వైచె; బల♦వంతుఁ డతండును దీవ్రబాణసం
తతి నిగుడించి వేతునిమె ♦ దానిని వ్రయ్యలుగాఁగ, వ్యగ్రమా
క్షితిధరకూటముం గనుచుఁ ♦ జెచ్చెఱ రావణునాత్మజన్ముపై. ౩౪ 3040

క. తరువృష్టిని గురియించెఁ; ద్రిశిరుఁడు ప్రతాపాఢ్యుఁ డంత ♦ క్షితిరుహవర్షం
బరుదుగఁ దనపైఁ బడఁగని, సురపథమునయందె దాని♦చొప్పడఁగంగన్.

తే. వాఁడిబాణంబులను వైచి ♦ వరుసఁ జెండి
సింహనాద మొనర్చెఁ జె♦చ్చెఱ హనుమయుఁ
బైకి నెగసి క్రుద్ధుండయి ♦ భద్రగజము
సింహముద్ధతి మీఱంగఁ ♦ జీల్చునట్లు. ౩౬ 3042

క. ఖరనఖరంబులచేతఁ ద్రిశిరుని హయంబులను మించి ♦ జీలిచివైచెన్;
సురరిపురాజాత్మజుఁడు త్రిశిరుండు తా శక్తిఁగొనుచుఁ ♦ జెందినకినుకన్. ౩౭

*తే. కాళరాత్రిని గొనినట్టి♦కాలుమాడ్కి, ననిలతనయునిపై వైచె;♦హరివరుండు
హనుమయాకాశముననుండి♦యట్టిపడెడు, నుల్కవలెవచ్చునాశక్తి♦యుద్ధతిఁగని.

క. తను నదిస్పృశింప కుండం, గని దానింబట్టి విఱిచి ♦ కడఁగి మహాని
స్వనమొప్పఁ జేసెఁ;భయదం, బును భాసురమునగుశక్తిఁ♦బూని హనుమయున్.

తే. విఱిచివేయుటఁజూచి యా♦విక్రమమున
కుబ్బి వానరు లెల్ల నో♦హో యటంచు
సంతసంబున నార్చిరి ♦ జలదములను;
నంత దనుజేంద్రుఁ డనఁదగు ♦ నాత్రిశిరుఁడు. ౪౦ 3046

* కాళరాత్రి మివాంతకః-అనిమూ.

క. కరమున ఖడ్గముఁ దాలిచి, యురుతరపవమానతనయు♦నురమునఁ గొట్టెన్
వరవీర్యుఁ డమ్మరుత్సుతుఁ, డురుఖడ్గహతుండు నగుచు ♦ నుగ్రతమెఱయన్.

క. దనుజునివక్షముఁ గరతల,మునఁ జఱిచెను; భూరితేజ♦మునఁ బొల్చెడునా
దనుజుఁడు ధరతిచే మూ,ర్ఛను మున్గుచు స్రస్తహస్త♦శయుఁడై పడియెన్.

చ. ధరణిధరాకృతిం దగిన ♦ తత్కపిపుంగవుఁ డట్లు సోలుచున్
ధరఁబడుచున్న యాదనుజ♦తల్లజుచేతఁ జెలంగుఖడ్గమున్
ద్వరపడి లాగికొంచు గురు♦దానవులెల్ల భయంబు నొందఁగా
హరి నినదంబు చేసె; దను♦జాధిపుఁ డాధ్వని కోర్వ కాయ్యెడన్. ౪౫ 3049

చ. అనిలతనూజుపై కుఱికె ♦ సవ్విధి దూఁకి స్వముష్టిచేత నా
తనిబొడిచెన్; మహాకపివ♦తంసుఁడు తద్ధతి కాగ్రహించి యా
దనుజుఁ గిరీటయుక్తముగఁ ♦ దా వడి బట్టుకొనెన్; మహోగ్రహం
బున మును విశ్వరూపుఁడనఁ ♦ బొల్చెడు త్వష్టృసుతాఖ్యు నింద్రుఁడున్. ౪౬

క. తలలను ఖండించినయటు, లలరెడు కుండలము లొప్ప ♦ నమలకిరీటో
జ్జ్వలములగు వానిశీర్షం,బుల ఖడ్గముచేతఁ ద్రుంచెఁ ♦ బూనిక మెఱయన్.

[1]సీ. ప్రజ్వలజ్జ్వలనుని♦భంగి దీర్ఘాక్షులుగలిగి భూమీధ్ర♦మువలె శరీర
మొప్ప వెలుంగు దే♦వోత్తమవైరియౌ త్రిశిరునిమస్తక♦త్రితయ మభ్ర
మునమండి సత్ఫలం♦బును జక్కఁగాఁ బొంది తరువాతజ్యోతులు♦ధరణిఁబడెడు
నట్లు నేలంబడె; ♦ నసురారిఁ ద్రిశిరసు, నమరేశవిక్రముం♦డైన హనుమ

తే. యనివధింపఁగ వనచరు ♦ లతిముదమున, సింహనాదములనొనర్చి♦ చెలఁగిరవని
యట్టె చలియించె రాక్షసు ♦ లదరిభీతి,నలుదెసలకును బాఱిర♦త్యార్తులగుచు.

క. అనిని ద్రిశీర్షమహోదరు, లనూనహరివీరనిహతు ♦ లగుటయు నక్లే
మును దుర్ధర్షులుగాఁ దగు, ఘనదేవాంతకనరాంత♦కక్రవ్యాదుల్. ౫౦ 3053

తే. అంత మొందుటఁ గని పర♦మాగ్రహుండు
మత్తుఁ డనఁబడు రాక్షస♦మండనుండు
మఱియుఁ గ్రుధబూనె; నాతఁడు ♦ [2]సుంగశకర
మయి విరాజిల్లి యతిఘోర ♦ మగుచు వెలసి. ౫౧ 3054

క. ఇనుమునఁ జేయంబడి చక్రనిహాటకపట్టమయము♦గాఁ దగి యురడా
తనురక్తమాంసఫేనిల,మును నయి యపు డరులరక్త♦మున రంజితమై. ౫౨

క. తనయంతనె మెఱయుచు మఱి,యును సందీప్తాగ్రమగుచు ♦ సురకాంతుల న
ట్టనిపూలహారములచేత నలంకృతమునయి భీతి♦దంబయి మిగులన్. ౫౩

1 పేతు శ్శిరాం సీంద్రరిపో ర్ధరణ్యాం జ్యోతీంషి యుక్తాని యథార్కమార్గాత్-అనిమూ. అర్కమార్గాత్ ఆకాశాత్-అనివ్యాఖ్య. 2 జగ్రాహ ప్రిష్టితీం ఘోరాంగదాం సర్వాయసీం శుభా మ్-అనిమూ.

సీ. ఐరావతంబు మ♦హాపద్మసార్వభౌమములను దిగ్ద్విర♦దములకు వెత
జనియింపఁగాఁ జేయు♦చును విరాజిల్లెడునట్టి గదం గొనె; ♦ నసురవర్యుఁ
డైన మత్తుఁడు క్రుద్ధుఁ♦డై లయకాలాగ్నివలె మండిపడుచును ♦ వనచరాళి
పై కేఁగె నంతట ♦ బలశాలి ఋషభాఖ్యుఁ డా రావణానుజు♦నంతికంబుఁ
ఆ. జేరఁబోయె నొక్క♦సారియె యెగిరి; యం,తటను గొప్పసేన ♦ దనరనున్న
యతనిముందు నిలిచె ♦ నమ్మహాపార్శ్వుండు, తనదు మ్రోలనున్న ♦ వనచరుఁ గని.
క. గిరివలెఁ దగు తద్వపువును, బరికించి మహాగ్రహమున ♦ వజ్రసమానం
బురుతరపు గదచేఁ దద్ధరివక్షమునందుఁ గొట్టెఁ ♦ దద్దయుఁ బూనికన్.
చ. వనచరుఁ డాగదాభిహతి ♦ వక్షము వ్రీలఁగఁ దత్తఱిల్లి చి
క్కనిరుధిరంబు గాఱఁగఁ ♦ దగన్ స్మృతి దప్పెను; వానరేంద్రుఁ డం
త నెటులొ చాలసేపటికిఁ ♦ దా స్మృతిసందె మహాబలాఢ్యుఁ డా
దనుజునిఁ గాంచి యాతనిగ♦నం గొనఁగాఁ బరుగెత్తె వేగమే. ౫౯ 3059
ఆ. భీమగదను దానిఁ ♦ బెఱికికొని బలుమా, ఱొట్టె త్రిప్పి యని మ♦హాబలాఢ్యుఁ
డగుచు మత్తులైన♦యట్టి భటులఁ గూడి, యున్న యతనిఁ గొట్టె♦నుక్కు మెఱసి.
చ. తనగదచేతఁ గొట్టఁబడి ♦ దానవవీరుఁడు భగ్నుఁడై రణం
బున దశనంబు లొక్క మొగి ♦ భూమిని రాలఁగ నేత్రయుగ్మ మొ
య్యన వెలికుబ్బ వజ్రనిహ♦తాచల మట్టులు నేలఁగూలె; నా
దనుజుఁడు నిర్గతాక్షుబల♦దర్పుఁడుగా విగతాసుఁడై జవం
బునఁ బఱఁగాఁ దదీయబల♦ముల్ పఱుగెత్తెను భీతిచేఁ గడున్. ౬౧ 3061
సీ. [ఉన్మత్తుఁడనెడు మ♦హోదరుఁ డప్పుడు తనభ్రాత హతుఁ డగు♦టను గనుఁగొని
పరమకోపము నొంది ♦ ప్రళయాగ్నిసమరుచియై తేజరిల్లుచు ♦ నంత నతఁడు
వీరుఁడుగావున ♦ దారుణగదఁ గొని యుగ్రవానరసేన ♦ నుక్కుమీఱి
బెదరించుచును గడు♦భీతికరంబగుదహనున క్లేర్చుచు ♦ దానినడుమఁ
తే. బాఱుతెంచెను; దారుణ♦బాహువిక్ర
మాఢ్యుఁడగు నాతఁ డిటుమీఁది♦కరుగుదేరఁ
గాంచి యచలాకృతిం దగు ♦ కపి గవాక్షుఁ
డద్రిఁ గొని వానిపైఁ గేగె ♦ నతిరయమున. 3062
క. వీరుండగునున్మత్తుం, డారీతిన్ శైలవరము ♦ హస్తతలమునన్
దారుణముగ నొప్పఁగఁ దగు, వైరిం జంపంగవచ్చు ♦ వానిన్ గిరినిన్. 3063
చ. కనుఁగొని యాగిరీంద్రమును ♦ గాఢగదాహతి నూఱువ్రయ్యలై
కనఁబడునట్లు సేసెఁ; గపి♦కాంతుఁడు దీర్ఘభుజుండు పర్వతం
బును శకలీకృతంబుఁ గని ♦ బుద్ధిని నచ్చెరువంది పల్మఱున్
ధ్వనినొనరించె; నాదనుజ♦తల్లజుఁ డెంతయు నాగ్రహంబునన్. 3064

క. జ్వలియించుచున్నగదఁ గొని, యలఘుజవం బొప్ప వనచ♦రాధిపువక్షః
స్థలమున మోఁదెను వీరుం, డలగదచేఁ గొట్టఁబడి మ♦హార్తిం గనుచున్.

తే. నల్ల గాఱంగ నేలపై♦నం బడియెను, సంజ్ఞ దప్పుటచే; వన♦చరవరేణ్యుఁ
డంతలో మూర్ఛఁ దేఱి య♦య్యసురశిరముఁ, గరతలంబునఁ జఱచెని♦కామశక్తి.

క. వీరుఁడు ధరణీధ్రసమా,కారుఁడు నగునాసురారి♦కాంతుఁడు దానన్
దారుణదంతాక్షులు ధరఁ, జేరంగా వేఁడినల్ల ♦ క్షితిఁ బడఁ జచ్చెన్.] 3067

చ. దనుజవరేణ్యసోదరుఁడు ♦ తద్రణరంగమునందు నిట్లు చ
చ్చిన జలరాశిరీతిఁ దగు♦సేనయు సాధనశక్తి వీడి చ
క్కని యశమున్ దగన్ విడిచి ♦ త్వత్స్థలి జీవములున్నఁజాలునం
చనుతపయుగాహ లొప్పఁగ మ♦హార్ణవ మొయ్యనఁ గట్టుదాఁటున
ట్లనిమొన నుండకే పఱచె ♦ [1]నాహరివీరులు నవ్వుచుండఁగన్. ౬౨ 3068

డెబ్బదియవ సర్గము సంపూర్ణము.

---

౭౧ - వ సర్గము.

అతికాయుఁడు యుద్ధమునకువచ్చుట.

సీ. తద్వార్తవిని గురు♦తరతేజుఁడై బ్రహ్మదత్తవరుండయి ♦ దనుజవిబుధ
దర్పహంతయునయి ♦ ధరణీధరాకారుఁడై నట్టి యతికాయుఁ ♦ డాత్మబలము
సంగరంబున వినఁ ♦ జాల గగుర్పాటు గలిగించునట్లు తు♦ములముగాఁగ
వ్యధితమౌటను గాంచి♦వాసవసమవిక్రమాఘ్యులౌ సోదరుల్ ♦హతులగుటయుఁ
దనపినతండ్రులై ♦ దనుజావతంసులౌ మత్తయుద్ధోన్మత్తు ♦ లత్తఱినటు

తే. నన్నదమ్ములు మృతిగను ♦ టెన్ని మిగుల
నాగ్రహం బొందె; శత్రుదీ♦ప్తయైన యతఁడు
[2]భాస్కరసహస్రసంఘాత♦భాస్వరమగు
స్యందనం బెక్కి హరులపైఁ ♦ జనియెఁ బోర్కి. ౪ 3069

క. తలఁదాల్చి కిరీటముఁ గుండలములు మెఱయంగ నతఁడు ♦ నారి మొరయ ని
మ్ముల నాత్మనామ మేర్పడఁ, బలుకుచుఁ బంచాస్యరవముఁ ♦ జటుగతిఁ జేసెన్.

[3]క. హరినాదంబునఁ దనభీ,కరనామశ్రావణమునఁ ♦ గార్ముకగుణభూ
రిరవంబున నాతఁడు వన,చరులన్ భయపెట్టె; నంత ♦ సకలవనచరుల్. ౬

చ. దనుజునిభూరిదేహమును ♦ దారొగిఁ గాంచుచుఁ గుంభకర్ణుఁడే
యనికయి లేచివచ్చెనని ♦ యాతురు లౌచుఁ బరస్పరంబు భీ

---

1 ఆహరివీరులు నవ్వమండఁగన్-అనునిది ప్రకృతార్థపోషకమని యధికముగఁ జేర్పఁబడినది గ్రహింపఁదగు. 2 స భాస్కరసహస్రస్య సంఘాత మివ భాస్వరమ్ - అనిమూ. 3 నామవిశ్రావణేనచ-అనిమూ.

తని గడునందఁగాఁ గొనిరి; ♦ తీవ్రగతిం జనుదెంచు నాతనిన్
వనచరయూథనాయకులు ♦ వారిజనేత్రు త్రివిక్రమావతా
రనియతరూపమో యనఁగ ♦ రాజిలు రూపయుతున్ మహాబలున్. ౭౪ 3072

క. కని భయపడి పరుగెత్తిరి;, వనచరు లొకకొంద అతని ♦ బాగుగఁ గని తోఁ
చని బుద్ధితోడ యుద్ధం,బున రక్షకుఁడౌ సుమిత్ర ♦ పుత్రునియన్నన్. ౮౪ 3073

తే. శరణు చొచ్చిరి; తరువాత ♦ స్యందనంబు
నెక్కి పర్వత మట్లొప్పి ♦ యుక్కుమిగిలి
కార్ముకముఁ దాల్చి కాలమే ♦ ఘంబురీతి
గర్జిలుచునున్న యతికాయు ♦ ఘనబలాఢ్యు. ౯౪ 3074

క. కనియెన్ రాముఁడు దూరం,బున; నాతనిభూరి దేహ ♦ మున కాశ్చర్యం
బును బొంది యాఅడిలఁగా, వనచరులను జేసి పంక్తి ♦ వదనానుజునిన్. ౧౦౪

చ. కని యిటుపల్కె; శైలసమ ♦ కాయము గల్గి ధనుస్సుఁ దాల్చి లో
చనములు సింహనేత్రముల ♦ చందమునం దగ వేయిగుఱ్ఱముల్
గొనిచను సచ్ఛతాంగమునఁ ♦ గోరికమీఱఁగఁ గూరుచున్న యీ
దనుజుఁ డెవండు? భూతసము ♦ దాయయుతుం డగునీశుపోలికన్. ౧౧ 3076

సీ. కాంతిమంతమ్ములై ♦ కడువాఁడులై యున్నప్రాసతోమరశూల ♦ పటలములొగిఁ
గనుపట్టనున్నాఁడు ♦ కాలజిహ్వలఁబోలి [1]వెలయుస్యందనశక్తి ♦ కలితుఁడగుచు
విద్యుద్ద్యుతాంబుద ♦ వితతినా వెలుఁగుచునున్నాఁడు గద యెవ్వఁ ♦ డొక్కొ? వీఁడు;
వీనిచాపములెల్ల ♦ విమలకాంచనపృష్ఠములయి సజ్యములయి ♦ వెలసి యింద్ర

తే. చాప మాకసమునుబోలె ♦ స్యందనవర
మును బ్రకాశింపఁజేసెడు; ♦ దనుజవర్యుఁ
డతిరథుండునునయి రవి ♦ యట్లు వెలుఁగు
వరదమునఁ గూరుచుండి ర ♦ ణాంగణమును. ౧౨౪ 3077

క. వెలిగించుచు వచ్చెడుఁ గదఁ, పలుకుమ యీ దనుజుఁ డెవఁడొ;? ♦ భానుసికిరణం
బులఁబోని బాణముల దిక్కులకెల్ల పిశాలకాంతిఁ ♦ గూర్చుచు నెమ్మిన్.

క. [2]కేతనశృంగగరాహువు, చేతం జెలువారు; సితసి ♦ చేతి ధను వదే
యాతతమయి [3]త్రిణతము జీ,మూతధ్వనితుల్యసుగుణ ♦ భూరిరవము నై.

క. కనకాలంకృతపృష్ఠం, బునునయి శతమఖునిచాప ♦ మువలెన్ మిగులం
దనరారుచున్నయది; యీ, తనిదివ్యమహారథంబు ♦ ధ్వజములతోడన్. ౧౪

---

1 అప్రతో రథశక్తిభి ర్విన్యద్భి రివ తోయదః-అనిమూ. 2 ధ్వజశృంగప్రతిష్ఠేన రాహుణా ఉభివిరాజితే-అనిమూ. 3 త్రిణతమ్ మేఘనిర్హ్రాదం-అనిమూ. త్రిషు అద్యంతయోః మధ్యే చ నతం-అనివ్యాఖ్య.

తే. లలితములయిన యష్టతా♦కలను గ్రింది
మ్రానుచేతను దగి చతు♦ర్దానవు లొగి
సారథులుగాఁగ నొప్పార ♦ జలదగర్జ
నమువలెఁ ధ్వనిచేయుచు♦న్నయది మిగుల. ౧౯ 3081

తే. ముప్పదెనిమిది తూణీర♦ములు రథమున
వెలయుచున్నవి భీతిద♦ములగు చాప
ములు కనకపింగళజ్యాల♦తలును మిగుల
నొప్పుచున్నవి; కనుఁగొను ♦ ముద్యమమున. ౨౦ 3082

సీ. హస్తచతుష్కమా♦నట్టి పిడుల్ గల్గి కరదశాయుతములై ♦ కాంతి గుల్కు
పార్శ్వద్వయంబున ♦ భాసిల్లు ఖడ్గముల్ రెండు రథంబున ♦ రెండుప్రక్క
లను జెలంగెడు; ధీరుఁ ♦ డనఁదగు నీతఁడు రక్తప్రసూనహా♦రములఁ గంఠ
మునఁ దాల్చి గురుశైల ♦ మనఁగఁ జూపట్టుచునసితవర్ణుండయి ♦ యమునిఁబోలి

ఆ. పెద్దనోరుగల్గి ♦ పృథుజలదావృత, భానుఁ బోలి కాంతి♦వఱలుఁ జుమ్ము;
కాంచనాంగదాభి♦కలితభుజంబుల, నితఁడు వెలయుచుంట ♦ నెన్నిచూడ.

క. తుంగములయి తనరారెడు, శృంగంబులఁగూడుతుహిన♦శిఖరి విధమునఁ
రంగారెడు నిర్జరరిపు, పుంగవుఁడో దీర్ఘబాహు♦భూషిత! సుగుణా!. ౨౩ 3084

చ. సురుచిరనేత్రయుగ్మమున ♦ శోభిలు నీతనివక్త్ర మద్దిరా!
వరతరకుండలంబులను ♦ భాసిలుచుంట [1]బునర్వసుస్ఫుటాం
తరగతపూర్ణచంద్రమహి♦తంబయి యొప్పెడు; వీనిఁ గాంచి యీ
హరిగణమెల్లఁ బాఱెడు భ♦యార్తిని దిక్కుల కద్దె చూచితే. ౨౪ 3085

క. దనుజుం డితఁడెవ్వఁడో, దనుజేశ! విభీషణా! ని♦తాంతము నాకుఁ
వినిపింపు మంచు నడిగిన, ఘన తేజుండైన భూప♦కాంతుని నుడులఁ. ౨౫

క. విని గురుతేజుండగు నా, దనుజేంద్రునిసోదరుండు ♦ తా నిటు పల్కెఁ
వినవయ్య! రామ! యతఁ, డునితమ్ముఁడు పంక్తివదన♦శోభితుఁడు ధరఁ. ౨౬

క. [2]గురుతేజుం డతిశయభీ,కరకర్ముఁడు రాక్షసాళి♦కాంతుం డుత్సా
హరతుఁడు రావణుఁ డలరును, ధరనతిబలుఁడగుచు వాని♦తనయుఁడితఁడు సూ!.

ఆ. వీర్యశాలి యితఁడు ♦ వృద్ధసేవి, సమస్తవిద్యలందు మేటి ♦ వితతశస్త్ర
వేత్తలందుఁ దలఁప ♦ వీఁడె యుత్తముఁ డనిఁ, దంద్రి యంతవాఁడు ♦ తథ్యమిద్ది.

క. కరిహయరథములమీఁదను, నరుదుగ మెలఁగంగ నేర్చు ♦ యని ఖడ్గమునుం
గరమునఁ దాలిచి పోరఁగ, నరచాపముఁ దాల్చి పోర ♦ నలఁతియితఁడు సూ!.

---

1 పునర్వస్వంతరగతమ్ పూర్ణంబింబ మివైందవమ్-అనిమూ 2 ఇట రావణుని వర్ణించుట రామున కాతని చరిత్రమును జెప్పుటకుఁ గాదు. అట్టివాని కితఁడు తనయుఁడని చెప్పుటకే యని గ్రహింపఁదగు.

ఆ. సామదానభేద♦సరణుల యుక్తిని, మంత్రమందు మిగుల ♦ మహితుఁ డనఁడు
వేరుఁగన్నవాఁడు ♦ భూరమణా! కృషి, విద్యయందు మేటి ♦ వీరవర్య!.

క. వీనిభుజాబలమునఁ బెం, పూనియె యీలంక భయముఁ ♦ బూనకయుండున్
సూనుండు ధాన్యమాలికి, వీనిని నతికాయుఁ డంద్రు ♦ వీరవతంసా!. ౩౦

ఆ. భావితాత్ముఁ డితఁడు ♦ బ్రహ్మను దపమున
నలరఁ జేసి దివ్య♦ములగు నస్త్ర
ములను బడసి శత్రు♦వులఁ బాఱఁదోలె; స్వ
యంభు, వితని కాద♦రాత్ముఁ డగుచు. ౩౧ 3093

క. సురదనుజులచే మృతియె, వ్వరుసను లేకుండునట్లు ♦ వర మిచ్చెను; భా
స్కరకాంతియుక్తరథమును, నరుదగు నీదివ్యకవచ ♦ మలరుచు నొసఁగెన్.

క. శతవారము లీతఁడు దేవతలను దానవులఁ జెండి ♦ బాహాబలమునన్
దితిజుల రక్షించెను; యుక్షతతిన్ మాయించె శౌర్య♦సారము పొంగన్.

సీ. యుద్ధంబునన్ వీఁడు ♦ బుద్ధిమంతుం డగు నింద్రునికులిశంబు ♦ నేచుశక్తి
స్తంభింపఁగాఁ జేసె ♦ జలనాథుపాశంబుఁ బ్రతిహతంబును జేసె ♦ రామచంద్ర;
బలవంతుఁడయి రాక్ష♦సుల కెల్లనాథుఁడై ధీమంతుఁడునునయి ♦ దేవదనుజ
దర్పహంతయు నయి ♦ తనరునీయతికాయుఁ డారావణాత్మజుఁ♦డగును బురుష

తే. పుంగవా! వీఁడు కపిసేన♦భూరిశరము
లను వినాశముచేయక ♦ మునుపె వీని
జవమునం జంపుయత్నము ♦ సలుపవలయు
ననియె నంతట నతికాయుఁ ♦ డతిబలమున. ౩౬ 3096

చ. వనచరసేనఁ జొచ్చి తన♦భాసురచాపము మ్రోయఁజేసి భీ
తిని గలిగించునాదమును ♦ దెంపునఁ బల్కఁగఁ జేసె; భీతికృ
త్తనువును దాల్చి [1]సద్రథిక♦తల్లజుఁడై రథమందుఁ బొల్చునా
తనిఁ గని కీశముఖ్యు లతి♦దర్పబలుల్ చని రట్టె మార్కొనన్. ౩౮ 3097

క. శరభుఁడు మైందుఁడు నీలుం, డరాతిభయదుండు కుముదుఁ ♦ డాద్వివిదుండున్
దరువులు గిరిశృంగంబులు, కరముల ధరియించి యెదురు♦గాఁ జని రనికై.

చ అనుపమశస్త్రవిత్ప్రవరుఁ♦డై గురుతేజుఁడునైన యాతఁ డా
వనచరు లట్టె వైచుతరు♦వారముఁ గొండలఁ బిండిచేసెఁ గాం
చనసమలంకృతాభినవ♦శాతశరంబుల వైచి; దోర్బలం
బునఁ దగి భీకరాకృతిని ♦ బూనిన యాయతికాయుఁ డంతటన్. ౪౦ 3099

క. వనచరుల కభిముఖుండై, [2]యినుముననే చేయఁబడిన ♦ యిషువులచే నొం
చెను వారినెల్ల; వార లతనిబాణాసారమున ని♦తాంతార్దితులై. ౪౧ 3100

---

1 రథస్థం రథినాం వరమ్-అనిమూ. 2 శరై స్సర్వాయసై ర్భృశ-అనిమూ.

క. తనువుల గాయము లొప్పం,గను నాఘోరాహవమున ♦ గాసిలి తారా
తనికిం బ్రతిక్రృతి నేమియు,నొనరుపఁ జాలకయె పోయి ♦ సుదత్యమ మడఁగన్.

చ. దనుజవరేణ్యుఁ డాగ్రహము ♦ దారుణమై తగ యౌవనంబుచే
తను గడుఁ గ్రొవ్వియున్న హరి ♦ తా మృగవాగముఁ బోలెఁ దద్బలం
బును భయపెట్టుచుం గలఁచె; ♦ భూరితనుం డసురేజ్యుఁ డబ్బలం
బునడుమఁ దన్ను మార్కొనఁగఁ ♦ బూనినవానిని నొక్కనేని దా
దునుఁగఁ బూన కుద్ధతిని ♦ దూణము లూని ధనుస్సుతోడ రా
మునికడ కేగి గర్వమును ♦ బూనినవాక్కుల నిట్లుపల్కె; స్వం
దనమును నెక్కి చాపమును ♦ దాలిచి బాణములూని సంగరం
బునకయి నిల్చినాఁడ; రణ ♦ ముం బొనరింప నదెట్టిపీచు కోన్. ౪౫ 3102

క. అనిచేయఁగ నుత్సాహం,బును గల్గినవాఁ డెవండొ ♦ పూనియిపుడె నా
కును యుద్ధమొసఁగుఁ గాకని, దనుజప్రవరుండు బలము ♦ కంబునఁ బలుకన్.

చ. అరిజనహంత లక్ష్మణుఁ డ ♦ హంకృపరాక్రముఁ డాలకించి య
ప్పురుషతరోక్తి కోర్వక య ♦ పారముగాఁ దగుక్రోధమూని క
ర్బురవరుముందఱం దుమికి ♦ సూక్ష్మతరోక్తుల లెక్కచేయ కా
తురమునఁ జాపముం గొనియెఁ; ♦ దూణమునంగల బాణమంతటన్. ౪౭

తే. త్వరగ గ్రహియించి దనుజావ ♦ తంసు నెదుటఁ
గార్ముకమునారి సారించెఁ ♦ గడుఁ గ్రుధఁ గొని;
యంత లక్ష్మణుజ్యాశబ్ద ♦ మతిభయదము
గాఁ జెలంగుచు భూమిని ♦ క్ష్మాధరముల. ౪౮ 3105

క. సురవర్త్మమునన్ దిక్కుల, సరిత్పతుల నిండి రాక్ష ♦ సప్రకరము నా
తురతం బొందఁగఁ జేసెను;, గురుతేజుఁడు పంక్తికంఠు ♦ కొమరుం డంతన్.

క. అతిభయదంబగు లక్ష్మణు,నితతజ్యారవముఁ జక్క ♦ విని యచ్చెరువున్
మతిఁ బూనె బలముగల్గియు; నతికాయుండంతఁ గుపితుఁ ♦ డై యతఁడిట్లుల్.

క. తనపై కడగుటఁ గని తీవ్రనిశాతాంబకముఁ దాను ♦ గ్రహియించి వచిం
చెను లక్ష్మణుతో నిట్లని;, వినవయ్యా! బాలకుఁడవు ♦ *విక్రమములలోన్.

తే. ఆజి తేఱనివాఁడ వ ♦ ట్లాటఁ బొమ్ము,కాలసదృశుండనగు నన్నుఁ ♦ గదనమందు
మార్కొనఁగ నేలకోరెదు? ♦ మామకకర,ముక్తశస్త్రప్రవేగంబు ♦ భూమినభము.

క. గిరిపతి యాహిమవంతుం, డరయన్ సైపంగఁ జాల ♦ రావంతయు; ని
ర్భరకాలవహ్ని సుఖమగు, సరణిన్ నిద్రింపఁ దెలియఁ ♦ జాలక దానిన్. ౫౩

ఆ. ఏల ప్రజ్వరిల్ల ♦ నిప్పు డొనర్చెదు?
ధనువుఁ బెట్టి మరలు ♦ నను దురమునఁ

* విక్రమే ష్వవిచక్షణః-అనిమూ.

దాఁకి ప్రాణములను ♦ దటుకునఁ గోల్పోవ
వలదు; నాకు నెదుట ♦ నిలిచి నీవు. ౫౩ 3111

చ. మురలి చనంగ నూల్కొనని ♦ మూనసముం గలవాఁడవైన ని
ర్ధరణిని నిల్వ మిందెద సుఖ ♦ ధామము లైతగు ప్రాణముల్ చనన్
ద్వరఁగ యమాలయంబునకుఁ ♦ దప్పక పోయెద; విశ్వనాదుభీ
కరరిపుగర్వసూదనని ♦ కామునిశాతశరంబు లొప్పెడున్. ౫౪ 3112

*క. పరశివుని త్రిశూలాకృతిఁ, గర మరుదుగ నలరి తప్త ♦ కనకాంచితమున్
దరములుగాఁ దగుఁ జూడుము;, నరిస్పృహాథంబు గా నె ♦ సంగు శరమిదే!. ౫౫

క. కరమాగ్రహాకలితంబగు, హరి, కరివరశోణితంబు ♦ నానక్తిని నా
తురముదఁ ద్రావెడుగతి నీ, శరీరరక్తంబుఁ ద్రావఁ ♦ జాలుం జుమ్మీ'. ౫౬

చ. అని వచియించి తీవ్రుడగు ♦ నాగ్రహముం గని చాపమందు గూ
ర్చెను భయదాంబకంబును, వి ♦ జృంభితభూరిబలుండు చాలఁగాం
తిని జెలువారు లక్ష్మణుఁడు ♦ కృద్ధుఁడుగాఁ దగు నాసురారి యా
దనుజమహేంద్రునాత్మజుఁడు ♦ దర్పము రోషము పొంగఁ బల్కెనన్. ౫౭

క. విని మిక్కిలి యాగ్రహమున, ఘనగంభీరార్థమొప్పఁ ♦ గాఁ దగువాక్యం
బును బల్కెనిటు; దురాత్మా!, విను వాఙ్మాత్రమున నీవు ♦ వీరుఁడ వగుదే?.

తే. కార్యమునుబట్టి శూరులు ♦ గానగుదురు
గాని యాత్మప్రశంసలఁ ♦ గారు; నేను
జాపసంధితదారుణ ♦ సాయకుఁడను
గా నిటన్ నిల్చియున్నాఁడఁ ♦ గాన నిపుడు. ౫౮ 31,7

క. కనఁబఱుపు నీదుబలమును;, దనుజా! కార్యం బొనర్చి ♦ తానకరూపం
బును జూపు మీవు నిన్నే, వినుతింతునుకొనంగ నేల? ♦ వీరుఁడ ననుచున్. ౫౯

క. పౌరుషమెవనికిఁ గలదో, శూరుం డనఁబడు నతండె ♦ స్తుతుల నగునో?;
భూరితరాయుధములతోఁ, జారురథం బెక్కినావు ♦ చాపధరుఁడవై. ౬౦ 3119

క. శరములచే దివ్యాస్త్రో,త్కరములచేఁ బౌరుషంబుఁ ♦ గనఁ జేయుము ని
ర్జరవైరి! పిదప వాయువు, పరిపక్వమనోజ్ఞతాళ ♦ ఫలమును గడఁకన్. ౬౧ 3120

ఆ. తొడిమనుండి రాల్చు ♦ వడువునఁ నే నిశి
తాంబకముల నీదు ♦ మౌళిరంబు
ధరణిఁ బడఁగఁ గూల్తుఁ ♦ దప్తకాంచనభూషి
తములు మామకశర ♦ తతులు వేగ. ౬౨ 3121

సీ. త్వద్గాత్రముననుండు ♦ బాణశల్యాంతరోత్థితరక్తమును జాలఁ ♦ దృప్తిమీఱఁ
ద్రావంగఁ గలవు; చి ♦ త్తంబున నను బాలుఁడని తక్కువగ నీవు ♦ గనఁగవలదు

---

* ఏష మే పన్నగసంకాశో బాణః-అనిమూ.

నేను బాలుండనె ♦ యైన వృద్ధుఁడనైన నని మృత్యువట్టివాఁ♦డనని యెఱుఁగు
బాలుఁడో విష్ణు వ♦ప్పట్టునం బూనికఁ ద్రివిక్రమాకృతిఁ దాల్చి♦విశ్వములను
తే. మూఁడిటిని దేవతలు హర్ష♦మునఁ జెలంగఁ
జరణముల మూఁడిటం ద్రొక్కఁ ♦ జాలలేదె?
యనెడు యుక్తియుక్తముఁ బర♦మార్థమునగు
నాకుమారునివచనంబు ♦ నాలకించి. ౬౮౪ 3122
క. దనుజేంద్రుం డతికాయుం, డనూనకోపమునఁ దీక్ష్ణ♦మగు సాయకముం
గొనియె; మహాత్ములు నిర్జర, దనుజులు గుహ్యకులు భూత♦తతులు మహర్షుల్.
క. ఆసంగరమును జూచెదు, నాసల విద్యాధరులును ♦ నరుదెంచిరి; వే
యీం సురవైరివతంసుం, డాసమయమునందుఁ గోప ♦ మడరఁగ వింటన్. ౬౬౪
చ. శరమును గూర్చి [1]యంతరవి♦శాలనభంబును మ్రింగఁబూనిన
ట్లురవడి లక్ష్మణుం గనుచు ♦ నుద్ధతివైచెను వానిమీఁద; న
త్తఱుణమునందు లక్ష్మణుఁడు ♦ దస్యువరాంతకుఁ డుగ్రసర్పభీ
కరమయి వచ్చు తీక్ష్ణశర♦కాండము నర్ధశశాంకసాయకం
బరుదుగ వైచి త్రుంచె; నటు ♦ లాశర మంతరమందె చయ్యనన్. ౬౯౪ 3125
తే. ఛిన్నభోగోరగంబు రీ♦తిన్నిశాత, సాయకచ్ఛిన్నమగుటను ♦ జక్కఁజూచి
యాగ్రహంబున బాణంబు♦లైదుగొనుచు, వైచెలక్ష్మణుపై;నంత♦బాణములవి.
క. తను దాఁకక మునుపే రా,ముని తమ్ముఁడు వాఁడిబాణ♦ముల ఖండించెన్;
దనదీక్ష్ణాంబకముల శ,త్రునిషూదనుఁడైన [2]భరతు♦తోఁబుట్టు వనిన్. ౭౦౪
చ శరములు నిట్లు త్రుంచుచు వి♦శాలతరంబగు కాంతి మందున
ట్లరయఁగ నున్న తీక్ష్ణశర ♦ మప్పుడు గైకొని కూర్చి చాపమం
దురుతరవీర్యమొప్ప నతఁ ♦ డొయ్యన లాగి దురాత్మునాతనిం
బొరిఁగొన వైచె; శూరుఁడయి ♦ పొల్చినలక్ష్మణుఁ డిట్లు కాండమున్. ౭౧
క. నతపర్వసాయకము ను,న్నతబలమున లాగి యసుర♦నాథుని ఫాలం
బు తగుఁ గొట్టెను; సాయక, మతిభయదాసురుని ఫాల♦మందుఁ దగులుచున్.
ఆ. అందు నాటుకొని త♦దాయతరక్తంబు, చేతఁ దడుపఁబడుచు ♦ శిఖరిమీఁది
పన్నగేంద్రురీతిఁ ♦ బరికింపఁగా నయ్యె;, నంత దనుజవర్యుఁ ♦ డరిశరమున.
[3]తే. కరము పీడితగాత్రుఁడై ♦ హరిశరార్ది
తత్త్రిపురముల నొప్పెడు ♦ ద్వారమట్లు
చంచలించెను; మఱి బల♦శాలి యతఁడు
తెప్పిఱిలి చేయఁదగినట్టి ♦ తీరుఁదలఁచి. ౭౨౪ 3131

1 సంక్షిపన్నివ చాంబరమ్-అనిమూ. బాణవేగేనాంతరావస్థిత మాకాశం గ్రసన్నివ-అని వ్యాఖ్య. 2 చిచ్ఛేద భరతానుజః-అనిమూ. 3 రుద్రబాణహతం ఘోరం యథా త్రిపురగోపురమ్-అనిమూ. త్రిపురద్వారం-అనివ్యాఖ్య.

[1]చ. మనమున నిశ్చయించుకొని ♦ క్ష్మాపతిపుత్రక! యిట్లు బాణపా
తనమున మెచ్చుకోఁ దగిన ♦ దస్యుఁడవైతివి నాకు నీవటం
చును వచియించి యాస్యమును ♦ సొంపుగ వంచి భుజద్వయంబు చ
క్కని దిటవొందఁ జేసికొని ♦ శక్రరథంబుననుండి యంతటన్. ౭౬౫ 3132

తే. సంచరించె విచిత్రమా ♦ సరణి; దనుజ
సత్తముండంత భీకర♦సాయకముల
నొకటి మూఁడైదు నేడు ♦ నిట్లొప్పమీఱఁ
గైకొనుచు వింట సంధించి ♦ కడఁగి గుణము ౭౭౫ 3133

క. సారించి లక్ష్మణునిపై, నేరుపునన్ వైచెఁ; గనక♦నిచయాంచితముల్
సారములు నైన పుంఖము, లారయఁగా వెలుఁగ మృత్యు ♦ వట్లొప్పి కడున్.

క. సరసిజమిత్రునికరణిన్, విరాజమానంబులగుచు ♦ వెలయుచు దనుజే
శ్వరచాపముక్తములగుచుఁ, బరఁగెడు నాశరము లభ్ర♦పథమునఁ దగుచున్.

తే. అంబరంబును జ్వలియించు ♦ నట్లొనర్చె;
నంత రామునిసోదరుఁ ♦ డాతురపడ
కతనిబాణాళినెల్లఁ దీ♦వ్రాంబకములఁ
బఱపి నడుమునె ఖండించెఁ ♦ బౌరుషమున. ౮౦ 3136

చ. శతమఖవైరి యాదనుజ♦సత్తముపుత్రుఁడు వాఁడిబాణముల్
జతనము మీఱ శాత్రవని♦శాతశరంబులఁ ఖండితంబులై
క్షితిఁ బడుటెల్ల నారసి వి♦జృంభితకోపముతోడఁ జయ్యనన్
శితశర మొండు తీసికొని ♦ శింజినిఁగూర్చి [2]సుతేజ మొప్పఁగన్. ౮౧౫ 3137

క. అరిమీఁదవైచె; నంతట, శరమది పైఁబడఁగవచ్చు ♦ సౌమిత్రిహృదం
తరమునఁ దగిలె; సుమిత్రా, వరతనయుం డిట్టు లసుర♦బాణార్దితుఁడై. ౮౩౫

ఆ. మత్తహస్తివరము ♦ మదసలిలంబును, గార్చునట్టిరీతిఁ ♦ గాఁగఁ దీవ్ర
రక్తమట్టి విడిచె; ♦ రయమున లక్ష్మణుఁ, డతిసమర్థుఁడౌట ♦ నతిబలమున ౮౪౫

క. తనువున నాటిన బాణం,బును నూడంబెఱికి బాధఁ ♦ బొందక భీతిన్
జనియింపఁజేయు బాణం,బును గైకొనిదివ్యమంత్ర♦మునఁ గూర్చెఁ దగన్.

తే. దాని నాగ్నేయశస్త్రమం♦త్రసమయుక్త
ముగ నొనర్ప శరాసన♦మున నది యపు
డెంతొ జ్వలియించె; ననురేజ్యుఁ ♦ డెలమి సౌర
మంత్రమును బూన్కి జపియించి ♦ మహితనియతి. ౮౫౫ 3141

క. కనకమయపుంఖమయి ఫణి, యన నొప్పుచునున్న శరము♦నం దభిమంత్రిం

---

1 శ్లాఘనీయోఽసి మే రిపుః-అనిమూ. 2 స సంధాయ మహాతేజాః-అనివ్యాఖ్య.

చెను సౌరమంత్రమును; రాముని తమ్ముం డగ్నిమంత్ర♦మున మంత్రితమై.

క. అరుదగు నాశరమును విస్ఫురదగ్నిజ్వాలలట్లు ♦ పొంగారెడు భీ
కరమూర్తిఁ గాలదండం,బు రయంబున యముఁడువోలెఁ ♦ బూనిక వైచెన్.

సీ. ఆగ్నేయబాణమం♦త్రాంచితంబగు శర మరుదెంచుటను జూచి ♦ యసురవర్యుఁ
డతికాయుఁ డపుడు సౌ♦రాస్త్రమంత్రితమైన ప్రజ్వలచ్ఛరమును♦వైరిమీఁద
వైచె; నయ్యవి రెండు ♦ భాసురదీప్తాగ్రములయి క్రోధంబునఁ ♦ జెలఁగుసర్ప
ములపోల్కి నొండొంటిఁ♦గలిసిసంఘర్షణమునుబొందె; నంతరెం♦డును బరస్ప

తే. రంబు దహియించి పడియె ధ♦రణిపయి; నిటు
లవ్వి శరవర్యములె యయ్యు ♦ నతులకాంతు
లట్టి మాయభస్మంబులై ♦ యవనిఁ బడి ర
వంతయైన వెలుంగక ♦ యచటనుండె. ౯౦ 3144

క. దనుజేంద్రుం డైషీకం, బనునస్త్రము క్రోధమొప్ప ♦ నాతనిపై వై
చెను; వీర్యవంతుఁడౌ రాముని తమ్ముం డైంద్రబాణ♦మున ఖండించెన్. ౯౧

క. రావణసూనుం డాశర, మావిధమున వ్యర్థమగుడు ♦ నాగ్రహమునఁ బెం
పానహీలన్ యామ్యాంబక, పావనమంత్రమున దివ్య♦బాణముఁ బూన్కిన్.

తే. చక్క మంత్రించి యంత ల♦క్ష్మణునిమీఁద
వైచె; లక్ష్మణుఁ డద్దాని ♦ వాయుబాణ
మునను ఖండించి యాగ్రహం♦బున జలదము
వర్షధారలఁ గురిసెడు ♦ భంగి తోఁప. ౯౩ 3147

క. దనుజునిపై శరవర్షం,బును దాఁ గురిపించె; నతని ♦ బొంది యవియుఁ జ
య్యన వజ్రాంచితకవచం,బును దాఁకుట మొనలు విఱుగ♦భూస్థలిఁ బడియెన్.

క. పరవీరహంత సుయశ, స్స్ఫురితుం డాలక్ష్మణుండు ♦ భూరిశరము లి
క్కరణిని వ్యర్థము లగుటను, బరికించి సహస్రబాణ♦వరములఁ గురిసెన్.

క. బలశాలి యసుర లక్ష్మణుఁ, డలఘుశరాళులను నాగ్ర♦హమునఁ గురిసినన్
గలనున నభేద్యకవచముఁ, గలిగినవాఁడౌట నార్తిఁ ♦ గాంచకయుండెన్.

సీ. [అతికాయుఁ డంత స♦ర్పాకారశరము ల
క్ష్మణునిపై వైవ నా♦శత్రుహంత
యది మర్మమున నాటి ♦ యార్తి నొందింప ము
హూర్తమాత్రము మూర్ఛ♦నొంది తెలిసి
ఘనబల మొప్పంగఁ ♦ గాండోత్తమచతుష్క
మున వానిఘోటక♦ములను నతని
సారథి వధియించి ♦ వైరి హంత యతండు
శరవర్షమునను ని♦ర్జరవిరోధి

ఆ. ధ్వజముఁ గూల్చి వాని ♦ బవరంబునం జంపఁ
బూని తొట్రుపాటు ♦ పొందకట్టి
యతనిమీఁద లక్ష్మ ♦ మారసి బాణాళి
వైచి నింగి సురలు ♦ బళిబళియన. 3151

క. పురుషలలాముఁడు లక్ష్మణుఁ, డరాతి నతికాయు నించు♦కంతయుఁ బెనుసం
గరమున నొప్పింపఁగ నె, క్కరణిని దాఁ జాలకుండెఁ ♦ గవచబలమునన్.

క. అనిలుం డంతట నచటికిఁ, జనుదెంచి వచించె నిట్లు ♦ సౌమిత్రీ! యీ
దనుజుఁడు పరమేష్ఠివరం, బును బొంది యభేద్యకవచ♦మును ధరియించెన్.

క. కానన్ బ్రహ్మాస్త్రముచే, వీనిం బొలియింపవయ్య! ♦ వేఱువిధమునన్
వీనిం జంప నశక్యం,బౌ నీతఁడు కవచధారి ♦ యతిబలయుతుఁడున్. ౯౯

తే. ఔట నితరాస్త్రములచేత ♦ నని వధింపఁ
దరముగాదని చెప్పె; నం♦తట మహేంద్ర
విక్రముండగు సౌమిత్రి ♦ విని తదీయ
వచన మనుమంత్రమును నప్పు ♦ స్వాంతమందు. ౧౦౦ 3155

క. అనుపమభక్తి జపించుచు, ననూనము నమోఘజవము♦నగు బాణంబున్
ధనువునఁ గూర్చెను; లక్ష్మణుఁ, డనుపమనిశితాగ్రమునగు ♦ నా బాణమునన్.

క. ఆమంత్రము గూర్పఁగనే, ధామనిధియు శీతకరుఁడు ♦ తక్కుగ్రహము లు
ద్దామభయమందె దిక్కులు, భూమియు నంబరము వడఁకె♦భూరిభయమునన్.

క. శరము సుపుంఖము వజ్రము, కరణిం జెలువారుదానిఁ ♦ గ్రవ్యాదగణే
శ్వరసూను కాలదూతఁగఁ, బరికింపఁగనైనదాని ♦ బ్రహ్మాస్త్రముగన్. ౧౦౩

తే. చక్కమంత్రించి దివ్యమా ♦ చాపమందుఁ
గూర్చి యింద్రారిపుత్రునిఁ ♦ గూలవైచె
సంగరంబున; లక్ష్మణ♦చాపముక్త
మును, నమోఘజవంబునఁ ♦ బొలుచుదాని. ౧౦౪ 3159

చ. అనలునిరీతి మండుచును ♦ హాటకచిత్రితవజ్రసారమై
కనదురుచిత్రపుంఖమయి ♦ క్రాలుచునున్న మహాశరంబుఁ జ
య్యనఁ దనుఁ జంపఁగా నడరు♦నట్టి మహాకృతిఁ గల్గుదాని నా
దనుజుఁడు చూచెఁ జూడఁగనె ♦ దానిని గొట్టె శితాంబకాళిచేన్. ౧౦౫

చ. గరుడునివేగముం గలుగు ♦ కాండ మ దట్లు శితాస్త్రపంక్తిచే
గరము నివారితంబయియుఁ ♦ గ్రమ్మఱ కారిపుపార్శ్వ మొందెఁ; గ
ర్బురవరుఁ డంత దీప్తయము♦పోలిక నుజ్జ్వలమైన బాణమా
వరుసను రాఁగఁ గాంచి తన♦స్వాంతమునన్ వెఱపొంద కుద్ధతిన్. ౧౦౬

తే. అష్టి, శక్తి, కుఠార, గ♦దాళి, శూల
ములను హాళు లనునాయుధం♦బులను గొట్టె;

నమ్మహాస్త్రము జ్వలనుని♦యట్లు మండు
చును విచిత్రములగు నాయు♦ధనికరములు. ౧౦౬ 3162

క. వానిన్ లక్ష్యము చేయక, మానితమకుటాభిరామ♦మంజులశిరమున్
దా నట్టి సంగ్రహించెను, దానవు లాహాయనంగ ♦ దారుణరీతిన్. ౧౦౬½

క. శిర మది సశిరస్త్రాణం, బురులక్ష్మణబాణపీడ ♦ నొంది తుహినభూ
ధరశృంగమట్లు వేగము, ధరఁ గూలెను; సొమ్ము లటఁ జె♦దరి రాలంగన్. ౧౦౭½

క. హతశేషనిశాచరు ల,య్యతికాయునిపాటుఁ గాంచి ♦ వ్యథితహృదయులై
యతిదీనవదనులై కీ,శతతుల్ తముఁ గొట్ట నోర్వఁ ♦ జాలక వగతోన్. ౧౦౮

తే. వికృతనాదంబునం గూఁత ♦ వెట్టి, రెల్ల
వార లొకచోటఁ జేరి; య♦వ్వల స్వకీయ
భటవిభుం డనిఁ ద్రెళ్లిన ♦ భయమునొంది
యుద్ధకాంక్షను మాని వా♦రొప్పు దక్కి. ౧౧౦ 3166

క. పురమున కభిముఖులై న,త్వరముగఁ బరుగెత్తి; రపుడు ♦ భయకృద్బలుఁ డా
దురమున దురాసదుం డి,క్కరణిన్ హతుఁడైన హరిని♦కాయము తమితోన్.

క. విరిసినతామరలవలెన్, బరికింప ముఖంబు లట్టె ♦ భాసిలఁగా భూ
వరమౌళితమ్ము నర్చిం,చిరి కోరికమైన జయముఁ ♦ జెందినవానిన్. ౧౧౧½

చ. [ఘనబలు మేఘకల్పు నతి♦కాయుని యుద్ధమునందుఁ జంపి న
ష్మనమున లక్ష్మణుం దలరి ♦ మారుతిముఖ్యకపీంద్రులెల్ల నొ
య్యన దనుఁబూజలం దనుప ♦ నన్నను గానఁగఁ బోయె దానవేం
ద్రునిమృతి నాలకించి తమి♦తోఁ జెలువారుచు రాముఁ డుండఁగన్.] 3169

డెబ్బదియొకటవ సర్గము సంపూర్ణము.

౭౨ - వ సర్గము.

రావణుఁ డతికాయునిమృతికై దుఃఖించి యంతఃపురమున కరుగుట.

సీ. లక్ష్మణుం డిట్లుజ్జ్వ♦లత్తేజమున నొప్పి యతికాయుఁ జంపుట ♦ నాలకించి
యుద్వేగమున దను♦జోత్తముం డిట్లనిపలికె; శత్రువుల ని♦మ్ముల వధించు
నట్టి ధూమ్రాక్షుఁ డ♦స్త్రాళిధరించినవారిలో నుత్తముం♦డై రహిం దగి
చాపంబు దాలిచి ♦ జగముల వడఁకించునట్టి యకంపనుఁ ♦ డాప్రహస్త

తే. కుంభకర్ణులు బలయుతుల్ ♦ కోరుచుందు
రసిని వీరు మహాసురు ♦ లరులబలము
లను జయించుచునుందు రే♦దినమునందు
నైన శత్రుతిరస్కార ♦ మన నెఱుఁగరు. 3 3170

క. గురుకాయులు వీరలు భీ,కరశస్త్రాస్త్రముల నెఱిఁగి ♦ కదనమ్మున ని
ర్జరులను జెండెడువారలు, పరికింపఁగ నిట్టివారి ♦ బవరమునందుఁ. ౪ 3171
[1]క. పని దేనినైనఁ జేయం,గను జాలిన రాఘవుండు ♦ కడఁగి వధించెన్
ఘనబలు లితరులు దనుజులు, చనిరి యమాలయమునకును ♦ శత్రునిహతులై.
చ. ఖరునిని దూషణున్ బొలియఁ♦గా ఘనశక్తిని జేసి కీర్తినిన్
ధరణిని గాంచి వీరులయి ♦ తద్దయు నొప్పిన రాము లక్ష్మణున్
గరము బలంబు శౌర్యమును ♦ గల్గిన నాకొడు కింద్రజిత్తు న
ద్వరమున లబ్ధమైన శర♦వర్యములం దగఁ గట్టివైచెఁగా. ౬ 3173
క. సురలకు బలయుతులగు క,ర్బురులకు గంధర్వయక్ష♦పుంగవులకుఁ గి
న్నరులకు నాబంధనములఁ, దరమే విడిపింప నన్న♦నమ్ము లదెట్లో. ౭ 3174
క. శరబంధవిముక్తిం గని, రుచుతరచిత్రాత్మశక్తి♦యుతిచేతనొ ని
ర్భరమాయనొ మోసముననొ, యరయఁగ నాకెఱుకపడదె♦యాత్మఁ గటకటా.
తే. ఎవ్వ రెవ్వరు శూరులై ♦ యొసఁగుదనుజు
లస్మదాజ్ఞను బోయిరో ♦ యనికి వారి
నందఱిని గురుబలులగు♦వారులు చంపి
వైచి; రిఁకమీఁద నారఘు♦వరుఁ దదనుజ. ౯ 3176
చ. వనచరసేనతోడఁ గపి♦వర్యునితోడ విభీషణాఖ్యుతో
ననిని వధింపఁజాలు నతఁ ♦ డారయ నాకును గన్పడండు; రా
ముని నెదిరించి మాదనుజ♦ముఖ్యులు మృత్యువుచెంత కేగి రే
మనఁ దగు నోర! రాముని మ♦హాబల మాతఁడె సద్బలాఢ్యుఁడో. ౧౦ 3177
[2]ఆ. అతనియస్త్రవీర్య ♦ మది యెంతగొప్పది?
వీరుఁడైన రామ♦విభుఁ డనామ
యుఁడయి శక్తిమెఱయ ♦ నొప్పునారాయణుఁ
డేయటంచుఁ దలఁతు ♦ నిపుడునేను. ౧౧ 3178
క. ఆతనిభయముననే కద, యీతీరున నగరవర్య ♦ మిది సంపిహితా
త్యాతతకవాటతోరణ,మై తాను వికాంతమగుచు ♦ నగపడెడుఁ గటా. ౧౨
చ. కనుక సురారులార! మిముఁ ♦ గాచికొనుండు ప్రమాదమొందకొ
య్యన నగరంబు నెల్లెడల ♦ నారయుచుండుఁడు, సీతఁ గాచు న
వ్వనమున నెట్టిరీతిగ నె♦వండు మదాజ్ఞను బొందకుండఁ బో
వను దగ దట్టులే వెలికి ♦ వచ్చుటగూడదు నిశ్చయంబుగన్. ౧౩ 3180
క. బలములు తగుతావు ల వెం,దలకునొ యుందెల్ల మీఁర ♦ లఖిలబలవృతిం
జెలఁగుచుఁ బలుమఱుతిరుగన్,వలయునుమెలఁకువనుగూడి♦పటుశౌర్యములన్.

1 రామే ణాక్లిష్టకర్మణా - అనిమూలము. 2 తం మన్యే రాఘవం వీరం నారాయణ మనామయమ్ - అనిమూ.

తే. అసురులార! సాయంసమ♦యమునఁ గాని
యర్ధరాత్రమునంగాని ♦ యల్లి దివస
పూర్వభాగమునంగాని ♦ పూన్కి కపులు
పూనియున్నట్టి శౌర్యంబు ♦ గానపలయు ౧౫ 3182

క. వనచరులని నీచముగాఁ, గనరా దవ్వారి శత్రు♦గణబలము దురం
బున కాయితమైనదియో, మనపైఁ జనుదెంచునదియొ ♦ మనల జయింపన్.

క. ఊరకనిల్చిన యదియో, యేరీతిగ నిప్పుడుండు ♦ నివ్విధిఁ గార్య
ప్రారంభము చేయునటం, చారయుఁడీ యనుచు వారి ♦ కాజ్ఞ యొసంగెన్.

చ. బలయుతులైన యాదనుజ♦వర్యులు రావణుఁ డట్లుపల్కిన
ప్పలుకుల నాలకించి యటు ♦ పాయక చేసిరి కార్యమెల్ల; న
ప్పలలభుగింద్రుఁ డిట్లసుర♦పాలకులం గని యాజ్ఞచేసి చిం
తలు మది నేఁచ దీనుఁడయి ♦ తాఁజనియెం *దనయింటి కార్తితోన్. ౧౭

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ దారుణదర్పుఁడు కోపవహ్ని నె
మ్మనమునఁ బ్రజ్వరిల్లఁ బలు♦మాఱులు స్వాంతజదుఃఖముల్ దలం
పునకును రాఁగ నార్తుఁడయి ♦ బోరున నూర్పులు పుచ్చుచున్ గటా!
యనుచు నిఁకేమి నాకుగతి ♦ యంచును జింతిలుచుండెఁ బైపయిన్. ౧౮

డెబ్బదిరెండవ సర్గము సంపూర్ణము.

---

23 - వ సర్గము.

ఇంద్రజిత్తు, హోమలబ్ధబ్రహ్మాస్త్రమున రామాదుల మూర్ఛనొందఁ జేయుట.

సీ. అట నతికాయ, దే♦వాంతక, త్రిశిరులు మొదలగురాక్షస♦ముఖ్యు లనిని
హతులయి రనుచు హ♦తావశిష్టులు వేగ చని రావణునకును ♦ మనవి చేసి;
రంతట నారాక్ష♦సాధీశ్వరుఁడు వార్త నద్దాని వినుచు దుః♦ఖాశ్రుసలిల
సంపరిప్లుతనేత్ర♦జాలుఁడై మూర్ఛిల్లి యల్లనఁ దెలివొంది ♦ యతిభయంక

ఆ. రమగు పుత్రనాశ♦నము భ్రాతృవధమును
దలఁచుకొనుచు మిగులఁ ♦ గలఁగుచుండె;
నంత దుఃఖజలధి♦యందు నిమగ్నుఁడై
యున్న దీనుఁ దండ్రి ♦ మన్ననఁ గని ౨ 3187

క. అతిరథుఁడు రావణాసుర, సుతుఁడగు నాయింద్రజిత్తు ♦ శుభతరవాక్సం
తతి నిట్లుపల్కెఁ; నోదితి, సుతనాథా! యింద్రజిత్తు ♦ క్షోణీస్థలిపై. ౩ 3188

తే. బ్రదికియుండఁగ నీవిట్లు ♦ వగలఁ బొంద
వలదు సంగరమున నింద్ర♦వైరినగుచు

---

* ప్రవివేశ స్వ మాలయమ్-అనిమూ.

నలరు నా బాణహతుఁ డెవ్వఁ♦డైనఁ బ్రాణ
ములను నిల్పుకొనం జాలఁ ♦ గలఁడె? యెందు?. ౮ 3189

మ. వినుమా! యిప్పుడు రాఘవుం దనుజుతో ♦ వేవేగ మద్బాణముల్
తనులం జీలుపఁ దీక్ష్ణకాండహతు ల♦త్యంతంబు దేహంబునం
దున నెల్లన్ వడినాటఁ బ్రాణముల నిం♦దుర్ వీడి నేలంబడం
గను నేఁ జేసెదఁ జూడుమా! దనుజరా♦కాశీతభానూ! తగన్. ౫ 3190

క. పౌరుష దైవబలంబుల,తో రాజిలు నీప్రతిజ్ఞఁ ♦ దోరపు వేడ్కన్
గూరిమితనయుఁడనౌ నే, నారసి కావింతు నిశ్చ♦యం బలరంగన్. ౫౪

క. విను మిప్పుడె రాముని నా,తనితమ్ము నమోఘబాణ♦తతులం బూరిం
తును, దేవేంద్రుఁడు,యముఁడా,దనుజాంతకమిత్ర,సాధ్య,♦దహనా,శ్వినుల్.

తే. చంద్ర,సూర్యులు మును బలి♦చక్రవర్తి
యాగశాలఁ ద్రివిక్రముం♦డైన విష్ణు
పౌరుషమునా నచిరత్యమా ♦ పౌరుషము మ
దీయమును జూడఁగలరని ♦ తెలిపి యంత. ౭ 3193

క. బలమున నించుక కొఱఁతం, గలుగని యాయింద్రజిత్తు ♦ కర్బురకాంతుం
డలరఁగ నిటుపలుకుచు నుజ్జ్వలవాయుసమానమైన ♦ జవ మలరారన్. ౭౪

క. నిరుపమములునై తగియెడు, ఖరవరములఁ గట్టియున్న ♦ కన్నురథం బ
త్తరుణమున నెక్కి; ననుపమ,వరతేజం బొప్పు శత్రు♦బలహంతయునై. ౮

క. అరుణస్యందన మట్టులు, పరఁగెడు నాయరదమెక్కి ♦ బవరము చేయం
గరము జవంబునఁ బోయెను;, నిరుపమబలశాలి యతఁడు ♦ నెమ్మినరుగఁగన్.

సీ. వెంటనే గురుబల♦విబుధశత్రువులంద ఱత్యంతముదమున ♦ నతులధనువు
లను గరమ్ములఁ దాల్చి♦చని; రందుఁగొందఱుగజములఁగొందఱు♦ను జవనాశ్వ
ముల నెక్కి యరిగి; ర♦[త్యలఘుపరాక్రములగు రాక్షసులు కొంద♦ఱద్రితుల్య
ములగు వ్యాఘ్రములఁ బి♦ల్లులు వృశ్చికంబులు ఖరముల మఱివిమ♦ధరవరాహ

తే. ములను నొంటెల శ్వాపద♦ములను సింహ
జంబుకంబుల హంసల ♦ శశమయూర
ముల నధిష్ఠించి] ముద్గర♦ములను బ్రాస
ఖడ్గగదల గొడ్డండ్రను ♦ గడఁగి తాల్చి. ౧౧ 3197

క. చని రతనివెంట; నాతఁడు, తనవెంటన్ వచ్చువారు ♦ దారుణశంఖ
ధ్వనులం జేయుచు భేరీ, స్వనములఁ జేయుచును దనుఁ బ్ర♦శంసింపంగన్.

క. అరిగెన్ దురమొనరింపన్, బరులన్ దురమునను జెందు♦బలరిపురిపు వం
బర మెట్లు పూర్ణశశిచేఁ, గరము విరాజిల్లునట్లు♦గా నయ్యెదనన్. ౧౨౪ 3199

ఆ. చంద్రశంఖవర్ణ♦సదృశసితచ్ఛత్ర,మున వెలింగెఁ జాప♦ముల ధరించు

నట్టివారలందు నధికుఁడై వీరుఁడై, తనరు నింద్రజిత్తుఁ దగినరీతి. ౧౩

క. కనకకలాకాభూషిత, ఘనూనతరహేమకంత మతిసుందరముగ్
ఘనమునగు చామరద్వయ, మున విసరిరి రాక్షసోత్తములు ప్రీతిమెయిన్.

సీ. [శ్రీమంతుఁడై సుర సిద్ధవిరోధియా రావణుం డింద్రజిత్తావిధమునఁ
బెనుబలంబులను గైకొని వెళ్లుచుండంగఁ గాంచి యిట్లను, వైరి గలఁడె నీకు
నతిరథశ్రేష్ఠుండ నను రేసుని జయించినట్టివాఁడవు గదా యరయ నీకు
మనుజులునా నెంత యాపతిని జంపఁగలవని పలికి యాకర్బురపతి

ఆ. యాశిషముఁ దనుప నాశీస్సులను గొని, తేజములర హస్తి వాజిరథప
దాతులెల్లఁ గొలువఁ దా నని శ్రీరాము, నొంచు వేడ్క మిగుల మించుచుండ.]

చ. ఖరకరుఁ బోలి తేజమునఁ గ్రాలి ప్రతాపమునందు లోకమం
దరయ నొకండు తుల్యుఁ డనునట్టి మగంటిమి లేని యింద్రజి
త్తుగతిఁ బోవుచుండ రవి యుగ్రమరీచుల నంబరంబునాఁ
బురమది చక్కఁగా వెలిగె; భూరిసుతేజుఁడు శత్రుహంతయున్. ౧౪ 3203

క. తను జేంద్రునిపుత్త్రుఁడునగు, ఘనుఁ డాయింద్రారి శత్రుగణములు తగునా
యనిసేయుభూమికిం జని, యనుపమరథ మొందఁ దలఁచి యాహోమవిధిన్.

క. ఒనరింపఁబూని చుట్టును, దనుజులఁ గావలిగ నునిచె దహనసముచిం
దనరాగునతఁడు శాస్త్రోక్తనియతి మంత్రైకపూర్వకంబుగ ననలున్. ౧౬

సీ. పూజించి హోమంబుఁ దాఁ జేయఁగాఁ బూనె; శౌర్యమ్మునం దగు సకలదనుజ
వరుఁ డంతభక్తిచే సురుచిరమాల్యగంధములు సంస్కృతము గురుహవిస్సుఁ
బేలాల నగ్నిలో వేల్చెను; సురవైరి కాశపత్త్రములకుఁగా మహాభి
చారమునకుఁ బరిస్తరణమ్ములకుగా మహాయుధంబుల, మఱి యుందుఁ దాంత్ర
సమిధలఁగొనుచు శస్త్రముల నెత్తురివానిఁ గట్టి కార్ష్ణాయసకల్పితమగు
స్రువమును గైకొనె; క్షోణిని నచ్చటఁ దోమరసంతతి కోడఁ గూడు
నట్టితెల్లాకుల నగ్నిపరిస్తరణమును గావించి ప్రాణములఁ గూడి
యున్న నల్లని మేఁక నుద్ధతిఁ బశువుగాఁ బట్టి కంఠముఁ ద్రుంచి పరఁగువహ్ని

తే. యందు వేల్చెను; నొకసారి యనలు మండఁ
జేయఁగా నగ్ని దరికొని చెలఁగి పొగయె
యునఁగ లేక మహాజ్వాల లలర విజయ
చిహ్నములుగాఁగఁ దోఁచెఁ దచ్చిత్తమునకు. ౨౦ 3206

క. అనలుఁడు పూరుషరూపం, బునను బ్రదక్షిణముగాఁగఁ బొలుచుశిఖలతో
డను జుట్టివచ్చి సురుచిర, కనకవిభూషణము లొప్పఁగా నాహవిస్సున్. ౨౧

క. తానే ప్రతిగ్రహించెను;, దానవుఁ డాయింద్రజిత్తు తదవసరమునన్
మానితమగు బ్రహ్మాస్త్రముఁ, దా నాహ్వానంబు చేసి ధనువు రథంబున్. ౨౨

తే. ఇంకఁ దనకుఁ గావలసిన ♦ యెల్లవాని
నందె తానభిమంత్రించె; ♦ నట్టులతఁడు
వేల్వఁబడునగ్నినుండి యా♦విధశరమును
జక్కనావాహ్వన మొనరుచు ♦ సమయమందు. ౨౩ 3209

తే. చంద్రనక్షత్రఖేచర♦సమితితోడ, నంబరం బెల్లఁ జలియించె ♦ నతిభయమున;
నంత ననలునిరీతిని ♦ గాంతివెలిఁగి, శక్రతుల్యప్రభావుఁడై ♦ సమధికుఁడయి.

క. ఎంచంగరాని మంత్రస,ముంచితశక్తిం జెలంగు ♦ నారావణివి
శ్చంచలభక్తిని నారా,ధించి మహాహ్వాఁ దాను ♦ దివ్యధనువునున్. ౨౪

క. శరరథసారథిఖడ్గము, లరుదగుతురగాళిఁ బడసి ♦ యాకసమున నె
వ్వరికిని గన్పడకుండఁగ, వరశక్తిని జేసికొనియె ♦ బలము లలరఁగన్. ౨౫

క. తురగరథపతాకాధ్వజ, పరిశోభితమగుచు దనుజ♦బల మప్పుడు సం
గరకాంక్షను గర్జించుచు, నరిగె; మహాసురులు వార ♦ లతిభయదముగన్. ౨౬

క. త్వరగలిగి చిత్రములునై, పరిభూషితములును నైన ♦ బాణంబులఁ దో
మరముల నంకుశముల సం,గరమునఁ బ్రహరించి రెల్ల♦కపులఁ గడఁకతోన్.

క. రావణి యంతటఁ గుపితుం,డై వారలఁ గాంచి పల్క ♦ నఖిలకపులఁ బెం
పావహిలఁ జంపఁగోరుచు,వావిరిఁ బోరాడుఁడు దమి ♦ వర్ధిలుచుండన్. ౨౮

చ. అన విని నిర్జరారులు జ♦యంబును గోరుచు నార్చుచున్ భయం
బును గలిగించువానరుల ♦ భూరిశరంబులవృష్టి ముంచి; తా
దనుజవరాత్మజుండు నలుఁ♦దట్లను రక్షసు లావరింప నా
యనిమొన మీఁదినుండి నిశి♦తాంబకముల్ ముసలంబులున్ గదల్. ౨౯ 3216

తే. మఱియు నాళీకబాణముల్ ♦ ప్రాసపంగ
వైచి కపులను హింసించె; ♦ వానరులటు
లతఁడు హింసించుచుండఁగా ♦ నవనిరుహము
లందఱొకటిగఁ గొనుచు నిం♦ద్రారిపయికి ౩౦ 3217

క. అనిఁ గరినుండని తలఁపక, చని రొక్కట మూఁగుకొనఁగ ♦ శక్రారిబలం
బును గురుతేజము దగఁగా, వనచరులశరీరములను ♦ బాణవితతులన్. ౩౧

తే. క్రోధమునఁ జించివైచె; నా♦క్రూరదనుజుఁ
డసురు లుప్పొంగునటు లాగ్ర♦హమున నొక్క
శరమునన్ బంచనవస్త♦సంఖ్యలైన
వనచరులఁ జంపె నుత్కంఠ ♦ వఱలుచుండ. ౩౩ 3219

క. అని నెంతయు దుర్జయుఁడగు, దనుజేంద్రసుతుండు వీర♦శ్లాఘుఁ డటఁ గాం
చనభూషితములు రవిసమ,తను జెలఁగెడునవియునైన ♦ తతవిశిఖములన్.

క. హరులన్ మథియించెను; వా,నరు లనిఁ దద్బాణపీడ♦నముఁ బొంది కళే

బరములు తునుఁగుచునుండ న,నురమున విజయాశనవుడు ♦ మానిభయమునన్.
క. సురమథితులైన యసురుల, కరణిన్ క్షితిఁబడిరి; మేటి ♦ కపులును నాసం
గరమున బాణగభస్తుల, నురుతరముగ వెలుఁగుసూర్యుఁ ♦ డో యనమిగులన్.
క. చెనకన్ రాకున్న మహా,దనుజునిఁ జంపంగఁ జనిరి; ♦ దారుణకోపం
బున; నంత వనచరోత్తము, లనూనశరవృష్టిభేది ♦ తాంగులు నగుచున్. ౩౬
తే. ధైర్యమును వీడి వ్యథితులై ♦ తత్తఱమున
నెత్తుటం దోఁగుచున్ బరు ♦ గెత్తి; రవలఁ
గపులు కొందఱు శ్రీరాము ♦ కార్యముకొఱ
కసువులను లెక్కపెట్టక ♦ యార్చి మిగుల. ౩౭ 3224
క. తరుశిలాయుధములుగాఁ, గరముల గ్రహియించి వెనుకఁ ♦ గాలిడక మహా
త్తరశౌర్యమునన్ మార్కొని, రరయుచు నాయింద్రజిత్తు; ♦ నాహవ లపుడున్.
చ. అని మొనఁ జుట్టుముట్టి యసు ♦ రారిపయిన్ గరుశైలశృంగముల్
ఘనశిల లెత్తి వైచిరి, సి ♦ కాయము తేజసునన్ జనంబునన్
దనరెడు నింద్రజిత్తు కపి ♦ పిల్లజులవ్విధినైనఁ బ్రాణముం
గొనుతరుశైలవర్షమును ♦ నొంక కడంచెను సాయకంబులన్. ౪౦ 3226
*చ సురపతివైరి యంత రణ ♦ శూరుఁడు గాన హుతాశతుల్యభీ
కరఫణిసన్నిభంబులగు ♦ కాండములం బరఁగించి చించె నా
హరివరసేన; నంత నిశి ♦ తాశుగముల్ పదునెన్మిదొక్కటన్
బరఁగెడు గంధమాదనుని ♦ బాగుగ నాటఁగనేసి యార్చుచున్. ౪౧ 3227
తే. దూరముననున్న యానలుఁ ♦ దొమ్మిదింట, నొవ్వఁగాఁ జేసి వీర్యంబు ♦ నివ్వటిల్ల
నుర్వముల నొంపఁజాలెడు ♦ మార్గణముల, నేసిటన్ మైందు నైదింట ♦ నేఁచిగజుని.
తే. జాంబవంతుని దశదివ్య ♦ సాయకములఁ, ద్రింశదంబకముల నీలుఁ ♦ దీక్ష్ణములును
భయదములు నరలబ్ధముల్ ♦ పరగుహములును, నైనశరముల సుగ్రీవు ♦ నంగదునిని.
క. వనచరతల్లజు ఋషభుని, ననిమొన నొప్పించి మూర్ఛ ♦ నందఁగఁ జేసెన్;
దనుజేంద్రుఁ డపుడు వృద్ధిం, గను కాలధనంజయుఁ డనఁ ♦ గాఁ గ్రుద్ధుండై. ౪౪
క. తక్కిన వనచరవీరులఁ, జెక్కంద్రను నొంచి మించెఁ ♦ బెనుశరముల; నా
రక్కసుఁ డా పెనురణమున, నుక్కున సూర్యాభములయి ♦ యురుజవములునై.
క. ఆకర్ణాంతము లాగిన, యాకార్ముకముక్తములయి ♦ యులరుశరములన్
వేకపుల బలముఁ గలఁచెను;, నాకరణి స్వబాణవితతి ♦ హరిబల మచటన్.
తే. ఆకులంబయి మూర్ఛిల్లి ♦ యార్తిరక్త
సిక్తమయి యుంటఁ గనుఁగొని ♦ చెలఁగె హర్ష
మునను; గురుతేజమున వీర్య ♦ మున వరాత్త
బలమునను బొంగు రావణి ♦ యుల్లసితుల. ౪౭ 3233

* తిత్తిః పావకసంకాశైః శరైః రాశీవిషోపమైః-అనియూ.

క. శరముల ఖడ్గాద్యాయుధ, వరములఁ ద్వరితముగఁ గురిసి ♦ వానరవీరో
త్కరమును నొప్పించెను సం,గరమున స్వభటాళిమీఁద ♦ గా నుండకయే.

చ. వనచరసేనపై నిలిచి ♦ వారలకుం గనరాక నీలమే
ఘనిచయ మంబువుల్ గురియు ♦ కైవడి భీకర బాణవృష్టినం
త నిగుడఁ జేసె; భూధరవి ♦ తానముపోలిక నొప్పువానరుల్
దనుజశరప్రభిన్నతర ♦ దారుణదేహులు నొచ్చి రంతయుఁన్. ౫౦ 3235

తే. మాయలను గొట్టఁబడుచును ♦ మానమెడల
వికృతరవమున నార్చుచు ♦ విబుధనాథ
వజ్రసంహతనగరాజ ♦ వారమట్లు
ధరణిఁ గూలిరి రిపు వున్న ♦ తా వెఱుఁగక. ౫౧ 3236

చ. వనచరు లాత్మసైన్యముల ♦ వాఁడిమొనల్ గలసాయకంబు లా
యనిఁ బడుచుండుటే కనఁగ ♦ నైరి వరంబునఁ గన్నమాయచే
తను గనరాక కప్పఁబడి ♦ తాను నభంబున నున్న యింద్రజి
త్తన నెటులుండునో గన ర ♦ వంతయుఁ జాలకపోయి రంతటన్. ౫౨ 3237

క. దనుజేశుండు మహాత్ముఁడు, సునిశితతీక్ష్ణాగ్రములయి ♦ సూర్యునిపోలెఁ జ
క్కనికాంతి వెలుఁగుశరముల, ననూనగతి వైచి దెసల ♦ నన్నిఁటిఁ గప్పెన్.

క. వనచరుల నొంచె; మఱి యతఁ, డనలునివలెఁ గ్రాఁగుచున్న ♦ యాశూలములన్
ఘనఖడ్గపరశ్వధములఁ, గన మిడుఁగుఱు లొప్పఁ గడ శి ♦ ఖలుపై నెగయన్.

తే. గిరగిరం ద్రిప్పి యట్టి సు ♦ గ్రీవుబలము, నందు జడివాన గురిసిన ♦ యట్లు వైచె;
నంత నక్కపియూథపు ♦ లగ్నితుల్య, దనుజవరబాణహతులయి ♦ తనువులెల్ల.

తే. భిన్నములుగాఁగ రక్తంబు ♦ వెల్లువలయి
పాఱఁగా ఫుల్లకింశుక ♦ పాదపముల
వలెను గనఁబడి యార్తులై ♦ యిల నొకరిప
యిని మఱొక్కరు పడుచు నా ♦ ర్తిని మునుఁగుచు. ౫౬ 3241

తే. వికృతరవమున నార్చుచుఁ ♦ బృథ్విఁ గూలి;
రంతఁ గొందఱు తలలెత్తి ♦ యంబరమును
గనుచు నయనంబులన్ దీవ్ర ♦ కాండము లోఁగిఁ
దగుల నొక్కరిపై నొక ♦ రుగఁ బడుచును. ౫౭ 3242

క. ధరణిం బడియుండిరి; క,ర్బురవర్యుం డింద్రజిత్తు ♦ పూనిక హనుమం
తు, రవికుమారుని, నంగదు, హరివరుఁడౌ గంధమాద ♦ నాహ్వయుమఱియున్.

సీ. వేగదర్శి, సుషేణు ♦ భీమబలోపేతుఁడగు జాంబవంతుని, ♦ నాగవాతు,
మైందుని, ద్వివిదుని, ♦ మహితుఁడౌ నీలుని, గజుని, గోముఖుని, ని ♦ కామబలుని

నాకేసరిని, నళ్లు ♦ హరిలోము, వనచరపాలు, విద్యుద్దంష్ట్రుఁ ♦ బ్రబలుఁడైన
యట్టిసూర్యాననుఁ ♦ నాదధిముఖునిని, బావకాక్షునిఁ, నలుఁ ♦ బరనుబలము
[1]ఆ. గల్గు జ్యోతిముఖుని, ♦ గపివరుఁగుముదుని, బ్రాసశూలనిశిత ♦ బాణములను
బ్రహ్మమంత్రయుక్త ♦ భవ్యశరంబుల, నీకపీంద్రవితతి ♦ నెలమి నొంచె. ౬౧
చ. కనకసుపుంఖబాణముల ♦ గాఢగదాతతి వానరేంద్రులన్
గినుక వహించి నొంచి తనుఁ ♦ గేవలశూరునిగాఁ దలంచి రా
మునిపయి లక్ష్మణాఖ్యుపయి ♦ భూరిరవిప్రభ లట్టి తీవ్రకాం
డనిచయ మొక్కరీతి సుర♦నాయకవైరి నిగుడ్చె నీక్షృచేన్. ౬౨ 3245
ఆ. ఇట్లు లింద్రజిత్తు ♦ హీనసాయకవర్ష, మేచి కురియుచున్న ♦ నించుకేని
సలిలధారలట్లు ♦ క్ష్మాపతి రాముండు, తలఁచి లెక్కగొనక ♦ తనసునమున. ౬౨½
క. తనచుట్టునున్న సైన్యం,బును గని విస్మయము తోఁప ♦ బుద్ధిబలమునన్
గని లక్ష్మణు నిట్లనియెను;, ననుజా! [2]యింద్రారాతి సేజ్యుఁ ♦ డసురారి తిగన్. ౬౩
క ఘనమైన బ్రహ్మమంత్రం,బును మదిలో నాశ్రయించి ♦ పొంగుచు వాఁడీసే
నను గొట్టుచు భయదంబగు,ఘనసేవల గూల్చి వాఁడె ♦ నుధ్యనుగతులన్. ౬౩½
క. మవలన్ శరముల నొంచెడు;, ఘనబలుఁడై బ్రహ్మతనకుఁ ♦ గా నిల్చిన యా
పెను వరమున నాకాశం,బునఁ దనభయదాంగకంబుఁ ♦ బూనిక మెఱయన్.
చ. కనఁబడకుండఁ జేసి యది ♦ కారణమై తగ బాణమోక్షణం
బును గడుఁ జేయు నీదనుజ ♦ పుంగవు నెట్లనిఁ జంప శక్యమా ?
విను మతిమంత! యస్త్రమిది ♦ విశ్వములన్ మహనీయ సృష్టిరీ
తిని దగుదీని పుట్టుకకు ♦ దేవతయై మఱి హేతుభూతుఁడై. ౬౫½ 3250
క. నిరుపమవిభవుండగునా, సరసిజభవుమహిమ మెన్న ♦ శక్యముగా దె
త్తెరుణమునననుచుఁ దలఁచెద, వరమతినిం గలుగ కీవు ♦ బాణపతనమున్. ౬౬
తే. ఓర్చుకొనుము నాతోఁగూడి ♦ యుద్యమమున;
దనుజసత్తముఁ డీతఁడు ♦ ఘనశరతతి
నట్టె పరఁగించి దిక్కుల ♦ నఖిలములను
గప్పుచున్నాఁడు చూడుమా ♦ కపిబల మిది. ౬౭ 3253
[3]క. పతితాగ్ర్యశూరగణమై, క్షితి నెంతయు నలర; దితిఁడు ♦ చెలఁగుచు బవరం
బు తగం జేయక మనమి,ప్డు తెలివిలేక యనిచేయుఁ ♦ బూనక యిచటన్. ౬౭½
తే. హర్షరోషంబులను మాని ♦ యవనినిఁ బడి
మూర్ఛఁ గనియుంటఁ గని రణం ♦ బునను విజయ

1 సూర్యాననం జ్యోతిముఖమ్-అనిమూ. ఇంతకుముందున్న కేసరిం అనుపద మార్షమని వ్రాసిన వ్యాఖ్యానకర్త జ్యోతిముఖమనుచో నేమియు వ్రాయనందున నాశబ్దమట్లేయున్నదని యూహింపఁబడినది. జ్యోతిర్ముఖుఁ డనుట సామాన్యవిదితముగదా. 2 అసౌ పునర్లక్ష్మణ రాక్షసేంద్రో బ్రహ్మాస్త్ర మాశ్రిత్య సురేంద్రశత్రుః-అనిమూ. 3 ఏతచ్చ సర్వం పతితాగ్ర్యశూరం-అనిమూ.

లక్ష్మణుని గాంచి మదమున ♦ లంక కేగఁ
గలఁడు నిశ్చయ మిదియని ♦ పలికె నంత. ౬౮ 3254

క. అనుజన్ములు తచ్ఛరములు, తనువులఁ బీడింప నట్లె ♦ ధరఁ బడియుండం
గని దనుజేజ్యుఁడు హర్షం,బున నచ్చట సింహనాద♦మును గావించెన్. 3255

క. వనచరసేనను రాఘవు,లను దుఃఖము పాలుచేసి ♦ లఘుగతి దనుజేం
ద్రనియతపాలితయగులం,కను జేరెను సఫలితాత్మ♦కాంక్షుం డగుచున్. ౭౦

డెబ్బదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౭౪ - వ సర్గము.

హనుమంతుఁ డోషధిపర్వతముఁ దెచ్చుట. రామాదులు మూర్ఛఁ దేఱుట.

చ. హరిపతిసేన యంతయును ♦ నయ్యెనిఁ గీడ్వడియున్న రాము, సో
దరుఁ గని భీతి మూర్ఛలెను ♦ దర్శనయంబున జాంబవంతుఁ డా
సరసిజమిత్రపుత్రుఁడును ♦ శక్రునిపౌత్రుఁడు నీలుఁ డేమి యు
త్తరుణమునందుఁ జేయుటకుఁ ♦ దారు సమర్థులు గాక యుండఁగన్. ౧ 3257

చ. కని మతిమద్వరేణ్యుఁడయి ♦ క్రాలు విభీషణుఁ డాప్లవంగసే
నను భయవిహ్వలంబుఁ గని ♦ నైజములై యతులంబులైన చ
క్కనివచనంబులం బ్లవగ♦కాంతుల నూఱడిలంగఁ జేయుచున్;
వనచరులార! సాధ్వసముఁ ♦ బాయుఁడు రాముఁడు లక్ష్మణుండనిన్. ౨ 3258

సీ. శత్రుసాయకతతి♦క్షతులయి యవశులై ♦ నెఱఁగఁబడినారని ♦ చింతలఁ బడఁగఁ
దగిన కాలము గాదు ♦ దానికి నవకాశమే లేదదెట్లన ♦ నీమహీశ
తనయులు బ్రహ్మదే♦వునివాక్కు నిమ్మయి గౌరవింపఁగఁ బరుఁ ♦ డీసమున
వైచినశరములఁ ♦ బరిభవింపఁగఁ బడినట్లున్నవారు వే ♦ ఱరయ లేదు;

తే. బ్రహ్మ యాయింద్రవైరికిఁ ♦ బరమకరుణ, సఫలవేగము గల్గున♦స్త్రంబు దీని
నిచ్చె నీరాజపుత్రకు ♦ లీమహాస్త్ర,వరమునన్ గౌరవింపఁగ ♦ ధరణిఁ బడిరి. ౪

క. కనుకం దీనికి ఖేదం,బును బొందఁగ నేల? యనినిఁ ♦ బూనిక మతిమ
ద్ఘనుఁడగు వాయుతనూజుఁడు, వనజజునస్త్రమునఁ గల్గు ♦ భక్తిబలమునన్.

ఆ. ఒకముహూర్తకాల ♦ మొయ్యన బద్ధుఁడై
యుండి యవల ముక్తి ♦ నొంది, యవ్వి
భీషణోక్తులఁ దగ ♦ విని పల్కె నతనితోఁ;
బలముగలుగు నిక్క♦వులు రణమున. ౫ 3261

క. హతులైరింకెవరెవ్వరు, క్షితిఁబడియుం బ్రాణములను ♦ జెందినవారో
వెతకుచు నాశ్వాసింతము, దితిజాన్వయరత్నమ! యని ♦ తెలియఁ బలికినన్. ౬

క. [1]ఆరాత్రికాలంబున, వీరులు వారిద్ద ఱంత ♦ వెస నుల్కలఁ గొం
చారణభూమిని వెదకిరి, వారక వీరులగు కీశ ♦ భటులం బూన్కిన్. ౭ 3263

క. కరములు తొడలును దోఁకలు, చరణంబులు వ్రేళ్లు మెడలు ♦ శిరములుఁ దెగి న
త్తురు గాఱ [2]మూత్ర మొక్కట, వఱద న్స్రవియించ గిరుల ♦ వలెనందందున్.

సీ. పడియున్న వనచర ♦ పటలంబుచేతను భాసిల్లుచున్ దుస్సి ♦ పడిన శస్త్ర
ములచేత నిండి యా ♦ పొలికలను దగంగఁ గాంచి రాయిద్దఱు; ♦ కపివిభుండు
నంగదుండును, నీలుఁ ♦ డాశరభుండును గంధమాదన, గవా ♦ క్షు నలు లట్టి
యా వేగదర్శియు ♦ నాసుషేణుండు మైందుఁడు నావాలుకుఁడుద్వివి ♦ దుఁడును జ్యోతి

తే. ముఖుఁడు పనసుండు మఱికపి ♦ ముఖ్యులైన
యన్యవనచరులును జచ్చి ♦ నట్లె యవనిఁ
బడియుఁ గదలక యుండె న ♦ వుడు కనుఁగొని;
రంత బ్రహ్మకుఁ బ్రియుఁడైన ♦ మారుసుఁడు ౧౧ 3265

క. వనజజునస్త్రంబున నా, దినపంచమభాగమున న ♦ తిస్థిరబలులన్
వనచరుల నఱువదియు నేడును గోట్లను జంపె నెక్కు ♦ డుం గినుకమెయిన్.

చ. హనుమయు నావిభీషణుఁడు ♦ నట్లు భయంకరమై సముద్రమో
యనఁ దగు నాకపీంద్రబల ♦ మంతయు, సాయకపీడితంబునై
కనఁబడ జాంబవంతు వెద ♦ కంగను నాగిరి యుద్ధభూమిలో;
[3]వనచరవల్లభుండును స్వ ♦ భావముచేతనె వృద్ధుఁ డందునన్. ౧౩ 3267

తే జ్ఞానవృద్ధుండు సాయక ♦ శతనిపీడి
తాంగుఁడును నయి చల్లారి ♦ నట్టి యగ్ని
కరణి నుండంగ నావీరు ♦ ఘనుని జాంబ
వంతుఁ గాంచి విభీషణుఁ ♦ డెంతొ కూర్మి. ౧౪ 3268

క. పరిసరమున కేగి కపీ,శ్వర! దారుణబాణనిహతిఁ ♦ బ్రాణంబులు నీ
వరయం జెదరవుగా దే?, వరధిషణా! చెప్పవయ్య ♦ వాక్కులు లైనన్. ౧౫

క. అనిన విభీషణుపల్కుల, విని భల్లుకనాయకుండు ♦ విపులశ్రమముం
గని మాటలాడనూల్కొని;, దనుజేంద్రా! వీరవర్య! ♦ త్వద్గళరవమున్. ౧౬

క. విని నిన్నెఱిఁగితి భీకర, ఘనశరములఁ బీడితుండఁ ♦ గావున దృష్టిన్
నినుఁ జూడఁ జాలకున్నా;, నఘా! యేమహితునిఁ గని ♦ యంజన యొలమిన్.

క. అనిలుండును సత్పుత్రునిఁ, గనినారను ఖ్యాతిఁ గనిరొ ♦ కపితిలకుం డా
హనుమంతుఁడు ప్రాణములతో, మనియుండినవాఁడె కాదె? ♦ త్వాస్థలిననియెన్.

---

1 ఉల్కాహస్తౌ తదా రాత్రౌ-అనిమూ. ఇట నుల్కలనఁగాఁ గొఱవులు అనియర్థము.
2 ప్రసవద్భిః క్షతజం గాత్రైః-అనిమూ. ప్రస్రవద్భిః=మూత్రయద్భిః-అనివ్యాఖ్య 3 వనచరశబ్ద మీ
రామాయణమునఁ గపిభల్లూకవాచముగాఁ బ్రయోగింపఁబడినది

క. అనుజాంబవంతువాక్యం,బును వినుచు విభీషణుండు ♦ భూపతనయులన్
ఘనులైన రామలక్ష్మణు,లను నడుగక హనుమునేల ♦ లలి నడిగితివో?. ౧౯

తే. అనిలజునిపైనఁ జూపిన ♦ యంత సుప్రి
యము హరీశ్వరునందును ♦ నంగదునయి
రామునందును గాని దై♦త్యా! కనఁబడు
హైతి వేలొకొ?; యనిన న♦య్యృక్షపతియు. ౨౦ 3271

క. విని జాంబవంతుఁ డిట్లను;, దనుజవరేణ్య యింత యుంతఁ ♦ దమి వాయుతనూ
జుని నడిగినట్టి కారణ,మును దెల్పెద; హనుమ నేర♦ముఖ్యం బొకఁడే.

చ. తనువునఁ బ్రాణము ల్గలిగి ♦ ధాత్రిఁ జెలంగినఁ బక్కువారలీ
యని మొనఁ జచ్చినన్ విను భ♦యం బొకయింతయు లేదు ప్రాణముల్
తనువున నున్నయట్టులె; య♦శం బొకఁ డుజ్ఝితజీవితుండయే
మనమిటఁ బ్రాణముల్ గనియు ♦ క్ష్మాస్థలిఁ జచ్చినవారమే సుమీ!. ౨౨

తే. దనుజపుంగవ! నాయనా! ♦ యనిలునంశ
వాఁ డగుచు వీర్యమున నగ్ని♦సంటివాఁడు
నయి సమీరకుమారకుం♦డైన హనుమ
యనువులం దాల్చియుండిన ♦ నపుడు మాకు. ౨౩ 3277

క. కలుగు నిల జీవితాశయుఁ, బలు కిది సత్యం బటన్న ♦ వాయుకుమారుం
డెలమిని వృద్ధుండగుచుం, జెలఁగెడు నాజాంబవంతుఁ ♦ జేరి నియతిచేన్.

క. చరణంబులకున్ మ్రొక్కెను;, వరభల్లూకంబు జాంబ♦వంతుఁడు విలస
చ్ఛరవీడితేంద్రియుఁడున,య్యురమున నే హనుమననుచు♦నొగి మ్రొక్కంగన్.

క. విని తాను మరల జననం,బును జెందిన యట్లు తలఁచె ♦ బుద్ధిని; నంతన్
ఘనతేజుఁ డతఁడు హనుమం, గని యిట్లని పల్కెఁ బ్లవగ♦కాంతా! రమ్మా!.

చ. వనచరులం గృపామతిని ♦ బాగుగఁ గావుము; నీకుఁ దక్క నీ
వనచరపాళిఁ గానఁదగు ♦ బాహుపరాక్రము మున్న్యలందు లే
దనుపమశక్తి నీవు మఱి ♦ యందఱకుం బ్రియమిత్రుఁ డన్నపే
రు నియతి నీకె చెల్లు నిల ♦ రూఢిగ నాపలు కాలకింపుమా. ౨౬ 3281

సీ. త్వత్తుల్యుఁడే యిట్టి♦తఱిఁ బరాక్రమమును గనఁబఱుపందగుఁ ♦ గవులయందు
శౌర్యంబుఁ జూపంగఁ ♦ జాలినవాఁడు నాకగపడ లేదు; నీ♦హరిభటులకు
భల్లుకసేనకుఁ ♦ బ్రమదంబు గల్గింపు శరజాలపీడిత♦సర్వగాత్రు
లగు రాఘవులను నీ♦యదనునఁదగువిశల్యులను జేయుము; విను♦ మొగిఁబథంబు

తే. జలధిదాపున మీఁదుగాఁ ♦ జాలదూర
మరిగి హిమవంత మనునగ♦వరమునకును

జనవలయు; శత్రుసూదనా! ♦ చాలయెత్తు
గలిగి ఋషభాద్రి యొక్కఁ దండుఁ ♦ గనకమయము. ౨౯ 3282

క. కనఁబడుఁ గైలాసంబును, గనఁగను నవ్వానిఁ గాంచఁ ♦ గల వోవీరా!
వినుమా! గిరియుగ్మాంతర,మున నతులప్రభలదీప్త ♦ మునయి చెలఁగుచున్. ౩౦

[1] తే. ఎల్లయోషధులం గూడి ♦ యొసఁగు నోష
ధగిరి యటఁ జూడనగుఁ గపి ♦ శల్లజగిరి
శృంగమునఁ బుట్టి కాంతులఁ ♦ జెన్నుమీఱి
దశదిశల వెల్గఁజేయుచు ♦ యశమునఁ దగి ౩౧ 3284

క. కనఁబడు దివ్యౌషధు లో,యనఘా! నాల్గందు ననుచు ♦ ననియెన్ మఱియున్
విను మృతులం బ్రదికింపం,గను జేసెడుశక్తి గలిగి ♦ గ్రాలును గానన్. ౩౨ 3285

[2] క. మృతసంజీవిని యనఁగా, క్షితిఁ బేరుంగాంచె; మఱియు ♦ జీవించిన నె
వ్విశమునఁ దిరుగంగను నా,వితమున శల్యములఁ దీసి ♦ వేయును గానన్.

ఆ. అది విశల్యకరణి ♦ యనుపేరుఁ గాంచె; నవ్వలను జర్మ మొక్క ♦ భంగి నొకటి
గాఁగఁ గూర్చునద్ది ♦ కావున సంధాన,కరణి యనఁగఁ బేరుఁ ♦ గాంచె నొకఁడు.

తే. వ్రణజనితమైన యట్టి వై ♦ వర్ణ్య మెల్లఁ
బోవఁగాఁ జేయు నద్ది కా ♦ వునను క్షితిని
ననరు సావర్ణ్యకరణి, యా ♦ త్తనువు నెల్లఁ
గాంతి నమరను గల్గింపఁ ♦ గలది యదియె ౩౩ 3288

క. హనుమా! పవమానప్రియ, తనయా! యోషధుల నెల్లఁ ♦ దగ నేను వచిం
చినవానిఁ దీసికొని చ,య్యన రావలయున్ గపీంద్రు ♦ లార్తులు గానన్.

తే. వారికూటఁ గల్గింపవ ♦ లయుఁ బ్రాణ
దానమును జేసి; యనెడు నా ♦ తని పలుకుల
హరిలలాముడు హనుమంతుఁ ♦ డాలకించి
సలిలపూరములను మహా ♦ జలధికరణి. ౩౪ 3290

క. బలముల యాధిక్యమునన్, జెలఁగె; మహావీరుఁడును ప్ర ♦ సిద్ధిని ధరలో
విలసిల్లు హనుమ యప్పుడె, సులలితగతి నాత్రికూట ♦ శుభగిరిపై కెన్. ౩౫

[3] ఆ. అట్టి దుమికి పర్వ ♦ తాగ్ర్యంబుఁ బీడించు,చును ద్వితీయగిరివ ♦ లెన కనంగఁ
బడియెఁ; బర్వతమది ♦ పావనిపదఘాత,ములకుఁ గలఁగె, మఱియు ♦ భూమిధరము.

క. కరము నిపీడిత మౌటన్, బరిభగ్నాంగమయి నిల్వఁ ♦ బడఁ జాలక తా

1 సర్వౌషధియుతం వీర ద్రక్ష్యస్యోషధిపర్వతమ్-అనియూ. 2 మృతసంజీవినీం చైవ విశల్యకరణీ మపి, సావర్ణ్యకరణీం చైవ సంధానకరణీంతథా-అనియూ. ఈశబ్దములకు వ్యుత్పత్త్యర్థములు వ్యాఖ్యానానుసారమే తెనుఁగునఁ జేర్పఁబడినవి 3 పీడయన్ పర్వతోత్తమమ్-అనియూ.

నరయఁగ నశక్తిమంతుని, శరణిం బరికింప నయ్యెఁ ♦ గడు దీనముగన్.

[1]క. హనుమత్పదపీడితమౌ, ఘనగిరిఁ గలభూరుహములు ♦ కపివరువేగం
బున నిప్పుగల్గ మండెను;, ననూనశృంగములు రాలె ♦ నణువులపగిదిన్.

ఆ. అట్లు పీడితాంగ♦మయి భగ్నతరుశిలా
తలమునగుచు వడఁకు ♦ ధరణిధరము
నందు యుద్ధమప్పు♦డగుచుంటఁ గపులందు
నిలువఁ జాలరైరి ♦ నిశ్చలముగ. ౪౦ 3296

క. హరిపతి యురవడి లంకా,పుర మారాతిరిని జూడ ♦ భూరిద్వారం
బు రయమునం జలియింపన్, గురుగృహగోపురము లట్టి ♦ కూలిపడంగన్.

తే. తాను నృత్యముచేయుచం♦దమున నుండెఁ;
బర్వతాకృతిఁ దగియున్న ♦ పవనతనయుఁ
డద్రి నవ్విధిఁ బీడించి ♦ యుద్ధియుతము
గా ధరిత్రిని జలనంబుఁ ♦ గనఁగఁ జేసె. ౪౧ 3297

చ. అనిలజుఁ డంత నాశిఖరి ♦ నప్పుడె పీడి సుమేరుమందరా
ఖ్యనిఖిలలోకవిస్తృతిని ♦ నందిన కొండలకున్ సమానమై
వినుతిని గన్న వృక్షములు ♦ వింతలుగా బహుభంగులం దగం
గ నెసఁగు నిర్ఝరంబుల వి♦కాసిసరోరుహహల్లకంబులన్. ౪౨ 3298

తే. మఱియు లతలను రుచిరమై ♦ మహితవిభవ
యుక్తమై దేవగంధర్వ♦యుక్త మగుచు
షష్టియోజనమితసువి♦శాల మగుచు
మునులు విద్యాధరులు దేవ♦వనిత లెలమి. ౪౩ 3299

క. తను సేవింపఁగ నొప్పుచు, ననయము నానామృగవ్ర♦జాన్వితమై యొ
ప్పిన పెనుకందరములచే,తను శోభిలుచున్న [2]మలయ♦ధరణీధరమున్.

తే. జలదసంకాశతనుఁడైన ♦ శ్వసనపుత్త్రుఁ
డందుఁ గల్గిన గంధర్వ♦యక్షకిన్న
రులను నాకులపెట్టుచు ♦ నెలమిఁ దనువుఁ
బెంచె, నంతటఁ బదములఁ ♦ బెను శిఖరిని. ౪౫ 3301

క. బలమునఁ ద్రొక్కుచు మఱి యూ,జ్జ్వలతరబడబాముఖంబు ♦ సనుత గలుగునో
రలరుచుఁ దెఱచి మహోదధి,జుల భయపెట్టుటకుఁ బోలె ♦ శుంభత్స్వనమున్.

సీ. నిగుడించెలంకయం♦దుఁ గల రాక్షసులెల్ల నద్భుతంబుగ నట్టు♦లార్చుహనుమ
నినదంబువిని భయం♦బున నించుకేనియుఁ గదలంగ లేరైరి ♦ కడఁగి యంత

---

1 తస్య పేతు ర్నగా భూమౌ హరివేగా చ్చ జజ్వలుః-అనిమూ. 2 మలయపర్వతమునఁగా లంకామలయపర్వతమనియే వ్యాఖ్యాతలు వ్రాసిరి.

భయదవిక్రముఁడైన ♦ వైరిహంత యతండు భక్తిరాఘవునకుఁ ♦ బ్రణతులిడుచు
నతనికిఁగా నొప్ప ♦ దగుకార్యమును జేయఁగాఁ బూనెఁ; జండవే ♦ గమున నొప్పు

తే. నతఁడు ఫణికల్పమౌ వాల ♦ మంత నెత్తి
యెగురఁ బృష్ఠము వంచి, య ♦ హీనశక్తి
గలుగఁ జెవులు ముడించి వ ♦ క్త్రంబు బడబ
ముఖమువలె విస్తృతిని జేసి ♦ ముదమునఁ దగ. ౪౮ 3308

క. తనమది రాముని నిడుకొని, యనుపమబల మలర నెగిరె ♦ నంబరమున; కా
హనుమ కరసక్థివేగం,బున నూడిన తరుగణములు ♦ భూధరశిలలున్. ౪౯

క. గిరి నిరతమున్న ప్రాకృత, హరులును వాయుజునితోడ ♦ నతిజవమున ని
ర్భరరీతిఁ జిన్నఁగాఁ బడి, వరుసగ వేగంబు తగ్గఁ ♦ బడిరి జలములన్. ౫౦

చ. గరుడసమానవీర్యుఁ డగు ♦ గాలికుమారుఁడు భోగిభోగమ
ట్లరయఁగ నొప్పుబాహువుల ♦ నప్పుడు సాఁచి దిశాతతిం గడుం
గరముల నాక్రమించునటు ♦ గన్గొనఁగాఁ దగి మేరునామభూ
ధరవరమున్న దిక్కునను ♦ దద్దయుఁ గ్రాలు హిమాద్రికిం జనెన్. ౫౧ 3306

క. తనజవమునకుం గలఁగుచుఁ, బెనుభంగము లట్టి యెగుర ♦ వివిధసలిలజం
తునిచయము చలన మొందం, గనుఁ బట్టుమహాంబురాశిఁ ♦ గనుచు నతండున్.

క. హరికరవిముక్తచక్రము, కరణిని వేగంబ చనియె; ♦ గాదిలితం ద్రిన్
గరము జనంబును బోలిన, హరివీరుఁడు భూధరముల ♦ ననవీజములన్. ౫౩

క. సరసుల నదులఁ దటాకో, త్కరమును వరనగరముల ని ♦ తాంతజనమనో
హరజనపదములఁ గాంచుచు, నరిగెను; బితృతుల్యవిక్ర ♦ మాఢ్యుఁడు మఱియున్.

తే. అభ్రపథ మాశ్రయించి వీ ♦ రావతంసుఁ
డగుట విగతశ్రముండయి ♦ యతిజవమున
నరిగె; మారుతి పవమాను ♦ నట్టి వేగ
మాశ్రయించి మహాత్ము కా ♦ ర్యంబుఁ దీర్ప. ౫౪ 3310

క. నినదంబున దిగ్వితతిని, ఘనశబ్దమయంబుగాఁ గఁ ♦ గపిశార్దూలుం
డొనరించుచుఁ బోయెను; నా,యనిలజుఁ డాజాంబవంతుఁ ♦ డాడినరీతిన్. ౫౫

క. మనమున నెంచుచు లక్ష్యం,బును దాఁటకయుండ వేగ ♦ మున శ్వాసనుండై
చనుచున్ దోడనె హిమగిరిఁ, గనియెన్; బ్రస్రవణనికర ♦ కలితం బగుచున్.

సీ. బహుకందరంబుల ♦ బరిఢవిల్లుచు నిర్ఝరాదుల నెసఁగుచు ♦ నమలమగుచు
శ్వేతాభ్రచయహారి ♦ శిఖరాళితోఁ దగి వివిధభూరుహముల ♦ వింతగఁ దగి,
పర్వతోత్తమమయి ♦ భాసిల్లు తుహినాద్రి నొందెను; మిక్కిలి ♦ యున్నతంబు
లై భయంకరములై ♦ యలరు నుత్తమశృంగములతోడ నొప్పుని ♦ స్తులనగంబుఁ
ఆ. జేరి యందు దివిజ ♦ సిద్ధమునీంద్రసే,వితములగుచుఁ బావ ♦ నతరములయి

యలరు గొప్ప యాశ్ర◆మావళిఁ గాంచెను;, [1]బ్రహ్మకోశపదము ◆ రజతగిరిని.
క. హరిహయతపఃపదంబును, హరుఁడు విలాసంబుగాఁ జెలఁగు ◆ నాశుగమోక్షం
బరసి యొనర్చిన పదమును, సురలుహయగ్రీవుఁ గొలుచు ◆ చోటును మఱియున్.
తే. బ్రహ్మశిరమును, విశ్ర మా◆ర్థముగ నిలిచి
యున్న మాసాదులయిన సూ◆ర్యనిభటులను;
బ్రహ్మ వజ్రికి మున్నందు ◆ వజ్రమిచ్చె
దాని, వైశ్రవణపదంబు ◆ భానుదీప్తి. ౫౯ 3315
క. మును ఛాయాప్రీతికినై, వనజప్రియు వేఁడి తగ్గ ◆ వరమతి నూహిం
చిన విశ్వకర్మ యాసూ,ర్యుని సానంబట్టఁ గట్టి◆నొప్పెడుతావున్. ౬౦ 3316
క. సురలెల్ల బ్రహ్మదేవునిఁ, బరికింపఁగ నుచితరీతి ◆ భాసిల్ల మునీ
శ్వరు లేర్పఱిచిన చోటును;, హరకార్ముకమందు పదము ◆ నాతఁడు గనియెన్.
[2]క. ధరనుండి యధోలోకముఁ, బరికింపఁగఁ బోవు నావి◆వరమును మఱియున్;
నిరుపమకైలాసమహీ, ధరహిమవచ్ఛిలల బుషభ◆ధరణీధరమున్. ౬౧ 3318
తే. మేరునామకకాంచన◆ధారణీధ
రమును, రాత్రుల భాసిల్లు ◆ నమలతృణవి
తానముల వెల్గు జ్యోతులఁ ◆ దనరుచున్న
యోషధులు పెక్కులున్న యా◆యుత్తమగిరి. ౬౧ 3319
క. కని వాయుపుత్త్రుఁ డచ్చట, ననలప్రభలం జెలంగు ◆ నటు లోషధులన్
దనరారు తద్గిరీంద్రం,బును గని యాశ్చర్య మెంతొ ◆ పొందుచుఁ బిదపన్.
క. తిరుగుచు నెల్లెడల నతం, డరసె మహౌషధుల; శ్వసను◆నాత్మజుఁడు కపీ
శ్వరుఁ డెన్నో యోజనంబులు, త్వరపడి దివ్యౌషధులను ◆ భాసిలుగిరినిన్.
ఆ. కలయఁ దిరిగి వెదకె; ◆ క్ష్మాధరవర్యమ్ము, నందుఁ దనరి దివ్య◆మైన లతల
వితతి తము గ్రహింప◆ వెదకంగ వచ్చెనీ, హనుమయంచు నెఱిఁగి ◆ యతులమహిమ.
క. కనఁబడకయుండె నతనికి, హనుమయు నట్లువ్వియుంట ◆ కాత్మను గోపం
బును బొంది యద్ది దుర్భర, మనఁ దగుటన్ మిగుల నార్చి ◆ యనలాక్షుండై.
చ. ధరణిధరంబుతోఁ బలికెఁ ◆ దద్దయు నాదము పొల్చుచుండ; నో
ధరణిధరేంద్రమా! రఘువ◆తంసుని పైనను నీకునుం గృపా
దరములు లేకయున్నవి గ◆దా యిదె నీదగు భావమేని నా
కరబల మూని నిన్ బెఱికి ◆ క్ష్మాస్థలిఁ జల్లెదఁ జూడు మా ననున్. ౬౬ 3324

1 స బ్రహ్మకోశం రజతాలయం చ-అనిమూ. బ్రహ్మకోశమును నాశ్రమును. 2 కైలాస
మగ్ర్యం హిమవచ్ఛిలాంచ-అనిమూ. హిమవచ్ఛిలానామ కైలాసపార్శ్వస్థ కశ్చిచ్ఛిలావిశేషః-అని
వ్యాఖ్య.

చ అని యతఁ డంత భూమిరుహ♦హ స్తిగణాన్వితమై సకాంచనం
బును నయి వేలధాతువులు ♦ పొల్పుచునుండఁగ నుల్లసల్లతా
ఘనఘృణియు క్తసానువయి ♦ క్రాలుధరాధరకూటముం గరం
బున గ్రహియించి తచ్ఛిఖర♦ముల్ గను నల్పము లాకులంపడఁ. ౬౭½

తే. వేగముగఁ బెల్లగించె; నా♦వీరుఁ డమరు
లసురవరులును లోకంబు ♦ లట్టె భీతి
నందఁగాఁ బెల్లగించి యా♦యద్రినిట్టు
లంబరంబున కెగసి బ♦లాధికుఁడయి. ౬౮ 3326

క. గరుడోగ్ర వేగుఁడై యం,బరమున వేగంబ చన న♦భస్థ్సదివిజు లా
వరమునఁ దనుఁ బొగడంగా, నరిగె; మరుత్సుతుఁడు భాస్క♦రాభుండగుచున్.

ఉ. భానుసమానకాంతిగల ♦ పర్వతకూటము సంగ్రహించి పెం
పూని నభంబుపై కెగసి ♦ యుగ్రమయూఖుని సన్నిధానముం
దాను ద్వితీయభానుఁడన ♦ నాతఁడు చక్క వెలింగె; నమ్మరు
త్సూనుఁడు క్ష్మాధరేంద్రమన ♦ శోభిలుచున్ గిరి నట్టె చేతిలోన్. ౬౯½

క. ధరియించి వేయి యంచులఁ, గరము విరాజిల్లి యనలు♦కాంతులఁ దగి భీ
కరమైనచక్రమును జే, ధరియించిన విష్ణు వట్లు ♦ తద్దయు వెలిఁగెన్. ౭౦½

చ. హనుమకరంబునం జెలఁగు ♦ నాగిరినుండు మహౌషధీసువా
సనకు స్వకీయదేహములు ♦ చయ్యనఁ బ్రాణయుతంబులౌట న
వ్వనచరు లాతనిం గనుచు ♦ బాగుగ నార్చిరి వారిఁ గాంచి యా
హనుమయుఁ గార్యసిద్ధి తగ ♦ నంచును బిట్టుగ నార్చె నీవిధిన్. ౭౧ 3330

క. వారల భయదవరంబుల, నారసి లంకాపురస్థు♦లగు రక్కసులున్
ఘోరతరంబుగ నార్చిరి;, మారుతి బల మలరుచుండ ♦ క్ష్మాధరపతిపై. ౭౧½

క. వనచరసేనామధ్యము,మున వ్రాలి యటం జెలంగు ♦ ముఖ్యకపుల కొ
య్యన వంచి యుత్తమాంగం,బును మ్రొక్కి విభీషణునిని♦మోదం బలరన్.

ఆ. కౌఁగిలించుకొనియె; ♦ క్ష్మాపతితనయు లా, రామలక్ష్మణులు వి♦రాజమాన
ములగునోషధుల ద♦గు లలితగంధంబు, ఘ్రాణరంధ్రములఁ ద♦గంగ నెక్క.

ఆ. వెస విశల్యులైరి ♦ వీరవానరు లెల్ల, వానిగంధమునకు ♦ మేను లెల్లఁ
జక్క నమర లేచి ♦ యుక్కునఁ బొదలిరి;, యంతకుమును నిహతు♦లైన కపులు.

సీ. దివ్యౌషధులదగు ♦ భవ్యగంధము సోఁక సంజీవనికిఁ గల ♦ శక్తివలన
క్షణమున లేచి వి♦శల్యకరణివలనను విశల్యాంగులై ♦ ఘనతనొప్ప
సంధానకరణిచే ♦ శక్తిని విరుజులై సావర్ణ్యకరణి ప్ర♦శస్తమహిమ
వలన నారాతిరి ♦ లలితనిద్రను బొందువారు లేచినయట్లు ♦ వఱలుచుండి;

ఆ. రక్లి దనుజులెల్ల ♦ నపుడేల బ్రదుకక
యుండిరనిన? లంక ♦ నున్న దనుజు
లెపుడు కపులతోడ ♦ నేచి యనిం జేయఁ
బూని రదియె మొదలు♦గా నిరతము. ౭౫॥ 3335

క. అనిఁ జచ్చినవారల సం,ఖ్యను నూరు లెఱుఁగకయె యుండ ♦ నా రావణునా
జ్ఞను గపులచేతఁ జచ్చిన, దనుజులన్ వైచి రయ్యు♦దధి నపు డపుడే.

క. అనిలజుఁ డుదగ్ర వీర్యుఁడు, ఘనజవమున నోషధిగిరి♦కడఁకం దుహినా
ద్రిని జేర్చి మరల శ్రీరా,మునితోడం గలిసికొనియె ♦ ముందటిరీతిన్. ౭౭॥

డెబ్బదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౭౫ - వ సర్గము.

కోఁతులు లంకను గాల్చుట, తుములయుద్ధము.

క. గురుతేజుఁడు సుగ్రీవుఁడు, పరికించి ప్రయోజనంబు ♦ భంగిని భూమీ
శ్వరున కది విన్నవించుచు, మరుత్సుతుంజూచి యనియె ♦ మంజులభణితిన్.

క. విను రావణుండు కలనున, ననుజుండౌ కుంభకర్ణుఁ ♦ డాతనితనయుల్
వనచరహతులౌటను నా,త్మను నుత్సాహంబుఁ దక్కి ♦ తత్తఱపడుచున్. ౧॥

ఆ. ఉన్నవాఁడు గనుక ♦ యుద్ధంబు నొసఁగఁడు
పురము వెడలివచ్చి; ♦ హరులయందు
గురుబలాఢ్యు లెవరొ ♦ పరమజవంబున
నరుగు వార లెవరొ ♦ యాప్లవగులు. ౨॥ 3340

క. [హరితుల్యులౌట దనుజే,శ్వరునావాసంబుఁ గాల్పు] ♦ సాలముపైకిన్
గర మెగసి కొఱవిగములం, గరముల ధరియించి మించు♦కడఁకలఁ బురిలోన్.

క. చొరఁబడుదురుగా కనియెన్;, ఖరకరుఁ డస్తాద్రిఁ జేరి ♦ గాఢముఁ గడుభీ
కరమై యానిశి తోలిజా, మరయఁగఁ గన్పట్టుచుండ ♦ నాహరివీరుల్. ౩॥

క. కరములఁ గొఱవులఁ గైకొని, యరిగిరి లంకాభిముఖులు♦నై; యంతట వా
నరబలము లుల్కలను స,త్వరముగఁ గేలన్ ధరించి ♦ వచ్చి తఱుమఁగన్.

తే. నలుదెసలనుండి ప్లవగవీ♦రులు తఱిమిన
గుల్మములనుండి నగరంబుఁ ♦ గోర్కిఁ గాచు
చున్న యారక్కసులు పాఱి ♦ రొక్కరీతి;
నంత నవ్వానరులు రాజ♦నాజ్ఞఁ దలఁచి. ౫॥ 3344

సీ. పురకవాటంబులఁ ♦ బురవీథులందును నట్టిళ్ల వివిధచ♦ర్యలను మఱియుఁ
బ్రాసాదములయందు ♦ వహ్నిని బెట్టిరి; వేనవేలుగ నిండ్ల ♦ వీతిహోత్రు

నంటించి దహియించి;♦రంతటఁ గొండలవంటి సౌధంబులు ♦ వరుసఁ గాలి
యిలఁ గూలె; వానియం ♦ దెసఁగెడు నగరువు సరసమై తగుహరి♦చందనంబు
తే. దగ్ధమయ్యెను; మంచిము♦త్యములు మఱియు
నితరమణులును వజ్రంబు ♦ లతులకాంతి
నలరుపగడంబులును శుభ్ర♦ములగు పట్టు
వస్త్రములును గౌశేయముల్ ♦ వరుసఁగాలె. ౮½ 3345

ఆ. గొఱ్ఱెరోమములను ♦ గోవులమేపాది, జంతురోమములను ♦ సరసగతుల
నల్లియున్న కంబ♦ళాదులు కాంచన, భూషణములు శస్త్ర♦పుంజములును. ౯

క. తురగాలంకారంబులు, కరికంఠవిభూషణములు ♦ కశ్యాఖులు, సుం
దరరథభూషణములు భీ,కరభటకవచాళి, వాజి♦కరివర్మములున్. ౧౦ 3347

క. ధనువులు ఖడ్గంబులు శిం,జినులును శక్త్యంకుశములు ♦ చిత్రములయి భీ
తినిగూర్చు తోమరంబులు, ననుపమరోమాంచితంబు♦లగు కంబళులున్. ౧౧

క. చామరములు పులిచర్మము, లామూడ్యం జారుతరము♦లై కస్తూర్యా
ద్దామసుగంధద్రవ్యము, లామంటలఁ గాల్పఁబడియె ♦ నత్తరుణమునన్. ౧౧½

క. పురమున ముక్తామణిసుం, దరసౌధము లుజ్జ్వలాస్త్ర♦తతి యెల్లెడ భీ
కరరీతిఁ గాల్చె ననలుఁడు;, తరుణంబున నపుడు పురవ♦తంసమునందున్. ౧౨½

సీ. స్వస్తికాదికభేద♦నరణులను గృహస్థు లగు రాక్షసులకుఁగా ♦ నమరుపఁబడి
నట్టి గృహంబుల ♦ నన్నిటినిం గాల్చె నగ్ని; యప్పుడు లంక♦యందు హేమ
చిత్రతనుత్రాణ♦మాత్రధారులు, పుష్పహారో త్తమాంబర♦ధారులల్లె
మద్యపానచలాక్ష♦మండితులగువారు, మదవిహ్వలచరులు, ♦ మత్తువలనఁ

ఆ. బ్రియలయంబరములఁ ♦ బ్రియమునఁ గేలఁ ధ,రించి రతినిఁగోర ♦ నెంచువారు;
వైరులందుఁ గోప♦భరమూనువారు గ,దాళిశూలఖడ్గ♦హస్తులు మఱి. ౧౪½

క. పలలంబులఁ దినుచుఁ బయఃపు,స్సులఁ ద్రావుచు లలితములుగ ♦ శోభిలుశయనం
బులఁ బ్రియులతోడ శయనిం,చి లలిన్ నిద్రించువారు ♦ చెచ్చెఱ భీతిన్. ౧౬

చ. తనయులఁ దీసికొంచు వగఁ ♦ దద్దయు వేగమ నాల్గుతట్లకుం
జనియెడు వారునై యిటుల ♦ సంకులరీతిగ లంకలోపలం
దనరు నిశాటలక్షలను ♦ దారుణవహ్ని దహించి వారికొ
ప్పునఁ దగి మాటిమాటికిని ♦ బొబ్బెను మంటల మిన్నుఁదాఁకుచున్. ౧౭½

సీ. ధనయుతంబులు మహా♦ధననిర్మితంబులు గంభీరతల్పసం♦కలితములును
జారుతరంబులు ♦ శాతకుంభవినిర్మితములు చంద్రాకృతిఁ ♦ దనరునవియు
నర్ధచంద్రాకృతి ♦ నమరుపఁబడియున్న యవియుఁ బై మేడల ♦ నతిశయోన్న
తిని మించునవియు, ర♦త్ననిచయచిత్రితవాతాయనంబుల ♦ భాసమాన
శయ్యాసనంబులఁ ♦ జారుతరంబులై విలసిల్లునవియును ♦ విమలమణిఖ

ఆ. చితములును బ్రవాళ♦వితతములునునయి, చెలఁగి తీవ్రరశ్మిఁ ♦ జేరఁ బొరిగి
క్రౌంచపంక్తిగణముల ♦ నంచితవీణల, భూషణాళి నినద♦ముల నెసంగి ౨౦ 3354

క. గిరివలె నొప్పెడు సౌధో,త్కరముల దహియించె నగ్ని; ♦ దహనయుతిని భీ
కరగతి నుండెడు లంకా, పురతోరణములు శిఖాభి♦భూతము లగుచున్. ౨౧

ఆ. వృష్టికాలమందు ♦ విద్యుద్యుతాంబుద, ములవిధంబు దోఁప ♦ వెలిఁగె; నంత
నగ్నిచుట్టుకొనఁగ ♦ నాగృహంబులు వజ్ర, వజ్రహతగిరులటు ♦ వసుధఁగూలె.

చ మనముల హాయిఁ గూర్చెడు వి♦మానములందుఁ బరుండి నిద్రఁగాం
చు నెలఁతమిన్న లగ్ని యటు♦సోఁకఁ దనూలత నెల్లతావులన్
దనరువిభూషణంబులను ♦ దారు తటాలునఁ బాఱవైచి యా
ర్తనినదముల్ ఘటించిరి క♦రంబు కృపం గలిగించునట్లుగన్. ౨౩½ 3357

తే. అగ్నిఁ గాలువిమానంబు ♦ లవి త్రియామ
లందు దివ్యౌషధివనంబు ♦ లట్టి వెలుఁగఁ
గానఁగాఁబడు తుహినశి♦ఖరిశిఖరము
కరణి దవ్వులకుం గడుఁ ♦ గానఁ బడియె. ౨౪½ 3358

క. పురిఁ గాలెడు హర్మ్యాగ్రము, లురుదహనార్చులను గూడి♦యుండఁ బలాశో
త్కరములు పూచినరీతిగ, నరుణప్రభలలరఁ జూడ♦నయ్యె నరుదుగన్. ౨౫½

క. కరితురగంబుల కట్లను, దవ్వరగా రక్షకులు త్రెంచి ♦ వానివిడువఁగాఁ
బరుగెత్త నవ్వి యుత్తటిఁ, బుర మయ్యెడి ప్రళయకాల♦మునఁ గన్గొనఁగన్.

తే. అలలయురవడిఁ దడఁబడు ♦ నట్టిగ్రాహ
ములఁ గలంగు మహాంబుధి♦వలెఁ జెలంగె;
కట్టు విడువంగఁ బడి భీతి ♦ నట్టె పాఱు
నశ్వమును గని దంతియు ♦ నటుపరుగిడె. ౨౭ 3361

క. తురగము భీతింబాఱెడు, కరిఁ గని తానార్తినొంది ♦ కడువడిఁ బాఱెన్;
బుర మద్ది కాలుచుండఁగ, నరుణములుగ దానిఛాయ ♦ లబ్ధిఁ బడంగన్.

క. జలరాశి యప్పుడెట్టని, జలములతోఁ గూడియున్న ♦ సాగరముక్రియం
జెలఁగె ముహూర్తం బట్లు క,పులు లంకకు నగ్నిఁ బెట్టి ♦ పొగలెగయింపన్.

తే. అమ్మహాపురి యాలోక♦మందుఁ గలుగు
ఘోరమౌ ప్రళయంబునఁ ♦ గుంభిని కడుఁ
గాలుచున్నట్లు కన్పడె; ♦ గడఁగి పొగలు
నలుదెసలయందు వ్యాపింప ♦ జ్వాలనుఁడేచి. ౩౦ 3364

క. తనశిఖలం గాల్పఁగ హా, యని యార్చెడు రాక్షసాంగ ♦ నార్తరవమ్ముల్
వినఁబడియె నప్డు దశయో, జనదూరమ్మునకు మిగుల ♦ సాధ్వసరీతిన్. ౩౦½

చ. దనుజులు కొంద ఱయ్యనలు♦దారుణరోచుల దేహమున్ జవం
బున దహియింపఁగాఁ బడఁగఁ ♦ బూర్వరమం దవు డుండఁ జాల కొ
య్యన వెలికేగు దేర సహ♦రాతురులై కపు లట్టి వారిమా
ర్కొని యదలించి; రత్తఱిని ♦ గోఁతులభీకరనాదముల్ కడున్. ౩౧౪ 3366

క. దనుజుల యార్తధ్వనులును, వననిధి దశదిక్కులను న♦వనినిం బ్రతిని
స్వనము గలుగంగ నిండెను;, జనపతిసుతులైన రామ♦సౌమిత్రు లటన్.

క ఇరువురు విశల్యులై యా,శరబాధలఁ బాసి మదుల ♦ సంభ్రాంతులు గా
క రయమున నుత్తములగు, శరాసనము లందుకొనిరి ♦ శౌర్యము పొంగన్

ఉ. అంతట రాముఁ డుత్తమశ♦రాసనముం గొని నారి మ్రోగున
ట్లెంతయు శక్తిఁ జేయ దను♦జేశ్వరులకున్ భయమద్ది కల్గఁగాఁ
బంతము మీఱఁ జేయుచు న♦వార్యముగాఁ జెలరేఁగె; నంత భూ
కాంతుఁడు చాలఁ గోపమున ♦ గాఢగుణంబును మ్రోగఁ జేయుచున్. ౩౫

క. పురహరుఁడు వేదమయమా, శరాసనము మ్రోగఁ జేయు♦చందమునఁ దగెన్;
హరికోలాహలరవమును, గురుదనుజుల యార్తరవముఁ ♦ గుంభినిఁ బర్వెన్.

ఉ. వాని నడంచి మించి రఘు♦వర్యుని జ్యాధ్వనియే వినంబడెన్;
వానరు లేచి చేసెడు ర♦వంబును రాక్షసభీతినాదముల్
మానవనాథుజ్యారవము ♦ మానుగ మూఁడివి దిగ్వ్రజంబునం
దూని చెలంగె; నత్తఱిని ♦ నుద్ధతి రాముఁడు శత్రుభీముఁడై. ౩౭౪ 3371

క. ధనువును మ్రోయించుచు వై,చిన బాణము లట్టె రజత♦శిఖరము రీతిం
గనుపట్టు పురద్వారం,బును జూర్ణముచేసి కూల్చెఁ ♦ బుడమిం బడఁగన్.

సీ. దానవేంద్రులును వి♦మానంబులందును సద్మంబులను రాము♦శరగణంబు
పడుటయు కన్గొని ♦ పరమసంగరమున కనువగు యత్నంబు♦లను నొనర్చి;
రట్లు లారాక్షసు ♦ లనికి సన్నాహముల్ చేయుచు భీకర♦సింహనాద
ములు చేయుచుండ ని♦మ్ముల రాత్రియదికాళరాత్రిచందమ్మున ♦ రాజిలె; నవు

తే. డామహాత్ముఁడు సుగ్రీవుఁ ♦ డాకపీంద్రు
లను గనుంగొని మీరలు ♦ దనుజవర్యు
నంతిపురమున కాసన్న♦మైన మధ్య
కక్ష్యకగు ద్వారమును జేరి ♦ కడిమి మెఱయ. ౪౧౪ 3373

క. అని యొనరింపుఁడు మీలో, వనచరుఁ డెందెందునున్న♦వాఁడై నను నా
జ్ఞను దీని మీఱునో యా,తని శాసనదూషకునిగఁ ♦ దలఁచి తటుకున్.

తే ఒక్క యొగురునఁ బట్టి మీ ♦ రుక్కడంగఁ
జంపవలయుఁ జుఁడీ! యని ♦ శాసనంబుఁ

జేసె; మండెడునుల్కలఁ ♦ జేత నూని
యాహరిశగణంబు ద్వా♦రాంగణమున. ౮౩ 3375

క. నిలువం బడఁగాఁ గన్గొని, వలలాశనవిభుఁడు క్రోధ♦పరవశుఁడయ్యెన్;
గలఁగినమదితో నంగం,బుల నాతఁడు విఱుచుకొనుచు ♦ బోరున నడరెన్.

తే. దిక్కు లెల్లను గలఁగె, భీ♦తిని జనింపఁ
జేయు రుద్రుని యవయవ♦జృంభితోగ్ర
రోషమెల్లఁ జెలంగుచు ♦ రూపమొంది
నట్లు రావణుఁ డగపడె ♦ నయ్యెడనున. ౮౫ 3377

క. అనుజుఁడగు కుంభకర్ణుని, తనయులను నికుంభకుంభ♦దనుజేంద్రులఁ బె
క్కు నిశాచరులం గూరిచి, చనుఁడని యనికంపెఁ బ్లవగ♦సమితిం జంపన్.

తే. కడఁగి యూపాక్షశోణితా♦క్షప్రజంఘ
కంపనులు వారితోఁగూడి ♦ కపులపైకి
నరిగి; రారావణుఁడు మహా♦త్తరబలులగు
వారినందఱఁ జూచుచుఁ ♦ బలికె నిట్లు. ౮౭ 3379

క. ఇటనుండి వెడలునపుడే, పటుసింహరవంబు లొప్పఁ ♦ బ్లవగము లదరం
దటుకునఁ గదలుఁడు విజయం,బటఁ దప్పక గొనుఁ డటంచు ♦ నాజ్ఞాపించెన్.

చ. అని యతఁ డాజ్ఞచేయుటయు ♦ నాదనుజుల్ జ్వలితాయుధంబులం
గొని పలుమాఱు లుద్ధతిని ♦ గోయని యార్చుచు లంకనుండి వే
చనిరి; ప్లవంగకాంతులను ♦ జక్కని యుల్కలరోచులన్ మహా
దనుజకలాపకాంతులను ♦ దద్భటమధ్యగతాంబరంబు నా
య్యన వెలుఁగంగ నాతమసు ♦ లన్నియు జీర్ణము లయ్యె నయ్యెడన్.

తే. అప్పు డుదయించినట్టి తా♦రాధిపరుచి
యు, నుడుకాంతియు, నుభయసై♦న్యోరుభూష
ణముల తేజంబు లభ్రప♦థము వెలుంగఁ
జేసె; నయ్యెడ వెలుఁగు శ♦శిరుచిగముల ౯౦ 3382

క. జ్వలియించుగేహముల కాం,తుల భూషణవితతరుచుల♦నున్ వానరసే
నలు దానవసేనలు ను,జ్జ్వలకాంతుల నెల్లయెడల ♦ వఱలెను మిగులన్.

తే. పైకి జ్వాలలు వ్యాపింప ♦ భయదరీతి
మండుగృహముల కాంతు లు♦ద్దండభంగ
చలితసాగరమునను ర♦సాతలంబు
దనుక వ్యాపింప వెలసె నెం♦తయు జలనిధి. ౯౨ 3384

క. చలదంబరదృశ్యపతా,కల మత్తాన్యద్యఖిలచిహ్న♦కలితధ్వజరా
జులఁ గూడి ఘోరరథో, బలమయ్యాది ఖడ్గరూప♦పరశుతతులచేన్. ౯౩ 3385

తే. భీమహయకరిరథభట♦స్తోమ మగుచు,నుజ్జ్వలద్భుశూలక♦దోరుఖడ్గ
కార్ముకప్రాసతోమర♦కలితమగుచు, భయదవిక్రమపౌరుష♦భటయుతమయి.

సీ. ప్రచలితప్రాసమై ♦ రాజితకింకిణీ,శతనాదితంబయి ♦ చక్కమెఱసె;
భటులందు నిరుపమ♦భర్మభూషణలసద్భుజులయి పరశువుల్ ♦ భూరిబలము
గనఁబడఁ ద్రిప్పుచుఁ ♦ బెనుశస్త్రముల నల్లి వడివడిఁ ద్రిప్పుచు ♦ బాణములను
గార్ముకంబుల వెను♦కం దాల్చి యనిమొన ధనువులు విఱిగిపో♦యిన మరలను

తే. వానిఁ దాల్పంగ నెంచుచు ♦ వరసుచంద
న సుమమాల్యానురావాస♦నాయుతమయి
గాలి వీవంగ నొప్పిరి; ♦ చాలశూరు
లలరి జలదాకృతి ధ్వనింప ♦ బల మదొప్పె. ౫౭ 3387

చ. దనుజుల యబ్బలంబు భయ♦దంబయి చూడఁగ నొప్పి వచ్చుటం
గని హరిసేన యత్తఱిని ♦ గట్టిగనార్చుచు వే చలించి పో
యెను దగ మార్కొనంగ; దను♦జేశ్వరు గొప్పబలంబు నంతఁ జ
య్యన నెగురంగ నార్కొనుచు ♦ నాహరిసేనలమీఁది కగ్నిపైఁ
జనుశలభంబులట్లు చనె ♦ శౌర్యము సాయముగాఁగనంతటన్. ౫౮ 3388

తే. దనుజభటు లంత నన్యోన్య♦ఘనభుజముల
నొరపిడిని దీవ్రతరవజ్ర♦పరిఘము లొగి
సానఁబెట్టినయట్టులు ♦ చాలఁ గాంతి
వెలుగ నవ్వీర లెంతయుఁ ♦ జెలఁగి రపుడు ; ౬౦ 4389

చ. వనచరు లంత యుద్ధమున ♦ వారని కోర్కెలఁ బిచ్చియెత్తినో
యనఁ దరుసంతతిం గొనుచు ♦ నట్టులె ముష్టుల నూనుచున్ గిరుల్
గొనుచును గొట్టుచున్ ♦ ధరణిఁ గూలఁగఁ జేయుచు దూఁకుచుండిరా
దనుజులు భీకరాకృతులఁ ♦ దాలిచి మార్కొని వారినంతటన్. ౬౧ 3390

చ. శిరములు తీక్ష్ణఖడ్గములఁ ♦ జెచ్చెఱఁ ద్రుంచుచుఁ గ్రీడసల్పి; రా
హరివరు లేచి రాక్షసుల♦వౌ చెవులొక్కటఁ బంట్లఁ ద్రెంచి భీ
కరతరముష్టిఘాతములఁ ♦ గ్రన్నన శీర్షములం బగుల్చి ప్ర
స్తరగణసంప్రహారమునఁ ♦ దత్తనువుల్ వడిఁద్రుంచి రంతటన్. ౬౩ 3391

క. వనచరులందుం గొందఱు, దనుజులలో బలము గల్గి ♦ దర్పముఁదగువా
రిని బెక్కండ్రం జంపుచు, ననూనబలవిక్రమముల ♦ నవు డలరి రనిన్. ౬౪

తే. భయదరూపులు రాక్షస♦ప్రవరు లంతఁ
గపివరేణ్యులఁ దీవ్రఖ♦డ్గములఁ ద్రుంచి
రయ్యనిని దన్నుఁగొట్టిన ♦ యతని నొక్కఁ
డట్టె కొట్టెను మఱియొక్కఁ ♦ డాగ్రహమున. ౬౫ 3393

క. తనుఁ బడఁద్రోసినవానిం, దనివిచనం గ్రిందఁద్రోసెఁ ♦ దను నొక్కఁడు తి
ట్టినవాని నొకఁడు నిందిం,చెను గొఱికినవానిఁ గొఱికె ♦ చేరి యొకఁడనిన్.

సీ. అనియొసంగుము నాకు♦నని,యొకం డిచ్చుచునున్నాఁడురణమని♦యొక్కఁ డిదిగో
యిచ్చుచునున్నాఁడ ♦ నేనని యొకఁడుఁగష్టము పెట్టుకొనదేల? ♦ చక్కనిలువు
మని యొకండునుబీర♦మునఁబల్కుకొనుచుండి; రయ్యనిదానవుల్ ♦హరిబలములు
వస్త్రముల్ ప్రేలాడ♦వర్మము ల్డొలఁగంగ నాయుధంబులు జాఱి♦యవనిఁ బడఁగ

ఆ. యష్టిశూలముల మ♦హాప్రాసముల ఖడ్గ
ముల గ్రహించి యుటఁ దు♦ములముగాఁగ
ఘోర సంగరమది ♦ ఘోరతరంబయ్యె;
నందు రక్కసులు మ♦హాగ్రహమున. ౬౮ 3395

క. హరుల దశసప్తసంఖ్యల, వరుసగ నొకసారి బలిమిఁ♦బట్టి విసరివై
చిరి చచ్చునట్లు; దనుజుల, హరివర్యులు నట్లె చంపి ♦ రంతటఁ గడఁకన్. ౬౯

తే. వసనముల్ కేశముల్ వీడ ♦ వర్మములూగి
వసుధఁ జూర్ణంబులై పడ ♦ ధ్వజము లట్టె
విఱిగిపడ దిక్కులేకున్న ♦ వీతకృపుల
దనుజులం జుట్టుముట్టి రా♦తరుణమందు. ౭౦ 3397

డెబ్బదియైదవ సర్గము సంపూర్ణము.

---

౭౬ - వ సర్గము.

అంగదాదు లకంపనాదులఁ జంపుట.

క. వీరజనక్షయమై యతి,ఘోరంబుగ సంకులముగఁ ♦ గొనసాగెడు నా
భూరిరణంబున నంగదుఁ, డారసి మార్కొనియె భీక♦రాకంపనునిన్. ౧ 3398

క. అతఁ డయ్యంగదుఁ బిల్చుచు, నతిశయకోపమునఁ బెనుగ♦దాగ్రమునన్ వి
చ్యుతినొందకుండఁ గొట్టెను, నతఁడు తదాఘాతమునకు ♦ నార్తిఁజలించెన్. ౨

తే. సోలె నంతటఁ దేజంబు ♦ చాలఁగల్గు,వాఁడు గావునఁ దెలివొంది ♦ వైశమగిరి
శిఖర మొక్కఁడు పెకలించి♦చిత్రరీతి,వక్షమునవైవ నార్తుఁడై ♦వసుధఁగూలె.

చ. అనిని నకంపనుండు హతుఁ♦డై యిలఁగూలుట శోణితాక్షుఁడుం
గనుచు విభీతుచందమున ♦ గాఢరయంబున నంగదున్ వధిం
పను రథవర్యముం బఱపి ♦ ప్రాణహరాయతకాలవహ్నితు
ల్యనిశితబాణపుంజముల ♦ నంగదు గాఁడఁగ నేసె నత్తఱిన్. ౪ 3401

తే. వాలితనయుండు విక్రమ♦వంతుఁ డట్టు
లర్ధచంద్రాకృతిం దగి ♦ యతిశితాగ్ర

ములయి మంగలకత్తుల♦వలె నెసంగి
కంకపత్రోపమాగ్రముల్ ♦ గలిగి మెఱసి. ౫ 3402

ఆ. వత్సదంతములన ♦ వఱలుచు శల్యక,ములను పేరుమిగులఁ ♦ గలిగి మఱివి
పాఠములన రుచుల ♦ భాసిల్లి వెండియు, బహువిధముల నొప్పు♦బాణములను.

క. తనువెల్లఁ గ్రుచ్చఁబడఁగా, దనుజుని వరకార్ముకము ర♦థంబును బాణా
ళిని జూర్ణముగాఁ జేసెను, దనుజేజ్యుం డంతఁ గ్రోధ♦తామ్రాక్షుండై. ౭

క. పలుకయు, వాలును, గొని యి,మ్ముల నేవియుఁ జూడక జవ♦మునవినింగికిఁ దాఁ
కె లలిన్, వాలితనూజుఁడు, బలవంతుండగుట మఱియుఁ ♦ బటువేగమునన్.

ఆ. అంబరమున కెగరి ♦ యారక్కసునిహస్త,మునఁ జెలంగుఖడ్గ♦మును బలిమిని
సంగ్రహించి యార్చి ♦ సరభసముగ వాని, మూఁపునందు ఖడ్గ♦మునఁగడంక.

తే. యజ్ఞసూత్రంబులాగున ♦ నతనిఁ గొట్టి
నట్లు కపికుంజరుఁడు వేయ ♦ నతఁడు చావ
కుండె నంగదుం డంత మ♦హోగ్రఖడ్గ
మును గరంబున ధరియించి ♦ ఘనరవంబు. ౧౦ 34)7

క. పలుమఱు చేయుచు ననిలో,పల నితరమహాసురులను ♦ బట్టి వధింపం
జలమునఁ బోయెను; హాటక, విలసితకేయూరుఁ డగుచు ♦ వీరుం డగుచున్.

క. దనుజుం డాతం డినుపగ,నను ద్రిప్పుచు వెంటనంటెఁ ♦ దగ నంగదునిన్;
గని యారీతిని వీరుం, డనుపమబల ములర నాయ♦తాక్షుం డగుచున్. ౧౨

క. యూపాక్షుండు ప్రజంఘుం, డేపునఁ దన వెంటరాఁగ ♦ నినుమడియగు నా
టోపంబునఁ గడుఁగ్రుద్ధుం, డై పఱపి రథంబు నట్టె♦ యంగదుపైకిన్.

తే. *శోణితాక్షప్రజంఘులు ♦ శోభిలి తన, రెండుప్రక్కలఁ గలియ నుం♦ద్దండరీతి
నవ్విశాఖాఖ్యతారాద్వ♦యాంతరస్థ, పూర్ణశశివలెఁ గపిపతి ♦ పొదలుచుండె.

సీ. మైందుండు ద్వివిదుఁడు ♦మాతులు లౌటనంగదుని రక్షించుచుఁ♦గడఁగి తమకుఁ
బ్రతిభటుఁడగు సుర♦వైరిని గనుఁగొన నతనిచెంతనె నిల్చి, ♦ రతులవీర్యు
లతిదీర్ఘదేహులు♦నగురాక్షసులు యత్న మమరంగఁ జర్మగ♦దాసిధారు
లగుచు వానరులపై♦కడరి రాగ్రహమున; నంత మైందద్వివి♦దాంగదు లొగి

తే. నటఁ దలపడఁ బ్రజంఘయూ♦పాక్షశోణి,తాక్షులు గగురుపుట్టించు ♦ నట్టిరీతి
సంగరముచేసి; రంతఁ గీ♦శప్రవరులు, తరువులను బైన వైవ భీ♦కరముగాఁగ.

క. ఘనబలుఁడైన ప్రజంఘుఁడు, తనఖడ్గముచేతఁ ద్రుంచెఁ ♦ దత్తరువుల; నా
వనచరులు వారివౌస్యం, దనహయములమీఁదఁ బర్వ♦తములఁ దరువులన్.

తే. వైప యూపాక్షుఁ డసదృశ♦బాణములను
వైచి యవ్వాని ఖండించె; ♦ నేచి మైందుఁ

* విశాఖయో ర్మధ్యగతః పూర్ణచంద్ర ఇవాభవత్ -అని మూ.

డాద్వివిదుఁడును దనమీఁద ♦ నడరఁజేసి
నట్టి తరువుల శౌర్యవీ♦ర్యములు తనర. ౧౫ 3414

క. ఘనగదను శోణితాక్షుఁ డ,వనిఁబడఁగా నడుమఁ జెండె♦వానిఁ; బ్రజంఘుం
డును బరమర్మనికృంతన, మనూనమును నైన ఖడ్గ ♦ మట్టె కరమునన్.

తే. సంగ్రహించుచు నంగదుఁ ♦ డంపనడరె
నతిజవంబున; గురుబలుఁ♦డైన యాప్ల
వంగకాంతుఁడు తనపైకి♦వచ్చు నాప్ర
జంఘుఁ గని బలముం జూప ♦ సరభసముగ. ౧౬ 3416

క. ఇనుమద్దిచెట్టుతో నా,తని మోఁదెను మఱియు నతఁడు ♦ దారుణఖడ్గం
బును గూడిన తద్భుజమును, దనముష్టిం బొడువ నసియు♦ధరణిం బడియెన్.

చ. గురుబలుఁ డాప్రజంఘుఁడును ♦ గొబ్బున నుత్పలకాంతిఖడ్గము
త్తరుణమునందు భూమిఁబడఁ ♦ దాఁ గని వజ్రసమానముష్టి భీ
కరగతిఁబట్టి తేజము ని♦కామము గల్గినవాఁడుగాన నా
హరివరఫాలముం బొడువ ♦ నాగురువీర్యుఁడు చంచలించుచున్. ౧౭

ఆ. సోలి కొంతవడికి ♦ సుప్రతాపమునఁ దే,జమున నలరుఁ గానఁ ♦ జక్కఁ దెలివి
మరలఁ బొంది యసురు♦శిరము ఖడ్గమ్మునఁ, దనువునుండి వాపెఁ ♦ దత్క్షణంబ.

క. తనపినతండ్రి ప్రజంఘుం, డనిఁబడ యూపాక్షుఁడు గని ♦ యశ్రునయనుఁడై
తనయొద్దబాణములు ముగి,సినకతమున రథము డిగ్గి ♦ శీఘ్రము కినుకన్. ౧౮

చ. కరమున ఖడ్గమూని మదిఁ ♦ గ్రమ్మెడు నీర్ష్యను బైకిరాఁగ స
త్వరమునఁ గోపవేగమున ♦ బాహుబలం బలరార ఱొమ్మునం
గరమునఁ గొట్టె యాద్వివిద♦కమ్రకపీంద్రుఁడు వానినిం బలా
త్కరణమునన్ గ్రహించె; నిటు ♦ తమ్ముఁడు పట్టుపడంగఁ జూచుచున్. ౧౯

తే. అధికకోపంబునన్ శోణి♦తాక్షుఁ డపుడు
గదను ద్వివిదాఖ్యకీశవ♦క్షమును గొట్టె;
గురుబలాఢ్యుఁడు ద్వివిదుండు ♦ సురవిరోధి
గదను గొట్టినదెబ్బకుఁ ♦ గళవళించి. ౨౦ 3422

క. మరలన్ దనుజుఁడు గదఁగొన, నురవడిఁ దా నొడిసిపట్టె; ♦ నురువీరుండై
పరఁగెడు మైందుఁడు కపిబల, వరుఁడా యూపాక్షుఁ గాంచి ♦ బరవసమలరన్.

క. కరతలమునఁ బ్రహరించెను;, హరివరులై పరఁగుచున్న ♦ యావీరులతో
దుర మొనరించుచు నాని,శ్చరవైరులు కొట్టి యీడ్చి ♦ రయమొప్పంగన్.

తే. తలపడం గని యాహరి♦తల్లజులును
వారి నీడ్చుచుఁ బట్టుచుఁ ♦ బోరు సలిపి;

రంత ద్వివిదుండు విక్రమ ♦ మతిశయిల్ల
నఖములఁ శోణితాక్షుని♦ముఖముఁ జీఱె. ౩౧ 3425

క. తలపడి జిఱజిఱఁద్రిప్పుచు, బలములరఁగ వాని నట్టె ♦ పడవైచి మహీ
స్థలమున దేహము పిండిగ, నలయక యొనరించెఁ బిసికి ♦ యట మైందుండుఁ.

క. కరయుగమున యూపాక్షుని, బరవస మలరంగఁబట్టి ♦ వాని నలుపఁగా
ధరణి హతుండై కూలెను;, నిరుపమవీరాళి యయ్య♦నిని గూలంగఁ. ౩౪

క. దనుజవరూథిని సాధ్వస,మునఁ గుంభశ్రవునితనయ♦ముఖ్యుఁ డలరు ది
క్కునకుం బాఱెను; వేగం, బునఁ బరుగిడి వచ్చు స్వబల♦మును గన్గొనుచుఁ.

ఆ. వారి నూఱడిల్లఁ ♦ బలికి కుంభుఁడు మహా, వీర్యశాలురగుచు ♦ వెలయుకవుల
చేత దనుజముఖ్య♦సేన కూల్పంబడు, టపుడు గాంచి తేజ ♦ మతిశయిల్ల. ౩౬

క. ఒరులొనరుప సాధ్యముగా,నిరణంబును జేయఁ నెంచె; ♦ నికషాత్మజులం
దరయఁ బ్రధానుఁడు ధన్విని,కరవర్యుండైన కుంభ♦కర్ణతనయుఁడుఁ. ౩౭

చ. మనమున శ్రద్ధనూనుచు స♦మస్తవిధంబుల నొప్పుచాపముం
గొని గురుకృష్ణసర్పముల♦కుఁ సరివచ్చుచు దేహభేదనం
బున కనువై చెలంగు శర♦ముల్ పఱపెఁ; దనుజేంద్రునుల్లస
ద్ధనువది జ్యాశరావళియు♦తంబయి యయ్యెడ భీతిదంబునై. ౩౯ 3431

తే. విద్యుదైరావతాహ్వయ♦విపులవజ్రి, చాపమునుబోలెఁ గాంతి నె♦సంగి యట్టి
విద్యుదైరావతంబుల ♦ వెలయు రెండ,వదగు నింద్రధనుస్సునా ♦ వఱలె నపుడు.

క. కనకమయపుంఖమై ప,త్రనిచయయుతమగుచు వస్త్ర♦రాజత్పత్రా
ళిని గూడియున్న యాశర, మును జెవి దగులంగ లాగి ♦ మునుకొనుకినుకఁ.

క. వనచరవరుఁడౌ ద్వివిదుని, తనువున గాడంగ నేసె ♦ ధరశృంగమునాఁ
దనరారు ద్వివిదుఁడా శర,మునఁ గొట్టంబడుచుఁ బాద♦ములు తడఁబడఁగఁ.

ఆ. విహ్వలాంగుఁ డగుచు ♦ వెస నిలఁగూలెను;,మైందుఁడమ్మహాస♦మరమునందు
ననుజుఁడైన ద్వివిదుఁ♦డట్లు భంగమునొందఁ,గనిమహత్తరశిలఁ♦గొనిజవమున

క. అరిపైఁ కేగెను; గురుబల, హరిపతి యాశిలను గుంభు♦నంగము పగులఁ
సరిగా వైచెను గుంభుం, డురుశితపంచాశుగముల ♦ నొగి వైచి శిలఁ. ౪౧

క. తునకలు చేసెను దేజం,బున నొప్పెడు కుంభుఁ డంత ♦ ముఖము సరిగ నా
ప్పినదానిఁ గ్రూరసర్పం, బనఁగాఁ దగుదాని నొకమ♦హాసాయకముఁ. ౪౩

చ. ధనువునఁ గూర్చి యాప్లవగ♦తల్లజువక్షమునందు నాటె; నే
ర్పునఁ దనలక్ష్యశుద్ధి కడు♦భూతభయంకరమై చెలంగ నా
సునిశితబాణఘాతమున ♦ సోలెను మర్మము నొచ్చుటం జవం
బునఁ ధర డొల్లె విస్మృతిని ♦ మున్గుచు; నంగదుఁ డద్దిచూచుచుఁ. ౪౪

చ. గురుబలులైన మాతులులు ♦ కుంభుని వ్రేటుల మూర్ఛమున్గుచున్
ధరఁబడు టాగ్రహంబు మదిఁ ♦ దద్దయుఁ బెంపఁగఁ జాపధారియై
సురరిపుమీఁది కట్టి చనె ♦ క్షోణిపడంకఁగ; నంగదుండు భీ
కరగతిఁ బైకిరాఁగఁ గని ♦ కర్బురపుంగవుఁ డాగ్రహమ్మునన్. ౪౬ 3439

క. కరినంకుశమునఁ బొడిచెడు, కరణిగ నాయసములైన ♦ గాఢశరములం
బరఁగించి మొదిటన్ నిష్ఠురశితబాణత్రయమున ♦ బాధించెఁగడున్. ౪౬

తే. వీర్యవంతుండు కుంభుఁడు ♦ వివిధనిశిత, దారుణాకుంఠధారలై ♦ తనరుకనక
భూషణాంచితశరములు ♦ రోష మొప్ప, వైచి నొప్పించె నంగదు♦వాలితనయు.

క. తనయవయవముల నాతం, డనూన బాణములఁ గ్రుచ్చి ♦ యారాత్రినిఁ గనఁజే
సిన నంగదుఁ డేమాత్రం,బును జలనము నొంద కసుర♦పుంగవుతలపై. ౪౮

క. తరువులఁ బాషాణంబులఁ, గురియించెను; గుంభకర్ణ♦కొడుకు సిరులచేఁ
బరఁగెడు నాకుంభుఁడు వన, చరతిలకుఁడు వైచిన తరు♦సంతతి శిలలన్. ౪౯

తే. చేరరాకుండ నడుమనె ♦ చీల్చి తుమురు
గానొనర్చెను; మఱియు న♦క్కపివరుండు
దారసించి వచ్చుటఁ గని ♦ ఘోరశరయు
గమునఁ గొఱవుల రెంటను ♦ గరిని బోలె. ౫౦ 3444

క. కనుబొమలందును నొప్పిం,చెను; దానన్ గాఱె నల్ల ♦ చెచ్చెఱ దానన్
గనుయుగము మూఁతపడియెను;, వనచరతిలకుండు రక్త♦వాహినిపాఱన్.

చ. కరమున నేత్రయుగ్మము న♦కాసురయుంబున మూసికొంచు న
త్తరుణమునందు నించుకయుఁ ♦ దత్తఱ మందకయే ద్వితీయమా
కరమునఁ జెంతనున్న యొక♦గాఢ మహీజముఁ బట్టి; నద్దియా
కరమునసే పెకల్చుటకుఁ ♦ గామిని వక్షము నూఁతచేయుచున్. ౫౨ 3446

ఆ. కదలునట్లుచేసి ♦ కరమునఁ బెకలించి, నుంత వంగి గజము ♦ క్షోణిరుహముఁ
బట్టి పెకలుచునటు ♦ బలమునఁ బెకలించె;, నింద్రకేతువట్టు ♦ లెసఁగుదాని.

తే. మందరాఖ్యమహీధ్రంబు ♦ మాడ్కినున్న
తరువు నద్దాని నవ్వాలి♦తనయుఁ డేచి
వైచుచుండంగ రాక్షస♦వరులు తన్నుఁ
గాంచుచుండంగ గుంభుఁడు ♦ మించు వేడ్క. ౫౪ 3448

క. తనువునఁ జీల్చెడు బాణము,ల నేడిటిని గాఁడనేసెఁ ♦ బ్లవగతనూజా
తునిమేన, వ్యథితుఁడై యా,సునిశితబాణముల కతఁడు ♦ సోలిపడె నిలన్. ౫౫

*క. మిక్కిలియఱచుచు నాతం, డిక్కరణిని మూర్ఛ మునుఁగ ♦ నెట్టిరిపులకున్
జిక్కనిప్లవగేజ్యం దతఁ, డక్కంధిని బడినయట్టు ♦ లని నొచ్చుటయున్. ౫౬

---

* సీదంత మివ సాగరే-అనిమూ.

క. కని కపులావృత్తాంతం,బును రామున కెఱుకపఱుప ♦ భూపతియంతన్
వనచరనాథునితనయుం, డనినొచ్చినవాఁడటంచు ♦ నాలింపఁగనే. ౫౭ 3451

తే. జాంబవంతుఁడు మొదలగు♦సమధికబలు,లైన యూథాధినాథుల♦నంగదునకు
సాయపడ నాజ్ఞ చేసె; నా ♦ శాసనంబు,విని హరీంద్రులు క్రోధైక♦వివశులగుచు.

చ. చనిరి ధనుస్సుదాల్చి కపి♦సంతతిఁ జెండెడు కుంభుమీఁది; కం
త నచట నంగదాననని♦తాంతపరిశ్రము లొంచుఁ బూని కా
వనచరయూథపుల్ శిలలఁ ♦ బాదపవర్యములం గరంబులం
గొని క్రుధఁ గన్నులెఱ్ఱపడఁ ♦ గొంకక కుంభునిపై జవంబునన్. ౫౯ 3453

తే. ఉరవడించిరి; క్రోధంబు ♦ లుట్టిపడఁగ, జాంబవద్వేగదన్నులు ♦ సకలకపివ
తంసుఁడైన సుషేణుండు♦దర్పమొప్ప, కుంభుపైకేగి కొక్కటఁ♦గుతలమదర.

చ. గురుబలులైన యూప్లవగ♦కూటవరేణ్యులు పైకి వచ్చుటన్
ద్వరగని చూచి భూమిరుహ♦వారమునన్ జలపూరమున్ వలెన్
శరతతి వారి నిల్పె గురు♦సత్త్వులు నయ్యును వార లమ్మహా
సురుశరజాల మాపి చను♦చొప్పు నెఱుంగక యుండి రత్తఱిన్. ౬౧ 3455

క. చెలియలికట్ట సముద్రము,వలె వానిని గడువలేక ♦ వారుండఁగ ని
మ్ములఁ గని సుగ్రీవుఁడు వా,రలు సాయకవృష్టిచేఁ గ♦రం బార్తులుగాన్. ౬౩

క. కనఁబడుటఁ దెలిసికొని జ్యే,ష్ఠుని కొడుకగు నంగదాఖ్య♦శూరతమీఱన్
వెనుక నిడికొంచు వేగం,బున గిరిసానువులఁ దిరుగు ♦ భూరిగజంబున్. ౬౪

క. కని సింహము పైఁబడఁగాఁ, జనుగతి నాకుంభుపైకిఁ ♦ జనియెన్; మఱియా
ఘనబలుఁడు భూరిగిరులను, నినుమడ్డులఁ జంద్రచెట్ల ♦ నితరతరువులన్. ౬౫

క. కరములఁ బెకల్చి దైత్యునిఁ, బరిమార్చుకుతూహలమున ♦ వైవ నతనిపై
సురపథము నావరించుచుఁ, గరము దురాసదముగాఁగఁ ♦ గన్పడుదానిన్.

క. తరువృష్టిని నాకుంభుఁడు, సరిగా సితమార్గణములఁ ♦ జంచద్గతిఁ ద్రుం
చె రహిం; మహోగ్రుండైని,ర్జరవైరియు గుఱిగవైచు ♦ శాతశరంబుల్. ౬౭

తే. నలుదెసలఁ జుట్టుకొన వృక్ష♦ము లవి ఘోర
ములుగఁ దనరు శతఘ్నుల♦వలె వెలింగె;
వీర్యబలముల సిరులను ♦ వెలయు నాక
పీంద్రుఁ డావృక్షసముదయ♦వృష్టి యట్లు. ౬౮ 3461

సీ. నిష్ఫలంబగుటకు ♦ నెమ్మది సుంతయు వ్యథఁ బూనఁడయ్యె; న♦వ్వనచరేంద్రుఁ
డంత బాణంబుల ♦ నతిదుస్సహంబులఁ దనుఁ జీల్చుచున్నవా♦నిని సహించు
కొనుచు నానిం జేరి♦కోపంబునన్ వజ్రధనువట్లు మెఱయు విం♦టిని గ్రహించి
విఱిచివైచెను; గపి♦వీరుఁ డంతట వేగ వానిపై దూఁకి యె♦వ్వరున నొగుల

తే. కెన్న సాధ్యంబుగానట్టి ♦ కృత్యమిట్లు
చేసి క్రోధంబునఁ బొంటి ♦ శృంగవిరహి
తేభమట్లున్న యాదను♦జేంద్రుఁ గాంచి
పలికె; [1]నోరినికుంభాగ్ర♦భవ! దురాత్మ. ౭౦౹ 3462

క. శరవేగంబునఁ దగు నీ, వరవీర్యం బద్భుతంబు ♦ వాసవరిపుఁబం
దరయఁగఁ [2]బ్రభావవినయము, లరుదుగ రావణునకున్న ♦ యటు దగునీకుఁ

తే. బలికిఁ బ్రహ్లాదునకు దేవ♦పతికి యక్ష
పతికి వరుణునకుఁ సర్వ♦గతుల సాటి
యైనవాఁడవు సుమ్ము నీ ♦ వరయ నొకఁడ
వే బలంబునఁ దండ్రికి ♦ నీడుగాఁగ. ౭౨౹ 3464

క. జనియించినవాఁడవు; బల,మున శత్రులఁ జెండునట్టి♦భూరిభుజబలం
బున నొప్పువాఁడ వీవే, ధనువును ధరియించి నిల్వ ♦ దారుణరీతిఁ. ౭౩ 3465

తే. విను జితేంద్రియునాధులు ♦ గని తొలంగు
నట్టు లమరులుఁ జెనకలే; ♦ రసురనాథ!
బుద్ధిమంతుఁడ వీవు నేఁ♦బోరఁ జూచు
చుండ నీవిక్రమముఁ జూపు ♦ మొప్పునట్లు ౭౪ 3466

క. వరముల బలమున నని నిర్జరదానవసమితిఁ బెద్ద♦జనకుఁడు దశకం
ధరుఁడోర్చె; నీదుతండ్రియు, శరీరబల మూని దేవ♦సమితి నసురులఁ. ౭౫౹

ఆ. నిలుపఁ జాలు నీవు ♦ బలములఁ నీరెంటి, వారి నిల్పఁజాలు♦వాఁడ వౌదు
వింద్రజితునికున్న ♦ యిద్ధచాపబలంబు, దనుజపతికిఁగల ప్ర♦తాపమరయ. ౭౬

క. కల విప్వి రెండు నీకును, బలవీర్యంబులను దనుజ♦వర్యులలో మి
క్కిలియుఁ శ్రేష్ఠుఁడ; వింద్రున,కలశంకరునకును బోలె ♦ నని మన కిచటఁ.

తే. కలుగనున్నది భూతాళి♦గాంచుఁ గాక, యద్భుతంబుగ; భీతికృ♦దతులవిక్ర
ములగు వనచరవీరుల ♦ నిలను గూల్చి,లెవిగదా? వీరకృత్య మ♦తిప్రకటము.

క. ఒనరించి యస్త్రకౌశల,మును జూపితి; విచట సమర♦మున బెక్కురతో
నని చేసి శ్రాంతి నొందిన, దనుజుని వధియించె నంచుఁ ♦ దగ నాడుటచేఁ.

క. ధర వ్యాపించెదునిందకుఁ, బరమభయంబూని నిన్ను ♦ వధియింపఁగ లే
దరివీర! వీరకృత్యము, నరిగా నొనరించుట నల♦సత గంటివిగా. ౭౯౹ 3472

తే. కాంతయుఁబనటనుం దీర్చు♦కొని యవతల
నాబలమ్మును జూడు మ♦నంగ; నూర్య
తనయుఁ డవమతి గర్భోక్తు♦లను దనునిటు
గౌరవింప నికుంభుఁడు ♦ కడురయమున. ౮౦౹ 3478

---

1 నికుంభాగ్రజ! వీర్యం తే-అనిమూ. 2 సన్నతిశ్చ ప్రభావశ్చ-అనిమూ. సన్నతిః రాక్ష
సేషు వినయః-అనివ్యాఖ్య.

క. ఘృతమును బోసిన యనలుని,వితమునఁ దేజమునఁ జాల♦వృద్ధిం గనియెన్;
దితిజుం డంతట బాహు,ద్వితయంబునఁ బట్టుకొనియె ♦ వీరునినతనిన్. ౮౦౪

చ. ఇరువురు వార లంతట మ♦దేభములట్లు చెలంగుచుం బర
స్పరపరితాడనంబునను ♦ బల్మిని నూర్పులు పుచ్చుచున్ బర
స్పరతనువుల్ కరంబులను ♦ బట్టి పెనంగుచు నీడ్చుకొంచు సం
గరపరిఖేదముం గనుట ♦ గాఢముగా వదనంబులందు వి
స్ఫురదురు ధూమపావకరు♦చుల్ వెలిబుచ్చుచుఁ బోరుచుండఁగన్. ౮౨ 3475

క. ఇరువురపదఘాతంబుల, ధరణి వడిం గ్రుంకె నుదధి♦తరఁగలు గలఁకన్
బరికంపించెన్; దదనం, తరమున సుగ్రీవుఁ డతని ♦ దారుణరీతిన్. ౮౩ 3476

ఆ. పైకి నెత్తి యడుగు♦భాగంబు గనునట్లు, లతిజవమున సంద్ర♦మందుఁ బడఁగ
విసరివైచెఁ దనదు ♦ విక్రమబలములు, తెలియఁబడఁగ; నంత ♦ జలధియందు.

క. సురవైరి పడుటచే నం,దరవింధ్యసమానముగను ♦ దజ్జలపూరం
బరుదుగఁ బైకుబ్బెను; ని,ర్జరవైరియు నెగిరివచ్చి ♦ సాంద్రక్రుధచేన్. ౮౮ 3478

చ. వనచరనాయకుం గదిసి ♦ వజ్రమనంబగు ముష్టిచేత నా
తనిగురువక్షముం బొడువ ♦ దాన నురస్థ్సలచర్మమింతఁ జ
య్యనఁ గదలంగ రక్తము మ♦హత్తరరీతిని గాఱెఁ; గాని యా
ఘనతరముష్టిఘాత మతి♦గాఢజవాన్వితమయ్యు నొయ్యనన్. ౮౯ 3479

తే. అతని యెమ్ములపంజర ♦ మట్టితాఁకి
ప్రతిహతం బయ్యె; ఱొమ్మునఁ ♦ బటుదనుజుని
ముష్టిఘాతజవంబున ♦ మొదటఁ బుట్టి
నట్టియగ్నిసురేశ్వరుం ♦ డాగ్రహమున. ౮౭౪ 3480

సీ. కొండలతొక్కులు ♦ గొట్టునప్పుడు మేరువందు వజ్రము తాకు♦నపుడు గల్గు
జ్వాలలవలె నొక్క♦భంగి జ్వలించెను గురుబలుండయి కపి♦కుంజరుండు
నైన యాసుగ్రీవుఁ ♦ డాతనిచేఁ గొట్టఁబడి యాగ్రహించుచు ♦ వజ్రసార
మగు ముష్టిఁ బట్టి పీ♦ర్యంబునఁ జెలువారు సుగ్రీవుఁ డంతట ♦ సురుచిరంబు

ఆ. లగు సహస్రకరము ♦ లావరింపఁగ రవి,మండలంబువలెఁ బ్ర♦చండమైన
యట్టి పిడికిలిని ద♦దాయతవక్షంబు,నందుఁ బొడిచె; దాన ♦ నతఁడు మిగుల.

క. మనమున విహ్వలమందుచు, ననూనపీడనము నొంది ♦ యపగతరుచియై
కనఁబడుననలుని చాడ్పునఁ, దనువును ధరవైచె నపగ♦తప్రాణంబున్.

క. దనుజుం డాపిడికిలిదెబ్బను యాదృచ్ఛికముగాఁగఁ ♦ బ్రభలవెలుఁగు మే
దినిపుత్త్రుఁ డిలను నభ్రం,బునుండి పడునట్లు గూలె ♦ భూమిస్థలిపై.

సీ. ముష్టిఘాతమ్ము లో♦మ్మును గాఁడ భగ్నుఁడై ధరఁ గూలుకుంభుని♦తనువు రుద్రు
చే నభిపన్నుఁడౌ ♦ *చిత్రభానునిరూప మట్లు వెలింగె; భ♦యంకరప్ర
తాపుఁడౌ వనచర♦భూపతిచే నిట్లు లని కుంభుఁ డంతంబు ♦ నంద భూమి
పర్వతకానన♦పటలితోఁ జలియించె నాతనిమరణంబు ♦ నవుడుచూచి
తే. దనుజసంతతు లెల్లను ♦ దారుణభయ
మంది దిక్కెక నేమని ♦ యార్తినొంది
పౌరుషము వీడి లంకకుఁ ♦ బాఱఁ దలఁచెఁ
బలివిహీనముగానుంట ♦ నతిశయార్తి. ౯౪ 3484

డెబ్బదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౭౭ - వ సర్గము.

హనుమంతుఁడు నికుంభుని బొలియించుట.

క. తనయన్నయైన కుంభుఁడు, వనచరపతినిహతుఁ డగుటఁ ♦ బరికించి క్రుధన్
గొని కాల్చుపగిది నిర్భర, మనఁదగు చూపులను భాస్క♦రాత్మజునచటన్.

క. కని వీరుఁడౌ నికుంభుం, డనూనభయదంబు నగుచు ♦ యమదండమురీ
తిని గన్పడుచున్ దనుజుల,కును భీతిని బాఁపఁజాలి ♦ క్రూరతరంబై. ౨ 3486

చ. అనయము పూలదండలను ♦ హారిసుచందనముఖ్యచర్చలన్
గని తగునై దుప్రేళ్లు చెలఁ♦గం దగు ముద్రలనొప్పి చక్కనై
యనుపమహేమపట్టయుత♦మై వరవిద్రుమవజ్రచిత్రితం
బునునయి చూడనౌ పరిఘ♦ముంగొనె హస్తమున న్నికుంభుఁడున్. ౩ 3487

క. నిరుపమతేజుండు భయం,కరవిక్రముఁడైన యతఁడు ♦ కడుదీర్ఘముగా
నురుపక్రమ్ముం దెఱచుచుఁ, బరిఘము శక్రధ్వజంబు♦వలెఁ దగుదానిన్. ౪

తే. గిరగిరం ద్రిప్పి యార్చె; నా♦సురవిరోధి
వక్షమున రత్నపదకంబు ♦ బాహువులను
సంగదంబులు కర్ణము♦లందుఁ జిత్ర
కుండలసుమహారంబులు ♦ నిండియుండ. ౫ 3488

క. ఇతరములగుభూషణముల, వితతియుఁ జెలువారుచుండ ♦ విపులపరిఘ ము
ద్ధతిఁ దాల్చి సింహనాదం, బతిముదమునఁ జేయు నాసు♦రారియు నచటన్.

క. పురుహూతధనుర్విద్యు,త్పరియుతమై యుఱుముచున్న ♦ పటుమేఘమునాఁ
బరఁగెన్; గురుబలుఁ డాతఁడు, పరిఘాగ్రవిచాలనజన♦భస్వద్గతిచేన్. ౬-౭

---

* బభౌ రుద్రాభిపన్నస్య యథారూపం గవాంపతేః-అనిమూ. గవాంపతేః సూర్యస్య-అనివ్యాఖ్య.

తే. ఆవహాదికవాతసం♦హతి చలించె
నది మహాధ్వని మీఱంగ ♦ నపగతమగు
ధూమమొప్పంగఁ దగునగ్ని♦తో సమాన
మగుచు విలసిల్లె; నంత న♦య్యసురవరుఁడు. ౭ 3492

సీ. పరిఘంబుఁ ద్రిప్ప న♦ప్పటు వేగమునఁ గల్గు నురవడి గంధర్వ♦వరగృహాభి
యుతమైన యలకయు ♦ నురుదేవతాగ్రహాయుతమగుస్వర్గంబు ♦ నొప్పుచున్న
యట్టి యశ్విన్యాది♦కాఖిలనక్షత్రగణము, కుజాదిక♦గ్రహములు శశి
శుక్రాదిగురుతర♦సురుచిరకాంతిమద్గ్రహములు వెలయునా♦కాశమపుడు
తే. దిరిగె; బరిఘంబుఁ గాంతు లా♦భరణకాంతు
లోలయ వెలసెడు నానికుం♦భోరుదహనుఁ
డఖిలకపులకుఁ బ్రళయకా♦లాగ్నిఁ బోలి
చేరరాకుండె నుగ్రుఁడై ♦ చిత్రగతుల. ౧౦ 3493

క. వనచరరాక్షసు లంతట, మనముల సాధ్వసము తోఁప ♦ మహిని జలింపం
గను లేకయుండఁ బ్రబలుఁడు, హనుమయు నిర్భీతుఁ డగుచు♦నసురకు నెదురై
తే. ఉరము విస్తృతముగావించి ♦ యుద్ధతిఁ దగ
నిలిచెఁ; బరిఘోపమములయి ♦ వెలయు బాహు
వులు తగఁగ బలమొప్పంగ ♦ నలరు దనుజుఁ
డర్కబింబమువలె వెల్గు ♦ నాపరిఘము. ౧౧½ 3495

క. అనుపమబలుఁడా పవనుని, తనయునివక్షంబుఁ దగులఁ ♦ దావైచె; స్థిరం
బును వెడలుపునగు వక్షం,బును దాఁకిన యంత బరిఘ♦ము శతవిధములన్.
తే. తునియలై యాకసంబునఁ ♦ గనఁబడి శత
విధమహోల్కలఁ బోలుచుఁ ♦ బృథివిఁ బడియె;
హనుమ యావిధిఁ బరిఘంబు ♦ నాత్మవక్ష
మునను దగులంగ నించుక ♦ తనువు గదల. ౧౩½ 3497

క. ధరణీకంపంబున భూ,ధరములు చలియించునట్లు ♦ తాఁ జలియించెన్;
గురుతమబలుఁడై ప్లవగో,త్కరసింహమునైన హనుమ ♦ తద్ధతి కచటన్.
తే. కోపమును బూని తనశక్తి♦కొలఁది ముష్టి
నలవరించెను దేజంబు ♦ నధికవీర్య
మలర వాయువువంటి ని♦స్తులగమనము
గలుగు హనుమయు నాముష్టి ♦ గడఁగి యెత్తి. ౧౫½ 3499

క. దానవుఱొమ్మునఁ బొడిచెను, దానతివేగమున; దాన ♦ దనుజునురంబున్
గానఁబడె విగతచర్మం,బై నెత్తురు మిగులఁ గాఱ ♦ నతిభయదముగన్. ౧౬

ఆ. అట్టిఘాతమునకు ♦ నాతనివక్షము,నందు మెఱుపువంటి ♦ యతిభయంక

రమగు జ్వాల పుట్టఁ ♦ రాక్షసుఁడద్దాని, కెంతొ చంచలించి ♦ యంత మరల.

చ. మనమున ధైర్యమూని యొక♦మాడ్కి స్మృతింగని దోర్బలాఢ్యుఁడౌ
హనుమను వేఁ గ్రహించెను; మ♦హాబలు నిట్లని వానికుంభుఁడౌ
య్యనఁ బయికెత్త లంక నల♦రారు నిశాచరులట్టె గాంచి భీ
తిని గలిగించునార్పులను ♦ దిక్కుల నింపిరి సంప్రహృష్టులై. ౧౯ 3502

క. తనునిట్లు లానికుంభుఁడు, గొనిపోవుచునున్న నధిక♦కోపంబున ము
ష్టిని వజ్రతుల్యమున నా,తనిబొడిచెను బూన్కి ననిల♦తనయుండచటన్.

సీ. మారుతాత్మజుఁ డిట్టు ♦ లా రాక్షసునినుండి తను నిటు విడిపించు♦కొని ధరణిని
నిలువంగఁబడి వేగ ♦ మలర నాతని నిట్లు చంపఁగాఁ బూనె; ని♦శ్శంకముగను
ఘనవీర్యమున నొప్పు♦హనుమమహాయత్నమున వానినిలఁబడం♦గను జవమునఁ
ద్రోసి పిండిగ వానిఁ♦జేసి పై కెగసి తద్వక్షంబునందుఁ దాఁ ♦ బడదుమికెను;

తే. *కరయుగంబున నాతని♦కంధరంబుఁ
బట్టుకొని ద్రిప్పి వాఁడార్వ ♦ భయదరీతి
వాని భైరవశీర్షంబు ♦ వరుసఁ ద్రుంచి
వైచె; నంత నికుంభుండు ♦ బవరమందు. ౨౩ 3504

క. నినదం బొనరించుచుఁ జ,చ్చిన రావణుపుత్త్రుఁ డగుచుఁ ♦ జెలఁగెడు మకరా
క్షునకున్ దాశరథికినిన్, జెనుసంగర మప్పుడయ్యె ♦ భీమాకృతిగన్. ౨౪

క. వనచరులట్లు నికుంభుం, డని నీల్గిన సంతసమున ♦ హరినాదములం
బొనరించిరి దిక్కులు ప్రతి, నినదంబుం జేసెఁ గపుల♦నినదంబులకున్. ౨౫

క. ధరణియుఁ గంపించెను; నం,బర మెల్లను బగిలినట్టి ♦ భంగిని మిగులం
బరఁగె భయావేశము క,వ్యరులకుఁ గడుఁ గల్గె దనుజ♦పుంగవుమృతిచేన్.

డెబ్బదియేడవ సర్గము సంపూర్ణము.

---

౭౮ - వ సర్గము.

మకరాక్షుని యుద్ధము.

తే. అనిని కుంభనికుంభుల ♦ ట్లంత మొంద
విని దశగ్రీవుఁ డోర్వక ♦ యనలుభంగి
మండిపడియె; శోకము క్రుధ ♦ రెండు మదిని
బెనఁగొనన్ ఖరపుత్త్రుఁడై ♦ తనరుఘనుని. ౧ 3508

క. దనుజేజ్యుని మకరాక్షుని, ననుపమబలు దీర్ఘనయను ♦ నాదృతిఁ గని యి
ట్లని పురికొల్పెను సంగర,మునకున్; దనయా! మదాజ్ఞఁ ♦ బూనిబలయుతిన్.

క. చని రాముని లక్ష్మణున,వ్వనచరులం జంపిరమ్ము; ♦ వారకయని ప

---

* ఉత్పాటయామాస శిరవం వదతో మహత్-అనిమా.

ల్కిన ఖరసూనుఁడు శౌర్యం, బున నేనే యధికుఁడనని ♦ పొంగెడుఁ గానన్.

క. రావణునాజ్ఞను వినఁగా, నేవదలనిసంతసమున ♦ నే నేగెద ని
ష్ఠే వైరుల వధియించెద, నీవాక్యము రీతినని యె ♦ నిబ్బరమలరన్. ౪ 3511

క. బలవంతుఁ డతఁడు రావణు, వలగొనుచు నమస్కరించి ♦ భాస్వద్వేశ్మ
స్థలినుండి వెడలె; రావణుఁ, డలరుచుఁ దన కిడినయట్టి ♦ యాజ్ఞను గొనుచున్.

చ. ఖరతనయుండు చెంతఁ దగు ♦ గాఢబలాఢ్యుని సైన్యనాయకున్
బరమముదంబు మీఱఁ గని ♦ భద్రరథంబును దేరఁబంపు స
త్వరముగ సేనలం బిలువఁ♦బంపుము; నావిని యల్లె యాభటే
శ్వరుఁడు జవంబునన్ రథము ♦ సర్వబలంబును జెంతఁ జేర్చెఁ దాన్. ౬ 3513

క. తనరథమునకున్ వలగొను,చును దానిం జక్క నెక్కి ♦ శుభగతివేగం
బునఁ దోలు మనుచు సారథి, కొనరంగా నాజ్ఞ చేసె ♦ నుద్యమమలరన్. ౭

సీ. మకరాక్షుఁ డంత నా♦త్మబలంబులం గాంచి దనుజులారా! మీరు♦దారుణముగ
నాత్రేముల వైరిసే♦నలతోడఁ బోరుఁడీ; దనుజేంద్రుఁడును మతి ♦ ఘనతనొప్పు
వాఁడును నైన రా♦వణుఁడు నన్గని యల్ల రామలక్ష్మణులను ♦ రణమునందు
వధియింపుమని పల్కె; ♦ వచనమద్దానిని దీర్పఁగా నేను నో♦దితిజులార!

తే. శరవరంబుల రామల♦క్ష్మణుల, వనచ, రేశ్వరుని వానరుల వధి♦యించువాఁడ;
సమరమునశూలములవైచి♦సమధిక కపి,బలమునంతయు నెందుక♦ట్టలననలుఁడు.

క. వరుసఁగ దహించుచాడ్పునఁ, బరిమార్చెద; నన్న నతని ♦ వాక్కుల విని క
ర్బురులెల్ల బలము పొంగఁగ, ధరించి వివిధాయుధములఁ ♦ దదవసరమునన్.

క. అని కేగిరి; వారందఱు, ఘనదంష్ట్రిల మెఱయువారు ♦ కామంబున నే
తనువును ధరింపఁ జాలుదు, రనూనపింగళనుదృష్టు ♦ లలరెడు వారల్. ౧౦

తే ధ్వస్తకేశులు భీతిదుల్ ♦ దారుణాంగు
లగుచు మదగజములఁ బోలి ♦ యార్పుచు గురు
తనుఁడు గాఁదగు మకరాక్షు ♦ దనుజవరుని
బలసి తమి భూమి యద్రువంగ ♦ బవరమునకు. ౧౧ 3518

క. చని; రంత నెల్లయెడలను, దనుజులు శంఖముల భేరి♦తతులన్ భీతిం
గనిపింపఁ జేయ వేలుగఁ, బనివడి వాయించి; రష్ట ♦ భయదరవంబుల్. ౧౨

ఆ. భుజము లప్పళింపఁ ♦ బుట్టుశబ్దంబులు, వెలసె పీనిరవము ♦ విస్తృతముగ
నవనినిండె; నంత ♦ నతనిసారథి చేత, నున్న యా[1]ప్రతోద ♦ మురివ్వఁ బడియె.

క. మకరాక్షుని కేతన పట, వికలంబయి నేలఁబడియె ♦ వింతగ; రథవ
ర్యకలితహాయములు పదముల, నక్రమగతిఁ బెట్ట మాని ♦ సరభస మొప్పన్.

1 ప్రతోదము=మునికోల.

క. ఆకులచరణన్యాసము,లై కదలుచు దీనముఖము♦లై బాష్పములన్
వ్యాకులమతిఁ గార్చుచు నని, కై కదలెను; భీకరుండు ♦ కడుదుర్మతియున్.

తే. ఐన మకరాక్షుఁ డారీతి ♦ నరుగునపుడు
పాంసుయుక్తంబుగా గాలి ♦ పరుషముగను
భయదముగ వీచె; ఘనవీర్య♦వంతులైన
దనుజు లాయపశకునాళి ♦ తలఁచ రపుడు. ౧౯౪ 3523

క. ఘనహస్తిమహిషవర్ణము, లనఁదగు దేహములు మఱి యి♦లాస్థలి రణరం
గనిచయములఁ దీవ్రగదా, సినికరఘాతముల కోర్చి ♦ చెలఁగుచు నుండన్.

క. అనిచేయునేర్పుతో నే,నును నేనను గర్వమొప్ప ♦ నూతనమోదం
బున నార్చుచు రాఘవులెటఁ,గనఁబడిరో యటకుఁజనిరి♦కడుఁబూన్కిమెయిన్.

డెబ్బదియొనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౭౯ - వ సర్గము.

శ్రీరాముఁడు మకరాక్షుని జంపుట

చ. వనచరయూథనాయకులు ♦ వాఁడిటు లంకను వీడి వచ్చుటం
గని ముదమొంది పైకెగసి ♦ గర్వము మీఱఁగ సంగరంబుచే
య నిలిచియుండి; రంత నమ♦రాళికి రాక్షసపంక్తితోడ ము
న్నని యయినట్లు లాసురుల ♦ నాకపు లెల్లను మీఱి మార్కొనన్. ౧౪ 3526

తే. కదనభూమి రోమహర్షణ♦ము దగనయ్యె;
వనచరులు రాక్షసులు వృక్ష♦పారశిలలఁ
బరిఘశూలములను వైచి ♦ పంతమూని
యొండొరులఁ గూల్చి; రసురు లు♦ద్దండవృత్తి. 3 3527

సీ. ఖడ్గశక్తులఁ గుంత♦గదలఁ దోమరములఁ బట్టసముల భిండి♦వాలములను
వజ్రముద్గరములఁ ♦ బాశదండంబుల నట్టి నిఖాతాహ్వ♦యాయుధములఁ
గపులతో యుద్ధంబుఁ ♦ గావించి; రంతట ఖరపుత్త్రుఁ డశ్లేచి ♦ శరవరముల
వరుసఁ బ్రయోగింప ♦ వానరుల్ పీడితులై మనంబుల భ్రాంతి ♦ నంది సాధ్వ

ఆ. సార్తులగుచు పాఱి;♦ రా రాక్షసులు కపు, లట్లు భీతిఁ బాఱ ♦ నతిముదమున
సింహనాదములను ♦ జెలఁగించి జయముల, వెలసి; రపుడు కపులు♦నలుఁగడలకు.

క. పరుగిడుటయు రాక్షసులటు, హరినాదము లొప్పఁజేసి ♦ యలరుటయును దాఁ
బరికించి రామభద్రుఁడు, శరవృష్టిం బఱపి దనుజ♦సమితిన్ నిలిపెన్. ౮ 3529

క. దనుజులు శ్రీరామునిచే,తను వారితు లగుటఁ జూచి ♦ దర్పంబున నా
దనుజేజ్యుఁడు మకరాక్షుం, డనియెం గ్రోధాగ్ని మండి ♦ యారామునితోన్.

క. రామా! నాతో మార్కొన, నీమహిని న్నిల్వ నీకు ♦ నే ద్వంద్వరణం
బామోదంబున నొసఁగెద, నీమహితధనుర్విముక్త ♦ కేషువితతిచేన్. ౧౦

క. నీయనుపంచకమును నిటఁ, దీయించెద; నాజనకు వ ♦ ధించితివి గదా
యాయటవి మరల నీవిటు, నాయెదుట రణంబు చేయ ♦ నైజబలమునన్.

క. నిలుచున్న నిన్నుఁ గనను,జ్జ్వలగతిఁ బైపైని గ్రోధ ♦ సారము పెరుగం
దలఁచుచునున్నది దుర్మతి!, యిలాధిపా! రామ! యప్పు ♦ డేఁ గ్రుధ నిన్నున్.

తే. దండకారణ్యమునయందె ♦ తవిలి కాన
కుంటి ననుచు మదంగంబు ♦ లుగ్రరీతి
మండుచున్నవి; రఘుకుల ♦ మండనా! యి
చట మదీయసుభాగ్యసం ♦ సర్గమునను ౧౩॥ 3534

క. నాకనులయెదుటఁ బడితివి, భూకాంతా! సింహ మొకఁడు ♦ భూరివిపినమం
దాఁకటఁ బీడితమై తగి, యాకాన మెఱొక్క.మృగము ♦ నరసెదురీతిన్.

క. నినుఁ జూడఁగోరియుంటిని;, కను మిదిగో నాదుబాణ ♦ గణవేగమునన్
గని మృతి మును నీచేఁ జ,చ్చినవీరులతోడ యముఁడు ♦ చెలఁగు నగరికిన్.

క. చనఁగలవు; పెక్కుపల్కులఁ, బనియేమిఁక రామ! నాదు ♦ పలు కొకదానిన్
విను సర్వలోకములు నీ, యనిమొనఁ గనుఁగొనునుగాక ♦ యాకృతిమనలన్.

తే. అస్త్రములచేతఁగాని గ ♦ దాయుధంబు
చేతఁగాని భుజంబుల ♦ చేతఁగాని
పెనురణము చేయ నితరసా ♦ ధనగణంబు
చేతఁగాని యభ్యాస మీ ♦ కేతెఱంగొ ౧౬॥ 3538

క. దానిం గొనియే సంగర, మోనృప! కావింపు; మనిన ♦ నుర్వీపతి యా
దానవునిపల్కులన్ విని, తానయి పైపైనఁ బ్రేలు ♦ దనుజాధమునిన్. ౧౭॥

క. కని పక్కన నవ్వుచు నో, దనుజా! నీవొనరుపంగఁ ♦ దగని పలుకులన్
ఘనురీతి నేల ప్రేలెదు, పనియగునే వానివలన ♦ బాలిశుఁడనరే. ౧౮॥ 3540

క. అనిచేసి కాని వాగ్బల,మునను జయింపఁగఁ గాదు; ♦ మును పయ్యటవిన్
దనుజవరుండై తగు నీ, జనకుఁడు త్రిశిరుండు సత్వ ♦ సారుఁడు మఱియున్.

తే. దూషణాఖ్యుఁడు మఱియుఁ జ ♦ తుర్దశముల
వేలు రాక్షసు లనిఁ దెగి ♦ రోలిని; గుల
పాంసనా! పాపమతి! తీక్ష్ణ ♦ భంగి నాసి
కానఖంబులు గలగృధ్ర ♦ కాకసమితి. ౧౯॥ 3542

క. వంచకములు నీమాంసం, బంచితముగఁ దినఁగఁగల; వ ♦ హార్యముదమునం
గాంచుము నాపౌరుష మని, మించినతమిఁ బలుక ఖరుని ♦ మేటికొమరుఁడున్.

క. మనమునఁ గుపితుండై రా,మునిమీఁద రణాంగణమున ♦ మొక్కలముగ వై

చెను బాణసమూహంబులు;, కనకసుపుంఖాత్తబాణ♦గణముల వానిన్. ౨౧౪

చ. నిరుపమబాణజాలముల ♦ నిర్భగరీతిని వైచి రాఘవుం
డురుజవ మొప్ప నత్తతిని ♦ నుర్విపయిన్ శకలంబులై పడం
గర మరుదైన శక్తి దగఁ♦గా నొనరించె; ఖరాత్మజన్ముఁడై
పరఁగుసురారి దాశరథి♦పంతము మీఱఁగఁ దేజ మొప్పఁగన్. ౨౨౪ 3545

తే. ఒండొరులఁ దాఁకి భయదమౌ ♦ యుద్ధ మప్పు
డొనరిచిరి; చాపవరముల♦నుండి జ్యాల
తలు, కరంబున వింటిదె♦బ్బలు తగులక
యుండఁ దొడిగిన యత్తెము♦నొరయుట నట. ౨౩౪ 3546

క. జనియించిన పెనురవ మొ,య్యన నభ్రమునందు వినఁగ ♦ నయ్యె జలదగ
ర్జన మట్లుగ; గంధర్వులు, దనుజులు దేవతలు భుజగ♦తతి కిన్నరులున్. ౨౪౪

చ. కనుఁగొనఁగోరి యద్భుతము♦గాఁ దగు నాకపథంబు నాకసం
బున వసియించి; రత్తతిని ♦ బూనికమీఱఁ బరస్పరాంగముల్
ఘనశరరాజిఁ గ్రుచ్చుట ని♦కాముగు తత్సమయంబునం గనం
గను ద్విగుణంబుగాఁ బెరుగఁ♦గాఁ దొడఁగెన్ మఱి వార లిద్దఱున్. ౨౫౪

తే. ఒకరుచేసిన దానికి ♦ నిఁక నొకటిగఁ
బ్రతికృతిం జేయుచున్ సంగ♦రంబు జేసి;
రంత మకరాక్షుఁ డారాఘ♦వాంబకముల
నడుమఁ ద్రుంచెను భూపతి♦నాథుఁ డంత. ౨౬౪ 3549

చ. దనుజవిముక్తమార్గణవి♦తానము స్వీయశరాళిచేత ను
ర్విని శకలంబులై పడఁగ ♦ వేగమ త్రుంచెను; దిగ్విదిక్కులం
గనఁబడె నంబకంబులె యఖండముగా మఱి భూమి యెల్లెడన్
గనదురు బాణజాలముల ♦ గాఢసమావృతయౌట నత్తఱిన్. ౨౭ 3550

తే. సుంతయును గానరాకుండె; ♦ నంతట గురు
బాహుఁడౌ రాముఁడుం గ్రుద్ధుఁ ♦ బరునిచాప
మట్టె ఖండించి యెనిమిది♦యంబకముల
నతనిసారథిద్రుంచె న♦ట్లసురురథము. ౨౮ 3551

చ. శరముల నుగ్గొనర్చి మఱి ♦ సైంధవరాజిని ద్రుంచె; నంత నా
సురరిపుతల్లజుం డని వి♦చూర్ణరథుండయి నేలనిల్చె; న
ద్ధరణిని నిల్చి భూతసము♦దాయభయంకరమై లయాగ్నితో
సరియయి మండు శూలమును ♦ శాతతరాగ్రముఁ గేలఁ బూనెఁ దాన్. ౩౧

చ. పెనురణమందు నాశరుఁడు ♦ భీకరరీతి జ్వలించుశూలమున్
మనమునఁ గ్రోధముం బ్రబల ♦ మాటికిమాటికిఁ ద్రిప్పి రాముపై

చెను; రిపుహస్తవిచ్యుతిని ♦ జెంది జ్వలించుచు వచ్చుచున్న యా
ఘనతరశూలముఁ న్నృపతి♦కాంతుఁడు వ్యోమమునందె లీలతోఁ. ౩౨ 3553

చ. శరముల మూఁటఁద్రుంచె; నిటు ♦ తారసువర్ణమనోజ్ఞశూల మా
ధరణిపుబాణవేగమునఁ ♦ దగ్ధయుఁ బిండిగనై మహోల్కనా
ధరఁబడె; నంతకార్యమును ♦ దా సులభంబుగఁ జేయురాముఁ డ
క్కరణిని శూలముం దునుమఁ ♦ గాఁ గని యభ్రమునందు భూతముల్. ౩౪

తే. మేలు మేలనిపొగడె; నా♦శూల మట్లు
శకలమౌటను ఖరునాత్మ♦జన్ముఁడు గని
ముష్టి బంధించి పైకెత్తి ♦ మ్రోలనున్న
రాము నిలునిలు మనిపల్కె ♦ రాక్షసుండు ౩౬ 3555

క. అరియట్లు తనదుపైఁ బడ, నరుదెంచుచునుండఁ జూచి ♦ యారాముఁడు భీ
తిరహితుఁడై నవ్వుచు నా,శరాసనమునందుఁ దొడిగె ♦ జ్వలనాస్త్రంబున్.

తే. ఇట్టు లాగ్నేయశరము నెం♦తేని పూన్కిఁ
గార్ముకమునందు సంధించి ♦ కరమువైవ
నద్ది యురమును జీలిచి ♦ యవలఁ జనఁగ
ధరణిఁబడి వాఁడు మృతినొందె ♦ దనుజు లడల. ౩౮ 3557

సీ. మకరాక్షుఁ డిట్లు స♦మరమునఁ గూలుటఁ గనిరాక్షసులు భూమి♦కాంతుబాణ
సముదయార్దితులయి ♦ సరగున లంకకే పరుగువాఱిరి; దేవ♦పటల మంత
దశరథరాజనం♦దన బాణవేగమ్మునను హతుఁడై వజ్ర♦మున హతమయి
ధరను గూలిన పర్వ♦తమురీతి నిలఁగూలియున్న యాఖరపుత్రు♦నుగ్రబలుని

తే. రాక్షసేజ్యుని మకరాక్షు ♦ రమణఁ గాంచి
చనియె నేటికి భీకర♦శత్రు వితఁ
డనుచు మిక్కిలిసంతుష్టి ♦ నంది యభ్ర
మందుఁ జెలువారుచుండె న♦య్యవసరమునందు. ౪౦ 3558

డెబ్బదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౮౦ - వ సర్గము.

{ ఇంద్రజిత్తు హోమప్రభావమున మరల రామప్రముఖుల నొప్పించుట.
రాముం డతనిఁ జంపునుపాయ మాలోచించుట. }

*చ. అని జయమందు రావణుఁ డ♦హార్యబలుండు ఖరాత్మజన్ముఁ డ
ట్లనిఁబడు టాలకించి మది♦యందు మహత్తరకోపమొప్ప దం
తనిచయ మట్టె గీటి ప్రవి♦దారణముం దిఁక నేమి చేయనౌ
నని యవుడెంచి యంతట మ♦హత్తరమై క్రుధ తన్ను ముంపఁగన్. ౧ 3559

* రావణ స్సమితింజయః-అనియూ.

క. తనయుని శక్రజితుం బని,చెను యుద్ధము చేయఁబోవ ♦ జితరిపువీరా!
యనుపమవీర్యుల భ్రాతల, ననిలో నారామలక్ష్మ♦ణాహ్వయులఁ దగన్. ౭½

క. పరిమార్పు మీవు మాయం, బరులకు నగపడక గాని ♦ వారికి దృగ్గో
చరుఁడవయి కాని పోరిన,గురుబలుఁడవు తలఁప నెదురు♦కొనఁగలఁ డెవఁడేన్.

తే. అప్రతిమకర్ముఁడైన యా♦హారిని గెలిచి
యున్నవాఁడవు రణమందు ♦ నుర్వి మనుజు
లైన యారాఘవులఁ గాంచి ♦ యాగ్రహమునఁ
జంపకుండుదువే? యేల ♦ శంక నాకు. ౮ 3562

చ. అనివచియించు రావణుని♦యానతిఁ గైకొని యజ్ఞభూమికిం
జని విధిమీఱ నగ్నినటఁ ♦ జక్కఁగ వ్రేల్చెను నింద్రజిత్తు పా
వననియమంబు పూని శుచి ♦ బాగుగ వ్రేల్వఁగఁ బూన రాక్షసాం
గన లొగి ఋత్విగర్థమయి ♦ గాథరయంబున రక్తవస్త్రముల్. ౮½ 3563

క. కొనివచ్చి రట్టిహోమం,బునఁ దోమరశరదళములు ♦ పూగము శాస్త్రో
క్తిని దగుపరిస్తరణములు,గను మఱియు విభీతకములఁ ♦ గ్రతుసమిధలుగన్.

సీ. అరుణవస్త్రమ్ము ల♦ధ్వరకర్తలకు స్రువ మినుపదిగనుగూర్చి ♦ యెలమి నింద్ర
వైరితోమరముల ♦ వరుసగ శరపత్రముల నగ్నిచుట్టును ♦ లలిఁ బరిస్త
రణము గావించియు♦గ్రముగాఁగహోమార్థమయి ప్రాణములఁగూడి♦యలరునీల
వర్ణమేషగళంబు ♦ వదలక ఛేదించె; నంతట నొకసారి ♦ యట్టెరగులు

తే. పగనె యగ్ని విధూమమై ♦ మిగుల మంట
లెగయఁగా వెల్గె విజయమిం♦కఁ గలుగునని
తెలుపునాచిహ్నములతోడ ♦ దీప్తిమెఱసె
నగ్ని యది; తప్తజాంబూన♦దాభ మగుచు. ౯ 3565

క. అరయఁగఁ బ్రదక్షిణముగాఁ, దిరుగుచు జ్వాలాన్వితమయి ♦ తేజరిలెం ద
త్తరుణమునఁ బురుషరూప,స్ఫురణమ్మున నగ్ని లేచి ♦ పూతహవిసులన్. ౧౦

క. తానే పరిగ్రహించెను, దానవవరుఁ డిట్లు శుచిని ♦ తగ వేలిచి యా
దానవనిర్జరరాక్షస,మానసముల కెలమి గల్గ ♦ మాడ్కిన్ భక్తిన్. ౧౦½

తే. తర్పణముఁ జేసి యద్దానఁ ♦ దా నెవరికిఁ
గనఁబడకయుండు శక్తిచేఁ ♦ గ్రాలురథము
దివ్యమగుదాని నెక్కె నా♦తేరు నాల్గు
తురగములఁ బూన్పఁగాఁ బడి ♦ యురుదుగఁ దగి. ౧౧½ 3568

క. సునిశితశరనికరంబయి, తనరుచు నారోపితగురు♦ధను వొప్పంగాఁ
గనఁబడి వెలసెను; మఱియును, గనకపరిచ్ఛదము గల్గి ♦ కాంతి మిగులఁగన్.

తే. అర్ధచంద్రాకృతులును జం♦ద్రాకృతులును
మృగములం బోలు నాకృతుల్ ♦ తగువిచిత్ర
ముల నలంకృతనుయి కడు♦వెలసె; నతని
ధ్వజము హాటకమయగురు ♦ వలయయుతము. ౧౩ 3570

క. సురుచిరవైడూర్యములఁ, బరిభాసురమునయి మండు♦పావకురీతిఁ
గరముగ్రంబుగ వెలసెఁ; గురుబలుఁ డాయింద్రజిత్తు ♦ కోరికమెఱయఁ.

చ. ఖరకరురీతిగా వెలసి ♦ కమ్రతరంబయి చూడ రాక భీ
కరమును నారథంబునను ♦ గంజజునస్త్రమున న్నితాంతముఁ
నిరతము రక్షణంబుఁగని ♦ నేర్పున నేరి కసాధ్యుఁడౌచు సం
గరమున గెల్పునే గొనడు ♦ కర్బురవీరుఁడు గానన త్తఱిఁ. ౧౫ 3572

క. రాక్షసమంత్రంబులఁ బ్రత్యక్షంబుగ నగ్నివేల్చి ♦ యగపడకయె వై
రిక్షయము చేయఁబూనుచు, రాక్షసపురి వెడలి శాంత♦రహితాత్ముండై.

*క. వనమున నసత్యమునివర,తనువులు చూడంగఁ బడఁగఁ ♦ దాల్చి యిచటఁ జే
రిన రామలక్ష్మణుల నిదె, యనిఁ జంపి యనీకవిజయ ♦ మంది యరుదుగఁ.

క. జనకుండగురావణునకుఁ, దనివి గలుగనిత్తు; నిపుడు ♦ తండ్రికిఁ బ్రమదం
బునుగల్గ రామలక్ష్మణు,లను జంపి ధరిత్రి మీఁదఁ ♦ బ్లవగుఁ డొకరుఁడుఁ.

ఆ. బ్రదికియుండకుండఁ ♦ బనిపూనిచేసెద; నని యదృశ్యుఁ డగుచు♦నాహవమున
నుగ్రుఁడైన యాతఁ ♦ డొగిఁ దండ్రియానతి, నంది క్రుద్ధుఁడగుచు♦నదరి నింగి.

క. ధనువును శరములు తీక్ష్ణము, లనుపమములు నొచు నొప్ప ♦ ననికిఁ జనియెఁ
ఘనవీర్యలౌచు భుజములు, పెనుపడుచుండంగఁ గాంతి♦పెద్దగఁ దనరఁ.

ఆ. తలలు మూఁడు గల్గు ♦ దారుణఫణులట్టు, లగపడుచును గపిబ♦లాంతరమున
నిలిచి తీవ్ర బాణ♦ములవైచు వీరుల, రామలక్ష్మణులను ♦ రక్కసుండు. ౨౦

క. కని వీరె రామలక్ష్మణు, లని యెంచి స్వకార్ముకంబు ♦ నపు డెక్కిడి వృ
ష్టిని మేఘము వర్షించెడు, ననువున శరధారలప్పు ♦ డనివర్షించెఁ. ౨౧ 3579

చ. అరదముతోడ నాకసము♦నందె వసించి యదృశ్యుఁడౌచు రా
ఘవసుతులఁ నిశాతశర♦వారమునఁ గడునొంచె; నిట్లు ని
ర్జరరిపుబాణవేగ మని ♦ రాఘవులం దగఁ గప్ప వారు ని
ర్భరవరచాపయుగ్మమున ♦ బాణములఁ సరిగూర్చి య త్తఱిఁ. ౨౨ 3580

క. అనుపమదివ్యాస్త్రబలం,బును జూపిరి; భూరిబలులు ♦ భూపతితనయుల్
ఘనశరవారంబునఁ జ, క్కనిరీతిని వ్యోమపథముఁ ♦ గప్పిన నైనఁ. ౨౩ 3581

* మిథ్యాప్రవ్రజితా వసే-అనిమూ. అనీకవిజయము=యుద్ధమునజయము.

చ. ఖరకరురీతిఁ గాంతుల ని♦కాయము మించెడునస్త్రజాలముల్
శరములు శక్రవైరిని వి♦శాలతరాభ్రమునందు నుంట నె
క్కరణి స్పృశింపకే యడఁగెఁ; ♦ గాంతులమించెడు నింద్రవైరి యం
బరములు గప్పు ధూమసమ♦వర్ణతమిస్రముఁ బుట్టఁజేయుచున్. ౨౬ 3582

సీ. మునుపె నీహారంబుఁ ♦ బోలుచీఁకటు లావరించియున్నట్టి♦దిక్సంచయములఁ
గనుఁగొనఁ గానట్లు♦గాఁ జేసె; నారీతిఁ జరియించుచునప్డు తీ♦చ్చరగణప్ర
యోగమ్మునంగల్గు ♦ నురుగుణధ్వనిగాని నేమినాదముగాని ♦ భీమతురగ
ఖురనిస్వనముగాని ♦ యొరులకు వినఁబడదయ్యె; నాతనిరూప ♦ మరయఁదోఁప

తే. దయ్యె; గురుబాహువగునాతఁ ♦ డట ఘనాంధ
కారతిమిరంబునందు నా♦సారవృష్టి
కరణి నద్భుతముగ బాణ♦గణసువృష్టి
గురిసె; మఱియును సురవైరి♦వరబలమున. ౨౭ 3583

క. అనిమొనఁ గ్రుద్ధుండై రా,ముని సర్వాంగముల భాను♦మూర్తి సమశరా
ళిని వైచుచు నొప్పించెను;, మనుజోత్తము లర్కవంశ♦మండను లంతన్.

తే. వర్షధారలచేతఁ బ♦ర్వతము లట్లు
బాణవృష్టుల నొచ్చుచు ♦ భద్రపుంఖ
నిశితశరముల వైచిరి ♦ నింగిఁ గూర్చి;
కంకపత్ర దళావృత♦కాండము లవి. ౨౯ 3585

క. సురపథమునందుఁ బత్రుల, కరణిన్ వేగమునఁ బాఱి ♦ కర్బురునిం దాఁ
కి రహిన్ దన్నర్కంబుల, వరుసన్ భేదించి రక్త♦వారిఁ దడియుచున్. ౩౦ 3586

క. ధరణిం బడియెను; నిట్లా,పురుషోత్తము లరికలంబ♦పూగంబున నా
తురులగుచుం దద్బాణవి,సరమును భల్లములఁ ద్రుంప ♦ సాగిరి పెలుచన్.

చ. దనుజుఁ డదృశ్యుఁడై తను ని♦తాంతము బాణము లేయుచుండు ది
క్కును గనిపెట్టి యచ్చటికిఁ ♦ గ్రూరతరాస్త్రము లొక్కరీతి వై
వను బనిపూని రాఘవుఁడు ♦ బాహువిలాసముమీఱ బాణమో
చనమును జేయఁజాలుచు నె♦సంగుమహారథుండు గావునన్. ౩౨ 3588

తే. ఒక్కచో నిల్వ కాత్మర♦థోత్తమంబు
తోడ సకలాశలకు మాయఁ♦గూడి తిరుగు
చరులబాణములకుఁ జిక్క ♦ కానృపసుతు
లను శితాంబకములను నొం♦చెను మిగులఁగ. ౩౩ 3589

క. వీరులు రాఘవు లట్లరి, వీరకనత్కనకపుంఖ♦విపులశరములన్
ఘోరంబుగ నంగంబుల, భూరిగతిన్ నల్లగాఱ ♦ భూతభయదులై. ౩౪

తే. పుష్పితపలాశములరీతిఁ ♦ బొలిచి; రంత
రవిని సురమార్గమునను స♦భ్రములు గ్రమ్మి
నపుడు తద్గతు లెఱుఁగ రా♦క పరఁగునటు
లమరవైరియు నెటుచని♦నదియుఁ గాని ౩౮౪ 3591

సీ. అతనిరూపముగాని ♦ యతనిధనుర్బాణములుగాని తద్గత♦ములగు నితర
వస్తువు లెవిగాని ♦ వసుధ నెవ్వరికైనఁ దెలియరావయ్యె; ని♦మ్మాల నతండు
బాణాళి పరఁగించి ♦ వానరశతములఁ బంచత్వ మొందించి ♦ ప్రధనసీమ
యందుఁ బడంజేసె; ♦ నపుడు లక్ష్మణుఁ డతికోపంబునఁ రాముఁ♦గూర్చి పలికె

తే. *నేను బ్రహ్మాస్త్రమును వైచి ♦ నిఖిలరాక్ష
సులను ద్రుంచెద; నన్న యా♦శుభతరాంగ
లక్షణుండయి తనరారు ♦ లక్ష్మణుఁగని
రాముఁ డిట్లని పల్కెఁ శు♦భ్రతరభంగి. ౩౭౪ 3592

క. ఒకనినిమిత్తము ధరఁగల, సకలాసురులను వధింప ♦ సాహసమ్మున ని
ట్లు కదుంగోరుట తగవే, యిఁక వినుమా! యని నొసర్ప♦కే యున్నజనుఁ.

ఆ. అనిని దాఁగియున్న ♦ యాతనిఁ; బ్రాంజలియైనవాని శరణు♦నందువానిఁ
బరుగువాఱుచున్న♦వానిఁ బ్రమత్తునిఁ, జంపఁదగదు సుమ్ము♦సహజ! యెపుడు.

క. గురుబల! యీతనినే సంగరమునఁ జంపంగ మనము ♦ గావింతము దు
ర్భరఫణులఁ బోలి వేగస్ఫురణంబున మించు నస్త్ర♦పుంజ మితనిపై. ౮౦

క. పరగింతము; మాయను గొని, యరకములతోఁ గానఁబడక ♦ యభ్రమునందే
తిరిగెడు నీనీచుని దేవరిపుం గని ప్లవగ సైన్య♦పాలకు లెల్లన్. ౮౧ 3596

క. బల మలరారఁగఁ జంపం, గలఁ; రీయింద్రారిపూన్కి ♦ తత్వావివరంబుం
గలయుం జొచ్చినసైనను, బలిసద్మము నొందినను ది♦వమునకుఁ జనినన్.

తే. ఆకసంబున కెగసిన ♦ నట్టి యెంకఁ
జొచ్చి కనఁబడకున్నను ♦ శుంభదుగ్ర
మామకాస్త్రాగ్నిదగ్ధుఁడై ♦ మహిఁ గతాసుఁ
డగుచుఁ బడిపోనఁ గలఁడింక ♦ ననియె నిట్లు. ౮౨ 3598

చ. గురుమతి సత్ప్రభావుఁ డరి♦కుంజరసింహము రాఘవేంద్రుఁ డి
ట్లురణి వచించి భీతికర♦కర్ముఁడు భీకరుఁడైన దానవుం
దవ్వరగ వధింపఁగాఁ దగిన ♦ దారుణకృత్యము నెట్లుచేయఁగాఁ
దరమగునంచు నెమ్మదిని ♦ దాను దలంచుచునుండె నంతయున్. ౮౩ 3599

ఎనుబదియవ సర్గము సంపూర్ణము.

---

* తతో రామో లక్ష్మణం శుభలక్షణమ్-అనిమా.

౮౧ - వ సర్గము.

ఇంద్రజిత్తు మాయాసీతను హనుమంతుఁడు చూచుచుండఁ జంపుట.

క. గురుమతి రామునియాజ్ఞ*యు, మరసి గ్రహించుచును రాక్ష♦సాధీశుఁడు నం
గరమును మాని పురంబున, కరిగె నచటనుండి దూర♦మరయుచు మదిలోన్.

చ. తనురుచి మీఱ శూరుఁడగు ♦ దానవవర్యుఁ డతండు పత్తనం
బును దగఁ జొచ్చుచున్ బలము ♦ పొల్చెడు నుత్తనుకుంభకర్ణము
ఖ్యనిఖిలదానవుల్ తెగుట ♦ నాత్మఁ దలంచి యమర్షయుక్తిచేఁ
గను లరుణంబులై తనరఁ♦గాఁ బురి వెల్వడి యుద్ధభూమికిన్. ౨ 3601

తే. మఱల వచ్చెను; గురువీర్య♦మండితుఁ డమ
రాళికంటకుఁడును బుల♦స్త్యాన్వవాయ
జనితుఁడు నగు నాతండు రా♦క్షసగణయుతుఁ
డగుచుఁ బడమటిద్వారంబు ♦ నపుడు దాఁటి. ౩ 3602

క. చని వీరులైన రాఘవు, లనికి సుహోద్యుక్తు లగుట ♦ నారసి దుఃఖం
బున వారి ముంచి యుద్ధం,బును మానఁగఁ జేయ మాయఁ♦బూని కడువడిన్.

క. పఱఁగించె దాని నంతట, నరుదుగ మాయైకశక్తి ♦ నవనీసుత న
త్తరుణమునఁ బుట్టఁజేయుచు, నరదంబున నుంచి బలము ♦ లార్భటిమీఱన్.

క. తనచుట్టు నిలువఁగా సీ,తను జంపం గోరె; దుర్మ♦తంబునఁ దగు నా
దనుజుం డెల్లర మోహం,బున ముంపం గోరి ప్లవగ♦ముఖ్యులు గనఁగన్.

చ. జనకజఁ జంపునుద్యమము ♦ స్వాంతమునందునఁ గోరి యెచ్చటన్
వనచరు లుండిరో యటకుఁ ♦ బర్విడె; నప్పురినుండి యింద్రజి
త్తనికిని వచ్చుటం గనిన ♦ యాకపు లెంతయుఁ గ్రుద్ధులై రణం
బును గడుఁ జేయఁగోరి కర♦ముల్ శిలలం గొని యొప్పమీఱఁగన్. ౭

తే. మారుకొని; రంతఁ గపిగణ♦ముండనుండు
హనుమ మిగుల దురాసదం♦బైన భూరి
పర్వతాగ్రముఁ గరమునఁ ♦ బట్టి కపుల
యగ్రభాగంబునం జనె ♦ నతనిపైకి. ౮ 3607

సీ. హనుమంతుఁ డంత నిం♦ద్రునివైరిరథముపై రాఘవుప్రియురాలి ♦ రాజవదన
విహతసమ్మోదను ♦ విగతైకవేణిని నుపవాసకృశముఖి ♦ నొప్పుదక్క
యనిశముఁ గట్టిన ♦ యాయంబరముతోడఁ దీనయై యుండిన ♦ మాననీయ
దేహసంస్కార మే♦తీరున లేకుంట నవయవంబుల ధూళి ♦ యావరింప

---

* యకారము గాయత్రియందుఁ బందొమ్మిదవయక్షరము. ఇటనుండి పందొమ్మిదవ సహస్రమారంభమైనది.

తే. నున్న సీతను గాంచె; నా♦నన్నసీమ
నాతఁడు ముహూర్తమాత్ర మ♦య్యతివఁ గాంచి
జనకతనయయె యంచు ని♦శ్చయము చేసి
కొని విషాదంబు నొందుచు ♦ మనసునందు. ౧౦ 3608

క. జనకజను స్వల్పకాలం, బునకుం బూర్వంబె లంకఁ ♦ బొడఁగాంచెను గా
నని యట్లు నిశ్చయించెను;, హనుమయు మలదిగ్ధదేహ♦యై దీనయునై. ౧౧

క. దనుజునిరథమందుండిన, జనకజఁ గని మోము బాష్ప♦జలములఁ గలఁగన్
వనటం గాంచెను; శోకా, ర్తను విహతానందఁ గృపకుఁ ♦ దగు నాసీతన్.

తే. ఇంద్రజిత్తునకుం జిక్కి ♦ యొలమి దక్కి
యతనిరథమున నుండంగ ♦ నపుడు చూచి
యితఁడు రథమున జనకజ ♦ నిట్టు లుంచి
తే గతం బేమి యంచు మ♦దిం దలంచి. ౧౩ 3611

క. వనచరులం బ్రశ్నించెను;, హనుమయు నట నున్నవాన♦రావళితోఁ దా
నును నింద్రజిత్తుమీఁదికిఁ, జనియెను; గపిబలము పైకిఁ ♦ జను దేరంగన్.

క. కని యింద్రజిత్తు క్రోధం,బున మూర్ఛితుఁ డగుచు ఖడ్గ♦మును దాఁ గోశం
బున నుండి పెఱికి జనకుని, తనయ యగు శిరంబుఁ బట్టి ♦ దారుణరీతిన్. ౧౪

క. అరదంబునఁ దనమాయా, విరచితయె రామ! రామ! ♦ విభు! మహాత్మా!
కరుణింపు మనుచు నేడ్చెడు, తరుణీమణి జనకరాజ♦తనయం గ్రుధచేన్. ౧౫

క. వనచరు లంరఱు చూడం, గను గొట్టెను; బననసుతుఁడు ♦ కాంతశిరోజా
ళిని వాఁడు పట్టుకొనుటం, గని దైన్యము నొంది బాష్ప♦కణములఁగార్చెన్.

తే. చారుసర్వాంగి రాముని♦గారవంపుఁ
దరుణి యాసీత యట్లవ♦స్థను గుమవఁగఁ
గాంచి హనుమ యమర్షము ♦ గదుర నసుర
వరునినుతు సింద్రజిత్తుని ♦ బాగుగఁ గని. ౧౮ 3616

క. పరుషాక్షరములతో ని,వ్వగుసం బలికెన్ దురాత్మ! ♦ బ్రహ్మర్షిమహా
త్తరకులజనితుఁడ వయ్యును, సురవైరవ్యయమునందుఁ ♦ జొచ్చితి కానన్.

క. సతి యగు సీతశిరోజ, ప్రతతిని దాఁకితివి దీనఁ ♦ బాడగుదువు దు
ర్మతి యిట్లు పుట్టినది కద?, దితిజా! చీ! పాపరతము♦తివి గనుక నిఁకన్. ౧౯

క. త్వరలోనం జెడిపోదువు, కరుణారహితా! దురాత్మ! ♦ కడునీచుండా!
నిరతదురాచారా! పా,పరతపరాక్రమ! యనార్య♦పథమున నిచటన్. ౨౦

తే. ఇట్టిహీనంపుఁబని చేసి ♦ తీవు, దీనిఁ
బాపియే గాని యితరుఁ డె♦ప్పటికిఁ జేయఁ

డో కృపాహీన! యేవలే♦దో! మదికిని;
గరుణ యపరాధియెడఁ గూడ ♦ దరయ ననదో?. ౨౦౹ 3620
చ. జనకజ స్వాలయంబుఁ బరి♦చారికలన్ విడనాడి రాజ్యవ
స్తునిచయ మెల్ల వీడి తన♦తోడగు రాముని ప్రాపుఁ బాసి యే
యనువున నీకు దోష మిసు♦మంతయుఁ జేయకయుండఁగా వధిం
పను జతనంబు చేసెదవు ♦ పాపుఁడ! యే మొనరించె నేరముల్. ౨౧౹ 3621
తే. అట్టి మైథిలి సీతను ♦ నంత మొందఁ, జేసి యెట్టులైన నీ వింకఁ♦జిరముభూమి
బ్రదుకఁ జాలవు గొప్పపా♦పంపుఁగృతిని, జేయుటం జంపఁదగు దీవు♦సిద్ధ మిద్ది.
క. కనుకన్ నాచేఁ జిక్కితి, దనుజా! కంటకుఁడ వౌటఁ ♦ దప్పక లోకం
బున వధ్యుఁడ వగుదువు కను,కను నీ వీలోకమందుఁ ♦ గడు నీచుఁడవై. ౨౩
ఆ. జీవితములఁ బాసి ♦ శీఘ్రమ ప్రేతమ, వగుచుఁ బదియు నాలు♦గైన జగము
లందు స్త్రీనిఁ జంపి♦నట్టివా రేకుత్సి,తపద మొందువారొ ♦ దాని నీవు. ౨౩౹
క. చని పొందఁగలుగు దంచని, హనుమంతుం డిట్లు పలికి ♦ సాయుధులగునా
వనచరులఁ గూడి క్రోధం,బున రావణిపైకిఁ బూన్కిఁ ♦ బోయెన్ ద్వరతోన్.
చ. బల మలరారఁ బైఁ బడఁగఁ ♦ బౌరుష మూనియొ వచ్చుచున్న యా
బలముల నంజనాతనయు ♦ బాహుబలాఢ్యులు భీతిదుల్ సురా
రుల భటు లప్డు దాఁకి కడు ♦ రూక్షముగా నని సేసి యంతటన్
నిలిపిరి; శక్రవైరియును ♦ నిర్భరబాణసహస్ర మొక్కటన్. ౨౫౹ 3626
చ. ధనువునఁ గూర్చి వైచి యతి♦దారుణరీతిని వానరౌఘముం
వనటను బొందఁజేసి కపి♦వర్యునిఁ బావనిఁ గాంచి పల్కె ని
ట్లని; హరినాథుఁ డారఘువ♦రాన్వయుఁ డీవును యన్నిమిత్త మీ
దనుజపురంబుఁ జేరితిరొ ♦ తన్మిథిలాత్మజ నిప్డె యిటన్. ౨౬ 3627
తే. నీవు చూచుచు నుండంగ ♦ నే వధించు
వాఁడ వనచర! యాసీతఁ ♦ బ్రథమముననె
చంపి యవ్వల రామల♦క్ష్మణుల దుర్మ
తిని విభీషణు సుగ్రీవు ♦ నిను వధింతు. ౨౮ 3628
క. వనచర! స్త్రీలవధింపం, జన దని చెప్పితివి గాదె ♦ శాస్త్రోక్తముగాఁ
గను, బదు లిడువాఁడను నే, విను మెయ్యది శత్రువులకుఁ ♦ బీడాకరమౌ. ౨౯
ఆ. అద్ది యెట్టిదైన ♦ నాచరింపం దగుఁ, దప్పకుండఁ గానఁ ♦ దరుణి దీనిఁ
జంపువాఁడ ననుచు ♦ శ్వసనజునకుఁ జెప్పి, యప్పు డేడ్చుచున్న♦యవనితనయ.
తే. మాయచేఁ జేయఁబడిన య♦మ్మానిని శిత
ధారగల ఖడ్గముం గొని ♦ తనకరమున
నటికె; మిక్కిలి ప్రియదర్శ♦నయుఁ దపస్వి
నియుఁ బృథుశ్రోణియు నగునా♦నెలఁత నిట్లు. ౩౦ 3631

క. దనుజోత్తముఁ డగు రావణు,తనయుం డుపవీతమట్లు ♦ తగ నఱికిన మే
దినిఁ బడెఁ దుండములై; సీ,తను నీవిధిఁ జేతులారఁ ♦ దాఁ జంపి తమిన్.

క. దనుజుం డిట్లు వచించెను, హనుమంతునితో నమర్షు ♦ నారఘుపతిభా
ర్యను జంపినాఁడ నే నిదె, కనుమా! జానకియుఁ దెగియెఁ ♦ గాదే? యిచటన్.

ఆ. ఇంక మీప్రయత్న ♦ మిది యెల్ల విఫలంబె,యయ్యె; ననుచుఁ బలికి ♦ యాతఁ డాత్మ
కరయుగమున ఖడ్గ ♦ పరుషధారను సీత, నట్టినఱికి హృష్టుఁ ♦ డగుచు నంత. ౩౪

క. అరదమ్మున నుండియె భీ,కరనాదము పరఁగఁ జేసెఁ; ♦ గడు దాపున సం
గర మొనరింపను నిలిచిన,హరు లెల్లను రావణుని ప్రి ♦ యాత్మజుఁ డెలమిన్.

క. తనచుట్టును దుర్గమువలె, దనుజులు గనుపట్టుచుండఁ ♦ దన్మధ్యమువం
దున నుండి నోరు పెద్దది,గను జేసి యొనర్చిన ధ్వనిఁ ♦ గడు విని రాత్రిన్.

చ. జనకజ నిట్లు త్రుంచి మది ♦ సంతస మందుచు నుబ్బుఁ గాంచె నా
దనుజవరాత్మజుండు; ప్రహ ♦ సంబునఁ గేలెడువానిఁ గాంచి యా
వనచరులున్ విషణ్ణులయి ♦ బాగుగ ముందును వెన్కఁ జూడకే
చనిరి సబాష్పనేత్రములు ♦ చాలవిలోలములై కనంబడన్. ౩౬ 3637

ఎనుబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౮౨ - వ సర్గము.

{ హనుమదాదులు రామునిచెంతకేగ నింద్రజిత్తు నికుంభిలయందు హోమము చేయుట. }

చ. వనచరు లిట్టు లయ్యశని ♦ భంగి భయంకరమై చెలంగు నా
దనుజునిసింహనాదమును ♦ దా రొగి గంచు భయంబునన్ జవం
బున దెసలం గనుంగొనుచుఁ ♦ బోయిరి; వాయుతనూజుఁడున్ భయం
బునను విషణ్ణవక్త్రులయి ♦ పొల్పఱఁ దోఁచినరీతిఁ బాఱున
వ్వనచరులన్ మహార్తులను ♦ బల్కె మనంబున ధైర్య మూనుచున్. ౨ 3638

క. వనచరులారా! మోములు, వనటం గుందంగ మీరు ♦ బవరంబున మీ
ఱిన యుబ్బు దక్కి పాఱం, జనునే? శూరత్వ మిపు డె ♦ చటి కేగెనొకో?. ౩

చ. అని యొనరింప నేఁ జనుడు ♦ హాయిగ రండు మహాహవంబులన్
ఘనయుశ మొందు శూరులకు ♦ గర్హ్యము యుద్ధము వీడి పాఱఁగా;
నను హనుమంతుపల్కులకు ♦ నక్కపు లాత్మల హర్ష మందుచుం
దనువులు పుల్కలం గను ను ♦ దారమహీధరశృంగవృక్షముల్. ౪ 3640

చ. కరములఁ బట్టి నిల్చిరి; త ♦ గం గపిసింహులు గర్జనంబులన్
సురరిపులన్ వధింపఁగను ♦ చొప్పడు త్రోవను బోయి; రప్పుడా

హరివరుఁ బావనిం గొలిచి ♦ యాతనివెంటనె పోయి రట్టిసం
గరము నొనర్పు; వాయుజుఁ డ♦ఖండబలంబున నాల్గువ్రక్కలన్. ౬౫ 3641

ఆ. కపులు చుట్టుముట్టి ♦ కడువడి నడువఁగా
మంట లలరు దహను ♦ మాడ్కి శత్రు
బలములను దహించె; ♦ బ్రళయకాలంబునఁ
బ్రజలఁ జంపు యముని♦భంగి హనుమ. ౭ 3643

క. వనచరబలపరివృతుఁడై, దనుజులతో సంగరంబుఁ ♦ దా సలిపె; మరు
త్తనయుఁడు క్రుధయుక్ శోకం,బును బెనఁగొనవైరియరద♦మున భూరిశిలన్.

ఆ. పడఁగ వైచె; నంతఁ ♦ బైకేగుదెంచెడు,శిలను సారథియును ♦ శీఘ్రము గని
తాను జెప్పునట్టు♦గా నడచుమహాశ్వ,ములను గట్టియున్న ♦ లలితరథము. ౯౫

క. తొలఁగించెఁ గదున్ దూరము, శిల యది యాయింద్రజిత్తుఁ ♦ జెందక రథమం
దలరెడు సారథిఁ జంపక, ఫలరహితముగాఁగ వైవఁ♦బడి యట ధరణిన్. ౧౦౫

తే. పగులఁ జీలిచికొనుచును ♦ బలినికేత
నమును జొచ్చెను; బవనత♦నయుఁడు పెనుశి
లను దగన్ వైవ రక్షోబ♦లములు వనట
నందె యాశిల ధరఁ బడు♦నపుడు మిగుల. ౧౧౫ 3646

ఆ. దానిక్రిందఁ బడుటఁ ♦ దనువులు నలఁగుట,ముద్దయైరి; ప్లవగ♦ముఖ్యులెల్ల
రవము లట్టి చెలఁగ ♦ రావణిపై కేగి, రట్టి *నూఱులుగ మ♦హాబలముల.

సీ. గురువీర్యులును భయం♦కరవిక్రములునగు నవ్వానరులు యుద్ధ♦మందు నింద్ర
వైరిపై గొప్ప మ♦హీరుహంబుల గిరిశిఖరంబులఁ గొని వై♦చిరి; మఱియును
దరుశైలవృష్టిని ♦ నరులమీఁదం గురియించుచు నార్చుచు ♦ నెన్నొరీతు
లగురవంబుల మహా♦హవము రాక్షసులతో నొనరించి;రురువీర్య♦మునఁ జెలంగు

తే. కపులు సత్త్వశాలఁది వృ♦క్షములఁ గొట్ట
భయదరూపులు రాక్షసుల్ ♦ బవరమందుఁ
బొరలి; రంతట స్వబల మా♦హారిబలార్ది
త మగుటం గాంచి క్రుద్ధుఁడై ♦ దనుజవరుఁడు. ౧౬ 3648

క. కరమున విలు దాలిచి యా, పరసేనలపైకి నడచె; ♦ బహువారము లా
సురవైరివిక్రమము సం,గరమునఁ గనఁబఱచియుండెఁ ♦ గావున నపుడున్. ౧౭

క. బలములు తనుఁ జుట్ట వెసం,గలనునకున్ రాఁగ బాణ♦కాండంబుల ను
జ్జ్వలరీతిం బరఁగించుచుఁ, బొలియించెం గపిమృగేంద్ర♦ములఁ బెక్కంటిన్.

ఆ. అతనివెంట నున్న ♦ యసురులు శూలాశ
నులను బట్టసగణ♦ములను ఖడ్గ

---

* త మధ్యభాగం చ్ఛతశో నదంతః-అనియా.

కూటముద్గరములఁ ♦ గోఁతుల సత్వంబుఁ
బూని కొట్టి; రంతఁ ♦ బొలుచు హనుమ. ౧౮ 3651

క. తనబల మలరఁగఁ బోదెల, ఘనశాఖలఁ జెట్లు శిలలఁ ♦ గైకొని భీతిం
గనఁబఱచు కార్యములఁ జే,సిన దనుజులతోడ ననిని ♦ జేసెం గడఁకన్.

ఆ. విక్రమమున వైరి♦వీరుల హనుమంతుఁ, డట్టు లాపి వనచ♦రాళిఁ గాంచి
నరగ నీబలంబు ♦ సాధింపఁ దగినది, మనకుఁ గాదు ఫలము ♦ గనఁగఁ బోము.

క. మన మందఱ మా శ్రీరా,మునిప్రియ మొనరింపఁ గోరి ♦ ముదమునఁ బ్రాణా
ళిని గూడ నెంచ కుర్విప,యిని బోరలుచు నెట్టులైన ♦ నెవ్వతికొఱకై. ౨౧

క. అని చేయుచు నున్నామా, జనకజ యాసాధ్వి తెగె న♦సాధుదనుజపు
త్త్రునిచేత; నీ కువార్తను, జని రాఘవునకును తపన♦జనికిని నిపుడే. ౨౨ 3655

క. తెలుపుద మారామాదులు, తలపోయుచు దీని కేమి ♦ తలఁతురొ చేయన్
గలనున మన మిద్దానినె, కలిసి యొనర్పంగఁ దగును ♦ గాదే యనుచున్.

చ. హనుమ వచించి యవ్వనచ♦రాళిని యుద్ధమునుండి మాన్పి నె
మ్మనమున భీతినే గనని ♦ మానిసి గావున మెల్లమెల్లఁగాఁ
జనియెను సేనలం గలిసి; ♦ శక్రవిరోధి దురాత్ముఁ డాట నా
హనుమయు రామచంద్రుకడ ♦ కల్లన పోవుటఁ గాంచి తానునున్. ౨౪

తే. *చనియెఁ జైత్యనికుంభిల♦కును నియతిని
హోమమును జేయ; నిక్లిగి ♦ యుద్యానమున
దేవతాలయ మొందిమ♦దిన్ సుభక్తి
తనర హోమము చేసె శా♦స్త్రవిధి మీఱ. ౨౫ 3658

సీ. యజ్ఞభూమిని నగ్ని♦యం దింద్రజిత్తట్లు సవిధిహోమమును మాం♦సమునరక్త
మునను జేయఁగ నగ్ని♦యనుహవిస్సులఁగొని ప్రజ్వరిల్లెను;బృహ♦ద్భానుఁడంత
రక్తహోమవితృప్తి ♦ రాజిల్లుచున్ లేచి తీవ్రమ్ముగా మండి ♦ దెసల నంటి
సంజ రంజిల్లు భా♦స్కరుఁ బోలి కనుపట్టె; నంత నింద్రారి శా♦స్త్రానుసార

తే. పద్ధతులఁ జక్క నెఱిఁగిన ♦ పండితుండు
కనుక దనుజులకున్ మేలు ♦ గలుగ వేల్చె
నంతట నయానయజ్ఞులౌ ♦ నసురులు గను
చుండి రద్దాన లోపంబు ♦ లుండ కుండ. ౨౬ 3659

ఎనుబదిరెండవ సర్గము సంపూర్ణము.

---

* గత శ్చైత్యనికుంభిలామ్-అనియూ.

౮౩ - వ సర్గము.

—సీతామృతిని విని రాముఁడు చింతింప లక్ష్మణుం డూఱార్చుట.—

చ. దనుజులు వానరుల్ మిగుల ♦ దారుణరీతిని జేయుచున్న యా
యనిని జనించినట్టి తుము♦లారవముల్ విని జాంబవంతుఁ డెం
దునకయిరో సమీపమునఁ ♦ దోఁచిన రాముఁడు పల్కె నిట్టులా
తనిఁ గని; దుష్కరాహవము ♦ తా హనుమంతుఁడు చేయునట్లుగన్. ౧

క. మనమునకుం దోఁచెడు నెట్లన భీకరముగ మహాయు♦ధాళిధ్వనియున్
వినఁబడుచున్నది చెవులకుఁ;, గనుకన్ భల్లూకనాథ! ♦ కడు వేగముగన్.

తే. నీదుసేనలతోఁ గూడి ♦ నీవు వేగ
చనుము కపివర్యుఁడైన యా♦హనుమ యొంటి
సంగరము చేయుచుండుట ♦ సాయపడుము
నాఁగ భల్లూకసముదయ♦నాథుఁ డట్లు. 3 3662

క. తనకున్ శ్రీరాముఁడు చేసిన యాజ్ఞను దలను దాల్చి ♦ సేనావృతుఁడై
చనియెను బశ్చిమద్వారంబునఁ గలహనుమంతుఁగాంచుఁ♦బొంగెడుకాంక్షన్.

క. వనచరు లెల్లను యుద్ధంబును నొనరిచి యలసి యూర్పు♦పుంజము లెల్లన్
గనఁబడఁ దనుఁ బరివేష్టింపనురాఁ ద్రోవఁ గనె హనుమ ♦ భల్లుకపతియున్.

చ. హనుమయు నీలమేఘనిభ♦మౌ తను వొప్ప భయంకరంబుగా
నని నొనరింప నాయితము♦నై చనుదెంచెడు భల్లుకాళినిం
గనుఁగొని త్రోవనే మరలఁ♦గాఁ దగు వెన్కకు నంచుఁ జెప్పి రా
మునికడ కేగెఁ దాను; *యశ♦మున్ విలసిల్లఁగ నున్న యాతఁడున్. ౬

చ. హరిబలముల్ తనుం గొలిచి ♦ యార్తిని గుందుచు వెన్క రాఁగ భూ
వరుఁ గనఁ బోయి వేగముగ ♦ వంతను బొక్కుచు నిట్లు పల్కె; నో
యరిజనకాల! మేము సమ♦రాంగణమందున విక్రమించుచున్
సురరిపులన్ వధింపఁగను ♦ జూచుచు ముందట నుండు నంతలోన్. ౭ 3666

తే. రావణాసురుపుత్త్రుండు ♦ రమణ సీతఁ
బట్టి తెచ్చి రథంబునఁ ♦ గట్టి యామె
యేడ్చుచుండఁగఁ జంపె మా♦యెదుట; వైరి
సూదనా! తద్వధంబును ♦ జూచి నేను. ౮ 3667

చ. మనసు చలింప దుఃఖమును ♦ మాటికి మాటికిఁ బైకొనంగ నే
పనియును దోఁప కివ్విధముఁ ♦ బల్కఁగ వచ్చితి; నంచుఁ జెప్ప నా
హనుమనుడుల్ చెవిం బడఁగ ♦ నారఘురాముఁడు శోక మొంది యొ
య్యన హతమూలభూమిరుహ ♦ మట్టులు మూర్ఛిలి నేలపైఁ బడెన్. ౧౦

---

* సన్నికర్షం మహాయశాః-అనియూ.

క. సురతుల్యుఁడైన యారఘు, వరుఁ డుర్విం బడఁగఁ గాంచి ♦ వనచరముఖ్యుల్
పరుగెత్తి యచ్చటికి వ, చ్చిరి నాలుగు దెసలనుండి ♦ శీఘ్రము యాత్రిన్. ౧౧

తే. ఉచ్ఛిఖంబులు మండుచు ♦ నున్న యగ్ని
కరణిఁ దేజంబునం జేరఁ♦గాఁ దరంబు
గాని యారాముని దేర్పఁ♦గా సరోజ
కువలయసుగంధిజలములఁ ♦ గురిసి తడుప ౧౨ 3670

క. మనమును దహించుదుఃఖం, బున లక్ష్మణుఁ డారఘూత్త♦ముని నవ్వస్థన్
దన బాహువులన్ గైకొని, యనియెను; హేత్వర్థసువచ♦నాళి నతనితోన్.

సీసమాలిక:—

*తండ్రివాక్యమును సా♦ర్థకముగఁ జేయుధర్మపథంబునన్ దృఢ♦మనసుతోడ
నిలుచువాఁడవు మహీ♦శల మెల్లఁ జేఁ జిక్క దానిఁ బోఁగొట్టిన ♦ తల్లివంటి
కైకయందును భూమి♦కాంతునియందును మనసునఁ గలుషమ్ము ♦ మనఁగ లేని
విజితేంద్రియుండవై ♦ వెలయువాఁడవు,ధర్మమతివియునగునిన్ను♦నతులితముగు
ధర్మము తాను స♦శ్యముగఁ గార్యపువేళ లేవియట్టిది యగుఁ ♦ గాన వ్యసన
ములనుండి కాపాడఁ♦గలది గాదయ్యెను; నట్టి యధర్మ మ♦నర్థమగుసుఖముఁ
బోఁగొట్టఁ దగినదై ♦ పోలిచియు నయ్యదియును లేనిదే కావు♦నను దురాత్ముఁ
డైన రావణుని సు♦ఖాళిని వారింపఁ జాలకున్నది; రఘు♦సత్తమ! యిఁక
ధర్మ మధర్మము ♦ ధరణి లేవనుటకుఁ గలప్రమాణము లెవ్వి? ♦ గలిగినయెడఁ
బ్రత్యక్షమా! యది ♦ బహుభంగిఁ గాఁ దగు ననుమానమా?శబ్ద♦మనఁగఁ దగిన
యట్టిప్రమాణమా? ♦ యని యందు వేమొ! ప్రత్యక్షమ్ము గాదెట్టు♦లన్న వినుము
స్థావరజంగమా♦త్మకపదార్థంబులు ప్రత్యక్షముగఁ గంటఁ♦బడుచు నుండు
మాడ్కి ధర్మము వధ♦ర్మంబును దెలియుట లేదు గావున నవ్వి ♦ లేని వనియు
నామనోనిశ్చయం; ♦ బోమహీపాలకా! స్థావరవస్తు వే♦సరణిఁ దెలియఁ
బడుచున్నదో యట్లు ♦ ప్రతిజంగమపదార్థ మగపడుచున్నది♦యె గద; ధర్మ
మట్టు, లధర్మము ♦ నగపడుటయె లేమ మఱి యివ్వి యుండిన♦మహిని స్థావ
రముగనో, మఱి జంగ♦మముగనో యుండంగవలయు నట్టులు లేని ♦ వౌటనవ్వి
ప్రత్యక్షములు గావు ♦ పరమధర్మంబతీంద్రియమయ్యునుండిన♦నయగుణాఢ్య!
నినుఁ బోలు ధర్మచి♦త్తునకు నాపద లేకయే యుండు దనుజున ♦ కేసుఖంబు
గలుగక యుండును; ♦ లలితగుణాకరా! ఫలము ధర్మాధర్మ♦ములకు సుఖము
వ్యసనంబు కాన న♦వ్వానిని బట్టియే యవి యున్నవని మన ♦ మరయువచ్చు
ననుమానమున నన్న ♦ దనుజేంద్రుఁడగు రావణాఖ్యుఁడధర్మయు♦క్తాంతరంగుఁ

* శుభే వర్త్మని తిష్ఠంతమ్ ..ఇత్యాదిశ్లోకాష్టకమునకు వ్యాఖ్యానకర్తలు వ్రాసిన యర్థము సమగ్రముగాఁ దెనుఁగునఁ జేర్పఁబడిన దని గ్రహింపందగు.

డగుఁ గాన వ్యసనంబు ♦ నందంగ వలయును ధర్మంబెయున్నచో ♦ ధర్మయుక్తి
నలరునీ కివ్విధి ♦ వ్యసనంబు లేకుండవలయు నియ్యవియు ని♦ట్టులుగ లేమి
ననుమానమునను ధ♦ర్మాధర్మములు గల వని చెప్ప వీలులే; ♦ దరసి చూడఁ
గా నధర్మిష్ఠుఁడౌ ♦ క్రవ్యాదపతికిని వ్యసనమే లేకుండ♦గ సుఖ మలరి
యుండుట ధర్మచి♦త్తుండవౌ నీకు దుఃఖము గల్గి యుండుటఁ ♦ గనుఁగొనంగ
నిలను ధర్మ మధర్మ♦ఫలము, నధర్మంబు ధర్మఫలంబు ని♦త్యము విరుద్ధ
ముగ నిచ్చుచున్నవి♦యె గనుక ఫలములఁ బట్టియు నివి యుండ♦వచ్చు ననుచు
ననుమానమునను సి♦ద్ధాంతమ్ము చేయంగ నలవిగా కున్నది ♦ తలఁచి చూడ
ధర్మము చేయంగ ♦ ధర్మఫలంబయి తగుసుఖ మబ్బునా? ♦ దారుణ మగు
నట్టి యధర్మము ♦ నాచరింపఁగ దాని ఫలమగు దుఃఖము ♦ గలుగునో? యని
తలఁచెద వేమొ? మి♦క్కిలి యధార్మికు లెవ్వ రగుదురో యవ్వారి♦కయ్యధర్మ
ఫలము గల్గునయేని ♦ పరమధార్మికు లెవ్వ రగుదురో వారికి ♦ నట్టి ధర్మ
ఫలమె కల్గునయేని ♦ పరమధార్మిక సుజనులకు సుఖంబును ♦ గలుగు ననియు
మఱి యధర్మము సేయు ♦ మనుజులకుఁ దుఃఖ మబ్బునటంచను♦నరయ సిద్ధ
మగును గదా యట్టు ♦ లగపడకున్నది ధర్మహీనులకు న♦ర్థములు పెరిగి
కలుగుచున్నది సుఖం ♦ బిల ధర్మనిరతులౌ జనులకు దుఃఖమే ♦ కనఁబడియెడు
నిట్టు లీఫలము లీ♦యీరెండిటికి నియతములు గాకుండుటఁ ♦ దరము గాక
యున్నది సిద్ధాంత ♦ మొకరీతిఁ జేయంగ; రామచంద్రా! యధ♦ర్మమునఁ బాపు
తే. లార్తి నొందుదురేని పు♦ణ్యాత్ము లెల్ల, ధర్మసుఖితు లగుదురేని♦దలఁపఁగ వధ
కర్మరూపముగఁ దగు న♦ధర్మము సుఖ, కర్మరూపముగా నున్న♦ధర్మ మువని.
*క. జనియించి మూఁడుక్షణములె, గనఁబడునవి గానఁ బిదప♦క్షయమందు; హతిం
గనునట్టి యధర్మంబే, మనుజుని వధియించుఁ జెపుమ ♦ మానవనాథా!. ౨౧౪
క. హతమగు ధర్మము మే లె,వ్వితమున నెవ్వరికిఁ గూర్చు? ♦ విశ్వాధిప! యీ
గతి సుఖదుఃఖములను నీ, క్షితి నొనఁగుటఁ గల వవనుచుఁ ♦ జిత్తములలరన్.
తే. పలుకు శబ్దప్రమాణము ♦ పాటిగాదు;
కర్మములు క్షణహతినొందుఁ ♦ గాక వాని
చేత నారాధితయగుచు ♦ జెలఁగుదేవ
తయె ఫలప్రదయగునని ♦ తలఁతు వేమొ?. ౨౨ 3675
క. జనుఁ డెవఁ డా దేవతచే,తను బాధల నందువాఁడు ♦ తాఁగానీ,యే
రిని బాధ నందఁజేయం, గను దానే శక్తుఁడగుట ♦ కలుగున యేనిన్. ౨౨౪
తే. అదియొ పుణ్యపాపంబుల ♦ నవనియందుఁ
దాను జేయించుచున్నదె ♦ యైన యెడలఁ

* ౨౧-౨౨-౨-3 శ్లోకములవ్యాఖ్యాభిప్రాయ మిట వ్యక్తము.

పాపపుణ్యఫలంబులై ♦ పరఁగు దుఃఖ
సుఖము లాదైవమునె పొందఁ ♦ జూచుఁగాని ౨౩ 3677

తే. చేయువానిని బొందవుః ♦ శ్రీరఘువర!
కర్మభవమై యపూర్వమా ♦ ధర్మమె ఫల
ముల నొసంగు నటందువా? ♦ యిల నెటు నను
మానమునఁ దేటపడక యె♦మ్మాడ్కిఁ గనిన. ౨౪ 3678

క. కనులకుఁ దోఁపక శక్రుం, డనలుండను నర్థవాద ♦ మాదృతిమీఱం
గనఁబఱచు వాక్యములచే,తను గమ్యంబైన సత్తు ♦ తాఁగాక తగన్. ౨౫

తే. ఉన్నయట్టి యపూర్వమై ♦ యొప్పుధర్మ
మునను శ్రేయస్సు మిక్కిలి♦గను వహింప
శక్య మెట్లగుఁ?; జెపుము, యో♦శత్రుకాల!
సత్పురుషభూషణా! మదా♦శయము వినుము!. ౨౬ 3680

సీసమాలిక:—

*ధర్మమువం దగు ♦ నిర్మలవస్తువే యున్న ధార్మికుఁడవై ♦ యొప్పునీకు
నశుభ మెన్నటికెట్టు♦లైనఁ గల్గదు నీవు ధర్మిష్ఠుఁడవయియుఁ ♦ దత్ఫలసుఖ
మును బొంద కీదుఃఖ♦మును బొందినాఁడవు గనుక నాధర్మమె♦క్కరణి మదిని
దలఁచిన లేదని ♦ తగ నిశ్చయించితి; నింద్రియంబులకు న♦దెట్టులైనఁ
గనరానిదాటఁ జ♦క్కని ధర్మ మది పౌరుషము నాశ్రయించి ఫ♦లము నొసంగు
నది చేయునందున ♦ నాధర్మఫలరూప మగుసుఖమెటులబ్బు ♦ ననెన వేమొ?
యటులైన నిరపేక్ష♦మై ధర్మమేకార్యమును జేయఁజాలని ♦ దనఁగఁ దగును
గనుక నయ్యది యొట్టి♦పనినైన సాధింపఁ బౌరుష మూఁతగాఁ ♦ బట్టుకొనఁగ
వలసిన దగునట్టి ♦ భంగిని నియతిమాలినదాట నట్టిదా♦నినె ప్రధాన
మనుచు సేవింపరా ♦ దని నాదునిశ్చయంబగుఁ; గార్యసాధన♦మందుఁ బౌరు
షమునకు ధర్మము ♦ సర్వహీనంబగునట్టిదె యైనచో ♦ ననఘ! దాని
మాని యుత్తఱిని ధ♦ర్మమునందు వర్తించునట్టులు పౌరుష♦మందు నడువు;

తే. మరినిషూదన! సత్యవా♦క్యమునె ధర్మ
మందురు గదా మహారాజ్య♦మందు నిన్నుఁ
బట్టభద్రుని జేసెదఁ ♦ బరమముదము
న ననిచేయకపోయె జ♦నకుఁడు గాన. ౨౭ 3681

క. అనృతము పల్కినవాఁడగు, ననుపమకళ్యాణగుణుని ♦ నగ్రతనూజున్
నిను వనమునకుం బంపుట, మనమునఁ గృపలేనివాఁడె ♦ మనతండ్రియగున్.

క. కనుకన్ జనకుని గట్టం, బనుఁగద; పితృవాక్య మేను ♦ జరపెద ననిచె

* యది సత్యాన్యత్వతాం ముఖ్య-అనుసిశ్లోకత్రయసమగ్రార్థ మిట విదితము.

ప్పిన నీవు మొదటివాక్యం,బును బాలింపంగ రాజ్య♦మును గొని దానన్. ౨౩

క. జనకునిసత్యమ్మును ద,ప్పునివానిగ నేల కట్టు ♦ పఱుపవయితివో
వెనుకన్ జెప్పిన జనకుని, వనయాత్రావిషయమైన ♦ వాక్యము మిగులన్. ౨౪

తే. సార్థకము చేసితివి గాన ♦ నరయ నీవు
సత్యమును గొంతపాలించి ♦ సరగఁ గొంత
చక్కఁ బాలింపవైతివి; ♦ శత్రుభయద!
వినుము ధర్మ మధర్మముం♦డినవె నైన ౨౫

*సీ. ఆచరింపందగు ♦ నది ధర్మమేయనిగాని యధర్మమే ♦ కడఁగి యాచ
రింపఁగఁ దగునను ♦ రీతిని గాని నియమము లేదప్పటి ♦ ననువగునటు
లీరెంటిలో దేని ♦ నేనాచరింపనౌనది యెట్టులన ధర్మ ♦ మాశ్రయింపఁ
దగనేని వజ్రముఁ ♦ దాల్చి శతక్రతు వింద్రుఁడు మునియయి ♦ యొసఁగువిశ్వ
తే. రూపునిం జంపి యధ్వర ♦ మాపగిదిని, జేయఁగాఁ దగ దమ్ముని♦శ్రేష్ఠుఁ జంప
కయ సవంబును జేయును♦గద యధర్మ,మేయనుష్ఠింపఁ దగునది♦యేని యెపుడు.

క. మునిఁ జంప యధర్వముచే,యను దగ దమ్మునినె చంప♦నౌ క్షత్రియధ
ర్మనియతి నెఱిఁగిన నింద్రుం,డనఘా! యారెంటిఁ జేసె ♦ నటు గావుననే. ౨౭

క. నరపతిసమయము మదిలో, నరయుచుఁ దగినట్లు రెంటి♦ననువుగఁ జేయన్
వరమగు ధర్మాధర్మము,లరహిన్ నియమమ్ముగా ని♦లాపతి యొకటన్. ౨౮

క. అనువర్తింపక యొకదా,నినె వేర్వేఱుగను దోఁచు ♦ నియతి ననుష్ఠిం
చినచో నవికర్తను జెఱ,చును గావున నియతిమాని ♦ క్షోణీశ్వరుఁడున్. ౨౯

ఆ. కాలమునకుఁ దగిన ♦ కరణిఁ గార్యమ్ముల
ధర్మమునకు మఱి య♦ధర్మమునకుఁ
దగినయట్లు చేయఁ♦దగు; నిన్నుఁ గాంచిన
నక్కటా యటంచు ♦ నాత్మఁ గలఁగు. ౩౦

క. అనుకూలమైన రీతిని, గని ధర్మాధర్మములఁ ద♦గం జేయుట చ
క్కని ధర్మమనుచు నామత, మనఘా! ధర్మము ప్రధాన ♦ మదిగాకున్నన్. ౩౧

తే. అప్రధానముగా నైన ♦ నద్దినీకుఁ,గలుగ దాధర్మమూలము ♦ వెలయునర్థ
మట్టి రాజ్యముచేఁ జిక్కు ♦నపుడు మాని,వచ్చుటను బోవ నడచితి♦విచ్చమీఱ.

సీ. మూలము ఛేదింప ♦ నేలీల ధర్మము గలుగుఁ;గొండలనుండి ♦ గలుగునదులు
ప్రజలనుండి గ్రహించు ♦ పన్నులోనగువానివలననే వృద్ధిని ♦ వరుసఁగనిన
యర్థమువలన మూ♦లాంతము గాకుండ యజ్ఞముఖక్రియ ♦ లలరుచుండు;
నర్థహీనుండయి ♦ యల్పతేజుండయి పురుషుఁ డేకార్యముల్ ♦ పూనిచేసి

* యది ధర్మో భవే ద్భూతో అధర్మో వా పరంతప, తన్నహత్వా మునిం వజ్రీ కుర్యా దిజ్యాం శతక్రతుః - అనిమూ. దీనియర్థమెల్ల నిట వివృతమని యెఱుంగునది.

తే. నన్ను నవన్నియుః గ్రీష్మంబు ♦ ననుఁగునదుల
కరణి క్షీణించుచున్నవి; ♦ ధరణి నర్థ
లోపమున ధర్మమరయంగ ♦ లోప మగుట
గాక దోషంబు నయితము ♦ గలుగు రామ!. ౩౩ 3693

చ. ధనమును నాశ మొందునటు ♦ తానొనరించినవాఁడు పూర్వ మా
ధనము గలప్పు డన్వహము ♦ తద్దయు హాయిగ వృద్ధినొంది యా
ధనము నశింపఁగా వెతలఁ ♦ దాళఁగఁజాలకయే సుఖంబు నా
త్మను దగఁ గోరి దానికయి ♦ ద్రవ్యముఁ బాపపథంబు చొప్పునన్. ౩౪

తే. తా సమార్జింపఁ గోరును ♦ దాన దోష
ములును గల్గును; నెవరికి ♦ నలరు ద్రవ్య
మతనికే మిత్రులందఱు; ♦ నర్థయుతున
కందఱును బాంధవులు సుమీ! ♦ యవని రామ!. ౩౫ 3695

క. ధనమున్నవాఁడె పూరుషుఁ, డనఁబడు ధనమున్నయాతఁ ♦ డగుఁ బండితుఁడున్
ధనయుతుఁడె విక్రమాఢ్యుఁడు, ధనవంతుఁడె బుద్ధిశాలి ♦ ధాత్రీనాథా!.

క. ధనయుతుఁ డదృష్టముం గల, మనుజుఁడు శీలాదికముల ♦ సహితుఁడునగుఁ జూ!
ధనమును వదలిన మిత్రాదిసఖిలముం గానరాదు ♦ తెల్లము రామా!. ౩౬

తే. అంతయే గాక దోషంబు ♦ లబ్బునను చు
విప్పి చెప్పితిఁగాదె? యో ♦ వీర! రాజ్య
మును విడిచితివి గద? దాన ♦ ఘనగుణ సుది
యున్న దని మాన బుద్ధి నీ ♦ కొదవె నొక్క?. ౩౭ 3698

సీ. ధనమున్నవానికే ♦ తగినర్థకామప్రయోజనములు మఱి ♦ యు నితరంబు
లైన వన్నియుఁ జక్క ♦ నై లభియించును ధనహీనుఁడే శ్రేయ ♦ మునుమనమునఁ
బొందఁగోరిన ధనం ♦ బును బొందనెంతయత్నముచేసినను బొందఁ ♦ దరముగాదు
కామహర్షమ్ములు ♦ గర్వమ్ము ధర్మకోప,శమ,దమంబులు ♦ పరఁగు నివ్వి

తే. ద్రవ్య ముండిన; వినవయ్య ♦ ధనముఁ గల్గ
వానిఁ బాటింప కాత్మఁ గే ♦ వలము ధర్మ
మునె సమాశ్రయముగ నమ్ము ♦ మనుజున కిహ
సుఖము సుంతయు గల్గదు ♦ సుమ్ము రామ!. ౩౮ 3699

క. విను మైహికసుఖతతి సా,ధనమగు ద్రవ్యంబు వారి ♦ ధరము లొగిని గ్ర
మ్మిన యపుడు సూర్యముఖ్యులు, కనఁబడనటు నీకు నవ్వి ♦ గానఁబడవు సూ!.

చ. జనకునిపల్కు మీఱఁగను ♦ జాల కయోధ్యను వీడి కాననం
బున వసియించి తీవిధిని ♦ బూనిక ధర్మము నాశ్రయించియే

ధనమున కాశ్రయంబయిన ♦ ధారణిరాజ్యము మానుకొంటఁ బ్రా
ణనికరముఖ్యయౌ సతిని ♦ నాఁడు హరించెను రావణుం డటన్. ౪౦ 3701

ఆ. ఐన దాని కేమి ♦ గాని యిఁకం జేయఁ, దగిన దేది యనెదొ ♦ త్వత్కృతమున
నింద్రజిత్తుచేత ♦ నిపుడు ప్రాప్తించిన, యీమహావిపత్తు ♦ నిపుడు నేను. ౪౧

క. ప్రతికృతిచేఁ బోఁగొట్టెద, క్షితినాథా! లెమ్ము; పురుష ♦ సింహమ! సుదృఢ
వ్రత! దీర్ఘహస్త! లెమ్మా!, మతిమంతుని నిన్ను ధరణి ♦ మహనీయునిగన్.

తే. తెలియకున్నాఁడవేమి? యీ ♦ తీవ్రదుఃఖ
మునకు హేతువే లేదు నీ ♦ కును బ్రియంబు
చేయుటకె పుట్టి నీచెంతఁ ♦ జేరియున్న
నేను సీతావధంబు వి ♦ ని మనమందు. ౪౩ 3704

తే. కోప మడరంగ నీయదె ♦ ఘోటకమద
హస్తిరథములతో దను ♦ జాధివిభుని
తోడ లంకను బాణాళిఁ ♦ జూడు కూల్చి
వాఁడ; సీతావధోదగ్ర ♦ వార్త వినుట. ౪౪ 3705

క. మనమునఁ దోఁచిన క్రోధం, బున ధర్మాధర్మములను ♦ బోఁద్రోసితి జ
క్కని విలఁ గాదని నీకిదె, యనఘా! ప్రియమాచరింప ♦ ననిఁ గూల్తుఁ బురిన్.

ఎనుబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౮౪ - వ సర్గము.

విభీషణుఁడు రాము నూరార్చి యింద్రజిత్తుపైకి లక్ష్మణుని బంపఁ బ్రార్థించుట

చ. అనుచు సుమిత్రకూర్మిసుతుఁ ♦ డన్నపయిం గడు బ్రీతిగల్గుటన్
బనివడి నూఱడించుచును ♦ బల్మఱు ధైర్యము చెప్పుచుండఁగాఁ
గనుఁగొని యవ్విభీషణుఁడు ♦ కార్యములం జరపంగ సేనలన్
వినియతి నేర్పఱించి కడు ♦ వీరులు నల్లనికాటుకట్లు పొ
ల్చినతనువుల్ వెలుంగ బహు ♦ చిత్రమహాయుధధారులై తమిన్. ౧ 3707

క. తనుఁ గొల్చుచున్నమంత్రులు, దనుజులు నల్వురొగి రాఁగ ♦ దంతినివహయు
క్తిని బొల్చి యూథపతియయి, తనరుమహాహస్తివరువి ♦ ధంబున వచ్చెన్. ౨

క. తనమనము దుఃఖపూరం, బున మున్గు మహాత్ముఁడయ్యు ♦ భూపతిరాముం
డును బాష్పాకులనయనులు, గను వనచరులుంట నచటఁ ♦ గాంచె నతండున్. ౩

తే. మఱియు నిక్ష్వాకువంశ్యులౌ ♦ క్ష్మావిభులకు
సంతసముఁ గూర్చు నమ్మతి ♦ మంతు రాముఁ
డార్తి మోహము నొంది యా ♦ యనుజునంక
ముపయి శయనించియుండ ని ♦ మ్ములఁ గనుఁగొనె. ౪ 3710

క. దనుజేజ్యుఁ డంత శోకం,బునఁ బొక్కుచు సిగ్గునొంది ♦ భూపతియుంటన్
గని మదిలోనే దుఃఖం,బును గనుచున్ దీనుఁడగుచుఁ ♦ బోలినరీతిన్. ౪

తే. ఏమి యిది యంద అచ్చోట ♦ నిట్లు వగచు
చున్నవారని ప్రశ్నింప ♦ నన్నచెంత
నున్న లక్ష్మణుఁ డాదను♦జోత్తము మొగ
మును గనుంగొని సుగ్రీవు♦నిని గపులను. ౫ 3712

క. కనుఁగొని యశ్రుజలంబులు, కనులం గప్పంగఁ బలికెఁ ♦ గార్యము నల్పా
ర్థనియతిమీఱఁగ; సౌమ్యా, జనకజ నయ్యింద్రజిత్తు ♦ చంపె నటంచున్.

క. హనుమంతుఁడు వచియింపన్, విని రాముం డిపుడు దుఃఖ♦వృతచిత్తుండై
గనియెన్ మోహంబు; నటం, చని యింకను నేమి పల్క ♦ నాయత్తపడన్.

చ. కనుఁగొని యవ్విభీషణుఁడు ♦ కార్యము మున్నె యెఱింగియుంట నా
తనిపలు కడ్డగించి యను; ♦ ధాత్రివరా! నిజమంచు నెంచి యీ
హనుమ వచించినట్టి పలు ♦ కారయ యుక్తము గాదటంచు నా
మనమునఁ దోఁచుచున్నయది ♦ మానినిఁ జంపుట కంధి నెండఁజే
సినయటులౌ, నశక్య మది ♦ సీతను జంపిన వార్త యేమనన్. ౮ 3715

క. గురుబాహూ! దుర్మతియగు, సురరిపునాశయము నాకుఁ ♦ జూపట్టెడు న
త్తరుణీమణిఁ గూఱిచి కర్బురపతి వధియించుపనికిఁ ♦ బూనఁడుసుమ్మీ!. ౯

ఉ. ఆతనిమేలుఁ గోరి జన♦కాత్మజ రాముని కిమ్మటంచు నే
నాతఱి నెంత వేఁడిన దు♦రాత్ముఁడు నాపలు కాలకింపఁడో
భూతలనాథ! యట్టిఁ డిది ♦ పూనునె? చేయఁగ నమ్మతించునే?
యేతఱినైన సామమున ♦ నే మఱి దానముచేత నేనియున్. ౧౦ 3717

తే. భేదమునఁగాని చూడ నా♦బిడఁ గరంబు
గాదు దండంబుచేత నిం♦క వశ మెట్టు?
లగును?; మఱి కృత్రిమోపాయ ♦ మదియు నెట్టి
దైన శక్యముగాదు భూ♦జానితిలక!. ౧౧ 3718

చ. విను మిఁక నింద్రజిత్తు తగు♦వీరులు వానరసేన నిల్వ లం
కను గనరాని హోమమును ♦ గ్రమ్మఱ విఘ్నము లేకయుండఁ జే
సిన జయ మబ్బు లేని యెడఁ ♦ జేకురు వంశవినాశనంబుగా
వున మన వానరాళిఁ బరి♦పూనియె మోసము పుచ్చి చయ్యనన్. ౧౨

తే. అట నికుంభిలయను భూమి ♦ కరిగి యందు
నలరు దేవాలయమున హో♦మాదికృత్య
ముల నొనర్పంగఁ బూనె; ని♦మ్ముల నికుంభి
లాఖ్యభూమిని హోమంబు ♦ నమలవిధిని. ౧౩ 3720

క. ఒనరించి మరలి యరుదెం,చున యే నమరులును బూన్కి ♦ సురపతితో వ
చ్చినవాని మారుకొనఁగా, ననిఁ జాలరు; దానవేంద్రు ♦ నాత్మజుఁ డాత్మన్

తే. తాను హోమముచేయు న♦త్తఱిని గవులు
విక్రమము చూప హోమము ♦ విఘ్నమగును
గాన నటుగాకయుండు మా♦ర్గముఁ దలంచి
వారి పంచింప నిమ్మాయఁ ♦ బన్నె నిజము. ౧౬౹ 3722

సీ. అది పూర్తి నొందించు ♦ నంతకు ముందుగ నచటికి సేనాస♦మన్వితముగఁ
జనుదము; పూరుష♦శార్దూల! యిది మిథ్య దీననే గల్గిన♦ది పరితాప
మిది దీనిమానుము ♦ నృప! నీవు శోకంబునను మ్రుక్కియుండుటఁ♦గనిబలములు
సంతాపభరమున ♦ నెంతో కృశించెడు ధైర్యంబు పొదల స్వ♦స్థమతి వగుచు

తే. నిండె నీవుండు; మాతోడ ♦ నిబ్బలముల
వాహినీపాలకులఁ గూర్చి ♦ బవరమునకుఁ
బంపుమా లక్ష్మణుని; నర♦వర్యుఁ డితఁడు
శితశరమ్ముల నాయింద్ర♦జిత్తు ననిని. ౧౭౹ 3723

క. మానుకొనునట్టు లొనరిచి, యానిర్జరనాథవైరి ♦ ననికిం దెచ్చుం
గాన నతఁ డంత వధ్యుం,డా నజువరమునకు రామ! ♦ యరిజనభీమా!. ౧౮

ఆ. మిగులవాఁడులగుచు ♦ మేలగు పక్షియీఁ,కలను గట్టియుంటఁ ♦ గడుజవంబు
గలిగియున్న యితని ♦ కాండముల్ క్రూరత, గ్రద్దలాదియైన ♦ ఖగము లట్లు.

క. దనుజేంద్రతనయశోణిత, మును ద్రావంగలవు; దీర్ఘ♦భుజ! మును నముచిన్
దనుజేజ్యుఁ జంప వజ్రం,బును వజ్రిధరించినట్టి ♦ పోలిక నిపుడున్. ౧౯౹

తే. ఇంద్రజిత్తును జంపంగ ♦ నీశుభతమ
లక్షణుండయి తనరారు ♦ లక్ష్మణునిని
బంపు; మనుజేంద్ర! పగవానిఁ ♦ జంపువిషయ
మందు నాలస్య మొనరింప ♦ ననువుగాదు. ౨౦౹ 3727

క. కనుకన్ వేగిరపడఁదగు, ననఘా! నీవామహేంద్రు ♦ నట్లుగ నీవై
రిని సురరిపుఁ జంపంగా, ననుజున కాజ్ఞ నిడు కూడ ♦ దాలస్య మిఁకన్. ౨౧

చ. దనుజవరుండు హోమము ని♦తాంతవిధిన్ బొనరించి పూర్తిఁ జే
సినయెడఁ దా నదృశ్యుఁడగుఁ ♦ జిత్రముగా సురదానవాళికిన్;
విను మలహోమకృత్యమును ♦ వే పరిపూర్తి నొనర్చి యాతఁడే
యనికినివచ్చినన్ దివిజు ♦ లైనను బ్రాణములందు సంశయం
బును గనువారు కావునను ♦ పూనఁదగుం ద్వర నోరఘూద్వహా!. ౨౨

ఎనుబదినాల్గవ సర్గము సంపూర్ణము.

౮౫ - వ సర్గము.

రాముఁడు లక్ష్మణుని హనుమదాదులతోఁ గూడ నికుంభిలకుం బంపుట.

క. అనవుడు విభీషణోక్తిని, విని రాముఁడు శోకభార ♦ వివశుం డగుటన్
మనసునఁ జక్కఁ గ్రహింపం, గను జాలం డయ్యె దానఁ ♦ గలయర్థంబున్. ౧

క. అరిపురనిషూదనుఁడు రఘు, వరుఁ డంతం గొంతవడికి ♦ స్వాంతస్థిరతన్
గర మొంది కపులచెంగటఁ, బరఁగుచు దాపునఁ జెలంగు ♦ వాని సుశీలున్. ౨

చ. కని వచియించె; నో దనుజ ♦ కాంత! విభీషణ! యిప్డు నీవు చె
ప్పినపలు కెద్దియో మరలఁ ♦ బ్రేమను బల్కుము దానిఁ జక్కఁగా
విననలతున్ మనంబునకు ♦ విస్తృతిమీఱఁగ నెక్కునట్లుగా
నన విని వాక్యనైపుణము ♦ నందిన యాదనుజేశుతమ్ముఁడున్. ౩ 3732

క. పలికినమాటనె మరలం, బలుకంగాఁ బూని దీర్ఘ ♦ బాహూ! వీరా!
బలముల నెల్లేర్పఱుపన్, వలయునటం చీవు నాకుఁ ♦ బలికినరీతిన్ ౪ 3733

క. త్వరపడి యారీతినె భూవర! నిల్పితి; గుల్మములను ♦ వరుసగ విభజిం
చి రహిన్ నిల్పితి నెల్లెడ;, హరియూథాధీశ్వరులను ♦ న్యాయమురీతిన్. ౫

క. ఆయావిభాగములయం, దేయేవారలను నిల్ప ♦ హితమో యట్లే
నాయావారల నిల్పితి;, నోయతులయశా! యభీష్ట ♦ మొకఁడు గల దిఁకన్. ౬

ఆ. దాని విన్నవింతు ♦ నేనిప్డు వినుఁడు మీ, రూరకయె మహార్తి ♦ నొందుచుండ
మాహృదయము లెల్లె ♦ మండుచునున్నవి, తాపవహ్నిచేత ♦ దగ్ధములయి. ౭

క. మీతాపమునకుఁ గారణ, మోతాపసకులావతంస! ♦ యూహింపంగా
హేతువిహీనము గావున, నీతీరున వగలఁ గుంద ♦ కిపు డుండఁదగున్. ౮

క. పరితాపం బిది వైరుల, కురుమోదప్రదము గాన ♦ నోవీరా! స
త్వరముగ వదలుము మోహ, స్ఫురణము గైకొనుచు ననికిఁ ♦ బూనిజతనమున్.

క. ఒనరింపుము; శ్రీరఘునందన! సీతం బొందఁ దగును ♦ దానవులవధిం
పను వలయు ననుచు నీకున్, మనమున వాంఛ గల దేని ♦ మానుకభణితిన్.

క. విను మద్ది నీకు హితముగఁ, దనరాఁగను; లక్ష్మణుం డి ♦ తఁడు రావణిఁ జం
పను భూరిసైన్యములతోఁ, జనుఁగాక నికుంభిలకు వె ♦ సన్ యత్నమునన్.

చ. అని జయశీలుఁడై తగు మ ♦ హత్తరకార్ముకుఁ డీసుమిత్రనం
దనుఁడును మండలాకృతిని ♦ దాల్చినచాపమునుండి కృష్ణస
ర్పనికరమట్టి తీక్ష్ణతర ♦ బాణములన్ దనుజేంద్రపుత్త్రు నొ
య్యన వధియించుఁగాక; యమ ♦ రారి తనూజుఁడు వీఁడొక్కటన్. ౧౧

ఆ. తపముచేసి బ్రహ్మ ♦ దయనొంది వరములఁ, బడసి వేల్చి దాన ♦ బ్రహ్మశిరము
నాఁగ నస్త్రవరము ♦ నేగతిఁ బోఁదగు, నరదమును హయాళి ♦ నందె మిగుల.

క. అతఁ డిపుడు స్వీయబలసం, యుతుఁడగు చు నికుంభిలకు మ♦హోద్యమమున బూ
ని తగం జేరెఁ గదా; త, త్క్రతుఁ జక్కఁగఁ దీర్చి దాన♦వేజ్యం డెలమిన్.

ఆ. ఆస్థలంబునుండి ♦ యరుదెంచునేని సం, గరమునందు మనము ♦ కాలుపురికి
నరుగవలయునంచు ♦ నాత్మఁ దలంపుమా, యో మహాభుజా! ర♦ఘూత్తమ! విను.

సీ. సర్వలోకేశుఁడు ♦ శతధృతి వరమిచ్చె నయ్యింద్రజిత్తున కి♦ట్లనిన, నీవు
హోమము చేయంగ ♦ సమ్యక్సమాప్తమయి దానిని బూర్తిచేయక ♦ ఘననికుంభి
లాహ్వయంబైన వ♦టావనీజమునూ ♦ మును జేరకయును నుం♦డినతఱి యరి
నినుఁ దలఁపడి నీవ♦తని జంపఁ బూనంగ హింసించునో వాఁడె ♦ యింద్రశత్రు

ఆ. వైన నిన్ను జంపుఁ♦గాని యింకెవ్వఁడు, నిను వధింపఁజాలఁ ♦ డనుచు నిచ్చె;
నిట్టులతనిహోమ♦కృత్యమునకు విఘ్న, మాచరించువాఁడె ♦ యవనిజేశ!.

క. మతిమంతుఁడై చెలంగెడు, శతమఖరిపునిన్ వధింపఁ ♦ జాలునతని గా
శతధృతి విధించెఁ గావున, క్షితిజేంద్ర! మహాబలాఢ్య! ♦ శీఘ్రము, మాలోన్.

క. దనుజుని నాతనిఁ జంపం, గను నానతి సేయఁదగు నో♦కని; కాతండే
యనిఁ దెగ సనుహృజ్జనుఁడా, వను జేంద్రుఁడు దెగియెననుచుఁ♦ దలఁపుము రామా!.

చ. అనెడు విభీషణోక్తి విని ♦ యా రఘురాముఁడు పల్కె నిట్టులో
దనుజవరేణ్య! సత్యగుణ♦దర్పయుతా! కడు రౌద్రుఁడైన యా
దనుజునిమాయ నాముదికిఁ ♦ దథ్యము తెల్లము; యజ్ఞయోనిదై
ఘనమగు నస్త్రమాతనికిఁ ♦ గల్గుటెఱుంగుదు వాఁడు ప్రాజ్ఞుఁడా. ౧౭౪

*తే. మఱి మహామాయ నెఱుఁగును ♦ మహితబలుఁడు
వరుణునింగూడి నిర్జరుల్ ♦ వచ్చి యుద్ధ
మొనరుపన్ వారి మూర్ఛ ముం♦చును నిజంబు;
ఘనయశా! వాఁడు రథమెక్కి ♦ కడఁగి నింగి. ౧౯ 3749

క. తిరుగుచునుండఁగ మేఘో, త్కరములు గ్రస్తుంగ సూర్య♦గతివలెనే యా
సురవైరిగతి యశక్యము, వరుసన్ దెలియంగ; ననుచుఁ ♦ బలికి యతండున్.

ఆ. దుష్టమతిగ నొప్పు ♦ కష్టదానవుమాయ, వలని బలము మదిని ♦ దెలిసికొనిన
రాముఁ డురుయశోవి♦రాజమానుండగు, ననుజుఁ గాంచియిట్టు♦లనియెఁ దమిని.

చ. వనచరరాజినాయకుని ♦ వాహినినంతయుఁ దోడుకొంచు నీ
యనిలజుఁ డాదిగాఁగలుగు ♦ నట్టి బలేశుల, భల్లుకేంద్రుఁడై
తనరెడు జాంబవంతుఁ గొని ♦ తద్బలముల్ నిను వెంటనంటి రాఁ
జని పలుమాయలం దెలిసి ♦ శత్రుభయంకరుఁడైన దానవేం
ద్రుని సుతు నింద్రజిత్తు నటఁ ♦ దోడనె చంపు సుమిత్రనందనా!. ౨౨౪ 3752

---

* దేవా సవరుణా నపి-అనిమా.

తే. ఇల మహాత్ముఁడు దానవుఁ ♦ డే యగుటను
మాయ లెఱుఁగు విభీషణుం ♦ డీయనఘుఁడు
మఱియు నచ్చోటు దెలిసిన ♦ నెఱమగండు
సచివయుతుఁడయి వచ్చు నీ♦సరణి వెన్క. ౨౩ 3753

చ. అని రఘురాముఁ డాడ విని ♦ యద్భుతవిక్రముఁడైన లక్ష్మణుం
డనఘుఁడు నావిభీషణుఁడు ♦ నర్హ్మధనుస్సుల సంగ్రహించి రా;
జనపతి సోదరుం డపుడు ♦ సంగరయత్నముచేత ఖడ్గముఁ
గొని కవచంబుఁ దాల్చి శర♦కూటము గైకొని హేమచాపముఁ. ౨౪ 3754

చ. కరమునఁ బట్టి హార్షము త♦గన్ దనయన్నపదాంబుజంబులన్
బరమశుభప్రదంబులను ♦ భక్తిని గొల్చి నమస్కరించి యీ
కరణి వచించె; మామకము ♦ గాఁదగు నీపెనువింటినుండి స
త్వరముగఁ బోవు బాణములు ♦ వైరిశరీరము నట్టె చీల్చుచున్. ౨౫ 3755

క. సరసున హంసలు వ్రాలెడు,కరణిన్ లంకాపురిం ద♦గం బడఁగల; వీ
తరుణమునయుండె మామక,వరచాపజ్యావిముక్త♦బాణము లోలిన్. ౨౬

తే. అతిభయంకరరూపుఁడై ♦ నట్టి వైరి
తనువుఁ బగులించి చాలరం♦ధ్రములు పడఁగఁ
జేసి వాని మృతిం గనఁ♦జేయుఁ గలవు;
కను మటంచు వచించి ల♦క్ష్మణుఁడు కడఁక. ౨౭ 3757

క. తనుకాంతి వెలయఁగా రా,ముని మ్రోలను నిట్లు పల్కి ♦ మూర్ఖుని నావై
రిని వానిబలములను జం,పను గోరుచుఁ బోయె నటకుఁ ♦ బటుజవ మలరన్.

తే. *ఇట్టు లన్నపాదములకు ♦ నెలమి మ్రొక్కి
వలగొనుచు నింద్రజిత్తు త♦న్నెలమిఁ గావఁ
దగు నికుంభిలయను చైత్య♦తరువుచెంత
కరిగె; విక్రమసంపద ♦ నలరు నతఁడు. ౨౯ 3759

క. తనయన్నయాశిషంబులఁ, గొనుచు విభీషణునితోడఁ ♦ గూడి చనియెఁ జ
య్యన రాజపుత్రుఁ; డంతట, హనుమంతుఁడు వానరులు స♦హస్రంబులుగన్.

క. తనుఁ గొలువంగ విభీషణుఁ, డనుపమమతిమంతులైన ♦ యాత్మసచివులన్
గొని లక్ష్మణువెంబడిగాఁ, జని; రాసౌమిత్రి కీశ♦సైన్యము మిగులన్. ౩౧

క. తనుఁగొలిచి వేగముగ రాఁ, జనుచున్ మార్గమునఁ దనకు ♦ సాయముచేయం
గను నిలిచియున్న భల్లూక,ఘనబలములఁ గాంచె; మదిని♦గౌతుక మలరన్. ౩౨

తే. మిత్రహర్షదుఁడైన సౌ♦మిత్రి దూర
మరిగి పిదప దూరమున వ్యూ♦హము దగంగఁ

* నికుంభిలా మభియయౌ చైత్యం రావణిపాలితమ్ - అనిమూ.

గూర్చి నిలిచిన రాక్షస♦కూటములను
గనియె; శత్రువులకు లయ♦కాలుఁ డగుచు ౩౩॥ 3763

చ. నిరుపమవిక్రమం బలరు ♦ నిశ్చలచిత్తుఁడు లక్ష్మణుండు తాఁ
గరమున విల్లు దాల్చి యల ♦ కంజజుఁ డానతి యిచ్చినట్లు క
ర్బురుఁడు నికుంభిలాస్థలికిఁ ♦ బోవకయుండఁగ నిల్పి పూన్కి సం
గర మొనరింపఁ జచ్చు నను ♦ కారణముల్ మది నూని దానికిన్. ౩౪॥ 3764

సీ. తగినమాయను బన్ని ♦ దనుజేంద్రతనయుని నని జయింపఁగ సిద్ధుఁ♦డై విభీష
ణునిఁ గూడి వీరుఁడౌ ♦ వనచరపతిపుత్త్రు నంగదు ననిలజుం♦డైన హనుమ
నాదృతిమైఁ గూడి ♦ యటనుండెఁ; బలువిధములుగఁ గానంబడి♦యలఘునిర్మ
లానేకశస్త్రకాం♦త్యభిరామమై ధ్వజగహనమై రథగణ♦కలిత మగుచు
తే. నతిభయంకరమై యింత ♦ యనఁగరాని
జవమునం బొల్చి చీఁకటి♦చందమునను
బొలుచు నాశత్రువీరసే♦నలను జొచ్చె
లక్ష్మణుండు మహాగుణ♦లలితమూర్తి ౩౫॥ 3765

ఎనుబదియైదవసర్గము సంపూర్ణము.

---

౮౬ - వ సర్గము

లక్ష్మణాదులు రాక్షసవీరులం జంప నింద్రజిత్తు హోమము పూర్తిచేయకయే యుద్ధమునకు వచ్చుట.

చ. విమలగుణాభిరాముఁడు వి♦భీషణుఁ డానమయంబునందుఁ గా
ర్యమునకు సాధకంబుగ న♦రాతులకుం గడుఁ గీడుఁ గూర్చున
ట్లమరిన వాక్యముం బలుక ♦ నాత్మఁ దలంచి సుమిత్రపుత్త్రుతో
మమత వచించె; నల్లయదె ♦ త్ర్యావరపుత్త్రక! చూడు మొయ్యనన్. ౧ 3766

క. జలదశ్యామంబుగ నా, బల మదె కనఁబడెడుఁ గాదె? ♦ పటురాక్షసవీ
రులసైన్య మదియె త్వరపడి, యలయాగము పూర్తి నొంద♦నటు పెంపలరన్.

క. వనచరులు తరుశిలాదులఁ, గొని యాసేనలను గడిమిఁ ♦ గొట్టుచుఁ జంపం
గను జాతురుగాక; జవం,బున లక్ష్మణ' దీనిఁ జంపఁ ♦ బూనుము నీవున్. ౨॥

ఆ. ఇద్ది భిన్నమైన♦యెడల రాక్షసరాజ,తనయుఁ డింద్రజిత్తుఁ ♦ గనఁబడు నిట
నతనిఁ జంప వచ్చి♦నట్టి నీవును వాని,హోమకృత్య మంత ♦ మొందకుండ. ౩॥

క. సురనాథువజ్రసన్నిభ,శరములఁ బఱఁగించి యిచటి♦సైన్యమ్మును స
త్వరముగ భేదింపు; మహా,పరాక్రమాఢ్య! సురారి♦పట్టిని నితసన్. ౪ 3770

తే. కపటశీలు నధార్మికుఁ ♦ గడు దురాత్ముఁ
గ్రూరకర్ముని జగముల♦కున్ భయంబు

---

* అస్యానీకస్య మహతో భేదనే యతలక్ష్మణ - అనిమా.

గల్గఁ జేసెదువాని ని♦క్కముగ ధాత్రి
కునివిధంబునఁ దగు పీనిఁ ♦ దునుమవయ్య!. ౫ 3771
క. తనమేలుగోరి పలుకుచు,చనమునఁగల సారమెఱుఁగఁ ♦ జాలిన చిహ్నం
బున వెలయు లక్ష్మణుం డా,తనిమాటను విని దశాస్య♦తనయునిపైనన్. ౬
క. శరవృష్టిఁ బఱఁగఁ జేసెను, దరుగిరివరనఖముఖాయు♦ధముల వెలయువా
నరభల్లూకములు గూడియె, పరులను జంపంగఁ బూని ♦ పరుగిడియె వడిన్. ౭
క. వనచరబలములఁ జంపం,గను శక్తులఁ దోమరములఁ ♦ గత్తుల శితబా
ణనికరములఁ గైకొని యా,దనుజులునున్ నిల్చిరి; ప్రవి♦దారణమునకై. ౮
క. వనచరదానవులకుఁ గ,ల్గిన తుములాహవముచేఁ గ♦లిగిన పెనురవం
బున లంక యెల్లఁ బ్రతిరవ,మును జేసెను; నట్టిసమయ♦మునఁ బెంపలరన్. ౯
ఆ. వైవఁబడిన వివిధ♦భయదశస్త్రంబుల
వాఁడినాయకములఁ ♦ బాదపముల
వైవ నెత్తియున్న ♦ భయకృన్మహాచల
శిఖరములను నిండి ♦ చెలఁగె నింగి. ౧౦ 3776
క. వికృతాననబాహువులగు, సకలాసుర లాప్లవంగ♦సమితి యవయవ
ప్రకరములయందు నాయుధ,నికరములను నింపి భీతి ♦ నెగడించి రటన్. ౧౧
క. వనచరులును వివిధమహీ,జనికరగిరిశృంగములను ♦ సత్వంబునఁ గై
కొని యని దనుజోత్తమబల,మును గొట్టి వధించిరి జవ♦మునఁ గ్రోధమునన్.
క. ఘనతనుబలములఁ బొల్చెడు,వనచరభల్లూకవీర♦వారము గడిమిన్
దనుజులఁ బలుభంగులఁ జం,పను బూని చరించుచుండ♦భయము మిగులఁగన్.
క. కలిగెన్ దానవవీరుల,బలముల; కంతట మహేంద్ర♦వైరి సమరసీ
మల దుర్ధర్షుఁడు తనవగు,బలములు శత్రువులచేత ♦ బాధితములునై. ౧౩౪
తే. చాలదీనత నొందుట ♦ నాలకించి
హోమకృత్యము పూర్తికా♦కుండ నియతి
మాని లేచెను; గ్రోధంబు ♦ నూని యాతఁ
డంతఁ జీఁకట్లు క్రమ్మిన ♦ యట్టిచోట. ౧౮ 3781
క. తరువులయంతరమునఁ దా, నురుతరహోమంబు చేయు♦చుండుటచే నా
ధరణీస్థలినుండి మహా,సురబలములఁగూడి శస్త్ర♦శోభితుఁడగుచున్. ౧౮౪ 3782
క. మును పే ఘోటకములు పూ,న్చిన యరదం బెక్కి; నింద్ర♦శత్రు భయదమౌ
ధనువును దాలిచి నల్లని,ఘనముట్లు శరీర మొప్పఁ♦గాఁ గ్రుధమెఱయన్. ౧౫౪
క అరుణాననయనుండై, తత్క్షణంబున లోకములను ♦ దత్పరమతియై
పరమవినాశనమును జే,యు రతిన్ గల మృత్యువట్టు ♦ లొప్పె నతండున్.
చ. అరదము నాతఁ డెక్కుటయు ♦ సప్పుడ కాంచి యనంతవేగులై
పరమపరాక్రమంబులను ♦ భాసిలి లక్ష్మణుతోడ నెప్డు సం

గర మొనరింతుమా? యనెడు ♦ కాంక్షలనున్న మహాసురాళి భీ
కరగతిఁ జుట్టునన్ నిలిచె; ♦ గాలిసుతుండు మహాద్రిరూ యనన్. ౧౭ 3785

చ. తను వమరంగ శత్రుతతి ♦ దర్పమడంచు పరాక్రమంబునన్
దనరుచుఁ జూడరానిదయి ♦ తద్దయు భీకరమైన వృక్షమొ
య్యనఁ బయికెత్తి దాన నసు♦రావళిఁ గొట్టుచు *నంతకాలనుం
దునఁ దగునగ్నిరీతిగను ♦ దోరపుశక్తిని గాల్చె యంతటన్. ౧౮ 3786

క. పలువిధములైన భూరుహ,ముల నాసైన్యమును మిగుల ♦ మూర్ఛను బొందం
గలిలిం జేయఁగ; నంతట,బలశాలి సమీరసూతి ♦ పటువేగమునన్. ౧౯ 3787

తే. అసురసేనలఁ జెండాడ ♦ నాబలములు
గాంచి వేలకొలంది వి♦క్రమము మీఱ
నాతనిం జుట్టుముట్టి; రి ♦ ట్లసురభటులు
పవనజున్ జుట్టుముట్టి గ♦ర్వమునఁ బొలిచి. ౨౦ 3788

సీ. శూలాయుధుల్ తమ♦శూలంబులను ఖడ్గధరులు ఖడ్గంబుల ♦ నిరుపమాన
శక్తిహస్తులు తమ♦శక్తులఁ బట్టసధరులు పట్టసములఁ ♦ బరిఘ గదలఁ
గరమునఁ దాల్చిన ♦ క్రవ్యాదు లవ్వానిచేతను జక్రముల్ ♦ చేతఁ బూను
వార లాశితచక్ర♦వారంబుచేత వందలసంఖ్యగాఁగ శ♦తఘ్నుల మఱి

తే. యినుపగుదియల భీతికృ♦త్తనువులఁ దగు
నట్టి గండగొడ్డండ్రను ♦ నల్లె భిండి
వాలముల వజ్రముష్టుల ♦ నొలి నశని
సమతలంబులఁ గొట్టిరి ♦ శక్తికొలఁది. ౨౧ 3789

క. అనిలజుఁ డతిశయకోపం,బున వారలతోడ శౌర్య♦మున సంగరముం
బొనరిచె గొప్పగ; నంతట, దనుజేంద్రసుతుండు చూచె ♦ ధరనిభతనునిన్.

చ. వనచరవర్యునిన్ సమద♦వైరినిషూదను నాంజనేయునిన్
దనుజులరూపుమాపుచు ని♦తాంతము పొల్చుచునుండ; నంతఁ జ
క్కనిదగుపూన్కి సారథిని ♦ గాంచి మహేంద్రరిపుండు పల్కె నీ
తని బొలియింపకున్న మన♦దానవులం బొలియించు నీతఁడున్. ౨౩ 3791

చ. కనుక రథంబు వే నడుపు ♦ గర్వమునం దగు వీనిమీఁది; కం
చన పిని యాతఁ డారథము ♦ నప్పవనాత్మజుపైకిఁ దోలి యే
యనిని జయింపరాని యమ♦రాధిపువైరిని నందుఁ జేర్చె; న
య్యనిలజుచెంతఁ జేరి యసు♦రాధిపుఁ డెంతయు దుష్ప్రధర్షుఁడై. ౨౪ 3792

తే. బాణ,ఖడ్గ,పరశ్వధ, ♦ పట్టసముల
నతనిశిరమున వర్షించె; ♦ నాభయంక

* కాలాగ్ని రివ నిర్దహన్-అనిమూ.

రాయుధంబుల కోర్చి యా♦హనుమ మిగుల
మనమునఁ రోష మొప్పంగ ♦ ననియె నిట్లు. ౨౯ 3793

క. ఓరావణీ! కుబుద్ధీ!, శూరుఁడవే యైన బలము ♦ చూపు బవరమం
దేరీతి వాయుతనయునిఁ, జేరి పిదపఁ బ్రాణములను ♦ జెంది యనలికిఁ. ౩౦

తే. బ్రదికి పోఁజాలవీవు; దు♦ర్మతి! యిఁక నిట
శరములఁ మాని చేతుల♦ను రణ మొనరు
పం దగుఁ ద్వంద్వయుద్ధంబుఁ ♦ బంతమూని
చేయుదువయేని యప్పుడు ♦ నాయురవడి. ౩౦౹ 3795

క. ఇంచుక సైపుము దానవ,సంచయమున మేటి వనఁగఁ ♦ జాలుదు వనుచుం
జంచలమతిగాకుండె; న,మంచితమతి యావిభీష♦ణానురమణియుఁ. ౩౧

చ. హనుమను జంపువేడుక శ♦రాసనమెత్తి సురేంద్రవైరి యుం
టను దెలియంగఁ బల్కుచుఁ గ♦షంగి సుమిత్రతనూజుతోడ ని
ట్లని మఱియుఁ వచించె; దను♦జాధిపుముద్దుకుమారుఁడై సురేం
ద్రుని సమరంబునఁ గెలిచి ♦ తోరపుఁగీర్తిని గాంచి యల్లదే. ౩౨౹ 3797

క. అరదం బెక్కి భవద్రిపు, పురుముదమున హనుమఁ జంప ♦ నూహించెడు సం
గరమున సౌమిత్రీ! యరి,వరముగ్రోద్ఘాటనములు ♦ భయదంబులునుఁ. ౩౩

క. పలుసన్నివేశములు ను,జ్జ్వలములునై తగినఘోర♦నాయకముల ని
మ్ముల వైచి యింద్రజిత్తును, బొలియింపు మటంచుఁబలికెఁ♦బూనికమెఱయఁ.

తే. అరి విభీషణుఁ డీరీతి ♦ ననిన నప్పు
డార్భుఁడై లక్ష్మణుండు మ♦హాద్రికరణి
నలరునాకృతిచేత భ♦యంకరబలు
మునను హరినాదమును జేయు♦చును జెలంగి. ౩౪౹ 3800

క. అనికిఁ సన్నద్ధుండై, యనుపమరథ మెక్కి హనుమ ♦ యంతికమును జే
రినవాని నింద్రజిత్తునిఁ, గనియెఁ మదిలోన రోష♦కలితుం డగుచుఁ. ౩౫

ఎనుబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౮౭ - వ సర్గము.

{ ఇంద్రజిద్వధోపాయంబుల లక్ష్మణునకుం దెలిపినవిభీషణుని రావణి నిందింప నందుల కాతఁడు త్తరమిచ్చుట. }

తే. అవ్విభీషణుఁ డీటువలె ♦ నతని కెలమిఁ
బలికి సంజాతహర్షుఁడై ♦ పటుశరాస
నముఁ గరంబున ధరియించి♦న రఘువరుని
యనుజుఁ దోడ్కొని సత్వర ♦ మరిగె నంత. ౧ 3802

క. దనుజవరుం డించుక యా,తనితోడం గూడి యరిగి ♦ దారుణరీతిం
గనఁబడు పెనువనమును జొ,చ్చి నచటఁ దద్ధోమభూమిఁ ♦ జేరిచి యతనిన్.

క. కనఁబఱచి దానిఁ దేజం,బున నొప్పు విభీషణుండు ♦ భూర్యసితఘనం
బన భయదంబుగ నచ్చటఁ, గనఁబడు న్యగ్రోధతరువుఁ ♦ గనఁబఱచి తగన్.

క. బలశాలియైన రావణి, బలసూదనవైరి యిచట ♦ బలి భూతగణం
బుల కొసఁగి పిదప వచ్చును, గలహంబున; కంత నతఁడు♦కడు శక్తిమెయిన్.

క. భూతవ్రాతాదృశ్యుం,డై తనశత్రువులఁ జంపు ♦ నని మొన బాణ
వ్రాతమునఁ గట్టివైచును, జేతస్సునఁ దలఁచెనేని ♦ క్షితిపకుమారా!. ౫

చ. హరిహయవైరి యీవటను♦హోధరణీజముఁ జేరకుండ స
త్వరముగ దోర్బలాన్వితుని ♦ వానిని సారథిఘోటకాళితో
నరదముతోడఁ దీక్ష్ణవివి♦ధాంబకముల్ పఱగించి చంపుమా;
కరుణను వీడి యన్న రఘు♦కాంతుని తమ్ముఁ డనూనతేజుఁడున్. ౬ 3807

క. తనమిత్రుల కానందం,బును గూర్చెడువాఁడు నగుచుఁ ♦ బొలుచు సుమిత్రా
తనయుం డవ్వాక్యంబును, విని యట్లె యొనర్తు ననుచు ♦ వినుతునిఁ జంపన్.

చ. ధనువును జిత్రరీతిఁ దగు♦దానిని దీటుచునుండె; నంత నా
ఘనబలశాలి రావణియుఁ ♦ గార్ముకముం గవచంబుఁ దాల్చి స్యం
దన మనలాభమై వెలసి ♦ దారుణకేతనయుక్తమై తగన్
గనఁబడె దానినెక్కి; రఘు♦కాంతునిసోదరుఁ డప్పు డుద్ధతిన్. ౮ 3809

మ. గురుతేజం బలరార సంగరమహా♦క్షోణీస్థలిన్ శాత్రవో
త్కరముల్ మార్కొనుచోఁ బరాజయము నె♦క్కాలంబునం గాంచకే
సరిగాఁ బొల్చు పులస్త్యవంశజనితుల్ ♦ శక్రారినిం గాంచి సం
గరముం జేయఁగ నిన్నుఁ బిల్చెదను సం♦గ్రామంబు న్యాయ్యంబుగన్. ౯

తే. ఒసఁగుమా మాయఁ బన్నఁగ ♦ నుద్యమింప
వలదు; నా విని గురుతేజ ♦ మలర దృఢమ
నంబు గల యింద్రజిత్తు దా♦నవవరేణ్య
నచట నున్న విభీషణు ♦ నపుడు గాంచి. ౧౦ 3811

క. పరుషోక్తుల నిట్లను; గ,ర్బుర! నీవిపురమునందె ♦ పుట్టి తగంగాఁ
బెరిగినవాఁడవు మఱియుం, బరికింపఁగ నాదుతండ్రి♦భ్రాతవు సుమ్మీ*. ౧౧

క. పినతండ్రివయ్యు నీకుం, దనయుఁడనగు నన్నుఁ గూర్చి ♦ దారుణకార్యం
బును జేయు టిట్లు న్యాయము?, దనుజుఁడ వయ్యును సజాతి♦ధర్మము నైనన్.

తే. తలఁపకే పోయితివి దురా♦త్మా! స్వధర్మ
దూషణా! నీకు నరయ బం♦ధుత్వమయినఁ

* సాక్షా ద్భ్రాతా పితు ర్మ-అనయూ.

గాని స్నేహకులంబులు♦గాని తోడఁ
బుట్టుఁదనమైనఁ గాని చూ♦పట్ట దకట'. ౧౩ 3814

సీ. ధర్మ మేనియు నియ♦తంబు కాదయ్యెను; దుర్మతీ! స్వజనబం♦ధువుల వదలి
పరులభృత్యుఁడవైతి ♦ బంధువులకు నీదుగతి యకటా! యని♦కరుణఁగొలుపు
చున్నది సాధువు ♦ లన్న నీస్థితిఁగన్న నిందింపకే పోరు; ♦ నీవు స్వజన
ముల యంతరంబున ♦ నిలుచుట యెక్కడ? నీచులౌ పరులను ♦ నీవె పోయి

తే. యాశ్రయించుట యెక్కడ? ♦ యంతరంబు
వీనిరెండింటి కెంతయో ♦ గానఁబడును
నీమనము క్షుద్రమాటను ♦ నీకుఁ దెలియ
కున్నయది యింతకంతయు ♦ నెన్నిచూడ. ౧౪ 3815

క. నే నాశ్రయించియున్న మహీనాథులు పూజ్యులౌట ♦ నే నీచతయుం
గానఁబడ దందువో? పెఱమానవు లతిసుగుణయుక్తు♦లగుతులే యైనన్. ౧౫

తే. స్వజనులున్ గుణహీనులై ♦ తనను గానఁ
బడిన నెల్లైనఁ దమవారె ♦ కడ శుభదులు
పరులు పరులౌదురేగాని ♦ స్వజను లెట్టు
లగుదు; రెవ్వఁడు తనవారి ♦ నవలఁ దోలి. ౧౬ 3817

క. పరపక్షమునం జేగునొ, పరులాత్మజనాళిఁ జంపఁ ♦ బరపఁడె తానే
పరపక్షనిహతుఁడగు; నిక్షరరిపురాజానుజా! ని♦శాచర' వినుమా!. ౧౭ 3818

ఆ. హోమకృత్య మిద్ది ♦ యీమాడ్కిఁ జెడునట్లు, లిశని పుత్త్రికడకు ♦ నిట్లు చేర్చి
తివిగదా? తలంప ♦ నెవఁడైన స్వజనుఁ డీ, కరుణలేని పనిని ♦ గలఁడె చేయ.

తే. నీకు నొకనికె శక్యమా♦నీకరితత;, యనెడు నాయన్నకొడుకువా♦క్యముల విని వి
భీషణుఁడు పల్కె నీరీతి; ♦ విమలమతివి,హీన! దుష్టా' నిశాచర'♦యిట్లు నీవు.

క. తెలిసియు నాశీలంబును, దెలియనియటు తుచ్ఛవాక్తు♦తినిఁ బల్కెదు? నేఁ
దలఁపోయ నీపితృవ్యుఁడఁ, గలహప్రియ! పెద్దనీకుఁ ♦ గావున నన్నున్. ౧౮

క. పరుషము లిటులాడం దగ;, దరయ న్నేఁ గ్రూరకర్ము♦లై పొల్చెడుక
ర్బురులకులంబునఁ బుట్టితి,ని రాక్షసులయట్లు గాక ♦ నే శీలంబున్. ౧౯ 3822

ఆ. కల్లువాఁడ నద్ది ♦ గాదు క్రూరము శీల, మనెడు నీమదీయ♦మగు గుణంబు
సుజనముఖ్యమగుచు ♦ శోభిల్లు; నాశీల, మెట్టిదో వచింతు ♦ నిపుడు నీకు. ౧౯

క. మనమునఁ గ్రూరంబగునె,వ్వనికైన నొనర్పఁ గాని ♦ పరహింసను జే
యను బూనునయ్యధర్మము, నొనరింపనుగాని వేడ్క♦నొందను జుమ్మీ. ౨౦

తే. నాదుశీలముఁ గానంగ ♦ మీకగు నడ,నడిక కష్టముగా నుంటి♦విడిచితి మిము
నిదియె దోషమటందువే ♦ యిట్టిదోష, మమరు రావణునందు లే♦దందువేని.

క. తనశీలము వేఱగుటన్, ననుఁ దిట్టుచుఁ బొమ్మనియెను; ♦ నాభ్రాతను బా

సినదానికిఁ గలహేతువు, విను; *ధర్మవిరుద్ధశీల♦వృత్తమానసుఁడై. ౨౧ 3826

తే. పాపనిశ్చయుఁడై నట్టి ♦ పంచజనుని, సంగతినిఁ బాప మమరుట ♦ సజ్జనుండు
కరగతంబగు సర్పంబుఁ ♦ బరిహరించి,నట్లు వదలి సుఖంబుల ♦ నందవలయు.

క. వినుమిఁక హింసయుఁ బరధన,మును దొంగిలుటయును బరుని ♦ ముగుదను గవయన్
మనమునఁ గోరి యొనర్చుట,యును దుష్టాచారము లివి ♦ యుర్వీస్థలిలోన్.

క. పరికింప నివ్వి గలిగిన, పురుషుని మండెడుగృహంబుఁ ♦ బోవిడిచెడురీ
తి రయమున వదలఁ దగు నని, పురుషవరుల్ పల్కుదురిటు ♦ పూనికమెఱయన్.

క. పరధనము నపహరించుట, పరదారలఁ బొందుటయును ♦ భవ్యమతుల యం
దురుశంక గలిగి యుంటయుఁ, బరికింపఁగ నీత్రయంబు ♦ పాప మనఁబడున్.

ఆ. నాశమొందఁ జేయు ♦ నరుని నీదోషముల్
దోషములను సుజన♦దూరుఁ డగుచుఁ
దాఁ జ్యుఁడేని విద్య ♦ యున్వయముఖముల
గ్రాహ్యుఁ డేల యతఁడు ♦ కాఁడనియెదో?. ౨౬ 3831

సీ. మునిమహేంద్రుల ఘోర♦ముగ వధించుటయును, సర్వనిర్జరులతో ♦ సంగరంబు
గలిగించుకొనుటయు ♦ గర్వకోపంబులు, బద్ధవైరంబును, ♦ బరులశ్రేయ
మునయందు ద్వేషబు♦ద్ధినిఁ బొందుటయునను నీమహాదోషంబు ♦ లెన్న జీవి
తైశ్వర్యముల నాశ♦మందంగఁ జేయును; జలదముల్ పర్వత♦ములను గప్పు

తే. నట్టు లెంతటిగుణముల♦నైనఁ గప్పి,వైచు నీశంత్రియును నాకు♦భ్రాతయునగు
రావణుం డిట్టి దోషని♦రాజితుండు, గాన నాతని విడిచితి ♦ నేను జుమ్ము!. ౨౭

చ. దనుజ! సమీపకాలమున ♦ దానవవానముగాఁ జెలంగు ప
త్తనమిది దీనియందుఁ గల ♦ దానవులం దఱు నీదుతంత్రి నీ
వును హతులౌట నిక్క మిది; ♦ భూరిమనంబునఁ బొల్చి బాలిశుం
డనఁ దగి దుష్టబుద్ధివియు ♦ నై కపటంబునఁ బొల్చు నీ విటన్. ౨౮ 3833

ఆ. కాలపాశమున ని♦కాముము బంధింపఁ,బడితి వట్టులౌట♦వలన నన్ను
నేమి యనఁగ మదిని ♦ నెంతువో యామాట,లాడు;మృతివిపత్తి♦యాశ్రయింప

క. నను నూఱక నిందించినఁ, గననగుఫలమేది? మృతిని ♦ గాంచుట యొకటే
యనుపమఫల మద్దానికి;, దనుజాధమ! యింక నీకుఁ ♦ దరు విద్దానిన్. ౨౯

తే. చేరశక్యముగాదు ధ♦రారమణులు, ఘనులఁ గాకుత్స్థకులభవు♦లను మహామ
తులను రామలక్ష్మణుల ని♦ట్టులు భయంప,డను నొనర్చితి కాన మే♦దినిని నీవు.

క. మనియుండఁ జాలవింకను, మనుజవరుండౌచు శూర♦మండనుఁ డగు రా
మునితమ్ముతోడ యుద్ధం,బును జేయుము హతుఁడవగుచుఁ♦బోయియమపురిన్.

---

* ధర్మాత్ప్రచ్యుతశీలం-అనిమూ.

తే. యమునిదూతలు చెప్పు కా♦ర్యములఁ జేయు
చుండఁ గల; వింక నీబల ♦ ముద్యనమున
గనఁబఱుపు మీవు నేర్చిన ♦ ఘనతరాస్త్ర
ములఁ బ్రయోగించి *కాఁజేయు♦ము తగినట్లు. ౩౦|| 3838

ఆ. ఇతనిబాణములకు ♦ నిప్పుడు చిక్కి నీ,బలము నీవు గూడఁ ♦ బ్రాణములను
నిలుపుకొనఁగ లేరు ♦ నిశ్చయ మిదిదాన,వాధిపాత్మజన్మ! ♦ యహితబుద్ధి!.

ఎనుబదియేడవ సర్గము సంపూర్ణము.

---

౮౮ - వ సర్గము.

ఇంద్రజిల్లక్ష్మణుల యుద్ధము.

చ. అనెడు విభీషణోక్తి విని ♦ యాయసురాధిపవైరి నెమ్మనం
బునఁ బెనుకోప మొప్ప భయ♦మునం గలిగించెడు ఖడ్గముఖ్యసా
ధనములఁ దాల్చి భూషణవి♦తానమనోహర మాచు నీలవా
జినికరయుక్తమౌ రథముఁ ♦ జేరి లయాంతకురీతి నొప్పుచున్. ౧|| 3840

క. అతిదీర్ఘమును విశాలము, నతివేగము గల్గి దృఢము♦నయి భీమమునై
సతతము జయశీలమునగు, నతులితధను వెత్తి యరుల ♦ నడఁచుశరములన్.

తే. అపరిమితముగఁ గూర్చి య♦త్యంతవేగ
మమరఁగాఁ బోయి పరుషవా♦క్యములఁ బలికె
నవ్విభీషణుఁ గాంచి; య♦య్యవసరమున
నరదమును నెక్కి సమలంకృ♦తాంగుఁ డగుచు. ౩|| 3842

క. ఘనబలుఁడు మహేష్వాసుఁడు, దనుజేజ్యుఁడునైన యతఁడు ♦ తన తేజముచే
తనె భూషితుఁడై వైరుల,తనువులనున్ జెండఁ జాలి ♦ దర్పము పొదలన్. ౪

క. కనకద్యుతియగు పవనుని,తనయునిపృష్ఠమున నెక్కి తగ ♦ నుదయాద్రిన్
గనుపట్టు రవినిఁ బోలుచుఁ, దనరెడు రామానుజన్ముఁ ♦ దాఁ గనుఁగొనియెన్.

క. కనుఁగొని సంరంభంబునఁ, దనపినతండ్రిని సుమిత్ర♦తనయునిఁ గపివీ
రనికరము నిట్లు పల్కెను;, గనుఁ డిఁక నావిక్రమమును ♦ గాఢబలంబున్.౬

క. అని నభమునుండి కురిసెడు, ఘనవృష్టిని బోలి సైఁపఁ♦గా రాక ధను
న్మునమండి వెడలు శరవృష్టిని నిల్పుఁడు చూతుఁ గాక ♦ తీవి మెఱయఁగన్.

తే. ఇపుడు నాఘోరబాణమ్ము ♦ లీమహాశ
రాసనమునుండి వెడలి ద♦వానలుండు
తూలరాశిని దహియించు ♦ లీల మీవ
పువులఁ గాల్పంగఁ గలవు ని♦ల్పవు మిము నిట. ౮|| 3847

---

* కురుష్వ సర్వాయుధసాయకవ్యయమ్-అనిమూ.

క. పరుషాంబకముల శూలో,త్కరముల శక్తులను యష్టి♦కాండమ్ములఁ దో
మరముల మీగాత్రంబులఁ, ద్వరపడి ఛేదించి యమస♦దనమున కిపు డే౯. ౮

క. పనిపెద మిమ్ముం దఱి; నిం,కను గరలాఘవము మెఱయఁ♦గా సంగరమం
దున శరవృష్టిని గురియుచు, ఘనమువలె౯ గర్జిలంగఁ ♦ గని నాయెదుట౯.

ఆ. ఎవఁడు నిల్వఁ జాలు? ♦ నింతకుమును రాత్రి
సమరమందు మీరు ♦ సహజు లిరువు
రఖిలకపులు నామ♦హాశనిసమబాణ
ములను మూర్ఛితులయి ♦ యిలఁ బడితిరి ౧౦ 3850

క. మనుజా! క్రోధరసంబునఁ, గనుపట్టెడు కాలభుజగ♦కల్పుఁడనగు న
న్నని మరల౯ మార్కొ,నఁగాఁ, జనుదెంచితివౌర! పొగడఁ♦జనుసాహసము౯.

తే. అరయ నారాత్రి సంగర♦ మాత్మ మఱచి
పోతివో యమునింటికిఁ ♦ బోవఁ గాల
మిపుడు దగ్గఱఁ జేరెనో ♦ యేమొ? యనుచుఁ
దలఁచుచున్నాఁడ; ననుచు నా♦దనుజవరుఁడు. ౧౧౪ 3852

క. ఘననిస్వనమునఁ బల్కిన, విని లక్ష్మణుఁ డాస్యమందు ♦ భీతివికారం
బును బొందక కోపంబున, ననియెను రావణి గుఱించి ♦ యసురా! వినుమా!.

క. త్వరగా మము యమునింటికి, నరుగునటుల్ చేయుటాది ♦ యగునట్టి సుదు
ష్కరకార్యంబుల వాక్కు,లఁ, గర మరుదుగఁ జేసినావు♦గాని యొకటియు౯.

తే. కార్య మొనరించి చూపవు; ♦ కార్యములను
వ్యర్థముగ మాటలాడఁ డె♦వండు చేసి
నిర్వహించునో మతిమంతుఁ ♦ డుర్వర నతఁ
డగును నీబోఁటి వాఁడెట్లు ♦ లగు? దురాత్మ!. ౧౩౪ 3855

క. పనిదేని నిర్వహింపం,గను జాలనివాఁడ వీవు ♦ క్షమ నెవ్వరికై
నను మము జయింప శక్యమె, దనుజాధను! యిట్టి నీవు ♦ దగనిపలుకుల౯.

చ. అని నొనరించి నీవు మము ♦ నంతఱ గెల్వఁగ లేనివాఁడ వ
య్యును నిదె నేజయించెద మ♦హోద్ధతి నంచు వచించుచు౯ మనం
బునను గృతార్థగాఁగ నినుఁ ♦ బోలఁ దలంచెద నక్కటా! తగ౯
గనుఁగొనలేదె నాదగు ని♦కామపరాక్రమ మంచుఁ బల్కెదో?. ౧౮౪ 3857

సీ. ఆరాత్రియుద్ధంబు ♦ నందు సంతర్ధానమును బొందితి వది చో♦రనికరములు
చేయుమార్గము గాని ♦ యేయెడ వీరులు పనిగాదు; నేను నీ♦బాణములకు
లక్ష్యభూతుఁడనగు♦లాగున నీవు నిర్గుణంబున౯ నీదు♦దర్ప మెల్లఁ
గనఁబఱుపుము విక♦త్థనములు పలుకంగ ఫలమేమి? యనియిట్లు♦పలుక;సమర

ఆ. విజయుఁడైన ప్రబల♦వీరుఁ డాయింద్రారి, యంత నాలకించి ♦ యాత్మభీమ

ధనువు నఱ్ఱి దీటి ♦ దారుణశరముల,వైచె; భీమవేగ♦బాణము లవి. ౧౭½ 3858

క. ఉరగవిషంబుం బోలుచు, నురునిశ్వాసముల విడుచు♦చున్న భుజంగో
త్కరమట్లు పోయి శ్రీరఘు,వరసోదరుతనువు నాటి ♦ వసుధం బడియెన్. ౧౮½

[1]చ. అనిమొన వేగవంతుఁడగు ♦ నయ్యసురేశ్వరవైరి సాధుచి
హ్నానికరయుక్తు లక్ష్మణు మ♦హాజవముంగల బాణపంక్తిచే
తను గడు నొవ్వఁ జేసెను; ని♦తాంతమహాశరవిద్ధదేహుఁడై
యనుపమలక్ష్మిచే వెలయు ♦ నారఘురామునితమ్ముఁ డత్తఱిన్. ౨౦ 3860

తే. రక్తసిక్తాంగుఁడై ధూమ♦రహితహవ్య
వహునిభంగిఁ బ్రకాశించె; ♦ వాసవారి
తాను జేసిన కార్యమ్ముఁ ♦ దమిఁ గనుఁగొని
యతఁడు నొచ్చుట మదిలోన ♦ నవధరించి ౨౧ 3861

క. పెనునాదము గలుగఁగ నా,ర్చెను సింహముఁ బోలి యంతఁ♦ జెప్పె నతనికి
ట్లని; [2]సౌమిత్రీ! తెక్కలు, గనుపట్టినవియ శరములు ♦ గను మివి నావౌ. ౨౨

[3]ఆ. ధనువునుండి వెడలుఁ ♦ దనుధాగులయసువు
లను గొనంగ నోపుఁ ♦ గనుక నియ్య
వే గొనంగ నోపు ♦ నిచట నీప్రాణాళిఁ
గనుచునుండు సుఖము ♦ గాంతు వీవు. ౨౨½ 3863

[4]సీ. సంగరమందు నే ♦ సమయంగ నిత్తఱి నీతనువుపయిని ♦ బ్రీతిమీఱ
గ్రద్దలగుంపు న♦క్కలు పేగలును గుంపులుగఁ గూడి యరుదెంచి♦తగినయట్లు
పట్టితినంగల; ♦ విట్టి సదానార్య క్షత్రబంధుఁడ బ్రియ♦సహజు నిన్ను
బరమదుర్మతి యగు♦పార్థివుం డిపుడు నా చేతనహతునిన♦బ్రీతిమీఱఁ

1 శుశోణితః ౨౦. శుశుభే లక్ష్మణ శ్శ్రీమాన్-అనియు. 2 పత్త్రిణ శ్శితధారా స్తే శరా మత్కా
ర్ముకచ్యుతాః, ఆదాస్యం తే౽ద్య సౌమిత్రే జీవితం జీవితాంతగాః-అనియు. తేశరాః-అనుచోట
తే అశరాః అని పదచ్ఛేదము. నిష్ప్రయోజకబాణములని యర్థము. లెనుఁగున తెక్కలు గనుపట్టి
నవి, యశరములు కనుము ఇవి నావౌ-అనఁగా నా యీ బాణములు నిస్సారములని వాస్తవార్థమని
తీర్థులు. 3 పూర్వపుఁ బద్యమున నా బాణములు నిరర్థకములని చెప్పఁబడియెఁ గదా. ఇఁక నీపద్యమున
నిధనువునుండి వెడలునట్టి శరములు, ఇచటన్-నీప్రాణాళిన్ వే కొనంగ, నోపున్ అని యన్వయిం
చవలయు. అనఁగా నీబాణములు నాప్రాణములు వేగముగాఁ దీయఁగలవని యర్థము ఇట్లునాప్రాణ
ములు పోవుటను జూచుచుండుము సుఖము గనఁగలవని వాస్తవార్థమని మహేశ్వరతీర్థులు.
4 అద్య గోమాయుసంఘాశ్చ శ్యేనసంఘాశ్చ లక్ష్మణ, గృధ్రాశ్చ నిపతంతు త్వాం గతాసుం నిహతం
మయా, క్షత్రబంధుం సదానార్యం రామః పరమదుర్మతిః, భక్తం భ్రాతర మద్యైవ త్వాం ద్ర
క్ష్యతి మయా హతమ్, విశస్తకవచం భూమౌ వ్యపవిద్ధశరాసనమ్, హృతోత్తమాంగం సౌమిత్రే
త్వా మద్య నిహతం మయా. అనియు. వాస్తవార్థము. సంగరమందున్ నేన్ సమయన్ = యుద్ధ

తే. గనఁగలఁడు; లక్ష్మణా! యుద్ధ♦మునవధింపఁ, గవచముం దెగఁ జాపంబు♦ఖండితంబు
గాఁగ గతశీర్షమైధరఁ ♦ గానఁబడెడు, సీతనువు చూడఁజాలు నా♦భూతలపతి;. ౨౫

చ. అని యిటు లింద్రజిత్తు్రాగి స♦హాంకృతితోఁ బరుషంబుగా వచిం
చునుడుల నాలకించి నృప♦సూనుఁడు హేతువు లొప్ప నర్థముం
గనఁబడువాక్కులం బలుకఁ♦గాఁ దొడఁగెన్; గుమతీ! నిశాచరా!
ఘనమగు వాగ్బలంబును నిఁ♦కన్ విడనాడుము చాలు నేఁటికిన్. ౨౬ 3865

తే. భయదకృత్యంబులను జేయు♦వాఁడ వీవు
వానిఁ బలుకంగనేల? నీ♦బాహుబలముఁ
గనఁబఱచి కార్యములఁ జేసి ♦ కడఁగి దానిఁ
జక్క సాధింపు; మో నిశా♦చర! దురాత్మ!. ౨౭ 3866

తే. కార్యములఁ జేసి చూపక ♦ కాఱులేల, యూరకూరక పల్కెద ♦ వొక్కరీతి
నీదు కాఱులు నిజమని ♦ నేను నమ్మ, నట్టి పనిచేయు మోపురు♦షాధమ! యిఁక.

క. పురుషోక్తులనేఁ బల్కక, యురవంతయు నొరులఁ దిట్ట ♦ కూరక నను నే
ను రహిన్ స్తుతించుకొనకయె, పరిమార్చెద నిన్నుఁ జూడు ♦ పల్కు లిఁకేలా?.

క. అని పల్కి మహావేగము, లనూనభయదమ్ములునగు ♦ నైదు శరములన్
గొని యాకర్ణాంతముగా, ధనువును వే లాగి యింద్ర♦దస్యు నురంబున్. ౩౦

తే. తగుల నేసె; సుపత్రసం♦తతులు గలుగ
జవమునం బొల్చియున్న యా♦శరము లహుల
వలె జ్వలించుచు రావణి♦వక్షమందు
రవికరంబులభంగిని ♦ రాజిలెఁ గడు. ౩౧ 3870

క. దనుజేంద్రనందనుఁడు రా, మునితమ్మునితీక్ష్ణబాణ♦ములు నొప్పింపం
గను గుపితుండై బాణము, లను మూఁడిఁట లక్ష్య మొప్ప ♦ లక్ష్మణు నొంచెన్.

క. నరరాక్షససింహులుగాఁ, బరఁగెడు సౌమిత్రిశక్ర♦వైరు లొకరినొ
క్కరు గెల్వఁ గోరి యుటసం, గర మడరుచుఁ జేయు భీమ♦కలహంబయ్యెన్. ౩౩

క. ఇరువురు బలవిక్రమయుతు, లిరువురు శౌర్యములఁ జూపు ♦ నిద్ధతనులు వా
రిరువురు వివిధాస్త్రసముత్కరకోవిదు లొరులు గెల్వఁ♦గా దగనివిభుల్. ౩౪

మున నీచేతనేఁ జంపఁబడఁగా, ఇత్తితిజా, ఈతనువుపయిని=ఈనా దేహముమీఁద, సదానార్యన్, అనుచోట సదాన=దానశీలుఁడా లక్ష్మణా, ఆర్యన్ క్షత్రబంధునిన్ ప్రియసహజాన్ నిన్నున్=క్షత్రియబంధుపై ప్రియసోదరుఁడవగు నిన్ను, నాచేతన్ అహతునిన=నాచేఁజంపఁబడకయే యున్న నిన్ను ప్రీతిమీఱఁగఁ గనఁగలఁడు పరమగుర్తి యనుచోట, పరమ్ అగుర్తిః=దుష్టులయందుఁగూడ మిక్కిలి కరుణగల శ్రీరాముఁడని యర్థము కానఁబడెడు సీతనువు అన్నచోటఁగానఁబడెడు ఈతనువు అనివిభాగము. సుగాగమము నిత్యముగాన కానఁబడెడుసీతనువని యైనది. కనఁబడుచున్న యీనా దేహమని యర్థము. అని మహేశ్వరతీర్థులవారు

క. అనుపమబలతేజోయుతు, లనూనకోపాతిరేకు ♦ లగుటను నభ్రం
బునఁ గలగ్రహములు యుద్ధము, నొనరించులాగునను బోరి ♦ రుగ్రముగాఁగన్.

చ. అనిమొన దుష్ప్రధర్షులగు ♦ నాసురహింతాత్ములు భీతినొందకే
మును సమరేశవృత్రవిధ♦మ్ముం గనుపట్ట మృగేంద్రముల్ దురం
బొనరుచు భంగిఁ బోరిరి; నరో త్తమదానవవర్యు లింక భీ
తిని గనకుండ నిల్చి బహు♦తీవ్రశరాళిని వైచుచుం దగన్. ౩౭ 3815

క. పెనుహర్షంబునఁ బోరిరి;, మనుజాసురవర్యు లాన♦నుయమున శరముల్
ధనువులు దాలిచి యొండొరు,లను గెల్చుకుతూహలంబు♦లంబూనిక్కమెయిన్.

క. జలదంబులు చక్కంగా, జలమును వర్షించురీతి ♦ స్పర్ధల బాణం
బుల నొక్క రొకరిపై ని,మ్ముల వైచిరి; మఱియుమిగులఁ♦బూనికమెఱయన్.

క. అనిఁ బండితులగు వారలు, సునిశితశరఖడ్గములను ♦ శోభిలుశస్త్రా
ళిని దాల్చి తీవ్రబలములఁ, గని వెలసెడు వార లపుడు ♦ కలహప్రియులై.

ఆ. సమరవిక్రమములు ♦ చాలఁగాఁ బెరుగంగ, శంబరాసురుండు ♦ శతమఖుండు
సంగరంబుఁ జేయు♦చందంబునం గొట్టు,చును జెలంగిపోరి ♦ రనుపమముగ.

ఎనుబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౮౯ - వ సర్గము.

ఇంద్రజి ల్లక్ష్మణులు మహాహవంబు చేయుట.

క. అరికర్శనుఁడౌ శ్రీరఘు,వరుతమ్ముం డంత రుడ్వి♦వశుఁడై కాకో
దరము వలెన్ నిట్టూర్పులు, పరిపరివదలుచును దీవ్ర♦బాణముఁ బూన్కెన్.

చ. ధనువునఁ గూర్చి వృత్రరిపు♦దన్యునిపైఁ బఱగించె; లక్ష్మణుం
డనుపమరీతి జ్యానినద ♦ మట్టు లొనర్పఁగ నాలకించి యా
దనుజవరాత్మజుం డతని♦దారుణయత్నముఁ జూచి మోము కాం
తిని విడనాడ లక్ష్మణుని ♦ నిశ్చలదృష్టినిఁ జూచె భీతిచేన్. ౨ 3881

ఆ. ఆవివర్ణముఖుని ♦ నారావణాత్మజుఁ, గని విభీషణుండు ♦ కలహమందుఁ
దత్పరుండు గాఁగఁ ♦ దగులక్ష్మణునితోడఁ, బలికె; రావణాత్మ♦భవుని యందు.

క. కలిగిన ముఖవైవర్ణ్యా,దులఁ గన భంగమును గనుటఁ ♦ దోఁచెడు మదిలో
పల సంశయంబు లేదికఁ, నలఘుభుజా! వీనిఁ జంప ♦ నగుఁ ద్వరలోనన్. ౪

ఉ. కావున నాప్రయత్నముఁ ద♦గం బొనరింపుము; నాఁగ లక్ష్మణుం
డావిధ మెన్ని యగ్నిశిఖ♦లట్లు మహావిషసర్పజాలముల్
గా వివిధప్రకారములు♦గా భయదంబులునైన తీవ్రబా
ణావళులట్టు గూర్చి త్రిద♦శారిపయిం బఱఁగించె నేర్పుతోన్. ౫ 3881

మధుమాధవీవృత్తము:—

దేవేంద్రవజ్రమటు ♦ తీక్ష్ణముగా స్పృశింపం
గా వచ్చు లక్ష్మణుని ♦ కాండము లార్తిముంపం
గా వాసవారియును ♦ గాయములెల్ల నొవ్వం
గా వంతఁ గొంతవడిఁ ♦ గాంచుచు మూర్ఛనొందెన్. ౬ 3885

ఆ. ఒకముహూర్తమునకు ♦ సకలేంద్రియంబులు
మరల దిటవునొంద ♦ సురపతిరిపుఁ
డార్తిఁ బాసి తెల్వి ♦ నంది వీరుఁడుగాన
నెదుట నిల్చియున్న ♦ నృపకుమారు. ౬౹ 3886

క. కనుఁగొని వీరుని లక్ష్మణు, ననూనకోపమునఁ దాఁకి ♦ యరుణాక్షుండై
చని యతని దాపునకు; ని, ట్లనియెన్ మరలం గఠోర ♦ మగువాక్తతితోన్.

క. నీయన్నయు నీవును మును, పాయాదియుద్ధమందు ♦ నహిపాశములం
గాయములను బంధింపఁగ, నాయవనిం బొరలుచుంటి ♦ రల నార్తిన్. ౯

క. మనమున నే మఱచితివా?, మునుపా తొలి దైనయుద్ధ♦మున మీరలు చి
క్కినపరివారంబును శక్రునివజ్రమునంటి నాదు♦ఘోరశరములన్. ౯౹ 3889

తే. తెలివి దప్పి ధరిత్రిఁ బొ♦రలుచుంటి
రిగద; యట్టిది నాశౌర్య ♦ మగణితమని
తెలిసియును నీవు నన్ను మ♦రలను మూరు
కొనఁగఁ గోరుటఁ దలపోయ ♦ హసమునందు ౧౦౹ 3890

తే. అట్టి భంగంబు మఱచితి ♦ వనియుఁ గాని
యమగృహంబునకుం జను♦నాశఁ బూని
యున్నవాఁడవనియుఁ గాని ♦ యొక్కరీతి
స్పష్టముగఁ దోఁచుచున్నది ♦ స్వాంతమందు. ౧౧ 3891

క. విను మీవు మొదటియుద్ధం,బున నావిక్రమము మిగులు ♦ పూనికనుం జూ
డని వాఁడవేని యిప్పుడు, కనఁబఱచెద వెనుక కేగ♦కయ నిల్వు మిఁకన్.

చ. అనివచియించి సప్తనిశి♦తాశుగముల్ పఱఁగించి లక్ష్మణున్
హనుమను దీక్ష్ణధారలగు ♦ నట్టిసశాంబకముల్ శరాసనం
బునఁ దగఁ గూర్చి వైచియును ♦ బొల్పుఱఁ జేసెను; బిన్నతండ్రి ప్రె
నినుమడియైన కోపమున ♦ నెంతయు వీర్యము పొంగ నేత్తఱిన్. ౧౩౹ 3893

క. తనసంరంభము ద్విగుణము,గను జేయుచు లక్ష్యశుద్ధి ♦ గన్పడఁగా నొం
చెను నూఱుబాణముల; నా, దనుజుం డొనరించినట్టి ♦ తత్కార్యంబున్.

క. పరికించి రాఘవుని సో,దరుఁ డాపురుషోత్తముండు ♦ దాని మనమునం

బరమం బని లెక్కింపక, సురుతరముగ నవ్వి *యిట్టి ♦ దొప్పదు సుమ్మీ!. ౧౫

తే. ఎంతమాత్రపుఁబనియగు ♦ నిద్దియనుచుఁ
బనికి రాదిట్టి దనుచును ♦ బలికి ఘోర
సాయకంబులఁ గొనివైచె ♦ సత్వరమున
నింద్రజిత్తునిపై రోష ♦ మేపుమీఱ. ౧౬ 3896

క. అనిమొన మఱియును లక్ష్మణుఁ, డనూనకోపమున భీతి ♦ యన నించుకమో
మునఁ దోఁపఁ నారావణిఁ,గని రాక్షస! వినుము నీదు♦కాండము లివియున్.

ఆ. సత్వహీనములయి ♦ చాలఁ దేలికయయి, తనువునకు సుఖంబు♦గను జెలంగు
చున్న విపుడు సుమ్ము ♦ సన్నుతిఁ గను శూరు,లనికిఁ జొచ్చి యెప్పు♦డైనఁగాని.

క. ఈరీతిం బ్రహరింపరు, ఘోరాహవమందు జయముఁ ♦ గొనఁ గోరెదునే
శూరులు నీలాగునఁ బ్రవి,దారణ మొనరింప రనుచు ♦ దనుజునిఁ గనుచున్.

క. పలుకుచు సాయకజాలం,బుల నొంచెను; జాతరూప♦మున రంజిలునా
పలలాశను కవచం బి,మ్ముల లక్ష్మణబాణజాల♦ములఁ జూర్ణితమై ౨౦ 3900

తే. అంబరమునుండి ధరఁబడు♦నట్టి తార,కలవిధంబున రథమున ♦ నలుఁగడలను
బడియె; నిట్లనిఁ గవచంబు♦చెడిశరములఁ,దనువు నుకృత వ్రణంబయి♦ తత్తఱిల్ల.

క. తనువున నెల్లెడ బాణము, లనూనముగ నాటి యుండు ♦ నావీరుం డా
దనుజోత్తముండు భూమిరు,హానికరములు మిగులఁ గల్గు ♦ నద్రియటు తగెన్.

సీ. అతిభయంకరవీరుఁ ♦ డగునింద్రజిత్తు సంగరమున మిగులనా♦గ్రహము నొంది
శరసహస్రమున ల♦క్ష్మణు వీరునిన్ నొంచె నాసాయకముల ది♦వ్యమగు లక్ష్మ
ణునికవచంబుఁ గూ♦డను శకలంబులై,ధరఁబడె; నిట్టు ల♦య్యిరువురు దగ
నితరేతరప్రతి♦కృతులను జేయుచు నొండొరుల జయించు ♦ నూహలఁదల

తే. పడిరి; సర్వాంగములు బాణ♦పటలములను
భిన్నములుగాఁగ రక్తసం♦సృతశరీరు
లగుచు నిట్టూర్పు లొలయంగఁ ♦ దెగి తుములము
గాఁగఁ బోరిరి సమరకాం♦క్షులు పెనంగ. ౨౩ 3903

క. వారిద్దఱును మహాత్ములు, వీరులు సంగ్రామకర్మ♦వేత్తలు నగుటన్
ఘోరాంబకజాలంబులఁ, బోరాడిరి చాలసేపు ♦ బూనిక మెఱయన్. ౨౪

సీ. భీమవిక్రమములు ♦ వెలయు నాయిద్దఱు నొండొరుల జయించు ♦ నుద్యమంబు
చేయుచు శరతతి♦చేత నొండొరుల దేహంబుల నించుచు ♦ నతులకవచ
ములు ధ్వజంబులు చూర్ణ♦ములయి ధరంబడఁ బ్రస్రవణంబులు♦ ప్రబలవృష్టి
జలముల భూరిని♦స్వనముల వదలెడు గరణి మేనులనుండి ♦ గాఢమగుచు

---

* నైత ల్తింంచి దిటి బ్రువన్-అనిమూ.

తే. నుష్ణరుధిరంబు దొరుగంగ ♦ నుండి; రభ్ర
మందు లయకాలమేఘంబు ♦ లమితవృష్టి
గురియునటు భీమనినదంబు ♦ పరఁగఁ జేయు
చును భయంకర బాణవృ♦ష్టిని గురియుచు. ౨౮౪ 3905

క. అనిచేయుచుండఁగా గడ,చెను బెద్దయుఁ గాల; మట్లు ♦ చేయుచు నుండన్
వెనుదీయుటయును శ్రమమును,గనఁబడ వారిర్వురందుఁ ♦ గడుఁ బరికింపన్.

తే. అస్త్రవిద్వరులైన వా♦రంత మాటి
మాటికిని బూన్కి దివ్యాస్త్ర♦మండలంబు
వైచుచున్ బెక్కుభంగులా ♦ బాణవితతు
లంబరము నిండ వైచి ర♦య్యవసరమున. ౨౯౪ 3907

క. నరరాక్షసులు ప్రమాదముఁ,బొరయక చక్కఁగను జిత్ర♦ముగ శరముల నొం
డొరులపయిన్ వైచుచు దు,ర్భరముగఁ దుములాహవము జ♦రపి రట్టితఱిన్.

[1]క. ఆయిద్ధజ్యానినదం, బాయోధఁగల జనులనెల్ల ♦ నదరిపడంగాఁ
జేయుచు వజ్రనిపాతం,బోయన భీమముగ వినఁగ ♦ నొప్పెబెడిదమై. ౩౦౪

క. అని నాయిద్దఱు చేయం,గను వ్యోమమునందు మిగుల♦గర్జించుచు నొ
ప్పినదారుణమేఘుధ్వయ,నినదము వలె గొప్పదైన ♦ నినదము గలిగెన్. ౩౧౪

తే. జయము నొంద దృఢవ్రతు♦లయి చెలంగి
యశమునన్ వెల్గి బలవంతు♦లైన వార
లపుడు హాటకపుంఖశ♦రావళికృత
దారుణవ్రణు లయి రక్త♦ధార లొలుక. ౩౨౪ 3911

[2]క. కనఁబడిరి భయంకరముగఁ; గనకపుఁ బింజలుగలట్టి ♦ కాండములు రణం
బునఁ దత్తనువులఁ జొరఁబడి,యును నెత్తుటఁ దోఁగి చొచ్చె ♦ నుర్వీస్థలిలోన్.

సీ. వారువైచిన తీవ్ర♦బాణావళులఁ గొన్నియంబరమునఁ బోవు♦నపుడు నిశిత
శస్త్రసంతతుల సం♦స్పర్శనంబును బొందె; మఱికొన్ని బాణముల్ ♦గుఱిగ నితర
శరసహస్రములను ♦ జయ్యన బంధించితునిమె; ఘోరాజియుఁ♦దోఁచె నపుడు
వారుప్రయోగించు♦బాణసమూహముల్ [3]సత్రంబునన్ మండు♦జ్వలనయుగ్మ

తే. కలితకుశరాశికరణిని ♦ గ్రాలె; నమ్మ
హాత్ములశరీరము లొగి గా♦యములు పడుట
నరుణకుసుములఁ దగి యాకు♦లనఁగ లేని
బూరుగును మోదుగు ననంగఁ ♦ బొలిచె నపుడు. ౩౬౪ 3913

క. వారిరువు రొకరి నొక్కరు, ఘోరాహవమందుఁ జంపు♦కోర్కెలు మీఱం

---

1 ప్రకంపయన్ జనం ఘోరం-అనిమూ. ఇచట జనశబ్దము ప్రాణివాచకము. 2 అసృజ్నద్ధాశ వినిస్సృత్య వివిశు ర్ధరణీతలమ్-అనిమూ. 3 సత్రే కుశమయశ్చ యాః-అనిమూ.

గా రణముఁ దుములముగ నవు, డీరసమున మాటిమాటి ♦ కేడ్తుఱఁ జేయన్.
క. కనఁబడె నది చిత్రంబుగ;, మనుజేంద్రునిసోదరుం డ♦మరపతివైరిన్
దనుజేంద్రుని లక్ష్మణు న,య్యని నొక్కరి నొకరు దారు♦ణాంబకవితతిన్. ౩౮
తే. నొవ్వఁగాఁ జేయుచున్ యుద్ధ ♦ మువ్విధమునఁ
జేయుచుండియు శ్రమమును ♦ జెందరైరి;
విపులపీర్యజవంబుల ♦ వెలయువార
లంబకము లెల్లఁ దనువుల♦యందుఁ జొరఁగ. ౩౯ 3916
క. తరువులు నిండఁగ మొలచిన, ధరణీధ్రములట్లు తగిరి; ♦ దారుణబాణో
త్కరసంవృతములు మఱియు రు,ధిరసిక్తములైన వారి♦దేహము లెల్లన్. ౪౦
క. జ్వలియించు నగ్నిహోత్రము,వలె వెలిఁగెను; జాలసేపు ♦ వారట్లు రణం
బలయక చేయుచు నుండినఁ,జలనము శ్రమమున్ రవంత♦స్వాంతము లందున్.
తే. కలుగకే పోయె; నంతఁ జ♦క్కనిప్రకాశ
మునఁ దగిన యవ్విభీషణుఁ ♦ డనిఁ బరాజ
యమునఁగా నెప్పు డెఱుఁగని ♦ యాసుమిత్ర
తనయునకుఁ గల్గు శ్రమముఁ బా♦పను దలంచి. ౪౧ 3919
క. అతనికి నెమ్మదిఁ బ్రియమగు,హితమును గలిగింపఁ గడఁగి ♦ యెంచి నిలిచెఁ దా
నతిరయమున ననిముందట, జతనంబుగ నింద్రజిత్తుఁ ♦ జంపించుతమిన్. ౪౨
ఎనుబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౯౦ - వ సర్గము.

లక్ష్మణుం డింద్రజిత్తుసారథిని గుఱ్ఱములను గూల్చుట.

సీ. బలవంతుఁడును శూరుఁ ♦ డలఘుగుణాఢ్యుండు నగువిభీషణుఁ డప్డు♦పొగరుపట్టి
నట్టిగజంబుల ♦ యట్టు లొండొరులతో ననిచేయఁ దలపడి ♦ యాత్మలందు
నొకరి నొక్కరు చంప ♦ నూహించుచుం బోరువారలఁ జూడఁగాఁ♦గోరితొలుత
వారిఁ జూచిన తరు♦వాతఁ దానును సంగరము చేయ నిల్చె ధ♦రణిని నందు,
తే నిట్లు నిల్చి ధనుస్సుకఁ ♦ డెలమిఁ గొనుచు
నారి సారించి రాక్షస♦వీరులపయి
దారుణాగ్రములగు మహా♦స్త్రశరములఁ
దాఁ బ్రయోగించె; నయ్యవి ♦ దహనుపోల్కి. ౩ 3921
క. మండుచు లక్ష్యము తప్పక, యుండఁగ రాక్షసులఁ దాఁకి ♦ యుర్వీధరరా
ణ్మండలముల *వజ్రము లు,ద్దంపగతిం జీల్చినట్లు ♦ దానవసమితిన్. ౪ 3922
తే. చెండి వైచెను; రాక్షస♦సింహులైన, యవ్విభీషణునుంత్రులు ♦ ననిశ శూల

* వజ్రాణీవ మహాగిరీన్-అనిమూ వజ్రాణి-అశనయః-అనివ్యాఖ్య.

ఖడ్గపట్టసములఁ బూన్కిఁ ♦ గైకొని యుల, దనుజవీరుల ఖండించి♦ రనుపమగతి.

చ. తనసచివాసుకోత్తము లు♦దారమతు ల్గొలువంగ దానవే
శునియనుజుండు గర్వమున ♦ శోభిలు నేన్గుల మధ్యభాగమం
దనువుగఁ జూడనొప్పు మద♦హస్తివిధంబునఁ జూడనయ్యె; నా
దనుజవరుండు కాలముల♦తత్త్వవిదుత్తముఁ డౌట నత్తఱిన్. ౯ 3924

ఆ. అసురగణముతోడ ♦ ననిచేయ వేడుక,పడెడు వానరులను ♦ గడఁగి మఱియుఁ
బ్రోత్సహింప నెంచి ♦ బుద్ధిబలంబున, నప్పటికిని దగిన♦యట్లు పలికె ౧౦ 3925

చ. హరివరులార! రావణున ♦ కారయ వీఁడొకఁడే నిజంబుగాఁ
బరమసహాయుఁడై చెలఁగు ♦ వానిబలంబులు పోయి వీఁడె యొ
క్కరుఁడు మహాబలుం డిచటఁ ♦ గ్రాలు నదేలొకో మీర లూరకీ
త్తరుణమునందు నుండెదరొ; ♦ దారుణపాపుఁడు వీఁడు నియ్యనిన్. ౧౧ 3926

క. హతుఁడైన నయెడల నవ్వల, దితిజాధిపుఁ డొకఁడె తప్పఁ ♦ దెగినయదియె యా
నతనిబల మెల్ల; వీరుం, డతులితబలుఁడౌ ప్రహస్తుఁ ♦ డంతము నొందెన్. ౧౨

సీ. గురుబలుండైన ని♦కుంభుండు, కుంభకర్ణుండును మఱియుఁ గుం♦భుండు పిదప
నాజంబుమాలి,ధూ♦మ్రాక్షదానవుఁడు,మహామాలియును దాన♦వాధిపతియు
నశనిప్రభుండును,♦యజ్ఞకోపుఁడు, తీక్ష్ణవేగుండు, నిఘ్నుండు, ♦ వికటుఁ డట్లె
సుప్తఘ్న,వజ్రదం♦ష్ట్రులును,సంహ్రాదియుఁ,దపన,ప్రఘసులు,♦దముఁడు,ప్రఘసుఁ,

తే. డాప్రజంఘుఁడు, దుర్ధర్షుఁ, ♦ డగ్నికేతు
వల్లి జంఘుఁడు, వీరుఁడై ♦ యలరుచున్న
రశ్మికేతు, విద్యున్మాలి, ♦ రాక్షసులును
సూర్యశత్రు, ద్విజహవ్యులు, ♦ శూరవరులు. ౧౩ 3928

తే. చక్రమాలి, సుపార్శ్వుండు, ♦ శౌర్యఘనులు
కంపనాకంపనులు, బల♦గర్వయుక్తు
లైన దేవాంతక, నరాంత ♦ కాహ్వయులును
సమరరంగంబు నందిందుఁ ♦ జంపఁబడిరి. ౧౪ 3929

చ. గురుబలవంతులౌ దనుజ♦కుంజరులన్ దురమందుఁ బెక్కురన్
గరము పరాక్రమక్రమము ♦ గన్పడఁ జంపి మహాంబురాశినిం
గరముల నీఁది దాఁటితిరి♦గా; యిఁక రావణసూను నీతనిన్
బొరిగొనుటెల్ల గోష్పదముఁ ♦ బోలుచుఁ జుల్కనగాదె? మీ కనిన్. ౧౫

చ. వనచరులార! యీపనియు ♦ స్వల్పముగావున దీనిఁ గూడఁ జ
క్కనిదగు శక్తిఁ జేయుఁడు ని♦కామబలంబున గర్వయుక్తిచే
ఘనులగు నెల్లరాక్షసు ల♦ఖండజవంబున వచ్చి తాఁకి మీ
యనుపమశక్తిఁ జంపఁబడి ♦ రారయ నీతఁడె శేష మిత్తఱిన్. ౧౬ 3931

తే. ఇంతమాత్రమెమీరలీ♦యెడజయింప,వలయు;దయమాలినేరఘు♦వరునికొఱకు
భ్రాతృపుత్రునినైన నీ♦బవరమందుఁ, జంపివైతును గాని ని♦స్సంశయముగ.

క. పినతండ్రి నగుచు నాకుం, దనయుండగువాని నింద్ర♦దమ్యు నితని నే
నని వధియించుట తగ; దిం,కను నీతనిఁ జంపఁ గోరఁ♦గా నామదిలోన్. ౧౭

సీ. కన్నీరు చక్కఁగాఁ ♦ గ్రమ్మి నాచక్షుస్సు నావరించుచునున్న ♦ దట్టులౌట
వాని మహాబాహుఁ ♦ డైన యీలక్ష్మణుండే వధించును; బ్లవ♦గేంద్రులార!
కూడి మీరందఱ ♦క్రూరాత్మునకు సాయపడఁ జెంతనున్న యీ♦భటుల నెల్లఁ
బొలియింపుఁడనియె; ని♦స్తులకీర్తిమంతుఁడౌ నావిభీషణుఁ డిట్టు ♦ లఖిలకపులఁ

ఆ. బ్రోత్సహింప వనచ♦రులు హర్షముం బొంది, వాలములను ద్రిప్పి♦లీల మాటి
మాటి కతులరీతి♦మహితసింహధ్వనుల్, చేయుచున్ ముదంబుఁ♦జెందియపుడు.

క. ఘనములఁ గని కేకులు ని,స్వనముల నొనరించునట్లు ♦ పలుభంగుల ని
స్వనములఁ జేసిరి; భల్లూ,కనృపతి యాతరుణమందుఁ♦గడుఁబూన్కి మెయిన్.

తే. సకలసేనావృతుండయి ♦ శౌర్యమలర
శిలల నఖములఁ బండ్లను ♦ జెలఁగుదనుజ
భటుల నొప్పించె; నమ్మహా♦బలులు దనుజు
లట్లు ప్రహరించుచుం జెలు♦వారు నతని. ౨౧౫ 3936

చ. మనమున భీతి నించుకయు ♦ మాని యనేకవిధాయుధంబులం
గొని త్వరఁ జుట్టుముట్టి; రిటు ♦ క్రూరమనస్కులు వారు పూనికన్
దనుజులఁ గొట్టుచున్న ఘన♦దర్పుని భల్లుకనాథు జాంబవం
తుని శరయష్టిసంతతులఁ ♦ దోమరతీక్ష్ణపరశ్వధంబులన్. ౨౩ 3937

తే. పట్టసంబుల నొంచిరి; ♦ ప్లవగదనుజ, తుముల సంగరమద్ది క్రు♦ద్ధులగు దేవ
దనుజసంగరమట్లుస♦తాంతరవము, గలిగిభీమంబుగానయ్యెఁ ♦ జెలఁగియపుడు.

చ. ఘనబలశాలియై వెలయు ♦ గాలికుమారుఁడు విశ్రమార్థమై
తనపయినుండి లక్ష్మణుఁడు ♦ తత్సమయంబునఁ గ్రిందికేగుటన్
దనుజులపౌరుషంబుఁ గని ♦ దాని సహింపక వృక్ష మొక్కఁ డౌ
య్యనఁ బెకలించి రాక్షసుల ♦ నయ్యని వేవురతోడ మార్కొనెన్. ౨౬౫

తే. ఇంద్రజిత్తిట్లు పినతండ్రి ♦ కెంతొతుముల
సంగర మొసంగి పరవీర♦సమితిఁ జంపు
నాసుమిత్రాత్మజునిపైకి ♦ నడరె మరల;
నంతటన్ సుప్రసిద్ధులై ♦ యరిహరులయి. ౨౬ 3940

తే. వీరులై తగు వారిర్వు ♦ రీరసముల
బాణవర్షంబుఁ గురియుచుఁ ♦ బటుతరగతి

నొకరినొక్కరు నొప్పించి ♦ రుద్యమమున;
వేగవంతులు గురుబలుల్ ♦ వినుతిహారులు. ౨౭౪ 3941

చ. అనుపమవిక్రమాఢ్యులును ♦ నా నరదానవనాథనందనుల్
ఘనములచేత వృష్టితగు♦ కాలమునన్ రవిచంద్రు లొక్కరీ
తిని గనరాకయుండెడు గ♦తిన్ శరపంక్తిని గొంతకాలమున్
గనఁబడకుండి; రిద్దఱును ♦ గ్రమ్మఱఁ బోరుచు నుండునత్తఱిన్. ౨౮౪ 3942

సీ. కరలాఘవంబులు ♦ గల్గినవారౌట నమ్ములపొదినుండి ♦ యంబకములఁ
దీయుటగాని సం♦ధించుటయేగాని సవ్యాపసవ్యసం♦సరణిఁ జాప
ముల మార్చి తమకరం♦బులఁబట్టుటయుఁగానిశరమోక్షణముగాని♦జ్యాలతలను
జక్క లాగుటగాని ♦ స్థానవిశేషముల్ గలుగంగ నిల్చుట♦గాని ధనువుఁ

తే. బిడికిటం బట్టుటయుఁగాని ♦ కడఁగి లక్ష్య
మును రివంతయుఁ దప్పకుం♦డను శరముల
వైచుటయుఁ గాని కనుఁగొనఁ♦బడకయుండెఁ;
~ఁపవేగవినిర్ముక్త♦శరతతు లొగి. ౩౦౪ 3943

క. సురపథమును కప్పుటచే, శరములు కన్పడుచునున్న ♦ సరణి విడిచి యొ
క్కరువుఁడు కన్పడకుండె ని,తరవస్తువుఁ దోఁపకుండెఁ ♦ దద్దయు గనినన్.

చ. దనుజుని రాఘవానుజుఁడు ♦ తార్కొనిసప్పుడు గాని రాముత
మ్ముని దనుజుండు మార్కొనుచుఁ ♦ బోరెడునత్తఱిఁ గాని యాతఁడీ
తని నని నొంచు నంచు మదిఁ ♦ దట్టకయుండెను; వార లాతురం
బునను బరస్పరంబు గెలు♦వుం గొను వాంఛల వైచుబాణముల్. ౩౨౪ 3915

తే. ఆకసమునందు నేమాత్ర ♦ మైన నందు, గలుగకుండఁగనింపఁ జేఁ♦కట్లు గ్రమ్మి
నట్టులుండెను; వారల♦వగు నిశాత,బాణములు శతసంఖ్యలు♦పరఁగి యపుడు.

క. కలయన్ నిండెను దిగ్విది,శల; సూర్యుం డస్తమించు♦సమయమునఁ దమ
స్సులు సర్వము గప్పెడున,ట్టులు చీఁకటి గప్పె నప్పు♦డు భయదరీతిన్. ౩౩౪

ఆ. రక్తనదులు వేలు♦ప్రవహించెగొప్పగాఁ,బలలమును గ్రసించు♦భయదమృగము
లతిభయంకరముగ ♦ నార్చె నత్తఱి భయం,బునను వీవకుండె ♦ ననిలుఁ డట్లు.

క. అనలుఁడు మండకయుండెను;, మునివర్యులు లోకనివహ♦ములకు శుభంబుల్
దనరును గాకని పలికిరి, మును పాసంగరముఁ జూచు ♦ ముదమున నటకున్.

క. చనుదెంచిన గంధర్వులు, చని రింకొకచోటి కల్లె ♦ చారణయుతులై
యని దానిఁ జూడనోపుచు;, దనుజుం డారీతిగఁ బ్రవి♦దారణము గడున్. ౩౮

చ. ఒనరుచుచుండ రాఘవున♦సోదరుఁ డప్పుడు నాల్గుబాణముల్
గొనుచుఁ దదీయనీలతను♦ఘోటకరాజచతుష్కమున్ లన

త్కనకవిభూషణాంచితము ♦ గాఁడఁగ నేసె; ననంతరంబ చ
క్కనిరుచి మించు లక్ష్మణుఁడు ♦ కాంతిని మించుచుఁ జాలఁ దీక్ష్ణమై. ౩౯

తే. పర్వముల నొప్పి తెల్లనై ♦ పరఁగుభల్ల
మొక్కదానిని గొని దానిఁ ♦ జక్క లాగి
యింద్రవజ్రసమానమై ♦ యెసఁగుచుఁ దల
శబ్దమున మించు సాయకాశనిని దాని. ౪౦ 3952

క. ధనువునఁ గూరిచి లాఘవమున మెఱయుచుఁ జిత్రగమన♦ముల నరదం బో
య్యన నడుపుచున్న యింద్రజితుని సారథితలను నట్టె ♦ త్రుంచెం గడఁకన్.

క. ఆయసురేంద్రునితనయుం, డాయదనున సారథి యటు ♦ హతుఁడైనను దా
నే యాపనిఁ జేయుచు నని, చేయుచునే యుండె ధనువు♦చేత మెఱయుఁగన్.

తే. అతులతేజంబునం బొల్చి ♦ యాతఁ డిట్లు
సంగరము చేయ నాతని ♦ శక్తిఁ గాంచి
యెల్లవా రద్భుతం పడి; ♦ రేపు మీఱ
నదరి సౌమిత్రి యసురేంద్రు♦నరిని గాంచి. ౪౩ 3955

క. ఆతనికరములు తురగవ్రాతంబునఁ దోలునట్టి ♦ వ్యాపారమునం
దే తగిలియుండుటం గని, యాతని నొంచెన్ మహాశి♦తాంబకవితతిన్. ౪౩

క. ధనువును గరములఁ గైకొనఁ, గని యాతనిఘోటకములఁ ♦ గాండంబులచే
తనునొంచె; లక్ష్మణుం డాతనియందుం గానఁబడఁడు ♦ తచ్ఛిద్రములన్. ౪౪

క. కని శరమోక్షణమునఁ జక్కని లాఘవ మలరువాఁడు ♦ గావున నే స్వం
దన మెక్కి తిరుగునాతని, ననమున నేభీతిలేక ♦ మహితశరములన్. ౪౫

తే. కరము బాధించె; నింద్రారి ♦ కదనమందుఁ
దనదుసారథి తెగుటయుఁ ♦ దన్నునట్లె
వైరి నొంచుటయును గాంచి ♦ బవరమందుఁ
దనకుఁ గల గర్వమును వీడి ♦ దైన్యమొందె. ౪౬ 3959

చ. వనచరయూధనాయకులు ♦ వాసవవైరి విషణ్ణవక్త్రుఁడై
కనఁబడుచుంట మిక్కిలియుఁ ♦ గ్రాలిరి హర్షమునన్ మహాత్ము రా
మునియనుజన్ము స్తోత్రములఁ ♦ బోల నుతించిరి; దానవేంద్రునిం
గనుచుఁ దదీయవిక్రమము ♦ గర్వము నోర్వక యప్డు దేవునన్. ౪౭ 3960

తే. హరివరుల్ గంధమాదనా♦హ్వయుఁడు రభసుఁ
డనఘమతియౌ ప్రమాథియు ♦ నదరి; రట్లు
భయదవీక్ష్యలు బలయుతుల్ ♦ వారు నల్వు
రింద్రజిత్తుని యాటోప ♦ మేచ నెంచి ౪౮ 3961

క. అరదము లాగెడు ఘోటకవరములు నాల్గింటి పైని ♦ బడిరి జవమునన్;
గిరిసమతనులగు నవ్వనచరవీరులు పైన దుముక ♦ నత్వ మెడలుటన్. ౪౯

ఆ. తురగము లవి యూఁగి ♦ తోరపుశక్తిని, జూపఁ జాల కెంతొ ♦ తాపమంది
తమముఖములనుండి ♦ దారుణరక్తంబు, గాఱుచుండ నుండె ♦ గర్వముడిగి.

క. తురగము లవి యవయవములు, పరమాకులతం గనంగ ♦ బడలి యసువులన్
ద్వర వీడి ధరణిఁగూలెను;, హరివీరులు వార లిట్లు ♦ లాతురగములన్. ౫౦౹

క. హత మొనరించి రథంబున్, క్షితిఁ బడఁగాఁ గూల్చి మరలఁ♦జెచ్చెఱ లంఘిం
చి తగన్ నిల్చిరి రాఘవు,నితమ్ము చెంత; నిటు లశ్వ♦నికరము తెగినన్. ౫౧౹

తే. సారథియుఁ గూలుటయు నట్టి ♦ స్యందనమును
విడిచి ధరణికి లంఘించి ♦ విశిఖవృష్టి
నిగుడఁ జేయుచు లక్ష్మణు♦నిపయి కడరె;
నంత నింద్రోపముఁడు రాఘ♦వానుజుండు. ౫౨౹ 3966

చ. తనపయిఁ దీవ్రబాణముల ♦ దారుణరీతిని వైచుచున్ జవం
బునఁ జనుదెంచుచున్ ధరణిఁ ♦ బొందిన రావణిపైన్ రణాంగణం
బున నిశితాంబకంబులను ♦ భూరితరాస్త్రములన్ మహాబలం
బునఁ బరఁగించుచున్ రిపుని♦పొంగు నడంచెఁ గవుల్ బళీ యనన్. ౫౩౹

తొంబదియవ సర్గము సంపూర్ణము.

---

౯౧ - వ సర్గము.

ఇంద్రజిత్తు హతుఁ డగుట.

చ. తురగము లిట్లు గూలుటయుఁ ♦ దోడనె భూస్థలిపైన నింద్రజి
త్తురుతరతేజ మొప్పనటు ♦ లుద్ధతిచే నిలుచుండి క్రుద్ధుఁడై
కరము జ్వలించుచుండెఁ; బటు♦కార్ముకముల్ ధరియించియున్న యా
యిరువురు తీవ్రబాణముల ♦ నేచి పరస్పరమున్ వధింపఁ ద
త్తరుణమునందుఁ గోరుచు ను♦దగ్రపరాక్రమ మొప్పుచుండఁగన్. ౧౹ 3968

క. వనగజము లట్లు విజయం,బునకై మార్కొనిరి; దనుజ♦పూగంబులు న
వ్వనచరబలములు నెల్లెడ, ననిఁ దిరుగుచు నొకరినొక్క ♦ రతులబలములన్.

ఆ. చంపుచుం జెలంగి ♦ సాహసములఁ దమ, యధిపు విడువకుండి; ♦ రంత నింద్ర
వైరి స్వీయదనుజ♦వారంబులకు నుబ్బు, గలుగ వారి స్తోత్ర♦ములను దన్ని. ౩౹

క. తానలరుచు నిట్లనె; నో, దానవులారా! వినుండు ♦ తమసు ఘనముగా
నానాదిక్కుల నిండెను, గాన నిటన్ స్వపరభటని♦కాయ మిదనుచున్. ౪౹

తే. తెలియకున్నది భేద మీ♦వలిముఖులను
మోసగింపంగ మీరొక్క ♦ మొగిని నిల్చి
పోరుచుండుఁడు నేనిదె ♦ పోయి యరద
మెక్కి వచ్చెద ననిచేయ ♦ నిచటి కెలమి. ౫ 3972

క. పురి కేను జన దురాత్ములు, హరు లని నాతోడఁ జేసి ♦ యటుపోవుట కం
తరము గలిగింపకుండఁగ, దుర మొనరుపవలయు మీారు ♦ దోర్బలశక్తిన్. ౭

క. అరిహంతృ రావణియుఁ గ, న్బరుఁకు నీరీతిఁ బలికి ♦ పోయెఁ బురికి నా
హరులను వంచించి మహా, త్రరరథ మొక్కండు తేగ ♦ ధైర్యస్ఫూర్తిన్. ౮

చ. అని విజయంబుఁగాంచెదు మ♦హాత్తర తేజుఁడు దానవారియుం
గనకవిరాజితం బగుచుఁ ♦ గాంతమునై తగి ప్రాసఖడ్గరా
జిని మజి యుత్తమాశ్వములు♦చే నలరారుచునున్న స్యందనం
బును హయతత్త్వవేత్తయయి ♦ సొల్చి హితంబును జెప్పఁజాలి నే
ర్పునఁ దగునట్టి సారథియుఁ ♦ బొంకముగా నడపంగ నెక్కెఁ దాన్. ౧౦

క. తన తేజంబున నాస్యం,దనమును వెలుఁగంగఁ జేసి ♦ దానవరాజేం
ద్రునిపుత్రుఁడు కాలుని చే,తను బ్రేరితుఁడగుచు శూర♦దనుజతతులతోన్.

[1]ఆ.కలిసి లంక వెడలి ♦ కడు వేగమున వచ్చె, శత్రువీరహంత ♦ శక్రవైరి
జవనవాజినికర♦సంశోభితస్యంద,నమ్ము నెక్కి యలరి ♦ నగరము విడి. ౧౨

క. చను దెంచి యవ్విభీషణుఁ, డనూనబలశాలి రాము♦ననుజుండును నుం
డినచోటుఁ జేరె మార్గ,నఁగను వేగిరపడుచు; నంత ♦ క్షణమాత్రమునన్.

చ. అరదము నెక్కి వేడుక మ♦హాహవరంగమునందునుండి యె
ల్లరఁ గనుమూసి యేగి తన♦లంకను జొచ్చి మహారథంబు నె
క్కి రయముమీాఱ వచ్చి తము ♦ గెల్వఁగ నున్న [2]మనీషివర్యు శ
క్రరిపుని గాంచి లక్ష్మణుఁడు ♦ కర్బురసత్తముఁ డాహరీశ్వరుల్. ౧౩ 3979

ఆ. విస్మయంబు నొంది ♦ విమతుని లాఘవ
మును నుతించి; రంత ♦ దనుజనాథ
సుతుఁడు కోప మూని ♦ శతసహస్రములుగఁ
గపులఁ గూల్చె బాణ♦గణము వైచి. ౧౪ 3980

క. సమితింజయుఁడో రావణి, యమానుషంబై యహార్య♦మగు చాపం బా
సమయమున మండలాకృతి, నమరంగాఁ జంపసాగె ♦ నవ్వానరులన్. ౧౫ 3981

చ. దనుజుఁడు క్రోధవేగమునఁ ♦ దమ్ము వధించుచునుండ నోర్వలే
క నిఖిలవానరుల్ తమయ♦ఖండపరాక్రమముల్ కలంగఁగా
వనజభవుం బ్రజాపతిని ♦ వంతఁ బ్రజల్ శరణంబు వేఁడున
ట్లనుపమవిక్రమాఢ్యుఁడగు ♦ నారఘువీరుని జేరి రార్తులై. ౧౬ 3982

ఉ. సంగరకోపవేగమునఁ ♦ జాల జ్వలించి సుమిత్రసూనుఁడుం
బొంగెడు హస్తలాఘవముఁ ♦ బూనికఁ జూపుచు నింద్రవైరిచే
తం గలకార్ముకంబు నొక♦దారుణబాణముచేతఁ ద్రుంచెఁ న

1 అభ్యయాజ్జవనై రశ్వైః-అనిమూ. 2 లాఘవాత్తస్య ధీమతః-అనిమూ.

ట్లంగద నొంది యింద్రరిపు ♦ నప్పుడ వేఱొకచాపవర్యముఁ. ౧౭౪ 3983

క. ధరియించి యెక్కుపెట్టఁగఁ, ద్వరపడి లక్ష్మణుఁడు మూఁడు♦బాణంబులఁ ద్రుం
చె రహిఁ విగతశరాసను, సురరిపుపుంగవుని గాంచి ♦ శుంభచ్ఛక్తిఁ. ౧౮౪

ఆ. లక్ష్యశుద్ధి యలర ♦ లక్ష్మణుఁ డాశని,యురమునందు విమథ♦రోగ్రవిషము
వలె వెలుంగు పంచ♦బాణంబులఁ వైచి,నొంచె; నిట్లు లక్ష్మ♦ణుండు పూన్కి.

చ. గురుతరకార్ముకంబునను ♦ గూరిచి వైచిన యాశరంబు లా
శరుతనువుం బగుల్చి యట ♦ సాంద్రతరంబగు నల్ల మున్గి భీ
కరతరరక్తసర్పములు ♦ గ్రాలెడునట్లు చొరంబడెఁ గడుఁ
ధరణిని; రావణాత్మజుఁడు ♦ తచ్ఛరముల్ కవచంబుఁ జెందినఁ. ౨౦౪ 3986

తే. వదనముననుండి రుధిరంబు ♦ వదలుచుఁ గడు
సారవంతము దృఢగుణ♦సంయుతంబు
నైన కార్ముకవర్యంబుఁ ♦ దాను బూని
హస్తలాఘవమున రాము♦ననుజుపైన. ౨౧౪ 3987

క. శరవృష్టి నిగుడఁ జేసెను, బురందరుఁడు వృష్టిఁ గురియు♦పోలిక; నటనా
యరినూదనుండు లక్ష్మణుఁ, డగాతిసుదురాసదమగు ♦ నాశరవృష్టిఁ.౨౩ 3988

క. మనమునఁ గలవిలపాటుం, గన కల్లన నుడిపెఁ దీవ్ర♦కాండంబుల నొ
య్యన; నత్తఱి గురుతేజుఁడు, ఘనరఘుకులనందనుండు ♦ కదలని కడఁకఁ.

క. కలఁతం బొందక వైరికి, నలఘుపరాక్రమము చూపె ♦ నది యద్భుతమై
వెలసెఁ గనువారికి; ని, మ్ముల లక్ష్మణుఁ డంతఁ గ్రోధ♦మూర్ఛితుఁ డగుచుఁ.

చ అనిఁ దనయస్త్రమోక్షణర♦యంబును జూపుచు నందు నున్న యా
దనుజుల నెల్ల నొక్కకని ♦ దారుణతీక్ష్ణశరత్రయంబుచే
తను వెఱగందఁ జేసి బల♦దర్పసమగ్రుని నింద్రజిత్తు నొం
చెను శరపంక్తి; నానుజ♦జిష్ణుఁడు నయ్యెడ నద్భుతంబుగఁ. ౨౬ 3991

మహాస్రగ్ధర:—

బలవంతుండై రిపుత్రా♦వరుల నడఁచుచుఁ ♦ బౌరుషోద్దాముఁడై యి
మ్ములఁ గాంతిం గ్రాలు నారా♦మునినహజుఁడొగిఁ ♦ భూరిబాణాళిఁ గ్రుచ్చం
గలితక్రోధాత్ముఁడై ల♦క్ష్మణునిశరతతిఁ ♦ గాడఁగా నంతరంబే
తలపోయఁ లేకయుండఁ ♦ దదవసరమునం ♦ దాఁ బ్రయోగించెఁ బూన్కిఁ.

సీ. సౌమిత్రియాబాణ♦జాలంబు తనునంటఁగా రాకపూర్వమే ♦ ఘోరబాణ
గణములఁ బరఁగించి ♦ ఖండించి యంతట నిలువక ధర్మైక♦నిశ్చలమతి
రథికవర్యుఁడు నయి ♦ రాజిలుచుండుట నానతపర్వమై ♦ యలరుభల్ల
మును వైచి యింద్రజి♦త్తునిసారథిశిరంబు ధరఁ బడఁ జేసె;నం♦తటహాయములు

తే. తమ్ముఁ దోలెడు సారథి ♦ ధరణిఁ బడిన
శిక్ష బలిమిని గలఁతను ♦ జెంద కల్లె

మండలాకారములఁ బోయి ♦ మహితరథము
ద్రిప్పె నది గనఁ జిత్రమై ♦ యొప్పె నపుడు. ౨౯ 3993

చ. అతిదృఢవిక్రముండయిన ♦ యారఘురామునిసోదరుండు త
ద్గతిఁ గని తీవ్రకోపమునఁ ♦ గర్బురు లెల్ల భయంపడంగ ను
ద్ధతిఁ దగ వానిగుత్తముల ♦ దారుణబాణములం గలంచె; న
ట్టితతిని శక్రవైరియుఁ గ♦డింది బలంబున మించుచుండుటన్. ౩౦ 3994

క. తనరిపుఁ డొనరుచు కార్యం,బున కోర్వక తీవ్రకోప♦మును బూనిన యా
తని దశబాణంబుల నొం,చెను సర్పవిషంబుఁ బోలి ♦ చెలఁగి యురుదుగన్.

క. కులిశముతోఁ దుల్యములగు, నలఘుశరంబు లవి రుచిర♦హాటకకాంతిం
జెలఁగెడు లక్ష్మణు కత్తళ,ము లలిన్ స్పృశియించి విఱిగి ♦ భూమిం బడియెన్.

తే. రావణునియాత్మజన్ముఁ డ♦రాతి మేను
నందు భేదింపఁగా రాని♦యట్టి కవచ
మును ధరించినవాఁడని ♦ మనమునందుఁ
దలఁచి యత్యంతకోపంబు ♦ గలిగి యపుడు. ౩౩ 3997

క. పరమాస్త్రవేగమును నా,యరికిం గనఁబఱచుచున్ మ♦హాపుంఖములౌ
శరముల మూఁడింటను ద,త్పరతన్ గాఁడంగ నేసెఁ ♦ దన్నిటలంబున్. ౩౪

తే. నిటలమున మూఁడుబాణముల్ ♦ నిలిచియుండ
సంగరప్రీతి గలుగు ల♦క్ష్మణుఁడు యుద్ధ
మునఁ ద్రిశృంగాద్రివడువునఁ ♦ గనఁబడియెను;
ఘోరసంగరమున నిట్లు ♦ క్రూరరిపుఁడు. ౩౫ 3999

క. శరములఁ దనుఁ బీడింపఁగ, నురవడి జ్యాలతిక లాగి ♦ యురుమణిభాసుం
దరకుండలరుచిరంబగు, నరాతివక్త్రమున నాటె ♦ నైదుశరంబుల్. ౩౬ 4000

క. శూరులు భీమపరాక్రము, లారాఘవసహజవాస♦వారులు దృఢమౌ
సారముగల విండ్లను గొని, భూరిశరంబులను వైచి ♦ పొంగెడు కాంక్షన్. ౩౭

క. నొంచిరి యొండొరులను; గడు, మించినశౌర్యమున వారు ♦ మేనులు నల్లన్
ముంచినయటు పొప్పచుఁ బు,ష్పించిన కింశుకములట్లు ♦ చెలఁగిరి కడఁకన్.

చ. ఇరువురు చాపధారులయి ♦ యేపుమెయిన్ విజయంబుఁ గోరి యొం
డొరులను దారసించుచు మ♦హోగ్రశరంబుల సర్వగాత్రముల్
దురమున బాధనొందునటు ♦ ఘోరపుఁబూనిక గాఁడ నేసి; రా
శరపతినందనుం డపుడు ♦ సంగరకోపముచేఁ బితృవ్యునిన్. ౪౦ 4003

చ. కనుఁగొని చారువక్త్రమున ♦ గాఁడఁగ నేసెను మూఁడుబాణముల్;
దనుజలలాముఁ డింకను ని♦తాంతకఠోరశరత్రయంబు నా

తని మెయి నాటి యందుఁగల ♦ తక్కిపిసర్యల నొక్కరొక్కరిన్
ఘనశర మొక్కటొక్కటిగ ♦ గాఢగతిం బరఁగించి నొంచెఁ దాన్. ౮౧ 4004

చ. గురుతర తేజుఁడై దనుజ♦కుంజరుఁడైన విభీషణుండు శ
క్రరిపునిపైనఁ గోపము ని♦కామము పొంగఁగ దుష్టబుద్ధియై
పరఁగెడు నింద్రజిత్తురథ♦భారవహాశ్వములన్ గదాహతిన్
బొరిఁగొనియెన్; సుతేజమునఁ ♦ బొల్చెడు రావణివాజిసారథుల్. ౮౨ 4005

ఆ. కూలుటయును రథము ♦ కూడ దిం కేలని, ధరణిపైకి దాఁటి ♦ యరదమందు
నున్న శక్తి వైచె ♦ బిన్నతండ్రినిఁ జంప;, నాసుమిత్రతనయుఁ ♦ డట్టిదానిని.

క. అడరెడుశక్తి విభీషణుఁ, డడఁగునటం చాత్త నెంచి ♦ యది గని దానిన్
నడుమనె వాఁడిశరంబులఁ, గడఁగి ప్రయోగింప దశశ♦కలములె యయ్యెన్.

క. పెనుచాప మూని దశగళు,సనుజుఁడు క్రుధ, విరథుఁడైన ♦ యారావణనూ
నునివక్షమునన్ వజ్రం, బనఁ గఠినస్పర్శములగు ♦ నైదుశరంబుల్. ౮౫

తే. తాఁ బ్రయోగించెఁ; జక్కఁగఁ ♦ దాఁకఁజాలి
కనకపుంఖములగు సాయ♦కంబు లవ్వి
తనువు భేదించుకొనుచు ర♦క్తమున మునిగి
యరుణఫణివరములరీతి ♦ నప్పుడొప్పె. ౮౬ 4009

సీ. అంత మహాబలుం♦డగు నింద్రజిత్తు సంక్రుద్ధుఁడై సమవర్తి ♦ కొరి యొసఁగి
నట్టి శరవరంబు ♦ నారాక్షసుల యంతరమునందుఁ జేనందె ♦ రాఘవుండు
నిర్భర తేజుండు ♦ నిశ్చలవిక్రముం డట్లింద్రజిత్తు బా♦ణాసనమున
నాసాయకవరంబు ♦ ననువుగఁ గూర్పంగఁగని తనకున్ స్వప్న♦మునఁ గుబేరుఁ
డిఁక ముందు రాఁగల♦సకలవృత్తాంతమ్ము లెఱిఁగి దుర్జయమునై ♦యింద్రుఁగూడి

ఆ. సకలసురులు పూని ♦ సంగరమునకు వచ్చినను దాని తాఁకుఁ ♦ గని భరింప
రాదు గనుక దాని♦రమణ నొసంగియుం,డెను దదంబకంబుఁ♦గొనియెఁ గడఁక.

క. ఇరువురు పరిఘంబులకున్, సరియగుబాహువుల మేటి♦చాపంబుల ని
ర్భరబలముల లాగంగా, మొరసెను క్రౌంచములనావ♦ములవలె నవియున్.

ఆ. వీరులైనవారు ♦ వింటియం దాదివ్య,బాణములను గూర్చి ♦ బలముకొలఁది
గుణములాగుచుండఁ ♦ గోదండములవి తే,జమునఁ బ్రజ్వలించి♦యమరెనపుడు.

చ. ధనువులనుండి యాశరవ♦తంసము లత్తఱి ముక్తిఁ గాంచి చ
య్యన వెలిఁగించుచున్ నభము ♦ నార్భటిమీఱఁగఁ బోయి మోము మో
మును గదియంగఁ దాఁకె; భయ♦ముం గలిగించెడు నాకృతుల్ తగం
గనఁబడు నాశరంబులు ని♦కామము దాఁక జనించు నగ్నియున్. ౯౦ 4013

ఆ. విస్ఫులింగములను ♦ వెదజల్లుచును భయం,కరముగాఁ జెలంగెఁ;♦గాండములవి
యభ్రమందు మిగుల♦నామహాగ్రహముల, భంగిఁదాఁకినూఱు♦పఱియలగుచు.

[1]క. ధరఁ బడియె; జాతరోషులు, ధరణీశాత్మభవదనుజ♦తల్లజసుతు లా
శరము లనిఁ గొట్టువడుటం, బరికించి త్రపానివీతులయి ♦ బవరమునందున్.

క. నిలిచిరి; పదపడి లక్ష్మణుఁ, డలఘుతరంబైన వారు♦ణాస్త్రము వేగం
బలరన్ గైకొనె; నంతటఁ, గలహంబున సుస్థిరుఁడగు ♦ కర్బురపతియున్. ౫౬

క. అని రౌద్రాస్త్రము సంధించెను నయ్యది పోయి మిగులఁ ♦ జిత్రంబగు నా
తనివారుణాస్త్రమును నొక్కనిమిషమునఁ ద్రుంచి వైచెఁ ♦ గడు తేజమునన్.

ఆ. సాంపరాయికమున ♦ జయసుందరుఁడు మహా
తేజుఁడై చెలంగు ♦ దితిజవర్యుఁ
డాగ్రహించి జగము ♦ నంతము నొందించు
నాఁడువోలె మెఱయు ♦ జ్వలనశరము. ౫౮ 4018

క. పరఁగించె వీరుఁడగు రఘువరుఁడున్ సౌరాస్త్ర మేసి ♦ జ్వలనాస్త్రంబున్
ధరఁ బడఁ జేసెను; రావణి, గురుశర మది చెడుటఁ గాంచి ♦ క్రోధవివశుఁడై.

చ తనరిపునాశనార్థమయి ♦ దారుణమై తగు నాసురాస్త్రముం
గొని పరఁగించె; నాశరముఁ ♦ గోరికవైన ధనుస్సునుండి చ
క్కని రుచులొప్పు శూలములు ♦ [2]గాఢముసుంఠులు ఖడ్గముల్ గదల్
ఘనతరకూటముద్గరని♦కాయపరశ్వధముల్ భయాకృతుల్. ౬౦ 4020

క. జనియించి బయలు వెడలం, గనుచు మహాతేజుఁడైన ♦ క్ష్మానాథసుతుం
డని భీమంబై సకలరిపునాశకం బగుచు సర్వ♦భూతంబులకున్. ౬౧ 4021

క వారింపరాని యాసుర, ఘోరశరాస్త్రంబుఁ గాంచి ♦ పొంగెడు మదిలోఁ
గోరిక మాహేశ్వరశరము, దారభటిన్ వైచి దాని ♦ నడఁచెం ద్వరఁగన్.

క. ఇరువురకున్ సంగర మా, శ్చర్యంబున దుముల మగుచు ♦ దారుణమయ్యెన్
సురపథగతభూతాళులు, పరివేష్టించెను నృపాత్మ♦భవు నొక్కమొగిన్. ౬౩

చ. వనచరరాక్షసుల్ చతుర♦వాంబులతో భయదంబుగా రణం
బొనరుచుచుండ భూతగణ ♦ మొక్కట నాకసమందుఁ గ్రమ్మి నె
మ్మనముల విస్మయంపడఁగ ♦ మానుగఁ జూచుచునుండె నొప్పె న
య్యని; పితరుల్ మహాత్ములు మ♦హాఘనశీలము దేవవారమున్. ౬౪ 4024

క గరుడులు గంధర్వులు నప్సరసలు మున్దు నుండ ♦ భూపసుతున కె
వ్వరుసను గీడుం గలుగక, పరఁగుత మని దీవనలిడి ♦ భద్ర మొసఁగుచున్.

తే. తన్ను రక్షింప రాముని♦తమ్ముఁ డంత
నగ్నిసంస్పర్శమునమించి ♦ యరి నడంపఁ

---

1 ప్రీతితో జాతరోషా చ లక్ష్మణేంద్రజితౌ రణే-అనిమూ. 2 శూలాని చ ముసుంఠ్యశ్చ-అనిమూ.

జాలునొక కాండవర్యముఁ ♦ జాపమందుఁ
బూన్కి సంధించె నలరంగ ♦ భూతతతులు. ౬౬ 4026

సీ. పత్త్రముల్ మంచివై ♦ భాసిల్ల వృత్తాంగమై సుపర్వంబయి ♦ యమలమయిన
సంస్థితి యొప్పంగ ♦ శాతకుంభవిచిత్రితంబయి యెట్టిభూ♦తంబు నైన
నంతం బొనర్పనై ♦ యతిదుర్నివారమై దుర్విషహ్యంబయి ♦ సర్వదాన
వులకు భీతిదమయి ♦ భూరిదారుణఫణివిషమట్లు తీవ్రమై ♦ వెలసి దేవ

ఆ. సంఘపూజితమయి ♦ శరమది యొప్పను;, మున్ను దేవదనుజ♦ముఖ్యసంగ
రమున భూరితేజుఁ ♦ డమరేంద్రుఁ డాత్మవీ,ర్యమునశక్తి దనర ♦ నాశరమున.

క. దనుజుల జయించె; నసురం,బునను బరాజయము నుంత ♦ పొందనిదగు నా
ఘనబాణము నైంద్రాస్త్రం,బున నభిమంత్రించి పురుష♦పుంగవుఁడు క్రుధన్.

క. వరధనువున సంధించెను;, బరసంఘవిదారణమగు ♦ వరబాణము విం
ట రయమునఁ గూర్చి లయమగు, తరుణంబున లోకముల వి♦దారింపంగన్.

క. పనిఁబూని యున్న యమువలె, వినుతగుణం బెక్కుపెట్టి ♦ వెస దుర్ధర్షం
బనఁబడు శరాసనము వం,చి నియతిమై లాగె; నిట్లు ♦ [1]సిరి మెఱయంగన్.

తే. వెలయు నాలక్ష్మణుం డిట్లు ♦ విశిఖము పెను
ధనువునం గూర్చి కర్ణంబు♦దాఁక లాగి
తనదు కార్యంబు సాధింపఁ ♦ దగిన వాక్య
మున వచించెను బాణంబుఁ ♦ గనుచు నిట్లు. ౭౧ 4031

[2]క. శరమా! దశరథరాజు కొ,మరుఁ డా రాముండు ధర్మ♦మతి సత్యపథ
స్థిరుఁడును బౌరుషమున నె,వ్వరునుం దనసాటి లేని ♦ వడువునఁ దగు నే ౭౨

క. ఈవాసవారి నీవిపు,డే వధియింపు; మని లక్ష్మి♦ నెసఁగుచు వీరుం
డై వఱలి వైరివీరుల,చేవ నడఁచు లక్ష్మణుండు ♦ చెప్పి నియతిమై. ౭౩ 4033

ఆ. లక్ష్యమలర నాటి, ♦ శిక్షింపఁ జాలిన, యాశరంబు లాగి ♦ యైంద్రమైన
యస్త్రమంత్రయుక్త ♦ మౌ గతి సంధించి, వైచె నపుడు శక్ర♦వైరిమీఁద.

చ. శర మది కాంతిమంతమయి ♦ చక్కశిరస్కముఁ దాల్చి సత్ప్రభా
కరమగు కుండలద్వయము ♦ గ్రాలఁగ నొప్పెడు వాసవారిదా
శిరమును ద్రుంచి దేహమును ♦ జెందఁగ నీయక నేలఁ ద్రోచె; బం
గరువలెఁ జెల్వమీఱు నల ♦ కర్బురుశీర్షవరంబు చయ్యనన్. ౭౫ 4035

చ. తనువును వీడి రక్తమునఁ ♦ దద్దయుఁ దోఁగుచు ధాత్రిపై ననే
కనఁబడె; రావణాత్మజుఁడు ♦ కమ్రశిరస్కము కత్తళంబునున్
ధనువును దాల్చియుండి యవి ♦ ధ్వంసము కాఁగ హతుండునై జపం

---

1 లక్ష్మీవాన్ లక్ష్మణో వాక్యమ్-అనియూ. 2 ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథిర్యది, పౌరుషే చాప్రతిద్వంద్వ శ్శరైనం జహి రావణిమ్-అనియూ.

బున ధరవ్రాలె; వృత్రజిని ♦ బూర్వము వృత్రుఁడు చావఁగా ముదం
బున సుర లార్చినట్లు కపి♦పుంగవసంఘవిభీషణుల్ తమిన్. ౭౯ 4036

క. ధరఁ బగుల నార్చి; రంతట, సురలు మహాత్ములగు మౌని♦సురనాథులు న
చ్చరలున్ గంధర్వులు న, త్తరుణంబున నార్చి రెలమి ♦ తగ వ్యోమమునన్.

చ. దనుజవరుండు కూలుటయు ♦ దానవసేన లోఁగెన్ జయంబునే
కను కపివీరు లట్టి తమ♦కంబులఁ దమ్ము వధించుచుండఁగాఁ
జనియెను నాల్గుదిక్కులకు ♦ సాధ్వసముం గని; వానరోత్తముం
దనుజులు పాఱిపోవఁ గని ♦ తారును వెంటను బాఱి చంపఁగన్. ౮౦ 4038

ఆ. తాళలేక సంజ్ఞ ♦ దప్పి యాయుధములఁ, బాఱవైచి లంకఁ ♦ బట్టిపోయి;
రసురు లెల్ల భీతు♦లయి పట్టసమ్ములఁ, బరశుఖడ్గముఖ్య♦పరికరముల. ౮౧

క. ధర వైచి శతములుగ న, త్తరుణంబున నిల్చి దెసలె ♦ తమకుం దిక్కుఁ
బరికింప నసుచుఁ బాఱిరి;, హరిబాధితులైన కొందఱ ♦ అసురులు భీతిన్.

తే. లంకఁ జొచ్చిరి కొందఱు ♦ లవణవార్ధిఁ
బడిరి కొందఱు దాఁగిరి ♦ పర్వతముల
నింద్రజిత్తటు హతుఁడయి ♦ యిలను గూలఁ
గనిన సురవైరు లందు నొ♦క్కండు గాని. ౮౩ 4041

క. కనుపట్టఁ డయ్యె వేలుగ, మునుపుండియు; భానుఁ డస్త♦మును బొందఁగ నా
తనికాంతులు నిలువక యే,గునటులు తమనాయకుండు ♦ కూలినమాత్రన్.

క. *పరుగెత్తిరి దిక్కులకున్;, గురుతేజం డింద్రజిత్తు ♦ కొంతవడి నిలం
బరిపరిఁ బొరలాడుచు సుర,వరలోకము నందఁ బోయెఁ ♦ బ్రాణములు చనన్.

క. కిరణములు లేని భాస్కరు,కరణిని నిర్వాణపావ♦కక్రియఁ దేజం
బు రయమునఁ బోవఁ గూలెను;, సురరిపునాధాత్మజుండు ♦ క్షోణిం బడినన్.

తే. పీడ లెల్లను నశియించెఁ ♦ బృథ్వియందుఁ
బోయె నట్టు లరిష్టముల్ ♦ పూషుఁ డెండఁ
గాయఁ జొచ్చెను; బాపైక♦కర్ముఁ డింద్ర
జిత్తు తెగినంతఁ బాకారి ♦ చెలఁగె మదిని. ౮౭ 4045

క. మునులును సురలును హర్షం,బును బొందిరి; దుందుభిరవ♦ముల్ నభమందున్
వినఁబడియె నచ్చరల న,ర్తనమున్ గంధర్వగాన♦రమ్యధ్వనియున్. ౮౯

క. వినఁబడియెఁ; గ్రూరకర్ముఁడు, దనుజుఁడు హతుఁడైన దేవ♦తలు సుమహర్షం
బును గురియించిరి లక్ష్మణు, వినుతించిరి చిత్రరీతి ♦ వెలసె నదియునున్. ౯౦

---

* స బభూవ మహాతేజాః వ్యపాస్తగతజీవితః-అనియూ. వ్యపాస్తో విక్షిప్తాంగో గతజీవి
తశ్చ-అని వ్యాఖ్య.

సీ. జలములు మిగుల నిర్మలములై యొప్పెను దెలివొందె దెసలు; కలదిక్కులును దైత్య
దానవుల్ రోమాంచ మూనిరి; సర్వలోకభయావహుండగు కర్బురుండు
హతుండై నయంత నే యసురులు గంధర్వదానవుల్ చేరి యుత్తటిని నుండి
శాంతసంభ్రాంతులై స్వాంతకష్టమ్ముల మాని విప్రోత్తముల్ మహినిఁ బ్రీతి
తే. మీఱ విహరింత్రు గాకని మించు వేడ్కఁ
బలికి; రంతట హరిసైన్యపతులు శక్ర
వైరి మృతినొందఁ గని రఘువరునిసహజు
ననమబలుఁ గని కొనియాడి రతులనుతుల. ౯౩ 4048

క. దనుజేశ్వరుండు విభీషణుఁ, డనిలాత్మజుఁడై తనర్చు హనుమయు భల్లూ
కనివహపతియును విజయం,బును గంటి మటంచుఁ దమిని బొంగుచు మదిలోన్.

క. కొనియాడిరి లక్ష్మణు నా,వనచరు లని జయమునంది వరుసన్ సింహ
ధ్వనులం జేయుచు నార్చుచు, ఘనగర్జనములు చెలంగఁగా లక్ష్మణునిన్.

క. పరివేష్టించుచు సేవిం,చిరి; ముఱియుం గపులు సంతసించుచుఁ దోఁకల్
ధరణిం గొట్టుచు నార్చుచుఁ, గరములఁ దట్టుచును నెల్లకపులు వినంగన్.

తే. ఉన్నవాఁడు సర్వోత్కృష్ట ముల్లసిల్ల
లక్ష్మణుండని చాటిరి; ప్లవగు లంత
హర్షచిత్తంబు లొప్ప నన్యోన్య మొక్క
మొగి సమాశ్లేషకృత్యంబుఁ దగ ఘటిల్ల ౯౭ 4052

క. పలుభంగుల లక్ష్మణుగా,థలఁ జెప్పుకొనిరి; మహేంద్రవస్యుఁడు తెగు టి
మ్ములఁ జారణాదు లొక్కటఁ, బలుకన్ విని హృష్టులయి సుపర్వులు మరలన్.

చ. దనుజునిఁ జంప నెట్లులగు దారుణవిక్రముఁ డాతఁడో కదా
యని యనుమానమొంది నమరావని కేగి మహామునీశుఁడై
తనరుచు నెల్లవారలకుఁ దాను బ్రియుండయి యొప్పు లక్ష్మణుం
డనితరసాధ్యమై ప్రజల కండదళకుం గడుఁ బ్రాణదంబునౌ
పని నొనరించుటం గనుచుఁ బర్విరి విస్మయచిత్తులై దివిన్. ౯౯ 4054

తొంబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౯౨ - వ సర్గము.

విభీషణాదులు రాముని సన్నిధిఁ బోయి యింద్రజిద్వధము ను దెలుపుట.

క. అనుపమశుభలక్షణుఁడయి, తను వెల్లన్ రక్తమందుఁ దడిసి తగఁగ నొ
ప్పిన లక్ష్మణుఁ డింద్రారిని, ననిఁ జంపి మహాముదంబు నాత్మం గనియెన్.

క. విలసితతేజోవీర్యం,బులఁ దగు లక్ష్మణుఁడు వాయుపుత్త్రుని భ ం

బుల కీశు జాంబవంతుఁ గపులనితరులఁ జేర్చుకొని యఁ♦పుడు బడలికచేఁ.

తే. అవ్విభీషణుఁ బావని ♦ హనుమ నూను
కొనుచు రణభూమినుండి క్రా♦ట్కుంజరుండు
తపనపుత్రకుఁ డున్నట్టి ♦ ధరణి కరిగె
జనము మీఱఁగ; నంత ల♦క్ష్మణుఁడు భక్తి. 3 4057

క. శ్రీరామునకుఁ మ్రొక్కుచు, సౌగ్రాట్టునమీపమునందు ♦ వాచస్పతి నాఁ
గా రహినిఁ బారతంత్ర్యం, బారూఢిగఁ దెల్పి నిల్చె ♦ నంతికసీమన్. ౪

క. వీరుండగు లక్ష్మణుఁ డా, శ్రీరామునియంతికంబుఁ ♦ జేరి సులువుగా
ఘోరారివధముఁ దెలిపెను, నేరుపునన్ భక్తిముఖ్య♦నియతపదములన్. ౫

క. అంతవిభీషణుఁ డారఘు, కాంతునితో లక్ష్మణుం డ♦ఖండమతి యనిన్
వింతగ రావణిమస్తక,మంతము నొందించె ననుచు ♦ నార్భటిఁ దెలిపెన్. ౬

సీ. అంత మహావీర్యుఁ ♦ డా రాఘవుండు లక్ష్మణుఁడు శక్రారిని ♦ జంపె నన్న
వార్తను విన్నంతఁ ♦ బ్రబలమౌ హర్షంబునాత్మనుబొందియి♦ట్లనియెఁ; బ్రియస
హోదరా! బాగు నీ♦యుద్ధకృత్యమునకు సంతస మందితి ♦ సముధికమగు
పనిచేసితివి శక్రు♦పగతుండు చచ్చుట నింక నెల్లరుఁ జచ్చి♦రే యటంచు

ఆ. నిశ్చయింపు మనుచు ♦ నెమ్మి నింకను వీర్య, వంతుఁడైన యతఁడు♦సంతసమున
లక్ష్మిచేత వఱలు ♦ లక్ష్మణుశిరము మూ,ర్కొనుచు సిగ్గునొందు ♦ ననుజు నతని.

క. బలవంతముగాఁ దొడపై, నెలమిని గూర్చుండఁ జేయ ♦ నెంచి గురుకరం
బుల నాకర్షించుచు ని,మ్ములఁ గూర్చుండంగఁ జేసి ♦ ముద మొప్పంగన్. ౮

క. అనుజునిఁ బలుమాఱులు చ,క్కనిచూపులఁ గనియె; మనుజ♦కాంతుఁ డతఁడుత
మ్ముని శల్యపీడితుని శ,త్రునిదెబ్బల నూర్పుగముల♦తోఁ దగువానిన్. ౯

క. కని వగలఁ గుంది తా నా,తనినవలె నిట్టూర్పు లడరఁ ♦ దమ్మునిశీర్షం
బును మూర్కొని తద్బాధలఁ, గని వానినడంపఁ ద్వరయుఁ♦గదురఁగ రములన్.

తే. అనుజు మేనెల్లఁ దడవుచు ♦ ననునయించి
యనియె నిట్లని; దుష్కర♦మైన కర్మ
ము నొనర్చి చక్కని శుభం♦బు నొనరించి
తివి గదా నాకు లక్ష్మణా! ♦ ధీరవర్య!. ౧౧ 4065

చ. తనయుఁడు చచ్చెఁ గాన నిఁక ♦ దానవనాథుఁడు యుద్ధమందుఁ జ
చ్చెననియె యిప్పు డెంచితిని; ♦ జెప్పెద నంత దురాత్ముఁడైన యా
దనుజవరాత్మజుండు తెగెఁ ♦ దప్పక యింక జయంబు నేనుఁ గాం
చినయటులయ్యె; వీరవర! ♦ చిత్రరణంబున నీవు రావణిన్. ౧౨ 4066

క. తునిమితివి గానఁ గ్రూరుం, డనఁబడు రావణునిదక్షి♦ణహస్తము నాభా

గ్యనియతిని ద్రెంచినక్లే, విను మితఁడే మంచియూఁత ♦ వీర! యతనికిన్.
క. *హనుమద్విభీషణులు రణ,మున దుష్కరమైన కార్య♦మును జేసిరి నూ!
దనుజవరుఁడు వీరుండగు, మనవైరి త్రిరాత్రములకు ♦ మడియింపఁబడెన్.
తే. ఎట్టులో శ్రమ మొంది యీ♦యింద్రజిత్తు
చంపఁబడియెను గాన నీ♦సమయమందు
శత్రువులు లేనివానిగా ♦ సల్పితి నను
రావణుం డాత్మజుని చావుఁ ♦ దా విని వగ ౧౬ 4069
క. పెనుసేనలతో యుద్ధం,బునకున్ రాఁగలఁడు సుమ్ము; ♦ పుత్రవధను దా
విని తపియించుచు సంగర,మున నోర్వఁగ రాక మిగులు♦మూర్ఖునిఁబూన్కిన్.
క. ఘనసేనాపరివృతు నా,తని సంగరకాంక్షుఁ బొదివి ♦ తప్పక మృతినిం
గనఁజేసెద; సౌమిత్రీ!, యని సాయము గోరఁదగిన ♦ యట్టేఁడవుగదా?. ౧౮
ఆ. అట్టి నీవు వాన♦వారి వధించుట
వలన నింకమీఁద ♦ వసుమతిసుత
ధరణిఁ బొందుటయునఁ ♦ దగు సులభంబుగా
ననియె; రఘువరేణ్యుఁ ♦ డాదరమున. ౧౯॥ 4072
చ. అనుజుని నిట్టు లూఱడిలు ♦ నట్టు లొనర్చుచుఁ గౌఁగిలించి నె
మ్మనమున సంతసం బొదవ ♦ మాన్యు సుషేణునిఁ బిల్చి పల్కె; నీ
వనఁగఁ జికిత్సలో ఘనుఁడ ♦ వౌదు సుహృజ్జనవత్సలుండు నా
యనుజుఁడు లక్ష్మణుండు రణ♦మందున దేహము నిండ శల్యముల్. ౨౦
తే. తగిలియుండుటచేత బా♦ధలను గుందు
చున్నవాఁ డితఁ డిబ్బాధ ♦ యుడిగి యెట్లు
సుఖముగా నుండునో యట్టి ♦ చొప్పునఁ గడు
యత్నమమరఁ జికిత్స చే♦యంగవలయు ౨౧॥ 4074
సీ. వేగ సౌమిత్రివి♦భీషణులకు మేనఁగలశల్యములఁ దీయ♦వలయు శూరు
లయి తరువులఁ గొని ♦ యనిచేయు భల్లూకవానరభటులకుఁ ♦ గాని యితరు
లెవరెవ రనిచేసి ♦ యిప్పు డమ్ములు గ్రుచ్చుకొన గండ్లు పడుటచేఁ♦గుందువారొ
వారికందఱికిని ♦ వడిసఁగా వేవేగ యత్నంబునన్ సుఖ ♦ మలరఁ జేయు
తే. మనియె; నీరీతి రాఘవుఁ ♦ డనువదింపఁ
గా మహాత్ముఁడు కపియూథ♦కాంతుఁ డాతఁ
డప్డు లక్ష్మణునాసిక♦యందు నుంచి
యోషధిని బెట్టి వాసన ♦ యొప్పఁ జూపె. ౨౩॥ 4075
క. దానినువాసనచేతన్, మేనునమును నాటియున్న ♦ మేటిశరములన్

* అహోరాత్రై స్త్రిభి ర్వీరః కథం చి ద్వినిపాతితః-అనిమూ.

గానఁబడవయ్యె వేదన, మానెఁ గాయములు పూడి ♦ మై తనరారెఁ. ౨౪॥

తే. అనుషేణుఁడు శ్రీరాము♦నాజ్ఞ నంత
నవ్విభీషణుఁ డాదిగా ♦ నఖిలసఖుల
కగచరోత్తముపంక్తికి ♦ నాదరమునఁ
తాఁ జికిత్స నొనర్చె ను♦త్తమపథమున. ౨౫॥ 4077

క. హృతశల్యుండయి క్షణమున, గతదేహజ్వరుఁడునయి వి♦గతహృద్వ్యథుఁడై
యతులితముద మందెను రా,ముతమ్ముఁ డత్తరుణమందు ♦ ముందటిరీతిఁ. ౨౬॥

క. జనపతియును సుగ్రీవుం,డనఘుండు విభీషణుండు ♦ నఖిలర్క్షవరుం
డన నెగడు జాంబవంతుఁడు, వనచరులును లక్ష్మణునకు ♦ బాధ లడంగఁ.

క. కని యాతఁడు మోదంబును, గని లేచుట కలరి; రంత ♦ గాకుత్స్థవరుం
డును దుష్కరమగు రావణు,తనయు వధంబును నొనర్చి ♦ తనరుటకు మదిఁ.

ఆ. సంతసించి యతనిఁ ♦ జక్కఁ బహూకరిం,చెను బ్లవంగబలప♦తిని కరములు
శక్రవైరిమృతికి ♦ సమధికప్రీతిని, గాంచి కేళి సల్పె ♦ నంచితముగ. ౨౭॥

తొంబదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౯౩ - వ సర్గము.

ఇంద్రజిత్తు మృతికై రావణుఁడు విలపించుట.

క. అంతట దానవవరుని ని,శాంతంబున నున్న యతని♦సచివులు తొలుతఁ
వింతపడఁ జాలు రావణి,యంతంబును విని కడింది ♦ వ్యథలం గనుచుఁ. ॥

క. దనుజేంద్రునకుం దెలుపం,గను బూని మహాసురేంద్ర! ♦ కడుఁ దేజమునం
దనసాటిలేని నీతన,యు నింద్రజిత్తుని మహాత్ము ♦ యుద్ధమునందుఁ. ౧॥ 4083

క. మేమెల్లఁ జూచుచుండఁగ, రామానుజుఁ డతులమహా ప♦రాక్రమము దగం
గా మన విభీషణుని యు,ద్ధామసహాయమునఁ జంపె ♦ దానవనాథా!. ౨ 4084

క. అని నపజయమన్న నెఱుం,గని శూరుం డింద్రజిత్తు ♦ కలహంబున న
ట్టి నరపతితనూజునితోఁ, నని యొనరిచి నిహతుఁడయ్యె ♦ నాశ్చర్యముగఁ. ౩

చ. సురపతినిఁ జయించి రణ♦శూరుఁ డనం బొలుపొంది మించు నీ
వరతనయుండు లక్ష్మణుని ♦ బాణములం దపియింపఁ జేసి తాఁ
బరమములైన లోకముల ♦ వాసముచేయఁగఁ బోయె; నన్న ని
ర్జరరిపునాయకుండు రణ♦రంగమునం దనపుత్త్రుఁ డిమ్మెయిఁ. ౪ 4086

ఆ. చంపఁ బడియె నన్న ♦ సాధ్వసప్రదమయి
యక్కటా! యటంచు ♦ ననఁగఁ జాలి

దారుణమయి యున్న ♦ తనయుని మృతివార్త
వినినయంత మూర్ఛ ♦ మునిఁగె మిగుల. ౪½ 4087

చ. దనుజవరుండు పుత్రుని వ♦ధంబున మున్గిన మూర్ఛనుండి చా
లనిధృతిఁ జాలసేపటి కి♦లాస్థలిపైఁ బడియున్న దేహమొ
య్యనఁ గదలించి లేచి తన♦యాత్మజుశోకము తీవ్రవేదనం
గనునటుచేయ నింద్రరిపుని♦కాయము తత్తఱమంద నేడ్చెఁ దాన్. ౫½ 4088

తే. అక్కటా! దానవబలము♦ఖ్యా! మహాత్మ!
ప్రియతనూజ! మహారథా! ♦ పెంపుగల్గు
నమరనాయకుని జయించి♦నట్టి నీవు
మనుజుఁడగు లక్ష్మణునిచేత ♦ మ్రందినావె?. ౬½ 4089

[1]క. తనయా! నీవే క్రోధం,బును గాంచినయెడల విశిఖ♦ముల నంతకుఁ గా
లుని మందరశృంగములను, గను మూసినయంతలోనఁ ♦ గడతేర్తుగదా?. ౭

క. మనుజుని లక్ష్మణుఁ జంపుదు,వని చెప్పఁగవలెనె; మఱియు ♦ నాయతబాహూ!
విను మిపుడు నీవు మృతినిం,గని యమునిం జేరినావు ♦ గావున నతఁడన్. ౮

క. అతిశయబంధువుఁ డయ్యెన్;, మృతి సంగరమందుఁ గనుట ♦ మించెను శూర
ప్రతతికి సమ్మతమగు పద్ధతియే [2]సురవారమునకుఁ ♦ దగినది యిదియే. ౮½

చ. కనుక రణంబునం దెగుట ♦ కమ్రపథంబగు శూరపంక్తికిన్
మనమునఁ గోరఁగాఁ దగిన ♦ మార్గము దీనికి శోకమంద; నే
జనుఁ డని స్వామికార్యమును ♦ సల్ప హతుండగు నాతఁ డొందు సు
మ్మనితరసాధ్యనాకమును ♦ నట్టిఁడవౌటను శోక మేటికిన్. ౯½ 4093

క. మునివర్యులు సురగణములు, ఘనలోకపాలకులును ♦ గ్రవ్యాదవరుం
డనిఁ దెగియె నంచు విని నె,మ్మనములఁ గలభీతి నెల్ల ♦ మాని సుఖంబున్. ౧౦

క. కని సుఖముగ నిద్రింపం,గను గల; రిత్తఱుణమున జ♦గత్త్రయమును గా
ననసహితధరామండల,మును నా పుత్రకుఁ డొకండు ♦ భూమి వదలినన్. ౧౧

ఆ. శూన్యములుగఁ దోఁచు♦చుం గనఁబడకున్న;
వకట! యిం దనయుఁ ♦ డంత మొంద
నంతిపురమునందు ♦ నసురాంగనలయార్త
రవము లోకక్రీతి ♦ వివిధగతుల. ౧౨ 4096

క. వినఁగలను శైలగుహాలం, తనూనయూథేశమృతికి ♦ నాఁడు గజంబుల్
పనివెడ నార్తరవంబుల, మనుపున నిఁక నేమిచేయు ♦ నగు నా కకటా!. ౧౨½

---

1 నను త్వమిషుభిః క్రుద్ధో భిన్ద్యాః కాలాంతకావపి-అనిమూ. కాలాంతకౌ యమస్య మూర్తిభేదౌ-అనిగోవిందరాజులు. కాలః సర్వసంహారకః అంతకః కాలాభిమాని పురుషః-అనిమహేశ్వరతీర్థులు. 2 సంగ్రామగతో ష్యపి-అనిమూ.

క. అరిసూదనా! సురాగుల, పురమును రాక్షసుల నన్నుఁ ♦ బొగిలెడుతల్లిన్
దరుణీమణియగు భార్యను, సరుదగు యువరాజపదము ♦ నఖిలధనములన్. ౧౩

క. విడనాడి యెచటి కేగితి;, కొడుకా! విక్రమధనాఢ్య! ♦ క్షోణిస్థలినిన్
విడిచి యమాలయమునకున్, వడి నే నేగంగ విధిగ ♦ భక్తి మెఱయఁగన్.

ఆ. ప్రేతకార్యములను ♦ ఖ్యాతిఁ జేయంగను, దగినవాఁడవుగద ♦ తనయ! యట్లు
గాక వ్యత్యయమ్ము ♦ గా నొనరించితే, నేను జేయునట్లు ♦ నీకు నిపుడు. ౧౪॥

చ. తనయవతంసమా! యునుపు ♦ తద్దయు నామదిఁగల్లు శల్యరా
జిని దొలఁగించు నీవిపుడు ♦ చిత్రముగా నలరాములక్ష్మణుల్
వనచరనాయకుంసు మది ♦ వారని శత్రుములౌచునుండఁగాఁ
జనితివె వానిఁ బుచ్చకయె ♦ చయ్యన నమ్మిట పీడి యక్కటా! ౧౫॥ 4101

*చ అని యిటు పెక్కురీతుల ను♦హార్తిని బొక్కెడు రాక్షసేంద్రు నె
మ్మనమునఁ బుత్రుచావు నగ ♦ మైకొన మిక్కిలి క్రుద్ధుఁడయ్యె; నా
వనజహితుండు నైజముగ ♦ వాఁడికరంబులు గల్గువాఁడె యా
తనిని నిదాఘమందు బహు♦దారుణమూర్తినిగాఁ గరంబు లొ
య్యన నొనరించునట్లు సుతు♦సంతాపము కోపయుఁడైన రావణున్. ౧౬ 4102

తే. మఱియుఁ గుపితుని జేసె; న♦ త్తఱిని నతని
భాలములఁ గూడు బొమముడుల్ ♦ ప్రళయమందు
వననిధిని నక్రములపొందు ♦ గనినయలల
వలెఁ బ్రకాశించె నెంతయు ♦ భయదములయి. ౧౭॥ 4103

సీ. ఆతండు క్రుధచేత ♦ నావులింపఁగ నాసికదనంబునుండి పూ♦ర్వము భయంక
రాకారుఁడౌ వృత్రు♦నాస్యమునుండి బయలు దేరినట్టు ల♦త్యంత తేజ
మున మండుచున్ ధూము♦ముననొప్పువగ్ని వెల్వడియె; నాతఁడు పుత్ర♦వధముచేత
సంతప్తుఁడై శూర♦సముదయువస్యుఁడయ్యును క్రోధవశమున ♦ మనమునందు

తే నెంచి సీతను జంపంగ ♦ నిచ్ఛగించెఁ;
బ్రకృతిచేతనె యెఱ్ఱనై ♦ పరఁగునతని
కన్నులత్తఱి కోపాగ్ని♦కలితములయి
మిగుల భయదంబులై యుండె ♦ మించురుచుల. ౨౧॥ 4104

చ. అనవరతంబు ఘోరమగు ♦ నాతని యాకృతి క్రోధవహ్నిచే
తను మఱితీవ్రమై క్రుధను ♦ దాల్చిన రుద్రునిరూపమట్లు చెం
తనయినఁ జేరరాక తగె; ♦ దైత్యవరేణ్యుఁడు క్రుద్ధుఁడౌట నా
తనినయనాళినుండి బహు♦దారుణరీతిని జూడ నొప్పుచున్. ౨౨॥ 4105

* పుత్రస్య పున రాధయాః, దీప్తం సందీపయామాస ఘ్నస్తే ఉల్కామివ రశ్మయః-అనియూ.

తే. మండు దీపయుగంబున♦నుండి జ్వాల
తోడనే తైలబిందుసం♦దోహము పడు
నట్టు లనలంబుతోఁగూడ ♦ నశ్రుబిందు
వులు ధరంబడెఁ బలువిధం♦బులుగ నపుడు. ౨౩౪ 4103

*ఆ. అతఁడు పండ్లు గొఱుకు ♦ నప్పుడు కడురవ, ముద్భవించి దనుజ ♦ లురుతరఘట
యంత్ర మట్టి త్రిప్పు♦నమరునిస్వనమట్లు, వినఁగఁబడుచునుండె♦వితతముగుచు.

క. పెనుకోపంబున లయవ,హ్నినిబోలిన రావణేశుఁ ♦ డేయే దిశలం
గనునో యందందుం గల,దనుజులు భీతాత్ములగుచు ♦ దాఁచుకొని రటన్. ౨౫౪

క. పరమక్రుధఁ బ్రళయంబునఁ, జరాచరంబుల హరింపఁ ♦ జాలఁదలఁచు భీ
కరయముఁ బోలుచు దిక్కులఁ, బరికించెడునతనికడకు ♦ భయపీడితులై. ౨౬౪

చ. దనుజులు పోవరైరి; కడు ♦ దర్పసముగ్రుఁడు రాక్షసేంద్రుఁ డా
త్మను గ్రుధఁ బూని భీతులగు ♦ దానవులం బురికొల్ప నెంచి యి
ట్లనియెఁ దదంతరంబున; స♦హస్రశరత్తులు దుష్కరంబుగాఁ
గనఁబడునట్లుగాఁ దప మ♦ఖండవిభూతిని జేసి భక్తిచేన్. ౨౮ 4110

ఆ. నడుమ నడుమ నియతి ♦ నుడిగెడు తఱి బ్రహ్మ, నలరఁ జేసినాఁడ;♦నాతపంబు
కలిమి బ్రహ్మ కరుణ♦వలన నాకున్ భీతి, యసురసురలవలనఁ♦బొసఁగ దెపుడు.

చ. వనజభవప్రదత్తమయి ♦ వారిజమిత్రునిరీతి వెల్గు చ
క్కనికవచంబు నాకలరుఁ♦గా యది నిర్జరదానవాళితో
నని నొనరించునప్పుడు మ♦హాకులిశాయతశక్తిపం క్తిచే
తను జెడదయ్యె; నాకవచ♦శిల్లజమున్ ధరియించి యుబ్బునన్. ౩౦౪ 4112

చ. అరదము నెక్కి యుద్ధమున ♦ కాయితమై యరుగంగ నన్ను నె
వ్వరు రణవాంఛ మార్కొనఁగ ♦ వత్తురు? తాను పురందరుండు సం
గరమున మార్కొనం గలఁడె; ♦ కర్బురులార సురాసురాళితో
దుర మొనరించుచుండ మును ♦ తోయజనూతియొ సుప్రసన్నుఁడై. ౩౧

చ. శరములతో శరాసనముఁ ♦ జాలమహత్తరమైనదాని నా
శరవర! కొమ్మటంచుఁ గృప♦సంధిల నిచ్చెను; రాముఁ దత్సహో
దరునిని జంపుకోసమె ని♦తాంతభయంకరచాపవర్యమున్
దర్వరపడి దానిఁ దూర్యశత♦నాదము లొప్పఁగఁ దెండు పొండనన్. ౩౩౪

ఉ. శూరుఁడు రావణుండు తన♦సూనువధంబునకై తపించుచున్
భూరితరాగ్రహంబు మదిఁ ♦ బూనుచు లోనఁ దలంచి యప్పుడా
సారసనేత్ర రాఘవుని♦సాధ్విని జేరఁ దలంచె; నంతటన్
ఘోరతరస్వభావుఁ డతి♦ఘోరతనుండగు దానవేంద్రుఁడున్. ౩౮౪ 4115

---

* యంత్ర స్యావేష్ట్యమానస్య-అనిమూ. యంత్రస్య ఘట యంత్రస్య దానవైరాపీడ్యమానస్య భ్రామ్యమాణస్య-అనివ్యాఖ్య.

క. కనులెఱ్ఱఁగఁ గోపంబునఁ, గనఁబడ దీనుండు నగుచుఁ ♦ గ్రవ్యాదు లొగిన్
దనయెదుట దీననిస్స్వనముసఁ బల్కఁగ వారిఁ గాంచి ♦ మూఢతఁ బలికెన్.

సీ. *నాముద్దుతనయుండు ♦ నాకేశజిత్తు వానరుల వంచింప మ♦నమున నన్ని
మాయచే సీతను ♦ నాయెడఁ గల్పించి వధియించి యారి త్త♦వస్తువుఁ గొని
యిదియె మీసీతయం ♦ చెల్లవానరులకుఁ గనఁబఱచినవాఁడు; ♦ గాని నేను
క్షత్రబంధుండగు ♦ క్ష్మాపతి ననుసరించినదయి యున్న యా♦సీత నిపుడె
హాత మొనరించిన ♦ నదియ ప్రియంబగు నాదునాత్మకును దా♦నవులకనియె;

తే. నిట్లు సచివులతోఁ బల్కి ♦ యేపుమీఱ
ఖడ్గ మంకించె వేగంబ; ♦ కర్బురేంద్రుఁ
డాత్మజునిశోకమున మది ♦ యాకులమయి
యుండ నతిశయకోపంబు ♦ నొంది యపుడు. ౩౯ 4117

చ. అనుపమపుష్పమాలికల ♦ నందముగాఁ దగి నిర్మలాంబరం
బునఁ దనరారు ఖడ్గమును ♦ నాత్మకరంబున నెత్తికొంచు మం
త్రనికరయుక్తుఁడై తనస♦తీమణు లెల్లను దోడరాఁగ వే
చనియెను సీత యున్నడకు ♦ సాహస మూని భయంకరాకృతిన్. ౪౦ 4118

చ. దనుజులు రావణుండు చనఁ ♦ దారును సింహరవంబు లొప్ప నా
తనిమది కోపమూనిన వి♦ధంబును గాంచి యిఁకన్ జయించు నీ
యని నని యుబ్బి యొండొరుల ♦ నాదృతిఁ గౌఁగిటఁ జేర్చుకొంచు ని
ట్లనుకొని; రీమహాత్ముని భ♦యంకరరూపముఁ గాంచి యెంతయున్. ౪౧

ఆ. భీతి నొందఁ గలరు; ♦ ఖ్యాతి నొందినయీతఁ
డఖిలలోకపతుల ♦ నని జయించి
నాఁడు గాదె? బహురణంబులఁ బెక్కుశా
త్రవులఁ జంపలేదె ♦ దర్పములర. ౪౨ 4120

క. లోకత్రయరత్నంబులఁ, బ్రాకటతరశక్తిఁ దెచ్చి ♦ వరభోగములిం
పౌ కరణిఁ బొందుచున్నాఁ, డీకర్బురనాథుశౌర్య ♦ మీతనిబలమున్. ౪౩

క. ధర నెవ్వరికిం గల; దని, సురరిపులు పరస్పరంబు ♦ పొరిదిం బలుకన్
గరము క్రుధన్ మై తెలియమిఁ, బరుగెత్తె నశోకవనికిఁ ♦ బడఁతిం గనఁగన్.

చ. తనకుశలంబుఁ గోరుసఖి♦తల్లజు లెంతని యూని చెప్పినన్
వినక మహాగ్రహంబుఁ గొని ♦ వేగ కుజుండు నభస్స్థలంబునన్

* త దిదం తథ్య మే వాహం కరిష్యే ప్రియ మాత్మనః, వైదేహం నాశయిష్యామి క్షత్రబంధు మనువ్రతామ్-అనియు. వాస్తవార్థము క్షత్రియులకుఁ బరమాప్తుఁడగు శ్రీరాము ననుసరించిన సీతను నిజముగాఁ జంపినయెడల నది నాకప్రియమే. దానవుల కది ప్రియము. కావ నట్లు కనఁబఱచెదనని రావణుభావ మని తీర్థులు. పద్యమున "అది అప్రియంబగు" నని పదవిభాగము చేసిన నాయర్థము తేటపడును. అదియప్రియంబని సామాన్యార్థమున విభజించుకొనఁ దగు.

ఘనతరకోప మూని కడుఁ ♦ గాటియపెట్టెడు వేఁక రోహిణిం
గనఁ జనునట్లు సీతకయి ♦ క్రన్నఁ బోయి మహోగ్రరూపుఁడై. ౭౫ 4123

తే. రాక్షసాంగనలుం దను ♦ రక్షణంబు
చేయ నిందింపఁ దగని యా ♦ క్షితితనూజ
క్రుద్ధుఁడై మేటిఖడ్గంబుఁ ♦ గొని జవమున
నరుగుదెంచు రావణుఁ గాంచె ♦ నార్తి గదుర. ౭౬ 4124

చ. కరమున ఖడ్గ మూని తన ♦ గాదిలిపుత్త్రులు పెక్కురీతులన్
దరుణి వధింపఁ గూడదని ♦ తన్ను గుఱించి వచించుచున్న నా
దర మొకయింత లేక సుర ♦ తల్లజుఁ డెంతయుఁ బూన్కిరాఁగ నా
ధరణితనూజఁ గాంచి మదిఁ ♦ దద్దయు భీతిలి వంతఁ గుందుచున్. ౭౭ 4125

క. విలపించుచు నిక్కరణిం, బలికెన్; దుర్మతి యితండు ♦ పటుకోపమునన్
గలఁగుచుఁ బఱగెడుచున్నాఁ, డలాతమటు గాన రాక్ష ♦ సాధిపుఁ డిచటన్. ౭౮

సీ. నను సనాథను ననా ♦ థనుబోలె వధియింపనున్నాఁడు; భర్తను ♦ సన్నుతముగ
ననుసరించెడునన్నుఁ ♦ గని "నాకు భార్యవు గమ్ము రమింపుమా ♦ కరుణ"ననుచుఁ
బలువిధంబులఁ బురి ♦ కొలిపి నిరాకృతుండయ్యె నిశ్చయముగ; ♦ నట్టివీఁడు
నేను గైకొనమిచే ♦ మానసంబున నిరాశను బొంది యాగ్రహం ♦ బునువిమోహ

తే. మును బయికొనఁగ ననుఁ జంపఁ ♦ గను బ్రయత్న
ముననె వచ్చినవాఁ డిద ♦ గును ధ్రువంబు;
కర్త్రి చేఁబూని వచ్చుటల్ ♦ కనఁగ వీఁడు
పురుషసింహుల నాసహో ♦ దరుల ఘనుల. ౮౦ 4127

చ. అనిమొన రామలక్ష్మణుల ♦ నారసి నాకొఱకై వధించువే
డ్కను గొనివచ్చెనేమొ? యక ♦ టా! యలరాట్సుతు లన్యదగ్ధమై
గనుదురొ యేమొ మృత్యువును; ♦ గంటినె నాయటువంటిదాని సీ;
మనమునఁ బాపనిశ్చయము ♦ మానని రౌద్రుఁడు వీఁడు గావునన్. ౮౧

క. తనయునిఁ గూర్చినశోకంబున రాము సుమిత్రతనయుఁ ♦ బోకార్పఁగ లే
క నను వధింపఁగ బూనునొ?, హనుమంతుం డపుడు చెప్పి ♦ నట్టి పలుకులన్.

క. మనమున నాలోచన చేయను జాలని దానఁగాన ♦ నాత్మహితము లే
తని నుడులని వినకైతిని;, నగిందితను నేను నప్పు ♦ డనిలజునుడులన్. ౮౨

క. విని యతనివీఁపు నెక్కియె, చనియుండిన నాథుఁ జేరి ♦ చక్కసియంకం
బున నుండుఁ గాన దుఃఖంబును దంబ బొందకుందుఁ ♦ బో; యదితప్పెన్.

చ. అనిమొన రాక్షసేంద్రహతుఁ ♦ డయ్యెను రాముఁ డటంచు విన్నచోఁ
దనయుఁ డొకండె యాట వని ♦ తానుణి కోసలరాజపుత్త్రి యే

వనటఁ గృశించునో యిచటి ♦ వార్తయె గుండెఁ బగుల్చు నంచు నా
మనమున నెంచెదన్; మఱియు ♦ మానితశీలుని రాముజన్మమున్. ౫౭ 4132
తే. బాల్యమును యౌవనంబును ♦ బరమధర్మ
కార్యముల ననురూపమై ♦ క్రాలు నవ్వ
భావమును నాత్మఁదలఁచి యే ♦ ప్వఁగలదానె;
మఱియుఁ గౌసల్య పుత్త్రుని ♦ మరణము విని. ౫౮ 4133
[1]క. స్మృతితప్పినదై శ్రాద్ధం, బతనికి నొనరించి తనయు ♦ నాశ వదలి వే
హుతవహునియందో జలనం, యుతరూపమునందో చొచ్చు ♦ నూహానిజ మదా.
తే. కుబ్జమంథర! యిస్సిరో ♦ కూలిపోవు
గాక; పాపమునందె ని ♦ క్కముగ మనను
గలిగి దుర్మార్గురాలయి ♦ వెలఁగుదాని
వలననే యత్తగారికిఁ ♦ గలిగె వెతలు. ౫౯ 4135
చ. అని విలపించుచున్ సరసి ♦ జారిని బాసి కుజగ్రహంబుచే
తను గడుఁ జిక్కి చింతిలెడు ♦ తారను రోహిణిఁ బోలి యక్కటా
యనఁదగియున్న సీతఁ గని ♦ [2]యంతట రావణుమంత్రి చిత్తశు
ద్ధినిదగువాఁడు సంతతమ ♦ తిస్థిరతం దగువాఁడు ధీరుఁడున్. ౬౦ 4136
తే. మఱియు మేధావియును నయ ♦ మహిఁ బ్రసిద్ధుఁ
డౌ సుపార్శ్వుఁడు సచివు లె ♦ య్యది యనమయ
మనుచు వారించుచుండినఁ ♦ జని దశాస్యు
నంతికముఁ జేరి యతనికి ♦ ట్లని యొఁ బేర్మి. ౬౧ 4137
క. దనుజేంద్రా! సాక్షాత్తుగ, ధనపతికిన్ సోదరుఁడవు ♦ ధర్మవిదులలో
ఘనుఁడవు నీవిటుధర్మం,బును బాడొనరించి క్రోధ ♦ మునకున్ లోనై. ౬౨
క. జనకజ నెట్లు వధింపన్, మనమునఁ గోరెదవు? ♦ వీరమండన వేదా
ళిని నేర్చి విద్యలందున్, ఘనపాండితి గలిగి మఖము ♦ ఖస్నాతుఁడవై. ౬౩ 4139
క. హితకర్మనిరతుఁడవె యై, క్షితివి స్తృతమైన ఖ్యాతిఁ ♦ జెలఁగెడు నీకీ
యతివను జంపుతలం పే,వితమునఁ గల్గినది? దనుజ ♦ వీరపతంసా!. ౬౪ 4140
చ. జనకజ చాలరూపవతి ♦ సన్నుతశీలయుఁ గాన నీవశం
బున నిఁక నుండునట్టి విధ ♦ ముం దలపోయుము నీదుకోప మా
జనపతియందె చూపు; మిదె ♦ సర్వసురారిమహేంద్ర! నేఁడు నీ
వని నొనరింప సిద్ధమగు ♦ నట్టిప్రయత్నము చేయఁగాఁ దగున్. ౬౫ 4141
సీ. అసితపక్షంబిది ♦ యందుఁ జతుర్దశియగుఁగదా! నేఁడు ప్ర ♦ యత్నమునకు
మంచిది రేపే యు ♦ మావాస్యయగు నందు సకలవాహినులతోఁ ♦ జక్కఁగూడి

---

1 నిరాశే నిహతే పుత్త్రే దత్వా శ్రాద్ధ మచేతనా-అనిమూ. 2 అమాత్యో బుద్ధిమాన్ శుచిః, సుపార్శ్వో నామ మేధావీ రాక్షసో రాక్షసేశ్వరమ్-అనిము.

విజయమొందుటకయి ♦ వెడలుము; [1]శూరుండవై బుద్ధిమంతుండ♦వై మహార
థుఁడవయి ఖడ్గివై ♦ తేరంపురథ మెక్కి దశరథసూనువ♦ధమున నీవు

తే. జనకతనయాకృపంగనఁ ♦ జాలు దిట్టు
లిపుడు సీతను జంపిన ♦ నేమి ఫలము?
నాఁగ దుర్మతి వీర్యాఢ్యుఁ♦డై గరోఁరుఁ
డైన యారావణుఁడు సుపా♦ర్శ్వాఖ్యుఁ డిట్లు. ౬౬ 4143

ఆ. మిగుల ధర్మయుక్త♦ముగఁ బల్కు నమ్మాట, నాదరించి యింటి ♦ కరిగి యంత
సచివయుక్తుఁ డగుచుఁ ♦ జనియె సభామండ,పమున కేమిచేయ ♦ బాగటంచు.

తొంబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౯౪ - వ సర్గము.

రాముఁడు మూలబలంబులఁ జంపుట.

క. దనుజవరుం డారావణుఁ, డనుపమసభఁ జేరి దీనుఁ♦డై కడు వగతో
డను క్రుద్ధసింహము ట్లా,యనుపమసింహాసనమున♦యుం డాకరీతిన్. ౧ 4145

తే. కూరుచుండె నిట్టూర్పులు ♦ గూడఁ బర్వ;
నంతటి మహాబలుండగు ♦ నసురవర్యుఁ
డాత్మభవదుఃఖకర్శితుం♦డై బలాధి
పతుల నూఱడిలం జేయు ♦ మతినిబూని. ౨ 4146

[2]క. కరముల జోడించుచు ని,క్కరణిం బలికెన్; సమస్త♦గజహయములతో
నరదంబులతో వీరని,కరములతో మీర లెల్లఁ ♦ గదలుం డనికిన్. ౩ 4147

ఉ. మీరలు రాము నొక్కనిని ♦ మించెడుపూనికఁ జుట్టుముట్టి గం
భీరఘనాళి వృష్టితతిఁ ♦ బెద్దగ వృష్టి నిగుడ్చునట్టు లా
సారముగాఁగ బాణములఁ ♦ జయ్యనఁ జంపుఁడు; కాకయున్న నా
ఘోరమణాంగముల్ సమర♦భూమిని దీక్ష్ణశరాళిఁ జీల్చెదన్. ౪ 4148

తే. హీనబలుఁడగునా రాము ♦ నల్లి లోకు,లెల్లఁ జూచుచునుండఁగ ♦ నేవధించు
వాఁడ; నని పల్కుచున్న రా♦వణునిమాట,లాలకించి వేచనుస్యంద♦నాళి నెక్కి.

క. పలువిధములైన తమబల,ములు వెంబడిరాఁగ యుద్ధ♦మున కేగిరి; వా
రలు దేహమ్ముల మాపెడు, బలుసాధనములను బరిఘ♦పట్టసములనున్. ౬

క. శరఖడ్గపరశ్వధముల, హరివీరుల మీఁద వైచి; ♦ రావనచరులుం
దరువులఁ గొండలఁ గొని ని,ర్జరవైరులపైన వైచి ♦ రయము మెఱయఁగన్.

1 హత్వా దాశరథిం రామం భవాన్ ప్రాప్స్యసి మైథిలీమ్-అనిమూ. దశరథసూనువధమున-రామకృతమరణమున ననఁగా రామునిచే నీవుచంపఁబడి రాముని మైథిలిని బొందఁగలవు. వారిసేవ కుఁడవు కాఁగలవని వాస్తవార్థమని మహేశ్వరతీర్థులు. 2 రావణః ప్రాంజలి ర్వాక్యమ్-అనిమూ.

తే. ఉరవడించిరి; భాస్కరు♦నుదయ మాది
గాఁగ వనచరరాక్షస♦గణములకును
నమ్మహాయుద్ధ మధికభ♦యంకరముగ
సాగఁగాఁ జొచ్చెఁ ద్రిదశు లా♦శ్చర్య మంద. ౧౧ 4152

సీ. వనచరరాక్షస♦వరులు పరస్పర మతివిచిత్రములగు ♦ నట్టి గదలఁ
బ్రాసఖడ్గములఁ బ♦రశ్వథమ్ముల గిరితరువులఁ గొట్టుకొ♦ని; రిటు వార
లకుమహాయుద్ధంబు ♦ సకలభూతభయంకరముగ సాగఁగ భూరి♦రజము రేఁగ
నద్రిరక్తప్రవా♦హమ్మున శాంతించెఁ; గుంజరస్యందన♦కూలములుగ
తే. హయములే మత్స్యములుగ ధ్వ♦జాళివృక్ష
ములుగ దేహంబు లెల్లఁ దె♦ప్పలుగ రక్త
నదులు ప్రవహించె; నంతన♦నచరు లెల్ల
శోణితాపగలం దోఁగు♦చుఁ రణమున. ౧౨ 4153

చ. ధనుజులవక్త్రకేతనవి♦తానములన్ రథవాజిభూరిసా
ధనముల బల్మిమై నెగరి ♦ తద్దయు దూఁకుచుఁ బైకి నేగుచున్
గనుఁగొనఁ జిత్రమౌ విధము♦గా నటఁ బాడొనరించి; రంతటం
జనక హరీశ్వరుల్ దనుజ♦సంఘశిరోరుహకర్ణభాలముల్. ౧౩ 4154

తే. నాసికలనొగిఁ దీక్ష్ణదం♦తములఁ గొఱికి
గోళ్ల గీఱియుఁ ద్రుంచిరి; ♦ కోఁతు లొక్క
దనుజునిన్ నూర్గు రేసి మా♦ర్కొనుచు ఫలన
హితమహీజముఁ బక్షు♦లవిత మొఱఁప. ౧౪ 4155

తే. మునరి పోరాడి; రంతట ♦ పెను గిరీంద్ర
సదృశదేహులు రాక్షసుల్ ♦ సాధ్వసకర
ములయి పెద్దగనున్న గ♦దలను ఖడ్గ
ములను బ్రాసపరశ్వథ♦ములను బూని. ౧౫ 4156

క. వచరులం బ్రహరించిరి;, దనుజావళి యిట్లు చంపఁ ♦ దాళఁగ లేమిన్
జని వే రక్షకుఁడగు రా,ముని మఱుగుం జొచ్చెఁ గీశ♦ముఖ్యబల మొగిన్.

క. అంత మహాతేజుఁడు నృప,కాంతుఁడు విక్రమము మెఱయఁ♦గాఁ జాపంబున్
సంతసమునఁ గొని తద్బల, మెంతయు ధైర్యమునఁ జొచ్చి ♦ యేచినకినుకన్.

క. శరవృష్టిం గురియించెను;, ద్వరఁగా రాముండు దనుజ♦బలముం గనుచుం
జొరఁబడి భయంకరుండై, శరవహ్నిం గాల్చుచుండు♦నమయమునందున్.

తే. అంబరంబున గ్రీష్మర్తు♦నందు మేఘ
ములు రవిం బోలె నారాము♦మూర్తి నసురు
లంతికంబున కేగంగ ♦ ననువుపడక
యుండి; రంతట రాఘవుం ♦ డుద్యమమున. ౧౯ 4160

క. ఒరుల కశక్యములు భయం,కరతరములు నైనయట్టి ♦ కార్యంబుల నం
గరమున రాముఁడు చేయఁ గ,నిరి పిదపన్ ముందుఁ జూడ♦ నేర రసురుల్.

చ. దనుజులు రామకార్యములఁ ♦ దారు కనుంగొనకుండెకాక పెన్
వనమున వాయుకృత్యముల ♦ భంగి నెఱింగియు వాయురూపమున్
గనని తెఱంగునన్ నృపతి♦కాంతుఁడు సంగరహస్తలాఘవం
బునఁ జెనుసేనఁ దోలుటయు ♦ భూరిరథంబులఁ జెండుచుంటయున్
గనఁబడుచుండెఁగాని యటఁ ♦ గర్త కనంబడఁడయ్యె వారికిన్. ౨౧ 4162

సీ. ఛిన్నమై భిన్నమై ♦ శితశిలీముఖహవ్యవాహనదగ్ధమై ♦ భగ్నతరము
నయి శస్త్రపీడితం ♦ బయియున్న సేనను గాంచిరేకాని శీ♦ఘ్రమునఁ గృత్య
ములఁ జేయుచున్న రా♦ముని గనలేకుండి ర త్తఱిఁ; బంచభూ♦తాత్మకమగు
సంగంబునందలి ♦ యాపరమాత్మను బ్రజ లింద్రియవిషయ♦వారమందుఁ

*తే. ప్రేరకత్వముచే నుండు♦రీతి నెఱిఁగి
యతనిఁ బ్రత్యక్షముగఁ గన♦నట్లు రాముఁ
డంగములఁ బ్రహరింపఁగ ♦ నాగతిస్థితి
నెఱిఁగిరే కాని కన్నుల ♦ నెఱుఁగరైరి. ౨౩ 4163

క. శరవేగంబున శ్రీరఘు,వరుఁ డబ్బ్రములఁ జరించి ♦ వధియింపఁగ న
త్తరుణమున రాక్షసులుత,ద్ధరణిని నతఁడుండు ననుచుఁ ♦ దలఁచుచు నచటన్.

చ. కనఁబడురాక్షసుల్ నృపతి♦కాంతునిగాఁగ భ్రమించి వీఁడె హ
స్తినికరముల్ వధించెడిని ♦ దెంపున వీఁడిట రాఘవుండు స్యం
దనవరరాజిఁ జూర్ణముగఁ ♦ దానొనరించెడి వీఁడుఁగో లస
త్సునిశితబాణసంఘములఁ ♦ సోఁకఁగఁ జేసి పదాతివర్గముల్. ౨౪ 4165

తే. చంపుచున్నాఁడు హయములఁ ♦ జంపుచున్న
వాఁడటంచు చార్చటించుచు ♦ భ్రమసి యచటఁ
గలుగుసాదృశ్యమున నె య్యొ♦క్కరుని నొకరు
రాముఁడను కోపమునఁ బరా♦క్రమము మెఱయ. ౨౫ 4166

క. దనుజులు పరస్పరము త,మ్మును దారే చంపుకొనిరి; ♦ మూర్ఖులు దనుజుల్
ఘనతరమైనప్రభావం,బునఁ దగి గాంధర్వమునఁ గఁ ♦ బొలిచి యసమమై. ౨౬

క. తనరెడునయ్యస్త్రవరం,బున మోహితులగుచు సైన్య♦మును గాల్చెడురా
మునిఁ జూడఁ జాలరై; రా,దనుజులు సంగరమునందుఁ ♦ దగువిభ్రాంతిన్.

తే. కనిరి రామసహస్రము♦లను మరలను, నస్మహాహవమందె యా♦యనునందె
యొక్కనినె రామునింగని;♦యుగ్రమూర్తి,యైన రాఘవుఁడా సేన♦యందుమిగిలి.

---

* ఇంద్రియార్థేషు తిష్ఠంతం భూతాత్మాన మివ ప్రజాః-అనిమా.

సీ. గతివిశేషమ్ములు ♦ గన్పడఁ దిరుగంగఁ గాంచనమయమగు ♦ కార్ముకవర
కోటియుఁ దిరుగుట ♦ వాటంబుగాఁ ద్రిప్పఁబడుచున్నకొఱవియు♦వలెనొకటిగఁ
గనఁబడె రాముఁడు ♦ కనఁబడకయెయుండెఁ;దనువె నాభిగనున♦త్వంబె జ్యాల
గను శరంబులె శలా♦కలుగను భ్రమియించుకార్ముకంబే చుట్టుఁ ♦ గ్రాలునేమి
గను జ్యాలతస్వన ♦ మనుపమధ్వనిగను దగుపరాక్రమ మక్షు♦ముగను దేహ

తే. కాంతి ప్రభగను దివ్యాస్త్ర♦గణమె ధార
గను జెలంగఁగఁ జక్రము♦కరణి నసుర
వధ మొనర్చెడు రాముని ♦ బ్రజలు గనిరి
కాలచక్రముగా మహో♦గ్రంబు నమర. ౩౦ 4170

సీ. శ్వసనవేగముగల ♦ స్యందనవర్యమ్ములేడుకోటులు లక్ష ♦ లిరువది పయిఁ
దొమ్మిదియును వేగ ♦ సమ్మిళితేభముల్ పదుమూఁడుకోటు లా♦పయిని లక్ష
లెన్నఁ బండ్రెండును ♦ నిరువదివేలునురౌతులతోఁ గూడి ♦ రాజిలెడు మ
హాశ్వముల్ పదికోటు ♦ లట్లిరువదిలక్ష లఱువదివేలు మ♦హాబలాఢ్య
భటులెన్న నూట న♦లువదియేను కోటులు నెనుబదిలక్షలు ♦ నిట్లు కామ

ఆ. తనువులైన దనుజ♦పల్లజచతురంగ,బలము లగ్నిశిఖల♦వంటి రాము
దారుణాంబకముల ♦ దగ్ధమయ్యెఁ ద్రిపాద,కలితములగుమూఁడు♦గడియ లకట.

క. హతశేషులైన దనుజులు,హతవాజిస్యందనులయి ♦ హతకేతనులై
గతమోదులగుచు లంకకు, నతివేగము పోయి; రప్పు ♦ డాయనిస్థలియున్.

క. కరిహయసుభటులు చావఁగఁ, బరనుక్రోధమున నున్న ♦ భవుక్రీడాభూ
మి రహిన్ భయదాయకమై,పరగెన్ విక్రమము భూమి♦పతి చూపుటచేన్.

తే. సురలు గంధర్వసిద్ధులు ♦ పరమమౌను
లపుడు రామునికృత్యము ♦ లద్భుతముగ
బాగుబాగని పీతిమైఁ ♦ బలికి సన్ను
తించి; రమ్మహాత్ముఁ డా♦ధీరుఁ డంత. ౩౬ 4174

క. తనచెంత నున్న సుగ్రీ,వునిని విభీషణు ననిలభ♦వుని భల్లూకేం
ద్రుని జాంబవంతుహరివ,గ్యుని మైందున్ ద్వివిదుఁగాంచి♦యొప్పఁగఁ బలికెన్.

తే. క్షణములో నిట్లు సేనల♦గణము రూపు
మాపు టరయంబుగఁ గాదిది ♦ మాయచేతఁ
దగినరీతి నస్త్రము వైచు♦వారుణంపు
శక్తిచేతనె యీదివ్య♦శక్తి వినుఁడు. ౩౭ 4176

క. కలదిల నాకును మఱియును, విలయంబున నీశ్వరునకు ♦ వెలయు నొరులకుం
గలుగదని పల్కె; నింద్రుని,వలె నలరుచు నస్త్రశస్త్ర♦వారమహిమచేన్. ౩౮

చ. ఘనుఁడయి సాధుచిత్తుఁడయి ♦ క్రాలు రఘూద్వహుఁ డాశరాళి న
ట్లనిఁ బడఁ గూల్చి యుప్పుటకు ♦ నయ్యసు రేజ్యులు సంప్రహృష్టులై
వినుతి యొనర్చి రిప్పునిని ♦ విక్రమసంపద నిట్లు చేయ నిం
క నెటులు సాధ్యమౌ నరయఁ♦గా ధర నొందులకంచు వేడుకన్. ౩౮ 4178

తొంబదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౯౫ - వ సర్గము.

రాక్షసాంగనలు విలపించుట

సీ. తురగసంఘములు కో♦ట్లు వేనవేలుగ హస్తిగణంబులు ♦ నట్లు కేత
నాలంకృతంబులై ♦ యగ్నివలెం గ్రాలునరదముల్ కూడులై ♦ పరిఘగదలఁ
బూని యుద్ధముచేయఁ♦గా నేర్చికాంచనధ్వజచిత్రములచేతఁ♦దగి మఱియును
గామరూపులునయి ♦ భీమబలంబుల నొప్పురాక్షసు ♦ లోకముహూర్త
తే. మునను రాముఁడు వైచిన ♦ కనకభూషి
తాతిదారుణబాణాళి ♦ నంతమొంది;
రిట్లు రావణుఁ డంపిన ♦ యెల్లభటులు
చావ హతశేషులైన రా♦క్షసులు భీతి. ౧ 4179

క. చని లంకఁ జొచ్చి యందలి, దనుజులతోఁ జెప్ప వారు ♦ తన్మూలబలం
బనిఁ దెగుట వినుచుఁ గనుచున్, దనుజాంగనలెల్లఁగూడఁ♦దారుఁబొగులుచున్.

క. వనటన్ మున్గిరి; దనుజాం,గనలంతటఁ బతులు చావఁ♦గాఁ దనుజాతుల్
చనివిలయమొంద బాంధవు,లనిఁదెగనొకచోటఁగూడి♦యార్తిఁ బొగులుచున్.

క. విలపించి రిట్లు; రావణు,చెలియలు శూర్పణఖ వృద్ధ ♦ చెలువు దొలఁగిన
ట్టులు దగునాకృతి గలదియు, నిలఁ దాఁకం గడుపువ్రేల ♦ నింపుగనినదా. ౪

తే. ఇట్టి దశ్యాననంబున ♦ నెలమి మదను
నట్లు చక్కనివాఁడయి ♦ యధికబలుఁడు
నగుచు సుకుమారుఁడయి హిత ♦ మఖిలభూత
ములకు నొసఁగెడు రాముని♦ట్టులుగఁ గనియె. ౫ 4183

చ. అనయము లోకనింద్యయయి ♦ యట్లు కురూపిణియైన రాక్షసాం
గన యిది రాముఁ గోరెనఁట ♦ కష్టగుణం బొకటైన లేని దీ
దనుజ మనోజ్ఞసద్గుణవి♦తానుఁడు రాముఁడు వీర్యశాలి మో
మున రుచివెల్గువాఁ డిది యు♦ముగ్ధతరాన్యయె యూను జూడఁగన్. ౬ 4184

క. దనుజాంగన యిది రాముఁడు, మనుజుండగునట్టివాని ♦ మదిఁ గోరె నటో
కనుఁగొనఁగా ముదుసలితన,మునఁ దెల్లని వెండ్రుకలును ♦ ముడుతలును తగన్.

చ. కనుఁగొనరాని రూపమును ♦ గల్గినశూర్పణఖాఖ్య యిద్ది యీ
దనుజులభాగ్యహీనతను ♦ దానవతల్లజులౌ ఖరాదు ల

య్యనిమొనఁ జావు నొందుటకు ♦ హాస్యముచేయఁగఁ జాలి లోకనిం
దనుగని చేయరానిదయి ♦ నాశకరంబును నైనకృత్యముల్. ౯౪ 4186

క. ఒనరిచె రామునిఁ గోరుచు;, ననుజాతనిమిత్త మిట్టు ♦ లసురేశుఁడు రా
మునితోడ వైరముం గొని,యెను గొప్పగ; రావణుండు ♦ హీనమతియునై.

చ. దనుజవధార్థమై నృపతి♦తల్లజు భార్యను బల్మిమీఱఁ దె
చ్చెను బలవంతుఁడౌ నృపతి♦సింహునితోడను దీర్పరానిదై
కన నతిదారుణంబగు ప♦గం దనయంతన సంగ్రహించినాఁ
డనుపమలక్షణాఢ్యయగు ♦ నాజనకాత్మజ యెన్నిభంగులన్. ౧౨ 4188

క. వీనిం గోరదు మనమున,నైనను; బూర్వమున సీత ♦ నాత్మహరింపం
గా నెంచి వేఁడునాతని, దానవుని విరాధు నొకఁడె ♦ ధాత్రీశుఁ డనిన్. ౧౨౪

క. తునుముట చూచిన మన కా,తనివధమే పూర్ణమగు ని♦దర్శనము గదా;
వినుఁడు జనస్థానంబున, దనుజులు పదునాల్గువేలు ♦ దారుణకృత్యుల్. ౧౩౪

చ. అలరుచునుండ వారిఁ గని ♦ యగ్నిశిఖాసదృశాంబకంబులన్
గలనునఁ జంపె; రాముఁ డటఁ ♦ గంజసఖోపమబాణపంక్తి ని
మ్ములఁ ఖరదూషణాసురుల ♦ మూర్ఖుని నాత్రిశిరున్ వధించెఁగా
గెలుచును రాముఁడే యనఁగఁ ♦ గృత్య మదే తలఁపంగఁ జాలదే. ౧౬

సీ. మఱియు రక్తమెగ్రోలు♦మనుజాశనుండగునాకబంధుఁడుయోజ♦నాయతభుజుఁ
డయిక్రోధమునను భ♦యంకరంబుగ నార్చుచుండఁగఁ జంపె; ని♦ట్లొకఁడట్టి
కార్యముచేయుటఁ ♦ గన రాముఁడే గెల్చుననుటకీదృష్టాంత ♦ మరయఁ జాలు;
గురుబలుండయి మేరు♦గిరిసమానుఁడు నగునింద్రనందను వాలి ♦ నేచి చంపె

తే. నిదియు రాముఁడె గెల్చు న♦హీనశక్తి
ననుటకుం జాలుదృష్టాంత; ♦ మరయదీనుఁ
డగుచు భగ్నమనోరథుం ♦ డగుచు ఋష్య
మూకమునయున్న యక్కపి♦ముఖ్యు రవిజు. ౧౭౪ 4192

చ. ఘనమతియైన రాఘవుఁ డ♦ఖండకపీశ్వరరాజ్య మేలఁగా
నొనరిచె నీయుదాహరణ ♦ మొక్కటి చాలును రాముఁడే జయిం
చునని వచింపఁగా; మఱియు ♦ శుభ్రయశుండు విభీషణుం డొగిన్
దనుజహితంబు సర్థమున ♦ ధర్మమునుం గలిగింపఁ జెప్పినన్. ౧౮౪ 4193

తే. యుక్తమైనది మోహంబు ♦ నొందిరావ
ణాసురుఁడు దానిఁ గొనఁడయ్యె ♦ యక్షరాజు
ననుజుఁ డవ్విభీషణుమాట ♦ యాలకించి
చేసియుండిన నీలంక ♦ చిత్రతరము. ౧౯౪ 4194

తే. ఆర్తనాదంబులను నిండి ♦ యాశ్మశాన

మట్టులుండక యుండుఁగా; ♦ నామహాత్ము
చేత గురుబలుఁ డనఁగ వి♦ఖ్యాతుఁడైన
కుంభకర్ణుఁడు హతుఁడయి ♦ గూలుటయును. ౨౦ 4195

క. అని దుర్ధర్షుని నతికా,యుని రావణుప్రియతనూజు ♦ నుద్ధతి మీఱం
గను లక్ష్మణుండు దునుముట,యును విని యును రామమహిమ♦ మురుతరమనుచున్.

క. దనుజేంద్రుఁ డెఱుఁగకున్నాఁ, డని; రంతట నాకుమారుఁ ♦ డనిఁ దెగియెనటం
చును నాభ్రాతయు మృతిఁ గనె,ననుచున్ నాపతియుఁ జచ్చె♦ ననుచునిటువలెన్.

క. పురమునఁ గలరాక్షసమం,దిరముల నార్తలయి యేడ్చు ♦ నెలఁతలరవమున్
కరము వినంబడుచుండెను;, దరుణులు దుఃఖమున మఱియుఁ ♦ దత్తరపడుచున్.

సీ. శూరుఁడౌ రాముండు ♦ భూరిరథంబులఁ గరిహయంబుల భటో♦త్కరములక్షు
లుగ వధించినవాఁడు ♦ తెగి రుద్రుఁడో విష్ణువో సురాధీశుఁడై ♦యొప్పునింద్రుఁ
డో యముండో కాని ♦ యుద్ధంబునకు నిట్లు రామరూపంబున ♦ రమణ వచ్చి
మనవారి నెల్లర ♦ మ్రందించుచున్నాఁడు గాన మనుష్యుండు♦ గాఁడు రాముఁ;

ఆ. డధికవీరులైన ♦ యట్టి మాహారెల్ల
హతులె యగుటవలన ♦ నాశ జీవి
తమున వదలి యీభ♦యమునకుఁ దుదిఁ గాన
కయె యనాథలమయి ♦ కడువగలను. ౨౪ 4199

క. విలపించుచునున్నారము,పలుభంగుల; శూరుఁడైన ♦ పలలాశవరుం
డలబ్రహ్మయిడిన వరముల,కలిమిని గర్వించి భూమి♦ కాంతునివలనన్. ౨౫

ఆ. ఇపుడు కలిగియున్న ♦ యీఘోరభయమును
దెలియకున్నవాఁడు; ♦ దివిజరాక్ష
సులు పిశాచసంఘ♦ములును గంధర్వులు
నితని బారిఁ బడిన♦యతని ననిని. ౨౬ 4201

క. పరిరక్షింపంజాలరు, దురమునఁ బ్రతితరుణమందుఁ ♦ దోఁచెడుదనుజే
శ్వరునకు నుత్పాతంబులు, పరికింపఁగ నింకమీఁద ♦ భయదము లగుచున్.

ఆ. దుష్టశకునము లొగిఁ ♦ దోఁచి రావణునకు
రాముచేత మృతిని ♦ రయము మెఱయఁ
గలుగుననుచుఁ జెప్పఁ♦ గలవు; బ్రహ్మయు రావ
ణుని తపస్సు మెచ్చు♦కొని యతనికి. ౨౭ 4203

క. దనుజసురరాక్షసులవల,నను భయమే లేదనుచు ఘ♦నంబగు కృపచే
తను వర మిచ్చెను నత్తఱి, మనుజులచేఁ జావకుండ ♦ మనరావణుఁడున్. ౨౮

క. వరమడుగఁ డయ్యెఁ; గావునఁ, దరుణంబున నిపుడు దనుజ♦తల్లజునకుఁ గ
ర్బురులకు మర్త్యునివలననె, పరఁగెన్ బ్రాణాంతకర మ♦భద్రము భయమున్.

క. సందియము లేదు చూడఁగ, నిందులకుం; విగ్రరాళి ♦ యీరీతి శతా
నందుం డిడిన వరంబును, బొందుగ మదిలోనఁ దలఁచి ♦ పూనినకినుకన్.

చ. దనుజవరుండు దోర్బలము ♦ తగ్గయుఁ గల్గుటఁ బెక్కురీతులన్
ఘనమగు పీడగల్గునటు♦గా నొనరించిన నోర్వలేక యు
ష్వనజజుఁ గూర్చి తీవ్రముగ ♦ భాసిలుచున్నతపంబుచేసె; న
ష్వనజభవుం డుదారమతి ♦ వారితపంబున కెంతొ హృష్టుఁడై 3౨ 4207

ఆ. సురలమేలుకోఱకుఁ ♦ బరికించి వారల
సర్వవంతమైన ♦ యట్టి సూక్తిఁ
బలికె; నేఁడుమొదలు ♦ ప్రబలరాక్షసులును
దానవులును శాశ్వతముగ మీకు. 3౨౪ 4208

తే. పీడ గల్గింప కెంతయు ♦ భీతిగల్గి
ముజ్జగంబులఁ జరియింతు ♦ రోజ్జలఁ గని
భక్తిచేయుదు రనియును ♦ బలికె; నంత
సురలు దేవేంద్రుఁడును గూడి ♦ యరిగి భక్తి. 33౪ 4209

క. పరశివుని త్రిపురహరునిన్, సురపాలకు దేవదేవు ♦ శుభనిలయునిఁ గాం
చిరి భూరినుతులనాతనిఁ, గరుణాన్వితుఁ జేసికొనిరి ♦ కడుఁ బూన్కిమెయిన్.

చ. పరశివుఁ డంత వారిఁ గని ♦ పల్కెఁ బసన్నత నిట్లు; రాక్షసో
త్కరముల కెల్ల నంతమును ♦ గల్గఁగఁ జేయు విధూతలామ యొ
క్కరిత జనింపఁగాఁ గలదు ♦ కల్గును మీకు శుభంబు లామె యి
ద్ధరణిని బుట్టినంతటనె; ♦ దానవసంతతి నాశనార్థమై. 3౫౪ 4211

సీ. సురలు పంపినయట్టి ♦ సుందరి యీసీత మును దేవతలయమృత♦మును గొనంగ
నాఁకలి యెటు దాన♦వావళి మాపెనో యట్లు రావణునితో ♦ నందఱ మన
లను దినఁగలదు; దు♦ర్నయమును దుర్గయమును గలరావణుం ♦ డొనరఁ జేసి
నట్టి దుష్కృతిచేత ♦ నతిభయంకరదుఃఖమును నాశ మందఱ♦కునిటు మనకుఁ

ఆ. ప్రాప్త మయ్యె; నింకఁ ♦ బ్రళయంబు తటి యము
బారిఁ బడినయట్టి ♦ ప్రజలకు వలె
రాముబారిఁ బడిన ♦ రాక్షసులకు మన
కభయ మిచ్చునట్టి ♦ యమలమూర్తి. 3౮ 4212

క. కనఁబడఁ డెవ్వఁడు లోకంబున; వనమున దావవహ్ని ♦ పుట్టి పయికొనం
గను నాఁడు గజమునకువలె, ఘనమగు నీయాపదలను ♦ గనలెడుమనకున్.

క. కనఁబడఁ డెవ్వఁడు రక్షకుఁ, డనఘుండు పులస్త్యమునివ♦రాన్వయుఁడును నై
తనరు విభీషణుఁ డారా, దనకెవ్వరినుండి భయము ♦ తగులునొ యతనిన్.

ఆ. శరణుచొచ్చినాఁడు ♦ చాలంగ నుచితమౌ
పనిని చేసె; ననుచుఁ ♦ బలికి యెల్ల

దనుజకాంత లపుడు ♦ తగఁ బరస్పరబాహా
వులను జాఁచి యొండొ♦రులను నార్తి. ౪౧ 4215

క. పరిరంభములను జేయుచుఁ, దర్వరపడుచు భయాతిశయము♦వలన నలఁగుచున్
బరిదీనలగుచు బిగ్గఱఁ, గర మాక్రోశించి రట్టి ♦ కళవళపడుచున్. ౪౨

తొంబదియైదవ సర్గము సంపూర్ణము.

౯౬-వ సర్గము.

మహోదరాదిమంత్రులతో రావణుఁడు యుద్ధమునకు బయలువెడలుట.

క. పురమునఁ బ్రతిగేహంబులఁ, దరుణులు కరుణముగ నేడ్వఁ ♦ దన్నిస్వనముల్
సురవైరి రాజు వినియెను; బర మార్తిని బొంది రనుచుఁ ♦ బరికించె మదిన్.

తే. అంత దీర్ఘనిశ్వాసము ♦ లడర క్షణము
ధ్యానమున నుండి పిదప న♦త్యంతకోప
మున భయంకరమూర్తియై ♦ కనఁబడియె న
తండు; దశనాళి నోష్ఠంబుఁ ♦ దాఁ గఱచుచు. ౨ 4218

తే. క్రోధసంరక్తనయనుఁడై ♦ క్రూరవిలయ
కాలదహనునిఁ బోలుచుఁ ♦ గడు వెలింగి
దనుజులకుఁ గూడఁ జూడంగఁ ♦ దరముగాక
భయముచే వ్యక్తములు గాని ♦ పలుకు లొప్ప. ౩ 4219

క. తనచెంత నున్నమంత్రుల, ఘనుల మహోదరుని నగ్ని♦కల్పుండగుచున్
దనరు విరూపాక్షుని న, ట్లనుపమబలుఁడైన యుమ్మ♦హాపార్శ్వునినిన్. ౪

క. కనుఁగొని చూపులఁ గాల్చెడు, ననువున నవ్వారితోఁడ ♦ ననియెన్ సైన్యా
లిని వేగమ యుద్ధమునకుఁ, జనవలయు మదాజ్ఞ ననుచు ♦ నరగునఁ జెపుఁడీ!.

చ. అనవిన వారు భీతులయి ♦ యాతనియానతి నప్రమత్తులై
దనుజులఁ బ్రోత్సహించిరి; ని♦తాంతభయంకరరూపులైన యా
దనుజులు మంచిదంచుఁ బ్రవి♦దారణమందు శుభంబుగల్గ న
త్యనుపమరీతి నాశిషము ♦ లంది రణార్థము పోయి రంతటన్. ౬ 4222

తరళము దనుజులంతట న్యాయరీతిని ♦ దానవేంద్రుని గాంచి వం
దనముఖంబు లొనర్చి చేనికిఁ ♦ దద్దయున్ విజయంబు గ
ల్గను మనంబులఁ గోరుచున్ గర♦కంజముల్ ముకుళించి చెం
తను వసించిరి; రావణుండు ను♦దారకోపవశంబునన్. ౭ 4223

క. అరిబలము లక్ష్యపెట్టక, యరుదుగ నవ్వుచును నమ్మ♦హాపార్శ్వ మహో
దరుని విరూపాక్షుని గని, పరమాద్భుతభంగి మీఱఁ ♦ బలికెన్ మిగులన్.

తే. ఇపుడు నాచాపమునుండి ♦ యేగి విలయ
కాలభాస్కరసమములౌ ♦ కాండము లొగి
రామలక్ష్మణులను బిత్రు♦రాజుపురికిఁ
బంపు నిజమిద్ది; రణమునఁ ♦ బగఱఁ జంపి. ౧౦ 4225

క. అరినిహతులై దివంబున, కరిగిన కుంభశ్రవః ప్ర♦హస్తులకుఁ ని
ర్జరనాథవైరిఖరులకుఁ, బరమముదం బేను గూర్తు ♦ వైరులకడఁకన్. ౧౧

సీ. మద్బాణనీరద♦మండలంబులు గ్రమ్మ నాకాశమును దెస ♦ లఖిలనదులు
నంద్రముల్ వెలుఁగంగఁ♦జాలకయుండెడు;నిపుడుచాపమునుండి♦యేపుమీఱఁ
బత్త్రయుక్తములగు ♦ పటుసాయకంబులఁ బరఁగించి కపిముఖ్య♦బలము నెల్ల
భాగభాగములుగ ♦ భంజించి వచ్చెద; స్యందనంబను వాయు♦జవముచేతఁ

తే. జాపవార్ధిసముద్భూత♦సాయకోర్మి,తతుల వానరసైన్యంబుఁ ♦ దగ మథించి
పంపెదను జమువీటికిఁ; ♦ దెంపుమీఱ, నాదుబాహాబలంబునఁ ♦ బ్రోదిచేసి.

క. అరవిరిదమ్ములు గలచెఱు, వరసి మదద్విపము కలఁచు ♦ నట్లుగ నేనా
యరవిరిదమ్ములవలె నే, యరుదగు నాననము లొప్ప ♦ నగపడువారిన్. ౧౪

తే. పద్మకేసరవర్చస్సు ♦ పరఁగ నొప్పు
వానరులసేనలను గూడఁ ♦ బట్టి కలఁచు
వాఁడ; నని నిప్పు వానర♦బలపతు లొగి
నాననంబుల బాణంబు ♦ లలముకొనఁగ. ౧౫ 4229

క. ధరఁబడి సనాళకమలో,త్కరములు వ్యాపించునట్లు ♦ ధరణిం గాంతిం
బరికింపం దులతూఁగెదు,కరణిం జేయంగఁగలరు ♦ కలహనిపుణులై. ౧౬

క. తరువులఁ గొని పోరెడు వన,చరులను నేనిప్పు డొక్క ♦ సాయకవరముం
బరఁగించి శతము శతముగఁ, బొరిగొందును; యుద్ధరంగ♦మున నిత్తఱిని.

క. తనయులు భ్రాతలు భర్తలు, వనితల కెవ్వర్తులకును ♦ వైరినిహతులై
చనిరో యాస్త్రీలకు నేఁ, గనుజలములఁదుడుచువాఁడఁ♦గడుఁబూన్కిమెయిన్.

చ. అనిమొన నాశరాసభుల ♦ నక్కపులన్ వధియించి ప్రాణముల్
చన నెటు లెట్టులో పడిన ♦ సాధ్వసదాయకవర్ష్మయుక్తి ధా
త్రినిఁ గడుఁ గప్పి కష్టతర♦రీతిని దానిఁ గనంగఁ జేసెదన్;
గనుఁ డిఁక మాంసముం దినెడు♦కాంక్షఁ జెలంగెడు నక్కగుంపులున్. ౧౯

ఆ. గ్రద్ధలితరజంతు♦గణములు తృప్తిగాఁ, దినఁగ నాశరాళు♦లను మదీయ
వైరి మాంసములను ♦ నడ్డించి సంతోష, మందఁజేయువాఁడ ♦ నాదరమున.

క. అరదం బలంకరింపుఁడు, త్వరగా నాధనువుఁ దెండు ♦ వైశమ దనుజో
త్కరములు మిగిలిన యవి నా,యరదముతో వచ్చుఁగాక♦యనిపలుకుటయున్.

క. దనుజేంద్రునివాక్యంబును, వినిన మహాపార్శ్వుఁ డచట ♦ వెలయు భటాధీ

శనికరముఁ గాంచి వేగమ, దనుజానీకముల వెడలఁ ♦ దగు నేఁక ననుచున్.

క. తెలుపుఁడని యాజ్ఞ నిడె; నా,పలుకులు విని ప్రబలులైన ♦ భటనాథులు సే
నలఁ బిల్వఁగఁ బ్రతిగేహం,బులకుం జని పిల్వఁ ద్వరిత♦ముగ భటులెల్లన్.

తే. బయలు వెడలమికిం గ్రోధ♦వశగతులయి
వాడవాడలకుం బోయి ♦ పరుసఁ దిరిగి;
రంతట మహార్తమునకు భ♦యంకరాస్యు
లయి భయంకరదర్శను♦లయి యాఱచుచు. ౨౩౪ 4238

సీ. అసిపట్టసములు శూ♦లాయుధంబులు గదల్
ముసలాహ్వయాయుధ♦ములును *ద్విఫల
పత్రాగ్రములు గల్గు ♦ పటుతరాయుధములు
తీక్ష్ణధారలుగల ♦ తీవ్రశక్తు
లురుతరకూటము♦ద్గరములు యష్టులు
వరచక్రములు మఱి ♦ వాఁడిమైన
వరపరశ్వథభిండి♦వాలశతఘ్నులు
మఱియితరములగు ♦ మహితసాధ

ఆ. నములు చేతులందు ♦ నమరంగ వెడలిరి;, వాహినీశుఁడధిపు♦పలుకుఁ గొనుచు
నరద మష్టఘోట♦కాన్వితమయి సూత,సహితమగుచు నొప్ప ♦ సరగఁ దెచ్చె.

క. తన తేజంబున వెలుఁగుచు, ఘనమగునరదంబు భీతి♦కరుఁ డాతఁడు చ
య్యన నెక్కె; నంత రావణుఁ, డనుపమరక్షోబలవ్ర♦జాన్వితుఁ డగుచున్. ౨౭

క. అతిశయబలమున నొప్పుచు, క్షితిభేదించెడు విధంబు ♦ చెచ్చెఱఁ దోఁపన్
మతిమహిమఁ బయనమయ్యెను, నతివేగము; యప్పు డమ్మ♦హాపార్శ్వుండున్.

ఆ. అమ్మహోదరుండు ♦ ననిని దుర్ధర్షుఁడై, తగువిరూపనయనుఁ♦డు గడుఁ బ్రీతి
నధిపునాజ్ఞ నొంది ♦ యరదంబు లెక్కిరి;, వారు సంతసమున ♦ వఱలుచుంట.

క. ధరభేదించెడు తెఱఁగునఁ, గరము భయంకరముగాఁగఁ ♦ గఠినరవము లం
బరమున నిండఁగ విజయా,తురులయి చని రనికి; నుద్ధ♦తుఁడు రావణుఁడున్.

చ. గురుతర తేజ మొప్పఁగను ♦ గ్రూరమహాసురసంఘయుక్తుఁడై
నిరుపమచాపముం గొనుచు ♦ నిర్భరశౌర్యము పొంగ నంతకుం
డరయ లయంబునం బ్రజల ♦ నంగఱఁ జంపెడుపోల్కిఁ జూడనై
యరిగె; మహారథుండయిన ♦ యాదనుజేశ్వరుఁ డుగ్రరూపుఁడై. ౩౧౪ 4244

తే. ప్రజవనాశ్వసమాయుక్త♦రథము నెక్కి, యేస్థలంబున రాఘవు♦లెసఁగుచుండి
రట్టి యుత్తరదిక్కున ♦ ననికి వెడలె;, నగ్గుఁ గప్పువికాంతుఁడై ♦ యలరకుండె.

క. తమసులు దిక్కులఁ గ్రమ్మెను, ఘను ఘూర్ణిల ఘోరపక్షి♦గణ మఱచెను వే

---

* గదాభిర్ముసలైర్హస్తైః-అనిమూ. హలైః ద్విఫలపత్రాగ్రాయుధవిశేషైః-అనివ్యాఖ్య.

తీను చలియించినరీతిగ, నమరె మహారక్తసృష్టి ♦ నబ్ధము గురిసెన్. ౩౭ 4246
కం. తురగములు త్రోవలోపలఁ, జరియించుచుఁ గూలఁబడె ధ్వ♦జంబులతుది వ్రా
లె రథంబున గ్రద్దలు భీకరముగ నశుభముగ వంచ♦క వ్రజ మఱచెన్. ౩౮
సీ. దనుజేంద్రు వామన♦యన పాదరేను వివర్ణంబయ్యె మోము స్వ♦రంబు తగ్గె;
నందుండి రావణుఁ♦డనిఁ జేయు వెడలంగ నంతంబు సూచించు♦నట్టి చిహ్న
ము లివి తోఁచెను నభం♦బుననుండి నిర్ఘాతసమనిస్వనంబయి ♦ చాల వెల్గు
నుల్క క్రిందను బడె;♦నుగ్రంబుగా నశుభమును దెల్పుచును గృ♦ధ్రములు కూసె
తే. వానితోఁ గూడి యఱచెను ♦ వాయసములు;
కాలచోదితుఁ డగుట నీ♦లీలఁ దనకుఁ
గనఁబడిన దుర్నిమిత్తము♦లను దలంప
కతఁడు మోహంబునను మృతి♦నంద వెడలె. ౩౯ 4248
కం. బలశాలురైన యోధను,జులరథఘోషమును వినుచు ♦ సారిదిఁ బ్లవగసే
నలు యుద్ధము చేయంగా, నిలిచెను; దనుజాధికీశ♦నికరము లంతన్. ౪౦
కం. ఇతరేతరవధకాంక్షుల, నతికోపంబునఁ బరస్ప♦రాహ్వయముల ను
ద్ధతిఁ బిఱ్ఱుచుఁ దుములంబుగ, జతనము మీఱంగ రణము ♦ సల్పెఁ గడిమిమై.
చ. దనుజవరేణ్యుఁ డంతటఁ గ్రు♦ధం గొని వానరసేనఁ జొచ్చి కాం
చనమయబాణజాలములఁ ♦ జయ్యన వైచుచు భూరిసంగరం
బొనరిచె; రావణుండు బల♦మొప్పఁగ నప్పుడు కొంతమందికీ
ర్షనికర మట్టి త్రుంచెఁ బటు♦శాతశరంబులు వైచుచుం గడున్. ౪౨ 4251
తే. కొంతమందిని మూర్ఛన♦గుండె లట్టి
సదరఁ గొట్టెను గొందఱ♦గదిసి చెవులఁ
దెగఁగఁ గొట్టెను; రావణు♦తీక్ష్ణసాయ
కములఁ గొందఱు వనచరుల్ ♦ కదలలేక. ౪౩ 4252

సీ. ఊర్పులనైనఁ దా♦రోగిఁ బుచ్చఁజాలక హతులైరి కొందఱ♦యాహవమునఁ
బ్రక్కలు పోవంగఁ ♦ బడిరి, కొందఱు శిరల్ భిన్నంబులయ్యె నా♦విశిఖహతులఁ
గన్నులు పోయె న♦క్కపులలోఁ గొందఱు; కంత రావణుఁ డాజి ♦ నరదమెక్కి
యుండి యేదిక్కున ♦ కురుకోపమునఁ గనుల్ త్రిప్పుచు నేగునో ♦ తీవ్రసాయ
తే. కముల వైచుచు నందందుఁ ♦ గలుగు కపులు
తచ్ఛరావళి వేగంబుఁ ♦ దారుసైఁపఁ
జాలకయె పౌరుషము వీడి ♦ సత్వరముగఁ
బాఱిపోయిరి రాక్షసుల్ ♦ పక్కన నగ. ౪౪ 4253

తొంబదియాఱవసర్గము సంపూర్ణము.

౯౭ - వ సర్గము.

విరూపాక్షుఁడు సుగ్రీవునిచే నీల్గుట.

క. దనుజేంద్రునిచే నత్తఱిఁ, దనువులు తెగి యందు నందు ♦ ధరఁబడియుండం
గను యుద్ధభూమి యెల్లను, వనచరశవములను నిండి ♦ భయదంబయ్యెన్. ౧

క. శలభంబులు దీప్తుండగు, జ్వలనుని సైఁపంగ లేని ♦ చందంబునఁ గోఁ
తులు తాళఁగఁ జాలని య, ప్పలలాశనుతీవ్రశరజ ♦ వము నోర్వకయే. ౨ 4255

క. పరుగెత్తిరి; మఱియును వన, చరు లానిశితాంబకములఁ ♦ జయ్యనఁ దనువుల్
పరివీడితంబు లౌటను, బరుషములగు వీతిహోత్ర ♦ జ్వాలలగుములున్. ౨౺

క. తనువులఁ గాల్పఁగఁ బఱచెదు, వనగజములరీతి సైఁప ♦ వలనుపడమి ని
స్వనములతోడం బాఱిరి;, ఘనమేఘంబులను దోలు ♦ గాలివడువునన్. ౩౺

తరల. దనుజనాథుఁడు కీశసేనల ♦ దారుణాంబకసంతతిన్
బెనురణంబునఁ జిమ్మివైచుచు ♦ వేగమే చనుచుండె; నా
దనుజవీరుఁడు వానరాళిని ♦ దానిసిన్ బొలియించుచున్
జని త్వరన్ రఘురామచంద్రుని ♦ సన్నిధానముఁ జేరఁగన్. ౫ 4256

తరల. అనిమొనం బ్లవగేంద్రు లీవిధి ♦ నద్భుతంబుగ భంగముం
గనుచుఁ బాఱుచునుంట నంతటఁ ♦ గాంచి గుల్మమునన్ సుషే
ణుని దగన్ నియమించి సూర్యత ♦ నూజుఁ డెల్లరు నద్భుతం
బును గనన్ రణముం బొనర్పఁగఁ ♦ బూని నెమ్మదిఁ గోరికన్. ౬ 4259

క. తనసాటి విక్రమాదులఁ, గనినసుషేణునిని బలముఁ ♦ గావఁగ గుల్మం
బున నునిచి పాదపముఁ గొని, చనియెన్ సుగ్రీవుఁ డరి యెఁ ♦ సంగెదుక్షితికిన్. ౭

క. హరినాయకునిన్ యూథే, శ్వరు లంతటఁ దారె యుద్ధ ♦ సాధనముల నా
తరుణమున నీయఁ బెనుభూ, ధరముల వివిధద్రుమములఁ ♦ దగఁ గొనిత్వరఁగాన్.

ఆ. పార్శ్వపృష్ఠములను ♦ బలములతో వెంబ
డించి చనిరి; కడుఁ గ ♦ డింది మెఱయ
నాహరీంద్రుఁ డద్భు ♦ తాంగబలమ్మున
నార్చుచున్ మహాసు ♦ రాళి నపుడు. ౮౺ 4262

క. అనిమొనఁ గూల్చుచు నుత్తమ, దనుజులపయి కడరె; నంత ♦ దారుణరూపం
బునఁ దగు నాసుగ్రీవుం, డనిలుఁడు విలయమునఁ బెద్ద ♦ వగు వృక్షములన్. ౯౺

క. ధరఁబడఁ గూల్చెడురీతిని, సరివైరులఁ బిండిచేసె; ♦ నటవిఁ బతంగో
త్కరములపై మేఘము ప్ర, స్తరవృష్టిని గురియునట్లు ♦ దనుజావళిపై. ౧౦౺

*క. గిరివృష్టిని గురిపించెను, హరినాయకుఁ; డంతఁ గపివ ♦ రాధీశ్వరుఁ డ
క్కరణిఁ గురిపించువృష్టిని, ధరణీధ్రము లశనిహతిని ♦ దగఁ బగులు క్రియన్.

---

* శైలవర్షం పవర్ష హ - అనిమూ.

క. దనుజులశీర్షంబులు తుత్తునియలుగాఁ బగిలి ధరణిఁ ♦ దోడన వ్రాలెన్;
దనుజబలంబులు చయ్యన, వనచరపతిచేత నట్లు ♦ భగ్నము లగుచున్. ౧౨౹

ఆ. హింస నొంది యఱచి ♦ యేమియుఁ బ్రతిచేయఁ
జాల కెంతొ యార్తి ♦ సంక్షయంబుఁ
గాంచుచుండుటయును ♦ గాంచి విరూపాక్షుఁ
డని సహింపరాని ♦ యట్టి ధనువు. ౧౩ 4267

క. అనువునఁ గైకొని నామం,బును బల్కుచు రథమునుండి ♦ పొలుపగు వేగం
బున దుమికి గజస్కంధం,బు నెక్కె; నారథికవరుఁడు ♦ పొంగెడుకాంక్షన్.

చ. ద్విరదము నెక్కి నిస్వనము ♦ భీమముగాఁగ వినంబడంగ నా
హరులపయిం జనెం ద్వరగ; ♦ నంత నతండు చమూముఖంబునన్
బరఁగెడు వాలితమ్ముఁ గని ♦ నైజభయంకరభూరిమార్గణో
త్కరమును వైచి దిక్కులకు ♦ దర్లు సురారుల భీతిఁ బాపుచున్. ౧౬ 4269

తే. తృప్తిఁ గలిగించి నిలిపెఁ; గ♦పీంద్రుఁ డట్టు
లవ్విరూపాక్షుతీవ్రబా♦ణాళి నొచ్చి
యధికకోపంబు నొందుచు ♦ నతనిఁ జంప
మనమునఁ దలంచె; నంత న♦వ్వనచరపతి. ౧౭ 4270

క. శూరుఁడు లక్ష్యము మీఱఁగ, వైరిం బ్రహరించునట్టి♦వాఁడౌట మహా
భూరుహమును బెకలించియె, యారాక్షసుపైకి నడరి ♦ యాగజముఖమున్.

క. పరికించి దాన మోఁదెను;, గరివర మది వ్రేటువడుచుఁ ♦ గార్ముకమాత్రం
బరుగుచు వెనుకకు నచ్చటఁ, గరమార్చుచుఁ గ్రిందఁబడియె♦గళవళపడుచున్.

ఆ. అంతవీర్యవంతుఁ ♦ డావిరూపాక్షుండు, ధరణి వ్రాలినట్టి ♦ కరిని డిగ్గి
జవముమీఱ వృషభ♦చర్మము ఖడ్గంబుఁ, గైగ్రహించి వైరి♦కడకు నిగిడి.

క. స్థిరముగ నిలువంబడు నా,హరివరుపై కరిగి యట్టి ♦ యతిభీతునిగాఁ
గరమొనరించెడులాగున, నరిగెన్ లఘువిక్రమమున ♦ నారవిసుతుఁడున్.

చ. దనుజుఁడు పైకి వచ్చుటకుఁ ♦ దా మదిఁ గోపమునొంది భూరిమే
ఘనిభమహాశిలం గొనుచుఁ ♦ గ్రన్నన వేసెను వానిపైన; నా
దనుజవరుండు విక్రమము ♦ తప్పయుఁ గన్పడవచ్చుచున్న యా
ఘనశిలఁ గాంచి వేతొలఁగి ♦ ఖడ్గముచేఁ బ్రహరించె నాతనిన్. ౨౩ 4275

మ. బలవంతుండగు రాక్షసేంద్రుఁ డలుకం ♦ బాటించి ఖడ్గంబునుం
దలపై వైవఁగ దాని దెబ్బకు ముహూ♦ర్తం బామహావీరుఁ డా
యిలపై వ్రాలినరీతి మూర్ఛఁ గని యు♦ల్లేచి వేగంబ దో
ర్బల మొప్పారఁగ నమ్మహాహవమునం ♦ బ్రారంభ మేపారఁగన్. ౨౪౹ 4276

ఆ. ముష్టి నలవరించి ♦ దుష్టరాక్షసువక్షము నందుఁ బొడిచె; దాన ♦ నతఁడు కోప
మొంది తీక్ష్ణధార ♦ నొప్పు నాయసిచేత, వనచరేంద్రు కవచ♦మును రణమున.

క. తునియలుగాఁ బడవైచెను, ఘనమగు నా వ్రేటునకు ని♦కామం బార్తిం
గని సుగ్రీవుఁడు చరణము,లను జాఁచుకొనుచును బడె ని♦లాస్థలిమీఁదన్.

చ. ధరఁబడి వేగ లేచి కపి♦తల్లజుఁ డాకులిశంబువంటి దా
కరతలసంప్రహారమున ♦ గాఢరవంబును గల్గఁ గొట్టఁగా
సురరిపుఁ డట్టు లా కపియు ♦ శూరతఁ గొట్టిన దెబ్బ నట్టులో
నిరుపమశక్తిఁ దప్పునటు ♦ నేర్పునఁ జేసికొనెన్ రయంబునన్. ౨౮ 4279

తే. ఇట్లు తప్పించుకొని యతఁ ♦ డేపుమీఱ
వనచరేంద్రుని ఱొమ్మును ♦ గని పిడికిటఁ
బొడిచె; నవ్వానరేశుఁడు ♦ పిడికిటఁ బొడు
వగను దప్పించుకొని వాఁడు ♦ బదులు తన్నె. ౨౯ 4280

సీ. ప్రహారింపఁగాఁ గని ♦ పరమకోపంబున నాతఁ డేమఱియుండు ♦ టరసి యట్టి
తనపెద్దయఱచేత ♦ దనుజుఫాలంబునఁ దగునస్థిపైఁ గొట్టె; ♦ దనుజుఁ డంత
వజ్రసన్నిభమగు ♦ వైరితలప్రహారమునకుఁ బ్రస్రవ♦ణమునసుండి
జలము స్రవించెడు ♦ చందంబునన్ నల్ల గ్రక్కుచు రక్తసి♦క్తతనుఁ డగుచు

ఆ. ధరణిఁ గూలె; నిట్లు ♦ తనురంధ్రములనుండి
రుధిర మట్టి గాఱ ♦ రోషయుక్తిఁ
గనుల వేగ త్రిప్పు♦చును నోట నురుగులు
వెడల నల్లఁ దోఁగి ♦ పుడమినిఁ బడి. ౩౨ 4281

క. తనవికృతపుఁగన్నులు మఱి,యును వికృతంబులుగ నొప్పు♦చుండన్ భీతిం
గనఁ జేయునట్టి దనుజుని, గని రుభయబలమ్ములందుఁ ♦ గలవారెల్లన్. ౩౩

క. అరియైన విరూపాక్షుం, డురువేదన నెగిరిపడుచు ♦ నుర్వీస్థలిపై
నిరుప్రక్కలఁ బొరలుచును రు,ధిరమున మున్గుచును విన మ♦దింగృపగలుగన్.

క. ధ్వనిచేయుచుండఁ గాంచిరి, వనచరు; లారీతిఁ బ్రకట♦బలములఁ దగు నా
దనుజకపిసైన్యజలనిధు, లనుపమగతి నొకటినొకటి ♦ నని మార్కొనుచున్.

క. చెలియలకట్టల మీఱుచుఁ, జలమున మార్కొన్న భూరి♦జలరాసు లనన్
గలగుండుపడుచు నార్పులు, చెలఁగన్ బవరంబు నట్టి ♦ చేసెఁ గడంకన్. ౩౪

క. హరిపతియు విరూపాక్షుని, నురుబలునిం బొలియఁ జేయ ♦ నుబ్బుచుఁ గని యా
హరిసేనలు దుఃఖంబున, సురవైరులుఁ బౌరుషములు ♦ సొరిదిఁ జెలంగన్.

ఆ. గట్టు పొరలి వచ్చి♦నట్టి గంగాప్రవా,హము విధంబుతోఁప ♦ నట్టి పొంగి
మొగిఁ బరస్పరంబు ♦ నుద్ధతి మీఱంగఁ, బోరి రాత్మవిజయ♦ములను గోరి.

తొంబదియేడవ సర్గము సంపూర్ణము.

౯౮ - వ సర్గము.

సుగ్రీవుఁడు మహోదరునిం బరిమార్చుట.

క. పెనుసంగరమున నయ్యెడ, వనచరదనుజులభటాళి ♦ వారక యొండొం
టిని జంపుచునుండఁగ జన,మున వేసవి సరసువిధ♦మున క్షీణించెన్. ౧

చ. తనబలముల్ క్షయింపఁ గని ♦ దానవనాథుఁడు రావణుండు నె
మ్మనమున నాభటాధిపతి♦యుండనుఁడైన విరూపనేత్రుఁ డా
వనచరనేతచేఁ బడుట ♦ వారనికోపము రెండురెట్లుగాఁ
గనఁబడ నుగ్రుఁడయ్యెఁ; గపి♦కాంతులు పౌరుష ముల్లసిల్లఁగాన్. ౨ 4289

చ. బలములనెల్లఁ జంప నవి ♦ ప్రక్షయముం గనుచుంటఁ గాంచి యా
బలుదురమందు దైవము వి♦పర్యయమై తనపట్ల నుంట ని
మ్ములఁ దలపోసి చింతిలుచు ♦ మోములఁ జెలంగుచు శత్రుహంతయై
ఖలుఁడగు నమ్మహోదరుని ♦ గర్వయుతుం గని పల్కె నివ్విధిన్. ౩౪ 4290

*క. వీరా! గురుతరబాహూ', ఘోరంబగు నిట్టితతిని ♦ గోరిక విజయం
బారూఢిఁ గాంతు నన నా,ధారము నీవనియె నమ్మఁ♦దగు నట్లగుటన్. ౫ 4291

క. అరిసేనలఁ బొలియించుచుఁ, బరాక్రమముఁ జూపవయ్య ♦ భర్తఋణము ని
ర్తరుణమునఁ దీర్చుకొనుటయె,సరియగు నొనరింపుమిప్పుడు♦సంగరముఁ గడున్.

చ. అన విని రాక్షసేంద్రుఁడగు♦నట్టి మహోదరుఁ డట్లయంచు న
వ్వనచరసేనలో మిడుత ♦ వహ్నిని జొచ్చెడురీతిఁ జొచ్చె; నా
ఘనబలుఁ డుగ్రతేజమునఁ ♦ గ్రాలెడువాఁడయి పొల్చుచుంట నా
తనిపలు కొదలం గొని ని♦తాంతము స్వీయపరాక్రమంబుచే
తను బురికొల్పఁగాఁ బడుచు ♦ దారుణయుద్ధ మొనర్చె వారితోన్. ౭ 4293

చ. హరులు మహాబలాఢ్యులు భ♦యంకరరాక్షససేనఁ జొచ్చి ప్ర
స్తరముల గొప్పవానిఁ గొని ♦ దానవులన్ వధియించి; రంత సం
గరమున నమ్మహోదరుఁడు ♦ గాఢతరక్రుధఁ బూని యుట్టి క
ర్బురనువిభూషితాంబకన♦మూహములం బరఁగించి పూనికన్. ౮౪ 4294

క. వనచరులపాణిపాదము,లను దొడలను నతికి యయ్యు♦లాస్థలి నించెన్;
దనుజాంబకార్ద్రితాంగులు, వనచరు లొకకొంతమంది ♦ భయపడి పెలుచన్.

తే. దెనల కేసరి; కొందఱు ♦ వెన నధిపతి
నాశ్రయించిరి; కపులపై♦న్యములు భంగ
మొందిపోవుటఁ గాంచి య♦త్యుగ్రుఁ డగుచు
నర్కసుతుఁడు మహోదరు ♦ నచటఁ జూచి. ౧౧ 4296

క. గురుతేజము పొంగఁగ నా,సురిని వధింపంగఁ బూని ♦ యవనీధర మ
ట్లురుతరమగుఘోరప్ర,స్తరమును గొని దానివైచెఁ ♦ దానవుపైనన్. ౧౨

* జయాశా త్వయి మే స్థితా - అనిమూ.

క. తనపైకి రయమువిూఱఁగఁ, జనుదెంచెడు శిలను దానిఁ ♦ జక్కం గని యా
దనుజుఁ డసంభ్రాంతుండై, కననైనఁ దరంబుగాని ♦ ఘనశిలఁ గడఁకన్. ౧౨½

క. శరములఁ ద్రుంచెను; నటవ్వ, న్నరమది యాదనుజశిరహ♦తంబయి పడియెన్
ద్వరఁ దునియలు వేయిగ నటఁ, గరమరుదుగ వృద్ధ లెల్లఁ ♦ గళవళపడుచున్.

ఆ. చెదరినేలపైనఁ ♦ జేర వ్రాలెడురీతి;
నట్లు వ్రక్కలైన ♦ యాశిలఁ గని
యర్కతనయుఁ డుగ్ర♦మగుకోపమును బొంది
యునిమొనన్ మహీరు♦హంబుఁ బూన్కి. ౧౪½ 4300

చ. కరములఁ బెల్లగించి యల ♦ కర్బురుపైఁ బడనేసె, శూరుఁడై
పరపురనాశకుండగుచు ♦ భాసిలునట్టి మహోదరుం డొగిన్
శరములఁ దానిఁ ద్రుంచె నిటు♦సాలము భూమిఁ బడంగఁ గాంచి యా
హరిపతి క్రుద్ధుఁడై పరిఘ ♦ మయ్యవనిం బడియుండఁగాఁ గనెన్. ౧౫ 4301

క. కని దీప్తంబగు పరిఘం,బును దానిన్ సంగ్రహించె ♦ పూనికమీఱం
దనకరలాఘవమును నా,తనికిం జూపుచును వేగ ♦ దానిచివరచేన్. ౧౫½ 4302

క. తురగవరంబులఁ గూల్చెను;, సురవైరి మహోదరుండు ♦ శూరుం డగుటన్
దురగవిహీనంబగునా, యరదము దిగ నుఱికి క్రుద్ధుఁ♦డై గదఁ గొనియెన్.

క. పరిఘగదాయుధకరు లా,యిరువురు మెఱపులను గూడి ♦ యెనఁగుఘనము ల
ట్లురుజవమునఁ ద్రిప్పుచు సం,గరమున గోవృషములట్లు♦గా గర్జిలుచున్. ౧౯

క. తలపడి; రంత మహోదరుఁ, డలుకన్ రవికాంతిఁ బోలి ♦ యలరుగదను ని
మ్ములవైచె నర్కజునిపైఁ, బలశాలి హరీశ్వరుండు ♦ భయదంబగుచున్. ౨౦

క. తనపైఁ బడఁగన్ వచ్చెడు, దనుజుమహాగదను జూచి ♦ దారుణరుషచే
గను లెఱ్ఱఁబాఱఁ బరిఘం,బు నెత్తి యాగదను దానఁ ♦ బొంగుచుఁ గొట్టెన్.

క. ఆరెండు పరస్పరమును, దారుణముగఁ దాఁకి పగిలి ♦ ధరణిం బడియెన్;
భూరితర తేజుఁ డాకపి,వీరుం డెల్లెడలఁ గనక♦వేష్టిత మగుచున్. ౨౨½ 4307

తే. ఘోరమును నైన ముసలంబు ♦ ధారణి నట
నాయసంబయి పడియుండ ♦ నపుడు గాంచి
దాని గ్రహియించె; నిట్టు లా♦తండు దాని
గొని మహోదరుపైన వై♦చెను గడంగి. ౨౩½ 4308

క. దనుజుఁడు వేరొకగద నా,వనచరపతిపైన వైచె ♦ వసుధంబడె రెం
డును బిట్టుదాఁకి యవియును, దునకలుగా నగుచు; నంత ♦ దోర్బల మలరన్.

సీ. ఆయుధావళులెల్ల ♦ నవ్విధిఁ జెడిపోవ వారలిద్దఱు మండు ♦ వహ్నియుగము
వలెఁ దేజమున నొప్పి ♦ యలఘుముష్టులఁబట్టి మార్కొని రప్డు న♦మరమునందు

నపజయ మెఱుఁగక ♦ యరిజనపరితాపకరులగు వార లి♦ద్దరును దాఁకి
తన్నుచుఁ బలుమాఱు♦దారుణధ్వను లొప్పఁ జేయుచు మఱి యఱ♦చేతులూని
చఱచుచు నిద్దఱు ♦ త్క్ష్మాస్థలిఁ బడి వేగ ♦ పైకిలేచుచుఁ దమ♦బలముల కొలఁ
తే. దినిగఁ బ్రహరించుచుఁ ♦ మఱి♦యును భుజముల
నెత్తి విసరుచు శ్రమమొంది; ♦ ర త్తఱి గురు
జవమునం బొల్చు రాక్షస♦సత్తముండు
చెంత నిల నున్నఖడ్గంబుఁ ♦ జే గ్రహించి. ౨౮ 4310
క. పలుకయును జేతఁ గొనుచుఁ, దలఁపడఁగా దనుజు మీఱఁ♦దగు వేగంబుం
గల సుగ్రీవుం డచ్చటి, పలుకయు ఖడ్గంబుఁ గొనియె ♦ బరవస మలరన్. ౨౯
క. భండన శాస్త్రంబునఁ గడుఁ,బండితులౌ వార లుబ్బు♦వర్ధిలఁ గా ను
ద్దండతరాసుల నెత్తుచుఁ, జండతరక్రోధ మొప్ప ♦ స్వనములు నిగుడన్. ౩౦
క. ఇరువురు తలపడి; రవుడాం,డౌరులపయిం గ్రోధమూని ♦ యొగి గెలువఁగనా
తురపడుచు శీఘ్రగతులం, బరఁగుచు సవ్యాపసవ్య♦భంగిఁ దిరుగుచున్.
క. తలఁపడి పోరిరి; శూరుం, డలఘుజవుండైన రాక్ష♦సాళిఘనుఁడు వాఁ
డలఘుపరాక్రమఘనుఁడై, చెలఁగుచు దుర్మతియె గానఁ ♦ జిత్తవికృతిచేన్.
*తే. అప్పు డరిచేతిచర్మము♦నందుఁ జిక్కు
కొనఁగ ఖడ్గము వైచె; నా♦దనుజుఁ డంత
దనదుఖడ్గంబు డాలునఁ ♦ దగిలియుండఁ
బట్టి లాగుకొనుచునుండ ♦ వనచరపతి. ౩౩ 4315
క. కని యంతరమును ఖడ్గం,బునను శిరస్త్రాణయుక్త♦మును గుండలకాం
తిసిచయరమ్యమునగు నా,తనిశిరమును ద్రుంచెఁ జాల♦ధైర్యస్ఫూర్తిన్.
చ. తలదెగి నేలపై దనుజ♦తల్లజుఁ డిత్తఱి వ్రాలఁ గాంచి యా
బలములు నిల్వకే పరుగు♦వాఱె; మహోదరునిన్ వధించి దో
ర్బలమున నొప్పు కీశపతి ♦ భవ్యమతిన్ భటయుక్తుఁడౌచు ని
స్తులరవ మొప్పఁ జేసెఁ దమి♦తో దశకంధరుఁ డద్ది చూచుచున్. ౩౫ 4317
చ. మనమునఁ గ్రుద్ధుఁడయ్యె రఘు♦నందనుఁ డాత్మ ముదంబుఁ గాంచె నా
దనుజులు దీనచిత్తులయి ♦ తద్దయు మోములు తెల్లనై భయం
బున మనముల్ తపింపఁగను ♦ బోయిరి; భూరిధరైకభాగ మొ
య్యనఁ బడఁ జిమ్మినట్లుగ మ♦హాదనుజుం బడఁగూల్చి ప్రీతుఁడై. ౩౬ 4318
చ. వనచరసేనయం దపుడు ♦ భానుఁడు స్వప్రభ నప్రధృష్యుఁడై
కనఁబడురీతి మిక్కిలియుఁ ♦ గాంతియు లక్ష్మియు వెల్గ రాజిలెన్;
వనచరనాథుఁ డంత మతి♦వైభవయుక్తుఁడు సంగరాంగణం
బున విజయంబు నొంది సుర♦పూగము సిద్ధులు యక్షులాదృతిన్. ౩౭ 4319

---

* లగ్నం ముత్కృష్టతః ఖడ్గమ్-అనిమా.

క. ధరఁగల భూతంబులు మో,దరతిఁ సంతోష మలరఁ దనుఁ బొగడంగాఁ
గరము వెలింగెను శ్రీరఘు,వరుఁ డౌరా! యనుచు మోద వార్ధి మునుంగన్.

తొంబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౯౯ - వ సర్గము.

అంగదుఁడు మహాపార్శ్వుని జంపుట.

క. వనచరపతిచే సంగర,మునను మహోదరుఁడు మృత్యుముఖగతుఁ డగున
ట్లనువుగఁ జేయంబడఁగాఁ, గనుచు మహాపార్శ్వుఁ డుగ్రకల్పుఁడు క్రుధచేన్.

క. తనఘనబల ముప్పొంగఁగఁ, గను లగుణంబుగను నొప్పఁగా భయసంభ్రా
కనఁబడునంగదుసైన్యం,బును క్షోభింపంగఁ జేసె భూరిశరములన్. ౧

క. అనిలుఁడు వృంతమునుండియె, యనుపమగతి పండ్లు రాల్చునట్లుగ నతఁడున్
వనచర శూరుల శిరములఁ, దనువులనున్ వగలిపడఁగఁ దా శరవితతిన్. ౨

క. ఒనరించెఁ; దీవ్రకోపం,బునఁ గొందఱు వానరుల విభూషితభుజపం
క్తిని మూఁపులఁ బార్శ్వములను,ననుపమబాణములఁ జెండె; నంతహరివరుల్.

తే. అమ్మహాపార్శ్వబాణవర్షార్దితాంగు
లగుచు భీతివిషాదముల్ తగఁగ విముఖు
లయి ధరన్ సోలి; రంత మహాభుజుండు
వాలితనయుండు రాక్షసబాణతతుల. ౪ 4325

తరల. తనబలంబులు బాధచేతను దారుణాహవభీతిచే
మనములందు నిరాశఁ గైకొని త్రస్తలింబడియుండఁగాఁ
గని సముద్రము పర్వమప్పుడు గాఢవేగము గాంచురీ
తిని జవంబును జూపసాగెను దీవ్రశక్తి చెలంగఁగన్. ౫ 4326

చ. సరసిజమిత్రభావితతిచందమునం దగి యాయసంబునౌ
పరిఘము నొక్కదానిఁ గొని బాహుబలం బలరార వైచె నా
సురరిపుపైఁ బడన్; గుమతి స్రుక్కుచు దాన విసంజ్ఞుఁడౌచు నా
యరదమునుండి క్రిందఁబడె నాతనిసారథియున్ ధరంబడెన్. ౬ 4327

క. ఘనబలుఁడై నీలాంజన,తనుఁడై తేజస్వియునయి దారుణవీర్యం
బునఁ దగిన జాంబవంతుఁడు, ఘనముగతి నొప్పు భల్లుకవ్యూహంబున్. ౭

ఆ. వదలి వేగ వచ్చి వారని క్రుధచేత, భూధ్రశిఖరమట్లు పొలుచు విశాల
శిలను గై గ్రహించి చేరి మహాపార్శ్వు, నశ్వరథము లణఁగునట్లు వైచె.

క. ఘనబలుఁడు మహాపార్శ్వుం, డని నందు క్షణంబులోన నాత్మజ్ఞానం
బును బొంది యంగదుని నొం,చెను బహుసాయకము లేసి శీఘ్రం బలుకన్.

సీ. ఆసమహాపార్శ్వుఁ డ♦య్యంగదునకు భల్లూకపతిజాంబవంతుని ♦ బాణములను
మూఁడింట నురుఁ దాఁకు♦చును నొప్పఁగాఁ జేసి యాగవాక్షునిఁ బెక్కు♦లమ్ము లేసి
నొప్పించె; నయ్యంగదు ♦ డప్పుడు శిరపీడితాంగు లౌటం గాంచి ♦ యంగదుండు
చాలఁ గ్రోధంబున ♦ సాధ్వసకరమగు పరిఘంబుఁ గైకొనె; ♦ బటుజవంబు
తే. గలుగునావాలికొడుకు మి♦క్కిలియుఁ గోప
మూని యాతనిఁ జంపెడు♦నూహ చెలఁగ
నతఁడు దూరంబునందుంట ♦ నర్కకిరణ
ములువలెం దగు పరిఘంబు ♦ బలముపొంగ. ౧౪ 4331

క. కరముల రెంటిం ద్రిప్పుచు, నురుగతిఁ బైఁబడఁగవైచె; ♦ నురుబలుఁడగు నా
హరివరుఁడు త్రిప్పివైచెఁ గికఁ, బరిఘం బది యతనిఁ దాఁకి ♦ పటురయ మలరన్.

ఆ. అతనిచేతనున్న ♦ యంబకయుతధను,స్సరముఁ దచ్ఛిరస్త్ర ♦ మునునినాద
మడర భూమిఁ బడఁగ ♦ నత్తఱిఁ జేసె; నం,తటఁ బ్రతాపశాలి♦పటుబలుండు.

క. ధీరుఁడునగు నంగదుఁ డపు, డారాక్షసుఁ జేర నరిగి ♦ యతివేగమునన్
భూరితరక్రుధ దానవ,వీరునికుండలవిలాస♦వితతశ్రుతులన్. ౧౬ 4334

క. కని తన్నాలంబునఁ దల,ముననఁ జఱచెను; దీవ్రవేగ♦మునఁ బటుతేజం
బున నొప్పుమహాపార్శ్వుం, డనుపమకోపమున మెఱసి ♦ యాతురపడుచున్.

క. కరమున నొక్కట ఘనతర,పరశ్వథము సంగ్రహించెఁ;♦ బ్రతిదినసం బా
దరమునఁ దైలముపూయుటఁ,గరముసుమహాస్వచ్ఛమగుచుఁ♦గాంతిఁ జెలఁగుచున్.

క. గిరిసారముట్లు దృఢమై, పరఁగ మహాపార్శ్వుఁ డప్డు ♦ పటుకోపమునన్
హరివరుపై వైచెను నా,పరశ్వథము సవ్యబాహు♦ఫలకముఁ దగులన్. ౧౮

ఆ. వాలికొడుకు లాఘ♦వంబున నాదెబ్బ
నట్టె కోప మూని ♦ యపుడు తనకుఁ
దగులకుండునట్లు ♦ తప్పించుకొనియె; నా
యంగదుండు వీరుఁ ♦ డతులబలుఁడు. ౧౯ 4338

క. జనకునిరీతిఁ బరాక్రమ,ఘనుఁడును నై తనరుచుండుఁ ♦ గావున వజ్రం
బును బోలి కఠినమగు ముష్టిని గైకొని యట్టె త్రిప్పి ♦ చెచ్చెఱ దానిన్. ౨౦

ఆ. మర్మవేత్త గాన ♦ మనుజాశనునివక్షమునకు నంతరమున ♦ ఘనకులిశము
వంటి దానఁ బొడిచె, ♦ బవరంబునందందు, నతనిపోటుచేత ♦ నసురగుండె.

క. త్వరగాఁ బగులఁగ నాక,బ్బురుగఁ [illegible] సుప్తుఁడై ధరణిఁ ♦ బొరలెను; బిదపన్
బరిమాకులమై యాకని, వరూథినియుఁ బాఱఁ జొచ్చె ♦ భయముగదురుటన్.

క. అనిని మహాపార్శ్వుఁడు మృతిఁ, గన రావణుఁ డాత్మఁ గ్రోధ♦కలితుండయ్యెన్;
వనచరు లప్పుడు హర్షం,బున బురుజులతోడ ద్వార♦ములతో లంకన్. ౨౪

ఆ. పగులఁ గొట్టునట్లు ♦ పటుసింహనాదముల్, చేసి రయరయల్లు ♦ జిష్ణుతోడ
నంతనమున నార్చు ♦ చందంబునం; దరు,వాత సమరనాథ ♦ వైరి యపుడు.

క. దనుజులు కపులును గావిం,చిన సింహరవంబును విని ♦ చెలఁగెడుకోపం
బున మరల నభిముఖుండై, యనిసేయఁగ నిలిచె ధైర్య ♦ మధికముగాఁగన్.

తొంబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦౦ - వ సర్గము.

రామరావణమహాయుద్ధము.

సీ. అమ్మహాసంగర ♦ మందు మహాబలుండయి వీరుఁడగు విరూ ♦ పాక్షుఁ డవల
నమ్మహోదరుఁడు మ ♦ హాపార్శ్వుఁడును హతులగుటయుఁగని రావ ♦ ణాసురుండు
మిగులఁ గ్రుద్ధుండయి ♦ మించెడు కడఁకతో నరదంబుతోలు మా ♦ యనుచు సార
థిని హెచ్చరించి యి ♦ ట్లనిపల్కె వానితో; నా రాము నతనిస ♦ హజుని బొంది

ఆ. నిహతులైన మంత్రి ♦ నికరముయొక్కయు, ముట్టడింపఁబడిన ♦ యట్టిపురము
యొక్కదుఃఖములను ♦ నుక్కడగించెద;, స్థిరపదంబు నేను ♦ జెందువాఁడ. ౩

సీ. *వైదేహిపుష్పస ♦ త్ఫలమయి సుగ్రీవజాంబవత్కుముదులు ♦ సాధ్వనకర
విక్రమాఢ్యులు గాఁగ ♦ వెలయుమైందద్వివిదాంగద నళసుషే ♦ ణానిలసుత
గంధమాదను లన్య ♦ కపులు ప్రశాఖలు గలదియౌ రామవృ ♦ క్షంబు సుమ్ము
దాని కాధారమై ♦ తనరుశాఖాదుల ఖండించువాఁడ సం ♦ గరమునందు

తే. ననుచు నతిరథవర్యుఁడై ♦ యలఘురావ,ణాసురుఁడు రథవరమున ♦ నఖిలదిశలఁ
బ్రతిరవంబులు పుట్ట జ ♦ వమునఁ బోయె, వైరియగురామచంద్రుని ♦ జేరనంత.

క. ఆనినదమున శైవలి,నీనికరగిరీంద్రవిపిన ♦ నియుతగజకిటి
త్ర్యానాథముఖమృగాన్విత,మై నిఖిలధరాతలంబు ♦ నందెఁ జపలతన్. ౪ 4347

క. దనుజేంద్రుఁ డంత భయదం, బనూనదారుణమునౌచు ♦ నరిమృత్యువునై
తనరెడుతామసనామక,ఘనాస్త్రమును వైవ నద్ది ♦ కాల్చెం గపులన్. ౫

క. నలుఁగడలం బ్రెల్లిరి వా,రలు; బ్రహ్మయుఁ దాని మున్వ ♦ రమయి చెలఁగుదా
నిలలోన్ నిర్మించెను ని,స్తులమగు దానిన్ వహించు ♦ చొప్పు కలుగమిన్. ౬

ఆ. భంగమొంది కపులు ♦ పాఱఁగా ఘోరర
ణంబు గలిగె; నిట్లు ♦ సకలకపులు
తచ్ఛరాళిచేతఁ ♦ దాగు భంగము నొంది
యుండఁ గాంచి రాఘ ♦ వుండు కడఁగి. ౭ 4350

---

* రామవృక్షం తతో హన్మి సీతాపుష్పఫలప్రదమ్, ప్రశాఖా యస్య సుగ్రీవో జాంబవాన్ కుముదో నళః, మైందశ్చ ద్వివిదశ్చైవ-అనిమూ. ఇచ్చట వాస్తవార్థము సుగ్రీవాదులగు ప్రశాఖలఁ బొలియించెదననియు రామవృక్షము ముక్తిఫలప్రదమనియు రావణునిభావమని మహేశ్వరతీర్థులు.

క. అనికిన్ సన్నద్ధుండ,య్యెను; రాక్షససింహుం డంత ♦ నెల్లకపిబలం
బును బాఱందోలి యపజయ,మున నెఱుఁగని రాముఁ గాంచె♦న త్తఱుణమునన్.

క. అనుజుండగు లక్ష్మణుతో, మును దివిని నుపేంద్రుఁ గూడి ♦ మొనయు శచీనా
థునిపోలిక మెఱయుచుఁ బెను,ధనువును గైఁదాల్చి నిఖిల♦దస్యుహరుండై.

తే. అంబరంబును నొఱసెడు♦నట్టు లొప్పి
కమలపత్త్రాయతాక్షుఁడై ♦ కడువిశాల
బాహువులతోడ రాజిల్లు♦వాని నచటఁ
గనియె; నంత మహాతేజ♦మున వెలుఁగుచు. ౧౩-౪ 4353

క. గురుబలుఁడు రాముఁడు సహో,దరుఁడగు లక్ష్మణునిఁగూడి ♦ తత్కపు లటు సం
గరమున భంగము నొందుట,సరగున రావణుఁడు పైకి♦జను దెంచుటయున్.

క. కని చిరకాలమునకు నా,తనితో సంగరము గల్గె ♦ దన కనుహర్షం
బునఁ జాపమధ్యభాగం,బును గరమునఁ బట్టి వేగ♦మునఁ బృథుధనువున్. ౧౫

ఆ. తివిచి యాకఠోర♦రవమున నిలనెల్లఁ, బగులఁ జేయునట్లు ♦ పటుగుణంబు
లాగుచుండె, నష్ట ♦ జాగుసేయక దాన,వాధిపాంబకముల ♦ నర్కకులుఁడు.

క. పెనుగుణమును మ్రోయించుట, ననూనముగఁ గల్గినట్టి ♦ యారవమునకే
దనుజులు కోఁతులు నందఱు,గను మూడసిరి; రాజసుతయు♦గశరపథమునన్. ౧౬

తే. రావణుఁడు నిల్చియుండ ద♦ర్శమునఁ జంద్ర
భాస్కరులచెంతనున్న స్వ♦ర్భానువట్టు
లలరె; లక్ష్మణుఁ డాది నా♦యసురవరుని
బలము తెలియఁగవలెనంచుఁ ♦ దలఁచి వేడ్క. ౧౭ 4358

క. శితశరములతోఁ బోరఁగ, మతిలో నూహించి పెక్కు♦మాఱులు గుణ ము
ద్ధతి లాగి యగ్నిశిఖల, ట్లతిదారుణములగు పెక్కు♦లమ్ములు వైచెన్. ౧౮ 4359

చ. ధనువును బూని లక్ష్మణుఁడు ♦ దారుణశాతశిలీముఖంబు లే
సినతఱి నే సుతేజమును ♦ జెందినరావణుఁ డాకసంబునం
దున మరలించెఁ దీక్ష్ణసుగు ♦ తూపుగమిం బరఁగించి; యాతఁడున్
దనదగుహస్తలాఘవము ♦ తత్సమయంబునఁ జూపుచుం దమిన్. ౧౯ 4360

తే. లక్ష్మణునితీవ్రబాణజా♦లమున నొక్క
శిరము నొకటను మూఁడగు♦సాయకములఁ
ద్రిశిరముల సంబకములఁ బ♦దిం బదింట
నిట్లు ఖండించె నవ్వాని ♦ నేపుమీఱ. ౨౦ 4361

క. అని జయశీలుఁడు రావణుఁ, డనుపమతత్సాయకములు ♦ నన్నింటిని వే
తునుముచుఁ దనునొక్కటి సోఁ,కనియట్టు లొనర్చి యతనిఁ♦గాదనిత్వరతోన్.

క. గిరివలె నిశ్చలుఁడగురఘు,వరుమాఁద్కనఁ బోయె; నిట్లు ♦ భాస్కరకులు మా

గ్రురఁ బోలియుండెడు రాముని, పరిసరమున కేగి క్రోధ♦భారముచేత౯. ౨౧

క. అరుణాక్షుండై భూవర, యిను పై శరవృష్టిఁ గురిసె; ♦ వైరివనుజభీ
కరచాపద్యుతదారుణ, శరధారలు సంఖ్యలేక ♦ చను దెంచంగ౯. ౨౨ 4364

క. కనుఁగొని నిషంగయుగ్మం, బునుండి భల్లములఁ దీసి ♦ పూనికమెఱయం
గను నంతఁ గుపితములు భీ, తిని గల్గఁగఁ జేయునవియుఁ ♦ దీక్ష్ణతరములు౯.

క. ఘనకాంతుల మెఱసెడు నవి, యును బాములఁ బోలియున్న♦యుగ్రశరములు౯
దునిమె౯ భల్లంబులచేఁ, దనశక్తి చెలంగ; భూప♦తల్లజుఁ డంత౯. ౨౪ 4366

క. దనుజోత్తము, రావణుఁ డా, జనపతి; వేవేగ వివిధ♦శాతశరములు౯
గనలుచు మార్కొని నొంచిరి;, జనపతిదనుజాధిపతులు ♦ శౌర్యముపొంగ౯.

సీ. అప్రతిహతులయి ♦ యాశుగవేగముల్ వారించుచుం జిత్ర♦భంగిఁ జాల
పర్యంత మలసటఁ ♦ బడలక సవ్యాపసవ్యమండలములఁ ♦ జతురిమ తగఁ
జరియించుచుం బోరి;♦రిరువురుయముఁ డునాతనిగర్వ మడఁచిన♦దర్పహరుఁడు
వోలె భయంకరు♦లై లక్ష్యశుద్ధుల శరముల వదలుచు ♦ సత్వరముగఁ

తే. దలఁపడుచుఁ బోరుచుండఁగఁ ♦ దదవసరము
నను గనుంగొని భూతాళు♦లును భయంబు
నొందె; వర్షర్తువునను వి♦ద్యుత్ప్రకాశితులఁ
గలిసి ఘనములు క్రమ్మిన ♦ కరణిదోఁప. ౨౬ 4368

క. సురపథమున నానావిధ, శరములు వడి నిండె; నాక♦సంబున బాణో
త్కరములు వ్యాపించుచు నం, తరములు నందందునుంటఁ ♦ దదవసరమున౯.

తే. తగ గవాక్షము లలవరిం♦పఁగఁ జెలఁగెడు
విధమునం జూడఁ దగియుండె; ♦ వేఁడివెలుఁగు
పశ్చిమాశకుఁ జేరంగఁ ♦ బదపడి గురు
జలదములు లేచి నీటిధా♦రలను గురిసి. ౨౮ 4370

చ. ఘనమగునంధకారమును ♦ గల్గఁగఁ జేసినయట్లు వార ల
త్యనుపమవేగవంతము ల♦హార్యము లెంతయు దారుణాకృతుల్
చన ననుకూలమౌ పగిదిఁ ♦ జక్కనిగృధ్రపతత్రిపత్రముల్
గనఁబడుచుంటఁ బక్షములు♦గల్గినవై నిశితాగ్రముల్ తగ౯. ౨౯ 4371

క. తనరుశరంబుల వైచుచు, నని గాఢతమంబున౯ భ♦యంకరముగరీ
తిని గన్పడఁగాఁ జేసిరి;, మనుజాశనమనుజనాథ♦మండను లం తే౯. ౩౦ 4372

క. ఇతరేతరవధకాంక్షులు, మతులం బర్వంగ వృత్ర♦మఘవులు వోలె౯
జతనంబుగఁ బోరాడఁగ, నతిభయదమ చింత్యమగుచు ♦ నయ్యని తనరె౯.

తే. మఱి యనాసాద్యమై యుండె; ♦ మహితచాపు
లఖిలశస్త్రాస్త్రకోవిదు ♦ లఖిలశస్త్ర

విద్వరిష్ఠులుగా వారు ♦ వెలయుచుంట
నని సమానంబుగా నుండి ♦ రంత వారు ౩౭ 4371

సీ. ఏయేపథంబున ♦ నేపున జరియించిరో యాపథమునుండి ♦ యాయపార
జలధులనుండి శ్వ♦సనజవంబునఁ దరంగములు లేచెడుభంగి ♦ కాండపంక్తు
లట్టె పర్వుచునుండె; ♦ నంతట లోకవిద్రావణుం డగునట్టి ♦ రావణుండు
కరమున బాణమో♦క్షణము చేయుచు రాఘవునిలలాటంబునఁ ♦ బూని బాణ

ఆ. పంక్తి గాఁడనేసె; ♦ భయదరావణధను
ర్గళితకువలయాభ♦కాండపంక్తి
యదియు రాముశిరము♦నందు నాటిన నాతఁ
డోందఁడయ్యె వ్యథను ♦ డెంకమందు. ౩౫ 4375

చ. గురుతర తేజముగ్ రిపు♦గుండెలఁ జెండెడు పీఠ్యముగ్ నిరం
తర మతిరాఘవుఁడు ♦ దారుణమై తగు రౌద్రమంత్రముల్
వరుస జపించి యస్త్రమును ♦ బాగుగ రౌద్రము మంత్రఁ జేయుచుగ్
శరములఁ దప్పవంబులను ♦ జాపము లాగుచుఁ గోపయుక్తుఁడై. ౩౬ 4376

క. దనుజాధిపుపై వైచెను, చనియాబాణములు భూరి♦జలదము నా నా
ప్పిన రావణుకవచవరం,బును వైరివిభేద్యమును స♦మూహము గాఁగగ్. ౩౭

ఆ. తాఁకి తద్బలమున ♦ దానవునకు నించు,కంతయేని వ్యథను ♦ నపుడు కల్గఁ
జేయఁజాలవయ్యె; ♦ నాయనఘుఁడు నను,స్త్రాస్త్రనిపుణుఁ డౌట♦నంతఁ బోక.

క. మరలను స్యందనగతుఁ గ,న్సురపతినిం జూచి ఫాల♦మునఁ బరమాస్త్ర
స్ఫురణమునఁ జాలనొప్పెడు:, వరమంత్రముచేతఁ బోల్చు ♦ బాణమువైచెగ్.

క. శరము లవి యస్త్రరూపము, లురుగతి రావణునిశిరము ♦ లుర్విఁ బడఁగ న
త్తరుణమునఁ జేసి యసురే,శ్వరవారితములయి కోప♦భారమువలనగ్. ౩౯

తే. ఊర్పులను బుచ్చుచున్న య♦త్యుగ్రపంచ
శీర్షసర్పము లట్లుగ ♦ క్షితిని జొచ్చె;
రావణుం డట్లు రాఘవా♦స్త్రముఁ జెండి
క్రోధమూర్ఛితుఁడయి మహా♦ఘోరమగుచు. ౪౦ 4381

క. అరిభీకరమయి తగు నా,సురనామాస్త్రమును వైచె ♦ సారిదిగ దానగ్
గరివైరితరక్షుభయం,కరముఖములు గృధ్రకంక♦కాకముఖములుగ్. ౪౧

సీ. శ్యేనాననమ్ములు ♦ చిత్రవంచకముఖములును దోఁడేళ్ల మో♦ములును వివృత
ఫణివక్త్రములు నైదు♦పడగలసర్పము లట్టి యాకృతిగల్గి ♦ యలరుతీవ్ర
శరములుమఱియునే♦కరబాణములు పెక్కు జనియించివెడలెఁ; దేజ♦మున మిగుల
వెలయునారావణుఁ♦డలరుద్రుఁబోలుచు నాగ్రహంబును బూని♦యహివిధమున
నూర్పులు పుచ్చుచు ♦ నురుశస్త్రమహిమమునను ఖరకిటిలప♦నముల శ్వాన

తే. మకరకుక్కుటముఖముల ♦ మఱియు సర్ప
ముఖములను దగుసాయక♦ములను నన్య
శరములను దారుణాస్త్రముల్ ♦ పరఁగువానిఁ
బుట్టఁగాఁ జేసి వైచె రా♦మునిపయిఁ గడు ౪౪। 4383

క. ఆరీతి నాసురాస్త్రము, దారుణగతిఁ జెంతఁజేర ♦ దహనాభుండౌ
శ్రీరాఘవుఁ డుత్సాహము, భూరితరం బొచు వెలయఁ ♦ బూనికమీఱన్.

తే. వైచె నాగ్నేయమను నస్త్ర♦వరము; దాని
మహిమమున నగ్నిదీప్తాస్య♦మిహిరవక్త్ర
చంద్రలపనార్ధచంద్రచం♦చన్ముఖములు
ధూమకేతుముఖంబులు ♦ తోఁచునవియు. ౪౬। 4385

క. తారాగ్రహవక్త్రంబులు, దారుణతీక్ష్ణోల్కలట్లు ♦ తగుముఖములు గం
భీరశటిజ్జిహ్వాగ్రా,కారములును నైన సాయ♦కంబు లితరముల్. ౪౭। 4386

క. జనియించె; నాసురాస్త్రం, బునఁబుట్టిన భయదబాణ♦ములు నటు శ్రీరా
ముని పావకాస్త్రసంగతిఁ, గనినంత సహస్రశకల♦కములయి యందే.

క. విలయము నొందెను; గృత్యం,బులఁ జులకనఁగా నొనర్చు ♦ భూపతి రాముం
డల యాసురాస్త్రమును ని,ష్ఫలముగ నడఁగింపఁ గాంచి ♦ పటురభసమునన్.

ఆ. కామరూపులైన ♦ కపినాథముఖవీరు, లామహాత్ముచుట్టు ♦ నపుడు చేరి
హర్షమునఁ జెలంగి ♦ యార్చిరి; శ్రీరాముఁ, డమ్మహాహవమున♦యందు మిగిలి.

చ. దనుజపతిప్రయుక్తమగు ♦ దారుణబాణము నిష్ఫలంబుగా
నొనరిచి సంతసంబుఁ గనె ♦ నొయ్యన వానరవీరు లందఱున్
మనుజపతిప్రయుక్తమగు ♦ మానితపావకబాణశక్తియుం
గని ముదమొంది యార్చిరి వి♦రామము శత్రుభయంకరంబుగన్. ౫౧ 4390

నూఱవ సర్గము సంపూర్ణము.

---

౧౦౧ - వ సర్గము.

లక్ష్మణ మూర్ఛ

క. అనురేశుఁడు రావణుఁ డ,ట్లనమంబగు నాసురాస్త్ర ♦ మనిఁ బ్రతిహతమై
వెస నడఁగఁ గాంచి ద్విగుణిత, మసారమును నైన క్రోధ ♦ మడరుచునుండెన్.

క. ఇతరాస్త్రమ్మును వైవఁగ, మతిలో నూహించె; నంత ♦ మానితతేజం
బు తగన్ రావణుఁడు మయుని,హితరౌద్రాస్త్రంబు భీతి♦కృత్సారంబున్. ౧।

క. రామునిపై వైవంగాఁ, దా నుది నూహించె; నంతఁ ♦ చాపమునన్
భీషణములు దీప్తములు ను,ద్గాఢమహోల్కలిక నట్లు♦తగునవి యగుచున్. ౨।

ఆ. ముసలశూలగదలు ♦ వెస జనియించెను; బ్రళయకాలపవను♦భంగి వివిధ
దారుణాకృతులయి ♦ తగుకూటపాశము,ద్గరము లశను లోద వెఁ♦గడుజవమున.

చ. సిరి తగఁ గాంతి పెంపెసఁగ ♦ జిత్రమహాస్త్రవిదుత్తముండుగాఁ
బరఁగెడురాఘవుం డపుడు ♦ భాసురమై పటురూప మొంది యు
ర్వరసకలాస్త్రవర్యమయి ♦ వర్ధిలు నొక్క మహాస్త్రమేసి యా
సురరిపుసాయకావళుల ♦ క్షోణిపయిం బడఁజేసె నుద్ధతిన్. ౫ 4395

తే. అద్ది గాంధర్వమనుపేర ♦ నలరు; దాన
నమ్మహాత్ముఁడు రాఘవుఁ ♦ డట్లురౌద్ర
వరశరంబును జెందిన ♦ సురవిరోధి
క్రోధతామ్రాక్షుఁడై రాముఁ ♦ గూల్చ మదిని. ౬ 4396

క. సౌరాస్త్రముఁ బరఁగించెను, భూరిజవుం డతులనూత్న♦బుద్ధియునగునా
వీరునిచాపమునుండి సు, హారాజితచక్రములు బ♦యలు వెడలెఁ దగన్. ౭

క. అనుపమకాంతిఁ జెలంగుచు, నినచంద్రగ్రహములట్లు ♦ లెసఁగు విశిఖపం
క్తి నిఖిలదిక్కుల నిండఁగఁ,గన నినశశిఖేచరములు ♦ క్షమఁ బడురీతిన్. ౮

క. వెలసెను నారాముం డిమ్ముల సేనాముఖమునందుఁ ♦ బొలిచి దనుజును
జ్జ్వలిసాధనముల బాణం,బులచే ఖండించె శౌర్య♦ము గడు మెఱయఁగన్. ౯

చ. దనుజవరుండు రావణుఁడు ♦ తన్మహితాస్త్రముగూడ వ్యర్థమై
చనుటయు రాముమర్మముల♦సంఘమునన్ దశతీవ్రబాణముల్
జొనుపుచు నొంచె; నంత రణ♦శూరుఁడు రాముఁడు వైరిభీతికృ
ద్ధనువునునుండి వెల్వడిన ♦ దారుణబాణనశాభివిద్ధుఁడై. ౧౦ 4400

క. గురుతేజుఁ డొట దానికిఁ, బరికంపింపకయె నిల్చె; ♦ బహురంబులఁ దా
నిరతము జయమందెడు రఘు,వరుఁ డతికోపమున దనుజ♦వరునంగాలిన్. ౧౧

క. పలువిధములైన బాణం,బుల నొప్పించెను; మహీశ♦పుంగవుఁ డిటు ల
ప్పలలాశను నొంచిన తఱి, నిలాధపానుజుఁడు సాధు♦హితకరుఁ డంతన్. ౧౨

క. అరివీరుల నొంచెడు దు,ర్భరబలమున నొప్పియుంట ♦ రయమునఁ గొనియెన్
శరసప్తకమును నంతట,గురుతేజుం డతఁడు మదిని ♦ గుతుకం బలరన్. ౧౩

తే. అధికవేగంబుగల్గిన ♦ యాశరముల
మనుజశీర్షాంకితధ్వజం♦బును దదీయ
మును శకలములుగాఁగఁ గూ♦ల్చెను; మఱియును
గురుబలాఢ్యుఁడు శ్రీమంతుఁ♦డురుతరమతి. ౧౪ 4404

క. ఐనట్టిలక్ష్మణుఁడు తన,మానసమునఁ గ్రొక్రుధను ♦ మండింపుచుఁ బెం
పూనినశరమును నొక్కఁడు, జ్యానాదం బడర వింట ♦ సంధించి తగన్. ౧౫

తే. జ్వలితకుండలమైన రా♦క్షసప రేణ్య,స నధిశిరంబు ఖండించె; ♦ భూరినిశిత
బాణపంచకమున ద్విప♦వరకరాభ,దానవేంద్రధనుస్సు ను♦ద్ధతిని ద్రుంచె. ౧౬

చ. ధను విటుపోవనున్న తఱిఁ ♦ దగ్గయు వేగమువీఱ దాఁటి యా
తనిగురుసైంధవాళి నసి♦తంబగు నభ్రము రీతి శైలమో
యను నటు లంగముల్ తనర ♦ స్యందనవర్యము లాగుచుండు దా
నిని గదచే విభీషణుఁడు ♦ నెట్టన మోఁది వధించె నుగ్రతిన్. ౧౮ 4407

ఆ. వేగవంతుఁడైన ♦ విబుధవైరిమహీశుఁ, డశ్వవిరహితమగు ♦ నమ్మహార
థమ్మునుండి దుమికి ♦ ధరణికిఁ దమ్మునిపయి మహోగ్రహంబు ♦ పర్వ నిలిచె. ౧౯

సీ. అంతమహాశక్తి♦నంతుండు విక్రమ,ధనుఁడునౌ రావణుం ♦ డనుపమాన
మయి వజ్రమట్లు చె♦న్నారుచు నున్నశక్తిని విభీషణునిపై♦యిని బ్రయోగ
మును జేసె; లక్ష్మణుం♦డును విభీషణునిచెంతకు నది రాకముం♦దఱనె దాని
బాణత్రయంబున ♦ భంజించె; నప్పుటిరణమునఁ గపులయా♦రవము లెసఁగెఁ;

తే. కనకమాలాభిలంకృత ♦ మనుపమాన
మైన యాశక్తి ముత్తుని♦యలు నగుచును
విస్ఫులింగము లోకరీతి ♦ వెకల నుల్క
వలె జ్వలించుచు దివినుండి ♦ పడియె ధరణి. ౨౦ 4409

క. తరువాత దానవేంద్రుఁడు, సురుచిరచందనముఖాభి♦శోభిత మగుచున్
బరఁగుచు యమునకు నైనను, దురాసదం బౌచు నొప్పఁ ♦ దోరపుశక్తిన్.

క. చేకొనియె; నద్దినైజ,ప్రాకటతేజమున మిగుల ♦ భాసురమగుచున్
బాకారికులిశమటు తగి, యేకరణిఁ జేరరాని♦దే యయి మిగులన్. ౨౨ 4411

క. దనుజేంద్రుఁడు గిరగిరఁ ద్రి,ప్పిన మండుచు ఘోరరూప♦ప్రదులం బగుచున్
గనుపట్టె; నంతలో రా,ముని తమ్ముఁడు వీరుఁ డార్తి ♦ మునిఁగెడువానిన్. ౨౩

క. దనుజవతంసు విభీషణు,మనమున ననుసంశయుంబు ♦ మైకొన భయముం
గనియున్నవానిఁ గని యా,తని కష్టము పోయి నిల్చె ♦ ధైర్యముపొంగన్.

క. వీరుఁడు లక్ష్మణుఁ డంతట, సారంబగు ధనువు లాగి ♦ శక్తిం గేలన్
సారించుచున్న యారి,క్షోరాజుపయిం బృహత్క♦మాటసువృష్టిన్. ౨౫ 4414

క. కురిసెను; మహాత్ముఁడగు రఘు,వరుతమ్ముం డతనిపైన ♦ బాణవితతులం
బరఁగించుచుండఁగ సహో,దరునిపయిన్ విక్రమంబుఁ ♦ దాఁజూపంగన్. ౨౬

తే. విలులేకుంటచేత వి♦భీషణు నని
నొంచుయత్నంబు మాని ద♦నుజవిభుండు
తనసహోదరుఁ దప్పించి ♦ ధైర్యమూని
నిలిచియున్న లక్ష్మణుఁ జేరి ♦ పలికె నిట్లు. ౨౭ 4416

క. బలముగలవాఁడ ననుకొని, చెలఁగుచు నాతమ్ము నిట్లు ♦ జృంభచ్ఛక్తిం
గలిగినయటు తప్పించితి, పలాశను వీని విడిచి ♦ పటుతరశక్తిన్. ౨౮ 4417

క. దీనిన్ నీపయి వైచెద;, మానక యీశక్తి మున్ను ♦ మహి నెందఱినో

తాను బొలియించి రక్తము,లోనన్ మున్గినది సుమ్ము ♦ లోకనుతంబా. ౨౮

చ. పరిఘము లట్టి నావయిన ♦ బాహువరంబుల వీడి యుద్ది భీ
కరముగ నీదువక్షమును ♦ గ్రన్ననఁ జీలిచి రక్తసిక్తమై
యురుగుచుఁ దావకాసువుల ♦ నాదృతిమైఁ గొని యేగఁ జాలునం
చురవడిఁ బల్కి కోపమున ♦ నుగ్రతనుండయి దానవేంద్రుఁడున్. ౨౯ 4419

క. ఎనిమిదిగంటలతోఁ దగి, ఘననాదమ్ము గలిగి మయ♦కల్పితమాయా
జనితంబయి వైరితతిం, దునుముచు వ్యర్థముగ రాక ♦ ఘోరపుశక్తిన్. ౩౦

క. పరఁగుచు స్వతేజమున భీ,కరముగఁ గ్రాలుచును జెలఁగుఁ ♦ గడువడి దానిన్
గురుజవమున లక్ష్మణుపైఁ, గర ముగ్రుండగుచు వైవ ♦ గాఢరవమునన్. ౩౧

తే. భీమవేగంబునం బొల్చి ♦ వృత్రహరుని,వజ్రమట్లుగ మ్రోఁగుచు ♦ బవరమందు
నున్న లక్ష్మణుపైఁ జనె; ♦ నుగ్రరీతి, వచ్చునాశక్తిఁ గని రఘు♦వరుఁడు మదిని.

క. *నాయనుజునకున్ మంగళ, మీయెడ నౌఁగాక యనుచు ♦ నెసఁగెడు శక్తిన్
వే యడఁగుదాని గూరిచి,నీ బాహానోద్యమంబు ♦ నిష్ఫలముగుతన్. ౩౩ 4423

తే. వ్యర్థమగుదువుగాక నీ♦వనియె నపుడె;
యంత రావణుఁ డుగ్రుఁడై ♦ యహిసమాన
శక్తి దానిని వైవ నా♦శక్తి తీక్ష్ణము
లోన నెవ్వరినైనఁ గా♦ల్చునది యనుచు. ౩౪ 4424

క. మనమున రాముఁడు వ్యర్థము,గను జేయుట నపుడు భయశ♦కలమేని మనం
బున లేక ఘోరుఁడై విల్చిన లక్ష్మణునురమునందుఁ ♦ జేరి మునింగెన్. ౩౫

తే. మిగులజవమున గురుకాంతి ♦ మించుచున్న
యామహాశక్తి ఫణిపతి♦యైన యాది
శేషునాలుకవలెనె వి♦శేషభీతి
కరముగాఁ దేజరిల్లె ల♦క్ష్మణునురమున. ౩౬ 4426

సీ. వడిఁ బడె; నారయు♦వ నిమ్ముఁ గంత రావణుహస్తజవమున ♦ వచ్చి చాల
లోఁతుగాఁ దిగఁబొమ్ము ♦ నాశక్తి ఛేదించి,ధరణిపైఁ బడియెఁ; జెం♦త నె వసించి
యున్న,శ్రీరాఘవుం ♦ డుదారతేజుండు తమ్ముఁ డంతటి యవ♦స్థను గనంగఁ
గని భ్రాతృవాత్సల్య♦మున విషణ్ణుం డయ్యె నాత్మను; నతఁడు బా♦ష్పాకులాక్షుఁ

తే. డయి ముహూర్తము దాను జే♦యుఁదగుపనిని
నెంచి ప్రళయాగ్ని భంగిని ♦ మించి మిగుల
నురువడింపఁగఁ బూనె భూ♦వరుఁడు దుఃఖ
సమయ మిది కాదటంచుఁ దా ♦ స్వాంతమందు. ౩౭ 4427

క. తలపోసి భూమిసుత దాం,గిలుటకుఁ గనసోవగుండు ♦ క్షితిఁ బడుటయు ని

* స్వస్త్యస్తు లక్ష్మణాయేతి మోఘో భవ హతోద్యమా-అనియు.

మ్ములఁ జూచుటఁ బట్టియు మిక్కిలి యుత్సాహముమీఱ నుదిరి ♦ గెరలుచు నప్పుడే.

క. దనుజుని వధించుయత్నం,బున నే దేవి ♦ కాలకమున ♦ ముగ యుద్ధమునుచే
సెను; నట్లన రాముండా,యన మొన శక్తిప్రభిన్ను ♦ డై పోవరుఁడుగా. ౮౦

తే. రక్తసిక్తాంగుఁడగుచు స ♦ ప్తయుత శైల
మట్లు లక్ష్మణుఁ డుండంగ ♦ నచటఁ గాంచె;
నాకపిశ్రేష్ఠు లెల్ల బ ♦ లాఢ్యుఁడైన
దనుజనాథప్రహితశక్తి ♦ దానిఁ బూన్కి. ౮౧ 4430

క. ఉరముననుండి ప్రయత్నము, పరమంబుగఁ జేసి విఱుచు ♦ బలము కలుగమిన్
విరహితఫలులై యంతటఁ, గరలాఘవ మొప్ప దనుజ ♦ కాంతుఁ డలుకతోన్.

క. శరములు వైచి కలంచుట, నురుశక్తిని విఱువఁజాల ♦ కుండిరి; మఱియున్
వరశక్తి యద్ది లక్ష్మణు, నురమున్ భేదించి చొచ్చె ♦ నుర్వీస్థలిలోన్. ౮౩

సీ. బలవంతుఁ డారాముఁ ♦ డలఘుసంగరముననందుఁ గ్రుద్ధుండయి ♦ యతిభయంక
రమగు నాశక్తిఁ గ ♦ రంబులచేఁ బట్టిలాగి వేవిఱిచె; ని ♦ లాధవుండు
దాని లాగుచునుండు ♦ తఱి మహాబలవంతుఁడగు రావణుండు స ♦ ర్వావయవము
లందు నాటెను సాయ ♦ కావళిమర్మముల్ భేదించుదాని; నా ♦ పెనుశరముల

తే. సరకుసేయక రాముఁడు ♦ సహజుఁ గౌఁగి
లించుకొని సూర్యతనయు గా ♦ లికొడుకును ని
తరహరీంద్రులఁ గాంచి నా ♦ తమ్ము నితని
జుట్టుకొని కపివరులార! ♦ పట్టువలను. ౮౪ 4433

క. పరిరక్షించుచు నుండుఁడు;, చిరకాలమునుండి వృష్టిఁ ♦ జిత్తమునందుం
గరముం గోరెడుచాతక,వరపక్షికి ఘర్మము చన ♦ వారిధరంబుల్. ౮౫

చ. కనఁబడినట్లు నేను జిర ♦ కాలముగా మదిఁ గోరుచుండఁగా
వున నిట నాకువిక్రమముఁ ♦ బొల్పుగఁ జూపఁగఁ గాలమబ్బె ని
య్యని నికఁ బాపనిశ్చయుని ♦ నాశరపఙ్క్తిని వీనిఁ జంపనా;
వనచరులార! మీయెదుటఁ ♦ బల్కెద సత్యముగాఁ బ్రతిజ్ఞనున్. ౮౬ 4435

* తే. ఈక్షణముననె మీరెల్ల ♦ నీజగమున
రావణాసురుఁడో లేక ♦ రాఘవుండో
యుండకుండుటఁ గనఁగల; ♦ రుర్విని గావు
రుండ రిఁక మీఁద నని యెఱుఁ ♦ గుండు మదుల. ౮౭ 4436

సీ. రాజ్యనాశము మహా ♦ రణ్యవాసంబును దండకావనపరి ♦ ధావనంబు
సీతయన్యులచేత ♦ స్పృశియింపఁబడుటయుఁ గ్రూరరాసురులకుఁ జ ♦ క్కుటయుఁబంప

* అరానణ మరామం వా జగద్ద్రక్ష్యథ వానరాః-అనిమా.

పరిసరంబున నున్న ♦ గుహసంబులయందు నుగ్రతరదుఃఖాళి ♦ నొందుటయును
నరకంబువలె ఘోర♦సర్గమైన ప్రాణులన్ముఖనిపతసంబున♦యనఁ గలిగిన
తే. యట్టి క్లేశము సర్వభూ♦యునిని గావఁ,బూని వధించి త్యజించెద; ♦ వినుఁ డిపనికిఁ
గాను నేనంగరంబునఁ ♦ గపివతంబు, వాలిని వధించి సుగ్రీవుఁ ♦ బతిగఁ జేసి.

క. ఈనిఖిలకపిబలంబుల, నేనిచటికిఁ దెచ్చితినొ మ♦హావ్యగ్రకినిగా
నీనీరనిధికి సేతువు, జానుగ బంధించి దాఁటి ♦ సత్వర మిటకుఁ. ౫౨
తే. అరుగుదెంచినవాఁడనో ♦ యట్టిపాపి
దానవుం డిప్డు నాదునే♦త్రపథమందుఁ
బడియె; విషదృష్టిగలమహా♦ఫణులదృష్టి
ప్రాణి హరియించునట్లు నా♦బారిఁ దగిలె. ౫౩ 4439
క. దనుజుం డీతఁడు ప్రాణము,లను దాలిచి యుండ లేఁ డి♦లాస్థలి నింకన్
వినుఁ డిదె దుర్ధర్షమహా,వనచరులారా! గిరీంద్ర♦పరశిఖరములన్. ౫౪
ఆ. కూరుచుండి నుంత ♦ కొలఁతలే కిట నాకు
రావణునకుఁ గలుగఁ ♦ బోవు యుద్ధ
మును గనుంగొనుండు; ♦ మునివరుల్ గంధర్వ
లఖలచారణులు మ♦హాహవమున. ౫౮ 4141

*సీ. ఈజగత్త్రయమున♦నెసఁగువారందఱు, రాము రామత్వంబు ♦ గాను మలరఁ
గనుఁగొంద్రు,గాక; లో♦కములందుఁగల చరాచరములు దేవతా♦సముదయమ్ము
లొకటిగాఁ జేరి యీ♦యుద్ధము సాగిన పద్ధతి నీభూమి ♦ పరిథవిల్లి
నంతపర్యంతమ♦హరహంబు జగమునఁ జెప్పుకొనంగను ♦ జేయఁ జాలు
తే. నట్టికృత్యము నేనె యీ♦యదనునందు
జేయువాఁడ; నటంచని ♦ క్షితివిభుండు
త ప్తకాంచనభూషిత♦దారుణాంబ
కముల నుసమాహితుండయి ♦ కర్బ్రరేశు. ౫౯ 4442

క. తలపడి నొప్పించెను; ఘన,ములు జలధారలను మిగుల ♦ భూమి గురియున
ట్టులు రావణుండు రాముని, దలపడి దీప్తాంబకసము♦దాయము లొకటన్.
తే. మునలముఖములఁ బరఁగించె; ♦ వెన మహీశ
దానవేశ్వరు లొకరియీఁ♦ద నొక రేఁచి
వైచుబాణంబు లొండొంటి ♦ వరుసఁ గొట్టు
కొనఁగలుగు ధ్వనితుములమై ♦ తనరె నపుడు. ౬౦ 4141
క. కనఁగఁ బ్రదీప్తాగ్రములై, తనరెడు వారలపృషత్క♦తతియొక్కటిచే
త నొకటి భిన్నంబై యు,ర్వని నింగినుండి పడియె ♦ వివిధవిధములన్. ౬౧

* అద్య రామస్య రామత్వం పశ్యంతు మమ సంయుగే-అనియు.

క. ఇరువుర జ్యావల్లీస్వన, ముగ్రతరమై భూతతతుల ♦ గ్రాఁగి భయమంబై
యురుదిది యునఁ దగి యుండెను;, గురుకాంతుల మెఱయుచున్న ♦ కోదండంబుల్.

చ. కరమునఁ దాల్చి యాంధరణి ♦ కాంతుఁడు రాముఁ డుదారచిత్తుఁడై
శరతతివృష్టి సాంద్రముగఁ ♦ జక్కనిలక్ష్యము నూని పర్వఁ జే
య రయమునన్ సురారిపతి ♦ యట్లని రాఘవపీడితాంగుఁడై
పరుగిడె వాయుసంహతిని ♦ బాఱెడు మేఘమురీతి భీతుఁడై. ౬౩ 4447

నూటయొకటవ సర్గము సంపూర్ణము.

---

౧౦౨ - వ సర్గము.

లక్ష్మణుఁడు మూర్ఛనుండి తెప్పిఱిల్లుట.

క. బలయుతుఁడగు రావణుఁ డుజ్జ్వలశక్తిని వైవ దాన ♦ సాంద్రరుధిరధా
రలఁ దోఁగి శూరుఁడై దోర్బలలలితుఁడు లక్ష్మణుండు ♦ పడియుంట నిలన్.

క. కని రాముఁడు దుర్మతియగు, దనుజేంద్రునితోడ బెట్టి ♦ దంబుగ యుద్ధం
బును చేసి శరవిమోచనమును జేయుచునే సుషేణు ♦ మ్రోలఁ గని పల్కెన్. ౨

తే. పలికె నిట్లని: యీవీరుఁ ♦ డలఘుచిత్తుఁ, డసురనాయకుబలిమిచే ♦ నవనిఁ ద్రెళ్లి
యురగమట్టులు పొరలాడు ♦ చున్నవాఁడు, వగలు నాకభివృద్ధియౌ ♦ భంగి నిచట.

క. ఇతఁడన నసువులకంటెను, హితుఁడగు నా కిట్టిశూరుఁ ♦ డిట రక్తపరి
ప్లుతుఁడయి యుంటను గనినా, మతి వ్యాకులమయ్యె నిఁకస ♦ మర మొనరింపన్.

ఆ. కలుగు నెట్లు శక్తి? ♦ కలహంబులన్ శ్లాఘ్య
వర్తనుఁడయి సచ్ఛు ♦ భగుణాఢ్యు
డాప్తుఁడైన నాస ♦ హజుఁ డితఁడు మృతిని
గనునయే నసువులు ♦ తనువునందు. ౭ 4452

క. నిలిచిన ఫలమే మిఁక? సుఖములు నాకేటికి?; రణాగ్ర ♦ మున దుర్మతియున్
ఖలుఁడగు రావణుచేఁ గడు, బలయుతుఁడగు నితఁడు నేను ♦ బరిపీడింపన్.

సీ. హతుఁడగుటం జూచి ♦ యతులమాయావిక్రమము సిగ్గుపడిన చం ♦ దమున నున్న
యది, శరాసనమును ♦ హస్తమునన్ సిల్వకట్టి జాఱుచున్న; ♦ దంబకములు
సారహీనములైన, ♦ వారితిఁ గన్నులు బాష్పములం దోఁగి ♦ బడలుచున్న
వంతియె గాక స్వ ♦ ప్నావస్థయందు సంచారము చేయంగ ♦ జనులయంఘ్రి

తే. లక్టి వెన్కకు నీడ్చెడు ♦ నట్లు నాక, నయనములు పడిపోయెడు ♦ భంగి నున్న
దధికముగఁ జింత పెరుఁగుచు ♦ న్నది పరుషము, గాఁగ నసువులపై నాశ ♦ కదలిపోయె.

క. అని తనకు బహిఃప్రాణంబును బ్రియసోదరుఁడు నగుచుఁ ♦ బొలుచు సుమిత్రా
తనయుఁడు మర్మస్థలముల, ఘనశరములు నాట నార్తిఁ ♦ గలవల పడుచున్.

తే. ఊర్పులను బుచ్చుచుండంగ ♦ నున్నతమునఁ
గాంచి దుఃఖాబ్ధిమగ్నుఁడై ♦ చంచలించె;
నట్టులు విషాదమును బొంది ♦ వ్యాకులేంద్రి
యుఁడయి విలపించె రాఘవుం ♦ డొప్పుదప్పి ౮౹ 4456

చ. అనుజుఁడు లక్ష్మణుం డితఁడ ♦ హార్యబలాఢ్యుఁడయియున్ మహాసురుం
డని వధియింపఁ బాంసుపటలాంతరమందుఁ బరుండియుండఁగాఁ
గనుఁగొనుచున్నవాఁడ గద ♦ గాన నికన్ సమరంబుచేత నే
పనిగల దీయనుప్రతతి ♦ భార్యయునుండియు నేమి లాభమా. ౧౦౹ 4457

చ. అనిమొన లక్ష్మణుండు హతుఁ ♦ డై పడియుండఁగ రాజ్యముండినన్
గను ఫలమేమి? ప్రాణములు ♦ గల్గిన నేమి? రణంబొనర్చి యే
పని నొనరింతుఁ? జాలు నిఁక ♦ బాహుబలంబును; *దేశదేశమం
దును మదిఁ గోరఁ జిక్కుదురు ♦ తోయరుహాస్యలు భార్య లెందఱో. ౧౧౹

క. దొరకుదురు బాంధవులు సో,దరుఁడగు సౌమ్యుండు దొరకు ♦ ధరణీరాజ్యం
బరసినఁ గనఁబడఁ డెందును?, దురమునఁ బడె గాదె యిట్టి ♦ తోఁబుట్టు విటన్.

చ. అనివిలపించుచున్ బ్రబల ♦ మై తగుదుఃఖముచేత నంగముల్
పెనుగతి విహ్వలింపఁ గృప ♦ పెంపెసలారఁగఁ జేయునట్లు మే
దిని బొరలాడుచున్ దనము ♦ దింగల ధీరత పోవ నూర్పులిం
తనివచియింపరానియటు ♦ లార్తిని బల్కుచుఁ బుచ్చుచున్ వగన్. ౧౩౹ 4460

క. ధరఁ బొరలాడెడు శ్రీరఘు,వరునిం గని వీరుఁడగుచు ♦ భాసిల్లెడునా
హరివరుఁడు సుషేణుం డా,దరమున నూఱడిలఁ బల్కె ♦ తా నిట్లనియెన్.

తే. లక్ష్మివర్ధనుఁడైన యీ ♦ లక్ష్మణుండు
కాలగతి నొందలేదు దీ ♦ ర్ఘపృథుబాహు
విలసితా! యేల? యనినచో ♦ వికృతముగను
దగ విషణ్ణముగను లేది ♦ తనిముఖంబు ౧౫ 4462

తే. కాంతి యింతయుఁ దఱుగదు ♦ గన ముఖమిది
సుప్రభంబయి తనరుచు ♦ సుప్రసన్న
మగుచు నలరారుచున్నది ♦ హస్తతలము
లరుణపద్మములవలెనే ♦ యలరెడుఁ జూము. ౧౬ 4463

క. కనుయుగము సుప్రసన్నము, గను జూపట్టెడి; మహీశ ♦ గతజీవితులౌ
మనుజుల కెటుతగు రూపము, గనఁబడ దాయుస్సువద్ధిఁ ♦ గాఁ గలవారే.

* దేశే దేశే కళత్రాణి దేశే దేశే చ బాంధవాః, తం తు దేశం న పశ్యామి యత్ర భ్రాతా సహోదరః-అనిమూ.

క. కనఁబడుదు రిట్టిరూపం,బున; లక్ష్మీవర్ధనుఁడయి ♦ పొలుచునితఁడు చా
వును బొందలేదు వీరా!, తనపగతురఁ జంపఁగలయి♦తఁడు ప్రాణయుతిన్.

తే. బ్రదికియున్నాఁడు దుఃఖింప♦వలదు వీర!
యితఁడు స్మృతిదప్పి తనువు నే♦యిలను వైచి
యున్న హృదయంబు పలుమాఱు ♦ నొగి నెగురుచు
నున్న నటుగాన జీవంబు ♦ లున్న వనుచు. ౧౯ 4466

క. తెలియుచునున్నది; యని యిటు,పలికి సుషేణుండువాక్య♦పటుతనెఱుఁగుటన్
సులలితహనువులు గల్గిన, యలహనుమను బ్రోత్సహించు ♦ చనియెనిటువలెన్.

సీ. ఇటనుండి సౌమ్య! నీ♦వేగి శీఘ్రంబుగ మును జాంబవంతుఁడు♦గనుఁగొనునటు
తెలిపినయట్టి గు♦ర్తులుగల్గి శుభమగు నోషధిగిరి కేగి ♦ యుత్తరాద్రి
యామ్యశృంగంబున ♦ నగపడుచున్ శల్యములు లేకయుండఁ జే♦యులలితతను
కలితమైన విశల్య♦కరణిని భద్రము లిచ్చుదానిని మఱి ♦ యింతెకాక
రాజిల్లు సానువ♦ర్ణకరణి సంజీవకరణిని సంధాన♦కరణి వీని

తే. వీరుఁడౌ లక్ష్మణునిని జీ♦వింపఁజేయు,పనికిఁ ద్వరితముగాఁ దెమ్ము ♦ పరతవిహర!
వానిచేత మహాత్ముఁడై ♦ భూనుతుఁడగు, నితని జీవింపఁజేసెద ♦ నేను గడఁక.

క. అనుచు సుషేణుఁడు పల్కిన, విని శ్రీమంతుండు హనుమ ♦ వేగ తదద్రిం
గనఁబోయి తదోషధి చ,క్కనియాకృతి తెలియరామిఁ ♦ గడుఁ జింతిల్లెన్.

క. గురుతేజున కాహనుమకు, ధరశృంగము దీని నే ని♦తాంతప్రౌఢిం
బరఁగుచుఁ గొనిపోయెద భూ,వరుతమ్మున కమితసుఖము ♦ వర్ధిలఁ జేయన్.

సీ. శక్తిగల్గిన యావి♦శల్యకరణి మదీయాంశిగకరణసమ్ము♦దాదిచిహ్న
ములఁబట్టి తర్కింపఁ♦గల దిందెయనితోఁచుచున్నదిక్కెసుషేణుఁ♦డొగివచించెఁ
గాన నీశిఖరమే ♦ గావలయును నది; యది నాకుఁ దెలియలే ♦ దని మహోష
ధిని దీసికొనకయే ♦ వనచరపుంగవు నడుగుటకై పోవ ♦ నంతలోన

తే. సమయమేగును గాన లక్ష్మణునకేమొ
హానిగల్గును బౌరుష♦హీనుఁ డనుచు
నను వచింతు రటన్నఁ జ♦క్కనిమతి యొకఁ
డుద్భవించెను; నంతట ♦ నుగ్రబలుఁడు. ౨౪ 4471

చ. తనమది నిట్టు లెంచి కపి♦శల్లజుఁ డెంతయు వేగ మొప్పఁగాఁ
జని యలపర్వతోత్తమము ♦ సన్నిధిఁ జేరి తదీయశృంగముల్
గనుఁగొని మూఁడునాళ్లు వడిఁ♦గాఁ గదలించి ప్రఫుల్లవృక్షరా
జనిచయయుక్తమా శిఖర♦సత్తమముం బెకలించి పూన్కితోన్. ౨౯ 4472

తరల. కరములం బయికెత్తె నంతట ♦ గాఢవిక్రమ మొప్ప నం
బరపథంబుననుండి యాహరి♦పర్యుఁ డున్నతశక్తిఁ బు

ష్కరసుపూర్ణవినీలభీకర♦సాంద్రవారిదమట్టు లా
ధరమహాశిఖరంబుఁ గైకొని ♦ తాను వచ్చె రయంబునన్. ౩౦౫ 4473

చ. హనుమయు నట్లు వేగమున ♦ నాగిరిశృంగము రామునొద్దకుం
గొని చని యావహాశిశ్వ్యకుల♦కూటమునంతరమందు డించి యొ
క్కనిమున మూరకుండి కపి♦కాంతు సుషేణుని గాంచి పల్కె ని
ట్లని; హరిపుంగవా! యచట ♦ నాలతచిహ్నము నే నెఱుంగమిన్. ౩౧౫

క. గిరిదక్షిణశిఖరంబును, బరికించియె దీని నిటకు ♦ వడిఁ దెచ్చితివం
చురువినయంబునఁ బల్కెడు, మరుదాత్మజు హనుమ నతని ♦ మంజులభణితిన్.

క. కొనియాడి యాసుషేణుఁడు, చని శృంగము నెక్కి వెదకి ♦ చయ్యన దానిం
గని పెకలించి గ్రహించెను;, ననిమొనఁ గలవనచరేంద్రు ♦ లాశ్చర్యపడన్.

క. సురలకునైన నొనర్పను, దరంబుగా నట్టి పవన♦తనయుపనికి న
చ్చెరువొంది; రంత నవ్వా,నరవరుఁడు సుషేణుఁ డద్రి♦నాథశిఖరమున్. ౩౨

క. పరికించి తదోషధినిం, ద్వరఁగా గ్రహియించి నలిపి ♦ వర తేజుండై
పరఁగెడు లక్ష్మణునాసాం,తరమునఁ బిండెను; మహాద్భు♦తంబుగ నంతన్. ౩౨౫

సీ. పరవీరహంతయై ♦ పరసుశల్యవ్రజయుక్తుండౌ లక్ష్మణుం ♦ డుజ్జ్వలౌష
ధిని దాని మూర్కొని ♦ తీవ్రశల్యంబులు వదలుట విరుజుండై ♦ వసుధనుండి
చివ్వున లేచె; నా♦క్షితినుండి లేచినయాలక్ష్మణుం గాంచి ♦ యఖిలకపులు
బాగుబాగని కపి♦వర్యు సుషేణునిఁ బూజించి; రరివీర♦పూగహరుఁడు

తే. రాముఁ డంతట లక్ష్మణు ♦ రమ్మురమ్ము
త్వరగ నని పిల్చి వడిఁ గౌఁగి♦బాష్పములను
గనులు నిండఁగ స్నేహంబు♦నను సహజుని
గాఁగిలించుకొనెన్ గపి♦కాంతు లలర. ౩౩౫ 4479

క. కరములను బట్టుకొని సో,దర! వీరా! నీవు పంచ♦తను బొందియు ని
త్తరుణమున నాదుభాగ్య,స్ఫురణమునన్ మరల బ్రదుకు♦చొప్పు గలిగెఁ జూ!.

క. కనుఁగొంటి నిన్నుఁ బ్రీతిగ, విను నీవే మృతిని గనినఁ ♦ బృథ్వీసుతతో
డను వసువులతో నేపని,యును నాకిఁక లేదు విజయ ♦ మొందఁగ నేమా?. ౪౦౫

క. అనియిట్లు మహాత్ముండగు,తనయన్న వచించుచుండఁ ♦ దడఁబడునుడులన్
వినిపించె ఖిన్నుఁడై రా,మునితమ్ముం డన్నకిట్లు; ♦ భూమీశవరా!. ౪౧౫ 4482

క. అవితథవిక్రముఁడవు నీ,వు విభీషణుతోడ దనుజ♦భూపతి ననిలో
జవమునఁ జంపి యొసంగెద, సువితతమగురాజ్యమనుచు ♦ శుభతరభణితిన్.

క. వినఁ బ్రతిన చేసి తరుణం,బున నిప్పుడు బలములేక ♦ పొరలాడెదు న
ల్పునియట్టు లివ్విధంబున, ననువగునే చెప్ప? విరహి♦తాఘా! జగతిన్. ౪౨౫

తే. సజ్జనులు వ్యర్థమైనట్టి ♦ శపథమెపుడు, చేయరుగదా? ప్రతిజ్ఞను ♦ జేసి దానిఁ

చక్క నెఱవేర్చులే గదా? ♦ శౌర్యలక్షణము; మహాత్మా! మదర్థమై ♦ న నగచేత.

క. జనకజయందును విజయం, బునయందు నుపేక్ష నిట్లు ♦ పొందుట యిఁకఁ జా
లును రావణుఁ జంపి ప్రతిజ్ఞను దీర్పుము; దంష్ట్రిలెల్ల ♦ సాధ్వస మొనఁగన్.

తే. అఱచుచున్న పంచాస్యము ♦ నంతికమునఁ
దగిలినట్టి మహాద్విర ♦ దంబురీతి
నీశరపథంబునం బడి ♦ నిర్గతాసు
వితతిగాకుండ బ్రదుకునే ♦ విమతుఁడైన. ౮౫ 4487

చ. ఖరకరుఁ డాత్మకృత్యముఁ ద ♦ గంగ నొనర్చి ప్రశాంతి నొందఁగా
వరుణదిశం జెలంగు గిరి ♦ పర్వముఁ జేరెడు నంతలోన నీ
సురరిపు నీదురాత్ముఁ గడ ♦ తేరఁగ తనిఱాఱ వధించు టొప్పు నే
వరుసగనైన నంచు మది ♦ వాంఛను నేఁ గనువాఁడ నో ప్రభూ!. ౮౬ 4488

చ. దనుజమహేంద్రుఁ జంపుటకుఁ ♦ దథ్యముగా మదిఁ గోరుదేని నీ
వొనరిచినట్టి యీప్రతిన ♦ నొప్పుగఁ దీర్పదలంతువేని నా
జనకజయందు నమ్మదము ♦ చక్కఁగ నీకును గల్గునేనిఁ జ
య్యనను మదుక్తి చేయఁదగు ♦ నంచు వచింపఁగ నాదరంబునన్. ౮౭ 4489

నూటరెండవ సర్గము సంపూర్ణము.

---

౧౦౩ - వ సర్గము.

రామరావణులు మహాహవ మొనరించుట.

క. పరవీరఘ్నుండగు రఘువరుఁ డాలక్ష్మణుని సాధు ♦ వాక్యమ్ముల ని
ర్భరశక్తిమీఱునట్లుగ, శరాసనము నెక్కుపెట్టి ♦ శరములఁ గినుకన్. ౧ 4490

క. సేనాముఖమునఁ బూనిక, దానవనాయకునిమీఁదఁ ♦ దా వైచెను; నా
మానవభక్షకనేత యొ, కానొకయరదంబు నెక్కి ♦ కాకుత్స్థునిపై. ౨ 4491

తే. భాస్కరునిపైని రాహువు ♦ పౌరుషమున
నడరురీతిగఁ బోయె; న ♦ ట్లసురనేత
యరదముననుండి నీరద ♦ మంబుధార
లను గురియురీతి వజ్రోప ♦ మాంబకములు. 3 4492

క. ఘోరంబుగఁ గురియించెను;, శ్రీరాముఁడు రణమునందుఁ ♦ జేరి యవహితుం
డై రావణుపై వైచెను, దారుణశుచితుల్యకనక ♦ దామాంబకముల్. ౪ 4493

క. ధరరాముఁడు నిలుచుండియు, నరదముపై దానవేంద్రుఁ ♦ డలరియు నిటు సం
గర మొనరించుట సమ మొ, వ్వగనను గా దనుచు దేవ ♦ వరగంధర్వుల్. ౫

తే. దానవులు పల్కఁ; రంత నెం ♦ తయు ముదమున
సిరులఁ జెలువొందు దేవతా ♦ వరురథంబు

నింద్రునానతి మాతలి ♦ హితము మెఱయ
నెక్కి దిగి వచ్చె దివినుండి ♦ యక్కజముగ. ౬ 4495

సీ. కనకచిత్రాంగమై ♦ కమనీయకింకిణీశతభూషితంబయి ♦ చారుతరము
గాఁ దగి బాలభా♦స్కరురీతి నొప్పుచు వైడూర్యకూబర♦వర్ణ్య మగుచుఁ
గాంచనాభరణసం♦కలితంబులై శ్వేతచామరాన్వితములై ♦ సరసిజాత
సఖువలె మెఱయుచుఁ ♦ జక్కనివయి యాకుపచ్చనిరంగున ♦ భాసిలి తగి

తే. కనకమయహారముల నొప్పు ♦ కమ్రతురగ
ములు చెలంగుచు లాగ సు♦జ్జ్వలసువర్ణ
దండలలితధ్వజంబయి ♦ తనరుచుండె;
నంత నింద్రునిసారథి ♦ యరద మెక్కి. ౭ 4496

క. మునికోలం గొని యరదం,బునఁ జెలఁగుచుఁ బలికె రామ♦మూర్తిం గని భ
క్తిని బ్రాంజలియై రామా!, ఘనబల! శ్రీలలిత! శత్రు♦గణభీతికరా!. ౧౦౪

తే. నీకు విజయంబు చేకూరఁ ♦ బాకవైరి
యీరథముఁ బంపె మఱియు నీ♦యింద్రచాప
మగ్నిసన్నిభకవచ మీ♦యుదయ సూర్య
సదృశశరములు విమలని♦శాతశక్తి. ౧౨ 4498

క. శతముఖుఁడు నీకు నొసఁగెన్, జతనంబుగ దీని నెల్ల ♦ క్ష్మాపాలవరా!
శతమఖుఁడు మున్ను స్యందన, మతులితగతి దీని నెక్కి ♦ యద్భుతరీతిన్.

తే. నేను సారథినై యుండ ♦ నిఖిలదనుజు,లను వధించెను నారీతి♦గను మహాత్మ!
నేనె సారథినై యుండ ♦ నెమ్మి నిప్పు, డీయరద మెక్కి రావణు ♦ నితనిఁ జంపు.

చ. అని యిటు పల్కు మాతలిని ♦ నాదృతమై గనియుండ నారథం
బునకుఁ బ్రదక్షిణంబుగను ♦ బోయి నమస్కృతి సల్పి దేహకాం
తిని శశికాంతిచే వలెనె ♦ తెల్లముగా జగముల్ వెలుంగఁగా
మన మలరంగ నెక్కి నృప♦ముండనుఁ డంతట దానవేంద్రుఁడున్. ౧౮ 4501

మ. గురుబాహుండగు రాముఁడున్ రణముఁ గో♦రుక్కు మీఱఁ జేయంగ సం
గర మప్పట్టున రోమహర్షణముగాఁ♦గం దొమ్మిగాఁ జెల్లె; భూ
వరుఁ డారాముఁడు భాసురాస్త్రముల స♦ర్వస్వంబుఁ దా నెమ్మదిన్
గరమూహింపఁగఁ జాలువాఁడగుటచేఁ ♦ గ్రవ్యాదనాథుం డనిన్. ౧౯౫

క. తనపై వైచినగాంధ,ర్వనామకాస్త్రమును దాన ♦ వారించెను జ
క్కని దైవాస్త్రము నయ్యు,స్త్రనిశాతాగ్రమునఁ జెండెఁ ♦ దా లఘులీలన్.

తే. రాక్షసేశ్వరుఁడైన యా ♦ రావణుండు
పరమకోపంబుసన్ మహా♦భయదమైన
రాక్షసాస్త్రము వైచె మ♦హాబల స్ఫురుపయిఁ;
గనకభూషితతద్బాణ♦గణము లవుడు. ౧౭ 4504

క. దనుజేంద్రధనుర్ముక్తిని, గని గురువిషసర్పములయి ♦ కడువడి నారా
మునిమీఁదికిఁ బాఱెను దర్షనఃపుజగము లానసములు ♦ గడుమండంగన్.

సీ. వివృతాననంబులై ♦ వెస జ్వలద్ధూత్రవహాకణములు గ్రక్కుచుఁ ♦ గడుభయాన
కములయి రాముపైఁ ♦ గవిసెను వాసుకి సన్నిభసర్పముల్ ♦ జ్వలవనూన
భోగముల్ గురువిష♦పుంజంబులునను నగు నాభుజంగంబులు ♦ నఖిలదిశల
విదిశల వ్యాపించెఁ ♦ వే మీఁది కేతెంచు నమ్మహాభుజగవ♦ర్యముల రాముఁ
తే. డట్టి కనుఁగొని యనిలోన ♦ నద్భుతంబు
గనఁబడన్ ఘోరసాధ్వస♦కరమహాప్ర
భావమా గారుడాస్త్రంబు ♦ వైచె నద్ది
కనకపుంఖంబులై యగ్ని♦కాంతు లలర. ౨౧ 4506

క. నరపతి ధనువును విడుచుచు, నురవడి బహుశరము లగుచు ♦ నురుఫణిరిపులై
సురపథమున హాటకమయ,గరుడపతత్త్రులయి స్వేచ్ఛ♦గాఁ జరియించెన్. ౨౨

క. గరుడాకారంబులు కా,మరూపములు నైన నృపతి♦నుండను శరముల్
గురుజవములొాచు సర్పో,త్కరములుగా నొప్పు దనుజ♦కాండవితతులన్. ౨౩

క. త్వరలోనె రూపుమాపెను;, సురవైరివిభుండు తనదు ♦ సునిశితశర మ
వ్వరుసం బ్రతిహతమగుటం, బరికించుచుఁ గ్రుద్ధుఁడగుచు ♦ భయదశరతతిన్.

క. పెనువర్షమట్లు కురిసెను;, ఘనకార్యం బేని చుల్కఁ♦గాఁ జేసెడు రా
ముని నంత శరసహస్రం,బున రాక్షసవిభుఁడు నొంచి ♦ పూనిక మెఱయన్.

క. శరవితతి మాతలిని న,వ్వరుస నొప్పించెఁ మఱియు ♦ వాసవునిమహా
త్తరతథ కేతనపటమును, సరిగా లక్షించి యొక్క♦సాయక మేసెన్. ౨౬

ఆ. ఇట్లు సాయకమ్ము ♦ నేసి దానిం జెండి, స్యందనమున కంగ♦మైన కేతు
దండవరమునుండి ♦ తపనీయమయ మగు, ధ్వజము రథము నడుమఁ♦బడఁగఁ జేసి.

క. *శరజాలంబున నింద్రుని, తురగంబుల నొవ్వనేసె; ♦ దుర్మతియగు నా
సురవైరిమహాకార్యము, సురగంధర్వులును మఱియు ♦ శుభచారణులున్.

క. దానవులును గని ఖేదముఁ, బూనిరి; మౌనీంద్రు లట్టి ♦ బుధనుతిగను నా
వానరవీరవిభీషణు, లానరపతి యార్తుఁడయ్యె ♦ నని గనిరి వ్యథన్. ౨౮

తే. రావణాహ్వయరాహుసం♦గ్రస్తుఁడైన
రామచంద్రుని గని బుధ♦గ్రహము లోక
బాధగల్గఁగఁ జేయంగ ♦ బ్రహ్మదేవ
తాకమై చంద్రుప్రియమునై ♦ తనరుదాని. ౨౯ 4515

క. వరమగు రోహిణి తారను, బరమంబుగ నాక్రమించి ♦ వదలక నిలిచెన్,
శరనిధియు ధూమసంయుత,పరివృత్తోర్మియయి మండు♦భంగిఁ జెలఁగుచున్.

---

* విషేదు ర్దేవగంధర్వా దానవా శ్చారణై సహ-అనిమూ.

*క. ఖరకరుఁ గ్రుద్ధుండై తా, నరుదుగ స్పృశియించునట్లు ♦ లట్టె యెగిరె; భా
స్కరుఁడును మందకరుండై, పరుషతరుం డౌచు శస్త్ర♦వర్ణముఁ రీతిన్. ౩౧½
క. తనువలరఁ గబంధాంకం,బునునగు నొకధూమకేతు♦వునఁ గూడి కనుం
గొనవయ్యెఁ; గోసలేశుల, కనునగు నక్షత్రమగుచు ♦ ననదృశమగుచున్. ౩౨
తే. ఇంద్రుఁ డగ్ని దేవతలయి ♦ యెసఁగ నున్న
యావిశాఖను గుజుఁ డవు ♦ డాక్రమించి
యుండె; దశశీర్షములు తన♦కొప్ప వింశ
తిభుజములు పొంగ రాక్షసా♦ధిపతి యపుడు. ౩౩½ 4519
క. కరగతశరాసనుండై, యరుదుగ మైనాకశైల ♦ మట్లు కనఁబడెన్;
సురవైరి యేచి యిటునం,గరమున నిరసించుచుండఁ♦గా రామునకున్. ౩౪½
క. ధనువున బాణంబులఁ గూ,ర్పను గూడ నశక్యమయ్యె; ♦ బలుభంగుల నా
దనుజేంద్రుఁడు నొప్పింపఁగ, మనుజేంద్రుఁడు కోప మూని♦మండుచునంతన్.
ఆ. బొమలు ముడిచి కనుయు♦గమునయం దించుక
రక్తిమయుఁ జెలంగ ♦ రాముఁ డుగ్ర
దృష్టి వైరిఁ గాల్ప ♦ నెంచినరీతిగ
గానఁబడుచుఁ గ్రోధ♦కలితుఁ డయ్యె. ౩౬ 4522

నూటమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౦౪ - వ సర్గము.

రాముఁడు రావణుని యశ్వాదుల నొప్పించుట.

క. మతిమంతుఁ డిట్లు రాముం, డతికోపము నొంది యుండ ♦ నాతనివదనం
బతిభీతిదముం గని భూ,తతతుల్ భయమొందె భూమి ♦ తాఁ గంపించెన్. ౧
క. తరువులు కదలెన్ సింహో,త్కరములు శార్దూలవితతి ♦ తగ భీతిల భూ
ధర మది చలియించె నరి,ద్వరుఁడైన సముద్రుఁడట్టె ♦ భంగిఁ జలించెన్. ౨
చ. పరుషనినాదముల్ గలుగు ♦ పక్షులు దారుణమేఘజాల మం
బరమునఁ గీడుగల్గుటకు ♦ వారనిచిహ్నములైన నాదముల్
పరుషముగా నొనర్చుచు స్వ♦భావముగాని గతిం జలించె; భూ
వరుఁ డిటు క్రుద్ధుఁ డౌటఁ బలు♦భంగులదారుణరీతిఁ జిహ్నముల్. ౩½ 4525
తే. కలుగుచుండుటఁ గని భూత♦గణము భయము
నొందె; రావణుఁడును భీతిఁ ♦ బొందె; శూరు
లైన యాయిర్వు రధికభ♦యంకరప్ర
హారణముల సంగరము చేయు ♦ నవసరమున. ౪½ 4526

* శస్త్రవర్ణ స్సపరుషో మందరశ్మి ర్దివాకరః-అనిమూ.

క. లోకప్రళయకరంబగు, నాకలహాము దేవవితతు ♦ లాగంధర్వుల్
భీకరఘణులును గరుడులు, నాకోణపదైత్యులును మ♦హార్షులు కడఁకన్. ౫

తే. వ్యోమయానంబులందుండి ♦ యొప్పఁ గాంచు
చుండి; రంత సురాసురుల్ ♦ చండసంగ
రమును దానిని జూచుచు ♦ రామరావ
ణులపయిం గల సమ్మోద♦ముల బలిమిని. ౬ 4528

క. పరమం బగు భక్తిని ని,వ్వరుసం జెప్పుకొని; రందుఁ ♦ బరముముదమునన్
సురవైరులు దశవదనా!, దురమునను జయింపు మనిరి ♦ తోరపునుడులన్. ౭

క. అనిమొన విజయముఁ జక్కఁగఁ, గనుమని సురలెల్ల భూమి♦కాంతుఁ బలుక; దు
ర్జనమునఁ దగు రావణుఁ డా,యనిలో నానడుమఁ గ్రోధ♦మంది రఘువరున్.

సీ. ప్రహరింపఁ గోరి గొ♦ప్పుఁగఁ దగు సాధన మేదని లోపల ♦ నెంచి వజ్ర
సారమై గురుతర♦శబ్దమై సకలారి నిర్మూలనచణమై ♦ నిర్భరగిరి
శృంగసన్నిభకూట♦చిత్రమై కనుఁగొన నతిభయంకరమయి ♦ యధికదారు
ణాగ్రమై ధూమయు♦క్తాగ్నినాఁ దగి మఱిప్రళయానలచయంబు♦పగిది నొప్పి
శివునిశూలమ్ము మిం♦చియు నేర్కైనను జెంతకుఁ బోరాక ♦ యంతకునకు

ఆ. నైన దారసింప ♦ ననువుగాక సమస్త,భూతభయదమగుచుఁ ♦ బోలఁజొప్ప
నఱకఁ జాలినదయి♦నెఱిఁదగుశూలంబుఁ,గొనియెఁ గాల్చునట్లు♦క్రుధను మిగిలి.

క. పరమక్రుద్ధుండై యా,శరశూరులు చుట్టుఁ గొలువ ♦ సాధ్వసశూలం
బురు వీర్యంబున నడుమం, గరములఁ గైకొనియె; దీర్ఘ♦కాయుం డంతన్. ౧౩

క. అని నధికక్రోధంబునఁ, గను లరుణములగుచు నొప్పఁ♦గాఁ బెనుశూలం
బును నెత్తి స్వబలములు ముద,మును గనఁగా భీమనినద♦మును జేసెఁ గడున్.

చ. దనుజమహేంద్రుభీమనిన♦దంబునకున్ దిశలున్ విదిక్కు లు
ర్వి నభము వే వడంకె, నటు♦భీమరవుం డగుచున్ దురాత్ముఁడా
దనుజుని ఘోరవంబునకు ♦ ధాత్రిని గల్గు సమస్తభూతముల్
గనియె భయంబు క్షోభమును ♦ గాంచెను వారిధి; యంతలోపలన్. ౧౫

క. ఘనవీర్యుఁ డలఘుశూలం,బును దాని గ్రహించి భయద♦ముగఁ బొల్చురవం
బును జేసి పరుషముగ రా,మునిగని యిట్లనియె; రోష♦మున నే నిచటన్. ౧౬

ఆ. వజ్రసారమగుచు ♦ వఱలు నీశూలంబు, నెత్తినాఁడ దీని ♦ నీక్షణంబ
యిద్ది నిన్ను నీదు♦ముద్ధతమ్ముని వధిం,పంగఁ జాలు రామ; ♦ బవరమందు.

క. ఘనుఁడను నేనని యెంచెదు, మనుజేశా! నిన్నునిపుడె ♦ క్రుంగించి రణం
బున సేనాముఖమునఁ జ,చ్చిన శూరాసురులలోనఁ ♦ జేర్తు సమముగన్. ౧౭

క. ఓరఘురామా! యించుక, యీరణమున నిల్వు నిన్ను ♦ నీశూలమునన్
నే రయమునఁ జంపుదు నని, యారావణుఁ డసురభర్త ♦ యతిభయదముగన్.

ఆ. పలికి రాముపైన ♦ బలమున వైచె నా,శూలమును; దగంగ ♦ శూల మదియు
దనుజకరవిముక్తిఁ ♦ గనుచు విద్యుచ్ఛిఖా,సదృశశిఖలు చెలఁగ ♦ శబ్ద మొలయ.

క. ఎనిమిదిగంటలు నిస్వన, మొనరుచుచుండంగ వెలిఁగె ♦ వ్యోమంబున; దా
నిని వీర్యవంతుఁడగు నా,జనపతి జ్వలియించుచుండఁ ♦ జక్కం గనియెన్. ౨౧౫

ఆ. ఘోరదర్శనమయి ♦ కొంకక వచ్చు నా,శూలవరము నట్టి ♦ చూచి పృథుల
ధనువు బలిమి లాగి ♦ దారుణాంబకముల, వైచెఁ; బ్రళయమందు ♦ భయదరీతి.

క. జ్వలియించెడు హుతవహునిన్, జలధారల వజ్రి నిలువు ♦ చందంబునఁ బై
కలరుచు వచ్చెడు శూలము, నలఘుతరాంబకము లేసి ♦ యాతఁడు నిలిపెన్.

చ. జనపతికార్ముకచ్యుతని ♦ శాతశరంబుల శూల మద్ది యా
యనిమొన నగ్నిప్రజ్వరిలి ♦ యార్భటిచే శలభంబులన్ హరిం
చునటులు బూదిచేసె; నృప ♦ శూరుఁడు రాముఁడు స్వీయబాణముల్
ఘనతరశూలముం దగిలి ♦ క్రన్నన చూర్ణములై నభంబునన్. ౨౪౫ 4543

తే. కాలిపోవుటఁ గన్గొని ♦ గాఢకోప, ముందె; నంతట నారఘు ♦ నందనుండు
పరమకోపంబు నొంది యా ♦ పాకశాస,నాభినిర్మితమయి ప్రభా ♦ వాఢ్య మగుచు.

క. మాతలి తనకై తెచ్చిన,దై తగు నాశక్తి నెత్తె; ♦ నలఘుబలుం డా
భూతలపతి యాశక్తిని, నాతతబల ములర నెత్తి ♦ యతిశయునియతిన్. ౨౬

క. గిరగిరఁ ద్రిప్పఁగ నయ్యది, వరఘంటాకల్పితార ♦ వంబయి లయమున్
దుసుభాసురోల్కవలె నం,బర మెల్ల వెలుంగ మిగుల ♦ భాసిలె నంతన్. ౨౭

ఉ. రామకరప్రయుక్తయయి ♦ రావణుశూలముఁ దాఁకె; శక్తి యు
ద్దామమహాయుధంబు తనుఁ ♦ దాఁకిన యాగురుశూల మప్పుడే
భూమిని గూలె భ్రష్టలయి ♦ భూరిగుచుల్ వడిఁ దగ్గిపోవ; నా
రాముఁడు తీవ్రవేగము ల ♦ రాతిభయంకరముల్ నిశాతముల్. ౨౮ 4547

తే. అశనితుల్యములును నగు ♦ నట్టి బాణ
ములఁ బ్రయోగించి జవమున ♦ వెలయు దనుజు
నశ్వముల నొంచె; నంతట ♦ నతఁడు మఱియు
హస్తలాఘవమున నసు ♦ రారి యురము ౨౯ 4548

క. శితశరగణమున నొంచెను, నతనిలలాటమున నాట ♦ నంబకములు మూఁ
డు తగన్ వైచెను; రాక్షస,పతి సర్వాంగములయందు ♦ బాణము లొకటన్.

తే. తగులఁగా రక్తధారలఁ ♦ దడిసి పుష్పి
తమయిపొల్చు నశోకవృ ♦ క్షము విధమున
ననిమొనం బొల్చె; నట్లు సు ♦ రారి రామ
సాయకావిద్ధగాత్రుఁడై ♦ కాయ మెల్ల. ౩౧౫ 4550

తే. రక్తమునఁ జాలఁ దడియ సం♦గ్రామమందు
ఖేదమొందియు నంత మి♦క్కిలియుఁ గ్రోధ
మంది రాముని఻ఁ జంపు ను♦ద్యమము తనరఁ
దనకుఁ గల్గినశక్తిఁ జూ♦ప నవుడెంచె. ౩౨ 4551

నూటనాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౦౫ వ - సర్గము.

రాముఁడు రావణుని నిందించి నొప్పించుట: రావణునిసారథి తేరుఁ దొలఁగించుట.

క. అని గర్వితుఁ డారావణుఁ, డనూనకోపమున రాముఁ♦ డలఘుశరతతిం
దను నొప్పింపఁగఁ గోపం,బును బొందెం దాను; వీర్య♦మునఁ బొల్చుటచేన్.

చ. దనుజవరుండు రోషమునఁ ♦ దద్దయుఁ గన్నులు ప్రజ్వరిల్ల న
య్యనుపమసంగరంబున శ♦రాసనముం గడు లాగి బాణపం
క్తిని నిగుడించి నొంచె రఘు♦ధీరుని; నభ్రమునుండి మేఘ మొ
య్యన జలధారలం జెలువు ♦ నంతయు నింపఁగఁ జేయునట్లుగన్. ౨ 4553

క. వరసాయకములు వేలుగఁ, బరఁగించి నృపాలుతనువు ♦ బాణమయముగాఁ
గర ముద్ధతిఁ జేసెను; భూ,వరుఁ డటు తన్ముక్తబాణ♦వర్షముచేతన్. ౩ 4554

తే. పూరితుండయి నిశ్చల♦భూధ్రమట్లు
కంపమును బొందకుండెను; ♦ ఘనపరాక్ర
ముఁడగు నారాముఁ డని నిల♦కడను బూని
బాణముల బాణముల నిల్పి ♦ పౌరుషమున. ౪ 4555

క. దనుజేంద్రుని శరములఁ గయి,కొనియెను రవికరములట్లు; ♦ క్రూరదనుజపుం
డును గ్రుద్ధిఁ గరలాఘవమును, గనఁబడఁగ మహోత్సుఁడైన ♦ క్ష్మావిభునెదపై.

క. శితశరసహస్రములు వై,చి తగన్ విక్రమము చూపె; ♦ క్షితిపతి రాముం
డు తనువు నెత్తుటఁ దడిసిన,కతమున నుత్ఫుల్లకింశు♦కద్రుమము వలెన్. ౬

క. కనఁబడియెను; ఘనతేజం,బునఁ దగు నారాముఁ డసుర♦పుంగవుశరపం
క్తిని గొట్టఁబడుచునాగ్రహ, మునలయకాలార్కచండ♦మునఁ గొనెఁదూపుల్.

సీ. అంత నన్యోన్య మ♦త్యాగ్రహంబున మించు నారామరావణు ♦ లతులతీవ్ర
శరతమశ్ఛన్నమా ♦ సంగరంబున నందుఁ గనఁబడకుండి; ర♦క్కాలమందు
వీరుఁడా రఘుపతి ♦ విపులకోపముఁ బొంది దనుజేశుఁ గని నవ్వి ♦ దారుణోక్తు
లను బల్కె నిట్లని; ♦ దనుజాధమా! నేను బరిసరంబున లేని♦తరుణమందు

తే. వివశయై యున్న నాభార్యఁ ♦ బృథ్వితనయ, నాజనస్థానమునుండి♦యపహరించి
తివి గదా? యిట్టి నీవెట్లు ♦ ధీరుఁడవగు, దిలను విక్రమ మనఁగ లే♦దెన్న నీకు.

క. ఘోరారణ్యంబున నేఁ, జేరువ లేనట్టితఱిని ♦ జింత మునిఁగి నన్
గోరుచునుండెడు సీతను, క్రూరా! బలవంతముగను ♦ గొని తెచ్చితివే.

తే. ఇట్టి దుష్కార్య మొనరించి ♦ యిపుడు నీవు
శూరుఁడను నేననుచు నెన్న♦చుం జరించు
చున్నవాఁడవుగద; పర♦యువతులందు
మనసుగల్గిన యోశూర! ♦ దనుజ! నీచ!. ౧౨ 4561

క. పెనిమిటి సన్నిధి లేనపు, డనయముగా నట్టివనిత♦లం దపకృతి దు
ర్జనులవలెం జేసియు నీ,మనమున శూరుండ ననుచు ♦ మఱి తలఁచెదవే. ౧౩

తే. నీకు మర్యాద లేదు వి♦నీతి లేదు
సిగ్గునన్ లేదు నడవడి♦చెంది యుండ
దొకవిధంబుగ గర్వంబు ♦ నొంది నీవె
మృత్యువును దెచ్చుకొని మీఁదు♦మిక్కిలి యిటు. ౧౪ 4563

సీ. శూరునిగాఁ దలం♦చుచుఁ జరియించెదు; శూరుఁడవగుదు కు♦బేరుతమ్ముఁ
డవు బలసంయుక్తుఁ♦డవు నీవు నాభార్యజనకజ దొంగిలి ♦ శ్లాఘనీయ
మును మహత్తరమును ♦ ననుపమకీర్తిదంబునగు కార్యంబు ని♦ట్లొనరిచితివి;
గర్వంబునన్ లోక♦గర్హితంబును నహితంబునౌ కార్య ము♦త్తఱి నొనరిచి

తే. తివి గదా దానికే గొప్ప♦దిగఁ గనఁబడు
ఫలము నిప్పుడు పొందుమా; ♦ కలుషబుద్ధి
నిను మహాశూరుఁడనని యా♦త్మను దలంతు
గాదె నీవే మహత్తర♦కాననమున. ౧౫ 4564

ఆ. అతివ దొంగవలెన ♦ యపహరించెదుశఠ, నీకు సిగ్గు లేదె; ♦ నీవు నాదు
పరిసరమున నట్లు ♦ ధరణీతనూజను, బలిమి నపహరింపఁ ♦ దలఁచి యున్న.

క. అనుపమమత్సాయకముల, వినిహతుఁడవు నగుచు నపుడె ♦ వేడుకమీఱం
జనియుందు నీదుతమ్ముఁడు, ఘనఁబలుఁడగు ఖరునికడకుఁ; ♦ గాపురుషవరా!.

క. విను మద్భాగ్యవశంబునఁ, గనఁబడితివి నాకు నెదుటఁ ♦ గాన నిపుడె నిన్
ఘనదారుణశరముల నృతిఁ, గనఁజేసి పరేతరాణ్ణ♦గరి కనిపెదఁ జూ!. ౧౮

క. దనుజా! కుండలముల నొప్పిన నీతల నాదుబాణ♦భిన్నంబయి మే
దిని నిండు దుమ్ములోఁ బడి, కొనిపోఁబడుగాక క్రోష్టు♦కూటాదులచేన్. ౨౦

చ. ధరణిని నీవు కూలఁగను ♦ దానకవక్షముపైని గృధ్రగుం
పు రయము మీఱ వ్రాలి శర♦పూగకృతవ్రణనిర్గళన్మహా
స్త్రరుధిరప్రవాహమును ♦ నప్పియమంగఁగఁ ద్రావుఁగాక; నా
శరములఁ జీల్పఁగాఁ బడుచు ♦ క్ష్మాస్థలిఁ బ్రాణములేగ వేగమే. ౨౧ 4569

ఆ. పడిన నిన్నుఁ గాంచి ♦ పటుతరజవమున, వచ్చి పక్షు లెల్ల ♦ వైనతేయ

పతువు లహులనీవు॥భంగి నీ ప్రేగుం, బట్టి లాగుగాక ॥ బలముకొలది. ౨౨

చ. అనియిటు వైరినాశకరుఁ ॥ డారఘువీరుఁడు పల్కుచుఁ దురా
త్మునిఁ దనచెంతనే పొలుచు ॥ మూఁపుని దీక్ష్ణశరాంబకాళి వై
చెను; దనవైరిఁ జంపుటకుఁ ॥ జిత్తమునందునఁ గోరుచున్న రా
మున కపుడస్త్రశక్తిబల ॥ ముల్ ప్రమదంబును వీర్య మూఁచునే. ౨౩ 4571

తే. ద్విగుణములుగను గన్పట్టె ॥ విదితచిత్తుఁ
డైన యారాఘవునకు ది ॥ వ్యాస్త్రవితతు
లన్నియును ముందుఁ దోఁచెఁ; బ్ర ॥ హర్షమునను
భూరితేజుఁడు రఘుకుల ॥ పుంగవుండు. ౨౪ 4572

క. ద్విగుణితశరలాఘవమునఁ, దగియెన్; దనుజాంతకుఁడగు ॥ ధాత్రీపతి యా
జగదభిరాముం డతఁ డిప్పుడిని శుభచిహ్నములను ॥ బరికించి మదిన్. ౨౫

చ. దనుజవరేణ్య నొందెఁ గడు ॥ దర్పమునన్ మతియున్; గపీంద్రు లే
సిన పెనుతాలచేత నృప ॥ శేఖరుసాయకవృష్టిచేత నొ
చ్చిన యలదానవేశ్వరుని ॥ చిత్తము ఘూర్ణిలఁ జొచ్చె నంత నా
తనికి లయంబు చెంతకును ॥ దారసిలంగను భ్రాంతి నొందుటన్. ౨౬ 4574

క. శరముల నరిపై వైవక, శరాసనము లాగకుండె; ॥ స్వాంత మువశమై
పరఁగుటఁ బ్రతిబాణము లేసి రాముఁ వీర్యము నడంగఁ ॥ జేయక యుండెన్.

సీ. రావణుఁ డేయుశ ॥ రంబులు శస్త్రముల్ బహుళభంగులం గానఁ ॥ బడుచు ననిని
ఛేదనసంభేద ॥ నాదికార్యంబుల నొనగింపఁగాఁ ॥ కుండె మృత్యు
వతనికిఁ జెంతనే ॥ యమరియుండుట; నంత దానవపతి యవ ॥ స్థ నిటు లొందు
టను గాంచి యతనిస్వం ॥ దనమునునడుపుసారథిసుంతయేనిసం ॥ భ్రాంతిఁగనక

ఆ. యుద్ధభూమినుండి ॥ యొకరీతి మెల్లఁగ, నారథంబుఁ దోలఁగు ॥ నట్లు చేసె
*నతని కింకమృత్యు ॥ వాసన్న మానని, తనమనంబునందుఁ ॥ దలఁచెఁ గాన.

నూటయొకవ సర్గము సంపూర్ణము.

---

౧౦౭ - వ సర్గము.

రావణుఁడు సారథిం దిరస్కరించి మరల యుద్ధమునకు వచ్చి రాము మార్కొనుట.

చ. దనుజవరుండు కాలుఁ డొగిఁ ॥ దన్ బురికొల్పఁగ మోహ మొంది యిం
తని వచియింపరాని క్రుధ ॥ నందుటఁ గన్నులు కెంపుగాఁ గనం
గొనఁ దగియుండ సారథిని ॥ గొబ్బునఁ గాంచి వచించె; దుర్మతీ!
నను బలశక్తిహీనుగఁ గ ॥ నం బరిచర్జితవిక్రమాఘన్యగన్. ౧౪ 4577

---

* శనై ర్యుద్ధా దసంభ్రాంతో రథం త స్యాపవాహయత్ - అనిమూ. ఆటవెలఁదియందలి మూఁడవపాదము 'అసంభ్రాంతః' అను పదస్వారస్యమును వెల్లడించుట కధికముగాఁ జెప్పఁబడిన దని యెఱుంగవలయు.

తే. అల్పునట్లుగ భీరువు ♦ నట్లు ధైర్యహీనునిగ గతతేజుని♦గా నొకింత
మాయ తెలియనివానిగ ♦ మహితశస్త్రవర్జితునిగాఁ దలంచితి నీ♦స్వాంతమందు.

క. మనమున నలక్ష్యముగఁ జేసి నీకుఁ దోఁచినటు లీవు ♦ స్వేచ్ఛఁ దిరిగెదే;
నను నడిగి మదీయాశయమును గైకొనకే యలక్ష్య♦ముగఁ గన్గొనుచున్.

క. వైరిసమూహంబున నా, యీరథముఁ దోలఁగఁదోలి ♦ యేల యిచటికిం
జేరిచితి? వనార్యా! నా, భూరియశంబుఁ జిరలబ్ధ♦మును వీర్యంబున్. ౩

క. ఘనతేజము రావణుఁడే, యని మొనఁ బరుగెత్తకుండు♦నను నమ్మకమున్
బనిపూని యిపుడు నీచేతను నాశముఁ బొందెఁ జుమ్ము ♦ తగ నవినీతిన్. ౪

ఆ. [1]ఖ్యాతవిగ్రహుఁడైన ♦ యరి గాంతఁ డస్మత్ప
రాక్రమముఁ జూపి ♦ రంజిలనటు
జేయఁదగినవాఁడ ♦ నూ! యట్టి శత్రువు
గనుచునుండ యుద్ధ♦కాంక్షు నన్ను. ౫ 4582

క. ఒనరిచితివి కాపురుషునిగ, నను; దుర్బుద్ధి మదీయ♦కమ్రరథము దీ
నిని మోహంబునఁ దోలఁగించినయది తలపోయ నీదు♦చిత్తమ్మురరే. ౬

క. అరినీకు విత్త మొసఁగుచుఁ, బరవశునిగఁ జేసె ననుచు ♦ స్వాంతమ్మున ని
త్తరుణమునఁ దోఁచె సత్యమె, పరికింపఁగ నిద్దిః యోరి♦పాపమనీషా!. ౭

చ. హితమును గోరుమిత్రు లిటు ♦ లెప్పుడు సేయఁగఁ బూన రిద్ది శ
త్రుతతికిఁ జేయనర్హమగుఁ ♦ దోఁచనె చేసితి వంతె కాని యీ
విధమునఁ జేయనౌనె యని ♦ వేమఱు చిత్తములోఁ దలంచి స
ద్గతినొనరింపవైతి; చిర♦కాలము నాకడ నున్నవాఁడవే. ౮ 4585

క. నేనొనరించిన సత్కృతి, మానసమునఁ దోఁచునేని ♦ మాటాడక యా
భూనాథుఁడు పైఁబడఁగా, దానై గాచుండవగను ర♦థంబు జవమునన్. ౯

క. మరలింపు; మనుచు నీవిధిఁ, బరుషముగా బుద్ధిమాలి ♦ పల్కినతనిపై
ఖరి విని హితమతి సారథి, సురశత్రువు నాదరించు♦చున్ హితభణితిన్.

తే. పలికె నిట్లని; నే భయం♦పడఁగ లేదు
మూఢతనుగాన నను రిపుల్ ♦ మోసపఱచి
విత్తమొసఁగంగ లేదు ప్ర♦మత్తుఁడ నను
సంశయము లేదు నీదగు ♦ సత్కృతుఁడను. ౧౦ 4588

క. మనమున మఱువఁగ లేదో, దనుజాధిప! స్నేహమును ని♦తాంతము గలవాఁ
డనె; నేనీహితము యశస్సును గోరుచు మిత్రత మన♦సునఁ బూని తగన్.

---

1 శత్రోః ప్రఖ్యాతవీర్యస్య రంజనీయస్య విక్రమైః, పశ్యతో యుద్ధలుబ్ధోహం కృతః కాపురుషస్త్వయా-అనియు.

తే. నీకుహితమైన కార్యంబు ♦ నేను జేసి
నాఁడ నప్రియ మయ్యె నే♦నన్న కనినీకు;
నో మహారాజ! *యేదియే ♦ నొక్క కులము
నందు జనియించి కుమతియై ♦ యుహితుఁ డగుచు. ౧౨౪ 4590

సీ. ఉన్నవాఁడుంబోలె ♦ నొకరితి నీహితమును గోరి రథము తె♦చ్చిన నను గని
కుమతి యీతండని ♦ శంకకఁ దలఁచుట యుక్తంబుగాదు; మ♦హాోన్నతోర్వి
నుండి తరంగిణీ ♦ యురువేగమున మరలిన తెఱంగున రణం♦బున రథంబు
నుండనీయక యిట్లు ♦ చండవేగంబున నరదంబు తెచ్చిన♦యందులకును

ఆ. వినుము కారణంబు ♦ వివరింతు; వీరా! రణాగ్రమందు గొప్ప♦దగు తెగువను
బూని నీవు సమర♦మును జేసి యలయుట, తెలియవచ్చె నాకుఁ ♦ దెల్లముగను.

క. నీనెమ్మోమున మోదము, నీనెమ్మదిఁ దెగువయున్న ♦ నియతియు నెఱుఁగం
గానైతి నీరథాశ్వము, లీ నీరథ మీడ్చి యీడ్చి♦యే దీనములై. ౧౨౫

తే. ఎండతగులఁటచే సోలి ♦ యింతయేని
బలము లేకయె గొప్పదా ♦ వర్షమునకుఁ
జిక్కినట్టి యావులరీతిఁ ♦ జేష్ట లుడిగి
యుండె; నేయేనిమిత్తంబు ♦ లొంగని మనకు. ౧౬ 4593

క కనఁబడుచుండెనో యవి యెల్లను బ్రతికూలముగ దుష్ఫలములుగ నాకుం
గనఁబడియె; మఱియు సారథి,యనఁదగువాఁడెన్నఁదగుశుభా♦శుభ ములనుల్.

సీ. దేశకాలంబుల♦ తెఱఁగును ముఖమునఁ గల సంతసమ్మును ♦ గలఁక లోను
గాఁగల గుఱుతులఁ ♦ గడఁగి దైన్యము ఖేదహర్షంబులను దన♦యధిపునకును
గలబలాబలముల ♦ స్థానస్థలి నిమ్నమో యున్నతంబో యని♦యును సమతల
విషమభాగంబుల ♦ విమతులకుం గల యట్టి ఛిద్రంబుల ♦ నరద మరికిఁ

తే. జెంతకో ప్రక్కకనో లేక ♦ స్థిరముగ నట
నునుచుటయొ వైరి కభిముఖ♦మునఁ జెలఁగుచు
వెనుక కేగుట యివియన్ని♦యును నెఱింగి
గడుపఁదగు స్యందనంబుఁ జ♦క్కనిగతి నని. ౨౦ 4595

క. విను వీరా! నీకుల్ స్యందనతురగంబులకుఁ గొంత ♦ తడ వ్రాఁటట గ
ల్గ నిమిత్తము దుర్భరమగు,నని కష్టము గల్గకుండ ♦ నరసి మనమునల్. ౨౦౫

క. అరదముఁ దొలఁగించుట యీ, తగుఱంబునయు క్షమనుచుఁ♦దలఁచితొలఁగున
ట్లురవడిఁ గొని తెచ్చితి నే, సరయక స్వేచ్ఛగను దోలు ♦ నంత కుమతినే.

ఆ. ప్రభువ నీవు గానఁ♦బటుతరస్నేహంబు, నూని చేసినాఁడఁ ♦ గాని వేఱు

---

* నాస్మి స్వభ్రష్టే మహారాజ త్వం మాం ప్రియహితే రతం, కశ్చిల్లఘు రివానార్యో దోష
తో గంతు మర్హసి-అనిమూ. కశ్చిత్ యత్ర కులేఽపి కులే జాతః లఘుః అల్పబుద్ధిః-అనివ్యాఖ్య.

గాదు; వీర! శత్రు♦గణసూదనా! యిఫు, డాజ్ఞ చేయు మెట్టు♦లాజ్ఞ యిడిన.

క. నీసొమ్ము దిన్నయప్పను, నేసరణిం దీర్పఁ డగుదునో ♦ యెన్ని మదిని నేఁ
జేసెద నట్లే తగినటు, లీసమయమునం దలఁచి ♦ హితముగఁ జెపుమా. ౨౩

చ. దనుజలలాముఁ డీవిధి హి♦తంబుగ సారథి పల్కువాక్కులన్
విని పరిహృష్టుఁడై యతని ♦ వే పలుభంగుల సత్కరించి యు
ద్ధనిరతిఁ గొన్న చిత్తమునఁ ♦ దానిటుపల్కెను; సారథీ! రథం
బును వడిఁ దోలుమా యెచట ♦ భూపతియుండునో యాధరిత్రికిన్. ౨౪

క. అని రావణుండు వైరి శ,తనుపురికిం బంపకుండ ♦ మరలుఁడు సుమ్మీ;
యని రాక్షసేంద్రుఁ డాతనిఁ, గని పలికి సుహాముకమును ♦ గాంచినకతనన్.

క. వరసూతునకున్ హస్తా,భరణము శుభరీతి మిగుల ♦ భాసిలుదానిన్
గర మర్థి నొసఁగె; సారథి,యు రావణునివాక్య మట్లు ♦ లొప్పుగ రథమున్.

ఆ. వైరి కభిముఖముగ ♦ వడిఁ దోలె; నారీతి
నధిపువాక్యచోది♦తాత్ముఁడగుచు
హయవరములఁ దోలె ♦ నాసారథియు నంత
నమ్మహారథుఁడగు ♦ నసురవిభుఁడు. ౨౭ 4603

క. మనమున సంతోషంబును, గననాస్యందనవరంబు ♦ క్షణమున యుద్ధం
బున రాముని కభిముఖమై, యనుపమముగ నిల్చె నసురు ♦ లచ్చెరు వందన్.

నూటయేడవ సర్గము సంపూర్ణము.

---

౧౦౮ - వ సర్గము.

ఆదిత్యహృదయమును రామున కగస్త్యుఁ డుపదేశించుట.

చ. అనిఁ గనువేడ్క దేవనిక♦రాన్వితుఁడై చనుదెంచియున్న చ
క్కని మహిమంబు గల్గు ముని♦కాంతుఁ డగస్త్యుఁడు ఘోరసంగరం
బునఁ గడుశ్రాంతి నొందియును ♦ బూనిక యుద్ధము చేయువేడ్క వ
చ్చిన తనవైరి రావణుని ♦ జెచ్చెర ముందటఁ గాంచి యాత్మలోన్. ౧ 4605

తే. ఈతని జయించు టెట్లొకో ♦ యాతఁడని నని
చింతలో మున్గియున్న యా♦క్షితిపతిఁ గని
యతని యొద్దకు వచ్చి యి♦ట్లనియె; దీర్ఘ
బాహుయుగళాంచితా! *రామ♦భద్ర! రామ!. ౨ 4606

క. ఏనుతిచేతన్ వైరుల, దానవులను గెల్వఁ గలవో ♦ దానిన్ గుహ్యం

---

* రామ రామ మహాబాహో-అనియూ,

దై నగడి సనాతనమై, మానిత తంత్రైన మతిని ♦ మమత వచింతుర్. ౩ 4607

తే. అద్ది యాదిత్యహృదయాహ్వ♦యంబు దాని
భక్తిఁ బఠియింపఁ బుణ్యము ♦ వైరినికర
నాశముం గల్గి జయము సం♦తతము గల్గు
నక్షయఫలంబు చేకూరు ♦ నధిక శుభము. ౪ 4608

తే. మంగళములకు నెల్లను ♦ మంగళంబు
సర్వపూర్వాఘములను నా♦శనము చేయు
సాధులను వ్యాధులను జెండు ♦ నమితమైన
యాయు వొసఁగు జప్యంబు ♦ నుపమంబు. ౫ 4609

క. [1]పరమాంతరంగభక్తాంతరమున వెలుఁగొందువానిఁ ♦ దపనీయకరో
త్కరవిలసితుని నవోదయు,పరిభాసితు దేవదనుజ♦పరమోపాస్యున్. ౬

క. నిరతిశయదీప్తిమంతుని, సరసిజరిపుసూర్యముఖ్య♦సకలఖచరభా
సురదీప్తిదు బ్రహ్మాండో,త్కరపాలకు నీస్తవమునఁ ♦ దమిఁ గొల్వ మిఁకన్.

క. సురసంఘుతనుఁడు సుమ్మీ!, పరులను హీనులుగఁ జేయు ♦ పటుసామర్థ్యం
బు రహిం గలాఁడు; రశ్మిం, బిరతము భావింపఁ జేయు ♦ నేర్పరి యితఁడే.

క. దేవాసురగణములఁ ద,త్పావనలోకములఁ దనప్ర♦భాపటలముచే
భావించి రక్షణము సే,యవేళ జేయుచుండు ♦ హితముగఁ జుమ్మీ!. ౭

క. ఇతఁడే తలపోయంగాఁ, జతురాస్యకృతియు విష్ణు♦శంకరరూపుం
డితఁడే రిపుప్రజశోషణ, మతులితముగఁ జేయుఁగాన♦నగు స్కందుండున్. ౮

[2]తే. మఱి ప్రజాపతిరూపుండు ♦ మహితవిభవ
మునఁ జెలఁగుచు మహేంద్రుండు ♦ ధనదుఁ డల్లి
లయకరుఁడు గానఁ గాలుఁడౌ♦ను యముఁడగును
శిక్ష చేయుటచేతనే ♦ క్షితిప! వినుము. ౯ 4615

క. అమృతముఁ బుట్టించుటచే,త మహిన్ సోమాఖ్య నెగడుఁ ♦ దగ జలపతినా
మముఁదాల్చుఁ బితరులును నగు;సుమహితులగు వసువులితఁడె♦ సూనుఁగ రామా!.

తే. సాధ్యు లశ్వులును మరుద్ర♦జంబు మనువు
భూచరుండగు వాయువు ♦ పొలుచు వహ్ని
యును బ్రజాప్రాణవాయువు ♦ దనరు ఋతుని
కరమునకుఁ గర్త యగు ప్రభా♦కరుఁడు నగును. ౧౦ 4617

1 ఇచటనుండి మహేశ్వరతీర్థులవారియభిప్రాయ మీపద్యములలో నిమిడియుండునని గ్రహింపవలయును. 2 ఇటఁ బ్రతిశబ్దమునకు వ్యుత్పత్త్యర్థములు తీర్థులవారి యభిప్రాయానుసారము వ్రాయఁబడినవి.

సీసమాలిక.—

అదితికి సుతుఁడుగ ♦ నవతరించితివి యట్టి యాదిత్యుఁడవు, జగ♦దాదికర్త
వగుదువు, కర్మము ♦ లాచరింపఁగ జనులను బురికొల్పుచు ♦ ననుపమానుఁ
డవగు సూర్యుఁడవు, లో♦కావళి కుపకారమాచరింపఁగ నంబ♦రాంగణమునఁ
జరియించు ఖగుఁడవు, ♦ జగమును సృష్టిచేఁ బోషించుచున్నట్టి ♦ పూషుఁడవు, గ
భస్తిమంతుఁడవు ♦ ధర్మము నాకృతిఁ జెలఁగుట చేత సు♦వర్ణసదృశుఁ
డవు, ప్రకాశించువాఁ♦డవు భానుమూర్తివి, బ్రహ్మాండసృష్టిని ♦ భాసిలుట హి
రణ్యరేతసుఁడవు, ♦ రహిమీఱఁగా దివాకరుఁడవు, మనసును ♦ గడు హరించు
నట్టి యశ్వంబున ♦ నలరుట హరిదశ్వుఁడనఁ బడువాఁడవు, ♦ హరిసకల
కళ్యాణగుణుఁడవై ♦ క్రాలుటచే సహస్రార్చివి, సప్తాహ్వ♦యాశ్వయుతుఁడ
వగుటచే లోకంబు♦నందు విఖ్యాతుఁడవగు సప్తసప్తివి ♦ తెగ సమస్త
శత్రుమారణమును ♦ సత్వరముగఁ జేయు చక్రము గల్గుట ♦ జగమునందుఁ
దొడరి మరీచిమం♦తుఁడవు, జ్ఞానోత్పత్తికిని బంధకంబనఁ ♦ జను నఘంబు
నపనయించుటచేత ♦ ననిని తిమిరోన్మథనుఁడను నామంబు ♦ దనరువాఁడ
వగుదువు, సుఖముల ♦ సంతతంబుం గల్గఁ జేయుట శంభుఁ♦డనఁగఁ బడుదు,
వవనీధవులతోడ ♦ ననిని ముయ్యేదు మాఱులు గొలఁదిగ ♦ మహితశక్తి
నొనరించుటను త్వష్ట ♦ యనఁబడుదువు, సూక్ష్మమైన బ్రహ్మాండంబు♦ననుపముగతి
జీవింపఁ జేయుట♦చేత మార్తాండుఁడ, వంశుల వ్యాపించు ♦ నట్టి యంశు
మంతుఁడ వగుదువు ♦ మఱి జగదుత్పాదకసమష్టిజీవని♦కరము గర్భ
మందుఁ గల్గుటచేత ♦ నలరు హిరణ్యగర్భాఖ్యుండ వగుదు, వి♦శ్వఖిలతాప
తప్తులవిశ్రమ♦స్థానమౌటను శిశిరాహ్వయుండవు, తన♦యాశ్రితులకుఁ
బగవారలెవ్వరో ♦ వారికిఁ దాపంబుగల్గఁ జేయుటచేత ♦ నిలఁ దపనుఁడ
వగుదువు, తేజస్సు♦లుఁ గలుగఁ జేయుట భాస్కరుఁడవు, వేద♦వారములను
నుపదేశ మొసఁగుచు ♦ నుంటచే రవివగుదువు, రుద్రునిం గను♦ట వసుమతిని
నగ్నిగర్భుండవ ♦ నలరారుచుందు, వీ వదితిపుత్రుఁడవు, హృ♦దంతరాళ
మందు సుఖంబు గ♦న్నట్టి కారణమున శంఖుఁడ వగుదువు, ♦ సాంద్రతుహిన
మును, సూర్యరూపంబుఁ ♦ గొని రూపుమాపుట శిశిరనాశనుఁడనఁ♦జెలఁగు దీవు
తామసాహంకార♦తనువున నంబరమును సృజించుట నీవు ♦ గనుదు వ్యోమ
నాథాహ్వయము, తమో♦నాశకగుణభేద, వఖిలవేదంబుల ♦ కంతమును గ
నినకారణమ్ముచే♦తను ఋగ్యజుస్సామపారగుఁడని పిల్వఁ♦బడుదు వీవు,
కర్మఫలాత్మక♦ఘనవృష్టిగలవాఁడ వగుటను ఘనవృష్టి ♦ యనఁబడుదువు
జలరాశియందున ♦ శయనించుటను నపాంమిత్రుఁడనంగను ♦ మెలఁగుదీవు,
వింధ్యమురీతిని ♦ వెలసి దుర్గమమగునట్టి సుషుమ్నాఖ్య ♦ మైనమార్గ

మందు శీఘ్రమ్ముగఁ ♦ బొందించుటను వింధ్యవీథిస్థసంగమ♦విమలనామ
ధారివి, లోకవి♦తతిని నిర్మించుసంకల్పము నాత్మను ♦ గల్గియుంట
నాతపి వగుదువు, ♦ హారిమండలి వీవు మృత్యువవగుదువు, ♦ మేళనమున
బింగళుండనవు నీవు ♦ వెలయుచునుందువు,సర్వాండములఁ గూడ ♦సంహరించు
టను సర్వతాపనుం ♦ డనఁబడు చుందువు, కవివి, విశ్వుండవు, ♦ సువిమలమగు
నట్టి తేజంబున ♦ నలరుటచే మహాతేజుఁ డనంబడు ♦ దీజగమున,
రంజకుఁడవు గాన ♦ రక్తుండ వగుదు, సర్వభవోద్భవుండవు, ♦ రమ్యసకల
తారకానక్షత్ర♦తతికిని గ్రహములకధినాథుఁడవు, వాని♦యంతరమున

తే. వఱలుచుందుదు, సకలవి♦శ్వములకీవ
హేతువగుదువు? తేజస్సు ♦ లెల్ల నీదు
తేజమున డిందుపడుటను ♦ దివ్యమహిత
తేజమున నొప్పువాఁడవు ♦ దేవదేవ!. ౧౭ 4618

క. ద్వాదశమండలవర్తీ!, నీదయగల్గినను జాలు ♦ నెమ్మిఁ గరుణకుం
బ్రోది వగు నీకువందన, మో దేవా! యగునుగాక; ♦ యుద్యమ మలరన్. ౧౮

సీ. పూర్వపశ్చిమదిక్స్థ♦భూధరాంతర్యామి యైనవానికి మ్రొక్కు ♦ మానితవిల
సజ్జ్యోతిరాకార♦సహితులౌ ముక్తుల కధిపతియై, దివ♦సాధినాథుఁ
డగు భాస్కరేశున ♦ కంజలి; జయునకు జయభద్రునకు నమ♦స్కారమల్లె
హర్యశ్వునకు సహ♦స్రాంశువునకుఁ బలుసారులు వందన♦సముదయములు

తే. వందనంబు లాదిత్యున♦కుం దమి మఱి
యుగ్రునకు వీరునకు మ్రొక్కు ♦ లొక్క రీతి
నంజలు లొగి సారంగున ♦ కమలకమల
సంప్రబోధునకున్ నమ♦స్కారశతము. ౧౯ 4620

క. నతితతి మార్తాండునకున్, శతధృతిహరవిష్ణుపతికి ♦ సతతమ్ము నమ
స్తతులగు సూర్యునకంజలి, స్తుతియగు నాదిత్యవర్చ♦సునకున్ భక్తిన్. ౨౦

సీ. భాస్వంతునకు సర్వ♦భక్షునకున్ మ్రొక్కు రౌద్రవపువునకు ♦ రమణ వినతి
తమము నడంచు సు♦త్తమునకు జేజేలు మఱి హిమఘ్నునకు న♦మస్సులగును
శత్రుఘ్నునకు నమ♦స్కారంబు లమితాత్మునకు జోతలు కృతఘ్న♦నాశనునకు
నంజలి దేవున ♦ కాదృతి మ్రొక్కులు జ్యోతిషాంపతికిని ♦ జోతలగును

తే. దప్తచామీకరాభుఁడై ♦ నరురవికి
వహ్నికిన్ విశ్వకర్మకు ♦ వందనమ్ము
లగుఁ దమోభినిఘ్నునకు లో♦కాళిసాక్షి
కిని రుచికి మ్రొక్కులగు మహా♦త్మునకు నతము. ౨౧ 4622

క. ఇతఁడే ప్రళయంబున లో,కతతిఁ నాశనముచేయుఁ ♦ గడఁగి మరల ని
ర్మితిచేయు దానినే స,ష్టతిఁ బోషించును లయంబు ♦ మాసిన తఱినిఁ. ౨౧

తే. కాంతి శోభిల్లఁజేయును ♦ గాయు నెండ
వాన గురియును, ప్రాణులు ♦ వరున సు ప్తి
నొందఁగా నంతరాత్మయై ♦ యొక్కరీతి
మేలుకొనియుండు నీతఁడే ♦ ప్రాలుశక్తి. ౨౨ 4624

సీ. అగ్నిహోత్రమితండె, ♦ యగ్నిహోత్రుల ఫలమునునీతఁడేవేద♦ములును మఖము
లును యజ్ఞములఫలం♦బును నీతఁడే లోకములఁగల్గు సత్కర్మ♦ములకు నెల్లఁ
బ్రభువగునీశుఁ డీ♦రవియే నియంతయా, నోరాఘవా! విను ♦ మొక్కమాట
నెవ్వఁడైనను సరే ♦ యెట్టియాపదలను గష్టంబులందును ♦ గాననముల

తే. నిరతభయముల నీస్తుతి ♦ నియతిని బఠి
యించినఁ గ్రిందుపడకుండు; ♦ నెల్లసుఖము
లబ్బు, నీవును జిత్తంబు ♦ నమలరీతి
నిశ్చలంబుగఁ జేసి యీ♦నిఖిలవిభుని ౨౪ 4625

తే. దేవదేవునిఁ బూజింపు ♦ దీనిచేత,
దీనినే మూఁడుసారులు ♦ పూనిక జపి
యించినఁ విజయంబును ♦ గాంచువాఁడ
వని; మహాబాహువిలసితా! ♦ యార్తిహరణ!. ౨౬ 4626

క. ఈతరుణంబున నీ వీ,ద్రైతేయుని రావణాఖ్యుఁ ♦ దప్పక యనిలోఁ
జేతము రంజిలఁ జంపుదు, భూతలనాథా! యటంచు ♦ మునిపతి యెలమిఁ.

క. పలికి యగస్త్యుఁడు వచ్చిన,టులెఁ జనియెఁ; రఘుపతీంద్రుఁ♦డుఁ గురుతేజం
బలఘుబలంబును మెఱయఁగ, నిలానుకోక్తమును నుతిని ♦ నెలమి వినంగఁ.

క. తనశోకము నశియించుట,యును మిక్కిలి హృష్టుఁడగుచు♦నొప్పమెఱయఁ జ
క్కనిమనసున వార్చి శుచిం, గని యాదిత్యుఁ బరుఁ జూచి♦కడుభక్తిమెయిఁ.

తే. దీని జపియించి హర్షంబు ♦ మానసమునఁ
బొంది వీర్యము పొంగఁగ ♦ భూరిధనువుఁ
దాల్చి నిల్చెను; రాముఁ డం♦తఁ గలహమున
వైరి యగురావణునిఁ గాంచి ♦ బలము మెఱయ. ౨౯ 4630

చ. మనమున హర్ష మొంది యను♦మానము మాని సమస్తరీతులఁ
దనుజవరేణ్యుఁ జంపుటకుఁ ♦ దా నచలస్థితి నిశ్చయించి వే
యని నొనరింపఁ బూనుకొనె; ♦ నంతట భానుఁడు తన్ను సన్నుతిం
దనిపెడు రాముఁ గాంచి ప్రమ♦దంబున మేను గగుర్పడంగ నా
దనుజుని చావు నాతనికి ♦ దా నపు డానతి యిచ్చి యంతటఁ. ౩౦ 4631

తే. [1]తనదుమండలమును వీడి ♦ తగ నమర్త్య
సముదయాంతరమున నిల్చి ♦ సత్వరపడు
మింక రావణుఁ జంపంగ ♦ నినకులేశ !
యనుచు రామునకుం జెప్పె; ♦ నంత నచట. ౩౧ 4632

నూటయేడవ సర్గము సంపూర్ణము.

---

౧౦౮ - వ సర్గము.

రావణునకు దుర్నిమిత్తములు తోఁచుట.

ఉ. సారథి సంతసిల్లి దను♦జప్రభునానతిరీతి నారథం
బా రఘురాముసైన్యము ♦ కాతురతం గలిగించునట్టిదై
భూరిసముచ్ఛ్రితధ్వజన♦మూహముగా నలరారి యుండఁగాఁ
జారుగతు ల్దగన్ నడిపె ♦ సత్వర మారఘురాముమీఁదికిన్. ౧ 4633

క. అరదం బది చిత్రాలం,కరణయుతం బౌచు నొప్పి ♦ గంధర్వమహా
పురమున వెలయుచు హాటక,వరమాలిక లొప్ప వేగ♦వద్ధయయుతమై. ౨

క. కలహోచితపరికరవిత,తులనుండి పతాక లలరఁ ♦ దోరపుధ్వజముల్
వెలయఁగఁ దనయున్నతి ని,మ్ముల నభ్రము మ్రింగ నెంచుఁ♦బో యనునట్లై.

క. ధరణీ మ్రోయించుచు నా, పరసేనలఁ జెండఁ జాలి ♦ భాసిలి స్వబలో
త్కరముల కుల్లాసమ్మును, బరఁగంగాఁ జేయుచును న♦భంగుర మగుచున్. ౪

క. నిరుపమగతి నొప్పెను! భూ,వరుఁడగు శ్రీరాముఁ డసుర♦నల్లభురథ మా
కరణీ శబ్దించుచు భీ,కరరవమున దిక్కులొప్పు♦గతిఁ జేయునదై. ౫ 4637

క. తనపైకి వచ్చుచుండఁగఁ, గనియెన్; మఱియున్ నృపాల♦కాంతుఁడు రిపువా
దనుజేంద్రు నమ్మహారథ,మును [2]కృష్ణతురంగయుక్త♦మును నుగ్రంబున్. ౬

తే. భయదవర్చస్సుతోఁ గూడి ♦ పడగ లెల్ల
మెఱపుఁదీఁగల రీతిగా ♦ మెఱయుచుండ
నింద్రనాయుధమట్టుల ♦ నెసఁగు ధనువు
గనఁబడన్ మేఘసంతతి ♦ గదురవముల. ౭ 4639

క. ఘనవృష్టి గురియుచాడ్పున, సునిశితశరవృష్టి గురియు♦చుం దనపైకిం
జనుదేరఁ గాంచి తనదగు, ధనువును [3]బాలాబ్జురీతిఁ ♦ దగ వంచి క్రుధన్.

క. కులిశముతాఁకునఁ బర్వత,ములు బగిలెడునపుడు గలుగు ♦ భూరిరవము న
ట్టులు చప్పుడు గలుగఁగ నుజ్జ్వలగుణమునుదీటుచున్ స్వ♦శౌర్యముపొంగన్.

---

1 సురగణమధ్యగతో వద స్వరేతి-అనిమూ. 2 కృష్ణవాజిసమాయుక్తమ్-అనిమూ. 3 బాల చంద్రనతం ధనుః-అనిమూ.

తే. నిర్జరేంద్రుని సారథి♦ని గని పల్కె
మాతలీ! శత్రురథ మదె ♦ యాగతగతి
వచ్చుచున్నది చూడుమా; ♦ వాసవరిపు
వతఁడు మరల మహాజవ ♦ మలరుచుండ. ౮౪ 4642

తే. అప్రదక్షిణ మగునట్లు ♦ లరుగుదెంచు
చున్నవాఁడోట వానికి ♦ యుద్ధమరణ
మందు మతిగల్గినట్లున్న ♦ దట్టులగుట
నరసగతి మీఱ నీవు హె♦చ్చరికఁ బూని. ౯౪ 4643

క. మనరథము వైరియరదం,బున కభిముఖముగను దోలు♦ము మరుత్తు నభం
బున లేచిన ధారాధర,మును జెండెడురీతిఁ జంపఁ ♦ బూనితి వీనిన్. ౧౦౪

తే దైన్య మొందక భ్రాంతినొం♦దక మనంబు
కలఁక నొందక నీవు వీ♦క్షణము లించు
కంతయేనియుఁ జెదరక ♦ యులరఁ బగ్గ
ములఁ గ్రమంబునఁ ద్రిప్పుచు ♦ లలితరథము. ౧౧ 4645

క. త్వరితంబుగఁ దోలుము; వ,జ్రిరథంబును నడపి ఖ్యాతిఁ ♦ జెందిన యలనీ
కురుముదమున నీవిషయము, మరలం గఱపంగఁ దగదు ♦ మాటవరుసతోన్.

క. అని సేయఁ బూనినాఁడను, గనుకన్ స్మరియింప నెంతుఁ♦గానీ బోధిం
పను బూనలేదు నేర్పుం,గను దలఁపఁగ లే దటన్న; ♦ క్ష్మాపతిపలుకుల్. ౧౩౪

క. విని సారథితిలకుం డనఁ, జను నింద్రునిసారథియును ♦ సంతసము మఱిం
తను గని దోలెను నారథ,మును మాతలి యంత శక్తిఁ ♦ బొంగుచునుండన్.

తే. రావణాసురునమ్మహా♦రథము నప్ర,దక్షిణమ్ముగఁ జేయుచుఁ ♦ దనరథంబు
సవ్యగతిఁ దోలఁ దచ్చక్ర♦జనితరేణు, నష్టముగఁ బర్వె రథికుల♦యంతరమున.

క. దనుజేంద్రుఁ డంతఁ గ్రోధం,బునఁ గన్నులు రక్తవర్ణ♦ములు గాఁగ రథం
బున కభిముఖుఁడై నిల్చిన, జనపతి నొప్పించెఁ దీవ్ర♦సాయకపంక్తిన్. ౧౬౪

సీ. మహితతేజుండగు ♦ క్ష్మాపతి యంతట వైరిధర్షితుఁడయి ♦ భూరిరోష
మున ధైర్య ముప్పొంగ ♦ మున్ను మాతలి తెచ్చినట్టి మహావేగ♦మగుశతక్ర
తునిశరాసనవర్య♦మును రవిరశ్ములవంటి ప్రభల్గల్గు ♦ వాఁడి బాణ
ములనుగ్రహించెను;♦గలహంబు చేయంగనొండొంటి కెదురయి♦యొకటినొకటిఁ

ఆ. జంపఁ గోరి బలసి ♦ పెంపున నున్నట్టి, గజరిపులకు వలెన ♦ కర్బురేంద్ర
మనుజనాయకులకు ♦ ననుపమయుద్ధంబు, చెల్లె; నంత దేవ♦సిద్ధవరులు. ౧౭

క. మునిపతులును గంధర్వులు, దనుజేంద్రునిమరణ మెదలఁ ♦ దమిఁగోరుచు నుం
డినవార లౌట యుద్ధం,బును దానిం జూడ సభ్ర♦మును జేరుటయున్. ౧౮

తే. గగురుఁ బుట్టించుచుఁ భయం♦కరము లగుచు
రావణునినాశనంబును ♦ రామజయముఁ
గానఁ బఱచునుత్పాతముల్ ♦ గనఁబడియెను;
దనుజనాయకురథముపై♦నను రణమున. ౨౦ 4653

క. కురిసెను పర్జన్యుఁడు నెత్తురుఁ దీక్ష్ణశ్వాసనవితతి ♦ తోరపువడితో
వరుస నపసవ్యగతితోఁ, జరియించెను గృధ్రము లొగి♦సముదయములుగాన్.

క. తిరుగుచు నభమున రావణు,నరదం బేదెసలఁ బోవు ♦ నాదిక్కులకే
పరుసన్ వెంటను బోయెను;, సరిగా దివసమునఁ గూడ ♦ సాంద్రముగాఁగన్.

తే. లంక దాసానిపూవట్టు♦లన్ సురక్తమైన సంధ్యాప్రకాశము ♦ ట్లావరింప
నావురంబున్న ధరణి త్రి♦యామయందు, మండుచున్నట్లు కనఁబడెఁ♦జండరీతి.

క. పిడుగులతోడ మహోల్కలు, పడియె మహారవము మిగులఁ♦బ్రతికూలములై
పడునవి రావణునకు నెక్కుడు ఖేదము గల్గఁజేసి ♦ కుందఁగఁ జేసెన్. ౨౪

క. దనుజేంద్రుఁ డున్నచోటం, గనఁబడు మేదిని చలించెఁ ♦ గ్రవ్యాదులు వై
రినికాయముఁ బ్రహరింపం,గను బూనఁగ వారిభూరి♦కరము లొరులచేన్.

క. పట్టుకొనఁబడినయటు గన్పట్టెన్; రవికాంతు లెల్లఁ ♦ బచ్చవిగా న
ప్పట్టున నెఱ్ఱఁగఁ దెల్లఁగ, నట్టులె నల్లఁగను దనుజ♦సంగమునందున్. ౨౬

తే. ఒక్కరీతిగ వ్యాపించి ♦ యురుగిరిపయి
ధాతువులరీతిఁ జూపట్టె; ♦ నాతఱి నట
గ్రద్దలున్ వెంట రా వంచ♦కములు నోళ్ల
నగ్నికణములఁ గ్రక్కుచు ♦ నసురపతిని. ౨౭ 4660

చ. కనుఁగొనుచున్ శుభేతరము ♦ గల్గుటఁ దెల్పుచు నార్చె; వాయు వా
యనిమొన లేచి రావణున ♦ కక్షులు గన్పడకుండ ధూళిఁ జ
క్కనిగతిఁ జల్లుచున్ జవముఁ ♦ గైకొనుచుం బ్రతికూలరీతి వీ
చెను; జలదంబు తద్ధ్వనియుఁ ♦ జేకురకుండఁగఁ దద్బలంబులన్. ౨౮ 4661

ఆ. ఓర్వనలవిగాక ♦ యుగ్రంబులును నయి, భయదరవము లొప్పఁ ♦ బడియెనచట
నొక్కరీతిగాఁగ ♦ నుల్కాశనులు; దిగ్వి,దిక్కులందుఁ దమము♦ తెలిపిలేక.

క. చీఁకటులు గ్రమ్మె; ధూళియు, నాకరణిం గురియుచుంట ♦ నవకాశంబే
యాకసము వంకఁ జూడఁగ, నేకరణిం గల్గదయ్యె ♦ నెవ్వరి కైనన్. ౩౦

*చ. అనిమొన నందు శారికలు ♦ నార్భటిమీఱ రణంబు చేయుచున్
ఘనభయముం బొసంగునటు ♦ గాఢముగా నినదం బొనర్చుచున్

* కుర్వంత్యః కలహం ఘోరం శారికా స్తద్రథం ప్రతి, నిపేతు శ్శతశ స్తత్ర దారుణం దారుణా రుతాః-అనిమూ.

దనుజమహేంద్రుస్యందనవ♦తంసముపై శతసంఖ్య లొక్కట్రీ
లిని బడియెన్; మహాసురుని♦తేరునకుం గల ఘోటకావళుల్. ౩౧ 4664

తే. జఘనములనుండి పాతవహ్ని♦జ్వాలలను న
యనము లందుండి యశ్రువు♦లను నసముగ
నగ్ని నుదకంబు సంతత ♦ మపుడు విడిచె;
నచట నిటు దారుణములు భ♦యావహములు. ౩౨ 4665

క. కనదుష్టములునునై తగు, ననేకదుశ్శకునములు లోగి ♦ నాతనికిం జా
వును దెల్పుచుఁ గనఁబడియెన్;, మనుజేంద్రునకును సమ స్త♦మంగళదములై.

తే. జయము దెల్పెడు నట్టివై ♦ చాలసౌమ్య
ములును నయి యొప్పుశకునరా♦సులు గనఁబడె
నల్ల తావుల; జయమున ♦ నుల్లసిల్లఁ
జేయుశుభశకునముల నా♦క్షితిపతి గని. ౩౪ 4667

క. పరమప్రమదముఁ గనుచున్, సురారి మృతినొందినట్లు ♦ శుభము తనకు న
త్తరుణమునఁ గల్గినట్టులె, పరికించెను; నంత రామ♦భద్రుం డచటన్. ౩౫

తే. లక్షణజ్ఞుఁడు కావున ♦ నక్షయముగఁ
దనకు విజయంబు గల్గుట ♦ తగఁ దెలిపెడు
శుభనిమిత్తములం గని ♦ చొక్కపుఁదమిఁ
బులకితశరీరుఁడై వైరిఁ ♦ గలహమందు. ౩౫ 4669

క. పరిమార్ప మిగుల విక్రమ, మరుదుగఁ గనఁబఱుపఁ బూని♦యధికసుఖము నా
తరుణంబునఁ గని యింకం,బరుఁ డీల్గు నటంచుఁ దలఁచె ♦ స్వాంతమునందున్.

నూటయెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦౯ - వ సర్గము.

రామ రావణులు మహాహవ మొనరించుట

చ. అరదము లెక్కియున్న దను♦జాధిపరాముల కప్డు భూరిసం
గరము భయంకరం బయి జ♦గత్తతి కెంతయు నోర్వరానిదై
పరమమునై చెలంగె; సుర♦బాధకుఁడై తగు రాక్షసేంద్రుభీ
కరబలముల్ గవీంద్రుభట♦కాండము సంగరసాధనాళిచేన్. ౧౫ 4671

తే. ఒప్పియుండియు వారల♦యుద్ధదర్శ
నమునఁ గల్గెడు వేడుకఁ ♦ దమప్రయత్న
ములను విడనాడి యూరకె ♦ నిలిచి; రంత
రామరావణు లతిఘోర♦రణము చేయ. ౨ 4672

* తుల్య మగ్నిం చ వారి చ-అనిమూ.

క. ఆయాతులై యుండుటఁగని, యాయిరువాఁగులఁ జెలంగు♦నందఱు సుభటుల్
పాయక యాయనిఁ గను తమి,నాయతనుతు లొంచు విస్మ♦యము గని రంతన్.

సీ. ఆవీరభటులుపె♦క్కాయుధంబులఁ గరంబులఁదాల్చి యనిచేయ♦వలయుననుచు
నుండియునాశ్చర్య♦మొంది యాయుద్ధంబుఁగని పరస్పరము సం♦గరము చేయఁ
బూనకుండిరి; మఱి ♦ దానవసేనలు తమవిభుం గపిగణ♦తల్లజు బల
ములు రాముఁ గనుచు ని♦మ్ములవిస్మితాత్ములై చిత్రప్రతిమ లట్లు♦క్షితి నిలిచిరి;

*తే. రాము రావణు లిద్దఱు ♦ నామహాహ
వమునఁ దోఁచు నిమిత్తము ♦ లమరఁ గాంచి
జయము నపజయమును గల్గు ♦ సరగ ననుచు
బుద్ధి నెంచియుఁ గోపంబు ♦ పొంగుచుండ. ౭౪ 4674

క. భీతిరహితులై పోరిరి;, భూతలపతి జయము గల్గుఁ ♦ బోయనియు; సురా
రాతివిభుండును మృతితన, కాతఱినిం గల్గుననియు ♦ నాత్మఁ దలఁచుచున్.

తే. ధైర్య మూని విక్రమముల ♦ దారుణముగఁ
జూపి; రంతట వీర్యంబు ♦ శోభిలంగ
నసురపతిచాపమున సాయ♦కాళిఁగూర్చి
దాశరథిస్యందనోల్లస♦ద్ధ్వజముమీఁద. ౮౪ 4676

క. త్వరపడి వైచెను; నయ్యవి, పురుహూతరథైకశక్తిఁ ♦ బొలుపఱి పడియెన్
ధరణిన్ ధ్వజము స్పృశింపక;, ధరణీశుఁడు వీర్యమున ను♦దాత్తక్రుధచేన్.

చ. ధనువును లాగి రావణుని♦శత్కృతికిం బ్రతిచేయ నెంచె న
మ్మనమున; భూరిజిహ్మగము♦మాఁడ్కి సహింపక రాక స్వీయకాం
తిని జ్వలియించుచున్ మెఱయు ♦ తీవ్రశరంబును వైచె వైరికే
తనముపయిన్; శరం బదియుఁ ♦ దద్ధ్వజమున్ వడిఁ గూల్చె భూమిలోన్. ౧౧

తే. చొచ్చె, ధ్వజ మట్లు భిన్నమై ♦ క్షోణిఁ బడియె;
గురుబలుండగు దానవ♦కుంజరుండు
తనధ్వజం బట్లు విఱిగినఁ ♦ గని విరోధి
పౌరుషము నోర్వఁ జాలక ♦ బలము మెఱయ. ౧౨౪ 4679

క. ఘనకోపమ్మున మిక్కిలి,యును జ్వలియించెను; మహోగ్ర♦ధోగ్రుండగుచున్
దనరొమ్డలు తెలియ కుగ్రా,శనిసమశరవృష్టిఁగ్రక్క♦చంపము తగఁగాన్.

క. ధరణీశునిగుఱ్ఱములను, బరుషశరంబులను నొంచెఁ ♦ బరమాశ్వము లా
శరతతిఁ బాదస్ఖలనము, సరియగు గతిభేదమును బొ♦నంగకయుండన్. ౧౮౪

తే. నిలిచియుండుటె కాక ని♦ర్మలసరోజ,నాళవాతినొందినట్లు మ♦నంబు చెదర
కట్టె స్వస్థములై యుండె;♦నంతరావ,ణాసురుం డాత్మశరములఁ♦గాహయములు.

---

* తౌ తు తత్ర నిమిత్తాని దృష్ట్వా రావణరాఘవౌ, కృతబుద్ధీ స్థిరామర్షా-అనిమూ.

క. ఆతురము నొందకుండుటఁ, జేతంబున నరసి వినుగు ♦ చెందక మిగులన్
భీతిం గనఁజేయురువన్, భూతలపతిమీఁద బాణ♦ములవృష్టిఁ గదున్. ౧౬

క. కురియించె నంత గదలను, బరిఘంబులఁ జక్రములను♦పర్వతశృంగో
త్కరమును దరుశూలంబులఁ, బరశ్వథములన్ మహీశు♦పైఁ బరఁగించెన్.

[1]చ. ధనువుననుండి శూలముఖ♦దారుణసాధనరాజి వైచుచె
ట్లనిన విచిత్రశక్తిని భ♦యంకరమై ప్రతినాద మిచ్చురీ
తిని బహుభంగులం దనరి ♦ తీవ్రమహాంబరవృష్టి దాని నొ
య్యనఁ గురియించెఁ; బెక్కులగు ♦ నస్త్రమయంబగు వర్షమద్దియున్. ౧౮

తే. ఓర్వఁ జాలనికోపంబు ♦ నూని కురియఁ
జేయఁబడుటను జవమున ♦ శ్రీరఘుపతి
యరదమును మీఱి కపిసైన్య♦మందుఁ బడియె;
దనుజపతి యంత నుత్సాహ♦మును వదలక. ౧౯ 4686

చ. మన మొకలక్ష్యమం దునిచి ♦ క్ష్మాపతిమీఁదను వేలసంఖ్యగా
ననుపమబాణముల్ వయిచి ♦ యాకసమెల్ల నిరంతరంబుగాఁ
గను బొనరించె వేగమునఁ; ♦ గవ్వగనాయకుఁ డిట్లు యుద్ధమం
దునఁ బరతం జెలంగుచును ♦ దోరపుయత్నము చేయుచుండుటన్. ౨౧ 4682

చ. జనపతి గాంచి [2]నవ్వునటు ♦ సాయకవారము వింటఁగూర్చె; నం
తనతఁడు లక్ష సంఖ్యలుగ ♦ దారుణబాణము లేయఁ గాంచి యా
దనుజవిభుండు బాణసము♦దాయము లాకసమెల్ల నింప నే
సెను; మఱి వారలిద్దఱును ♦ శీఘ్రగతుల్ మెఱయంగఁ బూన్కితోన్. ౨౪

క. శరవర్షంబులు గురియఁగఁ; బరంపరలుగాఁగ నవి ♦ వ్యాపించుట నం
బర మురుశరకల్పితమగు, సురపథభంగిగఁ జెలంగి ♦ చూడం దగియెన్. ౨౫

సీ. ఒకసాయకంబైన ♦ నురులక్ష్యమే లేక వైవంగఁ బడకుండె ♦ వరుస గుఱిని
ఛేదింప లే దొక్క ♦ విశిఖమైనను గుఱిఁ దగిలి నిష్ఫలమైన ♦ ది గలుగ దొకఁ
డైన నీరీతి బా♦ణాళులఁ గురిపింప వారలశరములు ♦ వరుసమీఱ
నొండొంటి దాఁకుచు♦నుర్విపైఁ బడియె; సవ్యాపసవ్యంబుల♦నరుగుచు నెవు

తే. డంబకంబులు వైచుచు ♦ నంబరమున
నూర్పు పుచ్చుట కేనియు ♦ నొక్కయింత
సందు లేకుండ సాయక♦జాలములు త
గంగఁ జేసిరి భూరిసం♦గరము నపుడు. ౨౬ 7690

---

1 ధనుషా కథం గదాదిమోచన మిత్య త్రాహ-అనునవతారిక కీపద్యప్రథమపాదము తెనుఁగు.
2 ప్రహస న్నివ కాకుత్థ్సః-అనిమూ.

చ. దనుజవరేణ్యఘోటకవి♦తానము రాముఁడు రామచంద్రున
శ్వనికర మాసురారిపతి ♦ బాణపరంపరఁ గొట్టుచున్ జవం
బున నితరేతరంబు బలు♦పూనికమీఱఁ బ్రతిక్రియం గరం
బొనరుచుచున్ మహోగ్రముగ ♦ యుద్ధముచేయుచు నుండి రెంతయున్. ౨౭

ఆ. ఒకముహూర్తకాల ♦ ముగ్రంబుఁ దుములంబు, రోమహర్షణంబు♦నై మఱింత
పూన్కితోడ జరగె♦భూరియుద్ధము; మహా,బలయుతుల్ సురారి♦పతినృపతులు.

క. సునిశితశరముల యుద్ధం,బును సల్పుచునుండ నసుర♦పుంగవుఁ డాత్మన్
దనధ్వజము గూల్చినందునఁ,గను నరపతిమీఁద మిగులఁ ♦ గోపం బొందెన్.

నూటతొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౧౦ - వ సర్గము.

రాముఁడు రావణుశిరంబుల నూటయొకపర్యాయములు ఖండించుట.

చ. అని నపుడా నృపాలవరుఁ ♦ డాసురభర్తయు నొక్కపూన్కిఁ జే
య నిఖిలభూతముల్ మదుల♦యం దొగి విస్మయ మంకురింపఁగాఁ
గనుఁగొనుచుండఁ; వారలిటు ♦ గాంతరథంబులపైఁ జెలంగి యొ
క్కని మఱియొక్కఁ డుగ్రగతిఁ ♦ గ్రాలఁగ మార్కొనుచున్ మహాక్రుధన్.

క. శరముల నొప్పించుచుఁ దన,పరునిం జంపంగఁ దలఁచి ♦ బలువిడి నొప్పిం
ప రహిన్ వారల సారథు, లరదంబుల రాకపోక♦లందు నిపుణతన్. ౧½

తే. మండలంబుల వీథుల♦మహితగతివి
శేషములఁ జూపుచుండ నా♦చిత్రరథము
లతిభయంకరములుగాఁగ ♦ నగపడియెను;
రాముఁ డెంతయు నొప్పించె ♦ రావణు నని. ౩½ 4696

క. రావణుఁ డారఘురాముని, నావిధమున నొంచె నిట్టు ♦ లన్యోన్యము పెం
పావహిలన్ శరతతులన్, వేవే వైచుచును గమన♦వేగము నచటన్. ౪ 4697

క. కనఁబఱచి రడరుటందును, వెనుకకుఁగాఁ బోవుటందు ♦ వితతంబుగ; నం
త నిరువురాగతిశరముల, ననూనముగ వైచుచుండ ♦ నావరరథముల్. ౫ 4698

క. ధారాసారము గురిసెడు,వారిదములరీతిఁ గానఁ♦బడుచుండెను; నా
ఘోరాహవమున నీగతి, వా రరదముల బహుగతులఁ ♦ బఱపుచు మరలన్. ౫½

ఆ. నిలిపి రభిముఖముగ ♦ మెలఁకువ నన్యోన్య
రథములకు; ననంత♦రంబ యుద్ధ
మునను గమన మేమి♦యును లేనివారల
యరదములు తమంత ♦ నాస్థలమున. ౬½ 4700

సీ. యుగముయుగంబుతో ♦నొగిఘోటకంబులు సైంధవములతో ధ్వ♦జంబుధ్వజము
తోఁ గూడియున్నట్లు♦తోఁచిపొల్చెను; రాముఁ డంతఁ జాపమునుండి♦యతివిభాసు

రాంబకములు నాలు ♦ గడరించి రావణు నశ్వచతుష్కంబు ♦ నవతలఁ జను
నట్లు తోలెను; రావ♦ణాసురుం డాత్మాశ్వములఁ దొలఁగించినం♦దులకుఁ గ్రోధ
ఆ. పరవశుఁడయి తీవ్ర♦బాణంబు లారాము, పైనవైచె; రామ♦భద్రుఁ డట్లు
బలమునఁ దగుదనుజ♦వల్లభశరములు, మేనఁ గ్రుచ్చుకొనిన ♦ దాన నాత్మ.

క. కనఁడయ్యె వ్యథ వికారం,బును సుంతయు; దనుజవితతి♦పుంగవుఁ డమరే
శునిసారథియగు మాతలిఁ, గని కులిశాపాతరవము♦గల బాణములన్. ౧౧

క. పరిపఱపె నతనిపై; నా, శరములు గురుజవము మెఱయఁ♦జని యంగమునం
జొరఁబడియెన్ దానికి నా, వరసారథి సుంత మూర్ఛ♦ వ్యథను గనకయే.

క. స్థిరముగనుండెను; రాముం, డరాతి తనునొంచుటకు ర♦వంతయు నాత్మన్
బరమాగ్రహ మొందఁడు కా,ని రావణుఁడు మాతలిని సు♦నిశితశరములన్.

ఆ. నొవ్వఁ జేయుటకు న♦నూనాగ్రహము నొంది
శరగణమ్ము లేసి ♦ శత్రుదనుజు
విముఖునిగ నొనర్చె; ♦ వీరుఁడా రాముఁడు
పదుల రెంటమూటఁ ♦ బదిట మఱియు. ౧౪ 4705

క. శరములను నఱువదింటను, మరల సహస్రముల దనుజ♦మాన్యరథంబున్
గరము మునుఁగంగఁ జేసెను;, నరదంబున నిశ్చలుఁడయి♦యాదనుజపుఁడున్.

మ. పరమామర్షముతో గదాముసలముల్ ♦ పైపైన వర్షించి భూ
వరు నొంచెం బ్రతిగాఁగ; న త్తఱిఁ గనన్ ♦ ఘోరంబుగాఁ జాలభీ
కరమై గగ్గురుపాటు గల్గునటుగాఁ♦గం దొమ్మియుద్ధంబు త
త్తరుణంబందుఁ గనంబడెన్; ముసలసం♦తానంబులన్ వైవఁగన్. ౧౬ 4707

తే. గదల గుప్పింపఁ బరిఘని♦కరము వైవ
గల్గు రవములకు శరపుం♦ఖములపాత
మునకు ఘూర్ణిల్లె నాయేడు♦వననిధు లొగి;
సాగరము లట్లు ఘూర్ణిల్ల ♦ సకలఘణులు. ౧౭ 4708

క. పాతాళవసతు లౌటను, నాతెఱఁగునఁ గంప మొంది ♦ రటు దానవులున్
భీతిలిరి వేనవేలుగ;, భూతలము నరణ్యశైల♦ములతో వడఁకెన్. ౧౮

చ. ఖరకరుఁ డాత్మకాంతు లడఁ♦గం గృశియించెను; వీవకుండె నా
మరుదధిపుండు సిద్ధులును ♦ మానివతంసులు దేశగాయకుల్
సురలును గిన్నరోరగులు ♦ సొంపు తొలంగఁగఁ జింతనొంది; ర
త్తరుణమునన్ సురల్ మునిన♦తంసులు చక్కనిమానసంబులన్. ౨౦ 4710

తే. గోవులకు బ్రాహ్మణులకును ♦ గుశలము తగుఁ
గాక శాశ్వతములుగ జ♦గంబులుండుఁ

గాక రాముండు రావణుఁ ♦ గదనమందుఁ
జక్కఁగ జయించుఁగాకని ♦ జప మొనర్చి. ౨౧౪ 4711

క. ఘోరమయి రోమహర్షణ, మౌ రాక్షసరాజ భూత♦లాధీశుల దు
ర్వారమహాహవముఁ బయిం, జేరి కనుంగొనిరి; చాలఁ ♦ జిత్రముగాఁగన్. ౨౨

సీ. గంధర్వులప్సరల్♦గములుగాఁ గూడి యప్పెనుసంగరముఁ గాంచి♦యనుపమాన
మగుదానిపై ఖరి ♦ కచ్చెరువడి యంబరమువంటిదైన ద♦భ్రంబె వనధి
వంటిది తలపోయ ♦ వనధియే యారీతి రామరావణులసం♦గ్రామ మనఁగ
రామరావణులసం♦గ్రామమువంటిదే యని పల్కుచున్ వారి♦యనిఁ గనుఁగొను

తే. చుండి; రాఘుకులకీర్తి♦మండనుఁడు మ
హాభుజుండగు రాముఁ డ♦త్యంతరోష
మున వెలుంగుచుఁ గ్రూరాహి ♦ కైనయయి క్రూర
మగ్రమునఁగల బాణ మ♦య్యదనునఁ గొని. ౨౪ 4713

చ. ధనువునఁ గూర్చి కాంతుల ని♦తాంతము గ్రాలుచుఁ గుండలోన్నతిం
దనరుచునున్న యాదనుజ♦తల్లజశీర్షముఁ ద్రుంచె నద్ది యు
ర్విని బడ మూఁడులోకములు ♦ వేడుకఁ గాంచిన వట్టిశీర్షమొ
య్యన మఱి యొక్కఁడప్పుడు త♦దంగమునన్ మొలచెం గ్రమంబునన్. ౨౬

తే. *అట్లు మొలచిన రెండవ♦దైన యతని
శిరము నేకార్యమైనను ♦ శీఘ్రముగ నొ
నర్చువాఁడౌట నన్నర♦నాథుఁడు నిజ
హస్తలాఘవమున సాయ♦కాళిఁ ద్రుంచె. ౨౭ 4715

చ. శిరమిది భూమిపైఁ బడిన ♦ శీఘ్రమ వేరొకమస్తకం బదే
వరుసఁ గనంబడెన్; నృపతి ♦ వజ్రసమానశిలీముఖంబులన్
ధరణిఁ బడంగఁ జేసె నని ♦ దానిని గూడ; నిదేవిధంబునన్
శిరములు పుట్టుచుండఁ గని ♦ శీఘ్రమ యేకశతోత్తమాంగముల్
శిరములఁ ద్రుంచినన్ దనుజ♦సత్తము జీవితసంక్షయం బటన్. ౨౮ 4716

క. కనఁబడ కుండెను రామున;, కనుపమదివ్యాస్త్రవిదుఁడు ♦ హతరిపువీరుం
డును కౌసల్యానందం,బును వృద్ధిం గాంచఁ జేయు ♦ పూతధిషణుఁడున్.

క. వీరుఁడునగు రాముఁడు మది, మారీచుని నెట్టి తీవ్ర♦మార్గణములచే
ఘోరాటవిఁ జంపితినో, క్రూరుల ఖరదూషణులను ♦ గోరికమీఱన్. ౩౦

సీ. ఏబాణముల వధి♦యించితినో మఱిదండకాటవి విరా♦ధదనుజవరుఁ
గ్రౌంచాఖ్యవనమునఁ ♦ గర్బురేంద్రుఁ గబంధు నేబాణముల వధి♦యించివైచి

* క్షిప్రహస్తేన రామేణ క్షిప్రకారిణా-అనిమూ.

తినా యాశరము లెల్లఁ ♦ దీవ్ర యుద్ధంబున సఫలంబు లగునని♦స్వాంతమందు
నమ్మియుండెడునట్టి ♦ విస్మహితాంబకములు రావణునియందు ♦ నలఘుశక్తి
తే. మాని లఘుశక్తిగలవయి ♦ మ్రాన్పడి యిటు
లుండుటకు హేతు వేమియో ♦ యూహచేయఁ
దోఁపకున్న దటంచు నా♦భూపుఁ డపుడు
చింతిలుచునుండి యంతలోఁ ♦ జింతమాని. 33 4719

క. మనమునఁ బరాకునొందక, దనుజేంద్రు నురంబుపైన ♦ దారుణశరవృ
ష్టిని గురిసె; రథగతుండగు, మనుజాశనపతియుఁ గుపిత♦మానసుఁ డగుచున్.
క. అని రామునిపై గదలను, ఘనముసలంబులను వైచి ♦ కడునొప్పించెన్
మనుజేంద్ర దనుజనాయకు, లనుపమగతిఁ దద్ధరాధ♦రాగ్రము మీఁదన్. ౩౪
క. *పెనుక్రోధంబున నంబరమున నెగసియు ధరణిభాగ♦మును జేరియుఁ బో
రను భూమినభోగిరులను, గనుఁగొనఁ దుములంబుగాఁగ ♦ గగురుజనింపన్.
క. జరగెను భయంకరంబుగ;, సురదానవయక్షరాక్ష♦సులును బిశాచో
త్కరములుఁ బాములు గన సంగర మది సప్తత్రియామ♦కంబుగఁ జెల్లెన్.
తే. రాత్రిఁ బగటను నొకముహూ♦ర్తంబు నొక్క
క్షణమ యైనను వారల ♦ కదన మింత
యైనను విరామ మొందక ♦ యనుపమాన
మగుచు సాగెను జూడ న♦త్యద్భుతముగ. ౩౫ 4724

చ. దనుజవిభుండు నాదశర♦థప్రియనందనుఁ డేపుమీఱ ని
ట్లని నొనరింప జేనికి జ♦యం బిఁకనైనను గల్గ దేమొ యం
చనుపమబుద్ధివైభవము ♦ నందిన మాతలి సంగరంబుచే
యు నృపతిఁ గాంచి యిట్లనియె ♦ నూహ చెలంగఁగ సత్వరంబుగన్. ౩౬

నూటపదియవ సర్గము సంపూర్ణము.

---

౧౧౧ - వ సర్గము.

శ్రీరాముఁడు బ్రహ్మాస్త్రముచే రావణు వధించుట.

క. వీరవరేణ్యా! తెలియని,వారివలెన్ దనుజవిభుని♦భంగిఁ బెనఁగెదే
భూరమణా! మనుజులచే, నీరాక్షసుఁ డనిని దెగుట ♦ యెంచి యమర్త్యుల్.
తే. నిశ్చయించినకాలంబు ♦ నేఁడు వచ్చెఁ
గాన వీనివధంబున♦కై నియతిని
నిపుడు బ్రహ్మాస్త్రమును వైవు ♦ మితనిమీఁద
ననుచు స్మృతిఁ గల్గఁజేసె నా♦యస్త్రమాత్మ. ౧ 4727

* అంతరిక్షే చ భూమౌ చ పున శ్చ గిరిమూర్ధని - అనిమూ.

క. మాతలి పల్కినమాటల, నాతఱి రాముండు వీర్య♦ మలరుచునుండన్
జేతస్సున స్మరియించుచు, భీతిల [1]బుసకొట్టు పాము♦విధమునఁ దగుచున్. ౩౫

క. అనుపమకాంతుల మెఱయుచుఁ, గన నద్భుతమైన బ్రహ్మ♦కాండమ్మును గై
కొనియెన్; భగవంతుండయి, [2]యనూనవీర్యమునఁ బొల్చి♦యమలమహిముఁడై.

క. తనరారునగస్త్యుండును, దనకు విరించనుఁడు కృపను ♦ దయచేసిన దా
ని నమోఘము నగునస్త్రం,బును రామున కొసఁగె శత్రు♦పూగము నణఁపన్.

సీ. అమితతేజుండగు ♦ నబ్జజుం డద్దాని నింద్రునకై సృజి♦యించె మూఁడు
జగముల నొక్కట ♦ జయమందఁ గోరెడు శక్రునిమిత్తమై ♦ సారమైన
యస్త్రంబు నద్దాని ♦ నలరించి యొసఁగెను; మును దేనిఱెక్కల ♦ ననిలపతియు
నలుఁగున భాస్కరా♦గ్నులు నధిదేవతలై యుందురో దేని♦యంగ మంబ
తే. రాభమై మేరుమందరా♦ఖ్యావనీధ
రములవలెనె గురుత్వంబు ♦ ప్రబలఁ దగునో
యట్టి బ్రహ్మాస్త్ర మతిభాసు♦రాంగ మగుచు
గనకభూషితమును సుపుం♦ఖంబు నగుచు. ౬౫ 4731

ఆ. వితతభూతసార ♦ మతులితంబు గ్రహించి, విరచితమయినూత్న♦విధమునఁ గడు
మెఱయుచుండు; ధూమ♦మిశ్రితకాలాగ్ని,వలెను దీప్తభుజగ♦భంగిఁ దనరు.

క. పరనాగాశ్వశతంబులఁ, ద్వరగా భేదించునదియు ♦ దస్యునగరభీ
కరవిలసద్ద్వారంబులఁ, బరిఘంబుల గిరులఁ గూడఁ ♦ బ్రద్దలుచేయన్. ౮౫

క. నానాదనుజాస్రయుతం,బై నిజతనువొప్ప మెదడు♦నందు మునిఁగి యెం
తేనిన్ భీతికరంబై, యానిర్జరనాథువజ్ర♦మట్లు దృఢంబై. ౯ 4734

క. గురునాదముకలదై సం,గరముల నేకపట మున్నఁ♦గాని విడువ కా
తురమునఁ జెందుచు భూతో,త్కరభయదంబగుచు నశని♦కల్పంబగుచున్.

తే. ఊర్పులను బుచ్చు ఫణిరీతి ♦ నొప్పి గృధ్ర
[3]కంకవళపక్షులకు వంచ♦కముల కసుర
గణములకు యుద్ధమందు ని♦కామతృప్తి
గాఁగ నాహారమొసఁగుచుఁ ♦ గ్రాలునదియు. ౧౧ 4736

క. అనిలో యమునిం బోలుచుఁ, గన భీకరమగుచు వెలయుఁ ♦ గపులకు మోదం
బును రాక్షసులకు నాశన,మును గల్గింపంగఁ జాలి ♦ ముఖ్యతమంబై. ౧౧౫

ఆ. అందమగుచుఁ జిత్ర♦మయి పలురీతుల, వెలయు వైనతేయు♦వితతపక్ష
తతినిఁ గట్టఁబడుచు ♦ సతతంబు లోకాళి,యందు నుత్తమ మగు♦నంబకమయి.

సీ. ఇక్ష్వాకువంశ్యుల ♦ కెల్ల భయంబును బోఁగొట్టఁ జాలి రి♦పువ్రజముల
యశము హరించుచు ♦ నలరుచు రామున కత్యంతహర్షదం♦బై చెలంగు;

1 నిశ్వసంత మి వోరగమ్-అని మూ. 2 అమోఘం యుధి వీర్యవాన్-అని మూ. 3 కంకగృధ్రబకానాం చ-అని మూ.

నట్టి బ్రహ్మాస్త్రంబు ♦ నమ్మహాబలుఁడగు రాముండు గైకొని ♦ ధీమహిమము
వెలయుచు నుండఁగ ♦ వేదోక్తవిధిచేత మంత్రించి ధనువున ♦ మానితగతిఁ
తే. గూర్చి; నాగురుశరమును ♦ క్షోణివిభుఁడు
ధనువునం గూర్చుచుండ భూ♦తమ్ము లెల్ల
భయము నొందె ధరిత్రియుఁ ♦ వడఁకె; రాముఁ
డంత సంక్రుద్ధుఁడై ధను ♦ వట్టె లాగి. ౧౫ 4739

క. శరవర్యమ్మును దానిని, బరమర్మచ్ఛేదకమును ♦ బరమాయత్తుం
డురుబలుఁడునైన యాతఁ డ,సురపతిపై వైచె; నంత ♦ సునిశితశరముల్. ౧౬

క. సురపతిబాహుచ్యుతిఁ గని, త్వరగాఁ జనువజ్రమట్లు ♦ దారసిలన్ రా
కురుకల్పాంతయమాకృతిఁ, గరము నివారింపరాక ♦ కడు భీషణమై. ౧౭

మహాస్రగ్ధర. చని రక్షోనాథువక్ష♦స్స్థలిఁ బడియె; జవ♦స్ఫారముం గల్గి పద్మా
ననునస్త్రం బద్ది యంతన్ ♦ సకలరిపుతనూ♦సంతతిన్ రూపుమాపం
గను జాలుం గాన వైవన్ ♦ గఱకుదనుజవ♦క్షస్స్థలిన్ దాఁకి చీల్చెన్;
ఘనమై ప్రాణాంతకంబై ♦ కఠినతరమునై ♦ క్రాలు నాయస్త్ర మంతన్. ౧౮

చ. దనుజునిఱొమ్ము నెత్తుటను ♦ దా నోగి మున్గుచు సత్వరంబ యా
తనివగు ప్రాణముల్ గొనుచుఁ ♦ దద్హృదయంబుననుండి లేచి చొ
చ్చెను ధరణిన్; శరం బదియు ♦ శీఘ్రము రావణునిన్ వధించి యా
తనిరుధిరంబునం దడిసి ♦ తచ్ఛవిఁ గ్రాలుచు భీకరాంగమై. ౧౯ 4743

క. తనపని యొనరిచి వినయం,బున నంబులపొదిని జొచ్చెఁ; ♦ బురుహూతరిపుం
డును హతుఁడై ప్రాణములను, దనజీవితమును ద్యజించు ♦ తరుణమునందున్.

ఆ. అతనిచేతనున్న ♦ యాపెనుచాపంబు, పట్టువదలి బాణ♦పంక్తితోడ
ధరణిఁ బడియెను; భయ♦దంబగు జవమును,నతులతేజముగల♦యాదనుజుఁడు.

క. అసువులు చన వృత్రాఖ్యం, బసురుఁడు వజ్రమునఁ గూలు♦నట్లుగ వడితో
డ సమరధరణి రథచ్యుతి, నసురులు భయమందఁ బడియె ♦ నానమయమునన్.

క. హతశేషులైన దనుజులు, క్షితిఁబడిన సురారిఁ గాంచి ♦ స్వీయవిభుండున్
హతుఁ డగుట బెదరి దిక్కుల, కతిజవమునఁ బాఱి; రంత ♦ నాకపివరులున్.

క. తరుహస్తులగుచుఁ బంచా,స్యరవంబులు చెలఁగ రాక్ష♦సాళిని నాసం
గరభూమినుండి తోలిరి, సురవైరులు తమవిభుండు ♦ క్షోణిఁ బడుటయున్.

క. రాముఁడుజయంబునొందుటఁ, దామొగిఁగనుఁగొనుచుఁగపివి♦తతిహర్షమునన్
భీమగతిం దమ నొంపం,గా మానము దూలి ప్రావు♦గల్గమి మిగులన్. ౨౫

తే. ఆననంబుల బొప్పంబు ♦ లట్టిచిన్నఁ
గరుణఁ బుట్టెడురీతి లం♦కను గనంగఁ
బాఱి రతిభీతులై; జయ♦ప్రభలవెలయు
వానరులు సంప్రమోదసు♦స్వాంతులగుచు. ౨౬ 4750

క. రామునిజయంబు రావణుఁ, డామెయిఁ దెగుటయును బొగడి ♦ యారవములచే
భూమివడఁకంగఁ జేసిరి, వ్యోమమునన్ శుభరవంబు ♦ లొప్పుచునుండన్. ౨౮

క. సురదుందుభి మ్రోసెను; స,త్పరిమళములఁ దాల్చి యనిల♦పతి సుఖముగ న
త్తరుణమున వీచె; రాముని,యరదముపయి దివమునుండి♦యలరులగుములున్.

ఆ. ద్రోయ రాకయుండఁ ♦ దోడ్తోనఁ గురిసెను;
ధరణిఁ గపులనుతుల♦తతులె కాక
యంబరమున సుమహి♦తాత్ములౌ దివిజుల
సాధుసాధువాక్య♦సముదయ మొగి. ౨౯ 4753

క. వినఁబడియె భూమియందును;, దనుజుఁడు రౌద్రుండు లోక♦తతిభీకరుఁ డ
య్యనిఁ దెగుట దేవచారణు, లనూనమోదంబు నొంది; ♦ రంత నృపతియున్.

చ. దనుజలలాముఁ ద్రుంచి ప్రమ♦దంబును దాఁ గని స్వీయరాజ్యముం
గొనిన దివాకరాత్మజుని ♦ గోమలగాత్రు మహాబలాఢ్యునిన్
వనచరనాథుపుత్త్రుఁడయి ♦ వ్రాలిన యంగదుఁ బ్రీతచిత్తులై
తన కెదునట్లొనర్చె; సుర♦తల్లజు లందిరి సుప్రసన్నతన్. ౩౧ 4755

సీ. దిశలెల్ల నిర్మల♦దీప్తుల వెలుఁగొందె విమలరీతిని విను♦వీథి వెలసె
ధరణి కంపింపక ♦ తనరారె వాయువు చక్కఁగా వీచె భా♦స్కరుఁడు సుస్థి
రప్రకాశుండయి ♦ రాజిల్లె; నర్కపుత్త్రవిభీషణాదులు ♦ తగినమిత్త్రు
లగు జాంబవన్ముఖు ♦ లాలక్ష్మణుం గూడి యరిగి రాముఁడు విజ♦యంబు నొంది

తే. యుంట కెంతయు హృష్టులై ♦ యొప్పమిగుల
నలరురాముని నియతిఁ బూ♦జాదికముల
నలరఁ జేసిరి; గురుతేజుఁ ♦ డగుచు రఘుకు
లాధిపుల కాద్యుతిం గూర్చు ♦ నానృపుండు. ౩౩ 4756

చ. అని రిపులన్ వధించి తన♦దౌ శపథంబును దీర్చి చక్కఁగా
వనచరసంఘయుక్తుఁడయి ♦ వాసవుఁ డయ్యమరాళిఁ గూడి యొ
ప్పినగతి దేవతానుతులఁ ♦ బెంపువహించుచు రామచంద్రుఁ డొ
ప్పెను జగమెల్ల హాయిఁ గని ♦ ప్రీతి వహించుచు నుండ నంతటన్. ౩౪

నూటపదునొకండవ సర్గము సంపూర్ణము.

---

౧౧౨ - వ సర్గము.

రాముఁడు విభీషణు సాంత్వసించుట.

తే. రామనిర్జితుఁడయి గత♦ప్రాణుఁ డగుచు
ధరణిఁ బడియున్న యన్నను ♦ దనుజపతిని
గాంచి వగపెల్లిదంబునఁ ♦ గదలు మది వి
భీషణుం డిట్లు శోకించెఁ ♦ బెంపు దూలి. ౧ 4758

క. వీరా! విఖ్యాతమహా,శూరా! సువినీతశాస్త్ర♦శుంభత్పాండి
త్యా! రమ్యతరసుశయ్యల, గారవమునఁ బవ్వళింపఁ♦గాఁ దగదు గదా?. ౧౫
క. అని నిహతుఁడవై దీర్ఘము, లనుపమములు నైన భుజము ♦ లట్టిటు చలనం
బును గాంచకుండ నంగద,ఘనభూషితములను నిట్లు♦గాఁ జాఁచి కడున్. ౨
క. ధరఁబడుట సుంత గదలిన,సరసిజమిత్రాభమగుచుఁ ♦ జంచద్రీతిం
బరఁగెడు ముకుటముతో నీ,ధరఁ బడియున్నాఁడ వేల? ♦ దనుజవరేణ్యా!. ౩
క. మును వీరా! యెట్టిఫలం, బనూనముగఁ గల్గు ననుచు ♦ ననువాదము చే
సినవాఁడనో యాపలుకులు, మనసిజమోహావృతమగు ♦ మది నీకగుటన్. ౩౫
తే. ఎంతమాత్రమురుచియింప♦ కేచనియెను,దత్ఫలమునేఁడునీకుఁబొం♦దంగవలసె;
నాప్రహస్తేంద్రజిత్తుల♦న్యదనుజాళి,కుంభకర్ణుండును నరాంత♦కుండుమఱియు.
క. అతిరథుఁడగునతికాయుఁడు, దితిజేశుఁడ వీవు నైనఁ ♦ దీవ్రంబగు ను
ద్ధతిసీతాహరణమున జ,నితమగు పాపంబు నెన్న ♦ నేఱరు గాదే. ౪ 4764
తే. దానికిం దగుఫల మిట్టి♦దఱసి గల్గెఁ;, వివిధనీతివితానసే♦తువు గతించె
ధర్మవిగ్రహ మేగె; స♦త్త్వనిధి చనియె, స్తోత్రపాత్రైకవిషయమే ♦ పోలె నకట.
చ. సరసిజబాంధవుం డిపుడు ♦ క్ష్మాపతిపైఁ బడునట్టులున్ నిశా
కరుఁడు తమస్సులో మునుఁగఁ♦గాఁ దగునట్టులు వీతిహోత్రుఁడున్
ద్వరపడి చల్లనైనటులు ♦ భాసురశస్త్రవితానధారులం
దరయఁగ మేలుబంతియగు ♦ నట్టిఁడు వీరుఁడునైన యీతఁడీ
ధరఁ బడనయ్యె; నాశ్రయమె ♦ తాఁ గననేరకయే కృశించుచున్. ౬౫ 4766
తే. తనదువ్యాపార మెడల ను♦త్సాహశక్తి
యున్న దయ్యెను; దనుజగ♦ణోత్తముఁ డని
నిహతుఁడై పాంసుదిగ్ధుఁడై ♦ నిద్రపోయి
నట్టులుండఁగ నిట్టి వీ♦రాధిపతిని. ౭౫ 4767
తే. కోలుపోయిన ధరనుండఁ ♦ జాలు నేది
యింక; ధైర్యమె చిగురుగ ♦ హితమగుప్రస
హనమె సాధుప్రసూనంబు♦గను దపంబె
బలముగా శౌర్యమే మూల♦పరముగాఁగ. ౮౫ 4768
క. తనరెడు రావణభూరుహ,మును రాఘవమారుతము స♦మూలముగాఁ ద్రెం
చెను; దేజంబె విషాణము,గను బూర్వ్వలగణమె వీఁపు♦గాఁ గనుపట్టన్. ౧౦
క. ఘనకోపమె తలక్రిందుగఁ, గనఁబడు దేహముగ దయయె ♦ కరముగఁ దగునీ
దనుజేశమత్తగజమును, మనుజాధిపసింహ మొక్క♦మాడ్కి బలిమిమై. ౧౦౫
తే. పట్టుకొని చంపి నేలపైఁ ♦ బడఁగ వైచె;
విక్రమోత్సాహములు విజృం♦భించినట్టి

జ్వాలలుగ నూర్పులే ధూమ♦సంచయముగ
న్వబలమే యుష్ణముగ సుతే♦జంబు చెలఁగ. ౧౪ 4771

క. వెలసెడు రావణవహ్నుని, నీలాధిపతిద్వైన రఘుకు♦లేశుఁ డనంగాఁ
జెలఁగెడు మేఘుఁడు చల్లా,ర్చె లలిన్; నిశ్శేషముగ వి♦రించి కృత మిదా.

*సీ. దనుజవర్యులెవాల♦మునుమూఁపురమువిషాణములుగాఁదగరిపు♦సమితిగెలువఁ
జాలివైరుల నెల్ల ♦ సమయింప వాఁతియై గంధద్విపంబునాఁ ♦ గ్రాలి విషయ
చాపల మనునదె ♦ శ్రవణచక్షుస్సులై యలరారు రక్షోగ♦ణాధిపవృష
మని రామశార్దూల♦మున హతమై పడె;నని శోకసంయుక్తుఁ ♦ డగుచు యు_క్తి

తే. యుక్తవాక్యాలఁ బలుకుచు ♦ నొప్పునర్థ
మిట్టిదని తర్కమున నిశ్చ♦యింప నేర్చ
నట్టి యవ్విభీషణుఁ గని ♦ యనియె రాముఁ;
డితఁడు తనవిక్రమము చూప ♦ కితరులవలె. ౧౫ 4773

క. ధరఁ బడలే డితఁడు సం,గరమున విక్రమము భయముఁ ♦ గల్గింపంగా
సరిచూపుచు నుత్సాహము, పరఁగన్ భయమెడల నేలఁ ♦ బడియెం గంటే?.

క. పరలోకవృద్ధిఁ గోరుచు, ధరణీశ్వరధర్మమందుఁ ♦ దమి నిలిచి రణా
జిరమున హతులగు పూరుష,వరులం దలపోసి యిట్లు ♦ వగవఁ దగదునూ. ౧౬

చ. శతముఖుతో జగత్త్రయము ♦ సాధ్వస మందెను యేనివిక్రమో
ద్ధతి; కల బుద్ధిమంతుఁడగు ♦ దానవనేత యనింబడంగ ని
వ్వితమున దుఃఖ మొందుదురె; ♦ వింతయె చావన దుఃఖ మొందుటం
చితరులఁ బోలి పల్కెదవొ ♦ యేమొ? జయంబె రణాంగణంబునన్. ౧౭

తే. కలుగునని యెడు నియమ మి♦క్కాలమువఱ
కెప్పుడును బుట్టలేదునూ ♦ హితమనీష!
వీరుఁ డని శత్రువులనైన ♦ విక్రమమునఁ
జంపు రిపుహతుఁ డగు దాను ♦ సత్వమెడల. ౧౮ 4777

చ. మనమున క్షత్త్రధర్మ మొక♦మాటు తలంపుము సంగరాంగణం
బున హతుఁడై సురాలయముఁ ♦ బొందుట పూర్వులచేత నుక్తమై
తనరెడు; క్షత్త్రియావళి మ♦తంబునునౌఁ; బ్రధనంబునన్ మృతిం
గను ధరణీశుఁగూర్చి వగఁ ♦ గాంచఁగ రాదని శాస్త్రి మెన్నఁజూ. ౧౯

చ. కనుకనె శాస్త్రినిశ్చయముఁ ♦ గాంచి జనించిన వార లంతముం
గనుట ధ్రువంబటంచు మతిఁ ♦ గాంచి వగం దగ మాని యింకనే
పని యొనరింపనౌనొ యది ♦ బాగుగ నెంచు మటంచుఁ బల్కె; ని
ట్లని హతవిక్రముండయిన ♦ యానరనాథుఁడు పల్క నాతఁడున్. ౨౦ 4779

* సింహర్క్షలాంగూలకకు ద్విషాణః పరాభిజిద్గంధనగంధహస్తీ, రక్షోవృషశ్చాపలకర్ణచక్షుః క్షితీశ్వరవ్యాఘ్రహతోఽవసన్నః-అనియూ. సింహర్క్షాః రాక్షసాః-అనివ్యాఖ్య.

తే. శోకసంతప్తుఁడగుచు న♦స్తోకవిక్ర, మాధికుండగు నన్నకు ♦ నవుడు చేయఁ
దగినహితమేదియనియెఱుం♦గఁగన్నృపాల,కునకునిట్లనిపల్కెను; ♦ వినయమలర.
చ. చెలియలికట్ట నొంది గురు♦సింధువు భంగము నొందినట్లుగాఁ
గలనున నిన్నుఁ దాఁకి తన♦గర్వము దూలి నశించె నీతఁడే
తొలుత నమర్త్యనాయకుని♦తోఁ ద్రిదశుల్ తనుమార్కొనంగ ని
స్తులజయ మందె కాని తన♦శూరత పోవఁగ నోడఁ డెప్పుడున్. ౨౨ 4781
తే. దానములు చాలఁ జేసి సం♦తతము గురువు
లను నమర్త్యులఁ బూజించి ♦ తనివి నొనఁగ
భోగములఁ బొంది భృత్యులు ♦ పూర్ణసుతులు
గాఁగఁ బోషించి సంతృప్తి♦గా సఖులకు. ౨౨½ 4782
చ. ధనములనిచ్చి శత్రుసము♦దాయమునం బగఁ జక్కఁదీర్చి ని
ష్ఠను జ్వలనున్ విధానమున ♦ సంతతహోమములన్ సుతృప్తిఁ గాం
చునటులు చేసి సత్తపము ♦ శోభిల జ్ఞానియు నొచుఁ గర్మరా
శిని నొనరించి పెంపుఁగనెఁ ♦ జిత్రముగా ధర నట్లుగావునన్. ౨౩½ 4783
సీ. చక్కనిసంస్కార♦సంయుతిఁ గనఁదగువాఁడైన యీసుర♦వైరిపతియుఁ
బ్రేతత్వ మిట్లొంద ♦ నీతతిఁ జేయనౌకృత్యంబునే నీదు♦కృపను బొంది
యొనరింపఁగాఁ గోరు♦చున్నాఁడ; నని యిట్టు లావిభీషణుఁడు కృ♦పావలంబ
నములగు పల్కుల ♦ నమరఁ దెల్పఁగ మహాత్ముఁడై బలవంతుఁ♦డైనరాముఁ
తే. డాసురారికి స్వర్గీయ ♦ మైనయట్టి, సాధుసంస్కార మొనరింపఁ♦జను నటంచు
నాజ్ఞనిడఁబూనియీరీతి♦ననియె; మరణ, మెప్పుడగునప్పుడే వైర♦మెల్లఁదెగును.
*క. కనుకన యింకం బగతోఁ, బనియేమియు లేదు; మనకు ♦ వలయుపనియు న
య్యెను నిక సంస్కారంబును, బొనరింపుము తడవదేల ♦ పూతచరిత్రా. ౨౪½
ఆ. నీకు నెట్లు దనుజ♦నేత యీతఁడు తోడఁ, బుట్టు వగునొ నాకు ♦ నట్టులె యగు
సోదరుండుమతఁడు♦దూహింపఁ బనిలేదు, త్వరగఁగృత్య మింక♦వలయుఁజేయ.

నూటపండ్రెండవ సర్గము సంపూర్ణము.

---

౧౧౩ - వ సర్గము.

రావణుభార్యలు విలపించుట.

క. అనిపలికె; నంత నచ్చట, దనుజేంద్రుఁడు సుహితుఁడైన ♦ దశరథసుతుచే
తను హతుఁ డౌటను విని మా,తనిభార్యలు శోకకర్శి♦తలయి వగచుచున్. ౧

---

* నివృత్తం నః ప్రయోజనమ్-అనియూ. ఇచట నః ప్రయోజనమ్ అనుచోట నున్న శ్లోక ద్వాదశాక్షరముగు 'న'యనువర్ణము గాయత్రియం దిరువదవదగు నక్షరమని గ్రహింపఁదగు. అనఁగా నిరువదవసహస్ర మారంభమయ్యెనని సారము. ఇటఁ దెనుఁగున కందపద్యద్వితీయపాదమున "మనకు" అనుచోటనున్న "న" కారము నః అనుసంస్కృతమునకుఁ బ్రతినిధియని తెలియందగు.

చ. వలదని యెంత చెప్పినను ♦ వారలు మానక భూమిఁ బొంనులన్
గోలఁదికి మీఱు నెవ్వగలఁ ♦ గుందుచుఁ దొర్లుచు ముక్తకేశలై
కలఁగుచు దూడ లంతమునఁ ♦ గాంచఁగ నుత్తలపాటునొందు గో
వులక్రియ సౌధముల్ విడిచి♦పోయిరి నాథునిఁగాంచు నాశలన్. ౨ 4789

క. ఆరాక్షసకాంత లసుర,వీరులతోఁ గూడ వేగ ♦ వెడలి యుదీచ్య
ద్వారంబున భయదంబయి, చేరన్ రానట్టి యచటఁ ♦ జేరి వగవునన్. ౩

*క. హతుఁడైన పతిని వెదకుచు, క్షితినాథకుమార! యనుచు ♦ శ్రీరాఘవునిన్
బతి రావణు నాథా! యని, యతిదుఃఖమునీటఁ బిల్చి ♦ యారవ మెసఁగన్.

తే. శోణితం బనుపంకంబు ♦ సొంపుఁ గూల్పఁ
గాఁ గబంధాంకమయి యున్న ♦ కలహభూమి
నంతటం బూన్కిఁ దిరిగి; రా♦యతివలు పతి
మరణశోకంబుచేఁ గుంది ♦ మ్రాన్పడి కడు. ౪ 4791

చ. కనులను నీరునిండునటు♦గా వడి నేడ్చుచు యూథనాథుఁ డొ
య్యన మృతి నొంద నాఁడుగజ♦మట్టులు బిగ్గఱ నార్చి; రంత నా
వనితలు వీర్యతేజములు ♦ వర్ణము భూరితరంబుగాఁగ న
ల్లనిదగు నంజనంపుగుమి♦లాగున నొప్పుచుఁ జచ్చి భూమిపై. ౫ 4792

క. పడియున్న భర్తఁ గని రా,పడఁతులు; రణపాంసువితతిఁ ♦ బడుకొనినటు క
న్పడుచున్న ప్రాణనాథుని, వడిఁ గని పరవశలునగుచు ♦ వనట మునుఁగుచున్.

క. వనలతలు త్రెంపఁబడి చ,య్యన ధరణిన్ వ్రాలునట్టు ♦ లాతనిగాత్రా
ళినిఁ బడి; రంతట నందొక, వనితామణి ప్రేమభరము ♦ వర్ధిలుచుండన్. ౬

ఉ. రావణుఁ గౌఁగిలించుకొని ♦ రామునిచేఁ దెగినాఁడవే? కటా!
యీవిధి నంచు నేడ్చె, నొక♦యింతి పదంబుల వ్రాలెఁ, గంఠమున్
జేవచెలంగఁ గౌఁగిటను ♦ జేర్చి వధూమణి యొక్క తుండె, న
ప్పావనమూర్తిచావునకు ♦ బాల యొకర్తుక చేతు లెత్తుచున్. ౭ 4795

చ. ధరఁ బొరలాడె, నొక్క వని♦తామణి చచ్చిన భర్తమోము న
త్తరుణమునం గనుంగొనుచుఁ ♦ దానట మూర్ఛిలె, భర్తశీర్ష మొ
క్కరమణి యంకభాగమునఁ ♦ గ్రన్నన జేరిచికొంచు మోము నా
తురమునఁ గాంచుచున్ దుహిన♦తోయము పద్మము నట్లు నెవ్వగన్. ౮

తే. బాష్పవారిని దడుపుచుఁ ♦ బ్రబలరవము
చెలఁగ నేడ్చెను; నిట్టులా♦చేడె లెల్ల
నిహతుఁడై ధరఁబడియున్న ♦ నిజవిభుఁ గని
యార్తలై యేడ్చి యాశోక ♦ మధిక మగుట. ౧౧ 479

* రాజపుత్రేతి వాదిన్యః హా నాథేతి చ సర్వశః-అనిమా.

క. పరవశలై పతిఁ బేర్కొని, సురపతి యొవ్వనికి వెఱచి ♦ చోద్యము గనెనో
పరమభయంబును గనె నెవ్వరికిని యముఁ; డెవ్వఁడతుల ♦ బాహుబలమునన్.

చ. ధనదుని నోర్చి పుష్పకవ ♦ తంసము చేకొనెనో; యెవండు స
న్మలను దేవగాయకస ♦ మూహము నిర్జరులన్ భయంబునన్
మునుఁగఁగఁ జేసెనో రిపుస ♦ మూహభయంకరుఁ డట్టి యిమ్మహా
దనుజవిభుండు యుద్ధమునఁ ♦ దా హతుఁడై యిపు డీవిధంబునన్. ౧౩ 4799

తే. ఒంటిగాఁ బడియున్నవాఁ ♦ డుర్విమీఁద;
దనుజదేవోరగులవల ♦ నను భయం బ
దెంతమాత్రము నెఱుఁగక ♦ యెవ్వఁడలరు
నతని కొకమర్త్యువలన భ ♦ యంబు గలిగె. ౧౪ 4800

క. సురదానవరాక్షసులకుఁ, బరిమార్పఁగ రాని యట్టి ♦ బలశాలి యమ
ర్త్యరిపువిభుండు పదాతిగఁ, బరఁగెడునొక మర్త్యుచేతఁ ♦ బడియె ననిఁ గటా!.

క. సురయక్షాసురగులిల సం,గరమున నెవ్వని వధింపఁ ♦ గాఁ జాలక పో
యిరో యాతఁడు బలహీనుని, కరణిన్ మృత్యువును బొందెఁ ♦ గానొకనరుచేన్.

చ. అని బహుభంగులం బలికి ♦ యాతనిపత్నులు పొక్క; రిట్టులా
దనుజనితంబినీమణులు ♦ తద్గుణముల్ గొనియాడి దుఃఖమిం
తని వచియింపరాక తగ ♦ నాసురభర్తను గూర్చి యింకనుం
గనుఁగవ నశ్రువుల్ దొరుఁగఁ ♦ గా మరలన్ బలవించి రీగతిన్. ౧౭ 4803

ఆ. హితము నీకుఁ గోరి ♦ యే వచియించెడు, మిత్రవాక్యములను ♦ మేలుఁ గూర్చు
వాని వినక నీవు ♦ జానకిఁ దెచ్చితి, వామె మృత్యువునకె ♦ యయ్యె నీకు.

క. దనుజులు హతులై రిప్పుడు;, దనుజులు మేమంతఱమును ♦ దానవవర! నీ
వును గూల్పఁబడితి మొక్కట;, ననుజన్ముఁడు నీకు హితము ♦ నరయునతండున్.

క. దనుజోత్తముఁడు విభీషణుఁ, డనయము తెల్పెను హితంబు ♦ ననువుగ నట్లై
నను మోహంబున నీచా,వును గోరి మహాత్ము నతనిఁ ♦ బొగరున సభలోన్.

క. పరుషము లాడితి; మిథిలా,వరుపుత్రిక సీత భూమి ♦ వరునకు భక్తిన్
మరల నొసంగియె యుండిన, సురరిపువంశమున కెల్ల ♦ శుభమూలమవై. ౨౦

క. తనరాదు నీకు మరణం, బనిఁ గల్గకయుండు దాన ♦ సంపఱకును ని
ట్టి నితాంతఘోరరూపం,బునఁ దగు నాపత్తు కలుగఁ ♦ బోదుగద! యిటుల్.

క. అనుజునికోరిక చెల్లిం,చినయట్లగు మిత్రుఁడగును ♦ క్షితిపతి రాముం
డును దాన విధవలము మే,మును గాకయె యుండు మిష్ట ♦ ములు వైరులకున్.

క. ఫలియింపకుండు; నీవట్టులు చేయక ఖలుఁడవయి క ♦ డున్ మూఢుఁడవై
బలవంతంబుగఁ జెఱలో,పల సీతను బెట్టియుంటఁ ♦ బలలాశనులున్. ౨౨ 4810

సీ. నీవు మేమును నొక్క ♦ నియతకాలంబున నంత మొందితి; మను♦రాధినాథ!
యీకృత్యమెల్ల నీ♦వే స్వేచ్ఛగాఁ జేసినది లేదు దైవమే ♦ యిది యిటులుగఁ
జేయించుచున్నది ♦ క్షితి దైవనిహతుఁడే యరిచేత హతుఁడగు♦నన్యుఁ డట్లు
కాఁడు; మహాభుజా! ♦ కపులకు దనుజులకును నీకు నిట్టు లీ♦ఘోరయుద్ధ
తే. మందు నిట్టివినాశ మొ♦య్యన ఘటిల్లు
టరయఁగా దైవవిహితమా ♦ నింతెకాని
యితరమేమియుఁ గాదు; లో♦కతతి దైవ
మొక్కపనిచేయఁ బూనంగ ♦ నుద్యమించి. ౨౪ 4811

క. ధనబలమునఁ గామంబున, ననుపమవిక్రమముచేత ♦ నాజ్ఞను నద్దా
నిని ద్రిప్పరాదు సుంతయు;, నని పలుమాఱేడ్చి; రిట్టు ♦ లాసురవనితల్. ౨౫
తే. దీనలయి దుఃఖమున మహా♦ర్తిని గృశించి
బాష్పపర్యాకులేక్షణ♦పటలలగుచుఁ
గ్రౌంచపక్షులవిధమునఁ ♦ గలఁత నొంది
యట్టు విలపించి రచటవా ♦ రట్టువగవ. ౨౬ 4813

నూటపదమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౧౪ - వ సర్గము.

మందోదరి విలపించుట, విభీషణుఁడు రావణున కగ్నిసంస్కారము సేయుట.

క. దనుజవరాంగన లీవిధ,మున వనటం గుంద దుఃఖ♦మున వారలలో
దనుజేశునకుం బ్రియసతి,యును బట్టపుదేవియునయి ♦ యొప్పి యసమయై.
తే. తనరు మందోదరియును భ♦ర్తను గనియెను
దీనయై యందుఁ జింతింప ♦ రాని కృత్య
ముల నొనర్చెడు రఘుకుల♦ముఖ్యుచేత
హతుఁడయిన ప్రాణనాయకు ♦ నామె కాంచి. ౧ 4815

క. వనటం గుందుచు దుఃఖం,చెను యక్షపసోదరా! య♦చింత్యగుణాఢ్యా!
యనఘ! మహాభాగా! మన,మునఁ గోపంబందు నయన♦ములఁ గనుఁగొనినన్.
క. వాసవుఁడైనను జక్కఁగ, నీసమ్ముఖమందు నిల్వ♦నేరఁడు మునులున్
భూసురులును*సుయశంబున, భాసిలు గంధర్వులైన ♦ వడఁకుదురు గదా. ౩
తే. ఇట్టి నిన్నిట్లు నరుఁడు జ♦యించె; నీకు
భయపడుచుఁ జారణులు దిశా♦వ్రజమునకును
బాఱిపోయిరి గద యటు♦వంటి నీవు
దనుజనాయక! యని నొక♦మనుజుచేత. ౪ 4818

---

* గంధర్వాశ్చ యశస్వినః-అనియు.

తే. ఎట్లు లోఁడితి వో విభూ! యేల దీన
సిగ్గునొంద విదేమిది? చిత్రరీతి
ముజ్జగంబుల లోఁగొని మొక్కలమగు
సిరిఁ బ్రకాశించుచును నదెస్వరికి నైన. ౫౪ 4819

క. నిలువఁగ రానట్టి మహో,జ్జ్వలవిక్రమమున వెలుంగు వాని న్నినుఁ గే
వలమర్త్యుఁడు వనగోచరుఁ, డలఘుతరంబైన శక్తి ననిఁ జంపెనొకో?. ౬

సీ. మనుజులు చొరరాని త్రిస్థలి వసియించి కామరూపుఁడవయి భీమవిక్ర
ముఁడవయి తగునిన్నుఁ గడఁగి మనుష్యుఁడో నా రాఘవుఁడు దురమందుఁ జంపె
ననునది సరిపడ నట్టులున్నది; సర్వయుద్ధోపకరణంబు లొప్పునిన్ను
సంగరాంగణమున స్ఫారవిక్రమమున నెదిరించి లోఁగొనె నిట్టు లనుట

ఆ. మనుజమాత్రుఁడైన త్రిస్థాపతియె చేసి,నట్టిపనిగ నమ్మ ననువుపడక
యున్న దాత్మ నాకు; మరుజనస్థానమం, దఖిలదనుజయుక్త నాఖరునిని.

క. నీతమ్ముని వధియించిన, యాతఁడినే యీనృపాలుఁ డరయ నరుండే
భూతలమున నని చక్కఁగఁ, జేతన్నున నెఱిఁగితిని విచిత్ర మిదె కదా. ౮

చ. సురలకుఁగూడ దుర్లభము చొచ్చుట కెన్నఁగ లంక యిద్ది యీ
పురి హనుమంతుఁ డొక్కఁగతిఁ బొల్చెడువీర్యముతోడఁ జొచ్చె న
త్తరుణమునందు నప్పుడె నితాంతభయంబును బొందనయ్యె; భీ
కరులగు వానరోత్తములు కంధివరంబున సేతు వేర్పఱన్. ౧౦౪ 4823

తే. కట్టినప్పుడె రాముఁడు కాఁడు మర్త్య
మాత్రుఁడని నేఁ దలంచితి మానసమున
నట్లు కాక యముండె నిన్నని వధింప
నప్రతర్క్యలావణ్యము నగపడంగ. ౧౧౪ 4824

క. జనకజ యాకృతిఁగల మా,యను బన్నుచు రామరూపుఁడై తానే వ
చ్చినవాఁడో? లేక వాసవుఁ, డనూనబలసార! యిచటి కరుదెంచి నినున్.

తే. ఇట్లొనర్చినవాఁడో? యిదెట్లు పొసఁగు?
నని మహేంద్రుఁడు కన్నెత్తియైన నిన్నుఁ
గనఁగ శక్తుండగునె; లోకగణముఁ గావఁ
దగునుపాయంబుఁ గూర్చి చింతి మదిఁ గాంచి. ౧౩ 4826

*క. తనయాశ్రితసంరక్షణ,మున నిరతుండగుచు భూతముల చేతన వ
స్తునికర మాత్మం గల్గిన, ఘనుఁడగుచున్ శాశ్వతముగఁ గ్రాలుచుమఱియున్.

---

* వ్యక్త మేష మహాయోగీ పరమాత్మా సనాతనః, అనాదిమధ్యనిధనో మహతః పరమో మహాన్. తమసః పరమో ధాతా శంఖచక్రగదాధరః, శ్రీవత్సవక్షా నిత్యశ్రీ రజయ్య శ్శాశ్వతో ధ్రువః-అనియూ. దీనికి వ్యాఖ్యాతలు వ్రాసిన పరమార్థసార మిటుఁ దేటపడునని గ్రహింపఁదగు.

సీ. జన్మవృద్ధివినాశ♦సహితుండు గాక బ్రహ్మాదులకంటెఁ దా♦నధికతముఁడు
నగుచును దనువున ♦ నవ్వలి వాఁడయి జగముల నిర్మించు♦శక్తి మెఱసి
శంఖచక్రగదాఖ్య♦సాధనములఁ దాల్చి శ్రీవత్సనామక♦చిహ్నముగల
వక్షస్స్థలుండయి ♦ వరలక్ష్మి నిరతంబు భాసిల్లఁగా జయిం♦పంగరాక
తే. శాశ్వతుండయి ధ్రువుఁడయి ♦ సతతము నల
రారు పరమాత్ముఁడే యగు ♦ శ్రీరఘువరుఁ
డిద్ది నిశ్చయ; మిట్టిప♦రేశుఁ డేల
మనుజుఁడయ్యెనో యనెదవో ♦ విను వచింతు. ౧౫ 4828

క. పరమాత్మ సత్యవిక్రముఁ, డరయఁగ నెల్లెడల నుండు ♦ నావిష్ణువె యీ
శ్వరుఁడెట్టి లోకతతికిం, బరికించి జగద్ధితంబు ♦ వరతేజమునన్. ౧౬ 4829
క. వనచరరూపంబుల దే,వనికరముల్ తన్నుఁ గొలువఁ ♦ దద్వరమును మా
న్పను బూని మనుజదేహం,బును దాల్చి సురారినికర♦ములఁ గూల్చు నినున్.
చ. అని వధియించె నిశ్చయ మి♦దా; మును నింద్రియశక్తి గెల్చి లో
కనిచయమున్ జయించితివి ♦ క్రమ్మఱ నింద్రియముల్ విరోధముల్
మును గలదానిఁ బూని నిను ♦ మూర్ఖుని నొంచెనొ యన్నయట్లు వా
నిని గెలువంగఁ జాలకయె ♦ నీ విపు డిట్టుల మైతి వక్కటా!. ౧౮ 4831
క. పగనలదు రాఘవునితోఁ, దగురీతిన్ సంధిఁ జేయఁ ♦ దగునని నేఁ జె
ప్పఁగ వినవైతివి దానికిఁ, దగుఫల మియ్యెదనునందుఁ ♦ దా నినుఁ బొందెన్.
చ. దనుజవరా! యహేతువుగ ♦ ధాత్రితనూజవయిం బ్రమోహముం
గనితివి దానఁ జేసియె య♦ఖండవిభూతియు నీవు బంధువుల్
గనితిరి నాశనం బిదియె ♦ గాదె ఫలంబు లభించె నీకు; నా
మునిసతియౌనరుంధతిని ♦ బూజ్యసతీత్వమునందు మించుచున్. ౨౦ 4833
తే. చంద్రుపత్నిని రోహిణిఁ ♦ జాలమించి
మాన్యయైయున్న సీత న♦మ్మాడ్కిఁ జెఱుపఁ
బూని యనుచితకార్య మి♦ప్పొల్కిఁ జేసి;
తామె సతియే సహింపదే ♦ దనదొ? నిన్ను. ౨౧ 4834
క. విను నాప్రాణేశా! నీ, వనితామణినైన నన్న♦భవ్యముగా నీ
మనమున నెన్నితివే మని,యనుదును మఱి నీవు ధరణి♦కవనియె యగుచున్.
క. సిరికిని సిరియయి యొప్పును, నురుసంపద భూషణముగ ♦ నొప్పఁగఁ బ్రాణే
శ్వరవత్సలయై కడుసుం,దరసర్వాంగములతోడఁ ♦ దనరి సుముఖియై. ౨౩
తే. పరమకళ్యాణియైన యా♦తరుణిమణిని
జానకిని నిర్జనాటవీ♦స్థలమునఁ దగు
సమయమున నిన్ను నొల్లని♦సతిని గపట
మార్గమును బన్ని తెచ్చి యా♦మానినిఁ దమి. ౨౪ 4837

చ. మనమునఁ గల్గుకోర్కి నను♦మానము లేకయె తీర్చుకొంచు దలం
చిన భవదీయవాంఛితము ♦ సిద్ధిని జెందకమున్నె యాసతీ
ఘననియతిప్రభావమునఁ ♦ గాలితి విద్ధి నిజంబుగా నటం
చనఁ దగుగాదె; నూత్నతర♦మౌ నడు మొప్పఁగ వెల్లు నాసతిౕ. ౨౩

తే. బలిమిఁ దెచ్చిన యప్పుడె ♦ భస్మమగుట
తప్పెనను నదియే యగుఁ ♦ దావకమహి
మము మఱియు దానిచే నీకు ♦ నమరపతియు
నగ్ని మొదలగు సురలు భ♦యపడి రనిని. ౨౪ 4839

సీ. పాపకర్మ మొనర్చు ♦ నేపురుషుం డిలఁ దత్పాపఫలములఁ ♦ దానుఁ బొందఁ
దగినకాలము రాఁగ ♦ దారుణతత్ఫలమును నవశ్యమ్ము పొం♦దు నిసుమంత
యైన సంశయము లే; ♦ దరయఁగా శుభకర్మ మొనరించువారికి ♦ నొప్పు మేలు
పాపకర్ములకుఁ ద♦త్ఫలము పాపంబుగఁ గలుగు విభీషణుఁ ♦ డలమహాత్ము

ఆ. రాము నాశ్రయించి ♦ తా మహితసుఖంబు
నొందె నీవు పాప ♦ మొనరుచుట నె
యిట్టిపాపఫలము ♦ నిట నొందితివి; సీత
కంటె సుందరులగు ♦ కామిను లిల. ౨౬ 4840

క. కలరు గదా బహుసంఖ్యలు, ఖలుఁడవు గాఁబట్టి కుసుమ♦కార్ముకునకు ని
ట్టులు చిక్కితి కావున ని,మ్ములఁ దోఁచకపోయె నీకు ♦ మోహాతురతన్. ౨౭

మ. తనులావణ్యకులంబులం జదువునన్ ♦ దన్వంగి యాసీత నా
కును దుల్యంబగుఁ గాని యెక్కు డెటులౌఁ ♦ గ్రూరాత్మ! మోహంబు నొం
దినచిత్తంబున నుంటఁ దోఁచ దిదియున్ ♦ నీకున్ మహిప్రాణికై
న నిమిత్తంబులు లే కల్గదుగదా ♦ నాశంబు చింతింపఁగన్. ౨౮ 4842

చ. జనకజఁ దెచ్చినందుననె ♦ చయ్యన మృత్యు విదర్చె నీకు; సీ
తను గొనితెచ్చు టన్నఁ గడు♦దర్పనకుం జని మృత్యువుం గరం
బునఁ గొని తెచ్చుకొన్నటు వి♦భూ! యిపుడయ్యెను; రాముఁగూడి యా
జనకజ వీతశోకయయి ♦ జానుగ నింకను గ్రీడ సల్పుఁబో. ౩౦ 4843

ఆ. అల్పపుణ్య వగుట ♦ నతిఘోరదుఃఖసా,గరమునందు నిట్టి♦కరణిఁ బడితి;
మేరుమందరముల ♦ మేటి కైలాసాద్రిఁ, జైత్రరథమునందు ♦ సాధుమతిని.

క. సురనరోద్యానములను, బరమముదం బలర వీర♦వర! నీతోడన్
సిరివెలయఁ జిత్రమాల్యాం,బరముల ధరియించి నాదు♦వైభవములకున్. ౩౨

క. అనురూపమౌ విమానం,బు నెక్కి విహరించి దేశ♦ములనెల్లను గాం
చి నితాంతము సుఖసంపద,లను గాంచుచు నుంటిగా వి♦లాసము పేర్మిన్. ౩౩

తే. అట్టి నేనిప్డు డనినీవు ♦ హతుఁడ వగుటఁ, గామభోగవిహీనసై ♦యీమహినిటు

లున్నదాన; ననంతభో♦గోన్నతిఁ గను,నట్టి నేనిట్లు సామాన్య♦నైతి నకట!.

క. [1]కనుక నిసీ! చంచలములు, మనుజేశులసంపద లవి ♦ మండి పొడవడం
గును గాక; రాజచంద్రమ!, యనుపమసుకుమారమగుచు ♦ నతిశుభదంబై.

చ. కనుబొమ లందముం గలిగి ♦ క్రాలఁగ నీటగు చర్మమొప్పఁ జ
క్కనిదగు నాస యెంతొ దగఁ ♦ గాఁ బ్రభఁ జంద్రున కంద మందు నొ
ప్పిన విరిదమ్మికిన్ ద్యుతిని ♦ బెంపువహించెడుతీవ్రరశ్మికిన్
గనుఁగొన సాటియై యరుణ♦శస్త్రతరాధర మొప్పుచుండఁగన్. ౭౪ 4849

క. గిరిశృంగనిభకిరీటం, బరుదుగఁ దగఁ గుండలంబు ♦ లతిశయకాంతిం
బరఁగఁగ నొప్పెడు నీముఖ, మరయఁగ మును పానభూము♦లందుమదమునన్.

ఆ. వ్యాకులంబులైన ♦ యట్టికన్నులతోడ
నలరి వివిధమాలి♦కాభిరామ
మగుచు సుందరమయి ♦ యభిమతసుస్మిత
మొలయఁ జక్కనగుచుఁ ♦ జెలఁగుఁ గాదె?. ౭౬ 4851

క. ఆమోమే నీదిప్పుడు, రామునిశరభిన్నమగుచు ♦ రక్తనదులలో
నీమాడ్కి మునిఁగి తొప్పి మ,హామాంసముఁ జెదర రథవ♦రాయతధూళిన్.

క. మునిఁగి రవంతయు నధిపా!, కనుఁగొన సుందరముగాఁగఁ ♦ గ్రాల దకట! నీ
వనిఁ దెగినన్ వైధవ్యం,బును గల్గఁగఁ జేయుదశయుఁ ♦ బొలిచె నిటులఁజూ.

ఆ. ఈయవస్థవచ్చు ♦ నెప్పుడైనను నాకు, ననుచు మందబుద్ధి ♦ నొట నేను
దలఁపలేదు; నాదు♦తండ్రి నుయుండఁ,డగుచుదనుజపతిమ♦హామహిముఁడు.

క. దనుజేంద్రుఁడు నాపతి; నా,తనయుండు మహేంద్రు గెలిచి ♦ దత్తుండనిపే
రును గన్నవాఁ డటంచును, మనమున గర్వించుచుండు ♦ మాట లిఁకేలా.

చ. నను నిరతంబుఁ గాచు పితృ ♦ నాథుఁడు పుత్త్రుఁడు నింకఁగల్గు ద
క్కునిఖిలసైనికుల్ మదము ♦ ఘూర్ణిల నొప్పెడు వైరిరాజిమ
ర్దనమునఁ బెంపుఁ గాంచి బల♦దర్పసమగ్రులు శూరులంచు ఖ్యా
తిని దగువారు వారలకుఁ ♦ దెల్లము భీతియె గల్ల దెట్టులున్. ౮౧ 4856

చ. అని మది నమ్మియుంటిఁ గద; ♦ యాసురవర్య! ప్రసిద్ధులై యిలన్
ఘనమగు సుప్రభావమును ♦ గల్గిన మీకుఁ దలంపనైనగా
ని నియతి నీభయం బిటులు ♦ [2]నీచమనుష్యుని వంక గల్గెనే;
దనుజమహేంద్ర! నీతనువు ♦ ధాత్రిధరం బన నున్నతంబునై. ౮౨ 4857

---

1 ధిగ్రాజ్ఞాం చంచలాః శ్రియః-అనిమూ 2 కథం భయ మసంబుద్ధం మానుషా దిద మాగ
తమ్-అనిమూ. ఇచట నీచమనుష్యుని వంక గల్గెనే యని తెనిఁగింపఁబడుట పొరపాటు గాదు. ఈ
శ్లోకమునకే "ఏవంప్రభావాణాం" అనియున్నది. కాఁబట్టి మనుష్యశబ్దమునకు ముందు నీచపదము
విశేషణము సమంచితమే యని గ్రహించి మన్నింపఁదగు.

క. నునుపైన యింద్రనీలం, బన నీలముగాఁ జెలంగి ♦ యంగదకేయూ
 రనిచయములు వైడూర్యమ,ణినికరయుక్తములు గాఁగ ♦ నెఱి భాసిల్లన్.

క. ముత్తెపుహారంబులు న,త్యుత్తమనునుహారవితతు ♦ లొప్పఁగ బెడఁగై
 చిత్తము నలరం జేయుచు, నుత్తమసుఖ మిచ్చు కేళు ♦ లొప్పెడు తఱిలోన్.

తే. మిగులరమణీయమై యుద్ధ♦మేదినులను
 దీప్తమై చంచలాసంయు♦తిని వెలుంగు
 ఘనము లట్టు లాభరణాళి ♦ కాంతులఁ గడుఁ
 దనరుచుండును గద? యట్టి♦తనువె యిపుడు. ౪౪ 4860

క. శితశరతతి నాటుటను గ,రతలముల స్పృశింపనైన ♦ రమ్యముగా కు
 న్నతగాఢపరిష్వంగము, జతనమున నొనర్ప నెటులు ♦ సరిపడదుగదే. ౪౫

సీ. తను విది ప్రాణేశ ♦ విను మేదుపంది గాత్రంబున ముండ్లు సాం♦ద్రముగ నుండు
 నట్లుగా నెడము లే♦కంతట బాణముల్ పొదలుట నరములు ♦ పోయి కపిల
 వర్ణమై రక్తంపు♦వఱదలు పాఱుట నరుణకాంతులు గల్గి ♦ ధరణిని బడి
 వజ్రము దెబ్బచే ♦ వసుధను గూలిన భూధరవరమట్లు ♦ పొల్చె; నీవు

తే. బాపురే! మృత్యు వొందుట ♦ స్వప్నమొ; మఱి
 స్వప్నమనుటయు నిజమొ నీ♦వంటిశూరు
 నెట్లు చంపంగఁ జాలె భూ♦మీశుఁ డీవు
 మృత్యువునకును దలపోయ ♦ మృత్యువవుగ. ౪౬ 4862

క. కాలునిబాఱికి నిపుడిట, నేలాగునఁ జిక్కినాఁడ ♦ వేమందు; జగ
 జ్జాలగతవసువుఁ బొందుచు, నోలి జగత్త్రయము భీతి ♦ నొందఁ దిరుగుచున్.

*తే. లోకపాలుర నోడించి ♦ వీఁక శివుని, నెగురఁగా వైచి దృప్తుల♦నెల్ల నొంచి
 విక్రమము నెల్ల దిక్కుల♦వెలయఁ జాటి, జగములకుభీతిఁబుట్టించి♦తగఁగలంచి.

క. వినదంబుల భూతావళి, ఘనములు పగులంగఁ జేసి ♦ నుఱియును దేజం
 బున రిపులు మాఱుకొనుతఱి, నని లక్ష్యము చేయకే ర♦వంతయుఁ గడఁకన్.

తే. దృప్తవాక్యము లాడుచుఁ ♦ దీవ్రకర్ము,లైన యోధుల భృత్యుల♦నాపదలను
 బొందకుండఁ గాపాడుచు♦భూరిసంఖ్య, దనుజవీరుల యత్నులఁ ♦ దఱిమి చంపి.

ఆ. అని నివాతకవచు♦లను భీతిఁ బరిభవ, మంది దనవశంబు ♦ నొందునట్లు
 చేసికొని జగత్ప్రి♦సిద్ధవిభుండవై, యజ్ఞవితతి విఘ్న♦ముంపఁ జేసి. ౫౧

క. తనవారి నాదరంబునఁ, గొని కాచుచు ధర్మనియమ♦కూటంబుల నొ
 య్యనఁ బాడుచేసి యుద్ధం,బున మాయల నెన్నొ పన్ని♦పొంగెడుకాంతున్.

క. సురనిర్జరరిపుకన్యో,త్కరముల నరకన్యకలను ♦ దతబలము తగన్
 హరియించి తెచ్చి స్వజనా,నగుఁడయి శోకంబు శత్రు♦తరుణుల కిడుచున్.

---

* జేతారం లోకపాలానాం క్షేప్తారం శంకరస్యచ-అనిమూ.

క. లంకాద్వీపము నేలుచుఁ, బొంకముగాఁ దనరు శీర్ష ♦ పూగంబున ని
శ్శంకను దహానుని నిడి హో,మాంకునిఁ గావించుటాది ♦ యగు కడిఁదిపనుల్.

క. ఒనరించి కామభోగము,లను మాకుం జక్కఁ గూర్చి ♦ లలి రథికవరుం
డునునయి యేవంవిధస,ద్వినుతమహామహిముఁ డగుచు ♦ వెలయుచు ఖ్యాతిన్.

చ. తన రెడు నావిభుండు నృప ♦ తల్లజుచే హతుఁడై ధరిత్రిఁ బం
డినవిధ మేను జూచి విభు ♦ నిన్ విడనాడి యనువ్రజంబు నే
మని ధరియించినానొ యిది ♦ యారయ నే శిలఁ బోలుదాననం
చును దెలియంగ నయ్యె; విను ♦ శూరవరా! దనుజేశ్వరా! విభూ!. ౫౬

క. అనుపమము లమూల్యములును, గనసుందరములును నగుచుఁ ♦ గ్రాలుపఱుపులం
దును బండుకొందుకద? యా,తను విపు డిచ్చటను బ్రుంగ ♦ ధరణీరజమునన్.

క. అరుణచ్ఛాయం గనుచున్, బరుండి యున్నాఁడ వేల? ♦ వజ్రిని బెనుసం
గరముల నోడించిన నా, వరతనయుని లక్ష్మణుండు ♦ బాహుబలమునన్. ౫౭

తే. చంపినప్పుడె వ్యథ మదిఁ ♦ జాలఁ బొలయ
నిలువఁజాలక యుంటిని ♦ నీవు తెగుట
నిపుడు కూలితి బ్రదుకు నా ♦ కింక లేదు;
నీవు జీవించియుండిన ♦ దేవవైరి!. ౫౮

క. హతబంధుజాలనయినన్, మతి దుఃఖము నాకు లేదు ♦ మఱియుఁ గొదువలే
దతిమోద మిడెడు నీవే, హతుఁడవగుచు నన్నుఁ బాసి ♦ యరిగితి గనుకన్.

క. చిరకాల మింకఁ గామము, లురుభోగము లెల్లఁ బాయ ♦ నురుదుఃఖములన్
గర మనుభవింపఁగల నిఁక, ధరణీశ్వర! దుర్గమమయి ♦ తగ దూరంబై. ౫౯

క. జానగుచోటికిఁ బోయెద, వీ నను దుఃఖార్తఁ గూడ ♦ నెలమిని గొని పో
మ్మా నిన్ను నదలి బ్రదుకం,గా నేమాత్రమును జాలఁ ♦ గ్రవ్యాదపతీ!. ౬౦

క. నను దీనను విలపించెడు, వనితను దౌర్భాగ్యశాలి ♦ వంతఁ గుడుచుదా
నిని డించి యిచట నీవే, చనఁ గోరితి వేల? పలుకఁ ♦ జనదే నాతోన్. ౬౧

*సీ. కప్పువస్త్రము వీడి ♦ క్ష్మాపతీ! యీపురద్వారంబు వెడలి పా ♦ దముల నడచి
యిచటికి వచ్చిన ♦ యీనన్నుఁ గని క్రుధఁ గనినావు గా వేమి ♦ కారణంబొ?
దారలం దెక్కుడు ♦ దయగలవాఁడవు నీభార్యలందఱు ♦ నిక్క మిదిగొ
ముసుఁగు వస్త్రంబుల ♦ వెస విడనాడి యంతఃపురంబును విడి ♦ తత్తఱమున

* దృష్ట్వా న ఖల్వసి క్రుద్ధో మా మిహానవకుంఠితామ్, నిర్గతా న్నగరద్వారా త్పద్భ్యామే వాగతాం ప్రభో-అనిమూ. ముసుఁగువస్త్రములేక వివాహితలగు వనితలు బయటికి రాఁగూడదను నియమ మాకాలమునఁ గూడఁ గలదని గ్రహింపఁదగినది. ముసుఁగువస్త్రము ప్రాచీనకాలమున లేద నియు, మహమ్మదీయరాజ్యకాలమునుండి యారంభింపఁబడినదనియుఁ బ్రల్లదములు పలుకుచరిత్రశా స్త్రవిద్వర్యులమాటలు పాటింపఁ దగవని తెలియలేదా.

తే. వచ్చియున్నారు చూడుమిదె! ♦ వనితలఁ గని, కోపపడవేల? క్రీడలఁ ♦ గూర్మినీకు
సాయముగ నుండు నీదార♦జనము లిట్లు, నాథులై చాలనేడ్చుచు♦న్నారుసుమ్ము!.

క. వీరల నాశ్వాసింపవు, గారవమున మన్ననలను ♦ గలవరము పడం
గా రమణా! యొనరింపవు, కారణమేమో యెఱుంగఁ ♦ గదరాజేంద్రా!. ౬౪

తే. ధర్మమందు నాసక్తిని ♦ దగిలి మఱి ప
తివ్రతలునయి గురుసేవఁ ♦ దివిరిచేయు
కులవధూమణులను నీవు ♦ కోరి చాల
మంది విధవలఁ జేసితి ♦ మదిఁ గలరుష. ౬౫ 4882

క. వారెల్లరు కడుఁ బొక్కుచు, ఘోరముగా నినుశపింపఁ ♦ గ్రూరారుల కీ
పీరితిఁ జిక్కితివి నీ, చే రమణులు పరిభవంబుఁ ♦ జెంది పొగులుచున్. ౬౫½

ఆ. పతులఁ జంపునట్టి ♦ పాపకాలంబున, నేమిశాప మిడిరొ ♦ యిపుడు దాని
ఫలము నీకు నిట్లు♦ప్రాప్తమైనది విభూ!, సతులదుఃఖసలిల♦సరణు లెపుడు. ౬౬

క. ఊరకపడ వెటులైనన్, ధారణి నవి పడునయేని ♦ దప్పక యొకకీ
డారయఁ గల్గక పోదని, నూరిజనుల్ జగమునందుఁ ♦ జొక్కపుభణితిన్. ౬౬½

క. పలుమాఱు వాడుచుందురు, తలఁపఁగ నీకింవదంతి ♦ ధాత్రీశ్వర! యి
మ్ముల నీవిషయంబున నిట, ఫలియించెన్ సత్యముగనె ♦ పలలాశవరా!. ౬౭

క. రాజా! ముల్లోకంబులఁ, దేజముచే నాక్రమించి ♦ తివిరి జగములన్
రాజిల్లుచు వీరాగ్రణి, నాఁ జను పేరూని యిట్లు♦నారత మెలమిన్. ౬౭½ 4887

క. అలరారు నీవు నీచం, బిల నగుస్త్రీచౌర్య మిద్ది ♦ యేలాగున ని
మ్ములఁ జేసితి? మాయామృగ, ము లలిన్ గృత్రిమపుమార్గ♦మున నత్తఱిని న్.

చ. కనఁబడఁ జేసి రామజన♦కాంతుని నాశ్రమసీమనుండి య
వ్వనమున కేగఁ జేసి రఘు♦వర్యునిపత్నిని సీతఁ దెచ్చితే?
పని యిది గుప్తుగాదె యొక♦భంగిని నీమది భీతిఁ జూప; నే
యనిమొననైన నొక్కతఱి♦నైనను రాక్షసవర్య! నీయెడన్. ౬౮ 4889

ఆ. పిఱికితనము చూచి ♦ యెఱుఁగ నే నట్టినీ, భాగ్య మిట్లు చెడుటఁ♦బట్టి యిట్టి
దగునకృత్య మప్పు ♦ డటుచేయ నది నీవి, నాశమునకు నయ్యె♦నాథ! నిజము.

క. భూతభవిష్యద్వార్తా, వ్రాతములను వర్తమాన♦వార్త నెఱిఁగి వి
ఖ్యాతుఁడు ప్రాజ్ఞుఁడు సూనృత, మే తగఁ బచియించునట్టి ♦ హితమతియును నై.

క. ఋతవాది మహాభాగుం, డతులమనీషుండు నాకు ♦ ననుఁగు మఱఁదియున్
దితిజావతంసుఁడునునయి, క్షితివెలయు విభీషణుండు ♦ సీతను సాధ్విన్. ౭౧½

తే. నీవు తెచ్చుట కొంత చిం♦తించి యూర్పు
గముఁనుం బుచ్చి నన్నును ♦ గాంచి యేమి

పలికెనో, యల్లె నీదగు ♦ నలఘుకోప
కాముల చేతఁ గల్గిన ♦ కడిఁది చేటు. ౨౨ 4893

చ. దనుజవరేణ్యసంతతికి ♦ దారుణనాశన మిట్లు గల్గె; మూ
లనికరముల్ గడుం జెడెఁ ♦ లాగునఁ జేయు ననర్థ మిద్ది నీ
కని జనియించె నీవలన ♦ నయ్యెను నీవె చెలంగు నీమహా
దనుజకులం బనాథమయి ♦ ధారణిఁ గూలఁగఁ జేసి తక్కటా. ౨౩ 4894

[1]క. బలపౌరుషముల ఖ్యాతిం, గలిగిన నీవంటిశూర ♦ కాంతుఁడు మృతినిం
గలనునఁ బొందుట కేనిటు, పలువిధముల వగవఁ దగిన ♦ పని లే దైనన్. ౨౪

ఆ. వనిత నగుటఁ జేసి ♦ వలదని దైన్యము
బుద్ధియందుఁ దగులఁ ♦ బొగులుచున్న
దాన; నీదు సుకృత ♦ తతిఁ బాపరాశిని
గొనుచు బాపగతిని ♦ గనితి వీవు ౨౫ 4896

చ. నిను నెడఁబాసినందులకు ♦ నే మది దుఃఖము పట్ట లేకయే
ననునె గుఱించి చింతిలెద; ♦ నాయక! నీసచివుల్ భవద్ధితం
బును గడుఁ గోరి చెప్పుహిత ♦ బుద్ధులనున్ వినవైతి సోదరుల్
మనమునఁ గల్గు పట్టుదల ♦ మానక యాలివచించు నీతులన్. ౨౬ 4897

క. వినవైతి; వవ్విభీషణుఁ, డనుపమహైశ్వర్యయుతము ♦ నయి విధివంతం
బును సాంత్వనపూర్వమునయి, తన రెడుపల్కులను బల్క ♦ దానవనాథా!. ౨౭

ఆ. జ్ఞాతి వీవు నావ్య ♦ సనము నే కోరుదు, ననెడు నిట్టిమాట ♦ లనువచించి
వానిఁ గొనఁగ నీవు ♦ మానితి; మారీచ, కుంభకర్ణు లపుడు ♦ కోరి నీకు. ౨౮

[2]క. నా తండ్రియునఁ గఁ జాలిన, ఖ్యాతుం డగు మాల్యవంతుఁ ♦ డాదృతి నీకుం
జేతం బలర వచించిన, నీతులు విక్రమమదంబు ♦ నిన్నొందుట చేన్. ౨౯ 4900

క. వినవైతివి తత్ఫల మి, ట్లనువుగ లభియించె; నాథ! ♦ యసితాంబుదమో
యనఁ దనువు మెఱయఁ గాఁ బచ్చనిపలువం గట్టి మిగులఁ ♦ జారుతరమునై.

క. కనిపించు నంగదంబుల, ఘనకాంతుల మెఱయుచుండు ♦ గాదే యిపు డీ
యనిమొన రుధిరాప్లుతమై, తనువుం డెం గరపదముల ♦ ధరఁ జాఁచి విభూ!. ౩౧

తే. నిదురఁ గాంచుచు నున్నట్లు ♦ నీవు జేష్ట, లుడిగిపడియున్నవాఁడవే ♦ మొవగ నేనుఁ
గలఁగుచుండఁగ మాటలు ♦ పలుకవయ్య, ఘనపరాక్రమశాలివై ♦ కార్యవితతి.

---

1 న హి త్వం శోచితవ్యో మే ప్రఖ్యాతబలపౌరుషః - అనియు. 2 మారీచకుంభకర్ణాభ్యాం వాక్యం మమ పితు స్తథా - అనియు. మమపితుర్నకృతస్య వాక్యం నశ్రుతమ్ - అనిగోవిందరాజులు. మమ పితు ర్మాల్యవతః - అనియు మహేశ్వరతీర్థులు ఇటుమహేశ్వరతీర్థాభిప్రాయము గ్రహింపఁబడినది. మయుఁ డుపదేశించినట్లు లోపల నెందును జెప్పఁబడలేదు. మాల్యవంతుఁ డుపదేశించినట్లు చెప్పఁబడినది కాన నిట మాల్యవంతుఁ డనుట యుక్తియుక్తముగ నున్నట్లు తోఁచును మయుఁడు చెప్పినను జెప్పియుండవచ్చును

క. ఒనరింపఁజాలి యుద్ధం,బునఁ బాఱక నిలిచి గెలుచు ♦ ప్రోడయునగుచుం
దనరారుమాల్యవంతుని, తనయా తనయుఁడవు నన్ను ♦ దయఁ గనవేలా?.

చ. ధరఁబడి నీవిటుండఁ బుర♦తల్లజమా మనలంక భీతిలే
క రవిమయూఖముల్ మిగులఁ ♦ గ్రాలుచు నిప్పుడు చొచ్చెఁ గ్రొత్తగాఁ
బంభవ మిట్లు రాఁ గనుచు ♦ బాహుబలంబుల నెల్ల మాని యి
క్కరణిఁ బరుండ దేమొకొ? యిఁ♦కన్ వడిమీఱఁగ లెమ్ము లెమ్ము; సం
గరముల శత్రుసంతతులఁ ♦ గాలునిపీటికిఁ బంప హేతువై. ౮౨ 4905

చ. ఖరకరునట్లుగా రుచులఁ ♦ గ్రాలుచు నిత్యముఁ బూజితంబునై
యరితతిఁ జెండునట్టిదయి ♦ హాటకజాలపరిష్కృతంబునై
సురపతివజ్రమో యనఁగ ♦ శోభిలుచున్ గనుపట్టుచున్న నీ
పరిఘము రామబాణముల ♦ బాగుగ వేయిగ భిన్నమై ధరన్. ౮౩ 4906

తే. ఇదియొ పడియున్న దిపుడు; నీ♦వీరణోర్వి
దయితనుం బోలెఁ గౌఁగిటఁ ♦ దగినరీతి
నదుముకొని పండియున్నాఁడ ♦ వసురనాథ!
దయితగా నటు నన్నుఁ గాంచి ♦ దయఁ బలుకక. ౮౪ 4907

క. కనులను జక్కఁగఁ జూడక, దనుజేశ్వర! యుండ దేమొ;♦ధర నిట మృతినిం
గన నీవు నాదుహృదయం, బనఘా! యిది వగఁ గృశించి ♦ యతివేగమునన్.

తే. వేయితునకలుగాకున్న♦దే యి దేమొ?
యిస్సిరో; యని విలపించి ♦ యింతిమిన్న
బాష్పపర్యాకులాక్షియై ♦ భర్తయందుఁ
గలుగునెయ్యము పెంపునఁ ♦ గలఁగిన మది. ౮౬ 4909

క. ఘనదుఃఖమ్మును బట్టం, గను జాలక మూర్ఛనొందెఁ; ♦ గాంతామణి యా
దనుజేంద్రుపత్ని శోకం,బునఁ గందుచు నట్టె మూర్ఛ ♦ మునిఁగి యచటనే.

తే సంజకెంజాయ నెట్టనై ♦ సాంద్రమయిన
యసితజలదంబునందుఁ జె♦న్నారు నూత్న
చంచలాలతవోలె ర♦క్షఃపతియుర
మునను బడి వెల్గె; నానుయ♦తనయ యట్లు. ౮౮ 4911

సీ. పడియుండునంత స♦పత్నులు చాలఁ దొందరపడి తారు రో♦దనము చేయు
చును దేవి నామె లే♦వనుజేసి పల్కిరి; దేవి! గాజులసిరి ♦ తెలివిఁ గనిన
నతిచంచలం బని ♦ యాత్మను జక్కఁగఁ దెలిసినయువి గాదె ♦ పలువిధమ్ము
లైన యవస్థల ♦ నంది మాఱుటచేత లోకులస్థితియును ♦ వ్యాకులంబె

ఆ. యనియు నీవెఱుంగు ♦ దైనను వగచెద,వేల? యనుచుఁ బల్క♦నింతిబాష్ప
సలిలములను నిక్కఁ♦జనులను దడుపుచు, నారవంబు చెలఁగ ♦ నప్పు డేడ్చె.

చ. వనితలు బిట్టుగా వగవఁ ♦ బార్థివసత్తముఁడైన రాముఁ డం
త నచట నవ్విభీషణునిఁ ♦ దాఁగని యాలలనాకదంబ మొ
య్యనఁ బురికేగఁ జేసి యిపు ♦ డన్నకు నుత్తరసత్క్రియల్ తగం
బొనరుపుమంచుఁ బల్కె; నయ♦పుంజవిదుండగు నాతఁ డవ్విధిన్. ౯౨ 4913

చ. జనపతి పల్కినట్టి హిత♦సాధువచస్తతి నాలకించి ధ
ర్మనియతిఁ బొల్చువాక్యమును ♦ మంచిమనీష నిదిట్టులే యటం
చును దలపోసి రాఘవుని♦చొప్పుననే పనులెల్లఁ జేయనౌ
నని వినయంబు ధర్మమును ♦ నొ పలు కొప్పఁగ తేని కిట్లనున్. ౯౩ 4914

క. వ్రతధర్మములను వదలిన,యతఁ డీరావణుఁడు క్రూరుఁ♦డగు ఘాతుకుఁడౌ
సతతం బనృతము పల్కును, నితరసతీసంగమంబు ♦ నితఁ డొనరించెన్. ౯౪

తే. ఇట్టివానికి సంస్కార ♦ మేనుజేయ, నర్హుఁడను గాను; సోదరు♦నాకృతిగల
శత్రువేకాని నాకు ర♦క్షుఁగపతియితఁ,డెపుడుప్రాణులకహితంబె♦యొలమిఁ జేయు.

క. గురుగౌరవమునఁ బూజకు, ధరణీశా! యీతఁడగును ♦ దా నర్హుండై
న రహితదోషుఁడు కాఁడితఁ, డరయంగా నట్టు లౌట ♦ నర్హుఁ డెటులగున్.

చ. మనుజులు లోకమందుఁ బలు♦మాఱులు స్వేచ్ఛఁగఁ గ్రూరుఁ డీతఁడౌఁ
దనదుసహోదరాగ్ర్యునకుఁ ♦ దా నొనరింపఁడు కృత్యమంచు నన్
విని వచియింతు రీతులువ ♦ స్వేచ్ఛ నొనర్చిన దోషజాలమున్
వినుదురయేని మంచిదె వి♦భీషణుఁ డిప్డనిఁ జేయకుంట యం
చని మరలన్ వచింపఁగల ♦ రంచుఁ దగం బలుకంగ రాముఁడున్. ౯౬

చ. పలుకులయందు వైఖరియు ♦ భాసిల ధార్మికవర్యుఁడైన యా
యిలపతి యవ్విభీషణుఁ డ♦హీనతరోక్తుల నిట్లు పల్క మి
క్కిలియు నతుష్టి నొందుచును ♦ గేవలవాక్యవిదుండుగాఁ గదున్
జెలఁగెడు రాక్షసేజ్యుఁ గని ♦ చెచ్చెఱఁ బల్కె గుణైకభూషణా!. ౯౭

తే. నాకుఁ బ్రియమగుకార్యం బొ♦నర్ప నీవె
తగినవాఁడవు నీప్రభా♦వగతిచేత
జయము నాకిటఁ గల్గె ని♦శ్చయముగా హి
తమునె నీకు వచింపంగఁ ♦ దగుదు నేను. ౯౮ 4920

చ. దనుజవిభుం డితం డెపు డ♦ధర్మ మసత్యము గల్గువాఁడె యౌఁ
గననిది నిశ్చయంబగును ♦ గాని గుణంబులు వీనియందు నొ
ప్పును బహుసంఖ్య తేజమునఁ ♦ బొల్చు బలంబునఁ గ్రాలు శూరుఁ డే
యనిమొనలం బరాజయము ♦ నారయ నీతఁ డెఱుంగకుండుఁగా. ౯౯ 4921

చ. సురపతిలోనుగాఁ గలుగు ♦ శూరసుపర్వులచేతఁ గూడ సం
గరముల నోటమిం గనని ♦ గండునుగం దని విందు; మీతఁడౌఁ

గరమునుమహోత్సుఁ డాత్మబల♦గర్వసమన్వితుఁ డెప్డు లోకభీ
కరనినదంబు గల్గునటు♦గా నొనరించుట రావణాఖ్యుఁడై
పరఁగెను గాదె; యైనఁ బరి♦పంథిగదా? యని పల్కనెంతువో?. ౧౧౦౫ 4922

[1]చ. మరణముదాఁక వైరములు ♦ మానక యుండెదు దానిపైన న
క్కరణిని నుంచుకో దగవు ♦ కార్యములున్ మన వెల్లనయ్యె; ను
త్తరవిధు లింకఁ జేయుము మ♦తంబున నీకితఁ డెట్లు బంధువో?
యరయఁగ నాకు బంధువగు! ♦ నార్య! విభీషణ! ధర్మవిద్వరా!. ౧౧౧౫ 4923

చ. కనుకని శాస్త్రపద్ధతిని ♦ గర్బురనాథున కీవు చేతులా
ర నియతకృత్యముల్ జరప ♦ రమ్యము వానికి నట్లఁ డాతఁడొఁ
దనరఁగఁ బాపికిం గ్రియలు ♦ తా నొగిఁ జేసె నటంచు గీర్తియుం
గననగు నీకు; నన్న రఘు♦కాంతునిపల్కుల నాలకించుచున్. ౧౧౨౫ 4924

చ. వనితలఁ బంపి యంత మఖ♦వార మొనర్చినవారి కెట్లు చే
యనగునొ యట్లు శ్రద్ధమెయి ♦ నన్నకు నుత్తరసత్క్రియల్ క్రమం
బున నొనరింపఁబూనెఁ గడుఁ ♦ బూనిక యాజకులెల్లఁ బద్మకం
బును దగువట్టివేళ్లు మన♦ముం గరగించెడు గంధవస్తువుల్
గొని మఱియెన్నియో యొకటఁ ♦ గూరిచి చందనదారుసంతతిన్. ౧౧౩౫

ఆ. చితిని బేర్చి పయిని ♦ జిత్తంబు నలరించు, రాంకవాస్తరణముఁ♦బొంకముగను
బఱచి వేదవిహిత♦పద్ధతి రావణు, నందుఁ జేర్చి; రంత ♦ నసురపతికి. ౧౧౪౫

సీసమాలిక:—

ఆమ్నాయవిహితమా♦నం త్యేష్టిజరపంగఁ బడియెను బిత్రుమేధ♦ముడుగకవిధిఁ
జక్కఁగా వారలు ♦ సాగించి రిట్టులు; యాజకు లాచితి♦ కగ్నిదిశను
వేదిని గల్పించి ♦ వేదికిఁ బశ్చిమభాగంబునన్ గార్హ♦పత్యవహ్ని
నట్లె ప్రాక్కునయందు ♦ నాహవనీయము నంతకు దెస దక్షి♦ణాగ్ని నిట్టు
లాయాస్థలములఁ ద్రే♦తాగ్నుల స్థాపించి; రంతట దధియుక్త ♦ మైనఘృతము
నిండినస్రువమన ♦ నెగడునాయజ్ఞపాత్రముఁ బ్రతిపత్తికై ♦ రావణుచితి
యందువైచిరి; మఱి ♦ యాజకప్రవరులు సోమరాజముఁ దెచ్చు ♦ నామహితశ
కటమును దానవ♦కాంతుపాదములందు యజ్ఞంబుకొఱకు ధా♦న్యమునుదంచు
నట్టియులూఖల ♦ మతని యూర్వంతరమందును దారుమ♦యములు గాఁగ
నలరుపాత్రంబుల ♦ నన్నింటి నరణిని నుత్తరారణి మఱి♦యును ముసలము
నితరపాత్రంబుల ♦ నెల్ల నాయాస్థలంబులనుంచి [2]వేదము♦నులు వచించి
నట్టి విధానంబు ♦ నాశ్రయించుచుఁ జితియందలికంబునఁ బవి♦త్రాంగమైన

1 మరణాంతాని వైరాణి నిర్వృత్తం నః ప్రయోజనమ్-అనియూ. 2 శాస్త్రదృష్టేన విధినా మహర్షివిహితేనచ-అనియూ.

*రాజగవిని జంపి ♦ రయమున హోమంబుచేసి తచ్చర్మము♦చేతఁ బూని
ఘృతమునఁ దడిపి యా♦దితిజేంద్రుపై వైచి; రప్పు డారాక్షసు ♦ లవ్విభీష
ణసహాయులగుచు మ♦హంబులుచింతలోమునిఁగియుండనుగంధ♦ములనుమాల్య
ములచేతఁ బలువిధం♦బులగు వస్త్రాళిచేఁ గైసేసి మోముల ♦ గళితబాష్ప

తే. వారిఁ దడుపుచుఁ బేలాలు ♦ వరుసఁ జల్లి;
రంతట విభీషణుండు శా♦స్త్రానుసార
ముగ ధనంజయు నిచ్చెను; ♦ దగ నతండు
స్నాతుఁడై యార్ద్రములగు వ♦స్త్రములతోడ. ౧౧౧ 4927

క. ఇలపయి దూర్వలఁ దిలలను, సలిలంబుల నునిచి యందుఁ ♦ జక్కనిశ్రద్ధం
దలఁచుచుఁ బ్రేతావాహన, మలయక యొనరించి యుదక♦మతనికి నిడియెన్.

తే. శిరము సోఁక నమస్కృతిఁ ♦ జేసి యున్న
భార్యలను నెల్లఁ బలుమాఱు ♦ పట్టణమున
కరుగుఁడని సాంత్వనోక్తుల ♦ నలరఁ బలికి
వారలను గొనిపోయెఁ బూ♦ర్వరముచేర. ౧౧౩ 4929

చ. వనితలు లంకఁ జొచ్చి; రిటు ♦ వారు చనంగ విభీషణుండు రా
మునికడఁ జేరుచున్ వినయ♦మునం దళుకొత్తఁగ, నిల్చియుండె; నా
జనపతి లక్ష్మణార్కసుత♦సైన్యయుతుండయి వైరిఁ జంపి వృ
త్రుని వధియించి తేజమునఁ ♦ దోఁచుపురందరురీతి హర్షమున్
గని యలరారుచుండెఁ ద్రిజ♦గంబుల బాధలు మానెనం చెదన్. ౧౧౪

నూటపదునాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౧౫ - వ సర్గము.

విభీషణపట్టాభిషేకము : రాముఁడు హనుమంతుని సీతయొద్దకుఁ బంపుట.

క. సమరంబుఁ జూడవచ్చిన, యమరులు గంధర్వదాన♦వాదులు దనుజేం
ద్రు మరణమొందించినరా, మమూర్తిఁ గని ప్రీతి స్వీయ♦మందిరములకున్. ౧

క. చని రాత్మవిమానములపయి నెక్కి శుభగాథ లెల్ల ♦ నెలమి నొకరితో
డను నొకరు చెప్పుకొనుచును;, ఘనభాగ్యముచేత మిగులఁ♦ గ్రాలెడువారల్.

ఆ. హర్షయుక్తులగుచు ♦ నతిభయంకరమగు, దనుజనాథువధము ♦ మనుజనాథు
నతులవిక్రమంబు ♦ హరివరుల్ చేసిన, భూరిసంగరంబు ♦ ఘోరతరము. ౨

సీ. సుగ్రీవుమంత్రంబు ♦ చొప్పె లక్ష్మణునకు రామునిపై నను♦రాగ మెంత
యుండినయదియున♦త్యుగ్రతద్విక్రమంబునుసుమిత్రాభాగ్య♦మునుముదమునఁ

---

* తత్ర మేధ్యం పశుం హత్వా రాక్షసేంద్రస్య రాక్షసాః, అనుస్తరణికాం-అనిమా. అనుస్తరణికాం రాజగవీం రాజగవీ మాలభ్య తచ్చర్మణా యజమాన మాస్తృతవంత ఇత్యర్థః-అనివ్యాఖ్య.

జెప్పుకొనుచుఁ బోయి; ♦ రప్పుడుమహనీయుఁడగు రామచంద్రుండు ♦ హర్ష మొంది
యింద్రసారథిఁ గని ♦ యెంతయుఁ బూజించి శక్రదత్తము ధనం ♦ జయనిభంబు

ఆ. నైన దివ్యరథము ♦ మాననీయముఁ గొని
పొమ్మటంచు నాజ్ఞఁ ♦ బూన్కిఁ జేసె;
శక్రసారథియయి ♦ చతురుఁడౌ మాతలి
రామునాజ్ఞ దివ్య ♦ రథము నెక్కి. ౮½ 4934

క. సురలోకమునకుఁ దమితో, నరిగెను; సురసారథివరుఁ ♦ డగు మాతలియున్
సురపురి కరిగిన నారఘు,వరుఁడు మహోహర్ష మాత్మ ♦ వర్ధిలుచుండన్. ౯½

క. తనకున్ సాయము నెంతయు, నొనరించిన యర్కతనయు ♦ నురుపరిరంభం
బునఁ దేల్చె; నిట్టు లొనరిచి, యనుజుఁడు పురికొలుప వాన ♦ రావళి గొలువన్.

క. చనియెను శిబిరంబునకున్;, మనుజేశుం డంతఁ జెంత ♦ మసలుచుఁ దేజం
బునఁ గ్రాలు సత్యసంప,న్నుని లక్ష్మణుఁ గాంచి పల్కె ♦ నాత్మమహామునన్.

క. అనురక్తుని నుపకారం,బును జేసినవాని భక్త ♦ ముఖ్యుని సౌమ్యా!
మనయీవిభీషణునిఁ ద,క్కనిదానవరాజ్యమునకుఁ ♦ గనుసంప్రీతిన్. ౯

తే. లంకకుం బోయి యభిషేక ♦ మింకఁ జేయు
మనఘ! యీరావణానుజుఁ ♦ డును బురమునఁ
బట్టభద్రుఁడగుటను నేఁ ♦ బ్రమద మలరఁ
గాంచుదునయేని నాకోర్కి ♦ మించుఁ జుమ్ము!. ౧౦ 4939

చ అని యిటు లామహాత్ముఁ డెద ♦ హర్షము పొంగఁగఁ జెప్ప లక్ష్మణుం
డనుమతుఁడై మహోముదము ♦ నంది సువర్ణఘటాళిఁ దెచ్చున
ట్లొనరిచె; నంతఁ దానిఁ గొని ♦ యుత్తమకీశవశంబుఁ జేసి చ
క్కనిజలరాశినీరముఁ ద ♦ గం గొనిరాఁగ మనోజవంబునన్. ౧౧½ 4940

క. బలశాలురైన కపిప,ుంగవులకానతి యిచ్చె; నంత ♦ నురుబలవేగం
బులనొప్పు వానరులు ని,స్తులవిక్రముఁడౌ సుమిత్ర ♦ సుతునానతిచేన్. ౧౨½

తే. వేగముగఁ బోయి ప్రీతిచే ♦ విమలనీర
మును గ్రహించి చెలంగుచు ♦ ననువుమీఱ
వారు రా లక్ష్మణుండు రా ♦ వణునితమ్ము
నలరుసింహాసనమ్మున ♦ నెలమిఁ జేర్చి. ౧౩½ 4942

క. కలశము నొకదానిం గొని, వెలయుము రాజ్యమున ననుచు ♦ విమలజలధిస
జ్జలముల నభిషేకించె; స,కలధర్మవిదుండు భూమి ♦ కాంతునియాజ్ఞన్. ౧౪

క. తనమిత్రవారపరివృతు, ననుపమసుగాత్రు రావ ♦ ణానుజు లంకన్
దనుజులమధ్యమభాగం,బున వేదోక్తాభిషేక ♦ మును జేసెఁ దమిన్. ౧౫½

తే. అవ్విభీషణుఁ డాలంక ♦ యందుఁ బట్ట
భద్రుఁడై రాక్షసేంద్రుఁడై ♦ ప్రభువయి తగఁ

గాంచి యాతనిమంత్రులు ♦ కడువినయము
గల్గు నారాక్షసులు చాలఁ ♦ గనిరి ముదము. ౧౬౫ 4945

చ. దనుజవిభుం డతండు రఘు♦తల్లజదత్తసురాజ్య మొంది భృ
త్యనిచయముఁ మనోజ్ఞవచ♦నావళిచే నలరించి యంత రా
మునికడఁ జేరె; నట్టితఱి ♦ మోదుకలాజమహాక్షతల్ మనో
జ్ఞనిఖిలపుష్పముల్ గొనుచు ♦ నంతన మొప్పఁగఁ బౌరరాక్షసుల్. ౧౭

తే. తృప్తి నొందుచు నారాక్ష♦సేశ్వరునకు,నర్పణము చేసిరభివృద్ధి♦కనుగుణముగ
వీర్యశాలిదుర్ధర్షుఁడై ♦వెలయునతఁడు,వానిగ్రహియించిరఘువంశ♦వరునకెలమి.

సీ. అతనితమ్మునకు శు♦భావహమ్ములగునా మంగళవస్తువుల్ ♦ మమత నొసఁగెఁ;
గృతకార్యుఁడగుచు స♦మృద్ధార్థుఁడై వచ్చియున్న విభీషణు♦నొప్పుగఁ గని
యతనిప్రియంబున♦కనియె యావస్తువుల్ గొనియె; నంతట రఘు♦కుంజరుండు
తనపార్శ్వమున నంజ♦లిని బట్టి నిలిచి యహార్యరూపుండయి ♦ యలరి వీరుఁ

ఆ. డై చెలంగుచున్న ♦ యాహనుమంతుని, గాంచి పలికె; సౌమ్య♦కర్బురేశ్వ
రుఁడగు నితనియాజ్ఞఁ♦గడఁగిలంకకుఁ బొమ్ము,చని యథావిధిగని♦తనిగృహంబు.

క. అనుమతిఁ జొచ్చి మహీజకు, మనవిజయముఁ జెప్పి యెలమి♦మానస మొందం
గనుజేయుచు వైదేహికి, వనచరపతి నే సుమిత్ర♦వరనందనుఁడున్. ౨౩ 4949

తే. కుశలముగ నున్నవార్తలఁ ♦ గూరిరదనుజుఁ
డని యొనర్చి నాచేతనె ♦ హతుఁడగుటయుఁ
దెలియఁబలుకుము; జయశీల! ♦ దివ్యకీశ!
వార్త నిద్దాని సీతకు ♦ వరుసఁ జెప్పి. ౨౪ 4950

క. మనమానందరసంబున, మునుఁగంగాఁ జేసి జనక♦భూపతిసుత యే
మని చెప్పనో యావార్తను, గొనిరమ్మా మరలి నెంత♦కుం ద్వర యలరన్.

నూటపదునేనవ సర్గము సంపూర్ణము.

---

౧౧౬ - వ సర్గము.

{ హనుమంతుఁడు రామునివిజయము సీత కెఱింగించి యామె చెప్పినవార్తల రామునకుఁ జెప్పుట. }

చ. అని యిటు రాముఁ డాజ్ఞ యిడ ♦ నామరుదాత్మజుఁ డాంజనేయుఁ డా
దనుజవరార్చితుం డగుచుఁ ♦ దానట లంకను జొచ్చెఁ; దేజముఁ
ఘనముగ నొప్పనాహనుమ ♦ కర్బురనాథునిగేహ మొంది యం
దు నొకమహీజమూలమున ♦ ధూర్తసురారివధూవృతాంగియై. ౧౫ 4952

*క. ఆనందము లేకయె తను, వానెలవునఁ బోమణమున ♦ కగుకృత్యమ్ముల్
లేనిదయి కృశతనుం గనఁ,గా నొక ఖలఖచరపీడఁ♦గను రోహిణి నాన్. ౨

* సాతంకా మివ రోహిణీమ్-అనిమూ. సాతంకాం సగ్రహపీడామ్-అనివ్యాఖ్య.

తే. కూరుచున్నట్టి సీతను ♦ జేరఁ బోయి
కనియె; నంతటఁ దననామ♦మును వచించి
వందనము చేసి యచలుఁడై ♦ యందు వినయ
సంకుచితగాత్రుఁడై నిల్చె ♦ సంతసమున. ౩ 4954

చ. తనుఁ గనవచ్చినట్టి బల♦దర్పసమగ్రుని వాయుపుత్రునిం
గనుఁగొని సీత మున్నతనిఁ ♦ గాంచిన గుర్తును బట్టఁ జాలకుం
డెను మఱి యాతనిన్ మిగుల ♦ నిశ్చలదృష్టిని గాంచి మున్ను వ
చ్చిన హనుమంతుఁడే యనుచుఁ ♦ జిత్తమునన్ స్మరియించె హృష్టయై. ౪

చ. హరివరుఁడైన యాహనుమ ♦ యామెముఖంబు విలాసయుక్తమై
యరుదుగ నుంటఁ గాంచి తన♦ కారఘువర్యుఁడు చెప్పినట్టియా
నిరుపమవార్తఁ జెప్పె నిటు ♦ నెమ్మిని; జానకి! లక్ష్మణుండు భూ
వరతిలకుండు భానుజుఁడు ♦ వానరసేనలు పెంపుమీఱఁగన్. ౫½ 4956

క. దనుజేంద్రుఁ డావిభీషణుఁ, డనూనమోదంబు గనుచు ♦ నటఁ గుశలముగాఁ
దనరారు చున్నవారలు, మనుజేంద్రుఁడు శత్రునిచయ♦మారకుఁడు తగన్. ౬

చ. తనపగవానిఁ జంపి ఫలి♦తప్రియకృత్యుఁడునై వచింపుమం
చనెఁ గుశలంబు నీకు; జన♦కాత్మభవా! దనుజేంద్రుతమ్ముఁడై
ఘనుఁడగు నావిభీషణుని♦కామనహాయముచేతఁ *దమ్మునీ
తిని హరిసైన్యపాలకుల♦ధీరత రాముఁడు చంపె రావణున్. ౭½ 4958

సీ. వీరుఁడౌ రఘుకుల♦విభుఁడు శత్రువధంబు నొనరించినాఁడు గా♦వున నపార
సంతోషమును బొంది ♦ శాంతమై కృతకృత్యమైన మనంబున ♦ నాదిఁ గుశల
మడిగి నీతోఁ జెప్పు♦మనె నిట్టు లో దేవి! ప్రియవార్త నీకుఁ జె♦ప్పెదను నిన్నుఁ
గూరిచి ప్రీతితోఁ ♦ గూడియున్నాఁడను ధర్మముల్ తెలిసిన♦దాన వీవు

తే. భాగ్యవశమున నీవిటు ♦ బ్రదికియున్న
దాన వటు లేనియెడల వ్య♦ర్థమగు నాదు
జయ మిదెల్లను; జనకజా! ♦ సంగరమున
మనకు విజయంబు గల్గెను ♦ గనుక నింక. ౯½ 4959

చ. మనమునఁ జింత బాసి యను♦మానముఁ బూనక స్వస్థవై జయం
బును దలపోయుచుండు మతి♦మూర్ఖుఁడు రావణుఁ డంతమొందెఁజూ
మనవశమందె లంక యిది ♦ మైథిలి! యున్నది వైరినుండి ని
న్నని విడిపింపఁ బూని యది♦యాదనుకం దగునిద్ర లేమిచేన్. ౧౧ 4960

క. మనమునఁ దాపం బందుచు, వననిధివరమందు సేతు♦బంధన మొనరిం
చి నిశాటపతిం జంపెద, ననునాశపథంబు దీర్ప♦నయ్యె వరుసగన్. ౧౧½

* లక్ష్మణస్య నయేన చ-అనిమూ.

తే. రావణునివాసమౌ నగ♦రంబునందు
నున్నదాన నటంచని ♦ సన్నుతాంగి!
సంభ్రమముఁ బొందవలదు రా♦క్షసవిభుండు
చచ్చె లంకావిభూతి యీ♦సమయమందు. ౧౨ 4962

తే. మనవిభీషణువశమును ♦ గనియెఁ గాన
స్వగృహమునయందు నున్నట్లె ♦ భయము గలుగఁ
జాలదని నమ్మి మదిని నా♦శ్వాసమొందు
మీవిభీషణుఁడు నిను నో♦యింతి! చూడ. ౧౩ 4963

క. కోరుచునున్నాఁడట కిది, గో రాఁగలఁడనుచుఁ జెప్పఁ ♦ గోరె ననుచు సా
మీరి వచించిన శశినిభ,చారుముఖం బలర నొప్పు ♦ జానకి యంతన్. ౧౪

*క. సంతసము వెల్లి గొనఁగా,నెంతయు వడి లేచి హర్ష ♦ మెక్కువయియి త
న్నెంతయును నిల్వరింపఁగ, వింతగ నేపనియుఁ జేయ ♦ వీలుపడమిచేన్. ౧౪½

ఆ. ఊరకుండె; నంత ♦ మారుతి పలుకని, సీతఁ గాంచి యిట్లు♦చెప్పె దేవి!
చింతసేయు దేమి? ♦ చెప్పుము నాతోడ, బదులుమాటయేల? ♦ పలుక వబల!.

చ. అనిలతనూజుఁ డిట్లడుగ ♦ నావనితామణి సాధ్వి ధర్మనుం
దునియతి నొందియుండుటను ♦ దోడనె పల్కఁగరాని యంత ప్రీ
తిని దడబాటుపల్కులను ♦ దిన్నఁగ నిట్లని పల్కెఁ; బ్రాణనా
థునివిజయంపువార్త వినఁ ♦ దోరపుసంతస ముబ్బి రేఁగుటన్.౧౬ 4962

తే. ఏపనియుఁ జేయరాకుండ ♦ నిప్పుడయ్యెఁ
గాన క్షణమాత్రము వచింపఁ♦గా నశక్తు
రాలనైతి మహాత్మ! యీ♦లీల భర్తృ
విజయశుభవార్త నెంతయుఁ ♦ బ్రియము మీఱ. ౧౭ 4968

చ. పలికిన నీకు నే బదులు ♦ పల్కఁగ నొప్పెడు మాట నెన్నిభం
గులఁ దలపోసి చూచినను ♦ గోరినఁ దోఁపదు లోకమందు; నెం
తలలితవాక్కు చెప్పినను ♦ దచ్ఛుభవాక్కున కెంతొ తక్కువై
వెలసెడుఁ గాని తుల్యమును ♦ వేయివిధంబులఁ గాదు మారుతి!. ౧౭½ 4969

తే. పలుకు లేకుండుటే గాక ♦ పవనతనయ!, సాధువర్తన! నీవిట్టి ♦ సరసవాక్కుఁ
బలికినందులకయి తగు♦పలుకు లేక,పోవుటయె కాదు నీకీయఁ♦బోలు కాన్క.

క. కనఁబడకున్నది భూమిని, ఘనపాతాళమున దేవ♦కాంతునిధామం
బున బంగరు వెండిని ర,త్ననికరమును రాజ్యమును గ♦నంబడ దెన్నన్. ౨౦½

చ. అని వచియింప సీతఁ గని ♦ యాహనుమంతుఁడు పల్కె దోసిలో
గ్గి నిలిచి యామెమ్రోలఁ; బతి♦కిం బ్రియముల్ హితముం బొసంగఁజే

---

* ప్రహర్షేణావరుద్ధా సా వ్యాజహార న కించన-ఆనిమూ.

యునెలఁత నీవు భర్తకు మ♦హోన్నతిఁ గాంచుజయంబు గల్గు గా
కని యెదఁ గోరుచుండు వటు♦లౌటను స్నిగ్ధసువాక్య మిట్లిధిన్. ౨౨

క. పలుకంగ నీకె తగు నొం,డుల కిటు పల్కంగఁ గాదు; ♦ నూత్నముగా నిం
పులు గూర్చు నిట్టిబదులుగఁ, బలుకఁ దగినమాట యొకఁడె♦ భవ్యమునుద్దా!.

సీ. సారమై స్నిగ్ధమై ♦ భూరిమోదంబును గలిగించునట్టి నీ♦పలుకు వివిధ
రత్నవితతికంటె ♦ రమ్య దేవేంద్రపదమునకంటెను విశే♦షమయి తనరు;
నిట్టిమాటను విను♦టే దేవరాజ్యాది సకలవస్తువులు నా ♦ కిఁక లభించి
నట్లు లయ్యెను, నిహ♦తారినై విజయంబుఁ గని సుస్థిరుండైన♦ఘనుని రాముఁ

తే. గాంచఁగల్గుటె చాలును! ♦ నంచుఁ బలుకు
నతనిమాటను విని జన♦కాత్మజాత
యాసమీరకుమారుతో ♦ నతిశుభమగు
వాక్యమును బల్కె నిట్లు; లో♦ వాయుతనయ !. ౨౩ 4974

సీ. *ఆకాంక్షయోగ్యత ♦ యాసత్తి యను వాక్యలక్షణములు ♦ వరుస నెఱిఁగి
గ్రహణధారణములఁ ♦ బ్రతిపాదనస్మరణముల నూహించుట♦యు నుత్క్రాంత
విషయ మూహించుట♦విపులార్థమెఱుఁగుటతత్త్వము నాత్మను♦దగ నెఱుఁగుట
యను బుద్ధిలక్షణా♦ళిని దెలిసియు నతిమాధుర్యగుణయుక్తి ♦ మహితమైన

తే. పలుకు చెప్పంగ నీవె నా♦వలఁతి; వమల
పరమధర్మగుణుండవు ♦ మరుదధిపతి
కెన్న వరపుత్త్రుఁడవు నీవు ♦ సన్నుతింపఁ
దగినవాఁడవు శ్రమ మోర్వఁ ♦ దగినబలము ౨౪ 4975

క. తనుదార్ఢ్యము శౌర్యమునం, దనుభవము పరాక్రమంబు ♦ నతిశక్తియు వై
రినికరము నొంచు తేజం,బును నపరాధముల నోర్వఁ ♦ జాలెడు క్షమయున్.

తే. వినయసంపన్నతయు ధైర్య♦మును మొదలగు
సకలకల్యాణగుణములు ♦ సంఘములుగ
నిన్న తగనాశ్రయించుచు ♦ నన్నవెలిగి
యున్నయవి సంశయమ్ము లే♦దన్న! హనుమ!. ౨౫ 4977

క. వినుతియె గా దిది సుద్దా!, యన నాహనుమంతుఁ డధిక♦హర్షంబున భ్రాం
తిని బొందక ప్రాంజలియై, వినయంబున నిలిచి జనక♦విభుసుతతోన్. ౨౬

ఆ. పలికె; నీవు పతియె ♦ పరమదైవంబుగఁ, దలఁచుదాన వట్టి ♦ ధవునిఁ బాసి
పగలఁ బొగిలి చిక్కి ♦ వందురి నీయశో,కమునముంచు నిన్నుఁ ♦ గరుణ మాని.

---

* అతిలక్షణసంపన్నం మాధుర్యగుణభూషితమ్, బుద్ధ్యా హ్యష్టాంగయా యుక్తం త్వ మే వార్హసి భాషితుమ్-అనిమూ వ్యాఖ్యార్థ మిట గుంభితము.

చ. తనువులు భీతిదంబులయి ♦ దారుణరీతిగ నుండ వృత్తి చ
క్కని తెలియఁగొందకుండ దయ ♦ గల్గనిచిత్తము లొప్పఁ జూపు లో
య్యన భయదంబులై వెలయ ♦ నాద్భృతియే తలపోయనట్టి యీ
దనుజవరూథినుల్ మునుపు ♦ దారుణవాక్కులు పల్కినారు సూ!. ౩౧½

చ. కనకన నీదునాజ్ఞఁ గొని ♦ కాలునివీటికి వీరిఁ బంపఁగా
మనమునఁ గోరువాఁడ నిటు ♦ మానితవాక్యము నేను నీకుఁ జె
ప్పినపనికై వరంబుఁగను ♦ బ్రీతిగ నిప్పని కొప్పుకొమ్ము; శో
భనతనురాజితా! భయము ♦ వాసి త్వదప్రియ మిట్లుచేయుచుꣳ. ౩౨ 4981

సీ. దారుణాకారలౌ ♦ దనుజాంగనలఁ గ్రిందఁ బడఁదోసి ముష్టుల ♦ బాహువులను
బ్రహరించి కాలిదె ♦ బ్బల నొంచి జానుప్రహారంబులఁ గలంచి ♦ యన్నిపండ్లు
రాల నాసికలు క ♦ ర్ణంబులు ధరఁబడ వెంట్రుక లూడంగ ♦ విపులనఖము
లను మోము లెల్లఁ జీ ♦ ల్పంబడఁ బీడించి యొగిరి మీఁదను బడి ♦ యిట్లు చంపఁ

తే. గోరుచున్నాఁడఁ; గీర్తిని ♦ గోరుదాన, పవనిజా! నీకు నివ్విధి ♦ నపకృతులను
జేసి దుష్టాత్మలైన యీ ♦ స్త్రీల నెల్ల, నిట్లు పీడించి నే ♦ వధియింప నెంతు.

చ. అని వచియింపఁ గీర్తిగల ♦ యాజనకాత్మజ సీత యాంజనే
యునివచనంబులꣳ వినుచు ♦ నుత్తమధర్మము నూని పల్కె; నో
వనచరవర్య! భూవిభుఁడు ♦ పల్కినరీతిఁ బనుల్ పొనర్చి జీ
వనమును జేసి శిక్షకును ♦ బాలయి కష్టము లొంది యోర్చుచుꣳ. ౩౩½ 4983

తే. నీచకృత్యములను జేయ ♦ నేర్చియున్న
దాసిజనములయెడ నెవ్వఁ ♦ డీసుఁ బూను;
యుక్త మిదిగాదు నాభాగ్య ♦ మొప్పు దప్పి
చెడుటఁ బ్రాక్కృతదుష్కృతి ♦ చేత నాకు. ౩౫½ 4984

క. ఈతర్జనభర్జనములు, చేతఃపీడాకరములు ♦ చెందెఁ దొలిజనిꣳ
బ్రీతిగఁ జేసినకృత్యము, నీతీరున ననుభవింప ♦ కెటు మాన్పనగుꣳ. ౩౬

తే. దానవేంద్రునిదాసీక ♦ దంబమువల
న నిటు లార్తిని బొందుట ♦ కనువగుతఱి
గలిగెఁ గావునఁ బొందంగ ♦ వలయుననుచు
నిశ్చయించితి వీరిదం ♦ డింపఁ దగదు. ౩౬½ 4986

చ. కరుణ చెలంగ వీరలను ♦ గావఁ దలంచితి వీరితప్పు ని
క్కరణి క్షమింపఁగాఁ దగును; ♦ గాలిసుతా! కపివర్య! దానవే
శ్వరుఁ డవు డాజ్ఞసేయ బహు ♦ భంగులఁ బీడ లొనర్చి వాఁడు ప్రే
తరమగుపాలికిం జనినఁ ♦ దప్పని మానినవారుసూ! యిటుల్. ౪౧ 4987

క. తమయిచ్ఛకొలఁది నపరాధము చేసినయట్టులైనఁ ♦ దగు మన్నింపꣳ,
సుమహితధిషణా! యీవిషయమునఁ బురాణోక్తి వినఁగ ♦ నొ నెటు లనినꣳ.

చంపకమాలిక:—

*వనమున వేఁటకాఁ డొకఁడు ♦ వ్యాఘ్రము తన్ దఱుమంగఁ జెట్టుపై
కిని వెస నెక్కె నందొకఁ డ♦కృత్రిమభల్లుకముండె; వ్యాఘ్రమా
ఘనతరభల్లుకంబుఁ గని ♦ కాననజంతుయుముందు వీఁడు గా
వునఁ బడఁద్రోయు వీని ననఁ ♦ బోలఁ దలంచి వచించె నిట్లు; లీ
యనయును నాస్థలంబునకు ♦ నాతురుఁడై చనుదెంచెఁ గాన నీ
తని విడువంగ నెట్టులగు ♦ ధర్మము పోవదె యెట్టులైన నం
చని నిదురించె; నంతటను ♦ వ్యాఘ్రము వ్యాధునితోడ నిట్లనున్
విను నిను జంపకే విడుతు ♦ వృక్షమునుండియె దీనిఁ ద్రోయుమా
యన నతఁ డట్లుచేసె; నది ♦ యంతట నేర్పుమెయిన్ దరూత్తమం
బునఁ గల కొమ్మ నూఁతఁ గొని ♦ భూమిపయిం బడ కందె నిల్చె నం
త నతని నీకు ద్రోహము స♦తాంతముఁ జేసినవానిఁ ద్రోయుమా!
యని పలుమాఱు వేఁడినను ♦ వ్యాఘ్రముతో ననెఁ బెక్కుసారు లీ
యన నను ద్రోసినన్ విడువ ♦ న్యాయముగా దని శ్లోకమొండు చె
ప్పెను; నిలఁ బ్రాజ్ఞుఁ డెన్నఁడును ♦ బ్రీతిని మాని మహాపకారముం
బొనరిచినట్టివానికిని ♦ బూనఁడు ప్రత్యపకారముం బొన
ర్పను బదు లిద్ది దాని కని ♦ పాప మొనర్పకయుండులే తగున్. ౪౨ 4989

తే. ఇట్టు లుండుట యాచార ♦ మెట్టులేని
దానిఁ గాపాడఁదగుఁ జరి♦త్రంబె సాధు
భూషణము సజ్జనాళికిఁ; ♦ బూతచరిత!
పాపులైనను సుజనులై ♦ పరఁగుచున్న. ౪౩ 4990

క. మరణార్హులైన సజ్జనుఁ, డురుకరుణం జూపవలయు ♦ నొక్కమొగిని నీ
వరుసం జేసిన దోషుల, నరయుచు దండింపవలయు ♦ ననునది వృథయా.

క. అనుదుఃయేమో? లోకం,బునఁ దప్పను జేయనట్టి ♦ పురుషుఁ డొకఁడు లేఁ
డనఘా! శాస్త్రముచొప్పునఁ, గనినన్ దండనము లేదు ♦ గద? వీరియెడన్.

చ. దనుజులు కామరూపులయి ♦ దారుణరీతిని లోకహింసయే
కని కని చేసి క్రీడగను ♦ గాలముఁ బుచ్చుచుఁ బాపముల్ ముదం
బున నొనరించుచుందు రది ♦ పోలును దక్కులవృత్తి గాన దం
డనమును జేయ రాదనుచు ♦ నాతి వచించిన నాలకించుచున్. ౪౪ 4993

ఆ. వాక్యనిపుణుఁడైన ♦ వాయుకుమారుఁ డి,ట్లనియెఁ గీర్తిమతియు♦నారఘూత్త
మునకుఁ బత్నియునయి ♦ తనరునాసీతతోఁ;, నాశ్రితావనమె మ♦హావ్రతముగ.

---

* వ్యాఖ్యలోనిగాథ యిటఁ జేర్పఁబడకతప్పనిసరి యని చేర్పఁబడిన దని గ్రహింపఁదగు. 'న పరః పాప మాదత్తే' యనుమూలమున కీకథను దెలిఁగింపకున్నఁ జక్కఁగా నర్థము కాదు కాఁబట్టి ఈపద్యమునఁ జేర్పఁబడినది.

క. నిరతముఁ గ్రాలెడు నీ వల, ధరణీపతిమౌళి యనఁగఁ ♦ దగురామునకున్
గరమొప్పు ధర్మపత్నివి, సరియగు దాంపత్య మిద్ది ♦ త్స్వాస్థలి సాధ్వీ!. ౪౬

ఆ. సకలసుగుణముల య♦శంబును గన్నావు
దేవి! నాకు బదులు ♦ దేనిఁ జెపుదొ
పలికి సాగనంపు ♦ మల రాముచెంతకు
నరుగ వలయు నన్ను ♦ హనుమను గని. ౪౭ 4996

చ. జనకజ యిట్లు పల్కె గపి♦సత్తమ! నావిభుఁ గన్నులారఁగాఁ
గనుఁగొనఁ గోరుదాన; ననఁ♦గాఁ బవనాత్మజుఁ డామెవాక్యమున్
విని ముద మొందఁ జేయుచును ♦ విస్తృత తేజము పొంగ నిట్లనున్;
జనకసుతా! సతీ! శచియు ♦ శత్రువులం దునుమాడి వచ్చియు
న్ననిఖిలదేవతావిభుని ♦ నాయకునిం గనినట్లు నీవునున్. ౪౮ 4997

చ. అరులను రూపుమాపి తగు♦నట్టి సుమిత్రులతోడఁ గూడి సో
దరుఁడగు లక్ష్మణుండు ప్రము♦దంబునఁ గొల్వఁగ నున్న రామభూ
వరుఁ బరిపూర్ణశీతకర♦భాసురవక్త్రుని జూడఁ బోదు వం
చురుకళ లొప్పు లక్ష్మివలె ♦ నున్నమహీసుతతోడఁ బల్కుచున్. ౫౦ 4998

ఆ. ఆజ్ఞ నంది యంత ♦ హనుమంతుఁ డారామ,విభుఁడు వెలయుచున్న♦విమలధరణి
కతిజవంబు మీఱ ♦ నరుదెంచె జానకి, పలికినట్టిపలుకు ♦ పల్కెఁ బూని. ౫౧

నూటపదునాఱవ సర్గము సంపూర్ణము.

---

౧౧౭ - వ సర్గము.

{ రామాజ్ఞను విభీషణుఁడు సీత నలంకరించి రామునొద్దకుం గొనితెచ్చుట
ఆనందమున సీత రామచంద్రునిం జూచుట. }

క. అరయ మహాప్రాజ్ఞుఁడు గురు, తరకార్యజ్ఞుండు గాన ♦ ధనువుఁ గరములన్
ధరియించినవారలలో, వరుఁడగు రాముకడఁ జేరి ♦ పలికె హనుమయున్. ౧

క. ఏనెలఁతమిన్నకొఱకై, యీనిఖిలారంభములను ♦ నిట్లొనరుపనై
దానవపతివిజయఫలం, బీనెలవునఁ గలిగెనో యు♦హీనవిభూతిన్. ౨ 5001

క. ఆనారీమణి సీతను, గానంగా నౌను శోక♦కలిత యగుచు నం
తేని తపియించుచున్నది, నూ!; నిర్జరనాథతుల్య! ♦ శూరవరేణ్యా!. ౩ 5002

తే. శోకసంతప్త యగుచు బా♦ష్పాకులేక
ణయు నగుచు నుండియున్ నీదు♦జయము వినిన
యంత సంతోష మొందె; ము♦న్నామె నన్ను
నెఱిఁగియుండుట నను నమ్మి ♦ యినకులేంద్ర!. 3 5003

క. కృతకృత్యుండై ఫలించిన, హితకార్యుండైన యమ్మ♦హీశతిలకు నా
పతిని సుమిత్రాపుత్రున,హితముగఁ గనఁగోరుదాన ♦ నిపు డని యనియెన్. ౪

చ. హనుమ వచింప నిట్లు జన♦కాత్మజనాథుఁడు ధార్మికోత్తముం
డును నగు రాముఁ డించుక క♦నుల్ జలసిక్తములై వెలుంగ నా
దనుజునియింటనున్న వని♦తన్ గ్రహియించిన నిందగల్గుఁ బా
వనమతిఁ బాపహీనయగు ♦ భామిని మానిన దోష మబ్బెడున్. ౫ 5005

ఆ. ఏమి చేయవచ్చు ♦ నిపు డని చింతను
బూనియుండె; నంత ♦ భూపవరుఁడు
వేఁడి యూర్పు లట్టి ♦ వెలయించి చాలఁగ
ధరణిఁ గనుచుఁ దనదు ♦ దాపునందు. ౬ 5006

చ. *ఘననిభుఁడౌ విభీషణుని ♦ గాంచి వచించెను; స్నాతయై సువా
సనగలగంధచర్చలను ♦ జాగువిభూషణరాజిచేఁ దగం
గ నలరున ట్లొనర్చి వడిఁ♦గా నిటకుం గొనిరమ్ము జాగుచే
యను వల; దంచు శ్రీరఘువ♦రాగ్రణి పల్కఁగ రాక్షసేంద్రుఁడున్. ౭ 5007

క. త్వర లంకకుఁ జని యంతః,పురమునకుం బోయి తనదు♦పూఁబోఁడులచే
ధరణిజకుం జెప్పించెను;, దరుణీరత్నంబ! జనక♦తనయా! నీవున్. ౮ 5008

తే. స్నాతవై యంగరాగంబు ♦ చక్క నలఁది
భవ్యభూషణములఁ దాల్చి ♦ వాహనంబు
నెక్కుమా! నీకు శుభములు ♦ పెక్కు లగును
గాక రాముండు నినుఁ జూడఁ♦గాఁ దలఁచెడు. ౯ 5009

క. అని చెప్పించిన విని యా, జనకజయు విభీషణుఁ గని ♦ సాధుగుణాఢ్యా!
దనుజేంద్ర! యిట్టులే భ,ర్తను గనఁ గోరెదఁ గలాప♦రహితన యగుచున్.

చ. అన విని యవ్విభీషణుఁడు ♦ నట్లనరాదు రఘుప్రవీరుఁ డో
జనకసుతా! భవత్పతియు ♦ త్వత్పరిపాలకుఁ డౌను గాన నే
మని వచియించె నాయధిపుఁ ♦ డట్టులె చేయఁగ నర్హమౌను నీ
కని వనితాముఖంబున నె ♦ యర్హగతిం బ్రతిచెప్పె నంతటన్. ౧౧ 5011

చ. విని జనకాత్మజాత పతి ♦ వేలుపుగాఁ దలపోసి నాథునం
దె నియతమైన భక్తియె మ♦తింతి విభూషణమై చెలంగ నో
ప్పినపతి గాన నట్లె యని ♦ ప్రీతిని బల్కె; ననంతరంబె యా
దనుజవిభుండు సంతసము ♦ తద్దయుఁ బొంగఁగ నామె కంతటన్. ౧౨ 5012

సీ. తలయంటఁగాఁ బంచి ♦ తరుణులచే స్నానకృత్యము సలిపి యు♦త్కృష్టచంద
నాదిలేపనముల ♦ ననులసుమంబుల నలరింపఁ జేసి మూ♦ల్యంబె లేని

* ఉవాచ మేఘసంకాశం విభీషణ ముపస్థితమ్-అనిమా.

భూషణంబులు చాలఁ ♦ బొందుగాఁ బెట్టించి యతులవస్త్రముగట్టు♦నట్లొనర్చి
మంచివస్త్రము పఱ♦పించి వెలిఁగెడు శిబికపై నెక్కించి ♦ చేరి పెక్కు

తే. దనుజు లిరువంకలను గొల్చు♦చును జనంగ
రామునొద్దకుఁ దోడ్తెచ్చె; ♦ భూమితనయ
తోడ నావిభీషణుఁడు సం♦తోషమెసఁగ
వచ్చుటను దివ్యమతి రఘు♦వరుఁ డెఱిఁగియు. ౧౮౪ 5018

క. మనమున ధ్యానించుచునుం,డెను; దానవభర్త రామ♦నృపతి కెరఁగి శ్రీ
తిని దేవిఁ దోడితెచ్చితి, జనకజ నతి నంచు మనవి♦సలిపె నడఁకువన్. ౧౯

క. చిరకాలము దనుజాంతః,పురమున నివసించియున్న ♦ భూసుత యట క
ట్లురు దెంచుట విన్నంత నె, సురవైరిపతిన్ వధించి ♦ క్షోణీతనయన్. ౧౯౪

క. *కానివచ్చుటకుఁ బ్రమోదం,బును రావణునింట దివస♦ములు పెక్కులు తా
వనిత వసించెను గాదే?, యనుదైన్యము నిట్టిదాని ♦ నగుచె గ్రహింపన్. ౧౬

క. అనునట్టి రోసమును బై,కొనుచి త్తముతోడ నుండె; ♦ క్షోణీపతి నె
మ్మనమున సాధకబాధక, ఘనచర్చం జేసి ప్రీతి♦గానని మదిలోన్. ౧౬౪

క. తనపార్శ్వంబున నిల్చిన, దనుజేంద్రునిఁ గాంచి పల్కె; ♦ దానవనాథా!
విను సౌమ్యా! నావిజయం,బునందె యానక్తి నీకుఁ ♦ బొదలెడు నెపుడున్.

క. త్వరగా సీతను నాపరి,సరమునకుం దెమ్ము; నాఁగ ♦ క్ష్మాపతిపలుకున్
సురవైరిరాజు విని స,త్వరముగ నటనున్న వారిఁ ♦ బాఱిందోలన్. ౧౭౪

తే. తగినవారి నియోగించె; ♦ సొగసుమీఱఁ
గంచుకోష్ణీషములఁ దాల్చి ♦ కఠినములగు
వేత్రములఁ బూనుటను గడు♦భీతిదములు
గాఁ గనంబడు కరములు ♦ గలపురుషులు. ౧౮౪ 5020

క. అందుఁ గలవారిఁ బెక్కం,డ్రం దోలుచుఁ దిరిగి; రంత♦టను గుంపులుగా
నందుండు వారలం దోలఁ,గం దఱుముచు నుండఁ గీశ♦కాండము లెల్లన్.

తే. భల్లుకంబులు దానవుల్ ♦ పటురయమునఁ
గుంపులుగఁ గూడి దవ్వున♦కుం జని; రిటు
వారుచనునట్లు దఱుమంగ ♦ స్వన మొకండు
పవనసంస్పర్శనజనితా♦ర్ణవరవమటు. ౨౦ 5022

క. వినఁబడియె నిట్లు నలుఁగడ,లను దోలుంబడుచు నటు తో♦లంగుచు సంభ్రాం

---

* హర్షో దైన్యం చ రోషశ్చ త్రయం రాఘవ మావిశత్-అనియూ రావణవధపూర్వక
సీతాసమాగమే న హర్షః, రావణభవనోషితత్వ మేవ దైన్యరోషయో ర్హేతుః-అనివ్యాఖ్య. ఈ
భావమే యిటఁ గనఁబడును.

తిని బొందు వారలం గన్గొని దాక్షిణ్యమున నోర్చు♦కొనఁ జాలమిచేత.

క. వలదని వారించెను రఘుకులపతి నుతి సత్వరమును ♦ గూడినమదిఁ గ
న్నులచే దహించుపోలిక, నలదనుజేశ్వరునిఁ బ్రాజ్ఞ ♦ నటఁ గన్గొనుచున్.

క. మనమును దూఱెడుమాటల, ననియెన్; నను లెక్క చేయ ♦ కవ్వలికిని నీ
జనములఁ దోలుచుఁ గ్లేశం,బును బొందఁగ జేసె దేల? ♦ పూనిక దీనన్. ౨౪

ఆ. చాలు నింక నిలుపఁ♦జను పేరు నాజను, లంతె కాని యితరు ♦ లగుదు రెట్లు?
తరుణి కావరణము ♦ ధామమ్ములును గాదు, వస్త్రములును గాదు ♦ వరణ మట్లె

సీ. ప్రాకారములు గాదు ♦ ప్రతిసీరలును గాదు జనులను దోలు రా♦జనికరార్హ
మర్యాదలును గాదు ♦ మంచివృత్తమె వారి కావరణ మ్మగు ♦ నాత్మజనవి
యోగము లోనగు ♦ నురుతరవ్యసనంబులందు రాజ్యక్షోభ♦మాదియైన
కష్టంబులందును ♦ కలహభూములయందు నల్లె స్వయంవర♦మందు యజ్ఞ

తే. మందుఁ బెండ్లిండ్లయందును ♦ సతిన పరుల
కనులకుం దోఁచుటయు దోష ♦ మనఁగ రాదు;
సీత యిప్పుడు రణభూమిఁ ♦ జేరె నుతి మ
హాత్తరమగు కష్టంబునం ♦ దమరిన దగు. ౨౬ 5027

క. కనుకన యీయాబిడనుం జూచిన దోషము లేదు మఱి వి♦శేషించియుఁ జెం
తను నే నుండఁగ దోషం, బనుమాటయె లేదు; రాక్ష♦సాధిప! కానన్. ౨౮

క. ఈనారిని గొనితెమ్మా, నానికటంబునకు వేగ ♦ నన్ను సుహృత్సం
తానయుతుఁ గాంచుఁ గా కనఁ,గా నృపతిల్లజునిమాటఁ ♦ గతినార్థంబున్.

క. విని కృచ్ఛ్రంబున నున్నది, యనుదానికి సంశయంబు ♦ నందుచు వినయం
బున సీతాదేవిని రా,మునిచెంతకుఁ దోడి తెచ్చె ♦ ముందరయు మదిన్. ౩౦

తే. అంత లక్ష్మణసుగ్రీవు ♦ లనిలజుండు
రామవాక్యంబునం దను♦రాగ మామె
పయిని లేకుండుటయుఁ దోఁచు♦టయును మిగుల
వగలఁ బొగిలిరి; మఱియు భూ♦వరున కాత్మ. ౩౧ 5031

క. తనదారయం దపేక్షయుఁ, గన నుంతయు లేమి మిగులఁ ♦ గఠినత్వమ్ముం
గనఁజేయు నింగితంబులఁ, గని యూహించిరి ప్రియంబు ♦ గలుగమి సతిపై.

చ. జనకజయున్ విభీషణుఁడు ♦ సన్నిధి రాఁగఁ బ్రసాదశంబునం
దనవగునంగికంబుల ని♦శాంతము తాను ముడుంగుకొంచు భ
ర్తను గనఁబోయె సన్నిధికిఁ; ♦ దన్వియుఁ బ్రాణవిభున్ గనంగఁ బో
యి నికటమందుఁ జేరి జను ♦ లెల్లను జుట్టును నిల్చియుండుటన్. ౩౩ 5033

తే. సిగ్గుచే మోము గనకుండఁ ♦ జేసి యంబ
రమున నోయార్యపుత్ర! శ్రీ♦రఘుకులేంద్ర!

యనుచుఁ బలుకుచు విలపించె; ♦ నాత్మవిభుఁడె
వేలుపుగ నెన్నుచుండు నా ♦ వెలఁది యచట. 3౮ 5034

క. పెనిమిటిని జూచినంతనె, తనమోమునఁ దెల్వి పొలయఁ ♦ దను నొందినసనా
థుని నెమ్మోమును గని యిటు, లనూనకష్టములనుండి ♦ యైనను మరలన్. 3౮4

క. కనుఁగొంటి నన్న విస్మయ, మునఁ జిరకాలముగఁ గనిన ♦ మోహానరూపుం
గనుచున్నదానఁ గద యను, ననూనహర్షంబు మనము ♦ నం దలరారన్. 3౯

తే. సహజముగనున్న మైత్రిని ♦ స్వామిమోముఁ
గనియె; సంపూర్ణహిమకర ♦ కాంతిలసన
మైన యాసీత యుదితచం ♦ ద్రాభవిభుము
ఖమును జిరకాలముగఁ దాను ♦ గనకయుండి 3౯4 5037

క. తరుణమున నందుఁ గన్గొని, కర మనురాగంబు నొంది ♦ కడఁగి మనములో
నురుసంశయములఁ బాసెను, *బరమేశ్వరుఁ గాంచినట్టి ♦ భక్తుని పోల్కిన్.

నూటపదునేడవ సర్గము సంపూర్ణము.

---

౧౧౮ వ - సర్గము.

రామచంద్రుఁడు జానకిని బరుషోక్తు లాడుట.

చ. ధరణిపుఁ డంతఁ బార్శ్వమునఁ ♦ దద్దయు సిగ్గున వంగి నిల్చి యు
న్నరమణిఁ గాంచి నెమ్మనము ♦ నం గలకోపము ప్రజ్వరిల్లఁగాఁ
బరుషతరోక్తు లొప్ప నిటు ♦ పల్కెఁ; మనోహరమంగళాంగి! నం
గరమున వైరిఁ జంపి యిదె ♦ కాంతను నిన్ను జయించినాఁడఁజూ !. ౧4

ఉ. పౌరుష మూని యీపనులఁ ♦ బాగని చేసితి నంతె కాని నిన్
గోరి యొనర్పలే దిటులు ♦ కోపఫలంబును బొందినాఁడ; నా
వైరి యొనర్చినట్టి యతి ♦ భూరతిరస్కరణంబుఁ గూర్చి యే
నారసి దానికిం బ్రతిగ ♦ నాహవమ్ముం బొనరించి తీర్చితిన్. ౨4 5040

మ. అవమానమ్మును దానిఁ జేసిన రిపుల్ ♦ హర్షంబుతో దేవతా
నివహంబుల్ గన నొక్కనారి కసఁకన్ ♦ నిర్మూలముం జేసితిన్;

---

* ఈనాలవపాద మధికముగా జేర్పఁబడినది. అర్థస్వారస్యమును బోషించు ననియే దీని హేతువు. ఈవాక్యముచేతఁ జిరకాలమునుండి భగవద్దర్శనము కాలేదే యని యువ్విళ్లూరుభక్తుఁడు భగవద్దర్శనముకాఁగా నెట్లు పరమానందము నొందునో యట్లే చిరకాలము కష్టములకుఁ బాలైనదయి దుర్వారగర్వమున విఱ్ఱవీఁగురావణుం జంపి నాథుఁడు నాకష్టములఁ దీర్చెనా యని తలంచుచుఁ దహతహపడుచున్న సీత కృతకృత్యయైన ప్రాణనాయకుం గన్నులారఁ గాంచెను. అను భావ మిట ముఖ్యము గాన నిది యెక్కువగాఁ జేర్పఁబడినదని పెద్ద లూహించి నా యీచాపల్యమును మన్నింతురు గాక.

యువతీ! నాదగుపౌరుషంబు ధర నెం♦తో స్పష్ట మయ్యెన్ శ్రమం
బవలం బోయెఁ; బ్రతిజ్ఞఁ దీర్చితని సం♦క్లాటన్ *స్వతంత్రుండఁ జూ!. ౪ 5041

ఉ. నే నట లేక యుండుతఱి ♦ నిన్నును జంచలచిత్తుఁడైన యా
దానవుఁ డేగుదెంచి వితతం♦బగు కృత్రిమబుద్ధిఁ బూనుచుం
దా నిజపత్తనంబునకు ♦ దస్యుపురీతిఁ గొంచుఁ బోయె ని
న్నానియె నాకు దైవగతి ♦ నొందినయాయవమాన మిత్తఱిన్. ౫ 5042

చ. పురుషుఁడు చేయఁగాఁ దగిన ♦ భూరితరంబగు యత్నయుక్తి నీ
సరణిని దీర్చుకొంటి; ధరఁ ♦ జానరొ! దోషమువచ్చియుండ నే
పురుషుఁడు తేజమున్ వెలయఁ ♦ బోవఁగఁ జేసికొనండొ దాని నా
పురుషున కల్పతేజునకుఁ ♦ బోలఁగ నేపురుషార్థ మయ్యెడిన్. ౬ 5043

మ వనరాశిం దరియించి లంకను లస♦ద్బాహాబలం బొప్ప మ
ర్దనముం జేసి మరుత్సుతుం డితఁడు సం♦రంభించి శ్లాఘ్యంబుగా
పను లేయేవి మహత్తరంబులు ఫలిం♦పం జేసెనో యవ్వి నా
కును బ్రాప్తించిన యీమహాపమతినిం ♦ గుందించె సద్దానిచేన్. ౭ 5044

చ. ఫలమును గాంచె నాపనులు ♦ బాగుగ; సూర్యసుతుండు యుద్ధమం
దలఘుపరాక్రమంబు వెల♦యం గనఁజేయుచు నాహితంబు ని
మ్ములఁ బరికించుచున్ భటస♦మూహముతోఁ దనపడ్డయా శ్రమం
బులు ఫలియించె నత్తఱిని; ♦ బుద్ధిగుణంబులు లేని యన్నునన్. ౮ 5045

చ. సరగున వీడి తాను కడు♦సత్వర మొప్పఁగ నాదుచెంత క
త్తరుణమునందు వచ్చి తన♦దైన్యము చెప్పుచు నన్నుఁ గూడి భ
క్తిరతిని నొప్పునీఘనుఁ డ♦కృత్రిమమూర్తి విభీషణుండు దు
ర్భరముగఁ జేసి నట్టి శ్రమ♦పంక్తి ఫలించె నడంచె నావగన్. ౯ 5046

చ. అని యిటు రామభద్రుఁడు ని♦రాశను దీవ్రముగా వచింపఁగా
విని కటుభాషణంబులను ♦ బృథ్వితనూజ మృగీవిధంబునం
గనుయుగమున్ బ్రఫుల్లమయి ♦ క్రాలఁగ బాష్పము లట్టె నిండ నుం
డెను; జ్వలియించునగ్నిపయి ♦ నేయియుఁ బోయఁగ మండురీతిగన్. ౧౦

చ. అనుగతకోపుఁడైన మను♦జాధిపవర్యున కట్టులేడ్చు సీ
తను గనినంతఁ గోపము ని♦తాంతము వృద్ధిని బొందె; నాగ్రహం
బునఁ గడు నొప్పి కన్బొనులు ♦ మోమునఁ బెన్మడిరీతి నొప్పఁ జెం
తను నిలుచున్న భూమిజను ♦ దాఁ గన నోర్వక చూడ్కిఁ ద్రిప్పుచున్. ౧౧

కవిరాజవిరాజితము:—

వనచరరాక్షస♦వారముమధ్యను♦భాగమునం దగు భూసుతతో
ననియె రఘూద్వహుఁ ♦ డారసి తీక్ష్ణము ♦ నౌ వచనావళి నోసుదతీ!

---

* ప్రభవా మిహా చాత్మనః-అనిమూ. ప్రభవామి స్వతంత్రో భవామి-అనివ్యాఖ్య.

తనకు లభించిన ♦ దారుణనిందను ♦ ధాత్రిని ద్రోయఁగఁ జూచెదనా
మనుజుఁడు చేయక ♦ మాననికృత్యము ♦ మైకొని చేసితి నేఁ గడిమిన్. ౧౩౪

సీ. మునుపు దక్షిణదిక్కు ♦ దనుజులు బలయుతు లిల్వలవాతాపు ♦ లేవు మీఱి
నాక్రమించుటచేత ♦ నఖిలజంతువులకుఁ జరియింపరాకుండు ♦ సరణిఁ గాంచి
ధ్యానగరిష్ఠుఁడై ♦ తనరునగస్త్యుండు తనతపోబలమున ♦ దనుజవరుల
నడఁచి సాధించిన ♦ ట్లసురరాజును నేను నిను దొంగలించనే ♦ యనెడు నాగ్ర

తే. హమున వధియించి సాధింప♦నయ్యె; శుభద
గాత్రి! నేనింతవఱకు ని♦క్కపుసఖులగు
వారివిక్రమమువలనఁ ♦ బ్రధనమందుఁ
జేసినట్టి శ్రమంబెల్ల ♦ క్షితి ఫలించె. ౧౪౪ 5050

క. విను మది యంతయు నీకొఱ, కనిచేయఁగఁ బడదటంచు ♦ నాత్మఁ దెలియ నీ;
ఘనకార్య మిద్ది యేటికొ, యనియెదవో తెలువువాఁడ ♦ నాచారంబున్.

తే. కాచుకొనుటకు నెల్లెడఁ ♦ గలుగునట్టి
నిందనున్ ఖ్యాతిఁ గాంచిన ♦ సుందరాన్వ
యమునకుం గల్గు నయ్యప♦ఖ్యాతిఁ దొలఁగఁ
ద్రోయుటకు నిట్లుచేసితి ♦ రోష మూని ౧౫ 5052

క. పరగృహవాసంబున నీ,చరితమునుగుఱించి నాకు ♦ సందియము మహా
త్తరముగఁ గల్గుట నాపరి,సరాగ్రమున నున్న నీవు ♦ చానరో! తలఁపన్.

తే. నేత్రరోగము గల్గువా♦నికిని దీప
మట్లు మిగులఁగఁ బ్రతికూల♦వై చెలఁగెదు;
వినుము కళ్యాణి! జనకనం♦దిని! కనుక నె
చను మనుజ్ఞ నొసంగితి ♦ సత్వరముగ. ౧౫౪ 5054

*క. పదిదిక్కుల నిం దెచ్చట, మది నిల్వఁగఁ గోరునో న♦మస్తవిధములన్
గదలుమ యచ్చటి కిచ్చఁగ, సుదతీ! పనిలేదు నాకు ♦ నంతయు నీతోన్. ౧౬

చ. నిరుపమవంశమందున జ♦నించి వరంబగు తేజమొప్పు నే
పురుషుఁడు చాలనాళ్లు పర♦పూరుషు నింట వసించియున్న యా
త్మరమణినిన్ మనంబున ని♦తాంతము మోహము చిందులాడఁగా
మరల గ్రహించు? నీవసుర♦మంచనునంకతలంబు నందునన్. ౧౭ 5056

తే. చాలకాలము నివసించి ♦ యోలి నిపుడె
జాఱి వచ్చితి కాముదు♦ష్టమగు చూడ్కి
గలుగు నాతనిదృష్టిఁ ద♦గిలితి విట్టి
నిన్ను సద్వంశభవుఁడనౌ ♦ నే నదెట్లు. ౧౭౪ 5057

* భద్రే కార్య మస్తి న మే త్వయా-అనిమూ.

క. పరికింపక గ్రహియింతును?, వరతద్వంశప్రతిష్ఠ ♦ వాంఛించియె నీ కా
దరుణీ! సాధించితి నుర్వరఁ బోయినకీర్తి నే మ♦రలఁ జేకొంటిన్. ౨౦½
సీ. నీపయి నాసక్తి ♦ చూపట్ట దేమియు నాకు, నిచ్చటనుండి ♦ నీకుఁ దోఁచి
నట్టిచోటికిఁ బోవ ♦ నౌను; గళ్యాణిరో! బుద్ధిఁ జక్కఁగ నెంచి ♦ పోలు నిదని
పలికితినే గాని ♦ యలుకఁ జెప్పిన యది, గాదు సీతా! *నీసు♦ఖం బదెట్లొ
యట్లు లక్ష్మణునియం♦దైనను భరతునియందైన సంరక్షు♦ణార్థ మాత్మ
తే. మతిని నిలుపుము వనచర♦మ్మాపతియగు
నట్టి సుగ్రీవునందైన ♦ నసురభర్త
యగు విభీషణునందైన ♦ నట్లె నీకు
సుఖముగాఁ దోఁచు నెట్టు లా♦చోట నిలువ. ౨౩ 5059
క. మన ముంపుము; జనకసుతా!, యనుపమరూపంబు గల్గి ♦ యాత్మకు హితమై
తనరెడు నీ వట దనుజేశునిగృహమున దిక్కులేక ♦ సోలి వసింపన్. ౨౩½
చ. కనుఁగొని యింతకాలముగఁ ♦ గాముకశాత్ముఁడు గాక సైఁచి యుం
డునె? యని దారుణోక్తులఁ గ♦డుం బలికెన్; బ్రియవాక్యముల్ వినం
గను దగియున్న సీత యిటు ♦ కాంతునినుండియె యప్రియోక్తులన్
విని మును పెన్నఁ డిట్లు పృథి♦వీపతి పల్కు యెఱుంగ కుండుటన్. ౨౪½ 5061
క. కరిపతికరాభిహతమై, పరికంపము నొంది మిగులఁ ♦ బాలు స్రవింపం
బరమార్తినొందు నల్లకి,కరణిన్ వడఁకుచును బాష్ప♦కణముల విడిచెన్.
నూటపదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౧౯ - వ సర్గము.

సీత రామునకు విశ్వాసముగల్గుట కగ్నిప్రవేశము చేయుట.

చ. మనమునఁ బొంగుకోపమున ♦ మండుచు గగ్గురుపాటు నొందఁగా
నొనరుచుచున్ గఠోరముగ ♦ నొప్పెడుమాటల నిట్లుపల్కఁగా
విని జనకాత్మజాత తన♦వేడుకలెల్ల నశింపఁ జింతలో
మునిఁగెను; బూర్వ మెన్నఁడును ♦ మోమున నివ్విధిఁ గోప ముబ్బఁగన్. ౧
క. తనపతి పల్కఁగ నుంతయు, విని యెఱుఁగని యాలతాంగి ♦ విపులసభను వే
విని లజ్జాప్రీడితమై, తన మోమును మిగుల వంచెఁ ♦ దదవసరమునన్. ౨
సీ. జనకకుమారియుఁ ♦ దనయవయవములయందె ముడుంగుకొం ♦ చలుఁగులట్టి
పలుకులు మదిఁ జొరఁ♦బడ బాణవిద్ధయాగతి బాధ సైఁపక ♦ కంటినీరు

* లక్ష్మణే భరతే వా త్వం కురు బుద్ధిం యథాసుఖమ్, సుగ్రీవే వానరేంద్రే వా రాక్షసేంద్రే, విభీషణే-అనియా. "న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి" యనుస్మృతి ననుసరించి యీచెప్పినవారి యధీనమున నుండి బ్రదుకుమా యని రామునిభావముగాని వేఱుగాదని వ్యాఖ్యాతలు వ్రాసిరి.

మిగులంగ విడిచెను; ♦ మేదినీపుత్రిక బాష్పపరిక్లిష్ట♦వక్త్ర మట్టి
కై దుడుచుకొనుచుఁ♦గాంతుని గన్గొని గద్గదవాక్కులఁ ♦ గడువినయము

తే. నలర మెల్లఁగఁ బల్కె;వీ♦రాగ్రగణ్య!,యిట్టిమాటలఁబల్కె దే♦యివి శ్రోత్ర
దారుణంబులుగద? యెట్లు♦తగు వినంగఁ, బరుషతరములుగావినఁ♦బడెదుఁజుమ్ము.

క. విను ప్రాకృతుండు ప్రాకృత,వనితను గని పల్కునట్టి♦భంగిఁ బలుకఁగాఁ
జనునె? మహాబాహూ! నీ, మనమున నెటు తలఁచెదవొకొ?♦మానిని నన్నున్.

ఆ. అట్టిదానను గాను నా♦దైన సాధు
చరితముపయిని నీకుఁ గా ♦ శపథమేను
జేయుచున్నాను నమ్ముమా! ♦ చిత్తమందు;
*జగతిఁ గొందఱు వనితలు ♦ పొగరుపట్టి. ౬ 5067

క. ఒనరించు దురాచారముఁ, గని వనితాజాతియెల్లఁ ♦ గన నట్టిదె యా
నని శంకించుచు నున్నా,వనఘా! నాశీలమును మ♦హామతి మిగులన్. ౭

క. పరికించి తెలియుదువయేఁ, గర మీసంశయముఁ బాయఁ♦గాఁ దగు; నాథా!
సురవైరితనుస్పర్శము, జరగుట దోషంబు గానఁ ♦ జయ్యన విడుతున్. ౮

చ. అనదవొ యెమొ; యాతరుణ♦ుందును నే వివశాత్మ నౌట నా
దనుజుని దేహ మొక్కగతిఁ ♦ దాఁకుట గల్గెను నిచ్ఛతోడఁ జే
సినయపరాధ మౌనె యది? ♦ చేకురఁగల్గెనె తప్పు దాన? దై
వనియతిఁ గల్గె దోష మది ♦ వచ్చెనె నాపయి కెట్లు చూచినన్. ౯ 5070

తే. ఇతరులకుఁ జిక్కునట్టి గ్ర♦హింప నలవి
గాని యట్టి మదాత్మ స్వా♦ధీనమయియె
యుండు నత్తఱి నీయందె ♦ యుండె నద్ది
యవయవంబులు నితరుల ♦ కగు గ్రహింప. ౧౦ 5071

క. వానిన్ వదలించుకొనం, గానైతి స్వతంత్రురాలఁ ♦ గాన నతనినే
మేని యొనరింపఁ గలనే;, మానద మన మిరువ్వరము స♦మాన ప్రీతిన్. ౧౧

సీ. చాలరీతుల వృద్ధిఁ♦గ్రాలెడు వాంఛలఁ గలసియుంటిమి బహు♦కాల మెలమి
నిట్టి నాశీలము ♦ గట్టిగాఁ దెలిసియే యుండు నట్టులె లేక♦యుండు నేని
నీకమీఁదఁ దెలియంగ ♦ నెట్లగుఁ? గావునఁ గలకాల మేను ని♦మ్ముల హతనయి
తిని; వీరవర! నన్నుఁ ♦ గనుఁగొన వీరుఁడౌ హనుమ నంపితి గాదె♦యట్టితఱిని

తే. నేను లంకనె యుండంగ ♦ నీవ దేల?
విడువవైతివి నను; నల్లు ♦ విడిచియున్న
వార్త నే విన్నవెంటనే ♦ వాయుతనయు
నెదుటనే మానియుందునే ♦ యాయువులు. ౧౨ 5073

* పృథక్ స్త్రీణాం ప్రచారేణ జాతిం త్వం పరిశంకసే, పరిత్యజే మాం శంకాం తు యది తేஉహం పరీక్షితా-అనిమా.

క. చిరకాల మిట్టివ్యథ దు,స్తరరీతిని బొందకుండు♦దానఁగదా యి
క్కరణి నొనరించి యుండిన, బరమప్రాణముల నిట్లు ♦ బహుసంశయముల్.
తే. పీడ నొందింప నిట్టు లీ♦భీతిదమగు
నంగరముచేసి నిష్ఫల♦స్ఫారయత్న
మిట్టు లొనరింప నవసర♦మే కలుగదు
గాదె; మిత్త్రులకును నిట్లు ♦ కష్టపడఁగ. ౧౩ 5075
[1]క. అనవసరము గాదే? యో,మనుజోత్తమ! యల్పుఁడైన ♦ మనుజునివలె నీ
వును గోపమె యూని మనం,బున నాస్త్రీత్వంబె చక్క ♦ ముందిడుకొనుచున్.
క. పలికితివిగాని శీలము, దలఁచి పరీక్షింపవైతి; ♦ ధర్మాచారం
బుల నెఱుఁగువాఁడ వౌదువు, లలితగుణా! జనకభూత♦లప్రభుమణికిన్. ౧౪
క. తనయ నను వ్యాజ మొకటియె, గననగు సత్యమున కేను ♦ ధాత్రీసుతను జుమీ!
జననము దీనిని బరికిం,చిన నావృత్తమును గూడఁ ♦ జేర్పవుగ మదిన్?. ౧౫
[2]క. చిన్నతనంబున నుండియు, నన్నును జిన్నతనమందె ♦ నాఁడు వహితవహ్నిం
డెన్నఁగ సాక్షిగఁ గరపీ,డ నీవొనరించితివి క♦డంగినప్రేమన్. ౧౫½ 5079
ఆ. అద్దియును బ్రమాణ ♦ మాట కనర్హమై, పోయె; నాదుభక్తి ♦ పూతశీల
మవియుఁద్రోయఁబడియె♦నార్య! నీచేతను,వెనుక కేమి యనుచు ♦ ననుదునిన్ను.
చ. అని పతితోడ నాడుచు మ♦హారవమొప్పఁగ నేడ్చుచుం దనం
తన వెలికేగు బాష్పములఁ ♦ దద్దయు గద్గదకంఠయౌచు ని
ట్లనియెను దీనుఁడై మఱియు ♦ ధ్యానపరుండయి చింతనొందు రా
మునిసహజన్ములక్ష్మణుని♦మోము నెత్తుచుఁ జూచి దీనయై. ౧౬ 5081
క. అనఘా! లక్ష్మణ! నాకుఁ జి,తిని బేర్పుమ యదియె నామ♦దిం దగువగకుం
గనఁదగిన మందు వేఱొం,డన రాదర్హమని దాని♦యం దేఁ జొత్తున్. ౧౬½
తే. చొచ్చి ప్రాణమ్ములను వెలిఁ ♦ బుచ్చుదాన
వట్టి యపవాదమున నేను ♦ గొట్టువడుచు
బ్రదుక నొల్ల; నాసద్గుణ♦వారమునకుఁ
బ్రమద మొందక గొప్పస♦భాస్థలమున. ౧౭ 5083
క. ననుఁ బ్రాణేశుండు త్యజిం,చినయప్పు డతనికిఁ బ్రీతి ♦ చేకురఁ జేయం
గను భవ్యమైనగతి యీ,యనలుం జొచ్చుటయె గాన ♦ న ట్లొనరింతున్.
చ. అని జనకాత్మజాత విన♦యంబునఁ బల్కఁగ శత్త్రుసూదనుం
డనఘుఁడు నా సుమిత్రతన♦యాగ్రణి దైన్యము తన్నుఁ గ్రమ్మ రా

1 లఘునేవ మనుష్యేణ స్త్రీత్వ మేవ పురస్కృతమ్-అనియూ. 2 నప్రమాణీకృతః పాణి ర్బా ల్యే బాలేన పీడితః-అనియూ.చిన్ననాటనే ననుఁ బాలుఁడవగు నీవు పెండ్లాడితివే. ఎట్లిపు డనుమాన పడెదవు? చిరకాలము జరిగిన పిదప వివాహమాడిన ననుమానింప నవకాశమూ కలుగవచ్చు. అది లేదే యని సీతభావము.

మునివదనంబుఁ గాంచె; బల♦మునం బృథువీర్యము గల్గు లక్ష్మణుం
డు నృపతి మోముసంజ్ఞలఁ గ♦డుఙ్ మది నారసి దానిమీఁదటన్. ౨౦ 5085

ఆ. అతని కద్ది యిష్ట ♦ మని యెఱుంగుచు రాము
ననుమతిని బొనర్చె ♦ నచటఁ జితిని;
నంతరాముఁ డద్ది ♦ యర్హ్వము గాదని
వక్త్రపంకజమును ♦ వంచియుండ. ౨౧ 5086

క. జనకజయు రామునను భవ,మున మెల్లఁగ జుట్టుఁదిరిగి ♦ మ్రొక్కి వెలుఁగుచుం
డినయగ్నిహోత్రు చెంతకుఁ, జనుదెంచెను దనదుశీల♦సత్యము లలరన్. ౨౨

[1]చ. సురలకు బ్రాహ్మణావళికి ♦ క్షోణితనూజ నమస్కరించి వే
కరయుగ మొగ్గి యిట్లనియెఁ ♦ గ్రాలెడుభక్తిని నగ్నిచెంత; భూ
వరతిలకంబునుండి యొక♦భంగిగనైనను నామనం బదే
పురుషునియందుఁ గాని తల♦పోయఁ జలింపక యుండెనేనియున్. ౨౩ 5088

ఆ. లోకసాక్షియైన ♦ యీకృశానుఁడు నన్నుఁ, గాచుఁ గాక యెల్ల♦కడల; నేను
బూతమైన శీల♦మునఁ బొల్చుదాననై,యె రఘూత్తముందు ♦ న్యాయ మెడలి

క. నను దుష్టబుద్ధిగా నాత్మను దలఁచిన లోకసాక్షి ♦ దహనుఁడు రక్షిం
చునుగాక యెల్లవిధముల;, మనమున వాక్కర్మముల స♦మస్తవిధములన్. ౨౫

క. ఘనధర్మకదంబమ్ముల, యనూనపద్ధతుల నేర్చి ♦ యలరెడు శ్రీరా
ముని మాని ప్రవర్తింపక, యనుదిన ముండుదునయేని ♦ యనలుఁడు నన్నున్.

క. పరికించి సర్వవిధముల, నిరతముఁ గాపాడుఁగాక; ♦ నిర్మలదీప్త్యు
త్కరుఁడైన రవియుఁ జంద్రుఁడు, మరుదధినాథుండు దిశలు ♦ త్ర్యాదేవతయున్.

సీ. పగలును రాత్రియుఁ♦బ్రాక్సంధ్యయును నుతియపరసంధ్యయు నన్ను♦నమల చరితఁ
గా నెఱింగినమాట ♦ కడు సత్యమేయైనఁ గృష్ణవర్త్మయును ర♦క్షించుఁగాక
సర్వవిధంబుల ♦ సతతం బటంచును; బలికి యాజానకి ♦ పావకునకు
వలగొని మదిఁ దన♦వపువుపై నాసక్తి యింతయు లేనిదై ♦ యెంతొ భీతి

తే. పుట్టునట్లుగ మండుచుఁ ♦ బొలుచునగ్ని
యందుఁ జొచ్చెను; నటనున్న ♦ యఖిలజనులు
బాలవృద్ధులునుంగూడ ♦ భయము మిగుల
నగ్నిఁ జొచ్చెడునాసీత ♦ నార్తిఁ గనిరి. ౨౮ 5093

[2]చ. లలితవితప్తకాంచనక♦లాపవిభూషితయై నవీనమై
సులలితమై చెలంగి రుచి ♦ శోభిలు బంగరుచాయ నొప్పుని

---

1 సత్యపూతయగు సీత యిటఁ జేసినప్రతిజ్ఞ యామె ధైర్యమును దెలియఁజేయునని తెలియఁ దగిన ముఖ్యవిషయ మిట నిదియే. 2 పాత ప్తనవహేమాభా తప్తకాంచనభూషణా, పపాత జ్వలనం దీప్తం సర్వలోకస్య సన్నిధౌ-అనియు.

స్తులతనువల్లితో నపుడు ♦ చూచుచునుండ సమస్తలోకముల్
జ్వలనునిదీప్తమూర్తి నట ♦ జానకి చొచ్చెను రాము నెంచుచున్. ౩౦౪
చ. అనలునియందుఁ జొచ్చెదును♦హీపతిభక్తిపరాయణన్ ధరా
తనయను మూఁడులోకములు ♦ దారుణశోకము నొంది కాంచెఁ; జ
క్కనివిమలాజ్యహవ్యమును ♦ గ్రన్నన వేల్చెదునట్టిరీతి నా
జనకజ యగ్నిలోఁబడియె; ♦ జన్మమునం దొగి మంత్రపూతమై. ౩౧౪ 5095
తే. అనిశమును వేల్వఁబడునట్టి ♦ యాజ్యధార
చందమున హవ్యవాహను♦నందు సీత
పడఁగ స్త్రీలందఱుం గని ♦ పరమశోక
ముల విలాపముచేసిరి ♦ కలఁగుమదులు. ౩౨౪ 5096
సీ *స్వర్గమందున్న ని♦ర్జరులు భూమిందగు గంధర్వులు ఫణిజ♦గమునఁ బొలుచు
దానవులును స్వర్గ♦తలముననుండి శాపమునొంది నరకకూ♦పమునఁ బడెడు
దేవతనుంబోలెఁ ♦ బావకునందును బడుచున్న యాభూమి♦పట్టిఁ గనిరి;
జనకజ యగ్నిహో♦త్రునియందుఁ బడునప్డు వనచరరాక్షసుల్ ♦ వనటఁ దూలి
తే. యద్భుతము గానఁబడునట్టు ♦ లతిరవంబు
చెలఁగ హాహాకృతుల్ గడుఁ ♦ జేసి రిట్లు
సకలరాక్షసదానవ♦సత్తములును
దుఃఖపూరితచిత్తులై ♦ తోఁచి రంత. ౩౮౪ 5097

నూటపందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౨౦ - వ సర్గము.

బ్రహ్మాదులు విమానారూఢులై రామునిజేరి స్తుతియించుట.

చ. జను లపుడాడుపల్కులను ♦ క్ష్మాపతిచంద్రుఁడు ధర్మచిత్తుఁడై
వినుచు మనంబు దుఃఖమున ♦ వేఁగఁగ బాష్పసమాకులాక్షుఁడై
మనమునఁ జింత చేయుచును ♦ మ్రాన్పడియుండెను గొంత సేపు; య
క్షనికరనాయకుం డగుచుఁ ♦ గ్రాలుకుబేరుఁడు పూన్కిమీఱఁగన్. ౧౪
క. అరికర్శనుఁ డౌయముఁడును, సురపతియు సహస్రనేత్ర♦శోభితుఁడగు నా
పురుహూతుండును రిపుభీకరుఁడగు వరుణుఁడు త్రినేత్ర♦కలితుండగుచున్.
క. సిరివెలయు వృషభకేతనుఁ, డురుబలుఁడును నైన శివుఁడు ♦ నొగిలోకతతిన్
నిరుపమశక్తి సృజించుచుఁ, బరఁగుమహాజ్ఞానినివహ♦వరుఁడగు నజుఁడున్.
తే. వీరలందఱు భాస్కరు♦విధమునఁ దగు
వ్యోమయానంబు లెక్కి యు♦ద్దామభంగి

---

* దదృశు స్తాం త్రయో లోకా దేవగంధర్వదానవాః-అనియా. దేవా స్స్వర్గవాసినః గంధర్వాః భూలోకవాసినః దానవాః పాతాళవాసినః-అనివ్యాఖ్య.

దనుజపురిఁ జేరి రామభూ♦ధవునికడకు
వచ్చి; రంతటఁ దముఁ గాంచి ♦ భక్తియులర. ౭ 5101

క. కరయుగము దోసిలించుచు, ధరణిఁ నిలుచున్నరామ♦ధరణీశుని నా
దరమునఁ గనుచుఁ హస్తా,భరణాళిఁ జెలంగుదీర్ఘ♦బాహువు లెలమిఁ. ౮

ఆ పయికి నత్తి యిట్లు ♦ పలికిరి; [1] శ్రీరామ,భద్ర! నీవు లోక♦వారములకుఁ
గర్తవుత్తముఁడవు ♦ కడుజ్ఞానవిద్వరిష్ఠుఁడవు సీత యగ్నిఁ ♦ బడుచునుండ.

క. ఊరకె యున్నాఁడవు కృప, నీరమణిని గావవలదె ♦ యీవే గాదే
నీరజభవముఖనిర్జర, వారమునఁ శ్రేష్ఠుఁడవయి ♦ వఱలుట రామా!. ౯

ఆ. ఇద్ది నీకె తెలియ ♦ కెట్లుపోయెనో? యష్ట,వసువులందు నీవు ♦ బ్రహ్మవగుచు
నలరుచున్నయట్టి ♦ యాఋతుధాముఁడఁ, వసువుగాఁగ నున్న♦వాఁడ వార్య!.

సీ. త్రిజగంబులకును నా♦దిని గర్త వీవెకా? నీయంతవాఁడవు ♦ నీవె కావె?
యష్టరుద్రులలో మ♦హాదేవనామంబు గలయష్టముఁడవు సా♦ధ్యులను దలఁప
నైదవవాఁడయి ♦ యుబరెడు నావీర్యవంతుఁడ వగుదువు; ♦ వైరిహరణ!
యశ్వులు కర్ణంబు ♦ లగుదురు నీకు సూర్యాబ్జులు నేత్రంబు ♦ లఖిలలోక

తే. ములను సృజియించుటకు ముందుఁ ♦ బ్రళయమందు
జనిమృతులు లేక నీవెగాఁ ♦ గనఁబడుదువు
సర్వవిదుఁడవు నయియుండి ♦ సుర్వ నేమి
తెలియనట్టిమనుష్యుని♦వలె నిపు డిట. ౯ 5106

క. జనకజ యగ్నిం బడఁగాఁ, గనుచునుపేక్షింప నేల? ♦ కలదే యీలా
టినియతి యంచని బ్రహ్మా,దినిఖిలలోకేశు లడుగఁ ♦ దేఁకువ మీఱఁ. ౧౦

తే. ధర్మభృద్వరుఁడై తగి ♦ ధాత్రిపతియు
నైన యారాఘవుఁడు త్రిద♦శావతంస
ములను గన్గొని యిట్లని ♦ పలికె నేను;
[2] దశరథాత్మజుఁడననియు ♦ ధాత్రియందు. ౧౧ 5108

సీ. మనుజుండ ననియు న♦న్నును నేను నీరీతిఁ దలపోయుచున్నాఁడ ♦ ధన్యులార
యెవ్వఁడనో? నే న♦దెవ్వరివాఁడనో! యెందుల కిచటికి ♦ నేను వచ్చి
యున్నాఁడనో? యంత♦యును వివరంబుగా భగవంతుఁడైన యా♦బ్రహ్మచెప్ప
వలయునంచుఁ గకుత్థ్స♦కులమునఁ బుట్టిన యారాముఁడడుగ బ్ర♦హ్మాదులందు

తే. నుత్తముండగు బ్రహ్మయు ♦ నత్తఱి రఘు
వరుని గన్గొని పల్కె; భూ♦వరవతంస!

1 ఇచ్చట విశేషార్థములు పద్యములయం దిమిడియున్నవని గ్రహింపవలయు. 2 ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్, యోఽహం యస్య యత శ్చాహం భగవాం స్తద్బ్రవీతు మే-అనియు. దీనివిశేషార్థ మీపద్యమునఁ గలదు.

సత్యవిక్రమ! వినవయ్య! ♦ సత్యమేను
బలుకువాఁడను వినుతులు ♦ గలుగవిందు. ౧౨౪ 5109

సీసమాలిక:—

*నారంబు లీ వయ♦నంబుగాఁ గల్గి నారాయణుండను ఖ్యాతి♦నంది, లబ్ధ
సకలకాముండవై ♦ ప్రకటకేళీప్రవృత్తుఁడవు గావున జగ♦త్తును సృజించు
టాదియౌ వృత్తుల ♦ నాటఁగాఁ జేయుచు నిత్యలక్ష్మీయుక్తి ♦ నెఱి తగంగఁ
జక్రాయుధుండవై ♦ సర్వత్రవ్యాపించువాఁడవై సంద్ర మ♦వాశ్యరీతిఁ
బ్రళయంబునం బొంగి♦వచ్చుచుండఁగ భూమి నుద్ధరింపంబూని♦యొక్క కొమ్ము
గలవరాహంబవై ♦ ఖలులయి భూతభవ్యులగు వైరుల నెల్ల ♦ గెలుచువాఁడ;
వో రాఘవా! మహా♦కారుణ్యవారాశి! నీవక్షరుండవు, ♦ నీవె బ్రహ్మ
వగుదు, విపర్యాస ♦ మందనివాఁడవు తొలుతను నడుమను ♦ దుదను నీవు
వర్తించునట్టి శా♦శ్వతుఁడవు, సర్వలోకముల శ్రేయస్సుల ♦ నమలధర్మ
రూపమునఁ నీవె ♦ యోపరమేశ్వరా! సాధించువాఁడవు, ♦ సర్వవిభుఁడ,
వరయ నాలుగుపురు♦షార్థంబులను నాల్గుభుజములుగాఁ దగ ♦ బొల్చి శత్రు
వులఁ ద్రుంచువాఁడవు, ♦ లలితకాలస్వరూపమయిన శార్ఙ్గచా♦పమును దాల్చు
వాఁడవు, నీవు స♦ర్వములగునింద్రియములకీశుఁడవు, హృత్క♦మలశయనుఁడ,
వక్షరక్షరముల ♦ కరయ నుత్తముఁడవు, గుణవిభవంబుల ♦ నణువుమాత్ర
మైన జయింపరా♦నట్టివాఁడవు, నందకాఖ్యఖడ్గవరంబు ♦ హస్తమందుఁ
దాల్చువాఁడవు, నెల్ల♦తావుల నుందువు, భూభారమును దీర్చు♦ ప్రోడ వీవు,
దుష్టుల సమయించి ♦ శిష్టులఁ బ్రోచుచు ధారణశక్తిచేఁ ♦ దనరుదీవు,
దేవసేనాళిప♦తివి, దివ్యజనపదాదులను బాలింతు, వు♦జ్జ్వలతరైక
బుద్ధివి, సత్యరూ♦పుండవు, క్షమవును, దమమువు, జగముల♦తతికిఁ బుట్టు
తావవు, విలయసం♦స్థానమవగుదువు, వజ్రసోదరుఁడవై ♦ వఱలుదీవు
మధువను దనుజుని ♦ మథియించి శ్రుతులను గాపాడినట్టి వి♦క్రముఁడ వీవు,
శత్రునికృత్యముల్ ♦ సరగఁ జేయుదు వీవు, నిరతిశయవిభూతి ♦ నెగడువాఁడ,
వీనాకు జనకుఁడ♦వేయగుపద్మనాభుండవు, సంగరం♦బున రిపుతతి
నంత మొందఁగఁ జేయు ♦ నట్టివాఁడవు, శరణార్థశకృపాదుల ♦ కాకరుఁడవు,
రక్షణోపాయమై ♦ రంజిల్లువాఁడవే యని దివ్యులైన మ♦హామును లొగిఁ
బలుకుచుందురు; వేయి♦పరమశాఖారూపశృంగముల్ గలిగి యె♦న్నేనివిధుల
బోధించు జిహ్వలు ♦ పూర్ణంబులై యుండఁ గర్మపద్ధతుల నీ♦కరణిఁ గనఁగ
నెంచు మహార్షభ♦మే యగు వేదంబ వగుదువు, లోకత్ర♦యంబునకును

* భవా న్నారాయణో దేవః...... ఇత్యాదిశ్లోకములకు వ్యాఖ్యాతలు వ్రాసిన యర్థసార మిందు సమగ్రముగాఁ జేర్పఁబడినదనియు నాసొంతము లేదనియు గ్రహింపందగు.

నాదికర్తవును, స్వ♦యంప్రభువును నగుదీవు, ముక్తులకును ♦ నెల్ల నిత్యు
లకు నాశ్రయుండవు,♦సకలంబునకుఁ బూర్వజుండవై మహిమచే♦సొంపుగనుచు
నుందువు; యజ్ఞమ♦నందగ నీవె; వషట్కారమన నీవె ♦ సంతతంబు
నోంకారమన నీవె ♦ యొగి వేదవేదవిద్వరులు నీజననంబు♦మరణము నెఱుఁ
గరు, మఱి నీవనఁ♦గా నెవ్వఁడో యని తెలియరు; నిన్ను యో♦గులు సమస్త
భూతంబులందును ♦ బోలవిశేషించి భూసురులందు గో♦వులకదంబ
మందును దెసలను ♦ నంబరంబునఁ గొండలందు వనంబుల♦యందుఁ గాంతు;
రరయఁగా నీవు స♦హస్రపాదుండవు, శ్రీభూపుఁడవు, శత♦శీర్షుఁడవగు
దీవనంగ సహస్ర♦దృగ్వరాజితుఁడవు, పర్వతయుక్తమై ♦ పరఁగు వసుధ
నితరమహాభూత♦వితతిని ధరియించుచున్నావు రాఘవా! ♦ యుగ్రమైన
దివసప్రళయమున ♦ భువి నాశ మొందంగ సంకర్షణుఁడవయి ♦ జలములందు
సురలు, గంధర్వ ల♦సురులును నివసించు స్వర్గమర్త్యముల బలి♦సద్మకమును
గుక్షిని ధరియించి ♦ కోరి మార్కండేయమునిముఖ్యులకు నెప్డు♦కనఁబడుదువు
వక్షస్థలము నేను ♦ వసుమతీశ్వర! నీకు జిహ్వ, సరస్వతి ♦ చెలఁగు సురలు
పరమాత్మవైన నీ♦భవ్యరూపంబునయందు రోమములయి♦యుందు రెపుడు;
కనుఱెప్ప మూయుట♦యనఁబడు రాత్రి నేత్రములను దెఱచుట♦యగుఁబగలు
నీయూర్పులే వేద♦నికరముల్ పలుమాటలేల? నీవే లేని ♦ దేమి లేదు;
జగమెల్ల నీతను♦వుగ నుండు వసుధాతలము స్థైర్యమును నీదె ♦ యమరవంద్య!
యగ్నితాపమె కోప♦మగును జంద్రప్రసాదమె రామ! నీప్రసా♦దమగుమఱియు
శ్రీవత్సమే నీకుఁ ♦ జెందిన గుఱుతగు; మూఁడడుగులచేత ♦ ముజ్జగముల
నీవు త్రివిక్రమ♦పావనమూర్తివై కొలిచి చేకొంటివి ♦ బలియధీన
మునమండి; మఱియు నా♦తనిని బంధించి దేవేంద్రునిలోకత్ర♦యేశ్వరునిగ
నొనరించితివి; మఱి ♦ *యుర్వీతనూజ యౌసీత లక్ష్మియె యగు ♦ శ్రీవిభుఁడవు
నీవె, దేవుఁడవును, ♦ భావికాలంబున జనియించు కృష్ణుండ♦వును బ్రజాధి
పతియును నగుదువు ♦ పాపాత్ముఁడౌ రావణాసురువధియించు ♦ నాసఁ బూని
మనుజదేహంబుఁ జొ♦చ్చినవాఁడవిందునో ధర్మభృద్వర! రామ!♦దయనుమాకు
నయి యిది నీపూని♦నట్టి యాపని కృతంబయ్యె రావణుఁ డంత ♦ మందె నింక
సంతుష్టుఁడవయి నీ♦స్వస్థలమున కుద్గమింపుము రామ! య♦మేయబలము

తే. నీకుఁ దగు, నీదువిక్రమ ♦ మాకరణి న
మోఘ మగు నీపరాక్రమ♦మును నమోఘ

---

* సీతా లక్ష్మీర్భవాన్ విష్ణుర్దేవః కృష్ణః ప్రజాపతిః-అనిమూ. కృష్ణః భవిష్యత్కాలేష్వావ తారశ్చ త్వ మేవేత్యర్థః-అనివ్యాఖ్య.

మిట్టి నీదర్శనము వ్యర్థ ♦ మెట్టు లగును
నిను నుతించుట సార్థక♦మునఁగఁ దగును. ౩౦ 5110

క. గురుఫలవంతము లే యగుఁ, బరికింపఁగ నీపదాబ్జ♦భక్తులగు మహా
పురుషులు సత్ఫలముల న,త్వరముగ నొందుదురు భూప♦వర! గుణధామా!.

క. పురుషోత్తమునిఁ బురాణుని, నిరుపమతేజస్సమగ్రు ♦ నిను నిశ్చలమై
పరఁగెడు భక్తిఁ దలంచిన, స్థిరభోగము లిందు నందుఁ ♦ జెందుదురు గదన్.

క. శ్రుతిసిద్ధమై పురాతన, మితిహాసాత్మకమునైన ♦ దిది గావున నీ
నుతిఁ దలఁతు రెవరు వారలు, క్షితిఁ బుట్టనిపదమునందుఁ ♦ జేరుదు రధిపా.

నూటయిరువదవ సర్గము సంపూర్ణము.

---

౧౨౧ - వ సర్గము.

{ అగ్నిపురుషుఁడు సీతను దెచ్చి రామునకు సమర్పింప సంతోషమున రాముఁడు పరిగ్రహించుట. }

చ. అని యిటు బ్రహ్మ యారఘువ♦రాన్వయమౌళినిఁ గాంచి పల్కుచ
క్కనిశుభవాక్యముల్ వినుచు ♦ నాజ్వలనుండు విదేహరాజక
న్యను దనయంకభాగమున ♦ నాదృతిమై నిడుకొంచు లేచి వ
చ్చెను జితినుండి; యాచితిని ♦ జెచ్చెఱ నట్టిటు ద్రోయుచున్ దమిన్ ౧

చ. మనుజశరీర మొప్ప సతి ♦ క్ష్మాతనయన్ జనకాత్మజాత సీ
తను గ్రహియించి వేగ కపి♦తల్లజు లచ్చెరు వంద నుద్గమిం
చెను; దరుణార్కచందమునఁ ♦ జెల్వ వహించుచుఁ జారుతప్తకాం
చనమయభూషణావళులఁ ♦ జక్కఁగఁ దాల్చి మహారుణాంబరం
బును ధరియించి వంకరగఁ ♦ బొల్చెడునీలశిరోజముల్ తగన్. ౨ 5115

క. ధరియించినమాల్యము లా,భరణంబులు వాడి వేఱు♦భంగిం గాకే
సురుచిం గాంచుచు ముందటి,కరణిం దగ నిష్కళంక♦సుప్రహృదయయై. ౩

క. తనరెడుజానకి నొడి నిడు,కొని హవ్యవహుండు రాజ♦కుంజరున కొసం
గెను; లోకసాక్షియగునా, ధనంజయుం డిట్లు పల్కె ♦ ధరణీశునితోన్. ౪

*చ. మును ననుఁ జొచ్చియున్న నృప♦ముఖ్యకుమారిక నీకళత్ర మీ
వనిత యిదో కనుంగొనఁగఁ ♦ బాపము సుంతయు లేనిదాఁ జుమీ!
కనుక గ్రహింపుమీ జనక♦కన్యకయుం దఘ మించుకేని లే
దనుచు నెఱింగియున్ గొలఁత ♦ యారయ శీలము నొందకుంటకై. ౫

సీ. నాయందుఁ జొచ్చుచం♦దము నొనరించితి వెంతయాచారర♦తాంతరంగుఁ
డవు సీత యీామె వా♦గవయువంబునఁ గాని మనసుచే సంకల్ప♦మునను నేత్ర

---

* ఏషా తే రామ వైదేహీ పాప మస్యా నవిద్యతే- అనిమూ దీని వాస్తవార్థ మిట సువ్యక్తమని గ్రహింపందగు.

మున నిన్ను మాని యొం♦డునరుని యందు వర్తించిన యదిగాదు ♦ దివ్యశీల
యగుఁ జుమీ; సమ్మతి♦నందక యతఁడెట్లు కొనిపోయెనందువా? ♦వనమునందు

ఆ. నీవు లేనితఱిని ♦ నీవనితామణి, దీనయగుచు వివశ♦యై నితాంత
భయమునొందియుండఁ♦బాసి రావణుఁ డాత్మ,విక్రమమునమిగులు♦వెడఁగుగాన.

క. జనశూన్యవనమునుండియె, కొనిపోయెన్ బలిమి; నిట్లు ♦ కొని చని సౌధం
బునఁ బదిలముగా నునిచి స్వ,దనుజాంగనలన్ వికార♦దారుణతనులన్. ౭

తే. చుట్టు కావలియుంచి య♦ట్టిట్టు బాధ
పఱిచినను నీమె నీయందె ♦ భావముంచి
త్వత్పరాయణయై యుండె; ♦ దానవుఁ డతఁ
డెంత యాశను గొలిపిన♦నటు లనినను. ౮ 5121

క. నిను ధ్యానించుచునుండెను, గన దేపాపంబు నిట్టి ♦ క్రమము శుద్ధం
బునునైన భావముంగల, వనితామణినిన్ గ్రహింపు♦బదులనకు మిఁకన్. ౯

క. నే నీకాజ్ఞాపించెద;, నానరపతి మాటనేర్పు ♦ నయధర్మములన్
జానుగ నెఱిఁగినవాఁడగుఁ, గాన ధనంజయుఁడు చెప్పు ♦ గాదిలిపలుకుల్. ౧౦

చ. విని తనకాంత సాధ్వియని ♦ వేల్పులముందటఁ బల్కియుంట కా
త్మను ముదమొంది యట్టివని♦తామణి నిట్లు కలంచితింగదా
యని వెత బాష్పవారినిభృ♦తాయతలోచనుఁ డౌచు నూరకే
జనకజ వీడినాఁడ నని ♦ చాలఁ దపించె ముహూర్తమాత్రలోన్. ౧౧

ఆ. అగ్ని యిట్లు పలుక ♦ నమిత తేజుఁడు గాంతి
యుతుఁడు దృఢపరాక్ర♦మోగ్రుఁడగుచుఁ
బరమధార్మికుఁడయి ♦ భాసిలు రాముఁ డి
ట్లనియె; నమరవర్య ♦ నతనిఁ గాంచి. ౧౨ 5125

చ. జనకజ ముజ్జగంబులను ♦ జక్కవచింపఁగ నర్హ; యా నుతిం
గనఁదగు దోషశూన్య యనఁ ♦ గాదననేల నిజంబె యైన యీ
వనిత శుభాత్మురా లసుర♦వర్యునియింతిపురంబునందు నుం
డిన యదిగా చిరంబు ధర♦నిందయుఁ గల్గఁగవచ్చుఁ గావునన్. ౧౩ 5126

తే. నేను సీతఁ బరీక్షింపఁ ♦ బూనకయె ప
రిగ్రహము చేసి యుండిన♦రీతిఁ గాంచి
జనులు దశరథుకొడుకు కా♦మనిరతుండు
బాలిశుండును నగునని ♦ పలుకఁ గలరు. ౧౪ 5127

చ. జనకతనూజకుం బలుకఁ♦జాలు నెవండిటు లుండఁజెల్లు నం
చనవరతంబు నాపయినె ♦ యాత్మ చెలంగఁగ నానునంబురీ
తిని జరియించుచున్ జనను♦తిం గనునంతటి భర్తురాలెయై
తనరు నటం చెఱుంగుదును ♦ దథ్యముగా సుగుణైకభూషణా!. ౧౫ 5128

తే. సత్యసంశ్రయుఁడను గాన ♦ జగములందు
మూఁట విశ్వాసము చెలంగ ♦ ముగ్ధ యగ్ని
బడుచునుండ నుపేక్షను ♦ స్వాంతమందుఁ
జెందినాఁడను నాయతాం♦క్షియగు సీత. ౧౬ 5129

క. తన తేజంబున రక్షణ,మును గనుచుండునది యిట్టి♦ముగ్ధను మీఱం
గను జాలునె యాదనుజుఁడు, వననిధికిన్ వేల దాఁట ♦ వశమే యెవ్వుడున్.

క. ధరణీసుత నించుకయు న,మరవైరికిఁ జెనకరామి ♦ మహితగుణధి నీ
తరుణిని మనమునయందును, బరికించి యతండు పరిభ♦వముఁ గనఁజేయన్.

తే. ఇంచుకంతయుఁ జాలఁ డ♦హీనములగు
జ్వాలలన్ మించు నగ్నినె♦వండు తాఁకఁ
గలఁడు? రావణుసౌధంబు ♦ గాంచి యందు
వెలయు నైశ్వర్యముల నెట్లు ♦ విడుచు ననిన. ౧౮ 5132

క. దనుజాంతఃపురమునఁ గల, యనూనభాగ్యంబు సీత ♦ కర్హ మెటులగున్
ఘనమగునాభాగ్యమె యొ,ట్లన సూర్యునికంటె ఛాయ ♦ యన్య మెటులగున్.

క. ఆలాగుననే నానతి, బాలలనామణియు నన్ను ♦ నెవుడు విడువఁగాఁ
జాలదు ముల్లోకంబుల,లో లలిఁ బరిశుద్ధురాలు ♦ లోలాక్షి యిదా. ౧౯

క. కనుకనె యీజనకాత్మజ, ఘనబుద్ధికిఁ గీర్తి విడువఁ ♦ గానియటులు నా
కును విడువరానిదౌ నీ,వనితామణి; మీరు పూజ్య♦వర్తనులు గదా?. ౨౦

క. హిత ముపదేశించుచు నీ,గతి నెయ్యముఁ జూపువారు ♦ గావున మీవా
క్యతతులు శుభకరములు నే, నతిశయమోదమునఁ జేయ ♦ నగుఁ దప్పకయే.

చ. అని యిటులారఘూత్తముఁ డ♦జాదులతో వచియించి సద్బలం
బునఁ జెలువారు వారు తన♦పొంకపుఁగృత్యములన్ నుతింపుచుం
డ నిరతమున్ సుఖార్హము మ♦నంబు ముదంబునఁ బొంగఁ బ్రేయసిన్
జనకతనూజఁ దీసికొని ♦ సన్నిధికిన్ సుఖమొందుచుండెఁ దాన్. ౨౧ 5137

నూటయిరువదియొకండవ సర్గము సంపూర్ణము.

---

౧౨౨ - వ సర్గము.

శివుఁడు దివ్యరూపధరుండగు దశరథుని రామునకుం జూపుట.

చ. జనపతి మంగళాస్పదము ♦ చాగుతరంబును నైనరీతిఁ జె
ప్పినవచనంబులన్ విని గ♦భీరమనస్కుఁడు శంకరుండు రా
మునివచనంబుకంటె శుభ♦ముం గలిగించెడురీతిఁ బల్కె ని
ట్లని రఘురాముతోడ; నసి♦తాంబుజనేత్ర! మహాభుజా! విభూ!. ౧ 5138

క. గురుతరవక్షా! శత్రుని,కరశిక్షా! రామచంద్ర! ♦ కార్ముకధరవ

ర్య! రమానాయక! మావి,స్ఫురభాగ్యమునన్ దురాత్ము ♦ సురరిపువిభునిన్. ౨

క. అని వధియించితివి గదా, విను లోకంబులకు దనుజ♦వీరునివలనం
గనుపట్టివృద్ధిఁబొందిన, పెనుభయ మనుధ్వాంత మిపుడు ♦ పృథుబల! యనిలోన్.

చ. దనుజుని నీవు చంపుటను ♦ దద్దయుఁ బాసె; మహాబలా! యయో
ధ్యను గనఁబోయి దీనుఁడగు ♦ నాభరతుం దమి నూఱడించి నీ
జననిని నిమ్మహాకృతికి ♦ సాంద్రతరంబగుమూలమై యశం
బును గనినట్టికైకను స్వ♦పుత్త్రుని నీకిటు లొప్పగించి నె
మ్మనమునఁ గుందుచున్న యల ♦ మానినిఁ బ్రీతి సుమిత్ర నీ వటన్. ౪ 5141

చ. కనుఁగొని భూరిరాజ్యము న♦ఖండపరాక్రమ మొప్పఁగా గ్రహిం
చి నిఖిలమిత్త్రసంతతికిఁ ♦ జెల్వగు మోదముఁ గూర్చి పుత్త్రరా
జిని గని యాత్మవంశమును ♦ జేరినకోరిక శాశ్వతంబుగా
గను వెలయించి వాజిమఖ♦కార్యముఁ దృప్తిగఁ జేసి భూమిలోన్. ౫ 5142

*క. అనుపమయశమును గని వి,ప్రనికరమునకున్ ధనంబుఁ ♦ బరమప్రమదం
బున నిచ్చి స్వీయలోకం,బునకున్ రాఁదగును జుమ్ము! ♦ భూమిపతీంద్రా!. ౬

క. జననాథ! మనుజలోకం,బున నీకున్ గురువు సుయశ♦మునఁ బొల్చుచు నుం
డిననీజనకుఁడు దశరథ,జనపతి యిదె వ్యోమయాన♦సంగతి నిటకున్. ౭ 5144

క. అరుదెంచియున్నవాఁ డీ,తరుణంబునఁ జూడు; సిరులఁ ♦ దళుకొత్తెడునీ
ధరణీశుఁడు తనయుఁడవై, యురుగుణములఁ గీర్తిచేత ♦ నొప్పిననీచేన్. ౮

క. తరియింపఁ జేయఁగాఁబడి, సురలోకము నొందె; నీవు ♦ చొక్కపుఁబ్రేమన్
బరఁగెడు లక్ష్మణుఁడు నమ,స్కరణము గావింపుఁ డనిన ♦ శంకరుపలుకుల్. ౯

చ. విని రఘురామలక్ష్మణులు ♦ వేడ్క విమానముశృంగమందు నొ
ప్పినపితకుం బ్రణామములఁ ♦ బ్రీతి నొనర్చిరి; భూధవుండు త
మ్ముని సుగుణాఢ్యుఁ గూడి ముద♦ముం జెలువారఁగ స్వీయకాంతిచే
తను దగి నిర్మలాంబరముఁ ♦ దాల్చిన తండ్రినిఁ గాంచె నంతటన్. ౧౦ 5147

సీ. వ్యోమయానంబునం ♦ దుత్తమాసనమున నలరుమహాబాహు ♦ వాదశరథుఁ
డాత్మజు రాఘవు ♦ నాత్మజీవితములకంటెను బ్రియతరుఁ ♦ గాంచి మిగుల
హర్షంబు నొందుచు ♦ నంకమ్మునం జేర్చికరముల సాఁచి వే ♦ కౌఁగిలించు
కొని యంత నతని కి♦ట్లనియెను; రాఘవా! నిను నెడఁబాసినం♦దునను నాకు

తే. స్వర్గమును దేవమునికృత♦సత్కృతులును, మెచ్చఁదగినవిగా లేవు ♦ పొచ్చె మిద్ది
కాదు సత్యంబుపై నేను ♦ గడఁక నొట్టు,పెట్టిచెప్పెద; శాత్త్రవ♦బృంద మీవు.

---

* బ్రాహ్మణేభ్యో ధనం దత్వా త్రిదివం గంతు మర్హసి-అనిమూ. ఇటఁ ద్రిదివమనఁగా వై
కుంఠమని యర్థము చెప్పక తప్పదు. బ్రహ్మాదిస్తుతియే యీయర్థము తోఁపఁ జేయును.

చ. అని వధియించి యావనము♦నందు వసించెదు కాలమెల్లఁ జ
క్కనివిధిఁ ద్రోసి నిందుమదిఁ ♦ గ్రాలెడు మోదముతోడ నుండ నిక్
కనుఁగొనఁ బ్రీతి మిక్కిలియుఁ ♦ గల్గెను; *మాటలయందు నేర్పునం
దనరు ప్రియాత్మజా! పురముఁ ♦ దాఁటఁగ నిన్నును బంపు నత్తఱిన్. ౧౪

తే. కైక యేమేమిమాట ల♦క్కఱను బల్కె
నవ్వి యన్నియు విస్మృతి ♦ నందకున్న
వాత్మ బాధించుచునె యున్న ♦ వన్న; నీవు
లక్ష్మణుండును దమిఁ గుశ♦లముగ నుంట. ౧౫ 5150

క. కనుఁగొని కౌఁగిట నిడుకొని, తనివారఁగఁ గంటిఁ గానఁ ♦ దద్దుఃఖంబున్
గనకున్నవాఁడఁ దుహినం,బునుండి భానుండు విడిన♦పోలిక నేనున్. ౧౬

తే. దుఃఖముక్తుఁడనైతిని; ♦ ధూతపాప!
తనయవర్య! యష్టావక్రుఁ♦డను మునివరుఁ
డొకమహాసభయందుఁ గ♦హోళకుఁడను
బాడబుని నుద్ధరించిన ♦ వడువునఁ దమి. ౧౭ 5152

తే. సుహితచిత్తుఁడవగుచు నా♦త్మజవరుఁడవు, నయిన నీవును సత్యపా♦శాభిబద్ధుఁ
డయిన నన్ను నసత్యదో♦షాబ్ధినుండి, దాఁటఁ జేసితివి; పురుష♦తల్లజమణి!.

క. సురనరులే రావణుసం,గరమున వధియింపనట్టి ♦ కార్యంబుల న
త్తరుణమున నొనర్చిరె యని, యరసి కనుంగొంటి నిపుడె ♦ యార్యవతంసా!.

క. పరమర్దన! కౌసల్యయు, నరణ్యమునుండి యింటి ♦ కరుదెంచిన ని
న్నరుముదమునఁ గనఁగల ది,త్తరుణమునఁ గృతార్థురాలు♦తథ్యము సుమ్మీ!.

చ. పురమున కేఁగి రాజ్యమును ♦ బూనఁగ నీవభిషేకమున్ మహా
త్తరసుహానుందుఁ బొల్చి వసు♦ధాపతివై యలరారుచుండ నె
వ్వరు గనువారొ వేడుకల ♦ వారె కృతార్థులు సుమ్ము; నీపయిం
గర మనురాగముం గలిగి ♦ గాఢబలుండయి శుద్ధవృత్తియై ౨౦ 5156

తే. ధర్మవర్తనుఁడయి ధాత్రిఁ ♦ దగుభరతుని
నీవు కలియుఁగఁ జూడంగ ♦ నేనుగోరు
వాఁడె నప్పని నొనరింప♦వలయు; సౌమ్య!
బుద్ధిశాలి లక్ష్మణుఁడును ♦ బూతసీత. ౨౧ 5157

క. నీవును వనమున వాసము, భావనమతిఁ జేయుచుం గ♦పట మింతయు లే
కీవిధిఁ జతుర్దశాబ్దము, లోవీరా! పుచ్చితివి మ♦హోద్యమ మలరన్. ౨౨

క. ఒనరించిన ప్రతినయు ఫలం,బును గాంచెను దితిజవితతి♦ముఖ్యుని యుద్ధం
బునఁ జంపి సురల సంతసం,బును గనఁ జేసితివి; రిపుస♦మూహార్తికరా!. ౨౩

* వాక్యాని వదతాం వర-అనిమూ.

క. కృతమయ్యెఁ గార్య మెల్లను, వితతంబగు శ్లాఘ్యయశము ♦ వెలయించితి వీ
క్షితినింక రాజవై సహ,జతతియుతిని నాయు వీవు ♦ చాలం గనుచున్. ౨౪

క. ధరనేలుము యంచన రఘు,వరుఁ డామాటలను వినుచు ♦ బద్ధాంజలియై
కరమనురాగంబున ని,వ్విరుసన్ పచియించెఁ; దండ్రి! ♦ వరధర్మజ్ఞా!. ౨౪½

చ. వనమున కీవు రాఘవునిఁ ♦ బంపుదువేని నినున్ భవత్తనూ
జుని విడనాడువాఁడ నను♦చున్ శపథంబును కైకఁ గూర్చి చే
సినతరుణంబునన్ వినితి ♦ శ్రీజనకా! యలకైకయందుఁ ద
త్తనయునియందునుం గరుణ ♦ తప్పక యుంచుము రాజచంద్రమా!. ౨౫½

తే. ఘోరమగుశాప మది కైక♦కున్ భరతున
కంటకుండెడునట్లు ద♦యమెయిఁ గానఁ
బలుపుఁ; డని కేలుమోడ్చి ని♦ల్వఁబడియున్న
తనయునిం గని దశరథ♦ధరణిపతియు. ౨౬½ 5163

క. కాని మ్మట్లనుచు సుమి,త్రానందను గౌఁగిలించి; ♦ తాఁ బలికెఁ; గుమా
రా! నీవు రామునకు నా,జానకికిన్ సేవచేసి ♦ సాధుమనీషన్. ౨౭½ 5164

తే. నామనస్సున కెంతో సం♦తసము గల్గఁ
జేసితివి ధర్మఫలము నిన్ ♦ జెందెఁ జుమ్ము;
రాముఁ డలరిన నీకు ధ♦ర్మంబు ధర వి
శాలయశము సుఖంబును ♦ జాలఁ గల్గు. ౨౮½ 5165

తే. గొప్పతనమును నీకుఁ గ♦ల్గును; సుమిత్ర
కెలమిఁ గూర్చుకుమార! నీ ♦ వెపుడు రాఘ
వునినె సేవించుచుండుము ♦ గనుదు శుభము
సర్వలోకములకును గు♦శలముఁ గూర్చ. ౨౯½ 5166

క. *నిరతంబుఁ దలఁచు నీరఘు,వరుఁ డీయింద్రాదిదివిజ♦వరులును లోకో
త్కరవాసులు సిద్ధులు మఱి, పరమర్షులు మహితచిత్తుఁ ♦ బరమపురుషునిన్.

క. వరదుని రామునిఁ గొల్చుచు, నిరతము పూజింతు; రతుల♦నియతా! దేవో
త్కరముల కంతర్యామియు, నిరుపమ మవ్యక్తమునయి ♦ నెగడుచు మిగులన్.

సీ. షడ్భావరహిత మ♦క్షరమును నయి తగు నాబ్రహ్మమే రాము♦నాకృతిఁ గొని
యవతరించినదని ♦ యజముఖుల్ చెప్పుదు; రీవు రామునకు నా♦యిలసుతకును
భక్తితో శుశ్రూష ♦ పరమప్రియంబునఁ జేయుటవలనను ♦ న్యాయధర్మ
ముల నాచరించిన ♦ యలఘుకీర్తిని గాంచితి వని ధర్మాత్ముఁడై ♦ దీర్ఘబాహుఁ

ఆ. డైన దశరథుండు ♦ మానియై తనమ్రోలఁ, జేతు లొగ్గి నిల్చి ♦ ప్రీతినున్న
లక్ష్మణునకుఁ జెప్పి ♦ లలనామణికిన్ సీతఁ, గని శుభోక్తి నిట్లు ♦ లనుచుఁ బలికె.

---

* అభిగమ్య మహాత్మాన మర్చంతి పురుషోత్తమమ్-అనిమూ.

క. నిను వదలితి నంచను రా, మునిమాటలఁ గల్లరాదు ♦ ముగ్ధా! చరితం
బును శుద్ధంబుగ జగముల, కును గనఁబఱపంగ మేలు ♦ గోరి విభుఁ డిటుల్.
క. ఒనరించెను సుభ్రూ! నే, వను బతి గొనరించు నీదు♦భక్తిఁ గుఱిచి యే
మనియును జెప్పం బనిలే, దు నీకు నల్లిన నేను ♦ దోయజనేత్రా!. ౩౫½ 5171
ఆ. పెద్దవాఁడ నగుటఁ ♦ బ్రియము వచింపనొఁ, గానఁ బలుకువాఁడ♦నీవ్రపుండె
పరమదైవ మనుచు ♦ భావింపుమనియిట్లు, దశరథుండు తనదు♦తనయులకును.
ఆ. కోడలకును జెప్పి ♦ కోర్కి విమానంబు, నందుఁ దేజరిలుచు ♦ నమరవిభుని
లోకమునకుఁ బోయెఁ♦బ్రాకటయశ మొప్ప, నంధతౌర! యనఁగ♦నతిముదమున.

నూటయిరువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౧౨౩ - వ సర్గము.

దేవేంద్రుఁడు మృతులగు కపుల బ్రతికించి స్వర్గమునకుఁ బోవుట.

చ. సురపతిలోకభోగములఁ ♦ జూడఁగఁ బంక్తిరథుండు పోవ ని
ర్జరపతి చాలఁ బ్రీతుఁడయి ♦ రామునిఁ బ్రాంజలియై యడంకువం
బరఁగినవానిఁ గాంచి యిటు ♦ పల్కెఁ బరంతప! రామ! యప్పుడ
ధ్వరమున మేము నిన్గనుట ♦ ధన్యము సార్థకమయ్యె నింతకుఁన్. ౧½ 5174
చ. మనమున సంతసించితి మ♦మర్త్యుల మెల్లను గాన నీమనం
బున నది గోరఁబూనెదవొ ♦ పొంకముగా వచియింపుమన్న నా
తని నుడు లాలకించి తన♦తమ్ముఁడు లక్ష్మణుఁడున్ ధరిత్రినం
దనయును దాను గేల్మొలిచి ♦ తత్పరతన్ వచియించె నీగతిన్. ౩ 5175
క. సురవర! వాఞ్ఛపుడేమను, బరఁగెడు నీవలరు దేని ♦ వారక నాపై
సురుచిరమామకవాంఛను, గరుణాకర! పల్కువాఁడ ♦ గర మనురక్తిన్. ౪
తే. దాని సత్యముగాఁ జేయఁ ♦ దలఁపవయ్య;
నానిమిత్తము విక్రమ ♦ మూని యుద్ధ
మందు మృతులయి *యమపురి ♦ కరిగినట్టి
హరిగణంబెల్లఁ బ్రాణము ♦ లలర లేచి. ౫ 5177
క. తిరుగ నొనర్పుము; కపు లె, వ్వరు నాకుం బ్రియములైన ♦ వానిం జేయం
గర మనురక్తులునై యని, మరణమును గణింపకయె య♦మానుషశక్తిన్. ౫½
చ. తనయుల భార్యలన్ విడలి ♦ దారుణసంగరమందుఁ జచ్చిరో
వనచరు లట్టివారలు భ♦వత్కృపచేతను లబ్ధసంజ్ఞులై

---

* యే గతా యమసాదనమ్-అనియూ. యుద్ధమృతులకు యమలోకమా యని ప్రశ్నింపరాదు. ఇచట యమలోకమనఁగాఁ బరలోకమని యర్థ మూహింపఁదగు.

తనయుల భార్యలం గలసి ♦ తద్దయు వేడుక నుండఁ జేయుమీ
నిను నిదె వేఁడువాఁడ నిదె ♦ నెమ్మిని గూర్చువరంబు నా కిలన్. ౬౪ 5179

తే. మానదా! కపిభల్లూక♦మండలములు, సుంతయును బీడలేక యా♦వంతయేని
వ్రణకృతార్తిని బొందక♦బలపరాక్రమముల సంపన్నులై యుండ♦మమత నేను.

క. కనుఁగొన గోరెద; మఱియును, వనచరు లెందుండు రందు ♦ వాసవ! కాలం
బునుగాని తఱిని ముఖ్యము, లనఁబడు ఫలమూలములు వ♦నావళులందున్.

క. కలుగన్ వలయున్ నదులు వి,మలజలముల నుండవలయు; ♦ మానకయని యి
ట్టులు మహీతాత్ముఁడు శ్రీరఘు,కులమణివచియించునుడులఁ♦గోర్కిన్ వినుచున్.

క. సురపతి ప్రీతిం దగునా, వరవాక్కులఁ బల్కె నిట్లు; ♦ వసుమతినాథా!
కరచరణాదులు పూర్వము, వరుసం జెలువొందునట్టి ♦ భంగి నొనర్పన్. ౯౪

క. మృతులయి పరలోకము సం,గతిఁ గాంచినవారి నెల్లఁ ♦ గడఁగి పునర్జీ
వితులుగఁ జేయఁగవలయును, క్షితిపా! వర మిద్ది నీవు ♦ చిత్త మలరఁగన్.

తే. అడిగితివిగాన నిది గొప్ప♦దగువరంబు
సుమ్ము నేఁ డొల్ల నొకమాట ♦ నెమ్మిఁ బలికి
మఱొకపద్ధతిగా నింత♦వఱకుఁ బల్క
నదియె లే దట్టులౌట ని♦య్యది ఫలించు. ౧౦౪ 5185

సీ. దనుజులచేత యు♦ద్ధంబున భేదితకరచరణానన♦కాండులైన
భల్లుకగోపుచ్ఛ♦వనచరుల్ మరల జీవించి లేవంగల ♦ రంచితముగ;
వారలెల్ల నేబాధ ♦ నందక నిర్వ్రణులయి బలపౌరుషా♦ఢ్యతను లగుచు
నిదురించి లేచున♦ట్లు దగ లేవంగల రందఱు మిగుల నా♦నంద మొంది

తే. తమసఖులతోడ బంధుసం♦తతులతోడ, జ్ఞాతినిజజననికరసం♦సర్గ మొంది
యుండఁగలరు సుఖంబుగ; ♦ నోధనుర్ధ,రవర! వీరు వసించు ధ♦రాతలముల.

క. తరువు లకాలంబుననున్, వరసుమచిత్రితము లౌచు ♦ స్వాదుఫలములం
బరఁగుచు వెలయును నదులును, నిరతము నిర్మలజలముల ♦ నిండి చెలంగున్.

క. వనచరులు గాయముల నుం,డినయంగము లొప్పువారు ♦ నిర్వ్రణములుగాఁ
దనరారుతనువు లొప్పం,గను బొల్తు రటంచు దివిజ♦కాంతుఁడు పలికెన్.

క. అంతట మృతులగు కపివర,సంతతు లాయుద్ధభూమి ♦ సంగతి విడి సు
ప్తాంతమున లేచినట్లుగ, వింతగ లేవంగఁ బ్లవగ♦వీరులు వారిన్. ౧౩౪

తే. తారు మృతినొందకుంట నెం♦తయును వేడ్కఁ
గాంచి యారీతి లేచుట ♦ గలిగె నట్లు?
వింత యిది యేమి యని చాల ♦ విస్మయంబుఁ
గనిరి శక్రునిదయ ప్రది♦కిన కపు లొగి. ౧౬ 5190

క. చనుదెంచి రామునకు వం,దనముల నర్పించి; రయ్య♦దనున సురవరుల్
జనవిభుఁ డిష్టార్థంబులఁ, గని ముదమును బొందుచుంటఁ ♦ గాంచి వినీతిన్.

క. నుతికర్ముఁడైన యారఘు,పతినిం దొలుదొల్తఁ బొగడి ♦ పలికె రవుడు భూ
పతితమ్ముఁడు వినుచుండఁగఁ;, గృతకృత్యుఁడ వైతి వింక ♦ క్షితిపతిచంద్రా!

క. చనవయ్య యయోధ్యకు నీ,వనచరుల నివాసములకుఁ ♦ బంపుము నీయం
దనురక్తయయి తపస్విని,యును నగునీసీత నుడివి ♦ నూఱడిలంగన్. ౧౮

తే. అనునయింపు పరంతపా! ♦ యనుజుఁడు మహి
తాత్ముఁడునగు శత్రుఘ్నుని ♦ నంబలను ద్వ
దీయశోకంబు నొందుచు ♦ న్యాయనృత్తి
వ్రతముఁ బూనిన నీతమ్ము ♦ భరతుఁ గనుము ౧౯ 5194

క. విను మీ వభిషిక్తుఁడవై, జనులను బౌరులను మిగుల ♦ సంతసమును బొం
దను జేయు మనుచు సుర లా,జనపతిపుత్త్రుల యొద్ద ♦ సన్నుతిఁ గొనుచున్. ౨౦

చ. ఖరకరునట్లు కాంతులను ♦ గ్రాలువిమానములందు నెక్కి వే
యరిగిరి స్వర్గసీమ; కట ♦ నారఘురాముఁడు ముద్దుతమ్మితో
సురలకు మ్రొక్కి వానరుల ♦ శుభ్రయశస్కుల విశ్రమింప న
త్తరుణమునందె యాజ్ఞ యిడె; ♦ దారుణసంగరమందుఁ బూనికన్. ౨౧

చ. అరుల జయించి కీర్తిఁ గని♦నట్టి మహాకపిసైన్య మెల్ల న
త్తరుణమునన్ ముదంబుఁగని ♦ తద్రఘువర్యులపాలనంబునన్
గరమును గాంతివెల్లుచును ♦ గంజవిరోధిని గూడి రాత్రియె
వ్వరున వెలుంగు నట్టులుఁగ ♦ భాసిలుచుండెను గౌరవంబునన్. ౨౩ 5197

నూటయిరువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౨౪ - వ సర్గము.

రాముఁడు విభీషణునిప్రార్థనకు బదులు చెప్పి పుష్పకమును దెమ్మని యాజ్ఞాపించుట.

చ. వనజభవాదిదేవతలు ♦ వచ్చి గృహంబుల కేగ నాఁటిరా
త్రిని బరనూదనుం డహిమ♦దీధితితేజుఁడు నిద్రవోయి చ
క్కనిమది మేలుకొన్నతఱిఁ ♦ గాంచి విభీషణుఁ డంజలిం దగం
బొనరుచు చున్ జయం బడిగి ♦ పూతవచస్సులఁ బల్కె; రాఘవా!. ౧ 5198

సీ. స్నానంబునకుఁ దగు♦జలములఁ గుంకుమాద్యంగరాగమ్ముల ♦ నంబరముల
నాభరణముల ది♦వ్యములగు చందనంబులబహుసుమహార♦ములను సిద్ధ
పఱచియున్నాఁడను ♦ బద్మనిభేక్షణలయి చక్కఁ గైసేయ ♦ నర్హలైన
కాంతలు చనుదెంచి ♦ కాచియున్నారు నిన్ విధివంతముగ కన్ను♦విమలజలము

తే. లను దమిఁ స్నానమొనరింతు ♦ రనఘ! యిద్ది
నను గృపంజూచుటకె కావు♦నను మదీయ
వాంఛఁ దీర్పంగ గ్రహియింపు ♦ వానినెల్ల;
నను విభీషణుఁ గని పల్కె ♦ మనుజవిభుఁడు. ౮ 5199

క. దనుజేంద్రా! సుగ్రీవా,దినిఖిలకపివరుల సమ్మ♦తిం బిల్వుము మ
జ్జనమొనరింపఁగ నేలన, వినుమా! గురుబాహుఁడగుచు♦వెలయుభరతుఁడున్.

చ. మనమునఁ దోఁచుచుండు సుకు♦మారుఁ డతండగుఁ గుఱ్ఱవాఁడు నా
కు నిఖిలరాజ్యసంపదలఁ ♦ గూర్పు సుఖోచితుఁడయ్యు సద్వ్రతం
బును గొనియున్నవాఁడు గుణ♦ముఖ్యుఁడు ధర్మమనస్కుఁ డెంతయున్
వినయగుణైకభూషితుఁడు ♦ విశ్రుతకీర్తియుతుండు శాంతుఁడున్. ౯ 5201

తే. మఱియుఁ బదునాల్గువర్షముల్ ♦ నెఱి జరగఁగ
నేను బోనియెడన్ వగఁ ♦ బూని యగ్నిఁ
బడుదునని శపథంబును ♦ బల్కినాఁడు
మాటఁ దప్పనివాఁడు నా♦మాడ్కి నతఁడు. ౯౺ 5202

క. విను మతఁడు లేక స్నానం,బును జేయం జనునె కైక♦పుత్త్రుఁ డతఁడు న
న్నును బాసి ధర్మములనే, యనయము చేయుచును వఱల ♦ నాతనిఁ జూడన్.

క. చనుట తగుఁగాని స్నానం,బును వస్త్రాభరణములను ♦ బూనుట తగునే
మన మలర కున్న దిండుల;, కనఘా! యిదెగా యయోధ్య♦కరుగుపథము నూ.

క. మనమున్నతావు తలఁపం,గ నయోధ్యకు దూరముగనె ♦ గన్పడుఁ గాన
జనుటకు మిక్కిలి కష్టమె, యనఁ దగు నీత్రోవఁబట్టి ♦ యరిగెదఁ బురికిన్. ౭౺

చ. అనిన విభీషణుం డనియె ♦ నాతనితోఁ మరలన్; మహాప్రభూ!
విను మతులప్రతాప! రఘు♦వీరవరా! యొకనాఁటిలోన ని
న్గొనుచు నయోధ్యఁ జేర్చెదను ♦ గోర్కి శుభంబగుఁగాక నీకు నూ
ర్వ్యనివలెఁ జక్కగా మెఱయు♦చుండెడు పుష్పక మున్న దీయెడన్. ౮౺ 5206

సీ. అదినాకు నన్నయై ♦ నట్టికుబేరుని దగు దాని బలవంత♦ముగనె రావ
ణాసురుండు గ్రహించె ♦ ననిమొన; నాకుబేరుని నోర్చి దీనిఁ దె♦చ్చెనుబ్రతాప
మున నిది యుత్తమం♦బును దివ్యమునునగు నలసినచోటికిఁ ♦ బరుగిడు దన
మహిమచే దానిని ♦ మాయున్నవచ్చిన నీయొక నీకయి♦యే పదిలము

తే. గాఁగ నిటనుంచుకొన్నాఁడ; ♦ ఘనమువోలె
నంబరమ్మున వోవు ది♦వ్యానుగునద్ది
యిదియె యిచ్చటనేయున్న ♦ దీవిమాన
మెక్కియే బాధలేక నీ ♦ వేగఁగలవు. ౧౧౺ 5207

క. పురిఁ జేరఁగలవు; ధాత్రీ,శ్వర! స్నానాదులను మాన♦వచ్చుఁ దవ్వదిచ్ఛన్

బరిపరిఁ బ్రార్థింపను; నీ,వరయం బ్రాజ్ఞుఁడవు తెలియ ♦ నది నీకున్నే?. ౧౨

తే. కరుణ నీకును నాపైనిఁ ♦ గల్గునేని
మద్గుణంబులు భవదీయ♦మనమునందు
ననుమతంబులయేని నా♦యందు నెయ్య
మలరుచుండునయేని నీ♦యనుజుఁ గూడి. ౧౩ 5209

క. జనకతనూజను గూడియు, వనచరులంగూడి నీవు ♦ వసియింపు విభూ!
మనమారఁ గొలఁదిదినములు, తని వొంద మదర్చనలను ♦ దగువస్తువులన్.

ఆ. సమ్మతిని గ్రహించి ♦ చనుదు వయోధ్యకు, నవల; నీకు వలయు♦నట్టి పూజ
సిద్ధపఱుపఁ బడియెఁ ♦ జేయ నాలస్యంబు కనుక నాయొనర్చు ♦ కమ్రపూజ.

క. మనమునఁ బూనిక బలములు, వనచరపుంగవులు మిత్ర♦వర్యులు నీవున్
గొనవలయుఁ బ్రీతిగా ని, న్ననఘా! నిర్బంధపఱతు ♦ ననుఁగొనకు మదిన్. ౧౪

సీ. నామాట విను దను♦నమ్మకమున నన్ను నుపలాలనమును జే♦యుటవలనను
నీయందు నాకున్న ♦ పాయనిభక్తిని భృత్యుఁడనైన నే♦నిట్లు నిన్నుఁ
బ్రార్థించుచున్నాఁడ ♦ నంతియకాని నీ కాజ్ఞ చేసెడువాఁడ♦నయ్య! నాఁగ
నవ్విభీషణుపల్కు ♦ లాలించి రాముండు ప్రత్యుత్తరం బిట్లు ♦ పల్కె; దనుజ

ఆ. వనచరాళు లెల్ల ♦ వినుచుండ నోసౌమ్య!, యరినిషూదనా! మ♦హాత్మ! నీవు
చేసియున్న యలవి♦చిత్రసాహాయ్యమ్ము, వలనఁ బౌరుషమ్ము♦వలన మఱియు.

క. అనుపమసౌహార్దమున నే, ననయము పూజితుఁడనైతి ♦ నసురాధిప! నీ
వనియెడు నీమాటను నే, వినకయుఁ జేయకయు నెట్లు ♦ విడువం దగుఁజూ!.

చ. వనమున నుండనీక మతి♦వైభవ మొప్ప మరల్చి పత్తనం
బునకును గొంచుఁ బోవుటకుఁ ♦ బూనిక నెవ్వఁడు చిత్రకూటమున్
గననరుదెంచెనో మిగులు♦కాంక్షను రాజ్యము గొమ్మటంచు నే
యనఘుఁడు మ్రొక్కి వేఁడ నట ♦ నట్లొనరింపఁగఁ బూననైతినో. ౧౫

తే. అట్టి నాప్రియసోదరుం♦డైన భరతుఁ,గనఁగఁ ద్వరపెట్టుచున్నది♦మనసునన్ను;
వినుము కౌసల్యను సుమిత్ర♦ననుపమాన, యశముగల్గినకైకేయి♦నాదరమున.

క. గురువుల వసిష్ఠముఖులను, బరమసఖులఁ బౌరవితతి ♦ వారితనయులన్
బరికించి చూడవలెనని, త్వరపడుచున్నయది నాదు ♦ స్వాంతము మిగులన్.

క. దనుజేంద్ర! నానిమిత్తం, బనూనపుష్పకవిమాన ♦ మతిజవమునఁ దే
రను బంపు కొలఁది దినములు, మన మలరఁగ నుందమన్న ♦ మానితధిషణా!.

క. వనవాసము నొనరిచి జవ,మున రాకున్నయెడఁ జొత్తుఁ ♦ బూని యనలునం
చని శపథము పల్కిన నా,యనుజుని మది నెఱిఁగియు నిట♦నగు నెటునిల్వన్.

క మన సొప్పునె యటుచేయఁగ, దనుజేంద్ర! విభీషణా! ము♦దంబున నాకి
మ్మనుమతి నీ వీవుష్పక,మును నొసఁగుటఁ బూజితుఁడనె ♦ ముదితాత్ముఁడనే.

క. అనఘా! కోపము చేయకు, పనుపుము వేగమున నన్నుఁ ♦ బరమాదృతి ని
మ్మనుమతి; నంచు రఘూత్తముఁ, డనుమాటల రాక్షసేంద్రుఁ♦డాలించి తగన్.

చ. త్వరపడి పోయి పుష్పకము ♦ భాసురమై తగుదానిఁ గొంచు భూ
వరుకడఁ జేరె; నయ్యదియు ♦ భర్మమయంబులు చిత్రరీతులం
బరఁగెడు నవ్విమై తనరు ♦ భాసురరూపము లొప్పఁగా మనో
హరములుగాఁ దనర్చురుచి♦రాంతరమండపముల్ చెలంగఁగన్. ౨౪ 5222

సీ. వైడూర్యవేదికల్ ♦ భాసిల్ల రజతప్రకాశంబు వెలయఁ జ♦క్కనివి శ్వేత
వర్ణంబులును నైన ♦ ధ్వజములు గ్రాలఁ బతాకలు వెలయంగ ♦ దప్తకనక
మయహర్మ్యములు తగ; ♦ మానితకనకపద్మములు వ్రేలాడుచు♦నమరియుండ
ముత్తెపుజాలక♦ములు నొప్పఁ జిఱుగంట లెల్లెడలను నొక్క♦యొడఁబృథుతర
తే. ఘంటలును రాజిలంగ ని♦కామరమ్య
రవము సర్వత్ర వ్యాపింప ♦ సువిమలమయి
తనరుచుండెను; సురశిల్పి ♦ యనుపమాన
ముగను నిర్మించె స్వర్ణాద్రి♦మూర్ధమువలె. ౨౫ 5223

తే. రజతముక్తామణిప్రభా♦రంజితములు
గాఁగ బహుహర్మ్యములు లోనఁ ♦ గలుగ నద్ది
స్ఫటికచిత్రాంగములుగల♦భాగములను
నమరి వైడూర్యవర్యాస♦నములఁ దనరి. ౨౬ 5224

క. వెలలేని మహాస్తరణం,బుల నలరారుచును శత్రు♦వుల కేరికినిం
గలవిలపా టొందింపఁగ, నలవియుఁ గాకే మనోజ♦వాధికజవమై. ౨౭ 5225

క. తనరారునావిమానం,బును దెచ్చి విభీషణుండు ♦ భూమీశలలా
మునకున్ భక్తి సమర్పణ,మును జేసి యటం జెలంగు ♦ ముదమున నిలిచెన్.

నూటయిరువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౨౫ - వ సర్గము.

రాముఁడు సుగ్రీవాదులతో నయోధ్యకుఁ బ్రయాణమగుట.

క. అంత విభీషణుఁ డాభూ,కాంతునకుం బుష్పమాలి♦కాభూషితమై
వింతగఁ దగు పుష్పక మా,చెంతఁ దగుటఁ జూపి యిట్లు ♦ చెప్పె నడఁకువన్.

క. కరముల మోడిచి వంగిన,కరణిన్ నిలుచుండి త్వరయుఁ ♦ గదురఁగ నీ కిం
కరుఁ డేమి చేయుఁదగు నన, గురుతేజుఁడు రాముఁడు నృప♦కుంజరుఁ డెలమిన్.

క. తనచెంతనున్న తమ్ముఁడు, వినుచుండఁగఁ బలికె స్నేహ♦విస్తృతిఁ గనువా
క్కునఁ జక్కవిమర్శించుచు, దనుజేంద్రా! పూన్కిమీఱ♦దర్పము మెఱయన్.

మ. పనిసాధించినవారు వానరులు చె♦ప్పన్ బ్రీతి వర్ధిల్లెడున్
గనుకన్ రత్నమహార్ఘభూషణములన్ ♦ క్రవ్యాదవర్యా! ముదం
బునఁ బూజింపుము వారి; నిర్జరగణం♦బుల్ గెల్వలేనట్టి లం
కను యుద్ధంబుల వెన్కదీయక యవ♦క్రస్ఫారశక్త్యున్నతిన్. ౫ 5239

ఆ. వీరు తోడుపడుటఁ ♦ జేరి జయించితి, మంతె గాని మఱొకఁ ♦ డరయ లేదు
నీకు లంకయబ్బు ♦ టీకపిసాహాయ్యమునసె; యిట్లుకార్య♦మును దృఢముగ.

క. కొఱంతయొ లేకుండంగా, నెఱవేర్చిన వీరినెల్ల ♦ నెమ్మి ధనములన్
గుఱుతుపడఁగ రత్నంబుల, మఱియు నితరభూషణముల ♦ మన్నన మీఱన్.

ఆ. కోరి యొనఁగి వీరి♦భూరిప్రయాసంబు, సార్థకముగఁ జేయు♦వయ్య! నీవు
మానదుఁడవు కృతము ♦ మానుగ నెఱుఁగుదు, గానగౌరవార్హ♦లైనకపుల.

క. అలరింతు వేని వీరును, ఫలితమనోవాంఛులగుచుఁ ♦ బ్రమదసుఖములం
జెలఁగుదురు; మఱియుఁ ద్యాగము,గలవాఁడవటంచుదాన♦కలన సుహృదులన్.

క. ఒనఁగూర్చుకొనుదు వంచుఁ గృపను జెలఁగుదు వనుచు యశము♦భాసిల్లఁగనొ
ప్పినవాఁడ వంచుఁ దలఁతురు, జనులెల్లను గాన నీకు ♦ సమధికహితమున్.

క. దీనిం దెల్పితి నంతియె,కాని తగన్ శాసనంబు ♦ గావింపఁగ లే
దోనిఖిలరాక్షసేశ్వర!, త్వానేతయొయ్యెనఁ బ్రీతి ♦ సంధిల్లంగన్. ౮ 5236

చ. మనమున కింపుఁ బెంపఁదగు ♦ మంచిగుణంబులు లేక క్రోధమే
యనవరతంబుఁ బూనుచు ర♦వంతయుఁ దాలిమి లేక హింసచే
యునొ యతనిన్ భటోత్కరము ♦ లొయ్యనఁ బ్రీతిని మాని సంగరం
బున విడనాడుఁ గాన భట♦పుంగవులం దనుపంగ నోఁ జుమీ!. ౯ 5237

క. అని రామచంద్రుఁ డాడిన, విని కపులకు నెల్ల రత్న♦వితతార్థములన్
దనవిభవమునకుఁ దగినటు, లనూనభాగములు చేసి ♦ యాదృతి నొసఁగెన్.

చ. హరివరు లెల్ల రత్నవివి♦ధాంబరభూషణరాజిఁ దృప్తులై
పరమముదంబునుం గనుట ♦ బాగుగఁజూచి రఘూద్వహుండు సుం
దరముగ పుష్పకంబున ని♦తాంతయశంబున మించి లజ్జచే
శిరమును వంచి చెల్వమరు ♦ సీతను నంకమునందుఁ జేర్చుచున్. ౧౧ 5239

క. నిరుపమవిక్రమసంపదఁ, బరఁగెడు లక్ష్మణుఁడు చాప♦వరముం గొని తో
నరుదేర నెక్కె నిటు భూవరుఁ డాపుష్పకము నెక్కె ♦ వానరగణమున్. ౧౨

సీ. అతులవీర్యుండగు ♦ నట్టి సుగ్రీవుని నవ్విభీషణుఁ గని ♦ యాదరమునఁ
బలికె నిట్లని; మహా♦వనచరులార! మీ కనుఁగుమిత్రుఁడ నగు♦నట్టి నాదు
కార్య మిద్దానిని ♦ గావించితిరి మీకు ననుమతినొసఁగితిఁ ♦ గనుక మీరు
లిచ్ఛానురీతిఁగా ♦ నేగంగఁ దగును మీవాసస్థలములకు; ♦ వైరిహరణ!

తే. మిత్రవర్య! సుగ్రీవాఖ్య! ♦ మించు వేడ్క, నలరుమిత్రుండు చేయంగ♦నైనపని న

ధర్మభీరువ వౌట నెం♦తయును జక్కఁ,జేసితివి గానఁ గపివర♦సేనఁ గూడి.

*క. అనుపమగతిఁ గిష్కింధకుఁ, జని సుఖ ముండుము, సురారి♦సత్తమ! నేనీ
కు నొసంగ స్వీయమగు లం,కను నేలుచుఁ బంక్తికంఠు♦కరణి నొరులకున్.

తే. అపకృతులఁ జేసి రాజ్యంబు ♦ లపహరింప
కిందె వసియింపు; మింక దే♦వేంద్రుఁ డాది
యైన సుర లెత్తివచ్చిన ♦ నలవిగాదు
నిన్నుఁ జెనకంగ; నీకిమీఁద ♦ నేను వేగ. ౧౬౪ 5243

క. అరిగెద నాజనకుఁడు నే,పురమున వసియించె నటకుఁ ♦ బోవఁగ మీరల్
గరుణ ననుజ్ఞను నాకి,త్తరుణమున నొసంగుదు రని ♦ తమిఁ గాంక్షింతున్.

క. మిమ్మెల్ల వీడుకొనియెద;,నెమ్మదిగా నుండుఁ డనుచు ♦ నృపతి పలుకఁగా
నెమ్మద మలర విభీషణుఁ,డమ్మిహిరాత్మజుఁడు దోర్బ♦లాఢ్యులు కపులున్. ౧౮

క. కరములు జోడించి మహీ,వర! మేమెల్లర మయోధ్య♦వైభవమును గాం
చురతిం గలవారల మా,దరమునఁ గొని పొమ్ము నీవు ♦ తండ్రీ! యనుచున్. ౧౯

క. జనపదముల కేమియు బా,ధను జేయక వనములందు ♦ స్థానీయములం
దును నెచ్చరికం దిరిగెద;, మనఘా! రాజేంద్రతనయ! ♦ యతివిధ వమునన్.

సీ. పట్టాభిషేకస♦త్ప్రయనులఁ దడిసిన నినుఁ జూచి కౌసల్య♦కును నమస్క.
రించి వేగంబ యే♦తెంచువారము మానివాసంబులకు నని ♦ పల్కి రిట్టు
లావిభీషణభాస్క♦రాత్మజు లఖలవానరులును వేఁడ నా♦నరపతియును
ధర్మాత్ముఁడున్ సిరిఁ ♦ దనరినవాఁడును నౌట వారలఁగాంచి ♦ యనియె; నేను

ఆ. భరతముఖ్యులైన ♦ బంధువులను మిమ్ముఁ
గలిసి యాయయోధ్య ♦ నెలమిఁ జొచ్చి
ప్రియము నొందఁగంటిఁ ♦ బ్రియమున కంటెను
బ్రియతరంబునయి ల♦భించె నిపుడు. ౨౨౪ 5248

క. వనచరులను గూడి జవం,బున సుగ్రీవా! విమాన♦మును నెక్కుము మం
త్రినికరయుతుఁడవుగా నో,దనుజేంద్రా! యెక్కవయ్య ♦ తమిఁ బుష్పకమున్.

చ. అన విని సత్వరంబుగనె ♦ యారవిసూనుఁడు వ్యోమయానమున్
ఘనతరమున్ గపీంద్రబల♦కాండముతోడ విభీషణుండు మం
త్రినికరసంయుతిన్ వెలయు ♦ దీప్తుల నెక్కిరి; యక్షరాజవా
హనవరమా విమాన మది ♦ యందఱు నెక్కఁగ రాముసాజ్ఞచేన్. ౨౫ 5250

ఆ. ఎగసె నాకసమున; ♦ కినవంశతిలకుండు,హంసయుక్త మగుచు♦నమలకాంతి
వెలయు నావిమాన♦నిలయమ్మునన్ రాముఁ,డతిశయముగ హర్ష♦మలరుచుండ.

---

* స్వరాజ్యే వస లంకాయాం మయాదత్తే విభీషణ - అనిమూ. దీనిచే విభీషణుని రాజ్యము వి స్తరింపఁజేయు నాసఁ బూనకుమా యని రాము: డాజ్ఞ యిచ్చెనని గ్రహింపఁదగు.

క. సురలు నుతింపఁ గుబేరుని, కరణిం జనియెన్; సుపర్వ♦కల్పితమగు నా
వరయానంబునఁ గూర్చుం,డిరి సుఖముగ దనుజకీశ♦నికరతదధిపుల్. ౨౭౹

నూటయిరువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౧౨౬ - వ సర్గము.

{ రాముఁడు సీత కందందలి విశేషములు చెప్పుచు సీతకోరినందున సుగ్రీవ పత్నులఁ బుష్పక మెక్కించుకొని భరద్వాజాశ్రమముఁ జేరుట. }

చ. అనుమతి రాఘవుం డొసఁగ ♦ నా పరమోత్తమదివ్యయాన మె
య్యనఁ బవనాభిధూతమగు ♦ నట్టిఘనంబువలెన్ వియత్తలం
బున కవు దుద్గమించి జవ♦ముం దగఁ బోయెను; రాఘవుండు పో
వునపుడు నాల్గుదిక్కులకుఁ ♦ బొంకముగాఁ దనదృష్టిఁ ద్రిప్పుచున్. ౧౹ 5253

ఉ. చందురునెమ్మొగంబుగల ♦ క్ష్మాసుతఁ గాంచి వచించె; జానకీ!
సుందరమై త్రికూటమున ♦ క్షోణిఁ బ్రసిద్ధిని గాంచి శంకరుం
డందముమీఱ నున్నరజ♦తాచలమో యన నొప్పునీనగం
బందును గూటభాగమున ♦ నద్దియె లంకఁ జెలంగుఁ జూడుమా!. ౨౹ 5254

క. ఇది విశ్వకర్మనిర్మిత!, మిదిగో జనకాత్మజా! య♦హీనపలలమున్
మది భీతిఁగొలుపు నల్లఁ బు,రదవలెఁ దగియున్నసంగ♦రక్షితి సుస్మితా!. ౩౹

చ. వనచరరాక్షసుల్ గలిసి ♦ బాహుబలంబులఁ బోరి చాలమం
ది నిహతులైరినూ! యిచట; ♦ దివ్యవిలోచనరాజితా! యిటన్
వనజభవప్రసాదమున ♦ వాంఛలు గూర్చువరంబు లొంది లో
కనిచయబాధకుం డయిన ♦ కర్బురనాథుఁడు రావణుం డనిన్. ౪౹ 5256

తే. నీనిమిత్తమె తెగియె నా♦చే నితాంత
బాణదగ్ధాంగుఁడై యదె ♦ పండుకొన్న
యట్టు లున్నాఁడు; కుంభక♦ర్ణాఖ్యుఁ డిచటఁ
దెగియె నిందె ప్రహస్తుండు ♦ దివిజతఁ గనె. ౫౹ 5257

క. హనుమంతుఁడు ధూమ్రాక్షుని, నని నిందె వధించి పుచ్చె; ♦ నట్లె సుషేణుం
డును వీర్యబుద్ధు లొప్పఁగ, ఘనవిద్యున్మాలిఁ జంపెఁ ♦ గను మాక్షితినిన్. ౬౹

క. మనలక్ష్మణుండు రావణ,తనయుండగు నింద్రజిత్తు ♦ దర్పంబునఁ ద్రుం
చెను నిందు; వికటుఁ డనఁబడు, దనుజుని నంగదుఁడు చంపె ♦ దారుణరీతిన్.

సీ. అవనిజా! దుర్ధర్షుఁ ♦ డగువిరూపాక్షుండు నట్లె మహోదరుఁ ♦ డలఘుబలుఁడు
దర్పసముగ్రుఁడై ♦ తనరుమహాపార్శ్వుఁ డాయకంపనుఁడు నిం♦దందు బలయు
తాసురుల్ కొందఱు ♦ హతులైరి; రావణుభార్య మందోదరి ♦ పరమదుఃఖ
మున వేయిమందిగాఁ♦దనసవతులు సాశ్రుజలముఖంబులఁ జుట్టు♦నిలిచియుండఁ

తే. పెనిమిటిం గూర్చి యేడ్చిన ♦ పృథ్వి యిదియె;
యోషవరానన! యిచట నీ♦యుదధితీర్థ
మును గనుము మేము సాగర♦మును దరించి
తన్నిశాభాగ మిట నుంటి ♦ మెన్నికొనుచు. ౧౦౪ 5260

క. మును సగరపుత్రు లేచిన, కినుకం ద్రవ్వంగ నబ్ధి♦ కేవలము మహా
త్మును గాంచె నట్టిదగు నీ,వననిధిపయి నిన్నుఁ బడయు ♦ వాంఛ దగంగన్.

తే. నలునిచే నేను గట్టింప ♦ నలఘురీతిఁ
గనఁబడెడు సేతు వదె చూడు ♦ వనజనేత్ర!
మిగులదుష్కరమగుచును ♦ దగును జుమ్ము;
జనకతనయా! యపాంపతి♦స్థాన మగుచు. ౧౦౬ 5262

క. తలఁపఁగ నక్షోభ్యంబగు, జలనిధి యిదె చూడు నిలువ♦స్థలములు నడుమన్
గలుగవు భంగమ్ముల గ,ర్జిలుచున్ జెలువారుఁ జుమ్ము ♦ సీతా! యిందున్. ౧౦౭

తే. ముత్తియపుఁజిప్పలున్ శంఖ♦ములును వెలయు;
హనుమ దీనిని దరియించు ♦ నపుడు విశ్ర
మార్థమై దీని భేదించి ♦ యట్టె లేచి
నట్టి మైనాకమును హాట♦కాంగముగను. ౧౦౮ 5264

సీ. జలధిమధ్యమమున ♦ నలఘుసేతువుమీఁద నిటవానరబలంబు ♦ లెల్ల విడిసి
యుండెను జూ!; మహా♦త్ముండగు జలనిధియందు సేతువునాఁగ ♦ నమరు నిద్ది
ముల్లోకములచేత ♦ నెల్లప్డు పూజింపఁ దగినది మఱి పవి♦త్రతర మగుచు
ఘోరపాపంబులఁ ♦ గూల్పఁగఁ జాలెడు; *నంబ్వధిష్ఠాతయై ♦ యలరుచున్న

తే. యట్టివాఁడొ సముద్రుఁ డ♦య్యవసరమున
నిందుఁ దనునొంపఁ గోపంబు ♦ నొంది యున్న
నాకు నట్టె ప్రసన్నుఁడై ♦ ప్రాకటతను
వొప్పు నగపడె; జానకీ! ♦ యుర్వి నిందు. ౧౦౯ 5265

క. దనుజవిభుండు విభీషణుఁ, డనఘుం డీతండు నన్ను ♦ ననువుగఁ గనియెన్;
జనకతనూజా! యిదిగో, యనుపమములు చిత్రములును ♦ నగు వన లొప్పున్.

తే. రమ్యముగ సూర్యపుత్రుపు♦రంబు గానఁ
బడెడుఁ గిష్కింధ కను మిందు ♦ వాలి నేను
జంపినాఁడను; నా విని ♦ సాధ్వి మున్ను
వాలిపాలితమగుపుర♦వరము దాని. ౧౧౧ 5267

* అత్ర పూర్వం మహాదేవః ప్రసాద మకరో త్ప్రభుః - అనియు. ఇట మహాదేవశబ్దము సముద్రపరమని వ్యాఖ్యాత లందఱు నర్థము చెప్పిరి. కథాసంవిధానము ననుసరించియు నది సమంజసమే. కాన నిట 'నంబ్వధిష్ఠాతయై యలరుచున్న యట్టివాఁడొ సముద్రుఁడు' అని తెనిఁగింపఁబడినదని గ్రహింపఁదగు.

క. ప్రణయయుక్తసాధ్వసకని,మున రామునిఁ గూర్చి వినయ♦మున నిట్లని ప
ల్కెను; రాజోత్తమ! యనఘా!, వినుమా! తారాదికీశ♦విభుపత్నులతోన్.

తే. ఇతరకీశేంద్రసతులతో ♦ నెలమిఁ గూడి
నీవు నేనును రాజధా♦నియయి యలరు
నాయయోధ్యకుఁ బోవంగ ♦ నాత్మఁ గోరు
చున్నదానను; నా భూవ♦రోత్తముండు. ౨౦ 5269

చ. జనకజప్రార్థనంబు విని ♦ సమ్మతి మీఱఁగ నట్లె యౌను గా
కని బదులొత్తి చెప్పి ప్లవ♦గాధిపుపత్తనసీమఁ జేరి చ
క్కనియొకచోటఁ బుష్పకముఁ ♦ గమ్రతరంబును నిల్పి వానరేం
ద్రుని గని యిట్లు పల్కె; నిటఁ ♦ దోఁచు ప్లవంగమరాజి కాదృతిన్. ౨౧½

చ. జనకజకై కళత్రముల♦సంగతి రాఁదగు నయ్యయోధ్య కం
చును వచియింపు; మీవు బల♦శోభిత! వానరనాథ! భార్యలం
గొని చనుదెమ్ము సత్వరము; ♦ కోరిక సీతకు నిద్దె సుమ్ము పోఁ
జను నిఁక నంచుఁ దేజమున ♦ శాశ్వతసంపద నొప్పు రాముఁడున్. ౨౩ 5271

క. వనచరపతితోఁ దత్పురి,జనములతోఁ బల్కె; నంత ♦ సరభసముగ సూ
ర్యునిసూనుఁ డంతిపురమున,కనుమతుఁడై పోయి తార ♦ నటఁ గని పలికెన్.

క. చనుదెమ్ము నీవు విక్రము,మునఁ దగు మనకీశసంఘ♦ముఖ్యులసతులం
గొనుచు నయోధ్యకు రాఁదగు, నని సీతాదేవి కోర ♦ నామె ప్రియమ్మున్. ౨౪½

ఆ. తీర్ప నెంచి రఘుప♦తియు నాజ్ఞ యిడె నాకు
జాగొనర్పవలదు ♦ సకలవాన
రాంగనలను గూడి ♦ యరుగుద మాయయో
ధ్యకును; బురము దాని ♦ సరసియందు. ౨౬ 5274

క. జనపతివిభుఁడౌ దశరథు,నను గుఁబత్నులను గాంచి ♦ యరుదెంతము; నా
వనచరపతివాక్యంబును, విని సర్వాభరణములను ♦ వెసఁ దాల్చి తమిన్. ౨౭½

క. తారయు వానరకాంతలఁ, జీరి వచించెన్ రయంబ ♦ శ్రీకలితవిభూ
షారమ్య లగుచు భర్తల,తో రాఁదగు మీరలెల్లఁ ♦ దొయ్యలులారా!. ౨౮½

క. ననుఁ గూడి యయోధ్యకుఁ జ,క్కనిరీతిన్ వచ్చి యందుఁ ♦ గలచిత్రములం
గనుఁగొని నాకు మనఃప్రియ,మును జేయఁగవలయుఁ బౌర♦ముఖ్యులతోడన్.

ఆ. జానపదులతోడ ♦ జానకీనాథుండు, పురముఁ జొచ్చుటను బ్ర♦భుమణియైన
దశరథేంద్రుసతులఁ ♦ దనసంతభాగ్యంబుఁ, గాంచి వత్తునఁగ ♦ కపిలలనలు.

సీ. తారవచించు ను♦త్తమవాక్యముల విని తను కాజ్ఞగా నెంచి ♦ త్వరను బూని
మంగళస్నానాది♦మహితవిధానంబులను నలంకృతలయి ♦ జనకతనయఁ
గనుకోరికలఁ బుష్ప♦కమునకు నెలమిఁ బ్రదక్షిణంబుగఁ బోయి ♦ తారఁ గూడి
యెక్కిరి తారెల్ల; ♦ నిటు వార లెక్కంగఁ బైకి వేగము లేచి ♦ పరమగతిని

ఆ. నద్ది ఋశ్యమూక ♦ మనుగిరిచెంతకు, నరుగ సీతఁ గాంచి ♦ మరల రాముఁ
డనియె; భూధరేంద్ర♦మగు నిది కాంచన,ధాతునికరభూషి♦తంబ యగుట.

క. కన విద్యుద్వల్లిజయుతమా, ఘనసముదయ మట్లు మనకుఁ ♦ గన్పడియెడు దీ
నిని జూడుము; సీతా! యిట,వనచరపతితోడఁ గలియు♦భాగ్యము గలిగెన్.

ఆ. వాలిఁ జంప నిచటఁ ♦ బ్రతిన వూనితిఁ; జిత్ర,కాననముల నొప్పు♦మానసీయ
పంప యనెడు సరసు♦సొంపుగఁగన్పట్టుఁ, జూడు మిదిగొ నేను♦శుభతరాంగి!.

క. నినుఁ బాసి మిగులదుఃఖం,బునఁ బలవించితిని నిచటఁ; ♦ బోలఁతి! శబరిం
గనినాఁడ ధర్మచారిణి, ననుపమయోగప్రవీణ ♦ నాతటముననే. ౩౬ 5282

తే. యోజనాయతబాహులై ♦ యొప్పుచున్న
యాకబంధుఁడు నాచేత ♦ నంతమందె
నిట; జనస్థానమునను బ♦క్షీంద్రుఁడైన
యాజటాయువు నివసించు ♦ నలరుబోఁడి!. ౩౬½ 5283

చ. కనుకనె శ్రీసమగ్రమయి ♦ క్రాలువనస్పతి మత్తిచె ట్టిదే
కనఁబడుచుండెడున్ గను మ♦ఖండవనస్పతిచెంత నందె యో
వనితరో! క్రూరుఁడైన దశ♦వక్త్రునితోడ జటాయు వృద్ధతన్
బెనఁగెను నీనిమిత్తమయి ♦ పెంపున ఘోరతరంబుగా సతీ!. ౩౭ 5284

క. వరవర్ణినీ! బలంబున, ఖరదూషణరాక్షసులను ♦ గడువీర్యమునన్
బరఁగెడు త్రిశిరుని*లక్ష్యము, సరిగా భేదించుబాణ♦జాలంబులతోన్. ౩౮

తే. నేను జంపితినో యెందు ♦ నూనగాత్రి!, యామునినివాసమైనట్టి♦యాశ్రమమిదె
కనుమ!; శుభదర్శనంబునై ♦ కడువిచిత్ర,మైనమనపర్ణశాలయిం♦పలరుఁజుమ్ము!.

చ. దనుజవిభుండు రావణుఁడు ♦ దా నిను మోసమునన్ హరించె నో
వనరుహనేత్ర! యిచ్చటనె; ♦ వర్ణ్యవినిర్మలవారిపూరమై
కనఁబడుగౌతమీనది ని♦కామశుభప్రద మాచుఁ జూడుమా!
కను మదిగో యగస్త్యముని♦కాంతుని యాశ్రమ మోతలోదరీ!. ౪౦ 5287

ఆ. అదె మహాత్ముఁడైన ♦ యాసుతీక్ష్ణమునీంద్రు
నాశ్రమంబు రుచుల ♦ నలరుఁ జూడు;
మోమనోజ్ఞగాత్రి! ♦ యుద్ధతరిపుదర్ప
నాశకుఁడు సహస్ర♦నయనుఁ డెలమి. ౪౦½ 5288

క. చనుదెంచెనో యెచటికి నా,మునిపతి శరభంగుఁడున్న♦భూమి యిదియె, యా
తనియాశ్రమమదె యాపద,ముననెమహాంగుండుదనుజ♦ముఖ్యుఁడు నగుచున్.

క. తనరు విరాధుఁడు నాచే, వినిహతుఁడై చనియె యక్ష♦విభులోకమ్ముం
గన; [2]సింహమధ్యమా! యివె,మునమున్నమహర్షిసంఘ♦మహితాశ్రమముల్.

---

1 మయా బాణై రజిహ్మగైః-అనిమూ. 2 దృశ్యంతే తనుమధ్యమే-అనిమూ.

సీ. ఇట మౌనికులపతి ♦ యనవహ్నిసమతేజుఁ డైనయత్రిమునీంద్రుఁ ♦ డలరువాఁడు;
ధర్మచారిణియగు ♦ తాపసి ననసూయ దర్శించితి విట సుం♦దరతరాంగి
యదె పర్వతశ్రేష్ఠ ♦ మగుచిత్రకూటంబు భాసిల్లుచున్నది ♦ పద్మనయన!
కైకకుమారుండు ♦ కాంతుఁతో నను సుప్రసన్నునిఁ జేయ నె♦చ్చటికి వచ్చె

తే. నాస్థలం బిదె; యల్లదె ♦ యతివిచిత్ర
కాననంబులదవ్వునఁ ♦ గనఁబడియెడు
యమున, శ్రీమంతమగుచు ము♦ను మన మున్న
యాభరద్వాజునాశ్రమం ♦ బంతికమున. ౮౭ 5291

క. విలసిల్లుచుఁ గనఁబడియెడు;, విలాసినీ! త్రిపథగయయి ♦ విష్ణుపదజయై
చెలఁగెడు గంగానది యిదె, పలువిధముల పక్షులు తట♦భాగము లందున్.

తే. చెలఁగుచుండఁ బ్రపుష్పిత♦ములగు విపిన
ములను నలరారుచున్నది; ♦ లలన ! యిదియె
శృంగిబేరపురోత్తమ ♦ మిందె గుహుఁడు
వచ్చె మనయంతికమునకు ♦ సచ్చరితుఁడు. ౮౮ 5293

చ. జనకసుతా! కనంబడెడుఁ ♦ జక్కనియూపము లెన్నొ చాలుగాఁ
గను సరయూసమాఖ్య నది ♦ కమ్రవిచిత్రతరువ్రజంబుఁ బూ
చిన విపినంబు లీనదికిఁ ♦ జెల్వుగ నొప్పుఁ దటంబులందు, మా
జనకునిరాజధానియగు ♦ చక్కని పత్తన మద్దె చూడనొ. ౮౯ 5294

తే. మనము మరల నయోధ్యను ♦ గనెడుభాగ్య
మలర వచ్చితి మక్లాట ♦ నమలభక్తి
వందనము చేయుమా! యన ♦ వనచరపతి
దనుజపతియూ విభీషణుఁ♦డును నితరులు. ౯౦ 5295

చ. త్వరపడి లేచి మంగళద♦దర్శనమై బెడఁగై యయోధ్య నాఁ
బరఁగుపురంబు గాంచి; రది ♦ పాండురహర్మ్యశదంబయుక్తమై
సురుచిరభూరికక్ష్యలను ♦ సొంపులఁ గాంచుచు మేటియేనుఁగుల్
తురగములున్ నితాంతమును ♦ దోఁప మహేంద్రపురంబునాఁ దగెన్. ౯౧

క. వనచరులు సాంద్రసౌధము,లను వన్నెలు గులుకుచున్ వి♦లాసము మీఱం
గనఁబడుచున్న యయోధ్యను, గని రెంతయు లేచి లేచి ♦ కడుఁ బూనికలన్.

నూటఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౧౨౭ - వ సర్గము.

రాముఁడు భరద్వాజాశ్రమమున నొకదివసము వసించి వరముఁ బొందుట.

తే. *అంతఁ బదునాలుగై నహా♦యనము లట్లు
నిండఁగా లక్ష్మణునియగ్ర♦జుండు చైత్ర
శుక్లపక్షమియందు ని♦స్తులతపోవి
భూతిగల్గు భరద్వాజు ♦ ఖ్యాతయశుని. ౧ 5298

ఆ. చేరఁ బోయి నియతుఁ♦డై రాముఁ డతనికి, వందనంబు చేసె; ♦ భక్తి నిట్టు
లాతపోధనునకు♦నభివాదనము చేసి, యోమహాత్మ! యాయ♦యోధ్యయందు.

క. వినుచుందువా? సుభిక్షం,బు ననామయము భరతుండు ♦ పూని ప్రజాపా
లనమున నెచ్చరికను బొం,దునుగాదే? తల్లులుం బ్ర♦దుకుఁ గనువారే?.

క. అని యడుగ మహాత్ముండగు, మునిపతి శ్రీరాముతోడ ♦ మోదంబున ని
ట్లనియెను స్మితపూర్వముగా;,ననుజుఁడు భరతుండు ధూళి♦యందుమునుఁగుచున్

తే. జడలు దాలిచి పాదుకల్ ♦ పుడమిఱేఁడు
గాఁ దలంచుచుఁ బ్రజలను ♦ గాచుచు; భవ
దాగమనమును గోరుచు ♦ నందె యున్న
వాఁడు గృహమున క్షేమమె ♦ వసుమతీశ!. ౫ 5302

సీ. అరినిషూదన! తండ్రి♦యానతి నొనరించు కోరిక ధర్మమే ♦ కోరి నార
చీరలు దాలిచి ♦ సీతయు సౌమిత్రి వెనువెంట రా రాజ్య♦మును విడుచుచు
గహనంబునుం బొంది♦క్రమ్ర భోగంబుల విడనాడి పుడమియుఁగా♦ల్నడకలఁ ద్రిది
వమును బాసిన సుర♦వర్యునిఁబోలుచు సర్వస్వమును మాని ♦ సాంద్రనియతిఁ

ఆ. బూని వచ్చినపుడు ♦ పొగిలె నాచిత్తంబు
మూలఫలములఁ దినఁ ♦ జాలు నెట్టు
లనుచు; నిపుడు రిపుల ♦ నడఁచి కార్యంబులఁ
బండఁ జేసికొనుచుఁ ♦ బ్రాభవమున. ౬ 5308

క. వరమిత్రబంధువులతో, నరుదెంచిన నిన్నుఁ గాంచి ♦ యతిశయమోదం
బరుదుగ మదాత్మ పొందెను;, ధరణీశా! నీకు నచటఁ ♦ దగినసుఖంబుల్. ౭

క. పంచవటియందుఁ గల్గుట, మించిన దుఃఖము లధర్మ♦మిత్రులవలనఁ బ్రా
పించుట నెఱిఁగితి మదిలో;, నెంచఁగ ధర్మమునఁ బ్రీతి ♦ నెనఁగెదు నీకున్.

క. వినుము జనస్థానంబున, దనుజులతో మిగులఁబగయు ♦ దగులువడుటనీ
వును ఘోరమూర్తులగు నా,దనుజుల ఖరముఖుల బాహు♦దర్పస్ఫూర్తిన్.

క. అనిఁ జంపుటయును, ఘనులగు, మునులను ధర్మమును గావఁ♦బూని చరింపం
గను సాధ్విని నీజానకి, దనుజేంద్రుఁడు రావణుండు ♦ తా మోసమునన్.

---

* పూర్ణే చతుర్దశే వర్షే పంచమ్యాం లక్ష్మణాగ్రజః,=పంచమ్యాం చైత్రశుక్లపంచమ్యామ్- అనిమా.

ఆ. అపహరింపఁ దలఁచు ♦ టల్లి మారీచుండు
మాయఁ బూని మృగము♦మాడ్కి వచ్చు
టయును, సీతయపహృ♦తయి నగుటయు, వన
మందు నా కబంధుఁ ♦ డగపడుటయు. ౧౧ 5308

క. అంతటఁ బంపాఖ్యసరః,ప్రాంతంబున కేగుటయును ♦ భాస్కరసుతుతో
నెంతయు సఖ్యముగల్గుట, యంతట నవ్వాలి నొక్కయమ్మున నీవుఁ. ౧౨

క. పొలియించుటయును సీతం, గలయఁ వెదకుటయు, హనుమ♦కడఁగి జవమునఁ
జలనిధి దాఁటియు లంకను, నలఘుపరాక్రమముతోడ ♦ ననలునినోటఁ. ౧౨౺

క. పడవేయుటయును; నీయా,పడఁతియునికి తెలిసినంతఁ ♦ బటుశక్తిని మిం
చెడు నలుచే సేతువు నా, జడనిధిఁ గట్టించుటయును ♦ శక్తిమెఱయఁగఁ. ౧౩

చ. వనచరయూథపుల్ మునను ♦ వర్ధిల లంకను గాల్చినట్టిరీ
తిని, సురకంటకుండగుచుఁ ♦ దేఁకువ మించినరావణుండు చ
య్యన సుతమంత్రిబాంధవసు♦హృబలవాహనపంక్తితో దురం
బున వధియింపఁగాఁ బడిన ♦ పోల్కియు బ్రహ్మముఖామరోత్తముల్. ౧౪౺

క. నినుఁ గానవచ్చుటయు నా,యనిమిషపతి వరము లొసఁగి♦యరుగుటయును*నే
నను‌పమతపోబలంబునఁ, గనినాఁడం జుమ్ము!; దివ్య♦కార్ముకధారీ!. ౧౫౺ 5813

క. వరశస్త్రధరణ! నేనును, వర మొసఁగెద నడుగు మేను ♦ వాంఛించినయీ
సురుచిరపూజంగొనుమా, యరుగం దగు తే పయోధ్య ♦ కతిమోదమునఁ.

చ. అన విని ధీవిలాసుఁడు నృ♦పాత్మజుఁ డమ్మునివాక్యముఁ శిరం
బున గ్రహియించి తమ్మునకు ♦ ముందుగ దూతను బంప నెంచి మీ
యనుమతినే యొనర్తునని ♦ హర్షమునఁ వచియించి తా వరం
బును నడుగంగఁ బూని ముని♦పుంగవుతో నిటు పల్కె వేడుకఁ. ౧౬౺ 5815

క. మునివర్య! యయోధ్యకు నేఁ, జనుమార్గమునందు వృక్ష♦షండ మసమయం
బునఁ గూడ ఫలములను మధు,వున నొప్పుచునుండవలయుఁ♦బూతఫలంబుల్.

తే. అమృతకల్పంబులయి రుచు ♦ లలర బహువి
ధములుగా నుండవలయు వ♦రమును దీని
నిమ్ము నా కనియడుగ న♦ట్లే చెలంగుఁ
గాకయని పల్కె నంత న♦నోకహములు. ౧౭౺ 5817

క. సురపురిఁ గలపాదపముల, కరణి సమృద్ధంబు లగుచుఁ ♦ గానంబడియెఁ
హరు లయ్యయోధ్యఁ గానఁగ, నరిగెడునామార్గమందు ♦ హరితరములై.

తే. యోజనత్రయపర్యంత ♦ మొక్కరీతి
నెట్లుచూచిన నిష్ఫల♦వృక్షతతులు

---

* సర్వం మమైత ద్విదలం తపసా-అనిమూ.

ఫలయుతము లయ్యె సుమహీన♦ములు సురుచిర
పుష్పసంయుక్తము లగుచుఁ ♦ బొలిచె మిగుల. ౨౦॥ 5819

క. తరువులు శుష్కము లొప్పెను, సురుచిరపత్రములతోడ ♦ సోనలుగ మధూ
త్కరములు గురిసెను నావన,చరపుంగవు లంత హర్ష♦సాంద్రహృదయులై.

క. తనువులఁ బులకాంకురములు, గనఁబడ దివ్యంబులైన ♦ కమ్రఫలంబుల్
మనసార వేలకొలఁదిగఁ, దినుచుఞ్ స్వర్గమునుబొందు ♦ తీరునఁ బొదలఞ్.

నూటయిరువదియేడవ సర్గము సంపూర్ణము

---

౧౨౮ - వ సర్గము.

{ హనుమంతుఁడు రామాజ్ఞచే గుహునకు భరతునకు శ్రీరామాగమనము దెల్పుట. }

క. జనపతియు నయోధ్యాపుర,మును మదిలోఁదలఁచుకొనుచు ♦ ముందిఁకఁ జేయం
గను దగినపని యదేమో?, యనియాలోచించె; నిట్టు ♦ లాత్మఁ దలఁచుచుఞ్.

*చ. వనచరపుంగవుండయిన ♦ వాయుకుమారునిఁ జేరఁ బిల్చి యి
ట్లనియె; నయోధ్యలో నృపగృ♦హంబున నందఱు క్షేమమే కదా ?
యని తెలియందగుఞ్; మఱియు ♦ నట్టులె పోవుచు శృంగిబేరప
త్తనమును జేరి యం దలరు ♦ ధర్మవిదుత్తమునిఞ్ నిషాదపుఞ్. ౧॥ 5328

క. వనగోచరు గుహుఁ బ్రీతిని, గని నేనే చెప్పినట్లు♦గాఁ గుశలంబుఞ్
వినిపింపు; మతఁ డరోగం,బునఁ గుశలముగాఁగ నేనుఁ ♦ బురికిఞ్ మరలఞ్. ౨॥

క. చనుదెంచుచున్నవార్తను, వినినంతనె సన్నుఁ బాసి ♦ వెతఁ గుడిచెడుఁ గాఁ
పునునాచింతనువిడుచుచు,మనమునఁగనఁగలఁడుముదము♦మాన్యుఁడతఁడునూ!.

తే. అతఁ డాత్మసమానుఁడై ♦ నట్టి సఖుఁడు;
మారుతీ ! యాగుహుండు స♦న్ముదము నొంది
చక్కఁగా నీవయోధ్యకుఁ ♦ జనుపథంబు
భరతుకుశలంబు నీకుఁ దె♦ల్పఁగలఁ డతఁడు. ౪॥ 5326

సీ. నావచనంబుగ ♦ నాతమ్మునకు నాదుకుశలంబు వినిపింపు ♦ కోర్కి నీవు
వనవాసమును దీర్చి ♦ జనకుని సత్యంబు నెఱవేర్చి లక్ష్మణు♦ని సతిదైన
జనకజనుం గూడి♦చనుదెంచితిని క్షేమముగ నంచువచియింపు♦ముమఱియడవి
బలవంతుఁడైన రా♦వణుఁడు సీతను గొనిపోవుట సుగ్రీవు♦పొందు నేను

ఆ. జేయుటయును నతని♦జ్యేష్ఠుఁడౌ వాలిని, సంగరమున నేను ♦ జంపుటయును
సీత వెదకుటయును ♦ జేరరాక యపార,మైన జలధిదాఁటి ♦ యవలి కేగి. ౫

---

* జానీహి కచ్చి త్కుశలీ జనో నృపతిమందిరే-అనిమూ.

చ. జనకజ నీవు గాంచుటయు ♦ సత్వరమే యరుదెంచి యానువా
ర్తను వినిపింప నందఱము ♦ తద్వనరాశిసమీపభూమికిం
జనుటయు నబ్ధిదర్శనము ♦ సాగరముం దాఁగి సేతుబంధనం
బును మఱి నేను రావణుని ♦ ఘోర వధించుటయుం గ్రమంబుగన్. ౮౪

క. వినిపింపు మఱియు వరుణుఁడు, వనజభవుండో ననంగ ♦ వాసవుఁ డటని
చ్చినవరముల తెఱఁగును శం, భునికరుణం దండ్రితోడఁ♦బొత్తనురుటయున్.

క. భరతునకుం జెప్పుము; ని,ర్జరపతిరిపుతోడ వాలి♦సహజునితో నే
నరుదెంచితిఁ జెంతకునని, మరుదాత్మజ! సౌమ్య! తెలుపు♦మందమ్మృదూక్తిన్.

తే. ఇట్టివార్తను వినినప్పు ♦ డెట్టి యాకృ
తిని ధరించునో నన్నుఁ గూ♦ర్చినవిషయము
లందు నింగితచేష్టాదు ♦ లతనియందు
నెట్లు గనఁబడునో వాని♦నెల్ల నీవు. ౧౦౪ 5331

క. పరికించి తెలిసికొనఁదగు;, భరతునితో రాఘవుండు ♦ పరులగణములం
బొరివుచ్చి సాధుయశమును, నిరుపమమును బొంది కోర్కె♦నెఱి ఫలియింపన్.

క. బలవంతులైన మిత్రులఁ, గలిసి సమీపించి యిదిగొ ♦ కదలి యిటకు ను
జ్జ్వలరీతి వచ్చుచున్నాఁ, డలఘుగుణా! యంచుఁ బలికి ♦ యవ్వల నీవున్.౧౨౪

సీ. భరతునియానన♦వర్ణంబుచేతను దృష్టిభాషణముల ♦ నీవు భరతు
వృత్తాంతముల మఱి ♦ యింగితంబుల నెల్ల నున్నవి యున్నట్టు♦లొగి నెఱుంగ
వలయును నీయందు ♦ భక్తిఁ జెలంగెడు భరతునిరీతుల ♦ నరయునేల
యందువో? యెల్లప్పు ♦ డఖిలకామసమృద్ధమయి కరిహయముల♦స్యందనముల

తే. గ్రాలి వంశపరంపరా♦గతమునయిన
రాజ్యమును నేరిచిత్తం బ♦పూజ్య మేల
యని త్యజింపఁగఁ గోరు? నా♦యనుజు మాట
పలుకఁగా నేల? గుణమణి♦కలితుఁ డతఁడు. ౧౪౪ 5334

క. *మనమున రాజ్యముఁ బాలిం,పను గాంక్ష యొసంగ నేమి♦పనియొనరుచు నా
తనిచేష్ట లెఱిఁగి నే నే,పనిచేయఁగవలయుననుచుఁ ♦ బలికెదొ హనుమా!.

క. ననుఁ జిరకాలమ్మునకుం, గని నాయం దెప్డు ప్రీతిఁ ♦ గను భరతుఁడు తా
ననుపమరాజ్యం బేలం,గను గోరునయేని సర్వ♦కామభరితమై. ౧౬ 5336

క. తనరారునెల్ల భూతల,మును నేలుంగాక తండ్రి ♦ మును పభిషేకం
బును నాకుఁ జేసి ముదమును, గనఁ జాలకపోయె నేను ♦ గనుదును దానిన్.

తే. బుద్ధిమంతుఁడు గావున ♦ భూమినెల్లఁ
బాలనము చేయఁగలఁడు; పా♦వని! మదీయ

* ఇది యువతారికకుఁ దెలుఁగని గ్రహింపవలయు.

సన్నిధిని రాజ్య మాతండు ♦ సంగ్రహింప
నున్న బుద్ధినిశ్చయముల ♦ నొగి నెఱింగి. ౧౬ 5338

చ. మనమున రాజ్యముం గొనెడు ♦ మాడ్కిఁ గఁ దోఁచిన నిందునుండి మే
మును బురిచెంతఁ జేరుటకు ♦ ముందె జవంబున మమ్ముఁ జూడ రాఁ
జను; నటు లేని పక్షమున ♦ స్పర్శనపుత్రక! యందె నిల్వుమా
యని ప్రతికూలభంగిఁ దన ♦ కానతి నారఘురాముఁ డీయఁగన్. ౧౭ 5339

చ. [1]అనిలతనూజుఁ డంత మను♦జాకృతిఁ దాలిచి వే యయోధ్యకుం
జనుటకు నుత్సహించె; నిటు ♦ స్వాంతమునం దలపోసి యస్మరు
త్తనయుఁడు [2]సర్పవర్యమును ♦ దా గ్రహియింపఁగఁ గోరి దానిపై
కనుపమ వేగ మొప్ప విన♦తాత్మజుఁ డేగెడునట్టు లొక్కటన్. ౧౮ 5340

ఆ. అంబరమున కెగసి ♦ యతివేగమునఁ బోయె;
వీర్యములరుచుండఁ ♦ బిత చరించు
పథమునందు నరిగి ♦ [3]ఫణివరస్థానమై
శుభకరంబునగుచు ♦ సొబగుమీఱె. ౧౯ 5341

క. గంగాయమునాతటినీ,సంగమ మనఁ బరఁగుచున్న ♦ స్థలము గడచి యు
ప్పొంగుతమి శృంగిబేరమ,నం గడుఁ జెల్వమరు పత్త♦నంబును జేరెన్. ౨౦

తే. అందు గుహుఁ గని హర్షంబు ♦ నంది శుభము
గాఁ దగిన వాక్యముల నిట్లు♦గా వచించె;
సత్యవిక్రముఁడును గకు♦త్స్థకులభవుఁడు
నీకు సఖుఁడును నగు రామ♦నృపతి యిపుడు. ౨౧ 5343

క. అనుజుండగు లక్ష్మణుతో, వనితామణితోడఁ గూడి ♦ పలుకుము క్షేమం
బని చెప్పె; భరద్వాజుని, పనుపున నీపంచమినిశఁ ♦ బరముముదమునన్. ౨౨

ఆ. అందె గడపి యెల్లి ♦ యరుదేరఁ గలఁడు సు
మ్మతనిఁ జూడగలవు ♦ హర్ష మొదవ
సత్వరంబ; యనుచు ♦ శ్వసనపుత్త్రుఁడు మహా
తేజుఁ డధికవేగ♦దీపితుండు. ౨౩ 5345

క. పలికె జగన్మోదదమయి, విలసిలు రామాగమనము ♦ వినిపింపంగా
వలసిన భాగ్యము నాకుం, గలిగెఁ గదా యనుచును [4]బుల♦కయుతకచుండై.

క. గిరివిపిననదులమహిమలఁ, బరిపాటింపకయె యభ్ర♦పథముల కెగసెన్;
బరశుధరుండగు రాముని, వరతీర్థము మార్గమందు ♦ వాలుకిని నదిన్. ౨౫

---

1 మానుషం ధారయన్ రూప మయోధ్యాం త్వరితో యయౌ-అనిమూ. 2 గరుత్మా నివ వేగేన జిఘృక్షన్ భుజగోత్తమమ్-అనిమూ. 3 భుజగేంద్రాలయం శుభమ్-అనిమూ. 4 సంప్రహృష్ట తనూరుహః-అనిమూ.

తే. ఖ్యాతిఁగన్నట్టిగోమతి♦యనెడునదిని,భయదమౌభీమసాలాఖ్య♦వనము,బహువి
ధములనొప్పారు సస్యమ్ము♦లమరనున్న, కోసలాఖ్యదేశంబులఁ ♦ గోర్కి నందు.

క. కనఁబడు ప్రజలను గనియెను;, వనచరకుంజరుఁ డతండు ♦ బహుదూరము చ
య్యనఁ జని నందిగ్రామం,బునకు సమీపమునఁ బుష్ప♦ములఁ దగుతరులన్.

చ. కనుఁగొనె; నాద్రుమంబులు ని♦కామము ప్రీతిని నెల్లవారలుం
గనునటులుండుఁ గానఁ దమ♦గాదిలిపుత్రులతోడ స్త్రీలు వృ
ద్ధనికరమందుఁ గ్రీడల స♦తంబును సల్పుచునుందు; రావనం
బునఁ గలవృక్షముల్ సురప♦భుప్రియనందనవృక్షసంతతిన్. ౨౮ 5350

తే. అర్థపతిచైత్రరథవన♦మందు నలరు
తరువరంబులఁ బోలి యెం♦తయును వెలయు;
*నాయయోధ్యకు ఘటికాద్వ♦యప్రయాణ
మునకుఁ దగినంత దవ్వునఁ ♦ దనువునందు ౨౯ 5351

తే. నారచీరలు కృష్ణాజి♦నకృతవస్త్ర,ములు చెలంగఁగ నాశ్రమ♦మున వసించి
చిక్కి రామునిరామికి ♦ మిక్కిలి వగ,పొంది దీనుండునై జడల్♦పూని నియతి.

సీ. భ్రాతృవ్యసనమున ♦ వపువు కృశింపఁగఁ బంకదిగ్ధాంగుఁడై ♦ఫలము లల్లి
కందమూలంబులు♦నుం దనకశనంబులుగ దాంతుఁడై దృఢం♦బుగఁ జెలంగు
తాపసవృత్తిని ♦ ధర్మముల్ సలుపుచుఁ బొడువుగా జడలగుం♦పులు తగంగ
వల్కలాజినములఁ ♦ బైన నెట్టులో కప్పుకొని వాజ్నియమమును ♦ దనర భావి
తాత్ముఁడై బ్రహ్మర్షి ♦ కమరు తేజంబున నలరుచు శ్రీరాముఁ ♦ డాదరమున

తే. నిచ్చి పోయినపాదుక ♦ లెదుట నునిచి
వసుధఁ బాలించుచుచున్ జతు♦ర్వర్ణముల ప్ర
జలను సుంతయు భీతిలే ♦ కెలమి నొందఁ
గాచుచుండెడుభరతుని ♦ గనియె నచట. ౩౦ 5353

చ. అతనిని జాగరూకులయి ♦ యాత్మవిశుద్ధిని గాంచియున్న మం
త్రితతులునుం బురోహితులు ♦ తెంపునమించెడు వాహినీశులున్
జతనముమీఱఁ గొల్చుచును ♦ సర్వవిధంబుల భూమి నేలు స
న్మతివిభవంబునన్ విభుని ♦ మానితు రాముని లోఁ దలంచుచున్. ౩౧ 5354

తే. కావిరంగులవస్త్రముల్ ♦ గట్టి యుండి;,రట్లు గట్టంగఁ గారణ ♦ మరయ వారు
రాజపుత్రుం డతండు చీ♦రవసనములఁ,దాల్చియుండఁగఁదారు నా♦ధర్మరతుని.

తే. వదలి మంచివస్త్రంబుల ♦ వరుసఁ గట్టి
సకలభోగంబులను బొందఁ ♦ జనదటంచు

---

* క్రోశమాత్రే త్వయోధ్యాయాః-అనియు. క్రోశమాత్రే ఘటికాద్వయమాత్రే-అనివ్యా
ఖ్య. అనఁగా రెండుగడియలు నడునఁదగినంత దూరము అనిభావము.

నాళలను మాని యతనినే ♦ యాశ్రయించి
కాచియుండిరి రామురా♦కను ముదమున. ౩౩ 5356

చ. అనిలజుఁ డంత ధర్మవిదుఁ ♦ డౌచు మఱొక్క శరీరముఁ ధరిం
చిన యలధర్మమట్లుగ సు♦చింతఁ దరికొల్పి శరీరముం ద్యజిం
పను దలపోయు నాభరతుఁ ♦ బావను గాంచి కరంబు లొగ్గి యి
ట్లనియెను; దండకాఖ్యవన♦మందునఁ జీరజటాధరుండుగాఁ
దనరెడు నెవ్వనిన్ గుఱిచి ♦ తద్దయు నీవిటఁ జింతనొందెదో?. ౩౪ 5357

క. ఆరాముఁడు తనకుశలము, గారవమున నీకుఁ జెప్పఁ♦గా నను బనిచెన్;
శ్రీరాముని ప్రియవార్తా,సారము వచియింతు దాని! సంగతివలనన్. ౩౫

తే. దారుణంబైన యిట్టిచిం♦తను ద్యజింపఁ
గలవు వినుమీ ముహూర్తమం♦దెలమి నన్న
యైన రామునిఁ గూడుదు ♦ వాఘునందు
రావణుని జంపి తనదుభా♦ర్యయగు సీత. ౩౬ 5359

క. మరలం బడసి ఫలించిన, వరకాంక్షలతోడ బాహు♦బలవిక్రములై
పరఁగెడు మిత్రులతో నిదె, యరుదెంచుచు నున్నవాఁ డ♦హార్యప్రీతిన్. ౩౭

క. గురుతేజుఁడు సౌమిత్రియు, నరుదెంచుచునున్నవాఁడు ♦ యశమున మిగులం
బరఁగెడు సీతయుఁ గోరిక, లరుదుగ ఫలియింపఁగాఁ బ్ర♦హర్షము మిగులన్.

తే. అమరపతిఁ గూడుశచివలె♦నాత్మవిభునిఁ,గలిసివచ్చుచునున్నదో♦యలఘుచిత్త!
యనుచుఁబావనిపలుకంగ♦నన్నయందు,వత్సలుండగుభరతుఁడ♦వార్తకాత్మ.

తే. హర్షమును బట్టఁగా లేక ♦ యట్టె నేలఁ
బడెను మిక్కిలిహర్షంబు ♦ వఱలు మూర్ఛ
మునిఁగె నీవార్తకే యిట్లు ♦ మూర్ఛవోయె
నింక రాముఁడె కనఁబడ ♦ నేమి యగునొ. ౩౯ 5363

క. భరతుఁడు సిరివెలయఁగ న,త్తరుణంబున క్షణములోనఁ ♦ దా లేచి మహా
త్తరముదము నొనఁగువార్తను, వరుసం బల్కెడు మహాత్ము♦వాయుతనూజున్.

తే. తెప్పిఱిలి కౌఁగిటం జేర్చి ♦ యప్పటివఁగ
నవలఁ దోఁగియుచుఁ బ్రీతిమ♦యంబులైన
బాష్పములచేతఁ బావని ♦ వపువుఁ దడిపె;
నంత హనుమంతుఁ గని యిట్టు ♦ లనియె నతఁడు. ౪౦ 5365

చ. మనమున నీతఁడౌనె యొక♦మర్త్యుఁ డటంచును సంశయించుచున్
వినుతగుణా! కృపానిలయ! ♦ విస్తృతిఁ గాంచిన ప్రీతి నిట్లు వ
చ్చిన దివిజుండవో? యిటకుఁ ♦ జెల్వమరంగ నరుండవో? యెఱుం
గను బ్రియవార్త లాడెదవు ♦ కమ్రతరంబుగ నోమహామతీ!. ౪౧ 5366

తే. ఇట్టిప్రియతమవార్తల ♦ కేను గాన్కఁ
గాఁగ గోలకులను నూఱు ♦ గ్రామములను
జారుకుండలములఁ దాల్చి ♦ సాధువినుత
శీలముల మించి ముఖము శ ♦ శివలె మెఱయ. ౪౨ 5367

క. కనకచ్ఛాయయు నాసికయు నూరువులు సుందరతను ♦ నొప్పగ వెలయం
గను సర్వాభరణంబులఁ, దనువులు సొంపుగ రహింపఁ ♦ దగినకులంబుల్. ౪౩

క. జాతియుఁ గల్గి చెలంగెడు, నాతులఁ బదియాఱ్వురను మ ♦ నం బలరఁ వి
ఖ్యాతిని బెండ్లాడఁగ సంప్రీతిని నేనిత్తు ననుచుఁ ♦ బృథ్వీశజుఁడుల్. 5369

చ. వనచరవీరునిన్ గుఱిచి ♦ వర్ణ్యముగా వచియించి యద్భుతం
బనఁదగు రామునాగమన ♦ మాతనినుండి యెఱింగి యన్ననుం
గనుఁగొనువేడ్క యుబ్బఁ గపి ♦ కాంతుని గన్గొని హర్ష మట్టి నె
మ్మనమునఁ బట్ట కుబ్బఁ బవ ♦ మానతనూజునితోడ నిట్లనెన్. ౪౫ 5370

నూటయిరువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౨౯ - వ సర్గము.

భరతునకు హనుమంతుఁడు రామునిసకలవృత్తాంతమును దెల్పి సంతుష్టుఁ జేయుట.

చ గురుతరకాననంబునను ♦ గొంకక పెక్కుశరత్తు లుండి భూ
వరుఁడయి నాకు నాథుఁడయి ♦ భాసిలురాఘవునిన్ గుఱించి యి
త్తరుణమునందు వింటిఁ గద ♦ *ధాత్రి మనుష్యుఁడు నూఱువర్షముల్
వరుసగఁ బ్రాణయుక్తుఁడయి ♦ వర్ధిలెనేఁ గను మోదముల్ గడుల్. ౧ 5371

క. అను నీనానుడి సత్యమె, యని నాకుం దోఁచుచున్న ♦ దని పవనజుఁడుల్
ముసు సంగ్రహముగఁ దెల్పిన, వనచరరాఘవులమైత్రి ♦ వరుసం దెలియన్.

చ. మనమున నెంచి యిట్లనియె ♦ మానధనా! కపిరాజితోడ రా
మున కెటు మైత్రిగల్గెఁ గత ♦ ముల్ వినఁగోరెద నే ప్రదేశమం
దున నది దేనికై గలిగెఁ? ♦ దోరపువేడుకఁ బ్రశ్నచేయునా
కనఘ! యథార్థరీతి ముద ♦ మంద వచింపుము మైత్రిపేర్మిచేన్. 3 5373

చ. అని వచియించి మానితతి ♦ కర్హముగాఁ దగు నాసనంబు నా
తని కిడ రామమూర్తిచరి ♦ తంబు వనంబున నైనఁ దానిఁ జె
ప్పను దలపోసి యాభరతుఁ ♦ బావనుఁ గాంచి మరుత్తనూజుఁ డి
ట్లనియె; విభూ! భవజ్జనని ♦ కాదృతి మీజనకుండు ప్రీతిచేన్. ౪ 5374

సీ. వరము లొసంగుట ♦ వానికై యడవికిఁ బంపఁగాఁ బడుటయుఁ ♦ బార్థివుండు
రాముఁ బాపిన వగ ♦ రయమునఁ జచ్చుట రాజగేహమునుండి ♦ రాజదూత

---

* ఏతి జీవంత మానందో నరం వర్షశతా దపి-అనిమూ.

లీయయోధ్యకునిన్ను ♦ నీయనుజునితోడఁ గొనివచ్చుటయు రాజ్య ♦ మును గ్రహిం
దలఁపక నీవును ♦ దన్యుహాంతవు సజ్జనాదృతధర్మంబు ♦ నాశ్రయించి [పం

తే. చిత్రకూటంబునకుఁ బోయి ♦ శ్రీరఘుపతి
రాజ్యమును గైకొనంగఁ బ్రా ♦ ర్థనము సల్పు
టయును రాముండు తండ్రిమా ♦ టనె గ్రహించి
దాని నొల్లక వదలంగఁ ♦ బూనుటయును. ౮౹ 5375

తే. అన్నవగుపూజ్యపాదుక ♦ లంది నీవు, మరలివచ్చుటయు నను నీ ♦ చరిత మెల్లఁ
దత్వముగ నీకుఁ దెల్లంబ ♦ తరలినీవు, పాదుకలు గొంచు నరిగినఁ ♦ బార్థివనుత!.

క. తరువాతివార్త నంతయు, వరునగ వచియింతు; మరలఁ ♦ బత్తనమునకీ
వరుగఁగ నపూర్వపురుషులఁ, బరికించుట నచటి పక్షి ♦ వారమృగతతుల్. ౯౹

క. కలయం బరుగిడఁగా ని,మ్ములఁ బరితాపంబుఁ దరుణ ♦ మున నిటఁ గనిన
ట్లు లలిం దోఁచెను; నంతట, నిలాధవుండును మహావ ♦ నేభయుతంబై. ౧౦

తే. పులులు సింగంబులును మృగం ♦ బులు వెలయఁగ
భయదమై నిర్జనంబునౌ ♦ వనము మిగుల
విస్తృతంబును నగుదాని ♦ వేగ చేరె;
రాఘవులు సీతతో మహా ♦ రణ్యమందు. ౧౦౹ 5379

క. చనుచుండ విరాధుండను, ఘనబలుఁడౌ రాక్షసుండు ♦ క్రందుగ శబ్దం
బును జేయుచు నడ్డముగాఁ, గనఁబడియెను వారిముందు ♦ గా; నీరీతిన్ ౧౨

క. ఘననాదం బొనరించుచుఁ, దన బాహువు లెత్తి రాఁగఁ ♦ దలక్రిందుగ నా
తనిఁ బట్టియెత్తి గర్తం,బున నార్చెదు మదగజంబుఁ ♦ బోలెను వారల్. ౧౩

తే. పడఁగవైచి స్థాపించి ర ♦ ప్పుడు సహజులు
రామలక్ష్మణు లటు దుష్క ♦ రమగు కార్య
మును సమాప్తము నొందించి ♦ చని తదీయ
నిశన కమనీయశరభంగు ♦ ని పదమునకు ౧౪ 5382

క. చని రంతట; శరభంగుఁడు, మునిపతి దేవతలలోక ♦ మున కేగంగాఁ
గని సత్యపరాక్రముఁడగు, జనపతి యటనున్న మౌని ♦ శత్రుల కెలమిన్. ౧౪౹

తే. వందనం బిడి యటనుండి ♦ సుందరమగు
నాజనస్థానమును జేరె; ♦ నంతఁ గొంత
కాలమున కచ్చటికి వచ్చెఁ ♦ గఠినచిత్త
మైన శూర్పణఖాహ్వయ ♦ యంతలోన. ౧౫౹ 5384

క. రాముని యానతిఁ గైకొని, భీమబలుండౌ సుమిత్ర ♦ ప్రియపుత్రుండు
ద్దామంబగు ఖడ్గము గొని, యామానిని ముక్కుఁ జెవుల ♦ నట్టి యడంచెన్.

ఆ. అంత భయదకర్ము ♦ లగు రాక్షసులఁ జతు,ర్దశసహస్రములను ♦ దా నొకండె

మానితాత్ముఁడైన ♦ క్ష్మాపతి రాముండు, యమునికడకుఁ బంచె ♦ నాస్థలమున.

క. దనుజులు వారందఱు చ,య్యన నొక్కటిగాఁ జెలంగి ♦ యారామునిపైఁ
జనుదేర నర్ధయామం,బున నిశ్శేషముగ వారి ♦ పొం గడఁగించెన్. ౧౯ 5387

చ. అనిశము దండకావసథు ♦ లైతపముల్ గఘుఁబాడొనర్చుచున్
ఘనబలవీర్యముల్ వెలయఁ ♦ గ్రాలెడు నాపదునాల్గువేలమం
దిని రఘురాముఁ డేపున వ ♦ ధించెను సంగరరంగమందు; వా
రని నొకముద్దయైరి దను ♦ జాధిపుఁడౌ ఖరుఁ డీల్గె నచ్చటన్. ౨౦ 5388

క. దనుజాంగన శూర్పణఖ య,తనిచే వికృతాంగి యగుచుఁ ♦ దద్దయు మూర్ఖం
బున నొప్పుఁ గానఁ దనవా,రనిఁ బడినం బోయె రావ ♦ ణాసురుకడకున్. ౨౧

సీ. దానివార్తను విని ♦ దానవనాథుండు పనుపఁగా నాతని ♦ యనుచరుఁడగు
మారీచుఁడనువాఁడు ♦ ఘోరరాక్షసుఁ డట్టి రత్నమయాంగమ్ము ♦ గ్రాల నొక్క
మృగరూపుఁడై వచ్చి ♦ మేదినీతనయకుఁ దనయాట చేలోభ ♦ మునుగలుగఁగఁ
జేసె; నంతట రాముఁ ♦ జేరి సీతయు నీమృగంబును బట్టుము ♦ కమ్రరూప

తే. మిద్ది యుండిన మనస్థలం ♦ బిదియు నౌర
యెంతరమణీయమై మది ♦ కింపుఁ బెంపఁ
జాలునో; యన రాముండు ♦ చాపమూని
పరుగువాఱెడు దానితో ♦ నరిగె వనిని. ౨౩ 5390

క. పరుగిడుదానిం బట్టఁగఁ, దరముం గా దింక యనుచు ♦ దానిస్థితిని దా
నరయుచు నానతపర్వము, గురుతరమును నైన యొక్క ♦ కోలం గూల్చెన్.

క. వినుమో సౌమ్యా! రాముఁడు, వనమున కాజింకవెంటఁ ♦ బరుగిడుటయు నా
తనిఁ జూడ లక్ష్మణుండును, జనుటయు రావణుఁడు తగిన ♦ సమయ మిదనుచున్.

ఆ. ఆశ్రమంబుఁ జొచ్చి ♦ నంగారకగ్రహ, మడరి రోహిణినిని ♦ వడి గ్రహించు
నట్లు బలిమిమీఱ ♦ నవనిజనుం బట్టు,కొనియె; నామెకష్ట ♦ మును గని యట.

క. రక్షింపఁ బూని వచ్చిన, పక్షిజటాయువును జూచి ♦ బవరంబున వాఁ
డాక్షణమ చంపె రావణుఁ, డాక్షితిసుత బలిమిఁ బట్టి ♦ యతివేగమునన్.

క. చనియెను; బర్వతములు నాఁ, దనువులు తగ బుశ్యమూక ♦ ధాత్రీధ్రము మీఁ
దను వసియించిన కపివరు, లనూనగతి సీతఁ గొనుచు ♦ నగుగు దనుజవున్.

క. కని [illegible] ♦ తత వేగము [illegible]
జని లంకఁ జొచ్చి; నంతటఁ, గనకమయాత్యంతశుభద ♦ కమ్రగృహమునన్.

సీ. ఉనిచి యాశ్వాసించె ♦ మనమున కింపైన పలుకుల; సీత యా ♦ పలుకుల మఱి
యారాక్షసునిఁ దృణ ♦ మట్టులుగా నెంచి యాతఁ డశోకవ ♦ నాంతరమున
నునుపఁగా నుండె; నా ♦ వనమందు శ్రీరాముఁ డామాయలేడిని ♦ హతమొనర్చి
యాశ్రమమును జేరి ♦ యందు సీతను జటాయువును గానక వ్యథ ♦ నొందె; మిగుల

తే. నంత సౌమిత్రితోడ గా♦మావనీశుఁ
డరిగి పితృసఖుఁడైన గృ♦ధ్రాధిపుండు
హతుఁడయినరీతిఁ గనఁబడ ♦ నతనికగ్ని
నిడి మనోదుఃఖమునఁ దన♦పడఁతి వెదకి. ౩౨ 5397

క. గోదావరితటమునకున్, మోదము నొడఁగూర్పఁ బుష్ప♦ముల నలరుచు నా
మేదినిఁగల వనములకును, నాదరమున వచ్చెనేమొ ♦ యానతి యనుచున్.

ఆ. తిరిగి తిరిగి వెదకె ♦ మరల నాసోదరు, లమ్మహావనంబు ♦ నందుఁ జనుచు
నొక్కయెడఁ గబంధు♦నుగ్రరాక్షసుఁ జేరి;, రంత సత్యశౌర్యుఁ♦డగుజనపతి.

తే. ఆకబంధునిమాటల ♦ నాలకించి
ఋశ్యమూకగిరిం జేరి ♦ యినసుతుఁడగు
నట్టిసుగ్రీవునిం గాంచె ♦ నంతవార
లిద్దఱును జేరకయె ముందె ♦ యెలమి యొదవె. ౩౪ 5400

క. మునుపే సుగ్రీవుని నా,తనియగ్రజుఁడైన వాలి ♦ తనరాజ్యమునుం
డి నితాంతబలము మీఱం,గను వెడలం గొట్టి యుండెఁ ♦ గడుఁగ్రూరుండై.

క. వనచరపతి రఘువీరులు, మనములఁ గల భావములను ♦ మఱి చెప్పుకొనం
గను వారిమైత్రి దృఢతం, గన రాముని బాహుశక్తిఁ ♦ గపివరుఁ డనిలోన్. ౩౫

క. గురుబలుని మహాకాయుని, హరినాథుని వాలిఁ జంపి ♦ యారాజ్యంబున్
బరమమును సంగ్రహించెను, హరివర్యులు పట్టమునకు ♦ నాతనిఁ బతిఁగన్.

క. ఒనరించి యతనిఁ గొల్చిరి;, జనకజ వెదకింతు ననుచు ♦ శపథము పలికెన్
వనచరపతి రామునితో;, వినుతాత్ముఁడు ప్లవగసంఘ♦వీరుం డంతన్. ౩౬

తే. ఆజ్ఞ చేయంగ సీతయు♦న్నట్టి నెలవు
గనుఁగొనంగను బదికోట్లు ♦ కపులు వెడలి
రెల్ల దిక్కులకున్; సీత ♦ నెఱుఁగఁ బంపఁ
బడినకపులందు మేము ప♦ర్వతవరమయి. ౩౭ 5105

క. అలరారు వింధ్యయందే, పలువిధముల వెతల గుహను ♦ బడియుండఁగ నో
జలజాప్తవంశభూషణ!, సలలితగుణ! కాల మెంతొ ♦ జరగెన్ మాకున్.

తే. ఆజటాయువునగ్రజుం ♦ డధికవీర్య
ఘనుఁడు సంపాతి రావణుం ♦ డను సురరిపు
నింటియం దున్న దాసీత ♦ యిప్పు డనుచుఁ
బలికె; నేనంత నాబంధు♦వులు కలంగి. ౪౦ 5401

క. హత నొందుచుంటి మంతట, మతిధైర్యంబునను నే న♦మానుషశక్త్యు
ద్ధతి నూఱుయోజనము లా,యతిగలసంద్రమును దాఁటి♦యసురగృహమునన్

తే. ఆయశోకవనంబున♦యందు నొంటి
నుండి కౌశేయపరిధాన ♦ మొప్ప మలిన
యగుచు నానందమును బాసి ♦ యాత్మవిభుని
యందు దృఢమగుభక్తిచే ♦ నలరి యుండ. ౪౩ 5409

క. కనుఁగొంటి సీత; నేనా, వనితామణి శాస్త్రరీతిఁ ♦ బ్రశ్నించితి నిం
దను బొందని యాసుందరి, తనవృత్తాంతమును దెల్పఁ ♦ దమిఁగని యాత్మన్.

తే. ఆమెకున్ గుర్తుగా రాము♦నంగుళీయ
కము నొసంగితి; నామెయు ♦ నమలరత్న
మును నభిజ్ఞానముగ నిచ్చి ♦ చన ననుజ్ఞ
నియ్య సేవనమున్ బల ♦ మెసఁగుచుండ. ౪౪ 5411

సీ. పాడొనరించి త♦త్పాలకులను జంపి యింద్రజిత్తును బోర ♦ నెట్టులితని
జిక్కించుకొననగు♦నక్కటా యనుసంశయముఁబొందఁ జేసియు♦య్యసురనేతఁ
గనువేడ్క బ్రహ్మాస్త్ర♦మునకు వశుండనై పోయి రావణునకు ♦ బుద్ధిచెప్పి
లంకను గాలిచి ♦ బింకముబీటఁగాఁ జనుదెంచితిని శ్రమ ♦ మునఁగ లేక
యెట్టికార్యముఁ జేయు♦నట్టిరామునిఁ గని యతులకాంతిని బొల్చు♦నమ్మణివర
తే. మిచ్చినాఁడను రోగార్తుఁ ♦ డింక బ్రదుకఁ
జాల ననునంత కష్టమా ♦ కాలమందు
నమృతపానంబునన్ బ్రదు ♦ కందునట్లు
భార్యకుశలంబు విని హర్ష♦పరవశుఁడయి. ౪౫ 5412

క. ధర జీవింపం దలఁచెను;, సురరిపునగరమున కేగఁ ♦ జూచి ప్రయత్నం
బురుతరముగ నొనరిచి లయ,తరుణంబున లోకవితతిఁ ♦ దగఁ గాల్పంగన్.

క. చెలరేఁగు నగ్నిహోత్రుని,వలె రావణుఁ జంపఁ బూని; ♦ వార్ధిదరికి సే
నలఁ గూడి పోయి యబ్ధిని, నలునిన్ సేతువును బంధ♦నం బొనరింపన్. ౪౭

క. ఆనతి యిడి దాశిపయిన్, వానరబలములను గూడి ♦ వార్ధిఁ దరించెన్;
వానరవరుఁ డానీలుఁడు, దానవబలపతిఁ బ్రహస్తుఁ ♦ దా వధియించెన్. ౪౮

తే. కుంభకర్ణుని రఘువంశ్య♦కుంజరుండు, రామభద్రుండె చంపె నిం♦ద్రరిపుఁడైన
తత్తనూజుని సౌమిత్రి ♦ తా వధించె, రావణునిఁ గూల్చె నాజిలో♦రాఘవుండె.

సీ. సురపతియములును ♦ వరుణశివుల్ బ్రహ్మయును స్వర్గవాసియై ♦ యొప్పుదశర
థావనీశ్వరుఁడు నొ♦య్యన వచ్చి శ్రీమంతుఁడై నరామునకు నె♦య్యమునవరము
లొసఁగి యారిపుభీక♦రోగ్రమూర్తిని నుతియించిరి దేవర్షు♦ లెల్లమునులు
వరము లిచ్చిరి వారి♦వరములఁ గైకొని సర్వకపీశ్వర♦సమితిఁ గూడి
తే. మృతులు బ్రదుకుట సంతోష ♦ మతిశయమ్ము
గాఁగఁ బొందుచుఁ దగఁ బుష్ప♦కంబు నెక్కి

వచ్చెఁ గిష్కింధ కతఁడిట్లు ♦ వచ్చి గంగ
పరిసరమున భరద్వాజు♦పదమునందు. ౫౨౫ 5417

తే. ఉన్నవాఁ డిప్డు పుష్యర్క్ష♦యోగముగల
యెల్లి యేవిఘ్నములు లేక♦యే యతనిని
గానఁ గల వీవు నా, సత్య♦మై నితాంత
భావబోధకమగు కపి♦పల్కు వినుచు. ౫౩ 5418

క. అనుపమముదమునఁ గరయుగ,ము నొగ్గి నాకాంక్షితార్థ♦ములు చిరకాలం
బునకున్ ఫలించె నని ముద,మును గూర్చెడురీతి వాక్య♦మును వినిపించెన్.

నూటయిరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౩౦ - వ సర్గము.

{ భరతుఁడు రామున కెదురేగి యందఱను బిలుచుకొని నందిగ్రామమును బ్రవేశించుట. }

క. పరవీరహంతయై తగు, భరతుఁడు బుతవిక్రముండు ♦ పరమానందం
బు రహిన్ గూర్చుమగుత్తునతు,నిరుపమవాక్కులకు మిగుల♦నెమ్మిం గనుచున్.

క. తనయనుజుని శత్రుఘ్నునిఁ, గని యిట్లని యాజ్ఞ చేసెఁ; ♦ గడువడి నరులె
ల్లను శుచులై కులదైవము,లను నగరచతుష్పథంబు♦లను మోదమునన్.

క. వరచందనసుమమాల్యో,త్కరముల వాద్యములఁ జక్కఁ♦గా విధిఁ బూజిం
తురుగాక [1]స్తోత్రవితతులఁ, బురాణములఁ గోవిదులయి ♦ పొలిచెడుసూతుల్.

[2]క. పురిఁగలవై తాళికులు న,గరమున వాదిత్రపటుతఁ ♦ గాంచిన వారున్
నిరుపమన ర్తనగీతము,ల రహిన్ దగుగణికలున్ వి♦లాసము మీఱన్. ౩ 5428

తే. చంద్రనిభమైన రాముని♦యాస్యంబుఁ గనఁగ
నిపుడె చనుదెంత్రుగా; కని ♦ యెంతొ ప్రీతి
నాజ్ఞ చేయఁగఁ బరవీర♦హంతయైన
యతనితమ్ముఁడు శత్రుఘ్నుఁ ♦ డాదరమున. ౪ 5424

క. భృతిజీవులఁ బెక్కండ్రను, శతశతములుగాఁగఁ బిల్చి ♦ సత్వరముగ భూ
పతిరాకఁ దెల్పి మీ రిఁక, జతనము మీఱంగఁ జేయ♦జను నీగతిన్. ౫ 5425

క. నందిగ్రామమునుండియె, సుందరమగుపురముదనుక ♦ శుభపథములఁ గే
యం దగుఁ జక్కఁగఁ బల్లము,లందున్ మృత్తికను ద్రోసి ♦ యనువగురీతిన్.

సీ. విషమస్థలమ్ముల ♦ వేగమ సరిచేయఁదగు, మిట్టభూములఁ ♦ ద్రవ్వి పాఱ
వైచి సమంబుగా ♦ నటులునట్లుగఁ జేయుఁ; డవ్వల హిమశీత♦లాంబువులను

---

1 సూతా స్తుతిపురాణజ్ఞాః - అనిమూ. 2 సర్వే వాదిత్రకుశలా గణికా శ్చాపి సంఘశః - అనిమూ.

దడిపి యామీఁద నం♦తటఁ బువ్వులాజలు చల్లుఁడు, మఱికొంద ♦ ఱుల్లసిల్లు
ధ్వజములఁ బురవరో♦ త్తమమగు మనరాజధానియందు మహాప♦థములయందు
తే. నెత్తుదురుగాక, రవియుద♦యించువఱకు
ధామములనెల్ల వరపుష్ప♦దామములను
గ్రమ్ముఁబుగ నొనర్తురు♦గాక రాజ
[1]మార్గములయందు శతసంఖ్య♦మనుజు లెలమి. ౮ 5427
చ. అరుదుగఁ బంచవర్ణకము ♦ లై తగుముగ్గులు పెట్టి చాలసుం
దరములుగా నొనర్పుఁ డని ♦ తానపు డాజ్ఞ యొసంగె; నంత భూ
వరవనితల్ మహాసచివ♦వారము సేనలు వారిభార్యలున్
ధరణిసురుల్ మహాపతివి♦తానము సంఘములోనిముఖ్యులున్. ౯ 5428
తే. గుంపులుగఁగూడి రాముని ♦ గోర్కి గనఁగ
వెడలుదురుగాక యని భర♦తుఁడు ననుజ్ఞ
చేయ నందఱు వెడలిరి; ♦ క్షితిపుమంత్రు
లైన ధృష్టిజయంతులు ♦ నవ్విజయుఁడు ౧౦ 5422
తే. అర్థసాధకసిద్ధార్థు ♦ లయ్యశోక,మంత్రపాలసుమంత్రులు ♦ మదపుటేనుఁ
గులు సువర్ణవిభూషిత♦ములుగ నెసఁగ, వానిపై నెక్కి వెడలిరి ♦ వైభవమున.
సీ. భూషాంతరంగులై ♦ పొలుచుకొందఱు, నడుములకు బంగారు మో♦కులనుగట్ట
నలరుచు [2]మగయేనుఁ♦గులను గూడినయాఁడుగజములపై నెక్కి ♦ కదలి;రంత
మఱియు మహారథుల్ ♦మనుజులు కొందఱు వాజిసంక్రాంతముల్ ♦భాసురములు
నగు రథంబుల నెక్కి ♦ యరిగిరి; ప్రాసశక్త్యృష్టులఁ గరముల ♦ నంది భటులు
తే. ధ్వజపతాకలఁ గరములఁ ♦ బట్టితురగ,దళశతంబులపై నొప్పఁ ♦ దగుపురుషులఁ
గలిసియున్నపదాతులు ♦ నెలమి వేలు,గాఁ జెలంగుచు రా వీర♦కాండ మేగె.
క. నరపతిదారలు యానో,త్కరములతో రామజననిఁ ♦ గౌసల్యను నా
దరమున సుమిత్ర ముందుగ, నరుగంగాఁ బంచి తారు ♦ నరిగిరి వెనుకన్. ౧౪
క. కైకేయీసహితంబుగ, భూకాంతునిభార్యలెల్లఁ ♦ బొంగెడుకాంతిన్
వే కదలి పోయి చేరిరి, శ్రీకలితుని రామచంద్రుఁ ♦ జిత్తము లలరన్. ౧౫

1 ఎనిమిదవశ్లోకము మొదలు తొమ్మిదిన్నరశ్లోకమువఱకు నున్నవి, మూఁడవశ్లోకము తర్వాత నుండవలయుననియు, నిటనుండుట ప్రమాదమనియు గోవిందరాజులు వ్రాసిరి. ఏలయనఁగా నాల్గవ శ్లోకమున శత్రుఘ్నుఁ డాజ్ఞాపించి నట్లున్నది ఇచట వెడలుదురుగాక యని భరతునాజ్ఞగాఁ గానంబడుట యసందర్భమని వారిభావము. మక్కికిమక్కిగాన నున్నట్లె తెనిఁగించితిని. వారు వ్యాఖ్య యందట్లే వ్రాసిరి గాని యట్లుండుట మేలనిమాత్ర ముపపాదించిరి. "స్థితస్య గతి శ్చింతనీయా" యన్నవాఁడను గాన మార్పక నాంధ్రీకరించితి నను నాభావమును గ్రహించి మన్నింతురుగాక.
2 వశాభిః కరేణుభిః-అనియూ.

క. కనుఁగొన నందిగ్రామం,బునకు నయోధ్యాపురంబు ♦ పొందువదలి వే
జనులెల్ల భరతుచెంతకుఁ, జని; రాచతురంగములగు ♦ సైన్యము లెల్లన్. ౧౫
క. అరిగెడుతఱి నుత్తమహాయ,ఖురశబ్దములు రథనేమి♦కోటులధ్వనులున్
వరశంఖదుందుభిధ్వను, లుఁగవడి భూమిం గదల్చి ♦ యొప్పెన్ మిగులన్. ౧౬
సీ. ధర్మాత్ముఁడై ప్రాజ్ఞ♦తల్లజుండయి యుపవాసాళిఁ గృశియించి ♦ భ్రాతకొఱకు
ననిశంబు వగచుచు ♦ నతిదీనుఁడై నారచీరలు నజినముల్ ♦ గారవమున
ధరియించి భరతుండు ♦ హరివరుమాటలహర్షంబునుంగాంచి♦యలరుచుండెఁ
గాన నుత్తమవిప్ర♦కలితుఁడై వైశ్యులునాయకసంఘంబు♦లందు ముఖ్యు
తే. లును దనుం జుట్టుకొనిరాఁగ ♦ ఘనులయితగు
నావసిష్ఠాదిమంత్రులు ♦ నమల*మాల్య
మోదకంబులఁ గైకొని ♦ ముదముమీఱ
వెంబడిం జనుదేరంగ ♦ విమలరీతి. ౧౭ 5436
క. భేరీశంఖరవమ్ములు, బోరుకొనన్ వందిజనులు ♦ పొంగుచుఁ దగుకై
వారములు చేయుచుండఁగ, శ్రీరామునిపాదుకలను ♦ శిరసున భక్తిన్. ౧౮
క. ధరియించి శ్వేతమాల్యో,త్కరమునఁ దగుతెల్లగొడుగు ♦ త్మాపార్హములై
వరహేమదండములు భా,సురములు నగుచామరముల ♦ సొరిదిం గొనుచున్.
క. తనహితులు సుమంత్రాదులు,చనుదేరఁగ రాముఁగూర్చి ♦ చనియెను;పటుఁ బా
వనిఁ గని భరతుం డూరక,యె నిలిచి యిట్లనియె; నీకు ♦ నెన్నఁగ హనుమా!.
క. వనచరులకు సహజంబుగఁ, గనఁబడుచలచిత్తత యిటఁ ♦ గలుగదు గద యా
ద్యుని వైరిసూదనుని రా,మునిఁ గాకుత్స్థునిఁ గనంగఁ ♦ బోలదు నాకున్.
క వనచరులు కామరూపులు, మునుముందుగ వచ్చుచిహ్న♦ములు గూడన్ నా
కును గానరాకయున్నవి, హనుమంతా! హేతువేమొ! ♦ యడిగెద నిన్నున్.
చ. అనిభరతుండు తన్నఱచి ♦ యాడిన నాహనుమంతుఁ డప్పుడి
ట్లనియెను సత్యవిక్రమమ♦హత్వములందగు నానరేంద్రుతో;
వనచరరాఘవేశ్వరులు ♦ వచ్చుటకుం దడవౌట యేలొ చ
క్కనిగతి విన్నవించుటకుఁ♦గాఁ దలపోయుచు నీతియుక్తుఁడై. ౨౩ 5442
తే. ఆభరద్వాజమౌనిద♦యం దగువ్ర,జములు నిరతము సుఫలపు♦ష్పముల నెసఁగి
షట్పదంబులు మత్తిల్లి ♦ సాంద్రనాద,ములరఁ జేయఁగఁ దేనియ♦లవనిఁ దొరఁగ.
క. తనరుచు నున్నవి గావున, వనచరు లవ్వానిఁ బొంది ♦ వరమోదంబున్
గనుచున్నా, రరిసూదన!, జనపతి కాహానవుండు ♦ సంతత మవనిన్. ౨౫
చ. వనచరు లుండుతావులను ♦ బాదపముల్ ఫలియించియుండునం
చును వరమిచ్చినాఁడు రుచి♦శోభితమూర్తి మునీంద్రుఁ డాదృతిన్

* మాల్యమోదకహస్తైశ్చ-అనిమూ.

జనపతికిన్ భటావళికిఁ ♦ జారుతరంబుగ నృత్యరాజిచ
క్కనిమధు వొప్ప సద్గుణము ♦ గ్రాలెడువిం దొనరించినాఁడునూ!. ౨౬ 5445

చ. కనుకని వానరుల్ తనివి ♦ గల్గఁగఁ దేనియ లాని పండ్లనుం
దినుచుఁ బ్రహర్ష మొప్పఁగ న♦తిస్థిరసత్త్వము మీఱ నార్చుటల్
వినఁబడుచున్న వి త్తతిని ♦ వీరకపుల్ తగుగోమతీనదిన్
జనవర! దాఁటుచుందు రని ♦ సాన్తముునం దలపోసెదన్ విభూ!. ౨౭ 5446

ఆ. అదిగొ పైకిఁజిమ్ము ♦ నా పెనుధూళివ,స్త్రమును గనుము దీన ♦ సర్వకపులు
*వాలుకిని దరింప ♦ వచ్చుచున్నారని, తెలిసికొంటి; నాక♦వు లిపు డెలమి.

క. రమణీయసాలవనవృ,క్షములం గదలించునారు♦గా నుందు రటం
చు మదికిఁ దోఁచెడు జాగిటు, లమరెను జూ!; యల్లయదిగొ♦యతివిపులంబై.

తే. శశధరునితోడఁ దుల్యమై ♦ సమధికరుచు
లలరుపుష్పకమను వ్యోమ♦యాన మచట
దవ్వునం గనఁబడియెడు ♦ ధాత దీని
మనసుచేతనె గల్పించె ♦ ననుచు వింటి. ౨౯ 5449

క. అనఘుఁడు రాముఁడు రావణు, నని బంధుయుతంబుగాఁగ ♦ హతమొనరిచి దీ
నిని బొందినాఁడు; తరుణా,ర్కునివలెఁ గాంతులను మిగులఁ♦గొమరారునదై.

క. మనరామువాహనంబై, తనరారెడు దీని బ్రహ్మ♦దయను గుబేరుం
డును బొందె మనోవేగం,బునఁ బోవం జాలుఁ జుమ్ము ♦ భూపకుమారా!. ౩౦½

క. దీనిపయి వీరులకు రఘు,సూనులు విక్రమగుణైక♦శోభితులు తమిన్
జానకియు భూరితేజుం,డై నెగడుకపీశ్వరుండు ♦ నసురవిభుండై. ౩౧½ 5452

తే. వినయగుణభూషణుఁడగు వి♦భీషణుండు
గూరుచుండిన వా రదిగో యయోధ్య
కరుగుదెంచు చున్నారని ♦ యనఁ దరుణులు
స్త్రీలు బాలురు వృద్ధులు ♦ చెలఁగి యచట. ౩౨ 5453

క. మనరాముం డిదె చనుదెం,చె నటంచుం బలుక నపుడు ♦ చెలఁగురవము నిం
గిని ముట్టె; వార లందఱు, ఘనకరిహయరథముల దిగి ♦ త్స్థాస్థలియందున్.౩౩

క. నిలుచుండి యాకసంబున, విలసిల్లెడు చంద్రుఁ జూచు♦విధమునఁ గాంతిం
జెలఁగెడు విమానగతు ను,జ్జ్వలమూర్తిని గనిరి రామ♦భద్రుని నంతన్.౩౩½

చ. భరతుఁడు సంప్రహర్షమున ♦ భ్రాత నెదుర్కొనె ముందు భక్తితోఁ
గరములు మోడ్చి నిల్చి సరి♦గాఁ జనుదెంచితి వన్నమాట రీ
తి రఘువరేణ్యా! యంచు రఘు♦ధీరునిఁ జక్క నుతించె; నంతటన్
భరతుని యగ్రజుండు రుచి♦భాసురదీర్ఘమనోజ్ఞనేత్రుఁడై. ౩౪½ 5456

---

* వాలుకి=ఒకనది.

క. మనమున శతధృతినిర్మిం,చినపుష్పకమున వసించి ♦ చెలఁగె ద్వితీయుం
డనఁబడు నింద్రునిరీతిఁగ;, ననంతరము మేరువందు ♦ నలరెడు రవికిన్. ౩౫౯

తే. వందనము చేయురీతి నా♦భరతుఁ డెలమిఁ
బుష్పకంబుపయిం దగి ♦ పూజనీయుఁ
డైన రామునకున్ నియ♦తాత్ముఁ డగుచు
మ్రొక్కె; నంత మరాళాంగ♦ములఁ జెలంగి ౩౬౧ 5458

క. నిరుపమములైన ప్రతిమల, నరుదుగ నొప్పారి వేగ ♦ నతిశయ మగుచున్
సురుచిరమై తగ నలరెడు, వరపుష్పక మద్ది రామ♦భద్రునియాజ్ఞన్. ౩౭౧

చ. ధరణికి వ్రాలె; నంత రఘు♦తల్లజుఁ డాభరతున్ ముదంబునం
గరముల నెత్తి పుష్పకము♦ఖంబున నెల్లరు చూడ నువ్వఁగా
భరతుఁడు సత్యవిక్రముఁడు ♦ భ్రాతృసమీపము నొంది ప్రీతితో
మరల నమస్కరించె; రఘు♦మండనుఁ డంతటఁ బిన్నసోదరున్. ౩౮౧ 5460

క. చిరకాలదృక్పథగతున్, భరతుని దమి నెత్తి యంక♦భాగమ్మున ని
ల్పి రమణఁ గౌఁగిటఁ జేర్చెను;, భరతుం డంతట సుమిత్ర♦పట్టిని భక్తున్.

క. తన కనురక్తిని వందన,మును సల్పినవాని మోద♦మునఁ గౌఁగిటఁ జే
ర్చి నితాంతభక్తి [1]జనకజఁ, గని మ్రొక్కి స్వనామ మొప్పఁ♦గావచియించెన్.

సీ. భరతుఁడు సుగ్రీవు ♦ భల్లూకపతి జాంబవంతు నంగదుని న♦త్యంతతేజు
మైందద్వివిదులను ♦ మాననీయుని నీలు నాఋషభుని నలు ♦ నలరుచున్న
గంధమాదన గవా♦క్ష శరభ పనసుల ఘనుసుషేణుని బిగ్గఁ ♦ గౌఁగిలించు
కొని గారవించె; నా♦వనచరుల్ కామరూపులుగాన మనుజాకృ♦తుల ధరించి

తే. యుండినందున భరతుని ♦ నొప్పమీఱఁ
గాంచి పరిహృష్టులై క్షేమ ♦ మంచితముగ
నడిగి; రంత మహాతేజుఁ ♦ డగుచు ధార్మి
కోత్తముఁడునైన భరతుండు ♦ నురుముదమున. ౪౩౧ 5463

చ. వనచరనాథుఁ గాంచి యిటు ♦ పల్కెను గౌఁగిటఁ జేర్చుకొంచు నో
యనుపమచిత్త! మాకలువు♦రా సహజన్ముల కెల్ల నీవు చ
క్కనిసహజుండవైతివి [2]జ♦గంబున మంచిమనస్సుతోడ నే
జనుఁ డుపకారియౌ నతఁడె ♦ చాలు సఖుండని చెప్పఁగాఁ జుమీ!. ౪౫౯ 5464

క. అరియగు నపకృతి చేసిన, నరుఁ, డపకారంబె లక్ష♦ణం బరికగుఁజూ;
ధరణిని నంచున్ మఱియును, భరతుండు విభీషణుఁగని ♦ పలికె హితముగన్.

---

1 అభివాద్య తతః ప్రీతో భరతో నామ చాబ్రవీత్-అనిమూ. 2 సౌహృదా జ్జాయతేమిత్ర మపకారోఽరిలక్షణమ్-అనిమూ.

తే. మా యదృష్టముచే నీవు ♦ మా రఘుపతి
కెంతొ దుష్కరకృత్యంబు ♦ లెన్నొ చేసి
సాయపడితివిగా యని ♦ సంతసమునc
బల్కె; శత్రుఘ్నుc డా రఘు♦పతికి మ్రొక్కె. ౪౬ 5466

క. తనయగ్రజుc డగు లక్ష్మణుc, గని వందన మాచరించి ♦ త్యాపు త్రికరుల్
వినయమున మ్రొక్కె; నంతం, బెనువగc గృశియించి దీన♦వృత్తిc గుడుచుచుల్.

క. తనరాకc గోరుచుండెడు, జననిం గౌసల్యc జూడc♦గాc జని నీవుల్
వనమున కరుగం జనదని, ననుc బల్కిన వినక పోయి♦నాcడం దల్లీ!. ౪౬½

తే. దాని క్షమియింపుమా యని ♦ మానసంబు
కలcకc దీరెడునట్లుగా ♦ గారవమునc
బలికి తత్పాదముల కొగి ♦ వందనంబు
సలిపి యంత సుమిత్రకు ♦ నెలమి మ్రొక్కె. ౪౭ 5469

క. *దనుజవధహేతువుగ ధా, త్రినిగీర్తిం గన్న కైకc ♦ దివిరి గనుచు మ్రొ
క్కెను; నంత నితరజననుల,కును వందనమాచరించి ♦ కోరిక మీఱల్. ౪౭½

క. గురువయి పురోహితుcడునై, పరమాత్ముcడునౌ వసిష్ఠు♦పాలికిc జని యా
దరమున మ్రొక్కెను; నంతటc, బురజను లా రాముc బ్రీతి♦పొంగంగనుచుల్.

సీ. నీకు స్వాగతమగుc ♦ గాక యాయతభుజా! కౌసల్య ముదిc దమిc♦గల్గcజేయు
సాధుమతీ! రామ♦చంద్రా! యని కరంబు లొగ్గి పల్కిరి; పౌరు ♦ లురుకరాంబు
లులను సరోజకు♦ట్మలములవలెc బెక్కు వేలc బట్టిన రఘు♦వీరుc డలరి
కనియె; ధర్మాత్ముcడై ♦ తనరు నా భరతుండు మును రామభద్రుcడి♦చ్చిన సుపాదు

తే. కలను జేకొని నరపతి♦కాంతుcడైన
రాము పదములc దొడిcగెc దా ♦ నేమమొప్ప;
నంతc బ్రాంజలియై యిట్టు ♦ లనియె నన్నc
గని మహీపాల! నీ రాజ్య♦మును గడంగి. ౫౩ 5472

క. నాయొద్ద దాcచినందున, న్యాయంబుగc గాచుచుండి ♦ నయమున నిదిగో
యీయెడల నప్పగించితి, నోయధిపా! యీ యయోధ్య ♦ కొప్పుగ మరలన్.

క. అరుదెంచి భూమిపతివై, యురుతరసంపదలc బొంది ♦ యుండుటc గంటిన్
నరవర! నా యీ జన్మము, సరిగాc గృతకృత్య మయ్యెc; ♦ జక్కనికోర్కుల్.

తే. ఇపుడు ఫలియించెc; గోశంబు ♦ నెల్లధాన్య
శాలలను బత్తనంబును ♦ సైన్యములను
గనుము నీదు ప్రభావంబు♦నను దశగుణ
ములుగ నిప్పుడు పెంపొంది ♦ వెలసె నివియు. ౫౫½ 5475

---

* అభివాద్య సుమిత్రాం చ కైకేయీం చ యశస్వినీమ్-అనిమూ. యశస్వినీం. రావణజయ
స్య తన్మూలత్వాత్-అనివార్యత్వ.

క. అనిపలుకుచున్నభరతుని, యనుపమగుణు భ్రాతృభక్తు ♦ నచ్చటఁ గని యి
ట్లనుజునిగుణములఁ గనమికి, వనచరులు విభీషణుండు♦బాష్పములు గడున్.

తే. విడిచి పొగడిరి; శ్రీరాఘు♦వుఁడు ముదమున
భరతుఁ దొడమీఁద నిడుకొని ♦ బలయుతుఁడయి
యవ్విమానంబుతో భర♦తాశ్రమమున
కరిగె; నిట్లు నంది గ్రామ ♦ మపుడు చేరి. ౫౮ 5477

చ. జనపతి దాను సైన్యయుతిఁ ♦ జక్కఁగఁ బుష్పకమున్ మనోహరం
బును దిగి భూమిపై నిలిచి; ♦ పూజ్యవిమానము గాంచి యిట్లనున్
ధనపతివాహనంబవయి ♦ తద్వహనాధృతినుండు మే నను
జ్ఞ నొసఁగితిన్ యథేచ్ఛముగఁ ♦ జక్కఁగఁ బొమ్మనె; నంత నద్దియున్. ౫౯

తే ఉత్తమోత్తమ మాటచే ♦ నుర్వినాథు
నానతిం బొంది ధనదాల♦యమును జేర
నుత్తరపుదిక్కుఁగాఁ బోయి; ♦ యుత్తటి రఘు
వరుఁడు వజ్రి బృహస్పతి♦చరణములకు. ౬౦ 5479

ఆ. వందనంబుచేయు ♦ భంగిగ ననుజాపుఁ,డగు వసిష్ఠమునికిఁ ♦ దగ నతి యిది
యతఁడు దాను మిగుల ♦ నర్హాసనంబుల, నధివసించి రెలమి♦యలరుచుండ.

నూటముప్పదియవ సర్గము సంపూర్ణము

---

౧౩౧ - వ సర్గము.

{ రాముఁడు వ్రతమువాని మంగళస్నానమొనరించి సుగ్రీవాదులతో నయోధ్యను బ్రవేశించుట. }

క. భరతుం డంజలిఁ బ్రీతిన్, శిరమునఁ గీలించి కైక ♦ చెలఁగుచు నుండన్
నిరతంబు సత్యవిక్రమ,పరికీర్తితుఁడైన రామ♦భద్రునకనియెన్. ౧ 5481

క. జననికిఁ గైకకు మోదం,బును గల్పించితివి రాజ్య♦మును నాపయిఁ బె
ట్టినకారణమున, నేవిధ,మున నాకిచ్చితివో యట్లె ♦ ముదమున నేనున్. ౨

ఆ. దీని మరల నిచ్చి ♦ తీరుచుకొనుచున్న,వాఁడఁ గృత్య; మీవు ♦ నలదనఁ దగ
దే నయోధ్యనుండి ♦ యెల్లభోగంబులఁ, బడయ నేలు మీవు♦వసుధ నెదొ?.

సీ. అడిగి నప్పుడె రాజ్య ♦ మర్పింపు మందువో బలమునఁ దగువృష♦భంబు తాను
మోయఁగాఁ దగుభార♦మును లేఁతదూడపైవై చిననదిగొప్ప♦బరువు మోయఁ
జాలనిరీతి నీ♦నేల నేలందగు బలశాలి వగునీవు ♦ బరువు దీని
నాపైననే పెట్టి♦నన్ మోయఁజాలఁ జూ; యింతపర్యంత మె♦ట్లీవు మోయఁ

తే. జాలినాఁడ వటందువో? ♦ సమధికజల,పూరసంభిన్నమగుకట్ట ♦ నీరువదల
గడ్డిమొదలుగునాని నా♦కట్ట నిలుప,శక్యనే కాని యట్లు రా♦జ్య మిది రామ!.

క. పలువిధములైన ఛిద్రం,బులఁ దగు; మంత్రావనప్ర♦ముఖరాజగుణం
బులచే ఛిద్రములను ని,మ్ములఁ గప్పనియెడల నిల్పఁ♦ బోలదు సుమ్మీ!. ౮
క. వినుమా నావలెనే నీ,వును గుణముల లోకములను♦ బొలుపుగఁ దగ లోఁ
గొనఁగల వందువా యేమో?, వినుతాశ్వముపోలె ఖరము♦ వే చనఁగలదే?.
ఆ. హంసవలెన కాకి♦ యభ్రపథంబున, కెగురఁ జాలనట్టు♦ లేను వైరి
హరణ!నిన్నుఁబోలి♦యవనిభారము మోయఁ,జాలఁ జుమ్ము;భార♦సహనమునకు.
క. నీవసమర్థుఁడ వైనఁగ, నావలనఁగ జేవఁ గల్గి♦ యవనీభరణం
బీవే చేయుచునుండుము!, యీవిధమున నందువేమొ?♦ యినకులతిలకా!.
సీ. అంతర్నివేశన♦మందు వృక్షము నాట నది పెద్దదయి యొక్క♦ నలువిగాక [ము
గురుతరస్కంధముల్♦పరఁగఁగొమ్మలు పెద్దవై యొప్పఁగాఁ జూచి♦యునుఁగు ఫల
లను బొందకే నశిం♦చునయేని యదినాటినట్టి ఫలంబు నా♦యకున కమర
నట్టుగా దశరథుం♦డధ్వర మొనరించి నినుఁ గాంచె,నీవు భూ♦మిని జగంగఁ
తే. బాలనము చేయకున్నఁ ద♦త్ఫలము నతఁడు
పొందకుండును గద యిట్టి♦ పోల్కి నోపు
హాభుజా! త్వన్నిమిత్తమే♦ యని తెలియుము;
గనుక నరపతివై భక్తు♦లను బ్రకృతుల. ౭౫ 5489
క. మము నేలుము; నీవభిషే,కమునం బొలుపొందుచుం బ♦గట దీప్తరుచుల్
విమలగతిం గన్పడ నొ,ప్పు మిహిరుగతిఁ దేజమెంతొ♦ పొలుచుచు నుండఁగ.
క. కనుఁగాక నిన్ను లోకము, మనుజేంద్రా! వివిధములగు♦ మంగళరవముల్
తనరఁగ నృత్యము సల్పెడు, వనితల కాంచీలసద్ర♦వంబులు మఱియుఁగ. ౯౫
తే. నూపురంబులవైన ధ్వ♦నుల్ మనోజ్ఞ
గీతశబ్దంబులను రఘు♦క్షితిప! మేలు
కొనుము; నక్షత్రచక్ర మే♦డనుకఁ దిరుగు
చుండునో భూమి యెందాఁక♦ నుండఁగలదొ. ౧౦౫ 5492
తే.అంతకాలము నీవు రా♦జ్యాధిపత్య,మొంది యుండుము రాజ్యేచ్ఛ♦నొంద నేను;
నాఁగఁ బరపురజేత భూ♦నాథుఁ డతఁడు,పలికినదివినికొనుదున♦ట్లు లెయటంచు.
క. పరమానసంబుఁ జేకొన, భరతుండును గూరుచుండెఁ;♦ బరపడి శత్రు
త్కరహంత లక్ష్మణానుజుఁ, డరసి త్వరం బిల్వఁబంచి♦ యానతి చేయఁగ. ౧౧౫
తే క్షౌరకులు లాఘవమునసు♦ఖముగఁ గృత్య,మొనరుపంగల్గు వారు త♦ఱిని నెఱింగి
శ్మశ్రువర్ధనులును రఘు♦సత్తములకుఁ,గృత్యములు సల్పిరంతట♦నెలమి మిగుల.
క. తొలుతఁగ భరతుం డవ్వల, బలశాలి సుమిత్ర పెద్ద♦పట్టి పిదప నా
జలజాప్తసుతుఁడు కపిపతి, యలఘుగుణుండౌ విభీష♦ణాసురపతియుఁగ. ౧౨
క. స్నానము చేసిరి; రాముఁడు, జానుగ శోధితజటుండు♦ స్నాతుండు విచి

త్రానూనమాల్యధరుఁడును, నై నెఱిఁ జందనమలంది ♦ యమలతనుండై. ౧౪౹
క. మేలైనవస్త్రములనుం, దాలిచి తేజస్సుచే ని♦తాంత మలరుచున్
గ్రాలెడుసింహాసనమున, బాళిం గూర్చుండె జనులు ♦ ప్రమదము నొందన్.
తే. వీర్యవంతుఁడు నిక్ష్వాకు♦విమలవంశ,వర్ధనుండు శ్రీమంతుండు ♦ భాసురుఁడును
నైన శత్రుఘ్నుఁడునుమహీ♦జానియైన,రామునకులక్ష్మణునకు భ♦రతునకునొగి.
క. సకలాలంకారంబులు, ప్రకటంబగు వైభవమున ♦ భవ్యములుగ సే
వకతతిచేఁ జేయించెను;, సకలనృపస్త్రీలు మంచి♦స్వాంతములు తగన్. ౧౬౹
క. జనకజకుఁ దారె మది కిం,పును గూర్చెడు భూషణములు ♦ పొదిగి రుచిరరీ
తిని గై సేసిరి; నంతటఁ, దనయునిపైఁ బ్రేమ మధిక♦తమమై పొలయన్. ౧౭
తే. అలరుకౌసల్య హృష్టయై ♦ యాత్మజునకు
సఖులుగా నున్న యవ్వన♦చరుల భార్య
లకును నందఱకును సువి♦లాసరీతి
సాధ్వలంకారముల నిచ్చె ♦ సరసమతిని. ౧౮ 5502

తే. అంతశత్రుఘ్నునానతి ♦ నంది యాసు
మంత్రుఁడను సారథియును స♦మస్తములగు
నవయవంబులు చక్కఁగ ♦ నమరియున్న
స్యందనం బాయితము చేసి ♦ యచటఁ జేర్చె. ౧౯ 5503

క. గురుబాహుఁడు ఋతవిక్రమ,విరాజితుఁడు రాముఁ డంత♦విమలం బగుచున్
సరసిజసఖమండలమటు,సురుచిరమగుస్యందనమును ♦ జూచి శుభగతిన్. ౨౦
క. ఆరోహించెను; బ్లవగమ,హీరమణుఁడు హనుమ స్నాన♦కృత్యము మిగులం
గోరికతో నొనరిచి శృం,గారములై *దివిజలోక♦గవసనములు నాన్. ౨౦౹
క. తనరారు నంబరంబుల, మనమలరం గట్టి చెవుల ♦ మంజుళములుగాఁ
గనుపట్టఁ గుండలంబులు, తనువులు వెలయంగఁ ద్రిదశ♦తల్లజురీతిన్. ౨౧ 5506
చ. కననయి తారయోధ్యకును ♦ గ్రన్ననఁ బోయిరి; సూర్యపుత్త్రుచ
క్కనివనితల్ వరాభరణ♦కాంతులతోఁ దగి కుండలంబులున్
గనదురుకాంతిఁ బెంపెసఁగి ♦ కర్ణములం దులకింపఁగా నయో
ధ్యను గనుకౌతుకంబునను ♦ దారొగిఁ బోయిరి; రాజమంత్రులున్. ౨౨
క. మునిపతిఁ బురోహితు వసిష్ఠుని గూడి మహోత్సవమును ♦ శుభగతిఁ జేయం
గను దగు మంగళవస్తువు,లను సనుకట్టఁ దగునని వి♦లాసము పొంగన్. ౨౨౹
తే. ఒకటఁ దలపోసి; రట విజ♦యుఁడు నశోకుఁ
డాసుమంత్రుఁడు తలపోసి ♦ యధిపునకును

* స్నాత్వా దివ్యనిభై ర్వస్త్రైః-అనియూ.

బురికి వృద్ధికరంబుగఁ ♦ బరఁగునట్టి
కృత్యములు సల్పఁగా నవు ♦ డెంచి మునిని. ౨౮ 5509

సీ. కనుఁగొని యిట్లని ♦ రనఘ! మహాత్ముఁడౌ జనపతికిని జయా♦ర్హునకు రాఘ
వున కభిషేకార్థ ♦ మనుపమశుభవస్తువుల సముకట్ట న♦ర్హులరు మీరె;
యని మంత్రు లంద ఱ♦ట్లతనికిఁ జెప్పి రామునిఁ జూచుమనములఁ♦జనిరి మరలఁ
బురము వెల్వడి; యంత ♦ సురపతియానసహస్రాక్షుఁడు హరియు క్త♦మగురథంబు

ఆ. నెక్కి పోవురీతి ♦ నేపాపమెఱుఁగని, యారఘూద్వహుండు ♦ స్యందనోత్త
మమును నెక్కి పత్త♦నమునకుఁ జనియె; రా,మునకు భరతుఁ డెలమి♦మునమునఁ దగ.

క. అరదముఁ బగ్గములం గొని, త్వరగా నడిపించె; రుచిసి♦తచ్ఛత్రముఁ దాఁ
గరమునఁ శత్రుఘ్నుఁడు గొని, శిరముపయిం బట్టె నంతఁ ♦ జెలఁగెడు వేడ్కన్.

తే. మ్రోల నిలుచుండి లక్ష్మణుఁ ♦ డోలి రామ
చంద్రుశిరమున వ్యజనంబుఁ ♦ జక్క విసరు
చును గ్రహించెను, సితరుచి♦శుభ్రమగుచుఁ
దనరు వాలవ్యజనమును ♦ ఘనత మీఱ. ౨౯ 5512

క. దనుజేశుండు విభీషణుఁ, డనుపమమగు మఱొకదాని ♦ నాచామరముం
గొనియెన్; వ్యోమతలంబున, మునులు మరుద్గణము లమర♦ముఖ్యులు ప్రీతిన్.

క. రామునివరకృత్యంబుల, వేమాఱు దలంచు చుండ ♦ విపులమృదురవం
బామోదప్రదమై తగి, భూమిన్ వ్యాపించెఁ; బ్లవగ♦ముఖ్యం దగుచున్. ౩౦

క. గురుతేజుఁడునగు రవిజుఁడు, ధరణీధరతుల్యమైన ♦ తనువునఁ దగుకుం
జరమును *శత్రుంజయమును, గర నునురాగమున నెక్కి♦కడువడిఁ జనియెన్.

క. వనచరులు నరాకృతులం, గొని సర్వాభరణములను ♦ గోరికమెఱయం
గను దాల్చి నవసహస్రము, లనుపమములునైన కరుల ♦ నవు డెక్కి తమిన్.

క. చని; రంతఁ బురుమతల్లజుఁ, డనఘుఁడునగు రామచంద్రుఁ ♦ డతులమహాశం
ఖనినదములు జనులు ముదం,బునఁ జేయుమహానినాద♦ములు చెలఁగంగన్.

క. భేరీనాదంబులు గడు, బోరుకొనన్ సౌధరాజ♦పూగముచేఁ జె
న్నారు నయోధ్యకుఁ బోయెను;, శ్రీరామునిఁ బట్టభద్రుఁ♦ జేయుముదమునన్.

చ. మును పురి కేగి వస్తువులు ♦ మున్నగువానిని గూర్చి రామచం
ద్రుని కెదురేగు దెంచిన గు♦రుప్రముఖుల్ సచివుల్ రథంబునం
దనపరివారముం గలిసి ♦ తద్దయు రాజిలు సుందరాంగ మొ
ప్పును జనుదెంచురాఘవుని ♦ భాసురవక్త్రుని సత్కృపాకరున్. ౩౩ 5519

క. అతిరథవర్యునిఁ గాంచిరి;, మతిమంతులు వారలంత ♦ మైకొను ప్రీతిన్
క్షితినాథున్ జయజయశ,బ్దతతుల నలరింప బదులు ♦ పల్కి యతండున్. ౩౪

---

* తత శ్శత్రుంజయం నామ కుంజరం-అనిమూ.

ఆ. తమ్ము గారవింపఁ ♦ దద్భ్రాతృయుక్తుని, వెంటఁ జనిరి; వృద్ధ♦విప్రతతులు
సచివవరులు ప్రకృతి ♦ సమితియుఁదనుఁగొల్వఁ, దారకాన్వితామృ♦తకరుఁబోలి.

క. వెలుఁగొందె రాముఁ; డంతట, సులలితతూర్యములఁ బూని ♦ సొంపుగ నాదం
బులఁ జేయువారు తాళం,బులఁ గొట్టెడువారు భద్ర♦ములఁ దగుపాటల్.

సీ. పలుకువారును మఱి ♦ సులలితస్వస్తికవాద్యముల్ పూనిన♦వారు ముందు
చనఁగఁ దానుంబోయెఁ; ♦ గనకాక్షతలుదాల్చి పురుషులుగోవులు ♦ నిరుపమాన
సౌందర్యగర్వైక♦సాంద్రలౌ కన్యలు మోదకహస్తులౌ ♦ మేదినీసు
రులును రామునిముందుఁ♦జెలఁగుచుఁ బోయిరి; సుగ్రీవునకుఁగల ♦ శుభతరమగు

తే సఖ్యమును వాయుపుత్రుని ♦ సత్ప్రభావ,మును గపీంద్రులు సంగర♦మునునొనర్చి
నట్టికృత్యంబు దనుజబ♦లాతిశయము, నవ్విభీషణుసంబంధ ♦ మారఘుపతి.

క. తనమంత్రులకుం జెప్పెను, విని యావృత్తాంత మెల్ల ♦ విస్మయమును నె
మ్మనముల నయోధ్యలోఁ గల, జనులెల్లరు గాంచి; రంత ♦ క్ష్మాపతిమణియున్.

తే. తనదువృత్తాంతమును జెప్పు♦చును మనమునఁ
*దుష్టియుం బుష్టియుంగల ♦ శిష్టజనులు
నిండియున్నయయోధ్యను ♦ నెమ్మిఁ జొచ్చె;
నంతఁ బురజను లాత్మగే♦హములయందు. ౪౧ 5525

తే. పొడవుగా నెత్తి నిల్పిరి ♦ కడఁగి ధ్వజము
లిట్టు లిక్ష్వాకువంశమ♦హీశు లెల్ల
వాస మొనరింప రమ్యమై ♦ వఱలు తండ్రి
గృహముచెంతకుఁ జేరె నా♦నృపతిమణియు. ౪౨ 5526

క. తరువాతన్ రఘునందనుఁ, డురుమతి శ్రీరామచంద్రుఁ ♦ డొప్పుమెఱసి సుం
దరమగుపితృసౌధము సత్వరముగ దరియంగఁ జొచ్చి ♦ తద్దయు భక్తిన్. ౪౩

సీ. తనతల్లికిని సుమి♦త్రకును గైకేయికి వందనములు సల్పి ♦ భరతుధార్మి
కోత్తముఁగని మహో♦త్థోపబృంహితములౌ పలుకుల మృదువుగఁ ♦ బలికె నిట్లు;
ముత్తెముల్ వైడూర్య♦ములు చెక్కి రాజిల్లి యుద్యానవనమున♦నొప్పియున్న
సౌధరత్నముఁ గపి♦క్ష్మాపతికిం జూపు మందు వసింపనౌ ♦ నతఁడు; నాఁగ

ఆ. సత్యవిక్రముండు ♦ సరసచిత్తుఁడు భర,తుండు దానిని విని ♦ తోరపుఁదమి
వనచరేశుహస్త♦మును బట్టుకొని యట్టి, సౌధమునకుఁ జేర్చె ♦ సంభ్రమమున.

క. పరిచరు లాశత్రుఘ్నుని, కరసంజ్ఞం దైలదీప♦గణముల శయనా
స్తరణంబులఁ గైకొని సత్వరముగ నటఁ జేరి; రిట్లు ♦ వనచరపతియున్. ౪౪

తే. సౌధమునఁ జొచ్చినంతఁ దే♦జమున మించు
రాముప్రియసోదరుండు భ♦రతుఁడు సూర్య

* హృష్టపుష్టజనాకీర్ణామ్-అనిమూ.

తనయునిం గాంచి యిట్లని♦యెను నృపాల
రాము నభిషేకమునకుఁ దత్♦పరపడి నీవు. ౪౮ 5530

క. పనుపుము దూతల; ననఁగా, విని సుగ్రీవుండు రత్న♦వితతిఖచితముల్
కనకఘటంబులు నాలుఁగు, వనచరులకు నల్వురకును ♦ వరుస నొసఁగుచున్.

తే. పలికె వానరవరులార! ♦ యెలమి రేపు, తెల్లవాఱక మును పె మీ♦రెల్ల నాల్గు
సంద్రముల నీరు పావన♦శైవలినుల,జలములనుసించుకొనివచ్చి♦సంభ్రమమున.

తే. ఎదురుచూచుచునుండుఁడీ♦యిచటనను చు, నాజ్ఞనిడవారణోపము♦లై మహాత్ము
లైన వనచరవర్యులు ♦ వైనతేయు,కరణి జవమొప్పువారలు ♦ గాన వేగ. ౫౧

క. చని రంబరమార్గంబున;, హనుమంతుఁడు జాంబవంతుఁ ♦ డాఋషభాఖ్యుం
డును వేగదర్శియను నీ, వనచరు లంభఃప్రపూర్ణ♦భర్మఘటములన్. ౫౨

ఆ. తెచ్చి రంత వారు ♦ దివ్యనదీపంచ,శతజలములఁ బట్టి ♦ సంతసమున
సరుగు దెంచి; రంత ♦ నలఘుబలోపేతుఁ,డౌసుషేణుఁ డెంతో♦యాదరమున.

క. తూరుపుసంద్రమునుండి మ,హారత్నసువర్ణఘటము ♦ నంభఃపూర్ణం
బౌ రామునకయి తెచ్చెను;, సారబలుండైన యాఋ♦షభ వనచరుఁడున్. ౫౩

ఆ. దక్షిణాబ్ధినుండి ♦ తపనీయకలశంబు,నిండ జలము నించి ♦ దండి రక్త
చందనవిటపాభి♦సంయుతముగఁ జేసి, సత్వరముగఁ దెచ్చె ♦ సంతసమున. ౫౪

క. గవయుఁడు మారుతవిక్రముఁ, డవుటం బడమటఁ జెలంగు ♦ నంబుధిభవశీ
తవిమలజలముల మణికుంభవరమునన్ నించి తెచ్చెఁ ♦ బటువేగమునన్. ౫౫

క. గరుడానిలవిక్రముఁడును, వరధర్మమనస్కుఁ డఖిల♦వరగుణఖనియుం
బరహంతయునగు నళుఁ డు,త్తరజలధిజలంబుఁ దెచ్చెఁ ♦ దాఁగలశమునన్.

క. వనచరు లిటు తెచ్చిన పా,వనజలముల నిఖిలమంత్రి♦వరులు సుమిత్రా
తనయుండగు శత్రుఘ్నుఁడు, కని రాముని బట్టభద్ర♦కలితునిఁ జేయన్. ౫౭

క. తరుణం బిదియని తలఁచుచుఁ, బురోహితుం డసమశక్తి♦పూజ్యుఁడు నగుచుం
బరఁగు వసిష్ఠునకును బంధురాజికినిఁ దెల్పి; రంతఁ ♦ దొరపువేడ్కన్. ౫౮

శ్రీరామచంద్రపట్టాభిషేకమహోత్సవము.

చ. మునిపతియై మహాత్ముఁడయి ♦ భూసురసంయుతుఁడై చెలంగునా
యనఘుఁ డరుంధతీపతియు ♦ హర్షమునన్ జనకాత్మజాతతో
ఘను రఘురామచంద్రు మణి♦కల్పితపీఠమునందుఁ గూరుచుం
డు నటు లొనర్చె విప్రులు క♦డుం గడు దీవన లిచ్చుచుండఁగన్. ౫౯

ఆ. అంతటన్ వసిష్ఠుఁ ♦ డావామదేవ,కా,శ్యప, సుయజ్ఞ, గౌత♦మాఖ్యు, లెలమి
గ్రాలువిజయమునియుఁ,♦గాత్యాయనుండు,జా,బాలియునను మాను♦లోలిఁగూడి.

క. మును పష్టవసువు లమరే,శున కభిషేకంబు చేయు♦చొప్పున విమలం
బును జారుపరిమళాన్విత,మునగు పయస్సునను బురుష♦ముఖ్యు రఘుపతిన్.

క. అగుడుగ నభిషేకించిరి;, తరువాతన్ బుత్విజులును ♦ ధాత్రీసురు లా
దరమునఁ గన్యలు మంత్రులు, పురజనులును యోధవరులు ♦ పొంగెడువేడ్కన్.

సీ. అభిషేక మొనరించి ♦ రంత వసిష్ఠాదు లాకృతిమ్మఁ గోర ♦ నరుగుదెంచి
నట్టి నలువురగు లో ♦ కాధిపు లన్యదేవత లోకటిగఁ గూడి ♦ వైభవమున
నంబరంబున నిల్చి ♦ యతినిర్మలములగు సర్వౌషధీరస ♦ సారములను
నభిషేక మొనరించి; ♦ [రాదికాలంబున బ్రహ్మనిర్మితమయి ♦ పరఁగు నేదొ

ఆ. మనువు దేనిచేత ♦ ముని నభిషిక్తుఁడయ్యెనొ తదీయవంశ ♦ మునను గలుగు
క్షితిపు లెల్ల దేని ♦ చే నభిషిక్తులై, యుండిరో మహార్హ ♦ ముజ్జ్వలంబు. ౬౩

క. వితతమణిమనోజ్ఞంబును, నతిశయశుభదంబునైన ♦ యట్టి కిరీటం
బు తగన్ బంగరుతో నున్నతము నమూల్యంబు నగుచు ♦ నైజస్ఫూర్తిన్.

క. తనరుచు నానావిధవస్తునికరములు వెలసి మిగుల ♦ సుందరరత్నా
ళిని జిత్రితమై తగు సభ, ననూనమణిపీఠవర్య ♦ మం దుంచి తగన్. ౫౫౪౮

తే. క్రమము తప్పక పూజించి ♦ యమలచిత్తుఁ, డగు వసిష్ఠుండు బుత్విజు ♦ లఖిలమునులు
నక్కిరీటంబుతో రాము ♦ నాదరమున, నప్పు డభిషేక మొనరించి] ♦ రట్టితఱిని.

క. మంగళసితాతపత్రంబుం గరమునఁ గొనుచు రామ ♦ మూర్తికిఁ బట్టెం
బొంగుచు శత్రుఘ్నుఁడు కపి,పుంగవుఁడగు సరసిజాప్త ♦ పుత్రుం డంతన్.

క. తెల్లని వింజామరచే, మెల్లఁగ వీచెను ముదంబు ♦ మించ దనుజరా
డ్వల్లభుఁడైన విభీషణుఁ, డల్లన శశిసన్నిభముగ ♦ నలరెడుదానిన్. ౬౮

తే. [1] వేఱు వింజామరను బూని ♦ విసరె; నింద్రు
పనుపునన్ వాయుదేవుండు ♦ తనరుచులను
వెలసి శతపుష్కరంబగు ♦ విమలకనక
హారమును రామచంద్రున ♦ కప్పు డొసఁగె. ౬౯ 5552

చ. అనిలుఁడు తన్ను నిర్జరగ ♦ ణాధిపుఁ డింకను హెచ్చరింప ర
త్ననికరసంయుతం బగుచు ♦ నాయకరత్నవిభూషితంబునై
తనరుచు ముత్తెముల్ వెలయఁ ♦ దద్దయు నొప్పెడు హార మిచ్చె; న
మ్మనుజవిభుండు తత్కృతిని ♦ మండితుఁడై యలగారు చుండఁగన్. ౬౬

తే. సురలు గంధర్వులెంతయు ♦ శుభము గలుగఁ, బాడి రర్హుండు శ్రీరామ ♦ భద్రుఁడనుచు
నప్సరసలాడి; రత్తఱి ♦ నవనియందు, సస్యములు పండెఁ దరువులు ♦ సత్ఫలముల.

క. అలరారెం బుష్పంబులు, సులలితవాసనల మించె ♦ క్షోణీపతి శ్రీ
లలితుఁడు [2] రాముం డత్తఱి, నిలాసురేశులకు లక్ష ♦ నిచ్చెఁ దురగముల్.

---

1 మాలాం జ్వలంతీం వపుషా కాంచనీం శతపుష్కరామ్, రాఘవాయ దదౌ వాయు ర్వాసవేన ప్రచోదితః-అనిమూ. 2 సహస్రశత మశ్వానాం ధేనూనాంచ గవాం తథా-అనిమూ. ఇట లక్షగుఱ్ఱములను భూసురుల కిచ్చెననుచో నొకనాణెములని కొంద ఱర్థము చెప్పుదురు. అది యుక్తి యుక్తమే కావచ్చును.

తే. అపుడె ప్రసవించియున్నట్టి ♦ యాల లక్ష
వృషభములు నూఱు భూసుర♦వితతి కొసఁగె
మరల ముప్పదికోట్ల హే♦మమయనిష్క
ముల నమూల్యాంబరముల సొ♦మ్ముల నొసంగె. ౨౦॥ 5556

చ. సరసిజమిత్రరశ్ముల నె♦సంగుచు రత్నవినిర్మితంబునై
నిరుపమమై మనోజ్ఞమయి ♦ నిర్మలమై తగుభర్మహార మా
హరిపతి కిచ్చె భాస్కరకు♦లాభరణంబగు రామమూర్తి; యా
దరమున వాలిపుత్త్రునకు ♦ ధైర్యసమగ్రున కెంతొ వేడుకన్. ౨౧॥ 5557

తే. వజ్రవైడూర్యమణిగణ♦భాసురంబు,లైన కేయూరముల నిచ్చె;♦నవనిజాత [చు.
కపుడు రాముండుహృష్టుఁడై ♦యమలరత్న,ఖచితమయిచంద్రకిరణసం♦కాశమగు

*క. ఉత్తమతమమయి కాంతుల, నత్తఱి సభనెల్లఁ గ్రమ్ము ♦ నట్టి యనుపమా
ముత్తెపుహారము నిచ్చెను,రుత్తమయున కిచ్చునను ని♦రూఢమునీమన్. ౨౩॥ 5559

చ. జనకజ భర్తయాజ్ఞ కయి ♦ స్వాంతమునం దపేర్ఁ బూని యంత నా
తనిసమనుజ్ఞనొంది ప్రమ♦దంబున దివ్యములౌచు నెమ్మనం
బునకు ముదంబు నెంతయును ♦ బొందుగఁ గూర్చెడు రెండువస్త్రముల్
ఘనమణినిర్మితాభరణ♦కాండముఁ బావని కిచ్చె వేడుకన్. ౨౪॥ 5560

చ. తనకుఁ బ్రియుండు నిర్భరము♦దంబున నిచ్చినహార మట్టె యా
జనకజ కంఠమందు రుచి♦జాలము మించఁగ నుండఁ దీసి య
వ్వనచరవారముం గనుచు ♦ భర్తృనభీష్ట మెఱుంగఁ గోర యా
తనిఁ బలుమాఱు చూచె; రఘు♦తల్లజుఁ డింగితవేత్త గావునన్. ౨౫॥ 5561

క. ధరణిసుతామానసభావముఁ, బరిపరిఁ బరికించి యిట్లు ♦ పలికెన్ సుదతీ!
నిరుపమబలవిక్రమములు, స్థిరమతిముఖశుభగుణములు ♦ చెందు నెవనికో.

తే ఎవఁడు నీకాత్మసంతృప్తి ♦ నిచ్చినాఁడొ, యట్టివానికి నీహార ♦ మాదరమున
నొసఁగుమా;యనిపల్కె నా♦యుత్పలాక్షి,హారము హనుమానుని కిచ్చె నా♦యనిలజునకు.

క. సితజలదయుక్తమౌ పర్వత మట్టులు చంద్రకిరణ♦వారమువలెనే
సితరుచులమిగులు హారము, మతిమంతుఁడుహనుమ తాల్చి♦మఱియువెలింగెన్.

సీ. అంతఁ బరంతపుఁ♦డగు రామచంద్రుండు మైందు, ద్వివిద, నీల ♦ బృందనాయ
కులకు వారలు మదిఁ ♦ గోరినయట్టులు గుణవిశేషములను ♦ గూడియున్న
వస్తువుల నొసంగె; ♦ వనచరవృద్ధులు మఱియు వానరపతుల్ ♦ మహితరీతిఁ
దగినట్లు భూషణ♦తతుల వస్త్రంబుల నలరింపఁబడి; రంత ♦ నశ్రమమున

ఆ. నెట్టికార్యమైన ♦ నేపున నొనరించు, రాముఁ డసురసంఘ♦రాజునకును

* సీతాపైః ప్రదదౌ హారం-అనిమా హనుమతే దాతవ్య మిత్యాశయేన దత్త-అనివ్యాఖ్య.

వనచరేంద్రునకును ♦ హనుమకు జాంబవంతునకు నితరులైన ♦ వనచరులకు.

క. పరువులకుం దగినట్టులు, వరరత్నము లాదియైన ♦ వస్తువితతు లే
నరునకు గోరిన నటు లాదరమున నొసంగంగ వారు ♦ తమిచెలంగంగన్. ౮౨

క. తమతమనెలవులకుం జని; రమలాత్ములు వనచరేంద్రు ♦ లందఱు మహనీ
యమతియగు రామునభిషేకమహమ్మును జూచి మ్రొక్కి ♦ కడువినయమునన్.

క. అనుమతులై కిష్కింధకుఁ, జని; రాకపితల్లజుండగు ♦ సప్తాశ్వసుతుం
డును రామునియభిషేకంబును గని బహుముతుల నొంది ♦ పోయెం బురికిన్.

సీ. [సర్వకామంబు లొ ♦ సంగి శ్రీరాముండు పూజింప] *రాక్షస ♦ పుంగవుండగు
నావిభీషణుఁడు త ♦ దాజ్ఞను గైకొని కులధనంబును దాను ♦ గొనుచు లంక
కరిగె; రాముండిట్టు ♦ లఖిలవైరులఁ జంపి గురుయశంబును బొంది ♦ పరముఁడగుచు
దుష్టుల శిక్షించి ♦ శిష్టుల నలరించి రాజ్యంబు నెల్లను ♦ బ్రమదమలరఁ

తే. జక్కఁ బాలించె; ధర్మవ ♦ త్సలుఁడు రాముఁ, డఖిలధర్మవిదుం డయి ♦ యనుజుఁడైన
యానుమిత్రాత్మజునిగాంచి ♦ యనియె; నీవు, ధర్మవిదుఁడవుసున్నాది ♦ ధరణిపతులు.

క. మునుపటివారలు దోర్బలమున నేలుచునుండినట్టి ♦ భూమిని దీనిన్
ననుఁ గూడి యేలు మీవును, మనజనకపితామహాది ♦ మాన్యులు పూర్వుల్.

క. ధరణీశులు ధరియించిన, ధరణీభారంబు దీనిఁ ♦ దమి నీవును సు
స్థిరయౌవరాజ్యమును గొని, పరిపాలింపంగఁ దగును ♦ భవ్యసునీమన్. ౮౩

క. నేనట్లొ నీవు నట్లే, పూనం దగు ననియె; భూప ♦ పుంగవుఁ డిటు త
న్నానిన ముదమున నీవిఁకఁ, బూనఁ దగున్ యౌవరాజ్య ♦ మునని మృదూక్తిన్.

---

* లబ్ధ్వా కులధనం రాజా లంకాం ప్రాయాద్విభీషణః-అనియూ. ఇచట కులధనమనుపదమునకు శ్రీరంగవిమానమని గోవిందరాజులు సంప్రదాయార్థమును జెప్పిరి. కులధనమనఁగా లంకారాజ్యమే యర్థమనియు, నుత్తరకాండమున రామావతారసమాప్తికాలమున రామమూర్తి విభీషణునకు శ్రీరంగవిమాన మిచ్చినట్లు చెప్పఁబడియున్నదనియుఁ బద్మపురాణమున నిట్లే చెప్పఁబడియున్నదనియు మహేశ్వరతీర్థులు వ్రాసిరి. ఈభేదమును సరిచేయుట శక్యముగు పనికాదు. బుద్ధిమంతులాలోచించుకొని యెవరికి సరిపడినది వారు గ్రహించుటయే యుక్తము. గోవిందరాజులే తనవ్యాఖ్యలో "విభీషణ కులక్రమాగతం లంకారాజ్య మితి కేచిత్" అని వ్రాసియున్నారు. ఇందుఁ గొన్నిప్రతుల ప్రక్షిప్తశ్లోకము లున్నవనియుఁ గాఁబట్టి యవి తొలఁగించి పద్మపురాణమునను యథార్థాంతరవ్యవస్థయని యర్థముచెప్పిన గోవిందరాజులమతము నిలుచునని మతికొందఱు. సత్యమునకు తీర్థులవారియర్థమే సరియైనదని తోఁపకపోదు. ఈచిక్కులు నాకేల యని యాపదమే పద్యమునునుంచితి. బుద్ధిమంతులు ఎవరికెట్లు సరిగానున్న నాయర్థమును గ్రహింపవచ్చును. ఈరెండింటివలనను శ్రీరామునిరామత్వమునకు విభీషణునిభక్తత్వమునకు హానిలేదు. కుమ్ము సుద్దులతో లాభములేదని గ్రహింతురుగాక.

[1] తే. ఆనతిచ్చిననుఁ బ్రియ ♦ మూర నెంత,యనునయించిన లక్ష్మణుం♦డట్లు యనక
యుండెనంతమహాత్ముఁడా♦యుర్విభుఁడు,భరతు నభిషిక్తుఁ జేసెనా♦పదమునందు.
ఆ. అంతఁ బౌండరీక♦మశ్వమేధము వాజ,పేయ మితరములగు ♦ పృథుమఖములు
ధరణినాథమౌళి ♦ తాఁ బలుమాఱులు, చేసె మానులలర♦భాసురముగ. ౯౦
క. ధరణీశుఁడు పదివేలగు, శరత్తు లారాజ్యమేలి ♦ చక్కనియశో
త్కరముల గురుదక్షిణలను, బరమములగు నశ్వమేధ♦భవ్యక్రతువుల్. [భుఁడు
తే. [2]శతమునొనరించెనిట్టులా♦జానుబాహు,వులును బలుమూఁపులునుగల♦భూమివి
లక్ష్మణానుచరుండయి ♦ లలితరీతి, విక్రమంబునఁ బాలించెఁ ♦ బృథ్వి నెల్ల. ౯౧
సీ. ధర్మాత్ముఁడగు రఘు♦తల్లజుఁ డత్యుత్తముఁడగు రాజ్యముఁబొంది ♦ సమతమిత్ర
బాంధవులను జ్ఞాతి♦పటలంబునుం గూడి బహువిధాధ్వరముల ♦ గరుసఁ జేసె;
రాముండు చక్కఁగా♦రాజ్యంబుఁ బాలింపవైధవ్యదుఃఖము♦భామినులకుఁ [త;
గలుగదయ్యెను,వ్యాళ♦ములభయంబును,రోగభయమునుబొందరా♦ప్రజలొకిం
తే. యపుడులోకంబునఁ దొంగ♦లనఁగఁగఁబుగ,రైరదెట్టి యనర్థమే♦యైననెవనిఁ
దాఁకకుండెను,సుంతయుఁ♦దారువృద్ధు,లుండి యర్భకులుమృతినొ♦నొందఁగనరు.
చ. [3]కనుకనె ప్రేతకార్యములఁ ♦ గానరు చేయఁగ; సర్వముఁ ముదం
బును గనుచుండు, మానవులు ♦ భూస్థలి ధర్మరతిఁ జెలంగి యొ
క్కనిపయి వైరముం గనఁగఁ ♦ గారణ మొక్కనికుండ దాము మో
మును గని దాన వాఁడు రఘు♦భూషణుమోముని మాని దాని నె
మ్మనములఁ బ్రీతిఁ గాంతురు స♦మస్తవిధంబులఁ దృప్తులై యిలన్. ౯౨ 5578
చ. జనపతి రాజ్య మేలుతఱి ♦ సర్వజనుల్ పదినూర్గవర్షముల్
మనుగడఁ గాంచి రోగ మను♦మాటయె లేక [4]సహస్రపుత్త్రులన్
గని గతశోకులై సుఖముఁ ♦ గాంచిరి; రాముఁడు రాజ్యమేలఁగా
జనులు నిరంతరంబు తమ♦స్వాంతములం గడుఁ బ్రీతిమీఱఁగన్. ౯౩
క. రాముఁడు రాముఁడు శ్రీరఘు,రాముండని రామచంద్ర♦రమ్యకథలనే
వేమాఱు చెప్పుచుండం,గా మహి శ్రీరామమయము♦గాఁ దగియుండెన్. ౯౪
చ. తరువులు స్కంధముల్ విపుల♦తన్ దగ నెప్పుడు పూయుచున్ ఫలో
త్కరముల నొప్పుచుండె; జల♦దంబులు కాలము తప్పకుండఁగా
ధరణిని వృష్టిదానమునఁ ♦ దద్దయుఁ దన్పుచునుండె; వాయువుల్

1 సర్వాత్మనా పర్యనునీయమానో యదా న సౌమిత్రి రుపైతి యోగమ్-అనియూ. ఇట లక్ష్మణుఁడు రామువాక్యము నంగీకరింపకుండుట మూర్ఖత్వమునఁ గాదనియు, అన్నను సేవించుట తప్పఁ దక్కిన యధికారములు తనకుసలదనియు నిరంతర కాంతసేవయే యతనిభావమనియు గ్రహింపఁదగు. 2 ఆజానులంబబాహు స్స మహాస్కంధః ప్రతాపవాన్-అనియూ 3 రామ మేవానుపశ్యంతో నాభ్యహింసన్ పరస్పరమ్-అనియూ అన్యోన్యనిమిత్తకవైరే సత్యపి రామముఖం మ్లానం భవిష్యతీతిమత్వా పరస్పరం నాభ్యహింసన్-అని వ్యాఖ్య. 4 ఇచట సహస్రశబ్దము బహుత్వపర మని గ్రహించుట యుక్తము.

నిరతసుఖాస్పదంబుగను ♦ నిచ్చలు వీనుచునుండెఁ; బ్రాహ్మణుల్. ౯౮॥ 5581
చ. ధరణిప, వైశ్య, శూద్రులు, స్వ♦ధర్మము దప్పక లోభయుక్తి నే
వగునను బొందకే ముదిని ♦ వారనిత్య ప్తిని గాంచు చుండిఁ; రా
దరమున రాముఁ డేలుతటి ♦ ధర్మరతుల్ వరధర్మనిష్ఠులుఁ
నిరతము సత్యవాదులు న♦నిందితమంగళలక్షణాఢ్యులుఁ
బరహితులుఁ సుశాంతు లతి♦భవ్యమనీషులునై నరుల్ కడుఁ. ౯౯॥ 5582
తే. వెలసి యుండిరి; సోదరు♦లెలమిఁగొలువఁ,బదునొకండుసహస్రసం♦వత్సరములు
శ్రీయుతుండయి రాముండు♦చేసె ధరణీ,పాలనంబును ధర్మత♦త్పరమతియయి.
సీ. ఆదికావ్యంబు ధ♦న్యము యశస్కరమును రాజులకుఁ జయ♦ప్రదమునాయు
రారోగ్యదంబు వే♦దార్థసంయుతమును నగు దీని రామాయ♦ణాఖ్యకృతిని
వాల్మీకి రచియించె ♦ భవ్యంబుగా మును; దీనినిఁ జదువునో ♦ వీనులలర
నెవ్వండు వినునో యా♦హితమతిపాపాళిము క్తుఁ డౌ శ్రీరాము♦మూర్తిదయిన
తే. యతులపట్టాభిషేకంబు ♦ నాదరమున,విన్నయెడఁ బుత్రకాముఁడు♦కెన్నరాని
సత్సుతుల్ గల్గుదురు,విత్త♦సంచయమును,గోరువారికి ద్రవ్యంబు♦గూడునిజము.
క. ధరణివిభుండును వినునే, నరివీరుల నోడిచి భూమి ♦ నంతయుఁ బొందుఁ;
దరుణులు విందురయే రఘు,వరుఁ గౌసల్యయును, గైక ♦ భరతాహ్వయునిఁ.
ఆ. లక్ష్మణుని సుమిత్ర ♦ లలిమీఱఁ గన్నట్టు, లాయువెక్కుడు గల♦యట్టి సుతులఁ
బడయుదురు ప్రమోద♦పరమసుఖంబులఁ,గనుచునుంద్రుమిగులఁ♦గాంతివెలయ
క. శ్రమముం బొందకయే కా,ర్యములఁ సాధించురాము♦రమ్యవిజయ మె
ల్ల మహిం బ్రతిపాదించెను, సుమహితరామాయణంబు ♦ శుభమతివినినఁ.
క. అమితాయు వొందు; వాల్మీ,కిమహర్షి కృతంబు మాని♦కీర్త్యము వేదా
ర్థముఁ దెలిపెడు నీ తొలికా,వ్యము నెవ్వఁడు శ్రద్ధ గలిగి♦యాంద్యతిమీఱఁ.
క. జితకామక్రోధుండయి, యతిశయమోదమున వినిన ♦ యాతం డాప
ద్వితతిని దాఁటును జక్కఁగ,క్షితి నెవఁడు విదేశమందుఁ ♦ జేరియె యున్నఁ.
తే. మరల బంధువులనుగూడు ♦ మహిని నిందె
రాఘవానుగ్రహమ్మున ♦ రమ్యవాంఛ
లన్నియును బొందు; దీని రా♦మాయణమును
జక్కఁగా విన్న సురలుహ♦ర్షముఁ గనుదురు. ౧౦౮॥ 5590
సీ. ఇంతమాత్రమె కాక♦గృహమునవసియించికార్యంబులకును♦విఘ్నములఁగూర్చు
దేవతాగణములు ♦ తీవ్రభూతంబులుశాంతంబులగు; రాము♦చంద్రుగాథ
విన్నమాత్రమ్మునఁ ♦ బృథ్వీశుఁ డెల్లభూమండలంబు జయించు, ♦ మఱి విదేశ
గతుఁడు క్షేమంబుగఁ ♦ గ్రమ్మఱ స్వస్థానమును జేరు; నార్తవ♦మును గనుయువ
తే. తులొగివిన్నసద్గుణులఁబు♦త్రులనుగనుదు; ,రతిపురాతనమీయితి♦హాసమాటఁ[వు.
దీనిఁబూజింపఁజదువంగ♦మానవులకుఁ, బాపసంఘంబునశియించు♦భద్రమొద

క. ఆయువు చాలఁ దగుఁ గా, రామాయణమును క్షత్రియు లొగి♦నాదలలుధరన్
రాయఁగ మ్రొక్కి వినందగుఁ, జూ! యపనీసుకునివలన ♦ శుంభద్భక్తిన్. ౧౧౧½

క. తనయప్రాప్తియు భాగ్యం, బును దప్పక కల్గు శంక ♦ పూనవలదు; దీ
నిని బూర్ణముగా నిత్యం, బును వినఁ జదువ రాఘు♦వుఁడు వానిపయిన్.

క. అనిశము ప్రీతుండయి యుం, డును; రాముఁడె యాది దేవుఁ♦డు సనాతనుఁడున్
ఘనభుజుఁడు ప్రభుఁడు నారా, యణుఁడున్ హరియైన విష్ణు♦నగు నట్లగుటన్.

క. కరుణించిన నఖిలార్థము, లరుదుగ నిచ్చును; మహార్థ♦మగు కావ్యము శ్రీ
వరుచరితము మంగళదముఁ; బరమంబగు భక్తి వినెడు♦వాఁడు ధరిత్రిన్. ౧౧౪

చ. తనదుకుటుంబవృద్ధి ధన♦ధాన్యవివృద్ధిని గాంచు మోదమున్
మనమున కిచ్చు స్త్రీల నస♦మానవిలాసినులన్ వివాహమా
ననుపమమౌ సుఖంబుగను ♦ నాత్మను గోరిన కోర్కులొందు మే
దినిఁగల సర్వకామములఁ ♦ దృప్తిగఁ బొందును రామునత్కృపన్. ౧౧౪½

తే. ఆయురారోగ్యయశముల ♦ నందఁ జేయు
మంచిసోదరలాభంబు ♦ మించఁ గూర్చు
బుద్ధి సుఖముల నభివృద్ధిఁ ♦ బొందఁ జేయుఁ
దేజమును గల్గఁ జేయు నీ ♦ దివ్యగాథ!. ౧౧౫ 5597

క. కనుకని యభ్యుదయంబును, గనఁగోరెడు సాధుజనులు ♦ కడు నియమముతో
డను దీనిన్ వినవలయును;, వినుఁడీ. నరులార! పూర్వ♦వృత్తం బిదియౌ.

తే. భద్ర మిడుఁ గాక మీకెప్డు ♦ భక్తితోడ
నమ్మకముగల్గి పారాయ♦ణమును జేయుఁ
డీశుఁడగు విష్ణుమహిమంబు ♦ వృద్ధిఁగాంచుఁ
గాక జగమున ననదృశ♦ఖ్యాతి మించి. ౧౧౬ 5599

క. దీనిన్ భక్తిని విన్నను, దీనిమహార్థమును నన్మ♦తిని గైకొనినన్
మానసములఁ బ్రమదంబును, బూనుదురు సుపర్వ లనయ♦మునునరులయెడన్.

క. రామాయణమును వినినన్, నేమంబునఁ బితరులెల్ల ♦ నెమ్మిం గనువా;
రామహితభక్తి నీశ్రీ, రాముని గాథను మహర్షి ♦ రమ్యకృతిఁ దమిన్. ౧౧౭½

తే. ఎవరు వ్రాయుదురో వార ♦ లెల్లఁ గామ
ములను బొందుచుఁ బరలోక♦మునకు నరిగి
స్వర్గమున సర్వకాలంబు ♦ వాస మొప్పఁ
జేయుదురు నిశ్చయం బిది ♦ శ్రీహరికృప. ౧౧౮½ 5602

నూటముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

క. మానీతమర్త్యరూపా, మానితకరుణాభిపూర్ణ♦మంజులాలాపా
మానియతనుకృతసురపా, మానీతిప్రహితవినుత♦మానిమహీపా.

చ. సరసిజనూతి దేవపతి♦సన్మునిసంతతిసాధుసన్నుతి
స్ఫురదభిరామ! వేదతతి♦పూజితమోక్షదదివ్యనామ! సుం
దరరుచిధామ! దీనజన♦తాపరిపాలనకామ! సత్కృపా
కరగుణధామ! యోగిజన♦కమ్రహృదంబుజధామ! నిత్యమా!.

మాలిని. నిరుపమగుణహారా ♦ నిర్జితానేకశూరా
శరధికృతనివాసా ♦ సంతతానందహాసా
దురితతిమిరమిత్రా ♦ ధూతదైతేయగోత్రా
సురుచిరకమలాక్షా ♦ సూరిరక్షైకదీక్షా.

సీ. ఇది మహీసురకుల♦విదితకాశ్యపమానిగోత్రజాపస్తంబ♦సూత్ర, శ్రీత్రి
పురసుందరీవర♦కరుణాత్తసంస్కృతాంధ్రకవిత్వవైభవ, ♦ ప్రథితకీర్తి
జనమంచివంశాబ్ధి♦చంద్రసుబ్రహ్మణ్యవిబుధవర్యసుపుత్ర, ♦ వినుతిపాత్ర
పండితగురుభక్త♦తాండవకృష్ణాపరాభిధేయార్యజ♦నాళిభజన

తే. నిరతశేషాద్రిశర్మప్ర♦ణీతమైన
యాంధ్రరామాయణంబున ♦ నఖిలసుఖము
లొసఁగి విజయంబు నమకూర్చు♦యుద్ధకాండ
మవని నాచంద్రరవితార♦మై చెలంగు.

యుద్ధకాండము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ.

శ్రీరస్తు.

ఆంధ్రశ్రీమద్రామాయణము

ఉత్తరకాండము - ౧-వ సర్గము.

క. శ్రీరమ్యానుగుణశోభా, పారావారా! మునీంద్ర♦వారార్చితప
త్సారసయుగళా! సీతా, శ్రీరమణీకృతవిహార! ♦ శ్రీరఘువీరా!.

మహామునులు రాముని జూడవచ్చుట.

క. విను మవ్వాలివృత్తాంతం,బును సర్వాసురాంతనాశ♦మును జేసి యశం
బునఁ [1]ప్రాప్తరాజ్యుఁడగు రా,మునిచెంతకు వచ్చి రెలమి ♦ మునివరులెల్లన్ .

చ. మనముల రామచంద్రుమహి♦మంబు నెఱింగినవారు గాన నా
తని నుతియింప లక్ష్మణుని♦ దగ్గయి సూక్తుల సంస్తుతింపఁ జ
య్యన నమరేంద్ర దిగ్వసతు♦లైన మహాత్ములు కౌశికుండు స
ర్వనుతుఁడు గాలవుండు ముని♦వర్యుఁడు గార్గ్యుఁడు రైభ్యనాముఁడున్. ౧౪

ఆ. వఱలుకీర్తి యాయ♦వక్రీతుఁ డల్లి మే
ధాతిథికి సుతుండు ♦ తత్త్వవిదుఁడు
కణ్వుఁ డతులయశముఁ ♦ గ్రాల వర్ధిలు చున్న
చ్యవనుఁ డనఁగఁ బరఁగు ♦ నట్టిమునులు. ౨ 3

సీ. దక్షిణదిశనున్న ♦ తపసులు భాసురుల్ నముచిస్వస్త్యాత్రేయ♦నాము లనఁ; [చి
బ్రముచియునత్రియు♦సుముఖుండువిముఖుండునయ్యగస్త్యునిగూడి♦యరుగుదెం
రట్టులె పశ్చిమ♦మందున్న [2]కవషి నృషద్గు ధౌమ్యులు ముని♦సత్తముఁడగు
రాధేయుఁడును శిష్య♦రాజితో నచ్చిరి; గౌతముండు వసిష్ఠ ♦ కశ్య పాత్రి
మునులు విశ్వామిత్రుఁ♦డును జమదగ్ని భరద్వాజులను ముని♦రాజు లేదు

తే. గురు మహాత్ములు వచ్చి రు♦త్తరమునందు
సతతవాసంబు చేయుచు ♦ సమధికమగు
మహిమ నొప్పారుదురు; సర్వ♦మానవు లిట్లు
జ్వలనసమతేజు లఖిలశా♦స్త్రజ్ఞవరులు. ౬౫ 4

క. శ్రుతులను సాంగములుగ స,న్మతి నెఱిఁగినవారు ప్రీత♦మానసులును నై

1 ప్రాప్తరాజ్యుఁడగు-అనుచోఁ దొలియక్షరమగు "ప్ర" యనునది గాయత్రియం దేకవిం
శత్యక్షర మని తెలియందగు. 2 మృకండు కవషీ ధౌమ్యః-అనిమహేశ్వరతీర్థులపాఠము.

ప్రతిహారిమూలముగఁ దమ,జతనము దెలుపంగఁ దలఁచి♦శాంతము చెలఁగన్.

ఆ. కూరుచుండి; రంతఁ ♦ గోరి యగస్త్యుండు, ద్వారమందునున్న♦వానిఁ గాంచి
మునులమైన మేము ♦ చనుదెంచి యుండుట, దాశరథికిఁ దెల్పఁ ♦ దగుదు వీవు.

చ. అన విని ద్వారపాలకుఁ డ♦హార్యతపోధనుఁ డౌనగస్త్యస
న్మునివచనంబు రీతిఁ దవ్రఁ ♦ బూని మహామతియైన రామునిం
గనఁ జని యింగితజ్ఞుఁడయి ♦ కమ్రనయజ్ఞుఁడు దక్షుఁడున్ జిరం
తనగురుశీలయుక్తుఁడును ♦ ధైర్యయుతుండును నోట నేర్పునన్. ౯॥ 7

ఉ. పున్నమనాఁటిచంద్రుఁ డనఁ ♦ బొల్చు ముఖద్యుతి నొప్పు రాము సం
పన్నునిఁ గాంచి మీకడకు ♦ భవ్యమతుల్ మును లెల్ల రాఁగ న
భ్యున్నతుఁడౌ నగస్త్యముని ♦ యుద్యమ మొప్పఁగ వచ్చియున్నవాఁ
డన్న వచస్సు శ్రోత్రముల♦యందుఁ బడన్ రఘురాముఁ డాదృతిన్. ౧౦॥

తే. బాలసూర్యసమప్రభుల్ ♦ పరమమాను
లరుగుదెంచుట కానంద ♦ మతిశయిల్ల
ద్వారపాలకుఁ గని యిట్లు ♦ పలికె; మునులఁ
బనుపు మిచటికి మర్యాద ♦ గనఁబఱచుచు. ౧౧॥ 9

చ. అన విని ద్వారపాలుఁ డపు ♦ డాదృతి వారల లోని కేగుఁడీ
మునివరులార! యన్న ముని♦ముఖ్యులు లోనికి నేగి; రంత నా
జనపతి వారిరాకఁ గని ♦ సత్వరమే యెదురేగి దోసి లొ
గ్గి నిలిచి పాద్యమర్ఘ్యము నొ♦గిన్ దమిమీఱఁగ నిచ్చి యంతటన్. ౧౨ 10

ఉ. ధేనువు నిచ్చి సాదరమ♦తిం బ్రణమిల్లి వరాసనంబులన్
దా నవు డేర్పడం దెలిపెఁ; ♦ దన్మునివర్యులు స్వర్ణచిత్రితం
బై నెఱి విస్తృతిం జెలఁగి ♦ యర్హముగాఁ దగి *దర్భ లొప్పఁగన్
బైన మహాజినంబు గడు ♦ నందముగాఁ దగునాసనావళిన్. ౧౩ 11

క. కనుఁగొని యథార్హవిధిచే, ననుపమసంప్రీతి రాము ♦ నాదృతిఁ గనుచున్
ముని లెల్లఁ గూరుచుండిరి;, మనువంశవిభూషణుండు ♦ మానుల నెల్లన్. ౧౪

చ. వరుసఁగ వారివౌ కుశల♦వార్తలఁ జక్కఁగఁ బ్రశ్నచేసి యా
దరమున శిష్యసంఘములఁ ♦ దత్పరిచారకులన్ మహాదర
స్ఫురణము మీఱ క్షేమమును ♦ సుస్మితవాక్కులఁ బ్రశ్నచేయ భూ
సురమును లెల్ల వేదములఁ ♦ జొక్కపుఁబాండితిఁ గల్గి యుండుటన్. ౧౫॥

తే. రాము నీక్షించి సూనృత♦రమ్యవాక్కు
లొప్పఁ బల్కిరి: దీర్ఘబా♦హూ! రఘూద్వ

* కుశాంతర్ధానదత్తేషు మృగచర్మయుతేషు చ-అనిమా.

హా! మహాత్మక! కుశలంబె ♦ యలరె మాకు
మాయదృష్టవశంబున ♦ నీయయోధ్య. ౧౭ 14

చ. అరుల నడంచి క్షేమమున ♦ నంకటఁ బ్రోచుచు నున్ననిన్ను ని
త్తరుణమునందుఁ గంటిమి; ని♦తాంతపురాకృతభాగ్యరేఖ నా
సురరిపు [1]లోకరావణుని ♦ శూరుని రావణుఁ జంపి తీవు; నీ
కరయఁగఁ బుత్రపౌత్రయుతుఁ♦డై తగు నాజగదేకవీరునిన్. ౧౮ 15

చ. అనిఁ బొలియించుటన్న నొక ♦ యబ్బురమే యని తోఁచుఁ; జాపముం
గొని త్రిజగంబులం గలఁపఁ ♦ గోరుదు వేని జయింపనోపు; దీ
వనుపమశక్తి నీవిషయ♦మందొక సంశయ మింత లేదుసూ;
దనుజులఁ జంపి జానకిని ♦ ధర్మమనీషు సుమిత్రనందనున్. ౧౯ 16

ఆ. నీకు హితమె కోరు ♦ నిర్మలాత్ముని లక్ష్మణుని వినీతుఁ గూడి ♦ యనుపమాన
విజయలక్ష్మిఁ గూడి ♦ విలసిల్లు నినుఁ గంటి,మిచట మాయదృష్ట♦మెన్నఁదరమె.

క. జననులకు సోదరులకున్, మనములు వికసిల్ల వంశ♦మండనుఁడవు గాఁ
దనరారు నిన్నుఁ గనుటే, యనుపమమోదంబు మాకు ♦ ననవరతంబున్. ౨౦

సీ. దుర్ధర్షుఁడా ప్రహ♦స్తుండును వికటుండు నలమహోదరవిరూ♦పాక్షు లాయ
కంపనుఁ డనఁబడు♦క్రవ్యాదు లనిమొనఁ దెగిరి నీదైన య♦దృష్టమహిమ;
దేహప్రమాణంబు ♦ దేనికన్నను జగంబున నెక్కువే లేదొ ♦ యనుపమాన
భీకరముగునట్లు ♦ వెలయునట్టి శరీరమలరు నాకుంభక♦ర్ణాహ్వయుండు

తే. తెగియె నీచేత సిద్ధి య♦దృష్టమె యగుఁ;
ద్రిశిరుఁ డతికాయుఁ డట్టులె ♦ తెగిరి, మఱి న
రాంతకుం డనువాఁడు దే♦వాంతకుండు
బలపరాక్రము లనిఁ దెగి♦పడిరి గాదె ౨౩ 19

క. ఘనబలులు భీమదర్శను, లనుపమశౌర్యమున నొప్పు♦నట్టి నికుంభుం
డును గుంభుఁడు కుంభశ్రవ,సునితనయులు తెగిరి కాదె ♦ క్షోణీశ! యనిన్.

క. సమరంబున నీదునదృష్టమునన్ [2]గాలాంతకయము♦సంకాశులుగా
ఘమఁ దగు యుద్ధోన్మత్తుం,డు మత్తుఁడును యజ్ఞకోపుఁ♦డును నీచేతన్. ౨౪

తే. మఱియు ధూమ్రాక్షుఁడును లస♦న్మహితసాయ
కాగ్నిఁ బడఁజేయఁ బడిరి గా; ♦ యసురనీకు
లైన వీరెల్ల శస్త్రాస్త్ర♦హాస్తులగుచుఁ
గదనమును ఘోరముగఁ జేయఁ♦గాఁ జెలంగి. ౨౫ 22

క. పితృపతితుల్యాంబకసం,తతిచేఁ జంపంగఁ బడుట ♦ తగినయదృష్టం
బె తలంపఁగ శ్రీరామా;, దితిజేంద్రునితోడ నీకుఁ ♦ దీవ్రతరముగన్. ౨౬ 23

[1] ధాబణో లోకరావణ-అని మూ. [2] కాలాంతకయమోపమా-అని మూ.

తే. ద్వంద్వయుద్ధంబు చెల్లంగ ♦ దానవారు
లకు నవధ్యుఁడుగాఁగ బ♦లంబుచేత
నలరు రావణుఁ జంపి జ♦యంబు గంటి
వది యదృష్టంబు గాదె? మ♦హాత్మ! రామ!. ౨౮ 24

చ. (విను దశకంఠుఁ డీల్గుటన ♦ విస్మయ మంతగఁ గాక యుండు నా
తనితనయుండు చచ్చుటయె ♦ తద్దయు విస్మయదాయకంబు మా
మనముల నెన్నఁ గాలమె స♦మస్తవిధంబుల ధిక్కరించె నా
తని ననిఁ దోఁచుచున్నయది ♦ దారుణరూపుఁడు వాఁడు రాఘవా!.) 25

తే. అని బరాభవ మింతయు ♦ నాదశాస్యు,నకు రణంబునఁ గల్గె న♦నంగ విని న
దెప్పుడును లేదు కాలంబు♦తప్పినతని,కందుల కెద్వంద్వయుద్ధమ♦ట్లమరె రామ!.

సీ. రావణియును సమ♦రంబునఁ బోరెను; జచ్చి రిద్దఱు నదృ♦ష్టమున నట్లు
కాలంబు పరుగిడు♦కరణిఁ బైఁబడనచ్చు నాయింద్రజిత్తుసా♦యకముఖమునఁ
బడక లక్ష్మణుఁ డుండె ♦ భగవదాశయమట్లు విజయంబునీ మ్రోల♦వెలసె రామ;
యింద్రజిద్వధము మే ♦ మెల్లర మాలించి సంతసించితిమి ని♦శ్చయము సర్వ

తే. భూతములకు నవధ్యుఁడై ♦ పొలిచి భూరి
మాయ ధరియించి యున్న య♦మర్త్యనాథ
జిత్తు నాతనిఁ జంపుట♦చేత విస్మ
యంబు మిక్కిలి గల్గె మా♦యందఱకును. ౩౧ 27

క. ఈకర్బురశూరవరుల్, గాక యిఁకం గానుగూప♦కలితులు పెక్కం
డ్రో, కాకుత్స్థా! నీదగు, ప్రాకటభాగ్యమునఁ దెగిరి ♦ ప్రధనమునందున్. ౩౨

క. వీరా! పుణ్యము సౌఖ్యము, నైగాజిలు నభయదాన ♦ మమరావళికిన్
శ్రీరంజిల భాగ్యంబున, ధారణి వర్ధిలుదు వీవు ♦ దస్యుహరుఁడవై. ౩౩ 29

ఆ. జయము నీకుఁ గల్గె ♦ సంతోష మయ్యె మా, కనుచుఁబల్కు భావి♦తాత్ములైన
మునులవాక్యములను ♦ విని సువిస్మయమునఁ, జేతు లొగ్గి పలికె ♦ శ్రీరఘుపతి.

చ. పరమపవిత్రులార! గురు♦పౌరుష మొప్పెడు కుంభకర్ణు భీ
కరతనుఁడైన రావణునిఁ ♦ గాదని రావణి నెన్న నేల? యు
ర్వరఁ గడు వీర్య మొప్ప భట♦పాలకుఁడైన ప్రహస్తు నమ్మహో
దరుని విరూపనేత్రుఁడను ♦ దానవవీరుని మత్తనామునిన్. ౩౫ 31

తే. మఱియు నున్మత్తుఁడను దైత్య♦ముండను దుర
మందు నొప్పు దేవాంతకు ♦ నట్లె యాన
రాంతకుని గురువీర్యులై ♦ యలరువీరి
వదలి రావణి నుతియించి ♦ పలుక నేల?. ౩౬ 32

సీ. అతికాయుఁ ద్రిశిరసు ♦ నాధూమ్రలోచను వీర్యాధికుల వీరి ♦ విడిచి రావ
ణిని నుతింపఁగ నేల? ♦ మునులార! యాతనిగగు ప్రభావం బెట్టి ♦ దతనిబలము
విక్రమ మెట్టిది? ♦ విషయ మెద్దానిని గొని రావణునికంటెఁ ♦ గొడుకుఁ బెద్ద
యని పల్కుచున్నార; ♦ లది నేను వినఁదగునట్టిదె యైనచో ♦ *నాజ్ఞగాఁగ
తే. మదిని దలఁపక విజ్ఞప్తి ♦ మాడ్కిఁ దలఁచి
యది రహస్యముగాకున్న ♦ ననువదింపుఁ
డేను వినఁగోరినాఁడ, దే♦వేంద్రు నెట్టు
లాతఁడు జయించె వరముల ♦ నందె నెట్లు. ౪౦౫ 34

క. జనకుని మించిన బలమును, దనయుం డేలాగుఁ బొందె ♦ దశకంఠుం డా
తనికంటె నల్పబలుఁడౌ, నని చెప్పఁగ హేతు వెద్ది ♦ యారసి చెపుఁడీ ౪౧

చ. జనకుని మించి పుత్త్రుఁ డెటు ♦ సంగరమందు జయించె నింద్రు. నా
దనుజుఁడు సద్వరంబులను ♦ దా నెటు లెవ్వరి నుండి పొందెనో
మునివర! యంచు మాని గణ♦ముఖ్యు నగస్త్యుని జూచి [1] ప్రశ్న చే
సినను నాదృతిం గనుచుఁ ♦ జెప్పుము సర్వము వానివృత్తముల్. ౪౨ 35

ఒకటవ సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

అగస్త్యుఁడు రామునకుఁ బులస్త్యవంశమును విస్తరించి చెప్పుట.

చ. అనిన మహాత్ముఁడై తనగు ♦ నట్టి రఘూత్తమువాక్య మాదృతిన్
విని గురు తేజుఁడైన ముని♦వృద్ధుఁడు కుంభభవుం డగస్త్యుఁ డి
ట్లనియె; రఘూద్వహా! వినుము ♦ [2] యాతునకుండగు రావణుండు భూ
వినుతబలాధికుం డయిన ♦ వృత్తము నాతని భూరితేజముల్. ౧౫ 36

చ. అరుల వధించినట్టి విధ ♦ మాతఁ డసహ్యుఁడు శత్త్రురాజి కె
క్కరణిగ నయ్యెనో వివృతి♦గా వచియించెద; వానియన్వయ
స్ఫురణము జన్మరీతియును ♦ బూన్కి వరంబుల నెట్లు గాంచెనో
వరముల నెవ్వరిచ్చిరో వి♦భాసుర తేజ! వచింతుఁ జక్కఁగన్. ౩ 37

చ. మునుపు కృతాఖ్యమైన యుగ♦ముఖ్యమునన్ రఘురామ! బ్రహ్మకుం
దనయుఁడు తాఁ బ్రజాపతి పి♦తామహతుల్యుఁడు బ్రహ్మమానియై
తనరుఁ బులస్త్యనాముకుఁడు; ♦ ధర్మసుశీలతలందుఁ దద్గుణా
ళిని నుతియింపఁగాఁ దరమె ♦ లీలయె నూ! తప మట్టిమానికిన్. ౪౫ 38

---

* న ఖల్వాజ్ఞాపయామి వః-అనియూ. 1 తత్పృచ్ఛతశ్చాస్య మునీంద్ర సర్వమ్-అనియూ.
2 యాతునగుండు=రాక్షసశ్రేష్ఠుఁడు. యాతురక్షసీ-అని అమరము.

ఉ. ఆతనివైభవంబు గల♦యట్టి వినుతించు టదెట్టు లన్న వి
ఖ్యాతపితామహాత్మజని ♦ యం చని చెప్పుటె చాలుఁ గాని యిం
తే తగు వైభవం బనఁగ ♦ నెట్లగు; నాతఁడు బ్రహ్మపుత్రుఁడై
బ్రీతిదుఁడై సురావళికి ♦ విశ్వహితుండును నై మహాత్ముఁడై. ౬ 39

చ. సురుచిరసద్గుణాఢ్యుఁడయి ♦ క్షోణిని సద్గిరియుంచు విస్తృతిం
బరఁగెడు మేరుభూమిధర♦పార్శ్వమునన్ దపమాచరించుని
ర్భరకుతుకంబునన్ జనియెఁ; ♦ బావనమాతృణబిందునాశ్రమం
బరుదుగ నొప్పు నందుఁ దన♦యాత్మ ముదంబును బొంద నాతఁడున్. ౭ 40

సీ. ధర్మాత్ముఁడగుచు స్వా♦ధ్యాయనియతి నింద్రియంబులుతగఁ దపం♦బచటఁ జేయు
చుండంగ నయ్యాశ్ర♦మోర్వికిఁ జని సురకన్యలు పన్నగ♦కన్య లలరి
రాజర్షికన్యకా♦రాజియు నచ్చరల్ విఘ్న మొనర్చిరి ♦ విపులనియతి;
కెట్లన నాకన్య ♦ లెల్లఁ గ్రీడింపఁగ నాప్రదేశముఁ జేర ♦ నరిగి రద్ది
తే. తలఁప సర్వర్తుసుఖముల ♦ వెలసి రమ్య,కాననంబయి తనరును ♦ గాన నిత్య
మందు విహరించువేడుక♦నరుగుచుండి;, రాప్రదేశమురమణీయ♦మై వెలయుట.

క. మునిపతిపుల స్త్యుఁ డచ్చట, ననుపమనియమంబుఁ బూని ♦ యాపరమేశున్
మనమున నిడి తప మొనరుపఁ, గని వారలు కొంతమంది ♦ కలనాదములన్.

క. పాడుచు నాడుచు వీణెలఁ, బోడిమి మీటుచుఁ దపంబుఁ ♦ బూనినమునికిన్
గూడని విఘ్నము నవ్విరి,బోఁడు లనిందితలు చేయఁ♦బూనిరి మిగులన్. ౧౧

క. తననియమంబును జెఱుపఁ,గను బూనినవా రటంచుఁ ♦ గడుఁ గ్రుద్ధుండై
ఘనతేజుఁ డామహామునీ, యనియె; న దేకన్య మాము♦కాంతికమునకున్. ౧౨

క. నను గాంచ వచ్చునో యా,వనజేక్షణ తాల్చు గర్భ♦భారంబును; నా
విని యామహాత్ము వాక్యం,బును నాకన్యకలు బ్రహ్మ♦మునిశాపమునన్. ౧౩

క. కలుగును దప్పక గర్భము, పలు కిది సత్యం బటంచు ♦ భయపడి యాను
స్థలముం జేరుట మానిరి;, పలు కది తృణబిందురాజ♦పతిమునిసుతయున్.

క. వినదయ్యెఁ; గాన నిర్భయ,మున నయ్యాశ్రమపదంబు ♦ ముదిత ప్రవేశిం
చి నిరతి విహరించుచు నటఁ, దనచేడియ లోకతుకయును ♦ దన కగపడమిన్.

తే. ఒంటినుండియె విహరించు♦చుండె; నట్టి
కాలమున గురుతేజుఁడై ♦ క్రాలు నాపి
తామహాత్మజుఁ డాపుల♦స్త్యసురమౌని
వరుఁడు సత్తపమునఁ దానె ♦ భావితుఁడయి. ౧౫ 48

క. ఒనరిచె స్వాధ్యాయంబును;, వనజేక్షణ యంత వేద♦వరనిస్వనమున్
వినుచుఁ దపోనిధి నమ్మునిఁ,గని యప్పుడె పాండుదేహ♦కలితయు నగుచున్.

ఆ. వ్యక్తగర్భభార ♦ నాఁగుచు నుండంగ, నిద్ది యేమటంచు ♦ నింతి తనదు

గర్భదోష మెఱిఁగి ♦ కలవిలపా టొంది,దానివిధ మెఱుంగఁ ♦ దలఁచి తరలి.

క. తనతండ్రియాశ్రమమునకుఁ, జని నిలిచెన్; సిగ్గుతోడఁ ♦ [జాన యువనతా
నన యాచు నుండ] నావిధిఁ,గనఁబడు తనతనయ నచటఁ♦ గని తండ్రియనెన్.

క.[నిను నెవ్వఁడు శపియించెను?, గను లెఱుఁగక విప్రియంబుఁ♦గావించితి వె
వ్వని కెవనిచెంత కేటికిఁ,జనితి వచట నేమి ఫలము ♦ జరగెఁ గుమారీ!] 52

క. తరుణుల కవివాహితలకుఁ,గర మర్హముగానిది గద ♦ గర్భం బిది యె
వ్వరునం దాల్చితి వమ్మా, సరిగా నెఱిఁగింపు; మనినఁ ♦ జానయు వగతోన్. 53

క. జనకుఁ దపోధనునిం గ,న్గొని దైన్యము దోఁపఁ బలికెఁ ♦ గొంకు మనమునన్
గన కంజలిబంధంబున;, జనకా! కారణ మెఱుంగఁ ♦ జాల నిజముగన్. ౨౧

క. తను విది యేవిధి గర్భం,బును దాల్చెనొ; తొలుత నేను ♦ మునివర్యుఁడనం
గను జాలి భావితాత్మం, డనఘుఁడు నగు నప్పులస్త్యు♦నాశ్రమవరమున్. ౨౨

క. కన నేగితి నట స్వసఖి,జనమును వెదుకంగ; నచట ♦ సఖి యొక్కతెయుం
గనఁబడకపోయె నిద్విధిఁ, గనఁబడియెను గర్భ మేమి♦కతమో యెఱుఁగన్.

క. రూపవిపర్యాసం బిది, యీపగిదిగఁ గానఁబడఁగ ♦ నెంతయు భీతిన్
నీపరిసరమును జేరఁగ, నీపగిదిన్ వచ్చితి నని ♦ యింతి పలికినన్. ౨౩ 57

చ. ధరణిపమానినత్తముఁ డు♦దాత్తతపఃప్రతిభావిశేషనుం
దరతనుఁ డంత నెమ్మదిని ♦ ధ్యానయుతంబగున ట్లొనర్చి మా
నిరమణుకృత్య మెల్లఁ దన♦నిర్భరశక్తి నెఱింగి; మానిభూ
వరమణి భావితాత్ముఁడు వి♦భానుర తేజుఁడు తద్వనంబునన్. ౨౪ 58

క. మును పొసఁగినట్టి శాపం,బును జక్క నెఱింగి తనదు♦పుత్రికనుం దో
డ్కొనిపోయి పులస్త్యునితో,ననియె; మహాత్మా! మహాగు♦ణాన్విత యిదినూ!.

ఆ. నాకు నాత్మజాత ♦ నారీశిరోమణి, తానె కోరి వచ్చెఁ ♦ దమిని గాన
భిక్ష దీనిఁ గొనుము ♦ వేవేగ సత్తపో,నిరతి నింద్రియములు ♦ నెఱి కృశింప

క. అనవరతనియమముల నొ,ప్పు నీకు శుశ్రూషణంబుఁ ♦ బూని యెపుడు చే
యును నిస్సంశయ మని యిటు, తనమ్రోల వచించు రాజ♦తపసిపలుకులన్.

క. అనుపమధర్మహితంబుల, విని యాకన్యను గ్రహింప ♦ వేడుకపడి యి
ట్లనియెను; గాని మ్మట్టులె, మునివర్య! యనంగ మోద♦మున నాతండున్. ౨౮

క. తనపుత్త్రి యథావిధిగా, మునిపతికిఁ బులస్త్యునకును ♦ బొంగి యొసఁగి యు
ల్లనఁ జనియె స్వాశ్రమంబున;,కనుపమగుణముల నామె ♦ నాత్మేశ్వరునిన్.

క. నిరతము రంజిలఁ జేయుచుఁ, బరితోషమునన్ వసించెఁ ♦ బతిచెంత; ననం
తర మాపులస్త్యమునిపతి, తరుణీమణిశీలవృత్త♦తకు ముద మందెన్. ౩౦ 61

క. ఈరీతి హర్ష మొందుచుఁ, జారుమహాతేజుఁడైన ♦ సంయమి ప్రీతుం
డై రమణిఁ గాంచి పలికెన్;, నారీమణి! నీదునద్గు♦ణశ్రీ కాత్మన్. ౩౧ 65

క. పరితుష్టుఁడనై తిని ని, త్తరుణంబున నన్నుఁ బోలు ♦ తనయు నొసఁగెదన్;
దరుణీ! యాపుత్త్రుఁడు మన, యిరువురవంశములకీర్తి ♦ నెంతయుఁ బెంచున్.

తే. వంశకర్తయునగుఁ జుమ్ము ♦ వరతనూజుఁ
డతఁడు పౌలస్త్యనామకుం♦డౌ; *నదెందు
చేత వేదంబు నేఁ దగఁ ♦ జెప్ప వినియె
నందున నతండు విశ్రవుం ♦ డనఁగఁ బరఁగు. ౩౫ 67

క. సుంతయు సందియ ముండదు, కాంతా! యన నామె మదిని♦గడు హర్షంబున్
గాంతునిపైఁ బెనుభక్తియు, నింతయునన్ రాక తనర ♦ నేగె గృహంబున్.

ఆ. అచిరకాలమునకు ♦ నంత నాతన్వియుఁ
గనియె విశ్రవసునిఁ ♦ దనయుఁ; నతఁడు
మూఁడులోకములను ♦ గూడ విశ్రుతకీర్తి
ధర్మములు చెలంగ ♦ నిర్మలమతి. ౩౮ 69

చ. శ్రుతులను నేర్చి జంతుతతిఁ ♦ జూచినఁ బ్రీతి చెలంగు చుండ సం
తతసమదర్శియై నియమ♦తత్పరుఁడై కడుశీలవంతుఁడై
పితృసముఁడై తపంబునను ♦ బెంపు వహించుచు విశ్రవుండు మా
నితతిని బూజ్యుఁడై యలరె ♦ నిర్మలమౌ యశ మావరింపఁగన్. ౩౯ 70

రెండవ సర్గము సంపూర్ణము.

3 - వ సర్గము.

విశ్రవసునకుఁ గుబేరుఁడు జన్మించుట.

క. తరువాతఁ బులస్త్యమునీ,శ్వరసుతుఁడౌ విశ్రవసుఁడు ♦ సన్మునియుఁ దప
శ్చరణంబున కుద్యతుఁడై, పరమంబగు నియతిఁ దంద్రి♦భంగిం గొనియెన్. ౧

క. సూనృతమె పలుకుచున్ శాం,తానూనాచారములును ♦ స్వాధ్యాయంబున్
మానసశుద్ధియు నొప్పఁగఁ, దా నేభోగములయందుఁ ♦ దగులక మఱియున్.

క. నిరతము ధర్మపరాయణుఁ, డుగుతరమతివిభవుఁడునయి ♦ యొప్పఁగ జగతిం
బరమంబగు తద్వృత్తముఁ, బరికించి మనోముదంబు ♦ భాసిల్లంగన్. ౨ 73

క. మునివరుఁడు భరద్వాజుఁడు, తనపుత్త్రిక భార్యగాఁగఁ ♦ దా నిచ్చె మహా
మునికిన్ విశ్రవసునకున్, వనితామణి శీలసుగుణ♦వర్ణిత యగుచున్. ౨౪ 74

తే. దేవవర్ణిని యనఁగ నిం♦తియును దనరె;
నాభరద్వాజసుత నిట్లు ♦ లక్ష్మిఁ గొనుచు
విశ్రవసుఁడు సంతానంబు ♦ వేగ వడయు
కోరికను బూని యద్ది చే♦కూరు నట్లు. ౩౪ 75

*యస్మాత్తు విశ్రుతో వేద స్త్వయైష పోఽధ్యయతో మమ - అనిమూ.

చ. మనమున నెంచి శ్రేయ మన♦మానము గల్గఁగ లోఁ దలంచి యిం
తని వచియింపరాని ముద♦మందుచు మానివిభుండు విశ్రవుం
డనుపమ తత్కళత్రమున♦యందు సువీర్యసమన్వితున్ సుతున్
గనియె మహాద్భుతాకృతిని ♦ గల్గినవాని శమాదిసద్గుణున్. ౭॥ 76

క. మనుమఁడు కల్గ నాతని, జననమయు ఖేచరాళి♦సంపత్తిని గ
న్గొని సంప్రహృష్టుఁడై యా,తనిభాగ్యం బనదృశముగఁ♦దనరెడు ననుచున్.

తే. మదిఁ దలంచెఁ బులస్త్యుండు; ♦ మఱియు నతఁడు
శ్రేయము నొసంగు సద్బుద్ధిఁ ♦ జింతచేసి
ధనవిభుండు కాఁగలఁడు న♦త్తనయుఁ డీతఁ
డనుచు దేవర్షులను గూడి ♦ యాత్మ నెంచి. ౯॥ 78

సీ. *విశ్రవస్తుల్యుఁడై ♦ వెలయుట విశ్రవసున కాత్మజుం డౌటఁ♦దనయుఁ డితఁడు
వైశ్రవణుండనఁ ♦ బరఁగు విశ్రుతుఁడగు ననియె; నంతట నాతఁ♦డనుదినంబు
వృద్ధినిఁ గాంచుచు ♦ వెలసి తపోవనంబున కేగి నేయి పో♦సిన హుతవహు
కరణిఁ దేజంబు ని♦కామము వెలయఁగ వృద్ధి నొందెను; మతి♦విభవుఁడైన

తే. యాతఁ డయ్యాశ్రమపదంబు♦నందె యుండి
యొక్కనాఁ డిట్లు మది నెంచె; ♦ నురుతరనియ
తిని దగన్ ధర్మమునె చేయు♦దు నిఁక నదియె
పరమగతి దానిమించిన ♦ దరయ లేదు. ౧౦॥ 79

చ. అని తలపోసి వేయి యుగ ♦ హాయనముల్ తప మూని చేసె నా
వనమున; నిట్లుగా నియతి ♦ వారనిపూన్కి భయంకరంబుగాఁ
గనఁబడునట్లు సత్తపము ♦ గాఢముగా నొనరించె; నంత హా
యనములు వేయియున్ గడువ ♦ నవ్వేల నయ్యయి వృత్తులం దమిన్. ౧౧॥

తే. తాన కల్పించుకొనియె; ను♦త్తమమగు విధి
జలము కొన్నాళ్లు త్రాగుచు ♦ శ్వసనుఁ గొంత
కాల మాహారముగఁ గొంత♦కాల మేమి
తినక యొకయబ్ద మట్లు చిం♦తింప కెలమి. ౧౨॥ 81

సీ. వేయి వర్షంబు లీ♦విధమునఁ బుచ్చెను; దప మిట్లు చూడంగ ♦ దారుణముగఁ
జేయువైశ్రవణుని ♦ చెంతకు శక్రాదిసురగణంబులఁ గూడి ♦ పరమహర్ష
మునధాతయరుదెంచి♦వినుతిచేయఁగఁదగునయ్యాశ్రమపదంబు♦నందుఁజొచ్చి
యిట్లని పల్కె; నో♦హితమతీ! సువ్రతా! వత్సా! భవత్కృత్య♦వైభవమున

తే. కెంతయును దృప్తినొందితి ♦ నింక వరము
నడుగు మేలగు నీకు వ♦రార్హుఁడవుగఁ

* యస్మా ద్విశ్రవసోఽపత్యం సాదృశ్యా ద్విశ్రవా ఇవ,తస్మా ద్వైశ్రవణో నామ-అనిమా.

దోఁచ మామది మాకు హి♦తుఁడవు నీవు;
నాఁగ వైశ్రవణుఁడు శతా♦నందుఁ బరము. ౧౫ 82

క. తనయాశ్రమమునకున్ వచ్చిన వానిం గాంచి మ్రొక్కి ♦ చిత్తము హర్షం
బునఁ దేలఁగ భగవంతా!, వినుమా! లోకేశ! వరము ♦ వేఁడుక నీయన్. ౧౬

క. మనమునఁ గోరుదువేనిన్, ధనరక్షణమునందు నాకుఁ ♦ దగ నిచ్ఛ కృపం
గొని ఫలియింపఁగఁ జేయుము;, యనఁ బరితుష్టాత్ముఁ డగుచు ♦ నబ్జజుఁ డంతన్.

క. సురగణములతో నల్లే, కరుణించితి ననుచు హర్ష♦కలితుం డగుచున్
బరికించి యతని కిట్లనె, మరలన్ దిక్పాలు సుగుణ♦మండను నొకనిన్. ౧౭

తే. నాలుగవవాని సృజియింప ♦ నామనంబు
నందు నెంచితి నింద్రయ♦మాప్పతులకుఁ
దగినపద మిచ్చితిని నీకు ♦ దానివంటి
పద మొసంగెద నీప్సితం ♦ బొదవు దాన. ౧౮ 86

చ. కనుకనె నీవు దానిఁ గొనఁ♦గాఁ జనవయ్య నిధీశతన్ మనం
బునఁ దలపోరన ట్లొదవు♦పో; వరుణేంద్రుప రేతరాజుల
ట్లనుపమలోకపాలకుఁడ♦వై యిఁక నాల్గవ లోకపాలకుం
డను యశ మొందు దీవు; మఱి ♦ యర్కసమానముఁ బుష్పకాఖ్యమున్. ౧౯

తే. ఈవిమానము యానార్థ ♦ మిత్తు నీకుఁ
గొనుము త్రిదశులతోఁ దుల్య♦తను గను మిఁక
నీకు శుభమగు మేమెల్ల ♦ వే కదలెద
మాత్మవసతులకున్ వచ్చి♦నట్లు వత్స!. ౨౦ 88

క. వరయుగళము నీకొసఁగుట, నరయం గృతకృత్యులమయి ♦ నల్లే యనుచున్
సురగణముతోడ శతధృతి, యరిగెన్ స్వస్థానమునకు ♦ నవ్వని నంతన్. ౨౧

చ. వనజభవాదు లిట్లుగ న♦భస్థలమార్గమునందుఁ బోవ నా
ధనపతి దోసిలొగ్గి ప్రయ♦తంబగు నాత్మ చెలంగఁ దండ్రినిం
గనుఁగొని పల్కె నివ్విధి; న♦ఖండపితామహునత్కృపన్ వరం
బును మదిఁ గోరినట్లుగను ♦ బూజ్యపదాంబుజ! పొందినాఁడఁ జూ, ౨౩ 90

ఉ. ఉండెడుతావు నాకు నమ♦రోత్తముఁడైన హిరణ్యగర్భుఁ డా
ఖండలపూజ్యుఁ డాజ్ఞ నొసఁ♦గం డది యేలొకొ? కాన నీవు నే
నుండఁగ నర్హమౌ వసతి ♦ నొప్పుగ నెంచి యనుగ్రహింపు నే
నుండెడుతావు జంతువున ♦ కొక్కవుడే నిసుమంతపీడనున్. ౨౪ 91

ఆ. కల్గఁజేయకుండఁ♦గా నుండఁ దగు ననఁ, దనయుమాటలు విని♦మునివరుండు
విశ్రవసుఁడు ధర్మ♦విదుఁ డిట్లు పల్కె నో, సాధుధిషణ! విను వ♦చనము దీని.

చ. కలదు త్రికూటపర్వత మ♦ఖండతరాయతకూటజాల ము
జ్జ్వలితరయాన్యసింధుతట♦సన్నిధిఁ దద్గిరిమీఁద దేవవ
ర్యలలితపత్తనం బన మ♦హాద్భుతరీతి విశాలగోపుర
స్థలమయి లంకనాఁ బరఁగుఁ ♦ జారుతరంబుగ నో కుమారకా!. ౨౯౫ 93

క. మును విశ్వకర్మ నిర్మిం,చెను రాక్షసు లుండఁదగిన♦క్షితిపయిఁ బొగడం
గను దగు నమరావతివలెఁ, గనకప్రాకారసుపరి♦ఖాయంత్రములన్. ౨౮ 94

క. అలరు నది శస్త్రముల ను,జ్జ్వలకాంతిని గాన నందు ♦ సంవాసము నీ
కలఘుముదం బిడు వత్సా', కలుగదు సంశయము నీసు♦ఖములకు నందున్.

సీ. పుర మది కమనీయ♦తరమయి పెలసిల్లుఁ దోరంపుఁ గనకవై♦దూర్యతోర
ణాలంకృతం బగు ♦ నది విష్ణుమూర్తిభ యార్దితులగు దను♦జాళు లెల్ల
వర్జింప శూన్యమై ♦ పరఁగుచు నున్నది; దనుజు లందఱు రసా♦తలము నొంది
నందున జనశూన్య♦మయి నాయకుఁడు లేక భాసిల్ల కున్నది ♦ పరమసుఖము

తే. గలుగఁజేయును గావునఁ ♦ గదలి యచటి
కరుగుమా! పుత్ర! దోష మే ♦ మందు లేక
బాధ యేమియు లేక ని♦వాసయోగ్య
మనుచు ధర్మాత్ముఁడగు తండ్రి ♦ యనువదింప. ౩౧౫ 96

క. అనుపమమును ధర్మిష్ఠం,బును నగు వాక్యంబును విని ♦ భూధరమూర్ధం
బున నున్న లంక రాక్షసు, లనుపమమోదమ్మునన్ స♦హస్రము గొలువన్. ౩౨

తే. అచిరకాలంబునకె భవ♦నములకొన,నయున రాక్షసనికరపూ♦ర్ణమయి తనరు
నన్నపితృవాక్యమున నుగ్ర♦హార్హ మొందె,ధర్మమతియయి రాక్షస♦తతులఁగూడి.

క. ధనపతి సుఖముగ వాసం,బును జేసెన్ సాగరంబె ♦ భూరిపరిఖగాఁ
దనరారు లంకలో; నం,త నతం డపు డప్పు తనదు♦ధర్మమతి తగన్. ౩౪ 99

క. వనజాసనుఁ డొసఁగిన యా,యనుపమపుష్పకవిమాన ♦ మాధారముగాఁ
జని తల్లిదండ్రి నడఁకువ, యనురాగము నొప్పఁ గనుచు ♦ నరుగుచు నుండెన్.

క. సురగంధర్వనుతుండయి, సురనారీనృత్తములను ♦ శోభిలు సన్మం
దిర మొప్పఁ గాంతి రవివలెఁ, గర మలరుచుఁ జనియెఁ దండ్రి♦కడకర్థపుఁడున్.

మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము.

రాక్షసులపూర్వవృత్తాంతమును రామున కగస్త్యుండు చెప్పుట.

చ. అని యిటు పల్కు కుంభభవు♦నప్పలుకుల్ విని విస్మయంబు నె
మ్మనమునఁ దోఁప నూర్యకులు♦నుం డనుఁడా రఘురాముఁ డప్పు డి

ట్లనియెను, లంకలో దనుజు ♦ లంతకు మున్ను వసించి రెట్టు లం
చనితలయూఁచి సుస్మితము ♦ హారితరంబుగ మోమునం దగన్. ౧ 102

[1]సీ. త్రేతాగ్నితుల్యమా ♦ దేహమ్మునన్ మించునయ్యగ స్త్యమునీంద్రు♦నంతఁ దృష్టి
మెఱయంగఁ బలుమఱు ♦ మించు వేడుకఁ గాంచి పలికె; నోభగవంత♦పరమవిస్మ
యావహంబగు వాక్య ♦ మీవిధమున వింటి మును లంక రాక్షసు♦లనుదినంబు
పాలింప నుండె నన్ ♦ పలుకు విన్నప్పుడు కలుగక యున్నె ని♦కామసంశ

తే. యమ్ము; రాక్షసు లప్పుల♦స్త్యాన్వయమునఁ
గలిగినట్లుగ వింటిని ♦ గాదె? యిపుడు
వేఱొకరినుండి రాక్షసుల్ ♦ వెలసి రనుచుఁ
దెలుపఁబడియెను మీచేత ♦ నెలమిమీఱ. ౪ 103

తే. రావణునికంటెఁ గుంభక♦ర్ణప్రహస్త, వికటనామాసురులకంటె♦విమతహరణ
పటువులైన దశాస్యసం♦భవులకంటె, వారుబలవత్తరులుగాఁగ♦వఱలువారొ.

క. వారలపూర్వుం డెవఁడో?, పేరెద్దియొ! వానిదైన ♦ పృథుబల మనఁగా
నేరీతి నలరునో? దను,జారియు నేతప్పుచేత ♦ నసురుల నెల్లన్. ౫౫ 105

చ. పురి నట నుండఁగూడదని ♦ పూని రసాతలసీమ కేగున
ట్లురుతరశక్తితోఁ దఱిమె♦నో? వివరించి సమస్తవార్తలన్
గరుణను దెల్పు మోయనఘ! ♦ కౌతుక మయ్యె వినంగ నాకు ని
త్తరుణమునందు సంశయవి♦తానము నామదిఁ దోఁచు దానినిన్. ౬౫ 106

[2]ఆ. భానుఁ డంధకార♦పటలంబు మాయించు,నట్లు తొలఁగఁ జేయు♦మయ్య! యనుచు
నర్థవాక్యపదజ మైన సంస్కారాభి,మండితమయి యలరు♦మాట పలుక. ౭౫

[3]క. విని యాశుభ వాక్యంబును, మునిపతి మదిలోన సర్వ♦ము నెఱింగియు నుం
త నెఱుంగనివానివలెన్, ననునడిగెడు నని రవంత ♦ నవ్వు జనింపన్. ౮ 108

తే రామునిం గాంచి పల్కెఁ; బూ♦ర్వము విరించి
పద్మసంభవుఁ డంబర♦ప్రముఖములను
వరుసమీఱ సృజించి యం♦భస్సుల నటు
పుట్టఁగాఁ జేసి కాపాడఁ ♦ బూని యవల. ౯౫ 109

ఆ. జంతువుల సృజించె; ♦ సరగున నయ్యవి, యేమి చేయవలయు ♦ నింక ననుచుఁ
బలుకుచును బిపాస ♦ పటుతరక్షుత్తును, బీడచేయ వాని♦భీతిఁ గనలి. ౧౦౫ 110

క. తమజనికి హేతు వగునా, కమలాననునిన్ వినీతి ♦ కన్పడఁ జేరెన్
మమతన్ నవ్వుచు నంతటఁ, గమలజుఁ డాభూతములను ♦ గాంచి మృదూక్తిన్.

1 త్రేతాగ్నిసమవిగ్రహామ్-అనిమూ. 2 సంస్కారాలంకృతం శుభమ్-అనిమూ. సంస్కారాలంకృతం పదవాక్యార్థసంస్కారయుతమ్-అనివ్యాఖ్య. 3 ఈషద్విస్మయమానస్తమ్-అనిమూ. ఈషద్విస్మయమానః=సర్వజ్ఞో௨ప్యజానన్నివ పృచ్ఛతీతి విస్మితమ్-అనివ్యాఖ్య.

క. వినుఁడో భూతములారా!, వనముల యత్నమ్మునీరుఁ ♦ జాలింపుఁ డటం
చని బహుమానము తోఁపం,గను బలికెను; [భూతములును ♦ గమలజుపలుకుల్.

క. వినియు క్షుధావిష్టములై, వనముల నవ్వానిఁ గొనఁగ ♦ వాంఛించెను గొ
న్ని, నియతివదలక జలముల, ననయము రక్షింతు మనుచు ♦ నబ్జజునాజ్ఞన్. ౧౨

ఆ. పలికెఁ గొన్ని భూత♦ములు బ్రహ్మయును వాని
యాశయం బెఱింగి ♦ యపుడు వానిఁ
దత్పరతను గాంచి ♦ ధాత్వర్థసంయుత
ముగ వచించె నేరు♦పు గడు మీఱ. ౧౪ 114

*ఆ. యక్షధాతు వలరు ♦ భక్షణార్థంబునఁ, బాలనార్థ మొనఁగఁ ♦ జాలు రక్ష
ధాతు వట్టు లగుటఁ ♦ దర్కింప యక్షణ,మునను యక్షనామ♦మునఁ జెలంగు.

క. పరఁగును రక్షశ్శబ్దము, పరిపాలన మొప్పఁ జేయ ♦ బాగనుటను] మీ
రరయఁగఁ గొందఱు జలములఁ, బరిరక్షింతుము తగంగ ♦ భవదాజ్ఞ మెయిన్.

క. అని కొందఱు, భక్షించెద,మని కొందఱు పల్కితి రట ♦ నాఁకలిగొనియున్
గన కాఁకలి పల్కిన భూ,తనికరములు నాదుపల్కుఁ ♦ దమిఁ గొనఁగఁదగున్.

సీ. జలముల మేము ర♦క్షణము చేయుదు మని యేభూతములు పల్కె ♦ నిచట నవ్వి
రాక్షసు లనెడు పే♦రం దగి యుండనౌ,భక్షింతు మే మని ♦ పల్కె నవ్వి
యవి పిల్వఁగాఁబడు ♦ యక్షులన్ పేరున, నని యాజ్ఞ చేసె;నా♦యబ్జభవుఁడు
పల్కి యీవిధి తన♦పద్ధతిఁ దా నేగె; నంతట సోదరు♦లైన హేతి

తే. యును బ్రహేతియు రాక్షసు ♦ లోకరీతిఁ
బ్రభువు లారాక్షసుల కైరి ♦ పరనిషూద
నులును మధుకైటభ ప్రతీ♦పులును గాఁగఁ
దనరి వారిద్దఱును మహా♦త్తరులు నైరి. ౧౬ 118

క. వనమున కేగెఁ బ్రహేతియు, ఘనతపముం జేయుకొఱకుఁ♦గా ధర్మమతిన్
వినుతచరిత్రుఁడు హేతియుఁ, దనమది యత్నంబు చేసె ♦ దారక్రియకై. ౧౮

ఆ. అతఁడు కాలభగిని♦యయి భయావహయయి
యాహ్వయమ్మునను భ♦యయను దానిఁ
బెండ్లియాడెఁ దాని ♦ పృథుతరమతి; యంత
దనుజవిభుఁడు హేతి ♦ తన్వియందు. ౧౯ 120

క. కనియెను విద్యుత్కేశుం,డను తనయునిఁ బుత్రవంతు♦లగు వారలలో
ఘనుఁ డీతండను విఖ్యా,తిని గనియెం దాను; నట్టి♦ధీరునిసుతుఁడున్. ౨౦ 121

క. అతిశయదీప్తార్కనిభుం, డతులితతేజుండు సలిల♦మంతరమున నుం
డి తగం గన్పడునబ్జము, వితమున వర్ధిల్లె శౌర్య♦విస్ఫూర్తి మెఱయన్. ౨౧

* యక్షేతి భక్షణే ధాతు స్తథా రక్షస్తు పాలనే-అని మూ.

చ. తనయుఁడు భద్రయౌవనముఁ ♦ దాఁ గని రాక్షసవర్యుఁడై తనం
జన గురుశౌర్య మొప్పఁగ ని♦తాంతము రాజిలఁ గాంచి హేతి యా
తనికిని బత్నిఁ గూర్పఁ బ్రయ♦త్నంబును బొందె; ననంతరంబ యా
దనుజవరుండు హేతి సుతు ♦ దారయుతుం బొనరించుకోరికన్. ౨౧ 123

క. తనురుచి సంధ్యాతుల్యను, వనితామణి సంధ్యతనయ ♦ వరలక్షణయు
క్తను సాలకటంకట యనఁ, గను బరఁగెడుదాని సుతుని♦కయి వరియించెన్. ౨౨

క. రామా! విద్యుత్కేశున, కామహిళామణి నొసంగ♦నగు వరుఁడు మహా
ధీమంతుఁ డనుచు సంధ్యయుఁ, దా మదిఁ దలపోసి యొసఁగెఁ♦దనపుత్రికనున్.

సీ. అంతవిద్యుత్కేశుఁ♦డసురేంద్రుఁడాసంధ్యతనయామణింగళ♦త్రముగ్రహించి
పౌలోమితో దేవ♦పతివిహరించెడుగతిని గ్రీడించె; రా♦ఘువ! యిటువలెఁ
గొంతకాలం బేగఁ ♦ గోమలి యాసాధ్విసాలకటంకట ♦ జలధివలన
ఘనరాజిగర్భంబు ♦ గనునట్లు లప్పతివలన గర్భముఁ దాల్చె; ♦ వగుసదాని

తే. గర్భ మయ్యది జలధర♦గర్భతుల్య, కాంతి యలరార వెలసె నా♦ కాంత మంద
రాద్రికిం బోయి యగ్నిజం♦బైన యైశ, గర్భమును గంగ వదలిన♦కరణిఁ బ్రీతి.

క. కనియెను దనయుని; నందే, తనగర్భమునుండి పడిన♦తనయు మఱచి యా
వనితయు సురతప్రియయై, పెనిమిటితోఁ గ్రీడ సలిపెఁ ♦ బెంపెసలారన్. ౨౮

క. వనితావిసృష్టగర్భము, ఘనశబ్దసమస్వరుండయి ♦ కన్రుతరంబై
తనరారె నందుఁ బుట్టిన, తనయుఁడు *శరదర్కరుచిర♦తన్ గన్పడియెన్. ౨౯

క. పిసికిలి తనవదనంబున, నిడుకొని మెలమెల్ల బాలుఁ ♦ డేడ్చెను నపు డీ
శుఁడు సర్వమంగళాంబయు, తుండ వృషభాగామిఁ జనుచుఁ ♦ దోయదవీథిన్.

క. అఱుగుచు శిశు వేడ్చెడునా, స్వరము వినంబడఁగ గిరిజ♦సహితుండై క
ర్బురసూనుఁ డేడ్చు చుండుటఁ, బరికించెను; వానిఁ జూచి ♦ పార్వతి కరుణన్.

చ. పరశివు వేఁడె నంతఁ దన♦భార్య వచించినమాట నెంచి యా
దరమున నాపురాంతకుఁడు ♦ తద్దనుజాత్మజుఁ దల్లితో వయ
స్ఫురణమునన్ సమానునిగఁ ♦ జూడఁగ నొప్పెడునట్లు చేసి ని
ర్జరత నొసంగె నవ్యయుఁ డ♦రాతినిషూదనుఁ డక్షరుం డటన్. 3౨ 131

చ. పురము నొసంగె నభ్రమునఁ ♦ బొల్పుగ నొప్పెడునట్టిదాని భూ
ధరతనయాప్రియంబుఁ బరి♦తః పరిపూర్ణము చేయువేడ్క నీ
శ్వరియును రాక్షసావళికిఁ ♦ జక్కనిదౌ వర మిచ్చె నెట్లనన్
ధర నిఁకమీఁద రాక్షసని♦తంబిను లెల్ల మదుత్కృతిగన్. 33 132

క. కనుదురు సద్యోగర్భం, బును బ్రసవము తత్క్షణమునఁ ♦ బొలుచు జననితో
డను దుల్యమౌ వయస్సును, దనయునకుం గల్గియుండుఁ ♦ దథ్య మ్మిది యా.

* శరదర్క—శిశు శ్శరదర్కసమద్యుతిః—అనిమూ.

తే. అనియె; నంత సుకేశుఁ డ♦య్యంబవరము
చేత గర్వించి యద్భుత♦శ్రీసమృద్ధిఁ
గాంచి ప్రభువగు హరుని ప్ర♦క్కన సుబుద్ధి
యాతఁ డనియెన్నఁ దగినట్టు♦ లెసఁగి మెఱసెను. ౩౪ 134

క. నిరతము భక్తిపరుండై, వృషవర సంచార కతంబుఁ ♦ బొంది తమిఁ బురఁ
దరుఁ బోలి సంచరించెను, హరకరుణాప్రాప్తవిభవుఁ♦డై సుస్థిరుఁడై. ౩౫ 135

నాల్గవ సర్గము సంపూర్ణము.

౫ - వ సర్గము.

సుకేశునకు మాల్యవంతుఁడు, సుమాలి, మాలి యనుకొడుకులు పుట్టుట.

క. వరలబ్ధు సుకేశుని భాగ్యరతుం గని గ్రామణియను ♦ గంధర్వుఁడు భా
స్కరతుల్యదేహరుచియై, వరఁగు నతని కొక్కపుత్రి ♦ భాసిలు రామా!. ౧

క. దేవవతి యనఁగ రెండవ, శ్రీవలె విఖ్యాతయగుచుఁ ♦ జిత్తజుశరమే
గావలె ననఁదగు రూపము, యౌవనమును వెలయ నొప్పు ♦ నట్టి తనూజన్.

క. దనుజశ్రీవలె ధర్మం,బున నిల్చె సుకేశునకుఁ బ్ర♦మోదంబున; నా
వనితయు వరలబ్ధమహా,ధనునిం బ్రియుఁ బతిని బొంది ♦ తద్దయు వేడ్కన్.

చ. ధనమును గాంచి నిర్ధనుఁడు ♦ తా మదిఁ బొంగెడునట్లు తుష్టినిం
గనియె; సుకేశుఁ డాతరుణిఁ ♦ గాముకళత్రముఁ బోలుదాని నే
యనిశముఁ గూడి యంజనసు♦హాగజసంభవ మొందియున్న హా
స్తినిచయనాయకుండు సుఖ♦తిం దనచేడియఁ గూడి వేడుకన్. ౪ 139

తే. అలరు నట్లు ముదంబును ♦ నందుచుండె;
నంత నా దేవవతియందు ♦ నా సుకేశుఁ
డాత్మజుల మాల్యవంతుని ♦ ననురవరు సు
మాలి బలశాలియయినట్టి ♦ మాలి దనుజ. ౫ 140

సీ. త్రేతాగ్నిసంకాశ♦దేహులఁ ద్రిణయనసముల మువ్వరను రా♦క్షసవరులను
గనియె; నాసుతులు లో♦కత్రయమట్టు లవ్యగ్రులై త్రేతాగ్ను♦లట్టు లుండి
యుత్సాహ మనుశక్తి♦యును బ్రభుశక్తియు మంత్రశక్తియునను♦సుహితమంత్ర
ములు మూఁడు సుహితసు♦జ్జ్వలరీతిఁ బొల్చెడువడువున నుగ్రులై ♦ వాతపిత్త

తే. ములును శ్లేష్మము ననెడు పే♦రులను దనరు
నామయంబులరీతి భ♦యంకరులయి
యలరి రిట్లు సుకేశుని♦యాత్మభవులు
మువురు త్రేతాగ్నిసమతేజ♦ములఁ దనర్చి. ౬ 141

క. దినదినము వృద్ధినొందిరి, కనుఁగొనియు నుపేక్షచేయఁ♦గా రోగము లె
ట్లనయము వృద్ధిని మిగులం, గనునో యటు లసమములగు♦కాంతిస్ఫూర్తిన్.
క. జనకుండు తపోబలమునఁ, గనియె వరప్రాప్తిలబ్ధ♦కమ్రైశ్వర్యం
బని యెఱిఁగి మేరుభూధర,మునకుం గృతనిశ్చయులయి ♦ భూరితపంబున్. ౯౪

చ. ఒనరుపఁ బోయి; రగ్గిరి మ♦హోగ్రములౌ నియమంబులన్ మహా
దనుజులు వారు గైకొనుచు ♦ దారుణమై తగి భూతసంఘభీ
తిని గలిగింపఁ జాలి నియ♦తిన్ గడు రాజిలు నత్తపంబుఁ జే
యను నవు డూని; రంత దను♦జాధిపు లెంతయుఁ బూన్కి మీఱఁగన్. ౧౦
తే. సత్య మార్జవ మములన్ ♦ సమధికగుణ
ములను గూడుచు దుష్కర♦ములును నగుచు
వెలయుతపములచే లోక♦ములను మూఁడిఁ
టిని దపింపఁగఁ జేయుచు ♦ మనుజవితతి. ౧౧ 145

క. సురలను నసురుల నెల్లన్, బరమార్తిని బొందఁ జేసి ♦ బహుదుష్కరమై
పరఁగఁ దపం బొనరించిరి;, తరువాతన్ లోకవిభుఁడు ♦ ధాతయుఁ బ్రీతిన్.
చ. అనుపమమౌ విమానసమున♦యందు వసించి సుకేశపుత్త్రులన్
గనికర మొప్పఁగాఁ బిలిచి ♦ కాంతమృదూక్తిని బల్కె నిట్లు; మీ
కును వరదుండ నైతి మదిఁ ♦ గోరిక యేమొ? యనంగ నింద్రము
ఖ్యనిఖిల దేవతాయుతుని ♦ నబ్జజు వారలు గాంచి భక్తితోన్. ౧౨౪ 147
చ. వరదునిగా నెఱింగి తమ♦వర్ష్మము లెల్ల వడంకు భూరుహో
త్కరములు నాఁ జెలంగఁ బలు♦కంగఁ దొడంగిరి చేతు లొగ్గి; యో
పరమకృపామహార్ణవ! త♦పంబునఁ దృప్తిని బొంది మాకు స
ద్వరముల నీయఁగాఁ దమిని ♦ వచ్చితివేని మదీయవాంఛలన్. ౧౩౪ 148
సీ. విను మజేయులమయి ♦ విమతులను జయించి చిరజీవులమయి యే♦చింత లేక
యొకరి నొకరుగూడి ♦ నొందుచు నభివృద్ధి నుండఁగా వరముల♦నొసఁగవలయు;
ననెడు సుకేశుని♦తనయులఁ గని యట్లె యగుఁ గాక యని; విభుం♦డాత్మలోక
మున కేగె; బ్రహ్మ వి♦ప్రనికరవత్సలుం డరుగంగ రాత్రించ♦రాధిపతులు
తే. వారలంతట విధిదత్త♦వరముల గత
భయులుగా నొప్పి త్రిదశుల♦నరుసఁ బూర్వ
సురుల బాధింపఁ దొడఁగి; ర♦మరులచేతఁ
జంపఁ బడుచు మౌనీంద్రుల♦సమితి మఱియు. ౧౪ 149
క. సురలును జారణులును ద, స్కరయుచుఁ గాపాడునట్టి ♦ యధిపుఁడు లేమిన్
నిరయస్థులైన మనుజుల,కరణిగ నుండంగ; దనుజ♦కాంతులు దీప్తిన్. ౧౫౪
క. అలరుచు శిల్పివరుం డనఁ, బొలుపారెడు విశ్వకర్మ ♦ బుధనుతుఁ గృత్యం

బుల నవ్యయుఁడగు సుకృతిం, గలువహాసుం గాంచి తృప్తి♦పడలుకొనంగన్.

చ. పలికిరి రాఘవా! యిటులు; ♦ భవ్యతరోజనుఁ డేజముగన్ మహా
బలమును గల్గి యాత్మగుణ♦పౌరుషముం గలవారలందు మి
క్కిలి యశ మొంది దిక్కులను ♦ గెల్చి చెలంగెడు దేవతాళికిన్
గల హృదయేప్సితంబు లొనఁ♦గంగల దివ్యలసద్గృహంబులన్. ౧౯ 152

ఆ. కట్టి యిచ్చునట్టి ♦ ఘనుఁడు ఏవే కావె, గాన గురుమనీష! ♦ కడు జవమున
మాకుఁ గట్టి యిమ్ము ♦ మహితసౌధములను;, శీతశైలమేరు♦శిఖరులందు. ౨౦

క. మందరమును భూధరవర,మందును నీయిచ్చ దేని♦యందుం గలదో
యందు మహేశ్వరగేహ ము,నం దగు సౌధంబు సన్న♦నంబున నిపుడే. ౨౦

క. ఒనరించి యొసఁగుమా! చక్రసిరీతి ననంగఁ జిత్ర♦కౌశల మలరం
గను దగిన విశ్వకర్మయుఁ, దనభుజపారంబు మెఱయు ♦ దనుజేశ్వరులన్. ౨౧౪

క. కని పలికె మీరు వసియిం,పను దగు తావుల వినుండు; ♦ పర్వత మొకఁ డుం
డును దక్షిణవార్ధితటం,బునయందుఁ ద్రికూట మనఁగఁ ♦ బొల్చెడురుచులన్.

ఆ. మఱి సువేల మనఁగ ♦ మహి నొప్పు భూధర
మొండు గలదు దాని♦యందు నింద్రుఁ
డలరి యుండునట్టి ♦ యమరావతిని బోలి
యుండు మీకు వాస ♦ మొప్పు నందు. ౨౩ 157

సీ. ఈపర్వతములందు ♦ నొందైన నుండినా దనుజులారా! భూమి♦ధరమునడుమ
నలరుకూటంబున ♦ నంబుదం బనఁదగి యలరారుదానియం; ♦ దరయఁ బఱువు
లకున్నవఁ బోవఁద♦గక *టంకవిచ్ఛిన్నదిక్చతుష్కంబయి ♦ తేజరిల్లు
నచ్చోట ముప్పది ♦ యామడ లంతటి వి స్తీర్ణ మారీతి ♦ విమల మగుచు

తే. యోజనశతాయతంబున్న ♦ యొప్పునట్లు
కనకవరణావృతంబయి ♦ కనకతోర
ణావృతంబయి లంకాహ్వ♦యమునఁ బరఁగు
పురము శక్రాజ్ఞ చే నేను ♦ బూర్వ మొకట ౨౫౪ 158

క. కరకౌశలము గనంబడ, వరమణిఖచితంబు నగుచు ♦ భాసిల్లుగృహో
త్కరముల నలరఁగఁ గట్టితి, సురరిపువరులార! యందు ♦ శుభతమరీతిన్. ౨౬

ఆ. ఎవరిబాధ లేక♦యే యుండఁ దగుఁ గాన
నట వసింపుఁ డింద్రుఁ ♦ డాదియైన
యమరు లాదరమున ♦ నమరావతిని బొంది
నటు దురూహ్యమైన ♦ యట్టి లంక. ౨౬౪ 160

క. దనుజసమూహావృతులై, మనమున నేశంక లేక ♦ మహితోత్సాహం

* టంకచ్ఛిన్నచతుర్దిశ-అనియూ.

బున నుండుఁ దగుల నొంచుచుఁ, గనకుండఁగ శత్రువీడఁ ♦ గలకాలంబున్.

క. సిరు లలరఁగ నివసింపుఁడు;, పరమాద్భుతరీతి నంచుఁ ♦ బలుకు నతనివా
క్పరిపాటిని విని రాక్షస,వరు లంతట లంక కేగి ♦ వైభవ మలరన్. ౨౭½ 162

క. దనుజసహస్రావృతులై, గన దుష్ప్రసహులును నగుచుఁ ♦ గ్రాలుచు మోదం
బున నివసించిరి;, రామా, వినుతంబై హేమగేహ♦వితతం బగుచున్. ౨౮½

క. కదలింప నశక్యంబై, పొదలెడు ప్రాకారపంక్తి ♦ భూరిశిఖయున్
మదికిఁ బ్రమోదం బొసఁగం,గఁ దగన్ రాజిల్లు లంకఁ ♦ గర్బురవర్యుల్. ౨౯

క. సుర లమరావతి నొందిన,కరణిన్ గురువైభవములఁ ♦ గ్రాలుచు నివసిం
చిరి; స్వేచ్ఛమీఱ నీవిధి, సురవైరులు కాపురంబు ♦ సొంపుగఁ జేయన్. 30

సీ. ఆసమయమ్మున♦యందు నర్మదయను గంధర్వి బహుధర్మ♦కలితచిత్త
యలరారుచుండె; నా♦యశివ హ్రీశ్రీకీర్తిసన్నిభద్యుతిగల ♦ సాధుపుత్రి
కాత్రయంబును బ్రీతిఁ♦గాంచె; రాక్షసజాతి గానిదయ్యును నామె♦కన్యకలను
జ్యేష్ఠక్రమంబునఁ ♦ జెలఁగి యాకర్బురవరులకు సంపూర్ణ♦వైభవమున

తే. మించు చంద్రునివలె నొప్పు♦మృదుముఖముల
నలరు నారీమణుల నిచ్చె ♦ నసురవరులు
ముగురు గంధర్వకన్యకల్ ♦ ముగురు ప్రీతిఁ
గాచుచుండిరి; నర్మద♦కన్యకలను. 33 166

క. *దనుజేంద్రులకున్ హర్షం,బున నుత్తరనామధేయ♦మునఁ బొల్చెడు తా
రను బెండ్లియాడ నిచ్చెను, దనుజాధిపు లానుకేశ♦తనయులు రామా!. 33½

ఆ. పెండ్లియాడి వారిఁ ♦ బ్రేమమీఱఁగఁ గూడి
యచ్చరలను గూడి ♦ యమరు లెట్లు
విహరణంబు చేసి ♦ రహరహంబును నట్లె
క్రీడ సల్పి; రంత ♦ క్షితిపతేంద్ర!. ౩౪ 168

క. తనుజితరతియై సుందరి, యనఁ బరఁగెడు మాల్యవంతు♦నంగన, యతఁ డా
వనితామణియందుం గని,యెను దనయులఁ దద్విధంబు ♦ నెఱిఁగింతు విభూ!.

తే. యజ్ఞకోపాఖ్యుఁడును విరూ♦పాక్షదుర్ము
ఖాహ్వయులు వజ్రముష్టియు ♦ నట్లె మత్తుఁ
డనెడువాఁడు నున్మత్తుండు ♦ నతిబలాఢ్యుఁ
డైన సుప్తఘ్నుఁ డనువార ♦ లైరి సుతులు. ౩౫ 170

క. అనలాహ్వయమునఁ బరఁగెడు, తనయయు సుందరికిఁ బుట్టె ♦ ధరణీనాథా!
దనుజేంద్రుఁ డాసుమాలికి, వనితామణి కేతుమతియు ♦ భార్య యగుఁ గదా.

క. పరిపూర్ణశశినిభానన, తరుణులలో మేటి యగుచుఁ ♦ దనపతిప్రాణో

---

* దైవత్యే భగదైవతే-అనిమూ.

త్కారమున గంటెను మిక్కిలి,యు రాగమునఁ దన్నుఁ జూడ♦నొప్పెనురామా!.

క. దనుజేంద్రుఁ డా సుమాలియుఁ, గనియెం గుమారులను బుత్రి♦కలదీర్ఘభుజా!
విను మెఱిఁగించెదఁ గ్రమముగఁ, దనసతియం దంత నతఁడు♦దారగుణులనున్.

సీ. ఆత్మజన్ములఁ బ్రహ♦స్తాకంపనాఖ్యుల వికటాఖ్యుఁ గాలకా♦ర్ముకుని దండుఁ
డను వాని ధూమ్రాక్షు;♦నతిబలశాలియై యలరు సుపార్శ్వ,సం♦హ్రాదిఁ బ్రఘసు;
భాసకర్ణుం డనఁ ♦ బరఁగు వారల నుఱి పుష్పోత్కటాఖ్యచేఁ ♦ బొలుచుదాని
నమలశుచిస్మిత♦యగు కైకసిని నక్ష్మె కుంభీనసిని గనెఁ ♦ గూఁతులఁ దమి;

తే. మాలియును రాక్షసునిభార్య ♦ మహితరూప;
వసుధయన నొప్పు గంధర్వ ♦ వారిజాక్షి
యక్షసుతతోడ నుద్దియై ♦ యలరుఁ జారు
నయనశోభను గనుచు బ♦ళియని మెచ్చ. ౨౨ 174

క. విను మానుమాలియనుజుం, డనురాగము మీఱ భార్య♦యందుఁ బడసె స
త్తనయుల నెఱిఁగించెద నో,మనుజాధిప! వినుతసకల♦మంగళసుగుణా!. ౨౩

క. అనిలానలసంపాతులు, ఘనుఁడై తగు హరుఁడు వీరు ♦ కడు సుగుణయుతుల్
మనయవ్విభీషణునకున్, మననునకున్ బ్రీతిఁ గూర్చు♦మంత్రులు రామా!.

క. మాలేయులైన వీరలు, చాలబలాఢ్యులు మహర్షి♦శమనులు నగుచుం
గ్రాలిరి; మాలిప్రముఖులు, పాలితదనుజాళు లగుచు ♦ బహుపుత్త్రకులై. ౨౪

చ. దనుజులఁ గూడి శక్రముఖ♦దర్పసమగ్రనిశాచరాధులన్
మునులను నాగదానవులఁ ♦ బూనిక మీఱఁగఁ గష్టపెట్టుచున్
ఘనగతి గాలి మించి త్రిజ♦గంబుల నష్టము లేక స్వేచ్ఛగాఁ
జనుచును మృత్యువట్లు పృథు♦సంగర సీమలఁ దేజ మొప్పఁగన్. ౨౫ 178

క. వరదానగర్వితులుగాఁ, బరఁగుచుఁ గ్రతుకార్యములకు ♦ భంగము తారే
యరయుచుఁ జేయుచుఁ బొల్చిరి, ధరణీశా! వారిఁ జెనకఁ♦దలఁపరు సురలున్.

ఐదవ సర్గము సంపూర్ణము.

౬-వ సర్గము.

దేవతలు శంకరునకడ కరిగి దానవబాధలఁ జెప్పుట.

చ. దనుజులు తమ్ముఁ జంపుటకు ♦ దారుణభంగిని బూన నొచ్చి యా
మునులను సత్తపోధనుల ♦ ముం దిడుకొంచు సుపర్వులెల్ల భీ
తిని గని యామహేశ్వరుని ♦ దేవవిభున్ శరణంబుఁ గోరఁగాఁ
జని; రట వెండికొండపయి ♦ సర్వసుపర్వసుపూజితాంఘ్రియై. ౧ 180

సీ. జగములఁ బుట్టింప ♦ నణయింపఁగాఁ బెంపఁ గర్తయై, పుట్టువు ♦ గనక పొల్చి
యవ్యక్తరూపుఁడై ♦ యఖిలలోకాధారుఁడయి పరమబ్రహ్మయై ♦ యాఖిలమానస

దానె గురుండయి ♦ దర్పకాంతకుఁడయి త్రిపురహారుండయి ♦ త్రిణయనుఁడయి
పొల్చెడునట్టి యా ♦ భూతనాథుం గాంచి యంజలిం బట్టి యి ♦ ట్లనిరి భీతి

తే. గదదోక్తుల; భగవంత! ♦ కామహారణ!
యాసుకేశునితనుజాతు ♦ లజానివరము
లంది గర్వించి యెల్లర ♦ ననిశ మేచి
బాధ చేయుచున్నారు ♦ పరమపురుష!. ౪ 181

చ. సురరిపు లీవిధిం గడఁగి ♦ స్రుక్కఁగఁ జేయఁగ మానివాసముల్
కర మశరణ్యరీతిఁ గని ♦ కాంతము లయ్యెను దిక్కులేనివై
పరఁగెను; స్వర్గపత్తనము ♦ బాగుగఁ బ్రోచెడు సర్వదేవతే
శ్వరుఁడు పదచ్యుతిం గనియె ♦ వారలు కంఠముఁ బట్టి త్రోయుటన్. ౫౨ 182

క. సురపురిఁ గ్రీడించెద రా, శరవీరులు మఱియు నేనె ♦ చక్రిని దేవే
శ్వరుఁడైన హరుఁడ నేనే, పరమేష్ఠియు నేనె దేవ ♦ పతియును నేనే. ౫౪ 183

ఆ. యముఁడ నేనె వరుణుఁ ♦ డనువాఁడు నేనె నే, నబ్జవైరి నగ్నిఁ ♦ డనఁగ నేనె
యనుచు నొక్కఁ డొక్కఁ ♦ డజనరదానదర్పితులు గానదనుజ ♦ పతులు సతము.

చ. అనిమొన దుష్ప్రధర్షులయి ♦ యూడుచుఁ బాడుచు నున్నవార లా
దనుజులసేవకుల్ మఱియు ♦ దారుణరీతులఁ బల్కుచుందు రా
దనుజభయార్తులైన మముఁ ♦ దప్పక ప్రీతి గ్రహించి కావవే
[1]తను వశివంబుఁ దాల్చి సుర ♦ దస్యుల వారలఁ జంపు మోవిభూ!. ౬ 185

ఆ. అభయ మిమ్ము మాకు; ♦ నని దేవతలు వేఁడ
నీలలోహితుండు ♦ నిఖిలసురులఁ
గాంచి [2]యాసుకేశ ♦ కర్బురతనయులు
తనకు భక్తు లగుటఁ ♦ దలఁచి మదిని. ౬౪ 186

చ. తనయులవంటివార లనిఁ ♦ దన్మతినిం గలిగించు టెట్టులం
చను దలపోసి యిట్లనియె ♦ సూనృతవాక్కుల; భక్తులార! నే
నని నలదానవోత్తముల ♦ నర్హము గాదు వధించు టెన్ని మీ
కును దగునట్టి మంత్రమును ♦ గొంకక చెప్పెద నాలకింపుఁడీ!. ౯౪ 187

క. దనుజుల వారలఁ జంపెడు, ఘనుఁ డెవఁడో యొకపడఁగఁ ♦ గల దద్దానన్;
జనుఁ డిట్టి సముద్యోగం, బును గైకొని దివిజులార! ♦ మునివరయుతులై. ౧౦౪

క. శరణుని విష్ణువుఁ బరమే, శ్వరునిన్ దర్శించి వేతలు ♦ వావుఁ డనుచు శ్రీ
పతుఁ గోరుఁ డావిభుండును, బరిమార్చును వారి నెల్లఁ ♦ బౌరుష మలరన్. ౧౧

---

1 అశివం వపు రాస్థాయ జహి దైవతకంటకాన్-అనిమూ. 2 సుకేశం ప్రతి సాపేక్షః- అని
యు. కేశస్య స్వాశ్రితత్వాత్ తత్పుత్రవధానౌచిత్య ఇత్యాశంక్యే త్యాహ-అనివ్యాఖ్య.

చ. అని పరశంకరుండు పర♦మాద్భుతరీతి వచింప నీశునిం
గని జయశబ్దపూర్వకము♦గా నుతియించి నిశాచరేంద్రభీ
తిని వెత లొందువారగుటఁ ♦ దెప్పున విష్ణుసమీపభూమికిన్
జని దరచక్రశోభితుని ♦ శార్ఙ్గధరుం గని భక్తిమీఱఁగన్. ౧౨౫ 190

చ. వలగొని మ్రొక్కి స్తోత్రముల ♦ వాసవముఖ్యులు సన్నుతించి దో
ర్బలముల విఱ్ఱవీఁగు సుర♦వైరుల మాలి సుమాలిముఖ్యులన్
గలవిలపాటుచేతఁ బలు♦కంగఁ దొడంగిరి; దేవదేవ! శ్రీ
విలసితవక్ష! మా వెతల ♦ విందువు గాక సుకేశపుత్రకుల్. ౧౩ 191

క. వరదానగర్వితులు ముగ్గురు త్రేతాగ్నులను బోలి ♦ క్షోణి వెలయుని
ర్భర తేజంబులఁ గ్రాలుచుఁ, ద్వరపడి మాస్థానములను ♦ దయమాలి విభూ!.

క. బలవంతంబుగఁ గొని యుజ్జ్వలలంకానగరమందు ♦ వసియించిరి వా
రలు; లంక త్రికూటాఖ్యాచలమున దుర్గమముగాఁగ ♦ సాంద్రవిభూతిన్.

తే. వెలయుచున్నది రాక్షస♦వీరు లెపుడు
మమ్ము బాధించుటే తమ♦సమ్మదంబు
గాఁగ నెంచుచున్నారు; ♦ గాన వారి
మాహితము గోరి వధియింపు ♦ మధువిరోధి. ౧౨౯ 194

క. శరణముగ నిన్నుఁ గంటిమి, సురనాథా! దిక్కు నీవె ♦ చూ! మాకెల్లన్;
నిరుపమచక్రంబున నిర్జరవైరి ముఖాబ్జములను ♦ క్ష్మాస్థలిఁ బడఁగన్. ౧౬

చ ఒనరుతునంచు మాకు వర♦మో మధుసూదన! యిమ్ము, గేహముల్
గనఁ జనువార మార్తిని ని♦కామము పొందిన మాకు దిక్కు నీ
వనుచును నమ్మినార మిఁక ♦ నన్యుఁడు లేఁడు సుమీ! దురాత్ములన్
వనజభవప్రదత్తవర♦వారమదోద్ధతులన్ సబంధులన్. ౧౭౫ 196

క. దనుజుల వారిని భాస్కరుఁ, డనూననీహారరాశి ♦ నాత్మకరములన్
బనివూని చెండుగతిఁ జక్రనితాంతస్ఫూర్తి మాయఁ♦గాఁ జేయఁదగున్. ౧౭

కవిరాజవిరాజితము:—

అని యిటు దేవత ♦ లందఱు పల్క జ♦నార్దనుఁ డాదృతి ♦ న్యాయముగా
దనుజుల కెంతయు ♦ దారుణభీతిని ♦ దానె యొసంగఁగఁ ♦ దత్క్షణమే
మనమున నెన్నుచు ♦ మానుఁడు భీతుల ♦ మ్రందఁగఁ జేసెద ♦ మార్తుర నే
నని మఱి పల్కెను ♦ సాహససత్కృప ♦ నాయతభూతుల ♦ నంది తగన్.

తే. దర్పమున మించి యున్న యా♦దనుజవర్యు
నా సుకేశుని నెఱుఁగుదు ♦ నతనిసుతుల
నాత్మ నెఱుఁగుదు వారల♦యందు జ్యేష్ఠుఁ
డగుఁ గదా మాల్యవంతుఁ డో♦యమరులార!. ౨౦ 198

క. దనుజాధములను మర్త్యా,దను మిక్కిలి మీఱి యున్న ♦ దర్పయుతుల నే
ననిఁ జంపెదఁ గ్రుద్ధుఁడనై, మనములసురలార! భయము♦మానుఁడు మీరల్.

క. అనియిటు ప్రభవిష్ణుం డా,జనార్దనుఁడు విష్ణుమూర్తి ♦ సాంద్రకరుణఁ బ
ల్కిన నిర్జరు లా దేవుని, వినుతించుచు నేగి రెంతొ♦వేడ్క నపతికిన్. ౨౨

క. తరువాత మాల్యవంతుఁడు, సురవర్యులయుద్యమంబుఁ♦జొప్పును విని సో
దరులను వీరుల నిర్వురఁ, బరికించి వచించె నిట్లు ♦ ప్రౌఢిమ మెఱయన్. ౨౩

మాల్యవంతుఁడు తనతమ్ములతో దేవతలప్రయత్నముఁ దెల్పుట.

ఉ. సోదరులార! దేవమును ♦ లొక్కటఁ గూడి మహేశుఁ జేరఁగాఁ
బోదగుసంచుఁ బల్కికొని ♦ పోయి క్రుధన్ మనలన్ వధింప నెం
తే దగువాఁడు శంకరుఁ డ♦హీనధరుం డని శంభుఁ గాంచి స
న్మానము మీఱఁ ద్ర్యంబకుని♦మ్రోలను నిల్చి వచించి రివ్విధిన్. ౨౪ 203

క. వరదానబలోద్ధతులై, పురహరణ! సుకేశదనుజ♦పుత్త్రులు మువ్వు రు
ర్వ్వర భీతిలేక తిరుగుచుఁ, బరభీకరతనువు లొప్పఁ ♦ బరిపరి మమ్మున్. ౨౫

ఆ. కరుణ యింత లేక ♦ గాఱిఁబెట్టుచు, నున్నవారు దేవ! ♦ యుగ్రభీతి
గలుగఁ జేయుచున్న ♦ కఠినరాక్షసతిర,స్కృతుల మగుటచేత ♦ నిండ్ల యుందు.

క. మేము వసింపఁగఁ జాలక, యీమెయి నిట వచ్చినార ♦ మిఁక మాహితమున్
గామహరా! మది నెంచుచు, వే మఱింపుము మహాత్మ! ♦ విషధర! యీశా!.

క. అరులను హుంకారమ్మునఁ, బరిమార్చెడువాఁడ వీవె ♦ పటుహుంకృతి నీ
సురవైరుల దహియింపుము, కరుణాకర! యంచు వేఁడఁ♦గా నప్పలుకుల్. ౨౬

*క. విని యంధకసూదనుఁ డా,త్మను సంతసపడక కరము ♦ మస్తకమును నే
వను బూని విదల్చుచు ని,ట్లనియెను; సురలార! రాక్ష♦సాధిపు లనిలోన్. ౨౭

తే. నాకవధ్యులు కాన మం♦త్రంబు మీకుఁ
జెప్పువాఁడను వారలఁ ♦ జెండువానిఁ
దెలియనగు దానఁ; జక్రగ♦దలను దాల్చి
కరము లొప్పంగ రిపుజన♦కాలుఁ డగుచు. ౨౮ 209

క. పీతాంబరంబుఁ దాలిచి, శ్రీతరుణీప్రియుఁడు నగుచుఁ ♦ జెలఁగు హరిని సం
ప్రీతిని శరణముఁ గనుఁడీ, యీతరుణమునం దనంగ ♦ నీశ్వరుపలుకుల్. ౩౦

చ. విని సుర లాహరోక్తమగు ♦ విస్తృతమంత్రము మంచి దంచు నా
యనఘుని దర్పహారిని మ♦హాత్ముని మ్రొక్కుల సంతసంబునుం
గన నొనరించి యంత ముర♦ఘస్మరుసద్మముఁ జేరి చెప్పి రా
తనికి సమస్తమున్ ; హరియుఁ ♦ దద్దయు నార్తిని గన్నవారలన్. ౩౧ 211

* శిరః కరం చ ధున్వాన ఇదం వచన మబ్రవీత్-అనిమూ. ధున్వాన ఇతి సురోక్తస్యా గత్యర్థా ద్యోతనమ్-అనివ్యాఖ్య.

క. శతముఖముఖ్యులఁ గని యా, దితిజుల నెల్లను నే వధించెద మీరల్
గతతాపు లగుచు నుండుం, డతిశయమోదమున నంచు నాకృతిఁ బలుకన్.

క. సుర లరిగిరి, భయభీతులఁ, బరిరక్షించెదను దేవవైరుల నెల్లం
బరిమార్తు నంచుఁ బ్రతినను, హరి యొనరిచెఁ గాన దానవాధిపులారా!.

క. మనమున దీనిఁ దలంపుఁడు, వనజాక్షునిబాధ గనక వర్తిలు టెట్లో
మును పాహిరణ్యకశిపుం, డనుపమబలులైన దేవతారులు కలనన్. ౩౩

సీ. హరిచేతఁ దెగిరి; సుమాలిభుజుండై తగు నక్కాలనేమి సంహ్రాద నముచు
లును రాధేయను ఖ్యాతిఁదనరిన రాహుసాంగ నకుఁ గుమారుఁడై ఘనబలాఢ్యుఁ
డై నరాధేయుండు నారీతి బహుమాయి యనువాఁడు ధార్మికుండై నలోక
పాలుఁడన్ కర్బరపతి యమళార్జునుల్ హార్దిక్యుఁడును శంభుఁడను దనుజుఁడు

తే. మఱి నికుంభకుఁడను నిట్టి మహితసత్వ
బలసను గనిశాచరపతులు దాన
వులును రణమున హరిఁ దాఁకి గెలువుఁ గొనుట
వినఁగఁ బడ లేదు; తలపోయ వీర లెల్ల. ౩౬ 215

క. క్రతుశతముల నొనరించియు, హితఫలములఁ బొంది మాయలెల్లఁ దెలియఁగాఁ
గృతసర్వశస్త్రశిక్షకు, లతిభయదులు శత్రువులకు నైఘనమతులై. ౩౭

చ. అనిమొన వేనవేలుగ సురాధిపుఁ డో హరిఁ దాఁకి యంతకుం
గనఁ జని రీచరిత్రమును గాఢముగాఁ దలపోసి యేవిధం
బునఁ బనిచేయ క్షేమమును బొందుదుమో యటు చేయఁ బూనుఁడీ
మనల వధింపఁ బూను హరి మ్రందఁగఁ జేయ నశక్య మెట్టులున్. ౩౮

చ. అనిన సుమాలి మాలియును నవ్వచనంబుల మాల్యవంతుఁ డి
ట్లని వెత నూని పల్కు విని యన్నను గాంచి వచించి రిట్టు; [1]లిం
ద్రుని భగుఁ డర్యముండు గని తోరపువేడుకఁ బల్కునట్లు; లో
ఘనధిషణా! యభీష్టములఁ గాంచితి మిచ్చితి మెల్లయర్థముల్. ౩౯ 218

క. చక్కఁ బఠించితి మాదృతి, మిక్కిలి భాగ్యములఁ గూర్చి మేలని పొగడన్
దిక్కుల నేలితి మాయువు, నిక్కముగ నపారము గద? నిర్మలకీర్తి!. 219

తే. అనుయంబులు తగులనియట్టు లొప్ప
కాయములఁ బొందితిమి, సరిగా స్వధర్మ
మెల్ల జరపితి; [2]మత్క్షోభ్యమే యనఁ దగి
శస్త్రవీచికమగు దేవసాగరమును రం౪ 220

---

1 ఊచతు ర్భ్రాతరం జ్యేష్ఠ మశ్విన్నా విన వాసవమ్-అని పాఠాంతరము గలదు. భగంశా విన వాసవా-అను పాఠము తెలుగుగాఁ గానఁబడు. భగంశా=అనఁగా భగుఁ డర్యముఁడు నను సూర్య మూర్తిభేదదేవతలు. 2 దేవసాగర మక్షోభ్యం శస్త్రోర్మిం ప్రవిగాహ్య చ-అనియా.

క. లీలఁ బ్రవేశించితి మరి,జాలంబులఁ బాఱఁదోలి ♦ సరి యొవ రనుచుం
గ్రాలితిమి గదా? మృత్యువు, గ్రోలఁ గలదె ప్రాణవాయు♦కూటము దేవా!.
క. హరిహరసురపతిశమనులు, దురమున మనశక్తిచేతఁ ♦ దోలఁగక నిల్వం
దరమని తలఁతురె; భీతిన్, బఱగెత్తుదు రట్టి మనకు ♦ భయ మెట్టు లగున్.
క. మనకును హరికిని ద్వేషం, బనఁ గలుగదు హేతు వేమి? ♦ యందులకున్, శ్రీ
శున కపకారము నంతయు, మనవంకం గల్గ దెవుడు ♦ మాట లిఁకేలా?. ౨౩
చ. మనపగవారిదోషమున ♦ మాధవుచిత్తము చంచలించఁగా
వున మన కెల్లసైన్యములఁ ♦ బ్రోగు నొనర్చి సురారివీరులం
గొని కడుసైకమత్యమునఁ ♦ గొంకక దేవతలన్ వధింత మా
యనిమిషులే కదా మనల ♦ నంతము నొందఁగఁ జేయఁ బూనుటల్. ౨౨౫
చ. అని యిటు హెచ్చరించి మును ♦ రాయుతసత్త్వలు సైన్యయుక్తులై
యని యొనరింపఁగాఁ దగిన♦యట్టి తెఱంగు పొసంగ నంచుఁ జ
క్కనిగతిఁ జాటఁ బంచి బల♦కాంతుల నెల్ల బహూకరించి చ
య్యన నలజంఘవృత్రదను♦జాధిపసేనలు వోలెఁ బూన్కితోన్. ౨౬ 225
క. సురపురి కేగిరి పెనుసం,గర మొనరింపంగ; భూప♦కాంతా! రామా!
సురవైరు లిట్లు నిశ్చయ,పరులై యుద్యోగ మలరఁ ♦ బటుసత్త్వములన్. ౨౬౫
తే. తనువు లప్పుడు వెలుఁగొందఁ ♦ దరలి చనిరి;
రథములను నెక్కి వారణేం♦ద్రములఁ గూడి
*గిరిసమానంబులగు సాధు♦తురగములను
ఖరసృమభ రాజి; నుష్ట్రాళిఁ ♦ గడఁగి యెక్కి. ౨౭౫ 227
సీ. శింశుమారముల నా♦శీవిషంబులఁ గచ్ఛపంబుల మకరమీ♦నంబుల గరు
డోపమంబులు గాఁగ ♦ నొప్పు పక్షుల సింహములను వ్యాఘ్రంబుల♦భూరిరోష
ముల నొప్పు పందిగ♦ముల సృమరంబులఁ జమరీమృగంబుల ♦ శరభసముగ
నెక్కి లంకాపురం ♦ బొక్కటఁ బాసి రాక్షసులు నిర్భరబల♦గర్వ మెల్ల
ఆ. సురలతోడఁ బోర ♦ సురపురి కేగిరి;, భూతము లెవి లంక♦పురమునందుఁ
గాపురంబుచేయుఁ ♦ గడుభయసూచకం,బులగు చిహ్నములను♦బోలఁ గాంచి.
క. పుర మిద్ది వినాశముఁ గను,కరణిని గన్పట్టె ననుచుఁ ♦ గనలి హృదయముల్
పరిచలనము నొందఁగ నె,వ్వరుసం జూచినను గుందు ♦ వదలక యుండెన్.
చ. అరదము లెక్కి యిట్టు లసు♦రాధిపు లెల్లరు వేనవేలుగాఁ
బరుగిడుచుండి రాదివిజ♦వారముఁ గూఱ్పతలంపుచేత; ని
ష్కరణిఁ బ్రయత్నపూర్వకము♦గాఁ జనువారికి మార్గమందె దు
ర్భరములుగాఁగ దుశ్శకున♦వారము లప్పుడు తోఁచె ముందటన్. ౨౯౫ 230

* హర్యైశ్చ గిరిసన్నిభైః-అనిమూ.

తే. తమ్ముఁ గాలము పురికొల్పు ♦ దారుణభయ
ముగ గనంబడఁ జేయుచు ♦ భూతము లొగి
విషమసంస్థానములనుండి ♦ వికృతరూప
ములను బొల్చుచుఁ దోఁచెను ♦ విలయ మనఁగ. ౨౩ 231

క. భూమిని నాకాశంబున, నామెయిఁ గన్పడుచు రాక్ష♦సానీకము లు
ద్దామాహవమునఁ దప్పక, యే మృతిఁ గను నంచుఁ దెలుపు♦చీగతిఁ దోఁచెన్.

సీ. అంబుదంబులు పర్వి ♦ యస్థుల నుష్ణరక్తంబును వర్షించెఁ; ♦ గంధి హద్దుఁ
దాఁటెను భూరిభూ♦ధరములు చలియించె నట్టహాసమ్ముల ♦ నాచరించు
చును మేఘనిస్వనం♦బును బోలు ధ్వని గల్గ నాడుచు భూతస♦హస్రములొగిఁ
బైపయిఁబడుచుండె ♦ భయదదర్శనముల నక్కలునున్ దారు♦ణముగఁగూయ

తే. సాగె; గ్రద్దలపిండు వి♦శాలభాగ, మాక్రమించి ముఖంబుల ♦ నగ్నికణము
లట్టె పడుచుండ నంబర♦మందు వారి,పై నలాతచక్రంబునఁ ♦ బర్వి తిరిగె.

క. అరుణచరణయుక్తములై, పరఁగి కపోతములు భీతిఁ ♦ బరుగిడఁ దొడఁగెన్
ద్వరపడి శారిక లట్లే, పరుగిడెఁ గాకములు నభ్ర♦పథమునఁ జనుచున్. ౨౪

తే. *అఱచుచుండెను బిల్లులు ♦ నట్లె ద్విపము
ఖములు ఘోషించుచుండె ర♦క్కసులు చాల
బలమదంబులు గల్గిన♦వార లౌట
నమ్మహోత్పాతములను ల♦క్ష్యంబు గొనక. ౨౮ 235

తే. పాశములఁ గూర్చి మృత్యువు ♦ పట్టి తమ్ము
నీడ్చుచుండుటఁ జనుచుండి ♦ రిది యసమయ
మని తలంపక; యప్పుడు ♦ దనుజవరుల
కందఱకు ముందు నుత్సాహ ♦ మతిశయిల్ల. ౨౯ 236

క. ఘనబలులు మాల్యవంతుం, డనఁగ సుమాలియును మాలి♦యనఁగ నలరు నా
దనుజేంద్రులు క్రతువులకున్, ధనంజయులరీతి నుగ్ర♦తం జని రంతన్. ౩౦

చ. దనుజులు మాల్యవచ్ఛిఖరి♦తల్లజమున్ సతతంబు నాశ్రయిం
చినగతి మాల్యవంతు సర♦సీరుహసంభవు నిర్జరుల్ వలెన్
ధన మిడు దాత యాచకుల♦తండమురీతి సమాశ్రయించి; రా
దనుజవరేణ్యవాహినులు ♦ దారుణమేఘరవంబుచాడ్పునన్. ౩౧ 238

క. ధ్వని చేయుచు విజయేచ్ఛలఁ, జనియెన్ మాలియును భూరి♦సైన్యముదానిన్
దనశక్తి నడుపుచుండెను; వనజాక్షుఁడు దనుజవరులు ♦ వాసవుపురినిన్. ౩౨

తే. పట్టుకొన నెంచి వచ్చుట ♦ పాడి తప్పి
యుద్ధతిని బూని యుండుట ♦ యొక్క దేవ

---

* బిడాలా వైద్విపాదయః-అనుపాఠము వ్యాఖ్యానకర్త లంగీకరించినది. మార్జాలా వై ద్విపాదికాః-అనుపాఠముకూడఁ గలదు.

దూతవలనను విని మదిఁ ♦ బ్రీతిఁ గొనియె
యుద్ధమును జేయఁ దగునను♦నూహ నపుడు;. ౬౩ 240

చ. మనమున యుద్ధనిశ్చయము ♦ మాధవుఁ డివ్విధిఁ జేసి దివ్యమై
తనరి సహస్రసూర్యరుచి♦ధామముగాఁ గనుపట్టుచున్ జయం
బును గలిగించు సత్కవచ♦మున్ ధరియించి క్షయంబులేని బా
ణనికరపూర్ణతూణముల ♦ నైజవిలాసము మీఱుచుండఁగన్. ౬౪ 241

సీ. మూఁపుల బంధించి ♦ భూరిఖడ్గముఁ దాల్చి శ్రోణిసూత్రముఁ గట్టి♦సొంపుమీఱ
శంఖగదాచక్ర♦శార్ఙ్గముఖాయుధవరములఁ గరములఁ ♦ బట్టి శైల
సంకాశుఁడై పక్షి♦సత్త్వంబునన్ మించు వైనతేయుని నెక్కి ♦ వాసవాది
సురలను గావ నా♦శరులను ద్రుంపంగఁ జనియె వేగంబునఁ ♦ జక్రపాణి;

తే. యిట్లు తార్క్ష్యునిమూఁపుపై ♦ నెక్కి శ్యామ
వర్ణమున దేహ మొప్పంగఁ ♦ బచ్చనిరుచి
నలరు నంబరమును దాల్చి ♦ హరి మెఱుపులఁ
గూడి మేఘము స్వర్ణాద్రి♦కూటముపయి. ౬౫ 242

క. విలసిల్లెడుచాడ్పున ను,జ్జ్వలశోచి స్తతి వెలింగె; ♦ సకలమునినుప
ర్వులచేత సిద్ధగంధ,ర్వులచే ఫణివర్యయక్ష♦రుద్రులచేతన్. ౬౬ 243

క. వినుతింపఁబడుచుఁ జక్రా,సిని శాతమహాయుధములు ♦ జృంభచ్చాపం
బును శంఖముఁ గరములఁ దా,ల్చి నిశాచరసైన్యములను ♦ జేరెం బ్రీతిన్.

చ. గరుడునిపక్షయుగ్మమునఁ ♦ గల్గినవాయువుచే బలంబు లా
తురపడఁ గేతనంబులును ♦ దూల మహాస్త్రము లెందు నందు సం
గరధరణిం బడంగ సుర♦కాంతవిరోధులసేన లప్డు *వ
స్త్రములు దూల నీలమను♦శైలముపోలెఁ జలించె నెంతయున్. ౬౮ 245

ఆ. పలలరక్తపంక♦పరిభూషితములు యు,గాంతవహ్నిసన్ని♦భాంగములును
నుగ్రములును నైన ♦ యురుతరాయుధముల, హరినినొంచిరరిస♦హస్రములని.

౬౮వ సర్గము సంపూర్ణము.

---

౬౯ - వ సర్గము.

విష్ణుమూర్తి మాలిం బొలియించుట.

క. హరిగిరి నారాక్షసజల,ధరములు శరవృష్టినిన్ ని♦తాంతధ్వను లం
బరమున మ్రోయఁగ ముంచిరి, గురుమేఘము లమితవృష్టిఁ♦గురిసి గిరివలెన్.

---

* చచాల తద్రాక్షసరాజసైన్యం చలోపలో నీల ఇవాచలేంద్రః-అనిమూ.

క. శ్యామచ్ఛాయను నిర్మలుఁ, డౌ మాధవుఁ డప్డు నల్ల♦నగు తనురుచి ను
ద్దాములగు రక్కసులచే, నామెయి నావృతుఁడు నగుచు ♦ నతిఘోరముగన్.
క. అతివృష్టిగురియు మేఘవి,తతి చుట్టుకొనంగఁ జూడఁ♦దగు నంజనమన్
క్షితిధరమువోలె నొప్పెను;, దితిజులచాపచ్యుతములు ♦ తీక్ష్ణాశుగముల్. ౨
[1]క. శలభంబులు కేదారము,వలె మశకము లద్రివరము♦వలె సమృతఘటం
బుల వనమక్షికములు, వలె, జలనిధిమకరంబు లట్లు ♦ సాంద్రతరములై. ౩
తే. [2]అనిలవజ్రమనస్సుల♦యట్టి గతుల
హరిని జొచ్చెను విలయంబు♦నందు లోక
ములు హరిం జొచ్చునట్టులె; ♦ భూరిరథము
లందు నున్నట్టి వీరు లా♦యురదములను. ౪ 251
క. కరియూథపతులు కరులను, దురగారోహకులు సాధు♦తురగంబుల [3]సం
బరచరులగుచుఁ బదాతులు, ధరణీధ్రము లనఁగఁ బొల్చి ♦ దారుణభంగిన్. ౫
క. శరశక్తియష్టితోమర,పరికరములఁ గొంచు వైచి ♦ పద్మదళాక్షున్
దురమున నూపిరి పుచ్చఁగఁ, దరుణము లేకుండఁ జేర్చి♦తా రొగిఁ గ్రుధచేన్.
క. వినుతప్రాణాయామ మ,వనీసురునియూర్పు లావు♦భంగిగ నొనరిం
ప నిశాచరశరహతుఁడై, యనూనమీనాళి నబ్ధి♦యనువున ననిలోన్. ౬
ఆ. సుంత నొచ్చి శార్ఙ్గ ♦ సుంతటఁ గొనుచు దు
ర్ధర్షుఁ డగుచుఁ బేర్చి ♦ దానవులను
నొంచె బాణవితతి; ♦ మించి విష్ణువు మఱి
చాప మట్టి వంచి ♦ సరభసగతి. ౭ 255
చ. కరములశక్తి నారిఁ గడఁ♦కం జెవిదొగ్గఁ లాగి లక్ష్య మే
వరుసను దప్పకుండఁగనె ♦ వజ్రముఖాంబులు శాతపుంఖభా
కరములు చిత్తవేగములు ♦ గాఢపరీచులునైన బాణముల్
పరఁగఁగఁ జేసి దానవులఁ ♦ బంపె సురాలయ మొంద నత్తఱిన్. ౮ 256
క. శతములు సహస్రములుగా, దితిసుత దేహములు భూమిఁ ♦ ద్రెళ్లెఁ; సిటులు దై
త్యతతుల శరవర్షంబున, నతివృష్టి నిగుడ్చుజలధ♦రావళిఁ గడఁకన్. ౯ 257
ఆ. వాయు వేచి వేగ ♦ మాయింపుగలిఁ జేసి,పాంచజన్య మనఁగఁ♦బరఁగు శంఖ
మొత్తె శౌరి పూరు♦షోత్తముఁ; డుదధిసం,జనితమైన పాంచ♦జన్య మట్లు. ౧౦
ఆ. బలముకొలఁది నొత్తఁ♦బడి భీమనిర్హ్రాదమ, మట్టె నిగుడఁ జేసె ♦ నఖిలలోక
ములఁ గలంపఁ దాను ♦ బూనినయట్లుగ, నిట్లు పాంచజన్య ♦ మెసఁగుధ్వనిని.
క. దనుజుల భీతులఁ జేసెను, వనమున మృగరాజు సమద♦వారణముల భీ

---

1 శలభా ఇవ కేదారం మశకా ఇవ పర్వతమ్-అనిమూ. 2 వజ్రానిలమనోజవాః - అనిమూ.
3 పాదాతా శ్చాంబరచరాః-అనిమూ.

తిని బొందఁ జేయులాగున;, ధ్వని నద్దానిని వినంగ ♦ దానవసేనల్. ౧౧ 260

చ. తురగసమూహముల్ నిలువఁ ♦ దోఁపమిఁ బొఱెను, గర్వమేది కుం
జరములు నిల్చె, వీరు లొగి ♦ స్యందనవిచ్యుతి నొంది త్రెళ్లి రు
ర్వరపయి; నంతఁ దీవ్రశర♦బాణము లావరచాపవిచ్యుతిం
దర్వరితములై సుపుంఖములు ♦ వజ్రనిభాస్యము లొప్పుచుండఁగన్. ౧౨ 261

చ. దనుజులఁ ద్రుంచి చొచ్చె క్షితి; ♦ దారుణశార్ఙ్గధనుశ్చ్యుతంబులా
సునిశితసాయకంబు లనిఁ ♦ జోద్యముగా దనుజాళిఁ ద్రుంప వ
జ్రనిహతపర్వతాళివలె ♦ రాక్షసు లారణభూమిఁ గూలి; రం
త నచట విష్ణుచక్రనిహ♦తంబులు రాక్షసభూరిగాత్రముల్. ౧౩ 262

తే. క్రొత్తనెత్తురు ప్రవహింప ♦ నత్తఱి వ్రణ
ములు గనంబడఁ బర్వత♦ము లొగి స్వర్ణ
ధాతువుల నొప్పుగతిఁ గనఁ♦దగి చెలంగె;
శంఖరాజరవంబును ♦ శార్ఙ్గరవము. ౧౪ 263

క. హరి యొనరించెడు పెనుహుం, కరణనినాదంబు దనుజ♦కాంతులరవముల్
ధర వినఁబడకుండఁగ మ్రింగె రయంబున; నంతలోనఁ ♦ గేశవుఁ డాజిన్. ౧౫

చ. దనుజులకంఠనాళములఁ ♦ దచ్ఛరపంక్తిని, జంచలంబులౌ
ధనువుల నట్టిదా ధ్వజవి♦తానము, స్యందనపంక్తిఁ, దూణరా
జిని, దగు కేతనావళులఁ ♦ జెచ్చెఱ శాతశరాళి వైచి భూ
మిని బడునట్లు చేసె; మఱి ♦ మిత్రునినుండి మహోష్ణగోచులున్. ౧౬ 265

తే. జలధినుండి తరంగముల్, ♦ శైలవరము
నుండి నాగేంద్రములు, మహో♦ద్దండజలధ
రంబునుండియు సలిలధా♦రలును వెడలు
భంగి హరిచాపనిర్ముక్త♦బాణతతులు ౧౭ 266

క. త్వర వెడలె శతసహస్రము, లరుదుగ, శరభముల చేత ♦ హరివర్యములున్
హరిచేతన్ ద్విరదంబులు, [1]ద్విరదతతిన్ వ్యాఘ్రములును ♦ బెద్దపులులచేన్.

తే. చిఱుతపులులును నవ్వాని♦చే శునకము, లట్టి శునకాళిచేఁ బిల్లు ♦ [2]లట్టిపిల్లి
గములచేసర్పములును,నా♦గములచేత, నెలుకలును బొఱఁ జేయున♦ట్లేచియనిని.

ఆ విజయకాంక్షనున్న ♦ విష్ణువుచే దితి,తనయవరులు పూన్కిఁ ♦ దఱుమఁబడిరి
కూడ ముట్టఁబడిరి♦కొందఱు, మఱికొంద,ఱందె చంపఁబడిరి; ♦ హరియు నవల.

చ. దనుజుల నిట్లు చంపి మధు♦దానవసూదనుఁ డెంతొ హృష్టుఁడై
తనదగుపాంచజన్యము ను♦దారరవంబును నొత్తెఁ [3]దోయదం

1 ద్విరదేన యథా వ్యాఘ్రాః - అనిమూ. 2 మార్జారేణ యథా సర్పాః-అనిమూ. 3 తోయ
దం సురం ఢిప-అనిమూ.

బును సురరాజు గర్జనము ♦ భూరితరంబుగఁ జేయ నాజ్ఞయి
చ్చు నటులఁ నంత రాక్షసని♦షూదనసాయకభీతి నొందుచున్. ౨౩ 270

చ. సునిశితశంఖనాదమున ♦ సోలుచు భగ్నమనోరథంబునై
దనుజబలంబు లంకకు ని♦తాంతజవంబునఁ బోవఁజొచ్చెఁ; ని
ట్లనిమొన నాత్మసైన్యముల ♦ నాహరి సాయకశక్తి నొంప న
మ్మనుజుల భీతిఁ గాంచుచు న♦మానుషపౌరుష మెల్లఁ బోవఁగన్. ౨౪ 271

క. పరుగెత్తుచుండఁ గన్గొని, శరవర్షమునన్ సుమాలి ♦ చక్రధరుని నం
గరమున నిల్పెను సేనలఁ, బరిమార్పక యుండునట్లు ♦ పౌరుష మలరన్. ౨౫

చ. అనిమొనఁ జక్రపాణి నతఁ ♦ డంబకపంక్తి హిమంబు తీవ్రభా
నునిబలెఁ గప్పె, రాక్షసులు ♦ నాత్మబలంబులఁ బెంపుమీఱి యా
దనుజవరేణ్యుఁ గాంచి పటు♦ధైర్యము నొందిరి; రోష మూని తే
జును బలముం జెలంగ దను♦జుల్ మరలన్ బ్రతుకం దలంపఁగన్. ౨౬

తే. ఆసుమాలియుఁ బటునాద ♦ మడర హరిని
మార్కొనియె; నిట్లు పూన్కొని ♦ మధుసూదనుని
పైకిఁ జని *లంబమానమై ♦ భవ్యమైన
భూషణము దీసి వైచి పెం♦పునఁ గరంబు. ౨౭ 274

క. చలియింపఁ జేయుచుం గరి,వలె నప్పుడు ప్రీతి నార్చెఁ ♦ బటువిద్యుత్తుల్
గలమేఘముపోలిక; నా,జలజాక్షుం డంతఁ గ్రోధ♦సాంద్రుం డగుచున్. ౨౮

చ. కనదురురత్నకుండలముఁ♦గాఁ దనరారుచుఁ దచ్ఛిరంబు, ని
స్వనమును జేయుచుండఁ దన♦సత్త్వముఁ జైపయిఁ బొంగుచుండ నా
తనిరథచోదకుండయిన ♦ దానవుశీర్షముఁ ద్రెంచె నశ్వముల్
పనివడి యీడ్చె భ్రాంతిఁ గని ♦ పాలకహీనము తోట నంతటన్. ౨౯ 276

సీ. భ్రాంతంబులౌ తద♦శ్వము లిట్లు చెలరేఁగి రథముఁ ద్రిప్పఁగ మహా♦రాక్షసుండు
స్యందనంబున నుండి♦సంచరించుచునుండె నతిశయభ్రాంతేంద్రి♦యాశ్వవితతి
చెలరేఁగ ధృతిమంత♦గలుగనిసగువలె; నాయశ్వములఁ ద్రుంచె♦హరియు; నంత
నమ్మహాబాహుని ♦ హరిని సుమాలిదౌ తద్రథంబును ద్రుంచి ♦ దారుణాంబ
ఆ. కముల నలరువానిఁ ♦ గని మాలియును సాయ
కాంచితమయి యొప్పు♦నట్టి చాప
మూని పౌరుషంబు ♦ మూర్తిభవించిన
ట్లడరె మార్కొనంగ ♦ నతులగతిని. ౩౦ 277

చ. హరి నిటు దాఁకి చాపవర ♦ మంతట సజ్యము చేసి చారుక
ర్బురపరిభూషితాంబకస♦మూహము వైచిన నద్దిక్రౌంచభూ

* ఉత్క్షిప్య లంబాభరణం ధున్వన్ కర మివ ద్విపః-అనిమూ.

ధరమును జొచ్చుపక్షుల వి♦ధంబున నాహరిఁ జొచ్చె; మాలి యి
క్కరణిని వైచు సాయకని♦కాయముచేఁ బరిపీడితాంగుఁడై. ౩౩ 278

క. మురవైరి చలింపక సం,గరమున నిలువంగఁబడియెఁ ♦ గడుధీరత; సు
స్థిరమతి యింద్రియగణముల, నిరతమ్ము జయించినట్టి ♦ నిర్మలు మనుజు౯.

తే. ఆధు లేమియు బాధింప♦నట్లు దనుజ
శరము లేమియుఁ జేయంగఁ ♦ జాలవయ్యె;
నంతట౯ భూతభావనుం♦డైన హరియు
జ్యాస్వనంబు నిగుడ్చి యా♦యసురపైన. ౩౫ 280

క. అరిసూదనుండు గావున, శరనికరము మాలి నొంపఁ ♦ జాలినదాని౯
బరఁగించె; నంబకము లవి, వరవజ్రతటిత్సమాన♦భాసురములుగ౯. ౩౬ 281

తే. మాలి దేహంబు నొంది క♦మ్మనిరుధిరముఁ
ద్రావెఁ బాములు క్షీరంబుఁ ♦ ద్రాగునట్లు;
చక్రి యీరీతి నమ్మాలి ♦ జన్యవిముఖుఁ
జేసి దేవత లెల్లను ♦ జెలఁగుచుండ. ౩౭ 282

చ. కరముల శంఖచక్రములు ♦ కార్ముకవర్యగదల్ వెలుంగ నా
యరిమకుటధ్వజంబుల మ♦హాధనువు౯ దురగంబుల౯ లస
చ్ఛరములచేత భూమిఁ బడు♦చందముగా నని చేసె; నంతట౯
విరథుఁడు మాలి శౌర్యమునఁ ♦ బేర్చి గదాయుధహస్తుఁడై తగ౯. ౩౮

చ. అరవము డిగ్గి భూధరము♦నగ్రమునుండి మృగేంద్రమట్లుగాఁ
బరుగిడి పక్షినాయకుని♦ఫాలము నాగదచేత నొంచె [1]నీ
శ్వరు యమునట్లు వజ్రమున ♦ శైలము నింద్రునిరీతి; నంతఁ గ
ర్బురవరు నాయుధాభిహతిఁ ♦ బొంకము దూలి ఖగేశ్వరుం డని౯. ౩౯ 284

చ. అతిశయవేదనాతురత ♦ నంగము క్రుంగఁ జలించి చక్రియు
ద్ధతి యడుగంటఁ జేసె; నిటు ♦ దానవనాథుఁడు మాలి స్వారతం
బతగవరేణ్యు నొంచుటయుఁ ♦ బద్మదళాక్షుఁడు సూరకుంటయు౯
దితిజులు చూచి యార్చుటయు ♦ దిక్కుల నిండెను దన్నినాదముల్. ౪౦ 285

ఉ. దానవు లెల్ల హర్షమున ♦ దారుణరావము లట్లు చేయఁగా
దానవవైరి వాసవుని♦తమ్ముఁడు చక్కఁగ నాలకించి పెం
పూని పరాఙ్ముఖుండగుచు ♦ నొప్ప తొలంగిన పక్షినాయకుం
దా నపు డాదరించి కను♦దమ్ముల క్రోధశిఖల్ వెలుంగఁగ౯. ౪౧ 286

చ. గరుడునిసాధ్వసం బుడిపి ♦ క్రమ్మఱ నాతఁడు చక్కనుండఁగా
గురుతరశక్తిఁ జేసి [2]యనిఁ ♦ గొంకియు మాలిని జంపు నిచ్ఛచేఁ

1 స తయా గరుడేశాన మీశాన మివ చాంతకః-అనిమూ. 2 పరాఙ్ముఖో ప్యుత్సస్జ మాలే
శ్చక్రం జిఘాంసయా-అనిమూ.

బరఁగఁగఁ జేసెఁ జక్రమును; ♦ పార్థివసత్తమ! రామచంద్ర! యా
నిరుపమచక్ర మత్తఱిని ♦ నిర్భరభాస్కరమండలాభమై. ౪౨ 287

ఉ. కాంతుల నాకసంబు వెలుఁ♦గంగను జేయుచు భీషణాంగమై
యంతటఁ గాలచక్ర మిదె ♦ యంచుఁ దనుం గనుఁగొంచు రాక్షసుల్
చింతిల మాలిమస్తకముఁ ♦ జేర్చె క్షితిస్థలి నొక్కవ్రేటునన్;
వింతగఁ జక్రకృత్తమయి ♦ భీషణమై దనుజేశుశీర్షమున్. ౪౩ 288

ఉ. నెత్తురువాహినుల్ వెడల ♦ నింగి సురల్ తమిఁ బొందఁ బూర్వమ
త్యుత్తమమౌ సుధారసము ♦ నొక్కటఁ ద్రాగెడురాహుమస్తకం
బెత్తిన వేడ్కఁ ద్రుంప నది ♦ యెట్లు క్షితిం బడె నట్టిభంగిఁగా
నత్తఱి ధూళి గ్రుంగె; నవు ♦ డయ్యమరేజ్యులు సంప్రహృష్టులై. ౪౪ 289

తే. కలిగియున్నబలంబుల♦గొలఁది సాధు
సాధు వంచను శబ్దముల్ ♦ సకలదిశలఁ
బర్వఁ జేయుచు నార్చిరి; ♦ పటుసుదర్శ
నమున మాలి యడంగుట ♦ సమరసీమ. ౪౫ 290

క. కని మాల్యవత్సుమాలులు, దనుజానీకములతోడఁ ♦ దగ్ధయు శోకం
బున లంక కేగఁ జొచ్చిరి;, వినతాతనయుండు కరుణ ♦ విష్ణువుచేతన్. ౪౬

తే. ఊఱడింపంగఁబడి పూర్వ ♦ మొప్పునట్లు
తనరి తనగురుపక్షవా♦తమున దనుజ
వితతిఁ బాఱఁగఁ దోలె వి♦వృద్ధకోప
చిత్తుఁడయి; యంత దనుజులఁ ♦ జెలఁగి హరియు. ౪౭ 292

సీ. మార్కొని యుద్వృత్తి♦సుహితచక్రంబున నాననంబులఁ ద్రెంచి♦యార్భటించి
గదచేత వక్షముల్ ♦ గడఁగి పిండిగఁ జేసి యల్లెలాంగములను♦నాయుధమునఁ
గంఠముల్ ఛేదించి ♦ త్వాతలంబున నించి ముసలంబునన్ శీర్ష♦ములఁ బగుల్చి
ఖడ్గంబునుం బూని ♦ గాత్రంబులం జెండి బాణజాలంబులఁ ♦ బడలు పఱచి

తే. యందఱికి సన్నిరూవులై ♦ యాహవంబు
చేయరాక్షసబలములు ♦ చేయునట్టి
దేమియును లేక రాక్షసు ♦ లెల్ల నింగి
నుండి పడి రబ్ధిజలముల ♦ నొక్కమాఱు. ౪౮ 293

చ. హరియు ధనుర్విముక్తచటు♦లాంబకవజ్రతతిన్ మహాసురో
త్కరముఁ గలంచె దానవులు ♦ గాసిలి ధూతవిముక్తకేశులై
దురమునఁ జంచలాలతలు ♦ తోరముగాఁ గనుపట్టు మేఘముల్
నిరుపమవజ్రసంహతిని ♦ నిల్వక యిట్టటు పాఱుకైవడిన్. ౫౦ 294

క. చని; రిట్లు బాణతతులొ,య్యన వేషంబులను బాప ♦ నాత్మాస్త్రము లె

ల్లను నేలఁ గూల ఛత్రము, లనూనగతి భిన్నములయి ♦ యవనిం బడఁగన్.

తే. ప్రేగు లెల్లను వెలికి రా ♦ భీతి లోల
నేత్రములు గానఁబడుచుండ ♦ నిఖిలదనుజ
బలము లున్మత్తనిభములై ♦ పాఱఁదొడఁగె;
నంతసింహార్దితద్విప♦సంతతివలె. ౫౧ 296

చ. కరులును రాక్షసుల్ కలఁగి ♦ గాఢగతిం బరువెత్త నార్వఁగా
హరియును వెంటఁ దాఁకుచుఁ ద♦నంతన పిల్చుచు బాణజాలముల్
త్వరపడి వైవ నవ్విఁతము ♦ బాధల నొందఁగఁ జేయ నాత్మభీ
కరశరజాలముల్ వదల ♦ త్స్థాస్థలి నయ్యవి నిండి యుండఁగన్. ౫౨ 297

క. దనుజాళికాలమేఘము, లనిలాహతకాలఘనము♦లట్లుగఁ జలియిం
చెను; జక్రప్రహారణములఁ, దనువులు తెగ శీర్షములును ♦ ధరణిని రాలన్.

క. పెనుగదవ్రేటుల మర్మము, లనూనరక్తముస బ్రుంగ ♦ నసివ్రేటులచే
తను రెండుగఁ జీల్పంబడి, తనువులు కనపడఁగఁ బర్వ♦తంబులపోల్కిన్. ౫౩-౫

క. వరమణికుండలహారము, లురుతరగతి వ్రేలుచుండ ♦ నొక్కమొగిన్ నీ
లరుచుల్ గలమేఘము లనఁ, బరఁగు మహాసురులు నేల♦పైఁ బైపైనన్.

ఆ. పడుచునుండ నీల♦పర్వతంబులు నేలఁ, బడెడుచందమయ్యెఁ ♦ బార్థివేంద్ర!
రామచంద్ర! యట్టు ♦ లామధుసూదనుఁ, డరుల నెల్లఁ గలఁచె ♦ నాహవమున.

ఏడవ సర్గము సంపూర్ణము.

౮-వ సర్గము.

మాల్యవంతుఁడు మొదలగు రాక్షసులు పరాజయ మొందుట.

చ. వెనుకొని పద్మనాభుఁ డిటు ♦ వీరసరాఘముఁ ద్రుంప నెల్లచోఁ
గనుఁగొని మాల్యవంతుఁడు వ♦గన్ హతశిష్టులఁ గూడి సంగరం
బును విడనాడి యింటికిని ♦ బోవఁ దలంచెను వేల దాఁటి యం
బునిధియుఁ బోవుచందమునఁ ♦ బొంగెడు మాధవు నంతఁ జూచుచున్. ౧

మ. అరుణాక్షుండయి కోప మూని మకుటం ♦ బల్లల్లనం ద్రిప్పుచున్
బురుషశ్రేష్ఠుని బద్మనాభుని రణం♦బున్ జేయుచున్నట్టి భీ
కరరూపుం గని యిట్లు పల్కెఁ; దగునే ♦ *కంజాక్ష! నారాయణా!
నిరతంబై తగు క్షత్రధర్మ మనుచున్ ♦ నీ వేల యూహింపవో?. ౨-౫ 308

చ. తెలియవు యుద్ధధర్మముల♦తీరు రణంబును మాని పోవుదు
ర్బలులను మమ్ముఁ బ్రాకృతుని♦భంగి వధించెదు వెంటనంటి; యే

---

* నారాయణ న జానీషే క్షత్రధర్మం సనాతనమ్-అనిమూ.

ఖలుఁడు పరాఙ్ముఖుండయి వ♦గం బరుగెత్తెడు వైరిఁ జంపునో
తలఁప నతండె హంత యన ♦ ధాత్రిని బిల్వఁబడుఁ జనార్దనా!. ౩౹ 304

చ. అతఁడు సమస్తపుణ్యముల ♦ నారసి చేసెడువార లొందు స
ద్గతియన నొప్పు స్వర్గమును ♦ గాంచఁగ లేఁడు; దరంబు చక్రముఁ
వితతగదన్ గరంబులను ♦ వేడుకఁ దాల్చిన నీకు సంగరే
చ్ఛ తనరినన్ ద్వదీయమగు ♦ శౌర్యము దోర్బలముఁ సమస్తముఁ. ౪౹ 305

చ కలిగినయంతవట్టిదిగొ ♦ కాలు గదల్పక నిల్చువాఁడ ని
మ్ములఁ ననిఁ జూపవయ్య! యని ♦ ముందుగ నిల్చిన మాల్యవంతు ని
శ్చలగురుమాల్యవచ్ఛిఖరి♦చాడ్పునఁ గాంచి వచించె నిట్టు; లా
బలరిపుసోదరుండయిన ♦ పంకజనాభుఁడు విక్రమంబునన్. ౬ 306

చ. సురలను మీరు మార్కొనుచు ♦ స్రుక్కఁగఁ జేయఁగ భీతి నొంది యె
క్కరణిని దిక్కులేక నను ♦ గావు మటంచును వేఁడ వారి కా
దరమునఁ గొంక కే నభయ♦దాన మొసంగితి రాక్షసాళి నం
గరమునఁ జంపువాఁడ నని ♦ కర్బురవర్య! వరం బొసంగితిన్. ౭ 307

ఉ. దానినె కాచువాఁడఁ; బ్రమ♦దం బిడుకార్యము దేవతాళి కె
ద్దో నిజ మద్ది నాకును మ♦హోత్తమమై యనురాజికంటె నిం
పై నెగడుఁ ద్వగం జనుచు ♦ నల్ల రసాతలసీమ నిల్చినన్
దానవులైన మిమ్ము రణ♦దర్పము పొంగ వధించి తీరెదన్. ౮ 308

[1]చ. అని యిటు లాపరాఙ్ముఖుల ♦ నంపఱఁ జంపినపాపముల్ ప్రతి
జ్ఞను నెఱపం దలంచుటను ♦ సద్గతిభంగకరంబు లెట్టునో
యనియెడు భావ మట్టిపడు♦నట్టులుగా వచియించు పద్మనా
భుని సురపాలకుం గ్రుధను ♦ బొల్చెడు రక్తసరోజనేత్రునిన్. ౮౹ 309

క. కని మాల్యవంతుఁ డాతని, ఘనబాహ్వంతరము నొంచె ♦ గాఢతరంబై
తనరాఁరుశక్తిచే; నా,సనుజేంద్రుం డిట్లు బాహు♦దర్పం బలరన్. ౯ 310

క. పరఁగించిన యాశక్తియు, నిరుపమఘంటాస్వనంబు ♦ నిర్భరమై యొ
ప్ప రమేశువక్షమున జల,ధరమున మెఱపట్లు పొల్చెఁ ♦ దదవసరమునన్. ౧౦

[2]క. హరి శక్తిధరప్రియుఁ డం,బురుహాక్షుఁ డనుచుశక్తి ♦ భూరితరంబుఁ

---

1 అథ పరాఙ్ముఖవధదోష స్వప్రతిజ్ఞాహానిప్రసక్తేస్య నాస్తీత్యాహ-అనునవతారికయర్థ మిందుఁ జేర్పఁబడిన దని గ్రహింపఁదగు. 2 తత స్తామేవ చోత్సృజ్య శక్తిం శక్తిధరప్రియః- అనియూ. శక్తిధర శ్శివః స ప్రియో యస్య-అని తీర్థులు. శక్తిధరప్రియః - సుబ్రహ్మణ్యప్రియః మాహేశ్వరార్చనం నిత్యం-అని గోవిందరాజులు భేదాభిప్రాయముల నొందిరి. రాముఁడు కుమారస్వామిచెలికాఁ డనుట సమంజసము గాదు. బహుపురాణసమ్మతమగు నీశ్వరప్రియత్వమే సరిగా నున్నట్లు తోఁచెడు.

గర మాత్మశక్తి దానిన, నురుతరగతిఁ బైకి లాగి ♦ యుగ్రాసురుపై. ౧౦½

ఆ. విసరివైచె; స్కంద♦విసృష్టశక్తి నా, నదియు హరికరచ్యు♦తాంగి యగుచు
దనుజునల్ల నట్టి ♦ త్రాసఁగాఁ గోఁగుచు, నతులగతుల నిగిడె ♦ నంబరమున.

ఆ. అంజనాఖ్యమైన ♦ యచలంబు మాహేంద్రి, కోరినట్లు నిగిడి ♦ హారరత్న
భానమానమైన♦పటుదనుజేంద్రవక్షమున నళని గిరిశి♦ఖరమున వలె. ౧౨½

క. అతిజవమున వ్రాలెను; నా,దితిజుఁడు తచ్ఛక్తిభిన్న♦దివ్యకవచుఁడై
క్షితిఁబడియెమూర్ఛ గ్రమ్మఁగ,మతివిభవముతోఁ పనవుడె♦మరలస్మృతిఁగనెఁ.

చ. దనుజవరేణ్యుఁ డంతఁ గడు♦ధైర్యము మీఱ మహాచలంబు నాఁ
గనఁబడి కంటకప్రతతిఁ ♦ గ్రాలుచు నాయసమై వినీలమా
ఘనతరశూల ముద్ధతిని ♦ గైకొని మాధవువక్షమందు వై
చెను; సమరప్రియుం డగుచుఁ ♦ జెచ్చెఱ నింద్రసహోదరుం గ్రుధన్. ౧౪½

తే. పిడికిటన్ నొవ్వఁజేసి యా♦విషఁగుదనుజుఁ
డొక్కధనువంతదవ్వు తా ♦ నొదిగె వెనుక;
కంత నంబరముననుండి ♦ యద్భుతముగ
మేలు మే లను శబ్దంబు ♦ మించె మిగులు. ౧౬½ 317

చ. హరి నిటు నొంచి యంత విన♦తాత్మజు నొవ్వఁగఁ జేసెఁ; దార్క్ష్యుఁ డ
క్కరణిని నొంచుదానవునిఁ ♦ గన్గొని క్రోధము నొంది పక్షవా
తరయమునం బ్రభంజనుఁడు ♦ తద్దయు నెండినపత్రరాజి ని
ర్భరముగఁ దూలఁ జేయుగతిఁ ♦ బాఱఁగఁ జేసె; సుమాలి యంతటన్. ౧౭

ఆ. వైనతేయపక్ష♦వాతవిద్రావితు, నన్న మాల్యవంతు ♦ నచటఁ గాంచి
స్వబలములను గూడి ♦ చనియె లంకాపురి, కభిముఖుండు నగుచు♦నవమతిఁగని.

చ. గరుడునిపక్షవాతమున ♦ గర్వము నీడి తొలంగితిం గటా
దుర మిఁకఁ జాలు నంచుఁ దన♦తో వెనుకంజల వేయు రాక్షసో
త్కరములతోడ లంకకును ♦ గ్రమ్మఱి సిగ్గునఁ బోయె; నోమహీ
వర! రఘునందనా! దనుజ♦వర్యులు శ్రీహరిచేత నివ్విధిన్. ౨౦ 320

సీ. పెక్కుసారులు హత♦వీరులై చేష్పడి సంగరంబున నప♦జయము గల్గఁ
జేయఁగాఁబడి; రిట్లు ♦ శ్రీహరితోఁ బోరఁజాలక వారెల్ల ♦ సాధ్వసార్ది
తులునయి లంకలో ♦ నిలువంగ నొల్లక భార్యలతోఁ గూడ ♦ పటురయమునఁ
బాతాళమునయందు ♦ వసియింపఁ బోయిరి; ప్రఖ్యాతవీరులై ♦ పరఁగునట్టి

తే. వార లెల్ల సుమాలిని ♦ ప్రభువుగాఁగఁ
గొలిచి సాలకటంకటా♦ఖ్యలలితతర
వంశమును బొంగఁజేయుచు ♦ వఱలుచుండి;
రాహవంబున నీచేత ♦ నసురవరులు. ౨౩ 321

క. హేతువులై రో యెవ రెవ్వరు, క్షితిపైఁ బౌలస్త్యు లనఁగ ♦ స్థిరకీర్తిని ను
న్నతముగఁ బొందిన యాయా, దితిజేంద్రులు వారెవారె ♦ స్థిరవిభవాఢ్యా!.
ఆ. మాలిమాల్యవత్సు♦మాలులు పౌలస్త్య,కులజులకును దలఁపఁ♦గూటపురుషు
లగుచుఁ బ్రబలులగుచు ♦ నారాయణునికంటె, సకలవిధములం బ్ర♦శస్తతరులు.
చ. *దనుజుల వారలం ద్రిదశ♦దస్యులఁ జంపఁగ శంఖచక్రముల్
ఘనగదయుం గరంబులఁ ద♦గన్ వెలుఁగొందు మురారి తప్ప నిం
క నెవఁడు చాలు?; నీవనఁగఁ ♦ గంజదళాక్షుఁడు దేవనాయకుం
డనఁదగు నాననాతనుఁడ ♦ వౌదువు రాఘవ! మాట లేటికిన్. ౨౬ 324
క. మాయాగృహీతదేహుఁడ, వీయసురులఁ జంపఁబూని ♦ యిట్లు ప్రభుఁడవై
యే యెడల నజేయుఁడవై, పాయక గతధర్మములను ♦ బాదుకొలుపఁగన్. ౨౭
క. అనుకూలమైన కాలం,బున నాలస్యంబు చేయఁ ♦ బూనక జన్మం
బును గనుచు ధర్మరక్షణ,మును జేయుచు శాత్రవవధ♦మునఁ దగు పూన్కిన్.
క. ఒనరించుచు శరణాగత,జనవత్సలుఁడవుగ నొప్పి ♦ తుషఁ బొల్తువు రా
మ! నినుం బొగడం దరమే;, దనుజులయుత్పత్తి దీనిఁ ♦ దథ్యముగాఁగన్. ౨౯
తే. ఆనుపూర్విగఁ దెల్పితి ♦ నవనినాథ
సత్తమా! రావణాసురు♦జన్మము నిఁక
వానితనయులయుత్పత్తి ♦ వానిమహిమ
మెల్లఁ దెలిపెద వినవయ్య ! ♦ యినకులేశ !. ౩౦ 328
క. చిరకాలంబు సుమాలియుఁ, జరియించె రసాతలమునఁ ♦ జక్రిభయమునం
గరమార్తినొందుచున్ గ,ర్వ్వరులెల్లనుదన్నుఁ గొలువఁ♦బొగులుచు నెదలోన్.
క. తనయులు వారలతనయులు, తనతో నుండంగఁ జక్రి ♦ తతిమీనకేతనన్
మనుజేంద్ర! యపుడు లంకను, ధనపతి పాలించు చుండెఁ ♦ దగినవిధమునన్.

ఎనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౯ - వ సర్గము.

సుమాలి తనపుత్రికయగు కైకసిని విశ్రవసునియొద్దకుం బంపుట.

చ. జరగెను గొంతకాల మిటు ♦ చక్రిభయంబును సుంత వాసిక
ర్బురపతియౌ సుమాలియును ♦ బొంగెడు వేడ్క రసాతలంబు వా
సి రమణ మర్త్యలోకమును ♦ జేరి చరించె సమస్తదిక్కులన్;
నిరుపమనీలవారిదవి♦నిర్మలదేహము చెన్నుమీఱఁగన్. ౧ 331
తే. తప్తకాంచనకుండల♦దీప్తు లొలయ
బద్మమును బాసి యొప్పు శ్రీ♦వలెఁ జెలంగు

* నాన్యా న్నారాయణో దేవ శ్చతుర్బాహు స్సనాతనః-అనియు.

పుత్త్రికను గైకసిని గూడి ♦ భూమి నెల్లఁ
దిరుగుచు నొకానొకప్పుడు ♦ ధరణి నొకట ౨౫ 332

చ. తనజనకుం బులస్త్యసుత ♦ తల్లజు విశ్రవసున్ సుహీనురున్
గనుఁగొనుకాంతిమీఱఁగ ని ♦ కాముఁవిభూతిఁ జెలంగుపుష్పకం
బును దమి నెక్కిపోవు సుర ♦ పుంగవువంతటివాని యక్షపున్
ధనదుని దాఁ గనుంగొనియె ♦ దారుణపావకసూర్యతేజునిన్. ౩౫ 333

తే. స్వేచ్ఛఁ జనువానిఁ గనుఁగొని ♦ యెంతొ విస్మ
యమునఁ బాతాళమున కేగి ♦ యసురహితముఁ
గోరి మతిమంతుఁ డాటచే ♦ సారతరఫ
లంబు గలుగంగఁ జింతించె ♦ లలితరీతి. ౪ 334

క. దనుజులు విమలశ్రేయముఁ, గనఁజాలు నుపాయ మెద్ది? ♦ కార్యం బెది చే
సిన వృద్ధినొందువారము, యని మదిఁ దలపోసి యాతఁ ♦ డాత్మతనూజన్. ౪౫

తే. [1]కైకసిని బిల్చి యిట్లని ♦ కర్బురపతి, యా సుమాలి వచించె; నో ♦ యాత్మజాత!
తగినవరునకు నిన్నియ్యఁ ♦ దగినసమయ, మిద్ది యలరారె యౌవన ♦ మిపుడు నీకు.

సీ. పాణిసంగ్రహణంబు ♦ ప్రార్థించినం దిరస్కార మొనర్తువో ♦ వారికోర్కి
నీ వని భీతిల్లి ♦ నిన్నెవ్వ రడుగరు; మే మెల్ల నీచేయు ♦ మేలున నిలఁ
బ్రఖ్యాతి నొందఁగా ♦ వాంఛించువారము ధర్మబుద్ధులమాటఁ ♦ దనయ! నీవు
భార్గవివలె సర్వ ♦ పావనగుణయుక్త వింక నొక్కటి గల ♦ దేమి యనినఁ

తే. [2]కన్యకుం దండ్రియౌట ని ♦ క్కముగ దుఃఖ
కరము; మర్యాదఁ గాంక్షించు ♦ పురుషులకును
నందఱకు నేవరుండు క ♦ న్యనువరించు
ననుట తెలియంగఁ బడమి నో ♦ యనుఁగుఁదనయ!. ౬ 337

క. జననీవంశముఁ దనప్రియ, జనకునివంశంబుఁ దాను ♦ జక్కనివరునిం
గొని కాపురమ్ము చేసెడు, ఘనవంశముఁ గోరుచుండుఁ ♦ గన్య సుపుత్త్రిన్.

తే. ఎట్లు చారిత్రభంగ మ్మీ ♦ యింతి కిలను
గలుగకుండునొ యనుచు నీ ♦ కులము లోగిని
సంశయము నొందుచుండు; నో ♦ సాధుశీల!
యట్టి నీ విప్పు మునివర్యుఁ ♦ డై యెనంగి. ౧౦ 339

చ. అనుపముఁడై ప్రజాపతికు ♦ లాభరణంబుగఁ బుట్టి విశ్రవో
వినుతమహాహ్వయుంబుఁ గని ♦ వృత్తిని ఖ్యాతిని గన్న మేటినిన్
గనఁ జను మీవె యస్మహితుఁ ♦ గాంక్షలు పొంగ వరింపు మోసుతా!
ధనపతి యెట్టివాఁడో యటు ♦ తా రలరారును సూర్యతేజులై. ౧౦౫ 340

---

1 పుత్త్రి! ప్రదానకాలోఽయం యౌవనం తే ఽతివర్తతే-అనియూ. 2 కన్యాపితృత్వం దుఃఖం హి సర్వేషాం మానకాంక్షిణామ్-అనియూ.

తే. చెలఁగుతనయులు నీకును ♦ గలుగువారు
సంశయం బింతయును లేదు ♦ సాధుశీల!;
యనిన నాకన్య తండ్రివా♦క్యమున నూను
గౌరవంబునఁ గైకొని ♦ కదలి యపుడె. ౧౨ 341

క. మునినియతిని విశ్రవసుం, డనూనతపమాచరించు ♦ నావనమునకుం
జనియెను; దదవసరంబున, మనుజేంద్రా! యప్పుడు స్త్రీ♦మానితనయుఁడుల్. ౧౩

తే. అగ్నిఁ బ్రణయించి హోమకా♦ర్యంబు జరపు
చుండె నాయింతి తనతండ్రి ♦ చండవిక్ర
మాదులఁ ఖ్యాతుఁడౌనుగా ♦ యతనితనయ
నౌట నే గౌరవార్హనె ♦ యగుదు ననుచు. ౧౪ 343

క. జనకునియందలి గౌరవ,మును నమ్మి చతుర్థశుచిని♦బోలి వెలుఁగునా
ముని *దారుణమగు నత్తఱిఁ, గనఁబోయి తదీయపదయు♦గనికటమందుల్.

ఆ. ఆననమును వంచి ♦ యునని నంగుష్ఠాగ్ర,మునను మరల మరల ♦ నొనర రాచు
చుండెఁ; బూర్ణచంద్రు♦నొప్పునఁ దగుమోము, గల్గి సుకటియైన♦కాంతఁజూచి.

క. పరమోదారుండై ముని,వరుఁ డిట్లను స్వీయదీప్తి♦భాసురుఁ డగుచుల్
సరసిజలోచన! యెవ్వని,వరపుత్త్రివి నీవు కార్య♦భారము దేనిల్. ౧౬ 346

చ. మనమునఁ బూని నన్ను బహు♦మానము మీఱఁగఁ గాంచవచ్చితో;
పని యిది హేతు విద్ది యని ♦ పల్కు యథార్థము భద్రమానసు నీ
కని వచియించు మానికిఁ గృ♦తాంజలియై యిటు పల్కె; నోమునీ
శనికరపూజితా! తెలుపఁ♦జాల మదాగమనప్రవృత్తులల్. ౧౭ 347

క. అనుపమమగు మీమహిమం,బున నే నాయభిమతంబుఁ♦బోలఁ నెఱుఁగఁ జా
లినవారు మీరు యొక్కట, వినిపించెద బ్రహ్మమాని! ♦ విశ్వసుతయశా!. ౧౮

చ. జనకునిశాసనంబున నె ♦ చయ్యన వచ్చితి మిమ్ముఁ జూడ, నల్
జనములు కైకసీ యనుచుఁ ♦ జక్కఁగఁ బిల్తురు, నేను జెప్పనొ
ప్పినవిషయంబు లివ్వె యిఁకఁ ♦ బ్రీతిని దక్కినదాయుదంతముల్
మునివర! నీవె యారయఁగఁ ♦ బోలు మహాత్ముఁడ వౌట నం చనల్. ౧౯

మ. తరుణీవాక్యము నాలకించి మదిలో ♦ ధ్యానించి తద్వార్త నా
దరణం బొప్ప నెఱింగి యిట్లనియె నో♦తన్వీ మదాత్తేభసుం
దరగంభీరగతీ! యెఱుంగఁబడియెం ♦ ద్వచ్చిత్తవీధిలస
త్పరమాహ్లాదకరప్రవృత్తి యిదె చె♦ప్పం బూనితిం బ్రీతిచేల్. ౨౦ 350

క. నావలనం బుత్త్రులఁ గనఁ,గా వలచినదాన వీవు ♦ కాని ఋతుటే
భావజకేళిని దేలం,గా వచ్చు నటంచుఁ బెండ్లి♦కార్యము జరపెల్. ౨౧ 351

---

* సాయంతనం దారుణం వేళా మనిం గ్య పిత్రు గౌరవాత్ - అనిమూ.

తే. పరిణయంబాడి శాస్త్రోక్త♦పద్ధతి నిటు
లామెతోఁ గ్రీడనల్పుచు ♦ నమలధర్మ
మతియయిన విశ్రవసుఁ డిట్లు ♦ మరలఁ బలికె
భార్యఁ గైకసినిం గాంచి ♦ ప్రమద మలర;. ౨౨ 352

ఉ. దారుణమైన కాలమునఁ ♦ దన్వి! ననుం గనవచ్చి తీవు త
త్కారణ మారయం గలుగఁ♦గాఁ దగినట్టి ఫలంబుఁ దెల్పెదన్
సారసనేత్ర! పుత్రులను ♦ జాలఁగ దారుణకృత్యులన్ మహా
దారుణరూపులన్ సతత♦దారుణచిత్తజనప్రియాత్ములన్. ౨౩॥ 353

ఆ. క్రూరకర్ములైన ♦ ఘోరరాక్షసులను, గనుదు వీవు చారు♦కటివిలాసి
నీ! యనంగ నామె ♦ యాయుత్తమస్వాంతు, భర్తఁ గాంచి మ్రొక్కి♦పలికెనిట్లు.

సీ. బ్రహ్మవాదివి నీవు ♦ భగవంతుఁడవు గాన నిట్టి నీవలననే ♦ యిట్టి క్రూర
కర్ములౌ తనయులఁ ♦ గన నొల్ల నాపయి దయఁ జూపఁ దగునని ♦ దార యిట్లు
ప్రార్థింప నమ్ముని♦పతియును మరల నిట్లనియెను రోహిణి ♦ నాత్మదారఁ
గని పూర్ణశశి పల్కు♦కరణి; నోశుభవక్త్రజలరుహా! కడపటఁ ♦ గలుగఁబోవు

తే. తనయుఁ డస్మత్కులాచార♦మునకుఁ దగిన
వాఁడు ధర్మాత్ముఁడునునయి ♦ వర్ధిలంగఁ
గలఁడు; నా విని యాముని♦కాంత సుంత
యూఱడిలి యుండెఁ; గాల మ ♦ ట్లొక్కరీతి. ౨౬॥ 355

క. ఒకకొంత గడచె నంతట, సకలజగత్క్షోభకరు ద♦శగ్రీవుని భీ
తికరాకారుని రక్కను, వికటమహాదంష్ట్రిఁ దనయు ♦ వింశతిభుజునిన్. ౨౭

క. అరుణోష్ఠు దీప్తమూర్ధజు, నురుతరముఖు నంజనాద్రి♦యొప్పున నలుపై
పరఁగుకళేబరమునఁ దగు, గురుమూర్తిని గాంచె నట్టి ♦ కొడుకు జనింపన్.

తే. పలలభక్షకములుగాఁగఁ♦బరఁగు నక్క, లగ్నిమంటలుకబళంబు♦లట్టులుమిసెఁ
దిరిగె నపసవ్యగతులను♦దీనవక్త్రములను వలయంబులుగ భయా♦ముగలుగంగ.

*చ. ఘనములు రక్తముం గురిసి ♦ గాఢరవంబు భయంకరంబుగా
వినఁబడఁగా ఖరధ్వనులఁ ♦ బెల్లుగఁ జేసెను; వ్యోమమందు న
వ్వనరుహబాంధవుండు రుచి♦భాసురుఁడై యలరారకుండె, మే
దిని బడియెన్ మహోల్క లొగి ♦ దిర్దిర భూమి చలించె నంతయున్. ౩౧॥

చ. అతిభయదంబుగా విసరె ♦ నత్తఱి వాతము, లెట్టివారియు
ద్ధతికిని క్షోభముం గనక ♦ తాను జెలంగు సముద్రుఁ డార్తుఁడై
మతివిభవంబు దూలఁ బలు♦మాఱును క్షోభము నొందె; నంత నా
సుతునకు బ్రహ్మతుల్యుఁడయి ♦ శోభిలు విశ్రవసుండు నెమ్మదిన్. 33 360

* ఘోరాశ్చ ఖరనిస్వనాః-అనియు.

తే. పదిశిరంబులతోడ సు♦ద్భవము నొందెఁ,గాన నీతఁడు భూస్థలిఁ ♦ గాంచుఁ గాక
తా దశగ్రీవుఁ డనుపేరుఁ ♦ దగినరీతి;ననియె నవ్వేళఁ గైకసి ♦ యాత్మజాతు.

క. ఘనబలునిఁ గుంభకర్ణునిఁ, గనియెను నవ్వానిమేను ♦ గాంచు ప్రమాణం
బును మించినతనుమానము,గనువాఁడు జగంబులందుఁ ♦ గలుఁగఁడురామా!.

తే. వారితర్వాతఁ గైకసి ♦ పేర శూర్ప
ణఖయనం జను వికృతాన♦నం గుమారి
కను గనియె; నంతఁ గైకసి♦గర్భమందుఁ
గడపటితనూజుఁ డొకఁడు ♦ గలిగె రామ!. ౩౫ 363

క. తనయుం డాతఁడు ధర్మఁ,బున నొప్పెడు స్వాంత మలరఁ ♦ బొలిచి మహాకీ
ర్తిని మించె విభీషణుఁ డనఁ,గ నాతఁ డుదయింప దేవ♦గణములు ప్రీతిన్.

క. కురియించిరి సుమవృష్టిని;, సురదుందుభు లట్టె మ్రోసె ♦ సురపథమున ని
ర్జరులకుఁ బ్రాణప్రదమై, పరమంబగు సాధుసాధు ♦ పదయుతమగుచున్. ౩౬

ఆ. వాక్య మొండు దివిని ♦ బరఁగె వినంబడు,నట్టు లాకుమారు ♦ లన్మహాట
విని మహాజనులను ♦ వృద్ధిని బొందిరి, దశవదనుఁడు వెలసి ♦ తనయులందు.

క. క్రూరుఁడు జగదార్తికర,ప్రారంభుఁడు నగుచు బాహు♦బలమున నొప్పన్
సారబలుండు ప్రమత్తుం,డై రాజద్ధర్మకృత్యు♦లైన మునివరుల్. ౩౭ 367

తే. త్రాస మొందఁగఁ జేయుచు ♦ నానఁ ద్రిజగ
ములను భీతిలఁ జేయుచుఁ ♦ జెలఁగి నిత్య
తుష్టుఁడై స్వేచ్ఛఁ జరియించె ♦ దుష్టుఁ డగుచు;
నతనియనుజన్ముఁడై ధర్మ♦మతియు నగుచు. ౩౮ 368

క. అనయము ధర్మమునందే, తనవృత్తి వెలుంగఁగా స♦తం బధ్యయనం
బును నియతాహారమ్మును, దనకుండ విభీషణుండు ♦ తా నలరారెన్. ౩౯

చ. చనియెను గొంతకాల మిటు ♦ సాధుచరిత్రుఁడు విత్తనాయకుం
డనుపమకీర్తిశాలియగు♦నట్టి కుబేరుఁడు పుష్పకంబుపై
జనకుని జూడవచ్చి; రుచి♦సాంద్రుఁడు విత్తపుఁ డిట్లు రాఁగ నా
తనిఁ గని రాక్షసోచితని♦తాంతకుబుద్ధిని బొంది యంతటన్. ౪౧ 370

క. తనపుత్రు దశగ్రీవునిఁ, గని కైకసి యిట్టు లనియెఁ; ♦ గడుఁ దేజమునన్
గనఁబడు వైశ్రవణుని నన్నను జూడుము భ్రాతృతన్ ము♦నంబునఁ గనినన్.

తే. సమముగా నుండుఁ గద మీకు, ♦ సతత తేజు
నతని నిట్లున్న నిన్ను ని♦య్యదనునఁ గనుఁ
గొనుము తెలియును భేదంబు; ♦ తనయ! యమిత
విక్రమా! యెట్టి యత్నమ్ము ♦ విస్తృతముగ. ౪౩ 372

క. ఒనరించిన ధనపతివలెఁ, గనఁబడుదువో యత్న మట్లు♦గాఁ జేయుము వే;

యను తల్లిమాటఁ జక్కఁగ, విని శూరుండైన యతఁడు ♦ వేడుకమీఱన్. ౪౪

క. కనియెను నతులానర్ఘం,బును నంతఁ బ్రతిజ్ఞ చేసెఁ ♦ బూని ధనవున
ట్లనుపమ తేజముఁ గాంచం,గ నిట్లు వచియించెఁ దల్లిఁ ♦ గైకసిఁ గనుచున్.

తే. అంబ! సత్యము వచియింతు ♦ నన్నతోడ,సముఁడనో యధికుండనో ♦ నరగనగుదు
నతుల తేజంబునం గాన ♦ నాత్మఁ గల్గు,తాపమునుమానవమ్మ! యి ♦ త్తరుణమందు.

చ. అని యిటు లూఱడించి మది ♦ నందినకోపముచేత నప్పుడే
యనుజులఁ గూడి దుష్కర మి ♦ దా ననఁ జాలు తపంబు చేయ నె
మ్మనమున నిశ్చయించుకొని ♦ మామకవాంఛను న త్తపంబుచే
తనె యిట నొందువాఁడ నని ♦ తద్దయు యత్నము చేసి యంతటన్. ౪౫

క. తనకోరిక ఫలియింపం,గను జేయు తపంబుఁ జేయఁ ♦ గా గోకర్ణం
బను నాశ్రమమున కేగెను;, దనుజేంద్రుం డంత నచటఁ ♦ దమ్ములతోడన్.

ఆ. ఉగ్రవిక్రముఁడయి ♦ యుగ్రతపం బొనరించి, దానిచేత నప్పి ♦ తామహుండు
మోద మందఁ జేసె ♦ నాదయానిధి జయా,వహావరముల నిచ్చి ♦ వఱలఁ జేసె.

తొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౧౦-వ సర్గము.

బ్రహ్మ రావణకుంభకర్ణవిభీషణులకు వరముల నిచ్చుట

చ. అన విని రామచంద్రుఁడు మ ♦ హామునితో నను నన్నదమ్ము లా
వనమున నుండిరో యెటులు ♦ భద్రదమా తపమాచరించిరో
వినవలతున్ మునీంద్ర! యన ♦ వేడుక మీఱ నగస్త్యమౌని యి
ట్లనియెను బ్రీతమానసుని ♦ నారఘురామునిఁ గాంచి యోవిభూ!. ౧౫ 379

చ. గుణబలులై మహావ్రతముఁ ♦ గోరి యొనర్పఁగఁ బూని యానహో
దరులు మహోగ్రధర్మములఁ ♦ దా రొనరించెదు వేడ్కఁ జొచ్చి రా
ధరణిని; గుంభకర్ణుఁ డట ♦ ధర్మపథస్థితుఁడై మహామతిన్
నిరతము నిల్పి గ్రీష్మమున ♦ నిశ్చలభక్తిఁ దపంబు చేయుచున్. ౨౫ 380

క. పంచాగ్నిమధ్యమంబున, నంచితగతి నిల్చి వృష్టి ♦ యవనిఁ గురియఁగాఁ
గాంచి తదీయజలంబున, ముంచుచుఁ దనమేను సంప్ర ♦ మోదము మెఱయన్.

క. వీరాసనంబు గైకొని, యారీతిన్ శిశిరకాల ♦ మందు నియతిమైఁ
గోరి జలాంతరమే యా,ధారంబుగ నయుతసంఖ్యఁ ♦ దగువత్సరముల్. ౪౫

తే. తపమొనర్చెను ధర్మత ♦ త్పరత నియత
మానసుండయి సత్పథ ♦ మూని యిట్లు
కుంభకర్ణుం డొనర్ప; నె ♦ క్కొనా ముదమున
నవ్విభీషణుఁ డతిశుద్ధుఁ ♦ డగుచు నియతి. ౬ 383

సీ. ధర్మచిత్తుండయి ♦ ధర్మపరుండయి తనపాద మొక్కండు ♦ ధరణి నిల్పి
యైదు వేలేండ్లు ని♦యమము తప్పకయుండఁ దపమొనర్చెనుదాని♦కపరిమితము
దము నొంది యచ్చరల్ ♦ తగ నాట్యమాడిరి క్షోభిల్లియును దేవ♦కూటమతని
పయిఁ బుష్పవృష్టిని ♦ బరఁగఁగఁ జేసిరి; తరువాతఁ బంచవ♦త్సరసహస్ర
తే. ములు దినేశ్వరుఁ గనుచు ని♦ర్మలహృదయము
వెలయ స్వాధ్యాయధృతచిత్త♦విషయుఁ డగుచు
నూర్ధ్వమస్తకబాహుఁడై ♦ యొక్కపాద
మవని నిల్పియె తపము చే♦యంగఁ దొడఁగె ౮ 384

క. సురలకు నందనమున నెక్కరణిని గాలంబు జరగఁ ♦ గ్రవ్యాదవరుం
డురుమతియునౌ విభీషణుఁ, డరాతిహరుఁ డిట్లు నియతుఁ♦డై తపమూనన్.

తే. జరగెఁ బదివేల యేండ్లంత;♦సహజు లట్లు,దశగళుండుగ్రమైనట్టి♦తపముచేయఁ
బూని యాహారమేమియు ♦ మాని వేయి,వత్సరములుండి వేయవ♦వర్షముతుది.

క. తనశిర మగ్నికి నాహుతిఁ,గను జేయుచు నిట్లు నియతి ♦ గడలుకొనఁగ వాం
ఛను బూని తపము చేయం,గను దొమ్మిదివేలయేండ్లు ♦ గడచె శిరములున్.

క. అనలునకుఁ దొమ్మి దాహుతి,గను జేయంబడియె; నంతఁ♦గడుఁబూనిక్కఁదపం
బును జేయఁ బదవవేయియుఁ, జనుదెంచెను బదవశిరము ♦ జ్వలనున కెలమిన్.

తే. ఆహుతిగ నీయ ఛేదింప ♦ నాత్మఁ దలఁచు నవసరంబునఁ గిన్నర♦దివిజమాని
వరులతోఁ గూడి పరమేష్ఠి♦యరుగుదెంచి తత్తపంబునకుం బ్రీత♦చిత్తుఁడగుచు.

క. మనమున మెచ్చితి నీతప,మునకు దశగ్రీవ! వత్స! ♦ భూరినియతిచే
ఘనమగు నీతప మనుచున్, దనకరుణం దెలియపఱచె ♦ దశవదనునకున్. ౧౩

క. వర మడుగుము ధర్మజ్ఞా!, త్వరపడి నీమదిని గల్గు♦వాంఛ యెదియొ నేఁ
గరుణ నొసంగెద నీదగు, పరిశ్రమం బిద్ది కాదు ♦ ఫలరహితముగన్. ౧౪

చ. అనిన దశాస్యుఁ డెంతయును ♦ హర్షము పొంగెడునాత్మతోడ నా
వనరుహసంభవాంఘ్రివర♦వారిరుహంబులు సోఁక మస్తకం
బును దగ వంచి మ్రొక్కి పరి♦పూర్ణమనోరథ ముబ్బ నాకు నం
చనుపమహర్షగద్గదన♦మన్వితవాక్కునఁ బల్కె నివ్విధిన్. ౧౫ 392

చ. వనరుహసంభవా! జగతి ♦ వర్ధిలు ప్రాణుల కెల్ల సంతతం
బును మృతినుండి తప్ప నొక ♦ పోలిక వేఱుభయంబు గల్గ దే
మన నిలమృత్యుతుల్యుఁడగు ♦ నట్టి విరోధియు లేఁడు గాన నే
మనమున నిర్జరత్వమును ♦ మంచి దటంచుఁ దలంచి కోరెదన్. ౧౬ 393

చ. సరసిజసూతి రావణుఁడు ♦ స్వాంతమునం గల కోర్కెఁ దెల్ప ని
క్కరణి వచించె; వత్స! దశ♦కంధర! సర్వవిధంబులందు ని

* పపాత పుష్పవర్షం చ క్షుభితా శ్చాపి దేవతాః-అనిమూ.

ర్జరతయు నీకుఁ గల్గదు వ♦రం బటు లియ్యఁగఁ గాదు నాకును౯
వరము మఱొక్కఁ డారసియొ ♦ వాఁడక కోరుము దాని నిచ్చెద౯. ౨౨ 394

క. అని లోకకర్త యీవిధ,మునఁ జెప్పిన చారువాక్య♦మును విని పరమే
ష్ఠిని గాంచి ముందు నిలువం,గను బడి దోసిలి యొసంగఁ♦గా నతఁ డనియె౯.

సీ. గరుడోరగులచేత ♦ గంధర్వదైత్యరాక్షసులచే యక్షని♦ర్జరులచేతఁ
జావకుండఁగ నాకు ♦ శాశ్వతా! లోకేశ! వర మిమ్ము వీరి క♦వధ్యుఁడనయి
సంచరించెద; నింక ♦ క్షమగల్గు నితరజంతువులందు నుంతయేఁ♦దోఁచకుండుఁ
జింత నా కెట్టంగిఁ ♦ జెలఁగి నేమానుషాదినిఖిలప్రాణులఁ ♦ దృణము లట్లు

ఆ. తలఁచువాఁడ దేవ♦తతిపూజితా! భయం
బనఁగ లేదు నాకు; ♦ ననుచు నిట్లు
దశవదనుఁడు పల్క ♦ దాశరథీ! ధర్మ
మతి పితామహుం డ♦మర్త్యయుతుఁడు. ౨౪ 396

చ. విని దనుజేంద్ర! నీవు నను ♦ వేడుకఁ గోరినయట్లె యాను నీ
మనమున మోద మందు మని ♦ మన్ననతో మఱియు౯ వచించె; నిం
కను గల దొక్క పల్కు వినఁ♦గాఁ దగు నీ కది మేలుఁ గూర్చు నో
దనుజనరేణ్య! పావకహు♦తంబులు నీతల లెల్లఁ జక్కఁగ౯. ౨౫ 397

క. అనఘా! పూర్వవిధంబునఁ, గనఁబడి యులరారు; మఱియుఁ ♦ గ్రవ్యాదవరా!
*విను మొక్క వరము నిచ్చెదఁ, గన నద్ది దురాసదంబు♦గాఁ జెల్వారు౯. ౨౬

చ. మనమున నెట్లు కోరుదువొ ♦ మామకవాక్యముచేత నట్ల నీ
తను విది యొప్పుచుండుఁ జుము ♦ దానవనాయక! యంచుఁ బల్క న
వ్వనజవిభుండు చెప్పినటు ♦ పంక్తిగళాస్యము లెల్లఁ బూర్వరీ
తిని నలరారె మొల్చి కడు ♦ దీప్తుల మించుచుఁ జిత్రరీతుల౯. ౨౭ 399

తే. ఇట్లు దశకంఠునకు వర ♦ మిచ్చి బ్రహ్మ
యంతట విభీషణునిఁ గాంచి ♦ యమలవాక్కు
లలర నిట్లని పల్కె; నా♦యన! నితాంత
ధర్మబుద్ధివి సువ్రత♦తత్పరుఁడవు. ౨౮ 400

క. వర మడుగుమ యనిన న్విని, నిరతము ధర్మాత్ముఁ డగుచు ♦ నెగడును గాన౯
సురపాలకునకు నతు లిడి, సురుచిరగుణరశ్మివిధుని♦చొప్పునఁ దగుచు౯. ౨౯

చ. అలరి వచించె నిట్టులు కృ♦తార్థుఁడ నోభగవంత! నాకు ని
మ్ముల వర మీయ వచ్చితివి ♦ మూలము లోకుల కెల్ల నీవెఁగా
తలఁప జగద్గురుండవు ని♦తాంతదయ౯ ననుఁ జూతువేని కో
ర్కుల నొసఁగంగఁ జిత్తమునఁ ♦ గోరుదువేని వరంబుఁ గోరెద౯. ౩౦ 402

---

* వితరామి చ తే సౌమ్య! వరం చాన్యం దురాసదమ్-అనియూ,

క. పరమాపదలం బొందిన,తరుణంబుననైన ధర్మ♦తత్పరమగుచున్
బరఁగెడునటు నాచిత్తముఁ, గరుణింపుము ధార్మికుండు♦కడు ఘనుఁడు గదా.

*క. విను శిక్షితంబు గాకయె, వనజభవా! నాదుచిత్త♦వర్తనమునకున్
గన నర్హంబైనవిధం,బున బ్రహ్మాస్త్రంబుఁ బ్రమద♦మున నా కిమ్మా. ౩౧ 404

సీ. బ్రహ్మచర్యాదికా♦శ్రమముల నెల్లెల్ల నాబుద్ధి వానిఁ బొం♦దంగఁ గోరు
చుండునో యందందు ♦ నురుతరధర్మిష్ఠ యగునట్లు వరమీయ♦వయ్య, తత్త
దర్హధర్మంబుల ♦ నరసి పాలించెద; భగవంత! వర మిదె ♦ తగఁ బరమ ము
దారము నత్యంత♦ధర్మయుక్తంబునం చని గోరితిని హిత♦మాట; జగతి

తే. ధర్మమం దనురక్తులౌ ♦ నిర్మలులకు
నంత దుర్లభ ముండదు ♦ శుభగుణాఢ్య!;
యనిన సుప్రీతుఁడయి బ్రహ్మ ♦ యవ్విభీష
ణునకు నిట్లని చెప్పె నో♦యనఘ! వినుము. ౩౩ 405

క. మన మీవిధమున ధర్మం,బున నలరుచు నీకుఁ గల్గె ♦ బుధనుత మగుచున్
గనుక వరం బిటు గోరితి, నమానగతి నట్లె నీకు ♦ నగు సాధుమతీ!. ౩౪ 406

క. అరిసూదనా! విభీషణ!, సురరిపుకులమందు జనియుఁ ♦ జొప్పడియును ధ
ర్మరతిన్ నీచిత్తం బి,క్కరణిం బొలుపొందె దానఁ ♦ గడు నలరితిఁ జూ!. ౩౫

క. ఒనఁగితి నమరత్వము నీ, కసమానవరంబుగాఁగ; ♦ నంచని మది నిం
పెసలారు వేడ్క నీడ్కొని, విసరుహజని కుంభకర్ణు♦విషయముఁ గనఁగన్. ౩౬

చ. మనమున నెంచి యాతనికి ♦ మానసవాంఛయుఁ దీరునట్లు తాఁ
జని వర మీయ నెంచు వన♦జప్రభవుం గని నిర్జరుల్ భయం
బునఁ గరముల్ ముడించి సుర♦పూజితపాదసరోరుహా! మహా
దనుజుఁడు వీఁడు దుష్టమతి ♦ దర్పసమగ్రుఁడునై చెలంగుటన్. ౩౭ 409

చ. వరముల నీయ నెంచకుము ♦ వానిభయంబున లోకజాల మె
క్కరణి భయంబులం గనునొ ♦ కావుము దేవ! యటంచు నిర్జరే
శ్వరులను వేఁడుచుండునొ భ♦వన్మతి కెంతయుఁ గ్రొత్తగాదుగా;
పరమకృపాకరా! యితఁడు ♦ పాపమనీషుఁడు నందనంబునన్. ౩౮ 410

తే. సంచరించెడు నప్సర♦స్సప్తకంబు
నింద్రునానుచరదశకంబు ♦ నెంతమంది
యో మహర్షులు మానవు ♦ లొక్కరీతి
నేడ్చుచుండఁగ మ్రింగె నిం♦కేమి గతియొ. ౩౯ 411

క. వరములఁ బొందనితఱి ని,క్కరణిం గావించె నితఁడు ♦ క్రౌర్యంబు మెయిన్
వరములనే పొందినచో, నరసి జగత్త్రయము మ్రింగు ♦ నసురుఁడు వేడ్కన్. ౪౦

* అశిక్షితం చ బ్రహ్మాస్త్రం భగవన్ ప్రతిభాతు మే-అనిమూ.

క. వరదంభంబున వీనికి, గురుతరమోహంబు నీవు ♦ కూర్పుము దేవా!
నిరతోపకృతియు లోకో,త్కరములకొ దీన సమ్మ♦తం బితనికి నా. ౪౦ 413

తే. ఇదియె వీనికి శిక్షయై ♦ యెసఁగుఁ జుమ్ము
*చారురుచిసాంద్ర! యనుచు ని♦ర్జరులు తెలుపఁ;
బద్మసంభవుఁ డగుబ్రహ్మ ♦ పద్మనయనఁ
బద్మమాలిని శారదఁ ♦ బత్నిఁ దలఁచె. ౪౧ 414

చ. మనమున నివ్విధిం దలఁప ♦ మానిని శారద పార్శ్వసీమఁ దోఁ
చెను; బతిప్రక్కనన్ నిలిచి ♦ చేతుల నొగ్గి వచించె నిట్టు లో
వనరుహసంభవా! యిదిగో ♦ వచ్చితి నేపనిఁ జేయ నాజ్ఞ యో
యనినఁ బ్రజావిభుండు తన♦యంగనఁ గన్గొని యప్పు డిట్లనున్. ౪౨½ 415

క. దనుజేంద్రునివదనంబున, వనజాక్షీ! వాణి! దేవ♦వాంఛ యెటులొ య
ట్లు నిలువుమా! యన వాణియుఁ,జని నిల్చెను వదనమందు;♦సరసిజభవుఁడున్.

క. కోరు మహాబాహూ! మది, నారసి నీకిష్ట మెదియొ ♦ యన బ్రహ్మావచ
స్సారము విని యద్దనుజుం, డీరీతి వచించె దేవ♦తేశ్వర! నాకున్. ౪౪½ 417

తే. పెక్కుసంవత్సరములు సం♦ప్రీతి నిద్ర
పోవ నాకిష్ట మనిన; నా♦దేవవర్యుఁ
డట్లె యగునని వరమిచ్చె ♦ నమరు లపుఁడు
సంతసించిరి వదలెను ♦ శారదయును. ౪౫½ 418

చ. శతధృతిఁ గూడి దేవతలు ♦ చయ్యన నంబరవీథి కేగ భా
రతి తను వీడిపోవ రఘు♦రామ! దశాస్యసహోదరుండు స్వ
స్థితిఁ గనెఁ దెల్వియందుఁ; గుమ♦తిం దగు నాతఁడు చింతనొందె దుః
ఖితుఁడయి యిట్టి మాట నను ♦ గీడ్పఱుపం దగునట్టు లక్కటా. ౪౭ 419

ఆ. మోమునుండి యెట్టు ♦ లీమెయి వెడలెనో, మోసపుచ్చఁబడితి ♦ నే సురవర
వితతిచేత, బ్రహ్మ♦వెంబడి వచ్చిన, వారుగారె త్రిదశ♦వర్యు లిటకు. ౪౮ 420

ఆ. ఏమి చేయువాఁడ ♦ నింకఁ గార్యము తప్పె
ననుచు వగలఁ బొగిలె ♦ నంత నిట్లు
వరము లొంది మిగుల ♦ భాసిల్లుచున్ సహో
దరులు ముగురు నొకవి♦ధమునఁ గూడి. ౪౮½ 421

క. అరిగిరి శ్లేష్మాతకవన, మురుసుఖసంబంచు నందు ♦ నొక్కవిధమునం
గరము విహారము సల్పిరి, వరములచేఁ గలుగు శక్తి♦వైభవ మలరన్. ౫౦

పదియవ సర్గము సంపూర్ణము.

---

* దీయతా మమితప్రభ-అనిమూ.

౧౧ - వ సర్గము.

{ రావణుఁడు లంకనుండి కుబేరుని వెడలఁగొట్టి నతఁడు పౌరులతోఁ గైలాసమున కేగుట }

చ. వరముల నొంది పౌత్రు లిటు ♦ వర్ధిలుచుండుట తా నెఱింగి స
త్వరముగ నాగలోకమును ♦ బాసి సుమాలి భయంబు వీడి క
ర్బురులను గూడి వచ్చెఁ దన♦పుత్రియు నామెకుమారు లుండు నా
ధరణికి; వానివెంటనె ని♦తాంతపరాక్రమయుత్నముల్ తగన్. ౧ 423

ఆ. అతనిమంత్రులైన♦యట్టి మారీచప్ర,హస్తులును మహోద♦రాహ్వయుండు
వితతబలముచేత ♦ వెలయు విరూపాక్షుఁ, డట్టె వెడలి రమరు ♦ లడలునట్లు. ౨

క. తనమంత్రులైన బలవ,ద్దనుజులతోఁ గూడి ప్రీతిఁ ♦ దరలి దశాస్యుం
గని కౌఁగిలించి యీవిధి, ననియె సుమాలియును; నోద♦శాస్యా! వత్సా!. 3

క. చిరకాలచింతితార్థము, నిరుపమమా నీయదృష్ట♦నియతి లభించెన్
సురలందు మేటి, త్రిభువన, పరిపాలకపూజ్యుఁడు నగు ♦ పరమేష్ఠిదయన్. ౪

తే. ఇట్టివరమును బొందితి ♦ వింతె చాలుఁ;
బృథులబాహూ! కలంగి మే♦మెల్ల నెవని
భయమునన్ లంక వే విడి ♦ పఱచి నాగ
భువనమును జొచ్చినారమో ♦ పొంక మెసల. ౫ 427

క. దనుజారియైన మాధవు, ఘనభయమది తొలఁగిపోయెఁ♦గా, పలుమరు నా
తనిచేఁ బరాజితులమై, వినుతగుణా! స్వాలయముల ♦ విడిచి భయమునన్.

ఉ. అందఱ మొక్కచోఁ గలిసి ♦ యూర్తి రసాతల మాశ్రయంబు గాఁ
గం దగు నంచుఁ బాఱితిమి; ♦ కర్బురవాసముగాఁ జెలంగుచున్
సుందరసౌధహర్మ్యముల ♦ శోభిలు లంకయు నస్మదీయమై
యెందును సాటిలే కలరు ♦ నిప్పుడు బుద్ధిబలంబు పెంపునన్. ౬ 429

చ. ధనపతి నీకు నన్న తన♦తండ్రియనుజ్ఞను దానియందు న
త్యనుపమభోగము ల్గనుచు ♦ హర్షముతో నివసించియున్న వాఁ
డనఘ! మహాభుజా! యెటుల♦నైనను దానిని బూన్కిమాన కో
యన్న మన మాక్రమింపఁ దగు ♦ నయ్యది యెట్టు లటన్నఁ జెప్పెదన్. ౭

తే. సామదానమ్ములను గాని, ♦ శౌర్యమునను,గాని, మన మాధనేశునిఁ♦గదలఁజేసి
కైకొనుట లెన్స; నీవు లం♦కకు విభుండ, వగుదు వేసంశయమ్ము లే♦దంతె కాక.

సీ. మాకెల్లఁ బ్రభుఁడవై ♦ ప్రాకటబలదర్పముల నొప్పుచుం గ్రాలఁ♦గలవు; వత్స!
యడుగునఁ బడిన మా♦యసురులసంశంబుఁ బైకెత్తఁగాఁదగు; ♦ వంశ మిద్ది
నీయందె యాశతో ♦ నిలిచియున్నది ప్రతిష్ఠను గాంచు వేడుక;♦స్వామి వనినఁ
బ్రభువె యన్నను మాకుఁ♦బరగతి యన్నను నీవె కావే యెందు♦నిలుచు తావు

తే. కలుగ దించుక యని యిట్లు ♦ పలుకుతల్లి
దండ్రిమాటల నాలించి ♦ దశవదనుఁడు
ధనదుఁడగు మాకు గురుఁ డిట్లు ♦ తగదు నీకుఁ
బలుక నని తాతయాశయ♦ములను మాన్చె. ౧౧౪ 432

క. దనుజేంద్రుఁడు బలశాలియు, ఘనకీర్తియునైన యతఁడు ♦ కడఁక నిటులు ప
ల్కినమాటచేఁ దిరస్కృతిఁ, గనియంతసుమాలియించు♦కయుఁబలుకఁడునా!.

క. మనుమునియాశయ మిది యని, దనమదిఁ జక్కంగ నెఱిఁగి ♦ తగ దిఁకఁ బలుకం
గను నంచు నూరకుండెను; వనమున నటఁ బం క్తిగళుఁడు ♦ వసియింపంగన్.

చ. జరగెను గొంతకాల మిటు ♦ శాస్త్రహితంబుగ నిట్లు పల్క క
ర్బురవరు నాదశాననుని ♦ బొందుగఁ గాంచి నకారణంబుగా
నరసి ప్రహస్తుఁ డొక్కతఱి ♦ నల్లన నిట్లని పల్కె రాణ్ణయ
స్ఫురణము మీఱ; దీర్ఘభుజ♦శోభిత! మోదశకంఠ! మోవిభూ!. ౧౮ 435

క. మును తాత వినఁగ నీచెప్పినమాట యసంగతంబు ♦ పృథ్విని నెందున్
గనినన్ సౌభ్రాత్రము శూరనికరమున కెన్న లేదు ♦ రాక్షసనాథా!. ౧౯

సీ. వినవయ్య! యీపల్కు ♦ మునిపతియగుకశ్యపునకుభార్యలుగల♦రనఘమతులు
భగినులు పరమరూ♦పంబులఁ దగువార లదితియు దితియను♦నాహ్వయముల
నలరువారలు; వార♦లందు నయ్యదితియుఁ ద్రిభువనేశ్వరులయి ♦ తేజరిల్లు
తనయుల దివిజులఁ ♦ గనియెను, దితియును గశ్యపాత్మజులను ♦ గాంచె సుతుల

తే. దైత్యులగు నాసుతులకు ని♦త్యంబు నిలువ
నగర మీలంక సాధువ♦నములతోడ
జలధితోడను బర్వత♦సమితితోడ
నిశ్చయింపంగఁబడియెఁ జూ ♦ నిఖిలనుగుణ!. ౧౭౪ 437

చ. ధరణిని నిందు నిల్చి వర♦ధర్మవిదగ్ర్య! మహామతీ! నిరం
తర మురుతేజముల్ వెలయ ♦ దానవు లొప్పిరి; విష్ణు వంత సం
గరమున శౌర్య మొప్పునటు ♦ కర్బురవర్యులఁ జంపి యెందునన్
సరి యన లేని లోకములఁ ♦ జక్కఁగ శోభిలువాని మూఁటినిన్. ౧౮౪ 438

క సురలకు నిచ్చెను; నీ వొక్కరుఁడవె చేయంగ లేదు ♦ గద ద్రోహము సో
దరునకు నిర్జరదానవవరాచరితమార్గ మిద్ది ♦ వఱలుం జుమ్మీ!. ౧౯౪ 439

క. కనుక న్నాపలు కియ్యది, మనమున యుక్తం బటంచు ♦ మైకొని చేయం
జనుఁ గార్య మిట్టు లని చెప్పినయాతనిమాట లెల్ల ♦ విని మోదమునన్. ౨౦

క. తనమది నెంచి ముహూర్తము, దనుజేంద్రుం డతఁడు చేయఁ♦దగు నశ్లీయం
చని పల్కె; నంతవీర్యం, బున నొప్పు దశాననుండు ♦ పొంగెడుతమితోన్.

తే. ఆప్రహస్తుఁడు తనకు నే♦యుపాయమునందుఁ
దెలిపెనో మార్గమును దాని ♦ నెలమి నపుడె
దానవుల నెల్లరం గూడి ♦ తద్వనంబుఁ
జేరె; నంతఁ ద్రికూటసం♦స్థితిని గాంచి. ౨౨ 442

క. ధనపతిచెంతకు దూత్యంబునకుఁ బ్రహస్తుని వాక్య♦ములు పల్కెడు నే
ర్పున నొప్పువానిఁ బంపుచు, దనుజేంద్రుం డతనితోడఁ ♦ దా నిట్లనియెన్.

క. చనుము ప్రహస్తా; వేగమె, దనుజేజ్యుని విత్తనాథుఁ ♦ దగఁ గని నీవి
ట్లనవయ్య నాదుమాటగ, ననూనసామాదిగాఁగ ♦ నలరు తెఱఁగునన్. ౨౪

క. మంత్రిమంతులైన దానవ,వితతికి నీలంక మున్నె ♦ విధి యేర్పఱిచెన్
హితమతికి నీకు నద్ది వ,సతియయ్యెం గాదె తగదు ♦ సౌమ్యా! నిలువన్. ౨౫

తే. అతులవిక్రమ! యద్దాని ♦ నరసి నాకు, నీ వొసంగిన నాకును ♦ నెమ్మి తనరు
ధర్మమును గాచినట్లుగఁ♦దగుదువీవు,ధర్మపాలనమును జేయు ♦ ధనద! యనుము.

చ. అనినఁ బ్రహస్తుఁ డట్లె చని ♦ యర్థవిభూత్తమపాలితంబుగాఁ
దనరెడు లంకఁ జేరి సత♦తంబు ధనంబున యాచకాళి న
మ్మనములు తృప్తిచే నలరు♦మాడ్కి నొనర్చు కుబేరుఁ గాంచి యి
ట్లనియెను; సువ్రతా! సుమహి♦తాయతబాహువిలాస! యోవిభూ!. ౨౭ 447

తే. సర్వశాస్త్రవిచక్షణా! ♦ సాధుశీల!, త్వత్సహోదరుఁడగు దశ♦వదనుఁ డనుప
వచ్చినాఁడను దూతను ♦ నిచ్చటికిని;, శాస్త్రసారంబు తెలిసిన ♦ నరసమతివి.

చ. కనుకని నాదువాక్కు విన♦గాఁ దగుఁ బ్రాజ్ఞవరా! ధనేశ! మా
యనుజుఁడు పంక్తికంఠుఁ డిటు ♦ లాడుమటంచు వచించె నట్టు లే
మనవి యొనర్తు; రమ్యము, సు♦మాలిముఖాఖిలవిక్రమోల్లస
ద్దనుజవరేణ్యపాలితము ♦ తా మును లంక యి దెన్న మాదె యౌ. ౨౯

చ. మనవి యొనర్తు నట్లగుట ♦ మామకమైతగు నీపురంబు లం
కను దయచేయుమంచు నిను ♦ గాదిలిసోదరు విశ్రవస్సుతుల్
ఘనమతి వేఁడువాఁడ నిదె ♦ కాముము నాయది దీనిఁ దీర్పఁగాఁ
జను పలు కిద్ది సామమయి ♦ సజ్జనపూజ్యమునౌఁ దలంపఁగన్. ౩౦ 450

చ. అని యిటు రావణోక్తిగఁ బ్ర♦హస్తుఁడు పూన్కి వచింప విశ్రవ
స్తనయుఁడు చక్కఁగా విని ని♦తాంతము వాక్కులఁ బండితుండు గా
వున నిటు పల్కె నాతనిని ♦ బొల్పుగఁ గాంచి; పురంబు దీని మ
జ్జనకుఁడు నా కొసంగె దను♦జవ్రజశూన్యముగాఁగ నొప్పుచున్. ౩౧ 451

తే. దానమానాదిసద్గుణ♦తతులచేత
యక్షులెల్లరు నను గూడి ♦ యరుగుదెంచి
యున్నవా రిందు; దశకంఠుఁ ♦ డున్నయెడకుఁ
బోయి పల్కుము దానవా! ♦ నాయనుమతి. ౩౩ 452

సీ. నాదగు రాజ్యంబు ♦ నగరంబు దీని నోఁ పృథులబాహూ! నీవు ♦ నెలమి ననుభ
వింపుము శాత్రవ♦విరహితంబుగ, మఱి యవిభక్తముగ నె రా♦జ్యమును నాదు
వనుజాలమును గాంక్ష♦వర్ధిల్లననుఁ గూడియనుభవించుటలెస్స♦యనుచుఁ బల్కు
మని దూత నటు పుచ్చి ♦ ధనపతి జనకునియంతికంబున కేగి ♦ యతులభక్తి

తే. వందనం బిడి రావణు♦వాంఛ నెల్ల
గురువునకుఁ దెల్పఁ బూని యో♦గురువరేణ్య!
దశవదనుఁ డంపె దూతను ♦ దానవాళి
భుక్తపూర్వము నా కిమ్ము ♦ పురము ననుచు. ౩౬½ 453

క. ఎది యాచరింపఁదగు నీ,యదనున నే ధర్మరీతి ♦ నానతి యిమ్మా
సదమలహృదయా! యన భూ,మిదివిజముని విశ్రవసుఁడు ♦ మిక్కిలినీతిన్. ౩౭½

క. తను వేఁడుచుఁ బ్రాంజలియై, మనమున నేచింత లేక ♦ మహితవిచారుం
డునునయితగుతనయుని నా,ధనదునిఁ గని యిట్టులనియె ♦ దయ యొప్పారన్.

క. వినవయ్య నాదువాక్యముఁ,దనయా! గురుబాహుబలుఁడు ♦ దశవదనుం డా
య్యన నాచెంత వచించెను, బని యిటు గాదంచు నేను ♦ బలుభంగులుగన్.

క. భీతిల్లునట్లు పల్కితి, నాతఁడు దుర్మతియె యనుచు ♦ నరసియొ ధర్మం
బాతతమర్యాదను నీ, వీతఱిఁ జెడఁ జూచితి వని ♦ యెనఁగెడుక్రుధచేన్. ౩౯

క. పలుమరుఁ బల్కితి; శ్రేయం, బలఘుతరంబైన ధర్మ ♦ మలరెడురీతిన్
బలికెద వినుమా!; *దుర్మతి, ఖలుండునౌ నాతఁ డబ్జ♦గర్భువరములన్. ౪౦

క. ఒడ లెఱుఁగక గురుమాన్యులఁ, గడుఁ దలఁపఁ డెఱుంగఁ డేమి♦కారణ మన న
య్యెడ నే నిచ్చినశాపము, కడు దారుణమైన ప్రకృతి♦గల్గ నొనర్చెన్. ౪౧

క. కనుక మహాబాహూ! చ,క్రనిరీతి గిరీంద్రమైన ♦ కైలాసమునుం
గనఁ బొమ్మందు నివాసం,బును జేయు, సహానుచరస♦మూహుఁడ వగుచున్.

క. పురమును లంకఁ ద్యజింపుము, పరమగిరీంద్రంబునందుఁ ♦ బావనగతులన్
నిరుపమమై మందాకిని,తరంగిణీప్రవరయగుచుఁ ♦ దనరుచునుండున్. ౪౩½ 461

సీ. సవితృసంకాశకాం♦చనపంకజంబులఁ గుముదోత్పలంబులఁ ♦ గొమరుమిగులు
నితరసుగంధిపు♦ష్పతతిఁ బొల్పెసఁగు నుత్తమవారితో నది ♦ యమరియుండు;
నందు నిర్జరవరు, ♦ లచ్చరల్, గంధర్వు లురగులు, కిన్నరు ♦ లురుముదముల
విహరణవాంఛల ♦ నెలయుచు నిరత మాయంభస్సులం గ్రీడ♦లాడుచుంద్రు

తే. గాన నందుండఁ దగు నీకుఁ ♦ గడుఁ గఠోర
దనుజుఁ డగుదశకంఠుతోఁ ♦ దగదు వైర
మద్ది చేకొన లాభంబు ♦ నందు టరిది
యతఁ డలభ్యవరంబుల ♦ నజునివలన. ౪౫½ 462

---

* వరప్రదానసమ్మూఢో మాన్యామాన్యాన్ స దుర్మతిః-అనిమూ.

క. కర మరుదైనతపంబున, నొరులకు నందంగరాని ♦ యొప్పునఁ గనుటల్
వరతనయా! యెఱుఁగుదు గద;, త్వరగాఁ జనుమునఁగఁ దండ్రి ♦ వచనముభక్తిన్.

క. విని తండ్రియొసఁగఁ గల్గిన, ఘనగౌరవమున నతండు ♦ కదలి యమాత్యుల్
తనదారపుత్రులున్ బుర,మునఁ గల యెల్లరును తాఁగఁ ♦ బూనికమెఱయన్.

క. ధనవాహనములఁ గైకొని, చనియెఁ; బురం బద్ది విగత ♦ జనమై మునువుం
డిన పొల్పు దూల శూన్యము,గ నయ్యె నోరామచంద్ర! ♦ కడువేగమునన్.

తే. యోజనంబులు ముప్పదై ♦ యొప్పు నాయ
తమున నలరారు పుర మది ♦ త్వరగ నిర్జ
నమును నిర్భయమును నైనఁ ♦ బ్రమద మొప్ప
నాప్రహస్తుఁడు వేగంబ ♦ యరిగి యచట. ౬౯ 466

క. తనమంత్రులు తమ్ములు గొ,ల్వ నితాంతప్రీతి నొప్పు ♦ వాని దశముఖున్
గని మహితాత్మా! వినుమా!, యని యిట్లని పల్కెఁ; ధనదుఁ ♦ డతిభీతుండై.

క. చనియెను లంకాపత్తన,మును విడిచి పురంబు శూన్య ♦ ముగ నున్నది; మ
మ్ముఁ గూడి ప్రవేశింపుము, దనుజులధర్మంబు నెఱపఁ ♦ దగు నని పలుకన్.

క. అనుజన్ములతో బలవా,హనములతో లంకఁ జొచ్చె ♦ నలరి ప్రహస్తుం
డును వెంట రాఁగ; లంకయు, ధనదుఁడు విడనాడి పోవఁ ♦ దా శూన్యముగన్.

తే. కానఁబడుచును సువిభక్త ♦ ఘనపథముల
నలరుచుండె; నద్దాని దే ♦ వారి చేరె
స్వర్గమును జేరు దేవేంద్రు ♦ భంగి; నంత
దనుజులభిషేక మొనరింప ♦ దశవదనుఁడు. ౭౧ 470

చ. పురమునఁ దా వసించెఁ గడుఁ ♦ బొంగుచు నంతట నీలవారిదో
త్కరరుచిఁ గ్రాలు రాక్షసు ల ♦ ఖండపరాక్రము లెల్ల నిండ నా
పుర మలరారె; విశ్రవసు ♦ పూజ్యనువాక్కులఁ గల్గు గౌరవ
స్ఫురణమునన్ గుబేరుఁడును ♦ సొంపయి చంద్రవినిర్మలంబునై. ౭౨ 471

ఆ. అరుదుగాఁ జెలంగు ♦ నట్టి కైలాసంబు,నందు సౌధరాజి ♦ నలరునట్లు
పురముఁ గట్టఁబంచి ♦ సురపురి శక్రుండు, వోలెఁ దా వసించె ♦ లీల మెఱయు.

పదునొకొండవ సర్గము సంపూర్ణము.

---

౧౨ - వ సర్గము.

రావణుఁడు మందోదరిని వివాహమాడుట.

క. అనుజాతాన్వితుఁడై యా,దనుజేంద్రుఁడు పట్టభద్ర ♦ తం బొంగుచు యో
జన చేసె భగిని శూర్పణ,ఖ నెవ్వరికి నిత్తు ననుచుఁ ♦ గాంక్ష చెలంగన్. ౧

ఆ. కాలకేయుఁడైన ♦ క్రవ్యాదవర్యున, కాత్మభగిని ప్రీతి ♦ నలరి యొసఁగె
దానిభర్త పేరఁ ♦ దనరు విద్యుజ్జిహ్వుఁ, డనఁగ; నంత నాద♦శాననుండు.

చ. అనుజ నొసంగి యిట్లు మృగ♦యార్థము కానల సంచరించుచున్
గనియె మయాఖ్యదానవుని ♦ క్ష్మాపతినాయక! కన్యకాసహా
యుని; నతనిం గనంగ మది ♦ నొప్పెడుప్రీతిని బల్కె నిట్లు; లో
యనఘ! మనుష్యులున్ మృగము ♦ లారయ లేని మహావనంబునన్. ౩౪ 475

తే. హరిణశాబకనయన నీ♦యంగనామ
ణిని సహాయంబుగాఁ గొని ♦ నిలిచి యున్న
వాఁడ వెవ్వఁడ వీవు? దు♦ర్భరము కాన
నిందు వసియింపఁ గారణం ♦ బేమొ యనిన. ౮ 476

చ. తను నిటు ప్రశ్నచేయు సుర♦దస్యునిఁ గాంచి మయుండు పల్కె; నో
దనుజవరా! మదన్వయక♦థావిధ మంతయు నీకుఁ దెల్పెదన్
వినఁదగు; హేమనాఁ బరఁగు ♦ విశ్రుతరూప యొసంగునే కదా
వనితను దాని నచ్చరను ♦ బంకజనేత్రను బూర్వ మీవురున్. ౬ 477

క. వినియే యుందువు దానికి, నను భర్తను జేసి రెల్ల ♦ నాకులు దివిజే
శునిఁ బౌలోమికివలెనే;, వనితామణి దానియందు ♦ వాంఛలు మిగులన్.

సీ. పంచశతాబ్దముల్ ♦ పరమసుఖంబులఁ బడసితి నచల నా♦భామినియును
దివిజకార్యమును బూ♦ర్తింజేయఁ బదునూఁడు వర్షంబు లేగె న♦వ్వలఁ జతుర్ద
శాబ్దంబు దాఁటిన ♦ నాహేమకొఱకుఁగా హేమమయంబయి♦యొసఁగు వజ్ర
వైదూర్యచిత్రితం♦బై దగు పురమును గట్టినాఁడను మాయఁ ♦ గైకొని తమి;

ఆ. నందు హేమలేమి ♦ నతిదుఃఖితుండనై, దీనుఁడనయి యుంటిఁ ♦ దెఱవరాక
యున్న నాసుపుత్రి ♦ మున్నన మీఱఁగాఁ, దీనిఁ గొని పురంబు ♦ దాని వదలి.

క. [1]వనమున నిందున్నాఁడను;, దనయామణి యిద్ది నాదు♦తన్వికడుపునన్
గనికరమునఁ బెంపంబడె, దనుజేంద్రా! దీని కెవఁడు ♦ తగువరుఁ డనుచున్.

చ. [2]తనయను గూడియే వెదుక ♦ ధర్మ మటంచుఁ దలంచి దానికై
చనియెదఁ గన్యఁ గన్న పిత ♦ చాలఁగ దుఃఖము లొందు మానకాం
క్షను దగునేని లోకమునఁ ♦ గల్గినదే కద యిద్ది; కన్యయే
జనకుని వంశమున్ జనని♦సంతతి సంశయ మొందఁజేయుఁ జూ. ౧౧౪ 481

క. తనయులఁ బడసితి నిర్వుర, వనితామణివలన నేను, ♦ ప్రథముఁడు పేరం
దనరెను మాయావి యనన్, వినుమవ్వల దుందుభియును♦విశ్రుతుఁడయ్యెన్.

---

1 ఇయం మమాత్మజా రాజన్ తస్యాః కుక్షౌ వివర్ధితా-అనియు. 2 కన్యాపితృత్వం దుఃఖం హి సర్వేషాం మానకాంక్షిణామ్, కన్యా హి ద్వే కులే నిత్యం సంశయే స్థాప్య తిష్ఠతి-అనియు.

చ. తెలిపితి నింతవట్టును మ♦దీర్ దలపోసి యథార్థ మెల్ల నేఁ
దెలియఁగఁ గోరినాఁడను సు♦ధీవర! యెవ్వఁడ వీవటంచు ని
న్నెలమి; నటంచుఁ బల్కెఁడు న♦హీనమతిన్ మయుఁ గాంచి యీవిధిం
బలికె దశాననుండు తగు♦భంగిని, దానవవర్య! నే నన్. ౧౪ 483

క. తనయుఁడఁ బౌలస్త్యునకున్, జననుత! నాపేరు విను ద♦శగ్రీవుఁడు నా
జను లందురు విశ్రవసుం, డనుపేరి మదీయజనకుఁ ♦ డగుఁ జుమ్మతఁడే.

తే. వనజభవునకు మూఁడవ♦వాఁడు నాఁగ
వానివార్తల నాలించి ♦ బ్రహ్మపేరి
తనయునింగా నెఱింగి యా♦త్మను బ్రమోద
మందె మయదానవుం; డంత ♦ నాత్మజాత. ౧౬ 485

క. మనమునఁ దలఁచెను నాతని,కి నిచ్చుటయె చాల మేలు ♦ కీర్తియుఁ దగు నం
చని; యప్పు డాత్మహస్తం,బున నాదశకంఠహస్త♦మును గొనుచుఁ దమిన్.

క. మోమునఁ బ్రహసన మొప్పఁగ,నీమాడ్కిం బలికె రాక్ష♦సేంద్రుఁడు మయుఁ; డీ
మామకతనయను రాజా!, హేమకుఁ దనుజాతఁ గాఁగ ♦ నెఱుఁగం దగుఁ జూ.

తే. కన్య మందోదరి యనంగఁ ♦ గ్రాలు దీని
భార్య గాఁగ గ్రహింపు మో♦యార్య! యనిన
నట్లె యగుఁగాక యనుచు ద♦శాస్యుఁ డనియె;
నంత శ్రీరామచంద్ర! యా♦యాడవియంగె. ౧౮ 488

క. అనలుని మండెడు నట్లుగ, నొనరించి కరగ్రహణము ♦ నొగి విధిగాఁ జే
సెను; రామా! మయుఁ డాతని,జనకుం డిడినట్టి ఘోర♦శాప మెఱిఁగియున్.

తే. కులము పైతామహం బిద్ది ♦ యలరుఁ గీర్తి
నంతె చాలు నటంచుఁ గ♦న్యక నొసంగి
చాల యద్భుతశక్తిచేఁ ♦ గ్రాలు శక్తి
నిచ్చె నద్ది యమోఘమై ♦ యెసఁగు నెందు ౨౦ 491

క. నిరుపమతపమున మయుఁ డా,వరశక్తిని బడసె దాని ♦ వైచియె నీసో
దరు లక్ష్మణు మూర్ఛితుఁ జే,సె రామ! నీవెఱుఁగుదు వది♦చెప్పఁగ నేఁటన్.

క. ఈరీతిన్ లంకేశుఁడు, దారపరిగ్రహము చేసి ♦ తనపురవరముం
జేరి సహోదరులకునున్, దారలఁ గూర్పంగ మదిని ♦ దలఁచి ముదమునన్.

సీ. వైరోచనునిపుత్రి♦కారత్నమునకుఁ దాఁ బుత్రియై సద్గుణ♦భూషితయయి
తనరి వజ్రజ్వాల ♦ యను పేర రాజిల్లు కన్యక నాకుంభ♦కర్ణునకును
భార్యగా నొనరిచెఁ ♦ బరమకృపాచిత్తుఁ డగుచు గంధర్వనా♦యకుఁడు నగుచు
నలరారు శైలూషు♦నాత్మజ ధర్మజ్ఞ సరమను నావిభీ♦షణున కింతి

తే. గాఁగ నొనరించె; నాపేరు ♦ గలిగె నట్లొ
తెలియఁ బలికెద నాకన్య ♦ కలుగునపుడు
తల్లి మానసకాసార♦తటమునందు
నుండె మేఘోదయం బప్పు ♦ డొప్పెఁ గాన. ౨౪ 493

క. సర నది కన్యకయుండిన, ధరణీపర్యంత మట్టి ♦ తాఁ బొంగెను సుం
దరరీతి నలరుకన్యయుఁ, బరిదేవన మట్టె చేసె ♦ భయము గదురుటన్. ౨౫

తే. తనయ యేడ్చుట నాలించి ♦ తల్లి స్నేహ
మున వెసం జనుదెంచి యిం♦కను సరోవ
రంబ! పొంగకు మనెడు స♦ర్థంబు గలుగ
నింక 'మా వర్ధయస్వ' యం♦చెన్ని యింతి. ౨౬ 495

*క. పలికినకతమున నామం, బలరెను జూ సరమ యనఁగ ♦ నవ్వేల సహాజ
న్ములు రావణాదు లెంతయుఁ, జెలఁగిరి క్రీడావిశేష♦సిద్ధులఁ గనుచున్. ౨౭

క. దారాన్వితులై మువ్వురు, చారుత గను నందనమున ♦ సాంద్రక్రీడన్
గోరెడు గంధర్వులగతి,గా రమ్యక్రీడ సల్పఁ♦గాఁ దొడఁగిరి నూ!. ౨౮ 497

క. కనియెను మందోదరి మే,ఘనాదుఁ డన నొప్పు పుత్త్రు ♦ గాఢబలాఢ్యున్
జననాథ! యింద్రజిత్తని, యనుదురు మీ రెల్ల; నతని ♦ నాహవభీమున్. ౨౯

చ. జననము నొందునప్పుడె యె♦సంగెడు శక్తిని రావణాత్మజుం
డనుపమభూరినాదమున ♦ నబ్దసమూహముఁ బోలి నించె లో
కనిచయ మాధ్వనిన్ జడతఁ ♦ గాంచెను లంకయు, దాన రావణుం
డొనరిచె మేఘనాదుఁ డన ♦ నొప్పు నితండని నామధేయమున్. ౩౦ 499

తే. అతఁడు రావణుభవ్యమా ♦ నంతిపురము
నందు వరయువతులు తన్ను ♦ నరసి ప్రోవ
దారుసంఛన్నవహ్నివి♦ధమున వృద్ధి
నొందెఁ దలిదండ్రు లామోద ♦ మొందునట్లు. ౩౧ 500

పంద్రెండవ సర్గము సంపూర్ణము.

---

౧౩ - వ సర్గము.

రావణుఁడు కుబేరుఁడు పంపిన దూతను జంపుట.

చ. సరసిజసూతివాక్యటులు ♦ సంభవ మొందెనొ దానియాజ్ఞచే
గురుతరరూపముం గొనుచుఁ ♦ గోరి తనంతనె కుంభకర్ణుఁ గ
ర్బురవరుఁ బొందె నిద్ర భయ♦ముం గలిగించెడునట్లు లంక నా
తరుణమునందు; నన్నను ని♦తాంత బలాఢ్యునిఁ గాంచి యొక్కటన్. ౧ 501

---

* సరో మా వర్ధయస్వేతి తత స్సా సరమాభవత్ -అని మూ.

ఆ. కుంభకర్ణుఁ డనియెఁ ♦ గుదియించెడిని నిద్ర
నన్ను దానవేంద్ర! ♦ నాకు నిద్రఁ
బొంద నాలయంబు ♦ నిం దమర్పఁగఁ బంపు;
మనిన నాదశాస్యుఁ ♦ డాదరమున. ౨ 502

క. పనియందు నేర్పుగల శిల్పినికరములఁ బిలువఁ బంపి ♦ వే నిర్మింపుం
డు నిశాంతము నిద్రకు; నా, విని వారలు విశ్వకర్మ♦విధమున నంతన్. ౩

క. [కైలాససన్నిభంబౌ, నాలయముం గట్టి రందు] ♦ నది వెడలుపునం
గ్రాలెను యోజన మంతది,యై లలిఁ దద్విగుణమైన ♦ యాయత మలరన్.

క. కనఁదగి బాధావిరహిత, మనూనసుఖదాయకంబు ♦ నయి గృహ మొప్పెన్;
గనకస్ఫటికమయంబులు, ఘనములు చిత్రములగుచుఁ♦గడుఁ గప్రములై. ౪౫

క. అలరారెడు స్తంభోత్కర,ములచే వైడూర్యరత్న♦ములఁ గట్టిన మె
ట్లులచేఁ జిరుగంటలచేఁ, బొలుపొందెను దద్గృహంబు ♦ పూజ్యతమముగన్.

తే. దంతనిర్మితతోరణ♦తతులచేత, స్ఫటికవజ్రసువేదికా♦పటలిచేతఁ
జెలఁగి సర్వసుఖంబులు ♦ గలుగఁ జేయఁ, జాలునట్లు గట్టించె ద♦శవదనుండు.

క. [1]అనిశము సుఖదంబై యొం,దును గాంచిన నాధువుగ నె ♦ తోఁచుచుఁ బుణ్యం
బును బొందఁ జేయు స్వర్ణా,ద్రిని గల గుహయట్లు మిగుల♦దివ్యంబగుచున్.

క. తనరారునాగృహోత్తమ,మును జొచ్చి పరుండి నిద్రఁ♦బొందెను దితిజేం
ద్రునితమ్ముఁడు తత్కాలము, చనియెను వేలకును వేల♦సంవత్సరముల్. ౭

క. ఆనిద్రనుండి లేవక,యే నెమ్మిం గన్నరీతి ♦ నెసఁగెను; నిటు లా
దానవుఁడు నిద్రపోవం,గా నిజవిక్రమము తీవ్ర♦గతి మెఱయంగన్. ౮ 510

క. మునిదివిజుల గంధర్వుల, ననిమొన మార్కొనుచు నల్లి ♦ యక్షుల నెల్లన్
బనిపూని దశగ్రీవుఁడు, తనకున్ దాసులుగ నుండఁ ♦ దాఁ జేసెఁ గ్రుధన్.

క. విను మింకను రామా! నం,దనముఖముల నుపవనములఁ ♦ దద్దయు హర్షం
బును గల్గఁజేసి చిత్రము,గ నొప్పు వానిన్ హరించెఁ ♦ గ్రౌర్యము మెఱయన్.

చ. కరులు తరంగిణీవ్రజముఁ ♦ గాఱియ పెట్టెడునట్లు వాయువుల్
తరువుల నూఁచుచందమున ♦ దారుణవజ్రము భూరిపర్వతో
త్కరములఁ ద్రెంచుచాడ్పునను ♦ ధ్వంసముచేసెను గ్రీడవోలెఁ గ్రో
ధరతిని నిష్కుటంబులను ♦ దానవనేత సురల్ తపింపఁగన్. ౧౦౫ 513

చ. ధనపతి ధర్మవేత్తయయి ♦ తాను జెలంగి కులానురూపమౌ
తనదుసువృత్తముం దలఁచి ♦ తమ్మునివృత్తము నట్టు లుంటయున్

---

1 సర్వత్ర సుఖదం నిత్యమ్-అనివ్యాఖ్యాతకర్త ంగీకరించినపాఠము. సర్వర్తుసుఖదం నిత్యం అనునొకపాఠముకూడ గలదు.

మనమున నెంచి భ్రాతృతను ♦ మానితరీతిని జూపఁ గోరి దూ
తను దశకంఠుచెంతకు హి♦తంబును దెల్పఁగఁ బంపె లంకకున్. ౧౨౫ 514

తే. అతఁడు లంకాపురిం జొచ్చి ♦ యవ్విభీష
ణుని గనుంగొన ధర్మంబు ♦ ననుసరించి
యతని సత్కారములఁ దన్పి ♦ యాగమనము
దెలుపుమా యని ప్రశ్నించి ♦ లలితభణితి. ౧౩౫ 515

క. ధనపతియు జ్ఞాతులయు శివ,మును జక్కఁగఁ బ్రశ్నచేసి ♦ ముదమున నతనిం
గొని సభయం దాసీనుని, దనుజేంద్రునిఁ జేరఁబోయి ♦ తా నాతనికిన్.౧౪౫

క. కనఁబడెచెఁ బంక్తికంఠుని;, ధనపతిదూతయును స్వీయ♦దారుణతేజం
బున వెల్గుచున్న దనుజే,శుని గాంచి జయాశిషముల ♦ సొరిదిఁ బొగడుచున్.

ఆ *ఒకముహూర్త మూరకుండి పరార్ధ్యాస్త
రణము వెలయఁ గాంతి ♦ రాజిలంగ
నలరు నాసనమున ♦ నధివసించిన దశ
కంఠుతోడఁ బలికెఁ ♦ గమ్రభణితి. ౧౬౫ 518

సీ. దానవేంద్రా! నాకు ♦ ధనపతి దెల్పిన వార్త సర్వంబు నే ♦ బలుకువాఁడ
నద్ది మీయన్నయే ♦ యనుపదించిన దంచుఁ దలపోయఁగాఁదగుఁ;♦బలుకదేమి
యనిన, నిద్దఱకు సౌ♦మ్యా! వృత్తకులములు సదృశంబు లగుఁజుమ్ము♦సాధురీతి
నింతదాఁకను సాగె ♦ నిద్ధచారిత్రసంగ్రహము చేయంబడెఁ ♦ గాన నింక

తే. సాధుధర్మవ్యవస్థితి ♦ శక్యమేని
చేయఁదగు, నన్న నౌట నేఁ ♦ జెప్పువాఁడ
ధర్ములఁ గొన్ని నాపల్కుఁ ♦ దమి గ్రహింపు
నందనోద్యానమును నీవు ♦ డెంద మలర. ౧౭ 519

క. సుర లెల్లన్ వాపోవఁగఁ, బరిభగ్నముఁ జేసియుంటఁ ♦ బరికించితి నే
వరమునులను జంపుటయున్, బరమార్తిని బొందివింటిఁ ♦ ద్వత్కృత్యములున్.

క. సురలకు నుద్వేగం బన,వరతము గల్గించె వింటి ♦ వరుసగ నేనున్
సురవైరినాథ! నీచే, నిరాకృతుఁడనైతిఁ గాదె ♦ నిశ్శ్లేతువుగన్. ౨౦ 521

క. దానంబున మర్యాదల, మానితులగు బాంధవులు వి♦మానార్హులుగా
దానవవృత్తిని గొను నీ,చే నిరతము బాధితులయి ♦ చేడ్పడి రకటా!. ౨౦౫

తే. నేను హిమగిరిపృష్ఠంబుఁ ♦ గానవచ్చి,తిని గదా రౌద్రమగు వ్రత♦మునుదగంగ
నాశ్రయించి ధర్మంబుల♦నాచరింప, నియతచిత్తుండనై జితేం♦ద్రియుఁడనగుచు.

క. పరశివుఁడు పార్వతియుతుఁ, డురుకరుణామూర్తి యందు ♦ నొప్పుగ నాచే
వరభక్తిఁజూడఁగాఁబడె;, సురవిభుఁడు త్రయీమయుండు♦శుభ దుండొకటన్;.

---

* స తి త్రో త్తమపర్యంకే పరార్ధ్యాస్తరణాన్వితే-అనిమూ.

తే. అతని దర్శించుతఱి దేవి♦యందు నాదు, సవ్యనేత్రంబు వ్యాపించె♦సాధ్వసకల
మంగళాలయ యెవతెయొ ♦ పొంగువేడ్క,నిట్టులున్నదటంచు నే♦నెలమిమీఱ.
క. ఇతరంబగుకారణ మే,వితమునఁ బరికింపలేదు ♦ విశ్వేశ్వరుసం
గతి పార్వతి యనుపమమై, చ్యుతియన లేనట్టి రూప♦శోభితయగుచున్. ౨౩
ఆ. అలరుచుండె నీశు♦నంతికంబున; నంత, దేవి దివ్యమహిము♦చే విదగ్ధ
మయ్యె నాదుసవ్య♦మగు నక్షి రేణువి,ధ్వస్తమైన జ్యోతి♦వలెనె యచట
ఆ పింగళత్వ మొందెఁ ♦ బిదప నే నటనుండి, కదలి విస్తృతమయి ♦ క్రాలు శిఖరి
యన్యతటమునందు ♦ నబ్దమ్ము లష్టోత్త,రశతములు నిరంత♦రవ్రతమ్ము. ౨౪
క. ఒనరించితి నియమం బిది, యనూనవిధిఁ బూర్ణమైన ♦ నందు మహేశుం
డనఘుఁడు దేవుఁడు ప్రీతిం, గను మనమున హృష్టుఁడగుచుఁ♦గని నన్నుఁబలికెన్.
క. పరదేవినిరీక్షణమున, నురుపింగళతం జెలంగె♦నో నయనం బీ
కరణిని గావున సువ్రత!, పరమకృపాచిత్తుఁడనయి ♦ పరఁగితి నీపై. ౨౬ 530
క. అనుపమధర్మజ్ఞ! నీ, వొనరించిన యీతపంబు ♦ నోహో మేలం
చును మెచ్చితి మదిఁ బ్రీతిం, గనినాఁడను వ్రతము దీనిఁ ♦ గడఁకన్ నేనున్.
*క. ఒనరించితి నీవును జే,సినవాఁడవు విత్తనాథ! ♦ క్షితి నీరీతిన్
ఘననియమంబున నిటు దీ,నిని జేసినవాఁడు లేఁడు ♦ నిజ మిది సుమ్మీ!. ౨౮
క. ఇరువురమే తప్ప మఱే, పురుషుండును జేయలేదు; ♦ పూర్వము నేనే
నిరుపమమగు నీవ్రతమును, ధరణిం బుట్టించినాఁడఁ ♦ దగునియమమునన్.
క. ధననాయక! యట్టివ్రతం,బును జేసినవాఁడ వౌటఁ ♦ బూనుము నాతో
డను మైత్రి నెఱప, సౌమ్యా!, ఘననియమం బొప్పఁ దపముఁ♦గావించితినా!.
క. గెలిచితి వింద్రియవారం,బుల ననఘా! సఖుఁడ వైతి ♦ పో నా కింకన్
గులపాలక! నా దేవియుఁ, గలఁగి భవత్సవ్యనేత్ర♦కమలము మహిమన్. ౨౯
క. తనరూపము గాంచినకత,మునఁ గాల్చెను గాదె యింక ♦ ముందిది ధాత్రిం
దనరారుఁ గీర్తనీయం,బును రమ్యము నగుచు నుంత ♦ పొగులకు మాత్రన్.
సీ. పెంపొందు నేకాక్షి♦పింగళాహ్వయమును శాశ్వతంబుగ నీదు♦సవ్యనేత్ర
మనియెె; నిట్లాశంక♦రునిసఖిత్వముఁ గాంచి తదనుజ్ఞ నొంది స్వ♦స్థానమునకు
వచ్చితి నే నిందు ♦ వరునఁగ నీపాపనిశ్చయంబును వింటి ♦ నీవు పూను
కార్యం బధర్మమై ♦ కన్పట్టుచున్నది, కులదూషణంబునై ♦ వెలసెఁ గాన
తే. దాని మానుము చిత్తంబు ♦ ధర్మయుక్త
ముగ నొనర్పుము, దేవతల్ ♦ మునివరులును
దద్వధోపాయమును గూర్చి ♦ తలఁచుచున్న
వారు గావున మానఁగా♦వలయు నీవు. ౩౪ 531

* మయా చైత ద్వ్రితం చీర్ణం త్వయా చైవ ధనాధిప, తృతీయః పురుషో నాస్తి యశ్చరే
ద్వ్రిత మీదృశమ్-అనిమా.

క. అని ధనపతిమాటలుగా, వినిపించెను దూత! వాని ♦ విని దశముఖుఁడున్
గనియెం దీవ్రక్రోధం,బును వెంటన దానిచిహ్న♦ములు పై నొప్పన్. 33

*చ. పటపట పండ్లు గీటి గురు♦బాహువు లుద్ధతి నప్పళించి యు
ప్పటికి సురక్తకాంతిఁ గను♦పట్టెడునక్షులతోడ నిట్లనున్
బటుతరరోష మొప్ప నిటు♦వంటి దురుక్తుల నీప్రభుండు చె
ప్పుటయును నీవుపల్కుటయుఁ ♦ బొందుగ వింటిని మాట లేటికిన్. 3౪ 539

క. మాయన్న నన్నుఁ బంపఁగ, నీయొద్దకున్ వచ్చినాఁడ ♦ వీవు తగదురా
యోయధమా! యిట్లాడఁగ, నాయన చెప్పినది హిత మ ♦ దగునే? నాకున్.

క. ధనరక్షకుఁ డగు నాతఁడు, నను నీతిసమన్వితుని నొ♦నర్పం బూనెన్
గన నిద్ది నాకు హితమనఁ, జనునే? యీనెపముచేత ♦ శంకరుచెలిమిన్. 3౫

తే. యక్షపతి చేయుచుండుట ♦ యాదరమునఁ
దెలిపినాఁడవు మూర్ఖ! యీ♦పలుకు లెల్ల
విని క్షమింపను మన సొప్ప ♦ దనుచు మఱియుఁ
బలికె; నోదూత! భ్రాతయం ♦ చలుక గొనక. 3౫౪ 542

సీ. క్షమియించినాఁడఁజా♦చాలకాలముగురువతఁడు జ్యేష్ఠుఁడు నాకు♦ననుచుఁగరుణ
నిప్పుడు నీవన్న ♦ యీపల్కు విన నది పోయెఁ గ్రొత్తగ బుద్ధి ♦ పొలిచె నాకు
బాహువీర్యంబె నా ♦ కూహింప సాయమై యుండ ముజ్జగముల ♦ నుక్కడంతు
నీమహార్థమునందె ♦ యేను నీరాజునిమిత్తంబుగాఁ బూన్కి ♦ మించి లోక

తే. పాలకుల నల్వురను యమ♦పట్టణమున
కనిపెదను జూడు నాశక్తి ♦ యనుచుఁ బలికి
ఖడ్గమును జేతఁ బూని యి♦క్కడకు వచ్చి
హితము బోధించెదవె యంచు ♦ నేపుమీఱ. 3౯ 543

చ. కరమున ఖడ్గ మూని యిది♦కార్యము కాదని యెంచ కట్టె దు
స్తరతరఖడ్గపాతమున ♦ క్ష్మాస్థలిపైఁ బొరలాడుచుండ భీ
కరుఁడగు రావణుండు పడి♦గా నొనరించెను దూత; నంతటన్
దురితమయాత్ములై చెలఁగు ♦ ధూర్తుల రక్కసులం బ్రియంబునన్. ౪౦ 544

తే. పిలిచి తినుఁడని యాతని ♦ వీన్గు నొసఁగె;
నంత స్వస్త్యయనాహ్వయం♦బైన కార్య
మొనరిచి రథంబు నెక్కి లో♦కనిచయజయ
మాత్మఁ గాంక్షించి పోయె నా♦యన్నపురికి. ౪౧ 545

పదమూఁడవ సర్గము సంపూర్ణము.

---

* హస్తౌ దంతాంశ్చ సంపీడ్య వాక్య మేత దువాచ హ-అనిమా.

౧౪ - వ సర్గము.

రావణుఁడు కుబేరునిపై దండెత్తిపోవుట

క. దనుజేంద్రుండు మహోదరుఁ, డనఁగఁ బ్రహస్తుండు సారణాఖ్యుండు శుకుం
డును మారీచుండు ననం,గను ధూమ్రాక్షుం డనంగ ♦ గ్రాలు సచివులన్. ౧

చ. అని నొనరింపఁ గోరుచు న♦హార్యబలోత్కటులైన వారలన్
దనుజులఁ గూడి *శ్రీయలర ♦ దారుణకోపమునన్ జగంబు లో
య్యన దహియింపఁ బోవునటు ♦ లాధననాయకుఁ డున్నచోటికిం
జనియెఁ; ముహూర్తమాత్రమున ♦ సర్వవనోపవనాద్రివారమున్. ౨½ 547

క. పురములను దాఁటుచున్ స,త్వరముగఁ గైలాసశిఖరి♦తల్లజమును జే
రె రహిన్ దద్గిరినుండిన, సురయోనులు యక్షు లపుడు♦శూరవతంసున్. ౩

క. దనుజేంద్రు ధనదసోదరు, ననిచేయఁగ మిగులఁ గోరు ♦ నాతని గిరికిం
జనుదెంచిన దశవదనుని, విని మంత్రులఁ గూడి వచ్చి ♦ వేడుక ననుచున్. ౩½

క. అని యెఱిఁగి యక్షవరు లా,తని మ్రోలన్ నిల్వలేక ♦ ధనపతి వసియిం
చినచోటికిఁ జని యాతని, కనుజునియాశయము లెల్ల ♦ నభివర్ణింపన్. ౪½ 550

చ. ధనపతి యుద్ధమున్ సలుపఁ ♦ దద్భటసంతతి కాజ్ఞ యిచ్చె, నం
త నచటఁ బొంగి యాభటులు ♦ తద్దయుఁ బూనికఁ బోయి; రంత నా
ధనపసురారిసేనలకుఁ ♦ దద్దయు నబ్ధిఁ జెలంగు క్షోభమ
ట్లనుపమసంగరమ్ము తగె ♦ నద్రిఁ జలింపఁగఁ జేయుపోలికన్. ౬ 551

తే. యక్షరాక్షససంకులం♦బైన యుద్ధ, మపుడు చెల్లెను దశకంఠు♦ననుఁగుమంత్రు
లెల్ల క్షోభించి; రట్టి యు♦ద్వృత్తిమీఱు,యక్షులం దాఁకి నిల్వలే♦నట్టివారి.

క. తనమంత్రుల వాహినులను, గని హర్షము మీఱ ధ్వనులఁ♦గావించుచుఁ దాఁ
జనియెను గ్రోధము పొంగన్, దనుజేంద్రుఁడు రావణుండు ♦ దర్పము వెలయన్.

చ. దనుజవరేణ్యమంత్రు లతి♦దారుణవిక్రము లంతఁ బోక యీ
సునఁ బెనఁగంగఁ బూనుటయు ♦ శూరులు యక్షులు వేయిమంది యొ
క్కని ననురేంద్రమంత్రిని ని♦కామరణోత్సుకుఁ దాఁకి పోరి; ర
య్యని దశకంధరుండు ముస♦లాసిగదాపరిఘాయుధంబులన్. ౧౦½ 554

ఆ. శక్తితోమరముల ♦ శత్రుసేనల నొచ్చ
నట్లుచేయుచును మ♦హాగ్రహమున
సేన లందుఁ జొచ్చె; ♦ మానక యాతఁ డు
చ్చాటనములను బుచ్చ ♦ కీనుఁ బూని. ౧౧½ 555

క. పరసేనల వధియించుచు, గురుధారలఁ గురియుచున్న ♦ ఘోరపయోదో
త్కరముంబోలుచు శరభీ,కరవృష్టిని ముంచె యక్ష♦గణముల నెల్లన్. ౧౨

---

* శ్రీమాన్ క్రోధా ల్లోకాన్ దహ న్నివ-అనిమూ.

క. పైనడరి యక్షవీరు లనూనాంబకవృష్టిఁ గురియ ♦ నూత్నోత్సాహం
బూని వ్యథం బొందక యే, దానవపతి నిల్చె వీర్య♦దర్పము లలరన్. ౧౪ 557

చ. జలదము లొక్కరీతి గురు♦శైలముపైఁ బెనువృష్టి నించినం
దలఁగక కొండయుండుగతిఁ♦గా నతఁ డొప్పుచు దుష్టబుద్ధియై
చెలఁగుటఁ గాలదండమని ♦ చెప్పఁగఁ జాలు గదాయుధంబు ని
మ్ముల ధరియించి యక్షులస♦మూహముఁ జొచ్చి పరాక్రమంబునన్. ౧౫

చ. యమునిగృహంబుచేరునటు ♦ లంపుచు; శుష్కతృణంబుఁ జొచ్చి యు
ద్యమమున విస్తరిల్లుచు హు♦తాశనుఁ డొప్పెడురీతి నెండుని
ధ్మములను గాల్చు నగ్నివలె ♦ దారుణవాతయుతాగ్నిపోల్కి బా
ణములను గాల్చె యక్షులగ♦ణంబుల రావణుఁ డాహవంబునన్. ౧౬ 559

ఉ. దానవనాథుమంత్రులును ♦ దర్పము లొప్ప మహోదరాదు లె
ల్లని వధింప నా ననుచు ♦ నెంచి కుబేరభటాళి [1]సుంతయే
కానఁ బడంగఁ జేయఁగను ♦ గాఢమహద్గతి నంబుదావళుల్
కానఁగ రాక క్షీణతను ♦ గాంచువిధంబున యక్షు లయ్యెడన్. ౧౭ 560

సీ. కొందఱాయుధహతిఁ ♦ గూలిరి, భగ్నాంగులై కొంద ఱయ్యని♦యందుఁ బడిరి
మృతులయి, కొంద ఱు♦ద్ధతబాణహతులయి యతితీక్ష్ణదంతాళి ♦ నట్టె యోష్ఠ
ములను గీటుచు భూమి♦తలమున శయనించి; రతిభీతిఁ గొంద ఱ♦న్యోన్యదేహ
ములనుసమాశ్లేష♦ముల నొక్కటిగఁ జేర్చియాయుధములభూమి♦యందువదలి

తే. కూలములు నీటితాఁకునఁ ♦ గూలునట్లు
సంగరంబునఁ బడిరి య♦క్షప్రవరులు;
[2]ధరణి యుద్ధంబు చేయుచు ♦ దారుణాంబ
కములఁ బ్రాణము లొగిఁ బోవఁ♦గాఁ ద్వరపడి. ౧౮ 561

క. సురలోకమునకు గుంపుగ, నరుగుచు యక్షుల్ చెలంగు ♦ నవసరమున సం
గరమును జూచెడు మౌనీశ్వరులకు నంతరము కానఁ♦బడదయ్యె దివిన్. ౧౯

చ. తనమొన లిట్లు భంగ మతి♦దారుణరీతిగఁ బొందియుంట నా
ధనపతి గాంచి బాహుబల♦దర్పము లొప్పఁగ నక్కటా! బలం
బున నసమానులౌ భటులు ♦ పోరున నిట్లయిరే యటంచు య
క్షనిచయవీరులన్ బనిచె ♦ సంగరకౌతుక ముల్లసిల్లఁగన్. ౨౦ 568

చ. శరణము గమ్ము వీరవర! ♦ శత్రువరార్దితులై రణంబునన్
బరిభవ మొందుచున్న భట♦వారవరేణ్యుల కంచు నొక్కనిన్

1 అల్పావశేషా స్తే యక్షాః కృతా వాతై రివాంబుదాః-అనిమూ. 2 యుధ్యతాం పృథక్ తలే-అనిమూ.

నిరుపమవిక్రమక్రముని ♦ నిర్జరవీగుని బోనివాని స
త్వరముగ నాధనేశ్వరుఁడు ♦ తా ననికిం బనిపెం గడుం గ్రుధన్. ౨౧ 564

మ. అనిలోఁ జేడ్పడి యక్షనాయకులు శౌ♦ర్యం బేది తా రేగనుం
డిన యక్కాలమునందు యక్షతతిని♦ర్ణిక్తస్థలిం జేరి రా
ధనపప్రేషితయక్షసైన్యవిభుఁ, డు♦ద్యత్కౌతుకం బొప్ప వ
చ్చెను యుద్ధంబున కాతనిం గనుచు నా♦ సేనల్ ముదం బొందఁగన్. ౨౨

తే. అతఁడు సంయోధకంటకుం ♦ డనఁగఁ బరఁగు
ననిమొనం జొచ్చి యాతం డ♦హార్యశక్తి
స్వబలముల నేఁచు *మారీచుఁ ♦ జక్రనిహతి
నొంచె విష్ణువు మును వాని♦నొంచినట్లు ౨౩ 566

క. గిరినుండి పడియె నాతఁడు, ధరణిని బుణ్యంబు తఱుగఁ ♦ దత్సురపురినుం
డి రయంబునఁ బడు మర్త్యుని,కరణిన్ మారీచుఁ డాత్మ♦గర్వము దూలన్.

తే. ధరణినుండి ముహూర్తమా♦త్రమున స్మృతిని
గలిగి తా లేచి మారీచుఁ ♦ డరిగి తీవ్ర
సంగరముచేసి నాతని♦శక్తిఁ దూలి
యక్షపతి భీతిఁ బరుఁగిడె ♦ నంతలోన. ౨౫ 568

క. కనకవిచిత్రాంగంబుగఁ, గనఁబడి వైదూర్యరజత♦కలితం బగుచున్
జను లెవ్వ రాజ్ఞ లేకయె, చనరాక భయంకరభట♦సముదయయుతమై. ౨౬

ఆ. అలరుచున్న తోర♦ణాంతర మాదశ
వదనుఁ డట్టి చొచ్చె; ♦ వారిరాకఁ
గాంచి రామచంద్ర! ♦ యంచితగతి సూర్య
భాను వనెడు ద్వార♦పాలకుండు. ౨౭ 570

క. ఘనశక్తి నడ్డగించెను;, జనరా దిందనుచుఁ బల్కి ♦ సరభసగమనం
బును వారింపఁగ నింతయు, దనుజేంద్రుఁడు సరకుఁ గొనక ♦ దర్పం బలరన్,

క. నిలువకయె పోవుచుండఁగ, ఖలుఁ డీతం డనుచు యక్ష♦కాంతుఁడు గ్రుధచేఁ
బెలుచం దోరణ మపుడు పె,కలించి యాదనుజవర్యుఁ ♦ గడు నొప్పించెన్.

క. తోరణసంతాడితుఁడై, ధారలుగా రక్త మొలుక ♦ ధాతుద్యుతు ల
వ్వారిగ స్రవింప నొప్పెడు, భూరితరంబైన శిఖరి♦పోల్కిఁ గనఁబడెన్. ౩౦

సీ. శైలకూటాభమై ♦ గ్రాలెడు తోరణంబునఁ గొట్టఁబడి సుంత♦యును జలింపఁ
డయ్యెను; శ్రీరామ! ♦ యబ్జజుం డిచ్చిన వరములమహిమచేఁ♦ గ్వరఁగ నతఁడు
తత్తోరణంబుచే♦తనె యక్షవర్యుని ద్వారపాలకు మోఁదె ♦ దాన యక్షుఁ
డటఁ బడియెను జూర్ణ♦మై యంగములురాలు;, నంతటయక్షులా♦యసురవర్యు

* తేన చక్రేణ మారీచో విష్ణు నేవ సమాహతః-అనియు.

ఆ. విక్రమంబుఁ గాంచి ♦ వెస భయపీడితు
లగుచు నదుల గుహల ♦ నాయుధాళి
వదలి శాంతులయి వి♦వర్ణాస్యులై చొచ్చి
రింకఁ జంపు మమ్ము ♦ నీతఁ డనుచు. ౩౧॥ 574

పదునాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౫ - వ సర్గము.

{ రావణుఁడు మాణిభద్రాదుల నోడించి కుబేరుని మూర్ఛితుం జేసి పుష్పకంబుం గొని మరలుట. }

చ. అనిమొన భీతులై పఱచు ♦ యక్షుల వీఁగుల వేనవేల నా
ధనపతి గాంచి యక్షగణ♦తల్లజుఁడై తగు *మాణిచారునిం
గని యిటు పల్కె; యక్షవర! ♦ కానిపథంబున సంచరించు పా
పనిలయు నీదశాస్యుఁ దగు♦భంగిని జెండుము నేర్పుమీఱఁగన్. ౧॥ 575
క. శరణము కమ్మా త్వర సం,గరరంగమునందు యక్ష♦కాంతులె యయ్యెన్
సురవైరిభీతులయి యి,క్కరణిం బరుగిడెదు నాదు♦గణపాలురకున్. ౨ 576
క. అని యానతిచ్చినం గ్ర,న్నన దానిన్ భుక్తిశిరము♦నం దాల్చి దురం
బున దుర్జయుఁడను నామం,బును గాంచిన గురుభుజుండు♦పొంగెడు కాంతిన్.
తే. మాణిభద్రుండు ధనపతి♦మంత్రి నాల్గు
వేలయక్షులతోఁ గూడి ♦ విక్రమించి
సంగరము చేసె; నాభట♦సముదయములు
గదలు, ముసలంబులును, ప్రాస♦గణము మఱియు. ౩॥ 578
తే. శక్తి,తోమర,ముద్గర,♦సముదయములు
కరములం గ్రాలుచుండ ర♦క్కసులఁ దాఁకి
పటుతరంబగు బలమున ♦ బడలువడఁగఁ
జేయుచున్ జొచ్చి రనిఁ జేయు♦సేనలందు. ౪ 579
చ. కరశరలాఘవంబు లొగిఁ ♦ గన్పడఁగాఁ దుములాహవంబు భీ
కరగతిఁ జేయుచుండఁగ ని♦శామబలంబున నొక్కయక్షుఁ డా
శరుఁ గని యుద్ధమిమ్ము బల♦శాలివయే నన రక్కసుండు సం
గరమను భిక్ష యిచ్చితిని ♦ గైకొను రమ్మికఁ జూత మం చనన్
బరవస మొప్ప శ్యేనముల♦భంగిగ లాఘవ మొప్పమీఱఁగన్. ౫॥ 580
ఆ. తుములయుద్ధమందు♦ధూర్తుఁ డొక్కఁడు పిల్వ,నిచ్ఛయింపయుద్ధ♦మిప్పు డనుచు
నొక్కరుండు పల్కఁ♦జక్కనై నిల్వుమం,చొక్కరుండు పల్కు♦నుక్కు మిగుల.

---

* ధనాధ్యక్షో మహాయక్షం మాణిచార మథాబ్రవీత్ - అనిమూ. మాణిచారః మాణిభద్రః - అనివ్యాఖ్య. మాణిభద్రునకు మాణిచారుఁడనియు నామము గలదు.

క. అని తుములంబుగ జరగం,గను వేడుక నిర్జరులును ♦ గంధర్వులు చ
క్కనిజ్ఞాననిధులు నాఁ జను, మునులును జనుదెంచి వ్యోమ♦మున నిల్చి తగన్.

సీ. కనుఁగొని విస్మయం♦బును బొంది రెంతయు; నంతఁ బ్రహస్తుండు♦యక్షవరుల
వేయి మందిని జంపె♦ వేయిమందిని మహోదరుఁడు వధించె దు♦ర్దాంతబలుఁల;
నతికోపమును బొంది♦యతిదురాత్ముండగు మారీచుఁ డొకక్షణ♦మాత్రమునను
యక్షసహస్రద్వ♦యంబును వధియించె న్యాయంబు వదలక ♦ యక్షు లెల్లఁ
*ఆ. జేయు యుద్ధమేడ? ♦ మాయాబలాశ్రయం,బై నిశాచరకృత♦మైన యుద్ధ
మేడ? రామచంద్ర! ♦ యినకులదీపక!, యట్టు లోట దనుజు ♦ లధికు లనిని. ౯

క. దనుజేజ్యుఁడు ధూమ్రాక్షుఁడు, చని తగ నమ్మాణిభద్రు ♦ సమధికబలుఁ డాఁ
కి నిశితముసలంబున నా,తనివక్షముఁ గాంచి మోఁదె ♦ దాన నతండున్. ౯½

క. చలియింపక గదఁ గైకొని, యలఘుతరంబైనశక్తి ♦ నాధూమ్రాక్షుం
జలమున నొప్పించిన ని,న్ములఁ దల పగులంగ దనుజ♦ముఖ్యులు వగవన్. ౧౦½

ఆ. విహ్వలించి యతఁడు ♦ వే ధరఁ బడియెను; రణమునందు నోట♦రక్తమొలుక
నట్టి యొరిగియున్న♦యాధూమ్రనయనునిఁ, గాంచి మాణిభద్రుఁ♦గడఁగిచంప.

క. పరుగిడెను దశగ్రీవుఁడు, త్వరపడి చనుదెంచుదనుజ♦వరు, బయమైశ్వా
నరుఁ బోలువానిఁ గ్రుద్ధునిఁ, బరికించి కుబేరమంత్రి♦వర్యుఁడు పూన్కిన్.

క. చనుదెమ్మా ఫల మబ్బెదు, ననిశక్తిత్రయము వైచి ♦ యాతని నొంచెన్;
దనుజేంద్రుం డత్తఱి నా,తనిముకుటస్థలము నద్గ♦దాహతి నొంచెన్. ౧౩½

సీ. తద్గదానిహతి నా♦తనిదైన ముకుటంబు ప్రక్కకు నొరిగెను; ♦ బ్రథన మిట్లు
చేయుచు దనుజేంద్రుఁ♦డాయెడఁ దన్ను నామాణిభద్రుఁడుతీవ్ర♦మార్గణముల
నొవ్వఁగాఁ జేసిన ♦ నొచ్చినయట్లుండ కలరారె నదిమొదల ♦ లాకుబేర
మంత్రివర్యుఁడు పార్శ్వ♦మౌళి యనంబడె; బవరంబునన్ మాణి♦భద్రుఁడిట్లు
ఆ. మతిమహత్త్వ మేగఁ ♦ జ్యుతిఁ గని విముఖుఁడై
యుండ దనుజవర్య ♦ లొక్క పెట్టు
నార్వఁ దద్రవం బ♦హోరవ్యంబునన్ నిండె;
నంత మాణిభద్రు♦నపజయంబు. ౧౬ 589

క. విని ధనపతి రావణుచే, ననిఁ బడుయక్షులసహస్ర ♦ మందుం గని య
క్షునికరము లెల్ల వెంటం, జనుదేరఁ బురంబు వెడలి ♦ చనుదెంచెఁ గ్రుధన్.

క. ధనపతి గదఁ దాలిచి చెం,తను శంఖము పద్మ మనఁగఁ ♦ దగు నిధులకు నే
ఘను లధిదేవతలో వా, రనునయమునఁ గొల్చి రాఁగ ♦ నాహవకాంక్షన్.

తే. ప్రోష్ఠపదశుక్రు లనఁబడు ♦ భూరిశక్తి
యుక్తసచివులు వెంటరా ♦ నొప్పుమీఱి

---

* క్వచ యక్షార్జనం యుద్ధం క్వచ మాయాబలాశ్రయమ్ - అనిమూ.

దూరమున నున్న రావణుఁ ♦ జేరఁ బోయి
తండ్రి, యిచ్చినశాపము ♦ తగిలియుంట. ౧౮౪ 592
క. తనయందు జ్యేష్ఠగౌరవ, మునుపని సోదరునిఁ గాంచి ♦ యొప్పుమనసుతో
ననియెన్; బైతామహకుల,మునకుం దగినట్లు దుష్ట♦బుద్ధీ! దనుజా!. ౧౯౪
క. నే నెంతో యుక్తి చెప్పితిఁ, గాని మదుక్తంబు గొనవు♦గా పాపాత్మా!
దీనికి ఫలంబు వెనుకన్, గానంబడుఁ జుమ్ము నీకె ♦ కడుఁ గ్రూరంబై. ౨౦
తే. పూజ్యపూజావ్యతిక్రమ♦భూరిదోష
మునకుఁ బరిపాకమును జక్కఁ ♦ బొంది నిరయ
మొందినప్పుడు నీమది ♦ కొప్పుఁ దెలియఁ
గలదు; మోహంబుచేత నొ♦క్కండు భువిని. ౨౦౪ 595
క. అన్నము లేనికతంబున, నెన్నక విష మట్టి ద్రావు ♦ నెఱుఁగం డదియుం
దన్నుం జంపెడు నని విష, మన్నమువలెఁ గాక పక్వ♦మాతరుణమునన్. ౨౧
తే. పలువికారంబులను బెట్టఁ ♦ గలఁగి యపుడు
తాను జేసినకార్యంబు ♦ తప్పటంచు
దానిఫలమును గంటి ని♦ త్తఱి నటంచుఁ
దెలిసికొను వాఁడు; దానిచే ♦ ఫలము గలదె. ౨౧౪ 597
సీ. ధర్మయుక్తంబుగఁ ♦ దనరునే యొకదైవ కర్తృకంబున నీకుఁ ♦ గలిగె నిట్టి
క్రూరత్వ మందుల♦కున్ దేవతలు నిన్నుఁ గొనియాడరనుటయై♦నను దెలియవు
మహిని నెవ్వఁడు పితృ♦మాతృభ్రాతృప్రభృతులను దేశికులను ♦ దూలనాడి
యవమతి నొందించు ♦ నతఁడు ధర్మనివశంగతుఁడయి తత్ఫల♦మతిశయముగ
తే. నందుఁ గాంచు; నశాశ్వత♦మైన తనువు
నందు నమ్మిక గలిగి య♦త్యంతశుద్ధ
మైన తపము నార్జింపని♦యతఁడు వెనుక
మూఢుఁడై చచ్చి తనకర్మ♦మునకు గతిని. ౨౨ 598
క. కనుఁగొని తపియించును జూ;, విను ధర్మమువలన రాజ్య♦వితతధనములం
గను సుఖము, నట్లధర్మం,బున దుఃఖము గల్గుఁ; గానఁ ♦ బోరిసుఖములకై.
క. ఒనరింపవలయు ధర్మం,బును బాపము విడువవలయు ♦ భువిఁ బాపఫలం
బును బొందందగు నీయా,త్మను దుఃఖముగాదె ఫలము ♦ దానికిఁ గుమతీ!. ౨౩
తే. కాన నాత్మాపఘాతార్థ♦మై నరుండు
మూఢుఁడై చేయు బహుపాప♦ములను; సాధు
బుద్ధిరహితున కెవనికే ♦ నిద్ధరణిని
జనకముఖసేవలేక స్వే♦చ్ఛగను సుమతి. ౨౩౪ 601
క. కలుగదుపో; దైవంబే, యిలఁ జర్యలఁ గలుగఁ జేయు ♦ నెపఁడైన విధిన్

దొలఁగక దాన హతుండగుఁ, జెలఁగుచు నేకర్మములను ♦ జేయునొ తానై.

తే. అట్టిఫలము నపొందు;ని♦య్యవనియందు, బుద్ధిబలరూపముల, విత్త♦మునుదనయుల
శౌర్యధీరత్వములమహా♦శక్తిమహిమ,ముల స్వకృతపూర్వకర్మ రా♦సులవలసనె.

క. ఫలములఁ బొందుదురు మనుష్యులు; నీమతి యిట్టిరీతి ♦ నొదవుటచేతన్
గలుగును నరకము తప్పక, కులపాంసన! నిర్ణయ మిది ♦ కుమతులకె గదా? ౨౯

ఆ. ఖలుఁడ వౌట నిన్నుఁ ♦ గని మాటలాడఁగాఁ, జన;దటంచుఁ బలికి ♦ ధనదుఁ డసుర
వర్యు చెంతనున్న ♦ బలదర్పులగు మంత్రి, వరుల నొంచెఁ దీవ్ర ♦ బాణతతుల. 30

క. ధనపతిఁ గనుఁగొని రామా!, యనుపమబలయుక్తులయ్యు ♦ నామారీచా
దినిఖిలమంత్రులు దీనతఁ, గను మోములఁ దొలఁగి చనిరి ♦ కడు వేగమునన్.

మ. ధనదుం డంత గదాభిఘాతమున నా♦దైత్యేంద్రుమూర్ధంబుఁ జ
క్కనిలక్ష్యంబుగఁ గాంచి మోఁదుటయుఁ ద♦ద్ఘాతంబుచే నొవ్వ కా
దనుజగ్రామణి సుంతయేనియును ద♦త్థానంబునే వీడ కుం
డెను; వారంతఁ బరస్పరంబు యశముల్ ♦ నిల్పంగ లో నెంచుచున్. 3౧

క. ఇతరేతరంబు శస్త్రప్రతతుల నొప్పించుచున్ వి♦రామము గనకే
చ్యుతి నొందక విహ్వలులై, యతితరమగుబడలికలను ♦ నందక యచటన్. 3౨

తే. ఒకరి నొకరు జయింప ను♦ద్యుక్తు లగుచు
నని నమర్షమునం జేసి ♦ రపుడు ధనదుఁ
డార్చి యాగ్నేయ మనెడు ది♦వ్యాస్త్ర మట్టి
మార్వ సంధించి దశవక్త్రు♦గర్వ మడఁప. 33 609

క. అడరించె నంత దశవదనుఁడు వారుణదైవతంబు♦నున్ దీవ్రమునౌ
గడిఁది మహాస్త్రముచేఁ దా, నుడిపెను దచ్ఛక్తి బలము ♦ లోహో యనఁగన్.

చ. దనుజవిభుండు తత్ప్రహిత♦దారుణమంత్రయుతాస్త్ర మిట్లుగాఁ
జనునటు చేసి కృత్రిమపు♦జన్యము చేయఁగ *రాక్షసార్హమై
తనరెడుమాయఁ గైకొని శ♦తంబులు వేలును గాఁగ రూపముల్
కనఁబడఁ జేసి యార్చె; దశ♦కంఠుఁ డొకప్పుడు వ్యాఘ్రరూపమున్. 3౪

తే. గిరివరాహజీమూతసా♦గరమహీరుహాదిరూపంబులను దైత్య♦యక్షరూప
ములనుగొని కానఁబడియెను♦బలువిధమ్ములైనరూపంబులను జేసె♦నద్భుతముగ.

క. కనఁబడ కుండె నొకప్పుడు, కనఁబడుచునె పొగడుచుండెఁ ♦ గడుఁ గ్రూరముగా
నని యిట్లు సాగ నంతటఁ, దనకు మహాస్త్రం బనంగఁ ♦ దగునొక్క గదన్. 3౫

చ. కరములఁ ద్రిప్పి యక్షగణ♦కాంతునిమూర్ధముపైన మోఁదె; న
క్కరణి గదాభిఘాతమునఁ ♦ గాయము నొవ్వఁగ విహ్వలించి భీ

---

* తతో మాయాం ప్రవిష్ట స్స రాక్షసీం రాక్షసేశ్వరః - అనిమూ.

కరముగ నల్ల గాఱఁగను ♦ గంపము నొంది నిశ్చేష్టమూలమై
తరువరమా నశోకమువి♦ధంబునఁ ద్రెళ్లె ధనేశుఁ డుర్విపై. ౩౮ 614

చ. ధనపతి యిట్లు మూర్ఛిలి ని♦తాంతము విస్మృతిఁ గాంచఁ బద్మము
ఖ్యనిధిసురుల్ వగం బొగిలి ♦ యాతని వేగమ నందనాఖ్యమా
వనమును జేర్చి యాశ్రమముఁ ♦ బాపిరి శీతలనత్క్రియాదులన్;
దనుజవిభుండు యక్షపతిఁ ♦ దా నని గెల్చి ప్రహృష్టచిత్తుఁడై. ౩౯ 615

ఆ. అతనిపుష్పకము జ♦యాంకముఁ గైకొని, నావిమానవర్య ♦ మమలహాటక
వజ్రజాభినిబిడ♦కమనీయహారాభి,శోభితంబు మిగుల♦సుందరంబు. ౪౦ 616

సీ. సర్వకాలంబును ♦ సమధికవాంఛల నొసఁగఁ జాలినఫల♦వినరములను
రాజిల్లు భూరుహ♦రాజంబు లొప్పంగఁ గాంచనస్తంభసం♦కలిత మగుచు
వైడూర్యతోరణ♦భాసమానంబయి కామగమంబుగాఁ ♦ గ్రాలి కామ
రూపంబునై గురు♦పాపహారంబునై తగు మనోజవమునఁ ♦ బొగడఁబడుచు

తే. నాకసంబునఁ బోనేర్చి ♦ యమలరత్న కనకసోపానములఁ జెన్నుఁ♦గాంచి తప్త
భర్మమయ వేదికలుగల్గి♦బహువిచిత్రశిల్పముల నక్షయంబయి♦చెలఁగిమఱియు.

క. సురలను మోయంగాఁ దగి, నిరతము దృక్చిత్తములకు ♦ నిశ్చలసుఖమున్
బరమంబు నిచ్చుచున్ విధి,పరినిర్మితమై యొసంగి ♦ భక్తివిధములన్. ౪౩

ఆ. అతివిచిత్ర మగుచు ♦ నఖిలకామప్రద,మగుచుఁగాంతమయి మ♦హార్హ మగుచు
నాతిశీతమగుచు ♦ నాత్యుష్ణమగుచు శు,భంబు సర్వకాల♦భవసుఖదము. ౪౪

క. దనుజేంద్రుఁ డవ్విమానం,బును వీర్యవినిర్జితంబుఁ ♦ బొంగెడుకాంక్షన్
గని యెక్కి త్రిభువనంబులు,తనవశములెయయ్యె ననుచుఁ♦దలఁచెఁగుమతియై.

క. ఘనతరదర్పంబున నా,ధనపతి నిట్లనిజయించి ♦ తాఁ గైలాసం
బుననుండి దిగియె దానవు, లనూనరీతులు నుతింప ♦ నాత్మ నలరుచున్. ౪౬

క. తన తేజంబున విజయం,బు నీవిధిం గాంచి శౌర్య♦మున నొప్పుచుఁ జ
క్కనిహారకిరీటంబులు, తనకున్ హర్షంబు నీయఁ ♦ దద్యానంబున్. ౪౬ 622

తే. హర్షమున నెక్కి సభయందు♦నలఘుహుతవ,హునివిధంబున రాజిల్లి♦తనవిభవము
దేవతలు చూచి మెచ్చున ♦ ట్లావిధమున,నద్రిదిగియె గెయక్షులు♦వ్యసనమంద.

పదునేనవ సర్గము సంపూర్ణము.

---

౧౬ - వ సర్గము.

{ రావణుని నందికేశ్వరుఁడు శపింపఁ గోపంబునఁ గైలాసంబు నెత్తి యవమానింపఁబడి శంకరు నుతియించుట. }

క. తనయన్నఁ గుబేరుని ని, ట్లనిమొన నోడించి రాక్ష♦సాధీశుఁడు చ
య్యన స్కందుం డుదయించిన,వనమును శరవణ మనంగ ♦ భాసిలుదానిన్. ౧

క. కనఁజనియె; నంతటం దద్దనుజాధీశ్వరుఁడు రుద్ర♦దైవత మగుచుఁ
వనరుహామిత్రమరీచులఁ, గనదురురూపంబు నాటఁ ♦ గమ్రతరంబై. ౧౪

క. రెంటనసూర్యనిరీతిగ, నుండెడునటు తోఁచుచుఁ న♦మస్తశరణ ము
ద్దండమునై శరవణ మనఁ, గొండాడం బడుచునున్న ♦ కొండను గనియెఁ.

క. శరవణమను నామంబునఁ, బరఁగెడు నాకొండ నెక్కి ♦ భవ్యతరవనాం
తరమును గాంచెను; నచ్చట, నరపుష్పక మరుగకే న♦భంబున నిలిచెఁ. ౩

సీ. పుష్పకం బచ్చటఁ ♦ బోవకుండుటఁ గాంచి కామగం బిద్ది యి♦క్కరణి నగతి
తను బొందె నేమొకో ♦ యని దశగ్రీవుండు సచివులతో నెంచి ♦ సమధికమగు
నాత్మేచ్ఛరీతిగా ♦ నరుగ నీపుష్పక మేలొకో నిలిచిన ♦ దీగిరిపయి
నివసించి నట్టి యే♦నిశ్చలమతి యిట్టి కార్య మొనర్చెనో ♦ గాక వేఱు

ఆ. గలదె యనుచు నంత ♦ లలితబుద్ధిస్ఫూర్తి
వెలయుచుండ మంత్రి♦వితతి నిపుణుఁ
డై చెలంగుచున్న♦యట్టి మారీచుండు
దశవదనునిఁ గాంచి ♦ తా వచించె ౪ 628

ఉ. దానవనాథపుష్పకము ♦ తా నిఁకమీఁదటఁ బోవకుండఁగా
నూనుట కేదొ కారణము? ♦ మంచిది యుండక బో దదెట్లనం
గా నిపు డీగిరీంద్రమునఁ ♦ బ్రాలెడుశృంగమునందు నున్న యీ
మానవవాహనుండు స్వవి♦మానము సాగకయుండఁ జేసెడిఁ. ౬ 629

తే. ఇట్టి యద్భుతమాకర్మ ♦ మొన్న నతని
దే యటంచుఁ దలంచెద; ♦ నిట్లుగాక
యున్న ధనదుని దక్క నిం♦కొకని నోరుని
నీవిమానము గొనిపోవ ♦ నెంచ దేమొ ?. ౭ 630

క. కనుకనె ధనపతి లేమిని, జనకున్నది గిరిని దాఁటి ♦ సహజగతి నటం
చనుచుండఁ గృష్ణపింగళ,తనుఁడై వామనుఁడు నగుచుఁ ♦ దా ముండియునై.

తే. వికటుఁ డౌచుఁ గరాళుఁడై ♦ వితతబలుఁడుఁ
బ్రహ్వభుజుఁడును నగు నంది ♦ రాక్షసేంద్రు
పార్శ్వమునఁ దోఁచి యిట్లని ♦ పలికె భవుని
యనుచరుండౌట శంకలే ♦ కతనిఁ గాంచి.. ౮ 632

క. దనుజేంద్రా! దశవదనా!, వెనుకకుఁ జను మింక నిందు ♦ విషమాక్షుఁడు గౌ
రిని గూడి క్రీడ సల్పెడు, *దనుజులకుఁ రాక్షసులకు ♦ దానవులకునుఁ. ౧౦

క. గరుడులకు భుజంగములకు, గురుబలులౌ యక్షవీర♦కూటమునకు ని
ద్ధరఁ గల్గు భూతతతికి శి,ఖరి యిద్ది యగమ్యముగను ♦ గావింపఁబడెఁ. ౧౦౪

* దైత్యదానవరక్షసామ్-అనిమూ.

క. మరలుము దుర్బుద్ధీ! యీ, ధరణీధరమందుఁ జాల ♦ తడవొనరిచినన్
మరణంబు తప్ప; దిప్పుడె, యరిగిన నది లేకయుండు ♦ నని పల్కుటయున్.

క. ఆనందిమాటలన్ విని, దానవనాథుండు మదిని ♦ దారుణకోపం
బూని [1]కదుఁగుండలములం, గానంబడు కంపమునను ♦ గ్రాలుచు మఱియున్.

క. అరుదుగఁ గన్పడుకోప, స్ఫురణంబున రక్తనేత్ర ♦ పూగముఖుండై
సరగునఁ బుష్పకమును దిగి; హాసుఁ డెవ్వఁ డటంచుఁ గడున ♦ హంకారమునన్.

క. గిరిమూలముఁ జేరెను; శం, కరునకు దూరమునుండి ♦ కడుఁ దీవ్రంబై
పరఁగెడు శూలాయుధమును, ధరియించి ద్వితీయహరుఁడై ♦ తలఁప నితఁ డనన్.

క. అలరారునంది నట ని, ర్మలబుద్ధిఁ జెలంగువాని ♦ రాజధరుని శ్రీ
లలితపదసేవకుని ని, మ్ములఁ గాంచి దశాననుండు ♦ మోదము తనరన్. ౧౩౫

క. వానరముఖమున నాతఁడు, కానంబడు టెన్ని మౌర్ఖ్య ♦ కలితమతియునై
తానపుడు నవ్వెఁ బక్కున, [2]బానీయయుతాభ్రమట్లు ♦ పరిహాసమునన్.

క. హరు రెండవతను వనఁగాఁ, బరికీర్తితుఁడై చెలంగి ♦ భగవంతుండై
ధర నొప్పు నంది కోప, స్ఫురణంబున వచ్చియున్న ♦ సురరిపు నతనిన్. ౧౩౬

చ. కనుఁగొని పల్కె నిట్లు; దశ ♦ కంఠ! దురాత్మక! వానరాకృతిం
గని తగు నన్నుఁ గాంచి మది ♦ గర్వము నొందినవాఁడ వౌటఁ జ
క్కనివిధిఁ జూడ కెంమలకుఁ ♦ గా నిటు నవ్వి పరాభవించితో
[3]ఘనపవిపాతమట్లు ననుఁ ♦ గాంచి ప్రహాసము చేసినాఁడవో. ౧౩౭ 642

తే. కనుక మద్వీర్యసంపన్ను ♦ లనుపమాన
మత్సమానతేజస్కులు ♦ మహితశక్తు
లునగు వానరు లిద్ధర ♦ ణిని ద్వదన్వ
యమును నశియింపఁ జేయ నా ♦ యభిమతమున. ౧౩౮ 643

క. జనియింతురు; నఖదంష్ట్రా, శిలని నాయుధములుగఁ గొనుచు ♦ లీలమెయిన్ జ
క్కని పోల్కిఁ బోరుసల్పం, గను జాలి పరాక్రమమున ♦ గాఢబలములన్. ౧౩౯

సీ. మనసుపోలిక వేగ ♦ మునను శైలములట్లు చరియింపఁగనువారు ♦ చాలియుంద్రు;
వారలొక్కటిగను ♦ జేరి [4]సహామాత్యతనయుండవౌ నీదు ♦ దర్పబలము
లను, మహోత్సేధంబుఁ ♦ బనివడి విభజించి విలయమొందఁగఁ జేయఁ ♦ గలరు; దనుజ!
నిన్ను నిప్పుడె చంప ♦ నేనె చాలుదుఁ గాని వధియింపఁగా రాదు ♦ భగవదాజ్ఞఁ

తే. బూర్వజని స్వీయకర్మస ♦ మూహమున నె
హతుఁడ వైతివి నీవె యం ♦ చాముహోత్సుఁ

---

1 ఇతి నందివచః శ్రుత్వా క్రోధాత్కంపితకుండలః-అని మూ. 2 సతోయ ఇవ తోయదః-అని మూ. పానీయ మనఁగా జలము 3 అశనీపాతసంకాశ ముపహాసం ప్రముక్తవాన్-అని మూ. 4 తే తవ ప్రబలం దర్ప ముత్సేధం చ పృథగ్విధమ్-అని మూ.

డైన నంది పచించిన ♦ నపుడె దేవ
దుందుభులు మ్రోసె సుమవృష్టి ♦ తోఁచె నపుడు. ౨౧ 645

చ. వరబలుఁ డాదశాననుఁడు ♦ వర్షము పుష్పమయంబుగాఁగ నం
బరముననుండి యుప్పతిల ♦ వారక దుందుభు లెల్ల మ్రోఁగ శం
కరపదభక్తువాక్యము త♦గం గుదియింపఁగ వాని నెల్లఁ గా
వరమున లెక్కచేయకయె ♦ పర్వతముర్ వడిఁ జేరి యిట్లనుర్. ౨౨ 646

తే. గోపతీ! పుష్పకవిమాన ♦ మిాపగిదిగఁ, బోవకుండఁగఁ జేసె నీ♦భూధరంబు
కారణం బేమొ దానికై ♦ గడఁగి దీనిఁ, బెల్లగించెదఁ జూడుము♦దీవ్వర్యమిచట.

క. అనుదినము శంకరుం డీ,ఘనగిరిపయి నేప్రభావ♦కలితుండయి కే
ళిని సల్పునో రాజువలెర్, గనఁ డిదె సాధ్వసము చెంతఁ ♦ గలదనియాత్మర్.

క. కనుఁగాక దాని నిఁకమిాఁ,ద ననుచు నీరీతిఁ బల్కి ♦ దశకంఠుండుర్
దనబాహువులం ద్రిప్పుచుఁ, జొనిపెర్ భూధరముక్రింద ♦ శూరత పొంగర్.

చ. కరముల నిట్లు చొప్పఱిచి ♦ క్ష్మాధరవర్యముఁ దూఁగునట్లు ని
ర్భరతరశక్తిఁ జేసె; గురు♦పర్వత మయ్యది యట్టె లేచి య
త్తరుణమునర్ వడంకె నిటు ♦ ధాత్రిధరంబు వడంక నద్ది మం
దిరముగనుండుశంకరుని ♦ దేవవిభుర్ భజియించునిర్జరుల్. ౨౫ 650

క. పరికంపించిరి; శివునుం,దరి పార్వతి పర్వతంబు ♦ తత్తఱ[1]పడుచోఁ
గరము భయంపడి వడఁకుచు, హరుఁగౌఁగిటఁ జేర్చెఁదానె♦యాతురమొప్పర్.

చ. తనసతి సత్వరంబుగను ♦ దన్నిటు కౌఁగిటఁ జేర్ప శంకరుం
డనఘుఁడు దానికారణము ♦ నాత్మ నెఱింగెను సర్వవేత్త కా
వునఁ గడు నవ్వుచుర్ దనుజ♦భూరిపరాక్రమ మెల్లఁ గాంచి చ
క్కనిదొకయాటరీతిగ ము♦ఖంబున సుస్మిత మంకురింపఁగర్. ౨౬ 652

మ. చరణాంగుష్ఠముచే విలాసముగ నా♦క్ష్మాభృద్వతంసంబు సు
ర్వరఁ జేరర్ వడి నొత్తఁ బీడితములై ♦ రక్షోభుజంబుల్ ధరా
ధరవర్యంబు పయిం బడంగ ధరణీ♦ధాత్రీధ్రమధ్యస్థలిర్
బరమార్తిం గనె; దానవేంద్రసచివ♦వ్రాతంబు లక్లొటకుర్. ౨౭ 653

చ. మనముల విస్మయంబుఁ గని ♦ మాటు వచింపఁగ నోడియుండి; రా
దనుజవరుండు రోషమునఁ ♦ దత్కృతదోఃపరిపీడనంబునర్
గనలి మహావిరావమును ♦ గ్రన్ననఁ జేసెఁ ద్రిలోకముల్ చలిం
చెను దదుదీరితధ్వనికిఁ; ♦ జేడ్పడి మానవు లెల్ల నత్తఱిర్. ౨౯ 654

క. ధ్వనియిది యెటు గల్గెనో యని, మనముల భీతిల్లి లోక♦మండలివిలయం
బని తలఁచిరి దేవత లా,ధ్వనిచే సంక్షుబ్ధు లగుచుఁ ♦ దమమార్గములర్. ౩౦

---

1 'పడుచో' అనుపదమునందుఁగల 'చో' అనునక్షరము గాయత్రియిరువదిరెండవ యక్షరము.

క. చని రప్పుడె పయనంబై;, [[1]ఘనపర్వతరాజి పగిలెఁ ♦ గరులా ర్తిని గ
ర్జనము లొనర్చెను బలుమరు, ననూనసత్త్వములు గల్గు♦నట్టి ప్రముఖులున్.
తే. పెక్కుపర్యాయములు ధ్వనుల్ ♦ పిక్కటిల్ల
నార్చి రిది యేమి ప్రళయమో ♦ యంచు జలధు
లట్టె కలఁగె వసుంధర ♦ యతిశయముగ
వడఁకె; నాగగంధర్వులు ♦ భయము మిగుల ౩౨ 657
క. చనువార లట్టె నిలిచిరి;,] [2]దనుజేంద్రామాత్యు లెల్ల ♦ దారుణకులిశం
బునఁ బిండిచేయు విలయం, బని తలఁచిరి త్రోవలందు ♦ నరుగుచు భీతిన్. 33
క. సురనాథప్రభృతులు మో,దరహితులై నిల్చి; రంతఁ ♦ దధ్వని విద్యా
ధరులును సిద్ధులు యక్షో,త్కరపూజ్యులు వినుచు నేమి♦ధ్వనియిదియనుచున్.
తే. వెఱఁగుపడి; రంత దానవ♦వీరుమంత్రు, లార్చుచున్నవిభుం గాంచి♦యభవునీల
కంఠునిం బార్వతీపతిఁ ♦ గరము తృప్తి, నందఁజేయుమహాదేవుఁ♦డతఁడెదిక్కు.
క. శరణం బతఁడే యొరుఁ డొ,క్కరుఁ డీయుల లేఁడు నతులఁ ♦ గరుణారాశిన్
బురహరు నలరింపుము స్తుతి,వరముల దిక్కే యనుచుఁ ♦ బలుకుము రాజా!.
క. కరుణానీరధి కావునఁ, బరితుష్టుండగుచు నిన్నుఁ ♦ బాలించు ననన్;
బరికించి వారిపల్కులఁ, బరిపూర్ణ వృషధ్వజున్ స్వ♦భావసహితునిన్. ౩౭
సీ. సామమంత్రంబుల ♦ సాధునుతిప్రతతులను నుతించుచుఁ ♦ బలుకుల నెన [లొగి
మస్కరించుచుఁ గృపా♦మహితాత్మ! కావవేయనుచు నార్చుచునున్న♦[3]యబ్దము
వేయి గతించె; నీ♦విధమున నలరింప సంప్రహృష్టుండయి ♦ శంకరుండు
శైలాగ్రముననుండి ♦ చరణపద్మాంగుష్ఠమును లేవనెత్తి యా♦దనుజబాహు
ఆ. వులకుఁ బీడమాన్పి ♦ పలికె; శ్రీరాఘవా!, దశవదనుని గాంచి♦తమిని బొంది
నాఁడ నీవిషయము♦నన్ [4]నీదువీర్యశౌం,డీర్యములకు మదిని ♦ నేను మెచ్చి.
క. కరుణన్ నినుఁ గాపాడితి, ధరణీధర మాక్రమింపఁ ♦ దల్పడ నిరం
తరమున్ ధ్వనిచేసితి భీ,కరముగ; లోకత్రయంబు ♦ కలగుండుపడన్. ౩౯
క. ధ్వనియొనరించితి వీలో,కనిచయముల్ మాఱు మ్రోయఁ♦గా భీతిల్లం
గను జేసితి వక్కారణ,మున వీరా! రావణాహ్వ♦మున నీకమీఁదన్. ౪౦
క. ధర వర్ధిల్లుము; దేవా,సురయక్షులు మఱియు జగతి ♦ శోభిలు నితరుల్
పరికీర్తింతురు రాక్షస,వర! నిను రావణుఁడునాఁగ ♦ వర్ధిలు పేరన్. ౪౧ 666

1 ఇందధికపాఠశ్లోకములకు సంఖ్యవేయఁబడియున్నదని యెఱుంగవలయు. వ్యాఖ్యలేకుంటయే అధికపాఠమనియెఱింగించును. 2 మేనిరే వజ్రనిష్పేషం తస్యామాత్యా యుగక్షయే-అనిమూ. 3 సంవత్సరసహస్రం తు రుదతో రక్షసో గతమ్-అనిమూ. 4 ప్రీతోఽస్మి తవ వీర్యాచ్చ శౌండీర్యాచ్చ దశానన-అనిమూ. శౌండీర్యాత్ ధైర్యాత్-అనివ్యాఖ్య.

తే. లోకరావణుఁడవు నీవు ♦ నీకరణిని, శబ్దమొనరించువార లి♦జ్జగతి లేరు;
నాయనుజ్ఞను బొంది దా♦నవవరేణ్య!, కోరినట్టులు చనవయ్య ♦ భూరిగతిని.

చ. అని యిటు శంకరుండు ప్రియ♦మారఁగఁ బల్కఁగ నాలకించి యి
ట్లనియెను దేవదేవ! కరు♦ణాకర! ప్రీతుఁడ వైతివేని నా
కును వరమిమ్ము నిప్పుడు ♦ కోరెద నిర్జరరాక్షసాళిచే
దనుజులచేత గుహ్యకవి♦తానముచే నురగాళిచేతనుఁ. ౪౩ 668

తే. [1]మఱియు గంధర్వవితతిచే ♦ మహితబలులు
నెవరొ యవ్వారిచే నని ♦ [2]నిటు వధింపఁ
బడక యుండఁగవలయు నా♦పల్కు దీని
సార్థకము చేయవయ్య మ♦హాత్మ! దేవ!. ౪౪ 669

చ. మనుజుల లెక్క చేయ నొక♦మాడ్కిని నాకును భక్ష్యలౌట వా
రని మొన నిల్వలేరు విబు♦లాంగులు వారలు; బ్రహ్మ నాకు ని
చ్చెను జిరకాలముఁ బ్రదుక ♦ శ్రీగళ! కొంత గతించె దాన నిం
కను జిరకాలముఁ బ్రదుకఁ♦గాఁ దగుఁ గాన గతంబు నాయువుఁ. ౪౫

తే. మరల దయచేయవయ్య! యు♦మాధవా! త్వ
దీయశస్త్రమునా విని ♦ యీయుమేశుఁ
డాత్మఖడ్గముఁ జంద్రహా♦సాహ్వయము నొ
సంగె గతమైన యాయు వొ♦సంగె మఱియు. ౪౬ 671

చ. హరుఁడు వచించె నిట్టులు మ♦హాస్త్రము దీని నవజ్ఞ చేయకే
నిరతము చూడవయ్య! మది ♦ నిల్వక దీని నవజ్ఞ చేయ మా
పరిసరసీమఁ జేరు నిది ♦ వస్త్వని సంశయ మింత లేదు; నా
సురరిపునాయకుండు రిపు♦సూదనుఁ డాహరుఁ డిట్లు తానుగఁ. ౪౭ 672

తే. ఆహ్వయము రావణుం డని ♦ యాదరమునఁ
బెట్ట సంతోష మింపొంద ♦ నట్టె లేచి
శంకరునకు నమస్కా ర♦సమితిఁ జేసి
పుష్పకం బెక్కి చనియెను ♦ భూమిఁ దిరుగ. ౪౮ 673

చ. ధరణిఁ జరించుచుఁ గడఁగి ♦ దానవనాథుఁడు రావణుండు భూ
వరులకు విక్రమాఢ్యులకు ♦ బాహుబలంబున బాధఁ గూర్చుచుఁ
దిరిగెను స్వేచ్ఛ దిక్కుల వి♦దిక్కుల; సంతత యుద్ధదుర్మదుల్
నిరుపమతేజులైన ధర♦ణీపులు కొందఱు శౌర్యమొప్పఁగఁ. ౫౦ 674

ఉ. ఆతనియాజ్ఞ మీఱి సుభ♦టాదులతో నశియించి రంతటఁ
భూతలనాథు లింగితము ♦ పోల నెఱింగినవారు కొంద ఱా

---

1 రాక్షసైర్గుహ్యకైర్ న్నాగైర్ దైత్య దానవైః బలవత్తరైః-అనిమూ. 2 ఇటు వధింపఁబడక యుండఁగవలయు=అనఁగా నిట్లు కొట్టఁబడకుండునట్లుగా ననిభావము.

ధాతృవరైకగర్వితుని ♦ దానవు దుర్జయుగా నెఱింగి *స
చ్చేతము గల్గు వృద్ధులు వ♦చించినచొప్పున న్యాయరీతిగన్. ౫౧ 675

తే. ఓడితిమి నీకు మేమని ♦ యొప్పఁ బలికి
దర్పబలయుక్తు గర్వితు ♦ దనుజపతిని
సాగనంపించి రానున్న♦చావు నెట్లొ
యుక్తిఁ దప్పించుకొని మని ♦ రోరఘువర !. ౫౨ 676

పదునాఱవ సర్గము సంపూర్ణము.

---

౧౭ - వ సర్గము.

వేదవతిచరిత్రము.

క. విను మవల రామచంద్రా!, ఘనభుజుఁ డాదనుజవరుఁడు ♦ క్ష్మాతలమున నెం
దును స్వేచ్ఛగాఁ జరించుచు, వన మాహిమగిరికిఁ జెంత ♦ భాసిలుచుండన్. ౧

క. వనసుమనోజ్ఞతఁ గన్గొనఁ,గ నిచ్చలుం గోరుచుండెఁ ♦ గావున విహరిం
చెను; రావణుండు నవ్వన,మునఁ గృష్ణాజినము జడలఁ ♦ బొంకమువీఱన్.

క. ధరియించి మానివృత్తిని, గరము విరాజిల్లుచుం బ్ర♦కాశించెడు ని
ర్జరనారివోలెఁ దేజ,స్స్ఫురణంబున మెఱయుచున్న ♦ శుభతమఁ గన్యన్. ౨

క. కనుఁగొనియె; రూపవిభవం,బున నొప్పుచు సువ్రతంబుఁ ♦ బూనిన యాక
న్యను జూచి చక్క నవ్వుచు, మనసిజశరవిద్ధుఁ డగుచు♦మఱి మోహమునన్.

తే. చిత్త మెంతయుఁ గలఁగినఁ ♦ జేరి యిట్లు
పలికె; నోమంగళాలయా ! ♦ భవదనూన
యౌవనమున కనర్హమా♦నట్టు లిట్లు
వనిఁ బ్రవర్తించుచున్నావు ♦ వనిత ! తగునె. ౩ 681

చ. కనుఁగొన నద్భుతం బగుచుఁ ♦ గ్రాలును దావకరూప మిట్టిదా
తనువున కీతపోనియతి ♦ దారుణమై తగుయుక్త మెవ్విధం
బునఁ దలపోసినం దగదు♦పో; లలనామణి! నీదురూపముం
గన నుపమానశూన్యమయి ♦ కాంతముగాఁ దనరారుఁ జుమ్మిలన్. ౪ 682

క. కామోన్మాదకరంబుగ, నీమానితరూపవిభవ ♦ మెల్ల నరులకున్
గామిని! గన్పడియెడుఁ గద, యీమాడ్కిఁ దపంబుచేయు♦టెట్లు తగునొకో.

తే. వయసు చెల్లినవారి కి♦వ్విధమునఁ దప
మాను పద్ధతి నియతంబె ♦ యాను గాని

* అపరే దుర్జయం రక్షో జానంతః ప్రాజ్ఞసమ్మతాః-అనిమూ.

నిన్నుఁ బోలినతరుణుల ♦ కెన్నఁదగదు;
తండ్రి యెవ్వఁడు నినుఁ బిల్చుఁ ♦ దనయ యనుచు. ౪ 684

చ. అనుపమమంగళాంగి! యఘ ♦ మంటదు నీమదియందుఁ జక్కనై
కనఁబడు నీమొగంబు, నినుఁ ♦ గాంతనుగా విధిఁ బొంది యెవ్వఁ డీ
తనువిభవంబుఁ గొల్లగొనుఁ ♦ దత్పురుషుండె ధరిత్రిఁ బుణ్యభా
క్కని వచియింప సందియము ♦ లారయఁ గన్పడకున్న విత్తఱిన్. ౬ 685

క. నినుఁ గూర్చి ప్రశ్న మివ్విధ,మునఁ జేసెడునాకు సర్వ♦మును దెల్పు శ్రమం
బనయుం బిది యేమిటికో, వినవేడుక యయ్యె ననుచు ♦ వివరింపంగన్. ౭

చ. దనుజవరేణ్యప్రశ్నమును ♦ దత్తరుణీమణి సద్యశంబునుం
గనినమహోత్సురాలు విని ♦ కన్యకగావున సాధుశీలయై
వినుతతపంబె చారుతర♦విత్తముగాఁ గల యామె యాతనిం
గని విధి నాతిథేయమును ♦ గ్రక్కునఁ దా నొనరించి యిట్లనున్. ౮ 687

సీ. బ్రహ్మర్షియై మహా♦ప్రభగల్గి శ్రీమంతుఁడై బృహస్పతికిఁ బ్రి♦యాత్మజుఁడయి
మతివిభూతిని బృహ♦స్పతితో సమానుఁడై తగుకుశధ్వజునకుఁ ♦ దనయ నేను
మహితాత్ముఁడై వేద♦మంత్రముల్ సంతతంబు జపించునాకుశ♦ధ్వజున కొకట
వాఙ్మయకన్యనై ♦ ప్రభవిల్లితిని గాన నను వేదవతి యని ♦ ఘనుఁ డతండు

తే. పిలిచె; నంతట దేవవ♦ర్యులును యక్ష
గరుడ, గంధర్వ, రాక్షసు ♦ లురగపతులు
వచ్చి నాతండ్రిఁ గాంచి యీ♦వారిజాక్షి
గోరి వచ్చితి మిమ్ము మా♦కుం దరుణిగ. ౧౦ 688

చ. అని వచియింప నాజనకుఁ ♦ డాసురనాయక! నన్ను నీయకే
పనిచెను, దానికారణముఁ ♦ బల్కెదఁ జక్కఁగ నాలకింపు; నా
జనకున కాయమర్త్యపతి ♦ చక్రియె యల్లుఁడు కాఁదగున్ మఱొ
క్కనికి నొసంగఁ జాల నిఁకఁ ♦ గన్యక నన్నతలంపు రాజిలున్. ౧౨ 689

క. కనుకన లోకత్రయపతి, వనజాక్షుండైన చక్రి ♦ వరియించును నా
తనయామణి నను నాశయ,మును బూనియెయొరునకీయఁ ♦బూనకయతఁడున్.

తే. ధర్మమతిగాన విష్ణునిఁ ♦ దలఁచుచుండె;
నద్ది విని బలదర్పితుం♦డై సురారి
పతియునగు దంభుఁడనువాఁడు ♦ పరమకోప
పరవశుండయ్యెఁ; గానఁ శా♦పమతి యతఁడు. ౧౩ 691

క. జనకుఁడు నిద్రింపఁగ నా,దనుజుఁడు నడిరేయి వచ్చి ♦ దారుణపాపం
బునకుం బాల్పడి చంపెను;, దనపతి మృతినొంద నాదు ♦ తల్లివగచుచున్. ౧౪

చ తనవిభు నార్తనాదములు ♦ తద్దయు మ్రోయఁగఁ గౌఁగిలించుకొం
చనుపమపుణ్యరాశియయి ♦ యగ్నిని జొచ్చి త్యజించె దేహ; మా

జనకునివాంఛ యల్లునికిఁ ♦ జక్రిని గాంచుటయే కదా యటం
చును మదిలోఁ దలంచి యది♦సూనృతమై తగునట్లు చేయఁగన్. ౧౪ 693

క. దనుజవిభూ! మది నెంచితి, జనకుఁడు మృతిఁ జెందఁ గాంచి ♦ స్వాంతాభీష్టం
బును దీర్పఁ జాల కివ్విధ,మునఁ జచ్చె, గదా యటంచుఁ ♦ బొగులుచు నేనున్.

క. [మృతిచెందిన నేమాయెను, పితృకాంక్షను దీర్పఁ జనును♦ప్రియమున ననుచున్]
హితశపథం బొనరించుచుఁ, జ్యుతిలేనితపం బొనర్పఁ ♦ జొచ్చితి నిందున్. ౧౬

క. పలికితి నావృత్తాంతముఁ, గలిగిన యంతయును నీకుఁ ♦ గ్రవ్యాదవిభూ!
తలఁపఁగ నారాయణుఁడే, చెలఁగం దగు భర్తయగుచు ♦ క్షితిపయి నాకున్.

క. పురుషోత్తమునకు నే సతి, వరయఁగ నింకొకఁడు భర్త ♦ యగువాఁడు మనో
హరుఁడు జగంబున లేఁ డిది,స్థిరముగు; నారాయణుని బ♦తిం బడయంగన్. ౧౮

క. ఘోరంబగు నియమంబును, నీరీతిం బూనియుందు ♦ నిచటఁ బులస్త్య
శ్రీరాజదన్వయోద్భవ!, యోరాజా! నేను నిన్ను ♦ నొగి నెఱుఁగుదుఁ జూ.

క. జగముల మూఁడింటను జ,క్కఁగ సాగెడువార్త లెల్లఁ ♦ గాంతు మదిని నేఁ
బొగడొందుతపోబలమున, ఖగవాహనుదివ్యపాద♦కమలనుభక్తిన్. ౨౦ 699

చ. అన విని పంక్తికంఠుఁడు మ♦హావ్రత మూనిన కన్య నామెనుం
గనుఁగొని పుష్పకంబు డిగి ♦ కామశరవ్రజపీడితాత్ముఁడై
యనియె; మృగాక్షి! చారుకటి♦హారిణి! నీకిపు డిట్టిబుద్ధి క
ల్గను గతమేమి యం చెనఁ ద♦లంపఁగ గర్వితవంచుఁ దోఁచెడిన్. ౨౧ 700

తే. వయసుచెల్లినవారికే ♦ వఱలుఁ బుణ్య,సంచయము ప్రౌఢవయసున♦మించువారి
కర్భకులకుఁ బ్రకాశింప ♦ నమలనుగుణ,సంయుతవు నీవు పల్కఁగాఁ♦జను నెయిట్లు.

క. భువనత్రయసుందరివం,చు నినుతిచేయంగ రుచుల ♦ శోభిలుభీరూ!
ప్రవిమలయౌవన మిత్తటి,ని వఱలు నీకెంతొ కాంతి♦నిం గూర్చునదై. ౨౨

క. నే నన లంకాపతినై, దానవులకు విభుఁడ నగుచు ♦ దశవదనుఁ డనం
గా నొప్పువాఁడ యశముల,చే నిత్యము వెలయువాఁడ ♦ శ్రీనిలయాంగీ!. ౨౩

చ. కనుకనె నాకు భార్యవయి ♦ కాంక్షలు తీఱఁగ సర్వభోగముల్
మనమున కెక్కఁ బొందుము; స♦మస్తజగత్పతి విష్ణువంచు నీ
వనితివి గాదె యేని నిపు ♦ డాతఁడు వీర్యమునం దపంబునన్
ఘనబలభోగజాలములఁ ♦ గాఁడు సమానుఁడు నాకు సుందరీ!. ౨౪ 704

క. కోరితి వాతని నేలొకో;, భీరూ! నా నాలకించి ♦ వేదవతి మహా
శ్రీరాజిత, యిట్లనకుము, యోరాక్షసరాజ! యనుచు ♦ నొప్పఁగఁ బలికెన్. ౨౫

సీ. ఎల్లెడ వ్యాపించి ♦ యెల్లలోకములకు నధిపతియయి వినుతార్చితాంఘ్రి
పంకజుండయి, యొప్పు♦పద్మాక్షునిన్ నీవు దక్కఁగా మతిమంతుఁ ♦ డొక్కఁడైన

నవమానపఱచు నే;♦యని వేదవతి పల్క నాగ్రహంబున దశా♦స్యాసురేంద్రుఁ
డాత్మకరంబున ♦ నాకన్యభవ్యమూర్ధజములఁ బట్టె; న♦ద్దనుజుఁ డిట్లు

ఆ. తనదుమూర్ధజములఁ ♦ దాఁకిన నోర్వక
వేదవతియుఁ గ్రోధ♦వివశ యగుచు
నంతదాఁకఁ ద్రెంపె ♦ నాత్మకరంబున
[1]నామె హస్త ముజ్జ్వ♦లాసియట్లు. ౨౯౪ 706

క. మెఱయుచుఁ గేశంబుల నా,తఱి రెండుగఁ జేసె; నంత ♦ దారుణరోషం
బఱిముఱి వృద్ధిం బొందఁగఁ, గఱకునిశాచరుని వానిఁ ♦ గాల్చువిధమునన్.

తే. అగ్నిఁ బ్రణయించి దేహంబు ♦ నందు వేల్వ
నిశ్చయము చేసికొని మ్రోల ♦ నిల్చియున్న
యతని కిట్లని పల్కె; నో♦యసుర! మూర్ఖ!
యోయనార్యా! మనంబున ♦ నొప్పు మాని. ౩౦౪ 708

క. ననునవమానించితి విం,కను నే బ్రదుకంగ నెంచఁ ♦ గనుక నిచట నీ
వును జూచుచుండఁ జొచ్చెద, ననలునిఁ; బాపాత్ముఁ డవగు ♦ నసురా! నీచేన్.

క. ఏకారణమున నవమతి, నీకరణిం బొందితినొ మ♦హీస్థలి నిచటన్
నీకంతలుంతనార్థం,బై కడువడిఁ బుట్టుదాన ♦ నసురా! మరలన్. ౩౧ 710

ఆ. నెలఁతచేతఁ బాప♦నిశ్చయుండై తగు,నట్టి పురుషుఁ డంత♦మందునట్లు
చేయఁబడుట శక్య♦మే యెడలను గాదు, శాప మిచ్చి నిన్నుఁ ♦ జంపఁ జనును

[2]క. ఘనతప మెల్ల నశించును;, విను మూర్ఖా! నేను మిగుల ♦ విధిఁ జేయుతపం
బును, దత్తము హుతమునునయి,తన రెడుపుణ్యంబునుంత♦తగియుండినచోన్.

క. దానిబలంబున ధర్మం, బూనినమహనీయునకు మ♦హోత్తమునకు నే
మానితవృత్తి నెసంగెడు, మానసమున నలరుసుగుణ♦మండితసుతనై. ౩౮

క. జనియింతు నయోనిజనై, యని శపథం బొప్పఁ జేసి ♦ యతిశయముగ మం
డినజ్వలనుఁ జొచ్చె దేవత, లనూనసుమరాశివృష్టి ♦ నాసాధ్విపయిన్. ౩౮౪

క. కురిపించిరి ముదమున నం,బరతలమువనుండి; [యంత ♦ భామామణియున్
మరలం బుట్టెను లంకా,పరిసరమునఁ బంకజమునఁ ♦ బద్మసమభయై. ౩౫౪

చ. దనుజవిభుండు దాఁ గొనియెఁ ♦ దత్కమలంబును బూర్వరీతి నం
దనుపమరీతి నొప్పు హరి♦ణాక్షిని గాంచి సరోజగర్భమో
యనఁదగు కాంతిచే నలరు ♦ నౌర! యిదంచు గ్రహించి యింటికిం
జని సచివోత్తమా! యిదిగొ ♦ చక్కని లేమ యటంచుఁ జూపినన్. ౩౭ 716

క. తరుణీలక్షణములయం,తరములఁ జక్కఁగ నెఱుంగు ♦ దనుజవరుం డా

1 అసి ర్యూభుత్యా కర స్తస్యాః-అనిమూ. 2 శాప్తేత్వయి మయోత్సృష్టే తపస శ్చ వ్యయో భవేత్-అనిమూ.

తరుణిం గని దశవదనునిఁ, బరికించి వచించె; దనుజ♦వర్యా! వినుమా!. ౩౭

తే. ఇట్టి సుశ్రోణియే నీదు ♦ నింట నున్న
మృతిని గల్పించు; నన విని ♦ యింతినపుడె
యర్ణవంబున వైచె నా♦యన్నుమిన్న
ధరణినిం బొంది జనకుఁ డ♦ధ్వర మొనర్ప ౩౮ 718

క. హాలముఖమున దున్నఁగ నా,యిలనుండియె పైకి లేచె ♦ నీసుదతియె భూ
పలలాముండగు జనకున, కిలాధిపా! పుత్రి యనఁగ ♦ నెసఁగెం జుమ్మీ!. ౪౦

క. వనితామణి యామెయె నీ, కనువగు భార్యగఁ జెలంగె ♦ నామె కమల, నీ
వును విష్ణుమూర్తి వగుదువు, సనాతనుఁడ వీవు రామ♦చంద్రా! వినుమా!.

మ. మును తా వాని వధింతునన్నశపథం♦బుం దీర్పఁగా నెంచి యా
వనితారత్న మమానుషం బగుచు దే♦వస్తుత్యమా త్వద్బలం
బును న్యాయంబుగ నాశ్రయించి క్షితిభృ♦ద్భూపాభు నారావణున్
మును క్రోధంబునఁ జంపియున్న యతనిన్ ♦ బో శార్చెఁ జూ! రాఘవా!.

ఆ. ఇట్లె మరల మరల ♦ నీమహాభాగ వేదవతి మర్త్యలోక♦ధామమందు
జనిని గాంచఁగలదు ♦ సాధుహాలాననో,త్కృష్టభూమియందు ♦ నిద్ధరీతి. ౪౨

క. అనలశిఖోపమయై మే,దినిఁ బుట్టంగలదు సుమ్ము; ♦ దేవనుతా! యా
వనితయె కృతయుగమున నొ,ప్పెను జక్కనియాహ్వయమున♦వేదవతియనన్.

క. దనుజుని వానిం జంపం,గను త్రేతాయుగమునందుఁ ♦ గలిగె మహాత్ముం
డన నొప్పు జనకునన్వయ,మున సీత యనంగ భూప♦ముఖ్యా! రామా!. ౪౩

క. సీతాముఖమునఁ బుట్టుట, సీత యనం బిల్చి రెల్ల ♦ క్షితిజనులు జగ
ద్విఖ్యాతచరిత్రగ, సీతయుఁ జెలువొందెఁ జుమ్ము ♦ శ్రీరఘురామా!. ౪౪

పదునేడవ సర్గము సంపూర్ణము.

---

౧౮ - వ సర్గము.

రావణుఁడు మరుత్తుయజ్ఞమును బాడుచేయుట.

చ. అనలునియందు వేదవతి ♦ యవ్విధిఁ జొచ్చిన రావణుండు చ
య్యనఁ జనియెన్ విమానవర ♦ మాదృతి నెక్కి యనంతఁ గ్రుమ్మరన్;
*జనుచు నుశీరబీజ మన ♦ త్క్ష్మాలలనాతిలకంబు నాఁగ నొ
ప్పిన యొకదేశమందు సుర♦బృందము గూడి యజించుభూపతిన్. ౧ 726

క. కనియె మరుత్తనువానిని, దనుజేంద్రుం; డంత నచట ♦ ధరణీసురదే
వనిచయములతో ధర్మము,ల నెఱింగిన బ్రహ్మాని ♦ లలితపథమునన్. ౨

---

* ఉశీరబీజ మాసాద్య-అనిమూ. ఉశీరబీజమితి దేశనామ-అనివ్యాఖ్య.

క. సురగురువునకుఁ దమ్ముం, డురునియమసమన్వితుండు ♦ హుతవహతేజ
స్స్ఫురితుఁడు సంవర్తుం డ,ధ్వరమును జేయించుచుండెఁ ♦ దా నధిపతియై. 3

చ. దనుజునిరాకఁ గాంచి వర♦దానముచే నని దుర్జయుండు గా
వున సమరంబు గూడదని ♦ భూరిభయంబున వానిఁ గాంచ కొ
య్యనఁ దమ కిచ్చవచ్చినటు ♦ లత్తఱిఁ దాల్చిరి రూపముల్, తముం
గనుఁగొనరానియట్లు; సుర♦కాంతుఁడు తాల్చె మయూరరూపముల్. ౪ 729

క. సమవర్తియు వాయసరూ,పముఁ దాల్చెను దొండయట్లు ♦ పరఁగెఁ గుబేరుం
డు మహితహంసాకృతిఁ బ్రా,శముఁ దాల్చిన దిగ్విభుండు ♦ సరగునఁ బూనెన్.

సీ. తక్కిన దేవత ♦ లొక్కొక్క రూపంబుఁ దాల్చి; రంతట మహా♦దనుజుఁ డాతఁ
డశుచియౌ సారమే♦యంబుఁ జొచ్చినయట్లుయజ్ఞవాటముఁజొచ్చె♦నరినిషూద
నా! రాఘవా! దేవ♦తారివిభుం డట్లు చొరఁబడి యటనున్న ♦ క్షోణివిభునిఁ
గనుఁగొని నాకు సం♦గరభిక్ష నిమ్ము లేకున్న నోడితి నని ♦ యొప్పఁ దప్పి

తే. చెప్పుమా; యన్న నమ్మరు ♦ త్తప్పు డతనిఁ
గాంచి నీ వెవ్వఁడ వని ప్ర♦శ్నించె నవల
సపరిహాసంబుగాఁ బల్కె ♦ జంభభేది
వైరి; భూపాలకా! నీవు ♦ భయములేక. ౮ 731

క. ఆదర మింతయు లేకయె, నాదర్పము తెలియ కే ధ♦నపతి కరయఁగా
సోదరుఁడనైన రావణుఁ,గాఁ దెలియక నన్నుఁ బల్కు ♦ గర్వితు నిన్నున్. ౮౪

క. కనుఁగొని ప్రీతుఁడ నైతిని;, వినుమీ ముజ్జగములందు ♦ విక్రమమున న
న్నను మార్కొని యుపజయముం, గనఁ జేసి విమాన మిద్ది ♦ గైకొను నన్నున్.

క. తెలియనివాఁ డెవ్వండేఁ, గలఁడే నీ వొక్కరుఁడవు ♦ గాక మఱియు నా
బల మెఱుఁగనివాఁ డుండునే;, పలికితి వెటు లనెడుదనుజ♦పాలకు నతనిన్.

క. కనుఁగొని మరుత్తు పవు డిట్లనియెను; నీకంటెఁ బెద్ద♦యగు విత్తవిభుం
డని నోడె నీవు మార్కొనఁ, గను ధన్యుఁడ వీవె కావె ♦ క్రవ్యాదవరా!. ౧౧

క. కలఁడే నీకుం దుల్యుఁడు, గలఁడే శ్లాఘ్యుండు ముజ్జ♦గంబుల [వినుమి
మ్ములధర్మము చెడ నడపిన, యలఘుక్రియ శ్లాఘ్య మెట్టు ♦ లగు దనుజేంద్రా!.

క. జనములు మెత్తురె దానిన్, గన లోభముతోఁ జెలంగు♦కార్యమ్ము జగం
బున శ్లాఘ్య మెట్టు లగు, దు,ర్జను లొనరుచు నట్లు జ్యేష్ఠ♦సహజునిననిలోన్.

ఆ. పాఱఁదోలి జయము ♦ పాటించి శ్లాఘించు,కొనెద వేల?] పూర్వ♦జనని నీవు
దోషరహిత మగుచుఁ ♦ దోఁచెడు ధర్మముల్, చేసి సద్వరములఁ♦జెందితి వని.

క. వినియుంటిని, నీ విప్పుడు, ధనదుని సోదరుని నోర్చి ♦ తత్పుష్పకముం
గొనినాఁడ నంచుఁ బల్కితి, వనయము గద యశ్రుతంబె ♦ యగునిది నాచేన్.

చ. నిలువుము కొంతసేపిచట ♦ నేఁ జనుదెంచెద నన్నుఁ దాఁకి దో
ర్బలమునఁ బోరి యోకుమతి! ♦ ప్రాణయుతిన్ మరలన్ గృహంబునం
గలపరివారముం గనఁగ ♦ గాఢగతిం జనలేవు, సాయకం
బుల శితభర్మపుంఖముల ♦ భూరిగతిం బరఁగించి నిన్ననిన్. ౧౪ 740

క. పనిపెవ యముప్రోలికి నం,చనుపమకోపంబు నొంది ♦ యంతటఁ జాపం
బును దాల్చి సాయకంబుల, ధనువున సంధించి రణము ♦ దానవుతోడన్. ౧౫

క. ఒనరించుకౌతుకంబునఁ, జనుచుండం గాంచి యప్డు ♦ సంవర్తుం డా
తని నడ్డగించి స్నేహం,బునఁ దగు పల్కులను బల్కఁ ♦ బూని నియతిచేన్.

క. మునిపతి యాటను నెమ్మన, మున నధ్వరధర్మ మెంచి ♦ భూపతి నతనిం
గని నావాక్యము వినఁదగు, నని యెంచితివేని యుద్ధ ♦ మర్హం బెటులా. ౧౬

క. సంగర మిత్తఱి నీకు నొ,సంగదు శుభ; మొకటి వినుము ♦ సత్త్రం బిదియా
సంగజహరదైవత మిా, సంగరదంభమునఁ జక్క ♦ సాగకయున్నన్. ౧౭ 744

క. కులమును దహియించును; జు, మ్మలఘుమఖవ్రతము చేయు ♦ నతనిమనమునం
గలుగం దగునే క్రోధము, సలుపందగు నయ్యవ్రతియు ♦ సంగర మవనిన్.

చ. అని యొనరించుచో జయము ♦ నందుట సంశయ మెల్లకాలమున్
దనుజుఁ డితండు దుర్జయుఁడు ♦ ధాతృవరంబులఁ గాంచినాఁడు; నా
విని గురు వాక్యమున్ నృపతి♦వీరవరుండగు నమ్మరుత్తు చ
య్యన సశరంబుగాఁ దగు శ♦రాసనవర్యము డించి క్రక్కునన్. ౧౮ 746

ఆ. వెనుక మరలి వచ్చి ♦ మనము స్వాస్థ్యంబున
నలరఁ గ్రతువు చేయ ♦ నపుడు కడఁగె;
*నంత నాతఁ డోడె ♦ నంచు శుకుండను
దానవుండు దిశలఁ ♦ దారసిల్ల. ౧౯ 747

క. అజితుండగు మారాజే, విజయంబును గాంచె ననుచు ♦ విపులముదమునన్
గజిబిజిగ నార్చె; నంతట, విజయప్రమదంబు చెలఁగ ♦ వేడుక పడుచున్. ౨౦

సీ. యజ్ఞవాటముఁ జొచ్చి♦యుందధ్వరముఁ జూడవచ్చియుండినముని♦వరులఁగసిని
భక్షించి వారల ♦ వర్ష్మరక్తంబున సంతృప్తుఁడై పరి♦చరులఁ గూడి
రావణుం డేగె ధ♦రాస్థలిఁ గ్రమ్మర; నంతట వాఁ డేగు ♦ టరసి యింద్ర
ముఖులైన నిర్జర♦ముఖ్యులు తా రూనియున్న రూపంబుల ♦ నొగి వదలుచు

తే. స్వస్వరూపంబులం దాల్చి ♦ వారు తమకుఁ
బ్రాణదానంబు చేసిన♦భంగి నలరు
జంతువులఁ గాంచి యిట్లని; ♦ రంత నింద్రుఁ
డలరి నీలబర్హంబునఁ ♦ జెలఁగు నెమలి. ౨౧ 749

---

* తత స్తం నిర్జితం మత్వా ఘోషయామాస వై శుకః-అనివ్యాఖ్యాత లంగీకరించినపాఠము. వైదిః-అనియొకపాఠము కలదు.

చ. కనుఁగొని యిట్లు పల్కె మదిఁ ♦ గ్రాలెడుహర్షమునన్ మయూరమా!
విను ముపకార మీవు కడు ♦ వేడుక ధర్మవిదుండ వౌటఁ జ
క్కనివిధిఁ జేసి తిప్పుడు ఖ ♦ గప్రముఖుండవు గాన నీకు నె
మ్మనమునఁ బ్రీతి నొందితిని ♦ మామకనేత్రసహస్ర మెంతయున్. ౨౩ 750
క. తనరారఁగలదు బర్హం,బున నీకున్ నేను వర్ష ♦ మును గురిపింపం
గను బూనఁ బ్రీతిలక్షణ, మనూనమగు సమ్మదంబు ♦ నందఁగలవు నూ!. ౨౪
క. అని నెమిలికి వర మిచ్చెను, గనికరమున దేవనికర ♦ కాంతుఁడు; రామా!
మును నీల బర్హమే యుం,డెను బర్హికి నిర్జరౌఘ ♦ నేతవరమునన్. ౨౫ 752
తే. చిత్రరీతిగ నపుడు పొ ♦ ల్చెను; యముండు
తనరు ప్రాగ్వంశమున నిలి ♦ చిన బలిభుజ
మును గనుంగొని కాకమా! ♦ మనము ప్రీతి
నందె ప్రీతుఁడనైన నే ♦ నాదరమున. ౨౬ 753
క. వినిపింతుఁ బ్రాణు లీజగ,మున నాచే వివిధరోగ ♦ ములఁ బీడింపం
గనుబడుచునుండు నితరము,లను బోలి విపత్తుఁ గన క ♦ లరుదువు నీవున్. ౨౭
తే. నేనుఁ బ్రీతుండ నైతిని ♦ గాన నీకుఁ,గలుగకుండును రోగముల్ ♦ వలదు శంక
నావరంబున మృతిని గ ♦ న వికఁ నీవు, నరులు చంపినచో మర ♦ ణంబు గనుదు.
తే. ఇతరరోగాళిచే నీకు ♦ మృత్యు వంట
దింక నాలోకముననున్న ♦ యెల్ల నరులు
క్షుద్భయార్దితులగువారు ♦ క్షోణి నీవు
చక్క భుజియింపఁ గనుదురు ♦ చాలఁ దృప్తి. ౨౮ 756
తే. కనుక నాలోకమున నున్న ♦ మనుజులకొఱ
కవని నెవ్వారు పింపంబు ♦ లర్థి నిడుదు
రవ్వి నీవు భుజింపంగ ♦ నలరుఁ దృప్తి
యిందుఁ గలవారి కెల్ల న ♦ హీనరీతి;. ౨౯ 757
క. వరుణుం డంతట గంగా,తరంగిణీతోయములను ♦ దమిఁ గేళుల నా
తురతం గను హంసంబును, బరికించి ఖగేంద్ర! నాదు ♦ పలుకులు వినుమా!.
ఆ. ప్రీతితోడఁ జెప్ప ♦ నీతఱిఁ బూనితి;, సౌమ్య! నీదు దేహ ♦ చారువర్ణ
మబ్జమండలాభ ♦ మగుఁ జుమ్ము నీతను,చ్ఛాయ శుద్ధఫేన ♦ సమతఁ గాంచు.
చ. అనయము నాశరీరమగు ♦ నంబువులం దమి నొంది కాంతమా
తనువు చెలంగ నొప్పుదువు ♦ తద్దయుఁ బ్రీతిని బొందుచుందు వీ
యనువున నాదుప్రీతిఁ గను ♦ నుంచు వచించెను; [1]రామచంద్ర! హం
సనికర మంతకున్ మునువు ♦ చక్కని నీలవుఁజాయ మించఁగన్. ౩౦ 760

---

1 హంసానాం హి పురా రామ నీలవర్ణ స్సపాండురః-అనియూ.

సీ. పాండురవర్ణంబు ♦ పరఁగుచుండఁగ నుండె నమలపత్రములు నీ♦లాగ్రసంయు
తములు, భుజాంతర ♦ మమరును బాలతృణాగ్రవర్ణంబుగ; ♦ నంత ధనదుఁ
[1]డద్రిపై నున్నట్టి ♦ యాతొండఁ గనుఁగొని, కనకవర్ణముపోల్కి♦గ్రాలువర్ణ
మిచ్చెద నీకు నే ♦ నెలమి నీశీర్షంబు కనకకాంతిని బొల్చు ♦ ననవరతము

తే. నక్షయంబయి; యీహేమ ♦ మట్టి వర్ణ, మలరునీకును నాప్రీతి♦గలిగియున్న
కారణంబున; నని వర♦గణము వాని, కిచ్చి యజ్ఞోత్సవమునుసం♦తృప్తిమీఱ.

క. వరమునికరుణ నదెట్లో, పరిపూర్తిం గనఁగ రాజు♦పరమాదృతి నా
సురవరులఁ బంప గృహములు, కరిగిరి వారెల్ల వచ్చి♦నట్లు విభీతిన్. ౩౬

పదునెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౯ - వ సర్గము.

అనరణ్యరాజు రావణునితోఁ బోరి మడియుట.

చ. దనుజవరేణ్యుఁ డంతట మ♦హాత్ము మరుత్తు జయించినాఁడ నం
చని నొనరించు కోర్కిని ధ♦రాధిపు లేలుమహాపురంబులం
గనుఁగొనఁ గోరి పోయె; నడి♦గా నిటు పోయి మహీశవర్యులన్
ఘనబలులన్ జలేశసుర♦కాంతసమానులఁ బిల్చి యుద్ధతిన్. ౧ 763

ఆ. యుద్ధభిక్ష నొసఁగుఁ ♦ డోడితి మనియైనఁ
బలుకు డిద్దె నాకుఁ ♦ గలుగు నిశ్చ
యంబు లేకయున్న ♦ నరుగఁడు రావణుఁ
డనుచు, విడువఁ డిట్టు ♦ లనుచుఁ దలఁచి. ౨ 764

క. [2]మనమున నిశ్చయ మెట్టులొ, గనుఁడని పలుకంగ; భీతిఁ ♦ గనకుండియుఁ జ
క్కనిబుద్ధి విరాజిల్లియు, ననుపనుధర్మంబుఁ దెలియు ♦ నట్లొప్పియునున్. ౩

క. గురుబలము గల్గి యుండియు, ధరణీశ్వరు లెల్లఁ గూడి ♦ తగ నెంచి మహా
పరబలగర్వితుఁ డగుటను, బరికించి పరాజితులమ ♦ బవరమునందున్. ౪ 766

క. అని పలికిరి; [3]దుష్యంతుం, డనురాజును సురథభూపుఁ ♦ డాగాధిగయుల్
ఘనకీర్తి పురూరవసుఁడు, దనుజేంద్రా! యోడితిమని ♦ దగఁ బల్కిరి సూ!.

క. వారల మాని యయోధ్యను, జేరి మహాసురుఁడు శక్రు♦చే రక్షితమౌ
భూరిసురాలయమట్లు మ,హీరమణను హేంద్రుచేత ♦ నెసఁగువిభూతిన్. ౬

క. పరిపాలితమై తనరెడు, పురము నయోధ్యాహ్వయంబుఁ ♦ బొడఁ గని దేవే

---

1 కృకలాసం గిరౌ స్థితమ్-అనిమూ. 2 తత స్త్వభీరవః ప్రాజ్ఞాః పార్థివా ధర్మనిశ్చయాః, రాజాన స్సుమహాబలాః-అనిమూ 3 దుష్యంత స్సురథో గాధి ర్గయో రాజా పురూరవాః-భిన్న భిన్నకాలవర్తినోపి దుష్యంతాదయః స్వస్వకాలే రావణం ప్రతి జితత్వవాదం వదదానా దుక్తవంతః-అనిమూ. దుష్యంతాదినామములుగలరాజులు రావణునికాలమందు గూడ నుండిరని తెలియందగు.

శ్వరనమజలు వనరణ్యుని, బరికించి దురంబు నొసఁగు ♦ పార్థివ! యనియెన్.
క. అనిఁ జేయుశక్తి లేదే, వనరణ్యా! యోడినాఁడ ♦ నని పల్కుము; నా
పను పిది యనియు వచించిన, విని పాపాత్ముని సురారి♦వీరునిపలుకుల్. ౮
క. అవమతిఁ గల్గించుటచే,త వడిన్ సంక్రుద్ధుఁ డగుచు ♦ దానవుతో ని
ట్లు వచించెను దనుజేంద్రా!, ప్రవిదారణకాంక్ష నీకుఁ ♦ బరఁగునయేనిన్.
తే. ద్వంద్వయుద్ధం బొసంగితి ♦ త్వరగ నీవు, సపరికరుఁడవు గానిల్వఁ♦జనునుజుమ్ము
సర్వసంసిద్ధుఁడనయి నే ♦ జన్యమునకు, వత్తు నంచని పల్కె నా♦వసుధనేత.
సీ. మునుపె రావణుశౌర్య♦మును వినియుండుట బలవిక్రమంబులఁ♦బ్రబలియున్న
యానరేంద్రునిభటు ♦ లారావణునిఁ జంపువాంఛలఁ బరికర♦వారములను
గైకొని వెడలిరి; ♦ కరు లొక్క పదివేలు తురగముల్ లక్ష స♦త్వరముగాఁగఁ
జను రథంబులు పెక్కు ♦ సంఖ్యభటేంద్రులు పెక్కువేలుగనొప్పి♦యొక్కరీతి
ఆ. బయలువెడలె; నిట్లు ♦ బలములు భూస్థల, మావరించి యప్పు ♦ డనికి రాఁగ
సరథభటము గాఁగఁ ♦ జనుదెంచునరపతి, బలములకును దనుజ♦బలములకును.
క. జరగెను సంకులసంగర, ముగు భీతిని గల్గఁజేయ ♦ నొప్పి యపుడు త
ద్ధరణీంద్రరాక్షసేంద్రులు, పరమాద్భుత మొంది చూడఁ ♦ బౌరుష మలరన్.
చ. ధరణిపతీంద్రుసైన్యములు ♦ దానవనాథుబలంబుతోడ సం
గర మొనరించి వేగమ ని♦కామహుతంబగు ద్రవ్య మగ్నిలోఁ
ద్వరగ నశించునట్లు చెడె ♦ దారుణసంగర మిట్లు చేసి ని
ర్భరబలవిక్రముల్ మెఱయ ♦ రాజిలియున్ ధరణీశసద్భటుల్. ౧౪ 775
ఆ. మండుచున్నయగ్ని♦కుండంబునం జొచ్చి, శలభగణముపోల్కి ♦ శత్రువీర
వరుల నోర్వలేక ♦ ననుమతి శయనించి;, రంత సుహుతహవ్య♦మగ్నియందు.
క. త్వరగ నశించెడులాగునఁ, గరమూర్జ్వర్యంబుగాఁగ ♦ గండడఁగె; మహీ
వరుఁ డిట్లుగ నశియించెడు, పరబాధితభటులఁ గాంచి ♦ పరిఖిన్నుండై. ౧౬
క. *జలనిధిలోఁ బడి యేట్లులు, సలిలౌఘవిరాజితములు ♦ శైవలినులు తా
రలరక యడంగులాగున, బలములు నశియించె ననుచుఁ ♦ బటుకోపమునన్.
చ సురపతి చాపవర్య మన ♦ శోభిలుకార్ముక మంది జ్యాలతన్
బరిపరి లాగుచున్ నృపతి♦వర్యుఁడు తీవ్రరుడావిలాత్ముఁడై
సురరిపునాథు మార్కొనఁగ ♦ శూరతఁ బోవఁగ నద్దమై మహా
త్తరముగఁ బోరి రాయసుర♦తల్లజుమంత్రులు విక్రమంబునన్;. ౧౭ 779
సీ. సారణశుకులును ♦ మారీచుఁడును బ్రహస్తాదులు వనరణ్య♦సధికతీవ్ర
బాణజాలములచే ♦ భగ్నాంగులై పాఱె; రాతురంబునఁ బాఱు♦నట్టిమృగము

---

* మహార్ణవం సమాసాద్య వనాపగశతం యథా-అనియా. వనం జలం తత్పూర్ణనదీశతం అర్థోహ్రస్వః-అనివ్యాఖ్య.

లను బోలి; యంతట♦మనుజేంద్రుఁ డిక్ష్వాకుకులనందనుఁడు మదిఁ♦గోపమూని
రావణుమాఱ్కొని ♦ చేవ బాణాష్టశతంబుల నొప్పించెఁ ♦ దచ్ఛరముల

తే. జలదములనుండి వారిధా♦రలు గిరీంద్ర
శృంగమునఁ బడి యేమియుఁ ♦ జేయఁ జాల
నట్టు లాబాణములు దను♦జాధిపతిని
గుందుఁ బొందంగఁ జేయక ♦ కూలె నిలను. ౨౨ 780

చ. దనుజవరేణ్యుఁ డంతటను ♦ దారుణకోపము నొంది యానృపుం
గని యటచేత మస్తకము ♦ గాఢరయంబున నొంచె దానిచే
తను గడు నొచ్చి యాతఁడు ర♦థంబుననుండి మహిం బడెం ద్వరన్
దనువు చలింపఁగా వివశ♦తన్ మృతి చెందిన రీతి నంతటన్. ౨౩ 781

తే. పిడుగుపాటునఁ గాలుచు ♦ వృక్షరాజ
మడవిఁ బడునట్టు లిలఁబడు ♦ నతనిఁ గాంచి
రావణుఁడు నవ్వి యిక్ష్వాకు♦రాజ! యనుచుఁ
బిలిచి వచియించె నాపైన ♦ నలుకఁ బూని. ౨౪ 782

క. తలపడితివి దానికి నిటఁ, గలిగెనొకో ఫల మదెట్లు♦గా మనుజేంద్రా!
కలుగఁడు ముజ్జగముల ని,మ్ముల ద్వంద్వాహవము చేయఁ♦బూనునతఁడునూ!.

చ. అనుపమభోగజాలముల ♦ నందుచు నాదగుదోర్బలంబునన్
వినవొకొ యంచుఁ బల్కురణ♦వీరుని రావణుఁ గాంచి ప్రాణముల్
చనునటులున్న యానృపతి♦సత్తముఁ డిట్లని పల్కె మెల్లఁగా;
దనుజ! యిఁకేమి చేయఁదగు ♦ దర్పము చెల్లుట నీరణావనిన్. ౨౬ 784

క. [1]దురతిక్రమమౌఁ గాలము, పరికింపఁగ నే జయింపఁ♦బడలేదు సుమీ
దురమునఁ దనుఁ దా వినుతులఁ, బరితృప్తిం జెందునట్టి ♦ పాపాత్మునిచేన్. ౨౭

ఉ. కాలము మోసపుచ్చె ననుఁ ♦ గారణ మైతివి నీవు నే నిఁకం
బోలఁగ నేమి చేయఁదగుఁ ♦ బోవఁగ నున్నవి ప్రాణముల్ దురం
బోలి నొనర్చుచోఁ బఱచి ♦ యోడినవాఁడను గాను దుర్మతీ!
బాలిశ! పోరుచుండియె భ♦వచ్ఛరసంగతి నిట్టులైతిఁ జూ!. ౨౮ 786

సీ. ఇక్ష్వాకుకులమున ♦ కెల్ల నీవాక్యంబు లవమతి నిచ్చుట ♦ నరసి నేను
బల్కెద నొకమాట ♦ [2]భక్తి నిచ్చితినేని హోమంబు చేసితి♦నే మఱియును
దపము నల్పితినేని ♦ దగురీతిఁ బ్రజలను బాలించితినయేని ♦ పల్కునాది
సత్యంబె యగుఁగాక; ♦నిత్యంబుమహితంబె యైనయీయిక్ష్వాకు♦మానితాన్వ

---

1 కిం శక్య మిహ కర్తుం వై కాలో హి దురతిక్రమః, న హ్యహం నిర్జితో రక్షః! త్వయా చాత్మ ప్రశంసినా-అనిమూ. 2 యది దత్తం యది హుతం యది మే సుకృతం తపః, యది గుప్తాః ప్రజా స్సమ్య క్తదా సత్యం వచోఽస్తు తే-అనిమూ.

తే. యమున దశరథభూపతి ♦ కాత్మజన్ముఁ
డగుచు రాముం డనంగఁ బు♦ట్టఁ గలఁ డింక
నతఁడె నీప్రాణములఁ దీయు♦నట్టివాఁడు
నాఁగ జలధరభూరిస్వ♦నంబురీతి. ౩౧ 787

క. సురదుందుభి మ్రోఁగెను నం,బరతలమునునుండి పుష్ప♦వర్షము గురిసెన్
నరపతి శాపం బిడున, త్తరుణంబున; నంతలోన ♦ ధాత్రీపతియున్. ౩౨ 788

క. తనువును వదలి త్రివిష్టప,మున కేగె నరేంద్రుఁ డిట్లు ♦ భూమిఁ బడిన నా
తనిఁ గాంచి విక్రమంబున, దనుజేంద్రుం డచటు వాసి ♦ తా స్వేచ్ఛఁ జనెన్.

పందొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౨౦-వ సర్గము.

నారదుఁడు రావణుని యమునితోఁ బోరుటకుఁ బురికొల్పుట.

చ. తిరుగుచు భూమిపాలకత♦తిన్ బెగ డొందఁగఁ జేయుచున్ నరో
త్కరములఁ జంపుచున్ మునివ♦తంసుని *నారదు మేఘసన్నిధిన్
బరఁగెడువానిఁ గాంచె సుర♦వైరివిభుం డొకనాఁడు; భక్తి నా
దరమున నంత నిట్లనియె ♦ దానవనాథుఁడు, రావణుండఁ జూ!. ౧ 790

క. మునివర్యా! మ్రొక్కెద మీ,కును గుశలమె, దర్శనంబు ♦ కోరిక నీయం
జనుదెంచు టదృష్టమె నా, కనఘా! యాగమన హేతు ♦ వరయఁ దలఁచితిన్. ౨

చ. గురుతర తేజుఁడౌచు ముని♦కుంజరుఁడై తగు నారదుండు వి
స్ఫురదమితప్రభుండు దను♦జుం గని మేఘముచెంతనుండి యి
క్కరణి వచించెఁ; బుష్పకము ♦ గ్రాల మహావిభవంబుతోడ సుం
దరగతిఁ బోవనున్న సుర♦దస్యువిభూ! క్షణ మాగుమా యిటన్. ౩ 792

క. దనుజేశ్వరుఁడవు విశ్రవ,సునిసుతుఁడవు వంశమునను ♦ జొప్పడు మర్యా
దను బొందిన ఘనుఁడవు గా,వునఁ బ్రీతుఁడ నైతి మెచ్చుఁ♦ బోలును నిన్నున్.

క. దనుజుల గెల్వఁగ విష్ణువు, మును పొనరిచినట్టి కృత్య♦ములకు సమముగా
దనుజేంద్రా! గంధర్వా,దినిఖిలశత్రువుల నీవు ♦ తెం పొప్పంగన్. ౪ 794

తే. ఇఫుడు బాధించుచుండుట♦ కేన పార,తృప్తి నొందితి; నే నీకు ♦ నించుకంత
చెప్పఁబూనితి వినఁగ నీ♦చిత్తమందు, వాంఛగల దేని వినవయ్య ♦ వైరిహరణ!.

చ. విని తరువాతఁ జేయఁదగు ♦ విక్రమకృత్యము నాకుఁ దెల్పు చ
క్కనిదగు శ్రద్ధ వూని వినఁ♦గాఁ దగు ముందఱ; దేవతాళికే
నని మొనఁ జంపఁగాఁ దగ క♦హార్యబలంబున నొప్పువాఁడ వీ
వనఁగ నిదేటికో నరుల ♦ నందఱఁ జంపెద వాహవార్థివై. ౬ 796

---

* ఆససాద ఘనేతస్మిన్-అనిమూ.

తే. ఎపుడు మృత్యువశంగత ♦ మీమనుష్య
వితతి యయ్యెనో యప్పుడె ♦ హతమె సుమ్ము
దాని మరల వధించుట ♦ దగదు గాదె;
దనుజసురవరయక్షగం♦ధర్వులకును. ౮ 797

క. సురలకు శాత్రులకు నె,క్కరణిని జంపంగఁ దరము ♦ గాక వెలయు నీ
వరయక మనుజుల నొంచుట, పరికింప ననర్హ మనుచు ♦ భావింతు నెదన్. ౮½

సీ. శ్రేయస్సులోనఁగూడఁ♦జేయుకార్యంబుల నొనరింపఁగా బుద్ధిఁ ♦ గనక గొప్ప
వ్యసనంబులం గూడి ♦ వ్యాధిశతంబులచేతను జరచేతఁ ♦ జెడ్పడుచును
గలవిలపాటొంది ♦ యిలఁ గల్గు మనుజుల నెవ్వఁడు హింసించు ♦ నెఱుకలేక;
నిరతం బనిష్టముల్ ♦ పోరిపోరి రాఁ గుందుమనుజుల నోడించి ♦ యనిని గీర్తిఁ

తే. బొందఁగోరును నన్మతి ♦ నొందువాఁడు;[1]క్షుత్పిపాసాజరాదుల ♦ సోలియున్న
దగుటచేక్షీయమాణంబె♦యగునిరతము,దుఃఖశోకసమ్మూఢమై♦తోఁచుఁ గాన.

క. మనుజౌఘము బాధింపం, జన దిఁక నాజోలిమానఁ ♦ జను; గురుబాహూ!
దనుజేంద్రా! మనుజుల నిఁకఁ,గనవయ్యా! కరుణ;మఱియుఁ♦గడుదుఃఖములన్.

చ. అనయముఁ బొందుచున్ సుఖము ♦ లందెదుకాల మెఱుంగలేకయే
కనుఁగొనఁ జోద్యమౌ గతిని ♦ గార్యములెం బొనరించుచున్ ధరం
గనఁబడువారి కేది గతి ♦ గన్పడకుండును; మర్త్యలోకమున్
గను మొకచోట వాద్యముల ♦ కమ్రరవంబును నృత్యరీతులున్. ౧౨½ 801

క. వినఁబడు ఘనతరమోదం,బున మర్త్యులు పొంగుచుంట ♦ బోలఁ గనఁబడున్
దనుజేంద్రా! యింకొక తా,వునఁ గన్నులనుండి నీటి♦బొట్టులు వరుసన్. ౧౩

తే. ధారలుగ నొచుఁ గాఱఁగా ♦ దారుణమగు
వ్యసనమునఁ గుందియున్నవా ♦ రగపడుదురు;
జనకమాతృసుతస్నేహ♦మునను దార
బంధువులపయిఁ గల మైత్రిఁ ♦ బడలువడుచు. ౧౩½ 803

తే. మోహితంబయిధ్వస్తమై♦ముక్కలమగు,క్లేశజాలంబునంజిక్కి♦క్రిందుపడెడు.
మర్త్యలోకం బటంచునీ♦మదినెఱుఁగవు;,చాలుఁజాలునునీదువి♦జయములింక

క. విను మోహనిరాకృత మీ,జను లుండెడు లోక మిద్ది ♦ చంచచ్చౌర్యం
బున నొంపఁబడఁగ నయ్యో,చనునే గెల్చితివి దీని ♦ సౌమ్యా! దనుజా!. ౧౪

క. అనుమాన మింతయును లేఁ, దనూనబలసార! మనుజు ♦ లందఱు [2]యమసా
దనమునకుఁ దప్పకుండఁగఁ, జనువారె; పులస్త్యవంశ♦సరిదధిపశశీ!. ౧౬ 806

తే. పరపురంజయ! యప్పితృ♦పతిని లోక,భీకరుని యమనాముని ♦ బృథుపరాక్ర
మమునఁజెందుము,ధర్మ్యఁడు♦ సమరమందు,నోడిపోయిన జగమెల్ల ♦ నోడి నట్లె.

1 క్షుత్పిపాసాజరాదిభిః-అనిమూ. 2 గంతవ్యం యమసాదనమ్-అనిమూ.

క. కనఁబడ దించుక సంశయ, మని పల్కిన రాక్షసేంద్రుఁ ♦ డనుపమ తేజం
బున వెల్గుచున్ననారదుఁ, గని వందన మాచరించి ♦ కడు మోదమునన్. ౧౬

*క. పలికెను బక్కున నవ్వుచుఁ, గలహప్రియ! దేవమౌని♦గణనాథ! సురా
వళికిని గంధర్వుల కిమ్మల మేలును గోరు దీవు ♦ ముద మొందితిఁ జూ!. ౧౭

క. చనను న్నవాఁడ విజయం,బును గోరి రసాతలంబుఁ ♦ బొందుచు నద్దా
నిని గెల్చిన భువనత్రయ,మును గెల్చినయట్లె యగును ♦ బో భుజశక్తిన్.

క. సురలను ఫణులను నే సం,గరమునయం దొప్పమీఱఁ♦గా గెల్చి మముఁ
గరుణింపు మనుచు వేఁడెదు,కరణిగ నొనరించి యవలఁ ♦ గంధివరంబున్.

క. అమృతముకొఱకు మథించెద, నమధికయత్నంబుమీఱ ♦ సాధుమునీంద్రా!
కమనీయగానలోలా!, తమయానతి యే మటన్న ♦ దశకంఠునితోన్. ౨౦

క. మునివరుఁడై భగవంతుం, డనఁబడు నారదుఁడు పల్కె ♦ నసురేంద్ర! జయం
బును గోరి రసాతలమున,కును బోయెద ననుచుఁ బల్కి ♦ కోర్కె చెలంగన్. ౨౧

క. అరిగెదవు వేఱుత్రోవను, బరికింపఁగ హేతు వేమొ ♦ పల్కను; విను క
ర్బురనాథ! శత్రుకర్శన!, దురూహముగ నొప్పుఁ జుమ్ము ♦ త్రోవ యిది యిటన్.

క. చను ధర్మరాజపత్తన,మున కీమార్గంబు యుద్ధ♦మున దుర్ధర్షుం
డన నొప్పు యముఁడు నా విని, దనుజేంద్రుఁడు పక్కున నగి ♦ దర్పముపొంగన్.

క. శారదఘనవర్ణుని నా,నారదుఁ గని యిట్లు పల్కె ♦ నా కార్యము చే
కూరెను యము గెల్చితి నని, మీరెంచుఁడటంచుఁ బల్కె ♦ మించెడు వేడ్కన్.

చ. మునివర! మర్త్యలోకమును ♦ బూనికఁ బ్రోవఁగ నాత్మ నెంచి చ
క్కనికృప చూపినార లటు♦గావున దిక్పతులన్ జయింతు నే
ననుచుఁ బ్రతిజ్ఞ చేసితి న♦హార్యబలోద్ధతి దాన నింక నేఁ
జనియెద ధర్మరాజు ననిఁ ♦ జంపఁగ దిక్కులఁ గీర్తి నింపఁగన్. ౨౫ 817

ఆ. ఎందు సూర్యపుత్రుఁ ♦ డేపున నివసించు, నట్టి దక్షిణాశ ♦ కరుగువాఁడ
నోమహాత్మ! క్రోధ ♦ మూనిన నేఁ జతుర్దిగధిపతుల ననిని ♦ దెంపుమీఱ.

క. మారుకొని విజయు మందెద, శూరత నని శపథ మట్టె ♦ సురలు వినంగాఁ
గోరియె యొనరిచినాఁడను;, నారదమౌనీంద్ర! కావు♦నన్ యమపురికిన్.

క. అరిగెద యము మార్కొనియెద, దురమునవిజయంబుఁ బొంది♦తోఁచెదమీఁదా
పరిసరమునఁ బ్రాణిసము,త్కరమునకుం గ్లేశ మిడెడు ♦ కాలుని కింకన్. ౨౮

తే. మృత్యువును బొందఁ జేసి నే ♦ మించువాఁడ
ననుచు వలగొని మ్రొక్కి ద♦శాననుండు
హర్షమున మంత్రులం గూడి ♦ యరిగె దక్షి
ణాశనుం గూర్చి; యంతట ♦ నంబరమున. ౨౯ 821

* సంప్రహ స్యాభివాద్య చ, మహర్షే దేవగన్ధర్వవిహారసమరప్రియ-అనిమా.

క. గురుతేజుఁడు నారదముని,వరుఁ డొక్కక్షణంబు ధ్యాన♦వైభవమున ని
ల్చి రహిన్ విధూమపావకు,కరణిన్ దీపించి యిట్లు♦గాఁ జింతించెన్. ౨౮

*సీ. ఆయుస్సు క్షీణింప ♦ నఖిలజగంబులు నింద్రాదులగు సుర♦లెల్లఁ గ్లేశ
మొందింపఁబడుదురో ♦ యొగి నేయమునిచేత; నట్టి కాలుండెట్టు♦లపజయంబు
నొందును? ప్రాణుల ♦ కొనర స్వవర్తస్వకృతములకున్ సాక్షి♦యే యగుచును
రెండవహవ్యవా♦హుండన నలరునో, యెవనిచే లోకంబు ♦ లెల్ల లబ్ధ

ఆ. సంజ్ఞములయి కదలఁ ♦ జాలునో, యెవ్వని
భీతి ముజ్జగములు ♦ ఖ్యాతి వదలి
పరుగులిడునొ యట్టి ♦ భానుతనూజుని
యమునిఁ గూర్చి కర్బు♦రాధిపతియు. ౩౧౪ 823

క. చనుచున్నవాఁడు తానుగ, ననిచేయ విధాత, ధాత ♦ యఘము సుకృత మె
ల్లనుదాన యగుచుఁ ద్రిజగము,లనుగెల్చిన యమునిదోర్బ♦లవిలాసుఁగృతిన్.

క. గెలువం బూనె నదెట్టులొ, పలాశనాయకుఁడు; సర్వ♦భంగుల యముఁడే
యిలఁ గార్యసాధకుండగుఁ, దులువ యితం డెట్టి కోర్కి♦తో యత్నంబున్.

క. ఒనరించునొ యము గెల్వఁగ;, మనము మహోహర్షపూర♦మగ్నంబుగ నొ
ప్పను యమలోకమునకు నేఁ, జనియెద, యమదానవేంద్ర♦సంగర మెల్లన్.

క. కనుఁగొనియెద నేయత్నం,బున రావణుఁ డబ్జమిత్ర♦పుత్రుని గెలువం
గను బూనునొ వరగర్వం,బున నీతఁడు పోవఁ బూనెఁ ♦ బో యమపురికిన్.

ఇరువదియవ సర్గము సంపూర్ణము.

---

౨౧ - వ సర్గము.

రావణుఁడు నారకుల విడిపించి యమభటులఁ బాశుపతాస్త్రమునఁ జంపి యార్చుట

చ. అని మది నెంచి నారదమ♦హాముని తీవ్రగతిన్ నభంబునన్
దనుజుఁడు పల్కినట్టి నుడి ♦ తాఁ జని సౌరికిఁ జెప్పఁగోర్కితోఁ
జనియె యమాలయంబునకుఁ; ♦ జక్కనిధర్మముఁ బూని సాక్షిగా
ననలుని ముందు నిల్పుకొని ♦ యాదృతిఁ బ్రాణు లదెట్టికృత్యముల్. ౧౪ 828

క. ఒనరించినారొ వారల, కనువగు ఫల మనుభవించు ♦ నట్లుగఁ గూర్పం
గను చూచువాని శమనునిఁ, గనియెన్; నారదుని మౌని♦కాంతుని ఘనునిన్.

క. కనుఁగొని యముఁ డర్ఘ్యాసన,ము నిచ్చి యర్ఘ్యంబు ధర్మ♦ముగ నిడి యిారీ
తిని బల్కె; దేవగంధ,ర్వనికర సంసేవితాంఘ్రి♦రాజీవయుగా. ౩ 830

---

* యేన లోకా స్త్రయ స్సేంద్రాః క్లిశ్యంతే సచరాచరాః, క్షీణే చాయుషి ధర్మేణ స కాలో జేష్యతే కథమ్-అనిమూ.

సీ. మునినాయకా! క్షేమ♦ము గద, లోకంబున ధర్మము చెడదుగ♦ద, మహనీయ!
మీరు వచ్చుటకు నే♦మి గలదో హేతువు, నా విని మహితుఁడౌ ♦ దేవమౌని
పలికె నిట్లని ధర్మ♦పాలకా! వివరింతు వినవయ్య కారణం♦బును మఱియును
దానికిని బ్రతివి♦ధాన మెయ్యదియొ చేయంగఁ దలంపుమా ♦ యర్కతనయ!
తే. వీఁడె పేర దశగ్రీవుఁ ♦ డోడిపోవ, నిన్ను సమరంబునం జేసి ♦ నీవు దుర్జ
యుఁడ వటంచుఁ దలంపక ♦ యుగ్రశక్తిఁ, దనకు వశ్యునిగాఁ జేసి♦కొనఁ దలంచి.
క. చనుదెంచెడు నీవిక్రమ,మును దెలియం; డిదియె బీజ♦ముగ నేను జవం
బున వచ్చినాఁడ రాజా!, విను నిన్నుం గాలదండ♦వితతాయుధునిన్. ౬౪ 832
క. దనుజుఁడు కాఁ డెవ్వండైన నేమిచేయంగలండు; ♦ నానాధర్మ
ప్రనియతమనసా! శమనా!, యని యిటు మాట్లాడుచున్న ♦ యవసరమందున్.
క. దూరంబునఁ బుష్పకమవు, డారయ నుదయించు సూర్యు♦నట్లొప్పి కడున్
భారాజితమై కన్పడె, నారావణుఁ డెక్కి యుజ్జ్వ♦లాంగం బగుచున్. ౮ 834
తే. ఆప్రదేశము పుష్పకా♦యతరుచులను
వితిమిరముగాఁ జెలంగె న♦వ్వేళ నదియు
నంతికము చేర వచ్చె; నా♦యసురవర్యుఁ
డచ్చ టచ్చటఁ గనియె భూ♦తాళి నెల్ల. ౯ 835
చ. ఒనరిచియున్న పుణ్యముల ♦ కున్నతపాపమహాంబురాశికిన్
గనఁదగునట్టి తుల్యఫల♦కాండముఁ బొందుచునున్నవారి; నిం
కను దనుజేంద్రుఁ డొక్కయెడఁ ♦ గాంచెను ధర్మునిపై స్వపంక్తులన్
దనుజులతోడ; నంత నొక♦తట్టున భీకరరూపయుక్తులై. ౧౦౪ 836
తే. ఉగ్రులై గాఢరవముల ♦ నొప్పఁ జేయు
యమునిదూతలు ప్రాణుల ♦ నటవధించు
చున్ మహార్తులఁ బొందించు♦చున్ జెలంగఁ
దాళఁజాలక ప్రాణివి♦తాన మార్తి. ౧౧ 837
సీ. ఆక్రోశ మొనరించి ♦ యయ్యయో యనుచుండఁ
గొందఱు వినరాని ♦ క్రూరశబ్ద
ముల నేడ్చుచుండఁ; బు♦ర్వులు దేహములఁ జొచ్చి
ఱంగము ల్విదళింప ♦ నార్చుచుండ
దారుణాకృతు లొప్పు ♦ సారమేయంబులు
కఱవంగ బాధకు ♦ గాఢరవము
లొక్కకొందఱు చేయు♦చుండంగ, నొకకొంద
ఱందందు శ్రుతులకు ♦ నహితములయి
తే. భయమునుం గల్గఁ జేసెడు ♦ పలుకు లొప్పఁ
జేయుచుండంగఁ గనుఁగొనెఁ; ♦ జెప్పరాని

రీతిగా శోణితోదకం♦బై తనర్చు
వైతరణి యను క్రూరశై♦వలినియందు. ౧౩౫ 838

క. దూతలు సంతోషంబునఁ, బ్రేతమ్ములం ద్రోలి మరల ♦ వెలికిఁ దివియుచున్
జేతస్సులు దుఃఖింపఁగ, నాతతిఁ జేయుటయుఁ జూచె ♦ నద్దశముఖుఁడున్. ౧౩౬

సీ. పెనములలోనఁ గా♦ల్చిన వేఁడియిసుకపైఁ బొరలింపఁగొందఱు♦బోరుమనఁగ,
నసిపత్రవనమున♦యందుఁ జొప్పింపంగ నంగముల్ తెగఁగొంద♦ఱకటయనఁగ
రౌరవం బనెడు నా♦రకమందుఁ బడఁద్రోయఁ దాళఁజాలకకొంద♦ఱోలియేడ్వ
ఘోరశైవలినిలో ♦ బోరన ముంపంగఁ గొంద ఱాబాధకుఁ ♦ గుంది వగవఁ

తే. దీవ్రమౌ క్షురధారలఁ ♦ ద్రెంపఁబడిన
యవయవంబులు బాధల ♦ నార్తి నొంప
నేడ్వఁ గొందఱు, మఱికొంద ♦ ఱెంతొ దప్పి
జలము వేఁడఁగ దొరకమి ♦ సందడింప. ౧౩౭ 840

క. ఆఁకలి కన్నము దొరకమి, నేకతమునఁ గళవళించి ♦ యేమి యనుటకున్
గాక శవాకృతిఁ గృశులై, యాఁకలికిన్ దీనులైన ♦ యట్టిమనుజులన్. ౧౩౮

తే. వర్ణముల్ చెడి కేశముల్ ♦ వదలఁ బాఱి,యున్నవారల,*మలముల♦ను గ్రసంక
ములను దాల్చిన యట్టివా♦రల వివస్త్రు, లైనవారలఁ బరుగెత్తు♦నట్టివారి. ౧౩౯

క. కనియెను రావణుఁ డాపథ,మున వేలకు వేలుగాఁగఁ ♦ బొగిలెడువారిన్
గనుచుం బోవుచు నొకచో, మనుజులఁ బుణ్యాత్మకులను ♦ మహితవిభవులన్.

సీ. చారువిమానముల్ ♦ సంతసంబున నెక్కి వాద్యనిస్వనములు ♦ భవ్యగీత
ములును జెలంగఁగా♦మోదంబునం బొంగుపుణ్యాత్ములనుగాంచె♦భూమి నొకట;
గోదానములు చేసి ♦ గోవులపాల్ ద్రావియలరువారలఁ జూచె ♦ నందు నొకట,
నన్నదాతలుగాఁగ ♦ నవనిమించిన వారలన్నముల్ దినుచుంట♦నచటఁ గనియె

తే. గృహములన్ దానములు చేసి ♦ గృహములందుఁ
జక్కనిసుఖంబు లొందుచు ♦ సంతసమున
నలరువారలఁ గనియె, నం♦దందు రావ
ణాసురేశ్వరుఁడు యమపురి♦యందు నెలమి. ౧౪౦ 844

క. కనకము ముక్తామణులను, దనివారఁగ దానమిడిన ♦ ధన్యులు వానిన్
ఘనభూషలుగాఁ దాల్చుచు, మనములఁ బొంగఁగఁ జూచె♦మఱియొకచోటన్.

క. గురుబాహుఁడైన కర్బురవరుఁ డొక్కెడ ధార్మికప్ర♦వరులను దేజ
స్స్ఫురణమున నొప్పుచుండఁగఁ, బరమముదం బొప్ప నొక్క ♦ పట్టునఁ గనియెన్.

ఆ. స్వీయదుష్కృతముల♦చేత వధింపఁగా,బడుచు ముందు కంటఁ♦బడినవారిఁ
బ్రబలుఁడైన దనుజ♦వర్యుండు విడిపించె, విక్రమమున నిట్టి♦విధి తగదని. ౨౧౫

* మలపంకధరాన్ శ్రాంతాన్-అసమూ.

క. దనుజేంద్రుఁ డిట్లు వారల, ననూనదయమీఱ ముక్తి ♦ నందఁగఁ జేయన్
గనిరి మహార్తసుఖంబును, మనమున నెంచని దిదంచు♦మంచిదెయనుచున్.

క. బలవద్దనుజేంద్రునిచే, ఖలులగు నాపాపు లిట్లు♦గా మోక్షంబున్
జెలువారఁ గాంచఁగా వా,రలఁ గాంచుచునున్న ధర్మ♦రాజానుచరుల్. ౨౩౪

చ. అతిశయకోప మూని దను♦జాధిపు మార్కొనఁ బర్వ లెత్తి; రు
ద్ధతి నిటు లేగి దిక్కుల ను♦దారముగా ధ్వని బర్వనట్లు లా
ర్చి తగనిరీతి నిచ్చటను ♦ జేసితివే పనియంచుఁ బల్కుచున్
జతనముమీఱ మార్కొనిరి ♦ శౌర్యము పొంగఁగ సాహసంబునన్. ౨౪౪

చ. పరుగునఁ బోయి పుష్పకముఁ ♦ బ్రాసములం బరిఘాళి భూరిము
ద్గరముల శూలతోమరవి♦తానములన్ వరశక్తులన్ మహా
త్తరగతి ముంచి రొక్కుమెయిఁ ♦ దారు శతంబులు వేలుగాఁగ నం
గర మొనరింపఁ జుట్టుకొని ♦ గాఢబలంబులు చూపువేడుకన్. ౨౫౪ 851

తే. యమునిభటు లంత లెక్కింప ♦ ననువుగాని
భంగిఁ బటువీర్యముల సంగ♦రాంగణమున
వెనుకకుం బోవకుండెడు ♦ విక్రమమున
మారుకొని రావణుం గెల్వ♦నీరసమున. ౨౬౪ 852

చ. తరువుల వైచి శైలముల ♦ దారుణభంగిని నింపి ప్రాస ము
ద్గరముఖభీకరాయుధవి♦తానములం బడఁ గ్రుమ్మి; రంత భీ
కరబలులైన యాభటులు ♦ గాఢరయంబునఁ బుష్పకంబు న
త్తరుణమునందు భగ్నముగఁ ♦ దా నొనరించిరి పౌరుషంబునన్. ౨౭ 853

క. కనకమయంబగు శృంగం,బున మేఘము లావరించు♦పోలికగా ధ
ర్మునివీరభటులు పుష్పక,మునకున్ నలుదెసల నిల్చి ♦ భూరిక్రుధచేన్. ౨౮౪

సీ. పుష్పకాసనములఁ ♦ బొలుచు తత్ప్రాసాదముల వేదికాంగణ♦మ్ములను దోర
ణావళిఁ బాడుగా ♦ నపుడు చేసిరి మధువ్రతములు పుష్పసం♦తతిని క్రోధ
మొప్పినఁ బాడుగ ♦ నొనరించునట్లుగ; నాదిత్యవాసార్హ♦మైన యవ్వి
మాన మానుభటవి♦తాన మారణమున భంజింపఁగాఁ *బటు ♦ బ్రహ్మతేజ

తే. మునఁ దనర్చుట నక్షయ ♦ మనఁగ నలరె;
నంతరావణుమంత్రు లి♦చ్ఛానుసార
ముగను బలమున్నదాఁకను ♦ దెగి రణంబు
చేయుచుండిరి రావణుం ♦ డేయుచుండె. ౩౦౪ 855

క. దనుజేంద్రుమంత్రు లాయో,ధనమున రక్తాబ్ధిమగ్న♦తనువులతో శ
త్రునికరహతులగు చుండియుఁ, దనివొందక పోరి రట్టి♦తరుణమునందున్.

---

* భజ్యమానం తథా వాసీ దక్షయ్యం బ్రహ్మతేజసా-అనిమా.

తే. ఇరుదెగలవారు సంగర ♦ మేపుమీఱి
చేయుచుండంగఁ జూడంగఁ ♦ జిత్రమగుచుఁ
దోఁచె, యమదానవేంద్రమం♦త్రులు చెలంగి
పోరుచుండిరి; యమభటు ♦ లీరసముల. 33 857

చ. [1]దనుజగణేంద్రమంత్రిసము♦దాయముతోఁ ననిసేయ మాని క్రో
ధనిరతి రావణాసురుని ♦ దార్కొని శూలము లెత్తి వైచి వృ
ష్టిని నిగుడంగఁ జేయుచును ♦ జేరిన మేఘము లట్లు చుట్టునుం
గనికర మింత లేక పటు♦కాండము లేయుచుఁ బోరి రంతటన్. 3౪౫ 858

ఉ. వీరభటప్రహారముల ♦ వింతగ రక్తనదీప్రవాహముల్
భూరిభయంకరంబుగను ♦ బొంగుచు దేహము ముంప నంగముల్
సారములేనిచందమున ♦ జర్ఝరితంబులుగాఁగఁ బుష్పసం
భారముతో నశోకతరు♦పర్వము తోఁచెడురీతి నొప్పుచున్. 3౬ 859

చ. దనుజవరుండు క్రోధమున ♦ దారుణశూలగదాసిసంఘమున్
ఘనతరశక్తితో మరని♦కాయముఁ బ్రాసశరాళిఁ బ్రాణముల్
గొనుముసలంబులన్ శిలల ♦ గొప్పమహీజములన్ భటాళిపైఁ
దనభుజశక్తి యస్త్రసము♦దాయబలంబును మీఱ వైచుచున్. 3౭ 860

క. అనిఁ జేసెను దరుశిలలును, గనదస్త్రము లొక్కపెట్టఁ ♦ గాలునిసైన్యం
బున వృష్టిపోల్కిఁ బడియెన్, గనుఁగొనఁగా దారుణమయి♦కడువేగమునన్.

క. సురవైరి ప్రయోగించిన, శరసంతతిఁ జెండి యస్త్ర♦సంతానంబున్
బరిమార్చి ఘోరరాక్షసవరు రావణు వేనవేల ♦ బాణంబులచేన్. 3౮ 862

తే. వరుస నొంచిరి కాలుని♦భటులు చెలఁగి;
యాతనిం జుట్టుముట్టి మే♦ఘాళి పర్వ
తమువలెన్ భిండివాలసం♦తతిని శూల
ముల నిరుచ్ఛ్వాసునిగఁ జేసి ♦ రలుకఁ బూని;. 3౯ 863

క. దనుజేశ్వరుండు కవచం,బును శోణితపంకదిగ్ధ♦మూర్తి యగుటఁ జ
య్యనఁ దీసి వైచి [2]పుష్పక,మున నుండక నిల్చెఁ గ్రుద్ధను♦భూస్థలిమీఁదన్.

చ. ధనువులఁ గేలఁ బట్టుకొని ♦ దారుణబాణము లెత్తి కూర్చి మే
దినిపయి నిల్చి విస్మృతిని ♦ దెప్పునఁ బాసి యిదేమి వీర లీ
యని నను నొంచువారె యను ♦ నర్థము దోఁప ముహూర్తమాత్రమున్
దనమది నెంచి క్రుద్ధుఁడయి ♦ దారుణరీతి యముందునాఁ దగన్. ౪౦౫ 865

చ. సురరిపునాయకుం డపుడు ♦ శూలియె దైవముగాఁ జెలంగ ని
ర్భరతరశక్తిచే నెనఁగు ♦ పాశుపతాస్త్రమె యిష్ట దైవ నా

---

1 అమాత్యాం స్తాంస్తు సంత్యజ్య-అనిమా. 2 స పుష్పకం పరిత్యజ్య పృథివ్యా మవతిష్ఠత, తత స్స కార్ముకీ బాణీ పృథివ్యాం రాక్షసాధిపః-అనిమా.

నరిజనకాలమృత్యు వది ♦ యం జొగిం గార్ముకమందుం గూర్చి కా
వరమున జ్యానినాదమును ♦ బర్వంగం జేయుచుం బండ్లు గీటుచున్. ౪౨ 866

చ. నిలుపుండు నిల్వుం డంచుం గడు ♦ నిర్భరనాదము గల్గం బల్కి యు
ప్పలలభుగీశ్వరుండు గురు♦బాహువు లెత్తి విదిర్చి జ్యాలతన్
బెలుచ ధ్వనింపం జేసి తన♦విక్రమ మేర్పడ నెత్తి దీటి యు
బ్బలువిలుకాండు కార్ముకర♦వంబున దిక్కులు పిక్కటిల్లంగన్. ౪౩ 867

సీ. ఆదివ్యశరము న♦త్యంతకాంతకుం డుగ్రుండై త్రిపురంబుల ♦ నడంగం జేయ
వైచినగతి నెత్తి ♦ వైచె నారలుపయిం; బొగ లేని హుతవహు♦మూర్తిం బోలి
యున్న యారావణు♦నుగ్రరూపముం జె యాశర మర్దై తాలిచి ♦ చంచదుగ్ర
రశ్ములం జెలంగి ఘు♦ర్ఘమునం గాననమును దహియించునగ్నిచం♦దమున మెఱసి

తే. జ్వాలలం గ్రుమ్మరించుచు ♦ సత్వరముగ
*దానవానుగతంబయి ♦ తత్థ్సలమునం
గలుగు పొదలను దరువుల♦గముల నీఱు
చేయుచుం బరుగెత్తె నో♦హో యనంగ. ౪౫ 868

చ. అనుపమతచ్ఛరార్చులకు ♦ నాయమునైన్యము లెల్ల భస్మమై
యనిం బడె, దావదగ్ధవిత♦తావనిజాకృతి; నంత మంత్రులున్
దనుజులు తన్నుం గొల్వ భయ♦దంబగు విక్రమ మొప్ప గొప్పదా
నినదము వెల్వరించె ధర♦ణిన్ నడంకించెడునట్టు లుగ్రుండై. ౪౬ 869

ఇరువదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౨౨ - వ సర్గము.

యమునితో రావణుండు సంగరము చేయుట.

ఉ. ఆనినదంబు కర్ణముల♦యందుం బడన్ రవినూనుండౌ యముం
డౌ నిది మోదనాదము జ♦యంబును గాంచెను దానవుండు నా
సేన నశించె నంచెఱింగిం ♦ జిత్తమునం; దిటు లెంచి క్రోధమున్
బూని సురక్తనేత్రుండయి ♦ పోల్చి రణం బొనరించు వేడుకన్. ౧౫ 870

చ. అరదము తెమ్ము వేగముగ ♦ నాయితముం దగం జేసి సూత ! నం
గరమున కన్న, సూతుండు ని♦కామజవంబున ఘంటికారవం
బరుదుగ నొప్పనున్న రథ ♦ మద్భుతరీతిని బొల్చుదాని భీ
కరగతి నొప్పుదానిం గడం♦కన్ గొనితెచ్చి వచించె తేనితోన్. ౨౫ 871

మ. గురు తేజంబునం బొల్చునాయముండు సం♦కోచంబు లే కంత న
య్యరదం బెక్కెను; బాశముద్గరములన్ ♦ హస్తంబులం దాల్చి భీ

* క్రవ్యాదానుగతం రణే- అనిమూ.

కరరూపంబున మృత్యువనట్టి నిలిచెన్ ♦ గాఢ ప్రమోదంబునన్
సరసీజాప్తునిపుత్త్రుమ్రోలఁ; నదియే ♦ సర్వప్రపంచంబులన్. ౩౪ 872

క. విలయం బందఁగఁ జేయును, గలఁగక యవ్యయమునౌచుఁ ♦ గ్రాలుం జుమ్మీ
యలమృత్యు; వంతఁ బార్శ్వస్థలి రూపముఁ దాల్చి కాల ♦ దండము నిలిచెన్.

తే. అదియె యమునకు సాధనం ♦ బై నవ్వతేజ
మున ధనంజయురీతిగఁ ♦ దనరి దివ్య
మగుచు నొప్పను స్యందన ♦ మందు నదియు
నిరుపమానంబుగాఁ దగి ♦ నిలిచె నంత. ౭ 874

సీ. యమునిపార్శ్వంబున ♦ నలరారెఁ గాలపాశంబులు భయదరూ ♦ పంబు లగుచు
జాతవేదునినం ♦ స్పర్శము వలె నొప్పి తనుధారియైన ము ♦ ద్గరము నిలిచె;
నంతట లోకత్ర ♦ యం బాకులంబయ్యె, నమరులు వడఁకిరి ♦ యమునిఁ దీవ్ర
కోపమొందినవాని ♦ నాపగిదిం బోవ నున్నవానిం గాంచి ♦ యన్నిలోక

తే. ములు తపించెను; సూతుఁ డి ♦ మ్ములరథంబు
పయిని గూర్చుండి రుధిరప్ర ♦ భల వెలుంగు
నశ్వములఁ దోలె నార్చుచు ♦ నమరవర్యుఁ
డున్నచోటికి నతిజవ ♦ మొప్పునట్లు. ౮ 875

క. హరిహయసంకాశములౌ, తురగము లవి మనసుకంటెఁ ♦ దొరపుజవమున్
బరఁగంగ యమునిఁ జేర్చె న,మర మపుడగుచుండునట్టి ♦ త్యాస్థలమునకున్. ౯

*చ. అరదము మృత్యుసంయుత మ ♦ హార్యము లోకభయప్రదంబునై
పరఁగి వికారరూపమున ♦ భాసిలుటం గని దానవేంద్రుపా
ర్శ్వరతిఁ జెలంగుమంత్రులు నా ♦ నన్ భయమందుచుఁ బాఱి రట్టి భీ
కరబలులయ్యుఁ గ్రోధమును ♦ గాంచియుఁ జేయఁగలేక యార్తులై. ౧౦

ఆ. అల్పసత్వు లగుట ♦ నతిభయ మాత్మల
డిందుపడఁగఁ జేయు ♦ టం దదీయ
దర్శనమున స్మృతియుఁ ♦ దప్పుటఁ బాఱి రా
యోధనంబు చేయ ♦ నోప మనుచు. ౧౧ 878

క. తనమంత్రు లఖిలదిశలకుఁ, జనుచుండుటఁ జూచి యాద ♦ శగ్రీవుఁడు లో
కనికరభయదంబగు నా,వనజాప్తకుమారురూప ♦ వైఖరిఁ గనుచున్. ౧౧౪

క. అరదము లోకభయప్రద, మురుతరమగు టరసి క్షోభ ♦ మొందక నిలిచెన్
సురవైరి మదిని భయ మే,వగునన్ జోరరామిఁ బోయె ♦ వచ్చినక్రోధన్.

శా. అంతన్ దండధరుండు తీవ్రగతి న ♦ య్యాదిత్యవిద్వేషి న
త్యంతక్రోధము మీఱఁ జూచి యిఁక నీ ♦ ధాత్రిన్ మనన్ వచ్చు దు

---

* దృష్ట్వా తు తే తం వికృతం రథం మృత్యుసమన్వితమ్-అని మూ.

ర్గాంతుం డీయముఁ డంచు నెంచకయె సం♦గ్రామంబు చేయంగ ని
శ్చింతన్ వచ్చితివే యటంచు మదిలోఁ ♦ జింతించి యుత్సాహియై. ౧౩

ఆ. శక్తితోమరముల ♦ సరగున వైచెను, దనుజవర్యుమర్మ♦తతులు వాని
తాఁకునం జలించెఁ; ♦ దద్ధతికిన్ మర్మ,ములు గలంగి నల్ల ♦ మునుఁగ నతఁడు.

క. ఘోరంబౌ తద్బాధకు, నోరుచుకొని నిలిచె వజ్ర ♦ మొగి బాధింపన్
భూరిమహీధర ముండెడు, తీరున] నిటు రావణుండు ♦ స్థితిఁ గని యంతన్.

చ. శరములపిండు నాయముని♦స్యందనవర్యము పైని వృష్టి ని
ర్భరగతిమీఱఁగా జలధ♦రంబులు భూస్థలి నించుమాడ్కిఁగాఁ
గురిసె; [శరంబు లయ్యవియు ♦ ఘోరతరంబగు వజ్రహాట్లు భీ
కరములుగాఁ జెలంగి యటఁ ♦ గాలునిఁ గప్పడకుండ నిండినన్. ౧౬ 884

చ. ధరణిధరంబు మేఘములు ♦ దారుణరీతిని బెక్కువర్ణముల్
పరఁగఁగఁ గప్పుచందమున ♦ భాసిలె నయ్యముఁ డాశరాళిలోఁ;
ద్వరపడి ధర్ముఁ డాశరవి♦తానము నప్పుడు లీలవోలె భీ
కరశరసంహతిన్ మరలఁ♦గా నొనరించి మహోగ్రమూర్తియై. ౧౭ 885

ఉ. ఘోరశరంబులన్ రిపుల♦కూటము నొంచు నతండు నొంచె నా
వైరిని;] నంతఁ బోక రిపు♦వక్షమునన్ గురుశక్తి సాయకా
సారము నించె దానికిని ♦ జయ్యన మూర్ఛనొనరింపఁ బూనియున్
భూరితదీయబాణహతిఁ ♦ బొందుటఁ జేడ్పడియుండె సుంత తాన్. ౧౮

క. అరిజనకాలుఁడు కాలుఁడు, శరముల నొప్పించె నిట్లు ♦ జరగెను బెనుసం
గర మేడురాత్రు; లాసుర,వరుఁ డోడక మూర్ఛఁ గనక ♦ బవరము సలిపెన్.

సీ. యమరాక్షసుల కంత ♦ నయ్యెను దుములయుద్ధము,వారలిర్వురు♦ద్ధతులునౌట
విజయకాంక్షులు నౌట ♦ విపులాహవమునందు వెనుకంజ వేయని ♦ వీరు లౌట
నొక్కరీతిగఁ బోరి; ♦ రుగ్రంబుగాఁ బోరువారలవిక్రమం ♦ బారయంగ
దేవగంధర్వులు ♦ పావనమతులైన మునులును సిద్ధులు ♦ వనజసూతి

తే. ముందు నిడుకొని వచ్చి తా ♦ రందు నిల్చి
చూచుచుండిరి; యమరాక్ష♦సులు కడంగి
సంగరము నిట్లు చేయంగ ♦ జగముల కది
ప్రళయముగఁ దోఁచుచుండె; నా♦రావణుండు. ౨౨ 888

క. సురనాథాశనినిభమౌ, వరచాపము మ్రోయఁ జేసి ♦ బాణమ్ముల నం
బరము నిరంతరమగున, ట్లురవడి నాయమునిమీఁద ♦ నుద్ధతిఁ బఱపెన్. ౨౩

సీ. శరచతుష్కంబుచే ♦ శమనునిమృత్యువు, దారుణబాణస♦ తకముచేత
నతని, సారథి బాణ♦శతసహస్రంబున యమునిమర్మంబుల ♦ నడలఁ జేసె;
దానికిఁ గోపించు ♦ తపనసూనునివదనమునుండి క్రోధధ♦నంజయుండు
వెలువడె నిశ్శ్వాస♦ములతోడ జ్వాలాళి మెఱయంగ జవమున ♦ మెఱపురీతి;

తే నట్టి చిత్రంబు చూచి రా♦యమరదనుజ
రాక్షసులు క్రోధవహ్నిచే ♦ నీక్షణంబ
వైరిబలముల దహియింపఁ ♦ గోరె నీతఁ
డనుచుఁ దలపోయుచుండ న♦య్యవసరమున. ౨౬½ 890
తే. కాలమృత్యువు లిద్దరు ♦ గాఢకోప,యుక్తులై సత్వరోద్యమ ♦ మొప్పఁ జేయ
సిద్ధముగనుండి;రంతటఁ♦జెలఁగిమృత్యు,వట్టికోపంబుదీపింప ♦ యమునిఁ జూచి.
చ. ననుఁ ద్వరఁ బూని పంపు మరి♦నాయకు నీఁదికి సంగరంబునన్
దునిమెద నీమహారిపుని ♦ దోడనె; నేఁ జనఁ గాచువారు లే
రనుట యెఱుంగు దీవు నిది ♦ యైను స్వభావము నాకు వైరులం
దునుముట పూర్వ మెందఱినొ ♦ దున్మితిఁ గాదె పరేతనాయకా!. ౨౮½
సీ. సిరిచేత నెంతయు ♦ గరువంబుఁ గన్నట్టి యాహిరణ్యకశిపు ♦ వానముచియు
శంబరాసురుఁడును ♦ సంహ్రాదియును, ధూమకేతు*విసంధులు♦ ఖ్యాతబలియు
దంభనాముండగు♦దైత్యుండు దనుజేంద్రుఁడగు వృత్రుఁడును బాణుఁ♦డనెడుదను
డల్లి కార్తస్వరుం ♦ డనువాఁడు నరకాఖ్యుఁడా మధుకైటభు ♦ లఖిలశాస్త్ర[జుఁ
తే. వేత్తలైన రాజర్షులు ♦ వితతపన్న,గములు గంధర్వ లాయుర♦గములు, దైత్య
యక్షులున్ మానిరాజన్య♦ లచ్చరలును,నాబలంబున జీవితాం♦తంబు గనుట.
క. కనుఁగొనుచుందువు శమనా!,వినుము యుగాంతంబునందుఁ♦బృథ్వియు జలధుల్
గను క్షయము నాకతంబున, ఘనపర్వతనదులు తరుని♦కాయము లెల్లన్.
తే. పేరుకొంటిని గొందఱ♦వీరు గాక, బలయుతులు దుష్ప్రధర్షులు ♦ పలువు రట్టి
నాదుశక్తి నంతంబుఁ గ♦న్నార లీని,శాచరుం డెంత వీనిని ♦ జంపు టెంత.౩౩½
చ పనుపుము సాధువర్య! దితి♦పట్టిని వీని వధించి వచ్చెదన్
ననుఁ గని యెట్టివాఁడె యయి♦నన్ బ్రదుకం గలవాఁడె? ధర్మవి
ద్ఘనుఁడవు నీ వెఱుంగనిది ♦ కల్లునె; నేఁ గనఁగా ముహూర్తమై
నను బ్రదుకం డెవం డిదియు ♦ నాదుబలస్తుతి గాదు దేవరా!. ౩౫ 896
ఆ. ఇది యనాదిసృష్టి♦యే యని తలపోయఁ
జనును నాస్వభావ ♦ మనఁగ నిదియె;
యనిన సుప్రతాపుఁ ♦ డగు యముం డమ్మాట
విని వచించె నిట్టు ♦ లనుచుఁ గడఁక. ౩౬ 897
చ నిలువుము మృత్యువా! యితని ♦ నేనె వధించెద నీక్షణంబునం
గలుషమయాత్ముఁడౌ నితనిఁ ♦ గాంచిన నాగ్రహ ముబ్బి పొర్లెడున్
విలయము నొందునట్టి దశ ♦ వీనికిఁ గల్గె నటంచు నేత్రముల్
జ్వలనునిరీతి క్రోధమునఁ ♦ జాలఁగ నెఱ్ఱఁబడన్ మహోగ్రుఁడై. ౩౬½ 898

* విసంధి ధూమకేతు శ్చ- అనిముఖ్యపాఠము సంహ్రాది ధూమకేతుశ్చ- అనిపాఠాంతరము ఈ రెండుపేరులు నిటఁ జేర్పఁబడినవి.

క. భానుతనూజుఁడు యముఁ డా,దానవుఁ జంపంగఁ బూని ♦ తనకరమున నెం
తేని గ్రుధఁ గాలదండముఁ, దా నందె నమోఘ మగుచుఁ ♦ దగునదిరామా!.

ఆ. దానిపార్శ్వమందె ♦ దారుణరీతిని, బొల్చు కాలపాశ♦ములు బృహత్త్వ
సంఖ్య నిల్పఁబడియె ♦ జ్వలనసంస్పర్శసం,కాశముద్గరంబు ♦ గ్రాలు నచట.

చ. తనువు ధరించి ముద్గరము ♦ దర్శనమాత్రముచేతఁ బ్రాణిజీ
వనముల లాగుచుండు నది ♦ వాంఛను దాఁకినఁ జెప్ప నేల? దా
నిని గడుఁ బూన్కి వైచినను ♦ నిర్గతజీవునిఁ జేయుచుండు; నం
త నతఁడు కాలదండమును ♦ దాఁకిన నయ్యది యట్టె మండుచుణ్. ౩౯౫ 901

క. దనుజుని గాల్చెడురీతిని, గనఁబడియెణ్; యముఁడు తాఁకఁ♦గా భూరిబలం
బున నమ్మహనీయశరం,బు నితాంతము విస్ఫులింగ♦ముల నెగఁజిమ్మెణ్. ౪౦౫

చ దురమున నున్న యెల్లరును ♦ దోడనె యుజ్జ్వలకాలదండముణ్
సురరిపుఁ జంపఁగా యముఁడు ♦ ఘోరతఁ గైకొన భీతినొంది ని
ర్భరగతిఁ బాఱి; రంత సుర♦వారము లెంతయు క్షోభ మందె ని
క్కరణిని సూర్యసూతి దశ♦కంఠుని జంపెడుకాంక్ష పొంగఁగణ్. ౪౨ 903

చ. కరమునఁ గాలదండమును ♦ గ్రక్కునఁ గైకొన నాత్మరూప మా
సరసిజసూతి కన్పఱచి ♦ సాధువచస్తతి నిట్లు పల్కె; భా
స్కరతనయా! మహాభుజ! య♦ఖండతరానమవిక్రమా! నిశా
చరు నితనిం గఠోరతర♦సాధన మియ్యది వైచి యుత్తఱిణ్. ౪౩ 904

క. చంపకు చంపకు మీతని, కింపారఁగ నేను వరము ♦ లిచ్చితిఁ ద్రిదశుల్
చంపఁగఁ జాలరు ని న్నని;, తెంపున నో త్రిదశవర్య! ♦ తీవ్రక్రుధచేణ్. ౪౪

క. దనుజుని నీవిటఁ జంపినఁ, జను నానుడి వ్యర్థమగుచుఁ ♦ జండాంశుసుతా!
విను నీచే నావచనం, బనృతముగాఁ జేయఁబడఁగ ♦ నర్హమె చెవుమా?. ౪౪౫

తే. ఎవఁడు నావచనంబు న♦నృతము చేయు
నతఁడు మనుజుండె యైనను ♦ నమరుఁడైన
త్రిజగముల ననృతములుగఁ ♦ దెంపు మెఱయఁ
జేసినట్లౌను శంక లే ♦ దీనరణిని. ౪౬౫ 907

సీ. మత్ప్రియాప్రియజంతు♦మండలవిషయమై యాగ్రహంబొందిన ♦ యట్టి నీవు
కాలదండము వైవఁ ♦ గడు రౌద్రమై జగత్త్రయభయావహమయి♦దారుణగతి
స్వవిషయభూతులౌ ♦ సకలప్రజలఁ దనవాఁతఁ బెట్టుకొనుచు ♦ భాస్కరసుత!;
యిద్ది యమోఘమై ♦ యెనఁగి మహాభీతికరమయి వైవ నె♦ల్లర వధించు

తే. దీని మృత్యుపురస్కృతం ♦ బైనదాని, మున్ను నేను సృజించితి ♦ నన్నుతాత్మ!
దనుజులపైన వైవఁగాఁ♦దగదు దీని, శాంతమూర్తివి నాదువ♦చనమువినుము.

క. దీనిని వైవఁగ నెవ్వం,డైన ముహూర్తంబు బ్రదుకఁ ♦ డట్టి శరము నో

భానుసుతా! యిదివైచిన, దానవుఁ డీతండు మృతిని ♦ దాఁ గనకున్నన్. ౪౯
క. మృతిఁ గాంచిన నట్లైన న,నృతమగు నాపలుకు గాన ♦ నీహేతువుచే
దితిజునిఁ జంపఁగఁ బూనిన, యతులితసాధనము దీని ♦ యమ! ధర్మపతీ!.౪౯౹
క. ఉపసంహారింపు వైవకు, మిపు డీతనిపైన; సత్య♦మే యెప్పుడు ధా
త పలుకు ననియెడి కీర్తిని, దపనాత్మజ! నిలుపవయ్య! ♦ ధాత్రీస్థలిలోన్. ౫౦౹
తే లోకములమేలు కోరుదే ♦ నీకరణిని
జేయుమా! యంచుఁ బల్కిన ♦ నాయుదార
ధర్మచిత్తుఁడు యముఁడు వి♦ధాతఁ గాంచి
భక్తిమీఱఁగ నివ్విధిఁ ♦ బల్కె నపుడు. ౫౧ 912
తే. ఇదిగో నీకాలదండంబు ♦ నిపుడె నేను, వైవ మానితి స్వామివి ♦ నీవె నాకుఁ
గాదె నీయాజ్ఞ విడువంగఁ ♦ గలనెయిప్పు,డేమి చేయంగవలయు నే♦నింకమీఁద.
చ. వరములఁ గన్నదర్పమున ♦ వర్ధిలు నీదశకంఠు నేను సం
గరమునఁ జంపకున్న నిటఁ ♦ గాఁదగు కార్యము లేదు నాకు నో
సరసిజజన్మ! యీదనుజ♦జాల్ముఁడు న న్గనకుండునట్లు నే
నరిగెదనంచుఁ బల్కుచు ర♦థాశ్వయుతంబుగఁ దా నదృశ్యుఁడై. ౫౩ 914
క. పరమేష్ఠిసెలవుఁ గైకొని, యరిగెన్; దశకంఠుఁ డంత ♦ యము గెల్చిన సు
స్థిరకీర్తిఁ జెందినటులే, పరమానందమున నాత్మఁ ♦ బరికించి తగన్. ౫౪ 915
ఆ. పుష్పకంబు నెక్కి ♦ పోయె యమాలయ
మపుడె వదలి; యముఁడు ♦ హర్ష మొందె
బ్రహ్మ మొదలు దివిజ♦వారయుతుండయి
చనియె నారదుండు ♦ స్వర్గమునకు. ౫౫ 916

ఇరువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౨౩ - వ సర్గము.

రావణాసురుఁడు రసాతలమునకుం బోవుట.

చ. దనుజవరేణ్యుఁ డిట్లమర♦శల్లజు ధర్ము ననిన్ జయించి తా
నని నొనరించినట్టి విజ♦యావహ కార్యము నెన్నుకొంచు మి
త్రనికరముం దమిం గనియె; ♦ దారుణరక్తపరీతగాత్రు సా
ధనవరజర్ఝరీకృతుని ♦ దానవనేతను గాంచి రాక్షసుల్. ౧౹ 917
క. చనుదెంచి చేరువకు నిం, తనరాని మహోద్భుతమున ♦ నలరారుచు నా
తని జయమున వర్ధిల్లం,గను జేయుచుఁ జారుపుష్ప♦కంబునఁ గడఁకన్. ౨
క. మారీచుఁడు లోనగుసుర,వైరులు రావణునితోడ ♦ వైభవమలరం
గా రంజిల్లుచు నెక్కిరి, వారల సాంత్వితులఁ జేసె ♦ బల్కులనతఁడున్. 3

ఉ. అంత రసాతలంబుఁ జొర ♦ నాదనుజేశ్వరుఁ డెంచి దైత్యసం
క్రాంతము సర్పసంఘపరి♦రాజితమున్ వరుణాభిరక్షితా
నంతమునౌ పయోనిధి న♦నంతవిభూతిని జొచ్చి దైత్యుల
త్యంతము మోదమంద; నిటు ♦ లబ్ధిని జొచ్చి యనంతరంబునన్. ౮ 920

క. వాసుకిపరిపాలితమై, యేసరణి నెదుర్పరాక ♦ యెసఁగునగరమున్
శ్రీసంతతజుష్టమును న,రీసృపయుగ్భోగవతిపు♦రీతిలకంబున్. ౮౫ 921

క. కనుఁగొని యందలిఫణులన్, దనవశమున మెలఁగఁజేసి ♦ తరలి ప్రమోదం
బున [1]మణిమతియను పురికిం, జనియెన్; దనుజేంద్రులందు♦సాంద్రవిభూతిన్.

సీ. బ్రహ్మ యిచ్చినసద్వ♦రంబులచేఁ గ్రాలి కీర్తియశంబు ల♦కృత్రిమములు
గాఁ దగ రాజిల్లి ♦ క్రవ్యాదవీరులై తగునివాతకవచ♦దర్పవీర్యు
లప్పురంబున నుందు ♦ రవ్వారిఁ బిల్చెను సమరంబుచేయ ద♦శవదనుండు;
వారు బలాఢ్యులై ♦ బహువిధసాధనయుక్తులై యుద్ధమం ♦ దొప్పునట్టి

ఆ. మదము గల్గి వెడలి; ♦ రిదె వచ్చితి మటంచు
బలికి; రంత శూల♦ములఁ ద్రిశూల
ములను బట్ట సాసి♦కులిశ పరశ్వధ
ములను గ్రుమ్మఁ బూని ♦ రొలయు వేడ్క. ౭౫ 923

క. దనుజులు రాక్షసులును దా,ర్కొని యన్యోన్యంబు గెల్చు♦కోర్కుల యుద్ధం
బును జేయుచుండఁగాఁ గడ,చెను [2]వర్షం బొండు నుంత♦చెందక కొఱఁతన్.

క. ఇరువీడులందుఁ గన నొ,క్కరికైనను గెలుపుగాని ♦ గరువ మెడలి సం
గరమునఁ బొఱుటగానీ, జరగక యని యొక్కరీతి ♦ సాగుచు నుండెన్

సీ. ముజ్జగంబులయందుఁ ♦ బోవ సమర్థుఁడై దేవదేవుండయి ♦ పావనుఁడయి
తనరు విధాత యా♦తరుణంబునన్ హంసపర్యోఢమగు యాన♦వరము నెక్కి
యవ్యయుండగుటఁ దా ♦ నచటికి వచ్చెను జవ మొప్ప; నయ్యెడ♦సాగుచున్న
రణకర్మమును నిల్పి ♦ రాక్షసవరుల నివాతకవచులను ♦ బరమహర్ష

ఆ. మునఁ జెలంగి పిల్చి ♦ యనియె వృద్ధుఁడు పితా
మహుఁడు భావవిదుఁడు; ♦ మాన్యులార!
దశవదనుఁడు వీఁడు ♦ దనుజామరులకు న
జేయుఁ డగును జుండి ♦ యేయెడలను. ౧౧౫ 926

క. సురదానవు లొక్కటియై, పరాక్రమించినను మీరు ♦ బవరంబునఁ జా
వరు మీకు నేను బూర్వము, వరముల నిచ్చితిని గాదె ♦ వరమతులారా!.

ఆ. కనుక మీరనఘత్వ ♦ మనుకూల మితనికి
వనుచుఁ దోఁచె నాకు ♦ ననుఁగుమిత్రు

---

1 యథా మణిమతీం పురీమ్-అనియు. 2 సాగ్ర స్సంవత్సరో గతః-అనియు.

లోక్క-రీతిఁ గూడి ♦ యుండ నర్వార్థముల్
కలుగు సంశయంబు ♦ గలుగ దిందు. ౧౩ 928

క. అనినంత నగ్నిసాక్షిగ, దనుజేంద్రుఁడు రావణుండు ♦ ధాత్ర్యనుజ్ఞం
గొని వారలతో సఖ్యం,బును జేకొనెఁ బ్రీతి మిగులఁ ♦ బొందెఁ మదిలోన్.

క. పరమేష్ఠి చనియెఁ; దదనం,తరము దశాస్యుండు దనుజ♦తల్లజులగుత
త్పురపాలకు లర్చింపం, గర మాహ్లాదమున నందుఁ ♦ గడపె శరత్తున్. ౧౪

క. తనపురికంటె విశేషిం,చిన సుఖముల నందుఁ బొంది ♦ చిత్తముపొంగన్
దనుజ లోకోక్కరు వేఱొ,క్క-నికిన్ బోధించుచిత్ర♦గతు లగుమాయల్.

క. వినుచున్ గ్రహియించెను జ,క్క-నిరీతిని నొకటి గొదువఁ♦గా శతమాయల్
మనమున ధరించి యవ్వలఁ, జనియెన్ జలనాథుపురము♦నరణిం గనుచున్.

క. చనుచుండి యశ్మనామం,బునఁ గడుబెడఁగైన నగర♦మును గని నందున్
ఘనబలముల మెఱయుచుఁ ద,క్కి-నవారిని లెక్కఁగొనక ♦ కృత్రిమయుతులై.

క. తనరారుకాలకేయులు, కనదున్నతవిభవయుక్తిఁ ♦ గ్రాలఁగ వారిన్
గని యుద్ధమునకు రమ్మన, దనుజులు వారెల్ల రాఁగఁ ♦ దా బలమొప్పన్.

తే. వారి వధియించి శూర్పణ♦ఖారమణుని
భూరిబలుని విద్యుజ్జిహ్వుఁ ♦ గోరి వైరి
బలము నాల్కను జాపి యిం♦మ్ముల గ్రహించి
తినుచునుండఁగఁ గన్గొని ♦ తెంపుచేసి. ౧౮ 935

సీ. సోదరిపతి వీఁడు ♦ గాదె యం చెన్నక ఖడ్గముచేతఁ ద♦క్కం-ఠ మట్టి
తెగవేసె; క్షణమున ♦ సగణితబలశాలి వాని వధించి దో♦ర్బలము మెఱయ
నాల్గువందల దైత్య♦నాథుల ననిఁ జంపి యవ్వలఁ జని సితా♦భ్రాభమగుచుఁ
గైలాసమును బోలి♦ క్రాలుచు దివ్యమౌ వరుణాలయముఁ గాంచె♦వరుననందుఁ

తే. బాలు చక్క స్రవింపఁగా ♦ భానురముగ
నలరుచుండిన సురభిని ♦ హర్షమలరఁ
గనియె నద్దాని పాలచే♦తనె జనించి
ధరణి క్షీరోద మనెడు సా♦గరము తెలియ. ౨౦ 936

ఆ. *ఎలమి నందు గోవృ♦షేంద్ర వరారణిఁ
గనియె శీతరశ్మి♦గణము మెఱయ
నట్టి రాత్రినాథుఁ ♦ డగుచంద్రుఁ డందుండి
యుద్భవించెఁ గీర్తి ♦ యొప్పుచుండ. ౨౨ 937

క. పరమర్షులు తత్ఫేనం, బరుదుగ నిత్యంబుఁ ద్రావి ♦ యాగోవు మహా

*: దదర్శ రావణ స్తత్ర గోవృషేంద్రవరారణిమ్-అనిమూ. గోవృషేంద్రస్య మహావృషభస్య వరారణిం సాక్షాన్మాతరమ్-అనివ్యాఖ్యా.

దరమునఁ గొల్చుచు జీవింతురు పీయూషంబు దానఁ ♦ దోఁచెం గాదే. ౨౩

ఆ. స్వధయె భుక్తిగాఁగఁ ♦ జను పితరుల కగు,స్వధ జనించె దాన ♦ జనులు దేని
సురభియనుచుఁ బ్రీతి ♦ శోభిల్లఁ బిల్తురో, యట్టి కామధేను ♦ వచట నుండ.

చ. దనుజవరుండు దానికిఁ బ్ర♦దక్షిణ మొప్పఁగ వందనంబుఁ జ
క్క నిపిధి నద్భుతాహవము♦గా నొనరించి భయంకరంబుగాఁ
గనఁబడుచుం బలావళులు ♦ గావఁగ జీవనధార లెన్నియో
యనిశము పొల్చుచుండఁ దగు♦నట్టివిధంబునఁ జెన్నుమీఱుచుం. ౨౪ 940

క. శరదభ్రనిభంబగుచుం, వరుణాలయ మచట వెలయఁ ♦ బరమముదమునం
బరిపరి మెచ్చుచు నెంతయుఁ, బరికించి దశాననుండు ♦ బరవశ మొప్పన్.

సీ. కావలియున్న బ♦లావళి మార్కొని కొందఱ వధియించి ♦ కొంక కట్టి
వారు తమ్ మార్కొని ♦ బాణజాలంబుల నొప్పింపఁ జొచ్చి ద♦నుజవరుండు
వారిఁ గన్గొని యిట్లు ♦ పలికె మీరాజుతో నారాకఁ దెలుపుఁడీ♦భూరిబలుఁడు
రావణుం డిపుడు సం♦గ్రామకాంక్షను వచ్చె యుద్ధంబు చేయుమా♦యుద్ధమునకుఁ

తే. జాల వే యోడినాఁడ నిం ♦ కేల యనుచు
నైనను జెప్పుమనుడు భ♦యంబు గల్గ
దతని కంజలి చేసిన ♦ ననుచుఁ, బలుకు
నంతలో నాగ్రహ మ్మూని ♦ యతులబలులు. ౨౭ 942

క వరుణునితనయులు తత్సుతు, లురుబలనాయకులతోడ ♦ నొక్కమొగిని వ
చ్చిరి గోపుష్కరులను నిస్వరు సేనాపతులు భీక♦రులు దురమందుం. ౨౯

చ. ఘనబలముల్ తముం గొలువఁ♦గా నుదయించు సరోజమిత్రుఁడో
యన వెలుఁగొంది కాపుగతుఁ ♦ లద్భుతరీతిఁ జెలంగ నున్న స్వ్యం
దనగణ మొప్పఁగా దనుజ♦నాథుని మార్కొని; రంత దారుణం
బనుపమరోమహర్షణము♦నౌ సమరంబు పొసంగె నత్తఱిన్. ౩౦ 944

చ. వరుణునిపుత్రు లెల్ల సుర♦వైరివిభుం దగురీతిఁ దాఁకి ర
త్తరుణమునందుఁ దత్సచివ♦తల్లజు లెల్లను దానవేంద్రు భీ
కరసచివాళితో దుర మ♦ఖండముగా నొనరించి; రంత నా
వరుణునిసేన లెల్ల క్షణ♦భంగము నొంది నశించె నంతటన్. ౩౧ 945

చ బలములు క్షీణతం గనుట ♦ వారలు గాంచి మహాసురాంబకం
బులఁ గమఁ బీడ నొంది రణ♦ముం బొనరించుట మాని వేగమే
యిలపయి కేగుదెంచి దను♦జేశునిఁ బుష్పకమందుఁ గాంచి భూ
తలముఁ ద్యజించి నత్వరర♦థంబుల నంబర మొంది యంతటన్. ౩౩ 946

తే. తుల్యమౌ స్థాన మొందుటఁ ♦ దమములయుద్ధ
మయ్యె నన్యోన్య మత్తఱి ♦ నమరదనుజ

సంగరముఁ బోలి యానభ♦స్థ్సలమునందు
వరుణతనయులు పిదప సం♦భ్రమము మీఱ. ౩౪ 947

చ. అనలునిఁబోలు బాణముల ♦ నాదనుజేంద్రుని నొంచి సంగరం
బున కిఁకిఁ బూనకుండువిధ♦ముం బచరించి ప్రమోదచిత్తులై
ధ్వనుల నొనర్చి రద్ది బహు♦ధా దెసలందుఁ జెలంగె; నంత నా
దనుజవరుండు నొచ్చుటను ♦ దాను మహోదరుఁ డాత్మ నెంచుచున్. ౩౫

ఉ. దారుణకోప మొంది రణ♦ధర్మము నూని యిఁకేటి లోకమం
చారసి మృత్యుభీతిఁ గన ♦ కవ్వు దురం బొనరింపఁ బూనె; న
వ్వీరుఁడు వారి మార్గోని వి♦భీతిని గాఢగతుల్ చెలంగఁగా
మారుత మట్లు పోవుహాయ♦మండలముల్ వధియించె నేర్పునన్. ౩౬ 949

క. గదచేత నిట్లు పితృపతి,సదనమునకు వానిఁ బనిపి ♦ శౌర్యంబున ను
న్మదుఁడై వారల యోధుల, నదయత నూర్వురను జంపి ♦ యత్యుద్ధతిచేన్.

క. విరథుల సంగరతలమున, వరుణాత్మజులఁ గని యార్చెఁ ♦ బటుతరముగ; ని
ట్లురవడి మీఱ మహోదరుఁ, డరిహయసారథుల స్యంద♦నావళిఁ గూల్పన్.

క. ధరణిం బడియెను; బిదపన్, వరుణాత్మజు లెల్ల నని వి♦భగ్నరథములన్
బరికించి వదలి యవు డం,బరమున నిలుచుండి వ్యథల ♦ బడలక పూన్కిన్.

ఆ. ఆత్మశక్తి నిట్లు ♦ లలరి మహోదరుఁ, దాఁకి చాపములకు ♦ వీఁక గుణము
లెట్టి కూర్చి భీక♦రాంబకములు వైచి, యతని నొంచి విడిచి ♦ యాతురమున.

ఉ. రావణుపైకిఁ బోయిరి దు♦రంబున నాతని నొంచువేడ్కచే
నావరుణాత్మజన్ములు మ♦హాత్తగరోషము పొంగ గుంపుగాఁ
జేవ; ధనుశ్చ్యుతంబులగు ♦ చిత్రశరావళి వజ్రమో యనం
గా వరపుంఖయుక్తము ని♦కామరణోత్సుక ముప్పతిల్లఁగన్. ౪౧ 954

చ. ఘనములు భూధరేంద్రమును ♦ గ్రమ్ముగతిన్ గురియింప నొచ్చి యా
దనుజవిభుండు క్రోధమున ♦ దారుణనేత్రము లొప్పఁగా లయం
బున ననలుండువోలె శర♦ముల్ గురియించుచు వారిమర్మముల్
పనివడి నొవ్వఁజేసె; భట♦పంక్తిని గూల్చెఁ దదుగ్రతన్ వడిన్. ౪౨ 955

సీ. అంతట మాన కొ♦య్యసురనాథుఁడు విచిత్రంబులౌ ముసలము♦ద్గరసమితుల
భల్లశతంబులఁ ♦ బట్టసంబుల శక్తితతుల శతఘ్నుల ♦ దారుణములు
గాఁ దగు తోమర♦గణముల దుర్ధర్షుఁడై వైచె వారిపై ♦ నంత భటులు
వారును దురమున ♦* వరకుంజరంబులు షష్టిహాయనములు ♦ జరపియున్న

తే. యవ్వి పంకంబునం జిక్కి ♦ యడలురీతిఁ
గుంది; రవ్వీర లార్తిని ♦ బొందు టెఱిఁగి

* మహాపంక మివాసాద్య కుంజరా షష్టిహాయనాః. అనిమూ.

పటుపరాక్రమశాలి రా♦వణుఁడు జలద
మార్చునటు లార్చి గొప్పగా ♦ హర్ష మొదవ. ౮౭౫ 956

ఉ. అంతట మాన కయ్యసురుఁ ♦ డావరుణాత్మజులన్ గలంపన
త్యంతరవంబుమీఱ బహు♦శాయతసాధనరాజి వైచె; సం
క్రాంతశరాంగులై జలద♦రాజి నిరంతరధార లొప్ప దు
ర్దాంతపువృష్టి నించెదువి♦ధంబునఁ బైపయి బాణజాలముల్. ౮౮౫ 957

క. పరఁగించు రావణుని దో,స్స్ఫురణంబున కాగలేక ♦ క్షోణిని మూర్ఛా
పరవశులై పడి రెల్లరు;, దూరమునఁ బడియుండఁ గాంచి ♦ తోడన వారిన్.

ఆ. రణమునుండి మంది♦రమ్మును జేర్చిరి
సేవకులు; బలంబు ♦ చెలఁగ రావ
ణాసురుండు భటుల ♦ నటఁ గాంచి వరుణున
కెఱుకపఱుపుఁ డిప్పు ♦ డేగి మీరు ౯౦ 959

చ. అనఁ బ్రహాసాఖ్యమంత్రి యసు♦రాధిపతిం గని యిట్లు పల్కె నో
దనుజవరేణ్య! ముందుగఁ బి♦తామహులోకమునందు గానముల్
విన వరుణుండు పోయెఁగద ♦ వేడుకఁ బిల్చెద వీవు సంగరం
బునకును, రాజు లేనియెడఁ ♦ బోలునె యీవిధిఁ బిల్చు టారయన్. ౯౧౫

క. పని లేక నీవు పిల్చితి, వనఁదగు నీశ్రమము నిష్ఫ♦లారంభం బే
విను మతని వీరపుత్రకు, లని యొనరిచి యోడిపాఱి ♦ రనియు నెఱుఁగవో.

చ. వరుణునిమంత్రి యిట్లనఁగఁ ♦ బట్టఁగరాని ముదంబునన్ మహా
సురుఁడు స్వనామకీర్తులను ♦ క్షోణిని దిక్కుల నెల్ల తావులన్
విరివిగఁ జాటఁబంచి కడు ♦ వింతగ నాద మొనర్చుచుం జనన్
వరుణుని యిల్లు దాఁటి తన♦వచ్చినత్రోవను బట్టి యేపునన్. ౯౮ 962

క. తనపురిఁ గన్గొను వేడుకఁ, జనియె నభోమార్గమునను ♦ సకలదనుజులున్
దనుఁ గొల్వ విజయఘోషం,బును జేయుచుఁ జారులేగఁ♦బొంగెడుకాంక్షన్.

ఇరువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

* అధికపాఠసర్గములు.

౧ - వ సర్గము.

(రావణుండు తిని జయించుట సోత్సుకము.)

చ. మనమునఁ దోఁచుహర్షమున ♦ మాయికకీర్తిసి పింటె లే యటం
చును దశకంఠుఁ డార్చుచును ♦ జోద్యముఁ గాంచుచుఁ బోవుచుండ నా

---

* ఇటనుండి యైదుసర్గములు వ్యాఖ్యాతలు అధికపాఠములని వ్యాఖ్య వ్రాయక వదలిరి. గ్రంథమున ముద్రింపఁబడినవని వదలఁజాలక రామాయణమున నింకొక్క శ్లోకమున్నను దెనిఁగించి కృతార్థుఁడను గాఁ దలంచుకొన్నవాఁడను గానఁ దెనిఁగించితిని.

తనినచివుండు హర్షమునఁ ♦ దాఁ బలుకంగనలేక వెంట రాఁ
జనుచు మహాసురుల్ గొలువఁ ♦ జయ్యన నశ్మపురంబుఁ జూడఁగన్. ౧ 964

ఆ. మరలఁ జనియె యుద్ధ♦మదమునఁ బూర్వ మె
చ్చటను జూచియుండఁ ♦ జారుతరము
భాస్వరంబునైన ♦ పరమసౌధంబును
ముత్తియంపుహార♦ములఁ జెలంగి. ౨ 965

సీ. చారువైడూర్యర♦త్నోరుతోరణరాజి బెడఁగయి యెల్లెడ ♦ వేదికలను
దనరారి హాటక♦స్తంభంబు లొప్పార స్ఫటికవజ్రంబుల ♦ భాసురముగఁ
జేయంగఁ బడినట్టి ♦ చిత్రసోపానముల్ వెలయంగఁ గింకిణీ♦వితతు లొప్ప
భవ్యాసనంబుల ♦ భాసురంబై దేవపతిభవనంబు నాఁ ♦ బరఁగి యాగృ

తే. హంబు కనుపట్టఁగాఁ బ్రతా♦పాధికుండు
దశవదనుఁ డట్టి చూచి యు♦త్తమగృహం బి
దెవ్వరిదొ చూడ సౌమ్యమై ♦ యివ్విధమునఁ
గానఁబడియెడుఁ గనులకుఁ ♦ గ్రమ్మగుచు. ౩ 966

క. మేరువొ మందరనగమో, నా రాజిల్లుచును నొప్పు ♦ నాదనుదికి నీ
భూరిగృహంబు గనుంగొను, కోరిక జనియించెఁ గానఁ ♦ గొంకక యిపుడే ౪

క. చనుమా! ప్రహస్త! నీవటఁ, గనుఁగొనుమా! యెవరిదొక్క♦కాంతగృహం బి
ట్లనుపమమై కనఁబడియెడు, నన విని యాతండు చిత్త♦మని యాగ్రహమున్.

చ. కనుఁగొని యందుఁ జొచ్చి యటఁ ♦ గానక యెవ్వరి; దీనిహేతు వే
మని తలపోసి ద్వారముఁ బ్ర♦హస్తుఁడు దాఁటి మఱొండు కక్ష్యనుం
గని యటఁ జొచ్చి యాకరణిఁ ♦ గక్ష్యల నేడిఁటి దాఁటి మీఁదటన్
గనియెను జ్వాల నుజ్జ్వలము♦గా నలరారెడుదాని నంతటన్. ౬ 969

క. దానికురంగటఁ బురుషుని, దానవవరుఁ డట్టి చూచెఁ ♦ దత్పురుషుం డా
మానవభక్షకుఁ గని ముద, మూని ప్రహాసంబు చేసి ♦ నొక్కవిధమునన్. ౭

తే. ఆమహాహాసము విని ప్ర♦హస్తుఁ డప్పు
డూర్ధ్వరోమాళియగుచు మ♦హోగ్రరీతి
మండు నాజ్వాలనడుమ హే♦మమయ మాలి
కాభిమండితుఁడై యున్న♦యట్టిపురుషు. ౮ 971

క. కనియెను; బురుషుం డాతఁడు, వనజాప్తునిరీతిఁ గాంతి♦భాసురుఁ డగుచున్
గనరాకయె ప్రత్యక్షుఁడు, మునివలె నందుండె; దనుజ♦ముఖ్యుం డంతన్. ౯

క. ఆవార్తను దెల్పినచో, రావణుఁ డేకార్యమును ద్వ♦రం జేయునొ యం
చావృత్తాంతముఁ దెల్పెదు, భావంబున మరలి చేరెఁ ♦ బ్రభునంతికమున్. ౧౦

క. చేరి దశాననునకుఁ బ్రియ, మారఁగ నవ్వార్త నెల్ల ♦ నాతఁడు తెలుపం
గా రావణుండు కన్గొను, కోరికఁ బుష్పకము డిగ్గి ♦ కొంకక మదిలోన్. ౧౧
తే. లోనఁ జొర నెంచెఁ జందురు ♦ నూని తలను
గాటుకను బోలి తనుకాంతి ♦ కానఁబడఁగ
భయదరీతి నప్పురుషుండు ♦ వానియెదుట
నిలిచె; ద్వారంబు నిండ ను♦జ్జ్వలతనువున. ౧౨ 975
సీ. అతఁడు జ్వాలాజిహ్వుఁ♦డై భయానకుఁడయి
యరుణాక్షుఁడగుచు శ్వే♦తాస్యుఁ డగుచు
బింబోష్ఠ సులరారఁ ♦ బ్రియమున నున్నట్టు
లూర్ధ్వరోముండయి ♦ యురుభయంబు
గలుగఁజేసెడు నాసి♦కయు గ్రాలఁ గంఠంబు
కంబుతుల్యంబుగఁ ♦ గానఁబడఁగ
గురుహానుండయి శ్మశ్రు♦కూటంబు గూఢమై
యలర నిగూఢాస్థి♦కలితుఁ డగుచు
తే. దంష్ట్రి లట్టె ప్రకాశింప ♦ దారుణాకృ
తిని వెలుంగు నప్పురుషుని ♦ దనుజవిభుఁడు
కనియె; నాతండు ముసల మొ♦క్కండు లోహ
మయమునుం గొని ద్వారంబు ♦ మమతఁ జేరి ౧౩ 976
ఉ. కావలికాచుచుండె; సుర♦కాండవిరోధియు నమ్మహాత్మునిన్
జేవఁ జెలంగువానిఁ గనఁ ♦ జిత్తము వేగ వడంకె రోమముల్
వావిరి నిక్కియుండెఁ దను♦వైభవ మెల్లఁ దొలంగి భీతిచే
భావ మడంగఁ గంపమున ♦ వర్ణము మాఱినయట్లు కన్పడెన్. ౧౪ 977
చ. తనమది దుర్నిమిత్తములు ♦ తద్దయుఁ దోఁచిన రామచంద్ర! యా
దనుజవిభుండు చిత్తమున ♦ దాఁ దలపోయుచునుండె; నంత నా
తనిఁ గని యమ్మహాపురుష♦తల్లజుఁడే యిటు పల్కె; నేమి నీ
మనమున నెంచువాఁడ వను♦మానము లేక వచింపు మిష్టముల్. ౧౫ 978
క. ఆలస్యం బొనరింపకు, మేల యిటం జొచ్చినావొ ♦ యెఱిఁగింపుము నీ
కాలము నాతిథ్యంబుగ, నోలి మహావీర! నేనె ♦ యొసఁగుదుఁ జుమ్మీ. ౧౬
క. అని మరలఁ బలికె నోహో,దనుజేశ్వర! చక్క వినుము ♦ ధర్మాత్ము బలిన్
గని యాతనితో యుద్ధం,బును జేయుదొ లేక నన్నుఁ ♦ బొంగెడుకాంక్షన్.
క. మారుకొని వీర్యమొప్పఁగ, బోరుదువో తెలుపు మనినఁ ♦ బూరుషవర్యుం
డారీతిఁ బల్క మరలను, నా రావణు దేహమందు ♦ నాసమయమునన్. ౧౭
తే. గగురుపాటు జనించె; ని♦క్కరణి నుండ
ధైర్యమూని యాశరపతి ♦ తగ వచించె

నీగృహంబున నున్నవా ♦ రెవరొ తెలుప
వయ్య వాగీశ్వరేణ్య! నె♦య్యమున నీవు. ౨౦॥ 982

క. అని నొనరించెద నే నా,తనితో నీ వెంచి నట్లు ♦ ధైర్యముతో నా
విని యాపురుషుఁడు మరలన్, దనుజేంద్రునితోడఁ బలికె ♦ దారుణభంగిన్.

చ. దనుజవిభుండు కాపుర ము♦దారవిభూతిని జేయుచుండు నిం
దనుపమసత్త్వవిక్రముఁ డ♦హార్యబలుండు వదాన్యశేఖరుం
డనఘుఁడు సద్గుణాకరుఁడు ♦ హస్తమునం దలరారు పాశముల్
గనఁబడ నొప్పు నాయముని♦కైవడి దుర్జయుఁ డెట్టివారికిన్. ౨౧॥ 984

క. బాలార్కునివలెఁ దేజము, గ్రాలఁగ యుద్ధంబులం బ♦రాజయ మన నే
కాలముననైనఁ బొందక, పాలితదీనుండు నగుచుఁ ♦ బటుబలయుతుఁడై. ౨౨

సీ. దుర్జయుండయి సుంత ♦ ధూర్తుండుగాక యప్రియములు పల్కుచుఁ ♦ బ్రీతిమీఱ
*గురువిప్రహితుఁడయి ♦ సరగునఁ గృత్యముల్ విభజించి చేయుచు ♦ విపులసత్త్వ
మలరఁ గాలంబు సి♦మ్ములఁ గార్యములఁ జేయఁ గోరుచు సత్యవా♦క్కుల నెపల్కి
శుభదర్శనుండయి ♦ శూరుఁడై దక్షుఁడై తనరస్వాధ్యాయత♦త్పరుఁడు నగుచు

తే. సకలగుణరత్నజలధియై ♦ ప్రకటశక్తి
వెలయు బలిచక్రవర్తి యీ♦లలితసౌధ
మందు నివసించుచున్నవాఁ ♦ డమర భుజగ
భూతమునిసంఘములు తన్నుఁ ♦ బొగడుచుండ. ౨౩ 986

క. సురభూతభుజగతతిచే, నిరతము భయమునఁగ నెఱుఁగ♦నేరఁడు బలి యా
పురుషవరేణ్యునితో సం,గర మెట్లొనగుతువో తెలియఁ♦గా నేరఁ జుమీ.

మ. బలితో యుద్ధముఁ జేయుకోర్కి మదిలో ♦ భావింప నీకున్నచో
బలిసిం జూడఁగఁ బొమ్ము లోపలికి నీ♦ప్రాగల్భ్యముం జూపి ని
స్తులసత్త్వ! యనిఁ జేయవయ్య! బలముల్ ♦ తోడ్తోడ నేతేర దో
ర్బల ముప్పొంగఁగ నాలసింప కను న♦ప్పల్కుల్ చెవిం జొచ్చినన్. ౨౪॥

తే. పదితలల్ గల దానవ♦పతియు లోనఁ
జొచ్చె నాతని సెలవొంది ♦ శూరవర్యుఁ
డైన బలియున్నచోటికి ♦ నాబలియును
దశవదనురాకఁ గని ప్రమో♦దంబు పొంగ. ౨౫॥ 989

చ. ఒనరిచె నట్టహాసమును ♦ హోయని నవ్వెను సూర్యరీతిగాఁ
గనుఁగొనరాని తేజమునఁ ♦ గ్రాలుచు నాదనుజేంద్రుఁ డుండి యం
త నిఖిలవిశ్వరూపుఁడయి ♦ తా నలరారుటఁ బంక్తికంఠు నా
య్యనఁ గర మెత్తి చాఁచి తన♦యంకతలంబును జేర్చి యంతటన్. ౩౦ 990

* గురువిప్రప్రియ స్సదా-అనియు.

చ. పలికె దశాస్య! దీర్ఘభుజ! ♦ భావమునం దలరారు నట్టికో
ర్కులు చెపుమా ఫలించునటు ♦ కొంకక చేసెద, నేల వచ్చితో
తెలుపుము దాఁపకుండ నని ♦ ధీరవరేణ్యుఁడు తన్నుఁ గూర్చి య
బ్బలి యిటు పల్క రావణుఁడు ♦ పల్కెను; వాగ్విభవంబు పొంగఁగన్. ౩౧½

క. వినియున్నవాఁడఁ బూర్వం,బున నిను నారాయణుండు ♦ పూనిక బంధిం
చె నటంచు మహాభాగా!, విను మే నాబంధములను ♦ విడిపింతుఁ దగన్. ౩౨

క. ఆపనికి నేను జాలుదు, నీపల్కిన సంశయం బ ♦ దెన్నఁగ లే దో
పాపహరా! ద్వారంబున, నేపురుషుని గంటినో య♦హీనబలయుతున్. ౩౨½

ఆ. అతనిఁ దెలియ నేను ♦ నాత్మఁ గోరెద నన, బలియు నవ్వి యిట్టు♦పలికె; రావ
ణాసురేంద్ర! యెవని ♦ నడిగితివో విను,మతనిరీతి నెల్ల ♦ ననువదింతు. ౩౪

సీ. శ్యామాంగుఁడై ద్వార♦మందున్నపురుషుండె నారాయణుఁడు లోక♦నాయకుండు
వినవయ్య యతనిచే♦తనె దానవేంద్రు లు బలవత్తరులగు శూ♦రులు నితరులు
వధియింపఁబడిరి, దో♦ర్బలశాలియైన యాతనిచేతఁ బూర్వులం♦తకును బూర్వు
లెందఱో లోఁబడి ♦ యే వేళ నుండంగఁ జేయంగఁబడిరి; న♦న్నాయనఘుఁడె

తే. మున్ను బంధించె శమనుఁడే ♦ యెన్న నతఁడు
దాఁటరాదు తదాజ్ఞ నె♦త్తటిని నైన;
ధాత్రి నాతని నెవ్వఁడు ♦ ధైర్యమూని
తలఁచు వంచింప రావణా! ♦ తెలుపవయ్య!. ౩౬½ 995

క. భూతతతిన్ హరియించెడు, నాతఁడు ద్వారప్రదేశ♦మందు వసించున్
ధాతయు భువనేశ్వరుఁడును, ఖ్యాతిగ నాతండె కర్త ♦ కారయితయుఁ జూ!.

క. పరమాత్ముఁ డతని నెఱుఁగవు, సురవైరివ! నీవు నేను ♦ నూనృతముగఁ ద
ద్వరరూప మెఱుఁగఁ జాలము, పరముం డతఁ డెన్నభూత♦భవ్యభవుండున్. ౩౭

ఆ. ప్రభువు కలియ నతఁడె ♦ పాటింపఁ గాలంబు
తత్స్వరూప మగును ♦ ధరణిఁ గల్గు
భూతతతులఁ జంపు ♦ భువనత్రయమునకుఁ
గర్త యతఁడె సుమ్ము ♦ భర్త యతఁడె. ౩౯ 998

క. స్థిరచరభూతంబుల నా, పురుషుఁడె చంపంగఁ జాలుఁ ♦ బోఁకార్చి తుదిన్
ధరఁ బుట్టించును మరలన్, బరిపూర్ణుఁడు సురయు మొదలు ♦ పరఁగ నతనికిన్.

క. కరణము కారణమున్నై, పరఁగుచుఁ గర్తయును నగుచు ♦ భాసిల్లుఁ జుమీ
పురుషుం డాతఁడె దనుజేశ్వర! యిష్టము నొసఁగు నతఁడె ♦ భక్తుల కెల్లన్.

క. హితమైనపదార్థము నా,మతిమంతుఁడె కుడుచుచుండు ♦ మహిఁ గవిభూతిన్
క్షితి కతఁడె నాయకుండగు, నతఁడె సుమీ ధాత గోప్త♦యన నొప్పారున్.

ఆ. ఇట్టి గొప్పభూత ♦ మీజగత్త్రియమున, వెదకి చూడ లేదు ♦ వినుము నీవు

నేను మనకుఁ బూర్వు ♦ లైన వారెవ్వరో, వారి కెల్ల నతఁడె ♦ ప్రభువు సుమ్ము.

*క. రశనను గైకొని యెవ్విధిఁ, బశువును బంధించి నిలువఁ ♦ బడఁ జేయుదురో
పశుతుల్యులైన మనలం, బశుపతి యాతండె కాచు ♦ బలము మెఱయఁగన్.

సీ. దనువృత్రశుకశుంభు ♦ లనువారు, మఱి నిశుం
భాఖ్యుండు దంభుండు ♦ నల్లికాల
నేమియుఁ బ్రహ్లాదుఁ ♦ డామాడ్కి వైరోచ
నుఁడు బలి కాలకే ♦ యుఁడును దార
కాఖ్యుండు ముచుకుందుఁ ♦ డనుదానవుఁడు వివ
ర్ధనుఁడు హిరణ్యాక్షుఁ ♦ డనుఘనుండు
మధుకైటభులును ధూ ♦ మసురవైరియు శంబ
రాహ్వయుండును యమ ♦ ళార్జునులును

తే. గంసకైటభమృదువు ల ♦ ఖండవిక్ర, మాఢ్యులింకెందఱో మహా ♦ ర్హమగుతపము
చేసి రట్టి ప్రకాశించి ♦ గీసుమీఱి, విక్రమంబును జూపిరి ♦ [1]వృష్టి నిడిరి. ౯౬

చ. క్రతుశతముల్ విధిన్ సలిపి ♦ కాంక్షలఁ బొందిరి భూరిభక్తిచే
నతులితమాతపంబుఁ గడు ♦ నద్భుతరీతిని జేసి యోగమం
దతిశయనిష్ఠయుం గలిగి ♦ యాత్మ విశుద్ధముగాఁ జెలంగ సం
తతగురుభాగ్య మొప్ప క్షితిఁ ♦ దారు సుఖంబులఁ బొంది యెంతయున్. ౯౭

క. అతిథుల కిచ్చుచు విద్యా,మతులను దనరారి సుతుల ♦ మాడ్కిం బ్రజలన్
హితముగఁ బోషించుచు నే,క్షితిపతు లాత్మానురక్తిఁ ♦ జెందుదురో తగన్.

క. వారలఁ గాపాడుచు రిపు,భూరమణుల యుద్ధమందుఁ ♦ బొంక మడఁచుచున్
శూరులుగా నొప్పుచు నని, నారయ లోకముల సమత ♦ నంద కలరుచున్. ౯౯

తే. అభిజనోపేతులై వార ♦ లస్త్రశస్త్ర,విద్యలం దాఱితేఱుచు ♦ విగ్రహంబు
లందు వెనుకంజ వేయక ♦ యమరరాజ్య, మేలఁగాఁ గోరి దేవతా ♦ జాలము నని.

క. వేలకువేలుగఁ దఱుముచు, శ్రీలలనం బ్రీతిమీఱఁ ♦ జెంది వెలయుచున్
గ్రాలిరి గద! సురవిప్రియ, మాలిం గాంక్షించి తమకు ♦ నొప్పెడివారిన్. ౧౦౧

క. పరిపాలించుచు భోగో,త్కరముల నాసక్తి మిగులఁ ♦ గా మత్తులునై
ఖరకరుఁ డుదయించెడు నా,తరుణంబున వెలయురీతిఁ ♦ దారు వెలుఁగుచున్.

క. సురలకు భీతి జనించెడు,సరణిన్ వర్తించి రనుట ♦ సత్యమె గద; యా
సురవైరుల నారాయణుఁ, డరసి యుపాయంబు పన్ని ♦ యణఁచెం గడఁకన్.

క. హరి యందఱిఁ బుట్టించును, హరియే మృతి నొందఁజేయు ♦ నవ్వలఁ దానే
పురుషోత్తముండు తనలోఁ, గర మరుదుగ మోదమందుఁ ♦ గాలముఁ గనుచున్.

---

* పశుం రశనయా యథా-అనిమూ. ఈపద్యోత్తరార్థము దీనివివరణమే యనితెలియందగు.

1 వాంతి వర్షంతి చైవహి-అనిమూ.

చ. దనుజవరేణ్య! మత్కథిత♦దానవు లందఱుఁ గామరూపియౌ
వనజదళాక్షుదోఃపటిమఁ ♦ బౌరుషముల్ చెడఁ గూలి రట్టె, యే
దనుజులు దుష్ప్రధర్షు లన ♦ ధాత్రిఁ జెలంగిరొ యట్టి వారలే
యనిమొన విష్ణుశక్తిఁ గని♦నంతనె చెప్పక పాఱి రార్తులై. ౫౫ 1013

క. నిలువంబడి రణమొనరుపఁ, దలఁచినవా రెల్లఁ జనిరి ♦ ధర్మపురికి శ్రీ
లలనాపతిచక్రాయుధ, మలరుచుఁ ద న్మావరించి ♦ యుండఱఁ ద్రుంపన్. ౫౬

చ. [1]అని యిటు పల్కి యబ్బలియు ♦ నాదశకంఠునిఁ జూచి యింక ని
ట్లనియె; నదే కనంబడెడు ♦ నాస్థలమందుఁ బ్రదీప్తపావకుం
డనఁదగి చక్ర మొక్కఁడు, మ♦హాబలశాలివి నీవు దానిఁ జే
కొని త్వరనాదుపార్శ్వమున♦కుం జనుదెమ్ము ప్రియంబు గూర్పఁగన్. ౫౭

క. తరువాత నావిముక్తికి, సురనాయకునిన్ జయించు ♦ చొప్పరసి వచిం
తు రయంబున గురుబాహూ!, సురవైరీ! చేయవయ్య! ♦ శుభకృత్యంబున్.

చ. అన విని రావణుండును మ♦హాబలశాలియె గాన హాసముం
బొనరిచి యాస్థలంబునకుఁ ♦ బోయె నదెచ్చట [2]దివ్యకుండలం
బనుపమకాంతి నొప్పుచు మ♦హాత్తరమై యలరారుచుండెనో
కనుఁగొని లీలచేఁ దనయ♦ఖండబలంబును గానుపింపఁగన్. ౬౦ 1017

చ. కరములఁ బట్టి యూఁచె నది ♦ క్ష్మాధర మట్లు చలింపకుండె న
వ్వరుసఁ గదల్పఁ జాలక య♦వార్యబలంబునఁ బూన్కి నింకనున్
బరమముఁ జక్రమున్ గదలు♦పం దలపోసెను లజ్జచేత న
త్తరుణమునందు నొక్కయెడఁ ♦ దత్పరమాభరణాంశ మొయ్యనన్. ౬౧

తే. పైకి లేచినయంతనె ♦ పడియె నేల
రావణుండు శరీరంబు ♦ రక్తవారిఁ
దొప్ప దోఁగంగ మూలంబు ♦ ధూర్తపరశు
ధార నఱుకంగఁ ద్రెళ్లెడు ♦ తరువురీతి. ౬౨ 1019

చ. దనుజవరుండు భూమిఁ బడఁ ♦ దత్సచివుల్ నభమందు నయ్యయో
యని పెనుశబ్ద మొప్ప వెత ♦ నంది యొనర్చిరి; రావణుండు చే
తనను ముహూర్తమాత్రమునఁ ♦ దాఁ గని లేచి వడంకుమేనితో
మనమున సిగ్గు దోఁపఁగను ♦ మై వినయంబున వంగియుండఁగన్. ౬౩ 1020

క. కనుఁగొని బలి యిట్లను; నో, దనుజేశా! రమ్ము చాలు ♦ దర్పం బిఁక నే
వినిపించెద సర్వము నీ, వనుపమబల మూని యెత్త ♦ నది లేచెఁ గదా!. ౬౪

తే. మణివిభూషితకుండల♦మండన మిది
నాకుఁ బూర్వము పుట్టిన♦నాకవైరి

---

1 ఏత ద్గృహీత్వా గచ్ఛ త్వం మమ పార్శ్వం మహాబల-అనిమూ. 2 యత్ర స్థితం మహ ద్దివ్యకుండలం రఘునందన-అనిమూ.

కర్ణభూషణ మగునది ♦ క్షయము లేక
యలరు నిచ్చోటఁ బడియె నీ♦యది మహాత్మ!. ౧౭ 1022

సీ. మఱియొక రత్నాభి♦మండితభూషణ మొక్కపర్వతమున ♦ నొప్పుసాను
తటమునఁ బడియె మ♦కుటమును వేదిసామీప్యంబునం బడె ♦ మేదినిపయి
సంగరంబును జేయు♦సమయంబునన్; హిరణ్యకశిపునిదియా న♦హార్యవీర్యుఁ
డాతఁడు నా తాత ♦ కగును బూర్వుఁడు వానిఁ జంపంగ నెవ్వరు ♦ చాలరనిని
తే. వ్యాధిమృత్యుద్వయంబున ♦ భయము లేక
యతఁడు వర్ధిల్లుఁ బగలందు ♦ నట్లె రాత్రి
యందు సంధ్యాద్వయంబున♦యందుఁ జావు
పొందకుండ వరంబును ♦ బొందె నతఁడు. ౧౮ 1023

తే. ఆర్ద్రమగువస్తువునఁ గాని ♦ యట్లె శుష్క
వస్తువునఁ గాని యేశస్త్ర♦వరముచేతఁ
గాని యేయస్త్రమునఁగాని ♦ వాని కంత
మొందకుండఁగ విధివర ♦ మొకఁడు గలదు. ౧౯ 1024

క. తనపుత్రుఁడైన ప్రహ్లా,దునితో వాదంబు గల్గెఁ ♦ దుది నద్ది భయం
బును గల్గఁ జేయునదియై, కొనసాగెను; వాద మిట్లు ♦ కొంకక చేయన్. ౨౦

తే. సకలలోకభయంకర♦ప్రకటశక్తి
ధీరుఁడైనట్టి విష్ణుమూ♦ర్తియును సర్వ
దృశ్యుఁడైన ప్రహ్లాదుని ♦ ధీరుఁ గావఁ
బూని నరసింహరూపంబుఁ ♦ దాను గొనియె. ౨౧ 1026

క. కనులను జూచినదంతయు, విను రావణ! కలఁత నొందె ♦ వీరుని దనుజేం
ద్రుని నాహిరణ్యకశిపుని, దనకరములఁ బట్టి తిగిచి ♦ తనయంకమునన్. ౨౨

తే. జక్క నిడుకొని నఖముల ♦ నుక్కు చెడఁగఁ
జించి చెండాడె నాతఁడే ♦ చిత్రరీతి
ద్వారమందున్నవాఁడు నా ♦ వాసుదేవుఁ
డాతఁడె నిరంజనుండునై ♦ యలరువాఁడు. ౨౩ 1028

చ. సురతతి నాదిదేవుఁడయి ♦ శోభిలు నాభగవంతుతత్త్వమున్
వరుసగఁ జెప్పువాఁడ విను♦వాంఛ యొసంగునయేని పల్కెదన్
బరమమనోజ్ఞభావమున ♦ వార్తను దానిని నీమనంబునన్
నిరతము నిల్పఁగాఁ దగును; ♦ నిర్జరనాథుల వేలసంఖ్యలన్. ౨౪ 1029

క. సురలను బదివేవుర నం,బరగతమునిసప్తకమ్ము ♦ బహుసంఖ్యల నా
పరమేశుఁడు వశగతులుగ, నురుశక్తి నొనర్చె లీల ♦ నొప్పెడు పోల్కిన్.

క. తొలుతన్ ద్వారస్థలమున, నిలిచిన యాతండె యట్టి ♦ నిర్భరశక్తిం
జెలువారువాఁడు; నా విని, పలికెన్ బలితోడఁ ద్రిదశ♦వైరియుఁ గడఁకన్,

సీ. మృత్యువృతోడఁ ద్రే♦తేశ్వరుం డుగ్రతాంతుఁ డోకఁడుండఁ జూచితి♦నుదగ్రమును
భయము గల్పించురూ♦పమునఁ జెలువారుచునుజ్జ్వలజ్వాలుఁడై ♦యొప్పిపాశ[న
హస్తుఁడై యూర్ధ్వరో♦మావళియై తగువరుణుని గాంచితిఁ; ♦ బటుతరముగ
దంష్ట్రిలు వెలయంగఁ ♦ దగినవిద్యుజ్జిహ్వ సర్పవృశ్చికరోమ♦సంజ్ఞుల, మఱి
ఆ. భీమవేగుఁ డగుచు ♦ వెలయు రక్తాక్షుని
సర్వసత్వభయదు ♦ గర్వయుతుని
గాంచినాఁడ నతఁడు ♦ కమలమిత్రునిబోలి
దుర్నిరీక్ష్యుఁ డగుచు ♦ దురములందు. ౭౯ 1032

క. మరలింపరాక పాపుల, ధరణీశులఁ జెండి మెఱయు; ♦ దర్పంబున నా
సురవైరిని మార్కొని సం,గరమున జయమందినాఁడఁ ♦ గవ్యగుణాఢ్యా!.

ఉ. వారిని గాంచినప్పుడును ♦ బాహుబలంబున భీకరంబుగాఁ
బో రొనరించునప్పుడును ♦ బుట్టదు భీతియుఁ జింతయుఁన్ మదిన్;
గారణ మేమొ యీపురుష♦కాంతుని నేఁ దెలియంగఁ జాల కి
ట్లారయుచున్నవాఁడఁ దెలి♦యన్ వినిపింపుము దానవేశ్వరా!. ౮౦ 1034

చ. అన విని యవ్విరోచనుని♦యాత్మజుఁడౌ బలి రావణాసురుం
గనుఁగొని యిట్లు పల్కెఁ; వినఁ♦గాఁ దగు నీతఁడు లోకనాయకుం
డనఁగను ధాతనాఁగ హరి ♦ యవ్యయుఁ డంచుఁ బ్రభుండటంచు న
ద్వనుతిని గాంచు నోదనుజ♦వీర! యితండె యనంతుఁడౌఁ జుమీ. ౮౧ 1035

సీ. నారాయణుండును ♦ నరసింహమూర్తియుఁ గపిలుండు విష్ణువు ♦ కవ్రదీప్తి
ఋతుధాముఁడుసుధాముఁ♦డతిభయంకరరూపుఁడప్పాశహస్తుండు♦హతరిపుండు
ద్వాదశాదిత్యని♦భస్ఫూర్తి, యవ్యయుం డసితజీమూతతు♦ల్యాంగుఁ డమర
నాయకుండును,బురా♦ణపురుషోత్తముఁడును నిర్విగో త్రముఁడును ♦ నిర్మలుండు
ఆ. భక్తజనహితుండు ♦ భవుఁడు జ్వాలామాలి
గురుభుజుండు యోగి ♦ క్రూరహరుఁడు
జగములను ధరింపఁ ♦ జాలునీతఁడె సృజి
యించువాఁ డితండె ♦ యెలమిమీఱ. ౮౨ 1036

క. కాలుండై లోకమ్ముల, నోలిన్ హరియించుచుండు ♦ సురుబలుఁ డితఁడే
పాలకుఁడు యజ్వ యజ్ఞము, జ్వాలలనుం గ్రక్కుచున్న♦చక్రము సతమున్.

చ. కరమునఁ దాల్చువాఁడు హరి ♦ కంజవిలోచనుఁ డాను దేవతో
త్కరమయుఁ డస్లి భూతసము♦దాయమయుండు జగన్మయుండు వి
స్ఫురతరరూపధారియయి ♦ శోభిలు జ్ఞానమయుండునౌ మహా
త్తరతనుధారి దీర్ఘభుజ♦ధారియగున్ బలదేవుఁడై తగున్. ౮౩ 1033

ఆ. వీరహంత యితఁడె ♦ వీరచక్షుష్మంతుఁ
డవ్యయుండు జగము♦లందు గురువు

పరమపురుషుఁ డంచు ♦ వరమునుల్ మోక్షార్థు
లితనిఁ బొగడుచుందు ♦ రెల్లకడల. ౮౭॥ 1039

క. పురుషుం డెవఁ డీతనినే, పరమునిగా నెఱుఁగు నతఁడు ♦ పాపావళిలోఁ
జొరఁబడక యవల నిల్చును;, హరి నీతని సంస్మరించి ♦ యాదర మొప్పన్.

క. వినుతించి హోమకృత్యం,బున నలరం జేసి కామ♦ములఁ బొందుదు రీ
తనినుండి భక్తు లెల్లను;,దనుజేంద్రా! యనుచుబలియుఁ♦దమిఁదెల్పుటయున్.

చ. విని యలరావణాసురుఁడు ♦ వేగమె యచ్చటనుండి క్రోధపూ
ర్ణనయనుఁడై మహాస్త్రము క♦రంబునఁ దాలిచి పోయి దోర్బలం
బున హరినొంప; నిట్లు తను ♦ బోరున నొంపఁగఁ బూని వచ్చు నా
దనుజునిఁ గాంచి హస్తమున ♦ దారుణమౌ ముసలంబు గ్రాలఁగన్. ౯౦

చ. మనమున నిట్టు లెంచెఁ బ్రభు♦మండనుఁడౌ హరి వీని నిత్తఱిన్
దునుమను, బాపమున్ సతముఁ ♦ దోఁచినరీతి నొనర్చువాని నం
చును దలపోసి విశ్వతను♦శోభితుఁడౌ హరి బ్రహ్మకుం బ్రియం
బనుచు నదృశ్యుఁడయ్యె మను♦జాధిప! యోరఘువంశభూషణా!. ౯౧ 1043

క. హరియున్నద్వారసీమకు, సరగునఁ జని రావణుండు ♦ సరసిజనేత్రుం
బరికింపఁడయ్యె నచ్చటఁ, బరమామోదమున నార్చె ♦ బలముమెఱయఁగన్.

ఆ. ఆర్చి యంత వరుణు♦నాలయమ్మునుండి, వెడలె మున్ను దాను♦విశ్వజయముఁ
గోరి వచ్చినట్టి ♦ భూరిమార్గంబును, బట్టి జయము నొంది ♦ నట్టు లంత. ౯౨॥

అధికపాఠము ప్రథమసర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

రావణుండు సూర్యునిపైకి యుద్ధమును జేయఁబోవుట.

మ. బలిసద్మంబును దాఁటి సూర్యుని జయిం♦పన్ బూని లో నెంచి యి
మ్ముల నారాతిరి మేరుశృంగమున స♦మ్మోదంబునం బుచ్చి వే
తెలివిం బొంది యహర్ముఖోచితమునై ♦ దీపించుకృత్యోత్కరం
బులఁ జక్కం బొనరించి సూర్యతురగం♦బుం బోలుసద్యానమున్. ౧॥ 1046

తే. తా నధిష్ఠించె నావ్యోమ♦యానవరము
పవనుగమనమనోగతుల్ ♦ భాసిలంగ
విహరణక్షేత్రములఁ జాల ♦ వెలసి యరిగె;
నంతఁ దేజోమయుండయి ♦ యలరువాని. ౨॥ 1047

తే. స్వప్రకాశుని శుభదుని ♦ భాసమాన, కనకకేయూరభూషితుఁ ♦ గనకవస్త్ర
ధరుని శుభకుండలోజ్జ్వలుఁ ♦ *బరమవక్త్ర,వికసనుని రక్తమాల్యసం♦వీతవతుు.

---

* భ్రాజ స్నుఖవికాసితం-అనిమూ.

క. నిరుపమకేయూరయుగాం,తరభాసురపతకహారుఁ ♦ దతరక్తమనో
హరచందనదిగ్ధాంగునిఁ, గరముల వేయింటఁ దగఁ బ్ర♦కాశించువిభున్. ౪½
తే. ఆదిదేవు నాదిత్యు స♦హస్రాశ్వవాహ,నుని ననాద్యంతమధ్యు లో♦కనిచయముల
కెల్ల సాక్షిగ నున్నట్టి ♦ యీశ్వరునిని, నిర్జరప్రభు భాస్కరు ♦ నీరజాప్తు. ౫½
క. కనుఁగొని దానవనాథుం, డనూనరవితేజమున మ♦హామూర్తిం గని యు
న్ననిఖిలభటనాథుఁ బ్రహ,స్తుని గని యిట్లనియె నోయి ♦ శూరవరేణ్యా!. ౬½
చ. చని రవిఁ గాంచి నాదయిన♦శాసనముల్ వినిపింపు మిట్టు లా
వనరుహమిత్రుఁడైన గ్రహ♦వర్యునితో దనుజేశ్వరుండు వ
చ్చెను సమరంబుఁ గోరి యిదె ♦ చేయుము సంగర మీవు చేయవే
ననిని జయింపఁగాఁబడితి ♦ నంచు వచింపుము సత్వరంబుగన్. ౭½ 1052
తే. ఒక్కపక్షంబు వీనిలోఁ ♦ జక్క నెంచి
కైకొను మటంచుఁ బల్కుమా ♦ కదలు మింక;
ననినఁ దద్వాక్యమును శిరం♦బున ధరించి
భాస్కరునియంతికమునకుఁ ♦ బటురయమున. ౯ 1053
క. చని పింగళునిన్ దండిని, గనియెన్ ద్వారమ్మునందుఁ ♦ గ్రాలెడివారిన్
వినిపించె రావణుని యా,జ్ఞను సర్వము వారి కంత ♦ సైన్యపిభుండున్. ౧౦
క. నిలిచె మతేమియుఁ బల్కక, జలజాప్తమరీచిజాల♦సంతప్తుండై
పలుకుల వానిం గైకొని, చెలఁగెడుమోదమున దండి ♦ చేరెన్ రవినిన్. ౧౦½
ఆ. భక్తిమీఱ మ్రొక్కి ♦ ప్రహ్లదుండగు రావ,ణుని ప్రతిజ్ఞఁ దెలిపె ♦ దనుజవిభుని
పలుకులెల్ల దండి♦వలనఁ జక్కఁగ విని, శ్రీసరోజమిత్ర♦శేఖరుండు. ౧౧½
*క. తనబుద్ధి నెంచి యాతనిఁ, గని యిట్లని పల్కె; దండి ♦ కడు రయమొప్పన్
జని గెల్వు మతని లేదే, నని నోడితి నంచుఁ బల్కు♦వయ్య నియతిచేన్. ౧౨½
క. మనమున నీకెటు తోఁచునొ, యనఘా! యభ్భంగిఁ జేయ♦నగు; నేఁ గాలం
బును బుచ్చఁ జాలవ్యథగా, నను మాన్యునిపల్కులఁ గొని♦యురిగి దనుజుతోన్,
తే. పలికెనార్యోక్తినెల్లనె♦భ్భంగితనకు, నర్కుఁడాగిఁ దెల్పె నట్టులే♦యప్పలుకుల
దండివలన నెఱింగి యు♦ద్దండరీతి, విజయఘోషంబుచాటించి♦వెడలె నతఁడు.

అధికపాఠము రెండవ సర్గము సంపూర్ణము.

3 - వ సర్గము.

రావణుఁడు మాంధాతతోఁ బోరుసల్పుట.

చ. వనజహితుం ద్యజించి చని ♦ స్వర్ణమహీధరదివ్యశృంగమం
దనుపమవిక్రమం బలరు♦నట్లుగ నాసిశిఁ బుచ్చి చంద్రుతో

* బుద్ధిపూర్వం దివాకరః, గచ్ఛ దండిన్ జయ స్త్వైనం నిర్జితోఽస్మీతి వా వద-అనిమా.

నని నొనరింపఁ బోయి కమ♦లారి యొసంగెడు లోకముం గనుం
గొనియె; నటన్ రథంబుపయిఁ ♦ గోమలదివ్యసుమాభిమండితున్. ౧౪ 1060

తే. దివ్యచందనలిప్తాంగు ♦ దేవకన్య,కాభిసేవితుఁ జంద్రుని ♦ నంబరమున
నరుగువానినిగనియె;నా♦యమృతకిరణుఁ,డచ్చరలతోడరతిసుఖం♦బనుభవించి.

సీ. చుంబనసుఖములఁ ♦ జొక్కి మేల్కొనుచున్న చంద్రుని దేవవై♦రీంద్రుఁ డట్టె
కనుఁగొని సంతోష♦కలితుఁడై యచ్చోట నిల్చి పర్వతముని♦నికరనాథుఁ
గనియె; దశగ్రీవుఁ ♦ డనఘు మహాత్ముని నాతనిఁ గాంచి యి♦ట్లనియె దేవ
మానీంద్ర! స్వాగతం ♦ బే నిదె ప్రశ్నించెదను నాయదృష్టంబు♦నను నిచటికి

తే. వచ్చితిరి మీరు, రథ మెక్కి ♦ వఱలు నీతఁ
డెవ్వఁడో యప్సర స్తతు ♦ లెల్లఁ గొలువ
[1]విగతమందాక్షుఁడై యిట్లు ♦ వెడలినాఁడు
భయము సుంతయు నెఱుఁగని♦పాటుపడుచు. ౭౪ 1062

చ. అన విని పర్వతుం డనియె ♦ నర్హమతీ! వినవయ్య! [2]వత్స! యీ
తనిచరితంబు సర్వమును ♦ దథ్యముగా వివరింతు; నీతఁ డ
త్యనుపమమౌ తపోనియతి ♦ నన్నిజగంబుల గెల్చి, బ్రహ్మనున్
దనమహిమాతిరేకమునఁ ♦ దద్దయు మోదము నందఁజేసెఁ జూ!. ౮ 1063

తే. ఎద్ది సుఖములఁ గూర్పంగ♦నెసఁగుచుండు,స్థానమైయట్టిమోక్షప♦దంబుఁ జేరఁ
జనుచునున్నాఁడు లోకముల్ ♦ శౌర్య మొప్ప, నీవు గెల్చినరీతి నీ♦పావనమతి.

క. అనుపమతపమున లోకము,లను గెల్చెను; బుణ్యయుగ్వ♦లాసంబున సో
ముని ద్రావి పోవుచుందురు, ఘనమతు లేశంక మదిని ♦ గాంచక స్వేచ్ఛన్. ౯

క. శూరుండవు సత్యవ్రత,ధీరుండవు గాన నొక్క♦తెఱఁగు వచింతున్
గోరిక వినఁదగు నియమో,దారులు వీరెల్ల సాధు♦తత్త్వజ్ఞవరుల్. ౯౪ 1066

తే. కాన వీరలవిషయమై ♦ క్రౌర్య మూన
రెట్టివారైన నని పల్కె ♦ నింతలోన
నరద మొక్కండు పెనుకాయ ♦ మలర దీప్త
మగుచు జాజ్వల్యమానమౌ ♦ నంగ మొప్ప. ౧౦ 1067

క. గీతంబుల వాదిత్ర,వ్రాతంబుల నలరుచున్ జ♦వంబునఁ జనఁగాఁ
బ్రీతిం గని రావణుఁ డో,తాతా! యీరథము నెక్కి ♦ తగువిభవమునన్. ౧౧

క. చనువాఁ డెవ్వఁడొ విలస,త్తనువున నలరారుచున్ స♦తంబును మ్రోలన్
మన మలరఁ గిన్నరులు చ,క్కనిగానము చేయఁ ద్రిదశ♦కాంతలు పేర్మిన్.

తే. ఆడుచుండ మనోహరం♦బైనకలిమి,నరుగుచున్నాఁడు వీఁ డెవ్వఁ♦డయ్య యనిన
మునివరుండైనపర్వతుం♦డనియె;నితఁడు,శూరుఁడుగ్రాహవములను♦గోరు మదిని.

1 నిర్లజ్జఇవ సంయాతి భయస్థానం నవిందతి-అనిమూ. 2శృణువత్స యథాతత్త్వమ్-అనిమూ.

చ. అనిని మరల్వరా దితని ♦ నాహవరంగములందు సాయకా
లిని దనువెల్లఁ జిల్లఁబడ ♦ లీలయుఁ బోలెఁ బెనంగెఁ; బుణ్యమూ
ర్తి నితని సాధుకీర్తిని స♦తిస్థిరచిత్తుని [1]స్వామిమేలునే చే
యను దవయుంగముల్ వదలి♦నట్టి మహాత్మునిగా నెఱుంగుమా!. ౧౩౪ 1071

క. ఇతఁడే సంగరముల నుద్ధతులగుపరవీరవరుల ♦ దారుణబాణ
ప్రతతుల సేనలతోఁ జంపి తగన్ జిష్ణ్వతిథియగుచుఁ ♦ బ్రియ మలరారన్.

క. చనుచున్నవాఁడు తనమనమునఁ దోఁచినచోటికేగు ♦ పుణ్యుం డితఁడా;
వనితలు నర్తనగీతములను జక్కఁగఁ గొల్వ నితఁ డ♦లరు దనుజేంద్రా!. ౧౫

చ. అన విని రావణుం డనియె ♦ నమ్మునిఁ గ్రమ్మఱ; నీతఁ డెవ్వఁడో
చనియెడు సూర్యతేజమునఁ ♦ జక్కఁగ దివ్యరథంబుతోడ నా
విని యలపర్వతుం డనియె ♦ వీరవరా! వినవయ్య! యల్లదే
కనకవిమానమందుఁ దమిఁ ♦ గ్రాలు మహాత్ముఁడు కానవయ్యెడున్. ౧౬౪

క. సురవనితాయుక్తుండై, పరిపూర్ణసుధాంశునిభల♦పనుఁడై తగువాఁ
డురుతరకాంచన మర్త్యుల, కరుదుగ నిచ్చినమహాత్ముఁ ♦ డనుచు నెఱుఁగుమా!.

క. అతిచిత్రాభరణాంబరుఁ, డతులితతేజస్వి దివ్య♦మహా యానమునన్
గతివై ఖరిసజ్జనసంగతిచేఁ జనుచున్నవాఁడు ♦ క్రవ్యాదవరా!. ౧౮ 1076

క. అనుపల్కు పర్వతోక్తిని, విని రావణుఁ డిట్టు లనియె ♦ విశ్వనుతా! యీ
చనుచున్నరాజులందున్, ననుమార్కొని సంగరం బ♦నం దగువాఁడున్. ౧౯

ఆ. నాకు నొసఁగునట్టి ♦ నరనాథవర్యుండు, భూరితేజుఁ డొకఁడు ♦ వీరవరుఁడు
కలఁడె వేగ పల్కుఁ♦గాఁ దగుధర్మజ్ఞ!, [2]తండ్రి వనఁగ నీవె ♦ తలఁప నాకు.

చ. అని పలుకంగ రావణున♦హంకృతి నాత్మఁ దలంచి యిట్లనున్
మునిపతి పర్వతుం; డసుర♦ముఖ్య! మహీంధరవర్య! స్వర్గసీ
మను వసియింపఁ గోరుదురు ♦ మాన్యులు వీరలు సంగరంబు చే
యను దలపోయ రీనృపతు ♦ లాహవకాంక్షయె నీకుఁ గల్గినన్. ౨౧ 1079

మ. వినవయ్యా! దశకంధరా! జగతిలో ♦ విఖ్యాతుఁడై చిత్రమా
ల్యనిబద్ధాంగుఁడు చిత్రభూషణసువ♦స్త్రాలంకృతుం డున్నతుం
డనఘుం డేడగుదీవములన్ మనిచి యు♦ద్యద్దీప్తిచే నొప్పుచున్
మనుజేంద్రేంద్రుఁడునాఁగ నొప్పు నిలలో ♦ మాంధాతృనామంబునన్. ౨౨

ఉ. సంగరభిక్ష యిచ్చు దను♦జప్రవరా! యని పర్వతుం డనం
బొంగుచు రావణుం డనియె; ♦ భూపతి యెందు వసించు మానిరా
ట్పుంగవ! నాకుఁ జెప్పు వెసఁ ♦ బోయెద నానృపుఁ డున్నచోటికిం
కం గలదయ్య! దీని కధి♦కంబగు పందువు నాకు నెత్తఱిన్. ౨౩ 1081

---

1 స్వామ్యర్థే త్యక్తజీవితః-అనియూ. 2 ధర్మజ్ఞ పితా మే త్వం హి పర్వత-అనియూ.

చ. అన విని పర్వతుండు దను♦జాధిపుఁ జక్కఁగఁ గాంచి యిట్లనున్
విను యువనాశ్వపుత్త్రుఁ డతి♦వీరుఁడు రాజవరేణ్యుఁ డాతఁ డా
య్యన నిల నేడుదీవుల మ♦హాబ్ధియె సీమగఁ గల్గువాని నే
ర్పునను జయించి యిత్తఱిని ♦ బోయెడు స్వర్గమునున్ జయింపఁగన్. ౨౬

సీ. అనునంతలోన మ♦హాబాహుఁ డారావణాసురేంద్రుఁడు బ్రహ్మ♦యాదరమున
నొసఁగినవరముల ♦ నురుగర్వ మడరంగఁ గాంచె నయోధ్యాధి♦కాంతు వీరు
మాంధాతృనాముని ♦ క్ష్మాపతివర్యుని నేడుదీవుల స్వేచ్ఛ♦నేలుఘనుని
స్యందనంబును నెక్కి♦చనువానిఁ దేజంబునను జెలంగెడువానిఁ♦గనకమయము

తే. చిత్రము సమూల్యమునయి సం♦సిద్ధదంబు
నైన భాసురహారంబుఁ ♦ బూని దివ్య
తనువునం బొల్చువాని న♦త్యంతరమ్య
హారగంధాభిరాముని ♦ నమలమతిని. ౨౮ 1083

క. కనినంతనె దశవదనుం, డనియెను; సంగరము నాకు ♦ నాతిథ్యముగాఁ
గ నొసంగు మోనృపాలా!, యనురావణుఁ గాంచి నవ్వి♦యాతఁడు పలికెన్.

చ. తనువునఁ బ్రాణముల్ నిలుప ♦ దానవనాయక! యెంచవేని న
న్నని మొన మార్కొనంగఁ జను♦నంచు వచించెదు రాజుపల్కులన్
విని దశకంఠుఁ డిట్లనుఁ; గు♦బేరుని నప్పతి ధర్మునిన్ జయిం
చినతఱి భీతినొంద నిఁక ♦ క్షిత్యధిపున్ నరు నిన్ను మార్కొనన్. ౩౦ 1085

తే. కలుగఁబోవునొ భయ మోరి! ♦ ఖలవిదారి
యనుదశగ్రీవునకు, నంచు ♦ నాగ్రహమున
నతని దహియింపఁబూని న ♦ ట్లాజ్ఞ చేసె
సమరదుర్మదులయి పొల్చు ♦ సచివులకును. ౩౧ 1086

క. దనుజేంద్రునాజ్ఞఁ గైకొని, మనుజేంద్రునిపైన దుష్ట♦మతులగుమంత్రుల్
సునిశితశరతతివర్షం,బును గురిసిరి క్రూరు లగుటఁ ♦ బొంగెడుకాంక్షన్. ౩౩

చ. శరములు మేను సోఁకఁగనె ♦ చండబలంబున నొప్పుభూధవుం
డురుతరకంకపత్రముల ♦ నొక్కక్షణంబునఁ బ్రాణపంచకం
బరయక తీయువానిఁ గొని ♦ యారజనీచరముఖ్యులన్ మహో
దరశుకసారణాహ్వయుల ♦ దర్పసమగ్రుని నాప్రహస్తునిన్. ౩౪ 1088

క. మారీచు నయ్యకంపనుఁ, గోరి విరూపాక్షు నొంచె; ♦ క్షోణీశవరున్
మారుకొని యాప్రహస్తుఁడు, ఘోరాంబకపంక్తివృష్టిఁ♦గురిసెన్ మిగులన్.

తే. శరము లవ్వి శరీరసం♦స్పర్శనంబు, చేయకుండఁగ నతికౌశ ల♦చిత్రరీతి
శాతశరముల; మాంధాతృ♦చక్రవర్తి, యంత విడువక వారిపై ♦ నదరి కడఁక.

సీ. భల్లంబులును భిండి♦వాలభుసుండికల్ తోమరంబులు వైచి ♦ భీమపావ
కుఁడు శలభంబులఁ ♦ బొడవడఁచినయట్లు నొవ్వఁజేసెను; గృధ ♦ నివ్వటిల్ల;
నంతట మానక ♦ యా ప్రహస్తునిఁ బంచతోమరంబుల నొంచి♦తోడన నృపుఁ
డద్రుల ఛేదించు ♦ నవ్వజ్రమో యనునట్టి ముద్గరమును ♦ నాయుధమును

తే. గిరగిరం ద్రిప్పి క్రౌంచభూ♦ధరము స్కందుఁ
డట్టి వగులించువిధమున ♦ నతిజవమున
వైచె రావణురథముపైఁ ♦ బడఁగ వజ్ర
పాతమట్లు రథంబుపైఁ ♦ బడియె నదియు. ౩౯ 1091

క. దానం జలియించి మహా,దానవుఁ డటఁ బడియెఁ దేవ♦తల్లజుధ్వజమో
నా నిర్గతతేజుండై;, మానవపతి ప్రీతుఁ డగుచు ♦ మహిమము వెలయన్. ౪౦

క. బలమున నుప్పొంగెను, జం,ద్రులసత్కాంతులను సాగ♦రంబునఁ గలనీ
రలరారెడు క్రియ రక్షో,బలములు హాహారవముల ♦ బడలి యసువులన్. ౪౧

ఆ. విడిచినట్లు యుండి ♦ వెన రావణుం జుట్టు, ముట్టి నిలిచె; నంత ♦ నెట్టకేల
కతఁడు తెల్వి నొందె ♦ నంత లోకవిరావ,ణుండు రావణుండు ♦ గండు మిగిలి.

క. నరపతిదేహము సునిశిత,శరములఁ బీడించి యతని♦స్యందనమును ద
త్తురగముల నొంచె దోర్బల, ముఱుతరముగఁ గన్పడంగ ♦ నుద్యమ మలరన్.

చ. అరదము పోయినన్ మఱొక♦స్యందన మెక్కి నృపుండు ఘంటికా
పరమరవంబునం బ్రబలు ♦ భాసురశక్తిని వైచె రావణా
సురుపయి దోర్బలంబు తగ, ♦ శోభిలుశక్తియు సూర్యకాంతియో
నిరుపమదావపావకుని ♦ నిర్భరమై తగు మంటయో యనన్. ౪౪ 1096

క. కరము వెలుంగుచు నరపతి,కరవిచ్యుతిఁ గాంచి నిగుడఁ♦గా నాశక్తిన్
సురవైరి శూలమున ని,ర్భరవిక్రమ మలర *మిడుతఁ ♦ బావకురీతిన్. ౪౫

తే. భస్మముగఁ జేసి యమదత్త♦బాణ మట్టి
చాపమునఁ గూర్చి గుణరావ♦సంకులముగ
వైచెఁ; దద్బాణఘాతంబు ♦ వపువు నొంప
మూర్ఛితుం డయ్యె మాంధాతృ♦భూవిభుండు. ౪౬ 1098

చ. కనుఁగొని యాప్రహస్తముఖ♦కర్బురవర్యులు నంతసంబునన్
ధ్వనులను దిక్కుల న్నెఱపి ♦ దారుణరీతిగ నార్వసాగి; రా
మనుజవరేణ్యుఁ డొక్క క్షణ♦మాత్రమునన్ మును పొప్పురీతిఁ దె
ల్విని గని దుష్టమంత్రు లట ♦ వేడ్క నుతింపఁగఁ బొంగుశత్రువున్. ౪౭

క. కనుఁగొని యాతనిపరిచరు, లనూన ముదమంది యుండు ♦ టారసి మది బొం
గునితాంతకోపమున శ,త్రునికరదుర్ధర్షుఁ డగుచుఁ ♦ దోఁచి కడంకన్. ౪౮

* పతంగ మివ పావకః-అనిమూ.

తే. *పుష్పవత్తుల్యతనుకాంతి ♦ పొంగఁ జాప, మంది భీకరశరవృష్టి ♦ నానిశాచ
రేంద్రుబలములఁ బీడించె; ♦ నృపునిచాప,రవముచేతను సాయక ♦ రవముచేత.

క. కలఁతం గను పాథోనిధి, వలె రాక్షససేన లెల్ల ♦ భయమున మిగులం
జలియించె; నంత నిర్జర,బలములు మార్కొనఁగననియు ♦ భయదంబయ్యెన్.

చ. చెలఁగెడుక్రోధ మొప్ప గురు ♦ చిత్తము లత్తఱి నందడింప ని
స్తులజయకాంక్ష లుప్పతిల ♦ క్షోణివిభుం డసురేంద్రుఁ డప్పు డు
జ్జ్వలశరచాపఖడ్గములు ♦ భాసురరీతి వెలుంగ వీరులై
తలపడి పోరి; రంత నృప ♦ తల్లజుఁ డాసురవీరుఁ బూన్కితోన్. ౧౨౪ 1103

క. నరపతిని రావణుండును, శరవృష్టిని ముంచి; రట్టి ♦ సమధికకోపం
బిపుర వ్యాపించెను నా,తరుణంబున సాంద్రమగుచు ♦ దారుణమగుచున్.

క. ఇతరేతరవిజయేచ్ఛల, నితరేతరతీవ్రబాణ ♦ వృష్టిఁ దనువు లు
ద్గతరక్తధారలను దే,వతతుల్ గనఁ జిల్కఁబడెడు ♦ భంగిగ నుండెన్. ౧౨౬

చ. ధనువునఁ గూర్చి రౌద్ర మను ♦ దారుణమంత్రపురస్కృతాస్త్రమున్
దనుజవరేణ్యుఁ డుద్ధతిని ♦ ధాత్రివిభూత్తముపైని వైచె; నా
జనపతి యగ్నిబాణమును ♦ జాపమునన్ వడిఁ గూర్చి దానిచే
తన మరలించె రౌద్రశర ♦ తల్లజమున్ సురలెల్ల మేలనన్. ౧౨౭ 1106

సీ. దశవదనుండు గాం ♦ ధర్వమహాస్త్రంబుఁ బరఁగించె, మాంధాతృ ♦ ధరణివిభుఁడు
వారుణాస్త్రంబున ♦ వడి దాని మరలించె; నంత ధాత్రీపతి ♦ యసురవరునిఁ
జంపువేడుక భూత ♦ చయభయావహమగు బ్రహ్మాస్త్రమును జేతఁ ♦ బట్టుకొనియె;
రావణుండును శంక ♦ రప్రసాదంబునఁ బడసినఘోరరూ ♦ పమగు పాశు

తే. పతమహాస్త్రంబు త్రైలోక్య ♦ భయద మట్టి
కరమునం బట్టె; వారిట్లు ♦ కరములఁ గొని
నట్టి యస్త్రంబులం గాంచి ♦ యఖిలభూత
ములును జలియించె; శంకరుం ♦ డెలమి మీఱ. ౧౨౯ 1107

క. వర మిచ్చె రావణున క,ప్పరమాస్త్రము వశగతమయి ♦ భాసిలునంచున్
నిరుపమసాధన మయ్యది, కరమునఁ గ్రాలంగ ముజ్జ ♦ గంబులు మిగులన్. ౧౩౦

తే. వడఁకె స్థావరజంగమ ♦ ప్రాణితతులు
కలఁత నొందెను; సుర లెల్లఁ ♦ గళవళించి
రిదియె ప్రళయం బటంచు నా ♦ గేంద్రు లెల్ల
తలఁచి; రత్తరుణంబున ♦ ధ్యాననియతి. ౧౩౧ 1109

క. కని యావృత్తాంతంబును, మునివర్యులు గాలవాహ్వ ♦ మునఁ దగునతఁడున్
ఘనుఁడు పులస్త్యుఁడు వేగమ, చనుదెంచిరి వారికడకు ♦ సంగరమాపన్.

---

* చంద్రార్క-సదృశద్యుతిః-అనిమూ.

క. చను దెంచి నరపతిం గ,న్గొని తగునే యిట్టు లీవు ♦ ఘోరాస్త్రంబుల్
గొనఁ జాలు నింక నం చా,తని మాన్పి యనంతరంబ ♦ దనుజేశ్వరునిన్. ౬౦

క. పరిహాసోక్తుల నిపు డీ,ధరణీశుని గెల్వఁగలవె? ♦ తా నపజయ మే
వరుసను గనఁ డీతఁడు నీ,పరాక్రమము చాలు నింక ♦ బవర ముడుగుమీ.

క. అని పల్కి వారి కిరువ్వర,కును సఖ్యముఁ గూర్చి చాలఁ ♦ గుతుకంబున వే
చనిరి యథాగతపథమున, మనముల హర్షంబు పొంగ ♦ మహితగతులచేన్.

అధికపాఠము మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము

చంద్రునితోఁ బోరఁ బ్రయత్నించు రావణుని బ్రహ్మ వారించుట.

క. ధరణీసురమానులు చన, సురవైరివిభుండు తన్ను ♦ శూరునిగా న
త్తరుణమున నెంచి తనపరి, చరులెల్లను దోడరాఁగఁ ♦ జనియె నవలికిన్. ౧

సీ. పదివేలయామడల్ ♦ పరఁగుమరుత్పథంబును దాల్టఁ బుష్పకం♦బునఁ జెలంగి
దాఁటి యవ్వల బల♦దర్పముల్ మెఱయంగ సర్వసద్గుణములఁ ♦ జాలఁ గ్రాలు
హంస లేన్గలమున ♦ నరుదార నుండునో యులమరుత్పథము, న♦వ్వలను మెఱయ
దానిని వేగంబ ♦ దాఁటెను దశయోజనాయతంబగు నద్ది ♦ యంచు లెక్క
తే. పెట్టఁబడుచుండు నటనుండుఁ ♦ బెనురవముల
నలరు సితవారిధరవర్గ♦ములు త్రివిధము
లగుచు *నాగ్నేయములు పక్ష♦జాహ్వయములు
బ్రాహ్మములు నాఁగఁ బేరులు ♦ వఱలుచుండ. ౪ 1115

క. తరువాత వాయుమార్గము, గురుజవమున దాఁటె నద్ది ♦ కొనురారు నను
త్తరమై మూఁడవదగుచును, నిరతము చారణులు సిద్ధ♦నిచయము లందున్.

క. మన మలరఁగ నివసింతురు, గన నది పైదాని యట్లె ♦ గ్రాలుఁ బ్రమాణం
బున; నంతఁ జతుర్థంబగు, ననిలపథం బుత్తరించె ♦ నారావణుఁడున్. ౫౧

చ. అనవరతంబు భూతతతు ♦ లందు వినాయకుఁ గూడి క్రీడ స
ల్పును, దదనంతరంబ గురు♦పుష్పక మెక్కియె పంచమంబుగాఁ
దనరెడువాయుమార్గమును ♦ దాఁటె సహస్రదశప్రమాణయో
జనముల నొప్పు నద్దియును ♦ సర్వసరిద్వర గంగ యచ్చటన్. ౬౧ 1118

తే. అలరుచుండును గుముదాదు ♦ లైన నాగ
ము లటఁ గుంజరతతు లెన్నొ ♦ చెలఁగుచుండు
శీకరంబులఁ జల్లుచుఁ ♦ జెన్నుమీఱ
నవ్వి గంగాజలంబుల♦యందు సతము. ౭౧ 1119

---

* అగ్నేయాః పక్షజాః బ్రాహ్మాః స్త్రివిధా ఇతి సంస్మృతాః - అనివారా.

క. మునుఁగుచుఁ దేలుచుఁ బుణ్యం,బును జక్కఁగ నేకరించు♦పోలిక నుండున్;
విను రామచంద్ర! యాకరు, లనవరతము తొండములను ♦ నవలికిఁ జిమ్మన్.

[1]క. అనిలుం డాజలమును దట,మునకుం బడునట్లు వీవ ♦ ముగ్ధశరములై
గనఁబడుకుంజంబులఁ బడఁ,గ నదియె హిమరూప మగును♦గా శ్రీరామా!.

సీ. అవ్వల నాఱవ♦దగు వాయుమార్గంబు వేయియోజనముల ♦ వెలయుదానిఁ
జొచ్చి నాదానవ♦శూరుండు గురుతరదివ్యతేజా! రామ! ♦ తేజరిల్లు
పుష్పకారూఢుఁడై ♦ పోదలు నచ్చోటనే గరుడుండు నతతంబు ♦ గ్రాలు శక్తి
జ్ఞాతిబాంధవగణ♦సత్కృతుండై ; యంత వేయియోజనముల ♦ విస్తరిల్లు
తే. సప్తమంబగు పవమాన♦సత్పథంబు
నొందె; నచ్చట ఋషులెల్ల ♦ నుందు రెలమి
నవలఁ బదివేలయోజనా♦యతమరుత్ప
థమ్ము నష్టమసంఖ్యాక ♦ మమ్మహితుఁడు. ౧౩ 1122

క. కనఁబోయె; నందు గంగయు, ననిశము స్థితిఁ గాంచుచుండు ♦ నాకాశసరి
త్తనుఖ్యాతి దేవపథమున, [2]ననిలుఁడు ధరియింపఁగా మ♦హావేగంబున్. ౧౪

చ. గురుతరనిస్వనంబునఁ ద♦గుం బృథివీవర! రామచంద్ర! యం
బరమున నవ్వలన్ రుచుల ♦ భాసిలుచంద్రునివాసలోక మా
దరమునఁ దెల్పువాఁడఁ బ్రమ♦దంబు నొసంగెడువార్ల యద్ది, త
త్పరమున లోకమొందు సుఖ♦భావుకముల్ దగఁ బొల్చుచుండుఁ జూ!. ౧౫

తే. అద్ది యెనుబదివే లగు♦నామడలను
విస్తృతిం గాంచు నందుండు ♦ విధుఁడు ఖేచ
రాళి తారాగణావృతుం ♦ డగుచు నతని
[3]శతశతసహస్రరశ్ములు ♦ వితతములుగ. ౧౬ 1125

తే. అతనిమండలముననుండి ♦ యఖిలలోక
ములను భాసిల్లఁజేయు, స♦కలసుఖముల
సత్వముల కెల్ల నిచ్చుచు ♦ జగతి మించు;
నంతఁ జంద్రుండు దశకంఠు ♦ నచటఁ గాంచి. ౧౭ 1126

క. శీతాగ్నిని దహియింపఁగఁ, జేతస్సున నెంచి నట్లు ♦ చిత్రగతుల నా
దైతేయవిభుని ముంచెను, ఖ్యాతహిమప్రభల నొక్క ♦ క్షణమాత్రమునన్.

1 తతః కరికరా ద్భ్రష్టం వాయునా లోలితం భృశమ్, జలం కుంజేషు పతితం హిమం భవతి రాఘవ-అనిమా. 2 వాయునా ధార్యమాణా సా మహావేగా మహాస్వనా-అనిమా. 3 శతంశత సహస్రాణి రశ్మయ శ్చంద్రమండలాత్-అనిమా. ఈచంద్రలోకము మర్త్యలోకమునకుఁ బ్రకాశము నిచ్చునట్టి చంద్రలోకము గాదని యెఱుంగునది

చ. దనుజవరేణ్యమంత్రులు [1]ని♦తాంతహిమాగ్నికిఁ దాళలేక భీ
తిని బరివీడితాంగులయి ♦ దిక్కుఁ గ రావణుఁ డంచు నెంచి; రం
త నచట దండనాయకుఁ డు♦దారమనీషుఁడు నౌ ప్రహస్తుఁ డా
ర్తిని జయశబ్దపూర్వముగ ♦ దేనరిపూ త్తముఁ గాంచి యిట్లనున్. ౧౯ 1128
క. దనుజేంద్ర! శీతరశ్ములఁ, దనువులు కంపించెఁ బోవఁ ♦ దగ దిఁక మరలం
జను నిటనుండియె చంద్రుని,ఘనహిమరశ్ములను దనుజ♦గణముల కెల్లన్. ౨౦
తే. సాధ్వసం బావహించెను ♦ స్వాంతములను;
వీఁడు రాజేంద్ర! తనకాంతి♦వితతి శీత
కరుఁడు నాఁబడు దహనుని♦కరణి నితని
యంతరంగంబు వర్తిల్లు ♦ నంచుఁ దలఁతు. ౨౦½ 1130
చ. అనెడు ప్రహస్తవాక్యముల ♦ నా దనుజేశ్వరుఁ డాలకించి యిం
తని వచియింపరానిదగు ♦ నాగ్రహ మూని శరాసనంబుఁ జ
య్యనఁ జలియింపఁ జేసి కఠి♦నాయతరావముతోడ దానఁ జ
క్కనిగుణ మట్టె కూర్చి [2]శర♦కాండములం బరఁగించి నొంపఁగన్. ౨౧½
చ. శతధృతి యీవిధంబుఁ దన ♦ చక్కనిమానసమందుఁ గాంచి యు
ద్ధతుఁ డితఁ డంచు నెంచి త్వరఁ ♦ దా నటఁ జేరి దశాస్య! విశ్రవ
స్సుత! గురుబాహురాజిత! వి♦శుద్ధమనస్సునఁ బొల్చుచంద్రుఁ డీ
హితమతి నొంపరాదు చను ♦ మిచ్చటనుండక వచ్చినట్లుగన్. ౨౨½ 1132
చ. శరముల నొంపరా దితని ♦ సర్వజగత్ప్రియవర్తనుండు స
త్కరుఁడు ద్విజేంద్రుఁ డిట్టిఘనుఁ ♦ గాఁతియపెట్టఁగ నేల! మంత్ర మా
దరమున నిచ్చువాఁడ నది ♦ తప్పక ప్రాణము దీయు భీతినిన్
గరము తొలంగఁ జేయు నది ♦ కప్రమతిన్ స్మరియించువానికిన్. ౨౪ 1133
తే. మృత్యుభయమును దొలఁగించు ♦ మేలుఁ గూర్చు
ననిన నంజలి యిడి రావ♦ణాసురుండు
పలికె; సంతృప్తి నాపయి ♦ నలరు నేని
నే ననుగ్రాహ్యుఁడ నగుదు♦నేని తండ్రి!. ౨౫½ 1134
సీ. ఈఁదగునేని మం♦త్రేశ్వరు నా కిప్డె ధార్మికోత్తమ! సుమం♦త్రంబు దాని
జపియించి సకలని♦ర్జరులందు నిర్భయుండనయి వర్తించెద ♦ వనజగర్భ!
దానవులందుఁ ద్రి♦దశులందుఁ బక్షులయందు నామదిని భ♦యంబు లేక
యుండఁగా వలెనంచు ♦ నొగిఁగోరుచుందును;గానని మ్మామంత్ర♦మోనితాంత
తే. ధర్మబుద్ధి! మహాత్మ! మీ♦దయను నాకు
భయము గల్గదు నా విని ♦ బ్రహ్మ పలికె

1 స తు శీతాగ్నినా శీఘ్రం-అనిమూ. ఇట శీతాగ్ని యనఁగా శీతబాధ యని యర్థము చేసి
కొనవలెను. 2 నారాచైస్తం హ్యపీడయత్-అనిమూ.

మంత్ర మొసఁగెద నీకు నీ♦మంత్రవరముఁ
బ్రాణములు పోవునట్టివి♦పత్తునందు. ౨౮

క. ఉపయోగింపం దగు నం, చిపుడే వచియించువాఁడ ♦ నెప్పుడు దానిన్
జప మూని చేయకుము దై,త్యపతీ! శుభదంబు మంత్ర ♦ మది యగుఁగానన్.

తే. అక్షసూత్రము గొని దాని♦నమలభక్తి, జపము చేయుము నీ కప♦జయము లేదు
జపము మానిన సిద్ధింప♦దపరిమితసు,ఫలదమయ్యును; వినుమింకఁ♦బరమనియతి.

క. ఆమంత్రము వచియించెద, నోమాన్యా! దాని నొక్క♦మొగిఁ గీర్తింపన్
భీమాహవముల విజయం, బేమియు సందియము లేక♦యే గల్గుఁ జుమీ. 30

సీసమాలిక:—

దేవదేవేశ! యో♦దివిజాసురనమస్కృతా! మహాదేవ! వం♦దనము నీకు
భూతభవ్యా! హర! ♦ భూరిపింగళనేత్ర! బాలుండ వగుదు రూ♦పమున వృద్ధ
వలె నుండుదువు,నీవు♦వైయాఘ్రవసనచ్ఛదుఁడవ,ట్టి యారుణే♦యుఁడవు,త్రిజగ
ముల కీశ్వరుఁడవు, వి♦భుండవు, హరుఁడవు,హరితనేమివియుగాం♦తాగ్ని వనలుఁ
డవు, లోకపాలకుఁ♦డవు, లోకశంభుండ, వట్టి మహాభుజుఁ ♦ డనఁగ నీవె
యోమహాదేవేశ! ♦ యోమహాశూలి! మహాదంష్ట్రి! కాలంబు ♦ నగుదు వీవు,
కాలరూపివి, నీల♦కంఠుండవు, మహోదరుఁడ వీవు, దేవాంత♦కుఁడవు, వేద
మయుఁడవు,మఱి యున♦వ్యయుఁడవు,పశుపతివగుదువు, శూలంబు♦హస్తమందు
బట్టియుందువు, నేత, ♦ వట్టివిధంబున గోప్తవు, శివుఁడ వ♦గుదువు, హరివి [వి
జటి,ముండియు,శిఖండి,♦పటుయశుండు,లగుడి యననొప్పుదువు,నీవె♦యఖిలగణ
భుఁడవు, సర్వాత్మవు, ♦ భూతేశ్వరుండవు, సర్వభావనుఁడవు, ♦ సర్వదుఁడవు
సర్వహారివి, మఱి ♦ స్రష్టవు, గురుఁడ, వవ్యయుఁడవు,ధూర్జటి♦వియుఁ, బినాకి
యనఁబడు వాఁడ,వో♦యఖిలేశ్వరా! దేవుఁడవు,కమండలుధరుం♦డవు,మహాత్మ!
మాననీయుండవు, ♦ గానప్రియుండవు. ప్రణవస్వరూపివి, ♦ పార్వతీశ!
యర్హణీయుండవే ♦ యగుదువు,సామవేదగుఁడవు, మృత్యువ♦వగుదు, మృత్యు
దూతవు, పారియా♦త్రుఁడవు, సువ్రతుఁడవు,బ్రహ్మచారి వనంగఁ ♦ బరఁగు దీవు
యోగివి, గృహి వన ♦ నొప్పుదు, వీణాపణవతూణవంతుఁడ ♦ వవుదు వీశ!
యమరుఁడ వీవె, యో♦యఖిలేశ! దర్శనీయుఁడ వీవె, బాలసూ♦ర్యనిభమున
భాసిల్లువాఁడవు ♦ భగవంతుఁడవు శ్మశానములఁ జరించెద ♦ వుమకుఁ బతివి,
శత్రుంజయుండవు ♦ జ్వరహర్త వగుదువు పాశహస్తుండవు, ♦ భానుదంత
పాతనుండవు మఱి ♦ భగనేత్రహర్తవు ప్రళయకాలస్వరూ♦పంబు నీవె
యుల్కాముఖుండవై ♦ యొప్పువాఁడవు నీవె యగ్నికేతుఁడవీవె♦యమలమునివి,
దీప్తుండ వగుదువు ♦ దివ్యరూపుఁడవు విశాంపతి వన నీవె ♦ సర్వభంగు
లను సమర్థుఁడ వీవె ♦ యనఘాత్మ! యున్మాదమోహనకరుఁడవు ♦ భూరిగివిజ

పతివి వామనుఁడవు ♦ వాసుదేవుఁడవు ప్రాగ్దక్షిణ్యుఁడను పేరఁ ♦ దగుదు వీవ
చక్రహస్తుండవు ♦ సకలచమూ స్తంభనుఁడవు ప్రతిష్టంభ♦నుఁడవు సర్వ
కాలరూపివి ఋతు♦కర్తవు మఱి ఋతునవు మధుకాత్ముండ ♦ వపుదు వీవు
మధువవు శ్రీకర♦సుహాసీయమూర్తివి శ్రీశజనాననుఁ డనఁ ♦ జెలఁగు దీవు
జగముల సృజియించు ♦ సరసిజయోనివి కర్త వజుఁడ వీవె ♦ కరుణ మెఱయు
పురుషుండ వగుదువు♦హో శాశ్వతుం డీతఁ డనఁగవానస్పత్యుఁ♦డనఁబడుదువు
వర్ణత్రయుఁడు భూత♦భావనుండు త్రినేత్రుఁ డఖిలధర్మాధ్యక్షుఁ♦డనఁగ నీవ
పరికీర్తితుఁడవు శ్రీ♦పాలకా! యోవిరూపాక్ష! భానవ్యయుతతు♦ల్యప్రభా! మ
హాత్మకా! బహునేత్ర!♦యఖిలదేవేశ్వరా! యభిదేవ! తుహినప్ర♦భాంకితజట!
పూర్ణేందుతుల్యాస్య! ♦ పూర్ణకృపాఢ్య! నర్తక! లాసక! శరణ్య!♦రమ్యరూప
సర్వదేవాత్మకా! ♦ సాధుసుబ్రహ్మణ్య! సర్వభూతనివాస! ♦ సర్వబంధ!
మోచకా! వంచక! ♦ మోహన! సర్వైకధారీ! వరోత్తము ♦ ధాతృరూప!
భక్తసంఘాభీష్ట♦వారప్రదా! హరి శ్మశ్రురాజిత! ధను♦ర్మహిత యనఁగఁ
బరమాత్మ! లోకాధి♦పతి! సనాతన! యని పిలువంగఁ బడుదువు ♦ ఖలజనహర!
యనెడునీనామాష్ట♦కాధికశతసంఖ్య నేను వచించిన♦దీని నుత్త
మమును బాపహరము ♦ నమలఫలప్రదంబును శరణార్థుల♦కును శరణ్య
మును దశగ్రీవ! నీ♦వును భక్తి జపియింపు మరివినాశక మిద్ది ♦ యగునటంచుఁ
దన్మంత్రమును బ్రీతి♦దనుజేంద్రునకొసంగి కమలోద్భవుఁడు శాశ్వ♦తమగునాత్మ

తే. లోకమున కేగె; దానవ♦లోకభర్త
బ్రహ్మచే నిట్లు వరములఁ ♦ బడసి మరలఁ
దిరుగఁ బూనుచు హర్షంబు ♦ దీటుకొనఁగ
దుష్టమతి మాన కాత్మకుఁ ♦ దోఁచినట్లు. ౫౨౪ 1139

క. చరియించుచు మార్గంబున, ధరణీశమహర్షిదివిజ♦తల్లజకన్యో
త్కరమును గంధర్వులనూ,త్నరుచిరయౌవనముగల్గు ♦ తరుణులఁ బట్టెన్.

అధికపాఠము నాల్గవ సర్గము సంపూర్ణము.

---

౫ - వ సర్గము.

రావణుఁడు కపిలమహర్షిని గాంచి యుద్ధముచేయఁ బూని యవమానము నొందుట.

చ. [సరసిజసూతి యీపగిది ♦ సద్వరముల్ దశకంఠనామక
ర్బురపతి కిచ్చి వే స్వపద♦ముం గనఁ బోఁనగ రావణుండు స
ద్వరములఁ బొంది పూర్వగతి ♦ వైభవ మొప్పఁ జరించుచుండె] ని
క్కరణిని గొంతకాలము ని♦కామముదంబున లోకజాలముల్. ౪ 1141

క. కనుచుం బౌరుషమును తీ,వివి జూపుచు లంక కరిగి ♦ వేడుక మరలన్

జని జయ మందెడుకాంక్షను, దనపురమును వెడలి సచివ♦తతి గొలువంగన్.

క. పడమరదిక్కున రాజిలు, కడలికిఁ జనె; దానినడుమఁ ♦ గలద్వీపమునన్
బడబానలనిభదీప్తులు, గడు మెఱయ మహాత్ముఁ డొకఁడు ♦ కనఁబడెనంతన్.

క. నిరుపమకనకచ్ఛాయలఁ, బరఁగెడు దేహంబుతోడ ♦ బ్రహ్మర్షి యొకం
డురుతరతప మొనరుచుచున్, బరికింపఁగ నయ్యె నొకఁడె ♦ పంక్తిగళునిచేన్.

ఆ. ప్రళయకాలమందు ♦ భాసిల్లు ననలుండు
పైకి లేచినట్లు ♦ భయదరూపుఁ
డగుచుఁ గానఁబడియె ♦ నతఁడు దేవతలందు
దేవవిభుని మాడ్కిఁ ♦ దేజరిలుచు. ౨౪ 1145

సీ. గ్రహములలోన భా♦స్కరునిచందంబున మృగములఁ బంచాస్య♦ముగతి నేనుఁ
గులలోన దేవేంద్ర♦కుంజరోత్తమమట్లు పర్వతంబుల మేరు♦పర్వతంబు
భంగి వృక్షమ్ములఁ ♦ బారిజాతమురీతిఁ గ్రాలునాపురుషునిఁ ♦ గర్బురపతి
కుండంబు నడుము ను♦ద్దండంబుగా వెల్గు ననలునిరీతిగా ♦ నమరువానిఁ

తే. [1]గమ్రబహువిధరవముల ♦ గర్జనంబు
చేయువానిని లంబహ♦స్తాయతభయ
దుని మహాజాను భూరిదం♦ష్ట్రుని వికటుని
గంబుకంఠుని బింగాక్ష♦కలితు ఘనుని. ౩౪ 1146

తే. మఱియుఁ గైలాసశిఖరంబు ♦ మాడ్కి నున్న
తాంగు మండూకకుక్షి ర♦క్తాంబుజాస్యుఁ
[2]బద్మపదతలు భీమరూ♦పంబుగల్గు
వాని గురుకాయు గురుతర♦స్వనుని మునిని. ౬౪ 1147

క. అనిలుని మనమును వేగం,బున నోడించిన మహాత్ము ♦ భూరిభయదమూ
ర్తిని నాబద్ధనిషంగుని, గనదుద్యచ్చాపరాఘ♦కలితుని నమలున్. ౭౪ 1148

క. జ్వాలాళిపరిక్షిప్తుని, నోలిం జిఱుగంటగుంపు ♦ లొక్కటమ్రోగి ధ్వనుల్
చాలఁగఁ జేయఁగ నొప్పెడు, శ్రీలలితుని [3]కర్బురసర♦సిజమాలికలున్. ౭

క. తనవక్షంబున రాజిలఁ,గను ఋగ్వేదంబు భంగిఁ♦గాఁ జూడఁగనై
కనకసరోరుహమాలిక, లనూనరుచి మించఁ దాల్చు♦నట్టి మహేశున్. ౯

క. కనకాచలసన్నిభు నా,మునివర్యుని నంజనాఖ్య♦భూమీధ్రమునాఁ
దనరారు పంక్తికంఠుఁడు, కని యుద్ధముఁ జేయఁబూనఁ♦గాఁ దగు ననుచున్.

చ. తనసచివాళితోడను ని♦తాంతబలంబున శూలశక్తులన్
ఘనతరయష్టిపట్టసని♦కాయములన్ ధరియించి రావణుం

---

1 గర్జంతం వివిధై ర్నాదైః-అనిమూ. 2 పద్మపాదతలం భీమమ్-అనిమూ. 3 కర్బురము = స్వర్ణము.

డనితరనాద మొప్ప మది♦యందు భయం బొకయింతలేక నా
ర్చెను; ముని, వ్యాఘ్రముం గనిన ♦ సింహముపోలికఁ బెంపుమీఱఁగన్. ౧౧

క. శలభముఁ గనుదంతీంద్రము,వలె ఛాగము గాంచు మేరు♦పర్వతము క్రియన్
జెలఁగెడు నదివేగముగను, జలనిధిగతి నప్రకంప్య♦సత్త్వం డగుచున్. ౧౨

క. పురుషుం డాతఁడు దితిజే,శ్వరుఁ గని యిట్లనియె; నీకు ♦ శ్రద్ధయు మది సం
గరమునఁ గలదే నిప్పుడె, పరిమార్చెద, దుష్టమతివి ♦ పరికింపంగన్. ౧౩

ఆ. అనియె; [1]నంత రావ♦ణుని వేగమునకంటె
వేయిమడుఁగు లెక్కు♦వే యగు జవ
ములు సహస్రములు స♦కలలోకభయదముల్
గానఁబడియె హాని♦కాంతునందు. ౧౪ 1155

సీ. గ్రహములపంక్తినాఁ ♦ గ్రాలె నాతనిదృష్టి యద్భుతంబుగ నట్టి♦యవసరమున
దంతముల్ గొఱుక ను♦ద్భవమగుచప్పుడు యంత్రశబ్దమువలె ♦ నతిభయంక
రముగ నత్తఱిఁ బర్వె; ♦ నసులధర్మము తపం బఖిలజగత్సిద్ధి ♦ కాశ్రయములు
గానుండునవి ముని♦కాంతు నూరుద్వయమున నొప్పునగగుఱిఁ♦గనఁబడియెను

తే. బంచశరుఁ, డట్టులే కటి♦భాగమందుఁ, జెలఁగి రంత విశ్వేదేవ♦తలు మరుత్తు
లతనిశీర్షస్థలంబున♦యందుఁ దగిరి, వసువు లెనమండ్రు మధ్యమ♦భాగమందు.

క. కనఁబడి రాతనికుక్షిన్, వననిధు లొప్పారె, దెసలు ♦ పార్శ్వస్థములై
తనరారె, సర్వసంధులఁ, గనఁబడియెన్ మారుతములు ♦ కడుఁ జిత్రముగన్.

తే. పృష్ఠభాగమునందును ♦ బితరు లలరి
రతనిహృద్భాగమున బ్రహ్మ ♦ యపుడు తోఁచెఁ
బావనములగు గోభూసు♦వర్ణదాన
ములు తదీయలోమాశ్రితం♦బులుగ నొప్పె. ౧౯ 1158

క. హిమగిరియు హేమకూటం,బు మందరము మేరుభూధ్ర♦మును [2]నరుఁడా బ్ర
హ్మమునీంద్రునస్థిసంభూ,తములుగఁ జూపట్టె నట్టి♦తరుణమునందున్. ౨౦

క. ధరణియు వక్షస్స్థలమై, పరఁగె శరీరంబునను న♦భము వ్యాపించెన్
వరమునిశరీరసంధుల, నరుదుగ సంధ్యాద్వయంబు ♦ నగపడి వెలసెన్. ౨౧

సీ. జలదమ్ము మేహన♦జనితమై యలరారె బాహువులందును ♦ బరఁగి రపుడు
ధాతృవిధాతలు, ♦ తద్ధస్తములభగపూషాహ్వయులు పుట్టి ♦ పొలిచి; రంత
నా ముతాకుంబగు♦నైరావతము, శేషవాసుకికంబళా♦శ్వతరు లప్లి
కర్కోటకుఁడు ఫణి♦కాంతుఁడై తగుధనంజయుఁడు తక్షకుఁడనఁ♦జాలునతఁడు

తే. మఱియు నుపతక్షకుండును ♦ మానికరజ
ములను దగ నాశ్రయించి యి♦మ్ములను ఘోర

---

1 తథా వేగసహస్రాణి సంశ్రితాని త మేవహి-అనిమూ 2 నరం తు తం సమాశ్రిత్య-అనిమూ.

విషము వెడలంగఁ గ్రక్కుచు ♦ వెలసి, రగ్ని
వదనమున, రుద్రులుఁ స్కంధ♦భవులు నైరి ౨౪ 1161

తే. పక్షమాస ర్తువులు నగు ♦ భవ్యదంష్ట్ర
లందుఁ; గుహవనఁబడుచున్న ♦ యమవనయును
నాసయందును, దానిరం♦ధ్రములయందు
వాయువులు తోఁచె గళమున ♦ వాణిదేవి. ౨౫ 1162

క. కనఁబడియె సరస్వతియనఁ, జను నామెయె; నశ్విదేవ♦సంజ్ఞలు చెవులం
దునఁ దోఁచిరి, శశిభాస్కరు, లనూనతన్నేత్రభూతు ♦ లైరి, రఘువరా!. ౨౬

తే. వెలసె వేదాంగములు బహు♦విధములైన
యజ్ఞములును సువృత్తవా♦క్యములు దేజ
మఖిలసిద్ధులు తపము ల♦య్యవసరమునఁ
దన్నరాకృతిమునివరు♦తనువునందె. ౨౭ 1164

చ. కనఁబడఁ గాంచి రావణుఁడు ♦ కార్ముకము న్శిలీముఖంబులన్
మునివరు నొవ్వ నేయ జవ♦ముం గనరాఁగ నతండు లేచి యో
దనుజశిశూ! క్షణంబు నిలు ♦ దర్పము చూపుదుగాని యంచు నా
తనిఁ *దనముష్టిఘాతమునఁ ♦ దద్దయు నొంపక నుంత నొంచినన్. ౨౮ 1165

క. మునివర్యముష్టిఘాతం,బున వక్షము నొవ్వఁ బంక్తి♦ముఖుఁ డిల వ్రాలెన్
దనుజునిపాటున కోర్వక, తనపైఁ బడవచ్చుదనుజ♦తతి నిజశక్తిన్. ౨౯ 1166

చ. పరుగిడఁ జేసి యమ్మునియు ♦ భాసురపంకజమాలికామనో
హరగురువక్షుఁడై కదలు♦నద్రివిధంబున బుద్ధ్రయాగతిన్
బరఁగి సమీపదేశమున ♦ వైరిభయంకరరూపమా గుహాం
తరమును జొచ్చె; మేలుకొని ♦ దానవనాయకుఁ డాత్మనుంత్రులన్. ౩౦ 1167

ఆ. తాను పిలిచి యిచటి ♦ మౌని యెచ్చటి కేగె
నో ప్రహస్త! చెపుమ ♦ యో శుకాఖ్య!
చనియె నెట కతండు ♦ సారణా! చూచితే
యతనిజాడ ననిన ♦ ననిరి వారు. ౩౧ 1168

క. అనరుఁ డీయెడ నిర్జర,దానవదర్వైకహరుఁడు ♦ తగ గుహఁ జొచ్చెన్
నా నతఁడు వేగ ఖడ్గముఁ, జే నందె సుపర్ణుఁ డహిని ♦ జేకొనుభంగిన్. ౩౨

చ. కరమున ఖడ్గ మొప్ప భయ♦కంపితదేహుఁడు గాక శీఘ్రమే
యరుదగు దానిద్వారమున ♦ నల్లనఁ జొచ్చె దురాత్ముఁ డౌట; న
త్తరుణమునందుఁ దద్బిలముఁ ♦ దానటు చొచ్చి తదంతరంబునన్
బురుషుల నంజనాచలముఁ ♦ బోలు వినీలతరాంగులన్ గనెన్. ౩౪ 1170

---

* తేన ముష్టిప్రహారేణ స్వల్పమాత్రేణ లీలయా-అనిమూ.

సీ. కేయూరములఁ దాల్చి♦యాయుధపాణులై శూరులై యరుణంపు♦హారములను
రక్తచందనమును ♦ రమణీయముగ నొప్పసంగుళీయకసమూహ♦రాదిభూష
ణాభిమండితదేహు♦లై యుండఁగాఁ గాంచె; నందు సంప్రీతిచే ♦ నాడుచున్న
మూఁడుకోటులమహా♦త్ములఁ గాంచె; వారలు నిత్యోత్సవంబుల ♦ నెగడి శాంత
తే. సాధ్వసులునయి విమలులై ♦ జ్వలనతేజు
లగుచు విహరించుచుండి రట్లలరువారి
భీమవిక్రముఁ డాసుర♦వీరుఁ డచట
ద్వారమునసుండియే కాంచె ♦ భయముమాని. ౩౬౻ 1171
[1]క. నరులాత్రికోటిసంఖ్యలు, పరభయమే లేక స్వేచ్ఛఁ ♦ బాడుచునుండం
బరికించె మునియుఁ దొలి యొక్కరణిం గన్పడియె నట్లు♦గా వారెల్లన్. ౩౭
క. మునితుల్యదేహములఁ జక్కనికాంతుల మెఱసి రూప♦కలన బలమునన్
గన నేకంబుగఁ గన్పడుచును విక్రమ మేకరీతి ♦ శోభిలుచుండన్. ౩౮ 1173
సీ. నాల్గుభుజంబుల ♦ నరుల మహోత్సాహులను గాంచె రావణుఁ♦డు నిటు వారిఁ
గాంచి గగుర్పాటుఁ ♦ గని బ్రహ్మవరమును గాంచినందున వేగ ♦ క్రమ్మఱంగఁ
గలిగె; నంతట నటఁ ♦ గమ్రభుజంగశయ్యను శయనించిన ♦ యట్టిఘనుని
బాండురంబు నమూల్య♦వస్త్రమై తగుకౌస్తుభంబున భాసిలు♦వానిఁ గనియెఁ;
తే. బురుషుఁ డాతండు శయనించి ♦ భుజగరాజు
తన్ను నంతటఁ జుట్టి యు♦ద్దండరీతి
నలర దివ్యాంగరాగముల్ ♦ హారములును
నాభరణజాలములు మెఱ♦యంగ నొప్పె. ౪౦౻ 1174
చ. సురుచిరవస్త్రధారిణియు ♦ శుభ్రతరాంగియు నై త్రిలోకసుం
దరతరభూషణంబునయి ♦ తద్దయు మించెడు సాధ్వి చారుచా
మరమును దాల్చి హస్తమున ♦ మానితలీల నందు నుండె; నా
తరుణియె లక్ష్మి పద్మయనఁ ♦ దద్దయు లోకవిమోహనాకృతిన్. ౪౩ 1175
ఆ. అలరుచుండె; నంత ♦ నాచారుహాసినిఁ, గాంచి హర్ష మొంది ♦ కర్బురేంద్రుఁ
డాత్మ నాసుసాధ్వి ♦ నతులసింహాసనస్థను గ్రహింప నెంచి ♦ దర్ప మొప్ప.
క. తనసచివు లెవ్వరేనియుఁ, దనచెంతను లేకయున్నఁ ♦ దా దుర్మతి కా
వున [2]గరములఁ బట్టఁ దలంచెను మన్మథపరవశే శ♦చిత్త మలరుటన్. ౪౫
క. నిదురించుసర్పరాజముఁ, బొదలుచు గ్రహియింప నెంచు ♦ పోలికఁ గాలం
బదయుతుఁ బురికొల్పఁగ జక్రిదయితఁ జేకొనఁగఁ జాఁచెఁ ♦ గే లాతురుఁడై.
తే. అందు శయనించియున్న మ♦హాభుజుండు
[3]పావకావకుంఠితుఁ డయి ♦ పరఁగుచక్రి

1 త్రిస్రః కోట్యో మహాత్మనః-అనిమూ. 2 హస్తైర్గృహీతుం తా మైచ్ఛత్-అనిమూ. 3 పావకే నావకుంఠితః-అనిమూ.

యామె గ్రహియింపఁ బూనుట ♦ నాత్మ నెఱిఁగి
కప్పుకొనియున్నవస్త్రంబు ♦ కడకుఁ ద్రోసి. ౮౬ 1179

క. దనుజేంద్రుని గన్గొని చక్కనిరీతిగ నవ్వె; నతని ♦ గాటపుఁ దేజం
బున నందీప్తుండయి లో,కనిచయరావణుఁడు చాలఁ ♦ గలఁతం గనుచున్. ౮౭

క. మునిఘోరదీర్ఘవాతం,బున మూలముఁ ద్రెంప భూజ♦ము పడెడునటు వ్రా
లెను భూమిపైన నాతనిఁ, గని యిట్లని పల్కె మాని♦కాంతుఁడు ప్రీతిన్. ౮౮

క. దనుజశ్రేష్ఠా! లెమ్మా, గన ని త్తఱి! మృత్యుముఖముఁ ♦ గమలజువర ముం
డిన కతన బ్రదికినాఁడవు, చను రావణ! యిపుడు లేదు ♦ చావిట నీకున్. ౯౦

చ. అన క్షణలబ్ధసంజ్ఞుఁడయి ♦ యారజనీచరవీరుఁ డద్భుతం
బును గలిగించు విక్రమము ♦ పొంగఁగ నామహితాత్ముఁ గాంచి నం
తన మది భీతి చేరుటయుఁ ♦ దా నిలనుండి యదెట్లొ లేచి యి
ట్లనియెను రోమహర్షణము ♦ నందిన మేను చెమర్చుచుండఁగన్. ౯౨ 1183

సీ. ప్రళయానలునిపోల్కి ♦ భాసిల్లి శౌర్యసంపన్నుండ వగు నీ వె♦వండవో చెపుమ
సకలదేహాంతర♦స్థాయివై తగు దేవదేవుఁడవో నేను ♦ దెలియఁ జాల
నని దేవకంటకుం ♦ డయి దుర్మతియునైన రావణుం డాడిన♦ బ్రహ్మాననంబు
మోమునం దోఁప, జీ♦మూతగంభీరవాక్కుల నిట్లు పల్కె నో♦క్రూరదనుజ!

తే. యచిరకాలంబునందె శౌ♦ర్యమున నేను
నిను వధించెద నాచేతఁ ♦ గనుదువు మృతి
ననిన దశకంఠుఁ డతిభక్తి ♦ నంజలి యిడి
పల్కె నిట్లని చతురాస్య♦పల్కువలన. ౯౪ 1184

*క. నే నిల మృతిగనువాఁడను,గా నో మహితాత్మ! మునుపు ♦ కల్గినవాఁడే
మానుగఁ బుట్టుకఁ గనువాఁ,డే నిక మర్త్యుల్యశూరుఁ♦డే లేఁ డెందున్. ౯౬

క. సురలందుఁ గూడ లేఁ డో,పరమాత్మా! బ్రహ్మవరముఁ ♦ బాటింపనివాఁ
డరయంగ నెట్టివీరుఁడు, ధరణిన్ లేఁ డింతవట్టు ♦ తథ్యము స్వామీ!. ౯౭

క. పరిహారము లేదా యజు,వరమునకుఁ బ్రయత్నమెట్టి ♦ భంగి నొనరుపం
దరమే గాదు జగత్త్రయి, నరసిజభవువరముఁ ద్రిప్పఁ ♦ జాలు మహాత్మున్. ౯౮

క. కనఁ జాలకున్నవాఁడను, వినవయ్య! సురాధినాథ♦విబుధుండైనన్
గన మది సాధ్వస మటులైన, నను నీచే మృతియె గల్గి♦నన్ మేలుగదా?. ౯౯

క. ఇతరునివలనన్ నాకున్, మృతి గల్గక యుండుఁగాక ♦ యెపుడైనను మ
న్మృతి నీచేనైన నదా, క్షితి శ్లాఘ్యతరంబు సుమ్ము ♦ కీర్తికరము నా. ౧౦౦

* ప్రజాపతే స్తు వచనా న్నాహం మృత్యువశంగతః, నహి జాతో జనిష్యో వా మత్తుల్యో వా సురేష్వపి-అనిమా.

సీ. అని భీమవిక్రముం ♦ డైనయారావణుం డాదేవదేవుని ♦ యంగమందు
నచరాచరంబగు ♦ జగము ల్మూఁడింటిఁ గనియె వసాదిత్య♦లును మరుత్తు
లారుద్రగణములు ♦ నశ్విదేవతలు సిద్ధావళి పితరులు ♦ యమధనదులు
నర్ణవగిరినదు ♦ లఖిలవిద్యాధరుల్ శ్రుతులు త్రేతాగ్నులు ♦ వితతతార
తే. లెల్ల గ్రహములు గంధర్వ ♦ లుల్లసిలెడు
నంబరము సాధ్యచారణు ♦ లఖిలవేద
విదులు మునివర్య లాఫణి♦వితతి గరుడు
లింకనుం గల దానవు ♦ లెల్లసురలు. ౬౩ 1190

తే. మఱియు రాక్షసులును దైత్య♦మండలంబు
నూత్మరూపంబులం గొని ♦ శోభిలి రల
శయనసంస్థుని యఖిలవ♦ర్ష్మములఁ; దనిన
ధర్మచిత్తు నగస్త్యుని ♦ దాశరథియు. ౬౪ 1191

క. కనుఁగొని యిట్లని పల్కెను;, మునివర! ద్వీపస్థుఁడగుచుఁ♦బొలుచుపురుషుఁడా
తనిచెంత మూఁడుకోటులు, కనఁబడు నవ్వార లెవరొ ♦ కరుణం జెపుమా.

క. పురుషుం డట శయనించిన, నిరుపమదేహాన్వితుండు ♦ నిర్జరదైత్యో
త్కరదర్పహరుం డెవ్వఁడొ, వరమునిచంద్రా! వినంగ ♦ వాంఛ యలరెఁ జూ.

చ. అనుటయు రామువాక్యమును ♦ హర్షమునన్ విని యాయగస్త్యుఁ డి
ట్లనియె; వచించెదన్ రఘువ♦రాన్వయభూషణ! యాలకింపుమా
వినవలతేని ద్వీపమున ♦ వేడ్క వసించిన యాసనాతనుం
డనఘుఁడు దేవదేవుఁడు మ♦హాత్ముఁడునౌ కపిలుండునాఁ జనున్. ౬౭ 1194

తే అతఁడె నారాయణుండగు ♦ నాదిదేవుఁ
డలరు శంఖగదాచక్ర♦ముల ధరించి
భూతతతికి విధాతయై ♦ పాలిచి హర్త
యగుచు నాద్యంతహీనుఁడై ♦ యవ్యయుఁడయి. ౬౮ 1195

సీ. అచ్యుతుండై విష్ణు♦వై శాశ్వతుండయి తనరారు సతనిముం♦దటను నృత్య
మును సల్పువారలు ♦ ఘనులు దేవతలు నూ! తేజఃప్రతాపముల్ ♦ దివ్యరూప
మలవడునవ్వార ♦ లానరరూపుఁడౌ కపిలతుల్యులు గాఁగఁ ♦ గ్రాలువార
లనతికోపుండగు ♦ నతఁడు చూచినమాత్ర పాపనిశ్చయుఁడయి♦పరఁగుదనుజుఁ
తే. డచట బూదిగఁ బడఁడయ్యె ♦ నధిప! రామ!
భిన్నగాత్రుండునై యట ♦ వితతగిరివి
ధమున భూమిని బడియెను ♦ దారుణవచ
నాంబకంబుల నాదైత్య ♦ నమ్మహీతుఁడు. ౭౦ 1196

క త్వరపడి ఛేదించెను; భూ,వర! రామా! ఘాతుకుఁడగు♦వాఁడు రహస్యం

బరయమి వెలిఁ బుచ్చెడుగతిఁ;, జిరకాలమ్మునకు స్మృతినిఁ♦జెందెదనుజుఁడున్.

చ. దనుజులతోడ మంత్రిసము♦దాయము లుండెడుచోటి కేగి చ
య్యన సచివాళిఁ గూడుచు ద♦శాననుఁ డప్పుడె లంక కేగె; నం
చని మునిపల్కఁ దాశరథి ♦ యాస్యమునన్ స్మిత మంకురింపఁగా
ననియె మహాద్భుతం బి దని ♦ యచ్చటనున్న మహాత్ము లందఱున్. ౨౩౫

క. కన విన నాశ్చర్య మిదం, బని రచ్చటి కీశగణము ♦ లసురులతో ని
ప్పని యాశ్చర్యం బని చ,య్యనఁ బల్కిరి పిదప రాఘ♦వాంతికసీమన్. ౨౪

తే. చెలఁగుచున్నవిభీషణుఁ ♦ డలరి పలికె
నద్భుతము వచ్చె స్మృతికి ని♦దాఁ బురాత
నము మహాగాథ యనఁగ బ్ర♦హ్మముని రామ!
వింటివి గదా? మదీరిత♦వృత్త మిట్లు. ౨౪౫ 1200

క. వినిపించితి మనుహర్షం,బును నీపూజయును జిత్త♦మును బొంగింపం
గను జనియెదమన నమ్మునిఁ, గని యెల్లరచిత్తములను ♦ గరఁగించునటుల్.

తే. పలికె రాముండు; మునిసంఘ♦పతి! మహాత్మ!
యింకనున్ రావణునిచేత ♦ లెల్లఁ జెపుము
వినఁగ వేడుక యయ్యె నా♦కనుచుఁ బలుక
మునివరుం డాదరమున ని♦ట్లనియె మరల. ౨౨ 1202

అధికపాఠము ఐదవ సర్గము సంపూర్ణము.

---

౨౪ - వ సర్గము.

రావణుఁడు బలవంతముగా స్త్రీలను గొనివచ్చుట.

క. తనకుం దోఁచినయట్టులు, చనుచున్ దిక్కుల జయించి ♦ చారుతరయశం
బును సంపాదించుచు ముద,మున నింటికిఁ బోవుసమయ♦మున నొక్కతఱిన్.

క. నరపతిగంధర్వమునీ,శ్వరనిర్జరకన్యకలను ♦ సమధికగర్వ
స్ఫురణమునఁ బట్టుచున్ ద,త్పరిరక్షకతం జెలంగు ♦ పడఁతిని బురుషున్. ౧౫

క. కనినంతనె వధియించుచుఁ, దనపుష్పకమందు నేడ్చు ♦ తత్కన్యకలన్
మనమున నిర్దయతోఁ జే,ర్చి నిశాటుఁడు పోవుచుండెఁ ♦ జిత్రగతులచేన్. ౨

ఆ. యక్షభుజగమనుజ♦యాతుధానులకన్య,కలను దైత్యదాన♦వులతరుణులఁ
దా గ్రహించె; వారు ♦ తద్దయు వగలచే, బాష్పజలమువిడిచి♦బయలుపడుచు.

సీ. శోకాగ్నిసంభవా♦స్తోకజలంబుల ముంచిరి పుష్పకం♦బును నితాంత
సువ్రతలైన యా♦సుందరీమణు లెల్ల నదులు కంధిని భువ♦నముల నింపి
నట్లు శోకపువారి ♦ యాపుష్పకము నిండ నట్లొనర్చిరి; భుజం♦గాంగనలును
గంధర్వకాంతలు ♦ క్ష్మాపతిమునిపుత్రికలును దానవకన్య♦కలును దైత్య

ఆ. కన్యకలును బుష్పకంబున వందల,కొలఁది గూడి వగలఁ ♦ గుంది; రంత
దీర్ఘకేశనిచయ♦దేదీప్యమానలై, కమ్రదేహములను ♦ గ్రాలు నతులు. ౬
క. పరిపూర్ణచంద్రవక్త్రలు, స్ఫురదుద్యత్పీనకుచలు ♦ పొలుపగు [1]వజ్రో
త్కరవేదికాంతరప్రభ, లరుదుగఁ దగు నట్టిలలన ♦ లయ్యసురునిచేన్. ౬౪
ఆ. బలిమిఁ బట్టుకొనఁగఁ♦బడిరి; స్యందనకూబ
రాభములగు శ్రోణు ♦ లమరు వారు
నిర్జరాంగన లన ♦ నీటుగుల్కెడువారు
తప్తకనకరుచులఁ ♦ దనరువారు. ౭ 1209
క. మనములఁ బొంగెడువగలన్, ధనంజయార్చిస్సమాన♦దారుణశుక్సం
జనితమహాతాపంబులఁ, దనువల్లిక లట్టి వాడఁ ♦ దా రేడ్చి రొగిన్. ౮
తే. వారినిశ్శ్వాసవాయువు♦చే రయమునఁ
బుష్పకం బెల్ల తావులఁ ♦ బొక్కి మండి
యగ్నిహోత్రంబునాఁ దగె ♦ నావిమాన
మగ్నిహోత్రనిరుద్ధమై ♦ నట్లు వెలసె. ౯ 1211
క. దనుజేంద్రువశమునం జిక్కి నితాంతము శోకములను ♦ గ్రిందువడుచుఁ జ
క్కని మోములు దీనత్వముఁ, గనఁ జూపులు నట్లు కాఁగఁ ♦ గాంతామణులున్.
తే. షోడశాబ్దవయస్సుచే ♦ శోభిలుచును
సింహవశగతమృగముల♦చేష్ట లొప్ప
నేడ్చుచుండి; రందొకనారి ♦ యెంతొ యార్తిఁ
దనను దనుజుండు తినునేమొ ♦ యనుచు వగచె. ౧౧ 1213
క. ఒకయంగన దుఃఖంబున, వికలమనం బొప్ప దనుజ♦వీరుఁడు ననుఁ జం
పక మానఁడంచుఁ దలఁచెను, సకలనితంబినులు శోక♦జలధి మునుఁగుచున్.
క. తలిదండ్రుల భర్తల భ్రాతలఁ దనయులఁ జిత్తములను ♦ దలఁచుకొనుచు ని
ష్ఠులఁ బొరలాడెడు విధమున, నిలఁ బొరలిరి చాలవగల♦నేడ్చుచు మఱియున్.
[2]చ. తనయుఁడు నన్నుఁ గానక ని♦తాంతము చింతలఁ జిక్కి యెవ్విధిన్
మనఁగలఁడో, ననుం గనిన ♦ మాతయు భ్రాతయు శోకసాగరం
బునఁ మునింగి పోవుదురు ♦ పో యకటా నిజదైవతంబు భ
ర్తను నెడఁబాసి యెట్లు మను♦దాన దురాత్మునిచెంత, నేనిఁకన్. ౧౪ 1216
క. అని విలపించుచు మృత్యువు, మనమున ధ్యానించి తల్లి! ♦ మానుగ నీచెం
తను జేరునట్లు నన్నుం, గొనిపొమ్మా యముగృహమున♦కున్ గడుదయతోన్.

---

1 తథా వజ్రవేదీమధ్యసమప్రభాః-అనియు. 2 ౧౪-వ శ్లోకమునుండి యొకస్త్రీ దుఃఖించినట్లు "హాకథన్ను కరిష్యామి" అనిచెప్పి ౧౭-వ శ్లోకమునుండి బహువచనమునఁ జెప్పఁబడినది. అనఁగా నందఱు కలిసి దుఃఖించు నట్లనిభావము.

క. తొలిజన్మమున నెట్టులొ, యలఘుతరాఘం బొనర్చి ♦ నయ్యెనొ లేదే
నిల నిట్టి క్రూరమతిచే,తులఁ బడి దుఃఖాబ్ధియందుఁ ♦ ద్రోయఁబడుదునే.

క. కనఁ జాల నింక దుఃఖం,బున కిద్దానికిని నంత♦మును మదిలోనన్;
జని యిది సీ! నీచంబగుఁ, గనఁగలదే సారమిందుఁ ♦ గలయ వెదకినన్. ౧౬౪

క. జని యిది బుద్బుదతుల్యం, బనఁ దగినది మనుజలోక ♦ మన్నిఁటికంటెన్
జను నధమాధమ మనఁగా, మనుజుఁడు ధర్మాత్ముఁ డిందు ♦ మన కగపడునే.

ఆ. జగము లెల్లఁ బాడు ♦ తగ మన కిందొక్క
బంధు వైన లేఁడు ♦ బలయుతుఁడగు
నీదురాత్ముచేత ♦ నెల్ల దుర్బలబంధు
జనులు తెగిరి కాచు♦జనుఁడు లేఁడు. ౧౭ 1221

క. తారక లాయుదితార్క్యుని,చే రయమునఁ బొదుగఁబడి వి♦చిత్రంబుగఁ దే
జోరహితములగుకైవడి, నీరావణుఁ డట్టు త్రుంచె ♦ నీసున మగలన్. ౧౮౪

క. బలవంతుఁ డీతఁ డౌటం, బొలియించు తెఱంగు లేదు ♦ పో దుర్వృత్తిం
దలపోసి తన్నుఁ దానే, ఖలుగాఁ దలఁపం డిదేమి ♦ కాలమహిమమో. ౧౯౪

తే. దుష్టబుద్ధికి వీనికి ♦ దోఃపరాక్ర
మం బనూనము పరులని♦తంబినులను
బలిమిఁ బట్టుట దుష్కర్మ ♦ మిల మహాఘ
మితఁడు పరకాంతలను గూడ ♦ నెంచుకుమతి. ౨౦౪ 1224

క. కనుక వధూకృతమరణం,బును బొందఁ గలం డటంచుఁ ♦ బూనికమీఱన్
వనితారత్నము లార్తుల, మనములు గలఁగంగఁ బలుక ♦ మంచి దిటు లగున్.

క. అని తెల్పునట్లు దుందుభి,నినదమ్ములు పర్వె నల్లె ♦ నింగిని మోదం
బున నిల్చి పుష్పవర్షం,బును గురియఁగఁ జేసి రావి♦బుధు లత్తఱినిన్. ౨౧౪

ఆ. లలన లిట్లు వనిత♦లవలన మృతిఁ గల్గ, శాప మిడిన దనుజ♦సత్తముండు
నిష్ప్రభుండుగాఁగ ♦ నిల్చెఁ బతివ్రత, లపుడు పొగులునట్టు ♦ లసురవిభుఁడు.

క. మనమున నిర్గతమోదుం, డనూన తేజోవిహీనుఁ ♦ డయ్యె; నవల నా
వనితామణు లిటు లేడ్వఁగఁ, జని లంకాపురముఁ జొచ్చె ♦ శౌర్యముపొంగన్.

చ. దనుజులు తన్ను స్తోత్రములఁ ♦ దన్పఁగఁ బూర్వర మిట్లు చొచ్చి చ
క్కనిసుఖమబ్బు నింక నను♦కాంతఁ జెలంగఁగ నుండునంత; నా
తనినహజన్మయై మిగుల ♦ దారుణరూపము గల్గి స్వేచ్ఛగాఁ
దనకు లభించురూపమున ♦ ధాత్రిఁ జరించెడు నింతి పొక్కుచున్. ౨౨ 1229

క. చనుదెంచి యన్నపదముల,కును మ్రొక్కి మఱింత వెతలఁ ♦ గుందెడునాశూ
ర్పణఖను లేవఁగ నెత్తి ద,యను బూని మృదూక్తులొప్ప♦నతిశాంతముతోన్.

తే. ఊఱడించుచుఁ బలికె; *నే♦మో వచింపఁ
బూని యేడ్చెదు సోదరీ! ♦ ముందు నేమి
వగలకుం గారణమొ యిట్లు ♦ వచ్చి నాదు
పాదములపయిఁ బడనేల? ♦ పలుకు మింక. ౨౬ 1231

చ. అన విని బాష్పరుద్ధనయ♦నాంబుజయై దనుజేంద్రుచెల్లెలి
ట్లనియె; మహాబలుండవయి ♦ యన్నవునై తగు దీవు నాపతిం
దునిమితి, నందుచే మదికిఁ♦దోఁప దదేమియు భర్తలేమి స
న్ననుదురు భర్తృహీనయని ♦ యార్తి మునింగితి దాన నే నిటన్. ౨౭ 1232

సీ. కాలకేయులు వీర♦కాంతులు బలవిక్రమాఢ్యులు పదియు నా♦ల్గైనవేలు
తెగిరి నీచేత నా♦తీవ్రాహవంబునఁ బ్రాణాధికుండగు ♦ భర్త తెగియె
బలశాలి యాతఁడు ♦ భ్రాతవు నీవు నా కరికల్పుఁడవయి యి♦ట్లతనిఁ దునిమి
నాఁడవు సహజాత ♦ నాకున్న దొక్కతె యనియైనఁ దలపోయ ♦ వక్కటకట!

తే. కాన నీచేత నేను ని♦క్కముగఁ దెగిన,దానవే నైతి బంధువై ♦ తనరు నీదు
కుమతిచేత వైధవ్యదుః♦ఖమును బొంది,తిని మహార్తిని దాని నే♦ననుభవింతు.

క. దనుజేంద్ర! సోదరీపతి, యనువుగ రక్ష్యుండు సమర♦మందు నతనినిన్
దునిమియు సిగ్గును బొందవు, మనమున నిటు చేయుటెల్ల♦మంచియొ తెలియన్?.

చ. అని యిటు లేడ్చుశూర్పణఖ ♦ యాడినపల్కుల నాలకించి సాం
త్వనవచనంబులం దనిపి ♦ తా నిటుపల్కెను సామపూర్వకం
బనఁదగురీతిఁ; జాలు నిఁక ♦ నార్తిని బొందఁగ లాభ మేమియుం
గనఁబడ దొక్కమాట వినఁ♦గాఁ దగు నిన్నిఁక సర్వకాలమున్. ౩౩ 1235

క. దానంబున మిక్కిలి బహు,మానంబునఁ దన్పువాఁడ ♦ మహిళామణిరో!
నే నన జయకాంక్షులు మది, నూనఁ బ్రమత్తుండ నగుచు ♦ నొక్కవిధమునన్.

చ. శరముల వైచుచున్ రిపులఁ ♦ జంపుచు నుండుదుఁగాని యుద్ధమం
దొరులను స్వీయులం దెలియ ♦ నోసహజాతరో! యుద్ధదుర్మదున్
శరతతివైచువానిఁ గని ♦ సైఁపక చంపితి నీదుభర్తగా
నరయఁగఁ జాల నైతి నటు ♦ లౌట విచారము నొంద నేటికిన్?. ౩౬ 1237

క. ఇక్కాలంబున కనువగు, నెక్కార్యము చేయువలయు ♦ నెఱిఁగింపుము నే
నక్కఱగా నొనరించెద, నక్కార్యము నీహితంబు ♦ నాత్మఁ దలఁచుచున్.

తే. అనుపమైశ్వర్యయుతుఁడయి ♦ యలరు ఖరుని
నాశ్రయించి తత్సన్నిధి ♦ నలరు మింక
నతఁడు నీకన్నయాగుఁ గాదె, ♦ యతివ ఖరుఁడు
పదియు నాల్గువేలగు సుర♦వైరులకును. ౩౮ 1239

---

* భద్రే వక్తుమర్హసి మే ద్రుతమ్-అనిమూ.

క. పతియై వారల నడుపఁగ, మతి నీవేమైనఁ గోరు ♦ మంచి దొనరుతున్
కృతకృత్యవు గమ్మని యన, నతఁ డర్హుఁడు విక్రమాఢ్యుఁ ♦ డగునతఁ డిలలోన్.

క. పినతల్లికిఁ బుత్త్రుఁడు ఖరుఁ, డనుమానం బేల? నీదు ♦ నాదేశంబున్
గొనసాగించును సోదరి!, యనూనబలయుక్తుఁ డగుచు ♦ నాతఁడు త్వరగన్.

క. చను నా దండకమనఁబడు, వనమును బాలింప నతని ♦ బలముల కెల్లన్
దనుజేంద్రుఁడు దూషణుఁడే, చను నధిపతిగాఁగ వీరు ♦ సాంద్రబలులునూ!.

*క. మును క్రుద్ధుండగు భార్గవుఁ, డనయుం బీతావు రాక్ష ♦ సావాసము కాఁ
జనునంచు శాప మిడియెన్, గనుకనె మనవార లుండఁ ♦ గలరు ధ్రువముగన్.

తే. దండకారణ్యమునఁ బిన ♦ తల్లికొడుకు
ఖరుఁడు దితిజాధిపతియయి ♦ నిరత మీవు
చెప్పినట్టులె నెమ్మదిఁ ♦ జేయఁగలఁడు
నాతిరో! యని పల్కి సై ♦ న్యములఁ బంపె. ౪౧ 1244

సీ. పదునాల్గు వేలస ♦ ద్భటులను దోడ్కొని ఖరుఁ డప్పుడే దండ ♦ కావనంబు
నకుఁ బోయె, నా సేన ♦ లోకభంగిఘోరమౌ నాకారములుగల్గి ♦ యరిగెఁ బెలుచ
ఖరుఁ డెందు భీతిలే ♦ కయె గ్రాలుచుండుట నాసైన్యములతోడ ♦ నరిగి యందు
నిష్కంటకంబయి ♦ నెగడురాజ్యంబును బాలించె, నంత రా ♦ వణునిచెల్లె
తే. లైన శూర్పణఖయు నందు ♦ నధివసించెఁ
బ్రీతయై; తనమాటకు ♦ నేతటి ఖరుఁ
డడ్డు చెప్పక చేయంగ ♦ ననురు లెల్లఁ
దనపలుకు చేయుచుండ ను ♦ ద్దామభంగి. ౪౪ 1245

ఇరువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౨౫ - సర్గము.

రావణుఁడు మధుపురమ్ముపై దండెత్తుట.

ఉ. రావణుఁ డిట్లు ఘోరవన ♦ రాజి నొసంగి ఖరున్ స్వసోదరిన్
దా వెనఁ బంపి హృష్టుఁడయి ♦ దారుణ మౌచు నికుంభిలాఖ్యచే
భూవినుతంబునై పరఁగు ♦ భూరితరోపవనంబుఁ జొచ్చెఁ బెం
పావహిలంగఁ దమ్ములును ♦ నాతనితోఁ జని రెంతొ వేడుకన్. ౧౫ 1246

తే. లంకచెంగట నది యక ♦ లంకమగుచు
నలరు; నట యూపశతముల ♦ వెలసి చైత్య

---

* స హి శప్తో వనోద్దేశః క్రుద్ధేనోశనసా పురా, రాక్షసానా మయం వాసో భవిష్యతి నసంశయః-అనియు. ఈశ్లోకము వ్యాఖ్యగలపుస్తకమున లేదు. కథానుబంధముగా నున్నందున బుస్తకాంతమం దున్నదానిని దెనిఁగించితిని.

ములవిరాజిల్లుచుఁ సంప♦దలఁ జెలంగు
నట్లు చేయంగఁబడు మఖం♦ బరసి యతఁడు. ౩ 1247

క. కనె నందు మేఘనాదునిఁ, దనయు గ్రతనూజు శత్రు♦తరుదావాగ్నిన్
ఘనతరకృష్ణాజినధరు, నిని గుశయుఁ గమండలువును♦ నియతిం గొనుచున్. ౪

క. తనరారువానిఁ గన్గొని, చని బాహువు లట్టె చాఁచి♦ చక్కనియాలిం
గన మొనరిచి తృప్తుండై, తనయా! యిట్లుండ నేల? ♦ తత్త్వము నాకున్. ౫

క. ఎఱిఁగింపవలయు ననఁగాఁ, దఱి యెఱిఁగి వచింపనేర్చు♦ధన్యుఁడు ఘనుఁడున్
మఱియుఁ దపోవిభ్రాజితుఁ, డెఱిఁగింపఁగ నర్హుఁ డగుచు♦ నెసఁగెడుకవియున్.

క. దనుజేంద్రుని నా రావణుఁ, గని యజ్ఞసమృద్ధికొఱకుఁ♦గా నిట్లనియెన్;
వినవయ్య! దానవేంద్రా!, పని యిద్ది యుపక్రమింపఁ♦ బడువిధ మెల్లన్. ౬

ఆ. తెలుపువాఁడ నీకుఁ♦ దేటతెల్లంబుగ, నీతనూజుఁ డితఁడు♦ నియతి సప్త
యజ్ఞములను జేసె♦ నవివిస్తృతములయి, యలరె వాని పేరు♦ లనువదింతు. ౭

సీ. ఆది నగ్నిష్టోమ♦ మశ్వమేధంబు నవ్వల భూరికాంచన♦లలితదక్షి
ణలనొప్పుయజ్ఞ మ♦వ్వల రాజసూయంబు వఱలు గోమేధంబు♦ వైష్ణవంబు
నొనరించె; నిత్తఱి♦ నురుతరనియమముల్ తగ మహేశ్వరదేవ♦తాకమైన
యజ్ఞంబు చేయంగ♦ నాసక్తిఁ గని పూనె నది దుర్లభంబునా♦యందు వరము

తే. లీశ్వరుం డిచ్చెఁ దాని యు♦హీనకరుణ
నిత్తరుణమందె నంపము ల♦వెవ్వియనినఁ
గామగంబగు రథ మొండు♦ కదలుచుండు
నంతరిక్షంబునం దది♦ యడ్డు లేక. ౮ 1253

క. దేనం జీఁకటి పుట్టునొ, దానవవర! [1]తామసియనఁ♦దగు మాయను, బెం
పూని వరంబులఁ బడసెన్, దీనిం గొన సంగరంబు♦ తీవ్రముగాఁగన్. ౧౦

ఆ. సాగుచుండునపుడు♦ శత్రువుల్ సురలైన
నసురులైనఁ జూడ♦ నలవిగాక
యుండు, నెచట నీతఁ♦ డుండునొ యాగతి
తెలియఁ బడదు గాన♦ వెలయు నిద్ది. ౧౧ 1255

క. శరములచే నక్షయమయి, పరఁగెడు తూణీరయుగము♦ బవరంబుల నె
త్తరుణమునకైన దుర్జయ, మరిభీకరమైన పటుశ♦రాసన మితఁడున్. ౧౧

క. కొనియెన్ శంకరువలనన్, విను శత్రుధ్వంసకముగ♦ వెలసెడునస్త్రం
బును బొందె నిట్టివరముల, దనుజేంద్రా! వడసె నీదు♦తనయుం డిచటన్. ౧౨

తే. యజ్ఞమిద్ది సమాప్తిని♦ నందు నిపుడు నిన్నుఁ జూడ నిరీక్షించి♦ యున్నవాఁడు

1 మాయాం చ తామసీం నామ-అనిమూ.

సీతనూఱఁడు నావిని ♦ నెమ్మిఁ గనక పలికె దశవదనుంః [1]దశో♦భన మిది యగు.

తే. దీన శత్రువు లింద్రాదు ♦ లూను నియతి
ద్రవ్యముల నర్చితులు గాదె ♦ రమ్ము చాలఁ
జేయఁదగ దిది యోపుత్ర ! ♦ చేసినంతె
చాలు, నాతోడ రమ్ము వి♦శ్వనుతసుగుణ !. ౧౮౪ 1259

తే. అనుచు నింటికిఁ గొనిపోయె ♦ నాత్మజన్ము;
ననుజు లెల్లను వెంబడి ♦ నరిగి రంతఁ
బుష్పకమునుండి వేగమ ♦ పూఁపుబోఁడు
లను దమిగ్ దింపె వారెల్ల ♦ వసటఁబొంది. ౧౯ 1260

క. అనయము బాష్పసమాకుల,తను నేత్రమ్ములను సొంపు ♦ దప్పఁగ రక్షో
దనుజామరులకు రత్నము, లనఁ దగి లక్షణసమన్వి♦తాంగలతికలై. ౧౯౪

క. పలువిధములైన భూషణ,ముల స్త్రీయూనులను తేజ♦ముల వెల్గుచు ని
ప్పుల బ్రుంగినట్టు లార్తిని, బొగులుచు నందుండి రట్టి ♦ పొలఁతుల నెల్లన్.

సీ. కన్నీరునతతంబు ♦ మున్నీరుగా నొప్ప నేడ్చెడువారల ♦ నెట్లొ యొకటఁ
గాంచి విభీషణుం ♦ డెంచి ధర్మునీవు నిట్లని పల్కె; న♦హీనధర్మ
మలరు వాక్యంబుల ♦ నన్నను గని యశం బర్థంబు కులము మ♦హాత్మ!యిపుడె
నశియింపఁ జేసి దు♦ర్యశమును గల్పించునిట్టి యాచారంబు ♦ నేల చేయఁ

తే. బూనినాఁడవొ జ్ఞాతుల ♦ కైన నిద్ది, మంచి దెల్లగు నీబుద్ధి ♦ నెంచి యిట్లు
తిరుగుచున్నాఁడ విట్టి య♦తివల నెల్ల, వారిబంధుల బెదరించి ♦ బలముకలిమి.

క. పరవనిత లనుచుఁ దలఁపక, స్మరబాధితచిత్తుఁడవయి ♦ చంచద్గతి నీ
తరుణులఁ దెచ్చితి రావణ!, పరికింపుము! యిద్ది తగిన♦పనియో కాదో. ౨౦

క. నిను మీఱి మధుసమాహ్వయు,దనుజుఁడు కుంభీనసిని ని♦తాంతబలమునన్
గొనిపోయె ననఁగ రావణుఁ, డనియె; విభీషణ! యిదేమి ♦ యన్యాయంబో.

తే. మధువనం బను దోర్బల♦మండితుండు
తెలుపుమా! యెవ్వఁడో మదిఁ ♦ దెలియఁబడదు
నాఁగ సంక్రుద్ధుఁడై రావ♦ణవిభుఁ జూచి
యిట్టులనియె విభీషణుం ♦ డిద్ధరీతి. ౨౧౪ 1266

క. పరదారలఁ జెఱఁబట్టిన, పరమాఘుకర్మమునకు ♦ ఫల మిటఁ గలిగెన్
సురవైరినాథ! వినుమా, పరికింపుము మది నిదెట్టి ♦ పాపకృతియొకో. ౨౨

సీ. మన కెన్న నవ్వండు ♦ మాతామహుండగు నాతని కన్నయై ♦ యసురవర్యుఁ
డగుసుమాలికిఁ బెద్ద♦రైయు మాల్యవంతుఁ డన్ విఖ్యాతినొందుచు♦వృద్ధుఁ బ్రాజ్ఞుఁ
డును నగుఁ గద? మన♦జననికి జ్యేష్ఠయై పుష్పోత్కటాహ్వయం♦బునఁదనరుట
యెఱుఁగుదు కాదె నీ♦వింతియె కాక యస్మన్మాత కెన్న జ్యే♦ష్ఠపితయైన

---

1 నవోధన మిదం కృతమ్-అనిమూ.

తే. యట్టి యార్యుండు మాతామ♦హాగ్రజుఁ డగును
గాదె, తత్పుత్రికాపుత్రి♦కయగుఁ జుమ్ము
సాధ్వి కుంభీనసి యనంగఁ♦ జను సుకన్య
మనకుఁ గలపినతల్లి కా♦త్మజయుఁ గలదు. ౨౪ 1268

కం. అనలోద్భవయగు నామెయు, ననలయనం బరఁగు; మనకు♦ నారయ ధర్మం
బున స్వసయగు నామె మధు,దనుజుఁడు చెఱఁబట్టెఁదనదు♦దర్పముపొంగన్.

కం. తనయుండు మేఘనాదుఁడు, ఘనయజ్ఞం బొకటి చేయఁ♦గాఁ బూనెను నే
నును వారిమధ్యభాగం,బున నిష్ఠను భక్తి మెఱయఁ♦ బూనినతఱిని౯. ౨౬

కం. అనుజుండు కుంభకర్ణుఁడు, తననిద్రాగృహమునందుఁ♦ దత్పరమతియై
దనుజేంద్రా! శయనించెను, దనుజేశ్వరుఁడు మధువు తనదు♦దర్పస్ఫూర్తి౯. ౨౭

ఆ. మంత్రివరుల నెల్ల♦ జంత్రపుబొమ్మల,కరణి నుండఁ జేసి♦ సురరిపులను
బింకమణఁగ దన్ని♦ప్రియతమసౌధాంత,రమున నున్నయింతి♦మనుతఁ గొనియె.

కం. విని యీవార్తను నావల,నను నీవిఁక శాంతినే గొ♦నం దగుఁ, జంపం
గను దగఁ డాతఁడు రావణ; యనుజను నొకవరున కీయ♦నగు భ్రాతలచే౯.

తే. ఐన నీదుష్టకర్మమి♦ట్లనితాంత,పాపఫలము నొసంగెని♦ట్లివిగిదిగ
నిప్పుడే దుష్టఫలముల♦ నిచ్చె నిద్ది, విదితమయ్యెఁ గదా పృథి♦వీతలమున. ౩౦

కం. అనిన విభీషణుపల్కుల,విని యాత్మకృతాఘకృత్య♦వితతిని నొంపం
గనుబడి తప్తాంభస్సులఁ,గనుపట్టెడు సాగరంబు♦గతి నుగ్రుండై. ౩౧ 1275

తే. అనుపమానకోపంబున♦ నతఁడు తెల్ల
నరుణములుగాఁ గనంబడ♦ నఘుఁడు పలికె
నరదమును సిద్ధపఱుపుఁ డీ♦యాహవమున
కెల్ల శూరులఁ బిలిపించుఁ♦ డీయదనున ౩౨ 1276

చ. అనుజుఁడు కుంభకర్ణుఁడు మ♦హారణశూరులు రాక్షసోత్తముల్
ఘనతరసాయకాదులను♦ గైకొని వాహనరాజి నెక్కి యుం
డను జను, రావణుం డనుచు♦ నన్ను నెఱింగియు భీతిలేక క
న్యను గొనిపోయినట్టి మధు♦ నాసురు నీచుని నిష్ఠి చంపెద౯. ౩౩ 1277

చ. దనుజుని బీచమార్చి సుర♦తల్లజుని౯ రణమందు నోర్వఁగాఁ
జనియెద మిత్రసంయుతిని♦ స్వర్గపురంబును ముట్టడింపఁగా
ననిమొన నింద్రు నోర్చి త్రిద♦శాలయ మొయ్యన నావశంబునం
దును మెలఁగంగఁ జేసి కృప♦తో శతమన్యునినందునిల్పుచున్. ౩౪ 1278

చ. మరలి పురంబుఁ జేరెదను♦ మామకశక్తి త్రిలోకవిస్తృతిం
బరఁగ జగద్విశాలమగు♦ భాగ్యము గల్గఁగ స్వేచ్ఛమీఱఁగాఁ
దిరుగుచునుండువాఁడ నని♦ తెల్లముగాఁ బలుకంగ దానవే
శ్వరునిమహాజ్ఞఁ బూని బహు♦సాధనము ల్గొని యుద్ధకాంక్షచే౯. ౩౫

తే. నాల్గు వేలయక్షౌహిణుల్ ♦ నాకవిజయ
మందుఁ గల్గు పేరాళచే ♦ నవుడె తరలె;
వారి కెల్లను దానవే♦శ్వరునియగ్ర
తనయుఁడౌ మేఘనాదుఁ దు♦ర్దామశక్తి. ౩౬౫ 1280

క. పరిపాలకుఁడై ముందుగ, నరిగెఁ; దశవదనుఁ డబ్బ♦లాళినడుమ ని
ష్ఠురసాధనములఁ గైకొని, యరిగెఁ దనయన్నవెనుక ♦ నద్భుతశక్తిఁ. ౩౭౫

తే. కుంభకర్ణుండు నడచెను ♦ క్రూరకర్మ,విరహితస్వాంతుఁడైన వి♦భీషణుండు
ధర్మమతిలంకయందుండి♦ధర్మములనె,యాచరించుచుఁబురినిదా♦నరయుచుండె.

సీ. అమ్మహాభాగులా ♦ నసురులు మధుపురం బునుగూర్చి వేగము ♦ పోయి; రరద
ములతోడ దంతీంద్ర♦ములతోడ, ఖరసంతతులతోడ హయముల♦తోడనుష్ట్రి
ములతోడ నతితీవ్ర♦ములగు సర్పంబులతోడ నంబరము సం♦దు గన లేక
యుండఁగఁ జేయుచు ♦ నొక్కమొగిం బోయి; రసురులతో వైర♦మవధరించి

తే. వేనవేలుగ రావణు ♦ వెంబడించి
వెనుకనే పోయి; రంత నా♦వీరవరుఁడు
దశగళుం డేగి మధునిప♦త్తనముఁ జొచ్చి
యతనిఁ గానక తోఁబుట్టు ♦ వచటనుండ. ౪౦౫ 1283

క. కనుఁగొనియెను; గుంభీనసి,యును సాధ్వస మూని వడఁకి ♦ యొయ్యన దనుజేం
ద్రునిపాదంబులపైఁ బడి,యెను దోసిలిఁ బట్టి యాతఁ ♦ డేమను ననుచుఁ.

ఆ. ఆమె లేవ నెత్తి ♦ యేమియు భయ మూన,వల దటంచు దనుజ♦వర్యుఁడైన
రావణుండు పల్కె ♦ రాజీవనేత్ర! యే, నేమి సాయ మిడఁగ ♦ నిపుడు వలయు.

చ. అన విని యామె యిట్లను మ♦హాబల! దానవనాథ! నాయెడఁ
మనము ప్రసన్నమేని బహు♦మానము మీఱఁగ నాపతిఁ మధుం
డనఁబడు దానవేజ్యుని మ♦హాహవమందు వధింపకుండఁ గా
చిన ననుఁ గాచినట్లె యిల ♦ స్త్రీలకుఁ గల్గెడు దుఃఖరాశిలోఁ. ౪౪ 1286

తే. తలఁప వైధవ్యదుఃఖంబె ♦ దారుణంబు
దానికే భీతి నొందెద ♦ దానవేంద్ర!
వినుము కులకాంతలకు నిట్టి ♦ భీతిఁ బోలు
భయము వేఱొండు గానఁగఁ♦బడదు నిజము. ౪౯ 1287

చ. ననుఁ గని భీతి నొందకుము ♦ నాప్రియసోదరి యంచు నీవె మ
న్ననఁ దగ మాటలాడితివి, ♦ నాథుని నాకు ననుగ్రహింపు మం
చని యిటు వేఁడ నాపలుకు ♦ నాదృతిఁ గైకొని నీదువాక్యస
త్యనియతి నొందఁజేయుమన ♦ హర్షము నొంది దశాస్యుఁ డాత్మలోఁ. ౪౬

తే. సంతసం బంది నిలుచున్న ♦ సహజఁ జూచి
యెందు నీభర్త మెలఁగెడు ♦ నిపుడె చెపుమ!
యతనితోఁ గూడి స్వర్గజ♦యంబుకొఱకు
నరుగఁ దలఁచితి నీవయి ♦ నలరుకరుణ. ౪౭ 1289

క. దనుజునిఁ జంపక విడిచితి, మనమున భయ మూనవలదు; ♦ మానిని! యనఁగాఁ
జని యామె నిద్రవోయెడు, తనపతి బోధించి మది ని♦తాంతముదమునన్.

క. పలికెను బ్రాణేశునితో, బలదర్పసముగ్రుఁ డౌచు ♦ భాసిలుదశవ
క్త్రలలితుఁడు రావణుం డిదె, బలువిడిఁ జనుదెంచె మదిని ♦ భయ మూనకుమీ.

క. సురలోకమును జయించెడు, పరమప్రమదంబు మీఱ ♦ భవదన్వితుఁడై
యరుగంగఁ దలఁచె సాయం, బుగనుతి నొనఁగంగఁ దగుదు ♦ వో ప్రాణేశా!.

చ. కనుక స్వబంధుయుక్తముగఁ ♦ గ్రన్నన సాయ మొనర్పఁ బొమ్ము మి
త్రునకు సహాయకాంక్షికిని ♦ రూఢి తగం దనచేతనైన య
ట్లనువుగ సాయమీయఁదగు ♦ నన్నఁ దలోదరివాక్యరీతులన్
విని మధు వల్లె సాయపడు♦వేడ్కను దాఁ జని న్యాయరీతిగన్. ౫౧ 1293

క. దనుజేంద్రుని రావణునిం, గని ధర్మము తప్పకుండఁ♦గాఁ బూజించెన్
మనములరఁ బూజలం గొని, తనచెల్లెలిగేహమున ని♦తాంతము ప్రీతిన్. ౫౩

ఆ. పగలు జరపి తీక్ష్ణ♦భానుఁ డస్తంగతుఁ, డగుడు సుఖనస్మృద్ధి ♦ నలరి రేయిఁ
జక్కఁ బుచ్చి యవలఁ♦జనఁ బూనె, మధునను, జేజ్యఁ దతనితోడ♦ నేగ నంత.

క. చని దశకంఠుఁడు దేవేంద్రునితో సరినచ్చు మహిమ♦తోఁ గైలాసం
బును జొచ్చి ధనదువాసం,బునైన యగ్గిరిని విడిసె ♦ భూరిబలయుతిన్. ౫౫

ఇరువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౨౬ - వ సర్గము.

రావణుఁడు రంభను గాంచి మోహించుట

క. ఆగిరిపై దశకంఠుఁడు, తీఁగెల సొంపములనడుమ ♦ తెమ్మెర పొలయం
గాఁ గడునలరుచు బలముల, వేగము విడియించి పృథుల♦వీర్యము పొంగన్. ౧

క. దినకరుఁ డస్తమహీధ్రముఁ, దన కాశ్రయముగఁ జనంగఁ ♦ దా విడిసె ముదం
బును గూర్చుచంద్రుఁ డుదయిం,చెను శైలసమానకాంతి ♦ చెల్వారంగన్.

క. నానాప్రహరణసాధన,మై నిఖిలబలంబు సంద్ర ♦ మట్లు విపులతన్
గాననయి సుప్తిఁ జెందెను, దానవపతి విపులబాహు♦దర్పము పొంగన్. ౩

సీ. శైలమూర్ధంబున ♦ శయనించి యంకట విధునిపాదోపశో♦భితములైన
భోగార్హితమధర్మ♦ములఁ గాంచె; నచ్చటి కర్ణికారాపూర్ణ♦గహనములను

దివ్యకదంబనం♦దీప్తకాననముల వికసితసరసిజ♦వితతి మిగుల
గంగానదీజల♦కణములఁ జంపకాశోకపున్నాగాభి♦శోభితవన
తే. ములను మందారతరువుల ♦ లలితచూత
పాటలంబుల లోధ్రాఖ్య♦పాదపముల
నర్జునములఁ బ్రియంగువృ♦తౌళిఁ గేత
కములఁ దగరంబులన్ దగు♦కాననముల. ౫ 1300
తే. నారికేళ ప్రియాళువ♦నమహీజ
ములను దక్కినతరువులఁ ♦ బొలుపు గాంచు
వనములందు మనోహర♦వైభవముల
నలరుతావుల మదనార్త ♦ లగుచు మిగుల. ౬ 1301
క. అనుపమమధురస్వరములఁ, గన మోదము నింపునట్టి ♦ కంఠంబులతో
ననురాగము తగఁ గిన్నరు, లనూన చిత్తప్రమోద ♦ మలరువిధమునన్. ౭
తే. చక్కఁగాఁ బాడి రెలుగెత్తి; ♦ సారమద్య
మదనురక్తాత్ములై సాధు♦మద్యపాన
మత్తులౌచు విద్యాధరుల్ ♦ మానినులను
గూడి క్రీడించి రెంతయుఁ ♦ గుతుక మలర. ౮ 1303
క. వినఁబడియెను మధురస్వర,మున నచ్చరపిండుగాన♦మును యతిగణే
శునిమందిరమునఁ జేయఁగ, ననుపమఘంటాస్వనంబు ♦ నట్లు హితముగన్. ౯
సీ. మధుమాధవసుగంధ♦మహిమము ల్వెలయంగఁ దరువులు పవనసం♦తాడితంబు
లయి యాగిరీంద్రంబు ♦ నభినవవాసనాభూయిష్ఠముగఁ జేయు♦పోల్కిఁ బుష్ప
ములఁ గురిపించెను; ♦ సులలితమకరందమునఁ బుష్పరజమున ♦ మునిఁగి చారు
గంధంబుఁ దమితీఱఁ ♦ గైకొని రావణు కామంబు నభివృద్ధిఁ♦గాంచఁ జేయు
తే. చును నితాంతము వీచెఁ బ♦వనుఁడు; నపుడు
స్పర్శసుఖమును గల్గింపఁ ♦ జాలి; యంతఁ
బాట వినుటను, రుచిరపు♦ష్పతతికలిమి,
వాయుశైత్యంబునన్ శై♦లవరగుణముల. ౧౧ 1305
క. రేయియు నత్తఱి వఱలుట, నాయబ్జవిరోధి యుదయ ♦ మందుట సుమహా
కాయబలదర్పయుతుఁ డగు, నాయసురేంద్రుఁడు స్మరాంబ♦కాభిహతుండై.
క. స్మరదేవవశంగతుఁడై, పరమార్తిని నూర్పు లలరఁ ♦ బలుమాఱులు సం
దరయఁగ లేకుండఁగఁ బు,చ్చి రమాసోదరునిఁ జంద్రుఁ ♦ జెచ్చెఱఁ గనియెన్.
చ. దనుజవిభుండు మన్మథుని♦దారుణబాణనికృత్తదేహుఁడై
వనజవిరోధిఁ గాంచి పలు♦భంగుల బాధల నొందుచుండఁగా
ననుపమవస్త్రభూషణము ♦ లంగమనోరమతన్ మఱింత హె
చ్చు నటు లొనర్పఁ, బూర్ణశశ♦శోభితబింబనమానవక్త్రయై. ౧౪ 1308

తే. అచ్చరలమిన్నయై తగు ♦ నట్టిరంభ
దివ్యచందనము నలంది ♦ దివ్యపుష్ప
హారములఁ దాల్చి రుచిరమం♦దారపుష్ప
భూషితానీలకేశియై ♦ పొలుపుమిగుల. ౧౪ 1309

సీ. సురతోత్సవమునకై ♦ త్వరపడుచును, నయనాభిరామంబయి ♦ యతిపృథుత్వ
మును గాంచి యొప్పారు♦మునుజక్కఁ దాల్చుటనలరారుజఘనమ♦య్యతనుకేళి
వర్ధకమగుచుండ, ♦ భవ్యషడృతుపుష్పావళికృతమనో♦హారకలాప
భూషితదేహయై ♦ పోలఁ దలంచినననయవసంపద ♦ నమలభూష
తే. ణముల చారుత నైజసౌం♦దర్యమునను, వఱలు వేఱొకశ్రీదేవి♦భంగి నలరె
మఱియుఁదోయదయుతాభ్రము♦మాడ్కి నల్ల,నైనవస్త్రంబుఁ బైఁగప్పు♦గానెసంగ.

*చ. వనజవిరోధిబింబనిభ♦వక్త్రము చెన్ను వహింపఁ గార్ముకం
బునకును గన్బొమల్ సమతఁ♦బూని శుభంబులుగాఁ జెలంగ, నూ
తనతరపల్లవంబులనఁ ♦ దద్దయు హస్తయుగంబు మార్దవం
బునఁ దగ హస్తిహస్తములఁ ♦ బోలినయూరువు లొప్పు మీఱఁగన్. ౧౮

క. తనదునొయ్యారము చూచెడు,జనులకు నబ్బురము నీయఁ ♦ జంచద్దనుజేం
ద్రునిసేనామధ్యంబునఁ, జనుచుండెను రంభ; దనుజ♦సత్తముఁ డంతన్. ౧౯

చ. కనుఁగొని యావధూమణిని ♦ గామమహాంబకబాధితాత్ముఁడై
తనమదిఁ గల్గుకోరికను ♦ దత్తఱపాటున నేగురంభ నో
య్యనఁ గయిఁబట్టి సిగ్గుపడు ♦ నాయబలామణిఁ గాంచి పల్కె మో
మున స్మితమంకురింప; విరి♦బోఁడిరో! యెచ్చటి కేగఁ బూనితో ౨౦ 1312

క. ఫలసిద్ధి దేనిఁ బొందం, దలంచి యిటుపోవుచున్న♦దానవొ, తరుణీ!
యిల నెవ్వనికి నదృష్టము, ఫలియించునొ? నిన్నుఁ బొందు♦భాగ్య మెవనికో.

క. సరసిజకువలయవిలస,త్పరిమళ మొప్పారుచుండ ♦ భాసిల్లు త్వదా
స్యరసంబు నమృతరస మా,దరము తగం ద్రాగునట్లు ♦ త్రాగుచుఁ దృప్తిన్.

క. కనునట్టి మహాదృష్టం,బును గాంచెడువాఁ డెవండొ? [♦పౌలఁతీ! పూర్ణేం
దునిబోలి చారుకువలయ,సునయనములు గల్గి మిగుల ♦ సుందర మగుచున్.

క. తనరారు నీముఖంబున, ననుపమరీతిం జెలంగు ♦ నమృతంబును శ
క్రునిబోలి త్రాగు పుణ్యం,బును జేసినవాఁ డెవండొ ♦ పౌలతీ! చెపుమా]

తే. కనకకుంభనిభంబులై ♦ యనుపమాన
మంగళము నీయఁ జాలి క♦నంగ నందు
గానరాకుండఁ బెరిగి ని♦క్కముగ బలిసి
యున్న నీచన్నుఁగవయు నో♦యన్నుమిన్న!. ౨౪ 1318

* యస్యా వక్త్రం శశినిభమ్-అనిమూ. ఈయర్థముగలపదమే పదునాల్గవశ్లోకమునను న్నది.

తే. ఎవ్వని యురస్స్థలంబును ♦ బువ్విలుతుఁడు
మెచ్చుకొనఁ గ్రుమ్మె యాతని♦సచ్చరితము
ఫలము నొందఁగఁ జేయునో, ♦ బాల! [1]కనక
చక్రసన్నిభమై తగి ♦ చాల బలిసి. ౨౪ 1319

క. కనకమయదామయుక్తిం, గని రుచులన్ మించు నీజ♦ఘనరూపంబై
తనరారు స్వర్గము నదే,ఘనుఁ డెక్కుం గలఁడొ చెపుమ! ♦ కమ్రేందుముఖీ!.

క. నను మించుపురుషుఁ డీక్షితిఁ, గనఁ గలఁడే? యశ్విదేవ♦కాంతులు విష్ణుం
డును బోలుదురే నను నో,కనకాంగీ! యిట్టినన్నుఁ ♦ గాదని యిచ్ఛన్. ౨౬

చ. అరిగెద వేలొకో? తెలియ, ♦ నయ్యది మంచిది గాదు; చాలనుం
దరమయి యాశిలాతలము ♦ నాతిరొ! యొప్పెదు విశ్రమింపుమా
వరమతి నెన్న నన్మిగులు♦వాఁడు ప్రభుండన ముజ్జగంబులన్
దరమె కలండనంగ నను ♦ ధన్యుని జేయుము మాట లేటికిన్. ౨౭ 1322

ఉ. చానరొ యంజలిం గొని వి♦శాలయశంబున మించునీమహా
దానవభర్త వేఁడెడు, ని♦తాంత మదంకువ మీఱ నిన్ను నన్
మానసమందు [2]రాజులకు ♦ క్ష్మాపతి యంచు జగద్విధాతయం
మానినప్రీతిఁ గైకొనుమ ♦ యోకమలాయతనేత్ర! యుత్తరిన్. ౨౮ 1323

చ. అన విని రంభ యిట్లనుఁ గృ♦తాంజలియై తనువల్లి కంపముం
గనఁ గరుణింపు మిట్లు పలు♦కం దగునే? దశకంఠ! నాకు నీ
వనఁగ గురుండవౌదు; విటు ♦ లార్తిని బొందెదు నాతిమిన్నలన్
గని కరుణించి వారలను ♦ గావఁగ నర్హుఁడ వీవు శూరతన్. ౨౯ 1324

సీ. ధర్మంబునన్ నేను ♦ దానవేశ్వర! నీకుఁ గోడల సత్యంబుఁ ♦ గూర్చిపలుకు
చున్నాను; నా విని ♦ యొప్పుగఁ దనపాదములనె గాంచుచునధో♦ముఖిగ నున్న
రంభను గన్గొని ♦ రమణ నిట్లని పల్కెఁ; దనకరస్పర్శంబు♦నను నితాంత
రోమహర్షము గన్న ♦ యామహిళామణిఁ గనుఁగొని నాతనూ♦జునకు నీవు

తే. భార్యవే యైన స్నుషయనఁ ♦ బడుదు వీవు;
తరుణిరో! యన్న రంభ త♦థ్యంబటంచు
నుత్తరం బిచ్చి మఱి పల్కె; ♦ నోసురారి
పుంగవా! ధర్మమున నీదు♦పుత్రునకును. ౩౦ 1325

క. మనమలరించెడుపత్నిని, విను నీకున్ భ్రాతయగుచు ♦ వెలసెడు యక్షే
శునకుం బ్రాణప్రియతరుఁ, డనఁబడు తనయుండు గలఁ డ♦హార్యబలుండున్.

తే. ముజ్జగంబుల సత్కీర్తిఁ ♦ బొదలఁ జేసి
యలరు నలకూబరుండు నా ♦ వెలయుచుండు

1 సువర్ణచక్రప్రతిమమ్-అనిమూ. 2 భర్తుర్భర్తా విధాతా చ-అనిమూ.

నతఁడు, ధర్మంబునఁ బ్రియుఁ ♦ డగును వీర్య
మునను క్షత్త్రియుఁడగుఁ గ్రోధ♦మున దహనుఁడు. ౩౪ 1327

సీ. కాంతిని వసుధకు ♦ సముఁడగుఁ జుమ్ము; నే నతనికోరికఁ దీర్ప ♦ నాత్మఁ దలఁచి
సంకేతరీతిగాఁ ♦ జనుచున్నదాన నాదిక్పాలతనయుండు ♦ దివ్యకీర్తి
యతని నుద్దేశించి ♦ యతులితభూషణజాల మిద్దాని నేఁ ♦ దాల్చితిని
బరునిపై నుంత నా♦భావంబు వ్యాపింప దతనిపైఁ బొలసిన♦యట్లు నిజము

తే. గాన స్నుషయను సద్బుద్ధి ♦ నూని సత్య
మాత్మఁ జింతించి విడువంగ ♦ నర్హ మిపుడు;
శత్త్రుసూదన! యాతఁడ♦స్మత్ప్రతీక్ష
యుత్సుకుండయి యిత్తఱి ♦ నుండుఁ దమిని. ౩౫ 1328

క. మన మాఘునునకు ధర్మం,బున నిశ్చలరీతిఁ బొల్చుఁ ♦ బుత్త్రుఁ డతఁడు నీ
కును గాన నతనికార్యం,బునకుఁ విఘ్నంబుచేయఁ ♦ బోలదు నీకున్. ౩౬

క. నను వదలుము సజ్జనహిత, మనఁదగుమార్గమునఁ బొమ్ము ♦ ఖ్యాతి తనర నో
దనుజేంద్ర! మాననీయుఁడ, వనుపమగతిఁ బూజ్యుఁడవు మ♦హాత్మా! నాకున్.

క. నే నట్లె లాలనీయను, మానుగ నీ కనిన వినయ♦మంజులతరమై
వీనుల కింపగు నట్లుగ, దానవపతి పల్కెఁ ద్రిదశ♦తరుణీమణితోన్. ౩౮ 1331

[1] తే. నీకుఁ గోడల నౌదును ♦ నేనటంచుఁ, బల్కితివి గాదె, యిది యేక♦పత్నులైన
పురుషులందుఁ గ్రమంబగు ♦ సురల కిద్ది, శాశ్వతాచార మిద్దియే♦స్వర్గమునను;.

క. పతి యప్సరలకు లేఁ డీ,క్షితి వారొక్కరుని బతిగఁ ♦ జేకొనుటయు లే
దతివా! చాలును రమ్మని, రతిపైఁ గలతత్తఱమున ♦ రావణుఁ డంతన్. ౪౦

చ. కరములఁ బట్టి యాయతివ ♦ కాదనుచుండ శిలాతలంబునుం
దద్వరపడి చేర్చి కాముఁడు ని♦తాంతము తన్ను రతిక్రియార్థమై
పురికొలుపంగఁ గేళికిని ♦ బూని మనోరథ మెల్లఁ దీరఁగాఁ
దరుణిని బొమ్మనెన్; సురని♦తంబినియున్ దనుజేంద్రముక్తయై. ౪౧ 1334

తే. భ్రష్టమాల్యవిభూషణ♦రాజి యగుచు, [2]మత్తదంతావళాక్రీడ♦మథితమైన
శైవలిని బోలి యాకుల♦భావ మూని,యలకలును శీర్షజంబులుఁ♦గలఁగిచెదఱ.

క. వేపితకరపల్లవయై, యాపఁతియు నోర గాలి ♦ యట్లై విసర సం
తాపము గను సుమలతవలె, నాపట్టున నలఁగి కలఁగి ♦ యట్టె వడఁకుచున్.

ఆ. సిగ్గుపడుచు భీతి♦చే మోము వాడంగ, దోసి లొగ్గి బ్రదుకు ♦ నాస మాని
నాతిమిన్న యట్టె ♦ నలకూబరుని పాలి, కరిగి పడియె నతని♦యంఘ్రులపయి.

1 స్నుషాస్మి యదవోచ స్త్వ మేకపత్నీ ష్వయం క్రమః, దేవలోకస్థితి రియం సురాణాం
శాశ్వతీ స్థితా-అనిమూ. 2 గజేంద్రాక్రీడమథితా అనిమూ

ఉ. కోమలి దా నవస్థ నల♦కూబరుఁ డయ్యెడఁ గాంచి సన్మతిన్
ప్రేమముతోఁప నిట్లనియెఁ; ♦ ప్రేయసి! యిట్టి యవస్థ నీకు రా
నేమి కతంబొ నాపదము ♦ లివ్విధిఁ బట్టుకొనంగ హేతువే
మో మదిఁ దోఁప దంచనఁ ద♦నోఁగరి యార్పులపిండు పుచ్చుచున్. ౨౫౪

క. తనువల్లి కంప మొందం,గను దోసిలి యొగ్గి నాథుఁ ♦ గాంచి గిరీంద్రం
బున సాగినవృత్తాంతం,బును సర్వము నిట్లు చెప్పఁ ♦ బూనె వగచుచున్.

సీ. ప్రాణేశ! విను మల్ల♦పం_క్తికంఠుఁడు స్వర్గపురి కేగుచున్ భట♦పరివృతుఁడయి
యిట్టి యవస్థ నా ♦ కిప్పుడె కల్గించె; నినుఁ గూడువేడుక ♦ నేను వచ్చు
చుండితిఁ బాపాత్ముఁ ♦ డొక్కెడ నునుఁగాంచె,నరినిషూదన! యాతఁ♦డట్టెనన్నుఁ
గరముల బిగఁబట్టి ♦ తరుణి! యెవ్వతెవని ప్రశ్నించె, నేనున్న♦వార్త నిజము

తే. గా వచించితి దనుజుండు ♦ కామమోహ
ములకుఁ దనయాత్మ చిక్కుటఁ ♦ బలుకు లేన
దెంత హితముగ నాడిన ♦ నించుకయును
వినకపోవుట మది నెంచి ♦ వినయమలర. ౨౯౪ 1340

క. దనుజేంద్ర! నన్నుఁ గోడలిఁ,గ నెఱుంగఁగఁ దగునటంచు ♦ గాటపుభ_క్తిం
గనఁబఱచి వేఁడితిని నా,మనవిని గడఁద్రోచి బలము ♦ మహిమము వెలయన్.

ఆ. ననుఁ దిరస్కరించెఁ ♦ గనుక నీవిషయమై
మదపరాధములను ♦ మాన్యశీల!
సైఁపఁ దగుదు వీవె ♦ సౌమ్య! కాంతలకును
బురుషులకును బలముఁ ♦ బోలు శ_క్తి. ౫౧౪ 1342

క. కనఁబడ దింకెద్దియు; నన, విని వైశ్రవణాత్మజుండు ♦ వితతక్రోధం
బున రంభకు రావణుఁ డటు, లొనరించిన యపకృతుల మ♦హోద్ధతి మదిలోన్.

*క. తలపోసి ధ్యానగురుని,ష్ఠలనుండి తదీయకర్మ♦సంతతి నాత్మన్
గలయంగ నెఱిఁగి క్షణమునఁ, గలవిలపా టొంది వగచు♦కామినిఁ గనుచున్.

క. ఘనరోషతామ్రదృష్టుల, దనుజేంద్రునికృత్య మెదుటఁ ♦ దాఁ గనినవిధం
బునఁ జూచి తీసికొనియెం, దనకరముల జలము ధనద♦తనయుఁడు త్వరగన్.

చ. కరముల వారిఁబట్టి తమ♦కంబునఁ జేసిన రాక్షసేంద్రుదు
_స్తరకృతి లోఁ దలంచుచు య♦థావిధిఁ గార్యముఁ దీర్చి రావణా
సురునకు శాపమిచ్చుచును ♦ క్షోణిని జల్లె జలంబు నట్టి భీ
కరగతి మీఱ; నోతరుణి! ♦ కామము నొందని నిన్ను బల్మిమై. ౫౫ 1846

ఆ. చేయరానిపనికిఁ ♦ జేసంటి యీడ్చెను, గాదె యందువలనఁ ♦ గాంతఁ గామ
మూనకున్నదాని ♦ దానవుఁ డాతండు, పొందఁజాలఁ డింకఁ ♦ బొలఁతిమిన్న!

* గర్షణాం తాం పరాం శ్రుత్వా ధ్యానం సంప్రవివేశ హ-అనిము.

[1]ఉ. ఎత్తఱిఁ గాముబాణముల ♦ కింతయు నోర్వక కామలైన యా
బిత్తఱులర్ బలోద్ధతిఁ గు♦వృత్తిని బట్టునొ రావణాసురుం
డత్తఱిఁ దచ్ఛిరంబులు స♦హస్రముగా శకలంబులౌచు వి
చ్ఛిత్తిని గాంచి భూస్థలిని ♦ జేరునుగా కని శాపమిచ్చినర్. ౫౯ 1318

సీ. ఆశాపమును జ్వలి♦తాగ్నిసన్నిభమును వినినంత దుందుభి♦స్వనము లొప్ప
నట్లు చేసి, రమర్త్య ♦ లంబరంబున నుండి సుమవృష్టి గురిసెను ♦ గమలజాదు
లైన దేవత లెల్ల ♦ హర్షించి రెంతయు [2]విశ్వగతుల్ దను♦జేశ్వరుమృతి
యును లోఁదలంచుచు ♦ మునులును బితరులు సంతోష మందిరి ♦ శక్రవైరి

తే. [3]రోమహర్షణ మిడఁ జాలు ♦ నామహోత్కృ
శాపమును జక్కఁగా విని ♦ చాన లెవరు
తన్నుఁ గోరరొ వారిని ♦ దాఁకఁ గూడ
దనుచుఁ దలపోసి చింతించె ♦ నయ్యదనున. ౬౦ 1349

తే. అతఁడు చెఱఁగొన్నవనిత ల♦త్యంతహర్ష
మును గనం జాలి ప్రియభర్త ♦ లను దలంచు
చుండి రానలకూబరుఁ ♦ డుగ్రశాప
మిచ్చె ననువార్త చెవులను ♦ జొచ్చుచుండ. ౬౧ 1350

ఇరువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౨౭ - వ సర్గము.

రావణుఁ డమరావతిని ముట్టడించుట.

క. తరువాతఁ బంక్తికంధరుఁ, డురుతరకైలాసనామ ♦ కోర్వీధరముం
ద్వరితగతి దాఁటి సేనా,పరికరుఁడై విక్రమంబు ♦ వ్యాపింపంగన్. ౧ 1351

క. సురలోకముఁ జేరంజని,యె; రయంబున వచ్చుదాన♦వేశుని సైన్యో
త్కరజనితశబ్ద మప్పురిఁ, బరఁగెన్ గడు మథ్యమాన♦వార్ధిరవము నాన్. ౨

చ. విని దశకంఠురాక మది ♦ వృత్రహరుండు భయంబు నొంది యా
సనమునునుండియే వడఁకి ♦ చయ్యనఁ బిల్వఁగఁ బంచి యప్పు వ
చ్చినసురసంతతిం గనుచుఁ ♦ జేరఁగ వచ్చినద్వాదశార్కరు
ద్రనికరవిశ్వసాధ్యవసు♦రాజిమరుత్తులఁ జూచి యిట్లనున్. ౩ 1353

శా. వచ్చెం బంక్తిగళుండు యుద్ధము నొన♦ర్పన్ స్వర్గముం బట్టఁగా
నిచ్చో మీరలు దుష్టరాక్షసుని యు♦ద్వృత్తి న్నివారింపఁ జం

1 తస్మాత్స యువతీ మన్యాం నాకామా ముపయాస్యతి-అనిమూ. 2 జ్ఞాత్వా లోకగతిం సర్వాం తస్య మృత్యుం చ రక్షసః-అనిమూ. 3 తం శాపం రోమహర్షణమ్-అనిమూ.

చచ్చండాశుగముఖ్యసాధనములన్ ♦ శౌర్యంబు గాన్పింపఁ బెం
పెచ్చం గూర్చెఁడు నాఁగ యుద్ధమును దే♦వేంద్రోపముల్ నిర్జరుల్. ౮౪

చ. అని నొనరించుశ్రద్ధఁ గొని ♦ యాయతసత్వము లొప్ప యుద్ధసా
ధనములఁ గూర్చి; రంత సుర♦ధాముముఁ బట్టెడువేడ్క వచ్చు నా
దనుజవరేణ్యునుద్ధతికిఁ ♦ దా భయమంది మహేంద్రుఁ డప్పుడే
వనజదళాక్షుఁ జేరఁ జని ♦ వాక్కుల దీనత దోఁప నిట్లనున్ ౬ 1355

ఉ. దానవకాలరుద్ర! గురు♦దర్పపరాక్రమశాలి రావణుం
డానతవైరి నాపురము ♦ నాత్మవశంబుగ నిల్పఁ గోరుచున్
దానవసైన్యయుక్తుఁడయి ♦ తాఁ జనుదెంచెను యుద్ధకాంక్షియై
నే నొనరింప నోపనిని ♦ నీవె వచింపు దయాపయోనిధీ!. ౭ 1356

చ. వరములఁ బొందినాఁడనని ♦ వాఁడు మహోద్ధతి విఱ్ఱవీఁగెడున్
వరములె లేకయున్న బల♦వంతుఁ డదెట్లగుఁ బద్మయోనియే
వరముల నిచ్చె వానిఁ దగు♦భంగి యథార్థములై చెలంగున
ట్లురుమతిఁ జేయఁగాఁ దగు సు♦రోత్తమ! యెంచి వచింపు కృత్యమున్. ౮

సీ. నముచివృత్రబలులు ♦ నరకశంబరులును బ్రహ్మవరంబులఁ ♦ బడసియున్న
నాచేతఁ బడిరొ యే♦నయమున, నట్టులే యొనరింపు మిప్పు డో♦హో యనంగ;
దేవదేవేశ్వరా! ♦ దివ్యపరాక్రమా! మధుసూదనా! నిన్ను ♦ మాన నొరుని
చేత నాతఁడు మృతిం ♦ జెందఁడు సచరాచరంబగు నీప్రపం♦చంబునందు

ఆ. గతి పరాయణంబు ♦ గనఁబడఁ డిప్పుడు, నీవు దక్క లోక♦నికరనాథ!
పద్మనాభ! లోక♦పాల! నారాయణా!, శాశ్వతా! రమేశ! ♦ చక్రధారి!. ౧౦౪

క. జగముల స్థాపించితి వీ,జగములఁ బాలింప నన్ను ♦ శక్రుని సురనా
థుగఁ జేసితి సృష్టించితి, జగముల సచరాచరములఁ ♦ జక్రి! మహాత్మా!. ౧౧౪

క. విలయము ప్రాపించెడు తఱిఁ, గలుమహారా! నిన్నె పొందఁ ♦ గల వీభూతం
బులు గానఁ దత్త్వమెఱుఁగం,బలుకుము దేవేశ! నాకు♦నభయముఁగఁగృపతోన్.

చ. కరమునఁ జక్ర మూని సుర♦కాండపతీ! యల రావణాసురున్
దురమున మార్కొనం దలఁతొ ♦ తొరవు వేడుక నీ వటన్నని
ర్జరపతివాక్కులన్ విని సు♦రప్రభుఁ డామధుదానవారి యి
క్కరణి వచించె సాధ్వసముఁ ♦ గాంచితివం చిపు డెన్నఁ బోకుమా!. ౧౨

చ. వినుము వచింతుఁ గార్యమును ♦ వృత్రహరా! యలరావణుండు సం
జనితవరప్రభావగురు♦శక్తియుతుండయి గ్రాలుచుంట దే
వనికరకర్బురాళికిని ♦ బాహుబలంబున సంగరంబుఁ జే
సినను జయింపఁ జంప నిటఁ ♦ జెల్ల దదృష్టము లేమి నుంతయున్. ౧౩ 1362

తే. అతఁడు దుర్వృత్తుఁడును సమ♦రాంగణమున
దుర్జయుండును నగుఁ గానఁ ♦ దోఁచి నట్లు

బలముకలిమిని సర్వథా ♦ పాపకృత్య
ములను జేయుచు నున్నాఁడు ♦ పలుకు లేల?. ౧౫ 1363

క. తనయాన్వితుఁడై యాతం, డొనరుచు దుష్కృత్యవితతి ♦ నొప్పుగ నాత్మం
గనుఁగొంటి; దేవతాధిప!, యని చేయుము చక్రమూని ♦ యంటివి గాదే?.

చ. పలు కది వింటి; నిత్తఱిని ♦ బాపమనుష్యుని రావణాసురుం
బలము చెలంగ మార్కొని య♦థంగరణంబును జేయఁ బూనఁ జూ;
కలహమునందు శత్రువును ♦ గాలునివీటికిఁ బుచ్చ కెప్పుడుం
జలరుహనేత్రుఁ డింటికిని ♦ జాలఁడు దా మరలం సురేశ్వరా!. ౧౭ 1365

చ. అని వధియించుకోర్కి ఫల ♦ మందుట దుర్లభ, మబ్జయోని యి
చ్చిన వరపంజరం బసురుఁ ♦ జేరఁగ నీయ దదేరినైనఁ గా
చును జుము; దేవనాథ! రణ♦శూరుని నాతని నేను జంప నె
ట్లనువుపడుం మహామహిమ ♦ నవ్విధ మిప్పుడె నీదునన్నిధిం. ౧౮ 1366

క. తలపోసినాఁడ నే రాఁ,గలకాలమునందు మృతిని ♦ గల్పించెద నీ
పలలాశనునకు నెట్లనఁ, దెలిపెద నొక్కింత నమర♦ధీపుని వినిం ౧౯ 1367

క. తనయులతో సేనలతో, నని జంపెద దేవతలను ♦ హర్షముఁ గనఁగా
నొనరుతు దానికిఁ గాలం, బనుకూలం బగుచు వచ్చు ♦ నప్పుడు కడఁకం. ౨౦

చ సురపరిపాలకా! వినుము ♦ చొక్కపునష్య మెఱుంగఁ బల్కితిం
ద్వరపడి నీవు పోయి మదిఁ ♦ ద్రానము నొందక దేవతాళితో
దురమొనరింపు మిప్పటికిఁ ♦ దోఁపదు రాదు మహాబలుండవై
పరఁగుట నీవె మార్కొనుము ♦ భావి నడంచెద నేను రావణుం. ౨౧ 1369

చ. అని వచియింప మాధవుని♦యానతిఁ గైకొని యింద్రుఁ డేమి తోఁ
పని మదిఁ బత్తనంబునకు ♦ వచ్చి సురావళి కాజ్ఞచేయ నా
తని పనుపూని రుద్రవసు♦తల్లజు లశ్వమరుత్తులుం మనం
బునఁ జెలరేఁగుక్రోధములఁ ♦ బోయిరి యుద్ధము చేయు వేడ్కలం. ౨౨ 1370

సీ. ఆదిత్యు లష్ట యు♦ద్ధాభిలాషలఁ గొని పురినుండి వెడలి క♦ర్బురుల నెల్ల
మార్కొని; రట్టి స♦మయమున రాత్రియుఁ గడచుట రాక్షస♦గణము లెల్ల
సంగరం బొనరింప ♦ శబ్దమొక్కటి పుట్టె నది తెల్పె భయదమౌ ♦ నాహవంబు
జరగుచుండుట; నంత ♦ సురవైరిపాలకుభటు లెల్ల వీర్యముల్ ♦ ప్రబలునట్టు

తే. లొక్క రొక్కనిఁ జూచుచు ♦ యుద్ధభూమిఁ
గనుచుఁ బరుగెత్తి రెలమి స♦ర్కజముగాఁగ;
నంత నిర్జరసేనల♦యందు క్షోభ
మడరెఁ గర్బురసైన్యంబు ♦ లుఱుగ కడర. ౨౪ 1371

క. దనుజానీకము దుర్జయ, మని తోఁచుట, నశయంబు ♦ నని యేర్పడుటం

మనముల దేవతలకు నిం,తన రాని విశాకు గలిగె ♦ నంతఁ దుములమై. ౨౯

క. సురకర్బురులకుఁ బెనుసం,గర మప్పుడు జరగె, భీతి♦కరమై మేఘో
త్కరరవ మట్టులు బహురణ,పరికరఘాతోత్థరవము ♦ బహురీతులుగన్. ౨౬

చ. అని యిటు సాగుచుండ దను♦జాధిపునానతి మంత్రు లుగ్రరీ
తిని దనువుల్ చెలంగఁ గడుఁ ♦ దృప్తులు భీకరు లౌచు సంగరం
బును నొనరింప నూల్కొనిరి; ♦ పొంగి ప్రహస్తనికుంభు లయ్యకం
పనశుకసారణుల్ మఱియు ♦ బాహుబలాఢ్యుఁడు ధూమ్రకేతువున్. ౨౭

సీ. మారీచుఁడును జంబు♦మాలి మహాపార్శ్వ లమ్మహోదరుఁడు సం♦హ్లాదుఁ డల్ల
దారుణాకృతి మహా♦దంష్ట్రఘటోదరు లమ్మహాప్రాదవిరూ♦పాక్షయజ్ఞ
కోపను ప్తఘ్నులు ♦ క్రూరదూషణదుర్ముఖ ఖరులుత్రిశిరుండు ♦ క్రాలుసూర్య
శత్రుమహాకాయ♦సంజ్ఞులు నతికాయుఁ డాకరవీరాక్షుఁ ♦ డానరాంత

తే. కుఁడును దేవాంతకాహ్వయుఁ ♦ డడరి పోరి;
రిమ్మహాబలదర్పుల ♦ నెల్లఁ గూడి
గురుతరంబగు వీర్యంబు ♦ నురుబలంబు
నొప్ప రావణు మాతామ♦హుఁడు సుమాలి. ౩౧ 1875

చ. అని మొనఁ జొచ్చి దేవతల ♦ నంపఱఁ దీవ్రతరాహవోగ్రసా
ధనతతి నొంచి గాలి జల♦దంబులఁ దోలెడునట్లు తోలె న
య్యనమునఁ గల్గుక్రోధమున; ♦ *మచ్చర మూని సుమాలియివ్విధం
బునఁ దము నేఁచ భీతిఁ గొని ♦ పోయిరి దిక్కులకెల్ల దేవతల్ ;.] 33 1876

శా. పంచాస్యంబు భయంకరార్భటి దగం ♦ బైఁబడ్డ నల్పంబులై
యెంచన్ సత్వము లేని జంతుతతు లె♦ట్లేగుం దవ్వరం బూని, య
ట్లంచద్బాణము లేయుచుం దఱుమ న♦య్యాదిత్యు లత్యార్తులై
పంచత్వంబు గనంగ నోనో యనుచుం ♦ బ్రాణాళిపై నాసచేన్. ౩౪ 1877

క పగుగిడ సాగిన నయ్యవ,సరమున వసువ్రష్టకమున ♦ సాంద్రబలుండై
యరుదుగఁ దగుసావిత్రుఁడు, దురమునకుం జొచ్చె మిగులు ♦ దోర్దర్పమునన్.

స్రగ్ధర. స్ఫారక్రూరాహవోద్య♦త్స్ఫురికరయుతులై ♦ బాహుసారంబు పొంగన్
వీరుల్ దన్ గొల్చి రాఁగన్ ♦ నిమతుల నడఁపన్ ♦ విశ్వవిఖ్యాతరీతిన్
జేరెన్ యుద్ధాంగణంబున్ ♦ శితశరవితతిం ♦ జెండి దైత్యాళిఁ గూల్చెన్
ఘోరంబౌ నాకృతిం గై♦కొని మృగతతులం ♦ గూల్చుసింహంబునాఁగన్.

ఆ. అల్లి భూరివీర్యు♦లై నయాదిత్యులు, త్వష్ట పూషయనఁగ ♦ వఱలువారు
భయము సుంత లేక♦బలములతోఁ గూడి, యుద్ధసీమఁ జేరి♦రొక్కమొగిని. ౩౬

* సుమాలిభయసంత్రస్తా స్సురా స్తే సర్వతోదిశః-ఇది వ్యాఖ్యాతలపాఠమున లేదు.

చ. దనుజులకీర్తినాశనముఁ ♦ దద్దయు గోరుచు యుద్ధమందు న
వ్వనికిని లొంగకున్న సుర♦వర్యులకుఁ దనుజాళికిన్ దురం
బనితరసాధ్యమా నటు భ♦యంకరమై యటఁ జెల్లె; రాక్షసుల్
పనిపడి ఘోరభంగిఁ దగు♦బాణముఖంబులఁ గ్రుచ్చి యెంతయున్. ౩౬

క. సురలను సంగరభూమిని, వరవిక్రమ మొప్ప నున్న ♦ వారలఁ బూన్కిన్
గరువంబు పొంగ నొప్పిం,చిరి శతము సహస్రములుగఁ ♦ జేరి యఱచుచున్.

క. జరలేనివార లౌటన్, బరమక్రోధమున వచ్చి ♦ పైఁబడి దితిజే
శ్వరుసేనలబలదర్పము, లరుదుగఁ దగు వాని నొంచి ♦ రతి తేజమునన్. ౩౮

తే. ఉడుగ కంతట వివిధమ♦హోగ్రశస్త్ర
ములను జెండుచు యమపుర♦మునకుఁ బంపి
రసురభటులను గొందఱ; ♦ నట్టిసమయ
మందు రామా! సుమాలి యు♦త్యాగ్రహమున. ౪౦ 1384

క. పలువిధములైన సాధన,ములఁ గైకొని యడరి దివిజ♦ముఖ్యునిసైన్యం
బుల నెల్లఁ దీవ్రసాధన,ములచే నొప్పించి జలద♦ముల నుద్ధతిచేన్. ౪౧

క. విదళించువాయు వట్లుగ, గుది గ్రుచ్చినయట్లు ప్రాస♦కుంతంబులఁ గ్రు
చ్చి దగం జెల్లాచెదరై, విదిక్కులకుఁ బాఱఁజేసె ♦ విక్రమ మడరన్. ౪౨

చ. సురలును బాణవర్షమున ♦ శూలహతిన్ బఱవీడితాంగులై
త్వరపడి యొక్కచోట నిలు♦వంగను జాలక పాఱఁజొచ్చి; రి
క్కరణి సుమాలిచేత సుర♦కాండము నొచ్చియుఁ బాఱియున్ మహా
త్తరముగ బాధితం బగుటఁ ♦ దా మదినెంచి యుపారకోపుఁడై. ౪౩ 1387

తే. అష్టముండగు వసు వవా♦ర్యప్రతాప, మొప్పు సావిత్రనామకుం ♦ డుగ్రవీర
భటరథాన్వితుఁడయి సుర♦వారములను, నొంచునట్టిసుమాలిని♦మించు వేడ్క.

క. ఘన తేజ ములర వారిం,చెను యుద్ధమునందు; నంతఁ ♦ జిత్రతరముగా
నని సాగె గగుర్పాటును, గనువారలు గాంచునట్లు♦గా ఘోరముగన్. ౪౪

క. సమరంబున వెనుదీయని, సుమాలిసావిత్రు లట్టి ♦ స్ఫురదుగ్రమహో
త్తమబాణభిన్నతనులై, యమర్త్యరాక్షసులు విస్మ♦యం బొందంగన్. ౪౫

చ. అని యొనరించుచుండఁగ మ♦హామతి యవ్వసు వట్టి పొంగుచున్
సునిశితబాణజాలముల ♦ స్రుక్కఁగఁ జేసి సుమాలి నంతటం
దనియక *పన్నగాకృతిర♦థంబు మహాస్త్రములోనఁ ద్రుంచె; నా
తనిశితసాయకప్రహతిఁ ♦ దద్రథపర్వము చూర్ణమై పడెన్. ౪౬ 1391

చ. అరదముఁ ద్రుంచి తృప్తిఁ గన ♦ కావసు వంతటఁ దద్వధార్థమై
కరమున సంగ్రహించె గదఁ ♦ గాంతిని మించెడుదాని నుగ్రమై

* నిహతః పన్నగరథః అనియూ.

పరఁగుచుఁ గాలదండమనఁ ♦ బైఁబడ నుండెడుదాని నంతటన్
సురరిపుమస్తకంబు సరి♦చూచి జవంబున మోఁదె నుద్ధతిన్. ౮౭ 1392
క. అనుపమగద యది యుల్కయొ,యన నొప్పి సుమాలిశీర్ష ♦మందుఁ బడియె నిం
ద్రునిచేత విముక్తంబై, స్వనమలర మహాశనియు న♦చలమునఁ బోలెన్. ౮౮
చ. పెనుగద పైఁ బడంగఁ దల ♦ పెల్లునఁ జీల సుమాలి భూమిఁ జ
య్యనఁబడె నొక్క యెమ్ముకయు ♦ నందలిమాంసము మస్తకంబునుం
గనఁబడదయ్యె నుంతయును ♦ గన్పడె భస్మము రాశినాఁగ నా
దనుజుఁడు తీవ్రమహాశని♦తాఁకున భూరుహ మట్లుగాఁ బడెన్. ౯౧ 1394
చ. దనుజునిపాటు గాంచి యట ♦ దారుణయుద్ధ మొనర్చు రాక్షసుల్
మనముల భీతినొంది వగ ♦ మైకొన నార్చుచుఁ బాఱిపోయి రొ
క్కనిగతి నొక్కఁ డారయక ♦ గాఢరయంబున యుద్ధభూమియం
దున నిలువంగఁ జాలకయె; ♦ తోడనె యాతఁడు వచ్చునం చొగిన్. ౯౩

ఇరువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౨౮ - వ సర్గము.

{ జయంతుఁడు మేఘనాదునితోఁ బోరి మూర్ఛిల్ల నింద్రుఁడు సంగరంబుచేయఁ బూన రావణుఁడు మార్కొనుట. }

క. సమరంబున సావిత్రుఁడు, సుమాలినిం జంపి నూత్న♦చూర్ణంబుగఁ జే
సి మఱియు బలముల నెల్లను, నమోఘబాణముల నొంప ♦ నాస్సైన్యంబుల్.
క. పరుగెత్తుచుంటఁ గన్గొని, సురరిపుపతినందనుండు ♦ శూరుఁడు నట సం
గరమున నిలువంబడి భట,వరులన్ మరలించె బాహు♦బల మొప్పంగన్. ౨
ఆ. మేఘనాదుఁ డిట్లు ♦ మిక్కిలి భీతిల్ల, బలములను దగంగ ♦ నిలిపి కామ
గంబు నగ్నివర్ణ♦కలితమ్ము నొరథ, మెక్కి యతిరథుం డ♦హీనశక్తి. ౩ 1398
క. సురసేనలఁ జొచ్చెను న,త్వరముగఁ గాఱడవి హవ్య♦వహుఁ డుద్ధతుఁడై
చొరఁబడులాగున మండుచు;, శరతతులం దాల్చి శౌర్య♦సారము పొంగన్.
క. అనిచేయఁ జొచ్చునాతనిఁ, గనినంత సుపర్వభటని♦కాయము దెసలం
గనుచుం బాఱెను; సాధ్వస,మున నొక్కండైన నతని♦ముౌల నిలువకే. ౫
చ. దురమున రావణాత్మజుని ♦ ఘోరపుశక్తికిఁ దాళఁజాలమిన్
సురలు భయార్తులై పఱచు♦చొప్పుఁ దలంచి యమర్త్యసేనలన్
సురపతి గాంచి యిట్లనియె ♦ శూరత; భీతిని బొంద నేల న
త్వరముగఁ బాఱనేల? యిదె ♦ వచ్చెడు నాతనయుండు నిల్వుఁడీ!. ౬ 1401
తే. *సంగరంబుల వైరుల♦పొంగడంచు, నాకుమారకుఁ డీమేఘ♦నాదు మారు

---

* ఏష గచ్ఛతి మే పుత్రః యుద్ధార్థ మపరాజితః-అనిమా.

కొనునటంచునునంతశ♦త్రునితనూజుఁడగుజయంతుఁడులోకవి♦ఖ్యాతయశుఁడు.

చ. మనమున కద్భుతంబొసఁగు ♦ మాడ్కిఁ జెలంగురథంబుతోడఁ దా
ననిమొన నిల్చె; నయ్యమరు ♦ లాతనిఁ గొల్చుచు మేఘనాదుమా
ర్కొని భయ మేది నిల్చి; రటు♦కూడిన నిర్జరదానవాళికిన్
గనుఁగొనఁ [1]దుల్యమైన యని ♦ గ్రమ్మఱ సాగె మహోత్తరమ్ముగన్. ౯ 1403

చ. సురదనుజాళినాయకుల ♦ సూనుల కద్భుతరీతి సాగు సం
గరమున గోముఖుం డనఁగఁ ♦ గ్రాలెడు మాతలిపుత్త్రుఁ డేచి యా
యరదముఁ జిత్రరీతులుగ ♦ నప్పుడు తోలుచునుండ వానిపై
శరములఁ గాంచనాంకములఁ ♦ జయ్యన వైచెను మేఘనాదుఁడున్. ౧౦

సీ. అంత శచీసుతుం♦డౌ జయంతుఁడు రావణాత్మజుసారథి ♦ నతనిఁగూడఁ
బెనుక్రోధమున శర♦వృష్టిని నొప్పించె; దానికిఁ గోపించి ♦ దర్పతేజ
ముల నొప్పురావణి ♦ కలుషీకృతాత్ముఁడై శక్రకుమారుని ♦ శరసమూహ
వృష్టిని నొప్పించి ♦ యేచి సారతరంబులగు భూరిశస్త్రాళి ♦ నంది దేవ

ఆ. బలములందు వైచె ♦ నలుక నంతట మాన,కుగ్రతోమరముల ♦ నొగిశతఘ్ను
లను బరశ్వధముల ♦ ఘనగదలను బ్రాస,ఖడ్గమునల శైల♦ఖండములను. ౧౨

క. జడివాన గురిసినట్లుగఁ, బడవైచె నమర్త్యవీర♦బలములయందున్
గడుఁ దత్తతిల్లె లోకము, లుడుగనితమ మప్డు తోఁచె ♦ నుగ్రతరంబై. ౧౩

క. దనుజేంద్రకుమారుఁడు శ,త్రునికరముల సంగరమునఁ ♦ దోలుచు శరవృ
ష్టిని బర్వఁజేయుచుండఁగ,ననిమిషు లెల్లను జయంతు ♦ నంతటఁ గడఁకన్. ౧౪

ఆ. చుట్టు నిలిచి కాచు♦చున్ శరపీడితాం,గముల స్వాస్థ్య మెడలఁ♦గా నిలిచిరి;
కర్బురాళియందుఁ♦గాని దేవతలందుఁ,గాని యొకని నొకఁడు ♦ గానఁడయ్యె.

సీ. అందందు విడివడి ♦ యార్తిఁ బొఱఁదొడంగి రత్తఱి సురలనే♦ యసురు లేచి
కొట్టఁగాఁ దొడఁగిరి; ♦ క్రూరరాక్షసు లట్టి దనుజుల బాధింపఁ♦గనె దొడఁగిరి
గాఢాంధకారముల్ ♦ కడువడి వ్యాపింప నేమియుఁ దోఁపక ♦ యేగి రెటకొ
రొకకొంద; ఱిట్టులా♦యుద్ధముసాగుచునుండఁ బులోమాహ్వ♦యుండు దనుజ

తే. సత్తముఁడు శూరుఁ డట వచ్చి ♦ శక్రసుతునిఁ
బౌత్త్రుఁ గొనిపోయి చొచ్చెను ♦ వార్ధి నెవరి
కేని కనఁబడకుండ; [2]నా♦దానవుండె
శచికి జనకుండు తాతయౌ ♦ శచిసుతునకు. ౨౦ 1409

చ. సురలు జయంతశూరవరు♦చొప్పెఱుఁగంగఁ దరంబుగామి న
త్తరుణమునందుఁ గష్టమని ♦ తా రొగి నెంచి కలంగి హర్షమున్
దవ్వరగఁ ద్యజించి తోఁచినటు ♦ పాఱిరి; రావణి యంత హృష్టుఁడై

1 సదృశం దేవరక్షసామ్-అనిమూ. 2 ఆర్యక స్సహిత స్యాసీ త్పులోమా యేన సా శచీ-అనిమూ

పరిజనులుఁ బలావళులు ♦ పంతముమీఱఁగఁ గొల్చుచుండఁగన్. ౨౧ 1410

ఆ. సురలపైకిఁ బోయె ♦ గురునాద మడరంగ, నంత నింద్రుఁ డాజి♦యందుఁ డటకు
పోవు టెఱుఁగ కార్తిఁ♦బొంది పాఱెడు సుర,లను దగంగఁ గాంచి♦ఘనబలమున.

క. తనసారథియగు మాతలిఁ, గని యరదము [1]సత్వరంబు♦గాఁ గొని రమ్మా
యని యాజ్ఞ చేసె మాతలి,యును దివ్యము శత్రుభయద ♦ మురునినదంబున్.

క. అనుపమము నగుస్యందన,మును సిద్ధము చేసి వేగ♦ముగఁ దెచ్చినఁ దా
ని నధిష్ఠించెను, సారథి,యు నెక్కఁగా స్వాంతవేగ ♦ మొప్పెడుదానిన్. ౨౪

చ. [2]అరదముచుట్టు నిల్చి భయ♦దార్భటు లొప్పఁగఁ జంచలాద్యుతుల్
పరఁగఁగ ముందు వాయువులు ♦ పాఱఁగఁ జేయఁగ మేఘముల్ మహా
త్తరముగ నార్చుచుం జనియెఁ; ♦ దత్తఱణంబున దేవతాధిపుం
డరుగఁగ నాడి రచ్చరలు ♦ హర్షముమీఱ జయంబుఁ గోరుచున్. ౨౫

క. నానావాద్యధ్వనులును, జానుగ గంధర్వవరుల♦జయశబ్దంబుల్
వానిముఖంబుల వెడలం,గా నప్పుడు మ్రోఁగఁ జేయఁ♦గా నాదిత్యుల్. ౨౬

తే. సాధ్యవసురుద్రవాయువుల్ ♦ సకలయుద్ధ
సాధనంబులతోఁ గూడఁ ♦ జనిరి దేవ
తాధిపునివెంటఁ; బవమానుఁ ♦ డతిపరుషము
గాఁగ వీచెను భానుండు ♦ కాంతిఁ బాసె. ౨౭ 1416

క. ధరఁబడియె మహోల్కలు త,త్తఱణంబున వీఁకఁ డైన ♦ దశకంఠుఁడు భీ
కరమూర్తి దివ్యతరమా,నరదముఁ దా నెక్కెఁ బూర్వ ♦ మాస్యందనమున్.

క. తనదుచమత్కృతిమీఱం,గను శిల్పివరుండు విశ్వ♦కర్మ యొనరిచెన్;
గన రోమహర్షణము నిడు,పెనుసర్పము లొక్క మొగిని ♦ భీకరఫణముల్. ౨౯

ఆ. పైకిఁ గానఁబడఁగ ♦ భాసిల్లె; నయ్యర,దమున వానియార్పు♦గములు పెలుచ
నగ్నిరీతి మండ ♦ నని భయదంబుగాఁ, దనగునారథంబు ♦ దనుజు లెల్ల. ౩౦

క. శూరనిశాచరు లారథ, మేరీతిన్ బాధనొంద ♦ కెసఁగఁగఁ జుట్టుం
జేరి నిలుచుండి రాప్రవి,దారణమున కేగి రట్లు ♦ దశముఖుఁ డలుకన్. ౩౧

చ. సురపతిఁ జేరఁబోయెఁ దన♦సూనుని యుద్ధము చేయ మాన్పి తా
నరదముఁ దోలఁ బంచి త్రిద♦శాధిపు మార్గ్యనఁ బోయెఁ; దంద్రి సం
గరమున కేగ రావణియుఁ ♦ గ్రమ్మఱ యారక నిల్చియుండె, న
త్తఱణమునందు సాగె సుర♦దానవరాజికిఁ బోరు ఘోరమై. ౩౨ 1421

క. ఘనములు వృష్టినిగుడ్చెదు,ననువున శస్త్రములవృష్టి ♦ నమరదనుజ లొ
క్కనియతిఁ గురిపించిరి పూ,న్కిని దగుకుంభశ్రీవుండు ♦ కినుక చెలంగన్. ౩౩

క. పలువిధసంకరసాధన,ములతో దుష్టాత్ముఁ డగుటఁ ♦ బో రెవ్వరితో

---

1 రథస్థముపసీదతామ్-అనిమూ. 2 తతో మేఘా రథే తస్మింస్తటిత్వంతో మహాస్వనాః-అనిమూ.

నలుపం దగునో తెలియక, నిలుచుండెన్; మఱియు నతఁడు ♦ నిర్భరశక్తిన్.

తే. దంతములచేత బాహుపా♦తములచేత, శక్తితో సురసాయక♦సమితిచేతఁ
దోఁచినట్టులు సురతతి ♦ నేఁచుచుండె, నెచ్చ టెచ్చట దివిజాళి♦యేపు చూపు.

సీ. అంత రుద్రులు భయ♦దాకృతు లైయుండగ నొక్కటిగాఁ జేరి♦యుగ్ర దనుజు
నాతని మార్కొని ♦ యస్త్రశస్త్రంబులఁ దనువెల్లఁ జించిరి ♦ కనఁగఁ గుంభ
కర్ణుండు వ్రణగణ♦కలితదేహుండయి రక్తధారలు మహో♦గ్రముగఁ బాఱఁ
జంచలాస్తనితఘో♦షములతో వర్షించు జలదముట్టులు తగి ♦ యలరె; నంతఁ

తే. బవనగణములతో సుర♦వరులు పోర
దనుజబలములు తీవ్రసా♦ధననికాయ
బాధితాంగులునై యట్టి ♦ పాఱఁ దొడఁగి
రందుఁ గొందఱు భిన్నాంగు ♦ లై పొదలిరి. ౩౯ 1425

క. తనువుల శరములు చొర వా,హనములపై నట్టె పడిరి ♦ స్యందననాగా
ళిని నుష్ట్రంబుల ఖరముల, ఘనఫణిహయశింశుమార♦గణములఁ గిటులన్.

ఆ. మఱి పిశాచవదన♦మండితమృగముల, నెక్కియున్న యోధు ♦ లొక్కరీతి
నమరు లేచి నొంప ♦ నట్టె కొందఱు వానిఁ, [1]గాఁగిలించుకొనిరి♦కరవరముల.

క. సురశరతాడితతనువుల, సురవైరులు చచ్చి యుండె ♦ క్షోణిఁ బడిరి; త
త్తరుణమునఁ జిత్రకర్మము, కరణిని రణసంప్లవంబు ♦ కర మలరారెన్. ౪౧

క. ధరణీస్థలి హతులయి క,ర్బురు లెల్లను బడుచునుండ ♦ భూరితరంబై
పరికింప భయదమై యా,తరుణంబున రక్తవారి♦ధారలు పర్వెన్. ౪౨

ఆ. వానియందుఁ గంక♦పక్షులు గృధ్రముల్
వరుసఁ దిరుగుచుండ ♦ బాణములను
మొసళు లొప్ప యుద్ధ♦ముఖమున నది యొండు
పాఱఁ జొచ్చె ఘోర♦భంగిగాఁగ. ౪౩ 1430

క. తరుణమ్మున నందుఁ గ్రుద్ధా,తుఁడయి దశకంధరుండు ♦ తోరపుశక్తిన్
సురలెల్లఁ జెలఁగి దనుజులఁ, బరిమార్పఁగ స్వీయబలము ♦ బలువిడి మ్రందన్.

చ. కనుఁగొని దేవసంఘములఁ ♦ గాలునివీటికిఁ బుచ్చుకోర్కెఁ దెం
పున బలసాగరాంతరము ♦ భూరిబలోద్ధతిఁ జొచ్చి బాణముల్
ధనువులఁ గూర్చి నిర్జరవి♦తానము నొంచుచు నింద్రుఁ జేరె; నా
దనుజవరేణ్యుఁ గాంచి మది ♦ ధైర్యము పొంగ సురేంద్రుఁ డత్తఱిన్. ౪౫

క. ధ్వను లెల్లదిశలఁ బర్వఁగ, ధనుర్గుణము లాగి మాఱు ♦ ధ్వనిచేయఁగఁ జే
సెను దిక్కుల; నంత శరా,సన మిటు కయిఁ దాల్చి [2]దనుజ♦నత్తముతలపై.

---

1 తాన్ సమాలింగ్య బాహుభ్యామ్.-అనియు. 2 ఇం ద్రో రాజమూర్ధని-అనియు.

మ. అనలాదిత్యసమానతేజము మహో♦దగ్ర త్రీవ్రబాణాళిఁ జ
క్కనిలక్ష్యంబున వైవ; రావణుఁడు సు♦గ్రస్ఫూర్తిఁ జాపంబులం
గొని మ్రోయించి శరాళివృష్టి రిపునిం♦ గ్రోధంబునన్ ముంచె నిం
తనరానట్టి భుజాబలం బలర న♦య్యారే యనం బూన్కితోన్;. ౪౮

ఆ. ఒకరి మించు కోర్కి ♦ నొక్కరు పోరంగ, బాణవర్ష మట్టె ♦ పర్వ నించు
కయును దెలియకుండె ♦ స్థానభంబులఁ గల,వస్తువితతిఁ దమము♦వర్వెనపుడు.

ఇరువదియొనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౨౯ - వ సర్గము.

-ఃః- మేఘనాదుఁ డింద్రుని మాయాయుద్ధంబున నోడించి లంకకుం గొనిపోవుట. -ఃః-

క. తమ మంతఁ బర్వ రాక్షసు, లమర్త్యు లాయోధమందు ♦ నతిబలములఁ గా
ర్యము మీఱఁ బరస్పరము జ,యముఁ గోరుచుఁ జేసి రెల్ల♦ రౌర! యనంగన్.

*చ. అనిమొన నిట్లు దేవబల ♦ మాసురభూరిబలంబు నొంపనం
దున దశమాంశమే మిగిలెఁ ♦ దోడన తొమ్మిదిపాళ్లసేన పో
యెను యమపత్తనంబునకు; ♦ నిట్లు తమోమయయుద్ధమందు నా
దనుజసుపర్వు లొక్క మొగిఁ ♦ దాఁకి పరస్పరదర్శనంబునుం
గనకయె పోరి; రింద్రుఁడును ♦ గర్బురనాథుఁడు వానిపుత్త్రుఁడున్. 3 1437

తే. ఆతమస్సున మోహంబు ♦ నందకుండి
రితరు లేమియుఁ గానక ♦ యెప్పు చూపు
చుండి; రివ్విధిఁ దనబల ♦ ముగ్ర దేవ
తతులచేఁ జంపఁబడుట కా♦దనుజపతియు. ౪౫ 1438

చ. మనమునఁ గ్రోధ మొంది యొక♦మాడ్కి మహాత్తరరీతి నార్చి స్వయం
దనమున దుష్ప్రధర్షుఁడయి ♦ తాఁ జెలువొందెడు సూతుఁగాంచి యి
ట్లనియెను; వైరిసైన్యముల ♦ కంతముఁ గూర్చు రథంబుఁ దోలు; మొ
య్యన బలమధ్యభాగమున ♦ కా ర్తిని గూర్చెదు నీసురావళిన్. ౬ 1439

చ. కరము చెలంగువిక్రమము ♦ కన్పడఁగా బహుభీకరంబులై
పరఁగెడు సాధనంబులను ♦ బంపెద నిప్డు యమాలయంబు కాఁ
పురముగ నుండ; నేనె సుర♦పుంగవు యక్షవిభున్ బరేతరా
డ్వరుణులఁ జంపువాఁడ సుర♦వర్గములం బొలియించి యంతటన్, ౨౫ 1440

తే. వారిపై నధికారంబు ♦ వఱలఁ జేయు
వాఁడ; నాత్మవిషాదంబు ♦ వలదు చేయఁ

*దశాంశం స్థాపితం యుద్ధే శేషం నీతం యమక్షయమ్-అనిమా.

ద్వరగ నీస్యందనంబును ♦ బఱపు మచటి
[1]కిప్పలుకు రెండుమాఱులె ♦ యేను నీకు. ౧౨ 1441

క. తెలిపెద సుపర్వవరబల,ముల మధ్యస్థలము రథముఁ ♦ బొందఁగ నీ వి
మ్ములఁ దోలుము; మన ముండెడు, స్థలమిది నందనవనంబు♦సన్నిధియగుఁజూ.

ఆ. ఉదయపర్వతంబు ♦ మొదలు దాఁకఁగ నున్న, దీబలంబుగాన ♦ నీవు దాని
వఱకు నన్నుఁ జేర్పు ♦ వారక యన విని, హయములనుమనోజ♦వాంకితముల.

క. త్వరగాఁ జన సంజ్ఞను న,త్తరుణంబునఁ జేసె వైరి♦దారుణసేనాం
తరమునఁ బాఱఁగ సారథి;, సురపతి యవు డసురనాథు♦చో ప్పెఱఁగి మదిన్.

చ. అరదమునందె యుండి రణ♦మందుఁ బరాక్రమ మట్టి చూపుని
ర్జరులను గాంచి యిట్లనియెఁ; ♦ జక్క వినుండు సుపర్వులార! యి
త్తరుణమునందు నామదికిఁ ♦ దట్టినదాని వచింతు [2]రావణా
సురుననువుల్ చెలంగునటు ♦ సూరతఁ బట్టుకొనంగ యుక్తమా. ౧౩ 1145

ఆ. ఇదిగో వీఁడు వాయు ♦ వేగున ట్లేగెడు, స్యందనమ్ము నెక్కి ♦ స్వబలయుక్తుఁ
డయి ప్రవృద్ధవీచి♦యయి పర్వముల నొప్పు, వార్ధివోలె వచ్చు♦వాఁడుకడఁక.

చ. అనిమొనఁ జంపరా దితని ♦ నబ్జభవా త్తవరంబు లొంది జం
కనునది లేక యొప్పెడిని ♦ నట్లగుటన్ భుజసార మేర్పడం
గ నితనిఁ బట్టఁగా వలయుఁ ♦ గావున యత్నముమీఱ నుండుఁ డీ
తని బలశాలిఁ బట్టుటయె ♦ ధర్మము ముజ్జగముల్ నుతించెదున్. ౧౪ 1447

చ. బలియను దానవేంద్రుని జ♦వంబున లోఁగొని నందునన్ జగం
బులు ననుఁ గొల్చుచున్నయవి ♦ భూరితరాఘుని వీని నడ్డగిం
చి లలిఁ జెలంగ విక్రమము ♦ సిద్ధిని బొందఁగఁ జేయనెంచితిన్
గలఁగక విక్రమింపుఁడని ♦ క్రమ్మఱి రావణుఁ డున్నభూమినిన్. ౧౫ 1448

ఆ. వదలి యొండుదెసకుఁ ♦ గదలి యచ్చటనున్న
దనుజవరుల భీతిఁ ♦ గనఁగఁ జేయు
చును రణంబు చేయు♦చును బొల్చె; సురశర
వృష్టి వేగ మాను♦ రేంద్రుఁ డోర్చి. ౧౬ 1449

క. సురవిభు నుత్తరభాగముఁ, బరికించి యువార్యశక్తి ♦ వర్ధిలఁ జొచ్చెన్;
సురపతియు దక్షిణంబునఁ, బరాక్రమింపంగఁ జొచ్చెఁ ♦ బట్టుదల దగన్.౧౭

సీ. శతయోజనంబులు ♦ చాలుగా సురసేన లొప్పఁగా దనుజేంద్రుఁ♦డుద్యమమున
జొరఁబడి యచ్చటి ♦ సురవీరవితతిని శరవర్షమున ముంచె; ♦ శతముఖుండు

1 ద్విః ఖలు త్వాం బ్రవీ మ్యద్య-అనియూ 2 జీవ న్నేవ దశగ్రీవ స్సాధు రక్షో నిగృ
హ్యతామ్-అనియూ.

దనుజేంద్రబాణవి♦దారితసర్వబలంబుఁ గని మరలించి స్యంద♦నము నుంత
సంభ్రాంతి నొందక ♦ శక్తి పొంగఁగఁ దాఁకె; నాసమయంబున♦నసురదాన
తే. వులు శతక్రతుఁ డట్టు లే♦వున దశాస్య
మారుకొని నొంచుటం జూచి ♦ *మ్రందితి మిదె
యనుచు నార్చిరి; రావణి ♦ యంతఁ గ్రోధ
మూర్ఛితుండయి స్యందన♦మును జవమున. ౨౧ 1451

క. ఉరుశక్తి మెఱయ నెక్కి యు,సురసైన్యమునందుఁ జొచ్చి ♦ సురల నతిభయం
కరరీతి నొప్పు బల మది, పరికింపఁగ దుర్జయముగ ♦ భాసిల్లుటచేన్. ౨౨

క. గిరిశుఁడు మున్ను తపంబునఁ, గరుణాత్ముం డగుచు నియ్యఁ♦గా నొప్పిన శాం
బరినామకపటవిద్యను, సరగున ధరియించి భూత♦జాలంబునకున్. ౨౩ 1453

క. కనఁబడక బాణవర్షం,బున ముంచెను దేవసైన్య♦మును బిదప నతం
డనుమాన ముడిగి తజ్జన,ము నాపి దేవేంద్రుపైకిఁ ♦ బోయెం గడఁకన్.

చ. సురపతి యంతరిక్షమున ♦ శోభిలువైరికుమారుఁ గాన కా
తురపడి దివ్యతేజమునఁ ♦ దోఁచినపాకనురారి గెల్చి వి
స్ఫురతరసద్యశంబు గను ♦ ప్రోడయె గావున వీనిచేత ని
త్తరుణమునందు నేమియగు ♦ దానవనాథునిఁ బట్టు టొప్పగున్. ౨౫ 1455

చ. అని తలపోసి రుద్రతతి ♦ నర్కులనున్ వసురాజిఁ గూడి వే
చని యులదిక్పతుల్ తనకు ♦ సాంద్రబలంబులతో సహాయులై
తనరఁగ రావణాసురుని ♦ దారుణరూపునిఁ గాంచి బాణవృ
ష్టిని నిగుడించి నొంచి వెసఁ ♦ జెంతకుఁ జేరి తురంగమంబులన్. ౨౬ 1456

క. సారథిని జంపి రథగతు, నారావణుఁ జక్కనొంచి ♦ యట్టి బలమునన్
జేరి రశనాళి బద్ధుం,గా రయమునఁ జేసి దేవ♦కాంతుఁడు ప్రీతిన్. ౨౭

తే. సింహనాదం బొనర్చెఁ ద♦త్సేన లెల్ల
రావణుఁడు పట్టుపడుటకు ♦ రంజిలుమది
చెలఁగి యార్చిరి తద్ధ్వని ♦ చేరె దెసల;
నిట్టు లారావణాసురు ♦ నెలమిఁ గొనుచు. ౨౮ 1458

క. సురపురి కేగఁగఁ దలఁచిన, తరుణంబున నసురసేన ♦ తల్లడపడుచున్
బరుగిడఁ జొచ్చెను; రావణి, యురుశక్తి చెలంగ నార్చి ♦ యుద్ధతిమీఱన్.

క. త్వరపడి యెచ్చట సురపతి, దుర మొనరుచుచుండె నచటఁ ♦ దోఁచి శతమఖున్
బరికించి బాహువీర్య,స్ఫురణంబునఁ బొల్చుచున్న♦సురలను గనియెన్. ౩౦

ఆ. కని వియు క్తకవచుఁ♦డునయిుయు వారేమి, తన్నుఁ జేయలేమి ♦ నెన్ని యింద్రు
సారథిని హయాళి ♦ భూరినాయకముల, నొంచి బాణవృష్టి ♦ ముంచె నింద్రు.

* హా హతాస్మ ఇతి గ్రస్తమ్-అనిమా.

క. అరదము దగ్గఱించి మాతలి, దవ్వరపడి విడనాడి దేవ♦తాపతి నిజకుం
జరవరము నెక్కె రావణి, బరికింపఁగఁ జొచ్చె నెందు ♦ వర్తిలు ననుచున్.

చ. దనుజవరాత్మజుండును ని♦తాంతము మాయను బన్ని వారికిన్
గనఁబడకుండఁగా నభము♦నన్ వసియించి శతక్రతున్ మహా
సునిశిత బాణజాలముల ♦ స్రుక్కఁగఁ జేసి యితండు శ్రాంతినిం
గనియె నటంచు నెంచి కడఁ♦కన్ నిజశాంబరిచేతఁ జిక్కఁగన్. ౩౫ 1463

తే. అతని బంధించి స్వీయసై♦న్యములఁ జేర్చి
రావణాసురు బంధన♦రాజి విడిచి
పుచ్చి యింద్రుని గ్రహియించి ♦ పోవఁ జొచ్చె;
నంత రణబద్ధుఁడగు నింద్రు ♦ నచటఁ గాంచి. ౩౬ 1464

క. బలమునఁ గొనిపోయెను నా,తులువను గన నేమిచేయఁ ♦ దోఁపకయె యమ
ర్త్యులు చింతించిరి చేయం, గలకార్య మిఁకేమి యనుచుఁ ♦ గలవిలపడుచున్.

ఆ. అసురపతి జయించి♦నట్టి యానమితిం జ,యుండు కానరాక♦యున్నవాఁడు
విద్య గలిగియున్న ♦ వృద్ధశత్రుఁడును, మాయచేతఁ జిక్కె♦నే యటంచు. ౩౮

క. మనముల నెంచుచు నుండఁగ, ఘనకోపము నొంది దేవ♦గణములు శరవృ
ష్టిని ముంచి రావణుని మా,ర్కొని రాఁడు వసువితతి మ♦రుత్తుల సురలన్.

క. తను మార్కొనువారల నొ,య్యనఁ గాంచియు నేమిచేయ ♦ నప్పుడు తాఁ జా
లనివాఁ డొటను యుద్ధం,బున నిల్వఁగ లేకయుండె ♦ భూరిశరహతిన్. ౪౦

చ. జనకుని బాణఘాతగత♦సత్త్వుని శ్రాంతుని యుద్ధభూమిలోఁ
గనుఁగొని మేఘనాదుఁడు ని♦కామపరాక్రమ మొప్పఁ బల్కె నా
యన! యిఁక రమ్ము సంగరజ♦యంబును గాంచితి మేల యాహవం
బనితరవిక్రమంబు వెల♦యం జనుటొప్పను లంక కిత్తఱిన్. ౪౧ 1469

తే. ఇంచుకేని విచారంబు ♦ నీవు పొంద
నేల? నీకీర్తి జగములఁ ♦ జాల వెలసె
స్వస్థుఁడవు గమ్ము దేవతా♦సైన్యములకు
మూఁడు లోకములకును బ్ర♦భుం డవండొ. ౪౨ 1470

క. ఆయింద్రుఁడు దర్పము చెడి, నాయస్త్రమహత్త్వమున ర♦ణంబునఁ జిక్కెన్
బాయక దివిజులు దర్పము, మాయఁగఁ జనుచున్నవారు♦సురలిభయమునన్.

చ. మనమునఁ దోఁచుమాడ్కి రిపు♦సంఘ ర్రాజ్యములైన లోకముల్
గొని సుఖరీతి నేలుచును ♦ గోరిక లెల్ల ప బొందుమిరా! విరో
ధిశరముల్ బరాక్రమవి♦ధిన్ వశవర్తి గాఁగఁ జేసితిన్
గనుక రణంబు వ్యర్థమగుఁ ♦ గాదె శ్రమింపఁడనేల? యిత్తఱిన్. ౪౪ 1472

క. అనురావణివాక్యంబులు, విని దశకంఠుండు రణము ♦ విడిచి సురబలం
బుననుండి పురికి స్వాస్థ్యముఁ, గనితనయుని మెచ్చుకొని యెం♦గడుఘనుఁడనుచున్.

సీ. రణవిముఖుండయి ♦ రావణుం డుత్తమ తేజుఁ డా రాక్షస♦ధీరుఁ డాత్మ
జునిమాట లాదృతి ♦ విని చాలప్రియమంది యిట్లని పల్కె; న♦హీనబలము
గలవారుచేయువి♦క్రమకృత్యములఁ బోలు త్వత్పరాక్రమమున ♦ ధన్యమయ్యె
మత్కులం బన్వయ♦మానవివర్ధనకృత్య మియ్యది; బల ♦ మెసఁగ దేవ

ఆ. పతియు దేవతలును ♦ బరిభవ మందంగఁ
జేసి తీవు కీర్తి ♦ భాసిలునటు;
స్యందనంబునందు ♦ నమరేశు నునుపుము
దనుజవరులు గొల్వ ♦ తనయ! యింక. ౨౮ 1474

క. చనవయ్య! పత్తనంబున, కనుచరమంత్రులను గూడి ♦ యరుదెంచెద నే
నును హర్షంబునఁ బొదలుచు, ననూనసారంబుపొంగు♦నట్లు వెనుకనే. ౨౯

చ. అన విని సైన్యముల్ గొలువ ♦ నాదశకంఠునినందనుండు చ
య్యన దివిజేశుఁ గైకొని ప్ర♦హర్షముమీఱఁగ నాత్మసౌధ మొం
ది నిఖిలకర్బురేంద్రుల న♦తిప్రియ మొప్పఁగఁ బుచ్చి వీర్యముం
గనఁబడ నింద్రుఁ గట్టి కడఁ♦కన్ విడియించె ననర్హరీతిగన్. ౩౦ 1476

ఇరువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౩౦ - వ సర్గము.

బ్రహ్మ యింద్రుని విడిపించి యింద్రజిత్తునకు వరము లొసంగి చనుట.

క. సురపతి రావణుతనయుని, పరాక్రమంబునకుఁ జిక్కి ♦ పట్టుపడుటచే
సుర లెల్ల బ్రహ్మచెంతకు, నరిగిరి దుఃఖంబు ముంప ♦ నత్యార్తులునై. ౧ 1477

చ. వనజభవా! మహేంద్రుఁడు జ♦వంబున రావణుపుత్రుచేతఁ జి
క్కెను వర మిచ్చి నీవు ఖల♦కృత్యుని రావణు నేరిచేతఁ జా
వును గనకుండఁ జేసితివి ♦ భూతవిభుండగు శంకరుండు నా
తనితనుజాతుఁడై ప్రబల♦దర్పమునం దగువాని కాదృతిన్. ౨ 1478

ఆ. మాయ నొనఁగె, వాని ♦ మఘవుఁ డేరీతిని
సంగరంబునందు ♦ జయము నొంద
కుండఁ జేయఁ గలుగుఁ ♦ జండమాయాబలుం
డతఁడు గాదె; దేవ! ♦ యఖిలనాథ!. ౩ 1479

క. సురలును మీవరముల నెక్కరణి జయింపంగఁ గలరు ♦ గావున నీవే
పురుహూతుని విడిపింపుము, పరమాత్మ! ప్రజాపతీ! య♦వార్యమహిమచేన్.

ఆ. ఇదియె మొదలుగాఁగఁ ♦ బొదలు లంకేశుండు
విక్రమమున లోక♦వినుతుఁ డగుచు
నెట్టులైన మాకు ♦ నేమి నీభక్తుని
దేవనాథు ముక్తు ♦ నీవె యుక్తి. ౫   1481

చ ఒనరుపవయ్య! నా విని సు♦రోత్తము నార్తి నెఱింగి వారలం
గొని వడి లంకఁ జేరి సుర♦కుంజరుఁ డుండినచో టెఱింగి యా
దనుజమహేంద్రు నాత్మజవి♦తానయుతుం సహాజాళిమండితుం
గని గగనంబునం నిలిచి ♦ కమ్రవచస్తతి నూఱడించుచుం. ౬   1482

చ. సరసిజసంభవుం డనియెఁ ♦ జాలును రావణ! వత్స! నెమ్మదిం
బరమముదంబుఁ గంటిని భ♦వత్సుతుఁ డాహవరంగమందు నె
క్కురణిని జూపె విక్రమము ♦ గాఢతరంబగు తృప్తి దానిచే
బరఁగె మదీయచిత్తమున ♦ బాపురె యాతనిశౌర్య మిట్టిదే?. ౭   1483

తే. నీసమానుఁడొ లేకున్న ♦ నిన్ను మిగులఁ
జాలువాఁడొ కుమారుండు ♦ సకలజగము
లను స్వతేజంబునం వశం♦బున మెలంగఁ
జేసి కొంటివి ప్రతినయు ♦ సిద్ధి నొందె. ౮   1484

క. మనమున నీశౌర్యమునకుఁ, దనయా! ప్రీతుండ నైతిఁ ♦ దనయుఁడు నీకం
టెను ఘనుఁడు బాహుబలమున, ననుపముఁ డీతండు దాన♦వాధిప!వినుమా!.

ఆ. ఇంకమీఁద నీతఁ ♦ డింద్రజిత్తను పేర, జగములందుఁ బరఁగఁ ♦ జాలుఁ జుమ్ము
దుర్జయుండు బలయు♦తుండును రిపుహంత,యునగు నింకనీదు♦తనయవరుఁడు;.

చ. తనయుని నాశ్రయించియె ము♦దంబున దేవతలం వశంబునం
దునుపఁగఁ జాలి తీవు త్రిద♦శోత్తముఁ బాకరిపుం మహేంద్రుఁ జ
య్యన విడిపింపవయ్య! తగు ♦ నయ్యది దీర్ఘభుజా! సుపర్వ లా
తనిపరిముక్తిఁ గాంచి ప్రము♦దంబునఁ బొందుగఁగాఁ నుండ్లకుం. ౧౧   1487

చ. శతధృతి యిట్లు పల్క సుర♦సత్తమవైరి మహాపరాక్రమో
ద్ధతుఁ డిటు పల్కె యుద్ధములఁ ♦ దాను జయంబునె గాంచువాఁడుగా
సతతము నుండు వేడ్క సుర♦సత్తమ! నాకమరత్వ మిమ్ము దై
వతపతి ముక్తిఁ గోరిన సు♦భవ్యవరం బిది గోరెదం విభూ!. ౧౨   1488

క. జలజాననుఁ డాతనితోఁ, బలికెను సర్వామరత్వ♦వాంఛ వరమయేఁ
గలుగ దది యెట్టిప్రాణికి, నిలపయి నెక్కాలమందు ♦ నెంచిన నైనం. ౧౩

తే. బలముగల్గిన యాచతు♦ష్పదము లభ్ర
గతులు గల్గినపక్షులు ♦ నితరజంతు
వులును దరుగుల్మతృణలతో♦పలమహీధ్ర
ములును దక్కినజంతురా♦సులును ధరణి. ౧౪   1490

క. విను మొక్కదాని కొక్కటి, యనయము భయమందుచుండు♦నట్లాట నదె
వ్వనికిని భయంబు లేదని, యనరా దందఱికి నది స♦హజమై తగుటన్.

క. పతగములు పశువు లభ్యు,న్నత తేజముగల్గు భూత♦నాయకులును బ్రా
ణితతియును సాధ్వసంబును, సతతము గనుచుందు రిద్ది ♦ సాజము జగతిన్.

క. ఎండినభూరుహమునకున్, బండినపర్ణంబునకును ♦ బతనభయము లే
కుండునె స్థావరచరముల, కుండదొకో భయము సతత ♦ మోరిపుహరణా!.

క. మరణాంతము లీజగమునఁ, జరములు స్థావరము లెల్ల; ♦ శాశ్వతములు లే
వరయ మన బ్రహ్మవాక్యముఁ, బరికించి మహేంద్రజిత్తు ♦ భక్తి యలరఁగన్.

క. సురపథమున నున్నవిభుం, బరమేష్ఠిని గాంచి బాహు♦బలరాజితుఁడౌ
సురవైరి యిట్లు పల్కెను, బురుహూతుని మోక్షణంబు ♦ పోలునయేనిన్. ౧౮

మ. వినవయ్యా! చతురాస్య! నాదగుమనో♦వృత్తిన్ లసత్సిద్ధినా
కనుకూలంబయియుండ నొప్పు నిపుడే ♦ హవ్యంబులన్ నిత్యపా
వనమంత్రంబులఁ బూజచేసి యనలున్ ♦ వైరిప్రతానంబు గె
ల్వను నేఁ బోవఁగ నశ్వయుక్తరథ ము♦ల్లానంబునన్ రాఁదగున్. ౧౯౪ 1496

ఆ. అనలునుండి వెడలు ♦ నాదివ్య రథ మెక్క, నమరభావ మొప్పు♦నగును నాకు
నిదియె వరము చాల ♦ యిష్టంబు తప్పక, యొసఁగవలయు దీని♦నో మహాత్మ!.

చ. అనలునియందు వేల్వఁబడు♦నట్టి మదుజ్జ్వలహోమకృత్య మొ
ప్పునవిధి నంతరాయములఁ ♦ బాడగునేని రణంబునందు నా
శనము పొసంగు నాకు నిల♦సర్వవరంబులనుం దపంబు చే
తను గద పొందఁగోరుదురు ♦ ధాతరో! నిర్జరభావ మట్టులే. ౨౨ 1498

ఆ. నేను విక్రమమున ♦ నీనిర్జరత్వంబుఁ, బడయఁ గోరినాఁడఁ ♦ బరమకరుణ
నీయఁ దగునటన్న ♦ నాయబ్జజుం డట్లె, యగునటంచుఁ బలుక ♦ నమరపతిని.

క. ఒనరించె బంధముక్తుని, గను దేవత లేగి రట్టి ♦ కాలంబున నో
జనవర! రామా! యింద్రుం, డనుపమదివ్యప్రకాశ ♦ మపుడు నశింపన్. ౨౮

క. దీనుండై చింతాయుత,మానసుఁడై తేజ ముడుగ ♦ మాటాడకయే
ధ్యానపరుండై యుండెను, దా నబ్జజుఁ డతనిఁ జింతఁ ♦ దాల్చినవానిన్. ౨౮౪

క. కని పల్కె బ్రహ్మదేవుం, డనఘా! యిది యేమి దుఃఖ ♦ మందెదు ము న్నీ
వొనరిచితివి దుష్కర్మం,బును దుష్కర మద్ది హేతు♦వును విను మింకన్.

సీ. అమరేంద్ర! నాచేత ♦ నాదికాలంబున నెందఱో ప్రజ లొగి ♦ సృష్టిచేయఁ
బడిరి వారికి నేక♦వర్ణంబు భాషయు నేకరూపము చూడ ♦ నెనఁగియుండెఁ
గానివిశేషంబు ♦ గానరా దించుకయును లక్షణమునందు ♦ వినుము పిదప
నేకాగ్రమానసమున ♦ నేను వారలఁ గూర్చి చక్క నెంచితి నా ప్ర♦జలవితతిని

తే. గొంతయేని విశేషంబుఁ ♦ గూర్పఁ దలఁచి
వనిత నొకతుక నిర్మించి♦తిని బ్రజాకుఁ
గలుగు నవయవములయందు ♦ లలిత మెద్ది
యగునొ యద్దానిఁ గైకొంటిఁ ♦ దగిన దనుచు. ౨౮ 1503

*క. అనుపమరూపగుణంబుల, నొనరిచితి నహల్య యనెడు♦నువిద; హాలమునాఁ
జను వైరూపము తద్భవ, మనఁ జనుగా హల్య మనఁగ ♦ నతినింద్యమునూ!.

క. వనితకు దేనికి హాల్యం, బనఁబడు నింద్యంబు లేదొ ♦ యందునసే యా
ఘనవేణి యహల్యయనం,గను గ్రాలెన్ నామమునను ♦ ఖ్యాతిన్ మిగులన్.

క. మనమున నీయది యెంచియె, చను నీమె యహల్య యనఁగ♦కుసుయం దని పే
రును బెట్టినాఁడ నిట్లా,వనితామణి సృష్టి చేసి ♦ వరుఁ డెవఁ డనుచున్. ౩౧

క. సురనాథా! చింతించితి, వరుసగ న త్తఱిని నీవు ♦ వనిత నెఱుఁగు; దా
తరుణిని స్థానబలంబున, పురందరా! భార్యగాఁగఁ ♦ బోలు నటంచున్. ౩౨

సీ. తలపోసితివి నీవు ♦ తరుణి నామెను నే మహాత్ముఁడౌ గౌతమా♦హ్వయమహర్షి
కిల్లడఁగా నుండ ♦ నేర్పఱచితిఁగాని బహువర్షములకు నా♦సుహితచిత్తుఁ
డామె నాకర్పించె ♦ నాతనితపమును జక్క నెఱింగియే ♦ స్థైర్యమునను
నాయింట నుంచితిఁ ♦ బాయనినియతిచేఁ దపము నొనర్చి య♦ త్తపమునకును
తే. ఫలము గాంచెను గౌతముఁ ♦ డలరి యుప్పు
డే నొసంగితిఁ గొనుమని ♦ యానెలంత;
నంత నమ్మాని యామెతో ♦ నర్హరీతిఁ
గ్రీడ సల్పుచునుండె నా♦రీమణి నిటు. ౩౩ 1508

చ. మునికిని భార్యగా నొసఁగ ♦ మోములు వెల్వెలఁ బోవఁగా నిరా
శను సుర లేగి; రంతఁ గ్రుధ ♦ స్వాంతమునం గని నీవు కామబా
ణనికరపీడితుండవయి ♦ నారిని బొందఁగఁ గోరి యమ్మునీ
శునియుటజంబుఁ జేరితివి ♦ చూచితి వాతరుణీలలామమున్. ౩౪ 1509

ఆ. చెలఁగునగ్నిహోత్ర♦శిఖవోలె నాతన్వి, యలరుచుండె; నంత ♦ నామె నీవు
మన్మథార్తిఁ గాంచి ♦ మన్యువు నొంది సాధ్వసమునొందునట్లు♦పల్కితవుడు.

క. మునిపతియు నిన్ను నాశ్రమ,మునఁ గనియెన్ దేవసంఘ♦ముఖ్యా! యంతన్
మనమునఁ దీవ్రక్రోధం,బును బొంది నితాంత తేజ♦మునఁ బొల్చుటచేన్. ౩౬

సీ. శపియించె నిన్ను నో♦శక్ర! దశాభాగవిపరీతభావంబు ♦ వెలయునిన్ను
గని; యేల నాదుప♦త్నిని బెదరించితో భయ మింతయును లేక ♦ పాకవైరి

* హాలం నామేహ వైరూపం హాల్యం తత్ప్రభవం భవేత్, యస్మాన్నవిద్యతే హాల్యం తే
నాహల్యేతి విశ్రుతా-అనిమూ.

యక్కారణంబున ♦ నరులకుఁ జిక్కఁడు వీభావమే నీవు ♦ నిచటఁ జూపి
నది, సర్వమనుజుల♦యందుఁ బ్రవర్తిల్లఁ గలదు సందేహంబు ♦ గలుగ దిందు

తే. రాజదోషంబుచేతనె ♦ ప్రజలు చెడుదు
రింతె కాక యధర్మమా ♦ నిది ధరిత్రి
వృద్ధిఁ బొందును దలచూపి ♦ యిట్టి పాప
మునకు నెవ్వఁడు కర్తయై ♦ జనుఁ డతండు. ౪౧ 1512

క. కను నర్థఫలంబును దక్కినయర్థము నిన్నుఁ బొందుఁ ♦ గేవలపాపం
బనఁ జను నిది; స్థావరమై, తనరారుపదంబు నీకుఁ ♦ దక్కఁడు శక్రా!. ౪౨

క. మును నీవే యొనరించిన, ఘనమైన యధర్మయుక్తిఁ ♦ గలిగిన దిట్టీ
పని; యేదే నొనరించినఁ, దనరారును దానిఫలము ♦ తప్పక శక్రా!. ౪౩ 1514

తే. నీకు శాపం బొసంగితి ♦ నేను నిట్టు
లనుచు గౌతముఁ డప్పుడే ♦ యమరనాథ!
నీకుఁ దెలిపెను; దరువాత ♦ నాకళత్ర
మును గనుంగొని నిందించు♦చును మునిపతి. ౪౪ 1515

క. తనతపము బల్మి నిట్లని, యెను దుర్ణయురాల జనుల ♦ కెలమిని బుట్టం
గను జేయుచారురూపం,బునఁ బ్రాయంబునను నీవు ♦ పొల్చుచు మిగులన్.

క. పురుషుల నాకర్షించుచుఁ, బరమవిలాసమున నాదు♦పావనగహనాం
తరమున నాశ్రమసన్నిధిఁ, బరఁగితి వట్లాట నీవు ♦ పాపమతివె యై. ౪౬ 1517

క. ఈపని నొనరించితి వో, హో పడఁతీ! చేతనత్వ♦ మొయ్యనఁ జనఁగా
నేపగిదిఁ గదలకుండఁగఁ, జూపట్టనిరీతి నుండు ♦ క్షోణిన్ శిలగన్. ౪౭ 1518

ఆ. ఒంటరిగనె యుండు ♦ మోసి నీవు మనోజ్ఞ,రూపవతివి గాక ♦ రూప మిద్ది
యఖిలప్రజలు పొంది ♦ యలరారుదురు గాక, సంశయంబు లేక♦చాన! యింక.

క. అనుపమరూపము దీనిం, గని విభ్రమ మొందనయ్యెఁ ♦ గాదే యటుగా
వున నిట్టులుండు మనఁగా, విని యాతన్వంగి సాధు♦వృత్తయె గానన్. ౪౯

చ. మునిపతి సాంత్వనోక్తితతి ♦ మోదము నొందఁగఁ జేసి మూర్ఖతన్
మునివర! యింద్రుఁ డిట్లు నను ♦ బూనిక ధర్షిత చేసెఁగాని నె
మ్మనమునఁ గామ మూని యిది ♦ మంచి దటంచును గాదు కాన నో
యనుపమతేజ! నీవు కృప♦నందుట యుక్తముగాదె యంచనన్. ౫౦ 1521

చ. విని మునినాయకుండు పది♦వేలవిధంబుల నాత్మ నెంచి యి
ట్లనియె; మహోగ్రతేజుఁడు మ♦హారథుఁ డారవివంశమౌక్తికం
బనఁగఁ జెలంగి రాముఁడను ♦ నాహ్వయ మొప్పఁగ నొక్కరాజిలన్
జనిఁ గనుఁ గాననంబునకుఁ ♦ జానరో! యాతఁడు రాఁగలండునూ!. ౫౧

తే. బ్రాహ్మణప్రియమును జేయ ♦ వనజనయనుఁ
డై మహాబాహుఁడై తగు♦నట్టి విష్ణు
వొందు మనుజాకృతిని నెప్పు ♦ డుచిద! నీవు
కనఁగలవొ యమ్మహాత్ముని ♦ ననుపమాను. ౫౦౹ 1523
క. పావనమనీష వగుదువు, నీ వొనరిచి నట్టి పాప ♦ మీయది మాపం
గా వలఁతి యమ్మహాత్ముఁడె, యావిబుధార్చితుని బూజ ♦ నలరించి సతీ!. ౫౧
క. ననుఁ జేరఁగ రాఁగలవని, మునిపతియును మరలఁ బలికెఁ ♦ బూజ్యమతివై యై
ననుఁ గూడియుండఁ గల వని,యును బల్కి మునీంద్రుఁడేగె♦నుటజంబునకున్.
సీ. ఆయహల్యయు మునీం♦ద్రాంగనయాటచేఁ గఠినతపంబును ♦ గాననమున
నట్లు వసించియే ♦ యనువున నొనరించె; నీదుసంగతిచేత ♦ నెలకొను గురు
పాపయుక్తిని శిలా♦రూపంబుఁ దా నొంది యట్లు సద్వ్రతమున♦నామెయుండె;
నదియాదిగాఁ బ్రజ ♦ లనుపములావణ్యమున నుల్లసిల్లిరి ♦ మునిపతి గురు
తే. శాప మొసఁగిన తర్వాత ♦ సర్వవార్త
లవని వ్యాపించె నీచేసి♦నట్టి యఘము
సంస్మరింపుము సురనాథ! ♦ స్వాంతమందు
దాన శత్రువు గ్రహియించెఁ ♦ బూని యిట్లు. ౫౩౹ 1526
క. ఇతరంబగు హేతువ దె,వ్వితమునఁ గా దిద్ది నిజము ♦ వృత్రారీ! నీ
వు తగన్ వైష్ణవసుఖమును, మతివిభవము పేర్మిఁ జేయు ♦ మహితనియతిచేన్.
క. పరిశుద్ధమనస్కుఁడవై, మరలన్ ద్రిదివంబుఁ జేరి ♦ మహితవిభూతిం
బరఁగంగ లావు పెనుసం,గరమున నీపుత్త్రకుండు ♦ గనఁడు మరణమున్. ౫౫
చ. మనుమని గొంచు నార్యకుఁడు ♦ మాట్పుఱచెన్ జలరాశిలోన నా
విని సురనాయకుం డపుడు ♦ విష్ణుని బ్రీతిలఁ జేయు సధ్వరం
బును విధి నాచరించి సుర♦పుంగవధామము నొంది పూర్వరీ
తిని దివిజావళిన్ మనిచెఁ ♦ దేజము వెల్గుచునుండ నేపునన్. ౫౬౹ 1529
ఆ. ఇద్ది యింద్రజిత్తు ♦ నేపుఁ దెల్పెడుగాథ
చక్కఁ దెల్పినాఁడ ♦ క్ష్మాపతీంద్ర!
కారణమున దీనఁ ♦ గ్రతుభుగ్విభుం డని
నోడఁ జేయఁ బడియె ♦ చూడు రామ!. ౫౭ 1530
క. ఒరులను బల్కఁగ నేటికి, సురపతిగతి యిట్టులయ్యెఁ ♦ జుము నా విని య
చ్చెరు విది యని రాఘవు లి,ద్దరు పల్కిరి; దనుజవాన♦రులు మునిపల్కున్.
సీ. విని యద్భుతం బిది ♦ యని రంత నవ్విభీషణుఁడు శ్రీరాముపా♦ర్శ్వముననుండి
యిట్లని పల్కె; భూ♦మీశ! యాశ్చర్యము గల్గింపఁ జాలిన ♦ గాథ యతిపు
రాతన మిది యిప్డు ♦ చేతస్సునం గడుఁ బొదలునట్లుగ నయ్యె ♦ బుధవినుతుఁడు
మునియగస్త్యుఁడు చక్క ♦ వినిపించె నే నిది కనులారఁ జూచితి ♦ వినితి నిప్డు

తే. రామ! యీరీతి నాయన్న ♦ రావణుండు
లోకకంటకుఁడుగఁ బుట్టి ♦ వీఁకమెఱయ
నతనికోడు కట్టేఁడయ్యె దే♦వాధిపతిని
గెలిచె నన [1]మానిపతియును ♦ బలుక మానె. ౬౩ 1532

ముప్పదియవ సర్గము సంపూర్ణము.

---

౩౧ - వ సర్గము.

రావణుఁడు కార్తవీర్యుని జయింప మాహిష్మతీనగరంబున కరుగుట.

చ. గురుతర తేజుఁడై క్షితిప♦కుంజరుఁడై తగు రాఘవేంద్రుఁ డ
బ్బురపడి యాయగస్త్యముని♦భూపతికిం బ్రణమిల్లి యిట్లనున్
మరల; మహాత్మ! క్రూరుఁడయి ♦ మానుషభక్షకవర్యుఁడై నిరం
తరపరహింసకుండు నయి ♦ ధాత్రిఁ జెలంగిన రావణుం డొగిన్. ౧ 1533

చ. ధరణిఁ జరింప నత్తఱిని ♦ ధాత్రిసురోత్తము! లోకజాలముల్
విరహితశూరసంఘములు ♦ నిచ్యుతధర్మములై యుండంగనో
[2]ధరణిపుఁడేని క్షత్రియవ♦తంసకుఁడేని సెబాసు రావణా
సుకు నని దాఁకి నిల్వఁ గల♦శూరుఁడు కల్గఁ డొకో వచింపుమా. ౩ 1534

ఆ. అట్లు లేకయున్న ♦ హతవీర్యులై రాజు, లెల్ల నడఁగినారొ ♦ యెంతొ మించు
నట్టి యస్త్రవితతు ♦ లా రాజులను విడి, యరిగె నొక్కొ యెచటి♦కైన మౌని!.

క. ఏటికి ధరణీశులు తద్ధాటికి నిల్వంగ లేక ♦ తా రణజయమే
మాటికి మాటికిఁ బొందిరొ, తేటగ నెఱిఁగింపు మౌని♦తిలకా! యనినన్. ౪

చ. విని రఘువర్యవాక్యమును ♦ విప్రమునీంద్రుఁడు సుస్మితంబు మో
మునఁ దొలకాడ బ్రహ్మ మును ♦ భూతవిభుం గని పల్కినట్టు లి
ట్లనియెను; రాజసత్తమ! మ♦హాత్మ! ధరేంద్రుల నిట్లు లేఁచుచున్
దనుజవిభుండు రావణుఁడు ♦ తాఁ జరియించె ధరాతలంబునన్. ౬ 1537

క. తిరుగుచు నివ్విధి నొకతఱి, సురపురతుల్యప్రభావ♦శోభిత యగుచున్
బరఁగెడు మాహిష్మతియను, పురిఁ జేరెన్ దానిచుట్టు♦పొలుపుమెఱయఁగన్.

క. మతివహుఁడే ప్రాకారా,స్పదిగా నలరారు నెపుడ♦హీనరుచులతో;
క్షితిపతి ప్రతాపగరిమన్, హుతభుక్తుల్యుండు గాఁగ ♦ నొప్పుచునుండున్.

సీ. [3]ఆపురంబున సాయు♦కానలకుండంబునందు నెప్పుడును వి♦హార మొప్పఁ
గాఁ జేయునర్జున♦ఖ్యాతాగ్ని యలరారు; నతఁడు హైహయులవం♦శాభరణము

---

1 ఇక్ష్వాకో విరరా మాసా ఏగస్త్యః కుంభసంభవః-అనిమూ. 2 రాజావా రాజమాత్రో వా కిం తదా నాత్ర కశ్చన-అనిమూ. రాజా వా రాజమాత్రో వా అక్షత్రియోపి ప్రభుర్వా కశ్చన నాసీత్-అనివ్యాఖ్య. 3 అర్జునో నామ యత్రాగ్ని శ్శరకుండే శయ స్సదా-అనిమూ.

బలశాలియు నగుచు ♦ భాసిల్లు నేదివసంబున దానవ♦స్వామి యుద్ధ
కాంక్షతోఁ బురి నరి♦కట్టఁగాఁ బోయెనో యాదివసంబున♦యందె రాజు

తే. నర్మదామలజలకేళి ♦ నారిమణులఁ
గూడి చేయంగ నరిగె నె♦క్కొనుకుతూహ
లమున; రావణుఁ డంతట ♦ నమరుయుద్ధ
కాంక్షతో రాజు లేఁడు ని♦క్కముగ ననుచు. ౯॥ 1540

క. విని యాతనిమంత్రులనుం, గని యిట్లని ప్రశ్నచేసె ♦ క్ష్మాపతియగు న
ర్జునుఁ డెచ్చట నున్నాఁ డా,తనికిఁ వేగముగఁ జెప్పఁ ♦ డగు నానుడులన్.

చ. దనుజవిభుండ రావణుఁడ ♦ త్వద్ధరణీశునితోడ సంగరం
బును గడుఁ జేయుకాంక్ష బల♦ముల్ గొలువంగను వచ్చినాఁడ నా
మనమునఁ గల్గుకోరికను ♦ క్ష్మాపతి కున్నది యున్నయట్లి మీ
రనుమతిఁ జెప్పుఁ డన్న విహి♦తాత్ములు పండితులైన వారలిగన్. ౧౨ 1512

చ. సురరిపునాథ! యిత్తఱిని ♦ క్షోణివిభుం డగునర్జునుండు పూ
ర్వగమున లేఁడు; నాఁగ నిటు ♦ పౌరుల వాక్యము నాలకించి భూ
వరుఁడు స్థలాంతరమ్మునకుఁ ♦ బాఱె నటం చెద నిశ్చయించి య
ప్పురమును బాసి యాతుహిన♦భూధ్రసమానము వింధ్యశైలమున్. ౧౩॥

సీ. కాంచె నయ్యద్రి మహో♦ఘవనమ్ము వ్యాపించి భూమి బ్రద్దలుచేసి ♦ పోల వెలికి
వెడలివచ్చినయట్లు ♦ విలసిల్లి యంబరంబును దాఁకుచున్నట్టి ♦ పోల్కి బెరిఁగి
యుండఁగా నారావ♦ణుండు కన్గొనియె; నయ్యద్రివరంబు స♦హస్రశిఖర
సంయుతంబయి హరి♦సంభ్రాంతకందరం బగుచుఁ బైనుండి య♦హార్యగతిని

తే. గ్రిందఁ బడు శీతలాంభస్సు♦లం దగంగ, నట్టహాసం బొనర్చెడు ♦ నట్లు లొప్ప
నమరదానవగంధర్వ ♦ లచ్చరలును, గిన్నరులు స్వేచ్ఛమీఱంగఁ ♦ గేళి సల్ప.

క. సురపురమా యన నొప్పుచు, నరుదగు నత్యుచ్ఛ్రియమున ♦ నలరారుచు ని
ర్ఝరరీతిఁ బాఱునదులన్, బరఁగెడు *స్ఫాటికజలంబు ♦ భాసిల్లంగన్. ౧౫ 1545

క. చలియించునాలుకల ను,జ్జ్వలరీతిఁ జెలంగు భోగ♦వారంబులతో
నలరారు ననంతుఁడు నా, విలసిల్లుచు నగ్గిరియును ♦ వేడుక నించెన్. ౧౬॥

తే. అంబరమ్మును దాఁకంగ ♦ నట్టె పెరిఁగి
దరులపిండులు వెలయంగ ♦ గిరివరేణ్య
మచట హిమగిరితుల్యమై ♦ యక్షివితతిఁ
జల్లఁగాఁ జేయఁ జూచుచు ♦ నుల్ల మలర. ౧౭ 1547

క. దానికిఁ జెంగట నర్మద, నా నలుగుచుఁ బశ్చిమాబ్ధి♦నాథునిఁ గలయం
దా నరుగు నేటిఁ గనియెన్, దానవనాథుండు మది ము♦దంబునఁ బొదలన్.

* స్ఫాటికప్రతిమం జలమ్-అనిమా.

క. చలదుత్పలదళముల ని,ర్మలజలముల, మహిషతతి[1] చ♦మరమృగములు భీ
తిలఁ జేయుసింహసముదయ,ములుపులులునుహస్తిపూగ♦ములు ఋక్షములున్.

తే. దప్పిగొని యెండ వేఁడికిఁ ♦ దాళలేక
యట్టి మడుగులలోఁ బడి ♦ యటునిటు పొర
లాడ జలములు వెలికేగఁ ♦ జూడఁబడుచు
నురుగుగములఁ గోపించిన ♦ కరణిఁ బొలిచి. ౨౦ 1550

తే. చక్రవాకకారండహం♦సముల మఱియు
వారికుక్కుటముల మత్త♦సారసముల
నెల్లెడల నావృతంబయి ♦ యెసఁగుదాని
వికచతరుకృతశేఖర♦వితతిఁ దాల్చి. ౨౧ 1551

సీ. చక్రవాకద్వయ♦స్తనములఁ జెలువొంది పులినసుశ్రోణియై ♦ పొలుపు గాంచి
హంసాళిమేఖల♦యై తనరారుచు సుమరేణులిప్తాంగ ♦ యమర నెసఁగి
యనుపమఫేనమ♦యాంశుక యొప్పార సలిలావగాహన♦స్పర్శ యొప్పు
నుత్పలరుచిరేక్ష♦ణోజ్జ్వలవక్త్రయై యలరారునర్మదా♦ఖ్యను సరిల్ల
తే లామఁ గన్గొని చారువి♦లాస యొప్పఁ
బుష్పకము డిగ్గి మదికెక్కు ♦ పూవుఁబోఁడిఁ
జేరువిధమునఁ జెంతకుఁ ♦ జేరి దాని
భూరిసుమశోభితంబగు ♦ పులినమందు. ౨౪ 1552

చ. దనుజవిభుం డమాత్యులును ♦ దానును జల్లఁగఁ గూరుచుండి ప్రీ
దిని యిది గంగయే యనుచు ♦ దివ్యతరంబుగ సంస్తుతించి దా
ని నెలమిఁ గాంచినందులకు ♦ నిత్యముదంబును బొందె; నంత మో
మునను బ్రహాసమొప్ప నను♦మోదము నొందెడుమంత్రిముఖ్యులన్. ౨౬

క. మారీచాహ్వయు శుకునిన్, సారణుఁ గని యిట్లు పలికెఁ ♦ జంచద్రశ్మి
స్ఫారమునఁ గాంచనంబుగ, ధారణితల మెల్లఁ జేసి ♦ తా నసదృశుఁడై.

తే. తీక్ష్ణతాపకరుండయి ♦ తిగ్మరశ్మి
యంబరంబున నడిమిదా♦నంశ యొందె;
[2]నేను నిటఁ గూరుచుండుట ♦ దా నెఱింగి
చంద్రువలెఁ జల్లనైనాఁడు ♦ సచివులార!. ౨౮ 1555

క. వినుఁ డీనర్మదఁ గలజీవనముల శీతలము పుష్ప♦హారసుగంధం
బును గల్గి శ్రమము వాపుచు, ననిలుఁడు నాభీతిచేత ♦ నల్లనవీచున్. ౨౯

1 మహిషై శ్చమరై స్సింహైః-అనిమూ. 2 మా మాసీనం విదిత్వేహ చంద్రాయతి దివాకరః-అనిమూ.

క. ఈనర్మద తటినీమణి, జానగు ప్రీత్యతిశయంబు ♦ సమకూర్చుచు సం
లీనఝషపత్రిపీచుల,చే నాత్మభయంబుగన్న ♦ స్త్రీవలె నలరెన్. ౩౦ 1556

*చ. అనిమొన నింద్రతుల్యసక♦లావనినాథుల శస్త్రసంతతిన్
దనువులు సవ్రణంబులయి ♦ తాపము నొందఁగ దివ్యచారుచం
దనరసయుక్తి భంగిఁ గడు♦నల్లను దోఁగితి రట్టులొట మీ
రనుపమనర్మదాజలము♦లందు సుఖంబుగ స్నాన మాడుఁడీ!. ౩౧ 1557

క. శర్మద నిరతమ్మగునీ, నర్మద పారంబులేని ♦ నానావిధ దు
ష్కర్మధ్వంసిని గావున, నిర్మలమతి స్నాన మిందు ♦ నిశ్చలభక్తిన్. ౩౨ 1558

క. ఒనరింపుఁడు గురుతరపద్మనికరములు మోములందుఁ ♦ దనరఁగ మదమున్
గని యొప్పునాగములు గం,గను గాంచినయంత దిగెడు♦కరణిని మీరున్ ౩౩

ఆ. దీనఁ గ్రుంకులిడుచుఁ ♦ దీవ్రపాపంబులఁ, బాపుకొనుఁడు; నేను ♦ భవ్యవులిన
మందు నిచ్చట శర♦దిందుసమంబుగ, నలరుతావునందు ♦ నర్హరీతి. ౩౪ 1560

క. సురుచిరపుష్పోత్కరములఁ, బరమేశుఁ గపర్ది నకల♦భావవిదుని శం
కరుఁ బూజించెద మెల్లఁగ;, వరభక్తి నటన్న దనుజ♦వల్లభుపలుకుల్. ౩౫ 1561

తే. వినినయప్పుడె సారణుం♦డును శుకుండు
వాహినీనాయకుండును ♦ వరుసమీఱ
నామహోదరధూమ్రాక్షు ♦ లధికభక్తి
నర్మదానది మున్గిరి ♦ శర్మద యని. ౩౬ 1562

చ. దనుజగజేంద్రసంక్షుభిత♦దారుణరూపము గల్గు నాలస
ద్ఘననది వామనాంజనము♦ఖంబులు దిగ్గజముల్ సురాపగం
గని యవలీలఁ జొచ్చునటు ♦ గాఢరయంబున మున్గి; రంతటన్
దనుజులు నందుఁ గ్రుంకి బల♦దర్పము లుల్లసిలంగ నయ్యెడన్. ౩౭ 1563

ఆ. వెడలి వచ్చి దనుజ♦విభుని బూజకును గా,వలసినట్టి పుష్ప♦ములను దెచ్చి;
రంత హృద్యమగుచు ♦ నతినిర్మలమ్మగు, నభ్రకాంతి నలరు♦నట్టిచోట. ౩౮

క. వరసుమములు క్షణముననే, ధరాధరమురీతి నిల్పఁ♦దగియెను బుష్పో
త్కరమయగిరి యిది యనఁ గ,గ్బురు లివ్విధిఁబుష్పములను♦ బ్రోగుగ నెఱపన్.

చ. అమరవిరోధినాయకుఁ డ♦హార్యబలోద్ధతుఁ డంత నర్మదా
ఖ్యమహితసన్నదీమణిని ♦ గాఢతరంబగు ప్రీతిఁ గ్రుంకి సా
యమరతరంగిణిం జెలఁగు ♦ నగ్గజరాజము నట్టులంతె సు
క్కుమయిన భక్తి లేచి విధి♦గా జపియింపఁగ నొప్పుమంత్రముల్. ౩౯

తే. వరుస జపియించి దరిఁజేర ♦ వచ్చి నిల్చి
యార్ద్రవస్త్రంబు విడిచి ధౌ♦తామలాంబ

* దంపనస్య రసీసేప దధికేణ సముక్షితాః-అనెము.

రమును ధరియించియున్న యా♦రాక్షసపతిఁ
గాంచి దోసిలు లొగ్గి రా♦క్షసులు నిల్చి. ౪౧ 1567

క. కొలిచిరి తద్గతమానస,ములఁ దనువును దాల్చినట్టి ♦ భూధరములు నా
లలిఁ బాడుచు నాడుచు దో,ర్బలములు గనఁబడఁగ నిల్వఁ♦బడి రత్తఱినిన్.

ఉ. [దానవనాయకుం డపుడు ♦ దర్పకశాత్రవలింగవర్యమున్
మానస మొంద ముప్పతిల ♦ మాటికి మాటికి సన్నుతించుచున్
దాను సుగంధపుష్పసము♦దాయములన్ బలిధూపదీపసం
తానములన్ సువాద్యనిన♦దంబుల నెంతయుఁ బూజచేయుచున్. ౪౩ 1569

తే. వలసినపుడు ఘృతక్షీర♦ములఁ బెరుఁగున
సిద్ధజలములఁ దగ నభి♦షేక మొప్పఁ
జేసి కౌశేయము లిడి సం♦సిద్ధనామ
శతకమున సంస్తుతించి వి♦శాలభక్తి. ౪౪ 1570

సీ. పూజించె నప్పు డా♦భూతేశలింగంబు బహురత్నభూషణ♦భవ్యమగుచు
నలరారె; నాలింగ ♦ మనుపమప్రీతిచేఁ బూజించి కార్యంబుఁ ♦ బూను భక్తు
నకుఁ గార్యసిద్ధిఁ ద♦ప్పక యిచ్చుచుండును; విధిగఁ బూజింపక ♦ స్వేచ్ఛఁ బూన్కిఁ
బూజింపఁగా మృత్యు♦వును దెచ్చి పెట్టును దుర్మతియయి యొప్పు♦తోఁచినట్లు
తే. రావణుఁడు పూజచేయునో ♦ పావనమతు
లగు మహర్షులు దేవత ♦ లాక్షణంబ
యతనిమ్రోతఁ గోరుదురు రావ♦ణాసురుండు
మత్తుఁడై విధి నెడఁబాసి ♦ యుత్తఱి నట. ౪౫ 1571

క. తనకుం దోఁచినయట్టులు, ఘనమూర్తిని బూజచేసెఁ;] ♦ గదలు నెచటి కా
దనుజుఁడు వెంటనె వరకాం,చనలింగము భక్తిఁ గొనుచుఁ ♦ జను నటుగానన్.

ఆ. ఇసుకనడుమను శ్రీపార్వ♦తీశులింగ
మొప్పునట్లుగ స్థాపించి ♦ యప్పు డమల
చందనంబునఁ బరిమళ♦సాంద్రకుసుమ
ముల సమర్పించె నప్డు ని♦స్తులసుభక్తి. ౪౭ 1573

ఉ. అంతట సజ్జనార్తిహరు ♦ నయ్యభవున్ హరు శంకరున్ సురా
క్రాంతపదాబ్జు బద్ధరిపు♦ఖండకృతాభరణాభిరాము దు
ర్దాంతసురారిగర్వహరు ♦ రమ్యగిరీంద్రనివాసు సర్వలో
కాంతకుఁ బూజచేసి తన♦హస్తములం దమిఁ జాఁపి మ్రొక్కెడిన్. ౪౮

ముప్పదియొకటవ సర్గము సంపూర్ణము.

౩౭ - వ సర్గము.

కార్తవీర్యుఁడు రావణుని జయించి పురంబునకుం గొనిపోవుట.

చ. సురరిపునాథుఁ డెచ్చటను ♦ శుభ్రసురీచివిభూషణుఁ డ్మహే
శ్వరుఁ గొనియాడుచుఁ మిగులు ♦ భక్తిని బూజలఁ దన్పుచుఁ దమిఁ
హర! హర! పార్వతీరమణ! ♦ యంచు స్మరించుచునుండె, నంత నా
ధరణికి దూరమందుఁ బ్రభు♦తల్లజుఁడై జయశాలివర్యుఁడై. ౧ 1575

సీ. మాహిష్మతీపుర♦మందనవాసియై యర్జునుం డనఁబడు ♦ నాహ్వయమునఁ
దనరుచుండెడి రాజు♦తరుణీమణులఁ గూడి నర్మదాజలముల ♦ నలినవిలసి
తంబులఁ గేళిని♦తాంతమోదంబునఁ జేయుచుఁ జట్టును ♦ స్త్రీలు నడుమఁ
దానును నిలిచి ని♦స్తంద్రవిహారంబు సలుపఁగ రేణుకా♦సమితినడుమ

తే. నలరుకుంజరపతియట్లు ♦ వెలయుచుండి
తనదు వేయికరంబుల ♦ తత్త్వబలము
నెఱుఁగఁగాఁ గోరి యడ్డంబు ♦ చఱచి దాని
నడ్డగించెను నర్మద ♦ యతిరయంబు. ౨ 1576

తే. కార్తవీర్యనిరోధనమా♦క్రాంత యగుచుఁ
బడమరకు నేగఁ జాలక ♦ పావనజల
మప్పు డొడ్డుల ముంచుచుఁ ♦ జప్పుడులను
గలుగఁజేయుచుఁ దూర్పుగాఁ ♦ గలఁగి పాఱె. ౩ 1577

చ. చెలఁగెడుమీనసక్రముల♦చేతను దర్భలచే సుమాళిచే
వెలయుచు నానదీసలిల♦వేగము వృష్టినిగుప్పు కాలము
ట్లలరె; నదీరయంబదియు ♦ నర్జునుఁ డేపున వెన్కకంపి న
ట్టులు దను జేంద్రుపూజకుఁ గ♦మ్మంగఁడుఁ గూర్చినపుష్పసంతతిఁ. ౪ 1578

ఆ. ఒక్కసారి ముంచె; ♦ నుద్ధతుఁడగు రావణాసురుండు పూజ♦యర్ధమాత్ర
మౌటయును దలంప ♦ కానియమంబును, వదలి యిద్ది యేల? ♦ వచ్చె నిటకు.

క. అని కాంతయైన నర్మదఁ, గని యెం ప్రతికూలయగుచుఁ ♦ గన్పడు ప్రియునుం
గనినట్లు; పిదపఁ బశ్చిమ,మును గనఁగఁ జలధిపూర♦ముగఁ గన్పడుచుఁ. ౫

క. వరుసఁ వృద్ధిం గాంచుచుఁ, దరంగిణీవేగ మద్ది ♦ తాఁ దూర్పునకుఁ
బరుగిడుచుండఁగఁ గనె; నా, తరుణంబున దెసలకుం బ♦తత్త్రులు పరువఁ.

ఆ. ఒగి స్వభావమైన ♦ యుపరమమును బొంది, నిర్వికారమైన ♦ నెలఁత పోల్కి
నలరు నదిని గాంచె ♦ నారావణుం; డంత, శుకుని సారణునిని ♦ బ్రకటదృష్టి.

క. *కని దక్షకరాంగుళిచే,తను శబ్దము కలుగునట్లు ♦ తాఁ బిల్చి రయం
బున నిట్లు తూర్పుదెసకుం, జనుకారణ మేమొ తెలియఁ♦జను ననునూహల్.

* సవ్యేతరకరాంగుళ్య-అనిమూ.

క. కనఁబడఁగ నాజ్ఞఁ జేసెను;, దనుజులు సోదరులు వారు ♦ దర్పసమగ్రుల్
ఘనపథమునఁ జరియింపం,గను జాలినవారు మిగుల ♦ గర్వగ్రంథుల్. ౧౧౪
క. పరుగెత్తిరి పడమరదెసఁ, బరికింపఁగ యోజనార్ధ ♦ పర్యంతము ని
ర్భర తేజంబునఁ జని యటఁ, దరుణీసంయుతుని గేళిఁ ♦ దనరెడువానిన్. ౧౨
క. నరపతివర్యుని విభుఁ గాం,చిరి; సాలమహీరుహంబు ♦ చెన్నునఁ దగి యా
ధరణీపతిపాథస్సులఁ, బరికీర్ణశిరోజుఁ డగుచు ♦ భామాయుతుఁడై. ౧౩౪
సీ. మదనునాకారంబు ♦ మాడ్కి దేహంబొప్పఁగా మదరక్తాంత ♦ కమ్రనయనుఁ
డగుచుఁ దరంగిణి ♦ నాయతబాహుసహస్రంబునం బూని ♦ యడ్డగించి
యరిమర్దనత్వంబు ♦ నగపడఁ బాదసహస్రంబునన్ క్షోణి ♦ నావరించు
శైలంబుపోలికఁ ♦ జానలు నూత్నయౌవనముల రాజిల్లు ♦ వారు వేయి
తే. మంది తనచుట్టునుండంగ ♦ మదసమగ్ర
మగుకరేణుసహస్రంబు ♦ తగఁ జెలంగు
హస్తినాయకుఁ బోలి చె ♦ ల్వమరుచుండ
వారివిహారణలోలుఁడై ♦ వఱలుచుండ. ౧౬ 1587
క. మనమున కత్యాశ్చర్యం,బును గల్గఁగఁజేయు నతని ♦ బొడఁగని దనుజేం
ద్రునిచారులు శుకసారణు, లనూనగతిమీఱ వచ్చి ♦ యావృత్తంబున్. ౧౭
క. తెలుపఁగఁ బూనిరి విభునకుఁ;, గలఁ డొక్కఁడు భూరిసాల ♦ కాయుండు నదీ
జలములఁ బోనీయక తా, నిలిపెను దోశ్శక్తిఁ గేళి ♦ నెలఁతలఁ దేల్పన్. ౧౮
తే. అతనిబాహుసహస్రరు ♦ ద్ధాంబువగుచు
నదియుఁ గడలియుద్గారసం ♦ శతిసమాన
భూరిఫేనంబులన్ దాను ♦ బుట్టునట్టు
చేయుచున్నది దానవ ♦ శేఖర! యుని. ౧౯ 1590
క. పలికెడుశుకసారణులన్, బలాశనేశుండు గార ♦ వమ్మునఁ గని భూ
పలలామఁ డర్జునుండే, తలఁపఁగ నీతం డటంచుఁ ♦ దలపోసి మదిన్. ౧౯౪
ఆ. శివునియర్చనంబు ♦ చేయుట చాలించి, యుద్ధలాలసుఁడయి ♦ యురుజవమున
నరుగు నతని కెదుట ♦ నతిచండవాయువు, విసరె ధూళిగ్రమ్మ ♦ వెస నఱచుచు.
క. జలదంబులు రక్తాంభ,స్సులతోడం గూడి యప్డు ♦ సురవైరిని భీ
తిలఁజేయ నార్చె నొక్కట;, బలాశనేంద్రుండు యుద్ధ ♦ వాంఛ మిగులఁగన్.
తే. తనకుఁ బ్రియమంత్రులగుమహో ♦ దరుఁడు శుకుఁడు
సారణుండు మహాపార్శ్వ ♦ సంజ్ఞుఁ డల్లె
ధూమ్రనయనుండు వెంట రాఁ ♦ దోయపూర
మొచటఁ బుట్టెనో యచ్చటి ♦ కేగెఁ గడఁక. ౨౨౪ 1594
క. త్వరగనె బలవంతుండగు, సురవైరివిభుండు పోయి ♦ శుంభద్ధ్రిదమున్
బరికీర్ణజలముఁ గాంచెను, శరీర మంజనసురీతి ♦ సాంద్రద్యుతులన్. ౨౩౪

క. తనరారుచుండ నయ్యెడ, వనితాసంయుతు గరేణు♦వారయుతంబౌ
ఘనగజమనఁదగువానిని, మనుజేంద్రుని గార్తవీర్యు ♦ మహితవిలాసున్. ౨౪

చ. కనుఁగొని రాక్షసప్రభువు ♦ గాఢరుడు గ్రతరాక్షిజాలుఁడై
తనబలగర్వదర్పముల ♦ దన్యుమహీపతి యెట్టివాఁడో క
న్గొనకయె రాజమంత్రులను ♦ గూర్చి వచించె గభీరవాక్యులన్;
చనుఁ డిదె మంత్రులార! నృప♦సత్తమునిం గని చెప్పుఁ డివ్విధిన్. ౨౬ 1597

చ సమరముఁ గోరి రావణుఁడు ♦ చయ్యన వచ్చె నటంచు, సన్న నా
యమరవిరోధివాక్యు విని ♦ యర్జును మంత్రులు సంగరార్హబా
ణములను దాల్చి యోదనుజ♦నాయక! రావణ! మేలు మేలు యు
ద్ధమునకు నర్హకాలము ని♦తాంతము లెక్కడి వచ్చినావు సూ!. ౨౭ 1598

సీ. ఎవ్వఁడు మత్తు స్త్రీ♦వృతు యుద్ధమునకు రమ్మని పిల్చునో యట్టి♦యధము నుర్వి
సత్పురుషులు గాంచి ♦ సతతంబు భ్రూణహత్యను జేసినట్లుగాఁ♦దలఁచుచుంద్రు
వనితాయుతుండయి ♦ వారి కేళిం దేలువాని నర్జును నెట్లు ♦ బవరమునకుఁ
బిలిచెద వీవు సు♦త్తిలి యాఁడునేన్గుల నడుమరాజిలుహాస్తి♦నాథుఁ బెద్ద

ఆ. పులి రణంబు చేయఁ ♦ బిలిచెకురీతిగా;, నోదశాస్య! సైఁప ♦ నొప్పు నిపుడు
రాత్రి యెట్లొ గడవు ♦ రణసముల్లాసంబు, గలుగునేని రేపు♦త్క్షాపతీంద్రు

క. అనిచేయం బిలువ్వుము; నెమ్మనమున యుద్ధాతురంబు ♦ మైకొను నేనిన్
దనుజేంద్ర! మమ్ముఁ జంపియె, చనఁగల వాయర్జునాఖ్యు♦సన్నిధి కనినన్.

క. దనుజేంద్రునిమంత్రులు చయ్యన నర్జునుమంత్రివరుల ♦ నయ్యెదనున మా
ర్కొని కొందఱఁ గొట్టిరి నెక్కొనువాఁకలిఁ బూన్కిఁదినిరి♦కొందఱఁ బెలుచన్.

*తే. హాలహాలాశబ్ద ముదయించె ♦ నంతలోనఁ
దత్తటంబున నర్జున♦ధరణివిభుని
యనుచరులు రావణునిమంత్రు♦లను గడిమిని
దాఁకి రంతటఁ దుములయు♦ద్ధంబు చెల్గె. ౩౪ 1602

క. శరతోమరత్రిశూలో,త్కరముల శూలముల వజ్ర♦కాండంబులఁ గ
ర్బురపతిమంత్రులఁ జెండుచుఁ, దవ్వరపడి పై దుమికి రయ్య♦వసరమునందున్.

క. మనుజేంద్రయోధవేగం, బనూనరీతిం జెలంగె ♦ నతిభయదంబై
కన నక్రమీనమకరం, బనుపమమునునైన యబ్ధి♦యాఘోషము నాన్. ౩౬

ఆ. అసురవర్యుమంత్రు♦లగు ప్రహస్తుఁడు శుక
సారణు లొగి రాజ♦సైన్యములను
దేజములను గాల్చి ♦ దీపించి; రీవిధి
నసురపతి యమాత్యు ♦ లార్భటించి. ౩౭ 1605

* తతో హాలహాలాశబ్దః-అనిమూ.

క. బలములఁదనుముటవిక్రమ,ములఁబొల్చుటద్వారమందుఁ♦బొలుచుభటులొగిన్
సలిలక్రీడాతురుఁడౌ, నిలేశునకుఁ దెల్పి, రంత ♦ నీ రణవార్తల్. ౩౯ 1606

క. విని భయపడకుఁడు మీరని, వనితలకుం జెప్పి తటిని♦వారి వెడలి గం
గను గ్రుంకి వెడలునంజన, మను హస్తివిధంబు తోఁప ♦ నానమయమునన్.

చ. కనఁగ భయంకరంబయిన ♦ క్రౌర్యముతోఁ గనులెంతొ యెఱ్ఱనై
తనరఁగ నర్జునానలుఁడు ♦ దారుణలోకలయాగ్నిరీతి నా
య్యన భయదార్చులన్ వెలసె; ♦ నప్పుడె హేమమయాంగదుండు స
జ్జననుతుఁ డర్జునుండు గదఁ ♦ జండకరంబునఁ బట్టి యేత్తెఱన్. ౪౧ 1608

క. పరుగిడె దనుజులఁ జెండఁగ, నరుణాంశుం డంధకార ♦ మడఁపఁ గవియు న
ట్లురవడిఁ; *గరవిక్షేపమె, కరణంబుగ నలరు తీవ్ర♦గద మెఱయంగన్. ౪౨

క. గారుడవేగం బొప్పఁగ, నారవమతి భీకరముగ ♦ నఖిలదిశలనుం
బారావారరవంబన, జోరన వ్యాపింప దుమికెఁ ♦ బొంగుచు నంతన్. ౪౩

క. నరపతి చనుమార్గంబును, నరికట్టి సరోజమిత్రు♦నధ్వము వింధ్యా
ఖ్య రహిం బొల్చెడు గిరివలెఁ, గరమున ముసలంబు గ్రాలఁ♦గా భీకరుఁడై.

క. అనిమొన నకంప్యుఁడై యొ,ప్పిన యా భటనాయకుండు ♦ పృథుతరబలుఁ డం
చు నుతులఁ గన్నప్రహస్తుఁడు, మనుజేంద్రుని యెదుట నిల్చె♦మందుచు నలుకన్.

సీ. మదమున నిక్కుచు ♦ మార్తురు బెదరంగ నొప్పు ప్రహస్తుఁ డ♦త్యుగ్రుఁ డగుచు
లోహనిబద్ధమై ♦ యూహింపఁగాఁ గాలదండాకృతిని బొల్చి ♦ బెండుపడని
శక్తిని దగిన ము♦సలమును ద్రిప్పుచు గార్తవీర్యునిసువ♦క్షుంబుఁ జక్క
గుఱితించి వైచెను ♦ గ్రోధ ముట్టిపడంగ; నంతఁ బోవక యార్చె♦నతిభయంక

తే. రముగ మేఘంబుకరణి న♦య్యమలసాధ
నాగ్రమందు నశోకపు♦ష్పాళి యట్లు
లగ్ని యుదయించె సురరిపుఁ ♦ డద్ది విసరు
తఱిని వైరిని దహియింపఁ ♦ దలఁచె ననఁగ. ౪౬ 1613

ఉ. అత్తఱిఁ గార్తవీర్యమను♦జాధిపుఁ డాముసలంబు రాఁగ న
త్యుత్తమబుద్ధినైపుణము ♦ నొప్పుగఁ గన్పడ దానిఁ జెండెఁ జే
నత్తిన భీతికృద్గద న♦హార్యపరాక్రమశాలి గాన; ని
ట్లత్తఱి దానిఁ బోనడఁచి ♦ హైహయవీరుఁడు సత్వరంబుగన్. ౪౭ 1614

క. పెనుగద గిరగిరఁ ద్రిప్పుచుఁ, దనవేయికరంబులందుఁ ♦ దగున ట్లది యొ
క్కనిమేషమునం దిరుగఁగ, దనుజేంద్రునిపైకి దుమికె ♦ దారుణభంగిన్. ౪౮

చ. చని జనమొప్ప నాగదను ♦ శత్రువు నొంపఁగ వజ్రివజ్రతా
డనమున శబ్దమొప్పఁగ వ♦డంకుచుఁ గూలుమహీధరంబు నా

* బాహువిక్షేపకరణాత్-అనిమూ.

దనుజవరూథినీపతియుఁ ♦ దద్గదతాఁకున నేలఁ ద్రెళ్లె; నా
తనిగతిఁ గాంచి భీతిఁ బ్రవి♦దారణరంగము వీడి యుత్తతిన్. ౪౯ 1616

క. మారీచుండును శుకుఁడును, సారణుఁడు మహోదరుండు ♦ చంచద్బలగం
భీరుఁడు ధూమ్రాక్షుండును, దూరమునకుఁ బోయి రేమి♦తోఁచక యంతన్.

చ. తనసచివుల్ తొలంగుటయు ♦ ధాత్రిఁ బ్రహస్తుఁడు ద్రెళ్లి యుంటయుం
గనుఁగొని రావణుండు నృప♦కాంతుని నర్జును దాఁకె నుద్ధతిన్;
గనఁదగియుండె నయ్యని య♦ఖండ*సహస్రకరుండు విక్రమిం
చినతతిఁ జేతు లిర్వదియుఁ ♦ జెల్వమరందగువాఁడు మార్కొనన్. ౫౧ 1618

ఆ. అతిభయంకరముగ ♦ నవుడని చూపట్టె, గగురుపాటు చాలఁ ♦ గల్గునట్లు;
కలఁగి సాగరములు ♦ క్రన్నన మార్కొన్న, కరణి నట్టె లేచి ♦ క్ష్మాధరములు.

సీ. అని చేయఁ బూనిన ♦ యనువునఁ, దేజంబు గ్రాలునాదిత్యుల ♦ లీల, లోక
ములఁ గాల్చునగ్నుల♦వలె, మదమెత్తినగజములునొకయాఁడు♦గజముకొఱకుఁ
బోరాడురీతిని ♦ బొంగి మార్కొనెడువృషభములరీతి ని♦స్వనము లొప్ప
మార్కొను మొగుళుల♦మాడ్కి,బలోత్కటపంచాస్యములుపోరు♦భంగిఁగోప

తే. మడరఁదార్కొన్న యారుద్ర♦యములలేవనర్జునుండును రావణుం♦డాత్మగదల
సాయమునఁనొండొరులమించు♦సంతసమునఁనొకరినొక్కరునొంచిర♦త్యుగ్రభంగి.

చ. శతమఖువజ్రఘాతముల ♦ సాంద్రభయంకరరీతులన్ మహా
క్షితిధరముల్ సహించుగతిఁ ♦ జిత్రగదాప్రహతుల్ సహించి రా
క్షితిపతి రావణాసురులు; ♦ జిష్ణుపవిధ్వనులం బ్రతిశ్రుతుల్
జతనము మీఱఁ గల్గుగతి ♦ శాతగదాద్వయఘట్టనంబులన్. ౫౪ 1621

క. కలిగెఁ బ్రతిశ్రుతు లెల్లెడ, నిలేశుగద యట్టె దాన♦వేంద్రునివక్ష
స్థ్సలమునఁ బడి మిడుఁగురులం,గలిగించుచు మెఱపుఁదీఁగ♦గమినభమువలెన్.

క. కనకచ్ఛాయను గూర్చెను;, దనుజేంద్రునిగదయు నట్టె ♦ ధరణీశునిఱొ
మ్మును దాఁకి భూరివర్వత,మునఁబడు నుల్కవలె నయ్యెఁ ♦ బోరున నంతన్.

తే. అర్జునుండును ఖేదంబు ♦ నందఁడయ్యె
దానవేంద్రుఁడు నాత్మభే♦దమును బొందఁ
డయ్యె, నవ్వారిసమరంబు ♦ నబ్బలి సుర
నాయకుల యుద్ధమట్లు ద♦నరె సమముగ. ౬౦ 1624

క. శృంగంబులచే వృషములు, పొంగుచు, దంతములచేత ♦ భూరిగజము లు
త్తుంగక్రోధంబునఁ దాఁ,కం గల్గినరీతి దనుజ♦కాంతనరపతుల్. ౬౧ 1625

ఆ. ఒకరి నొకరు నొంచి ♦ రుగ్రగదాహతి;, నంత నర్జునుండు ♦ నుంతయేని
బెండువడకయున్న ♦ భీకరదనుజేంద్రు, నట్టె చూచి మిగుల ♦ నాగ్రహించి.

---

* సహస్రబాహో స్తద్యుద్ధం వింశద్బాహో శ్చ దారుణమ్-అనిమూ.

చ. తన యనుపం క్తి నొక్కఁ గతిఁ ♦ దాల్పఁ గదన్ వెసఁ ద్రిప్పి వైరినిం
గని స్తనమధ్యభాగమునఁ ♦ గ్రన్నన మోఁదిన నాగదాయుధం
బును వరశాసనసంజనిత ♦ భూరిబలుం డగు రాక్షసేశుఁడా
మ్మునఁ బడి దుర్బలాకృతిని ♦ బొంది ద్విధా ప్రవిభక్తమై పడెన్. ౬౩ 1627

క. ధరఁ బడియె గదాహతిచే, సురరిపు వొక విల్లుపట్టు ♦ క్షోణి వెనుకకుం
ద్వరగాఁ బోయెను నాడెడు, కరణిన్ బెండువడె; నంత ♦ క్ష్మాపతివరుఁడున్.

ఆ. అతఁడు చంచలించు ♦ టూరసి జవమున
గరుడుఁ డేచి పన్న ♦ గంబుఁ బట్టు
కరణి నెగిరి పట్టి ♦ గాఢబలంబున
వేయిబాహువులను ♦ విప్పి యపుడు. ౬౫ 1629

క. బల మట్టి కనఁబడఁగ నుజ్జ్వలతేజము మెఱయ దనుజ ♦ వర్యుని మును పా
బలి నారాయణుఁ డలమిన, చెలువున బంధించె సురలు ♦ సిద్ధులు పొగడన్.

క. దనుజుఁడు బంధింపంబడఁ, గనె చారణముఖ్యు లెల్లఁ ♦ గడుమోదంబుం
గని మేలుమే లటంచున్, మనుజేంద్రుని శీర్షమున సు ♦ మమ్ములు చల్లన్. ౬౭

సీ. వ్యాఘ్రంబు మృగమును ♦ బట్టినకైవడిఁ బంచాస్య మొకదంతిఁ ♦ బట్టునట్లు
దనుజేంద్రు బంధించి ♦ ధాత్రీశ్వరుం డార్చె హర్షంబుమీఱఁగ ♦ నంబుదంబు
కరణిని బలుమఱు ♦ కర్బురేంద్రుఁడు పట్టుపడుటను గని తన ♦ బలము లెల్ల
వెంబడి రాసుంత ♦ విహ్వలంబును మాని యాగ్రహంబునఁ బాఱె ♦ నవనివిభుని

తే. పైకి వేగ ప్రహస్తుండు; ♦ బలము లిట్లు
పైనఁ బడుచుండ న త్తఱి ♦ వర్ష ముతఱి
నబ్ధిపైఁ బడుమేఘంబు ♦ లట్లు గానఁ
బడియె; నంతట దనుజులు ♦ పటురవముల. ౭౦ 1632

చ. నిలు నిలు మెందుఁ బోఁగలవు ♦ నిర్జరవైరిని బట్ట శక్యమే
బల మిఁకఁ జాలు వే విడువు ♦ పార్థివ! యం చొగిఁ బల్కుచున్ సము
జ్జ్వలముసలాళిశూలముల ♦ సాహస మొప్పఁగ మొత్తి; రంత దో
ర్బలమున శత్రుహంతయయి ♦ భాసిలునర్జునుఁ డట్టి నవ్వుచున్. ౭౧ 1633

క. తనపైనఁ బడకముందే, దనుజులయాయుధము లెల్లఁ ♦ దా గ్రహియించెన్;
మనమునఁ దొందరలేకయె, ఘననిశితశరాయుధములఁ ♦ గైకొనియె వెసన్.

క. సురవైరుల మోఁది త్వరం, బరుగెత్తఁగఁ జేసె భూరి ♦ వాయువు మేఘౌ
త్కరమును వలె దనుజుల నిక్కరణిన్ భయపెట్టి భూప ♦ కాంతుం డంతన్.

క. రావణునిం గైకొని మిత్రావృతుఁడై పురముఁ జేరె; ♦ నవనీసురులున్
బావనమతులగు పౌరులు, వావిరి కుసుమాక్షతలను ♦ బైఁ జల్లంగన్. ౭౪

*క. పురుహూతసన్నిభుం డా,ధరణీశ్వరమౌళి, దేవ♦తల్లజుఁడు బలిన్
బరిపంథి గెల్చి దేవన,గరమును జొచ్చెడువిధంబు♦గాఁ జొచ్చెఁ దమిన్. ౭౫

ముప్పదిరెండవ సర్గము సంపూర్ణము.

---

33 - వ సర్గము.

{ పులస్త్యబ్రహ్మ కార్తవీర్యనియోద్ధకుం బోయి రావణాసురుని బంధవిముక్తుని జేయుట. }

చ. అనిలుని గైగ్రహించునటు♦లాదశకంఠునిఁ గార్తవీర్యుఁడన్
జనపతి పట్టి కట్టెనని♦స్వర్గపురంబున నిర్జరుల్ తమం
తన వచియింపఁగా వినియెఁ♦దాను బులస్త్యమునీంద్రుఁ; డంతఁ బౌ
త్రునిపయిఁ గల్గుస్నేహమునఁ♦దోరపుధైర్యము గల్గియుండియున్. ౧ 1638

క. కంపించి పంక్తిగళు విడు,పింపంగాఁ గార్తవీర్య♦పృథ్వీపతి పా
లింపం దగు మాహిష్మతిఁ, బెంపునఁ దగుదానిఁ జొచ్చు♦ప్రియ మలరారన్.

ఉ. అంబరవీథిఁ జొచ్చి మహి♦మాధికుఁ డమ్మునియుం బ్రభంజనా
భంబగు సద్గతు లొప్పదలఁ♦బట్టణవర్యముఁ జేరఁబోయె శ్రే
ష్ఠంబగు చిత్తవిక్రమము♦సాధుతమంబయి యొప్పుచుండ; నం
తం బరిశుద్ధవర్తనుఁడు♦తన్ముని కాంచెను సంతసంబునన్. 3 1640

క. అమరావతితో నీడయి, విమలమనోహృష్టపుష్ట♦వితతమనుజమై
యమరెడుమాహిష్మతినగ,రముఁ జొచ్చెను స్వర్గపురము♦బ్రహ్మయుఁబోలెన్.

చ. కమలసఖుండు కాల్నడక♦క్ష్మాస్థలిపైఁ జరియించుమాడ్కి న
భమ్ము విడి క్రిందికిం దిగిన♦బ్రహ్మమునీంద్రునిఁ జూడరాని తే
జమున వెలుంగువానిఁ గని♦చక్కనె తెలిసి ద్వారపాలకుల్
గమనవిశేషముల్ మెఱయఁ♦గాఁ జని తెల్పిరి భూమిభర్తకున్. ౫ 1642

క. మునిపతియైన పులస్త్యుఁడు, చనుదెంచె నటంచు రాజ♦సత్తముఁడు వినం
గనె దోసి లొగ్గి మునివ,ర్యున కెదురుగఁ బోయె భక్తి♦యొప్పుచునుండన్. ౬

తే. అర్ఘ్యమధుపర్కములఁ గొని♦యతనివెంటఁ
బోయెను బురోహితుఁడు వాస♦వునకు వెనుక
నరుగు గీష్పతిచాడ్పున; ♦నంత రాజు
నుద్యదర్కనిచందాన♦నొప్పువాని. ౭ 1644

చ. తను గనవచ్చుచున్న ముని♦తల్లజుఁ గాంచుచు సంభ్రమించి యీ
శునిఁ గని మ్రొక్కి దేవవిభు♦చొప్పున వందన మొప్పఁ జేసె; నా
మనుజవిభుండు భక్తిమెయి♦మానికిఁ బాద్యము నర్ఘ్య మట్లె చ
క్కనిమధుపర్క మిచ్చి తమి♦గద్గురుపాటు చెలంగుపల్కులన్. ౮ 1645

---

* ప్రవివేశ తాం పురీం [illegible] సహస్రలోచనః-అనియూ.

తే. పలికె నిట్లని; యి త్తతి ♦ భద్రదాన
దక్ష! మౌనీంద్ర! యమరప♦ త్తనముగాఁగఁ
జేయఁబడెను మాహిష్మతి ♦ చెలఁగి నిన్నుఁ
జూడరాని తేజంబును ♦ గూడు మునిని. ౯౪ 1646

క. కనుటను ధన్యుఁడనైతిని, మును నేఁ జేసిన వ్రతంబుఁ ♦ బొందెను ఫలముల్
జననము సఫలంబయ్యెను, ఘనతపము ఫలించె మౌని♦గణదేవేంద్రా!. ౧౧

క. సురగణవంద్యములౌ త్వచ్చరణంబుల కేను మ్రొక్కఁ ♦ జాలితిఁ గానన్
బరిపూర్ణకాంక్షుఁడనె యి, త్తరుణంబున; రాజ్య మిద్ది ♦ తావక మయ్యెన్. ౧౨

తే. వీరె పుత్రులు భార్యలు ♦ వీరె మేము
నెల్ల నీవారమే చేయ ♦ నేమి గలదొ
తెలుపుమా యాజ్ఞ చేయఁగాఁ ♦ గలరు మాకు
బ్రహ్మమౌనీంద్ర! మీరని ♦ పల్కుటయును. ౧౨౪ 1649

చ. అనలునికృత్యముల్ జరగు ♦ నయ్య! యథావిధి ధర్మ మాదరం
బునఁ గనుచుందువే, తనయుఁ ♦ బోలిక సేవకరాజి మన్ననం
దనుపుదువే కదా, యనుచు ♦ ధారణిపాలకు హైహయాధిపా
ర్జునుఁ గని ప్రశ్నచేసి ముని♦సోముఁడు నాతఁడు పల్కె నివ్విధిన్. ౧౩౪ 1650

చ. సరసిజపత్రలోచన! వి♦శాలశరచ్ఛశితుల్యవక్త్ర! యో
నరవర! నీభుజాబల మ♦నంతము రావణునిన్ జయించు ట
బ్బురమగుఁ గాదె?; యేదనుజ♦భూరిబలంబున కెంతొ భీతిసా
గరమున వాయువున్ గదలఁ♦గా వెఱచుం గద యెల్లవేళలన్. ౧౫ 1651

సీ. అట్టిదుర్జయుఁడు ద♦శాననుం డని మొన బంధింపఁబడియె నీ♦బలముకలిమి
నతఁడు నాకుం బౌత్త్రుఁ♦డగు వానియశ మెల్లఁ ద్రాగితి వీవును ♦ రావణునిని
బట్టి నంచను పేరు ♦ భాసిల్లఁజేసితి వెల్లలోకములందు; ♦ నిపుడు నీవు
నామాట లాలించి ♦ నాపౌత్త్రు దశకంఠు నాయనా! విడిపింపు ♦ న్యాయబుద్ధి

ఆ. నను పులస్త్యుపల్కు ♦ లాలించి యించుక
బదులు పల్కకపుడె ♦ పార్థివేంద్రుఁ
డసురనాథు విడిచె ♦ హర్షంబు గనినట్లు;
పంక్తికంఠు నిట్లు ♦ వదలి యంత. ౧౭౪ 1652

క. అనుపమదివ్యాంబరముల, ననూనభూషణవితతిని ♦ నమలినహారా
ళిని రావణుఁ బూజించుచు, *ననలునికడ హింసమాను♦నట్టివిధమునన్. ౧౮

ఆ. సఖ్యమాచరించి ♦ త్ర్యాసురమౌనికి, వందనంబు లిడుచుఁ ♦ బార్థివుండు

* అహింసకం సఖ్య మప్యేత్య సాగ్నికర్మ-అనిమూ.

మరలిపోయె; బ్రహ్మ♦మానియు విడిపింప, *విక్రమంబు గలుగు ♦ విబుధవైరి.
ఆ. అతిథిపూజ లంది ♦ యధిపుండు గాఁగిటఁ, జేర్ప నోటమికి స్వ♦చిత్తమందు
సిగ్గుపడుచుఁ బోయె; ♦ శీఘ్రంబ పౌత్రుని, బంధముక్తుఁ జేసి♦బ్రహ్మసుతుఁడు.
క. మునిపతియు నో పులస్త్యుఁడు, చనియెఁ బితామహునిలోక♦సత్తమమునకున్
విను రామా! రావణుఁ డి, ట్లని నర్జునుచేత భంగ♦మందెన్ జుమ్మీ. ౨౦౫
తే. అప్పులస్త్యునివాక్కుచే ♦ నతఁడు మరల
బంధముక్తిని గాంచెను ♦ బలయుతులకు
బలముగలవారివలననే ♦ బంధనంబు
గలుగుచుండును శ్రీరామ! ♦ లలితసుగుణ!. ౨౧౫ 1657
క. తనశ్రేయంబును గోరెడు, జనుఁ డెవ్వఁడు గాని పరులఁ ♦ జంపం జన దో
జనవర! యవమానింపం,గను జనదు స్వహాని దానఁ ♦ గలుగుం జుమ్మీ. ౨౨
చ. దనుజవిభుండు రావణుఁడు ♦ తాను సహస్రకరావమానముం
గనియును మైత్రిఁ గాంచి కడు♦గర్వమునన్ నృపరాజిఁ జంప మే
దినిఁ జరియింపఁ జొచ్చెఁ దన♦తీవ్రపరాక్రమ ముల్లసిల్లఁగా
మనుజపతుల్ తనుం గదియ ♦ మ్రందఁగఁ జేయుచు దోర్బలంబునన్. ౨౩

ముప్పదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౩౪ - వ సర్గము.

రావణుఁడు వాలిచే భంగపడుట.

మ. కృతవీర్యాత్మజుచేత నిర్విధి విము♦క్తిం గాంచి రక్షోవిభుం
డతివీర్యంబునఁ బొల్చినట్లు మదిలో ♦ హర్షంబు మీఱంగ ను
ద్ధతుఁడై ఖేదము మాని భూమిఁ దిరిగెన్; ♦ దత్కాలమం దుర్విలో
దితిజుండేని మనుష్యుఁడేని బలసం♦దీప్తుండు రాజిల్లఁగన్. ౧౫ 1660
మ. వినినంతన్ దనుజాధిపుం డరిగి వే♦వే యుద్ధముం జేయ ర
మ్మని పిల్చెన్ బటుదర్పమొప్ప; నిటు ల♦త్యంతప్రతాపంబుఁ గై
కొని యుద్వృత్తిఁ జరించుచుండి యొకటన్ ♦ గొంకింతయున్ లేకయే
చని కిష్కింధను వాలిపాలితరుచి♦స్ఫారన్ బురిన్ గాంచుచున్. ౨౫ 1661
చ ఘనతరహేమమాలికను ♦ గ్రాలెడు వాలిని యుద్ధ మొప్పఁ జే
యను వడిఁ బిల్చె రమ్మనుచు; ♦ నంతట వానరరాజమంత్రి తా
రను గని పెంచినట్టి జల♦రాజితుఁ డీడ్యుఁడు తారనాముఁ డా
దనుజవరేణ్యు సంగరము♦దంబున వచ్చినవాని నత్తఱిన్. ౪ 1662

---

* రాక్షసేంద్ర। ప్రతాపనాన్-అనిమూ.

చ. కనుఁగొని యిట్లు పల్కె సుర♦కాండవిరోధిపతీ! ప్లవంగరా
జనుపమధైర్యశాలి సమ♦రాంగణమందు నినుం దగంగ మా
ర్కొని నిలువంగ నోపెడు, న♦కుంఠితసాహసుఁడై చెలంగు, నా
యనిమిషరాజనందనుఁ డ♦హార్యబలాఢ్యుఁడు వాలి యుత్తటిన్. ౫ 1663

చ. పురమున లేఁడు నీయెదుటఁ ♦ బూనిక నిల్చెడుశక్తిగల్గువాఁ
డరయఁగ నెవ్వఁ డింకఁ ద్రిద♦శాధిపసూనుఁడు తక్క; నట్టిదు
ర్భరబలశాలి వాలియును ♦ వార్ధిచతుష్కమునందుఁ గ్రుంకి భా
స్కరునకు నర్ఘ్యమిచ్చి తగ ♦ సంధ్య నుపాసనమొప్పఁ జేయఁగన్. ౬

మ. అరిగెం గాన ముహూర్తమాత్ర మిట నీ ♦ వత్యంతమోదంబునన్
ద్వర వర్జించియె నిల్వుమా యతఁడునుర్ ♦ వచ్చున్ రణం బిచ్చుఁ; గ
ర్బురనాథా! యివె యస్థిపంజరము లీ♦పూగంబు శంఖౌఘపాం
డురవర్ణంబయి మించు సంగరమునన్ ♦ నూత్నోత్సవం బొప్పఁగన్. ౭

శా. [1]వాలిన్ మార్కొనవచ్చురాజు లని దు♦ర్వారప్రతాపంబునుం
గ్రాలం బోల్చెదు వాలిచేఁ బడి రివే♦ క్ష్మానాథశల్యంబు లిం
కేలా మాటలు రావణా! సుధను నీ♦వే త్రాగినట్లైన న
వ్వాలిన్ మార్కొనఁ బూనిన ట్లయినచోఁ ♦ దవ్జీవితం బత్తటిన్, ౮ 1666

శా. అంతంబుం గను విశ్రవస్సుత! జగ♦ద్వ్యాపార మత్యద్భుతం
బింతంతే యని చెప్పరాదు కనుమా ♦ యీలాటివ్యాపారమే
వింతై యొప్పఁగ నీవు వాలిఁ దొడరన్ ♦ వేగంబ యేతెంచితే
యంతంబుం గనువాఁడ వొక్కక్షణమే ♦ యవ్వాలినిం జూడఁగన్. ౯

చ. [2]నిలువుము దుర్భరంబగును ♦ నీదగుజీవిత మంతమాత్రచే
నిలువఁగ నొల్లకే యివుడె ♦ నీవు మృతిం గనఁగోరెదేని య
బ్బలయుతుఁ డున్నదక్షిణపు♦భాగమునందగు సంద్రముం గనన్
జలమునఁ బొమ్ము నీవయిన ♦ సర్వమనోరథముల్ ఫలించెడున్. ౧౦ 1668

చ. ధరణికి వచ్చియున్న రుచి♦ధాముని మాడ్కిని బావకాకృతిం
బరమరుచిన్ వెలుంగు కపి♦వల్లభుఁ జూడఁగలాఁడ వచ్చటన్
సురరిపునాథ! యంచు ఘృణి♦శోభితుఁడై తగుతారుఁడన్న నా
శరపతి చప్పరించుచును ♦ శంక యొకింతయు లేక యాత్మలోన్. ౧౧ 1669

చ. తనవిభుని న్నుతించెఁ గద ♦ తారుఁడు వీఁడు భయంబు నామనం
బునఁ గలుగంగ, నట్లయినఁ ♦ బోయెద దక్షిణవార్ధి కందు నొ

1 యదా మృతరసః పీత స్త్వయా రావణ రాక్షస, తదా వాలిన మాసాద్య తదంతం తవ జీవితమ్-అనిమా. 2 అథవా త్వరసే మర్తుం గచ్ఛ దక్షిణసాగరమ్-అనిమా.

క్కనిఁ గనవచ్చు సాయమును ♦ గల్గదు వాలికి నందు నోర్వ నా
తని సుకరంబు నా కగును ♦ దప్పక పోయెద నంచు నెంచుచున్. ౧౧ 1670

చ. బలములఁ గూడి దక్షిణపు♦వార్ధికిఁ బుష్పక మెక్కిపోయె; నా
యిలఁ గనకాద్రిరీతిగ న♦హీనతనుద్యుతిఁ బొల్చి బాలపూ
షలలితవక్త్ర మొప్పఁగను ♦ సంధ్య జపింపఁగ దత్పరుండుగాఁ
జెలఁగెడువాలినిం గనియెఁ ♦ జిత్రమరీచుల నొప్పుచుండఁగన్. ౧౨ 1671

చ. కనుఁగొని యంజనాద్రిగతిఁ ♦ గ్రాలుసురారివరుండు పుష్పకం
బును డిగి యొంటినున్న కపి♦పుంగవు వేగమె పట్టనెంచి మే
దిని బదశబ్ద మించుకయుఁ ♦ దేటపడంగను జాలకుండురీ
తిని జనియెన్; గపీంద్రుఁడు య♦దృచ్ఛగఁ గన్నులవిప్పి యుత్తఱిన్. ౧౩

క. పాపాభిప్రాయంబున, నావగిదిం దన్నుఁ బట్ట ♦ నరుదెంచెడు న
ప్పాపాత్ము రావణుం గని, యేపున నించుకయుఁ దర్ర న♦దెవ్విధి మదిలోన్.

క. పొందక నియమోల్లంఘన,ముం దగఁ జేయకయె శశక♦మున్ గ్రహియింపన్
డెందమునఁ గోరుసింగము, చందంబునఁ బాముఁ బట్టు♦చక్రిరథగతిన్. ౧౪

క. తనుఁ బట్టవచ్చురావణు, మనమున నిర్లక్ష్యముగ న♦మానుషశౌర్యం
బునఁ దలఁచుచు రారా ర,హ్మనియే జపియించుచుండె ♦ నాతఁడు మఱియున్.

క. పాపమతిం దను వంచనఁ, బ్రాపించి గ్రహింపవచ్చు♦వాఁడు గదా, యి
ట్లేపున వచ్చెడు దుష్టుని, శ్రీపతివైరిని మదంబు♦చెడునట్టి విధిన్. ౧౬ 1673

[1]క. చంకలఁ జేతులఁ జొన్పియె, బింకంబున నన్నుఁ బట్టు♦ప్రీతిని జేరం
జంకించి యదిమి కరముల, పొంకముఁ జెడ నట్టె లేచి ♦ పొంగెడుకాంక్షన్.

క. అరిగెదఁ దక్కనరత్నా,కరముల మూఁడింట స్నాన♦కార్యము జరపం
బరమాశ్చర్యము కల్గెడు,కరణిన్; నాచంకలందుఁ ♦ గమదీనుండై. ౧౭ 1678

[2]క. ఊరుకరాంబరములు నే, భూరిగతిం బోవుచుండఁ ♦ బొలుపు విడువఁగా
ధారణిఁ బడ నుంకించెడు, తీరున వ్రేలాడ వైరి ♦ దితిజేశ్వరునిన్. ౧౮ 1679

చ. గరుడుఁడు పన్నగంబుఁ గొని ♦ గాఢగతిం బరుగెత్తుచుండు న
త్తరుణమునన్ బలం బెడల ♦ ధైర్యము దూలఁగ వ్రేలుపాము నాఁ
గరములఁ జిక్కియున్న దశ♦కంఠునిఁ జూతురుగాక యెల్ల వా
రరుదుగ నంచు నివ్విధిని ♦ నాత్మఁ దలంచుచు మానముద్రుఁడై. ౧౯ 1680

క. చరణధ్వని వినఁబడు నా,కరణిం జెవియొగ్గి వినుచుఁ ♦ గడు నియతిని భీ
కరమూర్తి గ్రాల వేదో,త్కరమంత్రంబులు జపింపఁ♦గా సాగె మదిన్. ౨౦

1 కక్షావలంబినం కృత్వా గమిష్యే త్రీన్ మహార్ణవాన్-అనిమూ. 2 స్రంసదూరుకరాంబరమ్-అనిమూ.

తే. భ్రాంతి నొందక పర్వతేం♦ద్రంబువోలెఁ
గనులయఱమోడ్పు సొగసుఁగాఁ ♦ గానఁబడఁగ
నుండె; నొక్కరి నొక్కరు ♦ చండబలము
వెలయ గ్రహియింప నెంచెదు ♦ వేడ్కమీఱ. ౧౯ 1682

క. హరిరాక్షసపార్థివు లా,తరుణంబున యత్నములను ♦ దర్పబలములన్
బరిపూర్ణు లౌట నుండిరి; సురవైరియుఁ జెంతఁ జేరి ♦ శుంభద్గతిచేన్. ౧౯½

చ. చరణనినాద మించుకగ ♦ శత్రు వెఱుంగఁగఁ బట్టఁ జూఁపె భీ
కరకరపంక్తి; రావణుని ♦ గాంచక ప్రాఙ్ముఖుఁడయ్యు నక్కపీ
శ్వరుఁడు పదధ్వని న్నికట♦శత్రువుఁ జక్కఁ దలంచి పట్టఁగాఁ
గరములఁ జాఁచె నంచెఱిఁగి ♦ గాఢబలంబు చెలంగుచుండఁగన్. ౨౦ 1684

క. గ్రహియించెఁ బక్షినాయకుఁ, డహిఁ బట్టెడురీతి; నంత ♦ నారాక్షసు దు
ర్వహునిన్ దనుఁబట్టు ప్రియా,వహునిన్ గ్రహియించిప్లవగ♦వర్యుఁడుపూన్కిన్.

క. కక్షాంతరమున ద్రెళ్లెడు, రక్షఃపతితోడ నెగిరె ♦ రయమున దివికిన్
వీక్షించువార లెల్లను, సాక్షాద్వినతాసుతుండె ♦ చనెడు నురుగతిన్. ౨౧½

చ. అని తలపోయుచుండ నవు ♦ డక్కపినాథుఁడు చంకలందుఁ జి
క్కి నఖములన్ దనున్ మిగుల ♦ గీఱెడు రావణు నాత్మహస్తముల్
ఘనబల మొప్పఁగా నదిమి ♦ గాఱియపెట్టుచు గాలి తోయదం
బును గొనిపోవులాగునఁ గు♦బుద్ధిని గైకొనిపోయె నొక్కటన్. ౨౨½ 1687

ఉ. దేవవిరోధి సిగ్గుపడి ♦ తేఁకువ పోవఁగఁ బోవుచుండుటల్
వావిరిఁ గాంచి హానిసచి♦వప్రవరుల్ విడిపించుకాంక్షలం
గావర మొప్ప నార్చుచు న♦ఖండరయంబున వెంటఁ బాఱి; రా
దేవపతిప్రియాత్మజుఁడు ♦ దృప్తనిశాచరు లొక్కపెట్టునన్. ౨౩½ 1688

మ. తనవెంటం దగులంగ వాయుపథమ♦ధ్యస్థానగుండై తగన్
వనజాప్తుండు పయోదమాలికల న♦భ్రవ్యాప్తుఁడై వెల్గురీ
తిని; నంతం దనుజేంద్రమంత్రులు సము♦త్తేజంబునం బోవు నా
తనిఁ జేరం జనఁజాల కంబరమునం ♦ దద్వాలి యొందో చనన్. ౨౪½ 1689

చ. అతనికరోరువేగమున ♦ శాగక దీనతనొంది నిల్చి; రు
న్నతగిరులైనఁ దజ్జవము♦నం గడు వెన్కకు నెట్టఁగాఁబడున్
గృతపలలాసృగంగులగు ♦ కేవలదానవమానవాదులే
గతిఁ జనఁజాలువారు బ్రదు♦కం దలపోసినవారె యైనచోన్;. ౨౫½ 1690

ఆ. పక్షిగణములట్లు ♦ పఱవంగఁ జాలక, వెనుక కొదుగునట్లు ♦ చనియె; నంతఁ
బశ్చిమోత్తరేంద్ర♦భాగసముద్రము, లందు వరుసఁ గాల ♦ మరుగకుండ. ౨౬

క. అనుపమవిధి సంధ్యావం,దన మొనరిచి భూతవితతి ♦ తనుఁ బూజింపం

గను ఖేచరాళి పొగడం,గను మెఱసె నదెట్టులన్న ♦ క్ష్మాపతి! వినుమా. ౨౯

చ. దనుజునిఁ గక్షులం దదిమి ♦ తత్పరుఁడై వరుణాళిఁ గల్గునా
వననిధిలో మునింగి యట ♦ వారిచి చక్క జపించి యుత్తరం
బునఁ దగునబ్ధి కేగి నల♦పూర్వనుపర్వనిఁ గూడి పెక్కు రో
జనములు చిత్తవాయువుల ♦ సాంద్రజపంబును మీఱ సద్గతుల్. ౩౦ 1693

చ. చని చని యుత్తరాబ్ధిఁ గని ♦ చంకను శత్రువు వ్రేలుచుండ సం
ధ్యను జపియించి రావణుమ♦హాంగము లీలయ వోలె మోయుచుం
జని మఘువద్దిశన్ వెలయు ♦ సాగరముం గని క్రుంగి వార్చి యిం
ద్రునితనయుండు వాలి యరి♦తోడ నె యంబరవీధి నొయ్యనన్. ౩౨ 1694

తే. పఱచి కిష్కింధ కేతెంచెఁ ♦ బరమనియతి
సాగరచతుష్కమం దిట్లు ♦ సంధ్యవార్చి
రావణోద్వహనశ్రాంతుఁ♦డై వరకపి,
స్వనగగోపవనంబున ♦ వ్రాలె నపుడు. ౩౩ 1695

క. బిగఁబట్టిన తనదాకర,యుగమును సడలించి దాన♦వోత్తముని విము
క్తుఁగఁ జేసి ప్రహాసము చ,క్కఁగ మోమునఁ జిందులాడఁ♦గాఁగ న్మ్రొక్కెన్.

ఉ. ఎచ్చటినుండి వచ్చితివొ ♦ యిచ్చటి కిత్తఱి దానవేంద్ర! యే
ముచ్చట దీర్పనెంచియొ ప్ర♦మోదము నామది నుబ్బఁ జెప్పుమా
యిచ్చటఁ గల్గుకార్యము న♦దెట్టిదియో నొనరింపఁ జూతు నాఁ
గ్రచ్చఱ రావణాసురుఁ డ♦ఖండతరంబగు విస్మయంబునన్. ౩౪ 1697

క. త్రసులోలనిరీక్షణుఁడై, యమరేంద్రారాతి యిట్టు ♦ లనియెను గీశో
త్తమ! జిష్ణుతుల్య! దనుజో,త్తముఁడను రావణుఁడ నే మృ♦ధంబును జేయన్.

క. మనమునఁ గోరియె వచ్చితిఁ, గనుకనె నీచేతఁ జిక్కి ♦ కరములదా నం
దున నల్గితి నీదోర్బల, మన నహహావీర్యమునఁగ ♦ నబ్బా యనెనా. ౩౬ 1699

తే. నీదుగాంభీర్య మట్టిదే ♦ నిశ్చయంబు
నేను నీచేతఁ బశువట్లు ♦ నిఖిలజలధు
లకును ద్రిప్పంగఁ బడితి ని♦ట్లు కడువేగ
మేమియున్ శ్రాంతిపొందని ♦ యేపు మీఱ. ౩౭ 1700

క. నను మోయుచు నాల్గై తగు, వననిధులకుఁ బోవుశక్తి♦నఱిలు నెనని? కొ
క్కనికిన్ నీకుం దక్కను;, జను నిద్ది యనూనుపమగు ♦ శౌర్యము నుర్విన్.

క. [సురదైత్యదనుజరాక్షస,వరులందును ఫణులయందు ♦ బలమున నీవే
పరికింపఁగ నధికుండవు, తరమే నినుఁ బోల నొకఁడు ♦ ధాత్రీస్థలిలోన్.] 1702

క. నినుఁ బోలుగతివిశేషం, బనిలునకున్ మనమునకు ఖ♦గాధిపునకుఁ గ
ల్గును గాని యొరులకును లే,దనఘా! త్వద్గతియె వాని ♦ నన్నిఁటి మించున్. ౪౦

ఉ. కంటిని నేను నీదగు న♦ఖండబలంబును గీశపుంగవా!
వింటిని మున్ను దానికిని ♦ వృద్ధిఁ గన్పడుచున్న దిప్పు డో
కంటకనాశకా! శుచిము♦ఖంబున నీదగు సఖ్యముం జిరం
బుంటకుఁ గోరువాఁడ నిది ♦ యొప్పదె నాకుఁ బవిత్రరీతిగన్. ౪౧ 1704

ఉ. *దారలు పుత్రులుం బురము ♦ ద్రవ్యము రాష్ట్రము భోగభోజనా
గారముఖంబు లెల్లఁ బ్లవ♦గప్రవరా! యవిభక్తముల్ నిజం
బారయ నీకు నాకు నన ♦ నప్పుడె యగ్నిని ముందఁ జేసి దు
ర్వారబలాఢ్యు లిర్వురును ♦ భ్రాతృత నొందిరి ప్రీతిమీరఁగన్. ౪౨ 1705

సీ. ఇతరేతరాలింగ♦నతతుల నలరుచు నన్యోన్యలంబిత♦హస్తులగుచు
హరిరాక్షసేశ్వరు ♦ లప్పుడె కిష్కింధఁ జేరిరి హర్షంబు ♦ చిత్తములను
నిండఁగా సింహముల్ ♦ కొండగుహం జొచ్చుకరణి; నంతట దశ♦కంఠుఁ డందు
సుగ్రీవుఁ డుండెడు♦చొప్పున నొకమాస మావృత్తిఁ గడపి య♦త్యంతతృప్తి
తే. నలరి యత్తఱిఁ దనచెంత ♦ కరుగుదెంచి
నట్టి లోకత్రయోత్సాద♦నార్థులైన
యాత్మసచివులతోఁ గూడి ♦ యరిగె; నిద్ది
రావణునిపూర్వవృత్త మో♦రామభద్ర!. ౪౩ 1706

చ. తొలుతనె వాలి రావణుని♦తోరపుగర్వ మడంచి మించి య
వ్వల శుచిమ్రోల భ్రాతృతను ♦ బావనరీతిని బొందెఁ జుమ్ము భూ
పలలిత! రామచంద్ర! కపి♦పాలకుదోర్బల మింతయంచు నే
ర్పలర వచింపరాదు తగ ♦ నయ్యది యప్రతిమానమై యిలన్. ౪౪ 1707

క. విను మట్టివాలి నీచే,తను దెగియెన్ శలభ మెట్లు ♦ దహనునిచేఁ జా
వును గూర్పఁబడెడుతీరున, నినకులపాథోధిచంద్ర! ♦ హితగుణసాంద్రా! ౪౫

ముప్పదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౩౫ - వ సర్గము.

హనుమంతునిజననము.

చ. అని వచియించుమౌనిపతి ♦ నంతకదిగ్వసతిన్ మహాత్మునిం
గని రఘురాముఁ డాత్మఁ దను♦కంబున నంజలిఁబట్టి యర్థముం
గనఁబడఁగా నడంకువ త♦గన్ వచియించెను; వానిదౌబలం
బనఘుఁ దశాస్యకంటెఁ దెలి♦యంబడె నత్యధికంబె యం చొగిన్. ౧ 1709

క. వీరలకంటెను వాయుకు,మారునిదోర్బలము చూడ ♦ మహితంబని నే
నారసి నిశ్చయపడమును, జేరితి; శౌర్యంబు బలము ♦ శీఘ్రగమనముల్. ౨

* దా యనునక్షరము గాయత్రి యిరువదిమూఁడవయక్షరము.

ఆ. ప్రాజ్ఞతయును ధైర్య♦పాటవంబులు నీతి, కృత్యసాధనంబు ♦ నిత్యవిక్ర
మప్రభావములును ♦ మారుతి యందె ని,వాస మొప్పఁజేయు ♦ వరుసమీఱ.

చ. జలనిధిఁ గాంచి కార్య మిఁక ♦ నల్పువిధం బెటులంచుఁ జింతచేఁ
గలవిలపాటుఁ గాంచు ప్లవ♦గప్రకరంబుల నూఱడించి దో
ర్బలము చెలంగుమారుతియె ♦ వారిధియోజనముల్ శతంబు ని
స్తులజవ మొప్ప దాఁటెఁ గద; ♦ శూరగణంబులు కాచులంకనున్. ౪

తే. లెక్కపెట్టక తాఁ జొచ్చి ♦ యొక్కపెట్ట
రావణాంతఃపురమ్మును ♦ రాత్రి వెదకి
యవల సీతను జూచి యా♦శ్వాస మలరఁ
బలికి యూఱడిలం జేసె ♦ లలితరీతి. ౫ 1713

క. సేనాపతులును మంత్రుల, సూనులుఁ గింకరులు రక్క♦సులపతికి సుతుం
డౌ నక్షుఁడు నొకమారుతి,చే నని వధియింపఁబడిరి; ♦ చిత్రముగాఁగన్. ౬

తే. ఒకట బంధింపఁబడి యంత ♦ నుగ్రదనుజ
సత్తమునితోడ భాషించి ♦ సరగ బంధ
ముక్తుఁడై పావకుం దోగి ♦ భూమిఁ గాల్చు
కరణి లంకను భస్మము♦గా నొనర్చె. ౭ 1715

క. సురపతికాలకుబేరులు, హరియును యుద్ధంబునందు ♦ హనుమంతుఁడు ని
ర్భరబలమునఁ జేసిన పని, సరియగుకృత్యమును జేయఁ ♦ జాలరు సుమ్మీ. ౮

ఉ. ఈతనిబాహువీర్యమున♦నే యలలంకను జేరఁగల్గితిన్
సీతను లక్ష్మణున్ మఱియుఁ ♦ జెందెడుభాగ్యముఁ గంటి బాంధవ
వ్రాతము మిత్రులన్ జయము ♦ రాజ్యముఁ గాంచితి, నేయునేల యీ
వాతసుతుండె సాయపడ♦భంగియె నాకట లేకయున్నచోన్. ౯ 1717

ఉ. జానకియున్నతా వెఱుఁగఁ ♦ జాలినవాఁడెవఁ డింక భానుమ
త్సూనుసఖుండె యిన్నిఁటికి ♦ నూన్నతహేతువు; మానిచంద్ర! పెం
పూని యితండు సూర్యజున ♦ కొప్పెడుకార్యమె చేయుకాంక్షనే
పూని విరోధ మిర్వురకుఁ ♦ బుట్టినయప్పుడె యాత్మశక్తిచేన్. ౧౦ 1718

చ. అనలుఁడు వృక్షరాజము మ♦హోర్చులఁ గాల్చెడునట్టు లేటికో
వనచరనాథుఁడై పరఁగు♦వాలినిఁ జంపకపోయె; దీనిచే
తన హనుమంతుఁ డాత్మబల♦ధైర్యము లింతవటం బెఱుంగఁడం
చని తలపోయువాఁడఁ బ్లవ♦గాధిపుఁడౌ రవిపుత్రుఁ డమ్మెయిన్. ౧౧ 1719

ఆ. కష్టపడుచునుండఁ♦గా నూరకుండెనో, దానఁ దెలియనయ్యె ♦ నైన నాకు
నమరపూజితా! మ♦హాత్మ! మానినరేణ్య!, హనునుఁ గుఱిచినట్టి ♦ యన్నికథల.

ఉ. ఉన్నది యున్నయట్లు పురు♦హూతనుతా! వివరింపవయ్య!; నా
కెన్నిదినాలనుండియొ మ♦హేచ్ఛము చిత్తమునందుఁ గల్గె నం
చున్నతిమీఱ నాడుమను♦జోత్తము హేతుయుతోక్తు లెల్ల వి
ద్వన్నుతుఁడైన మాని విని ♦ వాయుకుమారుని మ్రోల నివ్విధిన్. ౧౪॥

తే. పలికె రఘురాముతోడ ని♦వ్వరుస; రామ
చంద్ర! నీవన్నయీనుడి ♦ సత్య మౌను
బలగతులఁ జిత్తమునఁ దలఁ♦పంగ హనుమ
వంటివాఁ డిల లేఁడ దే♦వ్వఁడును దలఁప. ౧౫ 1722

చ. అరిజనకాలుఁ డీయనిలు♦నాత్మజుఁ డాత్మబలం బి దిట్టిదం
చరసినన్నినఁ దేటపడ♦నట్టులుగాఁగ నమోఘవాక్కులో
వరమును లెల్ల శాపము ♦ బల్కిరి పూర్వము కానఁ దా బల
స్ఫురణము నొందియున్ బలము♦చొప్పు నెఱుంగఁడు శ్రీరఘూత్తమా!.

చ. వినుతమహాబలా! నృపతి♦వీర! రఘూత్తమ! రామచంద్ర! పా
వని యితఁ డాత్మబాల్యమున ♦ వారక చేసినకృత్యజాల మిం
తని వివరింప శక్య మెటు♦లౌ నది చిన్నతనంబుచేతనే
యొనరిచె నంచు నెంచఁదగు ♦ నొప్పుగ దాని వినంగ నీమదిన్. ౧౭ 1724

ఉ. కోరిక గల్గినట్లయినఁ ♦ గొంకొక యింతయు లేక తెల్పెదన్
భూరమణా! మనమ్ము నొక♦పోలిక శ్రద్ధఁ గనంగఁ జేయుమా
సారతదీయకృత్యతతిఁ ♦ జక్కఁగ నే వివరింపఁ బూనితిన్;
మేరుమహీధరం బిలను ♦ మించును సూర్యవరాత్తశక్తిచేన్. ౧౮॥ 1725

తే. అందుఁ గేసరి యలరి రా♦జ్యంబుచేయు
నతఁడె యీతనితండ్రి యా♦ నతనిపత్ని
యంజనాహ్వయఁ దగుఁ బతి ♦ కఖిలవాంఛ
లను నొసంగుచుఁ గీర్తిచే♦ ఘనతఁ గాంచి. ౧౯॥ 1726

చ అనిలుఁడు గాంచె నావని♦తయం దొకపుత్రుని నుత్తమున్ దనం
తన లభియించు సద్గుణవి♦తానముచే నలరారువాని; నం
జనయును శాలిశూకసమ♦సన్నుతపింగళకాలయుక్తునిం
దనయునిఁ గాంచి యాశిశువుఁ ♦ దన్వఁగఁ బండ్లను దెచ్చుకోరికన్. ౨౦॥

చ. వనమున కేఁగె; నీసుతుఁడు ♦ పర్వతసీమను దల్లిఁ గాన కిం
తనఁ దగనట్టి యాఁకలిని ♦ తాపఁగఁజాలక బాధనొంది రో
దనమును జేసె రెల్లుపొద ♦ దారుణరావము చేయుచుండఁడో
యనఁ నపుడే జపాసుమన♦మాంగుఁడు భానుఁడు తూర్పుకొండపై. ౨౧॥

క. ఉదయించుచుండె నాతని, మదిఁ దోఁచెఁడుఃఖుత్తువలన ♦ మంచిఫలం బీ

యదనున నాకుం గన్పడెఁ, గద యని ఫలలోభమున ని♦కామజవమునన్. ౨౩

చ. అరుణగభస్తిపై కెగసె; ♦ నత్తఱి బాలదివాకరుం డనం
బరఁగెడుమూర్తిఁ గాంచి కడు♦బాలుఁడుగాఁ దగునంజనాత్మజుం
డరయక బాలభాస్కరుని ♦ నాదృతిమై గ్రహియింపఁ గోరి యం
బరపథమధ్యభాగమునఁ ♦ బర్వులుపెట్టుచునుండె నంతయున్;. ౨౪ 1730

సీ. బాలత్వమున గాలి♦పట్టి యీరీతిగాఁ బరుగెత్తుచుండ దే♦వతలు దాన
వులుయక్షులెల్ల నా♦త్మలవిస్మయము నొందిరెంతయుమఱియు వా♦రిట్లుతలఁచి;
రీతనివలె వాయు ♦ వేగంగఁజాలఁడు వినతాత్మజునకును ♦ మనమునకును
గతి యిట్టిరీతిగాఁ ♦ గల్గదు పావని యుత్తమాభ్రంబున ♦ నుగ్రవేగ
తే. మునను బరుగెత్తుచున్నాఁ డి♦తనికి నిట్టి
విక్రమజవంబు లిప్పుడె ♦ వెలయుచున్న
వింక యౌవనబలమొంద ♦ నెట్టు లొప్పు
నొక్కొ; వేగం బటంచు వా ♦ రొగిఁ దలంప. ౨౭ 1731

చ. తనయుఁడు వ్యోమమార్గమునఁ ♦ దద్దయుఁ బర్విడ వాయుదేవుఁ డా
తనివెనుకం దమిం బఱచె ♦ దారుణభానుమరీచిదాహభీ
తిని గనకుండఁ గాచుచును ♦ దృష్టిగ మంచును బోలి చల్లనై
దనయునిపైన వీచుచు ని♦తాంతజవం బలరార నంతటన్. ౨౮ 1732

తే. అంజనాత్మజుఁ డెన్నొ స♦హస్రయోజ
నములు వ్యోమమ్మునందు జ♦నకబలంబు
నను శిశుత్వంబునం బోయి ♦ వనజమిత్రు
చెంతఁ జేరెను ఫలమను ♦ చింతచేత. ౨౯ 1733

చ. దినపతి యంత నీతనికిఁ ♦ దెల్లముగాదు మదీయసన్నిధిం
గనుఁగొన వచ్చినం దనువు ♦ కాలు నటంచును బాలుఁడౌటచే
నని తలపోసి కార్య మిట ♦ నేఁగద యీతని కంచు నెంచి యా
తని నిజరశ్మిదగ్ధునిగఁ ♦ దా నటఁ జేయకయుండెఁ బ్రీతితోన్. ౩౦ 1734

తే. ఏదినంబున సూర్యు గ్ర♦హింపఁ బవను
నాత్మజని యేగె నభ్రంబు♦నందు నాది
వసమునన్ రాహు వర్కునిఁ ♦ బట్ట వచ్చె;
నంత నర్కురథంబుపై ♦ నడరు నసుర. ౩౧ 1735

క. కరములఁ దాఁకెను శ్వసనుని, వరతనయుం డంతమాత్ర ♦ భయపడి శశిభా
స్కరమర్దనుఁడౌ రాహువు, త్వరపడి పరుగెత్తె నింద్రు♦భవనంబునకున్. ౩౨

చ. పరుగిడి రోషమొప్ప గురు♦భ్రూలమునన్ భ్రుకుటిక్రియల్ దగన్
సు రగణసంయుతుం డగుచు ♦ శోభిలునింద్రుని సింహికాసుతుం

దురుభయదాత్ములం గనుచు ♦ నుద్ధతిఁ బల్కెఁ; బలాంతకా! సురో
త్కరవర! వృత్రదానవవి♦దారక! యాఁకలి నాకుఁ దీరఁగన్. ౩౩ 1737

తే. చంద్రు నర్కుఁ బ్రసాదించి ♦ సరగ వారి
నన్యునకు నిచ్చినాఁడవే♦మయ్య!; నేను
బర్వ మీఁదిన మాటను ♦ భాస్కరుని గ్ర
హింపఁగా వచ్చితిని నిర్జ♦రేశ! యపుడె. ౩౪ 1738

క. అరుదెంచి యన్యరాహువు, సరసిజమిత్రుని గ్రహించెఁ ♦ జయ్యన నా ని
ర్జరనాయకుఁ డారాహువుఁ, బరికించి తదుక్తుల విని ♦ త్వరపడి యంతన్. ౩౭

క. తనయాసనమును విడి లే,చెను, గాంచనమాల యెదను ♦ జిత్రతరంబై
తనరారఁగ నైరావత,ము నెక్కెఁ; నాదంతివర్య♦ము మదము పొలయన్. ౩౮

సీ. కైలాసకూటంబు♦కరణి నొప్పారుచు దంతచతుష్కంబు ♦ వింతగ్రాల
బహువిధాలంకార♦భాసురంబయి మహోన్నతముగా నలరి క♦నత్సువర్ణ
ఘంటాట్టహాసంబు ♦ కడు మించుచుండంగఁ జెలువారె; నట్టిదా♦లలితగజము
నెక్కి ముందుగ రాహు ♦ వేగుచునుండంగఁ బావనితోఁ గూడి ♦ భానుఁడున్న
ఆ. యచటి కేగె నింద్రుఁ ♦ డంత రాహువు శత
క్రతుని బాసి జవము♦కలిమి సూర్యుఁ
బట్ట నేగె; నిట్లు ♦ పర్వతకూటంబు
కరణి వచ్చు నతనిఁ ♦ గనియెఁ గపియు. ౩౯ 1741

చ. కనుఁగొని భాస్కరున్ విడిచి ♦ గాలికుమారుఁడు మంచిపం డిదే
యని తలపోసి సింహికప్రి♦యాత్మజు రాహువుఁ బట్టుకోర్కి మై
కొన మరలన్ నభంబునకుఁ ♦ గొంకక వే యెగసెన్; రఘూత్తమా!
వనరుహబాంధవున్ వదలి ♦ వచ్చెడుమర్కటడింభకోత్తమున్. ౪౦ 1742

క. కని రాహు వాత్మలపనం,బును బ్రక్కకుఁ ద్రిప్పి వాయు♦పుత్రుని గన కిం
ద్రుని గావుము నాకున్ దిక్కన నీవే యనుచుఁ బొగడె ♦ నాతురమొప్పన్.

క. రక్షింద్ర! యింద్ర! యనుచు భ,యమ్మునఁ బలుమాఱులఱచె;♦నంతకుముందే
యమ్మఘవుఁ డతనియాక్రో,శమ్మును బరికించి తెలిసి ♦ స్వరమున్ మరలన్.

క. విని యిట్టు లనియె భయముం, గనకుము నేనితనిదైన ♦ గర్వ మడంపం
గను బూనెద ననియెను; నం,త నచట నైరావతంబు ♦ తనకుఁ గనఁబడన్.

క. మరుదాత్మజుఁ డాత్మ మహా,త్తరఫల మిది నాకు దొరకెఁ ♦ దప్పక దీనిం
ద్వరగా భక్షించెద నం,చరయుచుఁ బరుగెత్తె నాద్వి♦పాధిపుఁ బట్టన్. ౪౪

సీ. ఐరావతముఁ జంపు♦నాశతోఁ బరుగిడు నాతనిరూప మ♦య్యదనునందు
శక్రాగ్నులంబోలి♦చాలఁ బ్రకాశించె నొకముహూర్తము; పురు♦హూతుఁడంత
నివ్విధిఁ బరుగెత్తు ♦ నవ్వాయుపుత్రునిఁ గని మహాకోపంబు ♦ గ్రమ్మ నాత్మ
హస్తాంతము క్తమా♦నట్టి వజ్రంబునఁ గొట్టె; నంతట నింద్రు♦క్రూరవజ్ర

తే. తాడితుండయి పావని ♦ తద్గిరీంద్ర
మందుఁ బడియెను బడునప్పు ♦ డతనివామ
హనువు నొచ్చెను; బాలుఁడా ♦ తనకుమారుఁ
డట్లు పవిఘాతవిహ్వలుం ♦ డగుచుఁ బడిన. ౪౭॥ 1747

చ. అనిలుఁడు దేవనాథుపయి ♦ నాగ్రహ మొందెను; లోకముల్ శివం
బును గనఁజాలకుండునటు ♦ పూనికఁ బ్రాణులలోన వెల్గు నా
యనిలుఁడు స్వప్రచారమును ♦ యంతట మాని గుహాప్రవేశ మొ
య్యన నొనరించె నాత్మతన♦యాన్వితుఁడై వగ పెల్లు ముంపఁగన్. ౪౮

తే. ప్రజలవిణ్మూత్రపనమును ♦ బరమపీడ, గల్గునట్లుగ బంధించి ♦ గాలిదేవుఁ
డఖిలభూతాళి నరికట్టి ♦ నసురనాథుఁ, డెట్లు వృష్టిని బంధించు ♦ నేవుమీఱి.

ఆ. అనిలుఁ డాగ్రహింప ♦ నఖిలభూతంబు లుచ్ఛ్వాసవిరహితంబు♦లై సమస్త
సంధిబంధనముల ♦ జడభూతులై దారు,వు లనఁ గదలకుండి ♦ రిలను దిశల.

సీ. నిష్క్రియంబయి ధర్మ♦నిచయ మర్దితమయి వేదపాఠము హోమ♦విధియు లేక
త్రైలోక్య మావాయు♦దారుణాహవమున నిరయస్థమైనట్లు ♦ నిశ్చలముగ
నుండె; నంతట మహో♦ద్వేగంబునం బ్రజల్ గంధర్వదేవతా♦కాండములును
దనుజులు మనుజులు ♦ ధాతను జూడంగ సుఖియించుకోర్కెలు♦సొరిది నడఁగ

తే. వగలఁ బొగులుచుఁ బోయిరి ♦ వరుసఁ జేతు
లొగ్గి యాధాతను గని మ♦హోదరనిభ
ములగునుదరంబు లొప్ప ని♦ట్టులు పలికిరి;
మద్గుణైశ్వర్యసంపన్న! ♦ సకలనాథ!. ౫౩॥ 1751

క. నాలుగువిధములఁ బ్రజలను, హేలాగతిఁ బుట్టునట్టు ♦ లీ వొనరిచి తిం
కేలా మాయాయువులకుఁ, గాలజ్ఞా! పవను విభునిఁ♦గాఁ జేసితివో. ౫౪॥

చ. అనిలుఁ డతండు ప్రాణముల ♦ కారయ నాయకుఁ డయ్యెఁ గాని యో
వనరుహసంభవా! యిపుడు ♦ వాస మదెచ్చటఁ జేయువాఁడొకో
కనఁబడకున్నవాఁడు *కల♦కంఠుల నంతిపురంబునందు నుం
చినగతి బందిచేసె మముఁ ♦ జిత్రమిదాఁ గద? యట్లు గావునన్. ౫౫॥ 1753

చ. శరణము నీవె మా కనుచుఁ ♦ జక్కఁగ వాయువు పీడచేయ నీ
పరిసర మిట్లు చేరితిమి ♦ పాపఁగలాఁడవు దుఃఖ మీవు, సు
స్మరసి సదాగతిప్రభవ♦మా కడు దుఃఖము దీనిఁ బాపవే
పరమకృపార్ద్రచిత్త! యని ♦ ప్రార్థన మొప్పఁగఁ జేయ ధాతయున్. ౫౬॥

క. సురపతి తా నొటను ని,ర్జరముఖ్యులభాషణములఁ ♦ జక్కఁగ విని యి
క్కరణి మిము నొంచుటకు నో, సురలారా! కారణంబు♦చొప్పదు వినుచున్.

---

* అంతఃపుర ఇవ స్త్రియః-అనిమా.

చ. మరల వచించె నిట్లు విధి; ♦ మారుతుఁ డాగ్రహ మిట్టు లూనఁగా
సురముఖులార! మిముం గలఁచి ♦ చోద్యముగా నిటు లడ్డగింపఁగా
సరియగు కారణంబుఁ గనఁ♦జాలితి, దాని తెఱంగుఁ దెల్పెదన్
[1]పరమతులందు శాంతమును ♦ బాగుగ నిల్పి వినుండు దానినిన్. ౫౭

ఉ. ఆతనియాత్మసంభవమ♦హాత్ముని నింద్రుఁడు పర్వతంబునన్
ఘాతము నొందుచున్ బడఁగ ♦ గాఢపవిం గవియించి నొంచె దు
శ్చేతముగల్గు రాహువు వ♦చించినమాటల నాలకించి యి
ట్లితఁడిఁ గార్యమున్ జరప ♦ నేడ్తెఱ నాశ్వసనుండు శక్రుపై. ౫౮ 1757

చ. ఘనతరకోప మూని వినఁ♦గాఁ దగు; దేహము లేక వాయువిం
తన దగనట్టి శక్తి చెలు♦వార శరీరములందుఁ జొచ్చి చ
క్కనిగతిఁ బ్రోచుచుండుఁ దను♦కాండము వాయువు లేక యుండినం
గనఁబడు దారురీతి; నిఁకఁ ♦ గాలియె ప్రాణము శర్మ మద్దియే. ౬౦ 1758

క. వాయువె ప్రాణాధారము, వాయువె సర్వంబు సతఁడు ♦ వదలిన సుఖమే
యే యెడలం గన్పడ దిఁక, నీయెడ జగములకు వాయు♦వే యనఁదగుచున్.

తే. సకలమునకు నాధారుఁడై ♦ ప్రకటశక్తి, యైనవాయువు వదలె మి♦మ్మందుచేత
నూర్పులనుబుచ్చనేరక ♦యుద్యమముల, మానికాష్ఠకుడ్యంబుల♦మాడ్కి మీరు.

క. నిలిచితిరి గాన మన మిఁక, నలవాయువు తనరుచోటి ♦ కరుగుద మతఁడే
పలువిధముల మీకున్ బాధలఁ బుట్టఁగఁ జేసెఁ గాదె ♦ తథ్యం బరయన్.

క. కనుకన్ బవనుఁ బ్రసన్నుని, గను జేయకయున్నఁ జెడుట ♦ గల్గును సురవ
ర్యుని నతని సంతసంబును, గనఁ జేసిన సుఖము గల్గుఁ♦గా సురలారా!. ౬౩

క. అని పల్కి ప్రజలతో నా, వనరుహజని దేవభుజగ♦వర్యులనుం దో
డ్కొని గంధర్వులు గుహ్యకు, లనుచరులై రాఁగఁ జనియె ♦ నాగిరిగుహకున్.

చ. అనిలుఁడు వజ్రతాడితుని ♦ నాత్మజుఁ గైకొని యెందుఁ బోయెనో
ఘనగిరికందరంబునకుఁ ♦ గ్రన్ననఁ బోయిరి వారలెల్ల; నం
తన [2]నలసూర్యహేమసమ♦తం గను దేహరుచిన్ జెలంగి చ
క్కనిముఖ మొప్పఁ దప్పఁ దన ♦ గాదిలితండ్రితొడం బరున్న యా
తనయునిఁ గాంచె బ్రహ్మయును ♦ దద్దయు వేడుక యుల్లసిల్లఁగన్. ౬౪

తే. యక్షగంధర్వదేవర్షి♦యాతుధాన, సహితుఁడై యాకుమారుపైఁ♦జక్కనికృపఁ
బొలయఁగాఁ జేయుచూడ్కులఁ♦బోలఁజూచె, దేననెల్లరబాధలు♦మానిపోవు.

ముప్పదియైదవ సర్గము సంపూర్ణము.

---

1 శ్రోతవ్యం చాత్మనః క్షమమ్-అనిమూ. 2 తతోర్క వైశ్వానరకాంచనప్రభమ్-అనిమూ.

౩౬ - వ సర్గము.

-ఀఀ బ్రహ్మాదులు హనుమంతునకు వరము లిచ్చి వాయుదేవు నలరించుట. ఀఀ-

చ. వనరుహసూతిరాకఁ గని ♦ వాయువు పుత్రవధార్దితుండు న
యున్న బహువేగయుక్తుఁడయి ♦ యొప్పెడుభక్తిని లేచెఁ జేతులం
దనయుని గొంచుఁ; గుండలవ♦తంసము లొక్క మొగిం జనింప *న
త్తినఁ గలహారము ల్గదల ♦ దివ్యవిభూషణరాజి యూఁగఁగాఁ. ౧ 1766

తే. మూఁడుపర్యాయములు గోత్ర♦మును వచించి
చక్కఁగఁ బ్రదక్షిణంబుగ ♦ సాగిలఁబడి
మ్రొక్కె ముమ్మాఱు తత్పాద♦ములకుఁ; [త్రిగుణ
రూపునకుఁ ద్రియుగునకుఁ జి♦ద్రూపునకును. ౨ 1767

క. శ్రుతిరూపునకుఁ శక్తి, త్రితయునకుఁ ద్రిలోకపతికిఁ ♦ ద్రినయనునకు ను
న్నతధామత్రితయునకుఁ, హితదాతకు మ్రొక్కువాఁడ ♦ నే నిట భక్తిఁ.

క. అని మ్రొక్కి యతులశక్తిని, వనరుహసంభవునిఁ గాంచు ♦ భక్తిప్రీతుల్
తనరఁగ శిశువుం గైకొని, చనియెఁ బరమేష్ఠి యలరు ♦ చక్కటి కంతఁ.] ౪

క. పరమేష్ఠి యాదరంబునఁ, గరయుగమున నిమిరె శిశువు ♦ గాలియొడయనిం
బరమాదరమున లంబా,భరణప్రతిభాసమాన♦భవ్యకరములఁ. ౫ 1770

క. శ్రుతివేత్తయైన పరమే,ష్ఠి తగఁ స్పృశియించె; నంతఁ ♦ జిత్రంబుగ వా
క్పతి హస్తస్పర్శనమున, హితజలసేకమున సస్య ♦ మేవిధి నలరుఁ. ౬ 1771

క. అనిలజుఁ డాకరణిని మూ,ర్ఛను బాసి యనుప్రకాంశ♦రమ్యతనుం డ
య్యెను; వాయు వంత జీవిత,మును గాంచినకొడుకుఁ గాంచి♦ముదమలరారఁ.

సీ. సర్వభూతావళి♦సన్నిరుద్ధంబగు నాత్మశక్తిని స్వేచ్ఛ ♦ నలరఁ జేసె;
వాయునిరోధంబు ♦ వాసినయంతనే ప్రజ లెల్ల మునుపటి ♦ భంగిఁ జెలఁగి
శీతవాతాదిబా♦ధాతతి లేకయే కమలంబు లెల్లెడఁ ♦ గ్రాల నొప్పు
పద్మినులం బోలి ♦ పరమముదం బొంది; రైశ్వర్యవీర్యముల్ ♦ యశము శ్రీయు
జ్ఞానవైరాగ్యముల్ ♦ మానుగ నీయాఱు యుక్మత్రయంబున ♦ నొప్పుచుండు

ఆ. నివ్వి యాఱు గల్గి ♦ ముఖ్యవిధమూర్తుల
లోఁ బ్రధానుఁడగుచు ♦ లోకములె గ్ర
హంబుగాఁ జెలంగు ♦ నాశతానందుండు
సురలఁ గాంచి వాయు♦శుభముఁ గోరి. ౯ 1773

క. సురరాజా! జలనాథా!, పురహరణా! విత్తనాథ! ♦ పొందుగ మీరే
పరికించి విషయ మెఱిఁగెదు, వరమతు లల్లైనఁ బెద్ద♦వాఁడను గానఁ. ౧౦

క. హిత ముపదేశించెద నా,మతిఁ గలయూహలను మీరు ♦ మన్నించి వినుం

---

* మాలిప్రక్తపనీయవిభూషణః-అనియు.

డితఁడర్భకుఁ డైనను నీ,మతిమంతుఁడు ముందు మీకు♦మంచిగలుగఁగన్. ౧౧
క. ఒనరించుఁ గార్యములఁ గా,వున నీతని కిందు మీకు ♦ బుద్ధికి హితమం
చును దోఁచిన వరముల, నీ,యనిలుఁడు సంతుష్టి నొందు ♦ నట్టులుగాఁగన్.
చ. అన విని వేయిగన్నుల మ♦హావిభుఁ డెంతయుఁ బ్రీతినొంది చ
క్కనిముఖకాంతి యొప్పు రుచిఁ ♦ గ్రాలుకుశేశయహార మిచ్చి యి
ట్లని వచియించె; నాకరము♦నం దలరారెడు వజ్రమేను వై
చిన నొకచెంప వక్రతను ♦ జెందెను గావున లోకమం దిఁకన్. ౧౩ 1777
క. హరివరుఁ డీతఁడు హనుమ,ద్వరనామముఁ గాంచఁగలఁడు♦వరము మఱియు నేఁ
బరమాదరమున నిచ్చెదఁ, బరమంబగు నద్ది వినుఁడు ♦ వరమతులారా!. ౧౪
తే. ఇద్దిమొదలుగ నావజ్ర ♦ మితనిఁ జంపఁ
జాలకుండెడుఁ గా కన; ♦ సరసిజాప్తుఁ
డమలరుచి ధ్వాంతనాశకుం ♦ డనియె నాదు
తేజమునను శతాంశంబుఁ ♦ దృప్తిమీఱ. ౧౫ 1779
క. ఇతనికి నొసఁగెద శాస్త్ర,ప్రతతిని బఠియించు శక్తి ♦ పరఁగు నితని కు
న్నతమోద మూని యత్తఱి, హితబోధ మొనస్త్ర విద్య♦లెల్లం దెలియన్.
ఆ. దేన వాగ్మియగునొ ♦ దాని బోధించెద, నితనితో సమానుఁ ♦ డీజగముల
శాస్త్రదర్శనమున ♦ సత్యంబు గల్గక, యుండుఁగాక యనుచు ♦ నుగ్గడింప ౧౭
క. వరుణుం డంతటఁ బల్కెను, వర మిచ్చెద నయుతములగు ♦ వర్షశతము లీ
ధరణిని మను నీపావని, మరణము నాపాశమునను ♦ మఱియు జలములన్. ౧౮
క. కనఁడంచుఁ బల్కె; యముఁ డి,ట్లనియెను నాదండఘాత♦మందిన మృతినిం
గనకుండఁగలఁడు రోగము,లను బొందకయుండఁగాఁ గ♦లఁడు నిత్యంబున్.
క. అనిమొన నవిషాదం బీ,తనికిం గల్గెడునటంచుఁ ♦ దమి వర మిచ్చెన్;
ధనపతి మద్గద యీతని, తనువునకు నపాయ మిడదు ♦ తథ్య మ్మనుచున్. ౨౦
క. వరమిచ్చె నంతఁ గృప శం,కరుఁ డెల్లరఁ గాంచి మామ♦కంబగునస్త్రో
త్కరమునసే నానుండియు, మరణం బీతనికి లేదు ♦ మహి నెప్పటికిన్. ౨౧
చ. అన విని పద్మయోని యవు ♦ దర్మిలి నిట్లను బ్రహ్మదండరా
జిని గదు నొచ్చియున్ మృతిని ♦ జెందకయుండెడుఁ గాక యాయువుం
గని చిరకాలమున్ బ్రదుకుఁ ♦ గా కని పల్కెను; విశ్వకర్మయున్
ఘనమతి శిల్పివర్యుఁ డల♦గాలికుమారుని ధీరచిత్తునిన్. ౨౨ 1786
క. బాలార్కతుల్యు నన్నుత,శీలుని గని మత్కృతములు ♦ చిత్రమ్ములునై
గ్రాలెడు దివ్యాస్త్రసుశ,స్త్రాళియు మృతి నీయఁజాల ♦ వని నీతనికిన్. ౨౩ 1787
క. చిరకాలజీవియగు నీ, పురుషలలాముం డటంచుఁ ♦ బొంగుచుఁ బలికెన్;
దరువాత జగద్గురువౌ, పరమేష్ఠియు దేవవర్య♦పరిభూషితునిన్. ౨౪ 1788

చ. అనిలజుఁ గాంచి నెమ్మదిని ♦ హర్షముఁ బొంది సమీరుతోడ ని
ట్లనియెను; వాయుదేవ! భవ♦దాత్మజుఁ డింక నమిత్రకోటి కా
ర్తిని గలిగించి సాధ్వసముఁ ♦ దీవ్రముగాఁ గలిగింపఁ, జాల మి
త్రనికరమోదదుండగుచు ♦ రాజిలఁగాఁ గలఁ డెంతొ ఖ్యాతిచేఁ. ౨౬ 1789
క. అనిమొన నజేయుఁడగు నిం,కను విను మాతండు కామ♦గమనుఁడు రూపం
బును గోరినట్ల పొందం,గను శక్తిఁ జెలంగువాఁడు ♦ కాఁగలఁ డిలలోఁ. ౨౭
తే. కామగుండగు, వ్యాహత♦గతియుఁ గాక
యలరి కీర్తిమంతుండగు ♦ ననుచు మఱియుఁ
బలికె; రావణు ననిని జం♦పంగఁ దగిన
వగుచు రామునిప్రీతిక♦ర్మాంబు లగుచు. ౨౮ 1791
క. తనువులఁ బులకాంకురములు, గనఁజేయను జాలియున్న♦కార్యంబులనే
యొనరుచు యుద్ధంబున నీ,తనయుం డని పల్కి సన్ని♦ధానంబునకుఁ. ౨౯
క. మరుదధిపుఁ బిల్చి త్రిదశో,త్కరయుతుఁడై గౌరవించి ♦ క్రమ్మఱి చనియెం
బరమేష్ఠి యథాగతముగ;, మరుత్తు తనపుత్త్రుఁ జేర్చె ♦ మందిరమునకుఁ. ౩౦
క. వరములఁ బొందినవిషయముఁ, బరమాదృతి నంజనకును ♦ బల్కి యథేచ్ఛన్
మరుదధిపుఁ డేగె రామా!, వరముల నీలాగుఁ బొంది ♦ పవనజుఁ డాత్మన్.
క. బలమున మిక్కిలి పొంగుచు, జలనిధివలె నొప్పె; నంత ♦ శ్వసనసుతుం డ
త్యలఘుబలుండై మునివ,ర్యలయాశ్రమరాజియందు ♦ నూహ చెలంగన్.
సీ. తాఁ బ్రవేశించిసా♦ధ్వసమింతయును లేకజ్వలనత్రయంబు*స్రు♦గ్భాండములను
వల్కలాజినతతి ♦ వరుస విచ్ఛిన్నంబు భగ్నంబు మఱియు వి♦ధ్వస్తముగను
జేయుచు శాంతాత్ము♦లై యమోఘతపంబు నొనరించువారల ♦ కొక్కరీతి
నపకారమును జేసె; ♦ నం దిట్టి బహువిధకర్మములను జేయఁ ♦ గడఁగె బలిమి
తే. కలిమి నంతట మునివరుల్ ♦ కపివరునకు
బ్రహ్మదండతతిఁ మృతి ♦ రాకయుండ
బ్రహ్మ వర మిచ్చె నంచుఁ ద♦పఃప్రభావ
ముల నెఱింగి శాంతంబును ♦ బూని రొకట. ౩౪ 1796
క. తనతండ్రియైన కేసరి,యును వాయువు కార్య మిట్టు ♦ లొప్పదు చేయం
గ నటంచు నిరోధించిన, ననిలజుఁ డవ్వారిపల్కు ♦ లాత్మఁ గొనకయే. ౩౫
క. తనయిచ్ఛకొలఁది చేయుచు, మునులకు శ్రమమొస్పఁ జేసె; ♦ మూర్ఖుండితఁ డే
ఫున నిట్లు చేయఁదగునే?, యుని భృగ్వాఙ్గిరసవ్వయభవు♦లైన మహాత్ముల్. ౩౬
క. అతిశయితక్రోధంబున, మతి నిల్చిసమున్నయుక్తి ♦ మంచి దితని యు
న్నతి మాన్ప శాప మిదుటయొ,హితమిప్పుడటంచుఁజక్క♦నెంచుచుఁ బూనిన్.
ఆ. దేని నాశ్రయించి ♦ మహానుల సమ్మిట్లు, బాధ లొందఁజేయు♦వాఁడవో, ప్ల

* స్రుగ్భాండా న్యగ్నిహోత్రాణి-అనియూ.

వంగమా! త్వదీయ♦బల మిద్ది మాశాప,బలముచేతఁ దెలియఁ♦బడక యుండు.

క. చిరకాల మెఱుఁగఁబడకయె, పరఁగెడు నస్థాని నొకరు ♦ భావం బలరన్
బరినుతిఁ జేయుచుఁ దెల్పిన, వరుసన్ వర్ధిల్లుఁ జుమ్ము ♦ బహుభంగులుగన్.

క. అని శాపమిడిన వాయువు,తనయుం డీతండు మాని♦తపముబలిమి న
ద్వినుతాత్మబలము శౌర్యం,బును దగ్గిన వారియుటజ♦ములయందె తగన్.

తే. మృదులభావంబు నూనియె ♦ మెలఁగఁ జొచ్చె;
నంత ఋక్షరజోనాముఁ♦డైన కపియు
వాలిసుగ్రీవులకుఁ దండ్రి ♦ భాస్కరాభుఁ
డఖిలవానరపతి యయ్యె ♦ నమలకీర్తి. ౮౦ 1803

చ. హరిగణనాయకుం డతఁ డ♦హార్యబలుండయి కీశరాజ్యముం
జిరతరకాల మేలి మృతిఁ ♦ జెందెను శ్రీరఘురామ! మంత్రవి
ద్వరులగు మంత్రు లెల్ల క్షితి♦వల్లభుఁ డుర్వరఁ బాసి యేగినన్
హరిపతిసత్పదంబునఁ ద♦దాత్మజు వాలిని జ్యేష్ఠు నిల్పుచున్. ౮౧ 1804

తే. అతనియువరాజ్యపదమున♦ననుజుఁడైన, యట్టి సుగ్రీవు నిల్పిరి;♦హనుమ కర్క
తనయుతో *భేదమే లేక♦యనుపమాన, మగుచుఁగృత్రిమమొందని♦యట్టిమైత్రి.

క. అనిలునకున్ జ్వలనునితోఁ, గనఁబడుసఖ్యంబుకరణిఁ♦గా బాల్యమునుం
డి నియతముగ నేర్పడె; నీ,హనుమయు మునిశాపమునన ♦ యాత్మబలంబున్.

ఆ. ఇంత యనుచు నెఱుఁగఁ; ♦ డంతట వాలిసు
గ్రీవులకు విరోధ ♦ మావహిల్లెఁ
దనకు మిత్రుఁడైన ♦ యనిలజుబల మింత
యంచు నర్కతనయుఁ ♦ డాత్మయందు. ౮౪ 1807

క. తెలియనికతమునఁ దను ని,మ్ముల వాలియుఁ బాఱఁదోల ♦ భూమిఁ దిరుగుచున్
దొలఁగుచు నుండెను మారుతి, యలఘుతరంబైనయట్టి ♦ యాత్మబలంబున్.

క. మనమునఁ దెలియఁడు రామా!, యనిలాత్మజుఁ డితఁడు మునిగ♦ణాయతశాపం
బున బలము తెలియకుండుట, నని సింహము దంతివర్య ♦ మరికట్టంగన్. ౮౫

ఆ. నిలిచియుండఁ జూడ ♦ నేర్పు గన్పడునట్టు
లుండు; విక్రమమున ♦ నురుతరముగు
నొప్పుశౌర్యమున మ♦హోత్సాహమునఁ బ్రతా
పమున శీలమున న♦యమున మఱియు. ౮౬ 1810

క. అనయమ్మున మాధుర్యం,బున గాంభీర్యమున ధైర్య♦మున లోకమునన్
హనుమత్సమానుఁడుండునె?, గనఁబడు నెటు? లధికుఁడింక♦త్రిస్థలియందున్.

* అద్వైధం ఛిద్రవర్జితమ్-అనిమా.

సీ. [1]పూర్వమ్ము పవనుని♦పుత్త్రుఁ డీతండు వ్యా
కరణంబు గ్రహియించు ♦ కాంక్షచేత
నర్కాభిముఖుఁడయి ♦ యనుసరించుచు వెన్కఁ
జనుచుఁ బఠించుచు ♦ సమధికార్థ
మును గ్రహించుచు మనం♦బున దాని బదిలంబు
గను నిల్పుకొనుచుఁ దూ♦ర్పునఁ జెలంగు
నద్రివర్యమునుండి ♦ యస్తాద్రివఱకేగు
చుండెను; మఱియు ను♦ద్దండమగుచు
తే. నలరుచుండ; నష్టాధ్యాయి ♦ యనఁ బరఁగెడు
సూత్రరాజిఁ దదర్థంబు♦చొప్పుఁ దెలుపు
గ్రంథమును వార్తికంబును ♦ గమ్రభాష్య
మును సమగ్రప్రకరణంబు♦గను గ్రహించె. ౪౮౪ 1812

క. విను రామా! వ్యాకరణం,బున నీతనితోడ సమతఁ ♦ బూనునతఁడు లేఁ
డని చెప్ప నొప్పు ఛంద,స్సున నితరములైన విధుల♦చొప్పెఱుఁగుటలోన్.

క. అనుపముఁ డీతఁడు రామా!, వినుమా లోకములఁ గల్గు♦విద్యలను దపం
బున దేవగురున్ సవ్వను, ఘనుఁ డీపవనాత్మజుండు ♦ కడు దక్షుండౌ. ౪౯౪

క. [2]వ్యాకృతినవకంబున నె, న్నే కళలను బండితుఁడగు ♦ నీతఁడు నిఁక నో
భూకాంతా! విధి కాఁగలఁ, డీకరణిన్ మించు నీదు♦కృప పొలయుటచేన్.

క. ప్రళయంబున వీచీవిత,తుల భూమిని ముంచఁదలఁచు ♦ తోయధియెదుటన్
విలయంబున సర్వజగం,బులఁ గాల్పం దలఁచునగ్ని♦ముందఱ మఱియున్.

ఆ. విలయకాలమందుఁ ♦ బితృపతిసన్నిధి
నిలువఁగూడ నట్టు ♦ లిల సమీర
తనయునెదుట నిలువఁ ♦ దగువాఁడు గలఁ డెవ్వఁ
డరయ రామచంద్ర! ♦ హతపరేంద్ర!. ౫౦ 1817

చ. అనిలజుఁ డింకనుం గలుగు♦నట్టి కవీంద్రులు మైందనీలు ల
ర్కునితనయుండు తారుఁడును ♦ గూఢబలద్వివిదుండు రంభుఁడున్
వనచరవర్యుఁడై బలము ♦ భాసిల నొప్పెడు నానలుండు నిం
కను మనయంగదుండు సుర♦కాండముచే భవదిష్టసిద్ధికై. ౫౨ 1818

1 ససూత్రవృత్త్యర్థపదం మహార్థం ససంగ్రహం సాధ్యతి వై కపీంద్రః-అనియూ. దీనింబట్టి రామాయణము వ్యాకరణము పతంజలిభాష్యము తర్వాత రచింపఁబడినట్లు కొంద ఱూహింతురు. పతంజలిభాష్యమునకుఁ బూర్వము భాష్యమే లేదని వీరికి స్వప్నమున దయ్యముచెప్పినదియా. శాస్త్రము పురాతనము గాన నాకాలపు భాష్యమని గ్రహించిన నీలాటి యసందర్భప్రసంగమున కవకాశ ముండకపోవునుగదా. 2 సోయం నవవ్యాకరణార్థవేత్తా బ్రహ్మా భవిష్యత్యపి తే ప్రసాదాత్-అనియూ.

తే. సృష్టి చేయంగఁబడిరి నూ! ♦ పృథ్వినాథ !
గజగవాక్షులు గవయుఁడన్ ♦ కపియు ఋషభుఁ
డట్లె జ్యోతిర్ముఖుండు ఋ♦క్షాధిపుండు
భల్లుకంబులతోడ నీ♦పనిని దీర్ప. ౨౩ 1819

క. ధరఁ బుట్టింపంబడి; రో, [ధరణీశా! దేవవితతి ♦ దర్పంబున దే
వరిపుండగు రావణు సం,గరమునఁ ద్రుంపంగ భూమి♦గతులై రిట్టుల్. ౨౩౪

ఆ. విషయ మిద్ది నేను ♦ వివరించినాఁడ నీ,కపులు భూమిఁ దిరుగఁ♦గలుగ హేతు
వింతవట్టు] నన్ను ♦ నిట్లు ప్రశ్నించితి, వేను దెల్పినాఁడ ♦ నెఱిఁగి నంత. ౨౫

క. అనిలజుని బాలభావం,బున జరిగినవార్త నెల్లఁ ♦ బొందుగ నాచే
తను గీర్తింపంబడె; నం,చును మౌని వచింప వినుచు ♦ క్షోణీశ్వరుఁడున్.

తే. అతనితమ్ముఁడు వానరు ♦ లసురవరులు
పరమవిస్మయమును బొంది ♦ పరమకరుణ
భావనిం జూచి; రంతట ♦ బ్రహ్మమౌని
వర్యుఁడైన యగస్త్యుండు ♦ ప్రభు మహేంద్రు. ౨౨౪ 1823

క. రాముని గని యిట్లనియెన్, భూమీశా! మిమ్ముఁ గంటిఁ ♦ బూజ్యతరముగా
నీమాడ్కిని భాషించితి, స్వామీ! సెలవిమ్ము పోవు♦వాఁడ వసతికిన్. ౨౬

చ. అనుటయు నుగ్రతేజుఁడగు ♦ నమ్మునివాక్కుల నాలకించి స
ద్వినయము దోఁప నంజలి వి♦ధిన్ గరయుగ్మము రాజుంగ ని
ట్లనియె; మహాత్మ! మీరయిన ♦ యాగమనంబున దర్శనంబునన్
జని ఫలియించె దేవతలు ♦ సంతస మందిరి తండ్రితాతలున్. ౨౭౪ 1825

ఆ. సకలబంధువులును ♦ సంతుష్టులైరి; నా
మనివి దీనిఁ గొనుచు ♦ మదినిఁ దోఁచు
స్పృహను నేను బల్కఁ♦జేయంగఁ దగినకా
ర్యంబు నానిమిత్త ♦ మాదరమున. ౨౮ 1826

క. ఒనరింపఁ దగును; పౌరుల, జనపదవాసులను బ్రీతి ♦ సంధిల్లఁగఁ జ
క్కనిరీతి స్వకార్యమ్ముల, నునిచి యిటన్ జేరినాఁడ ♦ నుద్యమ మలరన్. ౨౯

క. క్రతువుల నొనరించెద ను,న్నతయుష్మన్మహిమ మద్ది ♦ నన్ను సకలబం
ధుతతుల నలరింపఁగ; నా, క్రతువులను సదస్యులుగను ♦ గందు కరుణామై.

క. గురుతరతపఃప్రభావము, లరుదుగ మీయందుఁ దోఁచు ♦ నస్లాట మహా
దరమున నను రక్షింపఁగఁ, బరిగ్రహింపుఁడు సదస్య♦వరు లగుటకుఁగాన్.

ఉ. నేనును సత్తపోనియతి ♦ నిర్గతకల్మషజాలురై మహా
మౌనులునైన మిమ్ము దృఢ♦మానితభక్తి సమాశ్రయించి పెం
పూనఁగఁ జేయు మీకరుణ ♦ నొప్పి మనస్సుఖ మొందువాఁడ; నో
మౌనివరేణ్యులార! క్రతు♦మండలపూర్తిని జేయునంతకున్. ౩౧ 1830

క. మీరెల్ల నొక్కచోటను, జేరి వసింపంగ వలయు ♦ క్షితి నిట ననఁగా
సారతరవ్రతనియతులు, నై రాజిలు నాయగస్త్యుఁ ♦ డాదియగుమునుల్. ౬౩
ఉ. రాముని సాధువాక్యతతి ♦ రంజిలుచిత్తము లొప్పవించు న
ట్లేమ్ము వసించువార మిట ♦ నెప్పుడు యాగమొనర్తురో రఘు
స్వామివరా! సువార్త యది ♦ వచ్చినతోడనె, యంచుఁ బల్కి యా
భూమిసుపర్వమానులును ♦ బోయిరి వచ్చినరీతి; నంతటన్. ౬౪ 1832
చ. జనపతి యామహాత్ములకు ♦ సాధుపథంబున మ్రొక్కి సాగనం
పెను; మును లేగ రామపృథి♦వీపతి విస్మితుఁడై తదర్థమే
మనమున నెంచుచుండె నొక♦మాడ్కిని; భాస్కరుఁ డస్తభూధరం
బును గన నేగ రాఘవుఁడు ♦ భూపతులం గవులన్ యథాదృతిన్. ౬౫ 1833
ఆ. పనిపి శాస్త్రవిహిత♦పద్ధతిగా సంధ్య,వార్చి భూమిపాలు♦వర్యుఁ డంత
రాత్రి నంతిపురికి ♦ రంజిల్లుమదితోడఁ, జనియె సుఖనుషుప్తిఁ ♦ గనెడునూహ.

ముప్పదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౩౭ - వ సర్గము.

రాముఁడు భరతాదులతో సభ నలంకరించుట

క. జనపతి విదితాత్ముఁడు ధ, ర్మనియతి నభిషేకరూప♦మహ మొందెనొ యే
దినమున నానిశ పౌరుల, కనూనహర్షంబు నిడుచు ♦ నల్లన గడపెన్. ౧ 1835
క. తొలిరాత్రి సాగనంపెదు, నలనాల్గన జామునందు ♦ నవనీపతి ని
మ్ముల నిద్ర లేపు వందులు, నలలితమతు లపుడు రాజ♦సౌధమునందున్. ౨
ఆ. నిలిచి మధురకంఠ♦ములఁ దగు కిన్నరు, లనఁగ సాధుబోధ ♦ లందియుంట
నియతిమీఱి హర్ష♦నిర్భరచిత్తము,లను సుషుప్తిఁ గన్న ♦ మనుజవిభుని. ౩
క. వినుతించిరి సౌమ్యా! వీ,రనికరవినుతా! మహాత్మ! ♦ రామశశాంకా!
జననీప్రీతివివర్ధన!, జననాథా! మేలుకొమ్ము ♦ నయుయము కానన్. ౩౫ 1838
తే. నీవు నిద్రింప జగ మెల్ల ♦ నిద్రవోవుఁ;
గాన మేల్కొమ్ము నీదువి♦క్రమము విష్ణు
విక్రమసమానమగు భవ♦ద్విమలరూప
మశ్విరూపాధికంబుగా ♦ సమరుఁ జుమ్ము. ౪౫ 1839
*క. మతివిభవంబునను బృహ,స్పతితుల్యుఁడ వీవు బ్రహ్మ♦సముఁడ వటంచున్
హితముగ వర్ణింపం దగు, క్షితితో క్షమయందు సమతఁ ♦ జెందుదు రామా!.
చ. సరసిజమిత్రుఁ దేజమున ♦ సాధుజవంబున వాయుదేవునిన్
బరమగభీరభావమున ♦ వారిధి మించినవాఁడ వీవు శం

---

* బుద్ధ్యా బృహస్పతే స్తుల్యః ప్రజాపతిసమో హ్యసి-అనిమూ.

కరువలె నప్రకంప్యుఁడవు ♦ కంజవిరోధిని సౌమ్యతన్ నిరం
తరము జయింపఁ జాలుదువు ♦ ధాత్రి భవాదృశ మేదినీపతుల్. 1841

క. మును లేరు పుట్టఁబోవరు; నిను నొంప నదెవ్వఁడేని ♦ నేరఁడు ధర్మం
బున నిశ్చలమతివై తగు, దనయమ్ము ప్రజాహితుఁడవె ♦ యగుదువు గానన్.

క. నినుఁ గీర్తియు లక్ష్మియు నో, జననాథా! విడువకుండు; ♦ శాశ్వతవాసం
బును జేయును నీయందా, వినుతశ్రీధర్మము లొగి ♦ విశ్వాసమునన్;. ౮౪

చ. అని యిటు వందు లానృపతి ♦ నాదృతిమై వినుతింప సూతు లొ
య్యన మధురస్తవంబులను ♦ హారిపదంబుల సన్నుతించి; రా
జనపతి స్తోత్రనాదములఁ ♦ జక్కఁగ మేల్కని యూర్ధ్వభాగమం
దనుపమశుభ్రవస్త్రయుతి ♦ నందినశయ్యను బాసి యంతటన్. ౧౦ 1844

చ. హరి ఫణిశయ్యనున్ వదలి ♦ యల్లన లేచెడునట్లు లేచె; నా
ధరణిపుఁ డట్లు లేవఁగ ము♦దంబున సేవకు లప్డె నీరునుం
బరికరరాజినిం గొనుచు ♦ వచ్చిరి వేలకు వేలుగాఁగ; భూ
వరమణి యెల్లకృత్యముల ♦ వైళమ తీర్చి కృశాను వేల్చుచున్. ౧౩౪ 1845

క. పరమం బిక్ష్వాకుమహీ, వరసేవితమునగు దేవ♦భవనంబును జే
రి రయంబున నట దేవో,త్కరపితృభూసురులఁ బూజఁ ♦ దన్పుచు విధిగన్.

సీ. పరిజనుల్ వెంట రా ♦ బాహ్యకక్ష్యాంతరంబును నిర్గమించె నా♦భూపవర్యు
సపురోహితులగు నా♦సచివులు మహితాత్ము లనుసరించిరి వసి♦ష్ఠాదు లప్డు
దీప్యమానాగ్నుల♦తీరున; మహితాత్ములగు బహుజననాథు ♦ లారఘూత్త
మునిపార్శ్వసీమను ♦ బొల్చిరి శత్రుని నమరులు సేవించు♦నట్లు; భరత

తే. లక్ష్మణులును శత్రుఘ్నుండు ♦ లలితయశులు
వేదములు మూఁడు సవమున ♦ వెలసినట్లు
శ్రీరఘూత్తముప్రక్క ని♦ల్చిరి సుభక్తిఁ
గొలుచుకోరిక లాత్మలఁ ♦ బొలయుచుండ. ౧౭ 1847

చ. జనపతి కొలువ్వకూటమును ♦ జయ్యనఁ జేరఁగఁ బోవఁ గింకరుల్
చని రఘురాముపార్శ్వమున ♦ సాంద్రముదంబున మోము లొప్పఁ జ
క్కనిగతి నంజలుల్ తనరఁ♦గా బహురీతులఁ గొల్చియుండి; రా
వనచరనాయకుల్ బలము ♦ వర్ధిలుచుండఁగ వేడ్కమీఱఁగన్. ౧౮ 1848

*తే. కామగమనులు నర్కజాం♦గదముఖు లవు
డిర్వదియొ సంఖ్యగలవా ర♦హీనవిభవు
లుగ్రతేజంబులం బొల్చి ♦ యుర్వినాథుఁ
గొల్చి; రంత విభీషణా♦ఖ్యుండు ఘనుఁడు. ౧౯ 1849

* వింశతిః కామరూపిణః-అనిమూ.

క. తనమంత్రులు నల్వురు తన్ననురక్తిం గొల్వ గుహ్యా♦కాధిపుని ధనే
శుని గుహ్యకరాజివలెన్, జననాథు మహాత్ముఁ గొల్చె ♦ సంతస మొప్పన్. ౨౦

తే. వేదవృద్ధులు సత్కులుల్ ♦ విమలచిత్తు
లైన పౌరులు నేర్పరు ♦ లాటఁ దలలు
వంచి రామునకున్ మ్రొక్కి ♦ వరుసఁ గొల్చి
రట్లు సచివాదిసంయుక్తుఁ ♦ డగుచు నృపుఁడు. ౨౧ 1851

క. ఘనులగు మునినాయకులున్, జనపతు లతివీర్యు లటవి♦చరులును దనుజుల్
తనుఁ బరివేష్టింపఁగ మా,నినికరసంయుక్తుఁడైన ♦ నిర్జరపతి నాన్. ౨౨ 1852

క. అలరారుచు దేవేంద్రుని, గలవిలపా టొందఁజేయు ♦ కమ్రాకృతిచేఁ
జెలఁగుచు నెల్లరు చక్కఁగఁ, గొలువునఁగూర్చుండియుండఁ♦గుతుకంబలరన్.

ఆ. మధురకథలు సాధు♦మానులు ధర్మసం,యుక్తిఁ దెలుపుచుండ♦ నొగిఁ బురాణ
గాథ లెల్ల వినుచుఁ ♦ గమనీయరూపుండు, నిందు కొల్వుచేసె ♦ నేర్పుచెలఁగ.

ముప్పదియేడవ సర్గము సంపూర్ణము.

అధికపాఠము ౧ - వ సర్గము.

వాలిసుగ్రీవులజననము.

చ. మునివరు నయ్యగస్త్యుఁ గని ♦ భూపతి యిట్లని పల్కె నంజనా
తనయునిగాథ వింటి ముని♦తల్లజ! ఋక్షరజుండు వాలి కా
తని యనుజన్ముఁడై రిపుక♦దంబము నేఁచెడు నర్కసూతికిన్
జనకుఁ డటంచుఁ బల్కితిరి ♦ సంతసమయ్యె మదిన్ నితాంతమున్. ౧ 1855

క. జనని యదెవ్వరో నాకున్, మునివర! తెలుపంగ లేదు ♦ ముద మొప్పెడుఁ ద
జ్జననీనామము వినఁ జ,క్కనిరీతిం దెల్పవయ్య! ♦ త్క్షానురవర్యా!. ౨ 1856

చ. అనురఘురాము వాక్కు విని ♦ యమ్మునినాథుఁడు పల్కె నిట్లుగా;
విను రఘురామ! యిక్కథను ♦ వింతలఁ గొల్పెడుదాని నంతయున్
మునిపతి నారదుండు మదిఁ ♦ బొల్చెడు వేడుక మామకాశ్రమం
బున కరుదెంచి చెప్పె నిది ♦ పొల్చును వీనుల కింపుఁ గూర్చుచున్. ౩ 1857

ఉ. నారదుఁ డొక్కనాఁడు జత♦నంబున నాయుటజంబుఁ జేరె నే
గారవ మొప్ప నాయనఘుఁ ♦ గాంచి యథావిధిఁ బూజఁజేసి గం
భీరవచ స్తతిన్ వినెను♦వేడుక నాసన మిచ్చి యిచ్చటం
జేరుట నాదుపుణ్యఫలు ♦ సిద్ధిని బొందెను నేఁటి కోమునీ!. ౪ 1858

క. అని పల్కి నీవు ప్రశ్నిం,చిన యీగాథను దగంగఁ ♦ జెప్పవె నాకం
చును బ్రశ్నించితి, ధర్మం,బునఁ బొల్చు మనంబుగల్గు ♦ పూజ్యుం డొటన్. ౫

చ. నను గని యిట్లు పల్కె ముని♦నాయక! చెప్పెద నాలకింపుమా
ఘనగిరి మేరునామమున ♦ గాంచనరూపము నొంది లక్ష్మికిన్
జనకగృహంబు నా నలరు ♦ జక్కనిశృంగము దానియంతరం
బున సకలామరార్చనము ♦ బొంది వెలుంగుచునుండు నెప్పుడున్. ౯ 1860

సీ. అందు నూఱామడ♦లంత విస్తీర్ణంబు గల్గి దివ్యంబయి ♦ కాంతమగుచు
నలరుచు బ్రాహ్మియా ♦ నట్టియుత్తమసభ యొప్పుచుండును బద్మ♦యోనినాల్గు
మోముల వేలుపు ♦ మూర్తులలో నాదియనఁ దగు బ్రహ్మ యం♦దలరుచుండు
యోగంబు సేవించు♦చుండ నాతనినేత్రములనుండి రసమొండు ♦ గలిగి జాఱెఁ

తే. గరములన్ బ్రహ్మ గైకొని ♦ కలిగె నిద్ది
యేలొకో యని చర్చించి ♦ యిలను వదలె
సృష్టికర్త యారీతిని ♦ క్షితిని విడువ
నశ్రుకణమున నద్దాన ♦ నలరెఁ గపియు. ౧౦ 1861

చ. జనిఁ గనినంతనే కపిని ♦ సారససంభవుఁ డాదరించి శ్రీ
తిని గలిగించు వాక్యవిత♦తిన్ మహితాత్ముఁడు బ్రహ్మ పల్కె; నో
వనచర! యీవిశాలగిరి♦వర్యము చూడుము దేవవర్యు లిం
దనవరతంబు నుండుదురు ♦ హారిగిరీంద్రమునందు నియ్యెడన్. ౧౧॥ 1862

క. పలువిధములైన మూలం,బుల ఫలములఁ దినుచు నిరత♦మును నాచెంతన్
జెలఁగుచు నుండుము; నీ వి,మ్ముల నీస్థలమందు వాస♦మును నాచెంతన్. ౧౨॥

ఆ. కొంతకాల ముండఁ ♦ గోదువ లేనట్టి శ్రే
యంబు నొందఁజాలు ♦ దనుచు బ్రహ్మ
పలుకఁ గీశపతియు ♦ జలజోద్భవునిపల్కు
లాలకించి దేవ♦తాధిపతిని. ౧౩॥ 1864

క. కనుఁగొని భక్తిని దత్పద,వనజంబులు శిరము సోఁక ♦ వందనములు చే
సి నియతిని లోకకర్తను, ఘనునిం దొలిదేవుఁ గాంచి ♦ కడువడిఁ బలికెన్.

క. దేవర యాజ్ఞాపించిన, యావిధమున మెలఁగువాఁడ ♦ నన్నచ్ఛ్రేయః
పావనఫలదంబగుఁ గద, భావింపఁగ శాసన మిది ♦ పంకజసూతీ!. ౧౫॥ 1866

చ. అని వినయంబునన్ బలికి ♦ హర్షమతిన్ బరమేష్ఠిశాసనం
బునఁ జని సాధుపుష్పఫల♦పూగము లెప్పుడు గల్గు భూజరా
జిని దగు మేరుపర్వతముఁ ♦ జేరి పితామహపాలబద్ధోర్బలం
బున వనసీమ నందు ఫల♦మూలకృతాశనుఁడై యథేచ్ఛఁగన్. ౧౬॥ 1867

సీ. ఒకచోటఁ దేనెలఁ నొకచోట♦బహుపుష్పముల గ్రహియించుచుఁ ♦ జెలఁగి ప్రతిది
నమునందు సాయంత♦నమునఁ బితామహుసన్నిధి కేగుచు ♦ సంగ్రహించి
నట్టిసుమంబుల ♦ నమలఫలంబుల దేవతాధీశ్వరు♦దివ్యపాద
ములకు నర్పించుచుఁ ♦ బోవుచు వచ్చుచు గిరి బహురీతులఁ ♦ దిరుగునతని

ఆ. కాల మొక్క కొంత ♦ గడచె నివ్విధిఁ గొంత,కాలమేగఁగిశ♦కాంతుఁ డొక్క
తటిని దప్పిచేతఁ ♦ దద్దయుఁ బీడింపఁ,బడియె రామచంద్ర! ♦ పార్థివేంద్ర!.

చ. చని చని యుత్తరంబున వి♦శాలముగాఁ దగు మేరుశృంగమం
దు నిఖిలపక్షిసంఘములు ♦ తోరపువేడుక నుండఁ దేటఁగాఁ
గనఁబడువారి చల్లఁగను ♦ గ్రాల మనోహరమౌ సరస్సునుం
గనియెను; దత్తటంబున స్వ♦కంబగు *కేసరజాల మెంతయున్. ౨౧ 1869

తే. గాలితాఁకునఁ జలియింపఁ♦గా నిలిచెను;
దత్సరస్సున నాత్మవ♦క్త్రంపుఛాయఁ
గనియె; నంతర్జలంబునఁ ♦ గానఁబడు ని
తం డెవండొకొ యితఁడు నా♦దస్యువె యగు. ౨౨½ 1870

క. రూపము కడుఁ గొప్పదిగా, నీపట్టునఁ దోఁచుచున్న♦దే యని కడఁకన్
గోపముమీఱఁగఁ జూచెను;, రూపం బది తన్నుఁ బోలి ♦ క్రోధమునొందన్.

చ. ఇతఁడు మదీయశత్రువగు ♦ నిట్టిమహాగ్రహ మూనియున్నవాఁ
డితనిని దుష్టభావమున ♦ నీగతి మించెడువానిఁ జంప నే
గతి విడువంగనో; యనుచు ♦ గాఢరుడావిలమానసంబునన్
జతనముమీఱ నెంచి సహ♦జం బగువానరచాపలంబునన్. ౨౪½ 1872

ఆ. పైకి నెగిరి దుమికెఁ ♦ బ్లవగేంద్రుఁ డావ్రాన,ముందు దానిఁ జంపు♦నాశయమున
జలములందు మునిఁగి ♦ చయ్యన నాతఁడు, పైకి లేచెఁ గానఁ♦బడమి వైరి. ౨౫½

క. ఆతరుణమునందే యో,పాతనువున నాతఁ డొప్పె ♦ క్ష్మాపతినాథా!
చేతోహారియునంగఁగు, నాతనువు విలాసయుక్తి ♦ నలరెన్ మిగులన్. ౨౬

సీ. అతిశయలావణ్య ♦ మలరార విస్తీర్ణజఘనయై భ్రూవిలా♦సమునఁ జెలఁగి
నీలకుంచితకేశ♦జాలముల్ మెఱయుంగ నస్మితవక్త్రంబు ♦ చారుతరము
గాఁ గనంబడుచుండఁ ♦ గమనీయతరపీనకుచయుగళంబును ♦ గొమరుమిగుల
బుజాయష్టిలతక్రమ♦రీతి నొప్పెడుగతి నుంగళప్రదయున ♦ మహిళ యద్ది

తే. ప్రాదతటంబున వెలసె; నా♦రమణి యప్డు
కాంత త్రైలోక్యసుందరి ♦ కమలరహిత
యైన లక్ష్మివిధంబున ♦ నంబుజారి
చంద్రికయుఁ బోలి విమలయై ♦ సరసగతిని. ౨౭ 1875

క. కనువారిచిత్తముల కా, ర్తిని గల్గఁగఁజేయ జాలి ♦ దివ్యతనువునన్
వనజాలయుఁ బార్వతి వా,ణిని బోలుచు దివ్యకాంతి♦నిచయముచేతన్. ౨౮½

క. నలుదెసల వెలయఁజేయుచు, నిలిచె నటన్; దేవవిభుఁడు ♦ నిఖిలజగత్స్ర
ష్టలలితుఁడై తగు శతధృతి, కలుషహృదంఘ్రిద్వయంబుఁ ♦ గడుభక్తి తగన్.

* చలత్కేసర మాత్మానం కృత్వా తస్య తటే స్థితః-అనియూ.

తే. చక్కఁగాఁ గొల్చి మరలి యా♦నరణి స్వర్గ
పురికిఁ బోవంగ వచ్చె నా♦తరుణమందె;
యప్పుడే భాస్కరుండు వి♦యత్తలమునఁ
దిరుగుచుఁ వచ్చె నెందు నిం♦తియుఁ జెలంగు. ౩౧ 1878

చ. వనమున దేవనారివలె ♦ వర్ధిలు నాతనుమధ్య వెల్గ దే
వనికరనాథభాస్కరులు ♦ వచ్చి కనుంగొని రేకకాలమం
దనితరదృష్టరూపమున ♦ నందుఁ జెలంగెడు నాతలోదరిఁ
మనసిజతాపముం గనిరి ♦ మానినిఁ గాంచిన యంత నిర్వురుఁ. ౩౩ 1879

తే. క్షుభితసర్వాంగులై శత♦కోటిహస్తుఁ
డబ్జమిత్రుండు చిత్రమా ♦ నౌర! యిట్టి
తన్విరూపంబటంచును ♦ దలఁచి త్యక్త
ధైర్యులై; రంత నింద్రుచి♦త్తంబు కలఁగి ౩౮ 1880

క. చ్యుతిఁ గాంచెను రేత స్సా,నితంబినీశీర్షమందు ♦ నిల్చె నదియు నీ
గతి నా లేమను బొందక, శతమఖుఁ డపగతమదుండు ♦ చయ్యన నయ్యెఁ.

చ. వనితయు నింద్రుకాంక్షమెయి ♦ వానరనాథు మహాబలాన్వితుఁ
గనియె నమోఘవీర్య నది ♦ గావునఁ బుత్త్రుఁడు నట్టివాఁడుగాఁ
దనరెను *వాలరాశిఁ బడెఁ ♦ దద్ఘనబీజము గాన వాలి నాఁ
దనయునిపేరు లోకమునఁ ♦ దద్దయు విస్తృతి నొందె రాఘవా!. ౩౭ 1882

క. సరసిజమిత్త్రుండును రతి,వరువశమున వర్తిలుటను ♦ వనితగళమునఁ
బరమాద్భుతి బీజమునుం,చె రమణినిం గూర్చి శుభము♦చెందువచనముఁ.

ఆ. ఒక్కదానినైన ♦ నక్కడఁ బల్కక, యూరకుండె రవియు; ♦ నుడిగె మోహ
మతని కంత బీజ ♦ మానని తాగళ,మందుఁ బడినఁ దనయుఁ ♦ డప్పు డొదవె.

క. ధరణిని సుగ్రీవుం డనఁ, బరఁగెఁ దనూజుం డతండు ♦ పటువీర్యమునఁ
గర మద్భుతరీతిని ని,ర్జరుతనయులు చెలఁగి రగచ♦రులు బలయుక్తుల్. ౩౯

చ. సురపతి యంత నాత్మజుని ♦ శూరునిగాఁ దలపోసి యాకపీ
శ్వరునకు స్వర్ణమాలికను ♦ సాధుగుణోన్నతి నొప్పుదాని న
క్షరముగ నుండుదాని నిడి ♦ స్వర్గము చేరఁగఁ బోయె; నంత భా
స్కరుఁడును స్వాత్మజన్మునకు ♦ సర్వవిధంబులఁ దోడ్పడఁ నృపా!. ౪౧ 1886

క. హనుమంతుని మతిమంతుని, గనఁబఱచి సఖుంబుఁ జేరఁ♦గాఁ జనియె; నిశా
వనితామణి మెలమెల్లనఁ, జనఁగా నుదయించెఁ బద్మ♦సఖుఁ డట్టితఱిఁ. ౪౨

చ. వనితగ మాఱియున్న కపి♦వర్యుఁడు పూర్వమురీతిఁ గీశతం
గనియె; యథాప్రకారమగు ♦ కమ్రకపిత్వము నొంది యంతలో

---

* వాలేషు పతితం బీజం వాలీనామ బభూవ హ-అనియు.

గనియెను గామరూపులయి ♦ గాఢబలోన్నతులై చెలంగు నా
తనయులఁ బింగళేక్షణుల ♦ దస్యుభయంకరులన్ ముదంబునన్. ౪౩౫ 1888

ఆ. అమృతకల్పములగు♦నట్టి తేనెలఁ దెచ్చి
తనయులకు నొసంగెఁ ♦ దదవసరము
నందు ఋక్షరజుఁడు; ♦ డంతఁ దత్తనయులఁ
గొనుచు బ్రహ్మకడకుఁ ♦ జనియెఁ బ్రీతి. ౪౪ 1889

చ. శతధృతి పుత్త్రయుగ్మయుతు ♦ సంతసమున్ మది లజ్జయున్ దగన్
హితమును గోరి వచ్చిన య♦హీనబలాఢ్యుని వానరేంద్రు ను
న్నతి మెఱయంగ నూఱడిల ♦ నైజమతిప్రతిభావిశేషసం
గతి నొనరించి పల్కుఱును ♦ గ్రన్నన నిర్జరదూత నొక్కనిన్. ౪౬ 1890

క. పిలిచి మదీయాజ్ఞను మం,గళకరకిష్కింధనామ♦కంబగు పురి కి
మ్ములఁ జని గురుతరమగుచుం, బొలుపొంది యనేకగుణవి♦భూతులఁదగుచున్.

ఆ. అలరు నందుఁ బెక్కు♦హరియూథములు తగుఁ;
గామరూపులగుచుఁ ♦ గపివరేణ్యు
లందు నుంద్రు రత్న♦సందోహ మలరారు
దానిఁ గనుము వేగ ♦ తరలిపోయి. ౪౮ 1892

సీ. పుణ్యాపణంబులఁ ♦ బొలుపొంది యతివిశాలంబయి దుర్గము♦లను జెలఁగుచు
నాలుగుజాతుల ♦ నోలి నొప్పుచు విశ్వకర్మనిర్మితమయి ♦ కమ్రతరము
నైతగు కిష్కింధ ♦ యనుపుర మయ్యది; మన్నియోగంబునఁ ♦ గ్రన్ననఁ జని
హరిపతి నీతని ♦ నాత్మజయుక్తుని నభిషేక మొనరింపు ♦ మందు యూథ

ఆ. పాలకులను మఱి యుఁ ♦ బ్రాకృతకపులను, బిలువనంపి దేవ♦తలను జేర్చి
యాయతాసనంబు♦నందుఁ గూర్చుండఁగాఁ, జేసి కపివరేణ్యుఁ♦జేయు మితని.

క. కనినంతనె మతిమంతు ని,తని వారలు సేవకులయి ♦ తమ కధిపతిగాఁ
గను దలఁతు రెల్లవేళల;, నని విధి యానతియొసంగ ♦ నాకపి యలరన్. ౫౨

ఆ. అమరదూత ముందు ♦ హరిపతి చనుచుండ
శుభపురంబు దానిఁ ♦ జొచ్చి గుహను
బోలి యున్నదానిఁ ♦ బొలుపొందు పవనవే
గమునఁ జేరి కీశ♦కాంతు నందు. ౫౩౫ 1895

క. వనజజునానతి సింహా,సనమున నలరంగఁ జేసి ♦ క్ష్మాపాలకు లే
యనువున నభిషిక్తులుగాఁ, దనరుదురో యావిధమునఁ ♦ దగువిభవమునన్.

తే. మంగళస్నాన మొనరించి ♦ మహితపూజ
లందఁగాఁ జేసి నృపుఁ జేసె; ♦ నంత నతఁడు

బద్ధముకుటుండు శ్రీపరి♦భాసమానుఁ
డఖిలమణిగణభూషితుం ♦ డగుట నపుడు. ౫౫ 1897

క. హరిగణముల కధిపుండై, పరిపాలన మొప్పఁ జేసెఁ ♦ బ్లవగవితతి యీ
ధరణిని వార్ధిద్వీపో,త్కరమున వసియించు నద్ది ♦ దానికిఁ బ్రభువై. ౫౬

తే. *వాలిసుగ్రీవుజనకుఁడై ♦ వఱలు ఋక్ష
రజసుఁడని చాటఁ బంచె నిం♦ద్రప్రభాక
రులకుఁ దల్లియుఁ దండ్రియుఁ ♦ దలఁప నితఁడె
యని స్మరించిన శుభమగు ♦ నవనినాథ !. ౫౭ 1899

క. వినిపించినఁ దా వినినను, మనమునఁ గలవాంఛితములు ♦ మానితరీతిఁ
గను సిద్ధి దీనిమహిమను, నని నారదుఁ డప్డు చెప్పె ♦ నవనీనాథా !. ౫౮

ఆ తెలిపినాఁడ నీకుఁ ♦ దెల్లంబుగాఁగ నీ,కథను దత్త్వముగను ♦ గవుల జనన
మును హరీశ్వరులయి ♦ భూమిపై ఖ్యాతిని, బడసినట్టి విధము ♦ పార్థివేంద్ర !.

అధికపాఠము, ఒకటవ సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

రావణుఁడు సనత్కుమారునితో సంభాషించి విష్ణుమహిమను నెఱుంగుట.

క. అని యిటు పౌరాణికగా,థను బావనతరము మౌని♦తల్లజుఁడు వచిం
చిన విని సోదరయుతుఁడై, జనపతి పేరుండు రామ♦చంద్రుఁడు మిగులన్. ౧

ఆ విస్మయంబు నొంది ♦ విబుధమునీంద్రునిఁ
గాంచి యిట్లు పలికె; ♦ గాథ యిద్ది
పుణ్యతరము వింటిఁ ♦ బొలుపొందు మీకృపఁ
బరమకౌతుకంబు ♦ భాసిలె మది. ౨ 1903

క. జననము కపిసోదరులది, విన వినఁ జిత్రంబుగాఁగ ♦ వెలసెడు సురరా
ట్టును భాస్కరుండు తేజం,బున మెఱయుచుఁ గపివరులుగఁ ♦ బుట్టిరి గాదే.

క. కనుకన్ వీరలు వెలయుట, యనఁ జిత్రం బేమి యుండ ♦ దారయ ననఁగా
విని బ్రహ్మముని యగస్త్యుఁడు, ఘనబాహూ! వృత్తము చిర♦కాలజమిదియౌ.

చ. కలదొక వేఱుగాథ యది ♦ గ్రాలు పురాతనమై మనోజ్ఞమై;
ఖలుఁడని పిల్వఁగాఁబడెడు ♦ కర్బురనాథుఁడు రావణుండు మీ
లలన నదేల దొంగిలెనో ♦ లక్ష్మణపూర్వజ! యావిధంబు నేఁ
దెలిపెద శ్రద్ధయుంచి వినఁ ♦ దృప్తియు మోదముఁ గల్గు దానిచేన్. ౬ 1906

---

* ఇంద్రప్రభాకరులకుఁ దల్లియుఁ దండ్రియు-అనఁగా నింద్రసూర్యులే ఋక్షరజసునికిఁ దనయులై పుట్టిరని భావము. ఈవిషయము ద్వితీయసర్గమునందు శ్రీరాముని ప్రశ్నమునఁ దేటపడఁ గలదు.

క. మును కృతయుగమున బ్రహ్మకుఁ, దనయుండు సుతేజసుండు♦ ధన్యుఁడు నగుచున్
వనజాప్తురీతిఁ గ్రాలుచుఁ, దనరారు సనత్కుమారుఁ ♦ డా నొకచోటన్. ౮

చ. కనియెను రావణుండు సుర♦కాండనమస్కృతుఁ జూచినంతనే
వినయముతోడ మ్రొక్కి మది♦ వేడుక దోసిలి యొగ్గి సత్యవా
క్కునఁ జెలువొందు మానిగణ♦కుంజరు నాతనిఁ జూచి యిట్లనున్;
మునివర! దేవతావితతి♦ముఖ్యుఁడు లోకములందు శ్రేష్ఠుఁడున్. ౯ 1908

క. బలవత్తరుండు నెవ్వఁడు, గలఁ డెవ్వని నాశ్రయించి ♦ కర్బురులను వై
రుల దేవతలు జయింతురొ, యిల నిత్యము జనులు భక్తి♦ నెవనిఁ గొలుతురో.

క. ఎవ్వనిఁ గూర్చి యజింతురొ, యెవ్వని ధ్యానింతురొక్కొ♦ యెలమిని యోగుల్
అవ్విభునిఁ జక్కఁ దెల్పుము, యెవ్వని వినఁ బాపజాల ♦ మేగునొ వెలికిన్.

క. మునివర్య! తపోరాశీ!, యన రావణుహృద్గతంబు ♦ ధ్యాననియతదృ
ష్టిని జూచి మహాయశుఁడౌ, మునిపతి ప్రేమమున దనుజ♦ముఖ్యా! వినుమా.

చ. అని యిటు పల్కె; లోకముల ♦ నద్భుతశక్తి నెవండు తాల్చునో
జననవిధం బదెవ్వనిది ♦ చక్క నెఱుంగఁగఁ జాలకుండుమో
వనజదళాక్షుఁ డవ్యయుఁడు ♦ వాసవముఖ్యసురాళిచేత నా
దనుజులచే నమస్కృతుఁడు ♦ తథ్యము విష్ణువె దానవాధిపా!. ౧౩ 1912

సీ. జగముల సృజియించు ♦ శతధృతి యెవ్వని నాభిపంకజజన♦నంబుఁ గనెనొ
యతనిలోకముల మ♦హాశక్తి నెవ్వండు పుట్టించెనో లోక♦పుంజ మెల్ల
స్థావరజంగమా♦త్మక మేనిశక్తిచే నిలిచియున్నదొ దేవ♦తలు సతంబు
విధిగ నధ్వరముల ♦ వేల్తురో యెవ్వని ప్రీతికై, యెవని సం♦ప్రీతిమెఱయ
తే. నాశ్రయింతురొ, యెవ్వని♦ యాదరమున
నమృతపానము చేసిరో, ♦ యఖిలమును ర్యు
లెవని ధ్యానింతురో, యోగు ♦ లెవని వేద
పాంచరాత్రపురాణాళిఁ ♦ బరమునియతి. ౧౪ 1913

క. మనముల ధ్యానింతురొ; యజ్ఞనిచయముల వేల్తురో; వి♦శాలయశుఁడు పా
వనకీర్తి యెవఁడు దితిజుల, దనుజుల రాక్షసుల నింకఁ ♦ దగు సురరిపులన్.

చ. అని మొనఁ దా జయించునొ మ♦హాత్ముఁడు శ్రీపతి సర్వదేవతా
వినుతుఁ డతండె యొప్పు నను♦విప్రమునీంద్రుని వాక్యవర్యమున్
విని దనుజేశ్వరుండు మది ♦ వేడుక లూరఁగ మ్రొక్కి మానివ
ర్యుని భజియించుచుం బలికె; ♦ నో మహితాత్మక! యోగిపుంగవా!. ౧౫

సీ. దైత్యరాక్షసులును ♦ దనుజు లింకను గల్గు సురవైరు లామహా♦శూరుచేత
హతులయి యేగతి♦నందువారలొ తెల్పు, మెవ్వరు తెగిరొ యా♦యీశుచేత;

నన మానినాథుఁ డి♦ట్లనియె రావణుఁ జూచి దనుజు లెవ్వరు దేవ♦తాహతులగు
దురో, వారలే చేసు♦దురు స్వర్గమును, బరిభ్రష్టులై యందుండి ♦ వసుధఁబుట్టు
తే. చుందు; రాత్మీయపూర్వార్జి♦తోరుపుణ్య
పాపసుఖదుఃఖములచేత ♦ భవముఁ గనుచు
మృతిని బొందుచు నుందు; రే♦యో సురారు
లాజనార్దనుచేత మ♦హాత్ముచేత. ౨౧ 1916

తే. చక్రధారలఁ బూనికఁ ♦ జంపఁబడుదు
రో మహాపుణ్యతనులయి ♦ యొప్పువార
లెల్ల వైకుంఠమును బొంది ♦ యీశు లగుచు
వెలయుచుందురు రావణా! ♦ విముఖు లగుచు. ౨౨ 1917

*క హరికగు క్రోధము చూడఁగ, నరతుల్యమె యగు నటంచు ♦ వరముని పలుకన్
సురవైరినాయకుఁడు విని, పరమప్రమదంబు నొంది ♦ భక్తి వెలయఁగన్.
క. హరియున్న లోకమును నేఁ, గర మరుదుగఁ బొందు టెట్లు ♦ కదనము నాకున్
సిరిపతితోఁ గల్గు నదే, కరణి నటం చాత్మలోనఁ ♦ గడుఁ దలపోసెన్. ౨౩

అధికపాఠము, రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - వ సర్గము.

సనత్కుమారుఁడు విష్ణువు రాముఁడై యవతరింపఁగలఁడని వచియించుట.

క. మనమున నిట్లు దురాత్ముఁడు, దనుజేంద్రుఁడు రావణుండు ♦ తలపోయుట న
మ్మునిపతి యెఱింగి యీగతి, ననియె మహాబాహురాజి♦తాంగా! నీకున్. ౧౪
క. దుర మొనఁగూడును గోరిక, లరుదగురీతిన్ ఫలించు ♦ నట్లాట నికన్
బరిపరిఁ దలఁపక సుఖివై, చరియింపుము నీవు కొంత♦సమయం బిలలోన్. ౨
చ అన విని యామహాభుజుఁడు ♦ హర్షము పొంగ మహాత్ము నామునిం
గనుఁగొని యీవిధిం బలికెఁ ♦ గ్రమ్మఱ; నాతని కెన్న లక్షణం
బన నది యెట్టి దా తెలుఁగు ♦ నంతయుఁ జెప్పుము; మానిపుంగవా!
యన దనుజేంద్రువాక్కు విని ♦ యమ్ముని సర్వము నీకుఁ దెల్పెదన్. ౩౪ 1922
చ. వినుమని యిట్లు పల్కె; సుర♦వీరరిపూ! పరమాత్ముఁ డానా
తనుఁడు జగత్ప్రభుండు సుర♦తల్లజుఁ డెల్లెడ నుండువాఁడు; వ్య
క్తిని గనకున్నవాఁడు నగుఁ ♦ గేశవుఁడే యని నమ్ము మాతఁడే
యొనరిచె నీచరాచరము♦యోర్వి నిమూఁడుగ నాత్మశక్తిచేన్. ౫ 1923
సీ. ఆదినారాయణుం ♦ డాతఁడే భూమిని, నంతరిక్షమున స♦ర్వాలయమునఁ
బర్వతంబులయందు ♦ వనముల స్థావరములను గ్రామవ్యూహ♦ములను నగర

---

* క్రోధోపి దేవస్య వరేణ తుల్యః-అనిమూ.

ములనిండియుండును ♦ మూర్తియోంకారంబు సత్యంబు సావిత్రి ♦ క్షమయు నతండె
యగు ధరాధరధరుం ♦ డయి దేవుండాతం డనంతనామంబున ♦ సంతతంబు
తే. విశ్రుతుండగు; సూర్యుండు ♦ విధుండు యముండు
కాల మనలుండు వాయువు ♦ బాలుం డబ్జ
భవుండు పరమేశ్వరుండును ♦ బగలు రేయి
యుభయసంధ్యలు నాతండై ♦ యొప్పుం జుమ్ము. ౮ 1924
చ. వెలుంగంగం జేయుం దానె కడు ♦ వేడుక వెల్గును నిండియుండు ని
మ్ముల గ్రహియించు లోకములం ♦ బుట్టంగం జేయును జంపు నేలు శ్రీ
లలితుండు దండనంబును వి ♦ లాసముగా నొనరించుం గ్రీడలన్
సలుపును లోకనాథుండయి ♦ శాశ్వతుండై భవనాశహేతువై. ౯ 1925
తే. విష్ణు వగుచుం బురాణుండై ♦ వెలయు నితండె;
పెక్కుమాటల నింకేల ♦ నొక్కండైన
హరియె త్రైలోక్యమగు చరా ♦ చరము నెల్లం
గలయ వ్యాపించి యుండును ♦ గర్బురేంద్ర!. ౧౦ 1926
సీ. కువలయదళములా ♦ గున శ్యామవర్ణాంగుం డగుచుం గింజల్క మ ♦ట్లరుణమైన
యంబరం బలరార ♦ నభ్రంబునందుం బ్రావృట్కాలమునం దటి ♦ ద్విలసితమగు
జలదంబురీతిగా ♦ వెలయుచు; శ్రీమంతుండై వరదాంగుండై ♦ యంబుజారు
ణాక్షుండై శ్రీవత్స ♦ మాయతోరస్సునం గ్రాల శీతాంశుం ♦ క్షణము గల్గి
తే. *మెఱపు లంబుదములనుండి ♦ మించునట్లు
సమరరూపిణి లక్ష్మియు ♦ సంతతంబు
తచ్ఛరీరంబుననె యుండు ♦ దలంప నతండు
గనంగ సురల కశక్యుండౌ ♦ దనుజనాథ!. ౧౩ 1927
క. సురవైరులు పన్నగులును, బరికింపం జాల రతనిం ♦ బరమేశుం డదె
వ్వరిని గృపం జూచునో యా, పురుషుండె యాతనిగనంగం ♦ బోలును జుమ్మీ!.
తే. యజ్ఞఫలములం దపముల ♦ నఖిలదాన
ములను యాగంబులను సిరి ♦ వెలయు నతండు
గన నశక్యుండు; విను మింకం ♦ గర్బురేంద్ర!
తద్గతప్రాణచిత్తులై ♦ తగినభక్తి. ౧౪ 1929
క. వనజాక్షపరాయణులై, యనిశము వర్తించువారి ♦ కాతండు ప్రీతిం
గనంబడు జ్ఞానాగ్నిని బాపసంచయమును గాల్చువారిం ♦ బాలించుం జుమీ.
క. వారికె కన్పడు గానం, వారిజదళనేత్రు శ్రీశు ♦ వైకుంఠుని నీ
వారసి కనందలంచితివే, నారీతి వచింతు వినుమ ♦ యది యొప్పినచోన్. ౧౭

* సంగ్రామరూపిణీ లక్ష్మీః-అనిమూ.

తే. కృతయుగం బేగఁ ద్రేత నా ♦ నెసఁగు యుగము
రాఁగఁ దన్ముఖమందు సు♦రలకు మర్త్య
లకును హితమొనఁ గూర్ప ని♦లాపతిస్వ
రూపమునఁ బుట్టఁగలఁడు సం♦తాపహరుఁడు. ౧౯ 1932

సీ. ఇక్ష్వాకునృపులకు ♦ నెల్ల నెవ్వఁడు విభుం డగుఁ జుమ్ముదశరథుం♦డనెడు రాజు
తత్సూనుఁడై మహా♦త్తరతేజుఁడై రాముఁ డనుపేరు దాల్చిత♦గును బులస్త్య
వంశవర్ధన! బుద్ధి♦బలములఁ దేజంబునను బరాక్రమమున ♦ వినుతుఁ డగుచు
గురుతరబాహువై ♦ వరసత్త్వవిభవుఁడై యూర్పున భూమినా ♦ నొప్పుఁ జుమ్ము

తే. భానురీతి దుష్ప్రేక్ష్యుఁడై ♦ బవరములను
శత్రువులఁ జెండఁగలఁడు శ్రీ♦సరసిజాక్షుఁ
డాదినారాయణుండె రా♦మాహ్వయమునఁ
బుట్టఁగలఁడు ప్రభుత్వంబు ♦ పొదలునట్లు. ౨౦ 1933

చ. జనకునిచేత నాతఁడును ♦ సాధుమనస్కుని భ్రాతఁ గూడి ధ
ర్మనిరతచిత్తుఁడై గురుత♦రంబగు దండకకాననంబునన్
దనసతిఁ గూడియే తిరుగుఁ ♦ దత్సతి సీత యనంగ నొప్పు నో
దనుజవిభూ! యదృష్టవతి ♦ తత్సతి లక్ష్మియె సీతనాఁబడున్. ౨౧ 1934

క. జనకున కామెయె పుత్త్రిక, యనఁబడు ధరనుండి యొదవె ♦ నాసుదతి జగం
బున నసమానసురూపం,బున వెలసెడు లక్షణములఁ ♦ బొలుచు ననమ్మై.

తే. ఛాయ యెడఁబాయకే వెంటఁ ♦ జనెడురీతి
జంద్రికయు శశి వీడని ♦ చందమునను
రామునెడఁ బాయ దామహా♦రణ్యమందు
శీలమందు నాచారమం ♦ దాలతాంగి. ౨౩ 1936

క. వినుతింపంబడుగుణముల, ననుపమయే యగును ధైర్య ♦ మలర సుదతి కో
దనుజేంద్ర! రవికి రశ్మిక,తిని నేకత్వమునఁ దగువి♦ధిం గనుపట్టున్. ౨౪ 1937

క. వినిపించితి నీవార్తను, దనుజేశా! విడువకుండఁ ♦ దగుభంగి సనా
తనుఁడై యవ్యయుఁడై దే,వనికరపతియైన చక్రి♦వార్తల నిచటన్. ౨౫

చ. అని యిటు లాముని ప్రవరుఁ ♦ డాడిన విక్రమసంపదంధుఁ డా
దనుజవిభుండు రామనృప♦తల్లజ! నీయెడఁ దాఁ బగం గొనం
గను దలపోసి యెంచె నిటు; ♦ త్ర్యాసురమాని వచించె నీవిధం
బున నిది చక్క నున్నయది ♦ భూమిఁ జరించెద స్వేచ్ఛమీఁఱఁగన్. ౨౬

క. హరితోఁ బగఁ గొనియెద నం,గర మొప్పను నాకు నట్టి♦గతియైన నటం
చురుతరముగ నెంచుచు హ,ర్ష రతిం జెలువారె మదిని ♦ రావణుఁ డనుచున్,

క. మునిపతి చెప్పినకథ విని, జనపతినేత్రద్వయంబు ♦ సంతసమునఁ బొం
గను శీర్షచాలనంబును, గనఁబడ నాయర్థ మాత్మఁ ♦ గడుఁ జింతించెన్. ౨౯

ఆ. కథను వినినకొలఁది ♦ గాథపార్షమువిస్మ,యమును బొదలఁగా న♦యనయుగంబు
వెలయ జ్ఞానివర్య! ♦ వివరింపుమా పూర్వ,తరచరిత్రములను ♦ మరల నాకు.

అధికపాఠము, మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౪ - వ సర్గము.

—అగస్త్యుఁడు రామునకు రావణుని నిశ్చయ మెఱింగించుట.—

క. అన విని కుంభప్రభవుఁడు, ఘనతేజుఁడు పృథుయశుండు ♦ క్ష్మాపతిఁ బ్రణతుం
గని బ్రహ్మ యీశునకుఁ జెప్పినరీతిని బల్కె సత్య♦విక్రమ! రామా!. ౧ 1943

క. తరువాతికథం జెప్పెదఁ, బరమప్రమదంబు మీఱఁ ♦ బల్కులవానిన్
ద్వరపడ కాలింపుమటం, *చురుముదమున హెచ్చరించి ♦ యొకపరి నేర్పున్. ౨

క. వినినాఁడ గాథ దానిని, వినినట్లుగ జరిగినట్లు ♦ వివరించెద నం
చనుపమమోదంబున రా,మున కిట్లని తెల్పెఁ బూజ్య♦బుద్ధి యలరఁగన్. ౩

క. గురుబాహూ! దుర్మతి యా, సురరిపునాథుం డతండు ♦ క్షోణీసుత ని
ష్కరుణన్ దొంగిలె నిందుల, కురుమతి యోజించియిదియె♦ యుక్తమటంచున్.

క. మును పాగిరివర మని ఖ్యా,తిని గాంచిన మేరువున న♦తిస్థిరయశుఁడౌ
మునిపతి నారదుఁ డీగా,థను దెల్పెను నాకు బాహు♦దర్పవిభూషా!. ౫ 1947

క. సురగంధర్వులు సిద్ధో,త్కరమును మునివర్యులు విన♦గా శిష్టకథన్
ధరణీశా! నారదుఁ డా,వరతేజుఁడు స్మితము తోఁపఁ ♦ బల్కెం జుమ్మీ. ౬

క. మానాభిభూషితా! భూ,జానీ! శ్రీరామచంద్ర! ♦ చారుతరంబై
గానంబడు తేజముగల, యానారదుఁ డనువదింప ♦ నట్టికథ యిలన్. ౭ 1949

క. పాపౌఘముల నడఁచుచు, నేపారును దాని వినుము ♦ నృపవర! దేనిన్
శ్రీపతి హితమును విని ముని,భూపులు సురతల్లజులును ♦ మునిపతి నతనిన్. ౮

తే. హర్షపర్యాకులేక్షణు♦లై నచించి
రిట్లు మీ రిప్డు చెప్పిన ♦ యీసుగాథ
నెవరు విందురొ చెపుదురో ♦ యెలమిఁ బుత్ర
పౌత్రయుతులయి సురభూమిఁ ♦ బడయఁగలరు. ౯ 1951

అధికపాఠము, నాల్గవ సర్గము సంపూర్ణము.

---

* శ్రూయతా మితి పాఠాంతరము-అనిమా.

౫ - వ సర్గము.

రావణుఁడు శ్వేతద్వీపమున కరుగుట.

క. విను మవ్వలివార్తల నో,జనవర! రావణుఁ డతండు ♦ క్ష్మాస్థలి నెల్లన్
దనివారన్ దిరుగుచు జయ,మును గోరుచు శూరదనుజ♦ముఖ్యులతోడన్. ౧

తే. దైత్యదానవరక్షో వి♦తతి నెవండు, బలయుతుండని తనచెవిఁ ♦ బడునొ వాని
సంగరార్థియు బలదర్ప♦శాలిదనుజ,సత్తముఁడుపిల్చుఁ జేయుమా♦జగడమనుచు.

క. తిరుగుచు నీగతి స్వేచ్ఛఁగ, ధరణీస్థలి నెల్ల రామ♦ధరణీశా! యా
పరమేష్ఠిచెంతనుండియొ, యరుదెంచెడు నారదముని ♦ నభ్రమునందున్. 3

చ. ఘనముల వెన్కనున్న ముని♦కాంతుని రెండవ యంశుమంతుఁడే
యనఁదగువానిఁ గాంచి యతి♦హర్షము పొంగఁగఁ జెంత కేగి వం
దనము నొనర్చి కేల్మోగిచి ♦ తా నవు డిట్లనె రావణుండు; న
న్మునివర! పెక్కుసార్లు మదిఁ♦బోలినయట్లుగ శక్తిమీఱఁగన్. ౪ 1955

తే. బ్రహ్మలోకంబు మొదలుగఁ ♦ బరఁగులోక
జాలములఁ జూచియున్నారు ♦ సకలలోక
ములను బలవంతులగువారి ♦ మునిగణేంద్ర!
తెల్పుమా! వార లెవ్వరో ♦ తేటపడఁగ. ౫ 1956

క. వారలతో మార్కొనఁగాఁ, గోరెద నాయిచ్ఛకొలఁది, ♦ క్షోణిం దగు న
వ్వారలఁ దెల్పుము మఱి య,వ్వారలు లోకాంతరముల ♦ వఱలిననైనన్. ౬

చ. అనుటయు నారదుండును దు♦రాత్మునిమాటల లోఁ దలంచి యొ
క్కనిముస మల్లె ధ్యానమును ♦ గ్రన్నన సల్పి వచించె నిట్టు; లో
దనుజగణేంద్ర! పాల్కడలి♦దాపున ద్వీప మదొండు రాజిలున్
ఘనతరమైచు నచ్చటను ♦ గన్పడుమానవు లుగ్రతేజులై. ౭ 1958

సీ. చంద్రసంకాశులై ♦ సాంద్రబలోపేతులై మహాకాయులై ♦ యతులవీర్య
మొప్పార మేఘగ♦ర్జోరునిస్వనములు గలిగి తోడ్పడుశక్తి ♦ నలరి ధైర్య
మొప్పఁగాఁ బరిఘబా♦హువులు చెన్నలరార నుందురు తద్ద్వీప♦మందు దనుజ
పుంగవా! నేఁ గంటి ♦ పొలుపుగ వారలబలవీర్యయుక్తుల ♦ భానమాన

తే. తనువు లలరారు వారి ని♦త్తఱిని నీవ,దెవ్వరిని గోరితివొ వార ♦ లెల్ల నందు
వాసమును జేయుచున్నారు ♦ వైభవమున, ననెడునారదుపల్కుల ♦ నాలకించి.

చ. పలికెను రావణుండు ముని♦పార్థివ! యచ్చటిద్వీపమందు దో
ర్బలమున నిట్టివారలుగ ♦ భాసిలువార లదెట్లు పుట్టిరో
యలఘుమతుల్ చెలంగఁ దగు ♦ నమ్మనుజోత్తము లెల్లఁ దెల్లనై
వెలసెడు ద్వీపమం దచట ♦ వేడుక లూరఁగ నుండు టెట్లొకో?. ౧౧ 1960

తే. ఈమహోత్తరవృత్తాంత ♦ మెల్లఁ బ్రీతి, నారదా! మానిపుంగవ! ♦ నాకుఁ దెల్పు
మీజగం బెల్లఁ జూచితి ♦ విద్ది నీకుఁ, గరతలామలకంబుగఁ ♦ గానఁబడును. ౧౨½

క. అనినన్ రావణునకు నా, ముని యిట్లను; వార లెల్ల ♦ మురహరుభక్తిన్
దనరి యనన్యమనంబుల, ననిశ మ్మొప్పుదురు విప్రు ♦ లందును భక్తుల్. ౧౩½

ఆ. భూసురార్చనలను ♦ బొంగుచు నొనరింతు, రేకమూర్తియందె ♦ హృదయభావ
ములు తగంగ వారు ♦ పొలుతురు దనుజేంద్ర!, చక్రియందె మాన ♦ సములు దగులు.

క. హరిభక్తప్రాణులునై, హరినే సతతంబు గొల్చి ♦ యాద్వీపమునన్
నిరతము వసియించెదు భా, గ్యరతిం దొలిపుణ్యకర్మ ♦ గణమున వారల్. ౧౪½

తే. కాంచఁగల్గిరి సూ! శార్ఙ్గ ♦ కార్ముకమును, వంచి శ్రీహరి సంగర ♦ వసుధ నెవరిఁ
ద్రుంచెనో చక్రయుక్తిసం ♦ దున్ వసించు, భాగ్యమును గల్గియుందురు ♦ వార లెపుడు.

చ. క్రతుతతి సత్ఫలంబులను ♦ గాఢతపంబుల సంయమంబులన్
వితతములైన దానముల ♦ వేడుకఁ జేసిన యాఫలాళిసం
గతిని దదీయలోకమును ♦ గాంచి యటన్ సుఖియింప లేరు సూ;
దితిసుతవర్య! యం చనెదు ♦ దివ్యమునీంద్రునివల్కు లత్తఱిన్. ౧౮½ 1966

చ. విని దశకంఠుఁ డెంతయును ♦ విస్మయ మంది హృదంతరాళమం
దునఁ జిరకాల మెంచి మని ♦ తో వచియించెను నేను బోయి యా
మనుజులతోడ సంగర మ ♦ మానుషశక్తి నొనర్చువాఁడ నా
కనుమతి యిమ్మటంచుఁ బ్రియ ♦ మారఁగఁ బల్కి తదీయసమ్మతిన్, ౧౯½ 1967

క. శ్వేతద్వీపమునకు సం, ప్రీతిని రావణుఁడు చనియెఁ ♦ బ్రియమున మునియున్
జేత స్సొప్పఁగ నద్భుత, మై తగు నారణము చూడ ♦ నచటికె యరిగెన్. ౨౦

క. ముని యాతఁడు రణకేళిం, గన నిత్యము నెంచుచుండుఁ ♦ గదనము చూడం
గనె ప్రీతి యతని కెక్కుడు, గనుక నె ముం దరిగె; నంతఁ ♦ గ్రవ్యాదుండున్.

చ. దనుజులఁ గూడి భూరితర ♦ దారుణసింహనినాదముల్ ప్రతి
ధ్వను లఖిలాశలన్ వెడలు ♦ భంగి నొనర్చుచుఁ బోయెఁ; బూర్వమే
మునిపతి యేగియున్నపద ♦ ముం గనుఁగొర్కి మహాయశుండు గా
పున బలముల్ తనుం గొలువ ♦ భూరిబలంబు తగంగఁ బొంగుచున్. ౨౧½

తే. ఎద్ది సురలకు దుర్లభ ♦ మే యయితగు, నట్టి శ్వేతమహాద్వీప ♦ మంతఁ జేరె;
దానిదివ్య తేజంబున ♦ దానవపతి, పుష్పకంబందు నడఁకంగఁ ♦ బూనె మిగుల.

సీ. అనిలవేగమున స ♦ మాహతంబయి వాతహత మేఘసముదాయ ♦ మట్లు నిల్వఁ
జాలక యుండెఁ; ద ♦ త్సచివులు రాక్షసుల్ జాతసాధ్వసులయి ♦ చక్కఁ గనఁగ
శక్యమే గాక వి ♦ శాల తేజంబున నలరునాద్వీపవ ♦ ర్యంబుఁ గాంచి
ప్రభువులై రావణుఁ ♦ బరికించి పల్కిరి; దనుజేంద్ర! జడులపో ♦ ల్కిని గనంగ

తే. నగుచు గతసంజ్ఞులయి యు♦న్న్యంతహీన,మైనవిజ్ఞానమొప్ప నీ♦యువని నిల్వఁ
జాలకున్నార మింకెట్లు ♦ సంగరంబు, చేయఁజాలుదుమో మేము♦చెప్పఁగలమె.

*చ. అని వచియించి యాదనుజు ♦ లండఱు పాఱిరి; రావణుండునుం
గనకవిభూషితం బగుచుఁ ♦ గ్రాలెడు పుష్పకయానవర్య మె
య్యన విడనాఁడె నాదనుజ ♦ లార్తిని బాఱినయంతఁ; బుష్పకం
బును బరుగెత్తె నాయసుర♦పుంగవుఁ డొక్కఁడె భీమరూపుఁడై. ౨౭ 1973

క. శ్వేతద్వీపముఁ జొచ్చెను, నాతఁడె, సయ్యెడకుఁ జేరి♦నంతన నొకచో
భీతమృగేక్షణ లుద్ధతను, నాతనిఁ గనుఁగొనిరి; యొక్క♦యతివయు నందున్.

ఉ. మోమున సుస్మితం బొలయ ♦ ముందుగ నాతనిఁ గైగ్రహించి యిం
దేమి కనంగ వచ్చితివొ ♦ యేర్పడఁ జెప్పు మెవండ వీవు? నిన్
బ్రేమను గన్నవాఁ డెవఁడు? ♦ వింతగ నిన్నవఁ డంపె నంచు నా
భామిని పల్కఁ గ్రుద్ధుఁడయి ♦ పంతమునన్ దనుజేంద్రుఁ డిట్లనున్. ౩౨ 1975

క. దనుజేంద్రుఁడ విశ్రవసుని, తనయుఁడ రావణుఁడనంగ ♦ ధరణిఁ బరఁగుదున్
జనుదెంచితి నీస్థలమున, కని చేయం గోరి యెవ్వఁ ♦ డగపడఁ డిందున్. ౩౩

చ. అని యిటు పల్కు రావణు దు♦రాత్ముని నాతనిఁ జూచి నవ్వుచున్
వనితలు పల్కిరి ట్లలరి ♦ ధ్వానము లొప్పఁగ; నంత నందులో
వనిత యొకర్తు క్రోధమున ♦ వానిని గైకొని లీలచేతఁ జ
య్యన నిటు త్రిప్పుచున్ జెలుల♦యంతరమందుఁ బడంగఁ జిమ్మెఁ దాన్. ౩౪

ఆ. క్రిందఁబడఁగఁ జిమ్మి ♦ కేరడమున నొక్క
చెలిని బిలిచి యిట్లు ♦ పలికె నీవు
కీటకమును దీనిఁ ♦ బాటింపు మిది పుర్వ
ధు9వము సంశయంబు ♦ తోఁప దిందు. ౩౫ 1978

క అని పల్కిన వింశతిభుజ, దనుజుని నీలాంజనసమ♦తను దశకంఠున్
వనితలు కైనుండి కరం,బునకున్ నడిపించి కష్ట♦ములపాల్సేయన్. ౩౬ 1979

చ. బలముల విఱ్ఱవీఁగు సుర♦వైరివిభుండును బందితుండునై
వెలసెడు రావణుండు తను ♦ వింతగ నింతులు త్రిప్పుచుండ నొ
క్కలలనహస్తముం గఱచెఁ ♦ గాంతయు రోషపరీతచిత్తయై
వెలిఁబడఁ జిమ్మి గాఢముగు ♦ వేదనఁ గై విదలించు చుండఁగన్. ౩౭ 1980

చ. పురు గిది యక్కటా! కఱచెఁ ♦ బో నిను నంచనియొక్కయింతి ని
ష్ఠురమగు కీట మియ్యదని ♦ చోద్యము నొందుచు దానిఁ జిమ్మె నం
బరమున కప్పుడే బరికె ♦ వాఁడు నఖంబులఁ దత్కరంబుఁ గో
పరతిని బొంది యాయువిద ♦ బాపురె యీయది క్రూరకీటమా. ౩౮ 1981

* ఏవ ముక్త్వా దుద్రువు స్తే సర్వ ఏవ నిశాచరాః-అనిమూ.

క. అనుచుఁ విదలించె జవం,బున హస్తము దాన దానవుఁడు భీతుండై
వననిధిజలములయంతర,మునఁ బవినిర్భిన్నభూధ్రముపలెం బడియెన్. ౪౦

క. వననిధిజలములలోఁ బడి, మునిఁగియుఁ బైకెట్లొ చేరి మూర్ఖుఁడు గానన్
వనటం జెందక యుండెను;, జననాథా! యాతఁ డిట్టిచందమున నటన్.

క. ప్రమదలచే శ్వేతద్వీ,పమునందున్ నిగ్రహింపఁబడి యిట్టులు హ
స్తములం ద్రిప్పంబడియెను, సుమహితతేజుండు మానిసురపతి యంతన్.

క. అసురేంద్రుని ధర్షితుఁ గని, యనమానాద్భుతము నొందియాడుచుఁ దమిచే
హాసనపరుం డయ్యెను; నో,యసురాంతక! రామచంద్ర! యవ్వల వినుమా!.

చ. జలనిధినీరమందుఁ బడి చారుశిరోజము లార్తి నొందఁగాఁ
గలఁగుచు యామ్యతీరమును గర్బురనాథుఁ డదెట్లొ చేరి య
గ్గలమగు శక్తితోఁ బఁగ జగంబుల నెల్ల జయించితిం గదా
గలుగదు వానియం దిటులు గాఢభయం బిసుమంతయేనియున్. ౪౪ 1986

తే. అబల లౌట స్వభావమే యల్పవీర్య, మలరుచుండుట నట్టివారలకుఁ జూడ
నిది విరుద్ధము లోకమందిందుఁ గల్గు,మానవుల్ ప్రభవిష్ణువుల్ మదిఁదలంప

సీ. వనితాస్వరూపంబు వఱలనుండెడు వీర లద్భుతశక్తిచే నలరుచుందు
రివ్వారలని యమ్మునీశ్వరుఁ డప్పుడు చెప్పెను నేబల మొప్పువారిఁ
గాంచి యుద్ధము చేయఁగావలెనని నిశ్చయించెఁగాఁబోలు నంచెంచి యాత్మ;
నవ్వనంబున వారియాచారములఁ గాంచఁ దిరుగుచునుండి యాధరణి నొకట

తే. బ్రహ్మతనయు మహాత్ముని బ్రభువు యోగి
వర్యు జాజ్వల్యమానతపఃప్రభావ
మున వెలుంగుచు సమిధల ననలుపోల్కి
నలరెడుసనత్కుమారు నిర్మలమనీషు. ౪౫ 1988

క. కనియెను బీఠంబునఁ జక్కనిరీతిగఁ గూరుచున్న కమ్రతనుని నా
వననిధిదక్షిణతీరం,బున గుహలో నున్నవాని బుధనుతచరితున్. ౪౭

చ. కని కరము మ్రోగిడ్చి తమకంబున వందనరాజిఁ గూర్చి న
త్యనిరతిఁ గాంచి బ్రహ్మమునిమై తగు నాతనిఁ బ్రశ్నచేసె ని
ట్లని; భగవంత! లోక మిది యాది నదేసుమహనీయుచేత ని
ట్లనువుగ సృష్టిచేయఁబడె నిష్టు లిటన్ వసియింతు రెవ్వరో!. ౫౦ 1990

క. జ్ఞానివరా! మానివరా!, ధ్యానింతువు బ్రహ్మ విరావు తగురీతి నిటం
గానంబడువిషయంబును, మానుగ నెఱిఁగింపు నాకు మదిఁ గల్గుకృపన్ ౫౧

తే. సర్వవేత్తవు నీవౌటఁ జక్క నాకు, వార్త నిద్దానిఁ దెల్పుమా బ్రహ్మమాని
వరుఁడ వని వింటి నా విని భాసమాన, తేజుఁడగు నాముసీంద్రుండు దివ్యదృష్టి.

చ. దనుజవరేణ్యహృద్గతముఁ ♦ దా నవు డారసి చాల నవ్వి యి
ట్లనియెను; బుత్త్రకా! విను చ♦రాచరమై తగులోకజాలముల్
దనదగుదివ్యశక్తిని స♦తంబు ధరించునొ యెవ్వఁ డట్టి యా
వనజదళాక్షునిం దెలియు♦వారెవ రీధర దానవోత్తమా!. ౫౩ 1993

తే. ఎవనియుత్పత్తి నెవ్వరే ♦ నెఱుఁగఁజాల
కున్నవారమొ యెవ్వని ♦ నొప్పుమీఱ
వేదవేత్తలు పురుషుని ♦ విమలరూపుఁ
దమసునకుఁ బైన నున్నట్లు ♦ తలఁచువారొ. ౫౪ 1994

సీ. ఆదిత్యరూపుని ♦ నజరుని బరమాత్ము నీశ్వరుఁ గా వచి♦యింతురో ముని
లెవ్వని, బ్రహ్మయు ♦ నెవ్వనినాభిని బుట్టె నాబ్రహ్మ వి♦బుధవరుండు
జనకుండు నా కగు ♦ శంకరుండు భవుండు కైలాసనిలయుండు ♦ కాలకంఠుఁ
డెవనిక్రోధమున సం♦భవ మొందునో దేవతలు యజ్ఞమున విధి♦యులర నెవని
ఆ. నాశ్రయించి హృష్టు♦లై యమృతంబును, ద్రాగువారొ దనుజ♦తతులఁ జెంది
యెవనిశాసనవా యు♦భవ మొందు వనితలు, నిన్నువిజయుఁ బట్టి♦సన్నుతముగ.

క. వనధిజలంబుల వైచిరో;, దనుజులు దైత్యులును నిర్ఋతి♦శిల్లజులు నదె
వ్వనిశక్తి వీర్యయుతు ల,య్యును జంపంబడిరో దనుజు♦లుద్ధతు లగుచున్.

తే. కామరూపులు భుజబల♦గర్వయుతులు
నయ్యు నెవ్వని మార్గాన ♦ నవు డశక్తు
లో, జగత్పతియగు నాతఁ ♦ డొప్పుమీఱ
జగము నిద్రానఁ గల్పించె ♦ సాధురీతి. ౫౭ 1997

క. జగ మిది సజ్జను లుండఁగఁ, దగినట్లుగ సృష్టమయ్యెఁ ♦ దన్మహితునిచే
జగదధిపుని నారాయణు, నగభేదిప్రముఖవినుతు ♦ నాతని సతమున్. ౬౦

క. జను లెల్లఁ బరాయణులై, యనూనభక్తిం జెలంగి ♦ యర్చింతురు; భూ
తనికరమందున్ ద్వేషం, బనునదియే లేక యోగ ♦ మాధారముగన్. ౬౧

ఆ. పంచయజ్ఞములను ♦ బద్మదళాక్షుని, భక్తిఁ దన్పుచుంద్రు ♦ పరమనియతి
నిందునుండువార♦లేకాంతులయి మహా, సత్త్వులగుచు మిగుల♦శ్రద్ధగలిగి.

క. వసియించుచున్నవారో, యసురేంద్రా! మఱియు వేద♦సుందు గురుతరా
ర్థసహితపురాణసంతతి,ని సమంజసపాంచరాత్ర♦నిచయమునందున్. ౬౨

క. వినుతింపఁబడునొ యెవ్వం, డనుపమునుగు సాంఖ్యయోగ♦మందు మునులచే
తను నెవ్వఁడు ధ్యానింపం,గనుబడు నెవ్వానిఁ గూర్చి ♦ క్రతువులయందున్.

తే. హోమ మొనరింతురో యను♦ర్త్విజులును మునులు
హరిని భగవంతు నెవ్వని ♦ నాదరమున

మనములఁ నిల్పి కొలుతురో ♦ మధునిగ్రహ
భాఖ్యు నెవ్వఁడు చంపెనో ♦ యతని జనులు. ౬౩౪ 2003

క. పరికింపం దలఁతురు నూ!, సురవైరీ! శతధృతియును ♦ శుభగుణరత్నా
కరు నతని నెఱుఁగఁ జాలఁడు, ధరనెవ్వం డెఱుఁగు హరి న♦తని లోకవిభుఁ.

క. నారాయణు జగదవన,ప్రారంభుని దైవ మనుచు ♦ నతఁడే ముక్తిం
జేరం జను, సంశయమే, యారసినఁ లేదు దాన♦వాధిప! వింటే. ౬౫ 2005

చ. అనెడు మహర్షి వాక్యములను ♦ హర్షయుతాత్మ గ్రహించి దేవమా
నిని గని రావణుం డనియె ♦ నెమ్మిని; దేవుఁ డదెట్లు కన్పడుఁ?
వినఁబడు భూమి నెట్లు? కడు ♦ వేడుక నెట్టులు క్రీడ చేయు? నా
తనిఁ గనులారఁ జూచెడువి♦ధం బది యెయ్యది? నాకుఁ జెప్పుమా. ౬౬ 2006

ఆ. ఎంతకాలమునకు ♦ నెట్టితపంబున, నీజగత్తు నోము♦నీంద్ర! నేను
జేరఁగలనో దానిఁ♦జెప్పుమా మీ కెల్లఁ, దెలిసియుండుఁ గాదె♦ తెల్లముగను.

*చ. అనుటయు సస్పృహంబయిన ♦ యాతనివాక్యను వాగ్విశారదుం
డనఘుఁడునైన మౌని విని ♦ యాత్మబలంబున వెల్గువాఁడు గా
వున వచియించె నత్తెఱఁగుఁ ♦ బొందుగ నిట్లు; సనాతనుండు వ్య
క్తిని గనినట్టివాఁడు తన♦ తేజమునఁ వెలుఁగొందువాఁడునై. ౬౮౪ 2008

సీ. సచరాచరంబగు ♦ సకలప్రపంచ మెవ్వనిచేత వ్యాప్తమై ♦ వఱలుచుండు
నట్టిమహాత్ముఁడై ♦ యలరారు నాతండు, ధర నభ్రమునను బా♦తాళమునను
బర్వతవనముల ♦ వార్ధుల నదులను వెలుఁగొందు, రాత్రిప♦గలు నతండె
యుభయసంధ్యలునాఁగ♦నొప్పు నా దేవుండె,సరసిజాప్తుఁడుయమ♦చంద్రవరుణ

తే. కాల విధి రుద్ర శుచి శత♦క్రతుముఖులును
భూర్భువస్స్వర్గగంబులు ♦ పొలుచు నోంకృ
తియును గాయత్రి యట్లె సం♦ధ్యయు నతండె
పర్వతంబును దాల్చిన♦ప్రభు వతండె. ౭౨౪ 2009

క. విను మాతండె యనంతుం, డనఁబరఁగుచు వెలయుచుండు ♦ నవ్విధి మందుఁ
ఘనవృష్టి నిచ్చు వీచు భు,వనములనుం ద్రాగు నార్చు ♦ వైభవ మలరఁ.

ఆ. పొందు దేనినైనఁ ♦ బొడవడంచు దహించు
జగములను సృజించుఁ ♦ జక్కఁ బ్రోచుఁ
జంపు నతఁడె దైత్య♦సంతతిఁ గాఁచును
నిలువకుండఁ జేయు ♦ నియతిమీఱ ౭౮ 2011

క. సురలును దైత్యులు పన్నగ,వరులును గనఁజాల రతని ♦ భక్తి నలరి యె
వ్వరి నతఁడు కరుణఁ గాంచునొ, పురుషుం డాతండె కాంచుఁ♦బో పరమేశుఁ.

---

* ఆకర్ణ్య సస్పృహం తస్య వాక్యం వాక్యవిశారదః-అనిమా

తే. తద్గతప్రాణులై మఱి ♦ తత్పరాయ,ణులును బరిశుద్ధులును దద్గ♦తులునునగుచు
జ్ఞాననిర్ధూతకల్మష♦జాలు రగుచు, నలరు వారలు చేర శ♦క్య మిది సుమ్ము. ౨౧
క. పురుషోత్తము లే తాదృశ,నిరుపమసద్గుణులు సతము ♦ నిల్వంగ నగు నీ
ధరణిని నకామకృత్యులు, పరిదగ్ధానుర్ష పాప♦పటలులు మఱియున్. ౨౨ 2014
ఆ. తాపసమును జెండి ♦ ధన్యులై యెవ రుందు, రట్టివార లుండ ♦ నర్హ మిద్ది
యిందుఁ జొచ్చువార ♦ లెన్నఁడు మరలని,యట్టు లీపురంబు ♦ హారికరుణను.
తే. వెలయుచుండు వివస్వతుఁ ♦ డలఘుకీర్తి
మనువుతగు వానిపాలన♦మునను నిర్వ
దెనిమిదవదగు యుగమున ♦ దనుజవర్య!
వైష్ణవాకృతితో నీవు ♦ వసుధ దీని. ౨౪ 2016
క. చేరంగల వీమాత్రమె, యారసి చెప్పంగ నాకు ♦ నగు వినుటకు నీ
కోరావణ! యర్హంబగుఁ, గోరిక లీడేరు లెమ్ము ♦ కొంకకు మింకన్. ౨౫
క. నే నీకుం జెప్పినగతి, మానుగ నీవాంఛితంబు ♦ మహి నీడేరున్
దానవనాథా! యని యిటు, మానివచింపంగ మ్రొక్కి ♦ మాననమందున్.
సీ. ఇట్టులే కాఁగను ♦ నిఁకమీఁద నా కని బలములఁ గూడి శం♦కలను గనక
లంకకుఁ జనియె; నీ♦లాగు నారదముని జరగినకృత్యంబు ♦ సర్వ మెలమి
నీక్షించి వే చని ♦ యతిక్షణముగ వెల్గు మేరుపర్వతమున ♦ మించు సభను
జొచ్చి కూర్చున్నట్టి♦శుభమూర్తి బ్రహ్మను గని మ్రొక్కి దేవత♦లునువినంగ
తే. బంకజాసను మ్రోల నీ♦వార్తఁ జెప్పెఁ;
బావనంబైన యీగాథఁ ♦ బద్మసూతి
విని మునిం గాఁగిటం జేర్చి ♦ యనియె భూత
భావివర్తమానంబుల ♦ వార్త లెఱిఁగి. ౩౮ 2019
క. వినుతంబగు మహిమను గాం,చిన బ్రహ్మ వచించె నిట్లు ♦ చెప్పెద వినుమా
మునుపే హిరణ్యకశిపుం, డనఁబడు దనుజుండు కల్గె ♦ నాతం డితఁడే. ౩౪
క. వరదానముల నవధ్యతఁ, బరమప్రమదమునఁ బొంది ♦ బహుయోగములన్
బరినుతుఁడై చెలఁగెను; గ,గ్వరపతి యాతండు మహిమఁ ♦ బొల్చెడువానిన్.
క. సరసిజనాభు నధోక్షజు, హరినిన్ నరసింహరూపు ♦ నానభయందున్
గరువంబునఁ దిట్టె నసం,తరమున నాదేవపతియు ♦ దర్పము పొంగన్. ౩౬
చ. కరములఁ బట్టి యాదనుజ♦కాంతు నఖంబులఁ జీఱి చంపె నా
తరుణమునందు రక్త మొగిఁ ♦ దాఁకుట దానవునేత్ర మెఱ్ఱనై
పరఁగెఁ; నృసింహమూర్తియును ♦ భావిజనిన్ మనుజుండుగాఁ దగున్
మరణము దాన నొందునని ♦ మాటికి మాటికి నెంచె నాత్మలోన్. ౩౨
ఆ. దివ్యచక్షు వగుట ♦ దేవదేవుం డిట్టు, లాత్మ నిశ్చయించె ♦ న్యాయరీతి;
నప్పు డానృసింహు♦సంకేతస్థలంబున, నున్న దనుజనాథుఁ ♦ డొప్పు దప్పి ౩౩

క. మెలమెల్లనఁ బల్కె నఖం,బుల జీలంబడుటఁ జిత్త♦ము విభిన్నంబై
కలవిలపాటును గూర్పఁగ, విలయము గనఁబోవుచుండి ♦ విహ్వలుఁ డగుచున్.

క. దీనుండై కరయుగ్మము, శ్రీనాథునివంకఁ ద్రిప్పి ♦ చింతఁ బలికెఁ; జాం
బూనద కేశాంతా! వై,శ్వానరసములోచనా! నృ♦శంసవిరోధీ!. ౮౯౪ 2026

క. కులిశనఖస్పర్శా! యు,జ్జ్వలసింహానువక్త్ర! నీకు ♦ వందన మిదిగో
ఖలహారణా! మధుకై,టభ,విలయకరా! విపులతీవ్ర♦విక్రమ! శౌరీ!. ౯౦౪

క. ననుఁ గావు త్రికాలపతీ!, నినుఁ గావుమటంచు నిపుడు ♦ నిశ్చలమతితో
మనవి యొనర్చెద ననుఁ జం,పిన దనుజత మనుజతయును♦విలయమునొందున్.

క. చేరెద నీరూపంబున, శ్రీరమ్యముగాఁ జెలంగి ♦ సిద్ధనికరముల్
చేరంగ వెలయు లోకము, శ్రీరమణా! కరుణ నన్నుఁ ♦ జేర్పుము దానిన్. ౯౨

చ. అని యిటు వేఁడు దైత్యవిభు ♦ నాకృతిఁ గాంచి త్వదీయవాంఛితం
బును నెఱవేర్తు నంచుఁ బ్రియ♦ముం గనుపట్టఁగఁ దా వచించి హం
సనికరయుక్తమై విమల♦సాంద్రరుచిం దగి చారుకింకిణీ
ధ్వనియుతమౌ విమానమునఁ ♦ దాఁ జనియెం బరమేశుఁ డంతటన్. ౯౩

సీ. అతఁడే రావణుం ♦ డనుమహాసురుఁ డయ్యెఁ దద్భావభావిత♦తనుఁడు గాన
రాక్షసవిధిచేత ♦ నీక్షితిఁ దిరుగుచు సకలకృత్యముల న♦సాధుపథముఁ
గైకొని యొనరింపఁ♦గా సాగె; లోకములను బాధుచేయఁగ ♦ మానము వాని
కుద్యమించుచునుండు ♦ నొగిఁ ద్రుతి యాకృతిమనుజలోకంబున♦మరలఁదాల్పఁ

తే. జక్రి వధియించు నంతట ♦ సాధుసేవి
తమగు నాద్వీపవరముఁ బొం♦దంగ నర్హుఁ
డగును మాని వచించిన♦యట్లు వైష్ణ
వమగు తేజంబు నొంది భూ♦వరమహేంద్ర! ౯౫౪ 2031

క. కనుఁగొంటి దివ్యదృష్టిని, జననాథా! యిందె యుండి ♦ సర్వ మెఱుఁగఁ జా
లినశక్తి నాకు నున్నది, గనినది సర్వంబు చక్కఁ♦గాఁ దెల్పితిఁ జూ!. ౯౬

క. పరమేశ్వరుఁడవు నీవే, నిరతము నినుఁ గొల్చువారు ♦ నెమ్మిఁ గనుదు రీ
చరితము పవిత్రతర మెవ్వరు దీనిం బ్రతిదినంబు ♦ భక్తిఁ జెలంగన్. ౯౭ 2033

ఆ. నారదోక్త మనుచుఁ ♦ గోరి పఠింతురో, వారు పరమగతిని ♦ జేరువారు;
వైష్ణవమగు నీప్ర♦బంధమ్ము సర్వపా,పములఁ దూలఁగొట్టుఁ ♦ బరమసుఖము.

క. ఒనఁగూర్చు దీని ననిశం,బును వినుదురొ వారు పాప♦ముక్తిని మిగులం
గనుదురు; జ్ఞాతిస్మరతయు, ఘనకులజని, విప్రతయును ♦ గలుగున్ రామా!.

క. వినుమింకను సర్వజ్ఞత,యును గల్గును సంశయంబు ♦ లూహించిన లే
వనఘా! యోగతి శతధృతి, వనజాసనుఁ బొగడి మదిని ♦ వైష్ణవభక్తిన్. ౧౦౦

తే. తన్మయుఁడయి యా దేవ♦తలను బనిపి
తనదు లోకంబుఁ జేరె నా♦మునిపతియగు
నారదుఁడు మేరుపృష్ఠంబుఁ ♦ గోరి తిరిగి
నానివాసంబుఁ జేరె భూ♦జానితిలక!. ౧౦౧ 2037

క. నను ద్వాదశాత్మకుని గాంచను వచ్చినమానిపతిని ♦ సంతసమున న
ర్చనముల వందనముఖముల, ననువొందఁగఁ బూజసేయ♦నలరుచుమునియున్.

క. ననుఁ గరుణఁ బెంపునొందింపను గోరియె తెలిపె దీనిఁ ♦ బార్థివవర! నే
నును నీయజ్ఞంబునఁ బావనతమ మని తెల్పినాఁడ ♦ భక్తి చెలంగన్. ౧౦౩

ఆ. అమృత మిద్ది యోమ♦హాబాహుభాసురా!, మీరువినఁగ నిందుఁ♦జేరియనువ
దించినాఁడ దుర్మ♦తియనఁగఁ దగు రావ,ణాసురేశుఁ డీమ♦హాశఁ బూని. ౧౦౪

చ జనకజ దొంగిలించె మది ♦ జ్ఞానము గల్గియె నీకరంబుచే
తనె మృతినొందఁ గోరి మధు♦దానవసూదనుఁడై సుదర్శనం
బును గద శంఖముం గొనుచుఁ ♦ బొందుగ నొప్పు పరాత్పరుండు నీ
వనియె యెఱుంగుదుర్ సురవ♦రార్చితపాదుఁడ వీవె రాఘవా!. ౧౦౫ 2041

ఆ. శార్ఙ్గి చక్రి ఖడ్గి ♦ సర్వవేదాత్మకుం, డప్రమేయుఁ డంబు♦జాక్షుఁ డగుచు
సిరుల వెలయుచుండు ♦ శ్రీవత్సలాంఛనుం, డఖిలయోగివర్యుఁ♦డనఁగ నొప్పి.

క. తనభక్తుల కభయంబును, ననయముఁ గృపచేయునట్టి ♦ యావిష్ణువె నీ
వనిరన్; రావణుఁ జంపం,గను మనుజతఁ బొంది తీవు ♦ కల్మషహరణా!.

క. నారాయణుండ నే నని, యారయకున్నాఁడ వేల? ♦ యాశ్రితరక్షా
కార! మహాభాగా! సుర,వారార్చిత! మాయఁ దాల్చి ♦ వసుమతి నిన్నున్.

క. వనజాక్షునిగా నెన్నక, కనులన్ మూసికొనియున్న ♦ కారణమేమో
వనజాసనుండు గుహ్యుల,కును గుహ్యుఁడ వీవటంచుఁ ♦ గోరి వచించెన్.

సీ. త్రిగుణుండవన నీవె, ♦ త్రిపదాత్మకుండనఁగను, ద్రి వేది,త్రిధాముఁ,♦డనఁగనీవె
త్రైవిద్యుఁడవు, క్రూర♦దనుజమర్దనుఁడవు, కాలత్రయాత్మక!♦కర్మరూపుఁ
డవు, త్రిలోకములు మూఁ♦డవు, విక్రమంబుల నాక్రమింపంబడె♦నమరహితము
గోరిన నీచేత; ♦ నారీతి బలిబంధనము చేసితివి గాన ♦ నమరపతికి

తే. ననుజుఁడ వటన్న యాహ్వయం♦బును గనితివి
నదితిగర్భంబునం బుట్టి♦నట్టి విష్ణు
వాననాతనుఁడవునైన ♦ హరివి నీవె
జగములను గావఁ గంటివి ♦ తగ మనుజత. ౧౧౦ 2046

చ. జననము నొందు టెందులకొ ♦ చక్కఁగ నాపని దీర్పఁగాఁబడెన్
జనవర! దేవకార్యము పొ♦సంగెను; బాపమనీషుఁడైన యా
దనుజవిభుండు రావణుఁడు ♦ దారుణకర్ముఁడు బాంధవాళితోఁ
దనయులతోడ యుద్ధమునఁ ♦ దావకశక్తిని జచ్చె రాఘవా!. ౧౧౧ 2047

చ. సురలు ముదంబు గాంచి రిదె ♦ క్షోణిసురుల్ మును లాత్మలందు ని
ర్భరమగు సంతసంబు గని ♦ రంజిలుచుం జరియించుచున్నవా;
రరుదుగ శాంతి నొందె జగ♦మంతయు, దీనికిఁ గారణంబు నీ
కరుణయె గాదె దేవవర! ♦ కస్రగుణా! రఘువంశభూషణా!. ౧౧౫ 2048

తే. సీత లక్ష్మియె గద వసు♦ధాతలంబు
నుండి యుదయించె నీకొఱ ♦ కొప్పమీఱ
జనకునింట వసించె వి♦శ్వంభ రేశ!
దనుజపతి లంకఁ జేర్చి మా♦తగను బెంచె. ౧౧౬ 2049

క. శ్రీరామా! పృథుకీర్తి!, సారతరంబైన గాథఁ ♦ జక్కఁగ దీనిన్
నారదముని *చిరకాలము, ధారణి జీవింపఁజాలు ♦ ధన్యుఁడు నాకున్. ౧౧౭

క. మును చెప్పె రావణున కా,సనత్కుమారుండు పల్కు♦చందంబున నీ
కును దెల్పితి సర్వంబును, జనుఁ డెవ్వఁడు గాథ దీని ♦ శ్రాద్ధములందున్. ౧౧౮

క. ధరణీసురసన్నిధి జ్ఞా,నరతిన్ వినిపించు నోద♦న మది యమృతమై
పరిపూతమునై పితరుల, కరుదగు సంతృప్తి నిచ్చు ♦ నవనీశవిభూ!. ౧౧౯ 2052

చ. అనుచు నగస్త్యమౌని యిటు ♦ లాడిన రాముఁడు పుండరీకలో
చనుఁడు సహోదరాన్వితుఁడు ♦ సాంద్రముగాఁ గనుపట్టు విస్మయం
బును గనె సూర్యపుత్రముఖ♦భూరిబలాధికవానరోత్తముల్
దనుజవరుల్ విభీషణయు♦తంబుగ నచ్చెరువొంది రెంతయున్. ౧౨౦ 2053

సీ. బ్రాహ్మణక్షత్రియ♦వైశ్యులు శూద్రులు ధర్మయుక్తులుగాఁగ ♦ దనరి హర్ష
సంఫుల్లనయనులై ♦ సాంద్రభక్తిని రాము సంతృప్తిమీఱంగ ♦ సాధువృష్టిఁ
గాంచుచుండిరిముని♦కాంతుఁడై నయగస్త్యుఁడా రాముఁ జూచి యా♦యముల గాథ
నంతయుం దెల్పితి ♦ నాదృతి నినుఁ గంటి బూజలఁ గైకొంటిఁ ♦ బోయెదనిఁక

తే. మునులతోఁ గూడి యని రామ♦జనపతీంద్రు
నాజ్ఞఁ గైకొని పోయె మ♦హర్షి యుక్తి;
ననుజులం గూడి జనకుని♦తనయతోడ
సంతసం బందె రాముండు ♦ స్వాంతమందు. ౧౨౫ 2054

అధికపాఠము, అయిదవ సర్గము సంపూర్ణము.

---

౩౯ - వ సర్గము.

రాముఁడు బంధుసామంతరాజులను బహూకరించి వారిపురమ్ముల కనుపుట.

క. గురుబాహుఁడు రాఘవుఁ డి,క్కరణిం బ్రతిదినము పౌర♦గణము జనపద
స్థిరవసతులఁ గార్యము లెవ్వరునను జేయంగ నగునొ ♦ పద్ధతి దానిన్. ౧

---

* ఋషిసా దీర్ఘజీవినా-అనిమూ.

క. అనుమతి యొసఁగుచుఁ బ్రోచెను; దినములు నొకకొన్నిచన మి♦థిలకధిపతియై
జనపతివర్యుండై తగు, జనకుని గని ప్రాంజలియయి ♦ చక్కఁగఁ బలికెన్. ౨
[1]ఆ. నీవె నాకు సుగతి ♦ నీచేతఁ బాలింపఁ,బడితి మేము తీవ్ర♦భంగిఁ జెలఁగు
యుష్మదీయ తేజ ♦ మొప్పుట దానిసా,యమునఁ జంపఁ గంటి ♦ నసురవర్యు.
తే. మఱియు నిక్ష్వాకు మైథిల♦క్ష్మాపతులకు
వియ్యమందుట మొదలగు ♦ విషయములను
బ్రీతు లసదృశము లని వి♦ఖ్యాతి నొందెఁ
గాన మీరిఁక నాయిచ్చు ♦ కమ్రపూజ.! ౪ 2058
క. కరుణం గైకొని మీపుర,వరమునకుం బోవు టొప్పు ♦ భరతుఁడు మీకున్
బరిచరుఁడై వచ్చును మీ,పరిసరమును బాయకుండ ♦ బలములతోడన్. ౫
చ. అన విని యట్లయౌ ననుచు ♦ నాజనకుండు వచించె నిట్లు; వీ
తిని గనినాఁడ నిన్నుఁ గని ♦ తృప్తిగ నీ వొనరించు పూజలం
గొని నయపద్ధతిం గనుచుఁ ♦ గోరిక మీఱఁగ నీ వొనర్చు చ
క్కని మరియాద చే, మఱియు ♦ క్ష్మాపతివర్య! మదర్థమై తగన్. ౬ 2060
[2]తే. కూర్చియున్నట్టి రత్నముల్ ♦ కుతుక మలర
నన్నిఁటిని నాకుమారికి ♦ నాదరమున
నిచ్చువాఁడ నటంచని ♦ యులమి నొసఁగి
హర్షమతి రాముసెలవొంది ♦ యతని నిలిపి. ౭ 2061
క. సిరు లలరఁగ జనకుఁడు స,త్వరముగఁ బురి కరిగె; నిట్లు ♦ తనమామను బం
పి రహిన్ గైకేయుని నా,భరతునిమాతులునిఁ గాంచి ♦ భక్తివినయముల్.
చ. కనఁబడఁ జేతు లొగ్గి రఘు♦కాంతుఁడు పల్కెను రాజ్య మిద్ది యే
నును భరతుండు లక్ష్మణుఁడు ♦ నూతనమోదము నందడింప నీ
కును బరిచర్యచేయుదుము ♦ క్షోణివిభూ! గతి మాకు నీవె యా
దనయము వృద్ధరాజు పుర♦మందుఁ దదర్థముగాఁ దపించెదున్. ౧౦ 2063
చ. పురమున కేగు టొప్పు నిఁక ♦ భూధవ! లక్ష్మణుఁ డేపుమీఱఁగా
వరభటయుక్తి మీవెనుక ♦ వచ్చును విత్తము రత్నరాసులున్
వరుసగఁ గొంచు నంచుఁ దమి ♦ వర్ధిలఁగాఁ బలుకన్ యుధాజితుం
డురుతరహర్షమొంది యిటు ♦ లొప్పుచు జేయఁగ నంచుఁ బల్కుచున్. ౧౨
క. ధనమును రత్నంబులు మా,కు నిచ్చునవి నీవె యుంచు♦కొమ్మా యని ని

1 భవతా పాలితా వయమ్, భవత స్తేజ సోగ్రేణ రావణో నిహతో మయా-అనిమూ. రెండవపాదమున మేమని బహువచనంబునను లక్ష్మణాదులతోఁ దాననియు, చతుర్థపాదమునఁ జంపఁ గంటి నని యేకవచనక్రియకుఁ గర్త దా ననియు నెఱుంగఁదగు. 2 యాన్యాహృతాని రత్నాని మదర్థం సంచితాని వై అనిమూ.

న్ననువుగ సేవింపం దగు, నని రాముఁడు భక్తి వందనాదులఁ దనుపన్.

ఆ. కేకయాధిపుండు ♦ కాకుత్స్థు వలగొని, లక్ష్మణుండు వెంట ♦ లలితవిభవ
మొప్పుచుండ రాఁగ ♦ నురుగతిఁ జనెఁ బురి; కంతనృత్తదనుజుఁ♦డంత మొంద.

క. సురపతి విష్ణువుఁ బంపిన, కరణిన్ గేకయమహీశుఁ ♦ గదల ననిపి భూ
వరమణి యుతశోభయుఁడై, యరిహరుఁడై మిత్రుఁడైన ♦ యాకాశిపతిన్.

సీ. ధన్యాత్మ నాప్రత♦ర్దననాముఁ గౌఁగిటఁ జేర్చి యిట్లని పల్కెఁ ♦ జిత్తములరఁ;
బ్రీతి మాపట్ల మీ ♦ రితటిఁ గనఁబఱచితిరి సౌహార్దంబు ♦ నతిశయముగఁ
గనఁబడె మీయందు;♦గడఁగి కార్యముపట్ల భరతునితోఁ గూడి ♦ పాటుపడితి
రిత్తఱి రమ్యమై ♦ యెసఁగుకాంతుల మించి సంతతాలంకృతి♦సాంద్రమగుచు

తే. నలరు వారాణసీపురి ♦ కరుగఁదగును
మిమ్ముఁ గనఁగోరుఁ బౌరలో♦కమ్ము గాన
ననుచు నాసనమునుండి ♦ యుట్టి లేచి
యాదరంబునఁ గౌఁగిట ♦ నదిమికొనుచు. ౧౮ 2068

క. జనపతి నాతనిఁ బంపెను;, వినుతప్రియవర్తనుండు ♦ విమతహరుఁడు నా
జనపతికౌసల్యానం,దనుఁ డంతట రాము నాజ్ఞఁ ♦ దాఁ గైకొనుచున్. ౧౯

క. పురి కేగెను గాశీపతి, యరిభయమే కనని శూరుఁ ♦ డాదృతి కెంతో
పరిహృష్టుండై; యంతటఁ, బరమాప్తుని గాశిపతిని ♦ బంపి ముదమునన్.

క. ధరణీశులఁ ద్రిశతము నా,దరణము చెలాఁగఁ గాంచి ♦ ధన్యము మధురా
క్షరమునగు వాక్యమును భూ,వరమౌళి వచించె నిట్లు ♦ పార్థివులారా!. ౨౦

క. కనఁబడె నవ్యగ్రప్రీ,తిని నాయెడ మీర లునుచు ♦ తెఱఁగిట మీచే
తను రక్షింపంబడె నా, ఘనయాగము మీకు ధర్మ♦కరుణాదరముల్. ౨౧

క. ఋతమును నియతములై తగు, హితమగు మీసాయమున న♦హీనతరముగా
క్షితిఁ దెల్లమైన తేజము,గతి నాకృత్యంబు చక్కఁ♦గా నెఱవేఱెన్. ౨౩

తే. దుర్మతియు దుష్టబుద్ధియు ♦ దుష్టబలుఁడు
నైన రావణుఁ డను నల్ప♦దానవుండు
తెగియె హేతువె నేను, మీ♦తేజ మొకఁడు
సాయ మద్దాన నాతండు ♦ సమసె నిజము. ౨౪ 2074

చ. జనకునిపుత్త్రికన్ మదిని ♦ సాధ్వస మింతయు లేక దొంగిలిం
చెను దనుజాధముండు క్షితిఁ ♦ జెందినవార్తను దీని మీరలున్
విని యనిచేయ నెంచుటయు ♦ వింటిని మాభరతుండు తెల్పఁగాఁ
గనఁబడె మీకృపారస మ♦ఖండము నాపయి నుంచుటల్ తగన్. ౨౫

క. భరతుండు మీకుఁ జక్కని, కరణిన్ మర్యాదచేయఁ♦గా నుంటిరి మా

పురిఁ జాలకాల మిఁక మీ, రరుగం దగు రాజ్యపాల♦నాదృతులు గదా!.

చ. అన విని హర్షచిత్తముల ♦ నందఱు పల్కి రదృష్టవంతులే
యనఁదగువారు మీరు విజ♦యంబు చెలంగెను దేవుసత్కృపన్
గనితిరి రాజ్యమున్ మరల ♦ భ్రాతనయున్ భగవంతుఁడే యొసం
గెను మరలన్ విరోధి యడ ♦ గెన్ రఘునందన! వైరిఖండనా!. ౨౯ 2077

సీ. ఇదిమాకువాంఛితం ♦ బిదియెమాకుంబ్రీతి యత్యుత్తమంబంచు♦నఁగవలయు
విజయ మొందిన నిన్ను ♦ వేడుకఁ గంటిమి వైరి జంపితివి నీ♦బాహుశక్తిఁ
గార్య మియ్యది చక్కఁ♦గా సాగె సుమునీవు వినుతించెదవుగుణ♦విమలచిత్తుఁ
డవు గావునం బొగ♦డంగ నర్హుఁడ వీవె వినుతి కర్హులమె? మే♦మనఁగ రామ!

ఆ. సెలవుపొంది నగర♦ములకుఁ బోయెద మేము
మనసునందు నునుపు ♦ మమ్ము నెల్ల
మిమ్మెఁ దలఁచుచుందు ♦ మిమ్మహి నున్నంత
కాల మింకఁ దావ♦కమగుకరుణ. ౩౦॥ 2078

క. ధరణిన్ వర్తింతుము గురు,తరబాహూ! మాపయిన్ స♦తం బనువుఁడు స
త్కరుణన్ నా విని యట్టులె, ధరణీశ్వరులార! యనుచు ♦ దాశరథి యనన్.

ఆ. హర్ష మొంది వార ♦ లంజలి బంధించి, పయనమునకు సెలవు ♦ పడసి ప్రాజ
లర్హరీతి నొంది ♦ యాత్మదేశంబుల, కరిగి రెలమి రాముఁ ♦ డనుపఁ గదలి.

ముప్పదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౩౯ - వ సర్గము.

సుగ్రీవవిభీషణాదులు సంతోషముతో నయోధ్యలో నొక్కసంవత్సర ముండుట.

క. ధరణీశు లొక్క మొగిఁ దా, రరుగుచుఁ బృథివీతలంబు ♦ నదురఁగ రామా
దరమున హర్షమ్ములరఁగఁ, బురములకుం బోయి రమల♦బుద్ధులు వెలయన్.

క. భరతునియానతి శ్రీరఘు,వరుకొఱ కక్షోహిణులు స♦వాహనములుగాఁ
బురమున ననుపంబడె సం,గరపరికరయుతము లగుచుఁ ♦ గడుఁ బూనికతోన్.

చ. కనుఁగొనఁ జాలమైతిమి ని♦శామరణోద్ధతు రామచంద్రు నా
దనుజుని సంగరాతురుని ♦ దారుణయుద్ధము చేయ రండు మీ
రని భరతుండు పిల్వఁగ మ♦హాత్తరవాహనశస్త్రముఖ్యముల్
గొని యిట వచ్చినార మొక♦కొంకును బొందక సంతసంబునన్. ౩॥ 2083

క. చనుదెంచినపని నిష్ఫల, మనఁ జను రాక్షసులఁ జంపె ♦ నని రాముం డా
దనుజులఁ బార్థివు లంతం,బును జేసి రటన్న కీర్తి ♦ పొదలెన్ ధరణిన్. ౪

ఉ. రామునిబాహువీర్యమున ♦ రాక్షసబాధల నొందకుండ ను
ద్దామత లక్ష్మణుం డడరి ♦ దస్యులఁ జంపఁగ నాల్గుసంద్రముల్

సీమలుగాఁగ నేభయముఁ ♦ జెందక యుండు మిఁకంచు భూరివం
గ్రామపుఁబూన్కిమాని తమ♦కంబున గాథల నిట్లు పల్కుచున్. ౫ 2085

చ. చని చని పత్తనంబులను ♦ సాంద్రవిభూతిని జొచ్చి రామహా
జనపతు; లంత హర్షమున ♦ సర్వధనంబుల ధాన్యరాజి ర
త్ననిచయయుక్తి నొప్పి విను♦తంబులు గాఁదగు పత్తనంబులన్
గని ముదమారఁ జొచ్చి రఘు♦కాంతునికై బహురత్నసంతతిన్. ౭ 2086

తే. కూర్చి కానుకలుగాఁ దమ♦కుం జెలంగు
వాంఛలను బంపి; రొక్కద్ర♦వ్యంబె కాక
యశ్వవాహనమదగజ♦స్యందనముల
భవ్యచందనముల మహా♦భరణములను. ౯ 2087

సీ ముక్తాప్రవాళాది♦ముఖ్యరత్నంబుల దాసదాసీజన♦తతుల, మఱియు
బహువిధాజావిక♦పటలంబు నొసఁగిరి; వాని సుమిత్రసం♦భవు లిరువురు
భరతుండు గైకొని ♦ వచ్చి యయోధ్యను జేరి రీగతి బహు♦ధారణీశ
దత్తంబులగు కాను♦లత్తఱిఁ గొనివచ్చి రాముని కెలమి న♦ర్పణముచేయ

తే. వానిని గ్రహించి సంప్రీతి ♦ వర్ధిలంగ
మిగులసాయ మొనర్చిన ♦ మిహిరతనయు
నకు విభీషణునకుఁ దక్కి♦న కపివరుల
కాయుపాయనముల నిచ్చె ♦ నధిపుఁ డపుడు. ౧౩ 2088

క. అని చేయఁ దోడుపడి యే,వనచరు లాత్మీయబాహు♦బలముల నెల్లం
దనకై యర్పించిరొ యా,ఘనులకుఁ దద్రత్నవితతిఁ ♦ గానుకఁగ నొసఁగెన్.

చ. జనపతి యిచ్చినట్టి రుచి♦జాలమహార్హవిభూషణాదులం
గొని కపిరాక్షసుల్ తలలఁ ♦ గూర్చిరి కొందఱు చేతులందుఁ జ
క్కనిగతిగా ధరించిరి ని♦కామముదంబునఁ గొంద, ఱంత నా
యనిలజు నంగదుం బిలిచి ♦ యంకతలంబునఁ జేర్చి ప్రీతితోన్. ౧౬ 2090

తే. అమ్మహారథుఁ డతులవీ♦ర్యాన్వితుండు
కమలపత్త్రాక్షుఁ డారాముఁ ♦ డమలవాక్య
ములను సుగ్రీవుతో నిట్లు ♦ పలికె నీతఁ
డంగదుఁడు నీకుమారుఁ డీ♦యనిలసుతుఁడు. ౧౬ 2091

తే. నీకు సచివుండు హితకారి ♦ నాకుఁ గాన
మన్ననల కర్హులే గద ♦ మామకమగు
కానుక యిది నీ వొసంగిన♦కరణియె యగు
ననుచుఁ దాను ధరించిన ♦ హారములను. ౧౭ 2092

క. ఒలిచి మహాయశుఁ డాయు,జ్జ్వలభూషణరాజిఁ గూర్చె ♦ శ్వసనజయువరా
జులకు మహార్హము లివి వీ,రలు తగుదురు వీనికనుచు ♦ రాముఁడు సభలోన్.

సీ. అంతట గురువీరు♦లైన యూథేశుల నలనీలకుముదాహ్వ♦యులను, గేస
రిని గంధమాదను♦బనస, సుషేణుల వీరులౌ మైందద్వి♦విదుల, జాంబ [విని
వంతుని,వినతు,గ♦వయు,గవాక్షుని,ధూమ్రు, నావలీముఖుఁ,బ్రజం♦ఘాహ్వయు
నన్నాదు, నాయింద్ర♦జాను, దరీముఖు దధిముఖుఁ, గరుణ నే♦త్రముల వారిఁ

ఆ. ద్రాగునట్లు కాంచి♦తగుభంగి మధురమై
కరుణ వెలయుపల్కు♦గమిని బలికె;
సఖులు మీరు నాకు♦సహజులు మీ దేహ
మెన్న నాశరీర♦మే యనఁదగు. ౨౪ 2094

క. నను నుద్ధరించితిరిగా, వనచరులారా! పయోధి♦వలెన దురంతం
బనఁదగు కష్టమునుండియె, యని మఱియుం బలికె; భాస్క♦రాత్మజుఁ డెన్నన్.

ఆ. మిమ్ముఁ బోలు సాధు♦మిత్రులు గల్గుట,ధన్యుఁడయ్యె ననుచుఁ♦దమి చెలంగఁ
దగినరీతి వారి♦కగణితమూల్యాభరణములను సురత్న♦రాజి నిచ్చి ౨౬

చ. అలరుచుఁ గౌఁగిలించె; మఱి♦యానను మిక్కిలి పొంది యిట్లు లా
కులగిరిసన్నిభాంగులగు♦కోఁతులు తత్పురమందు మంచితే
నెలఁ బలలాళి మూలముల♦నిర్మలసాధుఫలంబులన్ గడున్
వెలసెడు కోర్కెతో ననుభ♦వించుచు హాయిగ నుండ నంతటన్. ౨౭ 2097

తే. గడచె నొకనెల కొదువలే♦కయె ముహూర్త
మట్లు వారలు శ్రీరాము♦నందు భక్తి
యలరఁ దలఁచిరి క్షణమని♦యంతఁ గామ
రూపులగువారితో రామ♦భూపవరుఁడు. ౨౮ 2098

చ. దినములు పుచ్చె సంతసముఁ♦దృప్తియు మించఁగ; నంత రాక్షసుల్
ఘనతరవిక్రమాఢ్యులయి♦క్రాలెడు భల్లుకముల్ నృపేంద్రుఁడై
తనరెడు రాముఁ గూడి ప్రమ♦దంబున నుండ ద్వితీయమాస మొ
య్యనఁ గడచెన్ ద్వితీయమను♦నాయదియే శిశిరర్తువై తగున్. ౨౯ 2099

సీ. అభిషేకమగుసమ♦యంబు మొదలుగాఁగ గణియింప శిశిరాఖ్యఁ♦గాంచినట్టి
కాలమయ్యది చక్కఁ♦గా రెండవదియయ్యె; హర్షంబుమీఱంగ♦వనచరులును
దనుజులు నిక్ష్వాకు♦ఘనునగరంబున సంతోష మలరంగ♦సకలసుఖము
లనుభవించుచు నుండ♦జనపతియును వారి నాదృతిఁ గాంచుచు♦హర్షకరము

తే. లైన తత్కృత్యములఁ గని♦యాత్మమోద
మందుచుఁ గొంతయే లేని♦యట్లు వారి
నరసి పోషించుచుండె వా♦రాపురమున
నెలమిఁ గాలంబుఁ బుచ్చి ర♦హీనభూతి. ౩౦ 2100

ముప్పదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౪౦ - వ సర్గము.

రాముఁడు సుగ్రీవవిభీషణాదుల గౌరవించి వారిపురములకుం బంపుట.

చ. వనచరభల్లుకేంద్రులును ♦ వారలసేవకు లావిభీషణా
దినిఖలరాక్షసుల్ పురిని ♦ దృప్తిగ నుండఁగ వర్ష మేగె; నా
జనపతి యర్కపుత్త్రుఁ గని ♦ సాధుతరంబుగ నిట్లు పల్కె; నో
వనచరనాథ! సాధుగుణ♦భాసుర! నీపురి కింక నేగుమా!. ౧౹ 2101

క. సుర లసురులు నీపురమును, దురమున సాధింప రనుచుఁ ♦ దోఁచెడి సచివో
త్కరయుతుఁడ వగుచు రాజ్యము, నరిహీనముఁ బ్రోవవయ్య! ♦ యాహవభీమా!.

సీ. అంగదుపైఁ బ్రేమ ♦ మధికతరంబుగా నునుపుము, పవనుని♦తనయు నలుని
గురుతరదోర్బలుఁ ♦ గుతుకంబునం జూడుమా సుషేణుని నీదు♦మనుఁగుమామ
వీరుఁడౌ తారుని ♦ ఘోరారిభీముఁడౌ కుముదు, దుర్ధర్షుఁడై ♦ కొమరుమిగులు
నట్టినీలుని శూరుఁ♦డై నట్టి శతవలి మైందుని ద్వివిదుని ♦ మహితవిక్ర

తే. మాఢ్యు గవయుని గజుని గ♦వాక్షు శరభు
గంధమాదను ఋషభు వి♦క్రముము పేర్మి
వినతుఁడగు జాంబవంతుని ♦ గనుము ప్రీతి
యలర గురుబాహుభూషణా! ♦ యర్కతనయ!. ౬ 2103

క. ఘనమతులగు నీవీరులె, యని మొన నాకొఱకుఁగాఁగ ♦ నర్పించిరి ప్రా
ణనికరముగానఁ గరుణం, గనుచుండుము విప్రియంబుఁ ♦ గనఁబఱపకుమా. ౭

చ. అని పలుమాఱు కౌఁగిట మ♦హాప్రమదంబునఁ జేర్చి సత్కృపం
గనుఁగొని యవ్విభీషణుని ♦ గమ్రవచస్సులఁ బల్కె; ధర్మమే
యనిశముఁ గొల్చువాఁడ వని ♦ యాత్మ నెఱుంగుదు నిన్ విభీషణా!
చని యసురాలయంబయిన ♦ సత్పురి లంకను గావుమా! యిఁకన్. ౮౹ 2105

చ. పుర మది యాకుబేరునకుఁ ♦ బూర్వము వాసముగాఁ జెలంగె నా
పురమున రావణుండును గు♦బుద్ధిని గైకొని యేలె నద్ది యి
త్తరుణమునందు నీదయిన ♦ ధర్మయుతంబగు పాలనంబునం
బరఁగెడుఁ గాక ధర్మమును ♦ బాయకుమా శ్రమముల్ పొసంగినన్. ౯౹

క. మతిమంతులైన రాజులు, చ్యుతియన లేనట్టిభంగి ♦ నుర్వి మనుతు రు
న్నతిమీఱ నిశ్చయం బిది, మతి నీవును నర్కసుతుఁడు ♦ మన్ననమీఱన్.

క. అనుదినము నన్ను స్మరియింపను దనుఁ బరమప్రమోద♦భంగి యనఁగ ని
ట్లనువర్తించినఁ గద మే,దిని సార్థకమాను సన్మ♦తిం గని చనుమా. ౧౧

చ. మనమున నేవిచారమును ♦ మానుము నా రఘురామువాక్యముల్
విని దనుజర్క్షవానరగులు ♦ వీరుని భూపతి నేలు నే లటం

చును బలుమాఱు ప్రీతిమెయి ♦ స్తోత్రమొనర్చుచుఁ బల్కె రిట్లు; లో
ఘనభుజభూషణా! సుమతి♦గా యిది చక్కఁగ నెన్ని చూచినన్. ౧౨ 2109

తే. వీర్య మియ్యది యద్భుతం ♦ బార్యవినుత
మిట్టి పల్కులమాధుర్య ♦ మెట్టు లితరు
లందుఁ గనఁబడుఁ బరమేష్ఠి♦యందుఁ దక్క
ననుచు దనుజర్క్షవానరు ♦ లనువదింప ౧౩౺ 2110

చ. హనుమ నయంబు దోఁప విన♦యానతకంధరుఁడై రఘూద్వహుం
గని యను, నాదుస్నేహము ని♦కామము నీయెడ శాశ్వతంబుగాఁ
దనరెడుఁ గాక, భక్తి నియ♦తంబయి యెప్పుడుఁగాక నామనం
బనయము నీపదాబ్జముల♦యందె యచంచలమై పొసంగుతన్. ౧౫ 2111

చ. ధరణిని నీకథామృతము ♦ ధాత్రివిభూత్తమ! యెంతకాల మె
ల్లరకును హృద్యమై తగఁ జె♦లంగునొ ప్రాణము లంతదాఁక న
న్వరుసను గప్పము ల్గనక ♦ వర్తిలుచుండెడునట్లు నాకు నీ
వరము నొసంగఁగా వలయు; ♦ భవ్యతరంబగు త్వచ్చరిత్రమున్. ౧౬ 2112

[1] తే. నిరతిఁ బఠియించి చివర నో♦ధరణినాథ!, మచ్చరిత్రము నప్సరో♦మండలంబు
పాడుదురుగాకయిట్టిదా♦వరముగూడఁ, గరుణదయచేయ వేత్రిజ♦గత్పవిభుమణి!.

సీ. దానిఁ జక్కఁగ విని ♦ నేను మహోత్కంఠ నీసుచర్యామృత ♦ మానదీరఁ
గైకొనియెదను మే♦ఘపుఱేఖ ననిలుండువలె; నంచుఁ బలికెడు♦వాయుతనయుఁ
గని యాదరమున నా♦ననసీమనుండి చయ్యన లేచి కౌఁగిట ♦ నదిమి యట్లు
పలికె; నట్లగుఁ గాక ♦ పరమకపీ! సుంత సంశయ మ్మనలేదు ♦ క్ష్మాతలమున

తే. మచ్చరిత్రము వర్తిలు♦మాడ్కి నంత
కాలమును నీయశంబు ని♦క్కముగ వెలయుఁ
దనువు దీనిని గైకొని ♦ ధాత్రి మనుము
మఱియు నొకమాట వినవయ్య! ♦ మాన్యచరిత!. ౨౦౺ 2114

[2] ఆ. ఎంతదాఁక జగము ♦ లివి యుండునో నాదు, కథయు నెంతదాఁకఁ ♦ గ్రాలుచుండఁ
గలదొ యంతదాఁక ♦ కపివర! వర్తిల్లు, మీవు నానిమిత్త ♦ మేవుమీఱ.

క. ఒనరించిన యొక్కొక పని, కనఘా! నీ కిచ్చువాఁడ ♦ ననువులు పోకుం
డను వరము, నరుఁడు తాఁ జేసిన యుపకృతి యాపదలను ♦ జెందునయేనిన్.

ఆ. పాత్రుఁ డనఁగ నతఁడె ♦ పరఁగు; నంచనియంతఁ, గంఠసీమయందుఁ ♦ గ్రాలిచంద్ర
సన్నిభముగ వెలసి ♦ చక్కని వైడూర్య, తరళమైన హార♦వరముఁ దీసి. ౨౩

---

1 యచ్చైతచ్చరితం దివ్యం కథాం తే రఘునందన, తన్మహ్యాప్సరసో నామ శ్రావయేయు ర్నరర్షభ-అనిమా. 2 లోకా హి యావ త్స్థాస్యంతి తావ త్స్థాస్యతి మే కథా, ఏకైక స్యోపకార స్య ప్రాణా న్దాస్యామి తే కపే-అనిమా.

చ. అనిలజుకంఠసీమ నిడె; ♦ నంతట దివ్యతరైకహారముఙ్
హానుమయుఁ దాల్చి శీతరుచి ♦ యల్లన శృంగమునఙ్ వెలుంగఁగాఁ
గనఁబడు శీతశైల మనఁ♦గా నలరారెను; రాముఁ డిట్లు చె
ప్పిన నుడి నాలకించుచుఁ గ♦పిప్రవరుల్ ముద మావహిల్లఁగఙ్. ౨౫

క. శిరముల రాఘవు శ్రీకర,చరణంబులఁ బట్టుకొని యొ♦సంగెడు వేడ్కం
గరము చెలంగిరి; భానుజుఁ, డురుముదమున రామచంద్రు♦నురమునురమునఙ్.

ఆ. పీడచేయునట్లు ♦ వేడుక నాలింగ,నంబు చేసికొనియె ♦ నయవిదుండు
దనుజనాథుఁ డల్లి ♦ తమిఁ గౌఁగిటం జేర్చు,కొనియె, రామునంత♦టనుగపితతి.

క. కను లొగి హర్షజలంబుల, మునుఁగఙ్ దుఃఖంచి విడువ ♦ బుద్ధి పొడమకుం
టను నిల్చె నపుడు వారల,కను లశ్రువు లట్టె క్రమ్మఁ♦గా మూఢులు నాఙ్.

తే. చేతనంబులు లేనట్లు ♦ చేష్ట వెడల,నిలిచి యమ్మాన్యసెలవొంది ♦ లలితభణితి
నతఁడు గౌరవ మొనఁగంగ♦స్వాలయముల,కరిగి యంగమువీడున♦ట్లరిగిరాత్రిః.

చ. దనుజులు కీశభల్లుకవ♦తంసులు శ్రీరఘువంశవర్ధనుఙ్
మనుజలలాము రాముని న♦మస్కరణంబులఁ దృప్తుఁ జేసి యా
తనివిరహంబు నేత్రజల♦ధారలతోఁ దులదూఁగ నెట్టులో
చనిరి పురంబు వీడి యొక♦చక్కటికిం జనునట్లు లేదుపతోఙ్. ౨౮ 2128

నలువదియవ సర్గము సంపూర్ణము

---

౪౧ - వ సర్గము.

కుబేరుడు రాముని బుష్పకంబు పరిగ్రహింపఁ బ్రార్థించుట.

చ. జనపతి దీర్ఘబాహుఁ డిటు ♦ సర్వకపీశ్వరభల్లుకేశులఙ్
దనుజులఁ బంపి తమ్ములును ♦ దాను సుఖంబుగ నుండి; రంతటఙ్
న్వన మొకఁ డంతరిక్షమున ♦ జన్యముఁ గాంచి మనోజ్ఞమై కడుఙ్
వినఁబడెఁ బ్రొద్దు వ్రాలుతఱి ♦ వీరుఁడు తమ్ములతోడ నుండఁగఙ్. ౨ 2124

తే. సౌమ్య! శ్రీరామ! నన్ను ♦ సౌమ్యదృష్టి
గాంచుమా ద్రవ్యనాథువా♦క్యంబురీతి
నరుగుదెంచితిఁ బుష్పకం ♦ బనఁగ బరఁగు
దాన మీయాజ్ఞ గైకొని ♦ నేను బోయి. 3 2125

చ. ధనపతి చెంతనుండ నను ♦ దాను గుబేరుఁడు చక్కఁ జూచి యి
ట్లనియె, మహాత్ముఁడౌ రఘుకు♦లాధిపుఁ డాయసురేంద్రు రావణుఙ్
మనుజనికాయభక్షకు న♦మానుషవిక్రముఁ జంపి నిఙ్ జయిం
చెను దురితాత్ముఁ డాయసుర♦శేఖరుఁ డీల్గుటచేత నామదిఙ్. ౪ 2126

క. పరమప్రీతి జనించెను, సురరిపు వాతండు మిత్ర♦సుతబాంధవసో

దరయుక్తుఁడై యడంగెఁ, బురవరమగు లంకయందు ♦ భూపతివరుచేఁ. ౬

ఆ. నిర్దయింపఁబడితి ♦ నీ వికఁ నాసౌమ్య
మోయుచుండు మదియె ♦ ముదము నాకు
నాజ్ఞ యిచ్చువాఁడ ♦ నతిశయకామ మీ
యదియె నాకుఁ గాన ♦ నగుగు మిపుడె. ౭ 2128

క. జనపతి రఘునందను లోకనిచయరక్షకుని మోయఁ ♦ గల్గితి వదియే
యనుపమకార్యము మదిఁ జింతను బూనక యచటి కరుగ ♦ దగునని పలికెఁ.

మ. వినుతస్వాంతుఁడు యక్షనాయకుఁడు నట ♦ వీక్షించి యిట్లాజ్ఞ చే
సిన మీ చెంతకు నేగుదెంచితిఁ బ్రతీ♦క్షింపం దగుం బ్రీతిచే
ధనదాజ్ఞం గొని సర్వభూతముల కు♦ద్దామప్రభావంబునం
గనరాకుండఁ జరింతు నీదయిన యా♦జ్ఞం బూని భూమీశ్వరా!. ౯ 2130

మ. అనినం బుష్పకవాక్యముల్ వినుచు ను♦ద్యద్బాహుశౌర్యంబునన్
గననై మించెడు మేదినీశ్వరుఁడు శృం♦గారంపుదృష్టిం గనుం
గొని యీరీతిని వచ్చినందులకు సం♦కోచంబునుం బొంద కి
ట్లనియెం బుష్పకవర్య! స్వాగతము నీ♦కౌ సంతసం బందితిన్. ౧౧ 2131

క. ధనపతి యానతి యిచ్చుట,నను సాధ్వాచారభంగ♦నామకదోషం
బనునది పొంద; దటంచున్, జనపతి వచియించి పుష్ప♦సముదయములచేన్.

తే. లాజలను మంచి ధూపము♦లను బ్రియమునఁ
బుష్పకంబును బూజించి ♦ భూరిబాహుఁ
డవనిపతి పోయి రమ్ము నా♦యాత్మఁ దలఁచి
నప్పు డరుదేరఁ దగునని ♦ యాడి మఱియు. ౧౩ 2133

క. చనునపుడు సిద్ధులను జవమునఁ దాఁకకు మెట్టిచంద♦మున నీవలనన్
గనఁ గూడదు వారలు బాధను స్వేచ్ఛఁగ నరుగుమింకఁ ♦దలఁచిన యెడకున్.

చ. అని వచియించి యర్చనల ♦ నాదృతిఁ దన్పినఁ బుష్పకంబు రా
మునివచనంబురీతి మన♦ముం దనివొందఁగఁ జేయు దిక్కునం
జనియెను; బుష్పకంబు మది♦సంతసమందుచుఁ బోప రాముని
గని భరతుండు భక్తియుతుఁ ♦ డై యుగళంబును మోడ్చి యిట్లనున్. ౧౫

సీ. విబుధాత్మ గల నీవు ♦ విశ్వంబు పాలింపఁగా నమానుషసత్త్వ♦గణము గానఁ
బడియెడు నెట్లనఁ ♦ బలికెద నోమూన మయ్యెనే దానికే ♦ నామయంబు
గలుగదు జీర్ణమై ♦ యలరని సత్త్వములకుఁ గూడ మృతియె గ♦ల్గదు మహాత్మ!
రోగమే లేక నా♦రులు ప్రసవింతురు పురుషులు సంతోష♦పూర్ణతనువు

తే. లను జరింతురు పురవాసు ♦ లనుదినంబు
హర్షమునె పొందుచున్నారు ♦ వర్ష మేది

మంచితరుణమొ యపుడె స♦మంచితముగఁ
గురియుచున్నది సుధవోలెఁ ♦ గుతలమందు. ౨౦ 2136

చ. అనిలుఁడు స్పర్శమందు సుఖ ♦ మబ్బెడులాగున మంగళంబు గ
ల్గను నిరతంబు వీచెడిని; ♦ గల్గవలె న్నిరతంబి విట్లుగా
నని ప్రజ లెల్లపౌరులును ♦ హర్షమునం బలుకంగ వింటి నం
చని భరతుండు సాధువచ♦నావళిఁ బల్కిన నాలకించుచున్. ౨౧ 2137

క. ధరణీశుఁడు రాముం డిక్కరణి సదా గల్గవలయుఁ♦గా కని మోద
స్ఫురణము గని సత్పాలన, మరుదుగఁ గావించుచుండె ♦ నార్యులు మెచ్చన్.

నలుబదియొకటవ సర్గము సంపూర్ణము

---

౪౨ - వ సర్గము

రాముఁడు సీతతో నుద్యానవనమున విహరించుట.

చ. జనపతి హేమభూషితముఁ ♦ జారుతరంబును నైన పుష్పకం
బును మరియాడఁ బంపి క్షితి♦వృత్తికతోడ నశోకనామకం
బునఁదగు నిష్కుటంబునకుఁ ♦ బోయె; ననం బది చూతవృక్షచం
దనముల రక్తచందనవ♦నంబుల నెంతయు జానుమీఱుచున్. ౧౪ 2139

సీ. అగరువృక్షము లిప్ప ♦ లా దేవదారువుల్ చంపకాశోకపృ♦క్షములు చారు
పున్నాగతరువులు ♦ పొలుచు వేగసచెట్లు పొగలేని యగ్నియ♦నఁగఁ జెలంగు
పారిజాతములు నీ♦పములు లొద్దుగచెట్లు సప్తపర్ణములు వా♦సంతములును
నాగకేసరము ల♦నఁటులు మందారంబు లమలలతాసమూ♦హములు తనర

తే. భాసిలుచుఁ గర్ణికారాఖ్య♦వనము లచ్చ
కనకకాంతుల నీనుచుఁ ♦ గ్రాలఁ గురవ
కప్రియంగుకదంబముల్ ♦ క్రమ్మియుండఁ
గోవిదారంబు లెల్లెడఁ ♦ గొమరుమిగుల. ౫ 2140

క. ఫలములఁ దగు నేరేడులు, విలసితపాటలము లెంతొ ♦ వేడుకగాఁ గ
న్నులపండువుగాఁ గ్రాలఁగ, ఫలములుకుసుమములు నిండఁ♦బరఁగుతరువుల్.

చ సురుచిరదివ్యగంధరస♦శోభితపల్లవరాజి నట్టి యం
కురముల మించి వృక్షముల♦కూటము నాటఁగ నేర్చినట్టివా
రరుదుగ దేవతావనము♦లందువలెన్ వెలయింప నొప్పు న
త్తరువులచేత శోభిలెను ♦ తద్వన మెంతయుఁ జూడ రాజిలెన్. ౭ 2142

సీ చారుపల్లవపుష్ప♦సమితిచే నలరారి [1]మత్తషట్పదతతి♦మంజులమయి
పరభృతషట్పద♦బహువర్ణపక్షిసంకులమయి పెక్కువం♦దలుగ నొప్పు

---

1 మత్తభ్రమరసంఘైః, కోకిలైః భృంగరాజైశ్చ నానావర్ణైశ్చ పక్షిభిః-అనియూ.

చిత్రచూతద్రుమ♦శేఖరంబుల మించి, యవ్వనం బలరారె; ♦ నందుఁ గొన్ని
తరువులు హాటక♦తరువులవలెఁ గొన్ని యగ్నిశిఖాకృతి ♦ నల్లె గొన్ని

తే. యంజనాకారముగ నొప్పె ♦ నమలమాల్య
ములకుఁ దగి కొన్ని పుష్పముల్ ♦ లలితపరిమ
ళములఁ దమతావుఁ దెల్పుచు ♦ నమరె; నందు
బహువిధాకారములఁ దీర్పఁ♦బడి చెలంగి. ౧౦ 2143

చ. నిరుపమవారిపూర్ణములు ♦ నిర్మలరత్నవిచిత్రభంగులున్
సురుచిరకాంతులన్ వెలయు ♦ చొక్కపుస్ఫాటికకుట్టిమంబులున్
గురుతరపంకజోత్పలను♦గుంభితముల్ వరచక్రవాకర
వ్యరవవిరాజితంబులును ♦ హర్షదహంసనినాదితంబులున్. ౧౧ 2144

ఆ అలగువానకోయి♦లలు చక్కఁగాఁ గూయ
వెలయుచుండునవియు ♦ లలితతరువి
తతులు తీరములను ♦ నతతపుష్పాఢ్యంబు
లయి చెలంగ మించు♦నవియు మఱియు. ౧౨ 2145

క. పలువిధములైన సాలంబుల శీతగ్రావనివహ♦ముల నొప్పెడు తా
వులనుఁ మించెడుసరసులు, వెలయఁగ నాయుపవనంబు ♦ వేడ్క నొసంగన్.

క. వనమున నందొకచోటన్, ఘనతర వైడూర్యమణిని♦కాయమురీతిం
గనఁబడుపచ్చికబయలులు, మనమునకుం బ్రీతి నీయ ♦ మఱియు నెసంగన్.

చ. తరువులు పూచియుంటఁగ న♦దాగతి పైఁ బ్రసరింపఁగా సుమో
త్కరములు రాలి మూలముల♦దాపున శయ్యకుఁగాఁ జెలంగుప్ర
స్తరములపైని నిండ నవి ♦ తారలతోఁ గనుపట్టుచున్నయం
బరమువలెం గనంగనయి ♦ భాసిలుచుండె విచిత్రరీతిగన్. ౧౩ 2148

క. సురపతి నందనము వలెన్, బరమేష్ఠినిర్మితము ♦ భాసిలు నాచై
త్రరథమురీతిన్ శ్రీరఘువరునుద్యానంబు వెలసె ♦ భవ్యతరంబై. ౧౪ 2149

క. పలువిధములైన యాసనములఁ దీఁగెల జొంపములన♦మూహములను మి
క్కిలి మించునశోకంబును, లలితగతిం జొచ్చె నాయి♦లాపతిసతితోన్. ౧౫

క. కుసుమస్తబకయుతంబై, యసమానవిభూతి నలరు ♦ నాసనముపయిన్
వసనంబుఁ బఱుపరాజిలఁగ సముచితరీతి రాజ♦కాంతుఁడు సతియున్. ౧౬

ఆ. కూరుచుండి; రంతఁ ♦ గోమలికయిఁ బట్టి
చెంతఁ గూరుచుండఁ ♦ జేసి శుద్ధ
మానసమును గూర్చు ♦ మైరేయసుధ విచ్చె
శచియు సుధను బతి కొ♦సంగునట్లు. ౧౭ 2152

సీ. వివిధమాంసంబుల ♦ వివులచిత్రఫలంబులను గింకరులు చక్క ♦ మనుజపతికి
నాహారమున కిచ్చి ♦ రప్పుడె; నృత్తగీతముల నేర్పఱులయి ♦ ధన్యరూప
మున నొప్పుబాలికల్ ♦ జనపతిముందటఁ బానమదంబునఁ ♦ బరఁగి యాడి;
రంతఁ రంజిలఁజేయు ♦ నట్టి శ్రీరాఘవుఁ డమలధర్మాత్మకుం ♦ డతులభూషి
ఆ. తాంగుఁ డట్టులాడు ♦ నామనోహరరూప,ములఁ జెలంగు నంగ♦నలను బ్రీతి
నందఁ జేసె యుక్త♦సుగు దానములచేత;, నచట సీతతోడ ♦ నలరు నృపతి.
క. పరమాస్తరణంబునఁ దగి, యరుంధతియుక్తి నలరు♦నట్టి వసిష్ఠుం
బురుడించుచుఁ దేజంబున, నరుదుగ రాజిల్లె నమరు ♦ లౌరా యనఁగన్. ౨౩
చ. జనపతి సంతసం బలర ♦ జానకి నచ్చరమిన్నవంటి చ
క్కనితనుసంపదన్ వెలయు♦కాంతను రంజిలఁజేసెఁ జక్కఁగా
ననుదిన మాయమర్త్య లట్లు; ♦ లందుఁ దమిన్ విహరించు జానకీ
జనపతి దేవదేవులకు ♦ సాంద్రసుఖావహమై యజస్రమున్. ౨౪ 2155
ఆ. మంగళంబు నిడు స♦మయ మిది శిశిరంబు, చాల గడచె; నిట్లు ♦ సరసకేళిఁ
దేలు వారి కట్టి♦కాలంబునకుఁ బది, వేలయేండ్లు వయను ♦ వేగ చెల్లె. ౨౫
ఆ. శిశిర మదియుఁ జక్కఁ♦జెల్లె భోగదమయి;,జనపతీంద్రుఁడు దివ♦సమున మొదటి
భాగమందు ధర్మ♦భంగుల నెఱిఁగిన,వాఁడు గాన దాని♦వరుసఁ దీర్చి. ౨౬
క. మిగిలిన దినభాగము తా, నగణితభూతిం జెలంగు♦నంతఃపురమం
దు గడిపె జానకియుం దన, మగనివిధంబునను ధర్మ♦సహితపథమునన్. ౨౭
క. సురకార్యంబుల నొనరిచి, పరమప్రమదమున సాధు♦భక్తి శ్వశురులన్
నిరతము పూజించెడు న,న్వరుసం బూర్వాహ్ణమందు ♦ వదలనికడఁకన్. ౨౮
తే. పూజలం దన్పుచుండె; నా♦పూవుఁబోఁడి
యంతట విచిత్రసువిభూష♦ణాంబరములఁ
దాల్చి రాముని సేవింపఁ ♦ దా నరుగును
శచి మహేంద్రుని సేవింపఁ ♦ జనువిధమున. ౨౯ 2160
చ. కనకవిభూషణావళులఁ ♦ గ్రాలుచు నుంగళమూర్తిమీఱ వ
చ్చిన జనకాత్మజాతఁ గని ♦ చిత్తమునం బ్రమదంబు నొంది చ
క్కనివిధి నున్న దా నవని♦కాంతుఁడు రాముఁడు పల్కుచుండు; నం
త నొకట శ్రోణిభారమునఁ ♦ దగ్దయు మించుచు వచ్చుపత్నినిన్. ౩౦* 2161
చ. సురసుతఁ బోలుదానిఁ గని ♦ చొక్క పుఁబ్రీతిని జానకీ! సునో
హరతనుభాసురా! యలరె ♦ నౌర యపత్యము నాకు నేటి కీ
వరుస; నికేమి గావలయు ♦ నారక తెల్పుము తెచ్చి యిత్తు సుం
దరి! యన సుస్మితం బలర ♦ ధాత్రికుమారి వచించె భర్తతోన్. ౩౧ 2162

* శ్వరూపిణా మకరో త్వాజామ్-అనిమూ.

సీ. ప్రాణేశ! జాహ్నవీ♦పరిసరంబున నున్న యుగ్ర తేజంబుల ♦ నొప్పుమునుల
వౌ తపోవనముల ♦ ననువొందఁ జూడంగఁ దలఁతు నయ్యవి పవి♦త్రంబు లౌట;
నందలిమాను ల♦హారహంబు ఫలమూలభక్షకులై యుండు♦వారు గాన
వారల సత్పాద♦వారిజంబులఁ గొల్చి యుండనౌ ననెడి యీ♦యొక్క వాంఛ

తే. మనమునం దున్నయది యొక్క♦దినమె యైన
నందు నివసింపఁ గోరెద ♦ నమరవంద్య!
యందు ఫలమూలములఁ దిన ♦ నభిలషింతు
ననిన నక్లిష్టకర్ముఁ డ♦య్యవనిపతియు. ౩౪ 2163

క. కానిమ్ము యొనరించెద, నే నిక్కే యని ప్రతిజ్ఞ ♦ నృపతి యొనరుపం
గా నెలఁత తమిఁ జెలంగెను;, జానకితో మరలఁ బల్కె ♦ క్ష్మాపతి ప్రీతిన్. ౩౫

క. మనమున నంతస మందుము, చనవచ్చున్ రేపె నుంత ♦ నంశయము నెదన్
గనకుండు మనుచు మైథిలి, మన మూఁడిలంగఁ బలికి ♦ మానము గనుచున్.

తే. ఒకముహూర్తము ధ్యానించి ♦ యువిద యిట్టి
వాంఛఁ దెల్పెన యేమని ♦ వరుసఁ దలఁచి
చింతచే వ్యాకులంబగు ♦ చిత్త మొప్ప
మధ్యకక్ష్యాంతరం బొందె ♦ మానధనుఁడు. ౩౭ 2166

నలువదిరెండవ సర్గము సంపూర్ణము.

౪౩-వ సర్గము.

చారుఁడు రామునితో లోకాపవాదముఁ దెల్పుట.

చ. తనసఖు లెల్లఁ గొల్వఁ బ్రమ♦దంబున హాస్యకథావిచక్షణుల్
మన మలరంగఁ జేయునటు ♦ మాటలఁ బల్కెడు పండితుల్ తనుం
గనఁ జనుదెంచి కొల్వ నట ♦ క్ష్మాపతివర్యుఁడు కూరుచుండె నా
ఘనసుతులందునన్ విజయు, ♦ డాశ్యప,పింగళ,కాళియాహ్వయుల్. ౧ 2167

సీ. మధుమత్తకటులును♦మాగధ భద్రులు దంతవక్త్రనురాజు ♦ లెంతొ ప్రీతి
నలరంగ బహువిధ♦ములగు కథల్ పరిహాసయుక్తంబు లౌ♦నట్లు పల్కి
రాఘవు చిత్తంబు ♦ రంజిల్లఁ జేసిరి; సమ్మోదమున రాము♦చంద్రుఁ డట్టి
గాథల వినుచు నొ♦క్క కథ వచించెదుతెఱి నిట్టు లనియె భ♦ద్ర! పురమందు

తే. జనపదంబుల నాదువి♦షయము నెట్లు
పలుకుచుందురు జానప♦దులును బౌరు
లవనిజాతను గూర్చియు ♦ నాసుమిత్ర
పట్టి యగులక్ష్మణుం గూర్చి ♦ భరతుగూర్చి. ౨ 2168

క. అనుజుండగు నాశత్రు,ఘ్నుని గూరిచి కైకఁ గూర్చి ♦ నూతనముగురీ
తిని బల్కుచుందురో యే,ఘని వానిఁ దాఁపకుండ ♦ ననువుగఁ జెపుమా. ౬

క. నూతనరాజ్యము నొందిన, భూతలపతి కెఱుకపడఁగఁ ♦ బోలును వార్తా
వ్రాతం బన విని భద్రుఁడు, చేతస్సంశయము నొంది ♦ చేమోడ్పు తగన్.

క. పలికె మహాత్మా! నగరం,బుల మిమ్ముం గూర్చి పౌర♦పూగము శుభగా
థలఁ బల్కుచుండు మఱి దశ,గళవధసంప్రాప్తవిజయ♦గాథను మిగులన్. ౭½

క. మనపౌరులు నిత్యం బో,జననాథా! పలుకుచుంద్రు ♦ చక్కఁగ ననఁగా
విని భద్రుతోడ నిట్లని,యెను; రాముం డోయి భద్ర!♦యీవిషయమునన్.

క. వినిపింపు మున్నదున్న, ట్లనవద్యముగా సమగ్ర ♦ మని మఱియు ననున్
మనవారు శుభాశుభరీ,తిని బల్కెడుమాట లెల్లఁ ♦ దేటపఱచినన్. ౯ 2173

తే. మంచికార్యములను జేసి ♦ మానివేయఁ
దగినపనులను మానంగఁ ♦ దగును గాన
నిర్భయంబుగ నేచింత ♦ నీవు గనక
పల్కుమా పౌరులును జాన♦పదులు చెలఁగి. ౧౦½ 2174

క. పలుకుదు రేమని పాపో,క్తులు వానిని వినఁగ నాకుఁ ♦ గోర్కి కలదు నం
చలరారు సురుచిరోక్తులఁ, బలికిన భద్రుండు వానిఁ ♦ బాటించి మదిన్.౧౧½

క. కరముల నొగ్గి నచించెన్, గురుబాహుని రాముఁ గాంచి ♦ క్షోణీశవరా!
పురజనులు పల్కుచుండెడు,కరణి శుభాశుభములైన ♦ కథల వచింతున్. ౧౨½

ఆ. చత్వరముల విపణి♦శాలల బాటల, వనములందును నుప♦వనములందుఁ
బలుకుచుందు రిట్లు ♦ వార్ధి బంధించెను, మున్ను చూడలే ద♦దెన్నఁడైన.౧౩½

క. సురలకుఁ గూడ దురాసద, మరయఁగ నీకార్య మాను♦గారివరుఁడు దు
స్తరబలుఁడు దురాధర్షుఁడు, పరికింపఁగ రావణుండు ♦ బలయుతుఁ డగుచున్.

క. అనిఁ బడియె భల్లుకేంద్రులు, వనచరులును రాక్షసులును ♦ వశవర్తులునై
తనమాటయుండె మెలఁగిరి, దనుజేంద్రుని రావణుని ని♦తాంత మడంపన్.

చ. ధరణికుమారికన్ విగతి ♦ దారుణదుఃఖను రావణుండు సం
గరమున నీల్గినం గొనుచుఁ ♦ గాఱియపెట్టునమర్షఁ బాసి యీ
పురమున కేగుదెంచె; రఘు♦పుంగవుచిత్తము నొత్తనోఁ గదా
తరుణిని గూడునాపుఖముఁ ♦ గా నని చెప్పెధిగాఁ దలంచెని. ౧౬ 2180

చ దనుజవరుండు పూర్వము ని♦తాంతబలం బలరార జానకిం
దనతొడమీఁద నుంచుకొని ♦ దక్షిణభాగమునందు వెల్గుప
త్తనమున కేగి యందొకట ♦ దస్యుఁడు నాఁగ నశోకనామకం
బునఁ దగువృక్షవాటికను ♦ బొంగెడువేడుక నుంచి రాక్షసీ
జనవశయై మెలంగునటు ♦ చక్కఁగఁ జేయఁడె దుష్పథంబునన్. ౧౭½ 2181

మ. పరునింటన్ నివసించియున్న తరుణిన్ ♦ బాగంచు(దా నెంచె భూ
వరు(డేమాత్ర మయుక్తమంచును దలం♦పం డింక నింటింట నుం
దరు లేతప్పు లొనర్చినం గ్రుధ దగన్ ♦ దండింప నౌనే మహీ
వరు(డేరీతిని గార్యముల్ నడుపు నా♦థంగిన్ బ్రజల్ చేయనౌ. ౧౯ 2182

చ. అని యిటు పెక్కురీతుల మ♦హాత్మ! వచింతురు నాగరుల్ తమం
తన మతి పల్లెలందును జ♦నంబు లిదే పలుకంగ(జొచ్చి; రం
చను పలుకుల్ చెవిం బడ(గ ♦ నానరదేవు(డు చాల నార్తి(బొం
దినయటు లుండి మిత్రులగు ♦ ధీరుల వారల(గాంచి చింతతోన్. ౨౦౫

తే. పలుకు లియ్యవి రీతిగ(♦ బ్రబలె ధరణి
నింక నెట్లుగ నడువనో ♦ నెఱుగ(గ(జెప్పు(
డన్న వారెల్ల(బృథ్విపై ♦ నట్టె శిరసు
లలర(బడి వందనంబులు ♦ సలిపి యనిరి. ౨౦౫ 2184

చ. పలు కిది యెల్లెడన్ బ్రబలె(♦ బౌరులు లాడుదు రిట్లు సుంతయే(
దల(పరు మంచిచెడ్డలవి♦ధం బిది యంచును సంశయంబు లే
కలయక పల్కుచుందు రని ♦ యానఘు లాడినరీతి నెమ్మదిం
దల(చి రఘూద్వహుండు సఖి♦తల్లజు లేగ ననుజ్ఞ నిచ్చుచున్. ౨౩ 2185

నలువదిమూ(డవ సర్గము సంపూర్ణము.

---

౪౪ - సర్గము.

రాము(డు జనాపవాదము దెలుప(దమ్ముల నేకాంతమున(బిలిపించుట.

చ. తనచెలికాండ్ర(బంపి గుణ♦ధాము(డు కార్యముచేయువై ఖరిన్
మనమున నిశ్చయించుకొని ♦ మాట యిదిట్లు జనించెనే యహో
యని పరమార్తి ద్వారమున♦యందు వసించెడు సేవకుం గనుం
గొని యిటు పల్కె; సాధుగుణ♦గుంభితు లక్ష్మణు(బ్రీతిపాత్రునిన్. ౧౫ 2186

క. ఘనభాగ్యుని భరతుని నా,యనుజుం డపరాజితుండు♦నయి తగు శత్రు
ఘ్నుని దోడి తెమ్ము వేగము, యన రామునివాక్యజాల ♦ మాదృతిమీఱన్. ౨

చ. విని శిరసావహించి భట♦వీరు(డు దోసిలి యొగ్గి చిత్తమం
చని చని యానుమిత్రతన♦యాగ్రజు లక్ష్మణు(గాన(బోయి యా
తనిసదనంబు చొచ్చి నృప♦శేఖరు(డిప్పుడు మిమ్ము(జూడ(గో
రె ననుచు దోసిలొగ్గి మృదు♦రీతి మహాత్మునితో వచించుచున్. ౩౫ 2188

క. త్వరగా దర్శనమున కో,ధరణీశకుమార! పోవ(♦దగు నన నట్లే
యరిగెద నని రామాజ్ఞను, శిరస్సునం దాల్చి రథము ♦ చెచ్చెఱ నెక్కెన్. ౪౫

చ. అరదము నెక్కి రామునిగృ♦హంబున కేగె; రథంబుమీ(ద న
ట్లరిగెడు లక్ష్మణుం గనుచు ♦ నాభటవీరు(డు వేగ పోయి యా

భరతుగృహంబుఁ జేరి యతిభక్తిఁ గృతాంజలియై యుడంకువన్
ధరణివిభుండు మిమ్ముఁ గనఁ దాఁ దలపోసెడు నంచుఁ దెల్పినన్ ౯ 2190

చ. భరతుఁడు రాఘవానుమతిఁ బల్కెడు ద్వాస్థునిపల్కు లెన్ని యా
దరమునఁ గాల్నడం జనియెఁ దత్క్షణమే; బలశాలి యాతఁ డి
ట్లరుగుటఁ గాంచి లక్ష్మణుఁ బ్రియానుజుఁ డున్నెడ కేగి భక్తితోఁ
గరముల మోడ్చి రాఘవుని కాంక్షను దెల్పె వినీతుఁడై తగన్. ౧౦ 2191

క. చనుదెమ్మా! రాముఁడు నిన్, గన నెంచెడు లక్ష్మణుండు కడువడి మీరన్
జనియెన్ భరతుం డేగెను, ఘనకీర్తీ! నీవు రమ్ము కడువడి ననఁగన్. ౧౧

ఆ. ఆసనంబునుండి యట్టె లేచి ధరిత్రిఁ, బడి నమస్తులు భక్తి సల్పి
రాముకడకుఁ బోయె; రయమున ద్వారస్థ,భటుఁడు వేగ పోయి పలికె నిట్లు.

చ. అనుజులు వచ్చి వాకిట మహావినయంబున నున్నవారు నా
విని రఘునందనుండు మది వేఁచెడు చింతను బ్రుంగి మోము వా
ల్చి నిలిచియున్న యాభటుని శీఘ్రము తమ్ములఁ దోడితెమ్మటం
చనునయ మొప్పఁ బల్కె సహజావళి నాకును జీవితంబు నూ!. ౧౩ 2194

తే. నాబహిఃప్రాణములు వారె నాకుఁ బ్రియులు
వారె కావునఁ దోడ్తెమ్ము వైళమ యన
నతఁడు చని చెప్ప రాజాజ్ఞ నంది శుక్ల
వస్త్రధారులు వినయతత్పరులు నగుచు. ౧౪ 2195

క. భరతాదులు ముగ్గురు చొచ్చిరి రాముని చారుసౌధసీమ; నచట భూ
వరుమోము రాహు వేఁచం,గర మూర్తిం బొందు చంద్రుకరణిఁ గనఁబడెన్.

క. ద్యుతిబాసిన సంధ్యాసమ,యతపనురీతిం గనంగనైన రఘువిభున్
జ్యోతిలేని బాష్పపూర్ణా,యతనయనుని ధీబలాఢ్యు నన్నను తీరున్. ౧౬

క. విరహితరుచియగు పద్మము,కరణిం దగుమోముతోడఁ గలవిలపడుభూ
వరుఁ గాంచి సత్వరంబుగఁ, జరణంబులు తలల సోఁకు చంద మ్మలరన్. ౧౭

ఆ. వందనములు చేసి యంద అచ్చట నిల్వఁ
బడిరి; రాముఁ డంత బాష్పములను
విడిచి యూరకుండి, విభుఁ డంతఁ వారిఁ
గౌఁగిలించుకొనుచుఁ గళవళించె ౧౮ 2199

క. ఆసనములఁ గూర్చుండుం, డోసమధికశూరులార! యొప్పుగ మీరే
నానర్వస్వము జీవిత, మేసరణిం గనిన నన్య మింకం గలదే. ౧౯ 2200

క. మీ రార్జించిన రాజ్యం, బీరీతిగ నేలువాఁడ నెల్లవిధములన్
మీరలు శాస్త్రవిచక్షణు, లాగయుఁగా బుద్ధిమంతు లగుదురు గాదే. ౨౦

క. ననుఁ గూర్చి సకలవిధములఁ, గనుయుగ్మము దెఱచి వెదుకఁ♦గాఁ జనుననుచున్
జనపతి తనదువిచారం,బును దెల్పిన రాముపాక్య♦మును జక్కంగన్. ౨౧

తే. తెలియఁ జాలక యాసోద♦రులు కలంగి
మనసు లుద్విగ్నము లగుచు ♦ జనపతివగు
నాశయం బిది యని తెలి♦యంగ రామి
బదులు చెప్పక యుండి రం♦ప్పట్టునందు. ౨౨ 2203

నలువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౪౫ - వ సర్గము.

రాముఁడు లోకాపవాదమును దెల్పి లక్ష్మణునితో సీత నడవుల విడిచి రమ్మని చెప్పుట

సీ. ఆసనమ్ములయందు ♦ నారీతిఁ గూర్చుండి దీనచేతస్కులై ♦ తెల్లవోయి
యున్నతమ్ములఁజూచి ♦ యున్నయిట్లనిపల్కె మోమెండఁగా; భ్రాతృ♦ముఖ్యులార!
మీకు శుభంబగుఁ ♦ గాక నామాటల నాలకింపుఁడు చిత్త♦మందు వేఱు
గాఁ దలంపక శ్రద్ధ♦గా వినుం డిత్తఱి నాభార్యయైన జా♦నకివిషయము

తే. నందుఁ బౌరులచిత్త మె♦ట్లల రెనొక్కొ
తెలిసికొనుఁ డింకనైనఁ బౌ♦రులును జాన
పదులు పల్కెడు నపవాద♦వాక్యులు విన
మనసు గలఁగెడుఁ ద్రుంగెడు ♦ మర్మములును. ౪ 2204

క. [జనపదముల నగరంబుల, జనకజచారిత్రమందుఁ ♦ జక్కనియంకం
బును గల్పించిరి కుమతులు, చనునే యాలించి వాని ♦ సైఁపఁగ నాకున్.]

క. జననం బిక్ష్వాకుకులం,బున నాకుం గల్గె నాదు♦పూర్వులు పూజ్యుల్
జనకునినద్వంశంబున, జనియించెను సీత సుగుణ♦సముదయ మొప్పన్. ౫

క. తెలియుదురు గదా కానన,ముల మే ముండంగ దనుజ♦ముఖ్యుఁడు సీతన్
బలవంతమ్ముగఁ గొని చన, నలఘుబలం బొప్ప నేను ♦ నవిఁ జంపుటయున్. ౬

చ. దనుజు వధించి యచ్చటనె ♦ ధాత్రికుమారిక లోఁ దలంచి యి
ట్లని తలపోసినాఁడ నసు♦రాలయమందు వసించియున్న యీ
జనకజ నెట్లయోధ్యకు నె♦సంగెడు వేడుకఁ గూడి పోవనో
నని యటమీఁద నాతరుణి ♦ యగ్నిని జొచ్చెను బ్రత్యయార్థమై ౭ 2205

క. వినియే యుందురు మీరలు, జనకజ శుచిఁ జొచ్చె ననుచు ♦ సౌమిత్రీ! నీ
కనులారఁ జూచితివి గద, దనుజులు నిర్జరులు చూచి ♦ తగుఁ దగు ననుటల్.

ఉ. వింటివి గాదె యగ్నియును ♦ విశ్వ మెఱుంగఁగఁ బావనాంగి వా
ల్గంటి యిదా సుసాధ్వియనెఁ ♦ గాదె నభంబుననుండి వాయు వి

ట్లంటయుఁ జంద్రసూర్యులు మ♦హామౌని నిర్జరసన్నిధిన్ మనః
కంటకమూఱఁ బాపమనఁ♦గాంత యెఱుంగదు నా వచించుటల్. ౯౹

క. వినియుందువు గద గంధ,ర్వనిర్జరుల చెంత నిట్టి♦భంగి జరగుటల్
కనకాంగి సాధుశీలయె, గనుకనె యాలంకయందుఁ♦గడు మోదమునన్.

క. సురనాథుఁడు జానకి నా,కరమున నర్పించె నేనుఁ♦గామిని మదిలోఁ
బరిశుద్ధఁగా నెఱుంగుదు, నిరుపమకీర్తిం జెలంగు♦నెలఁతయు సతమున్.

ఆ. ఇన్నివిషయములను♦మున్ను పరీక్షించి, నాతి నిటకుఁ దెచ్చి♦నాఁడ నిపుడు
కలిగినట్టి దూఱు♦కళవళింపఁగఁ జేసె, నకట! హృదయశల్య♦మగుచునన్ను.

ఉ. పౌరులదూఱు గొప్పదయి♦పర్వెడుఁ బల్లెలయందుఁ గూడ నీ
పౌరులపాటయే వెలసె♦బాగుగ నెవ్వని దుర్యశంబు లీ
ధారణిఁ బాడఁగాఁబడునొ♦తన్నినదంబు చెలంగుదాఁక నా
పూరుషుఁ డేగు నీచమగు♦భూమికి నిశ్చయ మిద్దియాఁ గదా. ౧౩౹ 2214

ఆ. అమరవరులు దుర్య♦శమును నిందింతురు
కీర్తి లోకవినుతి♦కిం దగియెడు;
నెల్లపనులు మహిమ♦నెసఁగు పెద్దలు చేయఁ
బూనుదురు యశంబుఁ♦బొందఁ గోరి. ౧౪౹ 2215

క. నే నపవాదభయంబున, మానుదు నాజీవితంబు♦మఱియున్ మిమ్మున్
మానవసింహులఁ బాయుదు, జానకి నిఁకఁ జెప్ప నేల♦సాధువులారా! ౧౫౹

క. కనుఁగొనుఁడు శోకసాగర,మునఁ బడి తపియించువాని♦మ్రుం దిట్టివిధం
బున దుఃఖము నే నెన్నఁడు, గనినదియే లేదు దీని♦కంటెఁ బెనువగల్. ౧౬౹

క. ధరణిం గల్గవు; లక్ష్మణ!, త్వరపడి యుదయమున రేపె♦దరలుము రథమా
ధరణిజతో నెక్కుము వే, తరలి సుమంత్రుండు రథముఁ♦దగువడిఁ దోలన్.

క. మన దేశము నవ్వలఁ గం,గను దాఁటు మనంతరమునఁ♦గ్రాలుతటమునన్
మునిపతియగు వాల్మీకిము,నినివాసము చెన్నుమీఱు♦నిర్మల మగుచున్. ౧౮

క. సురవాసం బట్లది యె, వ్వగునను గన నసదృశముగఁ♦బరఁగుఁ దమన నా
నిరుపమవీచీసంయుత,తరంగిణీతీరమందుఁ♦దగు నదియందున్. ౧౯౹ 2220

మ. జనశూన్యంబగు భాగమందు ధరణీ♦జాతన్ దగన్ డించి వే
చనుదెమ్మా! శుభ మొప్పు నీకు మదిలో♦సందేహముం బొందఁగాఁ
జన దిప్పట్టున మాఱు చెప్పఁ దగ దే♦చందంబునన్ సీతఁ గూ
ర్చినపల్కుం బలుకంగరాదు చనుమా♦శీఘ్రంబుగా లక్ష్మణా!. ౨౦ 2221

క. ఇది తగు నిది తగదని యీ, యదనునఁ బల్కంగ నీకు♦నర్హము గాదీ
యుది చేయరాని దని పల్కెదవే నవిప్రీతి కల్గుఁ♦గినుకయుఁ బొడమున్.

తే. ప్రీతి నాపయి నుండునే ♦ సీతటి నిది
మంచి దిది చెడ్డదని చెప్ప ♦ నెంచవేదు
నాదు పాదములాన ప్రా♦ణములయాన
బదులు పలుకకు మనుచు నో ♦ ట్టిదియె యిడితి. ౨౩ 2223

సీ. ఎవ్వరైనను నన్ను ♦ నీవిషయంబున ననునయింపఁగఁ బూను♦కొనెద రట్టి
వారు నాకహితులే ♦ యేరీతిఁ దలఁచిన మదభీష్టఘాతుకుల్ ♦ మాట లేల?
నను గౌరవింతురే ♦ ననుఁ జెప్పినది చేసి ప్రేమింతురేని మా♦టేమి పలుక
కుండ సీతను గొని ♦ యుగ్రకాననముల విడిచి రాఁదగు నాజ్ఞ ♦ విడువకుండ
తే. మునుపె నాతోడఁ బల్కె నీ♦జనకతనయ
జాహ్నవీతీరమునఁ గల్గు ♦ సన్మునియుట
జముల విహరింపవలయుఁ గా♦మ మిది నాకు
ననుచుఁ గావునఁ దీర్పంగ ♦ నగును దాని. ౨౪ 2224

క. అని పల్కుచుఁ గాకుత్స్థుం, డనవరతాశ్రుప్రపిహిత♦మగు నక్షియుగం
బున ధర్మమతిని శోకంబున హృదయముకలఁగ నొక్క♦మొగి వెతఁబడుచున్.

తే. అనుజులం గూడి నిట్టూర్పు ♦ లట్టె భూరి
భుజగ మట్లుగఁ బుచ్చుచుఁ ♦ బోయె లోని
కట్టె సోదరు లత్యార్తి ♦ నలజడిఁ గని
యాత్రియామను బుచ్చి రే♦మనక యెట్లొ. ౨౬ 2226

నలువదియైదవ సర్గము సంపూర్ణము.

---

౪౬ - వ సర్గము.

లక్ష్మణుఁడు సీత నరణ్యములకుఁ బిలుచుకొని పోవుట.

క. చనియెఁ ద్రియామ యదెట్లో, జనవిభుసోదరుఁడు వగల♦స్వాంతము దూలం
గను మో మెండఁగ సారథిఁ, గని పల్కె మహీశునాజ్ఞఁ ♦ గళవళపడుచున్.

క. అరదము సుందరముగ హయ,వరములతోఁ గూర్చి చక్క ♦ భాసిల్లెడు సుం
దరరత్నమయాసనమును, ధరణిజకై యేర్పఱుపుము ♦ ధరణిపునాజ్ఞన్. ౨

చ. జనకజ పుణ్యకర్మముల♦సంగతిఁ బాయనిమానివర్యులం
గనుఁగొన నాశ్రమంబులకుఁ ♦ గ్రన్ననఁ బోవఁ దలంచె నేను న
మ్మునియుటజంబులన్ విడువఁ ♦ బోలును వేగ రథంబు గట్టు; మం
చనిన సుమంత్రుఁ డట్లె యని ♦ యశ్వహయంబులఁ బూన్చి చక్కఁగన్. ౩

క. సురుచిరమై సుఖశయ్యా, పరియుతమై రమ్య మగుచు ♦ భాసిల్లెడు నా
స్తరణంబున నొప్పుచు సుం,దరముగ శోభిల్లఁగా ర♦థంబు నొనర్చెన్. ౪

చ. అరదము దెచ్చి మిత్రగణ♦హర్షద! స్యందన మిద్ది సిద్ధమై
పరఁగె ననంతరక్రియను ♦ బాయక చేయుము నాఁగ లక్ష్మణుం
డురుతరదుఃఖవేదనల ♦ నొందుచు నుండియు భూపతీంద్రుమం
దిరమును జొచ్చి సీతఁ గని ♦ దీనత నిట్లని పల్కె మెల్లఁగన్. ౮ 2231

క. కోరితి వఁట యోతల్లీ!, భూరమణుని వర మొకండు ♦ మునిపల్లెలకుం
జేరువుమా జానకి నని, శ్రీరాముం డాజ్ఞ నాకుఁ ♦ జేసెను గానన్. ౯ 2232

సీ. గంగచెంతను జక్కఁ♦గా నొప్పునాశ్రమముల నిన్ను రామాజ్ఞఁ♦దలఁచి విడిచి
వచ్చెద నే మాని♦వరులుండు రచ్చోట నయ్యాశ్రమములు పు♦ణ్యంబొసంగఁ
జాలియుండును నిన్నుఁ ♦ జయ్యనఁ గొనిపోయి విడిచి రాఁదగు నని ♦ విన్నవింప
మహితాత్ముఁడైన ల♦క్ష్మణుపల్కు లాలించి యధికసంతోషంబు♦నంది గమన

ఆ. మునకు నుత్సహించె ♦ ననుపమరత్నముల్
వస్త్రములును మునుల♦పత్నులకు నొ
సంగఁ గొనుచు సీత ♦ చయ్యనఁ బోసంగఁ
బయనమయ్యె నామె ♦ స్వాంతమందు. ౧౦ 2233

క. మునిపత్నుల కీవస్తువు,లను భక్తి నొసంగుదాన ♦ లలితము లీర
త్ననికరములువస్త్రంబులు, మునిసతులు గ్రహించి మోద♦మును గనుదురొగిన్.

చ. అన విని లక్ష్మణుండు విన♦యంబున నట్ల యొసంగవచ్చు నం
చని రథ మెక్కఁజేసి జన♦కాత్మజతోడఁ బ్రయాణమయ్యె; స్యం
దన మది వేగ పోయె హయ♦తల్లజముల్ పరువెత్తుచుండ రా
మునిదగునాజ్ఞ స్వాంతమును ♦ ముంపఁగ దానినె సంస్మరించుచున్. ౧౨

మ. చనుచుండన్ సిరిఁ బెంచు లక్ష్మణునితో ♦ స్వాంతంబు దూలంగ ని
ట్లనియెన్ జానకి; పెక్కురీతులను జి♦హ్నంబుల్ మహాదుష్ఫలం
బును నీయందగు నట్టివే కనఁబడం ♦ బూనెన్ మదంగంబు కం
పనముం బొందెడు దక్షిణాక్షి యిదె కం♦పంబుం గనం జొచ్చె నా
మన మస్వస్థతఁ దూలుచున్నయది యో♦క్ష్మాపాలపుత్రోత్తమా!. ౧౩ 2236

సీ. ఒకప్రక్క నొత్సుక్య♦మొకవంకనధృతియు నతిశయంబులుగాఁగ♦నమరెమదిని
బుణ్యాశ్రమంబులఁ ♦ బొడఁగను నాకాంక్ష యంతకంతకుఁ దగ్గు♦నట్టు లున్న
దోపృథులోచనా! ♦ యుర్వి శూన్యంబుగాఁ గన్పట్టుచున్న ది♦క్కాలమందు
భ్రాతృవత్సలుఁడవు ♦ పరమచిత్తుండవు కుశలమే? మీయన్న♦కును వచింపు

తే. మత్తలకు నింకనుం గల్గు♦నుత్తములకు
క్షేమమే కద? చక్కఁగా ♦ నేమి దాఁప
కుండ వీరవరా! తెల్పు ♦ మొగిఁ బురమున
జనపదంబున నెల్లర♦కును శుభంబె?. ౧౪ 2237

చ. అని యిటు పల్కి దేవతల ♦ నంజలినిం గొని వేఁడె; లక్ష్మణుం
డును జనకేంద్రపుత్రిక క♦డుం బచియించిన యర్థ మెన్ని యా
జనకజ కట్టె మ్రొక్కి తన♦స్వాంతము దూలుచునుండినం ముదం
బును గనినట్టు లెల్లరను ♦ మోదముతోఁ జెలువారువారలే. ౧౯ 2238

చ. అని వచియించి గోమతి మ♦హానదితీరముఁ జేరి యాశ్రమం
బున నివసించి యాదినముఁ ♦ బుచ్చి ప్రభాతమునందు లేచి సూ
తుని గని లక్ష్మణుం డనియెఁ ♦ దోడన వాజులఁ గట్టి స్యందనం
బు నడుపు జాహ్నవీసలిల♦ముం దలఁ దాల్పఁగ నొప్పు నా కిఁకం. ౨౦ 2239

క. గిరివరమగు హిమగిరిపైఁ, బరమేశుఁడు త్ర్యంబకుండు ♦ పావనగంగం
శిరమున ధరించుచాడ్పునఁ, బరమప్రమదమునఁ దాల్తు ♦ భవహర మనుచుం.

క. అన విని సుమంత్రుఁ డతిజవ,మున మనమును మించు వాజి♦ముఖ్యంబులఁ గ
ట్టెను నాల్గింటిని నవ్వల, జనకజఁ గని దోసి లొగ్గి ♦ సాధ్వీమణిరో!. ౨౨

క. అరదము నారోహింపుము, పరమప్రసూనంబు నిచ్చు ♦ పావనగంగం
ద్వరఁ జేరుద మన నామెయు, నరదము నతఁ డన్నయట్టు ♦ లారోహించెం.

క. జనకకుమారిక లక్ష్మణుఁ, డనఘుండు సుమంత్రుఁ డట్టె ♦ యరదము నెక్కం
జనియె రథం బది; యాయత,సునయనయగు జనకరాజ♦సుతయునరుగుచుం.

క. ఏనోనాశిని గంగం, గానం ద్వాఁగవడెను చిత్త♦కంజముతోడం
దా నాదినార్ధ మేగిన, మానితభాగీరథియు న♦మానుషశక్తిం. ౨౫ 2244

క. అలరారుచుండఁగను గాంచె లక్ష్మణుఁడు జహ్నుతనయఁ ♦ జెచ్చెరఁ గని భీ
తిలఁ జేయఁజాలు రవమున, విలాపమును జేసె సీత ♦ వింతగ నతనిం. ౨౬

క. పరమాతురునిం గాంచుచుఁ, ద్వరపడి ధర్మజ్ఞ! యేడ్వఁ♦దగు కారణముం
బరికింపఁ జాలఁ జెప్పుము, చిరాభిలషితంబు దేవ♦సిద్ధవినుతముం. ౨౭ 2246

క. భాగీరథీజలంబగు, నీగంగాతీర మొంది ♦ యిటు లేడ్వంగా
నోగుణరత్నాకర! చెపు,మా! గలదేఁ గారణంబ ♦ టంచుం మఱియుం. ౨౮

ఆ. సంతసంబుగల్గు ♦ సమయంబునం విషా
దమును గూర్చ్చి దేల? ♦ త్వరగఁ జెపుము
లక్ష్మణా! యటంచు ♦ లలన వచించుచు
మఱియుఁ బలికెఁ దనదు♦మఱఁదిఁ గూర్చి. ౨౯ 2248

క. అనయము రామునిపార్శ్వం,బున వర్తిలువాఁడ వీవు ♦ పురుషర్షభ! ని
న్ననఘుం డామహితాత్ముం, డనియెనొ యేమేని పలుకు ♦ నవ్విధ మెల్లం.

తే. రెండుదినములనుండి యా♦రీతిశోక
మందుచున్నాఁడ వేటికో ♦ యారఘుపతి

నాకుఁ బ్రాణాళికంటె నెం♦తయు నధికుఁడు
నేన వగనొందలేదుగా ♦ నీవు నిట్లు. ౨౮ 2250

క. బాలికుఁడవుగా నిటఁ గా, నేలా! గంగాతటంబు ♦ నిద్దాని సము
ల్లీలన్ దాఁటింపుము ముని,జాలంబులఁ జూపవయ్య ♦ చయ్యన నాకున్.

చ. మునులకు దివ్యవస్త్రముల ♦ ముఖ్యతరాభరణంబులన్ ముదం
బునను సుభక్తి నిచ్చి పద♦ముల్ తల సోఁకఁగ మ్రొక్కి మ్రొక్కి రే
యి నట వసించి పోవుద, మ♦హీనజవంబున నాయయోధ్యకున్
వినుము గుణాఢ్య! నామనము ♦ వేడుక నొందెడుఁ జూడ రామునిన్. ౩౦

చ. సరసిజపత్రనేత్రు, ఘనుఁ ♦ జారుతరాంగుని సింహవక్షు భీ
కరరిపుకాలు మానిజన♦కమ్రహృదబ్జనివాసునిం గృశో
దరు నభిరాము రాము జన♦తాప్రియు వేగను చూడ నామనం
బురుతరమోదముం గనెడు ♦ నో రఘునందన! యంచుఁ బల్కినన్. ౩౧ 2253

చ. విని నయనంబులం గలిగి ♦ వింతలు గూర్చెడు నశ్రుబిందువుల్
గనఁబడకుండఁ జేసికొని ♦ క్రన్ననఁ బిల్చెను నావికాళి రా
మునిప్రియసోదరుండు రిపు♦మూర్తిలయాంతకుఁ; డంత నావికుల్
జనపతిపుత్ర! నౌక యిదె ♦ సర్వసుఖాకర మాచు నొప్పెదున్. ౩౨ 2254

క. అని దాశులు భయభక్తుల, వినిపించిరి చేతు లొగ్గి ♦ విమలతరతరం
గనిచయదుస్తరయౌ గం,గను దాఁటఁగ నౌక నెక్కి ♦ కడువడి దాఁటెన్.

నలుపదియేడవ సర్గము సంపూర్ణము.

---

౪౮ - వ సర్గము.

లక్ష్మణుఁడు దుఃఖించుచు సీతతో రామాజ్ఞను దెలుపుట.

సీ. అంతట విస్తీర్ణ♦మైన యానౌకను బోయవాం డ్రంతయుఁ ♦ బూన్కి దెచ్చి
చూపిన ముదమంది ♦ క్షోణీకుమారిక ముందుగ నెక్కించి ♦ యందుఁ దాను
సారథియును జక్కఁ ♦ గూరుచుండెను; శోకసంతప్తుఁడౌచుల♦క్ష్మణుఁడు నడువుఁ
డింక నౌక నటంచు ♦ నెట్లో యాజ్ఞాపించె; నవలియొడ్డునఁ జేర్చి;♦రంతవారు
తే. గంగ నివ్విధి దాఁటి య♦భంగశోక, మంత కంతకు నుప్పొంగ ♦ నవలియొడ్డు
నందుఁ దిగి చేతులొగ్గి బా♦ష్పావిలస్వ,రమున నిట్లని పల్కె రా♦మమహిషిఁ గని.

చ. మనమున భూరిశల్యమను ♦ మాడ్కిని నానతి యార్యుఁ డిచ్చె నో
జనకకుమారి! యయ్యదియు ♦ సంతత మేఁచెడు, నీనిమిత్తమై
జను లిఁక నన్నుఁ జెప్పకొనఁ ♦ జాలువిధంబు ధరిత్రిఁ గమ్ము నే
మనఁగల నింతకంటె మృతి ♦ యన్నివిధంబుల శ్రేయమే యగున్. ౪ 2257

చ. మరణము దీనికంటెఁ గడు ♦ మంచి దటంచుఁ దలంతు నిట్టిదా
పరుషపుఁగృత్యమందు నర♦పాలుఁడు నన్ను నియుక్తుఁ జేసె న
వ్వరుసను లోకనిందితము ♦ భారము చెప్పఁగఁ గార్య మిద్ది యో
ధరణికుమారి! నాపయిని ♦ దప్పక సత్కృప నుంచుమా యిఁకన్. ౫ 2258

క. మనమునఁ గోపముఁ బూనకు, మని యేడ్చుచు దోసిలొగ్గి♦యవనిం బడియెన్;
జనకజ సువ్రత యెంతయుఁ, గనుఁగవ బాష్పములు గ్రమ్మఁ♦గాఁ బ్రాంజలియై.

క. తనకున్ మరణముఁ గోరుచు, వినయమునన్ వేడువాని ♦ విహ్వలమతియై
కనుఁగొని యిట్లని పల్కెను;, మనమునకుం దెలియలేదు ♦ మాటయ దేమో?.

క. తెలుపుము లక్ష్మణ! దాఁపక, గలవిలపాటొందు నిన్నుఁ ♦ గాంచిన నీకుం
గలుగదు స్వాస్థ్య మ్మని యిమ్ములఁ దోఁచెడు, క్షేమ మెట్లు ♦ భూపతి కలరున్.

క. అనియుం దోఁచెడు భూపతి, నిను నేమే శాప మిచ్చి ♦ నిందించెనె? యీ
వనటం గుందఁగ నేలా?, వినిపింపుము దాఁపకుండ ♦ విపుతౌఘహరా!. ౯

ఆ. ఆజ్ఞ చేయుదాన ♦ నన విని వైదేహిఁ, గాంచి దీనుఁడగుచుఁ ♦ గళవళించి
మోము వాంచి బాష్ప♦ముల భూమిఁ దడుపుచు, నిట్లుపలికెనో♦మహీశపత్ని!.

చ. జనకమహీశపుత్రి! పరి♦షత్ప్రతిభాషితమైన దుర్యశం
బును నతిదారుణంబు విని ♦ భూపతి నిన్ను గుఱించియే పురం
బున మఱి పల్లెలందు నది ♦ బోరన నిండెను; దాన నెమ్మనం
బునఁ బరితాప మంది ననుఁ ♦ బొమ్మని యానతి యిచ్చె నివ్విధిన్. ౧౧౪

*ఉ. ఆవచనంబు లన్నియు మ♦హాత్తరభేదము నీయఁ జాలెడుం
గావున నీదుసన్నిధిని ♦ గ్రమ్మఱఁ జెప్పఁగఁ జాల; వానినే
భూవిభుఁ డాత్మ నుంచుకొని ♦ పొంగునమర్షను బ్రహ్మపీమనున్
దేవిరో! నిల్పెఁ; గాన నృప♦తిప్రవరుండును నిన్ ద్యజించెఁ జూ!. ౧౨౪ 2265

ఉ. ఇంచుకయేని దోష మెద ♦ నెంచిన నీయెడఁ గానరాదు ప్ర
పంచికనింద యిద్ది యిటు ♦ పర్వెను నంచు గ్రహింపు వేఱుగా
నెంచకు మాశ్రమాంతముల ♦ నీయెడ నివ్విడనాడి పోవనొ
నంచితరాజశాసన మి♦దాఁగద దీనిని మాన నెట్టులో. ౧౮ 2266

తే. గర్భవతివిగఁ జూపట్టు ♦ క్ష్మాతనూజ
నిన్ను నిట డించి పోవంగ ♦ నేరకున్న
వాఁడ నైనను జాహ్నవీ♦వరతటమున
బ్రహ్మహానులదౌ తపో♦వనము చెలఁగు. ౧౫ 2267

చ. పరమపవిత్రమై మిగుల ♦ భవ్యములై తనరాపు నద్ది శ్రీ
కరముగఁ జూడనౌను గను♦కన్ గ్రుధఁ బూనకు మాత్మలోన; నిం

* యాని రాజ్ఞా హ్యాది న్యస్తా న్యమర్షః పృష్ఠతః కృతః-అనిమూ.

దరయఁగ మౌనివర్యుఁడు మ♦హాత్ముఁడు మత్పితృమిత్రుఁడుఁగా నిరం
తరమహితాత్మకుండు గుణ♦ధన్యుఁడు కీర్తియుతుండు యోగియున్. ౧౬

క. కరుణానీరధియునునగు, తరుణీ! వాల్మీకి; దత్ప♦దచ్ఛాయను నీ
వురుసుఖము లొంది యుపవా,సరతిం గని నిశ్చలమగు♦స్వాంతము వెలయన్.

తే. ఇందు నివసింపు జానకీ! ♦ యేమిచింత
యును మనస్సునఁ బొందక ♦ మనుజపతిని
సతివి గావున మది నిల్పి ♦ సతము నిలువ
మలరఁగలవు శ్రేయస్సు లో♦యంబ! నీకు. ౧౭ 2270

నలువదియేడవ సర్గము సంపూర్ణము

---

౪౮ - వ సర్గము.

లక్ష్మణుఁడు సీత నడవుల డించి దుఃఖించుచు మరల గంగానది దాఁటుట.

చ. అని యిటు లక్ష్మణుండు పరు♦షాకృతి నొప్పెడుపల్కు చెప్పఁగా
విని జనకాత్మజాత కడు ♦ విహ్వలచిత్తముతోడ నట్టి మే
దిని బడియెన్; ముహూర్త మిటు ♦ దీనత మైకొన నుండి మెల్లఁగా
మనమున సంజ్ఞ దోఁపఁగను ♦ మానిని బాష్పసమాకులాక్షియై. ౧ 2271

క. దీనయునయి లక్ష్మణుతో, జానకి యిట్లనియె; దుఃఖ♦సంతతి పొందం
గా నాతనువు సృజించె శ,తానందుం డోసుమిత్ర♦యనుఁగుఁగుమారా!. ౨

చ. కనుకనె నాకు దుఃఖములు ♦ గల్గుచు నున్నవి మీఁదమీఁద మే
దిని నిటువంటిపాపము మ♦దిం దలపోయ నొనర్చినట్టి యా
మనుజుని వింటిమే తనదు♦మానినిఁ బాసినవారు గల్గిరే;
వనితలలోన సాధ్వియును ♦ భవ్యయశంబును బొందు నేనునున్. ౪ 2278

ఆ. విడువఁబడితి నిపుడు ♦ విభుచేత నక్కటా!
మున్ను రాముపాద♦ములఁ గొలుచుచు
నాశ్రమమున నుంటి ♦ నైనను దుఃఖముల్
గలఁప వంత నొంది ♦ యలసితిఁ గద. ౫ 2274

క. జనవినుత! యట్టినే నీ, జనరహితస్థలి నదెట్లు ♦ చరియింతును? నా
మనమునఁ గల్గెడు దుఃఖం,బు నెవ్వరికిఁ జెప్పుకొనుదుఁ ♦ బొగు లడఁగంగన్.

క. మునులకు నేమని చెప్పుదు, ఘనపాపం బిద్ది యిట్లు♦గాఁ జెందె నటం
చును, నేపాప మొనర్చితి, జనపతి యేకారణమునఁ ♦ జయ్యన విడిచెన్. ౬

క. ధరణీశుఁ డతఁడు మహితుఁడు, నరగున నన్నేల విడువఁ ♦ జాలెనొ నే నీ
పరనునదీజలముల ని,త్తరుణంబున వదలిపెట్టు♦దానం దనువున్. ౭ 2277

తే. రాజవంశంబు చెడిపోవు; ♦ రాముఁడకును
జాలదుష్కీర్తి గల్గు ల♦క్ష్మణ! వచింపు
మేమి చేయుదు నీయాజ్ఞ♦యే శరణము
*దుఃఖభాగిని నను వీడి ♦ దూర మరుగు. ౮ 2278

చ. జనపతియాజ్ఞపై నిలుపు ♦ స్వాంతము, నావచనంబుగాఁగ ని
ట్లనుము వినీత నత్తలకుఁ ♦ బ్రాంజలినై తలవంచి వందనం
బును బలుమాఱు చేసినటు ♦ పోయిన తోడనె పల్కు; క్షేమమున్
జనపతితోడఁ జెప్పుము వి♦శాలయశశ్శరదబ్జభానుగా!. ౧౦ 2279

తే. ఎల్లవారికి వందన ♦ మేను జేసి, నట్లు వచియింపు; ధర్మమం ♦ దభిరతుండు
పార్థివేంద్రుండు గాన నీ♦పలుకులెల్ల, నతనితోఁ జెప్పఁదగు; నిట్టు♦లనుమునీవు

క. పరిశుద్ధ యనుచు జానకి, నరయుము తత్త్వంబుఁ బరమ♦మౌ భక్తి నిరం
తరము భవద్ధిత మెన్నుచుఁ, జరణాబ్జము లాశ్రయించు♦చందము మదిలోన్.

క. తలపోయవయ్య! యయశం,బులకున్ భీతిల్లి నరుల♦పొందుఁ గనని యీ
యలఘువనంబులఁ ద్రోచితి, విలాధిపా! లోకనింద ♦ యిట్లు గలుగుటన్.

చ. వనములనుండఁ బంపు టిది ♦ స్వాంతమునం దలపోయ మంచిదే
యనఁదగు నీవు పల్కినది ♦ యంతయుఁ బథ్యమె, దుర్యశంబుఁ ద్రో
యను జనునంచు నేఁ దెలియు♦నట్లుగఁ జెప్పెదఁ గాని నాకు నీ
వె నిరతముం దలంపఁదగు ♦ దెల్లవిధంబుల దిక్కటం చోగిన్. ౧౩ 2283

తే. ధర్మమార్గంబుఁ దప్పని ♦ ధరణివిభుఁడు
చెప్పఁదగునట్లు నీవును ♦ జెప్పితి విపు
డన్న సోదరులందు నీ ♦ వున్నరీతి
పౌరులం దున్పఁదగు ధర్మ♦పరుఁడ వగుట. ౧౪ 2284

క. పరమం బగు నీధర్మ,స్థిరచిత్తం బిట్టి దగుటఁ ♦ జెందితివి మహీ
వర! సాధుయశంబును న,ర్వరఁ బౌరుల ధర్మయుక్తిఁ ♦ బాలింపంగన్. ౧౫

క. జనపతికిం దగునట్లే, యొనరిచితివి దీని కేను ♦ నొందను వగ నా
తనువును లెక్కింపను నీ, జనాపవాదంబుఁ బెక్కు♦సారులు తలఁతున్. ౧౬

క. పతియే దైవము తలఁపఁగ, సతులకు గురుబంధువులనఁ ♦ జాలు నతండే
పతియే ప్రాణప్రియుఁడౌ, నతివలకుఁ దదాజ్ఞ చేయ♦నౌఁ దొలుతొలుతన్.

సీ. అని నాదునుడులుగా ♦ నాడుము విభుతోడ ననిపల్కుచుతియుని♦ట్లనియెఁనన్ను
గర్భిణి లక్ష్మణా! ♦ కనుఁగొన కీవు పో మ్మింటికి; నని యిట్టు ♦ లేడ్చి పల్కు
జానకినిం గాంచి ♦ దీనచేతనుఁడయి తలయిల సోఁకంగఁ ♦ దాను మ్రొక్కి
లక్ష్మణుం డేమిప♦ల్కను జాలకుండి యింకొకసారి భక్తిమై ♦ నుర్వీతనయ

* త్యజ మాం దుఃఖభాగినీమ్-అనిమూ.

తే. కును బ్రదక్షిణవందన♦మును నగుచు
నాచరించి మహాధ్వని ♦ యట్టి పర్వ
నేడ్చుచు ముహూర్త మట్లుండి ♦ యిట్టు లనియెఁ
బరమకళ్యాణి! యేమేనిఁ ♦ బల్కులున్న. ౨౦ 2288

క. పలుకుము నీరూపము నో,యలఘుగుణాఢ్యా! *యెదెప్పు♦డైనను గనఁగాఁ
దలఁపంగ లేదు యుష్మ,ద్విలసితతనువల్లి నీదు♦విమలపదములన్. ౨౧ 2289

క. కనినాఁడ; రాము వీడిన, నిను వనమున నుంచ నెట్లు ♦ నేఁ జూతు సతీ!
యని పల్కి వందనం బిడి, చన నుద్దేశించి సీత♦చరణాబ్జములన్. ౨౨ 2290

క. మనమున నెన్నుచు నావను, దనసారథితోడ నెక్కెఁ; ♦ దర్వర నావిక్కుఁ డా
తనిఁ జేర్చె నవలియొడ్డును, జనకజ యున్నట్టిచోటుఁ ♦ జక్కఁగఁ గనుమన్. ౨౩

ఆ. మదిని శోకభార ♦ ముదయతఁ దనునొంప,మూర్ఛపోల్కి దుఃఖ♦మున రథంబు
నెట్లొ యెక్కి వేగ ♦ యేగుచుఁబలుమాఱు లట్టిసురలిసురలి♦యారమెఁగనుచు.

క. జనకజ యిట్టు లనాథగ, వనములలోనుండఁ దగునె? ♦ వనటం గనుచున్
అని పలవించుచు నవ్వల, వనటం బడి పొరలుచున్న ♦ వసుమతికన్యన్. ౨౪

క. కని పరతీరంబున రా,మునితమ్ముం డేడ్పుతోడఁ ♦ బోయె, నచట న్యం
దన మిటు దూరముగాఁబో,యినఁగనుచుసుమిత్రతనయు♦హితగుణనిలయున్.

సీ. పలుమాఱు స్యందన♦పద్ధతిఁ జూడంగ నుద్విగ్నయైన యా♦యుర్వితనయ
మనమున శోకంబు ♦ మైకొనె; నంతట వ్యథ యెంతొ భారమై ♦ యట్టి పర్వ
నేడ్చుచు నాసాధ్వి ♦ హాతయశోరాజిత తనభర్తఁ గనక యిం♦తటఁ ద్యజింప
నౌను బ్రాణాళి నం♦చని లోఁ దలంచుచు సాధుమయూరని♦స్వనము లెపుడు

తే. వినఁగఁబడుచున్న కానలో ♦ జను లెవరును
గానరామిని దుఃఖంబు ♦ గ్రమ్ముకొనఁగ
నింక నాగతి యేమని ♦ యెలుఁగుమిగుల
నార్తిమై నేడ్చె జానకి ♦ యాతురమున. ౨౬ 2295

నలువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౪౯ - సర్గము.

వాల్మీకిముని సీతను దనయాశ్రమమునకుం దోడ్కొనిచని యాదరించుట.

చ. జనకజ యేడ్చుచుండ విని ♦ సంయమిపుత్రకు లాతురంబునం
జని భగవంతు వాల్మికిని ♦ సాధుమనస్కుని న త్తపోరతిం
గనిన మహాత్ముఁ గాంచి తమ♦కంబున వందన మాచరించి యా
వనమునఁ దారు చూచినది ♦ వారకె తెల్పిరి దీనచిత్తులై. ౧ 2296

---

* దృష్టపూర్వం న తే రూపం పాదౌ దృష్టౌ మయా న ఘే-అనిమూ.

క. మునివర్యా! రోదనని,స్వన మొక్కఁడు వినఁగవచ్చెఁ ♦ జయ్యన మేముం
జని కంటి మామెఁ బూర్వం,బునఁజూచియువినియు నెఱుఁగ ♦ మునిజంబిదియా.

తే. ఏమహాత్మునిభార్యయో ♦ యింతిమిన్న
భార్గవిం బోలియున్నది ♦ భాసురాంగి
యయ్యు వికృతాస్యయై భీతి ♦ నందినట్లు
లేడ్చుచున్నది భగవంత! ♦ యేమొకాని. ౩ 2298

క. వనితామణి నామెను జ,క్కనికరుణం గావవయ్య ♦ కాంతామణి భూ
మిని బడియె దివమునుండియె, యని తలఁచెద మేము గంగ ♦ యంతికసీమన్.

క. వరనారి యొార్తు దుఃఖా,తురయై యున్నయది; మేము ♦ తొయ్యలియేడ్పుం
బరికించి పోయి చూచితి, ముగుశోకపరాయణయాయి ♦ యొక్కతె యచటన్.

*సీ. దుఃఖశోకములకుఁ ♦ దోయజాక్షి యనర్హ యయ్యునుదీనయై ♦ యటవి నొకతె
దిక్కులేనట్టిదా ♦ తెఱఁగున నేడ్చెడు; నామెమర్త్యాంగన ♦ యానని మదిఁ
దోఁపకున్నది కానఁ ♦ దోడనె సత్కారమునఁ దన్పఁదగు మాని ♦ వినుత! యామె
మనయాశ్రమమ్ముచెం ♦ తనె మిమ్ము దిక్కని నమ్మియున్నది రక్ష ♦ ణంబుచేయు

తే. వారిఁ గోరెడు నాసాధ్వి ♦ వైళము చని
కావఁదగు నన్న శిష్యుల ♦ పావనోక్తు
లాలకించి స్వబుద్ధి న ♦ ట్లరసి ధర్మ
విద్వరుఁడు జ్ఞానచక్షుస్సు ♦ విమలమతియు. ౭ 2301

క. కరుణావార్ధియునగు నా,వరముని యాత్మీయు పరుగు ♦ వారెఁ దరుణి యే
ధరణి వసించెనో యచటికిఁ, బరుగిడి రామాని వెంట ♦ వటువులు కడఁకన్. ౮

క. ఘనమతి వాల్మీకి యాస్థల,మునకుం జని నియతిఁ బాద ♦ ములు గడుగుకొనం
గను దగిన యర్ఘ్యమును గై,కొని జాహ్నవి సత్తటమున ♦ కుం జని యచటన్.

చ. కనుఁగొనె నచ్చటన్ జనక ♦ కన్యను రాముని సత్కళత్రమున్
మునిపతి దీనయై వగచు ♦ ముగ్ధ యనాథయునైన సాధ్వి సీ
తను వగపెల్లిదంబున ని ♦ తాంతము చిక్కినదాని, నంత ని
ట్లనియె మనోజ్ఞవాక్కులను ♦ నాహరిణాక్షిని గాంచి మెల్లఁగన్. ౧౦ 2304

క. తన తేజంబున మోదం,బును గనఁజేసెడు ప్రయత్న ♦ మున; నోసాధ్వీ!
జలనాథుఁడైన దశరథు,ననుంగుఁగోడలవు గాదె ♦ యారఘుపతికిన్. ౧౧

ఆ. నీవు ధర్మపత్ని ♦ వావరజ్ఞానియా,జనకధరణిపతికిఁ ♦ దనయవు గద?
స్వాగతంబు నీకు ♦ నోగజగామినీ!, సాధ్వి! యోగదృష్టి ♦ శక్తిచేత. ౧౨ 2306

క. నీవిటకు వచ్చువిధమును, భావనమతి నీ వటంచు ♦ భావించితి ని
న్నీవనికిఁ బంపు టెందుల, కోవారిజనేత్ర! తెలిసె ♦ నొగి మన్మతికిన్. ౧౩

* అనర్హా దుఃఖశోకాభ్యామ్-అనిమూ.

క. తెలిసెను దత్త్వం బెల్లను, జలజాక్షీ! ముజ్జగముల ♦ జరగువిధము నేఁ
దెలియుదు జ్ఞానంబున నేఁ, బలికెద నొకవాక్య మిపుడు ♦ పావనశీలా! ౧౩౹

తే. సత్తపోలబ్ధచక్షుస్సు♦శక్తిచేత
నిన్ను ననఘాత్మగా మది ♦ నెన్నినాఁడ
నమ్ము నామాట మైథిలీ! ♦ నాదుచెంతఁ
జక్క నివసింపుమా మన♦శ్శాంతి వెలయ. ౧౪౹ 2309

సీ. నాయాశ్రమమున క♦నతిదూరమున మునిపత్నులు దపమును ♦ బరమనియతిఁ
జేయుచునున్నారు ♦ సీతా! నినున్ వారు తమపుత్రికను బోలె ♦ మమతమీఱఁ
బోషించుచుందురు ♦ పోవిడు చింతల నిదె యర్ఘ్య మిచ్చెద ♦ నిపుడు గొనుము
విస్రబ్ధవై మది ♦ విగతజ్వరవునయి నీయిల్లుగాఁ దలఁ♦పోయుచు నిట

తే. నిర్విషాదంబున న్నీవు ♦ నిల్వు మించు
కంతయైనను గోపంబు ♦ నందవలదు
నాఁగ వాల్మీకిమునివచ♦నములను విని
పరమసంతోషమును బొంది ♦ ధరణిపుత్రి. ౧౬ 2310

క. చరణంబులు భక్తిని దన, శిరస్సుసోఁకంగ మ్రొక్కి ♦ చేతులు జోడిం
చి రయంబునఁ బల్కెను మీ,పరిసరమున నుందు ననుచు ♦ భావము పొంగన్.

క. విని మౌని ముందు నరుగఁగ, జనకజ వెనువెంటఁ దాను♦జనియె; మునివరున్
జనకసుతాయుతు నెంతయుఁ, గని మునిపత్నులును మోద♦కలితాత్మలతోన్.

ఉ చెంతకు వచ్చి యిట్లనిరి ♦ చేరితి రెంతయొ కాలమాయె మీ
రింతకు వచ్చుటే శుభము ♦ లెంతయు నబ్బెను స్వాగతంబు, మీ
కెంతయు భక్తి నిచ్చెద మ♦హీనతపోనియుతా! మునీంద్ర! మే
మింతటఁ జేయనైన పని ♦ యేమొ యెఱుంగఁగఁ జెప్పుఁడీ యనన్. ౨౦

చ. విని ముద మంది వాల్మీకియు ♦ వింతగ నిట్లని పల్కె; సీత యీ
జనవిభుఁడైన రాఘవుని♦సాధ్వి యిటం జనుదెంచె నీమెయే
యనుపమ తేజుఁడౌ దశర♦థావనిపాలునికోడలౌ విదే
హనృపతిపుత్రికామణియు ♦ నౌ నియతవ్రత పుణ్యశీలయున్. ౨౧ 2314

క. ఏపాపం బెఱుఁగదు సతి, యీపడఁతిం బతి త్యజించె ♦ నిఁక నీయడవిన్
గాపాడవలయుఁ గాదే, యేపగిదిగనైనఁ గాన ♦ నీపనిఁ గొంటిన్. ౨౨ 2315

క. ఇనుఁడీ యీమెను స్నేహం,బున మీరెల్లగను నేనుఁ ♦ బూనితి నని యీ
పని సాగవలయు నని ప్రే,మను సాయ మొనర్పవలయు ♦ మానిని గావన్.

క. మీరెల్ల నాకు మిక్కిలి, గౌరవమును నలరఁ జేయుఁ♦గాఁ దగుదురటం
చీరీతిఁ బల్కి పలుమఱు, శ్రీరామునిపత్ని నిల్పి ♦ చెందిన వేడ్కన్. ౨౩ 2317

క. అతులయశుఁడైన యమ్ముని,పతి తనయాశ్రమముఁ జేరె ♦ వటువులతోడన్
క్షితితనయ యాతపస్విను, లతిశయమోదమునఁ జూడ ♦ నందుండెఁ దమిన్.

నలుబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౫౦ - వ సర్గము.

సీతకై వగచులక్ష్మణుని సుమంత్రుఁ డూఱడించి పూర్వవృత్తాంతమును దెల్పుట.

చ. సురనది దాఁటి లక్ష్మణుఁడు ♦ క్షోణికుమారిక యాశ్రయంబు నా
తురయయి చొచ్చు టారసి వి♦ధుంతుదదుఃఖముచేత స్వాంత మె
వ్వరునను జూచినన్ వ్యథను ♦ బర్వి కృశించుటఁ జంచలించె; న
త్తరుణమునందు సారథి ను♦దారమునన్ సుమంత్రు ధీరునిన్. ౧౹ 2319

*చ. కనుఁగొని యిట్లు పల్కె జన♦కప్రియకన్యకవంకఁ గల్గుచిం
తను రఘురాముఁ డెట్లడలి ♦ తాఁ జలియించెనొ చూడు సారథీ!
విను మిఁక దీనికంటె మది ♦ వేఁచెడు దుఃఖ మొకండు రామచం
ద్రునకును గల్గఁబోదు గద ♦ తోయరుహానన సత్యశీలయున్. ౨౹ 2320

తే. జ్ఞానవిదుఁడైన జనకుఁడన్ ♦ క్ష్మాపతీంద్రు
తనయ సద్గుణమణియయి ♦ తనరు సీత;
యామె విడనాడె నీచింత ♦ కధికమైన
చింత యొక్కటి గల్గునే ♦ క్షితిపమణికి. ౩ 2321

సీ. జానకి నెడఁబాయుఁ ♦ జాలఁ డెన్నఁటికైన నాయన్న యని మది ♦ నమ్మియుంటి
నెడఁబాపె నీనాఁటి ♦ కెన్నఁడుఁ గూడని పగిది దైవము; దీని ♦ బాగుగ మదిఁ
దలపోయఁగా దైవ♦తంత్రమే బలవత్తర మటంచుఁ దోఁచె సా♦రథివరేణ్య!
సురలను గంధర్వ♦వరులను రక్కసులను దానవుల నెవ్వఁ ♦ డనిని మించి
తే. పొలియఁ జేయంగఁ జాలునో ♦ భూపుఁ డతఁడు
దైవమును మించఁ జాలక ♦ యీవిధమునఁ
గార్య మొనరించె; మును దండ♦కావనంబు
నందుఁ బదునాలు గబ్దంబు ♦ లార్తుఁ డగుచు. ౪౹ 2322

క. జనకాజ్ఞ నిలిచె దారుణ,వన మది విజనంబు సుమ్ము ♦ వసుమతితనయన్
వని నుండఁ బంపె నేఁ డిటు, జనపతి కిదె దీర్ఘరాని ♦ సంతాప మగున్. ౫౹

క. దానిని మించిన దిదియా, జానపదులు పౌరు లిట్టి♦చందంబున నే
మేని పలుకంగ నమ్ముట, యూ నిద్ది నృశంస మీవె ♦ యరయుము మదిలోన్. ౬

---

* దృష్ట్వా తు మైథిలీం సీతా మాశ్రమం స ప్రవేశితామ్-అనియూ. దీనిచేత లక్ష్మణుఁడు కొంతదూరముపోయి యట నిలిచి సీత యాచోటు వాసి ఋషితోఁగూడి పోవుచుండఁగాఁ జూచె నని గ్రహింపఁదగు.

చ. అనిశము హీనమై తనరు♦నర్థముఁ బల్కెడు పౌరు లెట్లు చె
ప్పిన నటు చేసె భూవిభుఁడు ♦ పృథ్వి యశోహర మిద్ది సారథీ!
వనమున నుంచెఁ గాదె సతి ♦ వాసవుపత్నిని బోలు సీత నే
జనుఁ డిఁక ధర్మమార్గమును ♦ జానుగఁ బూనిక నాశ్రయించెదున్. ౮ 2325

క. జనపతి కిదియే ధర్మం, బని తోఁచెనొ; యనుచుఁ బల్కి ♦ నాలక్ష్మణుఁ గాం
చి నియతి నాతనినుడులన్, విని ప్రాజ్ఞుఁడు సారథియును ♦ విమలమనస్కుఁడున్.

తే. పూర్వవృత్తాంతవిదుఁడునై ♦ పొలుచు నాను
మంత్రుఁ డిట్లని పల్కె ల♦క్ష్మణ! జనకజఁ
గూర్చి సంతాపమును బొంద♦కుము తెలిపెద
వినుము కారణ మిద్దాని ♦ కని తగంగ. ౧౦ 2327

క. మీతండ్రి మ్రోల నొకపరి, ధాతకు సరిపోలు విప్ర♦తల్లజు లని రో
ఖ్యాతయశోరాజిత! యీ,సీతాపతి రామమూర్తి ♦ క్షితి వనముండై. ౧౧

క. తనరారియు దుఃఖములనె, యనిశము పొందంగఁ గల్గు ♦ నల్పవిభవ మీ
తనికిం గల్గును ధ్రువ మిది, విను గురుబాహూ! గుణైక♦విఖ్యాతుఁ డగున్.

క. తనమిత్రుల నెడఁబాయును, జనకజనుం బాయు భరత♦శత్రుఘ్నులఁ బా
యును లక్ష్మణు నెడఁబాయును, ఘనుఁడగు రాముండు చాల♦కాలంబునకున్.

తే. ఇట్టి కృత్యంబులను జేయు ♦ నిద్ధయశముఁ
గాంచునని పల్కె; రిట్టివా♦క్యమును వినిన
దశరథావనిపాలుండు ♦ తాను వినియు
ననుఁ గనుంగొని యిట్లని♦యెను, మహాత్మ!. ౧౩ 2331

క. పలుకకుమా! యీవిప్రుల, పలుకులు లక్ష్మణునితోడ ♦ భరతునితో ని
మ్ముల శత్రుఘ్నునితో నని, పలికెన్, దుర్వాసువాక్య♦పద్ధతిఁ గొనుచున్.

క. నే నొకఁడఁ గాదు పౌరులు, మౌనీంద్రుండో వసిష్ఠ♦మంత్రివరుండున్
భూనాథుఁడు నుండెడుతఱి, భూనిర్జరమౌని పల్కె ♦ బుధనుతచరితా!.

చ. జనపతి మౌనివాక్యమును ♦ జక్కఁగఁ దా విని నన్నుఁ జూచి యి
ట్లనియెను సూత! యీవచన♦మం దొకయింతయునైనఁ బల్కఁగాఁ
జనదు మఱెచ్చటన్, బలుకఁ ♦ జాలుదువే నపకారమౌను జు
మ్మనియెను; భూమిపాలకుని♦యాజ్ఞ శిరంబునఁ దాల్చి నేనునున్. ౧౫ 2334

ఆ. ఎవరితోడఁ గాని ♦ యీమాట పల్కక, యుంటి నామనమున ♦ నుర్విసురుల
పలుకు వ్యర్థమౌనె ♦ పరికింప నని యెంచి, యూరకుండినాఁడ ♦ నోగుణాఢ్య!.

సీ. సౌమ్య! లక్ష్మణ! వాక్య♦జాలమియ్యదినీకుఁ దెలుపంగఁ దగ దైనఁ♦దెల్పినాఁడ
వినుటకు శ్రద్ధ నీ♦మనమునఁ గలదేని వినవయ్య తెల్పెద ♦ విభుఁడు నాకు
నొకరహస్యముఁ జెప్పెఁ ♦ బ్రకటింపరాదని నియమమం బొనర్చెను♦నేను దానిఁ
దెల్పెద; విధి దుర♦తిక్రమం బౌఁగద యీదుఃఖ మీశోక ♦ మిట్లు గల్గఁ

ఆ. దగినకారణంబు ♦ దాత్పర్య మేపారఁ, దెలుపువాఁడ సోద♦రులకు దానిఁ
జెప్పకుండవలయు ♦ నెప్పగిది నటన్న, నతనిపల్కు విని త♦దర్థ మెన్ని. ౧౯
క. పలుకు మదెవ్వరితో నేఁ, బలుకను జుము నమ్ము మనఁగఁ ♦ బరిపంథిగణం
బులకుం గాలుండగు నుజ్జ్వలతేజుని కతని కిట్లు ♦ పలికె నయమునన్. ౨౦

ఏఁబదియవ సర్గము సంపూర్ణము.

---

౫౧ - వ సర్గము.

{ సుమంత్రుఁడు లక్ష్మణుని భృగుశాపంబున రాముఁడు సీతను వదలె నని పల్కి యూఱడించుట. }

క. సూతుఁడును సుమిత్రాతనూ,జాతుం డిటు పల్కి నతని♦స్వాంతము సత్య
ఖ్యాతంబని యెన్ని మునిప్రా,తేరితవాక్య మిట్లు ♦ పల్కెఁ దెలియఁగన్. ౧
క. మును దుర్వాసుం డనఁగా, మునిపతి యొకఁ డలరు నత్రి♦మునిపుత్రుఁ డతం
డనుపమతేజుండు వసిష్ఠుని పుణ్యాశ్రమమునందుఁ ♦ జొక్కపునియతిన్. ౧½
తే. వానకాలంబునందు నె♦వ్వరుననైన
యతులు దిరుగఁగరా దట్టు ♦ లౌట నట్టి
వ్రతము వార్షిక్యమును దాని ♦ జతన మొప్పఁ
జేయఁగాఁ బూని యందు వ♦సించె నియతి. ౨ 2340
క. ఘనయశుఁడు నీదుజనకుం, డనుపమతేజుఁడు మహాత్ముఁ♦డైన వసిష్ఠుం
గనఁ గోరి తానె యచటికిఁ, జనియె; నటన్ బద్మమిత్ర♦సంకాశుండై. ౩
క. అనలుఁడు మండెడుచాడ్పునఁ, దన తేజము ప్రజ్వరిల్లఁ ♦ దగువాని వసి
ష్ఠుని నుపవిష్టుని నాతని,కిని బార్శ్వమునందు నట్టి♦క్షితిసురమానిన్. ౪ 2342
క. కని యామానియుగంబున,కును వందన మొప్పఁ జేసి ♦ కోరిక ఫలియిం
చినమాడ్కి నుండె వారును, జనపతిఁ బూజించి యతుల♦సంతోషమునన్. ౫
ఆ. స్వాగతంబు పల్కి ♦ యాసన మర్పించి
పాద్య మొసఁగి మూల♦ఫలముఖముల
నలరఁ జేసి; రంత ♦ నమ్మానివరులతో
నిష్టకథలఁ గడపె ♦ నింతసేపు ౬ 2344
క. సరసిజమిత్రుం డభ్రాం,తరమునకుం జనినదనుకఁ ♦ దత్కథ లెల్లన్
జరగె నొకగాథ చెప్పెదు, తరుణంబున నీదుతండ్రి ♦ తగువినయమునన్. ౭
క. కరములు మోడిచి యలభూ,సురమానివతంసు నత్రి♦సుతు దుర్వాసున్
వరమతిఁ గని యిట్లనియెన్, బరమతపోరాశి వీవు ♦ పరికింపంగన్. ౭½ 2346
ఆ. ఎంతవఱకు సాగు ♦ నీమత్కులం బింక, నాయు వెంతనాదు♦నగ్రజునకు
మిగిలినట్టిసుతుల♦మితియాయువును నెంత, రామునకుఁ దనూజ♦రత్నములును.

క. కలుగుదురే యాయువు వారల కెంత? కృపఁ వచింపు ♦ రానున్న దదె
ట్టులొ నావంశపుగాథల, నిల నెందాఁకను వసించు ♦ నీకుల మనఘా!. ౯

క. అనిపల్కు నృపతివర్యునిఁ, గని యాశినిప్రశ్న మెన్ని ♦ కమనీయరుచిఁ
దనరారెడుదుర్వాసుం, డనునయ మొప్పార నిట్టు ♦ లనియె క్షితిపుతోఁ. ౧౦

మ. విను రాజేంద్ర! వచింతుఁ బూర్వయుగస♦ద్వృత్తాంత మొక్కప్పు డా
దనుజామర్త్యుల కయ్యె సంగరము దు♦ర్దాంతంబుగా నందు నా
దనుజుల్ దేవత లేచి దోర్బలమునఁ ♦ దమ్ముఁ వధింపంగఁ జ
య్యన నార్తిఁ భృగుపత్నిఁ జేరఁ జని పు♦త్రాళిఁ దయఁ గావుమా. ౧౧

చ. అని యభయంబు వేఁడ భయ♦మందకుఁ డంచు సురారిభీతి మా
న్పిన నట నిర్భయుంబుగను ♦ నిల్చిరి వారలు, మౌనిపత్ని యా
దనుజులఁ గావఁ బూనుటను ♦ దా సురవర్యులచే నెఱింగి యా
వనరుహలోచనుండు సుర♦వర్యవిభుండు మహాగ్రహంబునఁ. ౧౨ 2351

క. సునిశితచక్రంబున నా, మునిపత్నిశిరంబుఁ ద్రుంచె ♦ భూరిక్రుధ నా
మునిపతి పత్నివధంబును, గని భృగుకులసద్యశంబుఁ ♦ గాచెడుకడఁకఁ. ౧౩

క. త్వరపడి రిపువంశార్దను, హరినిఁ శపియించె; నోజ♦నార్దన! నాసుం
దరిఁ జంపఁదగని దానిని, ఖరతరచక్రకధార ♦ గర్వము పొంగఁ. ౧౪ 2353

తే. క్రోధమూర్ఛితుఁడ వగుచుఁ ♦ గూల్చినావు
గాదె? యాకారణంబున ♦ స్త్రీస్థలమున
జనన మందుము; మఱియు నీ♦వు నట భార్య
విడిచి తద్దుఃఖమును జాలఁ ♦ గుడువఁ గలవు. ౧౫ 2354

క. చిరకాల మట్టులుండుము, మురహర! యని శాప మిచ్చి ♦ముని యంతట శ్రీ
వరు శక్తి నెన్ని శాపముఁ, బరుషంబుగ నిచ్చితినని ♦ భావించి మదిఁ. ౧౬

చ. మునిపతి దేవదేవుని వి♦భుఁ బరమేశ్వరు భక్తిమీఱఁ జ
క్కనివిధి నర్చనాభిరతిఁ ♦ గ్రమ్మనస్కునిఁ జేసెఁ; జక్రి యా
తనిదగుపూజకుఁ మది ము♦దంబును బొంది వచించె, నిట్టు లో
మునివర! లోకరక్షణముఁ ♦ బూని యొసంగితి వీవు శాపముఁ. ౧౭ 2356

ఆ. నే గ్రహించినాఁడ ♦ నీ విచ్చినట్టి యా,శాపము; నన మౌని ♦ చక్రి కిడితిఁ
గాదె శాప మనుచుఁ ♦ గడు మూఢతను గాంచి, కదలకుండె సంజ్ఞఁ♦గాననట్లు.

క. [హరి కిచ్చినశాపము ని,ర్భరమగు చీఁకటిగఁ దోఁప ♦ బరమర్షి యు నా
కరణిన యుండెను, మౌనీ,శ్వరు లేడ్వురు భృగుని గాంచి ♦ సాంద్రకరుణచేఁ.

క. అతని విసంజ్ఞుఁ బాపిరి, గతశాపార్తుండు మౌని♦కాంతుం డంతఁ
క్షితిసురమౌనుల వారల, నతిభక్తిని బూజచేసి ♦ యనియెం గడఁకఁ. ౨౦

క. ననుఁ గావుఁడు శాపానలమున ముంచితి విష్ణుమూర్తి ♦ బుధనుతుఁ దద్బా
ధను గంటి దానిఁ బాపుం, డన నాతనివాక్యము విని ♦ యమ్మునివర్యుల్. ౨౪

చ. హరుఁడు విరించి శక్రముఖు ♦ లాహవనీయుని సన్నుతింతు రా
మురహరు నాదిపూరుషుని ♦ మోదమనస్కుని సన్నుతింపు మో
వరముని! యన్నఁ దద్వచన♦భంగిని జక్రి నుతించె నమ్మునీ
శ్వరనుతుఁడై రమాధిపతి ♦ వచ్చెను వేగమ మౌనిచెంతకున్. ౨౫ 2361

[1]చ. వనరుహనేత్రుశాపమున ♦ బాధితుఁడై మునిపూజ చేసె నా
మునిఁ గని ప్రీతిమీఱ భయ♦ముం గనఁ బోకు మునీంద్ర! శాపముం
గొనియెద సూనృతం బిది య♦గున్ ద్విజవాక్యము గాన నంచు నా
తనికిని శాపసంగతిని ♦ దాపము పొందకయుండఁ జేయుచున్. ౨౬ 2362

తే. మునివుశాపంబు గ్రహియించె ♦ ముజ్జగముల
కార్తిఁ బాపెడునది యని;] ♦ యవనినాథ!
యిట్లు హరి భృగుశాపంబు ♦ నిద్ధతేజుఁ
డయ్యుఁ బ్రాగ్జన్మమున నొందె ♦ నందుచేత. ౨౭ 2363

క. తనయుండై నీయింటన్, జనియించెన్ రాముఁ డనఁగ ♦ జగముల మూఁటన్
గనియెన్ బ్రతిష్ఠ శాపము,నను గనఁదగుఫలము నీత♦నయుఁడుగను నృపా!.

తే. పాలకుండయి రాముండు ♦ చాలకాల
మేలుఁ బూ యాయయోధ్యను ♦ నింతిఁ బాసి
చాలకాలంబు గడపును ♦ సకలసుఖస
మృద్ధులం గాంచి సోదరు ♦ లెల్ల నలర. ౨౯ 2365

క. పదివేల యేండ్లు నాపైఁ, బదినూఱులు రాజ్య మేలి ♦ పరమంబగు స
త్పదమున్ వైకుంఠంబును, సదయుఁడు చేరంగఁ గలఁడు ♦ త్క్ష్మాపతివర్యా!. ౩౦

క. జననాథ! రామచంద్రుం, డనుపమదక్షిణలతోడ ♦ హయమేధములం
బొనరుచు రాజకులంబుల, ననువొందఁగ నిల్పు ధరణి♦యందుఁ గడంకన్.

[2]క. తనయుల నిర్వురఁ గాంచును, జనకజయగు సీతయందు ♦ సంతతి యదియున్
జనియించు వేఱుతావున, నని సమ్ము మయోధ్యయందు ♦ నది గల్గదు సూ!

క. జనకజతనయుల రాఘవుఁ, డనూనసంపదలతోడ ♦ నలరునయోధ్యం
దనివొంది పట్టభద్రుల, నొనరించు నటంచు; నిట్లు ♦ లోసౌమిత్రీ!. ౩౩ 2369

క. నిరుపమతేజుండు మునీశ్వరుఁ డాదుర్వాసుఁ డిట్లు ♦ వంశచరిత మా
దరమున గతాగతంబును, ధరణీశున కట్లు పల్కెఁ; ♦ దగుపద్ధతిచేన్. ౩౪

---

1 వనరుహనేత్రుశాపమున=అనఁగా విష్ణువున కిచ్చినశాపముచేత నని యర్థము గ్రహింప వలయు. 2 ద్వౌ తు పుత్రౌ భవిష్యేతే సీతాయాం రాఘవస్య తు, అన్యత్ర న త్వయోధ్యాయాం సత్య మేత న్నసంశయః-అనిమూ.

చ. మునిపతి యిట్లు చెప్పి ముని♦ముఖ్యు వసిష్ఠుని గూడి యుండె; నీ
జనకుఁడు మౌనినాయకుల ♦ సంతస మొప్పఁగఁ బూజఁ జేసి వం
దనము లొనర్చి దీవనలఁ ♦ దాఁ గొని వేగ యయోధ్యఁ జేరె; గా
థను మునినాయకేరితముఁ ♦ దత్పరతన్ వినినాఁడ నప్పుడే. ౩౫౪ 2371

ఆ. వార్త యిద్ది మౌని♦వర్యసంప్రోక్తంబు, తప్పకుండ సాగు; ♦ దాని మదిని
నిలిపి యున్నవాఁడ ♦ నే నింతవనుక; ని,క్లాటఁ దాప మంద ♦ నౌనె? నీకు

క. జనకజను రాఘువుని గూ,ర్చిన చింతను మదిని నీవు ♦ చేర్పక ధృఢరీ
తిని వెలయవయ్య రాఘవ!, యనుచు సుమంత్రుండుపలుకు♦నవాక్యములన్.

క. విని పరమాద్భుత మిదియౌ, నని సంతోషంబు నొంది ♦ యగు మేత్మే లం
చు నతఁడు వచింప రథ మొ,య్యన సాగఁగ నస్తమించె ♦ నర్కుం డంతన్.

తే. అంత నానూతలక్ష్మణు ♦ లందు నున్న
కేశిని యనంగఁ దగు నేటి♦కెలన నిలిచి
యెట్లొ యారేయినిం బుచ్చి ♦ రెదఁ బొదలు
నధికచింతల వేఁగుచు ♦ నార్తిఁ గనిరి. ౮౦ 2375

ఏఁబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౫౨ - వ సర్గము.

లక్ష్మణుఁడు సీతను వాల్మీకిమునిపర్ణశాలయందు విడిచినవార్త రాముకుం జెప్పుట.

సీ. ఆ కేశినీతీర♦మందు రాత్రిని బుచ్చి తెల్లవాఱఁగ వార ♦ లల్లనల్లఁ
బయనమై పోయి; రా♦పగిదిఁ బోవఁగ నర్ధదివసంబు గడువ నా♦ధీరవరుఁడు
రత్నసంపూర్ణమై ♦ రాజిల్లెడు నయోధ్య నలరుజనాళి ను♦జ్జ్వలమునైన
దానిఁ బ్రవేశించె; ♦ దీనుఁడై సౌమిత్రి మతిమంతుఁడయ్యు రా♦మజనవిభుని

తే. పాదపద్మములకు మ్రొక్కి ♦ పలుకువాఁడఁ
బోయివచ్చినవార్తల ♦ భూమితనయ
చింత లిట్టివటంచు నేఁ ♦ జెప్పువాఁడ
ననుచు నీరీతిఁ దలఁచుచు ♦ నరిగి యతఁడు. ౩ 2376

క. అనుపమశశిబింబమె యిది, యన నొప్పెడు రామసౌధ ♦ మంతట నెదుటం
గనఁబడ ద్వారముకడ స్యం,దనమును దిగి దీనుఁడయి మ♦నంబు గలంగన్.

క. *ధరణిం జూచుచుఁ జొచ్చెను;, బరిజను లెవ్వార లతని ♦ వలదనక మహో
త్తురమును బొందిరి వగచేఁ, ద్వరగా లక్ష్మణుఁడు రామ♦ధరణీకాంతున్. ౫

క. కనియె నతండును దీనుఁడు, జనకసుతారతుఁడు నగుచు♦స్వాంతము దూలం
గను దెలివొందక యుండెను, దనయాసనమందు నశ్రు♦ధారలు జాఱన్.

---

* అవాఙ్ముఖో దీనమనాః ప్రవివేశానివారితః-అనిమూ.

చ. కని యిటు లక్ష్మణుండు పద♦కంజము లాత్మశిరంబు సోఁక వం
దన మొనరించి తొట్రిలుచు ♦ దైన్యము తోఁపఁగఁ జేతు లొగ్గి యి
ట్లనియె సమాహితుం డగుచు; ♦ నార్యవరా! తమయాజ్ఞ మస్తకం
బున ధరియించి నట్టడవి ♦ భూమిజ డించితి గంగసన్నిధిన్. ౭౪ 2380

తే. అందు వాల్మీకియాశ్రము♦ముందుఁ జాల
శుద్ధమగు భూస్థలంబున ♦ శుభతమమగు
నట్టి యాచారమును గని ♦ యశము వెలయ
నలరు జానకి విడిచితి ♦ నకలు సతిని. ౮౪ 2381

క. చనుదెంచితిఁ బదతలములఁ, గని సేవ యొనర్ప; నింకఁ ♦ గలదె వగచినన్
జననాథ! దైవగతి యి, ట్లని దెలిపినవారు గలరె? ♦ యారయ నెందున్. ౯౪

తే. మిమ్ముఁ బోలిన మహితాత్ము ♦ లెమ్మెయి నిటు
వంటి విషయంబులందును ♦ వగవ రెప్పు
డెల్ల [1]సృష్టి క్షయాంతమై ♦ యొనఁగు నుభ్రి
యంబు పతనాంతమయి యుండు ♦ నవనియందు ౧౦౪ 2383

సీ. అవనీశ! సంయోగ ♦ మనునది విప్రయోగాంతమై తగు మర♦ణాంత మగును
జీవితం బనునది ♦ కావునఁ బుత్రులయందు భార్యలయందు ♦ ననుఁగుమిత్రు
లందు ధనంబుల♦యందు నెక్కువ తమి యునుపరా దెన్నఁడే ♦ నొక్కమాటు
విప్రయోగము సంభ♦వించును నిశ్చయం; [2]బాత్మచే నీ వింక ♦ నాత్మఁజక్కఁ

ఆ. గను వశంబు చేసి♦కొను మనమున నుది, నట్లు చేయఁదగును ♦ నన్నిలోక
ములను గెల్వవచ్చు♦భూమీశ! యట్లైన, నాత్మశోక మునున ♦ దరయ నెంత.

క. విను మిట్టివిషయములలో, నినుఁ బోలు మహాత్ము లెల్ల ♦ నియతి విడిచి మో
హసిరతిఁ బొందరు పొందిన, జనాపవాదంబు మరలఁ ♦ జనుదెంచుఁ జుమీ!.

చ. ధరణిజ యేనిమిత్తమయి ♦ దారుణకాననసీమయందు దు
స్తరమగుచోట నుంపఁబడెఁ ♦ దప్పక యాయపవాదమే పురిన్
మరలను గల్గు దీన నను♦మానము సుంతయు లేదు రాఘవా!
స్థిరమగుధైర్య మూని మదిఁ ♦ జెందిన శ్రద్ధను జింత దీనినిన్. ౧౦౭౪ 2386

ఆ. వదలు మిద్ది బుద్ధి♦వైభవంబును బాడు
చేయుఁగానఁ దాప ♦ మీయెడ నీకఁ
బూనవలదు; పురుష♦పుంగవా! యని మహా
మతి సుమిత్రసుతుఁడు ♦ హితము వెలయ. ౧౦౮ 2387

---

1 సర్వే క్షయాంతా నిచయాః పతనాంతా స్సముచ్ఛ్రియాః, సంయోగ విప్రయోగాంతాః మరణాంతం చ జీవితమ్-అనిమూ. 2 శక్త స్త్వ మాత్మనా ఒత్మానం వినేతుం మనసా మనః- అనిమూ.

క. పలికినఁ గాకుత్థ్సుఁడు మిత్రులపయి వత్సలతఁ బూను ♦ తోఁబుట్టువు ని
స్తులచిత్తుఁ గాంచి యిట్లని, పలికెం బరమాదరమునఁ ♦ భవ్యసునీషా!. ౧౭ 2387
క. నీవన్నయట్టులే మది, నావహిలుర్ హర్షతృప్తు ♦ లస్మన్మతి నీ
వీవిధి నస్మచ్ఛాసన, మేవరునను గొదువలేక ♦ యే సాగంగ౯. ౧౮ 2389
క. ఒనరించితి గద నిర్వృతిఁ, గనిమొ న్నాచిత్త మింకఁ ♦ గళ్యాణమతీ!
మనమున సంతాపము ని,ల్వను జాలదు మంచినుడులఁ ♦ బల్కితి వీవు౯. ౧౯
ఏఁబదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౫౩ - సర్గము.

రాముఁడు లక్ష్మణునకు నృగమహారాజచరిత్రమును దెల్పి హితము జెప్పుట.

చ. అనుపమలక్ష్మణోక్తుల మ ♦ హాద్భుత మందుచు నాలకించి యిం
తని వచియింపరానిదగు ♦ హర్షము నొందుచు నిట్లు పల్కె; నో
యనుజవరేణ్య! త్వాదృశమ ♦ హాత్ముఁడు బంధువు దుర్లభుండె యా
నపుఁ జను నీవిపత్తునమ ♦ యంబున లేఁ డనియే వచింపనొ. ౧ 2391
ఉ. నామది నున్నపద్ధతి నొ ♦ నర్చెదువాఁడవు నీవె సన్మతీ!
నీమహనీయలక్షణము ♦ నేన యెఱుంగుదు సౌమ్య! యిత్తఱి౯
నామన మెవ్విధంబున జ ♦ నంబులఁ గావఁగ నెంచెనో వినం
గా మది నుత్సహించెదవొ ♦ కస్రగుణాకర! యోసహోదరా!. ౨ 2392
క. వినిపించెద నాభావము, విను నట్టులె చేయు మెట్టి ♦ విధమున నాల్గే
దినములు పౌరులకార్యము, నొనరింపక వెతల నిట్టు ♦ లున్నాఁడఁ జుమీ'. ౩
క. కనుక న్నామర్మంబుల, జనకృత్యము చేయునట్టి ♦ చందము భేదిం
పనుదొడఁగెఁ బిల్వఁబంపుము,.జనులఁ బురోహితుని మంత్రి ♦ సత్తములఁ దర్వ౯.
క. ఏయే కార్యములకుఁగా, నేయే మానవులు వచ్చి ♦ యెటు లున్నారో
యేయింతులు నాకొఱకై, యేయే వాక్కులను జెప్ప ♦ నెంచెదువారో. ౪
క. వారలఁ దోడ్కొని రాఁదగుఁ, బౌరులకార్యముల నెట్టి ♦ పాలకుఁడు దినం
బారసి చేయక యుండునొ, ఘోరంబగు నిరయమందుఁ ♦ గూలు నతండు౯.
క. అనుమాన మింతయును లే, దనఘా! యీవిషయమందు ♦ నని మఱియు ననున్;
మును కీర్తిధురంధరుఁడౌ, జనపతి నృగనాముకుండు ♦ సత్యవచనుఁడు౯. ౬
చ. కలఁ డొకరాజశేఖరుఁడు ♦ క్ష్మాస్థలి నేలుచు; నాతఁ డొక్కనాఁ
డలఘుభుజాబలుండు ప్రియ ♦ మందుచు వత్సలతోడఁ గోటి గో
వుల బహుచిత్రరత్నపరి ♦ భూషితకాయముల౯ ద్విజాళి కి
మ్ములఁ గొనుమంచు నిచ్చెఁ గడు ♦ మోదమున౯ గ్రహియించి రెల్లరు౯. ౭

---

* నిశమ్య పరమాద్భుతం, సుప్రీత శ్చాభవ ద్రామో వాక్యం చేద ముపాచ హ-అనిమూ.

తే. పుష్కరమునందు భక్తిచే భూరివత్సి
ణల నొసంగెను; రాజేంద్రు ♦ డలయ కిట్టు
లిచ్చుచుండఁగ నొక్కనాఁ ♦ డెట్లొ గోన
మూహమునఁ జండి యొకగోవు ♦ మోసపుచ్చి. ౧౦ 2399

సీ. ఉంఛవృత్తిని గాల ♦ మొకరీతి గడపుచు నాహితాగ్నియు నయి ♦ యతిదరిద్రుఁ
డగు భూసురేజ్యున ♦ కది యీయఁబడియున చ్చెను; భూసురుండును ♦ జిత్తమందు
గలవిలపాటొంది ♦ కడునాఁకటఁ గ్రుక్కి యావు నాయావొట్ల ♦ నరయుచు నది
యొందుఁ గన్పడమికి ♦ నెంతయు వగచుచుఁ [1]గొన్నియేం డ్లిరీతి ♦ క్షోణి వెదకి

తే. కనఖలగ్రామమున కేగి ♦ త్యాదివిజుని
యింటిలో [2]జీర్ణవత్సయై ♦ యెట్టిరోగ
ములకుఁ జిక్కకయున్న యా ♦ లలితధేను
వును స్వకీయముఁ గాంచె నా ♦ భూసురుండు. ౧౧ 2400

చ. కని తననామధేయమును ♦ గాదిలిప్రేమను దెల్పి వేగ పి
ల్చెను శబలా! యటంచు నిలఁ ♦ జెచ్చెర రమ్మని యంచు; ధేను వా
తనిగళనాదముల్ వినఁగ ♦ ధాత్రిసురుం డతఁడే మునంబునం
బెనిచెను మున్ను తన్ననుచు ♦ వింతగఁ దాఁ దలపోసి యంతటన్. ౧౨ 2401

క. ధరణీసురుని క్షుధార్తుని, బరిపూర్ణదయానమేతుఁ ♦ బావకతేజున్
బరికించి వెంటఁ జనె, నా, ధరణీదేవుండు ముందు ♦ త్వరఁ జనుచుండన్. ౧౩

చ. కనఖలవాసియా ద్విజుఁడు ♦ క్రన్నన నాశబలాఖ్యగోవు వెం
టను జనెఁ బాలకుండె యగు ♦ టం దనధేను వదెవ్వఁడో జవం
బునఁ గొనిపోయె నంచుఁ దన ♦ బుద్ధిఁ దలంచుచు, నంత నిట్టు లా
తనివెనువెంటనే యరిగి ♦ తద్ద్విజుఁ గాంచి వచించె నీవిధిన్. ౧౪ 2403

తే ధేను విది నాది నృగమహీ ♦ జాని దాన, మిచ్చె నాకొక్కనాఁడు, ♦ నాకిచ్చెనతఁడె
దీని నంచని యీరీతి ♦ మాన కిద్ద్వి, రుద్ధతిని బండితులు నయ్యు ♦ నుగ్రరుషను.

క. కలహించి రంత నావా, క్కలహము పెనుపొందె; నవల ♦ త్యాదివిజులు వా
రలు రాజుచెంత కేగిరి, పలువిధములఁ గ్రోధవాక్య ♦ పటలము లొప్పన్. ౧౫

సీ. ధరణీశునాజ్ఞ నొం ♦ దంగ లేకయె ద్వారసీమయందే నిల్చి ♦ చెప్పఁ జాల
నంత రోషము నొంది ♦ యాద్విజుల్ మహితాత్ములతితాపతప్తు ల ♦ త్యంతఘోర
వాక్కలహములు నొచుఁ ♦ బల్కి రిట్లని నృపా! యర్థికార్యంబుల ♦ నాదరించి
తీర్పంగఁ బూనక ♦ ద్విజులకు దర్శనం బీయక యున్నాఁడ ♦ విట్టు లౌట

ఆ. భూతములకు నెల్ల ♦ నేతటిఁ గనఁబడ, నట్టివాఁడ వగుచు ♦ నవని నింక

---

1 సంవత్సరగణాన్ బహూన్-అనిమూ. 2 జీర్ణవత్సాం నిరామయామ్-అనిమూ.

నూనరిల్లి వగుమ♦యొగిఁ [1]బెక్కు వేలేండ్లు, పెక్కుశతములుండు♦మక్కరణిని.

క. ధరణీరంధ్రంబున నూ,నరిల్లివయి యుండఁగలవు ♦ క్ష్మానాథ! నిరం
తర మంత వాసుదేవుం, డురుకీర్తియుతుండు పుట్టు ♦ నొకకులమందున్.

తే. యదుకులం బది యొప్పారు ♦ నవని నతఁడె
విష్ణుఁడౌ నాదిపురుషుండు ♦ విశ్వనాథుఁ
డతఁడె ని న్నుద్ధరించువాఁ ♦ డస్మదీయ
శాపముననుండి, శాపమో♦క్షంబు నపుడె. ౧౦ 2408

క. కలుగంగఁ గలదు పరమే,శులలితకృప విష్ణు వతఁడు ♦ క్షోణీభారం
బు లయము నొందింపఁగ ని,మ్ముల నరుతోఁ గూడి యిలను♦బుట్టఁగలఁడు నూ.

[2]చ. కలియుగ మేగుదెంచు ననఁ♦గా గురువిర్యులు వార లిద్ద ఱీ
యిల జనియింపఁగాఁ గల ర♦హీనరుచుల్ తగ నంచు నివ్విధిన్
బలికి మనోజ్వరంబు చన ♦ బ్రాహ్మణు నొక్కనిఁ బిల్చి చాలదు
ర్బలయగు వృద్ధధేనువును ♦ బాయనిభక్తి నొసంగి రంతటన్. ౧౩౫ 2410

క. జనపతి బ్రాహ్మణశాపం,బును వారలు చెప్పినట్టి♦పోలిక నొందెన్
గన విన భయదంబగు నో,యనుజా! కార్యార్థు లెల్ల ♦ నార్తిం గనినన్. ౧౪

క. నరపతి కాపదఁ బొందును, బరికింపఁగ నేను దోష♦పటలము నోసో
దర! పొందఁజాలఁ గావునఁ, ద్వరగా దర్శన మొసంగఁ ♦ దగు నర్థులకున్.

క. సరిగాఁ బాలించినచో, ధరణీపతిసుకృత మొందు ♦ ద్వారము కడ నీ
వరయుము కార్యార్థి జనున్, ద్వరఁ బంపుమ దెవ్వఁడున్న♦బహుమానముగన్.

ఏఁబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౫౪ - వ సర్గము.

{ నృగమహారాజు బ్రాహ్మణశాపము ననుభవించుపద్ధతి లక్ష్మణునకు రాముండు తెల్పుట. }

చ. అని యిటు రామచంద్రుఁ డన ♦ నాకథనున్ వినఁగోరి లక్ష్మణుం
డనియెను దోసి లొగ్గి ఘన♦మై తగు తేజముగల్గు రామునితో
జనవర! కొద్ది తప్పునకు ♦ శాపము విప్రులు కాలదండమే
యనఁదగుదాని నానృగమ♦హీవనిజానికి నిచ్చినంతటన్. ౧ 2414

---

1 బహువర్షసహస్రాణి బహువర్షశతానిచ-అనియూ. 2 ఉత్పత్స్యేతే మహావీర్యౌ కస్యాయుగ ఉపస్థితే-అనియూ. ఇట శ్రీరాముఁడు కలియుగమున జరగనున్న వార్తను దెల్పుట యసందర్భముగఁ దోఁచు. కాన నంతకుమున్ను జరిగిన కలియుగవార్తను దెలిపెనన్న నీశంక నిస్తరించును. రామావతారము భిన్నభిన్నకాలములయందుఁ బెక్కులు గలవని పురాణములు ఘోషించుచున్నవి.

క. జనపతి దానిఁ విని యేమని తలఁచెనొ తన్నుఁ గూర్చి ♦ యవనీసురులన్
ఘనకోపయుతుల నేమని, వినయమునన్ వేఁడుకొనెనొ ♦ వివరింపఁదగున్. 3

క. అని లక్ష్మణుండు వినయం,బునఁ బ్రశ్నింపంగ రాఘు♦వుఁడు పల్కె ముదం
బున సౌమ్య! యథాతత్త్వం,బును దచ్చరితంబు రాజ♦ముఖ్యుం డంతన్. ౪

తే. శాపవిక్షతుఁడయి ద్విజుల్ ♦ చనుట చక్క
నెఱిఁగి పరితాపమును బొంది ♦ హితముఁ గోరు
పౌరులను మంత్రులన్ బిల్వఁ♦బనిచి తనపు
రోహితుని బిల్చి యిట్లనె ♦ నూహచెలఁగ. ౫ 2417

చ. కనులను బాష్పధార లొగిఁ ♦ గ్రమ్మఁగ సోమహితాత్ములార! చిం
తను గనినాఁడ నాతెఱఁగు ♦ దాఁపక నే వచియింతుఁ జక్కఁగా
వినుఁ డిఁకఁ నారదుండు ముని♦వృత్రహరుండగు పర్వతుండు నిం
తనివచియింప సాధ్యపడ♦నట్టి భయంబును నా కొసంగుచున్. ౬ 2418

క. సురపురికిం బోయిరి వా, రురుతరయోగంబుఁ బూని ♦ యొప్పుటఁ గనరా
కరిగిరి వాయువువలె; నీ,తరుణంబున రాజ్యమునకుఁ ♦ దగినకుమారున్. ౭

క. కనియున్నవాఁడ వసుఁడనఁ, జనుఁ గాదే యాతఁ డితఁడె ♦ చయ్యన రాజ్యం
బును దాల్పఁగ నభిషేకం,బును జేయుఁడు నాకుఁ గాఁగ ♦ భూవివరంబున్.

ఆ. త్రవ్వఁ బంపుఁ డద్ది ♦ తగురీతి సుఖముగా, నుండవలయు శిల్ప ♦ లొప్పమీఱ
నందునుండి నేను ♦ నవనీసురోక్త శా,పంబు ననుభవింప♦వలయుఁ జూండి.

సీ. వర్షబాధలు లేక ♦ వసియింపఁగాఁ దగి యొకటియు హిమబాధ♦నొందకుండ
నుండఁగాఁ దగినట్టు♦లొకటియు గ్రీష్మతా,పంబునొందకయుండ♦వసతిఁ గూర్ప
నొకటియు నీరీతి ♦ నుండనొ రంధ్రముల్ శిల్పివర్యులు చక్కఁ♦జేయవలయు
ఫలవృక్షములు పుష్ప♦పటలంబునం దగునట్టి తీఁగెలు చుట్టు ♦ నమరుపఁదగు

ఆ. ఛాయమిగుల నొసఁగఁ ♦ జాలు కుల్యలును
పొదలుచుండవలయు ♦ ముదముఁ గూర్పఁ
జాలినట్లు చుట్టు ♦ గ్రాలఁగావలయు నం
దే వసించియుందు ♦ నింపుమీఱ. ౧౧ 2422

క. కాలము పరిపక్వంబై, చాలసుఖం బిచ్చుదనుక ♦ శ్వభ్రంబులయం
దే లలి నుండెద వాసన, లోలిం గ్రమ్ముంగఁ జాలు ♦ సురపుష్పములన్. ౧౨

క. నిరతము గ్రై చేయుందగు, ధరణీవివరముల వానిఁ; ♦ దరువులు లతలున్
వరుస నొకయోజనార్ధము, సరిగా నిల్పంగఁదగును ♦ సజ్జనులారా!. ౧౩

చ. అని తనకిట్లుగా సుఖము ♦ లబ్బునొ యవ్విధిఁ జేయఁబంచి స
త్తనయుని జూచి నిత్యమును ♦ ధర్మముగాఁ బ్రజ నేలవయ్య! యు

త్రనియతధర్మముఁ వదల ♦ రాదుగదా ద్విజు లెట్టి శాపవ
హ్నిని గురిపించిరో యెఱుఁగు ♦ దీవును తద్విధ మాత్మ నెంచుచున్. ౧౪

క. జను లెట్టి కోపమును బొం,దిన నీవుఁ గ్రోధమును మ♦దిం గూర్పక పా
లన మొనరింపంగాఁ దగు, ననుఁ గూరిచి చింతిలకు మ♦నంబున నెపుడున్.

క. నే నిట్లు వ్యసనమును గనఁ,గా నొనరిచె నేర్పుకాఁడు ♦ కాలుఁడు వినుమా
మానవుఁడు పొందఁగాఁ దగు, వానిం దప్పకయె పొందు ♦ వసుమతిలోనన్.

ఆ. పోవఁదగిన యెడకుఁ ♦ బోవును లభియింపఁ
దగినవానిఁ బొందుఁ ♦ దనకు వచ్చు
వగను గాని మంచి♦దగు సుఖమును గాని
విను మఱొక్క మాటఁ ♦ దనయవర్య!. ౧౭ 2428

క. మును జన్మాంతరముల నే, నొనరించితి ఘోరపాప ♦ మొక్క మొగిని నీ
జనిఁ బొందుచున్నవాఁడను, గనుక విషాదంబుఁ బూనఁ♦గాఁ దగ దింకన్.

చ. అని వచియించి యా నృగధ♦రాధిపుఁ డాత్మసుఖంబుఁ గూర్పఁ ద్ర
వ్వినవివరంబులందుఁ దను ♦ వింతగ నందఱుఁ జూడఁ జొచ్చెఁ; నం
త నతఁడు రత్నసంతతిని♦కాంతవిభూషితభూమిరంధ్రమున్
దనుపమరీతి శర్మముల ♦ కాలయమై తగునట్లు లొప్పుటన్. ౧౯ 2430

ఆ. అందునుండి తనకు ♦ నమ్మహీసురు లిడి, నట్టి శాపఫలము ♦ ననుభవింప
వారి క్రోధ మిస్సి ♦ యీరీతిఁ జేసితిఁ, గాదె యనుచు మదిని ♦ గలఁతపడుచు.

ఏఁబదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౫౫ - వ సర్గము.

రాముఁడు లక్ష్మణునకు నిమివసిష్ఠసంవాదమును దెల్పి వారివిరోధమును దెలుపుట.

చ. అని వచియించి శ్రీరఘుకు♦లాగ్రణి రాముఁడు తమ్ముతోడ ని
ట్లనియె నృగక్షితీశ్వరుని♦దా పెనుశాపము విస్తరించి చె
ప్పిన వినినాఁడ వింక విను ♦ వేడుకఁ గల్గిన నొండుగాథఁ జ
క్కనివిధిఁ జెప్పువాఁడ ననఁ♦గా వచియించెను లక్ష్మణుం డొగిన్. ౧ 2432

చ. ధరణివరేంద్ర! చిత్తము ము♦దంబు నొసంగెడునట్టి గాథలన్
బరఁగదు నాకుఁ దృప్తి వినఁ ♦ బట్టుదలం గొనుచుందు నన్న సో
దరుపలుకుల్ చెవిం బడఁగ ♦ ధర్మవరేణ్యముగాఁ జెలంగి య
చ్చెరువగుగాథ నాతనికిఁ ♦ జెప్పఁదొడంగె రఘూద్వహుండునున్. ౨ 2433

మ. విను మిక్ష్వాకుకులంబునందు మహిమన్ ♦ విఖ్యాతిఁ బెంపొంది మే
దినిఁ బంద్రెండవపుత్రుఁడై నిమియనన్ ♦ దేశంబునం బొల్చి కా

చెను; వీర్యంబున ధర్మమందు యశముం ♦ జెందఁ మహీపాలుఁ డ
య్యనఘుం డింద్రపురోపమంబు బహురత్నాఢ్యంబుఁ బూర్వర్యముఁ. ౪౫
తే. గౌతమునియాశ్రమముచెంతఁ ♦ గట్టఁ బంచి
వైజయంతాహ్వయముఁ బెట్టి ♦ వాన మొప్పఁ
జేసె స్వకృతపురంబునఁ ♦ జెందె; నతఁడు
యశము రాజర్షి యనఁ గాంచె ♦ నంత నొకట. ౭౫ 2485
చ. మనమున నెంచె నాజనకు♦మానస మట్టి ముదంబు నొంద నే
ననిశము యజ్ఞదీక్షఁ గొన ♦ నొ నది దీర్ఘమఖంబునాఁగఁ జ
క్కనివిధిఁ గీర్తిఁ గాంచఁదగుఁ♦గా యని యమ్మనుపుత్త్రుఁడైన యా
జనకునిఁ బిల్వఁబంచి ముని♦సత్తముఁడైన వసిష్ఠమానినిఁ. ౮౫ 2486
తే. పిలువఁబంచి వరించెను ♦ బృథుయశుండు
పూర్వపుఁబురోహితుండని ♦ భూసురర్షి
యనుచు, నంతట నిక్ష్వాకు♦ఘనుఁ డతండు
నత్త్రిభృగుమానివర్యుల ♦ నంగిరసుని. ౯ 2487
క. క్రతురక్షకుఁ బిలిపించెను, క్షితిపతి యంతఁ వసిష్ఠుఁ ♦ జేర నతం డు
న్నతిమించు నృపున కిట్లను, క్షితిపా! వరియించె మొదట ♦ జిష్ణుఁడు నన్నుఁ.
తే. అధ్వరము చేయఁగాఁదగు♦నందునీవు, హోతగానుండఁదగునంచు♦నొప్పఁబలికె
నొప్పుకొంటిని గావున ♦ నుర్వినాథ!, యంతదాఁకఁ బ్రతీక్షింప ♦ నౌను నీకు.
క. అని పల్కిచనియె నమ్ముని, యనంతరముఁ గౌతమాఖ్యుఁ ♦ డగుమానివరుం
డును బూర్తిచేసె నాపని, మునిపతియగు నావసిష్ఠ♦భూసురుఁ డంతఁ. ౧౧
సీ. తన తేజ ముప్పొంగ♦ననిమిషపతి మఖంబును బూర్తిచేసె; నం♦తనిమినృపుఁడు
తద్విప్రవరుల ము♦దంబున బహుమానమునఁ దృప్తిపఱచి స్వీ♦యనగరమున
కంతికభాగమం ♦ దధ్వరంబును జేయ నైదువేలేండ్లు ని♦యతిని బూని
యుండె; వసిష్ఠుండు ♦ దండితాంతశ్శత్రు వమరేంద్రుఁ డొనరుచు♦యజ్ఞమెల్లఁ
తే. బూర్తి నొందించి హౌత్రంబుఁ ♦ బూన రాజు
కడకు నేతెంచె; నేనిందఁ ♦ గాంచని ముని
వచ్చి గౌతమపూరితా♦ధ్వరము దానిఁ
గనియె నంతటఁ బెనుకోప♦మునఁ జెలంగె. ౧౪ 2441
క. సరసిజయోనితనూజుఁడు, వరమౌని వసిష్ఠుఁ డంత ♦ వసుధేశ్వరుఁ జూ
చురతిఁ ముహూర్తకాలము, ధరణీశుగృహాంగణమునఁ ♦ దా వసియించెఁ.
తే ఆదినంబున నిమియు ని♦ద్రాదరిద్ర
దేవతాపహృతుండయి ♦ తెల్వి లేక
యుండె మునికి మహాకోప ♦ మొప్పె దాన
దర్శనం బీయఁ డీరాజు ♦ తనకు ననుచు. ౧౫ 2443

సీ. పలికె నిట్లని మహీ♦పాలకా! యేహేతువున నన్ను వరియించి♦ముని మహాశని
మరల వరించితో ♦ మరియాద లేకుండ నవమానమును జేసి ♦ తనఘు నన్ను;
నక్కారణమున నీ ♦ కగును జేతనహీనమైన యంగము నని ♦ యపుడు శాప
మిచ్చె, నంతట నమ్మ♦హీజాని తెలివొంది మునిశాపమును దాను ♦ విని వచించె

ఆ. బ్రహ్మపుత్త్రుఁ గూర్చి ♦ పరమకోపంబున, నాతురంబు నొంది ♦ యవనిదేవ!
నీదురాక నెఱుఁగ ♦ కీదినంబున శయనించి యున్న నన్ను ♦ మించుక్రుధను.

క. కరుణను బూనక శాపము, కురిపించితి విప్ర డేను ♦ గుండెదునటు ని
ర్భరయమదండమువలెనే, ధరణీదివిజేంద్ర! యట్టి ♦ తనువున నీవుఁ. ౨౦ 2446

క. ధరియింపఁగలవు కాంతులఁ, బరఁగెడు నీతనువు నాదు♦వర్ష్మముపోలెఁ
ధర నొప్పఁ గాక యని యిరువురు రోషస్ఫూర్తి మనుజ♦భూసురవర్యుల్.

ఆ. తిట్టుకొనిరి పిదప ♦ దేహంబు లట్టివి, వారి కొదవెఁ దత్ప్రి♦భావ మట్టి
తనువులకును'గల్గఁ ♦ దగినవి యలరారె, వానిఁ బొంది రనుచుఁ ♦ బలికె విభుఁడు.

ఏఁబదియైదవ సర్గము సంపూర్ణము.

---

౫౬ - వ సర్గము.

వసిష్ఠముని దేహప్రాప్తికై బ్రహ్మను బ్రార్థింప నతఁడు ప్రత్యక్షమగుట.

చ. అనుటయు రామువాక్యముల ♦ నాపరవీరలయాంతకుండు చ
క్కనివిధి నాలకించి కర♦కంజములన్ ముకుళించి దీప్తతే
జుని రఘురాముఁ గాంచి మది ♦ శోభిలు సంతస మట్టి యుబ్బ ని
ట్లనియె; శరీరముల్ వదలి ♦ యామునిపార్థివవర్యు లంతటన్. ౧౪ 2448

మ. మరలన్ దేహము లొంది రోక్షితిప! యే♦మార్కం దగం జెప్పు మా
దర మొప్పంగ నటంచుఁ బల్క రఘుమూ♦ర్ధన్యుండు రాముండు వి
స్ఫురతేజుండు పురాణపూరుషుఁడు సొం♦పుల్ గుల్కువాక్యంబులం
బరమాప్తుండగు లక్ష్మణుం గని యనున్ ♦ వాత్సల్య మేపారఁగన్. ౩ 2449

క. ఇతరేతరశాపంబుల, క్షితిపాలమునీంద్ర రాజ♦శేఖరు లొగి వి
చ్యుతిరహితధర్మతత్పరు, లతివేగ శరీరయుగ్మ ♦ మట విడిచి తగన్. ౩౪ 2450

ఆ. వాయుభూతు లగుచు ♦ వరుసఁ దపోధను, లగుచు నుండి; రంత ♦ నావసిష్ఠు
వాత్మకాయ మెడల ♦ నతిశయ తేజంబు,పొదలఁ దత్తనువునఁ ♦ బోయి కడఁక.

చ. తనజనకుం బితామహుని ♦ ధన్యమతిం గని దేవదేవుఁడై
వనరుహసంభవుం డగుచు ♦ భాసిలు నాతనిపాదపద్మముల్
తనరెడు భక్తిఁ గొల్చుచు స♦దాగతిభూతుఁడె యయ్యె భక్తి ని
ట్లనియె; మహాత్మ! దేవనివ♦హాధిప! లోకగురూ! దయానిధీ!. ౬౪ 2452

క. నిమిశాపంబున నాదేహము వోవఁగ వాయురూప ♦ మందితి గద దే
హము వోవ నెల్లప్రాణుల, కమరును బహుదుఃఖరాసు ♦ లంబుజజన్మా!. ౯

సీ. సకలకార్యంబులు ♦ సమయు నద్దానిచేఁ గావున నాకింకఁ ♦ గాయ మొండు
దయచేయుమయ్య నా ♦ ధాత స్వయంభువు బ్రహ్మ నత్తేజుండు ♦ పలికె నిట్టు
లోసుకీర్తీ! యింక ♦ నుద్దామమైన మిత్రావరుణజములగాఁ ♦ దనరు తేజ
ము నుం బొందవయ్య నీ♦వన నయోనిజుఁడవు గాన నిప్పుడుకూడఁ♦ గాయ మట్టి

తే. దగును ద్విజసత్తమా! ధర్మ ♦ మగణితముగఁ
బొందఁగల్గుదు వంతటఁ ♦ బూర్వరీతి
నాదుచెంతకు రాఁగలు ♦ వోదయాత్మ!
యనఁ బ్రదక్షిణవందన ♦ మాచరించి. ౧౧ 2454

క. సరసిజసంభవు నానతి, వరుణాలయమునకుఁ బోయె ♦ *వరుణపదవి భా
స్కరమూర్తిధేరమిత్రుం, డురుతేజం బొంది వెలయు♦చుండెం గడఁకన్. ౧౨

తే. వార లిరువురు చేరియే ♦ భూరిరాజ్య
మొక్కరుం బోలె నేలుచు ♦ నుండి; రంతఁ
బాలకడలియు వారిదై ♦ వఱలె దేవ
వినుతులం బొందుచుం గీర్తి ♦ వెలసి రపుడు. ౧౩ 2456

చ. ఇరువురు వారు రాజ్యము స♦హీనవిభూతిని బ్రోచుచుండ నా
తరుణమునందు నూర్వశి ని♦తాంతసుగాత్రి సఖీజనంబుతోఁ
బరమతనూవిలాసమున ♦ భాసిలుచున్ వరుణున్ సరిత్పతీ
శ్వరుఁ గనవచ్చె; రూపమునఁ ♦ బ్రౌఢత మించినదాని నచ్చరన్. ౧౪ 2457

చ. కని వరుణుండు క్రీడల ని♦కామముఁ దేలుచునుండు నూర్వశిన్
మనమున హర్షమంది బహు♦మానమునన్ వరియించె; నిండుచం
ద్రుని నిని హాసించు మోము వర♦తోయజపత్రసమాననేత్రముల్
తనులతసొంపు స్వాంతము ని♦తాంతము లోఁగఁగఁ జేయ వేడుకన్. ౧౫

క. సురతక్రీడలఁ దేలఁగ, వరుణుం డాశించె నంత ♦ వనితామణియుం
గరములు జోడించి మహో,దరమున నీరీతిఁ బల్కెఁ ♦ దగువినయమునన్. ౧౬

క. ననుఁ దొల్త మిత్రుఁ డాదృతిఁ, గనఁజేసి వరించెఁ దాన ♦ గాదన వశమే
యనఁ గందర్పశరార్దిత,మనస్కుఁడై వరుణుఁ డిట్లు ♦ మానినిఁ బల్కెన్. ౧౭

సీ. ననుఁ గూడి క్రీడింపఁ♦గను నొల్లకున్నచో సుశ్రోణి సత్కాంతి♦శోభితాంగి
నిన్నుఁ గాంచుచు నాదు♦నెమ్మి తీరంగ నాయీ తేజ మిచ్చుట ♦ నెసఁగు దేవ
నిర్మితకుంభమం ♦ దర్మిలి నెఱవేఱ వదలెద దాన నా♦వాంఛితంబు
కొనసాగు ననుటయుఁ ♦ గోమలి యాలోకపాలునివాక్యంబు ♦ లాలకించి

* త మేవ కాలం మిత్రోపి వరుణత్వ మకారయత్.

తే. పరమమోదంబుతో నిట్లు ♦ పల్కె నీదు
కామ మిట్లగునేని యు♦ద్దామమూమ
కాంతరంగంబు నీయందు ♦ నలరుఁ జుమ్ము
భావమును గూడ నీయందె♦ పరఁగియుండు. ౨౦ 2461

క. తను విది మిత్త్రునిదే యగు, నను నూర్వశి పల్కు లెన్ని ♦ యువ్వరుణుండుఁ
ఘనమై యద్భుతమై తగు, ననుపమవీర్యంబు నుందు♦నగ్నిశిఖవలెన్. ౨౧

క. తనరార దానిఁ గుంభం,బున వదలెను నూర్వశియును ♦ బోయెను మిత్త్రుం
గనువాంఛ నంత నాతఁడు, వనితామణి దానిఁ గాంచి ♦ పలికెఁ గ్రుధచేన్.

చ. తొలుతన నే వరించితిని ♦ దాయ్యలి! యట్టి ననుం దృజించి యి
మ్ముల మఱియొక్కనిన్ మదిని ♦ బొందితి వెంతయు దుష్టవృత్తివై
కలుషము నాదుక్రోధమునఁ ♦ గల్గఁగఁ జేయఁగ నయ్యె దీన మ
ర్త్యులభువనంబునన్ గడవు ♦ టొప్పును నీ కిఁకఁ గొంతకాలమున్. ౨౪

సీ. బుధునకుఁ బుత్త్రుఁడై ♦ భూపాలమానియై కాశీపురంబున ♦ కేశుఁ డగుచుఁ
దనరుపురూరవ♦సునకు భార్యవు గమ్ము దుర్మతీ! నీ విట్టి ♦ దోష మిచట
నొనరించితివి కావు♦న నటంచువచియించియాకుంభమునయందె♦యాత్మవీర్య
మును విసర్జించె; నా♦వనితయు నాదోషమున శాపమొంది చ♦య్యనఁ బురూర

తే. వునికడకు నేగి యాలోక♦మునఁ బురోత్త
మమయి తనరుప్రతిష్ఠాన ♦ మమరనగర
సన్నిభంబయి యొప్పంగ ♦ సాధువిభవుఁ
డైన బుధపుత్త్రునిం గాంచె ♦ నందు నింతి. ౨౬ 2465

*క. కని యాతని వరియించెను, మనుజేంద్రుం డతఁడు ప్రీతి ♦ మహిళామణి దా
నిని బత్నిగఁ గైకొని స,త్తనయుని నాయువును గాంచె ♦ దర్పసమగ్రున్. ౨౭

తే. అతనితనయుండె నహుషుఁ డ♦హార్యబలుఁడు
శతమఖద్యుతి; మున్ను ని♦ర్జరవిభుండు
వజ్రమున వృత్రునిం జంపి ♦ భ్రాంతుఁ డగుచు
శతసహస్రాబ్దములు పిశా♦చంబుగరణి. ౨౮ 2467

క. చరియించె నప్డు నహుషుఁడె, సురపురిఁ బాలించె శక్తి♦శోభితుఁ డగుచుం
దరుణీమణి యూర్వశి యీ,కరణిన్ శాపమునఁ దాను ♦ గళవళపడుచున్. ౨౯

ఆ. కమలలోచనములు ♦ కమ్రదంతంబులు, వెలయఁ జాలవర్ష♦ములు ధరిత్రి
నుభుత్వి వెలంగి ♦ క్షోణి శాపాంతంబు, నంది యింద్రపురికి ♦ నరిగె నవల.

ఏఁబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

* తస్య జజ్ఞే తత శ్శ్రీమా నాయుః పుత్రో మహాబలః-అనిమూ.

౫౭ - వ సర్గము.

వసిష్ఠమిథిలరాజుల జననము.

చ. అనుటయు దేవగాథవలె ♦ హర్షము నించుచు నద్భుతంబుగాఁ
దనరెడు నాకథన్ విని ము♦దంబున నెంతయు నోలలాడి రా
ముని గని లక్ష్మణుం డనియె; ♦ భూపవరా! తనువుల్ త్యజించి యా
మునిపృథివీశ్వరుల్ మరలఁ ♦ బూనిరి దేహము లెవ్విధంబునన్. ౧౪ 2470

ఆ. దేవసమ్మతులగు ♦ దివ్యమునిక్షితి,పాలకుల చరిత్ర ♦ మోలి వినఁగ
నంతసంబు గల్గెఁ ♦ జక్కఁగఁ జెప్పుమా, యనఁగ సత్యశౌర్యుఁ♦డైన నృపుఁడు.

క. విని సహజన్ముని ప్రశ్నం,బును దానికి నుత్తరంబుఁ ♦ బోల వచించెన్
వినుమా! మహనీయ వసి,ష్ఠునిచరితముఁ గుంభమందు ♦ సొంపు దలిర్పన్. ౩

సీ. ఆమహాత్ములవీర్య ♦ మట్టులు విడువంగఁ బడినయంతనె ఋషి♦వర్యు లున్న
తాయతప్రభ లొప్పు ♦ నందుండియిరువురుజనియించిరందాద్యుఁ♦డనఁగ నగస్త్యుఁ
డొప్పారె నాతఁడ♦ట్లుద్భవం బొంది మిత్రుని గాంచి నే నీకుఁ♦దనయుఁడ నెటు
లగుదు నంచని పల్కి ♦ యటు పాసిపోయె; నా తేజ మూర్వశిని ను♦దిందలంచి
విడిచెఁ గుంభమున మి♦త్రుఁడు పూర్వ మంత నద్దాన జనించెనా♦మానియందె

తే. వరుణతేజంబు విడువఁగాఁ ♦ బడియె దాని
కంటె ముందుగ నొకకొంత ♦ కాల మరుగఁ
బుట్టె మిత్రావరుణసంభ♦వుండు మాని
యావసిష్ఠుండు తేజంబు ♦ లావరింప. ౬౪ 2478

క. విను మిక్ష్వాకుకులంబున, జనియించినవారి కెల్ల ♦ నద్దైవత మా
యనఘుండే; యిక్ష్వాకువు, ఘనతేజుం డవ్విధమునఁ ♦ గల్గినవానిన్. ౭౪

క. మునివర్యు ననిందితకీ,ర్తిని గాంచి పురోహితునిగఁ ♦ దివిరి వరించెన్
మనపుట్టుక కాతఁడె యో, యనుజా! కారణము యజ్ఞ ♦ మాదృతిఁ జెప్పెన్.

తే. సౌమ్య! లక్ష్మణ! యామహా♦సత్త్వశాలి
యగు వసిష్ఠుని వృత్తాంత ♦ మాను విద్ది
యింక నిమి దేహ మొందెనొ ♦ యెట్లు దానిఁ
జక్క వివరింతు; నంత నాక్ష్మాపతి నిమి. ౯ 2476

క. కని మును లందఱు యజ్ఞం,బును జేయం దొడఁగి దేహ♦మును దానిని జ
క్కనిరీతిని గాపాడిరి, యనుపమగంధప్రసూన♦హారాదులచేన్. ౧౦౪ 2477

క. నిరతము పూజించుచు నా,పురజనభృత్యులను గూడి ♦ పొల్పుగ నాయ
ధ్వరమును బూర్తి నొనర్చిరి, పరమప్రమదంబు నొంది ♦ భాసిలుభృగువుల్.

తే. పలికె నిట్లని పార్థివా! ♦ పరమతృప్తి
నందినాఁడను బ్రాణంబు ♦ లంగమునకుఁ

గూర్తు నంచన దేవతల్ ♦ కుతుక మంది
ప్రాణముల నొందు నిమితోఁడఁ ♦ బల్కి రిట్లు. ౧౭ 2479

క. వర మడుగుము రాజర్షీ!, నిరతము నీప్రాణవితతి ♦ నిల్వం దగు నెం
దు రహిఁ జెప్పుము యనునా,సురవాక్యం బాలకించి ♦ చోద్యము తనరన్.

తే. అతనిప్రాణంబు లీరీతి ♦ ననియె దేవ,వర్యులార! వినుండు నా♦వాంఛితంబు
సర్వభూతనయనముల ♦ సంచరింతు, నిదియె నా వాంఛితం బనఁ♦ద్రిదశు లెల్ల.

క. సరిసరి యట్లే యుండుము, చరింపఁగాఁ గల్గు దీవు ♦ సతతము జంతూ
త్కరనయనంబుల వాయువు, కరణిన్ రూపంబు తనరఁ♦గా నిఁకమీఁదన్.

సీ. నీనిమిత్తంబయి ♦ నేత్రంబులు నిమేషధర్మంబుఁ దారు నొం♦దంగఁ గలవు
వాయురూపంబున ♦ వసుధఁ జరింపంగ విశ్రమార్థముగ న♦విశ్వథముగ నవి
యుండు నిమేషంబు ♦ లోకరీతిఁ జెలువార; నని పల్కి దేవత ♦ లరిగి రెట్లు
వచ్చిరో యాదారిఁ ♦ బట్టి, యంతట మౌను లాతనిదేహంబు♦నందు నరణి

తే. నొక్కదానిని స్థాపించి ♦ యుదుగ కట్టి
మథనమును జేయఁ జొచ్చి ర♦మ్మాడ్కిఁ జేసి
మంత్రహోమంబులం జేసి ♦ మహిమ వెలయు
తనయు నానిమిపతికయి ♦ జనన మొంద. ౧౮ 2483

క. అరణిని మథించుచుండఁగ, వరమతియు మహాతపుండు ♦ వఱలె నతఁడె పో
ధరణిన్ మిథియను ఖ్యాతిని, బరమంబును గాంచె మథన♦భవుఁ డగుకతనన్.

ఆ. మిథి యనంగ నొప్పి ♦ మేదిని జననమ్ము, నందుటన్ జనకమ♦హాఖ్య గాంచెఁ
దా విదేహ జనని ♦ దస్త్రయుఁ గనుటనై, దేహుఁ డనఁగ నామ♦ధేయ మందె.

క. వినుమా విదేహరాజే, జనకునకుం బూర్వుఁ డగును ♦ సత్తేజస్స్ఫూ
ర్తిని మిథి యనఁ రెను మైథిలుఁ, డనఁబడె నాతండె సద్గు♦ణాలంకారా!. ౨౦౪

క. [మునిధరణీశులసంభవ,మును జక్కఁగఁ జెప్పినాఁడ ♦ మునివరశాపం
బును భూపశాపమును జయ,మును బొందినజాడ యిదియె ♦ భూపకుమారా!.]

ఏఁబదియేడవ సర్గము సంపూర్ణము.

---

౫౮ - వ సర్గము.

యయాతిన్నృత్తాంతము.

చ. అని యిటు పల్కి రాఘవు మ♦హాత్ముని దేజముచే జ్వలించువా
నిని బరవీరహంతయయి ♦ నిర్భరవిక్రము మొప్ప వెల్గునా
యనఘుఁడు లక్ష్మణుండు గని ♦ యల్లన నిట్లనియెన్ నృపోత్తమా!
కన విన నద్భుతం బగును ♦ గాదె విదేహునిగాథ యెంతయున్. ౧౪ 2488

తే. ఇది పురాతనమేయగు ♦ నెన్న నిమి వ
సిష్ఠసంవాదరూపమై ♦ చెలఁగుగాథ
చాల వినుతింపఁ దగినది ♦ క్షత్త్రియుండు
నిమి మహాశూరుఁ డధ్వర♦నియతి మించు. ౭½ 2489

తే. అట్టివాఁడయ్యు మహనీయుఁ ♦ డగువసిష్ఠ
మునివిషయమందు శాంతిని ♦ బూనఁడయ్యె
ననఁగ లక్ష్మణుతో నిట్టు ♦ లనియె *సర్వ
రంజకుండయి తనరు శ్రీ♦రామమూర్తి. ౮ 2490

క. తనతమ్ముఁడు సత్తేజుం, డనుపమవిజ్ఞాని యనెడు ♦ నాదరమున నో
మనుజేంద్రకుమారా! యిఁక, వినుమా! క్షమ యెల్లరకును♦వెలయదు సుమ్మీ.

సీ. ఆరయ దుస్సహం♦బగును రోషం బిల నాయయాతియు శాంతుఁ♦డగుచు నెట్లు
సత్త్వానుగుండయి ♦ చక్కఁగ ధర నేలె నావిధం బెఱిఁగింతు ♦ నవధరింపు;
నహుషభూపతికి నం♦దనుఁడు యయాతి నాఁబౌరవర్ధనుఁడు పా♦వనయశుండు;
కల రాతనికి భార్య♦లల రెడు రూపంబు గలయిరువ్వురందు నొ♦క్కతె సుప్రాజ్య

తే. దనుజవరుఁడైన వృషపర్వ♦తనయ యగును
బేరు శర్మిష్ఠ యింకొక్క ♦ ప్రేయసి మహి
తాత్ముఁడౌ శుక్రునకుఁ బుత్త్రి ♦ యామె చారు
తనువిలాసిని సింహమ♦ధ్యమయు నగును. ౯½ 2492

క. వనితామణు లాయిరువ్వురు, గని రాత్మజులను సురూప♦కలితుల నందున్
దనయుఁడు పూరుఁడు వృషప,ర్వనిమనుమఁడు; దేవయాని♦పుత్త్రునిఁ గనియెన్.

తే. అతఁడు యదువన నొప్పె య♦యాతి కఖిల
సుగుణములఁ బూరుఁ డెంతయు ♦ సుభగుఁ డనుఁగు
బుత్త్రుఁడును నయ్యెఁ దండ్రిని ♦ బోలురూప
మలరుచుండుట వినయాదు ♦ లమరి యుంట. ౧౦ 2494

చ. జనకుని ప్రీతిపాత్త్రుఁడయి ♦ సత్త్వయుతుండయి పూరుఁ డొప్పుటం
గని యదు వాత్మఁ గుంది కడఁ♦కం జని తల్లిని గాంచి యిట్లనెన్;
జననిరో! భార్గవాన్వయవి♦శాలసముద్రమునందు లక్ష్మి నా
జననము నొందినావు ముని♦సత్తముఁ డాతఁడు వంశకర్తయున్. ౧౧½ 2495

తే. ఎవరికైనను గష్టంబు ♦ సిడనికర్మ
ముల నొనర్చునవాని స♦త్కులమునందు
జనిని గాంచియు నవమాన♦మును సుదుస్స
హమును హృద్గతశోకంబు ♦ నణఁచి నీవు. ౧౨ 2496

* రామో రమయతాం శ్రేష్ఠో భ్రాతరం దీప్తతేజసమ్-అనియూ.

క. చరియించుచున్న దానవు, ధరణీశుఁడు రాక్షసేంద్ర♦తనయానక్తిన్
జరియించుఁ గాక స్వేచ్ఛగఁ, *జరకాలము మనసు నిఁక శు♦చింజొత్తమిటన్
క. ఈయవమానము నోర్వఁగ, నోయంబా నీకు నిష్ట♦మున్నయెడల ని
మ్మా యనుమతి నేఁ జొచ్చెద, వే యగ్ని సహింపఁ జాల ♦ విషమం బగుటన్.
క. మరణము నొందెద సంశయ, మరయఁగ లేదింక ననెడు ♦ నాత్మజపలుకుల్
పరమార్తి వినుచు నేడ్చెడు, వరతనయునిఁ గాంచి బుద్ధి♦వైభవము చెడన్.
చ. జనకుఁ దలంచె నాత్మ ముని♦సత్తముఁ డింగితవేత్తయైన యా
వినుతయశుండు భార్గవుఁడు ♦ వేగ సుతామణి తన్ స్మరించుటల్
మనమున నెన్ని వచ్చె బహు♦మానముమీఱఁగ దేవయాని నిన్
గనుఁగొనఁ గోరి; యంతఁ దమ♦కంబును బాసి శరంబురీతిగన్. ౧౬ 2500
తే. చూడఁదగియున్న పుత్త్రిక♦సొబగుఁ జూచి, కారణం బేమొ యిట్లుంతఁ♦గానటంచుఁ
బలుక నందీప్తతేజుఁడో♦ భార్గవమునిఁ, దండ్రిఁ గని దేవయాని నిష్ఠు♦రవచించె.
చ. అనలుని నొందెఁ దీవ్రమగు♦నట్టి మహావిషమొండెఁ జొత్తు నిం
గను దలపోయుదున్ జలముఁ ♦ గ్రన్ననఁ జొత్తును బ్రాణపంచకం
బును నిలుపంగఁ జాల నను ♦ బొందినదుఃఖ మెఱింగియున్ మదిన్
జనక! తలంపకుంటి విది ♦ సాధుపథంబు యెఱుంగ నక్కటా!. ౧౯ 2502
తే. తనయయవమానమును దుఃఖ♦మును దలంపు
వృషదోషంబునంజేసి ♦ వృషజీవు
లెల్లఁ గష్టంబు నొందుట ♦ యిలను గలదు
ధరణిపతి నిన్ను లెక్కింపఁ ♦ దలఁపఁ దకట. ౨౦ 2503
క. నను నవమానించెను నా, జనకుని నినుఁ జూచి మొసఁ ♦ జక్కనిమహాత్మ
దను జూపఁ దక్కటా! యనఁ, దనయావాక్యమ్ములు విని ♦ దారుణధంగిన్. ౨౧
సీ. క్రోధహుతాశన♦బాధితాత్ముండయి నహుషనందనుఁ గాంచి ♦ నయముమీఱఁ
బలికె నిట్లని, హేతు♦వులు లేకయుండఁగ దుష్బుద్ధినిం బూని ♦ ధూర్తరీతి
నవమతి నల్పితి ♦ వౌర నాయెడఁ గాన నతిశయజరచేత ♦ నంగ మెల్ల
జీర్ణింపనుండుదువు ♦ చెచ్చెఱ నని పల్కి తనయ నాశ్వాసించి ♦ మునివరేణ్యుఁ
తే. డాత్మభవనంబుఁ జేరె; మ♦హాయశంబు
వెలయ, భార్గవుఁ డీనతేజుఁ ♦ డలుక నవని
పతిని నీరీతి శపియించి ♦ పట్టి నూఱ
డించి యిలు చేరె శుక్రుండు ♦ మించుశక్తి. ౨౮ 2505

ఏఁబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

* దేవి ప్రవిశామి హుతాశనమ్-అనియు.

౫౯ - వ సర్గము.

యయాతి పూరువలన వయస్సు నొందుట.

చ. ధరణిసురర్షి కోపమునఁ ♦ దగ శపియించు టెఱింగి యార్తుఁడై
జరఁ గని యాతురుం డగుచుఁ ♦ జయ్యనఁ బుత్రు యదుం వయస్సునం
బరఁగెడువానిఁ గాంచి యిటు ♦ పల్కెను; ధర్మ మెఱుంగు దీవు శ్రీ
కరయశ మొందినావు కను♦గ జర నాది గ్రహించు టొప్పుగుఁ. ౧౪ 2506

క. మనమున భోగేచ్ఛయు విర,తిని బొందదు మరల వయసుఁ ♦ దృప్తిఁగ నాకుం
డినగాని విషయగతవాం,ఛను దీర్చుకొనంగ లేను ♦ సత్యం బిదినూ!. ౨౪

తే అనుభవించెద స్వేచ్ఛగా♦నఖిలకామ,ములనుదయవాతఁబొందెద♦ముసలితనము
ననఁగనమ్మాట లాలించి ♦ యతనికాతఁ,డిట్టులని చెప్పెను త్తర ♦ మెన్ని మదిని.

క. తనయులలో నీకుం బ్రియుఁ, డనఁగాఁ జనుపూరుఁ డిప్పు ♦ డాదరమునఁ గై
కొనుఁగాక నీదుజర నో,జనపాలక! నేను గార్య♦సంతతివలనన్. ౮ 2509

*క. సన్నిధి నుండియు వెలుపల,కు న్నడపంబడితి నెవఁడు ♦ కోరిక నీతో
నన్నిపనులందు నిల్చునో, సన్నిధిభోజనమునందు ♦ నైతము కడఁకన్. ౫ 2510

తే అంతమాత్రమె గాక భ♦క్ష్యంబుఁ జేయు
మెవనికిన్ స్నేహమునను నీ ♦ విచ్చువాఁడ
వట్టి పూరుండె కొనుఁగాక ♦ యిట్టి జరను
నాఁగ విని పూరుఁ గాంచి భూ♦నాథుఁ డనియె. ౬ 2511

క. జర నస్మదీయమును నో,గురుబాహూ! నాకునుఖముఁ ♦ గూర్పం గొను మా
దరమున; నను పితృవాక్యము, బరికించి కరంబు లొగ్గి ♦ పలికె నతండున్. ౭

క. జనకా! ధన్యుఁడ నీశా,సనము నొసర్పంగ నేను ♦ జాలినకతనన్
ఘనతావకకరుణకు నే, ననఘా! పాత్రుండ ననిన ♦ నత్మజుపలుకుల్. ౭౪

చ. విని ముదమంది యాజరను ♦ వేగమె పూరునియందు నిల్పిహ
ర్షనిరతుఁడై యయాతి కడు ♦ రాజిలి తాఁ దరుణుండె యాచు యా
గనికరముల్ పొనర్చి చిర♦కాలము భూమినిఁ జక్క నేలి యే
పనిని గొఱంత లేక జన♦వర్ణితుఁడై సుఖముండి యంతటన్. ౯౪ 2514

క. చిరకాల మేగఁగా నొక,తరుణంబునఁ బూరుఁ గాంచి ♦ ధరణీపతి యీ
కరణి వచించెన్; బుత్రక!, పరమాదృతి నీవయస్సు ♦ బహుభంగులుగాన్. ౧౦

సీ. ధర్మకృత్యంబులఁ ♦ దగినసుఖంబుల నుపయోగపఱచితి ♦ నుర్విఁ గల్గు
సుఖములఁ బొందితి ♦ సుతవర్య! నాజర నీయందు నుంచితి ♦ నేను మరల
దానిఁ గైకొనియెదఁ ♦ దనిసితి నినునుంత కొఱఁతయే నిఁక లేదు ♦ కోపలేశ
మైనను లేదునూ! ♦ హర్షంబు నొందితి నాయాజ్ఞ దాఁటక♦యే యొనర్చి

* బహిష్కృతో౽హ మర్థేషు సన్నికర్షాచ్చ పార్థివ-అనిమూ.

తే. తట్లు గావున నభిషేక ♦ మాచరింతు
ననుచు నహుషపౌత్త్రుఁడు యయాతి తనయుఁ
బూరునిం బ్రీతునిం జేసి ♦ పొంగు క్రుధను
దేవయానీసుతుం జూచి ♦ తీవ్రభంగి. ౧౩౫ 2516

చ. పలికెను; రాక్షసుండ విటుఁ ♦ బట్టివిగా జనియించినాఁడ వో
కలుషమయాత్మ! న న్వదలఁ♦గాఁ దగనట్టి యఘంబు నీవుగా
నిలఁ దగియోః మదాజ్ఞఁ దృణ ♦ మెట్లుగఁ జూతురో లోకు లట్లుగాఁ
దలఁచి తిరస్కరించితివి ♦ దాన నృపత్వము నీకు లే దిలః. ౧౪౫ 2517

క. గురుభూతుని దండ్రిని నః, బరమాదృతిఁ గనక తృణము♦భంగిఁ దలఁచి నీ
వరయక తిరస్కరించితి,వి రాక్షసులు యాతుధాన♦వీరులు నీకుః. ౧౫ 2518

క. తనయులుగా జనియింతురు, విను దుష్టమతీ! కులంబు ♦ వింశగ నిది చం
ద్రునివంశమునుండ దిఁక నీ,వనూనపాపాత్ముఁ డవుగ ♦ నలరుటకతనః. ౧౬ 2519

తే. నీకుఁ దుల్యంబుగా నుండుఁ ♦ గాక; యనుచుఁ
బలికి వంశవివర్ధను ♦ భవ్యయశుని
బూరు నరపాలునిఁగఁ జేసి ♦ భూపతి ముని
యాశ్రమముఁ జేరెఁ దప మందు ♦ నాచరింప. ౧౭౫ 2520

క. చిరకాలమందుఁ దపమును, బరఁగంబగ భక్తిఁ జేసి ♦ పరమపదము ను
స్థిరమును జేరెను నాహుషుఁ, డురుకీర్తి యయాతి; కీర్తి ♦ లొప్పెడుకీతిః.

తే. ధరణిఁ బాలించెఁ బూరుండు ♦ ధర్మనిరతుఁ
డతులయశమునఁ గాశిరా♦జ్యంబునందుఁ
దాఁ బ్రతిష్ఠానపురమునఁ ♦ దమి వసించి
ప్రజలు జనరంజకుండని ♦ ప్రస్తుతింప. ౧౯౫ 2522

సీ. యదు వంతటః వేల ♦ యాతుధానులఁ దనయులఁబుట్టఁగాఁ జేసె♦లలితవిభవ
మంతరింపఁగ దుర్గ♦మాకృతిఁ దగు క్రౌంచవనమున త్స్థాపాల♦వంశమునకుఁ
దాను జెందకయుండె ♦ మాని శాపము నిమిమార్పఁ జాలనియట్లు♦మానివర్యుఁ
డగుశుక్ర శాపంబు ♦ నాయయాతియుఁబొందె(సర్వధారణమున♦క్షమయెదుర్ల

తే. భము యశోవర్ధనంబు క్రో♦ధము సుదారు
ణము తలంపఁగఁ గీర్తి య♦శము గూల్చుఁ
గాన శాంతియుతుండగు ♦ మానవుండు
కోపమును జిత్తమునఁ బూనఁ♦గూడ దెపుడు.) ౨౩ 2523

క. వినిపించితి లక్ష్మణ! నీ, కనూనమహితాత్ములైన ♦ యార్యులచరితం
బును సర్వకార్యపరులగు, మనుజుల కాదర్శనమును ♦ మానుగ నిచటః. ౨౩౫

తే. అనుసరింతుముదోషంబు♦లందకుండ,నృగునివలెఁ గాకమనమని♦నృపుఁడు రామ
చంద్రుఁ డభినవలావణ్య♦శాలి పలుకఁ, దారకలు మెల్లమెల్ల నం♦తట నడంగె.
ఆ. అరుణకిరణరక్త♦యయి పూర్వదిక్సతి, కుసుమరసవిముక్త♦కోమలాంబ
రమును గప్పుకొన్న ♦ రమణ విరాజిల్లె, నంతఁ దెల్లవారె ♦ వింతరీతి. ౧౫

ఏఁబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

అధికపాఠము. ౧ - వ సర్గము.

శ్రీరామచంద్రుఁడు వసిష్ఠాదులతోఁ గొలువుకూటమును బ్రవేశించుట.

చ. తెలతెలవేఁగినన్ నృపతి♦ధీరుఁడు రాముఁడు పుండరీకనే
త్రలలితుఁ డర్హకృత్యములఁ ♦ దప్పక తీరిచి ధర్మరక్షణం
బలరుచుఁ జేయ వచ్చి సభ ♦ కంత వసిష్ఠుఁడు కాశ్యపుండు వి
ప్రులు మఱికొంతమంది సచి♦వుల్ పురవాసులు వచ్చి రొక్కటన్. ౧ 2527

క. వ్యవహారంబులు దీర్పఁగ, నవిధానము లొప్ప మంత్రి♦సత్తములును ధ
ర్మవితానవేత్తలగు భూ,దివిజులు చనుదెంచి రాత్మ♦తిప్రభుఁ గనఁగన్. ౨

క. నీతిజ్ఞులైన పెద్దలు, భూతలపతిఁగొలువు చూడఁ ♦ బోయిరి సభయున్
స్ఫీతేంద్రవరుణసభలన్, ఖ్యాతిం దా మించి వెలసె ♦ ననుపమ మగుటన్. ౩

క. జనులకు నేవిధి బాధిం,పనికృత్యము లొప్పఁ జేయు ♦ పార్థివతిలకుం
డనఘుఁడు రాముఁడు కొలువున, ననుజుని లక్ష్మణునిఁ జూచి♦యాదృతిఁబలికెన్.

తే. వినుతశుభలక్షణా! రఘు♦వీర! దీర్ఘ
బాహాభూషిత! సోదరా! ♦ బయుల నెవ్వ
రెట్టి కార్యములను గోరి ♦ యేగుదెంచి
యున్నవారో కనుంగొను ♦ మురుతరకృప ౫ 2531

చ. అనిశుభలక్షణుండయిన ♦ యానహజన్ముఁడు ద్వారసీనుకుం
జని నరపాలుతో మనవి ♦ నల్పఁగ నచ్చినవారలెవ్వరై
న నిచట నున్నవారె జన♦నాథుఁడు రమ్మనె నంచుఁ బల్కఁ నే
జనుఁడును బల్కఁ డత్తఱిని ♦ జక్కఁగ రాముఁడు రాజ్య మేలుటన్. ౬

తే. ఆధులే వ్యాధులేని యా♦యుదనున నిఁ
గానరాకుండుటం, బని ♦ గలదు నాకు
నిట్టిదని చెప్పుకొనఁగ రా ♦ రెవ్వరేని
రాముఁ డభిరతిఁ బూనిక ♦ రాజ్య మేలు ౭ 2533

క. పరిపక్వసస్యయై భూ,తరుణీమణి యోషధులవి♦తానము చెలఁగన్
బరఁగెంజక్కఁగ; బాలుం,డరయఁగమృతిఁగనఁడుతరుణుఁ♦డటుమధ్యముఁడున్.

క. మృతిఁ గనరు ధర్మమును వి,చ్యుతిఁ బొందకయుండ రాముఁ♦డొప్పుగ నేలన్

క్షితిఁ గలుగ కెట్టిబాధయుఁ, మతిమంతుఁడు నృపతిసంఘ♦మండనుఁడెలమిన్.

తే. కొలువుకూటంబుఁ జేరంగఁ ♦ గొదువ యిద్ది
కలదు నా కని పలుకంగఁ ♦ గల నరుండు
కానరాఁ డొక్కఁడైన ల♦క్ష్మణుఁడు మరలి
కరము లొగ్గి మహీపతిఁ ♦ గాంచి పలికె. ౧౦ 2536

క. ద్వారమ్మున లేఁ డొక్కఁడు, పౌరుఁడునుం గరుణ తోఁప ♦ బార్థివమణియా
శ్రీరాముఁడు లక్ష్మణుతో, నీరీతిం బలికె మరలి ♦ యేగుము శ్రద్ధన్. ౧౧

క. పరికింపుము కార్యార్థుల, సరిగా నీతిం దలంచి ♦ త్ప్రాస్థలి నేలన్
బరికింపరా దధర్మము, ధర నెందే రాజభీతిఁ ♦ దత్పరిజనముల్. ౧౨ 2538

క. పరిపాలింతురు చక్కఁగ, శరములనే విడువ నవ్వి ♦ శత్రునికరమున్
మరణము నొందించి ప్రజో,త్కరమును గాపాడునట్లు♦గా గురుబాహూ!.

క. మనుజులఁ గావఁగఁ బూనుము, చని మరలం గాంచి రమ్ము ♦ చక్కఁగ ననఁగా
విని సౌమిత్రియు మగలన్, జని ద్వారప్రాంతమందు ♦ శ్వానముఁ గనియెన్.

క. కని యద్ది మరల మరలం, దనుఁ గొట్టినరీతి నేడ్వ ♦ దయమెయిఁ జేరం
జని వీర్యవంతుఁ డాతం, డనియెను శ్వానంబ! యేల? ♦ యాక్రోశింపన్. ౧౫

క. నను నమ్మి చెప్పుమా నీ, మనమునఁ గలదుఃఖ మనిన ♦ మానితవృత్తిం
దనరారు లక్ష్మణుం గని, శునకం బిట్లనియె నుడులు ♦ చోద్యం బిడఁగన్. ౧౬

తే. [1]సర్వభూతశరణ్యుఁడై ♦ సాధ్వసంబు
సెడదుకార్యంబుఁ జేయక ♦ కడఁగి యభయ
దాతయగు రామచంద్రుని♦దాపునందె
తెలుపుకొన నుత్సహించెదఁ ♦ దేటపడఁగ. ౧౭ 2543

చ. అనుటయు రాఘవుం గనఁగ ♦ నాతఁడు లోపలఁ జొచ్చి మంగళం
బునఁ దగు కొల్వుకూటమునఁ ♦ బొల్చెడు భూపతి కద్ది చెప్పిన
ట్లనువుగఁ జెప్పి రామవిభు♦నానతి ద్వారముచెంతఁ జేరి యి
ట్లనియెను, శ్వానమా! నృపతి♦యాజ్ఞను రమ్మిఁక లోనికిన్ వడిన్. ౧౯

క. తెలుపందగు విషయంబును, దెలుపుకొనన్ వచ్చు భూప♦తిప్రవరునితోఁ
గొలువున నా విని లక్ష్మణు,పలుకుల నిట్లనియెఁ గుక్క ♦ భవ్యపథమునన్.

తే. [2]దేవభవనంబు నృపతిమం♦దిరము విప్రు
నిల్లు నివ్వానియందు వ♦హ్నియు మహేంద్రుఁ

1 భయే ష్వభయదాత్రే చ తస్మై వక్తుం సముత్సహే-అనిమూ. 2 దేవాగారే నృపాగారే ద్విజవేశ్మసు వై తథా, వహ్ని శ్శతక్రతు శ్చైవ సూర్యో వాయుశ్చ తిష్ఠతి, నాత్ర యోగ్యా స్తు సౌమిత్రే యోనీనా మధమా వయమ్-అనిమూ.

డర్కవాయువు లుండు రక్తశాట నీచ
జాతినగు నేను లక్ష్మణా! ♦ చనదు చొరఁగ. ౨౪ 2546

క. నరపతియనఁగా ధర్మస్వరూపుఁడే యగును గాదె? ♦ సత్యవచనుఁడై
దురమున సమర్థుఁడై భూ, భరతుండై నీతివిదుఁడు ♦ దాంతుఁడు నగుచున్.

సీ. షాడ్గుణ్యపదమును ♦ జక్కఁగా నెఱుఁగుచు సర్వజ్ఞుఁడై మఱి ♦ సర్వదర్శి[యుఁ
యగుచు రంజిలఁ జేయు♦సర్వారలందాద్యుఁడగుచు రాముఁడు పొల్చు♦నతఁడె సో
మాతఁడె మృత్యువౌ ♦ నతఁడె కుబేరుఁడౌ నంతఁడె యముఁడునిం♦ద్రాగ్ను లతఁడె
వరుణార్కు లాతఁడే ♦ భాసుర తేజుఁడౌ గావున లక్ష్మణా! ♦ నీవె పోయి

ఆ. విన్నవింపు మతఁడు ♦ విభుఁ డౌట నాతని, యాజ్ఞ లేక చొరఁగ♦నసువుపడదు
దీనజనులఁ బ్రోచు♦తెఱఁ గాతఁ డెఱుఁగును, గానఁ దెలుపవయ్య!♦కమ్రతేజ!.

చ. అన విని లక్ష్మణుండును మ♦హాద్యుతి గావునఁ గొల్వుకూటముం
గనఁ జని విన్నవించె నిటు ♦ క్ష్మాపరిపాలక! మాతృచిత్రమో
దనియుతవర్ధనా! భవదు♦దారత రాజ్ఞను నేను దెల్ప నా
శునకము ద్వారమందె మిముఁ ♦ జూడఁగ నున్నది కార్యసిద్ధికై. ౨౭ 2549

క. అన విని శ్రీరాముం డి, ట్లనియెం గార్యంబు దెలుప ♦ నరుదెంచిన యా
శునకము శీఘ్రంబుగ ర, మ్మనుమా! నాచెంత కిప్పు ♦ డతిహర్షమునన్. ౨౮

అధికపాఠము, ఒకటవ సర్గము సంపూర్ణము.

---

౨ - వ సర్గము.

శునకము శ్రీరామునితోఁ దనవృత్తాంతమును జెప్పుకొనుట.

క. ధరణీశునియానతి విని, త్వరగాఁ జని లక్ష్మణుండు ♦ శ్వానముఁ బిలువం
బరుగిడుచు వచ్చె నది శ్రీ, వరునకు సద్దానిఁ జూపె ♦ వచ్చె నటంచున్. ౧

చ కనుఁగొని శ్వాన మాధృతిని ♦ గ్రన్ననఁ బల్కె వివక్షితార్థమున్
మనమున భీతిలేక యొక♦మాటయుఁ దాఁపక చెప్పుకొమ్మటం
చన విని రామభూపతికి ♦ నాత్మశిరంబును భిన్నమైనదా
నిని వడిఁ జూపి యిట్లనియె ♦ నీవు ప్రభుండవు కర్త వన్నిటన్. ౩ 2552

క. భూతములం బాలింపఁగ, నేతఱి నేఁ దప్పుచేయ ♦ నెఱిఁగి విధిహితం
బై తగు శిక్ష నొనర్పఁగ, భూతలపతి వీవ తగుదు♦పో సత్యమునన్. ౪

క. జనములు నిద్రించుతఱిన్, జనపతి మేల్కొనియె వారి ♦ సంరక్షించున్
వినుతంబగు నీతిని గా,చును ధర్మము చెడకయుండ ♦ క్షోణీశ్వరుఁడే. ౫

చ. నరపతి ప్రోవకుండిన జ♦నంబులు చత్తురు వేగ కావునన్
ధరణివిభుండె కర్త నత♦త ప్రియపాలకుఁడైన తండ్రియా

నరయఁగఁ గాలమా యుగము ♦ నాతఁడెయా జగ మెల్ల నాతఁడే
నరిగ ధరింప ధర్మమునఁ ♦ జాలును దానన యెల్లమానవుల్. ౬ 2555

కం. పరివృద్ధి నొందుదురు నృపా!, చరాచరంబైన యట్టి ♦ జగ మెల్లను దా
ధరియించుఁ గాన ధర్మమె, పరమంబగు శత్రురాజి ♦ పరుగిడు దానన్. ౭

కం. మనుజుల రంజిలఁ జేయుచు, జనపతి ధర్మంబు గావఁ ♦ జను నందునసే
తనరును ధర్మంబని సజ్జను లాడిరి గాన నితఁడె ♦ సకలాధిపుఁడౌ. ౮ 2557

తే. పరమధర్మం బితండె సత్ఫలముఁ గంటి
ధర్మమునఁ బొందరానిది ♦ తలఁప లేదు
ధరణినంచుఁ దలంచెద ♦ దానదయలు
సజ్జనుల పూజ వ్యవహార ♦ సరణి యందు. ౯ 2558

కం. అకుటిలభావము నొందుట, సకలక్షత్రియుల కెన్న ♦ శాశ్వతధర్మం
బిఁక రాముఁడె గురుధర్మముఁ, బ్రకటగతిం గాచుచుంటఁ ♦ బరికించితిఁగా.

సీ. రామచంద్రా! పర ♦ రాజభయంకరా! సువ్రతా! నీవె యా ♦ క్షోణిఁ గల్గు
నట్టిప్రమాణంబు ♦ లందుఁ బ్రమాణభూతుఁడవు నీధర్మంబు ♦ తోఁచె నాకు
సజ్జనాచరితమ్మె ♦ సతతంబు వెలయుట; ధర్మములకు నీవె ♦ ధామ మరయ
సద్గుణమ్ముల కీవు ♦ సాగరోపముఁడవు తెలివియే లేని నేఁ ♦ దెలిసినట్లు
తే. పలుకఁ జొచ్చితి నేమేమొ ♦ పరమభక్తి
శిరసు వంచి నమస్కరించెదను నీకుఁ
గోప మొందకు మీలాగు ♦ కుక్క పల్కె
నంచుఁ బలికెడు దానివా ♦ క్యముల వినుచు. ౧౦ 2560

చ. క్షితిపతి పల్కె నేమిపని ♦ చేయఁగనౌ వడిఁ బల్కు సమ్మకం
బు తగును నీకు నాఁగ విని ♦ భూపతితో నిటు పల్కెఁ గుక్క; భూ
పతివర! ధర్మయుక్తిగన ♦ పాలన మొప్పఁగఁ జేయు దీవు సం
తతమును ధర్మముం దెలియఁ ♦ దద్దయుమోదము నొందు దర్మిలిన్. ౧౧

కం. శరణమె ధర్మంబని నీ, వరయుదు వద్దాన భయము ♦ లన్నియుఁ దొలఁగున్
ధరణీశ! మనవిచేసెద, జరగినకృత్యంబు వినుము ♦ చక్కఁగ నింకన్. ౧౨

చ. కలఁ డొకభిక్షు వాఘనుఁడు ♦ ద్విజసురగేహమునన్ వసించు ని
మ్ముల సకలార్థసిద్ధులను ♦ బొందిన యాయతి యొక్కఁడేని త
ప్పొలయుని నన్నుఁ గొట్టె నిదె ♦ యుత్తమ యుత్తమాంగమందు; హేతువే
కలుగదు దాని కారయఁగ ♦ గాఢతరంబుగ నేఁచె నన్నిటన్. ౧౩ 2563

చ. అన విని ద్వారపాలకుని ♦ నప్పుడె పంపి రఘూద్వహుండు భి
క్షుని సకలార్థశోధిదుని ♦ క్షోణిసురేణ్యుని బిల్వఁ బంచె; సం

త నతఁడు తీవ్ర తేజుఁడు ఘ♦నద్యుతి రాముని గాంచి భూపతీ!
యనఘ! నను న్సభాస్థలికి ♦ నాదృతిఁ బిల్వఁగఁ బంచినారుగా. ౧౮ 2564

క. పని యేమొ తెల్పుఁ డన విని, జనపతి యాభిక్షువుఁ గని ♦ చక్కనిప్రీతిం
గనఁబఱచి పల్కెఁ; భూసుర!, శునకముఁ బ్రహరించి తేల?♦చోద్యము గాదే!

తే. ఏమి యపకృతి నీకు నీ♦యిది యొనర్చె
దండమునఁ గొట్టఁ దగినట్లు; ♦ దారుణముగు
క్రోధమే ప్రాణహారమగుఁ ♦ గ్రోధ మెన్న
మిత్రముగఁ గానఁబడెడు న♦మిత్ర మగును ౨౦ 2566

సీ. అతితీక్ష్ణమగు ఖడ్గ ♦ మనఁ గ్రోధమే సుమీ సకలంబు ముచ్చిలుఁ♦జాలుఁగ్రోధ
మరయఁ దపంబులు ♦ యజ్ఞదానంబులు భక్తిఁ జేసిన నవ్వి ♦ భస్మములగుఁ
గ్రోధంబునం గానఁ ♦ గ్రోధంబు విడనాడఁగాఁదగు నింద్రియ♦గణము చాల
దుష్టమౌ నదియును ♦ దొందఱగాఁ బెఱు నశ్వమ్ములట్లు ధై♦ర్యమున నరుఁడు
తే. తాను సారథికృత్యంబుఁ ♦ దగును జేయ,నింద్రియములకుఁ గన్పడు♦నెట్టివస్తు
వద్దికని పెట్టి మెలఁకువ ♦ నవని దేవ!,మననుచే వాక్కునం గర్మ♦మునను దృష్టి.

క. కని పెట్టి చక్క నడుపం, జనునతనికి శ్రేయ మబ్బు ♦ శత్రువు కనరాఁ
డనుమానింపందగు దా,నినిఁ గాంచఁగ లేఁడు ధరణి ♦ నిర్జరవర్యా!.౨౨ 2568

తే. క్రోధదారుణఖడ్గంబుఁ ♦ గొనఁగ రాదు
కరమునం దాల్ప వధియించు ♦ గనఁబడినది
యెల్ల దురనుష్ఠితంబగు ♦ నెవనిచిత్త
మంతకంటె విరోధి యీ♦యవని లేఁడు. ౨౩ 2569

క. మనుజుఁడు వినీతవినయుం, డనఁబరఁగినఁ బ్రకృతి యతని ♦ నాకర్షించున్
విను మాచ్ఛాదించినఁ బ్రకృతిని నది కార్యంబులందుఁ ♦ దేఁకువ నొందున్.

తే. మార్పు నొందదు దాఁచిన♦మాత్రమునను
యని రఘూద్వహుఁ డాడిన ♦ మనుజులకును
గష్టమిడు కర్మములఁ జేయఁ ♦ గడఁగని పతి
పలుకు లాలించి యాద్విజ♦ప్రవరుఁ డంచి. ౨౫ 2571

క. రామునితో నిట్లనియెన్, భూమీశా! కోపకలిత♦బుద్ధిని నేనే
యీమాడ్కిఁ గొట్టితిని విను, మోమాన్యా! కారణంబు♦నొగి నెఱిఁగింతున్.

సీ. భిక్షార్థ మివ్వేళ ♦ వీథులఁ దిరుగుచు నుంటినే నత్తఱి ♦ నొక్కభిక్షు
మేని నా కాదవద♦యొయ్యను వీథినిలుచున్న యీశ్వానమునుగాంచి♦యేగుమవల
నంటిని స్వేచ్ఛగా ♦ నరుగుచు నీకుక్క దారి కడ్డంబుగాఁ ♦ దాను నిలిచి
యుండె నాఁకలిగొని ♦ యుండినవాఁడను గానఁ గ్రోధంబున ♦ నేను దీని
తే. గొట్టినాఁడను రాజేంద్ర! ♦ క్రూరకర్మ
మిద్ది యపరాధి నేఁ గాన ♦ నెంచి శిక్ష

నాకు విధియింపుమా దండ♦నమును బొంది
నరకభయము దక్కఁ గందు భూ♦నాథచంద్ర!. ౩౦ 2573

చ. అన విని యానభం గలుగు♦నట్టి మహాత్ముల నేమి పాచితం
బని రఘురాముఁ డాదృతిని ♦ నందఱఁ బ్రశ్న మొనర్చి యెట్టిదం
డన మిపు డీయఁగాఁ దగు మ♦నంబున నెన్నుఁడి యర్హశిక్ష చే
సినఁ బ్రజ లెల్ల రక్షితులు ♦ చెచ్చుఱఁ బల్కుఁడటన్న నాసభ౯. ౩౨ 2574

ఆ. అంగిరసుఁడు, కుత్సుఁ, ♦ డాభృగు కాశ్యపు, లవ్వసిష్ఠుఁ డింక ♦ సర్వధర్మ
పారకులగు మంత్రి♦వర్యులు పౌరులు, నింకఁ గలుగు పండి♦తేంద్రు లెల్ల.

చ. మనమున నెంచి యెంచి పలు♦మాఱులు చక్కఁగ నిశ్చయించి యి
ట్లనిరి వధింపఁగాఁ దగఁ డి♦లాసురుఁ డంచు మహాత్ము లెల్లఁ జె
ప్పిన వినియుందు మేము పృథి♦వీవర! క్షత్రియధర్మ మిట్టులే
తనరును నాఁగ రాముఁ డిది ♦ తథ్యము గావున నెంచి పల్కుఁడీ!. ౩౪ 2576

క. అనినఁ మును లారసి యి,ట్లనిరి మహీపాలకుండె ♦ యప్పుఁడు దండిం
పను నీవు విశేషించియు, ఘనబుద్ధివి త్రిజగములకుఁ ♦ గర్తవు నీవే. ౩౫

క. అనువుగ దండింపను నీ, వనూనశక్తిం జెలంగు ♦ నరయంగ సనా
తనుఁడవు విష్ణువు నీవే, యని పలుకుచు నుండ శ్వాన ♦ మపు డిట్లనియె౯.

చ. ధరణిప! తృప్తి నొంది నత♦తంబును నాయెడఁ బ్రీతి నొందుదే!
వర మొకఁ డీయఁగా దగు ధ్రు♦వంబుగ నాకుఁ బ్రతిజ్ఞ చేసి తీ
వురుకరుణాఢ్య! యేమి వల♦యుం బని చెప్పుము దాని దీర్తు నే
నరసి యటంచు దానికను ♦ యాదృతి వేడఁగ నెంచితిం జుమీ!. ౩౬

*క. దేవాగారపతిత్వం, బీవిప్రున కిమ్ము చాలు ♦ నిదియే వరమా
భూవల్లభ! నాకు ననం,గా విని శ్రీరాఘవుండు ♦ త్వాదివిజునకు౯. ౩౭

సీ. కాలాధిపత్యంబు ♦ కఠినశిక్షగఁ గోరి శునకంబు చెప్పిన♦చొప్పున నవు
డభిషేక మొనరించి ♦యావిప్రు గజమూర్ధమున నెక్కఁ జేసి చ♦క్కనివిధులను
బూజింపఁగా మంత్రి♦పుంగవు లాశ్చర్యకలితులై యిట్లని ♦ పలికి రవుడు
వర మిద్ది శిక్ష కో♦ధరణీశ! యిచ్చితి రిదిశాప మెట్లొ న♦హీనతేజ!

తే. యనఁగ విని రామచంద్రుఁ డి♦ట్లనియె మనము
దీనికారణ మెఱుఁగము ♦ శ్వాన మెఱుఁగు
దాని నడిగెద నంచని ♦ తానె ప్రశ్న
మొప్పఁగాఁ జేయ, నిట్లని ♦ చెప్పె నదియు. ౪౨ 2581

క. నరవర! నేఁ గులపతినై, చిరకాలం బుంటి నచట ♦ శిష్టాన్నం బా
దరమునఁ దినుచు౯ సురభూ,సురపూజలయందుఁ జాల ♦ శుభచిత్తుఁడనై. ౪౩

* ప్రయచ్ఛ బ్రాహ్మణ స్యాస్య కౌలపత్యం నరాధిప-అనిమా.

తే. ద్రవ్యమును బంచి పెట్టుచుఁ ♦ దగినరీతి, దేవతా ద్రవ్యరక్షణం ♦ బావిధమునఁ
గాచుచుఁ శీలవినయముల్ ♦ గ్రాలుచుండ, సర్వసత్త్వహితుండనై ♦ సంచరించి.

క. చిరకాలము గడపితి భూవర! యధమాధమ మటంచుఁ ♦ బలుకం దగుదు
స్తరమైనయీయవస్థను, గరము విచారమునఁ బొందఁ ♦ గల్గితి నిచటన్. ౪౫

సీ. నావలెనే ద్విజ♦నాథుఁ డీతఁడు క్రోధసంయుతుం డచ్చటఁ ♦ జనఁగవలయు
నెవఁడు క్రోధం బూని ♦ యెపుడు నృశంసుఁడై యపగతధర్ముఁడై ♦ యనుపలబ్ధ
విద్యుఁడై యుండు నా♦విప్రుండు పదునాల్గు జన్మంబులందు దు♦స్తరతరాఘ
కూపంబునం బడి ♦ కుందును గావునఁ గొలపత్యం బ దే♦కాలమందు

తే. నిష్టపడకుండుసుజనుల ♦ కెల్ల నెవఁడు
నరకమునను సపుత్ర బాం♦ధవయుతముగ
నరుగఁ గోరునొ దేవతా♦యతనపతిగఁ
జేయఁదగు వానిఁ గరుణాఢ్య! ♦ శ్రీరఘువర. ౪౭ 2585

క. ధేనువ్రాతంబులపయి, భూనిర్జరవితతిపైనఁ ♦ బూనుపఁదగుఁ జు
మ్మీ నేఁ జెప్పినయధికృతి;, భూనాథా! క్షితిసురస్వ♦ముఁ సురధనముఁ. ౪౮

క. వనితా బాలద్రవ్యం,బు నెవ్వఁడేఁ దొంగిలింపఁ ♦ బూను నతఁడు మి
త్రనిచయయుతుఁడై నాశం,బును గను, సురభూసురస్వ♦ముఁ రఘునాథా!

క. పరికింపక కైకొను నా,నరుఁ డొందును వీచి యనెడు ♦ నరకంబును దు
స్తరమైనదాని; మది నే,సురభూసురవిత్తరాశి ♦ నులువని కొనఁగన్. ౪౯

క. తలఁచునొ యాతఁడు ఘోరం, బలఘుతరంబైన నరక♦ముందుం బడు; భూ
పలలామా! యనుశునకవుఁ,బలుకులు విని విస్మయమునఁ ♦ బార్థివపతియున్.

తే. నేత్రయుగ్మము వికసింప ♦ నెమ్మిఁ బొదలె
శ్వాన మారామచంద్రునా♦జ్ఞను శిరంబు
నందుఁ దాలిచి తేజంబు ♦ నలరఁ జనియె
వచ్చినట్టులె; కుక్కయు ♦ పరమతి దగ. ౫౧ 2590

క. తనజాతిని స్మరియించుచు, జననము మాత్రమున నపయ♦శంబుఁ గనుచుఁ గా
శిని నివసించెను బ్రాక్కృత,మున కెంతయు నాత్మయందుఁ♦బొగులొందనంగన్.

అధికపాఠము, రెండవ సర్గము సంపూర్ణము.

---

3 - సర్గము.

గృధ్రోలూకోపాఖ్యానము.

క. తరువాత నొకవనంబున, నిరతసుఖం బబ్బుచోట ♦ నివసించె మనో
హరగృధ్రోలూకంబులు, ధరణీధరనికటమందుఁ ♦ దద్వన మలరన్. ౧ 2592

చ. తరునికరంబు రమ్యముగఁ ♦ దద్వనసీమ వెలుంగుచుండు ద
స్తరనది యొండు సంతతము ♦ చక్కఁగఁ బాఱుచునుండు సింహముల్
గురుతరభల్లుకంబులును ♦ గుంపులుగాఁ దగు వ్యాఘ్రసంతతుల్
కరము భయంకరంబులయి ♦ క్రాలుచునుండుఁ జెంగఁ బక్షులున్. ౪ 2593

చ. పికములు కూయఁ దుమ్మెదలు ♦ పెంపు దలిర్పఁగ ఝుంకృతుల్ మనో
జ్ఞకముగ నల్ప గూబయును ♦ జక్కనిగృధ్రము చాలవర్షముల్
సకలసుఖంబు లిచ్చుటకుఁ ♦ జాలిన యావనమందు నుండఁగా
నొకదినమందుఁ బాపమతి ♦ నొప్పెడు గృధ్ర ములూకసద్మమున్. ౫ 2594

చ. తనదని వాదులాడుటకుఁ ♦ దార్కొనె; నయ్యది పుండరీకలో
చనుఁ డఖిలేశ్వరుండు రఘు♦సత్తముఁ డయ్యెడనుండు నచ్చటం
జని యిది దేనిదో యనుచుఁ ♦ జక్కఁగఁ జెప్పుకొనంగ నాతఁ డొ
ప్పినగతిఁ దీర్చు నీతగవు ♦ వేగమ పోవుద మంచు నత్తఱిన్. ౬ 2595

చ. మనముల నిశ్చయించుకొని ♦ మండెడు కోపము నీర్ష్యయుం దగన్
జని రఘురామచంద్రుఁ గని ♦ స్వాంతము లాకుంతం గసంగ నా
తనిచరణారవిందములఁ ♦ దాఁకి నమస్కృతి సల్పి యొార్వతే
మిని నితరేతరంబు మది ♦ మించెడుక్రోధరసంబు పొంగఁగన్. ౭ 2596

క. నిలుచుండె; నంత గృధ్రము, పలికెన్ దేవాసురులకుఁ ♦ బతి వీవె ఖగం
బులమగు మాకుం జెప్పఁగ,వలెనే ప్రభు వీవె యనుచు ♦ వసుధానాథా!. ౮

క. గురుశుక్రులకంటె మతి,స్ఫురణంబున శ్రేష్ఠుఁడవుగ ♦ శోభిలుదువు నీ
వరయఁగ నెల్లరపగు నం,తరములఁ నెఱుఁగంగఁ జాలు ♦ దక్షుఁడవు సుమీ.

సీ. కాంతిచే శశిమించఁ♦గాఁ జాలుదువు నీవు సూర్యచందంబునఁ ♦ జూడరాని
యట్టి తేజంబున ♦ నలరుచునుందువు గౌరవంబున హిమ♦త్క్ష్మాధరమున
కెనయగుదువు సంద్ర♦మును బోలుగాంభీర్యములకులో కేశుఁ♦యందు యముని
చందంబునం జండ♦శాసనుండవు నీవు శమమున నిలతోడ ♦ సముఁడ వరయ

ఆ. ననిలుసాటిచేయ ♦ నర్హుఁడ వతిజవ
మునను సత్వయోగ♦మున గురుఁడవు
యశముగల్గువాఁడ ♦ వతిదుర్జయుఁడ వీవె
విజయశాలి వగుచు ♦ వెలయు దీవు. ౧౦ 2599

క. అనుపమశాస్త్రాభిజ్ఞుఁడ, వనూనబలశాలి వీవ ♦ యగుదువు రామా!
మనవి యొనర్చెద దీనిన్, వినవలయు మహీమహేంద్ర! ♦ వినుతగుణాఢ్యా!.

చ. నిలయము నేను గట్టుకొన ♦ నిర్భయరీతి నులూక మిద్ది యి
మ్ముల గురుబాహువీర్యమున ♦ భూపవరా! హరియించె దాని నా

కలవియొ పోర నీవె యిపు ♦ డాలయహర్తను శిక్ష చేయుమా
చెలఁగెడు సత్కృపాధ్యుఁడవు ♦ చెప్పఁగ నేర నిఁకేమి యంచనన్. ౧౨ 2601
క. విని యిట్లనియె నులూకం, బనఘా! శశిసూర్యవజ్రి♦యమధనదులనుం
డి నరేశుఁడు పుట్టునుగా, మనుజత యినుమంతె దేవ♦మయుఁడ వగుదువా!.
క. నారాయణుఁడవు నీవనఁ,గా రాజిల్లుదువు చాలఁ♦గా సౌమ్యత నీ
చారుముఖంబునఁ గన్పడు, నారయ సోమాంశభవుఁడ ♦ వౌటఁ దెలువుచున్.
తే. కోప మొందఁగ దండింపఁ ♦ గూర్మి నీయఁ
బాపభయముల మాన్పంగఁ ♦ బ్రభుఁడ వీవె
దాతవయి హర్తవగుచు ను♦ద్దామగోప్త
వగుచు నింద్రుఁడవయి నీవె ♦ యలరు దెవుడు. ౧౫ 2604
క. భూతవ్రాతంబు లవే, యేతఱి నైనం గలంప ♦ నెంచిన నిల నే
రీతిన్ శక్యముగాకయె, భూతలవర! తేజమునను ♦ బొలుతు శుచి యనన్.
క. లోకము వెలుఁగం జేయుట, నాకసులాప్తునివిధంబు ♦ నారయఁ గను దో
భూకాంత! ధనదతుల్యుఁడ, వో కడు నధికుండవో మ♦హోన్నతిఁ గనఁగన్.
క. ధనపతిచెంతనె పద్మయుఁ, దనరున్ నీయందు సిరిస♦తంబును వెలయున్
ధనదుఁడు కోపంబున నొ,ప్పును గోపము లేక నీవు ♦ పొల్తు ధనదతన్. ౧౮
తే. సర్వభూతసముండవు ♦ స్థావరములు
చరములగుభూతముల్ నిన్ను ♦ సముఁడ వనుచుఁ
దలఁచు శత్రువునందు మి♦త్రులపయి నొక
విధముగా నీదుదృష్టియు ♦ వెలయుఁ జుమ్ము. ౧౯ 2608
సీ. ధర్మంబుచేత ని♦త్యంబు శాసింతువు వ్యవహారమందుఁ ద♦ప్పదు గద విధి
యొవనిపైఁ గోపింతు ♦ మృత్యు వాతనివంకఁ బనుగిడుచుండును♦ పార్థివేంద్ర!
కావున యముఁ డనఁ♦గాఁ గీర్తి నొందుదు వమితవిక్రముఁడవే ♦ యాదు వీవు
మనుజత్వ మనునది ♦ మనుజేశ! నీయందుఁ గరుణారసముఁ జూపఁ♦గాఁ దగె నని
ఆ. పలుకవచ్చు; భూత♦ములయందు క్షమ గల్గి
యలరు దీవు శరణ ♦ మనఁగ లేక
దుర్బలుండు నగుచుఁ ♦ దోఁచుమానవునకు
బలము ప్రభువె కాఁడె ♦ లలితశీల!. ౨౦ 2609
క. నయనవిహీనున కీవే, నయనము గతి లేనియట్టి ♦ నరునకు గతినీ
వె యగుదు మా కెల్లను మతి,నియతా! నాథుండ వీవె ♦ నృపతివరేణ్యా!. ౨౧
చ. విను మిఁక నీవు నాగయిన ♦ విన్నప మో జనపాల! గృధ్ర మొ
ప్పనివిధి నాదుగేహమును ♦ బల్మిని జొచ్చిన దంతెకాక నా
కనిశము బాధఁ గూర్చెడి, మ♦హాగుణ! దేవమనుష్యులందు నీ
వె నియతశాస్త్ర వౌదు వని ♦ యేమియుఁ బల్కకయున్న రాముఁడున్. ౨౨

క. విని దానివాక్యములు చ, య్యన మంత్రులఁ బిల్వఁబంచె ♦ నంత జయంతుం
డును ధృష్టియు సిద్ధార్థుం, డనుమంత్రియు విజయనాముఁ ♦ డగు సచివుండుః.

తే. ధర్మపాలుఁడు రాష్ట్రవ ♦ ర్ధనుఁ డశోకుఁ
డాసుమంత్రుండు ననువార ♦ లర్కవంశ
సత్తముండగు రాముని ♦ సచివు లతని
జనకునకుఁ గూడ వారలే ♦ సచివు లెపుడు. ౨౬ 2618

తే. నీతియుక్తులు గురుమతుల్ ♦ నిఖిలశాస్త్ర
కోవిదులు ప్రీతియుక్తులు ♦ కులఘును లిల
మంత్రనయకోవిదులు గాన ♦ క్ష్మావరుండు
వారలను బిల్వఁబంచి పు ♦ ష్పకము నాత్మ. ౨౭ 2614

క. తలఁపఁగ నది రాఁగా వా, రలతో నద్దాని నెక్కి ♦ రయమునఁ జని కా
నలనున్న యానివాసము, సులువుగఁ గని వాని నడిగె ♦ సుస్మిత మొప్పన్. ౨౯

తే. గృధ్రమా! యీగృహంబు నీ ♦ వెన్నియేండ్ల
క్రిందటం గట్టితివి శంక ♦ డెందమందుఁ
గల్గకుండ వచింపుమా ♦ కారణంబు
నెఱుఁగుదేఁ దత్త్వముగ నంచు ♦ నృపుఁడు పలుక. 30 2616

క. విని గృద్ధ యిట్లు పలికెన్, జననాథా! ధరణి మనుజ ♦ సంతతిజననం
బును గాంచి యాక్రమించిన, దినంబునుండియె గృహంబి ♦ దియిచటనలరున్.

చ. అనిన నులూక మిట్లను గృ ♦ హం బిది పాదపసంఘశోభితా
వని తగ నద్ది యాదిగను ♦ భవ్యముగా నలరారు రాఘవా!
యన విని రాముఁ డాసభను ♦ నంతటఁ గాంచి నిజంబు గన్గొనన్
మనమున నెంచి యిట్లనియె ♦ మంజులవాఙ్మహిమంబు గన్పడన్. 33 2618

చ. *అనిశము వృద్ధు లుండని స ♦ దా సభ యెట్టులు? ధర్మమున్ వచిం
పనియెడ వృద్ధు లౌదు రెటు? ♦ పావనసత్యవిహీనమైనచో
ననఁబడు నెట్లు ధర్మమని? ♦ యద్దియు వ్యాజము గల్గునట్లు చె
ప్పిన నది సత్య మెట్లగును? ♦ బృథ్విని గీర్తిని గాంచు నెవ్విధిన్?. 3౪ 2619

తే. సభ్యు లెవ్వరు విషయంబుఁ ♦ జక్క నెఱిఁగి
యూరకుందురో తెలిసిన ♦ దొక్కయింత
యైనఁ బల్కక వారెల్ల ♦ ననృతవాదు
లనఁగఁ బరఁగుదు రని పెద్ద ♦ లనఁగ వినమె?. 3౫ 2620

తే. విషయ మెఱుఁగఁగఁ బ్రశ్నించు ♦ విధ మెఱింగి
పల్కకుండునొ క్రుధచేత ♦ భయముచేతఁ

* న సా సభా యత్ర న సంతి వృద్ధాః వృద్ధా న తే యే న వదంతి ధర్మమ్, నాఽసౌ ధర్మో యత్ర న సత్య మస్తి న త త్సత్యం యచ్ఛలే నానువిద్ధమ్-అనిమూ.

గామనంయుక్తిచేతనే ♦ గాని వరుణ
పాశబద్ధాత్ముఁడౌను ద♦ప్పక యతండు. ౩౬ 2621

క. ఒకవర్షము గడువంగా, నొకపాశము వదలఁ బూను♦చుండును గానన్
బ్రకటింపవలయు సత్యము, వికలమతిన్ దాని నెప్డు ♦ వీడం జనునే. ౩౭

చ. అన విని రామచంద్రునకు ♦ నానచివుల్ బదు లిచ్చి రిట్టు లో
జనవర! యీయులూకము ని♦జంబు వచించెను గృధ్రవాక్యముం
గొనఁ దగ దంచుఁ దోఁచెడిని ♦ క్షోణివిభుండవు గాన నీవె తీ
ర్పునకుఁ బ్రమాణభూతుఁడవు ♦ భూపతియే గతియంద్రు పండితుల్ ౩౮

క. రాజాశ్రయులే ప్రజలయి, యీజగతిన్ వెలయుచుంద్రు ♦ నృపుఁడె స్థిరతర
భ్రాజితధర్మము నరపతి, యేజనులకు దండనంబు ♦ నిడునో వారల్. ౩౯

క. యమపాశముక్తులై పురుషమండనులై యాచు నీచ♦సరణికిఁ జనకే
ప్రమదము నొందుదురనియెడు, సమాత్యసూక్తులనువినుచు♦నా రాముఁడనున్.

చ. వినుఁడు పురాణసంతతిని ♦ విస్తృతమై తగు సర్గమేను జ
క్కనిగతిఁ దెల్పువాఁడ; హిమ♦కాంతుఁడు సూర్యుఁడు తారకోత్కరం
బును ధరణీధరంబులును ♦ బొల్పగునట్టి వనంబులున్ గడుం
గనఁబడ నొప్పునంబరము ♦ కంధిమహాజలపూర్ణమా తఱిన్. ౪౧ 2626

క. చర మన నచరం బనఁగాఁ, బరఁగెడు త్రైలోక్య మబ్ధి♦పయసున మునుఁగన్
గిరివరమగు మేరువునాఁ, బురుషుం డొకఁ డొప్పె నప్డు ♦ పొలుచురుచుల చేన్.

క. తొలుదొలుత లక్ష్మితో నీ, యిల విష్ణువుజఠరమందె ♦ యింపుగ నడఁగెన్
సలిలరుహాక్షుం డాధర, విలాసమున సంగ్రహించి ♦ విపులాంబుధినిన్. ౪౩

తే. చొచ్చి నిద్రించెఁ జిరకాల♦మిచ్చవచ్చి, నట్లు భూతాత్ముఁడగు దేవుఁ ♦ డతఁడె యిట్లు
విష్ణుమూర్తి నిద్రింపంగ ♦ వేధ యతని, జఠరమును జొచ్చి నంత నా♦సనిఁ ముడఁగె.

సీ. మార్గంబు లేకుంట ♦ మది నెఱింగియె బ్రహ్మ యోగపరుండుగా♦నొప్పి యంత
విష్ణునాభిని హేమ♦విమలాబ్జ ముదయింపఁ దన్మార్గమున విధి ♦ తా వెలువడి
యోగియై ప్రభువయి♦యురు తేజమునఁ బొల్చి సృష్టి చేయుఁగ మది♦నిచ్ఛయించి
పృథ్విని వాయువు ♦ వెలయించి భూరుహవ్రాతంబుతోఁ గూడఁ ♦ బర్వతముల

తే. ధరణిఁ బుట్టించి వానియం♦తరములందుఁ
బ్రజల సర్పంబులను జరా♦యుజముల మఱి
యండజంబుల సృజియించె ♦ నతులతేజము
కలిమిచేఁ జమత్కృతి ♦ వెలయురీతి ౪౫ 2630

క. ఆతనికర్ణమలంబుల, నాతఱి మధుకైటభు లను♦నట్టి దనుతనూ
జాతులు గురువీర్యులు ఘోరాతత దేహులును గల్గి ♦ రరిదుర్జయులై. ౪౬

క. దనుజులు వారు ప్రజేశునిఁ, గని క్రోధావిష్టులైరి ♦ కడుజవ మొప్పం
గను వారు బ్రహ్మమార్గ్గునఁ, గను బరుగిడి; రంతనార్చెఁ♦గమలభవుండున్.

క. ఆరవ మది వికృతంబై, ఘోరంబై పరఁగె నట్టి ♦ కూయి వినుచునే
వా రిరువురు హరియొద్దకుఁ, జేరిరి మర్దింప బాహు♦చేష్టలు వెలయన్. ౫౦॥

క. హరి చక్రప్రహరణమున, మరణము నొందించె నప్డు ♦ మధుకైటభులన్
దరువాత వారిమేద, స్స్ఫురణంబున వెలయఁజేసె ♦ క్షోణిని నెల్లన్. ౫౧॥

తే. సుగల శ్రీహరి లోకైక♦ధరణుఁ డంతఁ, జక్క శోధించి మేదినీ♦స్థలము నెల్ల
వృక్షసంపూర్ణమగునట్లు ♦ వెలయఁ జేసె, నోషధులుసర్వసస్యంబు♦లొక్కరీతి.

క. ధరణిని వేర్వేఱుగ నా,తరుణంబున నుద్భవించె ♦ దానవమేద
స్స్ఫురణంబున జనియించుటఁ, బరఁగెన్ మేదిని యనంగఁ♦బ్రథితయశమునన్.

క. కనుక నులూకగృహంబే, యని తోఁచెడు నాదుమదికి ♦ నరయుఁగ గృధ్రో
క్తినిఁ బట్టి తలఁచినన్ గృ,ధ్రని కేతన మిద్ది కాదు ♦ తథ్య మ్మిదియా. ౫౨

క. కావున గృద్ధకు దండన,మే వలయున్ బాపబుద్ధి ♦ నిది పరగృహమున్
జేవం గైకొనియెను నౌరు, జీవనహానిగను బీడఁ ♦ జేయు సతంబున్. ౫౩

ఆ. దుర్వినీతసుగుచుఁ ♦ దోఁచినరీతిగా, సంచరించు న నెడు ♦ సమయమందు
నంతరిక్షసీను ♦ నావిర్భవించెఁ జ,క్కఁగను వార్త యొకటి ♦ కడుజవమున.

క. ధరణీశా! వధియింపకు, పరనుతపోబలముచేత ♦ భాసిల్లు మునీ
శ్వరుశాపయుక్తిఁ గ్రాలెను, నరవరుఁ డీతండు తొలిజ♦ననమునఁ జుమ్మీ!.

క. గౌతమమునిశాపంబున, నీతం డొగి దగ్ధుఁడయ్యె ♦ హితకాంక్షి యగున్
సీతానాథా! యూకుఁ, డీతఁడు సత్యైకవాది♦యే యగుఁ జుమ్మీ. ౫౬॥

ఆ. బ్రహ్మదత్తుఁ డనఁగఁ ♦ బరఁగును బరిశుద్ధ
వర్తనుండు రాసు ♦ బ్రాహ్మణుండు
మునువు త్రోవఁ బోవు♦చును భోజనముఁ గోరి
యితనియిల్లు చేరి ♦ యిట్లు పలికె. ౫౭॥ 2642

క. శతవర్షంబులు చక్కఁగ, హితభుక్తిం గూర్పవలయు ♦ నృపసత్తమ! నా
క్షితిపతి పాద్యం బర్ఘ్యం, బతనికి భక్తిని నొసంగి ♦ యాదర మొప్పన్. ౫౮॥

చ. మనమున కింపుఁ గూర్పఁదగు ♦ మాంసము నాదినభుక్తికై ముదం
బును గలిగించునంచు ముని♦ముఖ్యునకున్ సమకూర్చె; నంత నా
మునిపతి క్రుద్ధుఁడై యపుడె ♦ భూపతి కార్తిదశాప మిచ్చె; నం
త నతఁడు బ్రాహ్మణోత్తముని ♦ దారుణచిత్తునిఁ గాంచి యిట్లనున్. ౬౦॥

తే. వలదు వల దిట్టి శాపంబు ♦ బ్రహ్మవాని
ధర్మవేత్తవు తెలియక ♦ తప్పు చేసి

నాఁడ దయయుంచి సద్వ్రతా! ♦ నాకు శాప
మెపుడు తీరునో చెప్పుమా ♦ యింతె చాలు ౬౧ 2645
క. అనఘా! దారుణశాపం, బని చెప్పం దగును దీని ♦ నారసి మోక్షం
బును జెప్పుమా! మహాత్మా!, యన నజ్ఞానమునఁ జేసె ♦ నట్లని మునియున్.
చ. మనమున నెంచి రాజుఁ గని ♦ క్ష్మాపతివర్యకులంబునందుఁ దా
జననము నొందు రాముఁ డను ♦ సద్యశ మొప్పు మహాత్ముఁ డర్కవం
శనిధిని బ్రోవఁగాఁ దగిన ♦ శౌర్యఘనుండును బుండరీకలో
చనుఁడు మనోజ్ఞరూపగుణ♦శాలి యతండు స్పృశించు నె త్తటిన్. ౬౩
తే. అపుడు నీపాపములు పాయు ♦ నట్టిసమయ
మింకమీఁదట రాఁగల ♦ దెలమిఁ గనుదు
వంచు నాకాశవాణి యి♦ట్లలరఁ బలుక
రాముఁ డాగృధ్రము స్పృశించె ♦ రమ్యపాణి ౬౪ 2648
సీ. గృధ్రరూపము మాని ♦ క్షితిపతిరూపుఁడై భవ్యగంధానులే♦పనము లలర
దివ్యరూపంబునఁ ♦ దేజరిల్లుచుఁ గనకాంబరాభరణంబు ♦ లధికరుచుల
నొసఁగుచు నుండఁగా ♦ ననదృశమూర్తియై శ్రీరామచంద్రుని ♦ జేరి పలికె
రామచంద్రా! సుధ♦ర్మజ్ఞ! సాధుస్వాంత! నీప్రసాదంబున ♦ నెమ్మి నాకుఁ
తే. గలిగె ఘోరాకృతిం దగ♦విలయకారి, నరకమై తోఁచు నీజన♦నమును బాయఁ
గల్గితిని శాపమోక్షంబు♦గల్గఁ జేసి, తీవు సుఖమును గంటి నో♦యినకులేశ!.

అధికపాఠము, మూఁడవ సర్గము సంపూర్ణము.

---

౬౦ - సర్గము.

శ్రీరామునికడకు మహర్షులు చనుదెంచుట.

క. జనపతియు లక్ష్మణుండును, మనమునఁ గల చింతతోడ ♦ మాటలఁ గాలం
బును బుచ్చఁగ వాసంతికి, చనుదెంచెను రాత్రి యట్టి ♦ చాలసుఖదమై. ౧
క. శీతోష్ణము లధికముగా, నాతతిఁ గల్గకయె యుండె ♦ నంతఁ బ్రభాతం
బాతతకర్మారంభము, ఖ్యాతము చనుదెంచె స్వచ్ఛ♦మై పావనమై. ౧½ 2651
క. తొలిపగటికృత్యముల నిమ్ముగఁ దీరిచి యారఘూత్త♦ముండు సభకుఁ బౌ
రుల కెల్ల దర్శనం బిడి, యలరింపన్ వచ్చె నట్టి♦యుపసరమందున్. ౨ 2652
క. చనుదెంచి సుమిత్రుం డి, ట్లని పల్కెన్ ద్వారమందు ♦ నడ్డపటుపని
ల్చినవారు భార్గవచ్యవనుని ముందిడుకొనుచు సన్ము♦నులు రాజేంద్రా!. ౩½
మ. నిను దర్శింపఁగఁ గోరి యాతురమునన్ ♦ నీచెంతకున్ బుచ్చి రీ
నను మౌనుల్ యమునాతరంగిణికిఁ జెం♦తం గాపురంబుండు వా
రని తోఁచెన్ ద్వరఁ బూనినా రనెడువా♦క్యంబుల్ చెవిన్ సోఁక ధ
ర్మనితాంతస్థిరుఁడైన రాముఁ డనియెన్ ♦ మౌనుల్ త్వరన్ రాఁదగున్. ౫

తే. భార్గవప్రముఖద్విజ◆వరులఁ ద్వరగఁ
బిలుచుకొని రమ్ము నా నతం◆డలరుచుఁ జని
ద్వారపాలుని కాజ్ఞను◆బలుక నతఁడు
శిరమునం దాల్చి యపుడు దో◆సిలిని బట్టి ౬ 2655

సీ. ధర్మమూర్తులఁ దపో◆ధనులను మానుల రాముచెంతకును దే◆ర్వంగ వారు
స్వీయతేజంబునఁ◆జెలువారుచును శతసంఖ్యగా శ్రీరాము◆సభకుఁ బోయి
రామహాత్ములు సుతీ◆ర్థాంబుసత్కృతపూర్ణకలశముల్ రాజిల్లు◆కరము లొప్ప
ఫలముల వరమూల◆ములఁ గానుకగాఁ బెట్టి యాశీర్వదింపఁగా◆నారఘుపతి

తే. వాని గ్రహియించి ప్రీతిచే◆వఱలి వారి
కిట్లు వచియించె నోమహా◆ర్షి కులార!
యాసనము లివె మీకర్హ◆మై తనరెడుఁ
గూరుచుండుఁడు నాదగు◆కోర్కి దీర్ప. ౧౦౫ 2656

చ. అను రఘురామువాక్కుల మ◆హాద్భుతి మీఱఁగ నాలకించి యా
మునివరు లెల్ల హేమమణి◆భూషితమానిగణార్హపీఠరా
జిని దమిఁ గూరుచుండ రఘు◆శేఖరుఁ డట్లుపవిష్టులైన యా
మునులను గాంచి హస్తములు◆మోడ్చి సుభక్తిని బల్కె నీవిధిన్. ౧౨౫

ఉ. మీ రరుదెంచినట్టి పని◆మేలుగఁ దెల్పుఁడు శంకలేక నేఁ
గోరికఁ జేయువాఁడఁ దమ◆కుం గల కార్యము లేను జేయువాం
ఛారతిఁ బూనియుందుఁ గద◆సంతత శర్మము మీకుఁ గూర్ప నే
నారయుచుందు రాజ్య మిది◆యంతయు నాదగు జీవితంబునున్. ౧౮ 2658

తే. మీకుఁగా వినియోగింతు◆మేదినీను
రార్థమే గద? యీరాజ్య◆మరయ నృపుల
కలరు సత్యముగా దీని◆ననుమతింపుఁ
డనఁగ విని మంచి దిది మంచి◆దనుచుఁ బలికి. ౧౯ 2659

సీ. యమునాతటంబున◆నలరు నామునివరు లమితమోదంబున◆నాత్మవశ్య
లగుట నిట్లని పల్కె;◆రవనీశ! సర్వంబు మాకుఁ గల్గెను మఱి◆యేకడ నిటు
లుండదు రాజ్య మి◆ట్లాదవవు సుఖసంపదలు; బలశాలురౌ◆ధరణిపతులు
చాలమంది గతించి◆రోలిఁ గార్యపుగౌరవముఁ బట్టి యిట్టిశ◆పథము వారు

తే. చేసియున్నట్లువినలేదు◆భూసురర్షి, గౌరవము పెర్గఁ గారణం◆బారయకయె
ప్రతిన నీకిటఁ జేసితి◆వతిశయమున, శక్తిగలవాఁడ వగుట నో◆క్ష్మాపతీంద్ర!.

క. ఒనరింతు వెట్టికార్యం,బు నైన నేనంతయుంబు◆బూనక పెనుభీ
తిని బొంది యున్న మముఁ జ,క్కనిరీతిం బ్రోవఁదగుదు◆గా శ్రీరామా!. ౧౭

అఱువదవ సర్గము సంపూర్ణము.

౬౧ - వ సర్గము.

చ్యవనుఁడు రామునకు లవణాసురునివృత్తాంతమును దెల్పుట.

చ. అని మునులాడ నారఘుకు♦లాగ్రణి మీకిటు భీతిఁ గల్గఁజే
సిన పని యేదొ తెల్పుఁడన ♦ శ్రీపతితుల్యుఁడు రామమూర్తి చె
ప్పిన విని భార్గవుం డనియెఁ ♦ బ్రీతి దగన్; వినుఁ డింతభీతి పు
ట్టినయులకారణంబును గ♦డింది విచారము దేశ మొందఁ జే
సినదగు హేతువుం దెలియఁ ♦ జెప్పెదఁ జక్కఁగ శ్రీరఘూత్తమా. ౨ 2662

చ. కృతయుగమందు మున్ను పృథి♦వీశ్వర! దోర్బలశాలి లోలకున్
సుతుఁడయి జ్యేష్ఠుఁడై వెలసె ♦ శూరశిఖామణియౌ మధుండు సు
మ్మతుఁడును జ్ఞానియై సుమతి♦యై పరిరక్షకుఁడై చెలంగ దే
వతలు మహాత్ములం చతఁడు ♦ భక్తిని బ్రీతిని నిల్పె వారిపై. ౪ 2663

చ. అనుపమవీర్యసంపదల ♦ నాతఁడు పొల్చియు ధర్మతత్పరుం
డను యశమొంది యీశ్వరుని ♦ నాత్మను నిల్పి శరత్తు లెన్నియో
చనునటు సాంద్రభక్తి దగ ♦ సాధుతపం బొనరించె; నాతపం
బునకును బ్రీతుఁడై పరశి♦వుండును వచ్చె వరంబు లీయఁగన్. ౫౬ 2664

క. దనుజునిపైఁ గలమోదం,బున నద్భుతమౌ వరంబు ♦ భూతేశుఁ డొసం
గెను విను మది యెట్లనఁగాఁ, దనశూలమునుండియొక యు♦దాత్తాయుధమున్.

క. జనియింపఁ జేసె శూలం, బన నదియున్ ఖ్యాతి నొందె ♦ నద్భుతవీర్యం
బును సాంద్రతేజముం దగఁ,గ నద్ది చెలువారె మహిమ♦గల్గు హరుండున్.

తే. అతని కద్దాని నిచ్చి యి♦ట్లనియెఁ బ్రీతి
యలర, మత్ప్రీతికరమగు ♦ నట్టిధర్మ
మిద్ది యొనరించితివి ధాత్రి ♦ నెసఁగె నతుల
మగుచు దీనికిఁ బ్రముదంబు ♦ నందినాఁడ. ౭ 2667

క. కనుకన్ శూల మొసంగెద, ననుత్తమంబౌచు నిద్ది ♦ యలరారెడు నో
దనుజవరా! త్రిదశుల వి,ప్రనికరముం గాంచి నీవు ♦ పగఁ బూనకుమీ. ౮

ఆ. ఎంతదాఁక నుండు ♦ వీరీతి నందాఁక, నీవశముననుండు ♦ నీవరాయు
ధంబు తప్పదేని ♦ దానవ! యారీతి, నాశ మొందఁగలవు ♦ నామహాజ్ఞ. ౯

క. పరుఁ డెవఁడు గాని విగత,జ్వరుఁడై యుద్ధంబు చేయ ♦ వచ్చునొ వానిం
బరిమార్చి శూల మిది నీ,కరమున భాసిల్లఁగలదు ♦ క్రమ్మఱ దనుజా!. ౧౦

చ. అని యిటు లాపురాంతకుఁ డ♦హార్యకృపన్ వర మీయ దానిఁ బొం
దినమధుదానవేశ్వరుఁడు ♦ దేవపతిం గని మ్రొక్కి భక్తిని
ట్లనియెను శూల మిద్దియె మ♦దన్వయజాతుల కెల్ల వశ్యమై
తనర ననుగ్రహింపుఁడు స♦తంబును దేవవిభుండ వీవెకా?. ౧౨ 2671

చ. అనుటయు భూతనాయకుఁడు ♦ హారరుచిం దగుశంకరుండు లో
కనికరనాయకుం డనియెఁ ♦ గా దిటు మామకసత్కృపైకపా
త్రుని నినుఁ జిన్నపుచ్చుటయుఁ ♦ దోఁపదు యుక్తమటంచుఁ గాన నీ
వనుకొనునట్లు గాక ఫల♦ మందగఁ జేసెద నీదుకోరికన్. ౧౩౪ 2672

క. విను నీతనయున కొకనికె, యనూనశూల మిది వశ్య♦మగు నని వైవం
గను జాలు; నీతనూజా,తునికరమున శూల మిద్ది ♦ తోఁచునొ పెలుచన్.౧౫౪

ఆ. అంతదనుక నాతఁ ♦ డఖిలభూతావధ్యుఁ,డై చరింపఁగల్గు ♦ ననిన మధుఁడు
వరము నిట్లు శంభు♦కరుణ నత్యద్భుత,మును గ్రహించి గేహ♦మునకు వచ్చి.

క. తనుకాంతి వెల్గఁజేయుచు, ననిశము సంతోషపరవ♦శాత్ముం డగుచుం
డెను కుంభీనసి తత్సతి, యనూనసౌభాగ్యయుక్త ♦ యగు రఘుభూపా! ౧౬౪

సీ. మాల్యవంతుండను♦మహితాత్మపుత్రియౌ ననలయన్ భామిని♦యలరు నామె
విశ్వావసునిసతి ♦ విశ్వమంగళరూపఁ గుంభీనసిని గాంచెఁ ♦ గూఁతు నామె
రావణునకుఁ జెల్లె♦లై వన్నె కెక్కె నాఁవనిత నె మధువను♦వాఁడు లంక
నుండి రావణుఁ డింట ♦ నుండనితఱిఁ గొనిపోయె నాతరుణికిఁ ♦ బుట్టె దాను

తే. నాకృతిం దాల్చి వీర్యశౌ♦ర్యములు తనరఁ
బొల్చె లవణాహ్వయంబుతోఁ ♦ భువనగర్హి
తాచరణమున దుర్బుద్ధి♦యై సతంబు
పాపకృత్యములను జేయఁ ♦ బాలుపడియె. ౧౭ 2676

చ. తనయుఁడు దుర్వినీతుఁడయి ♦ దారుణకృత్యము లొప్పఁ జేయఁగాఁ
గని పటుకోప మొందియు ని♦కామము శోకమునం దపించియుం
దనయుని నేమియుం బలుకఁ ♦ దా మది నెంచక యూరకుండె; సం
త నతఁడు రాజ్యముల్ వదలి ♦ దర్పకనాశకశూలహస్తులన్. ౧౯ 2677

తే. సుతునకున్ దెల్పి కరమున♦శూలముంచు, దనుక నేశత్రు బాధలు♦దాఁకవనుచు
వరము గలదని తెల్పి తా♦వరుణలోక,మున వసించెను;లవణుఁ డం♦త నిజశక్తి.

క. హరుశూలాయుధమహిమన్, గురుతరబలశాలి యయ్యుఁ ♦ గొంకక దుర్బు
ద్ధిరతుండై త్రిజగంబులఁ, బరితాపము నొందఁజేయుఁ ♦ బల్కు లికేలా?.

క. తరుణులను విశేషించియు, పరితాపం బందఁజేయు ♦ బ్రహ్మామునుల నా
తురమొందఁ జేయునాతని, గరువము శూలంపుశక్తి ♦ గ్రాలు నిటువలెన్.౨౧౪

క. అని తెల్పి వింటివి గదా?, మనుజోత్తమ! లవణదనుజు♦మాట యిఁకన్ మా
కును దిక్కు నీవె పూర్వము, మునివరు లత్యార్తు లగుచు ♦ భూపాలకులన్.

క. శరణము వేఁడిరి వీరా!, ధరణీశుం డొక్కఁడైన ♦ దర్పంబున నా
సురవైరి బాధ మాన్పడు, వరునం బల్కినదిలేదు ♦ వరగుణసాంద్రా!. ౨౩

ఛ. సురరిపునాయకుం డగుచు ♦ శూరుఁడునై తగు రావణుండు సో

దరసుతబంధువాహనయు♦తంబుగ నీదగు శక్తిఁ గాంచలే
క రయమునన్ మృతిం గనియెఁ ♦ గాదె, మహాపురుషా! త్వదన్య నీ
ధరణిని రక్షకున్ భయద♦దానవహంతఁ గనంగ శక్యమే. ౨౮ 2683

తే. దనుజబాధల నోర్వంగఁ ♦ దరము గామి
వచ్చినారము మీచెంత ♦ కిచ్చదనరఁ
మమ్ముఁ గాపాడవయ్య భ♦యమ్ము వాపి
యనుచు మఱియును బల్కి రి♦ట్లనుచు మునులు. ౨౯ 2684

క. తెలిపితిమి సాధ్వసమ్మును, గలిగించిన కారణములఁ ♦ గావున నీ వి
మ్ములఁ గావఁదగును మానులఁ, బొలియింపుము లవణదనుజ♦ముఖ్యుని దుష్టున్.

అఱువదియొకటవ సర్గము సంపూర్ణము

---

౬౨ - వ సర్గము.

~ రాముఁడు శత్రుఘ్నుని లవణాసురుం జంపి యారాజ్యమును బాలింపుమని చెప్పుట. ~

చ. అన విని యామునీశ్వరుల ♦ నాదృతిఁ గాంచి రఘుప్రవీరుఁ డి
ట్లనియెను దోసిలొగ్గి *లవ♦ణాసురుఁ డేమి భుజించుఁ జర్య యె
ట్లనువుగ నిశ్చయింప నగు ♦ నాయసురుం డెటు సంచరించు నా
విని మును లెల్ల నిట్లనిరి ♦ వృద్ధిని బొందినవానివార్తలున్. ౧౫ 2686

క. తెలుపం దలఁచుచు రామా!, పలుగాకి యతండు స్వేచ్ఛఁ♦బరఁగుచు సత్త్వం
బుల నెల్లఁ దినుచుఁ బ్రీతి ము,నులఁదిను నుంతయునుశంక♦నుంబొందఁడెదన్.

క. విను మాచారము రౌద్ర, మ్మనిశము మధువనమునందు ♦ నాతం డుండున్
జననాథ! పులులఁ బంచా,స్యనికరముల నేనుఁగుల స♦హస్రంబులుగన్. ౩౫

సీ. మనుజులఁ జంపి చ♦క్కనిపాక మొనరించి భక్షించుచుండును ♦ బగలు రేయి
యప్పు డప్పుడు తుత్తు ♦ నలమటఁ బొందింప సత్త్వంబులం దిను ♦ సకలవిలయ
కాలంబునన్ భయం♦కరకాలుఁ డాస్యంబుఁ దెఱచినరీతి సం♦తృప్తిమీఱ
వదనంబుఁ దెఱచి యే♦వస్తువునైనను మ్రింగుచు నుండును ♦ మేదినీశ!

తే. యనఁగ విని ప్రీతియుక్తుఁడై ♦ యారఘూత్త
మేశుఁ డిట్లను వధియింతు ♦ నెన్న సులువు
గాఁగ, భయ మొందకుఁడు ముని♦కాంతులార!
యని ప్రతిజ్ఞను జేసి య♦మ్మునుల ఘనుల. ౬౫ 2689

క. అనునయవాక్యంబులచే,తను దృప్తిం బొందఁ జేసి ♦ తనసోదరులన్
జనులను గని రఘునందనుఁ, డనియె నదెవ్వండు లవణు♦నని వధియించున్. ౭

తే. ఆతఁ డెవ్వనిపాలగు ♦ నతులదీర్ఘ,బాహువా భరతుండు దో♦ర్బలము పొదల

---

* లవణో ఐవృధే యథా-అనిమా.

నలరుశత్రుఘ్నుఁ డీయిర్వు ♦ రందు నెవ్వఁ
డతనిఁ బొలియించు ననవిని ♦ యాభరతుఁడు.

మ. దనుజుం జంపుదు నే మదంశ మతఁడా ♦ ధాత్రీశ్వరా! యంచుఁ జ
క్కనిధైర్యంబును శౌర్యముం బొదల ని♦క్కంబై నరీతిన్ వచిం
చిన శత్రుఘ్నుఁడు హేమవీరగతుఁడై ♦ చేమోడ్పుతో లేచి యి
ట్లను ధీరుండయి పొల్చు నీతఁడు నయో♦ధ్యన్ ధర్మచిత్తంబునన్. ౧౦

క. వనములకు మీరు పోయిన, జనముల నలరించునట్టి♦చందంబున నే
లెనుగాన నీదుసేవను, మనమునఁ గలతాప మడఁచి ♦ మనుధర్మమునన్. ౧౧

క. పరిపాలించెను గావున, భరతుఁడు కృతకృత్యుఁడయ్యె ♦ బహుదుఃఖములన్
ధరణీశ! నిన్నుఁ దలఁచుచు, ధరణిన్ శయనించి మిగులఁ ♦ దాపం బందెన్.

క. నందిగ్రామమ్మున మును, కందములను మూలములను ♦ గాదిలిమోదం
బందినగతి భక్షించుచుఁ, గుందుచు నీరాక సతముఁ ♦ గోరి జటియునై.

తే. నారచీరలు ధరియించి ♦ కోరి నీదు
సేవ యొనరించె భరతుండు; ♦ సేవకుఁడను
నేను నుండఁగ మరల నీ♦మానితాత్ముఁ
బంపఁ గష్టములం బొందుఁ ♦ బార్థివేంద్ర! ౧౪ 2696

చ. అన విని రాఘవుం డనియె ♦ నట్లగు నో ప్రియసోదరా! మదా
జ్ఞను గొని కార్యసిద్ధిఁ గను ♦ చయ్యన నామధుదానవేంద్రప
త్తనమున రాజ్యమేలు, మిదె ♦ దానికి ని న్నభిషిక్తుఁ జేసెదం
జను; భరతుండు నిచ్చట నె ♦ చక్కనిశర్మము లొందు చుండెడిన్. ౧౬

సీ. శూరుఁడ వౌదువు ♦ సొరిది విద్యావంతుఁడవు సమర్థుఁడవు క♦షంగి పోర
వలఁతివి; రాజ దై♦వ్వఁడు శత్రుఁ బొలియించి మఱొకరాజునునిల్పు♦మదినిగొనక
యుండు నో నరకంబు♦నొందు నాతఁడు; గానఁ బాపనిశ్చయుఁడయి♦పరఁగులవణుఁ
జంపి యారాజ్యము ♦ నింపుగా ధర్మంబుఁ దప్పక పాలింపు ♦ ధైర్యమూని

ఆ. యుత్తరంబు దీని ♦ కొకరీతిఁ బల్కకు, *చిన్నవారు పెద్ద ♦ లన్నమాట
తప్పకుండవలయు ♦ నెప్పటి కని వసిష్ఠాదియుక్తిఁ జేసె ♦ నధిపు నతని. ౨౧

అఱువదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౬౩ - వ సర్గము.

లవణాసురుం జంపు నుపాయము రాముఁడు శత్రుఘ్నునకుం దెల్పుట.

చ. అని యిటు రాఘవుండు ప్రియ♦మారఁగ రాజును దన్నుఁ జేయ నె
మ్మనమున సిగ్గు నొంది యను♦మానము నొందుచు వీర్యమొప్పు నా

* బాలేన పూర్వజస్యాజ్ఞా కర్తవ్యా నాత్ర సంశయః-అనిమూ.

యనఘుఁడు లక్ష్మణానుజుఁ డ♦హార్యబలుం డిటు పల్కె మెల్లఁగా
జనవర యిం దధర్మము పొ♦నంగు నటంచును దోఁచె నిత్తఱిన్. ౧౫ 2699

తే. జ్యేష్ఠు లుండఁగ ధరణిఁ గ♦నిష్ఠులకును
రాజ్య మొప్పన తెలియంగ ♦ రాకయున్న;
దోషహేతుక ! మీ యది ♦ యుగ్ర శాస
నముగదా? చేయఁదగియె యుం♦డనగు నెపుడు. ౨౫ 2700

క. దురతిక్రమమై తగు నో, ధరణీశ్వర! శాసనంబు ♦ తావకముగదా?
పరవీరదర్పహరణా!, వరుసన్ నీవలన వేద♦వారమువలనన్. ౩౫ 2701

క. వినియుంటి ధర్మపద్ధతి, జనవర! మధ్యముఁ డెఱుంగుఁ ♦ జక్కఁగ లవణున్
జనదూషకుఁ జంపుదు నే, నని ననియెన్ గాదె దాని ♦ నగు నే? త్రోయన్.

సీ. బదులు పల్కితినేని ♦ పరమదుర్గతి గల్గు జ్యేష్ఠుండు నీ చెంతఁ ♦ జెప్పియుండ
దానికి బదులుగ ♦ నేనేమి పల్కుదుఁ బల్కినచో నాకుఁ ♦ బరమలోక
సంప్రాప్తి లేకుండుఁ ♦ జక్కనిధర్మంబు గాకయె యుండు ని♦క్కముగ రామ!;
భరతుఁ డుండఁగ నేను ♦ బదు లోకరీతిగాఁ బలుకంగఁజాల మీ♦పరిసరమునఁ

తే. పెద్దవాఁ డుండఁగా నేను ♦ చిన్నవాఁడ
నౌట రాజ్యంబుఁ గొనఁజాల ♦ నఘము నొంది
శిక్షదానికిఁ దగినది ♦ చెందఁజాల
మానదా! రామచంద్ర! యో♦ధ్యాపతీంద్ర!. ౭౫ 2703

చ. అనవరతంబు నీదయిన ♦ యానతిఁ దప్పక చేయువాఁడ నో
జనవర! మన్నిమిత్తమయి ♦ చక్కనిధర్మము వీడఁ బోకుమం
చని మహితాత్ముఁడై తగు ప్రి♦యానుజుఁ డుద్ధతవైరిసూదనుం
డన విని రామచంద్రుఁ డతి♦హర్షము పొంగుచు నుండ నత్తఱిన్. ౯ 2704

క. భరతున్ లక్ష్మణుఁ గన్గొని, ధరణిన్ బూన్పంగవలయుఁ ♦ దమ్ముని నభిషే
కరమామహోత్సవమునకుఁ, బరికరములు నిపుడె కూర్ప♦వలయుం బ్రీతిన్. ౧౦

క. పురుషవరేణ్యుని సోదరుఁ, బరదుర్జయు లవణరాజ్య♦పాలకుఁగా ని
త్తరుణంబునఁ జేసెద మనఁ, బురోహితుని పౌరజనులఁ♦బూజ్యులమఱియున్.

సీ. ఋత్విజులను విచా♦రించి కార్యము చేయ నేర్పరులైన మం♦త్రిప్రముఖులఁ
బిలుపింపుమా నేను ♦ బలికినరీతిగా నన రాజశాసన ♦ మాదలలను
ధరియించి లక్ష్మణ♦భరతులు తద్రీతిఁ జేసిరి పట్టాభి♦షేకవస్తు
వులతోఁ బురోధను ♦ నెలమి ముందిడుకొని రాజగేహంబును ♦ బ్రాహ్మణవరు

తే. లవుడు చొచ్చిరి భూపతు ♦ లాదరమున
వచ్చి రంత మహోత్సవం ♦ బచ్చటఁ గొన
సాగె శత్రుఘ్నునకు శాంత♦సాధుచిత్తు
నకును రాముండు పౌరగ♦ణంబు లలర. ౧౪ 2707

క. అంతట నభిషిక్తుండై, యెంతయు శత్రుఘ్నుఁ డలరె ♦ నినుచందమునన్
వింతగ సేంద్రక్రతుభు,క్సంతతిలో రాజ్య మొందు ♦ స్కందునిరీతిన్. ౧౪
క. పరహితకార్యరతుండౌ, ధరణీశుఁడు పిన్నతమ్ము ♦ దానవవిలస
ద్ధరకున్ బతిగాఁ జేయఁగఁ, బురజనులున్ వేదవిదులు ♦ భూసురవరులున్.
క. అలరిరి కౌసల్యసుమి,త్రలు కైకయు నింకఁ గల్గు ♦ ధరణీశుని దా
రలు మంగళకరకృత్యం,బులఁ జేసిరి సౌధమందుఁ ♦ బొంగెడుకాంక్షన్. ౧౬
క. మును లాయమునాతీర,స్థనికేతను లున్నతమతి♦శాలురు లవణుం
డని నీల్గె ననుచుఁ బొగడిరి, జనపతి శత్రుఘ్నుఁ బతిగ ♦ శాసించుటచేన్. ౧౮
ఆ. పట్టభద్రుఁడైన ♦ పరహంత శత్రుఘ్ను, నంకసీమఁ జేర్చి ♦ యవనివిభుఁడు
తేజ మతనియందుఁ ♦ దృప్తిగ నించుచుఁ, బలికె నిట్లు మధుర♦భాషణముల.
క. పరపురనిబర్హణా! యీ,శర మతిదివ్యంబు నీ కొ♦సంగెద లవణున్
దురమున దీనం జంపుదు, పురుకీర్తినిఁ బొందఁజాలు ♦ దోరఘుపుత్త్రా!. ౨౦
చ. సురలును దానవుల్ మఱియు ♦ ఘోరశిఖామణులైన రాక్షసో
త్కరములు విష్ణుమూర్తిఁ గనఁ♦గాఁ దగుశక్తిని గాంచలేదొ యా
పరుఁడు స్వయంభువుండు మును ♦ పార్థివసత్తమ! క్షీరవార్ధివి
స్ఫురతరయోగనిద్రఁ గొని ♦ పొల్పుగఁ దా శయనించె నత్తఱిన్. ౨౧ 2714
క. భూతము లెవ్వియు విష్ణుని, నాతనిఁ గనఁజాలకుండె ♦ నతఁడు రిపుజన
వ్రాతభయంకరమూర్తిని, నాతఱి సృజియించె నీమ♦హాశర మనఘా!. ౨౧౹
క. దుష్టాత్ముల శిక్షింపఁగ, శిష్టులఁ బాలింప నెంచి ♦ శ్రీహరి కోపా
విష్టుండయి యీశరమును, సృష్టిచమత్కార మొప్ప ♦ సృజియించెఁ జుమీ!.
క. దనుజులు మధుకైటభు లో,జననాథకుమార! దనుజ♦సత్తములు తమం
తన *పెరుఁగ లోకములఁ జే,యను బూనినహరియు వారి ♦ నాగ్రహ మొప్పన్.
క. శరమున దీనం జంపెను, సురవైరుల మధువునాఁగ ♦ శోభిల్లెడు భీ
కరమూర్తిని గైటభునిన్, మరణము నొందించి దీన ♦ మహితవిభూతిన్. ౨౩౹
క. లోకంబుల నిర్మించెను, శ్రీకాంతుఁడు దీని, నేను ♦ సీతకొఱకుఁగా
నాకర్బురేంద్రు రావణు, భీకరబలశాలిఁ జంపు♦వేడుక ననిలోన్. ౨౪౹ 2719
చ. శరమును దీని వైవఁగను ♦ స్వాంతమునం దలపోయలేదు; భీ
కరశర మిద్ది వైవఁగ జ♦గంబులు భీతిలు హానిఁ జెందునం
చరసియె మానినాఁడ, విన♦వయ్య! సహోదర! యీశ్వరుండు భూ
తరమణుఁ డంబికాపతి యు♦దారతరంబగు శూలవర్యమున్. ౨౫౹ 2720
క. కర మర్థి నిచ్చెఁ గాదే, యరినాశకమంచుఁ బూర్వ ♦ మామధువునకున్
సురవైరి యతఁడు దానిని, గరువంబున నింట నునిచి♦కడుస్వేచ్ఛమెయిన్. ౨౬

* విష్టుకామేవ లోకాం స్త్రీన్-అనియు.

తే. తిరుగుచుండును దానిని ♦ బరమభక్తిఁ
బూజచేయుచునుండును ♦ బొలుచుశక్తి
దానిఁ బూనకయే దిగ్వి♦తాన మెల్లఁ
దిరుగు నాహారకాంక్షియై ♦ దితిసుతుండు. ౨౭ 2722

చ. అని యొనరింపఁ బూని యెవఁ ♦ డైనను బిల్చినమాత్ర శూలముం
గొని మధుదానవుండు కడుఁ ♦ గ్రూరత వైరిని బూదిచేయుఁ; గా
వున నిట నీవు శూలమును ♦ బూనక యాతఁడు పోయియున్న చో
ప్పును మది నెంచి ద్వారమునఁ ♦ బూనిక నిల్చి ధృతాయుధుండవై. ౨౮½

క. దనుజుని బురిఁ జొరనీయక, యనిచేయుము గేహమునకు ♦ నాతఁడు చొరకుం
డని నిల్చి పిల్చి యుద్ధం,బును జేయఁగ రమ్మటంచుఁ ♦ బురుషవరేణ్యా!. ౨౯½

క. అని చేయ నతఁడు వచ్చును, గనుకఁ లవణాఖ్యుఁ జంపఁ♦గాఁ గల వనఘా!
వినుమా! వేఱొకరీతిని, దనుజుని జంపంగరా ద♦తఁ డవధ్యుఁ డగుఁ. ౩౦½

తే. నేను జెప్పినయట్లుగా ♦ నీవు చేసి, తేని లవణాసురుండు దు♦ర్మాని చచ్చు;
శూలమున వచ్చు బాధల♦చొప్పు దెల్పి,నాఁడ లవణునిదగు నాశ♦నమును సరిగ.

క. తెలిపితి [1]శ్రీమచ్ఛంకరుఁ, డలఘుతరంబైన శక్తి ♦ నలరును గానఁ
విలయకరంబగు నాతని,పలు కది చెల్లింపవలయుఁ ♦ బల్కులిఁ కేలా?. ౩౧

ఆఱువదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౬౪ - వ సర్గము.

శత్రుఘ్నుఁడు రామాజ్ఞచే మునులం గూడి లవణాసురునిపట్టణమునకుఁ బోవుట.

క. అని పల్కి పిన్నతమ్ముని, ననూనరీతులను బొల్చు ♦ నాశిషములచేఁ
దనుపుచు మఱియుం బల్కెను,ననుజా!కనుఁగొనుము ముందు♦హరిరథములఁ.

సీ. అవి నాల్గువేలు నీ ♦ కమరు నాయంబుగ హస్తివర్యములు న♦హస్ర యుగము
పైనశతంబును ♦ బలసి వచ్చును వెంట నిలిచినతావుల ♦ నిఖిలవస్తు
వులతోడ నంగళ్లు ♦ వెలయుచునుండును, నట నర్తకులు వెంట ♦ నడచువారు
తప్తకాంచననియు♦తంబును వస్త్రముల్ వాహనంబులు ధన♦వ్రజముఁగొనుచు

తే. నరుగుమా హృష్టపుష్టమై ♦ యతులబలము
వెంట నరుదెంచుఁ జక్కని ♦ విమలభాష
ణముల వారల నలరింపు ♦ నరపతివర!
[2]వనములందును ద్రవ్యముల్ ♦ గనఁగ నగునె? ౧ 2729

క. వనితలు బాంధవు లుండగు, వనములలో నుండుతఱిని ♦ పరమిత్రులు భృ
త్యనికరములు నుండుకు చెం,తనె కావున వారిఁ దగువి♦ధంబునఁ గనుమీ.

---

1 శ్రీమత శ్శితికంఠస్య కృత్యం హి దురతిక్రమమ్-అనియూ. 2 న హ్యర్థా స్తత్ర తిష్ఠంతి వచ దారా న బాంధవాః-అనియూ.

తే. హృష్టజనసంభృతంబయి ♦ యొసఁగు గొప్ప
బలముఁ గొనిపొమ్ము లవణుని♦వనము చొచ్చు
తరుణమున నీవె చాపంబు ♦ కరమునందుఁ
గ్రాలఁ జొరవయ్య! నిన్నటఁ ♦ గాంచువారు. ౭ 2731

క. అని చేయ వచ్చునని తమ,మనములఁ దలపోయకుండు ♦ మాడ్కి నరుగుమా
దనుజుఁడు నినుఁ గని సంశయ,మును బొందక యుండవలయుఁ♦బూజ్యప్రతిభా!. ౮

క. అనుమానింపక యాతఁడు, వనమున నుండంగఁ దాఁక ♦ వచ్చిన రిపుచే
తను దప్ప వేఱుమృత్యువు, గన రా దాతనికి శత్రు♦గణకాలయమా!. ౯

క. ఆతనిదర్శనమున కే, భూతలపతి పోవు నతఁడె ♦ పో లవణునిచే
నాతఁడఁ జంపంబడు; నీ, వో తమ్ముఁడ! గ్రీష్మసమయ ♦ మొకవిధి నేగఁ. ౧౦

తే. వార్షికంబగు కాలంబు ♦ వచ్చుతఱిని, వానిఁ జంపుము తగినది ♦ యాను వాని
కద్ది; మానివ రేణ్యుల ♦ సందఱఁ గొని,నీదు సేనలు ముందుగాఁ♦బోఁదగు నిఁక.

సీ. గ్రీష్మకాలము భూరి♦రిపునాశకా! సుంత మిగిలి యుండంగ నీ ♦ వగణితబల
యుతుఁడవై మిగులఁబు♦ణ్యోదకంబులనొప్పు గంగను దాఁటింపఁ♦గాఁదగుఁజుము;
బలముల జాహ్నవీ♦వరతటంబున నిల్పి జాగరూకుఁడవయి ♦ చాప మూని
సులభగతిం జని ♦ శూరత చెలువార నాతనిఁ బొలియింపు ♦ మనుచు రాముఁ

తే. డాజ్ఞ చేయంగ శత్రుఘ్నుఁ ♦ డాత్మబలము
లను దదీశులఁ బిలిపించి ♦ యనియె; ముందు
నిలువఁ దగునట్టి తావుల ♦ నెమకి యందు
బాధ యెరికి లేకుండ ♦ వలయు నిలువ. ౧౨ 2736

చ. అని యిటు లాజ్ఞచేసి తన♦దౌ గురుసైన్యముఁ బోవఁ బంచి చ
క్కని విధి మీఱఁ దల్లులకు ♦ గాఢతరంబగు భక్తి మ్రొక్కి రా
మునకుఁ బ్రదక్షిణం బిడుచు ♦ మ్రొక్కి తదంఘ్రులు నెత్తి సోఁకుచే
యనుపమభాగ్యమం చరసి ♦ యాజ్ఞను బొంది యరీంద్రకాలుఁడై. ౧౩

ఆ. భరతలక్ష్మణులకుఁ ♦ బ్రణమిల్లి దోసిలి, పట్టి యావసిష్ఠుఁ ♦ బరమమునిని
వేడ్కఁ జుట్టుఁ దిరిగి ♦ విధిహితవందన,ములు పొనర్చి వెడలె♦బలయుతుఁడయి.

చ. కరితురగాఢ్యమౌ బల మ♦ఖండతరంబగుదాని ముందుగా
నరుగ ననుజ్ఞ యిచ్చి తన♦యన్నపదంబులఁ గొల్చుపొంతె నా
దరమున మాసముం గడపి ♦ తత్ప్రహితాశిషముల్ గ్రహించి స
త్వరగతిఁ బొమ్మటంచు గుణ♦ధాముఁడు పల్కఁగఁ బోవ నెంచెఁ దాఁ. 2739

అఱువదినాల్గవ సర్గము సంపూర్ణము.

౬౬ - సర్గము.

-ః శత్రుఘ్నుఁడు వాల్మీకిమౌనిం గాంచుట. ః-

చ. బలముల నిట్లు ముందుగనె ♦ పంపి పురంబున మానముండి దో
ర్బల మలరంగ నొక్కరుఁడె ♦ పార్థివచంద్రునియాజ్ఞఁ బోయె; ని
ట్లలఘుగతిన్ ద్విరాత్రముల ♦ నంతరభాగమునన్ వసించి ని
ర్మలమయి పుణ్యదంబునయి ♦ రాజిలు వాల్మికియాశ్రమంబునన్. ౨
క. కనుఁగొని యుత్తముఁ బుణ్యాత్ముని నావాల్మీకిఁ గాంచి ♦ తోరపుభక్తిన్
బ్రణతుల్ సల్పుచు ముదమున, ననియెన్ భగవంత! మీయా♦శ్రమసీమన్.
క. నివసింపఁగోరెదను మా,నిన రేణ్యులకార్యమునకె ♦ నేఁ జనియెద; రే
పు వరుణపాలితదిక్కున, కవితథజవ మొప్పఁ బోదు ♦ ననుపల్కులకున్. ౪
క మునివర్యుఁడు వాల్మీకియు, మనమున ముద మంది నవ్వి ♦ మహామాఘ్యండై
ఘనకీర్తి యలర వెలసెడు, జనపతికిన్ స్వాగతంబు ♦ సరగునఁ జెప్పెన్. ౬
సీ. రఘువంశజనితులౌ ♦ రాజుల కిది స్వీయమైన యాశ్రమమగు ♦ మానసీయ!
యాసనం బిదె పాద్య♦మర్ఘ్యంబునిదిగొ సంశయ మొందకే కొను♦శత్రుహరణ!
యన వాని గ్రహియించి♦యమలమూలంబులఫలముల భక్షించి♦పరమతృప్తి
నందె శత్రుఘ్నుఁ; డి ♦ట్లామునిపూజకు నలరి యిట్లని పల్కె; ♦ నార్యవర్య!
ఆ. యాశ్రమంబుచెంత ♦ యజ్ఞసమృద్ధిచి
హ్నములు తోఁచుచున్న ♦ వవి యెవరివి?
తెలుపుమన్న నతని♦పలుకుల నాలించి
యిట్లు పలికె, వినుము ♦ హితమనీష!. ౮౹ 2744
క. మును పిది యెవ రౌనరుపఁ జక్కనిరీతిం జెలఁగెనొక్క ♦ కన్రుగుణా! మీ
కును బూర్వుండు సుదాసుం, డనుభూపతి యలరు, నతని ♦ కాత్మజుఁడౌదవెన్.
ఆ. వీరసహుఁ డనంగ ♦ విఖ్యాతనామంబు, వాని కమ్యె; ధర్మ♦వర్తనుండు
వీర్యయుక్తుఁ డతఁడు ♦ వితతగతిన్ వేఁట, సలుపు నాసఁ బూనె ♦ క్ష్మాపతినుత!.
చ. వనమున నొక్కచో నెలమిఁ ♦ బర్వులు వెట్టుచు మాటిమాటికిన్
దనుజయుగంబు స్వేచ్ఛమెయి ♦ దారుణరీతిఁ జరింపఁ గాంచె; నా
దనుజులు వ్యాఘ్రరూపులయి ♦ తద్వనసంస్థమృగవ్రజంబులన్
దినుచును దృప్తినిం గనక ♦ ద్రిమ్మరుచుండిరి భక్షణేచ్ఛచేన్. ౧౨ 2747
చ. ధరణిపుఁ డాసురారులను ♦ దారుణరూపులఁ గాంచి యీమృగో
త్కరముల నెల్ల మ్రింగి మృగ♦కాంతవిహీనముగా వనంబుఁ జే
సిరి గద? యంచుఁ గ్రోధరతిఁ ♦ జెంది మహేషువు నారిఁ గూర్చి యొ
క్కరుని వధించి *క్రోధమును ♦ గ్రన్నన వీడి విహీనఖేదుఁడై. ౧౩౹ 2748
క. దనుజశవంబును జూడఁగ, మనుజేంద్రుని నతని దనుజ♦మర్దను గని యా

* విజ్వరో విగతామర్షః-అనియూ.

దనుజునిమిత్త్రుఁడు తాపం,బును మిక్కిలి పొంది పలికె ♦ భూపతితోడన్. ౧౫

క. వినవయ్య! యనపరాధుని, దనుజుని నామిత్త్రు నీవు ♦ దారుణబాణం
బున నేల చంపితివొ యఘ,మును జేసితివేల? దాన ♦ భూపా! నీకున్. ౧౬

తే. చేయువాఁడఁ బ్రతిక్రియ ♦ నీయెడ నని
యుండె కనఁబడకుండె; నా♦యవనినాథుఁ
డాత్మపురి కేగెఁ జిరకాల ♦ మట్లు గడువ
తనయునకు రాజ్య మిచ్చి యు♦త్తమపదమును. ౧౭ 2751

క. కనఁగోరి యుండె; నీచెం,తనె యజ్ఞము చేయునానఁ ♦ దాల్చె వసిష్ఠుం
డును నశ్వమేధమను క్రతు,వును దానిం గావ బుద్ధిఁ ♦ బూనెం బ్రీతిన్. ౧౮

క. చిరకాలము సాగెను న,ధ్వర మయ్యది పరమలక్ష్మి♦భాసుర నుగుచున్
సురయజ్ఞతుల్యమై భూ,వరతనయా! యజ్ఞ మిట్లు ♦ వరుసఁ జెలంగన్. ౧౯

సీ. అధ్వరాంతమున నా♦యసురుఁడు తొలివైరమునుదలంచుచువసి♦ష్ఠునితనువునఁ
బొడనూపి యిట్లని ♦ నుడివె నీయజ్ఞంబు పూర్ణమా తరుణంబు ♦ నిర్ణయింప
నివె వచ్చె మాంసయు♦క్తేష్టభోజన మిప్పు నాకుఁ గావలయు భూ♦నాథ! దాని
నిప్పింపు మెంతయు ♦ నెన్నకు మది నన బ్రహ్మరూపంబునఁ ♦ బరఁగుదనుజు

ఆ. వచన మాలకించి ♦ పలికె సంస్కారకు,శలము గొనుము విప్ర♦సత్తమ! యని
వంటచేయువానిఁ ♦ బరికించి సామిషం, బగు హావిష్య మితని ♦ కభిమతముగ.

క. మన మతితృప్తిం బొందం,గను వే సమకూర్పవలయు ♦ త్వాసురుఁడు మనం
బునఁ దృప్తి నొందఁ జాలదె, యన విని రాజేంద్రునాజ్ఞ ♦ నలజడి గనుచున్.

క. విని సూదుఁడు చిత్తమురీ,తిని చేసెద నంచు రాజు ♦ తెల్పినరీతిన్
జని వంట చేసె నంతట, దనుజుఁడు సూదాకృతిని ని♦తాంతము పొల్చెన్.

క. మనుజునిపలలము వంటక,మునఁ గూరిచి రాజుతోడ ♦ భూప! హావిష్యం
బును సామిషముగ స్వాదువు,గను జేసితిఁ దెచ్చినాఁడ ♦ త్వాసురుకొఱకై.

చ. అనుటయు భూధవుండు సుద♦యంతియనంజను భార్యఁగూడి యా
మునిపతికిన్ వసిష్ఠునకు ♦ మూర్ఖుఁడు రక్కసుఁ డిట్లు చేసె నం
చును దలపోయఁ జాలమిని ♦ సొంపుగ దానిని నుంచె నందు నా
మనుజపలంబుఁ గాంచి ముని♦మండనుఁ డాగ్రహపూరితాత్ముఁడై. ౨౪ 2758

క. పలికెన్ రాజా! యీనర,పలలము నాకిడితి విట్టి ♦ పలలమె నీకుం
గలుగం గల దిఁక సంశయ,ములఁ బొందక దానిఁ దినఁగఁ ♦ బోలును నీకున్.

చ. అని శపియింప వీరసహుఁ ♦ డాగ్రహ మూని మునిన్ శపింప జ
య్యన నుదకంబులన్ గొనియె ♦ హస్తమునం దది చూచి భార్య యా
తని వలదంచు నిల్పె ప్రభు♦తల్లజ! యియ్యది యొప్పునయ్య! యీ
జనపతిసత్కులంబునకు ♦ నన్నని యాతఁడె తేఁడు చూడఁగన్. ౨౬ 2760

క. సురతుల్యతేజు సీతని, గురువును శపియింపఁ జన్న ♦ క్రోధ ముడుగు మీ
తరుణమున నంచుఁ బల్కినఁ, దరుణీమణిమాటలు విని ♦ త్యక్తాగ్రహుఁడై. ౩౧

క. అనుపమకోపసుయుంబయి, ఘన తేజోబలయుతమయి ♦ క్రాలెడుతోయం
బును దాని ధర్మమతియై, తనపాదములంద విడిచెఁ ♦ దజ్జలయుక్తిన్. ౩౨

క. చరణము లవి కల్మషతం, బరఁగెను దత్ప్రభృతి రాజ♦వర్యుఁ డతఁడు సు
స్థిరకీర్తి క్రొత్తనామం, బరయం గల్మాషపాదుఁ ♦ డన వహియించెన్. ౩౩

క. పే రిదియె విస్మృతంబయి, ధారణిఁ జెలువారె నంత ♦ దారయుతుండై
కోరికఁ బలుమఱు నతు లిడి, ధారణిసురమౌనిఁ గాంచి ♦ తా వచియించెన్.

చ. మునిపతి వేద మౌని యొక♦మూర్ఖుఁడు మాయను బన్ని చెప్పినన్
వినితిని గాని నేఁ దెలిసి ♦ విశ్రుతయోగరతా! మహాత్మ! త
ప్పొనరుపలేదు నా నృపతి ♦ యొప్పుగఁ జెప్పెడుమాట నన్ని యా
దనుజునిదౌ వికారమును ♦ దానవు డెంచి వచించె నీగతిన్. ౩౫ 2765

చ. పురుషవరేణ్య! రోషమును ♦ బూని వచించిన నాదువాక్కదే
వరుసను వ్యర్థమై చనదు ♦ ద్వాదశవర్షము లేగినంత నీ
పరుషతరైకశాపఫల♦పద్ధతి తాన శమించు నీకు నీ
వరము నొసంగినాఁడ గత♦వార్తల నాత్మఁ దలంపకుండుమా. ౩౬ 2766

చ. అన విని శత్రుకాలుఁడగు ♦ నానరపాలుఁడు మౌనిశాపమున్
బనివడి యట్లు పొందితరు♦వాత స్వరాజ్యము పూర్వరీతిఁ జ
క్కనివిధిఁ బొందితాఁ బ్రజల ♦ గాఢముదంబునఁ బ్రోచె; నాతఁ డ
ట్లొనరిచినట్టి యజ్ఞమహి♦మోజ్జ్వలభూతల మద్ది రాఘవా!. ౩౭ 2767

ఆ. ఆశ్రమంబుచెంత ♦ నలరాగుచున్నది;, నీదు ప్రశ్నమునకు ♦ నే నదుత్త
రము నొసంగినాఁడ ♦ రఘుకులభూషణా!, యనిన మౌనివర్యు ♦ ననుపమోక్తి.

క. విని పార్థివవర్యుని చక్కనిగాథ నెఱింగి మౌని♦కాంతునితోడం
జని పర్ణశాలఁ జొచ్చెను, మనుకులభూషణుఁడు మ్రొక్కి ♦ మౌనీశునకున్.

అఱువదియయిదవ సర్గము సంపూర్ణము.

---

౬౬ - సర్గము.

సీత కుశలవులను కుమారులం గనినవార్త విని శత్రుఘ్నుఁ డానందించి పయనమగుట.

క. ఏరాత్రి రాముతమ్ముఁడు, చేరెఁ దదాశ్రమముఁ బ్రీతి ♦ సీతయు వంశో
ద్ధారకపుత్త్రద్వయమును, నారాత్రియె కనియె మౌని ♦ హర్షము నొందన్. ౧

ఆ. అర్ధరాత్రసమయ♦మందు వాల్మీకికి, మౌనిబాలకు లొగి ♦ మంచివార్తఁ
జెప్పఁగోర్కె వచ్చి ♦ సీత పుత్త్రులఁ గాంచె, ననియొఱుంగఁ జెప్పి;♦ రంతమునియు.

సీ. శ్రీరామునకుఁ బ్రీతి ♦ సీత సుత[1]ద్వయమును గాంచె ఘనతేజ! ♦ తనయులకును
భూతనాశకముగఁ ♦ బొల్చు రక్షను జేయు మనువారిపల్కుల ♦ నాదరించి
యతులసమ్మోదంబు ♦ నంది కుమారులఁ గనుఁగొనిరొగిన్; వారు ♦ కమ్రతేజ
ములఁ బొల్చి బాలచం♦ద్రులె యన నలరారి దేవపుత్రకులనఁ ♦ దేజరిల్లి

తే. రంత రాక్షసబాధ ర♦హంతమైన, లేక భూతైకబాధయు ♦ లేకయుండఁ
జాలు రక్షను బలికెఁ గు♦శను గ్రహించి, ముష్టి నలరించి వాల్మీకి♦మునివరుండు.

క. భూతవినాశిని రక్షను, నాతీగున బలికి యందు ♦ నగ్రజుఁ డెవఁడో
భూతలపతికిన్ రామున, కేతీరునఁ జెప్పఁదగునొ ♦ యే నని మునియున్. ౬

సీ. తొలిజని గనిన సు♦తుఁడె మంత్రసంస్కృతకుశలచే మార్జన♦గూఢకర్మ
మును జేయ నర్హుఁడౌ♦టను నట్లొయొనరించి కుశుఁడను నామంబు♦గోర్కి నిడియె
నపరభాగంబగు ♦ నట్టిలవంబున మార్జనమును జేసి ♦ మౌని లవుఁడు
నాఁగ నీతఁడు ఖ్యాతి ♦ నాయాశిషంబులఁ బొందునంచని పల్కె♦డెంద మలరఁ

తే. గుశలవంబుల గ్రహియించి ♦ కుతుక మొప్ప
నిట్టి రక్షను జేయుట ♦ నిలను వారు
కుశలవులను విఖ్యాతిని ♦ గొనిరి వీరు
కవలు మత్కృతనామంబుఁ ♦ గాంచి యింక. ౯ 2774

క. అనుపమకీర్తిం బొందుదు, రని పల్కెను; మౌనిపత్ను ♦ లాసీతకు భూ
తనివయబాధలు పొందని, యనూనమగు రక్షఁ బలుకు♦నది యని యపుడే.

క. పలికెను వాల్మీకి మునిభార్యలు నా రక్షను గ్రహించి ♦ యువధానమునన్
లలిఁ దల్లికిఁ బిల్లల కెన, యలరంగాఁ గట్టి; రంత ♦ పపనిసురమునుల్. ౧౧

తే. పత్నులం గూడి రాముభూ♦పవరుగోత్ర
మును వచించుచుఁ గుశలవు ♦ లనెడు పేరు
లుచ్చరించిరి భూపుత్రి ♦ యొప్పఁ గనిన
తనయులకు నాయు వభివృద్ధిఁ ♦ గనెడు వేడ్క;. ౧౨ 2777

క. వినియెను శత్రుఘ్నుఁడు నె, మ్మనమునకుం బ్రీతిఁ గూర్చు ♦ మౌనితవార్తన్
జనకజతనయుల నిరువురఁ, గనె నని యానడికి రేయిఁ ♦ గడువడి నంతన్.

ఆ. పర్ణశాలఁ జొచ్చి ♦ పలికె నాతల్లికిఁ, గుశలమె గద? యనుచుఁ ♦ గోర్కి నిట్టు
లాతఁ డందునుండ ♦ [2]నా వార్షికత్రియా,మయును శ్రావణియన♦ మమత గడచె.

క. తెల్లతెలవాఱక ముందే, యలరెడు తేజంబు గలుగు ♦ నా శత్రుఘ్నుం
డు లలితచిత్తుఁడు మేల్కని, కలుషహరక్రియలఁ దీర్చి ♦ త్మానుగమునికిన్.

ఆ. వందనంబు సలిపి ♦ వరముని సెల వంది, పదముటికిని దాను ♦ బయనమయ్యె;

1 ద్వయమును అనుచో నుండు 'య' అను నక్షరము గాయత్రి యిరువదినాలుగవ యక్షరము. 2 వ్యతీతా వార్షికీ రాత్రి శ్శ్రావణీ లఘువిక్రమా-అనిమూ.

యమునతీరమందె ♦ యాతఁ డేడుదినంబు, లరిగి మౌనివరుల ♦ యాశ్రమముల.
క. నివసించెఁ బుణ్యకీర్తులు, సువిమలమానసులు వారు ♦ శుభ తేజులు భా
ర్గవముఖ్యు లతని మోదం, బవితథముగఁ బొందఁ బూజ ♦ లమరించి తమిన్.
ఆ. లలితకథలఁ జెప్పి ♦ యలరింపఁ *గాంచనుఁ, డనెడు పేర నెగడు ♦ నా చ్యవనుఁడు
మొదలుగాఁ జెలంగు ♦ మునులతో నారాత్రి, బహువినోదకథల ♦ వఱలిపుచ్చె.

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౬౭ - వ సర్గము.

–ఃః– లవణాసురుఁడు మాంధాతను జంపినకథను చ్యవనుఁడు శత్రుఘ్నునకుం దెలుపుట. –ఃః–

సీ. పలురీతులగు సత్క ♦ థలఁ జెప్పఁగా రాత్రి గడచుచుండఁగ శత్రు ♦ కాలుఁడైన
రఘుకాంతు ననుజుం డ ♦ రాతియా లవణుని బలముఁ దచ్ఛూలప్ర ♦ భావమువినఁ
గాంక్షించి చ్యవనునిఁ ♦ గాంచి ప్రశ్నించె; నా యాయుధంబున నెవ్వ ♦ రంత మొంది
రెవ్వ రీశూలంబు ♦ నెఱుఁగక ద్వంద్వయుద్ధంబును జేసిరి ♦ దనుజుతోడ;
తే. ననఁగ మహాత్ము శత్రుఘ్నుఁ ♦ గని మహర్షి
భూరితేజుఁడు పలికె ని ♦ ప్పొల్కి లవణు
చరితముల లెక్కపెట్టఁగాఁ ♦ జాల నైన
వినుమ! యిక్ష్వాకువంశ్యైక ♦ వీరుఁ డొకఁడు. ౩. 2784
క. దనుజుని మార్గ్యాని పొలిసెను, గన విన నది చింతఁగూర్చుఁ ♦ గ న్రుత రామో
ద్యను బలవంతుఁడు యువనాశ్వనిశనముఁడు మున్ను ప్రోచె ♦ శుభతరరీతిన్.
ఆ. మూఁడు లోకములను ♦ భూరియశంబున, మించునతఁడు వీర్య ♦ మంచితమ్ముఁ
మహితకీర్తి యశ్లై ♦ మాంధాతృనకుఁ దగు, నతనిఁ బొగడఁదరమె ♦ యజునకైన.
చ. ధరణి సమస్తభాగములఁ ♦ దాఁ బరిపాలనశక్తి మీఱ నా
నరవరుఁ డేలె; నంత నొక ♦ నాఁడు దివంబు జయింపఁ గోరి వే
యరుగ నొనర్చె యత్నముల ♦ నాకథ లెల్లను నాలకించి ని
ర్జరులు తదీశుఁ డొందిరతి ♦ సాధ్వసముల్ మనముల్ చలింపఁగన్. ౭ 2787
క. సురలోకమ్ము జయింపఁగ, నరిగెద సురసంఘనాథు ♦ నర్ధాసనమున్
నిరుపమ రాజ్యార్ధంబును, వరశక్తిం గొనుదు ననుచుఁ ♦ బ్రతిన యొనర్చెన్.
చ. అని యిటులాడి స్వర్గమున ♦ కప్పుడె తా విజయేచ్ఛఁ బోవఁగాఁ
దనమదిఁ బాకశాసనుఁడు ♦ ధాత్రితలేంద్రుని పాపనిశ్చయం
బు నెఱిఁగి సాంత్వపూర్వముగఁ ♦ బూజ్యతరోక్తులఁ బల్కె నిట్టు; లో
జనవర! మర్త్యలోకమును ♦ జక్కఁగ నేలెదువాఁడ వీ వనన్. ౯ 2789

---

* సకాంచనాద్యైర్మునిభి స్సమేతః-అనియు. కాంచనేతి చ్యవనస్య నామాంతరం, సభార్గ
వాద్యై రితి పాఠాంతరం-అని వ్యాఖ్య.

చ. పురుషవరేణ్య! యాధరణిఁ ♦ బోల వశంబున నెల్లఁ జేయ కి
త్తరుణమునందె నిగ్రహప♦దంబును గోరితి వేలఁగా నిదే
ధరణి యదెప్డు సర్వమును ♦ దద్దిద్వశవర్తినిగాఁ దెలంగునో
ధరణిప! *దేవరాజ్యమును ♦ తద్బలవాహనభృత్యయుక్తితోఁ. ౧౦½ 2790

ఆ. వశముచేసికొనఁగ ♦ నచ్చునంచని యింద్రుఁ, డిట్లు పలుకభూత♦లేంద్రుఁడనియె;
నింద్ర! భూతలమున ♦ నెందు మచ్ఛాసన, మునకు నడ్డుగలదొ♦ వినఁగవలయు.

చ. అన విని వేయిగన్నుల మ♦హాప్రభు విట్లను భూపచంద్రమా!
విను లవణాసురుండు మధు♦వీరతనూజుఁడు పొల్చుచుండువాఁ
డన మధునామకాటవిని ♦ నన్వహ ముండును వాఁడు నీదు శా
సనమును మీఱినాఁడుగద ♦ చక్కఁగ నెన్నుము నీమనంబునన్. ౧౩ 2792

క. అని యిటు విప్రియవాక్యం,బును వేగన్నులవిభుండు ♦ పొందుగఁ బలుకన్
విని సిగ్గునొంది తనమో,మును వంచి వచింపకుండె; ♦ భూపతి యంతన్. ౧౪

క అమరేంద్రుననుమతిం గొని, యమందమందాక్షముననె ♦ యాస్యం బెత్తం
గ మదిఁ దలంపక యాలో,కమునకుఁ జనుదెంచె మరల ♦ క్ష్మాపతితిలకా!. ౧౫

క. చనుదెంచి యమర్షను నె,మ్మనమున ధరియించి భృత్య♦మండలిసేనా
జనములు వాహనములు తోఁ, జనుదేరన్ మధుతనూజు♦శౌర్య మడంపన్.

చ. మనమున నెంచి ఘోరరిపు♦మండలకాలుఁడు రాజు విక్రమం
బున లవణాసురున్ గనఁగఁ ♦ బోయెను సంగరకాంక్షఁ బొంగఁగాఁ
దనపరిచారకుం బనిచె ♦ దానవుచెంతకు వాఁడు పోయి యా
దనుజునిఁ గాంచి విప్రియము ♦ తన్మనసుం గనఁ బల్కె; నంతటన్. ౧౬½ 2796

క. సురవైరి లవణుఁ డాభూ,వరుదూతను దినియె; దూత ♦ వైశమ రామిన్
బరికించి క్రోధమతియై, ధరణీశుఁడు బాణవృష్టి ♦ దానవు ముంచెన్. ౧౮

చ. దనుజుఁడు నవ్వి భూమిపతి♦తల్లజు నిష్ఫలు రాలఁ జూచి యా
శునికృపఁ గన్నశూలమును ♦ శూరత పొంగఁగఁ గైగ్రహించి భూ
వుని బొలియింప వైచె నిదె ♦ పోయి బలాన్వితు శత్రుఁ జంపుమా
యనుపమశూలమా! యనుచు; ♦ నంతట నయ్యది జ్వాల లొప్పఁగన్. ౨౦

క. బలవాహనములతో భూ,పలలాముని క్షణములోన ♦ భస్మము చేసెన్;
అలదనుజు చెంత నెప్పటి, వలె శివశూలంబు నిల్చె ♦ వరమహిమమునన్. ౨౧

సీ. జనపతి యీరీతి ♦ సబలవాహనుఁడయి విలయమొందెను; శూల♦బలమిటువలె
ననుపమానంబుగ ♦ నప్రమేయంబుగ నలరారు; దేవున♦యమున నీవు
లవణుని జంపంగ♦లవు సంశయంబులే దగృహీతశూలుని ♦ నతని మారు
కొన జయంబొదవు ని♦క్కువ మిద్ది, లోకంబులకు మేలు నీకృత్య♦మకలుషంబు

* దేవరాజ్యం పురుష్వేహ సభృత్యబలవాహనః - అనిమూ.

తే. తెలియఁ జెప్పితి నీకల ♦ దృప్తలవణు
వీర్యమును శూలమునకున్న ♦ వితతశక్తిఁ
దెలియఁదగునని మాంధాతృ♦విలయ మట్టి
యశుభ ఫలములు నీమ్రోల ♦ నంతమొందు. ౨౫ 2800

క. వినవయ్య! శ్వఃప్రభాతంబున లవణుం జంపు దీవు ♦ బుద్ధిని శంకం
గనకుము నాకుం జూడఁగ, జనవర! పొడసూప దిపుడు ♦ సంశయలవముల్.

క. శూలంబుచేతఁ బట్టక, యాలవణుం డామిషార్థి♦యై వచ్చును నీ
వాలోన నతనిఁ జంపుము, గ్రాలెదు నీయశము దిశలఁ ♦ గలకాలంబుల్. ౨౬

అఱువదియేడవ సర్గము సంపూర్ణము.

---

౬౮ - సర్గము.

శత్రుఘ్నుఁడు లవణాసురుని నగరములోనికిం బోకుండ నిరోధించుట

చ. అని యిటు లామహర్షులు జ♦యంబును గోరుచు మంగళాశిషం
బు లిడుచుఁ జెప్పు గాథలను ♦ భూపతిపుత్రకుఁ డాలకింపఁగాఁ
జనియెను రాత్రి; యంత రవి ♦ చారుతరంబగు తూర్పుకొండ న
క్కను దమిఁ బూను కాలమున ♦ గాఢపరాక్రము దానవేశుఁడున్. ౧-౨ 2803

చ. పురమునునుండి తా వెడలె ♦ భుక్తికినై; యపు డర్కవంశ్యభూ
వరుఁ డరికాలుఁ డాయమున ♦ వాహనసైన్యయుతిం దరించి యా
శరవరుఁ డేలునాపురిని ♦ జక్కఁగఁ గాంచి ధనుర్వరంబు భీ
కరతరహస్తమందు వెలుఁ♦గం బురివాకిట నిల్చె వీరుఁడై. ౩ 2804

తే. ఇట్లుగా దినపూర్వార్ధ ♦ మేగఁ గ్రూర
కర్ముఁడౌ దానవేజ్యుండు ♦ కడఁగి పెక్కు
వేల ప్రాణిభరంబుఁ దా ♦ విపులశక్తి
మోచికొని వచ్చె క్షుద్బాధ ♦ యేఁచుచుండ. ౪ 2805

సీ. చనుదెంచి ధృతభూరి♦చాపహస్తుండయి దారుణాయుధములఁ ♦ దాల్చి ద్వార
సంస్థితుండయియున్న ♦ శత్రుఘ్నుఁ గనుఁగొని యాయాయుధమున నీ♦వేమిచేయ
గల విట్టి యాయుధం♦బులఁ బెక్కువేలను బూనిన మనుజాధ♦ములను నేను
భక్షించినాఁడను ♦ బళిరె రోషంబున నీకుఁ గాలము వచ్చెఁ ♦ గాక, నాకుఁ

తే. బూర్ణమగునె యాహారంబు ♦ *పూరుషాధ
మా! యిటం గల నీతోడ; ♦ నాయుపాం
వక్త్రబిలమును జొచ్చిన♦వాఁడ వీవె
వెడలఁ గలవెట్లు? పలుకుమా! ♦ వెడఁగుమనుజ!. ౫ 2806

* పురుషాధమ, దుర్మతే-అనునీరెండు విశేషణములు మూలమున నున్నవి.

చ. అని యిటు పల్కుచుఁ నగుచు ♦ హర్షము మీఱఁగ మాటిమాటికిన్
దనుఁ గనుచున్న యాలవణు ♦ దర్పసముగ్రుఁడు రాము తమ్ముఁడుం
గనుఁగొని రోషతామ్రముఖ♦కంజుఁడుగాఁ దనరారి యస్త్రవా
రిని విడిచెన్; మహోగ్రమగు♦రీతిని గ్రోధము వెల్వరింపఁగన్. ౯ 2807

ఆ. అమ్మహాత్ము దేహ♦మందుఁ దేజోమయ,ములగు కాంతు లట్టె ♦ వెలికి నరిగె
దాన మఱియుఁ గ్రోధ♦తామ్రాక్షుఁడయియిట్లు,పలికె నతనితోడఁ♦బంత మాని.

క. దనుజా! దుష్టమతీ! మా,ర్గాని ద్వంద్వాహవము చేయఁ ♦ గోరితి శ్రీరా
మునకున్ ధీమంతున కే, ననుజుఁడ దశరథునిసుతుఁడ ♦ నర్కకులజుఁడన్.

క. విను మే శత్రుఘ్నాహ్వయ,మును గాంచినవాఁడ నిత్య♦మును వైరులఁ గా
లుని వీటికిఁ బంపుదు ని, న్నిఁక జంపఁగ వచ్చినాఁడ ♦ నట్లగుట నిటన్. ౧౧

సీ. ద్వంద్వయుద్ధముఁ బ్రవి♦దారణకాంక్షి నౌ నాకొసంగుము నీవ♦పంగ సర్వ
జీవవైరివి గానఁ ♦ జేరితి నినుఁ జంప జీవించి పురి కింకఁ ♦ జేరలేవు;
నా విని దనుజుండు ♦ నవ్వుచు [1]శత్రుఘ్నుఁ గనుఁగొని దుర్మతీ! ♦ కాలవశము
చేత నిచ్చోటికిఁ ♦ జేరితి నాతల్లి తోడఁబుట్టువునకుఁ ♦ దోడఁబుట్టు

ఆ. వగును రావణుండు ♦ హతమతీ! నీచాత్మ!, యాఁడుదానిమిషను♦ నంత మొందె
నతఁడు రాముచేత ♦ నావిధమే విని, యుతనివంశనాశ ♦ మాత్మ నైచి. ౧౨

క. ఊరక యుంటి; నవజ్ఞను, నీరీతిం జేసె మా కు ♦ నెంచక రాముం
డోరిదురాత్మా! నే నన,గా రాజులఁ జంపినాఁడఁ ♦ గ్రాలెడుశక్తిన్. ౧౩

క. అవమానించితిఁ గొందఱ, ననిశాలఁ దృణము లట్టె ♦ యరయఁగ భూత
ప్రవిమలకీర్తులు రాజులు,ను వర్తమానులును ముందు ♦ నుతిఁ గనునృపులున్.

తే. తెగినయట్టి సంభావింపు ♦ దృష్టరాజ
తనయ! యుద్ధంబె కోరు నీ♦కును నొసంగి
నాఁడ సంగ్రామ మింక క్ష♦ణము నిలువుము
యాయుధము తెచ్చునందాఁక ♦ యాత్రపడక. ౧౪ 2814

క. నాయాయుధమును దెచ్చెద, నీయాప్తిత మెల్లఁ దీర్తు ♦ నింక నిలువుమా
[2]నాయన! శత్రుఘ్నా! యన, నాయవనీశ్వరకుమారుఁ ♦ డాతనితోడన్. ౧౫

తే. నాయెదుట బ్రతుంవ కెట్లు చ♦నంగ వచ్చు
శత్రు వొక్కండు స్వేచ్ఛగఁ ♦ జనఁగ నతని
యుద్ధమర్మ మెఱింగిన ♦ యిద్ధతేజుఁ
డూరకే పోవనీయంగ ♦ నొప్పుకొను నె?. ౧౬ 2816

---

1 శత్రుఘ్నో వీర్యసంపన్నో రోషా దహ్నా న్యవర్తత-అని మూ. 2 నాయన-ఈవిశేషణము సాభిప్రాయమని తెలియఁదగు.

క. తెలివియొ లేకయొ యెవ్వఁడు, ఖలుఁడగు తనదాయకు నవ♦కాశమిడునొ యా
యిలనాథుఁడు కాపురుషుని,వలెఁ దా హతుఁడగును బుద్ధి♦పాటవ మెడలన్.

చ. కనుకనె చూడఁగాఁ దగిన ♦ కర్బురవర్యులఁ జూడు మిప్పుడే
నునిశితబాణజాలము ల♦సుప్రకరంబులఁ బీల్చి నిన్నుఁ బం
పును యమగేహముం గనఁగ ♦ *భూతభయంకర! వైరి వీవు పా
పనిచయమూర్తి వర్కకుల♦పావను వైరివి గానఁ జంపెదన్. ౨౦౫ 2818

అఱువదియెనిమిదవ సర్గము సంపూర్ణము

---

౬౯ - వ సర్గము.

శత్రుఘ్నుఁడు లవణాసురునిం జంపుట.

క. అని యిట్లు మహాత్ముఁడు రా,మునిసోదరుఁ డాగ్రహమును♦బూని యనునుడుల్
విని క్రోధమూని నిలునిలు, మని లవణుఁడు పల్కి కరము♦నఁగదఁ గరంబున్.

క. పెనుచుచుఁ గటకటశబ్దం,బును దంతములందు మిగులఁ ♦ బుట్టఁగ గర్వం
బునఁ జేయుచు శత్రుఘ్నుని, నని చేయఁగ రమ్మటంచు ♦ నాతురపడుచున్. ౨

క. పిలిచెం బలుమాఱులు; ని,ట్లలరుచుఁ దను బిల్చుచున్న ♦ యాదనుజునిదో
ర్బలశాలి రాక్షసాంతకుఁ, డలఘుమనీషుండు లక్ష్మ♦ణానుజుఁ డలుకన్. ౩

క. కని ఘోరదర్శనుండౌ, నని మనమునఁ దలఁచి యిట్టు ♦ లనియెన్; శ్రీరా
మునితమ్ముఁడు శత్రుఘ్నుఁడు, దనుజాధమ! నీవు మున్ను ♦దర్పము మెఱయన్.

ఆ. చంపినట్టి యితర ♦ జనులట్లు చావఁడు, నిన్నుఁ జంప వచ్చి ♦ నిల్చినాఁడు
గాన నాదుతీవ్ర♦కాండములం జచ్చి,యరుగు మీవు యముగృ♦హమున కింక.

చ. అని నిను నేను జంపఁగ మ♦హామును లుర్వసురుల్ సుధీజనుల్
కనుదురుగాక రావణు న♦ఖండబలంబునఁ జంప దేవతల్
కనుఁగొనినట్లు; మచ్ఛరము♦ఖంబులతాఁకున నీవు మృత్యువుం
గని ధరణిం బడంగఁ బురిఁ ♦ గల్గును క్షేమము పల్లెలందునన్. ౬ 2824

సీ. మద్బాహునిష్క్రాంత♦మహితవజ్రాననసాయకం బిప్డు యు♦ష్మద్ధృదయముఁ
జొరఁబడు భాస్కరాం♦శువులు పద్మంబును జేరినయట్టులు ♦ చిత్రభంగి;
నన విని లవణుఁ డ♦త్యాగ్రహంబునఁబొల్చి గురుతరతరువొండు♦త్వరగఁ బెఱికి
శత్రుఘ్నుభూరివ♦క్షుంబును నొప్పింప వైవఁగా నడుమనె ♦ బాణములను

తే. శతశకలములుగాఁ జెండె ♦ శత్రుకర్మ
మును గనుంగొని తనకృత్య♦ము చెడిపోవ
మరల బహుపాదపంబులఁ ♦ గురియఁ జేసె
బలము మెఱయంగ శత్రుఘ్ను♦పై గడంక. ౭ 2825

---

* యమస్య గేహాభిముఖం హి పాపం రిపుం త్రిలోకస్య చ రాఘవస్య-అనిమూ,

చ. తనపయి కేగుదెంచు బహు♦దారుణపాదపరాజి మూఁడు తీ
వ్రనిశితబాణపుంఖముల; ♦ వానిని గొన్నిఁటి నాల్గుబాణముల్
గొని యొకకొన్నిఁటిన్; క్షితిని ♦ గూలఁగఁ జేసి శరైకవృష్టి నా
దనుజునివక్షముం దడిపె ♦ దర్పము పొంగఁగ దాన వైరియున్. ౧౧ 2826

క. చలియింప కట్టహాసం, బొలయ విలాసమున వృక్ష♦మొండు పెఱికి వే
తలపగుల మోఁదె దానం, జలితాంగుం డగుచు మూర్ఛ ♦ సౌమిత్రి కనెన్.

తే. ఇట్లు శత్రుఘ్నుఁ డిలఁ బడ ♦ నెసఁగె మాని
దివిజగంధర్వముఖులదా ♦ దీనరవము
వైరి ధరణిని బడియుంట ♦ వాని మృతుఁగఁ
దలఁచి యవకాశముండియు ♦ దానవుండు. ౧౩ 2828

క. తనయింటికిఁ బోఁడయ్యెను;, ఘనశూలము తెచ్చుకొనఁగఁ ♦ గాని, తలఁపఁడ
య్యెను జచ్చె వైరి యంచని, యనుమానము లేక యాతఁ ♦ డలగుటకతనన్.

చ. తనమది లక్ష్మణానుజుఁడు ♦ దప్పక చచ్చె నటంచు నెన్ని యా
దనుజుఁడు భక్షణార్థము ♦ దారుణజంతువులన్ జవంబునం
గొని చన నెంచునంతటనె ♦ క్షోణివరుం డొగిఁ దెల్వినొంది బా
ణనికరహస్తుఁడై నిలిచె ♦ నాకవిరోధికి నడ్డమై తగన్. ౧౬ 2830

క. ద్వారమునకు నడ్డముగా, నారీతి న్నిలిచి దివ్య♦మగుచు నమోఘం
బై రాజిలు నుత్తమశర, మారసి తేజమున నుండు♦నట్టి తనువునన్. ౧౭

క. ఘోరంబగుదానిని దు, ర్వారమునుకీములను దెసల ♦ భాసిలఁ జేయం
గా రామునితమ్ముఁడు గొని, సారము వజ్రాననంబు ♦ చంచద్గతియున్. ౧౮

తే. మేరుమందరతుల్యమై ♦ మించు పర్వ,ములను దనరి యజయ్యమై ♦ వెలసి రక్త
గంధదిగ్ధాంగమై పత్ర♦కలితమగుచు,దనుజపర్వతకులిశమై ♦ తనరుచుండ.౧౯

క. అరుదుగ నట్టిశరంబును, బరికించి గ్రహించె; నిట్లు ♦ భాసుర తేజ
స్స్ఫురణమున మందునాశర,వాము ను గని భూతవితతి ♦భయముం గనియెన్.

క. సురలును గంధర్వులు ని,ర్జరవైరులు నచ్చరలును ♦ సాధుమునీంద్రుల్
గరము భయం బందిరి నం,గరదర్శనకాంక్ష నున్న ♦ కంజజు నమగుల్. ౨౧

క. కని దేవేశా! వరదా', యనుపమకరుణాలవాల! ♦ యఖిలజగంబుల్
కనునే ప్రళయంబును లేక నిఖిలయుగాంతము గల్గఁ ♦ గలదే? చెపుమా. ౨౨

చ. మును పిటు తోఁచు భీతి జగ♦ముల్ కనియుండఁగ లేదు దేవతల్
వనజభవా! భయంబు గను♦భంగి జగత్త్రయ మబ్బురీతి క
ల్గినవిపరీతమున్ వినఁగ♦ లేదు కదా? వివరించి చెప్పుమా
యన విని దేవవాక్యముల ♦ నాపరమేష్ఠియు నిర్జరాళితోన్. ౨౩ 2837

క. అప్పుడు కల్గిన క్షోభము, తప్పక వివరించి చెప్పఁ ♦ దగునని దయతో

నప్పరమేష్ఠియు నిట్లని, చెప్పెన్ మధురోక్తివాక్యసిద్ధి చెలంగన్. ౨౮౪

క. అనురవగుండౌ లవణుని, వెసఁ జంపఁగ రామసహజవీరుఁడు జ్యావ
ల్లి నమర్పించిన సాయక, మనన్యశతేజమున వెలసె నాశరకాంతిన్. ౨౯

సీ. మీరెల్ల మూఁడత నీరీతిఁ గంటిరి శర మిద్ది లోకైకసాక్షియగుచుఁ
బూర్వతముండయి పొలుచు నాతనిదగుఁ దేజోమయంబయి దివ్యమగుచు
నలరు నద్దాన ఘయం బిట్లు గల్గెను మధుకైటభాఖ్యుల ప్రుందఁ జేయఁ
బుట్టించె నమ్మహాపురుషుండు దీనిని దేజోమయంబు నాదివ్యమూర్తి

ఆ. యెఱుఁగు నొకఁడుమాత్ర మిది మహాత్ముండగు
నతనిపూర్వతనువె యగును దీన
రాముసోదరుం డరాతిని జంపెడుఁ
గనుఁడు దాని మీరు చనుఁ డచటికి. ౨౯ 2840

క. వీరుం డీశత్రుఘ్నుఁడు, ఘోరపరాక్రముని దానవుని లవణాఖ్యున్
ఘోరాహవమునఁ జంపెడుఁ, జేరుం డచ్చోటి కనుచుఁ జెప్పశతధృతిన్. 30

క. కని యాతనిపలుకులనున్, విని దేవత లెల్ల నచట వీరులు ఘోరం
బనఁ దగుగతి నిల్చిరొ మే,దిని దానిం జూడఁ జనిరి తేజము లలరన్. 30౪

చ. శర మది దివ్యమై మిగుల శాతముఖంబయి రామచంద్రసో
దరకరధారితంబగుచు దారుణరీతిని బొల్చియుండఁ జూ
చిరి దివిజోత్తముల్ సకలసిద్ధులు భూతములున్ లయానలుం
డురుగతి వేచెనో యనెడు నూహ మనంబున దోఁచు భీతితోన్. 3౦౪ 2843

క. సుర లాకాశంబున నిం,డిర శత్రుఘ్నుండు సింహ నినదతిం గడుభీ
కరసింహనాద మడరఁగ, సురరిపునిన్ మరలఁ దేటి చూచి యమర్షన్. 3౨౪

క. రా రమ్మని పిల్చుచు నతి,ఘోరమ్ముగ నదరఁ గాంచి క్రోధము పొంగన్
జేరెం జెంతకు లవణుఁడు, వీరుఁడు సౌమిత్రి యంత వితతధనువునన్. 33౪

క. ఆకర్ణాంతము లాగుచు, నాకర్ఘ్యరునురము గుఱిగ నప్పుడె విడిచెన్
భీకరశరమును దానిని, వీకన్ జని యుత్తి దనుజవీరునురంబున్. 3౮౪ 2846

ఆ. పగులఁ జీల్చి చొచ్చెఁ బాతాళలోకంబు, విబుధపూజితమయి వెలయునట్టి
యాశరంబు మరల నాతనిచెంతకు, నరుగుదెంచి చొచ్చె నమ్ములపొది 3౬

క. గురుతేజుఁడు లవణుఁడు త,చ్ఛరనిర్భిన్నాంగుఁ డగుచు శక్రాయుధభీ
కరధారాహతభూధ్రము,కరణిన్ ధరఁ గూలె దేవగణములు పొంగన్. 3౭

సీ. దివ్యశూలం బది దివిజారి లవణుండు ధరఁ గూల సర్వభూతములు చూచు
చుండంగఁ జనియె నాఖండపరశువుని యంతికంబున కప్పు; డంత దేవ
మునులు గంధర్వసిద్ధనికర మచ్చరల్ గుమిఁగూడి రఘుకులకుంజరుఁ గని
యిది యదృష్టంబు మాకిది యదృష్టంబని వినుతించి రార్పులువెలయునట్టు

తే. లేక శరపాతమున లోక♦భీకరు వధి
యించి జగముల భీతి మా♦యించి దివ్య
చాపశరధారి శత్రుఘ్నుఁ♦డేపుమీఱఁ
దమములం బావు భానుచం♦దమున వెలసె. ౪౦ 2849

క. సురమునిపన్నగు లర్చించిరి యచ్చరలాడి యిట్లు ♦ చెప్పి రదృష్ట
స్ఫురణమున జయం బబ్బెను, *సురగము గతభీతి నలరు ♦ నొప్పం గనుమీ.

అఱువదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౭౦ - వ సర్గము.

{ శత్రుఘ్నుఁడు మధుపురమునఁ బండ్రెండేం డ్లుండి రాముని జూడ నయోధ్య కరుదెంచుట. }

క. అని పల్కి రంత నిర్జరు, లనలపురోగములు లవణుఁ ♦ డనిహతుఁడై నన్
గని శత్రుతాపనుని రా,మునితమ్ముని మధురవాక్స♦ముదయము లొప్పన్. ౧

క. పలికిరి వత్సా! జయ మి,మ్ముల నీకు నదృష్టయోగ♦మునఁ గల్గెఁ జుమీ
పాలాళనుఁ డీలవణుఁడు, ఖలుఁడు హతుం డయ్యె దైవ♦గతిఁ బురుషవరా!.

క. వరమును గోరుము రాఘవ!, వరదులమగు మేము దీర్ఘ♦బాహూ! యిదెయిం
దరుదెంచితి మిట విజయుం, బరుదుగ నీ కగును గాక ♦ యనుకోర్కులతోన్.

తే. దర్శనం బస్మదీయము ♦ తలఁపఁగా న
మోఘ మగు నను దేవతా♦ముఖ్యభాషి
తముల విని శూరశత్రుఘ్నుఁ ♦ డమలభక్తి
శిరమునం దంజలిని జేర్చి ♦ గురుభుజుండు. ౪ 2854

సీ. ప్రయతాత్ముఁడై యిట్లు♦పల్కెను, మధుదానవునిపురం బిది త్రిద♦శనికరంబు
చేత నిర్మితమును ♦ చెలఁగెడు మధురాఖ్య నిందుఁ బ్రవేశంబు ♦ నిపుడె నేను
బొందునట్లుగ వర♦ముం గరుణింపుఁడీ; యనెడు శత్రుఘ్నుని ♦ సురవరులు
గని ప్రీతి నట్లయా♦నని పల్కి యాపురి శూరసేనాఖ్యచే ♦ క్షోణి నెసఁగుఁ

ఆ. గాక యింకమీఁద; ♦ గలుగదు సంశయ,మనుచుఁబల్కి యసురు ♦ లామహాత్ము
లపుడె దివికిఁ జనిరి;♦యామహాతేజుండు, తనదుసైన్యములను ♦ దరలఁ బంచె.

క. నరవరుశాసనమును విని, త్వరగా దద్బలము లప్డు ♦ తరలి యచటి శ్రీ
కరమూర్తిఁ జూడవచ్చెను, బురికి నభోమాసమందె ♦ పాదలెమువేడ్కన్. ౬

క. బలములతోఁ జొచ్చెను దో,ర్బలశాలి; పురీవర మది ♦ ద్వాదశవర్షం
బులలోన శూరసేనా,ఖ్యలు విషయం బయ్యె భీతి ♦ నొందక యలరెన్. ౭

---

* త్యక్త్వా భయం సర్ప ఇవ ప్రశాంతః-అనిమూ.

క. సురపురసంకాశంబై, పరఁగెన్; క్షేత్రములు సస్య♦బహుళము లగుచున్
బరమామోదము నిడుచుం, గరము విరాజిల్లె వృష్టి ♦ గల్గెన్ సరిగన్. ౯

ఆ. విగతరోగ మగుచు ♦ వీరభటాకీర్ణ,మగుచు రాముతమ్ముఁ ♦ డలరి ప్రోవ
నర్ధచంద్రసమత ♦ నందుచు యమునతీ,రమున సౌధముఖ్య♦రాజితమయి.

క. తనరుచుఁ జత్వరములచే,తను విపణులచేత నృపప♦థవితతిచేతన్
ఘనమై వర్ణచతుష్టయ,మున వ్యాపారముల మిగులఁ ♦ బొల్చుచు నలరెన్.

క. దనుజుఁడు మునుపాలింపం,గను శోభిలకున్న తన్న♦గరమును శ్రీరా
మునిసోదరుండు నిర్మల,ఘనసౌధవిరాజితంబు♦గా నొనరించెన్. ౧౨ 2861

క. పలువిధములైన సౌధం,బుల నానావర్ణజనులు ♦ పొలుపుగ నుండన్
బలశాలి చేసి యేలెన్, లలితారామములఁ జెలువు♦లన్ జెన్నెసఁగన్. ౧౩

క. సురుచిరపదార్థములచేఁ, గరము విరాజిల్లి సురని♦కాయమనుష్యో
త్కరనిబిడంబై సురపురి,కరణిన్ జెలు వారి విపణి♦ కాంతం బగుచున్. ౧౪

క. పలుదేశంబుల నుండియుఁ, జెలువారెడు వేడ్క వచ్చి ♦ స్థితిఁ గాంచి ధనం
బుల సేకరించి వణిజులు, విలాసముల నొప్పుచుండి ♦ వేడుకఁ గనుచున్.

క. ధనసంపన్నంబై యొ,ప్పిన పత్తన మెల్లఁ జొచ్చి ♦ పృథుకీర్తి యనం
దనరినశత్రుఘ్నుం డ,త్యనుపమహర్షంబు నొందె ♦ నాత్మన్ మిగులన్. ౧౬

చ. పురమునఁ గొంతకాలము వి♦భూతి నెసంగుచు నుండి రాఘవే
శ్వరుచరణాబ్జముల్ గనఁగ ♦ స్వాంతమునం దలపోసి నేఁటిన
త్సర మిది ద్వాదశం బగుచుఁ ♦ దక్క నిరీతి నెసంగె నింక నే
నరుగుట యొప్పునంచు నమ♦రాధిపపత్తన మట్టు లొప్పుచున్. ౧౭ 2866

క. జనవితతి రమ్యమా ప,త్తనమును బాలింపఁ జాలు ♦ ధన్యుల నియమిం
చి నృపతి యన్ననుఁ జూడఁగ, మనమునఁ దలపోసె సంభ్ర♦మదముప్పొంగన్.

డెబ్బదియవ సర్గము సంపూర్ణము.

---

౭౧ - సర్గము.

శత్రుఘ్నుండయోధ్యకు మరలి వచ్చుట.

క. తరువాతం బండ్రెండవ, శరత్తునన్ లక్ష్మణానుజన్ముఁ డయోధ్యా
పురమునకు భృత్యసుభటో,త్కరయుతుఁడై వెడలె రాముఁ♦గనుఁగొనుతమితోన్.

క. అనుమోదంబునఁ దోడను, జనుదెంచెడు మంత్రిముఖుల ♦ సకలబలములన్
జన దిఁక దూరము చనుదే,ర నని శతాశ్వములఁ గూడి ♦ రథ మెక్కి చనెన్

క. మును చనుదెంచినచందం,బును లెక్కిడుకొనుచు మాస♦ములు నేడు పథం
బునఁ బుచ్చి యెనిమిదవ నెల, చనుచుండ మహారథుండు ♦ శత్రుఘ్నుండున్,

సీ. వాల్మీకిమౌనిభూ♦వరుని యాశ్రమమున కరుదెంచి యందుండ ♦ నగునటంచు
నమ్మునిపదముల ♦ కభివాదమును జేసి యతఁ డొసంగినపాద్య♦మర్ఘ్యముఁ గొని
బహువిధమధురోక్తి♦భరితగాథాసహస్రముల నాతఁడు చెప్ప ♦ సమధికమతి
యలరఁగా వినియె; నా♦యమలమునీంద్రుండు పలికె నిట్లని; మహా♦పరుషహృదయుఁ

తే. డైన లవణాసురుం జంపి ♦ తది సుదుష్క
రమగుకృత్యంబు వెయ్యేల ? ♦ రఘుకుమార !
యతనిచేత ని సబలవా♦హనులు కొంద
అననినేతలు నిహతులై ♦ రనిని మున్ను. ౬॥ 2871

క. గురుతరబాహా! యాతఁడు, దురాత్మకుం డట్టియసుర ♦ ద్రుంపంబడెఁ బా
పరతుం డాలవణుం డో, పురుషర్షభ! లోకభయము ♦ పోయెఁ ద్వరగన్. ౭॥

క. భూరిభవత్తేజంబున, ధారణి బాధయు నడంగెఁ ♦ దద్దైత్యునిచే
నారావణుండు గూలెన్, ఘోరాకారుం డతండు ♦ క్రూరుండు గదా? ౮॥

క. దనుజేంద్రుఁడు లవణుం డా,తనికంటెం గ్రూరతముఁడు ♦ తద్వధఁ గావిం
చినవాఁడ విద్ది గొప్పది, యనఁ దగుకృత్యంబు పుణ్య ♦ ములరెన్ నీకున్.

క. సురలకు దీపం గల్గెను, బరమప్రమదంబు భూత♦పటలమ్మునకున్
ధరణికిఁ బ్రీతి యొనర్చితి;, సురపతిసభనున్న నేను ♦ శుభతమదృష్టిన్. ౧౦

క. మీయుద్ధంబును గాంచితి, నాయెడనే యుండి ప్రీతి ♦ యలరెన్; శత్రు
ఘ్నా! *యసుర మృత్యు వొందుట, నీయెడలన్ ముద్దుగొనుదు♦నే శీర్షంబున్.

చ. అని వచియించి ప్రీతి యల♦రారఁగ నాతనిమస్తకంబు నా
మునిపతి ముద్దు వెట్టుకొని ♦ మోదము చూపుచు మార్గ మిద్దియే
యని యతిథిప్రియంబయిన ♦ యర్ఘ్యము చేసి తదీయ సేనకున్
మన మలరంగఁ దృప్తియగు♦మాడ్కిని విందొనరించె నేర్పునన్. ౧౩ 2877

సీ. శత్రుఘ్నుఁ డర్హభో♦జనమునఁ బ్రీతుఁడై యాశ్రమాంతరమున♦యందు గీత
మాధుర్యమునఁ దగు ♦ మానితశ్రీరామచరితంబుఁ దా విని ♦ సక్రమముగఁ
దంత్రీలయాదియు♦తంబయి త్రిస్థానకరణాన్వితంబయి ♦ పరఁగి సంస్కృ
తమయి లక్షణసంయు♦తంబయి సమతాళవిలసితంబయి ముని♦తిలకరచిత

తే. మైన శ్రీరామచరితమ్ము ♦ నాదరమున
వినుచు నాయక్షరమ్ములు ♦ మునుపు జరగి
నట్టి కథ నెల్ల నిజములై ♦ యలరఁ జేయ
విగతసంజ్ఞుఁడై యశ్రువుల్ ♦ విడుచుచుండి. ౧౬॥ 2878

క. తను వెఱుఁగ కొకముహూర్తం,బును మూర్ఛం గాంచి యొక్క♦పోలిక నిట్టూ
ర్పును బుచ్చి యట్టె యుండెను;, మన మొప్పఁగ నంతవినియె♦మరలనతండున్.

* ఉపాఘ్రాస్యామి తే మూర్ధ్ని స్నేహ స్యైషా పరా గతిః-అనిమూ.

క. గీతంబునఁ బ్రాగ్వృత్తం, బేతెఱఁగునఁ జెప్పఁబడియె ♦ నిపుడు జరగున
ట్లే తోఁచె నంత సుభట, వ్రాతము నాగీతసరణి ♦ బాగుగ వినియెన్. ౧౮

క. మోముల వంచి సుహర్తిని, దా మొందుచు నతని శూర♦తల్లజు లిది యే
మేమో యాశ్చర్యంబని, తా మొండొరులకును జెప్ప♦ తద్రవ మలరెన్. ౧౯

క. ఇదియేమి యెందు నుండితి, మిది స్వప్నమునందుఁ దోఁచె♦నేమో? నిజమా!
యిది మున్ను చూచినారము, గద యట్లే వింటి మిపుడు ♦ కడుఁ జిత్రముగన్.

క. గానము స్వప్నంబున మన, కీనెలవునఁ దోఁచె నౌర ♦ యిది యచ్చెరు వే
యానని శత్రుఘ్నునితో, మానక యిట్లనిరి; దేశ♦మానీశ్వరునిన్. ౨౧ 2883

తే. ప్రశ్నచేయుము చక్క నర్థంబు దీనిఁ
దెలియఁగాఁ దగు నన విని ♦ యలరి కుతుక
మట్టి కాంచినవారల ♦ నరసి పలికె
నిట్టి ప్రశ్నము చేయంగ ♦ నెట్లు తగును?. ౨౨ 2884

చ. మునివరుఁ బ్రశ్నచేయువిధ♦ముం గనరాదు మదిం దలంచి చూ
చినఁ గడు నద్భుతంబు లిటఁ ♦ జెప్పఁగ శక్యముగాని యట్టులే
తనరెడుఁ గౌతుకంబున ని♦తాంతము పొల్చెడు నిమ్మహామునీ
శుని నడుగంగ రా దనిన ♦ క్షోణివిభుం గని వార లట్లయా. 2885

క. అని పలికిరి శత్రుఘ్నుఁడు, తనబలముల నిద్రపోవఁ ♦ దాఁ బంచి మునీ
శునకున్ వందన మిడి తాఁ, జనియె నివాసమున రాత్రి ♦ శంకం గనుచున్.

డెబ్బదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౭౨ - వ సర్గము.

{ శత్రుఘ్నుఁడు శ్రీరాముని జూచుట. అన్నయాజ్ఞ నొంది
మరల మధురాపురికిం బోవుట. }

క. పురుషలలాముం డాతఁడు, పరుండఁ దచ్చిత్తి మొక్క♦భంగిఁ గనక యా
తురపడు చుండుట నిద్రయుఁ, బరమాణువుపాటి యైనఁ ♦ బట్టకయుండెన్. ౪

క. అనుపమరామచరిత్రం,బును బలుమఱు చింతచేయఁ ♦ బూనెను; గానం
బునఁ దగుశబ్దము మధురం,బును దంత్రీలయయుతమును♦బూజ్యతమమునై.

క. అలరారె దాని వినఁగా, మెలమెల్లన రాత్రి గడచె; ♦ మేల్కొని యంతన్
గలఁగినమదితోఁ గృత్యం,బుల నౌదయికములఁ దీర్చి ♦ మునిపతిచెంతన్. ౨౪

క. నిలువఁబడి దోసిలొగ్గుచుఁ, బలికెన్ భగవంత! రామ♦భద్రునిఁ గన ని
మ్ములఁ గోరెడుమది యనుమతిఁ, బలికిన సేవకులఁ గూడి ♦ పయన మొనర్తున్.

చ. అన విని శత్రుతాపనుని ♦ నారఘురామునిసోదరుం గనుం
గొని ముని కౌఁగిలించి రఘు♦కుంజరుఁ జూడఁగఁ బొమ్ము నావుడున్

మునికి నమస్కరించి రథ♦ముఁ గ్రమ మొప్పఁగ నెక్కి చారుకాం
తిని దగి యాయయోధ్యకు న♦తిత్వరగాఁ జనె శత్రుఘ్నుఁ డాదఁగన్. ౬ 2891

క. చని యిక్ష్వాకుకులోద్భవుఁ, డనఘుఁడు శ్రీమంతుఁ డిట్టు♦లతిరమ్యంబై
కననగు పురిఁ జొచ్చెను*గాం,తిని మించెడురాముఁ గాంచఁ♦దివురుచు నంతన్.

క. అనుచరమంత్రిగణావృతుఁ, గనె రాముని మంత్రివర్య♦కలితు శచీనా
థుని గాంచినట్లు వినయం,బునఁ బ్రాంజలియౌచు భక్తి♦ మ్రొక్కి రఘుపతిన్.

క. జ్వలితాంగుని మహితాత్ముని, సులలితనేత్రాబ్జు నిత్య♦శూరుని గనుచుం
బలికెన్ రాజేంద్రా! మీ,పలికినగతిఁ గృత్య మెల్లఁ ♦ బంతం బలరన్. ౯

క. ఒనరించినాఁడ లవణుని, బనిపితి యమపురికిఁ బురముఁ♦ బాలించితి నం
దును బండ్రెండేఁడులు మి,మ్మును వదలి వసించినాఁడఁ♦బోలని మదితోన్.

సీ. వసియింపఁ జాల భూ♦వర! మిమ్ము విడనాడి కాకుత్స్థ! పటుశౌర్య♦కలిత! యాజ్ఞ
దయచేయు మిందుండఁ ♦ దగునని తల్లిని విడిచినవత్సంబు ♦ విధమున నట
నుండితి; నా విని ♦ యుర్వీశుఁ డాతనిఁ గౌఁగిటం జేర్చి యీ♦కరణిఁ బలికెఁ;
బొందకుము విషాద♦మును వీర! యయ్యది క్షత్రియచరితంబు ♦ కాదు గాన

ఆ. విప్రవాసమందు ♦ విహ్వలింపరు రాజు, లఖిలమనుజు లెలమి ♦ ననిశ మొక్క
గతిని గష్టము లొగిఁ ♦ గలుగకుండఁగఁ బ్రోవఁ,దగినవారు క్షత్ర♦ధర్మ మిద్ది.

క. తలఁచినయప్పుడు న న్గన, నెలమిన్ రావచ్చు నిటకు ♦ నిందుండి దినం
బులు కొన్ని పుచ్చి మధురకుఁ, గలఁగని మదిఁ బోవవచ్చుఁ ♦ గమ్రగుణాఢ్యా!.

తే. ప్రాణములకంటె నెక్కుఁడై ♦ పరఁగు దీవు
సంశయం బించుకయు లేదు ♦ సమధికముగ
రాజ్యమును బ్రోవఁగాఁ దగు ♦ రాజులకును
ధర్మ మిది యౌట నీ విట ♦ నిర్మలగుణ!. ౧౩ 2898

క. నివసింపు మేడుదినములు, జవమున నవ్వలఁ జనంగఁ ♦ జను మధురకు నో
సువిమలధిషణా! భృత్యులు, జవనాశ్వము లెల్లఁ దోడఁ ♦ జను దేరంగన్. ౧౪

చ. అనుటయు రామచంద్రువచ♦నావళి ధర్మయుతంబు నౌట నె
మ్మనమున కింపుఁ బెంప విని ♦ క్ష్మాపతితో నతిదీనుఁ డౌచు నేఁ
జనియెద యుష్మదాజ్ఞ శిర♦సా వహియించుచు నంచుఁ బల్కి రా
మునినికటంబునందుఁ దమిఁ ♦ బుచ్చెను నేడు నిశల్ క్షణంబుగన్. ౧౫

క. తరువాత రామునానతిఁ, దరలం దలపోసి సత్య♦ధర్ముని మహితా
త్ము రఘుకులోద్ధారకు భూ,వగు వేఁడుచు లక్ష్మణునిని ♦ భరతుని భక్తిన్. ౧౬

ఆ. పయనమునకు వేఁడి ♦ భవ్యరథం బెక్కి
వారుతోడ నెలమి ♦ దూరమునకు

---

* యత్ర రామో మహాద్యుతిః - అనియూ.

రాఁగ వారి నిల్పి ♦ యేగెఁ దా నధురకు
సమ్మదంబు లేని ♦ చందమునను. ౨౧ 2902

తొబ్బదిరెండవ సర్గము సంపూర్ణము.

---

23 - వ సర్గము.

మృతపుత్రునిం దెచ్చి బ్రాహ్మణుఁడు రాజద్వారమున నాక్రోశించుట

క. భరతుఁడు లక్ష్మణుఁడును దో, నరుదేర సుమిత్రపుత్రు ♦ నాశత్రుఘ్నున్
బురికంపి ధర్మరక్షణ,పరుఁడై సుఖ మలర జనులఁ ♦ బరిపాలించెన్. ౧ 2903
క. చనియెను గొన్నిదినంబులు, జనపదసంవాసి వృద్ధ ♦ బ్రాహ్మణుఁ డొకటం
జనుదెంచి మృతుండగు తన,తనయుని ద్వారమునఁ బెట్టి ♦ తాఁ బలవించెన్.
క. పలువిధములఁ దనపుత్రునిఁ, దలఁచుచు స్నేహంబు వగయుఁ ♦ దనకుం దోఁపం
గలవిలపడుచుం దనయా!, కులమును బోషింపఁ జాలు ♦ కొడుకా! యనుచున్.
క. వనటం గుందుచు నేడ్చుచు, ననియెన్; దొలిజనిని బాప ♦ మది యెట్టిది నే
నొనరించినాఁడనో చ,చ్చినపుత్రుని నిన్నుఁ గనఁగ ♦ జీవించితిఁగా. ౪ 2906
సీ. వయసు రాలే దింకఁ ♦ బంచహాయనములు మాత్రమే గడచెను ♦ మరణమీతఁ
డొందెనింతటిలోన ♦ నురుదుఃఖవార్ధిలోననుముంచియనుచునో ♦ తనయ! యనుచు
బలవించి నే నింకఁ ♦ గొలఁదికాలంబున నిధనముం బొందెద ♦ నిజము పుత్ర!
నేను నీతల్లియు ♦ నీవగఁ గనఁజాల మే నెన్నఁడైన స ♦ త్యేతరంబు
తే. బలుకఁదలపోయ,హింసయుఁ ♦ దలఁపనెపుడు, పాపమెట్టిది చేయంగఁ ♦ బాలుపడిన
వాఁడనోగాని నాపుత్ర ♦ వర్యుఁడిట్టు,లంత మొందెను దేననో ♦ యరయఁజాల. ౫
క. స్మరియింప నొరుల పాపము, వరతనయుఁడు పోయె యముని ♦ భవనంబునకున్
దరుణమ్మునఁ బితృకార్యము, సరిగా నొనరింప కిట్లు ♦ చచ్చెం గాదే?. ౬
క. మును పిది చూచి యెఱుంగను, విని యదియును లేదు ఘోర ♦ విషయం బిది రా
ముని రాజ్యమందుఁ దటి త,ప్పినరీతిం జచ్చె టొకటి ♦ పెంపువహించెన్. ౭
క. జనపతి సుంతయు లేకు,న్నను బెద్దదియో యఘంబు ♦ నానాజనులన్
వనటం గుందఁగ నొనరిచె, ననుమానం బింతయైన ♦ నగపడ దిందున్. ౮
తే. ఇతరరాజుల దేశాళి ♦ నెందునైన, బాలుఁ డంతంబు నొందు టే ♦ వరున లేదు
రామ! నీ పీకుమారుధ ♦ ర్మగృహవాసు,బ్రదుకఁ జేయుము నా ప్రియ ♦ బాలకునిని.
తే. ద్వారమున నిందు నే నిప్డు ♦ భార్యఁ గూడి,
యనదచందంబునన్ మృతి ♦ నందువాఁడ;
బ్రహ్మహత్యను బొంది భూ ♦ వర సుఖంపు
మనుజులం గూడి దీర్ఘాయు ♦ వందవయ్య!. ౧౦ 2912
చ. బలమున నొప్పియున్న జన ♦ పాలక! నీ కగు రాజ్యమందు నీ
కొలఁదిదినంబు లుండితిమి ♦ కోరిక లూరఁగ నిప్పు డిట్టిపా

టొలసెఁ ద్వదీయపాలనము ♦ నోర్వక పోయెద మింక మృత్యువే
చలమున నమ్ముఁ బొందెఁ గద? ♦ చాలు సుఖం బిఁక నీదురాజ్యముల్. ౧౩½

తే. బాలు నంతంబు నొందింపఁ ♦ జాలు రాము
నధిపునిగఁ బొందితిమి నిశ్చ♦యముగ [1]రాజ
పాపములఁ జిక్కి చత్తురు ♦ ప్రజ లవిధిగ
రా జసద్వృత్తి మెలఁగినఁ ♦ బ్రజలు ధరణి. ౧౪½ 2914

క. అంతము నొందుదు రిది య,త్యంతము దుఃఖమ్మొసంగు♦నది యతిరుణమం
దంతముఁ గూర్చుట పాలన, మెంతయు నన్యాయమనుచు ♦ నెన్నఁగవలయున్.

క. అనుచితకృత్యంబుల నే, జనపదములఁ బురములందు ♦ జను లొనరుతురో
జనులందు మరణ మొందుదు;, రనూన విధి రక్షణంబు♦నరయునొ యొచటన్.

తే. కాలకృతమృత్యువే కల్గుఁ ♦ గాని యి ట్లకాలమరణంబు గల్గ దే♦కరణిఁగాని
స్పష్ట మిది భూపవర్యదో♦షంబు సంశ,యంబు లే దింతయైన స♦త్యం బిదాను.

క. పురమున జనపదమున నీ,వరుసను శిశుమరణవిషయ♦వార్త కలిగెనం
చురునాదంబునఁ బలుమఱు, నరపతినిం గూర్చి నిజత♦నయుఁ దెల్పె వగన్.

డెబ్బదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౭౪ - వ సర్గము.

నారదుండు రామునకు బాలునిమృతికి హేతువుం దెలుపుట

[2]క. కరుణమ్ము దుఃఖశోక,స్ఫురణమ్మును నైన విప్ర♦పుంగవునేడ్పున్
నరపతిచూడామణి రఘు,వరుఁ డెంతయు నాలకించె ♦ వంత గదురఁగన్. ౧

చ. విని రఘురాముఁ డాత్మ వగ♦ పెల్లిన నూపఁగలేక మంత్రులై
ఘనమతులౌ వసిష్ఠముని♦కాంతుని యోగిని వామదేవుఁ ద
క్కినమునిమంత్రిపౌరులను ♦ గేవలతత్త్వము తెల్పువారిఁ జ
య్యనఁ బిలువంగఁ బంచెను, మ♦హాత్ము వసిష్ఠునిఁ గూడి వార లా
జనపతిఁ జేర వచ్చిరి ప్ర♦శస్తమతుల్ చెలువారుచుండఁగన్. ౨½ 2920

తే. వచ్చి రఘురామ! వర్ధిల్లు ♦ వరయశంబుఁ
గాంచి యంచొగి పల్కిరి ♦ కాశ్యపముని
వామదేవమార్కండేయ♦నామమునులు
గౌతముండు జాబాలిమా♦ర్గణ్యమునులు ౩½ 2921

---

1 రాజదోషై ర్విపద్యంతే ప్రజా హ్యవిధిపాలితాః, అసద్వృత్తే తు నృపతా వకాలే మ్రియతే జనః-అనిమూ. 2 తథా తు కరుణం తస్య ద్విజస్య పరిదేవితం, శుశ్రావ రాఘవ స్సర్వం దుఃఖశోకసమన్వితమ్-అనిమూ.

క. నారదుఁడును బీఠంబులఁ,జేరిరి రాఘవుఁడు లేచి ♦ చేరం జని యిం
పారఁగ వందన మిడి కర, సారసముల నంజలిగను ♦ సంధించి తమిన్. ౭
సీ. పౌరులు మంత్రులు ♦ పరమాదరంబునఁ దగినట్లు గూర్చుండఁ ♦ దాను బీఠ
మందు నాసీనుఁడై ♦ యతులదీప్తిం బొల్చువారలఁ గాంచియా ♦ బ్రాహ్మణవగఁ
దెలుప వారెల్లను ♦ దీనుఁడౌ రామునిపలుకు లాలించిరి; ♦ పరమబుద్ధి
రాజితుండయిన నా♦రదుఁ డిట్లువచియించె మునులసన్నిధిశుభం♦బును హితంబు
తే. నైన భంగిని రాజేంద్ర! ♦ యసమయమున
బాలుఁ డీల్గెను దద్వార్త ♦ నాలకించి
బదులు చేయంగఁ బూనుము ♦ విదితయశుఁడ
వై చెలంగుట శ్రీరామ! ♦ యతులనామ!. ౮ 2923
క. విను మొకవార్తం దెల్పెద, మును కృతయుగమందు విప్ర♦ముఖ్యులె తపముల్
మనుశాస్త్రరీతి నల్పుదు, రనఘా! విప్రేతరుఁడు మ♦హోగ్రతపంబుల్. ౯
క. ఒనరింపఁ డొక్కఁడైనను, విను మోరాజేంద్ర! జ్ఞాన♦విస్తృతిగల యా
ఘనయుగమున నజ్ఞానం, బను నావరణంబె లేక ♦ యలరుఁ దపంబుల్. ౧౦
చ. కలుగవు కాలమృత్యువులు ♦ కల్గవు రోగము లాయుగంబునన్
జెలఁగుచు మర్త్యలోకకృతి ♦ సిద్ధులఁ గాంచుచు దీర్ఘజీవితం
బులఁ గనుచుందు; రంత నొక♦పోలికఁ ద్రేతయు వచ్చె నత్తఱిన్
గలిగినమర్త్యు లుజ్జ్వలవి♦కాసయుతాత్ములు సుమ్ము రాఘవా!. ౧౧ 2926
క. తొలిజన్మమున నొనర్చిన, యలఘుతపశ్శక్తి క్షత్రి♦యవ్రాతముల్
గలిగెను వీర్యతపంబుల, దొలిజని నవ్వారు పూజి♦తులు రాజేంద్రా!. ౧౨
క. విను మాత్రేతాయుగమున, మనుజులు ధర్మాత్ములైరి ♦ క్ష్మాసురులు ధరా
వనదక్షరాజచంద్రులు, గని రెంతయుఁ బ్రాగ్ర్యగీయ♦కాంతితపములన్. ౧౩
తే. రెండుయుగములఁ దుల్యమై ♦ యుండు వీరి
కతులవీర్యము తప మొక్కఁ ♦ డధిక మిందు
వీర లిర్వురకును నొక్క♦విషయ మిపుడు
కలదు తెల్పెద వినవయ్య! ♦ క్ష్మాపతీంద్ర!. ౧౪ 2929
సీ. వర్ణచతుష్టయ♦వాంఛాభిపూరకధర్మముల్ చక్కఁగా ♦ స్థాపితంబు
లయ్యెఁ గృతంబున ♦ సమలధర్మం బొందు వెలసె నజ్ఞానంబు ♦ పొలిసె నొక్క
పాద మధర్మంబు ♦ పరఁగె నందో పృథ్వియందు; నధర్మంబు ♦ నాశ్రయింపఁ
దేజమ్ము మందమా; ♦ రాజ! పూర్వుల కెల్ల జీవనోపాయంబుఁ ♦ జింతసేయ
తే. మలయుతం బనృతంబును ♦ గలుగుఁ బాద
మాత్రమే తక్కినదియెల్ల ♦ మానితంబె
పాదమాత్ర మధర్మంబుఁ ♦ బాయఁద్రోచి
యనృతమును వీడి నిర్మలు ♦ లైరి వారు. ౧౫ 2930

క. అనృతము నధర్మమును మేదిని లేకుండంగఁ జేసి ♦ దీర్ఘాయువు న
మ్మనుజులు పొందిరి సత్యంబు నధర్మము సుంతయేని ♦ పూనక మనుజుల్.

తే. మంచికర్మంబు లొనరించి ♦ యంచితముగు
సత్యధర్మానురక్తిచేఁ ♦ జాలఁ గ్రాలి
యశముఁ గాంచిరి; త్రేతాహ్వ♦యమునఁ బరఁగు
నీయుగంబున బ్రాహ్మణు ♦ లెల్ల నృపులు. ౧౯½ 2932

*క. అనుపమతపముం జేయంగను దొడఁగిరి సేవచేయఁ♦గాఁ బూనిరి త
క్కినవారు వైశ్యశూద్రుల, కనువగు శుశ్రూషయనెడు♦నది ధర్మముగన్.

క. చరణజులు విశేషించియుఁ, బరిచర్యలు చేయుచుండు♦వారు మిగతభూ
సురముఖ్యవర్ణములకున్, దరువాతన్ నరుల కనృత♦ధర్మేతరముల్. ౨౨½

ఆ. వృద్ధి నొందఁ జొచ్చె ♦ నెట్టులో పాదమాత్రముగనున్నయదియుఁ♦గనరె రాము
తా ద్వితీయపాద♦ధర్మేతరముఁ గూడి, యట్లసత్య మరె ♦ నంతలోన. ౨౩

సీ. ద్వాపరయుగమునఁ ♦ దత్కాల మలరారు నీత్రేత గడచిన ♦ నెసఁగు నదియె
నం దధర్మ మసత్య ♦ మభివృద్ధి నొందును దత్కాలమున వైశ్య♦తతిఁ దపంబు
పొందును; శ్రీరామ♦భూపాల! యీరీతిగా యుగత్రయమున ♦ బ్రాహ్మసురాది
వర్ణత్రయుంబుఁ ద♦పం బొందు ధర్మంబు నారీతినే పొల్చు ♦ నందు ధర్మ

ఆ. మంఘ్రిజులను బొంద ♦ దాకుల మనఁగిపై, నాల్గవదయి యుంట ♦ నరవరేణ్య!
శూద్రులందుఁ దపము ♦ శోభిల్లుఁ గలియుందు,నం దధర్మమధిక ♦ మౌఁ దలంప.

క. ద్వాపరమందున ధర్మం, బాపాదజులందె యధిక♦మై యుండును నో
భూపాల! యీయుగంబున, నీపాలనమందునున్న ♦ యిల నికటమునన్. ౨౪

చ. చరణభవుండు సత్తపము ♦ సల్పెడు దుర్మతియై తదీయమా
పరమతపోబలంబుననె ♦ బాలుఁ డితండు మృతిం గనెన్ మహీ
వరువిషయంబునం దెవఁడు ♦ వారక కార్యము చేయుచుండుఁ ద
త్పురమునఁ గాని యత్తపము ♦ పొల్చు దరిద్రత కాలవాలమై. ౨౯½ 2938

క. నరపతి యాతఁడు వేగమ, నరకంబున కేగుఁ బాల♦నముఁ జక్కఁగ శా
స్త్రరతిం జేయనికతమునఁ, బురుషవరా! రామచంద్ర! ♦ పొలుపుగ వినుమా!.

క. మనుజులు పఠించినం జక్కని నియతిం దప మొనర్పఁ♦గా సత్కర్మం
బును జేసిన షష్ఠాంశంబును సత్పాలనముచేయు ♦ భూపతి పొందున్. ౩౧

క. కృతకర్మంబున భూతలపతి యాఱవయంశ మొందు ♦ భాగ్యము గని యు
న్నతధర్మంబునఁ బ్రజలన్, హితముగ నెటు ప్రోవకుండ ♦ నిల వర్ధిల్లున్. ౩౧½

ఆ. అట్లు ప్రోవకుండు ♦ నాతండు నాల్గవ, యంశ మొందుఁ బాప♦మందుఁ జుమ్ము;
పురుషవర్య! నీదు ♦ ధరణిని వెదకుమా, దుష్కృతంబు చేయు ♦ దుష్టనరుని.

---

* తపోఽతప్యంత తే సర్వే శుశ్రూషా మపరే జనాః-అనిమూ.

క. దానికి యత్న మొనర్పుము, గానంబునఁ ధర్మవృద్ధి ♦ త్వాస్థలి యాయు
ష్మానును జంపుగ బ్రాహ్మణ,సూనుని జీవితము పొల్చు ♦ క్షోణీశేంద్రా!. ౩౮

డెబ్బదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౭౫ - సర్గము.

రాముఁడు దక్షిణదిక్కునఁ దపస్సుచేయు శూద్రుని గాంచుట

క. నారదువాక్యంబును గంభీరార్థం బమృతసమము ♦ విని హర్షంబున్
భూరముఁ డొంది లక్ష్మణు, గారవ మలరారఁ బలికెఁ ♦ గరుణ యలరఁగన్
క. అనుజా! సౌమ్యా! వేగము, చని బ్రాహ్మణు నూఱడింపు ♦ సద్వ్రతుఁ డాతం
డనఘుఁడు వగ నొందంగాఁ, జన దాశిశుతనువు నూనెఁ ♦ జక్క నునుపుమా.
ఆ. పాత్రమునకు నూనె ♦ భద్రంబుగా నింపి
దానియందు శిశువు♦తనువు నునిచి
పరిమళములఁ దైల♦పాత్రమ్మునం జేర్చి
తనువు చెడకయుండఁ ♦ దగు నొనర్ప ౩ 2946
చ. తను వది యెవ్విధంబునను ♦ దారుణరీతిఁ గనంగ రాక యుం
డను జను భేద మింతయుఁ గ♦సంబడ కుండఁగఁ జేయు మెట్లొ యా
పని నొనరింపు; మంచును నృ♦పాలకుఁ డానతి యిచ్చి లక్ష్మణుం
గనదురుసాధులక్షణని♦కాయుని బంపి మనస్సునందునన్. ౪౧ 2947
క. తలఁచెను బుష్పకమును జవ, మలరఁగ రమ్మనుచుఁ గీర్తి♦యశముఁ దగు భూ
పలలామఁ; డంత నయ్యది, విలాసగతి మీఱి వచ్చె ♦ విభునాజ్ఞ మెయిన్. ౫
చ. కనకవిభూషితంబగుచుఁ ♦ గ్రాలెడు పుష్పక మింగితజ్ఞమై
తనరుటచే ముహూర్తమునఁ ♦ దా రఘురామునిచెంతఁ జేరి యి
ట్లనియె; నమస్కరించి వసు♦ధాధిప! నీదగునాజ్ఞ వచ్చితిన్
బని యెదియేని పంచిన న♦వశ్యము చేయుదుఁ గింకరుండ నాన్. ౭ 2949
చ. సురుచిరపుష్పకోక్తులను ♦ క్షోణివిభుం డొగి నాలకించి భూ
సురమునివర్యసంతతికి ♦ శోభిలుభక్తిని మ్రొక్కి యెక్కె నా
దరమునఁ బుష్పకంబు; రఘు♦తల్లజుఁ డాయతచాపతూణముల్
వరకరవాలముం గొనుచుఁ ♦ బాదజుఁ జంపఁగఁ బోవుచుండగన్. ౮౧ 2950
క. పురరక్షణం బొనర్పఁగ, భరతుని లక్ష్మణుని వీర♦వర్యుల నునిచెన్
బరమాద్భుతగతిఁ జనెఁ బడ,మరదిక్కున వెదకె నొక్క♦మాడ్కిఁ గడంకన్.
క. హిమవత్సంవృతమై పొల్చు మహాశదిక్కునను వాని♦చొప్పు వెదకి పా
పము నుంతయేని కానక, యమరేంద్రునిదిశకుఁ బోయి ♦ యందెల్లెడన్. ౧౧
చ. కనుఁగొని పావనాచరణ♦కాంతమునై ముకురంబురీతిఁ జ
క్కనిదయి యొప్పు నాదెసను ♦ గానక శూద్రమునిన్ యమాశనుం

గనుఁగొన నందుఁ బోయె రఘు♦కాంతుఁడు పుష్పకయుక్తి వింధ్యనా
మనియతభూధ్రపార్శ్వమున ♦ మానితమైన సరస్సు నొక్కెడన్. ౧౩ 2953

ఆ. కనియె దానిచెంత ♦ ఘనతరతప మూని, యున్నవాని మునిని♦నూర్ధ్వముఖుని
నందుఁ గాంచె సిరుల ♦ నలరారు శ్రీరాముఁ, డంత నతనిఁ జేర♦నరిగి యచట.

క. ఉత్తమతపోవ్రతాదరు, నత్తపసిని గాంచి యిట్టు ♦ లనియె; మహాత్మా!
యిత్తఱి ధన్యుఁడవే యివు, డుత్తర మీవలయు నేకు♦లోద్భవుఁడ వొకో.

సీ. దృఢవిక్రమా! వ్రతా♦ధీనచిత్తా! నేను గౌతూహలంబున ♦ నీతఱి నినుఁ
బ్రశ్నచేసితి దశ♦రథభూమిపాలకు తనయుండ శ్రీరాముఁ ♦ డనెడువాఁడ
నే ప్రయోజనము నీ♦విపు డొందఁగోరితో స్వర్గలాభమొ వేఱు♦వాంఛితంబొ
దుష్కరంబని నాకుఁ ♦ దోఁచెడు నీతపం బేవరంబును బొంద ♦ నెంచి యిట్లు

తే. తపము సల్పుచునున్నావొ ♦ దాని వినఁగఁ
గోరి యడిగెద నెవ్వనిఁ ♦ గూర్చి యిట్టి
వ్రతముఁ బూనితొ తెల్పుమా ♦ బ్రాహ్మణుఁడవొ?
క్షత్రియుఁడవొ? తృతీయవం♦శభవుఁడవొకొ?. ౧౬ 2956

క. చరణభవుండవొ? సత్యా, దరమున వచియింపు శుభము ♦ జగు నీకు మహా
త్తర మౌను నూనృతము సుస్థిరతపమునకంటె నమృత♦సిద్ధిప్రదమా. ౧౭

చ. అని యిటు రాఘవుం డడుగ ♦ నామునివర్యుఁ డవాక్శిరుండు రా
మునకు స్వజాతియుం దపముఁ ♦ బూనఁగ నేటికొ యావిధంబుఁ జ
క్కనిగతి నిట్లు చెప్పెఁ, దన♦గాదిలిపూనిక వీడ కట్టులే
జనపతివర్య! యంచు మది ♦ సంతస మొంతియు నొప్పుచుండఁగన్. ౧౮ 2958

డెబ్బదియైదవ సర్గము సంపూర్ణము.

---

౭౬ - వ సర్గము.

రాముఁడు శంబుకుని జంపి బ్రాహ్మణశిశువు బ్రదికించుట.

చ. ఒరులకు బాధచేయని మ♦హోత్తమకర్మము లాచరించు భూ
వరుఁ డిటు ప్రశ్నచేయుటయు ♦ వంచినశీర్షము నట్లె యుంచి యా
చరణజమౌని యిట్టులనె; ♦ శంబుకనాముఁడ శూద్రజుండ నో
గురుతరకీర్తిరాజిత! ర♦ఘుప్రవరా! తనుయోగ మొప్పఁగన్. ౧ 2959

తే. కోరినాఁడ దేవత్వంబుఁ ♦ గొంకి మిథ్య, పల్కువాఁడను గాను దే♦వతలలోక
మేజయింపఁగఁ గోరితి♦నేను శూద్ర,వంశజుఁడ ఘోరతపము స♦ల్పంగ నిచట.

క. వరనియతి నున్నవాఁడను, వరుణం బింకయును రాదు ♦ దానికి నను నా
చరణజుని గాంచి ఖడ్గము, నిరుపమకాంత్యుజ్జ్వలంబు♦నృపతియుఁ గొనుచున్.

క. శిరమును ఖండించెను నా,తరుణంబున; నిట్లు శూద్ర♦తపసి తెగిన ని
ర్జరపతి దహనప్రముఖా,మరవర్యులు మేలు మేలు ♦ క్ష్మాపతివర్యా!. ౮౫

క. అని వినుతించిరి పలుమా, ఱనూనసుమవృష్టి గురిసె ♦ నతిపరిమళయు
క్తిని వాయుప్రోద్బలమునఁ, గనఁబడియెన్ నాల్గుదెసలఁ ♦ గడువడిఁ బడఁగన్.

చ. సుర లెద హర్ష మంది రణ♦శూరుని సత్యపరాక్రముణ్ క్షితీ
శ్వరపతి రామచంద్రుఁ గని ♦ సౌమ్య! యొనర్చితి దేవకార్య మి
త్తరుణమునందుఁ జక్కఁగ; ని♦తాంతముదంబున మే మొసంగు నీ
వరము నరిందమా! గొనుము ♦ వాంఛను దెల్పుము తీర్తు మిత్తఱిన్. ౨౫

క. చరణజుని స్వర్గభాక్కుగఁ, బరికించియె కాకయుండఁ ♦ బార్థివవర! నీ
వరుదుగఁ జేసితి వను ని,ర్జరవాక్కుల నాలకించి ♦ రాముఁడు భక్తిన్. ౭

క. కరయుగము మోడ్చి శ్రద్ధా,దరములు చెలువార వృత్ర♦దనుజహరుఁ బురం
దరునిన్ సహస్రలోచనుఁ, బరికించి వచించె దేవ♦వర! నీవు సురల్. ౯ 2966

క. నాయెడఁ గరుణామతులే, నాయవనీసురకుమారుఁ ♦ డపగతజీవుం
డీయెడఁ బ్రాణయుతుండై, పాయక తండ్రికిని బ్రీతి♦పాత్రుం డగుతన్. ౯

క. వర మిది మదీప్సితము న,త్కరుణన్ నా కొసఁగుఁ డిదియె ♦ గాదే నా కో
సురలార! మదపచారము, పరఁగుట నావిప్రసుతుఁడు ♦ బాలుం డయ్యెన్.

సీ. మరణించె నేకకు♦మారుఁ డావిప్రున కాతఁ డకాలాంత ♦ మందెఁ గాన
నాతనిఁ బ్రదికింపుఁ ♦ డదియె*మీకుశుభంబువాక్కుసత్యంబయి♦భాసిలునటు
చేయుఁడీ నేఁ బురి ♦ క్షితిసురవరుతోడ బ్రదికింతువాఁడ నీ ♦ పట్టినంటి
దానిని జెల్లింపుఁ ♦ డోనిర్జరేశ్వరులార! నా రఘు రాము ♦ గారవమునఁ

తే. గాంచి హర్షంబు వృద్ధిని ♦ గాంచునట్లు
బదులు పల్కిరి దేవతా♦వరులు కూడి
వగవు మానుము కాకుత్స్థ! ♦ బాలుఁ డాతఁ
డీదినమె జీవములఁ బొందె ♦ నెలమి మిగుల. ౧౩౫ 2969

క. తనబంధువులం గూడియె, మన మలరం దిరుగువాఁడు ♦ క్ష్మాపాల! యిటం
దునిమితి వెప్పుడు శూద్రుని, గనియెం బ్రాణముల నచట ♦ క్షణమాత్రమునన్.

తే. శుభము నీ కగుఁ గార్యము ♦ సారిది మేము
నీకు సమకూర్చుచుందుము ♦ భూకళత్ర!
సద్యశోరాజితా! యగ♦స్త్యముని చెంత
కరుగవలయును బ్రహ్మర్షి ♦ యతఁడు నియతి. ౧౬ 2971

క. వ్రత మొనరింపం బూనెను, క్షితి నొందక యద్ది ద్వాద♦శశరత్తులు సు

* తం జీవయత భద్రం వో నానృతం కర్తు మర్హథ-అనిమూ.

స్థితి సాగె నింత కాలం, బతఁ డొగి *జలశయ్య నుండె ♦ నధికశ్రద్ధన్. ౧౭

క. కనుకని యామానీంద్రునిఁ, గనఁబోయెద మతని మోద♦కలితుం జేయన్
జననాథ! నీవు నమ్మునిఁ, గని మ్రొక్కుట మే లటన్న ♦ గారవ మలరన్ ౧౮

క. చనుదెంచెద నిప్పుడె యం,చని వారలతోడఁ బలికి ♦ హాటకమయమై
తనరారుపుష్పకం బె,క్కెను; దేవత లంత విమల♦కీర్తులు చెలఁగన్. ౧౯

తే. వ్యోమయానంబులను నెక్కి ♦ రాముఁ డపుడు
వెంట రాఁ బోయి, రాముని♦వీరునాశ్ర
మమున; కంతఁ దపోధనుం ♦ డమలకీర్తి
యాయగస్త్యుఁడు వారల ♦ యాగమనము. ౨౦॥ 2375

క. కని వారి యథావిధిఁ బూ,జనముల నలరించె దేవ♦సత్తము లాపూ
జను గొని యాతనిఁ దగున,ర్చనముల ముదమొందఁ జేసి ♦ చనిరి యథేచ్ఛన్.

క. సురవరు లీవిధిఁ దమయను,చరు లెల్లను వెంట రాఁగ ♦ స్వర్గమునకు స
త్వరగతిఁ బోయిరి; రఘుభూ,వరతిలకుఁడు పుష్పకంబు ♦ వసుధం దిగఁగన్.

ఆ. అవతరించి మునికి ♦ నాయగస్త్యునకు వం,దనము లాచరించి ♦ యనల తేజుఁ
డాతఁ డిచ్చునట్టి ♦ యాతిథ్యములఁ గొని, యధివసించె నందు ♦ నాదరమున.

క. అనుపమతపోధనుం డా,మునిపతి యత్యుగ్ర తేజ♦మునఁ బొల్చుచు నా
జనపతి కిట్లను; స్వాగత, మనూనగుణసాంద్ర! యోమ♦హాత్మా! యిటకున్.

క. చనుదెంచితి సౌభాగ్యం, బనఁదగు నిద్దాని సద్గు♦ణావళి నీయం
దు నెగడుఁ గావున బహుమతిఁ, గనుచుందును నిన్ను నేని♦కామం బాత్మన్.

ఆ. అతిథి పూజనీయుఁ ♦ డనుదిన మాత్మ యం,దలరుచుండు నతఁడె♦యమరు లెల్లఁ
జరణభవుని జంపి ♦ సద్యశంబున వెల్గు, నీదురాక పలికి ♦ రాదరమున. ౨౬॥

క. ధరణీసురపుత్త్రుని మృతుఁ, బరిగతజీవితుని జేసి ♦ భాసిల్లితి వో
ధరణీశపుంగవా! రా,తిరి యిది యిటఁ బుచ్చఁదగును ♦ దృప్తి మెఱయఁగన్.

క. పురికిఁ బ్రభాతంబున నీ, వరుగంగా వచ్చు స్వేచ్ఛ ♦ నరిగెడుయానం
బరుదుగ నొప్పుట రామా!, పరమాత్ముఁడ వీవు లక్ష్మి♦పతి వరయంగన్. ౨౮

క. నారాయణుఁడవు నీయం,దే రాజ్యం బెల్ల నుండు ♦ నెల్లర కీవే
యారయఁ బ్రభువవు ప్రాక్తన,పూరుషుఁడవు సౌమ్య! వినుము♦పూర్వమ్మొకటన్.

సీ. ఆభరణం బిది ♦ యావిశ్వకర్మచే నిర్మితంబయి కాంతి♦నిచయదివ్య
మయి దివ్యతనువుచే♦నరుదగు తనకాంతి వెలయుచుండును; గాన ♦విశ్వనాథ!
గ్రహియింపుమా నాకుఁ♦గల్పింపు ప్రియమును దత్తవస్తువు ప్రీతి♦తనర మరల
దానము చేసినఁ ♦ దత్ఫలమనుపమ మిద్దాని ధరియింప ♦ నీవె తగుదు

* జలశయ్యాం సమాసతః-అనిమా.

తే. వధికఫల మొందఁ జాలుదు; ♦ నమరనాథ
ముఖులఁ దరియింపఁ జాలుదు ♦ భూమిపాల!
గాన నీ కిచ్చువాఁడను ♦ దీనిఁ గొనుము
చిత్ర మాభరణ మ్మిది ♦ చెలఁగు వేడ్క. 33 2985

క. జ్వలియించుసూర్యుఁడో? యన, వెలసెడు నమ్మిద్ది యనిన ♦ విని శ్రీరాముం
డలఘురఘుశ్రేష్ఠుఁడు రాజులధర్మము లోఁ దలంచి ♦ సొంపగుభణితిన్. 34

క. దానము ప్రతిగ్రహంబును, భూనిర్జరులకును దగును ♦ భూపతిని గదా?
నే నెట్లు సంగ్రహింతును, భూనిర్జరుసొమ్ము పాప♦ము గదా? కొనినన్. 35½

చ. అన విని యాయగస్త్యముని ♦ యాదృతి రామునిఁ గాంచి యిట్లనున్;
జనవర! బ్రహ్మభూతమయి ♦ సాధుతరంబగు నాకృతంబునన్
జనులకు రాజు లేఁడు సుర♦సంతతి కింద్రుఁడు లేఁడు గాన నా
జను లధిపాలునిం బడయు♦స్వాంతములం బరు నిన్ను వేఁడినన్. 37½ 2988

చ. శతముఖు దేవకోటికిని ♦ నత్ప్రభువుం దమిఁ జేసి తీవు; మ
ర్త్యతతికిఁ బాలకుండుగ వి♦రాజిలువానిని జూపవే యటం
చతిశయభక్తి వేఁడి పర♦మాత్మ! నృపాలుని బూజ సేసి పా
పతతులఁ బాయువార మని ♦ వారలు కోరి వచించి రీగతిన్. 39 2989

చ. ధరణివిభుండు లేకయె ము♦దంబును గాంచఁగఁ జాల మేము భూ
వరుఁడె సుపూజ్యుఁ డన్న సర♦వారవచస్తతు లాలకించి యా
దరమున నుత్తమార్థము నెఁదం దలపోసి శ్వదాజ్ఞ చేత నా
సరసిజసూతి యింద్రముఖ♦సర్వదిగీశులఁ బిల్చి యిట్లనెన్. 40½ 2990

సీ. కరుణించి మీయందుఁ ♦ గల్గినతేజంబు నందు భాగం బొసం♦గం దగు నన
వారు తేజస్సుల ♦ భాగ మిచ్చిరి బ్రహ్మ తుమ్మె నద్దానిన ♦ తోఁచె నొకఁడు
క్షుపుఁడన; నతనికిఁ ♦ గూర్చె నింద్రాదుల యంశంబులను సను♦జాళి కిచ్చె
విభుగాఁగ, నంతట♦విబుధేంద్రు భాగంబుతోడ భూమిం గూర్చెఁ♦దోయవిభుని

తే. భాగమును గూర్చి దేహంబు ♦ పరఁగునట్లు
చేసెఁ గౌబేరభాగంబు♦చే వసువును
బ్రజల కిచ్చెను యమునిదౌ ♦ భాగమునను
బ్రజల శాసించు నరపతి ♦ రమ్యరీతి. 45 2991

క. సురపతిభాగంబున నే, వరభూషణ మలరుదానిఁ ♦ బరమాదృతి ని
ర్జరపతి యజ్ఞాంశమ్మును, బరిగ్రహముచేయురీతిఁ ♦ బార్థివముఖ్యా!. 45½ 2992

తే. కైకొనుము దీని నీకు మేల్ ♦ గలుగు నన్ను
నుద్ధరింపుము నా, ముని♦సూక్తుల విని
పరమధార్మిక మిది యని ♦ నిరుపమాన
మైన యాభరణము దాని ♦ మానవపతి. 46½ 2993

క. నిరుపమభూషణ మని తాఁ, బరిగ్రహించెను; నృపుండు ♦ వరభూషణ మా
దరమునఁ జేకొని తద్విధ, మరయంగాఁ గోరి యిట్లు ♦ లనియెన్ మునితోన్.

సీ. అద్భుతాకృతితోడ ♦ నలరారు నీయది యేరీతి వచ్చె మీ ♦ కెవ్వఁ డిచ్చెఁ
గౌతూహలంబయ్యె ♦ క్ష్మాసురమౌనీంద్ర! యతుల కీర్తి మిమ్ము ♦ నడుగువాఁడ
నాశ్చర్యములకు నీ ♦ వన్నినో నిధి వౌదు వనుచుఁ గాకుత్స్థుఁ డి♦ట్లడుగ మౌని
యిట్లని చెప్పె; రా♦జేంద్ర! యీవిషయంబు విను విన్నవించెద; ♦మునుపు త్రేత

తే. యనఁబడు యుగంబు గడచెడు♦నదనునందు
నీవనంబున రమణీయ♦మై వఱలెడు
భాగమం దిందు దానవపూ♦ర్వముగఁ గంటి
నచ్చెరు వొనంగ దానినే ♦ ననువదింతు. ౫౨ 2995

డెబ్బదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౭౭ - వ సర్గము.

అగస్త్యుఁడు రామునకు శ్వేతరాజోపాఖ్యానముఁ జెప్పుట.

క. మును త్రేతాయుగమున నో, జనవర! వన మొండు బహువి♦శాలంబయి యో
జనశతపరిమితమై పక్షినికరమృగవర్జితమయి ♦ చెలఁగుచు నుండెన్. ౧ 2996

క. వన మది నిర్మానుషమై, కనఁబడ నుత్తమతపంబు ♦ గావింపఁగ నే
వన మద్దానిం జేరితి, ననఘా *నాదనుచు మోద ♦ మలరారంగన్. ౨ 2997

క. ఫలమూలంబుల వృక్షం,బుల సుస్వాదంబులగుచుఁ ♦ బొలుచు మధువులన్
జెలఁగెడునవ్వనరూపముఁ, బలుకంగా రాకయుండెఁ ♦ బార్థివముఖ్యా!. 3

సీ. దానియంతరమందు ♦ మానితసర సొండు యోజనాయతమయి♦యొప్పియుండె
హంసకారండవా♦ద్యఖిలపక్షులు స్వేచ్ఛ విహరించుచుండెను ♦ విమలపద్మ
ములు నుత్పలంబులు ♦ చెలువారుచుండెను శైవలంబులుఁ మహా♦శ్చర్యరీతిఁ
గనఁబడుచుండె సు♦ఖంబుగా నివసింపఁ దగియుండె విమలమై ♦ సొగసుమీఱ

తే. క్షోభ మింతయు లేక పక్షులు వెలయఁగ
నలరుచుండెను; నద్దాని ♦ యంతికమున
నాశ్రమం బొండు చిత్రమై ♦ యతిపురాణ
మగుచుఁ బుణ్యతమంబయి ♦ యుండె నంద. ౬ 2999

చ. మునిజనహీనమై యదియుఁ ♦ బొల్పుగ నొప్పుచునుండె, రామ! యం
దును నివసించినాఁడఁ దమి♦తో నొకరాతిరి గ్రీష్మమందు, నం
త నినుఁడు తూర్పుకొండపయిఁ ♦ దా నుదయింపఁగఁ బూన లేచి చే
యను దగినట్టి కృత్యముల ♦ నాదృతి సల్పఁగఁ బూని శ్రద్ధతోన్. ౭౪ 3000

---

* అహా మాక్రమితుం సౌమ్య-అనిమూ.

క. సరమునకు నేగ నందు; న,బరమై పుష్పంబు నగుచు ♦ శవ మొందు మహా
త్తరరీతిఁ గానఁబడియెఁ;, ధరణీశ్వర! యాశవంబు ♦ తదవసరమునన్. ౮

సీ. పంక్తిభేదమ్మున ♦ బలవంతమయి సరోవరమునాశ్రయముగఁ ♦ బరఁగుచుండెఁ
దనుకాంతి యెంతయుఁ ♦ గనఁగుచుండెను; జింతించితిని దీని♦సిద్ధి యెట్టు
లనుచు ముహూర్తంబు ♦ మనమున నారీతిఁ దలఁచుచు దానిన♦ త్తటమునందు
నుంటి నీచిత్రమెట్లో యని; యంతలో నద్భుతదర్శనం♦బై నిరుపమ

తే. మగుచు నత్యున్నతంబయి ♦ యంబరమునఁ
గానఁబడియె విమానంబు ♦ క్రమ్రహంస
సంయుతంబయి చిత్తైక♦జవముగలిగి
యందు నతిరూపవంతుఁడై ♦ యలరె నొకఁడు ౧౧ 3002

క. సురపురి వసింప నవ్వీర, పురుషుం డర్హాన సురల♦పూఁబోఁడులు సుం
దరగతులఁ దన్నుఁ గొల్వఁగ, వరభూషణరుచిరుఁ డగుచు ♦ భాసిల్లె నృపా!.

ఆ. తనువిలాసములను ♦ దగునంగనలు కొంద, అమలగేయములను♦నద్భుతముగఁ
బాడి; రంతఁ గొంద ♦ ఱాడిరి వీణాది, వాద్యములను నేర్పు ♦ వఱలుచుండ.

క. కొందఱు వాయించిరి గతి, కొందఱు సంతోషమున లరఁ ♦ గోయని ధ్వని యిం
పొందఁగఁ జేసిరి నృత్యము, కొందఱు స్వేచ్ఛగను జేయఁ ♦ గోరిరి రామా!.

క. తరుణులు కొందఱు సుందర, హిరణ్యదండములఁ గాంతి ♦ నెనఁగుచుఁజంద్రుం
బురుడించు చామరంబులఁ, గరములఁ గైకొనుచు విసరఁ♦గా మొదలిడఁగన్.

తే. పుండరీకేక్షణంబులఁ ♦ బోలుపుమీఱు
నతనిమోము మట్టె విగసించె; ♦ నంత నతఁడు
సింహపీఠిక విడిచి య♦చ్చెరువు తోఁప
నావిమానంబు దిగి వచ్చి ♦ యాశవమును. ౧౪ 3007

క. తినియెను శ్రీరామా! నేఁ, గనుచుంటి ననంతరంబ ♦ కడఁగి యతఁడు క్రొ
వ్విసమాంస మెల్ల స్వేచ్ఛగఁ, దిని సరసుం జేరి యచటి ♦ దివ్యసలిలమున్.

తే. విధియుతంబుగ స్పృశియించి ♦ వే విమాన
మెక్కఁ బోవుచునుండ నే ♦ నెన్ని యతని
దేవసంకాశు స్వర్గిని ♦ భావ మలరఁ
గాంచి యిట్లంటి; నోభూమి♦కాంత! రామ!. ౧౮ 3009

క. సురసంకాశా! యెవ్వఁడ, వరయఁగ నాహార మిద్ది ♦ యతిగర్హితమై
పరఁగెడుదాసిం దింటివి, కరుణించి వచింపు దీని♦కారణ మెల్లన్. ౨౦ 3010

క. ఎవనికి నీయాహారము, చవిగా నుండంగఁ గలదు? ♦ [1]స్వర్గాభ్యయుతు

[1] స్వర్గాలయతుల్యవరాంగ=దేవతాసమానమై శ్రేష్ఠమగు దేహము కలవాఁడా అని యర్థము. దేవసమ్మత-అనియూ.

ల్యవరాంగ! చిత్ర మయ్యెడి, జనమున వినిపింవు దీని♦సత్యం బెల్లన్ ౨౧ 3011
క. వినఁగోరెద నాహారం, బనఘా! యోగ్యంబు గాది♦దంచున్ దోఁచెన్
గనఁగ శవం బిది యెట్లీ, వనానముదమారఁ గొంటి♦ వరుదయ్యెఁ జుమీ.
చ. అన విని స్వర్గగామియగు♦ నాతఁడు స్వాంతమునం గుతూహలం
బును గని సత్యవాక్యములఁ♦ బొందుగఁ దద్విధ మెల్లఁ జెప్పె; నో
జనవర! యావిధంబు వినఁ♦ జాలఁగ నచ్చెరువై కనంబడున్
విను వచియింతు నాతని సు♦వృత్తము సర్వము విన్నగితిగన్. ౨౨ 3013

డెబ్బదియేడవ సర్గము సంపూర్ణము.

---

౭౮ సర్గము.

అగస్త్యుఁడు రామునకు నాభరణము దొరకినవిధముఁ దెలుపుట.

చ. అనుటయు నాదువాక్కు విని♦ యాదివిజాలయగామి ప్రీతి న
న్నని శుభవాక్కు లివ్వ యని♦ కైయుగమున్ ముకుళించి రాను! యి
ట్లనియెను; బ్రాహ్మణోత్తమ! *సు♦ఖాసుఖవృత్తము నాది దాఁటఁగా
ననువుపడంగ రాని దిది♦యా వచియించెద నాలకింపుమా. ౨ 3014
క. అడిగితివిగానఁ దప్పక, నుడివెద; వైదర్భనాము♦నుతభూవిభుఁ డో
క్కఁడు కీర్తిశాలి గలఁ డా,తఁడె నాజనకుండు మున్ను♦ తనరు విభూతిన్.
తే. అతనిపేరు సుదేవుఁడా♦యనఘుఁ డేఁట,గ త్రయంబున వీరైక♦ఘనుఁడు; భార్య
లిరువురాతని కొప్పుదు♦రెలమి నొక్క,పత్నికొకఁడుగ నాత్మజ♦ద్వయముగలిగె.
క. వారలలో జ్యేష్ఠుఁడ నో,ధారణిసుర! శ్వేతుఁడనఁగఁ♦ దగుదు సురథుఁడున్
భూరిపరాక్రముఁ డనుజుఁడు, సారయశోరాజితుండు♦ శాంతియుతుండున్. ౪
క. జనకుఁడు సురపురి కేగఁగ, జను లెల్లరు నన్ను నృపుని♦ నరగునఁ జేయన్
మనిచితి ధర్మపథంబున, జనులను శ్రద్ధాదరముల♦ శమ చెలువారన్. ౫
చ. మనుజులు ధర్మమార్గ మణు♦మాత్రము తప్పక యుండఁ బ్రోచుచుం
డ నొకసహస్రవర్షములు♦ నాపరిపాలనమందుఁ జెల్లెఁ బా
వననియమా! ద్విజప్రవర!♦ వారక యట్లిల నేలు నేను నా
య్యన నొకహేతువుం దలఁచి♦ యాయువు గన్గొని మృత్యు వెన్నుచున్. ౬
ఆ. చాలు నింక రాజ్య♦లీల లంచుఁ దలంచి, యావనంబుఁ జేరి♦ మృగపతత్రి
వర్జితముగఁ జొరఁగఁ♦ బడనిదిగను గను,పట్టఁ గాంచినాఁడ♦ బ్రహ్మమాని!.
క. సర సిది శుభతమమ్మై నా, కరుదుగఁ గన్పట్టఁ దపము♦ నతినియమమునన్
జరపం బొచ్చితి రాజ్యము, పరిపాలింపంగ సురథు♦ భ్రాతను నృపుఁగన్. ౭

* మ మైతత్సుఖదుఃఖయోః, దురతిక్రమణీయం హి-అనిమూ.

క. ఒనరిచి యభిషిక్తుని భూ,జనులకు నర్పించి యిందు ♦ సరసతటమునన్
మనమున నియతిం దగఁ దప,మును జేసితిఁ జాలకాల♦ము మనీషివరా!. ౯

సీ. మూఁడువేలేం డ్లిట ♦ మునివర్య! తపము నీగురుతరవనమునఁ ♦ గోర్కి మీఱ
నన్యదుష్కరముగ ♦ నాచరించితి; నంత నను పమువిధి లోక♦మునకుఁ జనితి;
స్వర్గభూతుండనై ♦ సాధుతపశ్శక్తి నలరిన క్షుత్పిపా♦సలు సతంబు
బాధింపఁగాఁ జొచ్చెఁ ♦ బరమమునీ! దాన వ్యథితేంద్రియుండనై ♦ యాజగత్త్ర

తే. యాధిపుని బ్రహ్మఁ గాంచి యి♦ట్లంటి దేవ!,క్షుత్పిపాసావివర్జిత♦క్షోణి యిద్ది
బ్రహ్మలోకంబునాఁ బడుఁ ♦ బ్రాగ్జనికృత,కర్మ మెట్టిదో నాకిందుఁ♦గలిగెక్షుత్తు.

క. అనవరతంబు పిపాసయు, జనియించెను గాన నాకుఁ ♦ జక్కనిభోజ్యం
బును జెప్పుమా పితామహ!, యన బ్రహ్మ వచించె నిట్టు ♦ లారసి నాతోన్.

తే. స్వాదులై తగు నీదు మాం♦సమును నీవె
యనుదినంబును భక్షింపు ♦ మవనినాథ!
యదియె యాహారమగు నీకు ♦ నాత్మతనువుఁ
జక్కఁ బోషించుచుం దపం ♦ బక్కజముగ. ౧౫ 3025

క. ఒవరించితి కాదే యో,జనవర! నాట నిది బీజ♦సత్తమ మయ్యున్
గనునే యంకురతను గా,వున దానిని తినుము మున్ను ♦ పొందవు తృప్తిన్.

క. వన మది సత్వనిషేవిత, మనుపమఫలమూలనికర♦మగు నందు వసిం
చిన నీవును భిక్షార్థిగఁ, జనుదెంచిన యతికిఁ జిత్త♦సమ్మద మలరన్. ౧౭ 3027

ఆ. భిక్ష మిడక యుంటి ♦ వతియనుగునది, యనితలంపవైతి ♦ వతులతపము
నల్పినాఁడ వట్టి ♦ చందమ్ముగావున, స్వర్గవాసమైన ♦ సంతతంబు ౧౮ 3028

క. నిను క్షుత్పిపాస లేఁచెడుఁ, గనుకను పోషించినట్టి ♦ కాయంబును జ
క్కనిరుచిగల్గినదానిని, గొను మాహారముగ సుధను ♦ గ్రోలినరీతిన్. ౧౯

తే. తృప్తిఁ బొందుచు నుండుము♦దివ్యతేజుఁ, డౌనగస్త్యమహాముని♦యరిజనులకు
దుష్ప్రధర్షుఁడు వచ్చు వి♦ధూతకష్ట,జాలుఁడవగుదు వీవు త♦త్సమయమందె.

క. ముని యతఁడు దేవసముదయ,మును దరియింపంగఁ జేయఁ ♦ బోలు సుశక్తిం
దనరారుక్షుత్పిపాసల,వనటం బడు నిన్నుఁ గూర్చి ♦ పలుకన్ వలెనే. ౨౦

క. గురుబాహూ! ని న్నాతఁడు, తరియింపం జేయఁ జాలు ♦ ధన్యుఁడనియె; నా
సురతల్లజువాక్కుల విని, పరమవిగర్హితము నాదు ♦ వపువుం దినుచున్. ౨౧

క. అనుదిన మీరీతిని నే, వనికిన్ వచ్చుచును మరల ♦ స్వర్గంబునకున్
జనుచున్నవాఁడ వర్షము, లనేకములు చెల్లె నిట్టు ♦ లంగము దినఁగన్. ౨౨

చ. తను విది క్షీణ మొందదు ము♦దంబును బొందదు చిత్త మోమహా
మునివర! యిట్టికష్టములఁ♦బొందెదు న న్గరుణించి కష్టరా

శిని దొలఁగించి కావు మిటఁ ♦ జేర నగస్త్యుఁ డొకండు శక్తుఁ డ
న్యునకు నగమ్య మియ్యది ద్వి♦జోత్తమ! నన్నుఁ దరింపఁజేయఁగన్. ౨౮ 3034

క.[1] కొను మీయాభరణంబును, మునివర! కరుణింపు స్వర్ణ♦ముఁ ద్రవ్యము వ
స్త్రనిచయము భక్ష్యభోజ్యము,లను నీయది యాభరణము♦లను దగ నిచ్చున్.

తే. బ్రహ్మమానీంద్ర! కోరిన♦ వాంఛితముల, నొసఁగువాఁడను భోగాళి♦నొసఁగువాఁడ
నుద్ధరింపుము కరుణింపు♦మో మహాత్మ!, యనిన నా స్వర్గివగు పల్కు♦లాలకించి.

క. తరియింపఁజేయఁగా నా,భరణం బిద్దాని మిగుల♦భాసురము మహా
దరమున గ్రహియించితి నేఁ, బరిగ్రహింపఁగనె యతని♦ప్రాప్తనువచటన్. ౨౯

క. వెన నశియించెను రాజ,ర్షిసత్తముం డట్లు తనువు ♦ చెచ్చెఁ అ నశియిం
ప సురపదంబునకుం జని,యె సంతసం బొప్పుచుండఁ ♦ దృప్తుం డగుచున్. ౩౦

క. ఆతనిచే ఇక్కై దీనిని, భూతలనాథా! గ్రహించి ♦ పొలుపుగ దానిన్
జేతం బొప్పక యుండిన, నీతటుణము దాఁక నేను ♦ నిందుంచితిఁ జూ!. ౩౧

ఆ. దాని నీకు నొసఁగఁ ♦ దగునని యొంచితి
నిదియుఁ జూడఁ జిత్ర ♦ మొదవు రామ!
యతఁడు ధూతపాపుఁ♦డై సుఖంబుగఁ దన
పదముఁ జేరఁబోయెఁ ♦ బార్థివేంద్ర!. ౩౨ 3040

ఎబ్బదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౮౦ - వ సర్గము.

దండమునివృత్తాంతము రామునకు నగస్త్యమహాముని చెప్పుట.

క. ఆ యద్భుతతమవాక్యము, నా యపనీసురమునీంద్రుఁ ♦ డట్లు పలుకఁగా
నాయవనీశుఁడు విస్మయ, మాయెడఁ దోఁపంగ మరల ♦ సమ్మునివరుతోన్. ౧

క. గౌరవ మలరఁగ నిట్లను, [2]ఘోరంబగు తద్వనమున ♦ క్షోణీశుఁడు దు
ర్వారతపం బొనరుపఁగా, నేరీతి మృగద్విజాళి ♦ యొసఁగక యుండెన్?. ౨

క. మనుజవిహీనంబయి త,ద్వన మలరక యుండఁ దపము ♦ వైదర్భుఁడు చే
యను బోయె నెట్టు? లయ్యది, వినవలతుం దత్త్వ మెల్ల ♦ వివరింపు మునీ!. ౩

సీ. అనుచుఁ గౌతూహల ♦ మలరంగ రాముండు, ప్రశ్న చేసినమునిప్రవరుఁ డగుచు
బరమ తేజస్వి యీ♦భంగిని వచియించె; మును కృతయుగమున ♦ మనుజనాథ!
దండధరుండు శా♦స్తయు మనుసంజ్ఞుండు నయి యుండె నాతని ♦ కాత్మజన్ముఁ
డిక్ష్వాకువన నొప్పె ♦ హితమతి కులవర్ధనుఁడు కీర్తిశాలి యా♦తఁడు మహాత్మ!

---

[1] ఇదం తావ త్సువర్ణం చ ధనం వస్త్రాణి చ ద్విజ, భక్ష్యం భోజ్యం చ బ్రహ్మర్షే దదా త్యాభరణాని చ-అనియూ. [2] భగవం స్తద్వనం ఘోరం తప స్తప్యతి యత్ర సః-అనియూ.

తే. యతని జ్యేష్ఠుని దుర్జయు ♦ నధిపుఁ జేసి
రాజ్య మేలుము ధరఁ గల ♦ రాజవంశ
ములకుఁ గర్తవు నీవు కా♦వలయు ననుచు
ననిన నట్టులె చేసెద ♦ ననుచు నతఁడు. ౮ 3044

క. ప్రతిన యొనర్చెను రామా!, పిత దానికి మోద మంది ♦ పెంపు మిగుల నీ
గతిఁ బల్కె మరలఁ దనయా!, యతిశయ మోదంబుఁ గంటి ♦ నట్టిఁడవగుమా.

ఆ. సంశయంబు లేదు ♦ సకలవంశములకుఁ, గర్తవగుదు దండ♦కలనఁ బ్రజలఁ
గావు హేతు వుండ♦కయ దండ మిడకుము, తప్పుచేయు మనుజ♦తతులయందు.

క. మనుజేంద్రుఁ డెవఁడు దండన,మును జక్కఁగ ననుచునవ్వర్గ♦మును బొందునతం
డని పెద్దలు చెప్పిరి; కా,వునఁ బుత్రక! యత్నపరుఁడ♦వుగ నుండఁదగుఁ. ౯౪

క. పరమము ధర్మంబు గదా, ధరణిం జెలువారు దానిఁ ♦ దలఁపుము మది నం
చురుమతి మను వాత్మజునకుఁ, బరమగతిం జెప్పి హర్ష♦పరిపూర్ణుండై. ౧౦౪

తే. శాశ్వతంబగు నాపద్మ♦సంభవుపద
మొందెఁ; ద్రిదివంబు మను విట్టు ♦ లొంద నంత
నాత్మజుండగు నిక్ష్వాకు ♦ వమితతేజ
మలరఁ దనయులఁ గాంచు టె♦ట్లనుచు మదిని. ౧౧౪ 3049

క. ఆలోచించెను; బిదపఁ, జాలుగ బహుకర్మతతుల ♦ జక్కని శ్రద్ధా
లోలుండై యొనరిచి సుర,బాలకతుల్యులను బుత్ర♦వరులం గనియెఁ. ౧౨౪

తే. ధర్మమతియైన యిక్ష్వాకు♦ధరణివిభుఁడు
తనయులం గాంచె వారిలో ♦ మనుజనాథ!
కట్టకడపటితనయుండు ♦ కడువిమూఢుఁ
డకృతవిద్యాపరిశ్రముం ♦ డౌట నతము. ౧౩౪ 3051

క. తనయగ్రజులం గొల్చుచుఁ, దనివొందుచు నుండె వాని♦తండ్రియె దండుం
డని పేరు పెట్టె నతనికి, మనమునఁ దలపోసి యల్ప♦మతియను నూహన్.

తే. తప్పు కితనికి దండప♦తనము దేహ,మందుఁ గలుగంగఁ గలదని ♦ యట్టిపేరు
పెట్టె యతిఘోరదేశం బ♦దెట్టి దిశని,కుండఁ జాలినదని యాత్మ ♦ నూహచేసి.

*క. కనఁజాలక రిపుకాలుఁడు, జనపతి యాతండు వింధ్య♦శైవలమధ్యా
వని గాంచి యందు నాతని, నునిచెం దదాధిజ్యమందు ♦ నొడయం డనుచున్.

సీ. పర్వతరమ్యత♦ద్భాగంబునం దండు నరపతిగాఁ జేసి ♦ పుర ముసుత్త
మమును నిర్మించె; నా♦క్ష్మాపతి తన్నామమును మధుమంతమై ♦ భూరికీర్తి
నందు, నియ్యదియంచు♦ననువదించెను; దరువాతదండుఁడు భృగు♦ప్రవరుఁడైన
శుక్రు నాచార్యుఁగా ♦ సువ్రతు వరియించె, నిట్టు లాదండుఁ డ♦హీనతేజుఁ

* వింధ్యశైవలయో ర్మధ్యే రాజ్యం ప్రాదా దరిందమ-అనియూ.

తే. డైన శుక్రుని గూడి రా♦జ్యంబు చేసె
హృష్టమనుజవికీర్ణమై ♦ యింద్రురాజ్య
మట్లు చెలువారె; దండుఁ డ♦య్యవని నింద్రు
కరణిగాఁ బాలనము చేసె ♦ ఘనయశమున. ౧౮ 3055

క. మనుతనయుండౌ దండుం, డనూనశక్తిం జెలంగు ♦ నయ్యుశనసుతో
డను గమ్రరీతి రాజ్యం,బు నేలె ధర్మైకమార్గ♦మునఁ బ్రజ లొప్పన్. ౧౯

తే. రాజ్య మయ్యది విస్తృతిఁ ♦ బూజ్య మగుచు
నలర గురునాశయమురీతి ♦ నమరవిభుఁడు
స్వర్గ మేలినయట్లు రా♦జ్యంబు దానిఁ
బాలనము చేసె ధర్మత♦త్పరుఁడు నగుచు. ౨౦ 3057

డెబ్బదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౮౦ - వ సర్గము.

దండుఁ డరజను బలాత్కరించుట

చ. అని వచియించి కుంభభవుఁ ♦ డారఘురాముని గాంచి వెండి యి
ట్లనియెఁ; గథాప్రపంచ మొకఁ ♦ డాదృతి నే వినిపింతు భూధవా!
వినఁదగు; దండుఁ డాతఁ డట ♦ వీరవిరోధివిహీనరీతి నె
మ్మనమున శాంత మూని బహు♦మానము మీఱఁగఁ బెక్కువర్షముల్. ౧

క. ధరణిం బాలించెను; నొక, తరుణంబున నతఁడు శుక్ర♦ధామమ్ము మనో
హారమును బొందెను జైత్రం, బరుదేరఁగ మనమునందు ♦ హర్షము పొదలన్.

చ. కనుఁగొనె దండుఁ డందు ముని♦కన్య ననుత్తమరూపఁ గాననం
బున విహరించుదానిఁ గనఁ ♦ బొంకముగా నలరారుదాని; నం
త నతఁడు మన్మథాంబకని♦తాంతతరార్దితుఁడై కుబుద్ధియై
తనదగుధైర్య మెల్లఁ జెడ ♦ దగ్గఱ కేగి వచించె నీగతిన్. ౩ 3060

క. ఎందుండి వచ్చితివి నీ,విందుల కోసైకతాభ♦హితసుశ్రోణీ!
పొందుగఁ జెప్పు మదెవ్వరి,కిం దనయవు మన్మథాస్త్ర♦కృతతాఁపుడనై. ౪

క. నినుఁ బ్రశ్నించితిఁ దరుణీ!, యని పల్కెడు మోహమత్తు ♦ నాతని మదనా
స్తుని గాంచి భార్గవునిస,త్తనయయు ననునయము దోఁపఁ ♦ దా నిట్లనియెన్.

సీ. భార్గవుతనయను ♦ వరముని యాతండు పరులకు నెవ్విధి ♦ బాధకల్గ
కుండు కర్మంబుల ♦ నొగిఁ జేయువాఁడు సూ! యరజ నా పేరు జ్యే♦ష్ఠాత్మజాత
నగుదు నే నతనికి ♦ నాశ్రమ మందిందు వసియించుదానను ♦ వసుమతీశ!
బలవంతముగ నన్నుఁ ♦ బట్టఁ జూడకు, పితృవశనొటఁ దండ్రియే ♦ పరఁగునీకు

ఆ. గురువుగాఁగ, నీవు ♦ క్షోణీమరర్షికి, శిష్యుఁడవు గదా? వి♦శిష్టచరితుఁ

డతఁడు క్రుద్ధుఁడైన ♦ వ్యసనం బనంతంబు, గల్గఁ జేయుశక్తిఁ ♦ గలఁడునుమ్ము.

క. గురుతరతపఃప్రభావ,స్ఫురణంబున వెలయు నతఁడు ♦ సుమ్ము; వసుమతీ
శ్వర! నన్నుఁ బొందఁ గోరిక, పరఁగునయే నీదు మదిని ♦ భార్గవు ననమున్.

క. నాతండ్రి మహాద్యుతి సం,ప్రీతుని నొనరించి నీవు ♦ వేఁడుము మార్గం
బీతఱి నింకొక్కటి కల,దే? తలఁపఁగ ధర్మవిహిత ♦ మెద్దియు రాజా!. ౧౦౫

తే. అట్లుగాక యధర్మంబు ♦ నాశ్రయించి
నట్టులైన ఘోరాఘ మొ♦య్యనఁ బొసంగు;
భార్గవుం డాగ్రహించిన ♦ భస్మములగు
లోకములు మూఁడు వేలుప♦లుకు లిఁకేల?. ౧౧౫ 3066

క. జనకుని నీవె యాచిం,చిన నిష్కలుషాత్మ! నీకుఁ ♦ జెచ్చెఱ నన్ని
చ్చు నటంచుఁ బల్కు నరజను, జనపతి కామాస్త్రములకు♦స్వాంతముతూలన్.

క. శిరమును దగులఁగ నంజలి, పరఁగించి పదంబు తను న♦వశ్యము దుష్కృ
త్యరతికిఁ జొన్పఁగఁ బలికెన్; దరుణీ! దయ చూపి నన్నుఁ ♦ దగుఁగావంగన్.

క. కాలక్షేపము చేయకు, మోలలనా! నీనిమిత్త ♦ మొగి నసుతతి నీ
వేళ నశియించుఁ గావునఁ, జాలం గృపయుంచి ప్రోవు ♦ చంద్రనిభాస్యా!. ౧౪

క. నినుఁ గూడినంత మృతి యు,బ్బిన నబ్బుం గాక యొక్క♦వేళ దురంతం
బనఁదగు శాపము గల్గిన, వనితా! నా కగును గాక ♦ వైశమ నన్నున్. ౧౪౫

క. తరుణీ! పొందుము నిను నన,వరతము సేవించువానిఁ ♦ బ్రద్యుమ్నాస్త్రో
త్కరవివ్హలు నన్నని యా,తురపడి యాకన్నెమిన్న ♦ దోఃపటుత తగన్.

క. వల దిది తగదని చెప్పిన, బలయుతుఁ డౌటన్ మహీశు♦పట్టి యతఁడు నా
లలనం బట్టి రతిక్రీ,డలఁ దేలం దొడఁగె స్మరుఁ డ♦డంపఁగఁ బెలుచన్. ౧౭

క. ఈరీతి నట్లు దండుఁడు, ఘోరాపర్థంబు చేయఁ♦గూడని రీతిన్
గోరి యొనరించి చయ్యనఁ, జేరెన్ మధుమంతపురముఁ ♦ జెలఁగెడు వేడ్కన్.

క. అరజాలలనయు నాశ్రమ, పరిసరమున నేడ్చుచుండె; ♦ బ్రాహ్మణవరుఁడై
పరమతపస్వియునయి ని,ర్జరతుల్యుఁడునైన తండ్రి♦జాడం గనఁగన్. ౧౯ 3074

ఎనుబదియువ సర్గము సంపూర్ణము.

---

౮౧ - వ సర్గము.

శుక్రుఁడు దండునకు శాప మొసంగుట.

చ. సురముని తీవ్రతేజుఁడగు ♦ శుక్రుఁడు కూఁతుచరిత్ర మెల్ల నా
తురపడి శిష్యుఁ డొక్కరుఁడు ♦ తోడనె తెల్పఁగ వానితోడ స
త్వరముగ నాశ్రమంబునకు ♦ వచ్చె క్షుధార్తిని జాలఁ దూలుచున్
ధరణిరజంబు దేహమునఁ ♦ దద్దయుఁ గన్పడు పుత్రికామణిన్. ౧౫ 3075

క. అరజను దీనను గాంచెను;, వరుణగుచుల్ తన్నుఁ గ్రమ్మ ♦ నలరక తేజో
విరతిం బ్రత్యూషంబున, నురుతరముగఁ గాంచుచున్న ♦ జ్యోత్స్నవిధమునన్.
క. తనతనయ బెండుపడి యే,మునఁ జాలక యుండఁ గాంచె ♦ నాతండు క్షుధా
ర్తిని బొందియుంటచే మిం,చెను రోషము ద్విగుణమగుచుఁ ♦ జిత్రగతులచేన్.
సీ. మూఁడులోకంబులఁ ♦ గూడ నొక్కత్తున దహియించునట్టిచం♦దమున నద్ది
యడరఁగా శిష్యుల ♦ కనియె నీరీతిగా; నవిజితాత్ముండయి ♦ యనవిపతిత
నంది గర్వించుచు ♦ నతిశయాధర్మంబు గావించె, దండుఁ డి♦క్కాననమున;
నయ్యది ఘోరమై ♦ యాగ్రహించిన యగ్ని శిఖవోలెఁ జూడంగఁ♦జెప్పఁ దగని
తే. యట్టి యాపత్స్వరూపమై ♦ యమరె; దుష్ట
బుద్ధియగు నీతనికి మృత్యు♦వు పరిసరము
నకు వెసం జేరెఁ, గాన నీ♦నరపతి కడు
మందునగ్నిశిఖం దాఁక ♦ మదిఁ దలంచె. ౬ 3078

చ. కన విన రాని పాపమును ♦ గాదన కీతఁ డొనర్చె నిట్టిరీ
తిని జెడుబుద్ధి యందులకుఁ ♦ దృప్తిగఁ బొందఁదగున్ ఫలంబు పా
పనిచయకర్మముల్ ఫలము ♦ బాగుగ నీయక పోవునే ధరన్;
గనుకనె యేడురాత్రముల♦కాలమునందు సభృత్యబంధుఁడై ౭॥ 3079
క. తనపాపకర్మముల నా,త్మను దలఁచుచు నంతమొందు ♦ దండుఁడు శతయో
జనపరిమితతద్దేశం,బును, శుక్రుఁడు చేయుఁ గాక ♦ బూదిగఁ బెలుచన్. ౮
ఆ. సర్వసత్వములును ♦ స్థావరంబులు చరం,బులును పాంసువర్ష♦మున నశించుఁ
గాక దండువిషయ ♦ మేకడ నెందాఁక, నమరు నంతదాఁక ♦ నస్మదాజ్ఞ. ౯॥
తే. పాంసువర్షపరీతమై ♦ పరఁగుచుండఁ
గలదు సప్తదినంబుల ♦ కాల మింక;
ననుచుఁ గ్రోధాగ్నితప్తుఁడై ♦ యాస్థలమున
నున్న జనములఁ గాంచి యి♦ట్లొప్పఁ బలికె. ౧౦॥ 3082
క. స్థల మిది వాసార్హము కా, దలఘుజవం బొప్పఁగా స్థ♦లాంతరమునకున్
వెలుఁడు చింతిల్లక యని, పలికెను శుక్రోక్తుల విని ♦ బ్రాహ్మణు లెల్లన్. ౧౧
క. ఆయాశ్రమంబు వదలి త,దీయాటవి కంతికమున ♦ దివ్యస్థలమున్
రోయుచు సుస్థలమును గని, యావసిం గట్టుకొనిరి ♦ యాశ్రమపంక్తుల్.
చ. మునిపతి యెల్లమానులకు ♦ ముక్తిని నచ్చట నిచ్చి యుండు తా
వున నరు లెల్ల నుండుటయుఁ ♦ బొందుగఁ గూఁతును గాంచి యిట్లనెన్;
వనితరొ! యీపదంబుననె ♦ వాన మొనర్పు సమాహితాత్మవై
వన మిది యోజనంబు లొక ♦ వందకు నూటిగనౌ సరస్సుగన్. ౧౩॥ 3085

క. సురుచిరకాంతిం బొల్చెడు, వరజా! యిటఁ గాల మొక్క ♦ యనువుఁబుచ్చున్;
దరుణీ! యొప్పును కాలం, బరుదెంచును నీదునుగతి ♦ కాధారముగన్. ౧౪

క. నినుఁ గూడి నీదుపరిసరమున నుండెడు భూతముల స♦మూహంబులకున్
గనరాకుండెడు మృత్యువు, కనకాంగీ! యాత్రియామ♦కాలమునందున్. ౧౫

ఆ. పాంసువర్ష మెంత ♦ పరఁగిన నద్దాన, బాధ నొందకుండ ♦ వఱలు నతము;
నాఁగఁ దండ్రిపలుకు ♦ నాతి చక్కఁగ విని, బ్రహ్మమానిపలుకు ♦ భద్రద మని.

క. మనమున దుఃఖించుచు నట్లనె యుండెదనంచుఁ బలికె ♦ నాశుక్రునితో;
మునిపతి యాతఁడు వేఱొక, వనమున నాశ్రమము గట్టఁ ♦ బనిచి వసించెన్.

క. అంతట దండునిరాజ్యం, బంతయు బలభృత్యవాహ♦నాన్వితముగ నం
క్రాంతంబయ్యెను శుచిదు,ర్దాంతజ్వాలలను స ప్త♦రాత్రములందున్. ౧౬

క. మునిపతి చెప్పినచొప్పున, జనపద మది యెల్ల భస్మ♦సాత్కృతమైనన్
గనుపట్టె రాజ్య మది ని,ర్మనుజంబయి శూన్యమైన♦మాడ్కిన్ రామా!. ౧౭

తే. వింధ్యశైవలగిరిమధ్య♦విలసితమగు
దేశ మయ్యది శ్రీరామ! ♦ దివ్యమౌని
శాపవశమున వికృతిసం♦సక్తమయ్యె
నదిమొదలు దండకారణ్య ♦ మనఁగ నెగడె. ౧౮ 3092

క. మునులు వసించినతా వది, జననాథా! యదియె మొదలు ♦ త్స్థానమున నొ
ప్పెను జుమ్ము జనస్థానం, బనఁగా; వృత్తాంత మిద్ది ♦ యంతయు నీకున్. ౧౯

క. వినిపింపఁబడియె నాచే;, మనమున వినఁగోరి భూప♦మండన! ప్రశ్నిం
చినవాఁడవు దానికి నొ,య్యనఁ జెప్పినవాఁడ బదులు ♦ హర్షము గనుమా

తే. ఇంక సంధ్య నుపాసింప ♦ హితము సుమ్ము
సమయ మిది యందులకుఁ దగి ♦ యమరె వీరె
మానివరు లెల్ల జలపూర్ణ ♦ సహిత కుంభ
హస్తులై యర్ఘ్యముల చేత ♦ నరుణకిరణు ౨౧ 3095

క. పరితృప్తి నొందఁ జేయుచు, నిరుపమభక్తిన్ జపించు ♦ నియతిం గని, రా
దరమున వారలతో భాస్కరుఁ గొల్చుట యుక్తమనుచు ♦ త్సానురమునియున్.

తే. రామ! రఘుకులవారిధి♦సోమ! సూర్యుఁ
డస్తమింపంగఁ బోయెడు ♦ నట్టు లౌట
జలము లుండెడుచోటికిఁ ♦ జనుము జలము
లను స్పృశింపుము సూర్యుఁ గొ♦ల్వంగ భక్తి. ౨౩ 3097

ఎనుబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౮౨ - సర్గము.

రాముఁడు మరల నయోధ్యకు వచ్చుట.

చ. అన విని మౌనివాక్యముల ♦ హర్షము నొంది రఘూద్వహుండు సం
ధ్యను గొలువంగ, నచ్చర ల♦హర్నిశముం గొలువంగఁ బుణ్యమై
తనరుసరోవరంబునకుఁ ♦ దానవు డేగి జపం బొనర్చి; న
ట్లన జలముల్ స్పృశించి యప♦రాద్రికిఁ బోయెదునూర్య భక్తిచేన్. ౧

తే. కొలిచి పశ్చిమసంధ్యను ♦ గోర్కి దనరఁ
దా నుపాసించి మహితాత్ముఁ♦డైన కుంభ
భవుని యాశ్రమమును జేర♦వచ్చె; నంత
నమ్మునీంద్రుఁడు కందమూ♦లాదు లపుడు. ౨ 3099

క. పలువిధములైన లతలను, సులలితశాల్యన్నములను ♦ శుభగుణునకు భూ
పలలాముసకున్ భుక్తికి, నలఘుతరప్రీతిఁ గూర్చె ♦ నంత నతండున్. 3 3100

క. అమృతోపమమగు నాయన్నముఁ జక్కఁగ ననుభవించి ♦ నరపతిసంతో
షముఁ దృప్తినొందియా రే,యి మునీంద్రునిచెంతఁగడపె♦నెలమి మిగులఁగన్.

సీ. అరినిషూదనుఁడైన ♦ యారాఘవుఁడు తెల్లవాఱఁగా లేచి స♦ద్భక్తిఁ గాల్య
కృత్యంబులం దీర్చి ♦ హితమతి నాహ్నికకృత్యంబు జరపి ము♦నీంద్రుతోడ
గమనంబునకు నాజ్ఞఁ ♦ గరుణింపుఁడని వేఁడ నూహించివందన♦మ్మొగినొనర్చి
కుంభసంభవ! ముని♦క్షోణీశ! పురి కేగ నానతి వేఁడెద ♦ ననుమతింపుఁ

తే. డేను ధన్యుఁడ మీకృప♦నిందుఁ గంటి
గానఁ గృతకృత్యుఁడను మహా♦మౌనిచరణ
దర్శనముచేయఁ గంటి నా♦త్మను బవిత్ర
ముగ నొనర్చుకొనన్ వత్తుఁ ♦ దగినయపుడు. ౫ 3102

చ. అని యిటు లోకకుత్థ్సకులుఁ ♦ డాదృతిఁ బల్క నుహాద్భుతంబుగాఁ
గనఁబడువాక్య మద్ది విని ♦ కన్రుమతిం బరితుష్టుఁ డౌచు నా
మునిపతి యాతపోధనుఁడు ♦ మోమున నుస్మిత మూఁడ నిట్లనున్
జనవర! యద్భుతం బగుచుఁ ♦ జాల ముదం బిడు నీనువాక్కులన్. ౬ 3103

క. వినినాఁడ ముదముఁ గంటిని, మనుకులవారిధిశశాంక! ♦ క్ష్మాపతివర! భూ
తనిచయముల నీవే పా,వనమూర్తివి క్షణము నిన్ను ♦ వరుసం బ్రీతిన్. ౭

క. కనఁజాలుదురో వారలె, యనఘులు పావనమనస్కు ♦ లగుదురు స్వర్గం
బున కేగఁ జాలుదురు పూ,జను బొందం దగినవారు ♦ సత్యము సుమ్మీ!. ౧౦

క. ఘోరంబగుదృష్టిని ని,న్నేరైనం జూతురేని ♦ యేపున యముఁ డ
వ్వారిన్ దండించి మహా,రౌరవమునఁ ద్రోయుఁ జుమ్ము ♦ రాఘవరామా!.

క. పరిశుద్ధుండవు శ్రీరఘు,వర! భూతగణంబులందుఁ ♦ బరికింపఁగ నీ

ధర నిన్నుఁ దలఁచినంతనె, పరమం బగుసిద్ధి నొందు ♦ భవములయందున్.

క. చనవయ్య! త్రోవ దోషం,బును బొందక భీతిలేక ♦ పూజ్యతరంబై
కనఁబడు నవ్యగ్రుఁడవై, జనులను బాలింపవయ్య! ♦ చక్రనిరీతిన్. ౧౨౫

క. గతి నీవె యెల్లవారికి, నతిమానుషుఁడవు మహాత్మ! ♦ యన విని వినయా
న్నతి దోసి లొగ్గి వలగొని, క్షితిసురముని నయ్యగస్త్యు ♦ సేవించి తమిన్. ౧౮

తే. ప్రాజ్ఞుఁడౌ రాఘవుఁడు మౌని♦పతిని భక్తిఁ
గొలిచి పుణ్యాత్ములవలన ని♦మ్ముల మహాశి
వములఁ గైకొని యందున్న ♦ సాధువరులఁ
గొలిచి యవ్యగ్రుఁడై ముదం ♦ బలరుచుండ. ౧౯ 3110

క. కనకాలంకృతపుష్పక,ము నెక్కి; నల్గొనుచున్న ♦ భూపతివరు రా
ముని నాశీర్వచనంబులఁ, దనిపిరి మును లెల్ల రట ని♦తాంతప్రీతిన్. ౧౬

సీ. అమరులు దేవేంద్రు ♦ నర్చించువిధమున నంబరతలమున ♦ నమలపుష్ప
కమునందు నున్న భూ♦కాంతుని గాంచిరి మును లెల్లఁ; గనకవి♦భూషితమగు
పుష్పకవరమందుఁ ♦ బొలుచునా రాముండు జలధరాగమమున♦నలిలదముల
చెంతనున్నట్టి శ♦శివిధంబునం బొల్చె నర్ధదినంబున ♦ నానృపుండు

తే. పురమునకుఁ బోయి తనసౌధ♦వరమునందు
మధ్యకక్ష్యను దిగియె నా♦మాడ్కిఁ బుష్ప
కంబు దిగి కామగంబయి ♦ కాంతతరము
నైన దానిని బొమ్మని ♦ యాజ్ఞ చేసి. ౧౯౫ 3112

క. చను నీకు శుభంబగు నం,చన నయ్యది స్వేచ్ఛ నరుగ ♦ నచ్చట ద్వారం
బుననున్న భటునితో ని,ట్లను లక్ష్మణు భరతుఁ బిల్వ ♦ మతివిక్రములన్. ౨౦౫

క. నాకాకఁ దెలుపు, వారలు, భూరిగయుం బొప్ప రాఁగఁ ♦ బూనుదురని గం
భీరోక్తుల నానతి యిడ, ద్వారస్థుఁడు పోయె నాజ్ఞఁ ♦ దలఁగొని యంతన్.

ఎనుబదిరెండవ సర్గము సంపూర్ణము

---

౮౩ - వ సర్గము.

రాముఁడు రాజసూయము చేయఁబూన భరతుఁడు వలదని చెప్పఁగా నంగీకరించుట.

క. చని యతఁడు భరతలక్ష్మణు,లను గని రామోక్తులను నె♦లమిఁ దెలుపంగా
విని వారు రాఁగ నవ్వా,ర్తను దెలిపెను భూమిపాల♦తంనున కంతన్. ౧

క. కని ప్రియుల భరతు లక్ష్మణు, ననురాగముతోడ వారి ♦ నల్లన నాలిం
గనమున రంజిలఁ జేయుచు, జనపతి యీరీతిఁ బలికె ♦ సహజన్ములతోన్. ౨

చ. ఒనరిచినాఁడఁ జక్కఁగ మ♦హోత్తమభూసురకార్య మేను నిం
కను వరధర్మసేతువును ♦ గప్రగతిం బరిరక్షణంబు చే

యను దలపోయువాఁడ; నది ♦ యుక్తియు మవ్యయమంను నామనం
బునఁ దలపోయువాఁడ నిదె ♦ పో యఘమోచనమార్గ మారయన్. ౩౫

తే. ధర్మమునె సంస్మరించుట ♦ తగినపనియొ
యింక నాయాత్మభూతులై ♦ యొసఁగు మిమ్ము
ననుజులం గూడి రాజసూ♦యంబు చేయఁ
దలఁతు నయ్యది శాశ్వత♦ధర్మము గద. ౫ 3118

సీ. శత్రునూదనుఁడై న ♦ మిత్రుఁడన్ భూపతి రాజసూయమున ని♦ర్మలుని నగ్ని
సంతృప్తి నొందించి ♦ సత్వరంబుగ మిత్రత యనఁగఁ బడు సత్ప♦దంబునొందె;
రాజసూయ మొనర్చి♦రాజన్యుఁడౌ పాశధరుఁడు పొందెను బ్రీతి♦వరుణపదముఁ
జంద్రుండు ధర్మశా♦స్త్రంబుల నెఱిఁగినవాఁడౌట ధర్మైక♦పథముచేత

తే. రాజసూయంబుచేసి స♦ర్వజగములకుఁ
గీర్తిపదమైనలోకంబు ♦ నార్తిహరము
శాశ్వతంబును బొందెను; ♦ సహజులార!
యీదినమునందె ననుఁ గూడి ♦ యొసఁగు వేడ్క. ౮౫ 3119

క. పరికించి ధర్మమున్ మది, నిరుపమమాశ్రేయమెట్లు ♦ నిల్చునొ మనకం
చరసి నయుక్తికముగ మీ, రుచితరధర్మంబు చెప్పు ♦ టొప్పం జుండీ!. ౯

చ. అనుటయు వాగ్విశారదుఁడు ♦ ప్రాంజలియై భరతుండు పల్కె ని
ట్లని; పరమాత్మ! ధర్మమను♦నయ్యది నిల్చును నీదుచిత్తసీ
మను సకలోర్వి నీదయిన ♦ మానితశాసనమందె నిల్చు నిం
తని వచియింపరానిబల ♦ మట్టిదె విక్రమ మెన్న నీదెయా. ౧౦౧ 3121

క. గురుబాహూ! నిన్నున్ భూ,వరు లెల్లను దేవత లొగి ♦ బ్రహ్మను బోలెన్
ధరణీపతిశేఖరునిగఁ, బరమాత్మునిగాఁ దలంచు♦వారు సతంబున్. ౧౨ 3122

క. నిను మేముఁ దలఁచురీతిగఁ, జను లెల్లను దండ్రిగాఁగ ♦ స్వాంతంబులయం
దనవరత మెంచుచుందురు, ఘనబలశాలీ! ధరిత్రి ♦ గతి నీవె కదా ?. ౧౩౫

తే. ప్రాణులకు నీవె సతతసం♦త్రాణరూపుఁ
డవు గదా?; యట్టి నీవె భూ♦మివరనాశ
కరమయిన యజ్ఞ మిది చేయఁ♦గాఁ దొడంగు
టెట్లొ ? నృపవంశములు నశి♦యించుఁ జుమ్ము. ౧౪ 3124

సీ. [శశి రాజసూయాఖ్య♦నవ మొనరించిన తరువాతఁ దారకా♦సురుని యుద్ధ
మందు దెప్పరమగు ♦ నని చేయ నయ్యె; హరిశ్చంద్రుఁ డీయజ్ఞ♦రీతిచేత
క్షత్రియవంశనా♦శనభూతయుద్ధంబు. చేయఁగా వలసె; ని♦శ్చింతనున్న
వరుణుఁడే యీమహా♦ధ్వర మొనరించి యద్దాని యంతమ్మున ♦ దారుణమగు

ఆ. సంగరంబు చేయ ♦ జలచరసంతతి, మ్రందెఁ జుమ్ము; పరుల ♦ డెందములరఁ

జేయునట్టిపనులఁ♦జేయుశత్రుం డిద్ది, చేయ ఘోరయుద్ధ ♦ మాయెసఁ దగ.

క. దానన్ భూతాళి చెడెన్;, భూనాయక! రాజసూయ♦మును జేయంగా
నానాభూతంబులకును, మానక నాశనము గల్గు♦మాట నిజంబౌ. ౧౯ 3126

క. క్రతు విది చేసిన రాజ,ప్రతతులకుం బౌరుషంబు ♦ భాసిల్లును వి
చ్యుతి గల్గు దాన భూతవి,తతికిం గోపంబు చాల ♦ దారుణము గదా ?. ౨౦

చ. సరసగుణాఢ్య! శత్రుగణ♦సంతతభీకరవిక్రమా! మహా
పురుష! నృపాలశేఖర! వి♦భూతి నెసంగుచు నిన్నుఁ గొల్చి వి
స్తరయశమొందియున్న నృప♦సంతతిఁ జంపఁగరాదు; బుద్ధిమ
ద్వరుఁడవు చక్క నెంచి రఘు♦వంశచరిత్రముఁ గాంచి యుత్తతిన్. ౨౧

క. భూతవ్రాతములకు హిత, మేతీరున నగునొ దాని ♦ నెంచుము నీవే
భూతములకు నెల్లను గతి, యీతతి నద్దానిఁ ద్రుంప ♦ నేలా! చెపుమా?.

చ. భరతుఁడు సాధురీతి సుధ♦వర్షము పర్వినయట్లు పల్కఁగా
నిరుపమసత్యవిక్రముఁడు ♦ నీరజమిత్రకులోద్భవుండు భూ
వరపతి యాలకించి మది ♦ వర్ధిలు హర్షరసంబు ముంపఁగాఁ
గరము వెలింగె; నంత రఘు♦కాంతుఁడు కైకకుమారు సద్గుణున్. ౨౩ 3130

చ. కనుఁగొని యిట్లు పల్కె మది ♦ గాఢముదంబును బొందినాఁడఁ ద్రు
ప్తిని గనినాఁడ నీదుసువ♦దేశము మేలని తోఁచె ధర్మయు
క్తిని గని యీనుడుల్ వెలసె ♦ దివ్యములై హితదాయకంబులై
జనపతిపుత్ర! యీధరణిఁ ♦ జక్కఁగఁ బ్రోచుటఁ దెల్పుచున్ గదున్. ౨౪

సీ. ధర్మజ్ఞ! నీవచ♦స్తతి నూఁతఁగాఁ గొని క్రతువరంబయి మాను♦కప్రియకర
మయి యొప్పు రాజసూ♦యంబును మానితి; లోకపీడాకర ♦ మేకరణిని
నగుకార్యమును దెల్వి ♦ నలరువారలు మాననగు లక్ష్మణాగ్రజా!♦తగశుభంబు
హితమును నగువాక్య♦మే బాలకుఁడు చెప్పగ్రహియింపఁదగునని♦కలదు నీతి

తే. బుద్ధిమద్వర్య! నీవాక్య♦ము విహితంబు
శుభము హితదాయకంబునై ♦ శోభిలుటను
నే గ్రహించితిఁ దత్క్రతు ♦ వింకఁ జేయు
యత్నమును మానెదన్ విల♦యద మగుటను. ౨౫ 3132

ఎనుబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౮౪ - వ సర్గము.

లక్ష్మణుఁడు రామునకు వృత్రాసురునిచరిత్రంబును దెలుపుట.

చ. అని యిటు కైకయాత్మజుఁడు ♦ నారఘురాముఁడుఁ బల్క లక్ష్మణుం
డను నిటు రామునిం గని మ♦హామతిభూషణ! యశ్వమేధమం

చను క్రతు వొందు పాపముల ♦ నన్నిఁటిఁ గూల్చును బావనంబుగాఁ
దనరును దానిఁ జేయఁదగు ♦ దావకచిత్తము సమ్మతించినన్. ౨ 3133

తే. దుస్తరం బది సర్వక్ర ♦ తువరమగును
బూర్వవృత్తము వినఁబడు ♦ భూమిపాల!
మహితచిత్తుఁడు వాసవుం ♦ డహితసూద
నుఁడు మహాబ్రహ్మహత్యచేఁ ♦ దడవు డస్సె. ౩ 3134

క. తరువాతన్ హయమేధా,ధ్వరమునఁ దత్పాపముక్తిఁ ♦ దా నొందెఁ గదా?
గురుబాహూ! విను దేవా,సురసంయోగంబు చెడిన ♦ సురరిపులందున్. ౪

క. దితిజుఁడు వృత్రాఖ్యుఁడు స,మ్మతుఁడై రాజ్యమ్ము చేసె ♦ క్ష్మాపాలక! వి
స్తృతి నూఱుయోజనమ్ముల, మితిఁ దత్త్రిగుణోచ్ఛ్రితంబు ♦ మే నతని కగున్.

క. అనురాగంబున మూఁడుభు,వనముల స్నేహమునఁ జూచు ♦ వాఁడొట నతం
డనురంజకుఁ డన నెగడెను, విను మతఁడు కృతజ్ఞుఁ డఖిల ♦ విషయములందున్.

తే. ధర్మవేత్తయు సద్బుద్ధిఁ ♦ దనరువాఁడు
నగును గానను శ్రద్ధయు ♦ నమర ధర్మ
పాలనంబునఁ బృథ్విఁ గా ♦ పాడె నట్టి
వృత్రుఁ డఖిలవసుంధర ♦ వెలయఁ జేయ. ౭ 3138

క. ధర కామంబులఁ బిదుకుచుఁ, బరమాద్భుతరీతిఁ బొల్చెఁ; ♦ బ్రసవఫలములన్
వరమూలంబులు రసయుతి, ధరణిన్ విలసిల్లె నట్టి ♦ తరుణంబందున్. ౮ 3139

తే. ధరణి దున్నకయే పండు ♦ ధనము చాల, గల్గియుండును నాతని ♦ కాలమందు
నద్భుతంబుగఁ గన్పడు ♦ నవనితలము, భాగ్యయుతమయి వృత్రాను ♦ భవితమగుచు.

క. ఒకనాఁ డాతండు తపం, బకలుషమతిఁ జేయుగోర్కె ♦ నంది యనుపమం
బు కదా యంచును జగతిన్, సకలశ్రేయఃప్రదాన ♦ చణమంచుఁ దగన్. ౧౦

తే. ఇతరసుఖ మెల్ల మోహంబు ♦ నిచ్చు నంచుఁ
దలఁచి పెద్దకుమారుని ♦ నిలిపి రాజ్య
పాలనంబునఁ బౌరుల ♦ నోలి నడిగి
మధుర కీశ్వరుఁ డితఁడను ♦ మాట దెలిపి. ౧౧ 3142

క. సురలకుఁ దాపం బిడు ని,ర్భరతపముం జేయఁ బూనె; ♦ వాసవుఁ డాక
ర్ణ్యరనాగు నియతి నెమ్మదిఁ, బరికించి సరోజనేత్రుఁ ♦ బరమాత్ము హరిన్. ౧౨

క. కన వైకుంఠమునకు వే,చని మ్రొక్కి వచించె నిట్లు; ♦ చక్రధరా! యో
దనుజవిరోధీ! వృత్తుం, డనుదనుజుఁడు తపము చేయ ♦ నాత్మనియతిచేన్. ౧౩

తే. జగము లన్నింటినిం దాన ♦ చక్క నాక్ర
మింపఁగాఁ బూనె బలమున ♦ మించు నతఁడు

ధర్మమతి గాన నేవానిఁ ♦ దాఁకి విజయ
మందఁగాఁ జాల నింక నా♦యసుర సురల. ౧౨ 3144

క. వ్రతమూని తపము చేయఁగ, దితికెంద్రుని వశ్యములగుఁ ♦ ద్రిజగంబులు నీ
వతిని మహోదారుని సుర,తతివైరి నుపేక్షచేయ ♦ ధర్మమె చెపుమా?. ౧౩

క. మనమున నీవే క్రోధం,బును గాంచిన వృత్రుఁ డుండఁ ♦ బోఁడు ధరిత్రిన్
వనజాక్ష! జగంబులపై, ననురాగము పొదలఁ జేయ ♦ నగు నీకనైనన్. ౧౪

క. నిను విభునిఁ బొంది లోకము, లనూనసుఖసంపదలకు ♦ నాకరములుగాఁ
దనరెడుఁ గాక; మహాత్మా!, యనుగ్రహం బీయమర్త్యు♦లం దున్పఁదగున్.

క. నీ వాదరంబు చూపిన, నీవిశ్వము శాంతమగుచు ♦ నెసఁగు నరుజమై
యోవిశ్వనాథ! నిన్నే, దేవత లిదె వేఁడువారు ♦ తివ్రత్వరతోన్. ౧౬ 3148

తే. వృత్రు వధియించి సాహ్య మీ♦విబుధులకును
జేయుమా సంతతంబు నీ♦చేయుసాయ
మునసె మే మున్నవార మీ♦పని యొరులకు
శక్యమే గాదు వేగంబ ♦ సాయపడుము. ౧౭ 3149

ఎనుబదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౮౫ - వ సర్గము.

ఇంద్రుఁడు వృత్రాసురుం జంపి బ్రహ్మహత్యను బొందుట.

చ. అనవిని లక్ష్మణోక్తులకు ♦ నారఘురాముఁడు మోదమంది యి
ట్లనియెను; వృత్రుఁ జంపినమ♦హాకథ యంతయు నాకుఁ జెప్పుమా
ఘనతరచిత్త! యంచు రిపు♦కాలుఁడు రాముఁడు పల్క లక్ష్మణుం
డనుపమగాథ దాని నిటు ♦ లారసి చెప్పఁగఁ బూనె శ్రద్ధతోన్. ౨ 3150

చ. వినుము నరేంద్ర! యింద్రుఁ డిటు ♦ వేఁడినఁ దద్వచనంబు నిర్జరుల్
వనట వచించువాక్కులను ♦ వారిజనాభుఁడు శ్రద్ధమీఱఁగా
విని శతమన్యుముఖ్యులను ♦ విచ్యుతసమ్మదులన్ దగంగఁ గ
న్గొని యిటు పల్కె; వృత్రుఁడు వి♦కోపనుఁడౌ నని యెంచినాఁడఁ జూ!. ౩

క. కనుకన్ వృత్రునిపై నా,మన మనుకంపాంతరంగ♦మండల మగుచున్
దనరెడుఁ గావున నిత్తఱిఁ, గసలి భవత్ప్రీతికొఱకుఁ ♦ గాదు వధింపన్. ౪

తే. మీకు సుఖసంపదలు గల్గు ♦ మేలుచేయు, టది యవశ్యము నాకగు♦నట్లుగాన
వృత్రుఁ జంపుసుపాయంబు ♦ నేను జెప్పు,వాఁడ నద్దాని వినిచేయు♦వలయునట్లు.

సీ. నా తేజమును జగ♦న్నాయకత్వము దాల్చు నద్దానిఁ ద్రివిధమై♦యులరఁ జేయు
వాఁడ నద్దానిచే ♦ వాసవుం డావృత్రుఁ జంపంగఁ గలుగునం♦శం బొకండు

వానవునిం బొందు♦ద్వితీయమే వజ్రమునుబొందు మూఁడవ♦దనఁగ నొప్పు
నంశంబు భూమిని ♦ నాశ్రయించును దానవవృత్రునిఁ జంపు దే♦వేశుఁ డనుచుఁ

తే. బలుకు నావిష్ణుమూర్తి భా♦షలను వినుచు
నమరు లట్లనె యగు నంశ♦యంబు వలదు
దానవాంతక! నీకు ము♦దంబు గలుగు
నసురవధమును గోరుచు ♦ నరుగుదు మిఁక. ౮౪ 3154

క. పరమోదారా! నీదగు, వరతేజముచేత నింద్రు ♦ భజియింపుము స
త్వరముగ ననుచుఁ శతమఖపురోగములు నొచు దేవ♦పుంగవు లెల్లన్. ౯౪

క. చనియెందు వృత్రనామక, దనుజుఁడు నివసించు నట్టి ♦ దారుణవనముం
గని చొచ్చి యావరించిరి, వనమున నట స్వీయకాంతి♦భాసురు ఘనునిన్.

చ. దనుజగణేంద్రు వృత్రుని ని♦తాంతము మండెడు నగ్నిరీతి లో
కనిచయముం దహించు గురు♦కాంతిసముగ్రుని నంబరంబు నా
య్యనఁ దపియింపఁ జేసెడు మ♦హత్తర తేజునిఁ జూచినంత భీ
తిని గని రాయమర్త్యు లెద ♦ ధీరత యెచ్చటికో వెనన్ జనన్. ౧౧౪ 3157

చ. ఇతని వధించు టెట్టు? లితఁ ♦ డెట్లు పరాజితుఁడౌనొ యంచు నీ
గతిఁ దలపోయుచుండ సుర♦కాంతుఁడు వజ్రము కేలఁ బట్టి యా
దితిజునిశీర్షముం దెగఁగ ♦ ధీరత వైచెను; దానమస్తకం
బతులము ఘోరరీతిఁ దగు♦నట్టి మహాధ్వనులఁ గాల వహ్నియున్. ౧౩ 3158

క. తలఁ జెందురీతి వజ్రం, బలఘుగతిం బైనఁ బడిన ♦ యంత శిరంబు
జ్జ్వల తేజము పడె భూమిస్థలమున లోకములు సాధ్వ♦సంబును బొందన్.

ఆ. తగినరీతి విబుధ♦తల్లజుఁ డావృత్రుఁ, జంపి ఘనయశుండు ♦ సకలలోక
ములకుఁ బైననున్న ♦ యుపఘాతినున్నను, జేరఁ బోయె మదిని♦జింతఁగలుగ.

క. సురనాథుఁ డిట్లు చనఁగా, గురుతరమగు బ్రహ్మహత్య ♦ కూడం జనె నా
తురముగఁ బైకొని యది యా, పురుహూతుని కుందఁ జేయఁ♦బూనవతండున్.

క. అనయము దుఃఖించుచు నుండెను; శత్రువు తెగిన దేవ♦నిచయము పురుహూ
తుని గానక యనలునితోఁ, జని లోకత్రయము హేశుఁ ♦ జక్రిని భక్తిన్. ౧౨

క. కని పలుమఱు పూజించుచు, వనజాక్షా! నీవె గతి భు♦వనముల కెల్లన్
జనకుండవు భూతగణా,వనమునకై విష్ణు వనఁగ ♦ బరఁగితి సుమ్మీ ౧౮

చ. దనుజుని జంపె నీదగు ని♦తాంతను తేజము బ్రహ్మహత్య యిం
ద్రుని గడు నేఁచుచున్నయది ♦ తోఁప దుపాయము మాకు మోక్ష మిం
కను గరుణింపవే త్రిదశ♦కాండపతీ! యుని వేఁడ వారివా
క్కును విని యిట్లు పల్కె హరి ♦ కోమలవాక్కుల మోద మబ్బఁగన్.

క. నను నింద్రుఁడు పూజించెదుఁ, గనుకన్ బురుహూతుబాధ ♦ గాఁతింపక యుం
డను జేయువాఁడ నీకుఁ బ్రా,వనహయమేధంబుఁ జేయ ♦ వలయు నతండున్.

క. మరల మహేంద్రత్వము ని,ర్జరనాథునిఁ బొందు సాధ్వ ♦ సం బించుకయున్
బరికింప లేక యుండును, సురలార' యటంచుఁ జక్రి ♦ శుభతరభణితిన్.

తే. అమృతధారలు గురిసెడు ♦ నట్లు పలికి
వారి సంతృప్తి నొందించి ♦ వాసుదేవుఁ
డమరవినుతులఁ బొందుచు ♦ నాత్మలోక
మును దగం జొచ్చె దేవతల్ ♦ చనిరి తమిని. ౨౨ 3167

ఎనుబదియైదవ సర్గము సంపూర్ణము.

---

౮౬ - వ సర్గము.

ఇంద్రుఁ డశ్వమేధమున బ్రహ్మహత్యను బాయుట.

చ. అని యిటు వృత్రువజ్రమున ♦ నాయమరేంద్రుఁడు త్రుంచుటల్ వచిం
చిన రఘురామసోదరుఁడు ♦ శ్రీయుతతేజుఁడు లక్ష్మణుండు గా
థను బరిశిష్టభాగమును ♦ దా వచియింపఁగ నెంచి యిట్లనున్;
జనవర! దేవభీకరుఁడు ♦ చాలఁ బరాక్రమశాలి వృత్రుఁడున్. ౧½ 3168

క. దురమునఁ దెగుటయు దివిజే,శ్వరుఁ బొందెను బ్రహ్మహత్య ♦ శక్రుండు మహా
సురుఁ జంపినపాపంబునఁ, గరము వికారంబు నొంది ♦ కలవలపడుచున్. ౨

క. స్మృతిఁ బొందఁడయ్యె నెప్పటి, వితమున; నల్లాట నతఁడు ♦ విశ్వాతీత
స్థితి నొంది విసంజ్ఞుండై, మతిపాటవమింత లేక ♦ మ్రాన్పడియుండెన్. ౨½

క. ఈరీతిఁ గొంతకాల మ,సారత సంకుచితదేహ ♦ సర్పము గతి నా
భూరితరపాపపీడితుఁ,డై రాజ్యము తొలఁగ నుండె ♦ నట నెచ్చటనో. 3

చ. సురపతి నష్టసత్త్వుఁడయి ♦ చోటు గనంబడకుండ దాఁగఁగా
ధరణియు నష్టతుల్యయయి ♦ తద్దయు నెండిన కాననంబులన్
గరము వికాసముం జెడఁగఁ ♦ గ్రాలకయుండె; జగంబు లన్ని యా
తురమును బొందుచుండెను న ♦ దుల్ జలపూర మడంగఁ గన్పడెన్. ౪ 3172

సీ. జలదముల్ లఘుకాయ ♦ ములఁ బొల్చె హ్రదములు నట్లకన్పడియెన ♦ త్యాళిక్షోభ
మును బొందె వృష్టియే ♦ గనఁబడకుండెను; క్షీణించుచున్న ని ♦ శ్రీకలోక
ములఁ గాంచి సురలు వి ♦ హ్వలమానసంబులమునువిష్ణుమూర్తిచె ♦ ప్పినవిధమున
హయమేధమును జేయఁ ♦ నగుననిపూనిరి మును లుపాధ్యాయులు ♦ ముందు నడువ

తే. నింద్రుఁ డతిసాధ్వసంబున ♦ నెందునుండె
నచటికిం బోయి మోహితు ♦ నమరనాథు

బ్రహ్మహత్యాపరీతాత్ము ♦ బలవిహీనుఁ
గాంచి యాతనితోఁ గూడి ♦ క్రతు వొనర్చి. ౭ 3173

క. పూనిరి మహితాత్ముండగు, నానిర్జరనాథు బ్రహ్మ♦హత్య యడఁగఁగా
నానిర్మలహాయమేధము, గానంబడె శ్రుతిహితముగఁ ♦ గడుఁ జిత్రముగన్. ౮

తే. అధ్వరంబు సమాప్తి ని♦ట్లుండ బ్రహ్మ,హత్య యాయమలాత్ముని ♦ నమరవిభుని
బాసి చెంతనె నిలువంగఁ♦బడివచింపు,నాకు నుండంగఁ దగినస్థా♦నంబు నింక.

క. అన విని సంతుష్టులు ప్రీ,తిని గాంచిన దేవతలు స♦తిస్థిరబుద్ధుల్
తనరఁగ నిట్లని పల్కిరి, వినుమా యో బ్రహ్మహత్య! ♦ వివరింతు మిఁకన్.

తే. నీదుతనువు చతుర్భాగ♦నియతిఁ గనఁగఁ
జేయుమా ముందు నీబాధ ♦ చెప్పరాని
దగును నా దేవవాక్కుల ♦ నాలకించి
మహితులౌ వారిపల్కులు ♦ మంచి వనుచు. ౧౧ 3177

క. తనమది నెంచుచు నింద్రుని, తనువున నివసింపరామిఁ ♦ దలఁచి పలికె ని
ట్లని వారితోడ; నాల్గుగ, నొనరించెద నాదుతనువు ♦ నోసురలారా!. ౧౨

సీ. ఒక్కయంశంబున ♦ నురుజలసంపూర్ణనదులందుఁ బఱుముల్ ♦ నాల్గువార్షి
కములనఁబడువానిఁ ♦ గడపెదఁ బుణ్యాత్ము లగువారలం గాక ♦ యుపగతనుకృ
తాత్ములదర్పంబు ♦ హరియించుదానవై స్నానార్థమరుదెంచు♦జనులయందుఁ
గామచారిణినయి ♦ క్రాలుచు నుండెద; ధర నొకయంశంబుఁ ♦ దాల్చి సర్వ

తే. కాల ముండెద నింద్రుని♦కాయమందు,వసతి లేదింకఁ గావునఁ ♦ బలుకుదాన
సత్యవాక్యమతొక్కయం♦శమునవనిత,లందు వాసంబుఁగల్పించు♦కొందు నేను.

క. వనితలు ప్రాయంబునఁ జ,క్కనిరీతిని బొల్చువారు♦గా నుందురు వా
రిని గాంచి వసించెద నే, ననవరతము గాక నియతి ♦ నగుకాలమునన్. ౧౪

తే. నే వసించెద మూఁడగు ♦ నిశలు మాత్ర
మవుడు తద్దర్పమును నేను ♦ నపహరించి
పురుషసంయుక్తి లేకుండఁ ♦ బూన్కిఁ జేయు
దాన మీ రొప్పవలయు ను♦ద్యమము దీని. ౧౫ 3181

క. ధరణీసురహంతకులై, నిరతము సత్యేతరముగ ♦ నియతిగ దూషిం
తురొ వారిఁ దురీయాంశత, సురలారా! పొందుదాన ♦ ఘోరత మెఱయన్.

చ. అన విని నిర్జరుల్ పలికి ♦ రాత్మఁ దలంచినయట్లె చేయు మీ
వనుపమశక్తిఁ గార్యముల ♦ నన్నిఁటిఁ దీర్తువు గాక స్వేచ్ఛగా
నని వచియించి దాని విడి ♦ యాదృతిఁ బ్రీతియుఁ దోఁప నింద్రు వం
దనములఁ దన్పి రాతఁడు గ♦తజ్వరుఁడై యలరారె నెంతయున్. ౧౭ 3183

తే. వేయిగన్నులనాథుండు ♦ విశ్వపాల,నమును బూనంగ లోకంబు♦లమలరీతిఁ

బొదలె నద్భుతసంకాశ♦ముగఁ దదీయ,యజ్ఞములరారెనయ్యింద్రుఁ♦డాచరింప.

తే. తురగమేధప్రభావంబు ♦ తోఁచు నిట్లు
రఘుకులార్ణవచంద్ర! శ్రీ♦రామచంద్ర!
యోమహాభాగ! యొనరింపు ♦ మురుతరముగ
నశ్వమేధంబు బహుదక్షి♦ణాధ్వరంబు. ౨౦ 3185

చ. అని యిటు లక్ష్మణుండు విన ♦ నందముగాఁ దగి యుత్తమంబుగాఁ
గనఁబడు వాక్యముం బలుకఁ♦గా మహితాత్ముఁడు శక్రతుల్యమై
యనుపమమైన విక్రమము ♦ నద్భుతతేజము గల్గు రాఘవుం
డనుజుని బుద్ధి కెంతయును ♦ హర్షము నొందుచుఁ దృప్తి నొందెఁ దాన్. ౨౧

ఎనుబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౮౭ - వ సర్గము.

శ్రీరాముఁడు లక్ష్మణునకు నిలోపాఖ్యానము చెప్పుట

చ. గురుతరతేజుఁడై నృపతి♦కుంజరుఁడై రఘువంశదీపమై
పరఁగెడు వాగ్విశారదుఁడు ♦ భానుకులాభరణంబు ప్రీతి సో
దరుహిత మెన్ని యోఘ్రరుష♦తల్లజ! నీవచనంబు సూనృత
స్ఫురణము *వృత్రఘాతమును ♦ భూరితరక్రతుసత్ఫలంబునున్. ౧౪ 3187

క. వినినాఁడ మఖం బట్టిదె, యనఁ జను; వినఁబడును గాదె♦ యార్య! మునుపు చ
క్కని తేజుఁడైన కర్దముఁ,డను బ్రహ్మయుఁ బొలిచె నతని ♦ యాత్మజుఁ డుర్విన్.

సీ. బాహ్లీశ్వరుండును ♦ బరమధార్మికుఁడును శ్రీయుతుండునునయి♦చెలఁగు నిలుఁడు
సద్యశం బలరార ♦ సర్వావనియుఁ దన వశమున నుండ న♦వార్యవిక్ర
మమునఁ జేసికొని సే♦మ్మదిఁ బ్రజలను బుత్రసములుగా భావించి ♦ చక్కనివిధి
రాజ్యంబుఁ బాలించె; ♦ రాజేంద్రు నాతని నిరుపమోదారులౌ ♦ నిర్జరులును

తే. గురుబలాఢ్యులు దైతేయ♦కుంజరులును
నాగరాక్షసయక్షగం♦ధర్వులు సత
తంబుఁ బూజించుచుండు ర♦త్యంతబాధఁ
దొలఁగఁ జేసెడు భూపతి ♦ యిలుఁ డటంచు. ౧౬ 3189

క. అతఁడు కోపించినచో, భీతిల్లుఁ ద్రిలోకములును ♦ వీర్యంబున న
త్యాయతధర్మంబున నా,భూతలపతి యసముఁడగుచుఁ ♦ బొలిచె సుమతియై

క. మతిఁ బరమోదారుండై, వితతయశం బంది భూమి ♦ వెలసె; మహీశుం
డతఁ డొకపర్యాయము రుచి,రతఁ దగు నొకకాన వేఁట♦రతి నదిఁ బొలయన్.

* వృత్రఘాత మశేషేణ వాజిమేధఫలం చ యత్-అనిమూ,

చ. అనుపమచైత్రమాసమున ♦ యందు బలంబులు సేవకాళి వా
హనములు తోడ రా శతస ♦ హస్రముగా మృగసంతతిన్ బలం
బునఁ బొలియించె; వేఁటతమి ♦ పొందక యుండెను దృప్తి యెంతకున్
జనపతి యమ్మహాత్ముఁడు య ♦ శంబున మించఁగ నెంచి యాత్మలోన్. ౯

చ. చనిచని యామహాత్ముఁడు ని ♦ శాతశరంబులచే మృగాళులం
దునుముచు నేయరణ్యమున ♦ ధూర్తవిరోధి యముండు స్కందుఁ డ
త్యనుపమశక్తి యుద్భవము ♦ నందెనొ యాస్థలిఁ జేరఁబోయె; నా
వనమునఁ బార్వతిన్ సుదతి ♦ భద్రుఁడౌ శివుఁ డెంతొ వేడుకన్. ౧౦

క. సంతోషపఱచుచుండెను, వింతగ ననుచరులు వేన ♦ వేలుగఁ గొలువన్
గ్రాంతరిపుం డాతఁడు తన, కాంతను సంతోషపఱుపఁ ♦ గా స్త్రీతనువున్.

తే. తాను గ్రహియించి గోపతి ♦ ధ్వజుఁడు చెంత
నలరుపర్వతనిర్ఝర ♦ మందు వేడ్క
నుండె; నావనభూమి స ♦ త్త్వుగ్రపురుష
సత్త్వములును బుంలింగవృ ♦ క్షములుగూడ. ౧౨ 3195

క. వనితలవలె నయ్యెను; నా, వనినున్న మృగాళు లెల్ల ♦ వనితాసంజ్ఞం
దనరారె; నట్టియవసరమునఁ గర్దమపుత్రుఁడైన ♦ భూపతి యిలుఁడున్. ౧౪

క. శరముల మృగములఁ జంపుచు, నరిగెను దద్వనముఁ జేర ♦ నంత నతఁడు త
ద్ధర వ్యాళమృగపతత్రిని,కరములు స్త్రీరూపములను ♦ గ్రాలుచునుండన్. ౧౫

క. కనుఁగొనె నంతటఁ దానును, ననుచరులును వనితలైరి ♦ యట్లగుటను నె
మ్మనమునఁ దలంచి శోకంబును మిగులం బొంది కృత్య ♦ మును దద్విధమున్.

క. హరకృతమని యెఱిఁగి మహా, త్తరభయమును బొందె; నంత ♦ దైవంబు మహే
శ్వరు శితికంఠుఁ గపర్దిని, శరణ్యుఁగాఁ గోరి భృత్య ♦ సముదయయుతుఁడై. ౧౬

క. చని భవుని మఱుఁగు జొచ్చెను, జనపతి నాయిలుని గాంచి ♦ శంకరుఁడు వరం
బును గరుణించెడు దైవము, తనమోమున నుస్మితంబు ♦ తగ సతితోడన్.

తే. కర్దమప్రియనందనా! ♦ క్షత్రియముని
వర్య! ఘనబలరాజితా! ♦ వరనియమవి
భాసురా! సౌమ్య! లేలెమ్ము ♦ వరముఁ బురుష
తను వదలి వేఱు వరముఁ బొం ♦ దఁగను గోరు. ౧౯ 3201

క. అన విని శోకార్తుండై, తనకోరిక శంకరుండు ♦ నగదని పలుకన్
విని భవునివలన వేఱొక, టనఁదగు వరమును వరింప ♦ నాత్మఁ దలఁపమిన్.

ఆ. వగలఁ బొగిలి నృపతి ♦ వర్యుఁడు పార్వతిఁ, గెరఁగి హృదయపూర్వ ♦ కేష్టభక్తి
నిట్లు వినుతి చేసె ♦ నీశాని! వరదాన,దక్ష! లోకజనని! ♦ ధన్యచిత్త!. ౨౧

క. నిను దర్శించుట సఫలం, బనఁ జనుఁగాన యట్లుగాన ♦ నాదృతి నన్నుం

గనుఁగొని కావుమ యన నా,తనిహృద్గతవాంఛ నెఱిఁగి ♦ ధరణివిభు మునిన్.
క. కరుణాదృష్టిం గన్గొని, హరుసన్నిధి నిట్లు పలికె ♦ నతిశుభదోక్తిన్
గిరిశునిసమ్మతిచే నో, ధరణీశా! యీశుఁ డర్ధ♦తనుఁడౌను గదా?. ౨౪ 3207
క. సగ మేను గాన నన్నొక, సగమే యాచింపు వనిత♦చంద మ్మొకకొం
తగఁ బురుషాకృతిఁ గొంతగఁ, దగుకాలము గోరుకొనుము ♦ తలఁచినరీతిన్.
క. అని యమృతమురీతిం దగి, యనుత్తమంబైనవాక్య ♦ మంబ పలుకఁగా
విని సంతుష్టస్వాంతం,బున రాజేంద్రుండు పలికెఁ ♦ బొంగెడువేడ్కన్.
సీ. దేవి! ప్రసన్నవై ♦తివయేని నే రూపవిభవంబునన్ సాటి ♦ విశ్వమందు
లేక మాసం బొందు♦లీలాకురంగాక్షినై యొక్కమాసంబు ♦ నందుఁ బురుష
తను గని యుండెద ♦ ననుమతింపుము యిట్టులన రాజవాంఛితం♦బును నెఱింగి
పార్వతి రుచిరాస్య♦పద్మయై యిట్లను; నీవు కోరినయట్లు♦గా వరంబు
తే. నిచ్చితిని రాజవర్య! నీ ♦ వెపుడు పురుష
తను గనంజాలుదువొ యప్డు ♦ తన్విభావ
మును స్మరింపఁగఁ జాలవు ♦ వనితవైన
యప్డు పురుషతయును దెలి♦యంగలేవు. ౨౫ 3208
క. అని పలికె నంత నాతఁడె, జనవరుఁడై మాస ముండె ♦ జగములలోఁ జ
క్కనిదనఁదగు వనితయునై, తనరె నిళాదేవియనఁగఁ ♦ దా నొక నెలలోన్.

ఎనుబదియేడవ సర్గము సంపూర్ణము.

---

౮౮ - సర్గము.

-✿✿- ఇలుఁడు స్త్రీరూపము నొంది వనమున విహరింప బుధుఁడు కామించుట. -✿✿-

క. అని యిట్టు లిళునివిషయం, బును దెల్పెడు గాథ రామ♦మూర్తి తెలుపఁగా
విని భరతలక్ష్మణులు మన,మున విస్మితులగుచు హస్త♦ముల నొగ్గి తమిన్.
క. రామునితో నిట్లని రా, భూమీశుని మహితచిత్తు ♦ బుధనుతుని విసం
గా మది త్వరపడియెదు నో, రామా! వినవలతు మేము ♦ రాజచరితమున్.
క. నరపతి దుర్గతి యనఁదగు, తరుణీరూపంబు నొంది ♦ ధర వర్తించెన్
బురుషుండై యేవృత్తిని, బరిగ్రహించెన్ మహీశ♦వర! తెల్పఁగదే?. 3
చ. అనుటయు సంతసంబు గని ♦ యాయనుజన్ములు తన్ను వేడఁగా
విని రఘురాముఁ డెంతయును ♦ విస్తృతమౌ కథ దానిఁ జెప్పెదన్
జనపతి యెట్టుగాఁ దిరిగె ♦ జ్ఞానస్థలి నావిధ మెల్లఁ జెప్పెదన్
వినుఁ డిటు లామహేశ్వరుఁడు ♦ వింతగ సుందరనారియై యటన్. ౪ 3213
క. అనుచరులును వనితలునై, తనుఁ గొల్వఁగఁ దద్వనమును ♦ దాఁ జొచ్చి విహా

రనిరతిఁ జరియించెను నా,వన మున్నతతరులతా♦బద్ధం బగుచున్. ౮॥ 3214

ఆ. అలరుచున్న నందు ♦ నానాకుసుమపద్మద,శాఖియైన యిలయు ♦ నంఘ్రిగతిని
దిరిగె వాహనాళిఁ ♦ దేఁకువ విడనాడి,గిరివిశాలతరవి♦వరములందు ౯ 3215

సీ. ఆశానసంబున ♦ నద్రికిఁ జెంతనె బహువిధఖగకుల♦పటలి మొలయ
నురుచిరప్రఖ్యమై ♦ శోభిల్లు సరసొండు వెలయుచుండెనుదాని♦నిలయుఁ గాంచి
యందుఁ జంద్రాత్మజుం♦డైనట్టి బుధుని దేహచ్ఛాయ నలరారు♦నతని నుదిత
సంపూర్ణచంద్రుని♦చందంబునం దగువానిఁ దపస్స్ఫూర్తి ♦ వఱలువాని

తే. జలములకు మధ్యమంబగు ♦ స్థలమునందు
దుష్కరంబగు నియతిచేఁ ♦ దోఁచువాని
యశమునందగువాని వ♦యస్స్ఫురితునిఁ
*గామకరుఁ గాంచె మది యెల్లఁ ♦ గళవళింప. ౧౦ 3216

చ. సరసును జొచ్చి కాంతలును ♦ చారుజనుద్యుతు లొప్పుచున్న య
ప్పురుషులఁ గూడి యాడిలను ♦ బొంక మడంగఁ గలంచె విస్మయా
తురమున; నంతటన్ బుధుఁడు ♦ తోయ్యలి నయ్యెడఁ గాంచి యెంతయున్
స్మరశరపీడితుండగుచు ♦ స్వాంతము దూలఁ దపించె నామెయున్. ౧౧॥ 3217

చ. జలములలోన మున్గుచును ♦ జక్కని చేడెలఁ గూడి తేలుచున్
బొలసెడుకోర్కి నుండ; శశి♦పుత్త్రుఁడు రూపమునన్ త్రిలోకకాం
తలను జయించి యొప్పునల ♦ తన్విశుభాకృతిఁ గాంచి చిత్తమం
దలఘువిచారముం గనియె ♦ నంగనవార్త నెఱుంగఁ గోరుచున్. ౧౨ 3218

క. సురకాంతల మించెడు నీ,తరుణీమణి యెవతెయొక్కొ ♦ ధాత్రిం గన ని
ర్జరనారులందుఁ బన్నగ,తరుణులయం దనురవరని♦తంబినులందున్. ౧౩॥ 3219

తే. అచ్చరలయందు నిట్టిదా ♦ నాకృతిఁ దగు
నింతి మును పెన్నఁడును జూచి ♦ యే నెఱుంగ
నెవతెయో యామె యితరుఁ డీ♦యింతిఁ గొనక
యున్న నా కుద్దియౌ నిఁక ♦ నెన్న నేల?. ౧౪॥ 3220

క. అని చింతించుచు జలముల,కు నడుమఁ జలియించి యట్టి ♦ కోరిక పొంగన్.
జనుదెంచెఁ గూలమునకా,ఘనుఁడాశ్రమమునకుఁ బోయెఁ♦గాంతామణులున్.

చ. జలకము లాడి యాడి కడు♦సంతస మింపెసలార నాశ్రమ
స్థలమున కేగుదెంచుటయుఁ ♦ జక్కని ధర్మ మొసర్చు నాబుధుం
డలతరుణీగణంబు గన ♦ నాతని వారలు గాంచి రంతటం
గలిగెఁ బరస్పరంబు తమి; ♦ కాంతల నందఱఁ గాంచి యాదృతిన్. ౧౬॥

తే. పలికె నిట్లని ధర్మాత్ముఁ ♦ డలఘుమతియు
నగు బుధుఁడు కాంతలార! యీ♦యంగనాతి

---

* యశస్కరం కామకరం తారుణ్యే పర్యవస్థితం-అనియూ.

లకము లోకత్రయంబున ♦ లలనలందు
మేటి యెవ్వతె? యిట వచ్చె ♦ నేటి కిపుడు? ౧౯ 3223

సీ. ఎఱిఁగింపుఁడీ నాకు ♦ నెల్లవార్తల నించుకంతయుఁ దడవుచే ♦ యక యనుటయు
శుభవాక్య మాలించి ♦ సొంపు గుల్కెడునట్టి యక్షరంబులుగల ♦ యాపలుకుల
కెంతయు నలరి వా ♦ రెల్ల మృదూక్తులఁ బలికి రిట్లని, మునీ! ♦ లలన యీమె
ప్రభుత మీయందు ను ♦ జ్జ్వలరీతిఁ బొందెడు ననిశంబు భర్త లే ♦ కటవియందు
ఆ. మమ్ముఁ గూడి తిరుగుఁ ♦ జుమ్ము నా నవ్యక్తపదము లలరుచున్న ♦ పలుకులవిని
యాత్మశక్తిచేత ♦ [1]నావర్తనియను విద్యను గ్రహించి దాని ♦ యతులశక్తి.

క. ధరణివిభువార్త నెల్లను, బరమాద్భుతముగ నెఱింగి ♦ వనితల వారిం
గర మర్థిఁ బలికె; నామునివరుఁ డోవామాక్షులార! ♦ వాసం బిచటన్. ౨౧

క. ఒనరింపుఁడు కింపురుషాంగనలయి యీగిరితటమునఁ ♦ గడు రయమున మూ
లనిచయములఁ బత్త్రంబుల, ననూనఫలరాజిఁ దినుచు ♦ ననుదిన మెలమిన్.

ఆ. మీరు కింపురుషులఁ ♦ జారురూపుల భర్త
లనుగఁ బడయఁగలరు ♦ వినుఁ డటన్న
శశికుమారుపలుకు ♦ చందంబునన్ మాఱి
యధివసించి రద్రి ♦ యందుఁ దృప్తి ౨౩ 3227

ఎనుబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౮౯ - వ సర్గము.

బుధునివలన స్త్రీత్వ మొందిన యిలుఁడు పురూరవసుండను కొడుకును గనుట.

క. భరతుఁడు లక్ష్మణుఁడును గింపురుషోత్పత్తిని నెఱింగి ♦ భూరితరంబౌ
పరమాద్భుత మియ్యది యవి, ధరణీశునితోడ ననిరి ♦ తగువినయమునన్. ౧

క. వినవలయు ననంతరగాథను నా శ్రీరామమూర్తి ♦ ధన్యయశుం డి
ట్లనియెను [2]ధర్మమె మనమున, ఘనమని తలపోయుఁ గాన ♦ గాథను దానిన్.

తే. వినుఁడు తెల్పెద నారీతి ♦ వనిత లెల్లఁ, గిన్నరీరూపములఁ దాల్చి ♦ యన్నగేంద్ర
మునను గామవికారంబు ♦ గనుచు నుండఁ, గామినీమణి లావణ్య ♦ ఖనిని నిలను.

క. కని నవ్వుచు నిట్లనియెన్, వినుమో సుచిరంపుమోము ♦ వెలసెడు లేమా!
వనజారి చంద్రుఁ డనఁగా, వినియుందువు గాదె యెఱుఁగు ♦ విధునకతనికిన్.

క. తనయుండ నేను భర్తిం, గను చూపున నన్నుఁ జూచి ♦ కాంతునిగాఁ గై
కొనుము వరారోహా! యన, విని నిర్జరవనమునందు ♦ విగతసఖియునై. ౫

---

1 విద్యామావర్తనీం పుణ్యా మావర్తయత స ద్విజః-అనిమూ. 2 కథయామాస ధర్మాత్మా-అనిమూ.

తే. ఒంటి నుండుట నాయిళ ♦ యుగుతరాంగి
కాంతిఁ జెలువారు చంద్రుని♦కగ్ర్యసుతుని
గాంచి యిట్లని పల్కె; నేఁ ♦ గామచరిని
నీకువశవర్తినిగ నైతి ♦ నెమ్మి నిపుడు. ౫ 3233

క. మనమున ననుఁ గోరితివే, ననూనసువిలాస మనుర ♦ నర్హాసుఖములన్
గను కోర్కెరీతి ననుఁ గొని, యను నద్భుతపద్ధతిఁ గగు ♦ నావచనంబున్. ౬

చ. విని మది హర్ష మంది ముని♦వృత్రహరుండగు సోమనందనుం
డనుపమకేళిలోలుఁడయి ♦ యాయిళఁ గూడి సుఖించె; మాధవా
ఖ్యనుదగు మాస మొండు తమి ♦ నాననితానుఖయుక్తి నున్న యా
తనికి క్షణంబుగాఁ గడచెఁ ♦ దద్దయుఁ గాముకుఁడై చెలంగుటన్. ౭ 3235

సీ. అంత మాసం బొక్కఁ ♦ డారీతిఁ గడచిన నాయిళుండును బూర్ణుఁ♦డైనచంద్రు
ననుకరించెడు నాస్య ♦ మలరారఁ బుగుషుఁడై శయనంబునుండియొ♦చక్క లేచి
శశినందనుని జలా♦శయమందుఁ దపమును నలుపుచుఁ బైకి హ♦స్తంబు లెత్తి
యాలంబనము లేక♦యలరారఁ దాఁ గాంచియిలుఁడిట్లు గాఁ బల్కె ♦ నెలమితోఁప;

తే మునివరా! దుర్గమంబగు ♦ భూధరంబుఁ
జొచ్చితిని సేవకులతోడఁ ♦ జూడఁ బడరు
నాదుసేవకు లెం దేగి♦నారొ? చెపుము
యనఁగ నష్టసంజ్ఞుండగు ♦ నతనిపలుకు. ౧౧ 3236

క. విని చంద్రనందనుఁడు చక్కని వాక్కున నూఱడిలెడు♦గతి శుభరీతిన్
వినిపించె నిట్టు లోనృప!, యనుచరుల్ ఱాలవాన ♦ యంతముఁ గూర్చెన్.

తే. ఆశ్రమంబున నిందు నీ ♦ వతులవాత
సాధ్వసార్తుఁడవై యుండి ♦ శయనమందితివి గదా; యూఱడిల్లుము ♦ "తేఽస్తు భద్ర
మన్వహ" మ్మంచుఁ బల్కె యి♦ట్లనియె మరల. ౧౩ 3238

క. మనమున భీతిం బొందకు, మనఘా! విగతజ్వరుండ♦వై ఫలమూలా
శనమున యథాసుఖంబుగ, వనమున నిట నుండవయ్య ♦ వసుధాధిపతీ!. ౧౪

చ. అన విని యామహీపతి స♦మాశ్వసితుండయి సేవకుల్ మృతిం
గనుటను దీనుఁడై యతనిఁ ♦ గాంచి వచించెఁ; దృజంతు రాజ్య మే
ననుచరు లెల్లఁ జావ క్షణ ♦ మైన వసింపను రాజనామముం
గని భగవంత! యాజ్ఞ యిడఁ♦గాఁ దగు నర్హుఁడ నేను దానికిన్. ౧౬ 3240

క. తనయుఁడు జ్యేష్ఠుఁడు మానీ!, యనఘుఁడు సుయశుండు నాకు♦నలరునతం డే
పున నాదురాజ్య మేలును, ఘనుఁడై శశిబిందు వనఁగఁ ♦ గ్రాలెడుఁ జుమ్మీ.

* అహం కామచరీ సౌమ్య-అనిమా.

తే. నాదు రాజ్యమ్మునన్ వగ ♦ పేది భృత్య,దార లెల్లను జెలువార ♦ భూరితేజ!
వారి విడనాడి యిందుండఁ ♦ గోరవలవ, దంచుఁ బల్క కుమయ్యమ ♦ హాత్మ! నీవు.

చ. అని యిటు రామచంద్రుఁ డన ♦ నాశశిపుత్త్రకుఁ డద్భుతోక్తులా
య్యన విని సాంత్వపూర్వముగ ♦ నాతని కిట్లను; నిందు వాసమున్
జను నివసింప నూల్కొనుము ♦ క్ష్మాపరిపాలక! కార్దమేయ! నీ
మనమునఁ దాపముం గనకు ♦ మానధనుండవు గాన నొప్పనా. ౧౯ 3243

తే. ఒక్కసంవత్సరంబె యిం ♦ దుండు మంత
హితము నీ కొనరింతు నా ♦ నృపుఁడు బుధుని
నొరులకుం గష్టములఁ గూర్చు ♦ చున్నకర్మ
ముల నొనర్పనివానిగాఁ ♦ దెలిసి యాత్మ. ౨౦ 3244

తే. అతనిపలుకుల నాలించి ♦ యాతపస్వి
పల్కినట్టులె యావని ♦ వాసమొప్పఁ
జేయఁగా నూలుకొనియెను ♦ స్త్రీత్వ మొంది
నట్టిమాసంబు సుఖయించు ♦ నతనిఁ గూడి. ౨౧ 3215

క. పురుషత నొందినమాసము, ధరణీశుఁడు ధర్మమార్గ ♦ తత్పరుఁ డగుచున్
జరపున్ గాలము నిటు లా, ధరణిన్ నివసించి చంద్ర ♦ తనయునివలనన్. ౨౨

తే. నవమమాసంబునందుఁ ద ♦ నయునిఁ గనియెఁ
జారుసుశ్రోణి యాయిలా ♦ జని యతండు
పొల్చెను బురూరవసుఁడనఁ ♦ బుట్టినంత
నిళయు భర్తృహస్తంబున ♦ నెలమి నతని. ౨౩ 3247

క. *ఉనిచెను బుధసమవర్ణుఁడు, ఘనబలుఁ డాతనయుఁ డలరె ♦ గాంతినిబుధుఁడా
తనయుని గాంచుచుఁ దృప్తిం, గని పురుషీభూతుఁడైన ♦ క్ష్మాపతి నిలునిన్.

ఆ. వత్సరాంతరమయి ♦ భాసిల్లు నాశిష్ట, మాసమతుల ధర్మ ♦ మహితకథల
నాత్మవేత్తగాన ♦ నలరించుచుండెను, జింత లెల్లఁ బాయఁ ♦ జిత్తమలర. ౨౪

ఎనుబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

౯౦-వ సర్గము.

ఇలుఁ డశ్వమేధము చేసి యీశ్వరానుగ్రహమున శాపమోక్షము నొందుట.

చ. అని రఘురాముఁ డద్భుతర ♦ సావహమై తగు గాథఁ దెల్పినన్
విని గురుకీర్తిఁ గన్న రఘు ♦ వీరుఁడు కేకయరాజపుత్త్రికా
తనయుఁడు లక్ష్మణుండు ప్రము ♦ దంబున నిట్లని పల్కె; రాశశాం
కుని సుతుఁ డిట్టిలాయిళను ♦ గోరిక వర్ష మొకండు మెల్లఁగన్. ౧ 3250

---

* బుధస్తు పురుషీభూతం స వై సంవత్సరాంతరం-అనిమూ.

క. జరపిన యనంతరం బే,కరణిం గథ చెల్లెఁ జెప్పఁ♦గాఁ దగుఁ దత్త్వం
బరసి యనఘ మధురోక్తులఁ, బరమోదం బలరఁ దన్నుఁ♦బ్రశ్నింపంగన్. ౨౫

క. విని యలరి వారి కిట్లని, వినిపించెం గర్దమాఖ్య♦విమలాత్మునిపు
త్రునిగాథ; నిట్లు పురుషతఁ, గనినట్టి యిలాఖ్యు శూర♦గణనుతుఁ గనుచున్.

చ. నిరుపమబుద్ధిసంపదయు ♦ నిర్భరశక్తియుఁ గల్గు నాబుధుం
డురుతరకీర్తిశాలియయి ♦ యొప్పుట నానృపుశాపముక్తి నే
కరణి నొనర్పనౌ ననుచుఁ ♦ గ్రమ్మఱ నెంచి మహాత్ములౌ మునీ
శ్వరులను రాఁగఁ బంచె వర♦శక్తియుతాత్ముల యోగశాలురన్. ౮ 3253

సీ. సంవర్తనామకుఁ ♦ జ్యవనుని భృగుపుత్త్రు నసఘు నరిష్టనే♦మినిఁ బ్రమోద
నాహ్వయు దుర్వాసు ♦ నఖిలవేత్తల నారిఁ బిలిపించి వాక్యరీ♦తుల నెఱుంగు
బుధుఁడు మిత్త్రుల ముని♦పుంగవులం గాంచి వచియించె నీరీతి; ♦ వసుమతీశు
డీగురుబాహు వీ♦యిళుఁడు కర్దమసుతుం డని మీ రెఱుంగుదు ♦ రట్టి లౌట

తే. నితని కే పరితాపం బ♦హీనతరము, కలిగె నద్దానిఁ దొలఁగించి ♦ కమ్రయశము
కలుగునట్టులు గావింపఁ♦గాఁ దగు నన, వార లేమియొపల్కు న♦వసరమందు.

క. అరుదెంచెఁ గర్దమమునీ,శ్వరుఁ డచటికిఁ దేజమలర ♦ సముహావిప్రో
త్కరుఁడై యాతని వెన్కని, యరుదెంచినవారిని వినుఁ ♦ డతిశుభమలరున్.

తే. క్రతువులస్త్యపవట్కారు ♦ లతుల తేజుఁ
డైన యోంకారమానియు ♦ నరుగుదెంచి;
రంత వారెల్ల నితరేత♦రాభిదర్శ
నమున సంహృష్టులై మహీ♦నాథుఁ గూర్చి. ౯౫ 3256

క. హితకాములు గావున నే, వితమున నీశాపముక్తి ♦ వెలయు ననుచుఁ బ
ల్కుతఱిని గర్దమమునిపతి, సుతునకు శ్రేయస్సు గోరి ♦ శుంభద్భణితిన్. ౧౦౫

క. మునివరులారా! నానుడి, వినుఁడీ! యీపార్థివునకు ♦ వితతశ్రేయ
స్సును గూర్చి పలుకువాఁడను, ఘనభైషజ్యంబు వేఱు ♦ గన్పడ దెదియున్

చ. పరముఁడు శంకరుండు సుర♦పాలకుఁ డావృషభధ్వజుండె భూ
వరునకు మందుగాఁ దగిన♦వాఁడు తురంగమమేధ మొక్కఁ డీ
తరుణమునందుఁ జక్కనిది ♦ దానిని వీడిన నన్యమైన య
ధ్వరము ప్రియంబుగాదు వృష♦భధ్వజు నాతనిఁ దృప్తుఁ జేయఁగన్. ౧౨

సీ. మనమందఱముఁ గూడి ♦ మఖవరం బద్దాని దుస్తరవ్రతముఁ బ్ర♦శస్తతరముఁ
బార్థివుహితముఁ గూ♦ర్పంగ యజింతము; నా విని యొల్లభూ♦దేవమాను
లతని కిట్లని పల్కి ♦ రశ్వమేధంబున నీశు నారాధింత ♦ మిది తగినది
సంవర్తుఁడను మునీ♦శ్వరుశిష్యుఁ డరిపురంజయుఁడు మరుత్తనఁ ♦ జను మునిపతి

తే. యశ్వమేధాధ్వరంబున ♦ నభవుఁ దృప్తి
నొందునట్లుగఁ జేయించె ♦ నుద్యమమున
నధ్వరం బది బుధునిదౌ ♦ నాశ్రమంబు
చెంతఁ జక్కఁగ సాగె వి♦చిత్రరీతి. ౧౫ 3260

క. హరుఁ డాయధ్వరవరమునఁ, బరమప్రమదంబు నొంది ♦ భవ్యయశంబుల్
ధరణిన్ వెలయింపఁగ న,ధ్వర మది సంపూర్ణమైనఁ ♦ దా హృష్టుండై. ౧౬

క. చనుదెంచి యిలునిసన్నిధి, మునిపతులం గాంచి యజ్ఞ♦మున దీనం దృ
ప్తిని బొందినాఁడ మీభ,క్తిని మెచ్చితి బ్రహ్మమునిత♦తి ప్రియ మింకన్. ౧౭

క. ఒసరింపఁ దగును నిత్తఱి, జనవిభునకు శుభముఁ బ్రియముఁ♦జనుఁగద చేయం
గను గోరుఁ డనఁగ నాముని,ఘను లెల్ల మహేశునూక్తి♦గణముల్ వినుచున్.

తే. పలికి రెంతయు శ్రద్ధచే ♦ నిలుఁ డితండు
పురుషుఁడయియే ప్రవర్తిల్ల ♦ భూతనాథ
కరుణనీయంగఁ దగు నిదె ♦ వర మటన్నఁ
బ్రీతి నద్దాని నొసఁగె నా ♦ పృథ్వీపతికి. ౧౯ 3264

క. వర మిట్లు లొసఁగి యాశం,కరుఁ డంతర్ధాన మొందె ♦ గాఢరుచుల్ భూ
సురులకుఁ గన్పడకుండఁగ, హరుఁ డేగఁగ నధ్వరంబు ♦ సాంతం బైనన్. ౨౦

క. వరయోగదృష్టిగల యా, వరవిప్రులు నచ్చినట్టి ♦ భంగిం దగఁ బో
యిరి రాజు బాహ్లీకంబును, సరగున విడనాడి మధ్య♦జనపదమందున్. ౨౧

క. అనుపమసుఖదం బని యెం,చి నివాసము చేసెఁ గీర్తి ♦ చెలువారఁగఁ బ
త్తనముఁ బ్రతిష్ఠానాహ్వయ,మును గట్టఁగఁ బంచి మంత్రి♦ముఖ్యులతోడన్.

ఉ. తాను వసించె బాహ్లీపుర♦తల్లజమందు మహారిసూదనుం
డైన ధరిత్రినాయకుఁ డ♦హార్యుఁడునౌ శశిబిందునామకుం
డానతభూపతిప్రకరుఁ ♦ డాధృతిమై నివసించె; నా ప్రతి
ష్ఠానమునం దిలుండను ప్ర♦జాపతిపుత్త్రుఁడు దోర్బలంబునన్. ౨౨ 3268

ఉ. ధారణిపాలనంబుఁ గుల♦ధర్మము లేవియుఁ దప్పకుండఁగాఁ
జారుతరంబుగా జరపె ♦ సంతతధర్మరతుండు గాన నా
భూరమణుండు కాలమునఁ ♦ బూజ్యతరంబు ననుత్తమంబునౌ
సారససంభవామలవి♦శాలపదంబును బొందె నంతటన్. ౨౩ 3269

తే. ఇలునిసుతుఁడౌ పురూరవ ♦ సెలమి మిగుల
నా ప్రతిష్ఠానపత్తనం ♦ బల్లి యేలెఁ;
బురుషసత్తములార! యా♦తురగమేధ
మహిమ మిట్టిది యనుచు మీ♦మది నెఱుఁగుఁడు. ౨౪ 3270

క. తరుణీభూతుండగు భూ,వరుఁడయ్యును బురుషుఁడుగను ♦ వసుధాస్థలి న
ధ్వర మిద్ది యాచరింపఁగఁ, బరమార్థము గల్గునంచు ♦ వర్ణించు శ్రుతుల్.

తొంబదియవ సర్గము సంపూర్ణము.

---

౯౧ - వ సర్గము.

అశ్వమునకు వలయుపరికరముల నిర్మింప లక్ష్మణునకు రాముఁ డాజ్ఞయిచ్చుట.

చ. అని యిటు రామచంద్రుఁడు సు♦మహోత్తరతేజుఁడు పల్కి లక్ష్మణుం
గని వచియించె ధర్మయుతిఁ ♦ గాంచినపల్కుల; నవ్వసిష్ఠమా
నిని ఘను వామదేవుని న♦నింద్యచరిత్రుని గాశ్యపాఖ్యుఁ దో
డ్కొని యిట కేగుదెమ్ము మఱి ♦ క్షోణిసురర్షిని దివ్యతేజునిన్. ౧౪ 3272

సీ. జాబాలినిన్ ద్విజ♦సత్తములన్ హయమేధంబుఁ జేయింప ♦ మిగులశక్తి
గలవారిఁ దోడ్కొని ♦ కడువడి రమ్ము; వారలతోడఁ దలపోసి ♦ రమ్యలక్ష
ణాభిరామము యజ్ఞ♦హయమును శ్రద్ధతో విడిచెద నంచన్న ♦ వినుచు నలఘు
విక్రముండగు రఘు♦వీరుని తమ్ముఁడు లక్ష్మణుం డరిగి యి♦లాదివిజులఁ

తే. దోడుకొని వచ్చి రాఘవు♦తోడఁ దెల్పె;
భూసురుల్ దేవసన్నిభుఁ ♦ బూంతమతిని
బాదవందనధన్యుఁడై ♦ పరఁగువాని
వైరిదుస్సాధ్యవిక్రము ♦ శ్రీరఘువరు. ౨ 3273

క. దీవించిరి; ప్రాంజలియై, భూవిభుఁ డాద్విజులఁ జూచి ♦ పొంగుచు మదిలోఁ
బావనహయమేధముఁ దాఁ, గావించుకుతూహలమును ♦ గాంచి వచించెన్. ౬

శా. శ్రీరామోక్తుల నాలకించి గిరిశున్ ♦ శ్రీకంఠునిన్ వేఁడి యిం
పారన్ దత్క్రతువర్యముం బొగడి చే♦యన్ శ్రేయముల్ గల్గు నా
గారీశుండు ప్రసన్నుఁ డౌనను చు ని♦క్కంబున్ వచింపంగ గం
భీరార్థంబగు వారివాక్కు విని యా♦పృథ్వీశుఁ డత్యాదృతిన్. ౨౪ 3275

తే. తురగమేధంబు చేయంగఁ ♦ దోఁచు శుభము
లనుట కెంతయు నానంద ♦ మంది వారి
యనుమతిం బొంది సౌమిత్రి ♦ కనియె; నీవు
త్వరగ సాధుసుగ్రీవు ను♦దాత్తమతిని. ౩౪ 3276

క. క్రతుకార్యము చేయింపఁగ, జతనంబుగ రమ్మటంచు ♦ జంఘాలుర వే
గ తగం బంపుము వానర,వితతులతోఁ గూడి మఖము♦వేడుకఁ జూడన్. ౯౪

క. కృతనిశ్చయులౌ కపులను, హితులను జతగూడి రమ్ము ♦ తృప్తిగ దీనిన్
గ్రతువర్యము చూడం దగు, వితతసహాయంబు నాకు ♦ వెలయున్ నీతోన్.

సీ. భద్రంబు నీకగుఁ ♦ బరమముదంబున [నంగదు గంధమ♦హాత్మజన్ము
నలుని నీలునిని బా♦టలుని గవాక్షుని గజుఁ బనసుని నింకఁ ♦ గలుగుహరులఁ

బిలువుము నే వారిఁ ♦ బిలిచినయట్లుగాఁ గొండముచ్చులలోన ♦ దండిమగఁడు
సాహసంబునుగల్గి ♦ చతురుఁడైనగవాక్షు భల్లుకేశునిధూమ్రు ♦ బలముతోడఁ

తే. బిలువుమా జాంబవంతుని ♦ విక్రమాఢ్యుఁ
బిలువు మాద్యుతి యూథేంద్రు ♦ వినతుఁ గేస
రిని గవయు దధివక్త్రుని ♦ వినయమహితుఁ
దరయ మనకార్యములయందె ♦ నమరువాని. ౧౩ 3279

తే. వీరు శతబలి మైందద్వి♦విదుల గంధ
మాదనుని వీరబాహుఁడై ♦ మాన్యుఁడునగు
నాసుబాహుని నింకను ♦ నచటఁ గలుగు
కపులఁ బిల్వుము హయమేధ♦కంబుఁ జూడ.] ౧౪ 3280

క. దనుజులను గామచరులను, గొనుచు విభీషణుఁడు రాఁగఁ ♦ గోరితి యజ్ఞం
బును జూచి విక్రమంబున, ననుపమరీతిఁ సహాయ ♦ మాద్యుతిఁ జేయన్. ౧౫

క. ధరణీశులు మహితులు న,ధ్వర కాంక్షులు సానుచరవి♦తానులు నగుచున్
వరసవమును జూడఁగ వ,త్తురు గాక ముదిచ్ఛఁ దీర్పఁ ♦ దోడన ప్రీతిన్. ౧౬

తే. ధర్మమున శ్రద్ధ గలిగిన ♦ ధరణిదివిజ
వరుల దేశాంతరస్థితి ♦ వఱలువారి
నశ్వమేధము చూడంగ ♦ నాదరమునఁ
బిలువుమా లక్ష్మణా! నాకుఁ ♦ బ్రియముఁ గోరి. ౧౭ 3283

క. మునుల మహాత్ముల సుతపో,ధనులను బిల్వంగఁ దగును ♦ [ధాతృపదమునం
దును స్వర్గమందు నివసిం,చిన మానులఁ గశ్యపాది ♦ సిద్ధర్షులతోన్. ౧౮

క. దారలతో శిష్యులతోఁ, గోరికఁ దీర్పంగ రాఁగఁ ♦ గోరితి నని య
వ్వారిం బిలుపింపుమ యే,ధారణి నుండినను రాఁగఁ ♦ దగు మానివరుల్. ౧౯

చ. శ్రుతులఁ బఠించి శాస్త్రముల♦చొప్పు నెఱింగినవారి శిష్టస
మ్మతిగను బల్కువారి సుహి♦మం దనరారినవారిఁ బిల్వుమా
హితవిధి సిద్ధసాధ్యుల న♦హీనతపస్స్థిరగుణైనవారి నీ
క్రతుపరదర్శనార్థము ని♦కామముదంబునఁ బిల్వు లక్ష్మణా!. ౨౦ 3286

తే. న్యాయమీమాంసవేత్తల ♦ వ్యాకరణవి
దులను బిల్వుము]; సూత్రధా♦రుల నటులను
నర్తకులఁ బగిహాసక♦నాయకులను
బిలువుమా యజ్ఞమునయందుఁ ♦ బ్రీతి నింప. ౨౧॥ 3287

సీ. గోమతీనగనదీ♦కూటంబునందున్న నైమిశమనెడు వ♦నంబునందు
యజ్ఞవాటముఁ గట్టి ♦ నగు లక్ష్మణా! యద్ది పరమపావనతపో♦వనము సుమ్ము
శాంతికర్మంబులు ♦ చక్కఁగా నొసరింపఁ దగు నెల్లెడల నంచు ♦ ధరణిదివిజ
వరులకుఁ దెలువుమా ♦ నిరతంబు వందలకొలఁది ధర్మజ్ఞులై ♦ చెలఁగుమునులు

తే. పరమపావనమైన య♦ధ్వరము నీసి, ననుభవింతురు గాక యా♦వవమునందుఁ
దుష్టిఁ బుష్టిని బొంది య♦థేష్టముగను, గౌరవం బంది వచ్చిన♦వార లెల్ల. ౨౪
క. చనుదురు గాక పురంబులఁ, గననూయులు నగుచు ధర్మ♦ మాదృతిని నెఱిం
గినవాఁడ వౌట జనముల, మన నులరం జేయునట్టి♦ మాడ్కిఁ బిలువుమా
ఆ. బలిసినట్టి లక్ష♦వరవృషభంబులు, తండులములు మోయఁ♦ దగి వెలువడ
వలయుఁ దిలలు ముద్గ♦ములు మోసికొనిపది, వేలవృషభములును♦లీలమెఱయ.
క. చనవలయు ముందు నులవలు, మినుములు చణకములు నుప్పు♦మించినగతిఁగై
కొని గోనెలెద్దు లేగం, జనవలయుఁ ముందు ముందు♦ శత్రుబలహరా!.
క. కనకంపునాణెములు వెండి నాణెములు చక్కఁ జూచి♦ నేర్పున నొకకో
టిని నూఱుకోటులను గొని, చనవలయుఁ భరతుఁ డచటి♦ సవనస్థలికిన్.
తే. త్రోవ నడుమను బణ్యవీ♦థుల ననుర్వఁ
దగును నటనర్తకులు నుండఁ♦ దగును వంట
చేయువారును బ్రౌఢలౌ♦ స్త్రీలు మెఱఁగ
వలయు నక్లేశ్యతింపుమా♦ సులలితముగ. ౨౯ 3293
చ. భరతునితోడ సైన్యములు♦ పౌరులు పల్లియందు నున్న స
త్పురుషులు బ్రాహ్మణోత్తములు♦ పోవలయుఁ భయభక్తు లొప్ప కిం
కరులును గోశపాలకులు♦ కమ్మరి కొయ్యలు చెక్కువాఁడు న
త్వరగతి గుంపుగా మునుపె♦ ధర్మమువిప్పక పోవఁగాఁ దగున్. ౩౦ 3294
క. జననులు నాదుసహోదర, వనితలు *హాటకతనుత్వ♦భాసురయగు నా
వనితయు దీక్షానిరతిం, గనుపండితు లరుగఁ దగును♦గా భరతునితోన్. ౩౧
ఆ. వీరి నెల్ల ముందుఁ♦ జేగుప భరతుండు, పృథుయశుండు నాకుఁ♦ బ్రీతిదుండు
చనును గాక రాజ♦సమితికిఁ దగుగేహ, ములు నొసర్పఁ దగుచు♦ వలసినట్లు.
క. జనపతులసేవకులకున్, జనుఁ దగు గేహాళిఁ గట్టఁ♦ జక్కఁగ నని యా
జనకకుమారీనాథుఁడు, పనిచెన్ సోదరుల కెల్లఁ♦ బరమప్రీతిన్. 33 3297

తొంబదియొకటవ సర్గము సంపూర్ణము.

---

౯౨ - వ సర్గము.

శ్రీరాముఁ డశ్వమేధము చేయఁ బూనుట.

క. భరతాగ్రజుఁ డీరీతిగఁ, బరికరముల నెల్ల సిద్ధ♦పఱుపఁ బనిచి స
త్తురగమును గృష్ణవర్ణము, పరఁగఁగ సల్లక్షణముల♦ భాసిలుదానిన్. ౧
క. ధరణిఁ బ్రదక్షిణ మొనరుప, ధరణీశుఁడు విడిచి యశ్వ♦తంత్రంబున సో

* కాంచనీం మమ పత్నీం చ-అనిమా.

దగు లక్ష్మణు ఋత్విగ్గణ,పరివృతునిం బంపి యజ్ఞ♦వాటంబునకున్. ౨ 3299

చ. చని గురుబాహు వానృపుఁడు ♦ చాలఁగ నచ్చెరువైన దానినిం
గనుఁగొని హర్షముం గనియెఁ ♦ గన్నగుణాఢ్యుఁడు ధర్మరక్షకుం
డనఘుఁడు రామచంద్రుఁ డల ♦ యధ్వరకృత్యము నందు నైమిశం
బున వసియింపఁగాఁ దమిని ♦ భూపతు లెల్లను వచ్చి యచ్చటన్. ౩౫ 3300

తే. కానికల నిచ్చి కొల్వంగ ♦ మానినుతుఁడు
చక్కఁగా వారిఁ బూజించి ♦ సకలవిధము
లైన పరికరములతోడ ♦ నలరుపటగృ
హముల వారల నివసింప ♦ ననువు పఱచె. ౪౫ 3301

క. అనుచరులతోడ భూపతు, లనూనపటవేశ్మములను ♦ హాయిగ నుండన్
జనపతి వారల కన్నం,బును వస్త్రము లఖిలవస్తు♦వులఁ బానములన్. ౫౫

క. భరతుఁడు శత్రుఘ్నుండును, బరమాదృతి వారి కీయఁ ♦ బంచిన నటుచే
సిరి వారు భక్తి ప్రీతియుఁ, గరము విరాజిల్లు నట్లు♦గా నట్టితఱిన్. ౬ 3303

చ. ఘనమతులైన కీశులు వి♦కర్తనపుత్త్రునితోడఁ గూడి రా
మునిదగు శాసనంబుఁ గొని ♦ భూసురవర్యులకున్ నమస్కృతుల్
పొనరిచి వారిరక్షణముఁ ♦ బూనఁగ; నంత విభీషణుండునున్
దనుజనికాయయుక్తుఁడయి ♦ దారుణ తేజులుగాఁ జెలంగుచున్. ౭౫ 3304

క. గురుతపములఁ జేసిన భూ,సురమానుల కెల్లఁ దాఁ గు♦సుమహారములన్
నిరతముఁ బూజించుచు న,ధ్వరవాటమునందు నుండెఁ ♦ దత్సుమయమునన్.

సీ. ఈరీతి నాయజ్ఞ ♦ మేకవిధంబున విహితచర్యలఁ గూడి ♦ వెలయుచుండె;
హాయచర్య సౌమిత్రి ♦ యభిరక్షణంబున నభ్యంతరము లేక ♦ యనుదినంబు
జరగుచుండెను; రాజ♦సత్తముఁడో గాము నత్యుత్తమంబగు ♦ నధ్వరంబు
నపగతవిఘ్నమై ♦ యతిశయిల్లుచునుండ నన్యశబ్దంబె యా ♦ హాయమఖమున

తే. వినఁగఁబడకుండె; స్వేచ్ఛగా ♦ జనులు మాకు
నిమ్ము మిమ్మని వేఁడ వా ♦ రెట్లు తృప్తిఁ
గనుదురో యట్లె యిచ్చుచుఁ ♦ గరుణమీఱ
వారి నరయుచునుండి రా♦భరతముఖులు. ౧౦౫ 3306

క. *బెల్లముతోఁ జేయంబడి, యుల్లంబున కింపుఁ గూర్చు♦చున్న వివిధరీ
తుల్ల సితభక్ష్యములనే, కొల్లలుగా నిచ్చుచుంఁడ ♦ క్షోణీదివిజుల్. ౧౧ 3307

క. పరమానందముఁగనుచుం, డిరి; యాచకు లెట్టితఱిని ♦ నెమ్మి తనర నీ
వరవస్తువు కావలె నని, పరమాదృతి నడుగువారొ ♦ పలు కది వెడలన్.౧౧౫

తే. క్షణముగాని యాలస్యంబు ♦ జరగకుండ
వనచరులు దానవులు కోర్కి ♦ వస్తువులును

* వివిధానిచ భక్ష్యాణి గౌడాని మధురాణిచ-అనిమూ.

వాని నొసఁగుచు నుండి ర♦ధ్వరమునందు
నందు మలినుండు దీనుండు ♦ నాతురుండు. ౧౨॥ 3309

క. ధనహీనుండును వెదకినఁ, గనరాకయె యుండె; హర్ష♦కలితజనులు గ
ల్గిన రాముని యాయజ్ఞం, బనూనవిధి సాగె ననను♦మ్మె యాతఁడనిన్. ౧౩ 3310

సీ. స్థిరజీవులై మహా♦త్తరబుద్ధిమంతులై చెలఁగు మహర్షులు ♦ చిత్రరీతి
సాగు నాయజ్ఞంబు ♦ చక్కఁగఁ గన్గొని మున్నెప్పుడీయజ్ఞ♦మునకు సాటి
యగు నశ్వమేధంబు ♦ నవని సాగఁగ లేదు నిశ్చయం బని పల్కి ♦ నెమ్మి నందె
యుండిరి; కనకంబు ♦ నొందఁగాఁ గోరిన నది యబ్బు, విత్తార్థి♦యైన ధనము
తే. దొరకు, రత్నార్థియైనచో ♦ వరమణులను
బొందు, రజతంబు గోరిన ♦ నొందు దాని,
నర్థములు వేఁడ నయ్యె వా♦ఞ్ఛణమునందె
పొందు, వస్త్రమ్ము లడిగినఁ ♦ జెందు వాని. ౧౪॥ 3311

క. అనిశం బిచ్చుటకై పోసినవస్తుప్రతతి గొప్ప ♦ శిఖరివలెం గా
ననగున్; సురనాథాంతక,ధనదాపోనాథయజ్ఞ♦తతులన్ గనమే?. ౧౬॥ 3312

తే. దీని కవ్వి సమాన మే♦తీఱున నగు?,నంచు మానులు దలఁచిరి;♦హరులు దనుజు
లర్థులకు వస్త్రధనముల ♦ నన్నమును న,గంగసంపూర్ణహస్తులై ♦ పొంగు వేడ్క.

క. మన మలర నొసఁగుచుండిరి;, జనపాలకసింహుఁ డగుచు ♦ శత్రుభయదుఁడై
వినుతగుణాకరుఁ డగు రాముని యజ్ఞ మ్మొక్కవర్ష♦ముగఁ గొనసాగెన్. ౧౮

తొంబదిరెండవ సర్గము సంపూర్ణము.

---

౯౩ - వ సర్గము.

{ కుశలవులతో వాల్మీకి యశ్వమేధముఁ జూడఁ బోయి వారిచే రామాయణమును బాడించుట. }

చ. జనపతిపుంగవుండు రఘు♦సత్తముఁ డీకరణిన్ మహాద్భుతం
బనుపమ ముత్తమంబునగు ♦ నధ్వర మాదృతిఁ జేయుచుండ శి
ష్యనికరసేవితుండు ముని♦సత్తముఁ డాదికవీంద్రుఁ డద్ది చూ
చు నెలమి వచ్చె; దివ్యమయి ♦ చూడఁగ నద్భుతమైనదానిన్. ౧॥ 3315

క. కనుఁగొని వాల్మీకియు నెమ్మనమున నానంద మంది ♦ మఖవాటము చెం
తను బర్ణశాల నిర్మించెను శిష్యులతోడ నటన♦సించెను వేడ్కన్. ౨ 3316

చ. పరమమునీంద్రుఁ డచ్చటనె ♦ బ్రాహ్మణమానిగణావృతుండునై
ధరణిపపూజితుండునయి ♦ తా వసియింపఁగ రాజపుత్రకుల్
త్వరపడి యన్నమూలఫల♦వైభవయుక్తములైన బండ్లని
ల్విరి మునివాసమందు; ముని♦పేరుఁడు మంజులతేజుఁ డాదృతిన్. ౩॥ 3317

ఆ. ఆత్మవేత్త యొకట ♦ నలరారుమనమున, నట వసించి తనదు♦నంతికమున
నున్న శిష్యయుగము ♦ నెన్ని మీరలుపోయి, శ్రద్ధవెలయ మాని♦సభలయందు.

క. శ్రీరామాయణ మెల్లను, జారుతరంబైన భక్తిఁ ♦ జక్కఁగఁ బాడుం
డారూఢమోదమున నని, వారిరువురఁ గాంచి మాని♦వర్యుఁడు మఱియున్.

క. పరిశుద్ధభూమిదివిజో,త్కరవాసములందు నృపప♦థములందు మహీ
శ్వరవసతుల రథ్యల రఘు,వరభవనద్వారమందుఁ ♦ బాడఁగవలయున్. ౮

సీ. యజ్ఞక్రియల్ దగు ♦ నట్టిశాలలయందు ఋత్విజుల్ తగ విచా♦రించుపట్ల
గేయ మియ్యది చాల♦గేయమై తగునట్లు పాడుఁడీ చక్కని♦భంగి మెఱయ;
వత్సలారా! గిరి♦వరమందు జనియించి స్వాదుతరంబులై ♦ బహుళములయి
వెలయు నీపరిపక్వ♦ఫలముల భక్షించి గాన మొనర్పఁ డె♦క్కరణినైన

తే. [1]శ్రమముఁ బొందకుఁడీ; మూల♦సమితిఫలము
లను గడుం దిని బాహ్యస్థ♦లంబునఁ దగు
మన యుటజముననే యుండి ♦ చని పఠింపు
చుండుఁడీ భూమిపాలకుఁ ♦ డొప్పమీఱ. ౯ 3321

క. వినఁగోరి కూరుచుండిన, మునులుం గూర్చుండి వినఁగ ♦ ముదముం గనినన్
వినిపింపుఁ డీకథామృత,మును నిరువది సంఖ్యసర్గ♦ములు దినమందున్. ౧౦

తే. మధురవాక్కులతోడఁ బ్ర♦మాణబహుళ,సన్నిబద్ధంబుగా నేను♦మున్ను చెప్పి
నట్లుగాఁ బాడుఁడీ [2]సుంత♦యైన నర్థ,కాంక్షమదిఁ జొన్పకుండుఁ డే♦కరణినైన.

క. ఫలములమూలంబుల ని,మ్ములఁ గాలముఁ గడపునట్టి ♦ మునులకు ద్రవ్యం
బుల నేమిఫలము? రాముం, డెలమిని మీ రెవరిపుత్రు ♦ లేర్పడఁ జెపుఁడీ.

క. అని యడిగినచోఁ దెల్పుఁడు,ముని కీకృతికర్త కేము ♦ ముఖ్యాంతేవా
సినియుతపదవాచ్యుల మని;, జనపతిదైవంబు చుండి ♦ సకలజనులకున్. ౧౩

సీ ఇవియె మనోజ్ఞంబు♦లవు తంత్రు లివ్వాని మున్నెన్నఁడున్ విన♦కున్నయట్లు
చక్కని స్థాయిని ♦ సమకూర్చి మృదులమౌ, నాదసంవ్యాప్తి నొం♦దంగఁ జేసి
సాధ్వసలజ్జ లే♦చందంబునం బొంద కలరి సంక్షేపరా♦మాయణాది
గా సమగ్రంబగు ♦ గ్రంథంబుఁ బాడుఁడీ యితరస్థలంబుల ♦ నెట్టులుండు

తే. రట్లు లుండక జనపతి♦యంతికమునఁ
జాలమర్యాదగాఁ బాడఁ♦జను నతండు
తండ్రి భూతాళి కెల్లను ♦ ధర్మరీతి
నగయ నట్లాట మీ రిర్వ♦ రాదరమున. ౧౪ 3326

---

1 న యాస్యథ శ్రమం వత్సా భక్షయిత్వా ఫలాని వై-అనిమూ. 2 లోభ శ్చాపి న కర్తవ్య స్స్వల్పోఽపి ధనకాంక్షయా-అనిమూ.

క. రేవటిప్రభాత మాదిగ, నేపట్టుననేని శ్రద్ధ♦యే యాఁతగ నా
భూపాలునికథఁ బాడుం, డేపద్ధతి నే వచింప ♦ నెలమి వినితిరో. ౧౫ 3327

తే. అట్లు తంత్రీలయాన్వితం♦బై మనోజ్ఞ
మైన రామాయణంబు నె♦య్యమునఁ బాడుఁ
డనుచు బహుభంగులం బల్కి ♦ యామునీంద్రుఁ
డమలచిత్తుండు మౌనంబు ♦ నాశ్రయించె. ౧౬ 3328

క. జనకసుతాతనయుల నా, ముని యుపదేశించినట్లు ♦ భూపతి యజ్ఞం
బొనరించెడు చోటికిఁ జ,య్యనఁ బోయిరి; *శత్రుహరణు♦లా నాసహజుల్.

చ. చని యిటు లాసహోదరులు ♦ సన్ముని చెప్పిన కాంతిమంగళం
బును నొడఁ గూర్చుభాషలను ♦ బొంకముగా వచియించి రశ్విసుల్
ఘనుఁడగు భార్గవుం డెలమి♦గాఁ దెలుపన్ గ్రహియించినట్లు లా
మునిపతివాస మందె సుఖ♦ముల్ దగ నిద్దురఁ బొందుచున్ నిశన్. ౧౯

తొంబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౯౪ - వ సర్గము.

కుశలవులు గానము చేయ రామాయణమును శ్రీరాముఁ డాకర్ణించుట.

క. తెలతెలవేగినఁ గృత్యం,బులఁ దీర్చి కుశుండు లవుఁడు ♦ పూజితసుహుతో
జ్జ్వలవహ్నియట్లు వెలుఁగుచు, నెలమిన్ మునిపంచినట్లు♦లే తద్గాథన్. ౧

క. సురుచిరగతిఁ బాడిరి; భూ,వరమాళియుఁ బూర్వమౌని♦వరనిర్మితమై
సరసంబై పరనార్హ,స్వరసంయుతమై మనోజ్ఞ♦సరణి నెలయుచున్. ౨

ఉ. గానము చేయఁగాఁ దగి ని♦కాముముదం బొనఁగూర్పఁ జాలి తం
త్రీనియుతిం దనర్చి లయ♦రీతిని బొల్చి ప్రమాణబద్ధమై
మానసపద్మముం జెలఁగు♦మాడ్కి నొనర్చెడుగాథ దాని నా
మౌనిమహేంద్రుశిష్యు లను♦మానము లేకయె పాడుచుండఁగన్. ౩ 3333

క. వినియెన్ రాముఁడు చక్కఁగ, మన మానందాంబురాశి♦మగ్నం బగుటన్
జనపతి యజ్ఞాంతంబున, మునివరులం బౌరవరుల ♦ భూపతివరులన్. ౪ 3334

క. సరసమతులైన నూర్వ్య,త్కరమును బౌరాణికులను ♦ త్మాసురవృద్ధో
త్కరమును వ్యాకరణజ్ఞుల, స్వరలక్షణవేత్తలయిన ♦ సాధుద్విజులన్. ౫

సీ. లక్షణవేత్తలై ♦ లక్షువిదుల్ గా నొప్పు గాంధర్వులం బౌర♦గణమునందుఁ
బెద్దలౌ వారలఁ ♦ దద్దయు నేర్పుచేఁ బాదాక్షరసమాస♦పద్ధతులను
జక్క నెఱింగిన ♦ చతురుల సిద్ధాంతులను క్రియాకల్పంబు♦లను దెలిసిన
వారల సాధుకా♦వ్యములందుఁ బాండితిఁ దగినవారలభాష♦తత్త్వమెఱుఁగు

---

* నిర్జగత్తు రరిందమా-అనియూ.

తే. వారి నింగితవేత్తలా♦వారి హేతు,వాదులా వారి నాచార♦పరతఁ గనిన
వారి వచనంబులందు నే♦ర్పులుగాఁగఁ,దనరువారినిఛందస్సు♦తత్త్వవిదుల.

క. *పలువిధములౌ పురాణం,బుల నెఱిఁగినవారి వేద♦ములఁ బఠియింపఁ
గలవారిఁ జిత్రకర్మం,బుల నెఱిఁగినవారి వృత్త♦ముల నూత్రములన్. ౮౪

తే. చక్క నెఱిఁగిన ప్రౌఢల ♦ శాస్త్రవిదుల, నీతివేత్తల వేదాంత♦రీతినెఱుఁగు
పండితులఁ దత్ప్రబోధన♦పరులునైన, జ్ఞానులన్ బిల్వఁగాఁ బంచి♦సభను జేర్చి.

క. బాలుర గాయకవరుల సు,శీలురఁ బిల్వంగఁ బంచె ♦ సిద్ధమునులు భూ
పాలురు వారలపాటల, నాలించి తదీయరూప ♦ మాదృతిఁ గనుచున్. ౧౦

క. కనులం ద్రావెడుపోలిక, జనపతినిన్ బాలకులను ♦ జక్కఁగ మఱియున్
గని యిట్లు చెప్పుకొని రొ,క్కని కొక్కరు తత్సభన్ ద♦గన్ మధురోక్తిన్.

చ. ఇరువురు వీర లీక్షితిమ♦హేంద్రుని రాముని జూచినట్టులే
వరిగఁ గనుంగొనంబడుచుఁ ♦ జక్కనిరూపున నున్నవార లీ
యిరువురు సోదరుల్ జటల♦నే ధరియింపక చారువల్కలాం
బరములఁ గట్టకున్న రఘు♦వర్యుఁడు పాడిన యట్టిరీతిగన్. ౧౨ 3341

క. కనఁబడుదురు భేదం బే, మని చెప్పఁగ వచ్చు? వీరి ♦ నరయఁగ బింబం
బుననుండి బింబ ముదయిం,చినరీతిగ రామునుండి ♦ చెలఁగినరీతిన్. ౧౨౪

క. పరికింప నానటం బీ, వరుసను శ్రుతిహితముగాఁగఁ ♦ బల్కుచునుండన్
ఇరువురు మునిశిష్యులు రఘు,వరుగాథను దివ్యభణితిఁ ♦ బాడఁగఁ బూనన్.

క. అతిమానుషగాంధర్వం, బతిమధురం బగుచు నప్పు ♦ డలరె; నచట నం
స్థితిఁ గన్న శ్రోత లెవ్వా, రతిమానుషగానమును స♦మాదృతి వినుచున్.

క. పొందరు సంతృప్తి నదే, ఛందంబున; నంత మొదటి♦సర్గము మునిరా
డ్బృందారకుఁడౌ నారదుఁ, డందంబుగఁ జెప్పెఁ బూర్వ ♦ మద్దిమొదలుగన్.

తే. పాడఁ జొచ్చిరి వాల్మీకి ♦ పల్కినట్టు
లిరువదియౌ సర్గ లాదిన ♦ మెలమిఁ బూర్తి
యైన నపరాహ్ణమున రాముఁ ♦ డాదరమునఁ
బల్కె వింశతిసర్గసం♦భవముదమున. ౧౭ 3346

క. కొనుఁడీ పదునెనిమిదివే, లని లెక్కింపంగఁ బడిన ♦ హాటకముల నో
మునిశిష్యులార! యింకే, మనమునఁ గలదేని వాంఛ ♦ మానక చెపుఁడీ!.

క. అని యడిగి వీరి కిచ్చుని, యనుజన్మునితోడఁ బలుక ♦ నాలక్ష్మణుఁ డా

* ఛందోవిదః పురాణజ్ఞాన్-అనిమూ. ఇంతకుముం దైదవ శ్లోకమునందు పౌరాణికాం శ్ఛబ్ద
విదః-అనియున్నది. పౌరాణికు లనఁగాఁ బురాణమునందలి యర్థమును జెప్పువారనియు, పురాణ
జ్ఞాన్-అనఁగాఁ బురాణముల నెఱింగినవారనియు గ్రహించునది.

కనకముల వేయువేయుగ, ఘనమోదం బంది యీయఁగా నానహాజుల్. ౧౯

చ. కనుఁగొని యానువర్ణముల ♦ గాఢతరంబగు విస్మయంబునుం
గని గ్రహియింప కిట్లనిరి; ♦ కాననవానుల మేము మూలముల్
వనముననున్న పండ్లు దిను♦వారము హాటక మిద్ది యేల? యే
పనికి వ్యయించువార మని ♦ పల్కినమాటల నానభాసదుల్. ౨౦ 3349

సీ. కౌతూహలమునఁ జ♦క్కఁగ నాలకించుచు విస్మయం బొందిరి ♦ విభుఁడు నట్ల
యాశ్చర్యరసమగ్నుఁ ♦ డయ్యె; నంతట రాముఁ డానహాజన్ముల♦నాదృతిఁ గని
కావ్యసంశ్రవణని♦కామమోదంబున వారియాగమనంబు ♦ భూరితేజ
మలరఁగాఁ బ్రశ్నించె; ♦ సభ్యకులార! యీకావ్యప్రమాణసం♦ఖ్యయది యెంత

తే. యెంతవఱ కిందునం గథ ♦ యెఱుఁగనగును?
గర్త యెవ్వండొ యీభూరి♦కావ్యమునకు
నమ్మహాముని యెందుండు? ♦ ననిన రాము
పలుకు లాలించి వారలు ♦ పలికి రిట్లు. ౨౧ 3350

క. మునిపతి వాల్మీకియె యీ, ఘనకావ్యంబునకుఁ గర్త ♦ కమ్రచరిత మె
ల్లను దీని మీకుఁ దెల్పం, జనునని మాకాజ్ఞఁ జేసె ♦ నమ్ముని యతఁడే. ౨౨

క. క్రతుశాలచెంత నున్నాఁ, డతులితతేజం డతండె ♦ యాదృతి నెందుం
బ్రతిలేని యిట్టికావ్యము, మతివిభవ మ్మలరఁ జేసె ♦ క్ష్మాపాలవరా!. ౨౩

క. ఇరువదినాలుగువే లని, పరిగణితము శ్లోకసంఖ్య ♦ [1]భార్గవుఁడు మునీ
శ్వరుఁడగు వాల్మీకియె భూ,వర! సర్గంబులను [2]నైదు♦వందలు గాఁగ. ౨౪

ఆ. [3]పరమనియతిఁ జేసెఁ ♦ బరఁగు నుపాఖ్యాన,శతము కాండములిట♦షట్సంఖ్య
వెలయు నేడవదిగ ♦ వితతమౌ నుత్తర,కాండ మిలునిచరిత ♦ కడపటి దగు.

క. ఒనరించె నీరీతిగ నా, మునిపతి మాగురువు చరిత♦ము భవత్కథ ను
మ్మనఘా! యీకావ్యేశ్వరు, ఘనచరిత మ్మిందుఁ జక్కఁ♦గా నలరారుఁ. ౨౬

ఆ. జీవితంబునందుఁ ♦ జెలఁగుశుభాశుభ, మిందు వర్ణితంబు ♦ సుందరముగ;
నోమహారథా! మ♦హోజ్జ్వలవిక్రమా!, దీని వినఁగఁ గోర్కెఁ ♦ బూనుదేని.

క. మనుజేంద్ర! యశ్వమేధం,బు ననంతరమందు సుఖముఁ ♦ బొందునసమయమం
దునఁ దమ్ములతోఁ జక్కఁగ, వినఁ దగు నన రాఘవుండు ♦ విని యానుదులఁ.

క. వినినట్లు చేయుఁ దగునం, చని వారలఁ బోవఁ బంచె ♦ ననుజులు మోదం
బున వాల్మీకి మహాముని, గనఁబోయిరి; రాముఁ డంత ♦ క్ష్మాసురయుతుఁడై.

క. గురుబుద్ధులైన క్షత్రియ,వరులం దాఁ గూడి యజ్ఞ♦వాటంబున కా
దరమునఁ దద్గానమనో,హారతకు సంతోషపడుచు ♦ నరిగె సుముఖుఁడై. ౩౦

1 భార్గవేణ తపస్వినా-అనిమా. 2 పంచసర్గశతానిచ-అనిమా. 3 ఉపాఖ్యానశతంచైవ-అనిమా, ఉపాఖ్యానశత మిలోపాఖ్యానాంతమ్-అనివ్యాఖ్య.

ఆ. తాళలయుల మిగులఁ ♦ దనరి సస్వరశబ్ద,యుక్తమగుచు సర్గ♦యుక్తి నొప్పి
తంత్రిలయలఁ జక్కఁ ♦ దగి వ్యంజనాన్విత,మైన దాని వినియె♦నవనివిభుఁడు.

తొంబదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

౯౫ - వ సర్గము.

{ రాముఁడు రామాయణమును విని కుశలవులఁ దనకొడుకులనుగా నెఱిఁగి సీత సభలో శపథముచేయునట్లు చేయుమని వాల్మీకిం బ్రార్థించుట. }

మ. జననాథుం డిటు లద్భుతంబయిన యా♦సంగీత మత్యాదృతిన్
వినుచున్ జాలదినంబులం గడపెఁ బృ♦థ్వీనాథుతోఁ గూడి యా
తనిసామంతులు వానరుల్ విని ప్రమో♦దం బొంది; రారాముఁ డా
తనయద్వంద్వముతల్లి సీత యని గీ♦తం బందె యెంచెన్ మదిన్. ౧౪ 3361

మ. పరిషన్మధ్యమమందు సీతసుతులే ♦ వా రంచుఁ దా నెంచి యీ
కరణిన్ బల్కెను; [బిన్నతమ్ము రిపుసం♦ఘాతాంతకున్ బావనిన్
వరధర్మజ్ఞు విభీషణున్ బరులఁ జం♦పం జాలి విఖ్యాతుఁడై
ధరణిం బొల్చు సుషేణుఁ గాంచి] మది విం♦తం బొంది యాలింపఁగన్. ౩

క. పరిశుద్ధవర్తనుల భూ,వరభక్తుల దూతలన్ జ♦వంబునఁ బిల్వం
బరిజనులఁ బంపి వారలు, త్వరపడి రా నిట్టులనియె ♦ వాంఛ చెలంగన్. ౩౪

చ. నిరుపమబుద్ధియై తగి ము♦నిప్రవరుండయి కావ్యకర్తయై
పరఁగెడు వాల్మికిం గనుచుఁ ♦ బల్కుతి నే నని నాదుపల్కుగాఁ
బరహితతత్పరా! దివిజ♦వారము మెచ్చఁగఁ జాలు సీత నా
తరుణిని బిల్వఁబంపుఁ డని ♦ తద్దయు భక్తిని బల్కుఁగాఁ దగున్. ౫ 3364

క. పరిశుద్ధవర్తనంబున, విరహితపాపమున దాను ♦ వెలయునయేనిన్
బరిషత్తున నిట మానీ,శ్వరునానతి సీత తనదు ♦ స్వాంతవిశుద్ధిన్. ౫౪ 3365

ఆ. పలుకుఁ గాక; మాని♦పరమేశుఁ డీమాట, కేమిపలుకు సీత ♦ యింగితం బ
దెట్టులుండు దాని ♦ నెఱిఁగి వేగము తెల్పుఁ, డెల్లి జనకపుత్రి ♦ యెల్లరు విన.

సీ. పరిషత్తునడుమ శ♦పథముఁ బల్కంగాక తనయాత్మశుద్ధి నం♦దఱు నెఱుంగ
నాయాశయముఁ దీర్ప ♦ నన రామునానతి దెలుపునవాక్యంబు ♦ తేటపడఁగ
నాలించి యద్భుతం ♦ బంది యాదూతలు చని రెందు వాల్మీకి♦ముని వసించు
నాపర్ణశాలకు ♦ నరిగి మహాత్మునిఁ బ్రజ్వలద్భాస్కరు♦భాతి నొప్పు

తే. నామునిం గని ప్రణమిల్లి ♦ యతిమృదుతను
మధురతను గాంచు రాముని♦మాట లెల్ల
భక్తి విజ్ఞప్తిఁ జేసి; రా♦బ్రహ్మమౌని
భూరితేజోవిరాజిత♦మూర్తి వినుచు. ౧౦౪ 3367

క. *రామునిమనోగతంబును, దా మది నూహించి సువిహి♦తంబుగఁ బలికెన్;
భూమీశునాజ్ఞరీతిగ, నామె వచించున్ శుభంబు ♦ నగు మీకెల్లన్. ౧౨

క. వనితలకుఁ బతియె దైవం, బనుటయె తథ్యంబు గాన ♦ నట్లె జరగు నీ
పనియన వేగముగల యా, జననాయకుదూత లరిగి ♦ సభ శ్రీరామున్.

క. కని మనవి చేసి రాఘన,మునివాక్యము లెల్ల నంత ♦ మోదంబున నా
జనపతి కాకుత్థ్సుఁడు విని, మునివర్యుని నెన్ని యచటి ♦ మునుల నృపతులన్.

క. పరికించి పలికి రేపే, ధరణీసుత శపథ మిందుఁ ♦ దాఁ జేయు మునీ
శ్వరు లెల్ల శిష్యయుతులై, నరపతు లనుచరులఁ గూడి ♦ నాతిప్రతిజ్ఞన్.

క. వినుదురు గాక నుతెవ్వరు, జనకాత్మజ చేయఁబోవు ♦ శపథంబు వినం
గను గోరువారొ వారలు, చనుదెంతురు గాక విగత♦సంశయు లగుచున్.

చ. అని యిటు లామహాత్ముఁడు ధ♦రాధిపుఁ డాడిన నెల్లమానులున్
విని యది మేలుమే లనుచు ♦ విశ్రుతనాదముతోడఁ బల్కి; రా
జనపతు లారఘూత్తముని ♦ సన్నుతిఁ జేసిరి సద్గుణంబు లి
ట్లనఘము లెల్ల నీమనను♦నందె యొసంగె నటంచు మెచ్చుచున్. ౧౬ 3373

క. పలికిరి; తరువాత మహీ,శలలాముఁడు రాఘవుండు ♦ జానకి రేపే
తొలిజామున శపథంబును, బలికెదు నని వారి నెల్లఁ ♦ బంపె వసతికిన్. ౧౭

చ. అని యిటు లారఘూత్తముఁ డ♦హార్యశరక్రతుకర్త రాడ్విభుం
డనుపమబుద్ధిశాలి జన♦కాత్మజ చేయు ప్రతిజ్ఞ రేపె యా
నని తెలియంగఁ బల్కి సుమ♦హాత్ముల మానుల రాజముఖ్యులన్
బనిచె నివాసశాలలకు ♦ స్వాంతమునం గల కోర్కి పొంగఁగన్. ౧౮ 3375

తొంబదియైదవ సర్గము సంపూర్ణము.

---

౯౬ - వ సర్గము.

{ వాల్మీకి సీతతోఁ గూడి సభకు వచ్చి కుశలవులు సీతసుతులగుటం దెలిపి శపథము చేయ ననుజ్ఞ యిమ్మని ప్రార్థించుట. }

క. ఆరాత్రి గడువ నుదితుం,డై రవి యలరార రఘువ♦రాన్వయతిలకుం
డా రాముఁడు క్రతువాటము, చేరం జని తేజ మలర ♦ సిద్ధమునితతిన్. ౧

క. పిలువంగఁ బంచె నంతట, నలఘుతరఖ్యాతిసలరు ♦ నట్టి వసిష్ఠుం
డలకాశ్యపజాబాలులు, ఖలహానులగు వాసుదేవ♦కౌశికమునులున్. ౨ 3377

తే. దీర్ఘతపుఁడు దుర్వాసుండు ♦ దివ్యతేజుఁ
డగుపులస్త్యుఁడు భార్గవుఁ ♦ డతులకీర్తి

---

* ఏవం భవతు భద్రం వో యథా వదతి రాఘవః-అనిమూ.

శాలి మార్కండులయ్యఁ దట్టులె ♦ శక్తి వాను
నాహ్వయులును మార్కండేయుఁ ♦ డఖిలవేత్త. 3 3878

సీ. గర్గుఁడు చ్యవనుండు ♦ ఘనుఁడు శతానందుఁ డాభరద్వాజుండు ♦ నగ్నిపుత్రుఁ
డగు సుప్రభుండు మ♦హాత్ములౌ నారద పర్వతుల్ గౌతమ♦పరమహాని
కాత్యాయనుండు న♦గస్త్యనుయజ్ఞులు నింకను మహితులై ♦ యొసఁగుమాను
లత్యంతహర్షాత్ము ♦ లరుదెంచి రెంతయు బలపరాక్రమములఁ ♦ బ్రబలులైన

తే. వనచరాసురు లావార్త ♦ వినెడుతమిని, వచ్చి; రెల్లరుక్షత్రియ♦వైశ్యశూద్రు
లట్టి వేలకు వేలుగా ♦ నఖిలదేశ,వాసు లరుదెంచి రాసీత ♦ వచ్చుననుచు.

క. ధరణీసురు లాదృతిమై, నరుదెంచిరి జ్ఞాననిష్ఠ♦లై కర్మరతిం
బరఁగిన కోవిదు లెల్లను, ధరణీసుతశపథము విను♦తమి పైకొనఁగన్. ౫

క. చనుదెంచి పర్వతము ని,ల్చినగతి నిశ్చలముగాఁగఁ ♦ జేరి సభను జ
క్కనిరీతిఁ గూరుచుండుట, విని యావార్తను మహర్షి ♦వీరుఁడు కడఁకన్. ౬

ఉ. జానకితోడ వచ్చె; ముని♦సత్తము వెంబడి మోము వంచి యా
మానిని దోసిలొగ్గి రఘు♦మండను రాముని బ్రాణనాయకున్
మానసమందు నెంచుచు న♦మానుషశక్తిఁ జెలంగియున్ గశ
స్వానము బాష్పరుద్ధమయి ♦ చాలఁ గృశత్వము నొంద వచ్చెఁ దాన్. ౭

క. వనజానను వెంబడిగాఁ, జనుదెంచెడు శ్రుతివిధమున ♦ సన్ముని వాల్మీ
కిని వెన్కని వచ్చిన యా, జనకజఁ గని యెల్లవారు ♦ సంతోషమునన్.

తే. మేలు మేలని పొగడిరి; ♦ చాలదుఃఖ
వివశమతులౌచు జను లెల్ల ♦ విహ్వలించి
యక్కటా యని యార్వంగ ♦ నారవంబు
దెసల వ్యాపించె; నంత జ♦నసమితి నట. ౯ 3884

క. రాముని గొందఱు మెచ్చిరి, భూమిజ నుతియించి రందుఁ ♦ బొక్కుజనులలో
ధీమంతులు కొందఱు మఱి, యామూడ్కిన్ రాము సీత ♦ నఖిలస్తుతులన్.

క. తనిపిరి కొందఱు శోకం,బునఁ గుందిరి కొంద ఱందు; ♦ బుధనుతుఁడు సభా
జనముల నడుమన్ జానకి, వెనువెంటన్ రాఁగఁ జొచ్చి ♦ వీరుని రామున్.

క. కని యిట్లనియె గభీర,ధ్వని యులరఁగ రామచంద్ర! ♦ ధరణీసుత సా
ధునుతచరిత్ర త్వదంగన, జనాపవాదమున నీవు ♦ శంకితమతివై. ౧౨ 3887

చ. వనముల నుండఁ బంప ముని♦వర్ణితశీలయు నాదునాశ్రమం
బునకు సమీపభాగమున ♦ భూరిలతావృతకాననాంతరం
బున విడనాడి లక్ష్మణుఁడు ♦ పోయిన నయ్యెడ నుండె; నుల్లస
ద్ఘనయశ! రామచంద్ర! త్రిజ♦గత్ప్రియకృత్యమహోదరా! విభూ!. ౧౩

క. లోకాపవాదసాధ్వస, మీఁకరణిం బొందినాఁడ ♦ విట్టి యనఘు ని
న్నీకాంతామణి సంశయ, మేకరణిని బొందకుండ ♦ నిత్తరుణముసర్. ౧౬½
క. శపథ మొనర్చెదుఁ గావున, నృపవర్య! యనుజ్ఞ యి మ్మహీనబలమునన్
రిపుకులనాశనశక్తిని, వ్యపగతపాపమున మిగుల ♦ వఱలెడుతనయుల్. ౧౮
[1] తే. వీర లిరువురు కవలు దు♦ర్వారవైరి,గర్వనిర్వాపణాంచద♦ఖండశక్తి
రాజితులు జానకీదేవి♦రమ్యగర్భ,భవులు నీపుత్త్రకులు సుమ్ము ♦ పార్థివేంద్ర!.
చ. ఋత మిది నీదుమ్రోల వివ♦రించితి; నేను ప్రచేతసుం డనన్
క్షితిని బ్రసిద్ధుఁడైన ముని♦జిష్ణునకుం దశమాత్మజుండ నూ
నృతము వచింతుఁ గాని మది ♦ నెప్పుడు నే ననృతంబు నెన్న నీ
సుతులు భవత్తనూజులు వి♦శుద్ధమతుల్ సుగుణాఢ్యు లుత్తముల్. ౧౯ 3392
[2] తే. పెక్కు వర్షసహస్రముల్ ♦ పృథుతపంబుఁ
జేసినాఁడను గాన నీ♦సీతయందు
దోస మిసుమంత యున్నచో ♦ నానమస్త
సత్తపఃఫల మెల్ల ని♦ష్ఫలమె యగును. ౨౦ 3393
ఉ. జానకి శూన్యపాపయయి ♦ సాధుచరిత్రయె యయ్యె నేని నే
మానితరీతి వాక్కనను ♦ మానసకాయయుతిన్ బ్రశస్తినిం
గానఁగఁ జేసియున్న యన♦ఘంబగు సాధుతపఃఫలంబు న
న్నానును గాక జానకియె ♦ యొప్పునిదైన గడంగెడుం జుమీ. ౨౧ 3394
క. విను మనసు షష్ఠముంబుగఁ, దనరిన పంచేంద్రియములఁ ♦ దగ నెంచియె సీ
తను వననిర్ఝరసీమను, గనఁబడఁగ విశుద్ధ యనియె ♦ గ్రహియించితిఁజూ. ౨౨
క. పరిశుద్ధ సాధువర్తన, విరహితపాపయును శుద్ధ♦వితతమతియు నౌ
ధరణీశ! భర్తృదైవత, ధరణీసుత యీమె సూనృ♦తం బిదియైనన్. ౨౨½
క. జనుల యపవాదభీతిం, గనినట్టి భవత్సమీప♦గతభూమిని సీ
మనమునకుఁ బ్రత్యయంబును, గనుపట్టఁగఁ జేయఁ బల్కుఁ♦గలదు శపథమున్.
తే. తా మహాభాగ యయ్యు సు♦త్తమయు నయ్యు
భర్తృవ్రతము ననుష్ఠింపఁ ♦ బరముముదముఁ
బొందినది గాన నీ వన్న ♦ పోల్కి శపథ
మొనరుచున్ రాఘవా! సత్య♦మునె దలంచి. ౨౩½ 3398
[3] చ. ధరణిప! శుద్ధభావమునఁ ♦ దాను జెలంగియు దివ్యదృష్టిచేఁ
బరఁగిన నేను జెప్ప జన♦వాదభయంబున నాకులాత్మయై

1 ఇమౌ తు జానకీపుత్రా వుభౌ చ యమజాతకౌ, సుతౌ తవైవ దుర్ధర్షౌ సత్య మేత ద్బ్రవీమి తే-అనిమూ. 2 బహువర్షసహస్రాణి తపశ్చర్యా మయా కృతా, నోపాశ్నీయాం ఫలం తస్యా దుష్టేయం యది మైథిలీ-అనిమూ. 3 తస్మా దియం నరవరాత్మజ శుద్ధభావా దివ్యేన దృష్టివిషయేణ

బరమపతివ్రతాత్వమున ♦ భాసిలు నంచు నెఱింగి నీవు భీ
కరవనసీమకుం బనుపఁ♦గా నట నున్నది నాదుచెంగటన్. ౨౫ 3399

తొంబదియాఱవ సర్గము సంపూర్ణము.

---

౯౭ - వ సర్గము.

{ శ్రీరాముఁడు లోకాపవాదమునకై శపథము సీతచేఁ జేయింపవలయునని వాల్మీకిని బ్రార్థించుట. }

క. అని యిటు వాల్మీకి వచిం,చిన రాముఁడు దోసిలొగ్గి ♦ సీతను గీర్తిం
గని వెలయుదాని సభలోఁ, గని యిట్లని పలికె సాధు♦గంభీరోక్తిన్. ౧ 3400

చ. నిరతము ధర్మపద్ధతుల ♦ నేర్పుచు బ్రహ్మవిదుత్తముండు నా
ధరణిఁ బ్రసిద్ధిఁ గాంచి మహి♦తంబగు యోగరతిం జెలంగు నో
పరమమునీంద్ర! నీవగు న♦పాపవుఁ బల్కులఁ బ్రత్యయంబు సు
స్థిరముగ నామదిం దనరు; ♦ సీతయు మున్నమరాళిసన్నిధిన్. ౨ 3401

క. మనమున నాకుం బ్రత్యయ,మును గల్గఁ బ్రతిజ్ఞ చేసె ♦ మునివర! యటు గా
వున నింటికిఁ గొనివచ్చితి, జనాపవాదంబు మిగుల ♦ క్షమఁ బ్రబలుటచేన్.

క. జానకి విడనాడితి; నో,మౌనివరా! లోకభీతి♦మైఁ గలుషంబున్
లేనిదె యని మది నెఱిఁగియుఁ, గానలకుం బంచినాఁడఁ ♦ గావున మీరల్.

క. సైరింపవలయు నేనీ,సారి మనఃపూర్వకముగ ♦ జానకియెడలన్
భూరితరంబుగఁ జేసిన, గౌరవహీనంపు నింద ♦ త్రామునరమానీ!. ౫ 3404

క. కవలగు నీతనయులఁ గుశ,లవులను నాతనయు లనుచు ♦ ఁలి నెఱుఁగుదు;మౌ
నివరా! యీసభ నడుమను, బ్రవిమలహృదయాబ్జ సీత ♦ ప్రతిన యొనరుపన్.

క. మనమున నాకుం బ్రత్యయ,ము నెగడున ట్లొనరుపంగ ♦ మునివర! తలఁపం
జను; నన రాముని యాశయ,ము నెఱిఁగి సురసత్తములు ప్ర♦మోదహృదయులై.

క. వనజాసను ముం దిడుకొని, చనుదెంచిరి తేజ మలర ♦ శక్రాదులు త
జ్జనకజ శపథము చేయన్, విను వేడుక యలర వారి♦వెంటన్ వసువుల్. ౮

సీ. ఆదిత్యులును రుద్రు ♦ లశ్వి దేవతలును గంధర్వులును మరు♦ద్గణము లచ్చ
రలు సాధ్యు లనెడుని♦ర్జరులు విశ్వే దేవతలు దేవమానులు ♦ లలితనాగు
లట్టులె గరుడులు ♦ ననుపమయశమున నలరుసిద్ధులు హర్ష♦మొలయ సీత
శపథంబు వినఁగోరి ♦ చనుదెంచి రందఱు; వారల రాకను ♦ వరుసఁ గాంచి

తే. సురలు మానులు వచ్చుటఁ ♦ జోద్య మంది
మరలఁ బల్కెను శ్రీరఘు♦మండనుండు;

మయా ప్రవిష్టా, లోకాపవాదకలుషీకృతచేతసా యా త్యక్తా త్వయా, ప్రియతమా విదితాఽపి శుద్ధా-అనిమూ.

దేవవరులార! మునులార! ♦ దివ్యమౌని
పాపనోక్తులచేఁ గల్గెఁ ♦ బ్రత్యయంబు. ౧౦౪ 3408

క. ఐనను హయమేధంబున, మౌనిముఖుల్ గూడియున్న ♦ మహితసభను సీ
జానకి శుద్ధయె యని నా,మానసమునఁ దోఁచుఁ గాక ♦ మరల దృఢముగన్.

చ. అని రఘునాయకుం డనఁగ ♦ నల్లన మంగళదివ్యభూరివా
సనలు చెలంగఁగాఁ ద్రిదశ♦సత్తముఁడౌ పవనుండు నెల్లెడన్
జనములు మోద మొందునటు ♦ సంచరణం బొనరించె నందు; నా
యనిలునితాఁకు నొంది జను ♦ లద్భుత మిద్ది యచింత్యమం చొగిన్. ౧౨౪

క. తలఁచిరి బహువిధరాష్ట్రం,బులనుండి జనవ్రజంబు ♦ మును కృతయుగమం
దలఘుగతిన్ వచ్చెదునటు, వెలసిరి వారెల్ల నట్లు ♦ వింతగఁ గూడన్. ౧౩

క. కని సభ నొకపర్యాయము, జనకజయుఁ దపస్విమలకు ♦ శాస్త్రోక్తముగా
వినుతింపఁబడిన వస్త్రం,బును గాషాయంబుఁ దాల్చి ♦ భూమిని దల్లిన్. ౧౩౪

ఆ. వివర మొసఁగునట్లు ♦ వేఁడ నధోదృష్టి,పాలయఁ జేయుచును వి♦నమ్రముఖంబు
వంచి దోసి లొగ్గి ♦ యంచితభణితి ని, ట్లనియె నెల్ల మనుజు ♦ లాలకింప. ౧౪

సీత సభలో శపథము పలుకుట.

చ *మనమున నెప్పుడేని రఘు♦ముండను రామునిఁ దప్ప నన్య నొ
క్కని నయినన్ దలంపకయ ♦ త్యాస్థలి నుండినమాట సత్యమే
జననిరో! భూమిదేవి! పతి♦సంగతి విడిన కష్టముల్ తొలం
గను వివరంబు నాపయిని ♦ గల్గిన ప్రీతిని నిమ్ము వేగమే. ౧౫ 3414

శా. శ్రీరాముఁడ రఘువర్యు నన్వహము నా♦చిత్తంబునన్ వాక్కులన్
గారాబంబులఁ జేయుకర్మముల ని♦క్కంబ బీతుఁగా నెంచి నే
నారాధించుట సత్యమేని జను ల♦త్యాశ్చర్య మందంగ నా
శ్రీరాజీవదళాక్షుపత్ని యిమతన్ ♦ జేయూఁత శ్వభ్రాకృతిన్. ౧౬ 3415

ఉ. రామునికంటె వేఱగు న♦రప్రవరున్ మది నే నెఱుంగ నం
చీమహితస్థలిన్ నిలిచి ♦ యే నిటు పల్కినమాట సత్యమే
భూమి మదీయవాంఛితము ♦ పొల్లుగఁ జేయక తా బిలంబు నెం
తో మమతం జెలంగి యిడు ♦ డొప్పుగ నిచ్చెదుఁ గాక యీయెడన్. ౧౭

చ. అని యిటు మూఁడుమాఱులు ను♦హానియతిన్ శపథంబు పల్క యా
జనకజ యూరకుండ నొక♦చందమునన్ గన నద్భుతంబుగా
ననుపమమై యనుత్తమము♦నై కడుదివ్యమునై చెలంగు నా
నన మొకఁ డుద్భవించె జన♦సంఘము లొక్కటఁ జోద్య మందఁగన్. ౧౮

* యథాహం రాఘవా దన్యం మనసాపి న చింతయే, తథా మే మాధవీ దేవీ వివరం దాతు మర్హతి-అనియు.

ఆ. అమితవిక్రమమున ♦ నలరారు నాగముల్, ఫణములన్ ధరింపఁ♦బడుచు దివ్య
మైన యాకృతిని మ♦హారత్నభూషిత,మై చెలంగెఁ బీఠ ♦ మద్ది యంత. ౧౯

చ. ధరణియు దివ్యరూపమునఁ ♦ దా నటఁ దోఁచి మహాసనంబుపై
వరగుణసాంద్ర జానకిని ♦ వర్ణితచిత్తను స్వాగతోక్తులం
బరిగతఖేదయై తనరు♦భంగి నొసర్చుచు స్వీయబాహులన్
గర మనురాగ ముట్టిపడఁ ♦ గౌఁగిటఁ జేరిచి యంకమునం గనన్. ౨౦ 3419

ఆ. కూరుచుండఁ బెట్టె ♦ గూరిమి సింహాస,నమున నిట్లు చేర్చి ♦ నాతిమిన్న
సరసగతిని గొని ర♦సాతలంబును జొచ్చె, నట్లు లోని కరుగు ♦ నవసరమున.

క. సుర లెల్లఁ బుష్పవృష్టిం, గురిపించిరి సీతపైనఁ ♦ గొదువపడనియు;
ట్లురుసాధువాక్యముల నం,బర మెల్ల ధ్వనింప నేక♦భంగి నొనరుపన్. ౨౧½

చ. ధ్వని యది యొక్కపెట్టున ది♦వంబును భూమిని నిండె; మేలు మే
లనుచును జానకీ! మహిత♦మౌఁ గద నీదగు శీల మిద్ది యం
చును బహురీతులం బొగడు♦చున్ నభమందున నున్న దేవతల్
స్వనములఁ జేసి రాజసక♦జాత రసాతలసీమ కేఁగఁగన్. ౨౨½ 3422

క. సుర లీగతి హర్షంబునఁ, బరమాద్భుత మంది ధ్వనులఁ ♦ బర్వఁగఁ జేయన్
ధర యజ్ఞవాటగతముని,వరు లెల్లను మనుజపాల♦వర్యులు నరులున్. ౨౩

క. మనములఁ దోఁచెడు విస్మయ,మున నేమియుఁ బల్కలేక ♦ మూర్ధములు చలిం
పను బొలిచిరి బొమ్మలవడు,వున; నంతట నంతరిక్ష♦భూస్థప్రాణుల్. ౨౪ 3424

తే. స్థావరంబులు మఱియును ♦ జంగమములు
దానవులు దీర్ఘతనువులఁ ♦ దగురసాత
లాలయంబులు భుజగమ్ము ♦ లద్భుతంబు
నందె; కొందఱు హర్షించి ♦ రద్ది చూచి. ౨౫½ 3425

క. ధ్యానపరాయణులై యట, మానవవరులందుఁ గొంత♦మంది నిలిచి రా
మానవపతి శ్రీరాముని, మానసములు పొగుడఁ గనిరి ♦ మఱికొంద ఱటన్.

క. జనకజఁ గాంచి యచేతను, లనఁదగి చిత్రంపుబొమ్మ ♦ లట్లుండిరి; భూ
మిని సీత చొరఁగ నొయ్యనఁ, గని యాసభ నున్న మనుజ♦గణములు వగలన్.

ఆ. కలఁగినట్టి చిత్త♦ములను ముహూర్తమా,త్రంబు నిలిచి రట్టె ♦ *తన్ముహూర్త
మఖిలజగము లార్తి ♦ నంది మూర్ఛం బొంది,నట్టు లుండెఁ గదల♦నట్టులంత.

తొంబదియేడవ సర్గము సంపూర్ణము.

---

* తన్ముహూర్తమివార్త్యర్థం సమం సమ్మోహితం జగత్-అనిమూ.

౯౮ - వ సర్గము.

{ శ్రీరాముఁడు జానకికై శోకించి భూదేవిని భస్మముచేయఁ బూని బ్రహ్మచే నివారింపఁబడుట. }

క. జనకజ యట్లు రసాతల,మును జొచ్చుటఁ గాంచి కపులు ♦ మునులును శ్రీరా
మునిసన్నిధి మేత్రేలని,యును, గటకటయంచుఁ బల్కి ♦ రుద్విగ్నులునై. ౧

క. నరపతి యంతట నౌదుం,బరదండం బూఁతగాఁగఁ ♦ బట్టుకొని నిరం
తరబాష్పధార నీక్షణ,సరసిజములు కలఁకఁబాఱ ♦ సన్ననిధ్వనితోఁ. ౧½

క. మోమును వంచి వ్యథాకుల,మా మదితో నింత యనఁగ ♦ ననువుపడని చిం
తామాధ్యంబునఁ దోఁచక, యేమియు సన లేకయుండె ♦ నేడ్పు గదురఁగన్.

మ. చిరకాలం బిటు చింతచేఁ గలఁగుచున్ ♦ జిత్తంబు నిశ్చేష్టతం
బొరయన్ బాష్పము లేకధార లగుచున్ ♦ భూమిం బ్రవేశింప ని
ర్భరశోకంబును గ్రోధముం బెనఁగొనం ♦ బల్కెన్ మహాదీనుఁడై;
భరమై యిప్డపూర్వశోక మిది నా♦స్వాంతంబుఁ గుందించెడున్. ౩½

ఉ. నే నిటు చూచుచుండ ధర♦ణీసుత నాదగు భాగ్యలక్ష్మి నా
జానకి భూమిలో నడఁగెఁ ♦ సాగరవర్యముఁ దాఁటి మున్ను లం
కానగరంబునన్ దనుజ♦కాంతుని జంపి మహార్తి మున్ను నా
మానినిఁ గంటిఁ బ్రీతిమెయి ♦ మామకదోర్బలశక్తితోడుగన్. ౪½ 3433

చ. సురలును మానివర్యులును ♦ జూచుచు నుండఁగ నగ్నిశుద్ధయా
తరుణిని నేనయోధ్యకు ని♦తాంతముదంబునఁ దెచ్చుకొంటి నీ
తరుణమునందు నిచ్చట నె ♦ తా నడఁగెం గద సభ్యులార! మీ
రరయుఁడు నాదుశక్తి నిట ♦ నట్టులు పూర్వము నేను బూనికన్. ౫ 3434

ఉ. దానవనేతఁ జంపి వని♦తామణిఁ దెచ్చిన నాకశక్యమే
పూనిక భూమి తోడుకొని♦పోయిన సీత మరల్చుటల్ కనం
గా నిఁక నోధరారమణి ♦ క్రమ్మఱ నాదయితామణిన్ వగం
బూనిన నాదుచిత్తమున ♦ భూరితరక్రుధ పుట్టకుండఁగన్. ౫½ 3435

మ. మరలం దెచ్చి యొసంగు మిట్టిపనికిన్ ♦ మా అత్త నీవున్న వి
స్ఫురరోషంబుఁ గనంగఁజేసెదఁ జుమీ ♦ పూర్వంబె నారోషముం
బరమాశ్చర్యము నొంది చూచితివిగా ♦ పంతంబు నీకేల? యో
ధరణీ! యత్తవు నాకు నేమనక క్రో♦ధం బింత వారించితిన్. ౬ 3436

చ. జనకుఁడు నాకు మామ మును ♦ సత్క్రతుకార్యమునన్ హలంబు చేఁ
గొని నిను దున్నుచున్ బడసెఁ ♦ గోమలి సీతను; గాన మేదినీ!
*జనకజ నాకుఁ జూపు మది ♦ శక్యముగాదని తోఁచెనేని న
న్ననువుగఁ ద్రోవఁ జూపి దయి♦తాంతికమున్ వసిఁ జేర్పు మిత్తరిన్. ౭½

* తస్మాన్నిర్యాత్యతాం సీతా వివరం వా ప్రయచ్ఛ మే-అనియు,

మ. బలిసద్మంబున నాకపృష్ఠమున నే ♦ వాసంబు గావింతు నా
జలజాతేక్షణఁ గూడి; విష్ణుఁడయితా! ♦ చాలింక నాలస్య మ
ర్మిలి సీతం గొనిరమ్ము జానకిని యీ ♦ రీతిన్ మదిం గోరుచున్
గలఁతం బొందితి మోహవారినిధి ని ♦ క్కంబే నొగిన్ మున్గితిన్. 3438

మ. ధరణీ! యున్నది యున్నయట్లు విలస ♦ ద్ధమ్మిల్ల నాప్రేయసిన్
ద్వరగాఁ దోడ్కొని వచ్చి నా కొసఁగు మిం ♦ తం జేయవే నిన్ను భూ
ధరసంఘంబులతో వనావళులతో ♦ దర్పంబు పొంగంగ ని
ర్భరబాణంబుల నీఱుచేసెదను [1]నే ♦ రాముండనే యైనచోన్. 3439

క. ధరణీ! నీయీరూపము, ద్వర నే విదళింప నెల్ల ♦ తావుల జలమే
పరికింప వెలయుఁ జుమ్మీ, పరమాద్భుతశక్తిఁ జూపఁ ♦ బడుఁ గాక యిఁకన్.

చ. [జనకజకోసమై ధరణి ♦ సత్త్వము దూలఁగఁ జేసి దీని నా
వననిధిలోపలం గలిపి ♦ వైచెద లక్ష్మణ! చాపవర్యమున్
ఘనతరసాయకంబుఁ ద్వర ♦ గాఁ గొనిరమ్ము; భయంబు లేక మే
దిని యిటులున్న దిక్షణమె ♦ దీనిమదంబును జెండి వైచెదన్.] 3441

చ. అని యిటు లోకకృత్స్నమహి ♦ తాన్వయవార్ధినిశాకరుం డెదం
బెనఁగొను క్రోధశోకముల ♦ భీమతరంబుగఁ బల్కి; నాతనిన్
మనమున సమ్మదంబు నణు ♦ మాత్రము లేకయె దుఃఖవార్ధిలో
మునిఁగినవానిగా నెఱిఁగి ♦ మోమున దీనత దోఁప బ్రహ్మయున్. 3442

చ. సురగణయుక్తుఁడై పలికె ♦ సువ్రత! శ్రీరఘురామ! నీవె యి
క్కరణిని దీనుభంగిని ని ♦ కామగురువ్యథఁ బొందవచ్చునే?
సురలకు మున్ను చెప్పినది ♦ చొక్కముగా మదిలో స్మరింపు నీ
నిరుపమపూర్వభావమును ♦ నేర్పుమెయిన్ స్మరియింపు మిత్తఱిన్.

సీ. శత్రుకర్శన! మహా ♦ సత్త్వవిభాసురబాహూ! మహాత్మ! నీ ♦ పరమరూప
మును స్మరింపఁగఁ జేయఁ ♦ బూన నత్యుత్తమమగుచు దుర్ధర్షమై ♦ యలరు నీదు
ముందటిదగు జన్మ ♦ మున నున్న వైష్ణవ తనువుఁ దలంపు మి ♦ త్తరుణమందె;
జానకి యీసీత ♦ సాధ్వి యభిన్నత్వమునఁ దగు శ్రీదేవి ♦ యనుపమాన

తే. పరమపావని నీ కన ♦ పాయిని యగు;, నీవె నీయాశ్రమంబను ♦ నిట్టితపము
బలిమి వైష్ణవపదసుఖ ♦ వార్ధి మున్గి, నందు మరల నీసంగతి ♦ నొందఁగలదు.

క. వినుమా సంశయలేశం,బును బొందకు విష్ణులోక ♦ మునయందే క

1 సపర్వతవనాం కృత్స్నాం విధమిష్యామి తే స్థితిమ్, నాశయిష్యామ్యహం భూమిం సర్వమాపో భవం త్విహ-అనిమూ. నే రాముండనే యైనచోన్=అన్నది మూలార్థమును సార్థకము చేయునది కావున నధికముగాఁ జేర్పఁబడినదని యెఱుంగఁదగు.

ల్గును గాని యీసభాంతర,మునఁ గల్గదు సంగమంబు ♦ మునినుతచరితా!.

క. నాపలుకుజాడ లెఱుఁగుము, యీపరిమన్మథ్యమునని ♦ యీకావ్యమె చూ
నీపావనచరితామృత, మేపారం గ్రోలఁ జేయ ♦ నెసఁగు నసమమై. ౧౭ 3446

క. కావ్యములలోన నుత్తము,కావ్యంబై వేదసార♦కలితం బగుచున్
భవ్యంబై సాంగముగా, దివ్యకథారసము నెల్లఁ ♦ దెల్పుం జుమ్మీ. ౧౮

తే. సంశయం బింతయును లేదు ♦ జన్మము మొద
లఖిలసుఖదుఃఖసేవన ♦ మంతముగను
దెలుపుఁ గాఁగల కృత్యముల్ ♦ తెలుపఁదగిన
యుత్తరాహ్వయకాండ మా♦యోగివరుఁడు. ౧౯ 3448

క. ఒనరించె నాదికావ్యం, బనఘా! యీకావ్యమా స♦ముంచితగాథల్
నినుఁ గూర్చియె యలరారెడు, ననుపమతావకయశంబు ♦ నవనిం జాటున్.

తే. కావ్యములలోన నెల్ల రా♦ఘవుఁడు తప్ప
నద్యశంబును బొందఁగాఁ ♦ జాలఁ డెవఁడు
మున్ను తెలిపితి దేవత ♦ లున్నతజని
నీకు నీవార్త లెల్లను ♦ నేను రామ'. ౨౦ 3450

క. ఇది దివ్య మద్భుతాకృతి, యిది సూనృతవాక్యసంఘ ♦ మిది యజ్ఞానా
స్పదరహితమంచు నెఱుఁగుము, విదితం బీకావ్య మెల్ల ♦ విబుధవినుతమై.

క. పురుషవరేణ్యా! నీవన, నిరుపమధర్మాభినిరతి♦నిం దగు దేవే
శ్వరుఁడవు భవిష్యగాథను, బరమాదృతి మీఱ వినుము ♦ ప్రముదముగల్గున్.

క. అనుపమకీర్తీ! రామా,యణమునఁ దగు శిష్టగాథ ♦ హారితరంబై
తనరెడు నుత్తరకాండం, బనుపేరున; మునులఁ గూడి ♦ యద్దానిఁ దగన్. ౨౨

క. వినవయ్య! భూరితేజా', యనుత్తమంబైన కథను ♦ నన్యులు దీనిన్
వినఁ దగరు రాజమునివై, తనరారెడు నీవె వినఁగఁ ♦ దగుదువు వీరా!. ౨౩

చ. అని యిటు లాదృతిం బలికి ♦ యంబుజసంభవుఁ డెల్లలోకసం
జనితసుకీర్తి దేవముని♦సత్తములం గుమిఁగూడి రాఁగ నా
త్మనియుతవాసభూమికి న♦మానుషమూర్తిని రాము నెంచుచుం
జనియెను; యజ్ఞవాటగత♦సాధునుతుల్ మహనీయకీర్తులున్. ౨౪ 3455

తే. బ్రహ్మలోకార్హులును నగు ♦ పరమమహాను, లావిరించిని సెలవీయ ♦ నడిగిమరలి
రాభవిష్యమహాగాథ ♦ నాలకింప,రాముఁ డున్నట్టి యాయధ్వ♦రమున కెలమి.

క. [నిరుపమకీర్తిని జక్కఁగ, ధరణిని నింపంగ నిల్వఁ ♦ దా రొప్పఁగ వ
చ్చిరి; వారివెనుక వసుధాం,తరమున వెలువడియె నొక్క♦ధ్వని యసదృశమై.

క. రామా సంతాపంబును, నీమెయిఁ బొందంగ నేల? ♦ యిట్టిపనికిఁగా
*నామార్తాండతనూజుఁడె, యా మానని కారణంబె ♦ యంచుఁ దలఁపుమా.

---

* కృతాంతో హ్యత్ర కారణమ్-అనిమూ.

చ. జనకజఁ గోరుదేని ధర ♦ సల్పిన యత్న మిదెల్ల వ్యర్థమై
చను; మరలన్ ధరిత్రిసుత ♦ త్స్థలిఁ గాంచుట దుర్లభంబు నీ
వనితయు విష్ణులోకమున ♦ వాసముచేయుచు నీదురాక నె
మ్మనమునఁ గోరుచున్నయది; ♦ మర్త్యమునన్ సుఖ మెల్ల నెప్పుడున్. ౩౦½

క. మనుజులఁ బొందఁగఁ జేయును, వినుము స్వధాలోకమందుఁ♦బితరు లమితభో
జనులును దృప్తిం బొందం,గను జేయుచునున్న దామె ♦ గాదే? రామా!. ౩౧

సీ. విష్ణువై తగునీదు ♦ విమలవక్షంబున నిరతంబు లక్ష్మియై ♦ నెమ్మి నుండు
స్వర్గవాసంబునఁ ♦ బరఁగుసిద్ధులతల వసియించుచుండు నా♦వారిజాక్షి
కావున వైదేహిఁ ♦ గాంచునాకాంక్షను వదలుమా! శ్రీరామ! ♦ వసుమతీశ!
జానకీసుతులఁ గు♦శలవులఁ జూడుమా వాల్మీకికృతము శు♦భంబు సత్య

తే. మనగుకావ్యంబుఁ జక్కఁగా ♦ వినఁగఁ దగును
గాఁదగినకార్యముల నెల్లఁ ♦ గనఁబఱచెడు
నుత్తరాహ్వయకాండంబు ♦ నొగి వినంగఁ
దగు ననుచు బ్రహ్మ వచియించె ♦ దాని వినుము.] 3౨½ 3461

చ. అని యిటు భూమి పద్మజని ♦ యాడినపల్కుల నాలకించి చ
క్కనివి శుభావహంబులును ♦ గాఁదగునంచుఁ దలంచి తేజముం
దనరఁగ వాల్మికిం గని యు♦దారతరంబగు పూన్కి నిట్లనున్;
మునివర! బ్రహ్మలోకమునఁ ♦ బొల్చు మహర్షులు వేడ్క మీఱఁగన్. 3౩

క. వినఁ దలఁచినారు శిష్టం, బనఁదగు భాగంబు నుత్త♦రాహ్వయకాండం
బును గాన నెల్లినుండియె, వినిపింపం దగును దాని ♦ విస్తృతి మీఱన్. 3౩½

క. అని శ్రీరాముఁడు పల్కిన, విని యట్లే చేయువాఁడ ♦ విశ్వనుతా! యం
చును బల్కి కవలఁ దోడ్కొని, చనియెను వాల్మీకి పర్ణ♦శాలకు నంతన్. 3౪

ఆ. అచటిజనుల వదలి ♦ యామాని యరుగంగ
జానకిన్ గుఱించి ♦ సాంద్రశోక
మునఁ దపించి లోక♦మునఁ గల్గు నపవాద
భయము నొందఁ గడచెఁ ♦ బతికి రేయి. 3౪½ 3465

తొంబదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౯౯ - సర్గము.

శ్రీరాముఁ డశ్వమేధమును బూర్తిచేసి కొడుకులతో నయోధ్యను బ్రవేశించుట.

క. అనుగతసంతాపభరం,బున రాత్రిని గడపి భాను♦మూర్తి తొలిన గం
బునఁ దోఁప మునులఁ బిలువం, బనిచి కుమారులను బిల్వఁ♦బంచి కొలువునన్.

క. అనుమానపడక చక్కఁగ, వినిపింపుఁడు గానభణితి ♦ వేడుక నని చె
ప్పిన నంత మహిమచేఁ దగు, మునివర్యులు కూరుచుండ ♦ మోదముపొంగన్.

క. ఉత్తరకాండము కుశలవు, లత్తఱిఁ జక్కంగఁ బాడి; ♦ రంతట రాముం
డుత్తలపాటున జానకి, చిత్తమ్మునఁ దోఁచువగల ♦ క్షితిఁ జొచ్చుటచేన్. ౨౪

క. నూనృతవైభవమునఁ దన, మానస మొప్పంగ సీత ♦ మానక చనె నం
చానృపుఁడు తలఁచి దుఃఖము,చే నెంతయుఁ గలఁగిపూర్తిఁ ♦ జేసెం గ్రతువున్.

క. క్రతుపూర్తిచేసి శ్రీరఘు,పతి సీతను గానలేక ♦ పాడఱినగతిన్
క్షితి యెల్లఁ దోఁపఁగా స,న్మతి శాంతిం బొందక వగ ♦ మానకయుండెన్.

క. నరపతుల నందఱిం గపి,వరులను భల్లూకదనుజ ♦ వరులను మనుజో
త్కరముల మర్యాద తగన్, ధరణీపతి పంపె వినయ ♦ ధనుఁడై ప్రీతిన్. ౩

తే. ధరణిదివిజుల కెల్ల వి ♦ త్తంబు లొసఁగి
పనిపె; నీరీతి హయమేధ ♦ మును నొనర్చి
విధిని బరిపూర్తి నొందించి ♦ విభుఁడు సర్వ
రాష్ట్రవాసులఁ బంపి వి ♦ శ్రాంతి లేక. ౩౪ 3472

చ. తరుణిని జిత్తసీమ నిడి ♦ తద్గతభావుఁడునై యయోధ్యకుం
ద్వరపడిపోయె వెంబడి సు ♦ తద్వయ మొయ్యన రాఁగ; నిశ్చితా
ధ్వరుఁడయి నెమ్మనంబునను ♦ దారను వేఱొకదానిఁ గోర కా
పరమపతివ్రతామణినె ♦ ధ్యానమునందు సతంబు నెంచుచున్. ౭౪ 3473

క. ప్రతినవమున భార్యార్థము, హితకారిణి జనకతనయ ♦ యెప్పగిదిఁ దగున్
బ్రతికృతిఁ గాంచనమున ను,న్నతిమీఱ నొనర్చుకొనుచు ♦ నైజమహిమచేన్.

క. దశవర్షసహస్రంబులు, దశరథతనయుండు భక్తి ♦ తాత్పర్యములన్
యశ ముర్విఁ నిండ హయమే,ధశతములను జేసె బహుళ ♦ దక్షిణ లిడుచున్.

సీ. అశ్వమేధముల సం ♦ ఖ్యకుఁ బదిరెట్లుగా బహుదక్షిణాన్విత ♦ వాజపేయ
ముల నొనరించె; ని ♦ మ్ముల గోశతంబుల బహుధనంబులభక్తి ♦ వ్యయ మొనర్చి
కీర్తిని గోరి య ♦ గ్నిష్టోమముల నతిరాత్రంబులం దక్కు ♦ క్రతువరముల
నొనరించె; సిరిచేత ♦ నొప్పునారాఘవుం డిట్టులు మహిమచే ♦ నెసఁగి ధర్మ

తే. తత్పరుండయి క్షత్త్రియ ♦ తల్లజుఁడయి
ధరణిఁ బాలించుచుండంగ ♦ జరగెఁ గాల
మెల్ల కపిరాక్షసులు మహా ♦ భల్లుకములు
రామశాసనమును స్వశి ♦ రములఁ దాల్చి. ౧౧౪ 3476

క. పరిపాలించిరి గాజ్యము, ధరణీశులు ప్రతిదినంబు ♦ ధర్మంబున శ్రీ
కరు రాము మోదమందెడు, కరణిం జేయుచును భూరి ♦ కరుణాత్ములై. ౧౨

ఉ. కాలము తప్పకుండ జన♦కాండము మెచ్చఁగ వృష్టి నిచ్చుచుఁ
గ్రాలుచు ఖ్యాతి మేఘుఁ డిలఁ♦ గాంచె సుభిక్షముగాఁ దనర్చె నా
కాలము; దిక్కు లెల్లను ని♦కామము స్వచ్ఛముగాఁ గనంబడెన్
మేలగు; హృష్టపుష్టులను ♦ మించి పురంబులు గ్రామముల్ తగెన్. ౧౩

చ. ధరణి నకాలమృత్యువులు ♦ తప్పెను వ్యాధులు ప్రాణికోటు లా
తురమును బొందఁజేయుచును ♦ దోఁపక యుండెను; రామచంద్రుఁ డా
ధరణిని బ్రోచుకాలమున ♦ దారుణకృత్య మదేది గాని యే
నరుననుదోఁపకుండె; జన♦వర్ణితమై తగె రామసంపదల్. ౧౪ 3479

ఆ. చాలకాల మిట్లు ♦ సాగిన రఘురాము, తల్లి కీర్తిధుర్య ♦ తనయపౌత్ర
సహితయై నమస్త♦సన్మానములఁ బొంది, యుండి ధరణి వదలె ♦ నొక్కనాఁడు.

తే. ఆమెవెంట సుమిత్రయు ♦ నామెవెంట, భరతుతల్లి కైకేయియు ♦ ధరణి వదలి
కీర్తి నిల నిల్పి పోయి ర♦కృత్రిమవిధి, ధర్మములఁ జేసి స్వర్గలోక♦ధామమునకు.

క. సురపురి దశరథుఁ డలరుటఁ, దరుణులు ముగ్గురును భర్త♦దాపున నెంతో
సిరు లలర మోదముం గని, పరతరధర్మైకసిద్ధి ♦ నొందిరి మనుచున్. ౧౭

క. వారల గుఱించి రఘుభూ,దారకులాగ్రణి యనంత♦దానంబులఁ దా
నోరిమి నొనర్చె భూసుర,వారంబులకుం దపస్వి♦వరులకు భక్తిన్. ౧౮ 3483

చ. పితరులఁ గూర్చి సత్క్రియలఁ ♦ బెంపు వహించుచుఁ జేసె నందు స
క్షితిసురదానయోగ్యములఁ ♦ జిత్రకరంబుల రత్నరాసులన్
బితరులు దేవవర్యులును ♦ ప్రీతిని బొందఁగఁ గోరి యిచ్చె; నీ
గతి నిలఁ బెక్కువర్షములు ♦ క్షేమసుఖంబులు వృద్ధిఁ బొందఁగన్. ౧౯

తే. అఖిలయజ్ఞంబులను జేసి ♦ యఖిలధర్మ
ముల నొనర్చుచు ధర్మముల్ ♦ మూర్తి నొంది
ధరణి నలరారునట్లుగా ♦ ధాత్రి నేలె
రాజచంద్రుండు శ్రీరఘు♦రామమూర్తి. ౨౦ 3485

తొంబదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦౦ - వ సర్గము.

రామాజ్ఞచే గంధర్వరాజ్యముమీఁదికి భరతుండు సేనతో బయలుదేరుట.

చ. గడచెను సర్వమోదకర♦కాలము కొంత, యనంతరంబ యా
పుడమివిభుండు రాఘవుఁడు ♦ పుత్రయుతుండయి కొల్వుసేయున
ప్పుడు చనుదెంచెఁ గేకయనృ♦పుం డనుపంగను దత్పురోహితుం
డుడుపతినాఁగఁ జల్లఁగ మ♦హోన్నతిమించెడు రామపాలికిన్. ౧ 3486

తే. కేకయుండు యుధాజిత్తు ♦ శ్రీకలితుని
నంగిరఃపుత్త్రు గార్గ్యము♦హర్షి నమిత
తేజునిం బంపుచో రఘు♦ధీరునకు న
యుతతురంగంబులం బ్రీతి ♦ నొప్పచుండ. ౨ 3487

క. వరరత్నకంబళంబుల, సురుచిరచిత్రాంబరముల ♦ శుభతమరత్నా
భరణంబుల నొగిఁ బంపం, గర మనురాగమున వానిఁ ♦ గైకొని మునియుౕ.

క. అరుదెంచి తనదు రాకను, నరపతికిం దెలుపఁగ ముని♦నాథుని రాకౕ
బరమాదృతి విని కేకయ,ధరణీశుఁడు మాతులుండు ♦ దయ చెలువారౕ. ౩౪

చ. పనిపిన యామహాధనము ♦ భవ్యతురంగముముఖ్యవస్తువుల్
విని యనురాగ మొంది రఘు♦వీరుఁడు తమ్ములఁ గూడి క్రోశముం
జని ముని నాతిథేయముల ♦ శక్రుఁడు గీష్పతిఁ బూజచేసిన
ట్లనువుగఁ బూజచేసి యతఁ ♦ డాదృతిఁ జూపినవస్తుసంతతిౕ. ౫౬ 3490

క. కని భక్తిని గైకొని య,మ్మునిపతితోఁ గుశలపూర్వ♦ముగ మాతులుఁ గూ
ర్చినవార్త లడిగి యుపవి,ష్టుని ముని గురుతేజు గార్గ్యుఁ ♦ జూచి నృపతియుౕ.

చ. మునివర! మాతులుండు ప్రియ♦ముౕ దెలువారఁగ నేనిమిత్తమై
పనిపెనొ మిమ్ము, దేవగురు♦భంగిని బొల్చెదు మీరు నాగృహం
బున కరుదెంచినంతఁ బరి♦పూతమె యయ్యెను జన్మమన్న; రా
మునిపలు కాలకించి తమి ♦ పొంగఁగ గార్గ్యమునీంద్రుఁ డిట్లనుౕ. ౮ 3492

సీ. వాగ్విదుత్తమ! రఘు♦వర్య! కార్యమురీతి వినిపింతు మీమామ ♦ విన్నవించి
నట్లుగ; గురుబాహు♦వగు నాయుధాజిత్తు పలికె నీరీతి, న♦ప్పలుకులు విని
యట్లు చేయుము మది ♦ కదిసరిపడినచో; గంధర్వరాజ్య మొ♦క్కండు గలదు
ఫలమూలబహుళమై ♦ పరమశోభనమయి సింధునదీపార్శ్వ♦సీమలందు

తే. వెలయుచుండును యుద్ధకో♦విదులు సాయు
ధులును నగు భూరిగంధర్వ ♦ లెలమి దాని
నేలుచున్నారు వారల ♦ కెల్ల రాజు
తనరు శైలూషుఁ డనువాఁ డు♦దారబలుఁడు. ౧౧ 3493

*చ. తనయులు వానికిం గలరు ♦ దారుణసత్త్వులు మూఁడుకోట్లు భూ
వినుతచరిత్ర! వారలను ♦ విక్రమ మొప్ప జయించి తత్పురం
బును గొని యేలవయ్య! శుభ♦ముల్ దగు దాన మఱొండురీతి నా
జనపద మేలరాదు గురు♦సత్త్వులు వారయి పొల్చుచుండుటౕ. ౧౨౪ 3494

క. గురుబాహూ! యీవిషయము, సరియనియే తోఁచెనేని ♦ సాధింపుము నే
నరయ నహితంబు పల్కను, ధరణీశా! యనియె, నన్నఁ ♦ దద్భణితులకుౕ. ౧౩౪

* శైలూషస్య సుతా వీరాస్త్రిస్రః కోట్యో మహాబలాః-అనిమూ.

చ. మనమున హర్ష మొంది రఘు♦మండనుఁ డట్టులె చేయువాఁడనం
చని భరతుం గనుంగొనుచు ♦ నాదృతి దోసిలి పట్టి మానితో
ననియె; మహాత్మ! యీసహజు ♦ లాభరతాత్మజు లిర్వురాదరీ
తనయులు స్వేచ్ఛఁ దజ్జనప♦దంబున నుందురు విక్రమాఢ్యులై. ౧౯౪ 3496

[1]తే. తక్షపుష్కలులను పేర్లఁ ♦ దనరువారు
భరతుమాతులుఁ డివ్వారిఁ ♦ బరమమోద
మలర రక్షింప ధర్మాత్ము ♦ లగుచు భరతు
ముందు నిడుకొని సద్భట♦ముఖ్యులఁ గొని. ౧౭ 3497

క. ఆగంధర్వకుమారుల, నేగతి నట నుండనీయ ♦ కేచినబలిమిన్
బాగొప్ప దేశ మేలుదు,రేగతి ధర్మంబు ధరణి ♦ నెనఁగు నసమమై. ౧౭౪

క. పురములు రెండుగ నిర్మిం,తురు దేశవిభాగ మలరఁ ♦ దోడనె వారిన్
భరతుఁ డట నిల్పి నాకడ, కరుదెంచును ధర్మబుద్ధి ♦ యలరుచు నుండన్.

చ. అని యిటు పల్కి యాభరతు♦నాత్మజవాహిను లెల్ల వెన్కనన్
జనఁదగునంచు నాజ్ఞ యిడి ♦ చక్కని వేళ యిదంచు నప్పుడే
తనసహజాత్మజన్ములకు ♦ దర్పసమగ్రుల కెంతొ పేర్మిఁ ద
జ్జనపదనాయకత్వ మిఁక ♦ శాశ్వతమానని శాస్త్రరీతిగన్. ౧౯౪ 3500

క. ఒనరిచె నభిషేకముఁ జ,క్కని తారాబలము గల్గఁ♦గాఁ దగువేళన్
మునిపతి గార్గ్యుని ముందిడు,కొని భరతుఁడుపూనిక నవుడె♦కొడుకులుబంధుముల్.

క. తనవెంట రాఁగఁ జనియెన్; ఘనబల ముది యింద్రుతోడఁ ♦ గదలుదివిజసే
నను బోలి నగరమును విడి, చనియెన్ భరతుండు ముందు♦చనుచుండ నడిన్.

క. సురలకును దురాధర్షము, గర ముద్దామంబు నగుచుఁ ♦ గదలి చనఁగ నా
యురుబలము వెంట మాంసా,దరమునఁ దగుభూతములును♦దరలెం బూన్కిన్.

తే. సకలరక్షస్సులున్ రాము♦సహజుతోడ
నరిగె [2]రక్తంబుఁ గ్రోలెదు ♦ నాసఁ బూని
భూతవితతులు మాంసంబు ♦ పొత్తుఁ గోరి
దారుణాకారములతోడఁ ♦ దరలిపోయె. ౨౩ 3504

సీ. గంధర్వపుత్రుల♦కమ్రమాంసంబును దినఁగోరి సింహముల్ ♦ దృప్తములును
వ్యాఘ్రవరాహాదు♦లంబరంబునఁ బోవు పక్షులు వేలుగాఁ ♦ బరువు లిడియె;
బలములకున్ ముందు ♦ భయదాకృతులతోడ నీకీతి జంతువు ♦ లేగుచుండఁ
బక్షిదినంబు లా♦బలము లేబాధలఁ గనకుండ మార్గంబు ♦ గడచి చనియె;

---

1 భరతస్య సుతౌ వీరౌ తక్షః పుష్కల ఏవచ-అనిమూ. 2 అనుజగ్ము ర్హి భరతం రుధిరస్య పిపాసవః, భూతగ్రామాశ్చ బహవో మాంసభక్షా స్సుదారుణాః-అనిమూ.

తే. హృష్టపుష్టజనావళు ♦ లెసఁగ నున్న
కేకయాహ్వయరాజ్యమ్ము ♦ వీఁకఁ జొచ్చి
యందుఁ దనరారు సంతుష్టి ♦ కాత్మ నలరె
నంత భరతుండు సేనల ♦ కధిపుఁ డగుచు. ౨౫½ 3505

నూటఱవ సర్గము సంపూర్ణము.

---

౧౧౧ - వ సర్గము.

{ భరతుఁడు గంధర్వుల జయించి కొడుకులకు రాజ్యము పంచి యిచ్చి రామునికడకు వచ్చుట. }

క. విని గార్గ్యసహితుఁడై వచ్చిన వార్తల కాత్మ నలరి ♦ సిరులవెలయు నా
జనపతి కేకయనాథుఁడు, మనమున సంతోష మంది ♦ మంత్రియుతుండై. ౧

క. పరివారముతోఁ దర్వరపడి, యరిగెఁ మేనల్లుఁ గూడి ♦ యఖలబలము ల
చ్చెరువుగఁ దోడనె రాఁగా, నురుతరమాయాబలమున ♦ నొప్పెడురిపులన్.

తే. కామరూపులగంధర్వ♦కాంతులను జ
యించువేడుక నంతట ♦ నేపుమీఱ
నాయుధాజిత్తుతోఁ గూడి ♦ యభ్భరతుఁడు
విక్రమంబున గంధర్వ♦విషయములకు. ౩ 3508

క. చని బలములతో నగరంబున కల్లంతననె నిల్వఁ ♦ బొంగి మహోరో
ధనకాంతులు గంధర్వులు, విని భరతునిరాక భూరి♦వీర్యం బలరన్. ౩½

క. హుంకారంబులను ధనుష్టంకారంబులను దిశల ♦ శబ్దము గలుగన్
బింకములతోడ మార్కొని, రింకం బోవచ్చునెచటి ♦ కీతఱి ననుచున్. ౪

క. జరగెను దుములంబగు సంగర మప్పుడు గగురుపాటు ♦ గల్పించును భీ
కరరీతిఁ గానఁబడుచున్, బరస్పరజయంబు లేక ♦ బళి యనఁదగుచున్. ౪½

తే. సప్తరాత్రము లీరీతి ♦ జయము లేక
సంగరము చేయుచుండంగ ♦ శక్తిఖడ్గ
చాపములు గ్రాహములు గాఁగ ♦ నతతరక్త
ధార లంబుప్రవాహసం♦తతులు గాఁగ. ౫½ 3512

క. మనుజాంగకములు నదిలోఁ, గనుపట్టెడు వస్తువులుగఁ ♦ గ్రాలునదులు పా
ఱెను సర్వదిశల; నంతట, ఘనబలుఁ డాభరతుఁ డప్డు ♦ కడుఁ గ్రోధమునన్.

చ. ధనువున నంత్యకాలమున ♦ దారుణరీతి జ్వలించు నగ్నియే
తనకధిదైవతంబుగను ♦ దార్కొను నస్త్రముఁ గూర్చి శత్రురా
జిని వధియించు నూహఁ గొని ♦ చెచ్చెఱ మంత్రపురస్సరంబుగాఁ
దనరెడుదాని వైచె నది ♦ తద్రిపుజాతము నాక్షణంబునన్. ౭ 3514

క. తనకాలపాశముల న,య్యని బంధింపంగ వార ♦ లానందవర్షా
శ్రునియతధారల కోర్వక, చని రంతకుపురముఁ జేర ♦ నబలయుతముగన్. ౮

తే. క్షణములో మూఁడుకోట్ల భీ♦కరవిరోధి
వరులఁ ద్రుంపఁగ నద్దాని ♦ సురలు గాంచి
విస్మయము నొంది రీలాటి ♦ వీరు లిట్టు
లై రిగా యంచు నస్త్రమా♦హాత్మ్యమునకు. ౯ 3516

చ. వరు లిటు లంత మొందఁ బరి♦పంథియె లేమిని గేకయాసుతుం
డురుబలశాలి యాభరతుఁ ♦ డొప్పుగ రెండుపురంబు లందు భూ
వరమణియాజ్ఞ నేర్పఱిచి ♦ భాగ్యయుతంబుగ నొప్పునందు నుం
చె, రమణ స్వీయపుత్త్రులను ♦ జిత్తమునం గలపేర్మి పొంగఁగన్. ౧౦ 3517

తే. తక్షశిలయను పురమునఁ ♦ దక్షుఁ డనెడు
తనయునిం బుష్కలావతి ♦ యనుపురమునఁ
బుష్కలుని నుంచె గంధర్వ♦భూమి రెండు
గా విభాగించి రత్నసం♦కలితములుగ. ౧౧ 3518

క. ధనపూర్ణములుగ ఫలయుత, వనపూర్ణంబులుగ నొప్పి ♦ వరపురములు రెం
డును స్పర్ధఁ బూని గుణవిత,తిని మించుచు రుచిరములయి ♦ దివ్యంబులునై.

తే. కృత్రిమవ్యవహారంబు ♦ లెన్న లేక, యుపవనంబుల నానాళి ♦ నొప్పు; విపణి
వీథులను బాగుమీఱిను♦విస్తృతిఁ గని,సౌధహర్మ్యగృహంబుల♦సముతమీఱి.

క. ప్రాసాదవిమానంబుల, భాసిలి దేవాలయముల ♦ వరుసను రుచిరం
బై సకలవస్తుసంయుతి,చే సమధిక మగుచుఁ జూడఁ ♦ జిత్రంబగుచున్. ౧౪

తే. తాళవంజులతిలకత♦మాలముఖ్య
తరునికరశోభితంబయి ♦ తగు పురద్వ
యమునఁ దనయుల నుంచి పం♦చాబ్దము లట
నుండి రామానుజుండు శౌ♦ర్యోన్నతుండు. ౧౫ 3522

క. చనుదెంచె నయోధ్యకు రా,ముని జూచెడువేడ్క మిగులఁ♦బొంగఁగ సౌధం
బున నున్నరామచంద్రునిఁ, గనుఁగొని సాష్టాంగమెఱఁగి ♦ కడు భక్తిమెయిన్.

క. తను వొందినధర్మంబునఁ, గనుపట్టెడు రాముఁ జూచి ♦ కంజభవుండే
యని మ్రొక్కి వానవునివలెఁ, దనవృత్తం బెల్ల నడుగఁ♦దా వినిపించెన్.

క. తనయులఁ బురయుగ్మంబున, నునుచుటయును వైరివితతి ♦ నోర్చుటయును జె
ప్పిన రాఘవుండు నెమ్మన,మునఁ బ్రీతిం బొంది మెచ్చె ♦ బుధనుతుఁ డంతన్.

నూటయొకటవ సర్గము సంపూర్ణము.

౧౦౨ - వ సర్గము.

{ లక్ష్మణతనయులను కారుపథదేశమున నిల్పి రాముఁడు భరతలక్ష్మణులను ప్రయాణమును జేయుట. }

క. తనయత్నము ఫలియించిన, దని తమ్ములతోడఁ గూడి ♦ యామోదంబుం
గని యద్భుతమై పొల్చెడు, ననూనవాగమృత మొప్ప ♦ నని లక్ష్మణుతోన్.

సీ. నీకుమారులు వీరు ♦ నిఖిలధర్మవిదుత్తములు చంద్రకేత్వంగ♦దులు పటిష్ఠ
విక్రమాఢ్యులు గాఁగ ♦ వెలయుచు నున్నారలటుగాన నభిషేక ♦ మాచరింతు
రాజ్యంబుఁ బాలింప ♦ రమ్యదేశం బొండు నిర్ణయింపుం డది ♦ నెమ్మి నిడఁగఁ
జాలి యసంబాధ♦మై లలి నొప్పనో మనబాలకులనుండి ♦ మనుజపతుల

తే. కేని మున్యాశ్రమంబుల♦ కేని బాధ
కలుగకుండంగవలయు న♦ట్లులరు దేశ
మొకటి తెల్పుండన న్విని ♦ యురుతరంపు
భక్తి భరతుండు నన్నతోఁ ♦ బలికె నిట్లు. ౪ 3527

క. నిరుపద్రవంబు రమ్యము, సరసజనాకీర్ణమునయి ♦ తనుఁ గ్రాలు ననో
హరవస్తునిబిడమై సా,ధురతిం దగు కారుపథము♦తోయసమృద్ధిన్. ౫ 3528

క. పుర మాదేశంబున నో,ధరణీశ్వర! యంగదునకుఁ ♦ దగు నిర్మింపన్
సురుచిరశశికాంతమనో,హరనగరము చంద్రకేతు ♦ వను తనయునకున్. ౬

క. ఒనరించి యందు వారల, నునుపం దగునంచు భరతుఁ ♦ డొప్పుగఁ బల్కన్
విని రాముఁ డద్ది తగినదె, యని తాను గ్రహించి దేశ ♦ మది చారుమతిన్.

తే. చక్క విభజించి యంగదు♦సాధుమతిని,నందునుంచెను,సంగదీ♦యాఖ్యపురము
తన్నివాసమునం బొల్చె ♦ దాశరథియుఁ, బరహితంబగుకృత్యత♦త్పరుఁడుగాన.

ఆ. చంద్రకేతువునకు ♦ శౌర్యధుర్యునకు ని,తాంతధర్మమతికిఁ ♦ దగిన దనుచు
మల్లదేశమందు ♦ మహిమచేఁ దగుపుర, మొక్కఁ డమహ చేసి♦యునిచె నందు.

క. అది చంద్రకాంతపురమన, విదితంబయి స్వర్గపురికి ♦ వేయిమడుఁగు లో
ప్పిదమున నధికంబై తగెఁ;, దదనంతర ముల్లములను ♦ దాశరథు లోగిన్. ౯

క. పరమప్రీతిం గాంచిరి, పరదుర్జయు లగుట వారు ♦ పరికించి యనం
తర మభిషేక మొనర్చిరి, వరతనయుల కిరువురకు స్వ♦భావహితులకున్. ౧౦

క. ఈరీతి నాకుమారుల, కారాముఁడు రాజ్య మొసఁగి ♦ యురుగుం డని పెం
పారం బల్కుచు నంగదు, మారాభుని బళ్ళిసుంపు♦మహి కరుగంగన్. ౧౧

తే. చంద్రకేతువు తద్భాగ♦జనపదమున
కరుగఁ దగునంచుఁ బల్కె; నా♦యంగదునకుఁ
దోడుగా లక్ష్మణుఁడు భర♦తుండు చంద్ర
కేతువునకు సాయముగ నే♦గిరి ముదమున. ౧౨ 3536

క. చని యంగదీయపత్తనమున సంవత్సరము నిల్చి ♦ భూరిబలుండై
తనయుఁడు రాజ్యం బేలఁగఁ, గని మరలి యయోధ్యఁ జేరె♦క్ష్మాపతిఁగనఁగన్

చ. భరతుఁడు వత్సరంబు నటఁ ♦ బౌరుష మూని తనూజుఁ డేలఁగాఁ
బరమముదంబునం గని వి♦భాసుర తేజుఁడు వీఁడు గాన నేఁ
బురమున కేగవచ్చునని ♦ బుద్ధిఁ దలంచి యయోధ్యకేగి భూ
వరమణిపాద కంజముల ♦ భక్తిని గొల్చుచునుండెఁ బ్రీతితోన్. ౧౪ 3538

చ. భరతుఁడు లక్ష్మణుండు రఘు♦వర్యునిపాదము లాశ్రయించుటే
నిరుపమమౌ వ్రతం బనుచు ♦ నెమ్మదులందుఁ దలంచి ధర్మత
త్పరులయి కాలమేగినవి♦ధంబు నెఱుంగక యుండి; రంత నీ
వరుసఁ బదా సహస్రములు ♦ వర్షము లేగె ముహూర్తమట్లుగన్. ౧౫

క. పురజనులకార్యములఁ ద,త్పరమతిఁ గనుఁగొనుచుఁ బూర్ణ♦ధన్యమనసులై
సిరిఁ దగి తేజము లొప్పఁగఁ, బరఁగిరి శౌర్యముల నిలను♦ బ్రథితులనగుచున్.

తే. అధ్వరంబుల నాహుతు ♦ లలర వేల్వ
వెలయు త్రేతాగ్నులట్టు లు♦జ్జ్వలతనుద్యు
తులను వెలుఁగొందుచున్ సోద♦రులు నలుగురు
పొలిచి రాకాలమున జను ♦ లలరునట్లు. ౧౭ 3541

నూటరెండవ సర్గము సంపూర్ణము.

---

౧౦౩ - వ సర్గము.

మునిరూపమున నీశ్వరుఁడు వచ్చి శ్రీరామునితో రహస్యముగ భాషించుట.

క. చిరకాలము ధర్మపథ,స్థిరులగు నవ్వారలకును ♦ జెల్లె నవల నీ
శ్వరుఁ డొకమునివేషంబును, ధరియించి యయోధ్యఁ జేరి♦ద్వారస్థలినిన్. ౧

క. నిలుచుండి ధైర్యమునఁ దగి, విలసద్యశ మొప్పు నున్న ♦ వీరు సుమిత్రా
లలనాతనయుని లక్ష్మణు, సులలితమతి నచట నుండఁ ♦ జూచి మహాత్మా!. ౨

ఆ. కార్యగౌరవమున ♦ క్ష్మాపాలుతో మాట,లాడ వచ్చినాఁడ ♦ నధిపతికిని
దెలుపు నాదురాక ♦ తెల్లంబుగాఁ బురా,తనమునీంద్రు నాన♦తిని గ్రహించి.

క. చనుదెంచితి దూతనుగా, నను జెప్పుము రామదర్శ♦నము చేయంగాఁ
బనిపూని వచ్చితిని జుమి', యన నమ్మాటలకు నాత్మ ♦ నలరి యతండున్. ౩

క. త్వరపడి శ్రీరామున క,న్వరమునికార్యంబుఁ దెలియఁ ♦ బలికెను; నృపవరా!
పరమప్రమోదకరధ,ర్మరతా! లోకత్రయైక♦రాజత్కీర్తీ!. ౪ 3546

చ. సరసిజమిత్రతుల్యరుచి♦శాలి తపోధనుఁ డొక్క దూత నీ
పరిసరసీమఁ జెప్పఁదగు ♦ భాషణముల్ గలవంచు వచ్చె; నా

ధరణివిభుండు లక్ష్మణుని ♦ తద్వచనంబుల నాలకించి స
త్వరముగ నమ్మహామహుని ♦ ధన్యమునీశ్వరుఁ దోడితెమ్మనన్. ౬ 3547

చ. విని రఘురాముసోదరుఁడు ♦ వేగమ పోయి స్వదేహకాంతులన్
గనుఁగొనఁ బ్రజ్వలజ్జ్వలన♦కల్పుఁడుగాఁ దగి లోక మెల్ల నో
క్కనిమిషమాత్రఁ గాల్చునటు ♦ క్రాలుమహర్షిని తోడితెచ్చె నా
మునియును రామచంద్రు ద్యుతి♦మూర్తిని గాంచి మనోజ్ఞవాక్యులన్. ౭

క. నరవర! వర్ధిల్లుము! యని, పరమాదృతిఁ బల్కె; రామ♦భద్రుఁడు తేజ
స్స్ఫురితుఁడు పాద్యం బర్ఘ్యం, బురుభక్తి నొసంగి కుశల♦మొప్పునె?యిాకున్.

క. అని ప్రశ్నచేసి కనకా,సనమునఁ గూర్చుండఁ జేయ ♦ సమధికయశుఁడై
తనరారి వాగ్విదుత్తముఁ, డనఘుఁడునగు నమ్మునీంద్రుఁ ♦ డట గూర్చుండన్.

తే. స్వాగతంబె మునీశ్వరా! ♦ యాదరమునఁ
బల్కుమా దూతకృత్యంబు ♦ వైళమ యని;
రాజసింహుఁడు పల్క వి♦భ్రాజమాన
తేజుఁ డామునివర్యుఁ డా♦ధీరుఁ గాంచి. ౧౧ 3551

క. ఇరువురమే యుండఁగని, త్రిగుణంబున నాదురాక ♦ తగుఁ జెప్పంగా
*ధరణీశ! యస్మదుక్తుల, నరుఁ డెవ్వఁడు గాని వినఁ గ♦నన్ వధ్యుండౌ. ౧౨

ఆ. ఇట్లు చేయఁ బ్రతిన ♦ నిపుడు చేయుదువేని, నే వచించువాఁడ ♦ నీకు నాదు
రాక యనిన నట్లె ♦ రాముఁడు శపథంబు, చేసి లక్ష్మణునకుఁ ♦ జెప్పె నిట్లు

క. ద్వారముకడ నీ వుండుము, యేరిని రానీయఁ గూడ ♦ దిరువుర మిచటం
జేరుదుము సుమ్ము మానుడు, లేరైనన్ వినఁగ రా ద♦హీనగుణాఢ్యా!.౧౪

క. వినినన్ మముఁ జూడంగాఁ, జనుదెంచినఁ జంపు నట్లు ♦ శపథము నేఁ జే
సినవాఁడ ద్వారమం దే,మనుజుని నుంపకుము నీవె ♦ మరియాద తగన్. ౧౫

ఆ. నిలువు మంచుఁ బలికి ♦ నెమ్మి నాతం డుండ, నింకఁ జెప్పవయ్య ♦ శంక లేక
యోమునీంద్ర! మదిని ♦ నొప్పినదానిని, జంకుపడక నాదు ♦ స్వాంత మలర.

నూటమూఁడవ సర్గము సంపూర్ణము.

---

౧౦౪ - వ సర్గము.

కాలుఁడు విష్ణుమూర్తివని రామునకుం జెప్పి వైకుంఠమునకు రమ్మనుట.

చ. అన విని యామునీంద్రుఁ డపు ♦ డారఘురామునితోడ నివ్విధం
బునఁ బలికెన్; మహాత్మ! నృప♦పుంగవ! యెందుల కేను వచ్చినాఁ
డనో వినవయ్య! తెల్పెదఁ గ♦డంగి పితామహుఁ డంపె నన్ను నో
జనవర! పూర్వభావమునఁ ♦ జక్కఁగ నెన్నుమ యాత్మజుండఁ జూ!. ౧ 3557

---

* య శ్శృణోతి నిరీక్షేద్వా స వధ్యో భవితా తవ-అనిమూ.

సీ. నీమాయచేతనే ♦ నిర్మింపఁబడితిని సర్వహరుండను ♦ శమనుఁ డనఁగ
నలరువాఁడను బంక♦జాకరుం డఖిలేశుఁ డిట్లని పల్కెఁ; న♦హీనతేజ!
జగములఁ బాలింప ♦ సమయం బొనర్చితి పూర్వము నీమాయఁ ♦ బూని లోక
ములఁ బుట్టఁ జేసితి ♦ వలజలరాశిలోఁ బవళించి పుట్టించి♦తివి తొలి నను;
తే. నవల నుదకాళిఁ బవళించి♦నట్టి నాగు, నయ్యనంతుని బుట్టించి♦తాత్మమాయ
నవలగురుబలముల నొప్పు♦నట్టి యిరువు,రను మహాదానవుల జలం♦బునను నీవు
క. జనియింపఁ జేసితివి వా, రనుపమదోర్బలము మీఱ ♦ నమరి మధువనం
గను గైటభుఁ డనఁగాఁ దగి, రనఘా! యువ్వారియస్థు ♦ లంతటఁ బర్వెన్. ౫౪
క. గిరినికరాంచితమగు నీ,ధరణియు నవ్వారిపేరఁ ♦ దగి మేదినినాఁ
బరఁగెను; రవివలెఁ బొల్చెదు, వరనాభిసరోరుహమునఁ ♦ బరమకరుణచేన్.
క. నను బుట్టించితి వంతట, వనజాక్షా! సృష్టిచేయు ♦ పని యెల్లను నా
పనిగా నిడఁబడియెను నే, ననూనతద్భార మూని ♦ యంతట నిన్నున్. ౭౪

తే. జగములకు నెల్లఁ బతివని ♦ సంతతంబుఁ
గొల్చుచుంటిని; భూతాళి♦కోర్కు లొసఁగు
నాకుఁ దేజస్సు నిమ్ము శ్రీ♦నాథ! యనుచు
వేఁడుచుంటిని; నవ్వల ♦ విశ్వరూప! ౮ 3562

సీ. ఆసనాతనభావ♦మందు దుర్ధర్షుఁడవయి నీవు భూతాళి ♦ కభయ మిడుచు
విష్ణుత్వ మొందితి ♦ విశ్వనాథా! యంత నదితిగర్భంబున ♦ నమలతేజ
మలరఁ బుట్టిన యింద్రుఁ ♦ డఖిలజగంబులఁ బాలింప నతనికిఁ ♦ బటుసహాయ
మొనరింప నెంచితి ♦ వుగ్రదైత్యులబాధ నంది తపించెడు ♦ నఖిలభూత
తే. ములను గాపాడ రావణుఁ ♦ గలనఁ జంప
మనుజతను గంటి వీకృత్య♦మున గతించెఁ
బదునొకొండు సహస్రముల్ ♦ వత్సరములు
కొఱఁత లేకుండఁ జాలదే? ♦ క్షోణిపసతి. ౧౧౪ 3563

క. వనజాక్షుండవు నీవే, మనోమయాత్మజుఁడ విష్ణు ♦ మనుజతకు గతిం
చెను బూర్ణాయువు దీనన్, గనుమా కాలంబు దీఱెఁ ♦ గద యని యింకన్.
తే. ఇంకఁ గొంతకాలంబు నీ ♦ విల వసించి
ప్రజలఁ బాలింపఁదలఁచినఁ ♦ బరముదము
నంది వసియింప వచ్చునం ♦ చనియె బ్రహ్మ;
యెంచుమా యిందుఁ జేయంగ ♦ నేది హితమొ. ౧౮ 2565

క. సురలోకజిగీషయె యి,త్తరుణంబునఁ గోరుదేని ♦ ధన్యులు గద? ని
ర్జరులు సుఖంతురు విగత,జ్వరులై విష్ణువగు నీదు♦సన్నిధి మిగులన్. ౧౫ 3566
క. అని యిట్లు బ్రహ్మవాక్యం,బును గాలుఁడు తెల్పు హాస♦మున రాము చెలం

గను సర్వహారణమును నెమ్మనమునఁ గాంక్షించి నృపతి♦మండనుఁ డనియెన్.
క. సురపూజ్యుని వాక్యంబును, బరమార్థము వింటి దానఁ ♦ బరమామోదం
బు రహిం జేకూరె మహా, త్తరమోదము నీదురాకఁ ♦ దనరె మహాత్మా!. ౧౭
తే. ముజ్జగంబులకుం గార్య♦ములు ఫలింప
జనన మొందితి మేలగు ♦ ననఘ! నీకు
వచ్చెదను మర్త్యభూమికి ♦ వచ్చినట్లు
మరల నిజధామమునకు బ్ర♦హ్మానుడిరీతి. ౧౮ 3569
క. మనమున నున్నదియే నీవును దెల్పితి నీదురాకఁ ♦ బొంగె మనము రో
జనలేదు నుంతయున్ నా, కనఘా! సురకార్య మిట్లు ♦ సార్థక మయ్యెన్. ౧౯
క. వనజాసనుండు చెప్పిన,యనువునఁ గార్యంబు చెల్లు ♦ నఖిలము శమనా!
చనవయ్య! శంకయించుక,యును మనమునఁ బొందకుండ ♦ నుదయ్య మలరన్.
నూటనాల్గవ సర్గము సంపూర్ణము.

---

౧౦౫ - వ సర్గము.

రాముఁడు కాలునితో సంభాషించుతఱి దుర్వాసుండు వచ్చెనని లక్ష్మణుఁడు చెప్పుట

క. అని యిట్లు రామచంద్రులు, మనమునఁ గలభావములను ♦ మన్ననతో నా
వనజాననోక్తి గానం,గను బల్కుచునున్నయట్టి ♦ కాలమునందున్. ౧ 3572
క. మునిపతి దుర్వాసుఁడు వచ్చెను రామునిదర్శనంబు ♦ చేయఁగ ద్వారం
బున; కంత లక్ష్మణుఁడు వందనములు నల్పెను భయంబు ♦ తా నొంది విధిన్.
క. రామానుజుఁ గని యిట్లను, నామౌనివరుండు వేగ ♦ యవనీశుని శ్రీ
రాముని జూపుము కోరిక, నామదిఁ గల దద్ది తీర్చు ♦ నాథుఁ డతండే. ౩
చ. అన విని లక్ష్మణుండు పర♦మాంత మునీంద్రుని వందనంబులం
దనిపి వచించె నీగతిని ♦ ధాత్రిసురోత్తమ! కార్య మెద్దియో
వినవలతుం బనేదయిన ♦ వే యొనరింపఁగఁ జాలువాఁడ నా
మనుజవిభుండు కార్యభర♦మగ్నుఁడు గాన క్షణంబు నిల్వుమా. ౪ 3575
చ. విని యిటు పల్కు నానృపతి♦వీరకుమారునిభాషితంబు నా
మునివృషభుండు క్రోధరస♦మున్ వెలిపుచ్చుచు నేత్రవహ్నిచే
తను దహియించువానివలె ♦ దారుణవాక్కుల నిట్లు పల్కె; నా
పనువున రామభద్రునకు ♦ వైశము తెల్పుము నాదురాకనున్. ౫ 3576
తే. ఈక్షణంబున నారాక ♦ నెఱుకపఱుప
నిష్టపడవేని రాజ్యంబు ♦ నీపురంబు
రామునిం గూడ శపియింతు ♦ రామునంత
తిని నిన్ను భరతుని సంత♦తిని విడువక. ౬ 3577

క. మనమునఁ గల్గినక్రోధం,బును నిల్పఁగఁ జాల ననుచు ♦ మునిపతి ఘోరం
బు నిశాతవజ్రకల్పం,బును నగు వాక్యమును బల్కె ♦ మోముకలంగన్. ౮

సీ. మనమున నిట్లు ల♦క్ష్మణుఁడు చింతించె; నీముని నిశ్చయంబిది ♦ మోఘ మరయ
నాకు నొక్కనికె యా♦నరపతి మాటను దాఁటినందులకు నం♦తంబు గలుగుఁ
గాని యందఱ కది ♦ కల్గక యుండెడు; నని చక్కఁగా నెంచి ♦ యమునిపతికి
విన్నవించెను ముని♦వృషభునాగమనంబు విని తమ్ముమాట నా♦విభుఁడు కాలు

ఆ. సాగనంపి భక్తి♦సాంద్రుఁడై యెదురేగి
యత్రితనయుఁ గాంచి ♦ యగ్నివోలెఁ
దనదు తేజమునను ♦ దగ వెల్గు నమ్ముని
కెరఁగి దోసిలొగ్గి ♦ హితము మెఱయ. ౧౧ 3579

క. తెలుపుము మునినాయక! యిమ్ముల వచ్చినకార్య మేమొ ♦ ముందుగ నన న
ప్పలు కాలకించి మునిపతి, యలరుచు నిట్లనియె సూనృ♦తాదృతమనసా!. ౧౨

తే. ధర్మవత్సల! వినవయ్య! ♦ తపము చేయ
వేయి వర్షము లయ్యె నే ♦ వితతదీక్ష
మొదలుపెట్టి, యీదినమున ♦ కది ఫలించె
వలతు నిష్టభోజనము నీ♦వలన నేను. ౧౩ 3581

చ. అన విని రాఘవుండు కడు ♦ హర్షము మీఱఁగ భోజనంబు న
మ్మునివరుకోర్కిరీతిగను ♦ ముందుగ సిద్ధము చేయఁబంచి యా
తని కెఱఁగించె; నంత నమృ♦తం బనఁగాఁ దగు నిష్టభోజనం
బునఁ గడుఁ దృప్తిఁ బొంది *రఘు♦పుంగవు మెచ్చుచు నాతఁ డేగఁగన్. ౧౪

క. తనయాశ్రమంబునకు నా,ముని చన లక్ష్మణుని యన్న ♦ మును కాలునితోఁ
దనచేసిన శపథంబును, మనమున యోజించి దుఃఖ♦మగ్నుండయ్యెన్. ౧౫

సీ. కాలువాక్యంబులఁ ♦ జాల లోఁ జింతించి దుఃఖాబ్ధిమగ్నుఁడై ♦ తోఁప కూర
కుండి యాపద్ధతి ♦ యురుభయంకరరీతిఁ గన్పడ స్మరియించి ♦ కడుఁ దపించి
దీనాననుండయి ♦ మానసం బుత్తలపాటొందఁ బలుకక ♦ పార్థివేంద్రుఁ
డాకణొంతసే పూర♦కుండి కాలునివాక్యపద్ధతి మరల ను♦స్వాంతమందు

తే. నెంచి కార్యంబు లేదని ♦ మించువగలఁ
బొగిలి లక్ష్మణుకూర్మిని ♦ బొగడి యేమి
చేయఁ దోఁపమిఁ దల వాంచి ♦ యాయనూన
యశుఁడు చింతాసముద్రమ♦గ్నాత్ముఁ డయ్యె. ౧౬ 3581

నూటమైదవ సర్గము సంపూర్ణము.

---

* సాధు రామేతి సంభాష్య స్వమాశ్రమ ముపాగమత్, తస్మిన్గతే మునివరే-అనిమూ.

౧౦౬ - వ సర్గము.

రాముఁడు లక్ష్మణుఁ ద్యజింప నతఁడు వైకుంఠమున కరుగుట

[క. మనమునఁ గలవిలపాటును, గనుచున్ మూకత్వ మొంది ♦ కడు నిట్టూర్పుల్
గనఁబడ నశ్రువు లొప్పఁగఁ, *సనుఁ దానే తిట్టుకొనుచుఁ ♦ దహతహపడుచున్].

తే. మోము వాంచి దీనుండయి ♦ సోమురీతి
జలకణము లొక్క మొగిఁ బడ ♦ జాలినొందు
రామునిం గాంచి లక్ష్మణుం ♦ డీమెయిఁ దగఁ
బలికె మధురతరంబగు ♦ భంగి మెఱయ. ౨ 3586

క. గురుబాహూ! నాకొఱకై, పరమంబగు తాప మొందఁ ♦ బని లేదు మహీ
శ్వర! కాలగతులు పూర్వమె, నరులను బంధించి యుంచు ♦ నా విందుముగా.

క. నను విడువుము శపథంబును, జననాయక! చెడక యుండు ♦ చందంబునఁ గా
వను జను శపథము దీర్పని, మనుజులకున్ నరక మబ్బు ♦ మాట లిఁకేలా?.

క. కలదే నాపైఁ బ్రేమము, పలుకక నన్నుం ద్యజింపు ♦ పరమకరుణగాఁ
దలఁచెద సందియ మంచకు, మిల ధర్మము నిల్పుటొకఁడె ♦ హితము మహాత్మా!.

చ. అని యిటు లక్ష్మణుండు పర ♦ మాద్భుతరీతి వచింప మంత్రులన్
ఘనమతులౌ పురోహితులఁ ♦ గ్రన్ననఁ బిల్వఁగఁ బంచి రాముఁ డా
ర్తిని దనయంగముల్ కలఁగఁ ♦ దేకువమాలి వచించె వారితోఁ;
దనకును రుద్రమూర్తికి య ♦ థావిధి సాగినవృత్త మాస్తుఁడై. ౬ 3590

తే. నడుమ దుర్వాసురాకయుఁ ♦ గడఁగి యతఁడు
శపథమును జేయుటయుఁ దెల్ప ♦ సచివవర్యు
లును బురోహితపుంగవు ♦ లును వినియును
బలుక కుండ వసిష్ఠుఁ డు ♦ జ్జ్వలతనుండు. ౭ 3591

క. మనమునఁ జింతించి వచించెను; గాంచితి శాస్త్రరీతి ♦ చే నగ్గురుపా
టును బొందఁజేయు వార్తను, వినిపించెద మీకు సాగు ♦ విరహం బింకన్. ౮

క. అనుజుని కూటమి వదలం, జను నీకు మహాయశంబు ♦ క్షమ గల్గిన యో
జననాథ! వదలుమా నీ,యనుజుని కాలంబు ప్రబల ♦ మై తోఁచెడుఁ జూ!. ౯

క. పరిపాలింపుము శపథము, ధరణిని నద్దానిని వృ ♦ థా చేసిన ను
ర్వర ధర్మము విలయంబగుఁ, జరాచరం బెల్ల ధర్మ ♦ సంతతి నలకున్. ౧౦

ఆ. అద్ది చెడిన నదియు ♦ సంతంబు గను దేవ
మునులు చెడుదు, రమల ♦ ము గద ధర్మ
పథము దానిఁ గాంచు ♦ పద్ధతియే మేలు
శంక యేల? విడువఁ ♦ జను ననుజుని. ౧౧ 3595

---

* సాస్రం నిందమానం ప్రియాప్రియే-అనియూ.

క. పురుషవరా! ముజ్జగములఁ, బరిపాలన మొప్పఁ జేయు♦పద్ధతిఁ గొను సో
దరులక్ష్మణు విడనాడుము, సురమనుజుల స్వప్నమతుల ♦ సారిది నొనర్పన్. ౧౨

క. [మనమున నెంచుము సద్గుణ,ఖనియగు సౌమిత్త్రిఁ బాయఁ ♦ గాదని తలపో
యను జన్మ దేవకార్యం, బునకయి త్వరపడుట లెస్స ♦ భూపాలమణీ!.] ౧౩

చ. అనుజునిపైనఁ గల్గు ఘన♦హార్దమునన్ శపథంబు మానఁగాఁ
జనునె? కకుత్థ్సవంశఘన♦సాగరచంద్ర! ప్రతిజ్ఞ నీవె మా
నిన నృపధర్మ మెల్లఁ జెడు ♦ నిష్ఫలమౌఁ గద రాజ్యపాలనం
బనఘ! ప్రతిజ్ఞకై నిను మ♦హాటవి కంపఁడె తండ్రి యాతతిన్. ౧౪ 3598

క. ఇది ప్రత్యక్షమె కాదే, ముదిమిని గనియున్ మహత్త్వ♦మునఁ బొల్చిన యా
త్రిదివేశసముఁడు దశరథుఁ,డు దగన్ సత్యంబు నూనఁ♦డు గదా? రామా!.

క. నిను విడనాడినశోకం,బునఁ గద? స్వర్గంబుఁ జేరె ♦ భూపతి నీ వా
తనిరీతి సత్యశపథుం, డను పేరును గాంచవలదె? ♦ యార్యగణమణీ!. ౧౬ 3600

తే. మేరుమందరభూధర♦పార మంచె, నీదుసద్యశ మ్మల్లాట ♦ నిఖలజగము
లలరఁగా లక్ష్మణుని బాయ♦వయ్య! సత్య,పాలనంబున వృద్ధిని♦బడయువయ్య!.

చ. అని యిటు లానభాభవన♦మందు సదస్యులు మెచ్చ ధర్మమున్
గనఁబడఁగా వసిష్ఠముని♦కాంతుఁడు పల్కిన నాలకించి యా
యనుజుని గాంచి రాముఁ డిటు ♦ లార్తి వచించెఁ; ద్యజించినాఁడని
న్ననుపమధర్మహానియగు ♦ నన్న భయంబున లక్ష్మణా! యిఁకన్. ౧౮ 3602

క. చనుమా తోఁచినరీతిగ;, నిను వదలుట చంపుటయును ♦ విజ్ఞు లొగి సమం
బని తలఁతురు నా విని రా,ముని వాక్యము బాష్పపూరి♦మునఁ గనులొప్పన్.

క. అన్నకు వందన మొనరిచి, యిన్నాళుల కిట్టు లాయె♦నే యని మదిలో
నెన్నుచు నింటికిఁ బోవక, క్రన్ననసరయూతటంబుఁ ♦ గానం జనియెన్. ౨౦

చ. చని సరయూనదిం గనుచు ♦ సాధుమతిం గరము ల్మొగిడ్చి నె
మ్మనమున రామునిం గనుచు ♦ మాటలు పల్కక యింద్రియంబులన్
దనవశమందు నుండెడు వి♦ధంబున యోగము పూని యూర్పులై
సను వెలిబుచ్చ కందు నవి♦నాశన మాపద మాత్మ నెంచుచున్. ౨౧ 3605

తే. [అక్షరంబు సనాతన ♦ మమలతరము
బ్రహ్మ మవ్యక్తతత్త్వంబు ♦ వాసుదేవ
నామకమునగు తనరూప ♦ మామహాత్ముఁ
డాత్మఁ జింతించెఁ బూనిక ♦ యలరుచుండ. ౨౨ 3606

క. అనుపమయోగసమాహిత,మనసున నిశ్శ్వాసయుక్తు ♦ మహనీయుని నా
తని నచ్చరలును శక్రా,దినిఖిలనిర్జరులు మౌని♦ధీరులు గనుచున్. ౨౩ 3607

క. కురియించిరి సుమవృష్టిని, బరముం డాతండు మనుజ♦పరుల కదృశ్యుం

దురుసత్త్వుండయి తనతను, వరుదుగ గ్రహియించె శత్రు ♦ డాతనిఁ బ్రీతిన్.

క. కొని చనియె స్వర్గమున; కా, వనజాక్షుచతుర్థభాగ ♦ వరము సురపసం
బున కేతెంచుటఁ గని సుర, లనూనహర్షంబు పొంది ♦ యర్చించి రొగిన్.

నూటయాఱవ సర్గము సంపూర్ణము.

---

౧౦౭ - వ సర్గము.

రాముఁడు భరతప్రార్థనమునఁ గుశలవులకుఁ బట్టాభిషేకము చేయుట.

క. అనుజుని లక్ష్మణు నీరీతిని ద్యాగము చేసి నెమ్మ ♦ దిని *వగ శోకం
బును గదురఁ బురోహితు మం, త్రినికరమును బౌరవరుల ♦ ధీరుం డంతన్. ౧

క. పిలిపించి వారితో నిటు, పలికెన్; ధర్మాత్ముఁడైన ♦ భరతుని నీకో
సలదేశంబుల నేలఁగ, నలఘుతరప్రీతిఁ జేయ ♦ నగుఁ బతి గాఁగన్. ౨ 3611

తే. ఇప్పు డభిషేక మొనరుప ♦ నిచ్చగింతు
నీయయోధ్యకుఁ బతిఁజేసి ♦ యే వనంబుఁ
జేర నరిగెద; వస్తువుల్ ♦ సిద్ధపఱుపుఁ
డింకఁ గాలంబుఁ బుచ్చరా ♦ దిపుడె నేను. ౩ 3612

చ. వనమున కేగువాఁడ గురు ♦ భావుఁడు లక్ష్మణుఁ డేగె నట్టు, లా
తనిగతి నొందువాఁడ నని ♦ ధారణిభర్త వచింపఁ బౌరు లా
ర్తిని దలఁబోగ్గి మ్రొక్కి యతి ♦ దీనత సత్త్వము దూలినట్టు లుం
డ నపుడు రామువాక్యములక ♦ డంకకు మూర్ఛిలి యానభాస్థలిన్. ౪ 3613

క. భరతుఁ డొకకొంతసేపటి, కరుదుఃఖము మిగులఁ దెలిసి ♦ యుర్విని గొను నా
దరమును బూనక యిట్లను, ధరణీశా! పల్కవాఁడ ♦ దథ్య మ్మిచటన్. ౫

తే. సత్యమును సాక్షిగా నేను ♦ శపథ మిపుడు
చేయుచున్నాఁడ స్వర్గంబు ♦ సిద్ధ మిదిగో
యనిన నే నొల్ల నిను వీడి ♦ నట్టులైన
రాజ్య మేఁ గోరుదునె రఘు ♦ రామ! యింక. ౬ 3615

క. వీరే కుశలవు లిపు డీ, ధారణిఁ బాలింపఁ గట్టఁ ♦ దగుఁ బట్టంబున్
భూరమణ! కోసలమునకుఁ, దా రాజగుఁ గుశుఁడు నాదు ♦ తాత్పర్య మిదా.

తే. ఉత్తరంబగుకోసల ♦ మొప్ప లవుఁడు
పాలనము చేయఁగాఁ దగుఁ ♦ ద్వరగఁ బోవు
దూత లేగి శత్రుఘ్నుని ♦ దోడితేర
గాఁ దగున్, దూత లీరీతి ♦ గా ననఁదగు. ౭ 3617

---

* దుఃఖశోకసమన్వితః-అనియు.

క. మనపయనము స్వర్గంబున, కని యాలస్యంబు చేయ ♦ కచటు వదలి ర
మ్మని పల్కఁ జనును నాథర,తుని పల్కుల నాలకించి ♦ తొరవువగలన్. ౮

క. పౌరులు మోముల వంచుచు, భూరితరంబైన చింతఁ ♦ బూన వసిష్ఠుం
డీరీతిఁ బల్కెఁ; వత్సా!, భూరమణా! రామచంద్ర! ♦ పురజను లెల్లన్. ౯

చ. ధరణిని దూలినారు జన♦తాహృదయేప్సిత మాత్మ నెంచి యా
దరమున దానిఁ దీర్పఁదగుఁ ♦ దప్పక వారల కప్రియంబు లే
వరునను జేయఁగాఁ దగదు ♦ వారలకోరిక యెట్లొ దాని భూ
వర! వినుమన్న నమ్మునిని ♦ భక్తిఁ గనుంగొని లేచి రాముఁడున్. ౧౦ 3620

ఉ. పౌరులఁ గాంచి యిట్లనియెఁ; ♦ బల్కుఁడు నే నొనరింప నర్హమై
ధారణి శాస్త్రరీతికిని ♦ దా నెటులే నవిరుద్ధమైన య
ట్లారసి తెల్పుఁడీ! యనిన ♦ నాపురవాసులు పల్కి రిట్టు లో
ధారణినాథ! నీ వరుగు ♦ ధాత్రికి వత్తుము తప్ప కే మొగిన్. ౧౧ 3621

చ. పురజనులందుఁ బ్రీతియును ♦ బొల్పగు స్నేహము మీకుఁ గల్గినన్
ధరణిఁ ద్యజించి పుత్త్రులను ♦ దారలఁ గూడి భవత్పదంబు నా
దరమునఁ బొందఁ గోరుదుము ♦ దాని గ్రహింపఁగ నౌను రామ! నీ
వరుగుపథంబు సత్తపము♦నందు వనంబయినన్ మనోజ్ఞమా. ౧౨ 3622

సీ. దుర్గమంబైనను ♦ స్వర్గతుల్యంబగునదిగాని జలధియె ♦ యైనఁ దలఁప
మాకు నిష్టంబగు ♦ నెకడనేగిన వత్తుము మము వీడ ♦ వలనుగాదు
ప్రభువు నీవే కాదె ♦ పరమగతియు నీవె సంప్రీతియును నీవె ♦ సాధుదైవ
తము నీవె మాహృద్గ♦తంబగు కాంక్షయు నీవె మే మెల్లను ♦ నీపరిసర

తే. మున వసింపఁగఁ దలఁతుము; ♦ చనదు మమ్ము
వలదనుచుఁ బల్క నని యిట్లు ♦ పలుకుచున్న
పురజనులదృఢభక్తికిఁ ♦ బొంగి యట్లె
చేయవచ్చు నటంచని ♦ క్షితిపుఁ డనియె. ౧౩ 3623

క. అని యిట్లు పలికి తనదు గ,మన మాదిన మందె యనుచు ♦ మది నెంచి తనూ
జుని కుశుని గోసలంబున,కు నుత్తరపుఁగోసలమున♦కును లవు నునుపన్. ౧౪

క. తనమదిని నిశ్చయించుచు, దినమున నందే కుమార♦ధీరుల కభిషే
కనితాంతమహము గల్గఁగ, నొనరిచె నాపురమునందె♦యొప్ప మెఱయఁగన్.

చ తనయుల నంకమందు నిడి ♦ తాను దృఢంబుగఁ గౌఁగిలించికొం
చును శిరముల్ మహాదృతిని ♦ సొంపు దగన్ స్పృశియించి యంత స్వం
దనములు వేయి యేన్గు లయు♦తంబును లక్షహాయంబులన్ ధనం
బును దమిఁ దుల్యరీతిగను ♦ భూవరుఁ డిచ్చెను బూన్కి మీఱఁగన్. ౧౫

క. ధనముల రత్నంబుల నొ,ప్పినపురముల వారి కొసఁగెఁ ♦ బృథుమోదరసం
బున నొప్పుజనము లలరఁగ, ధనపతినగరంబునాఁగఁ ♦ దనరెడువానిన్. ౧౯

క. తనయుల నిర్వురఁ బంపెను, జననాథుఁడు నృపులఁ జేసి ♦ చయ్యనఁ బ్రీతిన్
జనములఁ బాలింపఁగ వీ,రనిచయపూజ్యులను ధర్మ♦రంజితతనులన్. ౨౦

తే. ఇట్టు లిర్వురఁ దనయుల ♦ నిలకుఁ బాల
కుల నొనర్చి శత్రుఘ్నునిఁ ♦ బిలువ దూత
లను మహావేగవంతులఁ ♦ బనిచె భరతు
వాంఛితమురీతి సొనర♦వర్యుఁ డంత. ౨౧ 3629

నూటయేడవ సర్గము సంపూర్ణము.

---

౧౦౮ - సర్గము.

{ రాముఁడు శత్రుఘ్నసుగ్రీవులు తనతో రా ననుజ్ఞ యొసఁగి హనుమ
ద్విభీషణజాంబవదాదుల భూమి నిల్వ ననుజ్ఞ యొసఁగుట. }

ఉ. రామునియాజ్ఞఁ బూని రఘు♦రామునితమ్ముని గాంచువేడ్క ను
ద్దామబలాతివేగముల ♦ ధాత్రిఁ బ్రసిద్ధిని గన్న దూత లా
భూమిపతీంద్రుఁ డున్నెడకుఁ ♦ బోయిరి త్రోవను జాగుసేయకే
యామధురాపురంబును ద్రి♦యామల మూటను బొంది యచ్చటన్ ౧ 3630

తే. అరినిషూదను శత్రుఘ్ను♦నందుఁ గాంచి,వృత్త మెల్లను దెల్పి; ర♦వీర్వరవరుఁడు
లక్ష్మణత్యాగమును నృప♦లలితు ప్రతిన,కుశలవాభిషేకంబును ♦ గోరి ప్రజలు.

చ. అనుగమనంబు వేఁడ నృపుఁ ♦ డట్టులె చేయఁగ సమ్మతించుటల్
తనయులలోన జ్యేష్ఠుఁడయి ♦ దర్పయుతుండును నౌ కుశాఖ్యు విం
ధ్యనికటమందు భాగ్యములఁ ♦ దద్దయు నొప్పు కుశావతీపురం
బున కధినాథుఁ జేయుట ల♦వుండను చిన్నకుమారు వీరునిన్. ౪ 3632

క. శ్రావస్తి యనుపురంబున, కావిధమున రాజుఁ జేసి ♦ యభిషేకము నా
భూవిభుఁడు చేయుటయు విని, యావిధముననయ్యయోధ్య♦యందలిప్రజలన్.

క. తనతోడ రాఁగ ననుమతి, జనపతి యిడి నిర్మనుష్య♦సంకీర్ణగఁ జే
యను దలఁచుట భరతుండును, దనతో రా స్వర్గమునకుఁ♦దరలఁదలఁచుటల్.

తే. వినియె సర్వము దూతలు ♦ విస్తరించి
తెలుప నాదూత లివ్విధిఁ ♦ దెల్పి యూర
కుండ మహితుండు శత్రుఘ్నుఁ ♦ డుగుజవమున
రమ్మనిన వారిపల్కుల ♦ నెమ్మదిఁ గొని. ౬ 3635

సీ. ఘోరాతిఘోరమై ♦ కులసంక్షయంబగు వార్తకు నెంతయు ♦ వనట నొంది
ప్రజలను రావించి ♦ పరమమునీంద్రుఁడై కాంచనాహ్వయమునఁ ♦ గ్రాలు నట్టి

తనపురోహితుఁ బిల్చి ♦ తద్ద్విజులను యథావిధిగ సత్కరించి ♦ విమలమతుల
నన్నలఁ గూడి తా ♦ నరుగం దలంచుట తెలిపి వారల సమ్మ♦తిని గుమార

తే. యుగళమున కభిషేకంబు ♦ నొప్పఁ జేసి
మధురను సుబాహువునకుఁ గు♦మారులందు
నగ్రజునకు శత్రుఘాతి నా ♦ నలరు చిన్ని
తనయునకు వైదిశం బనఁ♦దగు పురంబు. ౯ 3636

క. పరిపాలింపఁగ నిచ్చి మ,ధురఁ గల వాహినులఁ బంచి ♦ తోడనె వారి
కుర్వర కిచ్చి ధనము నట్టులె, యిరుపురకు నొసంగి వారి ♦ కెల్ల తెఱఁగులన్.

తే. ధర్మములఁ దెల్పి మధురయం♦దర్మిలిఁ దన, జ్యేష్ఠపుత్రు సుబాహుని ♦ జిన్నతనయు
వైదిశంబను పురమునఁ ♦ బాలకులుఁగ, నుండ నియమించి తాఁ గోవ♦ నుద్యమించి.

క. అరదం బొకండు తనతో, నరుదేరఁగఁ బంచి రాము♦నంతికమున కా
తురుఁడయి చని కనుఁగొనియెన్, బరమేష్ఠిముఖార్చితాంఘ్రి♦పంకజు రామున్.

క. జ్వలియించుచున్న పావకు, వలెఁ దేజస్స్ఫూర్తి నొప్పు♦వానిని ధర్మం
బులఁ దెల్పు మునులతోడం, గలిసి మహాసూక్ష్మమైన ♦ క్షౌమాంబరమున్.

క. ధరియించి యలరువానిన్, బరమాద్భుతిఁ గాంచి భక్తి ♦ వందన మిడుచున్
గరములు ముకుళించి నరే,శ్వరుతో నిట్లనియె ధర్మ♦వత్సలతఁ దగన్. ౧౩

క. తనయుల నభిషేకించితి, ననఘా! నియతేంద్రియుండ ♦ నై తివి నీతోఁ
జనుదేర నిశ్చయించితి, నని యొఱఁగుము వేఱురీతి ♦ ననఁ బూనకుమీ!.

క. అనతిఁ గూడ నొసంగకు, మానిన కృప నన్నుఁ జూడు ♦ మో రఘునాథా!
నా నని యవికృతస్థిర,మానసచింతం దలంచి ♦ మహిపుఁ డతనితోన్. ౧౬

క. చనుదెమ్ము నన్నుఁ గూడియె, యనుజా! చింతిపవలవ ♦ దనియె; నపుడె రా
మునివాక్కు ముగియకుండం,గనె స్వేచ్ఛారూపులైన ♦ కపివరు లెల్లన్. ౧౭

తే. భల్లుకంబులు రాక్షస♦వర్యు లర్క,తనయు ముందిడుకొని వచ్చి ♦ రనఘు లిట్లు
వేనవేలుగ శ్రీరామ♦విభునిఁ జూడ, స్వర్గమున కాతనిం గూడి♦చనఁగఁ బూని.

క. చనుదెంచి స్వీయలోకం,బునకుం జన నుద్యమించు ♦ భూపాలమణిం
గని; రంత దేవతనయులు, మునిగంధర్వాత్మజులును ♦ భూపతి దివికిన్. ౧౯

క. అరుగం దలఁచుట తెలిసియె, యరుదెంచిరి వార లెల్ల ♦ నభివాదనముల్
పరమప్రీతి నొనర్చిరి, కర మార్తిం బల్కి రిట్లు ♦ కపిరాక్షసులున్. ౨౦ 3647

కనిరుపమకీర్తి! రామా!, సురపురినిన్ నిన్నుఁ గూడి ♦ చొత్తుము మము నీ
ధర విడిచి మీర లేగినఁ, బరుపాంతకదండమునసె ♦ పటుకోపమునన్. ౨౧

తే మమ్ము దండించినట్లు నె♦మ్మదులఁ దలఁచి
యిట నశింతుము నా విని ♦ యెలమి నవ్వి
యట్లె కానిం డటంచు నా♦యధిపుఁ డనియె;
నంత సుగ్రీవుఁ డాభూప♦కాంతు వీరు. ౨౨ 3649

చ. కనుఁగొని వందనంబు లిడి ♦ కమ్రవచస్సుల హృద్గతార్థముల్
మనవి యొనర్చె నిట్లు; రఘు♦మండన! వీరుని సంగరుల్ బురం
బున కభిషిక్తుఁ జేసి నినుఁ ♦ బూనికఁ గొల్వఁగ వచ్చినాఁడ నీ
యనుగమనంబె కోరితి దృ♦ఢాత్మ నటంచును లోఁ దలంపుమా. ౨౮ 3550

చ. అన విని యన్యచిత్తముల ♦ నారసి రంజిలఁ జేయు రాముఁ డి
ట్లనియెను వానరేంద్రుఁ గని ♦ యాతని నెయ్యము లోఁ దలంచి; యో
వనచరనాథ! మిత్త్రుఁడవు ♦ బంధులకన్నను నీవె యెక్కుఁడం
చును మది నెంచినాఁడ, నినుఁ ♦ జూచిన సంతస మబ్బు నామదిన్. ౨౯

క. నినుఁ గూడక సురలోకం,బును సంతసమించు స్థాన♦మును బొందఁ దలం
పను జుమ్మటంచు సంతట, వనచరభల్లూకదనుజ♦వారమునుడుల్. ౨౬

క. వినుచు విభీషణు నాదృతిఁ, గని మధురము మృదువునైన ♦ కమ్రవచనముల్
వినిపించె నిట్లు; ధరణిన్, మనుజులు చెలువారుదనుక ♦ మహిమ వెలయఁగన్.

క. తనువును దాల్తువు నీవును, దనుజేంద్రా! భూరివీర్య! ♦ ధరణి వెలయుదాఁ
కను లంకనుండి రాజ్యం,బును పాలన మొప్పఁ జేయఁ ♦ బూనుము సౌమ్యా!.

క. దినకరశశధరు లుర్వియుఁ, గను స్థితి నెందాఁక నాదు♦కథ యిల నెందాఁ
కను బొల్చునొ నీరాజ్యం, బనఘాత్మా! యంతదనుక ♦ నలరున్ స్థిరమై. ౨౯

చ. అనుపమమిత్త్రభావమున ♦ నాజ్ఞ యొనర్చితి, నాదుశాసనం
బును గొని యీవిధిన్ నడువఁ ♦ బూనుట లెస్స నిరంతరంబు ధ
ర్మనిరతి నీప్రజాతతిని ♦ మన్ననమీఱఁగఁ బ్రోచుచుండు మే
మనకుము నాదువాక్యనకు ♦ నన్యవిధంబగురీతి నోసఖా!. ౩౦ 3656

సీ. మఱియు వేఱొక్కండు ♦ మాటను జెప్పెద సన్మతీ! [1]యిక్ష్వాకు♦జనపతులకుఁ
గులదైవతంబయి ♦ విలసిల్లు నాజగన్నాథు వాసవముఖ్య♦నాకివితతి
పూజ్యు నారాధింపఁ ♦ బూనుము సర్వదా; యన విని రాముని వా♦క్యంబు నట్ల
యొనరింతు నని శిరం♦బునఁ దాల్చె నాజ్ఞను; రాక్షసముఖ్యుఁడై ♦రమ్యగుణవి

తే. భూషితుండయి పొల్చు వి♦భీషణునకు,నివ్విధిం దెల్పి హనుమంతు ♦ నిద్ధతేజుఁ
గాంచి యీవిధిఁ బల్కెనో♦గాలితనయ!, [2]బ్రదికియుండఁ బ్రతిజ్ఞను♦బల్కితీవు.

క. దానిని వృథచేయకుమా, నానిర్మలగాథ జగము♦నను నెందాఁకన్
మానితరీతిఁ జెలంగునొ, వానరవర! యంతదనుక ♦ వర్ధిలవయ్యా!. ౩౨ 3658

క. మనమున నిరంతరప్రీ,తిని బొందుచు నాదునుడిని ♦ దవిరి ప్రపంచం
బున విస్తరిల్లఁ జేయుచు, మనవయ్యా! సాధుమనుజ♦మండలనుతులన్. ౩౩

చ. అని రఘురాముఁ డెంతయును ♦ నాదృతి సన్మతి నెంచి పల్కినన్
విని సుమహాప్రమోదమున ♦ విన్నప మివ్విధిఁ జేసెఁ జాలఁ బా

---

1 ఆరాధయ జగన్నాథ మిక్ష్వాకుకులదైవతం, ఆరాధనీయ మనిశం సర్వైర్దేవైస్సవాసవైః- అనియూ. ఈ విషయము యుద్ధకాండమున వ్రాయఁబడినది కాన నిటవ్రాయఁబూనలేదని గ్రహిం చునది. 2 జీవితే కృతబుద్ధి స్త్వం మా ప్రతిజ్ఞాం వృథా కృథాః-అనియూ.

వనముగు నీచరిత్రము సు♦వర్ణితమై ధర నెంతదాఁక స
జ్జనుల మదిం జెలంగెడునొ ♦ సాధుతమంబగు యుష్మదాజ్ఞ చేఁ. ౩౫౪ 3660
ఆ. అంతదాఁక నుండు ♦ నవనీస్థలంబున, నని వచింప; రాముఁ ♦ డంత బ్రహ్మ
తనయు జాంబవంతు ♦ వినుతుని వృద్ధుని, గాంచి యిట్లు పల్కె ♦ గారవమున.
క. సుందరరూపంబునఁ దగు, మైందద్వివిదులను బ్రహ్మ♦మానసజుఁ డనం
గం దగు జాంబవదాదుల, బృందముగా నొప్పుపంచ♦వీరుల కెలమిన్. ౩౭
[1]క. కలియుగము వచ్చునందాఁక లలిన్ జీవించియుండఁ♦గాఁ దగునని సాం
పలర వచియించి మిగిలిన,యలకపిభల్లూకవితతి ♦ నాదృతి మీఱన్. ౩౮౪
క. కనుఁగొని ననుఁ గూడి యొగిం, జనుదెండిక మీకు వలదు♦సంశయము మనం
బునఁ గోరినకోరిక యిది, యని తోఁచెడునంచు వారి ♦ నందఱఁ బనిపెన్.

నూటయెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

౧౦౯ - వ సర్గము.

{ శ్రీరాముఁడు వైకుంఠమునకు సకలభల్లూకవానరులతోడను స్త్రీబాలవృద్ధులతోడను బయనమగుట. }

క. తెలతెల వేగిన నారఘు, కులపతి ఘనయశుఁడు విపుల♦కోమలవక్ష
స్థలరాజితుండు ఫుల్లక,మలపత్రాక్షుండు రాజ♦మండనుఁ డెలమిన్. ౧ 3665
క. పరమపవిత్రు వసిష్ఠుని, బురోహితుని గాంచి పలికె ♦ భూదివిజులతో
సురుచిరదీప్తివిరాజితుఁ, బరముని ద్రేతాగ్నినాముఁ ♦ బావకుఁ గొనుచున్.౧౪
క. చనవయ్య! ముందుగా మఱి, యనుపమసద్వాజపేయ♦యజ్ఞచ్ఛత్రం
బును దీప్యమానమును గొని, చనఁదగును మహాపథమున ♦ నరథన మొప్పన్.
సీ. అనినఁ దేజస్వియా ♦ నవ్వసిష్ఠమునీంద్రుఁ డారాముననతి ♦ నవనశేష
ముగ విధిపూర్వక♦ముగ మహాప్రస్థానికంబగు ధర్మంబుఁ ♦ గడఁగి చేసె;
నంత సూక్ష్మంబగు ♦ నంబరమును దాల్చి తా బ్రహ్మ నెంతయు♦ధ్యానయుక్తి
నలరించి రెండుచే♦తుల చేతఁ గుశలను గ్రహియించి శ్రీరఘు♦కాంతుఁ డట్టె
తే. చనియె సరయూనదీతీర♦మును గుఱించి;,నంత యేనుచ్చరింపక♦సుఖములందు
మననుఁ జొన్పకనిశ్చేష్టుఁ♦డనఁగఁ బొల్చి,గృహమువెలువడెఁ బ్రజ్వల♦దినునికర
చ. [2]జనపతిదక్షపార్శ్వమున ♦ సారసనంయుతహస్తయై రమా [ణి.
వనిత చెలంగె సవ్యమగు ♦ పార్శ్వమునం దనురాగ మొప్ప శ్రీ
యనుతరుణీవతంసము వి♦హారముచేసెడునట్లు గొల్చుచుం
జనియె; ననేకరీతుల నె♦సంగుశరంబులు సస్త్రసంతతుల్. ౬౪ 3669
క. అనుపమ మాయతమును నగు, ధనువును బురుషాకృతులను ♦ దాల్చిచనియెరా

---

1 యావత్కలిశ్చ సంప్రాప్తస్తావజ్జీవత సర్వదా-అనియూ. 2 రామస్య దక్షిణే పార్శ్వే సప
ద్మా శ్రీరుపాసితా-అనియూ.

మునిఁ గొల్చుచు వేదంబు ల,వనిసురరూపములఁ దాల్చి ♦ వైభవ మెసఁగన్.

తే. అఖిలరక్షిణియైన గా♦యత్రి యల్లె, యోంకృతియును వషట్కార♦ముర్వీపతిని
ననుసరించి వెనంజనె;♦నంతఋషులు,భూసురులుచిత్తములయందుఁ♦బొంగు కాంత.

క. చనిరి మహాత్ముని శ్రీరా,ముని గూడి సురేంద్రస్థాన♦మునఁ దగుద్వారం
బును భేదించి ప్రవేశిం,పను గోరుచు, నంతఁ బ్రీతి♦వనితామణులున్. ౯ 3672

తే. అంతిపురమును విడనాడి ♦ యాత్మవృద్ధ, బాలదాసీజనంబుల ♦ నోలిఁ గూడి
సేవకులు మందు లెల్లను ♦ శ్రీపదంబుఁ,గోరవారలఁ దోడ్కొని ♦ శ్రీరఘువరు.

క. మనమున నెన్నుచుఁ బోయిరి, [1]తనయంతఃపురముతోడఁ ♦ దమ్మునితోడన్
జనియెను భరతుం డగ్నులఁ, గొని నియమం బొప్ప భూప♦కుంజరుతోడన్. ౧౧

సీ. అంత మహాత్ములై ♦నట్టి బ్రాహ్మణు లెల్ల నగ్నిహోత్రములతో ♦ నాత్మదార
తనయబంధువులతోఁ ♦ దన్మహీపతిఁ గూడి చని; రంతమంత్రులు♦ సకలభృత్య
తనయ బాంధవ,పశు♦తతులతో సేవకవితతితో సంతోష ♦ మతిశయముగఁ
బొంగుచుండఁగ రాము♦భూపతివరుఁ గూడి చని;రంతఁబ్రజ లెల్ల♦సాధుహృదయు

తే లగుచుఁ దృప్తజనావృతు ♦ లగుచు రాము,సద్గుణారంజితులు గాన♦సరసగతుల
నతనిఁ గొల్చుచుఁబోయిరి; ♦యట్లువనిత,లెల్లఁబురుషులుపశుపక్షు♦లెల్లరాఁగ.

క. గతకల్మషులై శ్రీరఘు,పతితోడం బోయి; రంత ♦ వానరవరు ల
త్యతిమప్రమదంబున స,మ్మతమునఁ బుష్టియును దుష్టి ♦ మానుగ నోలయన్.

క. కిలకిల యనఁబడు శబ్దం,బులతో శ్రీరాముఁ గొల్చి ♦ బుద్ధులతోడం
జెలఁగుచుఁ జని; రాయందఱుఁ, గలయంగా వెదుక దుఃఖ♦కలితుండొకఁడున్.

క. దీనుఁడు వ్రీడాకలితుఁడు, గానంబడఁ డొక్కఁడైనఁ ♦ గాని తలంపం
గా నందఱు హర్షంబున, మానసములు పొంగఁ జిత్ర♦మంజులభణితిన్. ౧౨

తే పెండ్లి కరిగినచందానఁ ♦ బ్రియవదనము,లొక్కరీతిగఁబల్కుచు ♦ నోలిఁజనిరి;
జానపదులందు శ్రీరామ♦చంద్రుఁడిట్లు,బయలు వెడలుటఁ గనుగొను♦వాంఛమీఱ

క. చనుదెంచి కాంచిరో యా,జను లెల్లను రాముఁ గూడి ♦ స్వర్గంబునకుం
జని రానందంబున, నా,జనులును పౌరులును గిరి♦సమితియు నెలుఁగుల్. ౧౩

క. పరమప్రమదము భక్తియు, సరిగా మది నొప్ప రామ ♦ చంద్రు వెనుకఁ బో
యిరి, శ్రద్ధమీఱ! భూతో,త్కర మెయ్యదదృశ్య మగుచు♦గ్రాలునొపురిలోన్.

క. ఆయా భూతము లెల్లను, నాయధిపుఁడు స్వర్గమునకు ♦ నరుగ వెడలఁగాఁ
బాయక వెంబడి భక్తిం, బోయెను; శ్రీసద్గుణాభి♦పూరితు రామున్. ౨౦

ఆ. కనిన స్థావరములు ♦ ఘనచరజంతువుల్,స్వర్గమునకుఁ జనియె ♦ సంతసమున;
నాయయోధ్యయందు ♦ నరసిన నతిసూక్ష్మ,జంతు వొకటియైనఁ♦జక్కఁ గనిన

[1] సాంతఃపురశ్చ భరత శ్శత్రుఘ్నసహితో యయౌ-అనియూ.

క. ఆపురి నూర్వులఁ బుచ్చఁగ, నేపగిదిని లేకయుండఁ ♦ నెలమి నరిగె నా
భూపతితోఁ దిర్యక్కులు, శ్రీపతి యని మది నెఱింగి ♦ చెచ్చెరఁ జనియెన్.

నూటతొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

౧౧౦ - వ సర్గము.

రాముఁడు సరయువులో మునిఁగి వైకుంఠమునకుఁ బరివారముతోఁ జనుట.

క. తనదగు పరివారముతో, జనపతి రాఘవుఁడు సంత♦సంబున నొకయో
జనమును సార్ధము వేగమ, చని పశ్చిమముఖముగా నె♦సంగెడు నాలన్. ౪
క. తనచే నాశ్రితయయి పా,వనజలముల నొప్పుమీఱు ♦ భవ్యశమునదిం
గనియెను సరయు వనంగా, వినిర్మలఖ్యాతిఁ దగిన ♦ విశ్వపవిత్రన్. ౧ ౩౬౨౬
సీ. ఆకులావర్తయై ♦ యలరునదిం గాంచి ప్రజలతో భూతనా♦రంబుతోడ
నచటికేగెను; నంత ♦ నంబుజసూతియా పరమేష్ఠి దేవతా♦వారయుక్తుఁ
డయి యామహూర్తంబు♦నందె దేవస్తుతమహితచిత్తంబు ♦ త్వాపతిం ద్రుఁ
గను వేడ్క రా రఘు♦కాంతుఁడు చెలువారు స్థలమున కేతెంచె♦స్వర్గమునకు
తే. రాముఁ దపుగ విమానవ♦ర్యములు నూఱు, కోటులొప్పార దేవతా♦కుంజరులొగి
వచ్చి రా బ్రహ్మ వెనుకొని; భవ్య తేజ,నంబరంబున వ్యాపించె ♦ ననుపమముగ.
క. తమ తేజస్సులతోడం, గుమిగూడిన పుణ్యకర్మ♦కూటంబులతో
నమరు దివౌకసు లభ్ర,పథమునన్ నిలువంగ నద్ది ♦ తగఁ జెలువారెన్. ౫
క. పరిమళగంధమ్ముల భా,సురములుగా నొప్పి పుణ్య♦శోభితములుగాఁ
బఱఁగెడు వాయువు లొలసెన్;, సురతతి సిద్ధ్యుక్త పుణ్య♦సుమవృష్టి దగెన్. ౬
తే. తూర్యశతనిస్వనంబులు♦తుంబురుముఖ,సంస్తవములును గంధర్వ♦సమితినుతులు
నప్సరలగానములు చెలు♦వారుచుండ,సరయువుజలంబు శ్రీరామ♦చంద్రుఁ డపుడు.
క. చరణంబుల స్పృశియించెను, సరసిజభవుఁ డంత గగన♦సంస్థుఁ డగుచున్
బరమాత్ము నిట్లనియెను, బరమేశా! రామచంద్ర! ♦ భవ్యాత్మ! హరీ!!. ౨౪
ఆ. శుభము గల్గుఁగాక ♦ చ్యుతినాశనా! యదృష్టమునఁ గంటిమెలమి♦ యామరద్యు
నురలఁ బోలుచున్న ♦ శూరసోదరులతో, స్వీయతనువుఁ గొనుము♦శ్రీనివాస!
క. మునమున దేనిని గోరుదొ, తను వాత్మయమును దానిఁ ♦ దమిఁ గొనవయ్యా!
వినుతంబు వైష్ణవమునగు, తను వదియే కాదె? శాశ్వ♦తంబయి యలరున్. ౯౪
క. పరమాకాశం బనఁగా, నిరతము శ్రుత్యుక్త మగుచు ♦ నెగడునది కదా?
పరమాత్మ! లోకగతివై, పరఁగుదు నిను నెఱుఁగరెట్టి ♦ ప్రజలును దేవా!.
సీ. ప్రాక్పరిగ్రహ మాయ ♦ పరమవిశాలాక్షి తపరుఁ గాదే? నీవు ♦ దాని మాన
జింతింపరాక య♦త్యంతమహాభూతమున నొప్పి యుతుఁడయుం♦డనఁ జెలంగి
యజరుండవై యుందు; ♦ వందుచే నీమదిఁ గోరిన యత్యంత♦కోమలాంగ
మును దానిఁ బొందుమా ♦ భూరి తేజా! యంచు వచియింపఁగా బ్రహ్మ♦వాక్కులవిని

తే. యట్లు చేయంగ నెంచిన♦హాసుతియగు, రాముఁడాత్మవైష్ణవశరీ♦రంబుఁజొచ్చె
ననుజయుతుఁడయి; యంతను♦హాత్మువిష్ణు,ను యునినతనినర్చించిర♦మర్త్యులెలమి

క. మరుదధిపసాధ్యశతముఖ,పురోగమాదిత్యవహ్ని♦పూజ్యమునులు న
చ్చరలును గంధర్వులు ఫణి,గరుడులు యక్షులునుదనుజ♦కాంతులుదైత్యుల్.

ఆ. సకలరాక్షసుల ను ♦ సాధుసాధ్వనువాద,ములను బూర్ణకామ♦ములను హర్ష
ములను జెలఁగి స్వచ్ఛ♦ముగఁ బాపదూరము, గను నెసంగుదివికిఁ ♦ జనిరిపిదప

క. గురుతేజుఁడంత విష్ణువు, సరసిజభవుఁ జూచి పలికె ♦ జను లిదె నాతో
నరుదెంచిరి వీరికి భా,సురలోకం బొండు వేగ ♦ చూపు వసింపన్. ౧౬॥ 3198

క. ననుఁ గూడి మైత్రిఁ బాయక, చనుదెంచిరి సాధుసుతులు ♦ జను లతిభక్తుల్
నను నమ్మి వదలి రాత్మలఁ, గనుగొం గాపాడవలయుఁ ♦ గాదే వీరిన్. ౧౭॥

చ. అనుటయు విష్ణువాక్యము మ♦హాసుతియైా పరమేష్ఠి చక్కఁగా
విని జగదాకరుం డగుట ♦ విష్ణువుఁ గూర్చి వచించె నిట్టు లీ
జనులు భవత్కృపాలనము ♦ శాశ్వతభక్తిని బొందినారు గా
వునను సుఖాలయంబగుచుఁ ♦ బూజ్యతరంబగు లోక మొందఁగన్. ౧౮॥

ఆ. తగినవారు వీరు ♦ ధన్యులు సాంతాన,కాఖ్యలోక మొప్పు ♦ నట వసించు
వారు; పశుపతత్రి♦వారమైనను నినుఁ, దలఁచి ప్రాణముల వ♦దలునయేని. ౧౯

క. అవికూడను సాంతానిక, సువిమలలోకంబునందుఁ ♦ జొచ్చి వసించున్
భవనాశక! యను నంతటఁ, బ్రవిమలరూపముల నెల్ల♦ప్రజలు మహిమలన్.

తే. బ్రహ్మలోకంబు మీఁదట ♦ బ్రహ్మగుణము,లొప్పు సాంతానలోకమున కేగి♦రప్పు డఖిల
కపులుతమతమ దేవాంశ♦కములఁబొంది,రబ్జభవులోకములునొందె♦నభవునాజ్ఞ.

క. వనచరపతి సుగ్రీవుఁడు, వనరుహసఖులోక మొందె ♦ వారక దివిజుల్
కనుచుండఁ దనకు జనకుం, డనఁదగు రవియందుఁ జేరె; ♦ నంతట నితరుల్.

ఆ. గోప్రతారమునెడు ♦ గోప్రతీర్థంబున, మునిఁగి రామముఖులు ♦ ఘనతరమగు
సంతసమునఁ బొదలి ♦ చని రందు మన్గిన, వార లంగములను ♦ వదలియపుడె.

సీ. వ్యోమయానంబులఁ ♦ దామెల్ల నలరుచుఁ జనిరి తిర్యక్కులు ♦ శతము సరయు
వున మునింగినయంత♦టనె భానురాంగము లలరార స్వర్గంబు♦నందె; నంత
స్థావరంబులుమఱి ♦ చరములు చూడ దివ్యాదివ్యవపువుల ♦ నమరులవలె
వెలుఁగుచు సరయువు♦జలముల మునిఁగిన యంతనే దేవత్వ ♦ మలవడంగ

తే. నాతఱిని వచ్చి యున్నట్టి ♦ యఖిలకపులు, భల్లుకంబులు రాక్షసుల్♦పావనజల
మందుఁ దమతమతనువుల ♦ నట్టె వదలి, స్వర్గమున కేగి;రంతటఁ♦బద్మభవుఁడు.

తే. రాముని యాశ్రయించి యు♦ద్దామభక్తి,యుఁగర వచ్చినవారల ♦ నర్హ్మపదము
లందు నిల్పినమ్మోదంబు♦పొందిసురలఁ, గూడిస్వపదంబునకుఁబోయె♦వేడుకలర.

నూటపదియవ సర్గము సంపూర్ణము.

౧౧౧ - వ సర్గము.

ఫలస్తుతి.

క. అని యిటు లుత్తరకాండం,బును గూడిన యీసుకావ్య♦మును బ్రహ్మాది
ప్రణుతమునౌ రామాయణ,మును వాల్మీకియె రచించె ♦ మోదం బలరన్. ౧

క. తరువాత విష్ణుమూర్తియు, సురపూజితలోకమందు ♦ శుభతమరీతిన్
గరము ప్రతిష్ఠితుఁడై యా,దరమునఁ బాలించె లోక♦తతులం గడఁకన్. ౧౫

తే. భువనములమూఁటవ్యాపించి♦పొలుచు నవ్వఁ,డామహావిష్ణు వేవచ్చె♦నౌరయింత
కాలమునకంచు దేవని♦కాయములును,సిద్ధగంధర్వులును మోద♦సిద్ధి గనుచు.

చ. అనవరతంబు రామకథ ♦ నాయతభక్తిని వించుఁ బాడుచున్
ఘనతమహర్షముం గనిరి ♦ గావున నీకథ యీయు విచ్చుఁ బా
పనిచయతూలవహ్ని యన ♦ భాసిలు, భాగ్య మొసంగు వేదరా
శిని సరిపోలు నట్లగుటఁ ♦ జిత్తమురంజిలఁగా వినం దగున్. ౩౫ 3711

తే. శ్రాద్ధములయందుభక్తిని♦జదువునట్లు,చేయుఁగాఁదగుఁబుత్రుల♦సిద్ధిఁగోరి[త్వరగ.
చదువఁబుత్రుఁడులభియించు♦నమదికథన,మునుమదింగోరఁగాఁబొందు♦ధనము

క. దీనిం బాదము చదివిన, చో నిఖిలాఘమును బొలఁగు ♦ క్షోణి నెవఁడు పెం
పూనిన గర్వంబుమెయిన్, మానక యనుదినము పాప♦మండలి చేయున్. ౪౫

తే. రామకథయందు శ్లోకమా♦త్రంబు చదువఁ
బాపరాసులు తొలఁగు; నె♦వండు చదువు
నాతనికి వస్త్ర కనకమ్ము ♦ లమర నిచ్చి
తృప్తి చేయంగఁ దగు, వాఁడు ♦ తృప్తిఁ గనిన. ౬౫ 3114

క. సుర లెల్లఁ దృప్తిఁగాంతురు,పరమాయుష్యంబు నొసఁగు♦భవ్యము నగుచున్.
బరినుతమా రామాయణ, ముగుభక్తిఁ బఠించునాతఁ ♦ డున్నతి మెఱయున్.

క. తనయులతోఁ బౌత్రులతోఁ, దనివారఁగ నిందుమీఁదఁ ♦ దద్దయుఁ బొలుచున్
మనుజేంద్రవాసరమ్యం,బును గొప్పదియౌ నయోధ్య♦పుర మది జగతిన్. ౮

తే. పెక్కువేలవర్షంబులు ♦ దిక్కులేక,యుండిబుమభుని బ్రభువుగా♦నొందివెలసె;
నిద్ది యాఖ్యానమాయుష్య♦మిచ్చుదీని,భావిఫలములతోఁగూడ♦బ్రహ్మమాని.

తే. ఉత్తరంబగు కాండంబు ♦ నొప్పమీఱ,గాఁ బ్రచేతసుపుత్రుండు♦క్రమ్మఱఁణితి
నొనరిచెన్ బ్రహ్మయునుదాని♦నొప్పుకొనియె;నశ్వమేధసహస్రంబు♦లాచరింప.

క ఘనవాజపేయములు ప్రీతిని నయుతము చేయ నెట్టి ♦ దివ్యఫలము గ
ల్గునొ యిందొక సర్గము నే,మనుజుఁడు పఠియించు దాని ♦ మానకపొందున్.

సీ. పుణ్యతమంబులై ♦ పొల్చుప్రయాగాది సత్తీర్థములు మఱి ♦ జహ్నుకన్య
మొదలుగాఁ గల సరి♦న్ముఖ్యంబులును నైమిశాదివనంబును ♦ నల్లి ధరణి
నలరు కురుక్షేత్ర♦మాదియౌ క్షేత్రలను భక్తి సేవింపఁ ♦ గ నెడు పుణ్య
మీపుణ్యతమగాథ ♦ నెలమితోఁ బఠియింపఁ వినఁగను,హాటక♦మును నెవండు

తే. భాస్కరగ్రహణంబున ♦ భక్తిమీఱఁ
గాఁ గురుక్షేత్రమున నిచ్చి ♦ కనుఫలంబు
దాని రామాయణంబును ♦ బూని చదువఁ
గాంచు సత్యము తలఁపంగఁ ♦ గా దనృతము ౧౩ 3720

క. ఫల మట్టిది రామాయణ, మోలిమిం జదువంగఁ గలుగు ♦ నీయిరువురు తు
ల్యులు శ్రద్ధమీఱ రాముని, సులలితగాథల్ వినంగఁ ♦ జెప్పుడు నతఁడున్.

క. చనుఁ బాపవిముక్తుండై, వనజాక్షుని లోకమునకుఁ, ♦ బ్రాక్కావ్య మిదా
మునిభాషితంబు పూర్వం,బున వాల్మీకి బ్రహ్మయాజ్ఞఁ ♦ బూని రచించెన్.

చ. అనవరతంబు భక్తిమెయి ♦ నాదృతి శ్రీరఘురాముగాథనున్
వినిన మనోజ్ఞవైష్ణవము ♦ వీతమలంబును నైన దేహమున్
గను; దనయుల్ కళత్రమును ♦ గాఢతరంబగు భాగ్యముం దనం
తన యభివృద్ధి నొందు; నియ♦తంబగు చిత్తసమాధి నొందుచున్. ౧౬ 3723

క. వినఁదగుఁ బఠింపఁగాఁ దగు;, ఘనమగు నీకావ్య మెన్న ♦ గాయత్రియె యా
ననుపమమగు దీనిని జది,వినచో ననపత్యుఁ డొందుఁ ♦ బృథుసుతుల నిలన్. ౧౭

క. ధనహీనుఁడు ధనముం బొం,దును బాపవిముక్తుఁడౌను ♦ దోడనె పాపం
బొనరించు మర్త్యుఁ డొకపద,మును జదివిన యంతమాత్ర;♦భూమిస్థలిలోన్.

సీ. ఎవఁడు నిత్యము భక్తి ♦ నీరాము కథవినుఁజదువునాతఁడుకల్మ♦షములఁ బాసి
దీర్ఘాయువును బొంది ♦ దీపించు;శ్రేయంబు నొందనెవ్వఁడు కోరు♦డెందమందు
నాతఁడు విమలకా♦వ్యంబును దీనిని బఠియించి శ్రీరాముఁ ♦ బరముఁ దలఁపఁ
గాఁ జను; నిత్యంబు ♦ క్ష్మాసురేజ్యులచేతఁ జదివింపఁదగు దాని ♦ శ్రద్ధ వినఁగఁ

తే. జను నదెవ్వఁడు శ్రీరఘు♦స్వామిసకల,చరితమునుజక్కఁబఠియింపఁ ♦ జక్రిలోక
మునకు నిస్సంశయంబుగఁ ♦ జను నతండె,కాక యాతని తండ్రికిఁ♦ గల్గు నద్ది.

క. ఆతనిజనకుఁడు తాతయు, నాతనిజనకుండు నిట్లు ♦ ముందఱు వనజా
క్షాతతలోకము నొందుదు, రీతెఱఁగున కేమిశంక♦యే లేదు ధరన్. ౨౨

క. పురుషార్థచతుష్టయమును, బురుషోత్తముఁడైన రాఘ♦వుని శాశ్వతస
చ్చరితం బొసంగుఁ గావునఁ, బరమంబగు దీని యత్న♦పరుఁడై సతమున్. ౨౩

క. మనుజుండు వినం దగు; రా,ముని గాథను భక్తి నెవఁడు ♦ భూరిముదమునన్
వినునో పదమును బొదం,బును నాతఁడు పద్మయోని♦ముఖ్యపదంబున్. ౨౪

చ. కనఁ జను నంతె కాక యటఁ ♦ గంజజుతో సరిగాఁగఁ బూజలం
గొను నిరతంబు; నివ్విధిని ♦ గోరిఁ బూర్వచరిత్ర మిద్ది మీ
కనుపమసాధుమంగళము ♦ లన్ని యొసంగును గాన విష్ణువై
తనరెడు రామభక్తి సత♦తంబు నెసంగుచు నుండుఁ గావుతన్. 5730

నూటపదునొకండవ సర్గము సంపూర్ణము.

చ. వనజభవాది దేవపతి♦వారదురూహనిజప్రభావ! పా
వనిపరిపూతమస్తకవి♦భాసురదివ్యపదాబ్జ! సజ్జనా
వనపరతంత్ర! యోగిజన♦వర్ణితసుందరనామ! పార్వతీ
పనియుతమిత్ర! భక్తజన ♦ బాంధవ! శ్రీరఘువంశభూషణా!.

సీ. ఇదిమహీసురకుల♦విదితకాశ్యపమాని గోత్రజాపస్తంబ♦సూత్ర, శ్రీత్రి
పురసుందరీవర♦కరుణాప్తసంస్కృతాంధ్రకవిత్వవైభవ♦ప్రథితకీర్తి
జనమంచినంశాబ్ధి♦చంద్రసుబ్రహ్మణ్యవిబుధవర్యసుపుత్ర♦వినుతిపాత్ర
పండితగురుభక్త♦తాంచనకృష్ణాపరాభిధేయూర్యజ♦నాళిభజన

తే. నిరతశేషాద్రిశర్మ ప్ర♦ణీతమైన
యాంధ్రరామాయణమున నా♦ధ్యాత్మికాది
శాంతులు ఘటింపఁజేయుచు ♦ సౌఖ్యదాయి
యైనయుత్తరకాండ మిం♦పార వెలయు.

ఉత్తరకాండము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ